కలిసికట్టుగా.. రాతికట్టు

మాలగుమ్మి సమీపంలో గెడ్డలో రాతికట్టు నిర్మిస్తున్న గిరిజనులు

ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట పంచాయతీ మాలగుమ్మి గ్రామస్థులు చేయిచేయి కలిపి సమష్టిగా కదిలారు. గ్రామ సమీపంలోని గెడ్డపై మంగళవారం రాళ్లతో బాట నిర్మించుకున్నారు. వాగుపై వంతెన లేకపోవటంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న గిరిజనులు, శ్రమదానం చేసి, ప్రవాహానికి ఒక ఒడ్డు నుంచి రెండో ఒడ్డుకి మధ్యలో రాళ్లను పేర్చి, బాట నిర్మించారు. వానాకాలంలో ప్రవాహం దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనులు గెడ్డ ప్రవాహం తగ్గడంతో శ్రమించి రాతికట్టు నిర్మించారు. ప్రధాన రహదారి నుంచి తమ గ్రామానికి వెళ్లే మార్గంలోని గెడ్డపై వంతెన నిర్మించకపోవటంతో శ్రమదానంతో తాత్కాలికంగా దీన్ని నిర్మించుకుంటున్నామన్నారు. గ్రామస్థులు అచ్చిబాబు, సిద్ధేశ్వరరావు, జాంబ్రి, గణేష్, జానకిరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

100 కాదు.. 125

ఉపాధి హామీ పని దినాల పెంపు

పాడేరు, న్యూస్‌టుడే

ఉపాధి హామీ పథకం మరిన్ని పేదల కుటుంబాల్లో వెలుగులు నింపనుంది. ప్రస్తుతం అమలులో ఉన్న ఏడాదికి వంద రోజుల పని దినాలను 125కు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఈ పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, కూలీలకు మేలు జరుగుతుంది.

- జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పాడి పశువులకు గోకులం షెడ్లు, మ్యాజిక్ డ్రెయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణం, కాఫీ తోటలు, పండ్ల తోటల పెంపకం, ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్నారు.
- రోజుకు ఉపాధి శ్రామికులకు గరిష్ఠ వేతనం రూ. 307 కాగా.. జిల్లాలో సగటున రూ. 282 వరకు పొందుతున్నారు. పని దినాలను పెంచడంతో ఇకపై ఉపాధి పెరగడంతోపాటు గరిష్ఠ ఆదాయంతో పొందవచ్చని జిల్లా జల యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ పేర్కొన్నారు.

సంవత్సరం	వంద రోజుల పనిచేసిన వారు
2023-2024	6,00,083
2024-2025	69,062
2025-2026	21,539

మండలాలు: 22
జాబ్ కార్డులు : 2.6 లక్షలు
ఉపాధి శ్రామికులు : 2.02 లక్షలు

అరకు కాఫీకి ఫిదా..!

ఏడాది	విక్రయాలు (రూ.కోట్లలో)
2024-25	2.63
2025-26	2.48 (నవంబరు)

★ రోజుకు 10వేల మంది రుచి..
★ నగరంలో 15 అవుట్‌లెట్లు

విశాఖపట్నం, అరకులోయ, న్యూస్‌టుడే: అరకు కాఫీకి ప్రత్యేక బ్రాండ్ ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ దేశానికి వెళ్లినా ఈ కాఫీని ప్రస్తావిస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా దీని రుచికి ఫిదా అవుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే వివిధ సదస్సుల్లోనూ ఈ స్టాల్ ఏర్పాటు చేసి విదేశీయులకు అరకు కాఫీ రుచి చూపిస్తున్నారు. ప్రారంభంలో విశాఖలో కంటే ఇతర ప్రాంతాల్లో ఆదరణ పొందింది. ఇప్పుడు జిల్లా వాసులు ఆ రుచిని ఆస్వాదిస్తున్నారు. నగరంలో అవుట్‌లెట్లు కూడా పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అవుట్‌లెట్లలో రోజుకు 10వేల మంది ఈ కాఫీ తాగుతున్నారని అంచనా.

ఈ ప్రత్యేకతతోనే గుర్తింపు: అరకు కాఫీ పంటను కొండ ప్రాంతాల్లో ఎలాంటి రసాయనాలు వాడకుండా సేంద్రియ విధానంలో పండిస్తున్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో ఉన్న మట్టి దీనికి అద్భుతమైన రుచిని తీసుకొచ్చింది. మిగతా ప్రాంతాల్లో వీటిని సాగు చేస్తే ఆ రుచి ఉండదు. ఆరోగ్యపరంగా కూడా మంచిదని జీసీసీ (గిరిజన సహకార సంస్థ) అధికారులు తెలిపారు.

కాఫీ బాక్స్‌లు

★ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 96 అరకు కాఫీ అవుట్ లెట్లు ఉండగా, విశాఖలో 15 ఉన్నాయి. ఇందులో నాలుగు స్వయంగా గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. మిగిలిన 11 ఫ్రాంఛైజీలు. సిరిపురం, ఎయిర్‌పోర్టు, జీసీసీ ప్రధాన కార్యాలయం, ఉషోదయకూడలి వద్ద జీసీసీ అవుట్‌లెట్లు ఉన్నాయి.

గత ఆరు నెలల్లో విక్రయాలు (రూ.లక్షల్లో..)

నెల	విక్రయాలు
నవంబరు	29.26
అక్టోబరు	27.53
సెప్టెంబరు	32.66
ఆగస్టు	28.87
జులై	27.17
జూన్	26.47

విక్రయాలు ఇలా..: నివాసాల్లో అధికంగా ఫిల్టర్ కాఫీ వాడుతుండగా, అవుట్‌లెట్లు, దుకాణాల్లో ఇన్‌స్టెంట్ కాఫీ వాడుతున్నారు. జీసీసీ ప్రధాన కార్యాలయం అవుట్‌లెట్‌లో ప్రతినెల రూ. 10 లక్షల వరకు కాఫీ విక్రయాలు జరుగుతుండగా, ఉషోదయకూడలిలో రూ. 3 లక్షలు, సిరిపురంలో రూ. 4 లక్షలు, ఎయిర్‌పోర్టు అవుట్‌లెట్‌లో రూ. 4 లక్షల విక్రయాలు జరుగుతున్నాయి.

రెండు రకాలు: అరకు కాఫీలో అరబికా పార్చుమెంట్, అరబికా చెర్రీ అనే రెండు రకాలను రైతులు పండిస్తున్నారు. వాటిని కిలో రూ. 450, రూ. 270 చొప్పున జీసీసీ కొనుగోలు చేస్తోంది. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. ఇక్కడి నుంచి కర్ణాటక, తమిళనాడు, కేరళకు ఎగుమతి చేస్తున్నారు. కేజీ రూ. 7 వందల వరకు ధర పలుకుతోందని జీసీసీ అధికారులు తెలిపారు.

అతివకు ఆర్థిక ఆసరా..

రివాల్వింగ్ ఫండ్‌గా రూ.15 వేలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే

మహిళా స్వావలంబన, స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యంగా మారిన రివాల్వింగ్ ఫండ్ విధానాన్ని పునరుద్ధరించింది. కొత్తగా ఏర్పడిన బృందాలకు కొంత మొత్తంలో నిధులు అందించడమే ఈ పథకం ఉద్దేశం. ఈ మేరకు గతేడాది ఆగస్టు 2 నుంచి ఈ ఏడాది నవంబరు 30 మధ్యలో ఏర్పడిన సంఘాలకు రూ. 15 వేల చొప్పున అందించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు వేల కొత్త సంఘాలకు రూ. 3 కోట్ల రివాల్వింగ్ ఫండ్ మంజూరు చేసింది. ఇందులో 1,278 బీసీ సంఘాలు, 509 ఎస్సీ, 213 ఎస్టీ సంఘాలకు సామాజిక వర్గాల వారీగా లబ్ధి చేకూరనుంది.

■ రివాల్వింగ్ ఫండ్‌తో సంఘం నిధి పెరుగుతుంది. సభ్యులకు అవసరాలకు అనుగుణంగా అంతర్గత రుణాల మంజూరుకు, బ్యాంకు ద్వారా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు ఈ నిధి దోహదపడుతుంది. తద్వారా సుస్థిర జీవనోపాధులు ఏర్పాటుచేసుకుని ఆదాయాన్ని పెంచుకోవచ్చు.

■ జిల్లాలో 105 సంఘాలకు రూ. 15.75 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో 18 బీసీ సంఘాలు, 87 ఎస్టీ సంఘాలున్నాయి. ముందుగా సమావేశ ఖాతాలకు జమైంది. అక్కడి నుంచి సభ్యులకు నగదు చేరుతుంది. ఈ సొమ్ము తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. పొదుపు చేసుకుంటూ.. నగదు నిల్వను పెంచుకోవచ్చు. తద్వారా గరిష్ఠంగా రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుంది.

సంఘాల అభివృద్ధికి మేలు.. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం సంఘాల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది. ఆర్థిక లావాదేవీలన్నీ లోకోస్ యాప్‌లో నమోదు చేస్తున్నాం. సంఘ హాలులో యాప్‌లో నమోదైన నిధి మరింత పెరుగుతుంది. – పి.కనకారావు, డీపీఎం

'మేఘాలకొండ'కు కొత్తశోభ

రూ. 35 లక్షల ఎకో టూరిజం నిధులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రకృతి అందాలకు నెలవైన 'మేఘాలకొండ'కు వచ్చే సందర్శకులను మరింతగా ఆకర్షించేలా కొత్త హంగులు కల్పించబోతున్నారు. సీజన్‌లో వారాంతం రోజున నాలుగు నుంచి ఐదు వేల మంది సందర్శకులు మేఘాలకొండ అందాలను ఆస్వాదిస్తున్నారు. ప్రకృతి సోయగాల మధ్య అందాల నడుమ విచ్చుకుంటున్న సూర్య కిరణాలు వీక్షించేందుకు ఎక్కడెక్కడి నుంచో వస్తున్నారు. స్థానికంగా కనీస సదుపాయాలు లేకపోవడంతో వారంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పర్యాటకుల ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వం రూ. 35 లక్షల ఎకో టూరిజం నిధులతో కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టింది. పాడేరు నుంచి వంజంగి మేఘాలకొండకు సుమారుగా ఏడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. దాదాపుగా తారురోడ్డు సదుపాయం అందుబాటులో ఉంది. కల్లాల బయలు గ్రామం వరకు ఆటోపై వెళ్లి ఒకటిన్నర కిలోమీటర్ల వరకు కాలి నడకనకొండ వద్దకు చేరుకోవాల్సి ఉంది. రాత్రివేళలో నిర్మానుష్యంగా ఉండే ఈ రోడ్డు వైపు ప్రయాణించాలంటే కొన్ని ఇబ్బందులు ఉండేవి. ఎకో టూరిజం నిధులతో రోడ్డుపక్కన సౌర విద్యుత్తు లైట్లు అమర్చనున్నారు. రాత్రి వేళలో విద్యుత్తు వెలుగుల్లో ప్రకృతి అందాలు పర్యాటకులను మరింత కనువిందు చేయనున్నాయి. సందర్శకుల వినియోగించిన వ్యర్థాలు ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. మరుగుదొడ్లు, స్నానాల గదులతోపాటు వాహనాల నిలిపేందుకు అవసరమైన పార్కింగ్ స్థలాన్ని సైతం కేటాయించనున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి ప్రకృతి అందాలతోపాటు సందర్శకులకు ఆనంద రోప్ వే, ఉద్యాన తోటలు ఏర్పాటుచేస్తే పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడే అవకాశముంటుందని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. అటవీ రేంజ్ అధికారి ప్రేమని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా 15 రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

మౌలిక వసతుల పనులు

కల్లాల్లో శీతాలు

హాలం పట్టి పొలం దున్ని కష్టించిన రైతుల ఇంట పండగ వాతావరణం నెలకొంది. సాగుచేసిన వరి, రాగి, సామ పంటలు చేతికందడంతో రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. కోతలు పూర్తి చేసి, నూర్పులు ముగించి కల్లాల్లో శీతాలు పండుగ నిర్వహిస్తున్నారు. సకాలంలో వర్షాలు పడటంతోపాటు మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా లేకపోవడంతో మండలంలో వరి, రాగి, సామ తదితర పంటలు సాగు చేసిన రైతులకు ఆశించిన దిగుబడులు వచ్చాయి. కిలగాడ, దారెల, పెదగుడ, కిరుమానిపుట్టు, జర్రెల, జడ్డిల, మాకవరం, పనసపుట్టు, జోలాపుట్టు, లక్ష్మీపురం ప్రాంతాల్లో వరి నూర్పులు పూర్తిచేసిన రైతులు కల్లాల్లో ధాన్యం రాసులను పోసి, ధాన్యలక్ష్మికి పూజలు చేసి ఇళ్లకు తరలిస్తున్నారు.
–న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

కిలగాడలో కల్లంలో ధాన్యాన్ని పూజిస్తున్న రైతు

ఒడిశా సరిహద్దుకు రహదారి నిర్మాణం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ దోమలజోరు నుంచి ఒడిశా సరిహద్దు వరకు ఉపాధిహామీ పథకంలో భాగంగా రూ. 1.8 కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయి. రహదారి నిర్మాణం పూర్తయితే అంతర్రాష్ట్ర రహదారిగా మారే అవకాశం ఉంది.
– అరకులోయ, న్యూస్‌టుడే

సాగులో గిరిజనులు.. రికార్డుల్లో అక్రమార్కులు!

ఈనాడు డిజిటల్, పాడేరు: దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాల్లో సాగుచేస్తున్న గిరిజన భూములపై అక్రమార్కుల కన్నుపడింది. అధికారుల అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని.. వారి భూములపై పాగా వేసేందుకు యత్నిస్తున్నారు. రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి రికార్డుల తారుమారు చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్, అల్లూరి జిల్లా అనంతగిరి మండలాల్లో ఈ తరహా ఆక్రమణలు వెలుగు చూస్తున్నాయి. నిగ్గుతేల్చకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారు.

★ అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ, రోలుగుంట, రావికమతం, చీడికాడ, దేవరపల్లి మండలాల పరిధిలో వేల మంది ఆదివాసీలు కొన్నేళ్లుగా భూములు సాగు చేస్తున్నారు. వీరిలో కొందరికి పట్టాలున్నాయి. ఎక్కువ మంది పట్టాలతో సంబంధం లేకుండా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల రీసర్వేలో లోపాలను గుర్తించిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపారు. గిరిజనులకు తెలియకుండా భూముల హక్కుదారుల పేర్లు మార్చేశారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న గిరిపుత్రులు రెవెన్యూ సదస్సుల్లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు.

★ రావికమతం మండలం కవగుంట గ్రామంలో సర్వే నంబరు 61, 62లో 11.62 ఎకరాల గిరిజనుల భూమిని గత ప్రభుత్వంలో రీసర్వే సమయంలో రికార్డుల నుంచి తప్పించారు. వారి స్థానంలో స్థానికేతరులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఓ వీఆర్వోను సస్పెండ్ చేసి అధికారులు విచారణను మమ అనిపించారు. ఇప్పటికీ ఆ భూముల వ్యవహారంలో ఎలాంటి సమగ్ర విచారణ జరగలేదు.

రికార్డులు తారుమారు చేసి..

★ అనంతగిరి మండలంలో నాన్‌షెడ్యూల్డ్ పంచాయతీలు ఐదున్నాయి. గుమ్మకోట, బీంపోలులో అధికంగా ప్రభుత్వ భూములున్నాయి. పేద గిరిజనులకు ప్రభుత్వం వీటిని మంజూరు చేసింది. వారి భూముల్లో లీజుల పేరిట, రికార్డుల్లో తారుమారు చేసి బడాబాబులు, రియల్టర్లు భారీగా వెంచర్లు వేస్తున్నారు.

గొలుగొండ మండలం పాతమల్లంపేట పంచాయతీ గదబపాలెంలో సర్వే నం. 850-1బిలో 13 ఎకరాలు కొంతమంది ఆదివాసీలకు ఉంది. ఈ భూములు హైదరాబాదుకు చెందిన కొంతమంది పేర్లతో నమోదు చేశారు. దీనిపై స్థానిక, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ చర్యల్లేవు.

చర్యలు తీసుకుంటాం..: గొలుగొండ, రావికమతం మండలాల్లోని గిరిజనుల భూములకు సంబంధించిన వివాదాలు మా దృష్టికి వచ్చాయి. క్షేత్రస్థాయి అధికారుల నుంచి సమగ్ర వివరాలు తెప్పించుకుంటాం. నర్సీపట్నం డివిజన్ పరిధిలో రికార్డులు మారిన భూములపై సమగ్ర విచారణ చేయిస్తాం. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటాం.
– రమణ, ఆర్డీవో, నర్సీపట్నం

నిండుజీవితానికి రెండు చుక్కలు

పాడేరు, రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజమే లక్ష్యంగా ఈ నెల 21న చుక్కల మందు వేసే కార్యక్రమం ప్రారంభంకానుంది. జిల్లా వ్యాప్తంగా 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు డీఎంహెచ్‌వో కృష్ణమూర్తినాయక్ చెప్పారు. పీహెచ్‌సీల పరిధిలోని సబ్ సెంటర్లు, గ్రామాల్లో గోడపత్రికలతో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

పల్స్ పోలియోపై అవగాహన కల్పిస్తున్న పీవో స్మరణ్‌రాజ్

✦ ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏడీఎంహెచ్‌వో సరిత, 11 మండలాలకు చెందిన పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. 21న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో 29 సీహెచ్‌సీల్లో ఐదేళ్లలోపు 18,164 మంది చిన్నారులు ఉన్నారని, వీరందరికీ 32,560 డోసులు సిద్ధం చేసినట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు చుక్కల మందు వేయించుకోని పిల్లలకు 22, 23 తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి వేస్తారన్నారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, సంక్షేమం అందరికీ అందించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. విద్యార్థులందరూ అపార్ ఐడీ, ఆబా కార్డులు పొందాలన్నారు. సమావేశంలో వైద్యులు జాన్సన్, ప్రసన్నదత్త, సిబ్బంది మార్గదర్శి, దిలీప్, జ్యోతిరాజు, ప్రసాదరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాలు	: 64
ఐదేళ్లలోపు చిన్నారులు	: 1,29,959
హైరిస్క్ ప్రాంతాలు	: 39
కేంద్రాల ఏర్పాటు	: 2506
డోసులు	: 1.82 లక్షలు
సిబ్బంది	: 10,024
పర్యవేక్షకులు	: 233
ట్రాన్సిట్ పాయింట్లు	: 37
సంచార బృందాలు	: 74
కోల్డ్ చైన్ యూనిట్లు	: 73

వెయ్యి క్యూసెక్కుల నీరు విడుదల

మోతుగూడెం, న్యూస్‌టుడే: డొంకరాయి ప్రధాన ఆనకట్ట నుంచి మంగళవారం వెయ్యి క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రంలో 5, 6 యూనిట్ల ఏర్పాటు పనుల్లో భాగంగా డొంకరాయి, పొల్లూరు కేంద్రాల్లో ఈ నెల 3 నుంచి విద్యుదుత్పత్తి నిలిపివేశారు. ఫలితంగా ఆనకట్ట నీటి మట్టం పెరుగుతోంది. జలాశయం సామర్థ్యం 1037 అడుగులు కాగా.. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు 1035.90 అడుగులకు నీరు చేరింది. సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీరు రాజారావు ఆదేశాల మేరకు 7వ గేటును 0.95 అడుగుల మేర ఎత్తినట్లు డ్యాం ఏఈ శివశంకర్ చెప్పారు. నీటమట్టం సాధారణ స్థాయికి చేరేంత వరకు నీటి విడుదల కొనసాగుతుందన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు అవిశ్రాంత కృషి

సైకిల్ ర్యాలీలో కలెక్టర్ దినేష్‌కుమార్

ర్యాలీలో సైకిళ్లపై కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, డీఎస్పీ సహబాజ్ అహ్మద్

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు యంత్రాంగం అవిశ్రాంతంగా కృషి చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. పాత బస్టాండు కూడలిలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అభ్యుదయం పేరిట చేపట్టిన సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఎస్పీ అమిత్ బర్దార్, డీఎస్పీ షహబాజ్ అహ్మద్‌తో కలిసి ర్యాలీలో సైకిల్ తొక్కారు. పాత బస్టాండు వద్ద ప్రారంభమైన ర్యాలీ తలారిసింగి కూడలి వరకు సాగింది. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. గత రెండేళ్లలో 900 ఎకరాల్లో గంజాయి సాగు చేసే రైతులను ప్రత్యామ్నాయ పంటలు పండించేలా ప్రోత్సహించామన్నారు. ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ.. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్పెషల్ బ్రాంచ్ సీఐ అప్పలనాయుడు, సీఐ దీనబంధు పాల్గొన్నారు.

సిగినాపల్లి క్వారీ ఘటనపై విచారణ

15 మందిపై కేసు

క్వారీని పరిశీలిస్తున్న సీఐ సుధాకర్, ఎస్సై సురేష్

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సిగినాపల్లి రంగురాళ్ల క్వారీ తవ్వకాలపై పోలీసులు విచారణ చేపట్టారు. సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ సిబ్బందితో మంగళవారం తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. తవ్వకాలకు పాల్పడిన గిరిజనులు, ప్రోత్సహించిన వ్యాపారులు మొత్తం 15 మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు. తవ్వకాలు జరగకుండా సిబ్బందితో నిఘా ఏర్పాటు చేశామన్నారు.

తేజోవతికే తెదేపా అరకు పగ్గాలు?

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: అరకు పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా మోజూరు తేజోవతి పేరును అధిష్ఠానం పరిశీలిస్తోంది. విజయనగరం జిల్లా తెర్లాం మండలానికి చెందిన ఈమె 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించారు. కూటమి పొత్తులో భాగంగా జనసేనకు ఇక్కడ సీటు కేటాయించారు. దీంతో జనసేన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమె సేవలను గుర్తించి ఎస్టీ సలహా కమిటీ సభ్యురాలిగా నియమించారు. తాజాగా అరకు పార్లమెంటు తెదేపా అధ్యక్షురాలిగా నియమించేందుకు ఆమె పేరును పార్టీ పరిశీలిస్తోంది.

బోండా గిరిజన జీవన 'చిత్రం'

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: నేటి ఆధునిక యుగంలో కూడా ప్రపంచ దేశాలకు సైతం ప్రత్యేకంగా నిలుస్తుంది బోండా ఆదిమ జాతి గిరి మహిళల జీవన విధానం. నేటికి వారు తమ పూర్వీకుల నుంచి వచ్చిన సంప్రదాయ వస్త్రధారణ, కట్టుబాట్లు తూ.చ. తప్పకుండా పాటిస్తూ ప్రత్యేకంగా నిలుస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమబెంగా, దిల్లీ తదితర ప్రాంతాల నుంచి దాదాపు 35 మంది ఫొటోగ్రాఫర్లు మంగళవారం బోండా గ్రామాన్ని సందర్శించారు. వారంతా అక్కడి బోండా జాతి మహిళలను తమ కెమెరా'ల్లో ఇలా బంధించారు.

20న ముఖ్యమంత్రి చంద్రబాబు రాక

అనకాపల్లి/పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం అనకాపల్లి వస్తున్నారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు అనకాపల్లి వస్తారన్నారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం కార్యకర్తలతో సమావేశమవుతారని వివరించారు.

అభయారణ్యంలో అద్భుత 'వీక్షణం'

జంతువుల చిత్రాలు తీసేందుకు వినియోగించే కెమెరా ట్రాప్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: చెట్టుకు కట్టిన ఈ పెట్టెలో ఓ కెమెరా ఉంది. దీన్ని 'కెమెరా ట్రాప్'గా పిలుస్తారు. అభయారణ్యంలో సంచరించే వన్యప్రాణుల జాడ గుర్తించేందుకు వీటిని వినియోగిస్తారు. బ్యాటరీ సాయంతో సెన్సార్ల ఆధారంగా ఇవి పని చేస్తాయి. అటవీప్రాంతంలో జంతువులు తాగునీటి కోసం వచ్చే ప్రదేశాలను గుర్తించి అక్కడికి దగ్గరగా ఉన్న చెట్లకు వీటిని అమరుస్తారు. పగలు, రాత్రి వేళల్లో అక్కడికి వచ్చే జంతువులు కెమెరా ముందుగా వెళ్తే ఆటోమేటిక్‌గా చిత్రాలు తీస్తాయి. మూడేళ్ల క్రితం నగరంలోని కంబాలకొండ అభయారణ్యంలో సంచరిస్తున్న జంతువులను అటవీశాఖాధికారులు వీటి ద్వారానే గుర్తించారు.

(c) eenadu

ప్రోత్సాహక నిధులు చెల్లించేదెప్పుడు?

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో కాఫీ రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహక బకాయిలు వారి ఖాతాల్లో జమచేయక పోవడం దారుణమని కాఫీ రైతు సంఘం జాతీయ నాయకులు గెమ్మెలి చిన్నబాబు, జిల్లా నాయకులు కె.లక్కు అన్నారు. అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో అరకు కాఫీకి మంచి గుర్తింపు ఉన్నా పండిస్తున్న రైతులకు మాత్రం ప్రభుత్వం బకాయిలు ఏళ్ల తరబడి చెల్లించడం లేదన్నారు. ప్రతిసారి నిధులు విడుదల అవుతున్నా రైతుల ఖాతాల్లో జమ కాలేదన్న సంఘం నాయకులు, ఇవి ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. విడుదలైన నిధులను తక్షణం రైతు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో మరో ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు & భవనాల శాఖ
బహిరంగ ప్రకటన

అల్లూరి సీతారామరాజు జిల్లా (పూర్వపు తూర్పు గోదావరి జిల్లా) నందలి కాకనాడ నుండి ఆకూరు వరకు కి.మీ.0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం వారికి బదలాయింపు చేయటమైనదని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచటమైనది.
G.O. Ms. నెం.69, పర్యావరణం, అడవులు, శాస్త్రీయ & సాంకేతిక (సెక్షన్-II) శాఖ, తేదీ 11.11.2025 ననుసరించి అనుమతి మంజూరు చేయటమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షిప్త సారాంశం
EFS & T డిపార్టుమెంట్ - ఉత్తర్వుల ననుసరించి కాకవాడ నుండి ఆకూరు వరకు కి.మీ. 0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం వారికి బదలాయింపు చేయుటకు ఉత్తర్వులు జారీచేయుట.
పర్యావరణం, అడవులు, శాస్త్రీయ & సాంకేతిక (సెక్షన్-II) శాఖ
జి.ఒ.ఎమ్.ఎస్. నెం. 69 తేదీ: 11-11-2025

ఈ క్రింది అంశాలు గమనించగలరు:
1. From the PCCF & HoFF, Lr.Ref.EFSO2-15034/53/2020-FCASEC-PCCF/FCA-3, తేదీ: 29-06-2023.
2. Govt.Letter.No.1354/sec.II/2023/2128946, తేదీ: 12-07-2023.
3. From GOI, MOEF & CC, IRO, విజయవాడ, ఆన్ లైను ప్రతిపాదన No FP/AP/ROAD/416334/2023 తేదీ: 16.08.2023
4. From the PCCF & HoFF, Lr.Ref.EFS02-15034/53/2020-FCA SEC-PCCF/FCA-3, తేదీ: 01-12-2023.
5. Govt.Letter.No.1354/sec.II/2023/2128946, తేదీ: 24-10-2025
6. From the GOI, MOEF & CC, online no. FP/AP/ROAD/416334/2023 తేదీ:04.11.2025 ప్రతిపాదన.

ఉత్తర్వు:
1. పైన తెలిపిన సూచిక 1 ననుసరించి, కాకనాడ నుండి ఆకూరు వరకు కి.మీ. 0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం వారి పేర్న బదలాయించుట కొరకు ప్రిన్సిపల్ చీఫ్ అటవీ సంరక్షణాధికారి & అటవీదళం ప్రధానాధికారి ఆంధ్రప్రదేశ్ వారు 1980 వన్ (సంరక్షణ ఏవం సంవర్ధన) అధినియం యొక్క 2 (1)విభాగం పరిధిలో ప్రతిపాదన దాఖలు పరచినారు.
2. పై సూచిక 2 ననుసరించి, ప్రిన్సిపల్ చీఫ్ అటవీ సంరక్షణాధికారి & అటవీదళం ప్రధానాధికారి ఆంధ్రప్రదేశ్ వారి ప్రతిపాదన 1980 వన్ (సంరక్షణ ఏవం సంవర్ధన) అధినియం యొక్క 2 (1) విభాగం క్రింద పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారి ప్రాంతీయ కార్యాలయం యొక్క విజయవాడ వద్దనున్న ఉప-కార్యాలయంనకు పంపబడినది.
3. పైన సూచిక లెటరు-3 ననుసరించి, 1980 అటవీ (సంరక్షణ) చట్టం యొక్క 2 విభాగం పరిధిలో కాకవాడ నుండి ఆకూరు వరకు కి.మీ. 0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం వారికి పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారి ప్రాంతీయ కార్యాలయం యొక్క విజయవాడ వద్ద నున్న ఉప-కార్యాలయం ఈ క్రింది షరతులకు లోబడి ఇన్-ప్రిన్సిపల్ అనుమతి ఇవ్వబడినది.
4. పైన 4వ సూచిక ననుసరించి, ప్రిన్సిపల్ చీఫ్ అటవీ సంరక్షణాధికారి & అటవీదళం ప్రధానాధికారి, ఆంధ్రప్రదేశ్ వారు ఇన్-ప్రిన్సిపల్ నందలి షరతులపైన సమ్మతి నివేదిక దాఖలు చేస్తూ మరియు పై ప్రతిపాదన తుది అనుమతి కొరకు పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారి ప్రాంతీయ కార్యాలయం యొక్క విజయవాడ వద్దనున్న ఉప-కార్యాలయం వారిని తదనుగుణంగా అనుమతి అభ్యర్థించటమైనది. పైన తెలిపిన సూచిక 5 ననుసరించి 1980 వన్ (సంరక్షణ ఏవం సంవర్ధన) అధినియం యొక్క 2 (1) విభాగం క్రింద పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారి ప్రాంతీయ కార్యాలయం యొక్క విజయవాడ వద్ద నున్న ఉప-కార్యాలయంనకు తుది అనుమతి కొరకు పంపబడినది.
5. పైన సూచించిన లెటరు 6 ననుసరించి, కాకవాడ నుండి ఆకూరు వరకు కి.మీ. 0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుట కొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి 1980 వన్ (సంరక్షణ ఏవం సంవర్ధన) అధినియం యొక్క 2 (1) విభాగం క్రింద మళ్లింపు చేయుటకు పర్యావరణం, అడవులు & వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారి ప్రాంతీయ కార్యాలయం యొక్క విజయవాడ వద్ద నున్న ఉప-కార్యాలయం నిర్దారిత షరతులు భర్తీ చేయుటకు లోబడి తుది అనుమతి మంజూరు చేయటమైనది.
6. ప్రభుత్వం సదరు ప్రతిపాదనను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం కాకవాడ నుండి ఆకూరు వరకు కి.మీ. 0/0 నుంచి 13/0 వరకు రోడ్డు ఏర్పాటు చేయుటకొరకు రంపచోడవరం డివిజన్‌లోని కాకవాడ PF కంపార్టుమెంట్ నెం.755, వేములకొండ RF కంపార్టుమెంట్ నెం. 416 మరియు ఆకూరు RF కంపార్టుమెంట్ నెం. 385 నందలి 4.73 హెక్టార్ల అటవీ భూమిని కార్యనిర్వాహక ఇంజనీరు (ర&భ), రాజమహేంద్రవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఈ క్రింది షరతులకు లోబడి మంజూరు చేయుటకు ప్రిన్సిపల్ చీఫ్ అటవీ సంరక్షణాధికారి & అటవీదళం ప్రధానాధికారి, ఆంధ్రప్రదేశ్ వారికి అనుమతి ఇవ్వటమైనది.

1. సాధారణ షరతులు:
1.1 చట్టపరమైన అటవీ భూమి స్థితిలో మార్పు ఉండదు.
1.2 CA పథకం క్రింద అటవీయేతర ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, లింగవరం గ్రామం సర్వేనెం. 1 నందలి మొత్తము 5.13 హెక్టార్ల విస్తీర్ణంలో రాష్ట్ర అటవీశాఖ వారు నష్టపరిహార మొక్కల పెంపకం, సంరక్షణ, నిర్వహణను యూజర్ ఏజెన్సీ ఖర్చుపైన చేపట్టాలి. FC నిబంధనలు 2022 పరిధిలో నిర్దేశించిన కాలక్రమం ప్రకారం CA పథకం అమలుచేయాలి.
1.3 కేంద్ర ప్రభుత్వం వారి ముందస్తు అనుమతి లేకుండా గుర్తించిన CA ప్రాంతమును మరియు CA పథకమును మార్చుటకు వీలులేదు.
1.4 CA కొరకు ప్రతిపాదించిన అల్లూరి సీతారామరాజు జిల్లా లింగవరం గ్రామం సర్వేనెం.1 నందు మొత్తం 5.13 హెక్టార్ల విస్తీర్ణం స్టేజ్-II అనుమతి పొందిన మూడు నెలలులోగా RF/PFగా గుర్తింపు కలిగి అటవీశాఖకు బదిలీ చేయబడుతుంది. 1927 భారతీయ అటవీ చట్టం యొక్క సెక్షన్ 4 లేదా సెక్షన్ 29 క్రింద లేదా రాష్ట్ర అటవీ చట్టం సంబంధిత సెక్షన్ క్రింద అటవీయేతర భూమిగా ప్రకటించిన ఒరిజినల్ నోటిఫికేషన్ [illegible]

[illegible]

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి పేర్న జారీ చేయబడిన ఉత్తర్వు)
కాంతిలాల్ దండే, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి

పిల్లలు పుష్టిగా.. ఆరోగ్యం చక్కగా

నక్కపల్లి, న్యూస్‌టుడే

చిన్నారులకు ఆటపాటలు, పోషకాహార భోజనం అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలు వస్తున్నాయి. జిల్లాలో ఏడాది కాలంలో వారి ఆరోగ్యం విషయంలో గణనీయమైన మార్పులు కనిపిస్తుండటం అధికార యంత్రాంగానికి టానిక్‌లా మారింది.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వేలాది మంది చిన్నారులకు పోషకాహారం అందుతోంది. నేరుగా కేంద్రాలకు వచ్చి తినేవారు కొందరుంటే, టేక్ హోం రేషన్ ద్వారా ఇళ్లకు తీసుకెళ్లేవారు మరికొందరుంటున్నారు. ఏళ్ల తరబడి చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం ఇస్తున్నా అనుకున్నస్థాయిలో ఫలితాలు కనిపించకపోగా, ఇప్పుడిప్పుడే సానుకూల మార్పులు వస్తున్నాయి.

ఏడాదిన్నరలో జిల్లాలో వయసుకు తగిన ఎత్తు లోపం తగ్గుదల 3.67 శాతం, వయసుకు తగిన బరువు లోపం తగ్గుదల 1.66 శాతం ఉండగా, బరువుకు తగిన ఎత్తు స్థిరంగా ఉంది.

ఎత్తు, బరువు లోపాల తగ్గుముఖం

» కేంద్రాల్లో చిన్నారులకు రోజూ ఉదయం తొమ్మిదిన్నరకు కోడిగుడ్డు ఇస్తారు. 11 గంటలకు 100 మి.లీ. పాలు తాగిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్దేశించిన మెనూ ప్రకారం పప్పు కూరగాయ, పులిహోర, ఆకుకూర పప్పు, కూరగాయలతో సాంబారు, కూరగాయలతో బిరియానీ, పప్పు ఇలా ప్రతిరోజూ వీటిలో ఏదో ఒకటి ఉంటుంది. ఆటపాటలతో కూడిన బోధనా జరుగుతుంది.

» గతంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం, తల్లిదండ్రుల్లో అవగాహన లోపం వంటి కారణాలతో పిల్లల్లో వయసుకు తగిన బరువు, ఎత్తు లేకపోవడం, ఎత్తుకు తగిన బరువు లేకపోవడం వంటి సమస్యలు వెంటాడేవి.

చిన్నారుల సమాచారం	
అంగన్‌వాడీ కేంద్రాలు	1908
ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు	39,367
మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు	30,309



చిన్నారి ఎత్తు కొలుస్తున్న సిబ్బంది

★ ప్రస్తుతం చాలాచోట్ల సొంత భవనాలు ఉండటంతో నిర్వహణ మెరుగవుతోంది. ఆరోగ్యంపై తల్లి దండ్రుల్లో అవగాహన పెరగడంతోపాటు ప్రభుత్వ చర్యలతో కేంద్రాలపై సిబ్బంది పర్యవేక్షణ పెరిగింది. దీనికితోడు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, తల్లి దండ్రులతో మాట్లాడి పిల్లలను కేంద్రాలకు పంపించి, పోషకాహారం తీసుకునేలా చూడటం కలిసొచ్చింది.

» మరింత కృషి: ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం.. ముఖ్యంగా అంగన్‌వాడీల్లో ఇస్తున్న పోషకాహారంతో కలిగే లాభాలను వివరిస్తూ అన్ని రకాల ప్రచారాలు చేస్తున్నాం. దీనికి తోడు తల్లులతో మాట్లాడి ఇళ్ల వద్ద కూడా పోషకాహారం అందించేలా చూస్తున్నాం. ఇవన్నీ సత్ఫలితాలిచ్చాయి. ఇదే స్ఫూర్తితో లోపాలు మరింత తగ్గించేందుకు కృషి చేస్తాం. – ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి

సరైన పత్రాల్లేకుండా రోడ్డెక్కొద్దు

ఎటపాక, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు సరైన పత్రాలు లేకుండా వాహనాలతో రోడ్డుపైకి రావద్దని సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు సూచించారు. పోలీసు స్టేషన్‌లో మండల పరిధిలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకున్నా, మద్యం మత్తులో వాహనాలను నడిపినా, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి రవాణాకు సంబంధించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ కన్నపరాజు, ఎస్సై అప్పలరాజు

బయోగ్యాస్‌తో బహుళ ప్రయోజనాలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: బయోగ్యాస్‌తో బహుళ ప్రయోజనాలు సమకూరతాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ గంగాగ్నిరావు పేర్కొన్నారు. పాయకరావుపేట స్పెసెస్ డిగ్రీ కళాశాలలో బయోగ్యాస్ తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాల నుంచి పర్యావరణానికి హాని కలిగించకుండా గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. డెయిరీ, ఫార్మా, వ్యవసాయ వ్యర్థాలను వినియోగించి విద్యుత్, సేంద్రియ ఎరువు, వాహనాలకు ఇంధనం సిద్ధం చేయవచ్చన్నారు. దీనిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.వి.కె.నరసింహారావు, ఛైర్మన్ డాక్టర్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణారెడ్డి, శాస్త్రవేత్త నగేష్‌కుమార్ పాల్గొన్నారు.

మ్యుటేషన్లు త్వరితగతిన పూర్తి చేయండి

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో భూముల రీసర్వే, మ్యుటేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ అధికారులను ఆదేశించారు. జనవరిలో గ్రామ సభలు ప్రారంభమయ్యేలోగా రీసర్వే పూర్తికావాలని స్పష్టం చేశారు. కలెక్టరేట్ నుంచి రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు, గ్రామ రెవెన్యూ, సర్వే, పౌరసరఫరాల శాఖ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రభుత్వ భూములు, డీపట్టా భూములను పరిశీలించి వివరాలను వెబ్ ల్యాండ్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. భూసంబంధ ఫిర్యాదులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. డీఆర్వో అంబేడ్కర్, ప్రత్యేక ఉపకలెక్టర్ లోకేశ్వరరావు, ఏడీ దేవేంద్రుడు, పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి జేసీ శ్రీపూజ, ఇన్‌ఛార్జి ఆర్డీవో లోకేశ్వరరావు, డీఆర్వో అంబేడ్కర్, సర్వే ఏడీ దేవేంద్రుడు

ఐటీఐ ప్రిన్సిపల్‌గా రామ్మోహన్‌రావు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్‌గా వై.రామ్మోహన్‌రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళంలోని డీఎల్‌టీసీలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా ట్రైనింగ్ ఆఫీసర్ రమణ విధులు నిర్వహించారు. ఐటీఐ సిబ్బంది రమణ, నానిబాబు, రాంప్రసాద్, విద్యాసాగర్, దొర, ఆనంద్ పుష్పగుచ్ఛం ఇచ్చి సాదర స్వాగతం పలికారు.

ఇలా వదిలేస్తే ఎలా?

గిరిజన గ్రామాల్లో అభివృద్ధి, మరమ్మతు పనులు పక్కాగా చేయకపోవడంతో స్థానికులతోపాటు వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రజలకు రక్షిత తాగునీరు అందించేందుకు కుట్రవాడలో సత్యసాయి రక్షిత నీటి పథకం గతంలో ఏర్పాటైంది. పాములేరు వాగు నీటిని శుద్ధి చేసి 125 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. నాడు ఏర్పాటు చేసిన పైపులైన్లు తరచూ మరమ్మతుకు గురవుతున్నాయి. మారేడుమిల్లిలో శివాలయం సమీపంలోని వంతెన వద్ద దెబ్బతిన్న పైపులైనుకు తాగునీటి పథకం సిబ్బంది ఇటీవల మరమ్మతు చేశారు. పగిలిన పైపులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు. ఈ పనులు చేసేందుకు తవ్విన గోతులను సరిగా పూడ్చకుండా రోడ్డు పక్కన మట్టిని అలాగే వదిలేశారు. ఈ రహదారిలో రేయింబవళ్లు వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. వంతెన వద్ద రహదారి సగం వరకు మట్టి కుప్ప ఉండటం, పక్కనే పెద్ద గోతులు ఉండటంతో రాత్రి సమయాల్లో వాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యే ఆస్కారముంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

పూడ్చకుండా వదిలేసిన గొయ్యి

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర విద్యాశాఖ, భారతీయ విజ్ఞాన మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా నిర్వహించిన కౌశల్-25 సైన్స్ క్విజ్ జిల్లా స్థాయి పోటీల్లో అల్లూరి జిల్లా విద్యార్థులు విజయం సాధించి ఈనెల 27న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు అల్లూరి జిల్లా సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త స్వామినాయుడు తెలిపారు. మంగళవారం జిల్లాస్థాయి విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విజేతలకు నగదు బహుమతి, జ్ఞాపికలు అందించారు. జిల్లా కౌశల్ జిల్లా సమన్వయకర్త పి.రమణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి కె.జె.రామారావు, తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు ఇస్తున్న స్వామినాయుడు, నాగేశ్వరరావు

3,300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ఇప్పటివరకు 303 మంది రైతుల నుంచి 3,300 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్‌బాబు మంగళవారం చెప్పారు. రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.6.99 లక్షలు జమ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 48 కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ఏడాది 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం విక్రయాలకు సంబంధించి ఇబ్బందులుంటే 6302539245 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు.

సద్వినియోగం చేసుకోండి

దేవీపట్నం, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖాధికారి వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. డి.ఎన్.పాలెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో సమావేశమయ్యారు. వరి కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రాయితీపై విత్తనాలు, ఎరువులు, పంటల బీమా పథకాలపై అవగాహన కల్పించారు.

డి.ఎన్.పాలెంలో అపరాల పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

బెల్లం గవ్వలు మిషన్‌తో చేసేయొచ్చు!

నోరూరించే ఆరోగ్యకరమైన చిన్న చిన్న బెల్లం గవ్వలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వీటిపై చేసిన పరిశోధనలు సానుకూల ఫలితాలు ఇచ్చాయి. బెల్లంతో గవ్వలతోపాటు జంతికలు వంటి వివిధ తినుబండారాలను తయారీ చేసే యంత్రాన్ని ఇటలీ నుంచి రప్పించారు. దీని పనితీరును శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ యంత్రం ఖరీదు రూ.పది లక్షలు. దీనితో ఆరు రకాల తినుబండారాలు తయారు చేయవచ్చని ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు పి.వి.కె.జగన్నాథరావు, ఇంజినీరింగ్ శాస్త్రవేత్త పి.శ్రీదేవి 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

గవ్వలు తయారీ చేసే యంత్రం

★ ప్రస్తుతం మార్కెట్‌లో బెల్లంతో తయారీ చేసిన గవ్వల్లో రసాయనాలతో చేసిన బెల్లం, మైదాపిండి ఉపయోగిస్తున్నారు. వీటిలో పిండిపదార్థాలు ఎక్కువ. దీనివల్ల వేగంగా గ్లూకోజ్ రక్తంలో చేరుతుందని శాస్త్రవేత్త జగన్నాథరావు తెలిపారు. అందువల్ల వీటిని మధుమేహం ఉన్నవారు వీటిని తినడానికి ఇష్టపడటం లేదు. అందుకే గోధుమ పిండి, సేంద్రియ బెల్లంతో వీటిని తయారీ చేస్తున్నారు.

★ మిషన్‌తో తయారీకి కేజీ గోధుమ పిండి, అరకేజీ గోధుమ రవ్వ, 300 గ్రాముల సేంద్రియ బెల్లం పొడరు, కాస్త ఉప్పు, నెయ్యి ఉపయోగించాలి. కేజీ పిండికి పావు లీటరు నీరు కలపాలి. గంటకు 20 నుంచి 25 కేజీల గవ్వలు ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

- న్యూస్‌టుడే, అనకాపల్లి

పలువురు ఎస్సైలకు స్థానచలనం

అరకులోయ, చింతపల్లి, మోతుగూడెం, న్యూస్‌టుడే: జిల్లాలో పలువురు ఎస్సైలకు స్థానచలనం కలిగింది. పాడేరు ఎస్సై ఎల్.సురేష్‌ను డుంబ్రిగుడకు, డుంబ్రిగుడ ఎస్సై పాపినాయుడును పాడేరు మార్చారు. హుకుంపేటకు దుర్గాప్రసాద్, ముంచంగిపుట్టుకు నాని, జి.మాడుగులకు సాయిరాం పడాల్, ఎ.అన్నవరానికి కొత్తా సాయిరాం, మంపకు సీదరి శ్రీనివాస్, పెదబయలుకు వెంకటేష్, అనంతగిరికి శంకరరావు, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా సూర్యనారాయణను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. చింతపల్లి ఎస్సైగా జి.వీరబాబు నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వెంకటేశ్వరరావు శ్రీకాకుళం బదిలీ చేశారు. చింతూరు డివిజన్‌లోని మోతుగూడెం, డొంకరాయి ఎస్సైలు ఎస్కే సాధిక్, ఎస్.వెంకయ్య బదిలీయ్యారు. వీరి స్థానంలో మోతుగూడెం స్టేషన్‌కు అబ్దుల్ నాసిర్ హుస్సేన్, డొంకరాయికి చరణ్‌నాయక్ రానున్నారు. డొంకరాయి ఎస్సై వెంకయ్యను స్పెషల్ బ్రాంచ్‌కు, మోతుగూడెం ఎస్సై సాధిక్‌ను క్రైమ్ బ్రాంచ్‌కు పంపారు. ఎటపాక, చింతూరు స్టేషన్లో శిక్షణ ఎస్సైలుగా విధులు నిర్వహించిన హుస్సేన్, చరణ్ నాయక్‌కు ఇక్కడ పోస్టింగ్ ఇచ్చారు.

405 కేజీల గంజాయి స్వాధీనం

వ్యాను వదిలి స్మగ్లర్ల పరారీ

నిందితులతో కృష్ణదేవిపేట పోలీసులు

గోకవరం, న్యూస్‌టుడే: రూ.కోట్లు విలువ చేసే గంజాయిని అటవీ ప్రాంతం సమీపంలో వదిలి స్మగ్లర్లు పరారైన సంఘటన మంగళవారం తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో చోటుచేసుకుంది. అల్లూరి జిల్లా గంగవరం మండలం పిడతమామిడి అటవీ బీట్ అధికారి రమణ వివరాల ప్రకారం.. ఏజెన్సీ ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతానికి ఓ వాహనంలో కొందరు గంజాయిని తరలిస్తున్నారు. సందేహం వచ్చిన రమణ వెంబడించారు. దీంతో దుండగులు గోకవరం మండలంల కామరాజుపేట శివారున వాహనాన్ని వదిలి పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి చుట్టుపక్కల నిందితుల ఆచూకీ కోసం వెతికారు. జాడ కనిపించలేదు. వాహనంతో పాటు అందులో 22 బస్తాల్లో 405.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2.02 కోట్లు ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు. పట్టుబడిన వ్యాను ఒడిశాకు చెందినదిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

21 కేజీలతో నలుగురి అరెస్టు

కృష్ణదేవిపేట: మన్యం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తున్న నలుగుర్ని కృష్ణదేవిపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రిషికేశ్వరరావు కథనం ప్రకారం.. పాతకృష్ణదేవిపేట చెరకు కాటా వద్ద మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. రెండు బైకులపై వస్తున్న నలుగురిని ఆపి తనిఖీ చేయగా 21 కేజీల గంజాయి లభ్యమైంది. అల్లూరి జిల్లాకు చెందిన వంతల బాబూరావు, పాంగి సత్తిబాబు, తమిళనాడుకు చెందిన సుంతరి, సెల్వేరును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు. మూడు సెల్‌ఫోన్లు, రూ.4,520 స్వాధీనం చేసుకున్నారు.

20న జడ్పీ స్థాయీ కమిటీ సమావేశాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు స్థాయీ కమిటీ సమావేశాలు ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ నారాయణమూర్తి తెలిపారు. జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు సమావేశాలు ప్రారంభమవుతాయన్నారు. అధికారులంతా హాజరవ్వాలని సూచించారు.

ఫిబ్రవరిలో గీతం దూరవిద్య పరీక్షలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీకి అనుబంధంగా ఉన్న సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) ఆధ్వర్యంలో దూరవిద్య కోర్సులు అభ్యసిస్తున్న వారికి 2026 ఫిబ్రవరి 9వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్ వివరాలు వెల్లడించారు. ఆలస్య రుసుం లేకుండా జనవరి 5వ తేదీలోగా ఫీజు చెల్లించి పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు cdlgi-tam.edu వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

నిలువ నీడ లేదాయే...

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలోని లబ్బూరు కూడలిలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కూడలిలోని చెట్టు కింద విశ్రాంతి పొందుతున్నారు. బుంగాపుట్టు, లక్ష్మీపురం, బరడ, జప్పారు, జోలాపుట్టు, మాకవరం, దోడిపుట్టు, వనుగుమ్మ, రంగబయలు పంచాయతీలకు చెందిన గ్రామాలను కలుపుతూ లబ్బూరులో నాలుగు రోడ్ల కూడలి ఉంది. ఆ పంచాయతీల పరిధిలోని గ్రామాల గిరిజనులు ప్రయాణాలు సాగించేందుకు ఈ కూడలి వద్ద ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి రాకపోకలు సాగిస్తున్నారు. లబ్బూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఏకలవ్య, గిరిజన సంక్షేమ, గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు వచ్చే ఉద్యోగులు ఈ కూడలి వద్దే వాహనాలను ఆశ్రయిస్తుంటారు. ఇక్కడ షెల్టర్ లేక పోవటంతో చలి, గాలి, వాన, ఎండలకు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు షెల్టర్ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

బస్‌షెల్టర్ లేని లబ్బూరు కూడలి

మళ్లీ పెరుగుతున్న గోదావరి

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ ఆలయం వద్ద గోదావరి నీటి మట్టం మళ్లీ పెరుగుతోంది. పోలవరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రానికి అడుగు మేర నీటి మట్టం పెరిగింది. ఆలయం మండపం వరకు నీరు చేరింది. దండంగి, డి.రావిలంక, నాగలపల్లి, పి.గొందూరు ప్రాంతాల్లో రహదారిపై వరద కొనసాగుతుండటంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. అమ్మవారి ఆలయం నుంచి ఒక బోటులో పర్యాటకులు పాపికొండల సందర్శనకు వెళ్లారని కంట్రోల్ రూం అధికారులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి మాస్టర్ ప్లాన్

కోటవురట్ల, న్యూస్‌టుడే: సమస్యలు తెలుసుకుని, అభివృద్ధి పనుల మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు పల్లె, గిరిజన గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఐఐటీ ఖరగ్‌పూర్ అధికారుల బృందం సభ్యులు తెలిపారు. కోటవురట్లలో మంగళవారం పర్యటించిన వారు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులను కలిశారు. బృంద సభ్యుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌరవ్‌దాస్ మహాపాత్ర మాట్లాడుతూ తొలివిడతగా ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్లు వేసిందన్నారు. తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేసిందన్నారు. ఇంకా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, రెండోవిడతలో అభివృద్ధి పనులు చేయడానికి మాస్టర్ ప్లాన్ తయారీకి పర్యటిస్తున్నామన్నారు. ఉమ్మడి విశాఖలోని పలు గిరిజన గ్రామాల్లో, సీసీ రోడ్ల కొరత, సెల్‌ఫోన్ నెట్‌వర్క్ లేకపోవడం, తాగునీటి సమస్యలు గుర్తించామన్నారు. సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురికి తీవ్ర గాయాలు

మారేడుమిల్లి, డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మంగళవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. మారేడుమిల్లి మండలం దేవరపల్లి సమీపంలో ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో రంపచోడవరం మండలం చెరువుపాలెంకు చెందిన లచ్చిరెడ్డి, లోవకేశ్వరి, బాలురెడ్డి, అనపర్తికి చెందిన రాము గాయపడ్డారు. వీరిని 108 అంబులెన్సులో రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. డుంబ్రిగుడ మండలం పంతలచింత సమీపంలో జాతీయ రహదారి మలుపులో బైకును కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో హుకుంపేట మండలం రంగశీల పంచాయతీ ఇరుకువలసకు చెందిన కొర్రా మధు తీవ్రంగా గాయపడ్డారు. అతడ్ని 108 అంబులెన్స్‌లో అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి, అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

క్షతగాత్రుడు మధును ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	విత్‌స్కిన్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

JOBS
HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గుగ్గుడులో ఉచిత వైద్య శిబిరం

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ మండలం బస్కి పంచాయతీ గుగ్గుడ గ్రామంలో గిరిజన సంఘం ప్రజారోగ్య వేదిక, విశాఖ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఈసీజీ, బీపీ, సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. నెల్లూరు ప్రజావైద్యశాల వైద్యులు కామేశ్వరరావు, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు భాగ్యరాజు, రిషి, సమన్వయకర్త వి.కిరణ్, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్యుడు రాజు, గిరిజన సంఘం నాయకులు దశరథ్, రామారావు తదితరులు సేవలందించారు.

పోరాటాలతోనే కార్మిక హక్కుల రక్షణ

పాడేరు, న్యూస్‌టుడే: ఐక్య పోరాటాల ద్వారానే కార్మికులు తమ చట్టాలను కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను అగాధంలోకి నెట్టేలా చేశాయన్నారు. దీన్ని కార్మిక వర్గం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, పారిశుద్ధ్య కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా సహాయ కార్యదర్శి సుందరరావు తదితరులు

పుట్టిన రోజున పది మొక్కలు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: పుట్టిన రోజున పది మొక్కలు నాటుదామని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భరత్ కుమార్ నాయక్ అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం అధికారి నాగరాజు పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

డివిజన్‌లో సత్తా చాటిన చింతూరు

రంపచోడవరం, న్యూస్‌టుడే: మునురు మిల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మూడు రోజులుగా జరుగుతున్న డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు సోమవారంతో ముగిశాయి. మహిళలకు త్రోబాల్, పురుషులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. త్రోబాల్‌లో చింతూరు ప్రథమ, రంపచోడవరం ద్వితీయ స్థానంలో నిలిచాయి. క్రికెట్‌లో చింతూరు జట్టు విన్నర్స్‌గా, రంపచోడవరం జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. వీరంతా ఈ నెల 20 నుంచి 22 వరకు పాడేరులో జరిగే జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో శ్రీనివాసరావు చెప్పారు. విజేతలను ప్రధానోపాధ్యాయుడు బాలరాజు, వార్డెన్ విజయరాజారావుతో కలిసి షీల్డులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఎస్‌వోపీఏ జిల్లా కార్యదర్శి భవాని, సమన్వయకర్త రవి, వ్యాయామ ఉపాధ్యాయులు సుదర్శనరావు, ధర్మరాజు, కృష్ణారావు, బాపన్నదొర పాల్గొన్నారు.

క్రికెట్ విన్నర్స్‌గా నిలిచిన ఉపాధ్యాయుల జట్టు

త్రోబాల్ విన్నర్స్‌గా నిలిచిన ఉపాధ్యాయినులు

ప్రైవేటు బస్సుల ఇష్టారాజ్యం

కిక్కిరిసిన ప్రయాణికులతో రాకపోకలు

కొరవడిన తనిఖీలు.. యంత్రాంగం ఉదాసీనత

చింతూరు, న్యూస్‌టుడే: ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడకు నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రెండు రాష్ట్రాల నుంచి ప్రైవేటు బస్సులు సుమారు 20కిపైగా వీరిని చేరవేస్తుంటాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి, ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లా నుంచి బయలుదేరే బస్సులు చింతూరు డివిజన్ సరిహద్దు మీదుగానే వెళ్తుంటాయి. ఏపీ సరిహద్దులోని చిడుమూరు, కల్లేరు గ్రామాల్లో ఈ రెండు రాష్ట్రాల బస్సులను నిలుపుతుంటారు. స్లీపర్, సాధారణ బస్సులను నడిపే ఆ రాష్ట్రాలకు చెందిన నిర్వాహకులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. మారేడుమిల్లి - చింతూరు ఘాట్ రోడ్డులో ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. చింతూరు పోలీసు స్టేషన్ మీదుగా వెళ్తున్న ప్రైవేటు బస్సులను నిరంతరం తనిఖీ చేస్తున్నారు. ఒడిశా నుంచి విజయవాడ వెళ్లే బస్సులో సుమారు వంద మంది ప్రయాణికులు ఉండటంతో రెండు రోజుల కిందట బస్సు సీజ్ చేసిన విషయం తెలిసిందే.

ఒడిశా సరిహద్దులో నిలిపిన బస్సులు

నియంత్రణ లేకపోవడంతో..

రవాణా శాఖ గతంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీకి ఏర్పాటు చేసిన కేంద్రాలను కేంద్రం నిషేధించడంతో గత ప్రభుత్వ హయాంలో తొలగించారు. అప్పట్నుంచి జాతీయ రహదారులపై వాహనాల తనిఖీలు పూర్తిస్థాయిలో జరగడం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాల రికార్డులు, పర్మిట్లను పరిశీలన చేయలేని పరిస్థితి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఏపీ, తెలంగాణకు వెళ్లే ప్రైవేటు బస్సులు ఆపరేటర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ఇష్టారాజ్యంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదాల నివారణకు ఇతర రాష్ట్రాల బస్సులపై నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

కాఫీ హబ్‌లతో ఆర్థికాభివృద్ధి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాఫీ హబ్‌లు దోహదపడతాయని ఎంపీపీ అనూషాదేవి చెప్పారు. వెలుగు ఆధ్వర్యంలో సంతబయలు వద్ద ఏర్పాటైన వన్‌ధన్ వికాస్ కేంద్రాన్ని జడ్పీటీసీ సభ్యుడు బాలయ్యతో కలిసి మంగళవారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా పది చోట్ల కాఫీ హబ్‌లు ఏర్పాటు కానున్నాయన్నారు. ఇవి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడుస్తాయన్నారు. కాఫీ, మిరియాలు, పసుపు, చిరుధాన్యాలు కొనుగోలు చేసి ప్యాకింగ్ చేసి విక్రయించడం ద్వారా ఆదాయం వస్తుందన్నారు. ఒక్కో కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేస్తోందని చెప్పారు. లబ్బంగిలోనూ కేంద్రం ప్రారంభమైందని, సమగిరి, గొందిపాకలు గ్రామాల్లో భవనాల నిర్మాణం జరుగుతోందన్నారు. ఏపీఎం శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, కూటమి నాయకులు పూర్ణచంద్రరావు, ఆనంద్, చిన్న పాల్గొన్నారు.

కాఫీ హబ్ ప్రారంభించిన ఎంపీపీ అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య

నిమ్మలపాలెంలో వన్‌ధన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి నాగులమ్మ, తెదేపా నాయకుడు నాగేంద్ర

వన్‌ధన్ కేంద్రాలతో మహిళలకు ఉపాధి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: వన్‌ధన్ కేంద్రాలతో మహిళలకు మెరుగైన ఉపాధి లభిస్తుందని సంతరి సర్పంచి నాగులమ్మ అన్నారు. నిమ్మలపాలెంలో వన్‌ధన్ వికాస కేంద్రాన్ని మంగళవారం తెదేపా మండల మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి నాగేంద్రతో కలిసి ఆమె ప్రారంభించారు. వికాస కేంద్రంలో మహిళలకు చేతి వృత్తి పనుల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు ఉపాధి కల్పించేందుకు వీలవుతుందన్నారు. ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెలుగు సీసీ సన్యాసమ్మ, ఎవీఎం ఆనందరావు, పెసా కమిటీ సభ్యులు సుబ్బన్న, మురళీకృష్ణ పాల్గొన్నారు.

పంచాయతీల పునర్విభజనతో గ్రామాల అభివృద్ధి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధికి పంచాయతీల పునర్విభజన దోహదపడుతుందని రింతాడ సర్పంచి లక్ష్మి చెప్పారు. స్థానిక సచివాలయంలో మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పాలనా సౌలభ్యం కోసం పంచాయతీల పునర్విభజనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. రింతాడ పంచాయతీని రెండుగా విభజించేందుకు తీర్మానం చేశారు. ఉప సర్పంచి సోమేష్‌కుమార్, కార్యదర్శి అరుణ్‌కుమార్, వీఆర్వో కృష్ణారావు, పెసా సభ్యులు భీమేశ్వరరావు, ఇమ్మానుయేల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరభన్నదొర, నాయకులు రంగారావు, సంజీవరావు, బాలరాజు, సత్తిబాబు, చిరంజీవి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎంపీడీవో విజయదత్తుకు వినతిపత్రం ఇస్తున్న మధు తదితరులు

రింతాడ గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులు

పంచాయతీ భవనం నిర్మించాలని వినతి

ఎటపాక: లక్ష్మీపురంలో పంచాయతీ భవనం నిర్మించాలని కోరుతూ ఎంపీడీవో విజయదత్తుకు తెదేపా నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న భవనం ఇరుకుగా ఉందని, అందులోనే సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాంగోపాలపురం పంచాయతీ ప్రజలకూ ఇదే సచివాలయం కావడంతో పనుల నిమిత్తం వారంతా ఇక్కడికే వస్తున్నారన్నారు. భవన నిర్మాణంతో రెండు పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. నాయకులు మధు, రమేష్, దిలీప్, లక్ష్మయ్య, ఎర్రయ్య, రాజు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

భవనం ఇలా... సేవలు అందేదెలా

రైతులకు అవసరమైన సేవలన్నీ సకాలంలో, సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన రైతు సేవా కేంద్రాల భవనాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. రూ.లక్షలు ఖర్చుతో చేపట్టిన భవన నిర్మాణాలు ఏళ్లు గడుస్తున్నా.. అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. జోలాపుట్టు పంచాయతీ బొంద్రుగుడ గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో రైతుసేవా కేంద్రం భవన నిర్మాణాన్ని చేపట్టారు. మూడేళ్లు గడుస్తున్నా ఇది పూర్తి కాలేదు. దీంతో చుట్టూ తుప్పలు పెరిగి నిరుపయోగంగా దర్శనమిస్తోంది. రైతు సేవా కేంద్రం అందుబాటులోకి రాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. భవన నిర్మాణం పూర్తి చేయాలని, రైతు సేవా కేంద్రం వినియోగంలోనికి తేవాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

బొంద్రుగుడలో పొదల మధ్యలో రైతు సేవా కేంద్రం

జలవిహారిలో అపరిశుభ్రత

పర్యాటక ప్రాంతాల్లో స్వచ్ఛత పాటించాలనే నిబంధన అటకెక్కుతోంది. ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలవిహారిలో రోజువారీగా పరిసరాలు శుభ్రం చేస్తూ చెత్త బుట్టల్లో వేస్తున్నారు. ఈ బుట్టలు నిండిపోయినా వీటి నుంచి చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించడంలేదు. దీంతో ఇవి నిండిపోయి దుర్వాసన వెలువడుతోంది. పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. అధికారులు స్పందించి చాపరాయి స్వచ్ఛంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

నిరుపయోగంగా రక్షిత నీటి పథకం

ఆంధ్రా - ఒడిశా సరిహద్దు పంచాయతీ జామిగుడలో రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన రక్షిత మంచి నీటి పథకం మూణ్నాళ్ల ముచ్చటగా మారింది. నిర్మించిన కొద్ది రోజులకే నీటి పథకం మూలకు చేరిందని గ్రామస్థులు తెలిపారు. దీంతో తాగునీటికి గెడ్డలు ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. ఈ పథకాన్ని బాగు చేయలేదన్నారు. దీంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. – న్యూస్‌టుడే, పెదబయలు గ్రామీణం

జామిగుడలో నిరుపయోగంగా రక్షిత నీటి పథకం

రాళ్ల దారిలో అవస్థల ప్రయాణం

మాడగడ పంచాయతీ లోతేరు నుంచి డాబుగుడ వరకు రహదారిపై రాళ్లు తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి పనులు చేపట్టిన గుత్తేదారు కంకరపర్చి వదిలేశారు. దీంతో ఈ మార్గం రాళ్లతేలి వాహనదారులకు అవస్థలు కలిగిస్తోంది. రాళ్లతేలిన రహదారిని బీటీగా మార్చి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అరకులోయ

రాళ్లు తేలిన డాబుగుడ రహదారి

సమస్యల పరిష్కారమే అజెండా

అనంతగిరి, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే అజెండాగా నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని ఆర్టీసీ రీజనల్ ఛైర్మన్ దొన్నుదొర సూచించారు. చిలకలగెడ్డలో తెదేపా కార్యకర్తలతో మంగళవారం సమావేశమయ్యారు. వైకాపా ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతులు కొరవడ్డాయని, సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ లక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, శ్యామ్, భీమరాజు, శంకర్‌రావు, సందీప్, జమన్నదొర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దొన్నుదొర తదితరులు

ఇంద్రకీలాద్రికి భవానీల పయనం

వై.రామవరం, న్యూస్‌టుడే: దుర్గాదేవి భక్తులు 41 రోజుల భవానీ దీక్ష పూర్తి చేసుకుని మంగళవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు. స్థానిక ఆలయంలో పూజలు చేసి ఇరుముడులు కట్టుకున్నారు. కుటుంబ సభ్యులు పొలిమేర వరకు వెంటరాగా అక్కడి నుంచి వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

విజయవాడ బయలుదేరిన భవానీలు

21న హిందూ సమ్మేళనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తాజంగి సమీపంలోని బంతిబయలు గ్రామంలో ఈ నెల 21 హిందూ సమ్మేళనం జరగనుంది. హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతోపాటు జాతీయ భావనను పెంపొందించేందుకు ఈ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రముఖ్ గెమ్మెల మోహన్‌రావు మంగళవారం చెప్పారు.

ఖోఖో పోల్స్‌కు టేకు చెట్టు నరికివేత

ఎటపాక, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆశ్రమ పాలిటెక్నిక్ కళాశాలలో ఖోఖో పోల్స్ ఏర్పాటుకు విద్యార్థులు టేకు చెట్టును నరకడం, అటవీ శాఖ అధికారులు జరిమానా విధించడం ఆలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో అటవీ శాఖకు చెందిన టేకు చెట్లు ఉన్నాయి. ఇటీవల కొందరు విద్యార్థులు ఖోఖో కోర్టు ఏర్పాటు చేసి పోల్స్ కోసం టేకు చెట్టును నరికారు. అనుమతి లేకుండా చెట్టును నరకడాన్ని సీరియస్‌గా తీసుకున్న అటవీ శాఖ అధికారులు రూ.3,350 జరిమానా విధించారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపల్ రామసత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులకు అవగాహన లేక ఈ నెల 12న టేకు చెట్టును నరికారన్నారు. అటవీ శాఖ అధికారులకు అదే రోజు ఫైన్ చెల్లించినట్లు పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నరికేసిన టేకు చెట్టు

విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం

పాడేరు, న్యూస్‌టుడే: విద్యార్థుల సమస్యలపై అఖిల భారత విద్యార్థి పరిషత్తు రాజీలేని పోరాటం చేస్తోందని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ తిరుపల్లి యోగి చెప్పారు. ఈ నెల 21 నుంచి ఒంగోలులో జరగనున్న రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఐటీడీఏ గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు పరిమళతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. కృష్ణమూర్తి, సాగర్, చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికల ఆవిష్కరణలో డీడీ పరిమళ, ఏబీవీపీ నాయకులు

డంపింగ్ యార్డు తరలింపునకు ఆదేశం

రంపచోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను జనసంచారం లేని ప్రదేశానికి తరలించాలని ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డు వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులతోపాటు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డు తరలింపునకు అనువైన ప్రదేశాన్ని చూపాలని ఎంపీడీవో ప్రసాద్ తహసీల్దారు బాలాజీని కోరారు.

సామాజిక సంక్షేమ సర్వేపై శిక్షణ

వై.రామవరం: సామాజిక సంక్షేమ సర్వే నిర్వహణపై సిబ్బందికి మంగళవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటైంది. ఎంపీడీవో బాపన్నదొర మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో సర్వే చేయాల్సి ఉందన్నారు. సర్వేకు సంబంధించి ముందుగా కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆ తర్వాత వివరాలు సేకరించాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరప్రసాద్, సచివాలయాల సిబ్బంది, పాల్గొన్నారు.

భూమి వివాదంలో జోక్యం తగదు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మండలంలో నెలకొన్న భూవివాదంలో అక్రమార్కులను కాపాడేందుకు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి జోక్యం చేసుకోవడం తగదని భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు మొట్టడం రాజుబాబు మంగళవారం హితవు పలికారు. గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో తెదేపాకు చెందిన ఓ నేత ఉద్యోగి అయిన తన భార్య పేరున అటవీ హక్కు పట్టా పొంది రెవెన్యూ, అటవీ భూముల్లో ప్లాట్లు వేసి విక్రయిస్తూ, నిర్మాణాలను ప్రోత్సహిస్తుంటే రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి పేరుతో ఉన్న ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాను రద్దు చేయాలని, సాగు చేసుకునేందుకు ఇచ్చిన భూమిలో ప్లాట్లు వేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తోటపల్లి పీఏసీఎస్‌కు యూరియా రాక

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని తోటపల్లి పీఏసీఎస్‌కు యూరియా నిల్వలు వచ్చాయని వ్యవసాయాధికారి దుర్గారమేష్ చెప్పారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సీఐఎల్) నుంచి 26 టన్నులు (577 బస్తాలు) మంగళవారం వచ్చాయి. సొసైటీ సీఈవో నాగేశ్వరరావు కూలీలతో లారీ నుంచి యూరియా బస్తాలను దింపి గోదాములో నిల్వ చేశారు.

గోదాములో నిల్వ చేస్తున్న యూరియా

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలో నీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారని వైస్ ఎంపీపీ సత్యనారాయణ చెప్పారు. మండల కేంద్రంలో వెలుగు కార్యాలయానికి సమీపంలో బోరు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. జడ్పీ నిధులు రూ.1.5 లక్షలు కేటాయించటంతో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో బోరు వేస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు మూర్తి, పద్మారావు, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, పీసా కమిటీ నాయకులు శ్యాంసుందర్ పాల్గొన్నారు.

బోరు తవ్వకం పనులకు కొబ్బరికాయ కొడుతున్న సత్యనారాయణ తదితరులు

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

చింతపల్లి, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ చింతపల్లిలోని సాడీపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య మంగళవారం భూమిపూజ చేశారు. జడ్పీ నిధులు రూ.3 లక్షలు, మండల పరిషత్తు నిధులు రూ.4 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. మండల కోఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల జాబితాలో చేర్చాలి

కూనవరం, న్యూస్‌టుడే: పోలవరం ముంపు గ్రామాల జాబితాలో చేర్చాలని రేపాక, ముల్లూరు గ్రామస్థులు కోరారు. ఈ మేరకు వారంతా ధవళేశ్వరంలో పోలవరం ఏవో అభిషేక్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామాలకు సంబంధించిన భూములన్నింటికీ గతంలోనే పరిహారాలు ఇచ్చారన్నారు. అప్పట్లోనే పునరావాసం, పరిహారాలు ఇస్తామన్న అధికారులు ఇప్పుడు ఈ రెండు గ్రామాలను 41.15 కాంటూరులో లేవంటూ దూరం పెడుతున్నారన్నారు. వీటిపై పూర్తి వివరాలు తెలుసుకుని రెండు గ్రామాలకు పునరావాసం, పరిహారాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పెదార్కూరు సర్పంచి నాగమణి, ఎంపీటీసీ సభ్యురాలు అమ్మాజీ తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

ఏవో అభిషేక్‌కు వినతిపత్రం ఇస్తున్న రేపాక గ్రామస్థులు

అమరవీరుల సభకు జనసమీకరణ

ఎటపాక, న్యూస్‌టుడే: చింతూరులో ఈ నెల 21న అమరవీరుల సంస్మరణ సభ జరగనుంది. ఈ సభను విజయవంతం చేసేందుకు రంపచోడవరం డివిజన్‌లోని అన్ని మండలాల నుంచి జనసమీకరణ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కిరణ్ సూచించారు. రాంగోపాలపురంలో సూరిబాబు అధ్యక్షతన మంగళవారం కార్యకర్తలతో సమావేశమయ్యారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మర్లపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి అర్జున్, రాము, భద్రయ్య, హుస్సేన్, శ్రీను, బాబు, ముత్తు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై సమాచారం ఇవ్వండి

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల ప్రచారంలో భాగంగా పెదబయలు గురుకుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలల పరిరక్షణ విభాగం ప్రాజెక్టు అధికారి ప్రమీల బాల్య వివాహాల అనర్థాలను వివరించారు. బాల్య వివాహాలు, వేధింపులపై 1098, 100, 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్రమీల

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: జీఎంవలస కూడలి నుంచి కుండాడ వెళ్లే రహదారి అసంపూర్తిగా నిలిచిపోయింది. రాళ్లు లేచి రోడ్డు ప్రమాదకరంగా ఉంది. రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. – రాధాకృష్ణారెడ్డి, కుండాడ ✓: రహదారి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపడతాం. – వెంకటరమణ, డీఈఈ, పంచాయతీరాజ్

పెదబయలు, న్యూస్‌టుడే: జామిగుడ పంచాయతీ కేంద్రంలో కొన్నేళ్ల కిందట రాళ్లు పేర్చి వీధి రోడ్డు నిర్మించుకున్నాం. సీసీ రోడ్డు వేయాలని కోరుతున్నాం. – సిద్దేశ్వరరావు, జామిగుడ ✓: సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మిస్తాం. – అన్నమ్మ, సర్పంచి



ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు నుంచి జప్పారు గ్రామానికి వెళ్లే మార్గంలో పొలాల్లోని వరద నీరు రోడ్డుపైకి చేరుతోంది. రాకపోకలు సాగించే క్రమంలో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక్కడ కల్వర్టు నిర్మించాలి. – విజయ్‌కుమార్, లబ్బూరు. ✓: లబ్బూరు - జప్పారు గ్రామాల మధ్య రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. కల్వర్టు నిర్మించాల్సి వస్తే ప్రతిపాదనలు పంపుతాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు

మహిళల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

చింతపల్లి, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ భార్గవి అన్నారు. విజయవాహిని ఛారిటబుల్ ఫౌండేషన్ టాటాట్రస్టు సహకారంతో మంగళవారం చింతపల్లి మండలం లంబసింగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద ప్రత్యేకంగా మహిళలకు వైద్య శిబిరం జరిగింది. గర్భాశయ క్యాన్సర్‌లు, థైరాయిడ్, సంతానలేమి, పీసీఓడీ, రుతుక్రమ సమస్యలున్నవారికి ప్రత్యేకంగా శిబిరంలో పరీక్షించి వైద్యసేవలతోపాటు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

లంబసింగిలో పరీక్షలు నిర్వహిస్తు న్న వైద్యులు

ఎముకల వైద్యుడి నియామకం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఎముకల వైద్యుడిని (ఆర్థోపెడిక్)ను ప్రభుత్వం నియమించడం హర్షణీయమని సీపీఐ నాయకులు కంకిపాటి సత్తిబాబు అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో నూతనంగా నియమితులైన ఆర్థోపెడిక్ వైద్యులు తేజ్‌నారాయణను సీపీఐ నేతలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

(c) eenadu

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 2026 జనవరి నుంచి ప్రారంభించనున్న ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులను తేనెటీగల పెంపకం, చిరుధాన్యాలు-ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీ కంపోస్టు- ఉత్పత్తి, సేంద్రియ సాగు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు, మహిళలు, యువత డిసెంబరు 31 లోపు రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి కోర్సులకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు www.angrau.ac.in ని చూడాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఫోన్ 90632 19959, 80960 85560 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఇంధన వనరుల పొదుపు అందరి బాధ్యత

జెండా ఊపి ప్రదర్శన ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఇంధన వనరుల పొదుపు అందరి బాధ్యతని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. జాతీయ ఇంధన వనరుల పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం విద్యుత్తు శాఖ నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత ఇంధన పరిరక్షణ, పొదుపు చిట్కాలతో రూపొందించిన ప్రచార ప్రతులను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంధన వనరుల పొదుపుతో భవిష్యత్తు తరాలకు భరోసా కల్పించడం సాధ్యమవుతుందన్నారు. ఇంధన వనరుల ఉత్పత్తిని తగ్గించడం వలన వీటికి వినియోగించే బొగ్గు, గ్యాస్, క్రూడ్ ఆయిల్ వంటి శిలాజ ఇంధనాలు, సహజ వనరులను కాపాడుకోవచ్చన్నారు. కార్యాలయాలతోపాటు ఇంటిలోనూ అవసరం లేనప్పుడు తప్పనిసరిగా లైట్లు, ఫ్యాన్లు ఆపేయాలని, విద్యుత్తు తక్కువగా వినియోగించే స్టార్ రేటింగ్ గృహోపకరణాలను, ఇతర ఉపకరణాలను మాత్రమే వినియోగించాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, సీపీడీసీఎల్ ఎస్ఈ చల్లా రమేష్, సీఆర్డీఏ సర్కిల్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, ఈఈ కె.సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈనాడు
అమరావతి
గుంటూరు
బుధవారం డిసెంబరు 17, 2025

అవధుల్లేని ఆనందం.. విజయ దరహాసం

అమరావతి, మంగళగిరి, న్యూస్‌టుడే: కొలువు కల నెరవేరిన వేళ.. వేలాదిమంది మోముల్లో హద్దుల్లేని ఆనందం.. మంగళగిరిలోని ఏపీఎస్పీ పరేడ్ మైదానం సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి అనిత తదితరుల చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకున్న యువతలో సరికొత్త ఉత్సాహం ఉరకలెత్తింది. పోలీసు యూనిఫారం ధరిస్తున్నామన్న ఉత్సుకత వారిలో కనిపించింది. మొత్తం 5,757 మంది నియామకపత్రాలు అందుకోగా.. వారిలో స్ఫూర్తి నింపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించి ఆకట్టుకున్నారు. వివిధ జిల్లాలను నుంచి వచ్చిన అభ్యర్థుల అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో పంచుకున్నారు.

ఎస్ఐ ఉద్యోగం త్రుటిలో తప్పింది.. 2021లో ఎస్ఐ పరీక్షలలో పరుగు పందెంలో కాలికి గాయం కారణంగా అర్హత సాధించలేకపోయా. ఈసారి పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌ల చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడం సంతోషంగా ఉంది.
– బండ్ల సంపూర్ణబాబు, కారంపూడి, పల్నాడు

కార్యక్రమానికి హాజరైన కొత్త కానిస్టేబుళ్లు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉత్సాహంగా కరచాలనం చేస్తూ...

నాలుగేళ్ల ఎదురు చూపులు.. పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ కోసం నాలుగేళ్ల నుంచి ఎదురు చూస్తున్నా. కూటమి ప్రభుత్వం ఆ ఆశ తీర్చింది. మాది వ్యవసాయ కుటుంబం. తొలిగా నేను ప్రభుత్వ ఉద్యోగం సాధించడం కలగా అనిపిస్తోంది. – బి మహేష్, పెదపారుపూడి, కృష్ణాజిల్లా

అత్యుత్తమ సేవలు అందిస్తా.. తండ్రి వ్యవసాయం చేస్తూ కష్టపడి చదివించారు. డీఎస్సీలో అర్హత సాధించలేకపోయా. నిరుత్సాహ పడకుండా పట్టుదలతో కానిస్టేబుల్ పరీక్షలు రాసి ఉద్యోగం సాధించడం గర్వంగా ఉంది. ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తా. – రాచూరి నీలిమ, ఒంగోలు

భర్త, తండ్రి ప్రేరణతో.. మా కుటుంబంలో మా నాన్న ఏఎస్ఐ, నా భర్త కానిస్టేబుల్. వారి నుంచి ప్రేరణ పొంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగంపై మక్కువ పెంచుకున్నాను. వారి సహకారంతో కోచింగ్ తీసుకొని పోటీ పరీక్షలలో జిల్లాలో టాపర్‌గా నిలిచాను. మొదటి ప్రయత్నంలోనే కొలువు సాధించాను.
–కె భాను భవాని, కాకినాడ, తూర్పుగోదావరి

గజగజ

ముందే వచ్చిన హిమాలయ చలిగాలులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: చలిపులి వణికిస్తోంది. రాత్రి తొమ్మిది గంటలైతే చాలు.. ఇళ్లల్లోంచి బయటకు రాలేని విధంగా చలి పెడుతోంది. మంచు కూడా కురుస్తుండడంతో ప్రధాన రహదారుల్లో వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉంటోంది. ఈ ఏడాది అధిక వర్షాలు, వరుస తుపాన్ల కారణంగా వాతావరణంలో అనూహ్య మార్పులు వచ్చాయని కేఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సత్యనారాయణ చెప్పారు. మొంథా, దిత్వా తుపాన్ల కారణంగా హిమాలయాల నుంచి చలిగాలులు ముందుగానే రావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ఏటా డిసెంబరు 20 తరువాతే చలిగాలుల తీవ్రత పెరిగేది. ఈసారి అంతకన్నా ముందు నుంచే ఆ ప్రభావం కనిపిస్తోంది. గుంటూరు నగరంలో ఈ సీజన్లో ఇంతవరకు 18 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో 16 నుంచి 18 డిగ్రీల మధ్యలో, రాజధాని అమరావతి ప్రాంతంలో 15 డిగ్రీల నుంచి 18 డిగ్రీల మధ్యలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సత్యనారాయణ వివరించారు.

పీడించేస్తున్నారు

ఈనాడు – అమరావతి

- జీజీహెచ్‌లో కొందరు సిబ్బంది కక్కుర్తి
- అడుగడుగునా డబ్బుల గుంజుడే

కాలు కదిపితే లంచం..
కట్టు కట్టాలంటే లంచం....
బిడ్డను చూపాలంటే చేయి తడపాల్సిందే..
మృతదేహానికి పోస్టుమార్టం చేయాలంటే అడిగింది ఇవ్వాల్సిందే..

గుంటూరు జీజీహెచ్‌లోని వార్డులో రోగులు

జీజీహెచ్‌లో ప్రసూతి విభాగం నుంచి శవాగారం వరకు అడుగడుగునా ఇదే పరిస్థితి. జీజీహెచ్‌లో నిత్యం 5 వేలమందికిపైగానే రోగులు చికిత్స పొందుతుంటారు. రోగుల అవసరాలు, సహాయకుల ఇబ్బందులను ఆసరాగా చేసుకుని కొంతమంది సిబ్బంది సొమ్ము చేసుకుంటున్నారు. ఐఏఎస్ స్థాయి అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసినా.. సూపరింటెండెంట్ మారువేషంలో పరిస్థితులను పర్యవేక్షించినా కాసుల వేట ఆగడం లేదు.

'మహాప్రస్థానం'లోనూ... రోగి మృతి చెందితే వార్డు ఇన్‌ఛార్జి సంబంధిత సిబ్బందికి సమాచారం ఇస్తారు. వారు ప్రాధాన్యత క్రమంలో మహాప్రస్థానం వాహనాలను వినియోగించాలి. రాత్రి సమయంలో రోగి మృతి చెందితే మార్చురీకి తరలించి ఉదయం మహాప్రస్థానం వాహనంలో ఇంటికి ఉచితంగా పంపించాలి. కమీషన్లకు అలవాటు పడిన కొందరు సార్జెంట్లు, వార్డు బాయ్స్.. ప్రైవేటు అంబులెన్సుల నిర్వాహకులతో కుమ్మక్కయ్యారు. మహాప్రస్థానం వాహనాలు అందుబాటులో లేవని చెప్పి ప్రైవేటువి రప్పించి ప్రాంతాన్ని బట్టి రూ.5 వేల నుంచి రూ.30 వేల వరకు గుంజేస్తున్నారు.

ప్రత్యేక వ్యవస్థ అవసరం.. రోగులు, సహాయకులు నేరుగా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేలా ఫిర్యాదుల పెట్టెలు, హెల్ప్ డెస్క్‌లు, క్యూఆర్‌కోడ్ తరహా వ్యవస్థలను మరింతగా పెంచాల్సి ఉంది. ఎవరు డబ్బులు డిగినా తన దృష్టికి తీసుకురావాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ చెప్పారు. ఇప్పటికే సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశామన్నారు.

మార్చురీలో జలగల్లా...
వార్డులో చనిపోతే మృతదేహాన్ని మార్చురీకి తరలించేందుకు రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకు డిమాండ్ చేస్తున్నారు. అడిగినంత ఇవ్వకపోతే గంటల తరబడి వార్డుల్లో ఉంచేస్తున్నారు. హెల్త్ ఇన్‌స్పెక్టర్లు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యారు. మార్చురీలో రూ.10 వేలు ఇవ్వనిదే మృతదేహాన్ని బయటకు తేలేని పరిస్థితి. ఇక్కడ నిత్యం పదికిగాపై పోస్టుమార్టంలు జరుగుతుంటాయి.

ప్రతీ చోటా...

★ ప్రసూతి విభాగంలో పుట్టిన బిడ్డను కుటుంబీకులకు చూపాలంటే రూ.500 ఇచ్చుకోవాల్సిందే. సిబ్బంది సంఖ్యను బట్టి మొత్తం మారుతుంది. వార్డులోకి వెళ్లాలంటే భద్రత సిబ్బందికీ సమర్పించుకోవాల్సిందే. ఇటీవల కొంతమంది ప్రజాప్రతినిధులు ఈ పరిస్థితిపై బాహాటంగానే ప్రశ్నించారు.

★ ఎన్టీఆర్ వైద్యసేవలు పొందడానికి రూ.500 ఇస్తే వెంటనే వేలిముద్ర వేయిస్తున్నారు.

★ ఆరోగ్యమిత్ర ఫొటో తీయాలన్నా మరో రూ.500 ఇచ్చుకోవాల్సిందే.

★ సార్జంట్లు, వార్డు బాయ్‌ల సంగతి సరేసరి. స్ట్రెచర్ కదలాలంటే కనీసం రూ.200. వీల్‌ఛైర్లకూ రేటు కట్టేశారు. కొంతమంది సిబ్బంది మాత్రమే మానవతా దృక్పథంతో సేవలందిస్తున్నారు.

వయసంటే లెక్కలే.. ప్రత్యర్థులకు చుక్కలే..

మాస్టర్ అథ్లెట్ల పతకాల వేట

ఆసక్తి.. పట్టుదల.. అంకితభావానికి వీరు నిదర్శనం. విశ్రాంతి తీసుకునే వయసులోనూ అవిశ్రాంతంగా ఆటల పోటీల్లో పాల్గొంటూ సత్తాచాటుతున్నారు. వయసు కేవలం సంఖ్య మాత్రమేనని... మనసు ఉంటే విజయానికి అది అడ్డం కాదని రుజువు చేస్తున్నారు.

92 ఏళ్ల 'బంగారం'..

పెదనందిపాడుకు చెందిన పారిశ్రామికవేత్త దాసరి శేషగిరిరావు వయస్సు 92 ఏళ్లు. పాలపర్రులో రెండు రోజులపాటు జరిగిన 45 రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొన్న ఆయన.. ఏకంగా మూడు విభాగాలలో బంగారు పతకాలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. వృద్ధాప్యాన్ని దరిచేరనీయకుండా ఉత్సాహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఆయన 90 ఏళ్ల విభాగ కిలోమీటర్ వాకింగ్ (నడక), జావెలిన్, షాట్‌పుట్ త్రో విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తాను పాటించే కఠినమైన ఆరోగ్య సూత్రాలు, నిత్యం రెండు, మూడు కిలోమీటర్ల నడకే తన ఆరోగ్య సూత్రం అని శేషగిరిరావు చెబుతున్నారు.

విజయానికి పునాది.. నడకే..

ఈమనికి చెందిన దివి సీతారామమూర్తి ఏడు పదుల వయసులో రెండు బంగారుపతకాలు, ఒక వెండి పతకం సాధించారు. ఇటీవల పెదనందిపాడు మండలం పాలపర్రులో జరిగిన 45వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 70 ఏళ్ల ప్లస్ విభాగంలో దివి లాంగ్‌జంప్, ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలవగా, 200 మీ పరుగులో ద్వితీయ స్థానం పొందారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇప్పటికే ఆయనకు 200కు పైగా పతకాలున్నాయి. హైస్కూలులో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేసిన ఆయన 1982 నుంచి వివిధ క్రీడల్లో పాల్గొంటున్నా 1990 నుంచి అథ్లెటిక్స్ వైపు మళ్లారు. తొలుత ఆరోగ్యం కోసం నడక, పరుగు చేస్తూ వచ్చారు. అదే పోటీలకు బాగా సిద్ధమయ్యేలా ప్రోత్సాహమైంది.

– న్యూస్‌టుడే, పెదనందిపాడు, దుగ్గిరాల

ధనుర్మాస శోభ

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి పరిధిలోని సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్య క్షేత్రంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చినజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో గోదాదేవి, అమ్మవార్లకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పండక్కొచ్చిన బసవన్న..

'సంక్రాంతి' పండగ వస్తుందనగా హరిదాసు కీర్తనలు.. గంగిరెద్దుల విన్యాసాలు తెలుగు పల్లెల్లో కనువిందు చేస్తుంటాయి. 'అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు' అంటూ బసవన్నలు చేసే విన్యాసాలు అమితంగా ఆకట్టుకుంటాయి. హనుమాన్ జంక్షన్‌కు చెందిన చింతా ఏడుకొండలు, మరో 10 కుటుంబాల వారు పూర్వీకుల నుంచి వచ్చిన గంగిరెద్దులను ఆడించే కళను ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. పండగ నెలంతా గుణదల, తాడేపల్లి చుట్టు పక్క ప్రాంతాల్లో బస చేస్తూ బసవన్నలను ఆడిస్తామని వారు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, మంగళగిరి అర్బన్

ఇలా ప్రమాదకరం కాదా...?

ప్రమాదం చెప్పి రాదు... అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారులపై సర్కస్ ఫీట్లు క్షేమకరం కాదు.. అయినా కొంతమందికి అదేమీ పట్టదు. సుమారు వంద అడుగుల పొడవు.. టన్నుల బరువున్న చెట్టు మానును ట్రాక్టరుకు కట్టి కనీస జాగ్రత్తలు తీసుకోకుండా ఎలా తీసుకెళ్తున్నారో చిత్రంలో చూడండి.. అదీ వేగంగా. రహదారిపై కొన్నిచోట్ల ట్రాక్టరు ఇంజను అదుపు తప్పుతున్నా. . డ్రైవరు ఆగకుండా వేగంగానే పోనిచ్చారు. మంగళవారం తాడేపల్లి వద్ద కనకదుర్గ వారధిపై కనిపించిన దృశ్యమిది.
– ఈనాడు, అమరావతి

నరక ప్రయాణానికి బైబై

- పెదపరిమి-తుళ్లూరు రహదారి అభివృద్ధికి రూ.8.50 కోట్లు
- వచ్చే నెలలో పనులు ప్రారంభం

ఈనాడు, అమరావతి

గుంటూరు నుంచి రాజధాని అమరావతికి తాడికొండ మీదుగా నరక ప్రయాణానికి ప్రభుత్వం చరమగీతం పాడనుంది. మోకాలి లోతు గోతులతో ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తున్న రోడ్డు నిర్మాణానికి రూ.8.50 కోట్లు మంజూరు చేసింది. ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్ల ప్రక్రియ చేపట్టారు. జనవరిలో గుత్తేదారును ఎంపిక చేసి పనులు అప్పగించి ఏడాదిలోగా పూర్తి చేయిస్తామని ఆర్‌అండ్‌బీ కార్యనిర్వాహక ఇంజినీరు విశ్వనాథరెడ్డి తెలిపారు.

నిర్మాణం ఎలా అంటే....
■ ప్రస్తుతం ఉన్న రోడ్డును 6.4 కిలోమీటర్ల మేర 7 మీటర్లుగా వెడల్పు చేస్తారు. ■ ఎదురెదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బంది లేకుండా రెండు వైపులా సైడ్ బెర్మ్‌లు కూడా విస్తరిస్తారు. ■ భారీ గోతులున్న ప్రాంతంలో బలహీనమైన మట్టి తొలగించి భారీ వాహనాల రాకపోకలకు వీలుగా ఉండేలా నిర్మిస్తారు.

తాజా స్థితి ఇలా....
గుంటూరు నుంచి అమరావతికి వెళ్లడానికి అనుకూలమైన మార్గం కావడంతో వాహనాల రద్దీ బాగా పెరిగింది. హైకోర్టు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు, సందర్శకులతో పాటు ఆయా ప్రాంతాలకు రాకపోకలు సాగించేవారెక్కువగా ఈ మార్గంలోనే వెళ్తున్నారు. ప్రముఖులు సైతం ఈ మార్గాన్నే వినియోగిస్తున్నారు. రాజధాని నిర్మాణ అవసరాలకు ఇసుక, మట్టి, కంకర లోడుతో భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్డు ధ్వంసమైంది. ప్రత్యేకించి పెదపరిమి నుంచి తుళ్లూరు మధ్యలో మోకాలి లోతులో గోతులున్నాయి. వీటిని పూడ్చడానికి రూ.70 లక్షలు మంజూరు కావడంతో ఆర్‌అండ్‌బీ పనులు చేపట్టింది. గోతులున్నచోట మూడు అడుగులకుపైగా రోడ్డు తవ్వేసి మరమ్మతులు చేయిస్తోంది. రోడ్డు పొడవునా గోతులుండడం, నిత్యం వీఐపీలు రాకపోకలు సాగిస్తున్నందున పూర్తిస్థాయిలో బాగు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అష్ట వంకర్లు

అభివృద్ధి పనుల్లో గుత్తేదార్ల ఇష్టారాజ్యం

ఈనాడు – అమరావతి

అధికారుల నిర్లక్ష్యం.. గుత్తేదారుల ఇష్టారాజ్యం.. వెరసి రూ.కోట్ల విలువైన పనుల్లో అలైన్‌మెంట్లు గాలికెగిరిపోతున్నాయి. పనులను అష్టవంకర్లు తిప్పేస్తున్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో డ్రెయిన్ల నుంచి డివైడర్ల వరకు ఇదే పరిస్థితి. ముంపు కష్టాలు తప్పించాలన్న లక్ష్యానికి గండి పడుతున్నా యంత్రాంగం సరిదిద్దలేకపోతోంది.

వర్షాలు కురిసినప్పుడు నగరం జలమయమవుతున్న నేపథ్యంలో రూ.600 కోట్ల చేపట్టిన పనుల్లో అధిక భాగం డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలే ఉన్నాయి. వరద నీటి కాలువల ఆధునికీకరణకు మూడు నియోజకవర్గాల పరిధిలో ప్రతీచోటా రూ.వంద కోట్ల నుంచి రూ.150 కోట్ల పనులకు ఆమోద ముద్ర పడింది. నిర్మాణాలు మొదలైనచోట సమస్యలొస్తున్నాయి.

డివైడర్లలోనూ అంతే
డివైడర్లనూ వంకర్లు తిప్పేస్తున్నారు. ఏళ్ల తరబడి సాగుతున్న ఏటీ అగ్రహారం రోడ్డు డివైడర్ ఇందుకు చక్కని ఉదాహరణ. చుట్టుగుంట కూడలి నుంచి ఐటీసీ వైపు నిర్మించిన డివైడర్ కూడా వంకరగానే ఉండడంతో వాహనాదారులకు ముప్పు పొంచి ఉంది.

అలా తిప్పేస్తే ఎలా?
వరద, మురుగునీటి ప్రవాహం సాఫీగా ఉండాలంటే డ్రెయిన్లను నేరుగా నిర్మించాలి. మలుపు తిప్పాల్సి వస్తే ప్రవాహానికి అవరోధం లేకుండా చూడాలి.

★ బ్రాడీపేట రైల్వేట్రాక్ వెంబడి నిర్మాణంలో అడుగడుగునా మలుపులే. జిన్నా టవర్ సమీపంలో ఆర్టీసీ బస్టాండుకు వెళ్లే మార్గంతోపాటు అనేకచోట్ల ఇదే పరిస్థితి.

★ ఏటీ అగ్రహారంలోని 15, 16, 17, 18 లైన్లలో గతంలో వర్షం కురిసినప్పుడు చుక్క నీరు నిలిచేది కాదు. ఇప్పుడు కాస్త వర్షం కురిస్తే చాలు డ్రెయిన్లు పొంగెత్తి ఇళ్ల నీట మునుగుతున్నాయి. కారణం.. ఇక్కడ డ్రెయిన్ల నిర్మాణంలో లోపాలు. చుట్టుగుంట సమీపంలోని మురికిపేటదీ ఇదే పరిస్థితి.

బ్రాడీపేటలో రైల్వేట్రాక్ వెంబడి రోడ్డులో వంకరగా డ్రెయిను నిర్మాణం

ఇంజినీరింగ్ విభాగం ఏం చేస్తున్నట్లు?
ప్రతీ పనికీ అలైన్‌మెంట్ ఉంటుంది. ఎలా చేయాలో స్పష్టంగా నిర్దేశిస్తారు. ఇందుకు భిన్నంగా నిర్మాణాలు జరుగుతున్నా ఇంజినీరింగ్ విభాగం పట్టించుకోవడం లేదు. ఏఈలు లేకపోవడం, ఎమినిటీ కార్యదర్శులు ఇన్‌ఛార్జి బాధ్యతలు పట్టించుకోకపోవడం, ఉన్నతస్థాయి పర్యవేక్షణ కొరవడడం.. ఇలా అనేక సమస్యలున్నాయి. జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులుతో 'ఈనాడు' మాట్లాడగా.. నిర్మాణాల్లో నిబంధనలు తప్పక పాటించాల్సిందేనన్నారు. ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

జిల్లా తెదేపా అధ్యక్షుడిగా పిల్లి మాణిక్యరావు?

ఈనాడు – అమరావతి

గుంటూరు జిల్లా, లోక్‌సభ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పోస్టుల భర్తీకి అధినాయకత్వం పలువురి పేర్లను పరిశీలిస్తోంది. వివిధ రాజకీయ సమీకరణాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం... అధ్యక్ష స్థానానికి పిల్లి మాణిక్యరావు ఎంపికయ్యే అవకాశం ఉందని తెలిసింది. ప్రధాన కార్యదర్శి స్థానానికి ప్రస్తుతం అదే హోదాలో ఉన్న పోతినేని శ్రీనివాసరావు కొనసాగే అవకాశం ఉందని చెబుతున్నారు. అధ్యక్ష పదవిని జిల్లా నుంచి పలువురు ఆశించినా.. మాణిక్యరావువైపే అధినాయకత్వం మొగ్గు చూపుతోందని తెలిసింది. తుది నిర్ణయం ఇంకా వెలువడలేదు.

రాజకీయంగా చైతన్యవంతమైన జిల్లాలో వివిధ వర్గాలను సమన్వయం చేసుకుని ముందుకెళ్లాల్సి ఉంటుంది. అదే సమయంలో కూటమిలోని జనసేన, భాజపా నేతలతో సమన్వయం చాలా కీలకం. సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణుల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించాల్సిన బాధ్యత ఉంది. జిల్లాల విభజన అనంతరం గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం పరిధి జిల్లాగా ఏర్పడింది. గుంటూరు తూర్పు, పశ్చిమ, తాడికొండ, తెనాలి, మంగళగిరి, ప్రత్తిపాడు, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఆరుచోట్ల తెదేపా ఎమ్మెల్యేలు.. తెనాలిలో జనసేన ఎమ్మెల్యే ఉన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ శ్రేణులను ముందుకు నడిపించాల్సి ఉంది. ఇప్పటివరకు తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగారు. ఆయన ఎమ్మెల్యేగా.. రాజధాని ప్రాంత ప్రజాప్రతినిధిగా కీలకంగా వ్యవహరించాల్సి ఉండడంతో ఆయన స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నారు.

పిల్లి మాణిక్యరావు: గతంలో ఎమ్మార్పీఎస్‌లో పని చేశారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్నారు. గత వైకాపా పాలనలో అరాచకాలు, అవినీతి, అక్రమాలను ఎండగట్టారు. అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనల్లో పాల్గొన్నారు. కూటమి అధికారంలోకొచ్చాక లిడ్‌క్యాప్ ఛైర్మన్‌గా నియమించింది.

పోతినేని శ్రీనివాసరావు: గతంలో మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సేవలందించారు. తొలి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేశ్ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా, సమర్థంగా నిర్వర్తించారు.

మా సమస్యలు వినండి.. ఆదుకోండి

సీసీఎల్ఏ కార్యాలయం ఎదుట బైఠాయించిన వీఆర్ఏలు

మంగళగిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ వీఆర్ఏ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మంగళగిరి ఆటోనగర్‌లోని సీసీఎల్ఏ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు ఆందోళనకు దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 2018లో అప్పటి తెదేపా హయాంలో తమ గౌరవ వేతనాన్ని రూ.10,500కు పెంచారని, ఇప్పటికీ అదే కొనసాగుతోందన్నారు. చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వం తమకు తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆ సంఘం ఛైర్మన్ ఎన్.పెద్దన్న, వైస్‌ఛైర్మన్ టి.అంజి తదితరులు డిమాండ్ చేశారు. పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిపాలనా విభాగం రాష్ట్ర కార్యాలయం అమరావతికి తరలింపు

తాడేపల్లి : మున్సిపల్ పరిపాలనా విభాగం (సీ అండ్ డీఎంఏ)రాష్ట్ర కార్యాలయాన్ని మార్పు చేశారు. ఇప్పటి వరకు గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్ద అద్దె భవనంలో కొనసాగిన ఈ కార్యాలయాన్ని రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం నాలుగో అంతస్తులోకి మార్పు చేశారు. సిబ్బంది అధికారులు దస్త్రాలను తరలించే పనుల్లో నిమగ్నమయ్యారు.

సీఐడీ విచారణకు మోకాలడ్డు

వివరాలివ్వని సీసీఐ, బయ్యర్లు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: సీసీఐ పత్తి కొనుగోళ్లు, దూది అమ్మకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై సీఐడీ విచారణకు సరిపడా వివరాలు అందకపోవడం అడ్డంకిగా మారింది.

సీఐడీ అడిగిన పూర్తి వివరాలను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంతవరకు అందజేయలేదు. సీసీ ఫుటేజీ డేటాను వ్యాపారులు ఇవ్వలేదు. గతేడాది సీసీఐ నిర్వహించిన లావాదేవీల్లో దూది విక్రయాల్లో అక్రమాలు జరిగాయని, ఇందులో సీసీఐ పాత్ర ఉందని కొంతమంది జిన్నర్లు ఇటీవల వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆయన ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన సీఐడీ గతేడాదితోపాటు ఈ ఏడాది జరుగుతున్న లావాదేవీలపైనా ఆరా తీస్తుండడం జిన్నర్లకు కంటగింపులా మారింది. గత పది రోజులుగా వివరాలివ్వాలని దర్యాప్తు అధికారులు అడుగుతున్నా.. వ్యాపారులు జంకుతున్నారు. ఈ ఏడాది ఫుటేజీ ఇవ్వడానికి కొంతమందే ముందుకొచ్చారు. గతేడాది అక్రమాల్లో కొంతమంది బయ్యర్ల చేతివాటం ఉందని ఫిర్యాదులు వెళ్లాయి. వీరు పత్తి వ్యాపారులతో కుమ్మక్కై అవకతవకలకు పాల్పడ్డారు. ఈ మేరకు వివరాలివ్వాలని సీసీఐ అధికారులను సీఐడీ పోలీసులు కోరారు. అసలు బయ్యర్లు ఎన్ని బేళ్లను అక్రమంగా పక్కదోవ పట్టించారో కూపీ లాగేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని బేళ్లను ఎటువైపు పంపించారు? ఎన్ని కోట్ల రూపాయలు దిగమింగారో విచారణలో వెలుగులోకొచ్చే అవకాశం ఉంది. మరోవైపు సీసీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ముంబై నుంచి వస్తున్న నీరజ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

(c) eenadu

ఎల్ఎల్‌బీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఏఎన్‌యూ పరిధిలోని న్యాయ కళాశాలలో నిర్వహించే ఎల్ఎల్‌బీ పరీక్షల షెడ్యూల్‌ను సీఈ ఆలపాటి శివప్రసాద్ మంగళవారం విడుదల చేశారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీ మూడో సెమిస్టర్, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ ఏడో సెమిస్టర్, జనవరి 20 నుంచి నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు ఈ నెల 20 లోగా ఫీజులు చెల్లించాలని, రూ.100 అపరాధ రుసుంతో ఈ నెల 22 వరకు ఫీజులు చెల్లించవచ్చని సీఈ తెలిపారు.

రాజధాని గ్రామాల్లో ఉపాధి కల్పనకు శిక్షణ

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామాల్లో యువత, మహిళలు, పేదల ఆర్థిక స్వావలంబనకు సీఆర్డీఏ కృషి చేస్తోందని మంగళవారం సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి విభాగం గ్రూప్ డైరెక్టర్ రాములు తెలిపారు. మంగళవారం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. స్థానికులకు వివిధ రంగాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ మేరకు సోమవారం రాజధాని గ్రామం అనంతవరంలో 3వ జనరల్ బాడీ సమావేశం విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వీఐటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీల ద్వారా నైపుణ్య శిక్షణ అందజేస్తామని వివరించారు.

జీజీహెచ్‌లో 14 స్క్రబ్‌టైఫస్ కేసులు

ఈనాడు, అమరావతి: గుంటూరు జీజీహెచ్‌లోని ప్రత్యేకవార్డుల్లో 14 యాక్టివ్ స్క్రబ్ టైఫస్ కేసులున్నాయి. వీరికి వైద్యులు ప్రత్యేకంగా చికిత్స అందిస్తున్నారు. మంగళవారం ఆరుగురు కోలుకుని డిశ్చార్జి కాగా, ఒకరు అడ్మిట్ అయినట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

సీఆర్డీఏ గ్రామసభలు నేడు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఉండవల్లి, పెనుమాకలో బుధవారం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు సీఆర్డీఏ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాజధాని గ్రామాల్లో భూమిలేని వ్యవసాయ కూలీలకు పింఛన్ అందచేసేందుకు అర్హులైన వారి నుంచి అర్జీలు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానము
ఫణిదరం(గ్రా), తాడికొండ(మం), గుంటూరు జిల్లా

ఇ- ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఫణిదరం(గ్రా), తాడికొండ(మం), గుంటూరు జిల్లా, శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానము ముందు ముఖ మండపం నిర్మాణం మరియు ధ్వజం ఏర్పాటు కొరకు టెండర్లు ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చు.

తేది:16-12-2025 సం/ప్ర- కార్యనిర్వహణాధికారి
శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానము
ఫణిదరం(గ్రా), తాడికొండ(మం), గుంటూరు జిల్లా

తితిదే ట్రస్టులకు రూ.60 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే వివిధ ట్రస్టులకు దాతలు రూ.60 లక్షలు విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి బెంగళూరుకు చెందిన కె.ఎన్.నయన, వి.ప్రభా, ఎస్.రాజేష్, కె.ఎన్.సందీప్‌కుమార్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్, సత్యనారాయణ విరాళం డీడీలను అందజేశారు. దాతలను తితిదే ఛైర్మన్ అభినందించారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు తదితరులు ఉన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడుతో దాతలు

ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్‌కు ఆహ్వానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5వ తేదీవరకు గుంటూరులో నిర్వహిస్తున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును సోమవారం పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు. విజయనగరంలోని స్వగృహంలో ఆయనను కలిసి ఆహ్వానం అందించారు. సభల్లో చివరి రోజున ఉదయం పది గంటలకు నందమూరి తారక రామారావు వేదికపై జరిగే ఆంధ్రవైభవం కార్యక్రమంలో ఆయన పాల్గొనడానికి సుముఖత వ్యక్తం చేశారని ఒక ప్రకటనలో శ్రీనివాస్ వెల్లడించారు.

అశోక్ గజపతిరాజుకు ఆహ్వానం అందిస్తున్న గజల్ శ్రీనివాస్

సీఎఫ్ఎంఎస్‌లో బిల్లులు..చెల్లింపులకు గుత్తేదారుల వినతులు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో అభివృద్ధి పనులు చేసిన జడ్పీటీసీ సభ్యులు, గుత్తేదారులు బిల్లుల కోసం జిల్లాపరిషత్తు కార్యాలయ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చి 31తో ముగియనుండడంతోపాటు జడ్పీ పాలకవర్గం గడువు 2026 సెప్టెంబరుతో పూర్తి కానుండడంతో గుత్తేదారులు బిల్లులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు పనులు పూర్తి చేసినట్లు ఎం.బుక్‌లో నమోదు చేసిన వాటికి బిల్లులు చెల్లించేందుకు సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశారు. నెలలుగా బిల్లులు విడుదల చేయకపోవటంతో గుత్తేదారులకు సమాధానం చెప్పలేక అధికారులు ఇబ్బందులు పడుతున్నారు.

✦ నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో బాపట్ల జిల్లాకు చెందిన గుత్తేదారు ఈనెల 15న గుంటూరులో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియాకు లిఖితపూర్వకంగా అర్జీ అందజేశారు. దాంతో కలెక్టరు జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసును పిలిచి మాట్లాడగా..నెలల కిందటే సీఎఫ్ఎంఎస్‌లో బిల్లులు అప్‌లోడ్ చేశామని వివరించారు. ప్రభుత్వం ప్రాధాన్య క్రమంలో బిల్లులు చెల్లిస్తున్నందున అప్పటి వరకు వేచి చూడక తప్పని పరిస్థితిగా మారింది.

✦ జిల్లాకు చెందిన ఇద్దరు గుత్తేదారులు తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. కోర్టు సీఈవోకు నోటీసులు జారీ చేయటంతో సీఎఫ్ఎంఎస్‌లో బిల్లులు అప్‌లోడ్ చేసిన వివరాలతో అఫిడవిట్ దాఖలు చేసినట్లు సమాచారం.

విభాగం	పనులు	నిధులు
జడ్పీ జనరల్ ఫండ్ నిధులు	194	రూ.11,30,29,782
15వ ఆర్థిక సంఘం నిధులు	65	రూ.2,91,81,377
మొత్తం	259	రూ.14,22,11,159

మొర పెట్టుకున్నా..

జిల్లాలో ఇప్పటికి పూర్తిచేసిన 259 పనులకు రూ.14.22 కోట్లకు సంబంధించి బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో పెండింగ్ ఉన్నాయి. దీంతో జడ్పీటీసీ సభ్యులు, గుత్తేదారులు రోజుకు పదుల సంఖ్యలో జిల్లాపరిషత్తు కార్యాలయానికి వచ్చి ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో జ్యోతిబసు, డిప్యూటీ సీఈవో సీహెచ్.కృష్ణ, గణాంకాధికారి పి.శామ్యూల్‌పాల్‌లను కలిసి బిల్లులు క్లియర్ అయ్యేలా చూడాలని కోరుతున్నారు. దీంతోపాటు నూతనంగానూ అభివృద్ధి పనులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తుండడం గమనార్హం. గతంలో చేసిన పనులకే బిల్లులు మంజూరు కానందున కొత్తగా పనులు మంజూరు చేయలేమని సీఈవో జ్యోతిబసు సభ్యులకు చెప్పి పంపుతున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన స్టాంప్‌డ్యూటీ సర్‌ఛార్జి, ఇతర నిధులు విడుదలైన తర్వాత కొత్త పనులను మంజూరు చేస్తామని చెప్పడంతో వెనుదిరుగుతున్నారు.

సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగులకు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సహకార శాఖ కార్యాలయంలో జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఖజానాపై భారం పడని సమస్యలను పరిష్కరించాలని కోరారు. జీఓ 36ను అమలు చేసి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు ప్రతి ఐదేళ్లకు వేతన సవరణ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు జగరలేదని, 2019, 2024 తాలుకా పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ చేయాలని అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యూటీ సీలింగ్ విధించి రూ.2 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారని, గ్రాట్యూటీ చట్టాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగులకు రూ.5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలని, ఉద్యోగి సర్వీసులో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.20 లక్షల టర్మ్ బీమా పాలసీ చేయించి భరోసా కల్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో జిల్లా అధ్యక్షులు కొండవీటి చిన్నారావు, ప్రధాన కార్యదర్శి గోగినేని కిషోర్‌కుమార్, ఉపాధ్యక్షులు నిమ్మగడ్డ శ్రీనివాసరావు, సంఘాల సీఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా సహకార అధికారి వీరాచారికి వినతిపత్రం అందజేస్తున్న మొవ్వ వెంకటేశ్వరరావు, నాయకులు

46 మందిపై విద్యుత్తు చౌర్యం కేసులు

వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్తు శాఖ అధికారులు

గుంటూరు నగరం, ఫిరంగిపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల ఆధ్వర్యంలో ఫిరంగిపురం సెక్షన్‌లోని పలు గ్రామాల్లో అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్న, అనుమతించిన కేటగిరీకి బదులుగా వేరే కేటగిరీ వాడుతున్న, అదనపు లోడు వినియోగిస్తున్న 46 మందిపై కేసులు నమోదు చేశారు. రూ.4.86 లక్షల అపరాధ రుసుం విధించారు. గరుడాచలంపాలెం, 113తాళ్లూరు, మేరికపూడి, మునగపాడు, వేములూరుపాడు గ్రామాల్లో ఈ తనిఖీలు జరిగాయి. 37 మంది అధికారులు, 111 మంది సిబ్బంది 37 బృందాలుగా ఏర్పడి 2,250 సర్వీసులను పరిశీలించారు. డీఈఈలు గుర్నాధరావు, మల్లికార్జునప్రసాద్, రవికుమార్, శ్రీనివాసరావు, ఏఈఈలు దుర్గాప్రసాద్, సతీష్‌కుమార్, శివశంకర్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పీఎఫ్ రుణాలపై అసంబద్ధ అభ్యంతరాలు తగవు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్తు యాజమాన్యం పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పీఎఫ్ రుణాల ప్రతిపాదనలను అసంబద్ధ ఆడిట్ అభ్యంతరాలు చూపి తిరస్కరించడం తగదని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు అన్నారు. మంగళవారం జిల్లా ఆడిట్ అధికారి బి.మధురిమను ఏపీటీఎఫ్ నాయకులు కలిసి మాట్లాడారు. రూ.5 లక్షల పైన రుణ ప్రతిపాదనల దరఖాస్తు చేసుకుంటే సివిల్ సర్జన్, రూ.5 లక్షల లోపు అయితే అసిస్టెంటు సివిల్ సర్జన్ వైద్యుడి నుంచి మెడికల్ ధ్రువపత్రం తీసుకురావాలని.. ఉపాధ్యాయులకు వర్తించని నిబంధనలను చూపుతూ తిరస్కరించడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డీఏవోను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, ఉపాధ్యక్షులు పి.నాగశివన్నారాయణ, జి.దాస్, కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఆడిట్ కన్వీనర్ యు.వందనం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రూ.16.50 లక్షలతో బొంగరాలబీడు పరిశుభ్రత పనులు

ఈనాడు, అమరావతి: గుంటూరు నగరంలోని బొంగరాలబీడులో ఉన్న జీజీహెచ్ స్థలాన్ని రూ.16.50 లక్షల వ్యయంతో పరిశుభ్రం చేయిస్తున్నారు. మట్టి చదును పనులతో పాటు.. పిచ్చిమొక్కలు, వ్యర్థాల తొలగింపు పనులు జరుగుతున్నాయి. త్వరలో ఇక్కడ జీజీహెచ్ అనుబంధంగా కొన్ని విభాగాలకు భవనాల నిర్మాణం చేపట్టేలా అధికారులు కసరత్తు చేస్తున్న క్రమంలో తాజాగా చేస్తోన్న పనులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సమాయత్తం

తాడేపల్లి, న్యూస్‌టుడే: ప్రకాశం బ్యారేజీ దిగువున కుడివైపు సీతానగరం రైల్వే వంతెన వద్ద నుంచి కనకదుర్గమ్మ వారధి వరకు కృష్ణా నది వరద ముంపు నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సమాయత్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో మహానాడు ప్రాంతవాసులకు మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీలో భాగంగా ఈ రక్షణ గోడ నిర్మాణాన్ని రూ.294 కోట్లతో ప్రతిపాదించారు. దీని వల్ల తాడేపల్లి పరిధిలోని మహానాడు ప్రాంతానికి కృష్ణా వరద ముంపు నుంచి రక్షణ కలుగుతుంది. గతంలో విజయవాడ పద్మావతి ఘాట్ నుంచి కృష్ణానదిపై కనకదుర్గమ్మ వారధి వరకు రిటైనింగ్ వాల్ పూర్తి చేశారు. ఇదే తరహాలో ఇప్పుడు ఇక్కడ నిర్మిస్తున్నారు. దీనికి ప్రస్తుతం దీనికి సంబంధించిన మట్టి పరీక్షలు, నేల చదును చేసే పనులు చేపట్టారు. శంకుస్థాపనకు సీతానగరం రైల్వేవంతెన వద్ద జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పైలాన్ నిర్మిస్తున్నారు.

నేల చదును చేసి.. మట్టి పరీక్షలు చేస్తూ..

విద్యార్థులకు క్యూఎన్ఎక్స్ సాంకేతికతపై శిక్షణ

పెదకాకాని, న్యూస్‌టుడే: వీవీఐటీయూ విద్యార్థులకు ప్రముఖ బహుళ జాతీయ సంస్థ బ్లాక్‌బెర్రీ.. క్యూఎన్ఎక్స్, స్వేర్ సాంకేతికతపై శిక్షణ అందించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు యూనివర్సిటీ ఉపకులపతి వాసిరెడ్డి మహాదేవ్ తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా క్యూఎన్ఎక్స్ డైరెక్టర్ వీర్ బి.డి, సీనియర్ ఇంజినీర్ రామ్ సుధీర్, ప్రోగ్రాం డైరెక్టర్ దశరథ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్లాటూన్లపై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వీర్ బి.డి మాట్లాడుతూ.. క్యూఎన్ఎక్స్ టెక్నాలజీ నేర్చుకోవడంతో ఆటోమేషన్, రోబోటిక్స్, మెడికల్, డివైజెస్ రంగాల్లో సులువుగా కొలువులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ల్యాబ్‌ను ప్రారంభించారు. వర్సిటీ రిజిస్ట్రార్ మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్ గిరిబాబు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి బంగారం మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరలకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

K.L.యూనివర్సిటీ దగ్గర SP's [illegible], 201, వెస్ట్‌ఫేస్, 1000sft, 2BHK, [illegible] 32 లక్షలకే అమ్మబడును. 7729972411, 9963199595.

HOUSE FOR SALE

GENERAL

201 చ.గ.లలో [illegible] NRIs, [illegible] 8919386329. No mediators.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT [illegible] APCRDA [illegible] 77290 75959, 99591 27008.

JOBS

Wanted Lady Gynaecologist MS (OBGY) or DGO Padmavathi Hospital, Challapalli (Contact 9am to 4pm). ✆ 98850 51179.

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing, Quality, Raw Material Marking, Accounts. Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

HYD యూనిట్ [illegible] ✆ 81215 41212.

గుంటూరు, ఆటోనగర్, HP [illegible] PT/FT. 77996 89889, 80745 46302.

[illegible] 10K-11k. 85558 93938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు SENIOR CONSTRUCTION SITE INCHARGES [illegible] CIVIL Diploma లేదా CIVIL Engineering. వయస్సు: 30 [illegible] 8978480429.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు [illegible] ✆ 08632233291.

తెనాలి దగ్గర, [illegible] 11777, 80961 61777.

అమెరికా(USA) డల్లాస్‌లో [illegible] 93462 68118, 95814 25282.

పెయింట్ షాపులో [illegible] 13000; [illegible] GNT. ✆ 98484 84488.

గమనిక [illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

ఒంటరి మహిళలే లక్ష్యంగా చోరీలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఒంటరి మహిళలే లక్ష్యంగా బంగారు గొలుసులు చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని ఏలూరు జిల్లా ముదినేపల్లి పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రావణ్‌కుమార్ విలేకరులకు వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన మచ్చా వెంకటేశ్, పటాన్ సలీం బాషాలు ద్విచక్రవాహనంపై వచ్చి అక్టోబరు 10న వడాలి, పెయ్యేరులో, నవంబరు 25న గురజలో మహిళల మెడలోని బంగారు గొలుసుల చోరీకి పాల్పడ్డారని తెలిపారు. కైకలూరు రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై వీరభద్రరావు సిబ్బందితో కలిసి సుమారు నెల రోజుల పాటు వందల సీసీ కెమెరాలను పరిశీలించి, సాంకేతికతను వినియోగించుకుని కేసును ఛేదించి నిందితులను గుర్తించారన్నారు. మచ్చా వెంకటేశ్‌పై దాదాపు 18 కేసులు, పటాన్ సలీంబాషాపై తొమ్మిది కేసులు, అలాగే 2022లో తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఇరువురిపై లాభార్జన కోసం హత్యకేసు ఉందన్నారు. వీరిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని చెప్పారు. వారి వద్ద నుంచి పల్సర్ బైకు, సుమారు రూ.5.50 లక్షలు విలువ చేసే ఆరున్నర కాసుల బంగారం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వినూత్నంగా ప్రారంభించిన కార్యక్రమం ద్వారా బంగారం పోగొట్టుకున్న బాధితుల ఇంటివద్దకే వెళ్లి వారి గొలుసులు అందిస్తామని చెప్పారు. ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కేసును ఛేదించిన సీఐ, ఎస్సైతో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)



వచ్చిన బస్తాలు:	59,113
అమ్మకాలు:	56,159
నిల్వలు:	11,549

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	11,500-15,400
273	11,500-14,300
341	10,500-16,500
సూపర్10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,800
బాడిగ	10,500-16,400
దేవనూరు డీలక్స్	11,000-17,000
ఆర్మూర్	10,000-12,500

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,700
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,500
4884	11,500-14,300
సూపర్10	12,000-16,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,300
దేవనూరు డీలక్స్	10,500-15,800
తాలు	5,200-7,600

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈనాడు FM కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉదయరాగం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
[illegible]	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
[illegible]	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలపై కేసు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామాల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు లారీలను మంగళవారం తుళ్లూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రాజధాని ప్రాంతం నుంచి ఎన్‌టీఆర్ జిల్లా తుమ్మలపాలెం వైపు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తుండగా తుళ్లూరు పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు, రెండు లారీలపై తుళ్లూరు ఎస్.ఐ మురళీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజకీయాల కన్నా దేశమే గొప్ప

బాపట్ల, న్యూస్‌టుడే: చట్టసభల్లో, బయట నోరు పారేసుకుని అరిస్తేనే రాజకీయం అన్న విధంగా వ్యవహరిస్తున్న కొందరు నేతలు వాజ్‌పేయీ ప్రసంగాల వీడియోలు చూసి ఆదర్శంగా ఎలా ఉండాలో నేర్చుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో చేపట్టిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం బాపట్ల చేరుకుంది. బాపట్ల జిల్లా మహాత్మాజీపురం సమీపంలోని ఎన్‌హెచ్ 216ఏ బైపాస్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని మంత్రులు కొలుసు, అనగాని, గొట్టిపాటిలతో కలిసి మాధవ్ ఆవిష్కరించి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పార్థసారథి మాట్లాడుతూ రాజకీయాలు, పార్టీల కన్నా దేశం గొప్పది అని బలంగా విశ్వసించి పని చేసిన ఆదర్శ నేత అటల్ అని అన్నారు. వైకాపా నేతలు రప్ప రప్ప అంటూ మాటల తూటాలతో రాజకీయాలను కలుషితం చేశారన్నారు. విమర్శలు ఎలా చేయాలి, సమస్యలపై ఎలా గళమెత్తాలో అటల్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. అమెరికా, ఇతర అగ్రదేశాలు హెచ్చరించినా పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి భారత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.

వాజ్‌పేయీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న పార్థసారథి, సత్యప్రసాద్, రవికుమార్, మాధవ్

గ్రామీణ జీవన విధానంపై అధ్యయనం

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: ఆర్వీవీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరంలో భాగంగా విద్యార్థులు మంగళవారం గ్రామీణ ప్రజల జీవన విధానంపై క్షేత్రస్థాయి అధ్యయనం చేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓబులునాయుడుపాలెం, పొత్తూరు, యనమదల, చౌడవరం తదితర గ్రామాల్లో రైతులు, పాడి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో ఉన్న వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి ప్రభుత్వం ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆధునిక సాంకేతికత, డిజిటల్ సాధనాలు, స్మార్ట్ వ్యవసాయ విధానాల వినియోగంతో ఉత్పత్తి పెంచుకునే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడితో మాట్లాడుతున్న విద్యార్థులు

ఫిబ్రవరి 10 నుంచి పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని పీజీ కళాశాలలో పరీక్షల షెడ్యూల్‌ను సీఈ ఆలపాటి శివప్రసాద్ మంగళవారం విడుదల చేశారు. ఫిబ్రవరి 10 నుంచి మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమవుతాయని సీఈ తెలిపారు. విద్యార్థులంతా జనవరి 8లోగా ఫీజులు చెల్లించాలని సీఈ వెల్లడించారు. మరిన్ని వివరాలను ఏఎన్‌యూ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నందికొట్కూరులో నిషేధిత డ్రగ్ పౌడర్ స్వాధీనం

ఎన్‌సీబీ అదుపులో నిందితులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో నిషేధిత డ్రగ్ పౌడరు తయారీ కలకలం సృష్టించింది. ఆల్ప్రాజోలం అనే నిషేధిత మందును తయారు చేస్తున్నట్లు తెలుసుకున్న ఎన్‌సీబీ (నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో) మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు దుకాణ సముదాయంపై ఉన్న భవంతిపై దాడి చేసింది. అందులో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు కిలోల పౌడరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీటి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని సమాచారం. ఉదయం నుంచి రాత్రి వరకు విచారణ కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలలో కల్లులో ఈ మందు కలిపి అమ్ముతున్నట్లు నిర్ధారించుకున్న నార్కోటిక్స్ బృందం విచారణ చేపట్టింది. గద్వాలలో విక్రయిస్తున్న యువకుడిని పట్టుకుని విచారించగా డొంక కదిలింది. దాని ఆధారంగా అధికారులు దాడులు జరిపారు.

సులువుగా డబ్బులు సంపాదించాలని..

పట్టణానికి చెందిన ఓ యువకుడు గుంటూరుకు చెందిన మరో యువకుడితో కలిసి ఆన్‌లైన్‌లో రసాయనాలను తెప్పించుకుని తెల్లటి పౌడర్‌లో దీనిని తగు మోతాదులో కలిపి గత మూడు నెలలుగా విక్రయిస్తూ ఉండేవాడు. ఉన్నత విద్యనభ్యసించిన నందికొట్కూరు యువకుడు తక్కువ కాలంలోనే డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిసింది. తయారు చేసిన పౌడరును ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తూ ఉండేవాడు. మూడు నెలల్లో సుమారు 10 వేల కిలోలు విక్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీటితో చాక్లెట్లు సైతం తయారు చేసి పరిచయమైన వారికి అమ్ముతున్నట్లు తెలిసింది. కొందరు విద్యార్థులకు సైతం అలవాటు చేసి ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. ఈ కోణంలోనూ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

ధనుర్మాసం ప్రారంభం

పొన్నూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా పట్టణ పరిధిలోని శ్రీసుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత సాక్షి భావనారాయణ స్వామి, పద్మావతి, గోదాదేవి సమేత స్వర్ణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో మంగళవారం తెల్లవారుజామున స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో స్వర్ణ వెంకటేశ్వరస్వామి

తెనాలి

• తెనాలి • పొన్నూరు

గంగాజలంతో అభిషేకాలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి గంగానమ్మపేట పర్వత వర్ధని సమేత రామేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి పూజాద్రవ్యాలతో అభిషేకం చేయడం వల్ల దెబ్బతింటుందని, కేవలం గంగాజలంతోనే అభిషేకాలు నిర్వహించేలా ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు అందాయని ఆలయ ఈవో రమణకుమారి తెలిపారు. భక్తులు ఈ సూచనలు పాటించాలని ఆమె కోరారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1600
అత్యల్పం: 1000
సగటు: 1300

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు: 80085 73144

? తెనాలి పట్టణ ఐతానగర్ రోడ్డులో ఉన్న రక్షిత మంచి నీటి ప్రధాన పైపులైన్ నుంచి తాగునీరు వృథా అవుతుంది.
- **స్థానికులు, ఐతానగర్**

✔ వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

? తెనాలి ఆర్‌ఆర్‌నగర్ రాజీవ్ గృహకల్ప ఎదురుగా వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయాయి. - **సుజాత, ఆర్‌ఆర్‌నగర్**

✔ సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగిస్తాం.
- **రామఅప్పలనాయుడు, మున్సిపల్ కమిషనర్**

★ తెనాలి పట్టణ నాజరుపేటలో విద్యుత్తు తీగలపై చెట్ల కొమ్మలు వాలిపోయాయని స్థానికులు ఈ నెల 16న 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా విద్యుత్తు విభాగ అధికారులకు తెలియజేయగా కొమ్మలను తొలగించారు. ★ తెనాలి పట్టణ రామలింగేశ్వరపేట డిపో కూడలిలోని ప్రధాన కాలువ పూడికతో నిండిపోయిందని స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయగా స్పందించి సమస్య పరిష్కరించారు.

- **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

వైద్యఆరోగ్యశాఖలో కొరవడిన సమన్వయం

కొల్లిపరలో జ్వరాలపై భిన్న నివేదికలు

కొల్లిపరలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

కొల్లిపర, న్యూస్‌టుడే: వైద్యఆరోగ్యశాఖలో కొరవడిన సమన్వయం రోగులకు శాపంగా మారుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జ్వరాలతో బాధపడుతున్నవారిని గుర్తించేందుకు ఆ శాఖ సిబ్బంది చేపట్టిన సర్వే ఇదే విషయాన్ని తేటతెల్లం చేస్తోంది. కొల్లిపర గ్రామస్థులు కొద్ది రోజులుగా విషజ్వరాలతో సతమతమవుతున్నారు. చికిత్స కోసం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో చేరుతున్నట్లు అక్కడి రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు జబిలిల గ్రామంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) సిబ్బందితో ఓ సర్వే చేయించారు. అందులో మాత్రం జ్వరలక్షణాలతో బాధపడుతున్న రోగులు ఎవరూ లేరంటూ ఉన్నతాధికారులకు నివేదిక పంపించడం గమనార్హం.

జ్వరపీడితులు లేరంట..

కొల్లిపర వీరభద్ర కాలనీలోని ఓ మహిళ జ్వర లక్షణాలతో తెనాలి జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఆమెకు నిర్వహించిన రక్తపరీక్షల్లో స్క్రబ్‌టైఫస్ సోకినట్లు అధికారులు గుర్తించారు. ఆ విషయాన్ని స్థానిక వైద్యఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న పీహెచ్‌సీ సిబ్బంది మంగళవారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. కాలనీలోని 129 ఇళ్లకు వెళ్లి 18 మంది జలుబు, దగ్గుతో మాత్రమే బాధపడుతున్నారని తేల్చారు. జ్వరపీడితులు లేరని నివేదిక సమర్పించారు.

సామాజిక ఆరోగ్య కేంద్రంలో..

కొల్లిపరలోని సీహెచ్‌సీలో గత ఏడు రోజుల్లో స్థానిక గ్రామంతో పాటు పరిసర పల్లెల నుంచి పది మంది విషజ్వర లక్షణాలతో చేరి చికిత్స పొందుతున్నారు. రక్తపరీక్షల్లో ముగ్గురికి టైఫాయిడ్ గుర్తించారు. మరో ఏడుగురు సాధారణ జ్వరంతో ఉన్నారు. రెండు రోజుల క్రితం కూడా కొల్లిపర గ్రామానికి చెందిన ముగ్గురు సీహెచ్‌సీలో చేరినట్లు అక్కడి రికార్డుల్లో నమోదైంది. ఈ నివేదికల మధ్య వ్యత్యాసాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి, పరిస్థితులను చక్కదిద్దాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యడ్లపాటి సేవలు మరువలేనివి



వెంకట్రావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మురళీకృష్ణ, సాంబిరెడ్డి, ప్రసాద్ తదితరులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: రాజ్యసభ మాజీ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఆయన జయంతిని తెనాలిలోని స్వగృహంలో నిర్వహించారు. సహకార రంగం ప్రాధాన్యాన్ని గుర్తించి పాలకులు నడుచుకోవాలని, రైతులకు గిట్టుబాట ధర కల్పించి వ్యవసాయాన్ని పండగగా మార్చాలని యడ్లపాటి వెంకట్రావు ఎప్పుడూ చెబుతుండేవారని ఈ సందర్భంగా వక్తలు గుర్తుచేసుకున్నారు. వంగా సాంబిరెడ్డి, వి.ఎస్.కె.ప్రసాద్, విశ్రాంత డీఈఈ రమేష్, రావి చిన్ని, ఎస్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో కార్యాలయ ఆధునికీకరణ

సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ గోపాలకృష్ణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆధునికీకరించాలన్న సంకల్పం అందరి సహకారంతోనే సాధ్యమైందని ఎమ్మార్వో గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి అందరిని అభినందించారు. మన ఊరు, మన కార్యాలయం నినాదం ప్రజలకు చేరువైందన్నారు. దాతలు ముందుకొచ్చిన తీరు, ప్రతి పనిలో తమ వంతు చేయూత ఇచ్చిన వివిధ బృందాల ప్రతినిధులు, రేయింబవళ్లు శ్రమించిన రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

కీలక వంతెనకు మరమ్మతులేవి?

తెనాలి-గుంటూరు వారధిపై అధ్వానంగా మారిన నడకదారి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతం మీదుగా చెంచుపేటకు దారి తీసే 'తెనాలి-గుంటూరు వంతెన' నిర్వహణ అధ్వానంగా ఉంది. రైల్వే లైన్ల మీది నుంచి సాగే ఈ వంతెన అత్యంత కీలకమైనది. పట్టణానికి రెండో వైపున ప్రాంతాలకు, అంగలకుదురు, సంగంజాగర్లమూడి తదితర గ్రామాల మీదుగా గుంటూరుకు, నారాకోడూరు నుంచి పొన్నూరు, బాపట్ల ప్రాంతాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. నిత్యం వేల వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ పర్యవేక్షణ సరిగా లేదు. కొన్నేళ్లుగా నిర్వహణ లేకపోవడంతో వారధి కింది వైపు దెబ్బతినడంతో పాటు ప్రధానంగా నడకదారులు పూర్తిగా పెచ్చులూడిపోయి గుంతలుగా ఏర్పడ్డాయి. అవి చిన్నవిగా ఉన్నప్పుడు మరమ్మతులు చేపట్టకపోవడంతో క్రమంగా పెద్దవిగా మారిపోయాయి. ఈ తీరుతో మొత్తంగా వంతెనకే నష్టం వాటిల్లే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తుంది. వీటికి మరమ్మతులు చేయాలని కొద్ది నెలల క్రితం తెనాలి పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘ ప్రతినిధులు నిరసన ప్రదర్శన సైతం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు విన్నవిస్తున్నారు.

అనుమతుల్లేని నిర్మాణాలను ఉపేక్షించొద్దు

మాట్లాడుతున్న మధుకుమార్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో ఈ ఏడాది ఆగస్టు తర్వాత నుంచి అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళికా విభాగం గుంటూరు ప్రాంతీయ ఉప సంచాలకులు మధుకుమార్ తెల్చిచెప్పారు. పురపాలక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమతులు తీసుకోకుండా నిర్మాణాలు జరుపుతుంటే ఉపేక్షించొద్దని స్పష్టం చేశారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలను ప్రభుత్వం ప్రకటించినా అర్హుల నుంచి ఆ మేరకు దరఖాస్తులు రావట్లేదన్నారు. వీటిపై సందేహాలు ఉంటే ఏసీపీ వి.వాణిని అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. కమిషనర్ రామఅప్పలనాయుడు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఇంజినీర్లు, బిల్డింగ్ లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.50 వేల చెక్కును సంబంధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మంగళవారం సంగం జాగర్లమూడిలో అందించారు. తొలుత ఆయన గ్రామానికి వచ్చిన కెనడా సెనెటర్ పండా శివలింగప్రసాద్‌తో సమావేశమయ్యారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

ప్రత్యేక ఆధార్ శిబిరాల ఏర్పాటు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రామఅప్పలనాయుడు కోరారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 17న ఐతానగర్, మారీసుపేట మున్సిపల్ హైస్కూల్, 18న కొత్తపేట, చెంచుపేట మున్సిపల్ హైస్కూల్, 20న కొత్తపేట దొడ్డపనేని ఇందిర బాలికోన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, 23న గంగానమ్మపేట మున్సిపల్ హైస్కూల్, సుల్తానాబాదు భాష్యం ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో ఆధార్ శిబిరాలు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. ప్రతి పాఠశాలలో రెండు రోజులు ఈ శిబిరాలు ఉంటాయన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయన్నారు. సంబంధిత పత్రాలతో తల్లిదండ్రులు, వారి పిల్లలను తీసుకొచ్చి ఆధార్ తీయించుకోవాలని ఆయన సూచించారు.

స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన చెందొద్దు

డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నపూర్ణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పాజిటివ్ వచ్చిన వారికి తగిన చికిత్స అందిస్తున్నట్లు తెనాలి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. ఇప్పటివరకు ఈ వ్యాధితో ఎవరు మృతి చెందలేదన్నారు. స్క్రబ్ టైఫస్ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మంగళవారం ఆమె వివరించారు. 'ఎక్కువ జ్వరం, తల, ఒళ్లునొప్పులు, శరీరంపై దద్దుర్లు కలిగిన వారు సమీపంలోని వైద్యుడ్ని సంప్రదించాలి. అలాగే పంట పొలాలకు వెళ్లివచ్చిన వారి శరీరంపైన ఎర్ర, నల్లని మచ్చలు ఉంటే చూపించుకోవాలి. పురుగులు కుట్టకుండా ఒంటి నిండా దుస్తులు ధరించాలి. దోమ తెరలు వాడాలి. ఇళ్లల్లో ఏళ్లుగా కదిలించని వస్తువులు, సామగ్రిని తరచూ శుభ్రం చేయాలి. జనసంచారం లేని పొదలు, గడ్డి మొక్కల వద్దకు వెళ్లడం, కూర్చోవడం వంటి పనులు చేయొద్దు. స్క్రబ్ టైఫస్ జ్వర అనుమానిత లక్షణాలు వచ్చినవారికి గుంటూరు వైద్యకళాశాల, తెనాలి జిల్లా ఆసుపత్రిలో రక్తనమూనాలు సేకరిస్తున్నారు. ఎలీసా పరీక్షలు చేసి పాజిటివ్ లేదా నెగిటివ్ అనే విషయాన్ని నిర్ధారిస్తున్నారు. పాజిటివ్ కేసులకు క్రమం తప్పకుండా చికిత్స అందించి నయమైన తర్వాత డిశ్ఛార్జి చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి 70 మందిని సురక్షితంగా ఇంటికి పంపించాం' అని అన్నపూర్ణ వివరించారు.

ప్రమాదం జరగక ముందే స్పందించండి

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని 14వ వార్డులో సాగునీటి కాలువపై నిర్మించిన వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. చిన్నారులు లేదా రాత్రివేళ వచ్చే వాహనదారులు అందులో పడిపోయే అవకాశం ఉండటంతో వారధికి ఒక వైపు కర్ర అడ్డంగా పెట్టారు. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి రక్షణ గోడలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

రోడ్డు మధ్యలో గుంత.. ఆదమరిస్తే చింత

పొన్నూరు, న్యూస్‌టుడే: పొన్నూరు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యాలయం లోపలికి వెళ్లే మార్గంలో రహదారిపై కొన్ని నెలల క్రితం ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. వేగంగా వస్తున్న వాహనదారులు ఇక్కడికి రాగానే ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. మరింత మంది గాయపడక ముందే అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

భారీ వాహనాల రాకపోకలతో ఇబ్బందులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ చినరావూరు టిడ్కో గృహాల సమీపంలో వెంచర్లు వేసిన యజమానులు ఇక్కడి రోడ్లపై నుంచి భారీ లోడు వాహనాలు నడిపిస్తుండటంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలతో రోడ్లు దెబ్బతింటున్నాయని వారు వాపోతున్నారు. దీంతో కమిషనర్ రామఅప్పలనాయుడు ఆదేశాల మేరకు ఏసీపీ వాణి మంగళవారం టిడ్కో గృహాల రోడ్లను పరిశీలించారు. టిడ్కో అధికారుల నుంచి అనుమతి తీసుకొని లోడు వాహనాలు నడిపించుకోవాలని ఆమె యజమానులకు సూచించారు

స్థానికులతో మాట్లాడుతున్న ఏసీపీ వాణి

అవీ ఇవీ

కంపోస్టుయార్డులో మంటలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: బుర్రిపాలెం రోడ్డులోని కంపోస్టుయార్డుకు తరలించిన చెత్తకు మంగళవారం నిప్పు అంటుకుని మంటలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆ ప్రాంతమంతా గంటసేపు పొగ వ్యాపించింది.

హుండీ లెక్కింపు నేడు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గంగానమ్మపేట పర్వత వర్ధనీ సమేత రామేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు చేపడుతున్నట్లు ఈవో వి.వి.రమణ కుమారి తెలిపారు. మంగళవారం తెనాలిలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని సీసీ పుటేజీ ద్వారా దేవాదాయశాఖ అధికారులు పరిశీలిస్తుంటారని వివరించారు.

పింఛనర్ల దినోత్సవం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జాతీయ పింఛనర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న బుధవారం తెనాలి సంఘ కార్యాలయంలో వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల సంఘం, తెనాలి యూనిట్ ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశరావు మంగళవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు మొదలయ్యే కార్యక్రమంలో 75 సంవత్సరాలు నిండిన పింఛనర్లను సత్కరించడం, సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ ఉంటుందని వివరించారు.

పోలీసులుగా ఎంపికైన మాజీ సైనికులకు అభినందన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దేశ రక్షణ కోసం చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించిన వారంతా, ప్రజా క్షేత్రంలో అంకితభావంతో పనిచేయాలని మాజీ సైనిక రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు శంకరరావు పేర్కొన్నారు. పోలీసులుగా ఎంపికైన పలువురు మాజీ సైనికులను పట్టణంలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆయన అభినందించారు. మిలిటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణింపు.. లక్ష్యంతో ముందడుగు

కబడ్డీ పోటీల్లో అందుకున్న ట్రోఫీతో హేమలత, చంద్రిక

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి జేయంజే మహిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న హేమలత, చంద్రిక క్రీడల్లో రాణిస్తున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర సాధనతో సత్తా చాటుతున్నారు. ఇప్పటికే అంతర్ కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతిభ చాటడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అక్కడా రాణిస్తూ పతకాలే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు.

కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రావీణ్యం..

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్దం గ్రామానికి చెందిన రైతు చిట్టిబాబు, శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె 'హేమలత' బీకామ్ మూడో ఏడాది చదువుతుంది. చిన్నప్పటి నుంచి ఆటలపై ఆసక్తితో సాధన మొదలుపెట్టి కొనసాగిస్తోంది. కబడ్డీ పోటీల్లో జట్టులో కీలకపాత్ర పోషిస్తూ అంతర్ కళాశాలల స్థాయిలో ప్రతిభ చూపింది. అనంతరం విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికై సౌత్ జోన్ పోటీల్లో రాణించింది. బాల్ బ్యాడ్మింటన్‌లోనూ అంతర్ కళాశాలల పోటీల్లో మెరుగైన ప్రదర్శనతో వర్సిటీ జట్టుకు ఎంపికై జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంతో పాటు తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన పోటీల్లో పాల్గొంది. జాతీయ క్రీడాకారిణిగా గుర్తింపు పొందడంతో పాటు ఎస్సై కావాలన్నది తన లక్ష్యమని వివరించింది.

ఆరో తరగతి నుంచి సాధన

తెనాలికి చెందిన చంద్రిక తండ్రి చనిపోవడంతో తల్లి కనకదుర్గ తాను పనిచేస్తూ ఇద్దరు కుమార్తెలను చదివిస్తున్నారు. బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న చంద్రిక ఆరోతరగతి నుంచి వాలీబాల్, కబడ్డీల్లో శిక్షణ తీసుకుంటుంది. నేటికీ సాధన కొనసాగిస్తూ ఆయా క్రీడల్లో రాణిస్తోంది. కబడ్డీలో అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ చాటి విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికై ప్రాతినిధ్యం వహించింది. వాలీబాల్‌లో అండర్-17, అండర్-19 విభాగాల్లో జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటింది. కొద్ది రోజుల క్రితం జరిగిన అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికై ఇప్పుడు చెన్నైలో జరుగుతున్న అంతర్ విశ్వవిద్యాలయాల పోటీల్లో మెరుగైన ఆటను ప్రదర్శిస్తుంది. జాతీయస్థాయిలో రాణించడం, వ్యాయామ ఉపాధ్యాయినిగా ఉద్యోగం సాధించడం తన లక్ష్యాలని చెబుతుంది.

కొత్త 'ఉపాధి' చట్టంతో వ్యవసాయ కార్మికులకు నష్టం

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని మంగళవారం పొనుగుపాడు, గుండాలపాడు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఉపాధి హామీ కొత్త బిల్లును ఉపసంహరించుకోవాలని, దీని వల్ల వ్యవసాయశాఖ కార్మికులు, పేద, చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి మస్తాన్ వలి, ధారా సుబ్బారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వ్యకాసం రాష్ట్ర నాయకురాలు వి.రాణి, జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు విమర్శించారు. దీనికి నిరసనగా ఆయా ప్రతులను మంగళవారం సాయంత్రం చిలువూరులో దగ్ధం చేశారు.

డాక్యుమెంట్లు పోయినవి

గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, రామలింగేశ్వరపేట, భాగవతుల వారి వీధి, డోర్ నెం. 21-9-8/Aకు కాపురస్తుడు పుచ్చా శంకరరావు గారి కుమారుడు **పుచ్చా విజయకుమార్** అను నేను ప్రమాణ పూర్వకముగా తెలియచేయు అఫిడవిట్.

హైదరాబాద్ సిటీ, అలకాపురిలోని అన్విత ఇన్‌ఫ్రా వారి తరుపున ప్రొప్రయిటర్ అయిన పుచ్చా విజయకుమార్ అనే నేను పసుమర్తి ప్రభాకర శ్రీనివాసమూర్తి వగైరాల వలన ది.24-09-2025వ తేదీన సరూర్ నగర్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం.6687/2025గా ఒక డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును రిజిస్టరు చేయించుకొనియున్నాను. రిజిస్టరు జరుగు సమయమందు సదరు డాక్యుమెంటుకు లింకు డాక్యుమెంటుగా యున్న ద.నెం.515/1964కు విక్రయ దస్తావేజును నాకు వారు ఇచ్చియున్నారు. సదరు దస్తావేజును మరియు మరికొన్ని ఇతర దస్తావేజులను ఫోటోస్టాట్ తీయించు నిమిత్తమై తెనాలి టి.బి. రోడ్డులోని జిరాక్స్ సెంటర్కు బైక్ పై వెళ్ళుతున్నప్పుడు జారీ పోయినది. కావున సదరు దస్తావేజు నెంబరు 515/1964కు గల విక్రయ దస్తావేజు దొరికిన యెడల ఫోన్ నెం. **98483 42241**కు తెలియజేయగలరు.

చిరువ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ తోడ్పాటుతో మోరంపూడికి చెందిన గొరికపూడి లాజర్‌కు బల్ల రిక్షా, పెదకొండూరులో చిరు వ్యాపారి కుంపటి బుజ్జికి బడ్డీ కొట్టును కూటమి నాయకులు మంగళవారం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జంపాల హరిప్రసాద్, ప్రభాకర్, జనసేన నాయకుడు సోమరౌతు హేమంత్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రవికిషోర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పెదకొండూరులో లబ్ధిదారుకు బడ్డీ కొట్టును అందజేస్తున్న కూటమి నాయకులు

మహిళ ఆత్మహత్య

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సీఎం కాలనీకి చెందిన వెంకటరమణ(50) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు మూడో పట్టణ పోలీసులు మంగళవారం తెలిపారు. తమ మూడో కుమార్తె పనిలోకి వెళ్లకపోవడంతో ఆమెను బెదిరించడానికి ఈ నెల 10న పురుగుల మందు తాగిన వెంకటరమణ గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈ నెల 14న మృతి చెందినట్లు వివరించారు.

విశ్రాంత ఉద్యోగికి తీవ్రగాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సుల్తానాబాద్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి రమేష్(70) సోమవారం తన ద్విచక్రవాహనంపై అంగలకుదురు వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే ఆయన్ని తాడేపల్లిలోని మణిపాల్ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

బస్సు, ద్విచక్రవాహనం ఢీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటన తెనాలి మండలం కొలకలూరు వద్ద మంగళవారం జరిగింది. ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న శ్రీనివాసరావు, రామకృష్ణ గాయపడ్డారు. వారిని 108 వాహనం ద్వారా వైద్యశాలకు తరలించారు.

వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యాబోధన

మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో బిహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యనందించేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో సలీంబాషా ఆదేశించారు. మంగళవారం సెయింట్ జోసఫ్ బీఈడీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హాలులో టీచర్ వాలంటీర్లు, కేర్ టేకర్లకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీంబాషా మాట్లాడుతూ ఉపాధి కోసం వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబాల పిల్లలకు బోధన ఎలా చేయాలో ప్రథమ్ ఎన్జీవో సహకారం తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ఏ ఏపీసీ ఐ.పద్మావతి మాట్లాడుతూ ప్రత్యేక సర్వేలో 2,196 మంది పిల్లల వివరాలు సేకరించామన్నారు. వారికి లెర్నింగ్ సపోర్ట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు కావాలని డీఈవో సలీం బాషా పేర్కొన్నారు. మంగళవారం సంజీవయ్యనగర్‌లోని డాక్టర్ పీపీడీ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేట ఎస్‌జెఆర్‌ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ఆయన పర్యటించారు. స్లిప్ టెస్ట్ పేపర్లను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేలా కృషి చేయాలన్నారు.

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల శ్రేయస్సుకు భిన్నంగా వ్యవహరించే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని, విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయరాదని డీఈవో సలీం బాషా స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం పరీక్ష భవన్‌లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అనైతిక అడ్మిషన్లకు పాల్పడుతున్నాయని, ఒక పాఠశాలలో విద్యార్థులని మరో పాఠశాలలో చేర్చుకుని తర్వాత ఫీజుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. దీనివల్ల విద్యార్థులు మానసిక ఇబ్బందులు పడుతున్నారని, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంటోందన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ సిటి, సత్యనారాయణపురం కాపురస్తులు నీరుమళ్ళ కోటేశ్వరరావు గారి కుమారుడు వెంకట భాగ్యారావు ఇచ్చిన సంజాయిషీపై ఇచ్చిన సంజాయిషీపై మీకు తెలియజేయునది ఏమనగా.. గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, చెంచుపేట, కోగంటి శివ హైస్కూల్ రోడ్డు కాపురస్తుడు శ్రీ సాయి ఆటో ఫైనాన్స్ కన్సల్టెన్సీ ప్రొప్రైటర్ జల్లి ఫ్రాన్సిస్ గారి కుమారుడు శౌరిబాబు అను అతను వ్యాపారంలో ఇవ్వవలసిన బాకీ రూ.51,46,324/-లు నిమిత్తం ది.03-02-2024న నా క్లయింట్‌తో వ్రాసుకున్న మెమోరాండమ్ ప్రకారం ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని నా క్లయింటు వద్ద తనఖా పెట్టి దానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులను కూడా నా క్లయింటు కస్టడీలో ఉంచియున్నారు. ఇప్పటి వరకు సదరు పై వ్యక్తి నా క్లయింటుకు ఇవ్వవలసిన బాకీ చెల్లించియుండలేదు. కావున సదరు తనఖా పెండింగులో ఉండియున్నది. కావున ఈ నోటీసు ద్వారా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటుకి తెలియకుండగా ఈ ఆస్తిపై ఎటువంటి క్రయ, విక్రయాలు జరపవలదు. ఒకవేళ నా క్లయింటు తీసుకునే చర్యలకు మీరు పూర్తిగా బాధ్యులు అగుదురు.

షెడ్యూలు: 1వ అయిటం: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తుమ్మపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన తుమ్మపూడి గ్రామ డి. నెం. 111-2బికు య. 3-49లు మింజుమలె మెరక భూమికి **హద్దులు: తూర్పు:** సూర్యదేవర సత్యనారాయణ వరప్రసాద్, **దక్షిణం:** నూతలపాటి రవికుమార్ గారి భూమి, **పడమర:** మల్లమనేని శ్రీనివాస్ గారి భూమి, **ఉత్తరం:** రాయపరావు సీతారామయ్య గారి భూమి. ఈ హద్దుల మధ్యస్థమయిన య. 0.18 సెంట్లు లేక 728-48చ మెరక భూమి యావత్తు యాజమెంట్ హక్కులతో సహా.

2వ అయిటం: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తుమ్మపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన తుమ్మపూడి గ్రామ డి. నెం. 111-2బికు య. 3-49లు మింజుమలె మెరక భూమికి **హద్దులు: తూర్పు:** ఉజ్జీ కాల్వ హద్దు, **దక్షిణం:** మల్లమనేని శ్రీనివాస్ గారి భూమి, **పడమర:** నూతలపాటి రవికుమార్ గారి భూమి, **ఉత్తరం:** నర్రా వెంకటేశ్వరరావు గారి భూమి. ఈ హద్దుల మధ్యస్థమయిన య. 16.05 సెంట్లు లేక 667-73చ మెరక భూమి యావత్తు యాజమెంట్ హక్కులతో సహా.

3వ అయిటం: గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, సుల్తానాబాద్, ప్లాట్ నెం. 62కులో చ.గ. 106.00లు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 61, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 63, **ఉత్తరం:** ప్లాట్ నెం. 57. ఈ హద్దుల మధ్యస్థమయిన ప్లాట్ నెం. 62కులో చ.గ. 106.00లు ఖాళీ స్థలము యావత్తు యాజమెంట్ హక్కులతో సహా.

4వ అయిటం: గుంటూరు జిల్లా, తెనాలి రిడి॥ యిలాకా, కఠెవరం గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన కఠెవరం గ్రామ డి నెం. 304/ఎ/2ఎ (304/ఎ2బి) రు జోరు నెం. 2-89/1రు మింజుమలె ఖాళీ నివేశన స్థలములో ఏ.సి.సి. రేకుల షెడ్డునకు **హద్దులు: తూర్పు:** పుచ్చా నాగభూషణం గారి స్థలము హద్దు, **దక్షిణం:** పంచాయతీ బజారు హద్దు, **పడమర:** బండికళ్ళ వీరయ్య గారి స్థలము హద్దు, భూమి, **ఉత్తరం:** పంచాయతీ బజారు హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ 144-00లు లేక చ.మీ 120.39లు ఖాళీ నివేశన స్థలములో ఏ.సి.సి. రేకుల షెడ్డు అసెస్మెంట్ నెం. 2900కు, ఎస్.సి నెం. 1211653002052 యావత్తు యాజమెంటు హక్కులు రాకపోకలతో సహా.

ఇట్లు: **వి.ప్రవీణ్ కుమార్,** న్యాయవాది, విజయవాడ.. సెల్‌నెం. 78931 83533 ది. 11-12-2025, స్థలం: విజయవాడ

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వెంగళాయపాలెం చెరువు పరిశీలన

గుంటూరురూరల్, న్యూస్‌టుడే: వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ. 1.20 కోట్లతో అభివృద్ధి చేసిన వెంగళాయపాలెం చెరువును సోమవారం ఉమ్మడి నెల్లూరు, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఏవోలు మొత్తం 40 మంది సందర్శించారు. క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఇక్కడి వచ్చిన వారికి చెరువు ఆధునికీకరణ విధానాన్ని గుంటూరు ఎంపీడీవో వివరించారు. నడక దారి, ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బెంచీలు, కట్టలపై నాటిన కొబ్బరిచెట్లను అధికారుల బృందం పరిశీలించింది. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నవులూరు ఎన్టీఆర్ కాలనీ సమీపంలో వృద్ధుల పెర్మినెన్స్ ఉందని స్థానికులు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందించి ఆ ప్రాంతాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు. ★ చినకాకాని గ్రామ హాయ్‌లాండ్ ఎదిమిదో లైన్‌లో మురుగునీరు నిలిచిందని స్థానికులు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకురాగా.. ఆయన పూడిక తీయించి.. ఫాగింగ్ చేయించారు.

స్పందించారు.. కట్టడం కూల్చారు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కురగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలస్థితిలో ఉందని గత నెల 25వ తేదీన 'కూలేదాకా చూస్తూనే ఉంటారేమో..!' శీర్షికన కథనం ప్రచురితమైంది. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం తొలగింపు పనులు చేపట్టినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ధూళిపాళ్ల శేఖర్ మంగళవారం తెలిపారు.

బొబ్బర తెగులు.. వెతలే మిగులు..

అల్లాడుతున్న మిరప రైతులు

మేడికొండూరు, ఫిరంగిపురం గ్రామీణం, తాడికొండ, న్యూస్‌టుడే: బొబ్బర తెగులు మిర్చి రైతులు నష్టపోయారు. అప్పుడప్పుడే వైరస్ సోకడంతో మొక్కలు గిడస బారుతున్నాయి. దీంతో ఆకు ముడుచుకుపోయి ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం ఉండడం లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో అధికంగా వర్షాలు కురవడంతో పంట సాగు జాప్యం అయ్యింది. ఇప్పటి వరకు తోటలు బాగానే ఉన్నాయి. ప్రస్తుతం ఈ వైరస్ కారణంతో పూత రాలిపోతుంది.

ఏటా అవరోధాలే..: గతేడాది అకాల వర్షాలు కురవడంతో కాయలు పాడైపోయాయి. చివరకు అనుకున్న ధర రాలేదు. రెండేళ్ల కిందట వైకాపా ప్రభుత్వ హయాంలో పంట కాలువలకు నీరు విడుదల చేయలేదు. కారణంతో అప్పట్లో తోటలు ఎండిపోయాయి. కొంత మంది ట్యాంకర్ల ద్వారా తడులు పెట్టారు. దీంతో ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. కొంత మంది ఖర్చు భరించలేక తోటలు పూర్తిగా వదిలేశారు. ఈ నేపథ్యంలో రూ. లక్షల్లో నష్టం వచ్చింది. దీనికి ముందు ఏడాది బొబ్బర తెగులు నష్టాలు మిగిల్చింది.

తాడికొండ నియోజకవర్గంలో మిర్చి సాగు ఇలా (ఎకరాల్లో)	
మండలం	విస్తీర్ణం
మేడికొండూరు	5,000
ఫిరంగిపురం	2,000
తాడికొండ	1,200

వ్యాధి సోకి ఆకులు ముడుచుకుపోయిన మొక్క

ఇలా చేస్తే మేలు.. పొలం చుట్టూ సర్కారు తమ్మ, తుత్తర బెండ, ఉమ్మెత్త చెట్టు, కలుపు లేకుండా చూడాలి. ★ వైరస్ సోకిన మొక్కలు ఎప్పటికప్పుడు పీకివేయాలి. ★ గ్రీజు లేదా ఆముదం పూసిన పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 8 లేదా 10 ఏర్పాటు చేసుకోవాలి. ★ వేప గింజల కషాయం పిచికారీతో ప్రయోజనం ఉంటుంది.

- లక్ష్మీ, ఏవో, మేడికొండూరు

నష్టపోక తప్పదేమో..: 40 ఎకరాల్లో మిర్చి సాగు చేశా. ఒక్కో ఎకరాకు పెట్టుబడిగా రూ.1.5 లక్షలు దాకా ఖర్చు అయ్యింది. పంటకు బొబ్బర తెగులు సోకింది. కారణంతో పూత, పిందె రాలిపోతోంది. చివరకు నష్టం తప్పేలా లేదు.

- సూర్యదేవర వెంకటేశ్వరరావు, మందపాడు

ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టాం: కొద్ది రోజుల కిందట 10 ఎకరాల్లో వేసిన మిరప పంటలో బొబ్బర తెగులు గుర్తించాం. మొక్కలు ఎండి పోతున్నాయి. ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం ఉండడం లేదు. ఒక్కో ఎకరాకు సగటున రూ.1 లక్షకు పైగా పెట్టుబడి పెట్టాం. ఒక్కో ఎకరాకు 10 క్వింటాళ్లు దాకా దిగుబడి తగ్గే అవకాశం ఉంది.

- మేడిద శ్రీను, రైతు

కాకతీయుల నాటి నిర్మాణాలు సంరక్షించండి

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడికి వినతిపత్రం అందిస్తున్న సదాశివరావు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో కాకతీయుల వైభవానికి ప్రతీకగా నిలిచిన మల్కాపురం ఏకశిలా శాసనం, రుద్రమదేవి కోనేరు, గోశాల మఠం(శివాలయం)లను పునరుద్ధరించేందుకు తితిదే నిధులను కేటాయించాలని తితిదే బోర్డు సభ్యుడు నన్నపనేని సదాశివరావు మంగళవారం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడిని కోరారు. ఈ మేరకు తిరుమలలో జరిగిన బోర్డు సమావేశం తర్వాత ఆయనకు వినతిపత్రం అందించారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కుటుంబ సర్వే సకాలంలో పూర్తి చేయండి

మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ కుటుంబ సర్వేను ఎలాంటి వివాదాలకు తావులేకుండా జనవరి 12లోపు పూర్తిచేయాలని ఎంపీడీవో బండి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ఈ సర్వే దోహదపడుతుందన్నారు. సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. మండల పరిపాలన అధికారి విద్యాసాగర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాగృత భారత్ ట్రస్ట్ వితరణ

దుగ్గిరాల: దుగ్గిరాలలోని పారిశుద్ధ్య కార్మికులకు స్థానిక జాగృత భారత్ ట్రస్ట్ తరఫున మంగళవారం నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు గణేష్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో, మంగళగిరి

I.A.No. 1656/2022 in O.S.No. 555/2022

Between:
కొల్లూరు రేణుక అలియాస్ రేణుకమ్మ ... పిటీషనర్/వాది
మరియు
ఎస్. బాల వెంకట రామకిషోర్ & 12 ఇతరులు ... రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To
1) Sanagapati Kiran, S/o. Ramesh, Hindu, aged about 33 years, R/o. Flat No.501, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (R3)
2) Parise Sirisha, W/o. Neel Kamal Kondraju, Hindu, aged about 40 years, R/o. Flat No.503, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (R7)
3) Gade Srinivasa Rao, S/o. Yanadi Rao, Hindu, aged about 53 years, R/o. Flat No.202, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (R10)
4) Alla Veera Reddy, Father's Name not known, Hindu, aged about 70 years, R/o. Flat No.303, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (R11)
పై నెంబరు పిటీషన్‌ను, పిటీషనర్ మీపై మరియు 12 మంది ఇతరులపై టెంపరరీ ఇంజక్షన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. అయితే సదరు పిటీషన్ నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది.29.12.2025వ తేదీ ఉదయం గం. 10-30 నిలకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై పిటీషన్‌ను తీర్మానం చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 29-12-2025 (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు, కంచర్ల త్రినాథ్ కుమార్, విచారపు శ్రీనివాసరావు, ఎమ్.డి. రుహీ సుల్తానా, పీతా శ్రీకాంత్ వర్మ, గుడికందుల ప్రకాష్, ధర్మపురి రవి, న్యాయవాదులు.
కొలనుకొండ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522 502. సెల్: 9908015980

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) గారి కోర్టులో, మంగళగిరి
O.S.No. 555/2022
Between:
కొల్లూరు రేణుక అలియాస్ రేణుకమ్మ ... వాది
మరియు
ఎస్. బాల వెంకట రామకిషోర్ & 12 ఇతరులు ... ప్రతివాదులు
To
1. Sanagapati Kiran, S/o. Ramesh, Hindu, aged about 33 years, R/o. Flat No.501, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (D3)
2. Parise Sirisha, W/o. Neel Kamal Kondraju, Hindu, aged about 40 years, R/o. Flat No.503, D.No. 12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (D7)
3. Gade Srinivasa Rao, S/o. Yanadi Rao, Hindu, aged about 53 years, R/o. Flat No.202, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (D10)
4. Alla Veera Reddy, Father's Name not known, Hindu, aged about 70 years, R/o. Flat No.303, D.No.12-468/3, Renuka Towers, Tadepalli, Guntur District-522 501. (D11)
పై నెంబరు దావాను వాది మీ పై మరియు 12 మంది ఇతరులపై పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం దాఖలు చేసియున్నారు. అయితే సదరు దావా నందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు ది 29-12-2025వ తేదీ ఉదయం గం. 10-30 నిలకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియచేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై దావాను తీర్మానం చేయబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 29.12.2025 (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు : కంచర్ల త్రినాథ్ కుమార్, విచారపు శ్రీనివాసరావు, ఎమ్.డి. రుహీ సుల్తానా, పీతా శ్రీకాంత్ వర్మ, గుడికందుల ప్రకాష్, ధర్మపురి రవి
న్యాయవాదులు, కొలనుకొండ, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522 502. సెల్: 99080 15980

పబ్లిక్ నోటీసు
నా క్లయింటు అయిన యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ సిటీ, సత్యనారాయణపురం కాపురస్తులు సీరమళ్ళ కోటేశ్వరరావు గారి కుమారుడు వెంకట భాగ్యారావు ఇచ్చిన సంజాయిషీపై ఇచ్చిన సంజాయిషీపై మీకు తెలియజేయునది ఏమనగా.. గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, చెంచుపేట, కోగంటి శివ హైస్కూల్ రోడ్డు కాపురస్తుడు శ్రీ సాయి ఆటో ఫైనాన్స్ కన్సల్టెన్సీ ప్రొప్రైటర్ జల్లి ప్రాన్సిస్ గారి కుమారుడు శౌరిబాబు అను అతను వ్యాపారంలో ఇవ్వవలసిన బాకీ రూ.51,46,824/-లు నిమిత్తం ది.08-02-2024న నా క్లయింట్‌తో వ్రాసుకున్న మెమోరాండమ్ ప్రకారం ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని నా క్లయింటు వద్ద తనఖా పెట్టి దానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులను కూడా నా క్లయింటు కస్టడీలో ఉంచియున్నారు. ఇప్పటి వరకు సదరు పై వ్యక్తి నా క్లయింటుకు ఇవ్వవలసిన బాకీ చెల్లించియుండలేదు. కావున సదరు తనఖా పెండింగులో ఉండియున్నది. కావున ఈ నోటీసు ద్వారా ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా.. నా క్లయింటుకి తెలియకుండగా ఈ ఆస్తిపై ఎటువంటి క్రయ, విక్రయాలు జరపడానికి లేదు. ఒకవేళ నా క్లయింటు తీసుకునే చర్యలకు మీరు పూర్తిగా బాధ్యులు అగుదురు.
షెడ్యూలు: 1వ అయిటం: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తుమ్మపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన తుమ్మపూడి గ్రామ డి. నెం. 111-2బిరు య. 3-49ట్లు మింజుమలె మెరక భూమికి హద్దులు. తూర్పు: సూర్యదేవర సత్యనారాయణ వరప్రసాద్, దక్షిణం: నూతలపాటి రవికుమార్ గారి భూమి, పడమర: ఘట్టమనేని శ్రీనివాస్ గారి భూమి, ఉత్తరం: రాఘవరావు సీతారామయ్య గారి భూమి. ఈ హద్దుల మధ్యస్థమయిన య. 0.18 సెంట్లు లేక 728-48ర్లు మెరక భూమి యావత్తు యిజిమెంట్ హక్కులతో సహా.
2వ అయిటం: గుంటూరు జిల్లా, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, తుమ్మపూడి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన తుమ్మపూడి గ్రామ డి. నెం. 111-2బిరు య. 3-49ట్లు మింజుమలె మెరక భూమికి హద్దులు: తూర్పు: ఉజ్జీ కాల్వ హద్దు, దక్షిణం: ఘట్టమనేని శ్రీనివాస్ గారి భూమి, పడమర: నూతలపాటి రవి కుమార్ గారి భూమి, ఉత్తరం: నర్రా వెంకటేశ్వరరావు గారి భూమి. ఈ హద్దుల మధ్యస్థమయిన య. 16.05 సెంట్లు లేక 667-73ర్లు మెరక భూమి యావత్తు యిజిమెంట్ హక్కులతో సహా.
3వ అయిటం: గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, సుల్తానాబాద్, ప్లాట్ నెం. 62రులో చ.గ. 106.00లు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 61, దక్షిణం: రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 63, ఉత్తరం: ప్లాట్ నెం. 57. ఈ హద్దుల మధ్యస్థమయిన ప్లాట్ నెం. 62రులో చ.గ. 106.00లు ఖాళీ స్థలము యావత్తు యిజిమెంట్ హక్కులతో సహా.
4వ అయిటం: గుంటూరు జిల్లా, తెనాలి రి॥డి॥ యిలాకా, కఠెవరం గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన కఠెవరం గ్రామ డి నెం. 304/ఎ/2ఎ (304/ఎ2బి) రు డోరు నెం. 2-89/1రు మింజుమలె ఖాళీ నివేశన స్థలములో ఎ.సి.సి. రేకుల షెడ్డునకు హద్దులు: తూర్పు: పుట్టా నాగభూషణం గారి స్థలము హద్దు, దక్షిణం: పంచాయతీ బజారు హద్దు, పడమర: బండికళ్ళ వీరయ్య గారి స్థలము హద్దు, భూమి, ఉత్తరం: పంచాయతీ బజారు హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ 144-00లు లేక చ.మీ 120.39ర్లు ఖాళీ నివేశన స్థలములో ఎ.సి.సి. రేకుల షెడ్డు అసెస్మెంట్ నెం. 2900రు, ఎస్.సి నెం. 1211653002052 యావత్తు యిజిమెంటు హక్కులు రాకపోకలతో సహా
ఇట్లు: వి.ప్రవీణ్ కుమార్, న్యాయవాది, విజయవాడ.. సెల్‌నెం. 78931 83533
ది. 11-12-2025, స్థలం: విజయవాడ

బహిరంగ ప్రకటన
నా క్లయింటు సిటీ యూనియన్ బ్యాంక్, పట్నంబజార్ బ్రాంచి గుంటూరు వారి సంజాయిషీ పొంది యావన్నందికి తెలియజేయడ మేమనగా.
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తితో పాటు మరి కొంత ఆస్తిని ప్రప్రథమముగా ఆవుల వెంకటేశ్వర్లు గారు విక్రయదస్తావేజు.నెం.523/1958 రు ద్వారా కొనుగోలు చేసి తన జీవితకాలంలో సదరు ఆస్తితో పాటు వారి తాలూకు మరి కొన్ని ఆస్తుల గురించి ఒక రిజిష్టర్డు వీలునామాను 349/2000 గా రిజిష్టరు చేయించి అటుపిమ్మట 8 సంవత్సరముల క్రిందట మరణించియున్నారు. సదరు వీలునామా ద్వారా వారి భార్య అయిన సాంబ్రాజ్యమ్మకు దిగువ షెడ్యూల దాఖలు ఆస్తితో పాటు మరి కొంత ఆస్తి సంక్రమించి తన అవిచ్ఛిన్న స్వాధీన అనుభవాలలో అనుభవించుచూ దిగువ షెడ్యూల ఆస్తిని వారి కుమారుడైన ఆవుల సాంబశివరావు గారికి దఖలు పరచి దఖలు దస్తావేజు.నెం.11070/2010 గా రిజిష్టరు చేయించి ...
[illegible]
గుంటూరు డి. గుంటూరు సబ్‌డి., ...
ఇట్లు: జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్, అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు
Date:16.12.2025

బహిరంగ ప్రకటన
నా క్లయింటు సిటీ యూనియన్ బ్యాంక్, పట్నంబజార్ బ్రాంచి గుంటూరు వారి సంజాయిషీ పొంది యావన్నందికి తెలియజేయడ మేమనగా.
ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ... దస్తావేజు.నెం. 2871/1987 ... 286/1987 ...
[illegible]
ఇట్లు: జి.శాయికృష్ణ శ్రీనివాస్, టి.విజయ్ మోహన్, అడ్వకేట్స్, డోర్ నెం.5-50-88, 5/13, బ్రాడీపేట, గుంటూరు
Date:16.12.2025

గుంటూరు ఛానల్ పొడిగింపునకు సర్వే

కొలతలు తీసుకుంటున్న అధికారులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించేందుకు పెదనందిపాడు మండలం రాజుపాలెం ప్రాంతంలో మంగళవారం భూములను సర్వే చేశారు. రాజుపాలెంలో 22 ఎకరాల భూమిని ఛానల్ కోసం సేకరించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఎల్‌పీఎం మ్యాప్‌లో ఏ రైతు భూమి ఎంత అవసరమో గుర్తించారు. సర్వేయర్లు సునంద, గోపి పాల్గొన్నారు.

బాధితులకు భరోసా

వీర్లపాలెం(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వీర్లపాలెంలో పాపాబత్తుని ఇస్సాక్‌కు రూ. 2,51,166, అదే గ్రామంలో కోలవెన్ను శివయ్యకు రూ. 56,310 విలువైన చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, బీమిరెడ్డి హరికృష్ణారెడ్డి, నెమలికంటి రోశయ్య, ఆళ్ల శివారెడ్డి, సాంబిరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరేంద్ర, సురేష్, సునీత, నీలమ్మ తదితరులున్నారు.

చిరువ్యాపారులకు మంత్రి లోకేశ్ చేయూత

పెదకొండూరులో బడ్డీ కొట్టు అందజేస్తున్న శ్రీఅనిత, కూటమి నాయకులు

మోరంపూడి(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ తోడ్పాటుతో మోరంపూడికి చెందిన గొరికపూడి లాజర్‌కు బల్ల రిక్షా, పెదకొండూరులో చిరు వ్యాపారి కుంపటి బుజ్జికి బడ్డీ కొట్టును కూటమి నాయకులు మంగళవారం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తెదేపా మండల అధ్యక్షురాలు కేసంనేని శ్రీఅనిత, జంపాల హరిప్రసాద్, ప్రభాకర్, జనసేన నాయకుడు సోమరౌతు హేమంత్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రవికిషోర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అవసరం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: విద్యార్థులుగా ఉన్నప్పుడే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే భవిష్యత్తుకు ఎంతో మేలు జరుగుతుందని దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శోభాదేవి, పీడీ వెంకటేశ్వరరావు(బుజ్జి) అన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునే విధానంపై రోటరీక్లబ్ శ్రీశైలంలో నిర్వహించిన మూడు రోజుల కార్యక్రమంలో స్కూలు తరఫున నలుగురు 9వ తరగతి బాలికలు విష్ణుప్రియ, గగన, రక్షిత, సుమతి పాల్గొన్నట్లు వారు సోమవారం తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం తెనాలి తోడ్పాటుతో విద్యార్థినులు శ్రీశైలం వెళ్లారన్నారు. రోటరీ అనేది సేవా భావం, స్నేహతత్వం పెంపొందించేందుకు ఏర్పడిన సంస్థ అని పీడీ వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి 15 ఏళ్లలోపు బాలబాలికలు 300 మంది పాల్గొన్నారన్నారు.

బయోటెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తి

తుళ్లూరు, న్యూస్‌టుడే: బయోటెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. కె.మధుమూర్తి అన్నారు. ముఖ్యఅతిథిగా లాం చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (అటానమస్)లో అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ (ఏబీఏపీ) సహకారంతో 19వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ నెల 18 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో 12 రాష్ట్రాలకు చెందిన 1250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 'సమ్మిళిత అభివృద్ధి కోసం హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్, బయో మెడికల్ సైన్స్ సాంకేతిక సమన్వయం' అనే అంశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి చలపతి ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, సెక్రటరీ వై.సుజిత్ కుమార్ అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథిగా మధుమూర్తి హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్య, పరిశోధనలు, పరిశ్రమల అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారం సుస్థిర అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. విశిష్ట అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొ. కె.గంగాధరరావు హాజరై ఆయా రంగాల్లో ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ అలబామా ట్రాన్స్‌లేషనల్ సైన్స్, మెడిసిన్ విభాగం డా.ఎం.ఎన్.వి రవి కుమార్, ఫిలిప్పీన్స్ ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డా.ఎన్. శ్రీనివాసులు వ్యవసాయ పరిశోధనల్లో బయోటెక్నాలజీ పాత్రపై ప్రసంగించారు. ఐఐటీ ప్రొఫెసర్ జి.నరహరిశాస్త్రి, ప్రిన్సిపల్ ప్రొ.నాదెండ్ల రామారావు తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

నోటీసులిచ్చి ఊరుకున్నారంతే..

దుగ్గిరాల బాలుర ఉన్నత పాఠశాల వద్ద సంచరిస్తున్న పందులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: పందుల సంచారంపై పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చి ఊరుకున్నారు. దీంతో మళ్లీ విచ్చలవిడిగా వాటి సంచారం మొదలైంది. గ్రామంలో వరాహాల విహారం ఎక్కువగా ఉండడంతో అటు ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఇటు పత్రికల్లో వచ్చిన కథనాలతో అధికారులు పెంపకం దారులకు నోటీసులు ఇచ్చారు. పందుల్ని అరికట్టకపోతే చర్యలు తీసుకుంటామనేది నోటీసుల సారాంశం. ఇది జరిగి దాదాపు నెల రోజులు కావస్తోంది. కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు కన్పించడం లేదు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న రాధిక

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నార్కోటిక్స్ ఇన్‌స్పెక్టర్ సునీల్ బాబు, యువజన సర్వీసు శాఖ మేనేజర్ రాధిక అన్నారు. కోయవారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్టెప్, ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. డ్రగ్స్ వల్ల అనర్థాలు, వాటిని వినియోగించేవారికి చట్టప్రకారం విధించే శిక్షల గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త నాగేశ్వరరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సారూ.. సమస్యలు పట్టించుకోరూ..!

ప్రమాదకరంగా విద్యుత్తు వైర్లు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి గ్రామ కొత్తపాలెం ఏరియా కనకదుర్గమ్మ అమ్మవారి గుడి సమీపంలో మురుగునీరు స్తంభించింది. పూడిక తీయమని అర్జీలు సమర్పించి నెలలు కావొస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. దోమలు, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమలు కుట్టడం వల్ల విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని, సంబంధిత అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు.

★ పెదవడ్లపూడి గ్రామ కొత్తపాలెం ఏరియా కనకదుర్గమ్మ అమ్మవారి గుడి సమీపంలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయి. చేతికందేంత ఎత్తులో ఉండడం వల్ల చిన్నారులను బయటకు పంపాలంటేనే భయాందోళనలకు గురవుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లకు వైర్లు తగలకుండా ప్లాస్టిక్ పైపులు అమర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చినా ఫలితం లేదని, ఇప్పటికైనా స్పందించాలని వారు కోరుతున్నారు.

స్తంభించిన డ్రైనేజీ

కిట్స్ కళాశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ నేడు

వింజనంపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం నుంచి శుక్రవారం వరకు 'ఇన్నోవేషన్ డిజైన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ బూట్ క్యాంపు' నిర్వహించనున్నట్లు ఛైర్మన్ కోయి సుబ్బారావు తెలిపారు. ఆ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆల్‌ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు బూట్ క్యాంపు శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల్లో నూతన ఆలోచనలు పెంపొందించడం, పారిశ్రామికవేత్తలుగా విద్యార్థులను తయారు చేసేలా శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి హాజరు అవుతారన్నారు. ఈ సమావేశంలో కళాశాల కార్యదర్శి కోయి శేఖర్, డైరెక్టర్ హరిబాబు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చీరలు పంపిణీ చేస్తున్న ఆర్బీఎం సంఘసభ్యులు

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: చిలువూరు ఆర్బీఎం చర్చి ఆవరణలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విజయవాడ గురువు డాక్టర్ యామర్తి సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కోశారు. సర్పంచి చిలువూరు మాణిక్యం, ఎంపీటీసీ సభ్యులు చిలువూరు మరియరాజమ్మ, మంగళగిరి వైకాపా నాయకులు పెలిమేరా తదితరులు పాల్గొన్నారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మరియదాసు, వలంటరీ సభ్యులు, విన్సెంట్ డి పాల్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

దుగ్గిరాల: పురుగు మందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. పెదకొండూరుకు చెందిన కంచేటి వెంకటేశ్వర రావు(44) ఈ నెల 9న మద్యం తాగారు. ఆ మత్తులో ఇంటి వద్ద పురుగుమందు తాగారు. అప్పటి నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రహదారికి తూట్లు.. అందరికీ పాట్లు

ప్రత్తిపాడు(కాకుమాను), తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ మండలం బండారుపల్లి-గరికపాడు రహదారి అధ్వానంగా మారింది. భారీ వాహనాలు తిరగడంతో రోడ్డు మార్గం పూర్తిగా దెబ్బతింది. ఎత్తుపల్లాలలో వాహనచోదకులు అవస్థలు పడుతూ ప్రయాణిస్తున్నారు. దీంతో వెన్ను నొప్పులు వస్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందు కారు, టిప్పర్ వంటి వాహనాలు వెళ్తే భారీ మొత్తంలో దుమ్ము లేచి రోడ్డు మొత్తం కమ్మేస్తుంది. మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

తాడికొండ: అధ్వానంగా బండారుపల్లి వెళ్లే దారి..

కోయవారిపాలెం వద్ద ప్రధాన మార్గంలో..

★ ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం చప్టా వద్ద గుంటూరు ప్రధాన రహదారిపై భారీ గుంత పడింది. కొన్ని నెలలుగా ఆ గుంత వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంత పడిన చోట చప్టా కూడా ఉంది. గుంత తప్పించే ప్రయత్నంలో చప్టా వద్ద ప్రమాదానికి గురి అవుతున్నారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సు, లారీ చప్టాలో పడిన ఘటనలు జరిగాయి. ఎమ్మెల్యే పలుమార్లు ఇదే రహదారిలో ప్రయాణించారు. కనీసం ఆయన కూడా స్పందించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ధనుర్మాస పూజలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ధనుర్మాసం విశిష్టతను చాటుతూ తొలి రోజునే దుగ్గిరాలలో పలు చోట్ల గొబ్బెమ్మలు పెట్టారు. వీధుల్లో అందమైన రంగవల్లికలు కన్పించాయి. అన్ని వైష్ణవాలయాల్లో తిరుప్పావై పఠనం మొదలైంది. స్వామి వారికి ప్రత్యేక అర్చనలు ప్రారంభించారు.

మహాసభలు జయప్రదం చేయండి

తుళ్లూరు, న్యూస్‌టుడే: విశాఖలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు జరుగనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలకు పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుంటూరు జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మణరావు, ఎం.రవి తెలిపారు. తుళ్లూరులోని పంచాయతీ కార్యాలయం వద్ద కార్మికుల చట్టాలపై పోరాటస్ఫూర్తి కార్యక్రమంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

సొంత గ్రామాల్లోనే ప్లాట్లు కేటాయించాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులకు వారి సొంత గ్రామాల పరిధిలోనే రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించాలని సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామానికి దూరంగా ప్లాట్లు ఇవ్వడం ద్వారా తమకు ఉపయోగం లేదని రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు

తాడికొండ: విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై మంగళవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక గుంటూరులో ఇంటర్ మొదటి ఏడాది చదువుతోంది. ఈ నెల 14వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఇంటి దగ్గరే ఉంది. అదే రోజు సాయంత్రం బయటకు వెళ్లిన ఆమె తిరిగి ఇంటికి చేరలేదు. ఆమె బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కొత్త 'ఉపాధి' చట్టంతో వ్యవసాయ కార్మికులకు నష్టం

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని మంగళవారం పొనుగుపాడు, గుండాలపాడు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఉపాధి హామీ కొత్త బిల్లును ఉపసంహరించుకోవాలని, దీని వల్ల వ్యవసాయశాఖ కార్మికులు, పేద, చిన్న, సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి మస్తాన్ వలి, ధారా సుబ్బారావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వ్యకాసం రాష్ట్ర నాయకురాలు వి.రాణి, జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు విమర్శించారు. దీనికి నిరసనగా ఆయా ప్రతులను మంగళవారం సాయంత్రం చిలువూరులో దగ్ధం చేశారు.

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయండి

దుగ్గిరాల: ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్ నెహ్రూ సూచించారు. మంగళవారం ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. స్వర్ణ పంచాయతీ విషయమై ప్రధానంగా దిశానిర్దేశం చేశారు. పన్ను నగదు నేరుగా ఆన్‌లైన్లో చెల్లించే విషయంపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయడం తదితర విషయాలపై ఆయన చర్చించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి వెంకట్రావ్ ఉన్నారు.

కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో

గుంటూరు తూర్పు

వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు కావాలి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు కావాలని డీఈవో సలీంబాషా పేర్కొన్నారు. మంగళవారం సంజీవయ్యనగర్‌లోని డాక్టర్ పీవీడీ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేట ఎస్ఏకేఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు. స్లిప్ టెస్ట్ పేపర్లను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేలా కృషి చేయాలన్నారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 38, వంగ 22, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 39, క్యారెట్ 50, క్యాబేజీ 23, బీర 28, దొండ 44, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుడు 49, దోస 28, పొట్ల 39, చామదుంప 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర 15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 30, కీర 39, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 94, సొర 12, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

★ షాప్ ఎంప్లాయిస్‌కాలనీ రెండోలైన్ పైడు కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు మహేష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో పూడికలు తీయించారు.

★ చేనేతకాలనీ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు పేరుకుపోయి వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు భానుప్రకాష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చెత్త కుప్పలు తీయించి తరలించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

స్వచ్ఛ గుంటూరుకు కృషి చేద్దాం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛ గుంటూరుపై దృష్టి పెట్టాలని, ప్రజలకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కలిగించాలని మెప్మా డిస్ట్రిక్ట్ పర్సన్ (ఆర్పీ)లు భాగస్వాములు కావాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రజారోగ్య కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి లక్ష్యం అయ్యేలా అధికారులు, కార్మికులు కృషి చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుంటూరు నగరం ప్రత్యేక స్థానంలో నిలిచిందని, ఆ స్థానాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ఉందన్నారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఓబులేసు, ఉపాసెల్ పీవో సింహాచలం, సీఎంహెచ్ డాక్టర్ శాంతికళ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల శ్రేయస్సుకు భిన్నంగా వ్యవహరించే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని, విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురి చేయరాదని డీఈవో సలీంబాషా స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం పరీక్ష భవన్‌లో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అనైతిక అధ్యయనాలు పాల్పడుతున్నాయని, ఒక పాఠశాలలో విద్యార్థులను మరో పాఠశాలలో చేర్పుకుని తర్వాత ఫీజుల విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. దీనివల్ల విద్యార్థులు మానసిక ఇబ్బందులకు పడుతున్నారని, తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంటుందన్నారు. అనైతిక చర్యలకు పాల్పడితే చర్యలుంటాయని హెచ్చరించారు. పరీక్ష ఫీజులు అధికంగా వసూలు చేస్తే గుర్తింపు రద్దు చేస్తామన్నారు. సమావేశంలో తెనాలి ఉపవిద్యాశాఖాధికారి శాంతకుమారి, ఎంఈవో నాగేంద్రమ్మ, డీసీఈబీ కార్యదర్శి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

18న కలెక్టరేట్ వద్ద ధర్నా

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలను పీపీపీ విధానంలో నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మల్నాద్రి డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపేటలోని కార్యాలయంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.

దారీతెన్నూ లేదాయె

అస్తవ్యస్తంగా పనుల తీరు

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

అనుసంధాన డ్రెయిన్ లేని సైడు కాలువ

నగరంలో పాలకవర్గం మారాక వార్డు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభమయ్యాయి. కానీ.. ఎడతెగని జాప్యంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఆరు నెలల క్రితం ప్రారంభించిన పనులు ఇప్పటికీ కొలిక్కి రాకపోవడంతో ఆయా ప్రాంతవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇంజినీరింగ్ సమావేశాలు జరిగినప్పుడల్లా కమిషనర్ శ్రీనివాసులు ఆదేశాలు ఇస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారుల తీరులో ఏ మాత్రం మార్పు రావడం లేదు. గుత్తేదారులను సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాల్సి ఉన్నా కమిషనర్ మత్తులో జోగుతూ కాల

రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభం

యాపన చేస్తున్నారు.

★ కాకాని రోడ్డు శ్రీనివాసకాలనీలో ప్రధాన రహదారితో పాటు అంతర్గత రహదారులు, కాలువల పనులు మంజూరయ్యాయి. వీటిని ఆరు నెలల క్రితమే ప్రారంభించారు. నేటికీ ఒక్క రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. ప్రజలకు ఇబ్బందులేకుండా ఒకదాని తర్వాత మరో రహదారి పనులు చేయాల్సి ఉన్నా గుత్తేదారులు ఇష్టమొచ్చినట్టు వ్యవహరిస్తున్నారు. అన్ని అడ్డ రోడ్లలో ఒకేసారి పనులు చేపట్టారు. దీనివల్ల స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వాహనాలను ఇళ్లకు తెచ్చుకునే వీల్లేక వేరే చోట తెలిసిన వారి వద్ద ఉంచుతున్నామని స్థానికులు చెబుతున్నారు.

ప్రమాణాలకు పాతర వేస్తున్నా....

అభివృద్ధి పనులు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి. మౌలిక సదుపాయాల కల్పన పూర్తయితే ప్రజల నుంచి సమస్యలు రాకూడదు. కానీ ఇక్కడ మాత్రం రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభాలను తొలగించడం లేదు. ప్రధాన కాలువలను అడ్డరోడ్లలోని సైడుకాలువలకు కలపడం లేదు. దీంతో ఒకవైపు ప్రధాన కాలువ నిర్మాణం పూర్తయినా మరోవైపు అనుసంధాన కాలువ లేకుండా అలాగే వదిలేస్తున్నారు. దీంతో మురుగునీరు, ఇళ్లలో వాడుక నీరు రోడ్లపైకి చేరే పరిస్థితి.

వాటి పర్యవేక్షణను అధికారులు పూర్తిగా మరచిపోయారు. ఆ బాధ్యతను వార్డు సచివాలయాల మౌలిక సదుపాయాల కార్యదర్శులకు అప్పగించేస్తున్నారు. పనుల ప్రారంభానికి ముందే గుత్తేదారుల నుంచి కమీషన్లు దండుకుంటున్న అధికారులు అంతటిమించి ఏం చేస్తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

వైకాపా నేతలకు అభివృద్ధి కనిపించడం లేదా?: ఎమ్మెల్యే

నందివెలుగు వంతెన పనులను చూపుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో వేల్కల్లో జరుగుతున్న అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన ఏడాదిన్నరలోగానే చేసి చూపిస్తోందని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. ఎక్కడ చూసినా.. రహదారులు, మురుగుకాలువలు, శంకర్‌విలాస్, నందివెలుగు రైల్వే వంతెనల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ఇవన్నీ వైకాపా నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. నందివెలుగు వంతెన పనులను పరిశీలించారు. సమస్యలను సూచించారు. అసూయ, ద్వేషం మొండిగా ఉన్న వైకాపా నేత అంబటి రాంబాబు అభివృద్ధి అంటే ఏమిటో తెలుసా? అని ప్రశ్నించారు. నందివెలుగు వంతెన పనులను గతంలో తెదేపా ప్రభుత్వం చేపట్టిందని, వైకాపా అధికారంలోకొచ్చాక గాలికొదిలేసిందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో పనులు పునఃప్రారంభమయ్యాయని చెప్పారు. ఏనిమిది నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు జాగర్లమూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యాబోధన

మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో బిహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యనందించేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో సలీంబాషా ఆదేశించారు. మంగళవారం సెయింట్ జోసఫ్ బీఈడీ కళాశాల ఆఫ్ ఎడ్యుకేషన్ హాలులో టీచర్ వాలంటీర్లు, కేర్ టేకర్లకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీంబాషా మాట్లాడుతూ ఉపాధి కోసం వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబాల్లో పిల్లలకు బోధన ఎలా చేయాలో ప్రథమ్ ఎన్జీవో సహకారం తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ ఏపీసీ ఐ. పద్మావతి మాట్లాడుతూ ప్రత్యేక సర్వేలో 2,196 మంది పిల్లల వివరాలు సేకరించామన్నారు. వారికి లెర్నింగ్ సపోర్ట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

మురుగుకాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి

కాలువల్లో పూడికలు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని మురుగుకాలువల శుభ్రతపై ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆయన అమరావతిరోడ్డు, నగరులు, రెడ్డిపాలెం, నాయుడుపేట, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అమరావతిరోడ్డులోని ప్రియాగార్డెన్స్ వద్ద డ్రెయిన్‌లో వ్యర్థాలు గమనించి కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్నపూర్ణనగర్‌లో ఆర్వీ మేరకు 40 అడుగుల రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యానగర్‌లోని పోలీస్ క్వార్టర్స్ దగ్గర డ్రెయినేజ్ సమస్యల పరిష్కారానికి రోడ్డు లెవెల్ కంటే ఎత్తుగా నిర్మించిన కల్వర్టు తొలగించి కొత్తది నిర్మించాలని చెప్పారు. పర్యటనలో డీఈవో ఎస్ చైర్మన్ వజ్రం హరిబాబు, సీపీ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ కొమ్మనేని కోటేశ్వరరావు, డీఈఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ★ అమరావతిరోడ్డులో అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు ఆహారం సరఫరాలో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

డ్రగ్స్ కేసులో నిందితులను శిక్షించాలి

గుంటూరు నేరవార్తలు: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన బాలికకు డ్రగ్స్ అలవాటు చేసి అసభ్యకర వీడియోలు తీసి బెదిరించిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పవన్‌కుమార్, షేక్ సమీర్ డిమాండ్ చేశారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రేమ పేరుతో నమ్మించి 17 ఏళ్ల బాలికను డ్రగ్స్‌కు బానిసగా మార్చడం దారుణమన్నారు.

అన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం

దాతకు జ్ఞాపిక, వస్త్రం అందజేస్తున్న ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన పి.రాజేశ్వరి మంగళవారం రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. దాతకు స్వామి, అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదం, జ్ఞాపికను ఈవో ఎం.శ్రీనివాసరావు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కె.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి ధనుర్మాస పూజలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నెహ్రూనగర్ 2వ వీధిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జనవరి 14 వరకు ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పర్యవేక్షకులు పసుపులేటి సాంబశివరావు తెలిపారు. డిసెంబరు 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఉంటుందన్నారు.

పార్లమెంట్ స్థాయీ సంఘ నివేదికను వక్రీకరించటం తగదు

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆలావెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, లక్ష్మారెడ్డి, ధనుంజయరెడ్డి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: వైద్య విద్యపై ఇటీవల పార్లమెంట్ స్థాయీ సంఘం ఇచ్చిన నివేదికను వక్రభాష్యాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం సబబు కాదని వైద్య కళాశాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు అన్నారు. జనచైతన్య వేదిక కార్యాలయంలో మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ మంగళవారం సమావేశమైంది. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పీపీపీ విధానంలో కొత్త మెడికల్ కళాశాలలను పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని పార్లమెంట్ స్థాయీ సంఘం నివేదికలో పేర్కొంటే ఇందుకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం వెళ్తోందన్నారు. నిర్మాణంలో ఉన్న వైద్య కళాశాలలకు సంబంధించిన దాదాపు 600 ఎకరాల భూములు, నిర్మాణాలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగించటమే కాకుండా ప్రైవేటు యాజమాన్యాలు నియమించిన వైద్యులు, ఇతర సిబ్బందికి ప్రభుత్వమే జీతభత్యాలు చెల్లిస్తుందని ప్రకటించటం ప్రభుత్వ ఆస్తులను బయటవారికి దోచిపెట్టటమే అని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్వహణను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే పార్టీలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమిస్తామన్నారు. జనవరి 9న విజయవాడలో ధర్నా తలపెట్టామన్నారు. ఈ నెల 22న ఇందులో మెడికల్ కళాశాలల సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూతలేక.. ప్రమాదకరంగా...

రైలుపేట నుంచి ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రహదారిలో ప్రధాన మురుగుకాలువపై మూతలుగా వేసిన నాపరాళ్లు శిథిలమై కాలువలో పడిపోయాయి. రైల్వేస్టేషన్, ప్రభుత్వాసుపత్రికి నిత్యం వేలాదిమంది ప్రయాణిస్తుంటారు. నిత్యం ట్రాఫిక్ రద్దీగా ఉంటుంది. వాహనాలు అదుపుతప్పి కాలువలో పడిపోతున్నాయని భయాందోళన చెందుతున్నారు. వర్షం పడితే మురుగునీటితో ఆ మార్గం నిండిపోయి మరింత ప్రమాదకరంగా ఉంటోందని స్థానికులు పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, నెహ్రూనగర్

హిజాబు తొలగించడాన్ని ఖండిస్తున్నాం

మాట్లాడుతున్న చిష్తీ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: బీహార్‌లోని ఓ కార్యక్రమంలో హిజాబ్ ధరించిన ముస్లిం వైద్యురాలిని కించపరిచేలా హిజాబును తొలగించడాన్ని ఆవాజ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్తీ తెలిపారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హిజాబు మత సంప్రదాయాలను పాటించేందుకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లకు నిబంధనలు పాటించాల్సిందే

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఫ్లెక్సీలు, బ్యానర్ల ప్రింటింగ్ యజమానులు నిబంధనలను పక్కాగా పాటించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో ప్రింటర్ల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలు, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు అంటించడం, బ్యానర్లు ఏర్పాటు చేయడం నిషిద్ధమన్నారు. బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జీఎంసీకి చలానా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వారు అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. సమావేశంలో ఏసీ ఓబులేసు, సీపీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పర్యవేక్షించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన రహదారు, డ్రెయిన్ వంటి అభివృద్ధి పనులు నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తి చేయాలని, క్యూరింగ్ జరిగేలా ఏఈలు, మౌలిక సదుపాయాల కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కౌన్సిల్ హాల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారులే తొలగించాలన్నారు. నగరంలో నూతనంగా నిర్మాణం చేయనున్న రిజర్వాయర్లు, యూజీడీ పనులకు ఈ నెల 21న కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేస్తారన్నారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎస్ఈ సుందరరామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణుగోపాల్, అసిస్టెంట్ ఎగ్జామినర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్పడం మరిచారా?

వీధి దీపాల నిర్వహణలో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారు. కాకానిరోడ్డు శ్రీనివాస కాలనీ ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో వీధి దీపాలు వెలుగుతూ కనిపించాయి. అప్పుడప్పుడూ ఇదే పరిస్థితి ఉంటోందని స్థానికులు చెప్పారు. దీపాల ఆన్, ఆఫ్ సక్రమంగా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.

- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

గంజాయి కేసులో ఐదుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పట్నం బజారు, న్యూస్‌టుడే: గంజాయి కేసులో ఐదుగురు యువకులను పాతగుంటూరు పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ అబ్దుల్ అజీజ్ వివరాలు వెల్లడించారు. శీలం వెంకటేష్ (గోలుసుకొండలరావు ప్రాంతం), చిలకా వెంకటప్రసాద్ (సుద్దపల్లిడొంకరోడ్డు), గాలి పవన్‌కుమార్ (బాలాజీనగర్), షేక్ రియాజ్ (అహ్మద్‌నగర్), మొహమ్మద్ హుస్సేన్ (ప్రగతినగర్) గంజాయికి బానిసలై ఆదర్శనగర్‌కు చెందిన ప్రవీణ్, చందు అనే యువకుల వద్ద కొనుగోలు చేస్తుంటారు. ఆ యువకులు సోమవారం మంగళవారం వస్తున్నట్లు సమాచారం అందుకున్న పాతగుంటూరు సీఐ వెంకటప్రసాద్ అక్కడికి చేరుకుని ఐదుగురిని అరెస్టు చేశారు. గంజాయిని విక్రయించేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ హెచ్చరించారు. ఇందుకు సహకరించిన పోలీసులను అభినందించారు.

ట్రాఫిక్‌తో పట్నంబేజార్

పట్నంబజారు, న్యూస్‌టుడే

వ్యాపార సముదాయాలకు కేంద్రబిందువైన పట్నంబజారులో ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారం కావడం లేదు. పురుగుమందులు, హోల్‌సేల్ కిరాణా, ఆయిల్స్, బంగారపు ఆభరణాల దుకాణాలు అధికంగా ఉండటంతో ఈ ప్రాంతమంతా నిత్యం రద్దీగా ఉంటుంది. వ్యాపార సముదాయాలకు ఇరువైపులా ద్విచక్రవాహనాలను నిలిపి ఉంచడంతో ఈ ప్రాంతమంతా నిత్యం హారన్ మోతలతో దద్దరిల్లుతోంది. నిషేధ సమయాల్లో లారీలు నగరంలోకి రావటం వల్లనే ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాలుస్తోంది. ట్రాఫిక్ పోలీసులు అడపాదడపా వచ్చి దుకాణాల ఎదుట ఉన్న ఆక్రమణలను తొలగించి వెళ్లిపోతున్నారు. కొందరు వ్యాపార సంస్థల నిర్వాహకులు షాపుల ఎదుట లాగుడుబండ్లు నిలిపి సరుకుల ఎగుమతి, దిగుమతులు చేస్తున్నారు. బాధ్యత ఆటోలు వ్యాపార సముదాయాల వద్ద నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసుల సంఖ్య తక్కువగా ఉండటం, ఉన్న కొద్దిపాటి సిబ్బందిని శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రధాన రహదారుల వద్ద పంపిస్తుండటంతో పట్నంబజారు సమస్యలపై దృష్టి పెట్టలేని పరిస్థితి. పండ్ల మార్కెట్ సెంటర్ తరహాలో ఇక్కడ కూడా రోజుకు ఒక వైపున వాహనాల పార్కింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటే సమస్య కొంతవరకు పరిష్కారమయ్యేదని స్థానికులు అంటున్నారు. నిషేధ సమయాల్లో లారీలు నగరంలోకి రాకుండా కట్టడి చేయాలని కోరుతున్నారు.

పది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: సంగడిగుంట చలమయ్య ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు బాపూజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మొత్తం 70 మందికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బెజవాడ వెంకట నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల పాలకమండలి అధ్యక్షుడు సాధు శంకరరావు మాట్లాడుతూ చదువుతోపాటు నైతిక విలువలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవణదేవి, బాల శ్రీనివాసరావు, తాడికొండ వరప్రసాద్, కాటూరి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిని దండించిన వారిపై చర్యలు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పట్టాభిపురంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థినిని దారుణంగా కొట్టిన ఘటనపై విచారించి బాధ్యులైన ఉపాధ్యాయురాలు కైలజ, గుమస్తా సునీతపై చర్యలు తీసుకుని, విధుల నుంచి తొలగించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులను దండించకుండా విద్య హక్కు చట్టం ప్రకారం నిషేధమని, అది బాలల హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొన్నారు.

బయోటెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తి

తుళ్లూరు, న్యూస్‌టుడే: బయోటెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తి అన్నారు. ముఖ్యఅతిథిగా చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (అటానమస్)లో అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజిస్ట్ అండ్ ఫార్మసిస్ట్ (ఏబీఏపీ) సహకారంతో 19వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ నెల 17 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో 12 రాష్ట్రాలకు చెందిన 1250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 'సమ్మిళిత అభివృద్ధి కోసం హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్, బయో మెడికల్ సైన్స్ సాంకేతిక సమ్మేళనం' అనే అంశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి చలపతి విద్యాసంస్థల కేషనల్ సొసైటీ ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, సెక్రటరీ వై.సుజిత్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మధుమూర్తి హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్య, పరిశోధనలు, పరిశ్రమల అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారం సుస్థిర అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. విశిష్ట అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.కె.గంగాధరరావు హాజరై ఆయా రంగాల్లో ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ అలబామా ట్రాన్స్‌లేషనల్ సైన్స్, మెడిసిన్ విభాగం డా.ఎం.ఎస్.వి రవి కుమార్, ఫిలిప్పీన్స్ ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డా.ఎన్.శ్రీనివాసులు వ్యవసాయ పరిశోధనల్లో బయోటెక్నాలజీ పాత్రను వివరించారు. ఐఐటీ ప్రొఫెసర్ జి.నరహరిశాస్త్రి, ప్రిన్సిపల్ ప్రొ.నాదెండ్ల రామారావు తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

వాజ్‌పేయీ విగ్రహానికి రూ.8 లక్షల విరాళం

విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో మాదల రత్నగిరిబాబు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ విగ్రహానికి లక్ష్మీపురంలోని మదర్ థెరిసా కూడలిలో శంకుస్థాపన జరిగిన విషయం విదితమే. ఈ విగ్రహం ఏర్పాటుకు ప్రముఖ పారిశ్రామికవేత్త మాదల రత్నగిరిబాబు రూ.8 లక్షలు విరాళం అందజేశారు.

యడ్లపాటి జీవితం ఆదర్శప్రాయం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత యడ్లపాటి వెంకట్రావు రైతు బాంధవుడు. సంగం డెయిరీ వ్యవస్థాపకుల్లో ఒకరని తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో యడ్లపాటి వెంకట్రావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. శివరామయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులుగా, వ్యవసాయ మంత్రిగా అనేక పదవులకు యడ్లపాటి వన్నె తెచ్చారన్నారు. యడ్లపాటి జీవితం ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాయుడు ఓంకార్, హుస్సేన్, సుందరబాబు, బెల్లంకొండ సురేష్, సతీష్, శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు బాలురు అదృశ్యం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఇద్దరు బాలురు అదృశ్యమైనట్టు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. దినకూలీ పనులు చేసుకునే అన్వర్ సిద్దిక్ కుమారుడు రహమాన్ బాషా (16) మిర్చియార్డు సమీపంలోని మదర్సాలో చదువుకుంటున్నాడు. ఈ నెల 14న మల్లారెడ్డినగర్‌లోని ఓ కల్యాణమండపంలో జరిగిన వేడుకకు తండ్రీకొడుకులు వెళ్లారు. బాలుడు కుర్చీలు సర్దుతూ వెళ్లిన కుమారుడు బాషా కనిపించడం లేదని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదే మదర్సాలో చదువుకుంటున్న తన కుమారుడు షేక్ జావీద్ కనిపించడం లేదని నరసరావుపేటకు చెందిన జానీ బాషా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ సత్యనారాయణ తెలిపారు.

పుస్తక పఠనంతో భాషపై పట్టు

విజేతలతో కృష్ణప్రసాద్ తదితరులు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే భాష మీద పట్టు సాధించడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుందని కేఎల్‌పీ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. జేకేసీ కళాశాల రోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి స్పెల్ బీ పోటీ మంగళవారం జరిగింది. మొత్తం 24 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి, స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఆరు జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మొదటి బహుమతిని జి.సాయిరాం, ఎస్.కె.అలియ షిఫ్రీన్ (కేఎల్‌పీ), రెండో బహుమతిని ఎస్.హెచ్.శేషసాయి కార్తికేయన్, బి.సౌరవ్ కార్తికేయన్ (వివా ది స్కూల్), మూడో బహుమతిని ఎం.కీర్తన, ఎం.ప్రతీక్ (స్టెప్స్ స్కూల్) గెలుచుకున్నారు. విజేతలకు నగదు, ప్రశంసాపత్రాలు అందించారు. న్యాయనిర్ణేతలుగా ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రజని వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రత్నయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: SULTANABAD
I.A.NO.732 OF 2024
IN
O.S.No. 42 OF 2016
BETWEEN:
Palagi Taramma and Others ....Petitioners/Plaintiffs
And
Javvaji Laxmi and Others ....Respondents/Defendants
To,
Javvaji Laxmi W/o Srinivas Reddy, Age: 42 Years, Occ: Business R/o H.No.25-60-267, Maharshi Dayanandnagar, Guntur Dist. and Town Andhrapradesh State.
....Respondent No.1/Defendant.No.1
Take notice that the above named Petitioners/plaintiffs are filed a petition U/Order XV-A CPC to deposit of arrears of rent and the same is posted for your appearance on 09-01-2026. As such you are hereby directed to appear before the Hon'ble court on 09-01-2026 at 10.30.A.M either by person or through Advocate, otherwise matter will be decided in your absence.
SUIT SCHEDULE PROPERTY
The Land admeasuring 1149.50 Sq.yards in Sy.No. 954/A situated at Sultanabad Village & Mandal, Karimnagar District commonly bounded as East: 100 feet wide PWD Road, West: Land of Lessors(plaintiffs), North: 15'-00" wide road and land of Sampathikonda Kisthiaiah and South: Land of lessors(plaintiffs).
"By the order of the court"
M. Achutha Reddy,
M.Saroj Reddy, Advocates,
F#6, Fortune House, Sreerampark, Road No.8, Banjara Hills, Hyderabad-500034.

గుంటూరు పశ్చిమ

అన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం

దాతకు జ్ఞాపిక, పత్రం అందజేస్తున్న ఈవో శ్రీనివాసరావు తదితరులు

శ్రీశైలం ఆలయం: శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన పి.రాజేశ్వరి మంగళవారం రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. దాతకు స్వామి, అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదం, జ్ఞాపికను ఈవో ఎం.శ్రీనివాసరావు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కె.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి

నగరపాలక సంస్థ: నగరంలోని మురుగుకాలువల శుభ్రతపై ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఆయన అమరావతిరోడ్డు, నగరాలు, రెడ్డిపాలెం, నాయుడుపేట, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అమరావతిరోడ్డులోని ప్రియాగార్డెన్స్ వద్ద డ్రెయిన్‌లో వ్యర్థాలు గమనించి కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పారిశుద్ధ్య కార్యదర్శులు కాలువల శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అన్నపూర్ణనగర్‌లో ఆర్డీపీ మేరకు 40 అడుగుల రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యానగర్‌లోని పోలీస్ క్వార్టర్స్ దగ్గర డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి రోడ్డు లెవల్ కంటే ఎత్తుగా నిర్మించిన కల్వర్టు తొలగించి కొత్తది నిర్మించాలని చెప్పారు. పర్యటనలో డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, సీపీ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ కొమ్మనేని కోటేశ్వరరావు, డీఈఈ రమేష్ పాల్గొన్నారు. ★ అమరావతిరోడ్డులో అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన కమిషనర్ శ్రీనివాసులు పరిసరాల పరిశుభ్రత, ఆహారం సరఫరాలో ఇబ్బందులు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

? ఎన్జీవో కాలనీ 6వలైన్‌లో రహదారిపై ఇళ్ల మధ్యలో చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. - స్థానికులు, ఎన్జీవో కాలనీ ✔ చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- ఐజాక్, శానిటరీ సూపర్‌వైజర్, జీఎంసీ**

స్పందనకు వందనం

కేవీపీ కాలనీలోని కాలువలు పూడికతో నిండిపోవడంతో దుర్వాసన, దోమలు వస్తున్నాయని స్థానికులు సమస్యను 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుల్లయ్య దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన పారిశుద్ధ్య సిబ్బందితో పూడికలు తీయించారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, ఏటీఅగ్రహారం**

★ గుండారావుపేట చెక్కల బజారు ప్రధాన వీధుల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెదజల్లడంతో సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి చెత్త, వ్యర్థాలు తొలగింపజేశారు. ★ సంపత్ నగర్ ప్రధాన వీధుల్లోని కాల్వల్లో పూడిక పేరుకుపోయి మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడడంతో సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు దృష్టికి తీసుకువచ్చారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వలో పేరుకుపోయిన పూడిక తొలగించారు. **-న్యూస్‌టుడే, నగరంపాలెం**

సత్తా చాటారు.. ఛాంపియన్‌గా నిలిచారు
ఏఎన్‌యూ యువజనోత్సవాల్లో జేకేసీ విద్యార్థుల ప్రతిభ

ఎస్వీఎన్‌కాలనీ(గుంటూరు), న్యూస్‌టుడే

బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపకులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం(ఏఎన్‌యూ) అంతర్ కళాశాలల యువజనోత్సవాల్లో జేకేసీ కళాశాల విద్యార్థులు ఛాంపియన్‌షిప్ సాధించారు. ఏఎన్‌యూ పరిధిలోని విద్యార్థులకు ఈనెల 8, 9, 10 తేదీల్లో సంగీతం, నృత్యం, సాహిత్య అంశాలు, నాటకాలు, లలితకళల విభాగాల్లోని మొత్తం 24 అంశాల్లో పోటీలు నిర్వహించగా, జేకేసీ కళాశాల 15 అంశాల్లో బహుమతులు గెలుచుకుని ఛాంపియన్‌గా నిలిచింది.

ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థుల్లో మూడొంతుల మంది మొదటి సంవత్సరం వారు. కళాశాలలో చేరి రెండు నెలలు కాలేదు. అయితే నేమి చైతన్య నేతాజీ, ప్రశాంత్, శ్రీనివాసరావు, చైతన్య తర్ఫీదు, ప్రిన్సిపల్ పి.గోపీచంద్, లలిత కళాసమితి ఉపాధ్యక్షుడు ఎం.అప్పారావు, అధ్యాపక బృందం ప్రోత్సాహం, పర్యవేక్షణతో వారు వివిధ అంశాల్లో సత్తా చాటారు. క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, భారతీయ గ్రూప్‌సాంగ్, ఫోక్ఆర్కెస్ట్రా, ఫోక్ ట్రైబల్ డ్యాన్స్, ముగ్గులు అంశాల్లో మొదటి బహుమతులు సొంతం చేసుకొని ఈనెలలో చెన్నైలో జరిగే సౌత్‌జోన్ పోటీలకు అర్హత సాధించారు. వీటితోపాటు క్లాసికల్ మ్యూజిక్ సోలో, క్లాసికల్ డ్యాన్స్ సోలో, ఒన్‌యాక్ట్‌ప్లే, స్కిట్, మైమ్, మిమిక్రీ, కార్టూనింగ్, స్పాట్‌ఫొటోగ్రఫీ అంశాల్లో ద్వితీయ స్థానం, వెస్టన్ గ్రూప్‌సాంగ్, క్లేమోడలింగ్ విభాగాల్లో మూడో స్థానంలో నిలిచారు.

ముగ్గుల్లో మేటి

తీర్చిదిద్దుతున్న ఉమామహేశ్వరరావు

సహజంగా ముగ్గులు ఆడపిల్లలు వేస్తారని అందరూ అనుకుంటారు. కానీ మగవాళ్లు ఇందులో తక్కువ కాదని నిరూపిస్తున్నాడు విద్యార్థి కె.ఉమామహేశ్వరరావు. ఇతను గురువుగారి ఆర్ట్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. అలా బోర్డు మీద బొమ్మలు వేసే అలవాటు ఉంది. ఏఎన్‌యూ ముగ్గుల పోటీల్లో వందేమాతరం థీమ్‌లో భాగంగా ఒక బాలిక త్రివర్ణపతాకాన్ని చేతితో ధరించినట్లు నేలనే బోర్డుగా అనుకొని అతను బొమ్మ వేసి మొదటి బహుమతి గెలుచుకున్నాడు. మట్టి మీద బొమ్మలు వేయడం(క్లేమోడలింగ్)లో కుక్క, పిల్లి చిత్రాలు వేసి మూడో బహుమతి సాధించాడు. ప్రతి అభ్యాసాన్ని ప్రిన్సిపల్ గోపీచంద్, లలితకళల బృందం ప్రోత్సహించడంతో స్ఫూర్తి పొందానంటాడు ఉమామహేశ్వరరావు.

వ్యక్తిత్వ వికాసమే లక్ష్యం

విద్యార్థులు పాఠ్యేతర అంశాల్లోనూ పట్టు సాధించడం వల్ల నాయకత్వం, సమయపాలన, నిర్ణయాత్మకశక్తి వంటి నైపుణ్యాలు అలవడతాయి. ఫలితంగా వ్యక్తిత్వవికాసం మెరుగవుతుంది. మొదటి సంవత్సరం విద్యార్థులు ఎక్కువ మంది ఈ పోటీల్లో పాల్గొనడం సానుకూల అంశం.సాంస్కృతిక అంశాల్లో నాకున్న అమితమైన మక్కువతో లలిత కళల బృందంతోపాటు ప్రతి అభ్యాసానికి వెళ్లి సూచనలు, సలహాలు ఇచ్చాను.

- పి.గోపీచంద్, ప్రిన్సిపల్

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, అశోక్ నగర్ 3వ లైను, డోర్.నెం.5-66-3 కాపురస్తురాలు యద్ది మురళీధరరావుగారి భార్య వేజెండ్ల స్వర్ణ గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటుకు చెందిన విక్రయ దస్తావేజు నెం.7608/1989 యస్.ఆర్.ఓ.గుంటూరు తాలూకా ఆస్తి అనగా వెంగళాయపాలెం గ్రామ పంచాయితీ అంకిరెడ్డి పాలెం రెవిన్యూ విలేజ్ తాలూకు డి.నెంబర్లు 1241A, 1241B(P), 1243Part, 1244, 1242A(P), 1242B(P), 1245, 1246A, 1246B(P), 1247B(P) & 1248(P),లో ప్లాట్ నెం.288 చ.గ.277లు స్థలమునకు చెందిన దస్తావేజుతో పాటు మరికొన్ని డాక్యుమెంట్స్‌ను తీసుకొని స్తంభాలగరువు నుండి జేకేసీ ఫన్ మీదుగా అశోక్‌నగర్‌కు ఆటోలో వెళ్ళుచుండగా స్థలం డాక్యుమెంట్స్‌తోపాటు మరికొన్ని డాక్యుమెంట్స్‌పోయినవి. సదరు దస్తావేజు కొరకు ఎంత విచారించినా వెతికినను, దొరికియుండలేదు.సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నాకుగాని,నా క్లయింటుకు గాని అందజేసినవారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

బొప్పా శ్రీనివాసరావు, అడ్వకేట్
జిల్లా కోర్టు దగ్గర, గుంటూరు. సెల్ : 8885883388

వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యాబోధన

మాట్లాడుతున్న డీఈవో సలీంబాషా

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: గుంటూరు మిర్చియార్డు పరిసర ప్రాంతాల్లో బిహార్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కుటుంబాల్లోని పిల్లలకు విద్యనందించేందుకు చర్యలు తీసుకోవాలని డీఈవో సలీం బాషా ఆదేశించారు. మంగళవారం సెయింట్ జోసఫ్ బీఈడీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ హాలులో టీచర్ వాలంటీర్లు, కేర్ టేకర్లకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సలీంబాషా మాట్లాడుతూ ఉపాధి కోసం వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన కుటుంబాల పిల్లలకు బోధన ఎలా చేయాలో ప్రథమ్ ఎన్జీవో సహకారం తీసుకోవాలన్నారు. ఎస్ఎస్ఏ ఏపీసీ ఐ.పద్మావతి మాట్లాడుతూ ప్రత్యేక సర్వేలో 2,196 మంది పిల్లల వివరాలు సేకరించామన్నారు. వారికి లెర్నింగ్ సపోర్ట్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు కావాలి: పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు కావాలని డీఈవో సలీం బాషా పేర్కొన్నారు. మంగళవారం సంజీవయ్యనగర్‌లోని డాక్టర్ పీపీడీ మున్సిపల్ హైస్కూల్, కొత్తపేట ఎస్‌జెఆర్ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో ఆయన పర్యటించారు. స్లిప్ టెస్ట్ పేపర్లను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పది ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచేలా కృషి చేయాలన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపా నేతలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వైకాపా నేతలకు గుంటూరులో అభివృద్ధి జరగడం కంటే పనుల్ని అడ్డుకోవడమే ముఖ్యమని ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. క్యాంప్ కార్యాలయంలో తెదేపా నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంబటి రాంబాబుకు కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను విమర్శించే అర్హత లేదు. శంకరవిలాస్ వంతెన అభివృద్ధిపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. అవన్నీ నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. రాంబాబుతోపాటు మోదుగుల వేణుగోపాలరెడ్డి, డైమండ్ బాబు అసత్యాలు ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. మేము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో చేసిన అభివృద్ధి ఎంతో...మీరు అయిదేళ్లలో చేసిన అభివృద్ధి ఎంతో చెప్పే ధైర్యం ఉందా..అని ఎమ్మెల్యే మాధవి ప్రశ్నించారు. వైకాపా నేతలు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో విజయం సాధించేలా ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మహమ్మద్ రఫీ, గుంటుపల్లి గురవయ్య, సింగంశెట్టి వీరయ్య, షేక్ ఖాదర్‌బుడే, రుస్తుంబాబు తదితరులు పాల్గొన్నారు. ★ ఎమ్మెల్యే మాధవి మహిళా గ్రీవెన్స్ నిర్వహించారు. మహిళలు వారి సమస్యల్ని ఎమ్మెల్యేకు తెలియజేశారు. రాబోయే రోజుల్లో మహిళలందరూ సమస్యల నుంచి విముక్తి పొందాలన్న ఆలోచనతో ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్‌ను తొమ్మిది వారాలుగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.

'రాష్ట్రాన్ని అంధకారమయం చేశారు'

పట్టాభిపురం: పులివెందుల ఎమ్మెల్యే జగన్‌కు రుషికొండ ప్యాలెస్‌పై ఉన్న శ్రద్ధ మెడికల్ కళాశాలలపై ఏమాత్రం లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు విమర్శించారు. కోటి సంతకాలు అంటూ వైకాపా నేతలు నాటకాలు ఆడుతున్నారు. వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లూ ఒక్క మెడికల్ కళాశాల కూడా పూర్తి చేయలేదు. అయిదేళ్ల పాటు రాష్ట్రాన్ని అంధకారం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. విధ్వంసానికి, వికాసానికి తేడా గమనించి కూటమి పాలనను ప్రజలు ఆదరిస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గోదాదేవి స్మరణ సర్వశుభప్రదం

ప్రవచిస్తున్న కేవీఎల్ఎన్ అప్పలాచార్యులు

ప్రవచనం చెబుతున్న వెంకటశ్రీరంగనాయకి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: గోదాదేవి నామస్మరణ సర్వ శుభాలను కలిగిస్తుందని సుప్రసిద్ధ సంస్కృతాంధ్ర పండితుడు డాక్టర్ కేవీఎల్ఎన్ అప్పాలాచార్య అన్నారు. బ్రాడీపేట రెండో లైన్‌లోని సిద్ధేశ్వరీ పీఠపాలిత ఓనారాయణమూర్తి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జనవరి నెల 14వ తేదీ వరకు రోజూ ఉదయం 7 గంటలకు విష్ణు సహస్రనామంతో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బలభద్రపాత్రుని రాధాకృష్ణ, శంకరు, మాగంటి నరసింహమూర్తి, అర్చకస్వాములు కార్యక్రమాలను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గుంటూరు సాంస్కృతికం: తిరుప్పావై అద్భుత వ్రతమని డాక్టర్ కోగంటి వెంకట శ్రీరంగనాయకి అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదిక మీద తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు సౌజన్యంతో ధనుర్మాసం సందర్భంగా తిరుప్పావై ఆధ్యాత్మిక ప్రవచనాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలుత ఆలయ పాలకమండలి అధ్యక్షులు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం గోదా అమ్మవారి మూలవిరాట్‌కు వివిధ ఫల రసాలు, పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి.

ఆరాధనామహోత్సవం

గుంటూరు సాంస్కృతికం: స్థానిక మారుతీనగర్ మారుతీ దేవాలయంలో మంగళవారం చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి ఆరాధనామహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయపాలకమండలి కార్యదర్శి స్వామి జీవిత విశేషాలను వివరించారు. పలువురు భక్తులు పూజలలో పాల్గొన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: SULTANABAD
I.A.NO.732 OF 2024
IN
O.S.No. 42 OF 2016

BETWEEN:
Palagi Taramma and Others .... Petitioners/Plaintiffs
And
Javvaji Laxmi and Others ...Respondents/Defendants

To,
Javvaji Laxmi W/o Srinivas Reddy, Age: 42 Years, Occ: Business R/o H.No.25-60-267, Maharshi Dayanandnagar, Guntur Dist. and Town Andhrapradesh State.
....Respondent No.1/Defendant.No.1

Take notice that the above named Petitioners/ plaintiffs are filed a petition U/Order XV-A CPC to deposit of arrears of rent and the same is posted for your appearance on **09-01-2026**. As such you are hereby directed to appear before the Hon'ble court on **09-01-2026 at 10.30A.M** either by person or through Advocate, otherwise matter will be decided in your absence.

SUIT SCHEDULE PROPERTY

The Land admeasuring 1149.50 Sq.yards in Sy.No. 954/A situated at Sultanabad Village & Mandal, Karimnagar District commonly **bounded as East:** 100 feet wide PWD Road, West: Land of Lessors(plaintiffs), North: 15'-00" wide road and land of Sampathikonda Kisthtaiah and South: Land of lessors (plaintiffs).

"By the order of the court"
M. Achutha Reddy, M.Saroj Reddy, Advocates, F#6, Fortune House, Sreerampark, Road No.8, Banjara Hills, Hyderabad-500034.

అసంపూర్తి పనులతో అవస్థలు

పగిలిన తూములు తొలగించకుండా వదిలేశారిలా...

పట్టాభిపురం, న్యూస్‌టుడే: అసంపూర్తి పనులతో ప్రజలు అవస్థలు పడుతున్నా.. కార్పొరేషన్ అధికారులకు పట్టడం లేదు. బి.ఆర్.గార్డెన్స్ ఏడో లైనులో కల్వర్టు శిథిలావస్థకు చేరడంతో ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తగా ఎట్టకేలకు కల్వర్టు నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ తూముల్ని తొలగించి ఆరో లైను ఒకటో అడ్డరోడ్డులో పడేవేశారు. అంతేగాకుండా కల్వర్టు నిర్మించేందుకు తీసుకొచ్చిన సామగ్రిని సైతం పూర్తిగా ఊడ్చి శుభ్రం చేయకుండా వదిలేశారు. దీంతో ఆ రహదారిలో రాకపోకలు సాగించే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తూముల్ని తొలగించి రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా చేయాలని ఆ ప్రాంత వాసులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. రెండు నెలలకు పైగా ఇదే పరిస్థితి. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు పగిలిన తూములను తొలగించి రాకపోకలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పనులు జరుగుతున్నా సూచికలేవీ..?

నగరపాలకసంస్థ (గుంటూరు): నగరంలో అభివృద్ధి పనులు జరిగే వీధుల్లోకి రాకుండా రహదారి చివరన ఇక్కడ పనులు జరుగుతున్నాయని సూచికబోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ చాలా చోట్ల ఈవిషయాన్ని సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీంతో అటుగా రాకపోకలు చేసేవారు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే లక్ష్మీపురం బ్యాంక్ ఆఫ్ బరోడా పక్క సందులో పనులు చేస్తూ ఇరువైపులా సూచిక బోర్డులు పెట్టకపోవడంతో కొందరు ఆ మార్గంలోకి వచ్చి..వెనక్కి తిరిగి వెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు జరుగుతున్నందున వెంటనే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది.

పుస్తక పఠనంతో భాషపై పట్టు

విజేతలతో కృష్ణప్రసాద్ తదితరులు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే భాష మీద పట్టు సాధించడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుందని కేఎల్‌పీ పాఠశాల కార్యదర్శి డాక్టర్ కె.కృష్ణప్రసాద్ అన్నారు. జేకేసీ కళాశాలరోడ్డులోని డాక్టర్ కేఎల్‌పీ పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి స్పెల్ బీ పోటీ మంగళవారం జరిగింది. మొత్తం 24 జట్లు ఈ పోటీలో పాల్గొనగా, స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఆరు జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మొదటి బహుమతిని జి.సాయిరాం, ఎస్.కె.ఆలియ ఫిర్దోస్(కేఎల్‌పీ), రెండో బహుమతిని సి.హెచ్.శేషసాయి కార్తికేయన్, బి.సౌరవ్ కార్తికేయన్(వివా ది స్కూల్), మూడో బహుమతిని ఎం.కీర్తన, ఎం.ప్రణీత(స్టెమ్ స్కూల్) గెలుచుకున్నారు. విజేతలకు నగదు, ధ్రువపత్రాలను అందజేయగా, న్యాయ నిర్ణేతగా ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల ఆంగ్ల విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.రజని వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.రత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

గుంటూరు జిల్లా, వెలగపూడి గ్రామమునందు గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్రటేరియట్ బ్రాంచ్ తరపున మేనేజరు గారి సూచనలు మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..

దిగువ షెడ్యూలు దాఖలా చిరునామాదారు మరియు ఆస్తి యజమానియైన శ్రీ చప్పిడి గంగాధరం గారి కుమారుడు శ్రీనివాసరావు గారు ది. 30-10-2004న మాశ్రీ॥ గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో ద.నెం. 442/03/2004రుగా తన తండ్రిగారైన శ్రీ చప్పిడి సుబ్బారావు గారి కుమారుడు గంగాధరం గారిచే రిజిస్టరు గావించబడిన వీలునామా రీత్యా తనకు సంక్రమించి తన సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల స్థిరాస్తియనిన్ని, తన తల్లి వెంకట సుబ్బమ్మ గారి మరణానంతరము దిగువ స్థిరాస్తికి ఏకైక యజమానినినిన్ని, సదరు తన తండ్రి శ్రీ చప్పిడి గంగాధరం గారు సదరు వీలునామా నెం. 442/03/2004రు ఆఖరి వీలునామాగా ది. 30-12-2007న మరణించినారనిన్ని, దిగువ స్థిరాస్తిపై ఎవ్వరికీ ఎట్టి హక్కులు లేకుండగా, కోర్టు తగాయిదాలు వగైరా ఏమియూ ఎవ్వరిచే దాఖలు కాబడియుండలేదనిన్ని తెలియజేయుచూ నా క్లయింటు బ్యాంకు వారిని రుణ సౌకర్యం నిమిత్తము సంప్రదించియున్నారు. కావున దిగువ స్థిరాస్తిపై ఎవ్వరికీ ఎట్టి క్లయిములు, అభ్యంతరములు, ఆక్షేపణలు, బాగలబ్ద తగాయిదాలు వగైరా వున్నచో ఈ ప్రకటన లగాయతూ ఏడు దినములలోగా చేరునట్లుగా తిరుగు రసీదు జతపరిచిన రిజిస్టరు పోస్టు ద్వారా నా చిరునామాకు తెలియజేయవలసినది. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిములు వగైరా నా క్లయింటును బైండు చేయజాలవనిన్ని, నా క్లయింటు మోసపు ఛార్జికి లోబడియుండుననిన్ని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, కొరిటెపాడు పాత వార్డు నెం.1, కొత్తవార్డు నెం.2, బ్లాక్ నెం. 8, ప్రస్తుత వార్డు నెం.12, టౌన్ సర్వే నెం. 521/2, చ॥గ॥ 242.2లు స్థలం మరియు ఆర్.సి.సి. డాబా ఇంటి నెం. 4-16-82, అసెస్మెంట్ నెం. 1373కు **హద్దులు: తూర్పు:** కందుకూరి నాగభూషణం వగైరా అ॥ 54.0, **దక్షిణం:** షేక్ రహమాన్ గారి ఇల్లు అ॥ 41.3, **పడమర:** శ్రీనివాసరావు గారి ఇల్లు అ॥ 54.0, **ఉత్తరం:** సర్కారు రోడ్డు అ॥ 39.3.

ఇట్లు: **అన్నం ఏడుకొండలరావు**
న్యాయవాది, 76-8/1-14, లలితానగర్, భవానీపురం, విజయవాడ-12, సెల్: 98485 73999.
విజయవాడ, తేదీ: 16-12-2025

బయోటెక్నాలజీలో నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

మాట్లాడుతున్న ప్రొ.కె.మధుమూర్తి

తుళ్లూరు, న్యూస్‌టుడే: బయోటెక్నాలజీ రంగంలో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొ.కె.మధుమూర్తి అన్నారు. ముఖ్యఅతిథిగా లాం చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (అటానమస్)లో అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ (ఏబీఏపీ) సహకారంతో 19వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ నెల 18 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో 12 రాష్ట్రాలకు చెందిన 1250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 'సమ్మిళిత అభివృద్ధి కోసం హెల్త్ కేర్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, అగ్రికల్చర్, బయో మెడికల్ సైన్స్ సాంకేతిక సమన్వయం' అనే అంశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి చలపతి ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ వై.వి ఆంజనేయులు, సెక్రటరీ వై.సుజిత్ కుమార్ అధ్యక్షత వహించగా.. ముఖ్యఅతిథిగా మధుమూర్తి హాజరై ప్రసంగించారు. ఉన్నత విద్య, పరిశోధనలు, పరిశ్రమల అభివృద్ధిలో అంతర్జాతీయ సహకారం సుస్థిర అభివృద్ధికి దోహదం చేస్తుందని చెప్పారు. విశిష్ట అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.కె.గంగాధరరావు హాజరై ఆయా రంగాల్లో ప్రపంచ స్థాయిలో జరుగుతున్న పరిశోధనలను వివరించారు. యూనివర్సిటీ ఆఫ్ అలబామా ట్రాన్స్‌లేషనల్ సైన్స్, మెడిసిన్ విభాగం డా.ఎం.ఎన్.వి రవి కుమార్, ఫిలిప్పీన్స్ ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డా.ఎన్.శ్రీనివాసులు వ్యవసాయ పరిశోధనల్లో బయోటెక్నాలజీ పాత్రపై ప్రసంగించారు. ఐఐటీ ప్రొఫెసర్ జి.నరహరిశాస్త్రి, ప్రిన్సిపల్ ప్రొ.నాదెండ్ల రామారావు తదితరులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

కిల్కారీ సేవలపై శిక్షణ

నగరంపాలెం, న్యూస్‌టుడే: నల్లపాడులోని ప్రాంతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శిక్షణ కేంద్రంలో మంగళవారం లేడీ హెల్త్ విజిటర్ పదోన్నతి కోసం తర్ఫీదవుతున్న సీనియర్ ఏఎన్ఎంలకు కిల్కారీ సేవలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం మాతాశిశు మరణాలు తగ్గించేందుకు ఈ కిల్కారీ సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కిల్కారీ కాల్స్‌లో గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హైరిస్క్, టీకాలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, తల్లీబిడ్డలకు ఆరోగ్య సలహాలు, సూచనలు తెలుసుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో కిల్కారీ ప్రాంతీయ కార్యక్రమాల అధికారి రాజు, కమ్యూనికేషన్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి దశావతార కల్యాణ మహోత్సవాలు

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన సొసైటీ పర్యవేక్షణలోని పద్మావతీ అండాళ్ సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 19 నుంచి 28వ తేదీ వరకు దశావతార కల్యాణ మహోత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ కంచర్ల ఆంజనేయులు తెలిపారు. మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ధనలక్ష్మి, రమాదేవి, అరుణ శాంతి తదితరులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న అతిథులు

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాల్‌లో మంగళవారం మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, డీఆర్ఓ ఖాజావలి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీల, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.

వాజ్‌పేయీ విగ్రహ నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం

విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మాదల రత్నగిరిబాబు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయీ విగ్రహానికి లక్ష్మీపురంలోని మదర్‌థెరిసా కూడలిలో శంకుస్థాపన జరిగిన విషయం విదితమే. ఈ విగ్రహం ఏర్పాటుకు ప్రముఖ పారిశ్రామికవేత్త మాదల రత్నగిరిబాబు రూ.8 లక్షలు విరాళం అందజేశారు.

యడ్లపాటి జీవితం ఆదర్శప్రాయం

వెంకట్రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శివరామయ్య తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: తెదేపా సీనియర్ నేత యడ్లపాటి వెంకట్రావు రైతు బాంధవుడు...సంగం డెయిరీ వ్యవస్థాపకుల్లో ఒకరని తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య పేర్కొన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో యడ్లపాటి వెంకట్రావు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. శివరామయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, రాజ్యసభ సభ్యులుగా, వ్యవసాయశాఖ మంత్రిగా అనేక పదవులకు వన్నె తెచ్చారన్నారు. యడ్లపాటి జీవితం ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాయుడు ఓంకార్, హస్సేన్, సుందరంబాబు, బెల్లంకొండ సురేష్, సతీష్, శ్రీనివాసరావు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు, బ్యానర్లకు నిబంధనలు పాటించాల్సిందే

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఫ్లెక్సీలు, బ్యానర్ల ప్రింటింగ్ యజమానులు నిబంధనలను పక్కాగా పాటించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో ప్రింటర్ల యజమానులతో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలు, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్లు అంటించడం, బ్యానర్లు ఏర్పాటు చేయడం నిషిద్ధమన్నారు. బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జీఎంసీకి చలానా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వారు అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు. సమావేశంలో ఏసీ ఓబులేసు, సీపీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పనులపై కమిషనర్ సమీక్ష

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో చేపట్టిన రహదార్లు, డ్రెయిన్ల వంటి అభివృద్ధి పనులు నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తి చేయాలని, క్యూరింగ్ జరిగేలా ఏఈలు, మౌలిక సదుపాయాల కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం కౌన్సిల్ హాల్‌లో ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్మాణ వ్యర్థాలను గుత్తేదారులే తొలగించాలన్నారు. నగరంలో నూతనంగా నిర్మాణం చేయనున్న రిజర్వాయర్లు, యూపీహెచ్‌సీలకు ఈ నెల 21న కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపన చేస్తారన్నారు.

'వైద్య విద్యను జగన్ పట్టించుకోలేదు'

పట్టాభిపురం: కోటి సంతకాలు పేరిట వైకాపా నేతలు నాటకాలాడుతున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శించారు. కూటమి ప్రభుత్వంపై కత్తిగట్టిన జగన్‌కు ప్రభుత్వం చేపట్టే మంచి పనులు కూడా ఘోర తప్పుల్లాగానే కనిపిస్తున్నాయి. మెడికల్ కళాశాలల పీపీపీ విధానం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ప్రభుత్వం పదే పదే స్పష్టం చేస్తున్నా ఏదో అన్యాయం జరుగుతుందని వైకాపా నాయకుల రాద్ధాంతం చేస్తున్నారు. అసత్యాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఒంటెత్తు పోకడలతో తోచినట్లు నిర్ణయాలు తీసుకోవడం తప్ప వైద్య విద్య బాగు గురించి జగన్ ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని ఒక ప్రకటనలో మోహనకృష్ణ ధ్వజమెత్తారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక నగరాలు, గోరంట్ల ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణ పనులను మంగళవారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు పరిశీలించారు. నాణ్యతలో రాజీపడకుండా నిర్మాణ పనులను చేపట్టాలని అన్నారు. డివిజన్ అభివృద్ధికి ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని డీసీఎంఎస్ ఛైర్మన్ హరిబాబు అన్నారు. కార్యక్రమంలో గోరంట్ల పీఏసీఎస్ అధ్యక్షులు ఘంటసాల సోమశేఖర్, యక్కిట్ల శీను, సిహెచ్.రాంబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

[illegible]

Date:16.12.2025

[illegible]

అవధుల్లేని ఆనందం...

మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో మంగళవారం కానిస్టేబుల్ ఉద్యోగ నియామకపత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనితలు అందజేశారు. మొత్తం 5,757 మంది అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎంతో ఉత్సాహంగా కరచాలనం చేస్తున్న ఓ యువ కానిస్టేబుల్

వాజ్‌పేయీ స్ఫూర్తిగా..

మచిలీపట్నంలోని హౌసింగ్ బోర్డు కూడలిలో దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయీ విగ్రహాన్ని మంత్రులు లోకేశ్, కొల్లు రవీంద్ర, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లోకేశ్‌కు వాజ్‌పేయీ ప్రతిమను అందజేస్తున్న మాధవ్. – న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

వెలుగులోకి ఎల్‌బీఎఫ్ అక్రమాలు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, గంపలగూడెం

రాణాలో పెరుగుతున్న ఫిర్యాదులు

లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఎల్‌బీఎఫ్) సంస్థ చేతిలో మోసపోయిన బాధితులు ఒక్కొక్కరు బయటకొస్తున్నారు. విస్సన్నపేట స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. తాము మోసపోయిన తీరు వివరిస్తూ ఆధారాలు చూపిస్తున్నారు. దీంతో ఎల్‌బీఎఫ్ నిర్వాహకుల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నిర్వాహకుల మాటలు నమ్మి చాలా మంది డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకుని మరీ డిపాజిట్లు కట్టారు. ఇప్పుడు బ్యాంకుల్లో ఈఎంఐలు చెల్లించేందుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత శనివారం రాత్రి విస్సన్నపేట ఎన్టీఆర్ కాలనీకి చెందిన అండిదేవర రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంస్థ నిర్వాహకులపై కేసు నమోదైంది. ఇప్పటి వరకు దాదాపు 10 మంది బాధితులు ఫిర్యాదు చేశారు.

☛ 'మాయ మాటలు నమ్మి నేను రూ.6లక్షలు పెట్టుబడిగా పెట్టా. నా ద్వారా రూ.80లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రతినెలా ఒకరోజు ముందుగానే 9శాతం సొమ్ము కొన్ని నెలల పాటు చెల్లించారు. ఈ ఏడాది మార్చి నుంచి పెట్టబడిదారులకు చెల్లింపులు ఆపేశారు. ఎవరైతే డబ్బులు అడుగుతున్నారో వారి పేర్లు రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా పెట్టుబడి సొమ్ము అడిగిన వారి పేర్లు రాయడం అన్యాయమని' ఏలూరు జిల్లా ఈదరకు చెందిన చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల అదుపులో గోవిందరావు, పార్వతి: ఇప్పటికీ నిందితురాలు శివానీ ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు ఆమె తల్లిదండ్రులు గోవిందరావు, పార్వతిలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విస్సన్నపేట స్టేషన్‌లో ఉంచి రెండు రోజులుగా విచారిస్తున్నారు. వారి నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదు. తమకేమీ తెలియదని, శివానీని విస్సన్నపేట బస్సు ఎక్కించి వచ్చేశానని మాత్రమే తండ్రి చెబుతున్నట్లు తెలిసింది. వీరి సొంత గ్రామమైన రెడ్డిగూడెం మండలం మద్దెలపర్వలో ఎల్‌బీఎఫ్‌లో పెద్దఎత్తున గోవిందరావు, తన బంధువైన నాగరాజుతో కలిసి డిపాజిట్లు కట్టించినట్లు సమాచారం. సుమారు రూ.కోటి వరకు కట్టించారు. మొదట్లో తాపీ పనిచేసిన గోవిందరావు ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు తెలిసింది. ఎల్‌బీఎఫ్ ఏర్పాటు తర్వాత ఆర్థికంగా బాగా ఎదిగినట్లు పోలీసులు గుర్తించారు.

విస్సన్నపేట పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు

శివానీ కదలికలపై నిఘా: గత మూడు వారాల నుంచి అజ్ఞాతంలో ఉన్న సీఈవో శివానీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆమె తలదాచుకునేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలపై నిఘా పెట్టారు. బంధువులు, సన్నిహితుల కాల్స్‌పై కన్నేసి ఉంచారు. దుర్గాప్రసాద్‌కు చెందిన బీమా సొమ్ము మంజూరయ్యే వరకు బయటకు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. రూ.10కోట్ల టర్మ్ పాలసీ సొమ్ము రావాల్సి ఉంది. ఆమె లావాదేవీలపైనా నిఘా పెట్టారు. డిపాజిటర్ల జాబితాను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ పిలిపించి విచారిస్తున్నారు. ఎంత కట్టారు? ఎంత మొత్తం తిరిగి వచ్చింది? ఇంకా ఎంత సొమ్ము రావాల్సి ఉంది? అన్న వివరాలు సేకరిస్తున్నారు.

గుల్లబారినా.. మాకేమని..?

ముడా భూములపై వాలిన గద్దలు..★ పదుల అడుగున తవ్వి ఇసుక తరలింపు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

> మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ (ముడా).. వందల ఎకరాల భూములు గుల్లబారిపోయాయి. బుసక మాఫియా ఆగడాలకు పదుల అడుగుల లోతున గుంతలుగా మారాయి. ఎటు చూసినా చెరువులను తలపిస్తున్నాయి. ఓడరేవు సమీపంలో రాత్రీపగలు అక్రమ తవ్వకాలతో పెద్దఎత్తున బుసక గుట్టలు కనుమరుగయ్యాయి. బుసకాసురులు పేట్రేగినా ముడా, మైనింగ్, రెవెన్యూ శాఖలకు పట్టని దారుణమిది.

> ఈ భూముల్లో బుసక తవ్వితే పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాలని మంత్రి కొల్లు ఆదేశించారు. బందరుకు కూతవేటు దూరంలోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నా యంత్రాంగం కళ్లప్పగించింది. ఫిర్యాదులు వచ్చినప్పుడు క్షేత్రానికి వెళ్తున్నా.. తవ్వకాల ఆనవాళ్లే లేవని ఉన్నతాధికారులకు నివేదిస్తున్నారు. చినకరగ్రహారం, గోపువానిపాలెం తదితర గ్రామాల ప్రధాన పార్టీల వారు కుమ్మక్కయి భూములు గుల్ల చేశారు.

భవిష్యత్తులో పోర్టులో బెర్తుల విస్తరణ, కొత్త నిర్మాణాలు, పరిశ్రమలు, ఇతర అవసరాలకు 700 ఎకరాలు అందుబాటులో ఉంచారు. గోపువానిపాలెంలో కొందరు పోర్టు ప్రధాన రహదారి పక్కన, పరిపాలన భవన నిర్మాణాలకు ఎదురుగా వేల టిప్పర్ల బుసక తోడేసి చెరువులుగా మార్చేశారు. చినకరగ్రహారం.. పల్లిపాలెంలోనూ వందల ఎకరాల ముడా భూములు పదుల అడుగుల్లోతు గుంతలుగా మారాయి. తనిఖీలకు వెళ్లే అధికారులకు ముడుపుల మత్తులో చెరువులుగా మారిన భూములు కనిపించట్లేదు.

బందరు పోర్టు సమీపంలో చెరువుగా మారి..

చెట్టు చుట్టూ తవ్వేసి..

తెరవెనుక పెద్దలు.. వైకాపా హయాంలో ఓ మంత్రి పేరుతో ఆయన అనుచరులు పదుల అడుగుల ఎత్తులో బుసక మేటలు మింగేసి రూ.కోట్లు కొల్లగొట్టారు. ప్రభుత్వం మారాక ఈ అక్రమార్కులతోనే కుమ్మక్కయి అధికార పార్టీలో కొందరు బుసకాసురుల అవతారమెత్తారు. ఓ ప్రజాప్రతినిధి పేరు చెబుతూ పోర్టు సెక్యూరిటీ మొదలు, అధికారులు, యంత్రాంగంపై ఒత్తిడి తెచ్చి వేల ట్రిప్పుల బుసక తన్నుకుపోయారు. ఇలా వందల ఎకరాల ముడా, ప్రభుత్వ, రైతుల భూములు చెరువులను తలపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా ముడా, ప్రభుత్వ భూముల్లో ఆగడాలకు అడ్డేలేదు. గోపువానిపాలెం, చినకరగ్రహారం పరిధిలోని అక్రమ తవ్వకాలపై విచారణ చేపడితే.. అరాచకాల లెక్క తేలే వీలుంది. ★ ముడా భూముల్లో అక్రమ తవ్వకాలు చేపట్టకుండా... పోలీసులతో ప్రత్యేక పికెట్ పెట్టిస్తాం. అక్రమార్కులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాలాజీ చెప్పారు.

తెదేపా జిల్లా అధ్యక్ష పీఠం.. వీరంకి గుర్తిమూర్తికే..?

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్ష పదవి వీరంకి వెంకట గురుమూర్తిని వరించనుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పార్టీ పట్ల విధేయత, అంకితభావం, క్రమశిక్షణ బీసీల సమస్యలపై గళమెత్తి.. వారిని పార్టీకి దగ్గర చేయడంలో చొరవ చూపారు. ప్రతిపక్షంలో పోరాటాలు చేశారు. తెరమీదరకు అనేక పేర్లు వచ్చినా పార్టీ అధిష్ఠానం గురుమూర్తికి జిల్లా బాధ్యతలు అప్పగించేందుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

★ **కుటుంబ నేపథ్యం:** గురుమూర్తి 1966లో జన్మించారు. గౌడ సామాజిక వర్గానికి చెందిన ఈయన తోట్లవల్లూరు గ్రామ వాసి. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉయ్యూరులో ఏజీఎస్‌జీ కళాశాలలో విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పుడు తెదేపా స్థాపన జరిగింది. అప్పటి నుంచి పార్టీలో కొనసాగుతున్నారు. బీకాం, జేడీసీ చేశారు.

★ **రాజకీయ అనుభవం:** 1985-87 ఉయ్యూరు పట్టణ తెలుగు విద్యార్థి అధ్యక్షుడు కాగా ప్రస్తుతం తెదేపా బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

వైకాపా హయాంలో 17 అక్రమ కేసులు.. 2018-19 మధ్య నరేగా పనులకు మెటీరియల్ నిధులను వైకాపా ప్రభుత్వం రాగానే కేంద్రం విడుదల చేసిన రూ.2500 కోట్లను దారి మళ్లించడంతో వాటిపై మరి కొందరితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించి హైకోర్టులో కేసులు వేసి డబ్బులు ఇప్పించడంలో కృషి చేశారు. యువగళం పాదయాత్ర, బాబుకు తోడుగా బీసీలు, జయహో బీసీ తదితర కార్యక్రమాల ద్వారా వైకాపాపై పోరాటాల్లో పాల్గొన్నారు. ఈయనపై 17 అక్రమ కేసులను వైకాపా బనాయించింది.

★ **జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోపు సత్యనారాయణ..?** కృష్ణా జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా మచిలీపట్నం మండలం కానూరు గ్రామానికి చెందిన గోపు సత్యనారాయణ పేరు పరిశీలనలో ఉంది. 1985లో తెదేపాలో ఈయన చేరారు. 1985లో పార్టీ గ్రామ అధ్యక్షునిగా.. 1988, 1995లో గ్రామ సర్పంచిగా పనిచేశారు. 1996లో పార్టీ మండల అధ్యక్షుడిగా చేశారు. 2016-17లో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా పనిచేశారు. 2020 నుంచి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.

వజ్రోత్సవం..
రైతు స్మరణతో ఆరంభం

గుడివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: గుడివాడ ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవాలు మంగళవారం గుడివాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ఏర్పాటులో మొదటి నుంచీ వెన్నంటి నిలిచిన ఈ ప్రాంత రైతుల త్యాగాన్ని స్మరిస్తూ తొలిగా రైతు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ఛైర్మన్ ఎల్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ 1950లో ఐదుగురు ప్రముఖులు కళాశాల నిర్మాణానికి ముందుకు రాగా, 14 ఎకరాలు, రూ.లక్ష ఇచ్చిన రైతులకు తోడుగా ఏఎన్నార్ మరో రూ.లక్ష ఇచ్చారని, ప్రస్తుతం 27 ఎకరాల్లో విస్తరించి, ఈ ఏడాదే ఇంజినీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. కమిటీ కార్యదర్శి సూరపనేని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి ఏదో చేయాలనే ఆలోచనతోనే స్టెమ్ సెల్ డొనేషన్ రిజిస్ట్రేషన క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తానూ కళాశాల పూర్వ విద్యార్థినేనన్నారు. గుడివాడ ధాన్య పుగడ్డగా పేరుగాంచిందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్త పంటలు, వరివంగడాలను సృష్టించాలని కోరారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు, పూర్వ విద్యార్థి డాక్టర్ పాలడుగు సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలు మూడో పంట వేసుకోవచ్చన్నారు. విశ్వవిద్యాలయం డీన్, పూర్వ విద్యార్థిని అడుసుమిల్లి పద్మ మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులు, మౌలిక వసతులు, సమర్థ పాలకులు, ప్రతిభావంతులైన విద్యార్థులే ఏఎన్నార్ కళాశాల 75 వసంతాల ప్రయాణానికి సాక్ష్యమన్నారు. ఇఫ్‌కో స్టేట్ హెడ్ రాజు మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందుల వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ఇఫ్‌కో ప్రతినిధులు నందకిశోర్, రాజీవ్, దుర్గాప్రసాద్, వ్యవసాయ శాస్త్రవేత్తలు గిరిజారాణి, మోహన్‌రెడ్డి, సత్యప్రియ తదితరులు వ్యవసాయ యాంత్రీకరణ, అపరాల సాగు తదితరాలపై వివరించారు. ఈ వేదికపై ఎమ్మెల్యే రాము స్టెమ్‌సెల్ డొనేషన్ పరీక్ష చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బొప్పన పద్మజ, వైద్యులు శ్యాంకుమార్ పాల్గొన్నారు.

వేడుకలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

రైతుల ఎగ్జిబిషన్‌ని పరిశీలిస్తున్న కొల్లి శ్రీనివాసరావు

నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA | KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD ● Azeez Nagar ● Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం
46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC

8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా
క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 96 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు



మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారధి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ

DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase 2 JAN 3rd, 4th, 5th 2026
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

జ్ఞాపకాలతో పులకించిన వానపాముల

ఘనంగా పాఠశాల శత వార్షికోత్సవం

ఉపాధ్యాయుడ్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, వెనిగండ్ల రాము, ఏ.ఎస్.నారాయణ, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తదితరులు, హాజరైన పూర్వ విద్యార్థులు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికతో వానపాముల జడ్పీ హైస్కూల్ శత వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 100 ఏళ్ల చరిత్ర కలిగిన వానపాముల పాఠశాలలో చదువుకుని ఎంతోమంది ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. చుట్టుపక్కల 70 గ్రామాల నుంచి విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకున్నారన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎ.ఎస్.నారాయణ వంటి ఎంతో మంది మహనీయులు చదువుకున్నారన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 1925వ సంవత్సరం నుంచి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతివనం వ్యవస్థాపకులు వి.ఎం.సి. ప్రసాద్, పూర్వ విద్యార్థులు నిమ్మగడ్డ శివశంకర్, పోలవరపు శ్రీనివాసు, కొల్లి చంద్రశేఖర్, డాక్టర్ ఎం.ఎస్.ఎ.సత్యనారాయణబాబు, ఎమ్డీవో జె. విమాదేవి, తహసీల్దారు శ్రీనునాయక్, ఎంఈవో బొడ్డు శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందర్నీ ఒకచోట చేర్చడం అభినందనీయం

పూర్వ విద్యార్థులతో ఏ.ఎస్.నారాయణ

100 ఏళ్లుగా ఇక్కడ చదువుకున్న విద్యార్థులను, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఒక చోట చేర్చడం అభినందనీయం. ఈ స్కూల్లో హాస్టల్ ఉండేది. చాలా మంది అందులో ఉండి చదువుకున్నారు. ఇక్కడ చదివే ఉన్నత స్థితికి ఎదిగా. పాఠశాల అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తా. ఇప్పటి వరకు పాఠశాలలో స్టేజ్ నిర్మాణం, గ్రౌండ్ ఏర్పాటుకు సహకరించా. మైక్, ప్రింటర్, స్పోర్ట్స్ డ్రెస్, సి.సి. కెమెరాలు, 6 కంప్యూటర్లు ఇచ్చాను. **- పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎ.ఎస్.నారాయణరావు**

ఆహారపు అలవాట్లు మార్చుకుంటే ఆరోగ్యం

జీవితంలో తప్పనిసరిగా ఆహారపు అలవాట్లు మార్చుకుని ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలను తింటే ఆరోగ్యంగా ఉంటారు. ఈకాలంలో ప్రతి ఒక్కరు ఎరువులు వాడిన పంటలనే తినడం వలన ఆరోగ్యం క్షీణిస్తుంది. 100 ఏళ్ల బతకాలంటే తప్పనిసరిగా ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. **- ప్రకృతి వనం వ్యవస్థాపకులు వి.ఎం.సి.ప్రసాద్**

ప్రతి పక్షాలూ మెచ్చే నాయకుడు వాజ్‌పేయీ

విగ్రహావిష్కరణలో కొనియాడిన వక్తలు

ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి నారా లోకేశ్

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్: ప్రతిపక్షాలు సైతం మెచ్చే నాయకుడు భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ అని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం మచిలీపట్నం హౌసింగ్ బోర్డు కూడలి వద్ద వాజ్‌పేయీ విగ్రహాన్ని మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ఆవిష్కరించారు. చిన్నతనం నుంచి ఉద్యమాల్లో పాల్గొంటూ జైలు జీవితం, రాజకీయంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విలువలు వీడని మహనీయుడు వాజ్‌పేయీ అని ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, సుజనా చౌదరి, భాజపా శాసన మండలి పక్షనేత సోము వీర్రాజు అన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతభేదాలు ఉన్నా.. వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని చాటిన వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాల్లో విలువలు నేర్పిన గొప్ప రాజనీతిజ్ఞుడు అని.. ఆయనను కలిసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, కర్మచారీ కమిషన్లు ప్రవేశపెట్టి.. మంత్రివర్గంలో ప్రత్యేక స్థానం కల్పించారని పేర్కొన్నారు. రహదారులు ఇంతలా అభివృద్ధి చెందుతున్నాయంటే వాజ్‌పేయీ నిర్ణయాలే కారణమని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్, ఎన్.రమేశ్‌నాయుడు తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ సఖిత అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, వర్లకుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తెలుగు మహిళలు, నాయకులతో లోకేశ్ కోసం నిరీక్షిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

అడుగడుగునా స్వాగతాలు.. ఆశీర్వాదాలు

ఎక్కడికక్కడ పూలవర్షం.. తెలుగు తమ్ముళ్ల నినాదాలు, కూటమి నాయకుల స్వాగతాలు, తెలుగు మహిళల ఆశీర్వాదాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. మచిలీపట్నం పర్యటన విజయవంతంగా సాగింది. మూడు స్తంభాల సెంటరు నుంచి కోనేరు, రాజుగారి సెంటరు, బస్టాండ్ కూడలి, అంబేడ్కర్ సర్కిల్ మీదుగా వాజ్‌పేయీ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళలు లోకేశ్ నదుట తిలకందిద్ది, హారతులు ఇచ్చారు. దారి పొడవునా వారందరికీ మంత్రి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

వృత్తిపై బాధ్యతతో వ్యవహరించాలి

నియామకపత్రాలు అందుకునేందుకు వెళ్తున్న వారికి దిశా నిర్దేశం చేస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : వృత్తి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తూ హుందాగా ఉండాలని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సిబ్బందికి స్పష్టం చేశారు. పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన జిల్లాకు చెందిన 165 మందికి మంగళవారం పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఉద్యోగం బాధ్యతతో కూడుకున్నదని, శిక్షణలో పలు అంశాల్లో అవగాహన పెంచుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో కానిస్టేబుల్ అందించే సేవలపై శాంతి భద్రతలు ఆధారపడి ఉంటాయన్నారు. ఏఎస్పీలు వీవీ నాయుడు, సత్యనారాయణ, సీఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన సహకార ఉద్యోగులు

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : దీర్ఘకాలంగా ఉన్న సమస్యల పరిష్కారంపై సహకార ఉద్యోగులు గళమెత్తారు. ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్య వేదిక పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యాన మంగళవారం జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట కృష్ణారావు, నాగరాజు తదితరులు మాట్లాడారు. జీవో నం.36ను అమల్లోకి తీసుకొచ్చి డీఎల్ఎస్ఎఫ్ ద్వారా జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రాట్యుటీపై రూ.2.00 లక్షల సీలింగ్‌ను తొలగించి చట్ట ప్రకారం చెల్లింపులు చేయాలన్నారు. ఏ శాఖలోనూ లేని విధంగా కొన్ని సంఘాల్లో ఉద్యోగుల జీతభత్యాలపై తిరిగికట్టే(డ్యూటు) విధానం అమలు చేయడం అనైతికమంటూ సదరు విధానాన్ని రద్దు చేయాలని కోరారు. నాయకులు రామాంజనేయులు, హనుమంతరావు, చంద్ర రవికుమార్, రామమోహనరావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే ఆర్టీసీ డోర్ డెలివరీ

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 20 నుంచి జిల్లాలోని అయిదు డిపోల పరిధిలో తక్కువ ధరలకే డోర్ డెలివరీ అందిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి కొడమంచిలి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, హనుమాన్‌జంక్షన్, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో బస్‌స్టేషన్ల చుట్టు పక్కల పది కి.మీ వరకు 50 కిలోల వరకు బరువు ఉన్న వస్తువులను తక్కువ ధరలకే డోర్ డెలివరీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

సబ్ జైలులో వసతులపై జిల్లా జడ్జి ఆరా

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక సబ్ జైలును జిల్లా జడ్జి జి.గోపి, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిమాండ్ ఖైదీలతో సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. న్యాయవాదులను పెట్టుకోలేని వారు ఎవరైనా ఉన్నారా అని అడిగారు. న్యాయవాదిని పెట్టుకోలేని వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామన్నారు. భోజనాలు ఎలా ఉన్నాయని స్వయంగా తనిఖీ చేసి, రుచి చూశారు. అనంతరం స్టోర్ రూంలోని బియ్యం, పప్పులు, తనిఖీ చేశారు. ఆయన వెంట స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కె.అరుణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలతా వోల్గా, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సనకా రఘురామ్‌ప్రసాద్, ప్యానల్ అడ్వొకేట్ దామెర్ల నాగరాజు, జైలు సూపరింటెండెంటు వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనం పరిశీలిస్తున్న జిల్లా జడ్జి గోపి

జనవరి 2వ తేదీ లోపు ఫీజు చెల్లించండి

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్ష ఫీజును వచ్చే నెల 2వ తేదీలోపు చెల్లించాలని పరీక్షల నియంత్రణాధికారి పి.వీరబ్రహ్మాచారి తెలిపారు. ఈ నెల 18 నుంచి విద్యార్థులు ఫీజు చెల్లించవచ్చన్నారు. రూ.200 అపరాధ రుసుముతో వచ్చే నెల 6 వరకు, రూ.1000 అపరాధ రుసుముతో వచ్చే నెల 8 వరకు, రూ.2000 అపరాధ రుసుముతో వచ్చే నెల 19 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. 2021- 22 నుంచి 2024- 25 బ్యాచ్ వరకు విద్యార్థులు సప్లిమెంటరీ ఫీజు చెల్లించవచ్చని వివరించారు. ఆయా పరీక్షలు వచ్చే నెల 27 నుంచి జరుగుతాయన్నారు.

ఆక్వా రైతుల విద్యుత్తు రాయితీలను రూ.1200 కోట్లకు పెంచుతాం

ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటి పాలకవర్గ సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పెనమలూరు, న్యూస్‌టుడే: ఆక్వా కల్చర్ అభివృద్ధి, రైతుల ఆదాయం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. పెనమలూరు సమీపంలోని మత్స్యశాఖ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటి పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఆక్వా రంగం కీలకంగా మారిందన్నారు. ప్రపంచ మార్కెట్లో నెలకొన్న పరిస్థితులు, అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం విధించిన టారిఫ్‌ల కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. దేశ మత్స్య రంగంలో రాష్ట్ర వాటా 29 శాతంగా ఉందని, ఇక్కడి రొయ్యల నాణ్యత, విశ్వసనీయతపై మరింత ప్రచారం అవసరమన్నారు. కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతుల పెంపు, గిట్టుబాటు ధరపై ప్రభుత్వం దృష్టిసారించినట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు రైతులకు రూ.800 కోట్ల విద్యుత్తు రాయితీ అందించగా.. దీన్ని రూ.1200 కోట్లకు పెంచనున్నట్లు వెల్లడించారు. చేపలు, రొయ్యల చెరువులకు సర్వే నంబర్ ఆధారంగా చేపట్టిన రిజిస్ట్రేషన్లు 48 శాతం పూర్తయ్యాయన్నారు. ఆక్వా రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ కమిషనర్ రమాశంకర్‌నాయక్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటి పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

3.83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఎం.నవీన్, జేసీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే : జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మంగళవారం నాటికి 3,83,127 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు జిల్లా సంయుక్త కలెక్టర్ నవీన్ తెలిపారు. కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇప్పటి వరకూ సేకరించిన ధాన్యంలో అత్యధిక భాగం కృష్ణా జిల్లాలోనే అని స్పష్టం చేశారు. మొత్తం 49,132 మంది రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయగా 47,182 మందికి రూ.864.72 కోట్లు చెల్లించినట్టు వెల్లడించారు. మిగిలిన రైతులకు తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ ద్వారా నగదు జమ చేస్తారన్నారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ డీకే.బాలాజీ నిరంతర సమీక్ష నిర్వహిస్తున్నారని చెప్పారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూం నంబరు 82476 93551ను సంప్రదించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్న దృష్ట్యా పక్వానికి రాకుండానే పంటను కోయవద్దని అన్నదాతలను కోరారు.

ఏపీపీల నియామకం

సత్యనారాయణ

వెంకన్నబాబు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : వివిధ కోర్టులకు ఏపీపీలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కోర్టు ప్రాంగణంలోని పదో అదనపు జిల్లా న్యాయస్థానం ఏపీపీగా న్యాయవాది బోగిరెడ్డి వెంకన్నబాబు నియమితులయ్యారు. ఈయన పదో అదనపు జిల్లా కోర్టుతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ కోర్టుకు కూడా ఏపీపీగా బాధ్యతలు నిర్వహించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొదటి అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా తిరుమాని సత్యనారాయణ నియమితులయ్యారు. వీరు మూడేళ్ల పాటు ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు. మచిలీపట్నానికి చెందిన వీరికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

పుస్తక పెన్నిధి!

తాళపత్ర గ్రంథాలను చదువుతున్న విద్యార్థులు

గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ప్రధాన గ్రంథాలయం ఓ విజ్ఞాన నిధి. తాళపత్రాల నుంచి వెబ్ పుస్తకాల వరకు ఎన్నో అపురూప గ్రంథాలకు చిరునామా. రామాయణ తాళపత్ర గ్రంథం ఈ గ్రంథాలయానికే ఓ ఆభరణం. తాతల నాటి వారసత్వ సాహిత్య సంపదను కొంత మంది దాతలు ఇవ్వగా కళాశాల యాజమాన్యం భద్రపర్చి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చింది. తెలుగు, హిందీ, ఆంగ్ల పుస్తక సాహిత్యంతోపాటు, ఆడియో, వీడియో టేపులు, సీడీలూ ఇక్కడి ర్యాకుల్లో ఉన్నాయి. 1950లో కళాశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేశారు. 1972లో యూజీసీ సహకారంతో వృత్తాకారంలో రెండంతస్తుల భవనం నిర్మించారు. 75 ఏళ్లుగా విద్యార్థులు, పూర్వ విద్యార్థులు దీని సేవలు పొందుతున్నారు. ఈ కళాశాల నుంచి వేల మంది శాస్త్రవేత్తలు, ఐఏఎస్, ఐపీఎస్, విద్యా, సాహితీ వేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులుగా వచ్చారంటే అందులో ఈ గ్రంథాలయం పాత్ర ఎంతో ఉందని అధ్యాపకులు గుర్తు చేస్తున్నారు.

- ఈనాడు అమరావతి; న్యూస్‌టుడే గుడివాడ

పెట్టెలో భద్రపర్చిన అరుదైన తాళపత్ర గ్రంథాలు

మ్యాజిక్‌బస్‌తో కేయూ అవగాహన ఒప్పందం

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే : విద్యార్థుల ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని కృష్ణా విశ్వవిద్యాలయం మ్యాజిక్‌బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంగళవారం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య రాంజీ, మ్యాజిక్‌బస్ సంస్థ డీజీఎం శేఖర్‌బాబు ఒప్పంద పత్రాలను పరస్పరం అందుకున్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఉష, శిక్షణ, ఉపాధి అవకాశాల డైరెక్టర్ సుందరకృష్ణ, మ్యాజిక్‌బస్ సంస్థ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ సీహెచ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు స్వీకరిస్తున్న రాంజీ, శేఖర్‌బాబు, పక్కన అధికారులు

వరుస చోరీలు.. భయాందోళనలో ప్రజలు

దుండగులు ధ్వంసం చేసిన బీరువా

పెడన, న్యూస్‌టుడే : స్థానిక వీరభద్రపురంలో భారీ చోరీ వెలుగుచూసింది. ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల విలువైన సొత్తును దుండగులు అపహరించారు. సేకరించిన వివరాల మేరకు.. ఈ ప్రాంతంలో వీరాస్వామి కుటుంబం నివాసం ఉంటోంది. వీరు గూడూరు రోడ్డులో వస్త్ర దుకాణం నిర్వహిస్తారు. సోమవారం గృహ యజమాని తమ కుమారుడు, కోడలితో కలిసి ఇంటికి తాళం వేసి దుకాణానికి వెళ్లారు. రాత్రి 10 గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి తలుపు తెరిచి ఉండి, బీరువాలోని బంగారు ఆభరణాలు, రూ.1.50 లక్షల నగదు అపహరణకు గురైనట్లు తెలుసుకుని పోలీసులకు సమాచారం అందించారు. వారు అర్ధరాత్రి సమయంలో క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్‌లను రంగంలోకి దింపి ఆధారాలు సేకరించారు. మంగళవారం ఉదయం రూరల్ సీఐ నాగేంద్ర ప్రసాద్ సంఘటన స్థలాన్ని సందర్శించారు. దీనిపై దర్యాప్తు జరుగుతోందని ఎస్సై గంట్ల సత్యనారాయణ తెలిపారు. పెడన పోలీసు స్టేషన్ పరిధిలో కొద్దిరోజులుగా జరుగుతున్న వరుస చోరీలతో ప్రజలు భయభ్రాంతులవుతున్నారు. దుండగులు ముందుగా రెక్కీ చేసి ఆ తర్వాత దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

బస్ స్టేషన్‌లో పార్సిల్ మర్చిపోయిన ప్రయాణికురాలు

విజయవాడ బస్ స్టేషన్: పండిత్ నెహ్రూ బస్ స్టేషన్‌లో ప్రయాణికురాలు మర్చిపోయిన పార్సిళ్లను ఆర్టీసీ సిబ్బంది పంచుకున్నారు. ఈ విషయం పోలీస్ స్టేషన్‌కు చేరడంతో బాధిత ప్రయాణికురాలికి నగదు చెల్లించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గుడివాడకు చెందిన ప్రయాణికురాలు వారం రోజుల కిందట పీఎన్‌బీఎస్ నుంచి గుడివాడ వెళ్లే క్రమంలో తన వద్ద ఉన్న 6 పార్సిళ్లను ప్లాట్‌ఫాం వద్దే మర్చిపోయారు. వాటి విలువ సుమారు రూ.18 వేల వరకు ఉంటుందన్నారు. ఇంటికి వెళ్లిన తర్వాత వాటిని మర్చిపోయినట్లు గుర్తించి భర్తతో బస్ స్టేషన్‌కు చేరుకుని అవుట్ పోస్ట్ పోలీసులను సంప్రదించారు. అక్కడి సిబ్బంది కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పడంతో పోలీసులు సీసీ ఫుటేజీలు పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బంది పార్సిళ్లను తీసుకెళ్లడం గుర్తించారు. వారిని స్టేషన్‌కు పిలిపించి విచారించగా.. తీసుకున్నట్లు పారిశుద్ధ్య సిబ్బంది ఒప్పుకొన్నారు. పోలీసుల సమక్షంలో పూర్తి నగదు చెల్లించడంతో వివాదం సద్దుమణిగింది.

18న ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ ధర్నా

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్నట్లు యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, యు.సుందరయ్యలు తెలిపారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం సవరణ, ఎన్‌సీటీఈ నిబంధనలు సవరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. దీంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ టీచర్లు, ఎస్జీటీ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయుల జీతాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరం పటమటలో పోలీసులు అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. మంగళవారం రిమాండ్ గడువు ముగియనున్న నేపథ్యంలో నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రెంగు అలియాస్ భీమ, మదకం మదన్ అలియాస్ మదన అలియాస్ లక్మ, సోది మనీలా అలియాస్ మాధవి సిన్మయ అలియాస్ మనీలా, మంగిను కారాగారం నుంచే వర్చువల్ విధానంలో 4వ ఏసీజేఎం కోర్టులో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టారు. వీరికి కోర్టు ఈనెల 29వ తేదీ వరకు రిమాండ్ విధించింది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

జాతీయ కబడ్డీ పోటీల నిర్వహణపై సమీక్ష

గుడివాడ, న్యూస్‌టుడే: అండర్ 14 బాలికల జాతీయ కబడ్డీ పోటీలు జనవరి 19 నుంచి 23 వరకూ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తుండగా ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే వారికి గుడివాడ ప్రాధాన్యతను చాటి చెప్పేలా అతిథ్యం ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జాతీయ కబడ్డీ పోటీల నిర్వహణపై మంగళవారం ఆయన అధికారులతో సమీక్షించారు. దేశంలో నలుమూలల నుంచి వచ్చే బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎస్‌జీఎఫ్ ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజుకు సూచించారు. క్రీడాకారులకు అన్ని రకాల వసతులతో పాటు నాణ్యమైన ఆహారం అందిస్తామన్నారు. పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్, తహసీల్దారు కిరణ్ కుమార్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, డీవైఈవో కొండా రవికుమార్, బూరగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

2450 Sft. 3 BHK Each Floor single flat, P&T Colony, Phase 3, Patamata High School backside, VJA. ✆ 76888 86666, 94948 31631

HOUSE FOR SALE

విజయవాడ సూర్యారావుపేటలో పడమర ఫేస్ 174 చ.గ.లలో గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ 1 & 2 ఫ్లోర్లు డూప్లెక్స్, 3వ ఫ్లోర్ పెంట్‌హౌస్ కార్ పార్కింగ్ గల బిల్డింగ్ అమ్మకం. ✆ 73965 42444, 70757 69592.

JOBS

Wanted Lady Gynaecologist MS (OBGY) or DGO Padmavathi Hospital, Challapalli (Contact 9am to 4Pm). ✆ 98850 51179

Wanted Real Estate Agents for Venture Plots Sales Good Commission Contact : 97364 54545, 94324 54545.

చెఫ్ కావలెను. హోటల్ మేనేజ్‌మెంట్ & క్యాటరింగ్‌లో డిగ్రీ, చెఫ్ కోర్సు చేసి ఏదైన గుర్తింపు పొందిన హోటల్ నందు 2, 3 సం|| అనుభవం గల్గి విదేశయానానికి పాస్‌పోర్ట్ కలిగిన అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. ✆ 99499 90355.

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 73824 22874, 93902 05886.

Wanted Accounts Executive to work a reputed company at Vijaya wada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

విజయవాడలో ఉన్న గోడౌన్‌లో పని చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్ మరియు పికర్ & ప్యాకర్ కావలెను. మీ దరఖాస్తును mohanvja@gmail.comకు పంపండి లేదా 93934 74744 సంప్రదించండి.

స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ బాయస్, సేల్స్ గరల్స్ కావలెను. Age 20 to 30 సం|లోపు, అర్హత 10th నుంచి జీతం పార్ట్/ ఫుల్‌టైం. ✆ 81425 45000. VJA

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్నా కుక్ కావలెను. ఫోన్: 070691 01665

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q: SSC to P.G. Age: 35& Above. ✆ 93813 01748

అమెరికా (USA) డల్లాస్‌లో ఇంట్లో పనులు/ పిల్లలను చూసుకోవటానికి అమెరికా వీసా ఉన్న వివాహిత మహిళ (45-50) కావలెను. 93462 68118, 95814 25282.

విజయవాడ (5వ నెంబరు బస్‌రూట్) మన్వి క్రియేషన్స్ (బొటిక్) నందు పని చేయుటకు లేడీ హెల్పర్స్ కావలెను. ✆ 97046 16677

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. ✆ 95539 12123.

విశాలాంధ్ర రోడ్‌లోని ప్రముఖ కాస్మెటాలజి క్లీనిక్‌లో పని చేయుటకు పార్ట్‌టైం/ఫుల్‌టైం లేడీ స్టాఫ్ కావలెను అనుభవముగల థెరపిస్టులకు ప్రాధాన్యత. ✆ 82972 55517.

SWEET MANTRA
The Telugu House
కానూరు, M.G రోడ్, విజయవాడ.
WANTED
సూపర్‌వైజర్స్, క్యాషియర్స్
పూర్తి బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి.

కావలెను: Vicks & Tide Company నందు పని చేయుటకు (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (2) డెలివరి బాయ్స్, విజయవాడ Age: 18-45Yrs, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 82973 12348, 95812 34411

ఖమ్మంలో ఇంటి వద్ద ఉండి పేషంట్స్‌ను చూసుకొనుటకు హోమ్‌కేర్ టేకర్స్ స్త్రీ/పు కావలెను. మంచి జీతం, రూమ్+ భోజనం ఫ్రీ. 7981181667, 7893120480.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

మండల పరిషత్తులో పోస్టులు ఖాళీ

పెడన : పెడన మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌ల పోస్టులు ఖాళీగా ఉండి పరిపాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక్కడి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా నాగాయలంకకు వెళ్లారు. ఆమె స్థానంలో ఇంకెవరిని నియమించలేదు. జూనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్‌పై మచిలీపట్నం వెళ్లారు. ఈ రెండు పోస్టుల ఇన్‌ఛార్జిను టైపిస్ట్ విజయకుమారికి అప్పగించారు. ఫలితంగా అదనపు భారంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

స్వామి ఒక రోజు ఆదాయం రూ.7.65 లక్షలు

మోపిదేవి: స్వయంభుగా వెలసిన మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి మంగళవారం అధిక సంఖ్యలో వచ్చారు. తలనీలాలు, పాలపొంగళ్లు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, నామకరణ, అన్నప్రాసన, ఉయ్యాల సేవల మొక్కులు చెల్లించారు. వివిధ సేవల రూపేణా రూ.7.65 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రిమ్మనపూడి, కొండిపర్రు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొని బొర్రా రావమ్మకి రూ.37,205, శ్రీలక్ష్మికి రూ.1,00,000 దివ్యకి రూ.40,000 చెక్కులను పంపిణీ చేశారు. వెంకట సుబ్బమ్మకి రూ.23,400, వీరమ్మకి రూ.25,116, లాజరుబాబుకి రూ.35,000 అందించి వారి యోగక్షేమాలు, ఆరోగ్య విషయాలపై ఆరాతీశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

- మచిలీపట్నంలోని చిలకలపూడి కూడలి సమీపంలో కుళాయి ట్యాపు విరిగిపోవడంతో స్థానికులు కర్రను అడ్డుగా పెట్టారు. ఈ సమస్యను కొందరు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి కొత్త ట్యాపును ఏర్పాటు చేయించారు.
- బందరులోని ఇంగ్లీషుపాలెం నుంచి రామానాయుడుపేట వెళ్లే దారిలో వ్యర్థాలను తొలగించాలని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. వారు స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తీయించారు.

- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

? ఉప్పలకలువగుంట సామూహిక రక్షిత పథకం చెరువులో తూడు, గుర్రపు డెక్క పేరుకుంది. **- గ్రామస్థులు**

✔ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, పథకం గుత్తేదారునితో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.**- అరుణ కుమారి, ఎంపీడీవో పెడన మండలం** **- న్యూస్‌టుడే, పెడన గ్రామీణం**

ప్రజలకు అవగాహన కల్పించండి

గోడపత్రులు ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి గోపీ తదితరులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : అందుబాటులో ఉన్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని జిల్లా జడ్జి జి.గోపీ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముద్రించిన గోడపత్రులను ఆయన ఆవిష్కరించారు. పారాలీగల్ వాలంటీర్లకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నందున అందరూ వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : బాల్య వివాహాల నియంత్రణ సామాజిక బాధ్యత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌కు అందరూ కృషి చేయాలని కోరుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఐసీడీఎస్ పీడీ ఎంఎన్ రాణి, సీడీపీవో కె. గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : బాల్య వివాహ రహిత రాష్ట్రమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పని చేయాలని సీడీపీవో ఎం.సముద్రవేణి అన్నారు. మంగళవారం మండలంలోని చినపాండ్రాక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విజయవాడ వాసవీ మహిళా మండలి సభ్యురాలు సీహెచ్ ఉషారాణి, హెచ్‌ఎం ఎస్.చంద్రశేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

మచిలీపట్నంలో కొవ్వొత్తుల ప్రదర్శన

వసతి గృహం.. పాడిరైతులకు ప్రోత్సాహం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

వైకాపా హయాంలో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వివిధ సమస్యలతో అనేకులు పాడి పరిశ్రమకు దూరమైన సంఘటనలున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఆయా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బీమా పథకం వర్తింపజేయడం, పశుగ్రాసం పెంపకానికి రాయితీ ఇలా అనే పథకాలు అమలు చేస్తోంది. తాజాగా పశువులకూ వసతిగృహాలు నిర్మించేందుకు సిద్ధమైంది.

మచిలీపట్నం మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని సంరక్షణ కేంద్రంలో పశువులు

మండలం	ఆవులు	గేదెలు
బందరు	3,400	24,322
పెడన	2,850	14,000
గూడూరు	1,143	8,483
బంటుమిల్లి	1,690	9,375
కృత్తివెన్ను	1,469	8,072

భూమి సేకరించాలని ఆదేశాలు జారీ

కూటమి సర్కారు ఇప్పటికే గోకులాల పేరిట షెడ్ల నిర్మాణానికి రాయితీ ఇచ్చింది. అయితే చాలా మంది రైతులు ఒకటి, రెండు పశువులను మేపుతూ చావిడి ఏర్పాటుకు స్థలం లేక అవస్థలు పడుతుంటారు. వారి కోసం పశువుల వసతిగృహాల నిర్మాణం చేపట్టనుంది. తొలుత నియోజకవర్గానికి ఒకటి నిర్మించి, తర్వాత దాన్ని విస్తరించాలని అధికారులు నిర్ణయించారు. దానికి అయిదు ఎకరాల వరకు భూమి సేకరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. బందరు నియోజకవర్గంలోని తాళ్లపాలెం పంచాయతీ పరిధిలో ఇప్పటికే స్థలం కేటాయించగా, పెడన నియోజకవర్గంలో స్థల సేకరణ చేయాల్సి ఉంది. స్థలం దొరికితే నియోజకవర్గానికి రెండు నుంచి మూడు కూడా నిర్మించే దిశగా అధికారులు కృషి చేస్తున్నారు.

పర్యవేక్షణ బాధ్యతలు

వీటి పర్యవేక్షణ బాధ్యతలు స్వయం సహాయక సంఘాలకు అప్పగించనున్నారు. రైతులు అక్కడ ఉన్న పశువుల నుంచి పాలు పితుక్కొని తీసుకెళ్లారు. దానికి కొంత నగదు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తారు. దీంతో పాటు అదే ప్రదేశంలో సంఘాల ద్వారా పశుగ్రాసం పెంచి విక్రయిస్తారు. ఇప్పటికే నూరు శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ఇలా పాడి పరిశ్రమను ప్రోత్సహించడంతో పాటు స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి పొందేలా చర్యలు తీసుకున్నారు.

ప్రతిపాదనలు చేస్తున్నాం

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సేకరించే స్థలాన్ని బట్టి ప్రతి నియోజకవర్గానికి రెండు, మూడు వసతి గృహాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేస్తున్నాం. పశువులకు వసతిగృహాల ఏర్పాటు పాడి పరిశ్రమ నిర్వాహకులకు ఉపయుక్తంగా ఉంటుంది. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి దోహదపడుతుంది. **- నరసింహులు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి**

18న ఉచిత మెగా వైద్య శిబిరం

గుడివాడ(సత్యనారాయణపురం): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ బస్టాండు ఎదురుగా ఉన్న ఐఎంఏ హాలులో ఈ నెల 18న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 40 మంది ప్రత్యేక వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని గుడివాడ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

పామర్రు, న్యూస్‌టుడే: యేసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పీటీపీఎఫ్ అధ్యక్షుడు సాల్మన్ అన్నారు. స్థానిక శృతి ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. శేఖర్ దంపతులు కేకు కోశారు. క్రైస్తవ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రభాకర్, శ్యామ్యూల్, ఆదాము, సునీల్, శ్రీను, పీటర్, బాబి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు చరవాణుల అందజేత

అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, సీడీపీవో సముద్రవేణి

బంటుమిల్లి, న్యూస్‌టుడే : బంటుమిల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మంగళవారం స్మార్ట్ ఫోన్లను అందించారు. ప్రాజెక్టు పరిధిలోని 228 మంది కార్యకర్తలు, అయిదుగురు సూపర్‌వైజర్లకు స్మార్ట్ ఫోన్లు వచ్చినట్లు సీడీపీవో సముద్ర వేణి తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగలక్ష్మి, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యవంతమైన సమాజం

క్షేత్రంలో పంట పరిశీలిస్తున్న సీఆర్పీలు, అధికారులు

గూడూరు, న్యూస్‌టుడే : ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటుకు దోహదపడుతుందని ప్రకృతి వ్యవసాయ ఎన్టీఆర్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శంకర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని పినగూడూరులంక సౌభాగ్యగోసదన్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన సీఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సేవ్ సంస్థ నిర్వాహకుడు మేకపోతుల విజయరామ్ ప్రకృతి సాగులో అవలంబిస్తున్న నూతన విధానాల గురించి శంకర్ నాయక్ వివరించారు.

ధర వరలు

టమాట 45, వంగ 20, బెండ 46, పచ్చిమిర్చి 42, కాకర 46, క్యాబేజీ 24, క్యారెట్ 50, దొండ 43, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 29, గోరుచిక్కుడు 48, దోస 34, సొర 25/20, అరటికాయ 7/8, చిక్కుళ్లు 55, బీర 44, చామదుంప 28, మునగ 20/18, కంద 40, బీట్‌రూట్ 38, కీరదోస 46, బీన్స్ 98, క్యాప్సికం 66, అలసందలు 50, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05 బుధవారం రైతుబజారుకు సెలవు. గురువారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. **ఏవైనా ఫిర్యాదులు ఉంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని ఫోన్ నంబరు: 91823 61295లో సంప్రదించవచ్చు.** **- న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)**

సినిమాలు

రేవతీ, సిరికృష్ణ, సిరివెంకట్ : అఖండ- 2
మినీ రేవతీ : మోగ్లీ
- న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట)

విదేశీ పెట్టుబడులు నూరు శాతానికి పెంచడం సరికాదు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే : బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను నూరు శాతానికి పెంచడం సరికాదని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం మచిలీపట్నం డివిజన్ అధ్యక్షుడు డి.వాసు, ప్రధాన కార్యదర్శి జి.కిశోర్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రం తలపెట్టిన బీమా రంగం చట్ట సవరణలో ఇన్సూరెన్స్ కంపెనీలను నాన్-ఇన్సూరెన్స్ కంపెనీలతో కలపడం, ఐఆర్‌డీఏకు అపరిమిత అధికారాలు ఇవ్వడం, ఏజంట్ల రిజిస్ట్రేషన్ సులభం చేయడం, విదేశీ రీ-ఇన్సూరెన్స్ కంపెనీలకు మూలధనం రూ.5 వేల కోట్ల నుంచి రూ.1000 కోట్లకు తగ్గించడం ఉన్నాయన్నారు. ఈ మార్పులతో జాతీయకరణ ముందున్న స్థితికి బీమా రంగం దిగజారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 100 శాతం ఎఫ్‌డీఐ పెంపు నిర్ణయం, ఇతర చట్ట సవరణలను ప్రభుత్వం మానుకోవాలని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.

రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలో రెండు రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరైనట్లు పీఆర్ ఏఈ వై.ధర్మయ్య తెలిపారు. కొంకేపూడి నుంచి ఈదుమూడి వరకు 3.71 కి.మీల మేర రూ.2.04 కోట్లు, బల్లిపర్రు నుంచి కాకర్లమూడి వరకు 3.08 కి.మీల మేర రూ.2.09 కోట్లు నిధులు మంజూరైనట్లు చెప్పారు.

పనులు ప్రారంభం

గూడూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని తరకటూరులో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. జడ్పీ నిధులు రూ.5 లక్షలతో ఆయా పనులు ప్రారంభించినట్లు ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు తెలిపారు. స్థానికులు వై.హరిబాబు, గంటయ్య, రత్తయ్య, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

నారాయణ ప్రసాద్‌కు సత్కారం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ (అప్సడా) డైరెక్టర్‌గా విజయవాడలోని కార్యాలయంలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన లంకె నారాయణ ప్రసాద్‌ను పలువురు సత్కరించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, కూటమి నాయకులు గడ్డం రాజు, కాగిత గోపాలరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో పర్యటన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని జింజేరు, అచ్చయ్యవారిపాలెం గ్రామాల్లో ఎంపీడీవో అరుణ కుమారి మంగళవారం పర్యటించారు. సంపద కేంద్రాలు, పాఠశాలలు, అంగన్ వాడీలను పరిశీలించారు. పశువుల షెడ్ల నిర్మాణాన్ని చూశారు. పారిశుద్ధ్య కార్యక్రమం అమలవుతున్న తీరును, క్లాప్‌మిత్రాల పని విధానాన్ని స్వయంగా చూసి పలు సూచనలు చేశారు.

PUBLIC NOTICE

(Regarding Dissolution of Muslim Marriage by Pronouncement of Talaq)

This is to inform the general public and all concerned that **Sri Mohammad Makhbool Basha.** S/o. Anwar Basha, Muslim by religion, resident of Ratna Rao Towers, ZP High School Street, Guduru Village, Guduru Mandal, Krishna District-521149, married **Smt. Mohammad Nazneen Sulthana,** D/o. Md. Nematulla Khan, on **11-06-2023 at Flower Merchant Function Hall, Machilipatnam,** according to **Islam and Shariat rules and customs of Sunni Sect,** in the presence of elders and well-wishers of both families.

Due to irreconcilable marital disputes, cruelty, harassment, and complete breakdown of marital relationship, several mediation and reconciliation efforts were made by elders, but all such efforts proved futile.

Consequently, the said **Sri Mohammad Makhbool Basha has lawfully pronounced Talaq upon his wife on three separate occasions at regular intervals,** in accordance with **Muslim Personal Law (Shariat), in the presence of elders,** as detailed below:

1. First Pronouncement of Talaq on 28-08-2025 2. Second Pronouncement of Talaq on 09-10-2025 3. Third and Final Pronouncement of Talaq on 09-11-2025

All the above pronouncements were made consciously, voluntarily, and strictly in accordance with Muslim Law. The said pronouncements were reduced into writing, attested by two elders, and communicated to the wife by Registered Post with Acknowledgement Due, which she wilfully refused to receive. The maintenance amount payable for the period of Iddat was also sent by bank transfer and demand draft, which was likewise refused.

Accordingly, the **marriage between the parties stands dissolved with effect from 09-11-2025,** the date of final pronouncement of Talaq.

This notice is published **for public information and record purposes only,** and to avoid any future claims, disputes, or misrepresentation regarding the marital status of the parties.

Any person having objections, if any, may approach the competent court of law within 15 days from the date of publication of this notice, failing which it shall be presumed that there are no objections.

Through Counsel
SK. Abdul Azeem, Advocate
Autonagar, Vijayawada,
Cell: 93921 00578.
Place: Machilipatnam, Date: 16-12-25

ఆగని దందా.. భారీ స్థాయిలో రవాణా

పెడన, న్యూస్‌టుడే

జిల్లా కేంద్రానికి సరిహద్దునున్న పెడన నియోజకవర్గం నుంచి చౌక బియ్యం అక్రమ రవాణా నిరాకంటంగా సాగుతుంది. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపల్ కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి తరలిపోతుంది. అక్కడి నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు భారీ స్థాయిలో రవాణా జరుగుతుంది. ప్రతి నెల 1 నుంచి 15 వరకు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాల పంపిణీ చేశారు. కొంతమంది వినియోగదారులు ఈ-పోస్ పూర్తి చేసి బియ్యం తీసుకెళ్లకుండా వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు డీలర్లు కిలో రూ.10ల వంతున కార్డుదారుకి చెల్లించి తీసుకుంటున్నారు. ఆ బియ్యాన్ని కిలో రూ.15ల వంతున మండల కేంద్రాలు, గ్రామాల్లోని దళారులకు విక్రయిస్తున్నారు. నెలకు కనీసంగా వెయ్యి టన్నుల వరకు పేదల బియ్యం అక్రమ మార్గంలో తరలిపోతుంది. దళారులు సేకరించిన బియ్యాన్ని కిలో రూ.18, రూ.20ల వరకు టోకు వ్యాపారులకు విక్రయిస్తున్నారు.

పిండిగా మార్చి హోటళ్లకు సరఫరా

కృత్తివెన్ను మండలం నుంచి చౌక బియ్యాన్ని ప.గో జిల్లాకు తరలిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి దళారులు వాహనాలపై వీటిని ట్రేడింగ్ మిల్లులకు తీసుకెళ్తున్నారు. బంటుమిల్లి మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రేషన్ దుకాణాలకు వస్తోన్న బియ్యంలో దాదాపు సగం బ్లాక్ మార్కెటింగ్‌కు తరలడం చర్చనీయాంశమైంది. పెడనకు చెందిన కొంతమంది దళారులు కప్పలదొడ్డి, నందిగామలో పట్టుకున్న చౌక బియ్యం స్థానికంగా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశారు. ఇక్కడకు తరలించిన బియ్యంలో సగాన్ని బియ్యపు పిండిగా మార్చి హోటళ్లకు సరఫరా చేస్తున్నారు. మిగిలిన బియ్యాన్ని కిలో రూ.20లకు ఆక్వాకు మేతగా విక్రయిస్తున్నారు. నాలుగు మండలాల్లో ఈ తరహా కార్యకలాపాలు జరుగుతున్నా సివిల్ సప్లయీస్, రెవెన్యూ అధికారులు స్పందించడం లేదన్న ఫిర్యాదులున్నాయి. పెడనలోని చోడిదిక్కులు, బ్రహ్మపురం వంతెన, రామలక్ష్మి కాలనీ, రైల్వేగేటు తదితర ప్రాంతాల నుంచి చౌక బియ్యం భారీగా తరలుతున్నట్లు సమాచారం. కొత్తపేట రైల్వేగేటుకు సమీపంలోని మిల్లులో బియ్యాన్ని పిండిగా మార్చి ఆటోల్లో మచిలీపట్నం తరలిస్తున్నట్లు తెలిసింది.

నందిగామలో పట్టుకున్న చౌక బియ్యం

దాడులు పెంచుతాం

ఈ వారంలో రెండు చోట్ల దాడులు చేసి స్టాక్‌ను సీజ్ చేశాం. రానున్న రోజుల్లో మరిన్ని దాడులు చేస్తాం. పీడీఎస్ బియ్యం సద్వినియోగం చేసుకునేలా ప్రజలను చైతన్య పరుస్తాం. **- కె.నాగమల్లేశ్వరరావు, పీడీఎస్ డిప్యూటీ తహసీల్దార్**

అగ్ని ప్రమాదంలో పూరిల్లు దగ్ధం

ప్రమాదంలో కాలిపోయిన వస్తువులు

గూడూరు, న్యూస్‌టుడే : గూడూరులో సోమవారం అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన పి.చిన్నమ్ములు పూరిల్లు దగ్ధమైంది. కుటుంబ సభ్యులు పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అందరూ నిద్రిస్తున్నప్పుడు మంటలు వ్యాపించడంతో కట్టుబట్టలతో బయటపడ్డారు. ఇంట్లో రూ.50 వేల నగదుతో పాటు అన్ని వస్తువులూ కాలిపోయాయని బాధితులు వాపోతున్నారు. రూ.1.50 లక్షలకుపైగా నష్టం వాటిల్లిందని స్థానికులు చెబుతున్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేసినా అప్పటికే నష్టం జరిగిపోయిందన్నారు. ప్రమాదం వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని, విచారణ చేయాలని కోరుతూ బాధితులు గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. డీసీ ఛైర్మన్ పోతన లక్ష్మీనరసింహ స్వామి, మాజీ సర్పంచి పోతన రామోజీ తదితరులు బాధితులను పరామర్శించి నిత్యావసరాలను పంపిణీ చేశారు.

దుకాణాల సముదాయంలో చోరీ

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : కోనేరు సెంటరు సమీపంలోని కుంకుమకొట్ల సందులో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. దాదాపు పది దుకాణాల్లో చోరీకి పాల్పడి కొన్నింటిలో ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతో పాటు మరికొన్నింటిలో నగదు, వెండి వస్తువులు, రుద్రాక్ష మాలలు, నూతన వస్త్రాలు తదితరాలను అపహరించుకు పోయారు. కొట్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సైతం పీకేసి వారితో తీసుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆర్‌పేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విధులను అడ్డుకున్న ఆటోడ్రైవర్‌కు రిమాండ్

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే : పోలీస్ కానిస్టేబుల్‌పై అనుచితంగా ప్రవర్తించిన కేసులో ఆటోడ్రైవర్‌కు న్యాయస్థానం పది రోజుల రిమాండ్ విధించింది. కోనేరు సెంటరులో విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ ఆటోలను నియంత్రిస్తుండగా ఇంగ్లీషుపాలేనికి చెందిన ఆటోడ్రైవర్ శివకృష్ణ కానిస్టేబుల్‌పై అనుచితంగా ప్రవర్తించాడు. స్టేషన్‌కు రావాలని చెప్పగా ఆటో అద్దం పగలగొట్టి నేను స్టేషన్‌ను రాను.. ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ వీరంగం సృష్టించడంతో అతనిపై కేసు నమోదు చేశారు. శివకృష్ణను అదుపులోకి తీసుకుని మంగళవారం కోర్టులో హాజరు పరచగా న్యాయాధికారి అతనికి రిమాండ్ విధించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

బందరు : అయ్యప్ప స్వామి


ఈడేపల్లిలో ప్రసన్నాంజనేయ స్వామి

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే : బందరు, పెడన నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల్లో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నగరంలోని రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బలరామునిపేట శ్రీరామానుజాచార్య సంస్థాన్‌లో గుదిమెళ్ల శ్రీకర రామానుజస్వామి ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. చెమ్మనగిరిపేట అయ్యప్ప ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. గూడూరు మండలం మల్లవోలు గాంధీబొమ్మ కూడలిలోని ఆలయంలో కట్టా హనుమంతరావు, శ్రీధర్‌లతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే : స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం తిరుప్పావై సప్తపదితో ప్రత్యేక పూజలను ప్రారంభించారు. ఈ మాసంలో వైష్ణవాలయాలను దర్శిస్తే సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని ఆలయ ప్రధాన అర్చకుడు అగ్నిహోత్రం హరికృష్ణ తెలిపారు. భక్తులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్వే చేయాలి

అవగాహన కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది

బంటుమిల్లి, న్యూస్‌టుడే : యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో సచివాలయ సిబ్బంది పాల్గొనడంతో పాటు పారదర్శకంగా సర్వే చేయాలని డీవై ఎంపీడీవో ఝాన్సీలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి ఎంపీడీవో నీరజాక్షి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి యూనిఫైడ్ సర్వేపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని 1, 2 సచివాలయాలను డీవై ఎంపీడీవో ఝాన్సీలక్ష్మి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అలంకారం.. పట్టించుకోని వైనం

మచిలీపట్నం- విజయవాడ జాతీయ రహదారి వెంబడి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బస్‌షెల్టర్లు అలంకారంగా మారిపోతున్నాయి. వీటిని ఎవరూ పట్టించుకోక పోవడంతో చాలా చోట్ల పాడైపోయాయి. కొన్నిచోట్ల ప్రయాణికులు ఆగే ప్రాంతంలో కాకుండా కొంత దూరంలో నిర్మించడం, అక్కడ బస్సులు ఆగకపోవడం, ప్రయాణికులు కూడా అక్కడకు రాకపోవడంతో ఉన్నా ఉపయోగం లేకుండా తయారయ్యాయి. గూడూరు మండలంలోని చిట్టిగూడూరుతో పాటు పలు చోట్ల అలంకారంగా మారిపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిపై దృష్టి సారించి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గూడూరు**

స్పందించారు.. శుభ్రం చేశారు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని బైపాస్ రోడ్డుతో పాటు మాచవరం రహదారి పక్కన ఖాళీ కొబ్బరి బొండాలు, ఇతర వ్యర్థాలు పేరుకున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు, అటు వైపు రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. వాటిని పూర్తిగా తొలగించి ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించారు.

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలోని సర్వజనాసుపత్రి నుంచి చిలకలపూడి వెళ్లే రహదారిలో షార్కీ పాఠశాల సమీపంలో చెట్టు కొమ్మలు విద్యుత్తు తీగలను తాకడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై 'పట్టించుకోకుంటే ప్రమాదం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపి కొమ్మలు తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్



వజ్రోత్సవ వేడుకలు - 16, 17 & 18 డిసెంబర్ 2025
పూర్వ విద్యార్థుల సమ్మేళనం- బుధవారం 17 డిసెంబర్ 2025
కళాశాల 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా 17 డిసెంబర్ 2025 న ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు విచ్చేయుచున్న
ముఖ్య అతిథి: జస్టిస్ శ్రీ బట్టు దేవానంద్, Judge, A.P.High Court
గౌరవ అతిథులు: శ్రీ అక్కినేని వెంకట్, Hereditary Member
శ్రీ కావూరు సాంబశివరావు, Former Union Minister
పద్మభూషణ్ శ్రీ కె.పద్మనాభయ్య, IAS, Former Home Secretary
పద్మభూషణ్ ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, Ex. MP
డా॥ యలమంచిలి శివాజి, Ex. MP
ప్రత్యేక అతిథులు: శ్రీ అక్కినేని నాగార్జున సినీ ప్రముఖులు
శ్రీ వెనిగండ్ల రాము గుడివాడ శాసనసభ్యులు
ఆహ్వానితులు, అతిథులు మరియు పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక ఆహ్వానం
కళాశాల పాలకవర్గం మరియు వజ్రోత్సవ కమిటీ

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

నేడు ఎలీప్ వ్యవస్థాపక దినోత్సవం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం మండలం సూరంపల్లిలోని ఎలీప్ వ్యవస్థాపక దినోత్సవం బుధవారం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా జీరో ఎఫెక్ట్-జీరో డిఫెక్ట్ సర్టిఫికేషన్‌పై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పిస్తారు. నాణ్యత, లాభాల పెంపు, ఉత్పత్తి సామర్థ్య వృద్ధి, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై నిపుణులు వివరిస్తారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్ఎంఈలకు ఇచ్చే వివిధ ప్రోత్సాహకాలను తెలియజేయనున్నట్లు ఎలీప్ అధ్యక్షురాలు కె.రమాదేవి వెల్లడించారు.

ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. హనుమాన్‌జంక్షన్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవి, రంగనాయకులకు పంచామృతాలతో అభిషేకం చేశారు. సాయంత్రం ప్రత్యేక పూజలు చేసి ధనుర్మాస వ్రతానికి అంకురార్పణ చేశారు. ఆలయ ధర్మకర్తలు కాకాని వెంకటేశ్వరరావు, అరుణ దంపతులు దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించారు. వీరవల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభిషేకంలో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

★ గన్నవరం చింతలపేట శివారులో వ్యర్థాలు భారీగా పేరుకున్నాయని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. ఈవో చెన్నకేశవులు స్పందించి సమస్య పరిష్కరించారు.

★ బుద్ధవరం పంచాయతీ పరిధి సామర్తినగర్ శివారులో మురుగు పారుదల సక్రమంగా లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా'దృష్టికి తేగా.. ఈవో ప్రసాద్ సమస్య పరిష్కరించారు.

★ కానూరు పంట కాలువ రోడ్డులో రెండ్రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్‌నజీర్ సిబ్బంది.. సమస్య పరిష్కరించారు.

★ యనమలకుదురు శివపార్వతీనగర్‌లో రోడ్డుపై మురుగు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ స్పందించి.. సమస్య పరిష్కరించారు.

★ తాడిగడప రామానగర్‌కట్టపై కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. మున్సిపల్ ఇంజినీరు భూషణం స్పందించి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు, తాడిగడప, గన్నవరం గ్రామీణం

పెనమలూరుకు మణిహారం.. 'ఓఆర్ఆర్'!

కంకిపాడు, న్యూస్‌టుడే

నెప్పల్లి-దావులూరు మధ్య ప్రతిపాదిత ఓఆర్ఆర్ మార్గంలోని పంట పొలాలు

పెనమలూరు నియోజకవర్గంపై ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రభావం అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ ప్రాంత ప్రగతి, ఆర్థిక, సామాజిక, రవాణా, జీవన స్థితిగతులను మరింత మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నారు. ప్రతిపాదిత ప్రణాళిక మేరకు కంకిపాడు-ఉయ్యూరు సరిహద్దున సుమారు 25 కిలోమీటర్ల మేర విస్తరించనుంది. ఇప్పటికే భూసేకరణకు సర్వే నంబర్ల గుర్తింపు, నివేదికకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపినట్లు చెబుతున్నారు. కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని మారేడుమాక, కోలవెన్ను, నెప్పల్లి, చలివేంద్రపాలెం, దావులూరు, బొడ్డపాడు, చిన పులిపాక, రొయ్యూరు గ్రామాల్లోని 778 భూకమతాలను గుర్తించారు. వీటిలో 90 శాతం ప్రైవేటు భూములు కాగా 9 శాతం ప్రభుత్వ, 1శాతం నివాస స్థలాలున్నాయి. సేకరణకు ప్రతిపాదిత వ్యవసాయ భూముల్లో 75 శాతం మాగాణి, 20 శాతం మెరక, 5 శాతం ఇతర వర్గీకృతానికి చెందినవి ఉన్నట్లు తెలుస్తోంది.

మొదటి స్థానంలో దావులూరు

ఓఆర్ఆర్ విస్తరించే ఎనిమిది గ్రామాల్లో భూసేకరణ పరంగా మొదటి స్థానంలో దావులూరు, చివరి స్థానంలో రొయ్యూరు ఉన్నాయి. పాత, కొత్త సర్వే సంబర్ల ఆధారంగా మారేడుమాకలో 50, కోలవెన్నులో 159, దావులూరులో 256, చలివేంద్రపాలెంలో 32, నెప్పల్లిలో 67, రొయ్యూరులో 06, చినపులిపాకలో 89, బొడ్డపాడులో 119 భూకమతాలు సేకరణ జాబితాలో ఉన్నాయి.

దావులూరు-నెప్పల్లి మధ్య జాతీయ రహదారికి అనుసంధానం.. ప్రతిపాదిత సేకరణ భూముల సర్వే నంబర్ల ప్రకారం ఓఆర్ఆర్ మార్గం దావులూరు టోల్ ప్లాజా, నెప్పల్లి-చలివేంద్రపాలెం కూడలి మధ్య విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు. రైవస్, బందరు కాలువలు సహా అనుబంధ, ఉప కాలువలపై వంతెనల నిర్మాణం అవసరం.

★ సామాజిక మాధ్యమాల్లో గత కొన్ని రోజులుగా ఓఆర్ఆర్ ఎలైన్‌మెంట్ నమూనా, గ్రామాలు, సర్వే నంబర్లు, విస్తీర్ణం, భూస్వభావం తదితర వివరాలతో 'ది గెజిట్ ఆఫ్ ఇండియా- ఎక్స్‌ట్రార్డనరీ' శీర్షికతో పోస్టులు వ్యాప్తిలో ఉన్నాయి.

రహదారి, డ్రెయిన్ నిర్మాణానికి నిధులు

పల్లిపేటలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు పల్లిపేటలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఓ అంతర్గత రహదారి పల్లంగా ఉండటంతో పాటు డ్రెయిన్ లేక మురుగు రహదారిపై చేరుతోందని అక్కడి వారు సోమవారం రాత్రి ఎమ్మెల్యేకు ఫోన్‌చేసి చెప్పడంతో ఆయన స్పందించారు. రహదారి అభివృద్ధి, డ్రెయిన్ నిర్మాణాలకు దాదాపు రూ.25 లక్షలు విడుదల చేయించాలని సర్పంచి లింగాల భాస్కరరావు కోరగా.. ఉపాధి హామీ నిధుల మంజూరుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్పంచికి తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మరుపూడి ధనటేశ్వరరావు, కొయ ఆనంద్ పాల్గొన్నారు.

వృత్తి ప్రణాళికపై అవగాహన అవసరం

కాటూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే వృత్తి ప్రణాళికపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కాటూరు ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకుడు కొలుసు శ్రీనివాసరావు అన్నారు. కాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో వృత్తి మార్గదర్శకంపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తులు, ప్రతిభ ఆధారంగా వృత్తులను ఎంచుకోవాలని సూచించారు. సీహెచ్‌వో శ్రావణి మాట్లాడుతూ ఆరోగ్యశాఖలో వైద్య, పారామెడికల్‌లో ఉద్యోగావకాశాలు గురించి వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ శిబిరాలు ప్రారంభం

కంకిపాడు: మండలంలో ఏడు చోట్ల ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనూష ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కంకిపాడు, ఉప్పులూరులో ప్రారంభించారు. 17న కంకిపాడు లాకుగూడెం ఎంపీపీ పాఠశాల, 18, 19, 20వ తేదీల్లో పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, 22, 23, 24 తేదీల్లో కంకిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, 17, 18, 19, 20 తేదీల్లో కంకిపాడు సెయింట్ మేరీస్ హైస్కూల్, 22, 23, 24 తేదీల్లో ఉప్పులూరు-గోసాల కూడలిలోని శ్రీవిద్యాలయ హైస్కూల్, 17, 18, 19, 20 తేదీల్లో ఉప్పులూరు సెయింట్ ఆన్స్ హైస్కూల్, 22, 23, 24 తేదీల్లో ఉప్పులూరు జడ్పీ ఉన్నత పాఠశాల్లో శిబిరాలు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

ఆధార్‌తో విద్యుత్తు కనెక్షన్ అనుసంధానం

హనుమాన్ జంక్షన్: విద్యుత్తు శాఖ ఆదేశాల మేరకు ప్రతి ఇంటి విద్యుత్తు కనెక్షన్‌కు సంబంధిత యజమాని ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియ చేపట్టామని సీపీడీసీఎల్ ఏఈ రుక్మిణీ కల్యాణి తెలిపారు. మండల కేంద్రం బాపులపాడు వినియోగదారులు దీనికి సహకరించాలని, తమ ఆధార్ కార్డుతో హనుమాన్ జంక్షన్‌లోని విద్యుత్తు కార్యాలయంలో సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం

యనమలకుదురు, న్యూస్‌టుడే: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణులకు రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. యనమలకుదురులో మంగళవారం నిర్వహించిన నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆకునూరు సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకటన తమ సంఘానికి ఎంతో బలాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు అనుమోలు ప్రభాకరరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గుంటుపల్లి ఉమామహేశ్వరరావు, ఐయినూరి మురళీకృష్ణ, వజుబూరు సురేష్‌బాబు, సూరిబాబు, బ్రహ్మేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

క్రీడలతో ఉపాధ్యాయుల్లో ఉల్లాసం

క్రికెట్ పోటీల విజేత పమిడిముక్కల జట్టు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: క్రీడలతో ఉపాధ్యాయులు ఉల్లాసంగా ఉంటారని, ఆరోగ్యకర పోటీతత్వంతో రాణించాలని ఉయ్యూరు ఉపవిద్యాశాఖాధికారిణి పద్మారాణి అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉయ్యూరు డివిజన్ పాఠశాలల ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి డీవైఈవో ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. క్రికెట్‌లో పమిడిముక్కల జట్టు విజేతగా నిలవగా.. మొవ్వ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. పురుషులు, మహిళల విజేతలకు డీవైఈవో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉయ్యూరు డివిజన్ క్రీడల కోఆర్డినేటర్ బాలస్వామి పర్యవేక్షించారు.

నిర్మించారు.. తాళం వేశారు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేరువ చేసేందుకు వీలుగా బాపులపాడుకు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్(బీపీహెచ్‌యూ) మంజూరు చేశారు. రూ.50 లక్షలతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దీని కోసం ఓ భవనం నిర్మించారు. ఆరు నెలల కిందటే నిర్మాణం పూర్తయినా నేటికీ ప్రారంభించకుండా తాళాలు వేశారు. ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం దశల వారీగా మండలానికి ఒకటి చొప్పున బీపీహెచ్‌యూలను మంజూరు చేస్తుండగా.. వైద్య, ఆరోగ్యశాఖ దీనిని అందుబాటులోకి తీసుకురాకుండా చోద్యం చూడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

చెత్త డంపింగ్‌తో అవస్థలు

కానూరు, న్యూస్‌టుడే: తాడిగడప వందడుగుల రోడ్డు కొత్త ఆటోనగర్ సమీపంలో రోడ్డు పక్కనే చెత్త వేస్తున్నారు. దీంతో ఈ ప్రాంతం డంపింగ్ యార్డులా మారిపోయింది. దీనికి తోడు చెత్తను తగలబెడుతుండటంతో పొగతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. వేలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతంలో చెత్త డంపింగ్ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

దారంతా గోతులే..!

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి ప్రియా ఫుడ్స్ సంస్థ పక్కన సీతారామపురంలోని రోడ్లలో ఏర్పడిన గోతులు ప్రమాదకరంగా మారి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో వందలాది మంది నివాసం ఉంటున్నారు. నిత్యం భారీ సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అటువంటి రోడ్డులో ప్రమాదకర గోతులతో ప్రమాదాలు జరుగుతున్నాయి. పురపాలక అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇప్పటికైనా.. బాగుపడేనా..!

సంక్షేమ వసతి గృహాలలో వార్డెన్ల నివాస సముదాయాలు అధ్వానంగా తయారయ్యాయి. సక్రమ నిర్వహణ లేకపోవడం, వార్డెన్లు కూడా వాటిల్లో ఉండటానికి అంతగా సుముఖత చూపకపోవడంతో భవనాలన్నీ నిరుపయోగంగా మారాయి. చాలాచోట్ల శిథిలావస్థకు చేరాయి. కూటమి ప్రభుత్వం వసతిగృహాల్లో పనిచేసే వార్డెన్లు తప్పనిసరిగా స్థానికంగానే నివాసం ఉండాలని మార్గదర్శకాలు జారీ చేసిన నేపథ్యంలో, నివాస సముదాయాలను వినియోగంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. - హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

స్వామి ఒక రోజు ఆదాయం రూ.7.65 లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి మంగళవారం అధిక సంఖ్యలో వచ్చారు. తలనీలాలు, పాలపొంగళ్లు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, నామకరణ, అన్నప్రాసన, ఉయ్యాల సేవల మొక్కులు చెల్లించారు. వివిధ సేవల రూపేణా రూ. 7.65 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

రసాయన శాస్త్రానిది కీలక పాత్ర

కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణా విశ్వవిద్యాలయ రెక్టార్ బసవేశ్వరరావు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: నిత్య జీవితంలో రసాయన శాస్త్రానిది కీలకపాత్ర అని, ప్రతి అంశంలోనూ దీని కార్యకలాపాలు ప్రభావితం చేస్తాయని కృష్ణ విశ్వవిద్యాలయం రెక్టార్ ఎంవీ బసవేశ్వరరావు అన్నారు. స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాలలో స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా మంగళవారం 'కెమ్‌చాలెంజ్-2కే25' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెక్టార్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంకేతిక, నాన్‌టెక్నికల్ ఈవెంట్లు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో 18 కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల కన్వీనర్ టి.శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివనాగ్, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, పురపాలక సంఘం చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

పల్స్ పోలియో విజయవంతానికి పిలుపు

దస్త్రాలను తనిఖీ చేస్తున్న అధికారి ప్రేమ్‌చంద్

కాటూరు (ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంపై విస్తృత ప్రచారం చేసి విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రేమ్‌చంద్ పిలుపునిచ్చారు. కార్యక్రమ ఏర్పాట్లలో భాగంగా కాటూరు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. సంబంధిత దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఏర్పాట్లపై ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.శివరామకృష్ణ, పర్యవేక్షకులు కొలుసు శ్రీనివాసరావుతో మాట్లాడారు.

ఆక్వా కల్చర్ అథారిటీ డైరెక్టర్‌కు సన్మానం

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆక్వా కల్చర్ అభివృద్ధి అథారిటి డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా భాజపా నాయకుడు గుత్తికొండ రాజాబాబును ఆ పార్టీ పెనమలూరు నియోజకవర్గ నాయకులు మంగళవారం అభినందించారు. రోహిణీకుమార్, కృష్ణకుమార్, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, సురేష్‌బాబు, విష్ణువర్ధన్, నరేష్, కరుణకుమార్ తదితరులు రాజాబాబును సన్మానించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఔత్సాహికులకు ఆక్వా రంగంలో తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు.

యుద్ధ విద్యలో ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులు

కంకిపాడు, న్యూస్‌టుడే: ఈడుపుగల్లు-గోసాల కూడలి సమీప హెచ్ఎంకే ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో నిర్వహించిన కరాటే, కుంగ్‌ఫూ జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్.సుక్‌మిత్‌కౌర్, శిక్షకుడు డి.రామాంజనేయులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగారు, రజత పతకాలు సాధించిన వారిలో ఎస్.ప్రేమ్‌కుమార్, ఎ.అఖిల్‌సాయి, కె.లోహిత్, ఎం.బాలసాయి, కె.మణికంఠ, వి.తరుణ్‌శంకర్, బి.గీతమ్‌ప్రహర్ష్, బి.వశిష్ఠ సాయి, సీహెచ్ అక్షయ్, కె.రేష్మన్‌సాయి ఉన్నారని పేర్కొన్నారు.

18న ఉచిత మెగా వైద్య శిబిరం

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ బస్టాండు ఎదురుగా ఉన్న ఐఎంఏ హాలులో ఈ నెల 18న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 40 మంది ప్రత్యేక వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు.

కొత్త కానిస్టేబుళ్ల సందడి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పోలీసు శాఖలో కొత్తగా కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారితో హనుమాన్‌జంక్షన్‌లో సందడి నెలకొంది. మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నియామకపత్రాలు తీసుకునేందుకు మన్యం జిల్లా నుంచి తరలివచ్చిన 182 మందికి, వారి తల్లిదండ్రులకు స్థానికంగా ఉన్న కల్యాణ మండపాల్లో బస ఏర్పాటు చేశారు. ఎన్నైవెలుగుల సురేష్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు వీరికి ఆతిథ్యం కల్పించారు. అనంతరం నియామక పత్రాలు తీసుకునేందుకు వీలుగా వారంతా ఉత్సాహంగా మంగళగిరి బయలుదేరి వెళ్లారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు.. ఇద్దరికి గాయాలు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నెప్పల్లి గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. సేకరించిన వివరాల మేరకు.. నెప్పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఆసిఫ్‌బాషా, పఠాన్ మక్బుల్ ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారి దాటుతుండగా విజయవాడ నుంచి మచిలీపట్నం వెళుతున్న కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆసిఫ్ బాషా తలకు, కాలికి తీవ్ర గాయాలు కాగా, మక్బుల్ కాలికి గాయమైంది. స్థానికులు అందించిన సమాచారంతో తోట్లవల్లూరు, ఉయ్యూరు 108 వాహన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉంది.

'రాజకీయాలకు దూరంగా గ్రామీణ వైద్యులు'

గుడివాడ(సత్యనారాయణపురం) : సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు రాజకీయాలకు దూరంగా ఉండాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నందూరి ఉమాశంకర్ పేర్కొన్నారు. పుల్లలపాడు వంతెన వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండిశెట్టి సురేష్‌బాబు వెంటనే సంఘానికి రాజీనామా చేయాలని లేదంటే ఆర్ఎంపీ వైద్యులకు నష్టమన్నారు. సంఘ రాష్ట్ర సలహా మండలి ఛైర్మన్ వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి రమేష్ బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ చంద్రశేఖర్, ఎముకల వైద్య నిపుణులు ఉదయభాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సౌకర్యం లేక.. ప్రారంభానికి నోచుకోక..

నిరుపయోగంగా రూ.25 లక్షల కబేళా షెడ్డు

ఉయ్యూరు పురపాలక సంఘ పరిధి కాటూరు రోడ్డులో నిర్మించిన కబేళా ప్రారంభానికి నోచుకోవడం లేదు. ఇది అందుబాటులోకి వస్తే మార్కెట్ ప్రాంతంలో ప్రజలు ఇబ్బందులు తొలగుతాయి. పట్టణంలో ప్రస్తుతం మాంసం మార్కెట్‌లోనే జీవాలను వధిస్తున్నారు. ఈ కారణంగా ఆ ప్రాంతంలోని డ్రెయిన్లలోకి ఆయా వ్యర్థాలు మళ్లిస్తున్నారు. ఈ వ్యవహారం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో అసౌకర్యంగా తయారైంది. ఆ రహదారి వెంట నడవాలంటేనే జనం ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఎన్నో విజ్ఞప్తుల అనంతరం ప్రస్తుత పాలకవర్గం స్పందించి రూ.25లక్షలు నిధులు కేటాయించడంతో కాటూరు రోడ్డులోని ఈద్గా ప్రాంతంలో కబేళా షెడ్డు నిర్మించారు. పనులు పూర్తయి నెలలు గడుస్తోంది. అన్ని సౌకర్యాలు సమకూర్చారు. అయినప్పటికీ ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. విద్యుత్తు సౌకర్యం సమకూరలేదని చెబుతున్నారు. దీనికి కారణం ఎవరు అనేది స్పష్టం కావడం లేదు. నిర్మాణ పనులు మొత్తం పూర్తయ్యాయని, విద్యుత్తు సౌకర్యం కల్పిస్తే ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని పురపాలక ఏఈ రమ్య తెలిపారు. - ఉయ్యూరు, న్యూస్‌టుడే

పర్యాటకంగా సాగర సంగమ ప్రదేశం అభివృద్ధి!

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: సాగర సంగమ ప్రదేశాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నారని అటవీశాఖ ఓఎస్‌డీ ఎన్వీ శివరామ్ చెప్పారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం ఆయన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలసి పాలకాయతిప్ప మత్స్యకారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ పర్యాటక బోట్లతో తమ జీవనాధారమైన వేటపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని తాము వలలు కట్టుకునే రేవు మార్గంలో బోట్లు నడిపి, తాము బోట్లు నిలిపే ప్రదేశంలో పర్యాటక బోట్ల జెట్టీ నిర్మాణం ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రేమ ఉందన్నారు. సాగర సంగమ పవిత్ర ప్రదేశంలో యాత్రికులకు సంగమ స్నానం చేసే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని, దానికి ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏలూరు రేంజ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారిణి వి.విజయలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీసాయి, అవనిగడ్డ సీఐ యువకుమార్, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కజొన్నలో విత్తనశుద్ధి ముఖ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: మొక్కజొన్న సాగులో విత్తనశుద్ధి ముఖ్యమని మండల వ్యవసాయశాఖాధికారి కనకమేడల శైలజ పేర్కొన్నారు. పెనమలూరులో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనశుద్ధి చేస్తే చీడపీడల బెడద ఉండదన్నారు.

20, 21 తేదీల్లో కనకదుర్గమ్మ చీరల వేలం

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు లాకుల సెంటర్లోని కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 20, 21 తేదీల్లో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరల వేలం నిర్వహించనున్నట్లు ఈవో ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమం జరుగుతుందన్నారు.

భక్తులకు అన్నదానం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో గ్రామానికి చెందిన రామిరెడ్డి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 350 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ఈవో పి.తారకేశ్వరరావు, అర్చకులు పాల్గొన్నారు.

మట్టి తవ్వకాల అడ్డగింత

వీరవల్లి సచివాలయంలో టిప్పర్లు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండలం వీరవల్లి, రంగన్నగూడెం ప్రాంతాల్లో రాత్రి వేళల్లో జరుగుతున్న మట్టి అక్రమ తవ్వకాలను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. ఇక్కడి నుంచి తరచూ మట్టి భారీగా తరలిపోతుందనే సమాచారంతో సోమవారం అర్ధరాత్రి రెండు గ్రామాల రెవెన్యూ అధికారులు తనిఖీలకు వెళ్లారు. ఆ సమయంలో లోడింగ్ చేస్తున్న జేసీబీని నిర్వాహకులు మాయం చేయగా, మట్టి నింపుకొనేందుకు సిద్ధంగా ఉన్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకొని ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. గతంలో క్వారీయింగ్ నిర్వహించిన భూముల్లోనే తవ్వకాలు జరుగుతున్నట్లు వీఆర్వోలు సునీల్, సీమోను తెలిపారు. కొంతకాలం నుంచి పోలవరం కుడి కాలువ గట్లపై అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు జల వనరుల శాఖ అధికారులు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, రంగన్నగూడెం పరిధిలో తవ్వకాలు సాగిస్తున్నట్లు సమాచారం రావడంతో వీఆర్వోలను పంపినట్లు తహసీల్దార్ మురళీకృష్ణ వెల్లడించారు. అనుమతుల్లేకుండా తవ్వకాలు చేయరాదని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు పోలీస్ స్టేషనులో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లంకా శివయ్య నిందితుడితో జతకట్టి పోలీస్ అధికారిపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సస్పెండ్ చేశారని పామర్రు సీఐ సుభాకర్ మంగళవారం తెలిపారు. మచిలీపట్నం డీఎస్పీ సి.హెచ్.రాజు వారం రోజుల క్రితం ఈ విషయమై విచారణ జరిపి సంబంధిత ఫైలును జిల్లా అధికారికి అందించారు. ఫిర్యాదిదారుల నుంచి అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణాజిల్లా 15వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు - నూజివీడులో

ఇ.పి. 5/2024 ఇన్ ఓ.యస్.నెం. 15/2023

బిట్వీన్:-

మాగంటి కరుణకుమార్ ... డి.హెచ్.ఆర్

మరియు

డొక్కు సీతారామయ్య ... జే.డి.ఆర్.

కృష్ణాజిల్లా, కానుమోలు సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, బాపులపాడు మండలం, కానుమోలు గ్రామ ఆర్.యస్.నెం. 32/2సి-3 దాఖలా య. 0-22 1/2 సెంట్లు మరియు ఆర్.యస్.నెం. 32/2సి2 దాఖలా య. 0-27 1/2 సెంట్లు వెరసి య. 0-50 సెంట్లు స్థిరాస్తి భూమి పై తెలిపిన జే.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు చార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు:- **తూర్పు:** పుట్టి గోపాలకృష్ణ గారి భూమి, **దక్షిణం:** పుట్టి జోగేశ్వరరావు గారి భూమి, **పడమర:** తిరువూరు టూ బందరు రోడ్డు మార్జిన్, **ఉత్తరం:** మండవ జానకీరామ్ గారి భూమి

డి.హెచ్.ఆర్.విలువ రూ. 40,00,000/-

అమీనా విలువ రూ. 50,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. 05-01-2026వ తేదీన ఉదయం 10.30 ని॥కు బహిరంగ వేలం వేయుదురు కావున కావాల్సిన వారు పాడుకొనవచ్చును.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

సం/- **మడుపల్లి మధు రవిశంకర్,**

డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

నూజివీడు, సెల్: 94411 75909

వేలం ప్రకటన

మహారాజశ్రీ నూజివీడు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

ఇ.పి.నెంబరు 101/2023 ఇన్ ఓ.ఎస్.నెంబరు: 51/2022 (ఏలూరు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు దాఖలా)

బిట్వీన్:

బొకినాల సూర్యచంద్రరావు, తండ్రి: ఆనందరావు, నివాసం: డోరు నెంబరు: 10-101, శనివారపు పేట, ఏలూరు పట్టణం & మండలం, ఏలూరు జిల్లా. ...డి.హెచ్.ఆర్.

మరియు

తటుకూరి రమణ, తండ్రి: సోమయ్య, వయస్సు 50 సం॥లు, వృత్తి: వ్యవసాయం, నివాసం: డోరు నెంబరు: 5-113, తోట్లవల్లూరు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా. ... జె.డి.ఆర్.

కృష్ణాజిల్లా, నూజివీడు సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామ పంచాయతీ శివారు సింగన్నగూడెం గ్రామంలో ఆర్.ఎస్. నెంబరు: 9/1లో య. 1-01 సెంటు భూమి పై తెలిపిన జె.డి.ఆర్. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో వుండి, యీ డిక్రీ బాకీ క్రింద జప్తు కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** డొంక, **పడమర:** తుమ్మల పార్వతీ దేవి గారి భూమి, **ఉత్తరం:** దుప్పూరి ఏసుపాదం వగైరాల భూమి.

డి.హెచ్.ఆర్. విలువ: 15,00,000/-

అమీనా విలువ: 15,00,000/-లు

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు ది. 05-01-2026వ తేదీన ఉదయం 10-30 ని॥కు బహిరంగ వేలము వేయుదురు. కావలసినవారు పాడుకొనవచ్చును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

సం/- **పల్లగాని రాంబాబు**

డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

నూజివీడు

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

(c) eenadu

బారులు తీరిన భక్తులు

స్వామి ఒక రోజు ఆదాయం రూ.7.65 లక్షలు

మోపిదేవి, న్యూస్‌టుడే: స్వయంభుగా వెలసిన మోపిదేవి శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి మంగళవారం అధిక సంఖ్యలో జనం వచ్చారు. తలనీలాలు, పాలపొంగళ్లు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, నామకరణ, అన్నప్రాసన, ఉయ్యాల సేవల మొక్కులు చెల్లించారు. వివిధ సేవల రూపేణా రూ.7.65 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

పామర్రు (గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని రిమ్మనపూడి, కొండిపర్రు గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పాల్గొని బొర్రా రావమ్మకి రూ.37,205, శ్రీలక్ష్మికి రూ.1,00,000 దివ్యకి రూ.40,000 చెక్కులను పంపిణీ చేశారు. వెంకట సుబ్బమ్మకి రూ.23,400, వీరమ్మకి రూ.25,116, లాజరుబాబుకి రూ.35,000 అందించి వారి యోగక్షేమాలు, ఆరోగ్య విషయాలపై ఆరాతీశారు.

బాధిత కుటుంబానికి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

విద్యుత్తు వినియోగదారుల ఫిర్యాదులు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు ప్రత్యక్షంగా, రాత పూర్వకంగా కూడా ఫిర్యాదులు కార్యాలయంలో ఇవ్వవచ్చునని సీజీఆర్ఎఫ్ చైర్పర్సన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ పేర్కొన్నారు. స్థానిక బంటుమిల్లి రోడ్డులోని జైన్ భవన్‌లో మంగళవారం విద్యుత్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా కొందరు సోలార్ ప్యానెల్స్ వలన కలిగే లాభాలను అడిగి తెలుసుకున్నారు. పెదగొన్నూరు ఉప్పరగూడెంలో వీధి దీపాల తీగలు పాడైపోయాయని ఫిర్యాదు చేశారు. ఓ పెట్రోలు బంకు వారు తమకు అధిక బిల్లు వచ్చిందని తెలిపారు. కొందరు లో వోల్టేజీ సమస్యల గురించి, బిల్లులో సమస్యల గురించి తెలిపారు. కార్యక్రమంలో ఫోరం సాంకేతిక సభ్యుడు డి.కృష్ణ నాయక్, ఆర్థిక కమిటీ సభ్యుడు కె.కృష్ణ, జిల్లా పర్యవేక్షణ అధికారి వి.వి.చిరంజీవి, స్వతంత్ర సభ్యురాలు ఏ.సునీత, గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జి.బి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులకు సమస్యలు తెలియజేస్తున్న వినియోగదారులు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

నాగాయలంక, న్యూస్‌టుడే: కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో నాగాయలంక మండలం భావదేవరపల్లికి చెందిన మెండు సత్యనారాయణ, పర్రచివరకు చెందిన భోగాది మల్లేశ్వరి వివిధ విభాగాల్లో స్వర్ణ పతకాలు సాధించారు. వీరు కేరళ రాష్ట్రంలోని తివేండ్రంలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

సత్యనారాయణ, మల్లేశ్వరి

విజేతలకు బహుమతుల అందజేత

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన మాసోత్సవాల బాలికల కబడ్డీ పోటీలలో తలగడదీవి, స్వతంత్రపురం, తాడంకి విద్యార్థినులు వరుసగా మూడు బహుమతులు అందుకున్నారు. బాలుర కబడ్డీలో తలగడదీవి, మొవ్వ, స్వతంత్రపురం, కాజ విద్యార్థులు వరుసగా మూడు స్థానాలు సాధించారు. విజేతలకు కూచిపూడి ఎస్.ఐ పి.శిరీష బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. వెంకటేశ్వరరావు, హనుమకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి అందిస్తున్న ఎస్.ఐ శిరీష

కబడ్డీలో మోపిదేవి బాలికల జట్టు సత్తా

మోపిదేవి, న్యూస్‌టుడే: విజయవాడలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మోపిదేవి జడ్పీ పాఠశాల బాలికలు సత్తాచాటారని హెచ్‌ఎం జయంతి తెలిపారు. మంగళవారం విజేతలను అభినందించి మెడల్స్ అందించారు. ఇంటర్ చదువుతున్న దివ్యాంగురాలైన విద్యార్థినికి దాతల సహకారంతో సమకూర్చిన వీల్‌ఛైర్‌ను పంపిణీ చేశారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో పెనమకూరుకు చెందిన సుదర్శన కుమారి రన్నింగ్, ట్రిబుల్ జంప్, లాంగ్ జంప్‌లో పతకాలు సాధించారు. ఆమెను పలువురు అభినందించారు.

పతకాలతో సుదర్శనకుమారి

జాతీయ వినియోగదారుల దినోత్సవం

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీల తదనంతరం వినియోగదారుల హక్కులు, బాధ్యతలను వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ మంజుల, అధ్యాపకులు బి.శివనాగేశ్వరరావు, జి.కరుణశ్రీ, కె.వెంకటేశ్వర్లు, ఆనంద్‌కుమార్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక ఆచూకీ లభ్యం

గుడివాడ, న్యూస్‌టుడే: తప్పిపోయిన బాలిక ఆచూకీని గుడివాడ రూరల్ పోలీసులు గంటలో కనుగొని బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం పట్టణ శివారులోని టిడ్కో కాలనీకి చెందిన వేల్పుల ప్రశాంతి, సుదర్శనంల కుమార్తె సంగీత (4)మంగళవారం ఆడుకుంటూ తప్పిపోయింది. ఈక్రమంలో గుడివాడ రూరల్ పోలీసులు ఫిర్యాదు చేసిన వెంటనే సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు పోలీస్ స్టేషనులో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ లంకా శివయ్య నిందితుడితో జతకట్టి పోలీస్ అధికారిపై నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సస్పెండ్ చేశారని పామర్రు సీఐ సుభాకర్ మంగళవారం తెలిపారు. మచిలీపట్నం డీఎస్పీ సి.హెచ్.రాజు వారం రోజుల క్రితం ఈ విషయమై విచారణ జరిపి సంబంధిత ఫైలును జిల్లా అధికారికి అందించారు. ఫిర్యాదిదారుల నుంచి అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయన్నారు.

శ్మశాన వాటికకు భూమి కేటాయింపు

పులిగడ్డ(అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డలో శ్మశాన వాటికకు 0.40 సెంట్ల స్థలం కేటాయింపునకు సంబంధించిన తహసీల్దారు ఉత్తర్వులను ఈవో అనిత సర్పంచి దాసరి విజయ్‌కుమార్‌కు, ఉప సర్పంచి మండలి వెంకటేశ్వరరావుకు మంగళవారం అందజేశారు. ఈ శ్మశాన వాటికను పులిగడ్డలోని కన్నయ్య గారి మఠా వారికి, ఆర్య వైశ్యులకు, బ్రాహ్మణులకు కేటాయించినట్లు పేర్కొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఘంటసాల మండలం లంకపల్లి గ్రామానికి చెందిన మోతుకూరి సుబ్బారావు(68) పాముకాటుతో మృతి చెందారు. సోమవారం ఉదయం దమ్ముచేసిన పొలంలో మినుము విత్తనాలు చల్లడానికి వెళ్లిన సుబ్బారావు మినుముల మూటను గట్టుమీద పెట్టి పొలంలోకి నడిచే క్రమంలో పాము కాటు వేయడంతో వెంటనే బంధువులు, స్థానికులు ద్విచక్ర వాహనంపై చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్సకు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తామని బంధువులతో చెప్పారు. ఈలోపే సుబ్బారావు మృతి చెందగా అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేసినట్లు బంధువులు తెలిపారు.

ప్రమాదకరంగా కాలిబాట వంతెన

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కాలిబాట వంతెన రెయిలింగ్‌కు ఉపయోగించిన ఇనుప పైపులు నాణ్యతగా ఉండటమే శాపమైంది. స్థానిక దక్షిణ పంటకాలువపై రైతులకు, లంకమ్మమాన్యం కాలనీ వాసుల కోసం 2009లో నిర్మించిన కాలిబాట వంతెన రెయిలింగ్‌కు ఉపయోగించిన పైపుల్ని దుండగులు పగులగొట్టి ఎత్తుకుపోయారు. నిత్యం వందలాది మంది ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. ఇప్పటి వరకు వాటిని గురించి పట్టించుకున్నవారు లేక పోవడంతో నేడు 90 శాతం రెయిలింగ్‌కు అమర్చిన పైపులు మాయమయ్యాయి. దీంతో పిల్లలు పడిపోతారని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఈ వంతెనకు తూర్పు వైపున అప్రోచ్ కూడా కోతకు గురై సుమారు రెండు అడుగుల మేర కాలువలో కలిసిపోయింది. పిల్లలు అప్రోచ్ మీదుగా కిందకు దిగే సమయంలో పడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెయిలింగ్ పైపులు దొంగతనానికి గురవడంతో ఇలా..

వంతెన తూర్పు వైపు కోతకు గురై..

నిమ్మకూరులో లోకేశ్‌కి ఘన స్వాగతం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జన్మస్థలమైన పామర్రు మండలం నిమ్మకూరులో మంత్రి నారా లోకేశ్‌కి గ్రామస్థులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఆయన మచిలీపట్నం పర్యటనకు గాను విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో నిమ్మకూరు ముఖద్వారం వద్ద పార్టీ శ్రేణుల్ని చూసి కాన్వాయ్ నిలిపి ఆప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు. అనంతరం ఫొటోలు దిగారు. గ్రామ సర్పంచి పడమట శ్రీనివాసరావు, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు కుదురవల్లి ప్రవీణ్‌చంద్ర, నందమూరి ప్రసాద్, కుదురవల్లి నాగేశ్వరరావు, సూరపనేని అంకినీడు, అనగాని మురళీకృష్ణ, తమ్మారెడ్డి సంజీవరావు, బల్లిపర్రు సర్పంచి నిమ్మగడ్డ సుధాకర్ పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌కి స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు, బంధుమిత్రులు

రికార్డుల పరిశీలన

గుడ్లవల్లేరు: స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జేసీ ఎం.నవీన్ తనిఖీ చేశారు. రికార్డురూం, కార్యాలయ సిబ్బంది రూంలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రజల అర్జీల నమోదు, పరిష్కారం, తదితరాలపై సమీక్షించారు. తహసీల్దార్ లోకరాజు పాల్గొన్నారు.

గుడివాడలో తొలి మూలకణ దాన రిజిస్ట్రేషన్ శిబిరం

గుడివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: అవయవాలు కోల్పోకుండానే బతికుండగానే చేసే అతి ముఖ్యమైన ప్రాణ, అవయవ దానం మూలకణ (స్టెమ్‌సెల్స్) దానమని ప్రముఖ వైద్యులు, స్టెమ్‌సెల్స్ దాన ప్రచారకులు సూరపనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గుడివాడ ఏఎన్నార్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టెమ్‌సెల్స్ దాన రిజిస్ట్రేషన్ శిబిరంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంస్థ ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత సూరపనేని బాలరామకృష్ణ సంస్మరణార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ దీన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఏడేళ్ల కిందట విజయవాడలో, నేడు గుడివాడలో తొలిగా ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు కొన్ని దశాబ్దాలుగా 30 వేలమంది దీనిలో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కేవలం 66 మంది రోగులకు అంటే 0.09 శాతం మందికే సరిపోయిందన్నారు. తలసీమియా, రక్తక్యాన్సర్ తదితర ప్రమాదకర రోగులకు ఈ స్టెమ్‌సెల్స్ దానం ప్రాణదానంతో సమానమన్నారు. ధాత్రి ఉమ్మడి రాష్ట్ర హెడ్ చావా రవీంద్రనాథ్ మాట్లాడారు. ఐఎంఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో ఐఎంఏ పట్టణ అధ్యక్షులు మాగంటి శ్రీనివాస్, వైద్యులు వంశీ, విష్ణు, సూరజ్, కళాశాల యాజమాన్యం, వజ్రోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తొలిరోజు 250 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోవడం విశేషం. బుధవారం కూడా దీన్ని నిర్వహించనున్నట్లు శ్రీనివాస్ తెలిపారు.

ఏరువాక సాగేనే అంటూ విద్యార్థుల నృత్యం

ఆకట్టుకున్న వ్యవసాయ ప్రదర్శన

వాస్తవానికి మధుమేహాన్ని తగ్గించే వరి వంగడాలు లేనేలేవని, అలాంటి వరి ఉత్పత్తులు లేవని, కేవలం అన్నం జీర్ణం కావడాన్ని ఆలస్యం చేయడం ద్వారా రక్తంలోకి గ్లూకోజ్‌ను ఆలస్యంగా పంపే వరి రకాలు కొన్ని మాత్రమే ఉన్నాయని గుంటూరు లాం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనాస్థానం పరిశోధన సంచాలకులు(డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్) డాక్టర్ పాలడుగు వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. కళాశాలలో తొలిరోజు రైతుసదస్సు నేపథ్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన ఆకట్టుకుంది. దీన్ని వజ్రోత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు, అధికారులతో పాటు ప్రఖ్యాత ఇఫ్‌కో, క్రిబ్‌కో వంటి సంస్థలు తమ ఉత్పత్తులను ఇక్కడ ప్రదర్శించాయి. ఎన్జీరంగా విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసిన వరివంగడాల గురించి రైతులు అడిగిన ప్రశ్నలకు సత్యనారాయణ, డీన్ అడుసుమిల్లి మణి సమాధానాలిచ్చారు. ❖ రక్తదాన శిబిరంలో ఐఎంఏ పట్టణ అధ్యక్షులు మాగంటి శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఆర్‌కే.ప్రసాద్, కేవీఎస్.అప్పారావు, వజ్రోత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి శ్రీనివాసరావు, సూరపనేని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.కృష్ణప్రసాద్, కోశాధికారి పి.రాజభూషణరావు, ప్రిన్సిపల్ పీజేఎస్.కుమార్, వైస్ ప్రిన్సిపల్ బి.పద్మజ, వైద్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

ఎగ్జిబిషన్లో పంటల ఉత్పత్తుల ప్రదర్శన

తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ

తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో స్వాతి

పామర్రు, న్యూస్‌టుడే: పామర్రు తహసీల్దార్ కార్యాలయాన్ని మచిలీపట్నం ఆర్డీవో స్వాతి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె అన్ని శాఖలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపర్చారు. తహసీల్దార్ రవికాంత్, డీటీ వేణుగోపాల్, ఆర్ఐ రాము, ఎన్నికల డీటీ రజనీకాంత్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్ల పంపిణీ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం కొత్తగా సరఫరా చేసిన 5జి మొబైల్ ఫోన్లను మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కార్యకర్తలకు పంపిణి చేశారు. 144 కేంద్రాలలోని కార్యకర్తలకు కొత్త మొబైల్ ఫోన్లు మంజూరైనట్లు ఇన్‌ఛార్జి సీడీపీవో మహ్మద్ షహనాజ్ బేగం చెప్పారు.

పర్యాటకంగా సాగర సంగమ ప్రదేశం అభివృద్ధి!

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: సాగర సంగమ ప్రదేశాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రణాళికతో కృషి చేస్తున్నారని అటవీశాఖ ఓఎస్‌డీ ఎన్వీ శివరామ్ చెప్పారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంగళవారం ఆయన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలసి పాలకాయతిప్ప మత్స్యకారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ పర్యాటక బోట్లతో తమ జీవనాధారమైన వేటపై ప్రభావం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని తాము వలలు కట్టుకునే రేవు మార్గంలో బోట్లు నడిపి, తాము బోట్లు నిలిపే ప్రదేశంలో పర్యాటక బోట్ల జెట్టీ నిర్మాణం ఆలోచన విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల పట్ల ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రేమ ఉందన్నారు. సాగర సంగమ పవిత్ర ప్రదేశంలో యాత్రికులకు సంగమ స్నానం చేసే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని, దానికి ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని చెప్పారు. ఏలూరు రేంజ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారిణి వి.విజయలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీసాయి, అవనిగడ్డ సీఐ యువకుమార్, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న అటవీశాఖ ఓఎస్‌డీ ఎన్వీ.శివరామ్, బుద్ధప్రసాద్

రహదారుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: రహదారుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ చెప్పారు. మంగళవారం ఊటగుండం గ్రామంలో నాబార్డు నిధులు రూ.2.40 కోట్ల అంచనాతో నిర్మిస్తున్న రహదారి పనులను ఆయన ప్రారంభించారు. కోడూరు వంతెన నుంచి ఈ రహదారి ప్రారంభమై 4/4 కి.మీ. నుంచి 14/7 కి.మీ వరకు సుమారు 10 కిలో మీటర్ల మేర ఏర్పడనుంది. దీంతో ఊటగుండం, రామకృష్ణాపురం, ఇరాలి రహదారి సమస్య పరిష్కారం కానుంది. కార్యక్రమంలో దేవనబోయిన వెంకటేశ్వరరావు, అధికారులు రమేష్, సౌజన్య కిరణ్మయి, సర్పంచ్ కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పరిశీలన

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి అధికారులతో కలసి అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంగళవారం పరిశీలించారు. చల్లపల్లి మండలం పచ్చార్లంక, కోడూరు మండలం ఉల్లిపాలెం, అవనిగడ్డ మండలం అవనిగడ్డ, బందలాయిచెరువు, దక్షిణ చిరువోల్లంక, పులిగడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ పథకాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. కార్పొరేషన్ ఈఈ చెన్నారెడ్డి, ఇరిగేషన్ ఏఈలు డి.విజయ్‌కుమార్, పి.రవితేజ, వి.ఎన్.వి.రామ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, ఈఈ చెన్నారెడ్డి

చల్లపల్లి మసీదు కమిటీ అధ్యక్షునిగా షేక్ నసీంఘోరి

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మహమ్మదీయ మసీదు కమిటీ అధ్యక్షునిగా జనసేన నేత షేక్ నసీంఘోరిని నియమిస్తూ వక్ఫ్‌బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీచేయగా, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ద్వారా నియామక పత్రాన్ని మంగళవారం అందుకొన్నారు. మసీదు కమిటీ ఉపాధ్యక్షునిగా మహమ్మద్ హకీం, కార్యదర్శిగా ఎం.జహీరుద్దీన్, కోశాధికారిగా ఎ.అహమ్మద్‌జానీ, సహాయ కార్యదర్శిగా అబ్దుల్ అర్షద్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు, పీఏసీఎస్ సొసైటీ ఛైర్మన్ బొందలపాటి వీరబాబు, కూటమి నేతలు రావి రాజేశ్వరరావు, మిరియాల జితేంద్ర, షేక్ సిలార్, నల్లమోతు వీరయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ నసీంఘోరి

ధాన్యం విక్రయ సొమ్ము జమయ్యేది ఎలా?

పమిడిముక్కల, న్యూస్‌టుడే: కుటుంబంలో మరణించిన వారి పేర్లను ఐదేళ్ల కిందట ఈక్రాప్‌లో నమోదు చేశారని, వారి బ్యాంకు ఖాతాలలో ధాన్యం విక్రయ సొమ్ము ఎలా వస్తుందనేది కొందరు రైతుల ఆందోళన. కొంతమందికి ఖాతాల్లేవని నగదు ఎక్కడ జమ అవుతుందన్న ప్రశ్న వేధిస్తోంది. కొనుగోలు చేసిన భూముల రికార్డులలో పేరును మార్చుకొనే వారికి ఇదే సమస్య వాటిల్లినట్లు చెబుతున్నారు. ధాన్యాన్ని తెలిసిన వారి పేరుతో కొనుగోలు కేంద్రంలో నమోదు చేయించటమో లేదా ఎవరో పేరున తోలటం, తరువాత సొమ్ము కోసం తిరగటం ఎంత వరకు సమంజసమని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈక్రాప్ నమోదు సమయంలో కొత్తగా బదిలీపై వచ్చిన గ్రామ వ్యవసాయ సహాయకులకు తగిన అవగాహనలేక, గడువు లోపల రైతులు రాకపోవటం, వారి తరఫున సాగుచేస్తున్న వ్యక్తులకు కౌలుకార్డులు లేకపోవటంతో పలు ఎకరాల్లో నమోదు చేయలేకపోయామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేరుగా నగదు జమయ్యే విధంగా పై అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బెల్ట్‌షాపులు ఎందుకు నిరోధించలేక పోతున్నారు?

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి గ్రామాల్లో బెల్ట్‌షాపులు లేకుండా చర్యలు తీసుకోమంటే, అధికారులు ఎందుకు నిరోధించలేకపోతున్నారని వైస్ ఎంపీపీ సాంబశివారెడ్డి ఎక్సైజ్ ఎస్సై జరీనాను ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వాటిలో పలు అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. తోట్లవల్లూరులో పలు చోట్ల విచ్చలవిడిగా బెల్ట్‌షాపుల నిర్వహణ జోరుగా సాగుతోందని, అధికారులు మామూళ్లు తీసుకుని వదిలేస్తున్నారని సాంబ ఆరోపించారు. సిబ్బంది, మిల్లర్లు కుమ్మక్కై 1318 రకం ధాన్యాన్ని బస్తా రూ.20 తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని వ్యవసాయశాఖ అధికారిణి శ్రీదేవిని ప్రశ్నించారు. అంగన్‌వాడీ సూపర్వైజర్ సుజాతపై బొడ్డపాడు సర్పంచ్ మూడే శివశంకర్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఐసీడీఎస్ పీడీ, సీడీపీవో సమావేశాలకు ఎందుకు రారని ప్రశ్నించారు. బొడ్డపాడు అంగన్‌వాడీ టీచర్ అనుమతి తీసుకుని సెలవు పెడితే నాలుగు నెలల నుంచి ఆమెకు పోస్టింగ్ ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని నిలదీశారు. ఎంపీడీవో రవికాంత్, తహసీల్దార్ ఎం.కుసుమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్సై జరీనాను ప్రశ్నిస్తున్న వైస్ ఎంపీపీ సాంబశివారెడ్డి

18న ఉచిత మెగా వైద్య శిబిరం

గుడివాడ(సత్యనారాయణపురం): ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడివాడ బస్టాండు ఎదురుగా ఉన్న ఐఎంఏ హాలులో ఈ నెల 18న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 40 మంది ప్రత్యేక వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని గుడివాడ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

'రాజకీయాలకు దూరంగా గ్రామీణ వైద్యులు'

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే : సమాజ ఆరోగ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న గ్రామీణ వైద్యులు రాజకీయాలకు దూరంగా ఉండాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నందూరి ఉమాశంకర్ పేర్కొన్నారు. పట్టణంలోని పుల్లలపాడు వంతెన వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండిశెట్టి సురేష్‌బాబు వెంటనే సంఘానికి రాజీనామా చేయాలని లేదంటే ఆర్ఎంపీ వైద్యులకు నష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర సలహా మండలి ఛైర్మన్ కోలా వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి మేడూరి రమేష్‌బాబు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుదే నాగ చంద్రశేఖర్, ఎముకల వైద్య నిపుణులు సాగిరాజు ఉదయభాస్కర రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

కోడూరు (అవనిగడ్డ): ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షించారు. మండలంలో ధాన్యం కొనుగోళ్లు ఎంత వరకు చేశారని, ఇంకా ఎంత ధాన్యం రైతుల వద్ద ఉంటుందని వివరాలు తెలుసుకున్నారు. 6,460 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రూ.15,43,29,400 రైతుల ఖాతాలకు జమచేసినట్లు ఇన్‌ఛార్జి తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి తెలిపారు. రైతు సేవా కేంద్రాలు ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించి, రైతులకు మేలు చేయాలని స్పష్టం చేశారు.

బ్యాంకు ఉద్యోగుల నిరసన

కూచిపూడి: యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ పిలుపుతో వాణిజ్య బ్యాంకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారానికి ఐదురోజులే విధులు నిర్వహించే విధంగా డిమాండ్ చేశారు. కూచిపూడి, నిడుమోలు, కాజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మొవ్వ బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది తమ బ్రాంచ్‌ల ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

పామర్రు: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పీటీపీఎఫ్ అధ్యక్షుడు సాల్మన్ అన్నారు. స్థానిక శృతి ఆసుపత్రి ఆవరణలో సోమవారం రాత్రి నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. శేఖర్ దంపతులు కేక్ కోశారు. క్రైస్తవ గీతాలు అలరించాయి. రెవరెండ్ ప్రభాకర్, పాస్టర్లు శ్యామ్యూల్, ఆదాము, సునీల్, శ్రీను, పీటార్, బాబి, తదితరులు పాల్గొన్నారు.

ఈవో నాగ నాంచారమ్మకు సత్కారం

ఘంటసాల: ఘంటసాల మండలం లంకపల్లి ఈవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఈవో నాగ నాంచారమ్మ బదిలీపై శ్రీకాకుళం పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. ఈమెను మంగళవారం శ్రీకాకుళంలో ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ చిన్నా, ఉప సర్పంచి శీలం శ్రీనివాస్, కూటమి నాయకులు కొండవీటి నాని, కొండవీటి కోటి, తదితరులు సత్కరించారు.

జీతాలు ఇవ్వకపోతే పనులు నిలిపివేస్తాం

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: పంచాయతీలో నిధులు ఉన్నా సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. సకాలంలో ఇవ్వకపోతే పనులు నిలిపివేస్తామని తెలిపారు. ఈ విషయంపై కార్యదర్శి శ్రీనివాసరావును వివరణ కోరగా కార్మికులకు సంబంధించి 2025 ఏప్రిల్ నుంచి మార్చి 2026కు టెండర్ ఫైల్ ఆమోదం కాలేదన్నారు. పై అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

వజ్రోత్సవ వేడుకలు - 16, 17 & 18 డిసెంబర్ 2025
పూర్వ విద్యార్థుల సమ్మేళనం- బుధవారం 17 డిసెంబర్ 2025
కళాశాల 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా
17 డిసెంబర్ 2025 న ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంకు విచ్చేయుచున్న
ముఖ్య అతిథి జస్టిస్ శ్రీ బట్టు దేవానంద్, Judge, A.P.High Court
గౌరవ అతిథులు శ్రీ అక్కినేని వెంకట్, Hereditary Member
శ్రీ కావూరు సాంబశివరావు, Former Union Minister
పద్మభూషణ్ శ్రీ కె.పద్మనాభయ్య, IAS, Former Home Secretary
పద్మభూషణ్ ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, Ex. MP
డా॥ యలమంచిలి శివాజి, Ex. MP
ప్రత్యేక అతిథులు
శ్రీ అక్కినేని నాగార్జున సినీ ప్రముఖులు
శ్రీ వెనిగండ్ల రాము గుడివాడ శాసనసభ్యులు
ఆహ్వానితులు, అతిథులు మరియు పూర్వ విద్యార్థులకు హృదయపూర్వక ఆహ్వానం
కళాశాల పాలకవర్గం మరియు వజ్రోత్సవ కమిటీ

అవధుల్లేని ఆనందం...

మంగళగిరి ఏపీఎస్పీ పరేడ్ మైదానంలో మంగళవారం కానిస్టేబుల్ ఉద్యోగ నియామకపత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనితలు అందజేశారు. మొత్తం 5,757 మంది అందుకున్నారు. ఈ సందర్భంగా సీఎంతో ఉత్సాహంగా కరచాలనం చేస్తున్న ఓ యువ కానిస్టేబుల్

గుడ్లవల్లేరు: ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. పక్కన ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు తదితరులు

విధేయతకు పట్టం

గద్దె అనూరాధకు తెదేపా జిల్లా అధ్యక్ష పీఠం?

న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష పదవికి గద్దె అనూరాధ పేరు పరిశీలనలో ఉంది. పార్టీ పట్ల విధేయత, అంకితభావం, క్రమశిక్షణ... అమరావతి ఉద్యమంలో పాల్గొనడం, ప్రతిపక్షంలో చేసిన పోరాటాలు ఆమెకు కలిసొచ్చాయి. ఆమె భర్త గద్దె రామ్మోహన్ విజయవాడ తూర్పు ఎమ్మెల్యే. గుడ్లవల్లేరులో 1959లో జన్మించిన గద్దె అనూరాధ బనారస్ హిందూ విశ్వ విద్యాలయం నుంచి బయో- కెమిస్ట్రీలో పీజీ పట్టా పొందారు. కొంతకాలం లెక్చరర్‌గా, కెమిస్ట్‌గా పని చేశారు.

రాజకీయ నేపథ్యం.. 2014-2019 ఉమ్మడి కృష్ణా జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్నారు. మహిళల సాధికారత లక్ష్యంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆమె హయాంలో జిల్లా వ్యాప్తంగా అనేక రోడ్ల నిర్మాణం జరిగింది. పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. ★ 2017-18, 2018-19లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ జిల్లాకు పెద్దఎత్తున నిధులు కేటాయించడంతో పాటు 'ఉత్తమ జిల్లా పరిషత్' అవార్డు అందించింది. ★ చంద్రబాబు రిమాండ్ సమయంలో ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో 52 రోజుల నిరసన శిబిరంలో అనూరాధ పాల్గొన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనలో ఆమెను అనేకసార్లు పోలీసులు అరెస్టు చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిట్టిబాబు

కొండపల్లి, న్యూస్‌టుడే: తెదేపా ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చెన్నుబోయిన చిట్టిబాబు పేరు పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇబ్రహీంపట్నానికి చెందిన చిట్టిబాబు ప్రస్తుతం కొండపల్లి పురపాలిక ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నాలుగేళ్ల కిందట ఏర్పడిన కొండపల్లి పురపాలికలో వైకాపాను ధీటుగా ఎదుర్కొని 25వ డివిజన్‌లో కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం ఛైర్మన్ ఎన్నిక వివాదం న్యాయస్థానంలో ఉండడం.. ఆ తరువాత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆరు నెలల కిందట ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

వెలుగులోకి ఎల్‌బీఎఫ్ అక్రమాలు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే, గంపలగూడెం

లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఎల్‌బీఎఫ్) సంస్థ చేతిలో మోసపోయిన బాధితులు ఒక్కొక్కరు బయటకొస్తున్నారు. విస్సన్నపేట స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. తాము మోసపోయిన తీరు వివరిస్తూ ఆధారాలు చూపిస్తున్నారు. దీంతో ఎల్‌బీఎఫ్ నిర్వాహకుల అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. నిర్వాహకుల మాటలు నమ్మి చాలా మంది డ్వాక్రా మహిళలు రుణాలు తీసుకుని మరీ డిపాజిట్లు కట్టారు. ఇప్పుడు బ్యాంకుల్లో ఈఎంఐలు చెల్లించేందుకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత శనివారం రాత్రి విస్సన్నపేట ఎన్టీఆర్ కాలనీకి చెందిన అండిదేవర రాజేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంస్థ నిర్వాహకులపై కేసు నమోదైంది. ఇప్పటి వరకు దాదాపు 10 మంది బాధితులు ఫిర్యాదు చేశారు.

విస్సన్నపేట పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు

☛ 'మాయ మాటలు నమ్మి నేను రూ.6లక్షలు పెట్టుబడిగా పెట్టా. నా ద్వారా రూ.80లక్షల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రతినెలా ఒకరోజు ముందుగానే 9శాతం సొమ్ము కొన్ని నెలల పాటు చెల్లించారు. ఈ ఏడాది మార్చి నుంచి పెట్టుబడిదారులకు చెల్లింపులు ఆపేశారు. ఎవరైతే డబ్బులు అడుగుతున్నారో వారి పేర్లు రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా పెట్టుబడి సొమ్ము అడిగిన వారి పేర్లు రాయడం అన్యాయమని' ఏలూరు జిల్లా ఈదరకు చెందిన చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు.

పోలీసుల అదుపులో గోవిందరావు, పార్వతి: ఇప్పటికీ నిందితురాలు శివానీ ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులు ఆమె తల్లిదండ్రులు గోవిందరావు, పార్వతిలను అదుపులోకి తీసుకున్నారు. వారిని విస్సన్నపేట స్టేషన్‌లో ఉంచి రెండు రోజులుగా విచారిస్తున్నారు. వారి నుంచి ఎటువంటి సమాధానం రావడం లేదు. తమకేమీ తెలియదని, శివానీని విస్సన్నపేట బస్సు ఎక్కించి వచ్చేశానని మాత్రమే తండ్రి చెబుతున్నట్లు తెలిసింది. వీరి సొంత గ్రామమైన రెడ్డిగూడెం మండలం మద్దెలపర్వలో ఎల్‌బీఎఫ్‌లో పెద్దఎత్తున గోవిందరావు, తన బంధువైన నాగరాజుతో కలిసి డిపాజిట్లు కట్టించినట్లు సమాచారం. సుమారు రూ.కోటి వరకు కట్టించారు. మొదట్లో తాపీ పనిచేసిన గోవిందరావు ఆ తర్వాత రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు తెలిసింది. ఎల్‌బీఎఫ్ ఏర్పాటు తర్వాత ఆర్థికంగా బాగా ఎదిగినట్లు పోలీసులు గుర్తించారు.

ఠాణాలో పెరుగుతున్న ఫిర్యాదులు

శివానీ కదలికలపై నిఘా: గత మూడు వారాల నుంచి అజ్ఞాతంలో ఉన్న సీఈవో శివానీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఆమె తలదాచుకునేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలపై నిఘా పెట్టారు. బంధువులు, సన్నిహితుల కాల్స్‌పై కన్నేసి ఉంచారు. దుర్గాప్రసాద్‌కు చెందిన బీమా సొమ్ము మంజూరయ్యే వరకు బయటకు వచ్చే అవకాశం లేదని భావిస్తున్నారు. రూ.10కోట్ల టర్మ్ పాలసీ సొమ్ము రావాల్సి ఉంది. ఆమె లావాదేవీలపైనా నిఘా పెట్టారు. డిపాజిటర్ల జాబితాను పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ పిలిపించి విచారిస్తున్నారు. ఎంత కట్టారు? ఎంత మొత్తం తిరిగి వచ్చింది? ఇంకా ఎంత సొమ్ము రావాల్సి ఉంది? అన్న వివరాలు సేకరిస్తున్నారు.

పేద విద్యార్థులకు విద్యాశక్తి

ఐఐటీ, ఎన్ఐటీ సీట్లు సాధించేలా ప్రత్యేక బోధన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ, ఎన్ఐటీ సీట్లు సాధించేలా విద్యా శాఖ 'విద్యా శక్తి' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఎంపిక చేసిన బడుల్లో నిత్యం సాయంత్రం గంట సమయం సబ్జెక్టు నిపుణులు తెరపై విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. ఇదే శిక్షణ ప్రైవేట్‌గా పొందాలంటే కార్పొరేట్ సంస్థలకు రూ.లక్షల్లో రుసుం చెల్లించాలి. ఉన్నత పాఠశాలల్లో ఆరు నుంచి తొమ్మిదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఈ కార్యక్రమం అమలవుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో ఎంపిక చేసిన 125 ఉన్నత పాఠశాలల్లో విద్యా శక్తిని అమలు చేస్తున్నారు. నిత్యం ఒక్కో తరగతికి రెండు సబ్జెక్టులను ఎంపికచేసి ఐఐటీ మద్రాస్ సబ్జెక్టు నిపుణులు పాఠాలు బోధిస్తున్నారు. పాఠశాలల్లోని ఐఎఫ్‌పీ తెరలపై విద్యార్థులు ఆసక్తిగా వింటున్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పాఠాలు బోధిస్తున్నారు. ఆయా సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు వీటిని అమలు చేస్తున్నారు.

అమలవుతున్న పాఠశాలలు..

ఏపీ మోడల్ :	2
ఏపీఆర్ఈఐ :	1
కేజీబీవీఎస్:	3
జడ్పీ, ఎంపీపీ:	90
మున్సిపల్ :	27
రాష్ట్ర ప్రభుత్వ:	2

ముప్పాళ్ల పాఠశాలలో తెరను వీక్షిస్తూ..

సబ్జెక్టులపై పట్టు సాధించేలా..

ప్రధానంగా సైన్స్, గణితం, ఆంగ్లం సబ్జెక్టుల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టు సాధించేలా ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, ఇంటర్ విద్యార్థులకు అమలు చేస్తున్నారు. స్కూల్ కాంప్లెక్స్‌లుగా కొనసాగుతున్న పాఠశాలలతోపాటు ఏపీ మోడల్ పాఠశాలల్లో ఈ విధానం అమలు చేస్తున్నారు. నందిగామ, మాగల్లు, లింగాలపాడు, ఐతవరం, అనాసాగరం, చందర్లపాడు మండలం ముప్పాళ్ల తదితర జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పథకం అమలవుతోంది. జులై నుంచి అమలు చేస్తున్నా ప్రస్తుతం ఈ తరగతులు కచ్చితంగా కొనసాగేలా సమగ్ర శిక్షా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

పక్కాగా అమలు..

ఈ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సబ్జెక్టులపై పట్టు, ఐఐటీ సీట్లు సాధించడం సులువు అవుతుంది. ఐఎఫ్‌పీ తెరలపై నిత్యం గంటసేపు అమలు చేస్తున్నాం. సాంకేతిక సమస్యలొస్తే సరిచేయిస్తున్నాం.
– అశోక్, సమగ్రశిక్షా ఏఎంవో

92,788 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ఎన్టీఆర్ కలెక్టరేట్: ఇప్పటి వరకు 12,944 మంది రైతుల నుంచి 92,788 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసీ ఇలక్కియా మంగళవారం తెలిపారు. రూ.212.84 కోట్లను 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు.

జిల్లాలో ఎరువుల కొరత లేదు: కలెక్టర్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రబీలో ఇప్పటి వరకు ఎలాంటి ఎరువుల కొరత లేదని కలెక్టర్ లక్ష్మీశ మంగళవారం పేర్కొన్నారు. దేశీయంగా అన్ని కర్మాగారాలు ఎరువులను ఉత్పత్తి చేస్తున్నాయని అవసరమైన యూరియా విదేశాల నుంచి దిగుమతులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. రబీ 2025-26 ఏడాది అన్ని పంటలకు 33,353 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది అక్టోబరు ఒకటి నుంచి ఈ నెల 31 వరకు మొత్తం 17,368 మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. ఇప్పటికే 19,758 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈనెల 16 నాటికి 13,525 టన్నుల విక్రయాలు జరిగాయని, రానున్న 15 రోజులకు 3,631 టన్నుల యూరియా అవసరం కాగా.. ప్రస్తుతం 6,026 టన్నులను సొసైటీలు, ఆర్.ఎస్.కె.లు, మార్క్‌ఫెడ్ గోదాములు, రిటైల్/హోల్‌సేల్, కంపెనీ గోదాముల్లో అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, అక్రమంగా మళ్లించినా, అధిక ధరలకు విక్రయించినా సదరు డీలర్ల లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు.

తొందర ఎందుకు..

రెడ్ సిగ్నల్ పడినప్పుడు పాదచారులు రోడ్డు దాటాలి. ఆకుపచ్చ సిగ్నల్ పడగానే వాహనదారులు ఎంత త్వరగా ముందుకు వెళ్దామా అని చూస్తారు. కానీ అలా వెళ్తున్న వాహనాల మధ్యలో నుంచి పాదచారులు ఆగకుండా ప్రమాదకరంగా రోడ్డు దాటుతున్నారు. ఎవరు ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదమే కదా. విజయవాడ బెంజ్‌సర్కిల్‌లో కనిపించిన దృశ్యమిది. -ఈనాడు, అమరావతి

MNR UNIVERSITY
MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad,Telangana
Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in
WANTED ADMISSION OFFICERS
For Immediate Appointment
Salary: Rs.30,000/- to 70,000/-
Based on Experience + Attractive Incentives
Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org
For Details Contact : 95151 51427

నైపుణ్యాలకు నెలవు..
పరిశోధనల కొలువు...

KL (DEEMED TO BE UNIVERSITY) VIJAYAWADA
KLH (DEEMED TO BE UNIVERSITY) HYDERABAD • Azeez Nagar • Bowrampet

ఆధునిక సాంకేతిక విద్యా సౌరభం
కెఎల్ విశ్వవిద్యాలయం

ప్రపంచ సాంకేతిక సవాళ్లకు అనుగుణంగా... సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా కెఎల్ యూనివర్సిటీ విద్యా ప్రణాళిక

ఉన్నత విద్యా రంగంలో మేరు శిఖరం 46 వసంతాల కెఎల్ యూనివర్సిటీ

PROUDLY ANNOUNCING 8000+ PLACEMENT OFFERS IN 2025

75 LAKHS CTC HIGHEST PACKAGE OFFERED BY TOP MNC

8.1 LAKHS CTC MEDIAN PAY PACKAGE

5000+ Unique Placements in 500+ Companies During 2025 Academic Year

IMPECCABLE PLACEMENT TRACK RECORD SINCE 2005

Marquee Companies with Salaries around	60 Lakhs
Super Dream Companies with Salaries around	40 Lakhs
Dream Companies with Salaries around	10 Lakhs

ENGINEERING PROGRAMS
CSE | CS&IT | AI&DS | ME | CE | EEE | ECE | IOT | BT
M.TECH PROGRAMS: ALL ENGINEERING PROGRAMS
B.TECH - LATERAL ENTRY : ALL ENGINEERING PROGRAMS

MHS PROGRAMS:
BBA | BCA (HONS) | B.COM (HONS) | BBA-LL.B.(HONS) | BA WITH CIVIL SERVICES ORIENTATION | B.ARCH | B.SC ANIMATION & GAMING, FOOD TECHNOLOGY (HONS) | B.SC (HONS) AGRICULTURE | B.PHARMACY | PHARM-D | MCA | MBA

RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD
nirf 26 AMONG ALL UNIVERSITIES

నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా
క్యాంపస్‌లోనే పరిశ్రమల ఏర్పాటు..

- పరిశోధనలకు అగ్ర ప్రాధాన్యం
- 75 లక్షల అత్యధిక ప్యాకేజీతో రికార్డు
- 16 సంవత్సరాలుగా అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- 2025 విద్యా సంవత్సరంలో 8000 మందికి పైగా విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ఆఫర్స్
- శాటిలైట్స్ ప్రయోగాలతో జాతీయ స్థాయిలో గుర్తింపు..
- విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ర్యాంకులలో జాతీయ స్థాయిలో 26వ ర్యాంకు
- విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన దిశగా క్యాంపస్ ప్రాంగణంలోనే కంపెనీల ఏర్పాటు..
- మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా 100 కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్స్ ద్వారా ఫీజులో రాయితీ..
- జె ఇ ఇ మెయిన్స్ లో 99 పర్సెంటైల్ దాటిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ కింద 100% ఫీజు మినహాయింపు..
- విదేశాల్లోనూ ప్రఖ్యాత కంపెనీలలో ప్లేస్‌మెంట్స్ సాధిస్తున్న విద్యార్థులు..
- విద్యార్థులకు అనువైన, సౌలభ్యకరమైన విద్యా విధానం..
- పారిశ్రామిక, పరిశోధనాత్మక శిక్షణ
- విద్యా ప్రణాళిక, ప్లేస్‌మెంట్స్ అంశాల్లో విదేశీ యూనివర్సిటీలు, కంపెనీలతో ఒప్పందాలు



మెరిట్ విద్యార్థుల కోసం కె ఎల్ యూనివర్శిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కె ఎల్ యూనివర్శిటీ ఉప కులపతి డాక్టర్ పార్థసారథి వర్మ, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు

Pre-Placement offer for 2026 batch
B. Lakshmi Sailaja
B.Tech-CSE
Secured Super Dream Offer in a reputed MNC with
CTC: 58 Lakhs
internship stipend of 1.25 Lakhs per month

నింగిలోకి 3 శాటిలైట్స్
కె ఎల్ యూనివర్శిటీ విద్యార్థుల ఆవిష్కరణ



DIRECTOR OF ADMISSIONS 949 036 1111
KL Engineering Entrance Exam -Phase 2 JAN 3rd, 4th, 5th 2026
100 CRORES SCHOLARSHIP FOR MERIT STUDENTS
Apply Now www.kluniversity.in
ADVERTISEMENT

(c) eenadu

వజ్రోత్సవం.. రైతు స్మరణతో ఆరంభం

గుడివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: గుడివాడ ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవ వేడుకలు మంగళవారం గుడివాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ఏర్పాటులో మొదటి నుంచీ వెన్నంటి నిలిచిన ఈ ప్రాంత రైతుల త్యాగాన్ని స్మరిస్తూ తొలిగా రైతు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల ఛైర్మన్ ఎల్ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ 1950లో ఐదుగురు ప్రముఖులు కళాశాల నిర్మాణానికి ముందుకు రాగా, 14 ఎకరాలు, రూ.లక్ష ఇచ్చిన రైతులకు తోడుగా ఏఎన్నార్ మరో రూ.లక్ష ఇచ్చారని, ప్రస్తుతం 27 ఎకరాల్లో విస్తరించి, ఈ ఏడాదే ఇంజినీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టామన్నారు. కమిటీ కార్యదర్శి డాక్టర్ సూరపనేని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజానికి ఏదో చేయాలనే ఆలోచనతోనే స్టెమ్ సెల్ డొనేషన్ రిజిస్ట్రేషన క్యాంప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ తానూ కళాశాల పూర్వ విద్యార్థినేనన్నారు. గుడివాడ ధాన్య పుగడ్డగా పేరుగాంచిందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు కొత్త పంటలు, వరివంగడాలను సృష్టించాలని కోరారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు, పూర్వ విద్యార్థి డాక్టర్ పాలడుగు సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలు మూడో పంట వేసుకోవచ్చన్నారు. విశ్వవిద్యాలయం డీన్, పూర్వ విద్యార్థిని డాక్టర్ అడుసుమిల్లి పద్మ మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులు, మౌలిక వసతులు, సమర్థ పాలకులు, ప్రతిభావంతులైన విద్యార్థులే ఏఎన్నార్ కళాశాల 75 వసంతాల ప్రయాణానికి సాక్ష్యమన్నారు. ఇఫ్‌కో స్టేట్ హెడ్ రాజు మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు, పురుగుమందుల వాడకంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు. ఇఫ్‌కో ప్రతినిధులు నందకిశోర్, రాజీవ్, దుర్గాప్రసాద్, వ్యవసాయ శాస్త్రవేత్తలు గిరిజారాణి, మోహన్‌రెడ్డి, సత్యప్రియ తదితరులు వ్యవసాయ యాంత్రీకరణ, అపరాల సాగు తదితరాలపై వివరించారు. ఈ వేదికపై ఎమ్మెల్యే రాము స్టెమ్‌సెల్ డొనేషన్ పరీక్ష చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కోశాధికారి పర్వతనేని కృష్ణప్రసాద్, ప్రిన్సిపల్ పీజే ఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బొప్పన పద్మజ, వైద్యులు బండారు శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఎగ్జిబిషన్‌ని ప్రారంభించి పరిశీలిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ కొల్లి శ్రీనివాసరావు తదితరులు

తొలి మూలకణ దాన రిజిస్ట్రేషన్ శిబిరం

అవయవాలు కోల్పోకుండానే బతికుండగానే చేసే అతి ముఖ్యమైన ప్రాణ, అవయవ దానం మూలకణ (స్టెమ్ సెల్స్) దానమని ప్రముఖ వైద్యులు, స్టెమ్‌సెల్స్ దాన ప్రచారకులు సూరపనేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గుడివాడ ఏఎన్నార్ కళాశాల వజ్రోత్సవాల సందర్భంగా తొలిరోజు మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన స్టెమ్‌సెల్స్ దాన రిజిస్ట్రేషన్ శిబిరంలో ఆయన మాట్లాడారు. జాతీయ సంస్థ ధాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివంగత సూరపనేని బాలరామకృష్ణ సంస్మరణార్థం ఆయన కుమారుడు శ్రీనివాస్ దీన్ని ఏర్పాటు చేశారు.

జనవరి 7,8 తేదీల్లో మహిళా ఫెస్ట్

రామయ్యపార్కు కూడలి (కృష్ణలంక): మహిళల్లో అంతర్గీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని గాలు మహిళా ఫెస్ట్ లక్ష్యమని సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రావి శారద, రమాదేవి అన్నారు. జనవరి 7, 8 తేదీల్లో సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమ గోడపత్రికను మంగళవారం బాలోత్సవ భవన్‌లో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఆటలు, పాటలు, వ్యాసరచన పోటీలు, మనసులో మాట కార్యక్రమాలు నిర్వహించి తద్వారా వారిలో ప్రతిభ వెలికి తీయనున్నట్లు చెప్పారు. విజేతలకు 8వ తేదీన బహుమతులను ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా, ఈ విషయంలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్‌లో విద్యాశాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 187 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలున్నాయని, పదో తరగతి విద్యార్థుల ప్రగతి ఆధారంగా వారిపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కౌన్సెలింగ్‌తో పాటు, మోటివేషన్ తరగతులు నిర్వహించాలన్నారు. రోజూ స్లిప్ టెస్టులు నిర్వహించాలన్నారు. వీటిని విశ్లేషించి సదరు విద్యార్థులు ఎక్కడ వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆయా అంశాల్లో మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష అధికారి ఎ.ఆర్.ఫణీంద్ర, సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు తదితరులు పాల్గొన్నారు. ఎంఈవోలు వర్చువల్‌గా హాజరయ్యారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, హాజరైన అధికారులు

దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంకులో డిపాజిటర్లకు నగదు జమ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంకులో రూ.5 లక్షలలోపు డిపాజిటర్లకు రిజర్వు బ్యాంక్ ఆదేశాల మేరకు మంగళవారం నగదు జమ చేశారు. దుర్గ కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు స్వామి చరణ్, శంకరరావు నేతృత్వంలో బాధితులు బ్యాంకు ప్రాంగణంలో సమావేశమై బ్యాంకు లిక్విడేటర్, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డి, రిజర్వు బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. 2025 మేలో ఇచ్చిన పత్రిక ప్రకటనకు 1,531 మంది బాధితులు మాత్రమే స్పందించారు. వారిలో 1512 మంది ఖాతాదారులకు క్లెయిమ్ ఆధారంగా వారి ఖాతాల్లో నగదు జమ అయినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. 19 మందికి మాత్రం సాంకేతిక కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. సుమారు రూ.25.27 కోట్లు జమ అయినట్లు జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మిగతా డిపాజిటర్లకు కూడా సమగ్ర పరిశీలన చేసిన తర్వాత నగదు జమ చేస్తారని పేర్కొన్నారు.

డిపాజిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులను సన్మానిస్తున్న బ్యాంకు లిక్విడేటర్, జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డి

మహిళా ఉద్యోగులకు కూటమి ప్రభుత్వ కానుక

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మహిళా ప్రభుత్వ ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులకు సంబంధించి, వయోపరిమితి ఎత్తివేస్తూ కూటమి ప్రభుత్వం మంగళవారం జీవో నంబరు 70 విడుదల చేయడంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. నగరంలోని రెవెన్యూ భవన్‌లో సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ఐకాస అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకు, ఏపీ ఐకాస మహిళా విభాగ సెక్రటరీ జనరల్ పోస్పూరి విజయలక్ష్మి మిఠాయి తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఐకాస ఛైర్మన్ బొప్పరాజు, నాయకులు పలిశెట్టి దామోదరరావు, టి.వి.ఫణి పేర్రాజు, మహిళా విభాగ ఛైర్‌పర్సన్ పారె లక్ష్మి, సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి తదితరులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ పశ్చిమ (భవానీపురం) తహసీల్దార్ కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. అలాగే ఈ జీవో విడుదలపై పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నవాబ్ జానీ, ఎస్.రాఘవరాజు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

వెంకటేశ్వర్లుకు మిఠాయి తినిపిస్తున్న ఏపీ ఐకాస మహిళా విభాగ సెక్రటరీ జనరల్ విజయలక్ష్మి

నిధుల విడుదలపై ఎంపీ శివనాథ్ హర్షం

పటమట: వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకానికి రూ.15 కోట్లు నిధులు మంజూరు చేయడంపై ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దీని వల్ల 17 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి రానున్నట్లు చెప్పారు. నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఈడీ స్పెషల్ పీపీగా కల్యాణ్ చక్రవర్తి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కేసులను విచారించేందుకు కేంద్ర ప్రభుత్వం 125 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించింది. దీనిలో భాగంగా ఏపీ నుంచి నలుగురు న్యాయవాదులు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమితులయ్యారు. వీరిలో విజయవాడ నుంచి వెన్నా కల్యాణ్ చక్రవర్తి ఒకరు. ఆయన ప్రస్తుతం సీబీఐ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్నారు. దేశంలో ప్రతిష్ఠాత్మకమైన రెండు కేంద్ర సంస్థలకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఏకకాలంలో సేవలు అందించే అరుదైన అవకాశం కల్యాణ్ చక్రవర్తికి లభించింది. ఆయన తండ్రి రమేష్‌బాబు గతంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్‌కు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సేవలు అందించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

మ్యాజిక్ డ్రెయిన్లు పరిశీలించిన శిక్షణ ఉద్యోగులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని సోమవరంలో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్లను మంగళవారం బాపట్ల ఈటీసీలో శిక్షణ పొందుతున్న డిప్యూటీ ఎంపీడీవోలు, గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన 40 మంది వాహనంలో గ్రామానికి వచ్చారు. ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మించిన మ్యాజిక్ డ్రెయిన్లను పరిశీలించారు. డ్రెయిన్ చిత్రాల ప్రదర్శన తిలకించారు. ఎన్ఆర్‌ఈజీఎస్ ఏపీవో శరత్‌బాబు, ఈసీ సతీష్, టెక్నికల్ సహాయకుడు ఎం.శ్రీనివాసరావు వారికి సాంకేతిక వివరాలు, డ్రెయిన్ల నిర్మాణం వివరించారు. పరిశుభ్రత, తక్కువ ఖర్చు, భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడే మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం బాగుందని చెప్పారు. ☛ దీనికి ముందు నరసరావుపేట జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఫైనల్ సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణాన్ని ప్రాజెక్టు వర్క్‌గా ఎంచుకుని వీటిని పరిశీలించారు. యూట్యూబ్‌లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణాలను చూసి వీటిని ప్రాజెక్టు వర్క్‌గా ఎంచుకున్నారు. నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పుకొండూరు గురుప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్, గోకర్ల యోగానందం, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిత్రాలను పరిశీలిస్తున్న ట్రైనీ డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు

18న ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ ధర్నా

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్నాచౌక్‌లో ధర్నా చేస్తున్నట్లు యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, యు.సుందరయ్యలు తెలిపారు. ఈ మేరకు వారు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం సవరణ, ఎన్‌సీటీఈ నిబంధనలు సవరించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. దీంతో పాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా ఉన్న సబ్జెక్ట్ టీచర్లు, ఎస్జీటీ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయుల జీతాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ఆలోచనలు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలు ఉంటాయని ప్రభుత్వ ప్లానింగ్ విభాగం సలహాదారు డి.వి.వి.సీతాపతిరావు అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల డేటా సైన్స్, కృత్రిమ మేధ, గణాంక విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో న్యూరల్ టోర్నీలో' పేరుతో రాష్ట్ర స్థాయి సాంకేతిక పరీక్ష సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతాపతిరావు మాట్లాడుతూ వికసిత్ భారత్‌కు అనుగుణంగా విజన్ 2047 తయారు చేశారని, ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి అనుగుణంగా రాష్ట్రంలోని కళాశాలలు సైతం విద్యార్థులకు బోధనలు అందిస్తున్నాయని కొనియాడారు. నిత్య జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమైందని తెలిపారు. ఈ రంగాన్ని ప్రోత్సహించే ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండటం అదృష్టమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డేటా సైన్స్, కృత్రిమ మేధ విభాగాధిపతి కొంపల్లి ఉదయశ్రీ, గణాంకశాస్త్ర విభాగాధిపతి జి.చక్రవర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ ప్లానింగ్ సలహాదారు సీతాపతిరావు

'స్పా సెంటర్లతో నాయీబ్రాహ్మణ వృత్తికి నష్టం'

గాంధీనగర్, న్యూస్‌టుడే: బ్యూటీ పార్లర్స్, స్పాల పేరుతో తమ వృత్తికి ఆర్థికంగా నష్టం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ సంప్రదాయ ఆచారాల్లో భాగమైన క్షురక వృత్తిని నాయీబ్రాహ్మణులు తరతరాలుగా ఇంటింటికీ తిరిగి జీవనం గడుపుతూ ఉండేవారని తెలిపారు. కొంతమంది స్పా సెంటర్ల ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని దీనివల్ల తమ ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మెడికల్ షాపులకు బీఫార్మసీ సర్టిఫికెట్ తప్పనిసరి చేసినట్టుగానే సెలూన్ షాపులకు కూడా నాయీబ్రాహ్మణ కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం 150 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇస్తున్న కూటమి ప్రభుత్వం.. మరో 50 యూనిట్లు పెంచుతూ జీవో విడుదల చేసిందని దీనిని పూర్తి స్థాయిలో అమలయ్యేలా చూడాలని కోరారు. దేవాలయాల్లో క్షురక వృత్తి చేస్తున్న, నాదస్వరం వాయిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఉద్యోగభద్రత కల్పించి నాలుగో తరగతి ఉద్యోగులుగా పరిగణించాలని, ప్రతి జిల్లాలో ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం నాయీబ్రాహ్మణులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరేటి నరసింహారావు, జగన్నాథం, శివ, ముత్యాలు, అప్పారావు, వెంకటేశ్వర్లు, రాయవరపు నానాజీ, నరసింహారావు, మల్లవరపు నరసింహారావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

లాభాలు ఆశచూపి.. రూ.28.79 లక్షలు లాగేసి..

పెట్రోలియం కంపెనీ టెరిటరీ మేనేజర్‌కు టోకరా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: కొద్దిగా పెట్టుబడి పెడితే అతితక్కువ కాలంలో ఎక్కువ మొత్తంలో లాభాలు వస్తాయని నమ్మించారు. పలువురు వ్యక్తులకు వచ్చిన పట్టిక చూపించి పెట్టుబడుల గ్రూపుల్లో చేర్చారు. ఆన్‌లైన్‌లోనే రూ.లక్షల ఆదాయం చూపించి విడతల వారీగా రూ.28.79 లక్షలు వసూలు చేశారు. ఇంకా ఇంకా పెట్టుబడులు పెట్టమంటూ ఒత్తిడి చేశారు. కాదనేసరికి గ్రూపు నుంచి తొలగించారు. గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉండే పెట్రోలియం కంపెనీ టెరిటరీ మేనేజర్‌ను పెట్టుబడుల పేరుతో సైబర్ నేరగాళ్లు నిలువునా మోసం చేశారు. సరైన డీమ్యాట్ ఖాతా ఉంటేనే పెట్టుబడులు పెట్టాలని పోలీసులు ఎంత మొత్తుకుంటున్నా చదువుకున్న వారు సైతం సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటున్నారు. రూ.లక్షలు పోగొట్టుకుంటున్నారు. తాజాగా వెలుగుచూసిన ఈ ఉదంతమే ఉదాహరణ.

గుణదల ఇన్నర్‌రింగ్ రోడ్డు సమీపంలోని అపార్ట్‌మెంట్ల సముదాయంలో ఉన్న టెరిటరీ మేనేజర్‌ను(41)ని గుర్తుతెలియని వ్యక్తులు '16 ఐఐఎఫ్ఎల్ క్యాపిటర్ సర్కిల్', 'డి-106 మోతీలాల్ ఓస్వాల్ హైనెట్ వర్త్ బేస్' అనే రెండు పెట్టుబడుల గ్రూపులో ఈ ఏడాది జులై 11న చేర్చారు. రకరకాల గ్రూపులు చూపించి దానిలో తక్కువ పెట్టుబడులకు ఎక్కువ లాభాలు వస్తున్నాయని చూపించారు. వాటిని నమ్మి వారు చెప్పిన విధంగా ఆయన 2025 జులై 11 నుంచి జులై 29 మధ్యకాలంలో విడతల వారీగా రూ.28.79 లక్షలు పంపించారు. లాభాలు వెనక్కి తీసుకునేందుకు ప్రయత్నించగా కుదరలేదు. మరో రూ.42 లక్షలు కట్టాలని చెప్పడంతో ఆ సొమ్ము కట్టేందుకు టెరిటరీ మేనేజర్ నిరాకరించగా వెంటనే సదరు గ్రూపుల నుంచి ఇతనిని తొలగించారు. తనతో మాట్లాడిన చరవాణి నంబర్లను సంప్రదించగా వారు స్పందించలేదు. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు, అమరావతి: విజయవాడ నగరం పటమటలో పోలీసులు అరెస్టు చేసిన నలుగురు మావోయిస్టులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. మంగళవారం రిమాండ్ గడువు ముగియనున్న నేపథ్యంలో నెల్లూరు కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న రెంగు అలియాస్ భీమ, మదకం మదన్ అలియాస్ మదన అలియాస్ లక్మ, సోది మనీలా అలియాస్ మాధవి సిన్మయ అలియాస్ మనీలా, మంగిను కారాగారం నుంచే వర్చువల్ విధానంలో 4వ ఏసీజేఎం కోర్టులో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టారు. వీరికి కోర్టు ఈనెల 29వ తేదీ వరకు రిమాండ్ విధించింది.

మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావుపై కేసు

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వ్యక్తిత్వం దెబ్బతీసేలా అవమానకరంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావుపై నందిగామ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తెదేపా పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారెల్లి రాజీవ్‌గాంధీ ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి ఎస్సై మహతి కేసు నమోదు చేశారు. నందిగామలో ఈనెల 14న మాజీ ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగేలా, తెదేపా కార్యకర్తలను రెచ్చగొట్టేలా, ఇరుపార్టీల కార్యకర్తల మధ్య గొడవలు సృష్టించేలా వ్యాఖ్యలు చేశారని రాజీవ్ గాంధీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై మాజీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

19న బీచ్ క్రీడల రాష్ట్ర జట్ల ఎంపికలు

విజయవాడ క్రీడలు: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో 19న కృష్ణానది తీరంలో బీచ్ వాలీబాల్, కబడ్డీ, సెపక్ తక్రా రాష్ట్ర స్త్రీ, పురుషుల జట్ల ఎంపికలు నిర్వహిస్తామని శాప్ ఎండీ ఎస్.భరణి తెలిపారు. ఎంపికైన జట్లు వచ్చే నెల 5 నుంచి 10 వరకు దాదర్ అండ్ హవేలీ నగర్, డామన్ అండ్ డయ్యూలో జరిగే జాతీయ స్థాయి ఖేలో ఇండియా బీచ్ గేమ్స్- 2025 రెండో ఎడిషన్‌లో తలపడతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు అదే రోజు ఉదయం 9కి మణిపాల్ హాస్పిటల్‌కు దిగువన గల కృష్ణానది తీరంలో హాజరు కావాలని కోరారు.

మద్యం కేసులో సత్యం ఇస్పాత్ సంస్థ పిటిషన్లపై తీర్పులు వాయిదా

ఈనాడు, అమరావతి: మద్యం కేసులో సత్యం ఇస్పాత్ సంస్థ దాఖలు చేసిన రెండు పిటిషన్లపై తీర్పులను ఏసీబీ కోర్టు వాయిదా వేసింది. సిట్ అధికారులు సీజ్ చేసిన కారు తమ సంస్థకు చెందిందని, దానిని విడుదల చేయాలని ఒక పిటిషన్, స్వాధీనం చేసుకునే సమయంలో 30 సీఆర్పీ ప్రకారం నిబంధనలు పాటించలేదని మరొకటి దాఖలు చేసింది. వీటిపై ఇరుపక్షాల వాదనలు పూర్తి అయ్యాయి. మంగళవారం తీర్పు వెలువడాల్సి ఉంది. దీనిని 19వ తేదీకి న్యాయాధికారి పి.భాస్కరరావు వాయిదా వేశారు. ఇంటి నుంచి భోజనానికి అనుమతించాలని నిందితుడు రోనక్ వేసిన పిటిషన్‌పై వాదనల కోసం ఈ నెల 19వ తేదీకి వాయిదా పడింది.

లంచం తీసుకున్న కేసులో 30 వరకు రిమాండ్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: గుత్తేదారు గుర్తింపు ధ్రువపత్రం కోసం రూ.15 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు పట్టుబడ్డ పోలవరం కుడి కాలువ డివిజన్-5 ఈఈ కార్యాలయ ప్రింటింగ్ టెక్నీషియన్ నగేశ్‌కు ఈ నెల 30 వరకు రిమాండ్ విధించారు. అనపర్తి నాగార్జున అనే క్లాస్-5 గుత్తేదారు గుర్తింపు ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ దస్త్రం కదలడానికి నగేశ్ రూ.15వేలు డిమాండ్ చేశారు. లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులు సోమవారం పట్టుకున్నారు. ఇతనిని అనిశా న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా ఈ నెల 30 వరకు రిమాండ్ విధిస్తూ అనిశా న్యాయస్థానం న్యాయమూర్తి పి.భాస్కరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'ఉపాధి హామీ' పేరు మార్పుపై నిరసన

నందిగామ గ్రామీణం: మండలంలోని చందాపురంలో మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ జీవో ప్రతులు దహనం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్ మాట్లాడుతూ ఈ పథకం కింద కూలీలకు కనీస వేతనం రూ.500 ఇవ్వాలని, 365 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ పేరును తొలగించి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు సయ్యద్ ఖాశీం, గోపాల్, గోపీ నాయక్, తిరుమలదేవి, కూలీలు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ వారి ప్రకటన

ఆర్.సి.నెం. 2187/2014/M1 తేది: 15-12-2025

వేలము నోటీసు

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ అధీనములోని రేవు ఇబ్రహీంపట్నం ఫెర్రి నుండి గుంటూరు జిల్లా, రాయపూడి ఫెర్రి వరకు కృష్ణా నది 2025-26 సం॥నకు (అనగా అప్పగించబడిన తేదీ నుండి ఒక సంవత్సర కాలమునకు) రూ. 22,55,000/-లుగా నిర్ణయించబడిన ఆఫ్-సెట్ ధరకు లాంచి తిప్పుకొని, సుంకము వసూలు చేసుకొనుటకు ది. 19-12-2025న సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము మండల ప్రజా పరిషత్ కార్యాలయము, ఇబ్రహీంపట్నం నందు నిర్వహించబడును. పాటలో పాల్గొనదలచినవారు ఇతర వివరములు / షరతులకు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, ఇబ్రహీంపట్నం వారిని కార్యాలయపు పని వేళలందు సంప్రదించి తెలుసుకొనగలరు.

సం/- ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, కృష్ణా, మచిలీపట్నం

इंडियन बैंक Indian Bank ALLAHABAD BANKING THAT'S # TWICE AS GOOD

ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి #27-6-170, అన్నపూర్ణ థియేటర్ ప్రక్కన, ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ-520002.

అనుబంధం-IV {రూల్-8(1)} **స్వాధీనతా ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి యొక్క అధీకృత అధికారి ఋణగ్రహీతలు / హామీదారులు: 1) మెస్సర్స్ శ్రీ భవానీ హాస్పిటల్ (ఋణగ్రహీత), తరఫున యజమాని డా.వెనిగళ్ళ చంద్రశేఖర్, డి.నెం.75-7-29, నాగార్జున స్ట్రీట్, స్వాతి థియేటర్ దగ్గర, భవానీపురం, విజయవాడ. 2) డా.వెనిగళ్ళ చంద్రశేఖర్, తండ్రి: రామారావు (తనఖాదారు) గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ నిలయం, ప్లాట్ నెం.12, (ప్రస్తుతం ప్లాట్ నెం.45), డి.నెం.54-16-1/21ఎ, ఆర్‌యస్ నెం.394/1, 2వ లైను, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, గుణదల, విజయవాడ-520002. 3) శ్రీమతి వెనిగళ్ళ ఉమాదేవి, భర్త: డా.చంద్రశేఖర్ (హామీదారు) #గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ నిలయం, ప్లాట్ నెం.12, (ప్రస్తుతం ప్లాట్ నెం.45), డి.నెం.54-16-1/21ఎ, ఆర్‌యస్ నెం.394/1, 2వ లైను, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, గుణదల, విజయవాడ-520002. 4) మెస్సర్స్ వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, డా. వెనిగళ్ళ చంద్రశేఖర్ (హామీదారు), గవర్నర్‌పేట, విజయవాడ-520002 వారిని మొత్తం బకాయిని ది.09.10.2025 నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ ది.09.10.2025న డిమాండ్ నోటీసు జారీ చేసినారు. 09.10.2025 తేదీనాటికి రూ.5,89,42,949/- (అక్షరాల ఐదు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు మొత్తం జమయ్యేవరకు 09.10.2025 తేదీనుండి జమకూడు భవిష్యవడ్డీతో సహా

ఋణగ్రహీత నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ప్రొప్రయిటరీ కన్సర్న్ / ఋణగ్రహీతకు / హామీదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునదిఏమనగా సదరు చట్టము సందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 మరియు 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని 11 డిసెంబర్ 2025న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను బకాయి రూ.5,72,00,755/- (అక్షరాల ఐదు కోట్ల డెబ్బై రెండు లక్షల ఏడు వందల యాభైఐదు రూపాయలు మాత్రమే) మరియు మొత్తం జమయ్యేవరకు 11.12.2025 తేదీనుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొ॥నవి ఇండియన్ బ్యాంక్, ప్రకాశం రోడ్డు బ్రాంచి వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

తనఖావుంచిన ఆస్తులు

షెడ్యూలు-ఏ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిష్ట్రీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, భవానీపురం, నాగార్జున స్ట్రీట్, సబ్ డివిజన్ 96/1 తరువాత, ఆర్‌యస్ నెం.96, మునిసిపల్ వార్డు నెం.31సి, అసెస్‌మెంట్ నెం.30492, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.91292, ప్రస్తుత డోర్ నెం.75-7-29 మరియు పాత డి.నెం.75-7-26 నందు 500 చ॥గ॥ (418.065 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులో స్టిల్ట్ + గ్రౌండ్ + 4 అంతస్తులు కలిగిన క్లినిక్ ఆర్‌సిసి రూఫ్డ్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి **హద్దులు: తూర్పు:** మన్నవ కుటుంబరావు యొక్క ఆస్తి; **దక్షిణం:** మునిసిపల్ రోడ్డు; **పడమర:** మునిసిపల్ రోడ్డు; **ఉత్తరం:** కొల్లా సుబ్బారావు యొక్క ఆస్తి మరియు ఈ ఆస్తి యొక్క సరిహద్దు గోడ.

షెడ్యూలు-బి: ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, ప్రస్తుతము యన్‌టిఆర్ జిల్లా, కృష్ణా జిల్లా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క లిమిట్స్, విజయవాడ, గుణదల, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, 2వ లైను, ఆర్‌యస్ నెం.394/1, వార్డు నెం.32, డి.నెం.54-16-1/21ఎ (సమీప డి.నెం.54-16-1/22) నందు 428.41 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.12 (ప్రస్తుతము ప్లాట్ నెం.45) స్థలములో "శ్రీ నిలయం" పేరుతో నిర్మించిన భవనములో ఆర్‌సిసి రూఫ్డ్ ఎంటైర్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని 2211 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని 3BHK పోర్షన్ మరియు 442 చ॥అ॥ పార్కింగ్ ఏరియా డ్రైవ్ ఏరియాతో కలుపుకొని మరియు మొత్తం స్థలములో 1/5వ వంతు అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 85.682 చ॥గ॥ లేదా 71.64 చ॥మీ॥ స్థలముతో సహా యావదాస్తి. 428.41 చ॥గ॥ అవిభాజ్యపు విస్తీర్ణపు ఏరియాకు **హద్దులు: తూర్పు:** యలవర్తి సురేంద్రకు చెందిన ఆస్తి 60 అ॥; **దక్షిణం:** సజ్జా ప్రసాదరావు, జాస్తి శ్రీనివాసరావుకు చెందిన ఆస్తి 65.6 అ॥; **పడమర:** యర్రం నాయుడుకు చెందిన ఆస్తి 60 అ॥; **ఉత్తరం:** కార్పొరేషన్ రోడ్డు 63.10 అ॥. **గ్రౌండ్ ఫ్లోర్‌కు హద్దులు: తూర్పు:** శూన్యాకాశము కొంత విస్తీర్ణము, వరండా మరియు మెంట్లు నుండి కొంతమేరకు, శూన్యాకాశము కొంత విస్తీర్ణము; **దక్షిణం:** శూన్యాకాశము; **పడమర:** శూన్యాకాశము; **ఉత్తరం:** శూన్యాకాశము.

షెడ్యూలు-సి: తనఖావుంచిన ఆస్తులు: ఎపి-520002, యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గర, నాగార్జున స్ట్రీట్, డి.నెం.75-7-29 నందు శ్రీ భవానీ హాస్పిటల్ వద్ద ఫర్నిచర్, ఫిక్చర్స్, వాహనములు, మెషినరీలు మరియు ఇతర మెడికల్ రిలేటెడ్ ల్యాబ్ ఎక్విప్‌మెంట్ మరియు మెస్సర్స్ శ్రీ భవాని హాస్పిటల్ యొక్క ఫిక్స్‌డ్ అసెట్స్ & ఇతర ఆస్తులు.

తేది: 11.12.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

2450 Sft. 3 BHK Each Floor single flat, P&T Colony, Phase 3, Patamata High School backside, VJA. ✆ 76888 86666, 94948 31631

HOUSE FOR SALE

విజయవాడ సూర్యారావుపేటలో పడమర ఫేస్ 174 చ.గ.లలో గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ 1 & 2 ఫ్లోర్లు డూప్లెక్స్, 3వ ఫ్లోర్ పెంట్‌హౌస్ కార్ పార్కింగ్ గల బిల్డింగ్ అమ్మకం. ✆ 73965 42444, 70757 69592.

JOBS

Wanted Lady Gynaecologist MS (OBGY) or DGO Padmavathi Hospital, Challapalli (Contact 9am to 4Pm). ✆ 98850 51179

Wanted Real Estate Agents for Venture Plots Sales Good Commission Contact : 97364 54545, 94324 54545.

చెఫ్ కావలెను. హోటల్ మేనేజ్‌మెంట్ & క్యాటరింగ్‌లో డిగ్రీ, చెఫ్ కోర్సు చేసి ఏదైన గుర్తింపు పొందిన హోటల్ నందు 2, 3 సం॥ అనుభవం గల్గి విదేశయానానికి పాస్‌పోర్ట్ కలిగిన అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. ✆ 99499 90355.

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 73824 22874, 93902 05886.

Wanted Accounts Executive to work a reputed company at Vijaya wada. Mini. 2 to 3 year experience in tally. Cont: 91333 99257.

విజయవాడలో ఉన్న గోడౌన్‌లో పని చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్ మరియు పికర్ & ప్యాకర్ కావలెను. మీ దరఖాస్తును mohanvja@gmail.comకు పంపండి లేదా 93934 74744 సంప్రదించండి.

స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు సేల్స్ బాయస్, సేల్స్ గరల్స్ కావలెను. Age 20 to 30 సం॥లోపు, అర్హత 10th మంచి జీతం పార్ట్/ ఫుల్‌టైం. ✆ 81425 45000. VJA

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గుజరాత్ బరోడా సిటీలో ఆంధ్ర హోటల్ కొరకు ఆంధ్ర టిఫిన్స్ & మీల్స్ వంట అనుభవం ఉన్నా కుక్ కావలెను. ఫోన్: 070691 01665

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q: SSC to P.G. Age: 35& Above. ✆ 93813 01748

అమెరికా (USA) డల్లాస్‌లో ఇంట్లో పనులు/ పిల్లలను చూసుకోవటానికి అమెరికా వీసా ఉన్న వివాహిత మహిళ (45-50) కావలెను. 93462 68118, 95814 25282.

విజయవాడ (5వ నెంబరు బస్‌రూట్) మన్వి క్రియేషన్స్ (బొటిక్) నందు పని చేయుటకు లేడీ హెల్పర్స్ కావలెను. ✆ 97046 16677

విజయవాడ కానూరులోని Lift Manufacturing కంపెనీ నందు పనిచేయుటకు Male Helpers కావలెను. ✆ 95539 12123.

విశాలాంధ్ర రోడ్‌లోని ప్రముఖ కాస్మెటాలజీ క్లినిక్‌లో పని చేయుటకు పార్ట్‌టైం/ఫుల్‌టైం లేడీ స్టాఫ్ కావలెను అనుభవముగల డెరపిస్టులకు ప్రాధాన్యత. ✆ 82972 55517.

SWEET MANTRA The Telugu House కానూరు, M.G రోడ్, విజయవాడ. WANTED **సూపర్‌వైజర్స్, క్యాషియర్స్** పూర్తి బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి.

కావలెను: Vicks & Tide Company నందు పని చేయుటకు (1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (2) డెలివరి బాయ్స్, విజయవాడ Age: 18-45Yrs, ఆకర్షణీయమైన జీతం+ ఇన్సెంటివ్స్. ✆ 82973 12348, 95812 34411

ఖమ్మంలో ఇంటి వద్ద ఉండి పేషంట్స్‌ను చూసుకొనుటకు హోమ్‌కేర్ టేకర్స్ స్త్రీ/పు కావలెను. మంచి జీతం, రూమ్+ భోజనం ఫ్రీ. 7981181667, 7893120480.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
BLACK & WHITE CLASSIFIED ₹1025/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

తిరువూరు

• తిరువూరు • మైలవరం

విజేతలకు అభినందన

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు, అధ్యాపకులు

మైలవరం, న్యూస్‌టుడే: జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పోస్టర్ ప్రదర్శన పోటీలను నిర్వహించారు. శక్తి పరిరక్షణ, పునరుత్పాదక శక్తి వనరులు, విద్యుత్తు వాహనాలు, స్మార్టు గ్రిడ్, నీటి సంరక్షణ, కాలుష్య నివారణలో యువత పాత్ర అనే అంశాల్లో పోటీలు పెట్టారు. అనంతరం పోటీల్లో విజేతలను అభినందించి.. ప్రశంసాపత్రాలు అందజేశారు.

కౌన్సిల్ సమావేశాలు జయప్రదం చేయండి

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మైలవరం: ఈ నెల 21న తిరువూరులో నిర్వహించే యూటీఎఫ్ జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.గంగరాజు, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.తిరుపతిరావు, వి.వసంతరావు కోరారు. కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాల్లో విద్యారంగ పరిణామాలపై, పీఆర్సీ తదితర సమస్యలపై చర్చిస్తారని వివరించారు. నాయకులు బాలాజీ, డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చెక్ 'ధాం'లు..!

గండ్లు పూడ్చితేనే పంటల సాగు

జి.కొండూరు, న్యూస్‌టుడే: గత రెండేళ్లుగా కురిసిన వర్షాల కారణంగా పులివాగు వెంబడి గతంలో నిర్మించిన చెక్ డ్యాంలకు భారీ గండ్లు పడ్డాయి. ఈ క్రమంలో చెక్ డ్యాంల పరిధిలో నీరు నిల్వ లేకపోవడంతో పంటల సాగు ప్రశ్నార్థకంగా మారింది. పులివాగులో నిర్మించిన చెక్‌డ్యాంల వద్ద పెద్ద మొత్తంలో నీరు నిల్వ ఉండేది. భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండటంతో బోర్ల నీటితో పంటలు సాగు చేసేవారు. వైకాపా ప్రభుత్వ హయాంలో చేసిన నిర్లక్ష్యమే నేడు వెంటాడుతోందని రైతులు మండిపడుతున్నారు. నిర్వహణ లోపం. . గతేడాది వరదల కారణంగా చెక్‌డ్యాంలకు పడిన గండ్లు రైతుల పాలిట కడగండ్లుగా మారాయని.. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే చెక్‌డ్యాంల నిర్మాణం చేపడితే ప్రయోజనంగా ఉంటుందని ప్రజలు చెబుతున్నారు.

★ గంగినేనిపాలెం కొండల నుంచి పారుతున్న పులివాగుపై సున్నంపాడు, మునగపాడు, జి.కొండూరు గ్రామాల్లో మూడు చోట్ల గండ్లు పడ్డాయి. పులివాగుపై నిర్మించిన చెక్‌డ్యాంల నిర్మాణంలో కొన్ని లోపాలున్నాయని రైతులు వాపోతున్నారు. అంచులు పోత మట్టితో పూడ్చడంతో వరదల సమయంలో బలహీనంగా మారి కోతకు గురై నీరు దిగువకు పారుతుందని చెబుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి రైతులు నష్టపోయారని.. రెండో పంట వేసుకోవాలంటే నీరు లేక పొలాలు బీడుగా మారే ప్రమాదముందని వాపోతున్నారు.

మునగపాడు-సున్నంపాడు గ్రామాల మధ్యలో ఇలా..

ఆక్రమణలతో అవస్థలు..

పులివాగు సైతం ఆక్రమణకు గురై వెడల్పు తగ్గింది. వరద ఉద్ధృతి సమయంలో నీరు దిగువకు పారేందుకు ఆక్రమణలు అవరోధంగా మారడంతో.. చెక్‌డ్యాం అంచులు కోతకు గురయ్యాయి. ఇది క్రమంగా పెరిగి ప్రస్తుతం సాగునీరు లేక పంటలు వేసేందుకు రైతులు వెనుకాడుతున్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైతులకు సాగునీరు అందించేందుకు దృష్టి సారించాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిక

చెక్‌డ్యాంల గండ్ల విషయమై నీటిపారుదల శాఖ సహాయక ఇంజినీర్ రాజేష్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా.. చెక్‌డ్యాంల గండ్లను పరిశీలించామని.. నివేదిక ఉన్నతాధికారులకు పంపించామని చెప్పారు.

దారి సమస్య తక్షణమే పరిష్కరించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న పీవీ ఆంజనేయులు తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే: కుంటముక్కలలోని రైతుల పొలాల్లోకి వెళ్లే దారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పీవీ ఆంజనేయులు కోరారు. జి.కొండూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి ఆయన మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కుంటముక్కలలో 22 మంది రైతులకు చెందిన 50 ఎకరాల పొలాలకు వెళ్లే దారిని కొందరు స్థానిక రైతులు ఇనుప కంచె వేసి నడిచేందుకు వీలు లేకుండా చేశారని.. దీనిని పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం ఏంటని ప్రశ్నించారు. రైతులు తాము పండించిన పంటను ఇంటికి చేర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దారి హక్కు కల్పించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సీపీఎం నాయకులు సాంబశివరావు, కోటేశ్వరరావు, మైలవరం మండల కార్యదర్శి చాట్ల సుధాకర్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రాల ఆవిష్కరణ

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 21న నిర్వహించే హిందూ సమ్మేళనం ఆహ్వాన పత్రాలను నిర్వాహకులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరుతూ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

పాలన సౌలభ్యం కోసమే గ్రామాల విభజన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

జి.కొండూరు, న్యూస్‌టుడే: పాలన సౌలభ్యం కోసమే గ్రామ పంచాయతీల విభజన చేపడుతున్నామని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ పేర్కొన్నారు. వెల్లటూరులో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చిన్న పంచాయతీలతోనే అభివృద్ధి సాధ్యమని.. అందుకు అనుగుణంగా వెల్లటూరు, భీమవరప్పాడు గ్రామాలను ప్రజాభీష్టానికి అతీతంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. విజయవాడ విస్సన్నపేట ప్రధాన ఆర్అండ్‌బీ రహదారిలోని కందులపాడు, వెల్లటూరు, గణపవరం రహదారి అభివృద్ధికి రూ.3.90 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి రహదారి అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. తెదేపా మండల అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సర్పంచి వేల్పూరి సుజానమ్మ, ఏఎంసీ మాజీ ఛైర్మన్లు ఆంజనేయులు, వెంకటనరసింహారావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

జి.కొండూరు: కుంటముక్కల డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ హామీనిచ్చారు. గురుకులాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో చర్చించారు. అపరిష్కృత సమస్యలను మంత్రి డోలా బాలవీరాంజనేయులు దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. విద్యార్థినులకు మెనూ సక్రమంగా అమలు అవుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉయ్యూరు వెంకటనరసింహారావు, గురుకులం ప్రిన్సిపల్ బ్యూలా తదితరులు పాల్గొన్నారు.

1150 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదల

గంపలగూడెం: ఎన్నెస్పీ రెండో జోన్‌లోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక 72వ కి.మీ. నుంచి మంగళవారం 1150 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. గంపలగూడెం మండల సరిహద్దులోని 23వ కి.మీ. వద్దకు 497 క్యూసెక్కులు చేరాయని.. అక్కడ నుంచి దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు-1కి 60, పెదకొమిర 30, మధిర 50, నిదానపురం 60 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామ పంచాయతీ విభజన కోరుతూ పాత రేపూడి గ్రామస్థులు చేపట్టిన నిరసన దీక్ష రెండో రోజైన మంగళవారం కొనసాగింది. రేపూడి నుంచి పాత రేపూడిని విభజించి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని వారు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందే. ఎన్నెస్పీ డీసీ ఛైర్మన్ కె.కోటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఏలియాబాబు, విజయ్‌రావు, రవిస్వామి, గ్రామస్థులు కృష్ణకుమారి, పార్వతి, జానకి, శ్రీనివాసరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ అధికారితో ఎమ్మెల్యే సమావేశం

గంపలగూడెం, న్యూస్‌టుడే: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దిల్లీ పర్యటనలో భాగంగా మంగళవారం సీనియర్ ఐఏఎస్ అధికారి, కేంద్రంలో ఆర్థిక సర్వీసుల శాఖ కార్యదర్శి మద్దిరాల నాగరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. అమరావతిలో 29 బ్యాంకింగ్ సంస్థలు ఏర్పాటులో కీలకంగా పనిచేసిన నాగరాజుతో దిల్లీలోని ఆయన కార్యాలయంలో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అమరావతి అభివృద్ధికి బ్యాంకింగ్ సంస్థలు కీలకంగా ఉంటాయని ఆయన తెలిపినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

ఉపాధి పనులతో ఆర్థిక స్వావలంబన

జి.కొండూరు: ఉపాధి పనులతో ఆర్థిక స్వావలంబన సాధ్యపడుతుందని తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు అన్నారు. చెరువుమాధవరంలో మంగళవారం ఆయన ఉపాధి హామీ పనులను టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభించి కాలువల్లో పూడికతీత చేపట్టారు. సర్పంచి బాణవత్ సరస్వతి, పీఏసీఎస్ ఛైర్మన్ రేపాని శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఉయ్యూరు వెంకటనరసింహారావు, భాజపా మండల కార్యదర్శి చల్లా మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాదర్బార్ నేడు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శకుంతల తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌తో పాటు జిల్లా, మండల అధికారులు పాల్గొంటారని చెప్పారు.

ఇంధన పొదుపు అవసరం

కొండపల్లి, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాల కోసం ఇంధన పొదుపు తప్పనిసరి అని ఎన్టీటీపీఎస్ పర్యవేక్షక ఇంజినీర్ వెంకటరావు అన్నారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జాతీయ ఇంధన వారోత్సవాల అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. విద్యార్థులందరూ ఇంధన పొదుపుపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

త్రోబాల్‌లో మైలవరానికి రెండో స్థానం

మైలవరం, న్యూస్‌టుడే: లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణంలో రెండ్రోజుల పాటు నిర్వహించిన లీప్ టోర్నమెంట్ ఉపాధ్యాయుల ఆటల పోటీలు మంగళవారం ముగిశాయి. విజయవాడ డివిజన్ స్త్రీల విభాగంలో త్రోబాల్ తుది పోరులో విజయవాడ దక్షిణ మండల జట్టు విజేతగా నిలిచింది. మైలవరం జట్టు రెండో స్థానం కైవసం చేసుకుంది.

ముగిసిన క్రీడా పోటీలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు రోజులుగా జరుగుతున్న తిరువూరు డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రీడా పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. క్రికెట్, త్రోబాల్ విజేతలుగా ఎ.కొండూరు జట్లు నిలిచాయి.

ఆరో డివిజన్‌లోని సమస్యలు పరిష్కరిస్తాం

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి ఆరో డివిజన్‌లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని పురపాలిక ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. వార్డ్ వాచ్ కార్యక్రమంలో భాగంగా ఛైర్మన్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు మంగళవారం ఆరో డివిజన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



ప్రకటన

నా క్లయింటు Can-Fin Homes Ltd మంగళగిరి బ్రాంచి వారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా.. గోదావరి జిల్లా, నిడమర్రు మండలం, భువనపల్లి గ్రామ కాపురస్తులు కొట్టాడ సత్యనారయణ గారి కుమారుడు కొట్టాడ నరసింహమూర్తి గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని N.T.R. జిల్లా మైలవరం మండలం పొందుగల గ్రామ కాపురస్తురాలు భూక్యా సోంబాబు గారి భార్య, భూక్యా కోటి ఎలియాస్ కోటేశ్వరి నుండి క్రయము పొందుటకు గాను నా క్లయింటును Housing Loan మంజూరు చేయవలసినదిగా కోరుచున్నారు. సదరు భూక్యా కోటేశ్వరి గారికి S.R.O. మైలవరంలో రిజిస్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం: 5611/2007 ద్వారా సంక్రమించినది. షెడ్యూలు ఆస్తి తాలూకు S.R.O. మైలవరంలో రిజిస్టరు కాబడిన Original Link దస్తావేజు No. 2042/2002 dated 23-10-2002 పోయినట్లుగా తెలియపరచి ఉన్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎట్టి క్లయిములుగాని, అభ్యంతరములు కానీ ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోగా వ్రాతపూర్వకముగా రిజిస్టరు పోస్టు తిరుగు రసీదుతో ఈ దిగువ ప్లీడరు గారి అడ్రసుకు తెలియపరచవలెను. గడువులోపు ఎలాంటి క్లయిములు, అభ్యంతరములుగానీ రానియెడల షెడ్యూలు ఆస్తి నిర్వివాదమైనదిగా పరిగణించి నా క్లయింటు Housing Loan మంజూరు చేయుదురు. గడువుదాటి వచ్చిన క్లయిములకు, నా క్లయింటుకు ఎలాంటి బాధ్యతలేదని, చట్టరీత్యా చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: N.T.R జిల్లా, మైలవరం మండలం పొందుగల గ్రామ R.S.No. 355/2 లో New Door No. 2-245 గా గల 242 Sq. Yardsలో గల RCC బిల్డింగుకు **హద్దులు: తూర్పు:** షేక్ మస్తాన్‌వలి గారి ఆస్తి, **దక్షిణం:** గుగులోతు రాంజీ గారి ఆస్తి, **పడమర:** గ్రామ పంచాయతీ బజారు, **ఉత్తరం:** గుగులోతు కేవళా గారి ఆస్తి.

ఇట్లు: **Y.S.C. Bose,** Advocate
54-19-8, 2nd Road, Jaya Prakash Nagar,
విజయవాడ, Vijayawad- 520 008
ది: 17-12-2025 Cell No: **94408 80227**

మరో బాలుడికి స్క్రబ్ టైఫస్

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని పొందుగల తండాకు చెందిన 11 సంవత్సరాల భూక్యా భానుప్రకాశ్‌కు నాలుగు రోజుల పాటు జ్వరం తగ్గకపోవడంతో.. ఈ నెల 13న చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లారు. బాలుడి రక్త నమూనాలను పరీక్షల కోసం విజయవాడకు పంపగా.. స్క్రబ్ టైఫస్ సోకినట్లు నివేదికల్లో వెల్లడైంది. అప్పటికే చికిత్స అందిస్తుండటంతో మంగళవారానికి పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం ఇబ్బంది లేదని.. డిశ్చార్జి చేస్తామని ఆస్పత్రి సూపరింటెండెంట్ జయప్రకాశ్ తెలిపారు. 10 రోజుల కిందట అదే పంచాయతీలో రెండున్నరేళ్ల బాలుడికి సైతం వ్యాధి సంక్రమించగా.. మరో బాలుడికి తాజాగా రావడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు.

ఫొటోగ్రఫీలో జాతీయస్థాయి గుర్తింపు

అవార్డు అందుకుంటున్న వెంకటేశ్వరరావు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: లంబాడి జీవనశైలి.. గ్రామీణ సంస్కృతి సంప్రదాయాలను ఫొటోగ్రఫీ ద్వారా ప్రతిబింబించినందుకు విస్సన్నపేట మండలం పుట్రేలకు చెందిన వెంకటేశ్వరరావుకు జాతీయ స్థాయిలో క్యాష్ అవార్డు లభించింది. హుస్సేన్ ఖాన్ (ఏఎఫ్ఐఏపీ)వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ జాతీయ స్థాయి లంబాడి లైఫ్‌స్టైల్ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్, అవార్డు కార్యక్రమం తెలంగాణ రాష్ట్రం ఇల్లందు మండలం రాళ్లబండలో డిసెంబరు 13 నుంచి 15 వరకు ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్లు, కళాకారులు, సంస్కృతి ప్రేమికులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని లంబాడి మహిళల జీవితం, వారి శ్రమ, ఆనందం, సంప్రదాయాలు గ్రామీణ జీవన విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. ఈ క్యాష్ అవార్డును తమ్మ శ్రీనివాస్ రెడ్డి (ఎఫ్ఆర్‌పిఎస్) చేతుల మీదుగా కుందేటి వెంకటేశ్వరరావు (ఎపిఎస్) అందుకున్నారు.

భూసార పరీక్షలు చేయించుకోండి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: భూమిలో ఉన్న పోషకాల ఆధారంగా పంటలకు ఎరువులు వేసి నాణ్యమైన దిగుబడులు సాధించాలని వ్యవసాయ వనరుల జిల్లా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కూనపరాజుపర్వలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షల అవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు.



మహిళలు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

సమావేశంలో ఏపీఎం రామకృష్ణ, ప్రవీణ్ రాథోడ్, మన్మోహన్ తదితరులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మహిళలందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని వెలుగు ఏపీఎం బి.రామకృష్ణ అన్నారు. మంగళవారం రెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో చైతన్య మహిళా మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఏపీఎం మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేసే విధంగా మండల సమాఖ్య బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలాల్లో పెరటి తోటలు పెంచాలన్నారు. ప్రకృతి వ్యవసాయం ఉన్నతాధికారులు ప్రవీణ్ రాథోడ్, మన్మోహన్‌లు మాట్లాడుతూ.. రసాయనాలు లేని సహజసిద్ధంగా పండించిన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని వివరించారు.

కిడ్నీ వ్యాధి బాధితుడి మృతి

వినగడప తండా(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని వినగడప తండాలో భూక్యా సత్యం (43) మూత్రపిండాల వ్యాధితో మృతిచెందారు. ఎ.కొండూరు మండలం రేపూడి తండాకు చెందిన అతను 15 ఏళ్ల కిందట వినగడప తండాకు వచ్చి ఇక్కడే జీవనం సాగిస్తున్నారు. వ్యాధి తీవ్రరూపం దాల్చడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.





(c) eenadu

విజయవాడ తూర్పు

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, జాస్తి సాంబశివరావు తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యా రంగంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. నాలుగో డివిజన్ ఏపీఐఐసీ కాలనీలోని రేగుల అనూరాధ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం గద్దె మాట్లాడుతూ కాలనీలో కేంద్రం ఏర్పాటుకు రూ.35 లక్షలు కేటాయించామని, భవనంలో అన్ని సౌకర్యాలను కల్పించాలని స్పష్టంగా పేర్కొన్నట్లు చెప్పారు. చిన్నతనం నుంచే మంచి పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అందించడంతో ఆరోగ్యవంతులుగా తయారు అవుతారనే ఉద్దేశంతో మంత్రి లోకేశ్ చక్కటి మెనూ సిద్ధం చేశారన్నారు. ఈ ప్రాథమిక పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. ప్రార్థన సమయంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, నాయకులు పాతూరి సాంబశివరావు, వడ్లపట్ల గోపాలకృష్ణ, రాజేష్, చలసాని రమణ, ఎర్నేని వేదవ్యాస్, కోనేరు రాజేష్, బత్తుల దుర్గారావు, కార్పొరేషన్ ఈఈ సామ్రాజ్యం, ప్రధానోపాధ్యాయుడు పి.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాల్లో జిల్లా స్థాయి కమిటీ తనిఖీలు

శిశుభవన్‌లో పరిశీలిస్తున్న జేసీ ఇలక్కియా

కృష్ణలంక, న్యూస్‌టుడే : ఎన్టీఆర్ జిల్లాలోని నిర్మల శిశు భవన్, మాంగో హోమ్, బేతనీ హోమ్, దీప నివాస్ బాలల సంరక్షణ కేంద్రాల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆధ్వర్యంలోని జిల్లా స్థాయి కమిటీ మంగళవారం తనిఖీలు చేసింది. కృష్ణలంక నిర్మల శిశుభవన్‌ను సందర్శించి అందులో ఉన్న బాలలకు అందించే వైద్యం, ఆహారం, ఆరోగ్య పరిస్థితిపై జేసీ ఆరా తీశారు. ప్రతిరోజు ఆకుకూరలు, కూరగాయలు, ప్రొటీన్స్ కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. వంటగది, సరకులు నిల్వ గది, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రాల్లో బాలలు ఆడుకోవడానికి అవసరమైన స్థలం ఉండాల్సిందిగా చెప్పారు. రిజిస్టర్లు తనిఖీ చేసి జువైనల్ జస్టిస్ నియమ, నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. బాలలతో మాట్లాడి కేంద్రాలు అందిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీసీపీవో ఎం.రాజేశ్వర రావు, వి.అన్నమణి, డాక్టర్ మీనా, సురేష్ కుమార్, కిరణ్‌కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ- వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశాలతో నగరంలో ఈ- వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ప్రధాన విభాగాల అధికారులతో ఆయన మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ- వేస్టు సేకరణ కేంద్రాలను నగరంలోని 64 డివిజన్లలో కచ్చితంగా అందుబాటులోకి తెచ్చేందుకు బాధ్యులైన అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ- వేస్టు కేంద్రాలపై నగర ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించాలని, అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ కేంద్రాల్లో అందించాలని సూచించారు. అందుకోసం నగరంలో అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మరోవైపు ఈ- వ్యర్థాల సేకరణకు నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ- వేస్టు సేకరణకు వీలుగా తగిన కార్యాచరణ రూపొందించి త్వరగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. సమావేశంలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, అన్నపూర్ణ, బాబూ శ్రీనివాస్, గోపాలకృష్ణ నాయక్, బి.సోమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని 45వ డివిజన్ కార్పొరేటర్ మాధురి లావణ్య తెలిపారు. కబేళా సెంటరు సమీపంలో సచివాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్‌లోని 41 మంది పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించి మహిళలకు చీరలు, పురుషులకు చొక్కా, ప్యాంట్‌తో పాటు ఐదు కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాధురి లావణ్య మాట్లాడుతూ.. లక్షల మంది దీక్షాధారులు వచ్చినప్పటికీ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నగరంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, మేస్త్రి రామిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడా పోటీల విజేతలకు అభినందనలు

పతక విజేత కార్తీక్‌ను అభినందిస్తున్న లక్ష్మణరావు, వెంకటేశ్వరరావు తదితరులు

ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపల్ కుమార్, కొమలి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి బొడ్డు కార్తీక్ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో సత్తా చాటి కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మండి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో కార్తీక్ వ్యక్తిగత విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిద్ధార్థ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ విద్యార్థి రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తమ కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల పాలకవర్గం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు క్రీడాకారుడిని అభినందించారు.

లబ్బీపేట (విజయవాడ సిటీ): ఐజీఎం పీబీ సిద్ధార్థ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో సిద్ధార్థ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు ప్రతిభ చూపి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్ తెలిపారు. డ్రిల్, ఏక, బృంద నృత్యంలో ప్రథమ, పోస్టర్ ప్రజంటేషన్, చర్చ, పాటలు పాడటంలో ద్వితీయ, టగ్ ఆఫ్ వార్, పరుగు పందెం పోటీల్లో ప్రథమ, త్రోబాల్‌లో ద్వితీయ, క్విజ్‌లో తృతీయ స్థానాల్లో నిలిచారని వెల్లడించారు. అద్భుత ప్రదర్శన కనబరిచిన కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అవార్డు లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలను మంగళవారం ప్రిన్సిపల్ అభినందించారు. ఎన్ఎస్ఎస్ అధికారి బి.కోమలి పాల్గొన్నారు.

విజయవాడ క్రీడలు : గురునానక్ కాలనీలోని నెక్ట్స్‌జెన్ స్కూల్‌కు చెందిన ఎల్.సిద్ధార్థ రాజు జాతీయ స్థాయి ఓపెన్ కుంగ్-ఫూ, కరాటే పోటీలో రజత పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ [illegible] తెలిపారు. 14న గుంటూరులో జరిగిన [illegible] జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో సిద్ధార్థ రాజు అండర్- 12 కేటగిరీలో తలపడి ద్వితీయ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. విజేతను స్కూల్ డైరెక్టర్ [illegible] అభినందించారు.

విజయవాడ క్రీడలు : నగరంలోని స్టార్ టెన్నిస్ అకాడమీలో ఈ నెల 14న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ టెన్నిస్ టోర్నీలో అకాడమీకి చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపి ట్రోఫీలు కైవసం చేసుకున్నారని అకాడమీ ఎండీ జి.గోపాలరావు తెలిపారు. కె.ప్రజిత్ అండర్- 16 బాలుర సింగిల్స్‌లో విన్నర్ ట్రోఫీ, బాలుర డబుల్స్‌లో చరణ్ తేజ్‌తో జోడీ కట్టి రన్నరప్ ట్రోఫీ సాధించినట్లు చెప్పారు. అండర్- 10 బాలికల సింగిల్స్‌లో కె.హంసిక సెమీ ఫైనల్స్‌కు చేరుకుందని పేర్కొన్నారు. క్రీడాకారులను, చీఫ్ కోచ్ వనం సాయి, రవిని పలువురు అభినందించారు.

విద్యార్థి దశలో నాయకత్వ శైలి అవసరం

ఎంబీఏ విద్యార్థులతో చంద్రమోహన్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కార్పొరేట్ ప్రపంచంలో కీలకమైన నాయకత్వ శైలిని విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలని ఆచార్యుడు ఎ.చంద్రమోహన్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో 'కార్పొరేట్ ప్రపంచంలో మేనేజర్ల పాత్ర' అంశంపై అతిథి ఉపన్యాసం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని డైరెక్టర్ జోజిరెడ్డి, ప్రిన్సిపల్ ఒ.మహేష్, ఎంబీఏ ఎం.విజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

20 నుంచి ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఏపీ ఎస్ఆర్టీసీ కొరియర్ అండ్ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై.దానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు 84 ప్రధాన పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధి వరకు పార్శిళ్లను డోర్ డెలివరీ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.

ఆలోచన... ఆవిష్కరణ

సమాజానికి ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ప్రస్తుతం ఉన్న వాటి కంటే మెరుగైన ఆవిష్కరణలు రూపొందించాలనేది విద్యార్థుల లక్ష్యం. అలా వారి ఆలోచనలకు అనుగుణంగా.. సమాజానికి ప్రయోజనం చేకూరేలా వివిధ ప్రాజెక్టులు తయారు చేస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను విజయవాడ వీపీ సిద్ధార్థ కళాశాల డేటా సైన్స్, కృత్రిమ మేధ విభాగంలో న్యూరల్ ఫ్యూజన్ పేరుతో మంగళవారం కళాశాలలో ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి భళా అనిపించారు.

గాలిలో విష వాయువులు వస్తే..

వివిధ సాంకేతికపరమైన లోపాలు, ప్రమాదాల వల్ల పరిశ్రమల నుంచి విష వాయువులు బయటకు వస్తున్నాయి. వీటి వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. వీటిని ముందే కనిపెట్టి అప్రమత్తం చేయవచ్చని పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న వై.లోకేశ్‌కుమార్, డి.నిలేష్, నిమ్రా కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ నజీర్ చెబుతున్నారు. ఆర్డ్యూనో విధానం ద్వారా ప్రాజెక్టు రూపొందించారు. అందులో వాతావరణంలో కాలుష్యం, వర్షం కురిసినప్పుడు, ఉష్ణోగ్రత ఎంత అని నమోదు చేస్తోంది. కాలుష్యంలో విష వాయువులు వస్తున్నాయని గుర్తిస్తుంది. ఆ సమీపంలో నివసిస్తున్న వారి ఫోన్ నంబర్లకు సంక్షిప్త సమాచారం పంపుతుంది. ముందే అప్రమత్తం చేయడం వల్ల ప్రజలు జాగ్రత్త పడతారు.

ఆపదలో సమాచారం అందేలా..



ఇటీవల యువతులపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి. దీని వల్ల యువతులు, మహిళల్లో భయాందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సయ్యద్ షాయిస్తా సెంటి ఏఐ అండ్ మల్టీ యూజర్ సెన్సార్‌తో ఓ ప్రాజెక్టు రూపొందించారు. ఎవరైనా ఫోన్‌ను బలవంతంగా లాగిన వెంటనే... అందులో నమోదు చేసుకున్న కుటుంబ సభ్యులు, పోలీస్‌స్టేషన్, స్నేహితులకు వెంటనే ఆపదలో ఉందని సంక్షిప్త సమాచారం వారి ఫోన్లలో వెళుతుంది. ఎక్కడైతే ఫోన్ లాక్కున్నారో అక్కడి లొకేషన్ కూడా చూపిస్తుంది. ఆపదలో ఉన్న మహిళ నేను క్షేమంగా ఉన్నాను అని మెసేజ్ పెట్టే వరకు... వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువులకు సంక్షిప్త సమాచారం వెళుతూనే ఉంటుంది. ఈ విధానం వల్ల మహిళల భద్రత లభిస్తుందని షాయిస్తా పేర్కొంది.

అందుబాటులో రక్తదాతలు

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు శస్త్రచికిత్సలకు రక్తం అవసరం. కుటుంబ సభ్యులు, బంధువులు మీదే ఎక్కువగా ఆధారపడుతున్నారు. ఎవరూ లేకపోతే దాతల కోసం వెతుకుతున్నారు. ప్రస్తుతం రోగి పేరు, హాస్పిటల్ చిరునామా పెట్టి వివిధ గ్రూపుల్లో పోస్టు చేస్తున్నారు. సంబంధిత దాతలు రాక జాప్యం అవుతోంది. ఇలా సమయం వృథా కాకుండా అత్యవసర రక్త కేంద్రం పేరుతో యాప్ రూపొందించారు.. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎస్.చరిష్మా, జి.పూర్ణకుమార్, ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని టి.అక్షయ. ఇందులో సంస్థల నుంచి సేకరించిన దాతల జాబితా, పక్కనే రక్తం అవసరమైన వారి గ్రూప్, హాస్పిటల్ వివరాలు పెడతారు. యాప్‌లో వారి దాతలే వివరాలు తెలుసుకొని వెళ్లే అవకాశం ఉంటుంది. దీని వల్ల తక్కువ సమయంలో బాధితులకు రక్తం అందుతుంది.

జనాభా గణాంకాలపై..

మన దేశంలో 1961 నుంచి 2011 వరకు నిర్వహించిన జనాభా గణాంకాలపై పరిశోధన చేశారు. ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్.జశ్వంత్. 1961లో అక్షరాస్యత 28 శాతం ఉంటే 2011కు అది 74 శాతానికి పెరిగింది. గతంలో పట్టణాలు, నగరాల్లో నివసించే వారు 18 శాతం నుంచి 31 శాతానికి పెరిగారు. వ్యవసాయం 70 నుంచి 49 శాతానికి తగ్గింది. వ్యవసాయం కంటే వ్యాపారాలు, పరిశ్రమల్లో కొలువులు చేసే వారి సంఖ్య పెరిగింది. దీని వల్ల నగరాల్లో జనాభా పెరిగిందని వివరించారు. ఒక్కో వ్యక్తి నుంచి ఏడాదికి కేంద్ర ప్రభుత్వానికి పన్నులు, ఇతరత్రా రూపంలో రూ.361 మాత్రమే చెల్లించేవారు. ఇది రూ.6,500 వరకు చేరింది. ఇలాంటి అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయని జశ్వంత్ వివరించారు.

వ్యర్థాలు.. వాహనదారులకు అడ్డుకట్టలు

కృష్ణలంక 22వ డివిజన్ పరిధిలోని సర్వీసు రోడ్డు ఆక్రమణలకు గురైంది. రోడ్డులో అధిక సంఖ్యలో వ్యర్థాల దుకాణాలు ఉండటంతో నిర్వాహకులు రోడ్డుపై చెత్తను గ్రేడింగ్ చేయడం, మూటల్లో కట్టి రోడ్డుపై పెట్టడం చేస్తున్నారు. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు అవరోధం ఏర్పడుతోంది. ట్రాఫిక్ పోలీసులు స్పందించి వీటికి అడ్డుకట్ట వేయాల్సిందిగా స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- కృష్ణలంక, న్యూస్‌టుడే**

అడ్డుగా తోపుడుబండ్లు.. రాకపోకలకు ఇక్కట్లు

19వ డివిజన్ బృందావన కాలనీలోని నందమూరి రోడ్డు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఎంజీరోడ్డు నుంచి ఈ రహదారిలో ప్రవేశించే చోట రహదారిపై రెండు వైపులా తోపుడుబండ్లు, దుకాణాలు ఏర్పాటు చేశారు. ఇలా రహదారిని కొంతమేర ఆక్రమించారు. మరోవైపు ఇక్కడ కొనేందుకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను నిలుపుతున్నారు. దీని వల్ల అటుగా రాకపోకలు కొనసాగించే వారికి తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్య పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

మహిళలకు ఆదాయ మార్గాలపై శిక్షణ

వర్మి కంపోస్ట్ తయారీపై శిక్షణ తీసుకుంటున్న మహిళలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : ఎంపీ కేశినేని శివనాథ్ ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డి. సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ఐఆర్‌డీలో 5 రోజుల శిక్షణలో భాగంగా రెండో రోజున ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 45 మంది మహిళలకు శిక్షణ అందించారు. వర్మి కంపోస్ట్, నాచురల్ ఫార్మింగ్‌లో 30 మంది, తేనె తయారీలో 15 మంది మహిళలు శిక్షణ తీసుకుంటున్నారు. వీటి ద్వారా ఆదాయ మార్గాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలతో పాటుగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటున్నారు. శిక్షణ 19 వరకు ఉంటుందని నిర్వాహకులు ఎం.శ్రీనివాస్, రవీంద్ర కుమార్, సీతారత్నం తెలిపారు.

అంతర్ వర్సిటీ యోగా పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు

యోగా బృందంతో ఉప కులపతి చంద్రశేఖర్, సూర్యప్రభ, సుధ, త్రిమూర్తి, నల్లయ్య

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : చెన్నైలోని వెల్స్ వర్సిటీలో 18 నుంచి 22 వరకు జరిగే అఖిల భారత అంతర్ వర్సిటీ పురుషుల యోగాసన ఛాంపియన్‌షిప్‌లో తలపడే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయ జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి మంగళవారం వెల్లడించారు. ఎంపికైన వారికి ఉప కులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ క్రీడా దుస్తులు అందజేసి రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ ఎం.ఎల్.సూర్యప్రభ, డాక్టర్ కె.సుధ పాల్గొన్నారు. జట్టులో ఎ.శరత్ పవన్‌కుమార్, ఎల్.శ్రీకృష్ణ, బి.డానియేల్ (మాంటిస్సోరి ఫిజియోథెరపీ కళాశాల, విజయవాడ), కె.శ్రీనాగ జయేంద్ర, పి.నవీన్‌కుమార్ (ఎన్ఆర్ఐ వైద్య కళాశాల, చిన్నకాకాని), ఏపీవీ సాయి కిరణ్ (ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు), జి.సాయికిరణ్ (సిబార్ దంత కళాశాల, తక్కెళ్లపాడు) స్థానం సాధించారు. జట్టుకు ఎన్.నల్లయ్య (పీడీ, సెయింట్ జోసెఫ్ దంత కళాశాల, ఏలూరు) మేనేజరుగా నియమితులయ్యారు.

ఫైనల్‌కు నలంద, పీబీ సిద్ధార్థ జట్లు

ఏక్తాన్‌సింగ్ (10/6)

గోకుల్ శ్రీమణివర్మ (3 వికెట్లు, 61)

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో నలంద డిగ్రీ కళాశాల, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్లు ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించాయి. పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో కేబీఎన్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ జట్టు 14.3 ఓవర్లలో 61 పరుగులకే ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ ఏక్తాన్ సింగ్ పది పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. బదులుగా 62 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు ఆరు ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది. జట్టులో వి.విశాల్ 38 పరుగులతో రాణించాడు. మరో మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 77 పరుగుల ఆధిక్యంతో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు ఫీల్డింగ్ ఎంచుకోగా.. బ్యాటింగ్‌కు దిగిన నలంద డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో అయిదు వికెట్ల నష్టానికి 218 పరుగులు చేసింది. జట్టులో బన్నీ 58, నిఖిల్ 51, గోకుల్ శ్రీమణివర్మ 61 పరుగులతో రాణించారు.

✦ బదులుగా బ్యాటింగ్‌కు దిగిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. జట్టులో ఎం.వినయ్ 55 పరుగులతో రాణించగా.. ప్రత్యర్థి బౌలర్ గోకుల్ శ్రీమణివర్మ మూడు వికెట్లు తీశాడు. బుధవారం పీబీ సిద్ధార్థ, నలంద జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల, కేబీఎన్ కళాశాల జట్ల మధ్య తృతీయ స్థానం కోసం మ్యాచ్ ఉంటుందని పోటీల కార్య నిర్వాహక కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించాలి

స్టేడియంలో పునర్నిర్మాణ పనుల వివరాలను శాప్ ఛైర్మన్ రవినాయుడుకు వివరిస్తున్న అధికారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక సీహెచ్ఆర్‌కేఎంసీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22 నుంచి నిర్వహించే 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు నిర్వాహకులకు సూచించారు. స్టేడియంలో మౌలిక వసతుల పునర్నిర్మాణ పనుల పురోగతి, ఏర్పాట్లను మంగళవారం శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత రాష్ట్రంలో జాతీయ స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తుండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా వసతి, భోజన, వైద్య సేవలు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని అసోసియేషన్ సభ్యులకు, అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర ప్రతిష్టను దేశవ్యాప్తంగా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఎండీ ఎస్.భరణి మాట్లాడుతూ నగరంలో జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం నగర షట్లర్లకు మంచి సదవకాశమన్నారు. యువత దీన్ని తిలకించి స్ఫూర్తి పొందాలని సూచించారు. తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పోలినేని అంకమ్మ చౌదరి, వీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, శాప్ అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ క్రీడలు : మధ్యప్రదేశ్ రాష్ట్రం దివాస్‌లో 11 నుంచి 14 వరకు జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. అండర్- 14 బాలికల వ్యక్తిగత విభాగంలో ఏఎస్ వైశాలి రజత, అండర్- 17 బాలుర వ్యక్తిగత విభాగంలో బీఎంఎస్వీ కార్తీక్ కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర సాఫ్ట్ టెన్నిస్ సంఘ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్‌తో కలిసి స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడును కలిశారు. క్రీడాకారులను ఆయన అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భవానీ దీక్షల విరమణ విజయవంతం

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను ఎమ్మెల్యే సుజనాచౌదరి మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. భవానీ దీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు పాలకమండలి, దేవస్థానం అధికారులను అభినందించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది
కానూరి సాయి ప్రణీత్ S/o.సత్యనారాయణ తెలియజేయునది ఏమనగా.. ది. 06-11-2025న బెంగుళూరు నుండి బయలుదేరి విజయవాడ, కరెన్సీనగర్‌లో ఉన్న మావయ్య గారి ఇంటికి వచ్చినాను. నేను ది. 07-11-2025న F9225850 నెంబరు గల నా పాస్‌పోర్టు తీసుకుని జిరాక్స్ కోసం భారతీనగర్‌లో ఉన్న నోవాటెల్ సెంటర్‌కు బైక్ మీద వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.
✆ 98866 50125

తెలుగు భాషా సాహిత్యానికి నాగళ్ల కృషి

చెక్కు అందజేస్తున్న ఉప కులపతి మునిరత్నం నాయుడు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు శాఖాధిపతిగా, ప్రాచార్యుడిగా, సిద్ధార్థ కళాపీఠం ప్రధాన కార్యదర్శిగా నాగళ్ల గురుప్రసాదరావు తెలుగు భాషా సాహిత్యానికి ఎనలేని సేవలందించారని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య డి.మునిరత్నం నాయుడు అన్నారు. నాగళ్ల గురుప్రసాదరావు 2022లో రూ.1.33 కోట్లతో ఏర్పాటు చేసిన ఉపకార వేతన నిధి నుంచి డాక్టర్ ప్రేమ్ సాగర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున ఉపకార వేతనాలను మంగళవారం కళాశాల వెబినార్ హాలులో అందజేశారు. ప్రేమ్ ఎరా మెడికల్ టెక్నాలజీస్ ఉపాధ్యక్షుడు పల్లూరి వెంకట సురేశ్, సిద్ధార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, సహాయ కార్యదర్శి నిమ్మగడ్డ లలిత ప్రసాద్, ప్రిన్సిపాళ్లు మేకా రమేశ్, సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుప్రసాదరావు జీవితం, సాహిత్యంపై తెలుగు శాఖాధిపతి సత్రీ రాసిన నాగళ్ల స్మారక సంచిక విడుదల చేశారు.

తిక్కన కవితా వైభవం అపూర్వం

అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ భాషా సమ్మాన్ పురస్కార గ్రహీత నాగళ్ల గురుప్రసాదరావు స్మారక ఉపన్యాసంగా తిక్కన కవితా వైభవంపై ప్రముఖ ప్రవచనకర్త ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి ప్రసంగించారు. ఆ నాటి సమాజంలో మత సామరస్యానికి కలం పట్టిన తిక్కన హరిహరనాథ తత్వాన్ని ప్రచారం చేశారని తెలిపారు.

మా భార్గవ్‌కి హృదయపూర్వక శుభాకాంక్షలు

ది. 14-12-2025న హైదరాబాద్‌లో భారత్ టెక్ లీగ్ (Bharat Tech Legue) వారి ఆధ్వర్యంలో జరిగిన నేషనల్ ఆస్ట్రోబోట్ (National Astrobot) కాంపిటేషన్
చి॥ గోకవరపు భార్గవ్, విజయవాడ నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ ఛాంపియన్‌షిప్ అవార్డును అందుకున్న మా చిరంజీవికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ... భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ...
తల్లిదండ్రులు: G.సంతోష్‌కుమార్ - G. గౌరి
తమ్ముడు: G. మోహిత్,
తాతయ్య-నాయనమ్మ: G. బాలకృష్ణారావు - G. పార్వతి
మేనత్త-మామయ్య: సునీతారాణి - శ్రీనివాసరావు
మేనమామ-అత్త: మణికంఠ - ఝాన్సీ

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

గ్రామాల్లో ఆధార్ శిబిరాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరం, దాములూరు, సోమవరం గ్రామ సచివాలయాల్లో మంగళవారం ఆధార్ శిబిరాలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు కో-ఆర్డినేటర్లు అందుబాటులో ఉంటారని ఎంపీడీవో ఆర్వీన్ ప్రసాదరావు తెలిపారు. 17, 18 తేదీల్లో కూడా శిబిరాలు కొనసాగుతాయని అన్నారు. ఈ నెల 18, 19న రుద్రవరం, 19, 20న లింగాలపాడు, కంజవమత్తుకూరు, 20, 21, 22 తేదీల్లో జొన్నలగడ్డ, 22, 23, 24న అడవిరావులపాడు, గోళ్లమూడి, 23, 24న రామవారపు గ్రామ సచివాలయాల్లో శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు.

28న మహా చండీయాగం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ తిరుపతమ్మ దేవాలయంలో ఈనెల 28 మహా చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉప కమిషనర్ మహేశ్వర రెడ్డి తెలిపారు. టికెట్ రూ. 1116 చెల్లించి యాగంలో పాల్గొనవచ్చని చెప్పారు.

దేవాలయాల్లో ధనుర్మాస వేడుకలు ప్రారంభం

పల్లగిరిపై పుష్పాలంకరణలో కల్యాణ వేంకటేశ్వరస్వామి మూలమూర్తి

నందిగామ గ్రామీణం: నందిగామలో పలు వైష్ణవాలయాల్లో మంగళవారం ధనుర్మాస వేడుకలను ప్రారంభించారు. స్థానిక చెన్నకేశవస్వామి, రామాలయం, పల్లగిరిపై అలివేలు మంగ, పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో తెల్లవారుజామునే అభిషేకాలు చేశారు. గోళ్లమూడి శివాలయంలో శంభు లింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం నిర్వహించారు. మాగల్లు 108 అడుగుల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో సుదర్శన హోమం నిర్వహించారు.

వేదాద్రి ఎత్తిపోతలకు నిధులతో ఆయకట్టుకు సాగునీరు

పీఎం, సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు, ఆధునికీకరణకు ప్రభుత్వం రూ.15 కోట్లు నిధులివ్వడంతో ఆయకట్టుకు సాగునీటి ఇబ్బందులు ఉండవని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక కాకాని నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం వేదాద్రికి నిధులు మంజూరు చేయడంతో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు రైతులు, నాయకులతో కలిసి ఆమె పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయకట్టులోని 17 వేల ఎకరాలకు సాగు నీరందుతుందని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పథకం మూలన చేరిందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా ఈ పథకం మరమ్మతులు చేయాలని పోరాటం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వేదాద్రి సాగు నీరు రాక రైతులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. పీ-4 కార్యక్రమానికి ముందుకు వచ్చిన సీఎంకు వేదాద్రి పథకం గురించి చెప్పగానే నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, డీసీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, మాజీ డీసీ ఛైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు, తెదేపా నాయకుడు వాసిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

సమన్వయంతో మార్కెట్ యార్డ్ ఆదాయం పెంచాలి

ఛైర్మన్ సీతమ్మకు నియామక పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన పాలకవర్గం మొదటి సమావేశం మంగళవారం నిర్వహించారు. గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు నియామక పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ.. రైతులకు మేలు చేసే విధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చిల్లకల్లు పశువుల సంతలో మౌలిక సదుపాయాలను మెరుగు పరచాలని, మార్కెట్ యార్డ్ ఆదాయం పెరిగేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ.. మార్కెట్ పరిధిలోని రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, కట్టా వెంకట నరసింహారావు, ధూళిపాళ్ల లక్ష్మణరావు, యానాల గోపిచంద్, మన్నె శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మబోతే అడవే..

★ మిర్చికి ధర లేక దిగాలు ★ రైతుల్లో ఆవేదన

పెనుగంచిప్రోలు వద్ద కల్లంలో ఆరబోసిన మిర్చి

నందిగామ, పెనుగంచిప్రోలు న్యూస్‌టుడే

ఖరీఫ్‌లో సాగు చేసిన మిర్చి కోతలు ప్రారంభమయ్యాయి. మరో వైపు ఆశించిన ధర లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ధరలు తగ్గి గత సీజన్‌లో పంటను అమ్ముకోలేకపోయారు. ఈ పరిస్థితుల్లో కొత్త మిర్చి చేతికి వస్తున్నా ధర రాక అప్పులు తీరే మార్గం లేక ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో ఈ ఖరీఫ్‌లో 32 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. నందిగామ, జగ్గయ్యపేట, మైలవరం, తిరువూరు నియోజకవర్గాల్లో ఎక్కువగా సాగైంది. ఎకరం రూ.25 వేలు వరకు వెచ్చించి కౌలుకు తీసుకున్నారు. ఎకరాకు రూ.1.50 లక్షలు పెట్టుబడులు పెట్టారు. ఈసారి అధిక వర్షాలు వల్ల పైర్లు దెబ్బతిని పంట ఆశాజనకంగా లేదు.

★ గత సీజన్‌లో పంటకు గిట్టుబాటు ధర లేక సాగు తగ్గించారు. ఈసారి అతివృష్టి పరిస్థితుల్లో పైర్లు దెబ్బతిన్నాయి. తెగుళ్లు ఆశించటం వల్ల పెట్టుబడులు పెరిగాయి. ఉష్ణోగ్రతలు పూర్తిగా తగ్గి మిర్చి పైర్లపై నల్లతామర పురుగులు దాడి ఎక్కువగా ఉంది. వీటి నివారణకు వారానికి రెండుసార్లు మందుల పిచికారీ చేయడం వల్ల పెట్టుబడులు పెరిగాయి. అయినా తెగుళ్లు తగ్గక దిగుబడులపై ప్రభావం చూపుతోంది. ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు దిగుబడులు రావాల్సి ఉండగా ఈసారి తగ్గుతాయని రైతులు తెలిపారు.

గిట్టుబాటు కాదు...

★ ప్రస్తుతం మిర్చి కోసి కల్లాల్లో ఆరబెడుతున్నారు. ముందుగా సాగు చేసిన పైర్లల్లో కోతలు చేస్తున్నారు. ప్రస్తుతం కొత్త మిర్చి క్వింటా రూ.14 వేల లోపే ఉంది. కోత కూలి క్వింటాకు రూ.5 వేలు ఉంది. ఈ ధర గిట్టుబాటు కాదని రైతులు వాపోతున్నారు. గత సీజన్‌లోని పంట ధర కోసం శీతల గిడ్డంగుల్లో నిల్వ చేశారు. ఇప్పటి వరకు ధర రాక ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్త పంట చేతికి వస్తుంది. మరో 20 రోజులు కోతలు ముమ్మరంగా సాగుతాయి. ఇంకా ధర రాక అప్పులు తీర్చే మార్గం లేక అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. ఏసీల్లో మిర్చి నాణ్యతను బట్టి క్వింటా రూ.11 వేల నుంచి రూ.14 వేల వరకు కొంటున్నారు. దీంతో అమ్మకుండా అలానే ఉంచుతున్నారు. దీనివల్ల ఏసీలకు అదనంగా అద్దెలు చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. ప్రభుత్వం స్పందించి.. మద్దతు ధర దక్కేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

శాస్త్రీయ పద్ధతిలో పశు పోషణతో లాభాలు

మాట్లాడుతున్న మోసెస్ వెస్లీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శాస్త్రీయ పద్ధతిలో పశుపోషణ చేసి లాభాలు సాధించవచ్చని నందిగామ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుడు జి.మోసెస్ వెస్లీ తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామంలో మంగళవారం పశు వైద్యశాలలో లాభసాటి పాడి పశువుల పెంపకంపై మండల స్థాయిలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి లాభసాటిగా ఉండేందుకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముర్రా జాతి గేదెలు 20 నుంచి 30 లీటర్ల పాలు ఇస్తాయని చెప్పారు. మేలు జాతి గేదెలను కొని అధిక పాల ఉత్పత్తితో అధిక ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ప్రభుత్వం 50 శాతం రాయితీపై దాణా సరఫరా చేస్తుందని చెప్పారు. నందిగామ ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకుడు బి.వెంకట్రావు, పశు వైద్యాధికారులు పి.అనిల్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

21 నుంచి పల్స్‌పోలియో

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈనెల 21, 22, 23 తేదీల్లో 0-5 ఏళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణరావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సచివాలయాల హెల్త్ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు.

సమాచార హక్కు చట్టంతో అవినీతి నిర్మూలన

కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, కమిషనర్ లోవరాజు తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే : సమాచార హక్కు చట్టంతో అవినీతిని నిర్మూలించవచ్చని ఆర్డీఓ కె.బాలకృష్ణ తెలిపారు. స్థానిక బాబూ జగ్జీవన్‌రామ్ ఫంక్షన్ హాల్లో మంగళవారం సమాచార హక్కు చట్టంపై మున్సిపల్, సచివాలయ ఉద్యోగులకు సామాజిక కార్యకర్త కురకంటి హనుమంతరావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ సమాచారం అయినా ఈ చట్టం ద్వారా దరఖాస్తు చేసి తీసుకోవచ్చని వివరించారు. నిర్ణీత కాల వ్యవధిలో అడిగిన సమాచారం ఇవ్వకపోతే ఆపై అధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉందన్నారు. ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది ఈ చట్టం అన్నారు. సామాజిక కార్యకర్త హనుమంతరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సమర్థంగా అమలు చేసే బాధ్యత అధికారులపైనే ఉందని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు, ఏఈ ఫణి శ్రీనివాసరావు, సమతా క్లబ్ జిల్లా గవర్నర్ కేజెడ్‌ఎస్ కుమార్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజ్, గుర్రం జాషువా ఫౌండేషన్ కోట రవీంద్రనాథ్, విశ్వ బ్రాహ్మణ సంఘ రాష్ట్ర నాయకులు కల్లూరి శ్రీవాణి, ప్రతినిధులు అంజని, కొత్తపల్లి సుందర్, హేమలత, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆటల పోటీలు ప్రారంభం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల కోసం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలను పట్టణంలోని ఆర్టీసీ డిపో గ్రౌండ్‌లో ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల ఎంఈవోలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటలు ఆడటం వల్ల శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పగటి వెలుగులు పట్టించుకోరా?

మాగల్లు ఎస్టీకాలనీ, రాఘవాపురం ఎస్టీ, బీసీ కాలనీ, ఐతవరం జగనన్న కాలనీల్లో పగలే ఎల్ఈడీ వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఎప్పటి నుంచో ఈ సమస్య ఉన్నా పరిష్కారం చూపడం లేదు. పగలు వెలగడం వల్ల దీపాలు మరమ్మతులకు గురవుతున్నాయి. దీనిపై రూరల్ విద్యుత్తు ఏఈ పూర్ణచంద్రరావును అడుగగా అన్ని గ్రామాల్లో స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేశామని, దీపాలు పగలు వెలగకుండా ఆటోమేటిక్ సిస్టం అమర్చామని చెప్పారు. -నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

చర్యలు తీసుకున్నా..షరా మామూలే..!

కంచికచర్ల- జుజ్జూరు ప్రధాన రహదారి పక్కన స్థానికులు చెత్త, వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. అటుగా వెళ్లే వాహనచోదకులకు అసౌకర్యంగా ఉంటోంది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాలతో పంచాయతీ అధికారులు గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అయినా ప్రజలు చెత్తను రోడ్డు పక్కనే పడేస్తున్నారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు పేరుకుని దుర్వాసన వస్తోంది. అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. -కంచికచర్ల, న్యూస్‌టుడే

చిట్టడవి కాదు.. జగనన్న కాలనీ

మండలంలోని రాఘవాపురం జగనన్న కాలనీ కంపచెట్లతో చిట్టడవిని తలపిస్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో పేదలకు పక్కా గృహాలు నిర్మించారు. అంతర్గత రహదారులు అభివృద్ధి చేయలేదు. రహదారుల వెంట కంపచెట్లు పెరిగి అడవిలా మారింది. గతంలో కాలనీలో తాగునీటి కోసం ఏర్పాటుచేసిన ప్లాస్టిక్ ట్యాంకు ధ్వంసమైంది. ప్రస్తుతం కాలనీలో నివాసితులకు తాగునీరు సరఫరా అవక దాహంతో ఇబ్బంది పడుతున్నామని బాణావత్ తిరుపతమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. పంచాయతీ అధికారులు స్పందించి కాలనీలో కంపచెట్లు తొలగించాలని, తాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

★ మాగల్లులో ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం మీకుతోడుగా' ద్వారా పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి రవి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన ఎలక్ట్రీషియన్‌ను పంపి ఎల్ఈడీ దీపాలకు మరమ్మతులు చేయించారు. ★ సోమవరంలో రహదారులపై చెత్తకుప్పలు ఉన్నాయని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన గ్రామంలో చెత్తకుప్పలు తొలగించి పారిశుద్ధ్యం మెరుగుపరిచారు. ★ లింగాలపాడులో ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సీతారామిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన దీపాలకు మరమ్మతులు చేయించారు. ★ తక్కెళ్లపాడులో ఎల్ఈడీ దీపాలు వెలగడం లేదని స్థానికులు పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కార్మికులతో దీపాలకు మరమ్మతులు చేయించారు.

లీడ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో పాఠశాల డైరెక్టర్ కార్తికేయ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 12న నిర్వహించిన నేషనల్ లీడ్ ఛాంపియన్‌షిప్-25 పోటీల్లో నందిగామ కాకతీయ సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థులు రీజనల్ రౌండ్ పోటీల్లో ప్రతిభ చాటారని పాఠశాల డైరెక్టరు కాపా కార్తికేయ మంగళవారం తెలిపారు. శ్రీభవిక్ సైన్స్ ఛాంప్స్ జూనియర్స్ ప్రథమంగా, శివేంద్ర మిశ్రా సైన్స్ ఛాంప్స్, కోడింగ్ ఛాంప్స్ సీనియర్స్ ప్రథమంగా, కాపా వర్ణిక కార్తికేయ లిటిల్ ఛాంప్స్ ద్వితీయ స్థానం, సుసన్నవల్లి ఇంగ్లీష్ క్విజ్ జూనియర్స్ ద్వితీయ స్థానం, బి.రిషికేష్ మ్యాథ్స్ ఛాంప్స్ ద్వితీయ, టి.నిహంత్ ఇంగ్లీష్ క్విజ్ సీనియర్స్ ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. వీరిని పాఠశాల ఛైర్మన్ కాపా రవీంద్రనాథ్, భారతి, డైరెక్టర్లు కార్తికేయ, సుష్మా, ప్రిన్సిపల్ ఆర్.సత్యమూర్తి అభినందించారు.

యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాల కరప్రతులు ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరరావు, రమణయ్య, బెనర్జీ తదితరులు

నందిగామ గ్రామీణం: మండలంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జిల్లా కౌన్సిల్ సమావేశాల కరప్రతులు ఆవిష్కరించారు. ఈ నెల 21న తిరువూరులో నాలుగో యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. సంస్థ జిల్లా కార్యదర్శి బొద్దుకోలు రమణయ్య, మండల అధ్యక్షుడు బెనర్జీ, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు వెంకటరమణ, సత్యనారాయణ, నాగుల్‌మీరా, చందర్లపాడు మండల అధ్యక్షుడు పి.రామారావు పాల్గొన్నారు.

ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : రైతులు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం అమ్మాలని నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ కోరారు. మంగళవారం మాగల్లు కల్లంలో ఆరబోసిన ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 'ఎ' గ్రేడ్ ధాన్యం క్వింటా రూ.2,389 వంతున మద్దతు ధరకు కొంటుందని అన్నారు. రైతులు అమ్మిన 24 గంటల్లో బ్యాంకు ఖాతాలకు డబ్బు జమ అవుతుందని చెప్పారు. ధాన్యం బాగా ఆరబెట్టాక మిల్లుకు తరలిస్తే పూర్తి మద్దతు ధర లభిస్తుందన్నారు. దాములూరు వద్ద వైభవ్ లక్ష్మి రైస్ మిల్లు బ్యాంకు గ్యారంటీ (బీజీ) పూర్తి కావడంతో జగ్గయ్యపేట రైస్‌మిల్లుకు ధాన్యం తరలిస్తున్నారని తెలిపారు. జీపీఎస్ నమోదు చేసిన ట్రాక్టర్ల ద్వారా రైతులు ధాన్యం తరలించుకోవాలని, రైతులకు ఇబ్బంది లేకుండా పౌర సరఫరాల శాఖ ద్వారా లారీలను పంపుతానని భరోసా ఇచ్చారు. డివిజన్లో ఈనెల 14 వరకు 16 వేల టన్నుల ధాన్యం కొన్నట్లు చెప్పారు. తహసీల్దారు నూతక్కి సురేష్‌బాబు, వీఆర్వో గోపి తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు మెగా వైద్య శిబిరం

జగ్గయ్యపేట గ్రామీణం : షేర్‌మహమ్మద్‌పేట ఎంపీయూపీ పాఠశాలలో రెండ్రోజులు జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తునట్లు ఫౌండేషన్ ఛైర్మన్ టి.డి.జనార్దన్ తెలిపారు. శిబిరంలో నేత్ర, సాధారణ వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన వాసిపల్లి సుబ్బారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకున్నారు. ఈ క్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా... రూ.81 వేలు మంజూరయ్యాయి. పట్టణంలోని జనసేన కార్యాలయంలో మంగళవారం ఆ చెక్కును లబ్ధిదారుడికి అందించారు. నాయకులు తుమ్మల ప్రభాకర్, షౌకత్ అలీ, ఈమని కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: శ్రీలక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన పి.తిరుమలయ్య, మహాలక్ష్మమ్మ దంపతులు మంగళవారం రూ.10,116 విరాళాన్ని ఆలయ సూపరింటెండెంట్ నాగేశ్వరరావుకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు ప్రసాదాలు అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ శశికపూర్ పాల్గొన్నారు.

విద్యుత్తు నియంత్రికలో రాగి తీగ చోరీ

నందిగామ, న్యూస్‌టుడే : మండలంలోని మాగల్లు ఎత్తిపోతల పథకం-2 కింద ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లలోని రాగి తీగను దొంగలు చోరీ చేశారు. గ్రామ పరిధిలోని వైరా ఏరు ఏటి ఒడ్డున నియంత్రికలు ఉన్నాయి. ఈ పథకం ద్వారా మాగల్లు, సోమవరం గ్రామాలకు సాగు నీరు సరఫరా అవుతోంది. 500 కేవీ సామర్థ్యంతో మూడు ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు ఏర్పాటు చేశారు. మంగళవారం సాగు నీరు విడుదల చేసేందుకు ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటేశ్వరరావు రైతులతో కలిసి అక్కడికి వెళ్లారు. అప్పటికే దొంగలు వాటిని పగలగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేసినట్లు గుర్తించారు. దీనిపై నందిగామ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

త్వరలో వంద పడకల వైద్యశాల నిర్మాణం

నందిగామ, న్యూస్‌టుడే : మండలంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కృషితో ప్రభుత్వ వైద్యశాలలో వంద పడకలతో అధునాతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ఈ భవనాన్ని పట్టణానికి దూరంగా ఉన్న రామన్నపేట రోడ్డులో నిర్మించటానికి భూముల కొనుగోలు పేరుతో దోపిడీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ప్రయత్నించారని విమర్శించారు. ఎకరం రూ.25 లక్షలు చేయని భూమిని రూ.60 లక్షలకు కొన్నట్లు చూపించి ప్రభుత్వ సొమ్ము కాజేసేందుకు కుట్ర చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్ కృషితోనే రాఘవాపురం కొండ వద్ద ఐదు ఎకరాల భూమి కేటాయించారని అన్నారు. త్వరలో భవనం నిర్మించి విద్యాలయం ప్రారంభిస్తారని తెలిపారు.

దాత సహకారం.. విద్యార్థులకు అల్పాహారం

పిల్లలకు అల్పాహారం వడ్డిస్తున్న ప్రసాద్

చందర్లపాడు, న్యూస్‌టుడే : కోనాయపాలెం ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నారు. నూరు శాతం లక్ష్యంగా ప్రభుత్వం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఈ నెల 6 నుంచి అమల్లోకి తెచ్చింది. ప్రభుత్వ ఆదేశాలతో ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 33 మంది ఉండగా వారికి పౌష్టికాహారం అందించేందుకు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్ 10 నుంచి అల్పాహారం అందిస్తున్నారు. ఉప్మా, పెసర, శనగ గుగ్గిళ్లు పెడుతున్నారు. విజయవాడ న్యాయవాదుల సంఘ మాజీ అధ్యక్షుడు రూ.30 వేల ఆరు కెమెరాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తున్న ప్రసాద్, చంద్రమౌళిని పాఠశాల కమిటీ ఛైర్మన్ మార్కపూడి జాన్‌కోటయ్య, ప్రధానోపాధ్యాయుడు డీవీఎల్ నారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

మండల సర్వసభ్య సమావేశం నేడు

జుజ్జూరు (వీరులపాడు), న్యూస్‌టుడే : వీరులపాడు మండల సర్వసభ్య సమావేశం మండల పరిధి జుజ్జూరులోని జల్లి ఏసోబు సామాజిక భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో సీహెచ్ శేఖర్ తెలిపారు. ఎంపీపీ కోటేరు లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

నిధులు విడుదలపై హర్షం

చందర్లపాడు : కోనాయపాలెంలో కంచెల, వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు ప్రభుత్వం రూ.15 కోట్లు విడుదల చేయటంతో కూటమి నాయకులు, రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచారు. సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, నీటి సంఘ అధ్యక్షుడు రహీమ్, పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం చొరవతోనే..

నందిగామ : వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వం రూ.15 కోట్లు నిధులు మంజూరు చేసిందని ఎన్నెస్పీ డీసీ కమిటీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, నీటి సంఘ అధ్యక్షుడు మన్నెం శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. నందిగామలో మంగళవారం వారు మాట్లాడుతూ గత తెదేపా ప్రభుత్వంలో వేదాద్రికి రూ.5 కోట్లు మంజూరయ్యాయని అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మరుగున పడిన ఈ పథకానికి మోక్షం లభించిందని చెప్పారు. దీనివల్ల నందిగామ, చందర్లపాడు మండలాలకు సాగు నీరందుతుందని తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్, విప్ తంగిరాల సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్య కృషితో నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలు నేరం

మాట్లాడుతున్న పారాలీగల్ వాలంటీర్లు రత్నకుమారి, రోజా, ఆజాద్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని మండల న్యాయ సేవాధికార సంస్థ ప్యానల్ న్యాయవాది షేక్ ఆజాద్ తెలిపారు. మంగళవారం నందిగామ డీవీఆర్ కాలనీలో ఎంపీపీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలందరికీ చదువుకునే హక్కుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని కోరారు. పారా లీగల్ వాలంటీర్లు జక్కుల రవి, జిల్లేపల్లి రత్నకుమారి, రోజా పలు చట్టాల గురించి తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు బి.జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ జలాలు విడుదల

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఎన్నెస్పీ రెండో జోన్‌లోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక 72వ కి.మీ. నుంచి మంగళవారం 1150 క్యూసెక్కుల సాగర్ జలాలు విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616



శ్రద్ధాంజలి

ప్రేమకు ప్రతిరూపంగా..
ధైర్యానికి నిలువుటద్దంగా..
మా వెన్ను తట్టి నడిపించిన మీరు
భౌతికంగా దూరమైనా..
మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటారు.

కుమారులు - కోడళ్ళు
వడ్లమూడి చలపతిరావు - అన్నపూర్ణ
వడ్లమూడి రామమోహనరావు - మహిత
వడ్లమూడి చంద్రశేఖర్ - సుమలత

మనుమలు - మనుమరాండ్రు
డా॥ వడ్లమూడి అభినయ్ - డా॥ నిహారిక
పిన్నమనేని కోటేశ్వరరావు - చందన
వడ్లమూడి వేధాన్ష్ - సాన్వి
వడ్లమూడి సాయి సిరి
వడ్లమూడి సాయి వరుణవి
ముని మనుమడు: పిన్నమనేని భార్గవరామ్

కీ॥శే॥ వడ్లమూడి రాఘవమ్మ గారు
కీ॥శే॥ వడ్లమూడి వెంకటేశ్వరరావు గారి ధర్మపత్ని
మరణం: 07-12-2025

పెద్దకర్మ ది. 17-12-2025 బుధవారం, పద్మావతి కళ్యాణమండపం, గొల్లపూడి, NTR జిల్లా

(c) eenadu

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందనకు వందనం

★ పాతబస్తీ కేఆర్ మార్కెట్ పోస్టాఫీసు వద్ద చెత్త పేరుకు పోతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

? బంగారయ్య కొట్టు వీధిలో రాత్రుళ్లు మందుబాబులు గొడవలు పడుతున్నారు. **- శేషు, స్థానికుడు.** ✔ నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. **- చిన కొండలరావు, సీఐ, 2వ పట్టణ పోలీసు స్టేషన్.** ? బ్రాహ్మణ వీధిలో రంగుమారి దుర్వాసన కలిగిన నీరు సరఫరా అవుతున్నాయి. **- రాఘవేంద్ర, స్థానికుడు.** ✔ తగిన చర్యలు తీసుకుంటాం. **- రామకృష్ణ, మంచినీటి విభాగం, ఏఈ. – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

కార్పొరేట్ రంగంలో నాయకత్వ లక్షణాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : కార్పొరేట్ ప్రపంచంలో కీలకమైన నాయకత్వ శైలులను విద్యార్థి దశలోనే అలవర్చుకోవాలని ఆచార్యుడు ఎ.చంద్రమోహన్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో 'కార్పొరేట్ ప్రపంచంలో మేనేజర్ల పాత్ర' అంశంపై అతిథి ఉపన్యాసం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని డైరెక్టర్ జోజిరెడ్డి, ప్రిన్సిపల్ ఒ.మహేష్, ఎంబీఏ ఎం. విజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

ప్రజలకు సుపరిపాలన అందిస్తాం

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి, పక్కన తెదేపా, భాజపా జిల్లా అధ్యక్షులు నెట్టెం, అడ్డూరి శ్రీరాం తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: రాజకీయాలకు అతీతంగా రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సుజనాచౌదరి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు చిట్టినగర్‌లోని నగరాల సీతారామస్వామి మహాలక్ష్మి అమ్మవారి కల్యాణ మండపంలో మంగళవారం కూటమి నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ.. ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి వినతి పత్రాలు తీసుకోవడమే కాకుండా వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. 15 నెలలు నుంచి తమ కార్యాలయంలో ప్రజాఫిర్యాదులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. సుజనా మిత్ర కో-ఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రతి డివిజన్‌లో తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నామని చెప్పారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. అయినప్పటికీ ప్రజాదర్బార్‌లో 200లకు పైగా వినతులు వచ్చాయని అన్నారు. వచ్చిన ఫిర్యాదులతో జాబితా తయారు చేసి.. పరిష్కారం కాని వాటిని తన దృష్టికి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో తెదేపా, భాజపా జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురామ్, అడ్డూరి శ్రీరామ్, దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్‌మీరా, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, దుర్గగుడి పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, సుకాశి సరిత, పలువురు కార్పొరేటర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సుజనాచౌదరి అధికారులకు సూచించారు. కానూరులోని పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో విద్య, వైద్యం, అభివృద్ధికి సంబంధించిన ప్రగతిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. పీహెచ్‌సీల ఆధునికీకరణ, 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు ఏ స్థాయిలో ఉన్నాయని ఆరా తీశారు. ఈనెల 20న కలెక్టర్‌తో కలిసి మరోసారి సమీక్ష చేస్తామని.. ప్రణాళికల నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, డీఈ సుభాష్ చంద్రబోస్, నోడల్ ఆఫీసర్ మధు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురం 40వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి మంగళవారం శంకుస్థాపన చేశారు. డివిజన్‌లో రూ.52 లక్షలతో చేపట్టనున్న రహదారులు, కాలువల నిర్మాణ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నాయకులు అడ్డూరి శ్రీరాం, అబ్దుల్ ఖాదర్, పైలా సోమినాయుడు, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

పెజ్జోనిపేట, న్యూస్‌టుడే: స్థానిక నీతోడు మానసిక వికాస కేంద్రంలో వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు పలువురికి పరీక్షలు నిర్వహించిన అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వసంతకుమారి, హిమబిందు, గోపి, ముజాద్దీన్, వి.సునీత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ కోవెలకు నూతన శోభ

ఆన్‌లైన్ సేవలకు మార్గం సుగమం

దుర్గగుడి ఘాట్ మార్గంలో రంగులు వేసి..

భక్తుల కోసం సిద్ధంగా షెడ్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయమైన దుర్గగుడి రూపురేఖలు మారుతోంది. ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ఆలయ శోభను ఉట్టిపడేలా ప్రత్యేక రంగులను ఘాట్ రోడ్డుకు వేశారు. టెన్‌సైల్ షెడ్డును కూడా ఓం టర్నింగ్ వరకు పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఘాట్ రోడ్డు పక్కన గతంలో డంపింగ్ యార్డుగా మారింది. చెత్తను పూర్తిగా తొలగించారు. ప్రకాశం బ్యారేజీ, రైల్వే బ్రిడ్జి, కనకదుర్గ వైవంతెన పైనుంచి దుర్గమ్మ కోవెలను వీక్షించే వారికి ఆధ్యాత్మిక శోభ సంతరించేలా తీర్చిదిద్దుతున్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే వాహనాలను ఓం టర్నింగ్ ప్రారంభంలోనే ప్రొటోకాల్ వాహనాలను నియంత్రిస్తారు. ప్రొటోకాల్ ఉన్న వాహనాలను మాత్రమే డోనార్ సెల్ వరకు అనుమతిస్తారు. ప్రొటోకాల్ లేని వాహనాలను పార్కింగ్ స్థలానికి పంపించేందుకు చర్యలు తీసుకోవడం ద్వారా ఘాట్ రోడ్డు మార్గంలో రద్దీని నియంత్రించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ మెట్ల మార్గంలో వచ్చే భక్తులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుక వచ్చేందుకు దుర్గగుడి ఈవో శీనానాయక్ ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్డు మార్గంలో ప్రత్యేకంగా షెడ్‌ను ఏర్పాటు చేశారు. దర్శనం టికెట్లు, ఆర్జిత సేవలు, విరాళాలు ఆన్‌లైన్లో దేవస్థానానికి చెల్లించేందుకు వీలుగా స్కానర్లు, ఏటీఎం సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. ఆన్‌లైన్ విధానం తెలియని డోనర్లకు సహకారం అందించేందుకు ఈ కౌంటర్లలో విషయ పరిజ్ఞానం కలిగిన సిబ్బందిని నియమించనున్నారు.

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి అగ్రగామిగా నిలిచేందుకు దుర్గమ్మ ఆశీస్సులు ఉన్నాయని ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆయన ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం సూపరింటెండెంట్ జగదీశ్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సంఘం నాయకులు వేమూరి ప్రసాద్, బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ జగదీశ్

దుర్గమ్మ సేవలో నైనా గంగూలీ

దుర్గమ్మను బాలీవుడ్ కథానాయిక నైనా గంగూలీ మంగళవారం దర్శించుకున్నారు. నగరంలో వ్యక్తిగత కార్యక్రమానికి హాజరైన ఆమె అమ్మవారి దర్శనానికి వచ్చినట్లు ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అధ్యక్షుడు చైతన్య తెలిపారు.

భవానీ దీక్షల విరమణ విజయవంతం

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను ఎమ్మెల్యే సుజనాచౌదరి మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. భవానీ దీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు పాలకమండలి, దేవస్థానం అధికారులను అభినందించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మాధురి లావణ్య

విద్యాధరపురం, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని 45వ డివిజన్ కార్పొరేటర్ మాధురి లావణ్య తెలిపారు. కబేళా సెంటరు సమీపంలో సచివాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్‌లోని 41 మంది పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించి మహిళలకు చీరలు, పురుషులకు చొక్కా, ప్యాంట్ పాటు ఐదు కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మాధురి లావణ్య మాట్లాడుతూ.. లక్షల మంది భక్తులు వచ్చినప్పటికీ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా నగరంగా పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది పాత్ర కీలకం అన్నారు. కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు మైలవరపు కృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, మేస్త్రి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణ కేంద్రాల్లో తనిఖీలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లాలోని నిర్మల శిశు భవన్, మాంగో హోమ్, బేతని హోమ్, డీ నివాస్ బాల సంరక్షణ కేంద్రాల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ మంగళవారం తనిఖీలు చేసింది. కృష్ణలంక నిర్మల శిశుభవన్‌ను సందర్శించి అందులో ఉన్న బాలలకు అందించే వైద్యం, ఆహారం, ఆరోగ్య పరిస్థితిని జేసీ ఆరా తీశారు. ప్రతిరోజు ఆహారాలు, కూరగాయలు, ప్రొటీన్ కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. వంటగది, సరుకుల నిల్వ గది, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కేంద్రాల్లో బాలలు ఆడుకునేందుకు అవసరమైన స్థలం ఉండాలని చెప్పారు. బాలలతో మాట్లాడి కేంద్రాలు అందిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీసీపీవో ఎ.రాజేశ్వరరావు, వి.ఉన్నమణి, డాక్టర్ మీనా, సురేష్ కుమార్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రైల్వే ఎంప్లాయీస్ జనరల్ కౌన్సిల్ సమావేశం నేడు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడలో బుధవారం నిర్వహించనున్న దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ 114వ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు మంగళవారం రాత్రి విచ్చేసిన ఎన్ఎఫ్ఐఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్యకు ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు స్వాగతం పలికారు. పార్శిల్ కార్యాలయం నుంచి ఆఫీసర్స్ రెస్ట్ హౌస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాఘవేంద్ర, ఆమంచి వెంకటేశ్వరరావు, యడ్ల నాగేంద్రబాబు, అల్లంశెట్టి రమేశ్, డేగల శ్రీనివాస్, కొయ్య రమణారెడ్డి, ఎం.ఎస్.రావు, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ- వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదేశాలతో నగరంలో ఈ- వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ప్రధాన విభాగాల అధికారులతో ఆయన మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ- వేస్టు సేకరణ కేంద్రాలను నగరంలోని 64 డివిజన్లలో కచ్చితంగా అందుబాటులోకి తెచ్చేందుకు బాధ్యులైన అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ- వేస్టు కేంద్రాలపై నగర ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించాలని, అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ కేంద్రాల్లో అందించాలని సూచించారు. అందు కోసం నగరంలో అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మరోవైపు ఈ- వ్యర్థాల సేకరణకు నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ- వేస్టు సేకరణకు వీలుగా తగిన కార్యాచరణ రూపొందించి త్వరగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్నకుమార్, పి.సత్యకుమారి, అన్నపూర్ణ, బాబూ శ్రీనివాస్, గోపాలకృష్ణ నాయక్, బి.సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతక విజేతకు అభినందనలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి బొద్దు కార్తీక్ జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో సత్తాచాటి కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ మండే వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో కార్తీక్ వ్యక్తిగత విభాగంలో తృతీయ స్థానంలో నిలిచాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సిద్ధార్థ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో తమ విద్యార్థి రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం తమ కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. కార్యక్రమంలో కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, కళాశాల పాలకవర్గం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు క్రీడాకారుడిని అభినందించారు.

ప్రారంభించారు.. నీటి సరఫరా మరిచారు

చిట్టినగర్, న్యూస్‌టుడే

కొత్తగా నిర్మించిన రిజర్వాయరు

భీమనవారిపేట కొండ ప్రాంతంలో నిర్మించిన తాగునీటి రిజర్వాయరు ప్రారంభించినా సరఫరాకు నోచుకోని పరిస్థితి. 46వ డివిజన్‌లో యానాదుల బజారులో సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించారు. 2025 అక్టోబరులో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి చేతుల మీదుగా ప్రారంభించారు. కానీ నేటికీ దాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురాలేదు. ఈ నేపథ్యంలో నీటి కోసం ఇబ్బంది పడుతున్నామంటూ ఆ ప్రాంతవాసులు తమ అభిప్రాయాలను 'న్యూస్‌టుడే'తో ఇలా పంచుకున్నారు.

వారంలో అందుబాటులోకి..: రిజర్వాయరు వద్ద వాల్వ్ వేయలేదు. ప్రస్తుతం ఆ పనులు జరుగుతున్నాయి. వారం రోజుల్లో దాని నుంచి నీటి సరఫరా చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **- మార్క్, ఏఈ**

సక్రమంగా రావు

కొత్తగా నిర్మించిన రిజర్వాయరు నుంచి నీరు సరఫరా చేయడం లేదు. పంపింగ్ బూస్టర్ నుంచి నీరు సక్రమంగా రావడం లేదు. ఈ క్రమంలో రిజర్వాయరు నుంచి సరఫరా చేస్తే పుష్కలంగా నీరు అందుతుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో సరఫరా చేయడానికి అవకాశం ఉంటుంది. దీనిపై పాలకులు, అధికారులు చొరవ చూపాలి. **- రజనీకుమార్, భీమనవారిపేట**

పది తర్వాతే విడుదల

మాకు ఉదయం 10 గంటల తర్వాతే నీరు సరఫరా చేస్తున్నారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న వారు పనులకు, డ్యూటీలకు వెళ్లడంతో నీరు పట్టుకోలేక ఇబ్బంది పడుతున్నాం. దీంతో రక్షిత నీరంతా కాలువల్లోకి వృథాగా పోతుంది. అదే ఉదయం పూట సరఫరా చేస్తే పట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. **- రాధాకుమారి, లంబాడీపేట**

ఎవరూ పట్టించుకోకపోతే ఎలా..

మరమ్మతుల కోసం రోడ్డు పగలగొట్టిన శిథిలాలు, ఇతర వ్యర్థాలు భీమనవారిపేట, బంగారయ్య వారివీధి అడ్డరోడ్డులో పడేశారు. రోడ్డుపై పడేసిన వ్యర్థాలను తొలగించడంలో ఎవరు పట్టించుకోకపోతే ఎలా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నెలలు గడుస్తున్నా తొలగించకుండా వదిలేశారు. దీంతో వాహన చోదకులకు, ఇతర వాహనాలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు తక్షణమే వ్యర్థాలను తొలగించాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ఆరోగ్యమే నిజమైన సంపద

మాట్లాడుతున్న ప్రకృతి వైద్య నిపుణుడు రామచంద్రరావు, వేదికపై మల్లికార్జునరావు, లీలాకుమారి తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆరోగ్యమే నిజమైన సంపద, ప్రకృతి వైద్యంపై అవగాహనతో జీవితాంతం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని ప్రకృతి వైద్య నిపుణుడు కె.వి.రామచంద్రరావు పేర్కొన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, వన్ ఎర్త్-వన్ లైఫ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం 'ప్రకృతి వైద్యం'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒత్తిడి, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. చక్కటి ఆహారం, స్వచ్ఛమైన నీరు, మంచి గాలి, వ్యాయామం, యోగా, ధ్యానం, తగిన విశ్రాంతి వంటి సహజ అంశాల వల్ల ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని చెప్పారు. వన్ ఎర్త్- వన్ లైఫ్ వ్యవస్థాపకురాలు లీలాకుమారి మాట్లాడుతూ.. ఆరోగ్య పరిరక్షణ మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు మాట్లాడుతూ.. ప్రకృతి వైద్యం అతి తక్కువ ఖర్చుతో చక్కటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్.రమేష్, అధ్యాపకులు శాంతిబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బస్ స్టేషన్‌లో పార్సిల్ మర్చిపోయిన ప్రయాణికురాలు..

పంచుకున్న సిబ్బంది.. పోలీసుల జోక్యంతో నగదు చెల్లింపు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: పండిట్ నెహ్రూ బస్ స్టేషన్(పీఎన్‌బీఎస్)లో ప్రయాణికురాలు మర్చిపోయిన పార్సిళ్లను ఆర్టీసీ సిబ్బంది పంచుకున్నారు. ఈ విషయం పోలీస్ స్టేషన్‌కు చేరడంతో బాధిత ప్రయాణికురాలికి నగదు చెల్లించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆర్టీసీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గుడివాడకు చెందిన ప్రయాణికురాలు వారం రోజుల కిందట పీఎన్‌బీఎస్ నుంచి గుడివాడ వెళ్లే క్రమంలో తన వద్ద ఉన్న 6 పార్శిళ్లను ప్లాట్‌ఫాం వద్దే మర్చిపోయారు. వాటి విలువ సుమారు రూ.18 వేల వరకు ఉంటుందన్నారు. ఇంటికి వెళ్లిన తర్వాత వాటిని మర్చిపోయినట్లు గుర్తించి భర్తతో బస్ స్టేషన్‌కు చేరుకుని అవుట్ పోస్ట్ పోలీసులను సంప్రదించారు. అక్కడి సిబ్బంది కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పడంతో పోలీసులు సీసీ ఫుటేజీలు పరిశీలించి పారిశుద్ధ్య సిబ్బంది పార్శిళ్లను తీసుకెళ్లడం గుర్తించారు. వారిని స్టేషన్‌కు పిలిపించి విచారించగా.. తీసుకున్నట్లు పారిశుద్ధ్య సిబ్బంది ఒప్పుకొన్నారు. పోలీసుల సమక్షంలో పూర్తి నగదు చెల్లించడంతో వివాదం సద్దుమణిగింది.

20 నుంచి ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్ఆర్టీసీ కొరియర్ అండ్ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై దానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు 84 ప్రధాన పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధి వరకు పార్సిళ్లను డోర్ డెలివరీ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించాలి

స్టేడియంలో పునర్నిర్మాణ పనుల గురించి శాప్ ఛైర్మన్ రవినాయుడుకు వివరిస్తున్న అధికారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక సీహెచ్ఆర్‌కేఎంసీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22 నుంచి నిర్వహించే 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు నిర్వాహకులకు సూచించారు. స్టేడియంలో మౌలిక వసతుల పునర్నిర్మాణ పనుల పురోగతి, ఏర్పాట్లను మంగళవారం శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత రాష్ట్రంలో జాతీయ స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తుండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అసౌకర్యం కలగకుండా వసతి, భోజన, వైద్య సేవలు, తదితర అన్ని సౌకర్యాలు కల్పించాలని అసోసియేషన్ సభ్యులకు, అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర ప్రతిష్ఠను దేశవ్యాప్తంగా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఎండీ ఎస్.భరణి మాట్లాడుతూ నగరంలో జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం నగర షట్లర్లకు మంచి సదవకాశమన్నారు. యువత దీన్ని తిలకించి స్ఫూర్తి పొందాలని సూచించారు. తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పోలినేని అంకమ్మ చౌదరి, వీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, శాప్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి

వాహనచోదకులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

భవానీపురం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించి ప్రయాణం చేయాలని వన్ ట్రాఫిక్ సీఐ సురేష్ పేర్కొన్నారు. మంగళవారం భవానీపురం జాతీయ రహదారి వెంట శిరస్త్రాణం ధరించకుండా వెళ్లే వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సురేష్ మాట్లాడుతూ.. అజాగ్రత్తగా వాహనచోదకులు వెళ్లడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా శిరస్త్రాణం ధరించకుండా వెళ్లే వారే మరణిస్తున్నారని వెల్లడించారు. ఎస్సైలు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక వికాసం

ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులతో మల్లికార్జునరావు, విజయ ప్రకాష్, విజయశ్రీగుప్తా తదితరులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: విద్యతోనే సామాజిక వికాసం సాధ్యమని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు మల్లికార్జునరావు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో గోల్లస్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభ చూపిన విద్యార్థులకు 'ప్రతిభా పురస్కారం' పేరుతో ఉపకార వేతనాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఆర్థిక సమస్యల కారణంగా విద్యకు దూరం కాకూడదన్నారు. ట్రస్టు ద్వారా ఉపకార వేతనాలు అందించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులారిటీ అండ్ మానటరింగ్ కమిషన్ వైస్ ఛైర్మన్ పి.విజయప్రకాష్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నతికి ట్రస్టులు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ జి.విజయశ్రీగుప్తా, కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, అధ్యాపకులు హనుమంతరావు, దుర్గాప్రసాద్, ట్రస్టు సభ్యులు సురేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

అఖండ-2: అలంకార్, శైలజ, జీ-3(రాజ్-యువరాజ్), మిరాజ్, జయరామ్, ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), అప్సర, స్వర్ణాకాంప్లెక్స్ (గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్ (గుణదల), సౌమ్య (వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్ (బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్ (పటమట), పవర్ వన్ మాల్ (కానూరు). **మోగ్లీ:** స్వర్ణకాంప్లెక్స్(గవర్నరుపేట), సాయిరామ్, రాజ్‌కుమారి (వన్‌టౌన్). **డ్రైవ్:** స్వర్ణా కాంప్లెక్స్(గవర్నర్‌పేట), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), లైలా మాల్, వీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్ (క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు). **ఎవడి సినిమాకి వాడే హీరో:** నవరంగ్ (గవర్నరుపేట)
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

కెనాల్ రోడ్డులో ఆక్రమణల తొలగింపు

పర్యవేక్షిస్తున్న వన్ ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ కెనాల్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న ఆక్రమణలను ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు, డీసీపీ షిరీన్‌బేగం ఆదేశాల మేరకు వన్ ట్రాఫిక్ పోలీసులు మంగళవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తొలగించారు. కెనాల్ రోడ్డు, భావన్నారాయణ వీధి, రథం సెంటరు, వినాయకుడి గుడి, కాళేశ్వరరావు మార్కెట్ సెంటరులో రోడ్డును ఆక్రమించి వాహనచోదకులు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న దుకాణదారులకు వన్ ట్రాఫిక్ సీఐ ఉమామహేశ్వరరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. నిబంధనలు పాటించని దుకాణదారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సరకును రోడ్డు మీద ఉంచితే జరిమానాతోపాటు కేసులు తప్పవని వివరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్ఎస్సై శ్రీధర్, ఎస్సై ఓంకార్, వన్‌టౌన్ ఏఎస్సై శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫైనల్‌కు నలంద, పీబీ సిద్ధార్థ జట్లు

విజయవాడ క్రీడలు: ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో భాగంగా మంగళవారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో నలంద డిగ్రీ కళాశాల, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్లు ప్రత్యర్థి జట్లపై విజయం సాధించి ఫైనల్‌లో ప్రవేశించాయి. పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టు ఎనిమిది వికెట్ల తేడాతో కేబీఎన్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన కేబీఎన్ జట్టు 14.3 ఓవర్లలో 61 పరుగులకే ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ ఏక్తాన్ సింగ్ పది పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు కూల్చాడు. బదులుగా 62 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పీబీ సిద్ధార్థ జట్టు ఆరు ఓవర్లలో రెండు వికెట్లను కోల్పోయి విజయం సాధించింది.

దేవదాయ ధర్మాదాయ శాఖ

టెండర్-కమ్-బహిరంగ లీజు వేలం ప్రకటన

విజయవాడ 1 టౌన్ సామారంగం చౌక్‌లో వేంచేసియున్న **శ్రీ చల్లంరాజు వెంకట శేషయ్య ధర్మ సత్రము** సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు గల ఈ దిగువ షెడ్యూలు దాఖలా **షాప్ నెం 1కి ది: 27-12-2025 ఉదయం గం 11.00 ని.లకు** దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సత్రము ఆవరణలో **లీజు** హక్కులకు టెండర్-కమ్-బహిరంగ వేలంపాట జరుపబడును.

షెడ్యూలు

వ. నెం.	డోర్ నెం.	విస్తీర్ణము చ.అ.	ప్రథమ ధరావత్తు	లైసెన్సు కాలపరిమితి
01	11-31-14	127 చ.అ.	రూ:50,000/-	స్వాధీన పరచిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలపరిమితికి

మిగిలిన పాట షరతులు ఆఫీస్ పని వేళలందు గాని, **9848967773**కి సంప్రదించి తెలుసుకొనగలరు.
తేది. 16-12-2025 **కార్యనిర్వహణాధికారి**

విజయవాడ మధ్య

సర్వే.. పటాల రూపకల్పనపై దృష్టి

మ్యాప్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, పక్కనే డైరెక్టర్ పరిడా

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కచ్చితమైన పటాల(మ్యాపుల) తయారీకి, సర్వేకు జియోడెటిక్ అసెట్ రిజిస్టర్ ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఈ మ్యాపులను భారతీయ సర్వే విభాగ తెలుగు రాష్ట్రాల డైరెక్టర్ బి.సి.పరిడాతో కలిసి నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ అసెట్ రిజిస్టరులో గ్రేట్ ట్రిగ్నో మెట్రికల్ సర్వే స్టేషన్లు(జీటీఎస్), గ్రౌండ్ కంట్రోల్ పాయింట్లు (జీసీపీ), స్టాండర్డ్ బెంచ్ మార్క్స్(ఎస్‌బీఎం), గ్రావిటీ రిఫరెన్స్ స్టేషన్లు, మ్యాగ్నెటిక్ రిపీట్ స్టేషన్లు, టైడల్ అబ్జర్వేటరీస్ వంటి ఆరు అసెట్‌లు ఉన్నట్లు వివరించారు. వీటి ద్వారా సర్వే, మ్యాపుల రూపకల్పన మెరుగ్గా చేయవచ్చని పేర్కొన్నారు. భారతీయ సర్వే తొలిసారిగా తెలుగులో రూపొందించిన రాష్ట్ర పటాన్ని డైరెక్టర్ పరిడా, కలెక్టర్‌కు అందజేశారు.

అంబేడ్కర్ స్టడీసర్కిళ్ల ద్వారా ఉచిత శిక్షణ

మాట్లాడుతున్న మంత్రి శ్రీబాల వీరాంజనేయస్వామి

అరండల్‌పేట(సీతారాంపురం), న్యూస్‌టుడే: ఐఏఎస్ కావాలన్న పేద విద్యార్థుల కల సాకారం చేసేందుకే అంబేడ్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నగరంలోని అంబేడ్కర్ స్టడీసర్కిల్‌లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్‌తో పాటు భోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నామన్నారు. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. విశాఖ కేంద్రంగా రాష్ట్రంలోని అభ్యర్థులందరికీ సివిల్స్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. అంబేడ్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్, సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ బి.లావణ్యవేణి, సదా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ఈ- వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాలతో నగరంలో ఈ-వేస్టు సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ప్రధాన విభాగాల అధికారులతో ఆయన మంగళవారం ప్రత్యేకంగా సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ- వేస్టు సేకరణ కేంద్రాలను నగరంలోని 64 డివిజన్లలో కచ్చితంగా అందుబాటులోకి తెచ్చేందుకు బాధ్యులైన అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ- వేస్టు కేంద్రాలపై నగర ప్రజలకు విస్తృతమైన అవగాహన కలిగించాలని, అందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగర ప్రజలు తమ ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఈ కేంద్రాల్లో అందించాలని సూచించారు. అందు కోసం నగరంలో అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మరోవైపు ఈ- వ్యర్థాల సేకరణకు నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ- వేస్టు సేకరణకు వీలుగా తగిన కార్యాచరణ రూపొందించి త్వరగా అందుబాటులోకి తేవాలని తెలిపారు. సమావేశంలో అధికారులు డి.చంద్రశేఖర్, కె.అర్జునరావు, కె.సంజయ్ రత్న కుమార్, పి.సత్యకుమారి, అన్నపూర్ణ, బాబూ శ్రీనివాస్, గోపాలకృష్ణ నాయక్, బి.సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ధర వరలు

వంకాయలు 20/28, టమాటా-44, బెండ-46, పచ్చిమిర్చి-42, కాకర-46, బీర-44/50, కాలీఫ్లవర్-22/25, క్యాబేజీ-24, క్యారెట్-50, దొండ-42, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-28, గోరుచిక్కుళ్లు-48, దోస-34, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-26, అల్లం-80, మునగ-20/18, ఆకు కూరలు (కట్ట)-3, కంద-40, బీట్ రూట్-38, కీరదోస-46, బీన్స్-98/90, క్యాప్సికమ్-66, చింతకాయలు-60, నిమ్మ (డజను)-20/18, కొత్తిమీర-8/15, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 **(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (కిలో రూ.ల్లో) వర్తిస్తాయి.** **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

కనుల ముందు.. నృత్య విందు..!

వివిధ పాత్రల్లో ఒదిగిపోతున్న యువతులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే

నగరానికి చెందిన పలువురు యువత.. సంప్రదాయ కళలపై ఆసక్తి చూపుతోంది. కూచిపూడి నృత్యాంశాల్లో కోర్సు చేసి.. పట్టు సాధించారు. దేశంలోని వివిధ నగరాల్లోని వేదికలపై చక్కని ప్రదర్శనలు చేసి.. అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. సాధన ద్వారా తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకుంటున్నారు.

ఆరో తరగతి నుంచే సాధన

మధురానగర్‌కు చెందిన వేగేసిన అనిల్ కుమార్, ధనలక్ష్మి దంపతులు వ్యాపారాలు చేస్తుంటారు. వీరి కుమార్తె **తేజస్వి** ఆంధ్రా లయోలా కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నారు. కూచిపూడిపై మక్కువతో 6వ తరగతి నుంచే సాధన చేస్తున్నారు. ఘంటసాల కళాశాలలో కూచిపూడి సర్టిఫికెట్ పూర్తి చేశారు. పలు నగరాల్లో 150కు పైగా ప్రదర్శనలు చేశారు. శివుడు, కృష్ణుడు, నారదుడు, సూర్పనక, తాతకి, నాగరాజు, సోదమ్మ పాత్రల్లో ఒదిగిపోయారు. విజయవాడ ఘంటసాల కళాశాలలో ఐసీఎండీఏ సంస్థ ఆధ్వర్యంలో పది సంస్థలు సంయుక్తంగా 2022లో నిర్వహించిన కూచిపూడి గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో 10 ప్రపంచ రికార్డులు కైవసం చేసుకున్నారు. 2023లో జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్‌లో.. జానపద నృత్య పోటీలో మొదటి స్థానంలో నిలిచారు. 2024లో డెస్టినెక్స్ గ్లోబల్ సర్వీస్ నుంచి నాటకీమణి పురస్కారం అందుకున్నారు. ఆంధ్రా లయోలా కళాశాలలో స్ఫూర్తి 2024లో క్లాసికల్, ఫోక్ డాన్స్‌లలో ప్రథమ బహుమతులు గెలుపొందారు. మరుగున పడుతున్న కళలను.. యువతరానికి అందించే లక్ష్యంతో కృషి చేస్తానని తేజస్వి చెబుతున్నారు.

కూచిపూడి అంటే ఎంతో ఇష్టం

విజయవాడ సీతారాంపురానికి చెందిన బట్టు కిరణ్ కుమార్, నాగలక్ష్మి దంపతుల కుమార్తె **తన్మై కిరణ్..** అమరావతిలో బీటెక్ (కంప్యూటర్స్) తృతీయ సంవత్సరం చదువుతున్నారు. కూచిపూడి నృత్యం అంటే ఎంతో ఇష్టం. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో గత 11 ఏళ్లుగా భాగవతుల సౌమ్య వద్ద శిష్యరికం చేస్తున్నారు. ఘంటసాల నృత్య కళాశాలలో కూచిపూడి సర్టిఫికెట్‌ను డిస్టింక్షన్‌లో సాధించారు. గత 5 ఏళ్లుగా భరత నాట్యం అభ్యసిస్తున్నారు. కూచిపూడి, భరతనాట్యంలో మెలకువలు నేర్చుకుంటూ.. అనేక నగరాల్లో 300లకు పైగా ప్రదర్శనలు చేశారు. సరస్వతి, రాధ, కృష్ణుడి పాత్రల్లో కూచిపూడి నృత్యరూపకంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విజయవాడ ఘంటసాల కళాశాలలో ఐసీఎండీఏ సంస్థ ఆధ్వర్యంలో పది సంస్థలు సంయుక్తంగా 2022లో నిర్వహించిన కూచిపూడి గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. పది రికార్డులు గెలుచుకున్నారు. ఈ ఏడాది నృత్య ఆర్ట్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో నాట్య మయూరి పురస్కారం అందుకున్నారు. సంస్కృతి, కళలు జీవితంలో క్రియాశీల పాత్రలు పోషిస్తాయి. మన నడవడిక, అలవాట్లు సన్మార్గంలో ఉండాలంటే.. అవి ఎంతో అవసరమని తన్మై కిరణ్ అంటున్నారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు

మాట్లాడుతున్న మంత్రి మనోహర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాన్ని మంగళవారం ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధ్యక్షత వహించిన మనోహర్ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ, పట్టిసీమ, తాడిపూడి తదితర ఎత్తిపోతల పథకాల నుంచి సాగు, తాగునీటి సరఫరాకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కృష్ణా జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ విజయవాడలో బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిందని, దీనికి కారణం ఒక టన్నెల్ మాత్రమే ఉండటం కారణమన్నారు. రెండో టన్నెల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జనవరి చివరి వారం నుంచి పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఆ సమయంలో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మొదటి టన్నెల్ నుంచి తాత్కాలికంగా కాలువ నిర్మించి నీటిని సరఫరా చేస్తామన్నారు. ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎమ్మెల్సీ గోపిమూర్తి, ఎమ్మెల్యేలు ధర్మరాజు, ప్రభాకర్, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తదితర అధికారులు పాల్గొన్నారు.

జీవో 36 అమలుకు డిమాండ్

ధర్నా చేస్తున్న ఐకాస నాయకులు, ఉద్యోగులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: జీవో నంబరు 36 వెంటనే అమలు పర్చి ఉద్యోగులందరికీ ప్రొసీడింగ్స్ ఇచ్చి డీఎల్‌ఎస్‌ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురామ్ కోరారు. మంగళవారం ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు 2019, 2024 పెండింగ్‌లో ఉన్న వేతన సవరణలు చేయాలని, అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలని, చట్టప్రకారం గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని, సహకార సంఘాల్లో పనిచేసే ఉద్యోగులందరికీ పదవీ విరమణ వయసు 62 ఏళ్లు అమలుపర్చాలని కోరారు. 2019 తరువాత సంఘాల్లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐకాస నాయకులు సీహెచ్ నరసింహారావు, హరికృష్ణ, అంకమరావు, రవికుమార్, అజయ్ కుమార్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతులు కారణంగా సూర్యారావుపేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 8 నుంచి 10.30 గంటల వరకు డోర్నకల్ రోడ్డు, కాళేశ్వరరావు రోడ్డు, మాదిరెడ్డివారివీధి, వెంకటరత్నం వీధి, తాడేపల్లి వారి, పీసపాటివారి, నరసింహారావునాయుడు వీధుల్లో కొంతభాగం, గోవిందరాజులునాయుడు వీధిలో కొంతభాగం, పొగాకు బ్యారెన్ వీధి, డాక్టర్ ఎన్.సుబ్బారావు, దాసరివారి, సూర్యనారాయణ, వేమూరివారి, జడగంవారి వీధుల్లో విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు. గవర్నర్‌పేట సెక్షన్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు కస్పావారి వీధి, హెల్ప్ ఆసుపత్రి రోడ్డు, మద్దులపల్లి వారి వీధి, పాలపర్తివారివీధి, బీసెంట్‌రోడ్డు, దున్నా వారి వీధి, గోపాలరెడ్డిరోడ్డు, పెద్దిభొట్ల వారి వీధి, కాంగ్రెస్ ఆఫీస్ రోడ్డు(నవరంగ్ థియేటర్ ప్రాంతం) తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు అనుసరణీయమని మంత్రి ఫరూక్ అన్నారు. మంగళవారం కందుకూరి కల్యాణ మండపంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కోశారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన బాటలో పయనించాలని, ఎదుటి వారిపై ప్రేమ, కరుణ చూపాలన్నారు. గత 37 ఏళ్లుగా బిషప్ థామస్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం మంత్రి ఫరూక్ పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఆనంద్ పాల్, షీబా థామస్, స్వామిదాస్, క్రిస్టోఫర్, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల టీటీ పోటీల్లో ప్రతిభ

ట్రోఫీలతో డాక్టర్ అరుణ సురేంద్ర

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 14వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి వైద్యుల టేబుల్ టెన్నిస్ పోటీల్లో నగరంలోని 23వ డివిజన్ సూర్యారావుపేటకు చెందిన డాక్టర్ అరుణసురేంద్ర(66) రెండు ట్రోఫీలు కైవసం చేసుకున్నారు. బిలో-40, 40+ కేటగిరీల్లో నిర్వహించిన ఈ పోటీలో అరుణసురేంద్ర 40+ సింగిల్స్‌లో ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకోవడంతో పాటు డబుల్స్‌లోనూ తృతీయ బహుమతి సొంతం చేసుకున్నారు. వైద్యురాలిని నగరంలోని పలువురు వైద్యులు, టీటీ క్రీడాకారులు అభినందించారు.

20 నుంచి ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలు

విజయవాడ బస్ స్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్ఆర్టీసీ కొరియర్ అండ్ కార్గో డోర్ డెలివరీ మాసోత్సవాలు ఈనెల 20వ తేదీ నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి ఎం.వై దానం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు 84 ప్రధాన పట్టణాల్లో 10 కిలోమీటర్ల పరిధి వరకు పార్సిళ్లను డోర్ డెలివరీ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు.

యువకుడి ఆత్మహత్య

మధురానగర్, న్యూస్‌టుడే: భార్యతో విభేదాల కారణంగా మనస్తాపానికి గురైన పెనుమూడి అనిల్‌కుమార్(30) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి జరిగింది. బాపట్లకు చెందిన అనిల్‌కుమార్ న్యూఆర్‌ఆర్‌పేటకు చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. వీరికి 2 నెలల బాబు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్యను సోమవారం రాత్రి పుట్టింటికి పంపి న్యూఆర్‌ఆర్‌పేటలోని తన ఇంట్లో ఉరేసుకున్నాడు. మంగళవారం ఉదయం ఇతనిని చూసిన తల్లి నాంచారమ్మ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులో పర్సు చోరీ

13 కాసుల బంగారు గొలుసు మాయం

మధురానగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులో విజయవాడకు వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు రూ.2.08 లక్షలు విలువైన 13 కాసుల బంగారు గొలుసున్న పర్సు చోరీ చేశారు. దీనిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సోమవారం రాత్రి కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విజయశ్రీ కూకట్‌పల్లిలోని సోదరి ఇంటికి వెళ్లారు. ఈ నెల 14న రాత్రి 9.30 గంటలకు కూకట్‌పల్లి ఆర్టీసీ బస్ స్టాండ్‌లో అమరావతి బస్సు ఎక్కారు. ఆమె తన బ్యాగును తన సీటు పైన ఉన్న లగేజీ ర్యాక్‌లో ఉంచారు. 13 కాసుల బంగారు గొలుసును చిన్నపర్సులో ఉంచి బ్యాగులో పెట్టారు. 15న ఉదయం 4 గంటలకు లోటస్ ల్యాండ్ మార్క్‌లోని తన ఇంటికి వచ్చారు. బ్యాగు తీసి చూడగా దానిలో పర్సు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎల్‌ఈడీ ఉపకరణాల చోరీ

మధురానగర్, న్యూస్‌టుడే: చుట్టుగుంట కాకానినగర్‌లో ఉండే మహ్మద్ రియాజ్ అలీ అనే యువకుడి దుకాణంలో దొంగలు పడి ఎల్‌ఈడీ లైట్లకు చెందిన ఉపకరణాలను చోరీ చేసినట్లు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఈవెంట్లు నిర్వహించే రియాజ్ అలీ దేవీనగర్ 7వ లైనులో ఒక దుకాణం అద్దెకు తీసుకుని దానికి ఈవెంట్లకు సంబంధించిన ఉపకరణాలను ఉంచారు. 15వ తేదీ సాయంత్రం దుకాణం వద్దకు రాగా తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దుకాణంలో ఉండాల్సిన ఎల్‌ఈడీ వస్తువులు కనిపించడం లేదు. అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని యువకుడికి గాయాలు

మధురానగర్, న్యూస్‌టుడే: వాంబే కాలనీ ఎక్సెల్ ప్లాంట్ అపార్ట్‌మెంట్లలో నివాసం ఉండే చిన్నబాబు(30) అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రాంగ్‌రూట్లో వచ్చిన ద్విచక్ర వాహనం వేగంగా ఢీకొంది. మంగళవారం జరిగిన ఈ సంఘటనలో చిన్నబాబు కంటి వద్ద, ఛాతీపైన గాయాలయ్యాయి. చిన్నబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

గుత్తేదారు నిర్లక్ష్యం..

అస్తవ్యస్త పనులతో ప్రజల అవస్థలు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే:

గవర్నర్‌పేటలో ఇంటింటికీ గ్యాస్ సరఫరా చేసేందుకు ఓ సంస్థ వారు పైపులైను నిర్మాణం చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు తవ్వకుండా భూమిలోపలే పైపు వేసేందుకు అధునాతన యంత్రాలను ఉపయోగించారు. భూమిలోకి డ్రిల్లింగ్ పైపు పంపి తవ్వకం చేపట్టారు. ఆ తరువాత దానిలోకి గ్యాస్‌పైపు ఏర్పాటు చేశారు. గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా పైపులైను నిర్మాణ పనులు ఆగిపోగా.. డ్రిల్లింగ్ యంత్రం నెలల తరబడి రోడ్డు పైనే వదిలేశారు. మరోవైపు భారీ సైజులో ఉన్న పైపులను రోడ్డు మీదనే వదిలేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అడ్డగోలుగా యంత్రంతో భూమి లోపల తవ్వేడం వల్ల ప్రకాశం రోడ్డులో భూగర్భ డ్రైనేజీ పైపులైను ధ్వంసమైంది. దీంతో మురుగునీరు రోడ్డును ముంచెత్తి తటాకాన్ని సృష్టించింది. దీంతో కోదండరామిరెడ్డి రోడ్డుపైకి మురుగు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ప్రకాశం రోడ్డులో రోజూ 20 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి.

రోడ్డు పక్కన వదిలేసిన పైపులు

★ **అనుమతులు రద్దు చేసినా..:** ఈ పనుల్లో నిర్లక్ష్యంగా ఉన్న గుత్తేదారుకు పనులు చేసేందుకు అనుమతులను నగరపాలకసంస్థ అధికారులు రద్దు చేశారు. అయినా నెలల తరబడి యంత్ర సామగ్రిని రోడ్డు పైనే వదిలేశారు. ప్రకాశం రోడ్డులో ఇటీవల భూగర్భ డ్రైనేజీ పైపులైను ధ్వంసం కాగా దానిని బాగుచేయించి ఇవ్వాల్సిన గుత్తేదారు ఇవ్వకుండా వదిలేశారు. దీంతో సదరు భవన యజమానే సొంత ఖర్చులతో పగిలిపోయిన పైపులైన్‌ను బాగు చేయించుకున్నారు.

నోటీసులు ఇచ్చాం: భవానీ, నగరపాలకసంస్థ ఏఈ

రోడ్డు మీద నిర్మాణ సామగ్రి తొలగించమని గుత్తేదారుకు నోటీసులు ఇచ్చాం. పాత పనులు పూర్తి చేయకుండా కొత్తగా ఏ పనులూ ప్రారంభించవద్దని స్పష్టం చేశారు. పాతవన్నీ క్లియర్ చేసిన తరువాతే కొత్తగా తవ్వేందుకు అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

'రైల్వే జోన్ గెజిట్ విడుదలలో జాప్యం తగదు'

రైల్వే మంత్రికి రాసిన లేఖ ప్రతులు చూపుతున్న బాబ్జీ, గాంధీ, రవితేజ, సతీష్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: విశాఖపట్నం కేంద్రంగా ఏర్పడ్డ దక్షిణ కోస్తా(సౌత్ కోస్ట్) రైల్వే జోన్‌కి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి 11 నెలలు పూర్తి కావస్తున్నా నేటికీ కేంద్ర రైల్వే శాఖ గెజిట్ విడుదల చేయకపోవడంతో ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోతోందని ఏపీ లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ అన్నారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు రాసిన లేఖ విడుదల చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2025 జూన్ 5న జోన్ జీఎంగా సందీప్ మాథుర్‌ని నియమించారని, వీఎంఆర్డీఏ నిర్మించిన భవనంలో 6, 7, అంతస్తులను సిద్ధం చేశారని అయినా ఇప్పటికీ రైల్వే జోన్ గెజిట్ విడుదల చేయలేదని తెలిపారు. ఇలాగైతే ఉద్యోగుల సర్దుబాటు, జోన్ హద్దులు, పరిపాలనా వ్యవహారాలు ఎలా సాగుతాయని బాబ్జీ ప్రశ్నించారు. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లు ఇప్పటికే వెనకబడ్డాయని, కేంద్ర మంత్రులు, మన రాష్ట్ర ఎంపీలు గెజిట్ విడుదలకు కృషి చేయాలని కోరారు. సామాజిక ఉద్యమకారుడు అనుమోలు గాంధీ, లోక్‌సత్తా ప్రతినిధులు ఉప్పులూరి రవితేజ, సతీష్, జానకిరామ, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆదాయ మార్గాలపై శిక్షణ

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : ఎంపీ కేశినేని శివనాథ్ ఫౌండేషన్, ఎన్.ఐ.ఆర్.డి. సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎన్ఐఆర్‌డీలో 5 రోజుల శిక్షణలో భాగంగా రెండో రోజున ఎన్టీఆర్ జిల్లాకు చెందిన 45 మంది మహిళలకు శిక్షణ అందించారు. వర్మి కంపోస్ట్, నాచురల్ ఫార్మింగ్‌లో 30 మంది, తేనె తయారీలో 15 మంది మహిళలు శిక్షణ తీసుకుంటున్నారు. వీటి ద్వారా ఆదాయ మార్గాలు, పర్యావరణ పరిరక్షణ అంశాలతో పాటుగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటున్నారు. శిక్షణ 19 వరకు ఉంటుందని నిర్వాహకులు ఎం.శ్రీనివాస్, రవీంద్ర కుమార్, సీతారత్నం తెలిపారు.

భవానీ దీక్షల విరమణ విజయవంతం

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను ఎమ్మెల్యే సుజనాచౌదరి మంగళవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనానాయక్ ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. భవానీ దీక్షలు విజయవంతంగా నిర్వహించినందుకు పాలకమండలి, దేవస్థానం అధికారులను అభినందించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా నిర్వహించాలి

స్టేడియంలో పునర్నిర్మాణ పనుల వివరాలను శాప్ ఛైర్మన్ రవినాయుడుకు వివరిస్తున్న అధికారిణి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక సీహెచ్ ఆర్‌కేఎంసీ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 22 నుంచి నిర్వహించే 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఘనంగా నిర్వహించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు నిర్వాహకులకు సూచించారు. స్టేడియంలో మౌలిక వసతుల పునర్నిర్మాణ పనుల పురోగతి, ఏర్పాట్లను మంగళవారం శాప్ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.భరణితో కలిసి ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత రాష్ట్రంలో జాతీయ స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహిస్తుండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఎండీ ఎస్.భరణి మాట్లాడుతూ నగరంలో జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం నగర షట్లర్లకు మంచి సదవకాశమన్నారు. తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి, రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘ కార్యదర్శి పోలినేని అంకమ్మ చౌదరి, వీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది, శాప్ అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ క్రీడలు : మధ్యప్రదేశ్ రాష్ట్రం దివాస్‌లో 11 నుంచి 14 వరకు జరిగిన 69వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో పతకాలు సాధించిన జిల్లాకు చెందిన క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు. అండర్- 14 బాలికల వ్యక్తిగత విభాగంలో ఏఎస్ వైశాలి రజత, అండర్- 17 బాలుర వ్యక్తిగత విభాగంలో బీఎంఎస్వీ కార్తీక్ కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర సాఫ్ట్ టెన్నిస్ సంఘ ఛైర్మన్ దారం నవీన్‌కుమార్‌తో కలిసి స్థానిక ఐజీఎంసీ స్టేడియంలో శాప్ కార్యాలయంలో శాప్ ఛైర్మన్ రవినాయుడును కలిశారు. క్రీడాకారులను ఆయన అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ సమాఖ్య కార్య నిర్వాహక కార్యదర్శి ఎల్.దుర్గారావు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సెలవు నిబంధనల సడలింపుపై హర్షం

విద్యాసాగర్, రమణలకు మొక్కలు అందజేస్తున్న ఉద్యోగులు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగులకు ఛైల్డ్‌కేర్ లీవ్ వినియోగంపై ఉన్న పరిమితులను పూర్తిగా ఎత్తివేయడం హర్షణీయమని ఏపీఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ అన్నారు. తమ ఉద్యోగ విరమణ వరకు ఎప్పుడైనా వినియోగించుకునే విధంగా అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిన సందర్భంగా మంగళవారం మహిళా ఉద్యోగులు ఏపీఎన్జీవో కార్యాలయంలో విద్యాసాగర్, డీవీ రమణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యాసాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ దశలవారీగా ఒక్కో సమస్య పరిష్కరిస్తున్నారని కొనియాడారు. ఎం.రాజ్యలక్ష్మి, బి.జానకి, వై.శివలీల, సురేఖ, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యం, పరిశుభ్రతపై సదస్సు

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ చల్లా హరికుమార్

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మహిళల)లో మంగళవారం కళాశాల మహిళా సాధికారత, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ సంయుక్తంగా 'మహిళల ఆరోగ్యం, పరిశుభ్రత'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ వల్లూరి నీరజ తెలిపారు. వైద్య నిపుణుడు చల్లా హరికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినులకు రక్తహీనత, పోషకాహార లోపం, కడుపులో మంట, చర్మ సంబంధ వ్యాధులు రాకుండా పాటించాల్సిన పద్ధతులపై సూచనలు చేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ నీరజ అధ్యక్షత వహించారు. అనంతరం డాక్టర్ హరికుమార్‌ను సత్కరించారు. అరుణ, సుధారాణి, సుమిత్ర, లావణ్య, సత్యవాణి, నాగలక్ష్మి, దివ్య, సువర్ణ, తదితర అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోదకులకు శిరస్త్రాణం తప్పనిసరి

ప్రదర్శనలో ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు

మధురానగర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని ట్రాఫిక్ సీఐ సువర్ణరాజు పేర్కొన్నారు. మంగళవారం అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ రోడ్డు కూడలిలో వాహనచోదకులకు శిరస్త్రాణం ప్రాధాన్యంపై ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు ద్విచక్ర వాహన చోదకులవే ఉంటున్నాయని తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ

విజేతలతో అతిథులు

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణ భారత హిందీ ప్రచార సభ బీఈడీ కళాశాల ప్రాంగణంలో మంగళవారం కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశామని కళాశాల ప్రిన్సిపల్ జుబేర్ అహ్మద్ తెలిపారు. రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ కమిషన్, సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వశాఖ, దక్షిణ భారత హిందీ ప్రచార సభ పరస్పర ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. విజేతలకు దక్షిణ భారత హిందీ ప్రచార సభ అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి, జూనియర్ ట్రాన్స్‌లేటర్ కె.ఉదయకుమార్ బహుమతులు అందజేశారు.

(c) eenadu

బెల్లం గవ్వలు మిషన్‌తో చేసేయొచ్చు!

అనకాపల్లి, న్యూస్‌టుడే

గవ్వలు తయారు చేసే యంత్రం

నోరూరించే ఆరోగ్యకరమైన చిన్నచిన్న బెల్లం గవ్వలు ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వీటిపై చేసిన పరిశోధనలు సానుకూల ఫలితాలు ఇచ్చాయి. బెల్లంతో గవ్వలతోపాటు జంతికలు వంటి వివిధ తినుబండారాలను తయారీ చేసే యంత్రాన్ని ఇటలీ నుంచి రప్పించారు. దీని పనితీరును శాస్త్రవేత్తలు పరిశీలించారు. ఈ యంత్రం ఖరీదు రూ.పది లక్షలు. దీనితో ఆరురకాల తినుబండారాలు తయారు చేయవచ్చని ప్రధాన శాస్త్రవేత్త డాక్టరు పి.వి.కె.జగన్నాధరావు, ఇంజినీరింగ్ శాస్త్రవేత్త పి.శ్రీదేవి 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

★ ప్రస్తుతం మార్కెట్‌లో బెల్లంతో తయారీ చేసిన గవ్వల్లో రసాయనాలతో చేసిన బెల్లం, మైదాపిండి ఉపయోగిస్తున్నారు. వీటిలో పిండిపదార్థాలు ఎక్కువ. దీనివల్ల వేగంగా రక్తంలో గ్లూకోజ్ చేరుతుందని శాస్త్రవేత్త జగన్నాథరావు తెలిపారు. అందువల్ల వీటిని మధుమేహం ఉన్నవారు వీటిని తినడానికి ఇష్టపడటం లేదు. అందుకే గోధుమ పిండి, సేంద్రియ బెల్లంతో వీటిని తయారీ చేస్తున్నారు.

★ మిషన్‌తో తయారీకి కేజీ గోధుమ పిండి, అరకేజీ గోధుమ రవ్వ, 300 గ్రాముల సేంద్రియ బెల్లం పొడరు, కాస్త ఉప్పు, నెయ్యి ఉపయోగించాలి. కేజీ పిండికి పావు లీటరు నీరు కలపాలి. గంటకు 20 నుంచి 25 కేజీల గవ్వలు ఉత్పత్తి చేయవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

సొంతింటి కల.. గడ్డ కట్టిందిలా!

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు తీసుకొచ్చిన సిమెంట్ ఇది. అనకాపల్లి మండలం సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేట, కూండ్రం, సంపతిపురం తదితర ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలో పేదలకు సెంటున్నర చొప్పున స్థలాలు కేటాయించారు. ఇక్కడ రహదారులు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించేందుకు వీఎంఆర్‌డీఏ ముందుకొచ్చింది. గత ప్రభుత్వం సకాలంలో నిధులివ్వకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపంతో నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఎక్కడికక్కడ సిమెంటు, ఇతర నిర్మాణ సామగ్రి వదిలేయడంతో ఇలా ఎందుకూ పనికిరాకుండా పోయింది. – కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే

తెదేపా అధ్యక్షుడిగా బాలాజీ?

అనకాపల్లి, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా నూతన అధ్యక్షుని ఎన్నికకు కసరత్తు పూర్తయింది. అధిష్ఠానం నియమించిన త్రిసభ్య కమిటీ ఇటీవల అనకాపల్లిలో ఎంపీ, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. చివరికి ప్రస్తుత అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) ఛైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ, పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలిబాబు పేర్లను అధిష్ఠానానికి పంపారు. వీరి ముగ్గురిపైనా ఐవీఆర్‌ఎస్ నిర్వహించి కార్యకర్తల నుంచి అభిప్రాయాలు సేకరించారు. వీరిలో యువకుడైన బాలాజీని ఖరారు చేసినట్లు సమాచారం.

పిల్లలు పుష్టిగా.. ఆరోగ్యం చక్కగా

నక్కపల్లి, న్యూస్‌టుడే

చిన్నారులకు ఆటపాటలు, పోషకాహార భోజనం అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వ చర్యలు సత్ఫలితాలు వస్తున్నాయి. జిల్లాలో ఏడాది కాలంలో వారి ఆరోగ్యం విషయంలో గణనీయమైన మార్పులు కనిపిస్తుండటం అధికార యంత్రాంగానికి టానిక్‌లా మారింది.

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వేలాది మంది చిన్నారులకు పోషకాహారం అందుతోంది. నేరుగా కేంద్రాలకు వచ్చి తినేవారు కొందరుంటే, టేక్ హోం రేషన్ ద్వారా ఇళ్లకు తీసుకెళ్లేవారు మరికొందరుంటున్నారు. ఏళ్ల తరబడి చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం ఇస్తున్నా అనుకున్నస్థాయిలో ఫలితాలు కనిపించకపోగా, ఇప్పుడిప్పుడే సానుకూల మార్పులు వస్తున్నాయి.

ఏడాదిన్నర కాలంలో బాలల్లో వయసుకు తగిన ఎత్తు లోపం తగ్గుదల 3.67 శాతం, వయసుకు తగిన బరువు లోపం తగ్గుదల 1.66 శాతం ఉంది. బరువుకు తగిన ఎత్తు స్థిరంగా ఉంది.

చిన్నారుల సమాచారం

అంగన్‌వాడీ కేంద్రాలు	1908
ఏడు నెలల నుంచి మూడేళ్లలోపు	39,367
మూడేళ్ల నుంచి ఆరేళ్ల లోపు	30,309

ఎత్తు, బరువు లోపాల తగ్గుముఖం

» కేంద్రాల్లో చిన్నారులకు రోజూ ఉదయం తొమ్మిదిన్నరకు కోడిగుడ్డు ఇస్తారు. 11 గంటలకు 100 మి.లీ. పాలు తాగిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు నిర్దేశించిన మెనూ ప్రకారం పప్పు కూరగాయ, పులిహోర, ఆకుకూర పప్పు, కూరగాయలతో సాంబారు, కూరగాయలతో బిరియానీ, పప్పు ఇలా ప్రతిరోజూ వీటిలో ఏదో ఒకటి ఉంటుంది. ఆటపాటలతో కూడిన బోధన ఉంటుంది

» గతంలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, మెనూ సక్రమంగా అమలు చేయకపోవడం, తల్లిదండ్రుల్లో అవగాహన లోపం వంటి కారణాలతో పిల్లల్లో వయసుకు తగిన బరువు, ఎత్తు లేకపోవడం, ఎత్తుకు తగిన బరువు లేకపోవడం వంటి సమస్యలు వెంటాడేవి.



చిన్నారి ఎత్తు కొలుస్తున్న సిబ్బంది

★ ప్రస్తుతం చాలాచోట్ల సొంత భవనాలు ఉండటంతో నిర్వహణ మెరుగవుతోంది. ఆరోగ్యంపై తల్లిదండ్రుల్లో అవగాహన పెరగడంతోపాటు ప్రభుత్వ చర్యలతో కేంద్రాలపై సిబ్బంది పర్యవేక్షణ పెరిగింది. దీనికితోడు ప్రతి అంశాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలను కేంద్రాలకు పంపించి, పోషకాహారం తీసుకునేలా చూడటం కలిసొచ్చింది.

▸▸ మరింత కృషి: ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం.. ముఖ్యంగా అంగన్‌వాడీల్లో ఇస్తున్న పోషకాహారంతో కలిగే లాభాలను వివరిస్తూ అన్ని రకాల ప్రచారాలు చేస్తున్నాం. దీనికి తోడు తల్లులతో మాట్లాడి ఇళ్ల వద్ద కూడా పోషకాహారం అందించేలా చూస్తున్నాం. ఇవన్నీ సత్ఫలితాలిచ్చాయి. ఇదే స్ఫూర్తితో లోపాలు మరింత తగ్గించేందుకు కృషి చేస్తాం. – ఎన్.సూర్యలక్ష్మి, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమాధికారి

నడుస్తోంది నిర్లక్ష్యం.. కావాలా సాక్ష్యం?

రహదారి భద్రత నియమాలు వ్యక్తిగత, చిన్న వాహనాలకు ఎంత ముఖ్యమో.. భారీ వాహనాలకూ అంతే ముఖ్యం. కానీ రవాణాధికారులు మట్టి, గ్రావెల్, బండరాళ్ల వాహనాలను అస్సలు పట్టించుకోవడం లేదు. అందుకు ఈ టిప్పరే సాక్ష్యం. ఈ వాహనం వెనుక డోర్ లేదు. వాహనం నిండా.. మట్టి, రాళ్లలోడుతో అచ్యుతాపురం ప్రధాన రహదారిపై పరుగులు తీస్తోంది. టిప్పర్ నుంచి ఎక్కడ రాళ్లు, మట్టి పడతాయో అని వాహనదారులు ఆందోళన చెందారు. కనీసం ఈ లారీకి వెనుక నంబర్ ప్లేటు కూడా లేకపోవడం గమనార్హం.

– అచ్యుతాపురం, న్యూస్‌టుడే

సాగులో గిరిజనులు.. రికార్డుల్లో అక్రమార్కులు!

ఈనాడు డిజిటల్, అనకాపల్లి: దశాబ్దాలుగా కొండవాలు ప్రాంతాల్లో సాగుచేస్తున్న గిరిజన భూములపై అక్రమార్కుల కన్నుపడింది. ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి భూముల్లో పాగా వేసేందుకు యత్నిస్తున్నారు. రెవెన్యూ అధికారులతో చేతులు కలిపి రికార్డులు తారుమారు చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్, అల్లూరి జిల్లా అనంతగిరి మండలాల్లో ఈ తరహా అక్రమాలు వెలుగు చూస్తున్నా.. నిగ్గుతేల్చకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారు.

★ అనకాపల్లి జిల్లాలోని గొలుగొండ, రోలుగుంట, రావికమతం, చీడికాడ, దేవరాపల్లి మండలాల పరిధిలో వేల మంది ఆదివాసీలు కొన్నేళ్లుగా భూములు సాగు చేస్తున్నారు. వీరిలో కొందరికి పట్టాలున్నా.. ఎక్కువ మంది పట్టాలతో సంబంధం లేకుండా సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన భూముల రీసర్వేలో లోపాలను గుర్తించిన అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపారు. గిరిజనులకు తెలియకుండా భూముల హక్కుదారుల పేర్లు మార్చేశారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న గిరిపుత్రులు రెవెన్యూ సదస్సుల్లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు.

రికార్డులు తారుమారు చేసి..

★ రావికమతం మండలం కవగుంట గ్రామంలో సర్వే నంబరు 61, 62లో 11.62 ఎకరాల గిరిజనుల భూములను గత ప్రభుత్వంలో రీసర్వే సమయంలో రికార్డుల నుంచి తప్పించేశారు. వారి స్థానంలో స్థానికేతరులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల పేర్లు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఓ వీఆర్వోను సస్పెండ్ చేసి అధికారులు విచారణను మమ అనిపించారు. ఇప్పటికీ ఆ భూముల వ్యవహారంలో సమగ్ర విచారణ జరగలేదు.

గొలుగొండ మండలం బుడ్డడపాడులో సర్వే నం.842లో 64 ఎకరాలు ఓ ఎన్నారై పేరుతో ఈ ఏడాది ఫిబ్రవరిలో నమోదు చేశారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారులపై ఆరోపణలున్నాయి. సాగులో ఉన్న ఆదివాసీ గిరిజనులకు నోటీసులు ఇవ్వకుండా రికార్డులు మార్చేశారని బాధితులు వాపోతున్నారు.

గొలుగొండ మండలం పాతమల్లంపేట పంచాయతీ గదబపాలెంలో సర్వే నం.850-1బిలో 13 ఎకరాలు కొంతమంది ఆదివాసీలపై ఉంది. ఈ భూములు హైదరాబాద్‌కు చెందిన కొంతమంది పేర్లతో నమోదు చేశారు. దీనిపై స్థానిక, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటికీ చర్యల్లేవు.

చర్యలు తీసుకుంటాం..: గొలుగొండ, రావికమతం మండలాల్లోని గిరిజనుల భూములకు సంబంధించిన వివాదాలు మా దృష్టికి రాలేదు. క్షేత్రస్థాయి అధికారుల నుంచి సమగ్ర వివరాలు తెప్పించుకుంటా. నర్సీపట్నం డివిజన్ పరిధిలో రికార్డులు మారిన భూములపై సమగ్ర విచారణ చేయిస్తా. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటాం.

– రమణ, ఆర్డీవో, నర్సీపట్నం

మత్స్యావతార గోవిందా!

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కశింకోట శ్రీవేంకటేశ్వర ధ్యాన మందిరంలో తొలిరోజు స్వామివారిని మత్స్యావతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు దర్శించుకొని ధనుర్మాస వ్రతం చేశారు. రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామికి పూజలు నిర్వహించారు.

ప్రతి గింజా కొంటాం
పౌరసరఫరాల డీఎం జయంతి

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

జిల్లాలో ఖరీఫ్ వరినాట్లు ఆలస్యం అయ్యాయి. దీంతో కోతల్లో జాప్యమవుతోంది. రైతులు పండించిన ధాన్యంలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 65 రైతుసేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు ఏర్పాట్లు పూర్తిచేశామని" పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ **జయంతి** తెలిపారు. జిల్లాలోని రైతులు ధాన్యం విక్రయాలకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వాటిద్వారా రైతులకు గిట్టుబాటు ధర అందేలా తీసుకుంటున్న చర్యలపై ఆమె 'ఈనాడు డిజిటల్'తో మాట్లాడారు. వివరాలు ఆమె మాటల్లోనే..

జిల్లాలోని 24 మండలాల్లో ఉన్న 65 రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. సంయుక్త కలెక్టర్ జాహ్నవి ఇప్పటికే రైస్ మిల్లర్ల యజమానులతో సమీక్షించారు. మిల్లర్ల నుంచి బ్యాంకు గ్యారంటీల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం కొనుగోలు యంత్రాలను అందుబాటులో ఉంచాం. గోనెసంచుల కొరత సమస్య కాకుండా ముందుగా 9 లక్షల సంచులను అందుబాటులో ఉంచుకోవాలని మిల్లర్ల యజమానులకు సూచించాం.

» జిల్లాలో 54,465 హెక్టార్లలో వరి సాగయింది. 40వేల మెట్రిక్ టన్నులకు పైగా వరి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ధాన్యానికి మద్దతు ధర కల్పించడమే కాకుండా కొనుగోళ్లలో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకోకుండా రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. ఆ దిశగానే క్షేత్ర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ దిశానిర్దేశం చేశాం.

» గత ఏడాది 27 వేల మెట్రిక్ టన్నులు సేకరించాం. ఈసారి 35 వేల మెట్రిక్ టన్నులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కొనుగోలు కేంద్రాల్లో సిబ్బందిని నియమించి వారికి నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో.. మూడువిడతలుగా శిక్షణ కార్యక్రమాలు కూడా పూర్తి చేశాం.

» ప్రభుత్వం ఈ ఏడాది గ్రేడ్-ఎ రకం క్వింటా ధాన్యానికి రూ. 2,389, సాధారణ రకానికి రూ.2,369 మద్దతు ధర ప్రకటించింది.

» మాడుగుల నియోజకవర్గంలోని దేవరాపల్లి, చీడికాడ, కె.కోటపాడు మండలాల్లో వరి కోతలు పూర్తయ్యాయి. కొనుగోలు కూడా కొన్నికోట్ల ప్రారంభమైంది. మిగిలిన మండలాల్లో డిసెంబర్ చివరి నాటికి కోతలు పూర్తయి.. జనవరి మొదటి వారానికి కొనుగోళ్లు ఆరంభమవుతాయి. రైతు సేవాకేంద్రాల వద్దకు తెచ్చిన ధాన్యం తడిచిపోకుండా 600 టార్పాలిన్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాం. ఈ ఏడాది రైతులు నుంచి ప్రతి గింజా సేకరించి ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేస్తాం.

వంటింట్లో ఉజ్వల వెలుగు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: కట్టెలు, బొగ్గులు పొయ్యిల నుంచి వచ్చే పొగ పీల్చే ఇబ్బంది లేకుండా మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రవేశపెట్టింది. నాలుగేళ్లుగా ఆగిపోయిన ప్రధానమంత్రి ఉజ్వల యోజనను (పీఎంయూవై) పునఃప్రారంభించింది. ఈ పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి.

సిలిండర్‌కు రూ. 2,200, గ్యాస్ పొయ్యి రూ.1000, రెగ్యులేటర్‌కు రూ. 250, ఒక మీటరు పైపు రూ.190, గ్యాస్ పుస్తకం రూ.25, ఇంట్లో బిగించేందుకు రూ.75 కలిపి దాదాపు సుమారు రూ. 3,740. ఈ మొత్తాన్ని ఆయిల్ కంపెనీలే భరిస్తున్నాయి. మొదటి సిలిండర్‌ను ఉచితంగానే ఇస్తున్నారు. తరవాత తీసుకునే సిలెండర్‌పై కేంద్ర ప్రభుత్వం రూ. 300 రాయితీ ఇస్తుంది. ఈ పథకం అమలుకు జిల్లా ఉజ్వల కమిటీని నియమించారు. కలెక్టర్ ఛైర్మన్‌గా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధి జిల్లా సమన్వయకర్తగా, పౌరసరఫరాలశాఖ అధికారిగా సభ్యుడిగా ఉంటారు.

మీకోసం

దరఖాస్తు ఇలా..

» రేషన్‌కార్డులో పేర్కొన్న పేర్ల మీద ఎటువంటి గ్యాస్ కనెక్షన్ ఉండకూడదు.

» ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా నకళ్లు సమర్పించాలి.

» రేషన్‌కార్డు ఉన్న వలస కార్మికులూ సంబంధిత పత్రాలు జతపరిచి కనెక్షన్ పొందవచ్చు

» నెలకు రూ. 10 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు, రెవెన్యూ అధికారుల నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం జతపరచాలి. » అర్హులైన పేద మహిళలు ఏజెన్సీల వద్దకు వెళ్లి సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలి

» 14.2 కేజీల సింగిల్ సిలిండర్ ఒకటి లేదా ఐదు కేజీల సిలిండర్లు రెండు పొందవచ్చు.

గట్టు జారుతోంది.. గుండె అదురుతోంది!

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే

ఎస్.రాయవరం మండలం పెనుగొల్లు పంచాయతీ శివారు గ్రామం సోముదేవుపల్లి వద్ద వరహానది గట్టు కోతకు గురై ఆరేళ్లు గడిచింది. ఏళ్లు గడుస్తున్నా.. ప్రభుత్వాలు మారుతున్నా.. ఇక్కడ గట్టు నిర్మాణాన్ని ప్రతిపాదనలతో సరిపెడుతున్నారు తప్ప, ముందడుగు పడటంలేదు. ప్రతిఏటా నీటి ఉద్ధృతికి గట్టు కొద్దికొద్దిగా జారుతూ నదిలో కలిసిపోతోంది. వైకాపా ప్రభుత్వం గట్టు పటిష్ఠతకు శాశ్వత చర్యలు చేపట్టలేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు వరద వచ్చినా ప్రతిసారి పరిశీలన చేశారు తప్ప, చర్యలు తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడాదిన్నర అవుతున్నా గట్టు నిర్మాణంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

కోతకు గురైన వరహానది గట్టు

రక్షణ గోడ నిర్మాణానికి ఎదురుచూపులు

ప్రస్తుత పరిస్థితి

ఇప్పటికే గట్టు 80 శాతానికి పైగా కోతకు గురైంది. నదిలో నీటి ఉద్ధృతి పెరిగితే గట్టు పూర్తిగా కొట్టుకుపోయి, గ్రామం ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది.

నిధులు నీళ్లపాలు

★ 2019 సెప్టెంబరులో వచ్చిన భారీ వరదలకు ఇక్కడి వరహానది గట్టుపై ఉన్న నూకాంబిక ఆలయంతోపాటు ప్రధాన రోడ్డు నదిలోకి కొట్టుకుపోయింది. మరుసటి ఏడాది వచ్చిన భారీ వరదతో నుంచి పాత సోముదేవుపల్లికి నిర్మించిన రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి.

★ 2020లో జల వనరుల శాఖ రూ.30 లక్షలతో తాత్కాలిక గట్టు నిర్మించినా నీటి ఉద్ధృతికి నెల రోజులకే కొట్టుకుపోయింది.

ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో..

సోముదేవుపల్లి గట్టు వద్ద నీటి ఉద్ధృతిని తట్టుకునేందుకు రక్షణ గోడ నిర్మాణానికి ఉన్నతాధికారులు నిర్ణయించారు. గోడ నిర్మాణానికి విపత్తు నిర్వహణ శాఖ ద్వారా నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం నిధులు మంజూరుకు ఆర్థికశాఖ వద్ద ఫైల్ పెండింగ్‌లో ఉంది. నదిని ఆనుకుని రక్షణ గోడ నిర్మాణానికి రూ.9.9 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది.

– అమీనాభాను, ఏఈ, జలవనరుల శాఖ

కుటుంబాల లెక్కలు.. సంక్షేమానికి బాటలు
మళ్లీ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ సర్వే

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మరోసారి హౌస్‌హోల్డ్ సర్వే ప్రారంభం కానుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం ఇంటింటి సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే - 2025 (యూఎఫ్‌ఎస్) పేరిట చేపట్టనున్న ఈ సర్వే జనవరి 12 వరకు కొనసాగనుంది. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులంతా కుటుంబాల సమాచారాన్ని సేకరించనున్నారు.

★ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో ఇప్పటికే సర్వే సిబ్బందికి ఎంపీడీఓలు అవగాహన సదస్సులు నిర్వహించారు. జిల్లాలో నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాల్లోనూ సదస్సులు ఏర్పాటయ్యాయి. మండలాల్లోనూ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. సదస్సుల అనంతరం జిల్లా వ్యాప్తంగా కుటుంబాల పూర్తి వివరాలు సేకరించనున్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలన్నీ ఆన్‌లైన్లో నమోదు చేయనున్నారు. హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో మరణించిన, శాశ్వత వలస వెళ్లిన వారి పేర్లను తొలగిస్తారు. సర్వే అనంతరం ప్రభుత్వం కుటుంబ ప్రయోజన పత్రాలు అందజేస్తుంది.

సర్వేపై అవగాహన సదస్సులో కార్యదర్శులు

★ ఈ నెల 15 నుంచి సర్వే చేయాలని మార్గదర్శకాలు జారీ అయ్యాయి. ఇందుకోసం ప్రత్యేకంగా రూపకల్పన చేసిన యాప్ ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి రానుంది. ఇది ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం తదితర పథకాలన్నీ వర్తింపజేసేందుకు దోహదపడుతుంది. ప్రత్యేక యాప్ ద్వారా చరవాణిలో ఈ-కేవైసీ ఆధారంగా వ్యక్తిగత, కుటుంబ సమాచారం సేకరిస్తారు. విద్య, ఆదాయం, ఉపాధి, ఆధార్, ఫోను నంబరు, ఆస్తులు, ఇళ్లు వంటి వివరాలు నమోదు చేయనున్నారు. నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ ఆదేశాలతో సచివాలయం సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించామని పురపాలక మేనేజర్ నాగరాజు చెప్పారు.

20న ముఖ్యమంత్రి రాక

అనకాపల్లి/పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం అనకాపల్లి వస్తున్నారని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి, కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు అనకాపల్లి వస్తారన్నారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం కార్యకర్తలతో సమావేశమవుతారని వివరించారు. సీఎం హెలికాప్టర్‌లో దిగడానికి వీలుగా హెలిప్యాడ్ కోసం ఏఎంఎల్ కళాశాల, సుంకరమెట్ట ప్రాంతం, నూతన ఆర్డీఓ కార్యాలయం ప్రాంతాలను అదనపు ఎస్పీ దేవప్రసాద్, డీఎస్పీ శ్రావణి, ఎస్బీ సీఐ బాలసూర్యారావు. ఆర్డీఓ ఆయిషా, విద్యుత్తు పర్యవేక్షక ఇంజినీర్ ప్రసాద్ పరిశీలించారు.

అనకాపల్లిలో హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

రెండు చుక్కలతో నిండు జీవితం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

చిన్నారులకు రెండు చుక్కలతో జీవితంలో అంగవైకల్యం రాకుండా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ముమ్మరం చేపట్టేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. ఈ నెల 21 నుంచి మూడు రోజుల పాటు జిల్లావ్యాప్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. జిల్లాలో 1,466 బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈనెల 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని చేపడతారు. ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్, ముఖ్య కూడళ్ల వద్దా ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు. 22, 23 తేదీల్లో ఇంటింటా సర్వే చేపట్టి ఎవరైనా చిన్నారులు మిగిలిఉంటే వారికి చుక్కల మందు వేస్తారు.

పల్స్‌పోలియో పోస్టర్ ఆవిష్కరణలో కలెక్టర్, వైద్య సిబ్బంది

జిల్లా జనాభా	: 17,27,151
0-5 ఏళ్ల చిన్నారులు	: 1,97,810
గ్రామీణ ప్రాంతంలో	: 1,76,963
పట్టణాల్లో	: 20,947
గృహాలు	: 5,44,765
హైరిస్క్ ఏరియాలు	: 2,542

తప్పనిసరిగా వేయించాలి: ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో అందరూ బాధ్యతగా తీసుకోవాలి. పోలియో రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఈనెల 21న జరగనున్న పోలియో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తిచేశాం. అన్ని విభాగాల అధికారులతో బృందాలను ఏర్పాటు చేశాం. ఇంటింటా సర్వే చేసి పోలియో చుక్కలు చిన్నారులందరికీ వేయించేలా చర్యలు తీసుకుంటున్నాం.

– డాక్టర్ చంద్రశేఖర్‌దేవ్, జిల్లా టీకాల అధికారి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

Emmanuel Education With Values
ఇమ్మానుయేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ (B.Sc (N))
మాకవరపాలెం, అనకాపల్లి జిల్లా- 531113
Webcode EMCN 001
మేనేజ్‌మెంట్ కోటా - వెబ్ ఆప్షన్స్- ఫేజ్-II
4 సం॥ B.Sc (నర్సింగ్) మేనేజ్‌మెంట్ కోటా నందు జాయిన్ అగుటకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుటకు ఆఖరు తేది. 17-12-2025 మధ్యాహ్నం 3.00 గం॥ వరకు
Website https://apuhs-ugadmissions.aptonline.in/ UGNRFYMQ/ Home/Home
వివరములకు సంప్రదించండి: 8639695304, 9394412512

(c) eenadu

వేదికపై గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆత్మీయ ఆలింగనం. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీవీ రాజు

రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు: స్పీకర్

ఈనాడు-విశాఖపట్నం, సాగర్‌నగర్-న్యూస్‌టుడే: 'జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ'పై మంగళవారం విశాఖ బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఎంవోయూ జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్‌కు చెందిన భూములను ఏవియేషన్ ప్రాజెక్టుకు ఉచితంగా ఇచ్చారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీవీ రాజు, మాన్సాస్ ఛైర్మన్ అశోక్ గజపతిరాజు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 'వెనుకబడిన ఉత్తరాంధ్ర అని ఒకప్పుడు సభల్లో మాట్లాడేవారు. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ఉత్తరాంధ్రగా అభివర్ణిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుంటే.. కొన్ని పార్టీలు అడ్డంకులు సృష్టించడం బాధాకరం. రాజకీయ పార్టీలు వేరైనా మంచి కార్యక్రమాన్ని అందరూ ప్రోత్సహించాలి' అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ 'కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు ప్రణాళిక ఆయన దూరదృష్టిని తెలియజేస్తోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు' అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..గజం భూమి కోసం కొట్టుకుంటున్న ఈ రోజుల్లో రూ. కోట్ల విలువైన భూములను ప్రజల కోసం ఉచితంగా ఇవ్వడం అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యుల ఔదార్యానికి నిదర్శనం అని కొనియాడారు.

తగ్గనున్న రాత్రి ఉష్ణోగ్రతలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: రాబోయే అయిదు రోజులు జిల్లాలో చలి పెరిగే అవకాశం ఉందని వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో మంగళవారం వాతావరణ ఆధారిత సలహా కమిటీ సమావేశంలో ఏడీఆర్ డాక్టర్ సీహెచ్.ముకుంద రావు మాట్లాడుతూ రాత్రి అత్యల్ప ఉష్ణోగ్రతలు 16.9 సెల్సియస్ డిగ్రీలు నుంచి 15.9 డిగ్రీలకు తగ్గిపోతాయన్నారు. పగటి ఉష్ణోగ్రతలు 28.6 డిగ్రీలు ఉంటాయని తెలిపారు. వర్షం పడే అవకాశం లేనందున వరి కోతలు, నూర్పులు చేసుకోవచ్చని వివరించారు. వరి కోతలకు రెండు, మూడు రోజులు ముందు భూమిలో పదును ఉంటే జనుము విత్తనం వేసుకోవాలని సూచించారు.

ఒకరికొకరు తోడుగా.. సేవల్లో ముందుగా..

చోడవరం, అనకాపల్లి పట్టణం, కశింకోట, న్యూస్‌టుడే ఒకటో తేదీ రాగానే చేతిలో ఓ చేతిలో సంచి.. మరొక చేతిలో కర్ర పట్టుకుని మనవడు లేదా తెలిసిన వారి సాయంతో బ్యాంకుకు వెళ్లే పింఛనుదారులు ఎందరో. 'సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు సకాలంలో పింఛనును చెల్లించడం ప్రభుత్వం బరువుగా భావించరాదు. అదొక బాధ్యతగా తీసుకోవాలంటూ' 1982 డిసెంబరు 17న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అప్పటి నుంచి ఏటా డిసెంబర్ 17న జాతీయ పింఛనుదారుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.

▼ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల్లో చాలామందికి ప్రభుత్వమిచ్చే పింఛనే జీవనాధారం. ఉద్యోగం నుంచి వైదొలగినా సమాజంలో చైతన్యవంతానికి, సేవలకు తామున్నామంటూ పింఛనుదారులు ముందే ఉంటున్నారు. చోడవరం పాత తాలుకా యూనిట్‌గా ప్రభుత్వ పింఛనుదారుల సంఘంగా ఏర్పడి సభ్యుల సంక్షేమానికి, అవసరాలకు పనిచేస్తున్నారు. చోడవరం ఉప ఖజానాధికారి కార్యాలయం పరిధిలో చోడవరం, కె.కోటపాడు, దేవరాపల్లి, చీడికాడ మండలాలు ఉన్నాయి. నాలుగు మండలాల్లోనూ 1,407 మంది ప్రభుత్వ పింఛనుదారులు ఉన్నారు. చోడవరంలో పింఛనుదారుల దినోత్సవం ఏటా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంతోపాటు 80 ఏళ్లు దాటిన వారందరిని సన్మానించి గౌరవిస్తారు.

అందించే సేవలు..: సర్వీసు పింఛనుదారుల భార్యల పుట్టిన తేదీలను పేస్లిప్‌లో నమోదు చేయించడం. ▼ 70 ఏళ్ల వయసు దాటిన కుటుంబ పింఛనుదారులకు అదనపు క్వాంటం పింఛనును మంజూరు చేయించడంలో శ్రద్ధ తీసుకోవడం ▼ మృతి చెందిన సర్వీసు పింఛనుదారు భార్యకు మట్టి ఖర్చులను, కుటుంబ పింఛను అందేలా పనిచేయడం ▼ ఆరోగ్య కార్డులు మంజూరు

జిల్లాలో 9 వేలమందికి పైగా పింఛన్‌దారులు ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో క్వాంటమ్ పింఛన్ నగదును 70 ఏళ్లు నిండిన వారికి 10 శాతం నుంచి ఏడు శాతానికి, 75 ఏళ్లు నిండిన వారికి 15 నుంచి 12కు తగ్గించారు. దీన్ని పాత విధానం ప్రకారం అందించాలని పింఛన్‌దారులు కోరుతున్నారు.

చేదోడువాదోడుగా ఉంటూ..: ప్రభుత్వ పింఛనుదారులకు అవసరమయ్యే సేవలను అందిస్తున్నాం. జీవన ధ్రువపత్రాలను సకాలంలో అందజేస్తాం. ఇంటికి పరిమితమైన పింఛనుదారులకు మా సభ్యులు వెళ్లి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నగదు లేదా బకాయి నగదు వచ్చేలా దరఖాస్తులు చేయించి వారి ఖాతాలో నగదు జమయ్యేలా బాధ్యత తీసుకుంటారు. పక్కా భవనం నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్నాం. – వీరణాల చినబాబు, అధ్యక్షుడు, బింకు పల్లి దక్షిణమూర్తి, ప్రధాన కార్యదర్శి

ఇంటర్ పరీక్షలకు 34 కేంద్రాల ఏర్పాటు

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 34 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు డీఐఈఓ ఎం.వినోద్‌బాబు తెలిపారు. జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న 6,445 మంది పరీక్షలు రాస్తారని చెప్పారు. కోటవురట్ల జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించిన ఆయన బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమయ్యారు. పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలంటే, అధ్యాపకులు చెప్పిన సూచనలు, సలహాలు పాటించాలన్నారు. సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా, ప్రతిరోజూ యూనిట్ పరీక్షలు ఏర్పాటు చేసి, విద్యార్థుల స్థాయిని గుర్తించాలని, సి గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి, పబ్లిక్ పరీక్షల్లో బాగారాసేలా కృషి చేయాలన్నారు. శత శాతం ఉత్తీర్ణతకు అధ్యాపకులంతా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈఓ వినోద్‌బాబు

NARSIPATNAM MUNICIPALITY

Roc.No.448/2020/E1 **TENDER NOTICE** Dated 16.12.2025

Narsipatnam Municipality inviting the following Tenders on 'e-procurement Platform under VMRDA Grant, 15th FC Grant, DMFT Grant & Municipal General Funds.

Sl No	Grant Name and No of Works	Tender Calling	Total Value	Download Starting Date & Time	Download Ending Date & Time
1	02 Works (VMRDA Grant)	1st Call	Rs. 80.00 Lakhs	16-12-2025 by 11:00 AM	30-12-2025 by 04:30 PM
2	01 Work (VMRDA Grant)	1st Call	Rs. 29.00 Lakhs	16-12-2025 by 11:00 AM	30-12-2025 by 04:30 PM
3	01 Work (VMRDA Grant)	2nd Call	Rs. 30.70 Lakhs	16-12-2025 by 11:00 AM	30-12-2025 by 04:30 PM
4	08 Works (VMRDA Grant)	5th Call	Rs. 15.50 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
5	01 Work (VMRDA Grant)	5th Call	Rs. 15.70 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
6	01 Work (VMRDA Grant)	5th Call	Rs. 12.60 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
7	01 Work (DMFT Funds)	6th Call	Rs. 1.90 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
8	01 Work (15th FC Grant)	2nd Call	Rs. 8.50 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
9	06 Works (General Funds)	1st Call	Rs. 21.40 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM
10	01 Work (General Funds)	1st Call	Rs. 2.10 Lakhs	16-12-2025 by 11:00 AM	23-12-2025 by 04:30 PM

For details logon to https://tender.apeprocurement.gov.in/ Contact Ph. No. 9494189576, 7702495544

Sd/- J.SURENDRA, Commissioner, Narsipatnam Municipality

జాతీయ రగ్బీ పోటీలకు తొమ్మిది మంది ఎంపిక

అచ్యుతాపురంలో ఎంపికైన బాలికలతో అసోసియేషన్ ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: సౌత్‌జోన్ అస్మిత్ రగ్బీ ఖేలో ఇండియా పోటీలకు జిల్లా నుంచి తొమ్మిది మంది ఎంపికయ్యారని రగ్బీ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు కొండ్రెడ్డి వెంకటరావు, జగదీష్ తెలిపారు. ఈనెల 16న గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 12 మంది మూడు విభాగాల్లో పాల్గొన్నారు. అండర్-15లో అనిమిరెడ్డి అర్చన, కావ్య, జూనియర్ విభాగంలో బొడ్డి కుసుమ, బి.అంజలి, జి.సుధ ఎంపికయ్యారు. సీనియర్ విభాగంలో ధర్మిరెడ్డి వసంత, రొంగలి దీపిక, రాజాన బాల, విష్ణుప్రియ ఎంపికయ్యారని తెలిపారు. వీరంతా వచ్చే నెలలో చెన్నైలో జరిగే సౌత్ జోన్ రగ్బీ లీగ్‌లో పాల్గొంటారన్నారు. ఎంపికైన తొమ్మిది మందిలో ఏడుగురు అచ్యుతాపురానికి చెందినవారు కావడం విశేషం. శిక్షణ అందిస్తున్న వెంకటేష్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు..

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీలకు జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక మంగళవారం జరిగింది. తుమ్మపాల క్రీడామైదానంలో జరిగిన ఈ ఎంపికకు జిల్లా నలుమూలల నుంచి 80 మంది బాలురు, 60 మంది బాలికలు పాల్గొన్నారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బాలబాలికల నుంచి 15 మంది చొప్పున రెండు జట్లను ఎంపిక చేశారు. ఈనెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. జిల్లా ఖోఖో అధ్యక్షులు దాడి జయవీర్, కార్యదర్శి సీహెచ్.ఎం.శ్రీనివాస్, అంతర్జాతీయ క్రీడాకారుడు దాడి శ్యామ్‌ప్రసాద్, పీలా వీరనాయుడు, కె.సూర్యనారాయణ, ఎం.సూర్యనారాయణ, పెంటారి జయబాబు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో మార్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. గుంటూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడాసమాఖ్య పోటీల్లో ఈ పాఠశాలకు చెందిన ఎం.యశ్వంత్ కుమార్, కార్తీక్, దివాకర్, ఎ.లక్ష్మీభవాని, యామిని, రతికదేవి రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.సూర్యనారాయణ వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఎ.లక్ష్మీభవాని జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.సూర్యనారాయణ వెల్లడించారు. విజేతలను ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ సభ్యులు

విజేతలతో పాఠశాల ఉపాధ్యాయులు

పదో తరగతిలో శతశాతం ఫలితాలే లక్ష్యం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు కోరారు. అనకాపల్లి పూడిపేటలో మంగళవారం పదో తరగతి వంద రోజుల ప్రణాళిక పుస్తకం పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో పలు ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు, ప్రత్యేక కార్యాచరణ చేపట్టారన్నారు. వంద రోజుల ప్రణాళికను ప్రతి ఉపాధ్యాయుడు తప్పకుండా ఆచరించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. తరచూ పరీక్షలు నిర్వహిస్తూ వారిలో పరీక్షల భయం పోగొట్టాలన్నారు. ప్రతి విద్యార్థి పరీక్ష తప్పకుండా సాధించేలా చూడాలన్నారు. మాదిరి పరీక్షా విధానం, ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో పట్టు సాధించే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే జిల్లా రాష్ట్రంలో ఉన్నతమైన స్థానంలో ఉన్నందున దానిని మరింత మెరుగు పరచాలన్నారు. శతశాతం ఫలితాలతో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానానికి తీసుకువచ్చేందుకు సమష్టి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారులు శ్రీధర్‌రెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, శంకర్, వెంకటేష్, పద్మజ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని అందజేస్తున్న డీఈఓ అప్పారావు నాయుడు

ఇంటింటి సర్వేపై శిక్షణ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టే యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై మంగళవారం జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామ, వార్డు సచివాయాల్లో ఉద్యోగులకు శిక్షణ నిర్వహించామని జిల్లా అధికారిణి మంజులవాణి పేర్కొన్నారు. మొబైల్ యాప్, సర్వేలో ఎలాంటి వివరాలు ఇంటింటా సర్వేలో సేకరించాలనే అంశాలపై అవగాహన కల్పించామన్నారు. త్వరలో ఇంటింట సర్వే ప్రారంభిస్తామన్నారు. చోడవరం, రావికమతం, అనకాపల్లి, బుచ్చెయ్యపేట, నర్సీపట్నం తదితర ప్రాంతాల్లో సర్వే శిక్షణను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్. స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు,స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R. గ్రూప్, వైజాగ్ ✆9121314141.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్ కలదు. సైజు 65x150, సంప్ర॥ 9494126429, 9848994957.

PEOPLE CARE

OLD AGE HOME

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

MVV Flora – 3 BHK for Sale 2050 sq.ft | Sai Priya Layout 2 Car Parkings | Contact: 8309390836.

RAMNAGAR

FLAT FOR SALE
SARADA TOWERS
Flat no: 401, East facing 1290 Sft, 2 Car parking available. at FACOR LAYOUT, SIRIPURAM Near Sampath Vinayaka temple road
✆ 9652252524

SIRIPURAM

FLAT FOR SALE
VIP TOWERS
Flat no: 1305, West facing 2000 Sft, 2 Car parking available. at SIRIPURAM VIP ROAD VISAKHAPATNAM
✆ 9652252524

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar+ G+1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

ANAKAPALLI

Land for Sale 0.48 Acres Location: Near by DIET College, Opp: Petrol Bunk, ISKON Temple Road, Anakapalli and Site Visit. Serious Buyers only Cont: 7799491400.

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

TO LET

SANKARAMATHAM

1250 Sft Flat Fully Funished Car Parking Nr: Sankara matam Rd, opp: Crown Bakery Veg only For Rent. Ph:7382941422.

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

JOBS

Walk-in Interviews: A Leading Real Estate Organisation Required the following Candidates: 1. Chief Managers (Mkt) M/F, Age: 35Y+, Degree, 2. Administrative Executive (F), Age: 30+, Degree, Time: 10AM- 7PM. Salary negotiable. Preferably Rtd./ Working Employees/ Insurance Agents/ HouseWives. ✆ 9347777899, 9848358118.

JOB VACANCIES
(FOR Sr.CITIZENS)
CHIEF MANAGERS (Admn):
5 Posts- M/F
Required for a Two Decades Successfull Org. For its VIZAG ZONE Preferably Retd. Officers from state/ Central/ Pub Sectors
INCOME : 70,000/- PM
Sr. MANAGERS:
8 Posts- M/F
AGE: 50+ with 10 Years Job Experience Required
INCOME: 40,000/- PM
Interviews on:
17th & 18th DEC-25
@ Hr Cabin, Centreal Office
Con: M.B.N. SATYANARAYANA
Doctors Colony, VSP
✆ 9573222999

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్ & గర్ల్స్ కావలెను: ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్ పార్క్, KGH ఎదుట, వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. ✆ 9849581868.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతీ, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటీ 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

బొటిక్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీస్ టైలర్ కావలెను. P.M. పాలెం వారికి ప్రాధాన్యత. Contact: 8885156465.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

విశాఖపట్నంలో 27 సం॥ చరిత్ర కలిగిన ప్ర॥ రియల్‌ఎస్టేట్ సంస్థలో నెలకు లక్ష రూ॥ సంపాదించుకొనే అవకాశం * జనరల్ మేనేజర్ & రీజనల్ మేనేజర్‌గా ఫుల్‌టైం లేదా పార్ట్‌టైం పనిచేయుటకు వ॥ 25 నుండి 60 సం॥ల లోపు పురుషులు, మహిళలు కావాలి * టార్గెట్ లేదు * టైమ్‌బాండ్ లేదు * పెట్టుబడి, అనుభవం అవసరం లేదు * పట్టుదల, నేర్పు, ఓర్పు ఉంటే చాలు * కష్టపడికాదు ఇష్టబడి పనిచేయాలి. గృహిణులు, రిటైర్డ్ అయినవారికి ప్రాధాన్యత. ✆ 8919807419.

WALK IN INTERVIEW
ORA MOTORS PVT. LTD. 2- Wheeler
BM (M), TL (M),
Sales Executive (M)
Front Office (F)
EDP Manager (M)
Digital Manager (M)
Job Locations:
Vizag City, Madhurawada, Gajuwaka,
Qly: 10th & Above Exp: Minimum 1 Year. Age Limit: 18 to 45 Years
Contact: 92810 43702

MARKETING/ SALES

Hyd based Tissue MFG Company required field, sales, Executives, fresher/ Experience, Bike must, Age 22-35, Resume 7997409992

SECURITY GUARDS

వైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మాస్టర్‌ప్లాన్

కోటవురట్ల, న్యూస్‌టుడే: మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి పల్లె, గిరిజన గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఐఐటీ ఖరగ్‌పూర్ అధికారుల బృందం సభ్యులు తెలిపారు. కోటవురట్లలో మంగళవారం పర్యటించిన వారు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. బృంద సభ్యుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ గౌరవ్‌దాస్ మహాపాత్ర మాట్లాడుతూ తొలివిడతగా ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్లు వేసిందన్నారు. తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసిందన్నారు. ఇంకా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి, రెండోవిడతలో అభివృద్ధి పనులు చేయడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలనే లక్ష్యంతో పర్యటిస్తున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో, సీసీ రోడ్ల కొరత, సెల్‌ఫోన్ నెట్‌వర్క్ లేకపోవడం, తాగునీటి సమస్యలు గుర్తించామన్నారు. సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అభివృద్ధి పనులపై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని చెప్పారు. ఎంపీడీఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అధికారులతో బృంద సభ్యులు

రైతాంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భూ సేకరణ విధానాలు కార్పొరేట్, బహుళజాతి కంపెనీల ప్రయోజనాల కోసమేనని రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ ఆరోపించారు. అనకాపల్లిలో మంగళవారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె ప్రసంగించారు. భూసేకరణ విధానాలకు వ్యతిరేకంగా, రైతుల పంటలకు గిట్టుబాటు ధర తదితర సమస్యలపై రైతు కూలీ సంఘం అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. జిల్లా కార్యదర్శి కోన మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో అనకాపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లా హర శ్రీనివాస రావు, నాయకులు ఆడారి అప్పారావు, అయితిరెడ్డి అప్పలనాయుడు, పైలి రమేష్, కిల్లి దేముడు, రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో ప్రతినిధుల ర్యాలీ

బయోగ్యాస్‌తో బహుళ ప్రయోజనాలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: బయోగ్యాస్‌తో బహుళ ప్రయోజనాలు సమకూరతాయని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ గంగాగ్నిరావు పేర్కొన్నారు. పాయకరావుపేట స్పేసెస్ డిగ్రీ కళాశాలలో బయోగ్యాస్ తయారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాల నుంచి పర్యావరణానికి హాని కలిగించకుండా గ్యాస్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. డెయిరీ, ఫార్మా, వ్యవసాయ వ్యర్థాలను వినియోగించి విద్యుత్, సేంద్రియ ఎరువు, వాహనాలకు ఇంధనం సిద్ధం చేయవచ్చన్నారు. దీనిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.వి.కె.నరసింహారావు, ఛైర్మన్ డాక్టర్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణారెడ్డి, శాస్త్రవేత్త నగేష్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగాగ్నిరావు

గంజాయితో నలుగురి అరెస్టు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: మన్యం నుంచి గంజాయి తరలిస్తున్న నలుగురిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై రిషికేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. పాతకృష్ణదేవిపేట చెరకు కాటా వద్ద మంగళవారం ఉదయం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. రెండు బైకులపై వస్తున్న నలుగురిని ఆపి తనిఖీ చేయగా 21 కేజీల గంజాయి లభ్యమైంది. అల్లూరి జిల్లాకు చెందిన వంతల బాబూరావు, పాంగి సత్తిబాబు, తమిళనాడుకు చెందిన సుంతరి, సెల్వేరును అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై చెప్పారు. వీరి నుంచి మూడు సెల్‌ఫోన్లు, రూ. 4,520 స్వాధీనం చేసుకున్నామన్నారు.

నిందితులతో పోలీసులు

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

కశింకోట, న్యూస్‌టుడే: తల్లికి కూతురు తలకొరివి పెట్టి రుణం తీర్చుకుంది. కశింకోట కస్పావీధికి చెందిన సేనాపతి సన్నమ్మ (66) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కూతురు సత్యవతి తల్లికి తలకొరివి పెట్టింది. బంధువుల సహకారంతో తల్లి అంత్యక్రియలను ఇద్దరు కుమార్తెలు పూర్తి చేశారు.

సుదీర్ఘ పోరాటాల ఫలితమే మాదిగ వర్గీకరణ

కశింకోట, న్యూస్‌టుడే: సుదీర్ఘ పోరాట ఫలితంగా వర్గీకరణ ఫలితాలు దక్కాయని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఎం.చిన సుబ్బారావు పేర్కొన్నారు. కశింకోటలో జిల్లా మాదిగల ఆత్మీయ సమావేశం జిల్లా సమితి అధ్యక్షులు యలక మల్లిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను దరి చేర్చుకోవాలని పార్టీల నాయకులను కోరారు. ప్రతినిధులు పోసపల్లి వెంకటరావు, టి.శ్రీనివాస్, మల్లిపూడి సత్యనారాయణ, ఇండిగపల్లి దేవుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చిన సుబ్బారావు

గర్భిణులకు ప్రత్యేక వైద్యంపై దృష్టి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ హైమావతి తెలిపారు. అనకాపల్లిలోని కార్యాలయం సమావేశహాలులో జిల్లాలోని వైద్య సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణుల ప్రమాదకర సమస్యలను ముందే గుర్తించి వైద్య సేవలు అందించాలన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యే వరకు నిరంతర పర్యవేక్షణతో వైద్యసేవలు అందించాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నత వైద్యుల దృష్టికి సమస్యను తీసుకొచ్చి పరిష్కరించేలా చూడాలన్నారు. నిపుణులతో శిక్షణ ఇప్పించారు. మాతాశిశు మరణాలు అరికట్టేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని సూచించారు. చోడవరం వైద్యాధికారి డాక్టర్ విష్ణుప్రియ, ఎన్‌సీడీ పీఓ ఎస్తేరురాణి, జిల్లా టీకాల అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ప్రశాంతి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ హైమావతి

అమర జవాన్లకు నివాళి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఇండో పాక్ యుద్ధంలో అమరులైన జవాన్లకు మంగళవారం అనకాపల్లిలో సైనిక్ వెల్ఫేర్ సంఘ సభ్యులు నివాళి అర్పించారు. మాజీ సైనికుడు హనుమంతరావు మాట్లాడుతూ 13 రోజుల పాటు జరిగిన యుద్ధంలో పాకిస్థాన్‌పై విజయం సాధించిన సంగతి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సంఘ సభ్యులు

జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా రాంబాబు

కొత్తూరు (అనకాపల్లి): జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా అనకాపల్లి మండలం రొంగలివానిపాలెం గ్రామానికి చెందిన రొంగలి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు మంగళవారం అనకాపల్లిలో జరిగాయి. ప్రధాన కార్యదర్శి- రాపేటి శివ సత్యనారాయణ), ఉపాధ్యక్షులుగా బి.త్రినాథరాజు, సహాయ కార్యదర్శి- పసుపులేటి భువనేశ్వర రావులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి ఎల్లారావు వ్యవహరించారు.

గోశాల గుర్తింపు రద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలంలో రక్షణ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన గోశాల గుర్తింపు రద్దు చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం రాత్రి జిల్లా పశుసంవర్ధక శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయకృష్ణన్ ఈ మేరకు ప్రకటించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అనకాపల్లి పట్టణం: పిసినికాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై ముగ్గురు కశింకోట వైపు వెళ్తుండగా వెనక నుంచి వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కోడెల పవన్ (19) మృతిచెందగా, పెంటకోట వినయ్‌కు గాయాలయ్యాయి. మరో యువకుడు బయటపడ్డారు. మృతుడు లారీలో క్లీనర్‌గా పనిచేస్తుండేవాడు. ఇతని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై రవికుమార్ తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర, వెంకటేశ్వర, పర్తిసాయి: **అఖండ-2**, సత్యనారాయణ స్క్రీన్1: **మోగ్లీ**, స్క్రీన్2: **ఆంధ్ర కింగ్ తాలూకా** షిర్డిసాయి: **డ్రైవ్**, **అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **ఉదయం, మొదటి ఆట అఖండ-2**, మ్యాట్నీ, రెండో ఆట **ఆంధ్ర కింగ్ తాలూకా**, బాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-2: **నాలుగు ఆటలు అఖండ-2.**

పాడి ఉత్పత్తుల పెంపునకు చర్యలు

పాయకరావుపేట గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల్లో పాడి ఉత్పత్తులు పెంచేందుకు ప్రభుత్వం పశుసంవర్థక శాఖ ద్వారా చర్యలు తీసుకుంటోందని ఆ శాఖ సహాయ అధికారి వీర్రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సత్యవరంలో పెయ్య దూడల ఉత్పత్తిపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచి రాము, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అవీ ఇవీ

సముద్రపు నాచుతో ఉపాధి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మత్స్యకార మహిళలకు సముద్ర నాచు పెంచడం ద్వారా ఉపాధి లభిస్తుందని ఎంపీడీఓ మీనాకుమారి తెలిపారు. వెలుగు ఆధ్వర్యంలో మంగళవారం రేవుపోలవరంలో మత్స్యకార మహిళలకు సముద్ర నాచు పెంపకంపై శిక్షణ ఇచ్చారు. ఏపీఎం శివప్రసాద్, మాజీ సర్పంచి చోడిపల్లి బంగారి, తెదేపా మాజీ మండల అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిమితుల తొలగింపుపై హర్షం

కొత్తూరు (అనకాపల్లి): మహిళా ఉపాధ్యాయులు సుదీర్ఘ కాలం నుంచి ఎదురు చూస్తున్న పిల్లల సంరక్షణ సెలవు పరిమితులను తొలగిస్తూ సీఎం చంద్రబాబు ఉత్తర్వులు విడుదల చేయడంపై నోబుల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంపాల వెంకట రమణ, నక్కా శ్రీనుబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి హర్షం వ్యక్తం చేశారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

అచ్యుతాపురం: చోడపల్లి, దిబ్బపాలెం, పెదపాడు, ఖాజీపాలెం, తిమ్మరాజుపేట, హరిపాలెం, అందలాపల్లి, జగ్గన్నపేట క్లస్టర్ పరిధిలో గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం 4 గంటలవరకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్, ఏఈ శ్రీనివాసరావు, బానుప్రకాశ్ తెలిపారు.

ఉపమాకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాకలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హెల్ప్‌ఫుల్ హ్యాండ్స్ సామాజిక వారధి స్వచ్ఛంద సంస్థ శంకర్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి సుమారు 70 మంది వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 30 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు గుర్తించారు. ప్రతినిధులు సతీష్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో రోబో-మ్యాథ్స్ ప్రదర్శన 20న

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఈనెల 20న అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో రోబో-మ్యాథ్స్ ప్రదర్శన కార్యక్రమం ఢిల్లీకి చెందిన స్టెంరోబో సంస్థ నిర్వహిస్తుందని సంస్థ చైర్మన్ దర్శిరెడ్డి ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రచార గోడపత్రికను మంగళవారం విద్యార్థులతో కలిసి ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు దీనిలో ఉచితంగా పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

నేడు ఎన్జీవో అనకాపల్లి యూనిట్ ఎన్నిక

అనకాపల్లి పట్టణం: అనకాపల్లి ఎన్జీఓ యూనిట్ ఎన్నిక బుధవారం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ పీలా సూర్యనారాయణ తెలిపారు. జిల్లా మలేరియా కార్యాలయంలో ఉదయం 9 గంటలకు ఎన్నిక నిర్వహిస్తామన్నారు.

ఎలమంచిలిలో 26న

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి ఎన్జీఓ తాలూకా యూనిట్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి రఘునాథస్వామి చెప్పారు. ఈమేరకు మంగళవారం ఆయన ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 18న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకూ నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 19న ఉపసంహరణ ఉంటుందన్నారు. 26న ఉదయం 8 నుంచి సాయంత్రం 3 గంటల వరకూ ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్జీఓలంతా ఈ ఎన్నికల్లో పాల్గొనవచ్చున్నారు

వార్డు మాజీ సభ్యుడి మృతి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన తెదేపా పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు చిరుకూరి పేర్రాజు తండ్రి, మాజీ వార్డు సభ్యుడు చిరుకూరి అప్పారావు(80) మంగళవారం గుండెపోటుతో మృతిచెందారు. ఈయన గతంలో రెండు దఫాలు వార్డుసభ్యుడిగా పనిచేశారు. తెదేపా మండల, పట్టణ శాఖల అధ్యక్షులు చించలపు ప్రదీప్, యాళ్ల వరహాలబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులు నివాళులర్పించారు.

హంగులతో రావుగోపాలరావు కళాక్షేత్రం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

అనకాపల్లిలోని రావుగోపాలరావు కళాక్షేత్రాన్ని హంగులతో తీర్చిదిద్దే పనులు చురుగ్గా సాగుతున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి దీనిని అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నారు. మాజీ మంత్రి దాడివీరభద్రరావు హయాంలో దీనిని నిర్మించారు. సభలు, సమావేశాలు, కళాప్రదర్శనలతో పాటు వివాహ శుభకార్యాలు ఇక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తక్కువ ధరతో వేడుకలను ఇక్కడ నిర్వహించుకోవడానికి అవకాశం ఉండేది. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్వహణ పడకేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ కళాక్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవ తీసుకుని వీఎంఆర్‌డీఏ రూ.1.80 కోట్లు మంజూరు చేయించారు. కళావేదిక, ప్రేక్షకులు కూర్చోవడానికి, హాలులో సౌకర్యాలకు రూ.కోటితో పనులు జరుగుతున్నాయి. కళాక్షేత్రం ముందు భాగంలో రూ. 80 లక్షలతో దుకాణ సముదాయం పనులు చేపడుతున్నారు. కళాక్షేత్రం వెనక భాగంలోని ఖాళీ స్థలం ఉంది. ఇక్కడ అతిథి గృహాన్ని నిర్మించేందుకు మరో రూ. 48 లక్షలు మంజూరయ్యాయి. అనకాపల్లి జిల్లా కేంద్రంగా మారడంతో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల తాకిడి పెరిగింది. వీరికి వసతి సదుపాయం లేక ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్మాణం చేపట్టారు. ఫిబ్రవరి నాటికి పనులు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వీఎంఆర్‌డీఏ ఏఈ మోహన్ తెలిపారు.

కళాక్షేత్రంలో నిర్మాణ పనులు

అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తారకరామాకాలనీ జడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను హెచ్ఎం ఆళ్ల సుధాకర్ ప్రారంభించారు. సైన్సు, గణితం తదితరాలపై విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు. సైన్సు ఉపాధ్యాయులు తిరుమల కుమార్, హేమలత, సువర్ణ, శోభారాణి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వరద వెంకటకృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై సమావేశం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఈ నెల 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు కోరారు. మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు.

శిథిల భవనం.. పొంచి ఉన్న ప్రమాదం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

చిన్నారుల సందడితో కళకళలాడే సరస్వతి నిలయాల్లో మృత్యువు శిథిల భవనాల రూపంలో పొంచి ఉంటోంది. పాఠశాల ఆవరణలో ఏళ్ల తరబడి ఉన్న వీటిని తొలగింపులో తీవ్రమైన జాప్యం చేస్తున్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు హడావుడిచేసి ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. అరట్లకోటలోని ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఆవరణలో పాత భవనం పూర్తిగా పాడైంది. దీంతో ఇక్కడ తరగతుల నిర్వహణను నిలిపివేశారు. పక్కనే ఉన్న మరో భవనంలో విద్యార్థులు ఉంటున్నారు. అయితే విరామ సమయంలో ఇక్కడే ఆటలు ఆడుకుంటున్నారు. దీనిలోకి వెళ్లకుండా ఎర్ర రంగు రిబ్బన్ కట్టి వదిలేశారు. రాజానగరం ఉన్నత పాఠశాలలోని తుపాను రక్షిత భవనాన్ని తొలగించాల్సి ఉంది. అధికారులు స్పందించి సకాలంలో పాత భవనాలు కూల్చేందుకు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

అరట్లకోటలో కూలేందుకు సిద్ధంగా ..

రబీకి లేదిక బెంగ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తాండవ నది నిండుగా నీటితో కళకళలాడుతోంది. సాధారణంగా డిసెంబరు నాటికి ఏటా నదిలో జలాలు తగ్గుతాయి. కేవలం భూమి, ముఠా ఆనకట్టల వద్ద మాత్రమే జలసిరులు కనిపిస్తాయి. ఈ ఏడాది దానికి భిన్నంగా నది నిండుగా ప్రవహిస్తోంది. ఆలస్యంగానైనా క్రమం తప్పకుండా వరుణుడు వర్షించాడు. ఖరీఫ్‌లో సాధారణ స్థాయికి మించి పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వరినాట్లు పడ్డాయి. ప్రస్తుతం ఎక్కడ చూసినా కోతల సందడి కనిపిస్తోంది. తాండవ రిజర్వాయరు నుంచి సైతం నీరు తాండవ నదిలోకి చేరుతోంది. దీంతో పట్టణ పరిధిలోని భూమి, ముఠా ఆనకట్టల వద్ద జలకళ ఉట్టిపడుతోంది. వీటి ద్వారా పంట కాలువల్లోకి సమృద్ధిగా సాగునీరు చేరుతోంది. మండలంలోని గోపాలపట్నం ఆవ, శ్రీరాంపురంలోని పాయకరానింగారి చెరువు, కేశవరం, కొత్తూరు, కుమారపురం తదితర గ్రామాల్లోని చెరువుల్లోనూ నీరు పుష్కలంగా ఉంది. దీంతో రబీలోనూ వరి సాగుకు అన్నదాత సన్నద్ధమవుతున్నారు. వీటితోపాటు అపరాలు సాగుకు శ్రీకారం చుట్టారు. రానున్న వేసవిలోనూ నీటి ఎద్దడి పెద్దగా ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ముఠా ఆనకట్ట వద్ద జలకళ

అసంపూర్తి నిర్మాణం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో డీఎస్పీ కార్యాలయం భవనం పనులు అసంపూర్తిగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ పనిచేసిన డీఎస్పీ పాత భవనాన్ని తొలగించి కొత్త భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కొంత కాలం డీఎస్పీ కార్యాలయాన్ని పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ భవనం పనులు కొంతవరకు చేపట్టి డీఎస్పీ, సిబ్బంది ఉండడానికి వీలుగా సౌకర్యాలు కల్పించారు. భవనానికి పూర్తి హంగులు కల్పించలేదు. డీఎస్పీ భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దేలా పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అనకాపల్లిలో డీఎస్పీ కార్యాలయం భవనం

జలజీవన్ మిషన్ పనులు వేగవంతం

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటికి తాగునీటి కుళాయి ఏర్పాటులో భాగంగా చేపడుతున్న జలజీవన్ మిషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పైపులైన్లు ఏర్పాటుకు జోరుగా యంత్రాలతో పనులు చేపడుతున్నారు. కందిపూడి, రాజగోపాలపురం, ఈదటం, కేశవరం తదితర గ్రామాల్లో నిర్మించిన తాగునీటి పథకాలకు నీటిని సరఫరా చేసి వాటి నుంచి పైపుల ద్వారా నీటిని అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పవి తేజ తెలిపారు. ఈ పనులకు సుమారు రూ.85 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అసంపూర్తి పనులన్నీ పూర్తి చేసేలా దృష్టి సారించామన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో పథకం లక్ష్యం చేరుకున్నట్లు వివరించారు. వచ్చే వేసవి సీజన్‌కు తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

రాజగోపాలపురం వద్ద పైపులైను పనులు

గుంతలు పూడ్చి.. ఇబ్బందులు గట్టెక్కించి

నక్కపల్లి, న్యూస్‌టుడే: రహదారుల మరమ్మతుకు నిధులు రావడంతో పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రధానంగా ర.భ.శా. పరిధిలోని పలు ప్రధాన రహదారుల మరమ్మతుకు ప్రభుత్వం రూ. 6.60 లక్షలు మంజూరు చేసింది. ప్రస్తుతం నక్కపల్లి నుంచి వయా ఉపమాక మీదుగా, రాజయ్యపేటకు వెళ్లే రోడ్డు, నక్కపల్లి నుంచి వయా పెదబొడుగులు మీదుగా చినగుమ్ములూరు వెళ్లే మార్గాల్లో పనులు మొదలు పెట్టారు. ముఖ్యంగా నక్కపల్లి, ఉపమాక ప్రాంతాల్లో రోడ్డు బాగా దెబ్బతింది. చినగుమ్ములూరు రోడ్డులోనూ కొన్నిచోట్ల రోడ్డు బాగా దెబ్బతింది. ఇక్కడ మరమ్మతు జరగనుండటంతో ఇబ్బందులు తొలగనున్నాయి.

ఉపమాక రోడ్డులో చేస్తున్న పనులు

అల్లుకున్న నిర్లక్ష్యం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలమంచిలి నుంచి పెదపల్లి వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభాలకు తుప్పలు అల్లుకున్నాయి. స్తంభం కనిపించకుండా పైకి ఎగబాకి తీగలను సైతం చుట్టేశాయి. ప్రమాదాలు చోటుచేసుకోకుండా తుప్పలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ధనుర్మాస ఉత్సవాలకు శ్రీకారం

పాయకరావుపేట, మునగపాక, రాంబిల్లి: ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం శ్రీకారం చుట్టారు. పేట పాండురంగస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు కృష్ణస్వామి నేతృత్వంలో భక్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పట్టణ తెదేపా అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు నెంగంకు కొబ్బరికాయ కొట్టి క్రతువుకు నాంది పలికారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.దివ్యతేజ, జూర్డ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ముగనపాకలో భక్తులు నృసింహస్వామి మాలధారణ ధరించారు. జనవరి 14 వరకు మేలుకొలుపు నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ పెతకంశెట్టి రామజోగినాయుడు తెలిపారు. తిమ్మరాజుపేటలో నిర్మిస్తున్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయప్రాంగణంలో మంగళవారం సుదర్శన నృసింహ యాగం నిర్వహించారు. దిమిలి శ్రీవల్లభ నారాయణస్వామి ఆలయంలో వల్లభనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వాడ్రాపల్లి పెదరామస్వామి ఆలయంలో...

రుణాల వినియోగంతో ఆర్థికాభివృద్ధి

నక్కపల్లి, న్యూస్‌టుడే: పొదుపు సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ బి.చైతన్య సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఏపీఎం కె.శ్రీనివాసరావు మహిళా సమాఖ్య మండల సమావేశం ఏర్పాటు చేశారు. లీడ్ బ్యాంకు మేనేజరు సత్యనారాయణ, బ్యాంకు లింకేజీ ప్రాజెక్టు మేనేజరు కుమారస్వామి సమాఖ్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

అచ్యుతాపురం: విద్యార్థి స్థాయి నుంచే చట్టాలపై అవగాహన అవసరమని సీఐ చంద్రశేఖరరావు తెలిపారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నేరాల నియంత్రణ అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్సై సుధాకరరావు, వెంకటరావు, హెచ్ఎం పద్మావతి పాల్గొన్నారు.

సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తు వృథా వినియోగాన్ని తగ్గించుకోవాలని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. ఇందన పొదుపు వారోత్సవంలో భాగంగా ఉపకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం అవగాహన కల్పించారు. ప్రజలు సౌర విద్యుత్తుపై అవగాహన పెంచుకొని సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రచార పత్రాలను చూపిస్తున్న విద్యుత్తు అధికారులు, ఏఈ శ్రీనివాసరావు

కఠిన చర్యలు తీసుకోవాలి

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని వేంపాడు ప్రాంతంలో ట్రాక్టర్లపై మట్టి తరలింపును అడ్డుకుని అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపీటీసీ, తెదేపా నాయకుడు కుంచె మధు కోరారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. కొందరు ఇంటి నిర్మాణాలు, సొంత అవసరాల నిమిత్తం మట్టి తరలిస్తుంటే ఏఎంఆర్ సంస్థ ప్రతినిధులమంటూ కొందరు వాహనాలను అడ్డగిస్తున్నారన్నారు. వాహన యజమానులనుంచి సీనరేజి పేరిట అక్రమ వసూళ్లు చేస్తున్నారని, దీనిపై వారిని ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలిస్తున్నారన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

కశింకోట, న్యూస్‌టుడే: పీఏసీఎస్ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కశింకోటలో మంగళవారం స్థానిక జిల్లా కోఆపరేటివ్ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సంఘ అధ్యక్షులు బొడ్డేటి లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.లోవరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి), న్యూస్‌టుడే: మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో మంగళవారం అధికారులతో కలిసి జాబ్‌మేళాను కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం పట్టణంలోని ఆదినారాయణ మహిళా కళాశాలలో ఈ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 56 కంపెనీలు 3152 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. ముందుగా నైపుణ్యం యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గోవిందరావు, జోనల్ కమిషనర్ చక్రవర్తి, అధికారులు పాల్గొన్నారు. సమస్యలపై వినతులు స్వీకరించారు.

★ గవరపాలెం అగ్గిమర్రిచెట్టు వద్ద ఉన్న జగన్నాథ స్వామి ఆలయంలో లక్ష ప్రదక్షిణ కార్యక్రమం చేపడుతున్నామని ఆలయ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం అందజేశారు. గౌరీ పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కొణతాల, అధికారులు

అపరాల సాగు మేలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రబీలో అపరాలు సాగు చేసుకోవడం మేలని వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ సూచించారు. దేవవరం, చినదొడ్డిగల్లు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులతో మాట్లాడుతూ వరి కోతకు ముందే వీటి విత్తనాలను చల్లుకోవాలన్నారు. రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చినదొడ్డిగల్లులో చిరుధాన్యాల కిట్‌లు ఉచితంగా అందించారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవర సత్యనారాయణ, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు వెలగా ఈశ్వరరావు, మాజీ సర్పంచి వెలగా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఇక్కడి గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులకు భూసార పరీక్షలు, సంరక్షణ ఆవశ్యకతపై భూసార పరీక్షా కేంద్రం అనకాపల్లి అధికారిణి నాగసాయి అవగాహన కల్పించారు. పీఎంశ్రీ కార్యక్రమంలో భాగంగా 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: జానకయ్యపేటలో మంగళవారం పలువురు రైతులకు కూటమి నాయకులు యూరియా పంపిణీ చేశారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు కురందాసు నూకరాజు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు తదితరులు వీటిని అందించారు. సర్పంచి కురందాసు సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

చినదొడ్డిగల్లులో చిరుధాన్యాల కిట్ల పంపిణీలో అధికారులు

ఆధార్ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఆధార్ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ చిన్నారావు కోరారు. ఉచిత ఆధార్ శిబిరాలు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 24 వరకు ఎంపిక చేసిన జడ్పీ పాఠశాలల్లో ఈ శిబిరాలు జరుగుతాయని చెప్పారు. ఈనెల 17న అచ్యుతాపురం జడ్పీ పాఠశాల, 18, 19 తేదీల్లో హరిపాలెం, 20, 21, 22 తేదీల్లో దోసూరు, 23, 24 తేదీల్లో పూడిమడక జడ్పీ ఉన్నత పాఠశాలలో శిబిరాలు జరుగుతాయన్నారు. ఆధార్ నమోదు, పేరుమార్పు, బయోమెట్రిక్, ఫొటో, మొబైల్ నంబర్, చిరునామా మార్పులను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రంథాలయాలకు పాఠకుల సంఖ్య పెంచేలా చర్యలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: గ్రంథాలయాల్లో పాఠకుల సంఖ్య మరింత పెరిగేలా చూడాలని ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజు సూచించారు. చినదొడ్డిగల్లు గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఇక్కడి పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎలమంచిలి, పాయకరావుపేట అధికారులు వి.ఆనందరావు, వి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగంలోకి తేవాలి

కొత్తూరు (అనకాపల్లి): జిల్లా గ్రంథాలయాన్ని వెంటనే ప్రారంభించాలని సిద్ధార్థ సోషల్ సర్వీస్, కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం కోరారు. భవనం వద్ద మంగళవారం నిరసన తెలిపారు.

ప్రజల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రజల పక్షాన నిలిచి ఎలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే ఉండేలా చర్యలు చేపట్టారని జనసేన నేతలు పేర్కొన్నారు. ఆ పార్టీ ఎలమంచిలి పట్టణ శాఖ అధ్యక్షులు బొద్దపు శ్రీను, అచ్యుతాపురం, రాంబిల్లి, మునగపాక, ఎలమంచిలి మండల పార్టీ అధ్యక్షులు ఎం.రామదాజు, నూకన్నదొర, టి.పరుశురాం, అన్నం బాబ్జీ ఎలమంచిలిలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎలమంచిలి నియోజకవర్గాన్ని అనకాపల్లి డివిజన్‌లోనే ఉంచాలని కూటమి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రవీంద్రకు వివరించి వినతిపత్రం కూడా అందించారన్నారు. పంచదార్ల ఆలయ చరిత్రను కాపాడాలని క్వారీకి వచ్చిన అనుమతులను ఎమ్మెల్యే రద్దు చేయాలని కోరారన్నారు. నాయకులు కర్రి ఝాన్సీ, దొడ్డి శ్రీను, దాడి ముసలినాయుడు, పల్లా సత్యనారాయణ, కొఠారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నక్కపల్లి ఐసీడీఎస్ సమన్వయకర్త రంజాన్‌బీబీ తెలిపారు. మండలంలోని సత్యవరం, పెంటకోట గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల అనర్థాలపై అవగాహన కల్పించారు. వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టరీత్యానేరం

మునగపాక, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీఓ ఇందిరాదేవి అన్నారు. మునగపాక పీఏసీఎస్ సామాజిక భవనంలో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న సీడీపీఓ ఇందిరాదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారందరిపైనా కఠిన చర్యలు తప్పవన్నారు. అసిస్టెంట్ సీడీపీఓ రమణకుమారి, సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, అపరంజని, కొండమ్మ, సుహాసిని పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

గణితంతో ఎన్నో ఉపయోగాలు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు గణితంతో ఎన్నో ఉపయోగాలుంటాయని జంపపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయులు సరోజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ నెల 22న శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో గణిత వారోత్సవాలు ఈ 15 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నారు. గణితంపై విద్యార్థులకు ప్రత్యేకంగా చిత్రలేఖనం, గణిత నమూనాలు ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గణితంపై మరింత పట్టు సాధించేందుకు విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగకరమని ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి పేర్కొన్నారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

గణితంపై వివిధ రకాలు చిత్రాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: గవరపాలెం పరమేశ్వరి ఉద్యానంలో పిల్లలు ఆడుకునే వస్తువులు పాడైపోయాయి. – **కొణతాల బుజ్జి, అనకాపల్లి ✓:** ఉద్యానాన్ని అభివృద్ధి చేస్తాం. పాడైన ఆట వస్తువులు బాగు చేయిస్తాం. – **కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: చదువుల వారి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – **ప్రవీణ్, అనకాపల్లి ✓:** వెంటనే వ్యర్థాలు తొలగిస్తాం. – **చక్రవర్తి, జోనల్ కమిషనర్**

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: యానాద్రి కాలువలో చెత్త పేరుకుపోయింది. –**మల్లి, ఎలమంచిలి ✓:** చెత్త తొలగించి శుభ్రం చేయిస్తాం. – **ప్రసాదరాజు, కమిషనర్**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: పెదపాడులో పందులతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. – **సన్యాసిరావు, పెదపాడు ✓:** పెంపకందారులను దూరంగా పెంచాలని ఆదేశిస్తాం.– **చిన్నారావు, ఎంపీడీఓ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పాయకరావుపేట బాలికోన్నత పాఠశాల పక్క వీధిలో సిమెంట్ రోడ్డుకు బీటలు వచ్చి కుంగిపోయింది. – **వంశీ, స్థానికుడు ✓:** రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. – **కె.డేవిడ్, ఈవో**

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ?: వమ్మవరంలో వీధి దీపాలు రాత్రి పగలు తేడా లేకుండా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. కొన్ని నెలలుగా విద్యుత్తు వృథా అవుతోంది. – **శేఖర్, స్థానికుడు ✓:** వీధి దీపాలు పగటి పూట వెలగకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశిస్తాం. – **సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ, ఎస్.రాయవరం**

In the Honourable Court of the principal junior civil judge at anakapalli.

E.P.84/2023 O.S.47/2019

Vuddagiri Suryanarayana Murthy ....DHr

Vs

Kandregula Uma Maheswararao and another ....JDrs

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ షైకం రాబట్టు కోరి JDలు స్వాధీన హక్కు అనుభవములలో గల దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలం కోరి DHrపై నెంబరున అమలు దాఖలు చేసి ఆర్డరు పొందిరి. సదరు ఆర్డరుప్రకారం దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై కోర్టులో తే. **05-01-2026** దీని ఉదయం గం.10.30 ని.లగాయితు వేలం వేయబడును. కావలయు వారు యిస్తిహారుకు షరతులకు లోబడి సదరు బహిరంగ వేలంలో పాల్గొని వేలం పాట పాడుకొనవచ్చును. యింకను వివర ములు కావలసినచో DHr అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

షెడ్యూల్/Schedule

Visakhapatnam District Yalamanchili Sub Registry Munagapaka Mandal, malipaka village, malipaka village taluka No.312 zirayat patta, Dry land survey no:389.4 in AC 0.87 Cents/0.352 Hectars land bounded by

East: Kamaraju cultivation kaluva

South: Pentakota Subbalakshmi land

West: Koribilli Lakshmi land

North: Pentakota Satyanarayana ect land

Dhr value Rs.15,00,000

Amin value Rs.35,00,000

Market value Rs.15,66,000

BUDDHA BALARAMA SRINIVASA RAO

Advocate for DHr

Anakapalli. Ph: 9848907181

(c) eenadu

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య: అడి1: అన్నగారు వస్తున్నారు, అమర కావ్యం, పైసావాలా, డ్రైవ్, అడి 2: అడి 3: అఖండ-2, అడి 4: అఖండ-2, మిస్టర్ యస్, రాజా: అఖండ-2, బంగార్రాజు: మోగిలి, చోడవరం: శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలూకా, సాయిలక్ష్మి: పాంచ్ మినార్, పూర్ణ: అఖండ2

రెండో పంటగా అపరాలు సాగు చేయండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: వరికోతల తర్వాత రెండో పంటగా అపరాలు సాగు చేస్తే మంచి లాభాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని ఏవో అప్పారావు రైతులకు సూచించారు. మంగళవారం పైడిపాల, పాపయ్యపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అపరాలు వేసుకుంటే రెండునెలల్లో పంట చేతికొస్తుందన్నారు. తెగుళ్లు సోకకుండా ఉండేందుకు అవసరమైన సూచనలు చేశారు. రైతుసేవ కేంద్రాల ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేత గొలుగొండ జట్టు

జ్ఞాపికలతో విజేత జట్టు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల ఆటల పోటీలు మంగళవారం సాయంత్రంతో ముగిశాయి. నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ పరిధిలో స్థానిక ప్రభుత్వ హైస్కూల్ క్రీడామైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్లో మాడుగుల మండల జట్టుపై గొలుగొండ మండల జట్టు గెలుపొందింది. విజేతలకు జిల్లా ఉప విద్యాధికారి అప్పారావు, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, ఎంఈవో తలుపులు జ్ఞాపికలు అందజేశారు. ఉపాధ్యాయుల త్రోబాల్ పోటీల్లో నర్సీపట్నం జట్టు విజేతలుగా నిలిచారు.

ఆధునిక వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

చీడికాడ, న్యూస్‌టుడే: రైతులు ఆధునిక వ్యవసాయ విధానాలను పాటించాలని, లాభదాయకమైన పంటలను సాగు చేయాలని అనకాపల్లి ప్రాంతీయ పరిశోధన స్థానం సంచాలకుడు ముకుందరావు అన్నారు. చీడికాడ మండలం రైతు సేవా కేంద్రంలో కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆర్‌ఏడబ్ల్యూఈపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు ప్రాజెక్టులను రైతులకు వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ నారాయణమ్మ రైతులు పాటిస్తున్న పద్ధతులను తెలుసుకుంటున్న విద్యార్థులను అభినందించారు. ఏడీ రవీంద్రనాథ్, ఏఓ కృష్ణవేణి, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త రాజకుమార్, శాస్త్రవేత్తలు డాక్టర్ సత్తిబాబు, సౌజన్య, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రాంతీయ పరిశోధన స్థానం సంచాలకుడు ముకుందరావు

నిరుపయోగంగా సంపద కేంద్రాలు
హడావుడిగా పరిశీలన

ముద్దుర్తి సంపదకేంద్రం సమీపంలో వృథాగా ఉన్న కుండీలు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను వేరుచేసి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అధికారులు నీరుగారుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత వైకాపా ప్రభుత్వంలో మూతపడిన సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రాల్లో ఎరువులను తయారుచేసి పంచాయతీలకు ఆదాయవనరులను సమకూర్చాలని సంబంధితాధికారులకు నిర్దేశించింది. అధికారులు మాత్రం హడావుడిగా గ్రామాల్లో ఉన్న సంపద కేంద్రాలను పరిశీలించి వదిలేశారు. మండలంలో 32 పంచాయతీలకుగాను 22 పంచాయతీల్లో సంపద కేంద్రాలు ఉన్నాయి. అవికూడా దాదాపు సగానికి పైగా వినియోగంలోకి తీసుకురాలేదు. కొన్నిచోట్ల భవనాలు బీటలువారి ఉన్నాయి. దీనికితోడు ఇతర కేంద్రాలకు తలుపులు లేని పరిస్థితి నెలకొంది.

■ చోడవరం, ముద్దుర్తి, గవరవరం, లక్ష్మీపురం, కన్నంపాలెం, దాకిపల్లి, జన్నవరం, గౌరీపట్నం, రాయపురాజుపేట తదితర గ్రామాల్లో సంపద కేంద్రాలు ఉన్నప్పటికీ నిరుపయోగంగా మారాయి. మిగతా గ్రామాల్లో స్థల సమస్యతో కేంద్రాలను నిర్మించలేదు. గ్రామాల్లో ఎక్కడికక్కడే చెత్తచెదారాలు పేరుకుపోయి కనిపిస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో సంపద కేంద్రాల సమీపానే పారిశుద్ధ్య సమస్య కనిపిస్తోంది. ఆయా గ్రామాల్లో ప్రజలకు వీటిపై ఎటువంటి అవగాహన కల్పించలేదు. తడి, పొడి చెత్తను వేరువేరుగా వదిలేస్తుండటంతో కేంద్రాల వద్ద కుండీలు నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మూతబడితున్నాయి

రోలుగుంట, చోడవరం, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు కూటమి సర్కారు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నప్పటికీ గ్రామాల్లో బడిఈడు పిల్లలు లేక పాఠశాలలు మూతపడుతున్నాయి. గ్రామం అంతా గాలించినా పిల్లలేక ఆయా ఉపాధ్యాయులను మరో ప్రాంతానికి డిప్యుటేషన్ విధానంపై పంపిస్తూ నెట్టుకొస్తున్నారు. మండలంలోని 24పంచాయతీలకు సంబంధించి 54పాఠశాలలున్నాయి. వీటిలో 8హైస్కూళ్లుకాగా 2ఉన్నత పాఠశాలలు. మిగిలిన 44ప్రాథమిక పాఠశాలల్లో సుమారు 2300 పిల్లలు చదువుతున్నారు. ఇందులో బడిఈడు పిల్లలు లేక కొంతలం శివారు పాపంపేట, అప్పారావు శివారు కె.కొత్తూరు పాఠశాలలు ఈ ఏడాది అక్టోబరులో మూతపడ్డాయని ఆయా ఉపాధ్యాయులను ఎం.కె.పట్నం, జె.నాయుడిపాలెంకు డిప్యుటేషన్‌పై పంపించారు.

ఇద్దరే ఇద్దరు..! సింహాద్రిపురం మండల పరిషత్ పాఠశాల ప్రమాద స్థాయిలో ఉంది. ప్రస్తుతం ఇద్దరే పిల్లలు పాఠశాల వస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి వారూ మానేస్తే పాఠశాలను మూసివేస్తారు. పాఠశాలకు పిల్లలు వచ్చేలా చూడాలని మండల విద్యాశాఖ అధికారులు చేస్తున్న విజ్ఞప్తిని గ్రామస్థులు పట్టించుకోలేదు. గ్రామం నుంచి చోడవరం, ఇతర పట్టణాలకు 20 మందికి పైగా పిల్లలు వేరే పాఠశాలల్లో చదువుతున్నారు. దీనిపై యువత దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఇద్దరు విద్యార్థులకు పాఠాలు చెప్తున్న ఉపాధ్యాయిని

క్విజ్‌లో మెరుపులు.. ప్రతిభకు ప్రశంసలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పాఠ్యాంశాలు, సమకాలీన అంశాలపై సంధించిన ప్రశ్నలకు విద్యార్థులు చురుగ్గా సమాధానాలు చెప్పి అందరి ప్రశంసలు అందుకున్నారు. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలికల పాఠశాలలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఏడు నుంచి పదో తరగతుల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన తమలపు ప్రవల్లిక, రుత్తల సాయిదేవి, పైల గుణశ్రీకి ప్రధానోపాధ్యాయిని కె.వి.మాధవి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు విజయకుమారి, శైలజ పోటీలను పర్యవేక్షించారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయిని మాధవి

ఆక్రమణలు తొలగించాల్సిన బాధ్యత రెవెన్యూశాఖదే

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు తొలగించాల్సిన బాధ్యత రెవెన్యూశాఖదే అని పీజీఆర్ఎస్ మండల నోడల్ అధికారిణి కె.మనోరమ పేర్కొన్నారు. ఎక్కడైనా ఆక్రమణలుంటే వెంటనే తొలగించి, ఆ భూమిలో హెచ్చరిక బోర్డులు పెట్టాలన్నారు. దేవరాపల్లి మండలంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అక్టోబరులో ప్రజల నుంచి వచ్చిన అర్జీల్లో సమస్య పరిష్కరించినట్లు చూపించిన 32 అర్జీలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. కొన్ని సమస్యల పరిష్కారంలో ఏ విధమైన నిబంధనలు పాటించారో తహసీల్దార్ పి.లక్ష్మీదేవిని అడిగి తెలుసుకున్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న అధికారిణి మనోరమ

ప్రత్యేక గ్రామసభ రసాభాస

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని తట్టబంద సచివాలయం వద్ద ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కోసం అధికారులు మంగళవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ రసాభాసగా మారింది. ప్రస్తుత తెదేపా సర్పంచి గోకాడ రమణ విభజనకు అనుకూలంగా ఉండగా, అదే పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యుడు శేషుబాబు, మాజీ ఉపసర్పంచి సింబోతు నాయుడు దీన్ని వ్యతిరేకించారు. బాహాబాహీకి దిగి పరస్పరం కుర్చీలు విసురుకున్నారు.

■ తట్టబంద పంచాయతీలో ఎల్.ఎన్.పురం, బూరుగుపాలెం, కసిరెడ్డిపాలెం, సాయినగర్, పొర్లుపాలెం, బల్జిపాలెం గ్రామాలు ఉన్నాయి. 3వేల జనాభా, 2100 మంది ఓటర్లు ఉన్నారు. ఎల్.ఎన్.పురం, బూరుగుపాలెం, కసిరెడ్డిపాలెం, పొర్లుపాలెం గ్రామాలను తట్టబంద పంచాయతీ నుంచి విడదీసి ఎల్.ఎన్.పురం కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని సర్పంచి గోకాడ రమణ, అతడి వర్గీయులు మండల పరిషత్తు అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీనిపై నిర్వహించిన గ్రామసభలో ఈ వివాదం రేగింది. పోలీసులు రంగప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టి పంపించేశారు. అధికారులు సైతం అక్కడి నుంచి వెళ్లిపోయారు. గ్రామ సభను వాయిదా వేసినట్టు పంచాయతీ కార్యదర్శి విజయ తెలిపారు.

ఘర్షణ పడుతున్న ఇరువర్గాలు

మరింత మెరుగ్గా సేవలు

మాడుగుల గ్రామీణం, కె.కోటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో అంగనవాడీ కార్యకర్తలకు చరవాణులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతితో రాతలు రాయకుండా కేంద్రంలో ఉన్న చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు సంబంధించి ప్రతి విషయాన్ని చరవాణిలో భద్రపరచడం మెరుగైందన్నారు. సిగ్నల్స్ అంతరాయం లేకుండా 5జీ నెట్‌వర్కు ఉన్న ఫోన్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఐసీడీఎస్ ప్రోజెక్టు పరిధిలో 165 మంది అంగనవాడీ కార్యకర్తలకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొంకి అప్పారావు, ఐసీడీఎస్‌పీవో ఎర్రయ్యమ్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఎంపీపీ తాళపురెడ్డి రాజారాం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నందారపు సన్యాసిరావు, కార్యదర్శి పుప్పాల రమేష్, కూటమి నాయుకులు, అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చరవాణులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు, కూటమి నాయకులు

తెదేపా హయాంలోనే అంగన్‌వాడీల బలోపేతం
ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

రావికమతం, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం హయాంలోనే అంగన్‌వాడీలు బలోపేతమయ్యాయని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ సేవల కోసం 5జీ స్మార్ట్ ఫోన్లను మంగళవారం రావికమతం ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయంలో ఎమ్మెల్యే రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలు, వసతులు కల్పించడం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం, వర్కర్స్‌కు వేతనాల పెంపు తెదేపా హయాంలోనే జరిగాయన్నారు. రావికమతం సీడీపీవో కార్యాలయ భవనం గత తెదేపా ప్రభుత్వంలోనే నిర్మించినట్లు తెలిపారు. 5జీ ఫోన్ల ద్వారా సేవలు మరింత మెరుగ్గా జరుగుతాయన్నారు. సీడీపీవో మంగతాయారు మాట్లాడుతూ.. 2019లో ఇచ్చిన 4జీ సేవలతో పనిచేసే స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేసినా త్వరగా మరమ్మతులకు గురికావడం, నెట్‌వర్క్ ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు. రావికమతం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో 294 అంగన్‌వాడీ కేంద్రాలు, 12 మంది సూపర్‌వైజర్లు, డీపీఏ సిబ్బందితో కలిపి అన్ని సౌకర్యాలతో కూడిన 307 స్మార్ట్ ఫోన్‌లు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్, తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొండ నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు శంకరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ సత్యనారాయణ, సర్పంచి మంగ మోదినాయుడు, ఎంపీటీసీ లక్ష్మీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే రాజు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నర్సీపట్నం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతు దృష్ట్యా బుధవారం నర్సీపట్నంలోని పలు ప్రాంతాలకు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ అప్పారావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అయ్యన్నకాలనీ, నీలంపేట, డిగ్రీ కళాశాల ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: విద్యార్థుల కోసం సచివాలయాల్లో ఈ నెల 16నుంచి 24వరకూ ప్రత్యేక 'ఆధార్' నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వరరావు తెలిపారు. ఇందులోభాగంగా ఈనెల 17, 18తేదీల్లో స్థానిక జూనియర్ కాలేజీ, జడ్పీ ఉన్నత పాఠశాలలలోనూ 19, 20తేదీల్లో రోలుగుంట కస్తూర్బా గాంధీ విద్యాలయం, కుసర్లపూడి, బుచ్చెంపేట జడ్పీ పాఠశాలల్లోనూ, 22న కొమరవోలు రెండోవిడత 22నుంచి 24వరకూ రోలుగుంట సచివాలయం, జె.నాయుడిపాలెం, రత్నంపేటల్లో ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు.

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలంలోని ప్రత్యేక ఆధార్ శిబిరాలు బుధవారం జైతవరం గ్రామ సచివాలయం, తురువోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు.

పేదలకు దుస్తుల పంపిణీ

నాతవరం, న్యూస్‌టుడే: అమ్మవాసవీ సేవలు స్ఫూర్తినిచ్చేలా ఉన్నాయని ఎస్సై తారకేశ్వరావు కొనియాడారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో తెలిపారు. మంగళవారం పేదలకు దుస్తులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. నిర్వాహకులు రాయుడు, అక్కయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పొట్టిదొరపాలెంకు చెందిన వీఎస్సార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు దుప్పట్లు, అల్పాహారం పంపిణీ చేశారు. కొల్లూరు నాగేశ్వరరావు, సింధూష దంపతుల సహకారంతో రోడ్డు పక్కనున్న పేదలకు దుప్పట్లు అందజేశారు. అప్పలరాజపురం లలితాదేవి వృద్ధాశ్రమంలో పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. ట్రస్టు నిర్వాహకులు వడ్డి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

కృష్ణదేవిపేట: గొలుగొండ మండలంలో ఈఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి హామీ పనులకు సంబంధించి మంగళవారం సామాజిక తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక బృందాలు గ్రామాల్లో ఉపాధి హామీ పనులను పరిశీలించాయి. మట్టి పనులు, పండ్ల తోటల పెంపకం, గృహ నిర్మాణాలకు సంబంధించి వివరాలు సేకరించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలో వేంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా చోడవరం మండలం బాలాజీనగర్‌కు చెందిన శ్రీనాథు శ్రీరామ్‌కిరణ్ కుటుంబ సభ్యులు రూ.64 వేలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం పర్యవేక్షకుడు పి.రాంబాబు అభినందించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణ

మాకవరపాలెం, న్యూస్‌టుడే: రాచపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 737లోని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ప్రాంతంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం 410 ఎకరాలు సేకరించింది. రాచపల్లి పరిసర గ్రామాలకు చెందిన వారు ప్రభుత్వ భూముల్లోని చెట్లను నరికి హద్దులు ఏర్పాటు చేసుకుంటున్నారు. భూములు మావంటే మావంటూ వారిలో వారు ఘర్షణలకు దిగుతున్నారు. పలు గ్రామాలకు చెందిన వారి మధ్య మంగళవారం వాగ్వాదం చోటుచేసుకుని కొట్లాటకు దారి తీసింది. చెట్లు నరికేస్తున్నా రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సంబంధం లేనట్లు వ్యవహరిస్తుండటం గమనార్హం. ప్రభుత్వ భూముల్లోని చెట్లను నరికేయకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.

ఉండీ.. ఉపయోగమేంటి?

నర్సీపట్నం - మాకవరపాలెం మార్గంలో పలుచోట్ల సూచికలు సరిగా లేక వాహన చోదకులు తికమకపడుతున్నారు. ముందు మలుపు ఉందో, క్రాస్ రోడ్డు వస్తుందో వాహన చోదకులకు తెలిసేలా ఏర్పాటు చేసిన సూచీలు చాలాచోట్ల దిశ మారి నేలచూపులు చూస్తున్నాయి. రోడ్డు నిర్వహణ సమయంలో వీటిని సరిచేయించాల్సిన రహదారులు భవనాల శాఖ సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ప్రయాణికులు, వాహన చోదకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సూచీలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

కాత్యాయని అమ్మవారి సామూహిక వ్రతాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: దేవరాపల్లి సత్యసాయి ధ్యాన మందిరంలో కాత్యాయని అమ్మవారి సామూహిక వ్రతాలు మంగళవారం ఘనంగా జరిగాయి. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగాయి. ఇందులో భాగంగా దేవరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో 32 మంది పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇట్లా వెంకటపతి, వెత్సా రమామణి, సుగ్గు మణి, సత్యవరపు జయంతి తదితరులు పాల్గొన్నారు.

కోనాం నీటిమట్టం తగ్గుముఖం

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాం మధ్యతరహా జలాశయంలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. ప్రధాన స్పిల్‌వే గేట్ల నుంచి లీకుల రూపంలో దిగువకు నీరంతా పోయింది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 101.25 మీటర్లు కాగా, ప్రస్తుతం 93.5 మీటర్ల వద్ద ఉంది. జలాశయంలో ప్రస్తుతం కొంత మేరకు మాత్రమే నీరుంది. నీటి నిల్వలు తగ్గడంతో రానున్న వేసవిలో నీటికి ఇబ్బందులు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దాలి..

చోడవరం, న్యూస్‌టుడే: ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ గ్యారంటీ(ఎఫ్ఎల్ఎన్) పేరిట రోజూ మధ్యాహ్నం ప్రత్యేకంగా విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారు. పదోతరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు చేపట్టే ప్రత్యేక తరగతులు మాదిరిగానే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు చదువులో బాగా రాణించేలా చక్కగా చదివేలా చేసేందుకు కసరత్తును ప్రారంభించారు. 75 రోజులపాటు ప్రత్యేకంగా చేపట్టిన ఈ ప్రత్యేక బోధన కార్యక్రమం మార్చి నాటికి ముగుస్తోంది. మండలంలో 55 పాఠశాలలో ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకు ఉన్న విద్యార్థుల్లో 1,410 మందిని గుర్తించారు. వీరు అంకెలు చదవడం రాయడంతో పాటు లెక్కలు చేయడం, ఇతర సబ్జెక్టుల్లో నైపుణ్యం పెంచుకునేలా తర్ఫీదును అందిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి-2 సింహాచలం తెలిపారు.

బోధనను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 సింహాచలం

బకాయిల విడుదల కోరుతూ విద్యార్థుల ర్యాలీ

ర్యాలీలో నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం బకాయి పెట్టిన ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, వైద్య కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యం యోచనను విరమించుకోవాలని డిమాండు చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల విద్యార్థులు మంగళవారం ర్యాలీ చేశారు. సీపీఎం కార్యాలయం నుంచి రామారావుపేట మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. జిల్లా కార్యదర్శి విజయ్, ఉపాధ్యక్షుడు గౌతమ్ మాట్లాడుతూ.. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. నాయకులు శ్రీను, వరుణ్ పాల్గొన్నారు.

వైద్య కళాశాల ప్రైవేటీకరణ వద్దు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మాకవరపాలెం మండలంలో నిర్మాణంలోనున్న వైద్య కళాశాల భవనాలను ఆ పార్టీ నాయకులు మంగళవారం పరిశీలించారు. నర్సీపట్నంలో ఈనెల 18న ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టనున్న ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. వెంకటరమణ, అప్పలరాజు, క్రాంతి, గురుబాబు, రాధాకృష్ణ, ఫణీంద్ర, జగదీష్ పాల్గొన్నారు.

ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

రావికమతం, న్యూస్‌టుడే: వ్యాపార సంస్థల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషనల్ అధికారిణి త్రివేణి సూచించారు. వెలుగు కార్యాలయంలో మంగళవారం దుకాణాల యజమానులతో నిర్వహించిన ఈ కార్డులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని కొత్త కార్డులు పంపిణీచేశారు. చెప్పారు. ఈ కార్డులు ద్వారా పలు ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్డు తీసుకుంటే తక్కువ వడ్డీకి రుణాలు, రాయితీపై రుణాలు, టెండర్లు వేసేటప్పుడు ఈఎండి కూడా కట్టనవసరం లేదని చెప్పారు. వెలుగు ఏపీఎం ఈశ్వరరావు, సీసీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా వ్యాపారులకు ఈ కార్డులు అందజేస్తున్న త్రివేణి

ఎంపీటీసీ మాజీ సభ్యుడి మృతి

రావికమతం: తెదేపా సీనియర్ నాయకుడు, కన్నంపేట ఎంపీటీసీ మాజీ సభ్యుడు బూసాల జోగినాయుడు మంగళవారం మృతి చెందారు. చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తెదేపా ఆవిర్భావం నుంచి ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు. 2009-14 మధ్య కన్నంపేట ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేశారు. ఆయన మృతిపై తెదేపా నాయకులు సంతాపం తెలిపారు.

రేషన్ డీలర్ రాజీనామా

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాదిలో పదో నంబరు డీపో రేషన్ డీలర్‌గా పనిచేస్తున్న దొండా వెంకట రామన్నయ్యదొర (నానాజీ) రాజీనామా చేశారు. ఈమేరకు మంగళవారం తహసీల్దారు లక్ష్మికి రాజీనామా పత్రాన్ని అందజేశారు. 32 సంవత్సరాల పాటు ఆయన డీలర్‌గా పనిచేశారు. పనిఒత్తిడి పెరిగిపోవడం, అంతంతమాత్రంగా వచ్చే కమీషన్ సకాలంలో అందకపోవడం కారణంగా రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని ఎ.కొత్తపల్లి పంచాయతీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రూ.14 లక్షలు మంజూరైనట్లు ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నుంచి కాలనీ వరకు నిర్మించనున్న ఈ రోడ్డుకు దేవరాపల్లి, కె.కోటపాడు జడ్పీటీసీ సభ్యులు కర్రి సత్యం, ఈర్లె అనూరాధతో కలిసి మంగళవారం భూమిపూజ చేశారు. సర్పంచి చింతల సత్య వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూరె బాబూరావు, ఉపసర్పంచి సరువునాయుడు పాల్గొన్నారు.

మోతాదుకి మించి యూరియా వాడొద్దు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: పంట విస్తీర్ణాన్నిబట్టి మోతాదుకి మించి యూరియా ఇవ్వొద్దని ఎరువుల దుకాణాల యజమానుల్ని మండల వ్యవసాయాధికారిణి వై.కాంతమ్మ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలను మీరితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని వివిధ విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశుగ్రాసం పెంపకానికి యూరియా వినియోగిస్తే ఆ పాలను తాగడంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశముందని తెలిపారు. పొలాల్లో రెండో పంట వేసినప్పుడు ఎరువులు వాడాల్సిన పనిలేదన్నారు.

ఎరువుల బస్తాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారిణి కాంతమ్మ

నేడు సభాపతి రాక

నాతవరం, న్యూస్‌టుడే: సభాపతి అయ్యన్నపాత్రుడు బుధవారం నాతవరం రానున్నారు. రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తారని తెదేపా మండల అధ్యక్షుడు ఎన్.వి.రమణ చెప్పారు.

పల్లెల్లో మేలు కొలుపులు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం కావడంతో పల్లెల్లో వేకువజామున మేలుకొలుపు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయాల్లో నెల గంట ఏర్పాటు చేశారు. కొత్తమల్లంపేట, నాగాపురం, అమ్మపేట, ఏఎల్‌పురం గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజాలు చేసి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: గ్రామంలోని రామకోవెల సమీపంలోని బోరు చుట్టూ మురుగునీరు నిల్వ ఉండిపోతోంది. దీనివల్ల వ్యాధులు ప్రబలే ఆస్కారముంది. పాలకులు తక్షణమే స్పందించాల్సిన అవసరముంది. - సింహాచలం, జె.నాయుడిపాలెం, ✓: ఇటీవల మాదృష్టికి వచ్చింది. తక్షణమే సరిచేయిస్తాం. - బగుడు వెంకటరమణ, సర్పంచి

గొలుగొండ, న్యూస్‌టుడే: గొలుగొండ బీసీ వసతిగృహం వెనుక మరుగుదొడ్ల నుంచి మురుగు బయటకు వస్తోంది. దుర్వాసన భరించలేక చుట్టుపక్కల నివాసం ఉంటున్న వారంతా ఇబ్బంది పడుతున్నారు. - రాము, స్థానికుడు, ✓: స్థానికుల ఫిర్యాదుతో సమస్యను గుర్తించాం. అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతాం. - రమణ, సంక్షేమాధికారి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గాంధీగ్రామం ప్రభుత్వ జూనియర్ కళాశాల చెంతన చెత్తచెదారాలు పేరుకుపోయాయి. నివాసితులు చెత్తని తీసుకువచ్చి కళాశాల ప్రహరీ పక్కన పోసేస్తున్నారు. - వెంకటరావు, ప్రసాద్ నివాసితులు, ✓: పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తొలగింపజేస్తాం. - గాడి అప్పారావు, సర్పంచి

సందులో చెత్తను తొలగించారు
స్పందనకు వందనం

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలోని బి-ఎన్ రహదారి నుంచి కోట వీధికి వెళ్లే దుర్గావిలాస్ సందులో చివరన ఉన్న చెత్త పోగులను సోమవారం తొలగించారు. కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సిబ్బందితో దుర్గంధం వెదజల్లుతున్న చెత్తను తీయించివేశారు. సందులో నెలకొన్న పరిస్థితి పై నెల 14న వ్యర్థాలిలా...నడిచేదెలా? శీర్షికన ఈనాడు వార్త ప్రచురితమైన విషయం విదితమే. చెత్తను తొలగించడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **మోగ్లీ**

18 నుంచి విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పరవాడ, వాడచీపురుపల్లి, వెంకటాపురం, పెదముషిడివాడ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో మూడు రోజుల పాటు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

వృద్ధాశ్రమంలో క్షవర సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం క్షవర సేవ జరిగింది. ట్రస్టు సభ్యులు బయ్యవరపు సురేశ్, చినబాబు తదితరులు పాల్గొని 120మంది వృద్ధులు, నిరాశ్రయులకు కేశఖండనం, క్షవరం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు దొడ్డి ప్రకాశరావు ట్రస్టు ప్రతినిధులను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం దుర్గానగర్ కాలనీ చర్చి సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. –జి.మహేష్, సబ్బవరం ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం

?: సబ్బవరం పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –కె.సోమేశ్వరరావు, సబ్బవరం ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారి నిర్మాణానికి కృషి చేస్తాం. –పి.పద్మజ, ఎంపీడీవో సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు ట్రిబుల్‌ఎస్ కొబ్బరితోట ప్రాంతంలో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. –వెంకటరావు, కృష్ణానగర్ ✓: అన్ని కాలనీల్లో కాలువల పనులు జరుగుతున్నాయి. మీ ప్రాంత పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. –దిలీప్‌కుమార్, వర్క్సు విభాగం ఈఈ.

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-లంకెలపాలెం మార్గం గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. –రమేష్, పరవాడ. ✓: రహదారి గుంతలను త్వరలో మరమ్మతులు చేయిస్తాం. –లలిత, ఏఈ, ఆర్అండ్‌బి

సేవాబాటలో రాంకీ ఫౌండేషన్..

పాఠశాలలు, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామాల్లో ఉపాధికి చేయూత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా పరిసర గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తోంది. గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. పరవాడ ప్రాంత అంగన్‌వాడీల్లో, బడుల్లో సౌకర్యాల కల్పనతో పాటు అచ్యుతాపురం సమీప కొండకర్ల ఆవలో పర్యాటకానికి, మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తోంది. ★ పరవాడ ప్రాంతంలో 17 అంగన్‌వాడీ కేంద్రాలకు, 7 పాఠశాలలకు రూ.6.50 లక్షలతో వంటపాత్రలు, ఆట వస్తువులు, గ్యాస్‌స్టవ్‌లు, తదితర సామగ్రి అందించింది. వాడచీపురుపల్లి పీహెచ్‌సీ ప్రాంగణంలో రోగుల ఆహ్లాదానికి రూ.3.50 లక్షలతో పార్కును తీర్చిదిద్ది బెంచీలు ఏర్పాటు చేసింది. రూ.3లక్షలు వెచ్చించి పరవాడ బాలికల వసతిగృహానికి రగ్గులు, తాడి

మత్స్యకారులకు అందించిన వాహనాలు

వాడచీపురుపల్లి పీహెచ్‌సీలో అభివృద్ధి చేసిన ఉద్యానవనం

గ్రామంలో ఆలయాలకు సౌండ్ సిస్టమ్, ఇన్వర్టర్లు, మైక్, భజన సామగ్రి సమకూర్చింది. ప్రస్తుతం తానాం గురుకుల పాఠశాలలో రూ.19 లక్షలతో ల్యాబ్, పరవాడలో చేపలమార్కెట్ కోసం రూ.9లక్షలతో షెడ్‌ల నిర్మాణం చేపడుతోంది. ★ కొండకొర్ల ఆవకు వచ్చే పర్యాటకులు బోటుషికారు చేయడానికి రూ.7లక్షలు వెచ్చించి 12 బోట్లు అందజేసింది. ప్రస్తుతం ఈ బోట్లపై పర్యాటకులు బోటుషికారు చేయడంతో పాటు చక్కటి ఆహ్లాదాన్ని, అనుభూతిని పొందుతున్నారు. ఇక్కడకు వచ్చే వారి దాహార్తి కోసం రూ.7లక్షలతో ఆర్వోప్లాంటు నిర్మించింది.

కొండకర్ల మైదాన ప్రాంత మత్స్యకారులు గ్రామాల్లో తిరిగి చేపలు విక్రయించుకోవడానికి 31 ద్విచక్ర వాహనాలను 70 శాతం రాయితీపై అందించింది. వీటి కోసం రూ.15లక్షలు వెచ్చించింది. ఐస్ బాక్సులు సైతం సమకూర్చింది. గడచిన మూడేళ్ల కాలంలో రూ.3లక్షలు వెచ్చించి తూర్పు గోదావరి జిల్లా నుంచి లక్షలాది చేప పిల్లలను తీసుకొచ్చి ఆవ సమీప చెరువులో పెంచి అనంతరం ఆవలో వేస్తున్నారు. ఇవి పెద్దవి కాగానే మత్స్యకారులు ద్విచక్ర వాహనాలపై గ్రామాల్లో తిరిగి విక్రయించుకుంటూ ఆదాయం పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. మున్ముందు గ్రామాల్లో మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న గండి బాబ్జీ, మొల్లి ముత్యాలనాయుడు తదితరులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: 88వవార్డు పరిధి నరవలో ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు తదితరులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన సాలాపు సన్యాసమ్మ భర్త సాలాపు చిన్నారావుకు రూ.69,500, బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధ పడుతున్న గవర పైడిరాజుకు రూ.5900, ప్రమాదంలో గాయపడిన గొడ్డి అప్పలరాజుకు రూ.35వేలు సాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. స్థానిక నాయకులు గవర సత్తిబాబు, గంతకోరు శివకుమార్, గంతకోరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి పెద్ద చెరువుకు మహర్దశ

చెరువు గట్టు పనులు జరుగుతున్న దృశ్యం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెందుర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు ఆహ్లాదం చేరువ చేయాలన్న సంకల్పంతో ఉద్యానవనాలు, చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల రూ.1.98 కోట్లతో బృందావన్ కాలనీలో క్రీడల థీమ్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.1.96 కోట్లతో పాత పెందుర్తి పెద్ద చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

సుమారు 17 ఎకరాల ఆయకట్టు గల ఈ చెరువు చుట్టూ 1.7 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, రిటైనింగ్ వాల్ నిర్మించి అక్కడక్కడ పిల్లల ఆట వస్తువులు, పెద్దల కోసం బహిరంగ వ్యాయామ పరికరాలు, సిమెంటు బెంచీలు ఏర్పాటు చేస్తారు. మినీ క్రికెట్, గేమ్ జోన్‌లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు 96వ వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. పెందుర్తి పరిసర ప్రజలకు ఇదో చక్కటి ఆహ్లాద ప్రదేశంగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.

నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన అక్షయ ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ చేపట్టారు. పెందుర్తి నుంచి ఎన్ఏడీ కూడలి వరకు వివిధ ప్రాంతాల్లో ఆరు బయట నిద్రిస్తున్న అనాథలకు 50రగ్గులను పంపిణీ చేసినట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.

పంపిణీకి సిద్ధం చేసిన రగ్గులతో ట్రస్ట్ సభ్యులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జడ్పీ పాఠశాలలో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ పొదుపు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలో విద్యుత్‌శాఖ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. పోటీల్లో విజేతలకు విద్యుత్ అధికారులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. డీఈ సీహెచ్.కోటేశ్వరరావు, ఏఈలు బి.రవి, కె.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న ఏపీఈపీడీసీఎల్ అధికారులు

అడ్డొచ్చాయని అడ్డంగా నరికేశారు...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-భరణికం ప్రధాన రహదారిలో విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు చెట్లు అడ్డొచ్చాయని అడ్డంగా నరికేశారు. కొన్నేళ్ల క్రితం ఈ రహదారి వెంబడి వేసిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఏపీఈపీడీసీఎల్ అధికారులు సంబంధిత మార్గంలో కొత్తగా విద్యుత్తు లైన్లు వేస్తున్నారు. ఆయా పనులకు అడ్డంగా ఉన్నాయని ఇక్కడి చెట్లను నరికేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతూ నీడనిచ్చే చెట్లు తొలగించడం సరికాదని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. అవసరమైతే కొమ్మలు తొలగించాలని, ఏకంగా చెట్లు నరకడమేమిటని ప్రశ్నిస్తున్నారు.

పార్కులో వ్యాయామశాల ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులతో కార్పొరేటర్ శానాపతి వసంత, తదితరులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్ పార్కులో రూ.18లక్షలతో బహిరంగ వ్యాయామశాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాయామశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3071 కేసులు.. రూ.1.28 లక్షల వసూళ్లు

కె.వి.సతీశ్‌కుమార్, పెందుర్తి సీఐ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా బహిరంగ మద్యపానం, ధూమపానం, పబ్లిక్ న్యూసెన్స్ సంబంధించి ఈ ఏడాది డిసెంబరు 15వ తేదీ వరకు 3,071 కేసులు నమోదు చేసినట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. వీటిలో బహిరంగ మద్యపానానికి సంబంధించి 2,126 కేసులు, పబ్లిక్ న్యూసెన్స్ కేసులు 198 నమోదు చేసినట్లు వివరించారు. బహిరంగ ధూమపానంపై 747 కేసులు నమోదు చేసి రూ.1,28,900 జరిమానా వసూలు చేసినట్లు తెలియజేశారు. ఇకపై మరిన్ని కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

మెదడుకు పదును పెట్టి.. బహుమతి చేత పట్టి..

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీలకు విశేష స్పందన

క్విజ్ పోటీల్లో పాల్గొన్న ఎస్‌వీవీపీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు హేమచంద్రరావు, ఉపాధ్యాయులు

వేపగుంట, న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఎస్‌వీవీపీ ఆంగ్ల మాధ్యమ, వేపగుంట జడ్పీ పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిపై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్‌వీవీపీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎ.ఎం.ఎస్.గౌతం, వి.రోహిత్, ఎం.స్వాతిప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల కోఆర్డినేటర్ జీవీఏఎస్ భగవాన్, ప్రిన్సిపల్ బి.హేమచంద్రరావు, అధ్యాపకులు ఎ.శ్రీదేవి, కన్నబాబు బహుమతులు అందజేశారు. వేపగుంట జడ్పీ పాఠశాలలో జరిగిన పోటీల్లో జి.అఖిల్, ఎస్.రోహిత్, సీహెచ్.ఈక్షిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు బి.హెచ్.సింహాచలం నాయుడు, ఎస్.అప్పలనాయుడు, ఎం.అప్పలనాయుడు బహుమతులు అందజేశారు.

వేపగుంట జడ్పీ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బహుమతులు అందుకున్న విజేతలతో ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, తదితరులు

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టవద్దని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. పరవాడలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ప్రతిఘటించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సీఐటీయూ ప్రతినిధులు పోతినాయుడు, ముత్యాలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక

బి.యశస్విని

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ మెట్టపాలెం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని బి.యశస్విని ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ఏపీ యోగాసన స్పోర్ట్స్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈమె ఈనెల 29 నుంచి జనవరి 2వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు వెంకట సురేశ్ అభినందించారు.

'ఆహార భద్రతా మిషన్'పై రైతులకు అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం ఏడీ హరికృష్ణ

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో దేశంలో రాగులకు గిరాకీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు రాగి పంటను విస్తరించాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకుడు జి.హరికృష్ణ పేర్కొన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో భాగంగా మంగళవారం పెందుర్తి మండలం పినగాడి, పెదగాడి గ్రామాల్లో రాగి పంటపై అవగాహన సదస్సులు జరిగాయి. వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు మాణిక్యాంబ, మండల వ్యవసాయాధికారి చంద్రావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరికృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఇంద్రావతి అనే రకాన్ని అందించిందని, ఈ రకం 13 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందని పేర్కొన్నారు.

చెత్త సేకరణ ప్రక్రియతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇళ్లలోని చెత్తను క్లాప్ మిత్రలకు అందించి సహకరించాలని ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. మంగళవారం ఆమె గ్రీన్ అంబాసిడర్లకు, క్లాప్‌మిత్రలకు చెత్త సేకరణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వ్యర్థాలను హానికరమైన, తడి, పొడి చెత్తగా విభజించి అందించాలని సూచించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పద్మజ, తదితరులు

కాలనీల్లో శ్రమదానం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ పరిసర ప్రాంతాల్లో జేడీ ఫౌండేషన్, విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు సంయుక్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి శ్రమదానం చేశారు. నరవ ఉమామహేశ్వర స్వయంభూ దేవాలయం పరిసర ప్రాంతాలు, సమీప కాలనీల్లో శ్రమదానం చేసి వ్యర్థాలు తొలగించారు. అనంతరం ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. నిర్వాహకులు ఆదిల్, ప్రదీప్‌వర్మ, వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మంగళవారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఎన్ఎస్ఎస్ పీవో సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు పార్కు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు.

సేకరించిన వ్యర్థాలతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు

బాల్య వివాహాలు అరికట్టడంలో సర్పంచులదే కీలకపాత్ర

సబ్బవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడంలో సర్పంచులదే కీలకపాత్ర అని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. సబ్బవరం ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం బాల్యవివాహాలను అరికట్టడంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీడీపీవో వి.లలితకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ మాట్లాడుతూ ఈ సమస్య సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలన్నారు. వధూవరుల వయసు 18-21 సంవత్సరాలు దాటి ఉండాలన్నారు. దీనిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎంఈవో ఎం.రవీంద్రబాబు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.సూర్యలక్ష్మి

డీఈవో ఆకస్మిక తనిఖీ

సబ్బవరం పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అగ్రహారం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖాధికారులకు సూచించారు.

కమనీయం.. నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో మంగళవారం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 'లీప్ టీచర్స్ టోర్నమెంటు' పోటీల్లో పెందుర్తి మండలానికి చెందిన ఉపాధ్యాయినులు సత్తా చాటారు. నగరంలోని కైలాసగిరి పోలీసు మైదానంలో జరిగిన విశాఖ డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో పెందుర్తి మండలం జట్టు.. విజేతలుగా నిలిచినట్లు పెందుర్తి ఎంఈవో, టోర్నీ ఇన్‌ఛార్జి టి.మధుమూర్తి తెలిపారు. క్రికెట్‌లో ములగాడ మండలం పురుషుల జట్టు విజయం సాధించినట్లు వివరించారు. విజేతలకు విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ చేతుల మీదుగా ట్రోఫీలు ప్రదానం చేశారు. ఈ జట్లు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటాయని మధుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు మైదానం ఆర్ఐలు రామకృష్ణ, అరవింద్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి టి.నాగేశ్వరరావు, పీడీలు శేషుబాబు, చినదేముళ్లు, సత్యకుమార్, భాస్కర్, రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న డీఈవో ప్రేమకుమార్, తదితరులు

అలరించిన సాంస్కృతిక వేడుక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సిటూ మహాసభలను పురస్కరించుకుని పెదగంట్యాడ అయ్యన్నపాలెంలో మంగళవారం రాత్రి సాంస్కృతిక వేడుక, ఉక్కు పోరాట ఎగ్జిబిషన్ నిర్వహించారు. కోలాటాలు, ఆటపాటలతో కళాకారులు సందడి చేశారు. సిటూ జాతీయ నాయకుడు రామారావు, జోన్ నాయకులు డి.వెంకటరావు, పాల అప్పలరెడ్డి, జి.శ్రీనివాసరావు, జి.పెంటారావు, సీహెచ్ రాముడు, కణితి అప్పలరాజు మాట్లాడారు. మహాసభలు విజయవంతం చేయాలని వీరు కోరారు.



కోలాటం బృందాన్ని అభినందిస్తున్న సీపీఎం, సిటూ నాయకులు

వైభవంగా నృసింహ హోమం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహగిరిపై నృసింహ హోమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు సుదర్శన మూర్తిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ కల్యాణ మండపంలోని యాగ మండపం ఎదుట అధిష్టింపచేశారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపి హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. భక్తులు హోమగుండం ప్రదక్షిణ చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

ఆండాళ్ అమ్మవారికి హారతిస్తున్న అర్చకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టారు. వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో మధ్యాహ్నం 12.50 గంటల నుంచి ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు గోపూజ, విష్వక్సేన ఆరాధన తదితర పూజలతో ఉత్సవాలు ప్రారంభించారు. ఆండాళ్ అమ్మవారికి హారతులిచ్చి తిరుప్పావై తొలి పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పాశుర పారాయణం చేశారు. బుధవారం వేకువజామున 4.30 గంటల నుంచి తిరుప్పావై సేవాకాలం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ★ సుజాతనగర్‌లోని హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మధ్యాహ్నం 12.58 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీవారికి విశేష ఆరాధనలు చేపట్టారు. తిరుప్పావై తొలి పాశురాన్ని విన్నపం చేశారు.

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈవో బండారు ప్రసాదు, అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ప్రారంభించారు. చింతలగ్రహారం కృష్ణాలయంలో ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో; లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ప్రతీ ఆలయంలో నెల రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో సేవాకాలం, తిరుప్పావై ప్రవచనాలు జరుగుతాయని ఆలయ కమిటీలు తెలిపాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో బండారు ప్రసాదు, భక్తులు

లక్ష్మీపురం పోర్టుకాలనీలో..

SRI AUROBINDO Ideal High School
Affiliated to CBSE -New Delhi No.130762
Opp. Police Quarters, Ukkunagaram, Visakhapatnam Steel Plant, Visakhapatnam-530031.
Ph: 0891-2518125, 288-6752, Mobile : 7702727888,, 9949454939
email: aurobindoidealhighschool@gmail.com website : sriaurobindoidealhighschool.in
Admission Notification
Admission applications are being issued from 15-12-2025 onwards for the academic year 2026-27 in the school office to the classes Balvatika to X std. Limited seats are available. Interested and eligible candidates can apply as per the rules & norms of CBSE, New Delhi to the undersigned on or before 20-01-2026.
Office Timings : 9:00AM to 5:00PM on all working days
PRINCIPAL

(c) eenadu

ఈనాడు అనంతపురం

బుధవారం డిసెంబరు 17, 2025



ఆలయాల వరుస కట్ట

అనంత నగరంలోని పాతూరు సమీపాన తాడిపత్రి మార్గంలో వెళుతుంటే పొడవైన భారీ చెరువు కట్ట కనిపిస్తుంది. ఇది సాధారణ కట్ట కాదు.. ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని పంచే ప్రత్యేక ప్రాంతం. ఒకేచోట ఏకంగా 24 హిందూ దేవాలయాలు, ఒక దర్గా ఉండటం విశేషం. ప్రధానంగా వరసిద్ధి వినాయకుడు, శిర్డీ సాయి బాబా, అయ్యప్ప, ఆంజనేయుడు, నాగుల పెద్దమ్మ, రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి తదితర దేవతామూర్తుల క్షేత్రాలు వరుసగా ఉంటాయి. ఈప్రాంతం నిత్యపూజలు, సంకీర్తనలు, భజనలు భక్తి భావంతో అలరారుతోంది. ఇక్కడి హజరత్ సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్‌షా ఖాద్రీ దర్గాకు ముస్లిం సోదరులు వస్తుంటారు. బుక్కరాయలు తవ్వించిన ఈ చెరువు జలకళతో ఉంటుంది. దీన్ని మసలమ్మ కట్టగా కూడా పిలుస్తుంటారు. ఆలయాల వరుసతో ఆధ్యాత్మిక చింతన, కట్ట కింద జలసవ్వడులు ఆహ్లాదకర వాతావరణాన్ని పంచుతోంది. - న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

చదివేద్దాం.. స్వయంగా

ఎస్కేయూ, న్యూస్‌టుడే: డిజిటల్ విప్లవంలో విద్యార్థులకు విజ్ఞానం అందించడానికి భారత ప్రభుత్వం 'స్వయం' యాప్ ద్వారా బోధన అందిస్తోంది. 9వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకూ తరగతి గదిలో నిర్వహించే అన్ని కోర్సులు అందుబాటులో ఉంటాయి. స్టడీ వెబ్స్ అట్ యాక్టీవ్ లర్న్ ఫర్‌ఇన్ యాస్పిన్స్ మైండ్స్‌కి సంక్షిప్త రూపమే 'స్వయం'.

ఏయే కోర్సులు ఉన్నాయంటే..

✦ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ✦ నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్ లెర్నింగ్

✦ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)

ప్లేస్టోర్ ద్వారా: మొబైల్‌లో ప్లేస్టోర్ ద్వారా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ఎవరు బోధిస్తారు: ఐఐటీ, ఐఐఎం విద్యా సంస్థల్లోని ఆచార్యులు ఆన్‌లైన్‌లో బోధిస్తారు.

పరీక్షలు ఉంటాయా?: స్వల్పకాలిక కోర్సులు పూర్తి చేసిన వారికి ఆన్‌లైన్‌లోనే పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

సర్టిఫికెట్లు ఇస్తారా? : సర్టిఫికెట్లు అందజేస్తారు. వాటితో ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుంది.

ఎవరు అర్హులు: బడికి వెళ్లలేని విద్యార్థుల నుంచి, ఇంజినీరింగ్, ఎంబీఏ, లా, పీజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఈయాప్ ద్వారా శిక్షణ పొందవచ్చు.

నాన్ టెక్నికల్ పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు

✦ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యునికేషన్ (సీఈసీ) అండర్ గ్రాడ్యుయేషన్ ✦ నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ✦ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) పాఠశాల విద్య కోర్సులు ఈ యాప్ ద్వారా అందిస్తున్నాయి. వీటితో పాటు పాఠశాలలకు వెళ్లలేని విద్యార్థులకు ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ద్వారా బోధన, అభ్యసన నిర్వహిస్తారు. ✦ ఐఐఎంబీ మేనేజ్‌మెంట్ విద్యను, ఎన్ఐటీటీఆర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తాయి.

అన్నీ ఉచితమే

ప్రతి విద్యార్థికి స్వయం యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో కోర్సులన్నీ ఉచితంగా అందించడం విశేషం. ప్రత్యేక అర్హత ప్రమాణాలు, వయోపరిమితి కూడా లేదు. ఇందులో కోర్సులు అభ్యసించడానికి ఎలాంటి పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు.

సమావేశమైన సంఘాల సభ్యులు

ఆదర్శ సమాఖ్యలకు ఆర్థిక భరోసా

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: పొదుపు చేస్తూ స్ఫూర్తిగా నిలిచిన మండల సమాఖ్యలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక దన్నుగా నిలిచింది. గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడంలో మండల సమాఖ్యలే కీలకంగా ఉంటాయి. మంచి రోజులు కల్పించాలనే ఉద్దేశంతో వాటికి ప్రత్యేకంగా నిధులను విడుదల చేస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో ఆదర్శంగా ఉన్న మండల సమాఖ్యలను గుర్తించి వాటిని సెర్ప్‌కు నివేదించగా ఒక్కో మండల సమాఖ్యకు (రాయదుర్గం మినహా) రూ.5 లక్షల చొప్పున నిధులు విడుదల చేశారు.

అనంత జిల్లాలో 18.. నిధులు: రూ.87లక్షలు

నియోజకవర్గం	ఎంపికైన సమాఖ్యలు
అనంతపురం	అనంతపురం గ్రామీణం
రాప్తాడు	రాప్తాడు, ఆత్మకూరు
ఉరవకొండ	ఉరవకొండ, కూడేరు, బెళుగుప్ప
గుంతకల్లు	గుంతకల్లు, గుత్తి, పామిడి
కళ్యాణదుర్గం	కళ్యాణదుర్గం
తాడిపత్రి	తాడిపత్రి, పెద్దపప్పూరు, పెద్ద వడుగూరు
శింగనమల	పుట్లూరు, నార్పల
రాయదుర్గం	రాయదుర్గం, బొమ్మనహాళ్, కణేకల్

ఆదాయంతో బలోపేతం

-శైలజ, డీఆర్‌డీఏ పీడీ

విడుదల చేసిన నిధులను ఆదాయం వచ్చే వాటికి మాత్రమే వినియోగించాలి. సభ్య సంఘాలకు అప్పు రూపంలో ఇవ్వొచ్చు. ఆదాయం సమకూర్చుకుంటే సమాఖ్యలు మరింత బలోపేతం అవుతాయి.

64 గడుల యువరాజు

గ్రాండ్‌మాస్టర్ దిశగా నోబెల్ సాధన

ఎత్తులకు వరించిన విజయాలు..

● ఈ ఏడాది అబుదాబి అంతర్జాతీయ టోర్నీలో అండర్-13 విభాగంలో స్వర్ణపతకం. మంగోలియాలో రజత పతకం. ఈ టోర్నీలో ఇద్దరు క్రీడాకారులకు సమాన పాయింట్లు వచ్చినా, సాంకేతిక అంశాలతో స్టీఫెన్ రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది.

● కాకినాడ జిల్లా పెద్దాపురం, మదనీపట్నంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాల్లో నిలిచాడు.

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నాన్న చెస్ బోర్డు కంటపడటంతో ఆసక్తి చిగురించి ఆటనేర్చుకుని ఛాంపియన్‌గా అవతరించిన కొడుకు స్ఫూర్తిదాయక కథనం ఇది. అనంతపురం నగరానికి చెందిన సుందరరాజు, రెజిక దంపతుల కుమారుడు స్టీఫెన్ నోబెల్. తండ్రి ఇంట్లో దాచిన చెస్ బోర్డు ఆర్థి స్టీఫెన్ చూశాడు. ఎలా ఆడాలో చెప్పాలని మారాం చేశాడు. శిక్షకుడి అవతారమెత్తిన సుందరరాజు ఆటలో ఓనమాలు నేర్పించారు. నాలుగైదు రోజుల్లోనే నాన్నను ఓడించడంతో చెస్ అకాడమీలో చేర్పించారు. బాలుడి ఆటను గమనించిన శిక్షకులు ప్రోత్సహిస్తే అంతర్జాతీయ వేదికపై మెరుస్తాడని ఊహించారు. వారి ఊహలను నిజం చేస్తూ మంగోలియాలో ఈ ఏడాది అక్టోబరు 24 నుంచి నవంబరు 2 వరకు జరిగిన 19వ ఆసియా పాఠశాలల అండర్-13 చదరంగం ఛాంపియన్‌షిప్‌లో రజత పతకంతో దేశ పతాకాన్ని రెపరెపలాడించాడు. భవిష్యత్తులో గ్రాండ్‌మాస్టర్ కావాలన్నదే లక్ష్యమంటున్న నోబెల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు.

ఎందుకీ తడబాటు!

నార్పలలో హెచ్చెల్సీ కాలువ ప్రవహిస్తుంది. కాలువ ఇరువైపులా పంటపొలాలు ఉన్నాయి. కాలువ 82 కి.మీ వద్ద వంతెన నిర్మించారు. 81 కి.మీ సమీపాన మామిడి, చీనీ తోటలున్న రైతులు వంతెన మీదుగా రాకపోకలు సాగించాలంటే రెండు కి.మీ అదనంగా వెళ్లాల్సివస్తుందని... కాలువ మధ్యలో ఇనుప కడ్డీలు, పాడైన రేకులతో వంతెనలా ఏర్పాట్లు చేసుకున్నారు. అది చాలా ప్రమాదకరంగా ఉన్నా నిత్యం అదే మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. ఏమాత్రం తడబడినా ప్రాణాలకే ముప్పు వాటిల్లనుంది. అసలైన వంతెన వినియోగించుకుంటే శ్రేయస్కరం. -ఈనాడు, అనంతపురం

ఖాద్రీశుడి హుండీ ఆదాయం రూ. 1.17 కోట్లు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ కానుకలను మంగళవారం లెక్కించినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు లెక్కింపు కొనసాగింది. 70 రోజుల్లో భక్తులు హుండీలో నగదు రూ.1.17కోట్లు, విదేశీ కరెన్సీ యూఎస్‌ఏ డాలర్లు 24, ఒమన్ రియాల్ 2, కెనడా డాలర్లు 10, శ్రీలంక రూపీ 100తో పాటు 23 గ్రాముల బంగారం, 753 గ్రాముల వెండి సమర్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నరసింహరాజు, ఆలయ, బ్యాంకు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అనంత తెదేపా అధ్యక్షుడిగా కాలవ?

ఈనాడు, అనంతపురం: తెదేపా అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడిగా రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేరును పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా అధ్యక్ష పదవిని బీసీ కేటాయించాలనే నిర్ణయానికి అధిష్ఠానం వచ్చింది. ఈ నేపథ్యంలో కాలవ పేరును దాదాపు ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌చౌదరిని కొనసాగించనున్నట్లు సమాచారం. అటు హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడిగా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేరును పార్టీ పెద్దలు పరిశీలిస్తోంది. ఆ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన హనుమప్ప పేరు పార్టీ పరిశీలనలో ఉంది.

అధికారం లేకున్నా అక్రమార్జన!

● ఇష్టారాజ్యంగా వంశవృక్షాలు జారీ ● కొందరు వీర్వోల తీరుతో భూవివాదాలు

నార్పలలో ఓ కుటుంబానికి సంబంధించి వంశవృక్షాన్ని తప్పుగా రూపొందించారు. నలుగురు అన్నదమ్ములు ఉంటే ముగ్గురే ఉన్నట్లు నివేదికలో పొందుపరిచి పెద్దల ఆస్తిని ముగ్గురికే వచ్చేలా చేశారు. దీంతో నాలుగో వ్యక్తి కలెక్టర్ ఫిర్యాదు చేయడంతో విచారించి రద్దు చేశారు.

ఈనాడు, అనంతపురం: కొందరు గ్రామ రెవెన్యూ అధికారుల అవినీతికి అడ్డుకట్ట పడటం లేదు. భూవివాదాలు పరిష్కరించేందుకు పనిచేయాల్సిన వీఆర్వోలే సమస్యలు సృష్టిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా తమకు లేని అధికారాలను సైతం ఆపాదించుకుని అవినీతికి తెగపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వంశవృక్షాలు రూపొందించి తమ సంతకంతోనే జారీ చేస్తున్నారు.

నిబంధనల ఉల్లంఘన..

భూముల మ్యుటేషన్లతో పాటు క్రయవిక్రయాలకు సంబంధించిన వివాదాల్లో వంశవృక్షం కీలకం. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు విచారించి ఇచ్చిన నివేదిక ఆధారంగా తహసీల్దార్ స్థాయి అధికారి మాత్రమే జారీ చేయాల్సి ఉంటుంది. తహసీల్దార్లు పని ఒత్తిడి కారణంగా వంశవృక్షాలు జారీ చేసే పనికి వీఆర్వోలకే అప్పగిస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారు. ● సాగు భూములు, ఇళ్లస్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికేట్లు వీఆర్వోలే జారీ చేస్తుండటం గమనార్హం. వాస్తవానికి ఎమ్మార్వో స్థాయి అధికారి మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. వీఆర్వోలు అంతా తామే అన్నట్లు వ్యవహరిస్తూ తప్పుడు పత్రాలు జారీ చేస్తున్నారు.

కఠిన చర్యలు తప్పవు

- ఆనంద్, కలెక్టర్

రెవెన్యూ అధికారుల అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. వంశవృక్షం, పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు జరిగినట్లు తెలిస్తే నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. విచారించి చర్యలు తీసుకుంటాం.

చేతులెలా వచ్చాయో..

కదిరి పట్టణం, గ్రామీణం : ఎముకలు కొరికే చలిలో జాతీయ రహదారి పక్కన పసికందును వదిలేసిన ఘటన మంగళవారం కదిరి మండలం కాళసముద్రం సమీపాన చోటుచేసుకుంది. ఇళ్లకు వెళుతున్న రైతులకు శిశువు రోదన వినిపించడంతో కదిరి గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ నిరంజన్‌రెడ్డి స్పందించి పసిబిడ్డను కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నపిల్లల వైద్య నిపుణుడు మదన్‌కుమార్ పాప ఆరోగ్యంగానే ఉందని, మూడు రోజుల వయసు ఉండొచ్చని తెలిపారు. సీడీపీఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

రైతు చెంతకే వరి గడ్డి

ట్రాక్టర్ గ్రాసం రూ.13 వేల నుంచి 16 వేల వరకు

పశువులకు కావలసిన గ్రాసాన్ని ఏడాదికి ఒకసారి కొనుగోలు చేసేందుకే రైతులు మొగ్గు చూపుతారు. ఇది ట్రాక్టర్ల యజమానులకు వరంగా మారింది. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల, అవుకు మండలాల్లో పండే వరిగడ్డిని ఎకరాల ప్రకారం కొందరు ట్రాక్టర్ల యజమానులు కొనుగోలు చేసి.. అక్కడే కట్టలు కట్టి గడ్డిని వాహనాల్లో యాడికి, తాడిపత్రి మండలాలకు తరలించి విక్రయాలు సాగిస్తారు. దూరాభారం ఖర్చులు, కొంత లాభం తీసుకొని రైతులకు అందిస్తారు. అంతదూరం వెళ్లలేని రైతులు వీరి వద్ద కొనుగోలు చేస్తారు. ఎప్పుడూ ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ కొనుగోళ్లు ఈసారి డిసెంబరులోనే మొదలవడం గమనార్హం.

- న్యూస్‌టుడే, యాడికి

విద్యార్థుల భవితకు ఆధార్!

నవీకరణకు ప్రత్యేక శిబిరాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రతి భారత పౌరుడికి 'ఆధార్' ఎంతో కీలకం. విద్యాభ్యాసంతో మొదలుకుని సామాజిక పింఛను తీసుకునే వయోవృద్ధుడి వరకు ఈ కార్డు ప్రధాన భూమికి పోషిస్తోంది. ఎక్కడికెళ్లినా ఈ కార్డు ద్వారా చిరునామా తెలుసుకోవచ్చు. అందుకే నిర్దేశిత వయసులో విధిగా ఆధార్ కార్డును నవీకరించుకోవాలి. దీని ప్రాధాన్యం గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక శిబిరాల నిర్వహణతో నవీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. 5-17ఏళ్ల మధ్య వయసు కల్గిన విద్యార్థుల కోసం శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందుకు ప్రత్యేక తేదీలతో షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించిందని 'ఆధార్' విభాగం జిల్లా సమన్వయకర్త నారపరెడ్డి పేర్కొన్నారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. ప్రతి విద్యార్థి విధిగా ఆధార్‌ను నవీకరణ చేసుకోవాలని సూచించారు.

● **కేంద్రాలు ఎక్కడ:** గ్రామ, వార్డు సచివాలయాలు, మీ-సేవ, ఎంపిక చేసిన బ్యాంకులు, పోస్టాఫీసులు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు, ప్రభుత్వ గిరిజన గురుకులాలు.

● **శిబిరాల నిర్వహణ:** ఈనెల 16 నుంచి 20, 22 నుంచి 24వ తేదీ వరకు..

అంతా ఉచితంగానే..

ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఆధార్ నవీకరణ చేసుకోని 5-17 ఏళ్ల మధ్య వయసు కల్గిన విద్యార్థులు 1,15,746 మంది ఉన్నారు. గత నవంబరులో 24 వేల మందికిపైగా నవీకరణ చేసుకోగా.. ఇంకా 91,257 మంది మిగిలిపోయారు. వీరందరూ విధిగా సమీప ఆధార్ కేంద్రాలకు వెళ్లి వేలిముద్రలు (బయోమెట్రిక్), ఐరిస్ చేయించుకోవాల్సి ఉంది. ఐదేళ్లు పైబడిన ప్రతి పిల్లాడి ఆధార్ నవీకరణ తప్పనిసరి. ఎందుకంటే.. వేలిముద్రల్లో మార్పు ఉంటుంది.

● ప్రైవేటు మీ-సేవ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగానే చేస్తారు. ఆధార్ కార్డు తప్పనిసరి. వెంట తల్లిదండ్రులను తీసుకెళ్లాలి. వారు ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది.

5-17 ఏళ్ల వయసుల వారి వివరాలు

విషయం	అనంత జిల్లా	శ్రీసత్యసాయి..
విద్యార్థులు	73,440	42,306
నవీకరించుకున్నవారు	12,922	11,567
చేయించుకోనివారు	60,518	30,739
ఆధార్ కేంద్రాలు	135	103

రత్నగిరిలో పాలరాతిని పోలిన అందమైన బావి

బావి లోపలి భాగంలో ఆకట్టుకునే ద్వారం

మెట్లు తీరు

పాలరాతి బావులు పర్యాటక కాంతులు

హిందూపురం, రొళ్ల, న్యూస్‌టుడే:

వివరం : రాజ్యాలు అంతరించాయి..రాజులు కనుమరుగయ్యారు. వారు నిర్మించిన కోటలు, కట్టడాలు, చెక్కించిన శిల్పాలు, దేవాలయాలు, తవ్వించిన తటాకాలు, శాసనాలు చెక్కుచెదరకుండా.. మిగిలే ఉన్నాయి.

ఎక్కడ: శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం పరిధి రొళ్లమండలంలో ఉన్న రత్నగిరి. క్రీస్తుశకం 6వ శతాబ్దంలో అతి ఎత్తైన ఏకశిల కొండపై నళులు కోటను నిర్మించారు. ఆతర్వాత అనెగొంది నుంచి వచ్చిన తిప్పనాయకుని రాజ వంశస్థులు ఇందులో బావుల్ని తవ్వించి నిర్మించారు.

విశేషాలెన్నో..

రాజులు, రాణులు జలకాలాడేందుకు స్నానపు వాటికలున్నాయి. అరసర బావి, కృష్ణప్పరాజ, వేణుగోపాలస్వామి, దుర్గమ్మ , మూడ్ల గిరినాయకన, జైనర, కోనేరు, దేవదాసిబావి.. ఇలా ఎనిమిది నేటికీ చెక్కుచెదరక ఒకేచోట కనువిందు చేస్తున్నాయి. ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని ఆ రోజుల్లో పెద్దపెద్ద తెల్లరాళ్లతో బావిలోకి నాలుగు వైపులా దిగేలా రాతిమెట్లు, స్వాగత ద్వారాల నిర్మాణాలు అద్భుతాన్ని తలపిస్తున్నాయి. స్తంభాలపై చెక్కిన కళాఖండాలు మదిని దోస్తున్నాయి. వీటిని కాపాడుకుంటే పర్యాటక రంగానికి ఊతమిచ్చినట్లే..

దుస్తులు తయారు చేస్తున్న కార్మికులు

దుర్గం జీన్స్ అదుర్స్

రాయదుర్గం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాయదుర్గం అనగానే గుర్తొచ్చేది జీన్స్ పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా జీన్స్ ప్యాంట్ల తయారీతో వేల మంది ఉపాధి పొందుతున్నారు. జీన్స్‌ను అమితంగా ఇష్టపడే యువతను ఆకట్టుకునేందుకు నైపుణ్యం ఉన్న కార్మికులు వివిధ రకాల డిజైన్లతో ప్యాంట్లను తయారు చేస్తున్నారు. వీటికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటోంది.

సరికొత్త డిజైన్లతో..

దక్షిణ భారత దేశంలో విస్తృత మార్కెట్ సదుపాయం ఉన్న రాయదుర్గంలో కార్గో, ఫార్మల్, బ్యాగీ జీన్స్, టాన్ జీన్స్, రెగ్యులర్, కాటన్, లెనిన్, పెన్సిల్‌కట్, త్రీషాట్స్ తదితర రకాల దుస్తులను విపణిలోకి తీసుకొస్తున్నారు. ముంబయి వంటి మహానగరం నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమయ్యే పలు డిజైన్లను సీజన్ బట్టి కుట్టడం ఇక్కడి ప్రత్యేకత. వీటిని రాయదుర్గం, బెంగళూరు, బళ్లారి తదితర నగరాల్లో వాషింగ్ చేయించి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తారు.

స్థానికంగా.. చవకగా ..

రానున్న సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని గార్మెంట్స్ దుస్తుల తయారీలో వ్యాపారులు, కార్మికులు బిజీగా ఉన్నారు. సరికొత్త డిజైన్లతో తయారైన దుస్తులు రాయదుర్గంలో రూ.400 నుంచి రూ.600 దాకా ఉండగా వివిధ పట్టణాల్లోని షోరూముల్లో రూ.600 నుంచి రూ.1200 మధ్య విక్రయిస్తున్నారు. గతం కంటే 30 శాతం వ్యాపారం వృద్ధి చెందిందని పెద్ద వ్యాపారులు చెబుతున్నారు.

జీన్స్ పరిశ్రమలు	: 2 వేలు
కార్మికుల సంఖ్య	: 20 వేలు
వాషింగ్ యూనిట్లు	: 04

వివిధ రంగుల్లో దుస్తులు

4,951 టన్నుల ధాన్యం కొనుగోలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో 24 కొనుగోలు కేంద్రాల ద్వారా 412 మంది రైతుల నుంచి రూ.12.62 కోట్ల విలువైన 4,951 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సంయుక్త కలెక్టర్ శివ నారాయణశర్మ తెలిపారు. ఇప్పటివరకు 185 మంది రైతులకు రూ.5.71 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. ఇంకా రూ.6.91 కోట్ల చెల్లింపులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్ పట్టలను కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇబ్బందులుంటే కంట్రోల్ నంబరు 7981450565కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

నెట్టికంటయ్యకు ప్రాకారోత్సవం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామికి మంగళవారం రాత్రి ఘనంగా ప్రాకారోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. పల్లకీలో ఉత్సవమూర్తిని కొలువుదీర్చి ఆలయం చుట్టూ ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఉత్సవాన్ని తిలకించి పులకించిపోయారు.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా నేటి (బుధవారం) నుంచి వేకువజామునే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటలు, 8 నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం.

నేటి నుంచి సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

అనంతపురం (క్రీడలు, న్యూస్‌టుడే: దేశంలో ప్రతిష్ఠాత్మకమైన సంతోష్‌ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వరుసగా రెండోసారి ఈ పోటీలకు అనంతపురం ఆతిథ్యం ఇచ్చింది. గ్రూప్-బిలో జరిగే లీగ్ పోటీలన్నీ అనంత క్రీడాగ్రామంలోని ఫుట్‌బాల్ మైదానంలో నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. సీనియర్ పురుషుల విభాగంలో గ్రూప్-బిలో ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్, తమిళనాడు, పుదుచ్చేరి జట్లు పాల్గొంటున్నాయి. ఈనెల 17 నుంచి 21 వరకు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ చరిత్రలో వరుసగా రెండోసారి సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం. ఈ పోటీల సజావుగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

తెగుళ్లు.. దిగులొద్దు!

- యాజమాన్య పద్ధతులు పాటించండి
- 'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

ఈనాడు మీ తోడు

సమస్యలను నమోదు చేస్తున్న శాస్త్రవేత్తలు శారద, త్రికళమాధవి, రమణ, దినేష్, హెచ్‌వో రత్నకుమార్

ఫోన్లో సమాధానం చెబుతున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లాలో ప్రధానంగా దానిమ్మ, అరటి, మామిడి, టమాటా పంటలు సాగులో ఉన్నాయి. గత నవంబరు నుంచి మబ్బులు కమ్ముకోవడం, చలి తీవ్రత పెరిగింది. దీంతో ఉద్యాన పంటలకు తెగుళ్ల వ్యాప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రైతులకు అండగా నిలిచేందుకు... పంటలకు ఆశించిన తెగుళ్ల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా చక్కటి స్పందన వచ్చింది. రైతులు తమ సమస్యలను ఉద్యాన శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. రేకులకుంట ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్తలు డాక్టర్ జి.శారద, డాక్టర్ వి.రమణ, డాక్టర్ దినేష్, కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ జి.త్రికళమాధవి, అనంతపురం గ్రామీణం ఉద్యానాధికారి వై.రత్నకుమార్... రైతులకు సలహాలు, సూచనలు అందించారు. వాటిలో కొన్ని ఇలా..

దానిమ్మ..



? దానిమ్మ సాగు చేశాను. ఇటీవల కాలంలో ఆకులన్నీ రాలిపోతున్నాయి. కాయలకు మచ్చలు వచ్చాయి ఏమి చేయాలి?
-మోహన్‌కృష్ణ (తలుపుల), పక్కీరప్ప (బుక్కరాయసముద్రం)

✓ భూమికి రెండు అడుగులు ఉండేలా కొమ్మలు కత్తిరించాలి. కొత్త చిగుర్లు వస్తాయి. పశువుల ఎరువు, జిప్సం, సూపర్ ఫాస్పేట్.. ప్రతి చెట్టు పాదులో వేసుకుంటే పూత, కాయ వచ్చి దిగుబడులు పెరుగుతాయి.

? కొత్త చిగుర్లు వచ్చి.. ముడుచుకుపోతున్నాయి. కొనలు మాడిపోతున్నాయి?
-నరసింహులు(కనగానపల్లి)

✓ దానిమ్మలో ఈ సమస్య ఉంది. వేపనూనె 10,000 పీపీఎం 2 ఎంఎల్ లీటరు నీటికి, రీజెంట్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

చీనీ..

? చీనీ మొక్కలు ఎండిపోతున్నాయి. కాయలపై నల్ల మంగు వచ్చింది. ఆలకున్నీ పసుపుగా మారి రాలిపోతున్నాయి?
-హరిప్రసాద్, కొండన్న, శ్రీనివాసులు (బుక్కరాయసముద్రం), రామకృష్ణ(రాప్తాడు), లోకన్న(పెద్దవడుగూరు), రామిరెడ్డి(పామిడి), రామ్మోహన్‌నాయుడు (కూడేరు)

✓ వేరుకుళ్ల తెగులుతో మొక్కలు ఎండిపోతున్నాయి. ఒక టన్ను పశువుల ఎరువు, 100 కిలోలు వేపచెక్క, 2.50 కిలోల ట్రైకోడెర్మావిరిడి ఒక కిలో సుడోమోనాస్ చెట్ల పాదుల్లో వేసి నీరు పెట్టాలి. నల్లమంగు నివారణకు మెజిస్టర్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నీటి తడులు ఎక్కువ ఇస్తే ఆకులన్నీ పసుపు రంగులోకి మారుతాయి. సూక్ష్మపోషక మందులు పిచికారీ చేస్తే ఆకులన్నీ పచ్చగా మారుతాయి.

మామిడి..

? మూడేళ్ల మామిడి చెట్లు ఎండిపోతున్నాయి ఎందుకిలా జరుగుతోంది?
-ఆదెప్ప (ఆత్మకూరు)

✓ ప్రధానంగా ఎండిన కొమ్మలు కత్తిరించాలి. 2-3 అడుగుల ఎత్తు ఎండేలా చూసుకోవాలి. మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

? పదెకరాల్లో మామిడి పూత వచ్చింది. చెట్లలో బంకకారి పూత రాలుతోంది? **-రామాంజినేయులు, అజయ్‌కుమార్(కంబదూరు), హనుమంతరెడ్డి(బ్రహ్మసముద్రం), నారాయణప్ప(ఆత్మకూరు), గోవిందప్ప(కళ్యాణదుర్గం)**

✓ చలికాలంలో తేనె మంచుపురుగు మామిడి తోటలకు ఆశిస్తోంది. నివారణకు కాన్ఫిడార్ 0.5 ఎంఎల్ ఒక లీటరు నీటికి, బావిస్టాన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల్సి ఉంటుంది.

? మామిడి పూత రాలేదు ఎందుకని?
-వెంకట్రామిరెడ్డి (ఆత్మకూరు), సత్యనారాయణ (బ్రహ్మసముద్రం), శ్రీనివాసులు (గార్లదిన్నె)

✓ 13-0-45 10 గ్రాములు, కాన్ఫిడార్ అర ఎంఎల్, బావిస్టన్ ఒక గ్రాము చొప్పున ఒకేసారి పిచికారీ చేయాలి.

ఇతర పంటలు..

? అరటి సాగు చేశాను. ఆకులు పసుపుగా మారాయి మచ్చలు వచ్చాయి ఏమి చేయాలి? **-శివయ్య, వేణుగోపాల్ (బుక్కరాయసముద్రం), నారాయణరెడ్డి(తాడిపత్రి), నారప్ప(బత్తలపల్లి), ఓబన్న(కూడేరు)**

✓ టిల్ట్ ఒక ఎంఎల్, కెరోల్ ఆయిల్ 5 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

? నాలుగెకరాల్లో టమాటా సాగు చేశాను. పూత పట్టింది. మొక్కలు ఎండిపోతున్నాయి?
-రామాంజనేయులు, చెర్లోపల్లి (రాప్తాడు), రోషన్న (పెద్దవడుగూరు)

✓ టమాటాలో వేరుకుళ్ల తెగులు ఆశిస్తే సాధారణంగా మొక్కలు ఎండిపోతాయి. అందుకు కొసైడ్ 2 గ్రాములు, స్టెపినోసైడ్ అర గ్రాము చొప్పున పిచికారీ చేస్తే వేరుకుళ్ల తెగులు నివారించవచ్చు.

? ఇటీవల మబ్బులు రావడంతో కందిలో పూత రాలిపోతోంది? **- శివ (బుక్కరాయసముద్రం), గంగాధర్ (బెళుగుప్ప)**

✓ ప్లానోఫిక్స్ ఒక మిల్లీలీటరు 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే పూత నిలుస్తుంది.

? మిరప పంటకు తామర పురుగు ఆశించింది. నివారణ చర్యలు ఏవి? **-రంగస్వామి, రామకృష్ణ(గుత్తి), శ్రీకాంత్(కళ్యాణదుర్గం)**

✓ నివారణకు మోవెంటో 2 ఎంఎల్, అబాసిన్ ముక్కాల్ ఎంఎల్ పిచికారీ చేయాలి. క్లోరోఫైరోఫాస్ డ్రిప్ ద్వారా వదలాలి. ఈ రెండు ప్రక్రియలు ఒకేసారి జరగాలి. 5000 పీపీఎం, వేపనూనె పిచికారీ చేస్తే 80 శాతం మేరకు ఫలితం ఉంటుంది.

ఇన్‌ఛార్జి జేడీఏగా రవి నియామకం

ఇన్‌ఛార్జి జేడీ రవి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : అనంతపురం జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ ఈనెల 31న పదవీ విరమణ పొందనున్నారు. ఆమె స్థానంలో సహాయ సంచాలకులు ఎం.రవికి జేడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం తాడిపత్రి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులుగా విధుల్లో కొనసాగుతున్నారు. ఇటీవల బదిలీల్లో భాగంగా అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ నుంచి బదిలీపై తాడిపత్రికి వెళ్లారు. జనవరి ఒకటో తేదీన జేడీగా బాధ్యతలు తీసుకోనున్నారు. కొత్త జేడీ వచ్చే వరకు రవినే ఇన్‌ఛార్జ్ జేడీగా కొనసాగనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి జేడీగా రవిని నియమించడంతో జిల్లాలో వ్యవసాయశాఖ ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు, పురుగు మందులు, విత్తన డీలర్లు హర్షం వ్యక్తం చేశారు.

సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా : ఎస్పీ

కళ్యాణదుర్గం గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో దస్త్రాలు పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని కర్ణాటక సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్పీ జగదీష్ అన్నారు. మంగళవారం గ్రామీణ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పరిష్కారమైనవి, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే కేసుల పరిస్థితిపై వాకబు చేశారు. కేసుల విచారణ ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది కేసుల సంఖ్య తగ్గిందన్నారు. కళ్యాణదుర్గం సబ్‌డివిజన్‌లో నేరనియంత్రణ బాగానే ఉందని, లోక్‌అదాలత్‌లో చాలా కేసులు రాజీ చేశారన్నారు. ప్రతి సబ్ డివిజన్‌లో సరిహద్దు గ్రామాల్లో గ్రామ పోలీసును ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాత్రివేళ గస్తీలు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. శాంతిభద్రతల విషయంలో కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డీఎస్పీ రవిబాబు, సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వర, ఎస్‌ఐలు లోకేశ్, నాగమధు, ఎస్పీ సీసీ ఆంజనేయప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

యువజన ఆసియా పారా అథ్లెటిక్స్‌లో నరేష్‌కు రజతం

పతకం సాధించిన నరేష్‌ను సత్కరిస్తున్న ఆర్డీటీ తదితరులు

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: దుబాయ్‌లో జరిగిన యూత్ ఏషియన్ పారా అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎ.నరేష్ రజతం సాధించి జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు. టీ44 విభాగం 400 మీ. పరుగులో ఈ దివ్యాంగుడికి రెండోస్థానం దక్కింది. ఏపీఎస్‌బీఎస్ జూనియర్ కళాశాలలో మంగళవారం సన్మాన సభ ఏర్పాటు చేసి నరేష్ ప్రతిభను కొనియాడారు. ఏపీ దివ్యాంగ ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయశాఖ జిల్లా అధికారి జి.నారాయణస్వామి, ఇంటర్ బోర్డు ఆర్ఐవో ఎం.వెంకటరమణనాయక్, పారా స్పోర్ట్స్ జిల్లా సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రామమోహన్, పీడీ ఎం.శ్రీవాస్‌రెడ్డి నరేష్‌ను అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు.

హైరిస్కు కేసులపై నిత్యం అప్రమత్తం తప్పనిసరి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: హైరిస్కు కేసులకు సంబంధించి నిత్యం క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని డీఎంహెచ్‌వో ఈ.బి.దేవి పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం మాతా, శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గర్భిణి సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో జరుగుతున్న పరీక్షలపై కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో సత్తా

గౌరీశంకర్‌ను అభినందిస్తున్న శ్వేత తదితరులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామీణ మండలం గొట్లూరు సమీపంలోని వైస్ ఎవర్‌గ్రీన్ పాఠశాల విద్యార్థి గౌరీశంకర్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీలో సత్తాచాటి రజత పతకం సాధించాడు. మంగళవారం ఆ పాఠశాల కరస్పాండెంట్ శ్వేత, ప్రిన్సిపల్ వెంకటేష్ మాట్లాడుతూ 14న వైజాగ్‌లో జరిగిన ఓపెన్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీలో వన్ మినిట్ రేస్ విభాగంలో రజత, 20 సెకండ్ల రేస్‌లో కాంస్య పతకాలు పొందాడని చెప్పారు. విద్యార్థిని కోచ్ భార్గవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫెన్సింగ్ పోటీల్లో మెరిసిన జిల్లా ఆటగాళ్లు

అనంతపురం (క్రీడలు), న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహించిన పాఠశాల క్రీడల అండర్-19 ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించి జిల్లాకు సగర్వంగా తిరిగొచ్చారు. స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు మణిపూర్‌లో జరుగనున్న జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. బాలికల పాయిల్ విభాగంలో గీతిక, ఇప్పీ అంశంలో చేతన, శాబర్ అంశంలో లిఖితలు పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. బాలుర పాయిల్ విభాగంలో నవనీత్ బంగారు పతకం సాధించాడు. వీరు నలుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సాత్విక్ రజతం సాధించాడు. టీమ్ ఈవెంట్‌లో బాలుర విభాగంలో జిల్లా క్రీడాకారులు స్వర్ణ పతకాలు సాధించారు. బాలికల పాయిల్, ఇప్పీ విభాగాల్లో రజత పతకాలు చేజిక్కించుకున్నారు. పతకాలతో వచ్చిన క్రీడాకారులను పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, శిక్షకుడు చంద్రశేఖర్ అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా పరిమళించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు.

జాతీయస్థాయి నృత్య పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి నృత్యపోటీలకు 13 విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డీఈవో ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి నృత్యపోటీలు ఇటీవల ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. వికాస్ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు జానపద, వెస్ట్రన్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఆ విద్యార్థులను డీఈవో ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వైష్ణవి, జ్ఞాన సంహిత, కార్తిక్, హేమసాయి, కుశశ్రీ, సల్మా అంజుమ్, సుహానా, షణ్ముఖప్రియ, ధనుశ్య, గ్రీష్మ, అబ్దుల్‌రెహ్మాన్, ప్రియాంక, హేమలత జాతీయస్థాయికి ఎంపికైన వారిలో ఉన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలోని నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జాబ్స్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసి, 19-26 ఏళ్ల మధ్యనున్న యువత అర్హులు. డీఆర్‌డీఏ, డీడీయూ, జీకేవైల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు శిక్షణ ఉంటుంది. ఈ సందర్భంగా ఉచిత వసతి, భోజన సదుపాయంతో పాటు యూనిఫారం అందజేస్తారు. అనంతపురంలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ ఇస్తారు. ఈ నెల 18వ తేదీలోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి.

'ఉనికి కోసం వైకాపా పాట్లు'

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజాక్షేత్రంలో ఏ మాత్రం పట్టులేక కేవలం ఉనికి కోసమే వైకాపా నాయకులు అనేకపాట్లు పడుతున్నారని తెదేపా నాయకులు ఆరోపించారు. మెడికల్ కళాశాలల విషయంలో వైకాపా నాయకులు చేపట్టిన బైక్ ర్యాలీపై తెదేపా నాయకులు స్పందించారు. మంగళవారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో మీడియాతో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో ఏమి పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక లేనిపోనివి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అందరికీ వైద్యం అందించాన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు. మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు పీపీపీ విధానంలో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు.

ఆత్మరక్షణ కళలపై శిక్షణ గడువులోగా పూర్తికి ఆదేశం

శిక్షకులతో మాట్లాడుతున్న శైలజ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఎంపికైన పాఠశాలల్లో ఆత్మరక్షణ కళలకు సంబంధించి పూర్తికాల శిక్షణ గడువులోగా ఇవ్వాలని సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ ఆదేశించారు. గత ఏడాది కన్నా మెరుగైన ఫలితాలు సాధించిన వారికి తగిన బహుమతులు కూడా అందజేస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం సమగ్ర శిక్ష కార్యాలయంలో తైక్వాండో, జూడో, కరాటే శిక్షకులతో సమావేశమయ్యారు. మండలాల వారీగా శిక్షణపై ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా 349 పాఠశాలలు ఆత్మరక్షణ కళల శిక్షణకు ఎంపికయ్యాయి. ప్రతి పాఠశాలలో నిర్దేశించిన 20 తరగతులు నిర్వహించి ఆత్మరక్షణకు ఉపయోగపడే మెలకువలు నేర్పించాలని ఆదేశించారు. ఈ తరగతులకు సంబంధించి ప్రత్యేకంగా కలెక్టర్ ఆరా తీస్తున్నారని ఆమె హెచ్చరించారు. అసలు ఇప్పటి వరకు శిక్షణ ప్రారంభించని వారు జనవరి మాసాంతంలోగా 50 శాతం తరగతులు పూర్తి చేయాలన్నారు. అలా పూర్తి చేయని వారికి గౌరవ వేతనం కూడా చెల్లించకుండా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

● ఆత్మరక్షణ కళల్లో శిక్షణ ఇవ్వడానికి ఎంపికైన శిక్షకులు కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పాఠశాలకు రూ. 10 వేలు మంజూరు కాగా.. కేవలం 3 నుంచి 4వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని చాలామంది ఆరోపించారు. వారు చెల్లించే డబ్బు ఛార్జీలకు కూడా సరిపోవడం లేదన్నారు. గౌరవ వేతనం పూర్తిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా ఫెన్సింగ్ సంఘం, ఆర్చరీ సంఘాల అధ్యక్షుడు మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, K.LAXMIKALA (Old Name) W/o B.MARUTHI NAIDU, # 7-162-1, Lakshmi Narasaiah Colony, Housing Board, Anantapuramu-515002, A.P. Changed my Name K.LAXMIKALA (Old Name) to KONANKI LAKSHMI KALA (New Name) Hence forth I am being called As KONANKI LAKSHMI KALA for all purpose.

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ఏసీబీ పేరిట సొమ్ము కాజేసిన.. అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారుల పేరిట సబ్ రిజిస్ట్రార్‌ను మోసగించి సొమ్ము కాజేసిన కేసులో అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేసినట్లు నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద అరవింద తెలిపారు. ఎస్డీపీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ సబ్బితి శ్రీనివాస్‌కు గత నెల 12న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఏసీబీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మీపై కొన్ని అభియోగాలు ఉన్నాయని.. వాటిపై కేసు నమోదు చేస్తామని బెదిరించి సొమ్ము ఇవ్వాలని డిమాండు చేశారు. దీంతో ఆందోళనకు గురైన సబ్ రిజిస్ట్రార్ ఆ ముఠా సభ్యులు తెలిపిన నంబర్లకు పలు విడతల్లో రూ.2 లక్షలు బదిలీ చేశారు. తరువాత అనుమానం రావడంతో మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఆదేశాల మేరకు నాలుగు బృందాలతో దర్యాప్తు చేపట్టి అనంతపురం జిల్లాకు చెందిన ముఠా ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించామని డీఎస్పీ తెలిపారు. నిందితులు కమీషన్ ఇచ్చే ప్రాతిపదికన ఇతరుల బ్యాంకు ఖాతాలను నగదు బదిలీకి వినియోగించినట్లు పేర్కొన్నారు.

నిందితులు వీరే.. ఈ కేసులో అనంతపురం జిల్లా కొట్టాలపల్లి గ్రామానికి చెందిన నూతేటి జయకృష్ణ (33), రాగలపాడు వాసి వడ్డె రామాంజనేయులు (64), ఉరవకొండలో స్థిరపడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన తల్లీ, కుమారులు వనిత రామాంజనేయులు(37), పి.తరుణ్ (20)లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి రూ.85 వేల నగదు, తొమ్మిది చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

RAYADURG MUNICIPALITY
e-Procurement Tender Notice

Tender Notice No. 120/234/2025/E1 to 135/234/2025/E1, Date: 17-12-2025

Name of Scheme	General Funds, NUHM Funds & DMF Funds
No. of Works	16 Nos
Total Estimated Amount	101.68 Lakhs
Bid Document download starting date	17-12-2025 @ 10.00 AM
Name and Address of Concerned Officer	Municipal Commissioner, Rayadurg Municipality, Cell: 9849905858

Further details can be seen @ e-Procurement market place at https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Rayadurg Municipality

పని తీరు మారకపోతే చర్యలు తప్పవు

విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీజీఎం

శెట్టూరు, న్యూస్‌టుడే : విద్యుత్తు సిబ్బంది పనితీరుపై ఏపీఎస్పీడీసీఎల్ సీజీఎం ఉమాపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పని తీరుపై వినియోగదారులు నేరుగా సీఎండీ కార్యాలయానికి ఫిర్యాదులు చేస్తున్నారని మండిపడ్డారు. శెట్టూరు మండలం ఐదుకల్లు, శెట్టూరు విద్యుత్తు సబ్‌స్టేషను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఐదుకల్లు గ్రామానికి చెందిన లింగప్ప విద్యుత్తు సమస్యలపై నేరుగా సీఎండీకి ఫిర్యాదు చేశారని, అందుకే తాను వచ్చినట్లు చెప్పారు. సిబ్బంది ఎందుకు సక్రమంగా పనిచేడం లేదని, జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవలు అందించకపోతే ఎలా? అని ప్రశ్నించారు. లైన్‌మెన్లు స్థానికంగా ఉండటం లేదని ప్రజలు చెబుతున్నారన్నారు. ఇకపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఏఈ పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈలు బాలచంద్ర, భరత్, లైన్‌ఇన్స్‌పెక్టర్లు వెంటపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీనికి సంబంధించి గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కాలనీలో సాయి సరళ(29), సంజీవరాయుడు దంపతులు జీవనం సాగిస్తున్నారు. కొద్ది కాలంగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతుండేవని, ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నరసింగప్ప, ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను గుర్తించేందుకు చేపట్టనున్న టైమ్ డొమైన్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేకు సంబంధించి హెలికాప్టర్ టేకాఫ్, రాత్రి పార్కింగ్‌కు అనువైన స్థలం కోసం కల్లుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని ఎంపిక చేశారు. మంగళవారం ఈ క్రీడా మైదానాన్ని డీఎస్పీ నరసింగప్ప, ఆర్‌అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణ, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ నెలాఖరు నుంచి 2026 మే 31 వరకు ఈ సర్వేను భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఔట్‌సోర్స్ ఏజెన్సీ ద్వారా హెలిబోర్న్ పలు ప్రాంతాల్లో సర్వే చేపట్టనున్నారు. కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం.. ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్‌ను ఉద్దేశిస్తూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నగరానికి చెందిన తెదేపా నాయకులు లక్ష్మీనరసింహ, గంగారామ్ మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం 'ఈనాడు' దినపత్రిక మెయిన్ ఎడిషన్‌లో 'ఎంపీ అయినా మాకు 10 శాతం ఇవ్వాల్సిందే' అనే శీర్షికతో కథనం ప్రచురణ అయింది. ఆ కథనాన్ని ఎమ్మెల్యే దగ్గుబాటికి ఆపాదిస్తూ, ఎమ్మెల్యే ఫొటోను జోడిస్తూ నూర్ మహమ్మద్ తన ముఖపుస్తకం ఖాతాలో పోస్ట్ చేశాడు. ఇది గమనించిన తెదేపా నాయకులు తమ ఎమ్మెల్యేకు సంబంధం లేని అంశాన్ని వక్రీకరిస్తూ, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగే లాగా పోస్టు ఉందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని సీఐను కోరారు.

'పదిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి'

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ప్రసాద్‌బాబు ఆదేశించారు. డీఈవో మంగళవారం నగరంలోని నేతాజీ నగరపాలకోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షల కోసం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ, విద్యార్థుల అభ్యసనతీరును పర్యవేక్షించారు.

కక్కలపల్లి చెరువు.. నిండుకుండ



రుద్రంపేట, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ పరిధి కక్కలపల్ల, కాటిగాని కాలువ గ్రామాల చెరువులు కృష్ణ జిలాలతో నిండుగా నిండి తొణికిసలాడుతోంది. వర్షాధారంగా కాకుండా రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా నీటిని కాటిగాని కాలువ, కక్కలపల్లి చెరువులకు నీరు విడుదలకు ప్రత్యేకంగా కాలువ ఏర్పాటు చేయించి నీటిని విడుదల చేయించారు. పై రెండు గ్రామాల్లోని చెరువులు తూములు ద్వారా నీరు పొంగి పొర్లుతుండటంతో మహిళలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. చెరువుల్లో పుష్కలంగా నీరు నిలువ ఉండటంతో భూగర్భ జలాలు పెరిగి పంటల సాగుకు అనువుగా ఉండటంతో వ్యవసాయ, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

వైభవంగా యల్లమ్మదేవి రథోత్సవం

రథం వద్ద కిక్కిరిసిన భక్తులు

కుందుర్పి, న్యూస్‌టుడే: మండలంలోని నాగేపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం శ్రీయల్లమ్మ దేవి రథోత్సవం వైభవంగా జరిగింది. గ్రామ శివారులోని యల్లమ్మ ఆలయంలో అమ్మవారిని గ్రామస్థులు, భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అమ్మవారి రథాన్ని పూలమాలతో అందంగా అలంకరించి పూజలు చేశారు. అర్చకులు రథంపై అమ్మవారిని కొలువుదీర్చి సాయంత్రం రథోత్సవాన్ని గ్రామంలో వైభవంగా నిర్వహించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పైపుల తొలగింపు

గుగ్గిరహట్టిలో జియో పైపు తొలగించారిలా..

రాయదుర్గం: పట్టణంలోని మురుగు కాలువల్లో కేబుల్ వైర్లు, తాగునీటి పైపులు ఏర్పాటు చేయటంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకంగా మారుతోంది. గుగ్గిరహట్టిలో మురుగు కాలువలోని జియో కంపెనీ పైపులు ప్రవాహానికి అడ్డు పడటంతో ఇళ్లలోకి నీరు చేరుతోంది. తెదేపా 17వ వార్డు ఇన్‌ఛార్జి కొలిమి కరిబసప్ప ఆధ్వర్యంలో జియో కంపెనీ పైపులు తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ గతంలోనే ప్రైవేటు కంపెనీల యాజమానులకు తాఖీదులు పంపామని, ఇకపై వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: స్థానిక రాంనగర్ నుంచి తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే దారిలో డ్రైనేజీ లేక ఇళ్ల ముందు మురుగు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. **- నాగప్ప, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి, సిబ్బంది పంపి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం **- చంద్రమౌళి, ఇన్‌ఛార్జ్ ఈఈ**

సమస్య: స్థానిక నేసేపేట మలుపు వద్ద తాగునీటి వాల్వు గుంతలో నీరు నిలిచిపోయి. తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. **- స్థానిక మహిళలు**

సమాధానం: వాల్వు గుంతను శుభ్రం చేయించి నీరు లీక్ అవ్వకుండా చర్యలు తీసుకుంటాం. **- చంద్రమౌళి, ఇన్‌ఛార్జ్ ఈఈ.**
- న్యూస్‌టుడే, కణేకల్లు

సమస్య: ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ దీపాలు లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ స్థలాల్లో చెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. **- ఉమేష్‌చంద్ర, ఇందిరమ్మ కాలనీ**

సమాధానం: ఆయా కాలనీల్లో ఎక్కడెక్కడ విద్యుత్ దీపాలు లేవో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- శ్రీకాంత్, మున్సిపల్ డీఈ**
- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం

17న ప్యాసింజర్ రైలు రద్దు

కళ్యాణదుర్గం గ్రామీణం: కదిరిదేవరపల్లి -తిరుపతికి వెళ్లే ప్యాసింజర్ రైలు ఈనెల 17న కళ్యాణదుర్గం రాదని మేనేజరు ధర్మతేజ ప్రకటనలో పేర్కొన్నారు. రాయదుర్గం - సోమలాపురంమధ్య కొత్తగా స్టేషన్ పనులు జరుగుతున్న సందర్భంగా ఒక రోజు రైలు రాకపోకలు రద్దు అయ్యాయని చెప్పారు.

శుద్ధికేంద్రాలు పని చేయవు.. తాగునీళ్లు అందవు

బండూరులో మూతపడిన శుద్ధజలకేంద్రం

బొమ్మనహాళ్, కణేకల్లు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల ఆరోగ్య పరిరక్షణ శుద్ధజలాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన శుద్ధజలకేంద్రాలు సరైన నిర్వహణ లేక మూతపడ్డాయి. దీంతో గ్రామీణ ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల మేర వెళ్లాల్సిన పరిస్థితి. రాయదుర్గం నియోజకవర్గంలోని బొమ్మనహాళ్, కణే కల్లు మండలాల్లో ఐదు కేంద్రాలు మూతపడ్డాయి. ఏళ్లుగా అధికారులు, స్థానిక సర్పంచ్‌లు పట్టించుకోవడం మానేశారు. పర్యవేక్షణ కరవై మూతపడిన కేంద్రాల్లోని యంత్రాలు తుప్పు పట్టి పాడైపోతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడంటే..

బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ, బండూరు, ఉప్పరహాళ్, కణేకల్లు మండలంలోని యర్రగుంట, కణేకల్లు శుద్ధజలకేంద్రాలు మూతపడ్డాయి. గ్రామాల్లో ఏళ్ల తరబడి మూతపడినా అధికారులు పట్టించుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శుద్ధినీటి కోసం చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు వ్యక్తులు ఆటోల్లో నీటిని తీసుకొచ్చి ఓటాపో టీగా నీళ్ల వ్యాపారం చేస్తున్నారు. అవి శుద్ధజలమా కాదో అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేట్ కేంద్రాల నిలువు దోపిడీ

బండూరు గ్రామంలో నీటి కేంద్రం మూత పడటంతో ప్రజలు మూడు కిలోమీటర్ల మేర ద్విచక్రవాహనాల్లో ఉద్దేహాళ్‌కు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. ఉప్పరహాళ్ క్రాస్ వద్ద ఉన్న కేంద్రాన్ని అప్పటి మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి ఎంపీ నిధులతో ఏర్పాటు చేశారు. అది కూడా మూత పడింది. దీంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. కణేకల్లు మండలంలోని యర్రగుంట, కణేకల్లులో కూడా కొన్నిచోట్ల పనిచేయక ప్రైవేటు కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు తెచ్చే తాగునీటి నాణ్యత, ప్రమాణాలను పరిశీలించే అధికారులు కరవయ్యారు. మూతపడిన కేంద్రాలను అలాగే వదిలేయకుండా వినియోగంలోకి తీసుకొస్తే ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన బాధ ఉండదని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పనిచేయని వాటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈవిషయాన్ని బొమ్మనహాళ్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ శీనానాయక్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

త్వరలో సిబ్బందిని నియమిస్తాం: ఎస్పీ

మొక్కను నాటి నీరు పోస్తున్న ఎస్పీ జగదీశ్

రాయదుర్గం పట్టణం: సరిహద్దు ప్రాంతాలకు త్వరలో సిబ్బందిని నియమిస్తామని ఎస్పీ జగదీష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేసి పాత కేసులకు సంబంధించి రికార్డులు పరిశీలించి, వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐలు జయనాయక్, వెంకటరమణ, ఎస్ఐలు ప్రసాద్, నాగమధు, గురు ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్, క్వార్టర్స్‌ను పరిశీలించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

మరుగుదొడ్ల నిర్మాణాలకు స్థలాలు పరిశీలిస్తున్న తెదేపా నాయకులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలో మూడు సామాజిక మరుగుదొడ్ల నిర్మాణాలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ.41 లక్షలు మంజూరు చేసినట్లుగా మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి తెలిపారు. వారంలోగా టెండర్లు పిలిచి రానున్న ఫిబ్రవరిలోగా నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని మరుగుదొడ్ల నిర్మాణాలకు మంగళవారం తెదేపా నాయకులు టంకశాల హనుమంతు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ మురళి మోహన్‌తో కలిసి స్థలాలను పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర సహాయకుడి కుటుంబానికి పరిహారం మంజూరు

బాధిత కుటుంబానికి పరిహారం చెక్కును అందిస్తున్న తెదేపా జిల్లా నేత పయ్యావుల శ్రీనివాసులు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం ఉదిరిపికొండకు చెందిన ఉపాధి పథకం క్షేత్ర సహాయకుడు రాజశేఖర్ ఈ ఏడాది ఆగస్టులో ఆకస్మికంగా మరణించాడు. గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఆయన కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షల పరిహారాన్ని మంజూరు చేసింది. ఆ చెక్కును మంగళవారం తెదేపా జిల్లా నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు బాధిత కుటుంబానికి పంపిణీ చేశారు.

'భాజపా బలోపేతానికి కాలవ అడ్డు'

తపోవనం (అనంత గ్రామీణం) : రాయదుర్గం నియోజకవర్గంలో భాజపా బలోపేతాన్ని కాలవ శ్రీనివాసులు అడ్డుకుంటున్నారని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి తీవ్రంగా ఆరోపించారు. కూటమిలో ఉన్న మిత్ర పక్ష పార్టీని ఎదగనీయకుండా కుట్రలు పన్నడం సహేతుకం కాదని ఆయన హితవు పలికారు. మంగళవారం అనంతపురం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టుదల, ఆవేశాలకు వెళ్లి జరిగిన సంఘటనల్లో జైలుకు వచ్చి ఉంటారని, ఇక నుంచైనా మీరు సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ అన్నారు. మంగళవారం సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆర్థిక స్థోమత లేని వారికి న్యాయసేవాధికార సంస్థ ఉచితంగానే న్యాయవాదులను ఏర్పాటు చేస్తుందని చెప్పారు. రిటైర్ న్యాయవాదులు దాదాఖలందర్, ముత్యాలప్ప, సబ్‌జైల్ హెడ్ వార్డన్ రవి, అనంతపురం, కళ్యాణదుర్గం కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మురుగు.. కదలదు

ఉరవకొండ పట్టణంలోని అరబిక్ పాఠశాల సమీపంలో ప్రధాన మురుగు కాలువ నిండా ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయి. దీంతో మురుగుతో పాటు ప్లాస్టిక్ ఉండటంతో ప్రవహించకపోడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని పంచాయతీ అధికారులు గుర్తించి మురుగు ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో రవిప్రసాద్‌ను వివరణ కోరగా, ఆ కాలువను శుభ్రం చేయించేలా పంచాయతీ అధికారులకు సూచిస్తామన్నారు.
-న్యూస్‌టుడే, ఉరవకొండ

దాహం తీర్చని ట్యాంకు

వజ్రకరూరు మండలం చాబాల గ్రామంలో సచివాలయం వెళ్లే దారి పక్కన ఉన్న నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. గతంలో ఈ ట్యాంకు నీళ్ల ప్రజలు అవసరాలకు వినియోగించుకునేవారు. కొన్నాళ్లుగా బోరు మోటర్ పాడవ్వటంతో ట్యాంకులో నీరు నింపక, వినియోగించుకోలేని స్థితిలో ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్యాంకుకు నల్లాలు ఏర్పాటు చేసి, నీళ్ల నింపాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంగా కార్యదర్శి నాగరాజు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, వజ్రకరూరు**

వసతి గృహం.. పచ్చందాల వనం

పట్టణంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతి గృహం పచ్చదనంతో ఉద్యానాన్ని తలపిస్తోంది. విద్యార్థులు, వార్డన్, సిబ్బంది కృషితో చెట్లు బాగా పెరిగాయి. పచ్చని చెట్లు వసతి గృహాన్ని నిండుగా కప్పేసి నీడను ఇస్తున్నాయి. ప్రశాంతమైన వాతావరణంతో విద్యార్థుల ఏకాగ్రతతో చదివేందుకు ఉపయోగకరంగా మారింది. హాస్టల్ ముందు వెదురు, వేప, మునగ, కానుగ, కొబ్బరి తదితర చెట్లను పెంచుతున్నారు. దాదాపు 60 చింత చెట్లు వృక్షాలుగా మారాయి.
- న్యూస్‌టుడే, రాయదుర్గం

షాదీఖానా పూర్తయ్యేదెన్నడో?

కణేకల్లులో పేద ముస్లింల వివాహాల సౌకర్యార్థం షాదీఖానా నిర్మాణం ప్రారంభించారు. ఏళ్లు గడచినా పూర్తికాక కంప చెట్లు పెరిగిపోయాయి. పిల్లర్లు, పైకప్పు నిర్మాణం పూర్తయినా చుట్టూ గోడలు, గదుల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. కాని నిధులు సరిపోక పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అసంపూర్తి పనులకు నిధులు మంజూరుకు కృషి చేయాలని ముస్లిం సోదరులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కణేకల్లు

రాణాలో హిజ్రాల పంచాయితి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం ప్రాంతంలో హిజ్రాల మధ్య గ్రూపు తగాదాలు తీవ్ర రూపం దాల్చాయి. గతంలో జరిగిన గొడవల కారణంగా స్థానికంగా ఉన్న హిజ్రాలు భయాందోళనకు గురవుతున్నారు. తమకు రక్షణ కల్పించాలని పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈక్రమంలో పోలీసులు స్థానికేతరుల కోసం (హిజ్రాలు) శివారు ప్రాంతాలను జల్లెడ పట్టారు. ఈవిషయంలో డీఎస్పీ రవిబాబు, పట్టణ సీఐ హరినాథ్‌లు హిజ్రాలతో చర్చలు జరిపారు. 'మీలో సమస్యలుటే నేరుగా పోలీసులకు దృష్టికి తీసుకురావాలని, లేని పోని గొడవలకు పోతే చర్యలు తప్పవని' హెచ్చరించారు. పోలీసు స్టేషన్ వద్దకు 200 మందికి పైగా హిజ్రాలు ఉండటం చూసి స్థానికుల్లో కాస్త ఆందోళన కొనసాగింది.

ఇన్‌ఛార్జి ఎంపీపీగా నాగరత్నమ్మ

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ ఎంపీపీ పద్మ రాజీనామాను ఎట్టకేలకు కలెక్టర్, జడ్పీ సీఈవో ఆమోదించారు. గతంలో ఎంపీపీ పదవికి ఆమె రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు ఇన్‌ఛార్జి ఎంపీపీగా కె.నాగరత్నమ్మను నియమిస్తూ కలెక్టర్ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ఎంపీడీవో విజయభాస్కర్, ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీకాంత్ బాయ్, పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్.. నాగరత్నమ్మకు ఉత్తర్వులను అందించారు. ఎంపీపీ ఎన్నిక జరిగే వరకు ఆమె బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

వందశాతం కార్యాచరణ ప్రణాళిక

వజ్రకరూరు : వజ్రకరూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం పదో తరగతి 100శాతం కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ శివాజీరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ గౌస్‌మహమ్మద్, ఎంఈఓలు ఎర్రిస్వామి, తిమ్మప్ప ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో ఆవుదూడలు మృతి

కంబదూరు, న్యూస్‌టుడే: గత ఏడాది నుంచి చిరుతల దాడి ఎక్కువవడంతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గత నెలలో కంబదూరు మండల కేంద్రం సమీపాన గొర్రెల మందపై చిరుత దాడి చేసి వెళ్లింది. అది మరవక ముందే సోమవారం రాత్రి తిమ్మాపురం రైతు నటరాజుకు చెందిన రెండు ఆవుదూడలపై దాడి చేసి ఒక దూడ కళేబరాన్ని ఉంచాయి. మరో దూడ దాని దాడికి భయంతో మృతి చెందింది. దీంతో అటవీ అధికారులు పంచనామా చేయడం తప్ప ఏమి చేసింది లేదని వాపోతున్నారు. దీనికి పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

వ్యాస భారత పద్య పారాయణం

కళ్యాణదుర్గం : శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి 32వ ఆరాధన పురస్కరించుకుని శ్రీసరస్వతి విద్యా మందిరంలో 'వ్యాస భారత పద్యాలు' పారాయణ చేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కరణం తిరుమలరావు మాట్లాడుతూ సనాతన ధర్మం ఆచరించని జీవితం అర్థరహితమన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రమాణ పత్రం, కుంకుమ, విభూతి, అమ్మవారి ఫొటోలు అందజేశారు.

మద్దతు ధరతో రైతులను ఆదుకోవాలి

కుందుర్పి: ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతుసంఘం నాయకులు

కుందుర్పి, న్యూస్‌టుడే: రైతులు పండించిన వివిధ రకాల పంటలకు మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధరలు కల్పించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని సీపీఐ కళ్యాణదుర్గం నియోజకవర్గం సహాయ కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో రైతులు, సీపీఐ నాయకులు మంగళవారం కుందుర్పి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసిన పంటలు సకాలంలో వర్షాలు పడకపోవడంతో రైతులకు పంట నష్టపరిహారం ప్రకటించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ తిప్పేస్వామికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో శెట్టూరు మండల రైతు సంఘం కార్యదర్శి నాగభూషణ్, తాలూకా అధ్యక్షుడు బిసలప్ప, శెట్టూరు తిమ్మరాజు, ప్రకాశ్, కవిత, నాగరాజు పాల్గొన్నారు.

ధరతో పాటూ బోనస్ కలపాలి

కళ్యాణదుర్గం: వ్యవసాయ ఉద్యాన పంటలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలని సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి గోపాల్, రైతు సంఘం అధ్యక్షులు నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వసంతబాబును కలిసి ఈ మేరకు అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు బోనస్ కూడిన మద్దతు ధర ఇవ్వాలన్నారు. భూమి లేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకంతోపాటు బ్యాంకు రుణాలు వ్యవసాయ, ఉద్యాన పథకాలు అన్నింటినీ అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, తిమ్మరాయుడు, బుడెన్, రాంబాబు, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించండి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమిసోమశేఖర్‌ను సన్మానిస్తున్న ముదిగల్లు గ్రామస్థులు

కళ్యాణదుర్గం: ఐదుకల్లు రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని కాలనీవాసులు నూతన మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమిసోమశేఖర్‌కు విన్నవించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను పలు కాలనీల ప్రజలు వివిధ సమస్యలను వివరించారు. దీంతో అధికారులను పిలిపించి వారి సమక్షంలోనే నీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ముదిగల్లుకు చెందిన శ్రీనివాస రెడ్డి, మంజునాథ్ , నాయకులు ఛైర్‌పర్సన్‌ను కలిసి పూలమాలలతో సత్కరించారు.

ఓపీఎస్ వెంటనే అమలు చేయాలి

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కుందుర్పి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ప్రభుత్వం వెంటనే ఓపిఎస్ పథకం అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి డిమాండు చేశారు. మంగళవారం కుందుర్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గత ఏడాదిన్నర కిందట కూటమి ప్రభుత్వ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. ప్రస్తుతం సర్వశిక్ష అభియాన్‌లో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న టీచర్లకు కనీస వేతనం రూ.45 వేలకు పెంచాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు వరకూ పొడగించాలని కోరారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రేవణ్ణ, ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామి, సినియర్ ఉపాధ్యాయులు రాధాకృష్ణం రాజు, జయరాములు, చన్నరాయప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధుల నిర్లక్ష్యంపై మెమోలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: సమయపాలనలో అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి, అందుబాటులో లేని వారికి మెమోలు జారీ చేసినట్లు సీడీపీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తూరు, పాపంపల్లి, ఉప్పొంక కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొత్తూరు -1, 2 కేంద్రాలకు తాళాలు వేశారన్నారు. ముగ్గురు కార్యకర్తలకు, ఇద్దరు సహాయకులకు మెమోలు ఇచ్చినట్లు సీడీపీవో పేర్కొన్నారు. ఇలాంటి వాటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే తీవ్రస్థాయిలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజరు అరుణ హాజరయ్యారు.

తాళం వేసిన అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీడీపీవో లక్ష్మీప్రసన్న

జిల్లా ఖోఖో జట్ల ఎంపిక

ఉరవకొండ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రాంతాల్లో జరిగే ఖోఖో పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్లను ఉరవకొండ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం పోటీలను నిర్వహించి, ఎంపిక చేశారు. జూనియర్ జట్లు ఈనెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లా పంగలూరు, సీనియర్స్ జట్లు ఈనెల 24 నుంచి 26 వరకు గుడివాడలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటాయని ఆ క్రీడా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎస్కే ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు మారుతీప్రసాద్, రాఘవేంద్ర, ప్రభాకర్, రాము, రమేశ్, రాజేశ్, సురేశ్, కాశీవిశ్వనాథరెడ్డి, అశ్రఫ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌కు విద్యార్థినులు

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండలంలోని యలగలవంక గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ సదస్సుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘురామ్ తెలిపారు. నవంబర్ 20న జిల్లాస్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస 2025 అగస్త్య ఫౌండేషన్ ఆన్‌లైన్ సైన్స్‌ఫెయిర్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థినిలు అనన్య, హరిత ఉత్తమ ప్రతిభచూపారు. దీంతో ఈ నెల 23న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు.

పాలశీతలీకరణ కేంద్రం.. శిథిలం

✦ చోరీకి గురవుతున్న యంత్రాలు, పరికరాలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పాడి పోషణతో పాటు పాల ఉత్పత్తులను పెంచేందుకు కళ్యాణదుర్గం పట్టణంలోని కంబదూరు బైపాస్‌లో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం శిథిలమైన అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. 2013లో లక్షలాది రూపాయలు వెచ్చించి ఈ కేంద్రాన్ని అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అది నిర్వహించేవారు లేక కొన్నేళ్లకే అది మూతపడింది. దీంతో అందుకు సంబంధించిన యంత్రాలు, పరికరాలు, ఇతరత్రా వస్తువులు అక్కడే ఉండిపోయాయి. భవనం బీటలు బారి, చుట్టూ ముళ్లపొదలు పెరిగి, కిటికీలు విరిగిపోయాయి. భవనం లోపల లక్షల విలువ చేసే యంత్రాలు, పరికరాలు ధ్వంసమయ్యాయి. యంత్రాలకు అమర్చిన పరికరాలు రాకపోవడంతో వాటిని విరగ్గొట్టి ఎత్తుకెళ్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పాలసేకరణ కేంద్రాన్ని వృద్ధిలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై సంబంధిత శాఖల వారిని సంప్రదించగా. . ఎన్నో ఏళ్ల కిందటే ఆగిపోయింది. ఏ శాఖ వారికి అప్పగించారో మాకు తెలియదని అధికారులు చెప్పడం గమనార్హం.

భవనంలో ధ్వంసమైన యంత్రాలు, పరికరాలు

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION: URAVAKONDA)
O.S.No. 267/2024

Between:-
1. K.Mamatha
2. K.Baby. **...Plaintiffs.**
And
K.Vasanth and Five Others. **...Defendants.**

Suit Summons against the Defendant No.1.

To
K.Vasanth, S/o Linganna, aged about 41 Years, residing at Nimbagal Village, Uravakonda Mandal
పై దావాలోని వాదులు ప్రతివాదులయిన మీపైన దావా షెడ్యూలు దాఖలా ఆస్థి భాగపరిష్కారము కోసం పై కోర్టులో పై దావాను దాఖలు చేసియున్నారు. పై దావాను పై కోర్టువారు మొదటి ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం పై దావాను 23-12-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. మీరు 23-12-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయముగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనియెడల పై కోర్టువారు పై దావాను మీ పరోక్షములో తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.
వాయిదా తేది: 23-12-2025
కోర్టువారి ఉత్తర్వుల మేరకు

A.Ramamohan, M.A.B.L.,
A.Naveen, B.Tech, LLB.,
Advocates, Uravakonda.
Cell No: 8106371019, 9493886881.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — Union Bank of India, A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఉరవకొండ శాఖ, అనంతపురం జిల్లా.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002లోని రూల్ 8(I) క్రింద (స్థిరాస్తి కొరకు)

2002 సంవత్సరము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (చట్టం 54 ఆఫ్ 2002). క్రింది సంతకదారుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉరవకొండ శాఖ (19551) అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (2వ) చట్టం 2002 (2002 నాటి చట్టం సం. 54) మరియు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 3తో చదువుకొనేలా సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని రుణగ్రస్తుడు : **మెసర్స్ శ్రీ కలె క్రాప్ కేర్ వార్లకు** నోటీసులో వివరించిన బకాయి మొత్తం **రూ. 30,39,781.13 (రూపాయలు ముప్పై లక్షల ముప్పైతొమ్మిదివేల ఏడువందల ఎనభైఒక్కటి మరియు పదమూడు పైసలు మాత్రమే)** లను సదరు నోటీసు చేరిన తేదీ నుంచి గల 60 రోజులలోగా చెల్లించమని కోరుతు తేది: 02-09-2025న ఒక డిమాండ్ నోటీసు ఇవ్వబడింది.

రుణగ్రస్తుడు సదరు బకాయి మొత్తం చెల్లించనందున క్రింది సంతకదారుడు సదరు నిబంధనలులోని నిబంధన 8తో చదువుకొనేలా సదరు చట్టంలోని సెక్షను 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని తేది: 11-డిసెంబరు 2025న స్వాధీన పర్చుకొన్నట్లుగా తెలుపుతూ రుణగ్రస్తులు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా ప్రకటించడమైనది.

సదరు ఆస్తితో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదనీ, ఒకవేళ ఎవ్వరైనా వ్యవహారం చేసినచో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు బకాయి మొత్తము **రూ. 30,39,781.13 (రూపాయలు ముప్పై లక్షల ముప్పైతొమ్మిదివేల ఏడువందల ఎనభైఒక్కటి మరియు పదమూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై అయిన వడ్డీ మొత్తంపై తీసుకోనున్న చర్యలకు బాధ్యులగుదురని ముఖ్యంగా రుణగ్రస్తుడు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుటకు రుణగ్రస్తునికి లభించే సమయంపై చట్టంలోని సెక్షన్ 13లోని ఉపసెక్షను 8లో గల అంశాలపై రుణగ్రస్తులు శ్రద్ధ వహించాలని కోరడమైనది.

ఆస్థి షెడ్యూలు:

సెక్యూరిటీ వివరాలు: నివాస గృహ ఆస్తి, ఉన్నచోట: స.నం. 511, వార్డు నెం. 12, బ్లాక్ నెం. 1, డి.నెం. 12-1-49 (ప్రస్తుతము) 12-1-51 (పాతది) ఉరవకొండ, అనంతపురం జిల్లా ఎస్.ఆర్.డి. మరియు ఆర్.డి. పరిధి క్రింద యుండి, శ్రీ వాల్మీకి సీనప్ప గారిది **హద్దులు: తూర్పు:** కె.వీరబద్రప్ప గృహం, **పడమర:** పాలేటి వెంకటస్వామి గృహం, **ఉత్తరం:** రస్తా, **దక్షిణం:** రెడ్డి రామప్ప గృహం. **ఐటం నెం. 1: తూర్పు - పడమర:** 21 అ.లు. లేదా 6.30 మీటర్లు, **ఉత్తర- దక్షిణం:** 17 అ.లు లేదా 14.10 మీటర్లు. **ఐటం నెం. 2: తూర్పు - పడమర:** 12 అ.లు లేదా 3.60 మీటర్లు, **ఉత్తర- దక్షిణం:** 14 అ.లు లేదా 4.20 మీటర్లు. **ఐటం నెం. 3: తూర్పు - పడమర:** 21 అ.లు లేదా 6.30 మీటర్లు, **ఉత్తర- దక్షిణం:** 32 అ.లు లేదా 9.60 మీటర్లు. **విస్తీర్ణం:** 127.17 చ.మీ.లు

తేది: 11-12-2025
స్థలం: ఉరవకొండ.
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి

నేత్రపర్వంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండల పరిధి ఆవులతిప్పాయపల్లి గ్రామ సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు మధ్య స్వామి కల్యాణాన్ని కనులపండవగా నిర్వహించారు.

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బ్లాక్ బెల్టు సాధించిన విద్యార్థులు

తాడిపత్రి, న్యూస్‌టుడే : ఈ నెల 14వ తేదీన తెలంగాణాలోని గద్వాల్‌లో నిర్వహించి నన బ్లాక్ బెల్టు టెస్టులో తాడిపత్రి తైక్వాండో క్రీడాకారులు ప్రతిభ చాటారని శిక్షకుడు సాయిబాబా తెలిపారు. ఉమా మహేష్, అనిల్‌నాయక్, సాయి సంయుక్త, సాయి నరసింహారెడ్డి, గౌతమ్‌కుమార్‌రెడ్డిలు బ్లాక్ బెల్టు సాధించారు. వీరికి తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు శివయ్య బ్లాక్ బెల్టు అందించి అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లు భాగ్యనగర్‌లోని పలు వీధుల్లో ఏర్పాటు చేసిన చెత్తకుండీలు దెబ్బతిన్నాయి. కుండీల్లో వేసిన చెత్త రోడ్డుపై పడుతోంది. **- ప్రసాద్**

సమాధానం: చెత్తకుండీలు దెబ్బతిన్నది వాస్తవమే. కొత్త కుండీ వస్తున్నాయి. సమస్య తొందరలో పరిష్కారం అవుతుంది. **- నయీమ్ అహ్మద్, కమిషనర్**

సమస్య: పాత గుంతకల్లులోని దోనిముక్కల రోడ్డులో వాల్మీకి సర్కిల్ సమీపంలో మురుగు మెయిన్‌రోడ్డుపైకి వస్తోంది. **- శీనా**

సమాధానం: కాలువ మంజూరైంది. కొన్ని కారణాలతో పెండింగ్‌లో ఉంది. తొందరలో పనుల మొదలవుతాయి. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం** – న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

గుంతలు పూడ్చివేత

స్పందనకు వందనం

గార్లదిన్నె: గార్లదిన్నెలో 'ప్రమాదకర గుంతలు' అనే శీర్షికతో ఈనెల 4న 'ఈనాడు'లో ప్రచురితం అయిన చిత్ర వార్తకు అధికారులు స్పందించారు. రహదారికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి వలి మంగళవారం ట్రాక్టర్లతో మట్టిని తరలించి గుంతలను పూడ్చివేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

కాలనీలు.. మౌలిక వసతులు కరవు

అధ్వానంగా దోనిముక్కల కాలనీలోని రోడ్లలో ఒకటి

గుంతకల్లు, న్యూస్‌టుడే : పట్టణంలోని పలు కాలనీల్లో మౌలిక వసతులు లేని కారణంగా కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోనిముక్కల రహదారికి ఇరువైపులా ఇందిరమ్మ కాలనీతో పాటు మరో మూడు కాలనీలున్నాయి. ఇక్కడ కనీస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో అడుగడుగునా ప్రజలు అవస్థ పడుతున్నారు. సౌకర్యాలు కల్పించాలని నాయకులు, అధికారులతో మొరపెట్టుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని జనం ఆరోపిస్తున్నారు.

పురపాలిక	గుంతకల్లు
కాలనీలు	దోనిముక్కల ఇందిరమ్మ కాలనీలు రెండు, జగనన్న కాలనీలు 2
నివాసగృహాలు	4 వేలు
జనాభా	16 వేలు

ఏ వీధికెళ్లినా సమస్యలే..

నాలుగు కాలనీల్లో దాదాపు 30 కి.మీ.ల పొడవైన సిమెంటు రోడ్లను నిర్మించాల్సి ఉంది. ఇప్పటి వరకు కి.మీ. పొడవైన సిమెంట్ రోడ్డును మాత్రమే నిర్మించారు. మిగిలిన వీధులన్నీ ఇప్పటికీ మట్టిరోడ్లతోనే దర్శనమిస్తున్నాయి. ఇవి కూడా గుంతలమయం కావడంతో ఇళ్లలోని మురుగు రోడ్లపైనే ఆగుతుంటే వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు వెళ్లే సమయంలో మురుగు ఇతరులపై పడుతుండటంతో గొడవలు జరుగుతున్నాయి. మూడు కాలనీలకు తాగునీటి సౌకర్యం లేదు. కొన్ని రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు పెరుగుతుంటే వాటిని తొలగించడంలేదు. పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో వీధులు అధ్వానంగా మారుతున్నాయి. మురుగు కాలువలను నిర్మించలేదు. ఒక్క పార్కు కూడా ఏర్పాటు కాలేదు. కాలనీల సమీపంలో పట్టణంలోని మాంసపు విక్రేతలకోసం నిర్మించిన జంతు వధశాల వృథాగా ఉంది. రోడ్లన్నీ గుంతలు మిట్టలతో ఉంటున్నాయి. సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుని తమను ఆదుకోవాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి

దోనిముక్కల పరిసరాల్లోని కాలనీల్లో రోడ్లు, మురుగు కాలువలను నిర్మించాల్సి ఉంది. ఇందుకు సంబంధించి సమస్యలను గుర్తించి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. త్వరలో మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయి.
- హరికృష్ణ, మున్సిపల్ ఏఈ

లలిత కళలలను కాపాడుకుందాం

వేదికపై చిన్నారి నృత్య ప్రదర్శన

గుంతకల్లు: ప్రజలకు వినోదం, ఆహ్లాదాన్ని అందించే లలిత కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత కళాభిమానులు, ప్రజలపై ఉందని డివిజనల్ పర్సనల్ అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ పర్సనల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సాంస్కృతిక పోటీలు జరిగాయి. రైల్వే ఉన్నత పాఠశాల ప్రధానాచార్యుడు మధుసూదన్ మాట్లాడారు. ప్రజల నుంచి ఆదరణ తగ్గడంతో కొన్ని కళలలు ఇప్పటికే అంతరించిపోయాయన్నారు. కళల ఉనికి గాలిలో దీపంలా మారిందన్నారు. డివిజన్ నుంచి 60 మంది ఉద్యోగులు, వారి పిల్లలు పోటీల్లో పాల్గొన్నారు. భరతనాట్యం, కూచిపూడి, బృందగానం, ఏకపాత్రాభినయం, నాటిక పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచే వారు సికింద్రాబాదులో జరిగే జోనల్ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. రైల్వే సంక్షేమ పర్యవేక్షకుడు ఖాదర్‌వలి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నార్పల: నార్పలలోని సర్వేనంబర్-11లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మంగళవారం గుడిసెలు వేసి డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చాలన్నారు. పట్టణాల్లో మూడు సెంట్లు, పల్లెలో రెండు సెంట్ల స్థలం ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాధర్, నాయకులు సుధాకర్ లలితమ్మ, పెద్ద పెద్దయ్య, సూర్యనారాయణప్ప, నాగరాజు, షేక్షా తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: మహిళల భద్రతకు శక్తియాప్ రక్షణ కవచం లాంటిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. గుంతకల్లులోని శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో మంగళవారం పోలీస్ ఉమెన్ షీ టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, పీఏస్సై గాయత్రి, ఏఎస్సైలు పద్మావతి, మస్తాన్‌రాజు, మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ వెంకటసుబ్బమ్మ తదితరులు హాజరయ్యారు. పీఏస్సై గాయత్రి మాట్లాడుతూ విద్యార్థులు అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టోల్‌ఫ్రీ నంబర్లు, శక్తియాప్ అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సైలు పద్మావతి, మస్తాన్‌రాజు, సభ్యులు సువర్ణ, దేవి, భారతి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూ కబ్జాలు నిరూపించాల్సిందే!

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రిలోని యల్లనూరు రోడ్డు మీదుగా వెళ్లే ఎర్రకాలువ వద్ద తెదేపా నాయకులు కబ్జా చేశారని పెద్దారెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారని, ఎక్కడ కబ్జాలు జరిగాయో నిరూపించాలని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ సోమశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీబీరోడ్డులో ఉన్న పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహం వద్ద కొన్ని లక్షల, తెదేపా నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డుపెట్టుకుని మున్సిపల్ స్థలాన్ని కబ్జాచేసి ఇంటి నిర్మించుకున్నాడని ఆరోపించారు. ఆయన సమీప బంధువు అంటి రామ వర్ధి ఏకంగా పట్టణంలోని కాలువపైనే ఇంటినే నిర్మించారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ అధికారులు చేరుకుని రెండు రోజుల్లో సర్వే నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈకార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నైపుణ్యాలుంటేనే ఉద్యోగవకాశాలు

మాట్లాడుతున్న రిసోర్స్ పర్సన్ సుభాష్

గుంతకల్లు, న్యూస్‌టుడే : నైపుణ్యాలున్న వారు మాత్రమే ప్రస్తుతం ఉద్యోగాలు పొందడానికి అవకాశం ముందని ఎక్సెల్ఆర్ కంపెనీ రిసోర్స్ పర్సన్ సుభాష్, కృష్ణకాంత్ అన్నారు. స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఎం ఉషా పథకం కింద కంప్యూటర్ డిజిటల్ మార్కెటింగ్ సర్టిఫికెట్ కోర్సు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమయింది. డిజిటల్ నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని వారు చెప్పారు. జీవితంలో స్థిరపడడానికి కోర్సులు చాలా దోహదపడతాయన్నారు. ప్రస్తుతం మార్కెటింగ్ ప్రపంచాన్ని శాసిస్తోందని, ఇందులో ఉద్యోగాలు పొందడానికి మహిళలు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానాచార్యుడు ఉన్నత్యయ్యతో పాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల అవసరాలు పట్టవా?

గుత్తి: గుత్తిలో విద్యుత్తు కేబుల్ తీగలు లేక పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. విద్యుత్తు తీగలు ఇళ్లపై తక్కువ ఎత్తులో ఉండటంతో ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. తీగల స్థానంలో కేబుల్‌ను ఏర్పాటు చేసే విషయంలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. కేబుల్‌ను తెప్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

తాడిపత్రి: తాడిపత్రిలోని గన్నెవారిపల్లి కాలనీలో వివాహిత ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కాలనీకి చెందిన సునీత, శ్రీనివాసులు దంపతులు జీవనం సాగిస్తున్నారు. కొద్ది కాలంగా దంపతులిద్దరూ కుటుంబ కలహాలతో గొడవ పడుతుండేవారని తెలిపారు. దీంతో సునీత మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు తలుపులు పగలగొట్టి ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టామని సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

లారీ కిందపడి వృద్ధుడికి గాయాలు

యాడికి, న్యూస్‌టుడే : యాడికి మండలం రాయలచెరువులో మంగళవారం ఓ వృద్ధుడు లారీకింద పడి గాయాలపాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. రాయలచెరువుకు చెందిన గంధోడి నారాయణ రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా లారీ తగలడంతో వెనుక చక్రాల కింద పడ్డాడు. దీంతో రెండు కాళ్లు నుజ్జు అయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స కోసం అనంతపురానికి తరలించారు.

ట్రాక్టర్ బోల్తా ఒకరికి..

శింగనమల: మండల పరిధిలోని సలకంచెరువు గ్రామ శివారులో మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఈఘటనలో రాచేపల్లికి చెందిన గౌస్ గాయపడ్డాడు. ఏఎస్ఐ చితంబరి తెలిపిన వివరాల మేరకు ట్రాక్టర్ సలకంచేరువు నుంచి కల్లుమడి గ్రామానికి వెళుతుండగా అదుపుతప్పి బోల్తా పడింది. ట్రాలీలో కూర్చున్న గౌస్‌కు గాయలు కావడంతో స్థానికులు 108కి సమాచారం అందించి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు దర్యాప్తు చేపట్టామని ఏఎస్ఐ చితంబరి తెలిపారు.

బస్సు అద్దం పగలగొట్టిన విద్యార్థి

నార్పల, న్యూస్‌టుడే : బొందలవాడ గ్రామం వద్ద ఓ విద్యార్థి ఆర్టీసీ బస్సు అద్దం ధ్వంసం చేశాడు. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు తాడిపత్రి నుంచి ధర్మవరం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓ విద్యార్థి తాను ఆపమన్న చోట ఆపలేదన్న కారణంతో బస్సు అద్దం పగలగొట్టాడు. దీంతో బస్సు దిగి పారిపోయాడని కండక్టర్ లక్ష్మణ్, డ్రైవర్ ఆంజనేయులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుత్తిలో హోటల్‌కు నిప్పు

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని గాంధీచౌక్ వద్ద ఉన్న టిఫిన్ సెంటర్‌కు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత నిప్పుపెట్టారు. యజమాని శివా వ్యాపారం ముగించుకుని ఇంటికి వెళ్లగా రాత్రి నిప్పుపెట్టడంతో రెండు తోపుడుబండ్లతోపాటు గ్యాస్ పొయ్యి, తడికలు కాలిపోయాయి. మంగళవారం గుంతకల్లు పురపాలిక ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి పరామర్శించారు. వైకాపా నాయకులు మల్లయ్య, రంగారెడ్డి, రామసుబ్బారెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జూదరులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం గ్రామం శివారుల్లో జూద స్థావరంపై సోమవారం అర్ధరాత్రి పోలీసులు దాడులు చేశారు. ఏడుగురిని అరెస్టు చేశారు. కసాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై వెంకటస్వామి వివరాలు మేరకు... అర్ధరాత్రి జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించి, రూ.1.66 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వివరించారు.

మహిళలు మౌనం వీడి పోరాడాలి

తైక్వాండో శిక్షకులు సంతరాజ్, చెరిస్పాను సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే : ఇతరుల నుంచి ఆపద ముంచుకొస్తున్న సమయంలో మహిళలు మౌనంగా ఉండకుండా తెగించి ఎదురించాలని తైక్వాండో శిక్షకులు సంతరాజ్, కె.చెరిస్పా అన్నారు. పీఎం ఉషా శిక్షణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారు మహిళల స్వీయ రక్షణ కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు బయటకు వెళ్లి క్షేమంగా ఇంటికి తిరిగి రావడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఆకతాయిలు మహిళలతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారన్నారు. స్వీయ రక్షణకు తైక్వాండో, కరాటే నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. అనంతరం వారిని కళాశాల అధికారులు సత్కరించారు. ప్రధానాచార్యుడు లక్ష్మయ్య, అధ్యాపకులు రవికిరణ్ శర్మ, వాణిశ్రీ, జమీలాబీబీ, నారాయణ పాల్గొన్నారు.

శ్రీకృష్ణుని ఆలయంలో ప్రత్యేక పూజలు

అలంకరణలో శ్రీకృష్ణుడు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని శ్రీకృష్ణుని ఆలయంలో ధనుర్మాస సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక పూజలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజామునే స్వామి భజనలతో భక్తి గీతాలు ఆలపించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించారు.

తెదేపా కార్యకర్త మృతికి సంతాపం

నార్పల, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో మాగేతిమ్మంపల్లి గ్రామ తెదేపా కార్యకర్త వినోద్ సతీష్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆతని మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచిన మృతదేహానికి అంజలి ఘటించి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఆయన వెంట రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కుళ్లాయప్ప, డాక్టర్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనాయుడు, పార్టీ మండల మాజీ కన్వీనర్ ఎర్రి నాగప్ప, క్లస్టర్ బాధ్యుతులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

శింగనమల, న్యూస్‌టుడే : తరిమెల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి మార్కెట్ యార్డు ఛైర్మన్ దండు శ్రీనివాసులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. భవిష్యత్తులో బాధిత కుటుంబానికి అండగా ఉంటామని అభయమిచ్చారు.

లీకేజీ నీటితో ఇక్కట్లు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలోని తాగునీటి పైపులైను లీకేజీతో రోడ్డుపై వచ్చి నీరు నిల్వ ఉండటంతో భరించలేని దుర్వాసన వెదజల్లి ప్రజలు పలు జబ్బులకు గురవుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని కాలనీప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని నెలలుగా తాగునీటి పైపులైను లీకేజీ అవుతోందని, అధికారులకు తెలియజేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని కాలనీప్రజలు వాపోతున్నారు. ఇక్కడి పరిస్థితి కారణంగా కాలనీలో ఉండలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ నీటిని అరికట్టి దుర్వాసన లేకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరారు.

రహదారులపై మురుగు ప్రవాహం

మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయతీ పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా రహదారుల పైనే మురుగు ప్రవహిస్తోంది. ఆ గ్రామంలో 200 కుటుంబాలు ఉండగా, 15వేల జనాభా ఉంది. ఏ వీధిలో చూసినా మురుగు ప్రవాహం కారణంగా దుర్గంధం వెదజల్లుతోంది. ఫతంగా దోమల బెడదతో జనం అల్లాడిపోతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించాలని వారు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, శింగనమల

సామాజిక భవనం పూర్తయ్యేదెన్నడో?

దళితులు ఐక్యమత్యంగా సాధికారత సాధించేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు అప్పటి తెదేపా ప్రభుత్వం మంజూరు చేసిన సామాజిక భవన నిర్మాణం నేటికీ పూర్తి కాలేదు. పామిడి పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఆయా పనులను ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5లక్షలతో ప్రారంభించారు. భవనం పనులు 80 శాతం పూర్తి చేసుకుని ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. దీంతో కమ్యూనిటీ భవనాన్ని ముళ్లపొదలు కమ్మేశాయి.

ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి భవనం పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పామిడి

అదుపుతప్పితే మురుగు కాలువలోకే!

వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే గుంతకల్లు-కర్నూలు రోడ్డులో సత్యనారాయణపేట రైల్వే మోరీ వద్ద ప్రమాదం పొంచి ఉంది. రోడ్డుకు ఆనుకుని ఉన్న మురుగు కాలువపై కాంక్రీట్ స్లాబ్ లేకపోవడంతో ఏమాత్రం అదుపుతప్పినా కాలువలో పడాల్సిందే. ఇప్పటికే కొంతమంది కాలువలో పడిపోయారని, ఎవరి ప్రాణాలు పోకముందే మున్సిపల్ అధికారులు కాంక్రీట్ స్లాబ్ ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. –న్యూస్‌టుడే, గుంతకల్లు

గదులున్నా.. ఆరుబయటే వ్యాపారం

పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో మటన్, చేపల విక్రయానికి మున్సిపల్ నిధులతో గదులు నిర్మించారు. కొందరు వ్యాపారులు రోడ్డు పక్కన వాటిని అమ్ముకుంటూ ప్రజలను అవస్థలకు గురిచేస్తున్నారు. భరించలేని దుర్వాసనకు తోడు నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. దీనిపై పురపాలిక కమిషనర్ శివరామకృష్ణ మాట్లాడుతూ గదుల్లో విక్రయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, తాడిపత్రి

సారూ.. కొత్త సీసీ రోడ్డు వేయరూ!



తాడిపత్రి మండలం గన్నెవారిపల్లి కాలనీలో సీసీ రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. సగం వరకు పూర్తిగా పగుళ్లు ఇవ్వడంతో ప్రమాదకరంగా మారింది. కాలనీలో పలు వీధులు కలిసే మలుపులో రోడ్డు పాడవడంతో రాకపోకలకు గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. ఏమాత్రం ఆదమరిచినా గాయాలపాలు కావాల్సిందేనని ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త సీసీ రోడ్డు వేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తాడిపత్రి పట్టణం

కొనుగోళ్లకు ఎదురుచూపులు

జంతులూరులో విక్రయించడానికి సిద్ధంగా ఉన్న ధాన్యం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యం కొనడానికి వ్యాపారులు ముందుకు రాకపోవడంతో అన్నదాతలకు ఎదురు చూపులు తప్పడం లేదు. రహదారులపై ఉంచి వ్యాపారుల రాక కోసం నిరీక్షిస్తున్నారు. శింగనమల నియోజకవర్గం పరిధిలో ఆరు మండలాల్లో రైతులు ఖరీఫ్‌లో బోర్ల ఆయకట్టు కాలువల కింద 15 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. రైతులు ఎకరా విస్తీర్ణంలో వరి సాగు చేయడానికి రూ.40 వేలు పెట్టుబడి పెట్టారు. ఈ లెక్కన నియోజకవర్గంలో వరిసాగుకు రైతులు రూ.60 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎకరాకు 35 బస్తాల దిగుబడి వస్తే 80 కిలోల బస్తా రూ.2 వేలు పలికితే రైతుకు ఎకరాకు రూ.70 వేలు ఆదాయం వస్తుంది. ఈ లెక్కన రైతులకు రూ.105 కోట్లకుపైగా వరిపంట దిగుబడి రావాల్సి ఉంది. అధిక వర్షాలు, సుడిదోమల కారణంగా ఎకరాకు 5 బస్తాల ధాన్యం దిగుబడి తగ్గింది. దీనికితోడు పంట కోతకు వచ్చాక దళారులు ధాన్యం ధరను అమాంతం తగ్గించారు. బీపీటీ రకం వరి బస్తాను రూ.1650, 1010 రకం వరి బస్తా రూ.1500 ధర నిర్ణయించారు. ఈ లెక్కన రైతులు బస్తాకు రూ.300 పైగా నష్టపోవాల్సిన పరిస్థితి ఉంది. దీనికితోడు ధాన్యం కళ్లాల్లో ఉన్నా వ్యాపారులు కొనడానికి ముందుకు రావడం లేదు. ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు చేసేది లేక తక్కువ ధరలకే దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. వ్యవసాయ అధికారి శ్యాంసుందర్‌రెడ్డిని వివరణ కోరగా పౌరసరఫరాల అధికారులతో మాట్లాడి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని సమాధానమిచ్చారు.

బధిర విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : బుక్కరాయసముద్రంలోని ఆర్డీటీ బధిర పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ ఆరోగ్య విభాగం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విష్ణుమూర్తి మాట్లాడుతూ బధిరులు తమ ఆరోగ్య సమస్యలు తెలియచేయలేని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. 230 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఇందులో 109 మంది విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి చికిత్సలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్డీటీ డైరక్టర్ రఫీక్, డాక్టర్ రజిత, ముత్యాలమ్మ, గీత, సుందరరావు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు

విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంఈఓ గురుప్రసాద్

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం పదోతరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టిన వందరోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుకు పునాదైన పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ రాముడు, గురుప్రసాద్ సూచించారు. మండలంలోని లక్షుంపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శేషాచలం, ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించి వందరోజుల ప్రణాళిక ఎలా సాగుతోందన్న అంశాలపై ఆరాతీశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వందరోజుల ప్రణాళిక అమలుతీరుపై చర్చించారు. కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యా, ప్రమాణాలపై చర్చించారు. ఆయన వెంట ఆయా ఉష తదితరులు ఉన్నారు.

విజయం సాధించడం ఆనందంగా ఉంది : డీఆర్‌ఎం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రైల్వే క్రీడా కారులు పోటీల్లో ప్రతిభను చూపినందుకు ఎంతో ఆనందంగా ఉందని డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. అనంతపురంలో ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో గత ఆదివారం జరిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా పోటీల్లో విజయాలు సాధించిన రైల్వే క్రీడాకారులను డీఆర్‌ఎం మంగళవారం సాయంత్రం అభినందించారు. క్రీడాకారులు వారు సాధించిన ట్రోఫీలు, బహుమతులతో డీఆర్‌ఎం కార్యాలయానికి వెళ్లారు. పోటీల్లో రైల్వే ఇంజినీరింగ్ జట్టు క్రికెట్ పోటీలో ప్రథమ స్థానంలో నిల్చినందుకు ఆయన జట్టు లోని సభ్యులను అభినందించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారిని కూడా ఆయన అభినందించారు. ఎప్పుడు పోటీలు జరిగినా క్రీడాకారులు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు.

క్రికెట్ పోటీలో విజేతగా నిలిచి ట్రోఫీ సాధించిన రైల్వే ఇంజినీరింగ్ జట్టును అభినందిస్తున్న డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: GOOTY
E.P.No. 42/2017 in O.S.No.186/2002

Between:-
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Ananthapuramu **...Decree Holder**
And
V.Madhavi & Others **....J.Drs**
J.Dr. 3, 4 & 5 కి Order 21 Rule 37 CPC Notice

J.Dr.-03: H.Chandra Sekhar Gowd, S/o H.Virupaksha Gowd, Residence of D.No. 17-1182, Rajendra Nagar, Guntakal.
J.Dr.-04: P.Loki Reddy, S/o P.Venkata Rami Reddy Residence of D.No. 18-819-A, Near Yellamma Temple, 1st cross, Tilak Nagar, Guntakal.
J.Dr.-05: T.Rafiq, S/o T.Rajju Sab, Residence of D.No. 20-625, upstairs, Near St. Peater School, Guntakal.

పిటీషనర్ బాకీ మొత్తము రాబట్టు కొనుటకు గానూ మీపై దాఖలు చేసిన E.P. of 3, 4, 5వ J.Dr's అయిన మీరు 22-12-2025వ తేదీన హాజరగుటకు గానూ వాయిదా ఉన్నది. పై దినం ఉదయం 10.30 గంలకు పైకోర్టు వారి ఎదుట ఖుద్దున మీరు గానీ, మీ తరుపున వకీలు గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.శ్రీకాంత్ రెడ్డి, D.Hr అడ్వకేట్, Gooty. సెల్: 94405 14024

(c) eenadu

అనంతపురం

•అనంతపురం •రాప్తాడు

త్వరలో రెండో విడత కుక్కల కు.ని. ప్రక్రియ

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: మొదటి డివిజన్‌తో ప్రారంభమైన కుక్కల ఆపరేషన్ల ప్రక్రియ ముప్పై డివిజన్లు పూర్తి అయిందని కమిషనరు బాలస్వామి పేర్కొన్నారు. మంగళవారం నగరపాలక డంపింగ్ యార్డు వద్ద కుక్కల నియంత్రణకు చేపట్టిన ఆపరేషన్లు, వ్యాక్సిన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇప్పటి దాకా ఆపరేషన్లు చేసిన కుక్కలకు సంబంధించి ఆర్గాన్స్ అందరి సమక్షంలో లెక్క పెట్టి పారదర్శకంగా చేపట్టాలని నిర్ణయించామన్నారు. అనంతపురం నగరంలో కుక్కల బెడదను నివారించడానికి ఓ క్రమ పద్ధతి ప్రకారం చేపట్టామన్నారు. ఇప్పటి దాకా 835 కుక్కలకు ఆపరేషన్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. 50 డివిజన్లు పూర్తి అయిన తర్వాత మళ్లీ మొదటి డివిజన్ నుంచి ప్రారంభిస్తామన్నారు.

కళాకారిణి శివమ్మకు అభినందనలు

శివమ్మను సన్మానిస్తున్న పరిటాల సునీత, శ్రీరాం, మురళి తదితరులు

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి శివమ్మ ఈనెల 9 దిల్లీలో విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన హస్త కళల జాతీయ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా ప్రఖ్యాత జాతీయ 'శిల్పగురు' అవార్డు అందుకోవడంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ అభినందనలు తెలియజేశారు. మంగళవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో శివమ్మకు శాలువా కప్పి జ్ఞాపికతో ఎమ్మెల్యే సన్మానించారు. శివమ్మ ధర్మవరం ఖ్యాతిని దేశమంతా చాటి చెప్పారన్నారు. తోలుబొమ్మలు అన్నది మన సంస్కృతిలో ఒక భాగమన్నారు. కాలక్రమంలో ఈ కళ అంతరించి పోయే ప్రమాదంలో పడిందన్నారు. ఇలాంటి సమయంలో నిమ్మలకుంట వాసులు ఈ కళను మళ్లీ పునరుజ్జీవం పోశారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: పాతూరు వంతెన నుంచి సున్నంగేరికి తిరిగే ప్రాంతంలో రోడ్డు మీదకు అపరిశుభ్రమైన నీరు పోస్తుండటంతో ఇబ్బందిగా ఉంది. **- లక్ష్మన్న**

సమాధానం: రోడ్డు మీదకు నీరు పోయకుండా తగు చర్యలు చేపడతాం.

సమస్య: నగరంలోని బసవన్నకట్ట వద్ద కట్టెలు నాటి ఫెక్సీలు వేయడంతో అవి ఎప్పుడు కూలుతాయో అన్న పరిస్థితి ఉంది. **-నాగేశ్వరరావు**

సమాధానం: నగరంలో ఎక్కడా పోస్టర్లు లేకుండా తొలగిస్తున్నాం. వెంటనే తొలగిస్తాం.

(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి పావని సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

సమస్య: రుద్రంపేట-ఆలమూరు వైపు వెళ్లే ప్రధాన వంతెన సమీపంగా వ్యర్థాలు, చెత్త రోడ్డుపైన పడేస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతుండటంతో ఇబ్బందులు పడుతున్నాం. **- కుమార్ గౌడ్, రుద్రంపేట**

సమస్య: కృష్ణా జలాలు ఇళ్ల మధ్యకు చేరి ప్రవహిస్తుండటం వలన సర్పాలు ఇళ్లలోకి చేరుతున్నాయి. **- చెన్నమ్మ, మాయవతి కాలనీ**

సమాధానం: రహదారుల్లో చెత్త, వర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం **- హిదయతుల్లా, పంచాయతీ కార్యదర్శి.**

– న్యూస్‌టుడే, రుద్రంపేట

శుద్ధి జలం ఒట్టిదే..!

• 2020 నుంచి ప్లాంట్లు నిరుపయోగంగానే..
• పాఠశాలల్లో బిల్లులు మింగేసిన గుత్తేదారులు

ఆత్మకూరు మండలం వేపచెర్లలో వృథాగా శుద్ధి జల యంత్రం

ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధి జలం అందించాలన్నది లక్ష్యం. నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో వీటిపై చిత్తశుద్ధి లేకపోవడంతో చాలాచోట్ల నిరుపయోగంగా మారాయి. గుత్తేదారులు కమీషన్ల కోసం కంపెనీల నుంచి యంత్రాలను కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు పంపిణీ చేసి చేతులు దులుపుకొన్నారు. దస్త్రాల్లో వివరాలు నమోదు చేసి బిల్లులు నొక్కేశారు. యంత్రాలు పంపిణీ చేసిన సంస్థ నుంచి సాంకేతిక నిపుణులు వచ్చి వాటిని ట్యాంకులకు అమర్చాలి. అలా చేయకుండా ఆ బాధ్యతలను ఉపాధ్యాయులకు అప్పగించగా, అవి పాడైతే ఎవరిని సంప్రదించాలో వారికి తెలియడం లేదు.

మూలకు చేరితే అంతే..

● ఆత్మకూరు మండలంలో 37 ప్రభుత్వ పాఠశాలలు, 2,570 మంది విద్యార్థులున్నారు. వేపచెర్ల ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు (2020) కింద ఆర్వో ప్లాంటును అందజేసింది. ఆ బడిలో భవనంపై ట్యాంకు లేకపోవడం గమనార్హం. డీకే తండా ప్రాథమిక పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పని చేయక, సత్యసాయి నీటినే తాగుతున్నారు. కేజీబీ, ఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మినహా ఇంక ఎక్కడా ప్లాంట్లు పనిచేయడం లేదు.

● చెన్నేకొత్తపల్లిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పాడైంది. నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఈ మండలంలో 47 ప్రాథమిక, 7 ఉన్నత పాఠశాలలతో పాటు ఆదర్శ, కస్తూర్బా విద్యాలయాలు ఉన్నాయి. మొత్తం 3,560 మంది విద్యార్థులు చదువుతున్నారు. 28 పాఠశాలలకు రక్షిత మంచినీటి పరికరాలు అందించగా, ఆరు బడుల్లోనే పని చేస్తున్నాయి. తొమ్మిది పాడవగా, 13 పాఠశాలల్లో ఇప్పటికీ అమర్చలేదు. రూ.లక్షలు వెచ్చించి కొన్న పరికరాలు మూలకు చేరాయి.

● రాప్తాడు మండలంలో 36 ప్రభుత్వ పాఠశాలల్లో 2,920 మంది విద్యార్థులున్నారు. 33 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయగా, 28 పని చేస్తుండగా 5 పాడయ్యాయి. మరో 3 పాఠశాలలకు క్యాన్లతో నీటిని తెప్పిస్తున్నారు.

● కనగానపల్లి మండలంలో 61 పాఠశాలల్లో 2,300 మంది విద్యార్థులు ఉన్నారు. 18 శుద్ధి జల యంత్రాలు సరఫరా చేయగా పది మాత్రమే పని చేస్తున్నాయి. రామగిరి మండలంలో 49 ప్రభుత్వ పాఠశాలలకుగాను 23 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయగా, 8 మాత్రమే పని చేస్తున్నాయి. 26 పాఠశాలల్లో ఏర్పాటే చేయలేదు.

పీజీ విద్యార్థి పరిశోధనా పత్రం అద్వితీయం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం వైద్య కళాశాలలో సామాజిక వైద్యశాస్త్ర విభాగం పీజీ విద్యార్థి కె.రాజేంద్ర అందజేసిన పరిశోధనా పత్రానికి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి దక్కింది. ఈనెల 12, 13 తేదీల్లో విశాఖపట్నంలోని మెడికల్ కళాశాలలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. ఇందులో హ్యూమన్ మిల్క్ బ్యాంక్ గురించి విస్తృత పరిశోధనలు చేసి సదస్సులో వివరించిన పరిశోధన పత్రం పలువురు ప్రశంసలు పొందింది. క్విజ్ పోటీల్లో రాజేంద్ర, కస్తూరి, రోనాల్డ్‌లు తృతీయ బహుమతి సాధించారు. మంగళవారం అనంతలోని సామాజిక వైద్యశాస్త్ర విభాగంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వైద్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విజయశ్రీ, ఆచార్యులు డాక్టర్ మధు, శ్రీనివాస్ కుమార్, ఆదినటేష్ కుమార్, వైద్యులు రెహమాన్, సుష్మ, గీతాంజలి అభినందించారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రధానాచార్యులు విజయశ్రీ, అచార్యులు, వైద్యులు

సోగ్గాడు స్వర్ణోత్సవాలకు తరలిరండి

పోస్టర్లను విడుదల చేస్తున్న శోభన్‌బాబు అభిమానులు

అనంత సాంస్కృతికం: హైదరాబాద్‌లో ఈనెల 19న దివంగత అందాల నటుడు శోభన్‌బాబు నటించిన సోగ్గాడు చిత్రం స్వర్ణోత్సవ వేడుకలు ఈనెల 19న జరుగుతున్న నేపథ్యంలో అభిమానులు తరలిరావాలని స్థానిక శోభన్‌బాబు అభిమానుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో ఆ మేరకు పోస్టర్లను విడుదల చేశారు. స్వర్ణోత్సవ కార్యక్రమాన్ని అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తోందన్నారు. అప్పటికీ, ఇప్పటికీ తెలుగు ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న సోగ్గాడు శోభన్‌బాబును మరోసారి స్మరించుకుంటాం, తరలిరండంటూ స్థానిక అభిమానులు వరప్రసాద్, వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి చుక్కల మందు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ దేవి, ఇతర విభాగాల అధికారులు

అనంత నగరపాలక: ఈనెల 21న ఐదు సంవత్సరాల్లోపు ఉన్న ప్రతి చిన్నారికి చుక్కల మందు వేసి లక్ష్యాన్ని అధిగమించాలని డీఎంహెచ్‌ఓ దేవి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో చైతన్య పోస్టర్లు ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యశాఖతోపాటు అనుబంధ శాఖలను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డేవిడ్ సెల్వరాజ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి శేషభూషణ్‌రెడ్డి, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి జయలక్ష్మి, వైద్యులు శ్రీనివాస్‌రెడ్డి, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

ముగ్గురు ఎంబీఏ విద్యార్థుల డిబార్

ఎస్కేయూ: ఎస్కేయూ పరిధిలోని ఎంబీఏ కళాశాలల్లో నిర్వహిస్తున్న 3 సెమిస్టర్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు. తాడిపత్రిలోని నారాయణ ఎంబీఏ కళాశాలలో ఇద్దరిని, సీవీ రామన్ కళాశాలలో ఒకరిని డిబార్ చేసినట్లు తెలిపారు.

అనంత దేవాదాయ శాఖ ఏసీగా మల్లికార్జున బాధ్యతల స్వీకరణ

అనంత సాంస్కృతికం: దేవాదాయ, ధర్మాదాయ శాఖ అనంతపురం జిల్లా సహాయ కమిషనర్‌గా జి మల్లికార్జున మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన కడప జిల్లా ఏసీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అనంత జిల్లా ఏసీగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున 2026 జూలై 31న పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఇన్‌ఛార్జ్ ఏసీగా ఉన్న స్థానిక చెన్నకేశవస్వామి ఆలయ ఈవో బోయపాటి సుధారాణి నూతన ఏసీకి బాధ్యతలు అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లాలోని ఈవోలు, సిబ్బంది నూతన ఏసీకి పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.

దుమ్ము దులిపారు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రోడ్డులో దుమ్ము కుప్పలను తక్షణమే తొలగించారు. మంగళవారం 'దుమ్ము పోగేసి.. కుప్పలు వదిలేసి' శీర్షికన ఈనాడులో చిత్ర కథనం ప్రచురించిన విషయం విదితమే. నగర కమిషనరు బాలస్వామి ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారిణి పావని ఉదయం 6.15 గంటలకే పరిశీలించారు. దుమ్ము కుప్పలను ఎత్తాలని ఆదేశించారు. పారిశుద్ధ్య సిబ్బంది నగరపాలక ట్రాక్టర్‌లోకి ఎత్తి పోసి సమస్యను తీర్చారు.

విద్యార్థిని అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యమైంది. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన విద్యార్థిని నగరంలోనే ఉంటూ చదువుకుంటోంది. రెండు రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లింది. తిరిగి కళాశాలకు గానీ, ఇంటికి గానీ వెళ్లలేదు. దీంతో కుటుంబసభ్యులు నగరంలోని వన్‌టౌన్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేడు, రేపు విజయవాడలో కలెక్టర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కలెక్టర్ల పరిపాలన సదస్సుకు హాజరయ్యేందుకు జిల్లా కలెక్టర్ ఆనంద్ మంగళవారం బయలుదేరి వెళ్లారు. ఈ నెల 17, 18వ తేదీల్లో విజయవాడలో ఈ సదస్సు జరగనుంది. రెండు రోజులూ కలెక్టర్ అక్కడే ఉంటారు. ఈనెల 19న కలెక్టర్ తిరిగి విధుల్లో చేరుతారు. అప్పటి దాకా ఇన్‌ఛార్జిగా జేసీ శివనారాయణ శర్మ ఉంటారు.

త్రోబాల్ విజేత అనంత మహిళా ఉపాధ్యాయ జట్టు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: అనంతపురం డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు జరిగాయి. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం ఈ పోటీలు జరిగాయి. అనంతపురం, శింగనమల మండలాల జట్ల మధ్య తుది పోటీ జరిగింది. అనంతపురం జట్టు 15-11, 15-8 పాయింట్ల తేడాతో శింగనమల జట్టుపై విజయం సాధించింది. విజేతలకు హెచ్ఎం వీరన్న, డివిజన్ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పీడీ అసోసియేషన్ నాయకులు నరసింహారెడ్డి, ప్రభాకర్, సునీత, హిమబిందు విజేతలకు బహుమతులు అందజేశారు.

నేడు ప్రభుత్వ పెన్షనర్ల దినోత్సవం

రుద్రంపేట, న్యూస్‌టుడే: అఖిల భారత ప్రభుత్వ పెన్షనర్ల దినోత్సవం బుధవారం లలితకళా పరిషత్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న గౌడ్, జయరామప్ప తెలిపారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఉచిత వైద్యశిబిరాలు పేదలు సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ మమత పేర్కొన్నారు. జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్-3 ఆధ్వర్యంలో రామినేపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కిమ్స్ సవీరా సహకారంతో శిబిరంలో బీపీ, షుగర్, 2డీ ఎకో, ఈసీజీ, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు.

నగరంలో నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు పడి పూజోత్సవం జరుగుతుందని ఆలయ ప్రధాన గురుస్వామి, ధర్మకర్త లింగమయ్యస్వామి తెలిపారు.

● స్థానిక హౌసింగ్ బోర్డు, ఆర్ఎఫ్ రోడ్డు వెంకటేశ్వరాలయాల్లో బుధవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ప్రధాన అర్చకులు నీలకంఠశాస్త్రి, ఆలూరు నరసింహశాస్త్రి, హరికృష్ణశాస్త్రి తెలిపారు. ధనుర్మాస సందర్భంగా సుప్రభాత సేవలకు బదులుగా తిరుప్పావై పాశురాలు జరుగుతాయన్నారు.

● అశోక్‌నగర్ సత్యదేవాలయంలో తిరుప్పావై పారాయణం నాట్యగురువు సంధ్యామూర్తి, నాగమ్మ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు అంబటి ఫణిరాజ్ తెలిపారు.

పాల ఉత్పత్తిపై పోటీలు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో వచ్చే జనవరి రెండో వారంలో పాడి పశువుల పాల పోటీలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జేడీఏహెచ్ డాక్టర్ ప్రేమ్‌చంద్ ఆదేశించారు. మంగళవారం జిల్లా పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జేడీఏహెచ్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో తొలిసారిగా జిల్లా స్థాయి పాలు పోటీలు నిర్వహించనున్నామన్నారు. అనంతపురం గ్రామీణం ఆకుతోటపల్లిలో పాలు పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో పాడి పశువులు, దూడల ప్రదర్శన, గర్భకోశ వ్యాధి చికిత్సలు,, పశువైద్య శిబిరాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు.

ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

కేకు కోస్తున్న వివిధ జిల్లాల పాస్టర్లు, అధికారులు

తపోవనం: లోక రక్షకుడైన ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తే ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తారని గుంటూరు పాస్టర్ అబ్రహాం పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం గ్రామీణ మండలం రాచానపల్లి ఏసుకృప మందిరంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరిగాయి. జిల్లా పాస్టర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు హాజరై సందేశమిచ్చారు. జిల్లా పాస్టర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.నెహెమ్యా నాగరాజు మాట్లాడుతూ.. ప్రతిఏటా ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పేదలకు దానధర్మాలు చేస్తామన్నారు. ఈసారి కూడా 200 మందికి నూతన దుస్తులు, ఇతర వస్తువులు విరాళంగా ఇచ్చామన్నారు. సభ్యులకు క్రిస్మస్ కానుకగా రూ.1000ల చొప్పున వారికి అందించామన్నారు. మధురాయల్ 65 మంది పేదలకు నూతన దుస్తులు విరాళంగా అందించారు. అనంతరం పేదలకు రూ. 2 లక్షల విలువైన దుస్తులు, వస్తువులు వితరణ చేశారు.

దుర్గంలో భాజపా బలోపేతానికి కాలవ అడ్డు

కాపు రామచంద్రారెడ్డి ధ్వజం

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: రాయదుర్గం నియోజకవర్గంలో భాజపా బలోపేతాన్ని ప్రస్తుత ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అడ్డుకుంటున్నారని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. కూటమిలో ఉన్న మిత్రపక్ష పార్టీని ఎదగనీయకుండా కుట్రలు పన్నడం సహేతుకం కాదని ఆయన హితవు పలికారు. రాబోయే రోజుల్లో రాయదుర్గంలో భాజపా జెండాను రెపరెపలాడించడమే ఆశయమని వెల్లడించారు. మంగళవారం అనంతపురం నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తాను భాజపాలో చేరిన తర్వాత ప్రశాంతంగా ఉంటున్నాను. తాను మళ్లీ వైకాపా గూటికి చేరుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేయించడం సమంజసమా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో అక్రమ క్వారీ ఎవరు నడుపుతున్నారో అందరికీ తెలుసు. దాని ప్రారంభానికి కాలవ దంపతులు ఎలా వెళ్లారో చెప్పాలన్నారు. గుమ్మఘట్ట మండలంలోని బంధువుల ఇంటికి వెళ్లి పరామర్శించగానే... మరుసటి రోజే బంధువుపై తెదేపా నాయకులు దాడులు ఎవరి ప్రోద్బలంతో చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.

అక్రమ లేఔట్లు/ అనధికార భవనాల యజమానులకు విజ్ఞప్తి
అనంతపురం జిల్లాలో అనధికార భవనాలు మరియు అక్రమ లేఔట్లను ప్రభుత్వంచే అధికారికంగా క్రమబద్దీకరించుకొనే అవకాశం
మీ భవనాలు మరియు లేఔట్లను ఆథరైజ్డ్ లైసెన్స్‌డ్ ఇంజనీర్లు/LTPల దగ్గర మాత్రమే క్రమబద్దీకరించుకోగలరు.
సంప్రదించండి: U.రమేష్, consulting Engineer,
శ్రీ సాయి గణేష్
Planners & Developer's
Shop No : 49, 1వ ఫ్లోర్, బాలాజి టవర్స్, సూర్యానగర్ సర్కిల్, అనంతపురం, సెల్: 9441165661, 8500850161

మట్టి రోడ్డుపై నరకయాతన

అనంతపురం గ్రామీణం (మండలం) పరిధి కక్కలపల్లి రహదారి గుంతలు ఏర్పడి తారు రోడ్డు మట్టి రోడ్డుగా మారడంతో వాహన రాకపోకలకు అంతరాయంగా మారింది. పంచాయతీతో ప్రైవేట్ మార్కెట్లు వెలియడంతో నిత్యం వాహన రాకపోకల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు తెలిపారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాప్తాడు, న్యూస్‌టుడే: పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా మండలంలోని పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్షా పేపర్లను మోడల్‌స్కూల్, కస్తూరి బాలికల పాఠశాల, హంపాపురం, మరూరు, గాండ్లపర్తి ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. విద్యార్థులకు మోడల్ పరీక్షా పేపర్లు ఎంతో ఉపయోగం అన్నారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించి, ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ధర్మవరపు మురళి మెటీరియల్ పంపిణీ చేసినట్లు తెలిపారు. బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు

తైక్వాండోలో ముగ్గురికి బ్లాక్‌బెల్ట్

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: తెలంగాణలోకి గద్వాల్ పట్టణంలో నిర్వహించి తైక్వాండో ఫస్ట్‌డాన్ బ్లాక్‌బెల్ట్ పరీక్షల్లో జిల్లా నుంచి ముగ్గురు ఉత్తీర్ణత సాధించారు. లక్ష్మీసినర్జీ పాఠశాలలో చదువుతున్న హనుమత్సాయిరెడ్డి, ఉజ్వల్‌కుమార్ రెడ్డి, గగన్ సంకీర్త్‌లు బ్లాక్‌బెల్ట్‌కు హాజరయ్యారు. తైక్వాండోలో నైపుణ్యం సాధించిన కొరియా దేశస్థుల సమక్షంలో వీరు విన్యాసాలు ప్రదర్శించారు. అనేక విన్యాసాల్లో చక్కటి ప్రతిభను ప్రదర్శించడంతో బ్లాక్‌బెల్ట్ ప్రదానం చేశారు. బ్లాక్‌బెల్ట్ సాధించిన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు, శిక్షకుడు రామాంజనేయులు అభినందించారు. తైక్వాండోలో అంతర్జాతీయస్థాయి పోటీల్లో ఆడి పతకాలు తేవాలని వారు పిలుపునిచ్చారు.

భాజపా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడి నియామకం

తపోవనం: భాజపా జిల్లా యువమోర్చా జిల్లా నూతన అధ్యక్షుడిగా శివతేజేశ్వర్‌రెడ్డిని నియమించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్ నియామక ఉత్తర్వులు ఆయనకు మంగళవారం అందజేశారు. ఏబీవీపీలో విద్యార్థుల సమస్యల కోసం పోరాడిన శివతేజేశ్వర్‌రెడ్డిని యువ మోర్చా అధ్యక్షుడిగా నియమించారు. భాజపా అనుబంధ విభాగాల రాష్ట్ర కన్వీనరు కనుంపల్లి చిరంజీవిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అతన్ని అభినందించారు.

సచివాలయాల్లో సౌకర్యాలపై జాప్యం తగదు

కమిషనరు ఛాంబర్ ముందు బైఠాయించిన సచివాలయం ఉద్యోగులు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని సచివాలయాల్లో నెలకొన్న సమస్యలతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో జాప్యం అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కమిషనరు ఛాంబర్ ముందు బైఠాయించారు. సచివాలయాల్లో ప్రింటర్లు పని చేయక ప్రజలకు ఇబ్బంది తప్పడం లేదన్నారు. తాగునీరు, మరుగు దొడ్ల సౌకర్యాలు మెరుగుపరచాలన్నారు. సీఎల్ మంజూరు కోసం సెక్షన్స్ విభాగం అధికారులకు అవకాశం కల్పించాలన్నారు. నిత్యం ఏదో ఒక సర్వేకు సొంత చరవాణిలు ఉపయోగించడం వల్ల ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం నిర్వహించే సర్వేలకు ప్రభుత్వమే సెల్‌ఫోన్లు ఇవ్వాలని కోరారు. సెల్ ఫోన్లు ఇవ్వడం ప్రభుత్వ స్థాయిలో తీసుకొనే నిర్ణయం అని ఇతరత్రా వాటిని అన్నింటిని పరిష్కరిస్తామని కమిషనరు బాలస్వామి హామీ ఇచ్చారు. నగరపాలక సచివాలయం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీరనారప్ప, ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, కోశాధికారి ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగింపా?'

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

ఆర్కేనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం 'మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం' పేరును మార్పు చేసి..'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్(గ్రామీణ్)' గా బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి మండిపడ్డారు. నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. నారాయణస్వామి మాట్లాడుతూ.. సదరు బిల్లును లోక్‌సభలో ఆమోదం పొందినట్లైతే ఉపాధి కూలీలకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. మోదీ అధికారం చేపట్టాక ఉపాధి హామీ పథకంపై తీవ్ర దాడి మొదలైందన్నారు. ఉపాధి హామీ పథకానికి పేరు మార్చినంత మాత్రాన కూలీలకు ఒరిగిందేం లేదన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతన రూ.240లకు తగ్గించడమేమిటని ప్రశ్నించారు. కేశవరెడ్డి మాట్లాడుతూ.. ఉపాధి పథకం భాజపా ప్రభుత్వం ప్రారంభం నుంచి శీతకన్ను వేసిందన్నారు. నూతన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం అరవై శాతం, రాష్ట్ర ప్రభుత్వం నలభై శాతం ప్రతిపాదించడం వల్ల. . రాష్ట్రం వాటా అధికంగా ఉండటం వల్ల ఉపాధి కూలీలకు పని కల్పించలేని పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి పాత పేరును, పద్ధతులోనే కొనసాగించాలన్నారు. దీనిపై ఈనెల 22న కలెక్టర్ కార్యాలయం వల్ల ధర్నా నిర్వహిస్తామన్నారు. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి , వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, దేవేంద్ర, సంగప్ప పాల్గొన్నారు.

ఈనాడు అన్నమయ్య

బుధవారం డిసెంబరు 17, 2025 5

కాలజ్ఞాని చెంత కదలని బోటు

కాలజ్ఞాని బ్రహ్మంగారి మఠానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఆలయ సందర్శన తర్వాత కొందరు సమీపంలోని బ్రహ్మంసాగర్ అందాలను వీక్షిస్తూ ఆహ్లాదంగా గడిపేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గతంలో ఇక్కడ బోటింగ్ ఏర్పాటు చేశారు. కచ్చులూరు వద్ద బోటు ప్రమాదం చోటుచేసుకోవడంతో ఇక్కడ కూడా ఆపేశారు. అప్పటి నుంచి తిరిగి ప్రారంభించలేదు. దీంతో బోట్లు శిథిలావస్థకు చేరాయి. ఇక్కడికి వచ్చే సందర్శకులు బోటింగ్ లేకపోవడంతో ఈసురోమంటూ వెనుదిరుగుతున్నారు. - ఈనాడు, కడప

అప్పుడే కాళ్లు దువ్వుతున్న కోళ్లు

పెద్ద పండగ సంక్రాంతి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. ఇందుకుగాను పలువురు వివిధ ప్రాంతాల నుంచి కోళ్లను తీసుకొచ్చి సిద్ధం చేస్తుంటారు. ఈ ఏడాది ఇప్పటి నుంచే కొందరు అందుకు సై అంటున్నారు. చెన్నై నుంచి పందెం కోళ్లను జమ్మలమడుగుకు దిగుమతి చేసుకుంటున్నారు. పింగళి రకానికి చెందిన తెల్లని పందెం కోడిని చెన్నై ప్రాంతంలో రూ.10 వేలకు కొనుగోలు చేసి తెచ్చినట్లు ఒకరు చెప్పడం ఇందుకు నిదర్శనం. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు

అతివలు అల్లుకున్న జీవితాలు

చెన్నమరాజుపల్లెలో మంచాలు అల్లుతున్న మహిళలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆ ఊళ్లలో ఏ ఇంటి ఎదుట చూసినా రంగురంగుల తీగలతో అల్లిన ఇనుప మంచాలు. చాకచక్యంగా అల్లుతున్న మహిళలు కనిపిస్తారు. కుటీర పరిశ్రమలను తలపించేలా వందల మంది పొదుపు సంఘాల మహిళలు, యువతులు ఈ వృత్తినే ఆధారంగా చేసుకుని జీవితాలను తీర్చిదిద్దుకుంటున్నారు. సుస్థిర జీవనోపాధిగా మలచుకుని స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

● **అలా అడుగులు పడ్డాయి:** అమృతానగర్‌కు చెందిన మస్కట్ బాషా అనే వ్యక్తి చెన్నమరాజుపల్లెలోని కొద్ది మంది మహిళలకు ప్లాస్టిక్ తీగలతో ఇనుప మంచాలకు సన్నవైరింగ్(ప్లాస్టిక్ తీగలు) అల్లికల్లో తొలుత మెలకువలు నేర్పారు. ఆ తర్వాత ప్రొద్దుటూరు మండలం చెన్నమరాజుపల్లె, నాగాయపల్లెతో పాటు పురపాలక పరిధిలోని చౌడేశ్వరినగర్‌లో పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఈ దిశగా అడుగులేశాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో అల్లిక ఓ కుటీర పరిశ్రమగా విస్తరించింది. స్వస్తిక్, ముద్ద మందారం, సూర్య మార్క్, బాంబే డిజైన్ తదితర ఆకృతులతో అతివలు తమ నైపుణ్యం చాటుతున్నారు. దీంతో రాయలసీమతో పాటు నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల నుంచి ఫర్నిచర్ దుకాణాల యజమానులు ఫ్రేమ్ చేసిన ఇనుప మంచాలు, అల్లికలకు వీరినే ఆశ్రయిస్తున్నారు.

ప్లాస్టిక్ వైరుతో అల్లికలతో ముస్తాబైన మంచాలు

● **నైపుణ్యమే పెట్టుబడి:** ప్రస్తుతం చెన్నమరాజుపల్లెలో 160 కుటుంబాలు, నాగాయపల్లెలో 40 కుటుంబాలు, గోపవరం పంచాయతీలో వందల మంది పొదుపు మహిళలు, పెద్దలు అల్లికలతో ఉపాధి పొందుతున్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా ఖాళీ సమయంలో తమ నైపుణ్యంతో వినియోగదారులను ఆకట్టుకునేలా మంచాలను ముస్తాబు చేస్తున్నారు. పసిడిపురిలోని ఫర్నిచర్ దుకాణదారులు, వ్యాపారులకు వీటిని విక్రయిస్తున్నారు. ఇంటి వద్దనే ఉంటూ కుటుంబ అవసరాలకు తమవంతుగా సంపాదిస్తున్నారు.

పోలీసు శిక్షణకు సిద్ధం

● జిల్లాకు 311 మంది కానిస్టేబుళ్ల కేటాయింపు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన కానిస్టేబుళ్ల శిక్షణకు కడప శివారులోని పోలీసు శిక్షణ కేంద్రం సిద్ధమైంది. ఎంపికైన కానిస్టేబుళ్లకు మంగళగిరిలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు నియామక పత్రాలు అందజేశారు. ఈ మేరకు కడప పోలీసు శిక్షణ కేంద్రానికి 311 మంది కానిస్టేబుళ్లను కేటాయించారు. వీరిలో 98 మంది మహిళా అభ్యర్థులు. వీరందరూ ఈ నెల 21న శిక్షణ నిమిత్తం కడప రానున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సుమారు తొమ్మిది నెలల పాటు శిక్షణ ఉంటుంది. అనంతరం పోస్టింగ్‌లు కేటాయిస్తారు.

బూడిదలో పోసిన ప్రజాధనం

ఆర్టీపీపీకి వ్యయం.. ప్రైవేట్‌కు ఆదాయం



రాయలసీమ తాప విద్యుదుత్పత్తి కేంద్రం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ తాప విద్యుదుత్పత్తి కేంద్రం(ఆర్టీపీపీ).. వెలుగులు నింపే ఈ ప్రాజెక్ట్‌లో నిర్వహణ లోపం శాపంగా మారింది. యాష్ పాండ్‌కు సంబంధించిన బూడిదను సక్రమంగా వినియోగించుకోలేకపోతోంది. ఫలితంగా యాజమాన్యానికి రూ.కోట్లలో ఆదాయానికి గండి పడుతోంది. అదే సమయంలో ప్రైవేట్ వ్యక్తులు జేబులు నింపుకొంటున్నారు.

రోజుకు 10,000 మెట్రిక్ టన్నులు

ఆర్టీపీపీకి ఒడిశాలోని తాల్చేర్, తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి నుంచి బొగ్గు రవాణా అవుతోంది. కొనుగోలు, రవాణాకు మెట్రిక్ టన్నుకు సుమారు రూ.4,900 వరకు ఖర్చవుతోంది. ఆరు యూనిట్లలో విద్యుదుత్పత్తికి రోజుకు సుమారు 23,000 నుంచి 25,000 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం. ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతోంది. సైలోకి వెళ్లే నాణ్యమైన బూడిదను పరిశ్రమలకు దాదాపు రూ. 440, ప్రైవేట్ వ్యక్తులకు సుమారు రూ. 540 విక్రయిస్తోంది.

ఏటా వదిలేస్తున్నది రూ. కోట్లు

ఇంతవరకు బాగానే ఉంది. నాణ్యత తక్కువగా ఉన్న బూడిద ప్రైవేట్ వ్యక్తులకు కాసులు కురిపిస్తోంది. అధికారుల లెక్కల ప్రకారం యాష్ పాండ్‌కు చేరే ఈ తరహా బూడిద 1.5 కోట్ల మెట్రిక్ టన్నులు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఉచితంగా రవాణా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉచితంగా వదిలివేయకుండా టన్ను రూ.100 నుంచి రూ. 200 వరకు విక్రయించినా ఏటా రూ.150 కోట్ల నుంచి రూ. 300 కోట్ల వరకు ఆర్టీపీపీకి రాబడి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో ఇటీవల ఆర్టీపీపీని సందర్శించిన పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ కూడా ప్రస్తావించడం గమనార్హం.

అనుమతులు అవసరం

ఆర్టీపీపీకి సంబంధించిన యాష్ పాండ్‌లోని 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల బూడిదను విక్రయించేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు అవసరం అవుతాయి. అధిక లోడుతో బూడిదను రవాణా చేయకుండా వాహన చోదకులకు సూచనలు చేశాం. రవాణా శాఖ అధికారులు కూడా అధిక లోడు రవాణాపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- వాసుదేవరావు, సీఈ ఆర్టీపీపీ

రవాణాతో తప్పని కష్టాలు

ఆర్టీపీపీ యాష్ పాండ్ నుంచి రవాణా చేసే బూడిదతో పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బూడిదను పరిశ్రమ ఉచితంగా వదిలేయడంతో కొందరు ప్రైవేట్ వ్యక్తులు అధిక లోడుతో టిప్పర్లు, ఇతర వాహనాల్లో తరలించుకుపోతున్నారు. ఈ క్రమంలో నిబంధనలు పాటించడం లేదు. దీంతో బూడిద రోడ్లపై పడుతోంది. ఇది కాస్తా కాలుష్య సమస్యకు దారి తీస్తోంది. వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలకూ కారణమవుతున్నాయి. ఇప్పటికైనా ఏపీ జెన్‌కో యాజమాన్యం స్పందించి యాష్ పాండ్ బూడిదను స్వాధీనం చేసుకుంటే రాబడి పెరగడంతో పాటుగా ప్రజలకు అధిక లోడుతో వెళ్తే వాహనాలతో వెతలూ తప్పుతాయని పలువురు సూచిస్తున్నారు.

ఆకట్టుకున్న విజ్ఞానం

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, యాజమాన్య పాఠశాలల్లో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలను మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టారు. పోటీ పడి వివిధ అంశాల్లో నమూనాలు ఆవిష్కరించి ప్రదర్శించారు. వీటిల్లో వడపోసి మండలానికి ఎనిమిది ప్రాజెక్టుల చొప్పున జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నారు. రాజంపేట మండలం బోయనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తాము రూపొందించిన నమూనాలతో ఉన్న విద్యార్థులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

విధేయతకు దక్కిన పగ్గాలు!

తెదేపా పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి

అభిమానుల మధ్య కేక్ కోస్తున్న సుగవాసి ప్రసాద్‌బాబు

ఈనాడు, కడప- రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగు దేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్‌బాబును ఆ పార్టీ అధిష్ఠానం దాదాపు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అధికారికంగా ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది. తెదేపా ఆవిర్భావం నుంచి జెండా మోసిన నేతగా రాయచోటికి చెందిన మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడికి పేరు. ఆయన తనయుడు ప్రసాద్‌బాబు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకుని పార్టీకి సేవలు అందిస్తూ వస్తున్నారు. రాయచోటి నియోజకవర్గపరంలో బలమైన అనుచర గణం ఉంది. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది. ● 2009లో తితిదే ధర్మకర్తల మండలి సభ్యుడిగా పని చేశారు. ● రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పలుమార్లు టికెట్ ఆశించారు. రాకున్నా నిరాశ చెందకుండా పార్టీకి సేవలందిస్తూ వస్తున్నారు. ● ఉమ్మడి కడప జిల్లా రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. ● ఎమ్మెల్సీగా బీటెక్ రవి గెలుపునకు గతంలో తనవంతు సహకారం అందించారు. ● 1999లో రాయచోటి మండలం నుంచి ఎంపీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ● పురపాలక సంఘంలోనూ తెదేపా ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు.

గాలివీడులో బాణసంచా కాల్చి కార్యకర్తల ఆనందం

● **రాయచోటిలో సంబరాలు:** ప్రసాద్‌బాబుకు అవకాశం ఇస్తున్నట్లుగా అధిష్ఠానం నుంచి సంకేతాలు అందడంతో రాజంపేట పార్లమెంట్ పరిధిలో తెదేపా నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించుకున్నారు. ప్రసాద్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులూ.. పెట్టండి మెదడుకు పదును

20న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

పీలేరులో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులను పరిశోధనల దిశగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం 17వ తేదీన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించింది. ఈ నివేదికను 18వ తేదీలోగా మండలానికి ఎనిమిది ప్రాజెక్టులు చొప్పున జిల్లాకు పంపాల్సి ఉంటుంది. అనంతరం 20న జిల్లా స్థాయిలో విద్యార్థులు ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుంది. తదనంతరం ఇక్కడి న్యాయ నిర్ణేతల సమక్షంలో మొత్తం పదకొండు ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. జిల్లాలో ప్రభుత్వ, యాజమాన్య పరిధిలో 350 పాఠశాలలున్నాయి. వీటిలోని విద్యార్థులు పోటీలో పాల్గొనేందుకు అర్హులు.

ఎంపికల పర్వమిలా

జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మండల స్థాయి వైజ్ఞానిక పోటీలు నిర్వహించారు. వీటిలో న్యాయ నిర్ణేతలు ఎంపిక చేసిన మండలానికి ఏడు ప్రాజెక్టులను 18వ తేదీలోగా జిల్లా స్థాయికి పంపుతారు. ఈ నెల 20న జిల్లా స్థాయిలో వైజ్ఞానికి ప్రదర్శనలు నిర్వహిస్తారు. అక్కడ నుంచి న్యాయ నిర్ణేతలు జిల్లాకు ఏడు చొప్పున ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ప్రదర్శనలకు పంపుతారు. ఈ విషయమై జిల్లా సైన్స్ అధికారి ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజన వెలికితీతకు ఇదో మంచి వేదిక. పాఠశాల సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి పాల్గొనేలా చూడాలని సూచించారు.

ఈ అంశాల్లోనే ఆవిష్కరణలు

- అభివృద్ధి చెందుతున్న సాంకేతికత.
- సుస్థిర వ్యవసాయం.
- వ్యర్థాల నిర్వహణ.
- ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం.
- ఉత్పాదక శక్తి
- వినోద గణిత భావనలు,
- నీటి నిల్వలు, పొదుపు, ఆరోగ్యం పరిశుభ్రత తదితర అంశాలకు సంబంధించిన ప్రదర్శనలుండాలి. వీటితో పాటు విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు కూడా ఉంటాయి.

ఓం శక్తి అమ్మవారి ఊరేగింపు



స్వామివారికి లక్ష బిల్వార్చన చేస్తున్న అర్చకులు

నిమ్మనపల్లె, వాల్మీకిపురం, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె మండలం అగ్రహారంలో ఓం శక్తి అమ్మవారి ఊరేగింపును మంగళవారం అంగరంగ వైభవంగా చేపట్టారు. అమ్మవారిని ప్రతిరోజూ కొలుస్తూ భక్తాదులు మాలలు ధరించారు. త్వరలో తమిళనాడు రాష్ట్రం మేల్ మరవత్తూరుకు వెళ్లి మొక్కులు తీర్చుకోనున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

● **కామేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన:** వాల్మీకిపురంలోని ప్రాచీన లక్ష్మీకామేశ్వరస్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామికి సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. లక్ష బిల్వార్చన అనంతరం శాంతిహోమం నిర్వహించారు.

అగ్రహారంలో ఓంశక్తి అమ్మవారిని ఊరేగిస్తున్న మాలధారులు

కొండెక్కితేనే ఆ ఊరికి సంక్షేమ ఫలాలు

కొండ పైకి ఎక్కి సెల్‌ఫోన్లతో నిరసన తెలుపుతున్న ముద్దలదొడ్డి వాసులు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికత పరుగులు పెడుతున్న నేటి ప్రపంచంలో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని సుమారు పందొమ్మిది గ్రామాలు నేటికీ అందుకు దూరంగానే ఉన్నాయి. చరవాణి సిగ్నల్స్‌కూ నోచక ఆయా ఊరి వాసులు ఇబ్బంది పడుతున్నారు. సెల్‌టవర్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని కోరుతూ తంబళ్లపల్లె మండలంలోని ముద్దలదొడ్డి గ్రామ పంచాయతీ వాసులు సెల్‌ఫోన్లతో సమీపంలోని కొండ పైకి చేరుకుని మంగళవారం నిరసన తెలిపారు. తాము రేషన్ బియ్యం, పింఛను పొందాలన్నా ముప్ఫై అడుగుల ఎత్తులో ఉన్న గుట్ట పైకి ఎక్కాల్సిందేనని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య తెలుసుకున్న తంబళ్లపల్లె తహసీల్దార్ శ్రీనివాసులు స్పందించారు. సెల్ టవర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని, ఈకేవైసీకి అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు.

అరచేతిలో అనంత సమాచారం



లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా నాలుగు కోట్లకు పైగా పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని రూపొందించింది. ఇందులో విషయ నిపుణుల వీడియోలూ అందుబాటులో ఉంటాయి. పాఠశాల స్థాయి మొదలు కళాశాల వరకు.. ఇంజినీరింగ్, వైద్యం, న్యాయవిద్య, సంస్కృతం, సాహిత్యం ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో నిక్షిప్తం చేసి ఉంచారు.

● **ఇలా వినియోగించుకోవచ్చు:** స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా వినియోగించుకోవచ్చు. అందుకుగాను తొలుత గూగుల్‌లోకి వెళ్లి ఎన్‌డీఎల్.ఐఐటీకేజీపి.ఏసి.ఐఎన్ లింక్‌పై క్లిక్ చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరుచుకున్నాక మనకు ఏ అంశం కావాలో ఎంచుకుని చదువుకోవచ్చు. సంబంధిత వీడియోలూ వీక్షించొచ్చు. అవసరం అనుకుంటే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటూ ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా(ఎన్‌డీఎల్‌ఐ) అని టైప్ చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

చరవాణితో ఓ జ్ఞాపకం

అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ సెల్‌ఫోన్లను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీటిని అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2,270 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు అందించామని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు కృషిచేయాలని సూచించారు. అనంతరం ఫోన్లు అందుకున్న కార్యకర్తలు, అధికారులు, సిబ్బందితో కలిసి స్వీయ చిత్రం దిగారు. - న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

సుజలం.. శతమానం

కుందూ నది ఆధారంగా చాపాడు కాలువ ఆంగ్లేయుల హయాంలో రాజోలి గ్రామం వద్ద ఏర్పాటైంది. 1902లో నిర్మితమైన ఈ కట్టడం ద్వారా రాజుపాళెం, ప్రొద్దుటూరు, చాపాడు మండలాల్లో దాదాపు 18,560 ఎకరాలకు సాగు నీరందుతోంది. రాజోలి గ్రామం వద్ద 124 ఏళ్ల క్రితం నిర్మితమైన ఈ కట్టడం నేటికీ పటిష్ఠంగా ఉంది. ఎక్కడా పగుళ్లు కూడా కానరాకపోవడం విశేషం. - న్యూస్‌టుడే, రాజుపాళెం

పురపాలక వ్యర్థం.. పరిశ్రమకు ఇంధనం

డంపింగ్ యార్డుల్లో కరుగుతున్న చెత్త కొండలు

చెత్తను బయోమ్యానుర్‌గా మారుస్తున్న యంత్రాలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లోని చెత్త కొండలను కరిగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసినా.. వైకాపా ప్రభుత్వ హయాంలో వినియోగించలేక పోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిన్నరలోనే రెండోసారి డంపింగ్ యార్డులలో చెత్తను తొలగిస్తోంది.

● పురపాలక సంఘాల్లో చెత్త నిల్వ కేంద్రాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఉమ్మడి జిల్లాలోని ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేలు, రాయచోటి, రాజంపేటలను క్లస్టర్ కేంద్రాలుగా గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో చెత్త నిల్వ కేంద్రాలను(డంపింగ్ యార్డులు) పరిశుభ్ర ప్రాంతాలుగా మారుస్తోంది. చెత్తను బయోమ్యానూర్‌గా మార్చేందుకు రూ. 21.1 కోట్ల నిధులను ప్రజారోగ్య శాఖకు ప్రభుత్వం కేటాయించింది. ఎర్రగుంట్ల, కమలాపురం నగర పంచాయతీలు మైదుకూరు, బద్వేలు, రాయచోటి పురపాలక డంపింగ్ యార్డుల్లో గుట్టలుగా ఉన్న చెత్తను కరిగించడంతో సాధారణ ప్రాంతాలుగా మారినట్లు పబ్లిక్ హెల్త్ విభాగం డీఈ కావ్యారెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

చెత్త తొలగించడంతో పొట్టిపాడు రోడ్డులో ఖాళీగా ప్రదేశం

తొలగిన టన్నులు

ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో పొట్టిపాడు డంపింగ్ యార్డులో మూడేళ్ల కిందట 70,000 మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉంది. మొదటి దశలో ఈ చెత్తను బయోమ్యానూర్ విధానంలో ప్లాస్టిక్, భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్లకు ఉపయోగించే ఎరువులుగా వర్గీకరించారు. ప్లాస్టిక్ ఆరు వేల మెట్రిక్ టన్నులను దాల్మియా సిమెంట్ పరిశ్రమకు ఇంధనంగా వినియోగించేందుకు పంపారు. 1,700 మెట్రిక్ టన్నుల రాళ్లను లోతట్టు ప్రాంతాల చదునుకు ఉపయోగించారు. 51,000 మెట్రిక్ టన్నులను ఎరువుగా మార్చారు.

జ్ఞాపకాల మదిలో...

జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి

మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప: 99899 97626
మదనపల్లి: 80080 01768

(c) eenadu

బరిలోకి దిగితే.. జయకేతనమే!

❖ విభిన్న క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
❖ సత్తా చాటుతున్న గురుకులం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి... లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి చేయాలి. అందరూ చదువుతారు కానీ కొందరే ఆదర్శంగా నిలుస్తారు. పోటీ ప్రపంచంలో రాణించాలంటే చదువు ఒక్కటే సరిపోదు. ఇతర రంగాల్లో కూడా రాణించాలని ఆలోచించారు. అందుకే క్రీడలపై ఆసక్తి చూపారు. అందరు విద్యార్థినుల్లా తరగతులకు హాజరవుతూనే ఖాళీ సమయాల్లో క్రీడల్లో శిక్షణ తీసుకున్నారు. అటు చదువులో రాణిస్తూనే.. ఇటు క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థుల ఉదంతం ఇది. ఇటీవల రాష్ట్రస్థాయిలో జరిగిన కబడ్డీ, ఖోఖో, రగ్బీ, అథ్లెటిక్స్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచారు. వ్యాయామోపాధ్యాయులు మహేష్ ప్రోత్సాహంతో విద్యార్థులు క్రీడల్లో రాణిస్తున్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

భారత జట్టుకు ఆడటమే లక్ష్యం

నేను కబడ్డీ, జంప్ రోప్ క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ఆడాను. మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడ పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించాను. భారత జట్టుకు ఎంపికై అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనాలన్నదే నా లక్ష్యం. చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుని బాల్యం నుంచే పోటీల్లో పాల్గొంటున్నా. రైల్వేలో లోకో పైలట్‌గా ఉద్యోగం సాధించాలన్నది నా జీవితాశయం. - జి.రాఘవేంద్ర, 10వ తరగతి

సైనికుడిగా సేవలందిస్తా

ఈ ఏడాది ఖోఖో క్రీడలో రాష్ట్ర స్థాయిలో పాల్గొని పతకం సాధించాను. జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపాను. జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడానికి సాధన చేస్తున్నాను. వ్యాయామోపాధ్యాయుల సహకారంతో క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా. సైనికుడిగా దేశ సేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాను. - ఎ.యశ్వంత్‌సాయి, 9వ తరగతి

ఇష్టంతో ఆట.. భవితకు బాట

బాల్యం నుంచే ఉత్సాహంగా ఆటలు ఆడుతున్నాం. ఆట అంటే ఇష్టం. సాఫ్ట్‌బాల్, సాఫ్ట్‌టెన్నిస్, అథ్లెటిక్స్‌లలో ఎక్కువగా పాల్గొంటున్నాం. ఈ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపాం. మా పాఠశాలలో రగ్బీలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పాఠశాలలో క్రీడలకు సంబంధించి సామగ్రి సరఫరా చేసి శిక్షణ ఇస్తే ఎక్కువ మంది క్రీడాకారులుగా మారడానికి అవకాశం ఉంటుంది. - ఆర్‌వీ పునీత్‌రెడ్డి, చరణ్‌తేజ, 9వ తరగతి

ఒలింపిక్స్‌లో ఆడాలని..

ముక్కువారిపల్లె ఏపీ బాలుర గురుకులంలో ఆరేళ్ల నుంచి చదువుతున్నా. ఇక్కడ క్రీడలు ప్రత్యేక శిక్షణ ఇస్తారు. కబడ్డీ, జంప్ రోప్, రగ్బీలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాను. బాల్యం నుంచే క్రీడలంటే ఆసక్తి. ఉపాధ్యాయులు ఇస్తున్న శిక్షణ నాలో క్రీడాస్ఫూర్తిని నింపింది. చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొందాను. ఒలింపిక్స్‌లో ఆడాలన్నదే నా లక్ష్యం. - వై.కిరణ్‌సాయి, 10వ తరగతి

సమస్యల పరిష్కారమే లక్ష్యం

లబ్ధిదారులకు వాహనాలను అందజేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వీకరించారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. రవాణాశాఖ ఆధ్వర్యంలో రాయితీతో కొనుగోలు చేసిన వాహనాలను క్యాంపు కార్యాలయ ఆవరణలో మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

చిన్నమండెం: రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో రాయచోటి క్రికెట్ ప్రీమియర్ లీగ్ గోడపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో ప్రతిభ చాటి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని కోరారు. టోర్నమెంటులో పాల్గొంటున్న క్రీడాకారులను మంత్రి అభినందించారు. ఇలాంటి పోటీలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో మడితాటి శ్రీనివాసులురెడ్డి, రంజిత్‌రాయల్, మెయినుద్దీన్, ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

ఊటుకూరులో ఉపాధ్యాయుడి ఇంట్లో చోరీ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంట్లో ఎవరూ లేని సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు ఉపాధ్యాయుడి ఇంట్లో చొరబడి బంగారం, రూ.4 లక్షల నగదు చోరీ చేసిన సంఘటన రాజంపేట మండలం ఊటుకూరు గ్రామంలో జరిగింది. స్థానికులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు... ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, కుటుంబంతో కలిసి సోమవారం తిరుమలకు వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేరని గుర్తించిన దొంగలు అర్ధరాత్రి ప్రవేశించి బీరువాలో దాచుకున్న 20 తులాల బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. మంగళవారం తిరుమల నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు తెరిచి ఉండటంతో చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మన్నూరు సీఐ ప్రసాద్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

చోరీ జరిగిన ఇంట్లో చెల్లాచెదురుగా పడి ఉన్న దుస్తులు

బాధ్యతలు తీరేలోపే బలిగొన్న ప్రమాదం

● మినీ లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

కార్తిక్ యాదవ్ (పాత చిత్రం)

పుల్లంపేట, న్యూస్‌టుడే: పేద కుటుంబానికి చెందిన యువకుడు తండ్రి మృతి చెందటంతో కుటుంబ బాధ్యత స్వీకరించాడు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ముగ్గురు అక్కలకు పెళ్లిళ్లు చేశాడు. వివాహం చేసుకోవాలనే తలంపుతో కువైట్ నుంచి మూడు నెలల కిందట స్వగ్రామానికి వచ్చాడు. కోదూరులో ఉన్న అక్క, పిల్లలను చూసి వస్తానని వెళ్లి తిరుగు ప్రయాణంలో మినీ లారీ ఢీకొనడంతో దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర ఘటన పుల్లంపేట మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. పుల్లంపేట మండలం రామసముద్రం పంచాయతీ గొల్లపల్లెకు చెందిన దూరి కనక దుర్గయ్య, లక్ష్మీదేవి కుమారుడు కార్తిక్ యాదవ్ (24). చిరుప్రాయంలోనే తండ్రి కోల్పోవడంతో తల్లి చేదోడు వాదోడుగా ఉంటూ పదో తరగతి పూర్తి చేశాడు. బంధువుల సహకారంతో జీవనోపాధికి కువైట్ వెళ్లి ముగ్గురు అక్కలకు వివాహాలు చేసి బాధ్యత తీర్చుకున్నాడు. మూడు నెలల కిందట వివాహం చేసుకోవాలనే ఆశయంతో స్వగ్రామానికి చేరుకుని ఉన్న పొలంలో వ్యవసాయం చేస్తున్నాడు. మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై కోదూరులోని అక్క ఇంటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పుల్లంపేట మండలం రెడ్డిపల్లె సమీపంలోకి రాగానే రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి ఎదురుగా లారీ కార్తిక్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో కార్తిక్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తిరుపతి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస వదిలాడు. కార్తిక్ మృతితో రామసముద్రం శోకసముద్రంలో మునిగింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అధికారులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా చేపట్టిన ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమమని, దీని ప్రధాన లక్ష్యం పోలియోను పూర్తిగా నిర్మూలించడమేనని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి సంబంధించిన 'ప్రతిసారి రెండు చుక్కలు... పోలియోపై నిరంతర విజయం' గోడపత్రాలను అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు ఉచితంగా అందజేస్తారని వివరించారు. ఈ నెల 21న అర్హులైన ప్రతి చిన్నారికీ సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు తీసుకెళ్లి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో లక్ష్మీ నరసయ్య, ఇమ్యునైజేషన్ అధికారి ఉషశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో 45 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు: జేసీ

రాయచోటి గ్రామీణ: జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ... ఖరీఫ్ 2025-26 సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా డిసెంబరు 16 నాటికి జిల్లాలో 15 మంది రైతుల నుంచి రూ.11,74,426 విలువైన 49.160 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. రైతులకు 24 గంటలలోపే నూరు శాతం చెల్లింపులు చేశామన్నారు. రైతులు ధాన్యం విక్రయించడంలో ఎలాంటి ఇబ్బందులున్నా కంట్రోల్ రూమ్ నంబరు 08561-293953కు సంప్రదించినా... 24 గంటల్లోపు నాణ్యతకు తగ్గట్టు మద్దతు ధర పొందగలరని తెలిపారు.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్

● కేంద్ర జలశక్తి మిషన్ స్పెషల్ కలెక్టర్ హరి నారాయణ

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రజలకు శుద్ధి జలాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయిలను ఏర్పాటు చేస్తున్నారని కేంద్ర జలశక్తి మిషన్ స్పెషల్ కలెక్టర్ హరి నారాయణ అన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్ జే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని దప్పేపల్లె, దిన్నెపాడు, పర్తకిరెడ్డిగారిపల్లె గ్రామాల్లో సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల్ జీవన్ పథకం ద్వారా కావాల్సిన ప్రాజెక్టు నుంచి శుద్ధి నీటిని అందించేందుకు పనులు చేపట్టాలన్నారు. పర్తకిరెడ్డిగారిపల్లెలో ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అక్కడే ఉన్న చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించి పొడి, తడి చెత్తను వేరు చేసి చెత్త సేకరణ కేంద్రానికి తరలించాలన్నారు. దప్పేపల్లెలో మామిడి రైతులతో సమావేశం నిర్వహించారు. సమస్యలపై స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో డీపీవో రాధమ్మ, జిల్లా ఉద్యానశాఖ అధికారి సుభాషిణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్య, తహసీల్దారు ప్రాంతికుమార్, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఉద్యాన శాఖాధికారులు రాజకుమారి, సింధూరి, ఆర్‌ఐ రాజేష్, నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి, ధర్మరాజు, పీరయ్య, ఓబులేశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ కేంద్రం వద్ద ఆరా తీస్తున్న హరి నారాయణ

మిట్స్‌కు జాతీయస్థాయి గుర్తింపు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మిట్స్ కళాశాలకు జాతీయ స్థాయిలో ట్రిపుల్ ఏ రేటింగ్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ రామనాథన్ మంగళవారం తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్‌పీటీఈఎల్ ఇండియా ద్వారా జులై -డిసెంబరు 2025 సెషన్‌లో నిర్వహించిన పరీక్షలో కళాశాల విద్యార్థులు 9,224 మంది సర్టిఫికెట్ కోర్సులకు హాజరు కాగా అందులో 7,155 మంది ప్రతిభ చూపారన్నారు. ఇందులో విద్యార్థులకు గోల్డ్ రేటింగ్, సిల్వర్ రేటింగ్, ఎలైట్ రేటింగ్ లభించిందన్నారు. దేశంలోని మొదటి 20 కళాశాలల్లో మిట్స్ కళాశాలకు 11వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించిందన్నారు. ఈ గుర్తింపు కోసం కృషి చేసిన విద్యార్థులను, అధ్యాపకులను మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం ఛాన్సులర్ డాక్టర్ విజయ భాస్కర్ చౌదరి, ప్రొ ఛాన్సులర్ ద్వారకనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ల అభినందించారు.

అవగాహనతో నేరాల నియంత్రణ సాధ్యం

సంబేపల్లె, న్యూస్‌టుడే: ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యమని ఈ మేరకు పోలీసులు వారిని చైతన్యవంతం చేయాలని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సూచించారు. మంగళవారం సంబేపల్లె పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలపై జరిగే నేర ఘటనల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలపై కఠిన వైఖరిని అవలంబించాలన్నారు. జాతీయ రహదారిపై రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని ప్రార్థనాలయాలు, గృహ సముదాయాల వద్ద నిత్యం నిఘా ఉంచాలన్నారు. ట్రాఫిక్ నియమాలు తప్పక అమలయ్యేలా చూడాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండి, శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఎస్సై రవికుమార్, పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

అవమాన భారంతో రైతు బలవన్మరణం

● ముగ్గురిపై కేసు నమోదు

పెనగలూరు (రాజంపేట (గ్రామీణ)), న్యూస్‌టుడే: అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి అడిగినందుకు ముగ్గురు వ్యక్తులు దాడి చేయడంతో అవమాన భారంతో ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పెనగలూరు మండలం చక్రంపేటలో జరిగింది. పోలీసులు అందించిన వివరాల మేరకు.. పెనగలూరు మండలం చక్రంపేట గ్రామానికి చెందిన కల్లూరి గంగిరెడ్డి (67) అదే గ్రామానికి చెందిన కంచర్ల ఈశ్వర్‌రెడ్డికి కొంత డబ్బు అప్పుగా ఇచ్చారు. ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని గంగిరెడ్డి సోమవారం ఈశ్వర్‌రెడ్డిని అడగడంతో నలుగురిలో డబ్బులు అడుగుతావా? అని లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డితో కలిసి కల్లూరి గంగిరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి అతనిపై దాడి చేశారు. దీంతో ఆయన అవమాన భారం తట్టుకోలేక పొలం వద్దకు వెళ్లి పురుగు మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అతన్ని చికిత్స నిమిత్తం తిరుపతిలోని ఆసుపత్రికి తరలించగా మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఆకట్టుకున్న అంబేడ్కర్ నాటకం

నాటికలో ఓ సన్నివేశం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: భారతీయ అంబేడ్కర్ సేన 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పట్టణంలోని పుంగనూరం రోడ్డు ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కళాకారులు అంబేడ్కర్ జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన ఇచ్చారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భవిష్యత్తులో ఈ సంస్థ సేవలు మరింత విస్తృతమై మానవ వికాసానికి తోడ్పడాలని ఆకాంక్షించారు. బాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ.. 13 ఏళ్ల బాస్ ఉద్యమ ప్రస్థానం ఎంతో దిగ్విజయంగా కొనసాగిందన్నారు. ఈ నాటికను ఇప్పటి వరకు హిందీ, కన్నడ, తెలుగు, తమిళభాషల్లో 789 ప్రదర్శనలు జరిగాయన్నారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు ఛైర్మన్ ఎన్.విద్యాసాగర్, ఏఎస్‌డబ్ల్యూవో గంగిరెడ్డి, ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, మున్సిపల్ వైస్ ఛైర్మన్ జింకా వెంకట చలపతి, కర్ణాటక డీఎస్ఎస్ నాయకుడు మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

కడప ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యల కేసులో 11 మంది అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని కడప ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టైన వారిని కడప డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మీడియా ఎదుట హాజరు పరిచారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేపై సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టి. ఇతరులకు ఫార్వార్డ్ చేసి ఎమ్మెల్యే పరువు ప్రతిష్ఠకు భంగం కలిగినట్లు పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశామన్నారు. ఈ మేరకు 11 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిలో శ్రీనివాసరెడ్డి(కర్నూలు), షేక్ నూర్‌బాషా (ప్రొద్దుటూరు) పాలెం ప్రతాప్‌రెడ్డి (గాలివీడు) షేక్ నిజాముద్దీన్ (కడప) లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి(పెద్దముడియం), షేక్ మహమ్మద్ రియాజ్ (కడప) సయ్యద్ ఇమ్రాన్ బాషా (రాయచోటి) టి.పొట్టి వెంకటరమణ (రామాపురం), సయ్యద్ ఇస్మాయిల్ బాషా(కడప), షేక్ జబీవుల్లా (కడప), షేక్ ముదస్సర్‌లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. సీఐలు చిన్నపెద్దయ్య, ఓబులేసు, ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌ఛార్జి డీఎస్పీ రాజేంద్రప్రసాద్, చిత్రంలో సీఐలు ఓబులేసు, చిన్నపెద్దయ్య

వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త..

సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌లతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన బద్వేలుకు చెందిన బత్తల శ్రీనివాసులరెడ్డిపై మామిళ్లపల్లెకు చెందిన తిరుమలేష్ ఇచ్చిన ఫిర్యాదుతో గతంలో కేసు నమోదైంది. ఎన్నికల అనంతరం నిందితుడు కువైట్‌కు వెళ్లి తలదాచుకున్నాడు. అతని పాస్‌పోర్టు వివరాలతో లుక్‌అవుట్ నోటీస్ జారీ చేయడంతో హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో సోమవారం అదుపులోకి తీసుకుని చిన్నచౌకు ఠాణాకు తరలించామని ఇన్‌ఛార్జి డీఎస్పీ చెప్పారు. నిందితుడిని విచారించగా సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టింగ్‌లు పెట్టినట్లు అంగీకరించాడన్నారు. ఈ మేరకు అతని నుంచి పాస్‌పోర్టు, చరవాణి జప్తు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్.. బాలుడి మృతి

ములకలచెరువు, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ఢీకొని ఓ బాలుడు దుర్మరణం చెందిన సంఘటన తంబళ్లపల్లె మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. పెద్దమండ్యం మండలం, ముసలికుంటకు చెందిన దేవేంద్ర కుమారుడు రాము(15) సొంత పనుల నిమిత్తం తన స్వగ్రామం నుంచి తంబళ్లపల్లెకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. పరసతోపు పంచాయతీ, చెవిటివారిపల్లి వద్ద వరిగడ్డితో తంబళ్లపల్లెకు వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రాముకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆ బాలుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని పోలీసులు వివరించారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, చిత్తూరు జిల్లా - 517247
అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, ఛీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ రామచంద్ర & కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జి. క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)
హామీదారు/లు: శ్రీమతి జి. శ్రీదేవి, భర్త క్రిష్ణయ్య, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
డిమాండు నోటీసు తేది: తేది.28.02.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.02.2025 నాటికి రూ.1,04,23,297/- + తేది.28.02.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (ఏమైనా జమలు ఉన్నచో మినహాయించుకుని)

స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, పుంగనూరు ఉపజిల్లా, పుంగనూరు మండలం, కుమ్మరనాథం గ్రామ పంచాయతీ, బట్టందొడ్డి సర్వే గ్రూపు, కొల్లవారిపల్లె గ్రామం దాఖలా, సర్వే నెం. 12-2, డ్రై ఎకరా 2.56 సెంట్లు. అందు నిర్మించిన ప్రధాన ఫ్యాక్టరీ భవనం1: తూర్పు నుండి పడమర 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 2: తూర్పు నుండి పడమర 18 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 3: తూర్పు నుండి పడమర 16 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, స్టోర్ రూమ్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 21 అ॥లు, వర్కర్స్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 43 అ॥లు, స్టాఫ్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 12 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు, ఆఫీస్ రూమ్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వరండా (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వేర్‌హౌస్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 129 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 92 అ॥లు
సరిహద్దులు: తూర్పు: గూడూరు భాస్కర్ గారి భూమి, పడమర: గూడూరు లక్ష్మన్న గారి భూమి, ఉత్తరం: పెంచుపల్లికి వెళ్లే రహదారి, దక్షిణం: సిద్దయ్య గారి తిప్పన్న, నాగప్ప, సుబ్బన్న తదితరుల భూమి.
సైడ్ డాక్యుమెంట్ నెం. 4835/2012, తేది: 30-10-2012 మరియు 4834/2012, తేది: 30-10-2012తో ఉన్న స్థిరాస్తి జి.క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప మరియు శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.2,30,79,000/- ధరావత్తు : రూ.23,07,900/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేది : 19-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.18-12-2025 నుండి 17-01-2026, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఆసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరముల కొరకు 1) శ్రీ కె. పరమేశ్వర, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.: 98850 40800, 2. శ్రీ పి.రవీంద్రారెడ్డి, రికవ్యాషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336
తేది : 08-12-2025, ప్రదేశం: పుంగనూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

సోమశిల బాధితుల సహాయ నిరాకరణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: సోమశిల వెనుక జలాలు వల్ల నష్టపోయిన ప్రజల వివరాలు సేకరించాలని రాష్ట్ర హైకోర్టు రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో పెనగలూరు మండల రెవెన్యూ అధికారులు ప్రజలు నుంచి వివరాలు సేకరించే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. మండల పరిధిలోని పెర్లకుంట, మర్లబైలు గ్రామస్థులు మాత్రం 'మీకు వివరాలిచ్చినా మాకు న్యాయం చేసేది లేదు, మేము మీకు ఎలాంటి పత్రాలు ఇచ్చేది లేదు' అని అధికారులకు తేల్చి చెప్పారు. పెనగలూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి 8 మంది వీఆర్‌వోలు, ఇతర సిబ్బందిని రెండు బృందాలుగా విభజించారు. ఉదయం నుంచి గ్రామంలో పర్యటించినా అధికారులకు గ్రామస్థుల నుంచి ఎలాంటి సహకారం లేకపోవడంతో చేసేది లేక ఉసూరుమంటూ వెనుదిరిగారు. ఎన్నో సంవత్సరాలుగా సోమశిల వెనుక జలాలతో ఇబ్బందులు పడుతున్నా ఏ అధికారీ స్పందించలేదని, కానీ కోర్టు ఆదేశాలు ఇస్తే తప్ప అధికారులకు తమ గ్రామం కన్పించలేదన్నారు. చాలా వరకు ప్రజలు గ్రామం వదిలి ఇతర ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకోవడం వల్ల వారి వివరాలు సేకరించడం అధికారులకు కష్టంగా మారింది. ఈ విషయంపై పెనగలూరు తహసీల్దార్ మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు పెర్లకుంట, మర్లబైలు గ్రామాల్లో ప్రజల వివరాలు సేకరించడానికి రెండు బృందాలను ఏర్పాటు చేశాం. గ్రామాల్లో ఉన్న వారు వివరాలు ఇవ్వడం లేదు. బుధవారం ముంపు గ్రామాల ప్రజల వివరాలు సేకరించే కార్యక్రమం కొనసాగిస్తామని తహసీల్దార్ డి.అమరేశ్వరి తెలిపారు.

పెర్లకుంటలో వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

అక్రమ లేఅవుట్లు.. క్రమబద్ధీకరణతో తప్పుతాయి పాట్లు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ అందరికీ ఓ వరం అని పలమనేరు - కుప్పం- మదనపల్లె అర్బన్ డెవలెప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం తంబళ్లపల్లె ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. అనధికారి లేఅవుట్ల సమస్యలపై ఇబ్బందులు పడుతున్న మధ్య తరగతి, పేద ప్రజలకు భవిష్యత్తులో ప్లాట్ల విషయమై ఇబ్బందులు లేకుండా క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. వచ్చే ఏడాది జనవరి 23వ తేదీ లోపు లేఅవుట్లకు 14శాతం ఓపెన్ ఖరీదులో 50 శాతం మినాయింపు ఇస్తోందన్నారు. లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణతో భవిష్యత్తులో ఏ విధమైన ఇతర అదనపు ఛార్జీలు లేకుండా భవనాలకు అనుమతితో పాటు బ్యాంక్ రుణ అవకాశం పొందవచ్చు అని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మల్లికార్జుననాయుడు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, పీకేఎంయుడిఏ సెక్రటరీ మనోహర్, కుప్పం సింగల్‌విండో ఛైర్మన్ రవీ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పీకేఎంయూడీఏ ఛైర్మన్, అధికారులు, నాయకులు

EENADU Classifieds

BUSINESS SERVICES
BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 7382114647.

శ్రీవెంకటేశ్వర రియల్ ఎస్టేట్ బిల్డర్స్ నందు పనిచేయుటకు వీడియో ఎడిటర్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ 25K - 30K, ఎర్రముక్కపల్లి, R.S.రోడ్డు, కడప. ✆ 9885523043, 9949790325.

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే
Contact : KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

మదనపల్లె
•మదనపల్లె • పీలేరు • తంబళ్లపల్లె

ఉర్దూ భాషాభివృద్ధికి కృషి

ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: ఉర్దూ భాషాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం ఉర్దూ అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉర్దూను ద్వితీయ అధికార భాషగా చేసిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఉర్దూ అకాడమీ ఛైర్మన్ ఫారూక్ షబ్లీ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉర్దూ అకాడమీ ఉద్యోగులు అబీద్, బాజా, మౌలానా, షౌకత్ తెలిపారు.

వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు

జంతుజనన నియంత్రణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ ప్రమీల

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జంతు జనన నియంత్రణ కేంద్రంలో కుక్కలకు శస్త్రచికిత్సలు ప్రారంభిస్తామని పురపాలకసంఘం కమిషనర్ ప్రమీల తెలిపారు. మంగళవారం కమిషనర్ జంతుజనన నియంత్రణ కేంద్రాన్ని(ఏఎంసీ) పరిశీలించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అనుసరించి పట్టణంలోని వీధి కుక్కలకు నిపుణుల ద్వారా శస్త్రచికిత్సలు చేయిస్తామని ఇందుకోసం ఒక్కో కుక్కకు రూ.1650లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. శస్త్రచికిత్సల అనంతరం వాటిని ఎక్కడ నుంచి తెచ్చారో మళ్లీ అదే ప్రదేశంలో వదిలిపెడతామన్నారు. కార్యక్రమంలో డీఈఈ శ్రావణి, ఏఈఈ రవీంద్రనాయక్, పర్యావరణ ఇంజినీరు క్రిష్ణవేణి ఉన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి

● రూ.లక్ష విలువైన పరికరాలు పంపిణీ

పారిశుద్ధ్య కార్మికులకు స్వెటర్లను పంపిణీ చేస్తున్న నగర పంచాయతీ కమిషనర్ పల్లవి

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ జీవీ పల్లవి సూచించారు. నగర పంచాయతీలో పనిచేస్తున్న 75 మంది కార్మికులకు రూ.లక్ష విలువైన స్వెటర్లు, గ్లౌజులు, సాక్సులు, క్యాప్‌లు, తాగునీటి బాటిళ్లు తదితర వస్తువులను స్థానిక చైతన్య సంస్థ ఉచితంగా పంపిణీ చేసింది. ఎయిడ్ అండ్ కేర్ సంస్థ సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి శ్రమిస్తున్న కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు వివిధ పరికరాలను చైతన్యసంస్థ పంపిణీ చేయడం గొప్ప సేవా కార్యక్రమమని అభిప్రాయపడ్డారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన చైతన్యసంస్థ వ్యవస్థాపకుడు శేషాద్రి శరవణ్‌కుమార్ 30 ఏళ్లపాటు ఈ ప్రాంతానికి అందించిన సేవలను వక్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

పురపాలకంలో గలీజ్ పనులు

● నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో వాణిజ్య దుకాణాల సముదాయాలను నిర్మించి వాటిని వేలం ద్వారా అద్దెకు ఇస్తూ ఉంటారు. ప్రస్తుతం ఈ దుకాణాల వేలం ద్వారా సంవత్సరానికి రూ.1.5 నుంచి రూ.2కోట్లు వరకు ఆదాయం చేకూరుతోంది. అయితే వాటిల్లో కొన్ని దుకాణాలను ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించి వారు స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మదనపల్లె పురపాలక సంఘం నిర్వహించిన దుకాణాల వేలం పాటలో మాత్రమే ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన పేర్లు కనిపిస్తాయి. వారి పేరుతో మంజూరైన దుకాణాలు బినామీలు అద్దెకు తీసుకుని వ్యాపారాలు చేస్తున్నారు. వేలంలో పాడుకున్న లబ్ధిదారుడు సబ్‌లీజుకు ఇస్తున్నారు. ఇలా చేయడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడంలేదు.

పట్టించుకోని అధికారులు

మదనపల్లె పురపాలక చిత్తూరు బస్టాండు, బెంగళూరు బస్టాండు, సీటీఎం రోడ్డు, సొసైటీకాలనీల్లో వాణిజ్య దుకాణాలను నిర్మించింది. వీటిలో మొత్తం 268 దుకాణాలున్నాయి. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఎస్సీలకు 31, ఎస్టీలకు 11, దివ్యాంగులకు 4 దుకాణాలను కేటాయించారు. వేలంలో వీరు 50 శాతం మాత్రమే చెల్లించి దుకాణాలను కైవసం చేసుకోవచ్చు. నెలకు వీరు రూ.3 నుంచి రూ.4వేలు వరకు పురపాలకకు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన దుకాణాలపై బినామీలు కన్నేసి అసలు లీజుదారున్ని వారివైపు తిప్పుకొని తక్కువ ధరకు దుకాణాన్ని సబ్‌లీజుకు తీసుకుంటున్నారు. ఇది బహిరంగంగా జరుగుతున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటంలేదు. దుకాణాల్లో ఇతర సామాజిక వర్గాలకు చెందిన వారు ఉంటున్నారు. దీని వల్ల ఇతరులకు అవకాశాలు రాక ఉపాధి కోల్పోతున్నారు. నిబంధనలు ప్రకారం ఎవరైతే వేలంలో పాడుకుంటారో వారే దుకాణం నిర్వహించుకోవాల్సి ఉంటుంది. ప్రైవేటు వ్యాపార దుకాణాల అద్దె రూ.15 నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పురపాలక సంఘం నుంచి వ్యాపార దుకాణాలను సబ్‌లీజుకు తీసుకున్న వ్యాపారులు తక్కువ అద్దెను లబ్ధిదారుడికి చెల్లించి వ్యాపారాలు చేస్తున్నారు. ఆ లబ్ధిదారులు ప్రతి నెలా పురపాలక సంఘానికి చెల్లించకపోవడంతో రూ.లక్షలు అద్దె బకాయిలు పేరుకుపోయాయి.

సీటీఎం రోడ్డులోని పురపాలకకు చెందిన వాణిజ్య దుకాణాల సముదాయం

విచారించి చర్యలు తీసుకుంటాం

పురపాలక సంఘంలో 268 వాణిజ్య దుకాణాలుండగా, ఇందులో 61 దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. వీటిని అద్దెకు ఇవ్వడానికి పలుమార్లు వేలం పాట నిర్వహించినా ఎవరు ముందుకు రాలేదు. దీంతో అవి ఏళ్ల తరబడి ఖాళీగానే ఉన్నాయి. ఈ కారణంగా పురపాలక ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. దీనిపై కమిషనర్ ప్రమీలను వివరణ కోరగా బినామీ లీజుదారులపై ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. నిబంధనల మేరకే ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గాల వారికి దుకాణాలు కేటాయించినట్లు చెప్పారు. దీనిపై విచారించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
మదనపల్లె : 8008574611
పీలేరు : 8008574958
తంబళ్లపల్లె : 8008574612

స్పందనకు వందనం

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

◆ మండలంలోని మడికయ్యల శివాలయం పరిధిలో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈ సమస్యపై స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై ఈ నెల 11న 'ఈనాడు'లో సమస్యను ప్రచురించడంతో ఎంపీడీవో తాజ్‌మస్రూర్ స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు.

◆ ఆంజనేయ స్వామి గుడి వీధిలో పురపాలక సంఘం సిబ్బంది పూడికలను తీశారు. కాలువల్లో చెత్తచెదారంతో కాలువలు పూడిపోవడంతో ఇక్కడి ప్రజలు 'ఈనాడు' దృష్టికి తీసుకొచ్చారు. సమస్య ఈ నెల 11న 'మేమున్నాం.. మీకు తోడుగా'లో ప్రచురితం కావడంతో పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల స్పందించి చర్యలు తీసుకున్నారు.

◆ ఈశ్వరమ్మ కాలువలో పంచాయతీ కార్మికులు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇక్కడి సమస్యపై కాలనీ వాసులు 'మేమున్నాం...మీకు తోడుగా'కు సమాచారం ఇచ్చారు. దీనిపై ఈ నెల 11న 'ఈనాడు'లో సమస్య ప్రచురితమైంది. దీంతో డిప్యూటీ ఎంపీడీవో భారతి స్పందించి పంచాయతీ అధికారులకు చర్యలు తీసుకోమని ఆదేశించడంతో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.

?: పట్టణంలోని గొల్లపల్లె రింగ్ రోడ్డు నుంచి చౌడేశ్వరీ గుడి బైపాస్ రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు లేవు. ఇళ్ల నుంచి హోటళ్ల నుంచి వచ్చే మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. -ప్రభాకర్, రామారావుకాలనీ

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -ప్రమీల, కమిషనర్, పురపాలక సంఘం, మదనపల్లె

?: పట్టణంలోని గౌతమినగర్ విస్తరణ, చీకలగుట్టపై మురుగు కాలువల్లో, రోడ్లపై చెత్త పేరుకుపోయింది. దోమలకు నిలయంగా మారి ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. -హసీన, గౌతమినగర్

✓: వెంటనే పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. -శ్రావణి, పురపాలక డీఈ

?: చీకలబైలు కాలనీలో కాలువలు లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు బెంగళూరు రహదారిపై ప్రవహిస్తోంది. -రమణ, చీకలబైలు

✓: పారిశుద్ధ్య పనులు చేయించి, రహదారిపైకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటాం. -తాజ్‌మస్రూర్, ఎంపీడీవో, మదనపల్లె

?: ఇసుకనూతిపల్లె, సత్యసాయి కాలనీల్లో కాలువపై ఉన్న కల్వర్టు దెబ్బతింది. కాలువలో చెత్తచెదారం పేరుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. -బాషా, సత్యసాయి కాలనీ

✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చెత్తచెదారం లేకుండా చర్యలు తీసుకుంటాం. -భారతి, డిప్యూటీ ఎంపీడీవో, మదనపల్లె

?: బసినికొండ పంచాయతీ పుంగనూరు రహదారికి ఇరువైపులా చెత్తచెదారం పేరుకుపోయింది. సచివాలయం సమీపంలోనే వ్యర్థాలతో అధ్వానంగా ఉంది. -సుబ్రహ్మణ్యం, బసినికొండ

✓: వ్యర్థాలను తొలగించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. -నవాజ్, కార్యదర్శి, బసినికొండ, మదనపల్లె,

- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

స్క్రబ్‌టైఫస్‌పై అప్రమత్తత అవసరం

పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటామని నినాదాలు చేస్తున్న ప్రజలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: స్క్రబ్‌టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ ఆరోగ్య వైద్యాధికారి మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మదనపల్లె మండలం బాబుకాలనీలో ప్రజలకు స్క్రబ్‌టైఫస్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్‌టైఫస్ అంటువ్యాధి కాదని సకాలంలో మందులు తీసుకుంటే నయమవుతుందన్నారు. ఐదు రోజుల కంటే ఎక్కువగా జ్వరం ఉండటం, శరీరంపై నల్లని మచ్చలు ఏర్పడటం, తలనొప్పి, శరీరనొప్పులు, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది, బలహీనంగా ఉంటూ అలసిపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.దివ్య, మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఖలీలుల్లాఖాన్, సీహెచ్‌ఓ అనుషా తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నాగభూషణం

విజయ్‌కుమార్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: యూటీఎఫ్ మదనపల్లె మండల కమిటీ ఎన్నిక మంగళవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో గౌరవాధ్యక్షుడు బి.లక్ష్మీపతి, అధ్యక్షుడుగా డి.ఆర్.నాగభూషణంనాయుడు, ప్రధాన కార్యదర్శిగా కె.విజయ్‌కుమార్, మహిళా సహాధ్యక్షులుగా శివగంగ, ఇమ్రాన్‌బాషా, ఆర్థిక కార్యదర్శిగా నరసింహులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. అలాగే ఈనెల 21న పీలేరులో జరిగే అన్నమయ్య జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఎన్నిక కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు హేమలత, జిల్లా కార్యదర్శి పురం వెంకటరమణ, డివిజన్ కన్వీనర్ ఎగవింటి సుధాకర్ హాజరయ్యారు.

సౌత్ జోన్ ఫుట్‌బాల్ జట్టుకు మదనపల్లె విద్యార్థి ఎంపిక

మదనపల్లె విద్య: సౌత్‌జోన్ ఫుట్‌బాల్ జట్టుకు మదనపల్లె ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ఆ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మంగళవారం తెలిపారు. కళాశాలలో ఈసీఈ మూడో సంవత్సరం చదువుతున్న బి.శశికుమార్ ఈనెల 13వ తేదీన పులివెందులలోని జేఎన్‌టీయూఏ సీఈ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి జేఎన్‌టీయూఏ సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని డైరెక్టర్‌తో పాటు ఛైర్మన్ రాంమోహన్‌రెడ్డి, అధ్యక్షుడు నాగమల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయుడు, విభాగాధిపతి కె.వెంకటవరప్రసాద్, పీడీలు సురేంద్రబాబు, జబివుల్లా అభినందించారు.

యూఎఫ్ఎస్ సర్వేపై అధికారులకు శిక్షణ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఉమ్మడి కుటుంబ సభ్యుల సర్వే)లో వివరాలన్నీ సమగ్రంగా ఉండేలా చూడాలని స్థానిక ఎంపీడీవో మనోహర్‌రాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ, గ్రామసచివాలయంతో పాటు అన్నిశాఖల అధికారులకు యూఎఫ్ఎస్‌పై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ నుంచి వచ్చిన రిసోర్స్‌పర్సన్స్ మణికంఠ, శివరామరాజులు మాట్లాడుతూ.. అధికారులు ప్రజల వద్దకు వెళ్లి ఉమ్మడి కుటుంబంలో సభ్యుల వివరాలతో పాటు వారు చేసే పనులను కూడా సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఈవో రవీంద్రనాథ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

కలకడ: స్థానిక ఆదర్శ పాఠశాలలో మంగళవారం శక్తి టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డ్రగ్స్ వలన కలిగే అనర్థాలు గురించి వివరించారు. చెడు అలవాట్లకు బానిసై, కుటుంబాలను పట్టించుకోకపోవడంతో కుటుంబ సభ్యులు రోడ్డు పాలవుతున్నారని అన్నారు. ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ చంద్ర శేఖర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ రాజేష్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిందే

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: వాహనచోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాల్సిందేనని స్థానిక సీఐ రాఘవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గండబోయనపల్లె టోల్‌గేట్ వద్ద రోడ్డు భద్రత నియమాలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాల్సిందేనన్నారు. శిరస్త్రాణం ధరించడంతో మీప్రాణాలకు భద్రత ఉంటుందని సూచించారు. హైవేలపై నిబంధనలకు లోబడి ప్రయాణాలు సాగించాలని, డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా వెళ్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో వాహనచోదకులు, పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై సూచనలు ఇస్తున్న సీఐ

21న పల్స్ పోలియో

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో అవసరమైన వారికి పోలియో చుక్కలను వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ ఎహసాన్ సూచించారు. మండల కేంద్రంలో మండల స్థాయిలో ఆరోగ్య సిబ్బందికి పోలియో కార్యక్రమంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల వరకు వయస్సున్న పిల్లలకు పోలియో చుక్కలు అవసరమన్నారు. పోలియో కేంద్రాలకు పిల్లలను తీసుకొచ్చే విధంగా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేపించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాస్టర్‌మైండ్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ ఉత్తమ్‌చౌదరి తదితరులు

విజేతలతో జ్ఞానోదయ ఇంగ్లిషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్ కామకోటిప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మదనపల్లె పట్టణంలోని మాస్టర్ మైండ్స్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎస్ఎండీ రియాన్ (9వ తరగతి), కె.కాంచన (10వ తరగతి), ఎం.పావని (10వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ ఉత్తమ్‌చౌదరి, ప్రధానోపాధ్యాయుడు నాగప్రతాప్, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

● మదనపల్లె పట్టణంలోని జ్ఞానోదయ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో మంగళవారం 'ఈనాడు, ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో టి.కుషి (10వ తరగతి), పి.సుష్మరాజ్ (9వ తరగతి), ఎస్.ఆలియా (7వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ కామకోటి ప్రసాద్‌రావు, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, ఉపాధ్యాయులు లక్ష్మీ రెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: అర్హతే ప్రామాణికంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. పీలేరులో మంగళవారం విభిన్న ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు, ఇతర పరికరాల పంపిణీ కార్యాక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో 222 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.39,42,760 విలువ చేసే 516 పరికరాలను అందజేస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారందరికీ ఈ పరికరాలు అందజేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ● పీలేరు కోర్టులో పని చేస్తున్న న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని పీలేరు కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బీసీ పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌లో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ సొంత ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్నామని న్యాయవాదులు వినతిపత్రంలో పేర్కొన్నారు. అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు

మాట్లాడుతున్న 1వ డిపో మేనేజరు రమణారెడ్డి, చిత్రంలో పర్యవేక్షకులు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల పట్ల మరింత కరుణ చూపాలని ఆర్టీసీ స్థానిక డిపోల మేనేజర్లు ఎం.వి.రమణారెడ్డి, బి.అమరనాథ్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక డిపోల ఆవరణలో ఆదర్శ ఉద్యోగులకు అభినందన కార్యక్రమాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రతిభ చూపి, ఆదాయంతో పాటు డీజిల్ పొదుపునకు కృషి చేసిన ఆయా డిపోల ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేసి, అభినందించారు. అనంతరం డీఎంలు మాట్లాడుతూ... స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రానికి పేరు వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో పర్యవేక్షకులు వాలేనాయక్, ఎంఎఫ్ రవి, లక్ష్మన్న, కృష్ణప్ప, ఏఎస్ఐ వెంకటరెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

మిగులు భూముల పరిశీలన

తహసీల్దార్ శివకుమార్‌తో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

పీలేరు గ్రామీణ: పీలేరు- తిరుపతి మార్గం నూనెవిత్తుల కర్మాగారంలోని మిగులు భూములను రాయచోటి ఆర్డీవో శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. అనంతరం పీలేరులోని మార్కెట్ కమిటీ ఆవరణంలో ప్రత్యేక ప్రతిభావంతులకు పరికరాల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నూనెవిత్తుల కర్మాగారం భవనాలు, ఇతర నిర్మాణాలు పోనూ మిగులు భూమి ఎంత ఉందనే వివరాలను కార్మాగార శాఖ అధికారులు దరఖాస్తు చేసుకున్నారని ఆర్డీవో తెలిపారు. ఈ మేరకు కర్మాగారంలోని భూములను పరిశీలించి సంబంధిత శాఖ అధికారులు నివేదిక అందజేస్తామని వివరించారు. తహసీల్దార్ శివకుమార్ పాల్గొన్నారు.

అలరించిన విజ్ఞాన ప్రదర్శనలు

ముదుపులవేముల పాఠశాలలో విద్యార్థులు ఆవిష్కరించిన నమూనాలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, యాజమాన్య పాఠశాలల్లో మంగళవారం నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులు పోటీపడి ఇచ్చిన అంశాల్లో నమూనాలు ఆవిష్కరించి ప్రదర్శించారు. ప్రభుత్వం సూచించిన అంశాలను మార్గదర్శకుల సలహాలతో వారి సృజనాత్మకత, మేధస్సుకు పదును పెట్టి నూతన ఆవిష్కరణలో ప్రదర్శనలు చేశారు. ఈ ప్రదర్శనల్లో మండలానికి చెందిన 8 ప్రాజెక్టులను ఎంపిక చేసి జిల్లాకు పంపుతామని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు.

జూదరుల అరెస్ట్

ములకలచెరువు, న్యూస్‌టుడే: నలుగురు జూదరులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ములకలచెరువు ఎస్సై నరసింహులు తెలిపారు. మండలంలోని మద్దినాయునిపల్లి సమీపంలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. నిందుతుల నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, రూ.35వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రంగసముద్రం పంచాయతీ కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని తహశీల్దారు శ్రీరాములు నాయక్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఇందులో భాగంగా గతంలో ఉన్న భవనం ఉరుస్తుండటంతో మరో భవనాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరగా, ఇందు కోసం స్థలాన్ని పరిశీలించారు. రంగసముద్రం వీఆర్వో రామకృష్ణ, సర్వేయర్ భరత్, పంచాయతీ కార్యదర్శి రంగారెడ్డి, సర్పంచి బొక్సం శివప్రసాద్ పాల్గొన్నారు.

దయ చేసి మాకు పొగ పెట్టకండి

ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడుతున్న జడ్పీహెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: వ్యర్థాలను బస్టాండు ఆవరణలో కాల్చడంతో పక్కనే ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్సర్, సుధాకర్, నరేష్‌లతో పాటు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్టీసీ అధికారులకు మంగళవారం విన్నవించారు. రెండు రోజులుగా ఆర్టీసీ బస్టాండులో గ్యారేజిలో వ్యర్థాలను ఆయిల్‌తో కాల్చుతుండటంతో పక్కనే ఉన్న పాఠశాలకు పొగ వ్యాపించి విద్యార్థులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారన్నారు. మైదానంలో ఆటలు ఆడాలన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారన్నారు. వ్యర్థాలను కాల్చకుండా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు చెప్పినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు.

18న బాలబాలికల నెట్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: కురబలకోట మండలం అంగళ్లులోని విశ్వం సీబీఎస్‌సీ పాఠశాలలో ఈ నెల 18న ఉమ్మడి చిత్తూరు జిల్లా సీనియర్ బాలబాలికల నెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శిలు ఎం.నాగరాజు, శ్రీనివాసులు రెడ్డి, విశ్వం విద్యా సంస్థల ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ ఎంపికకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా నెట్‌బాల్ అసోసియేషన్‌లో తమ పేర్లు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాల కోసం 9492074269, 6301241564, 9010141466కు సంప్రదించవచ్చునని తెలిపారు.

In the Court of the Principal Junior Civil Judge, Madanapalle
O.E.P. No.62/2021
O.S. No.542/2005
Decree Holders:- Marpuri Ramachandra Naidu & 6 others
Vs
Judgement Debtors:- Talla Nagalakshmamma & 3 others
Notice to J.Dr No. 1, 2 and 4
J.Dr. No. 1) Talla Nagalakshmamma, W/o Krishna Reddy, 2) Reddy Narayana Reddy, S/o Talla Krishna Reddy, 4) T.Kavitha, W/o Ramana,
All are Residing at Ammineni Street, B.K.Palle, Madanapalle, Annamayya (Dist).
పై దావాలోని ప్రతివాదులు అయిన J.Dr. No.1, 2 and 4 అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకోనందున 23.12.2025వ తేదీన ఉదయం 10 గం॥ల 30 ని॥లకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట మీరు గానీ మీ తరపున వకీలు గారు గానీ హాజరు కావలెయును. అట్లు కాని పక్షములో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
ఇట్లు: N.S.N.Prasad
B.Com, LL.B.,
Advocate, Madanapalle.

రహదారి పనులు ప్రారంభం

చల్లావారిపల్లె వద్ద రహదారి పనులు ప్రారంభించిన రోడ్లు భవనాలశాఖ ఈఈ అరవిందాదేవి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మదనపల్లె నియోజకవర్గంలో అడుగడుగునా గుంతలు పడిన నిమ్మనపల్లె, మదనపల్లె, రామసముద్రం రహదారి పనులకు మోక్షం లభించింది. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆదేశాల మేరకు రహదారి పనులు వేగవంతం అయ్యాయి. మంగళవారం నిమ్మనపల్లె నుంచి మదనపల్లె వరకు రూ.4.50కోట్లతో రెన్యువల్ రహదారి సింగల్ లేయర్ పనులను రోడ్లుభవనాలశాఖ ఈఈ అరవిందాదేవి, డీఈఈ సూర్యానారాయణరెడ్డి ప్రారంభించారు. గతంలో రెండు వరుసల దారి పనులు చల్లావారిపల్లె నుంచి ఆచార్లపల్లె వరకు జరగ్గా నిమ్మనపల్లె నుంచి మదనపల్లె వరకు సింగల్‌రోడ్డు పనులు జరుగుతాయని ఈఈ తెలిపారు. రహదారి పనులు నాణ్యతగా చేపట్టాలని గుత్తేదారు గురవారెడ్డిని ఆదేశించారు. వాతావరణం అనుకూలతను బట్టి జనవరి 15లోగా నిమ్మనపల్లె-మదనపల్లె రహదారి పనులు పూర్తిచేస్తామని తెలిపారు.

వినియోగంలోకి ఈఎల్ఎస్ఆర్ ట్యాంకు

ఈఎల్ఎస్ఆర్ ట్యాంకు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రజలకు నీటిని అందించడానికి అమృత్ పథకం కింద మడికయ్యల శివాలయానికి వెళ్లేదారిలో దోబీ ఘాట్ సమీపంలో 950 కె.ఎల్. సామర్థ్యంతో ఈఎల్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణం చేపట్టారు. 2018 సెప్టెంబర్ 15వ తేదీ శంకుస్థాపన చేశారు. ఈఎల్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణంతో పాటు సంపు, పంపింగ్ హౌస్ నిర్మాణాన్ని రూ.4.13 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించారు. ఐదేళ్ల క్రితమే ఈఎల్ఎస్ఆర్ ట్యాంకు నిర్మాణ పనులు పూర్తయినా పురపాలక సంఘం దీన్ని వినియోగంలోకి తీసుకురాలేదు. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన ట్యాంకు నిరుపయోగంగా ఉందని, ఇంటర్ కనెక్షన్లు ఇవ్వకపోవడంతో సంవత్సరాలు తరబడి ఇది నిరుపయోగంగానే ఉందని పలుమార్లు ఈనాడులో కథనం ప్రచురితమైంది. చివరకు పురపాలకసంఘం ఇంజినీరింగ్ అధికారులు ఏడేళ్ల తర్వాత వినియోగంలోకి తీసుకొచ్చారు. 15 రోజులు క్రితం ట్యాంకుకు ఇంటర్ కనెక్షన్లు ఇచ్చి నీటిని సరఫరా చేస్తున్నట్లు డీఈఈ శ్రావణి తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

గడప గడపకు సంక్షేమం

ప్రజల సమస్యలు వింటున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని చివరి గడపకు అభివృద్ధి, సంక్షేమాన్ని చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని బోడిరెడ్డిగారిపల్లెలోని తన నివాసంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజల సమస్యలు విని పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడడంతో పాటు అర్జీలను స్వీకరించారు. ప్రజా సంక్షేమానికే సీఎం పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు.

ధనుర్మాస ప్రత్యేక పూజలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో ధనుర్మాస పూజలు ఆరంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సంక్రాంతి పండుగ వచ్చే వరకు రోజువారీగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామి వారికి ఉదయం పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ధనుర్మాస పూజలకు ముస్తాబవుతున్న భద్రావతి సమేత భావనారుషి ఆలయం

ఎస్టీయూ కన్వీనర్‌గా మురళీ కుమార్

సంబేపల్లె, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాయచోటి డివిజన్ కన్వీనర్‌గా మురళీ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్షుడు అంకం శివారెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన కడప జిల్లా పరిషత్ సభా భవనంలో జరిగిన 79వ ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాయచోటి డివిజన్ కన్వీనర్‌ను ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈయన సంబేపల్లె మండలం పెద్దజంగం పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత 24 సంవత్సరాలుగా ఎస్టీయూ నాయకుడిగా ఉంటూ ఉపాధ్యాయుల సేవలో నిరంతరం పని చేస్తున్నారన్నారు. అనంతరం మురళీ కుమార్ మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి, అప్పజెప్పిన బాధ్యతను త్రికరణశుద్ధిగా ఉపాధ్యాయ సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తామన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల లవకుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థి సంఘాలను పాఠశాలల్లోకి వెళ్లకుండా ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 4ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కిరణ్, రోహిత్, నాగార్జున, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు ముద్రా రుణాలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు ముద్రా రుణాలు అందిస్తామని ఏపీజీబీ మేనేజర్ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పుల్లంపేట బ్రాంచిలో ఆయన మాట్లాడుతూ.. విద్యా, గృహ, ఇతర వాహన, రైతుల వాహనాలు, తదితర వాటికి తక్కువ వడ్డీ రుణాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వీధులో తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకొనే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక ఆధార్ శిబిరాలు ప్రారంభం

చిన్నమండెం: మండలంలో ఈ నెల 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఆదినారాయణ కోరారు. కొత్తపల్లెలో మంగళవారం ప్రారంభమైన శిబిరాన్ని ఆకస్మికంగా ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ నెల 25వ తేదీ వరకు రెండు విడతల్లో గ్రామ వారీగా పాఠశాలల్లో శిబిరాలు ఉంటాయన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులను తల్లిదండ్రులు తీసుకొచ్చి ఆధార్‌ను తీయించుకోవాలని సూచించారు.

ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి

పుల్లంపేట: విద్యార్థులందరూ పరిశోధనలు చేస్తూ శాస్త్రవేత్తగా ఎదగాలని ఎంఈవో-2 నాగదిరుమలరావు అన్నారు. మంగళవారం కొత్తపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్సు ఫేర్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థులందరూ స్వయంగా తయారు చేసిన 30 ప్రాజెక్టులను పరిశీలించి వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లో పరిశీలన శక్తి పెంపొందించవచ్చన్నారు. వారంలో ఒక రోజు క్షేత్ర పర్యటన చేయించి ప్రకృతిలో గుర్తించిన వాటిని వారి చేతనే రాయించడంతో విజ్ఞానం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అక్బర్ అలీ, ఉపాధ్యాయులు మల్లికార్జున, సుబ్బారెడ్డి, ఇంద్రావతి, రత్నం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలపై అప్రమత్తత అవసరం

చిన్నమండెం, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సుధాకర్ సూచించారు. చిన్నమండెం ఆదర్శ పాఠశాలలో మంగళవారం శక్తి యాప్, నూతన చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు, పిల్లల పట్ల నేటి సమాజంలో జరుగుతున్న అత్యాచారాలు, అన్యాయాలు, ఎదుర్కొనే విధానాలపై వివరించారు. వారి భద్రత కోసం ఏర్పాటు చేసిన శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం తదితర సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే సైబర్ నేరాలు, నియంత్రణలపై తెలిపారు. క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ మలాంపావలి, హెడ్‌కానిస్టేబుల్ దశరథ, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యపై ఘర్షణ.. కేసు నమోదు

పుల్లంపేట, న్యూస్‌టుడే: భూ సమస్యపై ఇరువురి మధ్య తలెత్తిన ఘర్షణలో ఒకరికి గాయాలవగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. పుల్లంపేట మండలం అనంతయ్యగారిపల్లె పంచాయతీకి చెందిన గణేష్, నరసింహులకు గత కొద్దికాలంగా భూ సమస్య ఉండేది. ఆ సమస్యపై ఇరువురి మధ్య వాగ్వాదం జరిగి ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఇరువురూ గాయపడ్డారు. గాయపడిన నరసింహులను రాజంపేట ఆసుపత్రికి తరలించారు. బాధితులిచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీ శ్రీరామనగర్ కాలనీలో తన అమ్మగారింటికి వచ్చిన వివాహిత (25) సోమవారం బయటకు వెళ్లి తిరిగి రాలేదని భర్త రెడ్డిశేఖర్ ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె మండలం చెరువుముందర వడ్డెపల్లెకు చెందిన మహిళ అమ్మగారింటికి వచ్చి కనపడకుండా పోయిందని వివరించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చిన్నమండెంలోబాలిక : చిన్నమండెం: మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (17) ఈ నెల 10న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తల్లి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. బాలిక కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

బోధనం.. ఉచిత భోజనం

✤ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకం ✤ పస్తుల బాధ తప్పిందంటున్న బాలలు

చిన్నమండెం ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వరుస కట్టిన పదో తరగతి విద్యార్థులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా సెలవు రోజుల్లో పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు. ఈ నెల ఆరో తేదీ నుంచి సంక్రాంతి పండుగకు మూడు రోజుల సెలవులు మినహా వంద రోజులు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల్లో ప్రణాళికలో సూచించిన మేరకు తరగతులు నిర్వహిస్తున్నారు. రెండో శనివారం, ఆదివారాల్లో కూడా విద్యార్థులు హాజరై చదువుకోవాల్సి ఉంది. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. రెండో శనివారం అయితే శుక్రవారం మెనూ, ఆదివారం అయితే శనివారం మెనూ అమలు చేయాలని ఆదేశాలు అందడంతో వంట ఏజెన్సీలు ఆ మేరకు భోజనాలు చేస్తున్నారు.

సెలవు రోజుల్లో మధ్యాహ్నం వరకే : వంద రోజుల ప్రణాళికలో రోజూ ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి ఐదు గంటల వరకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. అదే సెలువు రోజుల్లో మాత్రం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రెండు పాఠ్యాంశాల్లో తరగతులు జరుగుతాయి. అనంతరం విద్యార్థులకు భోజనం చేశాక ఇళ్లకు పంపుతారు. అదే మధ్యాహ్న భోజనం లేకపోతే ఇంటికి పోయేంత వరకు పస్తులతో వెళ్లాల్సి వచ్చేది. విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ సౌకర్యంతో విద్యార్థులకు కడుపునిండా భోజనం అందుతుండడంతో విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తెచ్చుకొనే బాధ తప్పిందంటుండగా తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.

★ జిల్లాలోని 337 పాఠశాలల్లో 14,900 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తోంది. చిన్నమండెం మండలంలో 380 మంది విద్యార్థులుంటే నియోజకవర్గంలో దాదాపు 2,400 మందికి పైగా విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు.

భోజనం చేసే వేళతా

మా గ్రామం దిన్నెమీదపల్లె. పాఠశాల నుంచి అయిదు కిలోమీటర్ల దూరం ఉంది. ఉదయం ప్రత్యేక తరగతులకు హాజరయ్యా. మధ్యాహ్నం వరకు చదువుకొని ఇంటికి వెళ్లే ముందు పాఠశాలలో పెట్టే మధ్యాహ్నం భోజనం చేసే వెళతా. ఈ పద్ధతి చాలా బాగుంది. భోజనం చేయడంతో కడుపు మాడ్చుకొంటూ ఇంటికి వెళ్లే బాధ తప్పింది. పాఠశాలలో రోజూ మాదిరిగానే రుచిగానే వండి పెడుతున్నారు. - **చైత్ర, పదో తరగతి, ఆదర్శ పాఠశాల**

ఆకలి బాధ తప్పింది

మా గ్రామం తూర్పుపల్లె. పాఠశాలకు, గ్రామానికి ఐదు కిలోమీటర్లకు పైగా దూరం ఉంది. ఉదయం ఇంట్లో ఉన్నంతలో భోజనం చేసి వస్తాం. ఒక్కో రోజు తినకుండా రావాల్సి వస్తుంది. సెలవు రోజుల్లో మధ్యాహ్నం పాఠశాలలో పెట్టే భోజనం తినడంతో సంతోషంగా ఉంది. ఇంటి నుంచి క్యారియర్ తెచ్చుకొనే బాధ తప్పింది. - **స్వాతి, పదో తరగతి, మల్లూరు ఉన్నత పాఠశాల, చిన్నమండెం మండలం**

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం

దస్త్రాలను పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫకృద్దీన్

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: ఖైదీలు జైలు లోపల తమ హక్కుల సాధనకు ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫకృద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన రాయచోటి సబ్ జైలులోని లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలతో మాట్లాడారు. కేసుల వివరాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ క్లీనిక్ ప్రాధాన్యతను వివరించారు. అనంతరం జైలు పరిసరాలు, రిజిష్టర్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబరు 15100ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాయచోటి సబ్ జైలు సూపరింటెండెంట్, ప్యానెల్ న్యాయవాదులు, ఖైదీలు పాల్గొన్నారు.

సుగవాసికి పదవిపై సంబరాలు

వీరబల్లి, న్యూస్‌టుడే: తెదేపా రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా సుగావాసి ప్రసాద్‌బాబును అధిష్ఠానం నియమించడంతో వీరబల్లిలో మంగళవారం మధ్యాహ్నం సంబరాలు జరుపుకొన్నారు. తెదేపా మండల సీనియర్ నాయకులు టి.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జయచంద్రారెడ్డి మిఠాయిలు పంపిణీ చేయడంతో పాటు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. జై సుగవాసి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. తెదేపా నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

గాలివీడు, న్యూస్‌టుడే: జిల్లా తెదేపా అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్‌బాబును నియమించడంతో అభిమానులు సంబరాలు చేసుకున్నారు. గాలివీడు బస్టాండులో మంగళవారం టపాసులు పేల్చారు. కార్యక్రమంలో కేడం రామాంజులు, వెంకటేశ్వర్లు, సురేష్, జనార్దన్ పాల్గొన్నారు.

గాలివీడులో మిఠాయిలు తినిపిస్తున్న తెదేపా నాయకులు జయచంద్రారెడ్డి

రైతులకు రాయితీ పశు దాణా పంపిణీ

సుండుపల్లి, న్యూస్‌టుడే: మొంతా తుపాను పునరావాస చర్యల్లో భాగంగా ప్రభుత్వం మంజూరు చేసిన పశుదాణాను పంపిణీ చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ సుండుపల్లి సహాయ సంచాలకులు విజయకుమార్ తెలిపారు. మంగళవారం మాచిరెడ్డిగారిపల్లి రైతు సేవా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. 25 మెట్రిక్ టన్నుల పశుదాణాను 246 మంది రైతులకు పంపిణీ చేశామన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి సి.మహేష్ నాయుడు, నాయకులు ఆనంద నాయక్, రెడ్డినాయక్, జయరాం నాయక్, టి.శివారెడ్డి, జనసేన నాయకులు రెడ్డి రాణిలతో పాటు పశువైద్యాధికారులు ఎన్.రవికుమార్, గణేష్, స్థానిక పశుసంవర్ధకశాఖ సహాయకుడు రాజేష్ నాయక్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

వీరబల్లి: పాడి రైతుల కోసం ప్రభుత్వం రాయితీపై దాణా పంపిణీ చేస్తోందని తెదేపా మండల శాఖ అధ్యక్షుడు ఎం.భానుగోపాల్‌రాజు, పశు వైద్యాధికారి గణేష్ అన్నారు. రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు మంగళవారం వారు పంపిణీ చేశారు. పశువులున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీటి ధర యూనిట్ రూ.1,110 ఉండగా కేవలం రూ.555లకే అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాచిరెడ్డిగారిపల్లి రైతు సేవా కేంద్రంలో పశుదాణా పంపిణీ చేస్తున్న అధికారులు, తెదేపా నాయకులు

విద్యార్థులకు వసతులు మెరుగుపరచాలి

వసతి గృహంలోని విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, హరి నారాయణ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ చంద్రశేఖర్, మండల కార్యదర్శి హరి నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని కే.బుడుగుంటపల్లె వద్ద ఉన్న ప్రభుత్వ బీసీ వసతి గృహాన్ని మంగళవారం వారు పరిశీలించి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. దోమల సమస్య ఎక్కువగా ఉందని విద్యార్థులు చెప్పడంతో స్థానిక సర్పంచి చంద్రశేఖర్ దృష్టికి సమస్య తీసుకెళ్లారు. 15వ ప్రణాళికా సంఘం నిధులను వినియోగించి వసతి గృహాల చుట్టూ శుభ్రం చేయించాలని, దోమల నివారణ మందులు పిచికారి చేయించాలని కోరారు. భవనాలు, కిటికీలు మరమ్మతు చేయించాలని, విద్యార్థులకు కావాల్సిన వసతుల ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను కోరనున్నట్లు చెప్పారు.

CHANGE OF NAME

I, KONDETI SREENIVASULU (OLD NAME), S/o KONDETI CHINNAGANGAIAH, R/o D.No: 9/380-4, SREE RAM NAGAR, RLY.KODUR TOWN AND MANDAL, ANNAMAYYA DIST, A.P. - 516101, INDIA. I CHANGED MY NAME TO KONDETI SRINIVASULU. HENCEFORTH, I WILL BE KNOWN AS **KONDETI SRINIVASULU (NEW NAME).**

ప్రకృతి వ్యవసాయ పంటలపై శిక్షణ

శిక్షణ ఇస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటమోహన్

రామాపురం, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకట మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఐదు రోజుల శిక్షణలో భాగంగా సిబ్బందికి విధులు, బాధ్యతలను సమగ్రంగా వివరించారు. ప్రకృతి వ్యవసాయ విధానాల ప్రయోజనాలు, రసాయన రహిత పంటల ద్వారా భూమిని కాపాడటం, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, రైతులకు ఆదాయం పెంచడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కూరగాయలు మోడల్ ఏటీఎం పద్ధతులను పరిశీలించారు.

ప్రాజెక్టు మేనేజర్‌గా శివ శంకర్

రాజంపేట గ్రామీణ: రాజంపేట డివిజనల్ వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న శివ శంకర్‌ను చిత్తూరు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. రాజంపేటకు రైల్వే కోడూరులో వ్యవసాయాధికారిని ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని శివశంకర్ తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్ రాజు మంగళవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాళ్లపాక మాజీ సర్పంచి ఉద్దండం బ్రహ్మయ్య, అతని కుమారుడి ఆధ్వర్యంలో గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తుండడంతో అందులో పాల్గొని అభినందించారు. ప్రతి ఒక్కరు గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నేతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

ఉత్సాహంగా.. ఉల్లాసంగా క్రీడా పోటీలు

త్రోబాల్ పోటీల్లో విజేతగా నిలిచి బహుమతిని అందుకున్న పెనగలూరు మండల ఉపాధ్యాయినులు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయినులకు డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఇప్పటి వరకు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తూ వచ్చారు. ఈసారి ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహిస్తోంది. ఈ మేరకు బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన త్రోబాల్ పోటీలకు డివిజన్‌లోని 9 మండలాల నుంచి ఉపాధ్యాయినుల జట్లు వచ్చాయి. ఈ పోటీల్లో పెనగలూరు మండలం విజేత కాగా, సుండుపల్లి రెండో స్థానంలో నిలిచింది. పెనగలూరు జట్టు ఈ నెల 22న జిల్లాస్థాయిలో కడపలో నిర్వహించే పోటీల్లో పాల్గొననుంది. రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో నాగయ్య, ఎంఈవో-1 రఘునాథ్‌రాజు, ఎంఈవో-2 సుబ్బరాయుడు, పుల్లంపేట ఎంఈవో చక్రధర్‌రాజు, ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి, పీఈటీ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

గాలివీడు: బాల్య వివాహాలతో కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి వెంకట రవికుమార్ సూచించారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కేజీబీవీ బాధ్యురాలు శిల్ప, మహిళా పోలీస్ షబానా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేటి నుంచి ఉరుసు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట పట్టణం కొలిమివీధిలో వెలసిన ఖాదర్ వల్లీ ఉరుసు బుధవారం నుంచి రెండు రోజుల పాటు జరుగనుంది. ఈ మేరకు దర్గాను అందంగా ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్తు దీపాలతో అలంకరిస్తున్నారు. 17న గంధం 18న ఉరుసు, ఖవ్వాలి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా నా కక్షిదారుడైన S.Md.సైఫుల్లా, తండ్రి రంగీన్‌సాబ్, యస్.మహబూబ్ బాష, తండ్రి మహమ్మద్ గౌస్, రాయచోటి వాస్తవ్యుల సూచనల మేరకు ఇచ్చు బహిరంగ ప్రకటన.

నా కక్షిదారులు రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో సర్వే నెంబరు 885/3లోని భూమిపై O.S. No.14/2025గా కేసు దాఖలు చేసి స్టేటస్‌కో ఆర్డరు పొందియున్నారు. అయితే రాయచోటి తహశీల్దార్ వారు 885/3 సర్వే నెంబరు భూమికి A, B, C అని సబ్ లెటర్స్ ఇచ్చి రిజిస్ట్రేషన్ జరుగుటకు అనుకూలించి మార్పులు చేసి షేక్ నషీబ్ జాన్ మరియు షేక్ షబ్బీర్‌లకు సహకరించుచున్నారు. రెవిన్యూ రికార్డులో మార్పులకు తహశీల్దార్ గారు పూర్తిగా రాజకీయ నాయకుల సలహాలు పాటించుచున్నారు. పై వారి దగ్గర నుంచి 885/3 సర్వే నెంబరులో ఎటువంటి సబ్ లెటర్లు వేసుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నా చెల్లనేరదని మరియు సబ్ లెటర్స్ A, B, C లోని భూమి కొనుక్కొనేవాళ్లు నష్టపోతారని తెలియజేయడమైనది.

ఇట్లు: **బి.శ్రీనివాసరెడ్డి**, M.A., LL.B., న్యాయవాది, రాయచోటి.

జిల్లా కేంద్ర సాధనకు కదిలిన విద్యార్థులు

రైల్వేకోడూరులో రోడ్డుపైనే క్షవరం చేస్తూ నాయీ బ్రాహ్మణ సంఘం నిరసన

రాజంపేటలో సంఘీభావ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజంపేట, న్యూస్‌టుడే: రాజంపేట జిల్లా సాధన కోసం ఐకాస చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 7వ రోజుకి చేరుకున్నాయి. రాజంపేట మండలం కూచివారిపల్లి పంచాయతీకి చెందిన ప్రజలు ఏడో రోజు దీక్షలో కూర్చున్నారు. ఐకాస పిలుపుతో రాజంపేట పట్టణంలోని ఫ్యూచర్ మైండ్స్ పాఠశాల, షిర్డీ సాయి రైయిన్‌బో పాఠశాల విద్యార్థులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి పాత బస్టాండులో దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. ర్యాలీలో కోలాటం చేస్తూ విద్యార్థినులు అలరించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు ప్రభాకర్ నాయుడు, పూల భాస్కర్, టి.లక్ష్మీనారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ సి.సుధాకర్, రాజశేఖర్, ఈశ్వరయ్య, డీఎన్ రావు, చల్లా సుధాకర్, మహదేవయ తదితరులు పాల్గొన్నారు.

కోడూరులో వినూత్న నిరసనలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని కోరుతూ రైల్వేకోడూరులో వినూత్న నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మంగళవారం నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు నాగరాజు, సుబ్బరాయుడు, మణి తదితరులు రోడ్డుపై క్షవరాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఐకాస అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, హేమరాజ్, ఎస్ఎన్ శ్రీనివాసులు, డాక్టర్ సయ్యద్ అహ్మద్ తదితరుల ఆధ్వర్యంలో కార్యకర్తలు, స్థానికులు టోల్‌గేట్ వద్ద రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. కూటమి సర్కారు ఇక్కడి ప్రజల మనోగతాన్ని పరిశీలించి రాజంపేటను అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
రాయచోటి మెయిన్ శాఖ, రాయచోటి
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) క్రింద
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ ఫోర్స్ మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(2) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాయచోటి [illegible]

రాజకీయాల కన్నా దేశమే గొప్ప

నోరు పారేసుకునే నేతలు వాజ్‌పేయీ ప్రసంగాలు వినాలి ● అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: చట్టసభల్లో, బయట నోరు పారేసుకుని అరుస్తూనే రాజకీయం అన్న విధంగా వ్యవహరిస్తున్న కొందరు నేతలు వాజ్‌పేయీ ప్రసంగాల వీడియోలను చూసి ఆదర్శంగా ఎలా ఉండాలో నేర్చుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో చేపట్టిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం బాపట్ల చేరుకుంది. బాపట్ల జిల్లా మహాత్మాజీపురం సమీపంలోని ఎన్‌హెచ్ 216ఏ బైపాస్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని మంత్రులు కొలుసు, అనగాని, గొట్టి

వాజ్‌పేయీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న పార్థసారథి, సత్యప్రసాద్, రవికుమార్, మాధవ్

పాటితో కలిసి మాధవ్ ఆవిష్కరించి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పార్థసారథి మాట్లాడుతూ రాజకీయాల కన్నా దేశం గొప్పది అని బలంగా విశ్వసించి పని చేసిన ఆదర్శ నేత అటల్ అని అన్నారు. విపక్షనేతలు రచ్చ రచ్చ అంటూ లను కలుషితం చేశారన్నారు. విమర్శలు ఎలా చేయాలి, సమస్యలపై ఎలా గళమెత్తాలో అటల్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. అమెరికా, ఇతర అగ్రదేశాలు హెచ్చరించినా పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి భారత శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ స్వాతంత్య్ర పోరాటంలో వాజ్‌పేయీ పాల్గొని జైలుకెళ్లారన్నారు. ప్రజా సమస్యలపై పార్లమెంటులో అనర్గళంగా గళాన్ని వినిపించి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా నిలిచారన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని ప్రాంతాలను కలుపుతూ జాతీయ రహదారులు, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. వాజ్‌పేయీ చంద్రబాబు మైత్రితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందిందన్నారు. ప్రస్తుతం మోదీ, చంద్రబాబుల నేతృత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందన్నారు. అమరావతిలో ఈ నెల 25న

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకారం

అటల్ స్మృతివనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అటల్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ మహానేత గొప్పతనాన్ని ప్రజలంతా తెలుసుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, కొండయ్య, ఎమ్మెల్సీ సునీత, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జాతీయ ఐటీ కన్వీనర్ సునీల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కొండమూడి బంగారుబాబు, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత కిరణం.. పరవశించే తీరం

సూర్యలంక తీరంలో ప్రభాత వేళ మంచును చీల్చుకుంటూ బయటకు వస్తున్న సూరీడి కిరణాలు సముద్ర అలలపై పడి మెరుస్తున్నాయి. మనోహర దృశ్యాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. సముద్రం వద్ద సూర్యోదయ దృశ్యాలు తిలకించడానికి వేకువనే సందర్శకులు బీచ్‌కు వద్దకు వచ్చి కొత్త అనుభూతి పొందుతున్నారు.

- న్యూస్‌టుడే, బాపట్ల

ఈనాడు
బాపట్ల
బుధవారం డిసెంబరు 17, 2025

శనగ రైతుల భగీరథ యత్నం

పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు

మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, న్యూస్‌టుడే

ప్రస్తుత బెట్ట పరిస్థితులతో శనగ రైతులు అల్లాడుతున్నారు. వేలాది రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంటను కాపాడుకునేందుకు వందల అడుగుల దూరం నుంచి పైపులతో నీటి తడులు అందించేందుకు భగీరథ యత్నం చేస్తున్నారు.

పర్చూరు, మార్టూరు సబ్ డివిజన్ల పరిధిలో 50,400 ఎకరాల్లో వివిధ శనగ రకాలను సాగు చేశారు. నల్లబర్లీ నిషేధంతో రైతులు అధిక సంఖ్యలో శనగ పంట వైపు మరలడంతో విస్తీర్ణం రెట్టింపైంది. ఎకరాకు రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం పంట పూత, పిందె దశకు చేరుకుంటుండగా.. బెట్ట పరిస్థితులు తలెత్తడంతో రైతులు చేసేదిలేక చెరువులు, కుంటలు, కాలువల్లోని నీటిని పొలాలకు మళ్లిస్తున్నారు. కొందరు స్ప్రింక్లర్ల సాయంతో తడులు అందిస్తున్నారు. మరికొందరు ఆయిల్ ఇంజిన్లతో నీరు పెడుతున్నారు. ఇంజిన్‌కు గంటకు రూ.400 చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. ఎకరాకు ఐదు గంటల వరకు కేటాయిస్తేనే పొలం తడుస్తుంది. పైపులకు రూ.1,000, నీరు కట్టే కూలీలు ముగ్గురికి రూ.1200 చొప్పున రూ.3,600 చెల్లిస్తున్నారు. తద్వారా ఎకరాకు అదనంగా రూ.5-8 వేలు పెట్టుబడి అవుతోందని కర్షకులు వాపోతున్నారు.

వృథా నీటిని ట్రాక్టర్ మోటారు సాయంతో పొలానికి మళ్లింపు

● 'నల్లబర్లీ పొగాకుపై నిషేధం విధించడంతో 80 ఎకరాల్లో జేజీ-11 రకం శనగ సాగు చేశా. నెల రోజుల క్రితం తలబెట్టి కొయ్యించి. ఇప్పటివరకు ఎకరానికి కౌలుకు రూ.23 వేలు, వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, కూలీలకు రూ.28 వేల వ్యయమైంది. బెట్ట పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు సొంత ట్రాక్టరుకు నీటి మోటారు ఏర్పాటు చేసి కాలువ నీటిని పైరుకు అందిస్తున్నా. ఇందుకు అదనంగా రూ.6 వేలు ఖర్చు యింది' అని పర్చూరు మండలం అన్నంబొట్లవారిపాలెనికి చెందిన రైతు చెన్నుపాటి శ్రీనివాసరావు తెలిపారు.

సర్వేజనా సుఖినోభవంతు!

18 నుంచి ఏకీకృత కుటుంబ సమాచార సేకరణ

బాపట్ల, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా సంక్షేమ, అభివృద్ధి పథకం కొత్తగా అమల్లోకి తెస్తే సర్వే చేయాల్సి వస్తోంది. హౌస్ హోల్డ్, క్యాస్ట్, వెల్ఫేర్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు గతంలో జరిగాయి. భవిష్యత్తులో సర్వేల అవసరం లేని విధంగా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఏకీకృత కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం.. అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌరసేవలు మరింత నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా అములు చేసే అవకాశం చేర్చింది. ఈ నెల 18 నుంచి జిల్లాలో సర్వే ప్రారంభం కానుంది.

జిల్లాలో ఇలా..

గ్రామ, వార్డు సచివాలయాలు:	477
మొత్తం క్లస్టర్ల సంఖ్య:	8,956
సర్వే చేయాల్సిన కుటుంబాలు:	సుమారు 5.68 లక్షలు
మొత్తం జనాభా:	16,52,468
సర్వేలో పాల్గొనే ఉద్యోగులు:	3,214

యాప్‌లో నమోదు

సర్వే నిర్వహణకు యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యుఎఫ్ఎస్) యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారం నమోదు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు నివాస ధ్రువీకరణకు సొంతిల్లు అయితే ఆ ఇంటికి సంబంధించి దస్తావేజులు, ఇంటి పన్ను రశీదులు లాంటివి.. విద్యార్హతకు సంబంధించిన మార్కుల జాబితాలు, టీసీలు లాంటివి ఆన్‌లైన్లో నమోదు చేయాలి. ప్రతి సమాచారానికి డాక్యుమెంట్ ఆధారం తీసుకోవాలి. కుటుంబంలో ఒకరి నుంచి వివరాలు తీసుకుంటే సరిపోతుంది. అందరి సమాచారంతోపాటు ధ్రువీకరణ వారి వేలిముద్ర, ముఖ నమోదు లేదా ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

వారే కీలకం

సర్వేలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను కీలకం కానున్నారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200 నుంచి 250 కుటుంబాల సమాచారాన్ని (మూడు, నాలుగు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. సర్వే నుంచి ఏఎస్‌ఓలను మినహాయించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చే నెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యం ఉంది. సర్వేకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

వివరాల సేకరణలో సచివాలయ ఉద్యోగిని

సూర్యలంకకు కొత్త అతిథులు



బాపట్ల జిల్లా సూర్యలంక సమీపంలోని ముత్తాయపాలెం అటవీ ప్రాంతం జీవ వైవిధ్యానికి పట్టుగొమ్మగా నిలుస్తోంది. విదేశీ, స్వదేశీ పక్షులు శీతాకాలంలో విడిదికి వస్తున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతంలో ఉండే పెద్ద ఉల్లంకి పక్షులు ఏటా మన దేశంలోని శీత ప్రాంతానికి వలస వస్తాయి. అవి ముత్తాయపాలెం అడవుల్లోని చిత్తడి నేలల్లో కనిపించాయి. ఉత్తర ఆసియా, ఉత్తర యూరప్ దేశాల్లో ఉండే పచ్చకాళ్ల ఉల్లంకి పక్షులు సూర్యలంక సమీపంలోని చిత్తడి నేలల్లో సందడి చేస్తున్నాయి. వేల కి.మీ. దూరం నుంచి ప్రయాణించి ఇవి ఇక్కడికి వచ్చాయి. దట్టమైన మడ అడవుల్లో నివసించే నల్లతల బుచ్చిగాడు పక్షి (బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్) తీరంలో సంచరిస్తుండగా పర్యాటకులు కెమెరాల్లో క్లిక్‌మనిపిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా కనిపించే అడవి గోరింక పక్షులు అతి శీతల పరిస్థితుల నుంచి రక్షించుకోవడానికి తీరంలోని అటవీ భూములకు వలస వచ్చాయి. బాపట్లకు చెందిన పర్యావరణ వేత్త రమణకుమార్ వీటిని గుర్తించారు.

- న్యూస్‌టుడే, బాపట్ల

వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ఇక సులువు

వినుకొండ, న్యూస్‌టుడే: వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు అయ్యే ఖర్చును కూటమి ప్రభుత్వం భారీగా తగ్గించింది. రిజిస్ట్రేషన్ విలువ రూ.10 లక్షలలోపు ఉంటే రూ.100.. అంతకు మించితే రూ.1000 స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది. వీలునామా రాయకుండా చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ఆస్తిని వారసులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా చట్టబద్ధంగా హక్కులు పొందగలుగుతారు.

ఎలా అంటే.. ఇటీవల దాకా వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించాలంటే మార్కెట్ విలువ ప్రకారం 1 శాతం స్టాంప్‌డ్యూటీ, రూ.మ్యూ రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.600 సేవారుసుము చెల్లించాలి. ఉదాహరణకు ఇద్దరు అన్నదమ్ములు వారసత్వంగా సంక్రమించిన రూ.10 లక్షల విలువైన భూమిని తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించాలంటే అందులో ఒకరి భాగానికి ఒక శాతం వంతున రూ.5 వేల స్టాంప్ డ్యూటీ చెల్లించాలి. దానితో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు, సేవా రుసుము కలిపి మొత్తం రూ.6600 కట్టాలి. భాగాలు పంపిణీలో ఒకరికి ఆస్తి విలువ ఎక్కువ ఉంటే పెరిగిన దానికి అదనంగా 3 శాతం చెల్లించాలి. ● తాజా జీవో ప్రకారం ఆస్తి హెచ్చుతగ్గులతో సంబంధం లేకుండా రెండు స్లాబ్‌లు పెట్టారు. రూ.పది లక్షలలోపు ఉంటే స్టాంప్ డ్యూటీ ఒక్కొక్కరు రూ.100 వంతున, రిజిస్ట్రేషన్ ఫీజు, సేవారుసుము కలిపి మొత్తం రూ.1800 చెల్లిస్తే సరిపోతుంది. గతానికి ఇప్పటికీ రూ.4800 ఖర్చు తగ్గుతుంది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక యజమాని పేరు రికార్డుల్లో (మ్యుటేషన్) నమోదు అవుతుంది.

ఇవి కావాలి.. ఆస్తి పేరున్న యజమాని మరణ ధ్రువపత్రం, వారసుల ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకురావాలి. వెబ్‌ల్యాండ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ఆటోమ్యుటేషన్ జరుగుతుంది. ఇవి వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుంది. వీలునామా లేని ఆస్తులను వారసులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రయోజనం కలుగుతుందని జిల్లా స్టాంప్స్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్‌కుమార్ తెలిపారు.

అదనపు ఇసుక రేవులకు అనుమతి

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజల అవసరాల కోసం అదనపు ఇసుక రేవులకు అనుమతి మంజూరు చేసినట్లు కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో మంగళవారం నిర్వహించిన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణానది తీరంలో కొత్తగా రెండు రేవుల్లో ఇసుక తవ్వకాలు చేపడుతున్నట్లు తెలిపారు. కొల్లూరు మండలం చిలుమూరు రేవులో 73,050, గాజుల్లంక ఉత్తర ప్రాంతంలో 72 వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందని వివరించారు. ఆయా ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలకు చర్యలు తీసుకోవాలని గనులశాఖ అధికారులను ఆదేశించారు. భట్టిప్రోలు మండలం ఓలేరు రేవు నుంచి ఇసుక సరఫరాకు అడ్డంకులు తొలగినట్లు తెలిపారు. రేవులో 68,774 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. డీఆర్వో గంగాధర్‌గౌడ్, గనుల శాఖ ఏడీ రామచంద్ర, డీటీవో పరంధామరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, ఆర్డీవోలు చంద్రశేఖర్, రామలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

పింఛనుదారులపై సైబర్ వల

నరసరావుపేట, న్యూస్‌టుడే

వైద్య ఆరోగ్యశాఖలో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన నరసరావుపేటకు చెందిన ఉద్యోగికి పెన్షన్ కార్యాలయం పేరిట ఫోన్ కాల్ వచ్చింది. మీ లైఫ్ సర్టిఫికెట్ అప్‌డేట్ చేయాలని.. లేకుంటే మరుసటి నెల పింఛను ఆగిపోతుందని చెప్పడంతో ఆయన నమ్మేశారు. ప్రాథమిక వివరాలతో పాటు బ్యాంకు ఖాతా, పిన్ నంబరు, ఓటీపీ చెప్పడంతో రూ.51 లక్షలు ఖాతా నుంచి క్షణాల్లో మాయమయ్యాయి.

సైబర్ నేరగాళ్లు పింఛనుదారులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. కొందరు బ్యాంకులు.. ఖజానా, పీఎఫ్ కార్యాలయాల నుంచి ఫోన్లు చేస్తున్నామంటూ వారిని ఏమార్చి ఖాతాల్లోని నగదును ఊడ్చేస్తున్నారు. 30, 40 ఏళ్లపాటు ఉద్యోగం చేసి దాచుకున్న నగదు, ఉద్యోగ విరమణ ప్రయోజనాల్ని వారి చిన్నపాటి నిర్లక్ష్యంతో సైబర్ నేరగాళ్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారు. జీవిత చరమాంకంలో ఆర్థిక మోసాల బారినపడి విలవిలలాడే పింఛనుదారుల సంఖ్య జిల్లాలో రోజురోజుకు పెరుగుతోంది. జిల్లావ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు 11 వేల మంది ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరో 5 వేల వరకు ఉన్నారు. బుధవారం నిర్వహించే జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో సైబర్ మోసాలపై చర్చ జరగాల్సిన అవసరముంది.

ఈ జాగ్రత్తలు మరువొద్దు

● తెలియని వ్యక్తులకు ఏటీఎం పిన్ నంబరు, బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలు చెప్పకూడదు. ● డిజిటల్ అరెస్టు, మీ కుటుంబ సభ్యులు డ్రగ్స్ తరలిస్తూ పట్టుబడ్డారని, మీ ఇంటికి వచ్చిన పార్శిల్‌లో డ్రగ్స్ ఉన్నాయని భయపెడితే నమ్మవద్దు.. భయపడవద్దు. ● ఫోన్లలో విసిరే వలపు వలపై ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ● జీవన ప్రమాణ ధ్రువపత్రం ఇస్తామంటూ అపరిచితులు ఫోన్ చేస్తే స్పందించవద్దు. మోసపోతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ● సైబర్ మోసం బారినపడితే 1930కి సమాచారం అందించి వెంటనే బ్యాంకు ఖాతాను సీజ్ చేయించాలి.

తెదేపా అధ్యక్షుడిగా సలగల కొనసాగింపు!

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, బాపట్ల: తెదేపా బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడిగా సలగల రాజశేఖరబాబు మరోసారి ఎంపికయ్యే అవకాశం కనిపిస్తోంది. ఆయన్ను కొనసాగించేందుకు పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్ నుంచి ఆయన అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ పార్టీ అధ్యక్ష పదవికి సలగలతో పాటు రేపల్లెకు చెందిన గూడపాటి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య, చీరాలకు చెందిన మరో నాయకుడు పోటీపడ్డారు. మంత్రుల కమిటీ బాపట్ల వచ్చి పదవి ఆశిస్తున్న నేతలతో సమావేశమై, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల అభిప్రాయాలు సేకరించారు. నూతన అధ్యక్షుడి ఎంపికపై తెదేపా అధినేత, సీఎం చంద్రబాబుకు నివేదిక అందజేశారు. తొలుత రేపల్లె నేతకు పదవి వరిస్తుందని ప్రచారం జరిగింది. పలు సమీకరణాల్లో భాగంగా రాజశేఖరబాబు వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో రెండోసారీ ఆయననే అధ్యక్షుడిగా ఎంపిక చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రధాన కార్యదర్శిగా నక్కల రాఘవ పేరు పరిశీలనలో ఉంది.

రైతేరాజు
సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!
మిరపలో యాజమాన్య పద్ధతులు 6లో

విద్యుత్తు ఆదా.. రేపటికి ధీమా

న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం), ఉల్లిపాలెం (నగరం)

విద్యుత్తు గృహోపకరణాలు లేని ఇల్లంటూ లేదు. కొందరు అవసరం మేరకు వీటిని వినియోగిస్తుంటే.. మరికొందరు అవసరమున్నా, లేకున్నా నిరంతరాయంగా వాడుతున్నారు. ఇలా చేయడం ద్వారా త్వరగా పాడవడంతో పాటు విద్యుత్తు వినియోగం అధికమవుతోంది. అవసరం లేనప్పుడు ఆఫ్ చేస్తే ఆదాచేసిన వారమవుతాం. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలనే ధ్యేయంతో ఈ నెల 20 వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు.

అవగాహన ర్యాలీలు, పోటీలు.. 'వినియోగదారులంతా సామాజిక బాధ్యతగా విద్యుత్తు వృథాను అరికట్టేందుకు నడుం బిగించాలి. అవసరం లేకుండా గృహోపకరణాలు వినియోగించకూడదు. గృహోపకరణాలు కొనుగోలు సమయంలో 5 స్టార్ రేటింగ్ ఉన్న వాటినే ఎంచుకోవాలి. అవి తక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. ప్రతిఒక్కరూ సౌర విద్యుత్తు వైపు దృష్టిసారించాలి. ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీలు, వ్యాసరచన, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తాం' అని పీవీపాలెం ఏఈ హసీన్‌ఖాన్ తెలిపారు.

ఇలా చేద్దాం పొదుపు

● అవసరం లేకుండా బల్బులు, టీవీలు, ఫ్యాన్లు వాడకూడదు. ఫోన్ ఛార్జర్, టీవీ ప్లగ్‌లను ఉపయోగంలో లేనప్పుడు తీసేయాలి. ● పగటిపూట బల్బులు వినియోగించకుండా సూర్యకాంతి లోపలకు వచ్చేలా చూసుకోవాలి. ● విద్యుత్తు పరికరాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించుకోవాలి. ● ఎల్ఈడీ, సీఎఫ్ఎల్ బల్బులతో విద్యుత్తు ఆదా అవుతుంది. ● అధిక వినియోగాన్ని అరికట్టేందుకు సౌర విద్యుత్తు ఉపయోగపడుతుంది. ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తోంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం

బాపట్ల, న్యూస్‌టుడే: ఏవీవీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని డీఈవో శ్రీనివాస్ అన్నారు. పాఠశాలను డీఈవో మంగళవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. హెచ్‌ఎం సత్యవతి, ఉపాధ్యాయులతో ఆయన సమావేశమై పది విద్యార్థుల పురోగతిపై చర్చించారు. ముగ్గురు విద్యార్థులు అస్వస్థతకు గురి కావటానికి గల కారణాలు ఆరా తీశారు. డీఈవో మాట్లాడుతూ చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నూరురోజుల కార్యాచరణ ప్రణాళికలను కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. ఎంఈవో నిరంజన్ పాల్గొన్నారు.

21న గణిత ఎక్స్‌పో.. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా బాపట్ల భాష్యం ఉన్నత పాఠశాలలో ఈ నెల 21న నిర్వహిస్తున్న ఎక్స్‌పో-25 ఆహ్వాన కరపత్రాలను డీఈవో శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు. ఎక్స్‌పోలో విద్యార్థుల సృజనాత్మకతకు ప్రతీకగా నిలిచే 150 గణిత ప్రాజెక్టులు ప్రదర్శించనున్నారని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఈవో శ్రీనివాస్

వివాహమా.. సిబిల్ స్కోరెంత!

ఆర్థిక క్రమశిక్షణపై ఆరా తీస్తున్న తల్లిదండ్రులు

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

రేపల్లెకు చెందిన ఓ యువకుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ నెలకు రూ.లక్షకు పైగా సంపాదిస్తున్నారు. పెళ్లిచూపులకు వచ్చిన అమ్మాయి తల్లిదండ్రులు యువకుని సిబిల్ స్కోర్ తెలుసుకుని సంబంధం వద్దని వెళ్లిపోయారు.

గతంలో ఆడపిల్లలకు వివాహం చేయాలంటే అబ్బాయికి ఇల్లు, మంచి ఉద్యోగం ఉంటే చాలు అనుకునేవారు. పిల్లను బాగా చూసుకుంటాడని సంబంధం కుదుర్చుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది. కొందరు తల్లిదండ్రులు సదరు యువకుల గురించి ఆరా తీస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ గురించి తెలుసుకుంటున్నారు. అందుకు సిబిల్ స్కోర్‌ను పరిశీలిస్తున్నారు. అది ఏ మాత్రం బాగో లేకున్నా, చెక్‌బౌన్స్ కేసులున్నా, క్రెడిట్ కార్డు ఓవర్ డ్యూస్, సెటిల్‌మెంట్స్ ఉన్నా మాకొద్దు మీ సంబంధం అని చెప్పేస్తున్నారు. కుమార్తెను ఇచ్చి పెళ్లి చేసేందుకు కొందరు తల్లిదండ్రులు యువకుల వ్యక్తిత్వం, సంపాదన, కుటుంబ నేపథ్యంతోపాటు ఆర్థిక క్రమశిక్షణ గురించి తెలుసుకుంటున్నారు.

యువకులూ జాగ్రత్త..

సిబిల్ స్కోర్‌తో ఒక వ్యక్తి ఆర్థిక స్థితిగతులు తెలుసుకునే అవకాశం ఉంది. అతను ఏయే బ్యాంకుల్లో ఎంతెంత మొత్తం రుణాల రూపంలో తీసుకున్నాడు. అవి ఏ రకం వాయిదాలు, సమయానికి చెల్లిస్తున్నాడా లేదా ఏమైనా ఓవర్ డ్యూస్ ఉన్నాయో తెలుసుకోవచ్చు. ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నా ఇట్టే తెలిసిపోతుంది. 750 పాయింట్ల కంటే ఎక్కువగా ఉంటే సిబిల్ స్కోర్ బాగున్నట్లు. అంతకన్నా తక్కువ ఉంటే ఆర్థిక క్రమశిక్షణ అంతగా లేనట్లే. ఈ నేపథ్యంలో పెళ్లికాని ప్రసాదులు సిబిల్ స్కోరుపై జాగ్రత్త వహిస్తే మేలు. లేకుంటే పెళ్లి తంతు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది.

సచివాలయ సిబ్బందికి హాజరు తప్పనిసరి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం నూతన హాజరు విధానాన్ని ఈ నెల 15 నుంచి అమలులోకి తెచ్చింది. నిర్ణీత సమయంలో ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరిగా వేసేలా చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో ఉండే మధ్యాహ్నం హాజరు విధానాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేసి కేవలం ఉదయం, సాయంత్రం విధానం అమలు చేసింది. కొందరు సిబ్బంది ఆన్‌డ్యూటీ పేరిట ఎక్కడి నుంచైనా హాజరు వేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ అవకాశంతో చాలామంది కార్యాలయాలకు రాకుండానే హాజరు వేయడం, ఓ పూట వేసి మరో పూట వేయకుండా ఇష్టానుసారం వ్యవహరించారు. దీన్ని అరికట్టేందుకు ప్రస్తుతం నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఉదయం 9.30 నుంచి 10.30 గంటల మధ్య, సాయంత్రం 5 గంటల తర్వాత రెండుపూటలా ముఖగుర్తింపు హాజరు వేయాలి. పారిశుద్ధ్య కార్యదర్శులు ఉదయం 5 నుంచి 7 గంటల మధ్య హాజరు వేయాలి. ఇంటికి వెళ్లే సమయం అందరికీ ఒకేలా నిర్ణయించారు.

జిల్లాలో సచివాలయాలు: 477
పని చేస్తున్న సిబ్బంది: 4284

మినహాయింపులు లేవు.. 'ఉద్యోగులు రెండు పూటలా నిర్ణీత వేళల్లో హాజరు వేయాల్సిందే. హాజరు విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవు' అని రేపల్లె డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి పద్మ తెలిపారు.

కౌలు రైతులకు శుభవార్త

ఇక పీఏసీఎస్‌ల నుంచి పంట రుణాలు

బాపట్ల, న్యూస్‌టుడే

వ్యవసాయం కలిసిరావట్లేదని సొంత భూములు కలిగిన చాలామంది రైతులు కాడి కిందకు పడేస్తుంటే.. కౌలుదారులు పంటల సాగుకు ముందుకొస్తున్నారు. ఇప్పటివరకు సహకార సంఘాల ద్వారా కౌలుదారులకు రుణాలిచ్చే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం వారిపై కనికరం చూపించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ద్వారా కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలివ్వాలని తాజాగా మార్గదర్శకాలుచేసింది. ఇప్పటివరకు కౌలుదారులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) పైసా రుణాలు ఇవ్వలేదు. ఇక నుంచి ఇవ్వాలని ఆదేశాలు రావడంతో డీసీసీబీ సీఈవోతో సహకార శాఖాధికారులు రుణాల మంజూరుకు కసరత్తు చేస్తున్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు :	112
జిల్లాలో కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) :	10
సంఘాల ద్వారా ఏటా ఇచ్చే రుణాలు :	రూ.456 కోట్లు
జిల్లాలో కౌలు రైతులు :	సుమారు 1.08 లక్షల మంది
ఈ ఏడాది సీసీఆర్ కార్డులు పొందింది :	77,816 మంది

నిబంధనలు ఇలా.. అధికారులు జారీ చేసిన కౌలు పత్రం (సీసీఆర్సీ) కలిగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలో నివాసం ఉండాలి.
✦ సహకార సంఘంలో సభ్యత్వం ఉండాలి. సొంతిల్లు ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
✦ కౌలు పత్రంలో సాగుచేసే భూమి ఎకరాకు తక్కువగా ఉండకూడదు.
✦ లక్ష రూపాయల వరకు రుణంగా ఇస్తారు. రుణం పొందిన రోజు నుంచి ఏడాదిలోపు అసలు, వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.
✦ వ్యక్తిగతంగా లేదా కౌలు రైతులు రైతు సంఘంగా ఏర్పాటైనా రుణాలు ఇస్తారు.
✦ డీకేటీ, అసైన్డ్ భూములు సాగు చేస్తూ.. కౌలు పత్రం ఉన్నవారు అనర్హులు.

ఇప్పటివరకు డీసీసీబీల్లో భూమి, స్థలం, ఆస్తి మార్టిగేజ్‌తోనే రుణాలు పంపిణీ చేస్తున్నారు. కౌలుదారులకు రుణాలు ఎలా ఇవ్వాలనే అంశంపై మంతనాలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఏసీఎస్‌ల ద్వారా కౌలు రైతులకు పంట రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్ తెలిపారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our CHIRALA BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT X	50	20,000	10,00,000
FT V	40	1,00,000	40,00,000
FT B	40	5,000	2,00,000

Please Contact Branch Manager Mr.G.SARABAIAH, for futher details.
Mobile Nos. 80087-62666, 70360-14501, Landline: 08594-237707, 230509.

(c) eenadu

శుద్ధి చేయని నీరే సరఫరా

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజరు పంచాయతీలో చెరువుల నిర్వహణ అధ్వానంగా తయారైంది. మూడు దశాబ్దాలుగా గ్రామ ప్రజలకు మురుగునీళ్లే పుణ్య తీర్థంలా సరఫరా చేస్తున్నారు. పర్చూరు నియోజకవర్గంలో విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మార్టూరు తరువాత ఇంకొల్లు నిలుస్తోంది. ఇక్కడల గెలిచిన శాసన సభ్యులు ఇద్దరు మంత్రి పదవులు చేపట్టినా తాగునీటి వనరుల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ఇంకొల్లుకు ప్రధానంగా 24 ఎకరాల విస్తీర్ణంలోని నాగుల చెరువు ద్వారా గ్రామంలో మూడొంతుల జనాభాకు తాగునీరు అందాల్సి ఉంది. రోజుమార్చి రోజు నీరు విడుదల చేస్తున్నా సరఫరా అవుతున్న నీరు ఎందుకూ పనికి రావడంలేదు. మూడు దశాబ్దాలుగా శుద్ధిచేయని నీళ్లే గృహాలకు సరఫరా అవుతున్నాయి. ఇటీవల చెరువులో వేల కొద్దీ చేపలు మృతిచెంది, చెరువు పరిసరాలు నీచువాసనతో నిండిపోవడంతో నీటిని బయటకు వెళ్లగొట్టి చెరువును ఎండగట్టారు.

★ చెరువు అభివృద్ధికి రూ.70 లక్షలు ఖర్చు చేశామని అధికారులు గొప్పలు చెబుతున్నా గృహాల్లోని మురుగు నేటికీ చెరువులోకే చేరుతోంది. గత ఏడాది రూ.12లక్షలతో చెరువుకు పడమర వైపు కాలువ నిర్మించారు. ఈ సంవత్సరం రూ.35లక్షలతో ఉత్తరం వైపు కాలువ నిర్మించారు. కొలను చుట్టూ వాకింగ్ ట్రాక్ కోసం మరో రూ.22లక్షలు ఖర్చు చూపుతున్నారు. ఇవికాక గతంలో ఏటా చెరువును సాగరు నీటితో నింపేందుకు రూ.లక్షలు ఖర్చు చేశారు. ఇంత చేస్తున్నా పర్చూరు రహదారి పక్కన గృహాల్లో మురుగు నీరు నేటికీ చెరువులోకే ప్రవహిస్తోంది.

గృహాల నుంచి చెరువుకు చేరే మురుగు

జల్‌జీవన్ మిషన్ పనులు చేపడుతున్నాం

చెరువు అభివృద్ధికి జల్‌జీవన్ మిషన్ ద్వారా నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం. చెరువు పూడిక తీత, ఫిల్టర్లకు మరమ్మతులు చేపట్టి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందజేస్తాం. - జ్యోతి, గ్రామీణ నీటిసరఫరా అధికారిణి, ఇంకొల్లు

'జగన్‌కు రుషికొండపై ఉన్న శ్రద్ధ వైద్య కళాశాలల నిర్మాణంపై లేదు'

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌కు తన పాలనలో రుషికొండపై ఉన్న శ్రద్ధ వైద్యకళాశాలల నిర్మాణంపై లేదని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి సంతకాల సేకరణ పేరుతో వైకాపా నేతలు రోడ్లపై తిరగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లలో ఒక్కవైద్య కళాశాల కూడా పూర్తి చేయలేదన్నారు. రూ.500 కోట్లతో రుషికొండపై ప్యాలెస్ కట్టుకున్న జగన్ కనీసం పులివెందులలో కూడా మెడికల్ కాలేజీ నిర్మించలేదని విమర్శించారు. రెండేళ్లలో మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేయిస్తుందన్నారు. అలాగే నిపుణులైన వైద్యులను నియమిస్తుందని తెలిపారు. ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థి వైద్య విద్యాభ్యాసం చేసేందుకు సీట్ల సంఖ్య ప్రభుత్వం పెంచిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ప్రగతి పథంలో దూసుకెళ్తోందన్నారు. రానున్న రోజుల్లో విశాఖపట్నం ఐటీ హబ్‌గా మారుతుందని చెప్పారు. తప్పుడు ప్రచారాలతో వైకాపా 2019లో అధికారంలోకి వచ్చి అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా అరాచకాలను గుర్తించిన ప్రజలు 2024 ఎన్నికల్లో అథోపాతాళానికి తొక్కారన్నారు. కేంద్రం హర్షించేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

భవిత కేంద్రాలు సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న జోత్స్న

యద్దనపూడి: యద్దనపూడిలోని భవిత కేంద్రాన్ని మంగళవారం సహిత విద్య జిల్లా సమన్వయకర్త ఎం.జోత్స్న సందర్శించారు. కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సదుపాయాలను ఆమె పరిశీలించారు. హెచ్‌ఎం ఎం.శ్యామ్ ప్రసాద్, ఐఈఆర్‌పీలు బి.చంద్రశేఖర్, కె.సురేఖ, ఫిజియోథెరపిస్ట్ గీతిక ఉన్నారు.

విద్యుత్తు పొదుపుతో భవిష్యత్తు వెలుగు

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తును పొదుపుగా వాడి భవిష్యత్తు తరాలకు వెలుగులు అందించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించిన ప్రదర్శనను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్తు వృథా అరికట్టాలన్నారు. సౌర విద్యుత్తు వినియోగంపై ప్రజలను చైతన్యం చేయాలని పేర్కొన్నారు. ఎస్ఈ ఆంజనేయులు, ఈఈలు భాస్కరరావు, మల్లికార్జునరావు, హుస్సేన్ ఖాన్, ఏవో శ్రీనివాసరెడ్డి, డీఈ శ్రీనివాసరావు, ఏఈలు పాల్గొన్నారు.

జెండా ఊపి ప్రదర్శన ప్రారంభిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

91.9FM Vijayawada
ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

చుక్కల మందు వేయించాలి

పోలియో రహిత సమాజమే ధ్యేయంగా నూరుశాతం చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేయించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమ నిర్వహణపై కలెక్టరేట్లో వైద్యా ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 21న పల్స్‌పోలియో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైరిస్క్, వలస ప్రాంతాల్లోని 2556 మంది పిల్లలకు పోలియో నివారణ చుక్కలు వేయాలన్నారు. సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఐవో రత్నమన్మోహన్, డీసీహెచ్ఎస్ పద్మావతి, డీఎల్ఏటీవో సోమ్లానాయక్ పాల్గొన్నారు.

టెనెక్ట్ ప్లస్ ఇంజెక్షన్ వినియోగించాలి

ఈపూరు, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో టెనెక్ట్ ప్లస్ (స్టెమీ) ఇంజెక్షన్లు ఉచితంగా ఇస్తున్నారని, అవసరమైనవారు సద్వినియోగించుకోవాలని వైద్య విధాన పరిషత్తు జిల్లా సమన్వయకర్త ఎం.ప్రసూన తెలిపారు. ఈపూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. వైద్యసిబ్బంది, వైద్యులు సకాలంలో ఎఫ్ఆర్ఎస్ చేసుకోవాలని, సెలవు పెడితే వెంటనే ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు.

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డీసీహెచ్ఎస్ ప్రసూన

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

❖ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

రబీ మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు

గురజాల గ్రామీణం: రబీలో మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఏడీఏ శ్రీ కృష్ణదేవరాయలు సూచిస్తున్నారు. ✦ మొక్కజొన్న పంట 30 రోజుల దశలో పేనుబంక ఆశిస్తుంది. ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు డైమిథోయేట్ మందు రెండు మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ✦ నల్లులు ఆశించకుండా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ ఆశిస్తే నివారణకు డైకోఫాల్ 5.0 మి.లీ.మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ తెల్లదోమ నివారణకు వేపనూనె మిల్లీలీటరు 5 గ్రాముల సబ్బు పొడిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ కాండం తొలుచు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గులాబీ రంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బొఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి మూడు కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

రైతేరాజు

తెగుళ్ల నివారణలో రారాజు.. అగ్ని అస్త్రం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: తెగుళ్ల నివారణలో అగ్ని అస్త్రం మంచి ఫలితాలనిస్తుందని వంకాయలపాడు ప్రకృతి వ్యవసాయ ఔషధాల తయారీ కేంద్రం ప్రతినిధి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. మనకు అందుబాటులో ఉండే పదార్థాలు, పత్రాలతో దీన్ని మూడు రోజుల్లో తయారు చేసుకోవచ్చని చెప్పారు. 20 లీటర్ల దేశీయ ఆవు మూత్రం, 500 గ్రాముల ఎండు మిరపకాయలు, కిలో దంచిన వెల్లుల్లి ఆకులు, కిలో దంచిన వెల్లుల్లి మిశ్రమంతో అగ్ని అస్త్రం తయారవుతుంది.

అగ్ని అస్త్రానికి వినియోగించే...

తయారీ ఇలా: పెద్ద పాత్రలో ఆవు మూత్రం, దంచిన వెల్లుల్లి, జిల్లేడు పత్రాలు, మిరపకాయలను ఐదారు పొంగులు వచ్చే వరకు మరగ కాచి చల్లార్చాలి. ఈ మిశ్రమాన్ని 48 గంటలపాటు పులియబెట్టి అనంతరం పలుచని వస్త్రం సాయంతో వడపోసుకోవాలి.

వాడకం: ఆకు ముడత, కాండం, కాయ తొలిచే పురుగు, రసం పీల్చే పురుగు నివారణ కోసం ఎకరాకు 100 లీటర్ల నీటిలో రెండు లీటర్ల ద్రావణాన్ని కలిపి సాయంత్రం వేళల్లో పైరు పూర్తిగా తడిచేలా వారంలో రెండు దఫాలు చల్లుకోవాలని వెంకటస్వామి తెలిపారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు

పర్చూరు, న్యూస్‌టుడే: మిరప పంటలో ప్రస్తుతం రసం పీల్చే పురుగులు, నల్లతామర పురుగుల ఉధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంది. సరైన యాజమాన్య పద్ధతులు రైతులు పాటించాలి. మొక్కలు పెరుగుదల, కాయల నిండతనం కోసం సరైన సమయంలో ఎరువులు వేయాలి. రసం పీల్చే తామర పురుగులు, తెల్లదోమలను అరికట్టకపోతే తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని సమర్థంగా అరికట్టాలని పర్చూరు ఉద్యాన శాఖ అధికారి డి. రవిప్రకాష్‌బాబు తెలిపారు.

రసం పీల్చే పురుగుల నివారణకు

● స్పైనోసాడ్ - 0.25మి.లీ/లీటరు నీటికి (75మి.లీ/ఎకరానికి) కలిపి పిచికారీ చేయాలి. ● ఎసిటామి ప్రైడ్ - 02 గ్రా/లీటరు నీటికి(60గ్రా/ఎకరానికి).. ● డై పెంటియూరాన్- 1.25గ్రా/లీటరు నీటికి(125గ్రా/ఎకరానికి).. ● థయోమిథాక్సామ్ 05.గ్రా/లీటరు నీటికి(50గ్రా/ఎకరానికి).. ● ఫిప్రోనిల్ - 2మి.లీ/లీటరు నీటికి(200మి.లీ/ఎకరానికి).. పురుగు ఉధృతి ఉన్నపుడు పై మందులను మార్చి మార్చి వాడాలి. ఒకసారి పిచికారీ చేసిన మందులను మళ్లీ వాడకూడదు.

నల్ల తామర..

❖ ప్రస్తుతం మిరప పూతలో 1-2 వరకు ఈ పురుగును గుర్తించారు. తొలిదశలోనే అరికట్టకపోతే ఆకు అడుగు భాగం ఇటుక రంగులోకి మారి కొత్తగా వచ్చే ఆకు కొనలు మాడిపోవడంతో పాటు పూత రాలిపోతుంది. ❖ రైతులు సామూహికంగా నీలిరంగు అట్టలను ఎకరానికి 40-50 వరకు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా తల్లి పురుగుల ఉధృతిని తగ్గించుకోవచ్చు. ❖ వేప కషాయం గాని, వేపనూనె(10వేల పీపీఎం) 1 మిల్లీ లీటరు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ వేప నూనెను ఇతర మందులతో కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

అరటి సేద్యానికి ప్రభుత్వ రాయితీ

సంతమాగులూరు, న్యూస్‌టుడే: అరటి సాగుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది. ఉద్యాన విస్తరణ పథకం ద్వారా ఒక హెక్టారు సాగుపై రూ.42 వేల వంతున రాయితీ ఇస్తోంది. టిష్యూ కల్చర్ అరటి గెలలు ఏర్పడే సమయంలో ప్రాప్ కవర్ పథకం కింద హెక్టారుకు అయ్యే రూ. 50 వేల ఖర్చులో రూ.25 వేలు రాయితీని అదనంగా అందించనుంది. సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి, చవిటిపాలెం, మక్కెనవారిపాలెం, కొమ్మాలపాడు తదితర గ్రామాల్లో ఈ ఏడాది 176 ఎకరాలకు పైగా రైతులు అరటి సాగు చేపట్టారు.

తంగేడుమల్లిలో అరటి రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

❖ ఈ ఏడాది తంగేడుమల్లి ప్రాంతంలో ఉద్యాన విస్తరణ పథకం ద్వారా 90 ఎకరాలకు ప్రభుత్వం రూ.42 వేల వంతున రాయితీ ఇచ్చినట్లు ఉద్యాన అధికారి హనుమత్‌నాయక్ తెలిపారు. ఈ ప్రాంతంలో సాగు చేసే జీ9 రకం వంగడం ఎకరాకు 50 నుంచి 55 టన్నుల అరటికాయల దిగుబడి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కర్షకులు అరటి సాగు విస్తీర్ణం పెంచుకోవాలని సూచించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం ల్యాబులలో/ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

K.L.యూనివర్సిటీ దగ్గర SP's శ్రీనిధి, 201, వెస్ట్‌ఫేస్, 1000sft, 2BHK, కార్‌పార్కింగ్ 32 లక్షలకే అమ్మకం. 7729972411, 9963199595.

HOUSE FOR SALE

GENERAL

201 చ.గ.లలో గల రెండు ఇళ్లు అమ్మబడును. ఉండవల్లి కాలనీ, విజయవాడ. NRIs, బ్యాంక్ లోన్ వెళ్లవారు సంప్రదించండి: 8919386329. No mediators.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORR మరియు APCRDA ప్లాట్లు అమ్మకం. [illegible] 77230 75959, 99591 27008.

JOBS

Wanted Lady Gynaecologist MS (OBGY) or DGO Padmavathi Hospital, Challapalli (Contact 8am to 4Pm). ✆ 98850 51179.

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

HYD యూనిట్ హాస్పిటల్స్ ఏజెంట్లకు అవకాశం. [illegible] ✆ 81215 41212.

గుంటూరు, ఆటోనగర్, HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంప్ బాయ్స్/ గర్ల్స్ కావలెను. PT/FT. 77996 89889, 80745 46302.

అజయ్ టెక్స్‌టైల్స్ [illegible] 10K-11k. 85558 93938.

గుంటూరు మార్కెట్ [illegible] SENIOR CONSTRUCTION SITE INCHARGES [illegible] CIVIL Diploma మరియు CIVIL Engineering. [illegible] ఫోన్ నెంబర్: 8978480429.

ది 'సెంట్రల్' పబ్లిక్ స్కూల్ [illegible] ✆: 08632233291.

తెనాలి దగ్గర [illegible] ✆ 92980 11777, 80961 61777.

అమెరికా(USA) [illegible] 93462 68118, 95814 25282.

పెయింట్ పాలిష్ [illegible] GNT. ✆ 98484 84488.

గమనిక [illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం. పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

నిష్పక్షపాతంగా పనిచేయాలి: ఎస్పీ

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో కొత్తగా 191 మంది పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. పోలీసు కవాతు మైదానంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ నియామక పత్రాలు అందుకోనున్న కానిస్టేబుళ్లతో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకోనుండటం అభినందనీయమన్నారు. శిక్షణ సమర్థంగా పూర్తి చేసుకుని విధుల్లో చేరి నిష్పక్షపాతంగా పని చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పోలీసు కవాతు మైదానం నుంచి 11 ఆర్టీసీ బస్సుల్లో కొత్త కానిస్టేబుళ్లు, కుటుంబ సభ్యులను మంగళగిరికి తరలించారు. డీఎస్పీ విజయసారథి, ఎస్‌బీ సీఐ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉమామహేశ్వర్

జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

కావూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: చిలకలూరిపేట మండలం కావూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా షూటింగ్ బాల్ సీనియర్స్ విభాగంలో బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఏపీ షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేబ్రోలు మహేష్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 130 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో 12 మంది బాలురు, 12 మంది బాలికలను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టుతో షేక్ అమీర్‌హుస్సేన్ తదితరులు

బాలుడి ఆత్మహత్యపై కేసు

మార్టూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలో తొమ్మిదో తరగతి అభ్యసిస్తున్న 14 ఏళ్ల బాలుడు ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. స్థానిక టీచర్ కాలనీకి చెందిన బదరీనాథ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై బాషా మంగళవారం తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. శవపరీక్షల అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు వివరించారు.

క్రైం కార్నర్

భార్యతో విభేదాల కారణంగా..

విజయవాడ: భార్యతో విభేదాల కారణంగా మనస్తాపానికి గురైన పెనుమూడి అనిల్‌కుమార్(30) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం రాత్రి జరిగింది. బాపట్లకు చెందిన అనిల్ కుమార్ న్యూఆర్ఆర్‌పేటకు చెందిన యువతిని వివాహం చేసుకున్నారు. వీరికి 2 నెలల బాబు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో భార్యను సోమవారం రాత్రి పుట్టింటికి పంపి న్యూఆర్ఆర్‌పేటలోని తన ఇంట్లో ఉరేసుకున్నాడు. మంగళవారం ఉదయం ఇతనిని చూసిన తల్లి నాంచారమ్మ అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి బలవన్మరణం

బల్లికురవ, న్యూస్‌టుడే: గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని వైదనలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వేణుగోపాల్‌రెడ్డి మద్యానికి బానిసై, బాధ్యతారహితంగా తిరుగుతుండటంతో కుటుంబ సభ్యులు మందలించారు. మనస్తాపానికి గురై అతడు సోమవారం గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

గాయపడ్డ క్షతగాత్రుడి మృతి

సంతమాగులూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుడు మంగళవారం మృతిచెందినట్లు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య తెలిపారు. రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన టి.సాల్మన్ (36), అతని స్నేహితుడు ఎంఎస్.రెడ్డితో కలిసి సోమవారం సాయంత్రం కూలీ పనులు ముగించుకుని మార్కెటింగ్ యార్డు సమీపంలో నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై ద్విచక్ర వాహనంపై అడ్డరోడ్డు వైపు వస్తుండగా వెనుక నుంచి లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు.

వైదనలో వ్యక్తిపై దాడి

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని వైదన పంచాయితీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగబోయిన నాగరాజుపై అదే గ్రామానికి చెందినవారు దాడి చేసి గాయపరిచినట్లు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. గాయపడిన నాగరాజును వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వాజ్‌పేయీ జీవితచరిత్ర అందరూ తెలుసుకోవాలి

బాపట్ల, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ జీవిత చరిత్ర అందరూ తెలుసుకోవాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్ర మంగళవారం బాపట్ల చేరుకున్న సందర్భంగా మహాత్మాజీపురం సమీపంలో ఎన్‌హెచ్ 216ఏ బైపాస్ కూడలిలో మంగళవారం నిర్వహించిన వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ సభలో అనగాని మాట్లాడారు. మోదీ సహకారంతో పవన్ కల్యాణ్, చంద్రబాబు సారథ్యంలో ఏపీలో వేగంగా జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఒక్క ఛాన్స్ అడిగిన వైకాపా అధినేత జగన్‌కు అధికారం కట్టబెడితే రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి పోయిందన్నారు. అటువంటి వారు మళ్లీ అధికారంలోకి వస్తే జరిగే ప్రమాదాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రధానిగా అటల్ దేశానికి ఎనలేని సేవలు అందించారన్నారు. స్వర్ణ చతుర్భుజి పథకం కింద జాతీయ రహదారులు పెద్ద ఎత్తున నిర్మించి రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానత పెంచారన్నారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్రమోదీ అదేస్ఫూర్తితో వందే భారత్, బుల్లెట్ రైళ్లను తెస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో కూటమి నేతలంతా కలిసి రాష్ట్ర ప్రగతి కోసం పని చేస్తామన్నారు. ఎమ్మెల్యేలు నక్కా ఆనంద్‌బాబు, వేగేశన నరేంద్రవర్మ, కొండయ్య, ఎమ్మెల్సీ పోతుల సునీత, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, తదితరులున్నారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

రహదారి భద్రత అందరి బాధ్యత

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రమాదాలను నివారించాలంటే రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. మద్దిపాడు మండలంలో నిత్యం రద్దీగా ఉండే పారిశ్రామిక కూడలిలో వాహన చోదకులకు రహదారి భద్రతా నియమాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకపోవడమేనని చెప్పారు. కార్లలో అయితే సీటు బెల్ట్, ద్విచక్ర వాహనచోదకులైతే శిరస్త్రాణం తప్పక ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. పారిశ్రామికవాడలోని మహిళా కూలీలు ఆర్టీసీ బస్సులు ఇక్కడ నిలపడం లేదని ఎస్పీకి ఫిర్యాదు చేయగా.. సంబంధిత అధికారులతో ఫోన్‌లో వెంటనే మాట్లాడారు. హెల్మెట్, సీటు బెల్టులు ధరించకుండా ప్రయాణిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదే సమయంలో బాపట్ల జిల్లా వైపు వెళుతున్న కలెక్టర్ రాజాబాబు అక్కడ కాసేపు ఆగి ఎస్పీతో బస్సుల నిలుపుదల గురించి, ఆ ప్రాంతంలో చెత్త తొలగించు విషయమై చర్చించారు. సీసీ కెమెరాల ద్వారా చెత్త వేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్సై సూర్యకు సూచించారు. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

ఇద్దరికి గాయాలు

కారంచేడు, పర్చూరు, న్యూస్‌టుడే: వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. కారంచేడు గ్రామ శివారులోని జాతీయ రహదారిపైకి ఎక్కే మార్గంలో ఎదురురెదురుగా వస్తున్న లారీ-ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో బండిపై ప్రయాణిస్తున్న సుమారు 45 ఏళ్ల మహిళకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం చీరాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని కారంచేడు పోలీసులు తెలిపారు. ★ గుంటూరు-పర్చూరు మార్గంలో బోడవాడ అంజనేయస్వామి ఆలయం సమీపంలో మంగళవారం రాత్రి ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో వీరయ్య అనే వ్యక్తికి కంటి భాగంలో తీవ్ర గాయాలు కాగా, స్థానికులు పర్చూరు సీహెచ్‌సీకి, అక్కడి నుంచి గుంటూరు తీసుకెళ్లారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ట్రస్టు బోర్డు సభ్యులు

పెదపులివర్రు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: పెదపులివర్రులోని శ్రీవరదరాజస్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. ఛైర్మన్‌గా సజ్జా వెంకటసుబ్బారావు, తొమ్మిది మంది బోర్డు సభ్యులు దేవస్థానంలో స్వామివారి ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సాంబశివరావు, తెదేపా నాయకులు నూతక్కి దినకర్‌బాబు, జి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

జంపని(వేమూరు), న్యూస్‌టుడే: జంపని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై సామాజిక శాస్త్రం ఉపాధ్యాయురాలు కె.మేరీథెరిసా అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఓటు వేసే విధానం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల సిబ్బంది విధి విధానాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. ప్రధానోపాధ్యాయుడు బదరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు కోసం క్యూలో విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె మండలం ఉయ్యూరువారిపాలెం వాటర్ ట్యాంకు వద్ద పైపులైను లీకై నీరు వృథా అవుతోంది. -రామకృష్ణ, స్థానికుడు

✔ వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేయించేలా కృషి చేస్తాం. **-నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, బేతపూడి**

నగరం, న్యూస్‌టుడే: ? తాడివాకవారిపాలెం శివారు కొత్త ఎస్సీ కాలనీ-నగరం రహదారిలో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నాం. **-స్థానికుడు, తాడివాకవారిపాలెం**

✔ కొత్తగా వీధి దీపాలు ఏర్పాటు చేసేలా ప్రయత్నిస్తా. **-రవికుమార్, కార్యదర్శి, తాడివాకవారిపాలెం**

తొలగాలన్నా తిప్పలే!

వేమూరు ప్రాంతంలో ఇరుకుదారులతో సమస్య

న్యూస్‌టుడే, వేమూరు

వేమూరు మండలం వరహాపురానికి చెందిన సుబ్రహ్మణ్యం ద్విచక్ర వాహనంపై వేమూరు నుంచి తెనాలి వెళుతుండగా ఎదురుగా వస్తున్న బస్సు జంపని శివాలయం వద్ద అతడిని ఢీకొంది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైంది. తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వేమూరు ప్రాంతంలో ఇరుకురోడ్లతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

జంపని శివాలయం వద్ద ఇరుకుమార్గం ఇలా..

★ నియోజకవర్గంలోని వేమూరు, చుండూరు, కొల్లూరు, భట్టిప్రోలు తదితర చోట్ల ఇరుకురోడ్లతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలాకాలం నుంచి పరిస్థితి ఇలా ఉన్నా ఇటు ఆర్ అండ్‌బీ, అటు పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకుని ఇరుకుమార్గాల విస్తరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

★ పెదరావూరు నుంచి వెల్లటూరు వెళ్లే మార్గంలో జంపని శివాలయం వద్ద రహదారి ఇరుకుగా ఉంటుంది. ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. అలాగే వేమూరు వేణుగోపాల స్వామి గుడి సమీపంలో వాహనాల రాకపోకలకు అవస్థలు పడాల్సి వస్తోంది. కొల్లూరు లాకుల సెంటర్‌కు వెళ్లే అడ్డరోడ్డు వద్ద రహదారి విశాలంగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. భట్టిప్రోలు నుంచి బ్రాహ్మణకోడూరు వెళ్లే మార్గంలోనూ భట్టిప్రోలు ప్రధాన కూడలిలో రోడ్డు ఆక్రమణలకు గురవడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. అంగలకుదురు నుంచి దండమూడి వెళ్లే రోడ్డులో వలివేరు వద్ద రహదారి ఇరుకుగా ఉంది.

★ ఇరుకురోడ్ల సమస్యపై ఆర్అండ్‌బీ డీఈ రాజేష్ మాట్లాడుతూ పలుచోట్ల ఇరుకు రహదారులతో ఇబ్బందులున్న మాట వాస్తవమే. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని చెప్పారు.

మండల అభివృద్ధికి సమష్టి కృషి

కర్లపాలెం, న్యూస్‌టుడే: ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ వనజ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దారు షాకీర్ పాషా మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులకు మూడు సెంట్లు స్థలమిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్తు సమస్యలపై పలువురు సర్పంచులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు పరిష్కరిస్తామని విద్యుత్తు ఏఈ దుర్గా ప్రసాద్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్‌రెడ్డి, ఉప ఎంపీపీ సుబ్బారావు, ఏవో సుమంత్‌కుమార్, ఎంఈవోలు మనోరంజని, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

క్రీస్తు బోధనలు ఆచరణీయం

కొల్లూరు, న్యూస్‌టుడే: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కాకతీయ కల్యాణ మండపంలో మంగళవారం సెమిక్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి వేడుకను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రీస్తు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, సేవ కలిగి ఉండాలన్నారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజా, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

కేక్ కోస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

పంట అవశేషాలు కాల్చొద్దు

పొన్నపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: వరి పంట అవశేషాలను రైతులు కాల్చొద్దని మండల వ్యవసాయాధికారి ఫరూక్ చెప్పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పొన్నపల్లి, నడింపల్లిలో రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. పంట వ్యర్థాలు పొలంలోనే దుక్కి చేయడం ద్వారా భూసారం పెంపొందించుకోవచ్చని సూచించారు. ప్రస్తుత రబీ సీజన్‌లో రైతులు అపరాల సాగు చేస్తున్నారని, శుద్ధి చేసిన విత్తనాలు చల్లుకోవడం ద్వారా తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు. రైతులు పల్లాకు తెగులు తట్టుకునే టీబీజీ-104, ఎండు తెగులు తట్టుకునే ఎల్బీజీ-685 రకం విత్తనాలు చల్లుకోవాలని సూచించారు. ఏఈవో శ్వేత, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు

బాపట్ల, న్యూస్‌టుడే: నరసాయపాలెంలో డీలర్ మేక విల్సన్ నిర్వహిస్తున్న చౌకధరల దుకాణాన్ని సీఎస్‌డీటీ ఫణికుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 23.65 క్వింటాళ్ల బియ్యం తక్కువ ఉన్నట్లు గుర్తించారు. డీలర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. క్రమశిక్షణ చర్యలపై ఆర్డీవోకు నివేదిస్తామన్నారు.

అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవాలి

వేమూరు, న్యూస్‌టుడే: సీఆర్‌డీఏ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారి సుబ్బారావు తెలిపారు. మండలంలోని వేమూరు, జంపని, చావలి పంచాయతీ కార్యాలయాల వద్ద మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1985 నుంచి 2025 ఆగస్టు 31 వరకు అనధికారికంగా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం సీఆర్‌డీఏ కల్పించినట్లు చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవోలు సుభాష్ చంద్రబోస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారి సుబ్బారావు

క్విజ్ పోటీల్లో బాలికల సత్తా

చీరాల అర్బన్: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలో భాగంగా మంగళవారం గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. టి.కావ్య, పి.గాయత్రి, బి.హాసిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి 'ఈనాడు' తరఫున బహుమతులను ప్రిన్సిపల్ వి.వి.ఫణీంద్ర కుమార్, డైరెక్టర్ ప్రేమసాగర్‌లు సంయుక్తంగా అందజేశారు. ఉపాధ్యాయులు జి.సంధ్యా రాణి, వై.రజనీకుమారి, ఆర్పీఎస్ఎస్ లక్ష్మిలు పర్యవేక్షించారు.

సర్వే పారదర్శకంగా చేపట్టండి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరే ఏపీ ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ కుటుంబ సర్వే ఈ నెల 18 నుంచి పారదర్శకంగా ప్రారంభంకానున్నట్లు ఎంపీడీవో బాబూరావు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులతో పాటు సచివాలయ సిబ్బంది ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వేను సమగ్రంగా నిర్వహించాలన్నారు. ప్రతి కుటుంబంలోని అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందించాలనే లక్ష్యంతో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు పి.శ్రీరాములు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబూరావు

చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి ఆరాధనోత్సవాలు

రేపల్లె అర్బన్: రేపల్లె ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వామి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు భారతం, భాగవతంలోని 108 పద్యాలను పారాయణం చేశారు. కంచి నుంచి స్వామి వారి ప్రసాదం, కుంకుమ, విభూది, కంకణం, చిత్రపటం విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు హరిఅన్నయ్యశాస్త్రి, హెచ్ఎం శేషల్పసాయి, రఘురాం, సుభాషిణి, వరప్రసాద్, విజయలక్ష్మి, పద్మావతి, రవికిరణ్ పాల్గొన్నారు.

నీరు బయటకు పోయేదెలా!

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు రైల్వేస్టేషన్ వద్ద పెద్దగుంటలో గతంలో కురిసిన వర్షాలకు నీరు నిలిచింది.

వేమూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఇలా..

నెలల తరబడి నిల్వ ఉండటంతో ఎస్సీ కాలనీలో దోమల ఉద్ధృతి అధికంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. నెలలుగా సమస్య ఉన్నా పట్టించుకున్న అటు రైల్వే అధికారులు గానీ, ఇటు పంచాయతీ అధికారులు గానీ పట్టించుకోవడం లేదు. ఈ విషయమై తహసీల్దార్ సుశీలను వివరణ కోరగా సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామన్నారు.

కూలేదాకా పట్టించుకోరా?

రేపల్లె మండలం రాజులచెరువు నుంచి లంకెవానిదిబ్బ వెళ్లే ప్రధాన రహదారి పక్కన పలు విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. ఈ మార్గంలో రాకపోకలు అధికంగానే సాగుతుంటాయి. అధికారులు స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

రాజులచెరువు-లంకెవానిదిబ్బ మార్గంలో వాలిన విద్యుత్తు స్తంభం

జాగా కనిపిస్తే పాగా

నందిరాజుతోట(బాపట్లటౌన్) న్యూస్‌టుడే: మండల పరిధి నందిరాజుతోట సమీపంలో న్యూముత్తాయపాలెం పీటీ ఛానల్ పంటకాలువ కట్ట ఆక్రమణకు గురవుతోంది. కట్టమీద వ్యాపార కేంద్రాలు నిర్మిస్తున్నారు. ఈ కాలువ ఆరు గ్రామాల్లో 25 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. ఎప్పటినుంచో ఆక్రమణకు గురవుతున్నా అధికారులు మిన్నకుండిపోయారు. ఈ క్రమంలోనే కబ్జాదారులు బరితెగిస్తున్నారు. చిన్న జాగా దొరికినా పాగా వేస్తున్నారు. ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. జాతీయ రహదారులను సైతం వదలటం లేదు. పంట కాలువ కట్టమీద ఆక్రమణలు తొలగించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. ఈ విషయమై నీటిపారుదల విభాగం జేఈ వెంకటరమణ మాట్లాడుతూ కాలువకట్ట ఆక్రమణదారులకు గతంలో నోటీసులు ఇచ్చాం. తహశీల్దారుకు రాతపూర్వకంగా తెలియజేశా. మరోసారి సమస్యను సదరు అధికారి దృష్టికి తీసుకెళ్లి అక్రమాలు అడ్డుకుంటాం.

కాలువ కట్ట మీద నిర్మాణం

విజ్ఞాన ప్రదర్శనలతో సృజనాత్మకత పెంపు

అమృతలూరు, న్యూస్‌టుడే: శాస్త్ర విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచుతాయని ఎంఈవోలు వనజాక్షి, రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అమృతలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులు పలు ప్రయోగ నమూనాలను ప్రదర్శించారు. ఎంఈవోలు మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. మండలస్థాయిలో ఎంపికైన ఒక ప్రయోగాన్ని జిల్లాస్థాయిలో జరగనున్న ప్రదర్శనల్లో ప్రదర్శిస్తారని ఉపాధ్యాయులు తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, మాధవీలత, సూర్యశ్రీ, ప్రశాంతి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శన తిలకిస్తున్న అధికారులు

బాధిత కుటుంబాలకు భరోసా

మంజూరు పత్రం అందజేస్తున్న మంత్రి అనగాని

మంజూరు పత్రాలు చూపుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె తెదేపా కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.80 లక్షల చెక్కులు, మంజూరు పత్రాలు బాధిత కుటుంబాలకు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు వైద్యశాలల్లో సేవలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో రూ.10 కోట్ల వరకు సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందజేశామని తెలిపారు. గూడపాటి శ్రీనివాసరావు, మేకా రామకృష్ణ, నర్రా సుబ్బయ్య, వెంకట్‌యాదవ్, శివరామకృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు మండలంలో..

భట్టిప్రోలు: ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొన్న బాధిత కుటుంబాలకు మంగళవారం ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి అందజేస్తున్నామని చెప్పారు. కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, నాయకులు వామనపల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వేమవరంలో ధనుర్మాస పూజలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: వేమవరంలో శ్రీరుక్మిణి సమేత పాండురంగస్వామి దేవస్థానంలో మంగళవారం ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. వేకువన స్వామివారికి అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక పూజలు జరిగాయి.

వేమూరు, న్యూస్‌టుడే: జంపనిలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆగమ శాస్త్రం ప్రకారం సుప్రభాతసేవ అనంతరం దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరిపించారు. అర్చకులు శ్రీనివాసమూర్తి ధనుర్మాస వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు.

ప్రత్యేక అలంకారంలో రుక్మిణి సమేత పాండురంగస్వామి

భక్తితో భూవరాహ హోమం

స్వామి వారి అలంకరణ

ముంతావారి సెంటరు(చీరాల అర్బన్) న్యూస్‌టుడే: శ్రీ అభయ వీరాంజనేయ సహిత శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం భూ గృహ ఐశ్వర్య సౌభాగ్య సిద్ధికి భూ వరాహ హోమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో మహిళలచే నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములను లక్ష్మీనారాయణుడిగా 125 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు.

మొక్కజొన్న సాగుపై రైతుల ఆసక్తి

పెదపులివర్రు(భట్టిప్రోలు), న్యూస్‌టుడే: రబీలో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న పంటపై ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్‌లో తుపాన్లు, అధికవర్షాలు కురిసి వరిపంటలు దెబ్బతిన్నాయి. ఆశించిన మేర ధర లేకపోవడం, దిగుబడి తగ్గడంతో పెట్టుబడులు కూడా రాలేదని రైతులు ఆవేదనలో ఉన్నారు. ఈ క్రమంలోనే వెల్లటూరు, పెదపులివర్రు, అక్కివారిపాలెం, గొరిగపూడి గ్రామాల్లో భూగర్భ జలాలు పుష్కలంగా ఉండటంతో మోటార్ల ద్వారా మొక్కజొన్న సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. పెదపులివర్రులో కొంతమంది రైతులు పసుపు, అరటి, కంద వంటి పంటలు సాగు చేస్తారు. ఖర్చులు అధికంగా ఉన్నా ఆశించిన ధర మార్కెట్లో లభిస్తుండటంతో మొక్కజొన్న వైపు ఏటా మక్కువ చూపుతున్నారు. ఇప్పటికే వరి కోతలు పూర్తి కావడంతో ముమ్మరంగా మొక్కజొన్న పంట పనులు సాగుతున్నాయి.

సాగు చేసిన మొక్కజొన్న

నూరుశాతం చుక్కల మందు వేయించండి

సమావేశంలో మాట్లాడుతున్న రఘునాథ్‌రెడ్డి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే : ఈనెల 21న జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పురపాలక సంఘ కమిషనర్ జి.రఘునాథ్‌రెడ్డి కోరారు. పల్స్ పోలియో పురస్కరించుకుని మంగళవారం ఆయన ఆరోగ్య కేంద్ర వైద్యులు, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారులకు నూరుశాతం పోలియో చుక్కలు అందించాలన్నారు. 21న చుక్కలు వేయని వారికి 22, 23 తేదీల్లో ఇళ్లకు వెళ్లి వేయాల్సి ఉందన్నారు.

గోమాత కల్యాణోత్సవం

పూజలు చేస్తున్న భక్తులు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: పడమర బాపట్ల మహర్షి ఆశ్రమంలో గోమాత కల్యాణోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు బాబూ నాగేంద్ర ఆధ్వర్యంలో గోవులకు ప్రత్యేక పూజలు చేశారు. యాగం నిర్వహించారు. ఆవులకు ఎదుర్కోల ఉత్సవం జరిపించారు.

చెత్తకుప్పతో దుర్వాసన

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని కోట్రవారి వీధిలో రోడ్డు పక్కన గృహాల సమీపంలో చెత్త నిల్వ చేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తోంది. మున్సిపాలిటీ సిబ్బంది చెత్త నిల్వను వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

కోట్రవారివీధిలో వ్యర్థాలు

ఆహార శుద్ధి రంగంలో కొలువులు

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: నాలుగేళ్ల ఫుడ్‌సైన్స్ బీటెక్ కోర్సులో కష్టపడి చదివితే ఆహార శుద్ధి రంగంలో మంచి వేతనంతో కొలువులు లభిస్తాయని ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఏడీ ఎంఎస్ బేగ్ అన్నారు. కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ప్రారంభ్-2025 వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఆయన కోర్సు వివరాలు తెలియజేశారు. కళాశాలలో ర్యాగింగ్ నిషేధమన్నారు. యాంటీ ర్యాగింగ్ కమిటీలు పటిష్ఠంగా పని చేస్తున్నాయన్నారు. ఇటీవల తిరుపతి ఎస్వీ ఏజీ కళాశాల మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అంగ్రూ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో కళాశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు గెలిచారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

కొల్లూరు, న్యూస్‌టుడే: ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని క్రాప రహదారిలో మంగళవారం ఈ ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తన స్వగ్రామం క్రాప నుంచి ఏమినేని మల్లేశ్వరరావు(50) ద్విచక్ర వాహనంపై కొల్లూరు బయలు దేరాడు. తెనాలి- వెల్లటూరు ప్రధాన రహదారి సమీపిస్తుండగా ద్విచక్ర వాహనంపై క్రాప వెళుతున్న గొరిగపూడి మోజెస్ (రవికుమార్) వాహనం పరస్పరం ఢీకొన్నాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ఆటోలో వేమూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మల్లేశ్వరరావు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రంగా గాయపడిన మోజెస్‌ను ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తెనాలి పభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఏఎస్సై కట్టా వెంకటేశ్వరరావు తెలిపారు.


మృతుడు మల్లేశ్వరరావు

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బాపట్లటౌన్: వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక నాయకులు కె.చంద్రమౌళి అన్నారు. బాపట్ల జిల్లా కేంద్రంలోని సహకారశాఖ కార్యాలయం ఎదుట మంగళవారం రాష్ట్ర యూనియన్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవో నంబరు 36ను వెంటనే అమలు చేయాలన్నారు. పలు డిమాండ్‌లు నెరవేర్చాలని డీసీవో కార్యాలయ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ వేళ్ల సుధాకర్‌కు వినతిపత్రం అందించారు.

సుధాకర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

తెనాలి బ్రాంచ్

ఇంటి నెం.7-11-129, గోపాలరెడ్డి వీధి, గంగానమ్మపేట, తెనాలి, ఆం.ప్ర.-522201

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్ 2002 (యాక్టు 54, 2002) ప్రకారం ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 తో చదివే సదరు సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్ (01):** మెస్సర్స్ ధన లక్ష్మి ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ తల్లం నిర్మల, ఇంటి నెం.4-132/డి, కూచుపూడి, గుంటూరు జిల్లా-522313 **ప్రత్యామ్నాయ చిరునామా :** శ్రీమతి తల్లం నిర్మల, భర్త : సిహెచ్. శశికాంత్, సర్వే నెం.163/1 & 163/2, ఇంటి నెం.16-24-11, కొండయ్య వీధి దగ్గర, తెనాలి-522201. **హామీదారు (02) :** శ్రీ చీమకుర్తి శశికాంత్, తండ్రి : శ్రీ సిహెచ్. మహేశ్వర రావు, సర్వే నెం. 163/1 & 163/2, ఇంటి నెం.16-24-11, కొండయ్య వీధి దగ్గర, తెనాలి-522201. **హామీదారు కమ్ టైటిల్ హోల్డర్ (03) :** శ్రీమతి నాగవరపు సుప్రియ, భర్త: శ్రీ సిహెచ్.వెంకట రామయ్య, ఇంటి నెం.10-2-133బి, భీమవారిపాలెం, బాపట్ల-522101. **ప్రత్యామ్నాయ చిరునామా :** శ్రీమతి నాగవరపు సుప్రియ, భర్త : శ్రీ సిహెచ్. వెంకట రామయ్య, సర్వే నెం.163/1 & 163/2, ఇంటి నెం.16-24-11, కొండయ్య వీధి దగ్గర, తెనాలి-522201. **హామీదారు(04) :** శ్రీ చీమకుర్తి వెంకట రామయ్య, తండ్రి : శ్రీ సిహెచ్.మహేశ్వరరావు, సర్వే నెం.163/1 & 163/2, ఇంటి నెం.16-24-11, కొండయ్య వీధి దగ్గర, తెనాలి-522201. **హామీదారు(05):** శ్రీ చీమకుర్తి మహేశ్వరరావు, తండ్రి : శ్రీ సిహెచ్.వెంకట్రామయ్య, సర్వే నెం.163/1 & 163/2, ఇంటి నెం.16-24-11, కొండయ్య వీధి దగ్గర, తెనాలి-522201 వార్లను బకాయి సొమ్ము **రూ.70,60,768.45 పై.** (అక్షరాలా డెబ్భై లక్షల అరవై వేల ఏడు వందల అరవై ఎనిమిది రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) నోటీసు అందిన 60 రోజులలోపుగా చెల్లించవలసినదిగా **తేది.29.09.2025**న డిమాండు నోటీసు జారీచేయబడినది. మరియు డిమాండ్ నోటీసు **తేది.11-10-2025**న ఈనాడు మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రికలలో ప్రచురించిడమైనది.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఋణగ్రహీతకు / మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్ 8 తో చదివే సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (4) సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను **తేది.16.12.2025** న స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా దిగువ పట్టికలో తెలిపిన బకాయి **రూ.71,44,648.59 పై.** (**అక్షరాలా డెబ్భై ఒక్క లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే**) మరియు దానిపై వడ్డీకి ది కరూర్ వైశ్యాబ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. మరియు లోను వివరములు దిగువ తెలుపబడినవి.

వ. నెం.	సౌకర్యం స్వభావం	ఖాతా నెం.	దిగువ తెలిపిన తేది నాటికి బకాయి (రూ.లలో)
1)	Secured Over Draft	1437280000000733	తేది.30.11.2025 నాటికి రూ.50,36,685.67 పై.
2)	KVB- Mortgage Loan	1437794000000030	తేది.05.12.2025 నాటికి రూ.21,07,962.92 పై.
		మొత్తం బకాయి :	రూ.71,44,648.59 పై

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సబ్-సెక్షన్ (8) సెక్షన్ 13 లోని నిబంధనలు గమనించవలెను.

షెడ్యూలు -ఎ :

శ్రీమతి యన్.సుప్రియ & శ్రీమతి టి.నిర్మల గార్ల పేరున గల ఆస్థి : ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, తెనాలి, సాలిపేట, అమృతలూరు మండలం, కూచిపూడి ములపూరు రోడ్డు, స్టార్ ఆల్మాండ్స్ కంపెనీ దగ్గర, సర్వే నెం.163/1 & 163/2, ఇంటి నెం.16-24-11 వద్ద 2274.80 చ.గ.లు విస్తీర్ణం గల కమర్షియల్ కమ్ రెసిడెన్షియల్ భూమి మరియు భవనమునకు **హద్దులు : తూర్పు :** యలవర్తి వెంకట కృష్ణారావు గారి ఆస్థి, **దక్షిణం :** కె.సుబ్బారావు, యస్.ఉషారాణి గార్ల ఆస్థి, **పడమర :** 25 లింకుల రోడ్డు, **ఉత్తరం :** సర్కార్ రోడ్డు.

షెడ్యూలు-బి : వాణిజ్య ప్రాంగణంలోని తనఖాలో ఉన్న నిల్వలు.

తేది : 16.12.2025
ప్రదేశం : తెనాలి

అధీకృత అధికారి
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లి.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

వెలిగిన వీధి దీపాలు

స్పందనకు వందనం

సంతమాగులూరు, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు వెళ్లే వీధిలో రెండు పోళ్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 3న ప్రచురితమైన 'మేమున్నాం... మీకుతోడుగా' వార్తకు పంచాయతీ అధికారులు స్పందించారు. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలో తెచ్చారు.

చినగంజాం: పెదగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. స్థానికులు సమస్యను 'మేమున్నాం... మీకు తోడుగా' దృష్టికి ఈ నెల 14న తెచ్చారు. దీనికి స్పందించిన ఇన్‌ఛార్జి గ్రామ కార్యదర్శి కె.కృపారావు పంచాయతీ విద్యుత్తు ఒప్పంద కార్మిక సిబ్బంది పంపించి, వీధి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

వేటపాలెం, న్యూస్‌టుడే: ✦ వేటపాలెంలోని ఒడుగులరెడ్డి వీధిలో నియంత్రిక వద్ద నాలుగు రోజుల నుంచి చెత్త తొలగించలేదు. దుర్వాసన వస్తోంది. సుబ్బారావు, స్థానికుడు
✦ వెంటనే సిబ్బందిని పంపి బాగుచేయిస్తా. సురేంద్ర, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం

కంకర వేసి.. మరమ్మతులు చేసి

ఈనాడు కథనానికి స్పందన

జె.పంగులూరు, న్యూస్‌టుడే: గత నెల 24న 'ఈనాడు' దినపత్రికలో 'గాడిలో పడితే గతి తప్పినట్లే' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన ర.భ. శాఖ అధికారులు రోడ్డు మధ్యలో చీలిన ప్రదేశాన్ని కంకర తారు వేసి, మరమ్మతులు చేశారు. సమస్య పరిష్కారం కావడంతో వాహనచోదకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా ఆయిల్‌పామ్ సాగు

మార్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని మార్టూరు, జొన్నతాళి గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగు ముమ్మరంగా సాగుతోంది. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మొక్కలు ఉచితంగా అందించడంతో పాటు రాయితీలు అందజేస్తుండటంతో రైతులు సాగుపై ఆసక్తి చూపుతున్నారు. 60 ఎకరాల్లో 11మంది రైతులకు 3135 మొక్కలు అందజేసినట్లు హెచ్‌వో బి.హనుమంత్‌నాయక్ తెలిపారు.

పోటీ పరీక్షలో ప్రతిభ

చందలూరు (జె.పంగులూరు): యలగాల సుబ్బారావు స్మారక ప్రతిభ పోటీ పరీక్షలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభతో బహుమతులు కైవసం చేసుకున్నట్లు స్థానిక జడ్పీ పాఠశాల హెచ్ఎం చందలూరి గిరిజ తెలిపారు. ఓసీ విభాగంలో బాచిన మోహన్ శ్రీనివాస్ ప్రథమం, బీసీ విభాగంలో కట్ట వంశీకృష్ణ, ఉప్పుమాగులూరి వెంకట గీతా చరణ్ ద్వితీయ స్థానం సాధించారు. వీరిని హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు వెంకట రమణ, లక్ష్మయ్య అభినందించారు.

ఎంఎస్ఎంఈ పార్కు పరిశీలన

మార్టూరు: స్థానిక ఎంఎస్ఎంఈ పార్కును మంగళవారం ఆర్డీవో పి.గ్లోరియా పరిశీలించారు. దీనిలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలకు సంబంధించి రెవెన్యూ అధికారులతో ఆమె చర్చించారు. తహసీల్దార్ ప్రశాంతి ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరులోని పలు ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం మండల అకడమిక్ ఫోరం కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల బోధన తీరు, రికార్డులు పరిశీలించారు. ఎంఈవో వస్రాం నాయక్, హెచ్ఎం వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత పంపిణీ

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: శ్రీకృష్ణ భగవానుని సేవలో ప్రతి ఒక్కరూ తరించాలని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞానవేదిక నరసరావుపేట కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి కోరారు. ఏల్చూరు, సజ్జాపురం, రామిరెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రతులను పంపిణీ చేశారు. ఎలిశెట్టి రమేష్, పగడాల రామయ్య, కోవూరి చిన వెంకటేశ్వర్లు, కుంచాల చిన్నవెంకయ్య, జమ్ముల సీతయ్య, అడపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కనుల పండువగా లక్ష్మీనరసింహుడి మాస కల్యాణం

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి మాసకల్యాణం మంగళవారం కనుల పండువగా జరిగింది. పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధ్యయన సామగ్రి అందజేత

కారంచేడు, న్యూస్‌టుడే: స్థానిక యార్లగడ్డ నాయుడమ్మ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ అధ్యయన సామగ్రిని గౌతమబుద్ధ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ తరఫున మంగళవారం అందించారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యార్లగడ్డ రాఘవయ్య, ఉపాధ్యాయుడు పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు కెరీర్ ఫెస్ట్‌లో భాగంగా అతిథి ఉపన్యాసం, కెరీర్ రోడ్ మ్యాప్, చదువుపై ప్రణాళిక పోటీలు నిర్వహించారు. హెచ్ఎం సామ్రాజ్యం పర్యవేక్షించారు.

గిరిజనులు భూ సమస్యలు పరిష్కరించాలి

బల్లికురవ, న్యూస్‌టుడే: మండలంలోని కూకట్లపల్లి గిరిజనుల భూ సమస్యలు సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోలేదని, సత్వరం పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులతో కలసి గంగయ్య ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ రవినాయక్‌కు వినతిపత్రం అందజేశారు.

తిరుప్పావై వ్రత దీక్షా పూజలు ప్రారంభం

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: ఉప్పుటూరులోని శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీచెన్నకేశవస్వామి దేవాలయాల్లో మంగళవారం ధనుర్మాస మహోత్సవ ప్రత్యేక పూజలు ప్రారంభించారు. గోదాదేవి తిరుప్పావై వ్రత దీక్షను పురస్కరించుకుని అర్చకులు బృందావనం లక్ష్మీనాథాచార్యుల ఆధ్వర్యంలో విష్ణుసహస్రనామ పారాయణ చేశారు. అనువంశిక ధర్మకర్త బెండపూడి వంశీయుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి.

ఉప్పుటూరు వంతెనపై క్షుద్రపూజల కలకలం

ఉప్పుటూరు(పర్చూరు), న్యూస్‌టుడే: ఉప్పుటూరు వంతెనపై మంగళవారం ఉదయం క్షుద్రపూజలు చేసిన ఆనవాళ్లు కలకలం రేపాయి. వంతెనకు ఒకవైపు కోడి గుడ్లు, కుంకుమ, పసుపుతో పాటు కొబ్బరికాయలు కొట్టి ఉండటంతో ఆ వైపుగా ప్రయాణించే ప్రజలు భయాందోళన చెందారు. రేయింబవళ్లు జనసంచారం ఉండే ఈ ప్రాంతంలో ఇటువంటి పూజలు చేసినవారిని గుర్తించి, శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత

బొబ్బేపల్లి(మార్టూరు), న్యూస్‌టుడే: మండల పరిధి బొబ్బేపల్లిలో పుట్టుకతోనే రెండు కాళ్లు పోలియో వ్యాధికి గురై ఇబ్బందులు పడుతున్న మరియమ్మకు హెల్పింగ్ హ్యాండ్స్ మార్టూరు సభ్యులు రూ.10 వేల నగదును అందించారు. సభ్యులు ఖాదర్‌లీ, బాషా, అయ్యప్పస్వామి, జాష్టి సాంబశివరావు తెలిపారు.

మూగజీవం.. జాగ్రత్తగా చూసుకుందాం

చినగంజాం, ఇంకొల్లు, మేదరమెట్ల, న్యూస్‌టుడే

చినగంజాం, ఇంకొల్లు మండలాల పరిధిలో 216 జాతీయ రహదారి, పాత మద్రాసు రోడ్లపై మేత మేసే సమయంలో పశువులు ప్రమాదాల బారిన పడి మృత్యువాతకు గురవుతున్నాయి. ఈ రోడ్ల వెంబడి గ్రామాల పశుపోషకులు గేదెలు, దూడలు బయట మేత మేసే సమయంలో చాలా జాగ్రత్తగా చూడాల్సి ఉంది.

చినగంజాం మండలంలో సుమారు 11,000 గేదెలు, 400 ఆవులు ఉన్నాయి. పాలిచ్చే ఒక్కో గేదె సుమారు రూ.80 వేల నుంచి రూ.1.30 లక్షల వరకు ధర పలుకుతుంది. ఇంటి వద్ద గేదెలను మేపుకొంటూ వాటిని జాగ్రత్తగా చూసుకునే పోషకులు బయట పొలాల్లో పచ్చి మేత కోసం తీసుకెళ్లి ఉదయం వదులుతారు. కొందరు వాటి వెంట కాపలా ఉంటుండగా, చాలా మంది వదిలేసి వస్తున్నారు. 216 జాతీయ రహదారి మండల పరిధిలో సుమారు 15 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉండగా డివైడర్‌పైన, రోడ్డుకు ఇరువైపులా పచ్చిమేత ఉంది. దీంతో కాపలా లేని పశువులు ఈ మేత మేస్తుంటాయి. ఇలా గడ్డి కోసం వచ్చే సమయంలో ఎదురుగా వస్తున్న వాహనాలు ఢీకొని చనిపోతున్నాయి.

చినగంజాం టీ జంక్షన్ వద్ద 216 జాతీయ రహదారిపై గేదెలు

గేదెలు, దూడలు ఏడాదిలో సరాసరిన 5 నుంచి 7 శాతం వరకు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నాయి. గడిచిన నాలుగేళ్లల్లో జీడిచెట్లపాలెం, కడవకుదురు, చినగంజాం, మున్నంవారిపాలెం తదితర గ్రామాలకు చెందిన చాలా గేదెలు మృతి చెందాయి. గేదెలే జీవనాధారంగా 90 శాతం కుటుంబాలు ఉన్నాయి. బ్యాంకు రుణాలు, అప్పులు తెచ్చి వీటిని కొని జీవనోపాధి పొందుతున్నారు. ప్రమాదాల్లో చనిపోవడంతో చాలా మంది ఆర్థికంగా దెబ్బతింటున్నారు. అందువల్ల పశుపోషకులు తమ జీవాలను జాతీయ రహదారి వెంట పొలాల్లో మేపే సమయంలో రహదారిపైకి రాకుండా చూడాల్సి ఉందని ప్రజలు అంటున్నారు. ఇంకొల్లు మండల పరిధిలోని పాత మద్రాసు రోడ్డు వెంట ఇదే పరిస్థితి ఉంది. ఇటీవల ఆరేడు నెలల కాలంలో పాత మద్రాసు రహదారిలో సుమారు 10 గేదెలు, ఇంకొల్లు, కడవకుదురు ప్రధాన రోడ్డులోనూ మరో నాలుగు ప్రమాదాలకు గురై మృతిచెందాయి.

❖ మేదరమెట్లలో కోల్‌కతా-చెన్నై జాతీయ రహదారిపై మూగజీవాలను ప్రమాదకరంగా రోడ్డు దాటిస్తున్నారు. ఎక్కువగా గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతున్నాయి. డివైడర్ మధ్యలో ఉన్న గడ్డిని తినేందుకు గొర్రెల యజమానులు తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలోనే అధిక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో తిమ్మనపాలెం సమీపంలో రోడ్డు దాటుతున్న గొర్రెల మందను లారీ ఢీకొనడంతో 30కి పైగా జీవాలు మృతిచెందాయి. గత నెలలో మేదరమెట్లలో రోడ్డు దాటే క్రమంలోనే ఏడు గొర్రెలు చనిపోయాయి. యజమానులు వాటిని మేతకు తీసుకెళ్లే సమయంలో అండర్‌పాస్‌ల నుంచి రోడ్డు దాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదు.

క్విజ్ పోటీల్లో బాలికల సత్తా

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా మంగళవారం గాయత్రి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో టి.కావ్య, పి.గాయత్రి, బి.హిసిని వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి 'ఈనాడు' తరఫున బహుమతులను ప్రిన్సిపల్ వి.వి.షణీంద్ర కుమార్, డైరెక్టర్ ప్రేమసాగర్‌లు సంయుక్తంగా అందజేశారు. ఉపాధ్యాయులు జి.సంధ్యారాణి, వై.రజనీకుమారి, ఆర్వీఎన్ఎస్ లక్ష్మిలు పర్యవేక్షించారు.

విజేతలతో పాఠశాల ప్రతినిధులు

జీవనోపాధులు మెరుగుపరుచుకోవాలి

జె.పంగులూరు: మహిళలు స్వయం సహాయక సంఘాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధిని మెరుగుపరచుకోవాలని బ్యాంకు లింకేజీ అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రమ అన్నారు. మండలంలోని చందలూరులో మహిళా సంఘాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. మహిళలు రుణం మంజూరు సమయంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. జిల్లా లింకేజీ బ్యాంకు డీపీఎం లక్ష్మణాచారి, ఏపీఎంలు పణిబాబు, కోటేశ్వరరావు, సీసీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన

అద్దంకి, న్యూస్‌టుడే: తరగతి గదిలో పాఠ్యాంశాలు నేర్చుకున్న విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన కల్గి ఉండాలని జిల్లా కెరీర్ గైడెన్స్, మానసిక ఆరోగ్య కౌన్సిలర్ బి.వేణుగోపాలరావు అన్నారు. మంగళవారం కాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండురోజుల పాటు అవగాహన కార్యక్రమాలు మంగళవారం ముగిశాయి. ప్రధానోపాధ్యాయిని ఎల్.సుజాత, తెలుగు ఉపాధ్యాయుడు ఎల్లారి సుధాకర్ నేతృత్వం వహించారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో పీడీ ప్రతిభ

చీరాల గ్రామీణం: ఇటీవల గుంటూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో ఈపూరుపాలెం జడ్పీ బాలికోన్నత పాఠశాల పీడీ లావణ్య ప్రతిభ కనబర్చారు. లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో మొదటి స్థానంలో నిలిచారు. ఈమెను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు అభినందించారు.

మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No.09/2025
Between
1. బెజ్జం జాలయ్య భర్త లేట్ రాంబాబు
2. బెజ్జం రాజ్యలక్ష్మి ... కుమార్ వర్మ, తండ్రి లేట్ రాంబాబు ... పిటిషనర్స్
Vs
Nill ... రెస్పాండెంట్స్
[illegible]
తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలుసుకొనగలరు.
పెద్దలు:- State Bank of India at Inkollu Branch లో ఉన్న డెత్ భీమా డబ్బును పొందుటకు
వాయిదా తేది:05.01.2026
సం/- చెల్లా సురేష్,
వాది తరపు న్యాయవాది
బెరుపేట, రామకృష్ణాపురం, చీరాల.
సెల్‌నెం: 99489 31841

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

పర్చూరు, న్యూస్‌టుడే: స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సైన్స్ ప్రదర్శన పోటీలు జరిగాయి. ప్రయోగాలను ఎంఈవోలు శివకోటేశ్వరరావు, వెంకట్రామయ్య, ఉపాధ్యాయులు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.

ప్రయోగాల వద్ద విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు

దుద్దుకూరు (ఇంకొల్లు), న్యూస్‌టుడే: దుద్దుకూరు ఆచార్య రంగా జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలస్థాయిలో నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వీటిని ఎంఈవోలు శ్రీనివాసరావు, సామ్రాజ్యం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు హనుమంతరావు, చెంచయ్య, బాలకృష్ణ, స్థానిక ప్రముఖులు సుబ్బరామయ్య, జనార్దనరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

విజేతలతో ఉపాధ్యాయులు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఎంఈవోలు నాగభూషణం, వీరాంజనేయులు అన్నారు. మండలంలోని బూదవాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యవైజ్ఞానిక ప్రదర్శన పోటీలు మంగళవారం నిర్వహించారు. వ్యక్తిగత విభాగంలో ఆరు, సామూహిక విభాగంలో 7, ఉపాధ్యాయ విభాగంలో మూడు పాఠశాలలు పాల్గొన్నాయి. న్యాయనిర్ణేతలుగా ఎస్.కె.మిర్‌జాన్, కె.స్వర్ణలత వ్యవహరించారు. అనంతరం విజేతలకు ప్రధానోపాధ్యాయుడు పూసల రఘురామయ్య అధ్యక్షతన బహుమతులు అందజేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్ అలవల శ్రీనివాసరెడ్డి, వడ్డవల్లి వీరనారాయణ, రావి శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

బూదవాడ: ప్రాజెక్టులు పరిశీలిస్తున్న అధికారులు

మంచినీటి పైపులైన్‌కు శాశ్వత మరమ్మతులు

అద్దంకి, న్యూస్‌టుడే: ఉత్తర అద్దంకి కాకానిపాలెం రక్షిత మంచినీటి పథకం పైపులైన్ తరచూ మరమ్మతులకు గురవుతుంది. భవానీ కూడలి వద్ద నీటి లీకులు ఏర్పడుతున్నాయి. పలుమార్లు మరమ్మతులు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో లీకుల సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఏఈ లోకేష్ ఆధ్వర్యంలో మరమ్మతులు ప్రారంభించారు. రెండు రోజుల పాటు సిబ్బంది శ్రమించి, వాల్వును రోడ్డుకు దూరంగా అమర్చారు. దీంతో భవిష్యత్తులో ఎలాంటి లీకుల సమస్య ఉండదని ఏఈ వెల్లడించారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించరూ..

అద్దంకి, న్యూస్‌టుడే: ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు పింఛను ప్రాథమిక హక్కు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులు ఎదుర్కొంటున్న సమస్యల్ని తక్షణం పరిష్కరించాల్సి ఉందని పెన్షనర్ల సంఘం జిల్లా కోశాధికారి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అన్నారు. అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాల్లో మొత్తం 5301 మంది మూడు ఉపఖజానాల ద్వారా పెన్షన్ పొందుతున్నారు. దీర్ఘకాలంగా వీరు ఎదుర్కొంటున్న సమస్యల్లో ఉద్యోగి ఆరోగ్యకార్డు, అడిషనల్ క్వాంటం పాతవిధానంలో కొనసాగించాలని, డీఏ బకాయిలు ఇవ్వాలని కోరుతున్నారు. మట్టి ఖర్చులు తక్షణం విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పీఆర్‌సీని ప్రకటిస్తూ మధ్యంతర భృతి ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తున్నారు. అద్దంకిలో 1032 మంది, చీరాలలో 3600 మంది, మార్టూరులో 669 మంది ప్రతి నెలా పింఛను పొందుతున్నారు.

నేడు అద్దంకిలో నకారా జయంతి

అద్దంకిలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల పితామహుడు నకారా జయంతి నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షులు అడుసుమల్లి అనంతకోటేశ్వరరావు తెలిపారు. 85 ఏళ్ల వయసు దాటిన 15 మందిని సత్కరించనున్నారు.

చీరాల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పింఛనుదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు బి.బ్రహ్మారెడ్డి తెలిపారు. బాపనమ్మ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

తపాలా ఉపకార వేతన పరీక్షల్లో ప్రతిభ

విద్యార్థులతో ప్రధానోపాధ్యాయిని అనిత, ఉపాధ్యాయ బృందం

కొండమంజులూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖ ద్వారా నిర్వహించిన దీన్‌దయాల్ స్పర్శ యోజన ఉపకార వేతన పరీక్షల్లో కొండమంజులూరు జడ్పీ పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని ఇమ్మడి అనిత తెలిపారు. సి.హెచ్.హేమంత్ నాగసుభాష్, సి.హెచ్.పవన్ గోపికృష్ణ, పి.హితేంద్ర, ఎస్.ప్రదీప్తి, ఎస్.మనీషా, జి.వాత్సల్య నాగలక్ష్మి ఎంపికైనట్లు చెప్పారు. వీరిని హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

భక్తితో భూవరాహ హోమం

ముంతావారి సెంటరు(చీరాల అర్బన్) న్యూస్‌టుడే: శ్రీ అభయ వీరాంజనేయ సహిత శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం భూ గృహ ఐశ్వర్య సౌభాగ్య సిద్ధికి భూ వరాహ హోమాన్ని అర్చకులు భక్తిశ్రద్ధలతో మహిళలచే నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములను లక్ష్మీ నారాయణుడిగా 125 సువర్ణ పుష్పాలతో అర్చన చేశారు.

అలంకరణలో స్వామివారు

దోమల నివారణకు చర్యలు

రామ్‌నగర్(అద్దంకి), న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని 5, 10 వార్డుల్లో దోమల నివారణ చర్యలు మంగళవారం చేపట్టారు. కాలువ అంచుల్లోని చిల్లచెట్లు తొలగించారు. పూడికతీత అనంతరం బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేశారు.

హేతువాది హరిబాబు మృతికి నివాళి

ఇంకొల్లు, న్యూస్‌టుడే: భారత హేతువాద సంఘ ప్రతినిధి, రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ ప్రధాన కార్యదర్శి కరి హరిబాబు మృతికి హేతువాద సంఘాల ప్రముఖులు నివాళులర్పించారు. హరిబాబు అంత్యక్రియలు మంగళవారం ఇంకొల్లులో జరిగాయి. అంతిమ యాత్రలో భారత హేతువాద సంఘ ప్రముఖులు కర్రా హనుమంతరావు, మేడూరి సత్యనారాయణ, షేక్ బాబు, ఏపీ హేతువాద సంఘ ప్రముఖులు రాజశేఖర్, వెంకటసుబ్బయ్య, రవీంద్రబాబు, రాజశేఖర్, దరియావలి, కొల్లా వెంకటేశ్వర్లు, వీరగంధం, కరి సుబ్బారావు, రాజా, లింకన్ పాల్గొన్నారు. భౌతిక కాయాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా శ్మశాన వాటికకు తీసుకువెళ్లి హేతువాద పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు.

డివిజన్ స్థాయి పోటీల్లో విజేత

మార్టూరు, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ క్రీడల్లో మార్టూరు మండల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. ఇంకొల్లులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన పోటీల్లో బల్లికురవ మండల జట్టుపై విజయం సాధించినట్లు హెచ్ఎం కె.నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ప్రతాప్, వెంకటేశ్వర్లు, రాంబాబు, ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత శాస్త్రవేత్తకు సత్కారం

దేవాంగపురి(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: దేశ రక్షణ రంగంలో పని చేసిన ఈపూరుపాలేనికి చెందిన మాజీ శాస్త్రవేత్త అందె మురళీవర ప్రసాద్‌ను మంగళవారం దేవాంగపురిలో సన్మానించారు. ఈయన అందించిన సేవల గురించి మోహనరావు పుష్పవల్లి సేవా ట్రస్టు సభ్యులు వివరించారు. సాహితీవేత్త రాధాకృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాడి పోషకులకు మందుల పంపిణీ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: కావూరివారిపాలెంలో మంగళవారం పశు వైద్యశిబిరం నిర్వహించారు. పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ మురళీకృష్ణ, చిట్టిబాబు, శివారెడ్డి, పావని, గోకుల్ మిషన్ సభ్యులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనలపై కేసుల నమోదు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు సంఘటనలపై కేసులు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు. మండలంలోని కలవకూరు గ్రామానికి చెందిన ఆర్.షణ్ముఖ ఆటో చోదకుడిగా పనిచేస్తున్నాడు. ఈ ఏడాది అక్టోబరు 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని మూడున్నర సవర్ల బంగారు, వెండి వస్తువులు అపహరించారు. మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

✦ పట్టణంలోని పోతురాజుగండి సమీపంలో నివసించే వై.ప్రసన్నాంజనేయులు ద్విచక్రవాహనాన్ని ఫైనాన్స్‌లో కొనుగోలు చేశాడు. కంతులు వసూలు చేసేందుకు వచ్చిన ముగ్గురు యువకులు సక్రమంగా చెల్లించడం లేదంటూ దాడి చేసి, గాయపరిచినట్లు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ డి.రవి తెలిపారు.

అలరించిన మహిళల కోలాటం

అమ్మవారి ఆలయం ఎదుట ప్రదర్శన చేస్తున్న మహిళలు

నూతలపాడు(పర్చూరు), న్యూస్‌టుడే: గ్రామంలోని శ్రీ పోలేరమ్మ దేవాలయం ఎదుట మంగళవారం రాత్రి మహిళలు చేసిన కోలాట ప్రదర్శన అలరించింది. గ్రామంలోని రెడ్డిపాలెంనకు చెందిన సుమారు 30మందికి పైగా మహిళలు కొన్ని రోజులుగా జాగర్లమూడి గ్రామానికి చెందిన జె.పద్మావతి ఆధ్వర్యంలో కోలాటం నేర్చుకున్నారు. తొలి ప్రదర్శన అమ్మవారి ఆలయం ఎదుట ఇవ్వడంతో గ్రామంలోని మహిళలు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

నేడు సైన్స్ ప్రదర్శన

చీరాల గ్రామీణం, అద్దంకి: చీరాల, అద్దంకి మండల స్థాయి, సైన్స్ ప్రదర్శనలు బుధవారం నిర్వహించనున్నారు. పేరాల పురపాలక, అద్దంకి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు ఎంఈవోలు టి.రమాదేవి, డి.గంగాధర్, కేవీ.శ్రీనివాసరావులు తెలిపారు.

ప్రథమ వర్ధంతి



జననం 01-07-1947
మరణం 28-12-2024

కీ॥శే॥ ఉల్చి వెంకటరావు గారు
(Retd. Mail Guard)

నువ్వు నా చేయి పట్టుకొని నడిపిస్తున్నప్పుడు తెలియలేదు,
ఒక మహోనుభావుడి అడుగుజాడల్లో నడుస్తున్నానని..
నువ్వు భుజాల మీద కూర్చోబెట్టుకొని లోకం చూపిస్తున్నప్పుడు
తెలియలేదు, దేవుడి మీద కూర్చుని లోకం చూస్తున్నానని..
నువ్వు సలహాలు ఇస్తున్నప్పుడు తెలియలేదు, ఒక యోధుడి
జీవిత అనుభవాలను తెలుసుకొంటున్నానని.. నువ్వు నా గెలుపు కోసం
పడే తపనను చూసినప్పుడు తెలియలేదు నువ్వు లేకపోతే నాకు
జీవితం లేదని.. నీ ఋణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిది,
నీ జ్ఞాపకాలు కట్టె కాలే వరకు చెరిగిపోనివి!

భార్య: ఉల్చి విజయలక్ష్మి
కుమార్తెలు:
మల్లెల సునీత, కందిపాటి నీలిమ, సోమిశెట్టి అంజనీదేవి
కుమారుడు: ఉల్చి అంజినాయుడు
అల్లుళ్ళు, కోడలు, మనుమలు మరియు మనుమరాళ్ళు

సంవత్సరీకం: ది. 17-12-2025 బుధవారం సోపిరాల, చినగంజాం నందు జరుగును. ✆ 98494 35184

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
ఒంగోలు మెయిన్ బ్రాంచి
337-1-350, ట్రంక్‌రోడ్, ఒంగోలు, ఏపి-523001.
ఫోన్: 08592-233033, 233144.
Email: ubin0804002@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

తేది.05-12-2025

చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద
ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): **1. శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి** (ఋణగ్రహీత), తండ్రి: హరి ప్రభాకర్, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. **2. శ్రీ లక్ష్మి చంద్రపాటి** (సహ-పూచీదారు), భర్త: ప్రద్యుమ్న చంద్రపాటి, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. **3. శ్రీ పురాణం రఘునాథ్**, తండ్రి: రామకృష్ణశాస్త్రి, 3-214, బ్రాహ్మణ బజార్, జె పంగులూరు, ప్రకాశం జిల్లా, ఏ.పి-523261, ఆంధ్రప్రదేశ్.

అయ్యా / అమ్మా,
విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ చిరునామాదారు మా ఒంగోలు మెయిన్ బ్రాంచ్-04001 నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొందియున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలలో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను **28-10-2025**న నిరర్ధక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. **తేది.28-11-2025** నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము **రూ.12,07,611/-** (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము). బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ, మీలో నెం.1వ వారు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	28-10-2025 నాటికి NPA బకాయి మొత్తం	వర్తించని వడ్డీ 21.04.2025 నుండి 27.07.2025 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు & ఛార్జీలు	బకాయి మొత్తం
హెచ్ఎల్‌పీజియన్	రూ.11,68,428/-	రూ.20,743/-	18,439/-	0.00	రూ.12,07,611/-
మొత్తం బకాయి					రూ.12,07,611/-

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు **శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి గారు ది.30-11-2018**న దస్తావేజులను సమర్పించి సెక్యూరిటి వడ్డీని సృష్టించిఉన్నారు.

తనఖావుంచబడిన ఆస్తి యొక్క వివరములు:
(రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.532/2019 తేది:18.01.2019)

1. ప్రకాశం జిల్లా - ఒంగోలు ఎస్.ఆర్.ఓ-ఒంగోలు మండలం - పెళ్ళూరు గ్రామ పంచాయితీ సర్వే నెం.256/1, సబ్-డివిజన్ 256/1డి లోని 0.73 1/4 సెంట్ల విస్తీర్ణంలో, మార్పిడి తర్వాత మిగిలిన 0.686 సెంట్లు లేదా 29884.00 చదరపు అడుగులు లేదా 415 గదులు 4 చదరపు అడుగులు లేదా 3320 4/9 చదరపు గజాలు లేదా 2275.80 చదరపు మీటర్ల ఖాళీ స్థలంనకు **సరిహద్దులు : తూర్పు:** గెట్టుబోయిన నరసింహారావు స్థలం - 241 అడుగులు, **దక్షిణం:** గెట్టుబోయిన శ్రీనివాసరావు స్థలం - 124 అడుగులు, **పడమర:** గెట్టుబోయిన నరసింహారావు స్థలం - 241 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు - 124.
2. పైన పేర్కొన్న స్థలంలో, స్టిల్ట్ మరియు జి+4 అంతస్తుల "జి.కె.ఆర్. గార్డెన్స్" భవనం యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న ప్లాట్ నెం.508, 1200 చదరపు అడుగుల విస్తీర్ణంతో (స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఉమ్మడి ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా), అన్ని అనుబంధ సౌకర్యాలతో ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది. దీనికి **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండ, **దక్షిణం:** సూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండ, **ఉత్తరం:** లిఫ్ట్ మరియు మెట్ల మార్గం.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.12,07,611/- (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన సుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థలం : ఒంగోలు
తేది : 05-12-2025
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు.

ఈనాడు
చిత్తూరు
బుధవారం డిసెంబరు 17, 2025

60 పైగా తీర్మానాలకు ఆమోదం

● తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతన పాలకమండలి సభ్యులు మంగళవారం స్థానిక అన్నమయ్య భవనంలో సమావేశమై 60కి పైగా తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీర బ్రహ్మం పాల్గొన్నారు. ● తితిదే ఆలయాలకు అవసరమైన ధ్వజ స్తంభాలు, రథాల తయారీకి పలమనేరులో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలు పెంచడం. ● దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై సమగ్ర విధానం. ● తలకోనలోని సిద్ధేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రెండోదశలో రూ.14.40 కోట్లు మంజూరు. ● తితిదే ఇంజినీరింగ్ విభాగంలో ఇప్పటికే ఇచ్చిన ప్రకటన మేరకు 60 పోస్టుల భర్తీ. ● శ్రీవారి పోటులో 18 పోటు సూపర్‌వైజర్ (పాచక) పోస్టుల సృష్టి. ● తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్లకు వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని పేర్ల మార్పునకు కమిటీ ఏర్పాటు. ● శ్రీవారి ఆలయంలో ప్రధాన సన్నిధి యాదవతోపాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టు సృష్టి, నిబంధనల మేరకు భర్తీకి ఆమోదం. - న్యూస్‌టుడే, తిరుమల

నమస్తే.. ఏపీఎస్పీడీసీఎల్ సార్

■ నేటి నుంచి కొత్త పలకరింపు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: వినియోగదారుడే మన సంస్థకు మొదటి పౌరుడు.. వారిని అభిమానించడం మన కర్తవ్య ధర్మం. వినియోగదారులు సమస్యలపై ఫోన్‌చేస్తే తొలి పలకరింత 'నమస్తే ఏపీ ఎస్పీడీసీఎల్ సార్, నమస్తే ఏపీఎస్పీడీసీఎల్ మేడమ్' అని సంబోధించాలని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్‌ఈ ఇస్మాయిల్ ఆదేశించారు. మంగళవారం ఎస్‌ఈ కార్యాలయంలో ఇంజినీర్లు, అధికారులు, ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ తొలి పలకరింత ఎస్‌ఈ నుంచి షిఫ్ట్ ఆపరేటర్ వరకు బుధవారం నుంచే పాటించాలని సూచించారు.

పరవళ్ల.. కుప్పం

కృష్ణా జలాలతో మరువ పారుతున్న దళవాయి కొత్తపల్లె చెరువు

■ నిండు కుండల్లా మారిన వంద చెరువులు

■ జనవరి వరకు కృష్ణమ్మ ప్రవాహం

హంద్రీనీవా యజ్ఞం ఫలిస్తోంది. కుప్పం కరవును జయిస్తోంది. సీఎం చంద్రబాబు దార్శనికత త్రిరాష్ట్ర కూడలి ముఖచిత్రాన్నే మార్చుతోంది. ఎలాంటి ప్రాజెక్టులు లేని చోట.. సాధారణ వర్షపాతం నమోదు కాకుంటే తాగు, సాగునీటికి తిప్పలు తప్పని ప్రాంతం నేడు ఎక్కడ చూసినా నిండుకుండలే కనిపిస్తున్నాయి. సీఎం ప్రత్యేక చొరవతో ఈ ఏడాది హంద్రీ-నీవా పూర్తికావడంతో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. దీంతో ఈ ఏడాది వరుణుడి కరుణ లేకపోయినా.. నియోజకవర్గంలోని చెరువులు జలకళ సంతరించుకుని అన్నదాతల్లో ఆనందం నింపుతున్నాయి. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రెండు నియోజకవర్గాల్లో..

హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటివరకు వంద చెరువుల వరకు నింపినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రధాన చెరువులను నింపి వీటి ద్వారా కింద చెరువులకు విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

కరవు మాయం

2017లో వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర కరవు నెలకొంది. ఆ సమయంలో గడ్డిపోచ సైతం లభించకపోవడంతో పశుపోషకులు గుడుపల్లె ప్రాంత రైతులు బెంగళూరుకు వెళ్లి అక్కడ కొన్ని ప్రాంతాల్లో పచ్చిగడ్డిని సేకరించి సాయంత్రానికి రైళ్లలో గ్రామాలకు వచ్చేవారు. ప్రస్తుత మార్పుపై పాడిరైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరమసముద్రం చెరువుకు జలహారతి ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు (పాత చిత్రం)

అంకెల్లో..

☛ కుప్పం బ్రాంచి కెనాల్‌కు చేసిన ఖర్చు రూ.130.994 కోట్లు

☛ 110 చెరువులకు 0.61 టీఎంసీల అవసరం కాగా చెరువుల విస్తరణతో ఇప్పటికే టీఎంసీ పైగా నీళ్లు చేరాయి.

☛ ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం 6,300 ఎకరాలు

చెర్లోపల్లిలో అదనంగా నిల్వ

జనవరి వరకు కృష్ణా జలాలు ప్రవహిస్తాయి. అనంతపురం జిల్లాలోని చెర్లోపల్లి జలాశయంలో అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటిని నిల్వ చేస్తున్నాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని వంద చెరువులను నింపాం. మిగిలిన పది చెరువులను జనవరి నెలాఖరుకు నింపేలా లక్ష్యం పెట్టుకున్నాం. - గోవర్ధన, డీఈఈ

రష్యా భామలు.. మెచ్చిన అందాలు

ముక్కంటి ఆలయ శిల్పకళా సౌందర్యానికి రష్యా భామలు తన్మయత్వం చెందారు. మంగళవారం వారు వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఆసక్తి ఉందా.. శిక్షణ మీకోసమే

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: యువత, మహిళల ఉపాధి, వ్యాపారాభివృద్ధికి శ్రీపద్మావతి వర్సిటీ అండగా నిలుస్తోంది. లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్‌బీఐ)తో కలిపి గృహవిజ్ఞాన శాస్త్రం, సెరికల్చర్, మహిళా అధ్యయన విభాగాల సమన్వయంతో శిక్షణ కేంద్రాలను వర్సిటీలోని గోదావరి బ్లాక్‌లో సోమవారం ప్రారంభించారు. ఇక్కడి విద్యార్థినులు, సిబ్బందే కాకుండా ఆసక్తిగల బయటి ప్రాంత మహిళలు ఎవరైనా శిక్షణలో చేరి ఉపాధి బాటలు వేసుకోవచ్చు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు, మహిళలు

టైలరింగ్‌లో..

ప్రతిరోజూ సాయంత్రం 4-6 గంటల వరకు శిక్షణ ఇస్తారు. 50 వరకు కుట్టు, జిగ్‌జాగ్ మిషన్లను ఏర్పాటు చేశారు. శిక్షణ కాలం 3 నెలలు. విద్యార్థినులు నెలకు రూ.250, బోధనేతర సిబ్బంది రూ.500, బోధనా సిబ్బంది రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇతర ప్రాంత మహిళలు మూడు నెలలకు రూ.2 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

సంప్రదించాల్సిన నం. : **90303 84165**

పుట్టగొడుగుల పెంపకం

పదోతరగతి, ఇంటర్ పూర్తిచేసిన మహిళలకు శని, ఆదివారాల్లో శిక్షణ ఉంటుంది. కాలపరిమితి మూడునెలలు. త్వరలోనే శిక్షణ ప్రారంభమవుతుంది.

సంప్రదించాల్సిన నం. : **94405 06558**

బేకరీ యూనిట్

ఇక్కడి ప్రత్యేక యూనిట్‌లో వారం నుంచి పది రోజుల్లోపు కేకులు, బ్రెడ్, పఫ్, బిస్కెట్లు వంటి పది రకాల ఉత్పత్తులపై నిపుణులు శిక్షణ ఇస్తారు. రూ.వెయ్యి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైన యంత్ర పరికరాలన్నింటినీ అందుబాటులో ఉంచారు. శిక్షణ అనంతరం బేకరీ ఏర్పాటుకు సలహాలు, సూచనలు ఇస్తారు. శిక్షణ త్వరలోనే ప్రారంభంకానుంది.

సంప్రదించాల్సిన నం. : **94414 96040**

బడికి వెళ్లాలంటే.. గండాలు దాటాల్సిందే

పుంగనూరు మండలం మొరుంపల్లె, ధర్మావరంపల్లె, బుర్రావారిపల్లె, సొసైటీ కాలనీకి చెందిన విద్యార్థులు గతంలో మొరుంపల్లెలోని పాఠశాలలో విద్యనభ్యసించేవారు. ప్రాథమికోన్నత పాఠశాలను ఎత్తివేయడంతో ప్రస్తుతం 80 మంది విద్యార్థులు బండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్తున్నారు. రోడ్డు మార్గంలో పాఠశాలకు వెళ్లాలంటే 4 కి.మీ. చుట్టుకుని వెళ్లాలి. పైగా సమయానికి బస్సులు, ఆటోల సౌకర్యం లేదు. దీంతో విద్యార్థులు మొరుంపల్లె నుంచి బండ్లపల్లెకు పొలాలు, వంకల గుండా రెండు కి.మీ. నడిచి వెళ్తున్నారు. వర్షాలు కురిసిన సమయంలో వంకలో లోతు ఎక్కువగా ఉంటుందని, పొలాల గుండా దారి సౌకర్యం కల్పిస్తే అరగంటలో పాఠశాలకు చేరుకుంటామని వారు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

చిత్తూరుకు షణ్ముగం.. తిరుపతికి పనబాక?

ఈనాడు- తిరుపతి; న్యూస్‌టుడే, చిత్తూరు (జిల్లా పంచాయతీ): తెదేపా పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం ఓ స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. తిరుపతికి పనబాక లక్ష్మి, చిత్తూరుకు షణ్ముగం పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

ఒకే సామాజిక వర్గం నుంచి అవకాశం

షణ్ముగంరెడ్డి

చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణానికి చెందిన షణ్ముగంరెడ్డి (బీసీ వన్నెకుల క్షత్రియ)ని పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తోంది. ఆయన 1999 నుంచి పార్టీలో ఉన్నారు. 2008-14, 2018-21 వరకు 11 ఏళ్లపాటు పుత్తూరు పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శిగా, 2016-18 మధ్య తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఉన్నారు. పూర్వ సి.ఆర్.రాజన్, షణ్ముగంరెడ్డిలు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. వీరిద్దరూ రేసులో నిలవగా ఐవీఆర్‌ఎస్ విధానంతో ఇటీవల జిల్లాలోని తెదేపా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు, ఎమ్మెల్యేల సిఫార్సులనూ పరిగణనలోకి తీసుకున్నారు. జిల్లాలోని అత్యధిక ఎమ్మెల్యేలు, ఐవీఆర్‌ఎస్‌లో పార్టీ శ్రేణులు మద్దతివ్వడంతో షణ్ముగంరెడ్డి పేరును పార్టీ అధిష్ఠానం ముందుంచింది. ప్రధాన కార్యదర్శి రేసులో తవణంపల్లె మండలం కొండ్రాజుకాలువ గ్రామానికి చెందిన సునీల్‌కుమార్ చౌదరి ఉన్నారు.

సుదీర్ఘ రాజకీయ అనుభవం

పనబాక లక్ష్మి

పనబాక లక్ష్మి మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నారు. మూడుసార్లు నెల్లూరు నుంచి మరోసారి బాపట్ల నుంచి ఎంపీగా గెలుపొందారు. 2004-14 వరకు యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. 2019లో తెదేపాలో చేరారు. రెండుసార్లు పోటీచేసినా విజయం సాధించలేకపోయారు. 2024 ఎన్నికల్లో తిరుపతి లోక్‌సభ స్థానం భాజపాకు వెళ్లింది. ఈ నేపథ్యంలోనే తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా, గతేడాది తితిదే పాలకమండలి సభ్యురాలిగా నియమించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానానికి చెంచు రామయ్య/కామేశ్వర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి.

నేతన్న నేస్తం.. లేదన్నా!

వెంకటగిరిలో మూతపడిన మగ్గం

పుత్తూరు, వెంకటగిరి, న్యూస్‌టుడే: చేనేత పరిశ్రమ నానాటికీ తిరోగమనం దిశగా పయనిస్తోంది. మార్కెటింగ్ సమస్యలతో కుదేలవుతున్న పరిశ్రమను తాజాగా మానవవనరుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇటీవలి వర్షాలతో కార్మికులు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయారు. ప్రభుత్వం అందించే సాయం కోసం వారు ఎదురుచూస్తున్నారు. ● ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేనేత వృత్తిని నమ్ముకుని 15,475 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎన్నికలకు ముందు నేతన్న నేస్తం కింద రూ.25వేలు ఇస్తామని ప్రకటించినా నేటికీ అమలుకాలేదు. ● వర్షాల సమయంలో 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, చక్కెర, లీటరు పామాయిల్, ఆలుగడ్డలు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామన్న ప్రకటన మేరకు సీఎం చంద్రబాబు జీవో అమలు చేయాలని చెప్పినా విద్యుత్తు శాఖ నుంచి స్పందన లేదు. ● ప్రస్తుతం 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు మాత్రమే అందుతోంది.

ఉమ్మడి జిల్లాలో చేనేత కుటుంబాల వివరాలిలా..

గుర్తింపు పొందినవి:	3320
మగ్గం కలిగినవి :	4250
ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వారు:	15,475

ప్రభుత్వం ఆదుకోవాలి..

దివ్యాంగురాలైన కుమార్తెతో కలిసి జీవిస్తున్నా. మగ్గం పనికి వెళ్తేనే పూట గడుస్తోంది. వర్షం కారణంగా పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం. నేతన్ననేస్తం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. - భద్రమ్మ, వెంకటగిరి

సేవా టికెట్లు.. ఇక అరచేతిలో

భక్తులకు ఆన్‌లైన్ టికెట్లు అందజేస్తున్న ఈవో కిశోర్, అధికారులు

కాణిపాకం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాల్లో సేవలు సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలు ప్రారంభించింది. దీనిలో భాగంగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సేవ, ఆర్జిత సేవ, దర్శనం, వసతి, ప్రసాదం టికెట్లు ఎక్కడి నుంచైనా పొందే సౌలభ్యం తీసుకొచ్చారు. నూతన వెబ్‌సైట్, వాట్సప్‌ను రూపొందించారు. వీటి ద్వారా అరచేతిలో టికెట్లు పొందే అవకాశం కల్పించారు. ● ఈ ఆలయానికి నిత్యం దేశ, విదేశాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. చాలా మంది ఆర్జిత, ఇతర సేవల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతారు. గతంలో నేరుగా వచ్చి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. https://www.srikanipakadeasthanam.com,https://www.aptemples.ap.gov.in లేదా వాట్సప్ 95523 00009లో పొందవచ్చు.

ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు

భక్తుల సౌలభ్యం కోసం పలుచోట్ల ఆన్‌లైన్ సేవా టికెట్ల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతానికి ఆలయం వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రం ఉంది. ఎప్పటికప్పుడు సిబ్బంది ఆన్‌లైన్‌లో సేవా టికెట్లు ఇస్తున్నారు. వీటికి విస్తృత ప్రచారం కల్పించేలా ఆలోచన చేస్తున్నాం. కియోస్క్ యంత్రాలు తీసుకువస్తున్నాం. ఆన్‌లైన్ సేవలను భక్తులు వినియోగించుకోవాలి. - పెంచల కిశోర్, ఈవో

ఇవీ వివరాలు..

రోజు దర్శనానికి వచ్చే భక్తులు: సుమారు **25** వేల మంది
వారాంతాల్లో: **45** వేలకు పైగా ఏడాదిలో: సుమారు **3** కోట్లు

అక్రమ ఖనిజం

■ సిలికా రవాణాలో రూ.266 కోట్ల దోపిడీ

■ భారీగా పడిపోయిన ప్రభుత్వ ఆదాయం

చిల్లకూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో జరిగిన ఖనిజ దోపిడీపై చర్యలు కరవయ్యాయి. అక్రమాలపై కూటమి ప్రభుత్వం ఈ ఏడాది మొదట్లో సర్వే చేయించింది. 19 లక్షల టన్నులు తరలిపోయినట్లు లెక్క తేలగా రూ.266 కోట్లు ఖజానాకు నష్టం వాటిల్లినట్లు గుర్తించింది. తాఖీదులిచ్చి సరిపెట్టారేగానీ అక్రమార్కులపై నేటికీ చర్యల్లేవు. ప్రస్తుతం ఖనిజం నాణ్యత కొరవడి ప్రభుత్వ ఆదాయం గణనీయంగా తగ్గింది. ఇతర ప్రాంతాలకు తరలించే ఖనిజం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

సిలికా ఖనిజాన్ని తవ్వుతున్న యంత్రం

తిరోగమనం దిశగా..

● దేశంలోనే అరుదుగా దొరికే సిలికా ఖనిజం చిల్లకూరు, కోట మండలాల్లో లభ్యమవుతోంది. ● ఇక్కడ దాదాపు ఆరువేల హెక్టార్లలో ఖనిజం నిక్షిప్తమై ఉంది. రెండు మండలాల నుంచి గతంలో నెలకు మూడు లక్షల టన్నుల మేర ఇతర రాష్ట్రాలకు రవాణా అయ్యేది. పరిశ్రమల డిమాండ్ లేకపోవడంతో 70 వేల టన్నులకు పరిమితమైంది. ఇతర రాష్ట్రాల నుంచి డిమాండు లేకుంది. ● గతంలో రాయల్టీ రూపేణా నెలకు రూ.9 కోట్ల వరకు జమయ్యేది. ● ప్రస్తుతం రూ.3.50 కోట్లకు పరిమితమైంది.

ప్రత్యామ్నాయం చూసుకోవడంతో

ఇక్కడి గనుల్లోంచి వెలికితీసిన సిలికా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లోని గాజు పరిశ్రమలకు రవాణా అయ్యేది. వైకాపా హయాంలో లక్షల టన్నుల ఖనిజం అప్పటి పెద్దల కనుసన్నల్లో సరిహద్దులు దాటి వెళ్లిపోయింది. 2024లో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే తవ్వకాలకు బ్రేక్ పడింది. కూటమి సర్కారు కొలువుదీరి ఎనిమిది నెలలు గడిచేదాకా తవ్వకాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో పరిశ్రమల వారు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నారు. వ్యాపారులు, పరిశ్రమల వారికి గతంలో విక్రయించే ధరలో కొంతమొత్తాన్ని పెంచారు. ఇది కూడా ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపింది.

40 అడుగుల లోతువరకు

తీర ప్రాంతంలో ఖనిజ నిల్వలు దాదాపుగా కనుమరుగైపోయాయి. 30- 40 అడుగుల లోతు వరకు తవ్వడంతో గుంతల్లో నీరు చేరింది. మరోవైపు ఇక్కడి పొలాలు సాగుకు పనికిరాకపోవడంతో అన్నదాత కన్నీరు కారుస్తున్నారు.

203 అదనపు పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదనలు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో 203 అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపించినట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోగస్, మృతుల పేర్లను జాబితా నుంచి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించే అవకాశం ఉందన్నారు. అనంతరం ఈవీఎం గోదాముని పరిశీలించారు. డీఆర్వో మోహన్‌కుమార్, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పాలారు.. సంరక్షణకు కదిలారు

☛ కూటమి సర్కారు చొరవ..

☛ రూ.59.27 కోట్లతో చెక్‌డ్యాంల పటిష్ఠత పనులు

● కుప్పం నియోజకవర్గంతో పాటు పలమనేరు పరిధిలోని వి.కోట మండలంలో 47 కి.మీ పరిధి విస్తరించి ఉన్న పాలారు నదీ జలాలను ఒడిసి పట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. పాలారులో వర్షపు నీటి సంరక్షణకు సీఎం చంద్రబాబు ఆదేశాలతో అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతోంది. - న్యూస్‌టుడే, శాంతిపురం

ఐదేళ్ల వైకాపా పాలనలో పాలారు చెక్‌డ్యాంల దుస్థితిని పట్టించుకోలేదు. నదీ జలాల సద్వినియోగానికి రెండు చోట్ల చిన్నపాటి రిజర్వాయర్‌లను నిర్మిస్తామన్న జగన్ హామీ కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన వెంటనే పాలారు జల సంరక్షణకు సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. నాలుగు మండలాల్లో 17 చోట్ల చెక్‌డ్యాంల పునర్నిర్మాణం, మరమ్మతులకు రూ.59.27 కోట్ల అంచనాలతో నిధులు మంజూరు చేస్తూ.. నీటిపారుదల శాఖ ఈ ఏడాది జూన్‌లో ఉత్తర్వులను జారీ చేసింది. కుప్పం మండలంలోని కంగుంది వద్ద శ్యామన్న చెక్‌డ్యాం పునర్నిర్మాణానికి గతంలో రూ.4.45 కోట్లు అంచనా కాగా... సవరించిన అంచనా మేరకు సోమవారం రూ.10.17 కోట్లు నిధులు మంజూరు చేశారు.

ప్రారంభమైన పనులు..

రామకుప్పం- **2** శాంతిపురం- **6**
కుప్పం- **5** పలమనేరు, వి.కోట- **4**

శాంతిపురం పరిధిలో నిండుగా..

22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ

చిత్తూరు (నేరవార్తలు): కానిస్టేబుళ్లుగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణ కోసం వెళ్లనున్న అభ్యర్థులు ఈనెల 20న ధ్రువపత్రాలతో జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి రావాలని ఎస్పీ తుషార్ డూడి సూచించారు. అసలు ధ్రువపత్రాలు, సర్వీసు బుక్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, రూ.100 స్టాంప్ పేపర్ అగ్రిమెంట్ బాండ్ తీసుకురావాలన్నారు. ఈనెల 22 నుంచి శిక్షణ పురుషులను ఏలూరు జిల్లాలోని పెదవేగిలో మహిళా అభ్యర్థులకు ఒంగోలు కేంద్రంలో శిక్షణకు పంపిస్తామన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. సోమవారం శ్రీవారిని 70,251 మంది దర్శించుకున్నారు. రూ.4.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి. చలి తీవ్రత పెరిగింది. భక్తులు సేద తీరేందుకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

తుడా.. స్మార్ట్ విలేజ్‌లు

పెరుమాళ్లపల్లెలో తుడా, ఐసీఎల్ఈఐ బృందం అధ్యయనం

తిరుపతి జిల్లాను శాస్త్రీయంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) ప్రయత్నాలు ప్రారంభించింది. ఐసీఎల్ఈఐ-లోకల్ గవర్నమెంట్స్ ఫర్ సస్టెయినబిలిటీ అనే ప్రముఖ సంస్థను ఆహ్వానించింది. తుడా పరిధిలోని 20 చెరువుల అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి కోరడంతో ఆ సంస్థ డైరెక్టర్ సౌమ్య చతుర్వేద, డిప్యూటి జనరల్ సెక్రెటరీ మణి కుమార్‌లతో కూడిన బృందం పర్యటించింది. తొలివిడతలో అవిలాల, పేరూరు చెరువుల అభివృద్ధి ప్రణాళికలపై నివేదిక సమర్పించాలని నిర్ణయించారు. చెరువుల అభివృద్ధి అంశం నగరంలో వరదల నియంత్రణ, వాటర్‌షెడ్ అధ్యయనం, భూగర్భజలాలు, గాలి నాణ్యత, జీవవైవిధ్యం, పచ్చదనం, పర్యావరణం వంటి అంశాలకు ముడిపడి ఉండేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఐసీఎల్ఈఐ స్పష్టం చేసింది. అనంతరం పెరుమాళ్లపల్లెలో బృందం పర్యటించింది. మండలానికో క్లైమేట్ స్మార్ట్ విలేజ్ రూపొందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయనున్నట్లు కార్యదర్శి శ్రీకాంత్‌బాబు తెలిపారు. - న్యూస్‌టుడే, తిరుపతి (వ్యవసాయం)

అంకుర ఆలోచనలకు ఆహ్వానం

వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల రైతులు, ఆయా రంగాల అభివృద్ధికి ఉపయోగపడే వ్యవసాయ అంకురాలను ప్రోత్సహించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ప్రయోజిత అగ్రి బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రానికి చెందిన ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అంగ్రూ), తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలోని పోషన్ ఇంక్యుబేటర్ 3 విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఏపీకి చెందిన ఔత్సాహికులు 2026 జనవరి 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు www.angraurabitpt.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని అగ్రి అంకుర ఆవిష్కరణల కేంద్రం సీఈవో డా.కదిరి మోహన్ సూచించారు. - న్యూస్‌టుడే, తిరుపతి(వ్యవసాయం)

(c) eenadu

టైగర్‌ను చూస్తే దడ.. హంటర్ వస్తే హడల్

జాగిలం విన్యాసం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: జోనా.. టైగర్.. సిరి.. హంటర్.. షైని.. క్యాండీ.. ఈ పేర్లు చెబితే నేరస్థులు అలర్ట్ పడతారు. ఇవి పోలీసు 'పేర్లే' కాదు.. ఆ శాఖలో సేవలందించే జాగిలాలు. అత్యంత సమస్యాత్మక కేసుల్లో ఆధారాలను గుర్తించి ఇప్పటికే సత్తా చాటాయి. హత్యలు, దోపిడీలు, చోరీలకు పాల్పడిన నిందితులను చాకచక్యంగా పట్టిస్తాయి. ఎర్ర చందనం స్మగ్లర్లు, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని గుర్తించాయి. ఇక హనీ.. కింబు.. గిరి.. ఐంద.. హన్సి.. సోనీ.. బ్యూటీ.. జాకీ.. ఇలా శిక్షణ పొందిన 17 జాగిలాలు తిరుపతిలో వస్తు ప్రముఖుల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు సేవలందిస్తున్నాయి.

హంటర్: జర్మన్ షెపర్డ్ జాతి. వయసు తొమ్మిదేళ్లు. ఎర్ర చందనం స్మగ్లర్లు ఏ మార్గంలో వెళ్లారు. దుంగలు ఈసుకెళ్లిన దారులేవి.. స్మగ్లర్ల వీరినే సంకేతాలు ఇస్తోంది. వాంటెడ్ సహాయంతో ఇప్పటి వరకు పలు చోట్ల దాచిన ఎర్ర దుంగలను పోలీసులు గుర్తించారు. నిందితులు వాడిన ఆయుధాలు, దొంగలను పసిగట్టి చూపుతుంది.

షైని: బెల్జియం మెలినోయిస్ జాతికి చెందిన షైని అంటే బ్యాంకు అధికారులకు ఊరట. ఏడేళ్ల వయసున్న జాగిలం నేర పరిశోధనలో కీలకంగా వ్యవహరిస్తోంది. బ్యాంకులో మేనేజర్ అసలు నగలు స్థానంలో నకిలీ నగలు పెట్టిన కేసులో క్లూ ఇచ్చింది. దీంతో త్వరగా పోలీసులు కేసు ఛేదించారు. ప్రముఖుల పర్యటన సందర్భంగా విమానాశ్రయం నుంచి తిరుమల వరకు ప్రత్యేకంగా తనిఖీలకు సహకరిస్తోంది.

క్యాండీ: లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందిన క్యాండీ పేలుడు పదార్థాలను ఇట్టే పసిగట్టేస్తోంది. ప్రముఖుల పర్యటనల్లో దీని తనిఖీ తప్పనిసరి.

సిరి: బెల్జియం మెలినోయిస్ జాతి. వయసు రెండేళ్లు.. గంజాయి, నేర పరిశోధనలో దిట్ట. ఓ విద్యార్థి ఒడిశా నుంచి కేరళకు గంజాయి తరలిస్తుండగా.. కారు అడుగున అరలో దాచిన సరకు గుర్తించింది.

టైగర్: బెల్జియం మెలినోయిస్ జాతి. వయసు ఏడేళ్లు. దీని పేరు చెబితే పాత నేరస్థులకు దడ పుట్టాల్సిందే. చిత్తూరు మండలం ముదికుంటపల్లెలో మహిళ హత్య కేసును ఛేదించింది. ఘటనా స్థలంలో చెప్పుల వాసనను బట్టి తమ్ముడు వదినను హతమార్చినట్లు కేసుకు క్లూ ఇచ్చింది. నాగలాపురం మండలం పులిగుండం వద్ద బావకు తెలియకుండా బావమరిది కాజేసిన రూ.8 లక్షల నగదు కేసును ఛేదించింది.

జోనా: బెల్జియం మెలినోయిస్ జాతి. గంజాయి, హత్యలు, చోరీలను ఛేదిస్తోంది. తిరుపతి కొరమేను గుంట సమీపంలో ఓ తల్లి తన మూడో కుమార్తె కనిపించడం లేదని పోలీసుల వద్ద మొరపెట్టుకోగా.. చిన్నపాప వస్త్రాల ఆధారంగా తల్లే నిందితురాలు అని జోనా గుర్తించింది. ఆమె ముందు కాలువ గట్టున వెళ్లి తర్వాత గుంటలో వచ్చి ఆగింది. పోలీసులు పరిశీలించగా చిన్నారి మృతదేహం లభ్యమైంది.

మాట్లాడుతున్న మునిశ్వరరెడ్డి

22న మామిడి రైతుల 'చలో కలెక్టరేట్'

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: మామిడి రైతుల బకాయిలు చెల్లించాలని డిమాండు చేస్తూ ఈనెల 22న 'చలో కలెక్టరేట్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా మామిడి రైతు సంఘాధ్యక్షుడు మునీశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి బంగారు మురళి తెలిపారు. మంగళవారం చిత్తూరులో సంఘ సమావేశం నిర్వహించారు. గుజ్జు పరిశ్రమలు కిలోకు ఇవ్వాల్సిన నగదు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు సురేంద్రన్, హేమలత, మునిరత్నంనాయుడు, మోహన్‌రెడ్డి, సందీప్, ఉమాపతి, త్యాగరాజులురెడ్డి, వెంగల్రాయరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడుతో దాతలు

తితిదేకు రూ.60 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్నప్రసాద ట్రస్టుకు దాతలు రూ.60 లక్షల విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడుకు బెంగళూరుకు చెందిన కె.ఎన్.నయన, వి.ప్రభా, ఎస్.రాజేష్, కె.ఎన్.సందీప్‌కుమార్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్, సత్యనారాయణ విరాళం డీడీలను అందజేశారు. దాతలను తితిదే ఛైర్మన్ అభినందించారు. తితిదే బోర్డు సభ్యుడు సదాశివరావు తదితరులు ఉన్నారు.

కోటూరులో.. మైలేరు పండగ

పలమనేరు మండలం కోటూరులో మంగళవారం మైలేరు పండగ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధిలో పశువుల పరుగు పందేలు చేపట్టారు. సమీపంలోని తమిళనాడు నుంచి కూడా పశువులను తీసుకొచ్చారు. వాటిని నిలువరించేందుకు యువత పోటీ పడ్డారు. పందేలను జనాలు ఆసక్తిగా తిలకించారు. - న్యూస్‌టుడే, పలమనేరు

అలిపిరిలో ఆధ్యాత్మిక టౌన్‌షిప్

సామాన్య భక్తులకే పెద్దపీట వేస్తూ తితిదే నిర్ణయం

ఈనాడు డిజిటల్, తిరుపతి: శ్రీవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు కష్టాలకు ఇక కాలం చెల్లనుంది. తిరుమలలో వసతి గదుల కోసం పడే పాట్లు ప్రైవేటు దోపిడీకి అడ్డుకట్ట వేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అలిపిరి వద్ద అత్యాధునిక హంగులతో 'ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్' నిర్మాణానికి శ్రీకారం చుట్టనుంది. ఇప్పుడున్న శిల్ప కళాశాలను మరో చోటకు తరలించి అందుబాటులో ఉన్న 20 - 25 ఎకరాల విశాల ప్రాంగణంలో ఈ భారీ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది.

అలిపిరిలోని శిల్ప కళాశాల

వసతి దొరక్క.. జేబులకు చిల్లు

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు నిత్యం 70 వేల నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తుంటారు. తగిన వసతి సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అనధికారిక 'హోమ్‌స్టే'లు, ప్రైవేటు లాడ్జీలు నిలువునా దోచుకుంటున్నాయి.

సీఎం సూచనల మేరకు

తిరుమల కాంక్రీట్ జంగిల్‌గా మారకుండా సీఎం చంద్రబాబు సూచనల మేరకు అలిపిరిలో టౌన్‌షిప్ నిర్మించాలని నిర్ణయించాం. త్వరలో ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. బడ్జెట్‌కు సంబంధించి అనుమతులు రాగానే నిర్మాణం మొదలవుతుంది. **- బీఆర్ నాయుడు, తితిదే ఛైర్మన్**

కొండపై పరిమితులు

తిరుమలలో భౌగోళికంగా స్థలం తక్కువగా ఉండటం, నీటి ఎద్దడి వంటి కారణాలతో అక్కడ కొత్తగా గదుల నిర్మాణం సాధ్యం కాదు. 7,500 వరకు గదులున్నా ఏమాత్రం చాలడం లేదు. దీంతో కొండపై వసతి దొరక్క భక్తులు రోడ్లపైన, షెడ్లలోనూ పడిగాపులు కాయాల్సి వస్తోంది. లాకర్లలో వస్తుసామగ్రి దాచిపెట్టి దర్శనాలకు వెళ్లేవారు వేల్లో ఉంటున్నారు. మరోవైపు ప్రైవేటు వాహనాల రద్దీ వారాంతాల్లో పదివేల వరకు ఉంటోంది. కాలుష్యం, రద్దీ, పార్కింగ్ వంటి సమస్యల నేపథ్యంలో వీటిని నియంత్రించే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం
కాణిపాకం గ్రామం- ఐరాల మండలం-చిత్తూరు జిల్లా
ఆర్.సి.నెం.ఎ1/4937/2025, తేది: 16-12-2025

[illegible]

ఇ-టెండరు, సీల్డు టెండరు మరియు బహిరంగ వేలము (స్వల్పకాలికము)

క్రమ సంఖ్య	ఐటమ్ వివరములు	కాలపరిమితి	ధరావతు రూ.
1	2	3	4
1	[illegible]	01-01-2026 నుండి 31-12-2026 వరకు (1 సంవత్సరము)	రూ.3,00,000/-
2	[illegible]	01-01-2026 నుండి 31-12-2026 వరకు (1 సంవత్సరము)	రూ.3,00,000/-
3	[illegible]	01-01-2026 నుండి 31-12-2028 వరకు (3 సంవత్సరములు)	రూ.3,00,000/-
4	[illegible]	01-01-2026 నుండి 31-12-2026 వరకు (1 సంవత్సరము)	రూ.1,00,000/-
5	[illegible]	01-01-2026 నుండి 31-12-2026 వరకు (1 సంవత్సరము)	రూ.25,000/-
6	[illegible]		రూ.25,000/-

[illegible] హెచ్చుపాట టెండరుదారుడు హెచ్చుపాట మొత్తము మరియు జి.యస్.టి 18%తో పాటు టెండరు జరిగిన రోజు సాయంత్రం 5.00గంటల లోపు దేవస్థానమునకు చెల్లించవలెను. ఇతర వివరములకు **www.tender.apeprocurement.gov.in**లో **apendowments marketing** నందు చూడవలెను మరియు కార్యాలయ ఫోన్ నెం.9963663518, 7382446489, 6305092566ల నందు సంప్రదించి వివరములు తెలుసుకొనవచ్చును.

శ్రీ స్వామివారి సేవలో.. సం/ - కె.పెంచల కిషోర్, కార్యనిర్వహణాధికారి మరియు ప్రత్యేక శ్రేణి ఉప కలెక్టర్

18న మెగా ఉద్యోగ మేళా

తిరుపతి (నగరపాలిక): పట్టణ ప్రాంత నిరుద్యోగుల కోసం మెప్మా ఆధ్వర్యంలో ఈ నెల 18న తిరుపతి కచ్ఛపి ఆడిటోరియంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ ఎఫ్రాయిమ్ తెలిపారు. మేళాలో 18కి పైగా బహుళజాతి సంస్థలు పాల్గొంటాయని చెప్పారు.

ప్రకృతి ఒడిలో జలకంఠుడి గుడి

ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన పచ్చని కొండల నడుమ జలకంఠేశ్వరాలయం విరాజిల్లుతోంది. ఇక్కడ ఏటా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహిస్తారు. అలాగే నూతన ఆంగ్ల సంవత్సరం రోజున వేలాది మంది పర్యాటకులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ రోజుల్లో మాత్రమే పర్యాటకుల సందడి ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ నిత్యం నీటి ఊట ఉండటం విశేషం. ఆలయానికి సమీపంలోనే సుబ్రహ్మణ్యస్వామి ఆలయం ఉంది. మండలంలోని చౌడేపల్లె-పలమనేరు ప్రధాన మార్గంలోని కోగిలేరు గ్రామం నుంచి 2 కి.మీ. అటవీ మార్గం గుండా వెళ్తే ఆలయానికి చేరుకోవచ్చు. అయితే ఆలయానికి రోడ్డు సౌకర్యం అంతంతమాత్రంగానే ఉంది. పర్యాటకుల సౌకర్యార్థం రోడ్డు సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

కుప్పంలో భూముల పరిశీలన

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పంలో ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డు తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఐఐసీ రాష్ట్ర డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం కుప్పం మండల పరిధి చెక్కునత్తం రెవెన్యూలో 330 ఎకరాలు, ఆవులనత్తం రెవెన్యూలో 34 ఎకరాల ప్రభుత్వ భూములను మండల సర్వేయర్ల ద్వారా గుర్తించినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ భూములను గుర్తిస్తున్న ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ తదితరులు

యాదమరిలో సేవలు అధ్వానం

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: వినియోగదారులు, రైతులతో స్నేహంగా మెలిగి, సమస్యలను పరిష్కరించాలని అధికారులను విద్యుత్తు శాఖ జిల్లా నోడల్ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం ఎస్ఈ కార్యాలయంలో ఇంజినీర్లు, ఉద్యోగులతో సమీక్షించారు. వినియోగదారులతో ఉద్యోగులు మమేకం కావాలన్నారు. గ్రామాలను సందర్శించే సమస్యలు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో యాదమరి, గంగవరం, పాలసముద్రం పరిధిలో ప్రజల నుంచి సంతృప్తి శాతం దారుణంగా ఉందని, సంతపేట, గిరింపేట, నిండ్రలో బాగుందన్నారు.

పర్యావరణ రక్షణ ఎంతో అవసరం

ఈనాడు-చెన్నై: భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని నెదర్లాండ్స్‌లోని అంతర్జాతీయ కోర్టు జడ్జి జస్టిస్ లియోనార్డో నెమర్ కాల్దీరా బ్రాంట్ తెలిపారు. అంతర్జాతీయ చట్టాల వెలుగులో పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయమై మంగళవారం చెన్నై వీఐటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ రక్షణకు ప్రత్యేకంగా అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని వివరించారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సెల్వం, చెన్నై వీఐటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.త్యాగరాజన్ పాల్గొన్నారు.

జస్టిస్ లియోనార్డో నెమర్ కాల్దీరా బ్రాంట్‌ను సత్కరిస్తున్న వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సెల్వం, చిత్రంలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్

టెట్ ప్రశాంతం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని పరీక్ష కేంద్రాల్లో టెట్ మంగళవారం ప్రశాంతంగా జరిగిందని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఉదయం 511 మందికి 443 మంది, మధ్యాహ్నం 151 మందికి 146 మంది పరీక్ష రాసినట్లు చెప్పారు.

రాయితీ ధరకు ఉద్యాన నారు..!

లభించే నారు	ధర (పైసల్లో)
టమాటా	20
వంగ	50
కాకర	50
బీర	50

ఉచితంగా లభించేవి
లలిత రకం.. వంగ
పాలి రకం.. కాకర

అంటుకట్టిన నార్లు ధర
టమాటా – రూ. 7
వంగ – రూ. 9

మండల హెచ్‌వోలను సంప్రదిస్తే చాలు..!

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం మండలం పెద్దబంగారునత్తం వద్ద ప్రభుత్వ నిర్వహణలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఉద్యాన పంటల నారును రాయితీ ధరకు రైతులకు అందిస్తున్నారు. జిల్లాలో విత్తనపు నారు అవసరమైన రైతులు మండలాల్లోని ఉద్యాన అధికారులను సంప్రదించి.. ఆధార్, భూమి వివరాల నకళ్లను అందజేస్తే.. నిర్దేశిత గడువులోనే నారు తీసుకెళ్లవచ్చని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్‌ఛార్జి హెచ్‌వో డింపు ప్రియ తెలిపారు.

గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

15 రోజులు ముందుగా చెప్పాలి..

కాకర, బీర, సొర (తీగ జాతి రకం) నార్లు అవసరమైన రైతులు 15 రోజులు ముందుగా వివరాలు అందించాలి. టమాటా, వంగ నారు కావాల్సిన రైతులు 30 రోజుల ముందుగా అధికారులను సంప్రదించాలని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్‌ఛార్జి హెచ్‌వో డింపు ప్రియ పేర్కొంటున్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, చిత్తూరు జిల్లా - 517247
అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, ఛీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెసర్స్ శ్రీ రామచంద్ర & కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జి. క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)
హామీదారు/లు: శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
డిమాండు నోటీసు తేది: తేది.28.02.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.02.2025 నాటికి రూ.1,04,23,297/- + తేది.28.02.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (ఏమైనా జమలు ఉన్నచో మినహాయించుకుని)

స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, పుంగనూరు ఉపజిల్లా, పుంగనూరు మండలం, కుమ్మరనాథం గ్రామ పంచాయతీ, బట్టందొడ్డి సర్వే (గ్రూపు), కొల్లవారిపల్లె గ్రామం దాఖలా, సర్వే నెం. 12-2, డ్రై ఎకరా 2.56 సెంట్లు. అందు నిర్మించిన ప్రధాన ఫ్యాక్టరీ భవనం1: తూర్పు నుండి పడమర 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 2: తూర్పు నుండి పడమర 18 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 3: తూర్పు నుండి పడమర 16 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, స్టోర్ రూమ్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 21 అ॥లు, వర్కర్స్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 43 అ॥లు, స్టాఫ్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 12 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు, ఆఫీస్ రూమ్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వరండా (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వేర్‌హౌస్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 129 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 92 అ॥లు
సరిహద్దులు: తూర్పు: గూడూరు భాస్కర్ గారి భూమి, పడమర: గూడూరు లక్ష్మన్న గారి భూమి, ఉత్తరం: పెంచుపల్లికి వెళ్లే రహదారి, దక్షిణం: సిద్దయ్య గారి తిప్పన్న, నాగప్ప, సుబ్బన్న తదితరుల భూమి.
సైడ్ డాక్యుమెంట్ నెం. 4835/2012, తేది: 30-10-2012 మరియు 4834/2012, తేది: 30-10-2012తో ఉన్న స్థిరాస్తి జి.క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప మరియు శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.2,30,79,000/- ధరావత్తు : రూ.23,07,900/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేది : 19-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.18-12-2025 నుండి 17-01-2026, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఆసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరముల కొరకు 1) శ్రీ కె. పరమేశ్వర, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.: 98850 40800, 2. శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336
తేది : 08-12-2025, ప్రదేశం: పుంగనూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

చిత్తూరు (మిట్టూరు): విద్యుత్తును పొదుపుగా వినియోగించడం అందరి బాధ్యతని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్, సూర్యఘర్ పథకం ఎస్ఈ విజయన్, విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఎస్సీ, ఎస్టీల ఇళ్లలో వెలుగులు నింపండి

చిత్తూరు (మిట్టూరు): పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేసి, వెలుగులు నింపాలని ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ అయూబ్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం విద్యుత్తు శాఖ కార్యాలయంలో ఇంజినీర్లు, అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 22 వేల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై పలకల ఏర్పాటు లక్ష్యం కాగా.. 26 వేల మంది అంగీకార పత్రాలు సమర్పించారన్నారు. వీరి ఆధార్ సంఖ్యలను అంతర్జాలంలో నమోదు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో తగినన్ని నియంత్రికలు అమర్చాలన్నారు. పీఎం కుసుమ్‌లో భాగంగా కుప్పంలో సౌర విద్యుత్తు ప్లాంటు పనులు వేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. సూర్యఘర్ పథకం అధికారి విజయన్ పాల్గొన్నారు.

ఇంద్ర బస్సు ఛార్జీల తగ్గింపు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక డిపో నుంచి విజయవాడకు నడిచే ఇంద్ర ఆర్టీసీ బస్సులో 10 శాతం ఛార్జీ తగ్గించినట్లు డీఎం దినేష్ తెలిపారు. పాత ఛార్జీ రూ.1,280లు కాగా కొత్త ఛార్జీ రూ.1,165లుగా నిర్ణయించడమైందన్నారు. పుంగనూరు-విజయవాడ వయా మదనపల్లె, తిరుపతి మీదుగా నడుస్తోందన్నారు. ఈ ఛార్జీలు బుధవారం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు.

పంటలపై ఏనుగుల స్వైర విహారం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్ర-తమిళనాడు సరిహద్దు నడుమూరు అటవీ ప్రాంతంలో మకాం వేసిన తొమ్మిది ఏనుగుల్లో ఒకటి హొసూరు వైపు వెళ్లిపోగా... మరో మూడు ఏనుగులు కంగుంది అడవిలోకి ప్రవేశించాయి. మిగిలిన ఐదు ఏనుగులు మోట్లచేను గ్రామ పరిసరాల్లో సంచరిస్తూ జనాన్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఏనుగులు పలువురికి చెందిన వరి బస్తాలను ధ్వంసం చేసినట్లు అటవీశాఖ సిబ్బంది తెలిపారు. మంగళవారం సాయంత్రం నాయనూరు మార్గంలో ఏనుగు రోడ్డు దాటుతూ కనిపించింది.

నాయనూరు మార్గంలో రోడ్డు దాటుతున్న ఏనుగు

మంటలు వ్యాపించి కారు దగ్ధం

మంటల్ని అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నరసారెడ్డికండ్రిగ వెళ్లే దారిలో మంగళవారం నిలిపి ఉంచిన కారులో మంటలు వ్యాపించి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే.. నాయుడుపేట మండలం అరవపెరిమిడి వాసి హరిబాబు, మరో ముగ్గురు కలిసి కారులో నరసారెడ్డికండ్రిగ వెళ్లే దారిని ఆనుకుని ఉన్న పాత సిమెంటు కంపెనీ వద్దకు వచ్చారు. అక్కడ కిందకు దిగి వేరే వారితో మాట్లాడుతుండగా కారులో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని అదుపులోకి తెచ్చారు. కారులో మంటలు వ్యాపించడానికి కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU e Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
CHITTOOR, Ramnagar Colony, Main Road, Near RTC 1 Depot, 75x200 Total 15000sft East Face Vacant Site for SALE. 8500511987.

తిరుపతి మెగాసిటీలో తక్కువ బడ్జెట్‌కే తూర్పుముఖం గల తుడా అప్రూవల్ ప్లాట్ తక్కువ ధరకు అందుబాటులో కలవు. ✆ 82470 75857, 94943 92069.

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

TO LET
తిరుపతి - కె.టి.రోడ్ చెంజీప్లాజా నందు 1st ఫ్లోర్ నెం. 103Aలో 300Sft గల ఫ్లాట్ ఆఫీసులకు, గెస్ట్‌హౌస్‌లకు అద్దెకు ఇవ్వబడును. Con: 9344899899.

JOBS
Wanted Managers/ Marketing Executive M/F. Telecallers/ Supervisor for Reputed Company @ Tirupati. ✆ 8919866477, 9704292788.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

WANTED Primary & Pre Primary Teachers all subjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ తిరుపతి. 9440729853.

తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 9000262278.

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

వైభవం.. గంగమ్మ సంబరం

కార్వేటినగరంలోని బంగారు గంగమ్మ జాతర మంగళవారం వేడుకగా జరిగింది. అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. యువకులు వివిధ రకాల వేషధారణల్లో వాయిద్యాల మధ్య అమ్మవారిని గ్రామంలో ఊరేగించారు. సీఐ హనుమంతప్ప, ఎస్సై తేజస్విని బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, కార్వేటినగరం

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

? ముక్కళత్తూరు పక్కాఇళ్ల కాలనీలో మట్టి దిబ్బలు పేరుకుపోయాయి. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **నాగమ్మ** ● పంచాయతీ సిబ్బందికి చెప్పి చదును చేయిస్తాం. - **కిరణ్, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

? పుత్తూరు పురపాలిక పరిధిలోని మహాలక్ష్మీపురం వద్ద మురుగు కాలువలో పూడిక తొలగించి రోడ్డుపై వేశారు. మళ్లీ కాలువలోకి చేరుతోంది. - **నరేష్** ● మట్టి దూరంగా తొలగించేలా చూస్తాం. - **మోహన్‌కృష్ణ, పారిశుద్ధ్య అధికారి** – న్యూస్‌టుడే, పుత్తూరు

16 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితం

ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నగరి, పుత్తూరు, న్యూస్‌టుడే: మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుందని ఆయుష్ డాక్టర్ హరీష్ అన్నారు. పుత్తూరు పురపాలికలో మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయ సంఘ మహిళలకు సఖి సురక్ష స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. రూ.10 వేల విలువైన పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. థైరాయిడ్, మధుమేహం, క్యాన్సర్, ఎనీమియా తదితర 16 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. కమిషనర్ నాగేశ్వరరావు, సీఎంఎం సునీత, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ● మెప్మా ఆధ్వర్యంలో నగరిలో 530 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పుర కమిషనర్ కె.వి.కృష్ణారెడ్డి తెలిపారు. మెప్మా పీడీ డా.రవీంద్ర, సి.ఎం.ఎం.ప్రసాద్, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, కార్యదర్శి శ్రీనివాసన్, వైద్యులు పాల్గొన్నారు.

పైపులకు లీకులు.. తాగునీటికి బ్రేకులు

తిరుపతి- అరక్కోణం మార్గంలో రోడ్డుపై లీకైన నీరు

పుత్తూరు, నగరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పుత్తూరు, నగరి జంట పురపాలికలు. ఈ ప్రాంతాల్లో తాగునీటి పైపులు దశాబ్దాల క్రితం వేసినవి కావడంతో లీకులు ఏర్పడుతున్నాయి. దీనికి తోడు ఎయిర్ వాల్వులు లేకపోవడం సమస్యగా మారింది. దీంతో తాగునీరు వృథాగా పోతోంది. రోడ్లు సైతం పాడవుతున్నాయి.

తరచూ మరమ్మతులు..

పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు, గేటుపుత్తూరులోని మహమ్మద్ వీధి, బలిజవీధి ప్రాంతాలతో పాటు పట్టణ పరిధిలో తరచూ పైపులు పాడవుతున్నాయి. నెలలో కనీసం రెండు, మూడు ప్రాంతాల్లో ఇదే సమస్య వస్తోంది. దీంతో ప్రతి నెలా రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అదనపు నిధులు ఖర్చవుతున్నాయి. పట్టణంలోని బెస్తవీధి, విష్ణుమహల్ ప్రాంతం, సదాశివేశ్వర ఆలయం ప్రాంతాల్లో తాగునీటి పైపులు పాడవగా రోడ్డు తవ్వి మరమ్మతులు చేశారు. ● కార్వేటినగరం మార్గంలోనూ ఎప్పటికప్పుడు పైపులు విరిగిపోతున్నాయి. నగరిలో ఉయ్యాల కాలువ వద్ద ఇదే సమస్య నెలకొంది. గాంధీనగర్‌లో పైపులు పాడవగా రూ.వేలల్లో ఖర్చు చేసి బాగు చేస్తున్నారు.

ఇవీ వివరాలు..

పట్టణం: పుత్తూరు
వార్డులు: 27
జనాభా: 65 వేలు
తాగునీటి సరఫరా: 15 వార్డుల్లో రోజూ సరఫరా చేస్తున్నారు. 12 వార్డుల్లో రెండు రోజులకు ఒకసారి.

పట్టణం: నగరి
వార్డులు: 29
జనాభా: 70 వేలు
తాగునీటి సరఫరా: అన్ని వార్డుల్లో రోజూ సరఫరా చేస్తారు. కానీ శివారు ప్రాంతాలకు సక్రమంగా నీరు చేరడం లేదు.

వాల్వులు అవసరం

తాగునీటి పైపులకు కొన్ని చోట్ల వాల్వులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అవి సక్రమంగా లేక నీటి సరఫరాలో ఒత్తిడి పెరిగితే పైపులు దెబ్బతింటున్నాయి. ఆయా ప్రాంతాల్లో రోడ్లపై నీరు ప్రవహించడంతో పాడవుతున్నాయి. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాల్వుల అవసరాన్ని గతంలో పనిచేసిన ఇంజినీర్లు గుర్తించినా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

పోటీ పడి.. విజేతలుగా నిలిచి

శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ఇస్తున్న హెచ్‌ఎం శరవణ

విజేతలతో శ్రీవేదవ్యాస విద్యానికేతన్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బాలసరస్వతి

పుత్తూరు పట్టణంలో శ్రీచైతన్య, శ్రీవేదవ్యాస విద్యానికేతన్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీచైతన్యలో జ్ఞానేష్, వేదాంత్‌సాయి, దుర్గేష్ విజేతలుగా నిలవగా హెచ్‌ఎం శరవణ బహుమతులు ఇచ్చారు. ● శ్రీవేదవ్యాసలో ప్రథమ, ద్వితీయ, తృతయ స్థానాల్లో నిలిచిన మహేశ్, నైషిత, హర్షికకు కరస్పాండెంట్ బాలసరస్వతి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు మోహన్, రూపావాణి, దివ్య, శంకర్‌కుమార్, రేవతి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం భువనేశ్వరి

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి బీచ్ త్రోబాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పుత్తూరు ప్రభుత్వ బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు 12 మంది సత్తా చాటి పతకాలు సాధించారని హెచ్‌ఎం భువనేశ్వరి తెలిపారు. వారిని మంగళవారం అభినందించారు. ఆర్ సర్జల, మానిని రజితాలు, కాన్సోలు సాధించినట్లు ఏపీ బీచ్ త్రోబాల్ ప్రెసిడెంట్ రేబారాణి, పీడీ గోవిందమ్మ తెలియజేశారు. వీరు త్వరలో విశాఖపట్నంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లనున్నట్లు తెలియజేశారు.

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి వినతి

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల భవిష్య నిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినాయకం విజ్ఞప్తి చేశారు. జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడును ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు మంగళవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. కారుణ్య నియామకాల్లో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, పీఎఫ్ రుణాలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి తుది మొత్తాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురళి, బాబ్జి, నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు

నగరి, విజయపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంఈవో నమశ్శివాయం అన్నారు. నగరి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహ సమాచారం తెలిస్తే 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. హెచ్‌ఎం పార్వతి, సూపర్‌వైజర్లు శ్యామిని, ఇందిర, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ● విజయపురం మండలంలోని పన్నూరు పాఠశాలలో సీడీపీవో ఇందిరాప్రియదర్శిని, సూపర్ వైజర్లు శ్యామల, లక్ష్మి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

గిరింపేట నగరపాలక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మోహన్‌తో విజేతలు

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు ఇస్తున్న చిత్తూరు ప్రభుత్వోన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం శ్రీనివాసులు

చిత్తూరు నగరంలోని గిరింపేట నగరపాలకోన్నత, నగరంలోని ప్రభుత్వోన్నత పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. గిరింపేట పాఠశాలలో డి.వర్షిత, జె.ఎస్.లాస్య, ఆర్.పూర్విమ విజేతలుగా నిలవగా హెచ్‌ఎం మోహన్ బహుమతులు ఇచ్చారు. ● నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎ.గిరిధర్, జె.పూర్తి, కె.లాస్య గెలిచారు. వీరికి ఇన్‌ఛార్జి హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

18న విగ్రహాల తొలగింపు

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి- చెన్నై జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న విగ్రహాలు, భవనాలను ఈనెల 18న తొలగించనున్నట్లు ఆర్డీవో అనుపమ తెలిపారు. తహసీల్దార్ రవికుమార్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులతో సమావేశమయ్యారు. ప్రజల విన్నతి మేరకు కొండచుట్టు మండపాన్ని సంక్రాంతి తర్వాత తొలగిస్తామన్నారు.

పంటలపై ఏనుగుల దాడులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: బోడబండ్ల అటవీ ప్రాంతంలో పంటలపై సోమవారం రాత్రి 14 ఏనుగులు దాడి చేశాయి. అరటి, మామిడి, కొబ్బరి చెట్లు విరిచేశాయి. పది కొబ్బరి చెట్లను పడేశాయని రైతులు సుమతి, వరదయ్య, సుబ్రహ్మణ్యం, శివాజీ ఆవేదన చెందారు. వాటిని ఫారెస్టు రేంజర్ పట్టాభి, మండల సెక్షన్ అధికారి మోహన్‌మురళి, ఎఫ్‌బీవో ప్రతాప్ పరిశీలించారు. ఏనుగులను తమిళనాడు అటవీ ప్రాంతానికి పంపించేలా చూస్తామని అధికారులు చెప్పారు.

జీఎస్టీ ఉద్యోగుల కార్యవర్గం ఎన్నిక

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: రాయలసీమ జీఎస్టీ ఉద్యోగుల సంఘం చిత్తూరు డివిజన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. అధ్యక్షుడిగా రాజేష్, అసోసియేట్ అధ్యక్షుడు- చరణ్, ఉపాధ్యక్షులు- వరప్రసాద్, పద్మావతమ్మ, వెంకటమువ, కార్యదర్శులుగా జయశ్రీ, ప్రవీణ్, లోహిత, చాణక్య, శివకుమార్, రవీంద్ర, మహాలక్ష్మి, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా నందకిశోర్‌ను ఎన్నుకున్నట్లు ఆయన చెప్పారు.

రేపు అఖిలపక్ష సమావేశం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గంగాధరనెల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అఖిలపక్ష నేతల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రత్యేకాధికారి వెంకటరమణ తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల నాయకులు పాల్గొనాలని చెప్పారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చించనున్నట్లు చెప్పారు.

'వైకాపా సంతకాల సేకరణ బూటకం'

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా సంతకాల సేకరణ బూటకమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ ఓ ప్రకటనలో ఆరోపించారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తూ వైకాపా తలపెట్టిన సంతకాల సేకరణను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. సేకరించిన సంతకాల్లో 90 శాతం ఫేక్ అని విమర్శించారు.

పోలియో రహిత సమాజానికి కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని తిరుపతి డీడీఎం హెచ్‌వో సిల్వియా సాల్మన్ అన్నారు. పుత్తూరులో వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. డిసెంబరు 21న చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు చెప్పారు. దీన్ని పిల్లల తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పుర కమిషనర్ నాగేశ్వరరావు, డాక్టర్లు రమేష్, ఆశ, సిబ్బంది పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

పూతలపట్టు, న్యూస్‌టుడే: చిత్తూరు- తిరుపతి ఆరు వరుసల జాతీయ రహదారిపై మండలంలోని కిచ్చన్నగారిపల్లె సమీపంలో సోమవారం రాత్రి లారీని ప్రైవేటు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందుభాగం దెబ్బతింది. అందులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన అయ్యప్పస్వామి భక్తుల్లో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్షణ

పాలసముద్రం: వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎస్సై రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజాలో ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకపోవడంతో యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నట్లు చెప్పారు. ఇకపై విధిగా ధరించాలని, లేకపోతే రూ.1035 అపరాధ రుసుము విధించి, లైసెన్సు రద్దు చేస్తామన్నారు. ట్రాక్టర్లు, భారీ వాహనాల వెనుక రేడియం స్టిక్కర్లు అతికించాలన్నారు.

ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: వెదురుకుప్పం ఎస్సైగా నవీన్‌బాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన వెంకటసుబ్బయ్యను జిల్లా ఉన్నతాధికారులు వీఆర్‌కు పంపించారు. వీఆర్‌లో ఉన్న నవీన్‌బాబును ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా యువరాజు

యువరాజు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా కార్వేటినగరానికి చెందిన తన్నీరు యువరాజు ఎన్నికైనట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు శివశంకర్, కార్యదర్శి సురేష్ మంగళవారం తెలిపారు. కడపలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ ఆయనను ఎన్నుకుందన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

గంగాధరనెల్లూరు: ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో లాభాలు ఉన్నాయని జిల్లా ప్రకృతి వ్యవసాయశాఖ ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం జీడీనెల్లూరులో మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. కూలీలు, రసాయనాల ఖర్చులు తగ్గుతాయన్నారు. అధిక దిగుబడులు వస్తాయన్నారు. డీపీఎం వాసు, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, ఏవో డిల్లీప్రసాద్, ఏపీఎం ఫరీద్‌మస్తాన్, ఎంఈవో గుణశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా సహకార శాఖ అధికారి కార్యాలయం ఎదుట పీఏసీఎస్ ఉద్యోగులు మంగళవారం ధర్నా చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయకుమార్‌రెడ్డి, రమేష్ మాట్లాడుతూ.. వేతన బకాయిలు చెల్లించాలని కోరారు. జీవో 36 అమలు చేసి ఉద్యోగులకు మధ్యంతర భృతి, రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా సదుపాయం కల్పించాలన్నారు. డీసీవో లక్ష్మికి వినతి పత్రం ఇచ్చారు. నాయకులు తులసి, మురుగన్, పట్టాభి, సుబ్రహ్మణ్యంరెడ్డి, రామ్మూర్తి, జయచంద్ర పాల్గొన్నారు.

మురుగు పారదు.. ముప్పు తప్పదు

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు గ్రామాల్లో అమలు చేస్తున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు పలకరిస్తూనే ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్ల పనులు ప్రారంభించింది. కానీ కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో మురుగు తాండవిస్తోంది. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 50 శాతానికి పైగా గ్రామాల్లో ఇదే సమస్య ఉంది.

రూ.15 కోట్లు మంజూరైనా..

నియోజకవర్గంలో 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు రూ.15 కోట్లు మంజూరయ్యాయి. వీటిలో 60 శాతానికి పైగా సీసీ రోడ్ల పనులకే కేటాయించారు. మిగిలిన వాటిలో పంచాయతీలకు సంబంధించి ఇతర అభివృద్ధి పనులకు చెల్లించడంతో పారిశుద్ధ్య పనులకు కొరత ఏర్పడింది. దీంతో నామమాత్రంగా పనులు జరుగుతున్నాయి. ఆర్థిక సంఘం నిధులను ప్రత్యేకంగా తాగునీరు, పారిశుద్ధ్య పనులకు కేటాయించాల్సి ఉన్నా అమలు కావడం లేదు.

పెద్దహరిజనవాడలో రోడ్డుపై మురుగు

ఈ గ్రామాల్లో సమస్యలు..

కార్వేటినగరం మండలంలో ఆర్‌కేవీబీపేట, కార్వేటినగరం బీసీ కాలనీ, పెద్దదళితవాడ, ముస్లింకాలనీ, పాత సంత వీధి, కత్తెరపల్లి, కేపీఅగ్రహారం, పాతదేరాకండ్రిగ, అన్నూరు, శీకాయపట్టెడ, గొల్లకండ్రిగ, జీడీనెల్లూరు మండలంలోని దిగువూరు, సత్యమ్మ కాలనీ, ముక్కళత్తూరు, తూగుండ్రం, శ్రీరంగరాజపురం మండలంలోని ముద్దికుప్పం, పుల్లూరు క్రాస్‌రోడ్డు, పీవీపురం, పొదలపల్లి, డీకేవారిపల్లి, మెదవాడ గ్రామాల్లో కాలువలు లేవు. * వెదురుకుప్పం- దామరకుప్పం, బ్రాహ్మణపల్లి, కమ్మకండ్రిగ, పాలసముద్రం- శ్రీకావేరిరాజపురం, కొండం, కేజేపురంలో మురుగు కాలువలు కనిపించవు. దీంతో వాడుక నీరు రోడ్డుపై పారుతోంది.

పారిశుద్ధ్య పనులు చేస్తాం..

15వ ఆర్థిక సంఘం నిధులను ఎక్కువగా సీసీరోడ్లు, తాగునీటి వసతి, ఇతర అభివృద్ధి పనులకు కేటాయిస్తున్నాం. చిన్న పంచాయతీల్లో మురుగు కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. మేజర్ పంచాయతీల్లో సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలువల నిర్మాణానికి కృషి చేస్తాం. - **చంద్రమౌళి ఎంపీడీవో**

తపాలా జీవిత బీమాతో భద్రత

ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా శాఖ సిబ్బంది

పుత్తూరు, న్యూస్‌టుడే: గ్రామీణ తపాలా జీవిత బీమాతో భద్రత లభిస్తుందని ఆ శాఖ సీనియర్ సూపరింటెండెంట్ మేజర్ తన్వీర్ పేర్కొన్నారు. పుత్తూరు సబ్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో నివాసముంటున్న 19 నుంచి 55 ఏళ్ల మధ్య వయసున్న వారు బీమా చేయించుకోవాలని సూచించారు. అడిషనల్ సూపరింటెండెంట్ నాగరాజు, పుత్తూరు శాఖ ఇన్‌స్పెక్టర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై కేసు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహానికి కేటాయించిన భూమిని ఆక్రమించిన ఘటనలో కేసు నమోదు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. మొగిలి సమీపంలో వసతి గృహానికి కేటాయించిన భూమిని అదే గ్రామానికి చెందిన ఏకాంబరంనాయుడు ట్రాక్టరుతో దున్నారు. తహసీల్దారు షబీర్‌బాషా ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: గ్రామ సచివాలయ పోలీసులు గ్రామాల్లో జరిగే చట్ట వ్యతిరేక చర్యలపై నిఘా ఉంచాలని సీఐ శ్రీనివాసులు, ఎస్సై ప్రసాద్ సూచించారు. బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌లో మండలంలోని అన్ని సచివాలయాల పోలీసులతో సమీక్షించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

క్రికెట్‌లో పుత్తూరు జట్టు సత్తా

పుత్తూరు, న్యూస్‌టుడే: తిరుపతిలో జరిగిన డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో పుత్తూరు మండల జట్టు విజయం సాధించింది. ఫైనల్‌లో పుత్తూరు, చంద్రగిరి జట్లు తలపడ్డాయి. పుత్తూరు 10 ఓవర్లలో 93 పరుగులు సాధించగా, చంద్రగిరి 86 పరుగులకే పరిమితమైంది. త్వరలో జరగనున్న జిల్లాస్థాయి పోటీలకు పుత్తూరు ఎంపికైనట్లు అధికారులు తెలిపారు.

జీతాలు చెల్లించకపోతే ఆందోళన

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పొరుగు సేవల పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సకాలంలో చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజన్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కార్యాలయంలో కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 20లోపు చెల్లించకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. నాయకులు వాసు, జయశంకర్, వినాయక, సుగుణ, సుబ్రహ్మణ్యం, రమణి పాల్గొన్నారు.

నగరికి 30 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, 3 యూనిట్ల మంజూరు

పుత్తూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరి నియోజకవర్గంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ధ్యేయంతో వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వినతి ఇచ్చామన్నారు. దీంతో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి రూ.724 కోట్లు మంజూరు చేశారన్నారు. నగరి నియోజకవర్గానికి 30 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, 3 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్స్ మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో త్వరలో నిర్మాణాలు పూర్తి చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏకమయ్యారు.. దారి చూపారు

తమ గ్రామం రోడ్డు పాడైందని కొన్నేళ్లుగా చెబుతున్నా.. ఎవరూ స్పందించకపోడంతో గ్రామస్థులు ఏకమయ్యారు. నిధులు పోగు చేసుకొని బాగు చేసుకున్నారు. ఇటీవల దిత్వా తుపాను ధాటికి పెనుమూరు మండలంలోని అట్లవారిపల్లె నుంచి బి.అగ్రహారం వెళ్లే రోడ్డు గుంతలుగా మారింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యేవి. యువత, ప్రజలు చందాలు వేసుకొని శ్రమదానంతో పాటు యంత్రాల సాయంతో అర కిలోమీటరు పొడవైన రోడ్డు బాగు చేసుకున్నారు. – న్యూస్‌టుడే, పెనుమూరు

డిజిటల్ ఫ్లెక్సీ తొలగింపు

స్పందనకు వందనం

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు- చిత్తూరు మార్గంలో పెనుమూరు క్రాస్ వద్ద బస్‌షెల్టర్‌కు అడ్డంగా డిజిటల్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని 'ఈనాడు'లో మంగళవారం వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి దాన్ని తొలగించి వేశారు.

రూ.5 లక్షలతో తాగునీటి సౌకర్యం

బోరు తవ్వకం పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పుత్తూరు, న్యూస్‌టుడే: మండలంలో ఎమ్మెల్యే భానుప్రకాశ్ చొరవతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జి.మాధవయ్య పేర్కొన్నారు. గోపాలకృష్ణాపురంలో మంగళవారం జడ్పీ నిధులు రూ.5 లక్షలతో బోరు, మోటారు ఏర్పాటు పనులు ప్రారంభించారు. తెదేపా మండలాధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి హేమంత్‌కుమార్, మాజీ సర్పంచి హేమ, నాయకులు హరగోపాల్, చిన్న, సుబ్బు, మోహన్, రామయ్య, గోవర్ధన్ పాల్గొన్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

గత వైకాపా హయాంలో చేపట్టిన సచివాలయ భవన నిర్మాణాలు ఇప్పటికీ చాలా చోట్ల పూర్తికాలేదు. దీంతో సేవలు సక్రమంగా అందడం లేదు. వసతిలేకపోవడంతో పాత పంచాయతీ భవనంలోనే సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. పాత గదులు కావడంతో వర్షం వస్తే విలువైన వస్తువులు, పరికరాలు పాడవుతున్నాయని చెబుతున్నారు. కొత్త భవనం పనులు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, గుడిపాల

ఆదమరిస్తే అంతే సంగతి

పెనుమూరు- చిత్తూరు మార్గంలో రెండేళ్ల క్రితం వంతెన నిర్మించారు. ఇక్కడ సిమెంట్ రోడ్డు ప్రస్తుతం పాడైంది. ఇటీవల వర్షాలు, భారీ వాహనాల రాకపోకలతో గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళల్లో అదుపు తప్పుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంత బాగు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెనుమూరు

CHANGE OF NAME

నేను, హేమనాథ్ ముదుపల్లి, దేశప్ప ముదలియార్ వీరస్వామి (పూర్వ పేరు), తండ్రి: వీరస్వామి ముదుపల్లి శణ్ముగ ముదలియార్, నివాసి: 6/21, న్యూ స్ట్రీట్, పుదుపేట్, నగరి, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -517590. నేను నా పేరును **హేమనాథ్ ముడిపల్లి దేశప్ప ముదలియార్ వీరస్వామిగా** మార్చుకున్నాను. ఇకపై నేను హేమనాథ్ ముడిపల్లి దేశప్ప ముదలియార్ వీరస్వామిగా పిలువబడతాను.

మహారాజశ్రీ పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జిగారి (సీనియర్ డివిజన్) కోర్టులో

ఎస్.ఒ.పి.నెం.04/2025

1. ఎ. రాజకుమార్, 2. ఎ. యువరాజ్ ...పిటీషనర్లు
-నిల్- ...రెస్పాండెంట్

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడం ఏమనగా 1వ మరియు 2వ పిటీషనర్ల గారి తల్లి టి.పార్వతి 02.10.2024వ తేదీన మరియు వారి భర్త కె.వేలన్ @ ఎ.వేలన్ 18.03.2015వ తేదీన మరణించినారు. సదరు పై పిటీషనర్లు సదరు టి.పార్వతి మరియు కె.వేలన్ @ ఎ.వేలన్ వారసులుగా కోర్టుద్వారా సక్సషన్ సర్టిఫికెట్ కొరకు కేసు వేసియున్నారు. సదరు 1 మరియు 2వ పిటీషనర్లకు సక్సెషన్ సర్టిఫికెట్ ఇచ్చుటలో ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్న యెడల తేది 02.01.2026 ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీయొక్క అభ్యంతరాలను తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 02.01.2026

బి.రామచంద్రారెడ్డి, అడ్వకేట్, పుత్తూరు. సెల్: 9949650966

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

వర్షం వస్తే తప్పని పాట్లు

మండలంలోని పెద్దఉప్పరపల్లె వారపు సంత ద్వారా ఏటా రూ.1.50లక్షకు పైగా ఆదాయం వస్తోంది. కనీస వసతులు లేకపోవడంతో వర్షం వస్తే వ్యాపారులు, ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారు. పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని కనీస వసతులు కల్పించేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సోమల

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉర్దూ మదరసా పాఠశాలల్లో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు స్థానిక ఉర్దూ గ్రంథాలయ అధికారి నసీర్‌జాన్ తెలిపారు. సరూర్-ఎ-ఉర్దూ మహోత్సవ్ సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20 వరకు విద్యార్థులకు వివిధ పోటీలు ఉంటాయన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు కర్లగట్ట విద్యార్థినులు

రోషిని, శిరీష

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి కర్లగట్ట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులు రోషిని, శిరీష రాష్ట్ర స్థాయి జూనియర్ల విభాగం జూడో పోటీలకు అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు గుణశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయిని జ్యోతి తెలిపారు. ఈ నెల 19 నుంచి 21 వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

మారనున్న గురుకుల పాఠశాల రూపురేఖలు

రామకుప్పం, న్యూస్‌టుడే: స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల రూపురేఖలు మారనున్నాయని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మంగళవారం తిమ్మసముద్రం కాలనీ వద్ద ఉన్న డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలను మేఘా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ప్రతినిధులతో కలిసి పాఠశాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, కామరాజునాయుడు, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్, ఎన్డీఏ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరి తాలూకా బ్రో..!

✦ యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

పుంగనూరు, న్యూస్‌టుడే: వాహనాలకు నంబరు ప్లేటు సరిగా లేకుంటే జరిమానా కట్టాల్సిందే. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. అయినా పలువురు వాహనదారులు నంబరు ప్లేట్లను ఇష్టానుసారం రాయించుకుని వాహనాలను నడిపేస్తున్నారు. కొందరు నంబరు ప్లేటే లేకుండా వాహనాలు తిప్పుతున్నారు. 2016 నుంచి వాహనాలను కొన్నవారు తప్పనిసరిగా ప్రభుత్వం అందజేసే హైసెక్యూరిటీ నంబరు ప్లేటును మాత్రమే అమర్చుకోవాలన్న నిబంధన ఉన్నా చాలా మంది అతిక్రమిస్తున్నారు.

నంబరు ప్లేట్లు మార్చేస్తున్నారు..

కొందరు ద్విచక్ర వాహనదారులు తమ అభిమాన నటుడు, రాజకీయ పార్టీపై గల అభిమానాన్ని నంబరు ప్లేటుపై చూపిస్తున్నారు. కొందరైతే వాహనం నంబరు లేకుండా కేవలం పార్టీ చిహ్నం, అభిమాన నటుడు, నాయకుడి చిత్రాలతో నంబరు ప్లేటు వేసుకుంటున్నారు. మరి కొందరు నంబరు ప్లేటు అమర్చుకోవడం లేదు. దీంతో అత్యవసరమైన సమయంలో వాహనాన్ని గుర్తించలేకపోతూ, దోపిడీ, నేరాలు జరిగిన సమయంలో త్వరితగతిన కేసులు ఛేదించలేకపోతున్నారు. ఇలాంటి వాటిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ద్విచక్ర వాహనం నంబరు ప్లేటు ఇలా..

జరిమానాలు ఇలా..

రవాణేతర వాహనాలకు నంబరు ప్లేటు తెలుపురంగులో ఉండి దానిపై నల్ల అక్షరాలు, అంకెలు ఉండాలి. రవాణా వాహనాలకు పసుపు నంబరు ప్లేటు ఉండాలి. విద్యుత్తు వాహనాలకు ఆకుపచ్చ నంబరు ప్లేటు ఉండాలి. వీటిని పట్టించుకోని రవాణేతర వాహనాలకు రూ.1,150లు, రవాణా వాహనాలకు రూ.1,300లు అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంది. అయితే తనిఖీల్లో నామమాత్రపు చర్యలు తీసుకుంటుండటంతో అతిక్రమణలు పెరిగిపోతున్నాయి.

పాటించకపోతే చర్యలు

ద్విచక్ర వాహనదారులే కాదు ఇతర వాహనదారులు కూడా రోడ్డు నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవు. ఇప్పటికే తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నాం. తనిఖీలు విస్తృతం చేసి నిబంధనలు పాటించని వారిని కట్టడి చేస్తాం. - సుప్రియ, ఎంవీఐ, పుంగనూరు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. - హైదర్, పలమనేరు

సమాధానం: సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. - ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్

రైతులకు మందులను పంపిణీ చేస్తున్న చందనప్రియ

రైతులు సద్వినియోగం చేసుకోండి

సోమల, న్యూస్‌టుడే: పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారిణి చందనప్రియ కోరారు. మండలంలోని వల్లిగట్ల పంచాయతీ గొల్లపల్లెలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. సిబ్బంది అల్తాఫ్, సహదేవ, సురేష్, సుధాకర్ పాల్గొన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

పరీక్షకు హాజరైన విద్యార్థులు

ఉత్సాహంగా పాల్గొని.. బహుమతులు అందుకుని

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీసాయిమేధ ఇంగ్లిషు మీడియం పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు చేపట్టారు. జనరల్ నాలెడ్జిపై నిర్వహించిన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 9వ తరగతి చదువుతున్న శివాని, అజమ్ ఖాన్, 7వ తరగతి చదువుతున్న హారిక ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని కల్యాణి బహుమతులు పంపిణీ చేశారు.

చొరవ చూపి.. పరిష్కరించి..!

స్పందనకు వందనం

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా 'ఈనాడు' ఆధ్వర్యంలో 'మేమున్నాం-మీకు తోడుగా'లో వచ్చిన పలు సమస్యలను పురపాలక అధికారులు పరిష్కరిస్తున్నారు. ● ఈ నెల 6న మహ్మద్ నగర్‌లో పారిశుద్ధ్య లోపంపై వచ్చిన వార్తపై కమిషనరు మధుసూదనరెడ్డి స్పందించి పరిష్కరించారు. ● ఈ నెల 9న హిదాయత్ నగర్, మంగళం కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదని వార్త ప్రచురితమైంది. దీంతో డీఈఈ మహేష్ స్పందించి మరమ్మతు చేయించారు. ● ఈ నెల 12న తూర్పు మొగశాల, కమ్మవీధి, ● ఈ నెల 16న సాయిబాబా గుడి వద్ద వీధి దీపాలను బాగు చేశారు. **పలమనేరు, న్యూస్‌టుడే:** పట్టణంలోని బోయవీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ● కొత్తిన్న మిషన్ వీధిలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేపట్టారు. **పుంగనూరు గ్రామీణ:** మండలంలోని బోడేవారిపల్లె పంచాయతీ మరసనపల్లెలో వీధులు, కాలువలను శుభ్రం చేసినట్లు కార్యదర్శి మల్లికార్జునరెడ్డి తెలిపారు. ● సింగిరిగుంట పంచాయతీ మార్గపల్లె సమీపంలోని జగనన్న కాలనీలో వీధి దీపాల నిర్వహణకు మీటలు అమర్చినట్లు కార్యదర్శి సుధారాణి తెలిపారు. ● మండలంలోని మంగళం పంచాయతీ కంగానెల్లూరులో కార్యదర్శి మహేష్ కుమార్, ● ఆరడిగుంట పంచాయతీ అమ్మిగానిపల్లెలో కార్యదర్శి అజ్గర్‌అలీ కాలువలను శుభ్రం చేయించారు.

చెక్కులు అందజేస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

20 మంది రైతులకు ఆర్థికసాయం

కల్లూరు, న్యూస్‌టుడే: ఏనుగుల దాడిలో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. ఏనుగుల దాడిలో పంట నష్టపోయిన 20 మంది రైతులకు మంగళవారం రూ.1.11లక్షల ఆర్థికసాయం చెక్కులను పంపిణీ చేశారు. సింగిల్ విండో మండల అధ్యక్షుడు ధనంజయనాయుడు, నాయకులు కుమార్‌రెడ్డి, రమేష్, మహేష్, నూరుబాషా పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ చేస్తున్న కార్మికశాఖ అధికారి మధుబాబు

మైనర్లతో పనులు చేయిస్తే చర్యలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: మైనర్లను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని కార్మికశాఖ అధికారి మధుబాబు పేర్కొన్నారు. స్థానిక దుకాణాల్లో ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కార్మిక చట్టం తెలిపిన వేతనం కన్న తక్కువ ఇస్తున్నట్లు గుర్తించారు. అలాగే దుకాణాలకు తగిన లైసెన్స్‌లు లేవని, నోటీసులు జారీ చేయనున్నట్లు వివరించారు. ఎంఈవో కేశవరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజరు సులోచన, సీఆర్పీలు పాల్గొన్నారు.

అభివృద్ధే సీఎం ఆకాంక్ష

సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌బాబు

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రతి పురపాలిక అభివృద్ధే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షని పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పలమనేరు, కుప్పం, మదనపల్లె పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దారు ఇన్బనాథన్, కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, నాయకులు నాగరాజు, సుబ్రహ్మణ్యంగౌడు పాల్గొన్నారు.

బలిజలను అన్నివిధాలా ఆదుకుంటాం

కల్లూరు, న్యూస్‌టుడే: బలిజ కులస్థులను అన్ని విధాలా ఆదుకుంటామని ఆ సంఘం నాయకుడు రెడ్డిశేఖర్ రాయల్ అన్నారు. పులిచెర్ల మండల బలిజ సంఘం ఏర్పాటు చేయడంతో మంగళవారం దేవళంపేటలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులను సత్కరించారు.

అప్రమత్తంగా ఉండాలి

రామకుప్పం, న్యూస్‌టుడే: ఏనుగుల సంచారంతో అటవీ సమీప గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక అటవీ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏనుగుల సంచారం కనిపిస్తే స్థానిక అటవీ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ● **సోమల, న్యూస్‌టుడే:** మండలంలోని ఇరికిపెంట పంచాయతీ ఎర్రమిట్ట సమీపంలో మధురమల్లె అడవిలో ఏనుగులు మకాం వేశాయని ఎఫ్‌బీవోలు రాధమ్మ, మునిరాజులు తెలిపారు.

రాయితీపై ఉలవల పంపిణీ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా రాయితీపై ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో గీతాకుమారి తెలిపారు. పది కిలోల బస్తా రూ.180 చొప్పున పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు ఆర్ఎస్‌కే సిబ్బందిని సంప్రదించాలన్నారు.

నేటి నుంచి ఈ-పంట నమోదు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: సాగు చేసిన పంటలను బుధవారం నుంచి ఈ-పంటలో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారిణి శ్రావణి తెలిపారు. ఈ-పంట ఆధారంగానే ఎరువుల కేటాయింపు, రాయితీలు అందిస్తారన్నారు.

నిర్లక్ష్యంగా వదిలేశారు..!

కుప్పం పట్టణంలోని పైబాట గుడుపల్లె వెళ్లే మార్గంలో ఎన్టీఆర్ సుజల శుద్ధ జలం పంపిణీ కేంద్రం మరమ్మతుకు గురైంది. ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రజలకు శుద్ధ జలం అందడం లేదు. నియోజకవర్గంలో పలు శుద్ధ జల కేంద్రాల పరిస్థితి ఇలాగే ఉంది. అధికారులు చొరవ తీసుకుని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

శిథిలావస్థలో తరగతి గదులు

పుంగనూరు మండలం బండ్లపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలోని నాలుగు గదులు శిథిలావస్థకు చేరాయి. ఉరుస్తూ, కూలడానికి సిద్ధంగా ఉండటంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం విద్యార్థులను గదుల్లోకి పంపడంలేదని ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ తెలిపారు. ఈ విషయమై ఎంఈవో నటరాజరెడ్డి మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ

ఫాగింగ్ యంత్రాలు వినియోగంలోకి రావా..

దోమల దాడులను నివారించేందుకు నాలుగేళ్ల కిందట పంచాయతీకో ఫాగింగ్ యంత్రాలు ఇచ్చారు. అప్పటి నుంచి నేటికీ ఆ యంత్రాలను ఎక్కడా వినియోగించకపోవడం గమనార్హం. ప్రస్తుతం గ్రామాల్లో కాలువల శుభ్రత అంతంతమాత్రంగానే ఉండటంతో దోమల బెడద తీవ్రమైంది. అధికారులు స్పందించి యంత్రాలను వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, గుడుపల్లె**



ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సీఎస్ఐ హెచ్‌ఎం చర్చి కమ్యూనిటీ భవన్‌లో చిన్నారులు ప్రదర్శించిన క్రీస్తు జనన వృత్తాంత నాటిక ప్రదర్శన ఆకట్టుకుంది. సండే స్కూల్ టీచర్లు ఎస్తేర్‌రాణి, రాజకుమారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పుంగనూరు-మదనపల్లె మార్గంలోని సుగాలిమిట్ట సమీపంలో సోమవారం రాత్రి జరిగిన ప్రమాదంలో గుడియాత్తం తాలూకా పాకం వెంకటాపురానికి చెందిన శివశంకర్(36) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎన్వీ రమణ పేర్కొన్నారు.

అతిగా మద్యం తాగి..

చౌడేపల్లె, న్యూస్‌టుడే: అతిగా మద్యం తాగి మండలంలోని ముదిరెడ్డిపల్లెకు సమీపంలోని యానాది కాలనీకి చెందిన కుట్టి(38) మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రెండు రోజులుగా మద్యం తాగడంతో అపస్మారక స్థితికి చేరుకుని మృతి చెందినట్లు చెప్పారు.

బాధితుడికి గ్రామస్థుల సాయం

శాంతిపురం, న్యూస్‌టుడే: సంతూరు వద్ద సోమవారం జరిగిన విద్యుదాఘాత ప్రమాదంలో బాధితుడు పురుషోత్తంకు వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామస్థులు రూ.65 వేలు ఆర్థిక సాయం చేశారు. మంగళవారం పీఈఎస్ ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి.. కుటుంబ సభ్యులకు నగదును అందించారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రతి మహిళ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సఖీ సురక్ష వైద్యుడు డా. సురేంద్ర కోరారు. మంగళవారం స్థానిక మెప్మా కార్యాలయంలో 35 ఏళ్లు పైబడిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా సంఘ సభ్యులకు సంపూర్ణ ఆరోగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పిల్లలకు పోలియో చుక్కలు

పలమనేరు, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూపీహెచ్‌సీ వైద్యాధికారిణి సురేఖ పిలుపునిచ్చారు. సోమవారం కాకాతోపు యూపీహెచ్‌సీలో వాలంటీర్లు, బూత్ కో-ఆర్డినేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 21 నుంచి చేపట్టే పల్స్‌పోలియో కార్యక్రమంలో జీరో నుంచి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **కల్లూరు, సదుం, న్యూస్‌టుడే:** పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దారు జయసింహ, ఎంఈవోలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య పేర్కొన్నారు.

కళాశాలలో 'బాల్య వివాహ ముక్త్‌భారత్'

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం 'బాల్య వివాహ ముక్త్‌భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల రక్షణ యూనిట్ ప్రొటెక్షన్ అధికారిణి రాధారాణి, ప్రిన్సిపల్ గల్లా గంగాధర్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలరాజు పేర్కొన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ కూడలిలో విద్యార్థులు నిరసన చేపట్టి మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్, మున్నా, సంజయ్, వసంత్, అమన్, సీపీఐ నాయకులు రామ్మూర్తి, పీవీ రెడ్డి పాల్గొన్నారు.

పుంగనూరులో మానవహారం నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

రూ.కోట్లు ఖర్చు చేసినా.. నెరవేరని లక్ష్యం..!

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రా-తమిళనాడు సరిహద్దులో ఉన్న కుప్పంలో ఏనుగుల దాడులను నివారించేందుకు ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులను ఖర్చు చేస్తున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్ష్యం నెరవేరలేకపోతోంది. ఒక్కో బీట్‌కు ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగులు, ఒక డిప్యూటీ రేంజ్ అధికారితో పాటు లైన్‌వాచెర్లు ఉంటారు. అయినా ఆయా బీట్ల పరిధిలో సోలార్ లైన్లను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకొంటూ కందకాలు పూడిపోకుండా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు.

కంగుంది, మల్లప్పకొండ అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సోలార్ కంచెలు మాయమయ్యాయి. అక్కడక్కడా ఏర్పాటు చేసిన ఇనుప కమ్మీలు సైతం కనిపించడం లేదు. ఇక రాతి కూసాలు పెచ్చులూడాయి. పలు చోట్ల కందకాలను పూడ్చి అక్రమార్కులు అడవుల్లోకి రహదారులను ఏర్పాటు చేసుకొన్నా.. అధికారులెవరూ కన్నెత్తి చూడలేకపోతున్నారు. నడుమూరు అటవీ ప్రాంతంలో మోట్లచేను వద్ద ఏనుగుల దాడుల నివారణ కోసం నిర్మించిన సిమెంట్ దిమ్మెలు కూలేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేల్కొని ప్రజాధనంతో నిర్మించిన సోలార్ కంచెలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

నడుమూరు అడవిలో ఏనుగులు బయటకు రాకుండా ఏర్పాటు చేసిన స్తంభాలు

వరి రైతు.. వెలవెల..!

పలమనేరు, న్యూస్‌టుడే: వరికి ఆశించినంత ధరలు లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలో వరి పండించే రైతుల సంఖ్య అంతంతమాత్రమే.. అందులోనూ ఇప్పుడు ధరలు అనుకూలంగా లేకపోవడంతో సాగు మరింత తగ్గే పరిస్థితి కనిపిస్తోంది. జిల్లాలో ఈ ఏడాది కేవలం 3 వేల హెక్టార్లలో మాత్రమే వరి సాగైంది. ఇటీవల నూర్పిళ్లకు కూడా కూలీలు దొరకని పరిస్థితి ఎదురైంది. ఈ ఇబ్బందులో రైతులు దిగాలు చెందుతున్నారు.

కర్ణాటక వ్యాపారుల వలస

ఇక్కడి వ్యాపారులు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రాకపోవడంతో కర్ణాటక వ్యాపారులు వలస కడుతున్నారు. ఇక్కడి వ్యాపారులు కొనేందుకు వచ్చినా ధాన్యం సరిగాలేదని క్వింటాకు రూ.200 నుంచి రూ.300 తగ్గిస్తున్నారని రైతులు వాపోతున్నారు. పైగా రవాణా ఖర్చులు రైతే భరించాల్సి వస్తోంది. దీంతో స్థానిక రైతులు కర్ణాటక వ్యాపారులకే విక్రయిస్తున్నారు. వారు పొలాల్లోకి నేరుగా వాహనాలను తీసుకొచ్చి క్వింటా రూ.2వేలతో కొనుగోలు చేస్తున్నారు.

లారీలో ఎక్కిస్తున్న వరి బస్తాలు

ప్రభుత్వం రైతుల సమస్యను గుర్తించి మార్కెట్ కమిటీ ద్వారా స్థానికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ధర ఎంతంటే	క్వింటా:	ఎకరాకు ఖర్చు:	దిగుబడి ఎకరాకు:
	రూ.2 వేలు	రూ.45 వేలు	20-25 క్వింటాళ్లు

చెరువులో బోరు.. రంగుమారిన నీరు

తాగునీటి బోరు చెరువులో ఉండటంతో జలాలు కలుషితం అవుతున్నాయి. పెద్దపంజాణి మండలంలోని గురివిరెడ్డిపల్లెలో ఈ పరిస్థితి ఏర్పడింది. గ్రామంలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న నీరు రంగు మారడంతో కనీసం వినియోగించలేక పోతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. కలుషిత నీరు తాగడంతో జలుబు, గొంతునొప్పి, జ్వరాలు వస్తున్నాయని ఆవేదన చెందారు. ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పెద్దపంజాణి

మహారాజరాజశ్రీ పుంగనూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో

O.E.P.No.19/2024

DHR : కె.జ్యోతీశ్వర్ రెడ్డి
JDR : ఎన్.వెంకటరమణ

NOTICE TO JDR UNDER ORDER 21 RULE 34 C.P.C.

నందినేని వెంకటరమణ S/o ఎర్రప్ప డోర్ నెం.1-62, సింగిరిగుంట, పరికిదొన పోస్టు, చౌడేపల్లి మండలం,

పై దావాలో మీకు ఎన్నిమార్లు నోటీసు పంపినను తీసుకోనందున కోర్టు వారు మీకు పేపరు ద్వారా నోటీసు ఉత్తర్వులు పాలించినారు. దావా 26-12-2025వ తేదీ వాయిదా వుంది. సదరు వాయిదాకు మీరు హాజరు కానంతట దావా పరోక్షంగా తీర్మానం చేయబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

"కోర్టు వుత్తర్వుల మేరకు"

గల్లా శివశంకర్ నాయుడు
బి.ఎ.ఎల్.ఎల్.బి., న్యాయవాది
బైపాస్ రోడ్డు, పుంగనూరు-517247

చెమట చుక్కల సంతోషం

అమలాపురం కలెక్టరేట్, కాట్రేనికోన, న్యూస్‌టుడే: వీరంతా కానిస్టేబుల్ కొలువే లక్ష్యంగా కొన్నేళ్లుగా పుస్తకాలతో కుస్తీపడుతూ, మైదానంలో చమటోడుస్తూ అహర్నిశలు కష్టపడ్డారు. ఎట్టకేలకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించారు. మంగళవారం మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో గాథ వివరాలు వారి మాటల్లో..

యువ

మూడేళ్లు ఇంటికి దూరంగా..

ఇంటర్ పూర్తయిన నుంచి సుమారు పదేళ్ల కాలంగా ఈ ఉద్యోగానికి ప్రయత్నించా. గత రిక్రూట్‌మెంట్‌లో కొద్ది మార్కుల్లో అవకాశం చేజారింది. ఈ సారి మరింత కష్టపడి చదివి నా కలల కొలువుసాధించా. నాన్న సైకిల్ మెకానిక్, అమ్మ గృహిణి. వారు ఎంతో కష్టపడి చదివించారు. నేను ఖాళీ సమయాల్లో కూలి పనులకు వెళ్తూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉన్నా. మూడేళ్లుగా ఇంటికి దూరంగా ఉంటూ స్నేహితులతో కలిసి చదువుకున్నా. తండ్రి సమక్షంలో నియామకపత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది.

-కేతా శ్రీనివాస్, కాట్రేనికోన

కూలి పనులకూ వెళ్లా..

తల్లిదండ్రులు సబ్బతి సత్యనారాయణ, సరోజిని పనులు చేస్తూ నాతోపాటు మరో ఇద్దరు సోదరులను పెంచారు. ఇంటర్ వరకు చదువుకున్నాక రోజూ కూలి పనులకు వెళ్తూ పోలీసు ఉద్యోగానికి ఎంతో శ్రమించా. ఉదయం పనికి వెళ్లడం, రాత్రివేళ చదువుకోవడం అలవాటుచేసుకుని మూడేళ్లపాటు కష్టపడ్డా. ఎటువంటి శిక్షణ లేకుండానే ఇంటి వద్ద చదువుకున్నా. కానిస్టేబుల్‌గా మంచి సేవలు అందించడమే నా ముందున్న లక్ష్యం.

-సబ్బతి ప్రతాప్‌కుమార్, బ్రహ్మన్నచెరువు

మొదటి ప్రయత్నంలోనే..

మాది మండపేట మండలం పరిధిలో మారేడుబాక. వ్యవసాయ కుటుంబం.

తల్లిందండ్రులు ఎంతో కష్టపడి పీజీ వరకు చదివించారు. 2021 నుంచి ప్రభుత్వ కొలువే ధ్యేయంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. మొదటి ప్రయత్నంలోనే పోలీస్ శాఖలో ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉంది.

-పల్లి మహేష్ బాబు

తెదేపా జిల్లా సారథి ఎంపిక కొలిక్కి!

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ముమ్మిడివరం మండలానికి చెందిన గుత్తుల వెంకట సాయి శ్రీనివాస్(సాయి)పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. గాడిలంకకు చెందిన సాయి తండ్రి సత్యనారాయణ ఆ గ్రామానికి సర్పంచిగా సుదీర్ఘకాలం సేవలందించారు. సాయి తొలుత కాంగ్రెస్‌లో వివిధ పదువులు చేపట్టారు. 1996లో సర్పంచిగా, 2001లో ముమ్మిడివరం ఎంపీపీగా, 2006లో పి.గన్నవరం జడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009లో ముమ్మిడివరం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి ఓడిపోయారు. 2011లో వైకాపాలో చేరారు. 2014లో వైకాపా అభ్యర్థిగా ముమ్మిడివరం నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2017లో ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రోద్బలంతో తెదేపాలో చేరి పార్టీలో చేరారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, గుత్తుల సాయి

సర్వేకు సతాయింపులు

ఏళ్లతరబడి అర్జీదారుల నిరీక్షణ

అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన బండారు వెంకటేశ్వరరావు తన ఇంటి స్థలం సర్వే చేయాలని ఈ ఏడాది జూన్‌లో కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు ఆ సమస్యకు అధికారులు పరిష్కారం చూపలేదు.

అమలాపురం మండలం తాండవపల్లిలో ఉన్న భూమిని సర్వే చేయాలని మూడేళ్లుగా తిరుగుతున్నా.. ఫలితం లేదని కొత్తపేట మండలం మోడేకుర్రుకు చెందిన గొలకోటి ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే

భూముల సర్వేకు సర్వేయర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డబ్బులు ఇస్తే ఒకలా.. లేకుంటే మరోలా వ్యవహరిస్తున్నారని అర్జీదారులు వాపోతున్నారు. భూ సమస్యలపై క్షేత్రస్థాయిలో కనీస పరిశీలన చేయకుండానే ఎండార్స్‌మెంట్లు ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఒకే సమస్యపై ఫిర్యాదులు పునరావృతం అవుతున్నాయి.

పి.గన్నవరం మండలంలో గతంలో నిర్వహించిన సర్వే

ఇలా చేయాలి..

భూమి సర్వేకు ప్రభుత్వానికి రూ.550 చలానా కట్టాలి. తర్వాత ఆ దరఖాస్తు విలేజ్ సర్వేయర్ లాగిన్‌కు వెళుతుంది. ❖ సర్వేయర్ అర్జీదారుడితో మాట్లాడి ఆ స్థలానికి హద్దులుగా ఉన్న రైతులకు నోటీసులు జారీ చేయాలి. దరఖాస్తు వచ్చిన 7 రోజుల్లోగా భూమి కొలతలు వేయాలి. సరిహద్దు రైతులు, గ్రామస్థుల ఆమోదంతో స్టేట్‌మెంట్ నమోదు చేయాలి. అనంతరం విలేజ్ సర్వేయర్ లాగిన్ నుంచి డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కు పంపాలి. ❖ సర్వే ఆధారాలను పరిశీలించాక డీటీ ఆమోదం తెలపాలి. ఈ తర్వాత అర్జీదారుడికి ధ్రువీకరణ పత్రం ఇవ్వాలి. ఈ ప్రక్రియ 21 రోజుల్లో పూర్తవ్వాలి.

ఈ ఏడాది జూన్ 15 నుంచి ఇలా..	
రెవెన్యూకు అర్జీలు	8,055
సర్వేకు సంబంధించినవి	1,852
పరిష్కరించినట్లు చూపినవి	1,150
తిరస్కరించినవి	702

డబ్బులు డిమాండ్ ఆరోపణలు

భూముల కొలతలు, సబ్ డివిజన్ల కోసం వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సి ఉంది. రెండు మూడు వారాలైనా వాటిని పట్టించుకోవడం లేదు. భూముల విలువలను బట్టి జిల్లాలో కొంత మంది సర్వేయర్లు ధర నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అవసరాన్ని ఆసరాగా తీసుకుని రూ.10 వేల నుంచి రూ.50వేలు వరకు డిమాండ్ చేస్తున్నారని కొందరు చెబుతున్నారు. తమ నివేదిక ఆధారంగానే ఆన్‌లైన్, అడంగల్‌లో వివరాలు నమోదవుతాయంటూ వసూళ్లకు పాల్పడుతున్నారు.

బిల్లు.. మరిస్తే జేబుకు చిల్లు

విద్యుత్తు బిల్లుల చెల్లింపులో అశ్రద్ధ చేస్తే జరిమానా రూపంలో జేబుకు చిల్లు పడుతుంది. ప్రతినెలా విద్యుత్తు బిల్లుపై గడువు తేదీ ఉంటుంది. ఆ లోగా చెల్లించాలి. చివరి తేదీ వరకు చూడకుండా బిల్లు చేతికి వచ్చిన వెంటనే చెల్లించేలా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

జరిమానా ఇలా..

గడువులోపు విద్యుత్తు బిల్లు చెల్లించకుంటే.. కనెక్షన్‌ను బట్టి రూ.25 నుంచి రూ.150 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. కేటగిరీల వారీగా తర్వాత బిల్లులో అదనపు నగదు చూపిస్తారు. బిల్లు చెల్లించకపోతే మరో 15 రోజుల సమయం ఇచ్చి సరఫరా నిలిపివేస్తారు. ఒకవేళ రీకనెక్షన్ ఇవ్వాల్సి ఉంటే నిర్ణీత ఛార్జీని వసూలు చేస్తారు. విద్యుత్తు సంబంధిత సమస్యలుంటే.. 1912 టోల్‌ఫ్రీ నంబరుకు సంప్రదించవచ్చు.

జిల్లాలో సర్వీసులు	
గృహాలు	5,47,000
వాణిజ్య	64,000
పరిశ్రమలు	2063
ఇతర	38,000

- న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

క్వాంటమ్.. కొంగొత్త విజ్ఞానం

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, గాంధీనగర్: క్వాంటమ్ కంప్యూటింగ్.. ఆధునిక సాంకేతికతతో పని చేసే ఈ వ్యవస్థను దేశంలో తొలిసారి మన రాష్ట్రంలో తీసుకురాబోతున్నారు. ఉన్నత విద్యాసంస్థలు క్వాంటమ్ టెక్నాలజీపై మైనర్ కోర్సులను విద్యార్థులకు పరిచయం చేస్తున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆచార్యులకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా క్వాంటమ్-05 పేరిట రోజూ 2 గంటలు ఆన్‌లైన్ శిక్షణ సాగుతోంది.

కోర్సుల పునఃరూపకల్పన

కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటమ్ మిషన్ ప్రారంభించాక అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), ప్రముఖ సంస్థలతో కలిసి కోర్సులను రూపొందించింది. సీఎస్ఈ, మిగతా కోర్ బ్రాంచిల అవసరాలకు అనుగుణంగా జేఎన్‌టీయూ ఆచార్యులు, నిపుణుల సూచనలతో పునఃరూపకల్పన (రీడిజైన్) చేశారు. సర్వే ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్-అప్లికేషన్, ఫౌండేషన్ ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్ పేరిట కోర్సుల సిలబస్‌ను ఈ ఏడాది ప్రవేశపెట్టారు.

జేఎన్‌టీయూలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఇంజినీరింగ్‌లో థియరీ, ల్యాబ్ సబ్జెక్టులు, ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్ వారీగా విద్యార్థులకు క్రెడిట్లు ఇస్తారు.

పూర్తిచేస్తే 18 క్రెడిట్లు..

బీటెక్ పూర్తిచేయడానికి 160 క్రెడిట్లు కావాలి. అదనంగా క్వాంటమ్ మైనర్ కోర్సు పూర్తిచేస్తే 18 క్రెడిట్లు ఇస్తారు. జేఎన్‌టీయూ, అనుబంధ కళాశాలల్లో మూడు, నాలుగో సంవత్సరం విద్యార్థులకు ఈ కోర్సు అందుబాటులో ఉంది.

ఇంజినీరింగ్‌లో మైనర్ కోర్సుల అమలు

ప్రయోజనాలవీ..

◆ క్వాంటమ్ కంప్యూటింగ్ ఇంజినీర్, క్వాంటమ్ అల్గారిథమ్ డెవలపర్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ స్పెషలిస్ట్ వంటి ఉన్నత ఉద్యోగాలకు అర్హత పొందే అవకాశం. ◆ ఐఐటీ, ఐఐఎస్సీ, డీఆర్‌డీవో, ఇస్రో వంటి సంస్థల ప్రాజెక్టుల్లో పనిచేసే వీలు. ◆ సమస్యల పరిష్కార నైపుణ్యం మెరుగు.. ప్రాంగణ ఎంపికల్లో ప్రాధాన్యం, అంకుర సంస్థల ఏర్పాటుకు అవకాశం

ఐటీ సంస్థల భాగస్వామ్యం

ఆన్‌లైన్‌లో దశల వారీగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. క్వాంటమ్ టెక్నాలజీ-05 పై శిక్షణ ఇస్తున్నారు. ఐబీఎం, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు భాగస్వామ్యం అవుతున్నాయి. ఐఐటీ ధన్బాద్, ఎన్ఐఎస్ఈఆర్, భువనేశ్వర్, ఏకే చౌదరి స్కూల్ ఆఫ్ కోల్‌కతా నిపుణులు ఆన్‌లైన్ శిక్షణలో దిశానిర్దేశం చేస్తున్నారు.

-కృష్ణప్రసాద్, జేఎన్‌టీయూకే పరిశోధన, అభివృద్ధి విభాగం సంచాలకులు

చేతిలో వాహనం.. చెవిలో సెల్

అమలాపురం నడిబొడ్డు గడియార స్తంభం ఎదురుగా పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఎప్పుడు చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వాహనచోదకులు చరవాణిలో మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వెళ్తుండటం నిత్యకృత్యమైంది. ఇటీవల ఇదే ప్రాంతంలో ఓ ద్విచక్ర వాహనదారుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించక చివరి క్షణంలో ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. నిబంధనలు పాటిస్తూ సరైన మార్గంలో వెళ్లేవారు సైతం వీరి కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారు. వీటితో పాటు ఒకే వాహనంపై ముగ్గురు ప్రయాణించడం సర్వసాధారణమైంది.

-న్యూస్‌టుడే, కోనసీమ

20న ఉపముఖ్యమంత్రి రాక

పెరవలి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈనెల 20న తూర్పుగోదావరి జిల్లా పెరవలి వస్తారని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సభ నిర్వహణకు పెరవలిలోని జాతీయ రహదారి పక్కనే ఆర్.కె.రైసు మిల్లు వద్దగల రెండు స్థలాలను అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. రాజమహేంద్రవరంలోని విమానాశ్రయం వద్ద నుంచి రోడ్డు మార్గాన రావడానికి, సభా స్థలం వద్దే దిగడానికి అవసరమైన హెలీప్యాడ్ నిర్మాణానికి ఉన్న అవకాశాలపై సమీక్షించారు. ధవళేశ్వరం నుంచి శుద్ధి చేసిన నీటిని 843 గ్రామాలకు సరఫరా చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందన్నారు. నిర్మాణ పనులకు పవన్‌కల్యాణ్ భూమిపూజ చేస్తారన్నారు. కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత, తహసీల్దార్ కె.నిరంజన్, ఎంపీడీవో పద్మజ, కూటమి నాయకులు పిప్పర రవి, వెంకటరామకృష్ణమ్మ, అడ్డగళ్ల శక్తిబాబు, మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

వాడపల్లి (ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవాలు సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా తిరుప్పావై ప్రవచనం, అర్చన, సేవాకాలం, చాత్తుమురై విన్నపం, తీర్థగోష్ఠి తదితర కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో నల్లం సూర్యచక్రధరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి, ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వర ఆలయాల్లోనూ ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి.

గోదాదేవి అమ్మవారు

వేములపల్లిలో అక్రమంగా తవ్వకాలు చేసిన ప్రాంతమిదే..

గ్రావెల్ దందా.. అడ్డుకునేదుండా!

ద్వారపూడి శివారులో యథేచ్ఛగా అక్రమ రవాణా

ఈనాడు, అమలాపురం; న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం: గత ప్రభుత్వ హయాంలో మట్టి, ఇసుక వంటి సహజవనరుల దోపిడీకి అలవాటుపడినవారు ఇప్పుడూ రెచ్చిపోతున్నారు. దందా చేస్తూ భారీ స్థాయిలో ఆర్జిస్తున్నారు. మండపేట మండలం ద్వారపూడి శివారులోని వేములపల్లిలో రోజూ రూ.లక్షల విలువైన గ్రావెల్ తరలింపు సాగిపోతోంది. రాత్రి 7 గంటల నుంచి వేకువజాము వరకు తవ్వి తరలిస్తున్నారు. దీనికి ఎటువంటి అనుమతులు లేవు. అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

✦ వేములపల్లిలో సుమారు రెండెకరాల విస్తీర్ణంలో రోజూ 70 నుంచి 80 లారీల్లో గ్రావెల్‌ను రాజానగరం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లోని లేఅవుట్లకు తరలిస్తున్నారు. ఒక్కో లోడు రూ.5 వేలకు విక్రయిస్తున్నారు. తద్వారా రోజూ రూ.4 లక్షల వరకు జేబులో వేసుకుంటున్నారు. గత వారం పది రోజులుగా ఈ వ్యవహారం సాగుతోంది. పగటి వేళల్లో యంత్రాలను చెట్ల వెనుక దాచేస్తూ.. చీకటి పడితే బయటకు తీస్తున్నారు. ✦ పదుల సంఖ్యలో గ్రావెల్ లారీలు గ్రామంలో వేగంగా తిరుగుతుండడంతో స్థానికులు ద్వారపూడి వంతెనపై సోమవారం రాత్రి అడ్డుకున్నారు. ఓ చోదకుడు దుర్భాషలాడడంతో వివాదం పెద్దదైంది.

✦ మండపేట తహసీల్దార్ పి.తేజేశ్వరరావు వద్ద ప్రస్తావించగా వేములపల్లి పరిధిలో గ్రావెల్ తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

సకుటుంబ సవివరంగా..

ఏకీకృత కుటుంబ సర్వేతో సమస్త సమాచారం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

వైకాపా ప్రభుత్వ హయాంలో కుటుంబ గణన (హౌస్ హోల్డ్ సర్వే) చేసి మ్యాపింగ్ చేశారు. హడావుడిగా చేపట్టడం, వాలంటీర్లను భాగస్వామ్యం చేయడం తదితర కారణాలతో పొరపాట్లు జరిగాయి. ప్రభుత్వ పథకాల లబ్ధి, ఎంపిక విషయంలో నాటి తప్పిదాలు నేటికీ వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని సరిచేయడానికి ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎఫ్‌బీఎంఎస్)ను తెస్తోంది. దీని కోసం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్-2025)కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు అమరావతిలో శిక్షణ ఇచ్చారు. ప్రస్తుతం వారు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 18 నుంచి యూఎఫ్ఎస్ సర్వే ప్రారంభించనున్నారు.

అంతా ఒకేచోట..

ప్రభుత్వం లబ్ధిదారులకు అందించే సంక్షేమ పథకాలు వివిధ శాఖల ద్వారా అమలవుతున్నాయి. పింఛన్లు, రైతు భరోసా, తల్లికి వందనం, ఆటో డ్రైవర్ల సేవలో ఇలా వివిధ పథకాలు వేర్వేరు శాఖల పరిధిలో అమలవుతున్నాయి. వీటన్నిటినీ క్రోడీకరించి లబ్ధిదారులకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డు అందించనున్నారు. ఆ వివరాల ఆధారంగా వారికి ఏయే పథకాలు అందించాలో ప్రణాళికలు రూపొందించనున్నారు.

సర్వేపై శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్

పక్కాగా నమోదు..

యూఎఫ్ఎస్-2025 సర్వేకు సంబంధించి రూపొందించిన యాప్‌లో వ్యక్తిగత, కుటుంబ స్థాయి వివరాలు నమోదు చేస్తారు. దీనికి సంబంధించి ప్రభుత్వం మొబైల్ యాప్‌ను రూపొందించింది.

❖ వ్యక్తిగత స్థాయిలో ఆధార్ నంబరు, పేరు, పుట్టినతేదీ, మొబైల్ నంబరు, ఏపీలో ఎప్పటి నుంచి నివసిస్తున్నారనే విషయాలను నమోదు చేస్తారు.

❖ ఉమ్మడి వివరాల్లో వివాహ స్థితి, తండ్రి, భర్త పేరు, వారి ఆధార్ నంబర్లు, కులం, కుల వర్గం, మతం నమోదు చేస్తారు.

❖ విద్య, నైపుణ్యం విభాగంలో ప్రస్తుత చదువు, గరిష్ఠ విద్యార్హత, చదువు మానేశారా..? నైపుణ్య శిక్షణ పొందారా, నైపుణ్యం రకం వివరాలు నమోదు చేస్తారు.

❖ ఉపాధి, ఆదాయం విభాగంలో వృత్తి/ఉపాధి, స్వయం ఉపాధి ఉందా..?, నెలవారీ ఆదాయం, సీజనల్‌గా వలస వెళ్తారా..? అనే ప్రశ్నలు ఉన్నాయి.

❖ ప్రస్తుత, శాశ్వత చిరునామా, ఇంటి నంబరు, జియో కోఆర్డినేట్స్, ఇంటి పైకప్పు రకం, సొంత/అద్దె ఇల్లు, తాగునీటి, ఎల్పీజీ కనెక్షన్, అంతర్జాలం, మొబైల్ ఫోన్, మరుగుదొడ్డి ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు, వాహన యజమాని, వ్యవసాయ యంత్రాలు, పశు సంపద, ఇతర ఆస్తులు నమోదు చేస్తారు.

❖ గ్రామ, వార్డు సచివాలయాలు: 515 ❖ కుటుంబాలు: 6,11,120 ❖ సర్వేలో పాల్గొనే ఉద్యోగులు: 4,200 మంది..

మోగ్లీ బృందం సందడి

మోగ్లీ చిత్ర బృందం అమలాపురంలో సందడి చేసింది. సినిమా విజయోత్సవంలో భాగంగా ఇక్కడి లలితా థియేటర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్ కేకు కోసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వాసుల ఆదరణ బాగుందని, ఈ ప్రాంతం చాలా అందంగా ఉందని పేర్కొన్నారు.

-న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఇసుకను మింగిన ఘనులు

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు రెవెన్యూ పరిధిలో ఇసుకాసురుల అక్రమాల లెక్క తేలుతోంది. కొంత మంది జిరాయితీ, పట్టా భూముల్లో అనధికారికంగా తువ్వ ఇసుక తవ్వి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించి విచారణ చేపట్టారు. 1037, 1038 సర్వే నంబర్లలో 5,712 క్యూబిక్ మీటర్లు, 945/1 నంబరులో 4,625 క్యూబిక్ మీటర్ల మేర అక్రమ తవ్వకాలు చేపట్టినట్లు గుర్తించారు. జిల్లా గనుల శాఖ అధికారి వంశీధర్ రెడ్డిని వివరణ కోరగా నోటీసులు ఇచ్చామని నెల రోజుల తర్వాత జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు.

చిన్నారుల గుండెకు అభయం

అల్లవరం: జిల్లాలోని 18 ఏళ్లలోపు పిల్లలకు గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందించేందుకే ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రమేష్ ఆసుపత్రి సహకారంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

ప్రాంతీయ ఆసుపత్రిలో..

ఈ నెల 18న అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. జిల్లాలోని పిల్లలు హాజరు కావొచ్చు. ఈసీజీ, టూడీ ఎకో, వంటి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారు. సమస్య ఉన్న వారికి అవసరమైన చికిత్స ఉచితంగా అందిస్తారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి విజయవాడ ప్రధాన ఆసుపత్రిలో ఉచితంగానే చేస్తారు.

వినియోగించుకోవాలి

జిల్లాలో ఈ రకమైన ఇబ్బందులు పడుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే పీహెచ్‌సీల సిబ్బందితో గ్రామాల్లో అవగాహన కల్పించాం. మరిన్ని వివరాలకు 83740-99765, 88866-72946 నంబర్లలో సంప్రదించాలి. **-దుర్గారావు దొర, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి**

23న పలు రైళ్లు రద్దు

సాంబమూర్తినగర్: రైల్వే పనుల నేపథ్యంలో కాకినాడ టౌన్, పోర్టు నుంచి బయల్దేరాల్సిన పలు రైళ్లను ఈనెల 23న రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాకినాడ పోర్టు-విజయవాడ(17258), విజయవాడ-కాకినాడ పోర్టు(17257), కాకినాడ టౌన్-తిరుపతి(1725), తిరుపతి-కాకినాడ టౌన్(17249) రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కాకినాడ టౌన్-కొట్టాయం(07109) వెళ్లే రైలును ఈ నెల 22వ తేదీన 2 గంటలపాటు క్రమబద్ధీకరించనున్నట్లు వెల్లడించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

మృత్యువు మాటేసి.. శోకమే మిగిల్చి

- ట్రాలీని ఢీకొన్న కారు.. తల్లీ కుమారుడి మృతి
- క్యాన్సర్ చికిత్సకు వెళ్తుండగా ప్రమాదం

తులసి, శశికుమార్ (పాతచిత్రాలు)

గండేపల్లి, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది. దీనికి తోడు క్యాన్సర్ ఆ ఇంటి పెద్ద కుమారుడికి సోకింది. విశాఖలో మంచి వైద్యం చేయిద్దామని తల్లి తపనపడింది. అతనితోపాటు మరో కుమారుడు, బంధువులతో కారులో బయలుదేరింది. ప్రమాదంలో ఆమెతోపాటు వ్యాధితో బాధపడుతున్న కుమారుడూ ప్రాణాలు కోల్పోయారు. కాకినాడ జిల్లా గండేపల్లి శివారులో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

ఆత్రేయపురం మండలం వెలిచేరు ఎస్సీ కాలనీకి చెందిన తొర్లపాటి వీరస్వామి, తులసి (49) దంపతులకు పిల్లలు శశికుమార్(27), సంజయ్, సౌజన్య.. పదేళ్ల క్రితం కుమార్తె మృతిచెందింది. శశికుమార్‌కు ఏడాదిన్నర క్రితం తొడ భాగంలో కణితి రావడంతో పరీక్షలు చేయించగా క్యాన్సర్ నిర్ధారణ అయింది. శస్త్రచికిత్స చేయించినా నయం కాక కొంతకాలంగా విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. రెండు రోజులుగా శశికుమార్ శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడటంతో తెలిసినవారి కారు తీసుకుని సోమవారం అర్ధరాత్రి విశాఖ బయలుదేరారు. సంజయ్ డ్రైవింగ్ చేస్తుండగా శశి, తులసి, శశి చిన్నాన్నలు పాపారావు, శ్రీను కారులో ఉన్నారు. మంగళవారం తెల్లవారుజామున గండేపల్లి శివారులో నిద్రమత్తులో సంజయ్ ముందు వెళ్తున్న ట్రాలీని ఢీకొట్టాడు. తులసి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా శశికుమార్‌ను రాజమహేంద్రవరం తరలిస్తుండగా మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలవడంతో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు.

తల్లడిల్లిన వెలిచేరు

ఉపాధి నిమిత్తం గతంలో కువైట్‌లో ఉన్న తులసి కుమారుడికి క్యాన్సర్ అని తేలాక వచ్చేశారు. ఎలాగైనా రక్షించుకోవాలని వివిధ ఆసుపత్రులకు తీసుకువెళ్లేవారు. ఇటీవల మూడు దఫాలు విశాఖ వెళ్లి వచ్చారు. మరోసారి వైద్యపరీక్షలు చేయించి మందులు తెచ్చుకొనేందుకు బయలుదేరగా ఈ ఘటన జరిగింది. దీంతో వెలిచేరు విషాదంలో మునిగిపోయింది. శశికుమార్, సంజయ్‌లు డ్రైవింగ్‌తోపాటు ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవారని బంధువులు తెలిపారు. వైద్యం, మందుల కోసం శశి తన బొలేరో వాహనం సైతం విక్రయించేసినట్లు తెలిసింది. మృతదేహాలకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

27వ వర్ధంతి

మమ్మల్ని గుండె నిండుగా ప్రేమించి, మాకోసం తపించిన నీవు ఎప్పటికీ మా గుండెల్లో కొలువై ఉంటావు. నీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ.శే. శ్రీమతి కందుల వీరాయమ్మ గారు
రాజపూడి, జగ్గంపేట మండలం
భర్త: కందుల వీర్రాఘవులు, ఎం.ఎ.
చీఫ్ జనరల్ మేనేజర్ (రిటైర్డ్), నాబార్డ్
మరియు కుటుంబసభ్యులు

MNR UNIVERSITY
MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad, Telangana
Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in
WANTED ADMISSION OFFICERS
For Immediate Appointment
Salary: Rs.30,000/- to 70,000/-
Based on Experience + Attractive Incentives
Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org
For Details Contact : 95151 51427

(c) eenadu

ధనుర్మాసోత్సవానికి శ్రీకారం

ధనుర్మాసోత్సవం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం అప్పనపల్లి బాలబాలాజీస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి విశేషార్చనలు చేశారు. వివిధ రకాల పూలతో అమ్మవారి మూలవిరాట్టును రమణీయంగా అలంకరించారు. మంగళవాయిద్యాల నడుమ పవిత్ర వైనతేయ నది నుంచి జలాలను కలశాలతో తీసుకొచ్చి ఆలయ ప్రదక్షిణ అనంతరం అభిషేకం చేశారు. తిరుమలలోని ధర్మగిరి వేద పాఠశాల నుంచి వచ్చిన పండితులు పాంచరాత్ర ఆగమానుసారం పూజోత్సవం నిర్వహించారు. జనవరి 14 వరకు ధనుర్మాసోత్సవాల్లో భాగంగా రోజూ విశేషార్చనలు జరుగుతాయని ఏసీ ఎం.సత్యనారాయణరాజు, వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారాయణ తెలిపారు.

- న్యూస్‌టుడే, మామిడికుదురు

గుమ్మడి @ 20 కిలోలు

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో రైతు గవర రాంబాబు పొలంలో పెరిగిన పాదుకు కాసిన భారీ గుమ్మడి కాయలు అబ్బుర పరుస్తున్నాయి. ఒక్కో కాయ 20 కిలోల పైగానే ఉండడం విశేషం. సాధారణంగా ఓ మాదిరి పరిమాణంలో అత్యధికంగా పది కిలోల వరకు ఉంటాయని, ఈ పాదుకు కాసిన ఆరు కాయలు భారీ పరిమాణంతో ఉండడం అరుదేనని రైతు చెబుతున్నారు. పొలంలో పాదు దానికదే పెరిగిందని, ఈ తరహా కాయలు కాస్తాయని ఊహించలేదని రైతు పేర్కొన్నారు. భూమిలో అధిక పోషకాలున్న కారణంగానే ఇలాంటి కాయలు వచ్చాయని, పొడవుగా ఉండడం ప్రత్యేకమని స్థానిక ఉద్యానశాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

మడ అడవులతో మానవాళికి రక్షణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పర్యావరణ మార్పులు సవాలుగా మారుతున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు అడవులు పెంచడమే మార్గమని సమతా స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెబ్బప్రగడ రవి అన్నారు. కోరంగిలోని జీవ వైవిధ్య కేంద్రంలో గ్రీన్ క్లైమేట్ ఫండ్(జీసీఎఫ్) ఆధ్వర్యంలో ఎకో డెవలప్‌మెంట్ కమిటీ(ఈడీసీ)ల ఛైర్మన్ పి.ధనుంజయ మన తీరం- మన భవిష్యత్తు నినాదంతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రవితోపాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడారు. కోరింగ అభయారణ్యంలో ఈడీసీ కమిటీలు చేపట్టిన పలు అంశాలపై చర్చించారు. సమతా కో-ఆర్డినేటర్లు జి.సైమన్, కె.సతీష్, ఎఫ్ఎస్‌వో ఎస్.వీరభద్రరావు, సిద్ధార్థ, ఎఫ్‌బీవో కె.మహేష్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సమతా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈనాడుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు

నేడు (బుధవారం)

ఫోన్ చేయాల్సిన నంబరు: 94902 25812

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ఆవరణలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి

బొమ్మలతో అభ్యాసం..

ప్రాథమిక పాఠశాలలకు మాయాపెట్టెల సరఫరా

సృజనకు దోహదం

న్యూస్‌టుడే, కొత్తపేట

చిన్న పిల్లలకు కేవలం పుస్తకాలతోనేకాక ప్రత్యక్ష అనుభవాలతో బోధన అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం అమలు చేస్తోంది. జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా జిల్లాలో 1,561 ప్రాథమిక పాఠశాలలు ఉండగా తొలి విడతగా 150 పాఠశాలలకు మాయా పెట్టెలు (జాదుయి పిటారా) సరఫరా చేశారు. బొమ్మలతో విద్యా బోధనతో చిన్నారుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ చేపట్టిన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అమలు చేస్తోంది.

చిన్నారులకు బోధిస్తున్న అధ్యాపకుడు

మొత్తం 62 రకాల వస్తువులు..

మాయాపెట్టెలో మొత్తం 62 రకాల వస్తువులున్నాయి. రంగురంగుల బొమ్మలు, కాలాలను, పండ్లు, విత్తనాలు, బోధనోపకరణాలు, ఫ్లాష్ కార్డులు, కథల పుస్తకాలు, అంకెలు, అక్షరాలు, రంగు పెన్సిళ్లు, తోలు బొమ్మలు, పోస్టర్లు, తెలుగు, ఆంగ్ల వర్ణాలు, సులువుగా అర్థమయ్యే వస్తువులు ఉన్నాయి. వీటిని ప్రాథమిక, అంగన్‌వాడీ కేంద్రాలకు అనుబంధంగా ఒకటి, రెండు తరగతులున్న పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా సరఫరా చేశారు. వీటితో అనుభవాత్మక బోధనతో పిల్లల్లో సృజనాత్మకత, ప్రశ్నించేతత్వం పెరుగుతోందని ఉపాధ్యాయులు అంటున్నారు.

విద్యార్థులు సులభంగా నేర్చుకుంటారు..

ఆసక్తికర అభ్యాసానికి బొమ్మలు దోహదం చేస్తాయి. కథల పుస్తకాలు, తోలు బొమ్మలతో చిన్నారుల్లో ఊహాశక్తి, భాషా నైపుణ్యాలు పెరుగుతాయి. అంకెలు, తెలుగు, ఆంగ్ల అక్షరాలు గుర్తించేందుకు ఫ్లాష్ కార్డులు, పదాలను కలిపి పలికేందుకు పోస్టర్లు, వర్క్ షీట్లు అభ్యసనా కార్యక్రమాలకు ఉపయోగపడతాయి. చిన్నారుల్లో ప్రాథమిక విద్య పునాదికి మాయాపెట్టె దోహదం చేస్తుంది.

- రాంబాబు, జిల్లా విద్యా విషయ పర్యవేక్షణ అధికారి

జామ ఆకులతో గ్రీన్ టీ తయారీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జామ ఆకులతో పోషక విలువలు కలిగిన గ్రీన్ టీ తయారు చేయవచ్చని గొల్లప్రోలు మండలం చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెబుతున్నారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పలివెల గౌతమి వెంకటలక్ష్మి, కొణాల ఉదయసాత్విక్ రూపొందించిన జామ ఆకులతో గ్రీన్ టీ ప్రాజెక్టుకు ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. ఈ టీలో విటమిన్ సి, బి, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయని గోవిందరాజులు పేర్కొన్నారు. సైన్స్ ఫేర్‌లో ఈ ప్రాజెక్టును ప్రదర్శిస్తామన్నారు. జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని, ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడే ఔషధ గుణాలు ఉన్నాయని హైదరాబాద్ పరిధిలోని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు.

కొబ్బరినూనె వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా సాయికృష్ణ

అంబాజీపేట, న్యూస్‌టుడే: కోనసీమ కొబ్బరినూనె వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంకు చెందిన పేరాబత్తుల సాయికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మిల్లు ఆవరణలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా చిక్కిన వీర్రాజు, కార్యదర్శిగా కాసు వెంకటనాగేంద్ర, ఉపాధ్యక్షుడిగా పాబోలు శ్రీనివాసరావు, కోశాధికారిగా బండారు దుర్గారావును ఎన్నుకున్నారు. కొబ్బరినూనె వ్యాపారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సాయికృష్ణ అన్నారు. సంఘం ప్రతినిధులు గునిశెట్టి శ్రీను, అప్పన సతీష్, పత్తి చంటి, గెల్లి నాగేశ్వరరావు, నక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన అర్జీదారులు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో సోమ, మంగళవాల్లో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు విశేష స్పందన లభించింది. మంగళవారం కాజులూరు, కె.గంగవరం మండలాల నుంచి వివిధ అంశాలపై 950 అర్జీలు అందాయి. మంత్రి సుభాష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు వినతులు స్వీకరించారు. దివ్యాంగుల పింఛన్, ఉపకరణాలు, కొత్త రేషన్‌కార్డులు, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇళ్ల స్థలాలు, ఉద్యోగావకాశాలు కోరుతూ పలువురు వినతులు అందించారు. వాటిని పరిశీలించి మంత్రి మాట్లాడారు. ప్రతీ అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నమోదుచేసి పరిష్కారం చూపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ డీఈ రాంబాబు, కాజులూరు తహసీల్దారు రవీంద్రనాథ్‌ఠాగూర్, ఎంపీడీవో రాంబాబు, ఎస్సై లక్ష్మణ్, ఉపాధి భవన్ ఇన్‌ఛార్జి కీర్తి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● ఉదయం నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి కొంతమంది అర్జీదారుల కష్టాలు విని వారికి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్‌రాయ్, భాజపా నాయకులు దూడల శంకరనారాయణ, తెదేపా నాయకులు మేడిశెట్టి రవికుమార్, చవ్వాకుల నారాయణమూర్తి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, జనసేన అధ్యక్షుడు రాజకుమార్ హాజరయ్యారు.

ఆర్థికసాయం అందిస్తున్న మంత్రి సుభాష్

హాయ్ చెబితే.. ఇంటికే ఎఫ్ఐఆర్ కాపీ

మనమిత్ర యాప్‌తో పోలీస్ సేవలు

ఏదైనా సమస్యపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడమే కాని.. ఎఫ్ఐఆర్ కాపీలో ఏమేం ఉంటాయో తెలుసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. ఎందుకంటే పోలీసులు సాధారణంగా దాన్ని బయటకు ఇవ్వరు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయంతో ఎఫ్ఐఆర్ కేవలం పోలీసుల రికార్డుల్లోనే ఉండేది. డిజిటల్ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఆయా వివరాలను 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పాలనాపరమైన సేవలను ప్రజల్లోకి తీసుకొచ్చింది. హాయ్ అని పెడితే.. కాపీ లభిస్తోంది. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదుదారులు ఈ వివరాలను పీడీఎఫ్ రూపంలో సెల్‌ఫోన్‌లో తీసుకోవచ్చు.

మీ కోసం

ఇదీ విధానం..

ముందుగా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని సందేశం పంపాలి. అనంతరం తెరపై కనిపించే సేవల్లో పోలీసు సర్వీసును ఎంపిక చేసుకుని ఎఫ్ఐఆర్ కాపీ అనే ఆప్షన్ ఎంచుకుంటే ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. వాటి నమోదు పూర్తయ్యాకా.. చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ నంబర్‌ను ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు అందుతుంది.

నిబంధనల మేరకే..

ప్రాథమిక సమాచార నివేదిక కాపీ పొందేందుకు కొన్ని నియమాలు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదుచేసిన ఫిర్యాదుదారు, కేసులో పేర్కొన్న బాధితుడు, లేదా చట్టబద్ధహక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే పొందవచ్చు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ప్రతి ఒక్కరికి అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు.

కొన్ని పరిమితులున్నాయ్..

ప్రజల్లో అపోహలు రాకుండా కొన్ని పరిమితులను ప్రభుత్వం నిర్ణయించింది. లైంగిక నేరాలు, పిల్లలపై నేరాలు (పోక్సో కేసులు), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసులు ఈ సేవ ద్వారా అందుబాటులో ఉండవు.

– న్యూస్‌టుడే, రాయవరం

స్వాధీనం చేసుకున్న వాహనాలకు రూ.లక్ష జరిమానా వసూలు

పి.గన్నవరం: మండలంలోని యర్రంశెట్టివారిపాలెం ఏటిగట్టు దిగువన గోదావరి నదిలోంచి అక్రమంగా ఇసుక తరలించే నిమిత్తం బాట ఏర్పాటు చేసేందుకు ఈ నెల 5న అక్రమార్కులు తీసుకొచ్చిన నాలుగు వాహనాలను అదేరోజు రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెండు జేసీబీలు, రెండు టిప్పర్లకు మొత్తం రూ.లక్ష జరిమానా విధించినట్టు తహసీల్దార్ పి.శ్రీపల్లవి తెలిపారు. ఈ మొత్తాన్ని మంగళవారం సంబంధితుల నుంచి వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేశామన్నారు.

గిరిప్రదక్షిణ రోడ్డుకు మహర్దశ ఎప్పటికో..?

రూ.5 కోట్లు మంజూరైనా ఆరేళ్లుగా సాగని పనులు

అన్నవరం, న్యూస్‌టుడే: ఏటా కార్తిక పౌర్ణమి రోజున జరిగే అన్నవరం సత్యదేవుని గిరిప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంది. 2019 జనవరిలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ మార్గంలో ఉన్న గ్రావెల్ రోడ్డులో బీటీ రోడ్డు వేయడానికి రూ. 5 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరవగా అదే ఏడాది ఫిబ్రవరి 4న అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పనులు ముందుకు సాగలేదు. గిరిప్రదక్షిణ సమయంలో లక్షలాది భక్తులు రాళ్లు గుచ్చుకుని ఇబ్బందులు పడుతున్నారు.

గ్రావెల్‌రోడ్డులో భక్తులు గిరిప్రదక్షిణ

శిలాఫలకం

నిధులు మంజూరైనా..

8.2 కి.మీ. గిరిప్రదక్షిణ మార్గంలో తారు రోడ్డు 3.9 కి.మీ, గ్రావెల్‌రోడ్డు 4.3 కి.మీ, 2018లో గ్రావెల్ రోడ్డును 20 అడుగులకు విస్తరించి అభివృద్ధి చేశారు. బీటీ రోడ్డుగా తీర్చిదిద్దడానికి ఉపాధి హామీ నుంచి రూ.4.50 కోట్లు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ.50 లక్షలు అప్పటి కలెక్టర్ మంజూరు చేయగా శంకుస్థాపన జరిగింది. ఆరేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో పనులు జరగలేదు. నిధుల మంజూరు, శంకుస్థాపన సమయంలో అన్నవరం ఈవోగా ఉన్న త్రినాథరావు ప్రస్తుత ఈవోగా ఉన్నారు. ప్రభుత్వం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దృష్టిసారిస్తున్న నేపథ్యంలో ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఋణాలు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

స్థలములు అమ్మబడును. కాకినాడ దగ్గరలో సడకుదురులో శ్రీసాయి బృందావన్ టౌన్‌షిప్ లేఅవుట్‌లో రోడ్-1, రోడ్-2లో ఈస్ట్ ఫేసింగ్-6 బిట్లు, వెస్ట్‌ఫేసింగ్ - 3 బిట్లు విడివిడిగా గాని మొత్తంగా గాని అమ్మకమునకు కలదు. ప్రశాంతమైన వాతావరణం డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించలరు. ✆ 92466 17777

TO LET

COMMERCIAL

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం||, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

Wanted Managers: Life time income/ VIP concept/ Kkd/ age 30 yr above/ Salaries/Incentives ✆ Cell: 98494 21277.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవంగల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849830000

రాజమండ్రి ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్&సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన లోకల్ యువకులు కావలెను. ✆ 8125976176, 9966005533.

రాజమండ్రి, కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర||కం షోరూమ్స్‌లో సె||గార్డ్స్, సూపర్‌వైజర్స్. జీ: 12to15 వేలు. రూం+భో. రాజ్ సెక్యూరిటీ, RJY. ✆ 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై||

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పీఎఫ్‌తో ఉద్యోగులకు ప్రయోజనం

గాంధీనగర్, న్యూస్‌టుడే: సముద్ర ఆహార ఉత్పత్తుల(సీఫుడ్) ఎగుమతిదారులు తమ వద్ద పనిచేసే ఉద్యోగులను పీఎఫ్‌లో మొదటిసారి నమోదు చేస్తే రూ.15 వేల ప్రోత్సాహకం అందుతుందని రాజమహేంద్రవరం ఈపీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కలువాయి వెంకటేశ్వర్లు అన్నారు. కాకినాడలోని రాయల్‌పార్కు హోటల్‌లో ఎగుమతిదారులకు మంగళవారం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన(పీఎంవీబీఆర్‌వై)పై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఈపీఎఫ్‌లో నమోదు చేసుకుంటే యాజమాన్యాలకు రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. పీఎఫ్ అనేది ఉద్యోగి, కార్మికుల భద్రతలో ప్రముఖపాత్ర పోషిస్తుందన్నారు. ఎగుమతిదారుల సందేహాలను నివృత్తి చేశారు. కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దాట్ల సూర్యకృష్ణ దిలీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర్లు, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పీఎఫ్ అధికారులు రాజేష్‌కుమార్ జే.టాంక్, డి.ఎలీషారావు, పి.గణపతిరావు, ఎన్.రమేష్, కె.శ్రీకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కలిస్తున్న ఈపీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కె.వెంకటేశ్వర్లు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

కొత్త సంఘాలకు రూ.15 వేలు

ముమ్మిడివరం: గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా సంఘాలకు ఇచ్చే రివాల్వింగ్ ఫండ్‌ను అప్పటి వైకాపా సర్కారు నిలిపివేసింది. కొత్త సంఘాలకు కొండంత అండగా నిలవాలనే లక్ష్యంతో కూటమి సర్కారు రూ.15 వేలు చొప్పున విడుదల చేసింది.

విభాగాల వారీగా ఇలా..

జిల్లాలో 66 నూతన సంఘాలకు రూ.15 వేలు చొప్పున రూ.9.90 లక్షలు మంజూరు చేశారు. బీసీ సంఘాలు 36, ఎస్సీ-29, ఎస్టీ-1 చొప్పున రూ.9.90 లక్షలు విడుదలయ్యాయి. ఈ నిధులు సంఘాల ఖాతాలకు జమ కానున్నాయి. తర్వాత సంఘంలోని సభ్యులకు చేరుతుంది. కొత్త సంఘాలను పొదుపు పరంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సహకారం అందిస్తోంది. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. సంఘానికి చెందిన పొదుపు ఖాతాల్లో ఎంత ఎక్కువ పొదుపు ఉంటే.. గరిష్ఠ మొత్తంలో బ్యాంకు లింకేజీ రుణాలు పొందడానికి అవకాశం ఉంటుంది. సంఘాలకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డీఆర్‌డీఏ ఇన్‌ఛార్జి పీడీ ఆదిత్య తెలిపారు.

డ్వాక్రా మహిళల సమావేశం

ఉత్తీర్ణత శాతం పెంపునకు శ్రమించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఇప్పటి నుంచి ప్రణాళికతో చదువుకోవాలని కోనసీమ జిల్లా డిప్యూటీ కలెక్టర్, జిల్లా సమగ్ర ఏపీసీ జి.మమ్మీ సూచించారు. అంబాజీపేట జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న ఉపాధ్యాయుల ఆటల పోటీలను ఆమె మంగళవారం తిలకించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్సు ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. పదో తరగతి అదనపు తరగతుల్లో నిర్వహిస్తున్న భౌతికశాస్త్ర పరీక్షలను, ఇంటర్మీడియట్ ప్రీఫైనల్ పరీక్షలను పర్యవేక్షించారు. ఆమె వెంట కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి బి.వి.సుబ్రహ్మణ్యం, హెచ్ఎం. కడలి సాయిరామ్ పాల్గొన్నారు.

సైన్స్ ప్రదర్శనను తిలకిస్తున్న కోనసీమ సమగ్ర ఏపీసీ మమ్మీ

సైనికుల సంక్షేమానికి రూ.8 లక్షల విరాళం

సాంబమూర్తినగర్(కాకినాడ): సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) సిబ్బంది అందించిన రూ.8,00,700 విరాళాన్ని మంగళవారం కలెక్టరేట్‌లోని జేసీ అపూర్వ భరత్, మెప్మా పీడీ బి.ప్రియంవదలు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.కృష్ణారావుకు అందజేశారు. జేసీ మాట్లాడుతూ అమరులైన సైనికుల కుటుంబం సంక్షేమానికి ఉపయోగించే సాయుధ దళాల పతాక నిధికి జిల్లాలో 7 మున్సిపాలిటీల్లోని 8వేల మెప్మా సిబ్బంది ఈవిరాళం అందించడం అభినందనీయమన్నారు.

మద్యం మత్తులో పెట్రోల్ తాగిన వ్యక్తి మృతి

వైద్యులు అందుబాటులో లేకపోవడంపై బంధువుల ఆందోళన

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మంచినీళ్లు అనుకుని పెట్రోల్ తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన వేట్లపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ వివరాల ప్రకారం.. పెద్దాపురం మండలం చిన బ్రహ్మదేవానికి చెందిన కొక్కురుమెట్ల రాంబాబు(35) వేట్లపాలెంలో అత్తగారి ఇంటి వద్ద ఉంటూ తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం మత్తులో మంచినీళ్లనుకుని సీసాలో ఉన్న పెట్రోల్ తాగేశాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం వేట్లపాలెం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ్నుంచి సామర్లకోట సీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. వైద్యులు అందుబాటులో లేకపోవటంతోనే రాంబాబు మృతిచెందాడని అతని బంధువులు ఆందోళన చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయమై వేట్లపాలెం పీహెచ్‌సీ వైద్యుడు పార్దేష్‌ను అడగ్గా.. కాల్ డ్యూటీలో అందుబాటులో ఉన్నామన్నారు. రాంబాబును ఆసుపత్రికి తీసుకువచ్చేసరికే అపస్మారక స్థితిలో ఉన్నారని, సిబ్బంది పరీక్షించి మెరుగైన చికిత్సకు సామర్లకోట సీహెచ్‌సీకి సిఫార్సు చేశారన్నారు. వైద్యులు అందుబాటులో లేరనేది అవాస్తవమని పేర్కొన్నారు.

ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి.. మహిళకు గాయాలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం నగర పంచాయతీ బొండాయకోడు తూము వద్ద పంట కాలువలో ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి చెందాడు. ఉప్పలగుప్తం మండలం కూనవరానికి చెందిన వరసాల సత్యనారాయణ (58) మంగళవారం ట్రాక్టర్‌పై యానాం నుంచి అమలాపురానికి తవుడు బస్తాల లోడుతో వెళ్తుండగా. . బొండాయకోడుతూము వద్ద మోటార్ సైకిల్‌ను తప్పించబోయి ట్రాక్టర్ పంట కాలువలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న కాట్రేనికోన మండలం టి.సావరానికి చెందిన బడుగు రాణికి గాయాలు కాగా ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయి డ్రైవర్ సత్యనారాయణ మృతి చెందాడు. ఆమెను 108 అంబులెన్స్ వాహనంలో అమలాపురంలోని ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.జ్వాలాసాగర్ తెలిపారు.

పంటకాలువలో తిరగబడిన ట్రాక్టర్

(c) eenadu

గుత్తుల సాయిని అభినందిస్తున్న నాయకులు

తెదేపా నేత సాయికి అభినందన

రాజోలు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా తెదేపా నూతన అధ్యక్షుడిగా దాసాప్పు ఐరావ్‌ని గుత్తుల సాయికి ఆ పార్టీ రాజోలు నాయకులు అభినందనలు తెలిపారు. అమలాపురంలో మంగళవారం ఆయనను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, నాయకులు అనుమోలు పుచ్చమోహనం, ఆడబాల సాయి బాబా, కాకి లక్ష్మణ్ తదితరులు కలిసి అభినందించారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

వెంకన్న సన్నిధిలో మోగ్లీ చిత్ర బృందం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారిని సినీ నటుడు రోషన్ కనకాల, నటి సాక్షిమడోల్కర్ మంగళవారం మోగ్లీ చిత్ర బృందంతో కలిసి దర్శించుకుని పూజలు చేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శేషవస్త్రాలు కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు.

వెంకన్న సన్నిధిలో సినీ నటుడు రోషన్

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ. 10 - మ. 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వ్యర్థాల తొలగింపు

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం కొమరాజులంకలోని అగ్రహారంలో రోడ్డు చెంతన చెత్త పేరుకుపోవడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

వీధి దీపాలకు మరమ్మతులు

ఆత్రేయపురం: పేరవరంలో వీధి దీపాలు వెలగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి గంటి విజయభారతి వద్ద ప్రస్తావించగా మరమ్మతులు చేయించి వీధి దీపాలు వెలిగించారు.

పేదింటి బిడ్డలు.. పోలీసు కానిస్టేబుళ్లు

న్యూస్‌టుడే, అంబాజీపేట, అయినవిల్లి, ఆలమూరు

తల్లిదండ్రుల కాయకష్టంతో చదివిన పలువురు యువకులు పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగాలను దక్కించుకున్నారు. మంగళవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోంమంత్రి అనిత చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

చికెన్ దుకాణంలో పని చేస్తూ సాధన

అంబాజీపేట మెట్ల కాలనీకి చెందిన కోసూరి నాగబాబు తండ్రి వీరవెంకటసత్యనారాయణ నాటుకోళ్ల వ్యాపారం చేస్తుంటారు. తల్లి శ్రీదేవి గృహిణి. 2016లో తొలిసారి ఎంపికకు వెళ్లగా ఒక మార్కులో ఉద్యోగం చేజారింది. కూటమి ప్రభుత్వం పోలీసు ఉద్యోగాల కోసం ప్రకటన విడుదల చేయడంతో కాకినాడలో శిక్షణకు వెళ్లారు. అక్కడ పార్టుటైమ్‌గా చికెన్ దుకాణంలో పని చేస్తూ సాధన చేశారు. పట్టుదలతో పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగం రావటం ఆనందంగా ఉందని తెలిపారు.

కష్టానికి తగిన ఫలితం

అంబాజీపేటకు చెందిన తీడ ప్రియమల్లిక డిగ్రీ బీబీఎం చదివారు. పోలీసు ఉద్యోగం సాధించాలనే తపనతో నోటిఫికేషన్ వచ్చిన తరువాత అంబాజీపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పరుగులో సాధన మొదలు పెట్టారు. రోజూ 6 గంటలపాటు పరీక్షకు సంబంధించిన పాఠ్యాంశాలు చదివారు. చిత్రకారుడైన భర్త చిట్టిబాబు, అమ్మ విజయలక్ష్మి ప్రోత్సాహం, విజయవాడ శిక్షణ డీజీపీ మోకా సత్తిబాబు సహకారంతో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. ఉద్యోగ నియామకపత్రం అందుకోవటంపై ఆనందం వ్యక్తం చేశారు.

అనుకున్నది సాధించా..

అంబాజీపేట మండలం పసుపల్లికి చెందిన పెట్టా మురళి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో సాధన చేశారు. తల్లిదండ్రులు త్రిమూర్తులు, అక్కమ్మ కష్టపడి డిగ్రీ వరకు చదివించారు. ఇద్దరు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికై నియామకపత్రం అందుకోవటం ఆనందంగా ఉందని మురళి తెలిపారు.

రెండో ప్రయత్నంలో విజయం

అయినవిల్లి మండలం నేదునూరుకు చెందిన పులిదిండి ప్రశాంతబాబు బీఈడీ పూర్తిచేసి 2018 నుంచి కానిస్టేబుల్ ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్నారు. తొలిసారి మూడు మార్కులు తక్కువ రావడంతో ఉద్యోగం చేజారింది. శిక్షణ డీజీపీ మోకా సత్తిబాబు సహకారంతో మరోసారి ప్రయత్నించి విజయం సాధించి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తండ్రి నరసింహారావు వ్యవసాయం చేస్తుంటారు. తల్లి సత్యవేణి ఆశా కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో వివాహమైంది. కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంపై కూటమి ప్రభుత్వానికి దన్యవాదాలు తెలిపారు.

కొలువు సాధించారు

ఆలమూరు మండలం బడుగువానిలంకకు చెందిన పాలూరి విజయ్‌మణికంఠ ఐటీఐ చదివారు. ఉద్యోగావకాశాలు లేక తండ్రి శ్రీనుతో కలసి వ్యవసాయ పనులకు వెళ్లేవారు. ఓపెన్ విధానంలో ఇంటర్మీడియట్, రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో 2018లో డిగ్రీ పూర్తిచేశారు. 2022లో రైల్వే ఉద్యోగం వచ్చినట్టే వచ్చి చేజారింది. కానిస్టేబుల్ ఉద్యోగ ప్రకటన రావడంతో దరఖాస్తు చేసి రోజుకు 15 గంటలపాటు చదివి పరీక్షకు సిద్ధమయ్యారు. చివరికు ఉద్యోగం సాధించి నియామకపత్రం అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి

దేవస్థానం చైర్మన్ అశోక్‌గజపతిరాజును సత్కరిస్తున్న ఈవో, ధర్మకర్తల మండలి సభ్యులు

కొత్తపేట, న్యూస్‌టుడే: ధర్మకర్తలంతా సమష్టిగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు సహకరించాలని దేవస్థాన చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. మంగళవారం విజయనగరం కోటల్లో నిర్వహించిన కొత్తపేట మండలం మందపల్లిలోని మందేశ్వర స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. శాశ్వత అన్నప్రసాదశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సత్కరించారు. ఆలయ ఈవో దారపురెడ్డి సురేష్ బాబు, జీఎస్‌వీ నాగాజీ, డీఎస్ నాగభూషణం, ఎన్.మహాలక్ష్మి, జీవీవీ సత్యనారాయణ, సి.అనంతలక్ష్మిసావిత్రి, డి.వెంకటేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

భీమన్న రచనలు స్ఫూర్తిదాయకం

మామిడికుదురు, న్యూస్‌టుడే: మహాకవి పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న కలం నుంచి జాలువారిన అన్ని రచనలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పలువురు పేర్కొన్నారు. మంగళవారం ఆయన వర్ధంతి సందర్భంగా స్వగ్రామం మామిడికుదురులోని భీమన్న మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక గెయిల్ నైపుణ్య శిక్షణ కేంద్రం మేనేజర్ ఎ.సురేష్, భీమన్న సాహితీ నిధి ప్రతినిధి గంటి చంద్రశేఖర్ ఆయన రచనలు, సాధించిన పురస్కారాల గురించి తెలియజేశారు.

ట్రస్టీలను సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘ సభ్యులు

ఆలయాల ట్రస్టీలకు సన్మానం

కొత్తపేట, న్యూస్‌టుడే: దేవస్థానాల అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాల నిర్వాహణలో ట్రస్టీల పాత్ర ఎంతో కీలకమని కొత్తపేట గాయత్రి మహిళా సంఘ అధ్యక్షురాలు కొంపెల్ల పద్మ అన్నారు. మంగళవారం కొత్తపేటలో తెదేపా నాయకుడు చిలకమర్తి శ్రీనివాస్ నివాసం వద్ద మందపల్లి దేవస్థానం ట్రస్టీ చిలకమర్తి అనంతలక్ష్మిసావిత్రి, వాడపల్లి దేవస్థానం ట్రస్టీ పెండ్యాల భవానిని సత్కరించారు. వి.జయలక్ష్మి, కె.కుమారి, సిహెచ్.పార్వతి, కె.శారద, ఐ.సుధ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకపూడిలో వేంకటేశ్వరస్వామి

లంకలగన్నవరంలో రాజగోపాలస్వామికి పూజలు

జొన్నాడలో జనార్దనస్వామి

మలికిపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో అలంకరణలో గోదాదేవి

వైభవంగా ధనుర్మాస పూజలు

అంబాజీపేట, పి.గన్నవరం, మలికిపురం, ఆలమూరు, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం కావడంతో రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని వేంకటేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి, జనార్దనస్వామి, తదితర ఆలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా సాగాయి. గోదాదేవికి అలంకరణలు చేశారు. పాశురాలు ఆలపించారు. ఆలయాల వద్ద ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

శాంతి కల్యాణం చేస్తున్న అర్చకస్వాములు

వైభవంగా శాంతి కల్యాణం

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారికి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. ఉత్సవ మూర్తులను పాతకల్యాణ మండపంలో కొలువుదీర్చి అలంకారోత్సవం నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా అష్టోత్తర శత కలశాభిషేకం వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులకు ఏపీ ఎన్‌ఆర్‌టీఎస్ భరోసా

రాజోలు, న్యూస్‌టుడే: గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న బాధితులకు రాష్ట్ర నాన్ రెసిడెన్షియల్ తెలుగు అకాడమీ కృషి చేస్తోందని సంస్థ డైరెక్టర్ నాగేంద్ర బాబు, నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ లిసి జోసఫ్ తెలిపారు. రాజోలు అంబేడ్కర్ సామాజిక భవనంలో మంగళవారం నిర్వహించిన వలస కార్మికుల దినోత్సవంలో వారు పాల్గొన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రవాసాంధ్ర బీమాను తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. సంస్థ ప్రతినిధి రమేష్, నేషనల్ వర్కర్స్ కోఆర్డినేటర్ రవి, కార్యాలయ ఇన్‌ఛార్జి మోహన్, ఫెసిలిటేటర్లు వెంకటలక్ష్మి, నిర్మల, టీం లీడర్ నరేష్ పాల్గొన్నారు.

జేసీ నిశాంతితో చర్చిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ, చిత్రంలో ఆర్డీవో శ్రీకర్, నాయకులు

అర్జీల పరిష్కారానికి చర్యలు

అయినవిల్లి: ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. మంగళవారం అయినవిల్లిలో వాడవాడకు ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించగా విలస, సిరిపల్లి గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని ఇళ్ల స్థలాలు, పింఛన్లు ఇప్పించాలని వినతులు అందజేశారు. జేసీ నిశాంతి, ఆర్డీవో శ్రీకర్ పాల్గొని వినతులు పరిశీలించారు. స్థానిక మెట్ల కాలనీకి చెందిన ఒక వ్యక్తి ముందుకు పడిపోవడంతో కాలికి గాయమైంది. అతనిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, సర్పంచులు కాకర శ్రీనివాసరావు, యేడిద దుర్గాప్రసాద్, తహసీల్దార్ విద్యాపతి, ఎంపీడీవో సరోవర్, పీఏసీఎస్ ఛైర్మన్లు వర్రే శ్రీనివాసరావు, విళ్ల గోపి, డీటీ శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థం.. అనర్థం

అంబాజీపేట మండలం చిరుతపూడి డ్యాం కూడలిలోని పంట కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. ఇవి సాగునీటి ప్రవాహానికి ఆటంకంగా నిలుస్తున్నాయి. పంట పొలాలకు నీరందడం లేదని, వీటిని తొలగించాలని అన్నదాతలు కోరుతున్నారు. దీనిపై సర్పంచి కోట బేబిరాణిని వివరణ కోరగా జలవనరుల శాఖ అధికారులకు సమస్యను వివరించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. - **న్యూస్‌టుడే, అంబాజీపేట**

ట్యాంకు వినియోగంలోకి వచ్చేదెన్నడో..?

వెలిచేరు పశువుల ఆసుపత్రి వద్ద కాలువ చెంతన నిర్మించిన రక్షిత తాగు నీటి పథకం నిరుపయోగంగా ఉంది. చివరి దశలో పనులు నిలిచిపోవడంతో సంవత్సరాలు గడుస్తున్నా అందుబాటులోకి రాలేదు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీధర్ వద్ద ప్రస్తావించగా విద్యుత్తు కనెక్షన్ మంజూరు చేయాల్సి ఉందన్నారు. త్వరలో ఆయా పనులు పూర్తిచేసి తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. - **న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

తుపాను భవనం.. శిథిలం

శంకరగుప్తంలోని తుపాను ఆశ్రయ భవనం తలుపులు, కిటికీలు దెబ్బతిన్నాయి. ఇటీవల సంభవించిన మొంథా తుపాను సమయంలో ఇది ఉపయోగపడకపోవడంతో సమీపంలోని పాఠశాల భవనంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. భవనం పరిస్థితిపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లినట్లు సర్పంచి రాపాక ఆనందకుమార్ తెలిపారు. - **న్యూస్‌టుడే, మలికిపురం**

పద్యాలు, కవితలను భావితరాలకు అందించాలి

సభలో మాట్లాడుతున్న డాక్టర్ రామలింగస్వామి

రాజోలు: మధురమైన పద్యాలు, కవితలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విశాఖపట్నానికి చెందిన కళారత్న, నంది పురస్కార గ్రహీత డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. రాజోలులోని రోటరీ క్లబ్ భవనంలో సాహితీవేత్త అల్లూరి రాజకుమారి స్మృతి పరిమళంగా మంగళవారం నిర్వహించిన సాహిత్య సభలో ఆయన పద్యాలు, కవితలు చెప్పారు. అవధాని కడిమెళ్ల వరప్రసాద్, సాహితీవేత్త రెడ్డప్ప ధవేజీ ప్రసంగించారు. రామలింగస్వామిని సత్కరించారు. అధ్యక్షుడు దార్ల పెదబాబు, కార్యదర్శి ఎం.ఎస్.సూర్యనారాయణ, ఐ.సూర్యనారాయణ, వాడ్రేవు రమాదేవి, సోమిశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

సెటిల్‌మెంట్ దస్తావేజు పోయినది

పల్లికొండ బాబూరావు, S/o నాగేశ్వరరావు, ఈతకోట. మా నాయనమ్మ గారు పల్లికొండ సీతమ్మ, W/o అర్జున్న, ఈతకోట వాస్తవ్యులకు సంబంధించిన సెటిల్‌మెంట్ దస్తావేజు 998/1970 జిరాక్స్ నిమిత్తం జొన్నాడలో జిరాక్స్ తీయించి, రాజమండ్రి బయలుదేరుతున్న సందర్భంలో జొన్నాడలో పోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పల్లికొండ బాబూరావు
S/o నాగేశ్వరరావు, D.No.3-158/1, ఈతకోట
సెల్: 99898 60639

పెన్షనర్స్ డే శుభాకాంక్షలు
మా అమూల్యమైన పెన్షనర్స్ అందరికీ ఇవే మా హృదయపూర్వక పెన్షనర్స్ డే శుభాకాంక్షలు.
బ్రాంచి మేనేజర్ & స్టాఫ్
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆత్రేయపురం, 99594 27648

నేడు హుండీల ఆదాయం లెక్కింపు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల ఆదాయాన్ని బుధవారం వసంత మండపంలో లెక్కించేందుకు ఏర్పాట్లు చేశారు. అష్టోత్తర పూజలు జరిపించుకునేవారు ముందస్తుగా ఆలయం వద్దకు చేరుకోవాలని దేవస్థానం అధికారులు సూచించారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రాజోలు: పొన్నమండ, మగటపల్లి విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలిపారు. పొన్నమండ, చింతలపల్లి, కాట్రేనిపాడు, మెరకపాలెం, కూనవరం, ములికిపల్లి, మగటపల్లి, గోగన్నమఠం, ఈదరాడ, కొమరాడ, ఆదుర్రు, లూటుకుర్రు, పాశర్లపూడిలంకలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామన్నారు.

పల్స్ పోలియో నిర్వహణకు ఏర్పాట్లు

మామిడికుదురు: లూటుకుర్రు, నగరం పీహెచ్‌సీల పరిధిలో అయిదేళ్లలోపు పిల్లలకు ఈ నెల 21న పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వైద్యాధికారులు జాన్‌లెవీ, సత్యవతి, బాలరాజు తెలిపారు. దీనిపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏఎన్ఎంలతో సమీక్షించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్దేశించిన 43 బూత్‌ల ద్వారా కార్యాచరణ చేస్తామన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రశేఖర్

మలికిపురం, న్యూస్‌టుడే: పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మేడిచర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంకటాల చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎం.కృష్ణయ్య నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు చంద్రశేఖర్ తెలిపారు.

రజక ఆకాంక్ష సభ విజయవంతానికి పిలుపు

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఈ నెల 21న ముమ్మిడివరంలో జరిగే రజక ఆకాంక్ష సభను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. మంగళవారం మామిడికుదురు మండలంలో కరపత్రాలను ఆవిష్కరించి పంచారు. రజక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సి.సావిత్రి అధ్యక్షతన జరిగే సభకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు విచ్చేస్తారన్నారు. నాయకులు పి.మహాలక్ష్మి రావు, కోటిపల్లి సాయిబాబు, కాట్రేనిపాడు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కార్యాలయం వద్ద ధర్నా

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: చెట్టుపట్టా పథకంలో కాలువ గట్టు మీద పెంచుకున్న కొబ్బరి చెట్లను తొలగించి జీవనోపాధికి ఆటంకం కల్పించడం తగదంటూ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం లబ్ధిదారులతో కలిసి లొల్ల ఇరిగేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ ఏఈ వెన్నా సాయి మాధవ ప్రసన్నకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మురమాదిగ, ఎంఎస్‌పీ నియోజకవర్గ బాధ్యుడు కాపా నాగరాజుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన ఉపాధ్యాయులు, సర్పంచులు, అధికారులు

డివిజనల్ క్రీడా పోటీల ముగింపు

కొత్తపేట: క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసికోల్లాసం చేకూరుతుందని కొత్తపేట డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.లక్ష్మణమూర్తి అన్నారు. మంగళవారం కొత్తపేట ఉన్నత పాఠశాలలో డివిజనల్ టీచర్స్ క్రీడల పోటీలు ముగిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళల త్రోబాల్ పోటీల్లో గన్నవరం, అంబాజీపేట మండలాలు, పురుషుల క్రికెట్ పోటీల్లో కొత్తపేట, అంబాజీపేట మండలాలు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేత జట్లకు జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. సర్పంచి బూసి జయలక్ష్మి, విళ్ల మారుతి, కంఠంశెట్టి శ్రీనివాసరావు, వీరవల్లి శ్రీనివాస్, ఎంపీడీవో నరేష్‌కుమార్, ఎంఈవోలు హరిప్రసాద్, లీలావతి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీవో కె.విజయశ్రీ అన్నారు. పుల్లేటికుర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం బాల్యవివాహ ముక్త్ భారత్ (బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్) కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉన్నత పాఠశాల మైదానంలో మానవహారం నిర్వహించారు. సూపర్‌వైజర్ వెరిణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యారోగ్య సిబ్బంది, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెముడులంక వద్ద డివైడర్ ఏర్పాటుకు వినతి

ఆలమూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై చెముడులంక వద్ద డివైడర్ ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణమూర్తిని మంగళవారం గ్రామస్థులు కోరారు. గ్రామంలో నిర్మిస్తున్న సర్వీసు రోడ్ పనుల వల్ల దుకాణాలు, ఇళ్లు కోల్పోతున్నవారు నష్టపరిహారం కావాలని డిమాండ్ చేస్తుండటంతో పరిశీలనకు మంగళవారం ఆయన ఇక్కడికి వచ్చారు. డివైడర్ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రాజెక్టు ఆఫీసరు బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

18 ఏళ్లకు నిధులొచ్చినా.. పూర్తికాని భవనం

అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

చిరుతపూడి కొంబత్తులవారిపేట అంగన్‌వాడీ కేంద్ర భవనం నిర్మాణానికి 2007లో అప్పటి ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి భూమిపూజ చేశారు. 18 సంవత్సరాల తరువాత ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉప ఎంపీపీ నేతల నాగరాజు కృషితో జడ్పీ నిధులు రూ.3 లక్షలు కేటాయించారు. ఈ నిధులతో గోడలు నిర్మించారు. అంగన్‌వాడీ కేంద్రం కార్యకర్త వై.వి.నాగమణి అద్దె ఇంట్లో కేంద్రం కొనసాగిస్తున్నారు. మరో రూ.5 లక్షలు మంజూరు చేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను కోరినట్లు ఉప ఎంపీపీ నేతల నాగరాజు తెలిపారు. - **న్యూస్‌టుడే, అంబాజీపేట**

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి

కరవాకలోని తీరంలో పడవలను పరిశీలిస్తున్న కార్పొరేషన్ ఛైర్మన్ పెద్దిరాజు

మామిడికుదురు, న్యూస్‌టుడే: మత్స్యకారుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పలు పథకాల ద్వారా మేలు చేస్తోందని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు అన్నారు. కరవాక తీరంలో సంఘ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పర్యటించి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పడవలు నిలుపుకునేందుకు స్థానికంగా జెట్టీ నిర్మాణం సహా అప్రోచ్ రోడ్డు వేయాలని, వలలు భద్రపరచుకునేందుకు భవనం నిర్మించాలని, చేపలు ఎండబెట్టుకునేందుకు సిమెంట్ ప్లాట్‌ఫాం ఏర్పాటుతో పాటు ఇంజిన్లు అందజేయాలని మత్స్యకారులు కోరారు. మత్స్య శాఖ తనిఖీదారు ప్రసాద్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

పొజిషన్ ధ్రువపత్రాలు ఇవ్వండి

మలికిపురం: నియోజకవర్గంలో చాలాకాలంగా నివాసం ఉంటున్న కుటుంబాలకు పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అమలాపురం ఆర్డీవో కె.మాధవిని కోరారు. అమలాపురంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో, రెవెన్యూ అధికారులతో సమావేశమైనట్లు ఆయన తెలిపారు.

పాఠశాలకు వితరణ

మలికిపురం: జి.పల్లిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన శృంగారపు వెంకటసత్యనారాయణ పాఠశాలకు బీరువా సమకూర్చారు. మంగళవారం ప్రధానోపాధ్యాయుడు ఎ.రామచంద్రరావుకు అందజేశారు. సర్పంచి పెచ్చెట్టి నరసింహస్వామి, ఎంపీటీసీ కొల్లు నరసింహారావు, ఎస్ఎంసీ ఛైర్మన్ కొల్లు శేషారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డే శుభాకాంక్షలు
మా అమూల్యమైన పెన్షనర్స్ అందరికీ ఇవే మా హృదయపూర్వక పెన్షనర్స్ డే శుభాకాంక్షలు.
బ్రాంచి మేనేజర్ & స్టాఫ్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొత్తపేట, సెల్: 96424 26412

పెన్షనర్స్ డే శుభాకాంక్షలు
మా అమూల్యమైన "పెన్షనర్స్" అందరికీ ఇవే మా హృదయపూర్వక పెన్షనర్స్ డే శుభాకాంక్షలు...
సీనియర్ సిటిజన్స్ సెవింగ్స్ స్కీమ్ డిపాజిట్ 8.2%
బ్రాంచి మేనేజర్ & స్టాఫ్
यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్‌రోడ్, కొత్తపేట, Cell: 93213 03161

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)

అమలాపురం పట్టణం: టమాట - 40, వంకాయలు నలుపు - 38, తెలుపు - 30, బెండకాయలు - 60, పచ్చిమిర్చి - 48, కాకరకాయ - 40, బీరకాయలు - 60, క్యాబేజీ - 32, క్యారెట్ - 58, దొండకాయలు - 42, బంగాళదుంపలు - 24, ఉల్లిపాయలు - 22, 31, గోరుచిక్కుడు - 45, దోసకాయలు - 26, చిక్కుడుకాయలు - 53, చేమదుంపలు - 43, కంద - 45, బీట్‌రూట్- 48, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 80, బిలకదుంపలు - 45, గుమ్మడి -30, ములక్కాడలు -45, ఉసిరి -80, నిమ్మకాయలు -30.

ఒక్కొక్కటి చొప్పున

అనపకాయ -28, పొట్లకాయ -25, అరటికాయ -6, మునగకాయ -12, ఆకుకూరలు కట్ట -10, కొత్తిమీర కట్ట -30, కొబ్బరికాయ - 25.

ఆధార్ నవీకరించుకోవాలి

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో అన్ని విద్యాసంస్థల్లో చదువుతున్న 5 నుంచి 17 ఏళ్ల వయసు విద్యార్థులు ఆధార్ కార్డును నవీకరించుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. బయోమెట్రిక్, ఫొటో, ఐరిష్ అప్‌డేట్ చేయించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 27,472 మంది విద్యార్థులకు 90 కిట్లతో ఆధార్ నవీకరణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రులో నిర్మిస్తున్న విద్యుత్తు ఉపకేంద్రం టవర్ పనుల నిమిత్తం కాట్రేనికోన ఉపవిద్యుత్తు కేంద్రం పరిధిలో బుధ, గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఈఈ రాంబాబు తెలిపారు. కాట్రేనికోనలోని అన్ని గ్రామాలకు సరఫరా ఉండదని తెలిపారు.

ఉప్పలగుప్తం: బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని శాఖ అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలిపారు. టి.చల్లపల్లి, ఎస్.యానాం, వాసాలతిప్ప, నక్కా రామేశ్వరం గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వంద రోజుల ప్రణాళిక పక్కాగా అమలు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యే క్రమంలో విద్యాశాఖ రూపొందించిన 100 రోజుల ప్రణాళికను పక్కాగా అమలుచేయాలని సమగ్ర శిక్షా ఏపీసీ జి.మమ్మీ సూచించారు. ముమ్మిడివరం మండలంలోని రాజేలంక జడ్పీ ఉన్నత పాఠశాల, డా. బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏపీసీ మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. సీఎంఓ సుబ్రహ్మణ్యం, డీసీజీబీ ఎంఈవో భీమారావు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఏపీసీ మమ్మీ

యానాంలో రోషన్ కనకాల సందడి

యానాం, న్యూస్‌టుడే: నటుడు రాజీవ్ కనకాల, సుమ దంపతుల కుమారుడు రోషన్ కనకాల మంగళవారం యానాంలో సందడి చేశారు. తాను నటించిన తాజా చిత్రం మోగ్లీ ప్రచారంలో భాగంగా హీరోయిన్ సాక్షి మడోల్కర్‌తో కలిసి ఇక్కడకు వచ్చారు. యానాంలోని ఆయన స్వగ్రామం కనకాల పేటలో తన ముత్తాత కనకాల తాతయ్య విగ్రహానికి నివాళి అర్పించారు. తాతయ్య స్వాతంత్ర్య సమరయోధుడు కావడం.. యానాం ప్రజాప్రతినిధిగానూ పనిచేశారు.

ముత్తాత విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రోషన్. చిత్రంలో మడోల్కర్

జనవరి 3న సీపీఐ శత వసంతాల సంబరాలు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురంలో జనవరి 3న సీపీఐ శత వసంతాల సంబరాల జిల్లా ముగింపు సభ నిర్వహిస్తున్నామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.సత్తిబాబు తెలిపారు. అమలాపురం బండివారి పేట అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా సమితి సభ్యులు కురచ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సీపీఐ అమలాపురం నియోజకవర్గ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. కామనగరువు ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద గురువారం నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

బోధన.. మార్కుల సాధన

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా వంద రోజుల ప్రణాళిక ప్రవేశపెట్టింది. ఈ నెల 6న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఆదివారాలు, సెలవు రోజుల్లో సైతం ఈ శిక్షణ మార్చి 14 వరకు కొనసాగనుంది. అంతర్జాలంలో రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన మెటీరియల్‌ను ఉదయం, సాయంత్రం జరిగిన క్లాసుల్లో డిజిటల్ టీవీపై వివరిస్తూ బోధన సాగిస్తున్నారు. సాయంత్రం నిర్వహించే తరగతుల్లో నమూనా ప్రశ్నాపత్రాలు రూపొందించి విద్యార్థుల సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరీక్షిస్తున్నారు. ఈ ఫలితాలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఏయే రోజుల్లో ఏ సబ్జెక్టులు బోధించాలో ప్రణాళిక రుపొందించారు. నాలుగురోజులు క్రితం బోధించిన పాఠాలను మరోసారి రివిజన్ చేస్తున్నారు.

ఎస్.యానాంలో విద్యార్థులకు బోధన

సెలవుల్లో భోజనం

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో అందించే మెనూ ఆయా ఏజన్సీల ద్వారా వండి ఆదివారం సైతం వడ్డిస్తున్నారు. మిగిలిన రోజుల్లో పాఠశాల విద్యార్థులతో కలిసి వీరు భోజనం చేస్తారు. వచ్చే సంక్రాంతి సెలవులు మినహా మిగిలిన సెలవుల్లో ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు.

బోధన బాగుంది..

ఉపాధ్యాయల వంద రోజుల బోధనతో మంచి మార్కులు సాధించగలనన్న ధీమా వచ్చింది. ఈ 100 రోజుల్లో విన్న, నేర్చుకున్న పాఠాలను నాలుగైదు సార్లు రివిజన్ చేస్తారు. దీంతో మర్చిపోయే అవకాశం లేదు. **-అంగాని వీరబాబు, ఎస్.యానాం**

పరీక్షలు సులువుగా రాయగలం..

వారం రోజులుగా జరుతున్న శిక్షణతో పదో తరగతి పరీక్షలు సులువుగా రాయగలమనే ధీమా ఏర్పడింది. సెలవుల్లో సైతం ఆసక్తిగా పాఠాలు వింటున్నాం. మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరుతెస్తా. **-ఎం.హర్షిత, ఎస్.యానాం.**

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ప్రభుత్వం పాఠశాలల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా 100రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించి అవసరమైతే ప్రత్యేక సాధన చేయిస్తున్నాం. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ బోధన సాగిస్తున్నారు.
-సత్తి సత్యకృష్ణ, ఎంఈవో-2, ఉప్పలగుప్తం మండలం

కల్వకొలను తాతాజీతో సభ్యులు

త్వరలో ఆటోనగర్ ఏర్పాటు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఆటోనగర్ ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని, స్థల పరిశీలన చేస్తున్నామని ది అసోసియేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ తెలిపారు. అమలాపురం వేడుక మందిరంలో అసోసియేషన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తాతాజీని, ముఖ్య కార్యదర్శిగా యెండూరి నాగేశ్వరరావును మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాతాజీ మాట్లాడుతూ అమలాపురం చుట్టుపక్కల స్థలం ఇస్తామని ఎమ్మెల్యే ఆనందరావు చెప్పారన్నారు.

ఐటీ నైపుణ్యాలపై శిక్షణ సదస్సు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: చెయ్యేరులోని శ్రీనివాస స్వయంప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో ఐసీటీ అకాడమి, రెడింగ్టన్ ఫౌండేషన్ సంయుక్తంగా విద్యార్థులకు ఐటీ నైపుణ్యాలపై శిక్షణ సదస్సును సెక్రటరీ, కరస్పాండెంట్ డీవీఎన్ఎస్ వర్మ మంగళవారం ప్రారంభించారు.

యానాంలో ఆచూకీ లభించని ఓట్లు 3,011

యానాం, న్యూస్‌టుడే: యానాంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర తనిఖీ ద్వారా ఆచూకీ లభించని ఓటర్ల సంఖ్య 3,011గా తేలిందని, 37,032 మంది ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ తెలిపారు. యానాంలో మరణించిన ఓటర్లు 636, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు 1,168, ఇతర ప్రాంతాల్లో నమోదైనట్లు గుర్తించిన ఓటర్లు 53, గుర్తించలేని ఓటర్లు 1,091 ఉన్నారన్నారు. 37,032 మంది ఓటర్లలో పురుషులు 18,036 కాగా స్త్రీలు 18,996 మంది ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రత్యేక సవరణ షెడ్యూల్ ప్రకారం అభ్యంతరాల దాఖలుకు జనవరి 15వరకు, విచారణకు ఫిబ్రవరి 7వరకు గడువు ఉంటుందని, తుది జాబితా ఫిబ్రవరి 14న ప్రకటిస్తామన్నారు. ఎస్ఐఆర్ మేరకు సవరించిన జాబితాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రతినిధులు మల్లాడి శామ్యూల్, మంచాల సాయి కుమార్, ఎస్ఎంటీ బాషా, అధికారులు బాలశ్రీ, రత్నరాణి, వాసు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా నకళ్లను పార్టీల ప్రతినిధులకు అందజేస్తున్న పరిపాలనాధికారి

బీవీసీలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

అల్లవరం, న్యూస్‌టుడే: ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సుమారు 2వేల మంది పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. బోణం కనకయ్య, కనకదుర్గ, ప్రిన్సిపల్ మహేశ్వర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

శుభ్రతపై విద్యార్థులకు అవగాహన

అల్లవరం: బోడసకుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఓఎన్జీసీ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, స్వీయ రక్షణపై అగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. సర్పంచి విజయలక్ష్మి పాల్గొన్నారు.

తాగునీటి వృథా.. జనం వెతలు

అమలాపురం మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని కొంకాపల్లి ఎస్‌కేబీఆర్ కళాశాల వద్ద తాగునీరు వృథాగా పోతోంది. మూడురోజులుగా ఇదే పరిస్థితి ఉంది. తాగునీరు లేక శివారు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ఇక్కడ మాత్రం రోడ్డు పక్కన పైపులైను నుంచి తాగునీరు వృథాగా పోతోంది. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి రామన్‌ను వివరణ కోరగా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. **– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం**

రాకపోకలకు అవస్థలు

కాట్రేనికోనలోని స్టేట్ బ్యాంకు నుంచి దేవీ సెంటర్‌కు వెళ్లే చిన్న వీధి రోడ్డు అధ్వానంగా మారింది. ఇక్కడి మలుపులో ప్రధాన రోడ్డుకు వచ్చే మార్గం వద్ద ర్యాంపు ఒకచోట ఎత్తు, మరొకచోట పల్లంగా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ర్యాంపు పైకి ఎక్కే క్రమంలో ఆటోలు, ట్రాక్టర్లు బోల్తాపడుతున్నాయి. **–న్యూస్‌టుడే, కాట్రేనికోన**

సొంత భవనం ఎప్పుడో..?

అమలాపురం మండలం ఇందుపల్లి-2 సచివాలయ కార్యాలయం భట్లపాలెంలోని అద్దె భవనంలోని ఓ పోర్షన్‌లో కొనసాగుతోంది. ఇక్కడ సచివాలయం అనే బోర్డు సరిగా కనిపించకపోవడంతోపాటు ఇరుకు గదుల్లోనే సిబ్బంది విధులకు హాజరవుతున్నారు. గతంలో ఈ సచివాలయానికి సంబంధించి భవన నిర్మాణాన్ని చేపట్టగా.. అది కోర్టు పరిధిలో ఉండటంతో ఇక్కడ ఇలా నెట్టుకొస్తున్నారు. **–న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం**

పొంచి ఉన్న ప్రమాదం

అమలాపురం నల్లవంతెన బైపాస్ రోడ్డు మిరియం కళాశాల ఎదురుగా విద్యుత్తు స్తంభం వాలిపోయి కూలిపోయే స్థితిలో ఉంది. కాలువ పక్కకు ఒరిగి ఉండటంతో అటుగా వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పట్టణ విద్యుత్తుశాఖ అధికారి ఆనంద్‌రాజు దృష్టికి తీసుకువెళ్లగా స్తంభాన్ని నిలబెట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. **–న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం**

యానాంలో విజయ్ దివస్ కార్యక్రమం

యానాం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ యానాం మై భారత్ యానం కేంద్రం ఆధ్వర్యంలో మదర్ థెరెసా నర్సింగ్ కళాశాల వద్ద మంగళవారం విజయ్ దివస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమ నిర్వాహకుడు మన్నే కిరణ్ మాట్లాడుతూ 1971 యుద్ధంలో పాకిస్తాన్‌పై భారత సైన్యం విజయం సాధించడం ద్వారా బంగ్లాదేశ్‌కు పాక్ నుంచి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మాజీ సైనికులను సత్కరించారు ఐటీఐ ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణ సుధాకర్, మాజీ సైనికులు నల్లా వెంకటరమణ, జి.సాయిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి రేషన్‌కార్డుకు రెండు కిలోల ఉచిత గోధుమలు

యానాం, న్యూస్‌టుడే: రేషన్‌కార్డుకు ప్రతినెలా రెండు కిలోల ఉచిత గోధుమల పంపిణీ పథకాన్ని పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి ధిలాస్‌పేటలోని చౌకధరల దుకాణంలో సోమవారం ప్రారంభించారు. ఈ నెల నాలుగు కిలోలు ఇస్తున్నామన్నారు. ఏపీఎల్ కార్డులకు 10 కిలోలు, బీపీఎల్ కార్డులకు 20 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. జనవరిలో రూ.750 విలువైన ఆహార వస్తువులు ఇస్తామన్నారు.

గొల్లవిల్లి విద్యార్థుల ప్రతిభ

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్-14 వాలీబాల్ పోటీల్లో ప్రత్యేక ప్రతిభ కనబరిచారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో విజయం సాధించి నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని హెచ్ఎం గోకరకొండ కనకదుర్గ, పీడీలు గొలకోటి ఫణి, సరస్వతి, సునీత, విజయభాస్కర్ తదితరులు మంగళవారం అభినందించారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: విలసవిల్లిలోని ప్రార్థనాశక్తి చర్చిలో సర్పంచి సలాది ఊర్మిళాదేవి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముందస్తు కిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ చంద్రశేఖర్, రాము, సలాది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి చేసుకోవాలి

కాట్రేనికోన, న్యూస్‌టుడే: నారుమడి వేసే ముందు ఆరోగ్యవంతమైన మడిని పెంచడానికి రైతులంతా విత్తనశుద్ధి చేసుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎం.నందకిషోర్ తెలిపారు. ముమ్మిడివరం ఏడీఏ గౌతంకుమార్, ఏరువాక కేంద్రం ఏవో మనోహర్ తదితర అధికారులు మండలంలోని బంటుమిల్లిలో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తడి, పొడి విత్తనశుద్ధితో నారుమళ్లలో ఆశించే తెగుళ్లను చాలా వరకు నివారించవచ్చన్నారు.

ప్రమాదంలో గాయపడిన సర్పంచి మృతి

ఉండ్రు భగవాన్ దాస్ (పాత చిత్రం)

అల్లవరం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ డి.రావులపాలెం సర్పంచి ఉండ్రు భగవాన్ దాస్ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన గతంలో అల్లవరం జడ్పీటీసీగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. కె.అగ్రహారం జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన, ధర్నా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలను ధరించి సమస్యలు పరిష్కారించాలని నినాదాలు చేశారు. అనంతరం సంఘ నాయకులు జిల్లా సహకార అధికారి రాధాకృష్ణారావుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా యూనియన్ గౌరవాధ్యక్షుడు నూకల బలరాం, అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, టి.వెంకటరమ్య, సుబ్రహ్మణ్యచౌదరి, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు మరిచారు..!

● నగర పంచాయతీలో వెంటాడుతున్న సమస్యలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

నియోజకవర్గ ప్రధాన కేంద్రం, నగర పంచాయతీ ముమ్మిడివరం నగర పంచాయతీని సమస్యలు వెంటాడుతున్నాయి. మౌలిక వసతుల లేమితో జనం ఇబ్బంది పడుతున్నారు. అస్తవ్యస్త డ్రెయినేజీ వ్యవస్థ, చిద్రమైన రహదార్లు, తాగునీటి ఇక్కట్లతో సతమతమవున్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీలోని 20 వార్డుల్లో 25 వేల మంది జనాభా ఉన్నారు. నియోజకవర్గ కేంద్రం కావడంతో పట్టణంలో కొంత వరకు సిమెంటు రహదారుల నిర్మాణం జరిగినా.. శివారు వార్డుల్లో రహదారులు అభివృద్ధికి నోచుకోవడం లేదు. మల్లాయపాలెం, మట్టాడిపాలెం, సూరాయిచెరువు, పైగోడిమెరక, అంబేడ్కర్ నగర్, బొండాయ కోడుతూము, చవుడుపేట, క్రాపచింతలపూడి, సోమిదేవరపాలెం, చింతలమెరక తదితర ప్రాంతాల్లో అంతర్గత రహదారులు చిద్రం కావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

ముమ్మిడివరంలో అవుట్‌లెట్ లేక డ్రెయిన్‌లో నీరు నిల్వ ఉంటోందిలా..

మురుగుకాలువలు అస్తవ్యస్తం

నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లోనూ మురుగు కాలువల వ్యవస్థ సక్రమంగా లేదు. పట్టణంలో సిమెంటు రోడ్లు నిర్మించినా చాలాచోట్ల డ్రెయిన్లు నిర్మాణం చేపట్టలేదు. గతంలో నిర్మించిన మురుగుకాలువలు చిద్రమయ్యాయి. అవుట్‌లెట్‌లు మూసుకుపోవడంతో ఎక్కడకక్కడ నీరు నిలిచిపోతోంది. కొద్దిపాటి వర్షానికే ముమ్మిడివరంలోని బళ్లగేటు సెంటర్ రహదారి, ఆసుపత్రి వీధి, గొల్లలవీధి ప్రాంతాల్లో రహదారులు మడగులను తలపిస్తాయి. డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు చేపట్టి అవుట్‌లెట్‌లు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంది.

గుత్తేదారులు ముందుకు రాక..

నగర పంచాయతీ 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులతో పలు వార్డుల్లో రహదారుల నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదంతో టెండర్లు పిలిచినా.. గుత్తేదారులు ముందుకు రాలేదు. కొందరు టెండర్లు వేసినా.. పనులు చేపట్టకుండా తాత్సారం చేస్తున్నారు. కౌన్సిల్ సమావేశాల్లో పలువురు కౌన్సిలర్లు ఈ అంశాలపై ప్రశ్నించినా ఫలితం లేదు.

అభివృద్ధి పనులకు ప్రత్యేక కార్యాచరణ

నగర పంచాయతీ పరిధిలో చిద్రంగా ఉన్న రహదారుల మరమ్మతులకు కౌన్సిల్ ఆమోదం మేరకు చర్యలు చేపడుతున్నాం. టెండర్లు పూర్తయినా పనులు చేయని గుత్తేదారులకు నోటీసులు ఇస్తున్నాం. అభివృద్ధి పనులకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నాం.
–పి.రవివర్మ, కమిషనర్, నగర పంచాయతీ

బీపీఎస్‌ను వినియోగించుకోవాలి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అర్హులు బీపీఎస్ పథకాన్ని ఉపయోగించుకోవాలని అముడా వైస్‌ఛైర్మన్ జాయింట్ కలెక్టర్ నిశాంతి కోరారు. అమలాపురం వాసర్లగార్డెన్స్‌లో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు గ్రామాలలో బీపీసీ స్కీంపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ప్రణాళికాధికారి సత్యమూర్తి భవనాలను క్రమబద్ధీకరణ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మి మాట్లాడుతూ అముడా పరిధిలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్ స్కీంలలో ఎక్కువ మంది దరఖాస్తులు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఏవో చిట్టిబాబు, ఏపీవో ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో జేసీ నిశాంతి, స్వామినాయుడు, జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మి

వినియోగదారుల హక్కులపై అవగాహన

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వినియోగదారులకు తమకు ఉన్న హక్కులపై అవగాహన కల్పించి, నాణ్యమైన సేవలు పొందేలా వారికి తోడ్పాటును అందించాలని జేసీ నిశాంతి తెలిపారు. ఈ నెల 18 నుంచి 24 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనిపై జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషల్లో వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

గ్రామసభ రసాభాస

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పల్లంకుర్రు పంచాయతీని విభజించేందుకు ప్రజల అభిప్రాయ సేకరణ నిమిత్తం మంగళవారం పల్లంకుర్రు పంచాయతీ ఆవరణలో సర్పంచి నాతి అలివేణి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. విస్తీర్ణపరంగా దూరంగా ఉన్న ప్రాంతాలను విభజిస్తే పాలనా సౌకర్యంతోపాటు అభివృద్ధి జరుగుతుందని కొందరు తమ అభిప్రాయాలు తెలిపారు. కొందరైతే పల్లంకుర్రుకు ఒక ప్రత్యేక పేరుందని దానిని విభజించకుండానే దాని పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేయాలన్నారు. తమ గ్రామాలకు రోడ్లు వేయడం లేదని కొందరు సభలో ప్రశ్నించారు. ఈ క్రమంలో తమ హయాంలో పనులు చేశామంటే తామే చేశామని వైకాపా, తెదేపా సానుభూతిపరుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. విభజనకు, పూర్వంలా ఉండేలా తమ అభిప్రాయాన్ని సంతకాల రూపంలో తెలియజేయాలని కార్యదర్శి రామారావు కోరగా కొంతమంది నిరాకరించారు. సూరిబాబు, ఐ.వెంకటేశ్వరరావు, నాతి సత్యనారాయణ, తిరుపతిరావు, బాబు, పుల్లారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాయకుల మధ్య వాగ్వాదం

ముమ్మిడివరంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు వినతి

ముమ్మిడివరం: ముమ్మిడివరంలో సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్), స్పెషల్ కోర్టు మంజూరు చేయాలని హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి టు తూర్పుగోదావరి న్యాయమూర్తి జస్టిస్ భట్టు దేవానంద్‌ను కోరినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు తెలిపారు. దీనికి న్యాయమూర్తి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ కాశి సిద్ధార్థకుమార్ బీర ప్రసాద్‌బాబు, ఎం.టి.ప్రసాద్, ఆర్.మనేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, కో అఖిలేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భట్టు దేవానంద్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాదులు

ఇంటర్ పరీక్షలపై అవగాహన

అమలాపురం పట్టణం: ఇంటర్మీడియట్ పరీక్షలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అమలాపురం ఆదిత్య పాఠశాలలో జిల్లా ఇంటర్ డీఐఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పరీక్షల్లో నూతన సంస్కరణలు, నిర్వహణపై వివరించారు.

విద్యార్థుల రక్తదానం

అమలాపురం పట్టణం: అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో శ్రీస్వామి వివేకానంద యోగా ఆశ్రమానికి చెందిన 12 మంది విద్యార్థులు మంగళవారం రక్తదానం చేశారు. రక్తం అవసరమని సమాచారం రావడంతో మణికంఠ, దుర్గా, గణేష్, ప్రవీణ్, రమేష్, సంతోష్, యాదవ్ తదితరులు రక్తదానం చేసినట్లు ఆశ్రమానికి చెందిన ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా ఉన్నతి కొరకు నిరంతరం కృషిచేసి, మా అందరి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఆదర్శమూర్తి శ్రీ గుత్తుల సత్యానందరావు గారి మృతికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య: శ్రీమతి లక్ష్మీనారాయణమ్మ

శ్రీ గుత్తుల సత్యానందరావు గారు
మాజీ సర్పంచ్, భట్నవిల్లి
జననం: 14-04-1952 మరణం: 06-12-2025

కుమారులు : గుత్తుల సుబ్రహ్మణ్యం, UTF రాష్ట్ర కౌన్సిలర్ కోడళ్లు : శ్రీదేవి, టీచర్
గుత్తుల అనిల్‌శంకర్ కుమార్ - రమణిమాధవి
కుమార్తె : అప్పారి కనకమహాలక్ష్మి అల్లుడు : శ్రీనివాసరావు
మనుమలు, మనుమరాండ్రు
సోదరుడు: గుత్తుల శ్రీకృష్ణ కుమార్ శ్రీనివాసరావు మరదలు : సుజాత
సోదరీమణులు : దంగేటి కనకమహాలక్ష్మి బావగారు : వేణుగోపాల్
అప్పారి విజయలక్ష్మి - సత్యనారాయణ (లేటు)
రెడ్డి రవిదేవి, Ex. AMC ఛైర్‌పర్సన్ - వెంకట రామసుబ్రహ్మణ్యం (చంటి), సర్పంచ్, అవిడి
వాసంశెట్టి కృష్ణకుమారి, కౌన్సిలర్ - సత్యం, Ex. కౌన్సిలర్

పెద్దకార్యం: ది.17-12-2025న బుధవారం (ఈరోజు) అమలాపురం మండలం, భట్నవిల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుగును

మేనల్లుడు: వాసంశెట్టి సుభాష్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు

సోదరుని కుమారులు: గుత్తుల సందీప్, గుత్తుల గిరీష్ శంకర్
రెడ్డి సూర్యనారాయణమూర్తి, శ్రీకుమారి మరియు కుమారులు | రెడ్డి సుభాష్, శాంతి కుమారి & కుమార్తెలు | రెడ్డి శ్రీకాంత్, దుర్గా పావని & కుమార్తె
అప్పారి వెంకటరాజు, సుహాసిని ప్రియ & కుమారుడు, కుమార్తె | అత్తిలి సురేష్ కుమార్ గుత్తుల శ్రీనివాస్

మండపేట
•మండపేట •రామచంద్రపురం

ఏకీకృత కుటుంబ సర్వే నిర్వహణపై శిక్షణ

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: త్వరలో గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో నిర్వహించే ఏకీకృత కుటుంబ సర్వేపై రామచంద్రపురం మండల గ్రామ, వార్డు సచివాలయ అధికారి పి.వీరభద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ శిబిరం నిర్వహించారు. సర్వేలో సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలు, ఆర్థిక, సామాజిక, విద్యా, ఉపాధి సంబంధిత వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా శిక్షణ కొనసాగింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని సచివాలయాలయ సిబ్బంది పాల్గొన్నారు.

25న మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వేడుక

రాయవరం: భారతరత్న, మాజీ ప్రధాని వాజ్‌పేయీ జయంతి వేడుకలను ఈనెల 25న ఘనంగా నిర్వహించాలని భాజపా మండల శాఖ తీర్మానించింది. మంగళవారం సోమేశ్వరంలో పార్టీ అధ్యక్షుడు శాకా దుర్గాశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో బాధ్య సమన్వయకర్త కోన సత్యనారాయణ మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు వినియోగిస్తే దేశాభివృద్ధికి తోడ్పాటునందించిన వారవుతారని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అటల్‌జీ జయంతి రోజున చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, సర్పంచి చాట్రాతి జానకీరాంబాబు, కొత్తపల్లి శ్రీదేవి, చిరట్ల సుబ్బారావు, నరాల రాంబాబు, చింతా తమ్మిరెడ్డి, నిమ్మకాయల సాయిరాం ప్రసాద్, బొబ్బా సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ : 80085 74192 ద్వారపూడి : 91543 96553

పరిసరాలు శుభ్రంచేశారు..

సమస్య: మండపేట మండలం వెలగతోడు గ్రామం రామాలయం వీధిలో రహదారి పక్కన వ్యర్థాలు పేరుకుపోయాయి. చెత్త నుంచి తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది.
- డి.సూర్యవంశీ, వెలగతోడు

పరిష్కారం: సమస్యను పంచాయతీ కార్యదర్శి కె.సూరిబాబు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలను తొలగించే పనులు చేయించారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

అల్లుకున్న పాదులు తొలగించారు..

మండపేట గ్రామీణం: ఇప్పనపాడు నుంచి ద్వారపూడి వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభానికి అల్లుకుని ప్రమాదకరంగా ఉన్న పచ్చని పాదులను మంగళవారం తొలగించారు. విద్యుత్తు స్తంభం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా మారిందని ఈనెల 16న 'అల్లుకున్న తీగబంధం' శీర్షికన ప్రచురించిన కథనానికి విద్యుత్ శాఖ ఏఈ రవికుమార్ స్పందించారు. వెంటనే స్తంభాన్ని అల్లుకున్న పాదులను సిబ్బందితో తొలగింపజేశారు.

సొంతింటి కల సాకారం..

● ఈనెల 20న లబ్ధిదారులకు టిడ్కో గృహాల అందజేత

గృహాల వద్ద సభావేదిక నిర్మాణానికి చదును చేసిన ప్రాంతం

మండపేట, న్యూస్‌టుడే: సొంతింటి కోసం ఎదురుచూస్తున్న ఆశావహుల కల నెరవేరనుంది. టిడ్కో గృహాలకు రెండో విడతలో ఎంపికచేసిన లబ్ధిదారులకు ఈనెల 20న మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ చేతుల మీదుగా గృహాలు అందించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబరు నెలలో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామని కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం పంపిణీ రంగం సిద్ధం చేశారు. మంత్రి చేతుల మీదుగా పట్టాలు అందుకున్నవారికి ఇళ్ల స్వాధీనం చేయనున్నారు.

నిర్మాణం ఇలా..

రెండో విడతలో 2,064 మందిని ఎంపికచేయగా మొత్తం 43 బ్లాకులు నిర్మించారు. జీ ప్లస్ 3 విధానంలో ఒక్కో బ్లాకులో 48 ప్లాట్లు నిర్మించారు. ఆయా బ్లాకుల్లో 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక పడక గదితో లబ్ధిదారులు 1,632 మంది ఇప్పటికే ఉండగా 430 చదరపు అడుగుల్లో రెండు పడక గదుల గృహస్థులు 432 మంది ఉన్నారు. వీరిలో 70 మందికి సిబిల్ స్కోర్ సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరగలేదు. మిగిలిన 362 మందికి తాజాగా ఇళ్లను స్వాధీనం చేయనున్నారు.

తొలి విడతలో ఖాళీలు..

తొలి విడతలో నిర్మించిన 4,064 మంది లబ్ధిదారులకు 2022లో వైకాపా ప్రభుత్వ హయాంలో ఇళ్ల అందజేశారు. ఇప్పటివరకు 3000 కుటుంబాలకు ఇళ్లు అప్పగించినా వివిధ రకాల సమస్యలతో కొంత మంది, మౌలిక వసతులు లేవని మరి కొందరు ఇళ్లు ఖాళీచేసి వెళ్లిపోయారు. ఫలితంగా 2,500 కుటుంబాలు మాత్రమే ప్రస్తుతం ఉంటున్నారు.

వీడని సమస్యలు..

తొలి విడతలో ఇళ్లు పొందినవారిలో కొంతమంది గృహాల తలుపులు, చెదలుపట్టి ఊడిపోగా విద్యుత్తు వైర్లు, మీటర్లు, కొళాయి ట్యాప్‌లు చోరీ గురయ్యాయి. ఈ కారణంగా గృహాలు నివాస యోగ్యంగా లేవంటూ ఉండేందుకు కొందరు నిరాకరిస్తున్నారు. టిడ్కో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో తుప్పలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పారిశుద్ధ్య సమస్య, డ్రైనేజీ సమస్యలు కూడా ఎక్కువే ఉన్నాయి.

అందరికీ అప్పగిస్తాము..

ఈనెల 20వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలు అందిస్తాం. ఇళ్లలో చేరేందుకు ఎవరైతే సిద్ధంగా ఉన్నారో వారికి సంబంధించిన ఇళ్లకు విద్యుత్తు, రక్షితనీటి సౌకర్యం కల్పించి వెంటనే అప్పగిస్తాం. పట్టాలు తీసుకుని ఇళ్లలో దిగని వారి గృహాల్లో చోరీలు జరుగుతున్నాయి.
- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్, మండపేట

డాక్టర్ ధనుంజయ్‌కు కృష్ణమూర్తి అవార్డు 2025

రామచంద్రపురం, న్యూస్‌టుడే: గణిత సేవా సంస్థ రామానుజన్ గణిత అకాడమీ ఏటా అందించే కృష్ణమూర్తి ఉపాధ్యాయ అవార్డు-2025ను ఈ ఏడాది డాక్టర్ ధనుంజయ్‌కు బహూకరిస్తున్నట్లు రామానుజన్ గణిత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె.వి.వి.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. డాక్టర్ ధనుంజయ్ విశాఖ జిల్లా ఎస్ఆర్‌పేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగు అకాడమీ విద్యార్థుల కోసం 2025లో ఎంసెట్ మెటీరియల్ తయారుచేశారని వివరించారు. రేవతి ఫౌండేషన్ అధ్యక్షుడు కె. శ్రీకృష్ణసాయి, అకాడమీ సభ్యులు ఎం.నాగార్జున మాట్లాడుతూ ధనుంజయ్‌కు ఈనెల 21న వీఎస్ఎం కళాశాలలో పురస్కారం, రూ. 15 వేల నగదు అందిస్తామని వివరించారు.

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

విజయదుర్గా పీఠంలో పూజలు చేస్తున్న వేద పండితులు

రాయవరం: వెదురుపాక విజయదుర్గా పీఠంలో పీఠాధిపతి వాడ్రేవు వెంకట సుబ్రహ్మణ్యం (గాడ్) సహస్ర చంద్ర దర్శనాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రత్యేక హోమం ప్రారంభించారు. తొలుత తితిదే వేద పండితుల ఆధ్వర్యంలో వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు విశ్వక్షేన పూజ, పుణ్యాహావచనం, రక్షాబంధనం తదితర పూజలు నిర్వహించారు. నెల్లూరు శ్రీసాయిసత్సంగ నిలయం ఆధ్యాత్మిక గురువు కోట సునీల్‌కుమార్ పర్యవేక్షణలో హోమం జరిపించారు. ప్రత్యేక హోమం, పూర్ణాహుతితో బుధవారం సాయంత్రం ఈ వేడుకలు ముగియనున్నాయి. కార్యక్రమంలో పీఠం పర్యవేక్షకుడు వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కర్ నారాయణ, సత్య వెంకటకామేశ్వరి, బలిజేపల్లి రమ, పెద్దపాటి సత్య కనకదుర్గ, బుజ్జి, పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్ (బాబీ), భక్తులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజా మహోత్సవాలు ప్రారంభం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం శివాలయ ప్రాంగణంలోని రమా సమేత సత్యనారాయణ స్వామివారి ఆయలంలో మంగళవారం ధనుర్మాస పూజా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. వచ్చే భోగి వరకు ధనుస్సంక్రమణ పూజలు నిర్వహిస్తామని అర్చకస్వామి అంగర పవన్‌కుమార్ అచార్యులు తెలిపారు. రోజు ఉదయం 5.30 గంటలకు స్వామివారికి పంచామృత అభిషేకం, తులసి, చామంతి పుష్పాలతో సహస్ర నామార్చనలు, అమ్మవారికి లుకుంకుమార్చనలు నిర్వహిస్తామని వివరించారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు.

నియామక పత్రం.. నిండా ఆనందం

పోలీసు కానిస్టేబుల్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే వారి కోరిక నెరవేరింది. కఠోర శ్రమ, శిక్షణతో ఆ పోస్టుకు ఎంపికైన అభ్యర్థులు మంగళవారం మంగళగిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోం మంత్రి అనిత సమక్షంలో నియామక పత్రాలు అందుకున్నారు. వారు తమ ఆనందాన్ని పంచుకున్నారు.

చాలా ఆనందంగా ఉంది..

యువ

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కానిస్టేబుల్ ఉద్యోగం రావడం చాలా సంతోషంగా ఉందని **కడలి గణేష్** చెప్పారు. రామచంద్రపురం శీలంవారి సావరం ప్రాంతానికి చెందిన కడలి వెంకటరాజు, నాగలక్ష్మి దంపతుల కుమారుడు గణేష్ మంగళగిరిలో మంగళవారం నియామకపత్రాన్ని అందుకున్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్లలోని ఐఆర్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా ఆయన నియమితులయ్యారు.

తల్లిదండ్రుల కల, ఆశయం నెరవేరింది

నేను 2018 నుంచి హోంగార్డుగా పనిచేస్తున్నాను. ఆ పోస్టు నుంచి ఎప్పటికైనా నేను కానిస్టేబుల్‌గా ఎదగాలని తల్లిదండ్రులు కనికెళ్ల శ్రీనివాసరావు, నూకరత్నం కలలు కనేవారు. వారి కల, నా ఆశయం రెండూ ఒక్కసారే నెరవేరాయి. హోంగార్డుగా పనిచేస్తూ 2022 నోటిఫికేషన్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం ఎనలేని సంతోషాన్నిచ్చింది. ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తాను.
- కనికెళ్ల రామకృష్ణ, వెంకటాయపాలెం, రామచంద్రపురం మండలం.

శిక్షణ భృతి పెంచడం సంతోషం

రామచంద్రపురం: రాష్ట్రంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందినవారికి శిక్షణ కాలంలో అందించే భృతిని ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 12,500కి పెంచడం సంతోషం కలిగించిందని మంగళగిరిలో నియామక పత్రం అందుకున్న **కిరణ్‌కుమార్** చెప్పారు. పట్టణంలోని శీలంవారిసావరానికి చెందిన కడలి సత్యనారాయణ, కడలి నాగమణి దంపతుల కుమారుడైన కిరణ్ రామచంద్రపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, వీఎస్ఎం కళాశాలలో డిగ్రీ పూర్తిచేసి పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.

రైతులకు నాణ్యమైన ఎరువులు అందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట గ్రామీణం: దాళ్వా పంటల సాగుకు అవసరమైన నాణ్యమైన ఎరువులనే రైతులకు విక్రయించాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వ్యాపారులకు సూచించారు. ఎరువుల కొరత రానీయకుండా చూసుకోవాలని చెప్పారు. ఎంపీపీ కార్యాలయంలో మంగళవారం ఆలమూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని మండపేట, రాయవరం, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల ఎరువుల వ్యాపారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వుండమట్ల వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, సహాయ సంచాలకులు సీహెచ్‌కేవీ చౌదరి, మండల వ్యవసాయ అధికారులు కె.ప్రభాకర్, రవి, రమేష్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో ఉపాధ్యాయులు సత్తా చాటాలి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఒత్తిడిని జయించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకునేందుకు క్రీడా పోటీలు అవసరమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం చెప్పారు. కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రారంభమైన డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడాపోటీల్లో ఆయన మాట్లాడారు. ఉప విద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణ మూర్తి పర్యవేక్షణలో 200 మంది క్రీడాకారులు వివిధ పోటీల్లో ప్రతిభచాటారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి, ఎంపీపీ అంబటి భవాని, కె.గంగవరం ఎంపీపీ పంపన నాగమణి, మున్సిపల్ కౌన్సిలర్లు, డీఎస్‌వో జి.వి.సుబ్రహ్మణ్యం, కె.వి.ఆర్. ఆసుపత్రి అధినేత కోట సతీష్, ఐఈ కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

✦ మొదటి రోజు క్రికెట్ పోటీల్లో రాయవరం జట్టుపై కపిలేశ్వరపురం జట్టు, మండపేట జట్టుపై రామచంద్రపురం విజయం సాధించాయి. మహిళల త్రోబాల్ పోటీల్లో రామచంద్రపురం, కపిలేశ్వరపురం జట్లు విజయం సాధించి ఫైనల్ చేరాయని డివిజన్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, ఎంఈవో తాడి వీరరాఘవరెడ్డి చెప్పారు.

సచివాలయ స్లాబ్‌పై పిచ్చిమొక్కలు

మండపేట పరిధిలోని ద్వారపూడి సచివాలయం-2 భవనం స్లాబ్‌పై పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. పరిసరాలు అధ్వానంగా మారాయి. మొక్కల వేర్లు స్లాబ్‌లోనికి చొచ్చుకుపోవడంతో నీటి ట్యాంకులు పగిలిపోయి లీకవుతున్నాయి. కొన్ని వేర్లు స్లాబ్‌ను చీల్చుతున్నాయి. ఫలితంగా వర్షం కురిసే సమయాల్లో స్లాబ్ లీకవుతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఆకుల రమణ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పరిశీలించి పిచ్చిమొక్కలను తొలగిస్తామన్నారు. పరిసరాలను శుభ్రం చేయిస్తామని చెప్పారు.
– న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

ప్రధాన రహదారికి మోక్షం

మండపేట పట్టణం మీదుగా వెళ్లే ర.భ. శాఖకు చెందిన ప్రధాన మార్గానికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. రూ.2.75 కోట్లతో డివైడర్‌కు ఇరువైపులా బీటీ రహదారి నిర్మాణం చేపట్టడంతో పట్టణవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ జంక్షన్ నుంచి పెదకాలువ వరకు ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. మిగిలిన భాగంలో ప్యాచ్ పనులు పూర్తిచేశారు. మరో రూ.1.80 కోట్ల వరకు నిధులు మంజూరవుతాయని, గుమ్మిలేరు వైపు పనులు పూర్తి చేస్తామని ర.భ. శాఖ డీఈ సూర్యనారాయణ తెలిపారు. – న్యూస్‌టుడే, మండపేట

అస్తవ్యస్తంగా వ్యర్థాల నిర్వహణ

ద్వారపూడి గ్రామంలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ట్రాక్టర్లు, స్వచ్ఛ ఆటోలు తదితర చిన్న వాహనాల్లో పారిశుద్ధ్య సిబ్బంది రోజూ చెత్తను సేకరించి వస్త్ర మార్కెట్ సమీపంలోని డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. కొంతమంది పారిశుద్ధ్య సిబ్బంది సంపద కేంద్రాలకు తరలించకుండా రెండు రోజులకోసారి వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఆకుల వి.వి.రమణను వివరణ కోరగా రోజూ తడి, పొడి చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలిస్తున్నామని చెప్పారు. పారిశుద్ధ్య సిబ్బందిలో కొందరు అలా చేసి ఉండొచ్చని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

తుదిమెరుగుల్లో ఉద్యానం

మండపేట ప్రవేశద్వారం వద్ద ఇటీవల ఐ లవ్ మండపేట ఆంగ్ల అక్షరాలతో పాటు ఫౌంటెన్ ఏర్పాటుచేసిన అధికారులు పట్టణ ఆధునికీకరణ పనుల్లో భాగంగా ప్రవేశద్వారానికి ఇరువైపులా ఉద్యానాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఐఎస్‌డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో రంగురంగుల పచ్చటిమొక్కలతో పార్కులో పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇవి పూర్తయితే పట్టణానికి మరింత శోభ చేకూరనుంది. – న్యూస్‌టుడే, మండపేట

పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీలు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం పోలీస్‌స్టేషన్‌లో రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ మంగళవారం వార్షిక తనిఖీలు చేపట్టారు. స్టేషన్‌లో దస్త్రాలు, క్రైమ్ రిజిస్టర్, అపరిష్కృత కేసులు, సిబ్బంది హాజరు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విధుల రోస్టర్, నేర నిరోధక చర్యలు తదితర అంశాలపై డీఎస్పీ ఆరా తీశారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, నేర నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై డి.సురేష్‌బాబుకు సూచించారు. డీఎస్పీ వెంట మండపేట గ్రామీణ సీఐ పి.దొరరాజు ఉన్నారు.

బహిరంగ చర్చకు సిద్ధం: ఎమ్మెల్సీ తోట

మండపేట: బహిరంగ చర్చకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉన్నానని తేదీ ఖరారుచేయాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు ప్రతిసవాల్‌గా పేర్కొన్నారు. బహిరంగ చర్చ లేదా మీడియా ఎదుట చర్చకైనా సిద్ధమన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. సెంట్ భూమి కూడా ఇవ్వని ఎమ్మెల్యే ఇంకా ఏమేం అభివృద్ధి చేశారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు.

పదోన్నతి పొందిన అధికారులకు సత్కారం

అంగర: కపిలేశ్వరపురం ఎంపీపీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బి.సాయిబాబా పరిపాలనాధికారిగా పదోన్నతి పొంది ఐ.పోలవరం మండలానికి బదిలీ అయ్యారు. వల్లూరులో గ్రేడ్-2 పంచాయతీ కార్యదర్శి కె.సత్తిబాబు గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతిపై రామచంద్రపురం మండలం తాళ్లపొలం బదిలీపై వెళ్లిన సందర్భంగా మంగళవారం వారిని సత్కరించారు. ఎంపీడీవో హెచ్.భానోజీరావు, మండల పరిషత్తు సిబ్బంది శాలువాలు కప్పారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్, బి.వరప్రసాద్, వి.శ్రీరామమూర్తి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తడి, పొడి వ్యర్థాలపై అవగాహన

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో తడి, పొడి వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు మున్సిపల్ సిబ్బంది మంగళవారం అవగాహన కల్పించారు. వ్యర్థాలు వేరుచేసి ఇవ్వడం వల్ల వాటిని త్వరగా రీసైక్లింగ్‌కి తరలించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా గానాల కల్యాణ్ నియామకం

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణానికి చెందిన గానాల కల్యాణ్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, యువమోర్చా అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి సూచనలతో ఆయనను నియమించారు. కల్యాణ్ మాట్లాడుతూ రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని, వారిని పార్టీలో చేర్పిస్తామని చెప్పారు.

శతకపద్య గళార్చనలో విద్యార్థుల ప్రతిభ

పామర్రు: రాజమహేంద్రవరంలో నిర్వహించిన శతక పద్య సహస్రాధిక గళధారణ, తెలుగుబాల శతకం దశ సహస్ర గళార్చన, వందేమాతరం గీతాలాపన పోటీల్లో కె.గంగవరంలోని శరణ్య పాఠశాల విద్యార్థులు ప్రశంసలు పొందారు. పాఠశాల కరస్పాండెంట్ కొల్లి కృష్ణమూర్తి మంగళవారం మాట్లాడుతూ ఈనెల 13న 250 పాఠశాలల నుంచి 1008 మంది చిన్నారులు తెలుగుబాల శతకంలోని వంద పద్యాలను ఆలపించారని చెప్పారు. ఎంఈవో అలజంగి నాగరాజు విద్యార్థులు, వారికి శిక్షణనిచ్చిన కె.కృష్ణమూర్తి, జి.రవిబాబులను అభినందించారు.

ఇంధన పొదుపుపై వ్యాసరచన పోటీలు

అంగర, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని కపిలేశ్వరపురం సర్వారాయ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యుత్తు శాఖ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్తును పొదుపుగా వాడాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏడీఈ ఎస్.శ్రీనివాస్, ఎల్ఐ కుమార్‌బాబు, హెచ్ఎం వంగా శ్రీనివాస్, రామలక్ష్మణరాజు, రాంబాబు, శ్రీనివాస్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

అంగర: కపిలేశ్వరపురం మండలం అంగర శ్రీసిద్ధార్థ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఎంపీడీవో హెచ్.భానోజీరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 24 వరకు రెండు విడతలుగా ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగర, టేకి, కేదార్లంక గ్రామాల విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ కోసం శిబిరానికి రావాలని సూచించారు.

సబ్సిడీ రుణాలకు ఉద్యమ్ ఆధార్ తప్పనిసరి

కాజులూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీ రుణాలను పొందాలంటే ఉద్యమ్ ఆధార్ తప్పనిసరని ఏపీఎం టి.రాము తెలిపారు. మంగళవారం కాజులూరు స్త్రీశక్తి కార్యాలయంలో డ్వాక్రా మహిళల సభ్యులకు ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్‌పై జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పరిశ్రమల శాఖ సంయుక్తంగా శిబిరం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ఉన్నవారికి బ్యాంకు రుణాలు, తక్కువ వడ్డీ, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

అయిదేళ్లుగా తొలగని కష్టాలు..

ముచ్చుమిల్లి పంటకాలువలో పేరుకుపోయిన పూడిక

న్యూస్‌టుడే, రామచంద్రపురం

పూడికతీతకు నోచుకోని పంటకాలువను పరిశీలిస్తున్న రైతులు

రామచంద్రపురం పట్టణం మీదుగా సాగే ముచ్చుమిల్లి పంటకాలువ పరిధిలో 200 ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు సాగునీరు అందించే ప్రధానమైన ఈ కాలువపై వైకాపా ప్రభుత్వ హయాం నుంచి నిర్లక్ష్యం వహించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూడిక పేరుకుపోయి సాగునీరు అందడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. ఈ విషయాన్ని నీటి పారుదల శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని వివరిస్తూ ఆర్డీవోతో పాటు కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రాలు సమర్పించారు.

రాయవరం మండలం పసలపూడి లాకుల నుంచి ముచ్చుమిల్లి మీదుగా రామచంద్రపురం పెద్దవంతెన వరకు సుమారు 3.3 కిలోమీటర్ల పొడవునా ఈ పంటకాలువ ద్వారా సాగునీరు అందుతోంది. దాదాపు అయిదేళ్లుగా ఆయకట్టు పరిధిలోని రైతులకు సకాలంలో సాగునీరు అందడం లేదు. కాలువకు సమాంతరంగా పూడిక పేరుకుపోవడంతో ప్రవాహానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. పూడిక తొలగించకపోవడంతో పాటు నిర్వహణ, మరమ్మతులు సైతం చేపట్టలేదు. గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనైనా పనులు చేయాలని కోరుతూ ఆర్డీవో, కలెక్టరేట్‌లో వినతిపత్రాలు అందించామని ముచ్చుమిల్లి రైతులు చెబుతున్నారు.

మురుగునీరు ఇందులోకే..

ముచ్చుమిల్లి పంటకాలువలోకే కృష్ణమ్మ చెరువు (కాకివారిపేట), బత్తులవారి సావరం, కవలవారి సావరం, ముచ్చుమిల్లి గ్రామాల్లోని మురుగు కాలువల నీరు కలుస్తోంది. ఈ కారణంగా పంటలు పాడయి బీడువారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటకాలువలోకి మురుగు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని కోరుతున్నారు. మురుగునీటిలో పనిచేసేందుకు కూలీలు సైతం రావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ముచ్చుమిల్లి కాలువకు మరమ్మతులు చేపట్టి ప్రక్షాళన చేయించాలని వేడుకుంటున్నారు.

పరిశీలించి పరిష్కరిస్తా..

ఆర్డీవో డి.అఖిలను వివరణ కోరగా సమస్యను నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలిస్తామని చెప్పారు. రైతులకు ఇబ్బందులకు ఎదురవకుండా చర్యలు చేపడతామని వివరించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి
హసన్‌బాద గ్రామ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సతీష్‌రావు గారి తల్లిగారైన శ్రీమతి నాగిరెడ్డి నాగమణి గారి మరణమునకు చింతిస్తూ వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
శ్రీమతి నాగిరెడ్డి నాగమణి గారు W/o నాగిరెడ్డి సత్యనారాయణ (లేటు) హసన్‌బాద
హసన్‌బాద గ్రామపంచాయతీ పాలకవర్గం
శ్రీమతి నీలా దేవి భవాని, ఉపసర్పంచ్, 8వ వార్డుమెంబర్
గల్లా పల్లపువీర్రాజు 1వ వార్డుమెంబర్
శ్రీమతి ఇంటి శ్రీలక్ష్మి 2వ వార్డుమెంబర్
శ్రీమతి మేడూరి వరలక్ష్మి 3వ వార్డుమెంబర్
చోడిశెట్టి సాయిరంగారావు 4వ వార్డుమెంబర్
చింతపల్లి రాంబాబు 5వ వార్డుమెంబర్
కొండపల్లి వీరబాబు 6వ వార్డుమెంబర్
శ్రీమతి కంచి పద్మ 7వ వార్డుమెంబర్
కత్తుల రామకృష్ణ 9వ వార్డుమెంబర్
శ్రీమతి బొమ్మ ద్వారకాబాయి 10వ వార్డుమెంబర్
S.S.R.ప్రసాద్‌రెడ్డి పంచాయతీ కార్యదర్శి, హసన్‌బాద
నరహరిశెట్టి సత్తిబాబు
గ్రామ సచివాలయం, పంచాయతీ, రెవెన్యూ, అంగన్వాడి, డ్వాక్రా, ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. సిబ్బంది, హసన్‌బాద


అమృతమూర్తికి అశ్రుతాంజలి
హసన్‌బాద గ్రామ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి శ్రీ నాగిరెడ్డి సతీష్‌రావు గారి తల్లిగారైన శ్రీమతి నాగిరెడ్డి నాగమణి గారి మరణమునకు చింతిస్తూ వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.
శ్రీమతి నాగిరెడ్డి నాగమణి గారు W/o నాగిరెడ్డి సత్యనారాయణ (లేటు) హసన్‌బాద
రామచంద్రపురం రూరల్ మండలం బీజేపీ
ఆకేటి శ్రీకృష్ణ, అధ్యక్షులు
పుల్లెల రామమూర్తి ప్రధాన కార్యదర్శి
వాడ్రేవు వెంకట్రావు జిల్లా కార్యవర్గసభ్యులు
వేటూరి మహాలక్ష్మి మహిళా మోర్చా అధ్యక్షురాలు
తోలేటి సూర్యగంగాధర్ యువమోర్చా అధ్యక్షులు
పెయ్యల రాంబాబు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్

(c) eenadu

19న ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

ఈనాడు @50 ఈటీవీ@30 వసంతాల వేడుకలు

తెలుగువారి ప్రియ పుత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అనగానే మూడు దశాబ్దాలుగా తెలుగుప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ@30 వసంతాల వేడుకలకు రాజమహేంద్రవరం నగరం వేదిక కాబోతోంది. ఈ నెల 19న హుకుంపేటలోని డీమార్ట్ పక్కన గ్రౌండ్‌లో సాయంత్రం 6 గంటల నుంచి ఈ వేడుకలు జరగనున్నాయి. సినీ గీతాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యం, డ్యాన్స్ పెర్‌ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. వేడుకలకు ప్రముఖ సినీ నేపథ్య గాయనీ గాయకులు విజయ్ జేసుదాస్, ఎస్.పి.చరణ్, రమ్య బెహరా, సాహితీ చాగంటి,ధనుంజయ్, వందేమాతరం శ్రీనివాస్ సహా పలువురు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. ప్రముఖ డ్యాన్సర్‌లు దివి (బిగ్‌బాస్ ఫేం), వసుంధర సీరియల్ యాక్టర్ ఆదర్శ్, ఢీ కంటెస్టెంట్ సుస్మిత అనాల డ్యాన్స్‌లతో అలరిస్తారు. సినీ నటుడు, బుల్లితెర ప్రయోక్త ప్రదీప్ ఈవెంట్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.
- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

రేపు పాస్‌ల పంపిణీ

- డిసెంబర్ 18న ఉదయం 10గం. నుంచి మ.2.00 గంటల వరకు హుకుంపేట జంక్షన్‌లోని డీమార్ట్ పక్కన గ్రౌండ్ వద్ద పాస్‌లు పంపిణీ చేస్తారు.
- పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా రిస్ట్‌బ్యాండ్‌లు ఇస్తారు. అవి ధరించిన వారికే ప్రవేశం ఉంటుంది.

డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవడంలో ఇబ్బందులా..?

'ఈనాడు' ఆధ్వర్యంలో జిల్లా రవాణాశాఖ అధికారితో ఫోన్ ఇన్

డ్రైవింగ్ లైసెన్సు తీసుకునేందుకు ఏమైనా ఇబ్బందులున్నాయా..? వాహన రిజిస్ట్రేషన్ సమయంలో సమస్యలొస్తున్నాయా..? వాహన బదిలీ నిర్దిష్ట సమయంలో జరగడం లేదా..? ఇంకేమైనా ఫిర్యాదులున్నాయా..? వంటి సమస్యలను 'ఈనాడు' ఫోన్ ఇన్ ద్వారా జిల్లా రవాణాశాఖ అధికారి(డీటీవో) సురేష్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ల వచ్చు. డీటీవో వాటికి పరిష్కారం చూపుతారు.

సమయం ఉదయం 11.00 నుంచి 12.00 గంటల వరకు
రేపు (గురువారం)

24 గంటల్లోపే 95 శాతం చెల్లింపులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఖరీఫ్ ధాన్యం సొమ్ము చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయని జేసీ మేఘాస్వరూప్ తెలిపారు. 42,977 మంది రైతుల నుంచి రూ.770 కోట్ల విలువైన 3,25,345 టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. 37,308 రైతులకు రూ.659.76 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటలలోపే రైతుల ఖాతాల్లో 95 శాతం నగదు జమ చేసినట్లు తెలిపారు. ఇంకా మిగిలిన రూ.110.99 కోట్లు బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ ద్వారా జమ చేస్తామన్నారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నంబరు 8309487151కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

ఆలకించి.. మమ అనిపించి..!

● సంతృప్తి..అంతంతే.. ● పీజీఆర్ఎస్‌లో పరిష్కారం కాని వినతులు

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

జిల్లాలో ప్రతి వారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి వందల సంఖ్యలో అర్జీలు వస్తున్నాయి. పరిష్కారంలో మాత్రం అర్జీదారుల సంతృప్తి స్థాయి అంతంతమాత్రంగానే ఉంది. కొన్నింటికి నిర్ణీత గడువు ముగిసినా పరిష్కారం లభించడంలేదు.

వినతులు ఇచ్చేందుకు కలెక్టరేట్ వద్ద నిరీక్షణ ఇలా..

సిబ్బంది నిర్లక్ష్యంతో

జిల్లాలో 71 శాఖల పరిధిలో ఆగస్టు నుంచి ఈ నెల 15 వరకు మొత్తం 8,784 అర్జీలు వచ్చాయి. వీటిలో చాలా వరకు కోర్టు కేసులు, వ్యక్తిగత ఫిర్యాదులేనని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా రీ సర్వేలో సమస్యలపై వినతులు మళ్లీ మళ్లీ వస్తూనే ఉన్నాయి. వీటి పరిష్కారంలో క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్లక్ష్య ధోరణిపై ఉన్నతాధికారులు తరచూ హెచ్చరిస్తున్నా కొందరి తీరు మారడం లేదు. పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన అర్జీలను కూడా కొందరు అధికారులు కనీసం చూడకపోవడం గమనార్హం.

పరిష్కరించకుండానే..

కొన్నింటికి శాశ్వత పరిష్కారం చూపకుండానే పరిష్కరించినట్లు చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీపై ప్రత్యేక బృందాలతో ప్రభుత్వం ఆడిట్ చేయిస్తుంది. ఎండార్స్‌మెంట్ సంతృప్తిగా లేకున్నా.. ప్రజాభిప్రాయ సేకరణలో ఎవరైనా అసంతృప్తి వ్యక్తం చేసినా అటువంటి వాటిని పునఃపరిశీలన చేస్తున్నారు.

ఆగస్టు 1 నుంచి 15 వరకు ఇలా..

మొత్తం అర్జీలు	8,784
పరిష్కార మైనట్లు చూపింది	5,080
తిరిగి తెరుచుకున్నవి	1,676
పెండింగ్	2,028

శాఖల వారీగా పరిశీలిస్తే

అత్యధికంగా రెవెన్యూ శాఖ పరిధిలో పరిష్కరించాల్సిన అర్జీలే 1,943 వచ్చాయి. వీటిలో 717 పరిష్కరించగా 851 పురోగతిలో ఉన్నాయి. పరిష్కరించినట్లు చూపిన వాటిలో 285 అర్జీలు రీ ఓపెన్ అయ్యాయి. వీటిలోనూ 103 పరిష్కరించినట్లు చూపగా ఇంకా 182 పెండింగ్‌లోనే ఉన్నాయి.

పోలీసు 1,625, పంచాయతీ రాజ్ 1,661, సర్వే 857, పురపాలక 457, ఈపీడీసీఎల్ 297, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం 199, పౌరసరఫరా 177, పాఠశాల విద్య 128, స్టాంపులు, రిజిస్ట్రేషన్ 113, జలవనరులు 107 చొప్పున వినతులు అందాయి.

నియోజకవర్గానికో రైతుబజారు..

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో రైతుబజార్లు అందుబాటులోకి రానున్నాయి. వీటికి ఉన్న ఆదరణ దృష్ట్యా కొత్తవాటి ఏర్పాటుకు ప్రభుత్వం సుముఖంగా ఉంది. రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం, కొవ్వూరు, అనపర్తి నియోజకవర్గాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. కొత్తగా నిడదవోలు, గోపాలపురం నియోజవర్గాల్లో ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. వీటికోసం 50 సెంట్ల స్థలం కావాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో 11 రైతుబజార్లు ఉన్నాయి. వీటిలో తొమ్మిది రాజమహేంద్రవరంలోనే ఉన్నాయి. దీంతోపాటు టమాటాలు, ఉల్లి, బియ్యం వంటివి బహిరంగ మార్కెట్లో విపరీతంగా పెరిగినప్పుడు ప్రభుత్వం రైతుబజార్ల ద్వారా వినియోగదారులకు సబ్సిడీపై అందిస్తోంది.

త్వరలో మరో మూడు..

- రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గంలో రెండు, నగర పరిధిలో ఒకటి రైతుబజార్లు అందుబాటులోకి రానున్నాయి. మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ధవళేశ్వరం, కడియం రైతుబజార్లకు త్వరలో మోక్షం లభించనుంది.
- పేపరుమిల్లు సమీపంలోని వడ్డేరుపేటలో ఏర్పాటు చేయనున్న రైతుబజారులో రూ.55లక్షలతో 16 దుకాణాలు నిర్మించనున్నారు.
- ధవళేశ్వరంలో ఏర్పాటు చేయనున్న రైతుబజార్‌లో రూ.46 లక్షలతో 28 దుకాణాలు నిర్మించనున్నారు.
- శాటిలైట్‌సిటీ రైతుబజారును మళ్లీ పునప్రారంభించనున్నారు. ఇక్కడ 25 దుకాణాలు, తగిన స్థలం ఉన్నప్పటికీ కొంతకాలంగా ఆదరణలేక రైతులు రావట్లేదు.

సంకల్పానికి సెల్యూట్..!

ఆశల కొలువు సాధించిన వేళ కానిస్టేబుళ్ల భావోద్వేగం

కళ్లలో పోలీసు కలలు..భుజాలపై కుటుంబ బాధ్యతలు.. అవమానాలు, అనిశ్చితితో ఉన్న రోజుల్లోనూ సంకల్పం సడలకుండా శ్రమించిన యువత నేడు ఖాకీ దుస్తులు ధరించింది. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా నియామక పత్రాల స్వీకరణ అనంతరం వారు భావోద్వేగానికి లోనయ్యారు. జిల్లా నుంచి మొత్తం 83 మంది వివిధ కేటగిరీల్లో ఎంపికయ్యారు. వారిలో కొందరు తమ అనుభూతిని న్యూస్‌టుడేకు వివరించారు.
- న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

భర్త కలను నెరవేర్చా..

నా భర్త పోలీసవ్వాలనుకున్నా కుదర్లేదు. తన కలను ఎలాగైనా నెరవేర్చాలని కష్టపడి ఆరేళ్ల నుంచి శ్రమించా. ఓ చిన్న హోటల్ నడుపుతున్న భర్త అవినాష్‌కు చేదుడువాదోడుగా ఉంటూనే సాధన చేసి పరీక్ష రాసి ఉద్యోగం సాధించా. ఆడపిల్లకు ఇవన్నీ ఎందుకని ఎంతో మంది నిరాశ పర్చినా మా అమ్మ, భర్త ప్రోత్సహించడం వల్లే విజయం సాధించా.
- యండమూరి నాగదేవి, బొమ్మూరు

ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా

పోలీసవ్వడమే నా చిన్ననాటి కల. దాని కోసం అయిదేళ్ల కిందట వచ్చిన సచివాలయ ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి సాధన చేశా. నాన్న చిన్నప్పుడే చనిపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా. చెల్లెలు ఉద్యోగం చేసి కుటుంబాన్ని పోషిస్తే నేను సాధన చేస్తూ చదువుకునేవాణ్ని. నాన్నమ్మ, చెల్లెలు అందించిన చేయూతతో కొలువు పొందా.
- గాదా అమరేశ్వరరావు, ఐఎల్‌టీడీ కూడలి, రాజమహేంద్రవరం

నాన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా

పోలీసు అవ్వాలన్నదే నా కల. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా పట్టుదలతో సాధన చేశా. రోజువారీ కూలి పనులకు వెళ్తూనే నాన్న సత్యనారాయణ నన్ను మంచి విద్యా సంస్థల్లో చదివించారు. ఆయనే ధైర్యం చెప్పి శిక్షణ ఇప్పించారు. ఆరేళ్ల నుంచి పండుగలు, వేడుకలు ఎలాంటివీ నేను చూడలేదు. కళ్లు మూస్తే నాన్న కష్టమే కనిపించేది. ఈ ప్రయాణంలో అన్న మణికంఠ ప్రోత్సాహం కూడా మరువలేనిది.
- బత్తుల సురేంద్ర, బుచ్చింపేట, కోరుకొండ మండలం

తమ్ముడు ఉద్యోగం చేస్తూ చదివించాడు

కానిస్టేబుల్‌గా ఎంపికవడంలో కుటుంబ సభ్యుల పాత్ర ఎనలేనిది. తమ్ముడు ఉద్యోగం చేస్తూ నన్ను చదివించాడు. నాన్న వ్యవసాయం చేసేవారు. స్టడీ రూంలలో ఉంటూ చదువుకుని, ఫిట్‌నెస్ కోసం సాధన చేశా. ఇప్పుడు ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.
- బెల్లపుకొండ సాయి సూర్యతేజ, కొవ్వూరు

20న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాక

పెరవలి, న్యూస్‌టుడే : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈనెల 20న పెరవలి విచ్చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సభ నిర్వహణకు పెరవలిలోని జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆర్.కె.రైసు మిల్లు వద్దగల రెండు స్థలాలను అధికారులతో కలిసి మంత్రి మంగళవారం పరిశీలించారు. రాజమహేంద్రవరంలోని విమానాశ్రయం వద్ద నుంచి రోడ్డు మార్గాన రావడానికి, సభా స్థలం వద్దే హెలికాప్టర్ దిగడానికి అవసరమైన హెలిప్యాడ్ నిర్మాణానికి ఉన్న అవకాశాలపై సమీక్షించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ధవళేశ్వరం నుంచి శుద్ధి చేసిన నీటిని 843 గ్రామాలకు సరఫరా చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందన్నారు. నిర్మాణ పనులకు పవన్ కల్యాణ్ భూమిపూజ చేస్తారన్నారు. ఆయన పర్యటన విజయంతానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణిసుస్మిత, తహసీల్దార్ కె.నిరంజన్, ఎంపీడీవో పద్మజ, కూటమి నాయకులు పిప్పర రవి, అతికాల వెంకటరామకృష్ణమ్మ, అడ్డగళ్ల శక్తిబాబు, మాజీ ఎంపీపీ కోటిపల్లి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో సభ నిర్వహణపై స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, అధికారులు

క్వాంటమ్.. కొంగొత్త విజ్ఞానం

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, గాంధీనగర్: క్వాంటమ్ కంప్యూటింగ్..ఆధునిక సాంకేతికతతో పని చేసే ఈ వ్యవస్థను దేశంలో తొలిసారి మన రాష్ట్రంలో తీసుకురాబోతున్నారు. ఉన్నత విద్యాసంస్థలు క్వాంటమ్ టెక్నాలజీపై మైనర్ కోర్సులను విద్యార్థులకు పరిచయం చేస్తున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆచార్యులకు అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా క్వాంటమ్-05 పేరిట రోజూ 2 గంటలు ఆన్‌లైన్ శిక్షణ సాగుతోంది.

కోర్సుల పునఃరూపకల్పన

కేంద్ర ప్రభుత్వం నేషనల్ క్వాంటమ్ మిషన్ ప్రారంభించాక అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), ప్రముఖ సంస్థలతో కలిసి కోర్సులను రూపొందించింది. సీఎస్ఈ, మిగతా కోర్ బ్రాంచిల అవసరాలకు అనుగుణంగా జేఎన్‌టీయూ ఆచార్యులు, నిపుణుల సూచనలతో పునఃరూపకల్పన (రీడిజైన్) చేశారు. సర్వే ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్-అప్లికేషన్, ఫౌండేషన్ ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్ పేరిట కోర్సుల సిలబస్‌ను ఈ ఏడాది ప్రవేశపెట్టారు.

జేఎన్‌టీయూలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ఇంజినీరింగ్‌లో మైనర్ కోర్సుల అమలు

ప్రయోజనాలవీ..

◆ క్వాంటమ్ కంప్యూటింగ్ ఇంజినీర్, క్వాంటమ్ అల్గారిథమ్ డెవలపర్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ స్పెషలిస్ట్ వంటి ఉన్నత ఉద్యోగాలకు అర్హత పొందే అవకాశం. ◆ ఐఐటీ, ఐఐఎస్సీ, డీఆర్‌డీవో, ఇస్రో వంటి సంస్థల ప్రాజెక్టుల్లో పనిచేసే వీలు. ◆ సమస్యల పరిష్కార నైపుణ్యం మెరుగు.. ప్రాంగణ ఎంపికల్లో ప్రాధాన్యం, అంకుర సంస్థల ఏర్పాటుకు అవకాశం

పూర్తిచేస్తే 18 క్రెడిట్లు..

ఇంజినీరింగ్‌లో థియరీ, ల్యాబ్ సబ్జెక్ట్‌లు, ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్ వారీగా విద్యార్థులకు క్రెడిట్లు ఇస్తారు. బీటెక్ పూర్తిచేయడానికి 160 క్రెడిట్లు కావాలి. అదనంగా క్వాంటమ్ మైనర్ కోర్సు పూర్తిచేస్తే 18 క్రెడిట్లు ఇస్తారు. జేఎన్‌టీయూ, అనుబంధ కళాశాలల్లో మూడు, నాలుగో సంవత్సరం విద్యార్థులకు ఈ కోర్సు అందుబాటులో ఉంది.

ఐటీ సంస్థల భాగస్వామ్యం

ఆన్‌లైన్‌లో దశల వారీగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. క్వాంటమ్ టెక్నాలజీ-05 పై శిక్షణ ఇస్తున్నారు. ఐబీఎం, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు భాగస్వామ్యం అవుతున్నాయి. ఐఐటీ ధన్వాడ్, ఎన్ఐఎస్ఈఆర్, భువనేశ్వర్, ఏకే చౌదరి స్కూల్ ఆఫ్ కోల్‌కతా నిపుణులు ఆన్‌లైన్ శిక్షణలో దిశానిర్దేశం చేస్తున్నారు.
-కృష్ణప్రసాద్, జేఎన్‌టీయూకే పరిశోధన, అభివృద్ధి విభాగం సంచాలకులు

బాలల ఆరోగ్యానికి భరోసా

చురుగ్గా వైద్య పరీక్షలు

ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని విద్యార్థులను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బీఎస్‌కే)లో భాగంగా వైద్య పరీక్షలు చురుగ్గా సాగుతున్నాయి. సకాలంలో వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్స అందిస్తున్నారు. - న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

0-18 ఏళ్లలోపు విద్యార్థులు	2,40,448
వైద్య పరీక్షలు చేసింది	1,99,348
4డీలుగా గుర్తించింది	1,884
పోషకాహార లోపాలు	504
బాల్యంలో వ్యాధులు	361
ఎదుగుదల లోపాలు	50
ఇతర ఆరోగ్య సమస్యలు	924

4డీలు అంటే..

- పుట్టుకతో వచ్చే లోపాలు
- బాల్యంలో వచ్చే వ్యాధులు
- పోషకాహార లోపాలు
- ఎదుగుదలలో ఆలస్యం

యాప్‌లో నమోదు

రక్తహీనత, ఎత్తు, బరువు, కంటి, వినికిడి పరీక్షలు, మానసిక రుగ్మతలు, దంత సమస్యలు, కాలానుగుణ, చర్మవ్యాధులు ఇలా మొత్తం విద్యార్థిని స్క్రీనింగ్ చేసి ఏపీ హెల్త్ యాప్‌లో పొందుపరుస్తున్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడిగా బీవీఆర్?

కోరుకొండ, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బొడ్డు వెంకటరమణ చౌదరి(బీవీఆర్ చౌదరి) పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. బీవీఆర్ తండ్రి బొడ్డు భాస్కరరామారావు చౌదరి సర్పంచిగా, సమితి అధ్యక్షుడిగా, జడ్పీ ఛైర్మన్‌గా, రెండు సార్లు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. తల్లి జగన్మోహిని కూడా సర్పంచిగా సేవలందించారు. వీరిది పూర్తిగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. స్వగ్రామం పెదపూడి మండలం పెద్దాడ గ్రామానికి బీవీఆర్ సర్పంచిగా పనిచేశారు. ఆ తరువాత 2014 ఎన్నికల్లో రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థిగా పోటీలో నిలిచారు. ప్రస్తుతం తెదేపా రాష్ట్ర కార్యదర్శిగా, రాజానగరం తెదేపా ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది నవంబరులో రుడా ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ఆ పదవిలో కొనసాగుతున్నారు.

పొదుపు మంత్రం.. భవిత భద్రం

ఇంధనం పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి దేవీచౌక్ వరకు ఉద్యోగులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంధనాన్ని పొదుపు చేస్తామంటూ ప్రతిజ్ఞ చేసి, అవగాహన కల్పించారు. -న్యూస్‌టుడే, దేవీచౌక్

23న పలు రైళ్లు రద్దు

సాంబమూర్తినగర్: రైల్వే పనుల నేపథ్యంలో కాకినాడ టౌన్, పోర్టు నుంచి బయల్దేరాల్సిన పలు రైళ్లను ఈనెల 23న రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాకినాడ పోర్టు-విజయవాడ(17258), విజయవాడ-కాకినాడ పోర్టు(17257), కాకినాడ టౌన్-తిరుపతి(1725), తిరుపతి-కాకినాడ టౌన్(17249) రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాకినాడ టౌన్-కొట్టాయం(07109) వెళ్లే రైలును ఈ నెల 22న 2 గంటలపాటు క్రమబద్ధీకరించనున్నట్లు వెల్లడించారు.

కాంతుల 'వారధి'

మోరంపూడి పైవంతెనకు ఎంపీ పురందేశ్వరి కృషి ఫలితంగా విద్యుత్తు దీపాలు సమకూరాయి. ఈ పైవంతెన ఏర్పడ్డాక రాకపోకలు సాగుతున్నప్పటికీ వీధిదీపాలు లేక వాహనచోదకులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితం అయ్యాయి. వీటికి ఎంపీ స్పందించి అధికారులతో మాట్లాడి దీపాల ఏర్పాటుకు కృషి చేశారు.
-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు, మోరంపూడి

27వ వర్ధంతి

మమ్మల్ని గుండె నిండుగా ప్రేమించి, మాకోసం తపించిన నీవు ఎప్పటికీ మా గుండెల్లో కొలువై ఉంటావు. నీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కందుల వీరాయమ్మ గారు
రాజపూడి, జగ్గంపేట మండలం

భర్త: కందుల వీర్రాఘవులు, ఎం.ఎ.
చీఫ్ జనరల్ మేనేజర్ (రిటైర్డ్), నాబార్డ్
మరియు కుటుంబసభ్యులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

మృత్యువు మాటేసి.. శోకమే మిగిల్చి

● ట్రాలీని ఢీకొన్న కారు.. తల్లీ కుమారుడి మృతి
● క్యాన్సర్ చికిత్సకు వెళ్తుండగా ప్రమాదం

తులసి, శశికుమార్ (పాతచిత్రాలు)

గండేపల్లి, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది. దీనికి తోడు క్యాన్సర్ ఆ ఇంటి పెద్ద కుమారుడికి సోకింది. విశాఖలో మంచి వైద్యం చేయిద్దామని తల్లి తపనపడింది. అతనితోపాటు మరో కుమారుడు, బంధువులతో కారులో బయలుదేరింది. ప్రమాదంలో ఆమెతోపాటు వ్యాధితో బాధపడుతున్న కుమారుడూ ప్రాణాలు కోల్పోయారు. కాకినాడ జిల్లా గండేపల్లి శివారులో మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది.

ఆత్రేయపురం మండలం వెలిచేరు ఎస్సీ కాలనీకి చెందిన తొర్లపాటి వీరస్వామి, తులసి (49) దంపతులకు పిల్లలు శశికుమార్(27), సంజయ్, సౌజన్య.. పదేళ్ల క్రితం కుమార్తె మృతిచెందింది. శశికుమార్‌కు ఏడాదిన్నర క్రితం తొడ భాగంలో కణితి రావడంతో పరీక్షలు చేయించగా క్యాన్సర్ నిర్ధారణ అయింది. శస్త్రచికిత్స చేయించినా నయం కాక కొంతకాలంగా విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. రెండు రోజులుగా శశికుమార్ శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడటంతో తెలిసినవారి కారు తీసుకుని సోమవారం అర్ధరాత్రి విశాఖ బయలుదేరారు. సంజయ్ డ్రైవింగ్ చేస్తుండగా శశి, తులసి, శశి చిన్నాన్నలు పాపారావు, శ్రీను కారులో ఉన్నారు. మంగళవారం తెల్లవారుజామున గండేపల్లి శివారులో నిద్రమత్తులో సంజయ్ ముందు వెళ్తున్న ట్రాలీని ఢీకొట్టాడు. తులసి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా శశికుమార్‌ను రాజమహేంద్రవరం తరలిస్తుండగా మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలవడంతో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు.

తల్లడిల్లిన వెలిచేరు

ఉపాధి నిమిత్తం గతంలో కువైట్‌లో ఉన్న తులసి కుమారుడికి క్యాన్సర్ అని తేలాక వచ్చేశారు. ఎలాగైనా రక్షించుకోవాలని వివిధ ఆసుపత్రులకు తీసుకువెళ్లేవారు. ఇటీవల మూడు దఫాలు విశాఖ వెళ్లి వచ్చారు. మరోసారి వైద్యపరీక్షలు చేయించి మందులు తెచ్చుకొనేందుకు బయలుదేరగా ఈ ఘటన జరిగింది. దీంతో వెలిచేరు విషాదంలో మునిగిపోయింది. శశికుమార్, సంజయ్‌లు డ్రైవింగ్‌తోపాటు ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవారని బంధువులు తెలిపారు. వైద్యం, మందుల కోసం శశి తన బొలెరో వాహనం సైతం విక్రయించేసినట్లు తెలిసింది. మృతదేహాలకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

MNR UNIVERSITY
MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad,Telangana
Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in
WANTED ADMISSION OFFICERS
For Immediate Appointment
Salary: Rs.30,000/- to 70,000/-
Based on Experience + Attractive Incentives
Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org
For Details Contact : 95151 51427

జై కాంగ్రెస్ జైజై కాంగ్రెస్
జన్మదిన శుభాకాంక్షలు
నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికై పరితపిస్తున్న మన ప్రియతమ నాయకురాలు, APCC అధ్యక్షురాలు శ్రీమతి Y.S.షర్మిలారెడ్డి గారికి మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
శ్రీమతి Y.S.షర్మిలారెడ్డి గారు
PCC అధ్యక్షురాలు
డా॥ T.K.విశ్వేశ్వరరెడ్డి
DCC ప్రెసిడెంట్, తూర్పుగోదావరి జిల్లా

(c) eenadu

గుమ్మడి @ 20 కిలోలు

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో రైతు గవర రాంబాబు పొలంలో పెరిగిన పాదుకు కాసిన భారీ గుమ్మడి కాయలు అబ్బుర పరుస్తున్నాయి. ఒక్కో కాయ 20 కిలోల పైగానే ఉండడం విశేషం. సాధారణంగా ఓ మాదిరి పరిమాణంలో అత్యధికంగా పది కిలోల వరకు ఉంటాయని, ఈ పాదుకు కాసిన ఆరు కాయలు భారీ పరిమాణంలో ఉండడం అరుదైనదని చెబుతున్నారు. పొలంలో పాదు దానికదే పెరిగిందని, ఈ తరహా కాయలు కాస్తాయని ఊహించలేదని రైతు పేర్కొన్నారు. భూమిలో అధిక పోషకాలున్న కారణంగానే ఇలాంటి కాయలు వచ్చాయని, పొడవుగా ఉండడం ప్రత్యేకమని స్థానిక ఉద్యానశాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

జామ ఆకులతో గ్రీన్ టీ తయారీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జామ ఆకులతో పోషక విలువలు కలిగిన గ్రీన్ టీ తయారు చేయవచ్చని గొల్లప్రోలు మండలం చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెబుతున్నారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పలివెల గౌతమి వెంకటలక్ష్మి, కోడూరు ఉదయసాత్విక్ రూపొందించిన జామ ఆకులతో గ్రీన్ టీ ప్రాజెక్టుకు ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు గైడ్ టీచరుగా వ్యవహరించారు. ఈ టీలో విటమిన్ సి, బి, పొటాషియం వంటివి లభిస్తాయని గోవిందరాజులు పేర్కొన్నారు. సైన్స్ ఫేర్‌లో ఈ ప్రాజెక్టును ప్రదర్శిస్తామన్నారు. జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని, ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడే ఔషధ గుణాలు ఉన్నాయని హైదరాబాద్ పరిధిలోని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయకుమార్ తెలిపారు.

విద్యార్థిని చేసిన టీ ని తాగుతున్న ఉపాధ్యాయులు

మడ అడవులతో మానవాళికి రక్షణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పర్యావరణ మార్పుల సవాలుగా మారుతున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు అడవులు పెంపకమే మార్గమని సమత స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెబ్బాప్రగడ రవి అన్నారు. కోరంగి లోని జీవ వైవిధ్య కేంద్రంలో గ్రీన్ క్లైమేట్ ఫండ్(జీసీఎఫ్) ఆధ్వర్యంలో ఏకో డెవలప్‌మెంట్ కమిటీ(ఈడీసీ)ల ఛైర్మన్ పి.ధనుంజయ మన తీరం- మన భవిష్యత్తు నినాదంతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రవితోపాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడారు. కోరింగ అభయారణ్యంలో ఈడీసీ కమిటీలు చేపట్టిన పలు అంశాలపై చర్చించారు. సమత కో-ఆర్డినేటర్లు జె.సైమన్, కె.సతీష్, ఎస్ఎఫ్ఎస్ ఎస్.వీరభద్రరావు, సిద్ధార్థ, ఎపీటీవీ కె.మహేష్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సమత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈనాడుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు

నేడు (బుధవారం)

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజూ వారీ పూజా కార్యక్రమాలు, వసతులు, అన్నదాన సేవలు, భక్తుల ఇక్కట్లు, ఆవరణలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

మెట్ట.. పందెంకోళ్ల 'బుట్ట'..

సంక్రాంతి కోడి సిద్ధం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

పెద్ద పండుగ నేపథ్యంలో గ్రామాల్లో కోడి పందేలకు రంగం సిద్ధమవుతుంది. మెట్ట ప్రాంతం పందెంకోళ్ల పెంపకానికి అడ్డాగా మారింది. ఆర్నెళ్ల ముందుగానే వివిధ ప్రాంతాల నుంచి వివిధ పందెం కోళ్లను తెచ్చిన పెంపకందారులు వాటికి ప్రత్యేక ఆహారం అందిస్తూ, ట్రయల్ రన్‌గా వాటికి కత్తి కట్టకుండా తర్ఫీదు ఇస్తుండటం విశేషం. సంక్రాంతి నేపథ్యంలో వీటిని కొనేందుకు పందెంరాయుళ్లు వస్తున్నారు.

పుంజులకు ప్రత్యేక ఆహారం

తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలో కోడిపుంజుల పెంపకం ఆర్నెళ్ల ముందే ఊపందుకుంది. సంక్రాంతి వరకు వీటికి ప్రత్యేక ఆహారం, శిక్షణ ఇచ్చి పందేలకు సిద్ధం చేస్తున్నారు. పందెంకోడికి రోజూ గుడ్డు, బాదంపప్పుతోపాటు మూడు రోజులకోసారి జంతుమాంసం పెడుతుంటారు. రోజూ రాగులు, గంట్లు, ధాన్యం మేతగా అందిస్తున్నారు. నిత్యం నీటి తొట్టెలో వ్యాయామం చేయించి ఈత కొట్టేలా ఏర్పాట్లు చేశారు. వారానికోసారి ఆయుర్వేద మూలికలు ఉన్న నీటిలో 30 నిమిషాలు ఉంచి వాటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

తేటగుంటలో ఒక తోటలో పెంచుతున్న పందెంకోళ్లు

జాతి రకాన్ని బట్టి ధర

ప్రధానంగా కొక్కిరాయి, పచ్చకాకి, నల్లపల, మైలా, పింగళి, డేగ, కాకి, సేతువా, పాప తదితర రకాల పుంజులను ఒక్కొక్క దానికి రూ.10 వేలు నుంచి 50 వేల వరకు ధర ఉంటుంది. ఈ ఏడాది విదేశీ జాతులకు చెందిన పుంజులను రంగంలోకి దింపేందుకు సిద్ధం చేయడం విశేషం. ఇండో అమెరికన్ జాతి పుంజు మెట్ట ప్రాంతంలో రంగంలోకి దిగనుంది. డేగ ముక్కు, కోడిపెట్ట తోక, కలిగిన ఈ పుంజు ప్రత్యర్థిని సునాయాసంగా ఎదుర్కొంటుందని పెంపకందార్లు చెబుతున్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాజమహేంద్రవరంలోని డీసీవో కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతిపత్రాన్ని డీసీవోకు అందజేశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోట వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ జీవో 36ను ఏపీ సొసైటీల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వం 2019లో ఇచ్చిన ఈ ఉత్తర్వులు వెంటనే అమలు చేసేలా డీఈఎల్‌సీలో నిర్ణయించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, కోశాధికారి జి.సుధాకర్‌వర్మ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విద్యుత్తు దుర్వినియోగాన్ని అరికట్టాలి: కలెక్టర్

దేవీచౌక్, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు వల్ల వినియోగదారుల బిల్లులు తగ్గడమే కాకుండా రాష్ట్రంపై అదనపు ఆర్థిక భారం తగ్గుతుందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పొదుపు వారోత్సవాల గోడపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్తును అమూల్యమైన సంపదగా భావించినప్పుడే ఇంధన పొదుపు లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. అవసరమైనప్పుడు మాత్రమే విద్యుత్తును వినియోగించి దుర్వినియోగాన్ని నివారించాలని పిలుపునిచ్చారు. ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ కె.తిలక్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్తు పొదుపుపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఈలు నక్కపల్లి శామ్యూల్, జీపీబీ నటరాజన్, ఎన్.నారాయణ అప్పారావు, రవికుమార్, పీఓ పి.స్టీఫెన్, ఎస్ఏఓ కె.ఆదినారాయణమూర్తి, ఇతర అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీషిర్డీసాయి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి గణిత ఒలింపియాడ్‌లో శ్రీషిర్డీసాయి విద్యానికేతన్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య తెలిపారు. పదో తరగతి విద్యార్థిని కె.సిరిమాధవి రాష్ట్ర స్థాయి ప్రథమ, జి.జయంత్, జి.అంజలి ప్రణయ ద్వితీయ, కేపీవీ ప్రియాంక తృతీయ ర్యాంకులు సాధించారన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థి కె.జతిన్ ద్వితీయ, ఆరో తరగతి విద్యార్థి కె.జైమిన్ తృతీయ ర్యాంకు పొందారన్నారు. జిల్లా స్థాయిలో ఎనిమిదో తరగతి విద్యార్థులైన జె.అర్నవ్‌సాయి, జి.అనూష తృతీయ ర్యాంకు కైవసం చేసుకున్నారన్నారు. తమ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకు సాధించడంపై శ్రీషిర్డీసాయి విద్యాసంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య, లక్ష్య డీన్ కె.శ్రీనివాస్ మంగళవారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య, లక్ష్య డీన్ శ్రీనివాస్

పీఎఫ్‌తో ఉద్యోగులకు ప్రయోజనం

గాంధీనగర్, న్యూస్‌టుడే: సముద్ర ఆహార ఉత్పత్తుల(సీఫుడ్) ఎగుమతిదారులు తమ వద్ద పనిచేసే ఉద్యోగులను పీఎఫ్‌లో మొదటిసారి నమోదు చేస్తే రూ.15 వేల ప్రోత్సాహకం అందుతుందని రాజమహేంద్రవరం ఈపీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కలువాయి వెంకటేశ్వర్లు అన్నారు. కాకినాడలోని రాయల్‌పార్కు హోటల్‌లో ఎగుమతిదారులకు మంగళవారం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన(పీఎంవీబీఆర్‌వై)పై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఈపీఎఫ్‌లో నమోదు చేసుకుంటే యాజమాన్యాలకు రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. పీఎఫ్ అనేది ఉద్యోగి, కార్మికుల భద్రతలో ప్రముఖపాత్ర పోషిస్తుందన్నారు. ఎగుమతిదారుల సందేహాలను నివృత్తి చేశారు. కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దాట్ల సూర్యకృష్ణ దిలీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర్లు, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పీఎఫ్ అధికారులు రాజేష్‌కుమార్ జే.టాంక్, డి.ఎలీషారావు, పి.గణపతిరావు, ఎన్.రమేష్, కె.శ్రీకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

ధవళేశ్వరం: శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసాన్ని క్రీడలు పెంపొందిస్తాయని రాజమహేంద్రవరం గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. మంగళవారం డా.బీఆర్ అంబేడ్కర్ జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్-2025కు ఆయన హాజరయ్యారు. బెలూన్లు, పావురాలను ఎగురవేసి క్రీడలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో పోటీ భావనను పెంపొందించి సమగ్ర వికాసానికి దోహదపడతాయన్నారు. విద్యార్థులు కేవలం ఐటీ రంగంపైనే ఆధారపడకుండా ఆటోమొబైల్, సివిల్, ఫార్మా, పర్యాటక రంగాల్లో అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడా పోటీలు రెండురోజులు జరుగుతాయని, 18న విజేతలకు బహుమతుల అందిస్తారని నిర్వాహకులు తెలిపారు. 25 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు 500 మంది బాలురు, 220 మంది బాలికలు వచ్చారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.మురళి, స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి సత్యనారాయణ, ప్రాంతీయ సంయుక్త సాంకేతిక విద్య సంచాలకుడు రామచంద్రరావు, తెదేపా నాయకులు మత్సేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బెలూన్లు వదిలి క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

గిరి ప్రదక్షిణ రోడ్డుకు మహర్దశ ఎప్పటికో..?

రూ.5 కోట్లు మంజూరైనా ఆరేళ్లుగా సాగని పనులు

అన్నవరం, న్యూస్‌టుడే: ఏటా కార్తీక పౌర్ణమి రోజున జరిగే అన్నవరం సత్యదేవుని గిరిప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంది. 2019 జనవరిలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ మార్గంలో ఉన్న గ్రావెల్ రోడ్డులో బీటీ రోడ్డు వేయడానికి రూ. 5 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరవగా అదే ఏడాది ఫిబ్రవరి 4న అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పనులు ముందుకు సాగలేదు. గిరిప్రదక్షిణ సమయంలో లక్షలాది భక్తులు రాళ్లు గుచ్చుకుని ఇబ్బందులు పడుతున్నారు.

గ్రావెల్‌రోడ్డులో భక్తుల గిరిప్రదక్షిణ

శిలాఫలకం

నిధులు మంజూరైనా..

8.2 కి.మీ. గిరిప్రదక్షిణ మార్గంలో తారు రోడ్డు 3.9 కి.మీ, గ్రావెల్‌రోడ్డు 4.3 కి.మీ, 2018లో గ్రావెల్ రోడ్డును 20 అడుగులకు విస్తరించి అభివృద్ధి చేశారు. బీటీ రోడ్డుగా తీర్చిదిద్దడానికి ఉపాధి హామీ నుంచి రూ.4.50 కోట్లు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ.50 లక్షలు అప్పటి కలెక్టర్ మంజూరు చేయగా శంకుస్థాపన జరిగింది. ఆరేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో పనులు జరగలేదు. నిధుల మంజూరు, శంకుస్థాపన సమయంలో అన్నవరం ఈవోగా ఉన్న త్రినాథరావు ప్రస్తుత ఈవోగా ఉన్నారు. ప్రభుత్వం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దృష్టిసారిస్తున్న నేపథ్యంలో ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

హాయ్ చెబితే.. ఇంటికే ఎఫ్ఐఆర్ కాపీ

మనమిత్ర యాప్‌తో పోలీస్ సేవలు

ఏదైనా సమస్యపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడమే కాని.. ఎఫ్ఐఆర్ కాపీలో ఏమేం ఉంటాయో తెలుసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. ఎందుకంటే పోలీసులు సాధారణంగా దాన్ని బయటకు ఇవ్వరు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయంతో ఎఫ్ఐఆర్ కేవలం పోలీసుల రికార్డుల్లోనే ఉండేది. డిజిటల్ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఆయా వివరాలను 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పాలనాపరమైన సేవలను ప్రజల్లోకి తీసుకొచ్చింది. హాయ్ అని పెడితే.. కాపీ లభిస్తోంది. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదుదారులు ఈ వివరాలను పీడీఎఫ్ రూపంలో సెల్‌ఫోన్‌లో తీసుకోవచ్చు.

ఇదీ విధానం..

ముందుగా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని సందేశం పంపాలి. అనంతరం తెరపై కనిపించే సేవల్లో పోలీసు సర్వీసును ఎంపిక చేసుకుని ఎఫ్ఐఆర్ కాపీ అనే ఆప్షన్ ఎంచుకుంటే ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. వాటి నమోదు పూర్తయ్యాకా.. చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ నంబర్‌ను ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు అందుతుంది.

నిబంధనల మేరకే..

ప్రాథమిక సమాచార నివేదిక కాపీ పొందేందుకు కొన్ని నియమాలు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదుచేసిన ఫిర్యాదుదారు, కేసులో పేర్కొన్న బాధితుడు, లేదా చట్టబద్ధహక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే పొందవచ్చు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ప్రతి ఒక్కరికి అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు.

కొన్ని పరిమితులున్నాయ్..

ప్రజల్లో అపోహలు రాకుండా కొన్ని పరిమితులను ప్రభుత్వం నిర్ణయించింది. లైంగిక నేరాలు, పిల్లలపై నేరాలు (పోక్సో కేసులు), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసులు ఈ సేవ ద్వారా అందుబాటులో ఉండవు. - న్యూస్‌టుడే, రాయవరం

ఆందోళన వద్దు.. స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు

● ఎలుకలు, కీటకాలతోనే వ్యాప్తి ● జిల్లా సామాజిక ఔషధం, నివారణ విభాగం హెచ్‌వోడీ దుర్గాప్రసాద్

తాళ్లపూడి, న్యూస్‌టుడే : ఎలుకలు, కీటకాల వల్ల స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకే అవకాశం ఉంటుందని, ఇది అంటువ్యాధి కాదని.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా సామాజిక ఔషధం, నివారణ(ఎస్‌పీఎం) విభాగం హెచ్‌వోడీ వి.వి. దుర్గాప్రసాద్ తెలిపారు. తాళ్లపూడి మండలంలోని మలకపల్లిలో ఇటీవల ఓ మహిళకు స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధరణ కావడంతో ఆమె ఇంటి పరిసరాలను మంగళవారం సాయంత్రం జిల్లా ర్యాపిడ్ రెస్పాన్స్ బృందం సభ్యులు పరిశీలించి, వైద్యసిబ్బందితో మాట్లాడారు. ఆ కుటుంబం జీవన విధానం, ఇటీవల చేసిన ప్రయాణాలు తదితర అంశాలపై ఆరా తీసి, సూచనలు ఇచ్చారు. వ్యాధి సోకడానికి గల కారణాలను తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామన్నారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలో జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆ మహిళ ఆరోగ్యం బాగానే ఉందని, త్వరలో డిశ్చార్జి చేస్తామన్నారు. వ్యాధి కారక కీటకం కుట్టినప్పుడు నొప్పి ఉండదని, నల్లని మచ్చగా రూపాంతరం చెంది జ్వరం వస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు గోకవరం, చాగల్లు, గోపాలపురం మండలం కరిచర్లగూడెం, తాళ్లపూడి మలకపల్లిలో ఈ కేసులు నమోదైనట్లు జిల్లా సర్వైవల్ అధికారి టి.రాజీవ్ తెలిపారు. వ్యాధి నివారణ మందులు అన్ని పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యాధి సోకిన మహిళ నివాస పరిసరాలను మరోసారి శుభ్రం చేయించాలన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సర్వే చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్, జిల్లా అంటువ్యాధుల పరిశోధన నిపుణుడు బి.సుధీర్, వైద్యులు అన్నపూర్ణ, సుచందన, ఎంపీహెచ్ఈవో కృపావరం, సిబ్బంది పాల్గొన్నారు.

మలకపల్లిలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌పీఎం హెచ్‌వోడీ దుర్గాప్రసాద్

వ్యాధి సోకిన తర్వాత నల్లని మచ్చ ఇలా..

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

నగరపాలక సంస్థ :: రాజమహేంద్రవరం

పత్రికా ప్రకటన

ఈ ఆఫీసు కంప్యూటర్ నెం:535486/2025-A3 ది.16-12-2025

శ్రీ చిడుగూరి వెంకటరెడ్డి, తండ్రి: (లేటు) లింగారెడ్డి గారు ఆర్యాపురంలో రెవిన్యూ వార్డు 8, బ్లాక్ నెం.10, శేషయ్యమెట్ట, రెడ్డిలుపేట, డోరు నెం.12-5-3/1, రాజమహేంద్రవరం అను వారు సర్వే నెం.296/1, 297/1లో దస్తావేజు నెం.3567/2023 వేకెంట్ ల్యాండ్ 100.12 చ॥గ॥లు శ్రీమతి పాలకుర్తి హేమలత వారి నుండి కొనుగోలు చేసినట్లుగాను, మరియు

శ్రీ దుక్కా వెంకటరెడ్డి, తండ్రి: వెంకట్రావు గారు ఆర్యాపురంలో రెవిన్యూ వార్డు 8, బ్లాక్ నెం.10, శేషయ్యమెట్ట, రెడ్డిలు పేట, డోరు నెం. 12-5-3, రాజమహేంద్రవరం అనువారు సర్వే నెం.296/1, 297/1లో దస్తావేజు నెం.3001/2023 వేకెంట్ ల్యాండ్ 50 చ॥గ॥లు. శ్రీమతి పాలకుర్తి హేమలత వారి నుండి కొనుగోలు చేసినట్లుగాను మరియు

శ్రీమతి సీరపు లక్ష్మి, భర్త: కోటేశ్వరరావు అను నాకు ఆర్యాపురంలో రెవిన్యూ వార్డు 8, బ్లాక్ నెం.10, శేషయ్యమెట్ట, రెడ్డిలు పేట, డోరు నెం. 12-5-3, రాజమహేంద్రవరం అనువారు సర్వే నెం.296/1, 297/1లో దస్తావేజు నెం.3000/2023 వేకెంట్ ల్యాండ్ 66 చ.గ.లు. శ్రీమతి పాలకుర్తి హేమలత వారి నుండి కొనుగోలు చేసినట్లుగాను మరియు

శ్రీ దుక్కా శ్రీనివాస్, తండ్రి: వెంకట్రావు అను నాకు ఆర్యాపురంలో రెవిన్యూ వార్డు 8, బ్లాక్ నెం.10, శేషయ్యమెట్ట, రెడ్డిలు పేట, డోరు నెం.12-5-3/1, రాజమహేంద్రవరం అను వారు సర్వే నెం.296/1, 297/1లో దస్తావేజు నెం.2999/2023 వేకెంట్ ల్యాండ్ 99.84 చ॥గ॥లు. శ్రీమతి పాలకుర్తి హేమలత వారి నుండి కొనుగోలు చేసినట్లుగా తెలియవచ్చినది.

కాగా పైన తెలిపిన ప్రదేశంలో గతంలో శ్రీ కె.అప్పారావు మరియు శ్రీ కె.నిర్మల పేరున డోర్ నెం.12-5-3, 12-5-3/1 మరియు అసెస్‌మెంట్ నెం.1064022714 &1064022722 తో ఇంటిపన్ను యున్నట్లుగా నమోదుకాబడినది. క్షేత్రస్థాయి పరిశీలనలో ఆ పేరుగలవారు ఆ ప్రదేశములో ఎవరూ లేరని తెలియవచ్చినది.

పై వారలు తాము కొనుగోలు చేసిన స్థలములకు ఖాళీస్థలము పన్ను విధించవలసినదిగా కోరియున్నారు. క్షేత్రపరిశీలనలో పైన తెలిపిన ఆస్తి కొరకు ప్రస్తుతం ఉన్న ఆస్తిపన్ను విధించబడియున్న వారు ఎవరూ తెలియకపోవడం వలన ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది. ఆస్తిహక్కు గలవారు ఎవరైన ఉన్నచో సదరు ఆస్తికి సంబంధించిన పత్రములతో 15 రోజులలోపు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ నందు ఉన్న రెవెన్యూ విభాగమునకు తెలియచేయవలసినదిగా కోరడమైనది.

నిర్ణీత సమయములో ఎవరూ రానియెడల పైన తెలియచేసిన వారలు దాఖలు చేసిన దస్తావేజుల యందు సదరు ఆస్తులను శ్రీ పాలకుర్తి హేమలత మరియు పాలకుర్తి శిరివెన్నెల వద్ద కొనుగోలు చేసినట్లుగాను అంతకుముందు వారు క్రైగాల శ్రీ దేవి గారి వద్ద కొనుగోలు చేసినట్లు తెలియవచ్చుచున్నది.

నిర్దేశిత సమయములో ఎవరూ రానియెడల తెలిపిన విధముగా శీరపు లక్ష్మి, దుక్కా శ్రీనివాస్, దుక్కా వెంకట రెడ్డి, చిడుగూరి వెంకటరెడ్డివారి పేరున పన్ను విధింపుటకు తగు చర్యలు తీసుకొనబడునని తెలియచేయడమైనది.

డిప్యూటీ కమిషనర్, నగర పాలక సంస్థ, రాజమహేంద్రవరం.

405 కేజీల గంజాయి స్వాధీనం

● వ్యానును వదిలి పరారైన స్మగ్లర్లు ● విలువ రూ.2.02 కోట్లు

గోకవరం, న్యూస్‌టుడే: రూ.కోట్లు విలువ చేసే గంజాయిని అటవీ ప్రాంతం సమీపంలో వదిలి స్మగ్లర్లు పరారైన సంఘటన మంగళవారం తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలో చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం పిడతమామిడి అటవీ బీట్ ఆఫీసర్ వీరాబత్తుల రమణ వివరాల ప్రకారం.. ఏజెన్సీ ప్రాంతం మీదుగా మైదాన ప్రాంతానికి ఓ వాహనంలో కొందరు గంజాయిని తరలిస్తున్నారు. సందేహం వచ్చిన రమణ వెంబడించారు. దుండగులు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని కామరాజుపేట శివారున ఒక ప్రాంతంలో వాహనాన్ని వదిలి పరారయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై పవన్‌కుమార్ సిబ్బందితో కలిసి సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు. చుట్టుపక్కల అన్ని చోట్లా నిందితుల ఆచూకీ కోసం గాలించారు. జాడ కనిపించలేదు. దీంతో వాహనంతో పాటు అందులో 22 బస్తాల్లో 405.7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.2.02 కోట్లు ఉంటుందని ఎస్సై పేర్కొన్నారు. పట్టుబడిన వ్యాను ఒడిశాకు చెందినదిగా గుర్తించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసు, రెవెన్యూ అధికారులు

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE

PLOT FOR SALE

KAKINADA CITY

స్థలములు అమ్మబడును. కాకినాడ దగ్గరలో నడకుదురులో శ్రీసాయి బృందావన్ టౌన్‌షిప్ లేఅవుట్‌లో రోడ్-1, రోడ్-2లో ఈస్ట్ ఫేసింగ్- 6 బిట్లు, వెస్ట్‌ఫేసింగ్ - 3 బిట్లు విడివిడిగా గాని మొత్తంగా గాని అమ్మకమునకు కలదు. ప్రశాంతమైన వాతావరణం డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించలరు. ✆ 92466 17777

TO LET

COMMERCIAL

కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ పరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS

Wanted Managers: Life time income/ VIP concept/ Kkd/ age 30 yr above/ Salaries/Incentives ✆ Cell: 98494 21277.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవంగల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849830000

రాజమండ్రి ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్&సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన లోకల్ యువకులు కావలెను. ✆ 8125976176, 9966005533.

రాజమండ్రి, కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర॥కం షోరూమ్స్‌లో సె॥గార్డ్స్, సూపర్‌వైజర్స్. జీ: 12to15 వేలు. రూం+భో. రాజ్ సెక్యూరిటీ. RJY. ✆ 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పైII

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

కార్యకర్తలకు అండగా నిలుస్తాం

టి.నగర్: పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో భవానీ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదుగురికి విద్య, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెదేపా కార్యకర్తల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నారు. పార్టీలో కష్టపడిన వారికే రాజకీయ పదవులు కూడా దక్కుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

టి.నగర్: నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపర్చాల్సి ఉందని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజారోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, వీధులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉందన్నారు. ఇంటింటా చెత్త సేకరణ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న వ్యాపారులను గుర్తించి అపరాధ రుసుం వసూలు చేయాల్సి ఉందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ॥ 10 - మ॥ 1 83282 39927, 80089 02897

సమస్య: స్థానిక వీఎండీ కాలనీ కాన్వెంట్ వీధిలో నెల రోజులుగా వీధిదీపం వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో అందరికీ ఇబ్బందిగా ఉంటుంది.

- సత్యనారాయణ, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.

- విమల, ఎలక్ట్రికల్ ఏఈ

సమస్య: సంజీవయ్యనగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. గుంపులుగా స్వైరవిహారం చేస్తూ వాహనదారులపై దాడి చేస్తుండటంతో ఇంట్లోంచి బయటకు రావడానికి భయపడాల్సి వస్తుంది.

- సోమేశ్వరి

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- వినూత్న, ఎంహెచ్‌వో

- న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

రహదారికి మరమ్మతులు

స్థానిక ఏవీఏ రోడ్డులో భారీ గుంతలతో చోదకులు ఇబ్బందులు పడే వారు. గత నెల 11న 'ఈనాడు'లో 'మార్గం అధ్వానం' శీర్షిక ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత శాఖ సిబ్బంది స్పందించి రహదారికి మరమ్మతులు చేశారు.

-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

స్పందనకు వందనం

ఆదాయం ప్రథమం.. సౌకర్యాలు అంతంత మాత్రం..!

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

పార్సిల్ రవాణా సేవల ద్వారా రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోనకు అధిక ఆదాయం వస్తున్నా.. సేవా సౌకర్యాలు మాత్రం మెరుగుపడటం లేదు. దీంతో పార్సిల్ బుకింగ్, డెలివరీ కేంద్రాలకు వచ్చే వినియోగదారులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. నిర్దేశించిన ఆదాయ లక్ష్యాలు సాధించే దిశగా అధికారులు ఆలోచనలు చేస్తున్నారే తప్ప బుకింగ్, డెలివరీ కేంద్రాల వద్ద ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించలేకపోతున్నారు.

లాజిస్టిక్ పార్సిల్ రవాణా సేవల ద్వారా రూ.8.83 కోట్ల ఆదాయాన్ని రాబట్టి ఉమ్మడి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-2026) సంబంధించి ఇప్పటి వరకు రూ.5.98 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇంత వరకు బాగానే ఉన్నా పార్సిల్ సేవల వినియోగదారులను పూర్తిస్థాయిలో సంతృప్తిపరచలేకపోతున్నారు. పార్సిల్ బుకింగ్, డెలివరీ కోసం కార్యాలయాలకు వచ్చేవారు కౌంటర్ల వద్ద ఎక్కువసేపు నిరీక్షించే పరిస్థితి నెలకొంది.

నిరీక్షించి.. నీరసించి..

గత ఆర్థిక సంవత్సరం (2024-2025)లో ఆర్టీసీ

ఇదీ పరిస్థితి..

● ఆర్టీసీ ప్రధాన బస్టాండ్ ఉన్న పార్సిల్ రవాణా కార్యాలయంలో రోజూ సుమారు 1,500 వరకు వివిధ పార్సిళ్ల బుకింగ్ జరుగుతుంది. డెలివరీ కేంద్రం నుంచి 700-800 వరకు పార్సిళ్ల డెలివరీ అవుతున్నాయి. బుకింగ్, డెలివరీ కేంద్రాల వద్ద ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వినియోగదారుల తాకిడి ఎక్కువగా ఉంటోంది. ఆ సమయాల్లో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడం.. ఎక్కువ సేపు వరుసలో ఉండాల్సి రావడంతో వినియోగదారులు అసహనానికి గురవుతున్నారు.

● పార్సిల్ చేర్చేందుకు దూరాన్ని బట్టి హమాలీలు, డ్రైవర్లకు నిర్దేశించిన రుసుము పార్సిల్ ఛార్జీ మొత్తంలోనే కలిపి వినియోగదారుల నుంచి వసూలు చేస్తారు. పార్సిల్ బుక్ చేసిన తర్వాత హమాలీలకు ఎటువంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు. పార్సిళ్లను బస్సులో ఎక్కించేందుకు, డెలివరీ సమయంలోనూ హమాలీలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పార్సిల్ డెలివరీ కేంద్రం వద్ద నిరీక్షిస్తున్న వినియోగదారులు

● వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్సిళ్లను తీసుకునేందుకు డెలివరీ కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా డోర్ డెలివరీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినా.. స్పందన అంతంతమాత్రంగానే ఉంది. డోర్ డెలివరీ ఛార్జీ కూడా పార్సిల్ బుకింగ్ సమయంలోనే చెల్లించినా.. డెలివరీ సమయంలో కొందరు మళ్లీ డబ్బులు డిమాండ్ చేస్తుండటం. సకాలంలో డెలివరీ చేయకపోవడం వంటి సమస్యలతో ఈ సేవలకు ఆసక్తి చూపడం లేదు.

టెట్‌కు 1174 మంది హాజరు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మంగళవారం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. రాజమహేంద్రవరంలోని లూథరగిరి అయాన్ డిజిటల్ కేంద్రంలో ఉదయం జరిగిన పరీక్షకు 958కి 877, మధ్యాహ్నం 308కి 297మంది చొప్పున హాజరయ్యారని డీఈవో వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ ఉద్యోగులకు మంగళవారం సైబర్ నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలొస్తాయని.. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వివిధ రాయితీలు చూపి మోసాలు చేస్తారని సైబర్‌ల్యాబ్ పోలీసులు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో మాట్లాడొద్దని సూచించారు.

ఉపాధ్యాయ క్రికెట్ జట్టుకు అభినందనలు

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో రాజమహేంద్రవరం జట్టు రన్నర్స్‌గా నిలవటం అభినందనీయమని డీఈవో డి.దిలీప్‌కుమార్ అన్నారు. అనపర్తి ఎస్‌ఆర్‌జీవీ హైస్కూల్లో జరిగిన క్రికెట్ ఫైనల్లో రన్నర్స్‌గా నిలిచి నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. జట్టు కెప్టెన్ విజయ విక్టర్, ఉపాధ్యాయులు నరేష్, అలీమ్ బేగ్, శివాజీ, సజ్జద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను అభినందిస్తున్న డీఈవో దిలీప్‌కుమార్

రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు మురళీకొండ ప్రాంతంలో రూ.2.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం వెంకటేశ్వరనగర్, పాతబొమ్మూరు, చెరువుగట్టు, మధురానగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. 2014-19 మధ్యలో కొన్ని అభివృద్ధి పనులు చేశామని, 2019-24 కాలంలో కొన్ని పనులు నిలిచినా.. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రధాన కాలువల పరిష్కారానికి రుడా, ఇతర నిధులతో పనులు చేపడతామన్నారు. శాటిలైట్‌సిటీ, పాతబొమ్మూరును అనుసంధానం చేస్తూ రూ.కోటి నిధులతో కాలువ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో అర్జున్‌రావు, నాయకులు ప్రసాద్, రమేష్, తనూజ, బాబీబాబు, కృష్ణ పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం దేవీచౌక్ వేంకటేశ్వర మఠం, నల్లమందు సందులోని శ్రీవారి ఆలయం, వంకాయలవారి వీధిలోని అప్పలస్వామి ఆలయం, గౌతమఘాట్ శ్రీరంగధామం, సీతంపేట రామాలయం, ఏవీఏ రోడ్డు వేంకటేశ్వరస్వామి ఆలయాలతోపాటు నగరంలోని పలు ఆలయాల్లో ధనుర్మాస పూజలు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. సాయంత్రం శ్రీరంగధామంలో స్వామివారికి సహస్ర నామార్చన నిర్వహించారు. ● దేవాదాయశాఖ ఆధీనంలోని వేంకటేశ్వర మఠంలో వైభవంగా ధనుర్మాస పూజలు మొదలయ్యాయి.

శ్రీరంగధామంలో స్వామివారు

వేంకటేశ్వర మఠంలో విశేష అలంకారంలో శ్రీవారు

ఇన్ని సమస్యలు ఉంటే నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు..?

ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం వైద్యం: వైద్య విద్యార్థుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధికారులు, ఏపీఎంఎస్ఐడీసీ, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. వసతి గృహాలు, కళాశాల భవనం, స్టడీ రూంలు, మెస్ ఛార్జీల పెంపు తదితర సమస్యలు విద్యార్థులు వివరించారు. ఇన్ని సమస్యలుంటే నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదని అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రులు లోకేశ్, సత్యకుమార్ యాదవ్‌ల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత మూడో ఏడాది విద్యార్థులకు ల్యాబ్ లేకుండా రూ.11 కోట్లతో కూటమి అధికారంలోకి వచ్చాకే రెండు లెక్చర్ హాళ్లు నిర్మించామన్నారు. వైద్య కళాశాలల్లో ఇన్ని సమస్యలుంటే నిర్మాణ రంగ సూచనలు ఇవ్వకుండా కోటి సంతకాల సేకరణ అంటూ వైకాపా సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ శివప్రసాద్, సూపరింటెండెంట్ డీపీ సత్యనారాయణ, జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, తెదేపా నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సంక్షేమం, సేవా కార్యక్రమాలే లక్ష్యంగా సాగాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఏపీ ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఐక్యంగా ముందుకెళ్తుందని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మధు, ఛైర్మన్ ప్రసాద్, అధ్యక్షుడు వీరేంద్ర కుమార్, విశాఖ సంఘ అధ్యక్షుడు బాబీ, తూర్పు గోదావరి జిల్లా గౌరవాధ్యక్షుడు అల్లు బాబీ పేర్కొన్నారు. శ్రీరస్తు పంక్షన్ హాలులో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సభ్యుల సంక్షేమం, సేవా కార్యక్రమాలే లక్ష్యంగా అసోసియేషన్ నడుస్తుందన్నారు. ప్రస్తుతం రెండు వర్గాలవారితో కార్యక్రమం నడుస్తోందన్నారు. ఫోటోగ్రాఫర్లు స్కిల్ డెవలప్‌మెంట్ పరిధిలోకి తీసుకొచ్చి వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని కోరారు. వచ్చే నెల 3,4,5 తేదీల్లో విశాఖలో కన్వెన్షన్ హాలులో వైజాగ్ ఫోటో ట్రేడ్ షో జరుగుతుందని తెలిపారు. కార్యదర్శి హరిబాబు, వివిధ జిల్లాలకు చెందిన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఛైర్మన్, గౌరవాధ్యక్షులు, ప్రతినిధులు

విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల భౌతికశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ శక్తి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ఇంధన వనరులను భావితరాలకు భద్రపరచాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అధ్యాపకులు లెఫ్టినెంట్ ఈసూబ్ బాషాషేక్, వి.దుర్గాలక్ష్మి, కె.వెంకటేశ్వరరావు, డాక్టర్ డి.సంజీవ్‌కుమార్, డాక్టర్ హరి సుధాకర్‌రావు, డాక్టర్ కె.భార్గవి, డాక్టర్ కె.సురేష్, పి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా నీటి శుద్ధి కేంద్రం

రాజమహేంద్రవరం నగరంలోని దేవీచౌక్ సమీపంలోని నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా మారింది. ప్రస్తుతం ఈ కేంద్రం నిర్వహణ లోపంతో పడకేసింది. రోజూ నగరంలోకి వచ్చే ప్రజలతోపాటు స్థానికులు ఈ కేంద్రాన్ని వినియోగించుకునేవారు. దీనికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కోటగుమ్మం

ఆదమరిస్తే అపాయం..

నగరంలో పలు ప్రాంతాల్లో కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. వీటిని అసంపూర్ణంగా వదిలేయడంతో చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. స్థానిక వై.జంక్షన్ నుంచి తితిదే కల్యాణ మండపానికి వెళ్లే దారిలో ఎస్.కె.వి.టి.పాఠశాల గేటు ఎదురుగా కాల్వర్టుపై పలక దెబ్బతింది. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు పునఃనిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కోటగుమ్మం

వద్దని చెబుతున్నా.. వినరే..?

రాజమహేంద్రవరం మెయిన్ రోడ్డు నగరవాసులకు ప్రధాన వర్తక కేంద్రం. కొందరు వాహనదారులు ఇటు గాంధీ, నెహ్రూ విగ్రహాల వద్ద నుంచి మొదలుకుని కోటగుమ్మం కూడలి వరకు వాహనాలు నిలుపుదల చేస్తున్నారు. ఇటీవల ట్రాఫిక్ పోలీసులు నో పార్కింగ్ సూచికలు ఏర్పాటు చేసినా ఉపయోగం లేని పరిస్థితి. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మ్యాన్‌హోల్ ఇలా.. భద్రత ఎలా..?

ఐ.ఎల్.టి.డి ప్రాంతంలో మ్యాన్‌హోల్‌కు మూత లేకపోవడంతో ప్రమాదకరంగా ఉంది. ఇతర జిల్లాల నుంచి నగరానికి చేరుకునే ప్రధాన రహదారి కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఎటువంటి ప్రమాదం జరగకముందే దీనికి మూత ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తలుపులు లేని ఫ్యూజ్‌పెట్టెలు

రాజమహేంద్రవరం దేవీచౌక్ సమీపంలో విభాజకం మధ్యలో ఉన్న వీధి దీపం స్తంభానికి ఫ్యూజ్‌బాక్స్ తలుపు లేకుండా చేతికందే ఎత్తులో ఉంది. విద్యుత్తు తీగలు బయటకు కనిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి, సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. -న్యూస్‌టుడే, దేవీచౌక్

వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకోవాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పోలీసు సేవలందించే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. ప్రజలు తమ మొబైల్‌లో 95523 00009 నంబరు ద్వారా వాట్సాప్‌లో సేవలు పొందవచ్చన్నారు.

పద్యకవికి పురస్కారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రముఖ పద్యకవి దువ్వూరి వెంకట నరసింహ సుబ్బారావు (మిస్సన్న) రచించిన 'మిస్సన్న కృతులు' పద్య శతక సంపుటి గ్రంథానికి 'వేము లక్ష్మీకాంతమ్మ ఉత్తమ శతక పురస్కారం' లభించిందని ప్రసన్న భారతి పత్రిక ట్రస్ట్ కార్యదర్శి తెలిపారు. కొంతమూరుకు చెందిన ఈయన విశ్రాంత బ్యాంక్ అధికారి. పద్యకవిగా పేరొందిన ఆయనకు 2026 జనవరిలో పురస్కార ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



దువ్వూరి వెంకట నరసింహ సుబ్బారావు

తపాలా ఉద్యోగుల నిరసన

దేవీచౌక్, న్యూస్‌టుడే: తపాలా ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం రాజమహేంద్రవరం ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి కొండబాబు మాట్లాడుతూ ఎన్ని ఉద్యమాలు చేసినా ప్రభుత్వం ఇంతవరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఎనిమిదో వేతన సంఘం నియమ నిబంధనలు మార్చాలని, 50 శాతం కరవు భత్యాన్ని మూలవేతనంలో కలపాలని, 20 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మాట్లాడుతూ నూరు శాతం కారుణ్య నియమకాలు అమలు చేసి ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. జీడీఎస్ యూనియన్ కార్యదర్శి పి.భూలోకం, తపాలా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు యు.జి.ప్రకాష్, జయబాబు, బి.వి.రమణ, ఇతర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఉద్యోగులు

ఇస్త్రీ బండి అందజేత

రాజమహేంద్రవరం సాంస్కృతికం: సమాజంలో ఒంటరి మహిళలు, నిరాశ్రయులకు అండగా నిలుస్తూ వారి జీవనోపాధికి సహకారం అందిస్తున్న స్వర్ణాంధ్రా సేవలు ప్రశంసనీయమని తెదేపా సీనియర్ నాయకుడు నిమ్మలపూడి గోవిందు అన్నారు. మంగళవారం లాలాచెరువులోని స్వర్ణాంధ్రా వృద్ధుల కేంద్రం వద్ద స్వర్ణాంధ్రా సేవా సంస్థ, హెల్పింగ్ హేండ్స్ వాట్సాప్ గ్రూప్ సంయుక్తంగా సమకూర్చిన ఇస్త్రీ బండిని గోవింద్ చేతుల మీదుగా అందజేశారు. స్వర్ణాంధ్రా నిర్వాహకుడు గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ధవళేశ్వరం గ్రామానికి చెందిన యండమూరి చంద్రావతి భర్త మరణానంతరం అద్దె బండితో ఇస్త్రీ చేస్తూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. దీంతో ఆమెకు బండి ఇచ్చామని తెలిపారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

నా క్లయింటు షేక్ షాజహాన్, S/o. షేక్ గౌస్ మొహిద్దీన్, Door No. 10-364/2, భవానీపురం, కోలమూరు, రాజమహేంద్రవరం (రూరల్) కాపురస్థులు ఇచ్చిన సంజాయిషీపై తెలియచేయునది ఏమనగా, నా క్లయింటు యొక్క సెటిల్మెంట్ దస్తావేజు నెం. 26898/2024, Dt.16-12-2024, SRO, రాజమండ్రికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్స్ 69/2008, Dt.04-01-2008 మరియు 879/2002, Dt.08-03-2002 SRO, రాజమండ్రిగా గల ఒరిజినల్ లింక్ దస్తావేజులు, ఇతర లింక్ దస్తావేజులు సర్టిఫైడ్ కాపీలు ది.12-12-2025న నా క్లయింటు బ్యాంకు లోన్ నిమిత్తం తిలక్ రోడ్ బ్యాంకుకు బైకు వెనుక తగిలించుకుని వెళ్ళుచుండగా రాజమండ్రి, ప్రకాష్ నగర్ సెంటర్, శివాలయం ఏరియా నందు పడిపోయినవి. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలసిందిగా కోరుచున్నాము.

P. SUBRAHMANYA SASTRY
ADVOCATE. Mobile : 9642807999

ప్రశంసా పత్రాలు పొందిన వారితో ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు

ఎన్‌సీసీ క్యాడెట్లకు ప్రశంసా పత్రాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ డే మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ ఎన్‌సీసీ క్యాడెట్లు జాతీయ స్థాయి శిబిరాల్లో పాల్గొని ప్రతిభ కనబరుస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని కొనియాడారు. వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొడంతో పాటు ఇటీవల విడుదలైన ఏపీ కానిస్టేబుల్ ఫలితాల్లో సుమారు 25 మంది విద్యార్థులు ఎంపిక కాగా వారిలో 80 శాతం మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఉండటం గర్వకారణమన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి శిబిరాల్లో చురుగ్గా పాల్గొన్న క్యాడెట్లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. లెఫ్టినెంట్ డాక్టర్ ఈసూబ్ బాషాషేక్, డాక్టర్ కె.అనూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు

మోరంపూడి, రంగంపేట: శాటిలైట్ సిటీలో అంగన్‌వాడీ టీచర్లకు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ ఫోన్లను అందించారు. బైరెత్తి సరోజినీ దేవి, రాంబాబు, కృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ● రంగంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 50 మంది ఉద్యోగులకు చరవాణులు పంపిణీ చేశారు. జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి గోవిందు, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, సర్పంచి లక్ష్మి వీటిని అందించారు.

జీజీయూలో కెరీర్ అవకాశాలపై సదస్సు

రాజానగరం: జీజీయూలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్‌లో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'రియల్‌ఎస్టేట్‌లో కెరీర్ అవకాశాలు' అనే అంశంపై ఒక్కరోజు సదస్సు మంగళవారం నిర్వహించారు. కీరీసోర్స్‌పర్సన్‌గా అమెరికాలోని వాషింగ్టన్ డీసీ కేంద్రంగా పని చేస్తున్న కార్లైల్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ఉపాధ్యక్షులు పద్మ పెనుమత్స హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్‌ను వృద్ధి, వైవిధ్యాలే ముందుకు నడిపిస్తున్నాయన్నారు.

ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై ఆందోళన

కొంతమూరు: కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడాన్ని ఖండిస్తూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొంతమూరులో మంగళవారం నిరసన చేపట్టారు. ఆ సంఘ ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరు వినడం ఇష్టం లేకే పేరు మార్చారని మండిపడ్డారు. కొత్త బిల్లు ద్వారా ఈ పథకానికి అయ్యే ఖర్చు భారాన్ని రాష్ట్రాలపై రుద్దుతున్నారని విమర్శించారు.

విజేతకు అభినందనలు

టి.నగర్, న్యూస్‌టుడే: ఏషియన్ ఓపెన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ -2025లో కాంస్య పతకాన్ని సాధించిన మున్సిపల్ కార్మికులు అర్జి బాలకృష్ణను కమిషనర్ రాహుల్ మీనా అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఛాంబర్‌లో కలవగా అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

మాజీ కార్పొరేటర్ మురళీధర్ మృతికి సంతాపం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: 50వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుత్తుల మురళీధర్(56) మృతికి పలువురు నాయకులు సంతాపం తెలిపారు. గుండెపోటుతో ఆయన ఆకస్మికంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి గూడూరి శ్రీనివాస్, పలువురు వైకాపా నాయకులు మంగళవారం ఉదయం మురళీధర్ నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

పాఠశాలకు సామగ్రి పంపిణీ

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : గౌతమఘాట్ రాజమహేంద్రవరం వర్తకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ట్రస్ట్ ఉచిత సేవల్లో భాగంగా మంగళవారపుపేటలోని ప్రభుత్వ బాలుర పాఠశాలకు రూ.56వేల విలువచేసే వస్తువులు అందజేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షుడు మద్దుల మురళీకృష్ణ, గౌరవ కార్యదర్శి బాలనాగు బలేష్‌గుప్తా చేతుల మీదుగా మంగళవారం ప్రధానోపాధ్యాయిని సుజాతకు బల్లలు, కుర్చీలు, బీరువాలు అందించారు. ట్రస్ట్ ప్రతినిధులు యలమర్తి వెంకటేశ్వరరావు, దేవత సుధాకర్, లక్కోజు వీరభద్రరావు, బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం
• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు

బొమ్మూరు(హుకుంపేట): హుకుంపేట మూడుగుళ్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల రోజులు ఉదయం, సాయంత్రం అర్చనలు చేస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. తిరుప్పావై పారాయణ జరుగుతుందన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

రాజానగరం, న్యూస్‌టుడే: మండలంలోని సంపత్‌నగరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో సంపత్‌నగరం, నామవరం, పుణ్యక్షేత్రం, భూపాలపట్నం, జి.యర్రపాలెం గ్రామాల్లో బుధవారం సరఫరాలో అంతరాయం కలుగుతుందని రాజమహేంద్రవరం గ్రామీణం ఈఈ జె.పి.బి.నటరాజన్ తెలిపారు. ఉపకేంద్రం పరిధిలో చెట్టు కొమ్మల తొలగింపు నేపథ్యంలో సరఫరా నిలిపివేస్తున్నారన్నారు. ఆయా గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

ఘనంగా గరుడ వాహన సేవ

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురం శ్రీదేవి, భూదేవి సహిత ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉత్సవమూర్తులను గరుడవాహనంపై ఊరేగించారు. మాడ వీధుల్లో గోవిందనామ స్మరణ, ఆటపాటల మధ్య రథం లాగుతూ భక్తులు పరవశించారు. ఉదయం భక్తులు స్వామి వ్రతం చేశారు. ధనుర్మాసం ప్రారంభం కావటంతో అమ్మవారికి జల కుంకుమోత్సవం నిర్వహించారు.

రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

శంకుస్థాపనలో ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, తదితరులు

బొమ్మూరు, న్యూస్‌టుడే: బొమ్మూరు మురళీకొండ ప్రాంతంలో రూ.2.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. మంగళవారం వెంకటేశ్వనగర్, పాతబొమ్మూరు, చెరువుగట్టు, మధురానగర్ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. 2014-19 మధ్యలో కొన్ని అభివృద్ధి పనులు చేశామని, 2019-24 కాలంలో కొన్ని పనులు నిలిచినా.. కూటమి ప్రభుత్వం వచ్చాక చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రధాన కాలువల పరిష్కారానికి రుడా, ఇతర నిధులతో పనులు చేపడతామన్నారు. శాటిలైట్‌సిటీ, పాతబొమ్మూరును అనుసంధానం చేస్తూ రూ.కోటి నిధులతో కాలువ నిర్మాణం చేపడతున్నామని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్, నాయకులు ప్రసాద్, రమేష్, తనూజ, బాబిబాబు, కృష్ణ పాల్గొన్నారు.

అదనపు సాయం అందినా..

❑ పనులు ప్రారంభించని గృహనిర్మాణ లబ్ధిదారులు ❑ తాఖీదులు అందిస్తున్న ప్రభుత్వం

పనులు ప్రారంభించని ఇల్లు

అనపర్తి టౌన్, బిక్కవోలు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్కో గృహ నిర్మాణానికి కేవలం రూ.1.8 లక్షలే ఇవ్వటంతో చాలా మంది లబ్ధిదారులు వాటిని పూర్తి చేయలేకపోయారు. దీంతో జగనన్న కాలనీల్లో అసంపూర్తి గృహాలే కనిపించేవి. మధ్యలోనే నిలిచిపోయిన గృహాలు పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీలకు రూ.75,000, ఇతరులకు రూ.50,000 అదనపు సాయం అందించింది. ఇలా రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో 1,090 మందికి రూ.2.42 కోట్లు సాయం అందించినా చాలా మంది నిర్మాణాలను పూర్తి చేయలేదు. అలాంటి వారిపై ప్రభుత్వం దృష్టి సారించింది.

కొద్దిమందే పూర్తి..

రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజన్‌లో 1,090 మందికి ఆర్థికసాయం అందించి నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు 559 మందే పనులు కొనసాగించారు. ఇందులో 379 మంది ఇప్పటికే గృహనిర్మాణం పూర్తి చేశారు. మిగిలిన వారివి వివిధ దశల్లో ఉన్నాయి. మిగిలిన 531 మంది మాత్రం బ్యాంకు ఖాతా నుంచి నగదు తీసుకున్నా పనులు ప్రారంభించలేదు. వీరిపై ప్రభుత్వం దృష్టి సారించింది. అదనంగా ఇచ్చిన సొమ్మేకాక ప్రభుత్వం అందించిన మొత్తం సొమ్మును తిరిగి తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

సాయం పొందినవారి వివరాలిలా..

మండలం	లబ్ధిదారులు	నిధులు (రూ.కోట్లలో)	ప్రారంభించనవి ఇళ్లు
అనపర్తి	376	0.72	204
బిక్కవోలు	193	0.37	91
రంగంపేట	69	0.17	36
కోరుకొండ	76	0.22	30
రాజానగరం	68	0.20	15
సీతానగరం	98	0.22	68
గోకవరం	14	0.04	02
కడియం	74	0.17	25
రా.గ్రామీణం	122	0.31	60

అవగాహన కల్పిస్తున్నాం..

గృహనిర్మాణం చేపట్టని వారికి తాఖీదులు ఇస్తున్నాం. అదనపు సాయం పొందినవారందరికి అవగాహన కల్పిస్తున్నాం. డిసెంబరు 31 తేదీనాటికి నిర్మాణాలు ప్రారంభించే ఏర్పాట్లలో ఉన్నాం.

- వనమయ్య, డీఈఈ గృహ నిర్మాణ శాఖ, అనపర్తి సబ్‌డివిజన్

18న ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి సత్యసాయి కేంద్రం వద్ద ఈ నెల 18న ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా సత్యసాయి సేవా కేంద్రం అధ్యక్షుడు యార్లగడ్డ గోవిందరాజులు మంగళవారం తెలిపారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్

బిక్కవోలు, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై గ్రామ సచివాలయ సిబ్బందికి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రతి కుటుంబ సమాచారం పూర్తి స్థాయిలో నమోదు చేసి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చూడడమే శిక్షణ లక్ష్యమన్నారు. శిక్షణకు మాస్టర్ ట్రైనర్‌గా బిక్కవోలు సచివాలయం-4 వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నరాల ఈశ్వరరావు వ్యవహరించారు. డిప్యూటీ ఎంపీడీవో మునేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు ఎంతో అవసరం

చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు

గోకవరం, న్యూస్‌టుడే: నేడు మనం చేసే ఇంధన పొదుపు భవిష్యత్తు తరాలకు వెలుగులు ఇస్తాయని గోకవరం విద్యుత్తు ఏఈ వైవీఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జ్ఞానసరస్వతి విద్యానికేతన్‌లో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొని ఇంధన పొదుపు ఆవశ్యకతను తెలిపే విధంగా చిత్రాలను గీశారు. ఇంధనం పొదుపుతో పాటు సౌర, పవనాలు, సముద్ర అలల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి వలన చేయడం వలన కలిగే ఉపయోగాలను ఏఈ విద్యార్థులకు వివరించారు. పాఠశాల డైరెక్టర్ బొడ్డేటి సురేష్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా ఏర్పాట్ల పరిశీలన

బిక్కవోలు, అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్రం నిర్వహించే సంసద్ ఖేల్ మహోత్సవ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం బిక్కవోలులో ఎంపీడీవో శ్రీనివాస్ ఈపోటీలు నిర్వహించే జడ్పీ ఉన్నత పాఠశాలలో పనులు పరిశీలించారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అనపర్తి నుంచి 3169, బిక్కవోలు నుంచి 2347, రంగంపేట నుంచి 2800 అధికారులు తెలిపారు.

పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్

కానుకలు అందజేస్తున్న క్రీస్తు కృపా సంఘం అధ్యక్షుడు విక్టర్

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాజవోలు గాస్పెల్ మినిస్ట్రీస్ క్రీస్తు కృపా సంఘం జాతీయ అధ్యక్షుడు టాటా విక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. హాజరైన పాస్టర్ల కుటుంబాలకు కానుకలు అందజేశారు. విశ్వాసులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

జీజీయూలో కెరీర్ అవకాశాలపై సదస్సు

రాజానగరం, న్యూస్‌టుడే: జీజీయూలోని స్కూల్ ఆఫ్ సైన్సెస్‌లో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం, గైట్ ఇంజినీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో 'రియల్‌ఎస్టేట్‌లో కెరీర్ అవకాశాలు' అనే అంశంపై ఒక్కరోజు సదస్సు మంగళవారం నిర్వహించారు. కీరోస్ఫర్నిచర్ అమెరికాలోని వాషింగ్టన్ డీసీ కేంద్రంగా పని చేస్తున్న కార్ల్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ఉపాధ్యక్షులు పద్మ పెనుమత్స హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ రియల్‌ఎస్టేట్‌ను వృద్ధి, వైవిధ్యాలే ముందుకు నడిపిస్తున్నాయన్నారు. దేశంలో ఈ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, ఉన్న అవకాశాలు, గ్లోబలైజేషన్ ప్రభావం తదితర అంశాలపై వివరించారు. డీన్ కె.వల్లీమాధవి, ఎంబీఏ విభాగాధిపతి ఆర్.రాజా పాల్గొన్నారు.

CHANGE OF NAME

I BORA PRASANNA C/o Manikanta, D.No: 1-97, A-Block, Rajamahendravaram Rural Satellite City, E.G.Dt, A.P.-533107. I have changed my Name from BATHULA PRASANNA (Old Name) to BORA PRASANNA (New Name). Henceforth I am being called BORA PRASANNA C/o Manikanta, for all purposes.

CHANGE OF NAME

I BANKA SRINIVASA REDDY S/o Venkata Reddy, D.No: 23-17-33/1, Haripuram, Ramakrishnamatam, Rajahmundry (Urban) E.G.Dt, A.P.-533101. I have changed my Name from BANKA SRINIVASA REDDI (Old Name) to BANKA SRINIVASA REDDY (New Name). Henceforth I am being called BANKA SRINIVASA REDDY S/o Venkata Reddy, for all purposes.

పాస్‌పోర్టు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, రాజవోలు గ్రామం, H.No.103-6-69 పద్మావతి నగర్‌కి చెందిన చంద్రు బ్రహ్మాజీ, S/o సుబ్బారావు అను నా యొక్క N4649409 నెంబరు గల ఒరిజినల్ పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం ఇంటి దగ్గర నుండి బొమ్మూరు సెంటర్‌కి వెళ్ళి వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు.

Cell: 96039 39553

అంగన్‌వాడీ టీచర్లకు చరవాణులు పంపిణీ

శాటిలైట్ సిటీలో టీచర్లకు స్మార్ట్ ఫోన్లు అందిస్తున్న నాయకులు

రంగంపేట: చరవాణులు చూపుతున్న అంగన్‌వాడీలు

మోరంపూడి, రంగంపేట, న్యూస్‌టుడే: శాటిలైట్ సిటీలో అంగన్‌వాడీ టీచర్లకు ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మెస్సార్ శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ ఫోన్లను అందించారు. బైరెత్తి సరోజినీ దేవి, రాంబాబు, గెద్దాడ కృష్ణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ● రంగంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని 50 మంది ఉద్యోగులకు చరవాణులు పంపిణీ చేశారు. జిల్లా తెదేపా ప్రధానకార్యదర్శి గోవిందు, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఎలుబండి సత్తిబాబు, సర్పంచి బదిరెడ్డి లక్ష్మి వీటిని అందించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పీవో కృష్ణవేణి, సూపర్‌వైజరు నందీశ్వరి తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఓఎన్జీసీ ఉద్యోగులకు మంగళవారం సైబర్‌నేరాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలొస్తాయని.. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వివిధ రాయితీలు చూపి మోసాలు చేస్తారని సైబర్ ల్యాబ్ పోలీసులు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచితులతో మాట్లాడొద్దని సూచించారు.

ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

కొంతమూరు భవానీనగర్‌లో విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. స్తంభం చుట్టూ తుప్పలు పెరిగిపోయాయి. తీగలకు పాదులు పాకుతున్నాయి. ఎటువంటి ప్రమాదం వాటిల్లకముందే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, కొంతమూరు**

పందుల స్వైర విహారం

శాటిలైట్ సిటీ సీబ్లాక్‌లో ప్రభుత్వ ప్రాథమిక ఆదర్శ పాఠశాల పక్కన వ్యర్థాలు వేస్తున్నారు. దీంతో పందులు స్వైర విహారం చేస్తూ వ్యర్థాలను రహదారి పైకి లాక్కొస్తున్నాయి. రాకపోకలు సాగించే చిన్నారులపై దాడులకు దిగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, మోరంపూడి**

ఉపాధి హామీ చట్టం పేరు మార్పుపై నిరసన

కొంతమూరులో నిరసన తెలుపుతున్న బీకేఎంయూ నాయకులు

కొంతమూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడాన్ని ఖండిస్తూ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొంతమూరులో మంగళవారం నిరసన చేపట్టారు. ఆ సంఘ ఉపాధ్యక్షుడు తాటిపాక మధు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ పేరు వినడం ఇష్టం లేకే పేరు మార్చారని మండిపడ్డారు. కొత్త బిల్లు ద్వారా ఉపాధి కూలీలు పని దినాలను 125 రోజులకు పెంచినట్లు చెబుతున్నా, సంవత్సరంలో 60 రోజుల పనులపై నిషేధం విధిస్తున్నారని, ఈ పథకానికి అయ్యే ఖర్చు భారాన్ని రాష్ట్రాలపై రుద్దుతున్నారని విమర్శించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

వ్యర్థాలు తొలగించాలి

సమస్య: అనపర్తిలోని వెంకటరత్నాపురంలో రైల్వేఅండర్‌పాస్ వంతెనకు వెళ్లే రహదారిలో వ్యర్థాలు అధికంగా వేస్తున్నారు. అటుగా వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటుంది. **- స్థానికులు**

సమాధానం: సిబ్బందిని పంపి చెత్తను తొలగించే ఏర్పాట్లు చేస్తాం. వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం.

- ఫణికుమార్, పంచాయతీ కార్యదర్శి, అనపర్తి

– న్యూస్‌టుడే, అనపర్తి గ్రామీణం

దోసకాయలపల్లిలో క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

రాజానగరం: వాలీబాల్‌లో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించిన రాజానగరం, తోకాడ క్రీడాకారులు

ప్రతిభను వెలికి తీసేందుకే సంసాద్ ఖేల్ ఉత్సవం

రాజానగరం, కోరుకొండ, సీతానగరం, న్యూస్‌టుడే: భారత మాజీ ప్రధాని భారతరత్న వాజ్‌పేయి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడానైపుణ్యాలను వెలికి తీసేందుకు సంసాద్ ఖేల్ మహోత్సవాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. రాజానగరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మండలస్థాయిలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ పోటీల్లో మండలంలోని 17 పాఠశాలల నుంచి సుమారు 390 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన పోటీల్లో వాలీబాల్ ప్రథమస్థానం జడ్పీహెచ్‌ఎస్ రాజానగరం, ద్వితీయస్థానం జడ్పీహెచ్‌ఎస్ తోకాడ, యోగాలో తోకాడ, దివాన్‌చెరువు జడ్పీహెచ్‌ఎస్‌ల నుంచి ఇద్దరేసి చొప్పున విద్యార్థులు ఎంపికయ్యారు. కబడ్డీలో పాతతుంగపాడు, ఖోఖోలో లాలాచెరువు, షటిల్ బ్యాడ్మింటన్‌లో లాలాచెరువు జడ్పీహెచ్‌ఎస్‌ల విద్యార్థులు విజేతలుగా నిలిచారని ఎంఈవోలు రామన్నదొర, జ్యోతిప్రసాద్ తెలిపారు. ● కోరుకొండ మండలం దోసకాయలపల్లి, సీతానగరం ఉన్నత పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులతో కరచాలనం చేసి అభినందించారు.

టెట్‌కు 1174 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) మంగళవారం జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. రాజమహేంద్రవరంలోని లూథర్‌గిరి ఐయాన్ డిజిటల్ కేంద్రంలో ఉదయం జరిగిన పరీక్షకు 958కు 877, మధ్యాహ్నం 308కు 297 మంది చొప్పున హాజరయ్యారని డీఎస్ఈవో వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌ను వినియోగించుకోవాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజల వద్దకే పోలీసు సేవలందించే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రజలు వినియోగించుకోవాలని ఎస్పీ డి.నరసింహకిషోర్ మంగళవారం ఓ ప్రకటనలో సూచించారు. ప్రజలు తమ మొబైల్‌లో 95523 00009 నంబరు ద్వారా వాట్సాప్‌లో సేవలు పొందవచ్చన్నారు.

పెన్షనర్స్ డే శుభాకాంక్షలు

మా అభిమాన పెన్షన్ ఖాతాదారులందరికీ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు.

చీఫ్ మేనేజర్ & స్టాఫ్
భారతీయ స్టేట్ బ్యాంక్
దివాన్‌చెరువు బ్రాంచి, సెల్: 99489 99043

పీఆర్ ప్రభుత్వ కళాశాల నుంచి తొలి పీహెచ్‌డీ

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పీఆర్ ప్రభుత్వ కళాశాల నుంచి అధ్యాపకుడు తాతపూడి వెంకటేశ్వరరావుకు పీహెచ్‌డీని నన్నయ వీసీ ఎస్.ప్రసన్నశ్రీ మంగళవారం అందజేశారు. వీసీ మాట్లాడుతూ నన్నయకు అనుబంధంగా ఉన్న కళాశాలలకు రీసెర్చ్ సెంటర్లుగా అనుమతిచ్చామన్నారు. అందులో భాగంగా పీఆర్ ప్రభుత్వ కళాశాల నుంచి తొలిగా జువాలజీ విభాగంలో పరిశోధన చేసిన వెంకటేశ్వరరావుకు పీహెచ్‌డీ లభించిందన్నారు.

'సమస్యలు పట్టించుకోవడం లేదు'

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని గాడాల పంచాయతీ అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడం లేదని మాజీ ఉపసర్పంచి శ్యామలరావుతో కలిసి పలువురు అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో 'మన ఊరు- మన ఎమ్మెల్యే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్యామలరావు మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

నాటుసారా విక్రయదారునికి జరిమానా

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం వెంకటాపురానికి చెందిన నిందితుడు వాసంశెట్టి వెంకటరమణకు రూ.50 వేల జరిమానా విధించినట్టు తహసీల్దార్ కె.అనసూయ తెలిపారు. గతంలో నాటుసారా అమ్మకాలు సాగిస్తుండగా బైండోవర్ చేశారు. అయినా తిరిగి అమ్మకాలు కొనసాగిస్తుండడంతో చర్యలు తీసుకున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ సుధ తెలిపారు.

రైల్వే ట్రాక్‌వద్ద గుర్తు తెలియని మృతదేహం

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు-ఇల్లపల్లి రైల్వే లెవిల్ క్రాసింగ్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహాన్ని సోమవారం సాయంత్రం గుర్తించినట్లు సామర్లకోట రైల్వే పోలీసులు మంగళవారం తెలిపారు. మృతదేహం సమీపంలో ద్విచక్రవాహనం లభ్యమయ్యిందన్నారు. అనపర్తి ఏరియా ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని ఉంచారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు.

ఎత్తు పెరగాలి.. బరువు తూగాలి

చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ప్రత్యేక పర్యవేక్షణ

చిన్నారికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

బొమ్మూరు: చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. దీనిలో భాగంగా ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు పెరగడానికి అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టి సారించింది. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రతినెల చిన్నారుల ఎత్తు, బరువు కొలుస్తూ దానికి తగ్గ ఆహారాన్ని అందిస్తున్నారు. సమావేశాలను ఏర్పాటు చేసి లోపం ఉన్న చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. 0-3 ఏళ్ల చిన్నారులకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్నారు.

ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తూ..

0-6 ఆరేళ్లలోపు చిన్నారులకు సెప్టెంబరు నుంచి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఎత్తు, బరువు లేనివారు సరిగా బాలామృతం తీసుకోవడం లేదని గుర్తిస్తున్నారు. వారికి బాలామృతం ఇవ్వడం ద్వారా లోపాలను అధిగమిస్తున్నారు. కేంద్రాల్లో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధతో మునగాకు, కరివేపాకు పొడులు చేసి ఆహారంలో ఇస్తున్నారు. ఇంటింటికి వెళ్లి పిల్లలకు ఇస్తున్న ఆహారంపై ఆరా తీసి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. రాగి జావ, చిక్కీలు, ఆకు కూరలు, పండ్లు అలవాటు చేయాలని సూచిస్తున్నారు.

ప్రాజెక్ట్	చిన్నారులు	ఎత్తులేనివారు	బరువు లేని
రాజానగరం	15,351	178	94
కోరుకొండ	8,720	161	49
రంగంపేట	7,028	108	42

దృష్టి సారిస్తున్నాం..

కేంద్రాల్లో ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలి. సమస్య ఉన్న కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

- సీడీపీవో, గౌరమ్మ, రాజానగరం ప్రాజెక్టు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
వీరభద్రాపురం బ్రాంచి, డోర్ నెం.22-9-12/2, కోరుకొండ రోడ్డు, వీరభద్రాపురం, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా, ఏపి-533105.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(Rule 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరభద్రాపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు):** మెస్సర్స్ వీనస్ విండోస్, **యజమాని: శ్రీమతి కుడిపుడి విజయలక్ష్మి, భర్త:** కుడిపుడి వి.వి. సత్యనారాయణ, చిరునామా: డి.నెం. 103-3-109/1, 3వ బ్లాక్, మెయిన్ రోడ్డు, రాజవోలు, రాజమండ్రి-533125. **సహ-దరఖాస్తుదారు(లు)/ హామీదారు(లు): శ్రీ కుడిపూడి వీర వెంకట సత్యనారాయణ,** తండ్రి: శ్రీ రామకృష్ణ, చిరునామా: డి.నెం. 3-62, కొండగుంటూరు, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి. **తనఖాదారు(లు): శ్రీ కుడిపూడి వీర వెంకట సత్యనారాయణ,** తండ్రి: శ్రీ రామకృష్ణ, చిరునామా: డి.నెం. 3-62, కొండగుంటూరు, రాజానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 16.09.2025 నాటికి రూ. 4,41,346.82/-** (అక్షరాలా నాలుగు లక్షల నలభై ఒక్క వేల మూడు వందల నలభై ఆరు రూపాయిలు మరియు ఎనభై-రెండు పైసలు మాత్రమే) మరియు **టర్మ్ లోన్ మొత్తం రూ. 2,66,277.63** (అక్షరాలా రెండు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయిలు మరియు అరవై మూడు పైసలు మాత్రమే) తరువాత వచ్చే వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ చేసిన వ్యయాలతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 16.09.2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత/సహ-దరఖాస్తుదారు(లు)/తనఖాదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **తేది. 15-12-2025**న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/సహ-దరఖాస్తుదారు(లు)/తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **ది. 16.09.2025 నాటికి రూ. 4,41,346.82/-** (అక్షరాలా నాలుగు లక్షల నలభై ఒక్క వేల మూడు వందల నలభై ఆరు రూపాయిలు మరియు ఎనభై-రెండు పైసలు మాత్రమే) మరియు **టర్మ్ లోన్ మొత్తం రూ. 2,66,277.63** (అక్షరాలా రెండు లక్షల అరవై ఆరు వేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయిలు మరియు అరవై మూడు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురని తెలియజేయుడమైనది.

స్థిరాస్తి వివరములు

రాజమండ్రి, రాజవోలు గ్రామం, రాజవోలు గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 231/4బిలో ఖాళీ స్థలం తో పాటు షెడ్ యొక్క విస్తీర్ణం 141.65 చదరపు గజాలకు హద్దులు: **ఐటమ్ నెం. 1** స్థలం 37.03 చదరపు గజాలు, ప్లాట్ నెం. 19: **తూర్పు:** ఐటమ్ నెం. 2 స్థలం ప్లాట్ నెం. 20 లో - 69 అడుగులు, **దక్షిణం:** 4 అడుగుల 10 అంగుళాల వెడల్పు గల కేశవరం రోడ్డు - 80 అడుగులు, **పడమర:** ఈ ప్లాట్‌లో మిగిలిన స్థలం - 69 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 7 స్థలం - 04 అడుగుల 10 అంగుళాలు. **ఐటెమ్ నెం. 2** స్థలం (104.65 చదరపు గజాలు, ప్లాట్ నెం. 20): **హద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు గల నామవరం రోడ్డు - 73 అడుగుల 02 అంగుళాలు, **దక్షిణం:** 27 అడుగుల 4 అంగుళాల వెడల్పు గల కేశవరం రోడ్డు - 80 అడుగుల 00 అంగుళాలు, **పడమర:** ప్లాట్ నెం. 19 లోని స్థలం - 69 అడుగుల 00 అంగుళాలు, **ఉత్తరం:** త్రిభుజాకారపు అంచు - 0.00 అడుగులు

తేది: 15-12-2025
ప్రదేశము: రాజమండ్రి

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

నేటి నుంచి విశాఖకు ఆర్టీసీ సర్వీసు

నిడదవోలు: వివిధ కారణాల రీత్యా నిడదవోలు ఆర్టీసీ డిపో నుంచి గతంలో రద్దు చేసిన విశాఖపట్నం సర్వీసును ప్రజల కోరిక మేరకు ఈనెల 17 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు డీఎం టి.దయానంద్ మంగళవారం తెలిపారు. నిడదవోలు నుంచి మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరి రాత్రి 9.10 గంటలకు విశాఖ చేరుకుంటుందన్నారు. తిరిగి విశాఖలో ఉదయం 5.45 గంటలకు బయలుదేరి, మధ్యాహ్నం 12 గంటలకు నిడదవోలు చేరుకుంటుందన్నారు. రిజర్వేషన్ చేయించుకునే ప్రయాణికులు విశాఖకు సర్వీస్ నంబరు -4977, నిడదవోలుకు సర్వీస్ నంబరు-4978 ఎంచుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ఘనంగా విజయ్ దివస్

తాళ్లపూడి: విజయ్ దివస్‌ను పురస్కరించుకొని మండలంలోని పైడిమెట్టలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మంగళవారం జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్‌పై భారతదళాలు సాధించిన విజయానికి గుర్తుగా ఈ కార్యక్రమం జరుపుకొంటారని ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు విద్యార్థులకు వివరించారు.

పక్కాగా ఇంటి వివరాలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: స్వమిత్ర సర్వే ద్వారా ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు పక్కాగా ఉంటాయని తహసీల్దార్ పీవీడీ ప్రసాద్ అన్నారు. తాడిపర్రులో ఈ కార్యక్రమానికి సంబంధించి గ్రామసభ మంగళవారం నిర్వహించారు. సర్వే చేసిన గృహాలకు సంబంధించి కొలతల్లో తేడాలుంటే వెంటనే సరి చేసుకోవచ్చన్నారు. దీంతో కొంతమంది లబ్ధిదారులు దరఖాస్తులు అందజేశారు. సర్పంచి కరుటూరి నరేంద్రబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తాళ్లపూడి: 80085 74498
ఉ. 10 - మ. 1 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

స్పందనకు వందనం

పరిసరాలు శుభ్రం..

తాళ్లపూడి: మలకపల్లిలో పల్లపు, రజకుల వీధుల్లో చెత్తచెదారం పేరుకుపోవడంతో రాకపోకల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను సర్పంచి రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కామేశ్వర రావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో చెత్త తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

చెత్త పేరుకుపోయి అవస్థలు..

సమస్య: దేవరపల్లిలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం సమీపంలోని రామాలయం వెనుక చెత్తచెదారం పేరుకుపోవడంతో అవస్థలు పడుతున్నాం. సమీపంలో మురుగు కాలువ ఉండటంతో దుర్వాసన వస్తోంది. – మురళీ, స్థానికుడు

సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. – రవికిషోర్, కార్యదర్శి

– న్యూస్‌టుడే, దేవరపల్లి

సాయంత్రానికి నీరసించిపోతున్నారు..!

అల్పాహారం అందక ప్రత్యేక తరగతుల్లో పది విద్యార్థుల అవస్థలు

న్యూస్‌టుడే, తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం

పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో విద్యాశాఖ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అదనపు తరగతులు నిర్వహిస్తోంది. దీంతో ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకుంటున్న విద్యార్థులు సాయంత్రం 5 గంటల వరకు ఉండాల్సి వస్తోంది. అల్పాహారం లేకపోవడంతో నీరసించిపోతున్నారు.

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలోని 81 పాఠశాలల్లో 4,891 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా వీరికి ఉదయం ప్రత్యేక పునశ్చరణ తరగతులు, సాయంత్రం పాఠ్యాంశ నిపుణులు రూపొందించిన ప్రశ్నపత్రాల నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థుల వర్గీకరణ చేసి ప్రత్యేక శిక్షణకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే వారిలో ఎక్కువ మంది పేద విద్యార్థులు. సుదూరప్రాంతాల నుంచి సైకిళ్లు, ఆటోలు, బస్సులపై వస్తుంటారు. ఉదయం 8 గంటలకే అదనపు తరగతులు ప్రారంభం అవుతుండడంతో కొంతమంది ఇంటి దగ్గర హడావుడిగా అల్పాహారం తీని బయలుదేరుతుంటారు. మరికొంత మంది ఏమీ తినకుండా వస్తుంటారు. మధ్యాహ్న భోజనం పాఠశాలలో అందించినా, సాయంత్రం ప్రత్యేక తరగతుల సమయానికి ఆకలితో నీరసించిపోతున్నారు.

అదనపు తరగతిలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

గతంలో జడ్పీ నుంచి నిధులు..

గత తెదేపా హయాంలో జడ్పీ నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అల్పాహారం అందించేవారు. కొంతమంది దాతలు ముందుకొచ్చి విద్యార్థుల ఆకలి తీర్చేవారు. గత వైకాపా హయాంలో జడ్పీ నిధుల విడుదల నిలిపోయింది. డబ్బులున్న విద్యార్థులు బయట దుకాణాల వద్ద తింటున్నారు. డబ్బులు లేని వారు ఆకలితో సతమతమవుతున్నారు. పబ్లిక్ పరీక్షలకు ఇంకా సుమారు 90 రోజుల సమయం ఉంది. ఆయా మండలాల పరిధిలో ఉన్న దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి విద్యార్థులకు అల్పాహారం అందిస్తే కొంత మేలు జరుగుతుంది. ఆ దిశగా విద్యాశాఖ అధికారులూ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: జీవిత బీమా ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అసోసియేషన్ అధ్యక్షుడు పొట్టూరి నారాయణ కిషోర్ అన్నారు. కొవ్వూరు ఎల్ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏకగ్రీవమైంది. అధ్యక్షుడిగా కిషోర్, కార్యదర్శిగా ఆకాశ శ్రీనివాస్, కోశాధికారిగా పేపకాయల పోసేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియకు డివిజనల్ అసోసియేషన్ పూర్వాధ్యక్షుడు నల్లా బాబూరావు అధ్యక్షత వహించారు.

హెల్పింగ్ హ్యాండ్స్‌కు రూ. లక్ష సాయం

గోపాలపురం, న్యూస్‌టుడే: మండలంలోని దొండపూడి పంచాయతీ పరిధిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సేవలను గుర్తించి గోపాల్ మెడికల్ షాప్ యాజమాని గోపాల్, సూర్య లక్ష్మి దంపతులు రూ. లక్ష ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తంతో అత్యవసర సమయంలో ఉపయోగపడే విధంగా సొసైటీ సభ్యులు ఆక్సిజన్ సరఫరా చేసే పరికరం కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా గోపాల్ దంపతులను ఘనంగా సత్కరించారు.

ట్రోఫీ, జ్ఞాపికలతో జట్టు సభ్యులు

ఉపాధ్యాయ క్రికెట్ టోర్నీ విజేత నల్లజర్ల జట్టు

నల్లజర్ల: కొవ్వూరు డివిజన్ స్థాయిలో మంగళవారం దేవరపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ఫైనల్స్‌లో కొవ్వూరు మండల ఉపాధ్యాయుల జట్టుపై 42 పరుగుల తేడాతో తమ మండల ఉపాధ్యాయుల జట్టు గెలుపొందినట్లు నల్లజర్ల జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు పల్లి అప్పారావు తెలిపారు. మహ్మద్ తోఫిక్ హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర వహించారన్నారు.

నేటి నుంచి ఆటల పోటీలు

దేవరపల్లి, న్యూస్‌టుడే: సంసద్ ఖేల్ మహోత్సవాల్లో భాగంగా దేవరపల్లిలోని అంబటి సత్యనారాయణ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్. నాగార్జునరావు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 15 సంవత్సరాల్లోపు విద్యార్థులకు బుధవారం, గ్రామాల్లోని 15 నుంచి 21 వయస్సుగల బాలబాలికలకు గురువారం ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, యోగా, అథ్లెటిక్స్, బాలురకు 800 మీటర్లు, బాలికలకు 400 మీటర్లు పరుగు పందెం, ఇతర పోటీలు జరుగుతాయన్నారు. పోటీల్లో పాల్గొనేవారు ఆధార్‌కార్డు తీసుకుని పాఠశాల వ్యాయామోపాధ్యాయుడిని సంప్రదించాలన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు 19, 20 తేదీల్లో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

అసలు కంటే కొసరు ఎక్కువ

● పరీక్ష రుసుము పేరిట అదనపు వసూళ్లు

న్యూస్‌టుడే, నిడదవోలు

పదో తరగతి పరీక్ష రుసుము వసూళ్లలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారం విద్యార్థులు రూ. 125 ఫీజు చెల్లించాల్సి ఉండగా నిడదవోలు మండలంలోని పలు పాఠశాలల్లో రూ. 200 నుంచి రూ. 400 వరకు వసూలు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో చాలా మంది పేదలే. వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం పరీక్ష రుసుము నిర్ణయించింది. అయినా అదనంగా వసూలు చేయడంపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిడదవోలు పట్టణం, మండలంలో 13 ఉన్నత పాఠశాలలున్నాయి. వీటిలో 749 మంది పదో తరగతి విద్యార్థులున్నారు. కాటకోటేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 37 మంది విద్యార్థుల నుంచి రూ.400 చొప్పున వసూలు చేసినట్లు తెలిసింది. అంటే అసలు రుసుముకు అదనంగా రూ.275 చొప్పున వసూలు చేశారు. మరికొన్ని పాఠశాలల్లోనూ రూ.200 నుంచి రూ.300 వరకు వసూలు చేసినట్లు సమాచారం. ఇదమని ప్రశ్నిస్తే ఖర్చులు చాలా ఉంటాయని, అందుకే అదనంగా వసూలు చేస్తున్నామని కొంతమంది ఉపాధ్యాయులు బాహాటంగానే చెబుతున్నారని పలువురు అంటున్నారు. ఈ విషయం కాటకోటేశ్వరం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఐ.లలితా రమణి దృష్టికి తీసుకెళ్లగా పరీక్ష రుసుము కింద రూ.125 మాత్రమే కట్టించుకున్నామని, రూ.400 చొప్పున వసూలు చేశామన్నది వాస్తవం కాదన్నారు.

రెవెన్యూ స్టాంపు మూడు రూపాయలా!

అదేంటి రెవెన్యూ స్టాంప్ ధర రూపాయే కదా అంటున్నారా? అసలు ధర అదే. నిడదవోలులో కిరాణా, జిరాక్స్ దుకాణాల్లో మాత్రం మూడు రూపాయలకు అమ్ముతున్నారు. ప్రధానంగా బ్యాంకుల వద్ద ఉండే దుకాణాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. రుణాలు తీసుకునే వారు ఖచ్చితంగా రూపాయి రెవెన్యూ స్టాంపు వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. దీనిని ఆసరాగా చేసుకుని దుకాణదారులు ధర పెంచేశారు. అదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే మా దగ్గర అంతే. ఇష్టం ఉంటే తీసుకెళ్లండంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారని పలువురు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

గోపాలస్వామికి లక్ష తులసి దళార్చన

కొవ్వూరు పట్టణం: మార్గశిర మాసంలో విష్ణు స్వరూపంగా ధనుర్మాస వ్రతానికి విశేష స్థానం ఉంది. మంగళవారం ధనుస్సంక్రమణం రాకతో కొవ్వూరు పట్టణం, గ్రామీణంలో ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. పాత ఊరు వరద గోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకం, హోమం నిర్వహించారు. వేద పండితులు లక్ష తులసీ దళార్చన, వేద పఠనం, భక్తులు విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ చేశారు. పూజల అనంతరం దేవతామూర్తులకు విశేషాలంకరణలు చేయగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అలంకరణలో తాళ్లపూడి వెంకన్న

తాళ్లపూడి: స్థానిక భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి భక్తులు పట్టువస్త్రాలు సమర్పించి, పుష్పాలతో అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని వేలివెన్ను, ఉండ్రాజవరం, వెలగదుర్రు, తాడిపర్రు, పాలంగిలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేష అలంకరణ మంగళవారం నిర్వహించారు. భక్తులు విచ్చేసి స్వామి వార్లను దర్శించుకున్నారు.

హనుమాన్ చాలీసా పఠనం

నల్లజర్ల: మండలంలోని ఘంటావారిగూడెం అభయాంజనేయస్వామి ఆలయంలో సప్తసప్తాహాల్లో భాగంగా హనుమాన్ చాలీసా పఠనం చేస్తున్నారు. స్వామికి పూలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేస్తున్నారు. గత నెల 9న ప్రారంభమైన ఈ హనుమాన్‌చాలీసా పఠనం ఈ నెల 31 ముక్కోటి ఏకాదశితో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటుచేయాలి

పెరవలి, న్యూస్‌టుడే: మండలంలోని ఖండవల్లి శివారు లంకమాలపల్లిని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ కె.నిరంజన్‌కు మంగళవారం వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఖండవల్లి సర్పంచి పులిదిండి నాగరాజు, ఎంపీటీసీ సభ్యుడు బి.వెంకటేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

దేవరపలి, న్యూస్‌టుడ్లే: మండలంలోని గౌరీపట్నం శ్రీమేధా పాఠశాలలో శక్తి బృందం ఆధ్వర్యంలో పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మోసాలపై మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బృందం ఇన్‌ఛార్జి ఏఎస్సై గంగాధర్ శక్తి యాప్ గురించి వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

'పల్స్ పోలియో' విజయవంతం చేయాలి

పెరవలి: మండలంలో ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కె.ఉమారాజ్యలక్ష్మీ పద్మజ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో పెరవలి పీహెచ్‌సీ వైద్యుడు వరప్రసాద్ అధ్యక్షతన మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. తమ పీహెచ్‌సీ పరిధిలో 0-5 సంవత్సరాల వయస్సున్న పిల్లలు 5,320 మంది ఉన్నారన్నారు. వీరికి పోలియో చుక్కలు వేయడానికి 31 బూత్‌లు, ఒక సంచార బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో సీడీపీవో ఎం.ఆశారోహిణి, ఎంఈవో షేక్ సూర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

మార్జిన్‌లో ఇలా.. రాకపోకలు ఎలా

మరమ్మతులతో మూలకు చేరిన ఐస్ విక్రయ వాహనాలను నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా గణపతి కూడలి నుంచి సంతమార్కెట్ వరకు రహదారి పక్కన పెడుతున్నారు. దీనివల్ల అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ ప్రతి శనివారం సంత జరుగుతుంది. ఆ రోజు వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ఆ వాహనాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

తవ్వి.. వదిలేశారు

దేవరపల్లి మండలం దుద్దుకూరులోని చెరుకుమిల్లి వెళ్లే రహదారిలో తాగునీటి పైపులైన్ కోసం వారం రోజుల కిందట గుంత తీసి మట్టి రోడ్డు పక్కన వదిలేయడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రామచంద్రరావును సంప్రదించగా మట్టి తొలగింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

పెరిగిన తుప్పలు.. రోగులకు తిప్పలు

నిడదవోలు సామాజిక ఆరోగ్యం కేంద్రాన్ని ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో తుప్పలు, పిచ్చి మొక్కలు పెరిగాయి. వాటిలో చేరిన విషపురుగులు ఆసుపత్రి ఆవరణలోకి వచ్చేస్తున్నాయని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడప్పుడు పాములు కూడా వస్తున్నాయని అంటున్నారు. పిచ్చి మొక్కలను తొలగించి ఆ స్థలాన్ని ఉద్యానంగా తీర్చిదిద్దితే ఆహ్లాదాన్ని పంచడంతోపాటు రోగులకు విషపురుగుల సమస్య తప్పుతుందని పలువురు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

మూడు నెలలుగా మూలన పెట్టేశారు

నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్‌ఇన్ సొసైటీ) ఆధ్వర్యంలో 'అక్షరం' పేరిట కొవ్వూరు మున్సిపాలిటీకి మూడు నెలల కిందట పంపిన 3,800 పుస్తకాలు మూలన పెట్టి ఉంచారు. వీటిని స్వయం సహాయక సంఘాల సభ్యులతోపాటు చదువుకోని పురుషులకు ఇవ్వాల్సి ఉంది. ఈ విషయం కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పుష్కరాల కార్యాచరణకు నిధులివ్వాలని వినతి

మంత్రి పయ్యావుల కేశవ్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి, నాయకులు

కొవ్వూరు పట్టణం: పుష్కరాల అభివృద్ధి కార్యాచరణలో కొవ్వూరు నియోజకవర్గానికి తగిన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మంత్రులను కోరారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పర్యాటక శాఖామంత్రి దుర్గేష్‌ను నాయకులతో కలసి ఎమ్మెల్యే మంగళవారం కలిశారు. యాత్రికులు, భక్తులకు సౌకర్యాల కల్పన, అభివృద్ధికి సహకరించాలని కోరారు. పర్యాటక శాఖ ద్వారా రూ.34 కోట్లతో ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంపీపీ కె.సత్యనారాయణ, ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, ఎం.సత్యనారాయణ, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త విద్యుత్తు కనెక్షన్ కష్టాలకు చెల్లు

న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

ట్రూఅప్ పేరిట విద్యుత్తు బిల్లుల బాదుడు నుంచి కాస్త ఉపశమనం కల్పించి కొత్త సర్వీసులను సులభ రీతిలో పొందేలా ప్రభుత్వం కార్యాచరణ చేపడుతోంది. విద్యుత్తు లైను నుంచి కొత్త కనెక్షను తీసుకునే ఇంటికి 30 మీటర్ల దూరం దాటితే స్తంభాల ఖర్చు ఇప్పటి వరకు వినియోగదారులే భరించాల్సి వచ్చేది. దరఖాస్తు చేశాక క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అధికారులు రుసుము నిర్ణయించే వారు. వీటికి అదనంగా సర్వీస్ లైను, డెవలప్‌మెంట్ ఛార్జీలు అధికారికంగా వసూలు చేసేవారు. సిబ్బంది అనధికారిక వసూలు అధనం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ

డివిజన్లో విద్యుత్తు కనెక్షన్లు	: 3,22,370
గృహ సర్వీసులు	: 2,52,481
పరిశ్రమలు (కేటగిరి– 3)	: 2191
వ్యాపార సంస్థలు	: 29,714
వ్యవసాయ	: 31,829
ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు	: 6155

సులభ రీతిలో పొందేందుకు కార్యాచరణ

కమిషన్ (ఏపీఈఆర్సీ) కొత్త విద్యుత్తు కనెక్షన్ల జారీలో సంస్కరణలు తీసుకొచ్చింది. కొత్త కనెక్షను అదనపు లోడుకు కేటగిరి ఆధారంగా స్థిర ఛార్జీలు నిర్ణయించింది.

విద్యుత్తు లైను నుంచి కొత్త కనెక్షను ఇచ్చే పనులు

కొత్త ఛార్జీలు ఇలా..

గృహ అవసరాల కనెక్షన్లు (ఎల్‌టీ).. : కిలోవాట్‌కు రూ.1500, 1 నుంచి 20 కిలోవాట్ల వరకు అదనంగా ప్రతి కిలోవాట్‌కు రూ.2 వేలు చొప్పున, 20 నుంచి 150 వరకు కిలోవాట్‌కు రూ.12,600 చొప్పున చెల్లించాలి.

వాణిజ్య కనెక్షన్లు.. : కిలోవాట్‌కు రూ.1800, 20 కిలోవాట్ల వరకు రూ.1800తోపాటు అదనంగా ప్రతి కిలోవాట్‌కు రూ.2 వేలు చొప్పున, 20 నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.12,600 చొప్పున చెల్లించాలి.

హెచ్‌టీ కనెక్షన్లు.. : 75 నుంచి 150 వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4400 చొప్పున చెల్లించాలి. నియంత్రిక వినియోగదారే వీటిని ఏర్పాటు చేసుకోవాలి.

సత్వర సేవలకే సంస్కరణ..

వినియోగదారులకు సత్వర సేవలందించాలన్నదే ప్రభుత్వ సంకల్పం. సేవలను సులభంగా పొందేందుకు శ్రద్ధ చూపుతున్నాం. అదనపు ఛార్జీలు తొలగించి సత్వరం కనెక్షను అందించే వెసులుబాటు వచ్చింది.

– నారాయణ అప్పారావు, ఈఈ, విద్యుత్తుశాఖ

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

కొవ్వూరు పట్టణం, నిడదవోలు : రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తాడేపల్లిగూడెం జీఆర్పీ ఎస్సై పి.అప్పారావు తెలిపారు. పశివేదల - చాగల్లు రైల్వే స్టేషన్ల మధ్య సుమారు 35- 40 ఏళ్లలోపు వయస్సు గల వ్యక్తి మృతదేహం మంగళవారం ఉదయం 7 గంటలకు కనిపించిందన్నారు. నీలం రంగు ఫ్యాంటు, తెలుపు, నీలం రంగు టీషర్టు ధరించి ఉన్నాడని, అతని వద్ద ఏవిధమైన ఆధారాలు దొరకలేదన్నారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఆచూకీ తెలిస్తే 9490617090, 7013360296 నంబర్లలో సంప్రదించాలన్నారు.

ఏళ్లనాటి కల.. నెరవేరిన వేళ

పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మంగళవారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందించారు. ఏళ్లనాటి కల నెరవేడంతో వారంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..

సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశం వచ్చినా..

నా పేరు **ఎం.ఉమేష్ చంద్ర నాయుడు.** మాది కొవ్వూరు. మా నాన్న ఎం.సత్యనారాయణ కొవ్వూరు పట్టణ స్టేషన్లో హెడ్‌కానిస్టేబుల్. అమ్మ గంగాభవాని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయిని. 2022లో బీటెక్ (ఈసీఈ) పూర్తి చేశా. యూనిఫారం వేసుకుని సేవలు చేయాలన్న నా కల. దానిని నెరవేర్చుకునేందుకు సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు వచ్చినా వదులుకుని, పోలీసు కానిస్టేబుల్ పోస్టుకు అర్హత పరీక్ష రాశా. తర్వాత సీఐఎస్ఎఫ్ అర్హత పరీక్షలో ప్రతిభ కనబర్చి తమిళనాడులోని అరక్కోణంలో శిక్షణ పొందా. ఈ ఏడాది ఆగస్టులో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో సీఐఎస్ఎఫ్‌కు రాజీనామా చేశా. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించి పోలీసు శాఖలో అధికారిగా రాణించాలన్నది లక్ష్యం.

కష్టానికి ఫలితం దక్కింది..

నా పేరు **దేవరకొండ దుర్గాప్రసాద్.** మాది కొవ్వూరు. మధ్య తరగతి కుటుంబం. బీటెక్ పూర్తి చేశా. సాఫ్ట్‌వేర్ రంగంలో అవకాశాలు వచ్చినా ఆ దారిలో వెళ్లలేదు. సీఐఎస్ఎఫ్ అర్హత పరీక్షలో ప్రతిభ చూపడంతో 11 నెలల పాటు తమిళనాడులో శిక్షణ పొందా. శిక్షణ మధ్యలో సివిల్ కానిస్టేబుల్ అర్హత పరీక్ష కోసం కష్టపడటంతో ఫలితం దక్కింది. కుటుంబానికి ఆర్థిక ఆసరాగా ఉంటూ నాకు దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటా.

రెండో ప్రయత్నంలో..

నా పేరు **కానుబోయిన రామ్‌ప్రసాద్.** మాది నల్లజర్ల మండలం నభీపేట. నాన్న సూర్యచంద్రరావు, అమ్మ శ్రీలక్ష్మి. డిగ్రీ చదివా. పోలీసు శాఖలో కొలువు సాధించాలని కష్టపడి చదివా. 2018లో తొలి ప్రయత్నం ఫలించలేదు. పట్టుదలతో చదివి రెండో ప్రయత్నంలో సాధించాను.

కష్టపడి చదివా..

నా పేరు **జాజిమొగ్గల రాము.** మాది నల్లజర్ల. నాన్న తమ్మారావు, అమ్మ దుర్గ. డిగ్రీ వరకు చదువుకున్నా. ఖాకీ యూనిఫారంపై చిన్ననాటి నుంచి మక్కువ పెంచుకున్నా. పోలీసు ఉద్యోగం సంపాదించాలనే లక్ష్యంతో కష్టపడ చదివా. మొదటి ప్రయత్నంలోనే ఎంపిక కావడం, నియమకపత్రం అందుకోవడం ఆనందంగా ఉంది.

ప్రజాసేవ చేయాలని..

నాపేరు **కంకిపాటి అభిషిక్త్.** మాది తాళ్లపూడి. నాన్న ముదయ్ తాళ్లపూడి పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్. తల్లి సుగుణ గృహిణి. బీఎస్సీ పూర్తి చేశా. చిన్నతనం నుంచి పోలీసు గొప్పతనాన్ని తెలుసుకుని యూనిఫారంపై ఇష్టం పెంచుకున్నా. ఫిజికల్ పరీక్షకు నాన్న ఇచ్చిన శిక్షణ, ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలకు స్నేహితుల బృంద చర్చలు విజయానికి దోహదపడ్డాయి. ప్రజాసేవ చేసే అదృష్టం రావడం ఎంతో ఆనందంగా ఉంది.

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, నల్లజర్ల, తాళ్లపూడి

రహదారి నిర్మాణానికి సర్వే

గోపాలపురం: జీలుగుమిల్లి నుంచి దొండపూడి, పట్టిసీమ మీదుగా కొవ్వూరు వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ర.భ., రెవన్యూశాఖల అధికారులు దొండపూడి, సాగిపాడులో మంగళవారం సర్వే నిర్వహించారు. ఇప్పటి కొన్ని గ్రామాల్లో సర్వే పనులు పూర్తి కాగా ప్రస్తుతం దొండపూడి పంచాయతీ పరిధిలో కొలతలు వేస్తున్నట్లు మండల సర్వేయర్ తులసి తెలిపారు.

కుటుంబ సమగ్ర వివరాల కోసం..

ఉండ్రాజవరం: కుటుంబాల సమగ్ర సమాచారం కోసం ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో టి.శేషుబాబు తెలిపారు. దీనిపై సచివాలయ ఉద్యోగులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వేకు సంబంధించి ప్రభుత్వం రూపొందించిన యాప్ గురించి వివరించారు.

సచివాలయ సిబ్బందిపై పని భారం తగ్గించాలి

నిడదవోలు: సచివాలయ సిబ్బందిని బూత్‌స్థాయి అధికారుల విధుల నుంచి తప్పించి, వారిపై పని భారం తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జువ్వల రాంబాబు కోరారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ బి.నాగరాజు నాయక్, వివిధ రాజకీయ పక్షాల నాయకులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు కోర్టులో

EP.No. 27/2020 in O.S.No.231/2009

Between :

కఠారి పద్మావతి – D.HR

Vs

ది దాస్ & Partners rep by its ManagingPartner గాదిరాజు సూర్య నారాయణ రాజు & another – JDR's

JDR's తాలుకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై నంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం D.HR వేలం వేయుట కొరకు సదరు ఇ.పి. దాఖలు చేసియున్నారు. పై కోర్టు వారి ఆర్డరు ప్రకారం JDR's తాలూకు ఇ.పి. షెడ్యూలు ఆస్తిని దివి.09-01-2026 తేదీన ఉదయం 10.30 ని॥ల నుండి పైకోర్టు వారి ఎదుట వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

షెడ్యూలు : తూ॥గో॥ జిల్లా ఉండ్రాజవరం మండలం, తణుకు సబ్జాపురం SRO వడ్లూరు గ్రామ పంచాయితీ. డో.నెం. 2-257గల పురాతన పెంకుటిల్లు హద్దులు, తూర్పు: పంచాయితీ రోడ్ పడమర: గాదిరాజు సూరమ్మ గారి ఇల్లు, ఉత్తరం: పంచాయితీ రోడ్, దక్షిణం: పబ్లిక్ లేన్. ఈ హద్దుల మధ్య చ.గ. 400లో ఉన్న పెంకుటిల్లు పూర్తి ఈజ్‌మెంట్ హక్కులతో.

D.HR Value : రూ.4,00,000/-
SRO Value : రూ.13,32,500/-
Amin Value : రూ.35,00,000/-

కర్రి జనార్ధనరెడ్డి
డి.హెచ్.ఆర్.అడ్వకేట్,
సెల్ : 9397112777

తణుకు
ది.15.12.2025

(c) eenadu

ఈనాడు కర్ణాటక
బుధవారం డిసెంబరు 17, 2025

అమ్మ చేజారిన చిన్నారి

ఉడుపి, న్యూస్‌టుడే : ఏడాదిన్నర వయసున్న కీర్తన అనే బాలిక బావిలో పడి మరణించింది. ఆమెను ఎత్తుకుని మరో చేతితో నీటిని తోడేందుకు కీర్తన తల్లి నయన ప్రయత్నించగా, చిన్నారి అదుపు తప్పి బావిలో పడిపోయింది. తాడును నడుముకు కట్టుకుని బావిలోకి దిగి నయన తన కుమార్తెను బయటకు తీసుకువచ్చింది. అప్పటికే ఆమె మరణించిందని గుర్తించారు. ఉడుపిలోని కిన్నిముల్కి ప్రాంతంలో ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఉడుపి నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అలనాటి వీరులకు విజయ తిలకం

పొరుగు దేశం పాక్‌పై 55 సంవత్సరాల కిందట సాధించిన విజయానికి చిహ్నంగా మంగళవారం నిర్వహించిన 'విజయ్ దివస్'కు కన్నడ నాట చక్కని స్పందన లభించింది. బెంగళూరులోని 'వీరశిల' ముంగిట ప్రత్యేక వేదికపై నాటి యుద్ధ త్యాగమూర్తులకు నివాళిగా సైనికాధికారులు, పౌరులు పుష్పార్చన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సైనికాధికారి తేజిందర్‌సింగ్ తదితరులు పాల్గొన్న చిత్రాలు ఇక్కడ చూడొచ్చు.

- న్యూస్‌టుడే, సదాశివనగర

నేనే రాజు.. నాదే రాజ్యం!

- ✦ సభలో ప్రకటించిన సిద్ధరామయ్య
- ✦ రూ.6,279 కోట్ల అనుబంధ బడ్జెట్
- ✦ ఉత్తర కర్ణాటకపై ముగిసిన చర్చ

ఈనాడు, బెళగావి : బెళగావి శీతాకాల సమావేశాల్లో తొలిసారిగా నాయకత్వ మార్పుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ సమావేశాలు మొదలైన నాటి నుంచి విపక్షాలు సీఎం పీఠంపై అధికార పక్షాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేయగా ఎట్టకేలకు మంగళవారం నేరుగా బదులిచ్చారు. ఇక సమావేశాల రెండో రోజు నుంచే ఉత్తర కర్ణాటకపై చర్చలకు అవకాశం ఇవ్వగా మంగళవారం దాదాపు ప్రతి పార్టీ నుంచి సభ్యులంతా మాట్లాడారు. ఒకరిద్దరు మినహా అందరికీ తమ ప్రాంత సమస్యలపై చర్చించే అవకాశం దక్కటం ఇదే తొలిసారి కావటం విశేషం. గత తొమ్మిది నెలలుగా సర్కారు భరించిన ఖర్చులకు సంబంధించి అనుబంధ బడ్జెట్, కీలక బిల్లులకు మంగళవారం సభ ఆమోదం లభించింది. 12రోజుల శీతాకాల సమావేశాల్లో రెండు రోజులు సంతాప తీర్మానాల కోసం కేటాయించిన కారణంగా శనివారం కూడా సమావేశాలు నిర్వహించాలని ఉభయ స్పీకర్లు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ కొనసాగింపుపై అధికారిక ప్రకటన వెలువడాలి.

అంత వరకు ఉంటా..

అధికార కాంగ్రెస్‌లో నివురుగప్పిన నిప్పులా ఉంటున్న కుర్చీలాటపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సభలో గట్టిగా బదులిచ్చారు. కుణిగల్ సభ్యుడు రంగనాథ్ అడిగిన ప్రశ్నకు బదులిచ్చే సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్‌తో పాటు సునీల్‌కుమార్ తదితరులు పరోక్షంగా సీఎం పీఠం గురించిన ప్రస్తావన తెచ్చారు. డీకే మద్దతుదారుడైన రంగనాథ్ ముఖ్యమంత్రికి తీవ్ర స్వరంతో ప్రశ్న వేయటంపై విపక్షాలు ప్రస్తావించగా.. 'మండే నిప్పుల్లో ఉప్పు చల్లొద్దంటూ' ముఖ్యమంత్రి బదులిచ్చారు. అంటే పార్టీలో మంట చెలరేగుతున్నట్లేగా అంటూ ఆర్.అశోక్ ఎద్దేవా చేశారు. నేను పార్టీ గురించి కాకుండా సామెత గురించే చెప్పానంటూ సిద్ధు వివరించారు. 'ప్రస్తుతం నేనే సీఎం. ఐదేళ్ల అధికారంలో ఉండాలని ప్రజలే మమ్మల్ని గెలిపించారు. ఇప్పుడూ నేనే.. 2028 తర్వాత మేమే' అంటూ ముఖ్యమంత్రి గట్టిగా బదులిచ్చారు. అంతలోనే అధిష్ఠానం ఆదేశించేంత వరకు.. అంటూ సర్దిచెప్పారు. మొన్నటి వరకు నేనే అధికారంలో ఉంటానని చెబుతూ ఇప్పుడు మేమే అంటూ బహువచనంలో చెబుతారెందుకని భాజపా సభ్యులు ప్రశ్నించగా.. మళ్లీమళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. మీరు భవిష్యత్తులోనూ సాధికారికంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరన్నారు. గతంలో 'ఆపరేషన్ కమల' ద్వారానే వచ్చారని ముఖ్యమంత్రి విమర్శించారు. ఈ సందర్భంగానే జేడీఎస్‌తో మైత్రిపై ఇరుపక్షాల మధ్య మాటామాటా పెరగగా 2018 ఎన్నికల తర్వాత వారే(జేడీఎస్) మా వద్దకు ప్రస్తావన తేగా భాజపాకు అవకాశం ఇవ్వకూడదనే వారితో మైత్రి చేసుకున్నామని బదులిచ్చారు.



కుర్చీని తాకేదెవరు : సిద్ధు సభాప్రవేశ వేళ డీకే శివకుమార్ హావభావాలు

భళిభళిరా.. : సువర్ణసౌధ ముంగిట యక్షగాన కళాకారుల ప్రదర్శన

ఉత్తర ప్రగతికి కంకణం

ఈనాడు, బెళగావి : సువర్ణసౌధలో ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చలు మంగళవారంతో ముగిసినట్లు స్పీకర్ యు.టి.ఖాదర్ వెల్లడించారు. ఈ అంశాలపై చర్చలకు నోటీసులు ఇచ్చిన వారితో పాటు కొత్తవారు, సీనియర్లకు క్రమశ్రేణి ప్రకారం చర్చించే అవకాశం ఇచ్చారు. ఈ అంశాలపై మాట్లాడేందుకు మంత్రులు ఆసక్తి చూపినా సభా నియమాల ప్రకారం అవకాశం ఇవ్వలేదు. మంగళవారం ముఖ్యమంత్రి ఆర్థిక సలహాదారులు బసవరాజ రాయరెడ్డి సుదీర్ఘంగా ఈ అంశాలపై మాట్లాడారు. ఐఐటీ, కర్ణాటక పబ్లిక్ శాలలతో పాటు వైద్య వ్యవస్థలు ఉత్తర కర్ణాటకకు గణనీయంగా దక్కాయని వివరించారు. రాయచూరులో ఎయిమ్స్ కోసం పలుమార్లు మనవి చేసినా అందుకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని, భాజపా సహకరిస్తే రాష్ట్ర బృందం ప్రధానితో భేటీ అవుదామన్నారు. నీటి పారుదల పథకాలకు కూడా కేంద్రం చూపుతున్న నిర్లక్ష్యంతో ప్రాజెక్టులు పూర్తి కావటం లేదన్నారు. ఇదే అంశంపై గురుమిట్కల్ సభ్యులు శరణగౌడ కందకూరు మాట్లాడుతూ 50ఏళ్లుగా ఉత్తర కర్ణాటక సమస్యలు చర్చలకు తప్ప పరిష్కారానికి నోచుకోలేదని ఆరోపించారు. పాఠశాలలున్నా ఉపాధ్యాయుల కొరత, ఆస్పత్రులున్నా వైద్యుల కొరత ఉందని ఆరోపించారు. లక్ష్మణ సవది ఎప్పటిలాగానే చక్కెర కర్మాగారాల మోసాలపై, కల్యాణ కర్ణాటక ప్రాంత సభ్యులు శ్రీనివాస్, నారా భరత్ రెడ్డి, గణేశ్ తదితరులు తమ జిల్లాల్లో పరిశ్రమలు లేక బెంగళూరుకు వలస వెళ్తున్న యువత గురించి, వైద్య సదుపాయాలు లేక వందల కిలోమీటర్ల దూరం వెళ్తున్న సమస్యల గురించి ప్రస్తావించారు.

స్పీకర్ యూటీ ఖాదర్

నిధుల వరద..: వీరి చర్చల అనంతరం కల్యాణ కర్ణాటక అభివృద్ధి మండలి అధ్యక్షులు అజయ్‌ధరమ్‌సింగ్ వివరణ ఇస్తూ 1999లోనే కాంగ్రెస్ తెచ్చిన 371జే ప్రస్తావనకు అప్పటి భాజపా సర్కారు అనుమతి ఇవ్వలేదన్నారు.

రెవెన్యూ చట్టాలకు సవరణ

ఈనాడు, బెళగావి : బాడుగదారులు, యజమానుల మధ్య వాగ్వాదాలు, అక్రమాల్లో ప్రస్తుతం ఉన్న జైలు శిక్ష నిబంధనను రద్దు చేస్తూ సర్కారు రెవెన్యూ చట్ట సవరణ బిల్లును మంగళవారం ప్రవేశపెట్టింది. యజమాని అనుమతి లేకుండా ఇతరులకు బాడుగ ఇచ్చిన సందర్భాల్లో దోషులకు రూ.5వేల జరిమానాను రూ.50వేల పెంచి జైలు శిక్ష రద్దు, అనధికార బ్రోకర్లకు రూ.25వేల జరిమానా తదితరాలతో సవరణ చేసినట్లు మంత్రి కృష్ణబైరేగౌడ స్పష్టం చేశారు. ఇదే సమయంలో కొడగు జిల్లా భూయాజమాన్య చట్టాల్లో పాతకాలం నాటి పెత్తందారుల కాలాన్ని రద్దు చేస్తూ మరో బిల్లును మంత్రి సభలో ప్రవేశపెట్టారు. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలపై విధించే సెస్ గరిష్ఠ పరిమితిని రద్దు చేసే బిల్లుతో పాటు బెంగళూరు కెంపేగౌడ వారసత్వ ప్రాంతాల అభివృద్ధి ప్రాధికార, రాష్ట్ర రోడ్డు భద్రతా ప్రాధికార, బాంబే ప్రజా సేవా సంస్థ, కిత్తూరు రాణి చెన్నమ్మ విశ్వవిద్యాలయం తదితర 12 బిల్లులను ఆయా మంత్రులు సభలో ప్రవేశపెట్టారు.

● గ్రేటర్ బెంగళూరు ప్రాధికారల్లో కార్పొరేషన్ల పునర్విభజనలో ఆయా ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభ్యులుగా చేర్చుకునేలా జీబీఏ రెండో సవరణ బిల్లును మంత్రి డీకే శివకుమార్ ప్రవేశపెట్టారు. ఇందులో రాజ్యసభ్య సభ్యురాలు సుధామూర్తి, చిక్కబళ్లాపుర ఎంపీ సుధాకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్సీల పేర్లను చేర్చారు. వీరు సభ్యత్వం వద్దనుకుంటే అందుకు కూడా వెసులుబాటు కల్పించేలా సవరణ చేశారు.

ఈ ఏడాది 1,600 పోలీసు ఎస్‌ఐ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు హోంమంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ తెలిపారు. ప్రభుత్వమే చక్కెర కర్మాగారాల్లో తూకం యంత్రాలు ఏర్పాటు చేయటం, అక్రమాలు గుర్తించిన రైతులకు రూ.5లక్షల బహుమతి అందిస్తామని ఆ శాఖ మంత్రి శివానంద పాటిల్ సభలో పలువురి ప్రశ్నలకు బదులిచ్చారు. ఇదే సమయంలో ధర్మస్థల శవాల తవ్వకాలపై ఎస్‌ఐటీ నివేదిక గురించి చర్చకు విపక్షాలు పట్టుబట్టగా, ఓట్ చోరీ వ్యవహారంపై చర్చకు బీఆర్.పాటిల్ నినదించారు.

ఎగువసభలో ప్రసంగిస్తున్న మంత్రి ఎంబీ పాటిల్

● బడ్జెటేతర ఖర్చులో రెండో కంతులో భాగంగా శాసన సభ వ్యవహారాల మంత్రి మంగళవారం రూ.6,279 కోట్ల అనుబంధ బడ్జెట్‌కు ప్రతిపాదన చేశారు. ఇందులో కేంద్రం నుంచి రూ.2,240.32 కోట్లు, మిగిలిన మొత్తం రాష్ట్రం నుంచే సమకూరనుంది. ముఖ్యమంత్రి, గవర్నర్‌ల హెలికాప్టర్ల కొనుగోలుకు రూ.37 కోట్లు, లోకాయుక్త, సీనియర్ అధికారుల వాహనాల కోసం రూ.50 కోట్లు, బెళగావి సమావేశాలకు రూ.14.5 కోట్లు, వరద పరిహారానికి రూ.1,015 కోట్లు తదితరాలను అంచనా వేశారు.

● డీసీసీ బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలు, లబ్ధిదారుల ఎంపిక, నిధుల కేటాయింపుల్లో ప్రాంతాల వారీగా వివక్ష ఉంటోందని కుణిగల్ రంగనాథ్ వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులిస్తూ నాబార్డ్ నుంచి వచ్చే నిధుల ప్రకారం, ఆయా ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల సంఖ్య ఆధారంగా నిధుల కేటాయింపులు, రుణాల మంజూరుల్లో వ్యత్యాసం ఉంటుందన్నారు. తన క్షేత్రం కంటే మధుగిరి (కె.రాజణ్ణ నియోజకవర్గం)కి రూ.వందల కోట్లు ఇవ్వటంపై రంగనాథ్ అభ్యంతరం తేవటంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ ఆక్రోశంగా ప్రశ్నించినా నిబంధనల ప్రకారమే నిధులు అందజేస్తామన్నారు.

ఎగువసభలో మాట్లాడుతున్న మంత్రి ఈశ్వర ఖండ్రే

సూత్తూరు.. సంస్కరణల తేరు!

మండ్య, న్యూస్‌టుడే : కర్ణాటకలోని సుత్తూరు మఠం సామాజిక సంస్కరణలకు మూలస్తంభంగా నిలిచిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. పది శతాబ్దాలుగా అదే పరంపరను కొనసాగించుకుంటూ రావడం అభినందనీయమని కొనియాడారు. మండ్య జిల్లా మళవల్లిలో సుత్తూరు జగద్గురు వీర సింహాసనాన్ని నెలకొల్పిన ఆది జగద్గురు శివరాత్రీశ్వర శివయోగి 1066వ జయంతిని ఆమె జ్యోతి వెలిగించి, ప్రత్యేక స్మరణ సంచికను మంగళవారం ఆవిష్కరించాక మాట్లాడారు. 'ఎల్లరిగూ నమస్కార' (అందరికీ నమస్కారం) అంటూ కన్నడలోనే తన ప్రసంగాన్ని ముర్ము ప్రారంభించారు. వెయ్యేళ్లకు పైగా ఘన చరిత్ర ఉన్న మఠం ఇప్పటికీ ధర్మనిష్ఠ, సానుకూల శక్తికి కేంద్రంగా నిలిచి, దేశంలోని అత్యంత ప్రముఖ మఠాల్లో ఒకటిగా ఉందని గుర్తు చేశారు. సామాజిక సంస్కరణలతో మఠం చుట్టుపక్కల జిల్లాల్లో ఇప్పటి వరకు లక్షలాది మంది విద్యావంతులు అయ్యారని పేర్కొన్నారు. మళవల్లిలో శివయోగి స్వామి జన్మించారని, అందుకే ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని సుత్తూరు మఠాధిపతి శివరాత్రి దేశికేంద్ర స్వామి తెలిపారు. వెయ్యేళ్ల కిందట రెండు రాజవంశాల మధ్య ఉన్న వైషమ్యాలను శివయోగి స్వామి తొలగించారని, స్థానికంగా సామరస్యం, ప్రేమ, స్నేహభావనలు పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారని వివరించారు. ఆయన సూచించిన బాటలోనే తమ మఠం ఇప్పటికే సేవలు అందిస్తూ వస్తోందని వివరించారు. కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్, కేంద్ర మంత్రి కుమారస్వామి, రాష్ట్ర మంత్రి చెలువరాయస్వామి, ఎమ్మెల్యే పీఎం నరేంద్ర స్వామి, కనకపురలోని దేగుల మఠానికి చెందిన డాక్టర్ చెన్నబసవన స్వామి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నెల 22 వరకు ఉత్సవాలు, జాతర కొనసాగనున్నాయి.

వేదికపై స్మరణ సంచికను విడుదల చేసి ప్రదర్శిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, దేశికేంద్ర స్వామి, కుమారస్వామి, థావర్‌చంద్ గహ్లోత్, చెలువరాయస్వామి

రాచనగరిలో ఘనస్వాగతం

మైసూరు, న్యూస్‌టుడే : మండ్య జిల్లా మళవల్లి సుత్తూరు మఠంలో శివరాత్రి శివరాత్రీశ్వర స్వామి 1066 జయంతిలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ గహ్లోత్, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మంత్రి కె.వెంకటేశ్, జిల్లాధికారి లక్ష్మీకాంతరెడ్డి, నగర పోలీసు కమిషనర్ సమాలాట్కర్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మళవల్లికి వెళ్లారు. గహ్లోత్, కుమారస్వామి, మంత్రి చెలువరాయ స్వామి, జిల్లాధికారి డాక్టర్ కుమార్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హెలికాప్టర్‌లో మైసూరుకు చేరుకున్నారు. మైసూరు ఎంజీ రోడ్డులోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో రాష్ట్రపతికి బస ఏర్పాటు చేశారు. నేటి ఉదయం 9.30కు వాయుసేనకు చెందిన విమానంలో తిరుపతికి వెళతారని అధికారులు తెలిపారు. రాష్ట్రపతి బసను దృష్టిలో ఉంచుకుని హోటల్, చుట్టుపక్కల ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు. మండకళ్లి విమానాశ్రయం నుంచి నంజనగూడు రహదారి మార్గంలో ఆమె హోటల్‌కు వస్తున్న సమయంలో వాహన సంచారాన్ని పూర్తిగా మళ్లించారు.

ముర్ముకు స్వాగతం పలికేందుకు వరుసలో నిలబడిన గహ్లోత్, కుమారస్వామి, చెలువరాయస్వామి, డాక్టర్ కుమార్

నా పూర్వజన్మ సుకృతం..

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన కార్యాలయానికి వచ్చిన కుమారకు పూలబొకే ఇచ్చారు. వివిధ అంశాలతో పాటు తన ఆరోగ్యం గురించి ప్రధాని వాకబు చేశారని ఆయన పేర్కొన్నారు. విదేశీ పర్యటనకు వెళ్లే ముందు తనను గుర్తుంచుకుని, పిలిపించుకుని మాట్లాడడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన మంగళవారం ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.



పుట్టినరోజున.. ప్రధానమంత్రితో చర్చిస్తున్న కుమారస్వామి

తుంగభద్రకు కొత్త గేట్ల భాగ్యం

హొసపేటె, న్యూస్‌టుడే : ఈ నెల 24 నుంచి తుంగభద్రకు కొత్త గేట్ల బిగింపు పనులు ప్రారంభమవుతాయని తుంగభద్ర మండలి కార్యనిర్వాహక ఇంజినీరు ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నిపుణుల బృందంతో కలిసి ఎడమ కాలువ పరిశీలన తరువాత మాధ్యమాలతో మాట్లాడారు. ఇప్పటికే నాలుగు పాత గేట్లను సగానికి కోసి తొలగించాం. మిగిలిన గేట్ల తొలగింపు పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలుత 18వ గేటు బిగింపు పనులు చేపడతామని తెలిపారు.

సుమారు 40 టన్నులున్న ఓ గేటును 12 విడి భాగాలుగా తీసుకొచ్చి బిగిస్తామన్నారు. మే నెల చివరిలోగా గేట్ల బిగింపు పనులు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

యువతా.. ఎందుకీ తెగింపు?

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ఆమె చక్కగా పెళ్లి చేసుకుని అత్తారింటికి వెళ్లాల్సిన వయస్సు. మిత్రుల సూచనతో అర్ధరాత్రి పార్టీలో మమేకమై.. చివరికి ప్రమాదకర ఉచ్చులో చిక్కింది. వైట్‌ఫీల్డ్ ఏఈసీఎస్ లేఔట్‌లోని ఓ లాడ్జిలో నలుగురు యువకులు- అంతే సంఖ్యలో యువతులు ఆదివారం రాత్రి పార్టీ చేసుకునే వేళ.. ఒక్కసారిగా పోలీసులు రంగప్రవేశం చేశారు. విపరీతమైన శబ్దాలతో వారి దూకుడును అడ్డుకోవడానికి అన్నట్లు వారు రావడంతో యువతలో వణుకు మొదలైంది. ఠాణాకు తరలిస్తారనే భయంతో ఎవరికివారు తలోదిక్కు పారిపోయే క్రమంలో ఓ యువతి అక్కడి నాలుగో అంతస్తు బాల్కనీ నుంచి కిందపడి చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఆమె అలా ప్రమాదంలో చిక్కడానికి పోలీసుల వైపు నుంచి తప్పు జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామని వైట్‌ఫీల్డ్ విభాగం డీసీపీ పరశురామ్ మంగళవారం ఇక్కడ వెల్లడించారు. యువతి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె తప్పించుకునేందుకే అలా దూకేసిందని పోలీసుల కథనం. పోలీసుల తీరుతోనే దూకేసిందని ఆమె తండ్రి ఆరోపించారు.

ధర్నాకు దిగిన ట్యాక్సీ వాలాలు

బెంగళూరు (గ్రామీణం), యశ్వంతపుర, న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ట్యాక్సీ డ్రైవర్లు, కన్నడ సంఘాల కార్యకర్తలు మంగళవారం ధర్నాకు దిగారు. పార్కింగ్ ఛార్జీలు, జరిమానాలను పెంచడాన్ని ఖండిస్తూ నిరసనకు దిగిన వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సాదహళ్లి టోల్‌గేటు వద్దకు వచ్చిన ఆందోళనకారులు రోడ్డురోకోకు దిగారు. పోలీసులు లాఠీఛార్జీ చేసి ఆందోళనకారులను అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. లాఠీ దెబ్బలు తగిలిన కొందరు డ్రైవర్లు, కార్యకర్తలు గాయపడ్డారు. ధర్నా, ఆందోళనలతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ట్యాక్సీ సేవలు మధ్యాహ్నం వరకు లేకపోవడంతో ఎక్కువ మంది బస్సులు, సొంత వాహనాలపై ఆధారపడ్డారు.

అక్రమార్కుల గుండెల్లో దడ

✦ లోకాయుక్త విస్తృత దాడులు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఆదాయంతో పొంతన లేని ఆస్తులు సొంతం చేసుకోవడం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ప్రభుత్వ అధికారుల కార్యాలయాలు, నివాసాలపై లోకాయుక్త అధికారులు మంగళవారం ఉదయం ఏకకాలంలో దాడి చేశారు. రాత్రి పొద్దుపోయేంత వరకు కొన్ని చోట్ల సోదాలు కొనసాగాయి. బెళగావి, హావేరి, చిత్రదుర్గ, ధార్వాడ, శివమొగ్గ, విజయనగర, బెంగళూరు నగర జిల్లాల్లో దాడులు జరిగాయి. రాజశేఖర (బెళగావి వ్యవసాయ విజిలెన్స్ డిప్యూటీ డైరెక్టర్), రూప్లా నాయక్ (శివమొగ్గ తాగునీటి సరఫరా శాఖ ఈఈ), డాక్టర్ శంకర్ నాయక్ (విజయనగర జిల్లా ఆరోగ్యాధికారి) నివాసాలు, కార్యాలయాలపై దాడులు జరిగాయి. లోకాయుక్త అధికారులను చూసిన వెంటనే రాజశేఖర ఇంట్లోకి పరుగున వెళ్లి రూ.50 వేల నగదును మరుగుదొడ్డిలో వేసి నీటిని ఫ్లష్ చేశాడు. తలుపులు తెరవకుండా అరగంటకు పైగా లోకాయుక్త సిబ్బందిని వేచి ఉండేలా చేశాడు. ప్రాథమిక సోదాల్లో వీరు ముగ్గురూ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని గుర్తించారు. బ్యాంకు లాకర్లు, ఖాతాలను పరిశీలించవలసి ఉందని లోకాయుక్త అధికారులు తెలిపారు.

ధార్వాడలో లోకాయుక్త దాడుల వేళ.. ఓ ఇంటి వద్ద వారి వాహనాలు

ప్రేయసి భర్తకు సెగ

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : తనను ప్రేమించిన యువతి మరో యువకుడ్ని వివాహం చేసుకుందని అంబరీశ్ అనే యువకుడు రగిలిపోయాడు. ఆమె భర్తకు కొన్ని వీడియోలు పంపించాడు. వివాహమైన 20 రోజులకే తన భార్య, మరో యువకునితో సన్నిహితంగా ఉన్న వీడియోలను చూసి ఆమె భర్త కంగుతిన్నాడు. భార్యను ఇంటి నుంచి బయటకు పంపించిన ఘటన శిడ్లఘట్ట తాలూకా పలిచెర్లు గ్రామంలో కలకలం రేపింది. దీనంతటికీ తన ప్రియుడు అంబరీశ్ కారణమని ఆరోపిస్తూ ఆ నవ వధువు అంబరీశ్ ఇంటి ముందు ధర్నాకు దిగింది. ధర్నాతో భయపడిన నిందితుడు ఇంటి నుంచి మంగళవారం పరారయ్యాడు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో శిడ్లఘట్ట గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న సిద్ధరామయ్య

బెళగావి చర్చిలో సిద్ధు సందడి

బెళగావి, న్యూస్‌టుడే : ముందస్తు క్రిస్మస్ నేపథ్యంలో బెళగావి ప్రాంత ఆర్చ్ బిషప్‌తో కలిసి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం స్థానిక ప్రార్థనాలయంలో కేకు కోశారు. క్రైస్తవులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రికి ఆర్చ్ బిషప్ డెరెక్ ఫెర్నాండెజ్ కేకు ముక్కను తినిపించగా, సిద్ధరామయ్య మంత్రి జార్జ్‌కు మరో ముక్క అందించారు. క్రీస్తు జననాన్ని వేడుకగా చేసుకునే భక్తులు శాంతి సందేశానికి ప్రతినిధులని సిద్ధరామయ్య పేర్కొన్నారు. మంత్రి భైరతి సురేశ్, విధానసభలో చీఫ్ విప్ అశోక్ పట్టణ్, ఎమ్మెల్సీ ఐవాన్ డిసౌజా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నమ్మకానికే ప్రతినిధి

వీధి శునకాలను కట్టడి చేయాలనే పాలకుల తీరు సరికాదంటూ పెంపుడు జంతువుల ప్రేమికులు మంగళవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నాకు దిగారు. వాటిని చక్కగా పోషిస్తే రక్షణ దుర్గాలుగా సేవలందిస్తాయంటూ ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

- న్యూస్‌టుడే, బెంగళూరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

సండూరులో నైపుణ్య విశ్వవిద్యాలయం

ఉత్తర కర్ణాటక అభివృద్ధికి అగ్రాసనం

సండూరు(బళ్లారి), న్యూస్‌టుడే: జిల్లాలోని సండూరులో నైపుణ్యాభివృద్ధి విశ్వవిద్యాలయం ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. వచ్చే బడ్జెట్ సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఆర్థిక సలహాదారు, యలబుర్గి ఎమ్మెల్యే బసవ రాజ రాయరెడ్డి తెలిపారు. బెళగావి సువర్ణ విధానసభలో మంగళవారం జరిగిన సమావేశంలో ఉత్తర కర్ణాటక ప్రాంత అభివృద్ధిపై చర్చ జరిగింది. సమావేశంలో ఉత్తర కర్ణాటకలో ఉన్నత శిక్షణకు, పరిశ్రమల స్థాపనకు అనుకూల పరిస్థితి ఉంది. ఉత్తమ నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి సండూరులో విశ్వవిద్యా లయం స్థాపించడానికి ముందుకు వచ్చినట్లు వివరించారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో దీనిపై ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలిపారు. ఉత్తర కర్ణాటకలోని 14 జిల్లాలకు గాను 7 జిల్లాల్లో కల్యాణ కర్ణాటక వ్యాప్తిలోని, కిత్తూరు కర్ణాటక వ్యాప్తిలోని దావణ

ఉత్తరకర్ణాటక సమస్యలపై సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

గెరె, చామరాజనగర, మైసూరులో మహారాజు పరిపాలనలో శిక్షణ, ఆరోగ్యం, నీటిపారుదలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఈ ప్రాంతంలో విద్య, ఆరోగ్య రంగంలో ముందు ఉన్నారు. కల్యాణ కర్ణాటక, కిత్తూరు కర్ణాటకలో విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు బస వరాజ రాయరెడ్డి తెలిపారు. హైదరాబాద్- కర్ణాటక ప్రదేశాన్ని నైజాంలు 250 ఏళ్లపాటు పాలించారు. ఈ ప్రాంతంలో విద్య, నీటి పారుదలశాఖకు ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. విద్యా విభాగంలో పాఠశాల, కళాశాలలు స్థాపించకపోవడంతో ఆ రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కల్యాణ కర్ణాటక వ్యాప్తిలోకి వచ్చే జిల్లాల్లోనే సుమారు 400 కేపీఎస్ పాఠశాలలు ప్రారంభించడానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఆంగ్లంలోనూ వెనుకబడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచు కుని ప్రతి విధానసభ క్షేత్రంలో 35 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎల్ కేజీ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. ఉత్తర కర్ణాటకలో విద్యకు అగ్రాసనం వేసి అక్షరాస్యతను పెంచుతున్నట్లు బసవరాజ రాయరెడ్డి వివరించారు. ధార్వాడలో ఐ.ఐ.టి ప్రారం భించడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2వేల కోట్ల విలువైన భూమిని కేటాయించినట్లు తెలిపారు.

వైద్యశాఖ అధికారికి లోకాయుక్త షాక్

నివాసం, ఆసుపత్రి, కార్యాలయంపై దాడులు

డాక్టర్ శంకర్‌నాయక్

హొసపేటె: లోకాయుక్త అధికారులు దాడులు చేసిన పట్టణ పరిధి బళ్లారి మార్గంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రి

హొసపేటె, న్యూస్‌టుడే: విజయనగర జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శంకర్ నాయక్‌కు లోకా యుక్త పోలీసులు షాక్ ఇచ్చారు. మంగళవారం తెలవారుతుండగానే మూడు బృందాలుగా వచ్చిన అధి కారులు ఆయన నివాసం, ప్రైవేటు ఆసుపత్రి, కార్యాలయంపై దాడులు నిర్వహిం చారు. విజయనగర లోకాయుక్త డీఎస్పీ సచిన్ నేతృత్వంలో బళ్లారి, కొప్పళ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. పట్టణ పరిధి బళ్లారి మార్గంలో ఆయన నడుపుతున్న ప్రైవేటు ఆసు పత్రి, నివాసంలో క్షుణ్ణంగా సోదాలు చేశారు. కార్యాలయంలో కూడా పరిశీలన చేశారు. మూడేళ్ల నుంచి ఆయన ఇక్కడ జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. అక్రమంగా ఆస్తులు కూడగట్టుకున్నారనే ఫిర్యాదులు అందడంతో ఈ దాడులు జరిగాయి. స్వాధీనం చేసుకున్న డబ్బు, బంగారు నగలు ఇతర వివరాలను వెల్లడించే దుకు అధికారులు నిరాకరించారు. మధ్యాహ్నం వరకూ సోదాలు కొనసాగాయి.

ఆరు నెలల్లో ఎడమకాలువ ఆధునికీకరణ

తుంగభద్ర ఎడమకాలువ వద్ద ఇంజినీర్లతో సింధనూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ

హొసపేటె, న్యూస్‌టుడే: రాయచూరు, కొప్పళ జిల్లాలకు సాగు, తాగునీరందించే తుంగభద్ర ఎడమ కాలువ ఆధునికీకరణ ఆరు నెలల్లో చర్యలు తీసుకుంటామని సింధ నూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ హామీ ఇచ్చారు. ప్రభుత్వ జలవనరుల శాఖ విశ్రాంత కార్యదర్శి జి.టి.చంద్రశేఖరప్పతో కూడిన నిపుణ ఇంజినీర్ల బాదర్లి నేతృత్వంలో మంగ ళవారం ఎడమ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయ చూరు, కొప్పళ జిల్లాలను కలుపుకొని సుమారు 261 కిలోమీటర్లు పారే ఎడమకా లువ పరిధిలో 6.3 లక్షల ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. కాలువ నీరు సునాయాసంగా పారా లంటే పలు ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన అవ సరం చాలా ఉందన్నారు. దీనికోసం రూ.490 కోట్లతో డీపీఆర్ సిద్ధ మైంది. ప్రస్తుతం పరిశీల నకు వచ్చిన నిపుణ ఇంజి నీర్లు నివేదిక ఇచ్చిన వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులు ప్రారంభిస్తామన్నారు. ఆధునికీకరణకు రూ. వెయ్యికోట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. పాపయ్య సొరంగం మార్గం వద్ద జలాలు వృథాగా పోతున్నాయి. సొరంగ మార్గాన్ని విస్తరించే పనులు కూడా చేపడతామని తెలిపారు. 1983లో రూ.1600 కోట్లతో ఈ కాలువ ఆధునికీకరణ పనులు జరి గాయి, ప్రస్తుతం కాలువగట్లు బలహీనపడ్డా యని విచారం వ్యక్తం చేశారు. నిపుణుల బృందంలో విశ్రాంత ముఖ్య ఇంజినీర్లు మాధవ, కె.మోహన్, ఎస్.హెచ్.మంజప్ప, కె. కె.హావర్గి, సొరంగ నిర్మాణ నిపుణుడు ఉమేశ్ హెగడె, తదితరులు ఉన్నారు.

ఈఎస్ఐలో పేర్ల నమోదు తప్పనిసరి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బీడీసీసీఐ అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: ఉద్యోగులు, కార్మికులు ఈఎస్ ఐలో తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. ఆరోగ్య భద్రతతో పాటు వారి పిల్లలకు వైద్య విద్య సీట్లు పొందడానికి సాయం చేయాలని బళ్లారి జిల్లా వాణిజ్య, పరిశ్రమల మండలి (బి.డి.సి.సి.ఐ) అధ్యక్షుడు అవ్వారు మంజునాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండలి సభాభవనంలో కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ-2025లో ప్రత్యేక పేర్ల నమోదు పథకాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈఎస్ఐలో పేరు నమోదు పథకం ఉద్యోగులు, కార్మికులకు అనుకూలంగా ఉంటుంద న్నారు. పరిశ్రమల్లో పని చేస్తున్న ప్రతి కార్మికుడు ఈఎస్ఐలో నమోదు చేసుకోవాలన్నారు. కొన్ని నియ మాలు, షరతులకు లోబడి వైద్య, దంత, పారామెడికల్ సీట్లను పొందే అవకాశం ఉందన్నారు. ఈ సౌకర్యాలు సాధారణ సౌకర్యాల కంటే ప్రత్యేకమైనవిగా పరిగణిస్తారన్నారు. ఈఎస్ఐ కలబురగి విభాగం అధికారి హనీఫ్ కె.షేక్ పాల్గొని మాట్లాడారు. ఈఎస్ఐలో ఎలా నమోదు చేసుకోవాలి. దాని వల్ల పొందే సౌకర్యాలను వివరిం చారు. మండలి గౌరవ కార్యదర్శి కె.సి.సురే ష్‌బాబు మాట్లాడారు. ఈఎస్ఐ బళ్లారి శాఖ కార్యాలయ అధికారి అనూరాధ, మండలి ఉపాధ్యక్షుడు దొడ్డనగౌడ, సొంత గిరిధర్, మల్లికార్జున గౌడ, నాగిరెడ్డి రమేష్, బళ్లారి జిల్లా ప్రైవేట్ పాఠశాల యజ మానుల సంఘం అధ్యక్షుడు మరిస్వామిరెడ్డి, సభ్యులు మస్కి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన సభ్యులు, ఉద్యోగులు, కార్మికులు

వచ్చే ఏడాది హంపీ ఉత్సవాలు

జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

హొసపేటె: వచ్చే ఏడాది హంపీ ఉత్సవాల ఆచరణకు ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ సూచనలు ఇచ్చారని జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై మంగళవారం ఆమె జిల్లాస్థాయి అధికారులతో సమావేశమై మాట్లాడారు. త్వరలో తేదీ ఖరారు చేస్తారన్నారు. జిల్లాస్థాయి అధికారులు అన్నివేళల్లో అందుబాటులో ఉండాలి, మీకు అప్పగించిన బాధ్యతలను పూర్తిచేయాలని సూచించారు. ఉత్సవాలను ఘనంగా ఆచరించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఆ దిశలో అధికారులు కార్యోన్ముఖులు కావాలని స్పష్టంచేశారు. త్వరలో ఉత్సవాలకు సంబంధించి జిల్లా బాధ్యమంత్రి అధ్యక్షతన సన్నాహక సమావేశం జరుగుతుందన్నారు. ఎస్పీ జాహ్నవి, అటవీశాఖ ఉపసంరక్షణాధికారి అనుపమా, అదనపు డీసీ బాలకృష్ణప్ప, అదనపు ఎస్పీ మంజునాథ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థ అక్షితలు

ఉడుపి: బెంగళూరు దక్షిణ జిల్లా, మాగడి తాలూకా చక్రబావి గ్రామానికి చెందిన ఎస్.సుహాస్‌కు, ఉడుపి నివాసి కాత్యాయినికి మంగళవారం ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థం జరిగింది. సుహాస్ ప్రస్తుతం కెనడాలో ఉద్యోగి. సెలవు మంజూరు కాకపోవడంతో ఉడుపికి రాలేక పోయాడు. ఉడుపిలోని సరస్వతి సభాభవనలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కెనడాలో సోమవారం మధ్యరాత్రి అయినప్పుడు ఇక్కడ మిట్టమ ధ్యాహ్నం. కెమెరాకు ఉంగరాన్ని చూపించి తానే వేలికి ధరించగా, కాత్యాయిని కూడా కెమెరాకు ఉంగరాన్ని చూపించి, తన వేలికి పెట్టుకుంది.

సభ నిండుగా.. చర్చలు వేడిగా!

ఓ ప్రశ్నకు బదులిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

ప్రశ్నలు సంధిస్తున్న ఎమ్మెల్యే మునిరత్న

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న మంత్రి బైరతి సురేశ్

బెళగావి, న్యూస్‌టుడే : ఇటు విధానసభ.. అటు విధానపరిషత్ చర్చల వేడితో ఉడికిపో యాయి. సభాపర్వం ఏడో రోజుకు చేరుకున్న నేపథ్యంలో విపక్షం వాడిగా ప్రశ్నలు సంధించ డంతో అధికార పక్షంలో కదలిక జోరందు కుంది. ప్రశ్నలు దూసుకొస్తుంటే.. ఎదుర్కో వడం అధికార పక్షానికి సవాల్‌గా మారింది. 'ముఖ్యమంత్రి' కుర్చీ అంశం చర్చకు వచ్చిన నేప థ్యంలో దిగువసభలో ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య హావభావాలు 'సీరియస్' రాజకీయాలకు దర్పణం పట్టాయి. విపక్ష నేత అశోక్, భాజపా సభ్యులు సురేశ్ కుమార్, మునిరాజు, బసన గౌడ పాటిల్ యత్నాళ్, మునిరత్న తదిత రులు ఎక్కుపెట్టిన వాగ్బాణాలు మంత్రివ ర్గాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. చిక్కబళ్లా పుర ఎంపీ సుధాకర్ నియోజకవర్గాల పరిధిలోని కొన్ని ప్రాంతాలు జీబీఏ లోకి వస్తాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించడం ప్రస్తావ నార్హం. స్థానిక సంస్థల ప్రతినిధులు, పరి షత్తు సభ్యులను జీబీఏ సభ్యులుగా చేర్చేందుకు ఈ సవరణ తీసుకువచ్చామని ఆయన వివరించారు. డీకే మాట్లాడుతున్న సమయంలో జాల హళ్లి అండర్‌పాస్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు ప్రస్తావించారు. ఇదే అంశానికి సంబం ధించి రాజరాజేశ్వరినగర ఎమ్మెల్యే మునిరత్న లేచి నిలబడగా, 'వాట్ మిస్టర్ ముని' అని శివకు మార్ ప్రశ్నించారు. 'చెప్పండి సార్..' అని కోరుతూ 'పనులకు సంబంధించి టెండర్లను బొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు ప్రారంభించార'ని గుర్తు చేశారు.

విధానసభలో మాట్లాడుతున్న హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్

సభాపర్వ వీక్షణకు కదలివచ్చిన విద్యార్థులతో గ్యాలరీ కిటకిట

సర్కారును నిలదీస్తున్న విపక్ష నేత అశోక్

ఎగువసభలో మంత్రి దినేశ్ గుండూరావు వివరణ

ఎగువసభలోనూ...

మసీదుల్లో ఆజాన్ సమయంలో లౌడ్ స్పీకర్లను ఇప్పటికీ వినియో గిస్తున్నారని భాజపా సభ్యుడు డీఎస్ అరుణ్ అభ్యంతరం తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా నిబం ధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసు కుంటున్నామని పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే స్పష్టం చేశారు. దీనిపై నిఘా ఉంచాలని అన్ని పోలీసు ఠాణాలకు లేఖలు రాస్తామని ప్రకటించారు. పుట్టబో యేది ఆడబిడ్డ అని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడేవారిని అడ్డు కునేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమిస్తు న్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. అన్ని జిల్లాసు పత్రుల్లో డే కేర్ కీమో థెరపీ కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుం టామని వైద్య విద్య, కౌశల్యాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ ప్రకటిం చారు.

మోసగాళ్లపై కఠినచర్యలు..

దినపత్రిక చూపించి ఓ ప్రశ్న అడుగుతున్న శరవణ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు నగర పరిధిలో గృహ విని యోగ వస్తువుల వ్యాపా రులు ప్రజలను మోసగిస్తే కఠినచర్యలు తప్పవని ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కె. హెచ్.మునియప్ప హెచ్చరిం చారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు రమేష్ బాబు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. కొందరు వ్యాపారులు ఇళ్ల స్థలాలు, గృహాలు, ఫ్లాట్స్ తదితర వాటి ప్రక టనలతో ప్రజలను మోసగిస్తు న్నట్లు గుర్తించామన్నారు. నిర్ణయించిన ధరల ప్రకారం వస్తువులను విక్రయించా లని, ఎక్కువ సొమ్ము గుంజితే కఠిన చర్యలు తప్పవ న్నారు. ధరలు పెంచి విక్రయిస్తున్న వారిపై ఇప్పటి వరకు 2,334 కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు.

ప్రశ్నలు సంధిస్తున్న ప్రతాప నాయక

మాట్లాడుతున్న మంత్రి మధు బంగారప్ప

పెద్దలసభలో ఉమాశ్రీతో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

త్వరలో స్థానిక ఎన్నికలు..

● నగర, పురసభలు, పట్టణ పంచా యతీలకు సంబంధించి 187 సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి రహీంఖాన్ తెలిపారు. భాజపా సభ్యుడు ప్రతాప్ సింహనాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వార్డుల రిజ ర్వేషన్ల కేటాయింపులో జాప్యం జరగడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు గుర్తు చేశారు. రిజ ర్వేషన్ల కేటాయింపు, వార్డుల పునర్విభజన తదితర ప్రక్రియ లను త్వరగా పూర్తి చేస్తామ న్నారు.

● నగర, స్థానిక సంస్థల్లో పని చేసే వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని మంత్రి రహీంఖాన్ తెలిపారు. సభ్యురాలు హేమంత్‌నాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ ప్రక్రియ పూర్తికి ఆర్థిక శాఖ అనుమతులు కోరినట్లు వివరించారు. పౌర సంస్థల ఉద్యోగులు తమను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఆందోళనలు చేశారని తెలిపారు. ఆ ప్రతిపాదన లను ఆర్థిక శాఖ ముందు ఉంచామన్నారు.

కన్నడ బోధన..

సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ తదితర పాఠ్యాంశాలను బోధించే పాఠశాలల్లో తప్పనిసరిగా కన్నడభాష నేర్పించాలని ఆదేశించినట్లు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. భాజపా సభ్యుడు రవికుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ కన్నడ భాష అమలుపై ఆ పాఠ శాలలపై నిఘా పెట్టామని, అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆనేకల్ తాలూకా దొమ్మసంద్రలో ఓ పాఠశా లలో కన్నడ భాషను నిర్లక్ష్యం చేయ డంతో చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు.

EENADU eClassifieds

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రూ.46.50 కోట్లతో నూతన వంతెనల నిర్మాణం

రఘుమూర్తి

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర తాలూకాలో శిథిలమైన వంతెనల నిర్మాణానికి రానున్న బడ్జెట్లో రూ.46.50 కోట్లు కేటాయించడా నికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహొళి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే టి.రఘుమూర్తి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే సువర్ణ సౌధలో జరిగిన విధాన సభ సమావేశాల్లో మాట్లాడుతూ చెళ్లకెర తాలూకాలో శిథిలమైన వంతెనల స్థానంలో కొత్తవి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి సతీశ్ జార్కిహొళి సభలో మాట్లాడుతూ వేదావతి నదికి అడ్డంగా దొడ్డచెళ్లూరు వద్ద కొత్త వంతెన నిర్మాణానికి రూ.40 కోట్లు, విశ్వనాథపురం వద్ద రూ.6.50 కోట్లతో నూతన వంతెనకు ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. 2026-27 బడ్జెట్లో వంతెనల నిర్మాణానికి నిధులను సమకూర్చడానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రేమ, శాంతి, సంతోషాల సంకేతం క్రిస్మస్

పాస్టర్లతో కలిసి జాతాను ప్రారంభిస్తున్న బి.ఎం.సతీష్, ఇతర ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: మనుషులకు ప్రేమ, దయ పంచి, శాంతి, సంతోషాలను పెంచే పండగ క్రిస్మస్ అని నగరసభ మాజీ అధ్యక్షుడు బి.ఎం.సతీష్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో వివిధ చర్చిల ఆధ్వ ర్యంలో తాలూకా క్రీడా మైదానం నుంచి జాతాను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఏసుక్రీస్తు జయంతిని పురస్కరించుకుని ఆచ రించే పండగ క్రిస్మస్ అని, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుని వారికి తోడ్పాటు అందించా లన్నారు. చిన్నారులు వివిధ వేషధారణల్లో జాతాలో పాల్గొని ఆకట్టుకున్నారు. పాస్టర్లు సునీల్‌కుమార్, ప్రసాద్‌కుమార్, జ్ఞానరాజ్, రాఘవేంద్ర, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు చిక్కబళ్లారి నాగప్ప పాల్గొన్నారు.

ఉపాధి హామీ కార్మికులకు వైద్య పరీక్షలు

కార్మికుల్ని పరీక్షిస్తున్న వైద్యులు

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకా పంచాయతీ, మద్లాపూర్ గ్రామ పంచాయతీ, ఆరోగ్య శాఖల ఆధ్వ ర్యంలో చికల్‌పర్వి గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న చోటకే ఆరోగ్యాధికారులు, సిబ్బంది వచ్చి నరేగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యాధి కారి పాండురంగ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక చలి ఉందని గోరు వెచ్చని నీరు తాగాలన్నారు. దగ్గు, జ్వరం, కఫం ఎక్కువగా వస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల్ని సంప్రదిం చాలన్నారు. ఐఈసీ సంయోజకుడు ఈరేశ్ మాట్లాడుతూ నరేగా కూలి వేతనాల్ని స్త్రీ, పురుషులకు సమానంగా రూ.370 ఇస్తున్నట్లు తెలిపారు. ఉన్న చోటే 100 రోజుల పనిదినాలు కల్పిస్తున్నామని, కార్మికులు వలసలు వెళ్లనవసరం లేదన్నారు. ఆరోగ్య నిరీక్షణాధికారి చిదానందప్ప, సముదాయ సురక్షాధికారిణి మంజుల, మహ్మద్‌సాబ్, ఫాతిమా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో ఉపాధి దండి

జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్‌ను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు, ఆచార్యులు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ఉత్తుంగ స్థితికి చేరుకున్నప్పుడు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని భారత్‌లో స్పెయిన్ దేశ రాయబారి జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్ పేర్కొన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న సమయంలో నైతిక బాధ్యతలు, మానవ కేంద్రిత ఆలోచనలకు పెద్ద పీట వేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బెంగళూరు ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో తన పుస్తకం 'గ్రేట్ రీసెట్: కంట్రోల్+ ఆల్ట్+ హ్యూమన్' పుస్తకాన్ని ఆవిష్కరించి, సత్కారాన్ని అందుకున్నారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నిరంతరం అందుబాటులోకి వచ్చే నూతన ఉద్యోగాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, వర్సిటీ ప్రతినిధులు డాక్టర్ తిరువెంగడం, ఆచార్య శివపెరుమాళ్, రిజిస్ట్రార్ డాక్టర్ సమీనా నూర్ అహ్మద్‌పనాలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పబ్‌లపై కేసుల నమోదు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బాలివుడ్ సినీనటుడు షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్‌తో కొందరు గొడవపడిన 'సోర్‌బెర్రి పబ్', నిబంధనలు ఉల్లంఘించిన సినీనటి శిల్పాశెట్టి యజమాన్యంలోని మరో పబ్‌కు వ్యతిరేకంగా కబ్బన్ పార్కు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆమె యజమాన్యంలో ఉన్న బ్యాస్టియన్ పబ్‌లో గత నెల 30న తెల్లవారుజామున నైట్‌పార్టీ నిర్వహించారని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించి పబ్ కొనసాగించినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తితిదే ట్రస్టులకు రూ.60 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్‌లోని తితిదే వివిధ ట్రస్టులకు దాతలు రూ.60 లక్షలు విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి బెంగళూరుకు చెందిన కె.ఎన్.నయన, వి.ప్రభా, ఎస్.రాజేష్, కె.ఎన్.సందీప్‌కుమార్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్, సత్యనారాయణ విరాళం డీడీలను అందజేశారు. దాతలను తితిదే ఛైర్మన్ అభినందించారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి విశ్వ యోగా పురస్కారం

పురస్కారం అందుకుంటున్న మరి స్వామి (చిత్రంలో ఎడమ నుంచి మూడో వ్యక్తి)

కారటగి, న్యూస్‌టుడే: కొప్పళ జిల్లా కారటగి తాలూకా సిద్ధాపుర భగత్‌సింగ్ యోగా థెరపీ కేంద్రం ప్రతినిధి కె.మరిస్వామి వరుసగా మూడోసారి విశ్వ యోగా పురస్కారం అందుకున్నారు. గ్లోబల్ యోగా సమితి, కర్ణాటక ఆహార, నాగరిక సరఫరా మండలి, అమెరికా యోగా విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈనెల 6, 7 తేదీల్లో బెంగళూరులో నిర్వహించిన నాలుగో విశ్వయోగా సమ్మేళనంలో ఈ పురస్కారం అందుకున్నారు. మరిస్వామి సిద్ధాపురలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తనతో పాటు 13 మందికి యోగా పురస్కారం లభించిందన్నారు.

వలలో చిక్కి పులి విలవిల

మడికేరి : కుశాలనగర తాలూకా చట్టళ్లి సమీపంలోని శ్రీమంగళ గ్రామంలో వలలో చిక్కుకుని ఒక పులి మరణించింది. జింకలు, కుందేళ్లు, అడవి పందుల కోసం వేటగాళ్లు వేసిన ఒక వలలో చిక్కుకున్న మగ పులి, దాని నుంచి బయటపడే ప్రయత్నంలో ఉచ్చు బిగియడంతో మరణించిందని మంగళవారం గుర్తించారు. కుశాలనగర అటవీ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

జనవరి 3న వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన

ఎమ్మెల్యే బి.నాగేంద్రను ఆహ్వానిస్తున్న వాల్మీకి సముదాయ ప్రముఖులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం వాల్మీకి కూడలిలో మహర్షి వాల్మీకి విగ్రహం ప్రతిష్ఠాపన కార్యక్రమం 2026 జనవరి 26న నగర ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని పలువురు వాల్మీకి సముదాయం ప్రముఖులు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బి.నాగేంద్రకు ఆహ్వాన పత్రిక అందజేశారు. వాల్మీకి సముదాయ ప్రముఖులు పరశురాముడు, హొన్నూరప్ప, హగరి గోవింద, లోకేష్, గంగాధర, గంగప్ప, యరగుడి సోమణ్ణ, ముది మల్లయ్య, జగన్నాథ, హులియప్ప, దుర్గా, మోహన్, సత్యనారాయణ, శ్రీనాథ, రామణ్ణ పాల్గొన్నారు.

కొప్పళ గవి మఠానికి బియ్యం, రొట్టెల తరలింపు

వాహనంలో బియ్యం, రొట్టెలను కొప్పళకు పంపుతున్న బెన్నూరు గ్రామస్థులు

కారటగి, న్యూస్‌టుడే: కొప్పళ గవి సిద్ధేశ్వర జాతర అన్న దాసోహానికి కారటగి తాలూకా బెన్నూరు గ్రామ ప్రజలు బియ్యం, రొట్టెలను మంగళవారం వాహనంలో పంపించారు. గ్రామ పెద్ద బసవ రాజ సాహుకార మాట్లాడుతూ కొప్పళ జాతర అన్న దాసోహానికి ఏటా భక్తుల సహకారంతో బియ్యం, రొట్టెలు తదితర సరకులు పంపిస్తున్నాం. ఈసారి 20 క్వింటాళ్ల బియ్యం, రొట్టెలు పంపిస్తున్నామని తెలిపారు. గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలు నిషేధించాలి

తహసీల్దార్ నరసప్పకు వినతిపత్రం అందజేస్తున్న వేదిక అధ్యక్షుడు, సభ్యులు

కురుగోడు(బళ్లారి) న్యూస్‌టుడే: గుర్తిగనూరు గ్రామంలో ఇష్టారాజ్యంగా మద్యం విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని విక్రయాలు నిషేధించాలని కోరుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ జనజాగృతి వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ నరసప్ప, ఎస్.ఐ. సుప్రీత్‌లకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేసి సమస్యలను వివరించారు. గ్రామంలో ఉన్న సుమారు 30 దుకాణాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. దీంతో గ్రామంలో యువకులు మద్యపానానికి అలవాటుపడి జీవితాలను పాడు చేసుకుంటున్నారు. దిన కూలీలు, వ్యవసాయ కూలీలు తాగుడుకు బానిసలై కుటుంబాలు వీధిన పడుతున్నాయి. గ్రామంలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని కోరారు. సంఘం అధ్యక్షుడు సురేష్ సిద్దమ్మనహళ్లి, పరశురామ, అయ్యప్ప, వీరేశప్ప, హులిగమ్మ, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డు.. రికార్డు

➤ క్యాన్సరంటూ అసత్య ప్రచారం
➤ గిరాకీ పెరిగిందని వ్యాపారుల హర్షం

విక్రయానికి సిద్ధంగా ట్రేలలో ఉంచిన కోడిగుడ్లు

బళ్లారి, న్యూస్‌టుడే: కోడి గుడ్డు తింటే క్యాన్సర్ వస్తుందని సామాజిక మాధ్యమాల్లో వచ్చిన ప్రచారాన్ని లెక్క చేయకుండా కోడిగుడ్డు ధర పెరిగి ఆల్‌టైమ్ రికార్డును సృష్టించింది. జాతీయ కోడిగుడ్డు సమన్వయ కమిటీ (ఎన్.ఇ.సి.సి.) ప్రకారం ఈ ఏడాది డిసెంబరు 16న హొసపేటె మార్కెట్‌లో గుడ్డు టోకుధర రూ.6.30లకు చేరుకుంది. ఈ ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగి రికార్డు సృష్టించిందని కోళ్లఫారాల యజమానులు చెబుతున్నారు. గుడ్లలో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల్లో వార్తలు వ్యాపించిన తర్వాత గుడ్ల ధరలు తగ్గే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరిగింది. గుడ్లు సురక్షితమైనవి, ఆరోగ్యకరమైన ఆహారమని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు బెళగావిలో జరిగిన శీతాకాల సమావేశంలో హామీ ఇవ్వడంతో గుడ్లకు మరింత డిమాండ్ పెరిగింది.

ఉత్పత్తి తగ్గిపోవడమేనా

గతేడాది ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో కోడి జ్వరం వ్యాప్తి చెందడంతో కోళ్ల పరిశ్రమ తీవ్రంగా దెబ్బతింది. ఆ సమయంలో పెద్ద సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. ఇతర కోళ్లకు వ్యాప్తి చెందకుండా పూడ్చివేశారు. కోళ్ల పెంపకంపై తీవ్ర ప్రభావం పడింది. ఈ ఏడాది గుడ్ల ఉత్పత్తి తగ్గి డిమాండ్ పెరిగింది. ఎలాంటి అపప్రచారం చేసినా.. గుడ్ల పరిశ్రమను ఏమి చేయలేవని వ్యాపారులు తెలియజేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి

గుడ్ల ఉత్పత్తి, అమ్మకం పెద్ద వ్యాపారం. ముంబయి, కోల్‌కతా, బెంగళూరు తదితర నగరాల్లో కోడిగుడ్లకు భారీగా డిమాండ్ ఉంటుంది. కర్ణాటక నుంచి ప్రతి రోజు కోట్లాది గుడ్లు సరఫరా చేస్తున్నారు. ముంబయిలో ధర టోకుగా రూ.7.30లు, కోల్‌కతాల్లో ఇది రూ.7.35లు, వ్యాపారం దెబ్బతీయడానికి మధ్యవర్తులు, కొనుగోలుదారులు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఊహాగానాలకు వ్యాప్తి చేసే అవకాశాలు ఉన్నాయని వ్యాపారులు 'న్యూస్‌టుడే'కి తెలిపారు. ఇలాంటి వాటికి అవకాశం లేదని ఎన్ఈసీసీ జిల్లా అధ్యక్షుడు గంటా శ్రీనివాస్ తెలిపారు.

బెంగళూరులో మరింత ప్రియం

హొసపేటెలో కోడిగుడ్డు ధర రూ.6.30లు ఉండగా, బెంగళూరులో గుడ్ల ధర రవాణా, ఇతర ఖర్చులతో గుడ్డుపై రూ.0.50 నుంచి 0.60పైసలు కలుపుకొని రూ.6.90లకు విక్రయిస్తున్నారు. చిల్లర ధర రూ.7.30లకు పెరిగింది. రాష్ట్రంలో ఈ వ్యాపారాన్ని హొసపేటె, మైసూరు, బెంగళూరు జోన్లుగా విభజించారు. వాటిలో హొసపేటె జోన్‌లో 1.60 కోట్లు, మైసూరు జోన్‌లో 80 లక్షలు, బెంగళూరు జోన్‌లో 1.50కోట్ల గుడ్లు రోజూ ఉత్పత్తి అవుతున్నాయి. బెంగళూరులో నిత్యం 90 లక్షల కోడిగుడ్ల డిమాండ్ ఉంది. అందులో హొసపేటె జోన్ నుంచి రోజుకు 30 లక్షలు సరఫరా అవుతున్నాయి. తమిళనాడులోని నామక్కల్ నుంచి 40 లక్షలు సరఫరా అవుతుండగా మైసూరు స్థానిక కోళ్ల పరిశ్రమ నుంచి 20 లక్షల గుడ్లను బెంగళూరుకు సరఫరా అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.

తప్పుడు ప్రచారం చేస్తున్నారు

గుడ్లలో క్యాన్సర్ కారకాంశాలు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి వార్తలు కోళ్ల పరిశ్రమను ఏమీ చేయలేవు. సమస్యలు కూడా రావు. ఉత్పత్తి తగ్గడం వల్ల డిమాండ్ పెరిగి ధరలు ప్రియమయ్యాయి. ఒక గుడ్డు ఉత్పత్తి చేయడానికి నిత్యం ఒక్కొక్క కోడికి రూ.4.50 నుంచి రూ.5.50లకు ఖర్చు చేస్తున్నాం. కోళ్లకు పౌష్టికాహారం ఇవ్వడం వల్ల గుడ్డు బాగా ఉత్పత్తి అవుతుంది. వైద్యులు నిత్యం కోడిగుడ్డు తినాలని సలహా ఇస్తున్నారు. శీతాకాలంలో కోడిగుడ్ల ఉత్పత్తి కూడా తగ్గుతుంది. **-గంటా శ్రీనివాస్, ఎన్ఈసీసీ జిల్లా అధ్యక్షుడు**

అధ్యక్షుడిగా ఎన్నికైన హనుమనగౌడను సన్మానిస్తున్న పదాధికారులు

ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడిగా హనుమనగౌడ

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడిగా వై.హనుమన గౌడను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు వి.హనుమంతప్ప పేర్కొన్నారు. ఇంతకు ముందు ఉన్న అధ్యక్షుడు శ్రీధర్ పదవీ విరమణ పొందడంతో ఏర్పడిన ఖాళీ స్థానానికి మంగళవారం పట్టణంలోని గురుభవనంలో ఎన్నిక నిర్వహించారు. వై.హనుమన గౌడను అధ్యక్షుడిగా, శరణమ్మ కార్యదర్శిగా, రాఘవేంద్ర కోశాధికారిగా, నాగరత్నమ్మ ఉపాధ్యక్షురాలిగా, హనుమంత రెడ్డిని సంఘం కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు హనుమంతప్ప పేర్కొన్నారు. నూతన పదాధికారులను జిల్లా సంఘం ప్రతినిధులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

ఆర్థిక పొదుపు, కుటుంబ భద్రతకు పెద్దపీట

బాధితులకు ప్రగతి రక్షా కార్డులను పంపిణీ చేస్తున్న సంస్థ జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ పేదలు, సామాన్యులకు స్వయం ఉపాధి, ఆర్థిక తోడ్పాటు అందించి ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు తోడ్పాటు అందించడం అభినందనీయమని న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఉప్పార వెంకోబ పేర్కొన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రారంభించారు. సంస్థ జిల్లా నిర్దేశకుడు రోహితాక్ష మాట్లాడుతూ సంస్థలో సభ్యులుగా చేరిన వారి కుటుంబాల ఆర్థికంగా బలోపేతం, కుటుంబ పెద్ద ఆకస్మికంగా మరణిస్తే ఆదుకునేందుకు భారతీయ జీవిత బీమా సంస్థతో ఒప్పందం చేసుకున్నట్లు చెప్పారు. మైక్రో బచత్, బీమా జ్యోతి పాలసీలను చేయిస్తున్నామని పేర్కొన్నారు. కరిష్మా యోజన సభ్యులుగా ఉన్న నారాయణమ్మ రూ.2 లక్షలు, శివనీలకు రూ.2.51 లక్షలు మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు అందించారు. తాలూకా అధ్యక్షుడు సుధీర్ హంగ్‌శారు, పర్యవేక్షకురాలు చంద్రకళ, సేవా ప్రతినిధి శశీరా పాల్గొన్నారు.

బ్యాంకుల అభివృద్ధిలో సీఈవోల పాత్ర కీలకం

జ్యోతి వెలిగించి సీఈవోల శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న సహకార సమాఖ్య రాష్ట్రాధ్యక్షుడు నంజనగౌడ

హొసపేటె, న్యూస్‌టుడే: సహకార బ్యాంకుల అభివృద్ధిలో ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో)ల పాత్ర కీలకమని సహకార సమాఖ్య రాష్ట్రాధ్యక్షుడు జి.నంజన గౌడ పేర్కొన్నారు. సహకార సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం బళ్లారి, విజయనగర జిల్లాల సహకార బ్యాంకు సీఈవోలకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నానాటికీ సహకార రంగం బలపడుతోంది. యువకులు ఎక్కువ సంఖ్యలో ఈ రంగంవైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. అయినప్పటికీ పలు జిల్లాల్లో సహకార బ్యాంకులు, సంఘాలు బలహీనపడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పర్యటించి సహకార బ్యాంకుల బలపేతానికి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వికాస్ బ్యాంకు అధ్యక్షుడు విశ్వనాథ్ హిరేమఠ మాట్లాడుతూ సహకార రంగంలో పలు మార్పులు, చేర్పులు చేశారు. కొత్త చట్టాలను జారీలోకి తీసుకొచ్చారు. వాటిని బ్యాంకు సీఈవోలు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు. సహకార రంగం నిపుణులు ఎల్.ఎస్. ఆనంద్, సూర్యకాంత్ రాకలే, వీరేశ్‌శెట్టి పాల్గొన్నారు.

భూగర్భ జలాలు పెంచేందుకు చర్యలు చేపట్టండి

పరిషత్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి తాలూకా కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులో ఉన్న కారేకల్లు గ్రామం చుట్టూ 1000 క్యూసెక్కుల వరద నీరు వృథాగా నదిలో కలుస్తోంది. సుమారు రూ.2 కోట్లతో చుట్టుపక్కల ఉన్న వాగులకు అడ్డంగా చెక్ డ్యామ్‌లు నిర్మించి భూగర్భ జలాలు పెంచితే ఈ ప్రాంత రైతులకు అనుకూలంగా ఉంటుందని ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్ కోరారు. బెళగావి సువర్ణ విధానపరిషత్ సమావేశంలో మంగళవారం ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్ కోరారు. బళ్లారి జిల్లా కేంద్రం నుంచి కారేకల్లు 30 కిలోమీటర్ల దూరం ఉంది. గ్రామంలో 800 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ గ్రామంలో రైతులు మొత్తం వర్షాధారంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ గ్రామం చుట్టూ ఉన్న కొండలపై కురిసే వర్షంతో 1000 క్యూసెక్కుల వర్షపునీరు వృథాగా నదిలో కలుస్తోంది. ఈ నీటిని అక్కడే నిల్వ చేస్తే భూగర్భ జలాలు మటం పెరుగుతుందని చిన్ననీటిపారుదలశాఖ మంత్రి బోసురాజుకు విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ సమగ్ర నివేదిక సిద్ధం చేసి వర్షపునీటిని చెక్ డ్యామ్‌లు ద్వారా నిల్వ చేసి భూగర్భ జలాలు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమాధానం ఇచ్చారు.

పహణిలో ప్రభుత్వ రహదారులు గుర్తించాలి

జెడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారిస్ సుమైర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పురుషోత్తమ గౌడ, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులకు సంబంధించిన పహణిలో ప్రభుత్వ రహదారులు ఉండేలా చూడాలని కోరుతూ బళ్లారి జిల్లా తుంగభద్ర రైతు సంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తమ గౌడ జిల్లా పంచాయతీ సీఈవో మహమ్మద్ హ్యారిస్ సుమైర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ రహదారులను ఏటా అభివృద్ధి చేస్తున్నా.. రైతుల పేర్ల మీద రహదారులను కలుపుకొని పట్టాలు పొందుతున్నారు. ప్రభుత్వ రహదారులు విస్తీర్ణం కూడా పహణిలో వచ్చేలా చూడాలని కోరారు. దీనిపై వ్యవసాయ, భూ రికార్డులు, జిల్లా పంచాయతీ, ప్రజాపనుల శాఖల అధికారులు సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకుంటే అనుకూలంగా ఉంటుందని సలహా ఇచ్చారు. ప్రముఖులు తళవారు దురుగణ్ణ, వీరేశయ్యస్వామి, వీరభద్రనాయక్, హగలూరప్ప, రుద్రనాయక్, తాతప్ప స్వామి, వీరనగౌడ పాల్గొన్నారు.

ముగిసిన డాక్టర్స్ లీగ్ క్రికెట్ పోటీలు

విజేత జట్టు ప్రతినిధికి బహుమతి అందిస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి, డాక్టర్ సి.హెచ్.వి.ఎస్.వి.ప్రసాద్ తదితరులు

హుబ్బళ్లి (కారటగి), న్యూస్‌టుడే: స్వర్ణ కప్ - ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్స్ లీగ్ -2025 క్రికెట్ పోటీలు హుబ్బళ్లిలో అట్టహాసంగా ముగిశాయి. 42 జట్లు దాదాపు 600 మంది డాక్టర్లు పోటీలో పాల్గొన్నారు. ఓపెన్ కేటగిరీలో 32 జట్లు, 45 ఏళ్ల పైబడిన లెజెండ్ విభాగంలో 4 జట్లు, మహిళల విభాగంలో ఆరు జట్లు పాల్గొన్నాయి. బీవీబీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగిన ఓపెన్ కేటగిరీ ఫైనల్ పోటీ 12 ఓవర్ల మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌పై మండ్య లయన్స్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఎస్‌డీఎం దంత కళాశాల మైదానంలో జరిగిన లెజెండ్స్ విభాగంలో మైసూరు జట్టు, హాసన జట్టుపై 16 పరుగుల తేడాతో గెలుపొందింది. అలాగే కర్ణాటక మెడికల్ కాలేజీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ మైదానంలో జరిగిన మహిళల విభాగంలో మైసూరు క్వీన్స్ జట్టు 8 వికెట్ల తేడాతో కుడ్లా క్రుసడర్స్ పై విజయం సాధించి బహుమతులు అందుకున్నాయి. కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి, విజేతలకు సోమవారం రాత్రి బహుమతులు అందించారు. బెళగావి కేఎల్ఈ సొసైటీ డైరెక్టర్ శంకరణ్ణ మునవళ్లి, స్వర్ణ సమూహ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చిగురుపాటి వి.ఎస్.వి.ప్రసాద్, డాక్టర్ సోమశేఖర్, జయరాం శెట్టి పాల్గొన్నారు.

విశ్వేశ్వరుడికి.. ధనుర్మాస పూజలు

ఇంటూరి నగర్ కాశీవిశ్వేశ్వర, విశాలాక్షికి విశేష అలంకరణ

గోదాదేవి రంగనాథ స్వామి

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: ఇంటూరినగర్‌లో వెలసిన కాశీవిశాలాక్షి, విశ్వనాథుడి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు వైభవంగా జరిపారు. స్వామి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకించారు. రుద్రాభిషేకం చేపట్టారు. పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కమింగురోడ్డు పాండురంగాలయంలో రుక్మాబాయి, పాండురంగస్వామికి, మల్నాడుదుర్గమ్మకు, ఏళుమక్కళతాయికి, అభయాంజనేయుడికి, బాలాంజనేయస్వామికి, చిన్నదుర్గమ్మ, నాగేశ్వరుడికి ధనుర్మాసం పురస్కరించుకుని వేకువజామునే పూజలు జరిపారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీరామనగర్: గంగావతి తాలూకా కోటయ్యపురం (కోటయ్య క్యాంపు)లోని సీతారామస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. తిరుప్పావై పాశుర పారాయణం, అర్చనల అనంతరం తీర్థప్రసాద వితరణ చేశారు. 30 రోజులపాటు రోజూ పారాయణం జరుగుతుంది. జనవరి 14న గోదా రంగనాయక తిరుకల్యాణం జరుగుతుందని ఆలయ అర్చకులు మున్నలూరి ఫణికుమార్ ఆచార్య స్వామి తెలిపారు.

శామనూరు శివశంకరప్పకు ఘన నివాళి

శామనూరు శివశంకరప్పకు నివాళులర్పిస్తున్న సదాశివయ్యస్వామి, తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, ఎమ్మెల్యే, అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ అధ్యక్షుడు శామనూరు శివశంకరప్పకు పలువురు నివాళులర్పించారు. కురుగోడు పట్టణంలోని రాఘవాంక స్వామి మఠంలో జరిగిన కార్యక్రమంలో శివరుద్రయ్యస్వామి, సదాశివయ్యస్వామి, తంగి సురేశ్, వాగీశ్, బసవనగౌడ, సదానందగౌడ, సురేష్, దొడ్డప్ప, యల్లాపుర పంపాపతి, జగదీశప్ప, శివబసప్ప, ముదిమల్లనగౌడ, వీరేశ్‌గౌడ తదితరులు శివశంకరప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.

'పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి'

కంప్లి అంబేడ్కర్ కూడలిలో వివిధ సంఘాల నాయకులు

కంప్లి, న్యూస్‌టుడే: డాక్టర్ జి.పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని ఛలవాది సముదాయం, వివిధ సంఘాల నాయకులు డిమాండు చేశారు. కంప్లి అంబేడ్కర్ కూడలిలో మంగళవారం ఈ విషయమై నినాదాలు చేశారు. ఛలవాది మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.సి.మాయప్ప మాట్లాడుతూ పరమేశ్వర్ రెండు సార్లు కేపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 2013లో ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారు. కాంగ్రెస్‌కు మొదటి నుంచి దళితులు అండగా ఉన్నారని గుర్తు చేశారు. పరమేశ్వర్‌కు ముఖ్యమంత్రి స్థానం ఇవ్వాలని కోరుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాస్తామన్నారు. నాయకులు సణాపుర మరిస్వామి, రవి మణ్ణూరు, ఎస్.బసవరాజ్, రాజా, దుర్గప్ప, హొన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ధర్నా

కంప్లి: వివిధ సమస్యల పరిష్కారం కోసం కంప్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజులు రాసే వారు మంగళవారం ధర్నా చేపట్టారు. సమాఖ్య ప్రతినిధి కె.మహబూబ్ మాట్లాడుతూ చాలా ఏళ్లుగా ప్రభుత్వ గుర్తింపు పొంది దస్తావేజులు రాస్తున్నాం. ఇటీవల గుర్తింపు పొందని దస్తావేజులు రాసే వారు అధికమయ్యారు. దీనివల్ల సమాఖ్య సభ్యులకు ఇబ్బందిగా మారింది. గుర్తింపుపొందని వారిని గుర్తించి నియంత్రించాలి. సేవా భద్రత తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ విషయమై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారి హెచ్.బి.శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. లేఖరులు శర్మాస్ వలీ, ఆర్.చెన్న బసవ, మహేశ్, నారాయణ మూర్తి, మంజునాథ, రాజశేఖర్ పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న దస్తావేజులు రాసేవారు

సమావేశంలో మాట్లాడుతున్న ఎ.స్వామి

20న బెంగళూరులో నిరవధిక ధర్నా

కంప్లి, న్యూస్‌టుడే: వివిధ సమస్యల పరిష్కారం కోసం బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో ఈనెల 20న నిరవధిక ధర్నా జరపతలపెట్టినట్లు రాష్ట్ర దేవదాసీ మహిళల విమోచనా సంఘం జిల్లా కార్యదర్శి ఎ.స్వామి తెలిపారు. కంప్లి ఏపీఎంసీ ఆవరణలో మంగళవారం దేవదాసీ మహిళలు, ఒంటరి మహిళల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం చాలా కాలంగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దేవదాసీ, ఒంటరి మహిళలకు ప్రభుత్వం నెలకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలి. ఇంటి స్థలాలు ఇచ్చి ఇళ్లను నిర్మించి ఇవ్వాలన్న తదితర డిమాండ్లతో ధర్నా చేపడుతున్నామన్నారు. సంఘం తాలూకా అధ్యక్షురాలు హులిగమ్మ, మసణ కార్మికుల సంఘం తాలూకా అధ్యక్షుడు ఎం.సి.నింగప్ప, ఈరమ్మ, తిప్పమ్మ, గంగమ్మ, తాయమ్మ పాల్గొన్నారు.

చట్టంపై అవగాహన లేకనే నేరాలు

నేరాల నియంత్రణ మాసాచరణ వేళ ఆటోచోదకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సమాజంలో ఏదో రూపంలో నేరాలు జరగడానికి కారణం చట్టంపై అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యమేనని సీఐ హనుమంతప్ప పేర్కొన్నారు. నేరాల నియంత్రణ మాసాచరణ పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో పోలీసుఠాణా ఆవరణలో ఆటో చోదకులకు అవగాహన కార్యక్రమం, జాతా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటో చోదకులు రహదారి నియమాలను తప్పకుండా పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యపడుతుందన్నారు. ఆటోలను రహదారులు, బస్సు ప్రయాణ ప్రాంగణం, తదితర చోట్ల ఎక్కడ పడితే అక్కడ నిలపకూడదు. ప్రయాణికులతో అనుచితంగా ప్రవర్తించడం, అధిక డబ్బు వసూలు చేయడం, ఆటోల్లో వస్తువులు మరచిపోతే వెంటనే ప్రయాణికులు అందించడం వంటివి గుర్తుంచుకోవాలన్నారు. అన్ని దస్త్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు. పట్టణ ప్రధాన రహదారుల్లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ జాతా నిర్వహించారు. ఎస్ఐ పరుశురామ్, పోలీసులు, ఆటో చోదకులు పాల్గొన్నారు.

లోకాయుక్తకు నూతన పీపీ

మల్లినాథ్ హీరేమఠ

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా లోకాయుక్త ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మల్లినాథ్ హీరేమఠను కర్ణాటక లోకాయుక్త అధికారులు నియమించారు. తక్షణం బాధ్యతలు చేపట్టాలని ఆదేశ పత్రంలో నిర్దేశించారు. మల్లినాథ్ అనుభవం కల్గిన లాయర్‌గా గుర్తింపు పొందారు. పలువురు న్యాయవాదులు ఆయనను అభినందించారు. గత కొంత కాలంగా పనిచేస్తున్న ఇందూదర్ పాటిల్‌ను బాధ్యతల నుంచి తప్పించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1617.32	1629.10
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	514	2,941
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,033	6,154
నీటి నిల్వ (టి.ఎం.సి)	54.138	90.717

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఘనంగా కుమారణ్ణ జన్మదిన వేడుకలు

కేంద్రమంత్రి కుమారస్వామి జన్మదినోత్సవాన్ని ఆచరిస్తున్న జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు తాయణ్ణ, వండ్రి, తదితరులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: జేడీఎస్ అధినేత కేంద్ర మంత్రి హెచ్.డి.కుమారస్వామి జన్మదిన వేడుకలను మంగళవారం జేడీఎస్ నాయకులు నగరంలో ఘనంగా ఆచరించారు. జేడీఎస్ కార్యాలయం నుంచి దుర్గమ్మ దేవస్థానం వరకు బైకు ర్యాలీ చేపట్టారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు జరిపారు. 101 టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు తాయణ్ణ మాట్లాడుతూ కుమారణ్ణ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా విశేష సేవలందించారు. ఆయన పేదలకు అనేక సంక్షేమ ఫలాలు కురిపించారు. 2028లో కుమారణ్ణ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు సోమప్ప, అశోక్, మేఘరాజ్, వండ్రి, వసికేరప్ప, శివకుమార్, యల్లనగౌడ, రుద్రముని, రాకేష్, ప్రదీప్, అంబణ్ణ, అంజినప్ప, నాగరాజ్, పుష్ప, జమిలా, రేణుకా, విజయ, భవాని, శబనా, వరలక్ష్మి, రాజేశ్వరి, కిరణ్ పాల్గొన్నారు.

ఉత్సవాంబ దేవాలయంలో కార్యకర్తల పూజలు

చెళ్లకెర (చిత్రదుర్గం): రాష్ట్రంలో విద్య, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాల అభివృద్ధికి కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి కృషి చేశారని జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు జయణ్ణ పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కుమారస్వామి 66వ జన్మదినోత్సవం సందర్భంగా కేకును కోసి వేడుకలను ఆచరించారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో వందల సంఖ్యలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను ప్రారంభించి గ్రామీణ విద్యార్థులకు ఇంటి వద్దకే ఉన్నత విద్యను అందించారన్నారు. జిల్లా కార్యాధ్యక్షుడు జె.బి. శేఖర్, ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి నాయక, తాలూకా అధ్యక్షుడు తిమ్మణ్ణ, యువజన అధ్యక్షుడు ప్రతాప్ జోగి పాల్గొన్నారు.

మురికివాడల వాసుల కష్టాలపై చర్చకు హామీ

మంత్రికి వివరిస్తున్న రాష్ట్ర సంచాలకుడు

రాయచూరు, న్యూస్‌టుడే: మురికివాడల సమస్యలను చర్చించి, పరిష్కరించేందుకు బెంగళూరులో సమావేశం ఏర్పాటు చేస్తానని వసతి శాఖ మంత్రి జమీర్ అహ్మద్ హామీ ఇచ్చారు. మురికివాడల జనాందోళన రాష్ట్ర సంచాలకుడు నరసింహమూర్తి నేతృత్వంలో కల్యాణ కర్ణాటక విభాగం, రాయచూరు జిల్లా సంచాలకుడు జనార్దన హళ్లి బెంచి తదితరులు బెళగావిలో మంత్రితో సమావేశమై సమస్యలను ఏకరవు పెట్టారు. రాష్ట్రంలో ప్రైవేటు యజమానుల ఆధీనంలో ఉన్న 709 మురికివాడల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, అవకాశం ఉన్న వాటిని అధికారికంగా గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బళ్లారి, తుమకూరు, బెళగావి, హుబ్బళ్లి, విజయపుర జిల్లాల ప్రతినిధులు ఉన్నారు.

In The Court of The VIIIth Addl. Motor Accidents Claims Tribunal Judge, Nellore, A.P.
M.V.O.P.No. 261 / 2025
1. Thatiparthi Nagarathnaiah and 2 Others ..Claimants
Vs
1. Vadde Rudraiah 1 Other ... Respondents
Notice to 1st Respondent
Vadde Rudraiah, S/o V.Thimmappa,(Owner Cum Driver of Ashok Leyland Goods Carrier Lorry), Residing at W.No.32, Near Shiva Ice Cream, Near MP Pakirrappa House, Bellary, Karnataka.
పై నెంబరు క్లెయిమెంట్స్ మీపై యాక్సిడెంట్ నష్ట పరిహారము కోరుతూ పై కోర్టులో M.V.O.P. 261/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం తేది: 9-1-2026న వాయిదా ఉన్నది. ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరాలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
T.V. కళ్యాణ్‌కుమార్, B.A., B.L.,
మేకపాటి శ్రీనివాసులు, B.A., L.L.B.,
అడ్వకేట్స్, నెల్లూరు, ఏ.పి.

(c) eenadu

సభ నిండుగా.. చర్చలు వేడిగా!

ఓ ప్రశ్నకు బదులిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

ప్రశ్నలు సంధిస్తున్న ఎమ్మెల్యే మునిరత్న

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న మంత్రి భైరతి సురేశ్

బెళగావి, న్యూస్‌టుడే : ఇటు విధానసభ.. అటు విధానపరిషత్ చర్చల వేడితో ఉడికిపోయాయి. సభాపర్వం ఏడో రోజుకు చేరుకున్న నేపథ్యంలో విపక్షం వాడిగా ప్రశ్నలు సంధించడంతో అధికార పక్షంలో కదలిక జోరందుకుంది. ప్రశ్నలు దూసుకొస్తుంటే.. ఎదుర్కోవడం అధికార పక్షానికి సవాల్‌గా మారింది. 'ముఖ్యమంత్రి' కుర్చీ అంశం చర్చకు వచ్చిన నేపథ్యంలో దిగువసభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హావభావాలు 'సీరియస్' రాజకీయాలకు దర్పణం పట్టాయి. విపక్ష నేత అశోక్, భాజపా సభ్యులు సురేశ్ కుమార్, మునిరాజు, బసనగౌడ పాటిల్ యత్నాళ్, మునిరత్న తదితరులు ఎక్కుపెట్టిన వాగ్బాణాలు మంత్రివర్గాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. చిక్కబళ్లాపుర ఎంపీ సుధాకర్ నియోజకవర్గాల పరిధిలోని కొన్ని ప్రాంతాలు జీబీఏలోకి వస్తాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించడం ప్రస్తావనార్హం. స్థానిక సంస్థల ప్రతినిధులు, పరిషత్తు సభ్యులను జీబీఏ సభ్యులుగా చేర్చేందుకు ఈ సవరణ తీసుకువచ్చామని ఆయన వివరించారు. డీకే మాట్లాడుతున్న సమయంలో జాలహళ్లి అండర్‌పాస్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు ప్రస్తావించారు. ఇదే అంశానికి సంబంధించి రాజరాజేశ్వరినగర ఎమ్మెల్యే మునిరత్న లేచి నిలబడగా, 'వాట్ మిస్టర్ ముని' అని శివకుమార్ ప్రశ్నించారు. 'చెప్పండి సార్..' అని కోరుతూ 'పనులకు సంబంధించి టెండర్లను బొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించార'ని గుర్తు చేశారు.

సభలో మాట్లాడుతున్న హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్

సభాపర్వ వీక్షణకు కదలివచ్చిన విద్యార్థులతో గ్యాలరీ కిటకిట

సర్కారును నిలదీస్తున్న విపక్ష నేత అశోక్

ఎగువసభలో మంత్రి దినేశ్ గుండూరావు వివరణ

ఎగువసభలోనూ...

మసీదుల్లో ఆజాన్ సమయంలో లౌడ్ స్పీకర్లను ఇప్పటికీ వినియోగిస్తున్నారని భాజపా సభ్యుడు డీఎస్ అరుణ్ అభ్యంతరం తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే స్పష్టం చేశారు. దీనిపై నిఘా ఉంచాలని అన్ని పోలీసు ఠాణాలకు లేఖలు రాస్తామని ప్రకటించారు. పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడేవారిని అడ్డుకునేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమిస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. అన్ని జిల్లాసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య విద్య, కౌశల్యాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ ప్రకటించారు.

మోసగాళ్లపై కఠినచర్యలు..

దినపత్రిక చూపించి ఓ ప్రశ్న అడుగుతున్న శరవణ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు నగర పరిధిలో గృహ వినియోగ వస్తువుల వ్యాపారులు ప్రజలను మోసగిస్తే కఠినచర్యలు తప్పవని ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప హెచ్చరించారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు రమేశ్ బాబు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. కొందరు వ్యాపారులు ఇళ్ల స్థలాలు, గృహాలు, ప్లాట్స్ తదితర వాటి ప్రకటనలతో ప్రజలను మోసగిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిర్ణయించిన ధరల ప్రకారం వస్తువులను విక్రయించాలని, ఎక్కువ సొమ్ము గుంజితే కఠిన చర్యలు తప్పవన్నారు. ధరలు పెంచి విక్రయిస్తున్న వారిపై ఇప్పటి వరకు 2,334 కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు.

మాట్లాడుతున్న మంత్రి మధు బంగారప్ప

ప్రశ్నలు సంధిస్తున్న ప్రతాప నాయక

పెద్దలసభలో ఉమాశ్రీతో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

త్వరలో స్థానిక ఎన్నికలు..

● నగర, పురసభలు, పట్టణ పంచాయతీలకు సంబంధించి 187 సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి రహీంఖాన్ తెలిపారు. భాజపా సభ్యుడు ప్రతాప్ సింహనాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వార్డుల రిజర్వేషన్ల కేటాయింపులో జాప్యం జరగడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు గుర్తు చేశారు. రిజర్వేషన్ల కేటాయింపు, వార్డుల పునర్విభజన తదితర ప్రక్రియలను త్వరగా పూర్తి చేస్తామన్నారు.

● నగర, స్థానిక సంస్థల్లో పని చేసే వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని మంత్రి రహీంఖాన్ తెలిపారు. సభ్యురాలు హేమంత్‌నాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ ప్రక్రియ పూర్తికి ఆర్థిక శాఖ అనుమతులు కోరినట్లు వివరించారు. పౌర సంస్థల ఉద్యోగులు తమను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఆందోళనలు చేశారని తెలిపారు. ఆ ప్రతిపాదనలను ఆర్థిక శాఖ ముందు ఉంచామన్నారు.

కన్నడ బోధన..

సీబీఎస్‌సీ, ఐసీఎస్ఈ తదితర పాఠ్యాంశాలను బోధించే పాఠశాలల్లో తప్పనిసరిగా కన్నడభాష నేర్పించాలని ఆదేశించినట్లు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. భాజపా సభ్యుడు రవికుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ కన్నడ భాష అమలుపై ఆ పాఠశాలలపై నిఘా పెట్టామని, అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆనేకల్ తాలూకా దొమ్మసంద్రలో ఓ పాఠశాలలో కన్నడ భాషను నిర్లక్ష్యం చేయడంతో చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(మాములు)-	20
వెల్లుల్లి-	140
సాంబారు ఉల్లి-	155
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

వలలో చిక్కి పులి విలవిల

మడికేరి : కుశాలనగర తాలూకా చట్ళళ్లి సమీపంలోని శ్రీమంగళ గ్రామంలో వలలో చిక్కుకుని ఒక పులి మరణించింది. జింకలు, కుందేళ్లు, అడవి పందుల కోసం వేటగాళ్లు వేసిన ఒక వలలో చిక్కుకున్న మగ పులి, దాని నుంచి బయటపడే ప్రయత్నంలో ఉచ్చు బిగియడంతో మరణించిందని మంగళవారం గుర్తించారు. కుశాలనగర అటవీ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు.

మళ్లీ.. బాంబు బెదిరింపు

కార్వార, న్యూస్‌టుడే : గదగ, దక్షిణ కన్నడ జిల్లాధికారుల కార్యాలయాల్లో బాంబులు పెట్టామని సోమవారం బెదిరింపులు రాగా, తుమకూరు జిల్లాధికారి కార్యాలయం, ఉత్తర కన్నడ జిల్లా భట్కళ తహసీల్దారు కార్యాలయాల్లో బాంబులు పెట్టామని మంగళవారం ఈ-మెయిల్స్ వచ్చాయి. కన్నడలోనే ఈ-మెయిల్స్ రాగా, తమిళనాడులో డీఎంకే అక్రమాలకు పాల్పడుతోందని, కర్ణాటకలో అనాథాశ్రమాల్లో ఉంటున్న బాలికలను కొందరు తమ శారీరక అవసరాలకు వాడుకుంటున్నారని అందుకే తాము ఇక్కడ బాంబులు పెట్టామని అర్థం లేని వాదనను మెయిల్‌లో పేర్కొన్నారు. రెండు చోట్లా క్షుణ్ణంగా సోదాల అనంతరం అవి ఉత్తుత్తి బెదిరింపుగా పోలీసులు తేల్చారు. డిసెంబరు 13న కోలారు, బీదరు జిల్లాధికారుల కార్యాలయాలకు కూడా ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

హాసన, న్యూస్‌టుడే : కాటీహళ్లి టీచర్స్ కాలనీలో విద్యుదాఘాతంతో బిహారుకు చెందిన బరికుల్ (18) అనే యువకుడు మంగళవారం మరణించాడు. అతని సహచరుడు సలీం (17) తీవ్రంగా గాయపడ్డాడు. తమ సహచరులకు విద్యుదాఘాతానికి గురయ్యారని గుర్తించి అక్కడే ఉన్న మరో ముగ్గురు కార్మికులు పరారయ్యారు. వీరిద్దరూ స్తంభం ఎక్కి మరమ్మతు చేస్తున్న సమయంలో తీగలో విద్యుత్తు ప్రసరించడంతో ప్రమాదం సంభవించింది. సలీంను చికిత్స కోసం జిల్లాసుపత్రికి తరలించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థం

ఉడుపి, న్యూస్‌టుడే : బెంగళూరు దక్షిణ జిల్లా, మాగడి తాలూకా చక్రబావి గ్రామానికి చెందిన ఎస్ సుహాస్‌కు, ఉడుపి నివాసి కాత్యాయినికి మంగళవారం ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థం జరిగింది. సుహాస్ ప్రస్తుతం కెనడాలో ఉద్యోగి. సెలవు మంజూరు కాకపోవడంతో ఉడుపికి రాలేక పోయాడు. ఉడుపిలోని సరస్వతి సభాభవనలో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కెనడాలో సోమవారం మధ్యరాత్రి అయినప్పుడు ఇక్కడ మిట్టమధ్యాహ్నం. కెమెరాకు ఉంగరాన్ని చూపించి తానే వేలికి ధరించగా, కాత్యాయిని కూడా కెమెరాకు ఉంగరాన్ని చూపించి, తన వేలికి పెట్టుకుంది.

బస్సుల్లో చోరీలకు బరితెగింపు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని పరిధి బీఎంటీసీ బస్సుల్లో ప్రయాణికుల సంచుల్లో ఉన్న నగదు, బంగారు నగలను దొంగిలిస్తున్న ఆరోపణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు నివాసి అరుణ (38) అనే మహిళను పరప్పన అగ్రహార పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఆమె నుంచి రూ.7.50 లక్షల విలువ చేసే 70 గ్రాముల బంగారు నగలు, 22 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళలను దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. కేసు దర్యాప్తులో ఉంది.

పబ్‌లపై కేసుల నమోదు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బాలివుడ్ సినీనటుడు షారుఖ్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్‌తో కొందరు గొడవపడిన 'సోర్‌బెర్రి పబ్', నిబంధనలు ఉల్లంఘించిన సినీనటి శిల్పాశెట్టి యజమాన్యంలోని మరో పబ్‌కు వ్యతిరేకంగా కబ్బన్‌పార్కు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆమె యజమాన్యంలో ఉన్న బ్యాస్టియన్ పబ్‌లో గత నెల 30న తెల్లవారుజామున నైట్ పార్టీ నిర్వహించారని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించి పబ్ కొనసాగించినందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

తితిదే ట్రస్టులకు రూ.60 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్‌లోని తితిదే వివిధ ట్రస్టులకు దాతలు రూ.60 లక్షలు విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి బెంగళూరుకు చెందిన కె.ఎన్.నయన, వి.ప్రభా, ఎస్.రాజేష్, కె.ఎన్.సందీప్‌కుమార్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్ సత్యనారాయణ విరాళం డీడీలను అందజేశారు. దాతలను తితిదే ఛైర్మన్ అభినందించారు. తితిదే బోర్డు సభ్యులు సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడుతో దాతలు

EENADU Classifieds

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

DRIVERS

Wanted Drivers, Security Guards, Attenders, Electricians & Plumbers in Bangalore. Contact: 8277193108.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

భార్యను హత్య చేసి..

భర్త ఆత్మహత్య

రామనగర, న్యూస్‌టుడే : కుటుంబ కలహాలతో ఆవేదనకు గురైన నవీన్ (35) అనే వ్యక్తి తన భార్య వత్సల (25)ను హత్య చేసి, అనంతరం తాను కూడా ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం అర్ధరాత్రి విషాదం నింపింది. రామనగర తాలూకా హాలనహళ్లికి చెందిన వీరిద్దరికీ ఐదేళ్ల కిందటే వివాహమైంది. మొదట్లో సఖ్యతగా ఉన్నప్పటికీ అనంతరం వీరిద్దరి మధ్య నిత్యం గొడవలు మొదలయ్యాయి. సోమవారం రాత్రి ఆమెపై దాడి చేసి హత్య చేసి, అనంతరం నవీన్ ఉరి వేసుకున్నాడు.

సోదరిపై అకృత్యం

దుండగుడికి కటకటాలు

మంగళూరు, న్యూస్‌టుడే : తన పినతండ్రి కుమార్తె (17)పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడ్ని సూరత్కల్ ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెను బెదిరించి అత్యాచారానికి పాల్పడిన నిందితుడు, వీలు కుదిరినప్పుడల్లా ఆమెపై దాష్టీకానికి పాల్పడ్డాడు. అతని వేధింపులు ఎక్కువ కావడంతో బాధితురాలు ఈ విషయాన్ని తల్లికి చెప్పింది. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న విషయాన్ని గుర్తించి నిందితుడు బాగలకోటె జిల్లా బాదామికి వెళ్లి తలదాచుకున్నాడు. పోలీసులు అతన్ని అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

కృత్రిమ మేధతో ఉపాధి దండి

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్ ఉత్తుంగ స్థితికి చేరుకున్నప్పుడు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని భారత్‌లో స్పెయిన్ దేశ రాయబారి జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్ పేర్కొన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న సమయంలో నైతిక బాధ్యతలు, మానవ కేంద్రిత ఆలోచనలకు పెద్ద పీట వేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. బెంగళూరు ప్రెసిడెన్సీ విశ్వవిద్యాలయంలో తన పుస్తకం 'గ్రేట్ రీసెట్: కంట్రోల్+ ఆల్ట్+ హ్యూమన్' పుస్తకాన్ని ఆవిష్కరించి, సత్కారాన్ని అందుకున్నారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నిరంతరం అందుబాటులోకి వచ్చే నూతన ఉద్యోగాలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఛాన్సలర్ డాక్టర్ నిసార్ అహ్మద్, వర్సిటీ ప్రతినిధులు డాక్టర్ తిరువెంగడం, ఆచార్య శివపెరుమాళ్, రిజిస్ట్రార్ డాక్టర్ సమీనా నూర్ అహ్మద్‌పనాలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జువాన్ ఆంటోనియో మార్చ్ పుజోల్‌ను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు, ఆచార్యులు

బన్నేరుఘట్ట ఉద్యానవనంలో ఆఫ్రికన్ కోతులు

బన్నేరుఘట్టకు కొత్త అతిథులు!

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : వన్యజీవుల అభయారణ్యం.. 'బన్నేరుఘట్ట'కు ఆఫ్రికన్ కోతులను రప్పించారు. దక్షిణాఫ్రికాలోని రెండు జాతీయ వన్యజీవుల అభయారణ్యాల నుంచి నల్లటోపీ ధరించినట్లు కనిపించే 'క్యాపచిన్' కోతులను బెంగళూరు విమానాశ్రయం నుంచి భద్రంగా బన్నేరుఘట్టకు ఇటీవలే తరలించగా.. అవి చక్కగా మనుగడ సాగిస్తున్నాయి. నాలుగేసి ఆడ, మగ కోతులకు నిత్యం వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నామని అటవీ శాఖాధికారులు వివరించారు.

అమెరికా చలనచిత్రోత్సవాలకు పంకజ

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : యువ దర్శకురాలు అనుయా స్వామి తెరకెక్కించిన షార్ట్ ఫిలిం 'పంకజ' సన్ డ్యాన్స్ ఫిలిం ఫెస్టివల్‌కు ఎంపికైంది. తాను తీసిన మొదటి లఘు చిత్రమే అమెరికాలో నిర్వహించే అతి పెద్ద స్వతంత్ర చలనచిత్రోత్సవానికి ఎంపిక కావడంతో ఆమె హర్షం వ్యక్తం చేశారు. బెంగళూరులో పుట్టి పెరిగిన ఆమె ప్రస్తుతం న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని టిష్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌లో ఫిలిం, టీవీ నిర్మాణంలో ఎంఎఫ్ఏ డిగ్రీ విద్యార్థిని. ఆస్కార్ పురస్కార విజేత, ప్రముఖ దర్శకుడు స్పైక్ లీ వద్ద బోధనా సహాయకురాలిగానూ ఆమె పని చేస్తోంది. ప్రమాదం, దుఃఖం, నైతిక అనుమానాలు, మహిళలు, ప్రజల వర్గం తదితరాలను ఇతి వృత్తంగా తీసుకుని ఈ చిత్రాన్ని ఆమె తెరకెక్కించింది. ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 22 నుంచి ఫిబ్రవరి 1 వరకు ఉటా రాష్ట్రంలోని సాల్ట్ లేక్ సిటీలో నిర్వహించే ఉత్సవాల్లో ప్రదర్శించనున్నారు. తాను తీసిన 'పంకజ' చిత్రంలో కోరమంగల సమీపంలోని అగరలోని ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి విద్యార్థిని పద్మ, తల్లిపాత్రలో యువ కళాకారిణి హర్షిణి నటించారు.

అనుయా స్వామి

చెరువు గట్టు.. పక్షుల ఆటపట్టు!

ఐరోపా దేశాల నుంచి వచ్చిన తెల్ల కొంగ

అటు గుర్రపు కొండలు.. ఇటు నంది కొండలు.. నడుమ విస్తరించిన శిడ్లఘట్ట ప్రాంతంలో అమ్మనచెరువు వైభవమే వేరు. దేశ, విదేశాల నుంచి వచ్చి రెక్కలు విచ్చుకునే అనేకానేక పక్షులకు ఆ తటాకం ఆశ్రయమిస్తోంది. ప్రకృతి ప్రేమికులకు ఆ చెరువు గట్టు ఎంతో ఇష్టం!

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : యూరోపియన్ దేశాల నుంచి వచ్చే వివిధ జాతుల పక్షులను తమ కెమెరాల్లో బంధించేందుకు పక్షి ప్రేమికులు ఉబలాట పడుతుంటారు. ప్రస్తుత చలి వాతావరణాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా శిడ్లఘట్ట శివార్లలో ఉన్న అమ్మనచెరువు వద్ద కాపు కాయడం నిత్యం కనిపించే దృశ్యాలే. చక్కని చిత్రాలను కెమెరా కంట్లో పడితేచాలని ఛాయాచిత్రగ్రాహకులు తపిస్తుంటారు. కొత్తకొత్త రెక్కలజీవులను వీక్షించడానికి సొంత వాహనాల్లో ఆ చెరువు వద్దకు వరుస కడుతుంటారు. చిక్కబళ్లాపుర జిల్లా శిడ్లఘట్ట సమీపంలోని ఆ చెరువు వద్దకు బెంగళూరుతోపాటు మైసూరు, ముంబయి తదితర ప్రాంతాల నుంచీనూ కెమెరాలను భుజానికి తగిలించుకుని వచ్చే వారి సంఖ్య తక్కువేమీ కాదు. ప్రతి ఏటా డిసెంబరు నుంచి మార్చి వరకు ఈ ప్రాంతంలోనే కనిపించే వివిధ జాతుల పక్షులు సంబరానికి కారణమవుతుంటాయి. ఐరోపా, మధ్య ఆసియా ప్రాంతాల నుంచి తెల్లకొంగలు ఎక్కువగా కదలివస్తుంటాయి. ఊలినెక్డ్ స్టార్క్, పెయింటెడ్ స్టార్క్, శ్యాండ్ పైపర్, బ్లాక్ వింగ్ స్టిల్ట్, గే హెరాన్, క్యాటిల్ ఎగ్రెట్, పాండ్ హెరాన్, లిటిల్ వింగ్ అనే జాతి పక్షులతో పాటు నీటి కొంగలు ఎక్కువగా వస్తున్నట్లు అటవీ శాఖాధికారులు వివరించారు. కనీసం 16 పక్షి జాతులను ఇక్కడ వీక్షించవచ్చు. విశాలమైన చెరువు గట్టు, చుట్టూ పెరిగిన చెట్లు వాటికి ఆవాసాలుగా మారాయి. ఇక్కడే గుడ్లను పెట్టి.. ఎగిరిపోతుంటాయి. ఆ గుడ్లు పొదిగాక. . గువ్వలన్నీ ఇక్కడే రెక్కలు తొడిగి సంచరిస్తుండటం ప్రస్తావనార్హం.

ఎన్నెన్నో రంగుల గువ్వల ఆకాశయానం

'హృదయ' విహారం..

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : మహదేవపుర కిమ్స్ ఆసుపత్రి నుంచి వైట్‌ఫీల్డ్‌లోని మరో ఆసుపత్రికి సోమవారం రాత్రి ఒక హృదయాన్ని తరలించారు. ట్రాఫిక్ మధ్యలోనే సైరన్ వేసుకుంటూ 10 కి.మీ.దూరంలోని ఆసుపత్రికి ఆ హృదయాన్ని ఏడు నిమిషాల్లోనే తీసుకువెళ్లారు. ట్రాఫిక్ పోలీసుల సహకారంతో త్వరగా దీన్ని తరలించగలిగామని కిమ్స్ వైద్యులు తెలిపారు. హృద్రోగ సమస్యలు ఎదుర్కొంటున్న బాధితునికి కొత్త గుండెను అమర్చిన అనంతరం పూర్తిగా కోలుకున్నాడు.

'మ్యూజిక్ మైలారి'పై కేసు

బాగలకోటె, న్యూస్‌టుడే : ఉత్తర కర్ణాటకకు చెందిన ప్రముఖ జానపద కళాకారుడు 'మ్యూజిక్' మైలారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అక్టోబరు 24న జిల్లాలోని మహాలింగపురలో సంగీత కచేరీ నిర్వహించారు. ఆ సమయంలో కళాకారులతో వచ్చిన ఒక బాలికను లాడ్జ్‌కు తీసుకువెళ్లి లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన ఆరోపణలు రావడంతో కేసు నమోదు చేశారు.

ఎడమకాలువ ఆధునికీకరణకు చర్యలు

హొసపేటె, న్యూస్‌టుడే: రాయచూరు, కొప్పళ జిల్లాలకు సాగు, తాగునీరందించే తుంగభద్ర ఎడమ కాలువ ఆధునికీకరణకు ఆరు నెలల్లో చర్యలు తీసుకుంటామని సింధనూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ హామీ ఇచ్చారు. ప్రభుత్వ జలవనరుల శాఖ విశ్రాంత కార్యదర్శి జి.టి.చంద్రశేఖరప్పతో కూడిన నిపుణ ఇంజినీర్ల బాదర్లి నేతృత్వంలో మంగళవారం ఎడమ కాలువను పరిశీలించారు.

చరిత్రను చాటే 'విజయ్ దివస్'

అమరవీరుల శిల వద్ద రక్షణ శాఖ అధికారులు

గౌరవ వందనం చేస్తున్న సిబ్బంది, అధికారులు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : పాకిస్థాన్‌పై 1971లో సాధించిన విజయానికి గుర్తుగా రక్షణ దళాల ఉద్యోగులు, అధికారులు మంగళవారం బెంగళూరులో 'విజయ్ దివస్'ను ఆచరించారు. బెంగళూరుతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని త్రివిధ దళాల కార్యాలయాలు, శాఖల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం చేశారు. నాటి యుద్ధంలో పాల్గొన్న కొందరు సీనియరు సైనికులు, అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల స్థూపాల వద్ద, లోక్‌భవన్ సమీపంలోని సైనిక స్మారకం ఆవరణలో విద్యార్థులు, అధికారులు, సైనిక దళాలు నివాళి అర్పించాయి. దేశభక్తి గీతాలను మిలటరీ బ్యాండ్ సిబ్బంది తమ వాద్యాలపై పలికించారు. ఎయిర్ మార్షల్ తేజిందర్ సింగ్ గార్డ్ ఆఫ్ హానర్‌ను అందుకున్నారు. వివిధ దళాలకు చెందిన అధికారులు జేకే గేరా, వీటీ మ్యాథ్యూ, ఎంఎస్ లోలాక్ష, ఐపీఎస్ అధికారి కేవీ శరత్ చంద్ర తదితరులు ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమరవీరుల స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న వాయుదళ అధికారులు

స్మరణ సంగీతాన్ని వినిపిస్తున్న బ్యాండ్ సిబ్బంది

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఆ ముసాయిదా రాజ్యాంగ వ్యతిరేకం

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార ముసాయిదా ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యతిరేకమైందని తక్షణం ఉపసంహరించుకోవాలని జేడీఎస్ నగర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తన స్వలాభం కోసం ముసాయిదా సిద్ధం చేసిందని ఆరోపించారు. తమకు అనుకూలమైన కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచే విధంగా వార్డులను విభజించారని ఆరోపించారు. ముసాయిదాలో అనేక లోపాలు ఉన్నాయని వాటిని సవరించాలని ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. బెళగావిలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో ఆఖరి రోజు ముసాయిదాను ఉభయ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించుకునే ప్రయత్నాల్లో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. తక్షణం వెనక్కి తీసుకుని ప్రజాసంఘాలు, ప్రజా ప్రతినిధులతో చర్చించి కొత్తగా ముసాయిదా సిద్ధం చేయాలని ఒత్తిడిచేశారు.

దళితులకు అండగా రక్షణ చట్టం

జాలహళ్లి పోలీసుస్టేషన్‌లో దళిత నాయకులతో మాట్లాడుతున్న ఎస్పీ

బెంగళూరు(జాలహళ్లి): దళితుల రక్షణకు అనేక చట్టాలున్నాయని వాటిని తెలుసుకోవాలని ఎస్పీ మేరీ శైలజ కోరారు. జాలహళ్లి పోలీసు స్టేషన్‌లో దళితుల హక్కులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఏ అన్యాయమైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళలు తమ రక్షణకు సహాయవాణి 1090 సంప్రదించాలని సూచించారు. గస్తీ వాహన వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

హోసూరు కబుర్లు

పాఠశాల అభివృద్ధికి సంజీవని సాయం

రూ.10 లక్షల బ్యాంకు డీడీని ప్రధానోపాధ్యాయినికి అందిస్తున్న ఎమ్మెల్యే

హోసూరు, న్యూస్‌టుడే: డెంకణీకోట రోడ్డులోని నాగమంగలం ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు సంజీవని బిల్డింగ్ మెటీరియల్స్ పరిశ్రమ ఆర్థిక చేయూతను అందించింది. పరిశ్రమ సీఎస్ఆర్ నిధి నుంచి పాఠశాల అభివృద్ధికి రూ.10 లక్షలు వితరణ చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో రూ.10 లక్షల బ్యాంకు డి.డి.ను హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్ చేతుల మీదుగా పాఠశాల హెచ్.ఎం అందుకున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఎం.కె. యూనియన్ కార్యదర్శి తొరపల్లి రామమూర్తి, తళి యూనియన్ మాజీ ఛైర్మన్ శ్రీనివాస్, పెద్దబేళగొండపల్లి పంచాయతీ మాజీ అధ్యక్షుడు శంకరప్ప, ఎల్లప్ప, శీనప్ప, లోకేశ్, సంజీవని బిల్డింగ్ మెటీరియల్స్ శ్రీనివాసమూర్తి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన అఖండ-2 థియేటర్

గ్రామాల నుంచి బస్సుల్లో తరలి వచ్చిన మహిళలు

హోసూరు, న్యూస్‌టుడే: నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రం విజయవంతంగా ప్రదర్శిస్తున్నారు. అభిమానులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. హోసూరు ప్రాంతంలో అధిక సంఖ్యలో నందమూరి తారక రామారావు, బాలకృష్ణ అభిమానులు చిత్రం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సందేశం, సనాతన ధర్మ ఆధారిత ప్రసంగం అందరికీ ఆసక్తిగా పేర్కొన్నారు. మంగళవారం మారుమూలన ఉన్న బుక్కసాగర గ్రామం నుంచి మూడు బస్సుల్లో పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు తరలి వచ్చారు. అందులో మహిళా ప్రేక్షకులు అధికంగా ఉండటం విశేషం. థియేటర్‌లో ఎన్టీఆర్, ఎన్బీకే జిందాబాద్ నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా బాలయ్య అభిమానులు వారికి విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు మునిరెడ్డి, బి.ఎం.మునిరాజ్, అప్పన్నగౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజ్, జయరాం, టైలర్ మునియప్ప, రామమూర్తి, తెలుగు ఉపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనుల పరిశీలన

పనులను సమీక్షిస్తున్న అధికారి

డెంకణీకోట న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను మంగళవారం సేలం మండల సూపర్‌వైజింగ్ ఇంజినీర్ శశికుమార్ తనిఖీ చేశారు. త్వరగా పనులను ముగించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట కృష్ణగిరి జిల్లా ఇంజినీర్ త్రిలోకసుందర్, ఉప ఇంజినీర్లు కవిత, నవీన్‌కుమార్, డేవిడ్ తదితరులు ఉన్నారు.

నాటు సారాపై అవగాహన ర్యాలీ

ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

డెంకణీకోట న్యూస్‌టుడే: నాటు సారా, మత్తు పదార్థాల వాడకం వల్ల ఏర్పడే కీడు గురించి మంగళవారం డెంకణీకోటలో రెవెన్యూ శాఖ తరపున ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థుల సహాయంతో నాటు సారా, మత్తు పదార్థాల వల్ల ఏర్పడే కీడు గురించి నినాదాలు చేస్తూ ఊరేగింపు చేశారు. ఊరేగింపు పట్టణ ముఖ్య వీధుల్లో కొనసాగిన ప్రదర్శన బస్సు నిలయం వద్ద ముగిసింది. ర్యాలీలో ఉప తహసీల్దారు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పోలీసులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుమలకు భక్తుల పాదయాత్ర

ముళబాగిలు, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఇక్కడ నుంచి 65 మంది భక్తులు పాదయాత్రగా బయల్దేరారు. ప్రధానోపాధ్యాయుడు కె.ఎన్.గోవిందగౌడ మాట్లాడుతూ ధార్మిక తీర్థయాత్రల సందర్శనతో మానసిక తృప్తి సాధ్యమని చెప్పారు. పూర్వీకులు అందించిన సంప్రదాయాలను పాటిస్తూ పురాణ ప్రసిద్ధ తిరుమల-తిరుపతికి పాదయాత్ర చేస్తున్నామన్నారు. 21వ వార్షిక పాదయాత్రలో మిత్రబృందం పాల్గొన్నామన్నారు. తాము ఏటా తిరుమలకు కాలినడకన సందర్శిస్తున్నట్లు తెలిపారు. బృందంలో ఉపన్యాసకుడు అప్పాజిగౌడ, రామస్వామి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

బస్టాండ్‌లో నిలిపిన ద్విచక్రవాహనాల సీజ్

ముళబాగిలు, న్యూస్‌టుడే: శ్రీనివాసపుర కేఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను సంస్థ అధికారి మాదేశ్ సమక్షంలో పోలీసులు సీజ్ చేశారు. బస్ స్టాండ్ వద్ద నందిని పార్లర్, ఏటీఎం మధ్యలో వాహనాలు పెట్టి నిమిషాల వ్యవధిలోనే పని చూసుకొని తిరిగి వచ్చి చూస్తే కనిపించకుండా పోయాయని పలువురు వాపోయారు. ఎటువంటి హెచ్చరిక లేకుండా పోలీసులు స్వాధీనం చేసుకోవడాన్ని వాహన యజమానులు విమర్శిస్తున్నారు. బస్టాండ్ సమీపంలో పార్కింగ్‌కు సరైన స్థలం లేదని రైతు సంఘం ఉపాధ్యక్షుడు పి.ఆర్.సూర్యనారాయణ తెలిపారు. ఏదో మూల నిలిపిన ద్విచక్రవాహనాల సీజ్ చేయడం సరికాదన్నారు.

ఛాతీ నొప్పితో పోలీసు మృతి

సుబ్రహ్మణ్యం

ముళబాగిలు, న్యూస్‌టుడే: తాలూకాలోని నంగలి పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం(50) మంగళవారం ఉదయం విధుల్లో ఉండగా అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలోనే మరణించారు. నగరంలోని సుంకు లేఔట్‌లో నివసించే ఆయనకు భార్య కుమారుడు ఉన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ బి.నిఖిల్, ఏఎస్పీ మనిషా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సతీష్ తదితరులు నివాళులు అర్పించారు.

ఉద్యోగులకు విద్యుత్తు కార్ల వితరణ

ఉద్యోగులకు ఎలక్ట్రిక్ కార్లను అందిస్తున్న సంస్థ డైరెక్టర్ కేవీ వేణుగోపాల్

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: రతన్‌టాటాను ఆదర్శంగా తీసుకున్న మౌర్య కాన్సెప్ట్స్ సంస్థ తన వద్ద పని చేస్తున్న ఆరుగురు ఉద్యోగులకు రూ.25లక్షలు విలువ చేసే ఎలక్ట్రిక్ కార్లను అందజేశారు. మంగళవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో ఆసంస్థ డైరెక్టర్ కేవీ వేణుగోపాల్ పని చేస్తున్న ఎంపిక చేసిన ఉద్యోగులకు ఎలక్ట్రిక్ కార్లను బహుమతిగా ఇచ్చారు. నిజాయతీగా సంస్థ అభివృద్ధి కోసం ఈ ఉద్యోగులు శ్రమించారని వారి సేవలను గుర్తించి రూ.1.5కోట్లు విలువ చేసే మహీంద్రా బీఈ.6 ఎలక్ట్రిక్ కార్లను అందించినట్లు తెలిపారు. హుబ్బళ్లి, బెళగావి, మైసూరు నగరాల్లో కార్లు పొందిన ఉద్యోగులు పని చేస్తున్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు! వంతెన పనులు షురూ!

డీకే చొరవతో రహదారులకు మోక్షం

మళ్లీ ప్రారంభమైన నిర్మాణ పనులు

ఓ వైపు నిర్మాణ పనులు పూర్తి

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: దాదాపు దశాబ్దిగా ఉన్న వెతలు తీరనున్నాయి. వాహన రద్దీ నుంచి సంచారుకు ఉపశమనం కల్పించేందుకు యశ్వంతపుర నుంచి గొరగుంటెపాళ్య వైపు సంచరించే రహదారి నందిని లేఔట్ రింగ్ రోడ్డు వద్ద చేపట్టిన వంతెన కింద పనులను ఎట్టకేలకు బీడీఏ ప్రారంభించింది. నిర్మాణ పనులు చేపట్టడం పట్ల వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించారు. ఇటీవల ఉపముఖ్యమంత్రి డీకేశివకుమార్ నగరంలో నిలిచిపోయిన వంతెనల గురించి సమీక్షించారు. అందులో నందినిలేఔట్ కింద వంతెన గురించి ఆరా తీశారు. 10ఏళ్లుగా నిలిచిన వంతెన పనులు తక్షణం ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో వంతెన పనుల మోక్షం లభించిందని బీడీఏ అధికారులు తెలిపారు. ఒకవైపు వంతెన పనులు పూర్తి చేశారు. కంఠీరవ స్టూడియో మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారు. ఆసమయంలో యశ్వంతపుర నుంచి నందినిలేఔట్ మీదుగా గొరగుంటెపాళ్య వైపు సంచరించేందుకు కింద వంతెన నిర్మాణం చేపట్టారు. 2015లో ప్రారంభమైన నిర్మాణపనులు భూస్వాధీనం, గుత్తేదారులకు బిల్లులు మంజూరు తదితర కారణాల వల్ల నిలిచిపోయాయి. స్థానికులు అనేకసార్లు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కాని పనులు సాగలేదు. రెండు ప్రభుత్వాలు మారినా వంతెనకు మోక్షం దొరకలేదు. యశ్వంతపుర వైపు మార్గంలో పనులు భూస్వాధీనం వివాదం వల్ల నిలిపివేశారు. ఇప్పుడు పనులు శరవేగంతో సాగుతున్నట్లు అధికారులు తెలిపారు. పూర్తయితే ఆప్రదేశంలో నెలకొన్న సంచార రద్దీ నియంత్రణలోకి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పేదలకు అన్యాయం జరుగుతోంది

సమితి సభ్యులతో డాక్టర్ ఆనంద్ కుమార్

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: ఉచిత హామీ పథకాలలోని నిబంధనల మార్పుతో పేదలు, దళితులకు అన్యాయం జరుగుతోందని ఏఐసీసీ షెడ్యూల్డు కులాల విభాగం జాతీయ సంయోజకుడు డాక్టర్ ఆనంద్ కుమార్ ఆరోపించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేడ్కర్‌ల సామాజిక న్యాయ పరికల్పనకు కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని విమర్శించారు. దిల్లీలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సంయోజకుల కార్యవర్గ సమావేశాలు, జాతీయ సలహా మండలి సభలో సోమవారం మాట్లాడారు. అణగారిన ఆత్మగౌరవాన్ని జాగృతి సన్నాహాలు చేపట్టాలని చెప్పారు.

సాంస్కృతిక పోటీల్లో మైసూరు జయకేతనం

బహుమతులు అందుకున్న అప్రమేయ, కార్తిక్, జీవన్, ప్రద్యుమ్న, భూమిక

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: తుమకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక భావగీతే పోటీల్లో మైసూరుకు చెందిన సద్విద్యా సంయుక్త పీయూ కళాశాల విద్యార్థి ఎ.ఆర్.అప్రమేయ రఘురాం విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని అందుకున్నాడు. రసప్రశ్న విభాగం పోటీల్లో ఇదే కళాశాలకు చెందిన కార్తిక్, జీవన్ ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఆంగ్ల చర్చా పోటీల్లో జ్ఞానోదయ పీయూ కళాశాలకు చెందిన ప్రద్యుమ్న రెండోస్థానం పొందగా, ఏకపాత్రాభినయం పోటీల్లో హుణసూరు ఆరాధన పీయూ కళాశాలకు చెందిన భూమికా మూడోస్థానాన్ని కైవసం చేసుకుంది.

పాలికె ఆసుపత్రుల ఉన్నతీకరణ

శ్రీరామపుర పాలికె గర్భిణి ఆసుపత్రిని పరిశీలిస్తున్న చీఫ్‌కమిషనర్

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) పరిధిలో ఉన్న ఐదు నగర పాలికెల వ్యాప్తిలో ఉన్న పాలికె ఆసుపత్రులను ఉన్నతీకరిస్తామని చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఇక్కడ ఆయన పడమటి నగర పాలికె పరిధిలోని శ్రీరామపుర, మూడలపాళ్య, హొసకెరె తదితర పాలికె గర్భిణి ఆసుపత్రులను సందర్శించారు. శ్రీరామపుర పాలికె గర్భిణి ఆసుపత్రి పాత భవనాన్ని తొలగించి కొత్తగా అన్ని సౌకర్యాలతో కూడిన 50 పడకల నాలుగు అంతస్తుల ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తామన్నారు. పేద మహిళలకు పాలికె ఆసుపత్రులు ఉత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆక్సిజన్ యూనిట్, మందులు దుకాణం, వైద్య నిపుణులు నియామకాలు తదితరాల్ని చేపడతామన్నారు.

భాజపా నాయకుడి సామాజిక సేవ

పాఠశాల బాలలకు సంచులు వితరణ చేసిన సోమశేఖర్ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి పాలికె మాజీ సభ్యుడు బి.సోమశేఖర్ తన పుట్టిన రోజును అభిమానులు, స్నేహితులతో కలిసి సామాజిక సేవ, పేదలకు వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆనందంగా జరుపుకొన్నారు. ఉచిత ఆరోగ్య, రక్తదాన శిబిరం, పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల వితరణ, మహిళలకు చీరలు, పాఠశాల బాలలకు పుస్తకాల సంచులు, ఆటోడ్రైవర్లకు సమవస్త్రాలను బి.సోమశేఖర్, మాలతీ సోమశేఖర్ వితరణ చేశారు.

బాంబు బెదిరింపు.. తుమకూరులో కలకలం

కార్యాలయ ప్రాంగణంలో కార్లను తనిఖీ చేస్తున్న పోలీసులు

జిల్లాధికారి కార్యాలయంలో క్షుణ్ణంగా గాలింపు

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు జిల్లాధికారి కార్యాలయంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు ఈ-మెయిల్ రావడంతో నగర పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం ఉదయం 7 గంటలకు ఈ వార్త వెలుగుచూసింది. దాంతో నగరంలో కలకలం చెలరేగింది. ఈ సమాచారం అందుకున్న వెంటనే నగర డీఎస్పీ చంద్రశేఖర్, సీఐ అవినాష్, నగర సబ్‌ఇన్‌స్పెక్టర్ చేతన్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలు పోలీసులు కార్యాలయానికి చేరుకున్నారు. జిల్లాధికారి కార్యాలయం ముఖ్య ద్వారం వద్ద గట్టి పోలీస్ భద్రతా ఏర్పాటు చేశారు. బాంబు నిర్వీర్యదళంతోపాటు, వాసన పసిగట్టే శునక దళంతో (డాగ్‌స్క్వాడ్) కార్యాలయంలో అణువణువు సూక్ష్మంగా గాలించారు. విధులకు విచ్చేస్తున్న ఉద్యోగుల బ్యాగ్‌లను తనిఖీలు చేశారు. కార్యాలయంలోకి వచ్చే ద్విచక్రవాహనాలు, కార్లు తదితరాలను శోధించారు. బాంబు బెదిరింపు ఆకతాయిల పనిగా తేలింది.

రెండు రోజులపాటు హైఅలర్ట్.. బాంబు బెదిరింపు ఈ-మెయిల్‌తో అప్రమత్తమైన పోలీసులు నగరంలో రెండు రోజులపాటు హైఅలర్ట్ పాటించనున్నట్లు జిల్లా ఎస్పీ కె.వి. అశోక్ ప్రకటించారు. అధికృత వెబ్‌సైట్‌కు బాంబు బెదిరింపు సందేశం రావడంతో ఈ మేరకు నిర్ణయించినట్లు మీడియాకు తెలిపారు. జిల్లాధికారి అధికారిక వెబ్‌సైట్‌కు బెదిరింపు సందేశం రావడంతో తీవ్రంగా పరిగణిస్తున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు. నగరంలోని బస్టాండులు, రైల్వేస్టేషన్, న్యాయాలయ ప్రాంగణాలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు జనసమర్ధ ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

స్వర్ణ మండ్య జట్టు కైవసం

కప్ అందిస్తున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

బెంగళూరు(యశ్వంతపుర): హుబ్బళ్లిలో జరిగిన ఐఎంఏ కేఎస్‌బీ క్రికెట్ పోటీ విజేతలకు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, స్వర్ణ గ్రూపు కంపెనీల సీఎండీ డాక్టర్ వీఎస్‌వీ ప్రసాద్ తదితరులు కలిసి ట్రోఫీలను అందజేశారు. కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న వైద్యులతో కూడిన 42 జట్లు ఈ టోర్నీలో పాల్గొన్నాయి. నాలుగు రోజుల పాటు బీవీబీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో పోటీలు నిర్వహించారు. మండ్య లయన్స్ జట్టు తొలి విజేతగా నిలిచింది.

20న రంగమిలన్ నృత్యం

కళాకారిణి సాచి వరుణ్

బెంగళూరు(బాణసవాడి),న్యూస్‌టుడే: నగరంలోని నాట్యాంజలి నృత్యశాలలో శిక్షణ పొందిన సాచి వరుణ్ ఈనెల20న రంగమిలన్ పేరుతో భారతనాట్య రంగప్రవేశం చేయనున్నారు. గురువు ఆచార్య అశోక్ కుమార్ వద్ద ఆమె నాట్యం నేర్చుకున్నారు. సాయంత్రం ఆరుగంటలకు కుమారస్వామి లేఔట్ డాక్టర్ ప్రేమచంద్ర సాగర్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమానికి ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ సి.ఆర్.చంద్రశేఖర్, బెంగళూరు సిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు సుకుమార్ కునా, దాససాహిత్య వేత్త డాక్టర్ ఎ.కుముద తదితరులు హాజరవుతారని ఆచార్య అశోక్‌కుమార్ తెలిపారు.

జడ్పీ సీఈఓ ఆకస్మిక తనిఖీ

గ్రామపంచాయతీలో తనిఖీలు నిర్వహిస్తున్న సీఈఓ ప్రభు

తుమకూరు, న్యూస్‌టుడే: చిక్కమాలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి జి.ప్రభు ఆకస్మింగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ దస్త్రాలను ఆయన పరిశీలించారు. వివిధ పథకాలకు సంబంధించిన పరిశీలనలు జరిపి వాటిలో తప్పులను గుర్తించారు. వెంటనే పరిశీలించి నివేదికలు అందించాలని జడ్పీ నుంచి విచ్చేసిన అధికారులకు సీఈఓ నిర్దేశించారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు వచ్చి ముఖ్యోపాధ్యాయునికి నాణ్యమైన విద్యాబోధన దిశలో చర్యలు తీసుకోవాలని సూచించారు. కనీస సౌకర్యాలు సమకూర్చాలన్నారు ఆనంతరం హోబళీ కేంద్రమైన పురవార గ్రామపంచాయతీ, తోవినకెరె గ్రామ పంచాయతీలను సందర్శించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులతో చేపట్టిన గ్రామపంచాయతీల అభివృద్ధి పనులు వాటి అమలుకు సంబంధించి స్థలపరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు.

చాముండి బెట్టపై పూజల్లో కుమారస్వామి

ఆలయంలో పూలు, పండ్ల ప్రసాదాన్ని అందుకుంటున్న కుమారస్వామి

పావగడ: కుమారస్వామి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జేడీఎస్ నాయకులు

మైసూరు, న్యూస్‌టుడే: తన పుట్టిన రోజును పురస్కరించుకుని కేంద్ర ఉక్కు శాఖ మంత్రి, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి చాముండి బెట్టపై మంగళవారం పూజలు చేయించుకున్నారు. మాజీ మంత్రి సారా మహేశ్, మాజీ ఎంపీ ప్రతాప్‌సింహ, దళ్ నాయకులతో కలిసి చాముండేశ్వరిని దర్శించుకున్నారు. ఆలయం ప్రధాన అర్చకుడు కుమారను సత్కరించి, ప్రసాదాన్ని అందించారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడుతూ, ఇతర ప్రాంతాలతో పోల్చితే కర్ణాటకలో ఆత్మహత్యలకు పాల్పడుతున్న అన్నదాతల సంఖ్య ఎక్కువని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు అధికారం కోసమే అంతర్గత పోరుతో కాలహరణ చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి పనులు చేయాలని కోరిన ప్రజలపై అవేవీ అవసరం లేదంటూ హోం మంత్రి పరమేశ్వర్ తుమకూరులో చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ఖండించారు.

జన్మదిన వేడుకల్లో దళ్ శ్రేణులు

పావగడ: పట్టణంలో దళ్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప నేతృత్వంలో కుమారస్వామి జన్మదిన వేడుకలను పలు సామాజిక సేవా కార్యక్రమాలు ఆచరించడం ద్వారా ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వసుపత్రిలోని రోగులకు, తుమకూరు రహదారిలో ఉన్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, రొట్టెల పంపిణీతో పాటు భోజనాలను వడ్డించారు.

తుమకూరు: నగరంలో కుమారణ్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా జేడీఎస్ కార్యాలయంలో పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు కేకు కోసి అందరికీ పంచారు. కుమారస్వామి ఆయురారోగ్యాలతో మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. సమారంభంలో మాజీ ఎమ్మెల్యే నింగప్ప, నాగరాజు, మధుసూదన్ జిల్లా జేడీఎస్ ప్రతినిధులు పదాధికారులు, మహిళా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బెంగళూరులో ఐపీఎల్ ప్రారంభ పోటీ

బీసీసీఐకి కేఎస్‌సీఏ మనవి

వెంకటేశ్ ప్రసాద్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: ఈసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) క్రికెట్ ప్రారంభ పోటీను బెంగళూరులో నిర్వహించాలని బీసీసీఐకి మనవి చేసుకున్నట్లు కర్ణాటక క్రికెట్ సంఘం(కేఎస్‌సీఏ) నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం మైసూరులో ఐపీఎల్ పోటీల సందర్భంగా వెంకటేశ్‌ప్రసాద్ మాట్లాడుతూ బెంగళూరులో ఐపీఎల్ పోటీ నిర్వహణకు బీసీసీఐతో చర్చించామన్నారు. ప్రతి ఏడాది ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన జట్టు తన సొంతగడ్డలో ప్రారంభపోటీ నిర్వహించాలనే సంప్రదాయం ఉందని చెప్పారు. గత ఏడాది ఆర్‌సీబీ గెలుపు సంబరాల నిర్వహణలో జరిగిన చేదు ఘటన కారణంగా కొత్త నిర్ణయాలు వెలువడ్డాయన్నారు. కర్ణాటక క్రికెట్ సంఘం ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ప్రతిష్టాత్మకమైన పోటీల నిర్వహణపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డి.కే.శివకుమార్ పోటీ నిర్వహణకు అంగీకరించారని వెంకటేశ్ ప్రసాద్ తెలిపారు. మైసూరులో అంతర్జాతీయ స్థాయి మైదానం నిర్మాణానికి చర్చలు జరుగుతున్నాయని తెలిపిన వెంకటేశ్‌ప్రసాద్ భవిషత్తులో క్రికెట్ అభివృద్ధికి ప్రాధాన్యమివ్వనున్నట్లు చెప్పారు.

24 నుంచి అంత్య సుబ్రహ్మణ్యం బ్రహ్మోత్సవాలు

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

పావగడ,న్యూస్‌టుడే: పావగడ తాలూకా నాగలమడకలో ఉత్తర పినాకిని నది ఒడ్డున వెలసిన అంత్య సుబ్రహ్మణ్య స్వామి బ్రహ్మోత్సవాలు, ఎద్దుల జాతర ప్రతి ఏటా మాదిరిగా ఈనెల 24 నుంచి ప్రారంభమై జనవరి 4 వరకు నిర్వహించనున్నట్లు దేవాదాయశాఖాధికారులు తెలిపారు. భక్తుల పాలిట కొంగు బంగారమై చెవిలో చీము, చర్మరోగాల సమస్యలు తీర్చే సుబ్రహ్మణ్య స్వామి జాతరకు కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్రల నుంచి అనేక మంది భక్తులు విచ్చేయనున్నారు. పావగడకు 16 కి.మీ.దూరంలో ఉన్న నాగలమడకకు షష్ఠి రోజు అధిక సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నారు.

బెంగళూరులో కారు చోరీ.. ప్రకాశంలో నిందితుల పట్టివేత

టంగుటూరు, న్యూస్‌టుడే: కారు దొంగిలించి దర్జాగా హైవేపై తరలిస్తున్న యువకులను ఆంధ్రప్రదేశ్‌లోని టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం చిన్న వాల్తేరుకు చెందిన సాలాడి జగదీష్, మరో ఇద్దరు యువకులు బెంగళూరులో ఓ కారు (మహేంద్ర థార్)ను మంగళవారం తెల్లవారుజామున దొంగిలించారు. ఎవరికీ అనుమానం రాకుండా నంబరు ప్లేటు మార్చి... పదహారో నంబరు జాతీయ రహదారిలో వస్తున్నారు. మరోవైపు వాహన యజమానులు అక్కడి పోలీసులను ఆశ్రయించారు. వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఉండడం... టంగుటూరు సమీపంలో ఉన్నట్లు చూపడంతో ఇక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిబ్బంది అప్రమత్తమై ఉదయం 11 గంటల సమయంలో టోల్‌ప్లాజా వద్ద మాటువేశారు. నంబరు ప్లేటు మార్చడంతో తొలుత గుర్తించలేకపోయారు. టోల్‌గేట్ దాటి కొంత దూరం వెళ్లాక అదే చోరీకి గురైన వాహనంగా గుర్తించి హైవే పోలీసులు వెంబడించారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వాహనాన్ని స్వాధీనం చేసుకొని... సదరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. టంగుటూరు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

(c) eenadu

బళ్ళారి

ఆకట్టుకున్న సంగీతాలాపన

కల్యయ్య స్వామికి తులాభారం

రాయచూరు, న్యూస్‌టుడే: నగరంలోని గానయోగి సంగీత పాఠశాల వారి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సంగీత ఆలాపన కార్యక్రమం ఆకట్టుకుంది. విద్యార్థులు మృదు మధురంగా ఆలపించి ప్రేక్షకులను రంజింప చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ కల్యయ్య అజ్జనకు భక్తులు తులాభారాన్ని నిర్వహించారు. స్వాములు శాంతమల్ల శివాచార్యులు, రాయచోటి వీరశివాచార్య, వీర సంగమేశ్వర శివాచార్య బాలలను ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాయచూరు గ్రామీణ శాసనసభ్యుడు బసనగౌడ దద్దల్ ప్రసంగించారు.

నా పూర్వజన్మ సుకృతం..

పుట్టినరోజున.. ప్రధానమంత్రితో చర్చిస్తున్న కుమారస్వామి

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన కార్యాలయానికి వచ్చిన కుమారకు పూలబొకే ఇచ్చారు. వివిధ అంశాలతో పాటు తన ఆరోగ్యం గురించి ప్రధాని వాకబు చేశారని ఆయన పేర్కొన్నారు. విదేశీ పర్యటనకు వెళ్లే ముందు తనను గుర్తుంచుకుని, పిలిపించుకుని మాట్లాడడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

శామనూరు సేవలు అపారం

నివాళులు అర్పిస్తున్న స్వాములు

రాయచూరు, న్యూస్‌టుడే: అఖిల భారత వీరశైవ లింగాయత్ మహాసభ జాతీయాధ్యక్షుడు, మాజీ మంత్రి దివంగత శామనూరు శివశంకరప్పకు నగరంలోని వీరశైవ కల్యాణ మండపంలో మంగళవారం శ్రద్ధాంజలి ఘటించారు. స్వామీజీలు శాంతమల్ల శివాచార్యులు, రాయచోటి వీరశివాచార్య తదితరులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరశైవ మహాసభ, వీరశైవ రుద్రసేన సంఘాల ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో లింగాయత్ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు. శామనూరు మృతితో సమాజం పెద్ద దిక్కును కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగ ప్రగతికి, పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

పన్నుల వసూళ్లు బాగు

అగ్రస్థానానికే ముందడుగు

జడ్పీ కార్యాలయం

రాయచూరు, న్యూస్‌టుడే: తొమ్మిది మాసాల వ్యవధిలో జిల్లాలోని 179 గ్రామ పంచాయతీలకు రూ. 11.49 కోట్ల పన్నుల వసూళ్లయ్యాయి. చెల్లింపుల్లో రాష్ట్రంలోనే 24వ స్థానంలో నిలబడింది. ఆర్థిక సంవత్సరం ముగిసే మున్నదర నెల ల్లోపు (మార్చి చివరికి) మొత్తం బాకీ రూ. 32.02 కోట్లను రాబట్టి అగ్ర వరసలో ఉండాలన్న సంకల్పంతో అధికారులు శ్రమిస్తున్నారు. 2025-26 ఏడాదికి సంబంధించి రూ. 16.62 కోట్లు, పాత బకాయిలు రూ. 26.94 కోట్లు మొత్తం రూ. 43.56 కోట్లను పన్నుల లక్ష్యాన్ని సాధించాలి. పంచాయతీలను ఆర్థికంగా పటిష్ఠం చేసి తద్వారా మౌలిక వసతుల కల్పనకు వివిధ పన్నులు విధిస్తారు. అయితే ఏటా సక్రమంగా వసూలు కావడం లేదు. ప్రధానమైన విద్యుత్తు బిల్లులు చెల్లించడం కష్ట సాధ్యంగా మారింది. వసూలుదారులు స్థానికంగా లైనందున చెల్లించాలని ప్రజలపై గట్టిగా ఒత్తిడి చేయలేకపోతున్నారు. ఫలితంగా బకాయిలు పేరుకుపోతున్నాయి. గత జడ్పీ సీఈవో రాహుల్ పాండ్యే పన్నుల ఆందోళన అభియాన్ ను ప్రారంభించారు. మొండి బకాయిలను రాబట్టేందుకు రాయితీ ప్రకటించడం సత్ఫలితాన్ని ఇచ్చింది. ప్రస్తుత సీఈవో ఈశ్వర్‌కుమార్ కాందూ ఉన్నతాధికారుల సహకారం తీసుకుని రాబడి పెంచాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాలూకా పంచాయతీ ఈవో పవార్‌కు నిర్దేశించారు. వీటి కారణంగా ఆదాయం పుంజుకుంటోంది. సిరుదు ఇంగా, సిరివార, అరకేరా తాలూకాల్లో వందశాతం పురోగతిని సాధించారు. ఈనాటి ఏమిటి తాలూకాల్లో అంచనాలకు మించి రాబట్టేందుకు ప్రణాళికను రూపొందించుకున్నారు.

సీఈవో ఈశ్వరకుమార్

హావేరిలో అంబిగర సాంస్కృతికోత్సవం

సమావేశంలో వివరిస్తున్న చౌడయ్య స్వామి

రాయచూరు, న్యూస్‌టుడే: అంబిగర శరణ సాంస్కృతిక పదో ఉత్సవాన్ని హావేరి జిల్లాలో జనవరి 14, 15 తేదీల్లో నిర్వహిస్తామని నిజశరణ అంబిగర చౌడయ్య గురుపీఠం (నరసీపుర) పీఠాధిపతి శాంత భీష్మ చౌడయ్య స్వామి వెల్లడించారు. ఆయన మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. తొలి రోజు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి శివకుమార్, చౌడయ్య శిలా మంటపాన్ని, కంచు విగ్రహాన్ని, మహర్షి వేదవ్యాస కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తారని వివరించారు. సామాహిక వివాహాలు, రక్తదాన శిబిరం, వచన కంఠపాఠ విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా గంగా మతస్థుల సమాజం అధ్యక్షుడు కె. శాంతప్ప, ప్రతినిధులు శరణప్ప, రామచంద్ర, జంబణ్ణ, హనుమప్ప పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థం

ఉడుపి: మాగడి తాలూకా చక్రబావి గ్రామానికి చెందిన ఎస్ సుహాస్‌కు, ఉడుపి నివాసి కాత్యాయినికి మంగళవారం ఆన్‌లైన్‌లోనే నిశ్చితార్థం జరిగింది. సుహాస్ కెనడాలో ఉద్యోగి. సెలవు మంజూరు కాకపోవడంతో ఉడుపికి రాలేక పోయారు. ఉడుపిలోని సరస్వతి సభాభవనంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిసెప్షన్ ఏర్పాటు చేశారు. కెనడాలో సోమవారం మధ్య రాత్రి అయినప్పుడు ఇక్కడ మిట్టమధ్యాహ్నం. కెమెరాకు ఉంగరాన్ని చూపించి తానే వేలికి ధరించగా, కాత్యాయిని కూడా కెమెరాకు ఉంగరాన్ని చూపించి, తన వేలికి పెట్టుకుంది.

సమన్వయంతోనే లక్ష్య సాధన

రాయచూరు, న్యూస్‌టుడే: రాయచూరులో పోలియో ఇమ్యునైజేషన్ విజయవంతానికి అధికారులు, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ జుబిన్ మహాపాత్ర సూచించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జిల్లా వ్యాప్తంగా పోలియో టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జిల్లా పాలనాధికారి పాత సభా భవనంలో మంగళవారం నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశానికి జుబిన్ అధ్యక్షత వహించి మాట్లాడారు. నగరంలో 143 బూత్‌లను నెలకొల్పామని వెలుపా 62,685 టీకాలు సంప్రదించినామని నిర్దేశించారు. తొలి రోజు బూత్‌ల్లో 100 శాతం టీకా వేసేందుకు శ్రమించాలని కోరారు. నాలుగు రోజుల్లో 35,560 మంది బాలలకు వ్యాక్సిన్ ఇవ్వాలన్న లక్ష్యాన్ని సాధించాలని కమిషనర్ కోరారు. సామాజిక మాధ్యమాలు, ప్రముఖ కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసే తేదీల గురించి ప్రచారం చేయాలని సూచించారు. జిల్లా ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర్ నందిశా, నగర పాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ మహ్మద్ షాకీర్, తాలూకా వైద్యాధికారి ప్రజ్వలకుమార్, ఆరోగ్య శిక్షణ దికారి ఈశ్వర దానప్ప పాల్గొన్నారు.

అధికారులతో సమావేశమైన కమిషనర్

లోకాయుక్తకు నూతన పీపీ

మల్లినాథ్ హీరేమఠ

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా లోకాయుక్త ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మల్లినాథ్ హీరేమఠను కర్ణాటక లోకాయుక్త అధికారులు నియమించారు. తక్షణం బాధ్యతలు చేపట్టాలని ఆదేశ పత్రంలో నిర్దేశించారు. మల్లినాథ్ అనుభవం కల్గిన లాయర్‌గా గుర్తింపు పొందారు. పలువురు న్యాయవాదులు ఆయనను అభినందించారు. గత కొంత కాలంగా పనిచేస్తున్న ఇందుధర్ పాటిల్‌ను బాధ్యతల నుంచి తప్పించారు.

ఆరు నెలల్లో ఎడమకాలువ ఆధునికీకరణ

తుంగభద్ర ఎడమకాలువ వద్ద ఇంజినీర్లతో సింధనూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ

హొసపేటె, న్యూస్‌టుడే: రాయచూరు, కొప్పళ జిల్లాలకు సాగు, తాగునీరందించే తుంగభద్ర ఎడమ కాలువ ఆధునికీకరణకు ఆరు నెలల్లో చర్యలు తీసుకుంటామని సింధనూరు ఎమ్మెల్యే బాదర్లి హంపనగౌడ హామీ ఇచ్చారు. ప్రభుత్వ జలవనరుల శాఖ విశ్రాంత కార్యదర్శి జి.టి.చంద్రశేఖరప్పతో కూడిన నిపుణ ఇంజినీర్ల బాదర్లి నేతృత్వంలో మంగళవారం ఎడమ కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచూరు, కొప్పళ జిల్లాలను కలుపుకొని సుమారు 261 కిలోమీటర్ల పొడవైన ఎడమకాలువ పరిధిలో 6.3 లక్షల ఎకరాల ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. కాలువ నీరు సునాయాసంగా పారాలంటే పలు ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన అవసరం చాలా ఉందన్నారు. దీనికోసం రూ. 430 కోట్లతో డీపీఆర్ సిద్ధమైంది. ప్రస్తుతం పరిశీలనకు వచ్చిన నిపుణ ఇంజినీర్లు నివేదిక ఇచ్చిన వెంటనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి, పనులు ప్రారంభిస్తామన్నారు. ఆధునికీకరణకు రూ.వెయ్యి కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. పాపయ్య సొరంగం మార్గం వద్ద జలాలు పలచగా పారుతాయి. ఆ సొరంగ మార్గాన్ని విస్తరించే పనులు కూడా చేపడతామని తెలిపారు. 1983లో రూ.1600 కోట్లతో ఈ కాలువ ఆధునికీకరణ పనులు జరిగాయి, ప్రస్తుతం కాలువగట్లు బలహీనపడ్డాయని విచారం వ్యక్తం చేశారు. నిపుణుల బృందంలో విశ్రాంత ముఖ్య ఇంజినీర్లు మాధవ, కె.మోహన్, ఎస్.హెచ్.మంజప్ప, కె.కె.హవల్గి, సొరంగ నిర్మాణ నిపుణుడు ఉమేశ్ హెగ్డే, తదితరులు ఉన్నారు.

మురికివాడల సమస్యలపై చర్చకు హామీ

మంత్రికి వివరిస్తున్న రాష్ట్ర సంచాలకుడు

రాయచూరు, న్యూస్‌టుడే: మురికివాడల సమస్యలను చర్చించి, పరిష్కరించేందుకు బెంగళూరులో సమావేశం ఏర్పాటు చేస్తానని వసతి శాఖ మంత్రి జమీర్ అహ్మద్ హామీ ఇచ్చారు. మురికివాడల జనాందోళన రాష్ట్ర సంచాలకుడు నరసింహమూర్తి నేతృత్వంలో కల్యాణ కర్ణాటక విభాగం, రాయచూరు జిల్లా సంచాలకుడు జనార్దన హళ్లిబెంచి తదితరులు బెళగావిలో మంత్రితో సమావేశమై సమస్యలను ఏకరువు పెట్టారు. రాష్ట్రంలో ప్రైవేటు యజమానుల ఆధీనంలో ఉన్న 709 మురికివాడల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, అవకాశం ఉన్న వాటిని అధికారికంగా గుర్తించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో బళ్లారి, తుమకూరు, బెళగావి, హుబ్బళ్లి, విజయపుర జిల్లాల ప్రతినిధులు ఉన్నారు.

సైబర్ నేరాలను కట్టడి చేద్దాం

మేనేజర్లతో సమావేశమైన ఎస్పీ పుట్టమాదయ్య

రాయచూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాల నియంత్రణకు బ్యాంకు మేనేజర్లు సహకరించాలని ఎస్పీ పుట్టమాదయ్య కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో మంగళవారం బ్యాంకు అధికారుల సమావేశం జరిగింది. అధ్యక్షత వహించిన ఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాల్లోని ఫుటేజీలను ఏడాది పాటు భద్రంగా ఉంచాలన్నారు. ప్రతి బ్యాంకులో సైబర్ సహాయవాణి 1930 స్పష్టంగా కన్పించేలా, నేరాల్లో వలలో పడకుండా ఖాతాదారులను చైతన్య పరిచే సందేశాలను నామఫలకంలో పొందు పరచాలని సూచించారు. కరెంట్ ఖాతాలు తెరిచే ముందు స్థల పరిశీలన జరపాలని, ఆన్‌లైన్‌లో నగదు జమ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి బ్యాంకులో, ఏటీఎంలో సీసీ కెమెరాలను అమర్చాలని, సెక్యూరిటీ గార్డులను 24 గంటలు విధుల్లో ఉంచాలని, సైబర్ నేరస్థుల బారిన పడ్డవారి ఖాతాలను సందేహాన్ని పంపిన వెంటనే అకౌంట్‌ను స్తంభింప చేయాలని సూచించారు. నగదును డ్రా చేసుకుని వెళ్లే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఏమార్చే ప్రయత్నం చేస్తే అప్రమత్తతతో వ్యవహరించేలా తెలపాలని కోరారు. సైబర్ క్రైం విభాగం డీవైఎస్పీ వెంకటేశ్, లీడ్ బ్యాంకు మేనేజర్ సుదీంద్ర పాల్గొన్నారు.

వలలో చిక్కి పులి విలవిల

మడికేరి, న్యూస్‌టుడే: కుశాలనగర తాలూకా చట్టళ్లి సమీపంలోని శ్రీమంగళ గ్రామంలో వలలో చిక్కుకుని ఒక పులి మరణించింది. జింకలు, కుందేళ్లు, అడవి పందుల కోసం వేటగాళ్లు వేసిన ఒక వలలో చిక్కుకున్న మగ పులి, దాని నుంచి బయటపడే ప్రయత్నంలో ఉచ్చు బిగియడంతో మరణించిందని మంగళవారం గుర్తించారు. కుశాలనగర అటవీ విభాగం అధికారులు దర్యాప్తు చేపట్టారు.

ఉపాధి హామీ కార్మికులకు వైద్య పరీక్షలు

కార్మికుల్ని పరీక్షిస్తున్న వైద్యులు

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకా పంచాయతీ, మద్లాపూర్ గ్రామ పంచాయతీ, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో చికలపర్వి గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న చోటికే ఆరోగ్యాధికారులు, సిబ్బంది వచ్చి నరేగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యాధికారి పాండురంగ మాట్లాడుతూ ప్రస్తుతం అధిక చలి ఉందని గోరు వెచ్చని నీరు తాగాలన్నారు. దగ్గు, జ్వరం, కఫం ఎక్కువగా వస్తే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల్ని సంప్రదించాలన్నారు. ఐఈసీ సంయోజకుడు ఈరేశ్ మాట్లాడుతూ నరేగా కూలి వేతనాల్లో స్త్రీ, పురుషులకు సమానంగా రూ.370 ఇస్తున్నట్లు తెలిపారు. ఉన్న చోటే 100 రోజుల పనిదినాలు కల్పిస్తున్నామని, కార్మికులు వలసలు వెళ్లనవసరం లేదన్నారు. ఆరోగ్య నిరీక్షణాధికారి చిదానందప్ప, సముదాయ సురక్షాధికారిణి మంజుల, మహ్మద్ సాబ్, పాతిమా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ నిండుగా.. చర్చలు వేడిగా!

ఓ ప్రశ్నకు బదులిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

దిగువసభలో మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

ప్రశ్నలు సంధిస్తున్న ఎమ్మెల్యే మునిరత్న

విధానపరిషత్‌లో మాట్లాడుతున్న మంత్రి బైరతి సురేశ్

బెళగావి, న్యూస్‌టుడే: ఇటు విధానసభ.. అటు విధానపరిషత్ చర్చల వేదికతో ఉడికిపోయాయి. సభాపర్వం ఏడో రోజుకు చేరుకున్న నేపథ్యంలో విపక్షం వాడిగా ప్రశ్నలు సంధించడంతో అధికార పక్షంలో కదలిక జోరందుకుంది. ప్రశ్నలు దూసుకొస్తున్నా.. ఎదుర్కోవడం అధికార పక్షానికి సవాల్‌గా మారింది. 'ముఖ్యమంత్రి' కుర్చీ అంశం చర్చకు వచ్చిన నేపథ్యంలో సభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హావభావాలు 'సీరియస్' రాజకీయాలకు దర్పణం పట్టాయి. విపక్ష నేత అశోక్, భాజపా సభ్యులు సురేశ్ కుమార్, మునిరాజు, బసనగౌడ పాటిల్ యత్నాళ్, మునిరత్న తదితరులు ఎక్కుపెట్టిన వాగ్బాణాలు మంత్రివర్గాన్ని ఉక్కిరిబిక్కిరి చేశాయి. చిక్కబళ్లాపుర ఎంపీ సుధాకర్ నియోజకవర్గాల పరిధిలోని కొన్ని ప్రాంతాలు జీబీఏలోకి వస్తాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించడం ప్రస్తావనార్హం. నిధుల సంస్థల ప్రతినిధులు, పరిషత్తు సభ్యులను జీబీఏ సభ్యులుగా చేర్చేందుకు ఈ సవరణ తీసుకువచ్చామని ఆయన వివరించారు. డీకే మాట్లాడుతున్న సమయంలో జాలహళ్లి అండర్‌పాస్ పనులను ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే ఎస్.మునిరాజు ప్రస్తావించారు. ఇదే అంశానికి సంబంధించి రాజరాజేశ్వరినగర ఎమ్మెల్యే మునిరత్న లేచి నిలబడగా, 'వాట్ మిస్టర్ ముని' అని శివకుమార్ ప్రశ్నించారు. 'చెప్పండి సార్..' అని కోరుతూ 'పనులకు సంబంధించి టెండర్లను బొమ్మై ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారని గుర్తు చేశారు.

సభలో మాట్లాడుతున్న హోం మంత్రి డాక్టర్ పరమేశ్వర్

సభాపర్వ వీక్షణకు కదలివచ్చిన విద్యార్థులతో గ్యాలరీ కిటకిట

సర్కారును నిలదీస్తున్న విపక్ష నేత అశోక్

ఎగువసభలో మంత్రి దినేశ్ గుండూరావు వివరణ

ఎగువసభలోనూ...

మనీడల్లో ఆజాన్ సమయంలో లౌడ్ స్పీకర్లను ఇప్పటికీ వినియోగిస్తున్నారని భాజపా సభ్యుడు డీఎస్ అరుణ్ అభ్యంతరం తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే స్పష్టం చేశారు. దీనిపై నిఘా ఉంచాలని అన్ని పోలీసు ఠాణాలకు లేఖలు రాస్తామని ప్రకటించారు. పుట్టబోయేది ఆడబిడ్డ అని తెలిస్తే భ్రూణ హత్యలకు పాల్పడేవారిని ఉపేక్షించబోమని, ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమిస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. అన్ని జిల్లాసుపత్రుల్లో డేకేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని వైద్యవిద్య, కౌశలాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ శరణు ప్రకాశ్ పాటిల్ ప్రకటించారు.

మోసగాళ్లపై కఠినచర్యలు..

దినపత్రిక చూపించి ఓ ప్రశ్న అడుగుతున్న శరవణ

మాట్లాడుతున్న మంత్రి మధు బంగారప్ప

ప్రశ్నలు సంధిస్తున్న ప్రతాప నాయక

పెద్దలసభలో ఉమాశ్రీతో మాట్లాడుతున్న బీకే హరిప్రసాద్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: బెంగళూరు నగర పరిధిలో గృహ నిర్మాణ యోగ పథకాల వస్తువుల వ్యాపారులు ప్రజలను మోసగిస్తే కఠినచర్యలు తప్పవని ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి కె.హెచ్.మునియప్ప హెచ్చరించారు. బెళగావిలో విధానపరిషత్ ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు రమేశ్ బాబు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. కొందరు వ్యాపారులు ఇళ్ల స్థలాలు, గృహాలు, ఫ్లాట్స్ తదితర వాటి ప్రకటనలతో ప్రజలను మోసగిస్తున్నట్లు గుర్తించామన్నారు. నిర్ణయించిన ధరల ప్రకారం వస్తువులను విక్రయించాలని, ఎక్కువ సొమ్ము గుంజితే కఠిన చర్యలు తప్పవన్నారు. ధరలు పెంచి విక్రయిస్తున్న వారిపై ఇప్పటి వరకు 2,334 కేసులు నమోదు చేసినట్లు గుర్తు చేశారు.

త్వరలో స్థానిక ఎన్నికలు..

• నగర, పురసభలు, పట్టణ పంచాయతీలకు సంబంధించి 187 సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామని పురపాలక వ్యవహారాల శాఖ మంత్రి రహీంఖాన్ తెలిపారు. భాజపా సభ్యుడు ప్రతాప్ సింహనాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ వార్డుల రిజర్వేషన్ల కేటాయింపుల్లో జాప్యం జరగడంతో ఎన్నికలు వాయిదా పడినట్లు గుర్తు చేశారు. రిజర్వేషన్ల కేటాయింపు, వార్డుల పునర్విభజన తదితర ప్రక్రియలను త్వరగా పూర్తి చేస్తామన్నారు.

• నగర, స్థానిక సంస్థల్లో పని చేసే వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే ప్రతిపాదనలు పరిశీలిస్తున్నామని మంత్రి రహీంఖాన్ తెలిపారు. సభ్యులు హేమంత్‌నాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ ఈ ప్రక్రియ పూర్తికి ఆర్థిక శాఖ అనుమతులు కోరినట్లు వివరించారు. పౌర సంస్థల ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని తమను పలువురు అభ్యర్థించారని, ఇప్పటికే ఆర్థిక శాఖ ముందు ఉంచామన్నారు. ఆ ప్రతిపాదన ఆర్థిక శాఖ ముందు ఉందన్నారు.

కన్నడ బోధన..

సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ తదితర పాఠ్యాంశాలను బోధించే పాఠశాలల్లో తప్పనిసరిగా కన్నడభాష నేర్పించాలని ఆదేశించినట్లు ప్రాథమిక విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప తెలిపారు. భాజపా సభ్యుడు రవికుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ కన్నడ భాష అమలు ఆ పాఠశాలల్లో నిఘా పెట్టామని, అమలు చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆనేకల్ తాలూకా దొమ్మసంద్రలో ఓ పాఠశాలలో కన్నడ భాషను నిర్లక్ష్యం చేయడంతో చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు.

రాచనగరిలో రాష్ట్రపతికి ఘనస్వాగతం

ముర్మును స్వాగతం పలికేందుకు వరుసలో నిలబడిన గహ్లోత్, కుమారస్వామి, చెలువరాయస్వామి, డాక్టర్ కుమార్

మైసూరు, న్యూస్‌టుడే: మండ్య జిల్లా మళవళ్లి సుత్తూరు మఠంలో శివరాత్రి శివరాత్రీశ్వర స్వామి 1066 జయంతిలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు గవర్నర్ గహ్లోత్, కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, మంత్రి కె. వెంకటేశ్, జిల్లాధికారి లక్ష్మీకాంతరెడ్డి, నగర పోలీసు కమిషనర్ సీమా లట్కర్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో మళవళ్లికి వెళ్లారు. గహ్లోత్, కుమారస్వామి, మంత్రి చెలువరాయ స్వామి, జిల్లాధికారి డాక్టర్ కుమార్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. కార్యక్రమం ముగిసిన అనంతరం హెలికాప్టర్‌లో మైసూరు చేరుకున్నారు. మైసూరు ఎంజీ రోడ్డులోని ర్యాడిసన్ బ్లూ హోటల్‌లో రాష్ట్రపతి బస ఏర్పాటు చేశారు. నేటి ఉదయం 9.30కు వచ్చినా సేవకు చెందిన విమానంలో ఢిల్లీ వెళ్తారని అధికారులు తెలిపారు. రాష్ట్రపతి బసను దృష్టిలో ఉంచుకుని హోటల్, చుట్టుపక్కల ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. విమానాశ్రయం నుంచి నంజనగూడు రహదారి మార్గంలో ఆమె హోటల్‌కు వస్తున్న సమయంలో వాహన సంచారాన్ని పూర్తిగా మళ్లించారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

హాసన, న్యూస్‌టుడే: కాటీహళ్లి టిపర్స్ కాలనీలో విద్యుదాఘాతంతో బిహారుకు చెందిన బరిసిల్ (18) అనే యువకుడు మంగళవారం మరణించాడు. అతని సహచరుడు సలీం (17) తీవ్రంగా గాయపడ్డాడు. తమ సహచరుడు కూడా విద్యుదాఘాతానికి గురయ్యాడని గుర్తించి అక్కడే ఉన్న మరో ముగ్గురు కార్మికులు పరుగెత్తారు. వీరిద్దరూ స్తంభం ఎక్కి మరమ్మతు చేస్తున్న సమయంలో తీగలుగా విద్యుత్తు ప్రసరించడంతో ప్రమాదం సంభవించింది. సలీంను చికిత్స కోసం జిల్లాసుపత్రికి తరలించారు. హాసన గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

బావిలో పడి మరణించిన చిన్నారి

ఉడుపి, న్యూస్‌టుడే: ఏడాదిన్నర వయస్సున్న కీర్తన అనే బాలిక బావిలో పడి మరణించింది. అమెను ఎత్తుకున్న మరొ చేతితో నీటిని తోడేందుకు కీర్తన తల్లి సయన ప్రయత్నించగా, చిన్నారి అదుపుతప్పి బావిలో పడిపోయింది. తాడును నడుముకు కట్టుకుని బావిలోకి దిగి సయన తన కుమార్తెను బయటకు తీసుకువచ్చింది. అప్పటికే ఆమె మరణించిందని గుర్తించారు. ఉడుపిలోని కిన్నిముల్కి ప్రాంతంలో ఈ ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఉడుపి నగర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1617.32	1629.10
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	514	2,941
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	17,033	6,154
నీటి నిల్వ (టి.ఎం.సి)	54.138	90.717

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

24 నుంచి తుంగభద్రకు కొత్త గేట్ల అమరిక పనులు

హొసపేటె, న్యూస్‌టుడే: ఈ నెల 24 నుంచి తుంగభద్రకు కొత్త గేట్ల బిగింపు పనులు ప్రారంభమవుతాయని తుంగభద్ర మండలి కార్యనిర్వాహక ఇంజినీరు ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నిపుణుల బృందంతో కలిసి ఆనకట్టను పరిశీలించిన తరువాత మాధ్యమాలతో మాట్లాడారు. ఇప్పటికే నాలుగు పాత గేట్లను నిపుణులు తొలగించారు. మిగిలిన గేట్ల తొలగింపు పనులు వేగంగా జరుగుతున్నాయి. తొలుత 18వ గేటు బిగింపు పనులు చేపడతామని తెలిపారు. సుమారు 40 టన్నుల ఒక్కో గేటును 12 విడిభాగాలుగా తీసుకొచ్చి బిగిస్తామన్నారు. మే నెల చివరిలోగా గేట్ల బిగింపు పనులు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

In The Court of The VIIIth Addl. Motor Accidents Claims Tribunal Judge, Nellore, A.P.
M.V.O.P.No. 261 / 2025
1. Thatiparthi Nagarathnaiah and 2 Others ...Claimants
Vs
1. Vadde Rudraiah
1 Other ... Respondents
Notice to 1st Respondent
Vadde Rudraiah, S/o V.Thimmappa,(Owner Cum Driver of Ashok Leyland Goods Carrier Lorry), Residing at W.No.32, Near Shiva Ice Cream, Near MP Pakirrappa House, Bellary, Karnataka.
M.V.O.P. 261/2025 ... 9-1-2026 ...
T.V. ... B.A., B.L.,
... B.A., LL.B.,

ఫార్మా హబ్‌గా ఒడిశా

పెట్టుబడులకు ప్రభుత్వ గ్యారంటీ: సీఎం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఒడిశా ఫార్మా హబ్‌గా అవతరిస్తోందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం భువనేశ్వర్‌లోని వికాంత్ తాజ్ అతిథి భవనంలో ఫార్మా సమ్మిట్-2025 ఒడిశా' పెట్టుబడిదారుల సదస్సు జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం ఖుర్దా ప్రాంతంలో ఏర్పాటైన ఫార్మా పార్కు, మెడికల్ డివైస్ పార్కులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో ముందంజలో ఉన్న రాష్ట్రం ఫార్మాస్యూటికల్ రంగంలోనూ రాణిస్తోందని చెప్పారు. హెల్త్ సిటీగా గుర్తింపు పొందిన జంట నగరాల్లో (భువనేశ్వర్, కటక్) ఫార్మా పరిశ్రమలు ప్రారంభించేవారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, పెట్టుబడులకు గ్యారంటీగా నిలుస్తుందని చెప్పారు. స్థలం, మంచినీరు, విద్యుత్తు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా మోహన్ ఫార్మారంగం ప్రతినిధులతో ముఖాముఖి చర్చించారు. 42 గ్రూపులతో నిర్మాణాలకు సంబంధించి ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. 38,406 మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని అంచనా. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి సంపద్ స్వాయిన్, ఆరోగ్యశాఖ మంత్రి ముఖేష్ మహలింగ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహూజా, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై సీఎం మోహన్‌కు గజమాలతో సత్కారం జరిగింది.

మోహన్‌కు గజమాలతో సత్కారం

సదస్సులో పాల్గొన్న ఫార్మారంగం ప్రతినిధులు

బాలికపై సామూహిక అత్యాచారం

ప్రధాన నిందితుడి పరారీ: ఇద్దరి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో గల ధౌళి పరిధిలో దయ నది చేరువలోని శిశుపాలగడ వద్ద ఈ నెల 10న 17 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. ఈ ఘటన మంగళవారం వెలుగులోకి రావడంతో రాజధానిలో ఇది చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే.. 10వ తేదీ సాయంత్రం యువతి తన స్నేహితునితో కలిసి బైకులో శిశుపాలగడ విహారానికి వెళ్లింది. అక్కడ అయిదుగురు వారిని అడ్డగించి నగదు, మొబైల్ ఫోన్లు తీసుకుని యువకుడ్ని చితకబాదారు. తర్వాత బాలికను దూరంగా తీసుకెళ్లి ముగ్గురు సామూహిక అత్యాచారం చేశారు. తర్వాత పరారయ్యారు. రాత్రి ఇంటికి వచ్చిన బాధితురాలు, ఆమె స్నేహితుడు కుటుంబ సభ్యులకు విషయం తెలిపారు. 11వ తేదీ ఉదయం ధౌళి ఠాణాలో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు. తర్వాత విషయం తెలుసుకున్న డీసీపీ జగ్మోహన్ మీనా దీన్ని తీవ్రమైన ఘటనగా పరిగణించారు. అత్యాచారానికి పాల్పడిన వారిలో ప్రధాన నిందితుడు పరారు కాగా, మంగళవారం మరో ఇద్దరు బిభుప్రసాద్ మిశ్ర, కాళింది పాత్రలను అరెస్టు చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ దర్యాప్తు చేపట్టింది. కమిషన్ సభ్యురాలు ఊర్మిళా మహాపాత్ర్ మంగళవారం పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితురాలికి వైద్య పరీక్షలు చేయించి వాంగ్మూలం రికార్డు చేసిన పోలీసులు ప్రధాన నిందితుని కోసం గాలిస్తున్నారు.

క్షీణించిన శాంతిభద్రతలు

ఘటనపై విపక్షనేత నవీన్‌పట్నాయక్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకిది నిదర్శనమన్నారు. రాష్ట్ర రాజధానిలో మహిళలకు భద్రత కరవైందని, అత్యాచార ఘటనలు పెరిగాయని ప్రభుత్వ వైఫల్యానికిది పరాకాష్ఠ అని పేర్కొన్నారు. ఇకనైనా పాలకులు శాంతిభద్రతలపై దృష్టి సారించి, మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ వ్యాఖ్యలు తగదు

ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ 'ఎక్స్'లో నవీన్‌కు సమాధానమిచ్చారు. 'అపారమైన పాలనానుభవం గల మీ నోట ఈ వ్యాఖ్యలు తగవు' అని పేర్కొన్నారు. మీ పాలనా కాలంలో ఎన్నో ఘటనలు జరిగాయని, ఎవర్నికైనా న్యాయం జరిగిందా అంటూ ప్రశ్నించారు. అత్యాచార ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించిందని, ఇద్దరు నిందితులు అరెస్టయ్యారని, నిందితులకు కఠిన శిక్ష తప్పదన్నారు.

కుమార్తెపై తండ్రి అత్యాచారం: జీవిత ఖైదు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఝార్సుగుడ జిల్లా సదర్ ఠాణా పరిధిలో 17 ఏళ్ల కుమార్తెపై తండ్రి అత్యాచారం చేసిన ఘటనను విచారించిన ఝార్సుగుడలోని ప్రత్యేక పోక్సో న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. నిందితుడైన తండ్రికి (39) జీవిత ఖైదు శిక్షతోపాటు రూ.50 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. బాధిత బాలికకు రూ.10.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఎ)కు సూచించిందని ఝార్సుగుడ ఎస్పీ కార్యాలయవర్గాలు తెలిపాయి. గర్వా (ఝార్ఖండ్) జిల్లా కండే ఠాణా పరిధిలోని కొరగెయిన్‌కు చెందిన బాధితురాలు కొన్నాళ్లుగా ఝార్సుగుడ సదర్ ఠాణా పరిధిలోని కబరస్థాన్‌పడా ప్రాంతంలో ఉంటోంది. తనకు వండి పెట్టేందుకు ఎవరూ లేరని నిందితుడు ఆమెను ఝార్సుగుడ తీసుకెళ్లాడు. అక్కడ ఈ ఏడాది జులై 8న ఆయన కుమార్తెపై అత్యాచారం చేశాడు. మరుసటి రోజు మధ్యాహ్నం బాధితురాలు ఠాణాలో ఫిర్యాదు చేసింది. పోలీసులు ఝార్సుగుడ ఎస్పీ రెడ్డి రాఘవేంద్ర గుండాల పర్యవేక్షణలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఆధారాలు సేకరించి, న్యాయస్థానంలో సమర్పించి నిందితుడికి శిక్ష పడేలా చూశారని ఎస్పీ కార్యాలయవర్గాలు పేర్కొన్నాయి.

పనుల నాణ్యత పరిశీలనపై ప్రత్యేక దృష్టి

పర్యవేక్షకుల నియామకానికి సర్కారు నిర్ణయం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి శాఖ(ఆర్డీ) పరిధిలో జరిగే వివిధ పనుల నాణ్యత పరిశీలనపై సర్కారు ప్రత్యేక దృష్టిసారిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా పర్యవేక్షకుల నియామకానికి నిర్ణయించింది. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన ఇంజినీర్లు, నిపుణులు, అర్హులైన విశ్రాంత ఇంజినీర్లను మోహరింపజేయనుంది కేంద్ర, రాష్ట్ర పథకాలకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టనున్న మౌలిక వసతులు(రహదారి, తాగునీరు, నివాసాలు), సాంఘిక సంక్షేమ(ఆరోగ్యం, విద్య) పనులకు దీనిని వర్తింపజేయనున్నారు. వీటికి సంబంధించి రహదారి, వంతెన, భవన నిర్మాణ పనుల్లో నాణ్యతను పర్యవేక్షకులు పరిశీలించనున్నారు. ఇందుకోసం గ్రామీణాభివృద్ధి శాఖ పలు మార్గదర్శకాలను సిద్ధం చేసినట్లు సమాచారం.

★ పర్యవేక్షకులుగా నియామకం అయ్యేందుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేట్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి, లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కార్యనిర్వాహక ఇంజినీర్ (ఈఈ) ర్యాంకు హోదాకు సమానంగా ఉండే విశ్రాంత ఇంజినీర్లను అర్హులుగా పేర్కొంది. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలు, ఐఐటీ, ఎన్ఐటీల్లో పనిచేస్తున్న లేదా విశ్రాంత బోధకులు సైతం అర్హులని సర్కారు స్పష్టం చేసింది.

★ **రూ. 39,221 కోట్లు..:** శాఖ పరిధిలో పలు అభివృద్ధి పనుల కోసం 2025-26లో రూ.39,221 కోట్ల బడ్జెట్‌ను సర్కారు కేటాయించినట్లు ప్రభుత్వవర్గాలు పేర్కొన్నాయి. సింహభాగం నిధులను రహదారులు, గృహనిర్మాణం, తాగునీరు మెరుగు వంటి వాటికి సమకూర్చుతున్నట్లు వెల్లడించాయి.

అధ్వానంగా రహదారి

అమిత్.. ఆలోచన అదరహో...

వినూత్న ఆవిష్కరణ చేసిన తొమ్మిదో తరగతి విద్యార్థి

'స్మార్ట్ హెల్మెట్'ను ప్రదర్శిస్తున్న 9వ తరగతి విద్యార్థి కుమార్ అమిత్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: 'రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా శిరస్త్రాణాలు (హెల్మెట్) ధరించని చోదకులు మృత్యువాత పడుతున్నారు. ఇదే 'స్మార్ట్ హెల్మెట్' తయారీకి నాంది' అని తొమ్మిదో తరగతి విద్యార్థి కుమార్ అమిత్ అన్నాడు. గంజాం జిల్లా శెరగడ సమితిలోని ఒడిశా ఆదర్శ విద్యాలయ (ఓఏవీ)లో చదువుతున్న అమిత్ ఇటీవల బ్రహ్మపురలోని వి.వి.గిరి సెకండరీ మహిళా శిక్షణా కేంద్రం ఆవరణలో జరిగిన జిల్లాస్థాయి 'బాల వైజ్ఞానిక్ ప్రదర్శన'లో పాల్గొని తాను రూపొందించిన 'స్మార్ట్ హెల్మెట్'ను ప్రదర్శించి సందర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. అమిత్ 'ఈటీవీ భారత్'తో మాట్లాడుతూ ఏఐ సాంకేతికను వినియోగించి దీన్ని తయారు చేశానని, ఇందుకు హెల్మెట్, ద్విచక్ర వాహనానికి ట్రాన్సిస్టర్స్, రిసీవర్స్, బ్యాటరీ వినియోగించానని చెప్పాడు. శిరస్త్రాణానికి అమర్చిన ట్రాన్సిస్టర్ తలను తాకకుంటే ద్విచక్ర వాహనం ఇగ్నిషన్ ఆన్ కాదని, దీనివల్ల వాహనం ముందుకు కదలదని చెప్పాడు. ఇదే తరహా స్మార్ట్ హెల్మెట్‌లను అభివృద్ధిపరిచి అన్ని ద్విచక్ర వాహనాల కంపెనీలు రూపొందించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విద్యార్థి కుమార్ అమిత్ పేర్కొన్నాడు.

తండ్రి మృతితో..

విద్యార్థి కుమార్ అమిత్ తండ్రి రెండేళ్ల కిందట ఆరోగ్య పరీక్షల కోసం ద్విచక్ర వాహనంపై ఆసుపత్రికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. ఆ సమయంలో ఆయన శిరస్త్రాణం ధరించలేదని, అదే కుమార్ అమిత్‌కు ఈ స్మార్ట్ హెల్మెట్ తయారీకి ప్రేరణ ఇచ్చిందని బాలుడి తల్లి సిగ్మా పట్నాయక్ తెలిపారు. తన కుమారుడు చిన్న నమూనాను తీర్చిదిద్దాడని, ప్రభుత్వం దీన్ని మరింత అభివృద్ధి చేసి అమల్లోకి తెస్తే ద్విచక్ర వాహనాల ప్రమాదాల్లో మరణాలను నియంత్రించి, ఎంతోమంది ప్రాణాల్ని కాపాడవచ్చని ఆమె పేర్కొన్నారు.

శ్రీక్షేత్రంలో భద్రతపై పోలీసు అధికారుల సమీక్ష

పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న డీజీపీ ఖురానియా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం, జీరో నైట్ సమీపిస్తున్న నేపథ్యంలో పూరీ శ్రీక్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని డీజీపీ క్యాంప్ కార్యాలయంలో డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా అధ్యక్షతన పోలీసు అధికారుల ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ నెల 31, జనవరి 1న శ్రీక్షేత్రం లోపల, వెలుపల, పూరీ తీరం, ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని ట్రాఫిక్ వ్యవస్థపై గట్టి నిఘా ఉంచాలని నిర్ణయించారు.

ఆరోగ్యశాఖ కొత్త ఒప్పందం

ఎంఓయూ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు, కాన్‌కిడ్స్ ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాల్యంలో కేన్సర్ బారిన పడుతున్నవారి చికిత్స ధ్యేయంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ కాన్‌కిడ్స్ సంస్థతో సోమవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. కార్యక్రమంలో ఆరోగ్యశాఖ సంచాలకుడు డాక్టర్ నీలకంఠ మిశ్ర, కాన్‌కిడ్స్ సంస్థ అధ్యక్షుడు పూనమ్ బసైల సమక్షంలో ఎంఓయూ కుదిరింది. 2018 నుంచి భువనేశ్వర్‌లోని ఎయిమ్స్, మరో ప్రైవేటు ఆసుపత్రిలో పిల్లలకు కేన్సర్ చికిత్స జరుగుతోంది. 2023లో అవే ప్రం హోం పేరిట చికిత్స జరుగుతున్న నేపథ్యంలో, కొత్తగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం కాన్‌కిడ్స్ ఆరోగ్యశాఖతో కలిసి బాధితులకు మేలైన సేవలందిస్తుందని అధికారులు తెలిపారు. దీనివల్ల పిల్లల కేన్సర్ చికిత్స సులభతరం కానుందని నీలకంఠ మిశ్ర ఆశాభావం వ్యక్తం చేశారు.

శక్తిపీఠాలు కిటకిట

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ధనుస్సంక్రాంతి సందర్భంగా మంగళవారం గంజాం జిల్లాలోని శక్తిపీఠాలు, అమ్మవార్ల మందిరాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. పేలాలతో తయారు చేసిన 'ధనుర్ మువ్వా'లను భక్తులు దేవతామూర్తులకు నైవేద్యంగా సమర్పించారు. బ్రహ్మపుర వాసుల ఆరాధ్య దైవం మా బుడి శాంతాణి ఠకురాణి (పెద్దమ్మవారు) మందిరంలో రోజంతా భక్తుల తాకిడి కనిపించింది. గంజాం జిల్లా వాసుల ఆరాధ్య దైవం మా తరాతరిణి శక్తిపీఠంలో దేవతామూర్తులకు అన్నప్రసాదాలతోపాటు ధనుర్ మువ్వాలను నైవేద్యంగా అర్పించారు. జిల్లాలోని నారాయణి, సిద్ధ భైరవి, మొహురి కాళువ తదితర శక్తిపీఠాల్లో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానాల్లో పూజలు చేశారు.

మా తరాతరిణికి అన్నభోగం, ముvvాలు సమర్పణ

పెద్దమ్మతల్లి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కాంగ్రెస్ రచ్చ...నేతల తలోమాట

భక్తచరణ్ దాస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర కాంగ్రెస్‌లో రచ్చ అంతకంతకు పెరుగుతోంది, నేతలు తలో మాట చెబుతున్నారు. మహమ్మద్ ముఖిం తొలగింపును కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం దురదృష్టకరమని అంటున్నారు. పంచాయతీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అంకితభావం గల నాయకులను తొలగించుకుంటూపోతే పార్టీ బలహీనమవుతుందని, తాజా నిర్ణయంపై నాయకత్వం పునఃపరిశీలించాలంటున్నారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు నిరంజన్ పట్నాయక్ సోమవారం రాత్రి భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖిం జనాదరణ గల నేత కాగా, ఆయన సేవలు పార్టీకి అవసరమన్నారు.

ఆయనకిది తగునా?

పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ మంగళవారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ముఖిం నియంతలా వ్యాఖ్యలు చేశారన్నారు. ఏఐసీసీ నాయకత్వం పనితీరుపై విమర్శలు చేయడమే కాకుండా ప్రసార సాధనాల ముందు అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. లక్ష్మణరేఖ దాటే నేతలపై చర్యలు అవసరమని, భాజపాకు సన్నిహితంగా ఉన్న వారికి కాంగ్రెస్‌లో స్థానం లేదన్నారు. ముఖిం ప్రజాదరణ కల నాయకుడు కాదని, ఆయన తొలగింపు నిర్ణయం సరైనదేనని పేర్కొన్నారు.

నితిన్ నవీన్‌కు సీఎం మోహన్ అభినందన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర భాజపా కార్యనిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నవీన్‌ను ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి అభినందించారు. కొద్ది గంటల పర్యటనకు సోమవారం రాత్రి దిల్లీ వెళ్లిన సీఎం పార్టీ కార్యాలయంలో నితిన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నితిన్ నవీన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మోహన్

నూతన వెబ్‌సైట్ ప్రారంభించిన డీజీపీ


ప్రారంభ కార్యక్రమంలో డీజీపీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్‌లోని పోలీసుశాఖ ప్రధాన కార్యాలయంలో సోమవారం రాత్రి డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా నూతన వెబ్‌సైట్ ప్రారంభించారు. ఇది ప్రజలకు ఉపయోగకారీ కానుందని చెప్పారు. అన్నిరకాల ఆన్‌లైన్ సేవలు, పోలీసుశాఖ సూచనలు, నోటీసులు, ప్రెస్‌నోట్లు, ట్రాఫిక్ భద్రత, ఇతర వివరాలన్నీ ఒడియా, ఆంగ్లం భాషల్లో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు తమ కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ యాప్‌లు తెరిచి పోలీసు సూచనలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శాంతిభద్రతల ఏడీజీ సంజయ్ కుమార్, సైబర్ నేర శాఖ ఏడీజీ సంతోష్‌బాల, పోలీసుశాఖ కార్యాలయం అధికారిణులు ప్రతీక్ మహంతి, చరణ్‌సింగ్ మీనా తదితర అధికారులు పాల్గొన్నారు.

అందరూ కలిసి శాంతి భద్రతలు కాపాడాలి: కలెక్టర్

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరిలోని కోరుకొండ సమితి రఖాల్‌గుడ, మరివాడ, నిలిగుడ, ఎం.వి.18 గ్రామాల్లో పాలనాధికారి సోమేశ్ కుమార్ ఉపాధ్యాయ్, ఎస్పీ వినోద్ పాటిల్ మంగళవారం పర్యటించారు. అందరూ కలిసిమెలిసి ఉంటే ఎటువంటి గొడవలు ఉండవని చెప్పారు. అన్ని గ్రామాల ప్రజలు కలిసి మాట్లాడుకుంటే అన్ని సమస్యలు దూరమవుతాయన్నారు. ఎటువంటి ఇబ్బందులున్నా ఎస్పీకి తెలియజేయాలని సూచించారు. ఇటీవల జరిగిన రెండు గ్రామాల గొడవల్లో చాలామంది నష్టపోయారని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు ప్రచారం చేసి ప్రజల్లో భయాన్ని సృష్టిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పాటిల్ చెప్పారు. ఈ నాలుగు గ్రామాల్లో కలెక్టర్ తిరిగి ప్రజలతో మాట్లాడి వాళ్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు వెంటనే అందజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

శ్రీక్షేత్రంలో ధనుర్మాసం సేవలు ప్రారంభం

గోపాలపూర్, న్యూస్‌టుడే: ధనుస్సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం నుంచి పూరీ శ్రీక్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో ధనుర్మాస సేవలు ప్రారంభమయ్యాయి. జనవరి 13 (భోగి) వరకు స్వామి సన్నిధిలో ప్రత్యేక సేవలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రాత్రి 2 గంటలకు ఆలయం తలుపులు తెరిచిన సేవాయత్‌లు పురుషోత్తమ, బలభద్ర, సుభద్రల సన్నిధిలో మంగళహారతి, మైలం, అబకాశ తదితర సేవలు చేపట్టారు. అనంతరం ఉదయం 6 గంటలకు స్వామికి 'పొహెలిభోగ' నైవేద్యం చేశారు. భక్తులకిది ఉచితంగా వితరణ చేశారు. ధనుర్మాసంలో నిత్యం పురుషోత్తమునికి కిచిడీ, ఇతర పిండి వంటకాలు అర్పిస్తారు. . మహాలక్ష్మి స్వామి కోసం శుచిగా పొహెలిభోగ తయారు చేస్తుందన్న నమ్మకం ఉంది. భక్తులు స్వామికి మువ్వాలు (పేలాలు, నెయ్యి, కొబ్బరి తదితర సామగ్రితో తయారు చేసినది) సమర్పించుకున్నారు. ధనుస్సంక్రాంతి కావడంతో శ్రీక్షేత్రం భక్తులతో కళకళలాడింది. భువనేశ్వర్‌లోని లింగరాజస్వామి ఆలయంలో ముక్కంటికి ప్రత్యేక సేవలు, ముvvాల నైవేద్యం అర్పించారు.

జగన్నాథుని పొహెలి భోగ తెస్తున్న సేవాయత్‌లు

పురుషోత్తముని వైభవం

స్వామికి ప్రీతికరమైన మువ్వాలు

ఉల్లాసం... తోలోమాలితో మీ సొంతం

● దేవ్‌మాలి తర్వాత అత్యంత ప్రాధాన్య పర్వతంగా గుర్తింపు ● ఏటా పెరుగుతున్న పర్యాటకులు

–న్యూస్‌టుడే, సిమిలిగుడ

కొరాపుట్ జిల్లా పర్యాటక ప్రాంతాలకు పుట్టినిల్లు. ఇక్కడ పర్వత ప్రాంతాలను చూసేందుకు ఏటా భారీ ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు. రాష్ట్రంలో ఎత్తైన శిఖరం దేవ్‌మాలి పర్వతం జిల్లాలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకోగా ప్రస్తుతం సిమిలిగుడ కొరాపుట్ సరిహద్దులో ఉన్న తోలోమాలి పర్వతానికి బాగా గుర్తింపు వస్తోంది. ఇక్కడ ఉల్లాసపరిచే వాతావరణం, సుందర దృశ్యాలు, జలపాతంతో పర్వతం యాత్రికులను ఆకర్షిస్తోంది.

తోలోమాలి పర్వత అందాలు

పర్వతానికి వెళ్లే ప్రవేశ మార్గం

ఇలా చేరుకోవాలి..

జిల్లా కేంద్రం నుంచి 45 కిలోమీటర్లు, సిమిలిగుడ నుంచి 21 కిలోమీటర్ల దూరంలో తోలోమాలి పర్వతం ఉంది. సిమిలిగుడ నుంచి దుధారి మీదుగా పెండాజామ్ వద్దకు వెళితే ఈ పర్వతాన్ని చేరుకోవడం అందరికీ అనుకూలం కావడంతో జిల్లా వాసులతోపాటు బయట పర్యాటకులు అధికంగా ఇక్కడికి వస్తున్నారు.

రాత్రి బసకు అవకాశం..

దేవ్‌మాలిపై రాత్రి బస చేసేందుకు అనేక నిబంధనలు ఉండగా. తోలోమాలిపై రాత్రి వేళ ఉండేందుకు ఎలాంటి నిబంధనలు లేకపోవడంతో అనేక మంది నైట్ క్యాంప్ చేసుకొని ఆనందంగా గడుపుతూ మర్నాడు ఉదయం అద్భుతంగా కనిపించే సూర్యోదయాన్ని చూసి తిరిగి వస్తున్నారు.

పర్వతంపై టెంట్లు

సినిమా షూటింగ్‌లతో గుర్తింపు..

తోలోమాలి పర్వతం అందాలు తెలుగు సినిమా పరిశ్రమను బాగా ఆకర్షిస్తోంది. ఇక్కడ వివిధ తెలుగు చలన చిత్రాల షూటింగులు జరగడంతో పర్వతం మరింత గుర్తింపు పొందింది. ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేష్‌బాబు నటించిన వారణాసి చిత్రం షూటింగ్ నెల రోజులపాటు ఈ పర్వతంపైనే జరిగింది. ప్రముఖ నటి అనుష్క నటించిన ఘాటీ చిత్రంతోపాటు మరిన్ని చిత్రాలు, ఆల్బమ్ గీతాల చిత్రీకరణ ఇక్కడే జరిగాయి.

మౌలిక వసతులు కల్పిస్తే మేలు..

టేబుల్ మౌంటెన్‌గా పేరు తెచ్చుకున్న పర్వతం కూడా ఇదే. ఇక్కడికి వచ్చేవారికి పర్యాటక అందాలతోపాటు పుట్‌సీల్ ఎకో రిట్రీట్, దుదారి జలపాతం, మౌళి మందిరం, సువ్వాపుట్ వద్ద కాఫీ తోటలు కనువిందు చేస్తున్నాయి. భారీ ఎత్తున యాత్రికులు తోలోమాలికి వస్తున్నప్పటికీ ఇక్కడ ఎలాంటి మౌలిక సదుపాయాలను పర్యాటక విభాగం సమకూర్చడం లేదు. దీనిని అభివృద్ధి చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


కనువిందు చేసే ప్రకృతి

(c) eenadu

అమరులకు నివాళులు

నివాళులర్పిస్తున్న గ్రామస్థులు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మైకంచ్ గ్రామంలో పోలీసు తూటాలకు అమరులైన గిరిపుత్రులకు గ్రామస్థులు ఘనంగా నివాళులర్పించారు. రాయగడ జిల్లా కాశీపూర్ సమితిలో ఏర్పాటు కానున్న ఇండల్ అల్యూమిన కంపెనీకి వ్యతిరేకంగా మైకంచ్ కొండపై 2000 డిసెంబర్ 16న చేసిన ఆందోళనలో పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో రఘునాథ్ జొడియ, దామోదర్, అభిలాష్‌లు మృతి చెందారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం గ్రామస్థులు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి డిసెంబర్ 16 అమరుల దినోత్సవం జరుపుకొంటారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో రాష్ట్ర క్రీడాకారులకు పతకాలు

పతకాలతో అఖిల్‌నాగ్, రాకేష్‌కుమార్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్‌లోని పురులియాలో ఇటీవల జరిగిన తూర్పుమండల జోనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలు -2025లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చాటి పతకాలు సొంతం చేసుకున్నారు. ఇందులో పురుషుల విభాగంలో 74 కిలోల కేటగిరీలో రాష్ట్ర క్రీడాకారులు అఖిల్ నాగ్, రాకేష్ కుమార్ బెహరాలు మొదటి, రెండు స్థానాల్లో నిలిచి పతకాలు గెలుచుకున్నారు. 84 కిలోల కేటగిరీలో శక్తిరంజన్ బారిక్ తృతీయ స్థానంతో కాంస్యపతకం అందుకున్నారు. మహిళా విభాగంలో 84 కిలోల కేటగిరీలో తనాలీ మిశ్ర తృతీయ స్థానం, ఆపై కేటగిరీలో అనితా బెహరా తృతీయస్థానంలో నిలిచి చెరో కాంస్యపతకం గెలుచుకున్నారు. విజేతలకు ఒడిశా పవర్ లిఫ్టింగ్ సంఘం అధ్యక్షుడు చిత్తరంజన్ స్వాయిన్, కార్యదర్శి హరిప్రసాద్ పట్నాయక్ అభినందనలు తెలిపారు.

రవుర్కెలాకు గంజాం బాక్సింగ్ జట్టు

ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులు. చిత్రంలో రిఫరీ పాణిగ్రహి, కోచ్ తదితరులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని బిజు పట్నాయక్ హాకీ స్టేడియంలో ఈ నెల 18, 19 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి ఎలైట్ పురుషుల, మహిళా బాక్సింగ్ పోటీలకు గంజాం జిల్లా జట్టు సిద్ధమైంది. ఈమేరకు జిల్లా జట్టు బుధవారం రైలులో రవుర్కెలాకు బయలుదేరి వెళుతున్నట్లు గంజాం జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి జె.కామేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. జట్టులో పదిమంది పురుషులు, అయిదుగురు మహిళా క్రీడాకారులు స్థానం పొందారని, కోచ్, మేనేజర్లుగా బిపిన్ గౌడా, మున్నా గౌడొ, సునీమా పండా పోటీలకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

40 ఎకరాల్లో వరి, రాగులు బూడిద


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది, గ్రామస్థులు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దశమంత్‌పూర్ సమితి కలాటిగూడ గ్రామంలోని వరి, రాగుల కుప్పల వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. గ్రామానికి చెందిన పరమముదులి, మెత్రముదులి, సంబరు, మహేశ్వర్, ఉదయ్, బిష్ణు, సికేంద్ర, సదానంద్, హోడియాకు సంబంధించిన వరి, రాగుల కుప్పలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సుమారు 40 ఎకరాల్లో పంట మొత్తం కుప్పలుగా వేసి ఉంచారు. ఇంతలో ఈ ప్రమాదం జరగడంతో సంవత్సరమంతా కష్టపడి పండించిన పంటంతా బూడిదయిందని, మేము ఎలా అప్పులు తీర్చాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అదనపు తహసీల్దార్ జగుపూజారి గ్రామానికి చేరుకొని వివరాలు సేకరించారు.

ముఖ్య పర్యాటక కేంద్రంగా దేవ్‌మాలి

నృత్య కళాకారులతో సస్మిత, టీకాయి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దేవ్‌మాలి ముఖ్య పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిందని జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సస్మిత మెలకా అన్నారు. పరబ్ వేడుకల్లో భాగంగా దేవ్‌మాలి పర్వతంపై దేవ్‌మాలి ఉత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సస్మిత పాల్గొని ఈ శిఖరంపై వేడుకలు నిర్వహించడం ఆనందదాయకమన్నారు. రాష్ట్రంలో ఎత్తయిన శిఖరం ఈ ప్రాంతంలో ఉండటం గర్వంగా ఉందని, దీని అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొట్టంగి సమితి అభివృద్ధి అధికారి రామకృష్ణ పట్నాయక్ అధ్యక్షతన పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్, సబ్ కలెక్టర్ ప్రేమ్‌లాల్, మాజీ ఎంపీ జయరామ్ పంగి, మాజీ ఎమ్మెల్యేలు ప్రీతమ్ పాడి, రఘురామ్ పడాల్, ప్రఫుల్ల కుమార్ పంగి, సమితి అధ్యక్షురాలు కల్పన పంగి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. శిఖరంపై జెండాను ఎగురవేశారు. అనంతరం అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయులకు సాంస్కృతిక విద్యలో శిక్షణ

హస్తకళలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న శిక్షకుడు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్, రీజినల్ సెంటర్ ఉదయపూర్, రాజస్థాన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా విధానం ఎన్ఈపీ-2020 భాగంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో ఒడిశాకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ శిక్షణ నవంబర్ 26 తేదీ నుంచి మొదలై మంగళవారంతో ముగిసింది. విద్యలో నైతిక, సాంస్కృతిక విలువలు చొప్పించి పిల్లల పాఠ్యాంశాలతో కళలు సంస్కృతి వంటి విషయాలతో పాటు బోధించి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుందని ఉపాధ్యాయుడు బొమ్మాళి రామక్రిష్ణ తెలిపారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్, ట్రైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ సందీప్ శర్మ పాల్గొన్నారు.

సీఎం బ్రహ్మపుర పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

సిటీ హైస్కూలు మైదానంలో తాత్కాలిక హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం.

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి బుధవారం బ్రహ్మపుర పర్యటనకు వస్తుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రేమనగర్ మెయిన్ రోడ్డులోని సిటీ హైస్కూలు మైదానంలో తాత్కాలిక హెలిప్యాడ్ ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. మంగళవారం బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. సిటీ హైస్కూలు మైదానంలో ఏర్పాట్లు పరిశీలించారు. బ్రహ్మపురలో సీఎం రోడ్ షో, మహనీయుల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేస్తారన్న వార్తలు వచ్చాయి. దీనిపై 'న్యూస్‌టుడే' ఎస్పీ శరవణ వివేక్‌ను ప్రశ్నించగా, ముఖ్యమంత్రి పర్యటన పూర్తి వివరాలింకా రావాల్సి ఉందని చెప్పారు. నీలకంఠనగర్ సరస్వతీ శిశు విద్యా మందిర్ వార్షికోత్సవాలకు ముఖ్యమంత్రి మోహన్ మాఝి హాజరు కానున్న సంగతి తెలిసిందే. అంతకుముందు సోమవారం సాయంత్రం గంజాం పాలనాధికారి వి.కీర్తివాసన్, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం., బీఈఎంసీ కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజేషిర్కెలు సీఎం పర్యటన జరిగే ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు.

ప్రజాప్రతినిధుల సంతకాల ధ్రువీకరణ

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: బల్దా పంచాయతీ కేంద్రంలో ప్రజా ప్రతినిధుల సంతకాల ధ్రువీకరణ కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. నందపూర్ సమితి బల్దా సర్పంచి విక్రమ్ సీసాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని పంచాయతీ ప్రతినిధులు జిల్లా యంత్రాంగాన్ని కోరిన విషయం తెలిసిందే. సర్పంచి పనితీరు సక్రమంగా లేదని అవినీతికి పాల్పడుతున్నట్లు 8 మంది వార్డు సభ్యులు సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ ప్రేమ్‌లాల్ హియాల్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ అధికారి దివాకర్ పురోహిత్ అధ్యక్షతన నందపూర్ అదనపు తహసీల్దార్ మాధవ్ పంగి, పీఈవో నవ హంటల్ తదితరులు పాల్గొన్నారు. 8 మంది వార్డు సభ్యులు అధికారుల సమక్షంలో సంతకాలు చేయగా వాటిని జిల్లా కలెక్టర్‌కు సంతకాలు ధ్రువీకరించారు. ఈ నివేదికను సబ్ కలెక్టర్ అందజేస్తామని సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర తెలిపారు.

రాంలీలా మైదానంలో మీనాక్షి వాహినిపతి

కొరాపుట్, న్యూస్‌టుడే: దిల్లీలో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో కొరాపుట్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మీనాక్షి వాహినిపతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

రాయగడ: పూజలు చేస్తున్న భాస్కరాచార్యులు, రాంజీ ఆచార్యులు

పర్లాఖెముండి: మందిర ప్రాంతంలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

ఖరగ్‌పూర్: పూజలందుకుంటున్న గోదాదేవి అమ్మవారు

కొరాపుట్: ప్రత్యేక అలంకరణలో జగన్నాథుడు

కొరాపుట్, రాయగడ, ఖరగ్‌పూర్, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రాయగడలోని బాలాజీనగర్ కల్యాణ వేంకటేశ్వర దేవస్థానంలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రమణం సందర్భంగా పర్లాఖెముండిలోని కాశీదేవి ఆలయంలో అమ్మవారికి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానంలో శ్రీనివాసునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొరాపుట్‌లోని శబరి శ్రీక్షేత్రంలో ధనుసంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖరగ్‌పూర్ పట్టణ పాతబజార్ ప్రాంతంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పూజలు జరిగాయి.

మా తరాతరిణికి అదనపు ప్రధాన కార్యదర్శి పూజలు

తరతరిణి క్షేత్రం ఆవరణలో అదనపు ప్రధాన కార్యదర్శి సత్యబ్రత సాహు, తదితరులతో ప్రమోద్ పండా, సేవాయత్ బాపూజీ రథ్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి సత్యబ్రత సాహు మంగళవారం గంజాం జిల్లాలోని సుప్రసిద్ధ మా తరతరిణి శక్తిపీఠాన్ని సందర్శించారు. ఆయన దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మా తరతరిణి అభివృద్ధి బోర్డు కార్యదర్శి ప్రమోద్ కుమార్ పండా, కళ్లికోట సేవాయత్ బాపూజీ రథాలున్నారు.

అర్ధాంతరంగా సమావేశం రద్దు

సమావేశంలో గవర తిరుపతిరావు, ఎమ్మెల్యే రూపేష్, ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా

పర్లాఖెముండి: పట్టణంలోని మంగళవారం జరిగిన ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా అధ్యక్షతన గజపతి ఉత్సవాల నిర్వహణపై సమావేశం అర్ధాంతరంగా రద్దయింది. గతేడాది జరిగిన ఉత్సవాలకు అయిన ఖర్చుల వివరాలు సమావేశంలో సరైన రీతిలో పొందుపరచకపోవడంపై సభ్యులు మండిపడ్డారు. గతంలో చేసిన ఖర్చు వివరాలు తెలిపకుండానే మరలా సొమ్ము ఎక్కడి నుంచి తెస్తారని సభ్యులు ప్రశ్నించారు. గతంలో ఖర్చులు పూర్తిగా వివరించిన అనంతరం ఉత్సవాలపై సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ అధ్యక్షులతో సమావేశమై అనంతరం సన్నాహక సమావేశం నిర్వహిస్తామని ఇన్‌ఛార్జి కలెక్టర్ మునీంద్రా అన్నారు. ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి, జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు పాల్గొన్నారు.

లాభాలు ఆర్జించిన సహకార కార్పొరేషన్

మంత్రి ప్రదీప్‌కు చెక్కు అందజేస్తున్న అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర సహకార కార్పొరేషన్ 2023లో రూ.81,59,845లు లాభాలు సాధించింది. ఈ మొత్తం చెక్కు రూపేణ సహకార శాఖ మంత్రి ప్రదీప్‌కుమార్ బలసామంతకు మంగళవారం సాయంత్రం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో అధికారులు అందజేశారు. సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాజేష్ ప్రభాకర్ పాటిల్, సంచాలకుడు మహేంద్రప్రసాద్ మహంతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి అధికారులతో సమీక్షా సమావేశం చేపట్టారు.

అంతర్వర్సిటీ వాలీబాల్ ఛాంపియన్ కిట్

బ్రహ్మపుర క్రీడలు: బిలాస్‌పూర్‌లో ఈ నెల 10 నుంచి 14 వరకు జరిగిన తూర్పుజోన్ అఖిల భారత అంతర్ వర్సిటీ వాలీబాల్ పోటీల్లో భువనేశ్వర్‌కు చెందిన కిట్ విశ్వవిద్యాలయం పురుష, మహిళా జట్లు ఛాంపియన్‌గా నిలిచాయి. పురుషుల విభాగంలో కిట్ వర్సిటీ క్రీడాకారులు ఉత్కళ్ విశ్వవిద్యాలయం క్రీడాకారులపై గెలుపొందారు. మహిళా విభాగంలోనూ కిట్ విశ్వవిద్యాలయం క్రీడాకారిణులు ఉత్కళ్ వర్సిటీ క్రీడాకారిణులపై గెలుపొందారు.

నీటి పథకాలు ప్రారంభించిన సింగ్‌దేవ్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బొలంగిర్ జిల్లా పాట్నాగడ్‌లో ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్‌సింగ్‌దేవ్ మంగళవారం కొత్తగా నిర్మాణమైన రెండు నీటి పథకాలు ప్రారంభించారు. తమ ప్రభుత్వం సేద్యానికి ప్రాధాన్యమిచ్చిందని, అన్నదాతల ప్రయోజనాలు ధ్యేయంగా ప్రాజెక్టుల నిర్మాణాలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ, జల వనరుల శాఖల అధికారులు పాల్గొన్నారు.

దిఘాకు ప్రత్యేక రైలు పొడిగింపు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: తూర్పు మిద్నాపూర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం దిఘా. పర్యాటకులతో కిటకిటలాడుతోంది. ఈ మేరకు పంచుకురా-దిఘా-పంచుకురా ఈఎంయూ ప్రత్యేక రైలు 2026, జనవరి 15 వరకు పొడిగించినట్లు ప్రకటించింది.

అభివృద్ధి పనులపై పాలనాధికారి సమీక్ష

సిమిలిగుడ, న్యూస్‌టుడే: ఏవోబీలో గల నారాయణ పట్టణం సమితిలో పాలనాధికారి మనోజ్ సత్యవాన్ మహాజన్ పర్యటించి సోమవారం అభివృద్ధి పనులు సమీక్షించారు. గ్రీవెన్స్ శిబిరం అనంతరం పాలనాధికారి మనోజ్ అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 7 స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందజేశారు. దివ్యాంగులకు వీల్ ఛైర్లు అందజేశారు. సమితి అభివృద్ధి అధికారి విక్రమ్‌దొర అధ్యక్షతన ఎస్పీ రోహిత్ వర్మ, జిల్లా పరిషత్తు కార్యనిర్వాహక అధికారి వేణుధర్ సబర్, సమితి అధ్యక్షులు జి.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళకు రుణాలు అందజేస్తున్న పాలనాధికారి మనోజ్, ఎస్పీ రోహిత్

ముగిసిన సబ్ డివిజన్ స్థాయి చొయితి క్రీడాపోటీలు

బ్యాడ్మింటన్ విజేతలతో సబ్ కలెక్టర్, రిఫరీలు

రాయగడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా సాంస్కృతిక ఉత్సవం చొయితి, ఇడితాల్ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలు మంగళవారం ముగిశాయి. జీఐఈటీ వర్సిటీ క్రీడాకారులు జట్టు విజేతలుగా నిలిచారు. గుణుపురం కళాశాల జట్టు రన్నర్‌గా నిలిచారు. జూనియర్ విభాగంలో జగన్నాథ్ పబ్లిక్ స్కూల్ విన్నర్ కాగా విక్రమ్‌పూర్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు రన్నరప్‌గా నిలిచారు. బ్యాడ్మింటన్‌లో అంసుమన్ పట్నాయక్, కె.మనోజ్‌జోడి విన్నర్‌లు కాగా, అమయ్ ప్రసాద్, శివప్రసాద్ జోడి రన్నర్‌గా నిలిచారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలను సబ్ కలెక్టర్ అభిషేక్ అభినందించారు.

విద్యార్థులంతా క్రమశిక్షణతో చదవాలి

విద్యార్థులతో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లా రాయగడ సమితి గండాహతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించే జిల్లా స్థాయి జూనియర్ రెడ్ క్రాస్ విద్య, శిక్షణ శిబిరం మంగళవారం ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జిల్లా విద్యాధికారి మాయధర్ సాహు, ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మునీంద్రా, సమితి అధ్యక్షురాలు పూర్ణభాసి నాయక్, ఉపాధ్యక్షుడు జ్యోతిప్రసాద్ పాణి, సమితి అభివృద్ధి అధికారి సంతోష్‌కుమార్ బారిక్ పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల ప్రదర్శన

ప్రదర్శనలో విద్యార్థినులు

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయ అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్ అందరికీ అభినందనలు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కేంద్రీయ విద్యాలయాలు అందిస్తున్న సేవలను విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరును కలెక్టర్ అభినందించారు. ● కొరాపుట్ జిల్లాలో జాతీయ పులుల గణన చేపడుతున్నట్లు జిల్లా అటవీ విభాగం అధికారి భాస్కరరావు తెలిపారు. జిల్లాలో మొత్తం 10 బృందాలతో చేపడుతున్నామని, డిసెంబరు 21 వరకు ఈ గణన కొనసాగుతుందని అన్నారు.

కేబీడీకి రెవెన్యూ హోదా కల్పించాలంటూ వినతి

తహసీల్దారుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్థులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్‌లోని జోరిగావ్ సమితి ఇచ్ఛాపూర్ పంచాయతీ కేబీడీ గ్రామానికి రెవెన్యూ హోదా కల్పించాలని కోరుతూ చుట్టుపక్కల 15 గ్రామాల ప్రజలు మంగళవారం తహసీల్దార్ సుమంత్ పాత్రకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇచ్ఛాపూర్‌లోనే అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. దాంతో 15 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. కేబీడీకి రెవెన్యూ హోదా కల్పిస్తే స్థానికులకు ప్రయోజనం ఉంటుందన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళులు

నివాళులర్పిస్తున్న అతిథులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్ తెలుగు జాతి ఐక్యవేదిక స్థానిక గురజాడ విద్యాలయంలో సోమవారం నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమంలో పలువురు పేదలకు దుప్పట్లు అందజేశారు. అతిథులుగా ఎస్.ఉదయ్‌కుమార్, డా.కర్రి తారకేశ్వరరావు, పి.నాగమోహన్ రెడ్డి, శ్రీనివాస రావు, డి.పార్వతి, భారతీమోహన్, గిరిజ, చాందిని, ఏజే రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

నిరుపేదకు దుప్పట్లు అందజేస్తున్న అమర్‌నాథ్ తదితరులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వణికిస్తోన్న శీతల గాలులను దృష్టిలో ఉంచుకొని రాయగడ కళింగ వైశ్య సంఘం స్థానిక నిరుపేదలు, నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసింది. సంఘం అధ్యక్షుడు కింతలి అమర్‌నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు పలువురు పేదలకు వీటిని అందజేశారు.

పుస్తకాలు కొనుగోలు చేసిన సభాసంఘం

పుస్తకాలు పరిశీలిస్తున్న సభా సంఘం సభ్యులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ భాషా, సాంస్కృతిక శాఖ సభా సంఘం అధ్యక్షుడు ఆకాశ్‌దాస్ నాయక్, సభ్యులు నబకిశోర్ మల్లిక్, అరవింద్ మహాపాత్ర్, విద్యాధర్ మాఝి, అసెంబ్లీ అధికారులు ప్రదీప్ కుమార్ కులు, జయకృష్ణ ప్రధాన్, హోమజిత్ మహంతి, బిష్ణుప్రియ మల్లిక్ సోమవారం రాత్రి భువనేశ్వర్‌లో ఏర్పాటైన పుస్తక ప్రదర్శన తిలకించారు. ఈ నెల 5 నుంచి 15 వరకు యూనిట్-3లో ప్రదర్శనా మైదానంలో బుక్‌ఫెయిర్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అసెంబ్లీకి అవసరమవుతున్న పుస్తకాలు సభా సంఘం ప్రతినిధులు కొనుగోలు చేశారు. ఇక్కడ 550 స్టాళ్లు ఏర్పాటు కాగా, రూ.5 కోట్ల విలువ చేసే పుస్తకాల విక్రయాలు జరిగాయి. మంచి పుస్తకాలు చదవాలి, చదివించాలి, కొనాలి, కొనిపించాలని సభా సంఘం అధ్యక్షుడు ఆకాశ్ చెప్పారు.

హాకీ క్రీడాకారులకు ఘన స్వాగతం

పతకాలతో రాష్ట్ర క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: తమిళనాడులో జరిగిన ఎఫ్ఐహెచ్ పురుషుల హాకీ జూనియర్ ప్రపంచ కప్ పోటీల్లో భారత జట్టు కాంస్య పతకం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ జట్టులో స్థానం పొంది పోటీల్లో ఆడిన రాష్ట్ర క్రీడాకారులు అన్‌మోల్ ఎక్కా, రోహిత్ కుల్లు, అద్రోహిత్ ఎక్కా, రోషన్ కుజుర్ సోమవారం రాష్ట్రానికి చేరుకున్నారు. వీరికి భువనేశ్వర్‌లోని విమానాశ్రయం వద్ద రాష్ట్ర క్రీడా శాఖ సీనియర్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర క్రీడాశాఖ ఆ వివరాలను 'ఎక్స్' వేదికగా పోస్టు చేసి క్రీడాకారులకు అభినందనలు తెలిపింది.

బాలికలపై అత్యాచారం: ఒకరి అరెస్టు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లా మాణిక్ పాడా పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పాఠశాలకి చెందిన ఇద్దరు బాలికలపై అత్యాచారం చేసిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల మేనేజింగ్ కమిటీ ఛైర్మన్ కల్తూ దాస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులను కన్యశ్రీ దరఖాస్తు చేయాలని పిలిచి శనివారం అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాలికలు తల్లిదండ్రులకు చెప్పారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కల్తూ దాస్‌ను అరెస్టు చేసి, సోమవారం కోర్టులో హాజరు పరిచారు.

పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఒకరికి గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కమలాకాంత

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ఓ నేరస్థుడికి తీవ్ర గాయాలైన ఘటన భద్రక్‌లో మంగళవారం చోటు చేసుకుంది. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రభాన్సు మిశ్ర తెలిపిన వివరాల మేరకు.. కమలాకాంత దాస్ అలియాస్ బుధియాపై 14కి పైగా కేసులున్నాయి. చౌరంప సమీపంలో మాల్‌గోదాం వద్ద బుధియా ఉన్నట్లు అందిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపగా గాయాల పాలైన దాస్ బైకుపై తప్పించుకొని పరారయ్యాడు. ఘటనా స్థలం నుంచి పోలీసులు పలు మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చిక్కిన బుధియాను జిల్లా కేంద్రాసుపత్రిలో చేర్పించి చికిత్స అందించగా, వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కటక్ ఎస్‌సీబీ ఆసుపత్రికి తరలించారు.

అవినీతికి పాల్పడిన జేఈ అరెస్టు

రత్నేష్‌కుమార్ పాండే

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా పట్టాముండై సమితి కార్యాలయం జూనియర్ ఇంజినీరు (జేఈ) రత్నేష్‌కుమార్ పాండేను మంగళవారం విజిలెన్స్ అధికారులు అరెస్టు చేశారు. గ్రామ పంచాయతీలకు చెందిన సొమ్ములో రూ.9.70 లక్షలు తన అకౌంటుకు బదిలీ చేసుకున్న వైనం దర్యాప్తులో స్పష్టమైంది. అన్ని కోణాల్లో పరిశీలించిన విజిలెన్స్ రత్నేష్‌పై చర్యలు తీసుకుంది.

మహిళను బెదిరించి దోపిడీ

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ పోలీసుస్టేషన్ గుండిచనగర్ నివాసముంటున్న అజయ్ రౌత్ ఇంట్లో మంగళవారం దోపిడీ జరిగింది. ఐఐసీ చౌదమని బెహర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అజయ్ ఇంట్లో లేని సమయంలో గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చి ఇల్లు అద్దెకు కావాలని అడిగారు. దీంతో వారిని అజయ్ భార్య అర్పప రౌత్ ఇల్లు చూపించింది. ఒంటరిగా ఉన్న ఆమెను చూసిన వారు కత్తితో బెదిరించి ఒంటిపై నగలు తీయమని అడిగారు. ఆమె నిరాకరించడంతో చేతివేళ్లు కోసేశారు. భయపడిన ఆమె 5 తులాల బంగారు గొలుసుని వారికి ఇవ్వడంతో వారు తీసుకొని పారిపోయారు. అజయ్‌కి ఫోన్‌చేసి ఈ విషయం చెప్పడంతో ఆయన పోలీసులకు సమాచారం ఇచ్చాడు. గాయాలతో ఉన్న భార్య ఆసుపత్రిలో చికిత్స అందించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చిరుత చర్మంతో ఒకరి అరెస్టు


అరెస్టయిన నిందితుడు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: చిరుతపులి చర్మంతోపాటు ఓ వేటగాడిని బౌద్ధ్ జిల్లాలో అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అటవీశాఖ వర్గాల సమాచారం మేరకు.. బౌద్ధ్ డివిజన్ మాధాపూర్ రేంజ్ పరిధిలో విజిలెన్స్‌కు చెందిన అటవీ విభాగం అధికారులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో జయనాయక్ అనే వ్యక్తి వద్ద చిరుత చర్మాన్ని గుర్తించారు. దీంతో నాయక్‌ను అదుపులోకి తీసుకొని ఆయనపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం, 1972 కింద కేసులు నమోదు చేశారు. విచారణ కొనసాగుతోందని, పూర్తి వివరాలు తరువాత వెల్లడిస్తామని తెలిపారు.

EENADU e Classifieds

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

కాంట్రాక్టర్ల వద్ద పనిచేయుటకు సూపర్‌వైజర్స్, రికార్డు అసిస్టెంటు, స్టోర్స్ కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్స్ ఎనీ క్వాలిఫికేషన్. 8341177761, 9063222817.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అలరించిన నృత్య ప్రదర్శనలు

వేదికపై నృత్యం చేస్తున్న ఉమ్మర్‌కోట్ బృందం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాలో జరుగుతున్న మండేయి ఉత్సవాల్లో మూడో రోజున నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. జిల్లాలో 10 సమితులకు చెందిన 16 సాంస్కృతిక కళాకారుల సంఘం చేసిన నృత్య ప్రదర్శనలు అబ్బురపరిచాయి. మూడు రోజులకు పల్లెశ్రీ మేళాలో రూ.7.74 కోట్ల వ్యాపారం జరిగినట్లు అదనపు పాలనాధికారి తపన్‌కుమార్ ఖుంటియా తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

దేవదత్తా సేవాయత్ సంఘ సమావేశం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో ఉన్న భగవతి ఆలయంలో మంగళవారం దేవదత్తా సేవాయత్ సంఘ సమావేశం మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడు ధీరేంద్ర రథ్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పంచనన్ ఆలయం, చైతన్య మందిరం దివంగత అర్చకులు హరిదాస్ త్రిపాఠి, రాజేంద్రదాస్‌లకు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. అనంతరం సంఘం ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. ఉపాధ్యక్షుడు డంబరుదొర పండా, ఎడిటర్ కాళీ ప్రసాద్ దాస్ పాల్గొన్నారు.

ఐఐటీ, ఓమాహా ఒప్పందం

ఒప్పంద పత్రాలతో ఇరుదేశాల ప్రతినిధులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ మరోసారి ప్రపంచ విద్యా వేదికపై తన ముద్ర వేసింది. ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సుమన్ చక్రవర్తి అమెరికాలోని ఓమాహా పర్యటనలో ఇంజినీరింగ్- వైద్య శాస్త్రాల సమ్మేళనంతో భవిష్యత్తు ఆరోగ్య సాంకేతికతకు బీజం వేశారు. ఈ రెండింటి మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఐఐటీ ఓ ప్రకటనలో తెలిపింది.

భూ సేకరణలో ఇబ్బందులు ఉండకూడదు

సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీసీ సంగ్రామ్ కేసరి

రాయగడ, గుణుపురం: భూసేకరణ అంశం చాలా సున్నితమైనదని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూసేకరణ పూర్తి చేయాలని దక్షిణ మండల రెవెన్యూ కమిషనర్ సంగ్రామ్ కేసరి మహాపాత్ర్ అన్నారు. సోమవారం గుణుపురం పర్యటనకు వచ్చిన ఆయన సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. గుణుపురం-తెరువలి రైల్వే పనులకు అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సబ్ కలెక్టర్ దిలీప్ అభిషేక్ దుధాల్, రైల్వే భూసేకరణ నిపుణులు శుబ్రత్ పండా, రైల్వే ఇంజినీర్ వి.రమేష్, గుణుపురం, రామన్నగుడ, పద్మపురం, మునిగుడ తహసీల్దార్లు పాల్గొన్నారు.

బ్రహ్మపురలో ప్రాంతాల సూచీల ఏర్పాటు

బ్రహ్మపుర బజారు, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ)లో వివిధ వార్డుల్లో ప్రాంతాలకు వెళ్లే మార్గాలను తెలుసుకునేందుకు సూచీ బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధులకు వెళ్లేందుకు సూచీలు లేక గందరగోళ పరిస్థితి నెలకొంటోంది. దీంతో బీఈఎంసీ ఈ చర్యలు తీసుకుందని కమిషనర్ ప్రథమేష్ అరవింద్ రాజెషిర్కె చెప్పారు. ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ బీఈఎంసీలోని మొత్తం 42 వార్డుల్లో కూడళ్లు, వీధులు, లైన్లు తదితరాలకు వెళ్లేందుకు సూచించే పేర్ల బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

(c) eenadu

పల్లె రోడ్డు.. నిబంధనలే అడ్డు

అధ్వానంగా మారిన ఎకువూరు-ఎర్రముక్కాం రహదారి

ఉపాధి పథక మెటీరియల్ నిధులపై ఆంక్షలు

నిర్ణయం మేరకే బిల్లుల చెల్లింపు

– న్యూస్‌టుడే, సోంపేట

ఉపాధి హామీ పథకంలో రూ.50 లక్షలకు పైబడిన పనులకు అనుమతులు లేవంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో రహదారుల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడనున్నాయి. 2024-25, 26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పూర్తయిన, ప్రారంభించిన పనుల విషయంలో ఈ నిబంధనలు అమలవుతాయని పేర్కొనడంతో గుత్తేదారులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే పలు దారుల పనులు పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి.

మెటీరియల్ నిధులతో జరిగే పనులు రూ.50 లక్షల లోపు ఉంటేనే అనుమతులు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మేరకు బిల్లులు చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రారంభించని పనుల పరంగా కొత్త నిబంధనల మేరకే అనుమతులిస్తాం. – లవరాజు, డ్వామా పీడీ, శ్రీకాకుళం

80 శాతానికి పైగా పనులు రహదారులవే..

● పల్లెపండగ పేరిట జిల్లాలో వివిధ శాఖల ద్వారా 9,457 పనులకు రూ.1,454.7 కోట్ల ఉపాధి నిధులు మంజూరయ్యాయి.

● ఇందులో రూ.297.58 కోట్ల విలువైన 3,238 పనులు పూర్తికాగా రూ.486.41 కోట్ల వ్యయంతో 2,234 పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

● మరో రూ.670.70 కోట్ల వ్యయంతో 3,985 పనులు ప్రారంభించాల్సి ఉంది.

● గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఎక్కువగా రహదారుల పనులే నిర్వహించేలా చర్యలు చేపట్టింది.

● వంశధార (బీఆర్ఆర్‌వీ), జలవనరులు, సమగ్రశిక్షామినహాయిస్తే ఉపాధి పథకంలో 80శాతానికి పైగా పనులు రహదారులకు సంబంధించినవే కావడం గమనార్హం.

రోగులకు మెరుగైన వైద్యం అందాలి

వైద్యులతో మాట్లాడుతున్న జేసీ

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం జియ్యమ్మవలస పీహెచ్‌సీని పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో దస్త్రాలు, విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. మంచి ఆహారం అందించాలని, పరిసరాలు శుభ్రంగా ఉండాలని చెప్పారు. అల్లువాడలో ఆర్ఎస్‌కే ధాన్యం కొనుగోలును చూశారు. ధాన్యానికి ధ్రువీకరణ ఇవ్వకపోతే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. ఎంపీడీవో కె.ధర్మారావు, వైద్యులు జగదీశ్, ప్రధానోపాధ్యాయుడు ధనుంజయ, సచివాలయ, ఆర్ఎస్‌కే సిబ్బంది ఉన్నారు.

డ్రోన్ల వినియోగం పెంచేందుకు యత్నం

పార్వతీపురం, న్యూస్‌టుడే: వ్యవసాయంలో డ్రోన్లను వినియోగించేలా జిల్లాలోని రైతులను సిద్ధం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయాధికారిణి ఆర్.అన్నపూర్ణ చెప్పారు. మంగళవారం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. జిల్లాలో ఎనిమిది డ్రోన్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ఇవి కేవలం ఉత్సవ విగ్రహాల్లా కాకుండా రైతులు వినియోగించే స్థాయికి చేరేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ద్రవరూపంలో ఉన్న యూరియా, వేపనూనె వంటి ద్రావణాలను పిచికారీ చేయడానికి డ్రోన్ల సేవలు వినియోగించుకోవాలని రైతులకు సూచిస్తున్నట్లు చెప్పారు.

రోడ్డా.. రాళ్ల గుట్టా!

సీతంపేట మండలంలోని సంకిలి రోడ్డు ఇది. పెద్ద పెద్ద రాళ్లు తేలి నడవడానికి వీలులేనంత దారుణంగా మారింది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా గ్రామానికి రావడం లేదని గిరిజనం వాపోతున్నారు. ఎగువ సంకిలి, దిగువ సంకిలి, మంగలగూడ తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు దారంతా కొట్టుకుపోయింది. దీంతో రోడ్డంతా రాళ్లతో పేర్చారా అన్నట్టు ఉంది. రహదారి పునర్నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పీఆర్(పీఐయూ విభాగం) ఏఈ గౌరీశంకర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా చిన్నబగ్గ నుంచి ఎగువసంకిలి వరకు అవతల కురుపాం మండలానికి అనుసంధానిస్తూ పీఎం జన్‌మన్‌లో ప్రతిపాదనలు పెట్టామన్నారు. పరిపాలనా ఆమోదం రావాల్సి ఉందన్నారు.

– న్యూస్‌టుడే, సీతంపేట

రింగుతిరుగుతోంది.. ఆటంకాల్లోనూ

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

పలాస మైదానంలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో సాధన చేస్తున్న క్రీడాకారులు

టెన్నికాయిట్ క్రీడాంశంలో సిక్కోలు 'రింగు'మంటోంది.. ఓ వైపు అన్ని స్థాయిల పోటీల్లో విజేతలుగా నిలుస్తూనే.. మరోవైపు రాష్ట్ర, జాతీయ పోటీలకు ఆతిథ్యమిస్తూ ప్రత్యేకత చాటుకుంటోంది. ఈ విషయంలో పలాస మరింత ప్రాధాన్యత చూపడం విశేషం. వీటికి ఆటంకాలూ తోడుగా నిలుస్తున్నాయి. పల్లెల్లో, పాఠశాలల్లో రింగుమంటున్నా.. పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) నుంచి ఈ క్రీడాంశాన్ని తొలగించడం ఆటగాళ్లలో ఆవేదన నింపింది. దీనిని అధిగమించాల్సిన అవసరముంది.

ప్రాభవమిలా

● మందస మండలం గోవిందపురానికి చెందిన సీహెచ్.అఖిల కటక్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతాన్ని సాధించి 'ప్రతిభ' పురస్కారం అందుకుంది. తర్వాత గుజరాత్ నేషనల్స్‌లో టీం ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతం సాధించింది. ● పలాసకు చెందిన నివాస్‌పాత్ర్ కోల్‌కతా సబ్ జూనియర్ నేషనల్స్‌లో వ్యక్తిగత డబుల్స్‌లో, టీం ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాలు కైవసం చేసుకుంది. ● పుదుచ్చేరి నేషనల్స్‌లో పలాసకు చెందిన తర్లాన లోకేశ్ టీం ఛాంపియన్‌షిప్‌లో పసిడి, వ్యక్తిగత డబుల్స్‌లో రజత పతకాలు సొంతం చేసుకున్నాడు. ● పుదుచ్చేరి నేషనల్స్‌లో పొందర జగదీష్‌పాత్ర్, అనకాపల్లి నేషనల్స్‌లో బొమ్మాళి సిద్ధార్థ రజతాలు సాధించారు. ఇంకా.. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు చాలా మందే ఉన్నారు.

ఆతిథ్యం.. 2024లో జాతీయపోటీలకు పలాస తొలిసారిగా ఆతిథ్యమిచ్చింది. ఇదే ఏడాది పలాసతోపాటు వజ్రపుకొత్తూరు, పాతపట్నంలో రాష్ట్రపోటీలు జరిగాయి. 2010, 2019, 2022లో రాష్ట్రపోటీలకు పలాస, 2014లో సోంపేట వేదికలయ్యాయి. ఈ ఏడాది నవంబరులో మందస మండలం సొండిపూడిలో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు జరిగాయి.

కేరళ నేషనల్స్ కోసం..

ఈనెల 22 నుంచి కేరళలో జరగనున్న నేషనల్స్ జట్టు కోసం ఈనెల 13 నుంచి పలాసలో ఆంధ్రప్రదేశ్ బాలబాలికల జట్లకు శిక్షణ శిబిరం నడుస్తోంది. ఇందుకోసం వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మెలకువలు నేర్చుకుంటున్నారు.

ఎస్‌జీఎఫ్ నుంచి తొలగించడం బాధాకరం

టెన్నికాయిట్ క్రీడాంశాన్ని ఎస్‌జీఎఫ్ నుంచి తొలగించడం బాధాకరం. గతేడాది జాతీయపోటీల నుంచి తొలగించడంతో కేవలం రాష్ట్రపోటీలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది రాష్ట్రపోటీల నుంచి కూడా తొలగించడంతో ఎంతో మంది క్రీడాకారులు ఆవేదన చెందుతున్నారు.

– పి.తవిటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ సంఘం

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో సత్తా చాటాలని డీఈవో బ్రహ్మాజీరావు కోరారు. మంగళవారం డీవీఎంఎం పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, నగదు ప్రోత్సాహకం అందజేశారు. భారతీయ విజ్ఞాన మండలి, రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ(ఆప్‌కాస్ట్), సైన్సు సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా నవంబరు 26, 27వ తేదీల్లో ఆన్‌లైన్‌లో కౌశల్ పోటీలు నిర్వహించారు. 8, 9, 10వ తరగతులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు జరిగాయి. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులకు రూ.1,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,000 అందజేశారు. సత్తా చాటిన 12 మంది విద్యార్థులు 27వ తేదీన తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు హాజరవుతారు. కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ కె.అప్పన్న, అకాడమీ కో-ఆర్డినేటర్ బి.సంతోష్‌కుమార్, జిల్లా సైన్సు అధికారి జి.లక్ష్మణరావు, ఎంఈవో కె.ప్రసాదరావు పాల్గొన్నారు.

21న అమిత్‌షా భువనేశ్వర్ రాక

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ నెల 21న భువనేశ్వర్ వస్తున్నారని, బర్ముండా బస్టాండు మైదానంలో ఏర్పాటయ్యే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారని రాష్ట్ర సహకార శాఖ మంత్రి ప్రదీప్ బలసామంత మంగళవారం భువనేశ్వర్‌లో విలేకర్లకు చెప్పారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరుగుతోందని, విపక్షాలు ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేస్తున్నాయన్నారు.

ఇలవేల్పు ఆలయానికి రెండు గోపురాలు


కొత్త ఆలయానికి సంబంధించిన బ్లూప్రింట్

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి చదురుగుడి ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం గర్భగుడికి సంబంధించిన ఎర్త్‌వర్క్స్ చేపడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో రూ.1.44 కోట్లు విడుదలయ్యాయి. ఈ మొత్తంతో దేవస్థానానికి ఇరువైపులా 17 అడుగుల చొప్పున వెడల్పు చేయనున్నారు. భక్తులు ఒకసారి గుడిలోకి వెళ్లాక తిరిగి తూర్పు, పడమర దిక్కుల్లో ఉన్న మార్గాల గుండా బయటకు వచ్చేందుకు వీలుగా ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. రెండు గాలి గోపురాలు ఉండనున్నాయి. ఇందులో ఒకటి గతంలో ఉన్నది కాగా.. కొత్తగా మరొకటి నిర్మిస్తున్నట్లు ఈవో శిరీష తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేసేందుకు ప్రణాళిక వేశామని చెప్పారు. తాజాగా సంబంధిత బ్లూప్రింట్‌ను విడుదల చేశామన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

దేవుడన్నా భయం లేదు.. అక్రమాలకు అంతులేదు..!

● ఆదిత్యుని భక్తులను దోపిడీ చేస్తున్న సిబ్బంది

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా కొందరు సిబ్బంది, అధికారులు యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారు. ఇప్పటికే వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ సాగుతోందని తెలిసినా భయం లేకుండా దోపిడీకి పాల్పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

ఇదీ పరిస్థితి..

★ ఆలయ ముఖద్వారం ద్వారా కారు లోపలకు రావాలంటే అక్కడున్న సిబ్బందికి రూ.50 చెల్లించాలి.

★ అంతరాలయ దర్శనానికి వెళ్లాలంటే టికెట్ తీసుకోవాలి. ఇక్కడ సిబ్బంది రూ.100 నుంచి రూ.500 వరకు తీసుకుని అనుమతిస్తున్నారు.

★ కొబ్బరికాయ కొట్టాలంటే కాయకే రూ.10 ఇవ్వాల్సిందే.

★ ఆలయ పరిధిలో ఉచిత మరుగుదొడ్ల వద్ద కొందరు డబ్బులు వసూలుకు పాల్పడుతున్నారు.

★ కేశఖండన శాల వద్ద తలనీలాలు సమర్పించడానికి ఒక టికెట్ ధర రూ.40 అయితే రూ.50 తీసుకుని రూ.10 చిల్లర లేదంటూ ఇవ్వడం లేదు.

★ తలనీలాలు సమర్పించిన తర్వాత ఒక్కో భక్తుడి నుంచి రూ.50 తీసుకుంటున్నారు.

● చిరు వ్యాపారులు ఆలయ పరిసరాల్లోకి వచ్చి విక్రయం చేయకూడదంటూ రూ. వందలు సమర్పించాలని నిబంధన పెట్టారు.

ఆదివారం వస్తే పండగే

ఆదివారం వచ్చిందంటే అక్రమార్కులకు పండగే. ఆ రోజు వేల సంఖ్యలో భక్తులు వస్తారు. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు సిబ్బంది వసూలు చేస్తున్నారు.

● ఎక్కడికక్కడ డబ్బులు వసూలు చేయకూడదని హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ వసూళ్ల తంతు కొనసాగుతోంది.

భక్తుడి దగ్గర నుంచి డబ్బులు తీసుకుంటున్న ఆలయ ఉద్యోగి

వసూళ్లు తీరిది?

● గోశాల పేరు చెప్పి ఓ అధికారి పాలకులతో నకిలీ బిల్లులు, ఉద్యోగుల పేరిట డబ్బులు తీయించడం, పర్వీసర్, కందులు, పొంగలు, దుస్తులు, వంటి ఖర్చుల సామగ్రి కొనుగోళ్లకు తప్పుడు బిల్లులు పెట్టి సుమారు రూ.50 లక్షలకు పైగా పక్కదారి పట్టించారు.

● డిజిటల్ రూపంలో సొమ్ము వసూలు చేసి అంతరాలయ దర్శనాలకు పంపుతున్నారు.

● ఆయా అంశాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది. ఎలాంటి భయం లేకుండా వసూళ్ల పరంపర కొనసాగిస్తున్నారు.

27 వరకు పరీక్ష ఫీజుకు అవకాశం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు(టీసీసీ) పరీక్షలకు హాజరయ్యేందుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించేందుకు ఈ నెల 27వ తేదీ వరకు అవకాశం ఉందని డీఈవో బ్రహ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, హ్యాండ్లూమ్స్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలు రాసేందుకు ఏదైనా గుర్తింపు పొందిన సంస్థ నుంచి 7వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. రూ.50 అపరాధ రుసుముతో వచ్చే జనవరి 3, రూ.75 అపరాధ రుసుముతో 10వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్‌కి రూ.100, డ్రాయింగ్ (హైయర్) రూ.150, హ్యాండ్లూమ్స్ (లోయర్) రూ.150, హైయర్‌కు రూ.200, టైలరింగ్, ఎంబ్రాయిడరీ (లోయర్)కు రూ.150, హైయర్‌కు రూ.200 ఫీజు చెల్లించాలన్నారు. గడువు దాటితే ఆయా తేదీలకు నిర్ణయించిన అపరాధ రుసుముతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పచ్చదనం పరిరక్షణకు ముందడుగు

న్యూస్‌టుడే, పాతపట్నం

పాతపట్నం మండలం తెంబూరు గ్రామ యువత చేయి చేయి కలిపి పచ్చదనం పరిరక్షణకు ముందుకొచ్చారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘటితంగా ఏర్పడ్డారు. మొక్కలు నాటడంతో పాటు వాటి చుట్టూ కంచెలు ఏర్పాటు చేస్తూ పెరుగుదలకు కృషి చేస్తున్నారు.

రెండేళ్లుగా కార్యక్రమాలు

గ్రామానికి చెందిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో రెండేళ్ల కిందట శివాలయం రహదారిలో మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దయ్యాయి. మూడు నెలల క్రితం అసర్లసాగరం గట్టుకు ఇరువైపులా బాదాం, మద్ది, నేరేడు తదితర 200 మొక్కలు నాటారు. దాతల ఆర్థిక సాయంతో మొక్కలు చుట్టూ కంచెలు ఏర్పాటు చేశారు. సమీపంలో ఉండే గ్రానైట్ క్వారీ వాటర్ ట్యాంకు సాయంతో రోజూ మొక్కలకు నీరు పోస్తున్నారు. దీంతో పాటు రహదారికి ఇరువైపులా విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా యువకులు పేర్కొన్నారు.

అసర్లసాగరం గట్టుపై తెంబూరు గ్రామ యువత నాటిన మొక్కలు

విషకీటకాల సంచారం.. ప్రజల్లో భయం

ఎన్టీఆర్ కాలనీ నివాసాల వద్ద పనికిరాని మొక్కలు పెరిగాయి. కొండ దిగువన కాలనీ ఉండటంతో వన్యప్రాణులు, విషకీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మొక్కలు తొలగించి, రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు. కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించే విషయమై కలెక్టరుకు నివేదిస్తామని పురాధ్యక్షురాలు రాజలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మరమ్మతుల పేరిట ఇబ్బందులు

గ్రామీణ నీటిసరఫరాకు సంబంధించి పైపులు నిరంతరం మరమ్మతులకు గురవుతుండటంతో సూర్యవాసవీధి మూడురోడ్ల కూడలి నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఏడాదికి నాలుగైదు సార్లు ఇక్కడ మరమ్మతుల పేరిట ఆటంకం కలిగిస్తున్నారు. పది అడుగుల వెడల్పు కూడా లేని రోడ్డుపై నాలుగడుగుల వరకు గోతులు తీసి నెలల తరబడి వదిలేస్తుండటంతో అవస్థలు తప్పడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇబ్బందులు తొలగిస్తామని పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, సోంపేట

పొదలు.. ఆపదలు

ఇచ్ఛాపురం పుర పరిధి మూడో వార్డు ఏఎస్‌పేట శివారులో పాత జాతీయ రహదారిపైకి ముళ్లపొదలు, పనికిరాని మొక్కలు పెరగడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు రాత్రివేళ వీటిని గుర్తించలేక ఎదుట వాహనాన్ని తప్పించే క్రమంలో పొదల్లోకి వెళ్లి గాయపాలవుతున్నారు. ఈ పరిస్థితి మరో ఆరు చోట్ల ఉంది. పొదలు తొలగించేందుకు ప్రతిపాదించామని, అనుమతులు రాగానే పనులు చేస్తామని ర.భ.శాఖ ఏఈ విక్రమ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అడ్డుపెడుతున్నారు.. అడ్డగించండి

ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రి ముఖద్వారం వద్ద కార్లు, ఇతర వాహనాలు నిలిపి ఉంచడంతో అక్కడికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రికి ఉన్న రెండు ద్వారాల్లో ఒకటి వాహనాలతో సహా రాకపోకలకు కేటాయించారు. రెండో దానిని నడిచివెళ్లే వారి కోసం వినియోగిస్తున్నారు. రెండో మార్గంలోనూ వాహనాలు నిలుపుతున్నారని రోగులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పరిశీలించి, చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ దేవేంద్రరెడ్డి అన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కీలక మార్గం.. అవస్థలమయం

ఇచ్ఛాపురం పుర పరిధి రత్తకన్న నుంచి పాతాళేశ్వరాలయం, ఎన్టీఆర్ కాలనీలను కలిపే ముఖ్య రహదారి ఇది. బాహుదానదికి చేరాలన్నా ఇదే దారి. అలాంటి మార్గం కంకర రోడ్డుగా మిగిలిపోయింది. ఈ మార్గానికి ఇరువైపులా ఉన్న స్థలాలు ఎత్తుగా ఉండటంతో వాడుక, కొండనీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. సమస్యపై కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ, ఈ రోడ్డు కోసం గతంలోనే రూ.15 లక్షలు కేటాయించామని, సకాలంలో పనులు పూర్తిచేయక సగంలోనే రోడ్డు ఆగిందని, పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

19న జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 15 మండలాల్లో మంగళవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సందడిగా జరిగాయి. ప్రతిభ చూపిన విద్యార్థులను ఈ నెల 19న జరగనున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపిక చేశారు. వీరంతా జిల్లా కేంద్రంలోని డీవీఎంఎం పాఠశాల వద్ద జరగనున్న పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్సు అధికారి జి.లక్ష్మణరావు తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రాజెక్టులు వచ్చేలా అధికారులు చర్యలు చేపట్టారు.

ఈ అంశాలపై..: వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వ్యక్తిగతంగా పాల్గొంటారు. ఉపాధ్యాయుల ప్రాజెక్టులూ ప్రదర్శిస్తారు. భౌతిక, రసాయన శాస్త్రం, గణితం, ఎర్త్ అండ్ సైన్సు స్పేస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సు, ఇంజినీరింగ్, కంప్యూటర్, బయో సైన్సు అంశాలపై ప్రాజెక్టులను తయారు చేయాలి.

అంగన్‌వాడీల్లో చిన్నారుల ముస్తాబు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పార్వతీపురం మన్యం జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 'ముస్తాబు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీ కనకదుర్గ వెల్లడించారు. మంగళవారం వివిధ కేంద్రాల్లో చిన్నారులు ముస్తాబు చేసుకునే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే చక్కగా అలంకరించుకోవడంపై చిన్నారులకు అవగాహన పెంచుతున్నామన్నారు. శరీర శుభ్రత వల్ల వ్యాధులు నివారించగలమన్నారు. అంగన్‌వాడీల పరిసరాల్లో శుభ్రతపై కూడా దృష్టి పెట్టినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 18,511 మంది చిన్నారులను 'ముస్తాబు' ద్వారా చక్కదిద్దే పనిలో ఉన్నట్లు తెలిపారు.

తాగునీరు వృథా

బిటివాడ పంచాయతీ మెట్ట వెంకటాపురంలోని తాగునీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. నియంత్రికలు మరమ్మతులకు గురవడంతో మురుగు కాలువలోకి చేరుతోంది. దీంతో అంగన్‌వాడీ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. చర్యలు చేపడతామని కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

కాలనీలు కొత్త.. సమస్యలు పాత

పట్టణంలో కొత్తగా కాలనీలు ఏర్పాటైనా.. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. సమస్యలు ఏళ్లు వేధిస్తున్నాయి. గాంధీనగర్, వెంకటరమణ కాలనీ, ఆదర్శనగర్, ఆదిత్యనగర్, సుందర్‌నగర్, సరస్వతినగర్, సాయిరామ్ కాలనీ, సాయినగర్, సీతంపేట రహదారి, వీరఘట్టం రోడ్, వడమ కాలనీ తదితర ప్రాంతాలు విస్తరించాయి. ఈ ప్రాంతాల పరిధిలో రహదారులు, పక్కా కాలువలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రక్షితనీటి సదుపాయం లేదు. దీనిపై నగర పంచాయతీ కమిషనరు రత్నరాజ్‌ను వివరణ కోరగా కొత్తగా ఏర్పాటైన ప్రాంతాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

బస్టాండు నిర్మించండి సార్

జియ్యమ్మవలసలో బస్టాండు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే పెదమేరంగి కూడలి వద్ద నిలువ నీడ లేదు. పార్వతీపురం, వీరఘట్టం, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, పాలకొండ తదితర మండలాలకు వెళ్లాలంటే ప్రయాణికులు ఇక్కడే నిరీక్షించాలి. కనీసం చెట్లు కూడా లేకపోవడంతో ఎండ, వానకి ఇబ్బంది పడాల్సిన దుస్థితి.

– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

(c) eenadu

ఈనాడు తమిళనాడు

పోలీసు ఆర్డర్లీలు ఉపసంహరించుకోవాలి: డీజీపీ

ప్యారిస్, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, విశ్రాంత అధికారుల ఇళ్లలో ఆర్డర్లీలుగా పని చేసే కానిస్టేబుళ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డీజీపీ అభయ్‌కుమార్‌సింగ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఉత్తర్వులు ఇచ్చారు. ఇందుకు సంబధించి మద్రాసు హైకోర్టులో కేసులు దాఖలయ్యాయి. ప్రజల భద్రతకోసం నియమితులైన కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు వ్యక్తిగత అవసరాల కోసం ఉపయోగించడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన జవాబు పిటిషన్‌లో... ఆర్డర్లీలను క్రమంగా ఉపసంహరించుకుంటున్నట్లు చెప్పారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఆర్డర్లీలుగా పని చేసేవారిని ఉపసంహరించి, వారి విధులకు పంపాలని డీజీపీ ఆదేశించారు.

కపాలీశ్వర ఆలయంలో.. ప్రత్యేక పూజలు

భజనలో పాల్గొన్న భక్తులు

గోదాదేవి అలంకరణలో చిన్నారులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: మార్గశిర మాసం ప్రారంభం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవ, శివాలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నై మైలాపూర్‌లో కపాలీశ్వర ఆలయం వద్ద భక్తులు తెల్లవారుజామున భక్తితో భజన పాటలు ఆలపిస్తూ పలు వీధులు చుట్టి వచ్చారు. చిన్నారులు గోదాదేవి వేషధారణలో ఆకట్టుకున్నారు.

బడిలోనే నైపుణ్య కోర్సులు

- ప్రయోగాత్మకంగా తీసుకొస్తున్న ప్రభుత్వం
- తొలివిడతగా 100చోట్ల మొదలు

ఈనాడు-చెన్నై

దేశ విదేశాల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. పరిశ్రమల స్థాపన సైతం పుంజుకుంటోంది. అందుకు తగ్గట్లు నిపుణులైన మానవ వనరుల్ని మరింతగా పెంచుకునేందుకు తమిళనాడు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. తొలిసారిగా ఉన్నత, హయ్యర్ సెకండరీ పాఠశాలల ఆవరణలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఐటీఐ)లను ఏర్పాటుచేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉన్నత పాఠశాల విద్యస్థాయి నుంచే ఉద్యోగవేటకు శ్రీకారం చుడుతున్నారు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ, కార్మికశాఖ, ఉపాధి కల్పన-శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ప్రతిపాదనలు తయారుచేస్తున్నారు.

కొన్ని జిల్లాల్లో ఏర్పాట్లు

పైలట్ ప్రాజెక్టు కింద 100 పాఠశాలలో 100 కేంద్రాల్ని ఏర్పాటుచేస్తున్నారు. అక్కడ చదివే విద్యార్థులు వాటిలో ఒకేషనల్ కోర్సులు చేసేలా ఈ కేంద్రాల్లో అవకాశం ఇవ్వనున్నారు. ఒక్కో జిల్లాలో కనీసం 4, 5 పాఠశాలలుండేలా కొన్నింటిని ఎంపిక చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో ఐటీఐ భవనాల ఏర్పాటుకు అవసరమైన స్థలాల్ని ప్రస్తుతం పరిశీలిస్తున్నారు. పారిశ్రామికవాడలకు, పరిశ్రమలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న ఉన్నత, హయ్యర్‌సెకండరీ పాఠశాలలకు తొలి ప్రాధాన్యమిస్తున్నారు.

ప్రధాన లక్ష్యాలు..

భవిష్యత్తులో ఉద్యోగ భద్రతపై పేద కుటుంబాలకు భరోసా ఇవ్వాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశంగా ఉంది. ఐటీఐ కోర్సుల్లో చేరడంతో పాటు బడి మధ్యలోనే మానేసే పరిస్థితులు (డ్రాపౌట్స్) తగ్గుతాయని అధికార యంత్రాంగం ఆలోచనలు చేస్తోంది. ఓవైపు చదువు, మరోపక్క ఒకేషనల్ కోర్సులు పూర్తయితే.. ఉద్యోగం వెంటనే వచ్చేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. వారికి కార్మికశాఖ అధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నారు.

ఆడపిల్లలకు అనువుగా..

ఒక్కో ఐటీఐలో 4 రకాల పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్య శిక్షణలు ఇచ్చేలా ప్రతిపాదనలు చేస్తున్నారు. ఇందుకోసం స్థానిక పారిశ్రామిక అవసరాల్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. బాలికల కోసం అనువైన ప్రత్యేక నైపుణ్యాల్ని ఎంపిక చేస్తున్నారు. ఉన్నత చదువులకోసం దూర ప్రాంతాలకు వెళ్లలేని బాలికల్ని దృష్టిలో పెట్టుకుని వారికి పరిశ్రమల్లో కచ్చితంగా ఉద్యోగం దొరికేందుకు వీలున్న రంగాల్ని చూస్తున్నారు.

90శాతం స్థానికంగానే

ప్రస్తుతం రాష్ట్రంలో 500కు పైగా ఐటీఐలున్నాయి. ఇందులో 132 కేంద్రాల్ని ప్రభుత్వమే నడుపుతోంది. కొత్తగా పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న ఐటీఐలతో పాటు వాటిలోనూ విలువైన నైపుణ్యాలకు అవకాశం ఇస్తున్నారు. మొత్తంగా 56 ఇంజినీరింగ్, 26 ఇంజినీరింగేతర కోర్సుల్ని ప్రవేశపెట్టారు. వాటిలో శిక్షణ పొందిన యువతకు 90శాతం మేర స్థానికంగా ఉన్న పరిశ్రమల్లోనే ఉద్యోగాలు కల్పించేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఎన్నికల తేదీ ప్రకటించాక సీట్ల కేటాయింపు చర్చలు: వైగో

స్టాలిన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వైగో

విల్లివాక్కం, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల తేదీ ప్రకటించిన తర్వాత నియోజకవర్గాల కేటాయింపుపై చర్చలు జరపనున్నట్లు ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో తెలిపారు. అన్నా అరివాలయంలో మంగళవారం పార్టీ నిర్వాహకులతో కలిసి ఆయన ముఖ్యమంత్రి స్టాలిన్‌ను సంప్రదించారు. తిరుచ్చి నుంచి మదురై వరకు జనవరి 2న వైగో నేతృత్వంలో ప్రారంభమవుతున్న 'సమత్వ నడైపాదై' ఆహ్వానపత్రిక సీఎంకు అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల హృదయాలలో డీఎంకే కూటమికి మద్దతు ఉందని, రాబోయే ఎన్నికల్లో డీఎంకే ఘనవిజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు.

4 నుంచి పాఠశాలలకు అర్ధ వార్షిక సెలవులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పాఠశాలలకు ఈనెల 24 నుంచి జనవరి 4 వరకు అర్ధ వార్షిక సెలవులు ఇస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. రాష్ట్రం పాఠ్యాంశాల్లో చదివే విద్యార్థులకు అర్ధ వార్షిక పరీక్షలు డిసెంబరు 10న ప్రారంభమవగా 23 వరకు జరుగనున్నాయి. మూడో మిడ్ టర్మ్ పరీక్ష జనవరి 5న ప్రారంభమవుతుంది. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు చదివే విద్యార్థులకు మూడో మిడ్ టర్మ్ పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు అచ్చువేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొంది. పాఠశాలలు పునఃప్రారంభమైనప్పుడు వాటిని అందజేస్తామని తెలిపింది.

త్వరలో బుల్లితెర కళాకారులకూ పురస్కారాలు

పురస్కార గ్రహీతలతో ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: బుల్లితెర కళాకారులకూ త్వరలో పురస్కారాలు అందించనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. ముత్తమిళ్ పేరవై ఫౌండేషన్ తరఫున రాజా అన్నామలైపురంలోని తిరువావడుతురై రాజరత్నం ఆడిటోరియంలో జరిగిన సంగీతోత్సవంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొని కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ... తన అభ్యర్థన మేరకు కలైజ్ఞర్ పేరిట గత ఏడాది నుంచి పురస్కారాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. తొలి పురస్కారాన్ని నటుడు సత్యరాజ్‌కు అందించగా ఈ ఏడాది నటుడు నాజర్‌కు అందించడం ముదావహమన్నారు. కరుణానిధి సంభాషణలు రాసిన 'పరాశక్తి' చిత్రం ద్వారా నటుడిగా అవకాశం దక్కించుకున్న నాజర్ తర్వాత కరుణానిధి కథ, సంభాషణలు రాసిన పలు చిత్రాల్లోనూ నటించారని తెలిపారు. ఈ ఏడాది బుల్లితెర కళాకారులకు కూడా పురస్కారాలను త్వరలో అందించనున్నట్లు తెలిపారు. తమిళనాడు ప్రభుత్వ ఎంజీఆర్ సినీ, టీవీ శిక్షణా సంస్థ విద్యార్థులకూ త్వరలో పురస్కారాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కలైజ్ఞర్ పురస్కారాన్ని నాజర్, రాజరత్న పురస్కారాన్ని ఎస్.ఎన్.ఆర్.కృష్ణమూర్తి, ఇయల్‌సెల్వం పురస్కారాన్ని తిరువారూర్ షణ్ముగవడివేలన్, ఇసై సెల్వం పురస్కారాన్ని గాయత్రీ వేంకటరామన్, నాట్యసెల్వం పురస్కారాన్ని అనితాగుహా, నాదస్వర సెల్వం పురస్కారాన్ని అయప్పన్, మీనాక్షి సుందరం సోదరులు, తవిల్ సెల్వం పురస్కారాన్ని నాంగూర్ ఎన్.కె.సెల్వగణపతి, మృదంగ సెల్వం పురస్కారాన్ని తంజావూర్ కె.మురుగభూపతి అందుకున్నారు. కార్యక్రమంలో మంత్రి ఎం.సుబ్రమణియన్, ఎమ్మెల్యేలు వేలు, కరుణానిధి, ముత్తమిళ్ పేరవై అధ్యక్షుడు రామానుజం, ఉపాధ్యక్షుడు గుణానిధి, కోశాధికారి గణేశ్ రామణ్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రత్యర్థులను బెదిరించే ఆయుధంగా దర్యాప్తు సంస్థలు: స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రాజకీయ ప్రత్యర్థులను బెదిరించే ఆయుధంగా దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం మార్చుతోందని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో... ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దుర్వినియోగం చేసినట్లు నేషనల్ హెరాల్డ్ కేసు తీర్పు ద్వారా మరోసారి న్యాయశాఖ బట్టబయలు చేసిందన్నారు. చట్టపరంగా ఎలాంటి కారణం లేకపోయినా రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టడానికి, వారిపై బురద చల్లేందుకు ఇలాంటి కేసులు వేశారని ఆరోపించారు. అయినా సోనియా, రాహుల్‌గాంధీలు తప్పుచేయలేదని నిరూపితమైందన్నారు.

ఆలస్యంగా నడిచిన విమానాలు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం పలు ఎయిరిండియా విమానాలు రద్దయ్యాయి. దుబాయి, సింగపూర్, ముంబై, దిల్లీ విమానాలు నాలుగు గంటలు ఆలస్యమయ్యాయి. పైలట్లు, ఇంజినీర్లు అందుబాటులో లేకపోవడంతో ఆలస్యమైనట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజామున 5.30కి సింగపూర్ వెళ్లాల్సిన విమానం 6 గంటలు ఆలస్యంగా 11.30కి నడిచింది. 165 మంది ప్రయాణికులు విమానాశ్రయానికి చేరుకున్నాక విషయం తెలియడంతో టెర్మినల్‌లో పడిగాపులు కాశారు. 6.15కి ముంబై, 8.05కి దిల్లీ వెళ్లాల్సిన విమానాలు 4 గంటలు ఆలస్యంగా బయలుదేరాయి. సోమవారం సాయంత్రం 6.45కి దుబాయి వెళ్లాల్సిన ఇండిగో విమానం అర్ధరాత్రి (మంగళ) 1.30కి 170 మంది ప్రయాణికులతో బయల్దేరింది.

చెన్నైలో వాన

చేపాక్కం వద్ద వర్షంలో తడుచుకుంటూ వెళ్తున్న వాహన చోదకులు, ప్రజలు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై, శివారు ప్రాంతాల్లో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై కనిపించింది. అడయారు, మైలాపూర్, అన్నాసాలై, ట్రిప్లికేన్, ఎగ్మూర్‌తోపాటు శివారు ప్రాంతాల్లో అకస్మాత్తుగా మోస్తరు వర్షం కురిసింది. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ఎడప్పాడి పళనిసామిపై ఫిర్యాదులో ఆధారాల్లేవు

రాష్ట్ర ప్రభుత్వం

ప్యారిస్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల నిర్మాణంలో అక్రమాలు జరిగాయని మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామిపై ఇచ్చిన ఫిర్యాదులో ఆధారాల్లేవని రాష్ట్ర ప్రభుత్వం మద్రాసు హైకోర్టుకు తెలిపింది. ఎడప్పాడి పళనిసామి ప్రజాపనుల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన 11 వైద్య కళాశాలలు జాతీయ వైద్య కమిషన్ నిబంధనలు పాటించలేదని, నిర్మాణంలో అక్రమాలు జరిగాయని, సీబీఐ దర్యాప్తు చేయాలని తిరువారూరుకి చెందిన రాజశేఖరన్ మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ, ఇతర కేంద్ర దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేసేందుకు ఇచ్చిన అనుమతి ఉపసంహరించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో రద్దు చేయాలని తెలిపారు. ఈ పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో మంగళవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ ఇచ్చిన ఫిర్యాదుపై అవినీతి నిరోధక శాఖ దర్యాప్తు చేసిందని, ఎలాంటి ఆధారాల్లేకపోవడంతో ఫిర్యాదు మూసివేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తెలిపారు. ఫిర్యాదు మూసివేతను న్యాయ సమీక్షకు లోబడి ఉంచవచ్చా అనే విషయంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేశారు.

రైల్వే ఉద్యోగార్థులకు ప్రత్యేక పుస్తకం

- సిద్ధం చేసి గ్రంథాలయాలకు ఉచితంగా అందిస్తున్న యువకులు

మదురైలోని గ్రంథాలయానికి పుస్తకం అందిస్తున్న యువకులు

ప్యారిస్, న్యూస్‌టుడే: రైల్వే ఉద్యోగం కోసం ప్రయత్నించే వారి కోసం ఇద్దరు యువకులు స్వయంగా రూపొందించిన 'రైల్వే గణితం' పుస్తకాన్ని గ్రంథాలయాలకు ఉచితంగా అందిస్తున్నారు. పాండురంగన్, తిరుజ్ఞానసంబంధం ఆరేళ్లకుపైగా కష్టపడి తయారు చేసిన ఈ పుస్తకం 100 కాపీలను మదురై జిల్లాలోని గ్రంథాలయాలకు యువకులు అందించారు. తిరుజ్ఞానసంబంధం మాట్లాడుతూ.. తాను దిండుక్కల్‌లో ఐటీఐ పూర్తి చేసి పాండురంగన్‌తో కలిసి రైల్వే పరీక్ష రాసేందుకు విద్యార్థులను ప్రోత్సహించి, శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ సంఖ్యలో రైల్వే ఉద్యోగాలు దక్కించుకోవాలన్న లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాల, ఐటీఐ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గత ఏప్రిల్‌లో దిండుక్కల్ జిల్లాలో ఉన్న 100 గ్రంథాలయాలకు పుస్తకాలు అందించినట్లు, అనంతరం సేలంలోనూ ఇచ్చామన్నారు.

న్యాయస్థానాల్లో అమల్లో ఉన్న ఈ-బిల్లింగ్ విధానాన్ని ఖండిస్తూ చెన్నైలో లాయర్ల సంఘం తరఫున మద్రాసు హైకోర్టు ఆవిన్ ప్రవేశమార్గం ఎదుట ఆందోళన చేపడుతున్న న్యాయవాదులు

మానవహక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అరుంబాక్కం డీజీ వైష్ణవ కళాశాల విద్యార్థులు -ఆర్కేనగర్, న్యూస్‌టుడే

పుదుచ్చేరిలో 1,03,437 మంది ఓటర్ల తొలగింపు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి, కారైక్కాల్, మాహె, యానంలలో మొత్తం 1,03,437 ఓట్లను తొలగించినట్లు, ఇది మొత్తం ఓటర్లలో 10శాతమని పుదుచ్చేరి ప్రధాన ఎన్నికల అధికారి జవహర్ తెలిపారు. పుదుచ్చేరిలో ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) ముగియడంతో ముసాయిదా ఓటర్ల జాబితాను మంగళవారం వెలువరించారు. అనంతరం సచివాలయంలో ప్రధాన ఎన్నికల అధికారి విలేకరులతో మాట్లాడారు. నాలుగు ప్రాంతాల్లో 'సర్' ప్రక్రియ ముందు 10,21,578 మంది ఓటర్లు ఉన్నారని, ముగిసిన తర్వాత 9,18,111 మంది ఉన్నారని తెలిపారు. అత్యధికంగా పుదుచ్చేరి కామరాజర్‌నగర్‌లో 6,525 మంది, అత్యల్పంగా మాహె నియోజకవర్గంలో 898 మందిని తొలగించినట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న ఎన్నికల అధికారి జవహర్

విజయ్ ప్రచారసభకు అందరూ ఆహ్వానితులే: సెంగోట్టైయన్

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా విజయమంగళంలో 18న నిర్వహిస్తున్న విజయ్ ప్రచారసభకు పాస్‌లు అవసరం లేదని, అందరు పాల్గొనవచ్చని టీవీకే నిర్వాహక కమిటీ చీఫ్ కన్వీనర్ సెంగోట్టైయన్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈరోడ్ పోలీసు శాఖ విధించిన నిబంధనల మేరకు 40 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, 24 అంబులెన్స్‌లు, 72 మంది వైద్యులు, 120 మంది నర్సులను పూర్తి వైద్య పరికరాలతో సిద్ధం చేశామన్నారు. 20 తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేశామని, హాజరయ్యేవారందరికీ బాటిళ్లు అందిస్తామని చెప్పారు. పార్కింగ్ కోసం 60 ఎకరాలు కేటాయించామన్నారు. 1,700 మంది పోలీసులు భద్రతా విధులు చేపడతారని, 3 అగ్నిమాపక వాహనాలు తయారుగా ఉంటాయన్నారు. ప్రచారసభకు 14 ముఖద్వారాలు ఉన్నాయన్నారు. 10 వేలమంది కార్యకర్తలు, 25 వేలమంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. పాస్, క్యూఆర్ కోడ్ లాంటివి లేవన్నారు.

పోలీసులు ఆంక్షలు

విల్లివాక్కం: టీవీకే ప్రచారసభకు పోలీసుశాఖ నిబంధనలు విధించింది. విజయ్ ప్రచార వాహనం చుట్టూ నాలుగు వైపులా సుమారు 50 అడుగుల దూరం గ్యాప్ ఉండాలి. ప్రజలు, పార్టీ కార్యకర్తలకు తాగునీటి సౌకర్యం కల్పించాలి. వినతిలో పేర్కొన్న మేరకు కార్యకర్తలు, ప్రజల సంఖ్య మించకూడదు. అగ్నిమాపక వాహనం, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు.

పాఠశాలకు సెలవు

విల్లివాక్కం: టీవీకే ప్రచారసభాస్థలికి సమీపంలో ఉన్న భారత్ మెట్రిక్యులేషన్ ప్రైవేట్ పాఠశాలకు 18న సెలవు ప్రకటించారు. ఆ రోజు జరగాల్సిన పరీక్షను 26కి వాయిదా వేసినట్లు పాఠశాల నిర్వాహకం వెల్లడించింది.

ఇంటి స్థల పట్టాలివ్వండి

ఆందోళనలో షణ్ముగం తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై, శివారు ప్రాంతాల్లో దీర్ఘకాలంగా నివసిస్తున్న ప్రజలకు ఇంటి స్థలపట్టాలు అందించాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది. తిరువల్లికేణిలోని శివానంద సాలైలో మంగళవారం జరిగిన ఆందోళనకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం అధ్యక్షత వహించారు. అనంతరం అన్నా అరివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. వెంట సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు వాసుకి, చెన్నై జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారు. వినతిని పరిశీలించిన ముఖ్యమంత్రి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆక్షేపిత పోరంబోకు భూముల్లో నివసిస్తున్న అందరికీ పట్టా అందించే విషయమై ప్రభుత్వానికి తగిన సిఫారసులు చేసేందుకు ప్రధానకార్యదర్శి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తమిళనాడు హాబిటాట్ డెవెలప్‌మెంట్ ఇళ్లల్లో నివసిస్తున్న ప్రజలకు విధించిన వడ్డీ, అపరాధ వడ్డీని రద్దు చేసి క్రయపత్రం అందించాలనే డిమాండ్‌ను కూడా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.

దివ్యాంగులకు తోడ్పాటు

- 'నంబికై వాసల్'తో సేవలందిస్తున్న సేలం వాసి

ఏకలవ్యన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దివ్యాంగులు, నిరాశ్రయుల కోసం సేలం జిల్లాకు చెందిన ఏకలవ్యన్ సేవలు అందిస్తున్నారు. వారి జీవితాలు మెరుగుపడటానికి 'నంబికై వాసల్' ట్రస్ట్ ద్వారా తోడ్పాటు ఇస్తున్నారు. ఆ సేవా ప్రయాయం ఆయన మాటల్లోనే..

రైలు ప్రమాదం..

సొంతూరు సేలం నారాయణనగర్. తండ్రి మొహ్మద్ ఇలియాస్. అమ్మ ఫాతిమా మునిషా. ఇద్దరు సోదరులు ఉన్నారు. నాన్న రోడ్డు పక్కన చెప్పుల వ్యాపారం చేసేవారు. శాశ్వత ఆదాయం లేకపోవడంతో బతుకుదెరుకు తెరువు వలస వెళ్లేవాళ్లం. అలా చెన్నై వచ్చాం. 1987 సెప్టెంబరు 7న నా 13వ పుట్టినరోజునాడు స్నేహితులతో కలిసి ఆడుకునేందుకు వెళ్తూ తాంబరం రైల్వేస్టేషన్ ప్రాంతంలో పట్టాలు దాటుతుండగా అటుగా వచ్చిన రైలు ఢీకొంది. నా డ్రాయర్ రైలు ఇంజిన్‌కు ఇరుక్కోవడంతో సుమారు 2 కి.మీ వరకు లాక్కెళ్లింది. ఆసుపత్రిలో ఎడమ కాలిని తొలగించారు. ఎడమ చేతి చిటికెన వేలు తెగిపోయింది. రెండేళ్లపాటు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ ఉండిపోయాను. అప్పట్లో పుస్తకాలే అండగా నిలిచాయి. ఈ ప్రపంచంలో నేను జీవించి ఉండటానికి ఏదో కారణం ఉందని గ్రహించాను.

దివ్యాంగుల విజయాలపై పుస్తకాలు..

రెండేళ్ల విరామం తర్వాత ఏడో తరగతిలో చేరాను. తమిళ సాహిత్యంలో ఎంఏ పూర్తి చేశాను. పెరియార్ వర్సిటీలో తాత్కాలిక ఉద్యోగం, లాటరీ టికెట్ల విక్రయం, టైలర్‌గా దుస్తులు కుట్టడం తదితర పలు పనులు చేశాను. రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగులను కలిసి వాళ్లు సాధించిన విజయాలు తెలుసుకొని 12 పుస్తకాలు రచించాను. అనంతరం ప్రచురణ సంస్థ ప్రారంభించి 150కుపైగా పుస్తకాలు ప్రచురించాం. నాలా బాధపడుతున్న దివ్యాంగులు, నిరాశ్రయులకు సాయం అందించాలని నిర్ణయించుకున్నాను.

హోంలోని వృద్ధులతో..

సొంత భవనం నిర్మించాలి..

2013లో 'నంబికై వాసల్ ట్రస్ట్' ప్రారంభించాను. సామాజిక సేవలో ఆసక్తి ఉన్న యువకులు సహకరిస్తున్నారు. దివ్యాంగులకు శిక్షణ, ప్రభుత్వం తరఫున సంక్షేమ సహాయాలు అందేలా చూడటం, దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ, పేద విద్యార్థులకు అవసరమైన విద్యాసహాయాలు చేస్తున్నాం. రోడ్డు పక్కన ఉంటున్న నిరాశ్రయులకు నిత్యం ఆహారం అందిస్తున్నాం. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు ట్రస్ట్ తరఫున ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం. రెడ్డియార్ మారియమ్మన్ ఆలయం, అయోధ్యపట్టిణం ప్రాంతాలలో నిరాశ్రయ వృద్ధులకు హోంలు నడుపుతున్నాం. భవిష్యత్తులో దివ్యాంగులు, నిరాశ్రయ వృద్ధులు, అనాథ పిల్లలకు సొంతంగా భవనం నిర్మించి వారికోసం జీవితాంతం పని చేయాలన్నదే లక్ష్యం. ముస్లిం కుటుంబంలో పుట్టినా మహాభారతంలో ఏకలవ్యుడి పాత్ర నచ్చి మొహ్మద్ మీరాన్ అనే నా పేరును ఏకలవ్యన్‌గా మార్చుకున్నానని తెలిపారు.

(c) eenadu

క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తిస్తున్నాం

మాట్లాడుతున్న ఉదయనిధి స్టాలిన్

సైదాపేట, న్యూస్‌టుడే: సీఎం ట్రోఫీ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం, ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. జిల్లా క్రీడా అధికారులు, కోచ్‌లు, ప్రముఖ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు తమిళనాడు క్రీడా మహానాడు 2.0- 2025ను మంగళవారం ప్రారంభించారు. తమిళనాడు క్రీడాభివృద్ధి కమిషన్ అన్ని క్రీడా హాస్టళ్ల క్రీడాకారులకు శిక్షణ, దేహ దారుఢ్యం, ఆరోగ్య డేటా ఆధారంగా పనితీరు విశ్లేషణ, ప్రణాళికను ప్రాతిపదికగా తీసుకుని అథ్లెట్ మేనేజ్మెంట్ నిర్వహణ వ్యవస్థను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం పలు అంతర్జాతీయ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు విజయాలు సాధిస్తున్నారని చెప్పారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ స్టేడియాన్ని సోమవారం ప్రారంభించి పరిశీలించారు. మాల్దీవుల్లో జరిగిన ప్రపంచకప్ క్యారమ్ పోటీలో పతకాలు సాధించిన మిత్రకు రూ.40 లక్షల ప్రోత్సాహకాన్ని అందించారు.

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై ఐఐటీఎం అధ్యయనం

వడపళని, న్యూస్‌టుడే: దేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ(సీఎస్టీఈపీ)తో ఐఐటీ మద్రాస్ అప్లైడ్ మెకానిక్స్, బయోమెడికల్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు సత్యనారాయణన్ శేషాద్రి భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని పెంచడంలో సంబంధమున్న, పదార్థ అవసరాలను కూడా పరిశోధకులు అధ్యయనం చేశారు. ● అమెరికన్ కెమికల్ సొసైటీ విడుదల చేసిన 'పీర్ రివ్యూడ్ జర్నల్ ఎనర్జీ అండ్ ఫ్యూయల్స్'లో పరిశోధనలు ప్రచురితమయ్యాయి. పీటర్ వైయాకి, రాంప్రసాద్ తెక్కేథిల్, మురళి అనంతకుమార్, ఆచార్యులు సత్యనారాయణన్ శేషాద్రి పరిశోధక వ్యాసాలు రాశారు. శేషాద్రి మాట్లాడుతూ దేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని విస్తరించేందుకు తమ పరిశోధన సమగ్ర రోడ్ మ్యాప్ అందిస్తుందన్నారు. తమ పరిశోధన ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబ్రేన్(పీఈఎం) వ్యవస్థగా పిలిచే ఒకరకమైన ఎలక్ట్రోలైజర్‌పై దృష్టి సారిస్తుందని ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ స్కాలర్ పీటర్ వైయాకి పేర్కొన్నారు. పీఈఎం ఎలక్ట్రోలైజర్‌లు సంప్రదాయ ఆల్కలీన్ వ్యవస్థల కంటే మరింత సమర్థవంతంగా పని చేస్తాయని, పెద్ద మొత్తంలో హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడుతాయన్నారు.

శ్రీలంక నుంచి చెన్నై వచ్చిన మత్స్యకారులు

స్వస్థలం చేరుకున్న 13మంది జాలర్లు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: శ్రీలంక జైలు నుంచి విడుదలైన జాలర్లను చెన్నై తీసుకొచ్చి, అక్కడి నుంచి ప్రభుత్వం ఏర్పాటుచేసిన వాహనంలో స్వస్థలాలకు పంపారు. మయిలాడుతురై జిల్లాకు చెందిన 13మంది మత్స్యకారులు రెండు మోటారు బోట్లలో చేపలు పట్టడానికి నవంబరు 9న సముద్రంలోకి వెళ్లారు. 10వ తేదీ అర్ధరాత్రి శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారుల గస్తీ పడవ జాలర్ల మోటారు పడవను చుట్టుముట్టింది. సరిహద్దు దాటి చేపలు పట్టారనే ఆరోపణలతో 13మందిని అరెస్టు చేసి, పడవలు, వలలు, చేపలను జప్తు చేసి శ్రీలంకకు తీసుకెళ్లింది. అక్కడ కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ ఆధారంగా, కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం 13మంది జాలర్లను విడుదల చేసి శ్రీలంకలోని దౌత్య కార్యాలయానికి అప్పగించారు. జాలర్ల వద్ద పాస్‌పోర్ట్‌లు లేనందున అత్యవసర సర్టిఫికెట్లు సిద్ధం చేసి, మంగళవారం తెల్లవారుజామున కొలంబో నుంచి ఎయిర్ ఇండియా విమానంలో చెన్నై తీసుకొచ్చారు.

ఎనిమిది దశాబ్దాల తర్వాత అరంగేట్రం చేసిన చోటే అవకాశం

వడపళని, న్యూస్‌టుడే: సంగీత కళాకారులు అరంగేట్రం చేసిన చోట మళ్లీ ప్రదర్శన ఇవ్వడమనేది సాధారణమైనా ఎనిమిది దశాబ్దాల తర్వాత అలాంటి అవకాశం లభించడం చాలా అరుదు. ఆ భాగ్యం మృదంగ విద్వాంసుడు ఉమయాల్‌పురం కె.శివరామన్‌కు ఇటీవల తన 90వ పుట్టినరోజున కుంభకోణంలో లభించింది.

ఉమయాల్‌పురం కె.శివరామన్

దైవానుగ్రహం

కాళహస్తీశ్వరర్ ఆలయానికి తిరిగి రావడం, కచేరీలో పాల్గొనటం 'దైవిక పిలుపు'గా గుర్తు చేసుకున్నారు. కుంభకోణానికి చెందిన స్వామినాథన్ ఆలయంలో ప్రదర్శన ఇవ్వాల్సిందిగా లేఖ రాశారని, చిరునామా సరిగా లేదని, పోస్ట్‌మాన్ పద్మశ్రీ అనే బిరుదుతో ఉన్న పేరును గమనించి చెన్నైలోని మ్యూజిక్ అకాడమీకి అందజేశారని శివరామన్ చెప్పారు. అక్కడి నుంచి చివరికి తనకు అందిందని, అలా చేరడమే దైవానుగ్రహంగా భావిస్తున్నానని అన్నారు.

మొదటి ప్రదర్శన ఇక్కడే

ఆయన పదేళ్ల వయసులో మొదటి ప్రదర్శన కుంభకోణం కాళహస్తీశ్వరర్ ఆలయంలో ఇచ్చారు. మృదంగంలో ఆయన మొదటి గురువు అరుపతి నటేశ అయ్యర్ ఆలయానికి ఆనుకుని ఉన్న అగ్రహారంలో ఉండేవారు. గాయకుడు శ్రీనివాస అయ్యంగార్‌కు సహ వాద్యకారుడిగా పాల్గొన్నారు. వేదారణ్య కృష్ణమూర్తి వయోలిన్, శివరామన్ గురువు కంజీరతో సహకారాన్ని అందించారు. ఆయనకు చిన్నప్పటి నుంచే పెర్కషన్ వాద్య పరికరాలంటే ఇష్టం. అది గ్రహించిన అమ్మమ్మ కుంబేశ్వరర్ ఆలయంలో మొదటిసారి కంజీర కొనిచ్చారు.

రెండో ప్రపంచయుద్ధం..

రెండో ప్రపంచ యుద్ధం సమయంలో కుంభకోణానికి ప్రముఖ సంగీతకళాకారులతో తాను కూడా తరలి వెళ్లానని ఆయన గుర్తు చేసుకున్నారు. డాబీర్ వీధిలో ఉన్న ఉమయాల్‌పురం స్వామినాథ అయ్యర్‌ను కలిసే అవకాశం లభించిందని, ఆయన కృష్ణభాగవతార్ శిష్యుడు, త్యాగరాజు ప్రత్యక్ష శిష్యులని చెప్పారు. ● కుంభకోణంలోని పట్టణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాళహస్తీశ్వరర్ ఆలయంలో ప్రదర్శన ఇచ్చిన రోజున తన ఎస్ఎస్ఎల్సీ సర్టిఫికెట్‌ను లామినేట్ కాపీ అందించారు, అది చాలా కదిలించిందని చెప్పారు. ● మృదంగ విద్వాంసుడు పాల్‌ఘాట్ మణి అయ్యర్ ఇచ్చిన సలహా మేరకు మృదంగం వాయించే వ్యక్తిగా మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించడంతో 1955లో శివరామన్ చెన్నైకి(అప్పటి మద్రాసు) వచ్చినట్లు చెప్పారు.

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి వ్యతిరేకత

వాగ్వాదం చేస్తున్న గ్రామస్థులు

గుమ్మిడిపూండి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పూవలంబేడులో రాష్ట్ర ప్రభుత్వం 6 ఎకరాల విస్తీర్ణంలో రూ.3 కోట్లతో మినీ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించింది. పోరంబోకు స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు మంగళవారం గ్రామానికి చేరుకున్నారు. భవిష్యత్తులో గ్రామంలో ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు వేరే స్థలం లేకపోవడంతో గ్రామస్థులు ఆందోళన చేపట్టి వాగ్వాదానికి దిగారు. స్టేడియం నిర్మాణ పనులను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించడంతో శాంతించారు.

మద్రాస్ రెజిమెంట్‌లో ఎన్‌సీసీ క్యాడెట్లకు శిక్షణ

తుపాకీ కాల్చడంతో శిక్షణ పొందుతున్న క్యాడెట్లు

వడపళని, న్యూస్‌టుడే: తమిళనాడు, పుదుచ్చేరి నుంచి 54 మంది సీనియర్ డివిజన్ ఎన్‌సీసీ క్యాడెట్లు వెల్లింగ్టన్‌లోని మద్రాస్ రెజిమెంటల్ సెంటర్‌లో ఈనెల 8 నుంచి ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌లో శిక్షణ పొందుతున్నారు. పలు అంశాలపై శిక్షణ అందిస్తున్నామని దక్షిణ భారత్ ఏరియా సదరన్ కమాండ్ విభాగం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. క్రీడలు, రాక్ క్లైంబింగ్, స్వచ్ఛత, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. శిక్షణ 21 వరకు కొనసాగనుంది.

ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

మంత్రి పెరియస్వామి

టీనగర్, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మంత్రి ఐ.పెరియస్వామి ఆరోపించారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో.. పథకం పేరు మార్చడం సరికాదన్నారు. గాంధీ పేరును తొలగించడం ద్వారా ఆయన సిద్ధాంతాలను కాలరాయాలని భాజపా చూస్తోందన్నారు. యూపీఏ హయాంలో వచ్చిన విప్లవాత్మక పథకాన్ని తమదిగా చెప్పుకోవడానికి ఈ ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధి హామీలో నిబంధనలు మార్చి లక్షలాది మంది గ్రామీణ పేదలు, ముఖ్యంగా మహిళల జీవనోపాధిని దెబ్బ తీస్తున్నారని తెలిపారు.

27, 28న పక్షుల జాబితా సేకరణ

ఔత్సాహికులకు ఆహ్వానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లాలో 27, 28 తేదీల్లో నామక్కల్ అటవీ సర్కిల్‌లోని 20 చిత్తడి నేలల్లో పక్షుల జాబితా సేకరించనున్నారు. ఇందులో ఆసక్తి ఉన్న వారు పాల్గొనవచ్చని కలెక్టర్ దుర్గామూర్తి తెలిపారు. ఇతర వివరాలకు అటవీ సర్కిల్ అధికారి పళనిసామి-94438 24157, ఫారెస్టర్లు మురళి-97503 57819, శక్తివేల్-88839 85972, శ్రీకాంత్-99443 89573, గోపి-97891 31707, ఈశ్వరన్-86107 68718లను సంప్రదించవచ్చన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు టీనగర్, రెడ్‌హిల్స్, పూనమల్లి ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ మేరకు అధికారులు ప్రకటనలో విడుదల చేశారు.

గుమ్మిడిపూండిలో పోటీకి సంధ్య దరఖాస్తు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేయాలనుకునే ఆశావహులు చెన్నైలోని సత్యమూర్తిభవన్‌లో దరఖాస్తులు పొందొచ్చని టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై ప్రకటించారు. తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోటకు చెందిన న్యాయవాది, జిల్లా కాంగ్రెస్ మహిళా విభాగ కార్యదర్శి సంధ్య సత్యమూర్తిభవన్‌లో గుమ్మిడిపూండి, పూందమల్లి రిజర్వుడు నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు మంగళవారం దరఖాస్తులు సమర్పించారు.

యువ ఓటర్లకు అవగాహన శిబిరం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా గుడియాత్తం సమీపంలోని కేఎంజీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో మంగళవారం ఎన్నికల సంఘం తరపున అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన యువతీయువకులకు ఓటు వేయడం, ప్రతినిధులను ఎన్నుకోవడం ప్రాముఖ్యతను వివరించారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కేఎంజీ బాలసుబ్రమణ్యం, అధ్యక్షుడు సుందరవదనం, కార్యదర్శి రాజేంద్రన్, కోశాధికారి ముత్తుకుమార్, ఎన్నికల సంఘం సమన్వయకర్త ఎన్.సుందరమూర్తి, గుడియాత్తం తాలూకా ఎన్నికల అధికారి, తహసీల్దారు పళని శిబిరంలో పాల్గొన్నారు.

క్రీడాకారులకు సామగ్రి అందజేత

క్రీడాకారులతో మంత్రి నాజర్ తదితరులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కలైజ్ఞర్ క్రీడాభివృద్ధి పథకం కింద క్రీడా సామగ్రి అందజేసే కార్యక్రమం తిరువళ్లూరు సమీపం పెరియకుప్పంలో మంగళవారం నిర్వహించారు. మంత్రి నాజర్ 6 మున్సిపాలిటీలు, 8 పట్టణ పంచాయతీలకు చెందిన 555 మంది క్రీడాకారులకు సామగ్రి అందజేశారు. జిల్లా కలెక్టర్ ప్రతాప్, ఎమ్మెల్యేలు చంద్రన్, రాజేంద్రన్, దురైచంద్రశేఖర్, గోవిందరాజన్, ఆవడి మేయర్ ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడిన ఆడిట్ మేనేజర్ సస్పెన్షన్

కాంచీపురం, న్యూస్‌టుడే: అక్రమాలకు పాల్పడిన బ్యాంకు ఆడిట్ విభాగం మేనేజర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. కాంచీపురం సేక్కుపేట వీధిలోని కాంచీపురం కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్పట్టు జిల్లాల్లోని 52 శాఖలు పని చేస్తున్నాయి. ఖాతాదారుల డిపాజిట్లు బదిలీ అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు అధికారులు విచారణ చేపట్టారు. బ్యాంకు ప్రధాన కార్యాలయంలోని ఆడిట్ మేనేజర్ పవన్‌కుమార్‌కు ఇందులో ప్రమేయం ఉందని తెలిసింది. బ్యాంకు ఉన్నతాధికారులు పవన్‌కుమార్ వద్ద విచారణ జరిపారు. బ్యాంకు ఉద్యోగుల పాస్‌వర్డ్‌లు, ఐడీలు ఉపయోగించి వివిధ శాఖల్లో రూ.3.47 కోట్ల మేరకు అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో అతన్ని సస్పెండ్ చేశారు. బ్యాంకు అధికారులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న పవన్‌కుమార్ కోసం గాలిస్తున్నారు.

డీఎంకే పశ్చిమ జోన్ మహిళా మహానాడు 29న

చెన్నై, న్యూస్‌టుడే: డీఎంకే పశ్చిమ జోన్ మహిళా మహానాడు 29న జరగనున్నట్లు పార్టీ అధిష్ఠానం తెలిపింది. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో.. డీఎంకే ఉప ప్రధానకార్యదర్శి, ఎంపీ కనిమొళి అధ్యక్షతన 'వెల్లుం తమిళ్ పెణ్గళ్' పేరిట మహానాడును తిరుప్పూర్ జిల్లా పల్లడంలో 29న సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపింది. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రత్యేక ఉపన్యాసం అందించనున్నారని పేర్కొంది.

అమర జవాన్లకు నివాళులు

నివాళులర్పిస్తున్న దృశ్యం

వడపళని, న్యూస్‌టుడే: విజయ్ దివస్ సందర్భంగా దక్షిణ భారత్ ఏరియా మేజర్ జనరల్ ఆర్ఎస్ శ్రీనివాస్ ఇతర ఉన్నతాధికారులు స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి అమర జవాన్లకు నివాళులర్పించారు. 1971లో పాకిస్థాన్‌పై విజయాన్ని శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. సాయుధ దళాల శౌర్యం, వృత్తి నైపుణ్యాన్ని ప్రశంసించారు. పాఠశాల విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, సాయుధ దళాలు పాల్గొన్నట్లు [illegible].

5 గ్రామాలు అరూర్ సర్కిల్‌లో విలీనం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పాప్పిరెడ్డిపట్టి సర్కిల్‌లోని చిత్తేరి, చిన్నాగుప్పం సహా 5 రెవెన్యూ గ్రామాలు అరూర్ సర్కిల్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పలు గ్రామాలు పాప్పిరెడ్డిపట్టి రెవెన్యూ సర్కిల్‌లో ఉండటంతో ప్రజలు అక్కడికి చేరుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల విజ్ఞప్తి మేరకు అరూర్ సర్కిల్‌లో కలిపారు.

శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి

తమిళనాడు హజ్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన

చెన్నై, న్యూస్‌టుడే: హజ్ యాత్రను చేపట్టే ముస్లింల కోసం చెన్నై అన్నా అంతర్జాతీయ విమానాశ్రయం సమీపాన నిర్మించనున్న తమిళనాడు హజ్ హౌస్‌కు ముఖ్యమంత్రి స్టాలిన్ శంకుస్థాపన చేశారు. ఎకరం స్థలంలో రూ.39.20 కోట్లతో, 4 అంతస్తులతో 400 మంది ఉండేలా మొత్తం 100 పడకల వసతితో హజ్‌హౌస్ నిర్మించనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు అన్బరసన్, నాజర్, తమిళనాడు రాష్ట్ర హజ్ కమిటీ అధ్యక్షుడు, ఎంపీ నవాజ్ కని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ జాతీయ అధ్యక్షుడు కె.ఎం.ఖాదర్ మొహిదీన్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి తన 'ఎక్స్' పేజీలో.. నిర్మాణ పనులు పూర్తై త్వరలో హజ్‌హౌస్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి స్టాలిన్‌ను అన్నా అరివాలయంలో మంగళవారం బిహార్‌కు చెందిన సీపీఐ లిబరేషన్ పార్టీ ఎంపీ రాజారామ్ సింగ్ కలిసి మాట్లాడారు. చిత్రంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆశైతంబి, పాలిట్‌బ్యూరో సభ్యుడు శంకర్ ఉన్నారు.

-న్యూస్‌టుడే, చెన్నై

17 నుంచి పెరియార్ డ్యాం నీటి విడుదల

విల్లివాక్కం, న్యూస్‌టుడే: పెరియార్ డ్యాం నీటిని 17 నుంచి 31వ తేదీ వరకు సెకనుకు 95 ఘనపుటడుగుల చొప్పున విడుదల చేయనున్నారు. తద్వారా తేని జిల్లా ఉత్తమపాళయం సర్కిల్, పోడి సర్కిల్‌లోని 4794.70 ఎకరాలకు లబ్ధి చేకూరుతుందని జలవనరుల శాఖ కార్యదర్శి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పునరుద్ధరించిన కొలనులు ప్రారంభం

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్ సమీప ఇరుంగాట్టుకోట్టైలోని హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ట్రస్ట్ తరపున స్థానికంగా ఉన్న రెండు కొలనులను రూ.2.63 కోట్ల వ్యయంతో పునరుద్ధరించారు. వాటిని మంగళవారం ప్రారంభించారు. హెచ్ఎంఐఎఫ్ ట్రస్టీలు సీఎస్ గోపాలకృష్ణన్, టి.శరవణన్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కొలనును ప్రారంభిస్తున్న హ్యుందాయ్ ప్రతినిధులు

డీఎంకేను ప్రజలు నమ్మరు

పొన్ రాధాకృష్ణన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఓట్ల కోసం వల విసురుతున్న డీఎంకేను ప్రజలు నమ్మరని భాజపా నేత పొన్ రాధాకృష్ణన్ తెలిపారు. పళనిలో భాజపా శాసనసభ నియోజకవర్గ సదస్సు మంగళవారం జరిగింది. ఇందులో పాల్గొన్న పొన్‌రాధాకృష్ణన్ విలేకరులతో మాట్లాడారు. కరుణానిధి ఒక్కో కుటుంబానికి 2 ఎకరాల భూమి ఇస్తామని అప్పట్లో ఎన్నికల ప్రణాళికలో తెలిపారని, గెలిచిన తర్వాత స్థలం లేదని అప్పుడే తెలిసిందన్నారన్నారు. ఐదుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కరుణానిధి ప్రజలకు అబద్ధాలు చెప్పి విజయం సాధించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ పాలన ముగుస్తున్న సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, విద్యార్థులకు ల్యాప్‌టాప్ అందిస్తామని ప్రకటించారన్నారు. రాష్ట్రంలో 2026 ఎన్నికల్లో పాలనలో మార్పు ఏర్పడితే దేశానికే మలుపుగా ఉంటుందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసే డీఎంకేను తొలగించాలనుకునే అన్ని పార్టీలు ఏకమవ్వాలన్నారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలన్నారు. ప్రజల భావాలను గౌరవించాలన్నారు.

ఈస్ట్‌కోస్టు రోడ్‌లో గాంధీ-జీవా ప్రతిమ తయారీ

ప్రతిమను పరిశీలిస్తున్న సామినాథన్

చెన్నై, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా సిరావయల్‌లోని స్మారక మండపంలో ఏర్పాటు చేయడానికి రూపొందిస్తున్న గాంధీ, జీవా ప్రతిమలను మంత్రి సామినాథన్ పరిశీలించారు. భారత స్వాతంత్ర్య సంగ్రామం సమయంలో మహాత్మాగాంధీ, కమ్యూనిస్టు నేత జీవానందం శివగంగై జిల్లా సిరావయల్‌లో కలిసి మాట్లాడుకున్నారు. ఈ చారిత్రాత్మక కలయికకు గుర్తుగా స్మారకమండపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు 2023 ఆగస్టు 6న తిరుప్పూర్‌లో జరిగిన సీపీఐ 25వ రాష్ట్ర మహానాడులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. 2023-24వ ఏడాది రూ.3 కోట్లతో ఈ స్మారక మండపాన్ని నిర్మించడానికి ప్రజాపనులశాఖ అనుమతిచ్చింది. ఆ మేరకు సిరావయల్ గ్రామంలో ఎంపిక చేసిన 0.20 హెక్టార్ల స్థలంలో స్మారక మండపం నిర్మించనున్నారు. ఈ మండపంలో ఉంచడానికి గాంధీ, జీవానందం సమావేశమైనట్లు ఉన్న ప్రతిమను ఈస్ట్ కోస్ట్ రోడ్డులోని శిల్పి నాగప్ప శిల్పకళా కేంద్రంలో రూపొందిస్తున్నారు.

అన్నదాతలకు అవార్డులు

అవార్డు అందిస్తున్న ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం

టీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి పంట దిగుబడి పోటీల్లో విజేతలుగా నిలిచిన 31 మంది, సంప్రదాయ వరి రకాల పరిరక్షణ పోటీల్లో గెలుపొందిన ముగ్గురు అన్నదాతలకు మంత్రి ఎంఆర్‌కే పన్నీర్‌సెల్వం సోమవారం అవార్డులు అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.2.50 లక్షలు, రూ.1.50 లక్షలు, రూ.లక్ష వంతున సచివాలయంలో అందించారు. మంత్రి మాట్లాడుతూ తమిళనాడును ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయంసమృద్ధిగా మార్చడమే కాక, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

3 నుంచి పుదుచ్చేరిలో పొంగల్ కానుక పంపిణీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో జనవరి4 3వ తేదీ నుంచి రూ.750 విలువైన పొంగల్ కానుక రేషన్ దుకాణాల ద్వారా అందించనున్నట్లు ముఖ్యమంత్రి రంగసామి ప్రకటించారు. రేషన్ దుకాణాల్లో ఎరుపు రేషన్‌కార్డుదారులకు 20 కిలోలు, పసుపు కార్డులకు 10కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కార్డులకు నెలకు 2 కిలోలు ఉచితంగా గోధుమలు ఇచ్చే పథకాన్ని తిలాసుపేటలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఉచితంగా బియ్యం, గోధుమలు నిరంతరం అందిస్తామన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి చిత్రాలు మాత్రమే బియ్యం, గోధుమ అందించే సంచులపై ఉంటే చాలని గవర్నర్ సూచించడంతోనే ఆయన ఫొటో ముద్రించలేదన్నారు. గోధుమలు అందించేందుకు ప్రభుత్వానికి అదనంగా నెలకు రూ.3.25 కోట్లు ఖర్చవుతుందన్నారు.

మైక్రో ప్లాస్టిక్ ప్రతికూల ప్రభావాలు తెలియవా?

కేంద్ర ప్రభుత్వంపై హైకోర్టు అసంతృప్తి

ప్యారిస్, న్యూస్‌టుడే: మైక్రో ప్లాస్టిక్‌తో మానవ ఆరోగ్యంపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ఇంకా తెలియలేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణపై మద్రాసు హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మానవులు, మొక్కలు, జంతువులపై మైక్రో ప్లాస్టిక్ ఏర్పరిచే ప్రతికూల ప్రభావంపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ నివేదిక దాఖలు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు న్యాయమూర్తులు జస్టిస్ సతీష్‌కుమార్, జస్టిస్ భరత చక్రవర్తిలతో కూడిన ప్రత్యేక ధర్మాసనంలో సోమవారం విచారణకు వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖల తరపున వేర్వేరుగా నివేదికలు దాఖలయ్యాయి. పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ దాఖలు చేసిన నివేదికలో మానవుల ఆరోగ్యంపై ప్లాస్టిక్ వ్యర్థాల ప్రభావం గురించి వివరాలు స్థానం పొందలేదని న్యాయమూర్తులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యవహారమై తగిన వివరాలతో సమగ్ర నివేదిక దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు.

సంక్షేమ సాయం పంపిణీ

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరుత్తణి మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు మంగళవారం గుర్తింపు కార్డులు, వివిధ సంక్షేమ పథకాలు పంపిణీ చేశారు. తిరుత్తణి మున్సిపాలిటీ, తాడ్కో సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సరస్వతి భూపతి అధ్యక్షత వహించగా, వైస్ ఛైర్మన్ స్వామిరాజ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

EENADU eClassifieds JOBS
HYD యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

దరఖాస్తుల కోసం వేచి ఉన్న నిర్వాహకులు
● పూర్తి చేసిన దరఖాస్తులు అందుకుంటున్న మాజీ మంత్రులు సెమ్మలై, వళర్మతి

అన్నాడీఎంకే కార్యాలయం వద్ద ఆశావహుల సందడి

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే తరపున పోటీ చేసే ఆశావహులకు దరఖాస్తుల వినియోగం సోమవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. మొదటిరోజే చాలామంది తీసుకోగా వారిలో కొందరు పూర్తిచేసి సమర్పించారు. రెండో రోజు కూడా దరఖాస్తుల కోసం భారీగా తరలివచ్చారు. ప్రధాన కార్యాలయం సందడిగా కనిపించింది. పూర్తి చేసిన దరఖాస్తులను మాజీ మంత్రులు సెమ్మలై, వళర్మతి తదితర పార్టీ సీనియర్ నేతలు తీసుకున్నారు. సోమవారం 1237 దరఖాస్తులు విక్రయించినట్లు పార్టీ తెలిపింది. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి తమ నియోజకవర్గంలో పోటీ చేయాలని కోరుతూ 349 దరఖాస్తులు వచ్చాయని తెలిపింది.

'అపోలో'లో రోబోటిక్ రేడియో సర్జరీ

ఏపీ యువకుడికి ఫిట్స్ నుంచి విముక్తి

టీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన 23 ఏళ్ల ఇంజినీరింగ్ విద్యార్థి 10 ఏళ్లుగా ఫిట్స్‌తో బాధపడుతున్నాడు. మెదడులో గడ్డ ఉండటమే అందుకు కారణమని చెన్నై అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులు గుర్తించారు. గడ్డ అత్యంత సున్నితమైన భాగంలో ఉండటంతో సైబర్ నైఫ్ అనే అత్యాధునిక రోబోటిక్ రేడియో సర్జరీ ఎంచుకున్నారు. కోతలేకుండా కేవలం కిరణాలతోనే గడ్డను తొలగిస్తుంది. చికిత్స జరిగిన నాలుగు వారాల్లోనే యువకుడికి నయమైందని వైద్యులు తెలిపారు. ఆధునిక సాంకేతికత గొప్ప వరమని డాక్టర్ శంకర్ వంగీపురం తెలిపారు.

వైద్యానికి సాయం అందించండి

కలెక్టరేట్ వద్ద కౌశిక, బంధువులు

కాంచీపురం, న్యూస్‌టుడే: తమ కుమార్తెకు సాయం అందించాలని కాంచీపురానికి దంపతులు కలెక్టర్‌ను వేడుకున్నారు. కాంచీపురం మున్సిపల్ కార్పొరేషన్ తాయార్‌కులం ఎంజీఆర్‌నగర్‌కు చెందిన సెల్వ కుమార్, శశికళకు 2017లో వివాహమైంది. 2018లో కౌశిక అనే కుమార్తె జన్మించింది. ఏడాది తర్వాత బాలిక చెవులు, కళ్లు, కాలేయం సహా ఇతర శరీర భాగాల అభివృద్ధిలో మార్పు కనిపించింది. తల్లిదండ్రులు చెన్నై ఎగ్మూర్‌లోని పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు జన్యుపరమైన లోపం ఉందని నిర్ధారించారు. చికిత్స నిమిత్తం అనేక ప్రాంతాలకు తీసుకెళ్లినా ఫలితం కనిపించక పోవడంతో మళ్లీ ఎగ్మూర్ పిల్లల ఆసుపత్రికి వచ్చారు. అక్కడ వారానికి రూ.2 లక్షల విలువైన సూదిమందు ఇస్తూ వచ్చారు. ఆసుపత్రి, స్వచ్ఛంద సేవా సంస్థల తరపున ఏడాది పాటు రూ.65 లక్షల విలువైన సూదిమందులు వేయించారు. బాలిక కోలుకుంటుండగా మళ్లీ సమస్య తలెత్తడంతో సాయం కోసం జిల్లా కలెక్టర్ కలైసెల్వి‌ని కలిసి వినతిపత్రం సమర్పించారు.

పుదుచ్చేరిలో మరో 75 ఎలక్ట్రిక్ బస్సులు

నడిపేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఈ-బస్ సేవా పథకం కింద పుదుచ్చేరిలో 75 ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు కేంద్రప్రభుత్వం అనుమతిచ్చింది. 12 మీటర్ల పొడవున్న 50 బస్సులు శివారు ప్రాంతాల మధ్య, 9 మీటర్ల పొడవైన 25 బస్సులు పుదుచ్చేరి నగర ప్రాంతాల్లో నడిపేందుకు నిర్ణయించారు. బస్సులను మరైమలై అడిగల్ రోడ్డు వద్ద ఉన్న డిపోలో ఛార్జి చేసుకోవచ్చు. ప్రైవేట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ బస్సులకు డ్రైవర్లను నియమించుకొని నిర్వహణ చేపడతారు. పుదుచ్చేరి రోడ్డు రవాణ సంస్థ కండక్టర్లను నియమించనుంది. శివారు ప్రాంతాల్లో నడిచే బస్సులకు కిలోమీటరుకు రూ.24చొప్పున, నగరాల్లో నడిచే బస్సులకు రూ.22 చొప్పున లెక్కించి ఉద్యోగులకు వేతనం అందించనున్నారు. ఇప్పటికే పుదుచ్చేరిలో ప్రైవేట్ సహకారంతో 25 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి.

ప్రస్తుతమున్న ఎలక్ట్రిక్ బస్సులు

(c) eenadu

లోగో ఆవిష్కరిస్తున్న ఎస్.థాణు, భాగ్యరాజ్

ప్రతిభావంతులకు అవకాశాలు

కలైపులి ఎస్.థాణు

చెన్నై, న్యూస్‌టుడే: లఘుచిత్రాలు రూపొందించిన వారిలో ప్రతిభావంతులకు తగిన అవకాశాలు కల్పించనున్నట్లు నిర్మాత కలైపులి ఎస్.థాణు తెలిపారు. త్రైరెండో ఫస్ట్ ఫ్రేమ్-2025 లఘుచిత్ర పోటీ పురస్కారాల ప్రదానోత్సవం ప్రసాద్‌ల్యాబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా 'అమిక్ ఫిల్మ్ ఫ్యాక్టరీ' చిత్ర నిర్మాణ, నిర్వహణ సంస్థను ఆరంభించారు. సంస్థ లోగోను కలైపులి ఎస్.థాణు, దర్శకనటుడు కె.భాగ్యరాజ్ ఆవిష్కరించగా దర్శకుడు పాండిరాజ్, నటుడు మణికంఠన్ అందుకున్నారు. నమోదు చేసిన 48 లఘుచిత్రాల్లో ఉత్తమ లఘుచిత్రాలను ప్రత్యేక నిపుణుల బృందం ఎంపిక చేసి ప్రదర్శించారు. ఉత్తమ బాల నటులు, ఛాయాగ్రాహకుడు, ఎడిటర్, సంగీత దర్శకుడు, కథ, స్క్రీన్‌ప్లే, స్క్రిప్ట్ రైటర్, సామాజిక అవగాహన తదితర విభాగాల్లో పురస్కారాలు ప్రదానం చేశారు. తొలి బహుమతిగా 'మీండుం మీత్తెక' రూ.లక్ష, రెండో బహుమతిగా 'లవ్ లస్ట్ రెట్', 'కదల్‌కొండాన్'లకు రూ.50వేలు చొప్పున, మూడో బహుమతిగా 'అలంకార్'కు రూ.25వేలు నగదు అందించారు. తొలి బహుమతి అందుకున్న బృందంతో కలిసి చిత్రాన్ని నిర్మించనున్నట్లు గెంబ్రియో పిక్చర్స్ ఎండీ సుకుమార్ బాలకృష్ణన్ ప్రకటించారు.

ప్రేక్షకులను మెప్పించే యాక్షన్ చిత్రం మార్క్

ప్రసంగిస్తున్న కిచ్చా సుదీప్

చెన్నై, న్యూస్‌టుడే: సత్యజ్యోతి ఫిలిమ్స్ కిచ్చా క్రియేషన్స్ సంయుక్త నిర్మాణంలో, విజయ్ కార్తికేయన్ దర్శకత్వంలో కిచ్చా సుదీప్, నవీన్ చంద్ర, విక్రాంత్, యోగిబాబు తదితరులు నటించిన 'మార్క్' చిత్రం క్రిస్మస్‌కు విడుదల కానుంది. నగరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిర్మాత ధనంజయన్ మాట్లాడుతూ ప్రేక్షకులను మెప్పించే యాక్షన్ చిత్రంగా 'మార్క్' ఉంటుందన్నారు. నిర్మాత, దర్శకుడు సురేశ్ కామాక్షి మాట్లాడుతూ... కిచ్చా సుదీప్ తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించాలని కోరారు. దర్శకుడు విజయ్ కార్తికేయన్ మాట్లాడుతూ... సుదీప్‌లోని హాస్య కోణాన్ని 'మార్క్'లో ప్రేక్షకులు చూస్తారన్నారు. ఆయన అభిమానుల కోసమే ఈ కథను రాసినట్లు తెలిపారు. నవీన్‌చంద్ర మాట్లాడుతూ... ఏళ్లుగా తమిళం, తెలుగు చిత్రాల్లో నటిస్తున్న తనకు కన్నడ అభిమానులతో కనెక్ట్ చేసేలా ఈ సినిమా ఉంటుందన్నారు. తన తల్లి సుదీప్‌కు వీరాభిమాని అని, ఆయనతో నటించడం ఆమెకు సంతోషమని తెలిపారు. నటుడు కిచ్చా సుదీప్ మాట్లాడుతూ... తమ సెట్లో టీజీ నటుడు యోగిబాబు అన్నారు. ఇన్‌స్టాల్‌మెంట్‌లో వచ్చి నటిస్తారని తెలిపారు.

సిరై రెండో సింగిల్ విడుదల

విద్యార్థులతో విక్రమ్ ప్రభు తదితరులు

చెన్నై, న్యూస్‌టుడే: వర్ధమాన దర్శకుడు సురేశ్ రాజకుమారి దర్శకత్వంలో విక్రమ్ ప్రభు, ఎల్కే అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రలు ధరిస్తున్న 'సిరై' క్రిస్మస్ సందర్భంగా 25న విడుదల కానుంది. రెండో సింగిల్ 'మిన్ను వట్టాపూచి' పాట ప్రత్యేక ఆవిష్కరణ చెన్నై వీఐటీ ప్రాంగణంలో మంగళవారం జరిగింది. చిత్రబృందం పాల్గొని వేలాది మంది విద్యార్థుల సమక్షంలో పాటను విడుదల చేసింది. సినీ గేయ రచయిత కార్తిక్ నేతా రాసిన పాటను సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా, పద్మజా శ్రీనివాసన్ కలిసి పాడారు. సంగీత దర్శకుడు జస్టిన్ ప్రభాకరన్ స్వరాలు సమకూర్చారు.

పూందమల్లి- పోరూరు మెట్రో రైలు ప్రారంభోత్సవంలో పాల్గొననున్న ప్రధాని

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై పూందమల్లి- పోరూరు మెట్రో రైలు ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొననున్నట్లు తెలిసింది. చెన్నైలో రెండో దశ మెట్రో రైలు పథకం 116 కి.మీ దూరానికి అమలవుతుండగా ఇందులో లైట్‌హౌస్ నుంచి పూందమల్లి వరకు 26 కి.మీ దూరానికి మెట్రో రైలు పనులు జరుగుతున్నాయి. మొదటి మార్గంగా పూందమల్లి- పోరూరు మధ్య 10 కి.మీ దూరానికి పనులు పూర్తయ్యాయి. వచ్చే నెలలో జరగనున్న ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొననున్నట్లు సమాచారం.

భావితరాల కోసం పర్యావరణాన్ని రక్షించాలి

జస్టిస్ లియోనార్డ్ నెమర్ కార్లీగా బ్రాంట్‌ను సత్కరిస్తున్న వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జీవీ సెల్వం, చిత్రంలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్

ఈనాడు-చెన్నై: భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని నెదర్లాండ్స్‌లోని అంతర్జాతీయ కోర్టు జడ్జి జస్టిస్ లియోనార్డ్ నెమర్ కార్లీగా బ్రాంట్ తెలిపారు. అంతర్జాతీయ చట్టాల వెలుగులో పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయమై మంగళవారం చెన్నై వీఐటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ప్రసంగించారు. పర్యావరణాన్ని కాపాడాలనేది అంతర్జాతీయ న్యాయస్థాన ప్రధాన ఉద్దేశమని వివరించారు. పర్యావరణ నష్టాలు, జల, వన్యప్రాణుల రక్షణకు సంబంధించి వివిధ దేశాల మధ్య చాలా వివాదాలు విచారణకు వస్తున్నాయని ఉదహరించారు. ఆ కేసుల్ని సవాల్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నామన్నారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేకంగా అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని వివరించారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జీవీ సెల్వం మాట్లాడుతూ... పర్యావరణపరంగా ప్రపంచవ్యాప్తంగా చాలా రకాల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. యువతకు విద్యతో పాటు సమాజంపై బాధ్యత ఉండాలని ఉటంకించారు. చెన్నై వీఐటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.త్యాగరాజన్, ప్రొఫెసర్ సి.రబ్బీరాజ్, ప్రొఫెసర్ పి.ఆర్‌ఎల్. రాజా వెంకటేశన్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్లు వస్తే నెలవారీగా విద్యుత్తు బిల్లు లెక్కింపు

మంత్రి శివశంకర్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విద్యుత్తు బిల్లును నెలవారీ లెక్కిస్తామని రవాణా, విద్యుత్తు శాఖల మంత్రి శివశంకర్ తెలిపారు. మంగళవారం ఆయన 'పెరుంబాక్కం'లో విలేకర్లతో మాట్లాడారు. ప్రజలు ఇళ్లలో విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని కోరారు. విద్యుత్తు, రవాణా రంగాలు తీవ్ర ఆర్థికసంక్షోభం నడుమ పని చేస్తున్నాయని తెలిపారు. ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా విద్యుత్తు బోర్డులో కొన్ని కొత్త భవనాలు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొత్త నియోజకవర్గాల కొనుగోలుకు కేంద్రం నుంచి నిధులు అందడంలో జాప్యం జరుగుతోందన్నారు. నూతన విద్యుత్తు ఉపకేంద్రాల నిర్మాణానికి టెండర్లను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తే రాష్ట్రంలో నెలకోసారి విద్యుత్తు బిల్లులను లెక్కించడానికి వీలవుతుందన్నారు.

తిరుప్పావై పాశురాలు.. భక్తి రస గుళికలు

ఉపన్యాసకులు రాజహంస స్వామి

టీనగర్, న్యూస్‌టుడే: ఆండాళ్ రచించిన తిరుప్పావైలోని పాశురాలు భక్తి రసగుళికలని కాంచీపురం వస్త్రావ్యలు ఉభయ వేదాంత రాజహంస స్వామి అభివర్ణించారు. జార్జిటౌన్ వరదా ముత్తియప్పన్ వీధిలో శ్రీ వేంకటేశ్వర సుప్రభాత గోష్ఠి నిర్వహణలోని శ్రీవేంకటేశ్వర మందిరంలో ధనుర్మాస సందర్భంగా తిరుప్పావై పాశురాలపై తెలుగులో ఉపన్యాసం ఏర్పాటు చేశారు. తొలిరోజు మంగళవారం ఉదయం తొలి పాశురం 'మార్గళి తింగల్..' పరమార్థాన్ని తెలిపారు. వైభవోపేతంగా తనకే కాకుండా చెలికత్తెలకు కూడా దక్కాలనే లక్ష్యం ఆండాళ్ నిస్వార్థ చింతనకు నిలువెత్తు నిదర్శనమని వివరించారు. మందిరంలోని పెరుమాళ్లకు ప్రత్యేక అలంకారం చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. కార్యదర్శి జలమడుగు వెంకట రంగనాథం ఉత్సవ ఉభయదారులను సత్కరించారు. జనవరి 14 వరకు నిత్యం ఉదయం 7.30కు తిరుప్పావై ఉపన్యాసం ఉంటుందని అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు తెలిపారు.


మార్గశిర మాసం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో తిరువణ్ణామలై ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి, శ్రీపెరుంబుదూర్ సమీప వల్లకోట మురుగన్ ఆలయంలో వళ్లీదేవయాని సమేత మురుగన్ ఉత్సవమూర్తులు -తిరువణ్ణామలై, కాంచీపురం, న్యూస్‌టుడే

తిరువణ్ణామలై: మార్గశిర మాసం ప్రారంభం సందర్భంగా మంగళవారం శివ భక్తులు తిరువణ్ణామలై పట్టణ వీధుల్లో తిరువేంబావై భక్తి కీర్తనలు పాడుతూ వెళ్లారు. ఇలా వెళ్లడంతో ఇళ్లల్లో ఉన్న భక్తులు వేకువజామున లేచి స్వామివారికి పూజలు చేసి దర్శనం చేసుకోవాలన్న సూచనగా భక్తులు ఇలా పాడుతూ వెళ్లారు.

ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష

తిరునెల్వేలి, న్యూస్‌టుడే: తిరునెల్వేలి ప్రభుత్వ వైద్యకళాశాల మైదానంలో 21న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం శాసనసభాపతి అప్పావు, మంత్రి కేఎన్ నెహ్రూ సమీక్షించారు. తిరునెల్వేలి కలెక్టర్ సుకుమార్, మేయర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్రపతి వేలూరుకు రాక

వేలూరు, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వేలూరులోని శ్రీపురం స్వర్ణ దేవాలయ సముదాయంలో నిర్మించిన ధ్యానమందిరాన్ని బుధవారం ఉదయం ప్రారంభించనున్నారు. స్వర్ణ దేవాలయం చుట్టుపక్కల ప్రాంతంలో వెయ్యి మందికి పైగా పోలీసులను మోహరింపచేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో తనిఖీలు చేశారు.

ఉన్నత విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

సదస్సు సావనీర్ విడుదల చేస్తున్న కులపతి విశ్వనాథన్, మంత్రి శివశంకర్ తదితరులు

వేలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య, పరిశోధనలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి ఎస్ఎస్ శివశంకర్ తెలిపారు. వేలూరు వీఐటీ విశ్వవిద్యాలయంలో మంగళవారం 13వ అంతర్జాతీయ నానో సైన్సు, నానోటెక్నాలజీ సమావేశం కులపతి విశ్వనాథన్ నేతృత్వంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ నానో టెక్నాలజీ కేవలం సైన్స్ మాత్రమే కాదని విప్లవమని తెలిపారు. ఈ సాంకేతికత ప్రపంచంలోని అతిపెద్ద సవాళ్లను ఎదుర్కోవడానికి సహాయపడుతుందన్నారు. విద్య, కెరీర్ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి నాన్ ముదల్‌వన్ పథకాన్ని మూడేళ్ల కిందట ప్రారంభించినట్లు గుర్తు చేశారు. వీఐటీ ఉపాధ్యక్షుడు శేఖర్ విశ్వనాథన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంధ్యా పెండారెడ్డి, ఉప కులపతి వీఎస్ కాంచన భాస్కరన్ తదితరులు పాల్గొన్నారు.

సంగీతం .. సన్మార్గబోధిని

టీనగర్, న్యూస్‌టుడే: సంగీత జ్ఞానం భక్తితో పాటు సన్మార్గాన్ని బోధిస్తుందని నాంగునేరికి చెందిన శ్రీవానమలై మఠాధిపతి మధురకవి రామానుజ జీయర్ స్వామి అభివర్ణించారు. శ్రీపార్థసారథి స్వామి సభ 125వ వార్షిక సంగీతోత్సవాల ప్రారంభ సమావేశం మైలాపూర్‌లోని విద్యాభారతిహాలులో మంగళవారం వైభవంగా జరిగింది. కర్ణాటక సంగీతానికి కొన్ని దశాబ్దాలుగా విశిష్ట సేవలు అందిస్తున్న విద్వాంసులు ప్రొఫెసర్ వి.వి.సుబ్రహ్మణ్యం, విశాఖ హరిలకు సంగీత కళాసారథి, విదూషి రమా రవి, విద్వాన్ డా.అర్.కె.పద్మనాభంలకు జీవిత సాఫల్య పురస్కారం, డోలు విద్యాంసుడు టి.జి.ముత్తు కుమారస్వామికి పాల్ఘాట్ మణి అయ్యర్ సెంటినరి అవార్డు, విద్యాంసుడు వీవీఎస్ మురారికి ద్వారం వెంటకస్వామి నాయకుడు అవార్డు అందించారు. విదూషి నిర్మలా రాజశేఖర్‌కు గోట్టువాద్యం నారాయణ అయ్యంగార్ అవార్డు, విద్వాన్ ముడికొండాన్ ఎస్ఎన్ రమేష్‌కు వీణా పిచ్చుమణి అయ్యర్ సెంటినరీ అవార్డు, విదూషి మంగళం శంకర్‌కు కల్పగం స్వామినాథన్ అవార్డుఅందించారు. విద్వాంసులు ఎం.మనోజ్ శివ, బి.గణపతి రామన్‌లకు పుదుకోట్టయ్ దక్షిణామూర్తి పిళ్లై అవార్డు, విదూషీ విద్యా కళ్యాణ రామన్‌కు ఇసై మేదై జి రామనాథన్ అవార్డు, విదూషి శృతి శంకర్ కుమార్‌కు డా.ఎంఎల్ వసంతకుమారి అవార్డును బహుకరించారు. సభాధ్యక్షులు, ప్రముఖ కళా పోషకులు డా.నల్లికుప్పస్వామిశెట్టి స్వాగతం పలికి ముఖ్యఅతిథిని సత్కరించారు. డా.నందిని ఆజాద్, మృదంగ పితామహుడు డా.టీకే మూర్తి, క్లీవ్‌లాండ్ వి.వి.సుందరం, కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలతో జీయర్ స్వామి, అతిథులు, నిర్వాహకులు

తమిళ వర్చువల్ అకాడమీని సందర్శించిన విల్సన్

టీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ ఆర్.డి.విల్సన్(శరత్‌చంద్ర) మంగళవారం చెన్నైలోని తమిళ వర్చువల్ అకాడమీని సందర్శించారు. అకాడమీ డైరెక్టర్ కోమగన్ ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. తమిళ భాషను ఎలా విస్తరింపజేస్తున్నారో అకాడమీ ప్రతినిధులు విల్సన్‌కు వివరించారు. అనంతరం విల్సన్ మాట్లాడుతూ ఇదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ తెలుగురాని వారికి సులభంగా భాష నేర్పించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పొట్టి శ్రీరాములు స్మారక భవనం అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, టామ్స్ అధ్యక్షుడు గొల్లపల్లి ఇజ్రాయెల్ తదితరులు పాల్గొన్నారు.

అకాడమీ వద్ద విల్సన్, అనిల్‌కుమార్‌రెడ్డి, గొల్లపల్లి ఇజ్రాయెల్ తదితరులు

భాజపా రాష్ట్ర కార్యాలయంలో..

అనంతరం ఆర్.డి.విల్సన్ తమిళనాడు భాజపా కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయ ఇన్‌ఛార్జి చంద్రన్‌ను కలిసి పార్టీ సంస్థాగత వివరాలపై చర్చించారు.

డీఎంకే పాలనకు ముగింపు పలుకుతాం

పొంగులేటి సుధాకర్

సైదాపేట, న్యూస్‌టుడే: డీఎంకే పాలనకు తమ కూటమి కచ్చితంగా ముగింపు పలుకుతుందని భాజపా జాతీయ సహ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తిరుప్పరంకుంద్రం వ్యవహారంలో కోర్టు తీర్పును గౌరవించకుండా, తీర్పు చెప్పిన న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించాలని డీఎంకే, మిత్రపక్షాల ఎంపీలు తీర్మానం తీసుకురావడం సరికాదన్నారు. ఇదే వారి ప్రజాస్వామ్య పరిరక్షణా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై ఉదయనిధి హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడినప్పుడు వారంతా ఎక్కడికి వెళ్లారన్నారు. మైనారిటీల ఓట్ల కోసం డీఎంకే తిరుప్పరంకుంద్రం వ్యవహారాన్ని పెద్దది చేసిందని ఆరోపించారు.

మహిళపై సామూహిక అత్యాచారం

ముగ్గురి అరెస్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: భర్త కళ్ల ముందే భార్యపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు బాలురు సహా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల మేరకు. . తూత్తుకుడి జిల్లా శ్రీవైకుంఠం వద్ద ఉన్న రాళ్ల క్వారీలో అస్సాంకి చెందిన దంపతులు పని చేస్తున్నారు. వారిని తిరునెల్వేలిలో ఉంటున్న అస్సాంకి చెందిన ముహమ్మద్ మహ్బూల్ హుసైన్ రాళ్ల క్వారీ యజమాని వద్ద కమీషన్ తీసుకుని ఉద్యోగంలో చేర్పించాడు. కనీస సౌకర్యం, తగిన జీతం లేదని అస్సాం దంపతులు పనిలోంచి మానుకుంటున్నట్లు తెలిపి సోమవారం తిరునెల్వేలికి ఆటోలో వెళ్లారు. అది తెలుసుకున్న ముహమ్మద్ మహ్బూల్ హుసైన్ వారికి ఫోన్ చేసి రాళ్ల క్వారీలోనే పని చేయాలని బెదిరించారు. అనంతరం వారితో మాట్లాడాలని చెప్పి శివందిపట్టికి వచ్చేలా చేసిన అతను ఇద్దరు బాలురను అక్కడికి తీసుకెళ్లారు. క్వారీలోంచి నగదు తీసుకున్నారని తెలిపి వారిపై దాడిచేసి, భర్త కళ్ల ముందే భార్యను ముగ్గురూ అత్యాచారం చేసి అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందిన పోలీసులు కేసు నమోదు చేసి ముహమ్మద్ మహ్బూల్ హుసైన్, ఇద్దరు బాలురను అరెస్టు చేశారు. ఇద్దరు బాలురు అస్సాంకి చెందిన వారే అని పోలీసులు పేర్కొన్నారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరు..

శ్రీరామ్, సుకుమార్

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై వ్యాసర్పాడికి చెందిన కార్తిక్‌తో స్థానికంగా ఉంటున్న కొందరు తరచూ గొడవ పడేవారు. ఆదివారం రాత్రి ఇంటి వద్ద నిల్చుని ఉన్న కార్తిక్ వద్దకు వచ్చిన శ్రీరామ్ సహా కొందరు అనుచితంగా మాట్లాడి, కత్తితో దాడి చేసి పారిపోయారు. ఫిర్యాదు మేరకు పోలీసులు శ్రీరామ్, సుకుమార్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కి తరలించినట్లు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

లైంగిక వేధింపుల కేసులో బాలుడు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పుళల్‌కు చెందిన 15 ఏళ్ల బాలికను చెన్నై వలసరవాక్కానికి చెందిన 17 ఏళ్ల బాలుడు లైంగికంగా వేధించాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు పుళల్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు.

హత్య కేసులో ఐదుగురు..

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: ఉత్తరాదిరాష్ట్ర కార్మికుడిని చంపిన ఐదుగురు అరెస్టైనట్లు పోలీసులు తెలిపారు. కోయంబత్తూరు మలుమిచ్చంపట్టిలోని లవన్ టెక్నో ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన కార్మికులు రోజువారీ వేతన ప్రాతిపదికన పనిచేస్తున్నారు. బిహార్‌కి చెందిన రాకేశ్‌కుమార్, సోదరుడు రాజేశ్‌కుమార్, స్నేహితులు రాజ్‌కుమార్ మండల్, బికాశ్‌కుమార్, అవదేశ్‌కుమార్ మండల్, రవికుమార్, రాజ్‌కుమార్ తండ్రి నకుల్ మండల్‌తో సహా ఏడుగురు ఒకే గదిలో ఉన్నారు. వారి మధ్య తరచూ ఆహారం విషయంపై గొడవ జరిగేది. సోమవారం రాత్రి గొడవలో రాజ్‌కుమార్ మండల్ కత్తితో రాకేశ్‌కుమార్ మెడపై పొడిచాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాకేశ్‌కుమార్ మృతిచెందాడు. రాజేశ్‌కుమార్ ఫిర్యాదు మేరకు చెట్టిపాళ్యం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. రాజ్‌కుమార్ మండల్, నకుల్ మండల్, బికాశ్‌కుమార్, అవదేశ్‌కుమార్ మండల్, రవికుమార్‌ను అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరిచి కోయంబత్తూరు సెంట్రల్ జైలులో తరలించారు.

ఐదుగురు సైబర్ నేరగాళ్లు..

వడపళని, న్యూస్‌టుడే: సైబర్ నేరాలకు పాల్పడిన ఐదుగురిని గూండాచట్టం కింద అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్ విభాగ ప్రధాన కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. 12వ తేదీ అరెస్టైన ఐదుగురిలో ఇద్దరు రాజస్థాన్‌కు చెందిన 'మ్యూల్ అకౌంట్ అగ్రిగేటర్లు'. వారు వ్యవస్థీకృత సైబర్ నేరాల సిండికేట్ ఆర్థిక లాభాలు నిర్వహిస్తూ తద్వారా దేశం బయటకు నిధుల తరలింపును సులభతరం చేశాడని అధికారులు తెలిపారు. మిగిలిన ముగ్గురు సైబర్ బానిసత్వం కోసం అక్రమ రవాణాలో, నకిలీ విదేశీ ఉద్యోగం పేర్లతో కీలక ఏజెంట్లుగా వ్యవహరించారు. వారిని చెన్నై పోలీస్ కమిషనరేట్ అదుపులోకి తీసుకుని పుళల్ సెంట్రల్ జైలుకు తరలించింది.

రోడ్డు ప్రమాదంలో నలుగురి దుర్మరణం

ఘటనాస్థలి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా తొప్పూర్ సమీపంలో సేలం వైపు వస్తున్న లారీ ముందు వెళ్తున్న బైక్, ఆమ్ని బస్సును ఢీకొనడంతో నలుగురు మృతి చెందారు. దమ్మన్‌పట్టికి చెందిన అరుణగిరి, మాథేమంగళానికి చెందిన కలైయరసి, సంగగిరికి చెందిన మునియప్పన్, దినేష్ మృతి చెందిన వారిలో ఉన్నారు. గాయాలపాలైన ముగ్గురిని ధర్మపురి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం కారణంగా రోడ్డుకు ఇరువైపుల వాహనాలు బారులుదీరాయి. ఘటనాస్థలిని ధర్మపురి జిల్లా కలెక్టర్ సతీష్, ఆర్డీవో తదితర అధికారులు పరిశీలించారు. పోలీసులు రాకపోకలను క్రమబద్ధీకరించారు.

పాఠశాల ప్రహరీ కూలి విద్యార్థి..

మోహిత్

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా ఆర్కేపేట యూనియన్ కొండాపురం గ్రామానికి చెందిన శరత్‌కుమార్ కుమారుడు మోహిత్(12) స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం మోహిత్ ఆరు నెలల పరీక్ష రాయడానికి పాఠశాలకు వెళ్లాడు. మధ్యాహ్నం బడి ఆవరణలోని మొండి గోడ పక్కన కూర్చుని భోజనం చేస్తుండగా గోడ కూలి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు, తల్లిదండ్రులు, ప్రజలు పాఠశాలకు వెళ్లి ఆందోళన చేశారు. ఆర్కేపేట పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వారితో చర్చించి ఆందోళన విరమింప చేశారు. రెండు గంటల తర్వాత విద్యార్థి మృతదేహాన్ని శవపరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యంత్రంలో చీర చిక్కుకుని మహిళ...

విల్లివాక్కం: పెన్నాగరం సమీపంలోని కూత్తప్పాడి ప్రాంతానికి చెందిన చెల్లియమ్మాల్(55) ఆదివారం భవన నిర్మాణ పనికోసం కే కుళ్లాతిప్పట్టికి వెళ్లింది. అక్కడ కాంక్రీట్ యంత్రం నుంచి మిశ్రమాన్ని తీసుకెళుతున్న సమయంలో చీర యంత్రంలో చిక్కుకుంది. తీవ్రగాయాల పాలైన చెల్లియమ్మాల్‌ను సహ కార్మికులు సేలం మోహన్ కుమారమంగళం ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించగా చికిత్స ఫలించక సోమవారం మృతి చెందింది. హొగినేకల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని బస్సు డ్రైవర్...

శరవణన్

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పుళల్ సమీపం కావాంగరై కోశిమణి వీధికి చెందిన శరవణన్(52) మాధవరంలోని ఎంటీసీ బస్సు డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం రాత్రి విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా పుళల్ సమీపంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ముంబైకి చెందిన లారీ డ్రైవర్ హుస్సేన్ పోలీసులు అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు...

రెడ్‌హిల్స్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తడ సమీపంలోని రామాపురానికి చెందిన నంద(19) తన స్నేహితుడు జలేందర్‌తో ద్విచక్ర వాహనంపై ఈనెల 6న చెన్నై బయలుదేరాడు. తిరువళ్లూరు జిల్లా ఆరంబాక్కంలో వ్యాన్ ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని చెన్నై స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నంద సోమవారం రాత్రి మృతి చెందాడు.

ఎమ్మెల్యే కారు ఢీకొని అన్నదాత..

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తిరువైయారు ఎమ్మెల్యే కారు ఢీకొని ఓ రైతు ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం మేరకు.. తంజావూర్ జిల్లా ఓరత్తాడు సమీపంలోని తెన్నమనాడుకు చెందిన రైతు గోవిందరాజ్(50) మంగళవారం ఉదయం పొలం పనులకు ద్విచక్ర వాహనంలో బయల్దేరారు. తంజావూర్ నుంచి వస్తున్న డీఎంకే సెంట్రల్ జిల్లా కార్యదర్శి, తిరువైయారు ఎమ్మెల్యే దురై చంద్రశేఖరన్ కారు ఢీకొనడంతో గోవిందరాజ్ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎమ్మెల్యే దురై చంద్రశేఖరన్ మరో కారులో బయల్దేరి వెళ్లారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు...

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా కీల్‌పెన్నాత్తూరు సమీపం చిరునాథుర్ గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసన్(40) సోమవారం రాత్రి స్థానిక కూడలిలో నిల్చుని ఉండగా అటువైపు వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు పదేళ్లు జైలుశిక్ష

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు సమీపంలోని వళ్లిమలై రోడ్డు ప్రాంతం అశోక్‌నగర్‌కు చెందిన బాలరాజ్ 2012లో కలిగిరి ప్రాంతానికి చెందిన నిత్య(22)ను వివాహం చేసుకున్నాడు. మూడు నెలలకు బాలరాజ్ తన భార్య నిత్యను పుట్టింటి నుంచి అదనంగా వరకట్నం తీసుకురమ్మని వేధించేవాడు. వేధింపులను తాళలేక ఆమె ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడింది. నిత్య తండ్రి సేతు ఫిర్యాదు మేరకు.. కాట్పాడి పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలరాజ్‌ను అరెస్టు చేశారు. ఈ కేసు వేలూరు కంబైండ్ మహిళా కోర్టులో సోమవారం న్యాయమూర్తి గోపాలకృష్ణన్ ముందు విచారణకు వచ్చింది. నిందితుడు బాలరాజ్‌కు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

వెల్డింగ్ కార్మికుడి హత్య

వేలూరు, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు వెల్డింగ్ షాపులో పనిచేస్తున్న కార్మికుడిని హత్యచేశారు. తిరుపత్తూరు జిల్లా వానియంబాడి సమీపంలోని దురింజి కుప్పంగ్రామానికి చెందిన సురేష్ (38) వెల్డింగ్ కార్మికుడు. మంగళవారం దురింజికుప్పం శ్మశానవాటిక వద్దకు మలవిసర్జనకు వెళ్లాడు. తాగుతున్నామని చూసేందుకు వచ్చావని మద్యం మత్తులో ఉన్న కొందరు యువకులు సురేష్‌తో గొడవపడ్డారు. మారణాయుధాలతో నరికి హత్యచేసి పారిపోయారు. అటుగా వెళ్తున్నవారు ఆలంగాయం పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఏసీ పేలి నగలు, నగదు దగ్ధం

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లా సేలయూర్ సమీప రాజకీళ్పాక్కం రాజాజీనగర్‌కు చెందిన సత్యమూర్తి గిండి పారిశ్రామివాడలో లోడ్ ఆటో నడుపుతున్నాడు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఆయన ఇంట్లో ఉన్న ఏసీ సోమవారం పేలడంతో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. పడకగదిలో మంచం కింద సంచిలో ఉంచిన రూ.3 లక్షల నగదు, 25 సవర్ల నగలు కాలిపోయాయన్న సత్యమూర్తి ఫిర్యాదు మేరకు సేలయూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళా ఎస్సై బలవన్మరణం: ఎస్సై సస్పెన్షన్

అంథోనిమాతా, రంజిత్‌కుమార్

రెడ్‌హిల్స్: విరుదునగర్‌కు చెందిన అంథోనిమాతా(31) తిరువళ్లూరు జిల్లా అంబత్తూరు పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నారు. ఈమెకు విరుదునగర్‌కు చెందిన యోవాన్‌తో 2015లో వివాహం కాగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల కారణంగా భర్తతో విడిపోయిన ఆమె అంబత్తూరుకు సమీపం కృష్ణాపురంలో ఉంటున్నారు. ఆదివారం ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. అంథోనిమాతా మీంజూరులో ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్‌కుమార్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుంది. వారి మధ్య విభేదాలు రావడంతో బలవన్మరణానికి పాల్పడినట్లు తేలింది. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు రంజిత్‌కుమార్‌పై కేసు నమోదు చేశారు. ఆవడి పోలీసు కమిషనర్ దర్యాప్తు చేపట్టి రంజిత్‌కుమార్‌ను మంగళవారం సస్పెండ్ చేశారు.

భార్య పుట్టింటికి వెళ్లిందని భర్త...

ఊత్తుకోట: తిరువళ్లూరు జిల్లా ఊత్తుకోట సమీపం మేలకరమనూరు భజన ఆలయ వీధికి చెందిన భరత్(30) పెట్రోల్‌బంకులో పనిచేస్తున్నాడు. ఈయనకు భార్య గిరిజ, ఇద్దరు పిల్లలున్నారు. భరత్ తన స్నేహితులు కొందరికి ఇతరుల నుంచి రూ.13 లక్షల వరకు అప్పు తీసిచ్చారు. తిరిగి చెల్లించకపోవడంతో అప్పు ఇచ్చిన వారు నిలదీశారు. దీన్ని గిరిజ మందలించడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. సోమవారం రాత్రి గొడవ జరగడంతో గిరిజ రామతండలంలోని తల్లి ఇంటికి వెళ్లిపోయింది. మనస్తాపానికి గురైన భరత్ పడక గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఊత్తుకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చెన్నైలో ఐటీ ఉద్యోగి..

ప్యారిస్: చెవిలో ఎవరో మాట్లాడుతున్న శబ్దం వినిపిస్తోందని ఐటీ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు.. చెన్నై నొళంబూర్‌కి చెందిన రోషన్ నారాయణన్(24) అంబత్తూరులోని ఓ ఐటీ కంపెనీలో పని చేస్తున్నాడు. ఆదివారం ఆయన తల్లిదండ్రులు తిరుపతికి వెళ్లడంతో రోషన్ నారాయణన్ మాత్రమే ఇంట్లో ఒంటరిగా ఉన్నాడు. సోమవారం తెల్లవారుజామున తల్లిదండ్రులు ఇంటికొచ్చి తలుపులు తట్టినా రోషన్ తెరవకపోవడంతో కిటికీలోంచి చూశారు. రోషన్ ఉరి వేసుకుని మృతిచెంది కనిపించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు రోషన్ గదిలో లేఖ స్వాధీనం చేసుకున్నారు. ఎవరో తనను పిలుస్తున్నట్లు శబ్దం వస్తోందని, భరించలేకోతున్నానని, గొడవపడినందుకు తన సోదరికి క్షమాపణలు చెబుతున్నట్లు, అమ్మా, నాన్న తనను క్షమించాలని రాసి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

తెదేపా జిల్లా అధ్యక్షుడిగా ఎమ్మెల్యే చంటి?

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లా తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జగ్గవరపు ముత్తారెడ్డి పేర్లు పార్టీ అధిష్ఠానం పరిశీలనలో ఉన్నాయి. చివరి నిమిషంలో ఏమైనా మార్పులు చోటుచేసుకుంటే తప్ప దాదాపుగా వీరికే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. మంగళవారం జిల్లా అధ్యక్షుల జాబితాను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు ఆశగా ఎదురుచూశాయి. అయితే జాబితా వెల్లడించలేదు. ఇంతకు ముందే పార్టీ నియమించిన త్రిసభ్య కమిటీ జిల్లాకు వచ్చి అభిప్రాయాలు సేకరించింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు సహా మరికొందరు ఆశావహులు త్రిసభ్య కమిటీని వారి మద్దతుదారులతో కలిసి అవకాశం కల్పించాలని కోరారు. అందులో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే చంటి సైతం అధ్యక్ష పదవిని ఆశిస్తూ త్రిసభ్య కమిటీకి దరఖాస్తు అందజేశారు. త్రిసభ్య కమిటీ నివేదించిన పేర్లపై ఈ మధ్య పార్టీ అధిష్ఠానం ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయాలు కూడా తెలుసుకుంది.

తొలి అడుగు.. మనోహారం

ఈనాడు - ఏలూరు, న్యూస్‌టుడే, ఏలూరు కలెక్టరేట్

జిల్లాలో 22ఎ జాబితాలో చేర్చిన ప్రైవేటు పట్టా భూముల సమస్యల పరిష్కారానికి మంగళవారం తొలి అడుగు పడింది. అన్ని మండలాల నుంచి రెవెన్యూ యంత్రాంగాన్ని, బాధితులను కలెక్టరేట్‌కు పిలిపించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించారు. బాధితులతో ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, ధర్మరాజు స్వయంగా మాట్లాడారు. ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా కాని పని ఒక్క రోజులో ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తికావడంతో బాధితుల కళ్ల నుంచి ఆనంద బాష్పాలొచ్చాయి. ఇకపై భూ సమస్యలపై ప్రతినెలా గ్రీవెన్స్ నిర్వహిస్తామని మంత్రి మనోహర్ వెల్లడించారు. నిషేధిత జాబితా నుంచి సర్వే నంబర్లు తొలగించారా లేదా అనేది బుధవారం నుంచి వెబ్‌సైట్‌లోకి వెళ్లి పరిశీలించుకోవచ్చని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు తదితర అధికారులు 809 వినతులు స్వీకరించారు.

పరిష్కార పత్రం అందజేస్తున్న మంత్రి మనోహర్

నెల రోజుల నుంచి కసరత్తు.. సుమారు నెల రోజుల నుంచి యంత్రాంగం నిత్యం కలెక్టరేట్‌లో రికార్డులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంది. ఈ క్రతువులో భాగస్వాములైన అధికారులందరికీ జనవరి 26న ప్రశంసా పత్రాలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. బుధ, గురువారాల్లో జరిగే కలెక్టర్ల సదస్సులో ఏలూరులో 22ఏ సమస్యల పరిష్కారానికి చేసిన కృషి తెలియజేసి మిగిలిన జిల్లాలు అనుసరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు.

వారసులకు ఇవ్వడానికి అవకాశం

నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లిలో 2.46 ఎకరాల భూమి వారసత్వ ఆస్తిగా నాకు లభించింది. ఆ భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. 2016 నుంచి పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోగా నా పెద్దన్న కుమారుడి పేరుతో ఆ భూమిని తహసీల్దారు కార్యాలయంలో మార్చేశారు. ఎట్టకేలకు నా వారసులకు భూమి అప్పగించే అవకాశం లభించింది.

- పర్వతనేని బేబీ సరోజ.

పరిష్కారం అవుతుందనుకోలేదు

నా వయసు 91 ఏళ్లు. విశ్రాంత సైనికుడ్ని. నూజివీడు మండలం సీతారామపురంలో ప్రభుత్వం నాకు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించింది. అందులో 2 ఎకరాలు పేదల కాలనీ కోసం తీసుకున్నారు. మిగతా భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. సుదీర్ఘకాలం తర్వాత సమస్యకు పరిష్కారం లభించింది.

- యనమదల రామదాసు

30 కుటుంబాల బాధ ఇది

ఏలూరు మండలం సత్రంపాడులో 30 కుటుంబాలకు చెందిన 3 వేల గజాల భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. దాదాపు పదేళ్ల నుంచి తహసీల్దారు కార్యాలయానికి, కలెక్టరేట్‌కు తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ వేదిక ద్వారా సమస్యకు పరిష్కారం దక్కుతుండటం ఆనందంగా ఉంది.

- ఎ.సాయి ఆరుద్ర.

పదవులు పంచారు.. సేవలు మరిచారు..

అయిదేళ్లుగా ఏఎంసీల నిర్వహణ అధ్వానం

ఉంగుటూరు, పెదపాడు, న్యూస్‌టుడే: రైతులకు, వినియోగదారులకు వారధిగా నిలవాల్సిన వ్యవసాయ మార్కెట్ కమిటీలు అయిదేళ్లుగా సమస్యలతో సతమతం అవుతున్నాయి. రైతులు పండించిన పంట ఉత్పత్తులపై సెస్సు రూపంలో ఏటా రూ.కోట్లల్లో ఆదాయం వచ్చినా.. గత వైకాపా ప్రభుత్వం కనీస వసతులు కల్పించిన పాపాన పోలేదు.

పాలక వర్గాలు వచ్చాయి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉంగుటూరు, భీమడోలు, ఏలూరు, దెందులూరు, చింతలపూడి ఏఎంసీలకు పాలకవర్గాలను నియమించింది. కొత్త పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతుల్లో ఆశలు చిగురించాయి. నూజివీడు, కలిదిండి, కైకలూరు, పోలవరం ఏఎంసీలకు పాలకవర్గాలను ఖరారు కాలేదు. ధాన్యంపై 2 శాతం, చేపలపై 0.5 శాతం సెస్సు ద్వారా ఏటా ఆదాయం వస్తుంది. యార్డుల్లో మౌలిక వసతులు, పుంత, లింకురోడ్ల నిర్మాణం చేపట్టడం తదితర పనులు చేయాల్సి ఉంది.

● దెందులూరు ఏఎంసీ పరిధిలో పెదపాడు నుంచి కలపర్రు వరకు పుంత రహదారిని కొంత మేర అభివృద్ధి చేసి వదిలేశారు.

☛ ఉంగుటూరు ఏఎంసీకి 2019-20 నుంచి 2023-24 వరకు రూ.19.13 కోట్ల ఆదాయం సమకూరింది. ఒక్క పుంత రహదారి కూడా నిర్మించలేదు. రోడ్లు అధ్వానంగా ఉండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటి వరకు ఏఎంసీకి సొంత కార్యాలయం లేదు. తెదేపా హయాంలో కార్యాలయానికి ఉంగుటూరులో 3.22 ఎకరాలు సేకరించారు. వైకాపా హయాంలో కార్యాలయ భవనం, ప్రహరీకి నిధులు మంజూరైనా పనులు పట్టాలకెక్కలేదు.

జిల్లాలో ఏఎంసీలు 9
వార్షిక ఆదాయం రూ.53 కోట్లు

ప్రతిపాదనలు పంపాం

'పుంత రహదారుల అభివృద్ధికి ఏఎంసీల నిధులు వినియోగంపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. ఉంగుటూరు ఏఎంసీ కార్యాలయం, ప్రహరీ నిర్మాణానికి అంచనాలు పెంచి ప్రతిపాదనలు పంపించామని' మార్కెటింగ్ శాఖ ఏడీ శ్రీనివాస్ తెలిపారు.

ధనుర్మాసోత్సవాలు ఆరంభం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో అన్ని వైష్ణవ క్షేత్రాల్లో మంగళవారం నుంచి ధనుర్మాస వ్రత మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పాలకొల్లులోని అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామిని ఆభరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం తిరుప్పావై పారాయణం చేశారు.

ఈ పుస్తకం.. ఆపాదమస్తకం..!

నూజివీడు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతోపాటు వివిధ రంగాల్లో నైపుణ్యాలు పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా 4 కోట్లకు పైగానే పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచారు. పుస్తకాలే కాకుండా దిన, వార, పక్ష పత్రికలను నిక్షిప్తం చేశారు. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో దీనిని రూపొందించారు. ఇందులో విషయ నిపుణుల వీడియోలను పొందుపరిచారు. పాఠశాల నుంచి కళాశాల వరకు ఇంజినీరింగ్, వైద్యం, న్యాయ విద్య, సంస్కృతం, సాహిత్యం.. ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో ఉంచారు.

యాప్ ముఖ చిత్రం

తెరవాలిలా.. స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా తెరవవచ్చు. తొలుత గూగుల్ లోకి వెళ్లి https:///club.ndl.iitkgp.ac.in లింక్‌పై క్లిక్ చేస్తే డిజిటల్ లైబ్రరీ తెరుచుకుంటుంది. మనకు ఏ అంశం కావాలో ఎంచుకుంటే దానిని చదువుకోవచ్చు. దీనికి సంబంధించిన వీడియోలను తిలకించవచ్చు. అవసరం అనుకుంటే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైపు చేస్తే ప్లే స్టోరు నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

చేసింది.. చేయాల్సింది.. చెప్పేందుకు..

- నేడు, రేపు అమరావతిలో కలెక్టర్ల సదస్సు
- నివేదికలతో ఉమ్మడి జిల్లా పాలనాధికారుల పయనం

ఈనాడు డిజిటల్, భీమవరం: ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి లక్ష్యాలు.. వాటి సాధనకు ప్రణాళికలు.. సాధించిన ప్రగతి, సాధించాల్సిన పురోగతి.. స్థానిక వనరుల వినియోగం.. ప్రజలకు అందుతున్న సేవలు.. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి తీసుకున్న చర్యలు. . ప్రభుత్వ పథకాల అమలు తీరు వివరించేందుకు ఇరు జిల్లాల కలెక్టర్లు సన్నద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బుధ, గురువారాల్లో అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సుకు ఉమ్మడి జిల్లా లక్ష్యాలను, అభివృద్ధి నివేదికలతో తరలి వెళ్లారు.

గత సమావేశ ప్రగతి..

దీర్ఘకాలిక సమస్యలను పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భీమవరంలో యనమదుర్రు కాలువపై వంతెన్లకు అప్రోచ్‌లు, బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణాలు, తణుకులో జాతీయ రహదారి 216ఏ పై ఉండ్రాజవరం కూడలి వద్ద నిర్మిస్తున్న పైవంతెన పనులతో ప్రజల కష్టాలపై వివరించారు. వీటిలో ఆక్వా రైతులకు రాయితీ నిమిత్తం రిజిస్ట్రేషన్లు చేస్తుండగా, ఉండ్రాజవరం కూడలి వద్ద సర్వీసు రోడ్ల నిర్మాణం చేపట్టారు.

వీటిపై కసరత్తు..

ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు, పునరావాసం, భూముల కేటాయింపు, ఎంఎస్ఎంఈ పార్కులు, కొల్లేరు సాధికారిక కమిటీ పర్యటన, జాతీయ రహదారుల అనుసంధాన, పనుల పురోగతి, పశ్చిమలో సోలార్, డ్రోన్ల వినియోగం, టెక్నాలజీ, మౌలిక వసతుల కల్పన, యాంత్రీకరణ అంశాలు, రైతులకు రుణాలు వంటి వివరాలను సేకరించారు. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధిని లక్ష్యాలు నిర్దేశించుకుని, సాధించిన ప్రగతిని, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారాన్ని కోరనున్నారు.

మూడునెలలకోసారి..

కూటమి అధికారంలోకి వచ్చాక కలెక్టర్లతో మూడు నెలలకోసారి సదస్సులు నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని దిశానిర్దేశం చేస్తుండటంతో ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. ప్రభుత్వ సేవల్లో నాణ్యత, అర్జీల పరిష్కారంతోపాటు ముందున్న సవాళ్లు - అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలను సిద్ధం చేసుకుని తీసుకెళ్తున్నారు.

ప్రజలకు అందుతున్న పథకాలు, వాటిపై సంతృప్తి తీరు, ఎంఎస్ఎంఈలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) చేపట్టిన పనులు, ఉద్యాన, కొత్త పంటలను ప్రోత్సహించడం, ఆక్వా ఉత్పత్తుల విక్రయాలు, ఎగుమతులపై నివేదిక తయారు చేశారు. విద్య, వృత్తిశిక్షణ మెరుగుదలకు, ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యర్థాల తగ్గింపు, నీటి సంరక్షణ, పునరుత్పాదక, ఇంధన వనరుల ఉపయోగంపై ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి స్పష్టమైన నివేదికలు రూపొందించి తీసుకెళ్తున్నారు.

సజావుగా కొనసాగిన టెట్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) సజావుగా కొనసాగుతున్నాయి. స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో మంగళవారం ఉదయం నిర్వహించిన పరీక్షకు 177 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 155 మంది, మధ్యాహ్నం పరీక్షకు 54 మందికిగాను 53 మంది హాజరయ్యారని డీఈవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు.

అనిశా డీఎస్పీగా కృష్ణారావు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అనిశా డీఎస్పీగా కృష్ణారావు నియమితులయ్యారు. ఇక్కడ పని చేసిన సుబ్బరాజును విజయవాడకు బదిలీ చేశారు.

చూస్తారు.. ఎక్స్‌రే బయటకు రాస్తారు..

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి ప్రాంతీయ వైద్యశాలగా వర్గోన్నతి పొందినా.. రోగులకు కనీస సౌకర్యాలు అందడం లేదు. ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవతో వంద పడకల ఆసుపత్రిని ట్రైబల్ సబ్ ప్లాన్ పరిధిలోని ఆసుపత్రిగా గుర్తిస్తూ.. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రస్తుతం నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. కానీ అసలైన ఎక్స్‌రే విభాగంలో సిబ్బంది లేక.. రోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.

చింతలపూడి ఏరియా ఆసుపత్రిలో మూసి ఉన్న ఎక్స్‌రే గది

ఆసుపత్రికి వచ్చే ఓపీ సంఖ్య ప్రతిరోజు 250కి పైగా ఉంటుంది. ఇంతటి ప్రాధాన్యమున్న ఈ వైద్యశాలకు రేడియోగ్రాఫర్ అందుబాటులో లేక ప్రజలు రూ.వేలు ఖర్చు పెట్టి బయట ఎక్స్‌రే తీయించుకోవాల్సి వస్తోంది. ఇక్కడ పని చేసిన రేడియోగ్రాఫర్ దెందులూరు బదిలీ కావడంతో.. అయిదు నెలలుగా వేరే వారిని నియమించలేదు. నిత్యం పదుల సంఖ్యలో ఎక్స్‌రేలు రాస్తున్నారు. వీరంతా ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి సొంత డబ్బులతో తీయించుకోవాల్సి వస్తోంది. ఇటీవల నూజివీడు నుంచి రేడియోగ్రాఫర్ రెండు రోజులు వచ్చి.. మానేశారు. 'ఆసుపత్రిలో రేడియాగ్రాఫర్ లేకపోవడంతో ఎక్స్‌రే సేవలు ప్రస్తుతం అందుబాటులో లేవు. మరొకరిని నియమించాలని ఉన్నతాధికారులకు విన్నవించాం.' అని ఆసుపత్రి సూపరింటెండెంట్ నారాయణరావు తెలిపారు.

ప్రైవేటు ల్యాబ్‌కు వెళ్లా..

'కొద్ది కాలం నుంచి ఆయాసంగా ఉండటంతో వైద్యులను సంప్రదించా. ఊపిరితిత్తుల ఎక్స్‌రే రాశారు. ఆసుపత్రిలో అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు ల్యాబ్‌లో తీయించా. రూ.400 ఖర్చయింది.'

- రాఘవేంద్రరావు, చింతలపూడి

మూడు రోజులుగా తిరుగుతున్నా..

కింద పడిపోవడంతో నడుం నొప్పితో ఆసుపత్రికి వచ్చా. మూడ్రోజుల కిందట ఆసుపత్రిలో ఎక్స్‌రే తీశారు. అప్పటి నుంచి ఎక్స్‌రే కోసం తిరుగుతున్నా. ఇప్పటివరకు ఇవ్వలేదు. అడిగితే ఎక్స్‌రే తీసే వ్యక్తి అందుబాటులో లేరని చెబుతున్నారు.

- బాల లక్ష్మి, ఎన్టీఆర్ కాలనీ

ఆ నాలుగు శాతం మంది ఎవరు..?

స్మార్ట్ రేషన్ కార్డులు పొందని వారు 26 వేల మంది

మండవల్లి, ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం 'స్మార్ట్' రేషన్ కార్డులను పంపిణీ చేస్తోన్న సంగతి విదితమే. సాంకేతిక విధానంతో కూడిన ఈ కార్డులను జిల్లాలో ఇంకా 26 వేల మంది పొందలేదు. లబ్ధిదారులకు రేషన్ దుకాణాల్లో, ఇళ్లకు వెళ్లి కార్డులను అందజేసే ప్రక్రియ ఈ నెల 15వ తేదీతో ముగిసింది. ఇంకా నాలుగు శాతం మంది ఎందుకు వాటిని పొందలేకపోయారనే దానిపై పౌరసరఫరాల అధికారులు ఆరా తీస్తున్నారు.

వారంతా వీరేనా ?

జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డులు పొందని వారిలో మరణించిన వారు, దీర్ఘకాలంగా వలస వెళ్లినవారు ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. వివిధ కారణాలతోనూ కార్డులు పొందలేని వారు కూడా ఉండవచ్చని అంటున్నారు. ఇటువంటి వారి వివరాలన్నీ సేకరించిన తర్వాత వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని డీఎస్‌వో విలియమ్స్ తెలిపారు.

క్లస్టర్ల వారీగా మ్యాపింగ్..

జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం కోసం గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బందికి, రేషన్ డీలర్లకు ఆయా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేశారు. ప్రారంభ దశలో సాంకేతిక సమస్యల కారణంగా పంపిణీ ప్రక్రియ ఆలస్యమైనా.. తర్వాత వేగం పుంజుకుంది. ఎట్టకేలకు 96 శాతం మందికి కార్డులను అందజేయగలిగారు. ఇంకా 4 శాతం మంది వీటిని పొందలేదు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాల వారు ఎవరనే వివరాలను పౌరసరఫరాల డీటీల ద్వారా సేకరిస్తున్నారు.

జిల్లాలో మొత్తం కార్డులు	పొందిన వారు	పొందని వారు
6.18 లక్షలు	5.92 లక్షలు	26 వేలు

మనమిత్ర యాప్‌తో..

వివిధ కారణాల వల్ల స్మార్ట్ రేషన్ కార్డులను పొందలేకపోయిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పౌరసేవలకు సంబంధించిన మనమిత్ర యాప్ ద్వారా కార్డులను పొందే అవకాశం ఉంది. సదరు యాప్‌లో వివరాలను నమోదు చేసుకుంటే క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత కార్డులను లబ్ధిదారులకు అందజేస్తారు.

భళా బాలలు

కలిదిండి, న్యూస్‌టుడే: చదువుతోపాటు సాంకేతికతను అందిపుచ్చుకున్నారా బాలికలు. అక్షరం నేర్చుకుంటున్న ప్రాయంలోనే సమాజ హితానికి సూచనలిచ్చే ఆలోచనలకు రూపాన్నిచ్చారు. బడి మైదానం దాటి.. అంతర్జాతీయ వేదికపై తమ ప్రతిభ చాటుకున్నారు కలిదిండి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు. ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు హరియాణాలో నిర్వహించిన అంతర్జాతీయ సైన్సు ఫెస్టివల్‌కు మేడిశెట్టి దుర్గ (పదో తరగతి), మారుబోయిన స్వాతి ఫణిశ్రీ(తొమ్మిదో తరగతి) ఎంపికయ్యారు. దీనిలో దేశ వ్యాప్తంగా 372 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 'వ్యర్థాలతో సుస్థిర అభివృద్ధి' అనే పోస్టల్ ప్రదర్శన ద్వారా తమ వినూత్నమైన ఆలోచన ఆ వేదికపై ఆవిష్కరించి న్యాయ నిర్ణేతలను మెప్పించారు. తొలి 100 మంది విజేతల్లో ఎంపికై.. జాతీయ స్థాయి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

గర్వంగా ఉంది

'అంతర్జాతీయ వేదికపై మా బడి తరఫున ప్రాజెక్టును ప్రదర్శించే అవకాశం దక్కడం గర్వంగా ఉంది. విద్యార్థి దశ నుంచే సమాజ హితాన్ని కాంక్షించాలన్న ఉపాధ్యాయుల బోధన నుంచే ఈ ఆలోచన పుట్టింది' అని పేర్కొంది మేడిశెట్టి దుర్గ.

ప్రశంసా పత్రాలు అందుకుంటున్న మేడిశెట్టి దుర్గ, మారుబోయిన స్వాతి ఫణిశ్రీ

స్ఫూర్తినిచ్చింది

'జాతీయ స్థాయిలో ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో స్ఫూర్తినిచ్చింది. భవిష్యత్తులో ప్రజలకు ఉపయుక్తంగా ఉండే మరెన్నో ప్రాజెక్టుల రూపకల్పన చేసే దిశగా ప్రయత్నిస్తా' అంటోంది మారుబోయిన స్వాతి ఫణిశ్రీ.

పురావస్తుశాల ప్రారంభం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే : వారసత్వ సంపదను భావితరాలకు అందించేలా కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగుల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూ.5.25 కోట్లతో ఏలూరు ఒకటో పట్టణం అగ్రహారంలో రామకోటి సమీపంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన జిల్లా పురావస్తు ప్రదర్శనశాలను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌తో చర్చించి ఏలూరుకు సంగీత, నృత్య కళాశాల మంజూరుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వేల ఏళ్ల నాటి వస్తువులు కొలువైన ఈ పురావస్తుశాల హేలాపురివాసులకు ఓ వరమన్నారు. అనంతరం సభలో పాల్గొన్న ప్రముఖులతో కలిసి పురావస్తు విశేషాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ.. తన సోదరుడు దివంగత బడేటి బుజ్జి హయాంలో అంకురార్పణ జరిగి.. నేడు ప్రారంభించుకోవడం మహదానందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జేసీ ఎంజే అభిషేక్ గౌడ, ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, కూటమి నాయకులు ఘంటసాల వెంకటలక్ష్మి, ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివ ప్రసాద్, విక్రమ్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న మంత్రి దుర్గేశ్, చిత్రంలో ఎమ్మెల్యే చంటి ఇతర ప్రజాప్రతినిధులు

కొలువుల వేడుకకు తరలిన కానిస్టేబుళ్లు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం మంగళగిరిలో నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి పెదవేగిలోని జిల్లా పోలీసు శిక్షణా కేంద్రం నుంచి పది ఆర్టీసీ బస్సుల్లో వారిని తరలించారు. అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లు 30 మంది, ఎస్‌సీటీపీసీ సివిల్ 116, ఏపీ ఎస్‌సీటీపీసీ 146 మందితోపాటు వారి తల్లిదండ్రులను బస్సుల్లో తరలించామని పోలీసు శిక్షణ కేంద్రం డీఎస్పీ ప్రసాద్ తెలిపారు. సీఐలు రామారావు, ఆకుల రఘు, ఆర్ఐ కృష్ణంరాజు, ఎస్సైలు విజయ్‌కుమార్, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులకు జెండా ఊపుతున్న అదనపు ఎస్పీ

పౌర కేంద్రిత పోలీసింగ్ ప్రారంభం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా పోలీసులు ప్రాజెక్టు రీస్టోర్ అనే పౌర కేంద్రిత పోలీసింగ్ ప్రారంభించినట్లు ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ తెలిపారు. నేరస్థుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆస్తిని యజమానులకు గౌరవప్రదంగా అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. జిల్లా వ్యాప్తంగా 729 మంది బాధితులకు రూ.2.93 కోట్ల విలువైన ఆస్తిని పోలీసులు తిరిగి అందజేశారు. అందులో బంగారంతోపాటు నగదు, వాహనాలు, చరవాణులున్నాయని వెల్లడించారు.

దుబాయ్‌లో ఉద్యోగాలు

భీమవరం పట్టణం, ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఒమ్‌కాప్, వరల్డ్ పీపుల్ సొల్యూషన్స్ సంస్థల సహకారంతో లాజిస్టిక్స్, ఏవియేషన్‌లో జనరల్ హెల్పర్ ఉద్యోగాలు ఉన్నాయి.

అర్హతలు: 21 నుంచి 37 లోపు వయసు గల పురుషులు మాత్రమే అర్హులు. 10వ తరగతి విద్యార్హత. ఎంపికైన వారికి 8 గంటల పనివేళలు ఉంటాయి.

ముఖాముఖి

- ☛ వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు. వేతనం నెలకు రూ.24,450.
- ☛ వసతి, రవాణా, వైద్య, బీమా, వర్క్ వీసా, విమాన టిక్కెట్ ఉచితంగా అందిస్తారు.
- ☛ శారీరకంగా దృఢంగా ఉండాలి. అధిక బరువు ఉండకూడదు. పచ్చబొట్టులు కనిపించకూడదు. ఎల్ టు లెవెల్ ఆంగ్లం వచ్చి ఉండాలి. కఠిన పరిస్థితిలో పని చేయడానికి సిద్ధంగా ఉండాలి.
- ☛ దరఖాస్తు చేయడానికి ఈ నెల 18 ఆఖరు తేదీ. ఆసక్తి గల విద్యార్థులు స్కిల్ ఇంటర్నేషనల్ @ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్ మెయిల్ ఐడీకి రెజ్యూమ్ పంపించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జితేంద్రబాబు వెల్లడించారు.

మరిన్ని వివరాలకు 99888 53335 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

పిల్లల సంరక్షణ కేంద్రాల్లో తనిఖీలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : బాలల సంరక్షణ కేంద్రాల తనిఖీ కమిటీ ఛైర్మన్, జేసీ అభిషేక్ గౌడ ఆదేశాల మేరకు జిల్లాలోని బాలల సంరక్షణ కేంద్రాల్లో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సభ్యులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న 23 సంరక్షణ కేంద్రాలతోపాటు వివిధ కారణాల వల్ల నమోదు చేసుకోలేకపోయిన ఇతర సంరక్షణ కేంద్రాల్లోనూ తనిఖీ చేపట్టారు. ఆయా కేంద్రాల్లో బాలలకు అందించే వైద్యం, ఆహారం, ఆరోగ్య పరిస్థితి, విద్యా సౌకర్యాల గురించి ఆరా తీశారు. రోజూ ఆకుకూరలు, కూరగాయలు, ప్రొటీన్స్ కలిగిన ఆహారం అందించాలని కమిటీ సభ్యులు సూచించారు. ప్రతి కేంద్రంలో కిచెన్, స్టోర్‌రూమ్‌లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని, బాలలు ఆటలు ఆడుకోవడానికి అవసరమైన స్థలం ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణాధికారి సీహెచ్ సూర్యచక్రవేణి మాట్లాడుతూ అనుమతి లేకుండా సంరక్షణ కేంద్రాలు నిర్వహించకూడదని చెప్పారు.

వట్లూరు కేంద్రంలో వసతులపై ఆరా తీస్తున్న సభ్యులు

ఏపీ స్టేట్ రిసోర్స్ సెంటరుకు స్థలం పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టేట్ రిసోర్స్ సెంటరు (ఏపీఎస్ఆర్సీ) ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్‌లు పరిశీలించారు. నూజివీడు మండలంలోని నర్సుపేట భూములను ఎంపీడీవో చెన్నా రామచంద్ర నాథ్, తహసీల్దారు భద్రులు చూపించారు. ఈ సెంటరు ఏర్పాటుకు 26.3 ఎకరాల భూమి అవసరం అవుతుందని చెప్పడంతో అధికారులు ఈ భూముల వివరాలను అందించారు. ఈ ప్రాంతం ఎయిర్‌పోర్టుకు దగ్గర ఉండటంతో పాటు, ఇతర అంశాలు చర్చకు వచ్చాయి.

మ్యాప్ పరిశీలిస్తున్న వెంకట కృష్ణ, వరప్రసాద్ తదితరులు

MNR UNIVERSITY
MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad, Telangana
Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in
WANTED ADMISSION OFFICERS
For Immediate Appointment
Salary: Rs.30,000/- to 70,000/-
Based on Experience + Attractive Incentives
Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org
For Details Contact : 95151 51427

(c) eenadu

ఆపద్బాంధవా.. ఆదుకోవా..

ఆలయంలో ఒప్పంద ఉద్యోగులు, కార్మికులకు అందని ఈఎస్ఐ కార్డులు

న్యూస్‌టుడే, ద్వారకాతిరుమల

'శ్రీవారి గోసంరక్షణశాలలో పనిచేస్తున్న గోకాపరి ఇటీవల షెడ్డు కడిగే క్రమంలో గిత్త పొడవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈఎస్ఐ కార్డు లేకపోవడంతో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్నారు. ఈఎస్ఐ కోసం తన జీతంలో డబ్బులు కట్ చేస్తున్నా.. వర్తించకపోవడంతో నిరాశ చెందారు.'

ద్వారకా తిరుమల శ్రీవారి దేవస్థానంలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల దుస్థితికి ఈ ఘటన ప్రత్యక్ష తార్కాణం. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా వారికి ఉపయోగపడే ఈఎస్ఐ కార్డులను ఏడాదిన్నర కావస్తున్నా ఇవ్వలేదు. జీతాల నుంచి కొంత ఈఎస్ఐ కింద కట్ చేస్తున్నా.. ప్రయోజనం మాత్రం ఉండటం లేదు.

విజయవాడ చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ద్వారా గోశాలలో 42 మంది, గార్డెన్ విభాగంలో 40 మంది ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్నారు. ఒప్పంద ఉద్యోగులు, కార్మికులు ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు వైద్యం పరంగా ఇబ్బంది పడకుండా గుత్తేదారు ద్వారా ఈఎస్ఐ కార్డులు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదు.

పర్యవేక్షణ లోపం.. ఉద్యోగులు, కార్మికుల జీతాల కోసం గుత్తేదారు సంస్థకు చెల్లించే సొమ్ముతో పాటు సర్వీస్ ఛార్జీని దేవస్థానం అదనంగా చెల్లిస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న వారికి నిబంధనల ప్రకారం ఆ సంస్థ సర్వీస్, ప్రయోజనాలు కల్పిస్తుందో లేదో దేవస్థానం అధికారులు పర్యవేక్షించాలి. కానీ ఎవరూ వాటిని పట్టించుకోవడంలేదు.

చర్యలు తీసుకుంటాం..

'గుత్తేదారుతో మాట్లాడతాను. ఈఎస్ఐ కార్డులు ఇవ్వకపోతే వారిని బ్లాక్ లిస్ట్‌లో పెడతా.' అని ఈవో మూర్తి తెలిపారు. 'మా సంస్థలోని కార్మికులందరికీ ఈఎస్ఐ కడుతున్నాం. కొంతమంది ఆధార్ కార్డుల్లో లోపాల కారణంగా ఇబ్బంది ఉంది. వారికీ సరిచేయించుకోవాలని సూచించాం.' అని చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు ప్రసాదరెడ్డి తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రాజవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎనిమిది మంది రాష్ట్రస్థాయి జూనియర్ ఖోఖో పోటీల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్కవరం, బుట్టాయగూడెంలలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో జూనియర్ బాలుర విభాగంలో ఎస్‌డీ షరీఫ్, డి.మోహన మణికంఠ, ఆర్.వెంకటకృష్ణ, కె.హేమకాశీవిశ్వేశ్వరరావు, ఓ.వెంకటరమణ, పి.ముత్యాలు, యు.యశ్వంత్, బాలికల విభాగంలో తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.శ్రీలక్ష్మి ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, శిక్షకుడ్ని ప్రధానోపాధ్యాయిని ఐ.రామలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

గెలుపొందిన వారితో ఉపాధ్యాయులు

ఎంపికైన కానిస్టేబుళ్లు 19న హాజరు కావాలి: ఎస్పీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ కొలువులకు ఎంపికైన వారు ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ఏలూరులోని పోలీసు కల్యాణ మండపానికి హాజరు కావాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు వెళ్లేవారు ఈ నెల 20న ఏలూరులోని పోలీసు పరేడ్ మైదానానికి హాజరు కావాలన్నారు. శిక్షణ కేంద్రంలో రిపోర్టు చేయాల్సిన వారు ఈ నెల 21న విజయనగరం/అనంతపురం పీటీసీలకు చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

21న పల్స్ పోలియో

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తామని డీసీహెచ్‌ఎస్ పాల్ సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. 5 ఏళ్ల లోపు వయసు కలిగిన సుమారు 2 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామన్నారు. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా 1,709 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

టీసీసీ పరీక్షలకు దరఖాస్తు గడువు 27

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 27 వరకు గడువు విధించారని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత రూ.50 అపరాధ రుసుముతో పరీక్షల రుసుమును జనవరి 3లోగా చెల్లించవచ్చన్నారు. అనంతరం రూ.75 అపరాధ రుసుముతో జనవరి 6లోగా చెల్లించవచ్చన్నారు. అభ్యర్థులు దరఖాస్తు నకలుతోపాటు ఏడో తరగతి ఉత్తీర్ణత ధ్రువపత్రాన్ని ఏలూరులోని తన కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో ధనుర్మాస మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని మామిడి తోరణాలు, పచ్చి పూలు, అరటి బాదులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ధనుర్మాస మండపానికి రంగులు వేసి మెరుగులు దిద్దుతున్నారు. ఆలయంలో జరిగే సుప్రభాత సేవకు బదులుగా బుధవారం నుంచి తిరుప్పావై సేవ జరుగుతుందని ఆలయ ఈవో మూర్తి తెలిపారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు

మంత్రి నాదెండ్ల

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాన్ని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధ్యక్షత వహించిన మనోహర్ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ, పట్టిసీమ, తాడిపూడి తదితర ఎత్తిపోతల పథకాల నుంచి సాగు, తాగు నీటి సరఫరాకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డెల్టా సిస్టమ్ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు రబీ పంటకు సాగు నీరు, వేసవిలో ప్రజలకు తాగు నీరు సరఫరా నిమిత్తం 26 టీఎంసీల అవసరం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం 73.36 టీఎంసీల నీటిని సీలేరు కాంప్లెక్సు నుంచి సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు వివరించారు. కృష్ణా జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ విజయవాడలో బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిందని, దీనికి కారణం ఒక టన్నెల్ మాత్రమే ఉండటం కారణమన్నారు. రెండో టన్నెల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జనవరి చివరి వారం నుంచి పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఆ సమయంలో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మొదటి టన్నెల్ నుంచి తాత్కాలికంగా కాలువ నిర్మించి నీటిని సరఫరా చేస్తామన్నారు. ఏలూరు జిల్లాకు తాగు నీటికి నిర్దేశించిన 800 క్యూసెక్కుల నీటికిగాను 400 మాత్రమే సరఫరా చేయడానికి వీలవుతుందని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు రెండు ప్రధానమైనవేనన్నారు. నీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎమ్మెల్సీ గోపిమూర్తి, ఎమ్మెల్యేలు ధర్మరాజు, ప్రభాకర్, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తదితర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మనోహర్, చిత్రంలో కలెక్టర్, జేసీ

రైతేరాజు

నూతన ఒరవడి.. లాభాల దిగుబడి..!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామానికి చెందిన రైతు దాసరి అప్పారావు ఏడాది పొడవునా ఆదాయం గడించాలనే తలంపుతో ముందడుగు వేశారు. చిన్నతనం నుంచే వ్యవసాయం అంటే అప్పారావుకు మక్కువ ఎక్కువ. తండ్రి ఇచ్చిన సుమారు 5 ఎకరాల్లో తొలి రోజుల్లో వరి, మొక్కజొన్న సాగు చేశారు. వాటిల్లో ఆశించినంత ఆదాయం రాకపోవడంతో కూరగాయల సాగు చేయాలని భావించారు. దీంతో రెండేళ్ల కిందట తనకున్న పొలంతోపాటు మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని పుచ్చపాదులు పెట్టి లాభాలు గడించారు. అనంతరం తన స్నేహితుల సూచనల మేరకు టమాటా సాగు చేయాలని అనుకున్నాడు. ఇందుకోసం రాయపూర్‌లోని నర్సరీల నుంచి ఒక్కో మొక్క రూ.12 చొప్పున కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకొచ్చారు. ఎకరాకు నాలుగు వేల మొక్కల చొప్పున 5 ఎకరాల్లో నాటారు.

స్టేకింగ్ పద్ధతిలో టమాటా సాగు

మొక్కలు సహజంగా ఎదిగేలా..

సాధారణంగా టమాటా మొక్కలను నేలపై సమదూరంలో నాటి సహజంగా ఎదగనిస్తారు. అయితే అప్పారావు అందుకు భిన్నంగా స్టేకింగ్ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ముందుగా టమాటా మొక్క మొదట్లో నిటారుగా ఓ కర్ర పాతి, దానికి మొక్క చివర తాళ్లతో కడతారు. దీంతో మొక్క ఏపుగా పెరిగే కొద్దీ నేలపై వాలకుండా నిలబడుతుంది. వంగ కాండానికి టమాటా మొక్కను అంటుగా కట్టి తీసుకొచ్చారు.

ఉత్తమ సస్యరక్షణతో.. టమాటా సాగులో అప్పారావు ఉత్తమ సస్యరక్షణ చర్యలు అవలంబిస్తున్నారు. పంట వేసే ముందు వ్యవసాయ క్షేత్రంలో పశువుల పెంట వేసి దున్ని, అనంతరం మల్చింగ్ షీటు వేసి మొక్కలు నాటారు. మొక్క మొదట్లో వర్మీకంపోస్టు, వేరుశెనగ చెక్క పిండి ఇతర పోషకాలు మిళితమైన కషాయాలను పోశారు. మిగతా రసాయనాలను డ్రిప్ ద్వారా తోటకు అందిస్తున్నారు.

ఎకరాకు 60 టన్నుల పైనే..

స్టేకింగ్ విధానం ద్వారా టమాటా సాగు చేస్తున్నా. దీని వల్ల కర్రలు నిలబెట్టడం, ఇతర పనులకు ఎకరాకు రూ.5లక్షలు వరకు ఖర్చవుతుంది. సాధారణ పద్ధతి కన్నా ఈ నూతన విధానంలో కాయ నాణ్యత, దిగుబడి చాలా బాగుంది. ఎకరాకు 60 నుంచి 70 టన్నులు వస్తుంది. మూడు రోజులకు 1.5 టన్నులు కోసి ట్రేలలో జంగారెడ్డిగూడెం మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నా. ఖర్చులు పోనూ ఎకరాకు రూ.లక్షన్నర ఆదాయం వస్తోంది' అని రైతు అప్పారావు తెలిపారు.

వరి నాట్లు వేసే క్రమంలో జాగ్రత్త

మార్టేరు, న్యూస్‌టుడే: వరి పొలంలో నాట్లు వేసే క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ... మూనల సంఖ్య పెంచాలి. నాట్లు పైపైన వేయించాలి. దీని వల్ల పిలకలు ఎక్కువగా తొడిగి 20 శాతం మేర దిగుబడులు పెరిగినట్లు పరిశోధనలో తేలింది.

ప్రశ్న: మిరప పంటలో కాయకుళ్లు ఎలా నివారించాలి ?

సమాధానం: మిరపతోపాటు కోకో పంటలను కాయకుళ్ల తెగులు ఆశించి నష్టం కలిగిస్తుంది. తెగులు ఆశించిన పూత, పిందె, కొమ్మలను ఎప్పటికప్పుడు ...

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త(కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం)

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

మీరు అడగొచ్చు: 73826 33692

భూసార పరీక్షలు కీలకం

... చాలి. వి ఆకారంలో లేదా ఇనుప పైపును నేలలో గుచ్చి నాలుగు నుంచి ఆరు అంగుళాల లోతు వరకూ మట్టి సేకరించాలి. అన్ని చోట్లా తీసిన మట్టిని ఒక సంచిపై లేదా పాత్రలో వేసి కలిపి చెత్త లేకుండా శుభ్రపరచాలి. ఆ మట్టిని ఎండబెట్టి చూర్ణం చేసి జల్లెడ పట్టాలి. ఆ మిశ్రమం నుంచి కొంత నమూనా తీసుకుని పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు తీసుకువెళ్లాలి.

... 2శాతం, సాగును బట్టి కాల్షియం, మెగ్నీషియం, ఎలక్ట్రికల్ కండక్టివిటీ, ఐరన్, ఉప్పుశాతం ఉండేలా చూడాలి. అమ్మోనియం 0.4నుంచి 1, నైట్రైట్ 0.2లోపు, హైడ్రోజన్ సల్ఫైడ్ 0.4 శాతం కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే భూసార పరీక్షలోనే ఈహెచ్‌పీ కూడా చేయించి లేదని నిర్ధారించుకున్న అనంతరం సాగు ప్రారంభించాలి.

పొగాకులో కొత్త వంగడం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ (ఎన్ఐఆర్‌సీఏ- సీటీఆర్ఐ) కేంద్రం ద్వారా రూపకల్పన చేసిన ఎఫ్‌సీజే-11 రకం వర్జీనియా పొగాకు వంగడం నాణ్యతతో అధిక దిగుబడి ఇస్తోందని క్రాప్ డెవలప్‌మెంట్ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కేశంశెట్టి సరళ తెలిపారు. జీలుగుమిల్లి కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషుమాధవ్ తోడ్పాటుతో దీనిని రూపొందించామని, దీని సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి తోటలు వేయిస్తున్నామని ఆమె తెలిపారు.

ఎన్నో ప్రయోజనాలు.. ఎఫ్‌సీజే-11 సీటీఆర్ఐ నవీన పేరుతో ఈ రకం పొగాకు వంగడాన్ని రూపొందించారు. సాధారణంగా సాగు చేసే ఇతర రకం వంగడాల కన్నా దీని ద్వారా రైతులు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని, ఈ విత్తనం వర్షాలను తట్టుకుని నిలబడుతుందని రూపకర్త సరళ తెలిపారు. సాధారణ రకం హెక్టారుకు 3,300 కిలోల దిగుబడి ఇస్తే ఇది 3,800 కిలోల వరకు ఇస్తుందన్నారు. తక్కువ నత్రజనితో మెరుగైన పోషక వినియోగ సామర్థ్యంతో ఈ రకం మొక్క ఎదుగుతుందన్నారు. నల్లకాడ, ఆకుమచ్చ వంటి తెగుళ్లను తట్టుకుంటుందన్నారు. 26 నుంచి 28 ఆకుల వరకు మొక్క తల తుంచుకోవచ్చని ఆమె వివరించారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి కోరారు. సదరు ఉద్యోగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. వీరికి ఎమ్మెల్సీ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సహకార రంగంలో రైతులకు, ప్రజలకు సేవలు అందిస్తున్న ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం తగిన దృష్టి సారించాలన్నారు. ఐకాస జిల్లా నాయకుడు సత్యనారాయణ మాట్లాడుతూ సొసైటీ ఉద్యోగులకు 36 జీవో అమలు చేయాలని, వేతన సవరణ చేయాలన్నారు. ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. అనంతరం జిల్లా సహకార అధికారి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.

శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

వృద్ధులను బెదిరించి.. రూ.99 లక్షలు లాగేసి..

- డిజిటల్ అరెస్టును ఛేదించిన పోలీసులు
- రూ. 14.11 లక్షలు స్వాధీనం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలో వృద్ధ దంపతులను డిజిటల్ అరెస్టు పేరిట మోసగించిన సైబర్ నేరగాడ్ని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం.నాగరాజు వెల్లడించారు. స్థానిక గంధం అపార్టుమెంటులో ఉంటున్న వృద్ధ దంపతులకు మహారాష్ట్రకు చెందిన ప్రీతమ్ ధర్మేంద్రమౌర్య ఈ ఏడాది ఏప్రిల్ 22న ఫోన్ చేశాడు. మీ పిల్లలను తీవ్రమైన కేసుల్లో ఇరికిస్తామంటూ బెదిరించాడు. దాంతో భయపడిన వృద్ధ దంపతులు దఫదఫాలుగా రూ.99 లక్షలు అతను చెప్పిన బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. డిజిటల్ అరెస్టు అనే విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించి సెప్టెంబరు 10న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, డీఎస్పీ ఆర్.జి జయసూర్య సూచనలతో ఎస్సై కె.మోహనవంశీ, సిబ్బంది బృందాలుగా ఏర్పడ్డారు. బ్యాంకు ఖాతాల నుంచి నగదు డ్రా చేసిన విధానం, ఏఏ ఖాతాలకు వెళ్లాయో విచారించగా.. ముంబయికి చెందిన 19 ఏళ్ల విద్యార్థి సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. పోలీసులు అక్కడికి వెళ్లి అతని పట్టుకుని డిజిటల్ అరెస్టు సమయంలో వినియోగించిన సిమ్‌లు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని సిమ్‌లను కాల్చేసినట్లు గుర్తించారు. దాదాపు 50కి పైగా సిమ్‌లను మారుస్తూ నగదును వివిధ ఖాతాలకు మళ్లించాడు. కొన్ని ఖాతాల్లోకి చేరిన రూ.14.11 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇతర దేశాలకు చెందిన ముఠాతో నిందితుడికి ఉన్న సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగరాజు

లైంగిక దాడికి పాల్పడ్డ మారు తండ్రి అరెస్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కూతురిపై లైంగిక దాడికి పాల్పడిన మారు తండ్రిని లక్కవరం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ సుస్మిత వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన ఓ బాలికపై.. ఆమె తల్లితో సహజీవనం చేస్తున్న బోడా రవి కొద్ది నెలలుగా లైంగిక దాడికి పాల్పడుతున్నాడు. దీనిపై బాలిక తల్లి లక్కవరం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పోక్సో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా నిందితుడు రవిని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్ ఆధ్వర్యంలో లక్కవరం ఎస్సై జబీర్ మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణ శివారులో అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ సుస్మిత

చెరువుల్లో దుకాణాలు నిర్మిస్తే స్వాధీనం: కమిషనర్

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: చెరువు భూమిలో అద్దెలకు ఇచ్చేందుకు కడుతున్న దుకాణాలు, వాణిజ్య సముదాయాలు పురపాలక సంఘం స్వాధీనం చేసుకొని వేలం ద్వారా అద్దెలకు ఇస్తామని జంగారెడ్డిగూడెం కమిషనర్ కె.వి.రమణ హెచ్చరించారు. 'చెరువు చూపలేరు.. చెర ఆపలేరు' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కమిషనర్ కె.వి.రమణ స్పందించారు. పలు చెరువుల్లో కడుతున్న దుకాణాలు, చర్చిలు, వాణిజ్య సముదాయాలను ఆయన టీపీవో చంద్రశేఖర్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. నోటీసులు అందజేసినట్లు చెప్పారు.

22న మన్యం బంద్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: రంపచోడవరం పోలవరం పేరుతో కొత్త జిల్లాను ఏర్పాటు చేసి పోలవరం నియోజకవర్గాన్ని అందులో కలపాలని కోరుతూ ఈ నెల 22న మన్యం బంద్‌ను నిర్వహించనున్నట్లు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా సాధన కమిటీ ప్రతినిధి తెల్లం రామకృష్ణ తెలిపారు. బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బుట్టాయగూడెంలో ప్రచార కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ పోటీలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 17న మండల స్థాయి సైన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ మంళవారం తెలిపారు. మండల స్థాయిలో విజేతలకు ఈ నెల 19న జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాల్సి ఉన్నందున వారికి మినహాయింపు ఇచ్చి మిగతా తరగతుల వారు మాత్రమే పోటీల్లో పాల్గొనేలా చూడాలని వెల్లడించారు.

రహదారి ప్రమాదంలో మహిళ మృతి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడ్డ మహిళ పై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బుట్టాయగూడెం మండలం అంతర్వేదిగూడేనికి చెందిన పట్టెల మంగ(50) అదే గ్రామంలో వీఆర్ఏగా పనిచేస్తున్నారు. విధుల అనంతరం సచివాలయంలో గుమస్తాగా పనిచేస్తున్న తగరం వెంకట్రావుతో కలిసి ఇంటికి వెళ్తూ.. పంచాయతీ మోటార్‌కు సంబంధించిన సామగ్రి కొనుగోలు చేయాలని వెంకట్రావు చెప్పడంతో ద్విచక్రవాహనంపై ఇద్దరూ జంగారెడ్డిగూడెం వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో జంగారెడ్డిగూడెం పట్టణంలోని బుట్టాయగూడెం రోడ్డుపై రామాలయం సమీపంలో వారి ద్విచక్రవాహనం అదుపుతప్పింది. ఈ ప్రమాదంలో మంగ కిందపడిపోగా.. అదే సమయంలో అటుగా వెళ్తున్న లారీ ఆమె పైనుంచి వెళ్లింది. తల ఛిద్రమై.. మంగ ఘటనాస్థలిలోనే మృతి చెందారు. స్థానికుల సమాచారంతో ట్రాఫిక్ ఎస్సై ప్రమాదస్థలికి చేరుకుని మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు.

మంగ (పాత చిత్రం)

ఆర్కిటెక్ట్, ఇంజినీరు, సర్వేయర్లకు లైసెన్సుల జారీ

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలోని 27 మండలాల్లో గల గ్రామ పంచాయతీల పరిధిలో లేఅవుట్లు, భవన నిర్మాణ ప్లాన్లు తయారు చేయడం, పనులు పర్యవేక్షించేందుకు ఆర్కిటెక్ట్, ఇంజినీరు, సర్వేయర్-1, సర్వేయర్-2లకు కొత్త లైసెన్సులు జారీ చేయడంతోపాటు పాత లైసెన్సులు పునరుద్ధరిస్తామని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) కె.అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఈ నెల 18 నుంచి ఏలూరులోని డీపీవో కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో అభ్యర్థులు దరఖాస్తులు ఉచితంగా పొందొచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను, డిమాండ్ డ్రాఫ్టులను ఈ నెల 30లోగా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆ తర్వాత వచ్చే దరఖాస్తులను స్వీకరించేది లేదన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

'ప్రధానోపాధ్యాయిని, డిప్యూటీ వార్డెన్‌లను విధుల్లోకి తీసుకోవాలి'

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ఓ విద్యార్థిని గర్భం దాల్చిందనే నెపంతో సస్పెండ్ చేసిన ప్రధానోపాధ్యాయిని, డిప్యూటీ వార్డెన్‌లను అధికారులు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ...

ఏసీబీ పేరిట సొమ్ము కాజేసిన.. అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారుల పేరిట సబ్ రిజిస్ట్రార్‌ను మోసగించి సొమ్ము కాజేసిన కేసులో అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్లను ...

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

92.7 FM Rajahmahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds
BUSINESS SERVICES
REAL ESTATE
HOUSE FOR SALE
JOBS
గమనిక

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

మంత్రి లోకేశ్‌తో ఎంపీ మహేశ్ భేటీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సోమవారం రాత్రి దిల్లీలో ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ నివాసానికి విచ్చేశారని ఎంపీ కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలకు మహేశ్ కుమార్ నివాసంలో విందు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ ఎంపీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారని తెలిపారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల గురించి సమావేశంలో ఎంపీతో మంత్రి చర్చించారని తెలియజేశారు.

పాఠశాలకు రారు.. పట్టించుకోరు

గణపవరం, న్యూస్‌టుడే: అప్పన్నపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన ఏకోపాధ్యాయుడు తరచూ సెలవులు పెడుతుండటంతో విద్యార్థులకు బోధన సక్రమంగా జరగడం లేదు. గత నెలలో పది రోజులకుపైగా ఉపాధ్యాయుడు సెలవులు పెట్టడంతో పిల్లలు చదువులో వెనకబడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీఆర్పీలు ఆన్‌లైన్ హాజరు... దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ ఆవాల నిరీశ ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలకు వచ్చి నిరసన తెలిపారు. ఉపాధ్యాయుడు సరిగా రాకపోవడంతో పిల్లల్ని ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నామన్నారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.

అమ్మవారికి సారె సమర్పణ

ఊరేగింపుగా సారె తీసుకొస్తున్న భక్తులు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు తూర్పు వీధిలోని గంగానమ్మవారి జాతరలో భాగంగా మంగళవారం డప్పు వాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చిన సారెను అమ్మవార్లకు సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ఇబ్బందులు ఉండవిక

ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం సచివాలయాలు, ఆర్‌ఎస్‌కే, ఆరోగ్య కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించింది. కానీ, నిధుల లేమితో వీటిలో చాలా వరకు పనులు మొదలుకాలేదు. మరికొన్ని భవనాల పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ప్రజల ఇబ్బందులు గుర్తించిన కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేసేందుకు చొరవ తీసుకుంది. తాజాగా నిధులు మంజూరు చేయడంతో పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ అధికారులు తదుపరి కార్యాచరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

అద్దె భవనాల్లో సమస్యలు...

- ఆరోగ్య కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగడంతో గదులు, పరిశుభ్రత, మరుగుదొడ్డి, నీరు వంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.
- భవనాలు ఇరుకుగా రేకుల షెడ్లలో ఉండటం, చిన్న గదుల్లో స్థల సమస్యలతో అత్యవసర సేవలకు అంతరాయం ఏర్పడుతోంది.
- సరైన సమయంలో అద్దె చెల్లించకపోతే యజమానుల నుంచి ఒత్తిడితో సిబ్బంది చేతి నుంచి అద్దె చెల్లిస్తున్నారు. దీంతో రోగులకు సరైన వైద్య సేవలు అందకుండా పోతున్నాయి.

నిడమర్రు మండలంలో

ప్రాంతం	విడుదలైనవి (రూ. లక్షల్లో)
అడవికొలను	11.4
బావాయిపాలెం	15
క్రొవ్విడి	11.9
తోకలపల్లి	13
నిడమర్రు	17
డి.గోపవరం	16.70
పెదనిండ్రకొలను	15

నిడమర్రులో అసంపూర్తిగా భవనం

మార్చి చివరికి

మండల పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాల పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించిందని, వచ్చే ఏడాది మార్చి చివరికి పనులు పూర్తి చేయనున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ ప్రవీణ్ తెలిపారు.

చిరుధాన్యాల సాగుతో రైతులకు లాభాలు

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: తక్కువ ఖర్చుతో చిరు ధాన్యాల పంటలు సాగు చేసి రైతులు లాభాలు పొందొచ్చని ఏలూరు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కె.వరకుమార్, నాగేంద్రకుమార్ పేర్కొన్నారు. పెదవేగి మండలంలోని జాతీయ పథకంలో భాగంగా న్యాయంపల్లిలో మంగళవారం చిరుధాన్యాల సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చిరుధాన్యాల సాగులో మెళకువలు, ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులకు సంకరజాతి జొన్నకర విత్తనాల ప్యాకెట్లను అందజేశారు. మండల వ్యవసాయాధికారి సీహెచ్.శ్రీనివాసరావు, జిల్లా ఉప వ్యవసాయాధికారి శైలజ, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అనీలాకుమారి, ఉద్యానశాఖ మండల హెచ్‌వో ఎం.రత్నమాల పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామికి ప్రత్యేక అభిషేకాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దత్తాత్రేయ క్షేత్రంలో సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు, విశేష అలంకరణలు చేశారు. కృష్ణాంగారక చతుర్థి సందర్భంగా అంగారక, సుబ్రహ్మణ్య ఆరాధనలు చేశారు. భక్తులు ఆరాధన మంత్ర శ్లోకాలతో పూజలు చేశారు.

ఘనంగా గజ్జ పూజోత్సవం

కోలాట బృందంతో మేయర్ నూర్జహాన్

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఏలూరు ఒకటో పట్టణం రామనగర్ కాలనీలోని ప్రణవ పీఠంలో మంగళవారం మహిళా కోలాట బృందాల గజ్జ పూజ మహోత్సవం నిర్వహించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. కార్పొరేటర్ నరసింహారావు పాల్గొన్నారు.

గంగానమ్మ సేవలో మంత్రి

అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దుర్గేశ్, ఎమ్మెల్యే చంటి తదితరులు

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ఏలూరు గంగానమ్మ వారి జాతరలో మంగళవారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్థానిక దక్షిణ, పడమర వీధుల్లో మేడల్లో కొలువైన అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కొలుపుల కమిటీలవారు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నగర మేయర్ షేక్ నూర్జహాన్, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 22ఏ భూముల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఒక్క రోజులోనే జిల్లాలో 142 ఎకరాల భూమిని 22ఏ జాబితా నుంచి తప్పిస్తూ ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎన్నో కుటుంబాలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యలకు ఒక్క రోజులోనే ప్రభుత్వం పరిష్కార చర్యలు చేపట్టడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పెదపాడు మండలం వట్లూరులోని సుబేదారికుంట ప్రజల సమస్యలను సైతం మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

కష్ట పడితేనే గుర్తింపు

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించిన గ్రామ ప్రజలు

నిడమర్రు, న్యూస్‌టుడే: కష్టపడితే గుర్తింపు ఉంటుందని చెప్పడానికి పత్తేపురం గ్రామ ప్రజలే నిదర్శనమని ఎంఈవో 1 అనూరాధ అన్నారు. పత్తేపురం ఉన్నత పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను గ్రామ ప్రజలు మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సన్మాన సభలో మాట్లాడారు. ఈ గ్రామంలో పాఠశాల అభివృద్ధికి ప్రజలు చేస్తున్న సేవ మరువలేమన్నారు. పత్తేపురం నుంచి వెళ్లిన 8 మంది ఉపాధ్యాయులను జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు. సొసైటీ అధ్యక్షుడు పొత్తూరి నరసింహరాజు, మాజీ అధ్యక్షుడు పత్సమట్ల లక్ష్మీపతిరాజు, సాగిరాజు జానకిరామరాజు, పత్సమట్ల లక్ష్మీనారాయణరాజు, చొక్కాకుల సోమేశ్వరరావు, పట్ల శ్రీనివాసు, పత్సమట్ల సత్తిరాజు హెచ్ఎం మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలి

బొమ్మిడి (ఉంగుటూరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశలో పదో తరగతి కీలకమైందని, పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీవో రాజమనోహర్ సూచించారు. బొమ్మిడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న వంద రోజుల ప్రణాళికను మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుని పి.శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమకు కరెన్సీ నోట్లతో అలంకరణ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : ఏలూరు కొత్త బస్టాండ్ సమీపంలోని దాసాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రామభక్త హనుమాన్‌ను కరెన్సీ నోట్లు, సిందూర రత్నాలతో ప్రత్యేకాలంకరణ చేసి స్వామికి తమలపాకుల అర్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ప్రదర్శనశాలకు బౌద్ధ ఆయక స్తంభం

పినకడిమి(పెదవేగి) న్యూస్‌టుడే : పెదవేగి మండలం పినకడిమి గ్రామం ప్రధాన రహదారిలో క్రీస్తు శకం 2 లేదా 3 దశాబ్దాల నాటి బౌద్ధ ఆయక స్తంభం ఉండేది. ప్రస్తుతం స్థానికుల అంగీకారంతో ఏలూరు పురావస్తు ప్రదర్శనశాలకు తరలించారు.

పూడిక తీశారు.. మట్టిని మరిచారు

గణపవరం, న్యూస్‌టుడే: కాలువల ఆధునికీకరణ పేరుతో కూటమి ప్రభుత్వం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టింది. గణపవరం మండలంలో అత్యంత మెరక కాలువైన అగ్రహార గోపవరం ఛానల్ ఆయకట్టు రైతులకు రబీలో సాగు నీటి కష్టాలు ఎదురుకాకుండా ఉండేందుకు పొక్లెయిన్ సాయంతో పూడికతీత పనులను ఇటీవల పూర్తి చేశారు. కాలువలో తీసిన మట్టిని గణపవరం- పిప్పర ప్రధాన రహదారిని ఆనుకుని వేయడంతో రహదారి ఇరుకుగా మారింది. దీంతో ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకునేందుకు ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై చిలకంపాడు సెక్షన్ నీటిపారుదలశాఖ ఏఈ అనిల్ మాట్లాడుతూ స్థానిక పంచాయతీ సిబ్బందికి మట్టిని తొలగించేలా సూచించామన్నారు.

తాగునీరు వృథా.. పట్టదా వ్యథ

పెదవేగి మండలం సూర్యారావుపేటలో చెరువు వద్ద ఉన్న మంచి నీటి ట్యాంకుకు ఉన్న ఫిల్లింగ్ పైపు నుంచి తాగునీరు ట్యాంకు పిల్లర్‌పై కారుతూ వృథా అవుతోంది. దీని వల్ల పిల్లర్ నాచుపట్టి బీటలు వారుతోంది. అధికారులు స్పందించి సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సూర్యారావు పేట(పెదవేగి)

రేషన్‌బియ్యం పట్టివేత

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే: లారీలో అక్రమంగా తరలిస్తున్న 1,850 కేజీల రేషన్‌బియ్యాన్ని మంగళవారం కూచిపూడి వద్ద పట్టుకున్నట్లు ఎస్సై ఎం.హరిగోపాల్ తెలిపారు. కూచిపూడిలో లబ్ధిదారుల నుంచి సేకరించిన 1,850 కేజీల రేషన్ బియ్యాన్ని లారీలో కాకినాడ తరలిస్తుండగా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహసీల్దారు వీవీ రామారావుకు స్వాధీనం చేసి కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఓబిలిశెట్టి వెంకటసూర్యనారాయణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

21న పల్స్ పోలియో కార్యక్రమం

పెదపాడు, న్యూస్‌టుడే : ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ కృషి చేయాలని పెదపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంటోనీ కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం వైద్య, ఐసీడీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

పొదుల తొలగింపు

లక్ష్మీపురం(పెదవేగి), న్యూస్‌టుడే: దిబ్బగూడెం లక్ష్మీపురంలో విద్యుత్తు నియంత్రికకు అల్లుకున్న పిచ్చి మొక్కల తీగలను తొలగించారు. 'నిర్లక్ష్యంగా.. ప్రమాదకరంగా..' శీర్షికతో ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు అధికారి మురళీకృష్ణ స్పందించి, సిబ్బందితో పొదులు తొలగింపజేశారు.

ఆలయం వద్ద అన్నదానం

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే : అప్పనవీడులోని అభయాంజనేయస్వామి దర్శనానికి మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. 108 సార్లు ప్రదక్షిణలు చేసి భక్తులు మొక్కుబడులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సత్రం వద్ద హనుమాన్ జంక్షన్‌కు చెందిన రామిరెడ్డి నాగేశ్వరరెడ్డి, లక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈవో తారకేశ్వరరావు, పాలకమండలి ఛైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోటీల్లో విద్యార్థులు

మూర్తిరాజు వ్యక్తి కాదు శక్తి

కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల, గన్ని తదితరులు

నిడమర్రు, న్యూస్‌టుడే: మాజీ మంత్రి గాంధేయవాది చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ఒక వ్యక్తి కాదని శక్తి అని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. పత్తేపురంలో మంగళవారం మూర్తిరాజు, గాంధీ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మూర్తిరాజును భావితరాల వారు గుర్తుంచుకుంటారన్నారు. ఉన్నత పాఠశాల వద్ద సైకిల్ షెడ్డు, భోజనశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే: మూర్తిరాజు వ్యక్తి కాదని... వ్యవస్థని, విద్యావ్యాప్తికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని లయన్స్ క్లబ్ జిల్లా పూర్వపు గవర్నర్ ఈపూరి సత్యనారాయణ కొనియాడారు. విద్యాదాత, మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు జయంతిని నారాయణపురంలోని అరవింద శత జయంతి, మహాత్మా గాంధీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో మంగళవారం నిర్వహించారు.

గణపవరం, న్యూస్‌టుడే: గాంధేయవాది, విద్యా ప్రదాత శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు జయంతి వేడుకల్ని గణపవరంలోని శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి పాల్గొన్నారు.

గాంధీ భవనంలో బాలోత్సవం

విద్యార్థినుల భరతనాట్యం

నిడమర్రు, న్యూస్‌టుటే: గాంధీ భవనం అద్భుత కట్టడమని, దీనిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పలువురు నాయకులు పేర్కొన్నారు. నిడమర్రు మండలం పెదనింద్రకొలను గాంధీ భవనంలో మాజీ మంత్రి సర్వోదయ నాయకుడు చింతలపాటి వర ప్రసాదమూర్తిరాజు 106 వ జయంతి సందర్భంగా మంగళవారం బాలోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, క్విజ్, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు, మూర్తిరాజు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, సర్వోదయ మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు బాక్సింగ్ క్రీడాకారులకు బంగారు పతకాలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే : ఏలూరు బాక్సో ఫిట్‌లో బాక్సింగ్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులు సిహెచ్. వివేక్ వర్మ, కె.ఎల్.సాయి వెంకట్ ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర సీనియర్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో సత్తాచాటి స్వర్ణ పతకాలను సాధించారు. ఇరు బాక్సింగ్ క్రీడాకారులు 2026 జనవరిలో ఉత్తరప్రదేశ్ నోయిడా నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని శిక్షకుడు అవినాష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ సందర్భంగా పలువురు క్రీడాకారులు స్వర్ణాలు సాధించిన వర్మ, వెంకట్‌ను అభినందించారు.

వేతనాలు పెంచాలని వినతి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లు, పారిశుద్ధ్య కార్మికులకు ఫుల్ టైం వేతనాలు ఇవ్వాలని కోరుతూ స్వీపర్లు, శానిటేషన్ వర్కర్ల యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. నెలంతా పనిచేస్తే రూ. 4 వేలు, రూ. 6 వేలు మాత్రమే ఇస్తున్నారని, సామాజిక పింఛన్లు మా వేతనాలు ఒకే విధంగా ఉన్నాయని మంత్రి వద్ద కార్మికులు వాపోయారు. అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని యూనియన్ నగర అధ్యక్షులు బి. సోమయ్య తెలిపారు.

ఎంఈవోను నియమించాలని..

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని కుక్కునూరు మండలానికి రెగ్యులర్ ఎంఈవోను నియమించాలని 'నోబుల్ టీచర్స్ అసోసియేషన్' (ఎన్టీఏ) నాయకులు కోరారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర సహాధ్యక్షుడు భూక్యా రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. రాంబాబు తదితరులు మంగళవారం డీఈవో వెంకట లక్ష్మమ్మకు వినతి పత్రం అందజేశారు.

స.హ.చట్టంపై అవగాహన

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ పేర్కొన్నారు. డీపీవో కార్యాలయంలో స.హ. చట్టంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవడం మీ హక్కు.. చెప్పడం బాధ్యత అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పాస్‌పోర్ట్ పోయినది

పడాల దుర్గాపరదేశి, W/o. పడాల భార్గవ్, ఫ్లాట్ నం: 28, శ్రీ శివ సాయి నిలయం బ్లైండ్ హాస్టల్ వీధి, బాలాజీనగర్, KTR వీధి, చాటపర్రు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా. అను నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నం: W8099882ను మా ఇంటి వద్ద నుండి ఫైర్‌స్టేషన్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావునా దొరికిన పై అడ్రస్‌లో గాని ఈ క్రింది సెల్ నంబరుకు గాని తెలుపగలరని మనవి చేస్తూ..

సెల్: 99634 58111

నా క్లయింట్ ఏలూరు జిల్లా పెదవేగి మండలం, కూచింపూడి గ్రామ కాపురస్తులు చిలుకూరి వెంకటేశ్వరరావు గారి కుమారుడు చిలుకూరి ప్రసాద్ గారు ఇచ్చిన సంజాయిషీపై

నా క్లయింట్ ది.05.03.2018 తేదిన శ్రీ చిలుకూరి వెంకటేశ్వరరావుగారి భార్య ఝాన్సీ లక్ష్మీబాయి వగైరాలు కలిసి ఏలూరు S.R.O నందు పాలీఖత్తు దస్తావేజు నెం.2381/2018 రిజిస్ట్రీ పొంది సదరు ఆస్థి వీరి స్వాధీన హక్కుభుక్తములో కలదు.

సదరు ఆస్థికి సంబంధించిన లింకుడాక్యుమెంట్ రిజిష్టార్ క్రయ దస్తావేజు అనగా ది.10.12.1980వ తేదిన శ్రీ వంతల రామయ్య వద్దనుండి చిలుకూరి వెంకటేశ్వరరావు వగైరాలు నుండి క్రయం పొంది ఏలూరు S.R.O నందు రిజిష్టారు కాబడినది. ది.08.12.2025 తేదిన లింక్ దస్తావేజు నెం.5268/1980 నా క్లయింట్ ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ నిమిత్తం పెదవేగి జిరాక్స్ సెంటర్‌కు క్లయింట్ ద్విచక్రవాహనములో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. తిరిగి ఎంత వెదికినా దొరకలేదు.

సదరు దస్తావేజు పై ఏదైనా లావాదేవీలు జరిపినా యెడల అవి చెల్లనేరవు సదరు లావాదేవీలు నా క్లయింట్‌ను బైండ్ చేయవు.

మాండ్రు రాజేంద్ర అడ్వకేట్,
ఏలూరు, సెల్ : 9440117997

జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాలు బాగుండాలంటే మనమంతా విద్యుత్తు పొదుపు పాటిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తూ జీవనం సాగించాలని విద్యుత్తు ఈఈ కె.ఎం. అంబేడ్కర్ విద్యుత్తు సూచించారు. జాతీయ విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏలూరులోని విద్యుత్ భవన్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అసిస్టెంట్ ఇంజినీర్ పి. రాంబాబు, నాయకులు తరుగా రామకృష్ణ, బి. విజయలక్ష్మి కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేత

ఉంగుటూరు, న్యూస్‌టుడే: నారాయణపురం జడ్పీ ఉన్నత పాఠశాలలోని భోజనశాలకు రూ.25 వేలు విలువ చేసే ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఇతర విద్యుత్తు పరికరాలు సమకూరాయి. చేబ్రోలుకి చెందిన ప్రవాసాంధ్రుడు శ్రీధర్ ఆర్థిక సాయం చేశారు.

సాంస్కృతిక వారోత్సవాలు

అరచేతికి గోరింటాకును ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ మహిళా కళాశాలలో సాంస్కృతిక వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా మంగళవారం మెహందీ, కేశాలంకరణ, పద్యపఠనం, సంగీత పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందే వారికి ముగింపు వేడుకలో బహుమతులను అందజేస్తామని కళాశాల ప్రతినిధులు తెలిపారు.

సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభ

ఉద్యోగాలకు ఎంపికైనవారితో కళాశాల యాజమాన్యం, సంస్థ ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రముఖ గ్లోబల్ ఐటీ సంస్థ ఎన్‌టీటీ డేటా బిజినెస్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో మంగళవారం సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఆ కళాశాల విద్యార్థులు 24 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గ్రాడ్యుయేట్ ఇంజినీర్ ట్రైనీలుగా (జీఈటీ) ఎంపికైన వీరికి వార్షిక వేతనం రూ.3.6 లక్షలు లభిస్తుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ జాస్తి మల్లికార్జునుడు, సీఆర్‌ఆర్ విద్యాసంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు కొండా హరిరామకృష్ణరాజు, ప్రధానాచార్యుడు కె. వెంకటేశ్వరరావు అభినందించారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయరాయి శాఖ

ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతు సోదరులకు, పారిశ్రామిక వేత్తలకు విశేష సేవలు అందిస్తూ.. నేడు విజయరాయి శాఖ 43 సంవత్సరములు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బ్రాంచి మేనేజర్ T. వరహాలరావు గార్కి, బ్యాంకు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

P.B. రంగరాజన్ — పాల కేంద్రం అధ్యక్షులు, విజయరాయి

P.B. శ్రీనివాసకృష్ణ — Ex. సర్పంచ్, విజయరాయి

వార్షికోత్సవ శుభాకాంక్షలు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయరాయి శాఖ

ఖాతాదారులకు, డిపాజిటర్లకు, రైతు సోదరులకు, పారిశ్రామిక వేత్తలకు విశేష సేవలు అందిస్తూ.. నేడు విజయరాయి శాఖ 43 సంవత్సరములు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బ్రాంచి మేనేజర్ T. వరహాలరావు గార్కి, బ్యాంకు సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నాగభైరవ దశరథరామయ్య
విజయరాయి

ఇంటి వద్దకే రికవరీ సొత్తు

బాధితులకు సొత్తు అందజేస్తున్న భీమడోలు పోలీసులు

భీమడోలు, న్యూస్‌టుడే: జిల్లా ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ సూచనలతో పోలీసులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చోరీ కేసుల్లో రికవరీ చేసిన సొత్తును వాటిని పోగొట్టుకున్న బాధితుల ఇళ్లకు వెళ్లి మరి మంగళవారం అందచేయడం విశేషం. భీమడోలు పోలీసు స్టేషన్ పరిధిలో గతంలో చోరీకి గురై రికవరీ చేసిన 28 చరవాణులను, రెండు వేర్వేరు దొంగతనం కేసుల్లో రికవరీ చేసిన 17 కాసుల బంగారు, వెండి ఆభరణాలను సీఐ యు.జె.విల్సన్, ఎస్ఐ మదీనాబాషా తమ సిబ్బందితో కలిసి వెళ్లి అప్పగించారు.

గణపవరం, న్యూస్‌టుడే: శీతాలం కొండేపాడుకి చెందిన పిచ్చెట్టి లక్ష్మీ దుర్గాభవాని గత నెలలో 88 గ్రాముల బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచి బయటకు వెళ్లగా చోరీ జరిగింది. కేసు నమోదు చేసిన పోలీసులు బంగారు ఆభరణాలను రికవరీ చేసి సీఐ నక్కా రజినీ కుమార్, ఎస్సై ఎం.మణికుమార్, హెడ్‌కానిస్టేబుల్ రత్నప్రసాద్ బృందం మంగళవారం ఆమె ఇంటికి వెళ్లి అందజేశారు. 18 చరవాణులు, 10 ద్విచక్ర వాహనాలను సైతం వారి యజమానులకు అందించారు.

ఉంగుటూరు, న్యూస్‌టుడే: చేబ్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజలు పోగొట్టుకున్న 16 చరవాణులను పోలీసులు రికవరీ చేశారు. వాటిని ఎస్సై మామిడాల సూర్యభగవాన్ మంగళవారం స్వయంగా బాధితుల ఇళ్లకు వెళ్లి చరవాణులు అందజేశారు.

పెదవేగి, న్యూస్‌టుడే: తన ఇంట్లో దొంగతనం జరిగిందని నక్కా సుధాకర్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ సీహెచ్.రాజశేఖర్, ఎస్సై ఎం.హరిగోపాల్ తన సిబ్బందితో కలిసి రూ.75,000 వేల నగదుతో పాటు 14.420 గ్రాముల బంగారం, 158.200 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేశారు.

దెందులూరు, న్యూస్‌టుడే: సోమవరప్పాడులోని టాటా మోటార్స్‌లో చోరీకి గురైన రూ.1.08 లక్షల సొత్తును బాధితుడు యర్రంశెట్టి ప్రభాకర్‌కు దెందులూరు పోలీసు స్టేషన్ ఎస్సై శివాజీ మంగళవారం అందజేశారు.

రహదారి ప్రమాదంపై కేసు

పెదవేగి (పెదపాడు), న్యూస్‌టుడే : ఈ నెల 11న జరిగిన రహదారి ప్రమాదంపై ఆసుపత్రివర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు పెదవేగి ఎస్సై ఎం.హరిగోపాల్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన రాజనాల ఫణీంద్రకుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఏలూరు వెళ్లేందుకు రహదారి పక్కన నిలుచున్నారు. వేల్పుచర్ల నుంచి కొప్పాక వైపు వెళుతున్న లారీ వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఫణీంద్రకుమార్(24)తో పాటు అతని నాయనమ్మ, తల్లి, చెల్లి, పెద్దమ్మలకు గాయాలు కావడంతో ఏలూరులోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలు మాకు పంచి ఇచ్చి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మా ఇంటి దీపం, మా ఇంటి ఇలవేల్పు, దివికేగిన శ్రీమతి కూనపరాజు శకుంతల గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కూనపరాజు శకుంతల గారు
W/o కీ॥శే॥ కూనపరాజు వెంకట రాయపరాజు గారు
(మాజీ సర్పంచ్, పెదనింద్రకొలను)
జననం: 4-4-1934, నిర్యాణం: 4-11-2025

కుమారులు: కూనపరాజు శివరామకృష్ణ సోమరాజు - కోడళ్ళు: విజయలక్ష్మి
కూనపరాజు కుమార సోమరాజు - శారద
కుమార్తెలు: ఇందుకూరి విజయలక్ష్మి - అల్లుళ్ళు: కీ॥శే॥ సత్యనారాయణరాజు
ఇందుకూరి భారతి - కీ॥శే॥ సత్యప్రసాదరాజు
మంతెన అనురాధ - రామకుమార్‌రాజు
మరియు మనుమలు, మనుమరాండ్రు, కుటుంబ సభ్యులు

త్రయపక్షము (45వ రోజు): ది. 18-12-2025 గురువారం పెదనింద్రకొలను గ్రామంలో మా స్వగృహమందు జరుపబడును.

(c) eenadu

పోలవరం

•పోలవరం •చింతలపూడి

కోకో సాగు యాజమాన్య పద్ధతులపై అవగాహన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కోకో గింజల నాణ్యతను పెంచడంలో సోలార్ క్రాఫ్ట్ డ్రయర్లు దోహదపడతాయని మండల ఉద్యాన శాఖాధికారి ధీరజ్ లక్ష్మణ్ రైతులకు సూచించారు. కోకో సాగులో కాయ కోత అనంతరం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులపై రామానుజపురంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు.

చింతలపూడి, న్యూస్‌టుడే: కోకో గింజల నాణ్యతపై రైతులు దృష్టి పెట్టాలని ఉద్యానశాఖ ఏడీ కె. సంతోశ్ అన్నారు. కోకో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై లింగపాలెం మండలం అయ్యపరాజుగూడెంలో రైతులకు ఉద్యానశాఖ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు.

విద్యాప్రదాత మూర్తి రాజు

మాట్లాడుతున్న ప్రసాద్‌బాబు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యవస్థాపకుడు చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు విద్యాప్రదాత అని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు అన్నారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని మూర్తి రాజు విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ జంగారెడ్డిగూడెం ఎస్‌డీఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూర్తి రాజు చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్ బోడపాటి వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ అప్‌ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సీతామహాలక్ష్మి ఆశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయండి

మాట్లాడుతున్న బాబ్జీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ కొదమ జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే మండలంలోని చక్రదేవరపల్లి, తాడువాయి గ్రామాల్లో శ్మశానవాటికల అభివృద్ధికి రూ.40 లక్షలు.. కేతవరం, అక్కంపేట గ్రామాల్లో వాటర్ వర్క్స్ నిమిత్తం రూ.4.25 లక్షలు ఎంపీ నిధులు మంజూరు కావడంతో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ నిధులు, జాతీయ ఉపాధి హామీ పథకం, కార్యాలయ జీత భత్యాలు ఇతర ఖర్చులకు సంబంధించి రూ.5 కోట్ల బడ్జెట్‌ను సమావేశంలో ఆమోదించారు. ఎంపీడీవో కేఆర్ఎస్కే ప్రసాద్, పరిపాలనాధికారి చుక్కా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లుగా ఆగుతూ.. సాగుతూ..

☛ అసంపూర్తిగా సచివాలయ భవనాలు ☛ ఇరుకు గదుల్లో సిబ్బంది ఇబ్బందులు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: సచివాలయ భవన నిర్మాణాలు పట్టణ, మండల పరిధిలో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. ఫలితంగా ప్రజలు, సిబ్బంది పడే బాధలు అన్నీ ఇన్నీ కావు. గత ప్రభుత్వ హయాంలో సకాలంలో గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. సచివాలయాల ఏర్పాటు సమయంలో సొంత భవనాలు లేక పాతవి, కమిటీ హాలు, ఇతర కార్యాలయాల్లో ప్రారంభించారు. దీంతో వాటిలో కొన్ని ఇరుకు గదులు, శిథిల భవనాలు కావడంతో సిబ్బంది భయంగా విధులు నిర్వహించాల్సి వస్తోంది.

కొద్దిపాటి పనులే మిగిలినా.. కొద్దిపాటి పనులు పూర్తి చేస్తే వినియోగంలోకి వచ్చే వాటిపైనా శ్రద్ధ చూపడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన చింతలపూడి పట్టణంతో పాటు మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పట్టణ పరిధిలో 5, మండలంలో 21 సచివాలయాలను మంజూరు చేశారు. పట్టణ పరిధిలోని అయిదు సచివాలయాల్లో ఒక్క భవనం మాత్రమే శ్లాబ్ వేయగా.. మిగిలిన నాలుగు పునాది దశలోనే నిలిచిపోయాయి.

బోయగూడెంలో పనులు సగంలో ఆగిపోయి ఇలా..

పట్టణ పరిధిలోని సచివాలయాలు:	5
పూర్తి చేసినవి:	0
మండలంలో మంజూరు:	21
పూర్తి చేసినవి:	12
నిర్మాణంలో ఉన్నవి:	9

వివిధ దశల్లో.. మండలంలో ఉన్న 21 సచివాలయాల్లో 12 పూర్తి కాగా.. మరో 9 భవనాలు వివిధ దశల్లో ఉన్నాయి. సీతానగరంలో నూతన భవనం పనులు చాలావరకు పూర్తయ్యాయి. చిన్న చిన్న పనులు చేస్తే భవనాన్ని వినియోగించుకోవచ్చని స్థానికులు చెబుతున్నారు. యర్రగుంటపల్లిలో రెండు సచివాలయాలు మంజూరు చేయగా.. వాటిలో ఒకటి పూర్తి చేశారు. మరొకటి నిర్మాణం మధ్యలో పనులు నిలిచిపోయాయి. ప్లాస్టింగ్ పూర్తి చేస్తే భవనం వినియోగించుకునే అవకాశం ఉన్నా.. ఆ దిశగా అడుగులు పడటం లేదు.

అధికారులు ఏమన్నారంటే.. 'సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పట్టణ పరిధిలోని సచివాలయాల భవనాల పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం.' అని కమిషనర్ రాంబాబు తెలిపారు. 'నిర్మాణంలో ఉన్న సచివాలయాల వివరాలు ఉన్నతాధికారులకు పంపాం. వారి సూచనల మేరకు పనులు ప్రారంభిస్తాం.' అని పంచాయతీరాజ్ ఏఈ జగన్నాథరావు తెలిపారు.

ప్రమాదాల నివారణకు సహకరించాలి

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఇటీవల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో నివారణకు సహకరించాలని ఎస్సై వి.చంద్రశేఖర్ సంబంధిత అధికారులను కోరారు. జాతీయ రహదారుల అథారిటీ సిబ్బందికి ఇటీవల ఎస్సై ప్రమాదాలపై నివేదిక ఇచ్చారు. దీనిపై ఎన్‌హెచ్ సిబ్బందితో కలిసి ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను మంగళవారం పరిశీలించారు.

గిరిజనుల సాగులో ఉన్న భూములను సేకరించొద్దు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: నిర్వాసితుల కోసం గిరిజనుల సాగులో ఉన్న భూములను అధికారులు సేకరించవద్దని ఏపీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం దుర్గారావు కోరారు. ఈ మేరకు జీలుగుమిల్లి తహసీల్దారు కార్యాలయంలో చింతూరు ప్రత్యేక ఉప కలెక్టర్ చంద్రశేఖర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైందని ఏఎస్పీ సుస్మిత తెలిపారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, దుకాణదారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. దుకాణాల ఎదుట సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్, దుకాణదారులు పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో వసతుల కల్పనకు చర్యలు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బయ్యనగూడెం, యర్రంపేట గ్రామాల్లో శ్మశానవాటికల్లో కనీస వసతుల కల్పనకు ఒక్కో దానికి రూ.20లక్షల వంతున ఉపాధి నిధుల మంజూరుకు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ కలెక్టరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెదేపా మండలాధ్యక్షుడు పారేపల్లి నరేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలను నియమించాలని ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్ కోరారు. బుట్టాయగూడెంలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతిపత్రం ఇచ్చారు. బుట్టాయగూడెం రాజీవ్‌నగర్ కాలనీలో గృహాలపై ప్రమాదకరంగా ఉన్న 11కేవీ విద్యుత్తు తీగలను తొలగించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ కోరారు. బుద్దులవారిగూడెంలో సీసీ రహదారులను నిర్మించాలని పెసా కమిటీ కార్యదర్శి బన్నే వినోద్ వినతిపత్రం ఇచ్చారు. బుట్టాయగూడెంలో ముస్లిం సోదరుల కల్యాణ మండపానికి భవనం, శ్మశానవాటికకు సీసీ రహదారి మంజూరు చేయాలని కోరుతూ మసీద్ కమిటీ కార్యదర్శి ఎస్ఏఏ బాజీ వినతిపత్రం అందజేశారు.

సంక్షేమం, అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి: చిర్రి

మహిళ నుంచి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: ప్రజల సంక్షేమంతో పాటు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన బుట్టాయగూడెం-జంగారెడ్డిగూడెం రహదారిని రూ.4.70 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. సీసీ రహదారుల నిర్మాణానికి రూ.30 కోట్లు మంజూరు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో విద్యుత్తు పొదుపు చిట్కాలను వివరించే ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు. ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఐటీడీఏ పీవో రాములు నాయక్, కూటమి నాయకులు పాల్గొన్నారు. సుమారు 420 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో జ్యోతి తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి తాలూకా ఏపీఎన్జీవో సమావేశం జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. తాలూకా ఏపీఎన్జీవో అధ్యక్షుడిగా అబ్రార్ హుస్సేన్, కార్యదర్శిగా వి.రమేశ్, సహాధ్యక్షుడిగా వట్టి గంగాధర్, ట్రెజరర్‌గా వీర్రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి నెరుసు రామారావు, ఆర్.హరినాథ్, మేరుగు ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వృక్షాల నరికివేత

లింగపాలెం (చింతలపూడి), న్యూస్‌టుడే: ధర్మాజీగూడెం నుంచి ఏలూరు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న భారీ వృక్షాలను నరికివేస్తున్నారు. విద్యుత్తు స్తంభాల ఏర్పాటు కోసం దాదాపు 20 ఏళ్ల కిందట నాటిన పెద్ద పెద్ద చెట్లను నరికివేస్తుండటంతో వాహనదారులు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెట్లను నరకకుండా స్తంభాలను పక్కన ఏర్పాటు చేసే వీలున్నా.. నరికేస్తుండటం గమనార్హం. ఇలా నరికిన చెట్ల కలపను వ్యాపారులకు అనధికారికంగా అమ్ముకుంటున్నారనే ఆరోపణలున్నాయి. అయితే ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం అడ్డుగా ఉన్న చెట్లను నరకాల్సి వస్తోందని విద్యుత్తు సిబ్బంది చెబుతున్నారు.

విరిసిన ప్రతిభ

'ఈనాడు' ఆధ్వర్యంలో పోటీలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక అక్షర ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7 నుంచి 10 తరగతి విద్యార్థులకు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిలో క్విజ్ పోటీలు జరగగా.. రేఖా చైతన్య, పరిటాల తేజశ్రీ, మద్దిపాటి ప్రక్షిత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల డైరెక్టర్ జి.శ్రీధర్, ప్రిన్సిపల్ ఎన్.సుభద్ర, ఉపాధ్యాయులు ఎన్.రవీంద్ర, భారతి తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారికి అందించేందుకు ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు అత్యంత ఉపయోగకరమని ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకి సంబంధించి మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్వేలో భాగంగా సచివాలయ ఉద్యోగులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తి వివరాలను సేకరించి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

విజేతకు సత్కారం

కామవరపుకోట, ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపికైన తిరుమలంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు పైడి రాజేశ్వరమ్మను మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. గుంటూరు జిల్లా పెదనందిపాడులో 45వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో శనివారం జరిగిన 60 ప్లస్ ఏజ్ గ్రూపులో 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ, మూడు కిలోమీటర్ల నడక పోటీలో ప్రథమ బహుమతి సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమెను శేషుకుమారి, సహ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు అభినందించారు.

పబ్లిక్ ప్రకటన (లెటర్ తేది: 16-12-2025)

ఇందుమూలముగా గ్రామ ప్రజలకు, భక్తులకు తెలియజేయునది ఏమనగా, ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, లక్కవరం గ్రామంలో యున్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి వారి దేవస్థానంను హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ పరిధిలోనికి చేర్చి, చట్టం 30/87 నందలి సెక్షన్ 43 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయుట మరియు సెక్షన్ 6 ప్రకారం పబ్లికేషన్ చేయుటకుగాను నిర్ణయించుట జరిగినది.

కావున యిందు విషయమై మీకు ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల ఈ ప్రకటన ఇచ్చిన తేది నుండి పది రోజుల్లో లిఖిత పూర్వకముగా శ్రీయుత జిల్లా ఎండోమెంట్స్ ఆఫీసర్, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏలూరు వారికి అందజేయవలెను.

సం/- **ప్రస్తుత మేనేజింగ్ ట్రస్టీ**, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రేశ్వరస్వామి వారి దేవస్థానం
లక్కవరం గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా

బాధితులకు సత్వర న్యాయం అందిస్తాం: ఏఎస్పీ

బాధితురాలికి బంగారం ఇస్తున్న సుస్మిత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: బాధితులకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉండి వారికి సత్వర న్యాయం అందేలా చూస్తారని ఏఎస్పీ సుస్మిత అన్నారు. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో నమోదైన కేసుల్లో స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తును బాధిత కుటుంబాలకు అందించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని 4 దొంగతనం కేసులకు సంబంధించి 27 గ్రా.బంగారు వస్తువులతో పాటు ఇతర చరవాణులు దొంగతనం కేసుల్లో 60 చరవాణులు, లక్కవరం, తడికలపూడి పోలీస్‌స్టేషన్ల పరిధిలో 26 చరవాణులను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు ఏఎస్పీ వెల్లడించారు. జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్ పాల్గొన్నారు.

కామవరపుకోట, ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల పోలీసుస్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన చోరీ కేసులలో పోగొట్టుకున్న సొమ్మును భీమడోలు సీఐ విల్సన్, ఎస్సై సుధీర్ బాధితులకు అందించారు.

పోలవరం: చోరీ సొత్తును నిందితుల నుంచి రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

టి.నరసాపురం: పుట్లగట్లగూడెం గ్రామానికి చెందిన ముగ్గుర్ని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొమ్ము రికవరీ బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేసినట్లు ఎస్సై జయబాబు తెలిపారు.

కిటకిటలాడిన మద్ది క్షేత్రం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామికి తమలపాకులతో అష్టోత్తరం చేశారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.2,53,844 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

IN THE COURT OF THE AGENT TO GOVT. (DISTRICT COLLECTOR) AT BHADRADRI KOTHAGUDEM
H.M.O.P. No. 75 OF 2025

BETWEEN:
Palakatla Venkata Sai Teja ... Petitioner
AND
Palakatla Harshitha ... Respondent
To
Palakatla Harshitha, W/o. Palakatla Venkata Sai Teja, D/o. Chettupally Srinivasa Rao, Age: 23 years, Occupation: Housewife, R/o: H.No. 4-27, Seethampeta, T-Narasapuram Village & Mandal, Bandivarigudem, Eluru District (Erst while West Godavari District), Andhra Pradesh-534456 Mobile: 9949924779.

Whereas the above named the petitioner has instituted the above H.M.O.P. against you. The said H.M.O.P. posted on **02-01-2026** for your appearance and answer.

Therefore you are here by directed to present either in person or through an advocate at 03-30 PM, before the above said court to answer the claim failing which the matter will be heard and determined, in your absence as set ex-parte.

"By Order of the Agent to Government Court"

Sd/- **BOMMA RAMAKOTAIAH**, B.Com B.L,
Advocate & Notary
H.No. 8-2-458, Pilot Colony Road
Manuguru, Bhadradri Kothagudem Dt.

Dt. 17-12-2025 Cell: 94409 16546,
Place: Bhadradri Kothagudem 95504 38426

రక్తదానం, సేవా కార్యక్రమాలు

కృష్ణను సత్కరిస్తున్న పుర ప్రముఖులు, నాయకులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మద్ది ఆంజనేయ మ్యాక్స్ ఛైర్మన్, రోటరీ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ పుట్టిన రోజు వేడుకలు జంగారెడ్డిగూడెంలో మంగళవారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా కృష్ణ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు రూ.10 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారి హారికకు ఇయర్ హెడ్స్, పలువురు దివ్యాంగులకు వీల్‌ఛైర్లు, ట్రాఫిక్ బ్రేకర్లు, తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం జరిగింది. సేవా కార్యక్రమాలపై ఉన్న ఆసక్తితో త్వరలో రాజకీయాల్లో చేరనున్నట్లు కృష్ణ ప్రకటించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కోశారు. తెదేపా నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్యనారాయణ, రావూరి కృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ, పారిజాతగిరి ఆలయ ఛైర్మన్ అల్లూరి రామకృష్ణ, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనంతో ఒత్తిడి దూరం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కుటుంబాలతో కలిసి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవడం వల్ల వృత్తి పరమైన మానసిక ఒత్తిడి దూరమవుతుందని ఇప్టా జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ తెలిపారు. జంగారెడ్డిగూడెం డివిజన్ ఫొటో, వీడియో, మిక్సింగ్ వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుట్టాయగూడెంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.

వెదురు కర్రలు తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం కొర్స బొడ్డేరు గ్రామ సమీపాన సోమవారం రాత్రి వెదురు కర్రలను అక్రమంగా తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను దాడి చేసి పట్టుకున్నట్లు అటవీశాఖ ములగలంపల్లి సెక్షన్ అధికారి కె.రాంబాబు తెలిపారు. ట్రాక్టర్‌లో వెయ్యి కర్రలు స్వాధీనం చేసుకుని జంగారెడ్డిగూడెం రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు పేర్కొన్నారు.

'నిర్వాసితులకు తీరని అన్యాయం'

మాట్లాడుతున్న ఈశ్వరయ్య

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేస్తున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. ఇప్పలగుంపులో మంగళవారం నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు. కాంటూరుతో సంబంధం లేకుండా నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ నెల 18న ఖమ్మంలో జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, నాయకులు మునీర్, కారం దారయ్య పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలం కొత్తపల్లిలో కాసగాని బాలకృష్ణ అనే వ్యక్తికి చెందిన కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 7 క్వింటాళ్ల బియ్యాన్ని చింతలపూడి సీఐ క్రాంతికుమార్ మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి ఈ బియ్యాన్ని పౌరసరఫరాలశాఖ అధికారులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు.



(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

దివ్యాంగులకు వరం ఫిజియోథెరపీ

చిన్నారులకు చికిత్స చేస్తున్న ప్రశాంతి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలకు ఫిజియోథెరపీ వైద్యం ఒక వరమని ఎంఈవో-1 సుభాషిణి, వైద్యురాలు ప్రశాంతి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం రమణక్కపేట మండల ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేశారు. ఈ కేంద్రాన్ని ఎంఈవో-1 తనిఖీ చేశారు. ఐఈఆర్‌టీలు డీఎస్‌వీవీ నారాయణరావు, నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

భయం తొలగేలా.. భరోసా కలిగేలా..!

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్సై శుభశేఖర్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ప్రజల రక్షణకు, శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం సేవలందిస్తూ.. ప్రజల్లో పోలీసులు అంటే ఉన్న భయాన్ని తొలగించి, భరోసాతో కూడిన స్నేహ బంధాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం చిన్న ఆగిరిపల్లిలో సోమవారం రాత్రి ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

స్పందనకు వందనం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు తిరిదే కళ్యాణ మండపం పక్క వీధిలో కొన్నిరోజులుగా చెత్త సేకరణ చేయక వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికుడు పరమేశ్వరరావు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వ్యర్థాలను తొలగింపజేశారు.

టకటకా కొనుగోళ్లు.. చకచకా చెల్లింపులు..

మిల్లుకు తరలించేందుకు సిద్ధం చేస్తున్న ధాన్యం బస్తాలు

★ ఖరీఫ్ ధాన్యానికి త్వరితంగా నగదు జమ

అలా కొనేసి.. ఇలా చెల్లించేసి..

నూజివీడు, న్యూస్‌టుడే

ఖరీఫ్‌లో పండించి.. ప్రభుత్వానికి ధాన్యం విక్రయిస్తున్న రైతులకు 24 గంటల్లోనే నగదు జమవుతోంది. గత వైకాపా సర్కారు హయాంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించిన రైతులు నెలల తరబడి నగదుకు నిరీక్షించేవారు. ధాన్యం కొన్న 21 రోజుల్లోపు నగదు చెల్లిస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమైంది. కూటమి ప్రభుత్వం 48 గంటల్లో సొమ్ము ఖాతాల్లో జమ చేస్తామని హామీనిచ్చి.. కేవలం 24 గంటల్లోనే నగదు చెల్లిస్తోంది.

నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి, ముసునూరు, నూజివీడు, చాట్రాయి మండలాల్లో ఎంటీయూ 1224, ఎంటీయూ 1262, ఎంటీయూ 1061, ఎంటీయూ 1318, పీఆర్ 126 తదితర రకాలు ఎక్కువగా సాగు చేశారు. ప్రస్తుతం ఓ వైపు ధాన్యాన్ని ఆరబెట్టే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. మరో వైపు ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోంది. నియోజకవర్గంలో 26,581 ఎకరాల్లో రైతులు సాగు చేశారు. ఇప్పటి వరకు 27,988 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. 4,995 మంది రైతుల ఖాతాల్లో రూ.62.12 కోట్లు జమయ్యాయి.

నియోజకవర్గ పరిస్థితి ఇదీ..

మండలం	సాగు విస్తీర్ణం	సేకరణ (మెట్రిక్ టన్నుల్లో)	రైతులు	జమైన నగదు (రూ.కోట్లలో)
నూజివీడు	3,193	2,583	493	5.72
ఆగిరిపల్లి	4,956	1,520	298	3.00
ముసునూరు	6,182	6,739	1002	14.70
చాట్రాయి	12,250	17,146	2602	38.70

ప్రత్యేక పర్యవేక్షణ.. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షిస్తున్నాం. 2,52,582 సంచులు అందుబాటులో ఉంచాం. ధాన్యం మిల్లులకు తరలించేందుకు 113 వాహనాలు ఏర్పాటు చేశాం. ఎక్కడి నుంచి దిగుమతి అయ్యేవరకు జీపీఎస్ పరికరం ద్వారా ట్రాక్ చేస్తాం. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల్లోపు నగదు జమవుతోంది. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించాం. - బి.వినూత్న, సబ్ కలెక్టర్, నూజివీడు

కాట్రేనిపాడు ఎస్సీ కాలనీ వద్ద అలుముకున్న పొగ

చెత్త పోగేసి.. నిప్పు రాజేసి

ముసునూరు, న్యూస్‌టుడే: పల్లెలను సంపూర్ణ పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కోట్ల రూపాయలు వెచ్చించిన చెత్త సేకరించడంలో సిబ్బందికి చిత్తశుద్ధి కరవవుతోంది. చెత్త నుంచి సంపద తయారీ చేయాలని ప్రభుత్వం చెబుతున్నా కొందరు రహదారి పక్కనే గుట్టలుగా వేసి మంట పెడుతున్నారు. కాట్రేనిపాడు ఎస్సీ కాలనీ వద్ద రహదారి పక్కన చెత్తను పోసి తగలబెడుతున్నారు. పొదలవారలకు ఊపిరి ఆడక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో ఏసుబాబును వివరణ కోరగా.. చెత్తను సంపద కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కమిషనర్ వీరయ్యతో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని 8వ వార్డులో నూజివీడు మున్సిపల్ కమిషనర్ కె.వీరయ్య మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ కమిషనర్‌కు వివరించారు. పలు ప్రదేశాల్లో డ్రెయిన్ నిర్మించాల్సి ఉందని వివరించి ఆయా ప్రాంతాలను చూపించారు. అయ్యప్పస్వామి గుడి వద్ద ఉన్న కాలనీలో విద్యుత్తు స్తంభాలు, తాగు నీటి పైప్ లైన్ నిర్మించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో డ్రెయిన్ సమస్యను ప్రస్తావించారు. ఆయా ప్రదేశాల్లో పనులకు ఎంత ఖర్చు అవుతుందో ఇంజినీరింగ్ సిబ్బంది అంచనాలను రూపొందించి అందించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ, పారిశుద్ధ్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.

జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జెస్సీ

ముసునూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లిలో గత నెల 24, 25, 26న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో ముసునూరు మండలం రమణక్కపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన జె.జెస్సీ ఉమ్మడి కృష్ణా జిల్లా రాష్ట్రస్థాయి జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. ఆ జట్టు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు పసుమర్తి రామకృష్ణారావు, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు మంగళవారం తెలిపారు. ఈ నెల 18న మధ్యప్రదేశ్ రాష్ట్రం పాడ్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.

సృజనాత్మకత వెలికితీసే ప్రయత్నం అభినందనీయం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో చదువులపై మమకారం పెంచడంతో పాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రయత్నం అభినందనీయమని వాగ్దేవి జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.జోజిబాబు అన్నారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రథమ స్థానం డి.అనుష్క(ద్వితీయ బైపీసీ), ద్వితీయ స్థానం వి.అలేఖ్య(సీఈసీ- ప్రథమ సంవత్సరం), తృతీయ స్థానం షేక్.కరిష్మా(ఎంపీసీ-ప్రథమ సంవత్సరం) సాధించారు. విజేతలకు వైస్ ప్రిన్సిపల్ జోజిబాబు, కోఆర్డినేటర్ రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందించారు.

● సమకాలీన అంశాలతో పాటు సృజనాత్మకతతో కూడిన వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించడం అభినందనీయమని శ్రీ వైష్ణవి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కె.ప్రవీణ్ తెలిపారు. నూజివీడులోని శ్రీ వైష్ణవి పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా క్విజ్ నిర్వహించారు. ప్రథమ స్థానాన్ని షేక్ గాలిబ్ షరీఫ్(9వ తరగతి), ద్వితీయ - సిహెచ్ హర్షిత(9వ తరగతి), తృతీయ బహుమతిని కె.తనూజ (8వ తరగతి) దక్కించుకున్నారు. విజేతలకు ప్రిన్సిపల్ కె.ప్రవీణ్, డైరెక్టర్ కె.వాని చేతుల మీదుగా బహుమతులు అందించారు.

● 'గౌతమి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానాన్ని ఎంద్రపాటి రోహిత్(7వ తరగతి), ద్వితీయ స్థానం- నీలపాల సిరి(8వ తరగతి), తృతీయ స్థానం నీలపాల ధర్మతేజ(9వ తరగతి) సాధించారు. విజేతలకు స్కూల్ ప్రిన్సిపల్ ఐలపర్తి శోభనాద్రి బహుమతులు అందించారు. కోఆర్డినేటర్ అనూష వ్యవహరించారు.

రైతులకు అండగా ఉండాలి: కామినేని

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

కైకలూరు, న్యూస్‌టుడే: రైతాంగానికి సహకార సంఘాలు అండగా ఉండాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు శ్రీకృష్ణ వ్యవసాయ సహకార సంఘంలో 9 ఏళ్లుగా రైతులు పెట్టిన సొమ్ము బదులుగా రూ.38,13,650 లాభం సమకూరింది. ఇందులో 650 మంది రైతులు లబ్ధి పొందారు. మంగళవారం స్థానిక పీఏసీఎస్‌లో ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు చెక్కులు అందజేశారు. సహకార సంఘాల బలోపేతానికి అధికారులు మరింత కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, ఎంపీపీ అడవి కృష్ణ, సహకార సంఘం ఛైర్మన్ అబ్దుల్ హమీద్, బ్యాంకు మేనేజరు కుమార్, సీఈవో జె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి.. కైకలూరు, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పూర్తి స్థాయి మౌలిక వసతుల సమకూర్చి మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు ఎస్సీ వోస్ కాలనీలో మంగళవారం ఉపాధి హామీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించారు. రానున్న రోజుల్లో మట్టి రోడ్డు లేకుండా ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు ఏర్పాటు చేసేలా చూస్తామని పేర్కొన్నారు. ఇందులో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు త్రినాథరాజు, సర్పంచ్ సంఘం మండలాధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు తదితరులు పాల్గొన్నారు.

● ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.4,93,486 చెక్కులను మండలంలోని వరహాపట్నం నివాసంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ లబ్ధిదారులకు అందించారు.

హమ్మయ్య.. ఎట్టకేలకు దుమ్ము దులిపారు..

ఈనాడు స్పందన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి బస్టాండులో దుమ్ముతో ప్రయాణికులు పడుతున్న అవస్థలపై మంగళవారం 'ఈనాడు'లో 'అమ్మో.. ముదినేపల్లి బస్సు స్టాండా..' శీర్షికతో కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. దీనిపై స్పందించిన డీటీవో షబ్బీర్ ఆదేశాల మేరకు అధికారులు ఏలూరు నుంచి ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బందిని పంపించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బస్సు స్టాండు ఆవరణ, ప్రయాణికులు కూర్చునే ప్రదేశం శుభ్రం చేశారు. దీంతో దుమ్ము సమస్య తొలగడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

మండవల్లి, న్యూస్‌టుడే: నిండైన జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరమని ఎంపీడీవో రమణబాబు పేర్కొన్నారు. మండవల్లి మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఈ నెల 21న నిర్వహించే పోలియో ఆదివారంపై అవగాహన కల్పించారు. 0-5 వయసు ఉన్న ప్రతి చిన్నారికి తప్పక పోలియో చుక్కలు అందించేందుకు ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. పోలియోరహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇందులో పెద్దపట్నం ఆశ, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

ధర్నాలో పాల్గొన్న ఉద్యోగులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్ కోరారు. రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు విజయవాడలో నిర్వహించిన ధర్నాకు మంగళవారం మండలంలోని వీఆర్ఏలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, అర్హులైనవారికి ఉద్యోగోన్నతి కల్పించి, అరకొర వేతనాలతో ఇబ్బందులు పడుతున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఒంటరి మహిళలే లక్ష్యంగా చోరీలు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్సై

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఒంటరి మహిళలే లక్ష్యంగా బంగారు గొలుసులు చోరీకి పాల్పడుతున్న ఇద్దరిని ముదినేపల్లి పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రావణ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన మచ్చా వెంకటేశ్, పటాన్ సలీం బాషాలు ద్విచక్ర వాహనంపై వచ్చి ఒక్కరిని 10న వదలి, పెయ్యేరులో, నవంబరు 25న గుడివాడలో మహిళల మెడలోని బంగారు గొలుసులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. కైకలూరు రూరల్ సీఐ రవికుమార్, ఎస్సై వీరభద్రరావు సిబ్బందితో కలిసి సుమారు నెల రోజుల పాటు వందల సీసీ కెమెరాలను పరిశీలించి, సాంకేతికతను వినియోగించుకుని కేసును ఛేదించి నిందితులను గుర్తించారన్నారు. మచ్చా వెంకటేశ్‌పై దాదాపు 18 కేసులు, పటాన్ సలీంబాషాపై తొమ్మిది కేసులు, అలాగే 2022లో తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో ఇరువురిపై లాభార్జన కోసం హత్యకేసు ఉందన్నారు. వీరిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని చెప్పారు. వారి వద్ద నుంచి పల్సర్ బైక్, సుమారు రూ.5.50 లక్షలు విలువ చేసే ఐదున్నర కాసుల బంగారం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ వినూత్నంగా ప్రారంభించిన కార్యక్రమం ద్వారా బంగారం పోగొట్టుకున్న బాధితుల ఇంటివద్దకే వెళ్లి వారి గొలుసులు అందిస్తామని చెప్పారు. ఒంటరిగా వెళ్లే మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కేసును ఛేదించిన సీఐ, ఎస్సైతో పాటు సిబ్బందిని ఆయన అభినందించారు.

ఇళ్లకు వెళ్లి చరవాణుల అందజేత

బాధితులకు ఫోన్ ఇస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు

కలిదిండి, న్యూస్‌టుడే: జిల్లా ఎస్పీ నేతృత్వంలో చరవాణుల రికవరీకి ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ సత్ఫలితాలు ఇస్తోందని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. కలిదిండి పోలీసు స్టేషన్ పరిధిలో నెల రోజుల వ్యవధిలో రూ.3.20 లక్షల విలువైన 31 చరవాణులు రికవరీ చేసినట్లు చెప్పారు. వాటిని బాధితుల ఇళ్లకు మంగళవారం స్వయంగా వెళ్లి అందించారు. ఏదైనా పోగొట్టుకుంటే అదే పనిగా పోలీసు స్టేషన్ చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు పోగొట్టుకున్న చరవాణి ఇంటికి తీసుకొచ్చి పోలీసులే ఇవ్వడంపై బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చరవాణి రికవరీలో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ వై.గంగరాజును జిల్లా ఎస్పీ, ఏలూరు డీఎస్పీ అభినందించినట్లు ఎస్సై తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి 6వ అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు 6 కుర్చీలను వితరణగా అందించారు. పాస్టర్ జోరిగే తిమోతి కుటుంబ సభ్యులు ముగ్గురు ఇదే అంగన్‌వాడీ కేంద్రం నుంచి ప్రభుత్వం అందిస్తున్న రేషన్, ఇతర సేవలను పొందుతున్నారు. ఈ మేరకు అక్కడకు వచ్చే గర్భిణులు, బాలింతలు కూర్చోవడానికి వీలుగా కుర్చీలను సమకూర్చారు. ఎంపీడీవో రమణబాబు దాతలను అభినందించారు. ఇందులో సిబ్బంది పాల్గొన్నారు.

సినీ మాలి

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	అఖండ 2
సత్యనారాయణ మినీ	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	మోగ్లీ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	అఖండ 2
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	తెలుసు కదా
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	రాజు వెడ్స్ రాంబాయి
మాగంటి సినిమాస్	మోగ్లీ
శ్రీవెంకటరమణ సినిమాస్	అఖండ-2
ముదినేపల్లి: పూర్ణిమ	అఖండ-2

పీహెచ్‌సీలో సెమీ క్రిస్మస్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి పీహెచ్‌సీలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలన్నారు. అనంతరం కేకు కోశారు. కొవ్వొత్తులు వెలిగించి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం ఎంపీపీ 50 కుర్చీలను ఆసుపత్రికి అందించారు. వైద్యాధికారిణులు శాంతిశ్రీ, స్వామి, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పేదలకు సాయంతోనే నిజమైన పండగ.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: పేదలకు సాయం చేయడంలోనే నిజమైన క్రిస్మస్ ఉందని ఎస్సై కె.శుభశేఖర్ తెలిపారు. ఆగిరిపల్లి మండలం నరసింగపాలెంలోని మనోజ్ఞ ఫౌండేషన్ ఛైర్మన్ పొదిలి బాబు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి సెమీ క్రిస్మస్ నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధ మహిళలకు చీరలను ఎస్సై అందజేశారు. ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కె.పీటర్సన్, విజయ్, జాన్‌విల్సన్, రత్నబోస్ పాల్గొన్నారు.

నైపుణ్యంతో కూడిన విద్యతో ఉన్నత శిఖరాలు

లోకుమూడిలో బహుమతులతో విద్యార్థులు, 'మానవత' సభ్యులు

మండవల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు నైపుణ్యాలతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని 'మానవత' ఉమ్మడి కృష్ణా జిల్లా కెరియర్ గైడెన్స్ ఛైర్మన్ ప్రొఫెసర్ సూదా బత్తుల విజయ్‌కుమార్ చెప్పారు. మండవల్లి మండలం లోకుమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో మండలాధ్యక్షుడు కూనపరెడ్డి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ప్రతిభ అనుసరించి ఉన్నత విద్య, ఉద్యోగ, వృత్తి, వ్యాపార, పారిశ్రామిక అంకుర సంస్థల ఏర్పాటుకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించడమే జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లేందుకు తొలిమెట్టు అని, మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఇందులో హెచ్.ఎం. వెంకటేశ్వరరావు, సభ్యులు గణేశ్, కృష్ణారావు, సిద్ధార్థ్ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలు చేయాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) 75 రోజుల యాక్షన్ ప్లాన్ సక్రమంగా అమలుచేయాలని ఎంఈవో-2 నరేశ్‌కుమార్ సూచించారు. సంకర్షణపురం ఉర్దూ పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

పది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

చాట్రాయి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో తయారు చేసిన స్టడీ మెటీరియల్‌ను చిన్నంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎ.లక్ష్మి, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, సక్రూ, రంగారావు, చంటి విద్యార్థులు పాల్గొన్నారు.

చదువులో రాణించేందుకు సాంకేతిక తోడ్పాటు

చాట్రాయి, న్యూస్‌టుడే: చదువుల్లో నెమ్మదిగా ఉన్న విద్యార్థులు రాణించేందుకు సాంకేతికత ఎంతగానో తోడ్పడుతోంది. విద్యా వ్యవస్థ సంస్కరణల్లో భాగంగా కూటమి ప్రభుత్వం పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్(పాల్) పేరిట ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటి ద్వారా ఉన్నత పాఠశాలల పిల్లలను చదువుల్లో ముందంజలో నిలిచేలా చేస్తున్నారు. పీఎంశ్రీ పాఠశాలగా చిన్నంపేట ఉన్నత పాఠశాల ఎంపికైంది. పాఠశాలకు ట్యాబ్‌లను అందించారు. విద్యార్థులు తరగతి గదుల్లోనే పాఠాలతో పాటు ట్యాబుల్లో తర్ఫీదు పొందుతున్నారు.

శిక్షణ పొందుతున్న చిన్నారులను పరిశీలిస్తున్న సుధాకర్

నాలుగు తరగతులకు.. పాఠశాలలో 6-9 తరగతుల విద్యార్థులు వారి స్థాయి మేరకు నేర్చుకునేలా ఈ పాల్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టారు. అక్షరాలు సైతం రాయలేని స్థితిలో ఉన్న వారికి ఇవి బాగా ఉపకరిస్తాయి. ప్రస్తుతం ఆంగ్లం, తెలుగు, లెక్కలు పాఠశాల్లో రాణించేందుకు ఇవి పని చేస్తున్నాయి. ట్యాబుల్లోనే పరీక్షలు రాస్తూ నైపుణ్యాన్ని పెంచుకునేలా చేస్తున్నాయి.

ప్రత్యేక గదిలో.. పీఎంశ్రీ పాఠశాలలో ప్రత్యేక గదిని ఏర్పాటు చేశారు. రూ.18 లక్షలతో నిర్మించారు. 30 ట్యాబ్‌లు, హెడ్ ఫోన్లు సమకూర్చారు. వీటి వినియోగంపై తెలుగు, ఇంగ్లిష్, లెక్కల ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయురాలికి శిక్షణ ఇచ్చారు. వీరు విద్యార్థులకు వివరించగా ట్యాబుల్లో చదువుతున్నారు.

పదో తరగతిలో మేలు.. పాల్ ల్యాబ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు పదో తరగతికి వచ్చే సమయానికి వారికి చాలా మేలు చేసేలా శిక్షణ ఉపకరిస్తుంది. ఇంటర్‌లో విద్యార్థులకు కంప్యూటర్‌పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచేలా చేస్తుంది. - ఎ.లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు, చిన్నంపేట

కత్తెర పురుగుతో జాగ్రత్త

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: మొక్కజొన్నలో కత్తెర పురుగుతో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారిణి జె.భవాని తెలిపారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను, చిన్న ఆగిరిపల్లి గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చేపట్టాల్సిన చర్యలు రైతులకు వివరించారు.

జింక్ లోపాన్ని నివారించాలి.. ముసునూరు: మొక్కజొన్నలో జింక్ లోపాన్ని నివారించేందుకు రైతులు చర్యలు చేపట్టాలని ఏవో చాముండేశ్వరి అన్నారు. మంగళవారం ముసునూరు మండలం కొర్లగుంట, ముసునూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. మొక్కజొన్నలో జింక్ లోపం ఎక్కువగా ఉన్నందున దానికి నివారించేందుకు చెలేటెడ్ జింకు 1.5 గ్రాములను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.

వేరుసెనగ సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: వేరుసెనగ సాగు ప్రారంభం నుంచి సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని ఏవో బి.వేణుమాధవ్ సూచించారు. కొర్రగుంటపాలెంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. సస్యరక్షణతో మిత్ర పురుగులను రక్షించడంతో పెట్టుబడి తగ్గి పంట నాణ్యత దిగుబడి పెరుగుతుందన్నారు.

ఇదో చెత్త నిర్వహణ

● ఆర్భాటమే కాని ఆచరణ శూన్యం
● రోడ్లకు ఇరువైపులా వ్యర్థాల గుట్టలు

భైరవపట్నం సంపద కేంద్రం వద్ద ఇలా..

మండవల్లి, న్యూస్‌టుడే: పంచాయతీలలో చెత్త సమస్యను రూపుమాపి గ్రామానికి ఆదాయ వనరులను పెంచేందుకు ఏర్పాటు చేసిన చెత్త సంపద కేంద్రాలు ఉత్సవ విగ్రహాల మాదిరిగా తయారయ్యాయి. చెత్తతో వర్మీ కంపోస్టు తయారు చేసి విక్రయాలతో పంచాయతీలకు ఆదాయ వనరుగా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. చెత్త సేకరణ అంతంత మాత్రంగా జరగడంతో పంచాయతీలలో ఎక్కడి చెత్త అక్కడే వేస్తున్నారు.

డబ్బాల జాడే లేదు.. ఇళ్లల్లో చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు అందించిన ఎరుపు, ఆకుపచ్చ డబ్బాల ఆచూకీయే లేదు. స్వచ్ఛ భారత్ లక్ష్యంగా నెరవేరకుండానే నీరుగారి పోతోంది.. అధికారుల నిర్లక్ష్యం.. పంచాయతీలు ముందుకు రాకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంది. కైకలూరు నియోజకవర్గంలో 110 పంచాయతీలలో పది లోపు పంచాయతీలు మాత్రమే చెత్తను సేకరిస్తున్నాయి.

గ్రామ పొలిమేరల్లో.. గ్రామ పొలిమేరల్లో.. రోడ్లకు ఇరువైపులా చెత్తను గుట్టలా పోస్తుండటంతో.. గ్రామానికి వచ్చేవారికి చెత్త స్వాగతం పలుకుతోంది. రహదారులు, పంట కాలువల వెంబడి చెత్త గుట్టలు పేరుకుపోతున్నాయి. నిబంధనలు ఎన్ని పెట్టినా, ప్రచారం ఎంతగా చేస్తున్నా అవన్నీ గాల్లో కలిసి పోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వాటిని తగలబెట్టడంతో పెద్ద ఎత్తున పొగ, ధూళి కణాలు గాల్లోకి ఎగసి పడుతున్నాయి. అవి ప్రజల శ్వాస రంధ్రాల ప్రవేశించి అనేక రోగాలకు కారణమవుతున్నాయి.

అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా.. ఒక్కో గ్రామానికి జనాభా ప్రాతిపదికన రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఖర్చు చేసి షెడ్లు, బెడ్లు, యంత్రాలను సమకూర్చారు. కానీ వాహనాలు తుప్పు పట్టి, సంపద కేంద్రాలు అసాంఘిక కార్యక్రమాలకు నెలవుగా మారుతున్నాయి. రాత్రివేళల్లో మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. దీనిపై ఎంపీడీవో రమణబాబును వివరణ కోరగా.. చాలా గ్రామాల్లో చెత్త సేకరణ గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. అన్ని గ్రామాల్లో వెంటనే వారిని ఏర్పాటు చేసి చెత్త సేకరణతో పాటు సంపద కేంద్రాలు పనిచేసేలా చేస్తామన్నారు.

విద్యుత్తు ప్రైవేటీకరణ తగదు

కలిదిండి, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రైవేటీకరించి ప్రజలపై భారం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీనివాస్ ఆరోపించారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఉద్యమ బాట పడతామన్నారు. సీపీఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి శేషపు మహంకాళిరావు, సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

సత్తుపల్లి, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ వృద్ధురాలు మంగళవారం మృతి చెందారు. చనుబండకు చెందిన షేక్ షకీనాబీ(80) ఈనెల 14న సత్తుపల్లి వెంగళరావునగర్‌లోని తన మనుమరాలు షేక్ మదార్‌బీ ఇంటికి వచ్చారు. సోమవారం రాత్రి అదే రోడ్డులో ఒక కారును రివర్స్ చేస్తుండగా మదార్‌బీ ఇంటి ప్రహరీని ఢీకొంది. దీంతో పక్కనే ఉన్న షకీనాబీపై గోడ పడి ఆమె తీవ్రంగా గాయపడ్డారు. ఆమెను స్థానిక సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించి.. మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

మృత్యువు మాటేసి.. శోకమే మిగిల్చి

- ట్రాలీని ఢీకొన్న కారు.. తల్లీ కుమారుడి మృతి
- క్యాన్సర్ చికిత్సకు వెళ్తుండగా ప్రమాదం

తులసి

శశికుమార్ (పాతచిత్రాలు)

గండేపల్లి, ఆత్రేయపురం: రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం వారిది. దీనికితోడు క్యాన్సర్ ఆ ఇంటి పెద్ద కుమారుడికి సోకింది. విశాఖలో మంచి వైద్యం చేయిద్దామని తల్లి తపనపడింది. అతనితోపాటు మరో కుమారుడు, బంధువులను తీసుకుని కారులో బయలుదేరింది. ఊహించని ప్రమాదంలో ఆమెతోపాటు వ్యాధితో బాధపడుతున్న కుమారుడూ ప్రాణాలు కోల్పోయారు. కాకినాడ జిల్లా గండేపల్లి శివారులో మంగళవారం తెల్లవారుజామున ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.

ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామానికి చెందిన తొర్లపాటి వీరస్వామి, తులసి (49) దంపతులకు పిల్లలు శశికుమార్(27), సంజయ్, సౌజన్య.. పదేళ్ల క్రితం కుమార్తె మృతిచెందింది. శశికుమార్‌కు ఏడాదిన్నర క్రితం తొడ భాగంలో కణితి రావడంతో పరీక్షలు చేయించగా క్యాన్సర్ నిర్ధారణ అయింది. శస్త్రచికిత్స సైతం చేయించినా నయం కాకపోవడంతో కొంతకాలంగా విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. రెండు రోజులుగా శశికుమార్ శ్వాస తీసుకునేందుకు ఇబ్బంది పడటంతో తెలిసినవారి కారు తీసుకుని సోమవారం అర్ధరాత్రి విశాఖ బయలుదేరారు. సంజయ్ డ్రైవింగ్ చేస్తుండగా శశి, తులసి, శశి చిన్నాన్నలు పాపారావు, శ్రీను కారులో ఉన్నారు. మంగళవారం తెల్లవారుజామున గండేపల్లి శివారులో నిద్రమత్తులో సంజయ్ ముందు వెళ్తున్న ట్రాలీని ఢీ కొట్టాడు. తల్లి తులసి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా శశికుమార్‌ను రాజమహేంద్రవరం తరలిస్తుండగా మృతి చెందాడు. మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా, చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివనాగబాబు తెలిపారు.

తల్లడిల్లిన వెలిచేరు..

ఉపాధి నిమిత్తం గతంలో కువైట్‌లో ఉన్న తులసి.. కుమారుడికి క్యాన్సర్ అని తెలాక వచ్చేశారు. ఎలాగైనా రక్షించుకోవాలని వివిధ ఆసుపత్రులకు తీసుకువెళ్లేవారు. ఇటీవల కాలంలో మూడు దఫాలు విశాఖ వెళ్లి వచ్చారు. మరోసారి వైద్యపరీక్షలు చేయించి మందులు తెచ్చుకొనేందుకు బయలుదేరగా ఈ ఘటన జరిగింది. దీంతో వెలిచేరు విషాదంలో మునిగిపోయింది. శశికుమార్, సంజయ్‌లు డ్రైవింగ్‌తోపాటు ఎలక్ట్రికల్ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవారని బంధువులు తెలిపారు. వైద్యం, మందుల కోసం శశికుమార్ తనకున్న బొలేరో వాహనం సైతం అమ్మేసినట్లు తెలిసింది. తల్లీ, కుమారుడి మృతదేహాలకు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం స్వగ్రామంలో సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. ఇక తమకు దిక్కెవరంటూ తండ్రి వీరస్వామి రోదించారు.

తెదేపా జిల్లా పగ్గాలు మరోసారి నవీన్‌కే?

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షునిగా జ్యోతుల నవీన్‌కుమార్‌కు మరోసారి అవకాశం దక్కనున్నట్లు సమాచారం. సంస్థాగత నిర్మాణంలో భాగంగా అన్ని జిల్లాలకు పార్టీ అధ్యక్షులను నియమించడానికి తెదేపా రాష్ట్ర అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా కాకినాడ జిల్లాకు ఆయన పేరే పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. నవీన్‌కుమార్ తెదేపా ప్రభుత్వ హయాంలో 2017 నుంచి 2019 వరకు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పనిచేశారు. అనంతరం 2020 నుంచి 2024 వరకు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలోని నాయకులను సమన్వయం చేసుకుని ముందుకు సాగారు. నవీన్‌కుమార్ తండ్రి జ్యోతుల నెహ్రూ జగ్గంపేట ఎమ్మెల్యేగా, తితిదే బోర్డు సభ్యునిగా ఉన్నారు. నవీన్‌కుమార్ మాట్లాడుతూ తెదేపా అధ్యక్షునిగా రెండో సారి తన పేరును పరిశీలిస్తున్నట్లు తెలిసిందని, అవకాశం కల్పిస్తే పదవిలో కొనసాగడానికి సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. మరోవైపు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న పెంకే శ్రీనివాసబాబాతో పాటు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

ఈనాడు కాకినాడ

బుధవారం డిసెంబరు 17, 2025

క్వాంటమ్.. కొంగొత్త విజ్ఞానం

ఇంజినీరింగ్‌లో మైనర్ కోర్సుల అమలుతో ముందుకు

ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, గాంధీనగర్: క్వాంటమ్ కంప్యూటింగ్.. ఆధునిక సాంకేతికత, పరిజ్ఞానంతో పని చేసే ఈ వ్యవస్థను దేశంలో తొలిసారి మన రాష్ట్రంలో తీసుకురాబోతున్నారు. అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తున్నారు. దీంతో ఉన్నత విద్యా సంస్థలు క్వాంటమ్ టెక్నాలజీపై ఈ ఏడాది మైనర్ కోర్సులను విద్యార్థులకు పరిచయం చేస్తున్నాయి. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఆచార్యులకు లోతైన అవగాహన కల్పిస్తున్నారు. తాజాగా క్వాంటమ్-05 పేరిట రోజూ రెండు గంటలు ఆన్‌లైన్ శిక్షణ కొనసాగుతోంది.

కాకినాడ జేఎన్‌టీయూ కంప్యూటర్ ల్యాబ్‌లో క్వాంటమ్ టెక్నాలజీపై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

కోర్సుల పునఃరూపకల్పన

కేంద్రం నేషనల్ క్వాంటమ్ మిషన్ ప్రారంభించాక అఖిలభారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ), ప్రముఖ సంస్థలతో కలిసి కోర్సులను రూపొందించింది. సీఎస్‌ఈతో పాటు మిగతా కోర్ బ్రాంచిల అవసరాలకు అనుగుణంగా జేఎన్‌టీయూ ఆచార్యులు, నిపుణుల సూచనలతో పునఃరూపకల్పన (రీడిజైన్) చేశారు. సర్వే ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్-అప్లికేషన్, ఫౌండేషన్ ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీస్ పేరిట కోర్సుల సిలబస్‌ను ఈ ఏడాది ప్రవేశపెట్టారు.

పూర్తిచేస్తే 18 క్రెడిట్లు..

ఇంజినీరింగ్‌లో థియరీ, ల్యాబ్ సబ్జెక్ట్‌లు, ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్ వారీగా విద్యార్థులకు క్రెడిట్లు ఇస్తారు. బీటెక్ పూర్తిచేయడానికి 160 క్రెడిట్లు కావాలి. అదనంగా క్వాంటమ్ మైనర్ కోర్సు పూర్తి చేస్తే 18 క్రెడిట్లు ఇస్తారు. జేఎన్‌టీయూ, అనుబంధ కళాశాలల్లో మూడు, నాలుగో సంవత్సరం విద్యార్థులకు ఈ కోర్సు అందుబాటులో ఉంది. ఈ కంప్యూటింగ్ గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సీఎస్‌ఈ (ఏఐ)తో కలిపి ఉంటుంది.

ఇవీ ప్రయోజనాలు

- క్వాంటమ్ కంప్యూటింగ్ ఇంజినీర్, క్వాంటమ్ అల్గారిథమ్ డెవలపర్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ స్పెషలిస్ట్ వంటి ఉన్నత ఉద్యోగాలకు అర్హత పొందే అవకాశం.
- పరిశోధన ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావొచ్చు. ఐబీఎం, ఐఐఎస్‌సీ, డీఆర్‌డీవో, ఇస్రో వంటి సంస్థల ప్రాజెక్టుల్లో పని చేసే వీలు.
- సమస్యల పరిష్కార నైపుణ్యం మెరుగు.. ప్రాంగణ ఎంపికల్లో ప్రాధాన్యం, అంకుర సంస్థల ఏర్పాటుకు అవకాశం

ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో శిక్షణ

ఆన్‌లైన్‌లో దశల వారీగా ఎఫ్‌డీపీ (ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం క్వాంటమ్ టెక్నాలజీ-05 పై శిక్షణ ఇస్తున్నారు. ఐబీఎం, టీసీఎస్ వంటి ఐటీ కంపెనీలు భాగస్వామ్యం అవుతున్నాయి. ఐఐటీ మద్రాస్, ఎమ్ఐటీ, ఐఐఎస్‌ఈఆర్, పుణే స్కూల్ ఆఫ్ కోలిన్స్ నిపుణులు ఆన్‌లైన్ శిక్షణలో అధ్యాపకులు, పరిశ్రమ వర్గాలకు దిశానిర్దేశం చేస్తున్నారు.

-కృష్ణప్రసాద్, డైరెక్టర్, పరిశోధన, అభివృద్ధి విభాగం

23న పలు రైళ్లు రద్దు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: విజయవాడ, రాజమహేంద్రవరం మధ్య రైల్వే పనుల నేపథ్యంలో కాకినాడ టౌన్, పోర్టు నుంచి బయలుదేరాల్సిన పలు రైళ్లను ఈనెల 23వ తేదీన రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ పోర్టు-విజయవాడ(17258), విజయవాడ-కాకినాడ పోర్టు(17257), కాకినాడ టౌన్-తిరుపతి(17250), తిరుపతి-కాకినాడ టౌన్(17249) రైళ్లను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కాకినాడ టౌన్-కొట్టాయం(07109) వెళ్లే రైలును ఈ నెల 22వ తేదీన 2 గంటలపాటు క్రమబద్ధీకరించనున్నట్లు వెల్లడించారు.

కల నెరవేరి.. కొలువు దరిచేరి

కానిస్టేబుళ్లగా ధ్రువపత్రాలు అందుకున్న అభ్యర్థులు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

ప్రభుత్వ కొలువు సాధించాలని వారు కలలుగన్నారు.. కానిస్టేబుల్ నోటిఫికేషన్ రాగానే పట్టుదలతో సాధన చేశారు.. ఆర్థిక, ఇతర ఇబ్బందులు వచ్చినా కష్టపడి చదివారు. గతంలో అపజయాలకు కుంగిపోలేదు. పరీక్షకు సంబంధించి మధ్యలో అవాంతరాలు ఎదురైనా నిరాశ చెందలేదు. ప్రతిభకు ఏదీ అడ్డుకాదని నిరూపించారు. చివరకు లక్ష్యాన్ని చేరుకున్నారు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. మంగళగిరిలో సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమక్షంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ధ్రువపత్రాలు అందుకున్నారు. తమ కల నెరవేరిందని జిల్లాకు చెందిన పలువురు అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేశారు.

భర్తతో గణపతి లక్ష్మి

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో

నా భర్త సత్యనారాయణ ప్రైవేటు బస్సు డ్రైవర్. మాకు ఇద్దరు అమ్మాయిలు. 2019లో భర్త ప్రోత్సాహంతో బీటెక్ పూర్తిచేశా. ఎస్సై కావాలనే లక్ష్యంతో కోచింగ్ తీసుకున్నా. 2022లో ఎస్సై పరీక్షల్లో మెయిన్స్ వరకూ వెళ్లా. ఆ సయమంలో మా పాపకు అనారోగ్యంతో చదవడం కుదరలేదు. అదే ఏడాది ఇచ్చిన కానిస్టేబుల్ ఉద్యోగానికి కూడా దరఖాస్తు చేశా. 2025 జూన్‌లో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం సాధించా. నా భర్త ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా.. ఉద్యోగం చేయాలన్న నా సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లారు. మా అత్తయ్య పిల్లలను చూసుకున్నారు. భర్త, అత్తయ్య, మా అమ్మ సహకారంతో ఈ రోజు నేను కానిస్టేబుల్ ఉద్యోగం సాధించా. భవిష్యత్తులో ఎస్సై అవ్వాలనేది నా లక్ష్యం.

- పైలా గణపతి లక్ష్మి, తూరంగి

కూలిపనులు చేసి.. కసితో సాధించి

నాన్న నాగేశ్వరరావు మత్స్యకారుడు. అమ్మ దుర్గ గృహిణి. 2013లో బీఏ పూర్తిచేశా. నేనూ చేపల వేటకు వెళుతూ, కూలిపనులు చేసేవాడిని. గత మూడేళ్ల నుంచి డెలివరీ బాయ్ కింద పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ పోటీపరీక్షలకు సిద్ధమయ్యా.. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎస్సై మెయిన్స్ వరకూ వెళ్లా. 14 మార్కుల తేడాతో ఉద్యోగం పోయింది. అదే ఏడాది కానిస్టేబుల్ ఉద్యోగానికి కూడా దరఖాస్తు చేశాను. జేఎన్‌టీయూకే మైదానంలో రెండు గంటల పాటు రన్నింగ్, లాంగ్‌జంప్ సాధన చేసేవాడ్ని. ప్రతి రోజు స్టడీ రూమ్‌లో ఉంటూ 8గంటల పాటు చదివేవాడిని. కానిస్టేబుల్‌గా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉంది. ఎస్సై కొలువు సాధిస్తాననే నమ్మకముంది. మా అన్నయ్య నారాయణమూర్తి కువైట్‌లో డ్రైవర్ ఉద్యోగం చేస్తూ నన్ను, చెల్లిని చదివించారు. 2017లో నాకు వివాహమైంది. ఇద్దరు అమ్మాయిల సంతానం.

-కర్రి సూర్యనారాయణ, చినబొడ్డు వెంకటాయపాలెం, తాళ్లరేవు మండలం

సొంతంగా సిద్ధమై..



నేను 2022లో బీటెక్ పూర్తిచేశా. నాన్న ధర్మారావు రోజువారి కూలి, అమ్మ సావిత్రి గృహిణి. నేను, చెల్లి సంతానం. గతంలో జిమ్ ట్రైనర్‌గా, పెయింటర్, వెల్డర్‌గా పని చేశా. ఆ డబ్బులు తోనే చదువుకున్నా. తర్వాత ఇంటి వద్దే సన్నద్ధమై గ్రూప్-2, ఎస్సై తదితర పరీక్షలు రాశాను. ఎస్సై పోస్టును అతి తక్కువ మార్కుల్లో కోల్పోయా. తర్వాత ఏపీఎస్పీ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. ఇప్పుడు సివిల్ కానిస్టేబుల్ పోస్టు సాధించడం చాలా సంతోషంగా ఉంది. నాకు ఉద్యోగం రావడంతో మా తల్లిదండ్రుల గౌరవం పెరిగింది. మా బావ హరీష్ ప్రోత్సహించారు.

-మల్లాడి శ్రీనివాసవర్మ, జగన్నాథపురం, కాకినాడ

కాకినాడలో 25 టన్నుల సీబీజీ ప్లాంట్

ఈనాడు, కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో చెత్త సమస్యకు మరో పరిష్కారం చూపనున్నారు. ఇదివరకే ఉమ్మడి జిల్లాల పట్టణ స్థానిక సంస్థల వ్యర్థాలతో విద్యుత్తు తయారీ ప్లాంట్ నిర్మాణాన్ని జిందాల్‌కు అప్పగించారు. ఇప్పుడు కాకినాడలో రోజుకు 25 టన్నుల వ్యర్థాలను శుద్ధి చేసి వాటితో కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ ఏర్పాటుచేస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) నెలకొల్పనున్న ఈ ప్రాజెక్టు కోసం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) ప్రకటన జారీచేసింది.

నోడల్ ఏజెన్సీగా..: కాకినాడలో రోజూ 150 టన్నులకు పైగా వ్యర్థాలు ఉత్పత్తవుతున్నాయి. వీటిని డంపింగ్ యార్డులకు తరలించి శుద్ధి చేయకుండానే వదిలేస్తున్నారు. అందులో రోజుకు 25 టన్నుల హానికరం కాని వ్యర్థాలతో బయోగ్యాస్ తయారీకి ప్రభుత్వం తరపున స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. డిజైన్, నిర్మాణం, నిర్వహణ, మార్కెటింగ్ అన్నీ గుత్తేదారు సంస్థదే బాధ్యత. ఇక్కడ ఉత్పత్తి అయ్యే బయో గ్యాస్ ఆటోమేటిగ్గా సీఎన్‌జీగా మార్చేలా ఉండాలి. రోజుకు కనీసం 1600 క్యూబిక్ మీటర్ల బయో గ్యాస్, 700 కేజీల బయో సీఎన్‌జీ తయారవ్వాలి. ఈ ప్లాంట్‌కు గంటకు కనీసం 100 క్యూబిక్ మీటర్ల గ్యాస్ శుద్ధిచేసే సామర్థ్యం.. బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యత ఉండాలి. ఇవన్నీ సక్రమంగా నిర్వహించినప్పుడే ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థ, కంపెనీల పనితీరు ఆధారంగా వయబుల్ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) ఇవ్వనున్నారు.

'సర్'పై బీఎల్‌వోలకు నోటీసులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఓటర్ల ముమ్మర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్) కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోని పలువురు బీఎల్‌వోలకు సంజాయిషీ తాకీదులు (షోకాజ్ నోటీసులు) అందించారు. వీరిలో కాకినాడ నగర పరిధిలోని 54 మంది ఉన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా 2002 - 2005కు సంబంధించి ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. దీనిపై ఈనెల 13, 13 తేదీలలో ప్రత్యేక సర్వే డ్రైవ్‌ను నిర్వహించారు. ఇందులో కనీసం 30 శాతం లక్ష్యాలను చేరుకోని వారికి నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్, నియోజకవర్గ ఈఆర్‌వో ఎన్‌వీవీ సత్యనారాయణ మంగళవారం నోటీసులిచ్చారు. వాటికి 24 గంటల్లోపు సమాధానం చెప్పాలని ఆదేశించారు.

ఎండు మత్స్యం.. ఎంచక్కా రొక్కం

చేపలను ఎండబెడుతున్న మహిళ

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో సముద్రంలో లభ్యమయ్యే మత్స్య సంపదకు మంచి డిమాండ్ ఉంటుంది. అమినాబాదు చేపల రేవు నుంచి నిత్యం వందలాది టన్నుల మేర ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతోంది. ఇదివరకులా పచ్చి చేపలకు బదులుగా ప్రస్తుతం ఎండు చేపలకూ డిమాండ్ ఉంటోంది. ఇక్కడి నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండడం గమనార్హం. దీంతో మత్స్యకార మహిళలు ఎండు చేపల తయారీని పరిశ్రమగా నిర్వహిస్తున్నారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

- సముద్రంలో లభ్యమయ్యే చేపలను ఎండగట్టేందుకు శ్రమించాల్సి వచ్చేది. చేపల్ని పెద్ద తొట్టెల్లో ఉప్పువేసి రోజుల తరబడి ఉంచుతారు. చేపలకు ఉప్పు పట్టాక.. బయటకు తీసి కర్రలపై వేలాడదీస్తున్నారు. వారం పదిరోజుల తరువాత పది కిలోల చొప్పున ప్యాక్ చేసి ఎగుమతి చేస్తారు. ఇవి ప్రస్తుతం తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఒడిశా తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. దీంతో పచ్చి చేపలతో సమానంగా ఉప్పాడ ఎండు చేపలకు మార్కెట్లో గిరాకీ లభిస్తోంది. వందలాది కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నందున చేపల రేవులో సరైన వసతులు లేకపోవడంతో ఇబ్బందిపడుతున్నారు. ప్లాట్‌ఫాంలు, తొట్టెలు, షెడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

వారి భవిష్యత్తుకు భరోసా..

బాధిత పిల్లలకు 'పీఎం కేర్'తో సాంత్వన

- కాకినాడ జిల్లా తునికి చెందిన నక్కా దేదీప్య బీఎస్సీ కంప్యూటర్ పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. కరోనా నింపిన విషాదాన్ని 'పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్'తో అధిగమించింది. నెల వారీ భత్యం ద్వారా వచ్చిన నగదుతో చదువు పూర్తి చేసుకుంది. తన లాంటి వారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడిందని దేదీప్య సంతోషం వ్యక్తం చేసింది.
- కాకినాడ నగరానికి చెందిన మోతుకూరి కోకిలా సాయి రాజమహేంద్రవరంలో నివాసం ఉంటోంది. పీఎం కేర్స్ చిల్డ్రన్స్ స్కీమ్ ద్వారా వచ్చే ఉపకారవేతనాన్ని వినియోగించుకుని, ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ పథకంలో భాగంగా నెలవారీ వచ్చే వడ్డీతో పుస్తకాలు తదితర వాటిని కొనుగోలు చేస్తోంది. మంచి ఉద్యోగం సాధిస్తానని ధీమా వ్యక్తం చేసింది.

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్ (కాకినాడ)

కరోనాతో తల్లిదండ్రులను లేదా సంరక్షకులను కోల్పోయిన పిల్లలకు భరోసా కల్పించడానికి 'పిల్లల కోసం ప్రధాన మంత్రి సహాయ నిధి పథకం' (పీఎం కేర్స్ ఫర్ చిల్డ్రన్స్ స్కీమ్)ను కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆర్థిక సాయం, విద్య, ఆరోగ్యం, స్వీయ అభివృద్ధికి చేయూత అందించడం దీని లక్ష్యం. పిల్లల పేరు మీద రూ.10 లక్షల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, నెలవారీ స్టైఫండ్, పుస్తకాలు, యూనిఫాం కొనుగోలుకు సహాయం వంటివి అందించనున్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు జిల్లా కలెక్టర్‌ను లీగల్ గార్డియన్‌గా ఉంచారు. పోస్టాఫీసులో ఉమ్మడి ఖాతా తెరిచారు. ఈ పథకం ద్వారా జిల్లాలో కరోనాలో తల్లిదండ్రులు కోల్పోయిన 24 మంది పిల్లలకు రూ.2.40 కోట్ల మేర లబ్ధి చేకూరింది. వీరిలో 18 సంవత్సరాలు నిండిన 8 మందికి ఇటీవల పోస్టాఫీసు ఖాతా పుస్తకాలు అందజేశారు.

లబ్ధిదారులకు తపాలా ఖాతా పుస్తకాలు అందించిన కలెక్టర్ షాన్ మోహన్

జిల్లాలో..	
మొత్తం లబ్ధిదారులు	24
బాలికలు	19
బాలురు	5
1 నుంచి 10 సంవత్సరాల లోపు చిన్నారులు	2
11 నుంచి 14 లోపు వారు	3
15 నుంచి 18 ఏళ్ల వయసువారు	8
18 దాటిన వారి సంఖ్య	11

ఇవీ ప్రయోజనాలు..

- పిల్లల పేరు మీద ఒక ప్రత్యేక పథకం ద్వారా రూ.10 లక్షల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తారు. ఇది 23 సంవత్సరాలు నిండిన తర్వాత వారికి అందజేస్తారు.
- 18 నుంచి 23 సంవత్సరాల మధ్య పిల్లలకు పోస్టాఫీస్ నెలవారీ ఆదాయం పథకం(పీఓఎంఐఎస్) కింద స్టైఫండ్ లభిస్తుంది.
- పాఠశాల విద్య కోసం ప్రతినెలా రూ.1000, అదేవిధంగా పుస్తకాలు, యూనిఫాం, బూట్లు తదితర వాటి కోసం వార్షిక భత్యం రూ.8 వేలు ఇస్తారు.
- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివితే పాఠశాల ఫీజు చెల్లిస్తారు.
- ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు ఆరోగ్య బీమా ఉంటుంది. ప్రీమియంలను పీఎం కేర్స్ ఫండ్ ద్వారా చెల్లిస్తారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాల్సిందే

మాట్లాడుతున్న జేసీ అపూర్వ భరత్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక కార్యక్రమంలో అందించిన ప్రతి అర్జీని పరిశీలించి నూరుశాతం, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జేసీ అపూర్వ భరత్ ఆదేశించారు. ఆయన మంగళవారం డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, శ్రీరమణి, కాకినాడ డివిజన్ అభివృద్ధి అధికారి పి.వాసుదేవ, ఆయా శాఖల అధికారులతో 'పీజీఆర్ఎస్'పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబరు 10 వరకు జిల్లాలో 41,694 అర్జీలు స్వీకరించగా, వాటిలో 36,463 పరిష్కరించామన్నారు. పీజీఆర్ఎస్‌లో రెవెన్యూ, రీ సర్వే, ఇతర భూ తగాదాలకు సంబంధించిన సమస్యలపైనే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కదానిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా పరిష్కరించాలని పేర్కొన్నారు.

ధనుర్మాసం.. ఆరంభం

ధనుర్మాస మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. నెలరోజుల పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కాకినాడ మెయిన్‌రోడ్డులోని సీతారామాలయంలో తొలిరోజు ఆండాళ్ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. నగరంలోని వివిధ ఆలయాల్లోనూ స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– న్యూస్‌టుడే, గాంధీనగర్

మెయిన్‌రోడ్డు సీతారామాలయంలో ఆండాళ్ అమ్మవారు

మోగ్లీ సందడి

మోగ్లీ చిత్ర బృందం అమలాపురంలో సందడి చేసింది. సినిమా విజయోత్సవంలో భాగంగా ఇక్కడి లలితా థియేటర్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో హీరో రోషన్ కనకాల, హీరోయిన్ సాక్షి మడోల్కర్ కేకు కోసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వాసుల ఆదరణ బాగుందని, ఈ ప్రాంతం చాలా అందంగా ఉందని పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఫలితం.. కావాలి నూరుశాతం

పది పరీక్షల్లో ఉత్తీర్ణతకు ప్రత్యేక ప్రణాళిక

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పదో తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేందుకు అధికారులు కార్యాచరణ రూపొందించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఆయా సబ్జెక్టుల సిలబస్‌ను పూర్తి చేశారు. సీ, డీ గ్రేడు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నారు.

మెరుగైన ఫలితం సాధించేలా..

వచ్చే ఏడాది మార్చి 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. గత ఏడాది జిల్లాలో 27,368 మంది పరీక్ష రాయగా, 22,508 మంది ఉత్తీర్ణత సాధించారు. 82.24 శాతంతో రాష్ట్రంలో 15వ స్థానంలో నిలిచింది. ఈసారి ఇంకా మెరుగైన ఫలితాలతో రాష్ట్రంలో మొదటి అయిదు స్థానాల్లో చోటు దక్కించుకోవడానికి కసరత్తు చేస్తున్నారు. నవంబరు నాటికే సిలబస్‌ను పూర్తిచేసి డిసెంబరు నుంచి వంద రోజుల ప్రణాళిక పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

కాకినాడ సాలిపేట నగరపాలక సంస్థ బాలికోన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతుల నిర్వహణ

ఇవీ లెక్కలు..

జిల్లాలోని ఉన్నత పాఠశాలలు	256
పరీక్షకు హాజరుకానున్న విద్యార్థులు	28,329
కేంద్రాలు	104

ప్రణాళిక అమలు ఇలా..

ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్జెక్టుల వారీగా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఆఖరి పీరియడ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు 20 మార్కులకు పరీక్షను నిర్వహించి, వెంటనే మూల్యాంకనం చేస్తున్నారు. వచ్చిన మార్కులను లీప్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. వాటిని తల్లిదండ్రులు సైతం పరిశీలించుకోవచ్చు. వాటి ఆధారంగా విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తున్నారు. మరింతగా రాణించేలా కృషిచేస్తున్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నాం. ప్రధానంగా సీ, డీ గ్రేడు విద్యార్థులపై దృష్టి పెడుతున్నాం. రోజువారీ, వారాంతపు, నెలవారీ పరీక్షల ద్వారా వారి సామర్థ్యాలను అంచనా వేసి, మరింత మెరుగుపరిచేలా చర్యలు చేపడుతున్నాం.

- పిల్లి రమేష్, జిల్లా విద్యాశాఖాధికారి, కాకినాడ

27వ వర్ధంతి

మమ్మల్ని గుండె నిండుగా ప్రేమించి, మాకోసం తపించిన నీవు ఎప్పటికీ మా గుండెల్లో కొలువై ఉంటావు. నీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. శ్రీమతి కందుల వీరాయమ్మ గారు
రాజపూడి, జగ్గంపేట మండలం

భర్త: కందుల వీర్రాఘవులు, ఎం.ఎ.
చీఫ్ జనరల్ మేనేజర్ (రిటైర్డ్), నాబార్డ్
మరియు కుటుంబసభ్యులు

MNR UNIVERSITY
MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad, Telangana
Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in
WANTED ADMISSION OFFICERS
For Immediate Appointment
Salary: Rs.30,000/- to 70,000/-
Based on Experience + Attractive Incentives
Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org
For Details Contact : 95151 51427

(c) eenadu

గుమ్మడి @ 20 కిలోలు

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో రైతు గవర రాంబాబు పొలంలో పెరిగిన పాదుకు కాసిన భారీ గుమ్మడి కాయలు అబ్బుర పరుస్తున్నాయి. ఒక్కో కాయ 20 కిలోల పైగానే ఉండటం విశేషం. సాధారణంగా ఓ మామిడి పరిమాణంలో అత్యధికంగా పది కిలోల వరకు ఉంటాయని, ఈ పాదుకు కాసిన ఆరు కాయలు భారీ పరిమాణంలో ఉండటం అరుదేనని రైతు చెబుతున్నారు. పొలంలో పాదు దానికదే పెరిగిందని, ఈ తరహా కాయలు కాస్తాయని ఊహించలేదని రైతు పేర్కొన్నారు. భూమిలో అధిక పోషకాలున్న కారణంగానే ఇలాంటి కాయలు వస్తాయని, పాదువుగా ఉండటం ప్రత్యేకమని స్థానిక ఉద్యానశాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

జామ ఆకులతో గ్రీన్ టీ తయారీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జామ ఆకులతో పోషక విలువలు కలిగిన గ్రీన్ టీ తయారు చేయవచ్చని గొల్లప్రోలు మండలం చెందుర్తి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు చెబుతున్నారు. ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు పలివెల గౌతమి వెంకటలక్ష్మి, కోటాల ఉదయశ్రీ రూపొందించిన జామ ఆకులతో గ్రీన్ టీ ప్రాజెక్టుకు ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు గైడ్ టీచరుగా వ్యవహరించారు. ఈ టీలో విటమిన్ సి, బి, పొటాషియం వంటివి లభిస్తాయని గోవిందరాజులు పేర్కొన్నారు. సైన్స్ ఫేర్‌లో ఈ ప్రాజెక్టు ప్రదర్శిస్తున్నారు. జామ ఆకులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని, ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడే ఔషధ గుణాలు ఉన్నాయని హైదరాబాద్ పరిధిలోని ఉస్మానియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.విజయకుమార్ తెలిపారు.

విద్యార్థిని చేసిన టీ ని తాగుతున్న ఉపాధ్యాయులు

మడ అడవులతో మానవాళికి రక్షణ

తాళ్లరేవు, న్యూస్‌టుడే: పర్యావరణ మార్పులు సవాలుగా మారుతున్నాయని, ఈ సమస్యను అధిగమించేందుకు అడవులు పెంచడమే మార్గమని సమతా స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రెబ్బాప్రగడ రవి అన్నారు. కోరంగిలోని జీవ వైవిధ్య కేంద్రంలో గ్రీన్ క్లైమేట్ ఫండ్(జీసీఎఫ్) ఆధ్వర్యంలో ఏకో డెవలప్‌మెంట్ కమిటీ(ఈడీసీ)ల ఛైర్మన్ పి.దయాజయ మన తీరం- మన భవిష్యత్తు నినాదంతో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రవితోపాటు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడారు. కోరంగి అభయారణ్యంలో ఈడీసీ కమిటీలు చేపట్టిన పలు అంశాలపై చర్చించారు. సమతా కో-ఆర్డినేటర్లు జి.సైమన్, కె.సతీష్, ఎఫ్ఎస్‌వో ఎస్.వీరభద్రరావు, సిద్ధార్థ, ఎఫ్‌బీవో కె.మహేష్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సమతా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వరప్రసాద్

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు

శ్రీనివాస్ కాశీవిశ్వనాథ్

కాకినాడ నగరం: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కార్యవర్గంలో కాకినాడ జిల్లా నుంచి ఇద్దరికి చోటు లభించింది. ఈ నెల 14, 15 తేదీల్లో కడపలో ఎస్టీయూ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా నుంచి సంఘ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా మోర్త శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శిగా కూచిమంచి కాశీవిశ్వనాథ్ ఎన్నికయ్యారు. వారికి సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేశెట్టి సత్యనారాయణ, పోతు రామకృష్ణ అభినందనలు తెలిపారు.

మెట్ట.. పందెంకోళ్ల 'బుట్ట'..

సంక్రాంతి కోడీ' సిద్ధం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

పెద్ద పండుగ నేపథ్యంలో గ్రామాల్లో కోడి పందేలకు రంగం సిద్ధమవుతోంది. మెట్ట ప్రాంతం పందెంకోళ్ల పెంపకానికి అడ్డాగా మారింది. ఆర్నెళ్ల నుంచి వివిధ ప్రాంతాల నుంచి వివిధ పందెం కోళ్లను తెచ్చిన పెంపకందారులు వాటికి ప్రత్యేక ఆహారం అందిస్తూ ట్రయల్ రన్‌గా వాటికి కత్తి కట్టకుండా తర్ఫీదు ఇస్తుండటం విశేషం. సంక్రాంతి నేపథ్యంలో వీటిని కొనేందుకు పందెంరాయుళ్లు వస్తున్నారు.

పుంజులకు ప్రత్యేక ఆహారం

తుని, తొండంగి, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి మండలాల పరిధిలో కోడిపుంజుల పెంపకం ఆర్నెళ్లుగా ఊపందుకుంది. సంక్రాంతి వరకు వీటికి ప్రత్యేక ఆహారం, శిక్షణ ఇచ్చి పందేలకు సిద్ధం చేస్తున్నారు. పందెంకోడికి రోజూ గుడ్డు, బాదంపప్పుతోపాటు మూడు రోజులకోసారి జంతుమాంసం పెడుతుంటారు. రోజూ రాగులు, గంట్లు, ధాన్యం మేతగా అందిస్తున్నారు. నిత్యం నీటి తొట్టెలో వాటికి స్నానం చేయించి ఈత కొట్టేలా ఏర్పాట్లు చేశారు. వారానికోసారి ఆయుర్వేద మూలికలు ఉన్న నీటిలో 30 నిమిషాలు ఉంచి వాటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు.

తేటగుంటలో ఒక తోటలో పెంచుతున్న పందెంకోళ్లు

జాతి రకాన్ని బట్టి ధర

ప్రధానంగా కొక్కిర, పచ్చకాకి, నల్లసవల, మైలా, పింగళి, డేగ, కాకి, సేతువా, పాప తదితర రకాల పుంజులకు ఒక్కొక్క దానికి రూ.10 వేలు నుంచి 50 వేలు వరకు ధర ఉంటుంది. ఈ ఏడాది విదేశీ జాతులకు చెందిన పుంజులను రంగంలోకి దింపేందుకు సిద్ధం చేయడం విశేషం. ఇండో అమెరికన్ జాతి పుంజు మెట్ట ప్రాంతంలో రంగంలోకి దిగనుంది. డేగ ముక్కు, కోడిపెట్ట తోక, కలిగిన ఈ పుంజు ప్రత్యర్థిని సునాయాసంగా ఎదుర్కొంటుందని పెంపకందార్లు చెబుతున్నారు.

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈనాడుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు | నేడు (బుధవారం)

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ఆవరణలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

హాయ్ చెబితే.. ఇంటికే ఎఫ్ఐఆర్ కాపీ

మనమిత్ర యాప్‌తో పోలీస్ సేవలు

ఏదైనా సమస్యపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడమే కాని.. ఎఫ్ఐఆర్ కాపీలో ఏమేం ఉంటాయో తెలుసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. ఎందుకంటే పోలీసులు సాధారణంగా దాన్ని బయటకు ఇవ్వరు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయంతో ఎఫ్ఐఆర్ కేవలం పోలీసుల రికార్డుల్లోనే ఉండేది. డిజిటల్ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఆయా వివరాలను 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌలనాపరమైన సేవలను ప్రజల్లోకి తీసుకొచ్చింది. హాయ్ అని పెడితే.. కాపీ లభిస్తోంది. పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఫిర్యాదుదారులు ఈ వివరాలను పీడీఎఫ్ రూపంలో సెల్‌ఫోన్‌లో తీసుకోవచ్చు.

మీ కోసం

ఇదీ విధానం..

ముందుగా 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో 'హాయ్' అని సందేశం పంపాలి. అనంతరం తెరపై కనిపించే సేవల్లో పోలీసు సర్వీసును ఎంపిక చేసుకుని ఎఫ్ఐఆర్ కాపీ అనే ఆప్షన్ ఎంచుకుంటే ఎఫ్ఐఆర్ నంబరు, జిల్లా, పోలీస్‌స్టేషన్ వివరాల నమోదుకు సూచనలు వస్తాయి. వాటి నమోదు పూర్తయ్యాకా.. చరవాణికి ఓటీపీ వస్తుంది. ఆ నంబర్‌ను ధ్రువీకరించిన వెంటనే పీడీఎఫ్ ఫార్మాట్‌లో ఎఫ్ఐఆర్ వాట్సాప్‌కు అందుతుంది.

నిబంధనల మేరకే..

ప్రాథమిక సమాచార నివేదిక కాపీ పొందేందుకు కొన్ని నియమాలు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో నమోదుచేసిన ఫిర్యాదుదారు, కేసులో పేర్కొన్న బాధితుడు, లేదా చట్టబద్ధహక్కు ఉన్న వ్యక్తులు మాత్రమే పొందవచ్చు. కేసు దర్యాప్తులో గోప్యత దృష్ట్యా ప్రతి ఒక్కరికి అన్ని ఎఫ్ఐఆర్‌లు అందుబాటులో ఉండవు.

కొన్ని పరిమితులున్నాయ్..

ప్రజల్లో అపోహలు రాకుండా కొన్ని పరిమితులను ప్రభుత్వం నిర్ణయించింది. లైంగిక నేరాలు, పిల్లలపై నేరాలు (పోక్సో కేసులు), జాతీయ భద్రతకు సంబంధించిన అంశాలు, కోర్టు ఆదేశాల మేరకు గోప్యంగా ఉంచాల్సిన కేసులు ఈ సేవ ద్వారా అందుబాటులో ఉండవు. - న్యూస్‌టుడే, రాయవరం

సహకార ఉద్యోగుల ధర్నా

గాంధీనగర్, న్యూస్‌టుడే: జీవో 36ను, 2019 పే రివిజన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా సహకార కార్యాలయం వద్ద ఆ శాఖ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సహకార ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు కె.ఆదినారాయణ, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సు జీవోను అన్ని సహకార సంఘాల్లో అమలు చేయాలన్నారు. 2019లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈనెల 22న డీసీసీబీ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమన్నారు. అనంతరం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సహకార ఉద్యోగుల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసరాజు, అప్పలరాజు, రెడ్డి, చంటిబాబు, రాము, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ

ఆలిండియా క్రికెట్ పోటీలకు ఎంపిక

ఎన్.భూచక్రవర్తి కె.సందీప్ జోకా విజయకుమార్

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఈ నెల 20 నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకూ శ్రీలంకలో జరిగే ఆలిండియా న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడే ఆంధ్రప్రదేశ్ జట్టుకు కాకినాడ బార్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు ఎంపికయ్యారు. ఎన్.భూచక్రవర్తి, కె.సందీప్‌లు జట్టులో చోటు దక్కించుకోగా, జోకా విజయకుమార్ మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. వారిని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి సుబ్రహ్మణ్యం, చక్కపల్లి వీరభద్రరావు(చంటి), కమిటీ సభ్యులు తోటి న్యాయవాదులు అభినందించారు.

గిరి ప్రదక్షిణ రోడ్డుకు మహర్దశ ఎప్పటికో..?

రూ.5 కోట్లు మంజూరైనా ఆరేళ్లుగా సాగని పనులు

అన్నవరం, న్యూస్‌టుడే: ఏటా కార్తిక పౌర్ణమి రోజున జరిగే అన్నవరం సత్యదేవుని గిరిప్రదక్షిణ మార్గం అభివృద్ధికి ప్రభుత్వం దృష్టిసారించాల్సి ఉంది. 2019 జనవరిలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ మార్గంలో ఉన్న గ్రావెల్ రోడ్డులో బీటీ రోడ్డు వేయడానికి రూ. 5 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరవగా అదే ఏడాది ఫిబ్రవరి 4న అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. పనులు ముందుకు సాగలేదు. గిరిప్రదక్షిణ సమయంలో లక్షలాది భక్తులు రాళ్లు గుచ్చుకుని ఇబ్బందులు పడుతున్నారు.

గ్రావెల్‌రోడ్డులో భక్తుల గిరిప్రదక్షిణ

శిలాఫలకం

నిధులు మంజూరైనా..

8.2 కి.మీ. గిరిప్రదక్షిణ మార్గంలో తారు రోడ్డు 3.9 కి.మీ, గ్రావెల్‌రోడ్డు 4.3 కి.మీ, 2018లో గ్రావెల్ రోడ్డును 20 అడుగులకు విస్తరించి అభివృద్ధి చేశారు. బీటీ రోడ్డుగా తీర్చిదిద్దడానికి ఉపాధి హామీ నుంచి రూ.4.50 కోట్లు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ.50 లక్షలు అప్పటి కలెక్టర్ మంజూరు చేయగా శంకుస్థాపన జరిగింది. ఆరేళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడంతో పనులు జరగలేదు. నిధుల మంజూరు, శంకుస్థాపన సమయంలో అన్నవరం ఈవోగా ఉన్న త్రినాథరావు ప్రస్తుత ఈవోగా ఉన్నారు. ప్రభుత్వం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దృష్టిసారిస్తున్న నేపథ్యంలో ఈ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ప్రభుత్వానికి పట్టు పరిశ్రమల శాఖ డీడీ సరెండర్

చర్యలు నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

గొల్లప్రోలు: పట్టు పరిశ్రమశాఖ కాకినాడ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గీతారాణిని ప్రభుత్వానికి అప్పగిస్తూ కలెక్టర్ ఈ నెల 10న జారీ చేసిన ఉత్తర్వులపై మధ్యంతర సస్పెన్షన్ విధిస్తూ హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో సరైన పర్యవేక్షణ లేకపోవడం, సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడంతోపాటు చేబ్రోలులోని పట్టుగూళ్ల మార్కెట్‌లో తూకం తేడాలపై రైతులు ఆందోళన నిర్వహించినా చర్యలు చేపట్టకపోవడం వంటి కారణాలతో ఈ చర్యలు తీసుకున్నారు. కలెక్టర్ ఉత్తర్వులపై ఆమె హైకోర్టును ఆశ్రయించారు. తనను ప్రభుత్వానికి అప్పగించడం కలెక్టర్ అధికార పరిధికి సంబంధించింది కాదని, దాంతో ఆ ఉత్తర్వులు నిలిపివేయాలని హైకోర్టును కోరగా మధ్యంతర సస్పెన్షన్ విధించిందని గీతారాణి మంగళవారం విలేకరులకు వివరించారు.

పీఎఫ్‌తో ఉద్యోగులకు ప్రయోజనం

గాంధీనగర్, న్యూస్‌టుడే: సముద్ర ఆహార ఉత్పత్తుల(సీఫుడ్) ఎగుమతిదారులు తమ వద్ద పనిచేసే ఉద్యోగులను పీఎఫ్‌లో మొదటిసారి నమోదు చేస్తే రూ.15 వేల ప్రోత్సాహకం అందుతుందని రాజమహేంద్రవరం ఈపీఎఫ్ రీజనల్ కమిషనర్-2 కలువాయి వెంకటేశ్వర్లు అన్నారు. కాకినాడలోని రాయల్‌పార్కు హోటల్‌లో ఎగుమతిదారులకు మంగళవారం ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన(పీఎంవీబీఆర్‌వై)పై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఈపీఎఫ్‌లో నమోదు చేసుకుంటే యాజమాన్యాలకు రెండేళ్లపాటు ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. పీఎఫ్ అనేది ఉద్యోగి, కార్మికుల భద్రతలో ప్రముఖపాత్ర పోషిస్తుందన్నారు. ఎగుమతిదారుల సందేహాలను నివృత్తి చేశారు. కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ దాట్ల సూర్యకృష్ణ దిలీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర్లు, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పీఎఫ్ అధికారులు రాజేష్‌కుమార్ జే.టాంక్, డి.ఎలీషారావు, పి.గణపతిరావు, ఎన్.రమేష్, కె.శ్రీకాంత్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్-2 వెంకటేశ్వర్లు

రంగరాయలో వసతి గృహాలకు నిధులివ్వాలి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్యకళాశాలలో విద్యార్థుల వసతిగృహాల నిర్మాణ పూర్తికి నిధులు మంజూరు చేయాలని కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో కోరారు. శీతాకాల సమావేశాల్లో సప్లిమెంటరీ డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌పై జరిగిన చర్చలో ఎంపీ మాట్లాడుతూ.. ప్రస్తుతం రంగరాయలో నిర్మాణంలో ఉన్న పీజీ మహిళల వసతిగృహం 35 శాతం, పురుషుల వసతిగృహం 15 శాతం మాత్రమే పూర్తవ్వగా, యూజీ వసతిగృహం పునాది స్థాయిలోనే ఉంది. ప్రస్తుతం వినియోగిస్తున్న వసతిగృహాలు శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. కేంద్రం తక్షణం స్పందించి జీ ప్లస్ 4 మహిళల పీజీ వసతిగృహానికి రూ.21.25 కోట్లు, జీప్లస్ 3 పీజీ పురుషుల వసతి గృహానికి రూ.10.90 కోట్లు మంజూరు చేయాలని కోరానన్నారు. ఇది కళాశాలలో పీజీ సీట్ల విస్తరణకు దోహదపడుతుందని ఎంపీ పేర్కొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

సైనికుల సంక్షేమానికి రూ.8 లక్షల విరాళం



చెక్ అందజేస్తున్న జేసీ అపూర్వ భరత్

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) సిబ్బంది అందించిన రూ.8,00,700 విరాళాన్ని మంగళవారం కలెక్టరేట్‌లోని జేసీ అపూర్వ భరత్, మెప్మా పీడీ బి.ప్రియంవదలు జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.కృష్ణారావుకు అందజేశారు. జేసీ మాట్లాడుతూ మాజీ సైనికుల పునరావాసం, సంక్షేమం, అమరులైన సైనికుల కుటుంబం సంక్షేమానికి ఉపయోగించే సాయుధ దళాల పతాక నిధికి జిల్లాలో 7 మున్సిపాలిటీల్లోని 8 వేల మెప్మా సిబ్బంది ఈ విరాళం అందించడం అభినందనీయమన్నారు.

మద్యం మత్తులో పెట్రోల్ తాగిన వ్యక్తి మృతి

వైద్యులు అందుబాటులో లేరని బంధువుల ఆరోపణ

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో మంచినీళ్లు అనుకుని పెట్రోల్ తాగి వ్యక్తి మృతి చెందిన ఘటన వేట్లపాలెంలో సోమవారం చోటుచేసుకుంది. సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ వివరాల ప్రకారం.. పెద్దాపురం మండలం చిన బ్రహ్మదేవానికి చెందిన కొక్కురుమెట్ల రాంబాబు(35) వేట్లపాలెంలో అత్తగారి ఇంటి వద్ద ఉంటూ తాపీమేస్త్రిగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం మత్తులో మంచినీళ్లనుకుని సీసాలో ఉన్న పెట్రోల్ తాగేశాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని చికిత్స నిమిత్తం వేట్లపాలెం పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ్నుంచి సామర్లకోట సీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. వైద్యులు అందుబాటులో లేకపోవటంతోనే రాంబాబు మృతిచెందాడని అతని బంధువులు ఆందోళన చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దాపురం ఆసుపత్రికి తరలించారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ విషయమై వేట్లపాలెం పీహెచ్‌సీ వైద్యుడు పార్థేష్‌ను అడగ్గా.. కాల్ డ్యూటీలో అందుబాటులో ఉన్నామన్నారు. రాంబాబును ఆసుపత్రికి తీసుకువచ్చేసరికే అపస్మారక స్థితిలో ఉన్నారని, సిబ్బంది పరీక్షించి మెరుగైన చికిత్సకు సామర్లకోట సీహెచ్‌సీకి సిఫార్సు చేశారన్నారు. వైద్యులు అందుబాటులో లేరనేది అవాస్తవమని పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME కాకినాడ బ్రాంచ్ (04248), మెయిన్ రోడ్డు, కాకినాడ, కాకినాడ జిల్లా-533001.
సంక్షిప్త డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు
(I) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా: ఆఫీస్ చిరునామా: 1) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మూత గౌతమ్, తండ్రి: మూత గోపాల కృష్ణ, డి.నెం.8-24-4/2, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. 2) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, డైరెక్టర్: శ్రీ మూత గోపాల కృష్ణ, తండ్రి: మూత వెంకటేశ్వర్లు లేటు, డి.నెం.8-24-4/2, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. 3) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, డైరెక్టర్: శ్రీమతి మూత లక్ష్మి, భర్త: మూత గోపాల కృష్ణ, డి.నెం.8-24-4/2, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. ఫ్యాక్టరీ చిరునామా: 4) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ మూత గౌతమ్, తండ్రి: మూత గోపాల కృష్ణ, డి.నెం.19-1-473, జి.రంగంపేట, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా-533440. 5) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, డైరెక్టర్: శ్రీ మూత గోపాల కృష్ణ, తండ్రి: మూత వెంకటేశ్వర్లు లేటు, డి.నెం.19-1-473, జి.రంగంపేట, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా-533440. 6) M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్, డైరెక్టర్: శ్రీమతి మూత లక్ష్మి, భర్త: మూత గోపాల కృష్ణ, డి.నెం.19-1-473, జి.రంగంపేట, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా-533440.
హామీదారులు: 1) శ్రీ మూత గౌతమ్, తండ్రి: మూత గోపాల కృష్ణ, డి.నెం.8-2-293/82, ఫ్లాట్ నెం.211-M-111/A, రోడ్ నెం.76, TV5 ఆఫీస్ వెనుక, ఫేజ్-3, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033. 2) శ్రీ మూత గోపాల కృష్ణ, తండ్రి: మూత వెంకటేశ్వర్లు లేటు, డి.నెం.8-24-4బి, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. 3) శ్రీమతి మూత లక్ష్మి, భర్త: మూత గోపాల కృష్ణ, డి.నెం.8-24-4బి, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. 4) శ్రీ మూత వెంకటేశ్వర శశిధర్, తండ్రి: మూత గోపాల కృష్ణ, డి.నెం.8-24-4బి, సుబ్బారావు వీధి, గాంధీ నగర్, కాకినాడ-533004. 5) శ్రీ మూత నవీన్ కృష్ణ, తండ్రి: మూత గోపాల కృష్ణ, డి.నెం.68-9-51A, రోడ్ నెం.1, విద్యుత్ నగర్, కాకినాడ-533003.
అస్సెట్ బ్యాక్డ్ లోన్ అకౌంట్ నెం.37861112928
(II) బకాయి మొత్తం: తేది.01.12.2025 నాటికి మొత్తం రూ.2,97,75,014.03/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఏడు లక్షల డెబ్బై ఐదు వేల పద్నాలుగు రూపాయల మూడు పైసలు మాత్రమే) + భవిష్య వడ్డీతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు, మొ॥వి తో కలిపి చెల్లించవలెను.
(III) డిమాండ్ నోటీసు తేది: 01.12.2025 NPA తేది: 29.11.2025
షెడ్యూల్-సి
పార్టు-I: తనఖా ఉంచబడిన ఆస్తుల వివరములు, అనగా ప్రస్తుత నిల్వలు, పుస్తక ఋణములు, ఇంకనూ రావలసినవి, వినియోగ స్టోర్స్ & విడిభాగములతో సహా ఉన్న ప్రస్తుత ఆస్తులు మరియు దస్తావేజు నందు చెప్పిన చర ప్లాంటు & మెషినరీ మొ॥వి తనఖా ఉంచబడినవి. (షెడ్యూల్ బి)
తనఖా ఉంచబడిన ఆస్తులు, ప్రస్తుత ఆస్తులు, నిల్వలు, పుస్తక ఋణములు, ఇంకనూ రావలసినవి, వినియోగ స్టోర్స్ & విడిభాగములతో సహా ఉన్న మరియు దస్తావేజు నందు చెప్పిన చర ప్లాంటు & మెషినరీ మొ॥వి తనఖా ఉంచబడినవి. M/s. సుధా స్పిన్నింగ్ థ్రెడ్స్ లిమిటెడ్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మూత గౌతమ్, తండ్రి: మూత గోపాల కృష్ణ గారికి చెందినది.
పార్టు-II: తనఖా డాక్యుమెంట్స్ / డీడ్‌లను డాక్యుమెంట్స్ లో తెలిపిన విధంగా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరాలు (షెడ్యూల్ బి) (సేల్ డీడ్ ప్రకారం).
షెడ్యూల్ ఆస్తి వివరములు
(టైటిల్ డీడ్స్ యొక్క డిపాజిట్‌కు సంబంధించిన స్థిరాస్తి వివరములు)
కాకినాడ, కాకినాడ-పిఠాపురం హైవే, రమణయ్యపేట, సర్పవరం సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, సర్వే నెం.74/1 నందు నార్త్-ఈస్ట్ టూ రోడ్ కార్నర్ వైపు విస్తీర్ణం 3789 చ॥గ॥లులోని స్థలం నందు పాత ఏసి షీట్ షెడ్స్ విస్తీర్ణం 17729 చ॥అ॥లుతో డి నెం.9-463 తో ఉన్న ఆస్తి రిజిస్టర్డ్ పార్టీషియన్ డీడ్ నెం.6486/2018 తేది.22.05.2018 ప్రకారం శ్రీ మూత గోపాలకృష్ణ, తండ్రి: వెంకటేశ్వర్లు లేటు గారికి చెందినది. హద్దులు (పార్టీషియన్ డీడ్ ప్రకారం): తూర్పు: పంచాయితీ రోడ్డు & ఎమ్. గోపాల కృష్ణ గారి అమ్మిన ఆస్తిలో భాగం, పడమర: ఎమ్. గోపాలకృష్ణ గారి మిగిలిన భూమి ఇప్పుడు ఇతని కుమారులకు విభజించబడినది, ఉత్తరం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: గుడితో కూడిన మురళీధర్‌నగర్ రోడ్డు.
పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME కాకినాడ బ్రాంచ్ (04248), మెయిన్ రోడ్డు, కాకినాడ-533001 వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనల ననుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున, ఋణగ్రహీత/హామీదారుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది: 17.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: కాకినాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై తూర్పు, పశ్చిమగోదావరి జిల్లా అంతటా మార్టిగేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. సిబిల్ అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

REAL ESTATE
PLOT FOR SALE
KAKINADA CITY
స్థలములు అమ్మబడును. కాకినాడ దగ్గరలో నడకుదురులో శ్రీసాయి బృందావన్ టౌన్‌షిప్ లేఅవుట్‌లో రోడ్-1, రోడ్-2లో ఈస్ట్ ఫేసింగ్-6 బిట్లు, వెస్ట్‌ఫేసింగ్ - 3 బిట్లు విడివిడిగా గాని మొత్తంగా గాని అమ్మకమునకు కలదు. ప్రశాంతమైన వాతావరణం డైరెక్ట్ పార్టీలు మాత్రమే సంప్రదించలరు. ✆ 92466 17777

TO LET
COMMERCIAL
కాకినాడ, రామారావుపేట 3 లైట్స్ జం॥, బిల్డింగ్ 1300Sft. ఈచ్ ఫ్లోర్ గవర్నమెంట్ ఆఫీస్, కార్పొరేట్ ఫరమ్స్‌కు లిఫ్ట్, జనరేటర్‌తో అద్దెకు. ✆ 9441117819.

EENADU for Advertisement Contact: 8008597607

JOBS
Wanted Managers: Life time income/ VIP concept/ Kkd/ age 30 yr above/ Salaries/Incentives ✆ Cell: 98494 21277.
HYD యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.
వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.
RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవంగల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 9849830000
రాజమండ్రి ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్&సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన లోకల్ యువకులు కావలెను. ✆ 8125976176, 9966005533.
రాజమండ్రి కొవ్వూరు, అనకాపల్లిలో ప్ర॥కం షోరూమ్స్‌లో సె॥గార్డ్స్, సూపర్‌వైజర్స్. జీ: 12to15 వేలు. రూం+భో. రాజ్ సెక్యూరిటీ. RJY. ✆ 9392269369, 9492444369

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 32, వంకాయలు- 36, 46, 48, బెండకాయలు- 62, పచ్చిమిర్చి- 44, 46, 48, కాకరకాయ- 54, బీర- 70, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 48, దొండకాయలు- 46, బంగాళాదుంపలు- 24, 27, ఉల్లి- 28, 32, దోసకాయలు- 44, చిక్కుడు- 44, చేమదుంపలు- 34, బీట్‌రూట్- 36, కీరదోస- 32, బీన్స్‌కాయలు- 100, అల్లం- 74, క్యాప్సికం- 76, బొబ్బర్లు- 46, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున అరటికాయ- 35, 40, పొట్లకాయ- 25, 30, ఆరటికాయ- 5, 6, మునగకాడ- 15, 18, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజను)- 18, 24.

తెరపై ఈనాడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- అఖండ 2, డ్రైవ్, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, డ్రైవ్, లక్ష్మి- అఖండ 2, సత్యగౌరి - డ్రైవ్, తిరుమల- అఖండ 2, సీఅండ్‌సీ 1- మోగ్లీ, సీఅండ్‌సీ 2- అఖండ 2, శ్రీప్రియ - రాజు వెడ్స్ రాంబాయి, పద్మప్రియ- అఖండ 2, సూర్య1(వాకలపూడి) - అఖండ 2, సూర్య 2.- మోగ్లీ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

స్పందనకు వందనం

చెత్త తొలగించారు
కాకినాడ శాంతినగర్ ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం పేరుకుపోయిందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి, వ్యర్థాలను తొలగింపజేశారు.

మురుగు వీడింది
కాకినాడ దినమార్ట్ ప్రధాన రహదారిపై మురుగు పారుతోందని ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించారు.

గుంతలను పూడ్చారు
కాకినాడ, భాస్కర్‌నగర్ ప్రధాన రహదారిపై గుంతలతో అధ్వానంగా ఉందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

ఉద్యానాన్ని శుభ్రం చేశారు
నగరంలో సిద్ధార్థనగర్ పార్కు అధ్వానంగా ఉందని ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.
–న్యూస్‌టుడే, మసీదుసెంటర్,

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

అధనపు అంతస్తులు.. అతిక్రమణలు!

కాకినాడ నగరంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారుల నిర్లక్ష్యం.. అప్పటి పాలకుల అండతో నగర పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు సాగాయి. ఎటువంటి అనుమతులు లేకుండానే వైకాపా నాయకుల అండతో నిర్మాణాలను పూర్తిచేసేశారు. అదనపు అంతస్తులు, ఇతర అక్రమాలతో నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టారు.

బీపీఎస్ అవకాశం ఇచ్చినా...

రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల కిందట అనధికార కట్టడాల క్రమబద్ధీకరణ పథకాన్ని (బీపీఎస్) పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద 1985 జనవరి నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మించిన అనుమతుల్లేని నిర్మాణాలను క్రమబద్ధీకరించుకోవచ్చు. దీనిపై ఆయా యజమానుల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. దీంతో ఇటీవల ప్రత్యేకాధికారి, కలెక్టర్ షాన్‌మోహన్ సమీక్షించి అనధికార కట్టడాలను గుర్తించి క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది మూడువారాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా ఆశ్చర్యపోయేలా అతిక్రమణలు వెలుగు చూశాయి.

వెలుగుచూస్తున్న అనధికార కట్టడాలు

నగర పరిధిలో 100 వార్డు సచివాలయాల పరిధిలో 246 అనధికార కట్టడాలను గుర్తించారు. నివాస గృహాలు, వ్యాపార దుకాణాలు నిర్మించి దర్జాగా వినియోగించుకుంటున్నారు. మరో 353 అతిక్రమణలు ఉన్నట్లు తేల్చారు. ప్రధానంగా ఒక ఫ్లోర్‌కు అనుమతి తీసుకుని అదనంగా రెండు, మూడు అంతస్తులు నిర్మించడం, సెట్‌బ్యాక్‌లు, పార్కింగులు వదలకపోవడం, అంతస్తులపై రేకుల షెడ్డుల నిర్మాణం చేయడం వంటి అతిక్రమణలను గుర్తించారు.

దర్జాగా కట్టేశారు..

వైకాపా నాయకుల దందాతోనే..

తెదేపా ప్రభుత్వ హయాంలో(2014-19) బీపీఎస్ అమలు చేశారు. అప్పట్లో 150కు పైగా అతిక్రమణలు, అనధికార భవనాలను క్రమబద్ధీకరించారు. తర్వాత వైకాపా పాలనలో అక్రమ కట్టడాలు విచ్చలవిడిగా తయారయ్యాయి. అప్పటి వైకాపా కీలక అధికార ప్రతినిధి అండ చూసుకుని ఆయన అనుచరులు వార్డుల్లో పేట్రేగిపోయారు. నిర్మాణదారుల నుంచి సొమ్ములు దండుకుని అక్రమ కట్టడాలను ప్రోత్సహించారు. కొన్ని డివిజన్లలో పైసలకు కక్కుర్తి పడి సిబ్బంది చూసీచూడనట్లు వదిలేశారనే ఆరోపణలూ ఉన్నాయి. ప్రస్తుతం గుర్తించిన వాటిని క్రమబద్ధీకరిస్తే కార్పొరేషన్‌కు రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు ఆదాయం సమకూరనుంది.

నోటీసులు జారీ చేస్తున్నాం

నగరంలో అనధికార కట్టడాలు, అతిక్రమణలను గుర్తించాం. ఆయా యజమానులకు నోటీసులు జారీ చేశాం. బీపీఎస్ పథకంలో క్రమబద్ధీకరించుకోవాలని ఆదేశించాం. గడువు లోపు చేయకుంటే.. కట్టడాలను నిబంధనల ప్రకారం కూల్చివేస్తాం.

-కృష్ణారావు, డిప్యూటీ సిటీ ప్లానర్, నగర పాలక సంస్థ, కాకినాడ

◆ నగరంలో మొత్తం డివిజన్లు: 50 ◆ వార్డు సచివాలయాలు: 100 ◆ గుర్తించిన అనధికార కట్టడాలు: 246 ◆ అతిక్రమణలు: 353 ◆ మొత్తం: 599

పారిశుద్ధ్య సమస్యలున్నాయా?

ఎంహెచ్‌వోతో ఫోన్ ఇన్ నేడు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మీరు నగరపాలక సంస్థ పరిధిలో నివసిస్తున్నా..? పారిశుద్ధ్య విభాగ సంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ప్రధానంగా మీ నివాసాల పరిధిలో చెత్తను సకాలంలో తీయటం లేదా..? కాలువల్లో పూడిక పేరుకుందా..? దోమలతో సతమతమవుతున్నారా..? పారిశుద్ధ్య సిబ్బంది మీ వీధికి రావటం లేదా..? ఇలాంటి సమస్యలు ఉంటే ఆందోళన వద్దు. 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీరు ఎదుర్కొంటున్న సమస్యలను నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి (ఎంహెచ్‌వో) పృథ్వీచరణ్‌కు ఫోన్ చేసి చెప్పండి. పరిష్కార మార్గం పొందండి.

ఈ నెల 17 (బుధవారం)	సమయం: ఉదయం 9 నుంచి 10 గంటల వరకు

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న అధికారులు

బాల్యవివాహాల నిర్మూలనే ధ్యేయం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'బాల్ వివాహ్ ముక్త భారత్' 100 రోజుల కార్యక్రమం గోడ పత్రికను కలెక్టరేట్‌లోని జేసీ అపూర్వ భరత్ మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ సిహెచ్.లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలు అరికట్టేందుకు ఈ వంద రోజుల కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఇందుకు ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా అధికారులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జేసీ ప్రతిజ్ఞ చేయించారు. డీఆర్వో వెంకటరావు, జిల్లా బాలల పరిరక్షణ, సంరక్షణ అధికారులు సిహెచ్.వెంకటరావు, కె.శ్రీనివాసరావు, జె.విజయ, సోషల్ వర్కర్ చినబాబు, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

సీతారామాలయంలో తిరుప్పావై పారాయణం చేస్తున్న భక్తులు

పూజలందుకుంటున్న రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలుడు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గాంధీనగర్: ధనుర్మాసోత్సవాలను సంక్రాంతి వరకూ నెల రోజులపాటు వైభవంగా నిర్వహించేందుకు నగరంలోని వైష్ణవ ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మెయిన్‌రోడ్డు రామాలయం, దేవాలయం వీధిలోని వేణుగోపాల స్వామి ఆలయాల్లో సాయంత్రం ప్రత్యేక పూజలు, పల్లకీ సేవలు నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయంలో రజత దశావతార అలంకార మహోత్సవాలను మంగళవారం సాయంత్రం ప్రారంభించగా శ్రీమత్స్య అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజూ గాంధీనగర్, వేంకట్‌నగర్, టూటౌన్, జగన్నాథపురం, సినిమారోడ్డు, దేవాలయం వీధి, మెయిన్ రోడ్డు, శ్రీరామ్‌నగర్, మెహర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వయోపరిమితి సడలింపుతో ఉద్యోగినులకు ప్రయోజనం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మహిళా ఉద్యోగుల ఛైల్డ్ కేర్ లీవు 180 రోజుల వినియోగానికి ఉన్న వయోపరిమితిని సడలించి, మొత్తం సర్వీసుకు (62 ఏళ్లు) వర్తింపజేస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓలేటి వి.వి.శాస్త్రి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగిని కేవలం తల్లిగానే కాకుండా అమ్మమ్మగా, నాయనమ్మగాను నిర్వహించే బాధ్యతలకు ఇది ఉపయోగపడుతుందన్నారు. మహిళా ఉద్యోగినులకు 5 రోజుల ప్రత్యేక సెలవులు ప్రకటించిన ఘతన కూడా సీఎం చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. ఉద్యోగుల పట్ల సానుకూల దృక్పథంతో పనిచేస్తోన్న సీఎంకు అపాస్ తరపున ధన్యవాదాలు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆర్ఎంసీ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ శానిటేషన్ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ తెలిపారు. సాంబమూర్తినగర్‌లోని పిఆర్ భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో, వైద్య కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లను ఎవరైనా చులకనగా చూస్తే సహించేది లేదన్నారు. అనంతరం సంఘ గౌరవాధ్యక్షుడిగా తోకల ప్రసాద్, అధ్యక్షులుగా వనమాడి కాటవేణి, ఉపాధ్యక్షులుగా ఒ.శివకుమార్, వి.మోహన్, బి.రంగరాజు, ప్రధాన కార్యదర్శిగా బి.వరప్రసాద్, సహ కార్యదర్శి ఎ.రామలక్ష్మి, కోశాధికారిగా ఎం.పార్వతి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

వైభవంగా చంద్రశేఖరేంద్ర సరస్వతి ఆరాధనోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే: శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం శాంతినగర్‌లోని సమితి ప్రాంగణంలో శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి ఆరాధనా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సమితి అధ్యక్షుడు వీఎల్ గాంధీ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీరామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సామూహిక మహాభారత పద్య పఠనం చేశారు. వారికి ప్రశంసాపత్రాలు, ప్రసాదాలను అందజేశారు. పీఠం నిర్వాహకులు సుబ్బారావు, సత్యనారాయణ, నాగరాజు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, సమితి ఉపాధ్యక్షుడు వక్కలంక రామకృష్ణ, హెచ్ఎం ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సమితి సభ్యులు

కార్పొరేషన్ కార్యకలాపాల అధ్యయనం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్‌గా కొద్ది రోజుల కిందట కాకినాడ వచ్చిన మనీషా శిక్షణలో భాగంగా వారం రోజుల పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలో రోజువారీ పరిపాలన కార్యక్రమాలను పరిశీలించనున్నారు. అందులో భాగంగా ఆమె మంగళవారం కార్పొరేషన్‌కు వచ్చారు. ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఉప కమిషనర్ శ్రీనివాస్, ఎస్ఈ వెంకట్రావు, మేనేజర్ సీతారామ్, తదితరులు స్వాగతం పలికారు.

అసిస్టెంట్ కలెక్టర్ మనీషాకు స్వాగతం పలుకుతున్న ఇన్‌ఛార్జి కమిషనర్ సత్యనారాయణ

మరమ్మతులు చేపట్టారు.. మరిచారు..

కాకినాడ జగన్నాథపురం వంతెన దిగువన వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నెల రోజుల కిందట పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. అంతవరకూ బాగానే ఉన్నా.. పని పూర్తయిన తర్వాత తవ్విన మట్టిని సరి చేయకుండా బారికేడ్‌ను ఏర్పాటు చేసి అలాగే వదిలేయడంతో రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి మట్టిని సరిచేయించాలని నగర ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

తవ్వారు.. వదిలేశారు..

కాకినాడ రామారావుపేట నుంచి జడ్పీ కూడలికి వెళ్లే రహదారిలో పనుల నిమిత్తం తవ్వకాలు చేపట్టారు. తొలగించిన సిమెంటు దిమ్మెలను అక్కడే రోడ్డుపై వేసి వేశారు. రోజులు గడుస్తున్నా ఇంతవరకూ వాటిని తొలగించడకపోవడంతో అటుగా రాకపోకలు సాగించే వాహన దారులు, పాదచారులు తగులుకుని ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అడ్డుగా రాళ్లను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

వీధుల్లో అంధకారం

కాకినాడ వెంకట్‌నగర్‌లోని ఓ వీధిలో వీధిదీపం వెలగడం లేదు. దాంతో ఆ రహదారిలో చీకట్లు అలుముకున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని స్థానికులు వాపోతున్నారు. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నామని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, మసీదుసెంటర్

నిర్లక్ష్యం మానైంది..

రవాణాశాఖ అధికారులు ఓ కేసులో భాగంగా స్వాధీనం చేసుకొన్న వాహనం ఇది. దీనిని కాకినాడలోని కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రధాన రహదారికి ఆనుకుని ఉంచారు. తర్వాత పట్టించుకోలేదు. దీంతో అక్కడ ఓ మొక్క వాహనం లోపల నుంచి పెరిగి ప్రస్తుతం ఇలా చెట్టులా మారింది. ఏళ్లు గడిచినా వాహనానికి మాత్రం మోక్షం దక్కలేదు. రహదారికి అనుకొనే ఉంచటంతో వాహనదారులకు అడ్డంకిగా మారింది. అధికారులు ఇలాంటి వాహనాలను వేలం వేసి ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా చూడాల్సిన అవసరముంది.
- ఈనాడు, కాకినాడ

పండ్లు అందజేస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్ తదితరులు

రోగులకు పండ్లు పంపిణీ

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్ వైడీ రామారావు పుట్టిన రోజు సందర్భంగా కాకినాడ జీజీహెచ్‌లో రోగులకు పండ్లు, కేక్‌ను మంగళవారం అందజేశారు. కందిబోయిన వారి శ్రీస్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా జీజీహెచ్‌లోని అనాథలు, టీబీ తదితర వార్డుల్లో రోగులకు ట్రాఫిక్-1 సీఐ ఎస్.రమేష్ చేతులమీదుగా అందజేశారు. భాను అంబేద్కర్ తదితరులున్నారు.

వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం!

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

పారిశుద్ధ్య నిర్వహణలో నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం పనితీరు రోజురోజుకూ తీసికట్టుగా మారుతోంది. దీంతో రహదారుల పక్కన చెత్త పేరుకుతోంది. ప్రధానంగా డంపర్ బిన్నుల నిర్వహణ లోపభూయిష్టంగా మారింది. వీటిని సక్రమంగా ఏర్పాటు చేయడం లేదు. అవసరమైన చోట్ల ఇవి ఉండకపోగా, అవసరం లేని చోట్ల నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. ఈ పరిస్థితి నగరంలో అనేక చోట్ల ఉంది. శ్రీరామనగర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో ఒకే చోట నాలుగు డంపర్ బిన్నులను పెట్టారు. ఇక్కడ ఒకటి లేదా రెండు సరిపోతాయి. అవి కూడా వేర్వేరు చోట్ల పెడితే ఉపయోగముంటుంది. అందుకు భిన్నంగా ఒకే చోట ఉంచడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు దుమ్ములపేట దుర్గమ్మ ఆలయం చేపల మార్కెట్ వద్ద ఒక బిన్నును పెట్టారు. అది కూడా చిల్లులు పడటంతో లోపల చెత్త బయటకు వచ్చేస్తోంది. వాస్తవానికి ఇక్కడ మరొకటి అవసరం. ఆ దిశగా చర్యల్లేవు. నగరంలో పలుచోట్ల ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి చెత్త నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

దుమ్మలపేట దుర్గమ్మ గుడి వద్ద చిల్లుపడిన డంపర్‌బిన్ను

శ్రీరామనగర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లేదారిలో ఇలా వరుసగా ...

సేవలు అభినందనీయం

కరప: విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో ప్రజలందరికీ సహకరిస్తూ సానా సతీష్‌బాబు చేస్తున్న సేవలు అభినందనీయమని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డా.చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నడకుదురులోని జనావళి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి ఆయన మంగళవారం రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకుని కేకు కోసి పండ్లు, మిఠాయిలు పంచారు. ఆయన సేవలను కొనియాడారు. దేవు వెంకటేశ్వరరావు, కోన వెంకటలక్ష్మి, కొప్పిశెట్టి సాయిసూర్య, రాజీవ్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రత్యేక నిఘా అవసరం

కరప, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గ్రామాల్లో ప్రత్యేక నిఘా అవసరమని ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ సూచించారు. కరప పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలిచ్చారు.
పిఠాపురం: బహిరంగ ప్రదేశాల్లో బాధ్యతగా వ్యవహరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు తప్పవని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

మూలకు చేరిన బోర్డులు

కాకినాడ గాంధీనగర్ ఉద్యానంలో గత కౌన్సిల్ హయాంలో ఏర్పాటు చేసిన నామకరణం బోర్డులు చెత్తాచెదారంతో నిండి మూలన చేరాయి. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి బోర్డులను తిరిగి ఏర్పాటు చేయాలని భాజపా 41వ డివిజన్ నాయకులు వెంకట్, పార్క్ వాకర్స్ కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఉపాధి పథకం రక్షణకు ఉద్యమిద్దాం

తాళ్లరేవు: ఉపాధి హామీ పథకాన్ని మార్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, రక్షించుకునేందుకు ఉద్యమిద్దామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. తాళ్లరేవులో మంగళవారం మహాసభలో మాట్లాడారు. మండల కార్యదర్శి అదృష్టదీపకుడు జెండాను ఎగురవేశారు. జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. సత్యశ్రీనివాస్, త్రిమూర్తులు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

చైతన్యమూర్తి బోయి భీమన్న

సర్పవరం జంక్షన్: సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి బోయి భీమన్న తన రచనల ద్వారా విశేష కృషి చేశారని విశ్రాంత డీఎంఈ డా.రాఘవేంద్రరావు తెలిపారు. కాకినాడ బోటు క్లబ్ ఆవరణలో మంగళవారం వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి డా.రాఘవేంద్రరావు, ఇతర ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

యువకుడిపై మద్యంసీసాతో దాడి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ఓ యువకుడిపై ఇద్దరి కలిసి బీరు సీసాతో దాడిచేసిన ఘటనపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు మంగళవారం హత్యాయత్నం కేసు నమోదు చేశారు. కాకినాడ పరలోవపేటకి చెందిన ఐ.విజయరత్నకుమార్ అలియాస్ జీవన్ అనే యువకుడు అతని స్నేహితుడు గౌతమ్ ద్విచక్రవాహనాన్ని తీసుకుని నాలుగు నెలల కిందట తాకట్టు పెట్టాడు. తర్వాత విడిపించకపోవడంతో గౌతమ్ తనే డబ్బులు కట్టి ద్విచక్రవాహనం తెచ్చుకున్నాడు. దీంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 15న రాత్రి 11.00 గంటలకు స్థానిక మెక్లారిన్ మైదానంలో గౌతమ్. మోసె, పండు, మరో ఇద్దరితో కలిసి మద్యం తాగుతున్నాడు. ఆ సమయంలో విజయరత్నకుమార్, స్నేహితుడైన మోసెకు ఫోన్ చేసి మాట్లాడుతుండగా, పక్కనే ఉన్న గౌతమ్ తీసుకుని.. నా డబ్బులు ఇవ్వపోతే అంతు చూస్తా అని దుర్భాషలాడాడు. దాంతో విజయరత్నకుమార్ మెక్లారిన్ మైదానానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో అతడిని పండు పట్టుకోగా.. గౌతమ్ బీరు సీసాతో దాడిచేశాడు. అనంతరం ఇద్దరూ పరారయ్యారు. గాయపడిన రత్నకుమార్‌ను చికిత్సనిమిత్తం జీజీహెచ్‌లో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు గౌతమ్, పండులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుళాయి కనెక్షన్ల తొలగింపు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నీటి పన్ను బకాయిలు చెల్లించని వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. నోటీసులు జారీ చేసినా స్పందించని దీర్ఘకాల బకాయిలున్న గృహ, వ్యాపార సంస్థల యాజమానుల కుళాయి కనెక్షన్లను తొలగిస్తున్నారు. మంగళవారం ఒక్క రోజే వివిధ వార్డుల్లో 50కు పైగా కుళాయి కనెక్షన్లను తొలగించారు.

టీటీసీ కోర్సులకు దరఖాస్తులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీటీసీ)లకు సంబంధించి డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, హ్యాండ్ లూమ్ లోయర్, హయ్యర్ విభాగాలకు ఈ నెల 27లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని, నకళ్లను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

శిరస్త్రాణంతో ప్రమాదాల నివారణ

మసీదు సెంటర్ (కాకినాడ): ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎస్.రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక టౌన్ హాల్ సెంటర్ వద్ద వాహనదారులకు, పాదచారులకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిరస్త్రాణంతో ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడుకోవచ్చని చెప్పారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఎస్సై కిషోర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ రమేష్

షాపులు బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ దేవాలయం వీధిలో గల శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవాలయంనకు ప్రక్కన డోర్ నెం.36-4-26 నందు 9 x 18 కొలతలు గల 2 షాపులు 3 సం॥లు కాలమునకు లీజుకి యిచ్చుటకు **ది.26-12-2025**వ తేదీ ఉదయం 10 గంటలకు దేవాలయం వద్ద బహిరంగ వేలం జరుగును. పాటలో పాల్గొను వారు షాపు 1 కి రూ.25,000/- ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

స్థలం: కాకినాడ — కార్యనిర్వాహణాధికారి
తేది: 15-12-2025 — సెల్: 99898 02349

20వ వర్ధంతి

మా గురువు, మాకు మార్గదర్శి మహోన్నతమైన వ్యక్తిత్వం కలిగిన కీ॥శే॥ వంకా కృష్ణబ్రహ్మం గారు స్వర్గస్థులై నేటికి 20 సంవత్సరాల కాలం పూర్తి అయినది. వారు భౌతికంగా మా మధ్య లేకున్నా, వారి ఆదర్శాలతో ముందుకు నడుస్తూ... సదా వారి స్మృతులతో... వారి శిష్యబృందం.

Altaf Mohammad
K.Durga Prasad, Tabitha
M.Sivarama Krishna
Sk.G.Sandani
M.J.Basha,
Patnala Venkateswararao, Advocates
M.Subrahmanyam
S.Kareemulla
N.D.V.Prasad, Staff, Kakinada

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

ప్రత్యేక నిఘా అవసరం

కరప పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ మనీష్

కరప, న్యూస్‌టుడే: చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గ్రామాల్లో ప్రత్యేక నిఘా అవసరమని ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్ సూచించారు. కరప పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేసి, సిబ్బందికి సూచనలిచ్చారు. పిఠాపురం: బహిరంగ ప్రదేశాల్లో బాధ్యతగా వ్యవహరించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు తప్పవని సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు.

ఉపాధి పథకం రక్షణకు ఉద్యమిద్దాం

తాళ్లరేవులో జెండా ఎగుర వేస్తున్న నాయకులు

తాళ్లరేవు: ఉపాధి హామీ పథకాన్ని మార్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, రక్షించుకునేందుకు ఉద్యమిద్దామని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. తాళ్లరేవులో మంగళవారం మహాసభలో మాట్లాడారు. సంఘ కార్యదర్శి అద్దపుపూడి జెండాను ఎగురవేశారు. జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్‌రావు అధ్యక్షత వహించారు. సత్యశ్రీనివాస్, త్రిమూర్తులు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతితో కలిసి సాగుదాం

గొల్లప్రోలు: ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడులు గణనీయంగా తగ్గి లాభాలు లభించడంతోపాటు నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చని సిబ్బంది అప్పలనాయుడు, రామరాజు అన్నారు. దుర్గాడలోని గోగాయిత్రి ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీ శిక్షణ కేంద్రంలో కాకినాడ జిల్లాలోని సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.

మీకిక సమస్యలుండవ..

గొల్లప్రోలు: సూరంపేట వాసుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని డీసీఎంఎస్ ఛైర్మన్ రామస్వామి తెలిపారు. చేబ్రోలులోని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నివాసానికి మంగళవారం వచ్చిన జనసేన నేత తాళ్లూరి రామ్ సమస్యలు విన్నవించారు. తరువాత వచ్చిన రామస్వామితో మాట్లాడారు. ఆయన అధికారులతో చర్చించారు. గ్రామ మహిళల చేబ్రోలు శ్రీనివాసులు, ఏఈ అశోక్, టీడీపీ నీలిమాదేవి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం సాధిద్దాం

గొల్లప్రోలు: సంపూర్ణ పారిశుద్ధ్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని డీఎల్‌పీవో అన్నపూర్ణ పిలుపునిచ్చారు. ఎ.కె.మల్లవరంలో అధికారులతో కలిసి మంగళవారం పర్యటించారు. పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి సిబ్బందితో సమీక్షించారు. ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ అప్పయమ్మ, ఉపసర్పంచి మణిబాబు, ఎంపీడీవో సలాట్ రాజు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయం

కరప: మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నానాజీ కోరారు. కరపలో మంగళవారం ఆయన మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావుతో కలిసి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు. శ్రీనివాసబాబా, వెంకటేశ్వరరావు, నారాయుడు, మురళి, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులూ.. అదుర్స్

కొత్తపల్లి: ఉ.కొత్తపల్లి జడ్పీ పాఠశాలలో మంగళవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథిగా జనసేన నాయకుడు జ్యోతుల శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 14 పాఠశాలల నుంచి 75 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఏడు ప్రదర్శనలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవో వేణుగోపాల్ తెలిపారు.

సాధనమున.. కొలువు సమకూరే..

ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న సంకల్పంతో పేద, రైతు కుటుంబాలకు చెందిన యువకులు సొంతంగానే సన్నద్ధమై కానిస్టేబుల్ కొలువులు పొందారు. మంగళగిరిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తదితరుల చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆనందాన్ని పంచుకున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు, పిఠాపురం, కాకినాడ గ్రామీణం

తొలి ప్రయత్నంలోనే..

గొల్లప్రోలు సూరంపేటకు చెందిన నేను డిగ్రీ చదివా. మొదటి ప్రయత్నంలోనే కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యా. నగర పంచాయతీలో చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా చేసేవాడ్ని. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రావడంతో అది మానేశా. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న సంకల్పంతో సొంతంగా సన్నద్ధమై విజయం దక్కించుకున్నా. మంగళగిరిలోని ఆరో బెటాలియన్‌లో కానిస్టేబుల్ కొలువుకు నియామక పత్రం అందుకోవడం ఆనందంగా ఉంది. - కుంచే వీరబాబు

నాన్న స్ఫూర్తితో తొలి విజయం

నాన్న నడిపల్లి సింహాచలం స్ఫూర్తితో కానిస్టేబుల్ అయ్యా. ఆయన ఏపీఎస్పీ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్. బెటాలియన్ వాతావరణం పెరిగిన నాకు పోలీస్ కావాలనే కోరిక బలంగా ఉండేది. నేను కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్ చదివా. యూనివర్సిటీ, జాతీయస్థాయిలో బాస్కెట్‌బాల్ ఆడా. మూడు నెలలు కోచింగ్ తీసుకున్నా. రోజుకు 8 గంటలు సాధన చేశా. మొదటి ప్రయత్నంలోనే కొలువు సాధించా. - నడిపల్లి జయప్రకాష్‌నారాయణ

చివరి అవకాశంగా చిక్కింది..

మేం గొల్లప్రోలు కొత్తపేట వీధిలో ఉంటాం. మాది రైతు కుటుంబం. చివరి ఛాన్స్‌లో కానిస్టేబుల్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించా. బీఎస్సీ చదివిన నేను ఇది వరకు రెండు సార్లు ప్రయత్నించినా ఎంపిక కాలేదు. వయసు మీరుతుండగా వచ్చిన నోటిఫికేషన్‌తో సొంతంగా సాధన చేసి ఉద్యోగానికి ఎంపికయ్యా. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల బెటాలియన్‌లో పనిచేసే అవకాశం లభించింది. - నామలింగం సూరిబాబు

కూటమి ప్రభుత్వం కల నెరవేర్చింది..

మాది పిఠాపురం మండలం విరవాడ. నేను డిగ్రీ చదువుతున్నప్పుడు నాన్న వీర్రాజు చనిపోయారు. లా పూర్తిచేసి అడ్వకేట్‌గా పట్టా పొందా. అన్నయ్య మురళీకృష్ణ కూలి చేసి చదివించారు. కూటమి ప్రభుత్వం నా కానిస్టేబుల్ ఉద్యోగ కల నెరవేర్చింది. నా సంతోషాన్ని ఇద్దరు అక్కలు, అన్నయ్యతో పంచుకున్నా. - పెరుగుల గంగాధర్, కానిస్టేబుల్, విరవాడ

వైజ్ఞానిక ప్రదర్శనలతో మేలు

పెదపూడి: వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులకు మేలు జరుగుతుందని ఎంఈవో-2 సత్యనారాయణ అన్నారు. జి.మామిడాడ బాలుర జడ్పీ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఎంఈవో-1 విశ్వనాథం, ఏఎంసీ ఛైర్మన్ సూర్యకుమారి, ఆత్మ ఛైర్మన్ నాగు పాల్గొన్నారు.

18న ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెదపూడి: పెదపూడి సత్యసాయి కేంద్రం వద్ద ఈ నెల 18న ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాకినాడ జిల్లా సత్యసాయి సేవాకేంద్రం అధ్యక్షుడు గోవిందరాజులు మంగళవారం తెలిపారు.

సీపీఐ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

సామర్లకోట: వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ఈ నెల 18న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు పేర్కొన్నారు. మంగళవారం సామర్లకోటలో రమణ ఆధ్యక్షతన పెద్దాపురం నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న సీపీఐ శత వసంతాల వేడుకలు నిర్వహిస్తామన్నారు.

ఉపాధ్యాయ క్రికెట్‌లో ద్వితీయ స్థానం

పెదపూడి: ఉపాధ్యాయ క్రికెట్ పోటీలలో పెదపూడి మండల ఉపాధ్యాయుల జట్టుకు కాకినాడ డివిజన్ పరిధిలో ద్వితీయ స్థానం లభించిందని ఎంఈవోలు విశ్వనాథం, సత్యనారాయణ మంగళవారం తెలిపారు.

తెగిన విద్యుత్తు తీగ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు పాపయ్యచావిడి శివారు వీధిలో విద్యుత్తు లైన్‌కు చెందిన తీగ మంగళవారం ఒక్కసారిగా తెగి రోడ్డుపై పడింది. దీంతో ఆ రోడ్డుపై రాకపోకలు నిలిపివేసి అధికారులకు స్థానికులకు సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది వచ్చి కొత్త తీగలు ఏర్పాటు చేశారు. ఘటన సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

ఉద్యమ్ ఆధార్ తప్పనిసరి

కాజులూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ రకాల సబ్సిడీ రుణాలను పొందాలంటే ఉద్యమ్ ఆధార్ తప్పనిసరని ఏపీఎం టి.రాము తెలిపారు. మంగళవారం కాజులూరు స్త్రీశక్తి కార్యాలయంలో డ్వాక్రా మహిళల సభ్యులకు అవగాహన కల్పించారు.

కమిటీల కోసం కార్యకర్తల సమావేశాలు

గొల్లప్రోలు: జనసేన వార్డు, బూత్, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుకు ఆ పార్టీ కార్యకర్తల సమావేశాలు రెండో రోజు మంగళవారం కొనసాగాయి. చేబ్రోలులోని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నివాసంలో జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ కార్యకర్తలతో చర్చించారు. పిఠాపురం మండలంలోని గ్రామాల కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. నాయకులు ఓదూరి కిషోర్, సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

పిఠాపురం: పిఠాపురంలో మంగళవారం సీఐటీయూ నాయకులు ద్విచక్ర వాహనర్యాలీ నిర్వహించారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరిగే జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరారు. చిన్న, గోవిందు, విశ్వనాథం పాల్గొన్నారు.

బోయి భీమన్నకు నివాళి

సర్పవరం జంక్షన్: సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి బోయి భీమన్న తన రచనల ద్వారా విశేష కృషి చేశారని విశ్రాంత డీఎంఈ డా.రాఘవేంద్రరావు తెలిపారు. కాకినాడ బోటు క్లబ్ ఆవరణలో మంగళవారం వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి డా.రాఘవేంద్రరావు, ఇతర ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

పీహెచ్‌సీలో క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న వైద్యులు, సిబ్బంది

తాళ్లరేవు: గాడిమొగ పీహెచ్‌సీలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వైద్యులు, హెచ్‌వీ, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలంతా కలిసి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

ధనుర్మాస పూజలు.. ధన్యులైన భక్తులు

పిఠాపురం: అలంకరణలో కుంతీమాధవస్వామి

పెదపూడిలో గోదాదేవికి పూజలు

గొల్లప్రోలు విష్ణాలయంలో విశేష అలంకరణలో శ్రీసీతారామస్వామి, గోదాదేవి

యండమూరులో మీసాల వెంకన్నకు పూజలు

సర్పవరం: కాకినాడ గ్రామీణం సర్పవరం గ్రామంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు, తిరుప్పావై ప్రవచనాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి గోదాదేవి అలంకరణ చేశారు. ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు. ✦ గొల్లప్రోలు: గొల్లప్రోలులోని సీతారామస్వామి దేవస్థానం(విష్ణాలయం)లో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు వెంకటరమణమూర్తి, కొండమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ✦ కరప: యండమూరు, కరప, కొంగోడు, వాకాడ, కూరాడ, జడ్.భావారం, గురజనాపల్లి, పెనుగుదురు, అరట్లకట్ట, వేళంగి, వేములవాడ తదితర గ్రామాల్లో పూజలు నిర్వహించారు. ✦ పిఠాపురం: పిఠాపురంలోని కుంతీమాధవస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. ✦ పెదపూడి: సంపర జనార్దనస్వామి ఆలయంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గృహాల చెంత.. మృత్యుపాశాలు

గురజనాపల్లిలోని ప్రాథమిక పాఠశాల పక్కన గృహాల చెంత విద్యుత్తు తీగలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి స్థలంలో 11 కేవీ విద్యుత్తు స్తంభం, తీగలు ఉండటంతో ఎప్పుడే ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌ను అడగ్గా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ఈ ఫీటు.. ఇతరులకు చేటు..

ఈ చిత్రం చూడండి. నిర్మాణానికి వినియోగించే ఇనుప ఊచలను ప్రమాదకరంగా ఇలా తీసుకువెళ్తున్నారు. వెనక నుంచి లారీలు, టిప్పర్లు ఊచలపై ఎక్కితే ప్రాణాపాయం తప్పదు. ఇటీవల చాలాచోట్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. పెద్దాపురంలో ద్విచక్ర వాహనానికి ఊచలు తగిలించి లాక్కుని వెళ్తూ ఇలా కనిపించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

రహదారి పక్కనే వ్యర్థాలు ఏల?



సామర్లకోట పట్టణ పరిధిలోని సంతమార్కెట్ ప్రధాన దారిలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. చెత్తాచెదారం, కూరగాయల వ్యర్థాలు రోడ్డుపైకి చేరటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. చెత్త పేరుకుపోవటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, సామర్లకోట గ్రామీణం

ముఖానికి తగిలిందా అంతే..

పెద్దాపురంలోని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఫుట్‌పాత్‌పై చెట్టుకొమ్మ ప్రమాదకరంగా ఉంది. విద్యుత్తు తీగెలకు తగులుతోందని పైకొమ్మలు తొలగించి మోడును వదిలేశారు. ఇక్కడే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో నిత్యం రద్దీంగా ఉంటుంది. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డిని అడగ్గా సిబ్బందిని పంపి కొమ్మ తొలగిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

రక్షిత నీరు.. వృథా కనరూ..

గొల్లప్రోలు పాపయ్యచావిడి, పల్లపువీధి, రంగప్పచెరువు ప్రాంతాల్లో వీధి కుళాయిలకు మూతలు లేక రక్షిత నీరు వృథాగా పోతోంది. దీంతో శివారు ప్రాంతాల ప్రజలకు తాగునీరు సరిపడా సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వీధి కుళాయిలకు మూతలు ఏర్పాటుచేసి రక్షిత నీటి వృథా అరికడతామని ఏఈ అలీషా తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

బైక్ స్తంభాన్ని ఢీకొట్టి.. ఇద్దరికి గాయాలు

పెద్దాపురం, సామర్లకోట: జి.రాగంపేటలో ద్విచక్రవాహనం విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సామర్లకోట బ్రౌన్‌పేటకు చెందిన దడాల అక్షయ్, పండు మంగళవారం మోటారు సైకిల్‌పై సామర్లకోట నుంచి దివిలి వైపు వెళ్తుండగా జి.రాగంపేట మలుపులో అదుపుతప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టారు. ప్రమాదంలో ఇద్దరికీ గాయాలయ్యాయి. స్థానికులు వారిని సామర్లకోటలోని ప్రభుత్వాసుపత్రికి, అక్కడ్నుంచి కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం

పెద్దాపురం: పెద్దాపురం నాయీబ్రాహ్మణకాలనీకి చెందిన పిల్లి సుభాష్‌కుమార్ ఇంట్లో మంగళవారం విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ అయ్యి దుస్తులు, ఇతర సామగ్రి కాలిపోయాయి. చుట్టుపక్కలవారు అగ్నిమాపక శాఖాధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలార్పారు. సుమారు రూ.లక్ష వరకు నష్టం సంభవించినట్లు అగ్నిమాపక శాఖాధికారి శ్రీహరిజగన్నాథ్ తెలిపారు.

అత్యాచారం కేసుపై దర్యాప్తు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు మండలానికి చెందిన 21 ఏళ్ల వివాహితపై శివకన్నారావు అనే వ్యక్తి పలుమార్లు అత్యాచారానికి పాల్పడడంతోపాటు నేరపూరిత బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సోమవారం నమోదు చేసిన కేసుపై పిఠాపురం సీఐ శ్రీనివాస్ దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతంలో మంగళవారం పర్యటించి బాధితురాలు, స్థానికులను విచారించారు. ఎస్సై రామకృష్ణ, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.

బాల్య వివాహాలు ఆపుదాం

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణిలిస్తున్న చినరాజప్ప

పెద్దాపురం: బాల్య వివాహాలు జరక్కుండా క్షేత్ర స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే చినరాజప్ప సూచించారు. స్థానిక డాక్టర్ అంబేడ్కర్ సామాజిక భవనంలో మంగళవారం సభలో ఆయన ప్రసంగించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణిలు అందజేశారు. డీసీసీబీ ఛైర్మన్ రామస్వామి, తెదేపా నేతలు రాజాసూరిబాబురాజు, సీడీపీవో ఉష తదితరులు పాల్గొన్నారు. ● కొత్తపల్లి: బాల్య వివాహాలు అరికడదామని కౌన్సెలర్ దుర్గారాణి పిలుపునిచ్చారు. కొండెవరం జడ్పీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ● కరప: కరపలో మంగళవారం సీడీపీవో లక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానాజీ పాల్గొన్నారు.

సానా సతీష్‌బాబు సేవలు అభినందనీయం

జనావళి వృద్ధాశ్రమంలో పండ్లు, మిఠాయిలు పంచుతున్న వెంకటేశ్వరరావు

కరప: విద్య, వైద్య, ఉద్యోగ రంగాల్లో ప్రజలందరికీ సహకరిస్తూ సానా సతీష్‌బాబు చేస్తున్న సేవలు అభినందనీయమని బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నడకుదురులోని జనావళి వృద్ధాశ్రమంలో వృద్ధులతో కలిసి ఆయన మంగళవారం రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకుని కేకు కోసి పండ్లు, మిఠాయిలు పంచారు. ఆయన సేవలను కొనియాడారు. దేవు వెంకటేశ్వరరావు, కోన వెంకటలక్ష్మి, కొప్పిశెట్టి సాయిసూర్య, రాజీవ్ పాల్గొన్నారు.

తాగునీటికి ఖాళీ బిందెలతో నిరసన

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

పిఠాపురం: తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, మంచినీటిని కొనుక్కుని తాగుతున్నామని గ్రామస్థులు వాపోయారు. పిఠాపురం మండలం భోగాపురంలో మంగళవారం రాత్రి ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగారు. వారు మాట్లాడుతూ 15 రోజులుగా తాగునీటి ఎద్దడి ఉందని పంచాయతీ అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 — మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325, పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: గొల్లప్రోలు కొత్తపేట శివారు వీధిలో వ్యర్థాలతో కాలువ మూసుకుపోయి మురుగు దుర్వాసన వస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు.

– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: కొత్తపల్లి పోలమ్మ గుమ్మం సెంటర్‌లో మురుగు కాలువలు పూడికతో మూసుకుపోయాయి. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణకు చెప్పగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

– న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గురజనాపల్లి బొందల వారిపేటలో వీధి దీపాలు నిరంతరం వెలగడంతో విద్యుత్తు వృథా అవుతోంది. - అప్పారావు

పరిష్కారం: ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌కు చెప్పగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి మరమ్మతులు చేశారు.

– న్యూస్‌టుడే, కరప

సమస్య: కాకినాడ అర్బన్ ఒకటో డివిజన్ ఆర్టీసీ కాలనీలోని మురుగు కాలువలో పూడిక తీయడం లేదు. - లోవరాజు

పరిష్కారం: పారిశుద్ధ్య బాధ్యుడు జగన్‌కు చెప్పగా వెంటనే కార్మికులతో శుభ్రం చేయించారు.

– న్యూస్‌టుడే, రమణయ్యపేట

యూరియా.. ఇక చింతలేదయా..!

విరవలో యూరియా కార్డులు తీసుకుంటున్న రైతులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం, కాకినాడ గ్రామీణం, పెద్దాపురం నియోజకవర్గాల్లో ఖరీఫ్ పంట పూర్తిచేసిన రైతులు ఇప్పుడిప్పుడే రబీ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలే పీబీసీ, ఏలేరు జలాశయాల నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. నారుమళ్ల ప్రక్రియ మొదలైంది. దాంతో రైతులు యూరియాకోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభం నుంచే యూరియా కష్టాలకు స్వస్తి పలికేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు యూరియా కోసం రోడ్డెక్కి ఆందోళన చేసిన ఘటనలున్నాయి. డీలర్లు కృత్రిమ కొరత సృష్టించడం, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మరోపక్క రైతులు అవసరానికి మించి వాడడంతోనూ కొరత ఎదురైంది. ఈ రబీ సీజన్‌లో ఆ సమస్య రాకుండా వ్యవసాయాధికారులు అప్రమత్తమయ్యారు. ప్రభుత్వం సరఫరా చేసేదంతా రైతులకు సక్రమంగా అందించేలా ముందస్తు చర్యలు చేపట్టారు. మండలాల వారీగా సాగు వివరాలు సేకరించి, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరాకు సిద్ధమవుతున్నారు.

ఎకరాకు మూడు బస్తాలు

ఖరీఫ్‌లో ఎక్కడా లేని విధంగా పిఠాపురం నియోజకవర్గంలో యూరియా సరఫరా బాగానే ఉన్నప్పటికీ కొరత ఏర్పడింది. డీలర్లు రైతులకు ఇష్టానుసారం ఇచ్చేశారు. ఒక్కో మండలానికి రెండు వేల మెట్రిక్ టన్నుల వరకు సరఫరా చేసినా సరిపోలేదు. ఈసారి అలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీకి కార్డులు రూపొందించారు. రైతులు, కౌలు రైతులకు వేర్వేరుగా కార్డులు తయారు చేశారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని 62 ఆర్‌ఎస్‌కేల ద్వారా వాటిని సరఫరా చేస్తున్నారు. ఎకరాకు మూడు బస్తాలు వంతున, డిసెంబరు, జనవరి, ఫిబ్రవరిలో ఒక్కో బస్తా అందిస్తారు.

అవసరానికి మించి వాడొద్దు..

రైతులు అవసరానికి మించి యూరియా పొలంలో వేయొద్దు. ఎకరాకు మూడు బస్తాలు సరిపోతుంది. 5 ఎకరాలుంటే నెలకు 5 చొప్పున 15 బస్తాలు అందిస్తాం. కార్డు తప్పనిసరిగా తీసుకోవాలి. కొరత సృష్టించి, రైతులకు అధికంగా ఇచ్చిన డీలర్లపై చర్యలు తప్పవు. రైతులకు అవసరమైన నిల్వలు ఉన్నాయి. - పి.స్వాతి, ఏడీఏ

రైతుల వివరాలు

మండలం	రైతులు
పిఠాపురం	17,390
కొత్తపల్లి	7,489
గొల్లప్రోలు	7,019
సామర్లకోట	12,600
పెద్దాపురం	7,300
కరప	11,962
కాకినాడ గ్రామీణం	3,225

ప్రకటన

నా క్లయింట్, కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణం, మిరపకాయల వీధి, డోరు నెం.3-7-14రు కాపురస్తుడు, లేటు బొడ్డు వీర్రాజు గారి కుమారుడు బొడ్డు వీరరాఘవ చౌదరి గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ది.07-12-2025 తేదీన పెద్దాపురం పట్టణంలో మిరపకాయల వీధి నుండి మెయిన్ రోడ్‌కు వెళ్తుండగా వారి ఆస్తి తాలూకు ది.21-03-1972 తేది గల ఒరిజినల్ రిజిస్టర్డ్ పారీఖత్తు దస్తావేజు (దస్తావేజు నెం.421/1972 ఆఫ్ యస్.ఆర్.ఓ., పెద్దాపురం) పడిపోయినది. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందచేయగలరు. సదరు దస్తావేజుపై ఎవరికైనా ఎట్టి క్లైములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ లగాయితు 15 రోజులలో ఈ క్రింది అడ్రస్‌కు వ్రాతపూర్వకముగా తెలుపవలెను. దర్మిలా ఎట్టి క్లయిములు చెల్లనేరవని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

దేవేంద్ర కుమార్ (జైన్)
అడ్వకేట్ & నోటరి పబ్లిక్
మెయిన్ రోడ్, పెద్దాపురం, సెల్: 98484 81071

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

నవీన్‌కు అభినందన

జగ్గంపేట గ్రామీణం: తెదేపా కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ కుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు పార్టీ కార్యాలయం నుంచి మంగళవారం సమాచారం వచ్చింది. ఈమేరకు నాలుగు మండలాల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున జగ్గంపేట తరలివచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. పూలదండలతో ఆయనను అలంకరించారు. స్థానిక నాయకులు బాణాసంచా కాల్చి సందడి చేశారు.

బయోగ్యాస్‌తో అనేక ప్రయోజనాలు

తుని పట్టణం, న్యూస్‌టుడే: బయోగ్యాస్‌తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త డా.గంగాగ్నిరావు అన్నారు. శ్రీప్రకాష్ అనుబంధ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. వ్యర్థాల నుంచి బయోగ్యాస్ తయారీ పునరుత్పాదక శక్తి విధానంలో ఉత్తమమైనదన్నారు. తక్కువ ఖర్చుతో పర్యావరణానికి హానిలేకుండా బయోగ్యాస్, సేంద్రియ ఎరువులు, విద్యుత్తు, వాహనాలకు ఇంధనం వంటివి ఉత్పత్తి చేస్తే ఉపాధి, అభివృద్ధి మెరుగు పడతాయన్నారు. విద్యాసంస్థల అధినేత సీహెచ్‌వీకే నరసింహారావు, ఛైర్మన్ కంటిపూడి నరేంద్రబాబు, ప్రిన్సిపల్ డా.ఎ.రామకృష్ణారెడ్డి, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ డైరెక్టర్ నగేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటితో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కిర్లంపూడి: కిర్లంపూడి మండలం వీరవరం నుంచి పెద్దాపురం మండలం చిన్నతిరుపతి గ్రామాన్ని కలుపుతూ రూ.కోటితో రహదారి నిర్మిస్తే చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న సిమెంటు పనుల ప్రారంభానికి మంగళవారం జ్యోతుల నవీన్ భూమిపూజ చేశారు. అనంతరం ఎంపీపీ తోట రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు మాట్లాడారు. వీరవరం నుంచి ఖండికా లువ వరకు రోడ్డు నిర్మించడం జరుగుతుందన్నారు. కాలువపై పెద్దాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప సహకారంతో వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు, మండల తెదేపా అధ్యక్షుడు వీరంరెడ్డి కాశిబాబు, పంచాయతీరాజ్ డీఈఈ ఉమాశంకర్, ఎంపీడీవో హరికృష్ణ, ఏపీవో నాయుడు పాల్గొన్నారు.

వీరవరంలో భూమిపూజ చేస్తున్న జ్యోతుల నవీన్‌కుమార్

పల్లె దారులు భేష్..!

చురుగ్గా పనులు

తొండంగి, కోటనందూరు, రౌతులపూడి, శంఖవరం, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో కూటమి ప్రభుత్వ నిర్ణయంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే గ్రామ సభల ద్వారా చేపట్టాల్సిన పనులను గుర్తించి వాటిని పూర్తిచేస్తున్నారు.

సీసీ రహదారుల పనుల వివరాలు (కి.మీ.లలో)

మండలం	పంచాయతీలు	సీసీ రహదారులు మంజూరు	పూర్తి అయినవి	పనులు జరుగుతున్నవి	ఇంకా అవసరమైనవి
రౌతులపూడి	26	7.8	5	2.8	40
శంఖవరం	14	5.27	5.27	0	37.85
తొండంగి	22	17.12	14.06	3.06	12
కోటనందూరు	17	8.14	5.51	2.63	18

ముంపు సమస్యకు పరిష్కారం..

కోటనందూరు మండలంలో ఎస్.ఆర్.పేట, అల్లిపూడి గ్రామాల్లో 1.7 కి.మీ. మేర బీటీ రోడ్ల నిర్మాణాలు జరిగాయి. పక్కా దారులు పూర్తవుతున్నా.. మురుగు పారేందుకు చాలా గ్రామాల్లో ఇబ్బందిగా ఉంది. రౌతులపూడి, శంఖవరం, తొండంగి, కోటనందూరు మండలాల్లో 81, 75, 40, 50 కి.మీ. మేర డ్రెయినేజీల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. శంఖవరం, కత్తిపూడి, రౌతులపూడి, తొండంగి, తీరప్రాంత గ్రామాల్లో కాలువల ఏర్పాటు అత్యవసరం. తొండంగి మండలంలోని పెరుమాళ్లపురం గ్రామంలో ముంపు సమస్య 30 ఏళ్లుగా పరిష్కారం కాలేదు. తాజాగా ఎమ్మెల్యే యనమల దివ్య చొరవ తీసుకుని రూ.53 లక్షల నిధుల విడుదలకు సహకరించారు. ఈనిధులతో గ్రామంలో డ్రెయినేజీ ఏర్పాటు జరగనుంది. గ్రామాల వారీగా కాలువల నిర్మాణ అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించారు. పనులు మంజూరైతే మురుగు సమస్య తీరుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కోటనందూరులో సీసీ రహదారి నిర్మాణం

నేడు స్త్రీశక్తి పథకం అమలుపై సదస్సు

తుని గ్రామీణం: ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకం విజయవంతంగా కొనసాగడంతో బుధవారం ప్రత్యేక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెదేపా నాయకులు తెలిపారు. పట్టణంలోని సాయి సీతారామ్ కన్వెన్షన్ హాల్‌లో మధ్యాహ్నం 1 గంటకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మహిళలు తరలిరావాలని వారు కోరారు. కార్యక్రమానికి మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు హాజరుకానున్నారని పార్టీ సీనియర్ నాయకుడు యనమల రాజేష్ తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

గండేపల్లి: కూలీలు ఎంత కష్టపడితే అంత కూలీ వస్తుందని ఏపీడీ భానుప్రకాశ్ అన్నారు. సింగరంపాలెం, బొర్రంపాలెం గ్రామాల్లో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య పెంచాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, నీటితొట్టెల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. శ్రీను, మోహన్ పాల్గొన్నారు.

ముంపు సమస్యను పరిష్కరిస్తాం: దివ్య

తొండంగి: పెరుమాళ్లపురం పంచాయతీలో ముంపు సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే యనమల దివ్య గ్రామస్థులకు హామీ ఇచ్చారు. మంగళవారం బుచ్చియ్యపేట నుంచి పెరుమాళ్లపురం వరకు డ్రెయినేజీ నిర్మించేందుకు రూ.53 లక్షల నిధులు విడుదల చేశారు. ఆ నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆమె మండలాధ్యక్షుడు చొక్కా అప్పారావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరిశెట్టి సూర్యప్రకాష్, సాధనాల నూకరాజు, కోడ వెంకటరమణ, యాదాల రాజబాబు, కాలిబోయిన చంద్రరావులతో కలిసి ఆవిష్కరించారు. గత ప్రభుత్వం ఈ పంచాయతీ ముంపు సమస్యను పట్టించుకోలేదన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దివ్య

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ప్రత్తిపాడు: బాల్య వివాహాల దురాచారాన్ని సమష్టిగా నిరోధించాలని ప్రత్తిపాడు ఐసీడీఎస్ సీడీపీవో టీడీజీ పద్మావతి పిలుపునిచ్చారు. మండలంలోని ఉత్తర కంచి అక్షర్వర్ పాఠశాలలో జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ధర్మవరం సెక్టర్ సూపర్‌వైజర్ చక్రవేణి, హెల్త్ సూపర్‌వైజర్ ఆర్.రాంబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు కనకరత్నం, పద్మ, మేరీ కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి

అగ్నిప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

గండేపల్లి: అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో నియంత్రించే బాధ్యత విద్యార్థులదేనని, అందుకే ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్ అన్నారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట శ్రీవారి సహస్రపాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదం సంభవించినప్పుడు అందుబాటులో ఉన్న సిలిండర్లతో మంటను ఆర్పే ప్రయత్నం చెయ్యాలి. ముందుగా చిన్న తరగతి విద్యార్థులను పాఠశాలకు దూరంగా చేర్చేందుకు కృషి చెయ్యాలన్నారు. పాఠశాల యాజమాన్యం కందుల మణికంఠకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనిల్‌కుమార్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కోటనందూరు: రైతులు ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని తుని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అంకంరెడ్డి రమేష్ అన్నారు. కే.ఈ.చిన్నయపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

కట్టెల పొయ్యిలేని నివాసాలే లక్ష్యం: సత్యప్రభ

శంఖవరం: కట్టెల పొయ్యిలేని నివాసాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. కత్తిపూడిలో మంగళవారం నిర్వహించిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి మహిళ మోములో ఆనందం నింపేలా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కూటమి అన్నారు. అనంతరం కత్తిపూడి, శంఖవరం మండలాల్లోని లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ పొయ్యిలు, బండలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ పెన్నా ఈశ్వరుడు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్, జిల్లా ఉజ్వల కమిటీ మెంబర్ చిలుకూరి రామ్‌కుమార్, బద్ది రామారావు, కరణం సుబ్రహ్మణ్యం, కీర్తి సుభాష్, రౌతులపూడి ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

కత్తిపూడిలో లబ్ధిదారులతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

యూత్ క్రిస్మస్‌కు ఏర్పాట్లు

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి క్రైస్ట్ వర్షిప్ చర్చి బిషప్ యు.విజయ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి యూత్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. యూత్ పెద్దఎత్తున పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

19న లోవ హుండీ ఆదాయం లెక్కింపు

తుని గ్రామీణం: ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ అమ్మవారి లోవ దేవస్థానంలోని హుండీలను ఈ నెల 19న లెక్కించేందుకు ఏర్పాట్లు చేశామని దేవస్థాన డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు. గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఏడుగురు విద్యార్థులు

తుని గ్రామీణం: జిల్లా స్థాయిలో నిర్వహించే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు తుని మండలం నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఎంఈవో గీతాదేవి తెలిపారు. మంగళవారం ఎస్.అన్నవరం జడ్పీ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ప్రదర్శనలో సుమారు 27 పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు ఏడు అంశాలపై తమ నమూనాలు ప్రదర్శించారు. అందులో విజేతలకు బహుమతులు అందించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు.

ఎస్.అన్నవరంలో నిర్వహించిన ప్రదర్శన తిలకిస్తున్న ఎంఈవో గీతాదేవి

● **రౌతులపూడి:** రౌతులపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవోలు సతీష్‌బాబు, కొండబాబు ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఆరు ఉన్నత పాఠశాలలు, రెండు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 40 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. ఏడు ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు చిన్ని బాల బాలాజీ, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కేంద్రాలను వినియోగించుకోవాలి

శంఖవరం: మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా వినియోగించుకోవాలని వ్యవసాయాధికారి గంధి అన్నారు. శంఖవరంలోని ధాన్యం మద్దతు ధరలు, అమ్మకాల విధానంపై మంగళవారం రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఏ గ్రేడ్ రకం రూ.2389, సాధారణ రకం రూ.2369లకు కొనుగోలు చేస్తున్నామన్నారు. ఏఈవో శ్రీనివాస్, సహాయకులు క్రాంతి, చిన్నారి పాల్గొన్నారు.

నువ్వు పంట సాగులో మెలకువలు

రౌతులపూడి: మండలంలోని గంగవరం గ్రామంలో వ్యవసాయాధికారి రెడ్డి ఉత్సవరావు ఆధ్వర్యంలో నూనె గింజల పంటలపై అవగాహన కల్పించారు. నువ్వు పంట సాగులో మెలకువలు, పంటల్లో నూతన రకాల కోసం శాస్త్రవేత్త సుధీర్‌కుమార్, చీడ పీడల నివారణ కోసం సీతారామశర్మ వివరించారు.

లోవలో తాగునీటికి కటకట..

తలుపులమ్మ లోవ దేవస్థానంలో భక్తులకు రక్షిత తాగునీటిని అందించేందుకు ‘దివీస్’ కంపెనీ మూడు ఆర్వో ప్లాంట్లను రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసింది. అయితే దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం కారణంగా భక్తులకు మంచినీరు కరవైంది. దేవస్థానంలోని వంట షెడ్ల వద్ద ఉన్న ఆర్వోప్లాంట్ పని చేయకపోవడంతో తాగునీటికి భక్తులు అవస్థలు పడుతున్నారు. ఆర్వో ప్లాంట్‌ను వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

రాళ్లు తేలి ఒళ్లుహూనం..

ప్రత్తిపాడు హైవే నుంచి గోవిందపురం చెరువు వెంబడి వెళ్లే ఏలూరు రోడ్డు రెండు మండలాల ప్రజలకు ఉపయోగపడే దారి. వందలాది మంది రైతులకు ఇదే మార్గం. రాకపోకలు సాహసంగా మారాయి. మెలికల దారిలో రాళ్లు లేచి ఒళ్లు హూనం అవుతుందని స్థానికులు వాపోతున్నారు. రెండు పక్కలా తుప్పలు, విషజంతువులు భయపెడుతున్నాయంటున్నారు. రోడ్డు బాగుచేయించి ప్రజల కష్టాలు తీర్చాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

చెత్తకు మంట.. ప్రయాణికులకు అవస్థ

కొలిమేరు గ్రామంలో సేకరించిన చెత్తను సమీపంలోని సాగునీటి చెరువు గట్టుపై వేయడంతో చెరువుగర్భం కాస్తా రానురాను తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసిన చెత్తను తొలగించాల్సి ఉండగా మంటపెట్టడంతో పక్కనే ఉన్న రహదారి వెంబడి వెళ్తున్న ప్రయాణికులు పొగతో అవస్థలు పడ్డారు. చెత్తను సేకరించి సంపద సృష్టించాల్సిన అధికారులు ఈ తీరుగా వ్యవహరించడంతో పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

జంతువుల ఫ్లెక్సీలే పంటకు రక్ష

గ్రామీణ ప్రాంతాల్లోని పలు తోటల్లో కోతుల గుంపులు సంచరించడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. దీంతో రైతులు వాటి బారినుంచి పంటను రక్షించేందుకు అవస్థలు పడుతున్నారు. తేటగుంట గ్రామానికి చెందిన ఒక రైతు పామాయిల్ తోటలో పంటకు రక్షణగా నలుమూలలా ఎలుగుబంటి, కొండముచ్చుతో ముద్రించిన ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. దీంతో కోతులు ఈ దిశగా వచ్చే సాహసం చేయకపోవడం గమనార్హం. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

కొళాయిల ద్వారా నీరందించాలి

సమస్య: మండలంలోని కత్తిపూడి 3వ వార్డులో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. కొళాయిల ద్వారా నీరందించాలి.
- మంగ, స్థానికురాలు

సమాధానం: కొన్ని చోట్ల పైపు లైను వేయాల్సి ఉంది. త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, కత్తిపూడి
- న్యూస్‌టుడే, శంఖవరం

వీధి దీపాలు లేక ఇబ్బందులు

సమస్య: మర్రివీడు గ్రామంలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో ఇబ్బందులు పడుతున్నాం. - రమేష్, గ్రామస్థుడు

సమాధానం: వార్డుల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటాం. అవసరమైన ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం
- రామరాజు వర్మ, డిప్యూటీ ఎంపీడీవో, ఏలేశ్వరం

బూరుగుపూడి ర.భ.రోడ్డుకు మరమ్మతులు

కిర్లంపూడి: పాలెం, సోమరాయణింపేట మీదుగా బూరుగుపూడి వెళ్లే ర.భ.రోడ్డు అధ్వానంగా మారింది. ఈపరిస్థితులపై ‘గోతుల మయం బూరుగుపూడి మార్గం’ శీర్షికతో ఈనాడు దినపత్రికలో వెలువడిన కథనంపై ర.భ.శాఖ అధికారులు స్పందించారు. ఈరోడ్డులో సుమారు నాలుగు కిలోమీటర్లమేర పడ్డ గోతులను పూడ్చేపనులు చేపట్టారు. దీంతో వాహనదారులకు అవస్థలు తప్పాయి.

వీధి దీపాలు ఏర్పాటుచేశారు..

స్పందనకు వందనం

జగ్గంపేట గ్రామీణం: మండలంలోని రాజపూడిలో బీసీ కాలనీ, రామాలయం వీధిలో వీధి దీపాలు వెలగక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. కాలనీకి చెందిన సత్యనారాయణ మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సర్పంచి భూసాల విష్ణుమూర్తికి సమస్యను వివరించగా సిబ్బందిని సమకూర్చి వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. పలుచోట్ల కొత్త దీపాలు అమర్చామన్నారు.

దుకాణం తాళాలు పగలగొట్టి నగదు చోరీ

తుని పట్టణం: పట్టణంలోని జీఎన్‌టీ రోడ్డులో ఉన్న ఓ ఇనుము, సిమెంటు విక్రయించే దుకాణంలో దుండగులు సోమవారం అర్ధరాత్రి చోరీకి పాల్పడ్డారు. తలుపుల తాళాలు పగలగొట్టి లోనికి ప్రవేశించిన చోరులు కౌంటర్‌లోని సుమారు రూ.20 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు వ్యాపారి మోహన్ తెలిపారు. ఇదే ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లోనూ తమ దుకాణంలో చోరీ అయినట్లు ఆయన వాపోయారు. చోరీపై ఏవిధమైన ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

వైభవంగా ధనుర్మాస పూజలు ప్రారంభం

శంఖవరం: కత్తిపూడి, శంఖవరం గ్రామాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు వైభవంగా ప్రారంభించారు. వేకువజామునే లేచి విష్ణుమూర్తికి పూజలు చేసి, వీధుల్లో హరినామ సంకీర్తనలు చేస్తూ తిరిగారు.
తుని గ్రామీణం: ఎస్.అన్నవరంలో కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ధనుసంక్రమణ(నెలగంట), విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, గంటపూజలు నిర్వహించారు.
తుని పట్టణం: పాతబజార్‌లోని వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. వచ్చే జనవరి 14 వరకు రోజూ ప్రత్యేక పూజలు జరుగుతాయని దేవస్థానం ఛైర్మన్ కుక్కడపు బాలాజీ తెలిపారు.
ప్రత్తిపాడు: ఉత్తరకంచి పద్మావతీ అలివేలు మంగా సమేత వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో తెల్లవారుజామునే పూజలు జరిగాయి. అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు దర్శనమిచ్చారు. ధనుర్మాస వ్రతకల్పం, తిరుప్పావై పఠించారు. జనవరి 14న గోదారంగనాథుల కల్యాణం నిర్వహిస్తారు. ప్రత్తిపాడులోని రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలోనూ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిగాయి.

ఉత్తరకంచిలో దేవేరులతో వేంకటేశ్వరుడు

దూసుకెళ్తున్న తొండంగి ఉపాధ్యాయ జట్టు

తొండంగి, న్యూస్‌టుడే: పెద్దాపురం డివిజన్ స్థాయిలో మంగళవారం పెద్దాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు కొనసాగాయి. ఈ పోటీల్లో తొండంగి మండలం ఉపాధ్యాయుల జట్టు 12 ఓవర్లలో 150 పరుగులు చేసింది. పెద్దాపురం ఉపాధ్యాయ జట్టు 12 ఓవర్లలో 77 పరుగులు మాత్రమే చేసింది. 54 పరుగులు సాధించిన కోడూరు రామకృష్ణకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తొండంగి జట్టులో కెప్టెన్ చత్రాతి సత్యన్నారాయణ, వైస్ కెప్టెన్ దుర్గాప్రసాద్ ప్రతిభ కనబరిచారు.

విజేతగా నిలిచిన తొండంగి జట్టు

వెల్డింగ్ చేస్తుండగా దగ్ధమైన బైక్

తుని: పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వెనుక ఓ దుకాణంలో వెల్డింగ్ చేస్తుండగా యాక్టివా బైక్ పూర్తిగా దగ్ధమైంది. ద్విచక్ర వాహనంపై ఖాళీ సంచులు ఉంచి వెల్డింగ్ చేస్తుండగా మంటలు చెలరేగగా, బైక్‌లో ఉన్న పెట్రోలుతో పూర్తిగా దగ్ధమైనట్లు తెలిసింది. ప్రమాదం సోమవారం సాయంత్రం జరగ్గా కొందరు తీసిన వీడియో, చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో మంగళవారం హల్‌చల్ చేశాయి.

పూర్తిగా కాలిపోయి ఇలా..

డిగ్రీ విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గంపేటలోని మొదటి సంవత్సరం డిగ్రీ జువాలజీలో చేరిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డి.చిన్నారావు ఆధ్వర్యంలో అధ్యాపకులు పి.శ్రీనివాసరావు రక్త గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ సీహెచ్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లడ్‌గ్రూపింగ్ చేయిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ చిన్నారావు

ఏలేశ్వరంలో 60 మంది రక్తదానం

ఏలేశ్వరం: ఏలేశ్వరం నాల్గవ వార్డు కౌన్సిలర్, తెదేపా యువ నాయకుడు బొదిరెడ్డి గోపాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం పట్టణంలో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. 60 మంది యువకులు ఇచ్చిన రక్తాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో నిల్వ చేశారు. పలు వార్డుల్లో గోపీ యువ సేన సభ్యులు, తెదేపా నాయకులు కేక్ కోసి సందడి చేశారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు ఉన్న బాలలకు దుప్పట్లను అందించారు. సీహెచ్‌సీలో రోగులకు రొట్టెలు, పండ్లు సమకూర్చారు. కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, యండగొండి నాగబాబు, పెండ్ర శ్రీను, ప్రముఖులు పూర కృష్ణమూర్తి, జొన్నాడ వీరబాబు పాల్గొన్నారు.

శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్లు

రాజపూడిలో తీరనున్న తాగునీటి కష్టాలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మేజర్ పంచాయతీ రాజపూడిలో ప్రజల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. సుమారు 10 వేల పైబడి జనాభా ఉన్న గ్రామంలో ప్రజల అవసరాలకు సరిపడా మంచినీటి పథకాలు లేకపోవడంతో ఏళ్ల తరబడి అరకొరగానే నీటి సరఫరా జరుగుతోంది. గ్రామాన్ని రెండు భాగాలుగా విభజించి రోజుకు ఒకవైపు మంచినీటిని సరఫరా చేసే పరిస్థితి ఉండేది. గ్రామ సర్పంచి భూసాల విష్ణుమూర్తి, పలువురు నాయకులు సమస్యను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష జరిపి తాగునీటి కష్టాలపై ఎమ్మెల్యే దృష్టి సారించారు. జల్‌జీవన్ మిషన్ నిధులు పునరుద్ధరించి రూ.68 లక్షలతో గ్రామంలో నూతనంగా సంపు నిర్మించి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. గతంలో ఒక సంపు వినియోగంలో ఉండగా మరో సంపును నిర్మించే పనులు జోరుగా సాగుతున్నాయి.

5 కి.మీ నుంచి నీటి సరఫరా

భూగర్భజలాల నాణ్యత, బోర్లు నుంచి నీటి సరఫరా అరకొరగా ఉండడంతో గండేపల్లి మండలం ఉప్పలపాడులో బోర్లు ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. గ్రామ అవసరాల కోసం ఉప్పలపాడులో 4బోర్లకు పైపులైన్లు ద్వారా నీటిని సరఫరా చేయాల్సిన పరిస్థితి. కొత్తగా నిర్మిస్తున్న సంపు వినియోగంలోకి వస్తే రెండు ట్యాంకులకు నీరు అందించి ప్రజల తాగునీటి కష్టాలు తీర్చవచ్చు.

గ్రామంలో సంపు నిర్మాణ పనులు

తిమ్మరాజుపేటలో వైద్య శిబిరం

కోటనందూరు: పి.కొత్తం గ్రామం తిమ్మరాజుపేటలో పీహెచ్‌సీ వైద్యాధికారి రాజశేఖర్ వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులు, మహిళలకు ఆయన ఆధ్వర్యంలో సిబ్బంది పరీక్షలు చేశారు. ప్రజలకు ఆరోగ్యంపై శ్రద్ధ, నియమిత వైద్య పరీక్షల ఆవశ్యకత వంటి అంశాలపై జాగ్రత్తలను సూచించారు.

(c) eenadu

ఈనాడు
కర్నూలు
బుధవారం డిసెంబరు 17, 2025

ఎం1 విభాగం వార్డుల్లో మెష్‌లు లేని కిటికీలు

రోగులతో చెలగాటం

• సర్వజన ఆసుపత్రి ఎం1 వార్డులో సమస్యలు

కర్నూలు సర్వజన ఆసుపత్రిలోని ఎం1 వార్డులో కనీస సౌకర్యాలేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ వార్డు ఉన్న పాత భవనాన్ని నూతన భవన నిర్మాణంలో భాగంగా తొలగించారు. దీంతో ఎం1 వార్డును ట్రామాకేర్ యూనిట్‌లో ఏర్పాటు చేశారు. ఇక్కడ సరైన వసతుల్లేవు. 40 పడకలు ఉన్నాయి. రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వరండాల్లో బెడ్లు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. ఈ మంచాలు, బెడ్లు పాతవి కావడంతో రోగులు పడుకునేందుకు సౌకర్యంగా లేవు. కిటికీలకు తలుపులు, మెష్‌లు సరిగాలేవు. దీంతో చలిగాలి లోపలికి ప్రవేశిస్తోంది. దోమలు ఇబ్బంది పెడుతున్నాయి. వరండాలోని రోగులు చలికి వణికిపోతున్నారు. ఈ వార్డులో నాలుగు మరుగుదొడ్లు, రెండు స్నానపు గదులు ఉన్నాయి. రెండు మరుగుదొడ్లకు తలుపులు లేవు. ఇటీవల ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించాలని ఏపీఎంఎస్‌ఐడీసీ అధికారులను ఆదేశించినా వారు పట్టించుకున్న దాఖలాల్లేవు. మరో వైపు నీటి సౌకర్యం కూడా లేకపోవడంతో మరుగుదొడ్లు తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నాయి. అధికారులు స్పందించి ఎం1 వార్డులో బెడ్లు పెంచాలని.. కిటికీలకు తలుపులు, మెష్‌లు బాగు చేయించాలని.. మరుగుదొడ్లకు తలుపులు, నీటి సౌకర్యం కల్పించాలని రోగులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం

దేవనకొండ మండలం కనకదిన్నె గ్రామానికి చెందిన లక్ష్మన్న ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ సోమవారం సర్వజన ఆసుపత్రిలోని ఎం1 వార్డులో చేరారు. వార్డులో ఖాళీ లేకపోవడంతో వరండాలో బెడ్ కేటాయించారు. అసలే వృద్ధుడు. ఆ పై ఊపిరితిత్తుల జబ్బుతో బాధపడుతున్నారు. దీనికితోడు వరండాలో బెడ్ ఇవ్వడంతో చలి, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఊరికి దూసుకెళ్తే.. ఊపిరి పోతుంది

అసలే ఇరుకు దారి.. ఓ వైపు బండరాళ్లు, మరో వైపు జలాశయం. ఏమాత్రం అదుపు తప్పినా తప్పదు ప్రమాదం. నిత్యం బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు తారాపురం, సుల్తానపురం, దొడ్డనగేరి గ్రామాల ప్రజలు. ఆయా గ్రామాలకు చెందినవారు ఆదోని పట్టణానికి రావాలంటే రాంజల చెరువు మీదుగా చేరుకోవాలి. పూర్తిగా కొండ ప్రాంతం.. రహదారికి ఓ వైపు ఉన్న రక్షణ గోడ చాలా చోట్ల ధ్వంసమయ్యింది.
– ఈనాడు, కర్నూలు

ఎరువుల సొమ్ము ఎగమేత

• రైతుసేవా కేంద్రాల సిబ్బంది చేతివాటం
• బకాయి డబ్బుతో వ్యాపారాలు చేస్తున్న వైనం

ఎరువుల విక్రయాల్లో రైతు సేవా కేంద్రాల సిబ్బంది పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. కొందరు ఎరువులను అధిక ధరలకు అమ్ముకున్నారు. రైతుల నుంచి వసూలు చేసిన నగదును ఏడాది రెండేళ్లుగా మార్క్‌ఫెడ్‌కు జమ చేయకుండా సొంతానికి వాడేసుకున్నారు. 2024 ఖరీఫ్ కంటే ముందు నుంచి ఇప్పటి వరకు అమ్మిన ఎరువులకు సంబంధించిన డబ్బును చెల్లించలేదు. కర్నూలులో రూ.45 లక్షలు, నంద్యాల జిల్లాలో రూ.31 లక్షల బకాయిపడ్డారు. ఈ సొమ్మును రాబట్టి.. అక్రమార్కులపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం ఆరోపణలకు తావిస్తోంది.
– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

	కర్నూలు	నంద్యాల
విక్రయాలు (టన్నుల్లో)	23,002	53,000
చెల్లించింది (రూ.కోట్లు)	11.99	25.23
బకాయిలు (రూ.లక్షల్లో)	45.05	31.86
నమోదు కానివి (రూ.లక్షల్లో)	10.84	31.42

నిఘా నేత్రం

నమోదు చేయకుండా నాటకాలు

• 2025 ఖరీఫ్‌లో అమ్మిన ఎరువుల వివరాలను ఆర్‌ఎస్‌కే సిబ్బంది రబీ సీజన్ ముగింపు దశకు వస్తున్నా ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదు. ఆదోని, ఆస్పరి, మంత్రాలయం, పత్తికొండ, తుగ్గలి, దేవనకొండ, కల్లూరు, ఎమ్మిగనూరు, మద్దికెర తదితర మండలాల్లో ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయకుండా తప్పించుకుంటున్నారు. దీంతో ఆ ఎరువులను నిజంగా రైతులకు విక్రయించారా లేక వ్యాపారుల దుకాణాలకు మళ్లించారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

• మార్క్‌ఫెడ్‌కు దీర్ఘకాలికంగా బకాయిలు ఉన్న ఆర్‌ఎస్‌కేలకు యూరియా సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆదోని, కర్నూలు, ఎమ్మిగనూరు, నంద్యాల ప్రాంతాల్లో రైతులు బస్తా రూ.280- 350 చొప్పున వ్యాపారుల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది.

ఎడాపెడా వాడుకున్నారు

• మండిగిరి, లద్దగిరి, ఉలిందకొండ, హుళేబీడు, తడకనపల్లె, చింతకుంట, కోగిలతోట తదితర 50కి పైగా రైతు సేవా కేంద్రాల సిబ్బంది రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పైగా ఎరువుల సొమ్మును చెల్లించకుండా మొండికేస్తున్నారు. నంద్యాల జిల్లాలో కూడా 20కి పైగా ఆర్‌ఎస్‌కేల సిబ్బంది బకాయిలను చెల్లించడం లేదు.

• మంత్రాలయం మండలానికి చెందిన ఓ ఆర్‌ఎస్‌కే సిబ్బంది ఎరువులను అమ్మగా వచ్చిన సొమ్ముతో ఆదోనిలో వ్యాపారం చేస్తున్నారు. నెలకు ఒకట్రెండు రోజులు మాత్రమే రైతు సేవా కేంద్రంలో కనిపిస్తారు. మిగిలిన రోజుల్లో సొంత వ్యాపారం చూసుకుంటారు. ఈ విషయం ఏవోలు, ఏడీఏలకు తెలిసినా అతనికి నియోజకవర్గ ప్రజాప్రతినిధి అండ ఉండటంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇతను వ్యవసాయ పరికరాల దుకాణానికి వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తెచ్చుకొని దర్జాగా వ్యాపారం చేసుకుంటున్నారు.

• కౌతాళం మండలం సుళేకేరి ఆర్‌ఎస్‌కేలో గతంలో విధులు నిర్వహించిన సిబ్బంది కొన్ని నెలలుగా ఆచూకీ లేదు. ఎరువుల సొమ్ము రూ. 2.25 లక్షలు స్వాహా చేసి పరారయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి.

• హాలహర్వి మండలం నిట్రవట్టి రైతు సేవా కేంద్రం సిబ్బంది రూ.5 లక్షల మొత్తాన్ని ఏడాదిన్నరగా ప్రభుత్వానికి జమ చేయలేదు. వీరు ఆగస్టు నుంచి విధుల్లో లేకపోవడం గమనార్హం.

విద్యుత్తు సమస్యలా.. ఫోన్ చేయండి

జిల్లాలోని విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. వినియోగదారులు బుధవారం ఉదయం 10 నుంచి 11 గంటల మధ్యలో 7382614808 నంబరుకు ఫోన్‌చేసి తమ సమస్యలను ఎస్‌ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.
– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

18న మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లాలో ఈనెల 18వ తేదీన మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు డీఈవో సుధాకర్ తెలిపారు. 20వ తేదీన జిల్లాస్థాయిలో ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సందేహాల నివృత్తికి 8790111331 నంబరుకు ఫోన్ చేయాలన్నారు.

అంజన్న ఆట భళా

'పోలియో' బారిన పడ్డారు.. నడవలేరు.. తోటి స్నేహితుల్లా ఆడుకోవాలని.. చదువుకోవాలని పట్టుబట్టి బడికెళ్లారు.. వసతి గృహాల్లో ఉంటూనే డిగ్రీ పట్టా పొందారు.. తనకిష్టమైన బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్నారు గూడూరు మండలం మునగాలకు చెందిన బోయ రామాంజనేయులు. స్పోర్ట్సు అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్) ఆధ్వర్యంలో ఈనెల 1, 2వ తేదీల్లో గుంటూరు జిల్లా బీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రామాంజనేయులు వీల్‌ఛైర్ బ్యాడ్మింటన్ డబ్ల్యూహెచ్-2 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం, వీల్‌ఛైర్ డబ్ల్యూహెచ్-2 డబుల్స్ విభాగంలో రజత పతకం గెలుచుకున్నారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 3, జాతీయ స్థాయిలో 8 పతకాలు సాధించారు. ప్రస్తుతం కర్నూలులోని వీఆర్‌ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీలో కోచ్ విజయరాజ్ వద్ద శిక్షణ పొందుతున్నారు. భారతదేశం తరఫున పారా ఒలింపిక్స్‌లో పాల్గొని దేశానికి బంగారు పతకం తీసుకురావడమే తన లక్ష్యం అంటున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు

ఓటీపీ చెబితేనే గ్యాస్ సిలిండర్

వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ పక్కాగా జరిగేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఓటీపీ విధానం ప్రవేశపెట్టినా అంతంత మాత్రంగానే అమలవుతోంది. ఇక నుంచి శతశాతం అమలు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో 12.50 లక్షలకు పైగా గ్యాస్ వినియోగదారులున్నారు. కర్నూలు జిల్లాలో నిత్యం 9,650, నంద్యాలలో 8,500 సిలిండర్ల పంపిణీ జరుగుతోంది. కొందరు ఆన్‌లైన్లో, మరికొందరు టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి బుక్ చేసుకొంటున్నారు. మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. పంపిణీ కోసం ఇంటి వద్దకొచ్చిన డెలివరీ బాయ్‌కు ఓటీపీ నంబరు చెప్పాల్సి ఉంటుంది. స్మార్ట్ ఫోన్లతో పాటు బేసిక్ ఫోన్లు వాడే వినియోగదారులూ ఓటీపీ వస్తుంది. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నంద్యాల		కర్నూలు
1,55,323	దీపం	2,04,629
33,732	ఉజ్వల	46,824
21,505	సీఎస్‌ఆర్	11,436
3,66,881	జనరల్	4,11,496

• ఏమైనా సమస్యలుంటే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్‌కు లేదా టోల్ ఫ్రీ నంబరు 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ టోల్ ఫ్రీ నంబరు 1800 2333555కు ఫిర్యాదు చేయాలని అధికారులు చెబుతున్నారు.

కార్డుదారులకు గోధుమ పిండి

కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా చౌకధరల దుకాణాల్లో గోధుమ పిండి అందించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే బియ్యం, పంచదార, జొన్నలు, రాగులు అందిస్తున్నారు. జనవరిలో కర్నూలు జిల్లాకు 80, నంద్యాల 50 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించినట్లు పౌరసరఫరాల అధికారులు ప్రకటించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో, నంద్యాల మున్సిపాలిటీల్లో ఒక్కో కార్డుదారుడికి కిలో చొప్పున గోధుమ పిండిని అందించనున్నారు. ఆ తర్వాత జిల్లా అంతటా పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో గోధుమ పిండి రూ.60-65 పలుకుతోంది. చౌకధరల దుకాణాల్లో రూ.16కే ఇవ్వనున్నారు. అదేవిధంగా కందిపప్పు ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అంశం	కర్నూలు	నంద్యాల
చౌక దుకాణాలు	1,234	1,203
రేషన్ కార్డులు	6,68,944	5,32,570

తెదేపా లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు ఖరారు

తెదేపా లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చింది. నంద్యాలకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి అలియాస్ ధర్మవరం సుబ్బారెడ్డి, కర్నూలుకు షేక్ వహీద్ హుస్సేన్ పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. - వివరాలు 6లో

పొట్టేళ్ల జాతరకు పోటెత్తిన జనం

సంతకు తరలొచ్చిన జనం

రూ. 50 వేలు పలికిన పొట్టేలు

జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో నెల రోజులపాటు గ్రామదేవత ఉత్సవాలు నిర్వహిస్తారు. ఒక్కో కుటుంబానికి దాదాపు రూ.లక్ష వరకు ఖర్చు చేస్తారు. అమ్మవారికి పొట్టేళ్లను సమర్పిస్తారు. ఇందులో భాగంగా మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కోసిగిలో మంగళవారం నిర్వహించిన సంతకు సుమారు 5 వేలకు పైగా పొట్టేళ్లు, వెయ్యికి పైగా నాటు కోళ్లు అమ్మకానికి వచ్చాయి. వీటిని కొనుగోలు చేసేందుకు వివిధ గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఓ పొట్టేలు సుమారు రూ.50 వేల వరకు పలికింది.
– న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం, కోసిగి

ఊరంతా నిద్రలో.. వారంతా పనిలో

చలికి వణుకుతున్న కార్మికులు • రక్షణ సామగ్రి ఇవ్వని అధికారులు

పరిశీలన

గడియారంలో తొమ్మిది దాటినా మంచు తెరలు పోవడం లేదు.. చలి వెన్నులో వణుకు పుట్టిస్తోంది. . జనాలంతా ఇళ్లకే పరిమితమైన వేళ పారిశుద్ధ్య కార్మికులు వీధులన్నీ శుభ్రం చేస్తున్నారు.. సమయంతో సంబంధం లేకుండా ప్రజారోగ్య కార్మికులు నిత్యం విధుల్లో ఉంటారు. చలి వణికిస్తున్నా.. వర్షం కురుస్తున్నా ఏమాత్రం లెక్కచేయరు. అలాంటివారికి రక్షణ పరికరాలు అందడం లేదు. వాస్తవానికి ప్రతి 500 మందికి ఒక కార్మికుడు ఉండాలి. ఈ లెక్కన లక్ష మంది జనాభాకు 200 మంది ఉండాల్సి ఉంది. ఏ మున్సిపాలిటీలో చూసినా ఆ స్థాయిలో కార్మికుల జాడ కానరావడం లేదు. ఫలితంగా ఉన్నవారిపై పనిభారం పెరిగిపోయింది. – న్యూస్‌టుడే, ఆదోని, కర్నూలు, ఆళ్లగడ్డ, ఎమ్మిగనూరు, పురపాలికలు, డోన్ పట్టణం

• కర్నూలు నగరపాలక సంస్థలో 1,069 మంది కార్మికులున్నారు. వీరిలో 260 మంది శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్నారు. వీరికి గత రెండేళ్లుగా కాస్మొటిక్స్ అందించడం లేదు.

• ఆదోనిలో శాశ్వత ప్రాతిపదికన 96, ఒప్పందం 185, అదనపు కార్మికులుగా మరో 100 మంది ఉన్నారు. వీరికి గత రెండేళ్లుగా ఒక్క వస్తువు కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం టెండరు పిలిచేందుకు సిద్ధం చేస్తున్నారు.

• ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో 179 మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి ఏటా కేవలం వస్త్రాలు మాత్రమే పంపిణీ చేస్తున్నారు. గత ఐదేళ్లుగా సబ్బులు, నూనె, చెప్పులు తదితరాలు ఇవ్వడం లేదు.

అరకొరగా పంపిణీ

• నిబంధనల ప్రకారం చేతులకు తొడుగులతో పాటు బూట్లు, మాస్కులు తదితరాలు అందజేయాల్సి ఉండగా వాటిని ఇచ్చిన దాఖలాలు లేవు. కాస్మొటిక్స్ జాడ కానరావడం లేదు. కొన్ని వస్తువులు పక్కదారి పడుతున్నా అధికారులు పట్టించుకోరు.

• నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడికి ప్రతి నెలా ఒక సబ్బు, 300 ఎంఎల్ కొబ్బరి నూనె, ఏడాదికి రెండు జతల చెప్పులు, మూడు జతల దుస్తులు, తువ్వాలు ఇవ్వాలి. వాస్తవానికి ప్రతి నెలా వీటిని అందించాల్సి ఉంది. రెండు, మూడేళ్లకోసారి అదీ.. అరకొరగా పంపిణీ చేసి చేతులు దులిపేసుకొంటున్నారు.

• టెండరు పేరుతో గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. వారు నాసిరకం వస్తువులను అంటగడుతున్నారు. అరకొరగా అందించి దస్త్రాల్లో మాత్రం పూర్తిస్థాయిలో పంపిణీ చేసినట్లు చూపి నిధులు స్వాహా చేస్తున్నారు. వివిధ వస్తువుల కొనుగోళ్లలోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారు.

• దుమ్ము, ధూళి మధ్య పనులు చేసుండటంతో గుండె, చర్మ సంబంధిత, శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. మహిళా కార్మికుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారింది.

ధర ఎరవేసి దగా

• పొరుగు వ్యాపారుల మోసం
• క్వింటా పత్తికి 25 కిలోల కోత

52-బసాపురంలో పత్తికి తూకం

రైతులు ప్రశ్నించడంతో వాహనాన్ని వదిలేసి వెళ్లిపోయారు

'పొరుగు' వ్యాపారులు పత్తి రైతులను నిండా ముంచుతున్నారు. ధర ఎరవేసి దగా చేస్తున్నారు. జిల్లాలో 7 లక్షల ఎకరాల్లో పత్తి వేశారు. అధిక వర్షాలతో ఎకరానికి ఐదారు క్వింటాళ్లు మాత్రమే చేతికొస్తోంది. సీసీఐ క్వింటాకు రూ. 8,110 చెల్లిస్తోంది. అయితే అక్కడికెళ్తే రంగు మారిందని.. ప్రమాణాల మేరకు లేదని వెనక్కి పంపిస్తున్నారు. రవాణా భారం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు అవుతోంది. అక్కడ చలికి రాత్రింబవళ్లు తిప్పలుపడినా కొర్రీలు పెడుతున్నారు. సీసీఐ కేంద్రాల నిర్వాహకులు పెడుతున్న కొర్రీలను ఆసరా చేసుకొని ప్రైవేటు వ్యాపారులు నిలువునా ముంచుతున్నారు.

• మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన వ్యాపారులు సరిహద్దు గ్రామాల్లో తిరుగుతూ పత్తి కొంటున్నారు. మంత్రాలయం మండలం 52-బసాపురంలో మహారాష్ట్రకు చెందిన వ్యాపారులు నాలుగైదు కార్లల్లో వచ్చారు. బహిరంగ మార్కెట్లో రూ.6 వేలు పలికే పత్తికి రూ.7000 నుంచి రూ. 7,550 వరకు చెల్లిస్తున్నారు.
–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణ

• సీసీఐ కేంద్రాలకు వెళ్లే భారం తగ్గుతుందన్న ఆశతో రైతులు అమ్మేస్తున్నారు. ధర ఆశ చూపి తూకాల్లో క్వింటాకు 25 కిలోల వరకు 'కోత' పెడుతున్నారు. రూ.7 వేలు ధర చొప్పున చూస్తే నికరంగా క్వింటా రూ.5,600 అవుతుంది.

• తూకం వేసేందుకు ఎలక్ట్రానిక్ కాటాకు బదులుగా పాత కాటాతో కొంటున్నారు. త్రాసు పైన క్వింటాకు అదనంగా 25 కిలోలు వచ్చేలా కనిపించకుండా కొక్కివంటిది అమర్చారు. మోసం చేస్తున్నట్లు గుర్తించిన రైతులు వ్యాపారులపై దాడికి యత్నించారు. దీంతో లారీ వదిలి పారిపోయారు.

అరబ్ దేశాలకు అరటి

• గ్రాండినైన్ (జి-9) రకానికి ఆదరణ
• ఏటా 10 వేల టన్నుల ఎగుమతి

పది రోజుల కిందటి వరకు పాతాళానికి పడిపోయిన అరటి.. ప్రస్తుతం అరబ్ దేశాలకు వెళ్తోంది. వ్యాపారులే నేరుగా తోటల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుండటంతో అరటి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 20 రోజుల కిందట కిలో రూ. 5 దక్కలేదు. ప్రస్తుతం మొదటి కాపు గెల ధర టన్నుకు రూ.16- రూ.17 వేలు, రెండు, మూడో కాపు గెల టన్నుకు రూ.8- రూ.11 వేల వరకు ధర పలుకుతోంది. ప్యాపిలి మండలంలో సాగైన గ్రాండినైన్ (జి-9) రకం అరటి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర దేశాలకు ఎగుమతి అవుతోంది.
– న్యూస్‌టుడే, ప్యాపిలి, చాగలమర్రి

అరటి కాయలను పెట్టెల్లో తరలిస్తున్న వ్యాపారులు

కాయలు గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

భద్రంగా చేరుస్తారు

• గెలలు కోతకు రాగానే కంపెనీ వారే కూలీలను తీసుకొచ్చి జాగ్రత్తగా గెలలు తెంపుతారు. గ్రేడింగ్ చేసి గాలి దూరని కవర్లలో భద్రపరుస్తారు. వాటిని పెట్టెల్లో పెట్టి తాడిపత్రి, అనంతపురానికి తీసుకెళ్తారు. అక్కడ 13-15 సెంటీగ్రేడ్ ఉన్న శీతల గోదాముల్లో నిల్వ చేస్తారు. కొన్నాళ్లు ఉంచి దిల్లీ, మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్, పంజాబ్, ఒడిశా, తమిళనాడు తదితర రాష్ట్రాలకు తీసుకెళ్తారు. అక్కడి నుంచి ఓడలు, విమానాల్లో అరబ్ దేశాలకు తీసుకెళ్తారు. ఏటా 10-12 వేల టన్నుల వరకు విదేశీయుల ఇళ్లకు చేరుతున్నట్లు అంచనా.

మూడు నెలల ముందే ఒప్పందం

• ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుగంధాలు, అమృతాలు, జీ-9 రకం, ఇతర సాధారణ రకాలు కలిపి 9,495 ఎకరాల్లో అరటి సాగవుతోంది. జీ-9 అరటిని అత్యధికంగా డోన్ నియోజకవర్గంలో సాగు చేస్తున్నారు. దీనికి ఉద్యానశాఖ రాయితీలు అందిస్తోంది. మొదటి ఏడాది హెక్టారుకు రూ. 30,739, రెండో ఏడాది రూ.10,240 రాయితీ ఇస్తున్నారు.

• జీ-9 రకం అరటిని ఫ్రూట్ కేర్ యాక్టివిటీ పద్ధతిలో సాగు చేస్తున్నారు. గెల ప్రారంభ దశలో రైతులతో పలు కంపెనీలు ఒప్పందం చేసుకొంటాయి. మూడు నెలల పాటు కంపెనీ ప్రతినిధులే పంట పర్యవేక్షణ బాధ్యతలు చేపడతారు. అవసరమైన మందులు వారే పిచికారీ చేస్తుంటారు.

రుచి.. పోషకాలెక్కువ

• ఫ్రూట్ కేర్ యాక్టివిటీ విధానంలో గెలలకు కవర్లు ఏర్పాటు చేసి కాయలు నాణ్యతగా రావడానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. ఒక గెల 22-25, 30 కిలోల వరకు ఉంటుంది.

• మొదటి కోతలో ఎకరాకు 20-40 టన్నులు, రెండో కోతలో 10-20 టన్నులు, మూడో కోతలో 10 టన్నుల దిగుబడి వస్తుంది. సైజు 6-8 ఇంచుల మధ్య ఉంటుంది. ఒక గెలకు పది హస్తాలు ఉంటాయి. రుచితోపాటు పోషకాలు ఎక్కువ. ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.

• ఒక రైతు ఎకరాకు రెండేళ్ల వ్యవధిలో రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెడితే 30-35 టన్నుల మేర దిగుబడులొస్తున్నట్లు ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు.

19న అభ్యర్థులకు కౌన్సెలింగ్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఖాళీగా ఉన్న 21 జనరల్ డ్యూటీ అటెండెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను కర్నూలు, నంద్యాల జిల్లాల వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 19న కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలతో ఆరోజు ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని సూచించారు. 1:2 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని వివరించారు.

ఇంటి వద్దకే కార్గో సేవలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ప్రజల ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు అందిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారులు ప్రకటించారు. అతి తక్కువ డోర్ డెలివరీ ఛార్జీలతో రాష్ట్రంలో ఎక్కడి నుంచి.. ఎక్కడికైనా 24 గంటల్లో సరకు రవాణా చేస్తున్నట్లు తెలిపారు. డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలను ఈనెల 20, జనవరి 19వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

శీతాకాలం.. బండి భద్రం

రాజేశ్ మార్కెటింగ్ మేనేజరు. ఉదయమే క్యాంప్‌నకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఎప్పటిలాగే ఉదయాన్నే లేచి గబగబా తయారై తన ద్విచక్రవాహనం స్టార్ట్ చేశారు. ఒక్క కిక్‌తో స్టార్ట్ అయ్యే వాహనం, ఎన్నిసార్లు కిక్ కొట్టినా కాలేదు.

రాజేశ్ ఒక్కడి సమస్యే కాదు. శీతాకాలంలో చాలా ద్విచక్ర వాహనాల పరిస్థితి ఇంతే. చలి తీవ్రత పెరుగుతుంటే.. ఉదయాన్నే వాహనాలు స్టార్ట్ కాక ఒంట్లో వేడిని తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయింది.. ఇలాంటి సమయంలో ద్విచక్రవాహనదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు సీనియర్ మెకానిక్‌లు.
– న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

ద్విచక్రవాహనాలకు మరమ్మతులు చేస్తున్న మెకానిక్‌లు

• చలికాలంలో వాహనం స్టార్ట్ చేసే ముందు చౌక్ ఆన్ చేసుకుని ప్రారంభించాలి. అప్పుడే సులువుగా అవుతుంది.

• కాసేపు ఐడలింగ్‌లో పెట్టడం మంచిది. 30 సెకన్ల నుంచి నిమిషం వరకు ఉంచిన తర్వాత ముందుకు సాగాలి.

• శీతాకాలంలో స్పార్క్ ప్లగ్‌లు కొత్తవి అమర్చుకుంటే మంచిది. చలి ఎక్కువగా ఉంటే పాతవి ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది.

• కార్బ్యురేటర్ శుభ్రంగా ఉంచుకోవాలి. ట్యూనింగ్ చేసుకోవాలి.

• పెట్రోలు పోయించుకునే ముందు కల్తీ లేకుండా చూసుకోవాలి.

• సర్వీసింగ్ క్రమం తప్పకుండా చేయించాలి. వీలైనంత వరకు చలికాలంలో ఒక సర్వీసింగ్ అయినా కచ్చితంగా చేయించుకోవాలి.

• సెల్ఫ్ ఉన్న ద్విచక్ర వాహనానికైతే బ్యాటరీ పనితీరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి.

• ఎయిర్ ఫిల్టర్ శుభ్రంగా లేకపోతే వాహనం నడిపే సమయంలో ఇబ్బందులు తప్పవు.

• వాహనం స్టార్ట్ కాకుండా సతాయిస్తుంటే.. కొద్దిసేపు తర్వాత అవుతుందిలే అని అంతటితో ఊరుకుంటే నష్టాలు తప్పవు.

• పెట్రోలు అధికంగా ఖర్చు అవుతుంది. బండి నిర్వహణ ఖర్చు పెరుగుతుంది.

• క్లచ్‌లు ఇబ్బందికి గురవుతాయి. వీటి ప్రభావం ఇంజిన్‌పై పడి వాహనం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని ఆదోనికి చెందిన సీనియర్ మెకానిక్ జె.నాగరాజు పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

పరమత సహనానికి ప్రతీక

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మతమేదైనా భగవంతుడొక్కడే అన్న భావనను పాటిస్తున్నారు పత్తికొండ పట్టణానికి చెందిన మౌలాలి. పరమత సహనానికి ప్రతీకగా నిలిచేలా ముస్లిం సోదరుడు అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశాడు. పత్తికొండలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. భక్తులతో కలిసి పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారితో కలిసి భిక్ష చేశారు. హిందూ, ముస్లిం ఐక్యతకు ఆయన అనుసరించిన విధానం పలువుర్ని ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరూ ఇతర మతాలు, కులాలను గౌరవిస్తే విద్వేషాలకు తావులేకుండా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మాలధారులతో కలిసి భిక్ష చేస్తున్న మౌలాలి

స్వాతి ఉత్సవం.. చూసిన కనులు ధన్యం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: లక్ష్మీనృసింహస్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి మూల విగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ముఖద్వార మండపంలో కొలువుంచారు. స్వామి, అమ్మవారికి ఎదురుగా హోమ గుండం ఏర్పాటు చేసి భక్తులకు కంకణధారణ చేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో స్వాతి సుదర్శన హోమం జరిపారు. హోమం నుంచి వెలువడిన కాటుకను భక్తులు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందారు.



స్వామి, అమ్మవారికి హారతి ఇస్తున్న ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్

పత్తి రైతు నిరీక్షణ.. ఆక్రందన

◆ దిగుబడి విక్రయానికి పడిగాపులు ◆ బారులు తీరిన వాహనాలు

కర్నూలు జిల్లాలో పత్తి పండించిన రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎన్నో వ్యయప్రయాసల కోర్చి అన్నదాతలు పత్తిని అమ్ముకోవాలంటే తిప్పలు తప్పడం లేదు. ఆదోనిలో సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద, మార్కెట్ యార్డుల్లోనూ పత్తి అమ్ముకొని ఇంటికి చేరేసరికి రైతుకు మూడు, నాలుగు రోజులు పడుతోంది. దీంతో సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద వందలాది వాహనాలు బారులు తీరుతున్నాయి. రాత్రి, పగలు వేచి ఉండాల్సిన పరిస్థితి. ఇదిలా ఉంటే తేమ శాతాన్ని బట్టి ధరను అధికారులు నిర్ణయిస్తున్నారు. చలికాలం నేపథ్యంలో మంచు వల్ల పత్తి తేమ శాతంలో మార్పు వస్తోంది. దీంతో రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికే ఆదోని మార్కెట్ యార్డు నిండా సరకు చేరుకుంది. అది ఎప్పుడు అమ్ముకుని ఎప్పటికి ఇంటికి చేరతామో తెలియని పరిస్థితి అన్నదాతల్లో నెలకొంది. – ఈనాడు, కర్నూలు

నంద్యాలకు సుబ్బారెడ్డి.. కర్నూలుకు వహీద్

☛ జిల్లా నూతన అధ్యక్షులను నియమించిన తెదేపా

సుబ్బారెడ్డి

ఈనాడు, కర్నూలు : తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి అలియాస్ ధర్మవరం సుబ్బారెడ్డి పేరును అధిష్ఠానం దాదాపు ఖరారు చేసింది. 2017లో తెదేపాలో చేరిన ఆయన 2021 నుంచి గత ఎన్నికల ముందు వరకు డోన్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. ఆయనకు డోన్ టికెట్ ఇస్తామని చంద్రబాబునాయుడు తొలుత ప్రకటించారు. నాటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఓడించాలంటే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు ఉండాలని భావించిన చంద్రబాబు కోట్లకు టికెట్ ఇచ్చారు. మనస్తాపానికి గురైన సుబ్బారెడ్డి పార్టీకి రాజీనామా చేయాలని భావించారు. పార్టీ పెద్దలు ఆయనకు నచ్చజెప్పి మంచి పదవి ఇస్తామని, రాజకీయ భవిష్యత్తుకు ఢోకా లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా విజయదుందుభి మోగించింది. డోన్ ఎమ్మెల్యేగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత అధిష్ఠానం నాడు ఇచ్చిన హామీ మేరకు సుబ్బారెడ్డిని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నియమించారు. తాజాగా తెదేపా జిల్లా అధ్యక్షులను మార్చాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి ఆ పదవికి పోటీపడ్డారు. ఆయన అభ్యర్థిత్వానికి నంద్యాల జిల్లాకు చెందిన మంత్రి, పలువురు ఎమ్మెల్యేలు మద్దతు పలకడం, ఎక్కువమంది పోటీలో లేకపోవడంతో ఆయన పేరే ఖరారైనట్లు తెలుస్తోంది.

● నంద్యాల జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ కుమారుడు ఫిరోజ్ పేరు దాదాపు ఖరారు చేసింది. నంద్యాల నియోజకవర్గ పరిధిలో తన తండ్రి తరపున ఆయనే పలు వ్యవహారాలను చక్కబెడుతున్నారు. తండ్రికి రాజకీయ వారసుడిగా గుర్తింపుపొందారు. గత ఐదేళ్లుగా తెదేపా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ ఆయన్నే ప్రధాన కార్యదర్శిగా నియమించాలని నిర్ణయించారు. వాస్తవానికి జిల్లా అధ్యక్ష పదవికి ఫిరోజ్ కూడా పోటీపడ్డారు. ఆయన తండ్రి మంత్రిగా ఉండడంతో ఒకే కుటుంబానికి నుంచి రెండు కీలక పదవులు ఇచ్చినట్లవుతుందన్న ఉద్దేశంతో సుబ్బారెడ్డి పేరును ఖరారు చేసినట్లు తెలిసింది.

కర్నూలులో మైనారిటీ నేతకు పట్టం

షేక్ వహీద్ హుస్సేన్

కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడిగా షేక్ వహీద్ హుస్సేన్ పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన ఆయన 2024లో ఎన్నికలకు కొద్దిరోజుల ముందు పార్టీలో చేరారు. స్థిరాస్తి వ్యాపారిగా, మోటారు వాహనాల డీలర్‌గా గుర్తింపు పొందారు. తొలుత ఆయన నంద్యాల టికెట్‌ను ఆశించారు. మైనారిటీల్లో మంచి గుర్తింపు ఉన్న కీలకనేత కావడంతో ఎన్ఎండీ ఫరూక్‌కు నాడు టికెట్ ఇచ్చారు. అనంతరం మంత్రిని కూడా చేశారు. దీంతో వహీద్ తన రాజకీయ కార్యకలాపాలను కర్నూలుకు మార్చారు. కర్నూలులోనూ ఆయనకు వ్యాపారాలు ఉండటంతో కొద్దినెలలుగా మంత్రి భరత్‌తో సన్నిహితంగా మెలుగుతున్నారు. మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం వహీద్‌కు కలిసొచ్చింది. దీంతో తెదేపా అధిష్ఠానం వహీద్ నియామకాన్ని దాదాపు ఖరారు చేసింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడైన తిక్కారెడ్డికి ఏ పదవి ఇస్తారోనన్న చర్చ జరుగుతోంది. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరును మాత్రం ఇంకా ఖరారు చేయలేదు.

కళలకు నవోదయం

■ జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న బనవాసి విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కళా రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. హైదరాబాద్ రీజియన్‌లో బనవాసి నవోదయ ఆదర్శంగా నిలిచింది. చదువుతో పాటు సంగీత శిక్షణ, కూచిపూడి, డోల్ వాయించడం, నృత్యం, ఆటలు, ఇతర వాటిలో రాణించి ఆదర్శంగా నిలిచారు. పలు కళలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. చదువుతో పాటు పలు రంగాల్లో రాణిస్తున్నారు. నవోదయలో దాదాపు 522 మందికిపైగానే విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో రాణిస్తూ ఆదర్శంగా నిలిచారు.

సంగీతం నేర్చుకుంటూ..

ప్రత్యేక శిక్షణ

నవోదయ విద్యాలయంలో హిందుస్థాని సంగీతం, సరళ స్వరాలు, జంట స్వరాలు, అలంకారాలు, రాగాలు, కూచిపూడి నృత్యాలు, ఒడిశా నృత్యం, తబలా, డోల్ వాయిద్యం, ఇతర కళలు నేర్పిస్తున్నారు. ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు సిద్ధం చేస్తున్నారు. ఆటలతో పాటు కళల్లో రాణించేందుకు చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు. త్వరలో జరిగే రీజినల్, క్లస్టర్, జాతీయ స్థాయి పోటీలకు సైతం సిద్ధమవుతున్నట్లు వివరించారు.

సంగీతం అంటే ప్రాణం

– మేఘన, 9వ తరగతి

క్రీడలు, సంగీతం అంటే ఎంతో ఇష్టం. వాలీబాల్ పోటీల్లో రాణించాను. సంగీతంలో సరళ స్వరాలు, జంట స్వరాలు, అలంకారాలు నేర్చుకుంటున్నా. వీటితో పాటు మూడు పాటలు సొంతంగా తయారు చేసి వీణతో నేర్చుకున్నా. కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చా. కళల్లో రాణించి రాబోయే రోజుల్లో జరిగే పోటీలకు సన్నద్ధం అవుతున్నా.

ఏకాగ్రత పెరుగుతుంది

– ప్రణతి, 9వ తరగతి

చదువుపై ఏకాగ్రత పెంచేందుకు మానసిక ఒత్తిడి తగ్గించడానికి సంగీతం, నృత్యాలు కళల్లో శిక్షణ ఇస్తున్నారు. మూడు నెలలుగా సంగీతం నేర్చుకుంటున్నా. కూచిపూడి నృత్యం చేస్తున్నా. సంగీతంలో శిక్షణ తీసుకున్నా. పియానోపై రెండేళ్లుగా సాధన చేస్తున్నా. పాటలకు బాణీలు కట్టి, వాయించడం అలవాటు చేసుకున్నా. తద్వారా మనసుకు ఎంతో ఉత్సాహం లభిస్తుంది. గతంలో క్లస్టర్, జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొని ప్రతిభా పురస్కారం అందుకున్నా. జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నా.

చైతన్యానికి దోహదం – వేదర్శ్

9వ తరగతి

చదువుతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యాలు, ఇలా అన్నింటిలో శిక్షణ తీసుకున్నా. రోజూ గంట సమయాన్ని కేటాయిస్తున్నాం. సంగీతం మనలోని జడత్వాన్ని పారద్రోలి చైతన్యమయ్యేందుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దాని ద్వారా మానసిక, శారీరక, చైతన్యం కలుగుతుంది. చదువుపై మరింత శ్రద్ధ ఏర్పడి ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి దోహదపడుతుంది. సంగీతం జీవిత సార్థకతకు సోపానం అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నాను.

వైకల్యాన్ని జయించి.. పతకాలు సాధించి

☛ జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్న దివ్యాంగుడు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: సాధించాలన్న పట్టుదల, గెలవాలన్న కసి ఉంటే. . వైకల్యం ఏమాత్రం అడ్డుకాదని నిరూపిస్తున్నారు విభిన్న ప్రతిభావంతుడు. పుట్టుకతోనే శారీరక వైకల్యంతో బాధపడుతున్నా.. ప్రోత్సాహం, సౌకర్యాలు కరవైనా నిరాశ చెందకుండా నిరంతర శ్రమతో ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుతున్నాడు. నంద్యాల జిల్లా మల్కాపురానికి చెందిన రామమద్దిలేటి, వెంకటేశ్వరమ్మ దంపతుల కుమారుడు చిన్న వెంకటేశ్వర్లు. నాలుగేళ్ల వయసులో పోలియో రావడంతో నడవలేని దుస్థితి. ఇతరుల సాయం లేనిదే అడుగు ముందుకేయలేడు. పట్టుదలతో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ ఇన్‌ఫర్మేషన్ సైన్స్ కోర్సు పూర్తి చేశాడు. క్రీడలపై ఆసక్తితో 2019 నుంచి పారా ఫెన్సింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. ఇటీవల షటిల్ బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుని తొలి ప్రయత్నంలోనే రాష్ట్రస్థాయి పోటీల్లో వెండి పతకాలు సాధించాడు. ప్రస్తుతం గ్రూప్స్‌నకు సిద్ధమవుతున్నాడు. ఫెన్సింగ్‌లో జాతీయస్థాయిలో రాణించి అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపాడు.

వెంకటేశ్వర్లు

సాధించిన విజయాలు..

● 2019లో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్‌లో ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం. ● 2020లో హరియాణలో జరిగిన పారా ఫెన్సింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2022లో భువనేశ్వర్‌లో జరిగిన జాతీయస్థాయి పారా ఫెన్సింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2024లో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం. ● 2025లో భువనేశ్వర్ జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2025లో చెన్నైలో జరిగిన పారా ఫెన్సింగ్ పోటీల్లో సాబ్రె విభాగంలో బంగారు, ఫాయిల్ విభాగంలో వెండి, ఈపీ విభాగంలో కాంస్య పతకాలు. ● ఈనెల 1, 2వ తేదీల్లో గుంటూరులో జరిగిన పారా షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని డబుల్స్‌లో వెండి పతకం, సింగిల్స్ విభాగంలో వెండి పతకాలు.

ఆదోని జిల్లా సాధనే లక్ష్యం

▸ 31వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

జిల్లా మ్యాప్ కరపత్రాలు విడుదల చేస్తున్న ఐకాస నాయకులు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనే లక్ష్యంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, ప్రకాశ్ జైన్, దేవిశెట్టిప్రకాశ్, అశోకానందరెడ్డి, లలితమ్మ, కుంకునూరు వీరేశ్, కోదండ, దస్తగిరినాయుడు, టి.వీరేశ్ అన్నారు. జిల్లా సాధన కోసం పట్టణంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 31వ రోజుకు చేరుకున్నాయి. వారు మాట్లాడుతూ.. ఆదోని ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే జిల్లాగా ఏర్పడాలన్నారు. ఇందుకోసం ఆదోని ప్రజలతో పాటు ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల మద్దతు

రిలే నిరాహార దీక్షలకు మంగళవారం పట్టణానికి చెందిన భవన నిర్మాణ సంఘం కార్మికులు మద్దతు తెలిపారు. సంఘం నాయకులు రఘు, చంద్రశేఖర్, ఉచ్చీరప్ప, నరసింహులు, రాము, రవి, గణేశ్, రవి, నరసారెడ్డి, నాగేంద్ర, చంద్రశేఖర్ తదితరులు దీక్షలో కూర్చొన్నారు. ఈ సందర్భంగా ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌జైన్ రూపొందించిన ఆదోని జిల్లా మ్యాప్ పోస్టర్లు విడుదల చేశారు. వీటిని ప్రతి వాహనం, ఇల్లు, దుకాణాలకు అంటించి జిల్లా సాధన డిమాండ్‌ను తెలియజేయాలన్నారు.

ఐకాస నాయకులతో ప్రత్యేక సమావేశం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస ఆధ్వర్యంలో గత నెల రోజులు నుంచి ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదోని మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షినాయుడు స్వగృహంలో మంగళవారం ఐకాస నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు తిక్కారెడ్డి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, కురవ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పాల్గొన్నారు. ఆదోని జిల్లా, మండలాల ఏర్పాటు అంశాలపై రెండు గంటల పాటు ఐకాస నాయకులతో చర్చించారు. ఈ విషయాన్ని తిక్కారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆదోని జిల్లా, మండలాల ఏర్పాటు అంశాలపై ఐకాస నాయకులతో చర్చించామన్నారు. త్వరలో ఐకాస నాయకులతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి సమస్యను విన్నవిస్తామన్నారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, అశోకానందరెడ్డి, టి.వీరేశ్, కుంకునూరు వీరేశ్, దస్తగిరినాయుడు, కోదండ, లలితమ్మ పాల్గొన్నారు.

ఐకాస నాయకులతో చర్చిస్తున్న తిక్కారెడ్డి, పార్థసారథి, మీనాక్షినాయుడు

నందికొట్కూరులో నిషేధిత డ్రగ్ పౌడర్ స్వాధీనం

● ఎన్‌సీబీ అదుపులో నిందితులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో నిషేధిత డ్రగ్ పౌడరు తయారీ కలకలం సృష్టించింది. ఆల్ప్రాజోలం అనే నిషేధిత మందును తయారు చేస్తున్నట్లు తెలుసుకున్న ఎన్‌సీబీ (నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో) మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు దుకాణ సముదాయంపై ఉన్న భవంతిపై దాడి చేసింది. అందులో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు కిలోల పౌడరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీటి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని సమాచారం. ఉదయం నుంచి రాత్రి వరకు విచారణ కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలలో కల్లులో ఈ మందు కలిపి అమ్ముతున్నట్లు నిర్ధారించుకున్న నార్కోటిక్స్ బృందం విచారణ చేపట్టింది. గద్వాలలో విక్రయిస్తున్న యువకుడిని పట్టుకుని విచారించగా డొంక కదిలింది. దాని ఆధారంగా అధికారులు దాడులు జరిపారు.

ఖాళీ రసాయన డబ్బాలు

సులువుగా డబ్బులు సంపాదించాలని..

విచారిస్తున్న పోలీసులు

పట్టణానికి చెందిన ఓ యువకుడు గుంటూరుకు చెందిన మరో యువకుడితో కలిసి ఆన్‌లైన్‌లో రసాయనాలను తెప్పించుకుని తెల్లటి పౌడర్‌లో దీనిని తగు మోతాదులో కలిపి గత మూడు నెలలుగా విక్రయిస్తూ ఉండేవాడు. ఉన్నత విద్యనభ్యసించిన నందికొట్కూరు యువకుడు తక్కువ కాలంలోనే డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిసింది. తయారు చేసిన పౌడరును ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తూ ఉండేవాడు. మూడు నెలల్లో సుమారు 10 వేల కిలోలు విక్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీటితో చాక్లెట్లు సైతం తయారు చేసి పరిచయమైన వారికి అమ్ముతున్నట్లు తెలిసింది. కొందరు విద్యార్థులకు సైతం అలవాటు చేసి ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. ఈ కోణంలోనూ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

ఓర్వకల్లు న్యూస్‌టుడే: రహదారి ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశించారు. ఓర్వకల్లు పోలీసుస్టేషన్‌ను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు దస్త్రాలు పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. డ్రంకన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. సైబర్ నేరాలు, మహిళల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, కర్నూలు గ్రామీణ సీఐ చంద్రబాబునాయుడు, డీసీఆర్బీ సీఐ గుణశేఖర్‌బాబు, ఎస్సై సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు పోలీసుస్టేషన్‌లో దస్త్రాలు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్

పత్తి కొనుగోలు కేంద్రంలో తనిఖీలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రమైన బత్తిని అభిరామ్ పత్తి పరిశ్రమను మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు తీరును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. జనవరి 9వ తేదీ వరకు మాత్రమే అంతర్జాలంలో సీసీఐ పత్తి అమ్మకాలకు స్లాట్ నమోదు కనిపిస్తోందని, ఆ తర్వాత కొనుగోళ్ల తేదీలపై స్పష్టత లేదని రైతులు జేడీ ముందు అనుమానం వ్యక్తం చేశారు. కొనుగోళ్లను ఆపే ప్రసక్తే లేదని, తేదీలు సైతం అందుబాటులో ఉంటాయని, దీనిపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి గోవిందు, సహాయ కార్యదర్శి శాంతకుమార్, సూపర్‌వైజర్లు మోహన్‌రెడ్డి, సాబిర్, ఆనంద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు

ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యల కేసులో 11 మంది అరెస్టు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని కడప ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిని కడప డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మీడియా ఎదుట హాజరు పరిచారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేపై సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టి.. ఇతరులకు ఫార్వార్డ్ చేసి ఎమ్మెల్యే పరువు ప్రతిష్ఠకు భంగం కలిగినట్లు పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశామన్నారు. ఈ మేరకు 11 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిలో శ్రీనివాసరెడ్డి(కర్నూలు), షేక్ నూర్‌బాషా (ప్రొద్దుటూరు) పాలెం ప్రతాప్‌రెడ్డి (గాలివీడు) షేక్ నిజాముద్దీన్ (కడప) లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి(పెద్దముడియం), షేక్ మహమ్మద్ రియాజ్ (కడప) సయ్యద్ ఇమ్రాన్‌బాషా (రాయచోటి) టి.పొట్టి వెంకటరమణ (రామాపురం), సయ్యద్ ఇస్మాయిల్ బాషా(కడప), షేక్ జబీవుల్లా (కడప), షేక్ ముదస్సర్‌లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. సీఐలు చిన్నపెద్దయ్య, ఓబులేసు, ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై జయశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దేవదాసు (41) గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వైద్యంతోపాటు పొలం సాగు కోసం అప్పులు చేశారు. ఇవి ఎక్కువవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకుని సామగ్రితోపాటు దుస్తులకు నిప్పంటించుకున్నారు. స్థానికులు గమనించి తలుపులు తెరిచేసరికే మంటల్లో కాలిపోయారు. అతని అన్న పుల్లయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

దేవదాసు (పాత చిత్రం)

బస్సు ఢీకొని యువకుడి దుర్మరణం

మదన్‌కుమార్ (పాతచిత్రం)

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని బుధవారపేటలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యపోగు మదన్‌కుమార్ అలియాస్ చిన్నా (35) మృతి చెందారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కలెక్టరేట్ సమీపంలోని సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన మాదన్న దంపతులకు ముగ్గురు సంతానం. ఆఖరి సంతానమైన మదన్‌కుమార్ బీ.టెక్ పూర్తి చేశారు. గతంలో ఎల్ఐసీ ఏజెంటుగా పనిచేశారు. ఇతనికి భార్య ఝాన్సీ, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి. మంగళవారం సాయంత్రం సర్వీసింగ్ సెంటర్‌లో ఇచ్చిన తన ద్విచక్ర వాహనాన్ని తీసుకుని మదన్‌కుమార్ రాజ్‌విహార్ మీదుగా కలెక్టరేట్ వైపు వెళ్తున్నారు. బుధవారపేట లక్ష్మీనివాస్ లాడ్జి వద్ద వెనుకవైపు నుంచి ఓర్వకల్లు జయరాజ్ స్టీల్ పరిశ్రమకు చెందిన బస్సు ఇతన్ని ఢీకొట్టింది. కిందపడిన మదన్‌కుమార్ తలపై చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. బస్సు డ్రైవర్ వాహనం వదిలి పరారయ్యాడు. ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బస్సు డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. మృతుడి భార్య ఝాన్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

గాయపడిన మూడో వ్యక్తీ మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని సంతోష్‌నగర్ వద్ద ఈనెల 2వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నవీన్ (22) చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య మూడుకు చేరింది. 44వ జాతీయ రహదారిపై ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో గూడూరుకు చెందిన కమతల చంద్రమోహన్ (28), స్థానిక ఇందిరాగాంధీనగర్‌కు చెందిన సుమన్ (30) అక్కడికక్కడే మృతి చెందగా. . ఎమ్మిగనూరుకు చెందిన నవీన్ తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఆరోజు నుంచి కర్నూలు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నవీన్ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈమేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని నుంచి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు మాధవరం వద్ద పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. సీఐ రామానుజులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోనికి చెందిన సతీష్ కుమార్, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన శివసాహూ లారీలో దాదాపు 700 బస్తాల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. ఆదోని నుంచి మాధవరం చెక్‌పోస్టు మీదుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తరలిస్తుండగా మాధవరం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్నారు. చెక్‌పోస్టులో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ లారీని తనిఖీ చేయగా రేషన్ బియ్యం బయటపడింది. సీఐ రామానుజులు, మాధవరం ఇన్‌ఛార్జీ ఎస్సై శివాంజల్ తమ సిబ్బందితో చెక్‌పోస్టు చేరుకుని లారీని తనిఖీ చేశారు. లారీని, డ్రైవర్ షెకులాల్ కులదీప్, క్లీనర్ రీతిక్ సాహూలను స్టేషన్‌కు తరలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ రావు సమక్షంలో పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న లారీ

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 73821 14647.

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

క్విజ్ పోటీలతో మెదడుకు పదును

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్విజ్ పోటీల్లో పాల్గొనడం వల్ల మెదడు పదునెక్కుతుందని పాఠశాల కరస్పాండెంట్ జ్యోతి అన్నారు. ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా ఆదోనిలోని వింధ్యశ్రీ ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు చురుగ్గా పాల్గొని ప్రతిభ చాటారు. ప్రథమ స్థానంలో ఎస్.షాహీన్, ద్వితీయ స్థానంలో సి.హర్షిత, తృతీయ స్థానంలో కె.సాగర్ నిలిచారు. విజేతలకు పాఠశాల నిర్వాహకులు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, సురేశ్, నాగరాజు, అభిరాం తదితరులు పాల్గొన్నారు.


వింధ్యశ్రీ ఉన్నత పాఠశాలలో క్విజ్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న పాఠశాల నిర్వాహకులు

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం పలికిన వివిధ పంట దిగుబడుల ధరలు.. పత్తి క్వింటాలు కనిష్ఠం రూ.4019, గరిష్ఠం రూ.7548, మధ్య ధర రూ.7269. వేరుసెనగ రూ.4611-6976-6654, ఆముదాలు రూ.5794-6130-6121గా పలికాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరిలోని తిమ్మప్ప దేవాలయం వెనుక భాగంలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మురుగు కాల్వలను బహిర్భూమిగా మార్చారు. **- మల్లికార్జున, చిప్పగిరి**

✔: ఆ కాలనీవాసులకు నోటీసులు ఇస్తాం. వ్యక్తిగత మురుగుదొడ్డు లేని వారిని గుర్తించి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తాం. **- దాసరి గోవిందరాజులు సర్పంచి, సురేంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి చిప్పగిరి**

మద్దికెర: ?: అగ్రహారం శివారులో ప్రధాన రహదారిపై మురుగు నిలుస్తోంది. **- ప్రసాద్, అగ్రహారం**

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- విజయ్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర.**

హొళగుంద, న్యూస్‌టుడే: ?: హెబ్బటం గ్రామం వెంకటగిరి కాలనీలో వెంకటేశ్వర ఆలయం సమీపంలో చేతి పంపు నిరుపయోగంగా ఉంది. **- తిమ్మప్ప, స్థానికుడు**

✔: చేతి పంపు బాగు చేయించి, సమస్యను పరిష్కరిస్తాం. **- చక్రవర్తి, డిప్యూటీ ఎంపీడీవో, హొళగుంద**

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణ శివారులో శిరుగుప్ప కూడలిలో విద్యుత్తు దీపాలు లేక రాత్రిళ్లు ఇబ్బందులు పడుతున్నాం. **- లక్ష్మణ, ఆదోని**

✔: త్వరలో వీధి దీపాలు అమర్చుతాం. **- కృష్ణ, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం**

ఆలూరు గ్రామీణం: ?: పట్టణంలోని కోయనగర్ కాలనీకి వెళ్లే దారిలో బాలికల వసతి గృహం వద్ద విద్యుద్దీపాలు వెలగడం లేదు. **- అఖిల్, కాలనీ వాసి**

✔: కొత్త వీధిదీపాలు ఏర్పాటు చేయిస్తాం. **- జిలానీ, పంచాయతీ కార్యదర్శి, ఆలూరు**

రహదారి పనులకు భూమి పూజ

తుగ్గలి, న్యూస్‌టుడే: గుత్తి- పత్తికొండ రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు జి.ఎర్రగుడి గ్రామంలో మంగళవారం భూమిపూజ చేశారు. ఈ మార్గంలో రూ.5 కోట్లతో తారు రహదారి పనులు చేపడతామన్నారు. చెరువుతండా నుంచి గవనికొండ వరకు ఒక లేయర్ తారు రోడ్డు వేసి వాహన చోదకుల ఇబ్బందులు తీరుస్తామన్నారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ మార్గాన్ని బాగు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జి.ఎర్రగుడి, జొన్నగిరి గ్రామాల్లో సిమెంట్ రహదారులు నిర్మిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందన్నారు. ఇదే మార్గంలో రాతన, తుగ్గలి వద్ద రహదారి మరమ్మతులకు నిధులు కోసం ప్రతిపాదనలు పంపినట్లు ఆర్‌అండ్‌బీ ఈఈ పద్మనాభరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర, తెదేపా నాయకులు మనోహర్‌చౌదరి, తిమ్మయ్య చౌదరి, వెంకటపతి, వెంకటస్వామి, బాలన్న, ఆర్‌అండ్‌బీ డీఈ శివరుద్రకుమార్, జేఈ సునీల్, గుత్తేదారుడు మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు, తెదేపా నాయకులు

నిషేధం.. కాగితాలకే పరిమితం

★ యథేచ్ఛగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ★ పైపై దాడులతో సరిపెడుతున్న అధికారులు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి అడ్డుకట్ట పడటం లేదు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2022 జులై 1వ తేదీ నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వంద మైక్రాన్ల కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగం, అమ్మకం, తయారీ, సరఫరా, దిగుమతులపై నిషేధం ఉంది. పలు నివేదికల ప్రకారం ప్రతి మనిషి సగటున ఏడాదిలో సరాసరి 5-6 కిలోల వరకు ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని అంచనా. ఇవన్నీ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కావడం, అందులోనూ రీ-సైక్లింగ్‌కు అవకాశం లేకపోవడంతో భూమిపై వ్యర్థాలుగా మిగిలిపోతున్నాయి. తద్వారా భూ, వాయు, నీటి కాలుష్యం వల్ల సమస్త ప్రాణకోటికి ముప్పుగా మారుతోంది.

అధికారులు పట్టుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు

ఏడాది కాలంగా చేపట్టిన చర్యలివీ..
దాడుల సంఖ్య: 164
పట్టుకున్న ప్లాస్టిక్: 10 వేల కిలోలు
విధించిన జరిమానా: రూ.60 వేలు

వందల కిలోల వ్యాపారం

రోజు పట్టణంలో వందల కిలోల ప్లాస్టిక్ సంచుల వ్యాపారం సాగుతోంది. సరాసరి వందకు పైగా దుకాణాల్లో వీటి అమ్మకాలు సాగుతున్నాయి. రోజు ఒక్కో దుకాణం 20-30 కిలోల దాకా అమ్మకాలు సాగిస్తోంది. ఈ లెక్కన రోజు సరాసరి 2-3 వేల కిలోల దాకా వ్యాపారం సాగుతోంది. ప్రధానంగా సట్టా బజారు, ప్రభాకర్ టాకీస్ ప్రాంతం, పండిట్ నెహ్రూ రోడ్డు, తానాజీ రహదారి, పూల బజారు, పురపాలక రహదారి తదితర ప్రాంతాల్లో వీటి అమ్మకాలు సాగుతున్నాయి. కొందరు ఇళ్ల మధ్యే సరకు నిల్వ చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. అయితే అధికారులు నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారు.

● డివిజన్ కేంద్రం కావడంతో చుట్టూ ఉన్న వివిధ మండలాలు, గ్రామాల వారు సైతం ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. కొందరు ఇతర ప్రాంతాల నుంచి గుట్టు చప్పుడు కాకుండా ప్రైవేటు వాహనాల్లో తెప్పించి అమ్మకాలు సాగిస్తుండటం గమనార్హం. ఇప్పటికైనా అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేసి, ప్రత్యామ్నాయ వినియోగంపై చైతన్యం తీసుకొస్తే, అందరికీ మేలు జరుగుతుంది.

రైతులకు సన్మానం

వెల్దుర్తి: వైద్యం గిడ్డయ్య సాహితీ పురస్కార కమిటీ, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సంయుక్తంగా మంగళవారం రైతులకు సన్మానం నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు వైద్యం రామానాయుడు, హరిసింహానాయుడు పేద మహిళలకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.

సంపద రాకుంది.. లక్ష్యం నెరవేరకుంది

గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సేంద్రియ ఎరువుల తయారీ చేసే పంచాయతీ ఆదాయం చేకూర్చాలని పంచాయతీల్లో చెత్త నుంచి సంపద కేంద్రాలు ఏర్పాటు చేశారు. అయితే మండల పరిధిలో సిద్ధాపురంలో వేదవతి నది గట్టున ఏర్పాటు చేసిన సంపద కేంద్రం పర్యవేక్షణ లేక నిరుపయోగంగా ఉంది. ఆవరణలో కంప చెట్లు పెరిగాయి. కొన్ని తొట్టెలకు పగుళ్లు ఏర్పడ్డాయి. వీటిని వినియోగంలోకి తేకుంటే పూర్తిగా దెబ్బతినే అవకాశముంది. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, హాలహర్వి

ఆదోని జిల్లా చేస్తేనే పశ్చిమప్రాంత అభివృద్ధి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా కోసం హత్తిబెళగల్ గ్రామస్థులు, విద్యార్థులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. మంగళవారం గ్రామస్థులు దీక్ష చేపట్టగా విద్యార్థులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కులశేఖరనాయుడు, రాజశేఖర్, మౌలా, తులసిమూర్తి మాట్లాడుతూ.. ఆదోని జిల్లా చేస్తేనే వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. రాజకీయ నాయకులు, విద్యార్థులు, యువకులు, మేధావులు సైతం జిల్లా సాధన కోసం నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో వికాస సభ్యులు కత్తి రామాంజనేయులు, బూషిప్, ఎల్లప్ప, చావల గోపాల్, స్వరూప్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న హత్తిబెళగల్ గ్రామస్థులు, విద్యార్థులు

విధుల్లో సమయపాలన తప్పనిసరి

లబ్ధిదారులతో మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులు సమయపాలన పాటించాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, జిల్లా హౌసింగ్ పీడీ చిరంజీవి అన్నారు. మండల కేంద్రంతో పాటు తెర్నేకల్, కొత్తపేటలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. తెర్నేకల్‌లో గృహాలను త్వరితగతిన నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కొత్తపేట పాఠశాలలో మరుగుదొడ్ల అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, హౌసింగ్ అధికారులు విజయ్, అనిరుద్ పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ వాసులకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా.పార్థసారథి తెలిపారు. రూ.1.15 కోట్ల వ్యయంతో బసాపురం నీటి కుంటలో జరుగుతున్న మట్టి కట్ట తాత్కాలిక పనులను మంగళవారం ఆయన పురపాలక అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో నాసిరకంగా పనులు చేపట్టడంతో కట్ట దెబ్బతింటోందన్నారు. వచ్చే రెండేళ్లలో కుంటను పునర్ నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ కృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నీటి ట్యాంకు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డా.పార్థసారథి, పురపాలక అధికారులు

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో రఘురామిరెడ్డి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఉప వైద్యాధికారి రఘురామిరెడ్డి, పుచ్చకాయలమడ పీహెచ్‌సీ వైద్యాధికారి రామమోహనాయుడు అన్నారు. పత్తికొండలోని ఓ కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ.. పల్స్ పోలియోపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు సుజాత, కార్తీక్, సూపర్‌వైజర్లు, సిబ్బంది సాయిబాబా, వెంకటేశ్వర్లు, రవికుమార్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీడీవో గీతావాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 6,981 మంది ఐదేళ్ల లోపు చిన్నారులు ఉన్నారని.. వారందరికి చుక్కల మందు వేయించాలన్నారు. వైద్యాధికారిణి దుర్గాబాయి, సీహెచ్‌వో నాగరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవనకొండ: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియోపై మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి నూకరాజు, డిప్యూటీ డీఎంహెచ్‌వో రఘురామిరెడ్డి ఆశా సిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. వైద్యులు విజయ్‌బాస్కర్, వెంకటేశ్వర్లు, కల్యాణ్, సీహెచ్‌వో భాగ్యలక్ష్మి, ఎంపీహెచ్‌వో రంగస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

హాలహర్వి: హాలహర్వి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం పూర్తయ్యేలా చూడాలని వైద్యాధికారులు మన్సూర్‌వలి, తిమ్మన్న కోరారు. హాలహర్వి పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశమై కార్యక్రమంపై చర్చించారు.

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి: మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రిన్సిపల్ సహకారం అందించాలని పాఠశాల కమిటీ ఛైర్మన్ సురేంద్ర అన్నారు. పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలకు సొంత భవనం నిర్మాణానికి సహకరించాలన్నారు.

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఆదోని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ఎమ్మెల్యే డా.పార్థసారథి తక్షణమే రాజీనామా చేయాలని వైకాపా పట్టణ అధ్యక్షుడు దేవ డిమాండు చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: హమాలి, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ కోరారు. స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేశారు.

అరికెర(ఆలూరు గ్రామీణం): విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని ఆలూరు ఎస్సై మన్మథ విజయ్, ప్రిన్సిపల్ మనోరాజ్ సూచించారు. ఆలూరు మండలంలోని అరికెర గురుకులంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

మద్దికెర, న్యూస్‌టుడే: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఓటర్ల జాబితా మేరకు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ చేస్తున్నామని తహసీల్దారు గుండాల నాయక్ పేర్కొన్నారు. మద్దికెరలో మంగళవారం ఆయన బీఎల్వోలు, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామంలో పర్యటించారు.

ఆస్పరి, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధమైంది. గ్రామస్థులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమివ్వడంతో వారు వచ్చి మంటలను అదుపుచేశారు. రూ.60 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ప్రభాకర్ వాపోయారు.

కంబాలపాడు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: కంబాలపాడులో నిర్మిస్తున్న ఎస్సీ వసతి గృహాన్ని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఈఈ నాగిరెడ్డి, డీఈ పూర్ణచంద్రరావుతో కలిసి ఆయన పరిశీలించారు. గుత్తేదారునికి పలు సూచనలు చేశారు.

పెద్దహరివాణం మండలంలో విలీనం చేయొద్దు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు అవుతున్న పెద్దహరివాణం మండలంలో తమ గ్రామాలను విలీనం చేయవద్దని ఆదోని మండలంలోని వివిధ గ్రామాల నాయకులు గోపాల్‌రెడ్డి, రామస్వామి, పురుషోత్తంరెడ్డి, ఢణాపురం మల్లికార్జున, బీమేష్ కోరారు. కర్నూలులో మంగళవారం డీఆర్వో నారాయణమ్మకు నాయకులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ఆదోని మండలం అందరికీ అందుబాటులో ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు పర్యటించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న వివిధ గ్రామాల నాయకులు

క్రికెట్ పోటీల విజేత ఆలూరు జట్టు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్, త్రోబాల్ పోటీలు మంగళవారం ముగిశాయి. రెండింటిలోనూ ఆలూరు పురుషులు, మహిళల జట్లు విజేతగా నిలిచాయి. విజేత జట్లకు పత్తికొండ, తుగ్గలి మండల విద్యాధికారులు రాజారామ్మోహన్, రమావెంకటేశ్వర్లు, పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అధ్యాపకుడు వీరేశప్ప చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. డివిజన్ కో ఆర్డినేటర్ చందూనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రంగా, సంజప్ప, పాండు, వేణు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందుకుంటున్న విజేత జట్టు

బాల్య వివాహాలతో అనర్థాలు

మద్దికెర, న్యూస్‌టుడే: బాల్య వివాహాల వల్ల అనర్థాలే తప్ప ఎలాంటి మేలు జరగదని, 18 ఏళ్లు దాటే వరకు వివాహం చేసుకోరాదని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు త్రివేణి సూచించారు. మద్దికెరలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఆమె అంగన్‌వాడీ ఉపాధ్యాయులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.

విద్యార్థులకు అభినందన

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో పెద్దతుంబళం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల జట్టు విజేతగా నిలిచినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి ప్రియ, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహరాజు తెలిపారు. తుది పోరులో కోసిగి మౌంట్ కార్మెల్ ఉన్నత పాఠశాల జట్టుతో తమ పాఠశాల జట్టు పోటీ పడి బంగారు పతకం, కప్పు కైవసం చేసుకుందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విజేతగా నిలిచిన జట్టుతో ఉపాధ్యాయులు

నేడు మెగా ఉద్యోగమేళా

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మెగా ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుహాసిని తెలిపారు. 14 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు 500 ఉద్యోగాలకు ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఆదోని తహసీల్దారుగా శేషఫణి బాధ్యతలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని తహసీల్దారుగా శేషఫణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బదిలీపై ఈయన ఆదోనికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను కలిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దారు రమేశ్‌ను కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేశారు.

తహసీల్దారు శేషఫణి

వైద్య ఉద్యోగికి సన్మానం

ఆదోని వైద్యం, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లా ఉప వైద్యాధికారి కార్యాలయంలో సూపర్‌వైజరుగా విధులు నిర్వహిస్తున్న ఇందిరా దోరతి పీహెచ్‌ఎన్‌గా పదోన్నతి పొందారు. హోళగుంద మండల పీహెచ్‌సీకి పదోన్నతిపై బదిలీ అయ్యారు. దీంతో స్థానిక కార్యాలయంలో మంగళవారం జిల్లా ఉప వైద్యాధికారి డా.సత్యవతితో పాటు వైద్య సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బాబురాజు, మంజునాథ్, సీతారాముడు, మేరీ అరుణ, థామస్, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా రామ్మోహన్‌రెడ్డి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా పత్తికొండకు చెందిన ఇట్రెడ్డి రామ్మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఈయన ఎన్నికపై పత్తికొండ ఎస్టీయూ నాయకులు కె.సత్యనారాయణ, వీరస్వామి, కె.నారాయణ, వి.చంద్రశేఖర్, మారుతి, వెంకటేశ్వర్లు మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రామ్మోహన్‌రెడ్డితో పాటు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల కార్యదర్శి ఆవుల నాగరాజులను తోటి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

జొన్న పంటపై పందుల దాడి

నిట్రవట్టి (హాలహర్వి), న్యూస్‌టుడే: మండలంలోని నిట్రవరిలో పంట పొలాలపై పందులు పడి నాశనం చేస్తున్నాయి. స్థానికంగా పంటలు సాగుకు భూములు లేకపోవడంతో గూళ్యం గ్రామస్థులు నిట్రవటిలో కౌలుకు తీసుకుని మరి సాగు చేశారు. అయితే చేతికొచ్చిన పంటను పందులు నాశనం చేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. గూళ్యం గ్రామానికి చెందిన సిద్ధప్ప నిట్రవట్టిలో ఎకరా రూ.15 వేలు చొప్పున ఆరు ఎకరాలను కౌలుకు తీసుకుని జొన్న సాగు చేశారు. పంట సమృద్ధిగా వచ్చింది. అయితే గ్రామంలో పందులు బెడద కారణంగా పంట నాశనమైందని బాధిత రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మూడు ఎకరాల్లో పంట దెబ్బతిని దాదాపు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లిందని వాపోయారు. దీనిపై అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

నాశనమైన జొన్న పంట

తెదేపా నాయకుడి కుటుంబానికి పరామర్శ

రాతన(తుగ్గలి): రాతన గ్రామ మాజీ ఉప సర్పంచి, తెదేపా నాయకుడు మేకల లక్ష్మన్న (51) అనారోగ్యంతో మంగవళవారం మరణించారు. ఆయన కుటుంబాన్ని తెదేపా రాష్ట్ర నాయకుడు మనోహర్‌చౌదరి పరామర్శించారు. లక్ష్మన్న కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు కృష్ణమూర్తి, వెంకటేష్, సంజీవ తదితరులు ఉన్నారు.

వృథా పోనివ్వం.. నీటి ఎద్దడి రానివ్వం

★ 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో వాక్ విత్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

దెబ్బతిన్న వాల్వును పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర మేజరు పంచాయతీ పరిధిలో పలు చోట్ల తాగునీటి పథకాలు మూలనపడ్డాయి. నిర్వహణ లేక నీరు వృథాగా పోతోంది. రానున్న వేసవి దృష్ట్యా 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వాక్ విత్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కార్యక్రమం నిర్వహించగా.. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మయాంక్, డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఇంజినీరింగ్ సహాయకురాలు మౌనిక, నీటి సరఫరా విభాగం సిబ్బందితో కలిసి వీధుల్లో పర్యటించారు. నీటి ఎద్దడి, తాగునీటి పథకాల సమస్యలతో పాటు పారిశుద్ధ్య లోపాలను పరిశీలించారు. తక్షణమే మరమ్మతులు చేయించడంతో పాటు, నీటి పథకాలను వినియోగంలోకి తెస్తామన్నారు. సర్పంచి, కార్మికులతో సమావేశం నిర్వహించి వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూస్తామని చెప్పారు.

పరిశీలించిన సమస్యలు.. హామీలు

● మద్దికెరలోని ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద ఉన్న నీటిపథకం వాల్వులు శిథిలావస్థకు చేరుకుని నీరు వృథాగా పోతోంది. ఇలాంటివి గ్రామంలో 200కి పైగా ఉన్నాయి. అధికారులు వాటిని పరిశీలించి వెంటనే బాగు చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

● రైతు సేవా కేంద్రం ముందు వాల్వు గుంత మూత లేకుండా ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు రామాంజులు, రంగనాథరెడ్డి తదితరులు నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయగా వెంటనే మూత ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

● స్థానిక పందుల కుంట వద్ద ఉన్న నీటి పథకం విద్యుత్తు మీటరుకు సంబంధించిన బోర్డు మూత ఊడిపోయి ప్రమాదకరంగా వేలాడుతోందని స్థానిక రైతులు విన్నవించారు. ఇదే ప్రాంతంలో నీటి పథకం వాల్వు నుంచి నీరు లీకవుతోందని స్థానికులు రామకృష్ణ, రంగయ్య తదితరులు అధికారులకు తెలుపగా. వెంటనే మరమ్మతులు చేయిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

● గ్రామంలోని ప్రధాన మురుగు కాల్వ పూర్తిగా వ్యర్థాలతో పూడుకుపోయిందని స్థానికులు రవి, లక్ష్మీదేవి తదితరులు అధికారుల దృష్టికి తీసుకు రాగా, వెంటనే శుభ్రం చేయిస్తామన్నారు.

● ప్రధాన కూడలిలో పలు చోట్ల ఉన్న వాల్వులు లీకవుతున్నాయని స్థానికులు రోగెన్న, బీసన్న, వెంకటేశ్వర్లు, రాముడు తదితరులు విన్నవించగా బాగు చేయిస్తామని అధికారులు తెలిపారు.

● సాయినగర్ కాలనీ, బీరప్పస్వామి గుడి వీధి, నేసే వీధుల్లో తాగునీటి సమస్య గురించి స్థానికులు వివరించగా. నీటి సరఫరాకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

● ప్రధాన కూడలిలో అడ్డుగా ఉన్న వాల్వు గుంతలపై మూతలు ఏర్పాటు చేయిస్తామని అధికారులు తెలిపారు.

భావితరాలకు భరోసానిద్దాం

మద్దికెర, న్యూస్‌టుడే: ఇంధనాన్ని పొదుపు చేసి భావి తరాలకు అందిద్దామని తహసీల్దారు గుండాల నాయక్, ఏఈ రఫీక్‌అహ్మద్, తదితరులు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మద్దికెర తహసీల్దారు కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు.

విద్యార్థులతో విద్యుత్తు శాఖ అధికారులు

దేవనకొండ: విద్యుత్తు ఆదా చేస్తే ఆదాయంతో పాటు భావితరాలకు వెలుగులు అందించవచ్చని విద్యుత్తు శాఖ ఏఈఈ రవీందర్, ఎల్‌ఐలు మస్తాన్‌వలి, వెంకప్ప అన్నారు. ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యుత్తు వినియోగంపై మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి చిరంజీవి, ఎంపీడీవో జ్యోతికి కరపత్రాలు పంపిణీ చేశారు.

పోలీసు స్టేషన్ తనిఖీ

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర పోలీస్ స్టేషన్‌ను పత్తికొండ డీఎస్పీ వెంకట్రామయ్య మంగళవారం తనిఖీ చేశారు. పలు దస్త్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు అవసరమైన ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించాలి

స్టాళ్లను పరిశీలిస్తున్న డాక్టర్ రాఘవేంద్రచౌదరి, ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంటల్లో శాస్త్రీయ సాగు పద్ధతులు పాటించడం వల్ల మంచి దిగుబడులు పొందవచ్చునని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి అన్నారు. మంగళవారం రాళ్లదొడ్డిలో జేసీ దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ క్షేత్ర శిక్షణ కార్యక్రమం, రైతు సదస్సు నిర్వహించారు. సమగ్ర పంట నిర్వహణ పద్ధతులు పాటిస్తే దిగుబడులు పెరిగి ఆదాయం వస్తుందన్నారు. నేల నిస్సారమైతే తెగుళ్లు, పురుగు బెడద పెరుగుతుందని ఏడీఏ ఎస్.మహమ్మద్‌ఖాద్రీ అన్నారు. ఏవో శివశంకర్, ఏఈవో నరసింహులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూడలిలో నిర్మిస్తున్న పనులు వేగవంతం చేయాలని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి ఆదేశించారు. మంగళవారం కర్నూలు రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు వెడల్పు, ఇతర పనులు జనవరి నాటికి పూర్తి పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యత చేపట్టే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాజునాయక్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

కౌతాళం, న్యూస్‌టుడే: ?: కౌతాళం మండలంలోని హాల్వి గ్రామంలో మురుగుకాల్వలు నిండి రహదారిపై పారుతున్నాయి. మురుగును తొలగించి పరిశుభ్రంగా ఉండేలా, వ్యాధులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలి. -రాము, హాల్వి గ్రామస్థుడు

✔: గ్రామంలో మురుగు కాల్వలను త్వరలోనే శుభ్రం చేయిస్తాం. -అబ్దుల్ కరీం, గ్రామ పంచాయతీ కార్యదర్శి, హాల్వి.

గూడూరు గ్రామీణం,న్యూస్‌టుడే: ?: పట్టణంలోని కర్నూలు రహదారి వైపు గల ఎస్సీ కాలనీలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. -ఆదాము, స్థానికుడు

✔:: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి కాలువలు శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటాం. -రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

నందవరం, న్యూస్‌టుడే: ?: ముగతి గ్రామంలోని ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేక రహదారులు చీకటిగా మారాయి. కొత్తవి ఏర్పాటు చేయాలి. - సునీల్

✔: విషయం సంబంధిత అధికారులకు తెలియజేసి, రెండు రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తాం.
- రవి, పంచాయతీ కార్యదర్శి

ఆరోగ్య మెలకువలు పాటించాలి

బాలికకు రక్త పరీక్ష చేయిస్తున్న వైద్యాధికారిణి రంగరవళి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ తప్పకుండా మెలకువలు పాటించాలని మండల వైద్యాధికారిణి రంగరవళి అన్నారు. మంగళవారం గోనెగండ్లలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ విద్యావతి సహకారంతో 'ఈనాడు' ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాలికలకు డాక్టరు రంగరవళి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. చలికాలంలో వ్యాపించే వ్యాధుల నుంచి రక్షణ పొందడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది మేరీగోల్డ్, గౌసియా, ఉమా, బేబి, ఆశా కార్యకర్తలు అమీనాబీ, మైమూన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయి

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కొనసాగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సి అవసరంలేదని మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు అన్నారు. మంగళవారం మార్కెట్‌ను తనిఖీ చేసి సీసీఐ ద్వారా పత్తి కొనుగోలుపై సమీక్షించారు. జేడీ మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలకు పత్తి విక్రయించేందుకు వచ్చే జనవరి 9 వరకే గడువన్న ప్రచారం నమ్మొద్దని అన్నారు. కార్యదర్శి చంద్రమౌళి ఉన్నారు.

కొండలను కొల్లగొట్టి

■ ఆగని ఎర్రమట్టి దందా

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎర్ర మట్టి దందాలు ఆగడం లేదు. కొండలను పిండి చేసినా అధికారులు నిద్రమత్తులో స్పందించడం లేదు. ఒకనాడు పచ్చదనంతో ఉన్న కొండలు ఇప్పుడు గుంతలమయంగా మారాయి. కొండలు రూపురేఖలు మారిపోయి కనీసం పచ్చదనం కనిపించడం లేదు. వైకాపా హయాంలో అక్రమ మట్టి దందాలు జోరుగా సాగాయి. కూటమి ప్రభుత్వంలో అదే దందా కొనసాగిస్తున్నారు. పట్టపగలే రోజూ వందల ట్రాక్టర్లు, టిప్పర్లలో తరలించినా అధికారులకు కనిపించడం లేదు. కొండల రూపురేఖలు మారిపోయిన పరిస్థితి, వీటి ద్వారా దందాలు సాగిస్తున్న తీరుపై 'న్యూస్‌టుడే' పరిశోధన కథనం.

మాస్‌మానుదొడ్డిలో యంత్రాలతో తవ్వకాలు

జోరుగా తవ్వకాలు

ఎమ్మిగనూరు పట్టణంలో గృహ నిర్మాణాలు, ఇంటి ముందు రోడ్లు, అక్రమ లేఅవుట్లు, ఆదోనిలోని కొన్ని ప్రాంతాలకు అక్రమ మట్టి దందాలు యథావిధిగా సాగుతున్నాయి. ఎమ్మిగనూరు పరిధిలోని ఉన్న కొండల నుంచి ఒక ట్రాక్టర్ మట్టిని రూ.800, ఒక టిప్పరు రూ.5500 చొప్పున అమ్మకాలు చేపట్టారు. రోజూ దాదాపు 80 ట్రాక్టర్లు, 30 టిప్పర్ల మట్టి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. కొండలు కాస్తా ఇప్పుడు గుంతలుగా మారి గుండ్లు గీశారు. రూ.లక్షలు దండుకొని పబ్బం గడుపుతున్నారు. అధికార పార్టీ నేతలు దందాలు ఐదేళ్లుగా సాగుతున్నా పట్టించుకునే నాథులే లేరు. కొండలను మట్టి తరలించడంతో ప్రకృతి సంపదను అంతా దండుకున్నారు.

★ ఎమ్మిగనూరు మండలం గుడేకల్లు, మాస్‌మాన్‌దొడ్డి కొండలు దాదాపు 500 ఎకరాలు పైగానే విస్తీర్ణంలో ఉంది. కొండ పక్కన 2019లో దాదాపు రూ.15లక్షలకు పైగానే ఖర్చు చేసి మొక్కలు పెంచారు. అప్పట్లో సగం కొండను తొడిమేశారు. వీటితో మొక్కలన్నీ మాయమై ఇప్పుడు కొండల్లో రాళ్లు కనిపిస్తున్నారు. దాదాపు కొండ పొడవునా దాదాపు 200 ఎకరాల్లో పైగానే అక్రమ తవ్వకాలు జరిపి ఎర్రమట్టి తరలించి రూ.కోట్లు దండుకున్నారు. వీటిని నివారించాల్సిన అధికారులు కళ్లు మూసుకున్నారు.

★ పరమాన్‌దొడ్డి, రాగిమాన్ దొడ్డి కొండ దాదాపు 150కి పైగా ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ కొండకు ఆనుకొని ఎర్రమట్టి విలువైనది. వైకాపా హయాంలో రాగిమాన్‌దొడ్డి వైపు దాదాపు 30 ఎకరాల్లో కొండను కరిగించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పరమాన్‌దొడ్డి వైపు కొండకు ఉన్న దాదాపు 30 ఎకరాల్లో మట్టిని ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాలకు తరలిస్తున్నారు.

★ హనుమాపురం వద్ద 56 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కొండను దాదాపు 24 ఎకరాల విస్తీర్ణంలో తవ్వి మట్టి దందా చేశారు. రహదారి వైపు ఉన్న కొండ భాగంలో మట్టిని తరలించడంతో ఇప్పుడు జాతీయ రహదారి పక్కనే గుంతలుగా మారాయి.

★ మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో అధికంగా దందాలు సాగుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రకృతి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దాం

మాట్లాడుతున్న జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ఐదేళ్లలోపు పిల్లలకు సరైన సమయానికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశాన్ని నిర్మిద్దామని జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు పేర్కొన్నారు. కోడుమూరు పట్టణంలోని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మదన్ శేఖర్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా సంచార చికిత్స నోడల్ అధికారి డాక్టర్ రఘు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 21వ తేదీన నిర్వహించే పోలియో చుక్కల మందు కార్యక్రమంలో తల్లిదండ్రులు తమ బిడ్డలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి కృష్ణ మోహన్, ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు కమల్ సాహెబ్, ఖలీల్, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారిణి రంగరవళి అన్నారు. గోనెగండ్ల వైద్యశాలలోని సమావేశ భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సిబ్బందికి పోలియో మందులపై అవగాహన కల్పించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం, న్యూస్‌టుడే: సీఎం సహాయ నిధి పేదలకు వరమని నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏడు సార్లు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం మాధవరంలోని తెదేపా కార్యాలయంలో కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.8,36,310ల విలువైన చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు గోపాల్ రెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, ముత్తురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, భాస్కర్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

ఆదోని జిల్లా సాధనకు ఉద్యమించాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వెనుకబడి పశ్చిమ ప్రాంతాల అభివృద్ధి చేసేందుకు ఆదోనిని జిల్లా చేసేంత వరకు ఉద్యమాలు ఆపేది లేదని జేఏసీ నాయకులు గణేష్ పిలుపునిచ్చారు. వైఎస్సార్ సర్కిల్ మంగళవారం నిరాహార దీక్ష నిర్వహించారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా చేయాలని పరమాన్‌దొడ్డి తండాలో సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండులో ధర్నా నిర్వహించారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: పాలకులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదోని జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదేష్ అన్నారు. మంత్రాలయంలో బహుజన సమైక్య నాయకులు ధర్నాలో కూర్చున్నారు. పలువురు మద్దతు తెలిపారు.

దీక్షలో కూర్చున్న నాయకులు

ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంత అభివృద్ధి సాధించాలంటే ఎమ్మిగనూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని టీఎన్ఎస్ఎఫ్ తాలూకా నాయకులు నాగరాజు, బొగ్గు రమేష్ డిమాండు చేశారు. జిల్లా కేంద్రం ఏర్పాటుకు ఎమ్మిగనూరు పరిసర ప్రాంతాల్లో మంచి వనరులు ఉన్నాయని అన్నారు. నీటి సౌకర్యానికి గాజులదిన్నె జలాశయం అందుబాటులో ఉందన్నారు. జిల్లాలోని నియోజకవర్గానికి కేంద్రంగా ఎమ్మిగనూరు పట్టణం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాము, గోపాల్, బేతాలమాబాషా, తదితరులు పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించండి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్త డాక్టర్ సుజాత సూచించారు. సుస్థిరమైన వ్యవసాయంతో మెరుగైన పంట దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్యాలకుర్తిలో మంగళవారం రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పంటల సాగులో ప్రకృతి వ్యవసాయం, భారతీయ సంప్రదాయ పద్ధతులను పాటించాలన్నారు. అనంతరం వివిధ రకాల పంటల సాగుపై డా.ఎన్జీరంగా విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రదర్శించిన స్టాళ్లు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఏడీఏలు సాలురెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంఏవో రవిప్రకాశ్‌లు పాల్గొన్నారు.

6 తులాల బంగారం చోరీ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ముడుమలగుర్తిలో మల్లికార్జునరెడ్డి ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు.. మంగళవారం మల్లికార్జునరెడ్డి ఇంటి నుంచి గ్యాస్ వాసన వస్తుండటం, తలుపులు తెరచి ఉండటంతో అనుమానం వచ్చి స్థానికులు బాధితులకు సమాచారం ఇచ్చారు. ఆసుపత్రికి వెళ్లిన బాధితులు వెంటనే ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు, బీరువా పగలగొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 6 తులాల బంగారం, రూ.లక్ష నగదు దొంగిలించినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దాడి చేసిన నిందితుడిపై కేసు నమోదు

చిన్నతుంబళం(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన ఓ నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన లక్ష్మి ఇంట్లోకి అదే గ్రామానికి చెందిన రాజు అక్రమంగా ప్రవేశించి పాత కక్షలతో ఆమెపై దాడి చేసినట్లు లక్ష్మి ఫిర్యాదు చేసిందని ఎస్ఐ తెలిపారు

తాగునీటికి తప్పని తిప్పలు

గుడేకల్లు గ్రామంలో బోరు మోటరు కాలిపోవడంతో గ్రామస్థులు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని కొండ పక్కన బీసీ కాలనీలో దాదాపు 150 ఇళ్లకు గుక్కెడు నీటి సరఫరా కావడం లేదని గ్రామస్థులు వాపోయారు. దీంతో తాగునీటికి పత్తికొండ రహదారిలో అర కిలోమీటరు దూరంలో ఉన్న బోరు నీటిని ద్విచక్ర వాహనాల్లో తరలిస్తున్నట్లు వాపోయారు. నీటి కోసం అవస్థలు పడుతున్నా అధికారులు కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నిర్మించారు.. వదిలేశారు

కోడుమూరు పట్టణంలోని ద్వారకా నగర్ కాలనీలో నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా మారింది. వైకాపా హయాంలో ఏర్పాటు చేసి కేవలం అలంకారప్రాయంగా వదిలేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత వరకు ఒక్కసారి కూడా తాగునీరు అందించ లేదని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ కాలనీలో వందల సంఖ్యలో కుటుంబాలు నివసిస్తున్నాయి. అధికారులు స్పందించి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోడుమూరు పట్టణం

మురుగు తీసేవారే లేక..

మండలంలోని కంబళదిన్నె దళితవాడలో కాలనీవాసులే మురుగు కాల్వలు పూడిక తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ సమస్యను గ్రామ కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కాలనీలో సుమారు ఆరు నెలలైనా పూడిక తీయలేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో రాత్రిపూట దోమలు స్వైరవిహారం చేయడంతో రోగాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి అపరిశుభ్రతను తొలగించాలని మహిళలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పెద్దకడబూరు

నిరీక్షించి.. నీరసించి

సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయించేందుకు మంగళవారం రైతులు పెద్ద మొత్తంలో దిగుబడులు తెచ్చారు. జిన్నింగ్ మిల్లుల వద్ద దాదాపు అర కిలోమీటరు వరకు వందలాది వాహనాలు బారులు తీరారు. సీసీఐ కేంద్రంలో మద్దతు ధరకు పత్తి విక్రయించేందుకు రైతులు స్లాట్ బుక్ చేసుకున్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ఆయా గ్రామాల నుంచి రైతులు పత్తి దిగుబడులు సీసీఐ కేంద్రానికి తెచ్చారు. పెద్ద ఎత్తున పత్తి వాహనాలు రావడంతో కొందరు రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుసలో నిలిపి నిరీక్షించారు.
–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 5 ఏళ్లలోపు వయస్సు ఉన్న ప్రతి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు. పల్స్ పోలియోపై మంగళవారం వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు.

కోసిగి, న్యూస్‌టుడే: ఐదేళ్లలోపు పిల్లలకు ఈనెల 21వ తేదీన పోలియో చుక్కలు వేయించాలని మండల వైద్యాధికారి రాజకిరిటీ అన్నారు. కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కల్పించారు.

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో మంగళవారం వేలం పాట నిర్వహించారు. ఆలయంలో వివిధ సరకుల సేకరణకు టెండర్లు దక్కించుకున్నారు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: శ్రీమఠం అన్నదానానికి నాగపూర్‌కు చెందిన సందేశ్ గ్రూప్ అధికారులు రూ.1.50 లక్షలు, కుందాపూర్‌కు చెందిన దుర్గా పరమేశ్వర ట్రేడర్స్ అధికారులు రూ.లక్ష విరాళంగా అందజేసినట్లు మేనేజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి తెలిపారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఉపాధి కూలీలు కొలతలు మేరకు పనులు చేస్తే రోజువారి కూలీ పొందవచ్చని ఏపీవో రామన్న సూచించారు.

గూడూరు గ్రామీణం: పంట వ్యర్థాలను దహనం చేయకుండా భూమిలో కలియ దున్నాలని ఏవో దస్తగిరిరెడ్డి సూచించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మహాలక్ష్మి ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయాధికారి శివశంకర్ తనిఖీ చేశారు. సరైన దస్త్రాలు నిర్వహించకుండా వ్యాపారం చేస్తుండటంతో రూ.1.26లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు.

ధర్మపురం(నందవరం), న్యూస్‌టుడే: పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మినీ గోకులం షెడ్లు మంజూరు చేసిందని సహకార సంఘం ఛైర్మన్ ధర్మపురం గాజుల గోపాల్ అన్నారు. మంగళవారం ధర్మపురం గ్రామంలో రైతు మేకల రంగన్నకు చెందిన మినీ గోకులం షెడ్డుకు భూమిపూజ చేశారు.

కోసిగి, న్యూస్‌టుడే: పశువుల కోసం ఏర్పాటు చేసిన రూ.లక్షల విలువ చేసే వరి గడ్డి కుప్పలను గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించి దగ్ధం చేశారని రైతు చంద్రశేఖరయ్య స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు కోరారు.

శుద్ధజలంతో ఆరోగ్యం పదిలం

నీటిశుద్ధి ప్లాంటును ప్రారంభిస్తున్న ముగతి ఈరన్నగౌడ్

ముగతి(నందవరం), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం గ్రామీణ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడుతుందని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్నగౌడ్ తెలిపారు. మంగళవారం ముగతి గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంటును ప్రారంభించారు. ఎంపీడీవో పుల్లయ్య, ఏఈ బాలకృష్ణ, కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శి రవి, తెదేపా నాయకులు భార్గవ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జీవీఆర్ విద్యార్థి ఎంపిక

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరు పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి విక్రమ్ కృష్ణ విజ్ఞాన్ భారత్‌లో భాగంగా రాష్ట్ర స్థాయి కౌశల్ పోస్టర్ విభాగానికి ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు జే.రామచంద్రుడు తెలిపారు. విక్రమ్ కృష్ణను ఉపాధ్యాయులు అభినందించారు. తిరుమల రెడ్డి, ఉస్మాన్ సాహెబ్, షఫీ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు చూపాలని నిరసన

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో సర్వే నంబరు 19ఏ, 20లో పేదలకు గత ప్రభుత్వం ఇంటి పట్టాలు పంపిణీ చేసి స్థలాలు ఇవ్వడం మరిచిందని బాధితులు వాపోయారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిరసన చేపట్టారు. సీఐటీయూ రాముడు మాట్లాడుతూ పేరుకే ఇంటి పత్రం తప్ప బాధితులకు స్థలాలు కేటాయించలేదని వాపోయారు. బాధితులు సుజాత, గంగమ్మ, రామకృష్ణ, భాస్కర్‌బాబు, రామన్నపాల్గొన్నారు.

ఆధార్ శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

నందవరం, న్యూస్‌టుడే: పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ ఉన్నతీకరణ కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో పుల్లయ్య సూచించారు. నందవరం ఎంపీపీ(స్పెషల్) పాఠశాలలో ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈనెల 16 నుంచి 24వ తేదీ వరకు క్యాంపులను నిర్వహించినట్లు చెప్పారు. మండల పరిపాలన అధికారి కృష్ణమూర్తి, అబ్దుల్, శరత్ ఉన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షబీర్ బాషా డిమాండ్ చేశారు. మంగళవారం గోనెగండ్లలోని డిగ్రీ కళాశాలలో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభిషేక్, సాయి, కృష్ణ, హర్షద్,శరత్ బాబు, ఇలియాస్, మజీద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పీపీపీ విధానం రద్దు చేయాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పీపీపీ విధానాన్ని రద్దు చేసి, ప్రతి నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి డిమాండు చేశారు. విద్యార్థులు ర్యాలీ చేపట్టారు.

నిజాయతీ చాటుకున్న ఆలయ సిబ్బంది

మంత్రాలయం గ్రామీణం(కౌతాళం), న్యూస్‌టుడే: ఉరుకుంద శ్రీనరసింహ ఈరన్న స్వామి దర్శనానికి ఆదివారం కర్ణాటకలోని రాయచూరుకు చెందిన భక్తులు వచ్చారు. ఆలయ గదుల్లో బస చేసి స్వామివారిని దర్శించుకుని వెళ్లారు. మార్గమధ్యలో మెడలో దండను చూసుకోగా గొలుసు మాత్రమే ఉండి.. డాలర్ లేకపోవడంతో ఆందోళన చెందారు. వెంటనే ఆలయ డిప్యూటీ కమిషనరు వాణికి చరవాణి ద్వారా విషయాన్ని వివరించారు. ఈవో వెంటనే ఆలయ సిబ్బందిని పంపించి వారు బస చేసిన గదిలో వెతికించారు. అక్కడే చెత్తలో బంగారు డాలర్ సంతోష్‌కుమార్ అనే సిబ్బందికి దొరికింది. అతను ఆలయ ఈవోకు అందజేశారు. భక్తులకు పిలిపించి రూ.50 వేలకు పైగా విలువైన బంగారు డాలర్‌ను వారికి అందజేశారు. ఆలయ సిబ్బంది సంతోష్‌కుమార్‌ను అధికారులు అభినందించారు.

బంగారం డాలర్‌ను భక్తుడికి అందజేస్తున్న ఆలయ ఈవో, అధికారులు

ఏకీకృత కుటుంబ సర్వే విజయవంతం చేయాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని పరిపాలన అధికారి శ్రీనివాసులు సూచించారు. మండల కేంద్రమైన సి.బెళగల్‌లో మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం 16 సచివాలయాల సిబ్బందికి సర్వేపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇంటికి వెళ్లి కుటుంబ వివరాలు సేకరించి, ఎలా నమోదు చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గౌతమ్, బేగ్ పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

సి.బెళగల్ ,న్యూస్‌టుడేఃప్రతి విద్యార్థి ఇంధన పొదుపుపై అవగాహన కలిగి ఉండాలని గూడూరు విద్యుత్తు శాఖ డీఈఈ జేసన్ సూచించారు. మండల కేంద్రమైన సి.బెళగల్‌లో మంగళవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సి.బెళగల్ విద్యుత్తు ఉపకేంద్రం ఏఈ సుకుమార్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ వంశీమోహన్ తదితరులు పాల్గొన్నారు

పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: రైతులు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగానే ఎరువులు వినియోగించాలని జిల్లా వనరులు కేంద్రం ఏడీఏ అన్నపూర్ణదేవి సూచించారు. సి.బెళగల్‌లో భూసార పరీక్షల ఫలితాలపై అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందొచ్చన్నారు. రైతులు సేంద్రియ వ్యవసాయం ద్వారా నికర ఆదాయం పొందాలని ఏవో మల్లేష్‌కుమార్ అన్నారు. ఏఈవోలు, వీఏఏలు లలిత, శశికాంత్ ఆసిఫ్ ఎంపీఈవోలు పాల్గొన్నారు.

రైతులతో జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వై.అన్నపూర్ణదేవి

బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు తక్కువ వడ్డీకి రుణాలు పంపిణీ చేసి బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తామని టౌన్ బ్యాంకు అధ్యక్షుడు ఉరుకుందయ్యశెట్టి అన్నారు. అమరావతిలో జరిగిన రాష్ట్ర సహకార అర్బన్ బ్యాంకుల క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఉరుకుందయ్య మాట్లాడుతూ ఎమ్మిగనూరు బ్యాంకు అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యక్షుడు నరసప్ప పాల్గొన్నారు.

పల్లె దారులకు మహర్దశ

◆ నిధులు విడుదల చేసిన సర్కారు

తిప్పనూరు–కేబీ రోడ్డు దుస్థితి

గోనెగండ్ల, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గ్రామీణ రహదారుల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసింది. ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు నియోజకవర్గాల్లో దెబ్బతిని శిథిలావస్థలో ఉన్న మార్గాల అభివృద్ధికి నిధులు కేటాయించారు. దీంతో పల్లె రహదారులకు త్వరలో పూర్వవైభవం కలుగనుంది. పల్లెవాసులకు రహదారి కష్టాలు తీరనున్నాయి.

నిధులు మంజూరైన రహదారుల వివరాలు

మండలం	రోడ్లు	దూరం (కిమీ)	నిధులు (రూ.కోట్లు)
గోనెగండ్ల	గోనెగండ్ల- పెద్దమర్రివీడు	6.85	3.70
	గోనెగండ్ల- ఎన్నెకండ్ల (ఐరన్‌బండ)	5.32	3.02
	కేబీ రోడ్డు- తిప్పనూరు	4.83	2.85
మంత్రాలయం	కౌతాళం - బదినేహాల్	6.72	3.87
	బదినేహాల్-జి.హోసళ్లి	3.99	2.16
	కుప్పగల్ హచ్చొళ్లి రోడ్డు- ఈర్లదిన్నె	1.71	1.08
కోసిగి	వల్లూరు- కడదొడ్డి	1.19	0.66
	కందుకూరు- కడదొడ్డి	3.14	1.73
కోడుమూరు	గోరంట్ల - ముడుమలగుర్తి	4.28	2.61
	అనుగొండ- బూడిదపాడు	4.57	2.52
సి.బెళగల్	పలుకుదొడ్డి రోడ్డు-చింతమానుపల్లి	4.96	2.73

గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని సరిచేస్తూ..

గత వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేసింది. దీంతో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రహదారులు గుంతలమయంగా మారి అధ్వానంగా ఉన్నాయి. కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. ఈ నేపథ్యంలో దశల వారీగా రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకొంటామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే తొలి విడతలో ప్రధాన రహదారుల బాగుకు నిధులు విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పల్లెల్లో సీసీ రోడ్లతో పాటు మురుగు కాల్వల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమిచ్చింది. అందులో భాగంగా పల్లె పండగ కింద గత ఏడాది ఉపాధి హామీ పథకం అనుసంధాన నిధులతో నియోజకవర్గానికి రూ.2కోట్ల చొప్పున కేటాయించి పనులు చేపట్టింది. తాజాగా గ్రామీణ రహదారుల బలోపేతానికి నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నారు.

ఆదోని To చెన్నై
(వయా ఎమ్మిగనూరు, కర్నూలు, తిరుపతి)
VRCR Travels Brand New
2+1 A/c Sleeper Coach
Starting from 14/12/2025 Sunday
ఆదోని అడ్రస్:
DWARAKA TRAVELS
9666761177
VRCR Head Office
9393622234
చెన్నై అడ్రస్:
VRCR TRAVELS
Koimbeedu
9440068966, 9440368966

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షిస్తున్న జేసీ నూరుల్ ఖమర్

నిర్దేశిత గడువులోగా రీసర్వే పూర్తి చేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ నూరుల్ ఖమర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి రీసర్వే, మ్యుటేషన్లపై ఆర్డీవోలు, తహసీల్దార్లతో మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ, ఆదోని సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్, కేఆర్ఆర్‌సీ ఉప కలెక్టర్ నాగప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ : నగరంలో బుధవారం ఉదయం 7 నుంచి 12 గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా బీరోడ్ సెక్షన్ పరిధిలో ఇందిరాగాంధీనగర్, ఇల్లూరునగర్, అంజలి థియేటర్ ప్రాంతం, పాత ఈద్గా, కల్లూరు రహదారి ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : ?: టీచర్స్‌కాలనీలోని ఖాళీ స్థలాల్లో కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగాయి. – విజయభాస్కర్

?: లక్ష్మీనగర్ వీధుల్లో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. శుభ్రం చేయాలి. – స్థానికులు

✔: ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు తొలగింపజేస్తాం. మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం. – నగరపాలక అధికారులు

నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నాం

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ చెప్పారు. ప్రకాష్‌నగర్‌లోని వీసీ టవర్స్ వద్ద తెదేపా నాయకుడు దేవా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తెదేపా నాయకులు, క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కర్నూలుతో పాటు రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఏసు ప్రభువును వేడుకుంటున్నట్లు చెప్పారు. 48వ వార్డులోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో 33 వార్డులను సమానంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడకు భారీగా పరిశ్రమలు తీసుకొస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు.

తెదేపా నాయకులు, క్రైస్తవులతో కలిసి కేక్ కోస్తున్న మంత్రి టీజీ భరత్

చెత్తే సర్వం.. స్వచ్ఛ నగరమెలా సాధ్యం

☛ రహదారుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలు ☛ పారిశుద్ధ్యం లోపంతో ప్రజల అవస్థలు

సుంకేసుల రోడ్డులో పేరుకుపోయిన చెత్త

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కర్నూలు నగరాన్ని స్వచ్ఛ, హరిత నగరంగా (క్లీన్, గ్రీన్ సిటీ) తీర్చిదిద్దడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు అధికారులు ప్రకటిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనులు మాత్రం అందుకు విరుద్ధంగా సాగుతున్నాయి. నగరంలో తీవ్ర పారిశుద్ధ్య లోపం వేధిస్తోంది. చెత్త, వ్యర్థాలు రోజుల తరబడి రహదారులపైనే పేరుకుపోతున్నాయి. దుర్వాసనతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇంటింటి చెత్త సేకరణ కూడా గాడితప్పింది. పలు కాలనీల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ సమస్యలను చక్కదిద్దకుండా స్వచ్ఛ నగరం ఎలా సాధిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కొరవడిన పర్యవేక్షణ

కర్నూలు నగరంలో 52 వార్డుల పరిధిలో సుమారు 8 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నారు. నగరపాలక సంస్థలో రెగ్యులర్, పొరుగు సేవల విధానంలో సుమారు 1070 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. నగరంలో నిత్యం 225 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది.

● రోజూ నగరంలో ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను గార్గేయపురం డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. రహదారుల పక్కన పోగైన వ్యర్థాలను మాత్రం సకాలంలో తొలగించడం లేదు. అధికారులు, పారిశుద్ధ్య తనిఖీదారులు, సచివాలయ శానిటేషన్ సెక్రెటరీలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించకపోవడంతో పారిశుద్ధ్య పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. పలు కాలనీల్లో వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది.

పూలబజార్ సమీపంలో రోజుల తరబడి రహదారిపైనే నిల్వ ఉన్న వ్యర్థాలు

ఎటుచూసినా అపరిశుభ్రతే..

● బుధవారపేట మూడో పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో రహదారిపై నిత్యం వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని సకాలంలో తొలగించడం లేదు.

● జొహరాపురం నుంచి వెంకాయపల్లెకు వెళ్లే దారిలో చెత్త, వ్యర్థాలను డంప్ చేస్తున్నారు. రోజుల తరబడి తొలగించడం లేదు.

● విద్యానగర్, గాంధీనగర్, స్వామిరెడ్డినగర్ వీధుల్లో రోడ్లపైనే చెత్త పేరుకుపోయింది.

● పాతనగరంలోని మాసుంబాషా దర్గా, మండిబజారు, పూలబజారు, పెద్దమార్కెట్, పెద్ద పడఖానా, కుమ్మరివీధి తదితర కాలనీల్లో నిత్యం రహదారులు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి.

● మురుగు కాలువల నుంచి తీసిన వ్యర్థాలను రోడ్డుపై వేస్తున్నారు. సకాలంలో తొలగించడం లేదు. పశువుల సంచారంతో వ్యర్థాలు రహదారి మొత్తం విస్తరిస్తున్నాయి. దుర్వాసన, అపరిశుభ్రతతో అవస్థలు తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువల నుంచి తీసిన పూడికను ఎప్పటికప్పుడు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

విజయవాడకు వెళ్లిన కలెక్టర్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి మంగళవారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. ఈనెల 17, 18 తేదీల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న కలెక్టర్ల సమీక్ష సమావేశాల్లో ఆమె పాల్గొంటారు.

నేడు టీజీవీలో పెన్షనర్స్ డే వేడుకలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని సి.క్యాంపు టీజీవీ కళాక్షేత్రంలో బుధవారం పెన్షనర్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మురారి శంకరప్ప తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలోని ఏపీ పెన్షనర్స్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం సంఘం నాయకులు మాట్లాడారు. సైబర్ నేరాలపై అవగాహన, ఇతర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో విశ్రాంత తహసీల్దారు జయన్న, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడిగా బీసన్న

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బీసీ సెల్ అధ్యక్షుడిగా బాపనపల్లి బీసన్న పేరును మంత్రి టీజీ భరత్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా బీసన్నతో పాటు బీసీ నాయకులు మంత్రి భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా నాయకులు టీజీ శ్రీనివాసులు, రాధమ్మ, నాగరాజు పాల్గొన్నారు.

మరమ్మతులు జాప్యం.. ప్రమాదాలకు మార్గం

పెద్దపాడు మీదుగా కర్నూలుకు వెళ్లే రహదారిపై గుంత ఏర్పడింది. గుంతను పూడ్చకుండా కొన్నిరోజులుగా అలాగే వదిలేశారు. స్థానికులు కొందరు ప్రమాద సూచికగా గుంత చుట్టూ కంపచెట్లు, పిచ్చిమొక్కలు ఉంచారు. ఈ దారి మీదుగా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణం

నాణ్యత శూన్యం.. కళావిహీనం

నగర సుందరీకరణలో భాగంగా సుంకేసుల రోడ్డు నుంచి మామిదాలపాడుకు వెళ్లే రహదారిలోని విభాగినికి కొన్నేళ్ల కిందట రంగులు వేశారు. ప్రస్తుతం ఆ రంగులన్నీ తెలిపోయాయి. సిమెంటు పెచ్చులూడుతోంది. దీంతో విభాగిని కళావిహీనంగా కనిపిస్తోంది. అధికారులు విభాగినికి మరమ్మతులు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. జొహరాపురంలో మంగళవారం ఆయన పర్యటించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా తీరును పరిశీలించారు. పలు వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కనిపించడంతో ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పనితీరుపైనా అసహనం వ్యక్తం చేశారు. మరోచోట తాగునీటి పైప్‌లైన్ లీకేజీ గుర్తించిన ఆయన ట్యాప్ ఇన్‌స్పెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మునగలపాడులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద భూమిని పరిశీలించారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలోని వైష్ణవ ఆలయాల్లో మంగళవారం నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా పలు ఆలయాలను ముస్తాబు చేశారు. నగర శివారులోని గోదాగోకులం క్షేత్రం, ఇస్కాన్ ఆలయం, వెంకటరమణ కాలనీ, గణేశ్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలు, కృష్ణానగర్ శ్రీనివాస మందిరం, బి.క్యాంపు విజ్ఞాన మందిరం, సత్యనారాయణస్వామి, సూర్యనారాయణస్వామి ఆలయాల్లో తిరుప్పావై పూజలు చేశారు.

ఇస్కాన్ ఆలయంలో అలంకరణలో బలభద్ర, సుభద్ర, జగన్నాథుడు

గోదాదేవి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

తాగునీటి పరీక్షలు జాగ్రత్తగా చేయండి

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : తాగునీటి పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించి, సకాలంలో నివేదికలు ఇవ్వాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం కర్నూలు ఎస్ఈ సీహెచ్ మనోహర్ సిబ్బందిని ఆదేశించారు. నగరంలోని సర్కిల్ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పరిధిలోని ప్రయోగశాలల (ల్యాబ్స్) ఉద్యోగులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నీటి నమూనాలను సేకరించి, కచ్చితమైన నివేదికలు ఇవ్వాలన్నారు.

నిరంతర సాధనతోనే నైపుణ్యాలు సాధ్యం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఆత్మరక్షణ క్రీడల్లో నిరంతర సాధనతోనే నైపుణ్యాలు సాధించవచ్చని కోల్స్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్పీ రాజు పేర్కొన్నారు. నగరంలోని కోల్స్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్కే మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేశారు. శిక్షకుడు నబీసా మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు 2026 జనవరి 4 నుంచి 6వ తేదీ వరకు జరిగే జాతీయస్థాయి పోటీల్లో తలపడతారని తెలిపారు. కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు నిర్మల, శిక్షకులు దావూద్‌బాబా, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు అందజేసిన హెచ్‌ఎం ఆర్పీ రాజు, శిక్షకులు

క్రీడాభివృద్ధికి కృషి చేస్తాం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తామని ఏపీపీఐసీ డైరెక్టర్ జగదీష్ గుప్తా చెప్పారు. స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల మైదానంలో కర్నూలు జిల్లా నెట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్ జిల్లా నెట్‌బాల్ టోర్నమెంట్, ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లా నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నాగేశ్వరబాబు, ఉపాధ్యక్షుడు ఆనందరావు, కార్యదర్శి వంశీకృష్ణ, సీఈవో నాగరత్నమ్మతో కలిసి ఆయన పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, విజయకుమార్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీధర్, విశ్రాంత డీఎస్పీ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో అధ్యాపకులు

పోటీతత్వంతో విజయాలు సొంతం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : పోటీతత్వంతోనే విజయాలు సొంతం చేసుకోవచ్చని క్లస్టర్ వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ వెంకటబసవరావు పేర్కొన్నారు. నగరంలోని క్లస్టర్ వర్సిటీలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వ కొలువులు సులువుగా సాధించవచ్చన్నారు. అనంతపురంలో ఏపీ డాన్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీల్లో సిల్వర్ జూబ్లీ కళాశాలకు చెందిన విద్యార్థులు ధరణి, మద్రిస్వామి, సుదేష్ణ, హిమబిందు విజేతలుగా నిలిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు. విజేతలను అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని డిమాండ్

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : జీవో 36ను అమలు చేసి పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ అమలు చేయాలని సహకార ఉద్యోగుల ఐకాస నాయకులు మురళీధర్‌రెడ్డి, రాఘవేంద్ర డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు. సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సహకార ఉద్యోగుల ఐకాస ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అక్కడి నుంచి ధర్నాచౌక్‌కు చేరుకుని రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహమూర్తి, గిడ్డయ్య, రాజేష్, సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు

పదోన్నతులు కల్పించాలని వినతి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ కోరారు. ఈమేరకు ఆ సంఘం నాయకులు మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు కడప ఆర్జేడీ సురేష్‌బాబును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. టైపిస్టు, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్‌లకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్జేడీకి వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు

విద్యుత్తు పొదుపుతో భావితరాలకు వెలుగు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఇంధన పొదుపుపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని విద్యుత్తు శాఖ కర్నూలు డివిజన్ డీ1 సెక్షన్ డీఈఈ నాగప్రసాద్ సూచించారు. విద్యుత్తు పొదుపు భావితరాలకు వెలుగునిస్తుందని పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నగరంలోని రోజావీధిలో మంగళవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఇళ్లపై సౌర విద్యుత్తు ఫలకలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఈ సతీష్‌కుమార్, లైన్‌మెన్లు రామకృష్ణ, మల్లికార్జున, రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు సుమలత, క్రెమ్మ, బీసమ్మ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఈ నాగప్రసాద్

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కరస్పాండెంట్ అజ్రా జావెద్ పేర్కొన్నారు. పాతబస్తీలోని హాజిరా జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థినులకు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచి పతకాలు సాధించినట్లు చెప్పారు. రెండో ఏడాది ఎంఈసీ చదువుతున్న ఆయేషా జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో బంగారు పతకం, టాటూ మేకింగ్‌లో రజత పతకం సాధించిందన్నారు. జనవరిలో జరుగనున్న అంతర్జాతీయ పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. బైపీసీ రెండో ఏడాది చదువుతున్న బేబీ శ్రీలక్ష్మి రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీల్లో రజత పతకం సాధించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థినులను అభినందిస్తున్న అధ్యాపకులు

పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌గా ఐఏఎస్‌ను నియమించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలని ఏపీ నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లోని పశుసంవర్ధక శాఖ గోకులం సమావేశ మందిరంలో మంగళవారం ఆ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జేవీవో, వీఎల్‌వో సంఘాల్లో ఖాళీగా ఉన్న కార్యదర్శి పోస్టుకు కె.రాముడును, ఉపాధ్యక్షుడి పోస్టుకు కె.బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఈ.లక్ష్మీనారాయణ వ్యవహరించారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ సంఘం అధ్యక్షుడు సుబ్బరాయుడు, కార్యదర్శి మహేశ్వరి, వీఏ అసోసియేషన్ అధ్యక్షురాలు స్రవంతి, కోశాధికారి రామకృష్ణ, నాయకులు హనుమంతు, ఆదినారాయణమ్మ, సులోచన, తిరుపతమ్మ, మహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియ వేగవంతం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని కిడ్స్ వరల్డ్ నుంచి బుధవారపేట వంతెన వరకు చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు సంబంధించి టీడీఆర్ బాండ్ల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఉస్మానియా కళాశాల, వడ్డేగేరి ప్రాంతాలలో మంగళవారం ఆయన రహదారుల విస్తరణకు సంబంధించి కొలతలను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ.. టీడీఆర్ బాండ్ల మంజూరులో పారదర్శకత ఉండాలన్నారు. రహదారి విస్తరణతో నగరంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో నగరపాలక పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

కొలతలను పరిశీలిస్తున్న నగరపాలక కమిషనర్ విశ్వనాథ్

న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టాన్ని సవరించాలి

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టానికి సవరణలు చేయాలని కర్నూలు బార్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్‌చౌదరి అధ్యక్షతన మంగళవారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా పలువురు న్యాయవాదులు.. న్యాయవాదుల సంక్షేమ చట్టం- 2001లో లోపాలున్నాయని ప్రస్తావించారు. అందులోని 2(ఎఫ్) ప్రకారం న్యాయవాది మరణించినప్పుడు ఆయన భార్య లేదా భర్త, మైనర్ సంతానం, తల్లిదండ్రులకు మాత్రమే సంక్షేమ నిధి మొత్తం పొందేందుకు అర్హులుగా పేర్కొనడం వల్ల కుటుంబ సభ్యులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇటీవల మరణించిన ఓ న్యాయవాది కుటుంబ సభ్యులకు సంక్షేమ నిధి మొత్తాన్ని ఇచ్చేందుకు బార్ అసోసియేషన్ నిరాకరించినట్లు పేర్కొన్నారు. 2(ఎఫ్)ను తొలగించి చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు. ఆ స్థానంలో భార్య లేదా భర్త, వయసుతో సంబంధం లేకుండా సంతానం, ఇతర కుటుంబ సభ్యులు, నామినీ పదాలను చేర్చాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. చట్టంలో మార్పులు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు ఓంకార్, ప్రభాకర్‌రెడ్డి, సుబ్బయ్య, మోహన్‌బాబు, నాగశేషయ్య, గోరంట్లనాయుడు, సువర్ణారెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉషూ.. విజయాల ఉషస్సు

☛ ఆత్మరక్షణ క్రీడలో రాణిస్తున్న క్రీడాకారిణులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఆత్మరక్షణ కోసం నేర్చుకున్న క్రీడనే విజయాలకు మార్గంగా మార్చుకుని.. పతకాలు, ప్రశంసలు అందుకుంటున్నారు కర్నూలు నగరానికి చెందిన విద్యార్థినులు. కొన్నేళ్లుగా ఉషూ క్రీడలో శిక్షణ తీసుకుని సాధన చేస్తూ నైపుణ్యం సాధించారు. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొని విజయాలు సాధిస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీల్లో సత్తా చాటారు. జాతీయస్థాయి పోటీల్లో ఏపీకి పతకాలు అందించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు వీరు చెబుతున్నారు.

నసీమా.. గెలుపు ధీమా

నగరంలోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న నసీమా ఉషూ క్రీడలో రాణిస్తోంది. ● 2023 డిసెంబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి ఉషూ పోటీల్లో సీనియర్ విభాగంలో నాన్‌చాక్‌లో స్వర్ణం సాధించింది. ● 2024 ఆగస్టు చివరి వారంలో కర్నూలులో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో నాన్‌చాక్‌లో బంగారు పతకం గెలుపొందింది. ● 2024 అక్టోబరులో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ పోటీల్లో నాన్‌చాక్‌లో స్వర్ణం సాధించింది. ● 2025 ఫిబ్రవరి 22 నుంచి 24 వరకు రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో నాన్‌చాక్ విభాగంలో కాంస్యం అందుకుంది. ● 2025 ఆగస్టు 1న కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో సీనియర్ విభాగంలో నాన్‌చాక్‌లో స్వర్ణం పతకం సాధించింది.

ఎల్లేశ్వరి.. స్వర్ణాలపై గురి

ఈ.తాండ్రపాడుకు చెందిన ఎల్లేశ్వరి డిగ్రీలో బీజెడ్‌సీ పూర్తి చేశారు. క్రీడా కోటాలో ఉద్యోగ సాధనే లక్ష్యంగా ఈమె ఉషూ క్రీడ నేర్చుకుని పోటీల్లో సత్తా చాటుతున్నారు. 2017 నుంచి ఈమె ఉషూ క్రీడను సాధన చేస్తున్నారు. ● 2018 సెప్టెంబరులో కర్నూలులో జరిగిన జిల్లాస్థాయి, అక్టోబరులో రాజమహేంద్రవరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ ఉషూ పోటీల్లో చాండో (బాక్సింగ్) విభాగంలో బంగారు పతకాలు అందుకుంది. ● 2018 డిసెంబరు ఝార్ఖండ్‌లో, 2019లో మేఘాలయలో జాతీయస్థాయి సీనియర్ ఉషూ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించింది. ● 2019 నవంబరులో విజయనగరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో స్వర్ణం సాధించింది. ● 2025 డిసెంబరు 8, 9 తేదీల్లో రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీల్లో చాండో విభాగంలో స్వర్ణం గెలుపొందింది. ● 2026 ఫిబ్రవరిలో కేరళలో జరిగే ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో ఏపీకి పతకం అందించడమే తన లక్ష్యం అంటోంది ఎల్లేశ్వరి.

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వీరశేఖర్, కె.వి.నారాయణ ఆరోపించారు. ఈ పథకాన్ని కాపాడుకునేందుకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నగరంలో మంగళవారం వారు మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి పేరు మార్చడం బాధాకరమన్నారు. గతంలో కేంద్రం వాటా 90, రాష్ట్రం వాటా 10 శాతం ఉండేవన్నారు. ప్రస్తుతం కేంద్రం వాటా 60, రాష్ట్ర వాటా 40 శాతం చేస్తూ బిల్లు పెట్టడం దుర్మార్గమన్నారు. పాత పద్ధతిలోనే ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

కిరాణా దుకాణదారుడిపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగర పరిధిలోని బాలాజీనగర్‌కు చెందిన కిరాణా దుకాణదారుడు వీరారెడ్డిపై మంగళవారం దాడి జరిగింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా కొనసాగుతున్న ఆయన ఉదయం దుకాణం ముందు తన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఛార్జింగ్ పెట్టుకున్నారు. సమీప కొండారెడ్డినగర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు వచ్చి ఆయనతో గొడవ పెట్టుకొని దాడి చేశారు. ఆయన కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందారు. భాజపా, ఆర్ఎస్ఎస్ నాయకులతో కలిసి వీరారెడ్డి కర్నూలు తాలూకా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

పేదల పొట్ట కొడితే సహించేది లేదు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కొత్త చట్టం ముసుగులో కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి పేదల పొట్ట కొడితే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టానికి రూపకల్పన చేస్తున్నామని పార్లమెంటులో బిల్లు పెట్టడం దారుణమన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో పేదల ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడ్డాయని చెప్పడం దుర్మార్గమన్నారు. కేంద్ర తెస్తున్న కొత్త చట్టం కారణంగా రాష్ట్ర ప్రభుత్వాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మిక సంఘాలు, ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ కళాజ్యోతి హ్యాండిక్రాఫ్ట్ వేల్ఫేర్ సొసైటి
చేనేత మేళా
తేది: 10-12-2025 నుండి 26-12-2025 వరకు
స్థలం: B.A.S కళ్యాణ మండపము
S.V.కాంప్లెక్స్ ఎదురుగా, కర్నూలు

(c) eenadu

ఈనాడు నంద్యాల

చలించని పురపాలకులు

■ సేవకుల రక్షణ మరిచారు

■ కార్మికులకు అందని కాస్మొటిక్స్

ఆదోని, కర్నూలు, ఆళ్లగడ్డ, ఎమ్మిగనూరు, పురపాలికలు, డోన్ పట్టణం, న్యూస్‌టుడే : గడియారంలో తొమ్మిది దాటినా మంచు తెరలు పోవడం లేదు.. చలి వణుకు పుట్టిస్తోంది. జనాలంతా ఇళ్లకే పరిమితమైన వేళ పారిశుద్ధ్య కార్మికులు వీధులన్నీ శుభ్రం చేస్తున్నారు. ఇలాంటివారికి రక్షణ పరికరాలు అందడం లేదు.

అరకొరగా పంపిణీ

- నిబంధనల ప్రకారం చేతులకు తొడుగులతోపాటు బూట్లు, మాస్కులు తదితరాలు అందజేయాల్సి ఉండగా వాటిని ఇచ్చిన దాఖలాలు లేవు. కాస్మొటిక్స్ జాడ కనరావడం లేదు. కొన్ని వస్తువులు పక్కదారి పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.
- నిబంధనల ప్రకారం ఒక్కో కార్మికుడికి ప్రతి నెల ఒక సబ్బు, 300 ఎం.ఎల్. కొబ్బరి నూనె, ఏడాదికి రెండు జతల చెప్పులు, మూడు జతల దుస్తులు, తువ్వాలు ఇవ్వాలి. వర్షాకాలం ప్రతి నెల వీటిని అందించాల్సి ఉంది. రెండు, మూడేళ్లకోసారి అదీ.. అరకొరగా పంపిణీ చేసి చేతులు దులిపేసుకుంటున్నారు.
- టెండరు పేరుతో గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. వారు నాసిరకం వస్తువులను అంటగడుతున్నారు. అరకొరగా అందించి దస్త్రాల్లో మాత్రం పూర్తిస్థాయిలో పంపిణీ చేసినట్లు చూపి నిధులు స్వాహా చేస్తున్నారు. వివిధ వస్తువుల కొనుగోళ్లలోనూ ఇదే విధానాన్ని అవలంబిస్తున్నారు.
- ఆళ్లగడ్డ పురపాలక సంఘం పరిధిలో 94 మంది ఉండగా.. వీరికి ఆరు నెలల కిందట సబ్బులు, కొబ్బరినూనె మాత్రమే ఇచ్చారు.
- నంద్యాలలో రెగ్యులర్ పద్ధతిలో 94, పొరుగు సేవల కింద 344 మంది విధులు నిర్వహిస్తున్నారు.
- డోన్‌లో 16 మంది శాశ్వత, 72 మంది పొరుగు సేవలు, 20 మంది కొవిడ్ సమయం నుంచి సేవలందిస్తున్నారు.
- 2024-25 ఏడాదికి సంబంధించి కార్మికులకు ఇప్పటివరకు ఒక్క వస్తువు అందితే ఒట్టు.

వ్యర్థాల కొండలు

బనగానపల్లి మండలంలో పలుకూరు గ్రామ ప్రధాన రహదారి వెంట నాపరాయి వ్యర్థాలు కొండలను తలపిస్తున్నాయి. గనుల యజమానులు ముడిసరుకు తీసుకుని వ్యర్థాలను ఇలా దారి వెంట గుట్టలుగా పోస్తున్నారు. దారికి ఇరువైపులా పేరుకుపోయాయి. రాళ్లు జారి రోడ్డుపై పడుతున్నాయి.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

రాయింబవళ్లు రవాణా

ఈనాడు, నంద్యాల, డోన్, బేతంచెర్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రాయల్టీ వసూలు బాధ్యతలను ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించడంతో వారు నిలువు దోపిడీకి పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రాయల్టీ వసూలు చేసే కాంట్రాక్టును సుధాకర ఇన్‌ఫ్రాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దక్కించుకుంది. ఇందుకు గానూ ఆ సంస్థ ఉమ్మడి జిల్లాలో వసూళ్లు చేసుకున్నందుకుగానూ ప్రభుత్వానికి ప్రతినెలా రూ.14.77కోట్లు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకుంది. వాస్తవానికి గత వైకాపా ప్రభుత్వంలో వచ్చిన ఆదాయంతో పోల్చుకుంటే భారీఎత్తున ఆదాయం లభిస్తున్నట్లే. వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలకు చెల్లించకుండా ఎవరికి వారు యథేచ్ఛగా నాపరాయిని తరలించుకుపోయారన్న ఆరోపణలున్నాయి. ప్రభుత్వ అధికారులు వసూలు చేయాల్సిన రాయల్టీ మొత్తాలను గతంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు అనధికారికంగా వసూలు చేసి అడ్డగోలుగా సంపాదించుకున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం ఓ ప్రైవేటు ఏజెన్సీకి రాయల్టీ వసూలు బాధ్యతలు అప్పగించడం... ఆ సంస్థ కూడా భారీగా ప్రభుత్వానికి చెల్లించడానికి ముందుకు రావడంతో అంతా పారదర్శకంగానే జరుగుతుందని భావిస్తున్నారు. ప్రైవేటు ఏజెన్సీకి వసూలు బాధ్యతలు అప్పగించినా అనధికార వసూళ్ల పర్వానికి అడ్డుకట్ట పడడంలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రాయల్టీ పేరుతో దోపిడీ

ఎలాంటి ఖనిజ ఉత్పత్తులు రవాణా చేసేవారైనా ముందుగా నిర్ణీత పరిమాణానికి ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించి వారిచ్చిన రసీదు దగ్గరపెట్టుకునే సరకును రవాణా చేయాలి. గనుల చెక్‌పోస్ట్ దగ్గర ఆయా రశీదులను చూపించిన తరువాతే ఆయా వాహనాలను పంపిస్తారు. లేదంటే వారి నుంచి ఫైన్ వసూలు చేస్తారు. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు సరకును రవాణా చేసుకోవడానికి వీలుగా రాయల్టీ రుసుములను చెల్లించడానికి ప్రైవేటు ఏజెన్సీవారిని సంప్రదిస్తే వారు నగదు మాత్రమే స్వీకరిస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. యూపీఐ చెల్లింపులు, ఆన్‌లైన్ చెల్లింపులను వారు అనుమతించకపోవడంతో వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలికాలంలో అత్యధికులు వారి ఫోన్ల నుంచే చెల్లింపులు చేస్తున్నారు. వాటిని అనుమతించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు.

పట్టుబడిన వాహనాలు

ఇన్‌వాయిస్‌లో ఎక్కడ

- వ్యాపారులు రాయల్టీ చెల్లిస్తే వాటి వివరాలు గనులశాఖకు చెందిన అంతర్జాల చిరునామాలో కూడా ఉంటాయి. ఇందుకు విరుద్ధంగా కొందరు రాయల్టీ చెల్లించిన అధికారిక అంతర్జాల చిరునామాలో ఉండటంలేదని ఆరోపిస్తున్నారు. ఫలితంగా భవిష్యత్తులో తమకు సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు.
- జీఎస్టీ 18 శాతం వ్యాపారుల నుంచి వసూలు చేస్తున్నారు. దానికి సంబంధించిన ఇన్‌వాయిస్‌లు ఇవ్వమంటే ఇవ్వడంలేదు. దీంతో వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిపై ఆందోళన చేయడానికి కూడా వ్యాపారులు సిద్ధమవుతున్నారు. విషయాన్ని వ్యాపారులు అధికారికంగానే ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.

పన్ను చెల్లించకుండానే పరుగులు

- రాయల్టీ చెల్లించకుండా గనుల నుంచి నాపరాళ్లు, ఇతర ఖనిజ సంపదను యథేచ్ఛగా రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రాయల్టీ చెల్లించకుండా నాపరాయి తరలిస్తున్న ఐదు లారీలను విజిలెన్స్ అధికారులు సోమవారం రాత్రి బేతంచెర్ల దగ్గర స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు పట్టుకున్నప్పుడు రాయల్టీ రశీదులను కొన్ని గంటల తరువాత తీసుకురావడం తాజాగా కలకలం రేపింది. వారు రశీదులను చూపించేలోపే విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేశారు. లారీలను బేతంచెర్ల పోలీసులకు అప్పగించారు.
- కొన్నిచోట్ల అనధికారిక వ్యక్తులు రహదారులపై నిలబడి నాపరాయి, కంకర, నాపరాయి వ్యర్థాలు రవాణా చేస్తున్న వాహనదారుల నుంచి ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించాల్సిన అవసరం లేని వ్యర్థాలను తరలిస్తున్న వారిని కూడా అనధికార వ్యక్తులు బెదిరించి వసూలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తిప్పలు తినేస్తున్నారు

■ యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : మట్టిమాఫియా అక్రమార్కులు తిప్పలపై కన్నేశారు. రెండు విధాలా ఆదాయం లభిస్తుండటంతో నిత్యం తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం పరిధి.. రుద్రవరం మండలంలోని తువ్వపల్లె తిప్ప, టి.లింగందిన్నె తిప్ప, ఆలమూరు తిప్పల్లో పెద్దఎత్తున అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఎర్రమట్టి లభిస్తుండటంతో అక్రమార్కులు ఈ తిప్పలపై కన్నేశారు. ఇక్కడి నాణ్యమైన మట్టి.. ఇటుక బట్టీలకు ఉపయోగపడుతుంది. మట్టి, రాళ్లతో కూడిన మొరం గుంతలు పూడ్చేందుకు.. లెవలింగ్‌లకు వాడుతారు. ఇలా.. రెండువిధాలా పనికొస్తుండటంతో గత కొన్నేళ్లుగా పెద్దఎత్తున తవ్వకాలు చేస్తున్నారు. అందిన కాడికి దోచుకుంటున్నారు. ఎవరు అధికారంలోకి వస్తే వారిదే తిప్ప అన్నట్లు తవ్వకాలు సాగుతున్నాయి.

పల్లెల్లో వసూళ్ల పర్వం

తిప్పల్లో మొరం ధరలు రెండు విధాలుగా ఉన్నాయి. స్వయంగా వచ్చి తవ్వుకుని మొరం తీసుకెళితే ట్రాక్టరుకు రూ.200 ఇవ్వాలి. తవ్వేందుకు వీలుకాకుంటే టిప్పరు ధర రూ.5 వేలు చెల్లిస్తే కోరిన ప్రాంతానికి తరలిస్తారు. ‘లెక్క’ వసూలు చేసేందుకు రుద్రవరం, ఆలమూరు గ్రామాలకు చెందిన కొందరు దళారుల అవతారమెత్తారు. తిప్పల మీద తవ్వకాల కోసం ప్రత్యేకంగా కొందరిని నియమించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వీరు కాపు కాస్తున్నారు. రోజుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి.. ఎంత తవ్వారు అన్న వివరాలు ‘పక్కా’గా నమోదు చేస్తున్నారు.

నిఘా కరవు

రెవెన్యూ, మైనింగ్, పర్యావరణ అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. ప్రతి రోజూ పదుల సంఖ్యలో వాహనాల్లో మొరం తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఖజానాకు పైసా కూడా జమకాకున్నా తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మరోవైపు తిప్పల మీద నుంచి కిందకు వాహనాలు వేగంగా వస్తుండడంతో రెడ్డిపల్లె, తువ్వపల్లె సమీప గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలతో పంట పొలాలపై దుమ్ము పేరుకుపోతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బెబ్బులికి ఉచ్చుపాశం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : నల్లమలలో పెద్ద పులుల సంఖ్య పెరుగుతోంది. వీటి సంతతి అభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారు. మరోవైపు వేటగాళ్లు అదేస్థాయిలో వాటికి ఉచ్చులు బిగించి వేటాడుతున్నారు. నిబంధనల ప్రకారం అనుమతి లేనిదే ఎవరూ అడవిలో సంచరించకూడదు. వేటగాళ్లు యథేచ్ఛగా తిరుగుతూ వన్యప్రాణుల ప్రాణాలు తీస్తున్నారు. ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని నాగలూటి రేంజిలో వన్యప్రాణులను వేటాడేందుకు పన్నిన ఉచ్చులు లభించడంతో ఎన్‌ఎస్‌టీఆర్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. వేటగాళ్ల ఆచూకీ కోసం నల్లమలలో జల్లెడ పట్టి గాలిస్తున్నారు. 87 బేస్ క్యాంపుల పరిధిలో 127 మంది బీట్ ఆఫీసర్లు, నలుగురు డీఎఫ్‌వోలు, రేంజర్లు కలిపి మొత్తం 250 మంది వేటగాళ్ల కోసం గాలిస్తున్నారు. ముఖ్యంగా నీటి కుంటలు, గడ్డి మైదానాలు, జంతువులు సంచరించే ప్రాంతాల్లో నిఘా పెట్టారు.



నాగలూటి రేంజిలో లభించిన ఉచ్చులు

రక్షణకు పకడ్బందీ చర్యలు : విజయ్‌కుమార్, ఎఫ్‌డీపీటీ

ఆత్మకూరు డివిజన్ పరిధిలోని నాగలూటి రేంజిలో తుప్పు పట్టిన ఉచ్చులను గుర్తించాక సిబ్బందిని అప్రమత్తం చేశాం. నలుగురు డీఎఫ్‌వోలతోపాటు సిబ్బంది బృందాలుగా విడిపోయి తనిఖీ చేస్తున్నారు. నల్లమల పరిసర గ్రామాలకు చెందిన వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పన్నుతున్నారు. ఇటీవల పట్టుబడిన ఉచ్చులను పరిశీలించగా స్థానికులు తయారుచేసినట్లు గుర్తించాం. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత.. వేటగాళ్ల సమాచారం తెలిస్తే అటవీ అధికారులకు తెలపాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

జరిగిన కొన్ని ఘటనలు

- 2022లో తెలుగుగంగ కాల్వలో రెండు పులుల కళేబరాలు కొట్టుకొచ్చాయి. అవి సహజంగా మృతి చెందాయా? లేక ఉచ్చుల్లో చిక్కి చనిపోయిన వాటిని తీసుకొచ్చి పడేస్తున్నారా? అన్నది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది.
- 2022, ఆగస్టు 8వ తేదీన నంద్యాల జిల్లా వెలుగోడు రేంజి పరిధిలోని బుడుగుల వాగులో పెద్దపులి కళేబరాన్ని గుర్తించారు. మెడకు బిగుసుకున్న ఉచ్చుతో అది కొద్ది నెలలపాటు ప్రాణాలతో పోరాడింది. చివరికి వాగులో నిర్జీవంగా కనిపించింది.
- ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని ముసలిమడుగు సెక్షన్‌లో నాలుగేళ్ల వయస్సున్న పులి చనిపోయి ఉండటాన్ని అధికారులు గుర్తించారు. ఇది 2024లో ఉచ్చు నుంచి తప్పించుకున్న పులి అయిండొచ్చని.. అనారోగ్యంతో చనిపోయి ఉండొచ్చని వారు భావిస్తున్నారు.
- అటవీ శాఖ కెమెరా ట్రాప్‌ల సహజ పరిశీలనలో భాగంగా ఈ ఏడాది జూన్ 16న ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని నాగలూటి రేంజిలో మెడకు ఉచ్చుతో తీవ్రంగా గాయపడి తిరుగుతున్న పెద్ద పులిని అధికారులు గుర్తించారు. ఇది టి-132 ఆడపులిగా గుర్తించారు. రెండు నెలలు కష్టపడి దానిని పట్టుకుని తిరుపతిలో చికిత్స చేయించినా ప్రయోజనం లేకపోయింది.

అంజన్న ఆట భళా

‘పోలియో’ బారిన పడ్డారు.. నడవలేరు.. తోటి స్నేహితుల్లా ఆడుకోవాలని.. చదువుకోవాలని పట్టుబట్టి బడికెళ్లారు.. వసతి గృహాల్లో ఉంటూనే డిగ్రీ పట్టా పొందారు.. తన కిష్టమైన బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్నారు గూడూరు మండలం మునగాలకు చెందిన బోయ రామాంజనేయులు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(శాప్) ఆధ్వర్యంలో ఈనెల 1, 2వ తేదీల్లో గుంటూరు జిల్లా బీఆర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. రామాంజనేయులు వీల్‌ఛైర్ బ్యాడ్మింటన్ డబ్ల్యూహెచ్-2 విభాగంలో సింగిల్స్‌లో స్వర్ణ పతకం, వీల్‌ఛైర్ డబ్ల్యూహెచ్-2 డబుల్స్ విభాగంలో రజత పతకం గెలుచుకున్నారు. ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 3, జాతీయ స్థాయిలో 8 పతకాలు సాధించారు. ప్రస్తుతం కర్నూలులోని వీఆర్‌ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీలో కోచ్ విజయరాజ్ వద్ద శిక్షణ పొందుతున్నారు. భారతదేశం తరపున పారా ఒలింపిక్స్‌లో పాల్గొని దేశానికి బంగారు పతకం తీసుకురావడమే తన లక్ష్యం అంటున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు

ధనుర్మాసం.. పరమ పవిత్రం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు ఆరంభమయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున గోదాదేవి అమ్మవారి సన్నిధిలో అర్చకులు ధనుర్మాస వ్రతంలో భాగంగా పూజలు చేశారు. తిరుప్పావైలోని పాశురాన్ని వేదపండితులు చదివి స్వామికి విన్నవించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ధనుర్మాస వ్రతం చేపట్టారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా రాపత్తు ఉత్సవం జరిపారు. ఆళ్వార్లను ఆలయ గర్భగుడి ఆవరణలో కొలువుంచి వేదప్రబంధ పారాయణాలు పఠించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

నృత్యాభినయం

శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం జరిగిన సంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. వికారాబాద్‌కు చెందిన నటరాజ నృత్య అకాడమీ బృందం సభ్యులు పలు ఆధ్యాత్మిక గీతాలకు సంప్రదాయ నృత్యాలు చేశారు. కళాకారులను దేవస్థానం అధికారులు సత్కరించారు.

– న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

ఓటీపీ చెబితేనే గ్యాస్ సిలిండర్

వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ పక్కాగా జరిగేలా అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఓటీపీ విధానం ప్రవేశపెట్టినా అంతంత మాత్రంగానే అమలవుతోంది. ఇక నుంచి శతశాతం అమలు చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో 12.50 లక్షలకు పైగా గ్యాస్ వినియోగదారులున్నారు. కర్నూలు జిల్లాలో నిత్యం 9,650, నంద్యాలలో 8,500 సిలిండర్ల పంపిణీ జరుగుతోంది. కొందరు ఆన్‌లైన్లో, మరికొందరు టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి బుక్ చేసుకొంటున్నారు. మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది. పంపిణీ కోసం ఇంటి వద్దకొచ్చిన డెలివరీ బాయ్‌కు ఓటీపీ నంబరు చెప్పాల్సి ఉంటుంది. స్మార్ట్ ఫోన్లతో పాటు బేసిక్ ఫోన్లు వాడే వినియోగదారులూ ఓటీపీ వస్తుంది. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

నంద్యాల		కర్నూలు
1,55,323	దీపం	2,04,629
33,732	ఉజ్వల	46,824
21,505	సీఎస్‌ఆర్	11,436
3,66,881	జనరల్	4,11,496

- ఏమైనా సమస్యలుంటే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్‌కు లేదా టోల్ ఫ్రీ నంబరు 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్‌కు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ టోల్ ఫ్రీ నంబరు 1800 2333555కు ఫిర్యాదు చేయాలని అధికారులు చెబుతున్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: స్థానిక గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్, పొలిటికల్ సైన్సు అతిథి అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.ఇంద్రావతి పేర్కొన్నారు. ప్రిన్సిపల్ మంగళవారం మాట్లాడుతూ.. పీజీలో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు ఈనెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఇంటి వద్దకే కార్గో సేవలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ప్రజల ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు అందిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారిణి రజియా సుల్తానా తెలిపారు. అతి తక్కువ డోర్ డెలివరీ ఛార్జీలతో రాష్ట్రంలో ఎక్కడి నుంచి.. ఎక్కడికైనా 24 గంటల్లో సరకు రవాణా చేస్తున్నట్లు తెలిపారు. డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలను ఈనెల 20, జనవరి 19వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వినియోగదారులు తమ ఇంటి వద్దకు సరకు రవాణా కోసం పార్సిళ్లు బుక్ చేసే సమయంలో బుకింగ్ ఛార్జీతోపాటు డోర్ డెలివరీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

అరబ్ దేశాలకు అరటి

- గ్రాండినైన్ (జి-9) రకానికి ఆదరణ
- ఏటా 10 వేల టన్నుల ఎగుమతి

పది రోజుల కిందటి వరకు పాతాళానికి పడిపోయిన అరటి.. ప్రస్తుతం అరబ్ దేశాలకు వెళ్తోంది. వ్యాపారులే నేరుగా తోటల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుండటంతో అరటి రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 20 రోజుల కిందట కిలో రూ.5 దక్కలేదు. ప్రస్తుతం మొదటి కాపు గెల ధర టన్నుకు రూ.16- రూ.17 వేలు, రెండు, మూడో కాపు గెల టన్నుకు రూ.8- రూ.11 వేల వరకు ధర పలుకుతోంది. ప్యాపిలి మండలంలో సాగైన గ్రాండినైన్ (జి-9) రకం అరటి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర దేశాలకు ఎగుమతి అవుతోంది.

– న్యూస్‌టుడే, ప్యాపిలి, చాగలమర్రి

అరటి కాయలను పెట్టెల్లో తరలిస్తున్న వ్యాపారులు

కాయలు గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

భద్రంగా చేరుస్తారు

- గెలలు కోతకు రాగానే కంపెనీ వారే కూలీలను తీసుకొచ్చి జాగ్రత్తగా గెలలు తెంపుతారు. గ్రేడింగ్ చేసి గాలి దూరని కవర్లలో భద్రపరుస్తారు. వాటిని పెట్టెల్లో పెట్టి తాడిపత్రి, అనంతపురానికి తీసుకెళ్తారు. అక్కడ 13-15 సెంటీగ్రేడ్ ఉన్న శీతల గోదాముల్లో నిల్వ చేస్తారు. కొన్నాళ్లు ఉంచి దిల్లీ, మహారాష్ట్ర, జమ్మూ కశ్మీర్, పంజాబ్, ఒడిశా, తమిళనాడు తదితర రాష్ట్రాలకు తీసుకెళ్తారు. అక్కడి నుంచి ఓడలు, విమానాల్లో అరబ్ దేశాలకు తీసుకెళ్తారు. ఏటా 10-12 వేల టన్నుల వరకు విదేశీయుల ఇళ్లకు చేరుతున్నట్లు అంచనా.

మూడు నెలల ముందే ఒప్పందం

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుగంధాలు, అమృతాలు, జీ-9 రకం, ఇతర సాధారణ రకాలు కలిపి 9,495 ఎకరాల్లో అరటి సాగవుతోంది. జి-9 అరటిని అత్యధికంగా డోన్ నియోజకవర్గంలో సాగు చేస్తున్నారు. దీనికి ఉద్యానశాఖ రాయితీలు అందిస్తోంది. మొదటి ఏడాది హెక్టారుకు రూ.30,739, రెండో ఏడాది రూ.10,240 రాయితీ ఇస్తున్నారు.
- జి-9 రకం అరటిని ఫ్రూట్ కేర్ యాక్టివిటీ పద్ధతిలో సాగు చేస్తున్నారు. గెల ప్రారంభ దశలో రైతులతో పలు కంపెనీలు ఒప్పందం చేసుకొంటాయి. మూడు నెలల పాటు కంపెనీ ప్రతినిధులే పంట పర్యవేక్షణ బాధ్యతలు చేపడతారు. అవసరమైన మందులు వారే పిచికారీ చేస్తుంటారు.

రుచి.. పోషకాలెక్కువ

- ఫ్రూట్ కేర్ యాక్టివిటీ విధానంలో గెలలకు కవర్లు ఏర్పాటు చేసి కాయలు నాణ్యతగా రావడానికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటారు. ఒక గెల 22-25, 30 కిలోల వరకు ఉంటుంది.
- మొదటి కోతలో ఎకరాకు 20-40 టన్నులు, రెండో కోతలో 10-20 టన్నులు, మూడో కోతలో 10 టన్నుల దిగుబడి వస్తుంది. సైజు 6-8 ఇంచుల మధ్య ఉంటుంది. ఒక గెలకు పది హస్తాలు ఉంటాయి. రుచితోపాటు పోషకాలు ఎక్కువ. ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది.
- ఒక రైతు ఎకరాకు రెండేళ్ల వ్యవధిలో రూ.3 లక్షల వరకు పెట్టుబడి పెడితే 30-35 టన్నుల మేర దిగుబడులొస్తున్నట్లు ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు.

కార్డుదారులకు గోధుమ పిండి

కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా చౌకధరల దుకాణాల్లో గోధుమ పిండి అందించాలని ‘కూటమి’ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే బియ్యం, పంచదార, జొన్నలు, రాగులు అందిస్తున్నారు. జనవరిలో కర్నూలు జిల్లాకు 80, నంద్యాల 50 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించినట్లు పౌరసరఫరాల అధికారులు ప్రకటించారు. కర్నూలు జిల్లా కేంద్రంలో, నంద్యాల మున్సిపాలిటీల్లో ఒక్కో కార్డుదారుడికి కిలో చొప్పున గోధుమ పిండిని అందించనున్నారు. ఆ తర్వాత జిల్లా అంతటా పంపిణీ చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో గోధుమ పిండి రూ.60-65 పలుకుతోంది. చౌకధరల దుకాణాల్లో రూ.16కే ఇవ్వనున్నారు. అదేవిధంగా కందిపప్పు ఇచ్చే ఆలోచన చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అంశం	కర్నూలు	నంద్యాల
చౌక దుకాణాలు	1,234	1,203
రేషన్ కార్డులు	6,68,944	5,32,570

తెదేపా లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు ఖరారు

తెదేపా లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ దాదాపు కొలిక్కి వచ్చింది. నంద్యాలకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి అలియాస్ ధర్మవరం సుబ్బారెడ్డి, కర్నూలుకు షేక్ వహీద్ హుస్సేన్ పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. - వివరాలు 6లో

శీతాకాలం.. బండి భద్రం

రాజేశ్ మార్కెటింగ్ మేనేజరు. ఉదయమే క్యాంప్‌నకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది. ఎప్పటిలాగే ఉదయాన్నే లేచి గబగబా తయారై తన ద్విచక్రవాహనం స్టార్ట్ చేశారు. ఒక్క కిక్‌తో స్టార్ట్ అయ్యే వాహనం, ఎన్ని సార్లు కిక్ కొట్టినా కాలేదు.

రాజేశ్ ఒక్కడి సమస్యే కాదు. శీతాకాలంలో చాలా ద్విచక్ర వాహనాల పరిస్థితి ఇంతే. చలి తీవ్రత పెరుగుతుంటే.. ఉదయాన్నే వాహనాలు స్టార్ట్ కాక ఒంట్లో వేడిని తెప్పిస్తున్నాయి. ప్రస్తుతం కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోయింది.. ఇలాంటి సమయంలో ద్విచక్రవాహనదారులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు సీనియర్ మెకానిక్‌లు.

– న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ

ద్విచక్రవాహనాలకు మరమ్మతులు చేస్తున్న మెకానిక్‌లు

- చలికాలంలో వాహనం స్టార్ట్ చేసే ముందు చౌక్ ఆన్ చేసుకుని ప్రారంభించాలి. అప్పుడే సులువుగా అవుతుంది.
- కాసేపు ఐడలింగ్‌లో పెట్టడం మంచిది. 30 సెకన్ల నుంచి నిమిషం వరకు ఉంచిన తర్వాత ముందుకు సాగాలి.
- శీతాకాలంలో స్పార్క్ ప్లగ్‌లు కొత్తవి అమర్చుకుంటే మంచిది. చలి ఎక్కువగా ఉంటే పాతవి ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది.
- కార్బ్యురేటర్ శుభ్రంగా ఉంచుకోవాలి. ట్యూనింగ్ చేసుకోవాలి.
- పెట్రోలు పోయించుకునే ముందు కల్తీ లేకుండా చూసుకోవాలి.
- సర్వీసింగ్ క్రమం తప్పకుండా చేయించాలి. వీలైనంత వరకు చలికాలంలో ఒక సర్వీసింగ్ అయినా కచ్చితంగా చేయించుకోవాలి.
- సెల్ఫ్ ఉన్న ద్విచక్ర వాహనానికైతే బ్యాటరీ పనితీరును ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి.
- ఎయిర్ ఫిల్టర్ శుభ్రంగా లేకపోతే వాహనం నడిపే సమయంలో ఇబ్బందులు తప్పవు.
- వాహనం స్టార్ట్ కాకుండా సతాయిస్తుంటే.. కొద్దిసేపు తర్వాత అవుతుందిలే అని అంతటితో ఊరుకుంటే నష్టాలు తప్పవు.
- పెట్రోలు అధికంగా ఖర్చు అవుతుంది. బండి నిర్వహణ ఖర్చు పెరుగుతుంది.
- క్లచ్‌లు ఇబ్బందికి గురవుతాయి. వీటి ప్రభావం ఇంజిన్‌పై పడి వాహనం పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉంటుందని ఆదోనికి చెందిన సీనియర్ మెకానిక్ జె.నాగరాజు పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97628
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 13479

(c) eenadu

నందవరంలో చండీయాగం ప్రారంభం

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

నందవరం (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం చండీయాగం మహోత్సవం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మూడు రోజుల యాగంలో భాగంగా బుధవారం రుద్రహోమం, శిబిరం ఏర్పాటు చేశారు. పూర్ణాహుతితో గురువారం యాగం ముగుస్తుందన్నారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

మద్దిలేటయ్యకు ప్రత్యేక పూజలు

పుష్పాలంకరణలో మద్దిలేటిస్వామి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్‌ఎస్‌ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మంగళవారం స్వాతి నక్షత్ర వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

స్వాతి ఉత్సవం.. చూసిన కనులు ధన్యం

స్వామి, అమ్మవార్లకు హారతి ఇస్తున్న ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: లక్ష్మీనృసింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం ఆలయంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి మూలవిగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. ప్రహ్లాదవరదస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ముఖద్వార మండపంలో కొలువుంచారు. స్వామి, అమ్మవార్లకు ఎదురుగా హోమ గుండం ఏర్పాటు చేసి భక్తులకు కంకణధారణ చేశారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో స్వాతి సుదర్శన హోమం జరిపారు. హోమం నుంచి వెలువడిన కాటుకను భక్తులు స్వీకరించి స్వామి ఆశీస్సులు పొందారు.

ఆలయ హుండీ ఆదాయం రూ.37.66 లక్షలు

ఆర్‌ఎస్‌ రంగాపురం(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండలంలోని మద్దిలేటి నరసింహస్వామి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు భక్తులు సమర్పించిన కానుకలు, హుండీ ద్వారా రూ.37.66 లక్షల నగదు, 1.20 గ్రాముల బంగారం, 660 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో, ఉప కమిషనర్ రామాంజనేయులు తెలిపారు. నిత్యాన్నదాన సత్రం హుండీ లెక్కింపు ద్వారా రూ.46,962 నగదు వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

నగదు లెక్కిస్తున్న సమితి సభ్యులు

నంద్యాలకు సుబ్బారెడ్డి.. కర్నూలుకు వహీద్

☛ జిల్లా నూతన అధ్యక్షులను నియమించిన తెదేపా

సుబ్బారెడ్డి

ఈనాడు, కర్నూలు : తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ మన్నె సుబ్బారెడ్డి అలియాస్ ధర్మవరం సుబ్బారెడ్డి పేరును అధిష్ఠానం దాదాపు ఖరారు చేసింది. 2017లో తెదేపాలో చేరిన ఆయన 2021 నుంచి గత ఎన్నికల ముందు వరకు డోన్ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. ఆయనకు డోన్ టికెట్ ఇస్తామని చంద్రబాబునాయుడు తొలుత ప్రకటించారు. నాటి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఓడించాలంటే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకుడు ఉండాలని భావించిన చంద్రబాబు కోట్లకు టికెట్ ఇచ్చారు. మనస్తాపానికి గురైన సుబ్బారెడ్డి పార్టీకి రాజీనామా చేయాలని భావించారు. పార్టీ పెద్దలు ఆయనకు నచ్చజెప్పి మంచి పదవి ఇస్తామని, రాజకీయ భవిష్యత్తుకు ఢోకా లేకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెదేపా విజయదుందుభి మోగించింది. డోన్ ఎమ్మెల్యేగా కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత అధిష్ఠానం నాడు ఇచ్చిన హామీ మేరకు సుబ్బారెడ్డిని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా నియమించారు. తాజాగా తెదేపా జిల్లా అధ్యక్షుడిగా మార్చాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి ఆ పదవికి పోటీపడ్డారు. ఆయన అభ్యర్థిత్వానికి నంద్యాల జిల్లాకు చెందిన మంత్రి, పలువురు ఎమ్మెల్యేలు మద్దతు పలకడం, ఎక్కువమంది పోటీలో లేకపోవడంతో ఆయన పేరే ఖరారైనట్లు తెలుస్తోంది.

● నంద్యాల జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ కుమారుడు ఫిరోజ్ పేరు దాదాపు ఖరారు చేసింది. నంద్యాల నియోజకవర్గ పరిధిలో తన తండ్రి తరఫున ఆయనే పలు వ్యవహారాలను చక్కబెడుతున్నారు. తండ్రికి రాజకీయ వారసుడిగా గుర్తింపుపొందారు. గత పదేళ్లుగా తెదేపా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ ఆయన్నే ప్రధాన కార్యదర్శిగా నియమించాలని నిర్ణయించారు. వాస్తవానికి జిల్లా అధ్యక్ష పదవికి ఫిరోజ్ కూడా పోటీపడ్డారు. ఆయన తండ్రి మంత్రిగా ఉండడంతో ఒకే కుటుంబానికి నుంచి రెండు కీలక పదవులు ఇచ్చినట్లవుతుందన్న ఉద్దేశంతో సుబ్బారెడ్డి పేరును ఖరారు చేసినట్లు తెలిసింది.

కర్నూలులో మైనారిటీ నేతకు పట్టం


షేక్ వహీద్ హుస్సేన్

కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షుడిగా షేక్ వహీద్ హుస్సేన్ పేరును అధిష్ఠానం ఖరారు చేసినట్లు సమాచారం. నంద్యాల జిల్లా గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామానికి చెందిన ఆయన 2024లో ఎన్నికలకు కొద్దిరోజుల ముందు పార్టీలో చేరారు. స్థిరాస్తి వ్యాపారం, మోటారు వాహనాల డీలర్‌గా గుర్తింపు పొందారు. తొలుత ఆయన నంద్యాల టికెట్టు ఆశించారు. మైనారిటీల్లో మంచి గుర్తింపు ఉన్న కీలకనేత కావడంతో ఎన్‌ఎండీ ఫరూక్‌కు నాడు టికెట్ ఇచ్చారు. అనంతరం మంత్రిని కూడా చేశారు. దీంతో వహీద్ తన రాజకీయ కార్యకలాపాలను కర్నూలుకు మార్చారు. కర్నూలులోనూ ఆయనకు వ్యాపారాలు ఉండటంతో కొద్దినెలలుగా మంత్రి భరత్‌తో సన్నిహితంగా మెలుగుతున్నారు. మైనారిటీ వర్గానికి చెందిన వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం వహీద్‌కు కలిసొచ్చింది. దీంతో తెదేపా అధిష్ఠానం వహీద్ నియామకాన్ని దాదాపు ఖరారు చేసింది. ప్రస్తుత జిల్లా అధ్యక్షుడైన తిక్కారెడ్డికి ఏ పదవి ఇస్తారోనన్న చర్చ జరుగుతోంది. కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరును మాత్రం ఇంకా ఖరారు చేయలేదు.

కళలకు నవోదయం

■ జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న బనవాసి విద్యార్థులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కళా రంగాల్లో విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారు. హైదరాబాద్ రీజియన్‌లో బనవాసి నవోదయ ఆదర్శంగా నిలిచింది. చదువుతో పాటు సంగీత శిక్షణ, కూచిపూడి, డోల్ వాయించడం, నృత్యం, ఆటలు, ఇతర వాటిలో రాణించి ఆదర్శంగా నిలిచారు. పలు కళల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. చదువుతో పాటు పలు రంగాల్లో రాణిస్తున్నారు. నవోదయలో దాదాపు 522 మందికిపైగానే విద్యార్థులు చదువుతున్నారు. వీరికి ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున శిక్షణ ఇస్తున్నారు. శిక్షణలో రాణిస్తూ ఆదర్శంగా నిలిచారు.

సంగీతం నేర్చుకుంటున్న విద్యార్థులు

ప్రత్యేక శిక్షణ

నవోదయ విద్యాలయంలో హిందుస్థానీ సంగీతం, సరళ స్వరాలు, జంట స్వరాలు, అలంకారాలు, రాగాలు, కూచిపూడి నృత్యాలు, ఒడిశా నృత్యం, తబలా, డోల్ వాయిద్యం, ఇతర కళలు నేర్పిస్తున్నారు. ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు సిద్ధం చేస్తున్నారు. ఆటలతో పాటు కళల్లో రాణించేందుకు చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు. త్వరలో జరిగే రీజినల్, క్లస్టర్, జాతీయ స్థాయి పోటీలకు సైతం సిద్ధమవుతున్నట్లు వివరించారు.

సంగీతం అంటే ప్రాణం

- మేఘన, 9వ తరగతి

క్రీడలు, సంగీతం అంటే ఎంతో ఇష్టం. వాలీబాల్ పోటీల్లో రాణించాను. సంగీతంలో సరళ స్వరాలు, జంట స్వరాలు, అలంకారాలు నేర్చుకుంటున్నా. వీటితో పాటు మూడు పాటలు సొంతంగా తయారు చేసి వీణతో నేర్చుకున్నా. కూచిపూడి ప్రదర్శనలు ఇచ్చా. కళల్లో రాణించి రాబోయే రోజుల్లో జరిగే పోటీలకు సన్నద్ధం అవుతున్నా.

ఏకాగ్రత పెరుగుతుంది

- ప్రణతి, 9వ తరగతి

చదువుపై ఏకాగ్రత పెంచేందుకు మానసిక ఒత్తిడి తగ్గించడానికి సంగీతం, నృత్యాలు కళల్లో శిక్షణ ఇస్తున్నారు. మూడు నెలలుగా సంగీతం నేర్చుకుంటున్నా. కూచిపూడి నృత్యం చేస్తున్నా. సంగీతంలో శిక్షణ తీసుకున్నా. పియానోపై రెండేళ్లుగా సాధన చేస్తున్నా. పాటలకు బాణీలు కట్టి, వాయించడం అలవాటు చేసుకున్నా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం లభిస్తోంది. గతంలో క్లస్టర్, జాతీయ స్థాయి ప్రదర్శనలో పాల్గొని ప్రతిభా పురస్కారం అందుకున్నా. జాతీయ స్థాయి పోటీలకు సిద్ధమవుతున్నా.

చైతన్యానికి దోహదం

- వేదర్షన్, 9వ తరగతి

చదువుతో పాటు క్రీడలు, సంగీతం, నృత్యాలు, ఇలా అన్నింటిలో శిక్షణ తీసుకున్నా. రోజూ గంట సమయాన్ని కేటాయిస్తున్నా. సంగీతం మనలోని జడత్వాన్ని పోగొట్టి చైతన్యవంతుల్ని చేయడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దాని ద్వారా మానసిక, శారీరక, చైతన్యం కలుగుతుంది. చదువుపై మనసు లగ్నం చేసి ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి దోహదపడుతుంది. సంగీతం జీవిత సార్థకతకు సోపానం అని చెప్పడానికి ఎంతో సంతోషిస్తున్నా.

అహోబిలం ఆరోగ్య కేంద్రంలో విచారణ

ఆసుపత్రిలో విచారణ చేస్తున్న అధికారులు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఆళ్లగడ్డ సబ్‌ట్రెజరీ కార్యాలయంలో రూ.కోటికి పైగానిధులు అవకతవకలు జరిగిన విషయం విదితమే. ఇక్కడ పని చేసిన సీనియర్ అసిస్టెంట్ ఇంతియాజ్ అలీఖాన్ హస్తం ఉండటంతో ఉన్నతాధికారులు విచారణ చేపడుతున్నారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు, సూపరింటెండెంట్ పెంచలరెడ్డి, సీనియర్ అసిస్టెంట్‌లు వరప్రసాద్, షహన్షావలి బృందం దస్త్రాలను పరిశీలించారు. వైద్యాధికారులతో పాటు సీనియర్ అసిస్టెంట్‌ను విచారించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సుదర్శన్‌బాబు మాట్లాడుతూ.. కలెక్టర్, డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు ప్రాథమిక విచారణ చేస్తున్నామన్నారు. పూర్తిస్థాయి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.

రూ.కోటికి పైగానే దుర్వినియోగం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయంలో రూ.కోటికి పైగానే నిధులు దుర్వినియోగమైనట్లు జిల్లా ఖజానా అధికారిణి లక్ష్మీదేవి అన్నారు. సోమవారం ఆమె ఉప ఖజానా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ నెల మొదటి వారంలో ఆడిట్ జరిగిందని, అందులో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని మా దృష్టికి తీసుకుని వచ్చారన్నారు. మరింత లోతుగా విచారించగా అహోబిలం పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఇంతియాజ్ అలీఖాన్ అనే సీనియర్ సహాయకుడు నకిలీ లబ్ధిదారులను సృష్టించి వారికి సంబంధించిన ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకున్నా 54 మార్లు తప్పుడు బిల్లులను మంజూరు చేయించుకున్నాడన్నారు. ఈ అక్రమాలకు నాంది పీహెచ్‌సీ డ్రాయింగ్ ఆఫీసర్, వైద్యాధికారుల వద్దనే పడిందన్నారు. వీరిపై కూడా విచారణ చేయాలని తాము వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరామన్నారు. ఆళ్లగడ్డ ఉప ఖజానా సిబ్బంది నిర్లక్ష్యం కూడా ఉందని, తాము నిర్ధారించుకుని వారిపై సస్పెండ్ ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

ఉత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యం

ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆళ్లగడ్డలో ఆధునికీకరణ పూర్తిచేసుకున్న సామాజిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనాలను, విభాగాలను జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిన సేవలను పరిశీలించారు. రాబోయే రోజుల్లో రోగులకు అందే కొత్త సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఆసుపత్రి విస్తరణ తన కల అన్నారు. దీన్ని సాకారం చేసుకునేందుకు గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎంతో కృషి చేశానన్నారు. రాబోయే రోజుల్లో వంద పడకల ఆసుపత్రి చేస్తామన్నారు. ట్రామా కేంద్రం ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డా. లలిత, ఏపీఎంఎస్ఐడీసీ ఎస్ఈ చిరంజీవులు, మెడికల్ సూపరింటెండెంట్ డా. సుజాత, డా. వసంత పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను మెరుగైన స్థానంలో నిలిచేలా చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అన్నారు. మంగళవారం కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. కొందరు విద్యార్థులు తరచూ తరగతులకు గైర్హాజరవుతున్నారన్న విషయం గుర్తించి దాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల నిర్వహణ, బోధనాతీరును పరిశీలించారు. విద్యార్థులతో ఆమె ముచ్చటించి తరగతులు జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, తహసీల్దారు జ్యోతిరత్నకుమారి, కమిషనర్ పి. కిశోర్, ఎంఈవో శోభావివేకవతి తదితరులు పాల్గొన్నారు.

వైకల్యాన్ని జయించి.. పతకాలు సాధించి

☛ జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్న దివ్యాంగుడు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: సాధించాలన్న పట్టుదల, గెలవాలన్న కసి ఉంటే.. వైకల్యం ఏమాత్రం అడ్డుకాదని నిరూపిస్తున్నారు విభిన్న ప్రతిభావంతుడు. పుట్టుకతోనే శారీరక వైకల్యంతో బాధపడుతున్నా.. ప్రోత్సాహం, సౌకర్యాలు కరవైనా నిరాశ చెందకుండా నిరంతర శ్రమతో ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుతున్నాడు. నంద్యాల జిల్లా మల్కాపురానికి చెందిన రామమద్దిలేటి, వెంకటేశ్వరమ్మ దంపతుల కుమారుడు చిన్న వెంకటేశ్వర్లు. నాలుగేళ్ల వయసులో పోలియో రావడంతో నడవలేని దుస్థితి. ఇతరుల సాయం లేనిదే అడుగు ముందుకేయలేడు. పట్టుదలతో మాస్టర్ ఆఫ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సు పూర్తి చేశాడు. క్రీడలపై ఆసక్తితో 2019 నుంచి పారా ఫెన్సింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. ఇటీవల షటిల్ బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుని తొలి ప్రయత్నంలోనే రాష్ట్రస్థాయి పోటీల్లో వెండి పతకాలు సాధించాడు. ప్రస్తుతం గ్రూప్స్‌నకు సిద్ధమవుతున్నాడు. ఫెన్సింగ్‌లో జాతీయస్థాయిలో రాణించి అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు తెలిపాడు.

వెంకటేశ్వర్లు

సాధించిన విజయాలు..

● 2019లో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్‌లో ఫాయిల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం. ● 2020లో హరియాణలో జరిగిన పారా ఫెన్సింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2022లో భువనేశ్వర్‌లో జరిగిన జాతీయస్థాయి పారా ఫెన్సింగ్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2024లో చెన్నైలో జరిగిన జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం. ● 2025లో భువనేశ్వర్ జాతీయస్థాయి వీల్‌ఛైర్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రశంసాపత్రం. ● 2025లో చెన్నైలో జరిగిన పారా ఫెన్సింగ్ పోటీల్లో సాబ్రె విభాగంలో బంగారు, ఫాయిల్ విభాగంలో వెండి, ఈపీ విభాగంలో కాంస్య పతకాలు. ● ఈనెల 1, 2వ తేదీల్లో గుంటూరులో జరిగిన పారా షటిల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని డబుల్స్‌లో వెండి పతకం, సింగిల్స్ విభాగంలో వెండి పతకాలు.

11 మంది ఎస్సైల బదిలీ

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో 11 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజి డీఐజీ కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారి వివరాలు...

పేరు	పనిచేస్తున్నది	బదిలీ స్థానం
అనిల్‌కుమార్	వీఆర్ (నంద్యాల)	జలదుర్గం
ధనుంజేయులు	వీఆర్ (నంద్యాల)	నందివర్గం
శ్రీకాంత్	వీఆర్ (నంద్యాల)	దొర్నిపాడు
మణికంఠ	వీఆర్ (నంద్యాల)	బ్రాహ్మణకొట్కూరు
నాగార్జున	జలదుర్గం	ప్యాపిలి
బీటీ వెంకటసుబ్బయ్య	నందివర్గం	వీఆర్ (నంద్యాల)
మధుసూదన్	ప్యాపిలి	ఆళ్లగడ్డ యూపీఎస్
జయప్ప	ఆళ్లగడ్డ యూపీఎస్	రుద్రవరం
వెంకటనారాయణ	ఆత్మకూరు యూపీఎస్	పాములపాడు
తిరుపాలు	బ్రాహ్మణకొట్కూరు	ఆత్మకూరు యూపీఎస్
సుబ్బారెడ్డి	శ్రీశైలం రెండో టౌన్	శ్రీశైలం ఒకటో టౌన్

అన్నదాన పథకానికి రూ.5 లక్షల విరాళం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల దేవస్థానం అన్నప్రసాద వితరణ పథకానికి గుంటూరుకు చెందిన పి.రాజేశ్వరి మంగళవారం రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. దాతకు స్వామి, అమ్మవార్ల శేషవస్త్రం, ప్రసాదం, జ్ఞాపికను ఈవో ఎం.శ్రీనివాసరావు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కె.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దాతకు జ్ఞాపిక, పత్రం అందజేస్తున్న ఈవో శ్రీనివాసరావు

అక్రమాలపై విచారణకు ఆదేశాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి అటవీ శాఖ కార్యాలయంలో బీట్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన కె.గురుమూర్తికి ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. బీట్ అధికారిగా పనిచేసిన సమయంలో మొక్కల పెంపకంలో అక్రమాలు జరిగాయని విజిలెన్స్ అధికారులతో విచారణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మత్తు పదార్థాలతో ఆరోగ్యానికి ముప్పు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములు కావాలని నంద్యాల ఐఎంఏ అధ్యక్షుడు డా. శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈగిల్ టీమ్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల, గురురాజ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే దుష్ప్రభావాలను రెడ్‌క్రాస్ ఛైర్మన్ దస్తగిరి, ఈగిల్ టీం ఎస్ఐ సుజన్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీఐఈవో శంకర్‌నాయక్, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, గైనకాలజీ వైద్యురాలు అరుణకుమారి, రెడ్‌క్రాస్ సభ్యుడు ఉస్మాన్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫారం నెం-3
(రెగ్యులేషన్-5(1)(ఎ) చూడుము)

డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్-కోల్‌కతా
9, పాత పోస్టాఫీసు వీధి, 7వ అంతస్తు, కోల్‌కతా-700001

రెగ్యులర్ అప్పీల్ డివై నెం.1209 ఆఫ్ 2025

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా .... అప్లికెంట్

వర్సెస్

షేక్ మహబూబ్ బాషా మరియు ఇతరులు .... ప్రతివాదులు

1. **మెస్సర్స్ విస్మస్ మిల్స్ ప్రొడక్ట్స్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ ఇప్పల సుధాకర రెడ్డి,** సర్వే నెం.161, చేబోలు రోడ్డు, నంద్యాల, కర్నూలు జిల్లా-518501 **(ప్రతివాది నెం.2)**
2. **శ్రీ దేవరశెట్టి కార్తీక్ శేఖర్,** తండ్రి: బాలీశ్వరయ్య, హెచ్.నెం.28/484సి, ఎన్‌జిఓ కాలనీ, నంద్యాల, కర్నూలు జిల్లా-518501 **(ప్రతివాది నెం.4)**
3. **షేక్ ఖలీల్,** తండ్రి: ఇబ్రహీమ్ ముస్లిం, హెచ్.నెం.26/329/2, విశ్వాసపురం, ఎల్‌ఐసి ఆఫీసు, నంద్యాల, కర్నూలు జిల్లా-518502 **(ప్రతివాది నెం.5)**
4. **శ్రీమతి చిట్టి అనసూయమ్మ,** భర్త: బాలీశ్వరయ్య, 6.హెచ్.28/484సి ఎన్‌జిఓ కాలనీ, నంద్యాల, కర్నూలు జిల్లా-518501 **(ప్రతివాది నెం.6)**
5. **శ్రీ బొంతల మగ్బూల్ బాషా,** తండ్రి: చాంద్ ఫకీర్ సాహెబ్, డి.నెం.21-140, ఉప్పరిపేట, నంద్యాల, కర్నూలు జిల్లా-518501 **(ప్రతివాది నెం.9)**
6. **శ్రీ షేక్ గౌస్ మొదిన్,** తండ్రి: షేక్ హుస్సేన్, తండ్రి: హుస్సేన్ బాషా, డి.నెం.4-24ఎ, చాంద్ బాద, నంద్యాల, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518501 **(ప్రతివాది నెం.10).**

సమన్లు

1. గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్- విశాఖపట్నం వారిచే జారీచేయబడిన ఉత్తర్వు తీర్మానములు మరియు ఇతర ఉపశమనములు, పైన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 పరిధిలోని 18వ విభాగం పరిధి క్రింద అప్పీలుదారు అప్పీలు దాఖలు చేసినారు. కనుక మీరు **05.01.2026న ఉ॥ 10.30 గం॥లకు** లేదా ఆటు తర్వాత ట్రిబ్యునల్ అనుకూలత ననుసరించి క్లయిమ్‌నకు సమాధానం చెప్పుటకు హాజరు కావలసినదిగాను మరియు లిఖిత పూర్వక వివరణ దాఖలు చేయవలసినదిగా కోరటమైనది.
2. మీరు ఏవైన డాక్యుమెంట్లు దాఖలు చేయదలచినచో, వాటిని ఒక జాబితాగా లిఖిత వివరణ (స్టేట్‌మెంట్)తో పాటు జతచేసి దాఖలు చేయాలి.
3. మీ రిజిస్టర్డ్ చిరునామాను దాఖలు చేయాలి మరియు మీరు ట్రిబ్యునల్ సమక్షంనకు స్వయంగా లేదా ప్లీడరు/అడ్వకేటు ద్వారా హాజరయ్యే అంశం తెలియపరచాలి.
4. ఇందులో సూచించిన తేదీన మీరు ట్రిబ్యునల్ సమక్షం నకు హాజరు కానిచో, మీ పరోక్షమున తీర్మానములు విచారించి నిర్ణయించబడునని గమనించగలరు.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 11వ రోజు డిసెంబర్, 2025న జారీచేయబడినది).

సం/- అధీకృత అధికారి
సమన్లు జారీ చేసినవారు
రిజిస్ట్రార్, డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, కోల్‌కతా

నందికొట్కూరులో నిషేధిత డ్రగ్ పౌడర్ స్వాధీనం

☛ ఎన్‌సీబీ అదుపులో నిందితులు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో నిషేధిత డ్రగ్ పౌడరు తయారీ కలకలం సృష్టించింది. ఆల్‌ప్రాజోలం అనే నిషేధిత మందును తయారు చేస్తున్నట్లు తెలుసుకున్న ఎన్‌సీబీ (నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో) మంగళవారం పట్టణంలోని ఓ ప్రైవేటు దుకాణ సముదాయంపై ఉన్న భవంతిపై దాడి చేసింది. అందులో ఉన్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రెండు కిలోల పౌడరు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వీటి విలువ సుమారు రూ.6 లక్షలు ఉంటుందని సమాచారం. ఉదయం నుంచి రాత్రి వరకు విచారణ కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలోని గద్వాలలో కల్లులో ఈ మందు కలిపి అమ్ముతున్నట్లు నిర్ధారించుకున్న నార్కోటిక్స్ బృందం విచారణ చేపట్టింది. గద్వాలలో విక్రయిస్తున్న యువకుడిని పట్టుకుని విచారించగా డొంక కదిలింది. దాని ఆధారంగా అధికారులు దాడులు జరిపారు.

విచారిస్తున్న పోలీసులు

ఖాళీ రసాయన డబ్బాలు

సులువుగా డబ్బులు సంపాదించాలని..

పట్టణానికి చెందిన ఓ యువకుడు గుంటూరుకు చెందిన మరో యువకుడితో కలిసి ఆన్‌లైన్‌లో రసాయనాలను తెప్పించుకుని తెల్లటి పౌడర్‌లో దీనిని తగు మోతాదులో కలిపి గత మూడు నెలలుగా విక్రయిస్తూ ఉండేవాడు. ఉన్నత విద్యనభ్యసించిన నందికొట్కూరు యువకుడు తక్కువ కాలంలోనే డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు తెలిసింది. తయారు చేసిన పౌడరును ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తూ ఉండేవాడు. మూడు నెలల్లో సుమారు 10 వేల కిలోలు విక్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. వీటితో చాక్లెట్లు సైతం తయారు చేసి పరిచయమైన వారికి అమ్ముతున్నట్లు తెలిసింది. కొందరు విద్యార్థులకు సైతం అలవాటు చేసి ఉండొచ్చన్న చర్చ జరుగుతోంది. ఈ కోణంలోనూ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టారు.

నిప్పంటించుకొని వ్యక్తి ఆత్మహత్య

దేవదాసు (పాత చిత్రం)

కొత్తపల్లి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై జయశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన దేవదాసు (41) గత కొన్నేళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో వైద్యంతోపాటు పొలం సాగు కోసం అప్పులు చేశారు. ఇవి ఎక్కువవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన అతను ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకుని సామగ్రితోపాటు దుస్తులకు నిప్పంటించుకున్నారు. స్థానికులు గమనించి తలుపులు తెరిచేసరికే మంటల్లో కాలిపోయారు. అతని అన్న పుల్లయ్య ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఎస్సై నరేంద్ర కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. అవుకు ప్రాంతానికి చెందిన రామకృష్ణ (45) బేల్దారు పని చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై నంద్యాలకు బయలుదేరారు. పాణ్యం వద్ద జాతీయ రహదారిపై రాంగ్ రూట్‌లో వెళ్తుండగా.. కర్నూలు వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

JOBS

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 76599 88728.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

గడివేముల, న్యూస్‌టుడే : బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీవో స్వప్న

మాట్లాడుతున్న డీసీపీవో స్వప్న ప్రియదర్శిని

ప్రియదర్శిని తెలిపారు. గడివేముల ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బాల్య వివాహాలతో బాలికల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలను చేసిందని గుర్తు చేశారు. డీసీపీవో సునీల్, ఎంపీడీవో వాసుదేవగుప్తా, ఐసీడీఎస్ పర్యవేక్షకులు కళావతి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

18న ఉద్యోగ మేళా

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం జ్ఞానాపురంలోని నేషనల్ ఐటీఐ కళాశాలలో ఈనెల 18న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి కల్యాణి మంగళవారం తెలిపారు. 18-35 ఏళ్ల వయసులోపు ఉండి పది, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలని కోరారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం : ?: ఖిల్లావీధిలోని మురుగు కాల్వల్లో పూడిక పేరుకుపోయింది. - మున్నా

✔: పూడిక తొలగించేలా తగిన చర్యలు తీసుకుంటాం. - జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మిడుతూరు : ?: దేవనూరులోని మైనారిటీ కాలనీలో కాల్వలు సరిగా శుభ్రం చేయడం లేదు. - రఫీ

✔: శుభ్రం చేయిస్తాం. - సుంకన్న, గ్రామ కార్యదర్శి

నంద్యాల గ్రామీణం : ?: భీమవరంలో రెండు విద్యుత్తు నియంత్రికలు దెబ్బతిన్నాయి. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. - మాబు

✔: త్వరలో బాగు చేయిస్తాం. - వేణుగోపాల్, ఏఈ

పాణ్యం గ్రామీణ : ?: పాణ్యంలోని నంద్యాల పలగాడి వద్ద రహదారిపైనే చెత్త వేస్తున్నారు. - రామసుబ్బయ్య

✔: చెత్తను తొలగించి రోడ్డుపై వేయకుండా అవగాహన కల్పిస్తాం. - వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి

ఉపాధి చూపడమే ప్రభుత్వ లక్ష్యం

గోడ పత్రాలు విడుదల చేస్తున్న ఫయాజ్ తదితరులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా నేత ఎన్ఎండీ ఫయాజ్ పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతకు ఉపాధి చూపడమే లక్ష్యంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేషనల్ డిగ్రీ కళాశాలలో ఈనెల 23న నిర్వహించే మెగా ఉద్యోగ మేళా గోడపత్రాలను మంత్రి ఫరూక్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విడుదల చేశారు. ఆ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్, మస్తాన్‌వలి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 1,890కిపైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

ధరలను అదుపు చేయడంలో విఫలం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని చెప్పారు. పెరుగుతున్న ధరలకు అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ధ్వజమెత్తారు. ఫలితంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. పలు అంశాలపై నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ఏసురత్నం, రామచంద్రుడు, రత్నమయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తాం

★ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి ★ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో పురపాలక కమిషనర్ రమేశ్‌బాబు

'ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై దృష్టి సారించాం. సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తాం' అని కమిషనర్ రమేశ్‌బాబు పేర్కొన్నారు. పురపాలక సంఘంలోని పలు వార్డులు, కాలనీల్లో నెలకొన్న సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఫోన్‌ఇన్ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ప్రజలు తమ పరిధిలోని ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.
– న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

వివరాలు నమోదు చేసుకుంటున్న కమిషనరు

?: నంద్యాల నుంచి వెలుగోడు వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేవు. వాహనాల రద్దీ అధికంగా ఉంది. - ముస్తాన్ అహ్మద్, ఆత్మకూరు

✔: సాధారణ నిధుల నుంచి మంజూరు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

?: దుద్యాల రస్తాలో కోయ మున్నా ఇంటి నుంచి చెంచు కాలనీకి వెళ్లే ప్రాంతంలో సిమెంటు రహదారిని అసంపూర్తిగా నిర్మించారు. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - షబ్బీర్

✔: పరిశీలించి పనులు జరిగేలా చూస్తాం.

?: ఖిల్లా వీధిలోని సంత మార్కెట్ ప్రాంతంలో కొత్తగా పైపులైను నిర్మాణం చేపట్టారు. ఇళ్లకు కుళాయి కనెక్షన్ ఇవ్వటం లేదు. - జబీవుల్లా, సంత మార్కెట్

✔: ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఇచ్చేలా సిబ్బందికి తగిన సూచనలు ఇస్తాం.

?: మక్కా మసీదు ఎదురుగా కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై వీధి దీపం స్తంభం ఒక వైపునకు ఒరిగిపోయింది. - శంకర్, కిషన్‌సింగ్ వీధి

✔: దానిని తొలగించి కొత్త స్తంభం ఏర్పాటు చేసేలా చూస్తాం.

?: ఇందిరా నగర్‌లో సిమెంటు రహదారి, కాలువల నిర్మాణాలకు కౌన్సిల్ ఆమోదించినా పనులు ప్రారంభించలేదు. వసతులు లేక జనం ఇబ్బందులు పడుతున్నారు. - పెరుమాళ్ల చెన్నకేశవులు

✔: ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. టెండరు ప్రక్రియ పూర్తైన తర్వాత పనులు చేపట్టేలా చూస్తాం.

?: రంగమహల్ థియేటరు ప్రాంతంలో ఆవుల సంచారం అధికంగా ఉంది. ఈ మార్గంలో వెళ్లేందుకు జనం భయపడుతున్నారు. - జబీవుల్లా, ఆత్మకూరు

✔: ఆవుల యజమానులకు నోటీసులు జారీ చేస్తాం. రహదారులపై రాకుండా ఆదేశాలు ఇస్తాం.

?: పోస్టాఫీసు మార్గంలో కాల్వలు లేవు. చాలా అవస్థలు పడుతున్నాం. - శ్రీనివాసులు, స్థానికుడు

✔: కాలువల నిర్మాణానికి ప్రతిపాదలు తయారు చేస్తాం.

?: కిషన్‌సింగ్ వీధిలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పిల్లలపై నిత్యం దాడి చేస్తున్నాయి. - షబకతుల్లా

✔: కుక్కల సమస్యను పరిష్కరిస్తాం. వాటిని పట్టించేలా చర్యలు తీసుకుంటాం.

?: ఎస్పీజీపాళెంలో వరద నీరు కాలనీలోకి చేరుతోంది. నీరు రాకుండా రక్షణ గోడ నిర్మిస్తే మేలు. - సంతోష్

✔: రక్షణ గోడ నిర్మాణ విషయమై పరిశీలన చేస్తాం. ఇబ్బందులు తొలగిస్తాం.

ఇంధన పొదుపునకు కృషి చేద్దాం

అవగాహన కల్పిస్తున్న అధికారులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ఇంధన పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యుత్తు శాఖ ఎస్ఈ సుధాకర్ కుమార్, ఈఈ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. గాంధీ విగ్రహం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్తు బిల్లు రాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈలు రమేష్‌కుమార్, శ్రీనివాసులు, టెక్నికల్ ఏఈ నాగేశ్వరరావు, ఏఈలు నాగరాజు, రామయ్య, రవికుమార్, జ్ఞాన సూర్యుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాలను అడ్డుకోరు

పట్టణంలోని శ్రీనివాస సెంటర్ కాంప్లెక్స్ మార్గంలో.. రహదారి పక్కన విద్యుత్తు స్తంభాలు అడ్డుగా పెట్టారు. కొన్ని నెలల కిందట కొత్త స్తంభాలు పాతేందుకు తీసుకొచ్చారు. ఆ తర్వాత వాటిని అలానే వదిలేశారు. ప్రధాన రహదారి కావడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారు. వెంటనే వీటిని తొలగించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

తవ్వేస్తారు.. వదిలేస్తారు

నంద్యాల పట్టణంలోని మార్క్‌ఫెడ్ కార్యాలయం ఎదుట ఆర్టీవో కార్యాలయానికి వెళ్లే మార్గంలో రహదారి దెబ్బతింది. గతంలో పైపులైను కోసం గుంతను తవ్వారు. సిమెంటుతో పనులు చేయాల్సి ఉండగా.. అలానే వదిలేశారు. ఫలితంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో సరిగా కనిపించక ప్రమాదాలబారిన పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, నంద్యాల రైతు నగరం

రాకపోకలకు కట్టమే

మండల పరిధిలోని బిల్లలాపురం ప్రాంతంలో చెరువు కట్ట నుంచి ఊర్లోకి వెళ్లే రహదారి కోతకు గురైంది. ఫలితంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయించాలని పలువురు విన్నవిస్తున్నారు.
– న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం

ప్రతిభ చాటి.. బహుమతులు సాధించి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలు.. విద్యార్థుల్లోని సృజనాత్మకతకు పదును పెడతాయని కళాశాల డైరెక్టర్ మోహనకృష్ణ పేర్కొన్నారు. బాలాజీ కాంప్లెక్స్‌లోని రాఘవ్స్ బాలికల జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. మెహానాజ్, కైఫియాఅజ్మీ, సమ్రీన్‌లు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వారికి కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ సంగమయ్య బహుమతులు అందజేశారు.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

అందుకున్న బహుమతులతో విజేతలు

నాణ్యమైన భోజనం అందించండి

గడివేముల, న్యూస్‌టుడే : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నాగరాజు సూచించారు. గడివేములలోని బీసీ వసతిగృహాన్ని మంగళవారం తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. కూరగాయలు తాజాగా లేవని తెలిపారు. వసతిగృహంలో పనిచేసే ఒకరు ఏడాదిగా విధులకు రాకుండా ఇతరులతో పనులు చేయిస్తున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పంట నమోదు తప్పనిసరి

మహానంది, న్యూస్‌టుడే: సంక్షేమ ఫలాలు అందాలంటే పంట నమోదు తప్పనిసరని మండల వ్యవసాయాధికారి బీ.నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గాజులపల్లెలో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, ఏఈవో వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో జరిగిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురికి గాయాలయ్యాయి. బలపనూరు సమీపంలో జాతీయ రహదారిపై నడిచి వెళ్తున్న ముగ్గురిని ద్విచక్రవాహనం ఢీ కొట్టింది. ఆర్జీఎం కళాశాల వద్ద రహదారిపై ఆరబోసిన వరి ధాన్యానికి అడ్డుగా ఉంచిన రాళ్లు ద్విచక్ర వాహనానికి తగలడంతో డోన్‌కు చెందిన ఇద్దరు గాయపడ్డారు. మరో ఘటనలో కారు సుగాలిమెట్టవద్ద అదుపుతప్పి పక్కనున్న చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి.

పర్యవేక్షకుడిపై సస్పెన్షన్ వేటు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైలంలోని శ్రీభ్రమరాంబాదేవి ఆలయంలో విధులు నిర్వహించే పర్యవేక్షకుడిపై సస్పెన్షన్ వేటు పడింది. ఉచిత ప్రసాదాన్ని దేవస్థానం సిబ్బంది భక్తులకు సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో పర్యవేక్షణ లోపంగా గుర్తిస్తూ పర్యవేక్షకుడు మల్లికార్జునుడుని సస్పెండ్ చేస్తూ ఈవో ఎం.శ్రీనివాసరావు చర్యలు తీసుకున్నారు.

బాధ్యతల అప్పగింత

శ్రీశైలం ఆలయం : నరేంద్రమోదీ విచార్ మంచ్ మిషన్ న్యూ ఇండియాకు చెందిన నేషనల్ స్పోర్ట్స్, ఆర్ట్స్, కల్చరల్ సెల్ దక్షిణ భారత ఇన్‌ఛార్జిగా అరవింద్‌రెడ్డిని నియమిస్తూ.. ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నిర్మల్ వైద్ ఉత్తర్వులు ఇచ్చారు. క్రీడలు, కళలు, సంస్కృతిని ప్రోత్సహించేందుకు కృషి చేసేలా బాధ్యతలు అప్పగించినట్లు ఎ.అరవింద్‌రెడ్డి తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో బాలాజీనాయక్

హోరాహోరీగా క్రికెట్ పోటీలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ బాలురోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. రెండో రోజు పోటీలను వెలుగోడు ఎంఈవో బ్రహ్మంనాయక్, కొత్తపల్లి ఎంఈవో ఇనాయతుల్లా తదితరులు మంగళవారం ప్రారంభించారు. వెలుగోడు మండలంపై కొత్తపల్లి, మిడుతూరుపై పాములపాడు జట్లు విజయం సాధించాయి. ఉపాధ్యాయినులకు నిర్వహించిన త్రోబాల్ ఫైనల్స్‌లో మిడుతూరు జట్టుపై పగిడ్యాల జట్టు విజయం సాధించింది.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: నంద్యాల డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయినులకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో పాణ్యం మండల ఉపాధ్యాయినుల జట్టు మొదటి స్థానంలో నిలిచినట్లు ఎంఈవోలు కోటయ్య, సుబ్రహ్మణ్యం తెలిపారు.

పూర్తైన పనులకు నిధులివ్వాలి

మిడుతూరు, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తమతమ శాఖల పరిధిలోని అభివృద్ధి పనులను వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గతంలో పొలాలకు వెళ్లే దారులు బాగు చేసిన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఎంపీడీవో దశరథరామయ్య

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: సర్వమానవాళికి క్రీస్తు కరుణ లభించాలని డా.భగవాన్‌దాస్ పేర్కొన్నారు. మండలంలోని ఎం.తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కొవ్వొత్తులు వెలిగించి కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. చిన్నారి అభిసారిక నృత్యం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.శారదాబాయి, డా.నజియా, డా.వేణుకార్తికేయ, డా.శ్రీనివాసులు, ఎన్జీవో సంఘం తాలూకా అధ్యక్షుడు బీసీ హుస్సేన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: చామకాల్వ పొంగి ఇటీవల నష్టపోయిన దంపతులకు ఆల్‌మేవా

నగదు అందిస్తున్న ఆల్‌మేవా నాయకులు

నాయకులు అండగా నిలిచారు. పట్టణంలోని సలీంనగర్ పీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధ దంపతులైన హుస్సేన్‌బీ, షఫీలకు మంగళవారం ఆల్‌మేవా నాయకులు రూ.58,630 అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు ఇమ్రాన్ పాషా, అబులైస్ మాట్లాడుతూ వరదల్లో వస్తువులు కోల్పోయి రోడ్డున పడి ఇబ్బంది పడుతున్న వృద్ధ దంపతులకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదన్నారు. చామకాల్వ, కుందూ నది పొంగి నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్, సమీవుల్లా ఖాన్, నూర్, అతావుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు

బుక్కాపురం (మహానంది), న్యూస్‌టుడే: అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలని డిప్యూటీ ఎంపీడీవో సంజీవ పేర్కొన్నారు. మండలంలోని బుక్కాపురంలో ఐకేపీ మండల ఐక్య పొదుపు భవనంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు, డిజిటల్ అసిస్టెంట్లకు కుటుంబ సర్వేపై రెండు రోజుల పాటు శిక్షణ ఇస్తున్నారు. మంగళవారం జరిగిన శిక్షణలో ఆయన మాట్లాడుతూ.. జనవరి 12వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందన్నారు. సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించి ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి వివరాలు నమోదు నమోదు చేయాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటాం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ఎంఆర్ నాయక్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు సుధీర్‌ను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మహాసభల్లో వీరిని రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నారని నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంఆర్ నాయక్ తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతామని, వారికి అండగా ఉంటామన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

పగిడ్యాల, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆత్మకూరు డివిజన్ స్థాయిలో నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో పగిడ్యాల మండలానికి చెందిన ఉపాధ్యాయులు విజయం సాధించినట్లు మండల విద్యాధికారులు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.

విజయం సాధించిన ఉపాధ్యాయ బృందం

సంక్షిప్త సమాచారం

పగిడ్యాల, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో కేంద్రం తీసుకొచ్చిన నూతన విధానాలతో కూలీలకు ఇబ్బందులు ఎదురవుతాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పక్కీర్‌సాహెబ్ ఆరోపించారు. మండలంలోని లక్ష్మాపురంలో చేపట్టిన ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు.

నంద్యాల పట్టణం : పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఆ విద్యాసంస్థల ఛైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: క్రిస్మస్ నేపథ్యంలో మార్కెట్ యార్డులో 17వ తేదీన యునైటెడ్ క్యాండిల్ లైట్ సర్వీసు నిర్వహిస్తున్నట్లు శీలం శేషు మంగళవారం తెలిపారు.

ఎ.కోడూరు (బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: ఎ.కోడూరులోని బీసీ కాలనీలో ఇళ్ల మధ్యనున్న వర్మీకంపోస్టు తయారీ షెడ్డును తొలగించాలని తెదేపా నేత మధుసూదన్‌రెడ్డి కోరారు. కాలనీ వాసులతో కలిసి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గాయత్రికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : ధనుర్మాసానికి ఎంతో ప్రత్యేకత ఉందని ప్రవచనకర్త డా.దివి హయగ్రీవాచార్యులు పేర్కొన్నారు. సంజీవనగర్‌లోని రామాలయంలో భగవత్ సేవాసమాజ్, నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రవచనాలు చేశారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: హక్కుల కోసం కార్మికులు ఉద్యమించాలని సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్ అన్నారు. పాణ్యంలో జెండాను ఆవిష్కరించారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: కొణిదేడుకు చెందిన కంబన్న కనపడటం లేదంటూ కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి మంగళవారం తెలిపారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్డీపీఐ 102 స్థానాల్లో విజయం సాధించిందని శ్రీశైలం నియోజకవర్గ ఎస్డీపీఐ అధ్యక్షుడు ఆరీఫ్ హుసేన్ మంగళవారం తెలిపారు. మదీనా ప్రధాన సెంటరులో మిఠాయిలు పంచి పెట్టారు.

గోస్పాడు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అమానుల్లా ఆధ్వర్యంలో ఏకీకృత కుటుంబ సర్వేపై సచివాలయ సిబ్బందికి అవగాహన నిర్వహించారు. జనవరి 12వ తేదీ వరకు ఇంటింటికి వెళ్లి ఈకేవైసీ చేయాలని ఎంపీడీవో చెప్పారు.

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో ఈనెల 1 నుంచి 13వ తేదీ వరకు 700 డ్రంకన్ డ్రైవ్ కేసులకు సంబంధించి లోక్ అదాలత్‌లో జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో కేసుకు రూ.1,500 జరిమానా విధించారని పేర్కొన్నారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

నందికొట్కూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణం.. శ్రీశైలం రోడ్డులోని విద్యుత్ కార్యాలయంలో బుధవారం విద్యుత్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏడీ శ్రీనివాసులు తెలిపారు. అదాలత్ ఛైర్మన్.. విశ్రాంత జడ్జి శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు తదితరులు హాజరవుతారని.. వినియోగదారులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు.

వినతులు అందజేయండి

పగిడ్యాల, న్యూస్‌టుడే : ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 17న ఆత్మకూరులోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఈఈ జి.జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు, శ్రీశైలం, కొత్తపల్లి, పాములపాడు, నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాలకు సంబంధించిన వినియోగదారులు పాల్గొని అధికారులకు అర్జీలు అందించాలని కోరారు.

వేతనాలు పెంచాలని ఆందోళన

ధర్నా చేస్తున్న నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కేఎండీ గౌస్, సహాయ కార్యదర్శి వెంకటలింగం డిమాండు చేశారు. కలెక్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు, వీఆర్ఏలు మంగళవారం ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ అదనపు పని భారంతో వీఆర్ఏలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అర్హులైనవారికి పదోన్నతులు కల్పించాలన్నారు. ఖాళీగా ఉన్న వీఆర్వో, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను వీఆర్ఏలతో భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రవి, విజయుడు, ఓబులేసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించి.. ఆటంకం కలిగించి

★ పాఠశాల మైదానంలో దుకాణాల నిర్మాణం

రహదారి వెంబడి.. పాఠశాల మైదానం ఆనుకుని నిర్మించిన దుకాణాలు

నంద్యాల వ్యవసాయం (పాణ్యం గ్రామీణం), న్యూస్‌టుడే : కాస్త జాగా కనిపిస్తే చాలు.. అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. ఆక్రమించుకోవడమేకాక అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. మరికొందరు దుకాణాలను నిర్మించి అద్దెలకిచ్చుకుంటున్నారు. వీటిని తొలగించాలంటూ ఫిర్యాదులు అందుతున్నా అధికారులు అటువైపు చూడటం లేదు. ఫలితంగా మరికొన్ని పక్కా కట్టడాలు జరుగుతున్నాయి.

30కిపైగా ఏర్పాటు

పాణ్యంలోని బస్టాండ్ నుంచి ప్రభుత్వ పాఠశాల మీదుగా ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రధాన రహదారి యథేచ్ఛగా ఆక్రమణలకు గురైంది. కొందరు ఈ స్థలాలను హస్తగతం చేసుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాల మైదానం సైతం ఆక్రమణలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికే 30కిపైగా దుకాణాలు ఏర్పాటవడం గమనార్హం.

నిత్యం వివాదాలు

పాణ్యంలో ప్రభుత్వ పాఠశాలతోపాటు ఇంటర్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. 1,000 మందికి పైగా చదువుకుంటున్నారు. విద్యాలయానికి సంబంధించిన మైదానంలో దుకాణాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొందరు ఆవాసాలు సైతం ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. అక్రమ నిర్మాణాలపై నిత్యం వివాదాలు చోటుచేసుకుని ఘర్షణలు జరుగుతున్నాయి. చివరికి పోలీసుస్టేషన్ వద్దకు పంచాయితీ చేరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దుకాణాలు తొలగించాలని విద్యార్థులు పలుమార్లు ఆందోళన చేసినా చర్యలు తీసుకోలేదు.

● నెరవాడలోని బీసీ, గిరిజన గురుకుల పాఠశాలల పక్కన దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఫిర్యాదులు అందగా వెంటనే చర్యలు తీసుకున్నారు. పాణ్యం వద్ద మైదానం ఆక్రమణల విషయంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

తొలగించేలా చర్యలు - వెంకటేశ్వరరెడ్డి, ఆర్అండ్‌బీ ఇంజినీరు

మరో రెండు వారాల్లో రహదారి విస్తరణ పనులు ప్రారంభిస్తాం. పనులు చేపట్టేందుకు రూ.2.30 కోట్లు మంజూరయ్యాయి. ఆక్రమణల తొలగింపులో భాగంగా పాఠశాల మైదానంలో నిర్మించిన కట్టడాలపైనా చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ అధికారులతో కలిసి తొలగింపు ప్రక్రియ చేపడతాం.

ధనుర్మాస పూజలు ప్రారంభం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ధనుర్మాసం నేపథ్యంలో పట్టణంలోని పలు ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సంజీవనగర్ రామాలయం, గుడిపాటిగడ్డలోని వెంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రాంతాల్లో ఉదయమే పంచామృతాభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు.

● తెలుగుపేటలోని నరసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హోమం జరిపారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి

సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఈ నెల 18న ప్రత్యేక విద్యుత్తు అదాలత్

బేతంచెర్ల, డోన్‌పట్టణం, కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల, డోన్, బనగానపల్లి పరిధిలో విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు డోన్‌లోని విద్యుత్తు కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్తు అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ ఏడీ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి విద్యుత్తు అదాలత్ ఛైర్మన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి, విశ్రాంత న్యాయమూర్తి, ఆర్థిక సంఘం సభ్యులు మధుకుమార్, సాంకేతిక సభ్యులు శ్రీనివాసబాబు తదితరులు కార్యక్రమానికి హాజరవుతారన్నారు. కోవెలకుంట్లలో విద్యుత్తు కార్యాలయంలో ఈనెల 18న ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వంతెన నిర్మాణానికి నిధుల మంజూరు

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బనగానపల్లి-ఆకుమల్ల రహదారిలో అవుకు మండలం శివవరం గ్రామ సమీపంలోని పాలేరువాగుపై వంతెన నిర్మాణానికి రూ.3.57 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. దీంతో హైలెవల్ బ్రిడ్జికి సంబంధించి పాలన అనుమతులు లభించాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: ?: ఇటిక్యాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో చాలా చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. **- కాలనీవాసులు.**

✔: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.
- చంద్రమౌళీశ్వరగౌడ్, డిప్యూటీ ఎంపీడీవో.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వెనుక వీధిలో మురుగు కాలువలు, సీసీ రహదారి దెబ్బతిన్నాయి. **-అక్బర్, స్థానికుడు.**

✔: పరిశీలించి మరమ్మతులు చేపడతాం.
- ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని యర్రగుంట్ల బస్టాప్ వద్ద గల డ్రైనేజీలోని అపరిశుభ్రతను తొలగించాలి. **- ప్రభాకరయ్య.**

✔: పారిశుద్ధ్య పనుల చేయిస్తాం.
- శ్రీనివాసశర్మ, డిప్యూటీ ఎంపీడీవో, శిరివెళ్ల.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: సెయింట్ యాన్స్ ఉన్నత పాఠశాల సమీపంలో గోరుకల్లు నీటి గొట్టం వాల్వ్ లీకేజీతో నీరు వృథాగా పారుతోంది. - రాజేష్, బేతంచెర్ల.

✔: మరమ్మతులు చేయిస్తాం.- **మధుతేజరెడ్డి, ఏఈ.**

?: రేగిమానుపేట కాలనీలో వారం రోజులుగా పబ్లిక్ కుళాయిలకు నీళ్లు రావడం లేదు. **-శశికుమార్, రేగిమానుపేట.**

✔: కాలనీలో పర్యటించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్, కమిషనర్.**

దొర్నిపాడు, న్యూస్‌టుడే: ?: చాకరాజువేముల గ్రామంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న మురుగు కాల్వలో చెత్త చేరి అధ్వానంగా మారింది.
- బాషా, చాకరాజువేముల.

✔: సిబ్బందితో పరిశుభ్రత చర్యలు తీసుకుంటాం.
-నాగార్జున, పంచాయతీ కార్యదర్శి, చాకరాజువేముల.

రహదారి పనుల నాణ్యత పరిశీలన

పనుల నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

పలుకూరు (బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండల పరిధిలోని పలుకూరు క్రాస్ రహదారి నుంచి పలుకూరు శివారు వరకు నూతనంగా నిర్మించిన రహదారి పనులను ఆ శాఖ క్వాలిటీ, కంట్రోల్ అధికారి డీఈ వెంకటేశ్వరరెడ్డి సిబ్బందితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రహదారి నాణ్యత ప్రమాణాల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మండల ఏఈ హుశేని, గుత్తేదార్లున్నారు.

ఎరువులు అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఎక్కడా ఎరువుల కొరత లేదని, ఎవరైనా అక్రమంగా నిల్వలు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ సుధాకర్ హెచ్చరించారు. కోవెలకుంట్లలోని ఎరువుల దుకాణాలను ఏవో సుధాకర్‌రెడ్డితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, దస్త్రాలను పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ... మండలంలో ఇప్పటివరకు 558 మెట్రిక్ టన్నులు సరఫరా చేయగా ప్రైవేట్ దుకాణాల్లో 60 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 30 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువులను ప్రభుత్వ ధరల కన్నా ఎక్కువ అమ్మితే 8331057491 నంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.

పల్లె వించని వైద్య సేవలు

◆ పూర్తికాని విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణాలు

ముద్దవరం గ్రామంలో నిలిచిన ఆరోగ్య కేంద్రం పనులు

పరిశీలన

బనగానిపల్లి గ్రామీణ, బేతంచెర్ల, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైకాపా ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ల నిర్మాణం చేపట్టింది. ఒక్కో కేంద్రానికి రూ.17 లక్షలను కేటాయించింది. సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో చాలా గ్రామాల్లో గుత్తేదారులు పనులు నిలిపివేశారు. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిధులు మంజూరు కాకపోవడంతో..

★ బేతంచెర్ల మండలంలో మొత్తం 13 హెల్త్ క్లినిక్‌లు మంజూరు కాగా ఏడు పూర్తయ్యాయి. కొలుములపల్లె, ముద్దవరం గ్రామాల్లో చిన్నచిన్న సమస్యలతో నిరుపయోగంగా మారాయి. గొర్లగుట్ట గ్రామంలో నిధుల లేమితో పనులు నిలిచిపోయాయి. దీంతో రైతు సేవా కేంద్రంలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. చుట్టూ ముళ్లపొదలు పెరిగిపోయాయి. ప్లాస్టింగ్ పనులు చేపట్టి విద్యుత్తు, బండపరుపు, కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

★ బనగానపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో హెల్త్ క్లినిక్ చివరి దశ నిర్మాణంలో ఉంది. నిధులు విడుదల చేయకపోవడంతో గుత్తేదారుడు పనులు నిలిపివేశాడు. ఆరోగ్య సిబ్బంది అద్దె భవనంలో విధులు నిర్వహిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

★ కోవెలకుంట్లలోని ముదిగేడు రోడ్డు సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రం అసంపూర్తిగా నిలిచిపోయింది. గుత్తేదారుడికి నిధులు రాకపోవడంతో మూడేళ్ల కిందట నిలిపివేశాడు. సిబ్బంది అద్దె భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. బండపరుపు, విద్యుత్తు, నీటి వసతి వంటి పనులు పూర్తి చేయాల్సి ఉంది.

★ చాగలమర్రి మండలం మల్లేవేముల గ్రామంలో భవన నిర్మాణం పూర్తి కాలేదు. ఉపకేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడుస్తున్నాయి.

★ డోన్ మండలంలోని దొరపల్లి గ్రామంలో హెల్త్‌క్లినిక్ ప్రారంభించినా.. దూరంగా ఉండటంతో ప్రజలు అక్కడికి వెళ్లడం లేదు. దీంతో పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది సేవలు అందిస్తున్నారు.

జిల్లా అధికారులకు ప్రతిపాదనలు
– మహేష్, పీఆర్ ఏఈ

బేతంచెర్ల మండలంలో గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయక పోవడంతో హెల్త్ క్లినిక్ నిర్మాణాలు నిలిచిపోయాయి. వాటి నిర్మాణాలను పూర్తి చేసేందుకు జిల్లా అధికారులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే భవన నిర్మాణాలను పూర్తి చేస్తాం.

మరో బస్సును ఏర్పాటు చేయరూ..

బనగానపల్లి శివారులోని రవ్వలకొండపై ఆదర్శ పాఠశాలలో 400 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 150 మంది విద్యార్థులు ప్రతి రోజు ఇంటికి వచ్చి పాఠశాలకు వెళ్తుంటారు. రోజుకు ఉదయం, సాయంత్రం రెండు బస్సులు పాఠశాలకు నడుపుతున్నారు. బస్సులో ఇరుకుగా ఉండటంతో కొందరు విద్యార్థులు నడిచివెళ్తున్నారు. కొందరు తల్లిదండ్రులు ద్విచక్రవాహనాలపై విద్యార్థులను తీసుకెళ్తూ పరిపాటిగా మారిపోయింది. మరో బస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు విద్యార్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

ఆరుబయట వంట.. ఎన్నాళ్లీ తంట

కొలిమిగుండ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నిర్వాహకులు పాఠశాల ఆరుబయటే వండుతున్నారు. వంటశాలలు లేక చెట్ల కిందే ఇబ్బందులు పడుతూ వంటలు చేస్తున్నారు. నిర్వాహకులు ఏమాత్రం ఏమరు పాటుగా ఉన్న చెట్ల ఆకులు వంటలో పడతాయి. పాఠశాలలో 320 మంది, జూనియర్ కళాశాలలో 140 మంది విద్యార్థులు చదువుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి వంటశాలలను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొలిమిగుండ్ల

పంట వ్యర్థాలకు నిప్పు.. ఏదీ కనువిప్పు

పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పులు పెట్టడంతో ఆళ్లగడ్డ-అహోబిలం రహదారిపై పొగ వ్యాపించింది. ఫలితంగా వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారికి ఇరువైపులా పొలాలు ఉండటంతో రైతులు తరచూ పంట వ్యర్థాలకు నిప్పు పెడుతుంటారు. భూమిలో వ్యర్థాలను కలియదున్నాలని వ్యవసాయాధికారులు చెబుతున్నప్పటికీ రైతుల్లో మార్పు రావడం లేదు. దీంతో వాతావరణ కాలుష్యంతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

మాట్లాడుతున్న పీడీ శ్రీధర్‌రెడ్డి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: మహిళలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని డీఆర్డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. వెలుగు కార్యాలయంలో జరుగుతున్న రెండో విడత విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ... విజన్ బిల్డింగ్‌లో 2026-27కు సంబంధించి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. మహిళలు మైక్రో సంస్థల బారిన పడకుండా తక్కువ వడ్డీకి జీవనోపాధుల ద్వారా ఎక్కువ ప్రయోజనం పొందాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ హనుమానాయక్, కోవెలకుంట్ల క్లస్టర్ ఏరియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఏపీఎం శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శోభానాగిరెడ్డి సేవలు చిరస్మరణీయం

విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మంచు మనోజ్ దంపతులు

ఆళ్లగడ్డ, చాగలమర్రి, రుద్రవరం, న్యూస్‌టుడే: దివంగత మాజీ ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు తెదేపా నాయకులు తెలిపారు. మంగళవారం భూమా శోభానాగిరెడ్డి జయంతి సందర్భంగా సినీ నటుడు మంచు మనోజ్, ఆతని సతీమణి నాగమౌనిక శోభా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అభిమానులతో ఆయన ముచ్చటించారు. చాగలమర్రిలో తెదేపా మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయండి

మనోరమకు ఆహ్వానపత్రికను అందిస్తున్న సంఘం నాయకులు

ప్యాపిలి, న్యూస్‌టుడే: ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు వెంకటప్ప నియామకం సందర్భంగా కర్నూలులో సన్మాన సభను ఏర్పాటు చేయనున్నట్లు ఏపీ వైఎస్ ఎస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సి.హెచ్.మనోరమ పేర్కొన్నారు. ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు మంగళవారం ఆమెకు ఆహ్వానపత్రికను అందజేశారు. టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.చంద్రప్ప మాట్లాడుతూ సభకు అధిక సంఖ్యలో గిరిజనులు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రామరాజు, వెంకటేష్, లోక్‌నాయక్, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే కోట్ల

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కోట్ల విజయభాస్కరరెడ్డి క్రీడా ప్రాంగణంలో డోన్ డివిజన్ స్థాయిలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు మంగళవారం క్రీడా పోటీలను నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బోధనలోనే కాకుండా క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తి ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల్లోనూ పెంపొందుతుందని తెలిపారు. త్రోబాల్ తుది పోరులో డోన్ మండల ఉపాధ్యాయినుల జట్టు గెలిచింది. కార్యక్రమంలో ఉప విద్యాధికారి వెంకట్రామిరెడ్డి, ఎంఈవోలు ప్రభాకర్, రఘునాయక్, సోమశేఖర్, వెంకటేశ్వరనాయక్, స్వరూప, వెంకటేశ్వరరెడ్డి, సి.టి.అబ్రహం, మహేశ్వరరెడ్డి, తెదేపా రాష్ట్రకార్యదర్శి వలసల రామకృష్ణ, నాయకులు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్రాయి గ్రామాన్ని మంగళవారం సందర్శించి రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం సరఫరా చేసిన వేరుసెనగ విత్తనాల ప్యాకెట్లను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. చనుగొండ్ల గ్రామంలో ఎంపీపీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, బోధనా పద్ధతులు, భవనాల పరిస్థితిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం మెనూ, నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పూజల్లో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

బేతంచెర్ల,న్యూస్‌టుడే: స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో పడిపూజ సందర్భంగా దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం ఆలయ కార్యదర్శి బచ్చు సుబ్రహ్మణ్యం, గురుస్వాములు చిన్నక్రిష్ణ, చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి మెట్ల పూజ చేశారు. సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై తిరుపాల్, సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: కోటకందుకూరు గ్రామ రహదారిలోని బంగారుపాడులో స్వాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగానంద లక్ష్మీనృసింహస్వామిని అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఆధ్యాత్మికం

సేవలు చేయడంలోనే ఆత్మసంతృప్తి

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: పేద వారికి చేసే సేవలో ఆత్మసంతృప్తి దాగిఉందని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రం కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దిగువ అహోబిలం ఆలయ ఆవరణలో మంగళవారం యోగి వేమారెడ్డి అన్నదాన సత్రం సంఘం ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 250 మంది పారిశుద్ధ్య సిబ్బంది, పేదలకు దుప్పట్లతో పాటు అల్పాహారం వడ్డించారు. ఈ నెల 30వ తేదీన ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

దుప్పట్లను పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

పోరాట యోధుడు.. షేక్ సాబ్జీ

షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ చరిత్రలో షేక్ సాబ్జీ చిరస్మరణీయుడని, పోరాట యోధుడని సంఘం రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షుడు ఎన్.నరసింహుడు పేర్కొన్నారు. షేక్ సాబ్జీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం యూటీఎఫ్ కార్యాలయంలో మండలశాఖ అధ్యక్షుడు సుదర్శన్ అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జిల్లా గౌరవాధ్యక్షుడు బి.వై.సుబ్బరాయుడులు మాట్లాడుతూ 12వ వేతన సవరణ అమలు చేయాలని, డీఏ బకాయిలు విడుదల చేయాలని డిమాండు చేశారు. నాయకులు వీరమనోహర్‌రెడ్డి, మాణిక్యంశెట్టి, రామమూర్తి, రామాంజినాయక్, లతీఫ్, రహీం, గోపాల్ పాల్గొన్నారు.

రహదారి పన్నుల చెల్లింపు తప్పనిసరి

బస్సు చోదకుడికి జరిమానా విధిస్తున్న ఎంవీఐ క్రాంతికుమార్, సిబ్బంది

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించడం తప్పనిసరి ఎంవీఐ క్రాంతికుమార్ తెలిపారు. డోన్ సమీపంలో రహదారిపై ఎంవీఐ తన సిబ్బందితో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రహదారి నిబంధనలు పాటించని నాగాలాండ్‌కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌కు రూ.4,42,500 జరిమానా విధించినట్లు తెలిపారు.

ఏకీకృత కుటుంబ సర్వేపై శిక్షణ

ప్యాపిలి, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ భారతి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలకు సర్వేపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబరు 15 నుంచి జనవరి 12వ తేదీ వరకు ప్రభుత్వం ఇంటింటి సర్వే నిర్వహిస్తోందన్నారు.

సంక్షిప్త సమాచారం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో అన్నప్రసాద వితరణ పథకానికి డోన్‌కు చెందిన జి.గోకుల్ రూ.లక్ష, గోసంరక్షణ పథకానికి జి.సాయినిఖిల్ రూ.లక్ష విరాళంగా అందజేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: చిన్నారులను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పట్టణ ఎస్సై నగీనా అన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రంలో పిల్లలపై లైంగిక దాడుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ సెక్షన్‌లో పనిచేసే సిబ్బంది పెద్దస్వామిరెడ్డి, టీఎస్ నాగరాజు, సురేష్ రావులు మంగళవారం పదవీవిరమణ పొందారు. ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సన్మానసభను నిర్వహించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ఇటీవల అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకులం విద్యార్థిని పి.సుసన్న పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాలికను ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి సత్కరించి అభినందించారు.

అవుకు, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సామాజిక ఆరోగ్యకేంద్రం పర్యవేక్షకుడు డాక్టర్ అభినయ్ తెలిపారు. ఈనెల 21న కార్యక్రమం నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వీసుల్లో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎం షరీఫ్ మంగళవారం అన్నారు.

శెట్టివీడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: శెట్టివీడు సచివాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో తారకేశ్వరి మంగళవారం తనిఖీ చేశారు. పలు దస్త్రాలను పరిశీలించారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మాదాసి కురువ, మాదారి కురువ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ వారు సంఘం అభివృద్ధి కోసం చీటీల ద్వారా సంఘానికి నిధులు ఉండాలనే ఉద్దేశంతో కొంత డబ్బు జమ చేసినట్లు మాదాసి కురువ, మాదారి కురువ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమలింగం పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు క్రీడల్లో రాణించాలని, బనగానపల్లికి మంచి పేరు తీసుకురావాలని మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు సొంత నిధులతో క్రికెట్ కిట్లు మంగళవారం అందజేశారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక పీహెచ్‌సీలో ఆశాకార్యకర్తలకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి ముఖేశ్‌కుమార్ నిర్వహించారు.

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: నందివర్గం గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ కార్యకర్త చిన్నఈశ్వరయ్య (75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. తెదేపా నేత బీసీ ఇందిరమ్మ గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన దివ్యాంగుడు గుండా రవికుమార్ 54వ సారి రక్తదానం చేశారు.

సంజామల, న్యూస్‌టుడే: నొస్సం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వారి ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ నేరాలపై కళాకారుల పాటల ద్వారా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

దొర్నిపాడు, న్యూస్‌టుడే: స్థానిక రైతు సేవా కేంద్రంలో కోవెలకుంట్ల ఏడీఏ సుధాకర్ ఆధ్వర్యంలో రైతుల శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు.

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: ఆటల్లో పోటీ పడే ప్రతి క్రీడాకారునికి ఆత్మస్థైర్యం అవసరమని ఉయ్యాలవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఖోఖో క్రీడాకారులతో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

పేదల సేవలో పెద్దలు

■ నేడు జాతీయ పింఛనర్ల దినోత్సవం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: దశాబ్దాల తరబడి సాగిన ఉద్యోగ జీవన ప్రస్థానంలో అలసిన జీవితాలకు వేదిక.. విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు అభయం ఇచ్చే ధామం పింఛనర్ల సంఘం. డోన్‌లో 1987లో ఉప తహసీల్దార్‌గా పదవీ విరమణ పొందిన నరసింగరావు ఆధ్వర్యంలో పింఛనర్ల సంఘాన్ని స్థాపించారు. సంఘం సీనియర్ నాయకులు పింఛనర్ల సమైక్యతకు, సంఘం అభివృద్ధికి కృషి చేశారు. బుధవారం జాతీయ పింఛనర్ల దినోత్సవం సందర్భంగా కథనం.

అన్నదానం చేస్తున్న సంఘం సభ్యులు

సభ్యుల సహకారంతో..

డోన్ తాలూకా అధ్యక్షుడిగా కె.ఎన్.భాను సింగ్, ప్రధాన కార్యదర్శిగా బి.గాలయ్య, కోశాధికారిగా జి.గోపాల్, గౌరవాధ్యక్షులుగా జి.దత్తాత్రేయశర్మ, అసోసియేట్ అధ్యక్షుడిగా సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడు ఎన్.నరసింహుడు, ఉప కార్యదర్శి బి.రామకృష్ణారెడ్డి, సలహాదారుడిగా పి.మౌలాలి, ఆర్గనైజర్లు వి.దాసప్ప, రామదాసు రెడ్డితో పాటు 10 మంది సభ్యులతో కార్యవర్గం కొనసాగుతోంది. సుమారు 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు. సంఘం పటిష్టతకు కృషి చేస్తూ సభ్యుల సహాయ, సహకారాలతో రెండంతస్తుల భవనాన్ని నిర్మించారు.

సంఘం తరఫున సేవలు

☛ వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవీ విరమణ పొందిన వారి సమస్యల కోసం ఉద్యమిస్తూ సంఘం ఉనికిని చాటుతున్నారు.

☛ పింఛనర్లకు బ్యాంకు రుణాలు పొందేందుకు సంఘం తరఫున సాయం చేయడం.

☛ పింఛనర్లకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు.

☛ పట్టణంలో ఏటా జనవరి 26న, ఆగస్టు 15న ఇతర జాతీయ దినోత్సవాల్లో అన్నదానం, దుప్పట్ల పంపిణీ చేస్తున్నారు.

సంఘం అభ్యున్నతికి కృషి

– కె.ఎన్.భానుసింగ్, బి.గాలయ్యా, పింఛనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు

ప్రభుత్వ శాఖలకు సంబంధించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సంఘంలో చేర్చుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తున్నాం. పింఛనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం. సంఘం అభ్యున్నతికి మరింత కృషి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తును వృథా చేయకుండా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని విద్యుత్తుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కమలాకర్‌రావు ప్రజలకు సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలో ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో విద్యుత్తు శాఖ అధికారులు నాగేంద్ర, మధుసూదన్‌రెడ్డి, మద్దిలేటి, నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వినియోగదారులు విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని డీఈఈ సతీశ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్లలో విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యుత్తు ఉద్యోగులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డీఈఈ మాట్లాడుతూ... అవసరాన్ని బట్టి విద్యుత్తును వాడాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రామ్మోహన్ పాల్గొన్నారు.

డోన్ పట్టణం: ర్యాలీని ప్రారంభిస్తున్న విద్యుత్తు అధికారులు

కోవెలకుంట్ల: కూడలిలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పెళ్లి ఇష్టంలేక యువకుడి ఆత్మహత్య

చాగలమర్రి, న్యూస్‌టుడే: వైఎస్సార్ కడప జిల్లా రాజుపాళెం మండలంలోని వెల్లాల గ్రామ పొలాల్లో మంగళవారం చాగలమర్రి మండలం గొట్లూరు గ్రామానికి షేక్ పెద్దమీరావలి(24) అనే యువకుడు పెళ్లి ఇష్టం లేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. ఎస్ఐ వివరాల మేరకు. పెద్దమీరావలికి నంద్యాల జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన యువతితో పెళ్లి ఖాయం చేశారు. పెళ్లి తేదీ దగ్గరపడేకొద్దీ మానసిక ఒత్తిడికి గురయ్యాడు. తనకు పెళ్లి ఇష్టం లేదని మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం వెల్లాల సమీపంలోని పొలాల్లోకి వెళ్లి మ్యాంగో జ్యూస్‌లో విషపు గుళికలు కలుపుకొని తాగి బలవన్మరణం చెందారని ఎస్ఐ చెప్పారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఎంబాయి గ్రామానికి చెందిన బోయ రాముడు(71) అనే వృద్ధుడి భార్య కొన్ని రోజుల కిందట మృతిచెందారు. భార్య చనిపోవడంతో ఒంటరి జీవితం భరించలేక ఈనెల 14న రాముడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై చెప్పారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.సుదర్శన్‌బాబు సూచించారు. అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వైద్యాధికారులతో సమావేశమయ్యారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేలా వైద్య సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు.

వైద్యులకు సూచనలిస్తున్న డా.సుదర్శన్‌బాబు

(c) eenadu

ఈనాడు
పల్నాడు

సర్వేజనా సుఖినోభవంతు!

18 నుంచి ఏకీకృత కుటుంబ సమాచార సేకరణ

సత్తెనపల్లి, మాచర్ల, న్యూస్‌టుడే

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏదైనా సంక్షేమ.. అభివృద్ధి పథకం కొత్తగా అమల్లోకి తెస్తే సర్వే చేయాల్సి వస్తోంది. హౌస్ హోల్డ్, క్యాస్ట్, వెల్ఫేర్.. ఇలా ఎన్నో రకాల సర్వేలు గతంలో జరిగాయి. భవిష్యత్తులో సర్వేల అవసరం లేని విధంగా ప్రజల సమగ్ర సమాచార సేకరణకు కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. ఏకీకృత కుటుంబ సర్వే పేరిట ప్రతి కుటుంబం.. అందులోని ప్రతి సభ్యుడి సమాచారాన్ని పక్కాగా సేకరించనుంది. తద్వారా సంక్షేమ పథకాలు, పౌరసేవల్ని మరింత నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా అమలుచేసే ఆలోచన చేస్తోంది. ఈ నెల 18 నుంచి జిల్లాలో సర్వే ప్రారంభం కానుంది.

జిల్లాలో ఇలా..

గ్రామ, వార్డు సచివాలయాలు: 538

మొత్తం క్లస్టర్ల సంఖ్య : 10,753

సర్వే చేయాల్సిన కుటుంబాలు : సుమారు 7.50 లక్షలు

మొత్తం జనాభా : సుమారు 21 లక్షలు

సర్వేలో పాల్గొనే ఉద్యోగులు : 4 వేల మంది

యాప్‌లో నమోదు

సర్వే నిర్వహణకు యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యుఎఫ్ఎస్) యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఇందులో కుటుంబం, వ్యక్తుల సమాచారం నమోదు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు నివాస ధ్రువీకరణకు సొంతిల్లు అయితే ఆ ఇంటికి సంబంధించి దస్తావేజులు, ఇంటి పన్ను రసీదులు లాంటివి.. విద్యార్హతకు సంబంధించి మార్కుల జాబితాలు, టీసీలు లాంటివి ఆన్‌లైన్లో నమోదు చేయాలి. ప్రతి సమాచారానికి డాక్యుమెంట్ ఆధారం తీసుకోవాలి. కుటుంబంలో ఒకరి నుంచి వివరాలు తీసుకుంటే సరిపోదు. అందరి సమాచారంతోపాటు ధ్రువీకరణకు వారి వేలిముద్ర, ముఖ నమోదు లేదా ఓటీపీ నమోదు చేయాల్సి ఉంటుంది.

వివరాల సేకరణలో సచివాలయ ఉద్యోగిని

వారే కీలకం..

సర్వేలో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు కీలకం కాబోతున్నారు. మంగళవారం జిల్లావ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాల్లో వారికి శిక్షణ ఇచ్చారు. ఒక్కో సచివాలయ ఉద్యోగి 200 నుంచి 250 కుటుంబాల సమాచారాన్ని (మూడు, నాలుగు క్లస్టర్లు) సేకరించాల్సి ఉంటుంది. సర్వే నుంచి ఏఎన్ఎంలను మినహాయించారు. జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సర్వేను పర్యవేక్షించనున్నారు. వచ్చే నెల 12వ తేదీలోపు సర్వే పూర్తి చేయాలనే లక్ష్యం ఉంది. సర్వేకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులా?

18న పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్‌తో ఫోన్‌ఇన్

ఈనాడు డిజిటల్, నరసరావుపేట: ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారా? మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారా? తేమ శాతం విషయంలో సందేహాలున్నాయా? నాణ్యమైన ధాన్యానికి కూడా మద్దతు ధర లభించడం లేదా? కొనుగోలు కేంద్రాల్లో మీకే మైనా సమస్యలు ఎదురవుతున్నాయా? మంచి ధర రావాలంటే ఏం చేయాలి? తదితర విషయాలను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ నారదముని దృష్టికి తీసుకొచ్చే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు ఫోన్ చేస్తే చాలు ఆయన సమాధానాలు ఇస్తారు. సందేహాలను నివృత్తి చేస్తారు.

ఈనాడు మీతోడు

77029 90280 | తేదీ: గురువారం 18-12-25 | సమయం: ఉదయం 11.30 నుంచి 1 గంట వరకు

మట్టిని మింగేస్తున్నారు!

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలోనే మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. ఒకటి రెండుసార్లు కాదు.. ఇప్పటికే అనేకసార్లు భారీగా తవ్వేయడంతో ఆయా ప్రాంతాలు చెరువుల్ని తలపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే రెవెన్యూ సిబ్బంది వచ్చి అడ్డుకుని కొన్ని రోజుల వరకు తవ్వకాలు జరగకుండా చూస్తున్నారు. తర్వాత షరామామూలుగా మట్టిని తరలించుకుపోతున్నా.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా పట్టడం లేదు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు

వెంచర్లకు అమ్ముకుంటూ..

జిల్లా కేంద్రంలో భారీగా వెంచర్లు వెలుస్తున్నాయి. ఇవి అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. అధికార పార్టీని అడ్డం పెట్టుకుని కొందరు ప్రభుత్వ భూముల్లో మట్టిని తవ్వేసి వెంచర్లకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. నరసరావుపేటకు చుట్టుపక్కల గ్రామాలైన ములకలూరు, కోటప్పకొండ, అర్వపల్లి, కాకాని, ఉప్పలపాడు సమీప ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. టిప్పర్ లారీ లోడు రూ.6 వేల నుంచి రూ.10 వేల మధ్య విక్రయిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు.



ములకలూరులో తవ్వకాల ఆనవాళ్లు

భారీ గొయ్యి

❖ నరసరావుపేట మండలం ములకలూరు సర్వే నంబరు 673లో మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటి వరకు రెండున్నర ఎకరాల్లో మట్టిని తవ్వేశారు. సర్వే నంబరు 673బిలో 13 ఎకరాల అసైన్డ్ భూమిలో కూడా తవ్వారు. మట్టి తవ్విన ప్రదేశాల్లోని భారీ గుంతల్లో నీరు నిలిచి చెరువుల్ని తలపిస్తూ ప్రమాదకరంగా మారాయి.

❖ ఇంత జరుగుతున్నా స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారులు కదలిక ఉండటం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే వెళ్లి తనిఖీ చేస్తున్నారు తప్పితే.. వారికి వారుగా వెళ్లి అనుమతులు లేవని తవ్వకాలను ఆపిన దాఖలాలు లేవు. విజిలెన్స్ అధికారులు మాత్రం ఆకస్మిక తనిఖీలు చేస్తూ మట్టి తవ్వకాల్ని అడ్డుకుంటున్నారు. ఈ నెల 15న రాత్రి ములకలూరులో మట్టి తవ్వకాల్ని విజిలెన్స్ శాఖ అధికారులు అడ్డుకుని భారీ యంత్రాలను సీజ్ చేశారు.

పట్టణాల్లో... చాయ్ రస్తాలు

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉపాధి కల్పించేందుకు కూటమి ప్రభుత్వం చాయ్ రస్తా పేరిట టీ దుకాణాలు ఏర్పాటు చేయబోతోంది. జిల్లాలో టీ విక్రయం నానాటికి పెరుగుతోంది. వాటి వ్యాపారం రూ.లక్షల్లో ఉంటోంది. ప్రైవేటు వ్యక్తులు.. సంస్థల ప్రతినిధులు వివిధ రకాల పేర్లతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఫ్రాంఛైజీలకు రూ.లక్షలు వసూలుచేస్తున్నారు. ఈ క్రమంలో మెప్మా సభ్యుల ఆర్థిక స్వావలంబనకు టీ, అరకు కాఫీలతో చక్కటి ఉపాధి కల్పించేలా కసరత్తు జరుగుతోంది.

పట్టణ స్వయం సహాయక సంఘాలు 9,061

సంఘాల్లో క్రియాశీలక సభ్యుల సంఖ్య 86,251

అరకు కాఫీ విక్రయ దుకాణాలు

జిల్లాలో ఆరు పట్టణాలు, రెండు నగర పంచాయతీలున్నాయి. ప్రతి పురపాలికలో ఒక చాయ్ రస్తా.. మరొక అరకు కాఫీ విక్రయ దుకాణం ఏర్పాటుకు మెప్మా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ప్రయాణికుల రద్దీ ఉండే ప్రాంతాలను పట్టణాల్లో గుర్తిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కూడళ్లు, ఆసుపత్రులు, విద్యాలయాలు, మార్కెట్ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయబోతున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని తాలూకా సెంటర్‌లో చాయ్ రస్తా ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించారు. నరసరావుపేట పట్టణంలోని పల్నాడు బస్టాండ్, పిడుగురాళ్ల పోలీసు స్టేషన్ సమీపంలో అరకు కాఫీ దుకాణాల ఏర్పాటుకు స్థలాల్ని ఎంపిక చేశారు. మిగిలిన పట్టణాల్లోనూ కసరత్తు జరుగుతోంది.

శిక్షణ ఇస్తారు.. రుణం ఇప్పిస్తారు

టీ దుకాణాల ఏర్పాటుకు ముందుకొచ్చే మహిళలకు 20 నుంచి 25 రకాల టీల తయారీపై శిక్షణ ఇస్తారు. తర్వాత చాయ్ రస్తా ఏర్పాటుకు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తారు. మెనూ, బ్రాండ్, మార్కెటింగ్‌ను డిజిటల్ విధానంలో చేపడతారు. టీ, కాఫీ తయారీకి అధునాతన సాంకేతికతతో కూడిన యంత్రాలను ఉపయోగిస్తారు. ఆయా సంఘాల్లో ఆరుగురు సభ్యులను ఎంపిక చేస్తారు. వారికి చాయ్ రస్తా ఏర్పాటుకు రూ.6 లక్షల వరకు రుణాన్ని మంజూరు చేయిస్తారు. అరకు కాఫీకి కూడా ఇదేవిధంగా ప్రభుత్వ స్థలం కేటాయించడంతోపాటు రుణం ఇప్పిస్తారు.

సూర్యలంకకు కొత్త అతిథులు

బాపట్ల జిల్లా సూర్యలంక సమీపంలోని ముత్తాయపాలెం అటవీ ప్రాంతం జీవ వైవిధ్యానికి పట్టుగొమ్మగా నిలుస్తోంది. విదేశీ, స్వదేశీ పక్షులు శీతాకాలంలో విడిదికి వస్తున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతంలో ఉండే పెద్ద ఉల్లంకి పక్షులు ఏటా మన దేశంలో తీర ప్రాంతానికి వలస వస్తుంటాయి. అవి ముత్తాయపాలెం అడవుల్లోని చిత్తడి నేలల్లో కనిపించాయి. ఉత్తర ఆసియా, ఉత్తర యూరప్ దేశాల్లో ఉండే పచ్చకాళ్ల ఉల్లంకి పక్షులు సూర్యలంక సమీపంలోని చిత్తడి నేలల్లో సందడి చేస్తున్నాయి. వేల కి.మీ. దూరం నుంచి ప్రయాణించి ఇవి ఇక్కడికి వచ్చాయి. దట్టమైన మడ అడవుల్లో నివసించే నల్లతల బుచ్చిగాడు పక్షి (బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్) తీరంలో సంచరిస్తుండగా పర్యాటకులు కెమెరాల్లో క్లిక్‌మనిపిస్తున్నారు. ఉత్తర భారతదేశంలో ఎక్కువగా కనిపించే అడవి గోరింక పక్షులు అతి శీతల పరిస్థితుల నుంచి రక్షించుకోవడానికి తీరంలోని అటవీ భూములకు వలస వచ్చాయి. బాపట్లకు చెందిన పర్యావరణ వేత్త రమణకుమార్ వీటిని గుర్తించారు. – న్యూస్‌టుడే, బాపట్ల

నల్లతల బుచ్చిగాడు పక్షి

పచ్చ కాళ్ల ఉల్లంకి పక్షి

పెద్ద ఉల్లంకి పక్షి

పొదుపు.. భావితరాలకు వెలుగు

ఇంధన పొదుపుపై అవగాహన ప్రచారం ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట, న్యూస్‌టుడే

ఒక యూనిట్ విద్యుత్తు ఆదా.. రెండు యూనిట్ల ఉత్పత్తికి సమానం. విద్యుత్తు పొదుపుతో ఇం'ధనం' ఆదా అవుతుంది. రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖలు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నాయి. ఇంధన పొదుపుపై అందరికీ అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపడుతున్నాయి.

❖ ఒక యూనిట్ విద్యుత్తు తయారీకి సుమారు 700 గ్రాముల బొగ్గు ఖర్చు చేయాల్సి వస్తుంది. తద్వారా గాలి కాలుష్యం అవుతుంది. పర్యావరణం దెబ్బతింటుంది.

ఇలా చేయాలి

విద్యుత్తు ఎంతో విలువైంది. వృథా కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. చిన్నపాటి జాగ్రత్తలతో పొదుపు చేయవచ్చు. అదెలాగో విద్యుత్తు శాఖ ఎస్ఈ విజయ్‌కుమార్ వివరించారు.

❖ సంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడీ బల్బులు వాడాలి. ❖ ఎలక్ట్రానిక్ వస్తువులు రిమోట్‌తో ఆపి, స్విచ్ వద్ద ఆఫ్ చేయాలి. ❖ మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్లు ఉన్న గృహోపకరణాలు వాడాలి. వాటితో 30 శాతానికి పైగా విద్యుత్తు ఆదా అవుతుంది. ❖ ఒక ఏసీ 30 ఫ్యాన్లతో సమానం. స్టార్ రేటెడ్ ఏసీ సెట్టింగ్‌లో ఒక పాయింట్ తగ్గించడం ద్వారా దాదాపు 6 శాతం కరెంట్ ఆదా అవుతుంది.

❖ రైతులు వ్యవసాయ అవసరాలకు స్టార్ రేటింగ్ కలిగిన మోటార్లు వాడాలి.

❖ విద్యుత్తు ఆదాపై అందరికీ అవగాహన కల్పించేలా ప్రదర్శనలు, చైతన్య సమావేశాలు, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.

వివాహమా.. సిబిల్ స్కోరెంత!

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్

ఆర్థిక క్రమశిక్షణపై ఆరా తీస్తున్న తల్లిదండ్రులు

గతంలో ఆడపిల్లలకు వివాహం చేయాలంటే అబ్బాయికి ఇల్లు, మంచి ఉద్యోగం ఉంటే చాలు అనుకునేవారు. పిల్లను బాగా చూసుకుంటాడని సంబంధం కుదుర్చుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది. కొందరు తల్లిదండ్రులు సదరు యువకుల గురించి ఆరా తీస్తున్నారు. ఆర్థిక క్రమశిక్షణ గురించి తెలుసుకుంటున్నారు. అందుకు సిబిల్ స్కోర్‌ను పరిశీలిస్తున్నారు. అది ఏ మాత్రం బాగోలేకున్నా, చెక్‌బౌన్స్ కేసులున్నా, క్రెడిట్ కార్డు ఓవర్ డ్యూస్, సెటిల్‌మెంట్స్ ఉన్నా మాకొద్దు మీ సంబంధం అని చెప్పేస్తున్నారు. కుమార్తెను ఇచ్చి పెళ్లి చేసేందుకు కొందరు తల్లిదండ్రులు యువకుల వ్యక్తిత్వం, సంపాదన, కుటుంబ నేపథ్యంతోపాటు ఆర్థిక క్రమశిక్షణ గురించి తెలుసుకుంటున్నారు.

➺ రేపల్లెకు చెందిన ఓ యువకుడు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ నెలకు రూ.లక్షకు పైగా సంపాదిస్తున్నారు. పెళ్లిచూపులకు వచ్చిన అమ్మాయి తల్లిదండ్రులు యువకుని సిబిల్ స్కోర్ తెలుసుకుని సంబంధం వద్దని వెళ్లిపోయారు.

యువకులూ జాగ్రత్త.. సిబిల్ స్కోర్‌తో ఒక వ్యక్తి ఆర్థిక స్థితిగతులు తెలుసుకునే అవకాశం ఉంది. అతను ఏయే బ్యాంకుల్లో ఎంతెంత మొత్తం రుణాల రూపంలో తీసుకున్నాడు. అవి ఏ రకం వాయిదాలు, సమయానికి చెల్లిస్తున్నాడా లేదా ఏమైనా ఓవర్ డ్యూస్ ఉన్నాయో తెలుసుకోవచ్చు. ఫైనాన్స్ కంపెనీల నుంచి రుణాలు తీసుకున్నా ఇట్టే తెలిసిపోతుంది. 750 పాయింట్ల కంటే ఎక్కువగా ఉంటే సిబిల్ స్కోర్ బాగున్నట్లు. అంతకన్నా తక్కువ ఉంటే ఆర్థిక క్రమశిక్షణ అంతగా లేనట్లే. ఈ నేపథ్యంలో పెళ్లికాని ప్రసాదులు సిబిల్ స్కోరుపై జాగ్రత్త వహిస్తే మేలు. లేకుంటే పెళ్లి తంతు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది.

అమ్మకు కడుపు కోత

విచ్చలవిడిగా శస్త్ర చికిత్సలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

నరసరావుపేట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గత ఎనిమిది నెలల్లో 328 ప్రసవాలు జరిగితే అందులో 292 శస్త్ర చికిత్సలే ఉన్నాయి. పిడుగురాళ్లలోని నెట్‌వర్క్ ఆసుపత్రిలో 267 ప్రసవాలకు 223 శస్త్ర చికిత్సలే చేశారు.

ఉమ్మ నీరు తగ్గింది.. వెంటనే పురుడు పోయాలి. లేదంటే బిడ్డకు ప్రమాదమని భయపెడుతూ కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టారాజ్యంగా శస్త్రచికిత్స(సిజేరియన్లు)లు చేస్తున్నారు. తల్లీబిడ్డకు ఆపద ఏర్పడే క్లిష్ట సమయాల్లో చేయాల్సిన సిజేరియన్లను కుంటి సాకులతో విచ్చలవిడిగా చేసేస్తున్నారు. ఆసుపత్రి స్థాయిని బట్టి రూ.25 వేల నుంచి రూ.50 వేలు.. కొన్నిసార్లు రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. శస్త్ర చికిత్సల పేరుతో పెద్దఎత్తున నగదు వసూలుచేస్తున్నా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల తనిఖీలు కానరావట్లేదు.

జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు..

ఆసుపత్రులు	మొత్తం ప్రసవాలు	శస్త్ర చికిత్సలు	శస్త్ర చికిత్సల శాతం
ప్రైవేటు	10,265	7,342	71.52
ప్రభుత్వ	4,996	2,239	44.81

నోటీసులిచ్చాం.. అవగాహన కల్పిస్తున్నాం.. జిల్లాలో ఆందోళనకర రీతిలో సిజేరియన్లు చేస్తున్న 50 ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించి నోటీసులు ఇచ్చామని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి తెలిపారు. నిఘాపెట్టి శస్త్ర చికిత్సలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవాల నిమిత్తం వచ్చే గర్భిణులకు సాధారణ ప్రసవంతో కలిగే ప్రయోజనాలు, సిజేరియన్లతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రిలో ప్రసవానంతర సేవల్లో బాలింతలు

ఆరోగ్యానికి ముప్పు

గర్భిణులకు మొదటి కాన్పునకు ఆపరేషన్ చేస్తే రెండో ప్రసవానికి తప్పనిసరిగా శస్త్ర చికిత్స చేయాల్సి ఉంటుంది. మూడోసారి కోత కోస్తే తల్లి ప్రాణానికి ముప్పు ఉంటుంది. శస్త్ర చికిత్స చేయించుకున్న వారు జీవితాంతం వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. ఇందులో వెన్నెముక సమస్య ప్రధానమైనది. రక్తపోటు, మధుమేహం, గైనిక్ సమస్యల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ❖ ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం 15 శాతం వరకు సిజేరియన్లు చేయొచ్చు. జిల్లాలోని కొన్ని ఆసుపత్రుల్లో 70 నుంచి 90 శాతం సిజేరియన్లు చేస్తున్నారు.

రైతేరాజు: సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా! మిరపలో యాజమాన్య పద్ధతులు 6లో

ఏ లింగారెడ్డి..?

గ్రామంలో ఈ పేరు సాధారణం

లింగారెడ్డి ఎవరండి ఇక్కడ అని ఎవరైనా ఆ ఊరికి వెళ్లి అడిగితే వచ్చే సమాధానం ఏ లింగారెడ్డి కావాలండి?. ప్రతి ఇంట్లో లింగారెడ్డిలు ఉండటంతో ప్రతిసారి తికమక పడాల్సిన పరిస్థితి మండలంలోని చాగంటి వారిపాలెంలో ఉంది. గ్రామంలోని మర్రికొర్రి లింగమయ్యస్వామి పేరును మారూరి (ఇంటి పేరు) వంశస్థులు తమ మొదటి సంతానానికి లింగం అని వచ్చేలా పేరు పెట్టే ఆచారం వందేళ్లకు పైబడి కొనసాగుతోంది. లింగారెడ్డి, రామలింగారెడ్డి, రామలింగమ్మ, లింగేశ్వరి, లింగమ్మలు ఇక్కడ వందల్లో ఉన్నారు. మారూరి వంశస్థులే కాకుండా మిగిలిన సామాజికవర్గాల వారూ అవే పేర్లు పెట్టుకుంటారు. ఈ కారణంగా వారి వృత్తి, వీధి, తండ్రి లేదా తల్లి పేర్లలో ఒక దాంతో గుర్తు పట్టాల్సిన పరిస్థితి ఉంది. గ్రామంలో సుమారు 1,200 కుటుంబాలు నివాసముండగా 350 కుటుంబాల వరకు లింగమయ్యస్వామి పేరుతో అనుసంధానమై ఉండటం పరిశీలనాంశం. – న్యూస్‌టుడే, ముప్పాళ్ల

చాగంటివారిపాలెంలో కొలువైన మర్రికొర్రి లింగమయ్యస్వామి

బంగారం దుకాణాల్లో తనిఖీలు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలోని బంగారం దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గుంటూరు జాయింట్ కంట్రోలర్ ఎం.ఎల్.ఎస్.మాధురి, నరసరావుపేట ఇన్‌ఛార్జి అసిస్టెంట్ కంట్రోలర్ సునీల్‌రాజ్, ఇన్‌స్పెక్టర్ శ్రీకర్ తనిఖీల్లో పాల్గొన్నారు. బంగారం కొనుగోలు చేసిన వారికి ఇచ్చే బిల్లుల్లో రాళ్లు, బంగారం బరువు కలిపి రాస్తుండటాన్ని గుర్తించి మూడు దుకాణాలపై కేసులు నమోదు చేశారు. జాయింట్ కంట్రోలర్ మాధురి మాట్లాడుతూ రాళ్ల బరువు, బంగారం బరువు కలిపి రాయడం నేరమని, రాళ్లలో కొన్ని విలువైనవి ఉంటాయని, కొన్ని విలువ లేనివి ఉంటాయని, రెండు కలిపి బిల్లు రాస్తే కొనుగోలుదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కొనుగోలుదారుల్ని మోసం చేసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తూకం వేసే కాటా పరిశీలిస్తున్న జాయింట్ కంట్రోలర్ మాధురి

2,086 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఖరీఫ్ (2025-26) సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా జిల్లాలో 283 మంది రైతుల నుంచి రూ.4.95 కోట్ల విలువైన 2,086.68 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం తెలిపారు. ఇప్పటి వరకు 41 మంది రైతులకు రూ.80 లక్షలు చెల్లించామని, మిగిలిన రూ.4.15 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

యూరియాకు కొరత లేదు.. జిల్లాలో రబీ సీజన్‌కు 66,806 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. డిసెంబరు చివరి నాటికి 32,873 మెట్రిక్ టన్నులు అవసరం కాగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 46,052 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాకు ఈ నెలాఖరుకు 3,200 మెట్రిక్ టన్నుల యూరియా రానుందన్నారు.

తెదేపా అధ్యక్షుడిగా శ్రీధర్ కొనసాగింపు!

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా నరసరావుపేట లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొమ్మాలపాటి శ్రీధర్‌ను కొనసాగించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్ నుంచి ఈయన అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. త్రీమెన్ కమిటీ సభ్యులు ఈయనతో పాటు మరో ముగ్గురి పేర్లను ప్రతిపాదించారు. అధిష్ఠానం మాత్రం కొమ్మాలపాటినే కొనసాగించడానికే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. కొమ్మాలపాటి శ్రీధర్ పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యేగా 2009, 2014 ఎన్నికల్లో గెలుపొందారు. స్వగ్రామం పెదకూరపాడు. జీవీ ఆంజనేయులు చీఫ్ విప్ అయ్యాక శ్రీధర్‌ను లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడిని చేశారు. మరోవైపు జిల్లా ప్రధాన కార్యదర్శిగా మూడు పేర్లు ప్రతిపాదించగా.. పిడుగురాళ్లకు చెందిన సయ్యద్ అమర్ అలీని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. ఈయన గతంలో ఉమ్మడి జిల్లాతో పాటు పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా చేశారు.

వారసత్వ భూముల రిజిస్ట్రేషన్ ఇక సులువు

స్టాంప్ డ్యూటీ తగ్గించిన ప్రభుత్వం

వినుకొండ, న్యూస్‌టుడే: వారసత్వ వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్‌కు అయ్యే ఖర్చును కూటమి ప్రభుత్వం భారీగా తగ్గించింది. రిజిస్ట్రేషన్ విలువ రూ.10 లక్షల లోపు ఉంటే రూ.100.. అంతకు మించితే రూ.1000 స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది. వీలునామా రాయకుండా చనిపోయిన వ్యక్తికి సంబంధించి ఆస్తిని వారసులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ద్వారా చట్టబద్ధంగా హక్కులు పొందగలుగుతారు.

ఎలా అంటే.. ఇటీవల వరకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయించాలంటే మార్కెట్ విలువ ప్రకారం 1 శాతం స్టాంప్‌డ్యూటీ, రూ.వెయ్యి రిజిస్ట్రేషన్ ఫీజు, రూ.600 సేవా రుసుము చెల్లించాలి. ఉదాహరణకు ఇద్దరు అన్నదమ్ములు వారసత్వంగా సంక్రమించిన రూ.10 లక్షల విలువైన భూమిని తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించాలంటే అందులో ఒకరి భాగానికి ఒక శాతం వంతున రూ.5 వేల స్టాంప్ డ్యూటీ చెల్లించాలి. దానితో పాటు రిజిస్ట్రేషన్ ఫీజు, సేవా రుసుము కలిపి మొత్తం రూ.6600 కట్టాలి. భాగాల పంపిణీలో ఒకరికి ఆస్తి విలువ ఎక్కువ ఉంటే పెరిగిన దానికి అదనంగా 3 శాతం చెల్లించాలి.



❖ తాజా జీవో ప్రకారం ఆస్తి హెచ్చుతగ్గుదలతో సంబంధం లేకుండా రెండు స్లాబ్‌లు పెట్టారు. రూ.పది లక్షల లోపు అయితే స్టాంప్‌డ్యూటీ ఒక్కొక్కరు రూ.100 వంతున, రిజిస్ట్రేషన్ ఫీజు, సేవారుసుము కలిపి మొత్తం రూ.1800 చెల్లిస్తే సరిపోతుంది. గతానికి ఇప్పటికీ రూ.4800 ఖర్చు తగ్గుతుంది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక యజమాని పేరు రికార్డుల్లో (మ్యుటేషన్) నమోదు అవుతుంది.

ఇవి కావాలి.. ఆస్తి పేరున్న యజమాని మరణ ధ్రువపత్రం, వారసుల ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకురావాలి. వెబ్‌ల్యాండ్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ఆటోమ్యుటేషన్ జరుగుతుంది. ఇవి వ్యవసాయ భూములకు మాత్రమే వర్తిస్తుంది. వీలునామా లేని ఆస్తులను వారసులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రయోజనం కలుగుతుందని జిల్లా స్టాంప్స్, రిజిస్ట్రేషన్ అధికారి రామ్‌కుమార్ తెలిపారు.

పెన్షనర్లకు సైబర్ వల

అప్రమత్తంగా లేకుంటే కష్టాలే

నరసరావుపేట, న్యూస్‌టుడే

వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసి రిటైరైన నరసరావుపేటకు చెందిన ఉద్యోగికి పెన్షన్ కార్యాలయం పేరిట ఫోన్ కాల్ వచ్చింది. మీ లైఫ్ సర్టిఫికెట్ అప్‌డేట్ చేయాలని.. లేకుంటే మరుసటి నెల పింఛను ఆగిపోతుందని చెప్పడంతో ఆయన నమ్మేశారు. ప్రాథమిక వివరాలతో పాటు బ్యాంకు ఖాతా, పిన్ నంబరు, ఓటీపీ చెప్పడంతో రూ.51 లక్షలు ఖాతా నుంచి క్షణాల్లో మాయమయ్యాయి. సైబర్ నేరగాళ్లు పింఛనుదారులను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారు. కొందరు బ్యాంకులు.. ఖజానా, పీఎఫ్ కార్యాలయాల నుంచి ఫోన్లు చేస్తున్నామంటూ వారిని ఏమార్చి ఖాతాల్లోని నగదును ఊడ్చేస్తున్నారు. జీవిత చరమాంకంలో ఆర్థిక మోసాల బారినపడి విలవిలలాడే పింఛనుదారుల సంఖ్య జిల్లాలో రోజురోజుకు పెరుగుతోంది. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు 11 వేల మంది ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు మరో 5 వేల వరకు ఉన్నారు. బుధవారం నిర్వహించే జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో సైబర్ మోసాలపై చర్చ జరగాల్సిన అవసరముంది.

ఈ జాగ్రత్తలు మరువొద్దు

❖ తెలియని వ్యక్తులకు ఏటీఎం పిన్ నంబరు, బ్యాంకు ఖాతా, ఓటీపీ వివరాలు చెప్పకూడదు. ❖ డిజిటల్ అరెస్టు, మీ కుటుంబ సభ్యులు డ్రగ్స్ తరలిస్తూ పట్టుబడ్డారని, మీ ఇంటికి వచ్చిన పార్శిల్స్‌లో డ్రగ్స్ ఉన్నాయని భయపెడితే నమ్మవద్దు.. భయపడవద్దు. ❖ ఫోన్లలో విసిరే వలపు వలపై ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ❖ జీవన ప్రమాణ ధ్రువపత్రం ఇస్తామంటూ అపరిచితులు ఫోన్ చేస్తే స్పందించవద్దు. మోసపోతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ❖ సైబర్ మోసం బారినపడితే 1930కి సమాచారం అందించి వెంటనే బ్యాంకు ఖాతాను సీజ్ చేయించాలి.

(c) eenadu

ఉపాధి నిధులు పక్కదారి

సామాజిక తనిఖీల్లో వెలుగులోకి..

గురజాల, న్యూస్‌టుడే: గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు పక్కదారి పట్టించినట్లు సామాజిక తనిఖీల్లో గుర్తించారు. గురజాల మండలంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం సామాజిక తనిఖీ బహిరంగ వేదిక నిర్వహించి వివరాలు వెల్లడించారు. గొట్టిముక్కల గ్రామంలో అంగన్‌వాడీ కార్యకర్త శ్యామల, ఆయా శివ పార్వతి ఉపాధి పనులు చేసినట్లు చూపి రూ.4,010 డ్రా చేశారు. ధైద గ్రామంలో 65 మస్తర్లకు ఒకే సంతకం ఉన్నట్లు తనిఖీ బృందం సభ దృష్టికి తీసుకొచ్చింది. లేళ్ల నాగేంద్రం పేరిట 544 జామ మొక్కలు నాటినట్లు రికార్డుల్లో ఉండగా, పొలంలో ఒక మొక్క కూడా లేదన్నారు. దీనికోసం రూ.32 వేలు డ్రా చేశారు. ఉదయం 10 గంటలకు జరగాల్సిన సభ, సాయంత్రం 4 గంటల సమయంలో మొదలైంది. పనుల వివరాలు చకచకా చదివి వినిపించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ సిద్దలింగమూర్తి మాట్లాడుతూ ఉపాధి పనుల్లో అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రికవరీలు చేయిస్తేనే సరిగా పనిచేస్తారేమో అంటూ ఫీల్డ్‌అసిస్టెంట్లు, టీఏలు, ఏపీవోలను ఉద్దేశించి మాట్లాడారు. మస్తర్‌పై సంతకం లేకపోతే ఫీల్డ్‌అసిస్టెంట్‌కు, టీఏకు రూ.2,000 జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవీవో హీరాలాల్, ఏపీడీ సత్యన్నారాయణ, ఏపీఈ విజయ, ఎంపీడీవో గౌసియాబేగం, ఎస్సార్పీ తులసినాయక్, ఏపీవో మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న తనిఖీ సిబ్బంది

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

పసుమర్రు బ్రాంచి -33030
శ్రీరామ్ టవర్స్, కళామందిర్ సెంటర్ దగ్గర, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏ.పి., ఫోన్: 8928233030
Email : ubin0533033@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) : శ్రీమతి షేక్ మౌలాబి, భర్త: షేక్ మాబు, డి.నెం.9-209, జాకీర్ హుస్సేన్ వీధి, చిలకలూరిపేట టౌన్, పల్నాడు జిల్లా, ఎ.పి-522616.
హామీదారు: శ్రీ షేక్ మాబు, తండ్రి: మస్తాన్‌వలి సయ్యద్, డి.నెం.9-209, జాకీర్ హుస్సేన్ వీధి, చిలకలూరిపేట టౌన్, పల్నాడు జిల్లా, ఎ.పి-522616.
విషయం: బ్యాంక్ వారికి శ్రీమతి షేక్ మౌలాబి ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పసుమర్రు బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.30-01-2025న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.11-12-2025న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్-522616, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట టౌన్, జాకీర్ హుస్సేన్ వీధి, డి.నెం.9-209 నందలి శ్రీమతి షేక్ మౌలాబి, భర్త: షేక్ మాబుకు చెందిన నివాస స్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: షేక్ రెహమాన్ యొక్క ఇల్లు, దక్షిణం: మునిసిపల్ బజార్, పడమర: గోపిదేశి సింగయ్య ఆస్థికి ప్రక్కనే గల వజ్రా బ్రహ్మారెడ్డి యొక్క 1.5 అడుగుల ఖాళీ స్థలం, ఉత్తరం: మేకల ధనలక్ష్మి యొక్క ఆస్థి.
స్థలం: పసుమర్రు, తేది: 12-12-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

పసుమర్రు బ్రాంచి -33030
శ్రీరామ్ టవర్స్, కళామందిర్ సెంటర్ దగ్గర, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏ.పి., ఫోన్: 8928233030
Email : ubin0533033@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) : శ్రీ పరిటాల అంజయ్య, తండ్రి: కోటయ్య, డి.నెం.2-302 & 2-303, పరిటాలవారిపాలెం గ్రామం, కుందురు కుగ్రామం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523303, సహ-ఋణగ్రహీత(లు): 1. శ్రీ పరిటాల వీరాంజనేయులు, డి.నెం.2-302 & 2-303, పరిటాలవారిపాలెం గ్రామం, కుందురు కుగ్రామం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523303, 2. శ్రీ చుండూరి రామారావు, డి.నెం.1-137, శావల్యాపురం. కారుమంచి, పల్నాడు జిల్లా(గుంటూరు జిల్లా)-522646.
విషయం: బ్యాంక్ వారికి శ్రీ పరిటాల అంజయ్య ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పసుమర్రు బ్రాంచి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద ది.30-01-2025న డిమాండ్ నోటీసు ద్వారా మిమ్ములను మాకు చెల్లించవలసిన బకాయి మొత్తము నిర్దేశించిన గడువులోపు చెల్లించమని కోరినను, బకాయి మొత్తం నిర్దేశించిన గడువులోపు చెల్లించుటలో మీరు విఫలమైనారు. ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది.11-12-2025న సదరు చట్టంలోని సెక్షన్ 13(4) లోని 6 / 8వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారములతో అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడమైనది.
ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తమును చెల్లించలేదు. అందువలన ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అనివార్యమైనది. ఆస్తి యొక్క రిజర్వుధర మరియు ఇ-వేలం తేదీ మరియు సమయం ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరములు విడిగా జారీచేయబడుతుంది.
కాబట్టి, మీరు బ్యాంకుకి చెల్లించాల్సిన మొత్తాన్ని విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంక్ వెచ్చించిన ఖర్చులతో కలిపి చెల్లించినట్లయితే, ఆస్తి అమ్మకంపై తదుపరి చర్య తీసుకోబడదు మరియు మీరు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం తనఖాఆస్తులను విడిపించుకొను హక్కు కలదు.

స్థిరాస్తి వివరములు
ఆంధ్రప్రదేశ్-523303, ప్రకాశం జిల్లా, సంతమాగులూరు మండలం, పరిటాలవారిపాలెం గ్రామము, కుగ్రామమైన కుందురు గ్రామము, యస్.నెం.129, డి.నెం.2-302 మరియు 2-303 నందు శ్రీ పరిటాల అంజయ్య, తండ్రి : కోటయ్యకు చెందిన రెసిడెన్షియల్ స్థలము అందులో నిర్మించిన బిల్డింగ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : పంచాయతీ రోడ్ 60 అ॥, దక్షిణం : గుంటూరు చంద్రరావు యొక్క ఇళ్ళు 70 అ॥, పడమర : రామాలయం గుడి; ఉత్తరం : కమతం రమణయ్య యొక్క ఇల్లు 70 అ॥లు.
స్థలం: పసుమర్రు, తేది: 12-12-2025 సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏపీపీగా ప్రసాద్

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏపీపీగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది జి.వి.ఎస్ ప్రసాద్‌ను నియమిస్తూ మంగళవారం ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసాద్ 1993-96 సంవత్సరంలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించారు. 1997లో న్యాయవాదిగా నమోదై సీనియర్ న్యాయవాదులు కాంతారావు, ప్రతాప్ వద్ద జూనియర్‌గా సేవలందించారు. గతంలో ఈయన న్యాయవాద సంఘ అధ్యక్షుడిగా పనిచేశారు. జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు.

వైద్యురాలిపై చర్యలు

వినుకొండకు డిప్యూటేషన్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాల గైనకాలజిస్టు బి.అరుణపై చర్యలు తీసుకున్నారు. ఆమెను వినుకొండ ప్రభుత్వాసుపత్రికి డిప్యూటేషన్‌పై పంపిస్తూ మంగళవారం డీఎస్‌హెచ్ ఆసుపత్రుల జిల్లా సమన్వయకర్త డాక్టర్ ప్రసూన ఉత్తర్వులు జారీ చేశారు. ప్రసవానికి ఆసుపత్రికి వచ్చిన బెల్లంకొండకు చెందిన అస్మా అనే గర్భిణి కుటుంబ సభ్యులతో గైనకాలజిస్టు అనుచితంగా ప్రవర్తించడంపై ఈనెల 4న 'వైద్యులకు సంబంధం లేదని రాసిస్తే ఆపరేషన్ చేస్తా' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు విచారణ చేసి నివేదిక అందించారు. దీంతో వినుకొండకు డిప్యూటేషన్‌పై పంపిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వెంటనే ఆమెను సత్తెనపల్లి నుంచి రిలీవ్ చేయాలని సూపరింటెండెంట్‌కు ఆదేశాలు చేశారు.

రైతులకు నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): జిల్లాలో రైతులకు విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా నిరంతరాయంగా అందించాలని ఏపీసీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. నరసరావుపేట మండలం జొన్నలగడ్డలోని జిల్లా విద్యుత్తు కార్యాలయంలో మంగళవారం పల్నాడు సర్కిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యుత్తు వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నియంత్రికల చోరీ జరుగుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్లు మురళీకృష్ణ యాదవ్, టి.వి.ఎస్.ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు ఎస్ఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనామసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

❖ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

రబీ మొక్కజొన్నలో సస్యరక్షణ చర్యలు

గురజాల గ్రామీణం: రబీలో మొక్కజొన్న సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలను పిడుగురాళ్ల ఏడీఏ శ్రీ కృష్ణదేవరాయలు సూచిస్తున్నారు. ✦ మొక్కజొన్న పంట 30 రోజుల దశలో పేనుబంక ఆశిస్తుంది. ఆకులు పసుపు రంగులోకి మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు డైమిథోయేట్ మందు రెండు మిల్లీలీటర్లు, ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ✦ నల్లులు ఆశించకుండా పొలంలో కలుపు లేకుండా చూసుకోవాలి. ఒకవేళ ఆశిస్తే నివారణకు డైకోఫాల్ 5.0 మి.లీ.మందు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ తెల్లదోమ నివారణకు వేపనూనె మిల్లీలీటరు 5 గ్రాముల సబ్బు పొడిలో కలిపి పిచికారీ చేయాలి. ✦ కాండం తొలుచు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. గులాబీ రంగు పురుగు ఉద్ధృతి ఎక్కువగా ఉంటే కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి మూడు కిలోలు ఆకుసుడుల్లో వేయాలి.

రైతేరాజు

తెగుళ్ల నివారణలో రారాజు.. అగ్ని అస్త్రం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: తెగుళ్ల నివారణలో అగ్ని అస్త్రం మంచి ఫలితాలనిస్తుందని వంకాయలపాడు ప్రకృతి వ్యవసాయ ఔషధాల తయారీ కేంద్రం ప్రతినిధి వెంకటస్వామి గౌడ్ తెలిపారు. మనకు అందుబాటులో ఉండే పదార్థాలు, పత్రాలతో దీన్ని మూడు రోజుల్లో తయారు చేసుకోవచ్చని చెప్పారు. 20 లీటర్ల దేశీయ ఆవు మూత్రం, 500 గ్రాముల ఎండు మిరపకాయలు, కిలో దంచిన జిల్లేడు ఆకులు, కిలో దంచిన వెల్లుల్లి మిశ్రమంతో అగ్ని అస్త్రం తయారుచేయాలి. తయారీ ఇలా: పెద్ద పాత్రలో ఆవు మూత్రం, దంచిన వెల్లుల్లి, జిల్లేడు పత్రాలు, మిరపకాయలను ఐదారు పొంగులు వచ్చే వరకు మరగ కాచి చల్లార్చాలి. ఈ మిశ్రమాన్ని 48 గంటలపాటు పులియబెట్టి అనంతరం పలుచని వస్త్రం సాయంతో వడపోసుకోవాలి. మోతాదు: ఆకు ముడత, కాండం, కాయ తొలిచే పురుగు, వేరు పురుగు నివారణ కోసం ఎకరాకు 100 లీటర్ల నీటిలో రెండు లీటర్ల కషాయాన్ని కలిపి సాయంత్రం వేళల్లో పైరు పూర్తిగా తడిచేలా వారంలో రెండు దఫాలు చల్లుకోవాలని వెంకట స్వామి తెలిపారు.

అగ్ని అస్త్రాన్ని వినియోగించేది

అరటి సేద్యానికి ప్రభుత్వ రాయితీ

సంతమాగులూరు, న్యూస్‌టుడే: అరటి సాగుకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తోంది. ఉద్యాన విస్తరణ పథకం ద్వారా ఒక హెక్టారు సాగుపై రూ.42 వేల వంతున రాయితీ ఇస్తోంది. దీంతోపాటు అరటి గెలలు ఏర్పడే సమయంలో ఫ్రూట్ కవర్ పథకం కింద హెక్టారుకు అయ్యే రూ.50 వేల ఖర్చులో రూ.25 వేల రాయితీని అదనంగా అందించనుంది. సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి, వెల్లలచెరువు, పాలెం, మక్కెనవారిపాలెం, కొమ్మాలపాడు తదితర గ్రామాల్లో ఈ ఏడాది 176 ఎకరాలకు పైగా రైతులు అరటి సాగు చేస్తున్నారు.

తంగేడుమల్లిలో అరటి రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన శాస్త్రవేత్తలు

❖ ఈ ఏడాది తంగేడుమల్లి ప్రాంతంలో ఉద్యాన విస్తరణ పథకం ద్వారా 90 ఎకరాలకు ప్రభుత్వం హెక్టారుకు రూ.42 వేల వంతున రాయితీ ఇచ్చినట్లు ఉద్యాన అధికారి హనుమత్‌నాయక్ తెలిపారు. ఈ ప్రాంతంలో సాగు చేసే జీ9 రకం వంగడం ద్వారా ఎకరానికి 50 నుంచి 55 టన్నుల అరటిగెలలు దిగుబడి సాధించే అవకాశం ఉందని చెప్పారు. కర్షకులు అరటి సాగు విస్తీర్ణం పెంచుకోవాలని సూచించారు.

మిరపలో యాజమాన్య పద్ధతులు

పర్చూరు, న్యూస్‌టుడే: మిరప పంటలో ప్రస్తుతం రసం పీల్చే పురుగులు, నల్లతామర పురుగుల ఉద్ధృతి ఎక్కువయ్యే అవకాశం ఉంది. సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలి. మొక్కలు పెరుగుదల, కాయల నిండుదనం కోసం సరైన సమయంలో ఎరువులు వేయాలి. రసం పీల్చే తామర పురుగులు, తెల్లదోమలను అరికట్టకపోతే తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున వాటిని సమర్థంగా అరికట్టాలని పర్చూరు ఉద్యాన శాఖ అధికారి డి. రవిప్రకాష్‌బాబు తెలిపారు.

రసం పీల్చే పురుగుల నివారణకు

● స్పైనోసాడ్ - 0.25మి.లీ/లీటరు నీటికి (75మి.లీ/ఎకరానికి) కలిపి పిచికారీ చేయాలి. ● ఎసిటామిప్రిడ్ - 02గ్రా/లీటరు నీటికి(60గ్రా/ఎకరానికి).. ● డై ఫెంటియూరాన్- 1.25గ్రా/లీటరు నీటికి(125గ్రా/ఎకరానికి).. ● థయోమిథాక్సామ్ 05.గ్రా/లీటరు నీటికి(50గ్రా/ఎకరానికి).. ● ఫిప్రోనిల్ - 2మి.లీ/లీటరు నీటికి(200మి.లీ/ఎకరానికి).. పురుగు ఉద్ధృతి ఉన్నప్పుడు పై మందులను మార్చి మార్చి వాడాలి. ఒకసారి పిచికారీ చేసిన మందులను మళ్లీ వాడకూడదు.

నల్ల తామర..

❖ ప్రస్తుతం మిరప పూతలో 1-2 వరకు ఈ పురుగును గుర్తించారు. తొలిదశలో అరికట్టకపోతే ఆకు అడుగు భాగం ఇటుక రంగులోకి మారి కొత్తగా వచ్చే ఆకు కొనలు మాడిపోవడంతో పాటు పూత రాలిపోతుంది. ❖ రైతులు సామూహికంగా నీలిరంగు అట్టలను ఎకరానికి 40-50 వరకు మొక్క ఎత్తుకు దగ్గరగా పెట్టుకోవడం ద్వారా తల్లి పురుగుల ఉద్ధృతిని తగ్గించుకోవచ్చు. ❖ వేప కషాయం గాని, వేపనూనె(10వేల పీపీఎం) 1 మిల్లీ లీటరు/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ వేప నూనెను ఇతర మందులతో కలిపి పిచికారీ చేసుకోవచ్చు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 87907 41166.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

K.L.యూనివర్సిటీ దగ్గర SP's గ్రీన్‌నెస్ట్, 201, వెస్ట్‌ఫేస్, 1000sft, 2BHK, కార్‌పార్కింగ్ ప్లాట్ 32 లక్షలకే అమ్మకం. 7729972411, 9963199595.

HOUSE FOR SALE

GENERAL

201 చ.గ.లలో గల రేకుల ఇల్లు అమ్మబడును. ఆంధ్రప్రభ కాలనీ, విజయవాడ. NRIs, బ్యాంక్ లోన్‌కి వెళ్ళువారు సంప్ర: 8919386329. No mediators.

PLOT FOR SALE

GENERAL

గుంటూరు, పేరేచర్ల NRI IT కాలేజి ప్రక్కన ORRకి మధ్య APCRDA ప్లాట్లు కలవు. ప్లాట్ కొనుగోలుపై రిజిస్ట్రేషన్ ఫ్రీ. 77290 75959, 99591 27008.

JOBS

Wanted Lady Gynaecologist MS (OBGY) or DGO Padmavathi Hospital, Challapalli (Contact 9am to 4Pm). ✆ 98850 51179.

Wanted Construction site engineer having experience to work at Chirala area. Send resume to Whats app 90320 79294.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 8008511287.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గుంటూరు, ఆటోనగర్, HP పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మేనేజర్, పంపు బాయ్స్/ గర్ల్స్ కావలెను. PT/FT. 77996 89889, 80745 46302.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అః 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K-11k. 85558 93938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE INCHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

ది సెంట్రల్ పబ్లిక్ స్కూల్ 4/19 బ్రాడీపేట, గుంటూరు నందు వాచ్‌మెన్‌గా పనిచేయుటకు భార్య భర్తలుగా ఉన్న వారు కావలెను. వెంటనే సంప్ర. ✆: 08632233291.

తెనాలి దగ్గర, దుగ్గిరాలలోని ప్రముఖ కాఫీ పరిశ్రమలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, ప్యాకింగ్ బాయ్స్ కావలెను. రూమ్, క్యాంటీన్ సౌకర్యం కలదు. ✆ 92980 11777, 80961 61777.

అమెరికా(USA) డల్లాస్‌లో ఇంట్లో పనులు/ పిల్లలను చూసుకోవటానికి అమెరికా వీసా ఉన్న వివాహిత మహిళ (45-50) కావలెను. 93462 68118, 95814 25282.

పెయింట్ షాపులో పనిచేయుటకు హెల్పర్స్-యువకులు కావలెను. జీ॥ 13000; సంప్ర॥ ధరణి ఎంటర్ ప్రైజస్, 8వలైను అరండల్‌పేట, GNT. ✆ 98484 84488.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

జిల్లా షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

కావూరు(చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : చిలకలూరిపేట మండలం కావూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా షూటింగ్ బాల్ సీనియర్స్ విభాగంలో బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. ఏపీ షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేబ్రోలు మహేష్ ఎంపిక పోటీలు ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 130 మంది బాలబాలికలు పోటీల్లో పాల్గొన్నారు. వీరిలో 12 మంది బాలురు, 12 మంది బాలికలను జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ నెల 19, 20, 21 తేదీల్లో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు .


ఎంపికైన జట్టుతో షేక్ అమీర్‌హుస్సేన్ తదితరులు

నేరాలు తగ్గాయ్.. ప్రమాదాలు పెరిగాయ్

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: జిల్లాలో గతేడాది కంటే రోడ్డు ప్రమాదాలు పెరిగాయని ఎస్పీ బి.కృష్ణారావు చెప్పారు. మంగళవారం పట్టణంలోని పోలీసుస్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి పోలీసుశాఖ దృష్టి పెట్టినట్లు చెప్పారు. జిలాల్లో నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా పెట్టామన్నారు. పట్టణాల్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి పోలీసు శాఖతో పాటు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పనిచేయాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో గంజాయి కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో ఎఫ్ఐఆర్ కాపీని వెంటనే ఫిర్యాదుదారునికి వాట్సాప్ చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే 112 నంబరుకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. డీఎస్పీ జగదీష్, పట్టణ సీఐ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ కృష్ణారావు

గనుల శాఖ ఏడీగా నాగయ్య

ఎన్జీవో కాలనీ (నరసరావుపేట అర్బన్), న్యూస్‌టుడే: జిల్లా గనుల శాఖ సహాయ సంచాలకుడిగా నాగయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన వి.నాగిని ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో నాగయ్యను ప్రభుత్వం నియమించింది.

ఖోఖో జట్లకు శిక్షణ

ఈపూరు: ఉమ్మడి గుంటూరు జిల్లా పురుషుల జూనియర్, సీనియర్ ఖోఖో జట్లకు శిక్షణ కార్యక్రమం ఈపూరు మండలం బొగ్గరం జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరగనున్న శిక్షణను హెచ్ఎం రామారావు ప్రారంభించారు. జె.పంగులూరులో ఈ నెల 19, 20, 21 తేదీల్లో అండర్-18 జూనియర్స్ పురుషుల ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయి. 24, 25, 26 తేదీల్లో గుడివాడలో జరిగే పోటీల్లో సీనియర్స్ జట్టు పాల్గొననుంది.

విజ్ఞాన్ బాలమహోత్సవ్.. అదిరెన్

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: క్రీడాపరమైన ప్రతిభను వెలికితీయడం, నాయకత్వ లక్షణాల్ని పెంపొందించడం, బృందస్ఫూర్తి, క్రమశిక్షణ, పిల్లల్లో స్నేహ సంబంధాల్ని మెరుగుపర్చే ఆలోచనతో వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీ తలపెట్టిన విజ్ఞాన బాల మహోత్సవ్ మంగళవారం స్థానిక జడ్పీ సుగాలి ఉన్నత పాఠశాలలో అదిరిపోయేలా జరిగింది. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని 43 పాఠశాలల నుంచి 2 వేల మందికి పైగా బాలబాలికలు జూనియర్, సీనియర్ విభాగాల్లో అండర్-14, అండర్-17 వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, చెస్, అథ్లెటిక్స్ పోటీల్లో హోరాహోరీగా తలపడ్డారు. బుధవారం తుది పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. పాఠశాల స్థాయిలో బాలబాలికల జీవితంలో క్రీడలు కీలక భాగమైతే ఆరోగ్యంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని విజ్ఞాన్ వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ నాగభూషణ్ అన్నారు.

కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసై తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలకు పాల్పడే ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను మంగళవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సాహుల్ బతుకుదెరువుకు చిలకలూరిపేట పట్టణంలో వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. సాహుల్ మామ నోసద్ నేరస్వభావం కలిగివాడు. ఇతనిపై ఇతర రాష్ట్రాల్లో పలు దొంగతనం కేసులున్నాయి. అతడికి ఉత్తరాఖండ్‌కు చెందిన నూర్‌హసన్, అబ్దుల్ గఫార్, హర్యానాకు చెందిన మిన్నాయామిన్ గతంలో జైలులో పరిచయమయ్యారు. గత నెల చిలకలూరిపేట పట్టణంలో తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనం చేయాలని రెక్కీ నిర్వహించారు. చిలకలూరిపేట పట్టణం గాంధీపేటలోని ఓ ఇంటిని ఎంచుకుని నూర్ హసన్, అబ్దుల్ గఫార్, మిన్నాయామిన్‌లను పట్టణానికి రప్పించారు. గత నెల 28న బైరా సుజాత అనే ఆమె ఇంటి తాళాలు పగులగొట్టి రూ.5.50 లక్షల విలువైన 21 సవర్ల బంగారు ఆభరణాలు, రెండు వెండి చైన్లు, 10 చేతి గడియారాలు, రూ.లక్ష నగదు దొంగిలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న చిలకలూరిపేట పట్టణ పోలీసులు మంగళవారం వేలూరు డొంక పాత బాలాజీ సినిమా హాల్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన అయిదుగురు నిందితులను విచారించగా చోరీకి పాల్పడినట్లు వెల్లడించినట్లు డీఎస్పీ తెలిపారు. వీరిపై హర్యానా, రాజస్థాన్, హిమాచలప్రదేశ్, గుజరాత్, బిహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లో 14పైగా కేసులున్నాయన్నారు. దుండగులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ రమేష్, పట్టణ ఎస్సై హజరత్తయ్యను ప్రత్యేకంగా అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హనుమంతరావు

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

అదుపు తప్పి కారు బోల్తా

మహిళ మృతి.. ఇద్దరికి గాయాలు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యంపైకి వెళ్లిన కారు అదుపుతప్పి బోల్తా పడగా.. మహిళ మృతి చెందిన ఘటన మాచర్లలోని ఆర్టీసీ గ్యారేజీ సమీపంలో చోటు చేసుకుంది. ఎస్సై రమేష్ వివరాల ప్రకారం.. మండలంలోని కంభంపాడుకు చెందిన బొప్పన నాగేంద్రమ్మ (50) తన కుమారుడు నరేష్‌తో కలిసి సోమవారం ఉదయం మాచర్లలోని బంధువుల ఇంటికి వచ్చారు. రాత్రి పీడబ్ల్యూడీ కాలనీకి చెందిన శివతో కలిసి కారులో హైదరాబాద్‌కు పయనమయ్యారు. ఆర్టీసీ గ్యారేజీ ప్రాంతంలో రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యంపైకి కారు వెళ్లగా.. పట్ట టైర్లకు చుట్టుకుని కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో నాగేంద్రమ్మ అక్కడికక్కడే మృతి చెందగా, నరేష్, శివలకు తీవ్రగాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

ఎరువుల వినియోగంలో సమతుల్యం పాటించాలి

రొంపిచర్ల: రసాయన ఎరువులతో పాటు రైతులు సేంద్రియ ఎరువులను వాడుతూ సమతుల్యం పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వనరుల కేంద్రం ఏవో అరుణ కోరారు. మండలంలోని వి.రెడ్డిపాలెంలో ఆత్మ ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు పంటల సస్యరక్షణ, ఎరువుల వినియోగంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వరి పంట వేసిన రైతులు ప్రస్తుతం మినుము, పెసర వేసుకోవాలన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఆలిండియా రెజ్లింగ్ పోటీలకు ముప్పాళ్ల విద్యార్థి

విజయకుమార్

ఈపూరు, న్యూస్‌టుడే: ఈపూరు మండలం ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థి నందిగం విజయకుమార్ రెజ్లింగ్‌లో ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. ఈ నెల 15న గుంటూరులో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల రెజ్లింగ్ (72 కిలోల విభాగం) పోటీల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. జనవరి 5నుంచి 9వరకు చండీగఢ్‌లో జరిగే ఆలిండియా అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో విజయకుమార్ పాల్గొంటాడని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థిని కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టరు దరువూరి శ్రావ్య అభినందించారు.

నీటి గంట తప్పనిసరి

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో ప్రతి రోజు మూడు సార్లు వాటర్ బెల్ కార్యక్రమం అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30, మధ్యాహ్నం 12.30 ఆ తర్వాత మూడు గంటలకు తరగతి గదిలోనే గంట కొట్టి ఐదు నిమిషాలు కేటాయించి నీళ్లు తాగించాలని సూచించారు.

రబీ పంటలు నమోదు చేయించుకోండి

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పంటల వివరాలను పంట నమోదు చేయించుకుంటే మద్దతు ధరకు అమ్ముకోవచ్చని ఏవో వరలక్ష్మి తెలిపారు. పెదకంచర్ల, విఠంరాజుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణం టిడ్కో గృహ సముదాయ సమీప ప్రాంతంలో కొందరు రహదారి పక్కన ద్విచక్రవాహనాలు నిలిపి మద్యం తాగుతున్నారు. రాకపోకలు సాగించాలంటే అసౌకర్యంగా మారింది. **-శ్రీనివాసరావు**

✔ పరిశీలించి రహదారుల పక్కన మద్యం తాగకుండా చర్యలు తీసుకుంటాం. **- రమేష్, సీఐ - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

రూ.10 లక్షల నిధులతో రోడ్ల మరమ్మతులు

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: రూ.10 లక్షల నిధులతో నాదెండ్ల మండలంలో తుపానుకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు ప్రారంభించారు. గణపవరం, చిలకలూరిపేట నుంచి శివప్రియ నగర్ మీదుగా గణపవరం వరకు, గణపవరం - సంక్రాంతిపాడు, ఇర్లపాడు - నాదెండ్ల, సాతులూరు - మురికిపూడి, సాతులూరు - నకరికల్లు అడ్డరోడ్డు, నకరికల్లు - గుళ్లాపల్లి, నరసరావుపేట - చేజర్ల రోడ్ల మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘించి.. కట్టడాలు నిర్మించి

వినుకొండ, న్యూస్‌టుడే:

పురపాలికల్లో పార్కింగ్ స్థలం వదలకుండా నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య సముదాయాలు నిర్మిస్తున్నారు. స్థలం లేక వాహనాలను రహదారిపైనే పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. వినుకొండ పట్టణంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. పట్టణ ప్రణాళికా సిబ్బంది ఉన్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎన్నెస్పీ కాలువ కట్ట రోడ్డులో పార్కింగ్ లేకుండా నిర్మించిన వాణిజ్య సముదాయాలు

ట్రాఫిక్‌కు అంతరాయం

చుట్టు పక్కల ప్రాంతాల నుంచి రోజు సుమారు 20 వేలమందికి పైగా పట్టణానికి వస్తుంటారు. ద్విచక్రవాహనాలపై వచ్చే వారి సంఖ్య గణనీయంగానే ఉంటుంది. దుకాణాల వద్ద వాహనాలు నిలిపేందుకు స్థలం లేక కొనుగోలుదారులు రోడ్డుపై నిలపాల్సి వస్తోంది. కొందరు వ్యాపారులు దుకాణాల ముందున్న ఖాళీ స్థలాన్ని అద్దెకు ఇవ్వడంతో వారి దుకాణాలు, వాటి ముందు వాహనాలు నిలపడంతో రోడ్లు కిక్కిరిసిపోతున్నాయి. లాయర్ స్ట్రీట్, స్టేట్‌బ్యాంక్ (ఏడీబీ)బజారు, నరసరావుపేట రోడ్డు, డాక్టర్ ముసలారెడ్డి ఆసుపత్రి బజారు, సురేష్ మహల్ రోడ్డులో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంటోంది.

స్థలం వదలకనే..

నిర్మాణ సమయంలో భవన యజమానులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. సెట్‌బ్యాక్ స్థలాన్ని వదలడం లేదు. నివాసిత అనుమతులు తీసుకుని వాణిజ్య అవసరాలకు అనుకూలంగా షట్టర్లు బిగిస్తున్నారు. ఇటీవల పట్టణంలోని 31 వార్డులో నిర్మించిన బహుళ అంతస్థుల భవనంలో అనుమతులకు విరుద్ధంగా పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్‌లో పెద్ద గది నిర్మించారు. పాతవి పక్కనపెడితే కొత్తగా నిర్మించే భవనాల పరిస్థితి ఇలా ఉంది. ఎన్నెస్పీ కాలువ కట్ట పొడవున దుకాణాలను రహదారి అంచు వరకు నిర్మిస్తున్నారు. పట్టణంలోని 11 సచివాలయాల్లో పట్టణ ప్రణాళికా విభాగం సహాయకులు ఉన్నప్పటికీ పరిశీలన కొరవడింది. చేతులు తడిపారా..? అనుమతి ఇచ్చామా అన్న తీరు నడుస్తోంది. సమస్యపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి జి.వెంకటరావమ్మ తెలిపారు.

మట్టి అక్రమ తవ్వకాలపై పరిశీలన

తవ్వకాలు నిర్వహించిన ప్రదేశం

యడ్లపాడు, న్యూస్‌టుడే: బోయపాలెంలోని ఏపీఐఐసీ భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు మట్టి అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఏపీఐఐసీ అధికారులు తహసీల్దారు విజయశ్రీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తహసీల్దారు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవటంతో వెనుదిరిగారు. అక్రమ తవ్వకాలు నిర్వహించిన ఆనవాళ్లు గుర్తించినట్లు తహసీల్దారు తెలిపారు. మట్టి అక్రమ తవ్వకాలను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

18న కంటి వైద్య శిబిరం

శావల్యాపురం, న్యూస్‌టుడే: పెదకాకాని శంకర కంటి వైద్యశాల ఆధ్వర్యంలో 18న గురువారం శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సంద్రపాటి చలపతిరావు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పని సరిగా తమ ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీకార్డు నకలు, చరవాణి నెంబరు తీసుకుని రావాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం పర్చుకోవాలన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట పట్టణం, గొట్టిపాడు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: చిలకలూరిపేట పేదలకు సొంతిల్లు లేదనే బాధ ఉండకూడదనే ఆలోచనతో 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వంలో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే పుల్లారావు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహ సముదాయంలో మంగళవారం టిడ్కో గృహ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక రెండో దశలో 1008 ఇళ్ల నిర్మాణం ప్రారంభించామన్నారు. మొదటి, రెండో దశలు కలిపి మొత్తం 5520 ఇళ్లను పేదలకు అందిస్తామన్నారు. అనంతరం శారదా జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం ఆటస్థలాన్ని కేటాయించేందుకు సమీపంలోని శ్రీ కాసు వెంగళరెడ్డి ఉమెన్స్ కళాశాల స్థలాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు గ్రామంలో సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి కేక్ కోసి పేదలకు చీరలు పంపిణీ చేశారు.

తెదేపాలోకి వైకాపా సానుభూతిపరులు

చిరుమామిళ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామ ఎస్సీ కాలనీలో 20 కుటుంబాలకు చెందిన 75 మంది వైకాపా సానుభూతిపరులు, మాజీ ఉప సర్పంచి భువనం శ్రీనివాసరెడ్డి, మాచా వెంకట హరిశ్చంద్ర, తెదేపా గ్రామ అధ్యక్షుడు గాదె శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో తెదేపాలో చేరారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఉమ్మడి గుంటూరు జిల్లాల గ్రంథాలయ సంస్థల ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన భీమనేని వందనాదేవి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

పేదరిక నిర్మూలనే పీ-4 లక్ష్యం

నూజండ్ల, వినుకొండ, న్యూస్‌టుడే: పేదరిక నిర్మూలన, వారి సంక్షేమమే పీ- లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. జీవీ దత్తత తీసుకున్న కమ్మవారిపాలెం

కాలనీ వాసులకు గ్యాస్ కనెక్షన్లు అందజేస్తున్న జీవీ

యానాది కాలనీ వాసులకు మంగళవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు గృహాలు నిర్మించి కాలనీకి మౌలిక వసతులు కల్పిస్తాం అన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీవో ఉమాదేవి, తెదేపా మండల అధ్యక్షుడు గంగినేని బాబు తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌లు, స్టడీమెటీరియల్ అందజేత

✤ వినుకొండలోని జాషువా కళాప్రాంగణంలో 366 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందించిన 5జీ సెల్‌ఫోన్లను పంపిణీ చేశారు.

✤ నూజండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో గంగినేని ఫౌండేషన్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ తయారు చేసిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో చీఫ్‌విప్ పాల్గొన్నారు. జడ్పీ, ఆదర్శ పాఠశాలల్లో 300 మంది పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు గంగినేని రాఘవరావు, తహసీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీవో ఉమాదేవి, ఎంఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ప్రయోజనాలు

జీవామృతం తయారీని పరిశీలిస్తున్న అధికారులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయాన్ని మండలంలో తీసుకువెళ్లేలా సిబ్బంది కృషి చేయాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమరేశ్వరి అన్నారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) ఆధ్వర్యంలో ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు(ఐసీఆర్‌పీ), ఫార్మర్ మాస్టర్ ట్రైనర్లు(ఎఫ్ఎంటీ), డిస్ట్రిక్ట్ మోడల్ మేకింగ్ ట్రైనర్లు(డీఎంఎంటీ) బృందాల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన మంగళవారం యడ్లపాడు మండలంలోని చెంఘీజ్‌ఖాన్‌పేట ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న పంటలను సందర్శించారు. ఘన, ద్రవ, జీవామృతాలు, ఇతర కషాయాల తయారు చేసే విధానాన్ని పరిశీలించారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. హాజరైన జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.వి. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు వినియోగదారుల హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18 నుంచి 24 వరకు జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల్లోని 8, 9 తరగతి విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం దీనికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసాద్

నేడు ప్రజాదర్బార్

వినుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆయన కార్యాలయ సిబ్బంది తెలిపారు. ప్రజల తమ అభ్యర్థనలను ఆయన నేరుగా స్వీకరిస్తారని పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులకు పంపి వాటి పరిష్కారానికి కృషి చేస్తారని పేర్కొన్నారు.

స్తంభం ఇలా.. మురుగు పారేదెలా

నరసరావుపేట పట్టణం బరంపేటలోని డ్రైనేజీ మధ్యలో విద్యుత్తు స్తంభాన్ని ఏర్పాటు చేయటంతో మురుగు ముందుకు కదలట్లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. మురుగు రోడ్డుపైనే ప్రవహిస్తోందని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. సమస్యపై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్య మాట్లాడుతూ పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

నిలిచిన నిర్మాణం.. సేవలు అధ్వానం

గోకనకొండలో అసంపూర్తిగా రైతు సేవా కేంద్రం

గత వైకాపా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఆర్బీకేలతో ఏర్పాటు చేసిన ప్రస్తుత రైతు సేవా కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. ఒక్కొక్క ఆర్బీకేకు రూ.21.80 లక్షలు, ఒక్కొక్క ఆరోగ్య కేంద్రం భవనానికి రూ.17.50 లక్షలు వెచ్చించినా నిర్మాణాలు పూర్తి చేయలేకపోయారు. గోకనకొండ, నాగులవరం, నడిగడ్డ, బ్రాహ్మణపల్లిలో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. పెదకంచర్లలో పూర్తి చేసినా ప్రారంభానికి నోచుకోలేదు. భవనాలను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై పీఆర్ డీఈ గంగానాయక్ మాట్లాడుతూ నిర్మాణాలు మధ్యలో ఆగిపోయిన వాటిపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకెళ్తామన్నారు.

-న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

మొక్కే కదా అని వదిలేస్తే ముప్పే

మండలంలోని కొప్పుకొండలో గుడ్డేటి ఎర్రరామయ్య ఇంటి గోడలో రావిచెట్టు ఏపుగా పెరిగింది. చెట్టు వేర్లు గోడల్లోంచి నేలలోకి దిగాయి. మట్టి గోడలు కావడంతో పాటు ఇల్లు పాతది కావడంతో ఇంటి యజమానులు చెట్టును అలాగే ఉంచి మరో చోట నివసిస్తున్నారు. 11 ఏళ్లుగా వాటిని తొలగించకపోవడంతో చెట్టు పెరిగి గోడలు బలహీనంగా తయారై భవనం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందోనని, దాని వల్ల తమకు, ఇళ్లకు నష్టం జరుగుతుందేమోనని పక్క ఇళ్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఇంటి యజమానులతో మాట్లాడి వారి అనుమతితో తొలగిస్తామని తెలిపారు.

-న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

సాఫీగా ప్రయాణం సాగించేలా!

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : ఎట్టకేలకు గ్రామీణ రహదారులకు మోక్షం లభించింది. పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏపీ ఆర్‌ఆర్‌ఎస్‌పీ (రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు) ద్వారా నియోజకవర్గంలో అయిదు పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు మంజూరు చేశారు. కావూరు - కమ్మవారిపాలెం 3.5 కి.మీ రోడ్డుకు రూ.1.41 కోట్లు, గోపాలపురం - తుమ్మలపాలెం 6.71 కి.మీ. రోడ్డుకు రూ.5.46 కోట్లు, కారుచోల- గనికపూడి 1.23 కి.మీ. రోడ్డుకు రూ.56 లక్షలు, పసుమర్రు - ఈవూరివారిపాలెం 3.17 కి.మీ. రోడ్డుకు రూ.1.75 కోట్లు, చిలకలూరిపేట- నరసరావుపేట రోడ్డు నుంచి కావూరు గ్రామంలోకి 1.06 కి.మీ. దూరానికి రూ.25లక్షలు బీటీ రహదారులు ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి.

కావూరు నుంచి కమ్మవారిపాలెం వెళ్లే రహదారి దుస్థితి

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే: దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదగాలని విశ్రాంత డీఎస్పీ బీరం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలం వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పారా గోపయ్య స్మారక ప్రతిభా పురస్కారాలు అందజేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన కామేపల్లి నాగరోషిణికి రూ.5వేలు, 500 మార్కులు పైన సాధించిన 9 మంది విద్యార్థులకు రూ.1000 అందజేశారు. పురస్కారాల దాత పారా సరోజిని పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గ్రామీణ ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం నాగులపల్లి నుంచి ఈనెల 8న గోవిందమాల ధరించి తిరుమలకు బయల్దేరిన పెండ్యాల సతీష్‌కుమార్, బొంతల ప్రసాద్‌లు చిలకలూరిపేట మండలం బొప్పూడికి చేరుకున్నారు. 11వ తేదీ ఉదయాన్నే పాదయాత్ర ప్రారంభించారు. జాతీయ రహదారిపై నడుస్తుండగా తాతపూడి వద్ద వారిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. వారిలో సతీష్‌కుమార్ (39) పరిస్థితి విషమంగా ఉండటంతో మొదట గుంటూరు, అక్కడ నుంచి ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు.

సంతమాగులూరు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. రొంపిచర్ల మండలం అన్నవరప్పాడుకు చెందిన టి.సాల్మన్ (36) అతని స్నేహితుడు ఎంఎస్.రెడ్డితో కలిసి సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా మార్కెటింగ్ యార్డు సమీపంలో నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిపై ద్విచక్ర వాహనంపై అడ్డరోడ్డు వైపు వస్తుండగా వెనుక వచ్చిన లారీ అదుపు తప్పి ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం గుంటూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

ఎన్‌ఈసీలో విజయదివస్



కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న క్యాడెట్లు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విజయ్‌దివస్ నిర్వహించారు. క్యాడెట్లు 1971లో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయాన్ని గుర్తు చేసుకుంటూ అమర జవాన్ల త్యాగాలకు నివాళులు అర్పిస్తూ ర్యాలీ చేపట్టారు. కొవ్వొత్తులు వెలిగించి దేశభక్తిని చాటారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రాజేష్ దేశభక్తిని ఎన్‌సీసీ పెంపొందిస్తుందన్నారు.

గోడపత్రికల ఆవిష్కరణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: అఖిల భారత బంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల గోడపత్రికలను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. యాల అధికారి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల వార్షికోత్సవం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేటలోని ఎస్‌కేకే ఎస్‌సీవీఎస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు పాల్గొని మాట్లాడారు.

అవిశ్రాంత సేవలు

నేడు జాతీయ పింఛనుదారుల దినోత్సవం

వినుకొండ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు సామాజిక సేవలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పేరు తెచ్చుకుంటోంది. జిల్లాలో ఈ సంఘ పరిధిలో 8 యూనిట్లు పనిచేస్తుండగా సుమారు 10 వేల మంది సభ్యులు ఉన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి సంఘాన్ని స్థాపించారు. ఉద్యోగ విరమణ తర్వాత చట్టబద్ధంగా వారికి రావాల్సిన ప్రయోజనాలను పొందేందుకు తాలుకాకొక యూనిట్ ఏర్పాటు చేశారు. వినుకొండ నియోజకవర్గంలో 2007లో ప్రారంభించి 2013లో ప్రభుత్వం ద్వారా స్థలాన్ని పొంది సొంత కార్యాలయ భవనం నిర్మించారు. పుష్కరకాలంగా అందులో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇందులో 1073 మంది పెన్షన్‌దారులు సభ్యులుగా ఉన్నారు. కార్యవర్గ సభ్యులు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. గుర్తింపుకార్డులు, హెల్త్‌కార్డుల జారీ నుంచి చనిపోయిన వ్యక్తి భార్యకు కుటుంబ పెన్షన్, మరణానంతరం సాయం, బ్యాంకు ఖాతాలు ఏర్పాటు ఇతరత్రా చట్టపరమైన ప్రయోజనాలను వారికి అందించేందుకు అవసరమైన పత్రాలు పూర్తి చేసి స్వయంగా వాటిని మంజూరు చేయించే వరకు అండగా నిలుస్తున్నారు. బుధవారం జాతీయ పెన్షనర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం..

సామాజిక సేవల్లోనూ..: ప్రతి నెల మూడో శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వృద్ధాశ్రమాలకు ఇప్పటి వరకు సుమారు రూ.3.50 లక్షల సామగ్రి అందజేశారు. ఏటా పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా 75 ఏళ్లు నిండిన వారిని సన్మానిస్తున్నారు.

సాయంతో సంతృప్తి : ప్రభుత్వ జీవోలను ఆకళింపు చేసుకుని పింఛనుదారులకు అవసరమైన పత్రాలను పూర్తి చేసి ఇస్తున్నాం. అధికారులతో చర్చించి వారికి అందాల్సిన ప్రయోజనాలు మంజూరుకు సహాయం చేస్తున్నాం. ఇతరులకు తోడ్పాటు అందించడంలో సంతృప్తి ఉంటోంది.

- కె.కృష్ణమూర్తి, బి.సుబ్రహ్మణ్యం, వీరరాఘవయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు, వినుకొండ

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రజిత్‌యాదవ్

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండకు చెందిన యు.చంద్రజిత్ యాదవ్ ఎస్టీయూ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కడపలో సోమవారం నిర్వహించిన ఆ సంఘ రాష్ట్ర సమావేశంలో ఆయనకు ఈ అవకాశం దక్కింది. ఆయన్ను ఆ సంఘం నాయకులు అభినందించారు.

అ వీ ఇ వీ

ప్రారంభమైన ధనుర్మాస పూజలు

నూజండ్ల, న్యూస్‌టుడే: ధనుర్మాస పూజలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. నూజండ్ల లక్ష్మీ చెన్నకేశవస్వామి, రామాలయం, రవ్వారం శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠం, ఉప్పలపాడు, అప్పాపురం, ఐనవోలు తదితర గ్రామాల దేవాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమస్యలు పరిష్కరించాలి

ప్రకాశ్‌నగర్ (నరసరావుపేట అర్బన్), న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఉద్యోగులు ధర్నా చేశారు. ప్రకాశ్‌నగర్‌లోని జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా సహకార అధికారి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

వేల్పూరులో నేత్రదానం

వేల్పూరు(శావల్యాపురం): వేల్పూరుకు చెందిన సూరాబత్తుని ఆంజనేయులు (45) గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేయాలని నిర్ణయించుకుని జిల్లా జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి సంద్రపాటి చలపతిరావుకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆయన విషయాన్ని పెదకాకాని శంకర కంటి నేత్రాలయానికి తెలియజేశారు. వైద్యాధికారులు వచ్చి కార్నియాలు సేకరించారు. కుటుంబ సభ్యులను గ్రామ పెద్దలు అభినందించారు.

సందడిగా సెమీక్రిస్మస్ వేడుక

యడ్లపాడు: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఝాన్సీ సాగర్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుక నిర్వహించారు. ఫాదర్ రెవరెండ్ సుధీర్ సాగర్ బైబిల్ చదివి క్రీస్తు సందేశం వినిపించారు. బెలూన్లు, క్రిస్మస్ ట్రీతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థన చేశారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఆటో ద్విచక్ర వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలైన ఘటన వినుకొండ- నూజండ్ల రోడ్డులో చాట్రగడ్డపాడు సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఈదరకు చెందిన గణసాల శ్రీనివాసరావు, తోట అచ్చమ్మ, గోపిరెడ్డి వినుకొండ నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నారు. నూజండ్ల మండలం ఉప్పలపాడుకు చెందిన నాలుగు చక్రాల ఆటో కుడి వైపున ఉన్న పెట్రోల్ పంపు వద్ద పక్కకు తిరగడంతో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, పీడీ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన ఎం శిరీష, బి.అలేఖ్య, ఎం.హేమలత బాలికల విభాగంలో, ఆర్.శ్రీనివాస్‌నాయక్, ఎన్.ప్రణదీప్, తిరుపతిరావు పురుషుల విభాగంలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. వీరు 24 నుంచి 26 వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పీడీ ఈదర ఆదిబాబు తెలిపారు. పెదకూరపాడులో నిర్వహించిన పోటీల్లో జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలవడంలో కళాశాలకు చెందిన ఏ.జయప్రకాష్, గద్దె హరీష్‌లు కీలక పాత్ర పోషించారు. వారికి మంగళవారం కళాశాల యాజమాన్యం అభినందన సభ ఏర్పాటు చేసింది. కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ 26, 27, 28 తేదీల్లో కర్నూలు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే జట్టుకు వశిష్ట కళాశాలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

విజేత కొచ్చెర్ల హైస్కూలు

ఈపూరు, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి బాలోత్సవ్ క్రీడా పోటీల్లో ఖోఖో విభాగంలో ఈపూరు మండలం కొచ్చెర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచినట్లు వ్యాయామోపాధ్యాయుడు ఆత్మకూరి వీరాంజనేయులు తెలిపారు. నరసరావుపేటలో ఈనెల 13న నిర్వహించిన అండర్- 17 బాలికల ఖోఖో పోటీల్లో పాఠశాల విద్యార్థినిలు ప్రథమ బహుమతి సాధించినట్లు ఆయన తెలిపారు.

కబడ్డీ పోటీల్లో ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పల్నాడు జిల్లా పురుషుల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలవడం అభినందనీయమని వశిష్ట కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్‌కుమార్ అన్నారు.

జట్టును అభినందిస్తున్న డీవైఈవో తదితరులు

డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల విజేత నూజండ్ల

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉపాధ్యాయుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు నిర్వహించిన డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ముగిశాయని డీవైఈవో మహబూబ్ సుభానీ తెలిపారు. నరసరావుపేట, నూజండ్ల మండల జట్లు మంగళవారం కేశానుపల్లిలోని ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో నూజండ్ల మండల ఉపాధ్యాయుల జట్టు గెలుపొందింది. జట్టును డీవైఈవో, కళాశాల కరస్పాండెంట్ మస్తాన్ షరీఫ్ అభినందించారు.

(c) eenadu

సత్తెనపల్లి
•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పత్తి పంట పరిశీలన

పంటను పరిశీలిస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మండలంలోని పత్తి పంటను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ 36 అంగుళాల అచ్చు విధానం (సాళ్ల మధ్య 90 సెం.మీ, మొక్కల మధ్య ఒక అడుగు) పాటిస్తే ఎకరానికి సుమారు 14 వేల మొక్కలు నిలుస్తాయన్నారు. మొక్కలు 45-50 రోజుల వయసులో వాతావరణ అనుకూలతను బట్టి మందులు పిచికారీ చేయాలని సూచించారు. కేవీకే సేద్య విభాగం కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, ఏవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సాధనలో అనేక సవాళ్లు

మాట్లాడుతున్న ఎస్సై సంధ్యారాణి

మాచర్ల (విజయపురిసౌత్), న్యూస్‌టుడే: సామాన్య మహిళా స్థాయి నుంచి ఎస్సైగా ఉద్యోగం సాధించడంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నానని రూరల్ ఎస్సై సంధ్యారాణి అన్నారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ వేడుకలో భాగంగా కందం పాఠ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. హెచ్‌ఎం రామిరెడ్డి విజయకుమారి, జిల్లా కెరీర్, మానసిక కౌన్సెలర్ ఖాదర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
రెంటచింతల: 80085 73185 గురజాల: 80085 73176

? గురజాలలోని దూబచెర్వు పక్కన రహదారిపై చెత్త, చెదారం వేస్తున్నారు. గాలి వీచినప్పుడు వాహనదారుల కళ్లలో పడుతోంది. - వాహనదారులు
✔ సమస్యను మున్సిపల్ కమిషనర్ శివన్నారాయణ దృష్టికి తీసుకెళ్లాం, సిబ్బందిని పంపించి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నాం. - న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

? పదిహేను రోజుల నుంచి హరిత రాయబారులు రావడం లేదు. దీంతో ఎక్కడి చెత్త అక్కడే ఉంది. - జాన్‌పీడా, ఆకులగణపవరం
✔ పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు స్వీకరించక పోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇకపై గ్రామంలో నియమించి బుధవారం నుంచి చెత్త సేకరణ చేపడతాం. - శ్రీనివాసరావు, ఎంపీడీవో - న్యూస్‌టుడే, రాజుపాలెం

సమష్టితత్వం.. సేవలతో ఆదర్శం

పిడుగురాళ్ల, సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఐకమత్యం.. సమష్టితత్వంతో ముందుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారని ఎదురుచూడకుండా జీవిత చరమాంకంలో తమకు ఎదురయ్యే సవాళ్లు, సమస్యల్ని సమష్టితత్వంతో పరిష్కరించుకుంటున్నారు. సమాజం పట్ల బాధ్యతతోనూ మెలుగుతున్నారు. సత్తెనపల్లి అసోసియేషన్ పరిధిలోని సత్తెనపల్లి, ముప్పాళ్ల, మేడికొండూరు, ఫిరంగిపురం, రాజుపాలెం, బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లో 1100 మంది సభ్యులు ఉన్నారు. పిడుగురాళ్ల శాఖ పరిధిలో పిడుగురాళ్ల మండలం, పట్టణం, దాచేపల్లి, మాచవరం మండలాల పరిధిలో 550 మంది పెన్షనర్స్ ఉన్నారు. వీరికి కొన్నేళ్లుగా వివిధ రకాల సేవలు అందిస్తున్నారు. ఏటా పెన్షనర్స్ డే సందర్భంగా 75 ఏళ్లు పైబడిన పింఛనుదారులను సత్కరిస్తున్నారు.

నేడు పెన్షనర్ల దినోత్సవం

ఇరవై రెండేళ్లుగా సేవలు

పిడుగురాళ్లలో 2003లో కార్యాలయం ఏర్పాటు చేశారు. మొదట్లోనే అసోసియేషన్‌లో ముఖ్య సలహాదారుగా పనిచేస్తున్నా. 2014లో సొంత భవన నిర్మాణానికి కార్యవర్గంతో కలిసి చందాలు సుమారు రూ.15 లక్షలు వసూలు చేశాం. పింఛనుదారులకు అన్నివిధాల సాయం చేస్తున్నాం. - కె.వెంకట చలపతిరావు

అన్నివిధాలా అండ

పింఛనుదారులు, వారి కుటుంబాల సభ్యులకు అన్నివిధాలా అండగా తమ సంఘం ఉంటుంది. ఏటా జనవరి, ఫిబ్రవరిలో ఉచితంగా జీవన ప్రమాణ ధ్రువపత్రాలు అందిస్తున్నాం. నడవలేని పరిస్థితిలో ఉన్నవారి ఇంటికి వెళ్లి వాటిని ఇస్తున్నాం. తరచూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాం. పేద పిల్లల చదువు, క్రీడల్లో ప్రోత్సహించేలా బహుమతులు ఇస్తున్నాం. - కె.లక్ష్మీనారాయణ, సత్తెనపల్లి శాఖ అధ్యక్షుడు

కుటుంబ పింఛను మంజూరుకు కృషి

2021 నుంచి ప్రెసిడెంట్‌గా ఉన్నా. ఏటా జనవరిలో జీవన ప్రమాణ పత్రాలు ఇప్పిస్తున్నాం. మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు తయారు చేసి, నగదు వచ్చేలా చూస్తున్నాం. సర్వీసు పెన్షనర్ మరణిస్తే మట్టి ఖర్చుల కింద రూ.25 వేలు నెలలోపే ఇప్పిస్తున్నాం. వివిధ జిల్లాలకు చెందిన 20 మందికి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయించాం. - టి.శేషగిరిరావు

వివరాలన్నీ కంప్యూటర్‌లో నమోదు

12 ఏళ్లుగా అసోసియేషన్ కార్యదర్శిగా పనిచేస్తున్నా. ప్రతినెలా కార్యవర్గ సభ్యుల సమావేశాలు నిర్వహిస్తున్నాం. పింఛనుదారుల సమాచారాన్ని కంప్యూటర్లో నమోదు చేస్తున్నాం. వేతనాల రిజిస్టర్, డెత్ రిజిస్టర్‌లో నమోదు చేస్తున్నాం. కార్యాలయానికి వచ్చే పెన్షనర్లకు సలహాలు, సూచనలు ఇస్తున్నాం. - ఎం.కోటేశ్వరరావు

మత్స్యకారులను ఆదుకుంటాం

అచ్చంపేట, న్యూస్‌టుడే: మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆ శాఖ సహాయ సంచాలకులు పి.వెంకటరావు తెలిపారు. సోమవారం 'వేదుల కట్ట.. వేట సాగక శోకం' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. తుపానుకు నష్టపోయిన మత్స్యకారులకు పరిహారం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. వారి బీమానెట్లు పునరుద్ధరణకు మాదిపాడు గ్రామ సచివాలయ మత్స్య సహాయకుని అందుబాటులో ఉంచామన్నారు. త్వరలో చేపపిల్లలు పులిచింతల ప్రాజెక్టులో వదిలేందుకు కార్యాచరణ సిద్ధంచేశామన్నారు.

యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడిగా రమేష్‌బాబు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: యూటీఎఫ్ సత్తెనపల్లి మండలశాఖ నూతన అధ్యక్షుడిగా రమేష్ బాబు ఎన్నికయ్యారు. స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆ సంఘం కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీను, గౌరవాధ్యక్షుడిగా శేషగిరిరావు, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు, మహిళా సహాధ్యక్షురాలిగా శివలక్ష్మి, ఆర్థిక కార్యదర్శిగా శేషిరెడ్డి ఎన్నికయ్యారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు బాసింపేట, ప్రధాన కార్యదర్శి మోహనరావు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ లింగయ్య ఎన్నికను పర్యవేక్షించారు.

పాఠశాల తనిఖీ

వెల్దుర్తి, న్యూస్‌టుడే: శిరిగిరిపాడులోని ప్రాథమిక పాఠశాలను ఎంఈవో బాసు మంగళవారం తనిఖీ చేశారు. 75 రోజుల ఎఫ్ఎల్ఎన్ ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా సామర్థ్యాలను మెరుగుపరచాలన్నారు. హాజరుశాతం అధికంగా ఉండేలా చూడాలన్నారు. మధ్యాహ్నభోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

కుటుంబ సర్వేపై అవగాహన

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలో ఈనెల 18 నుంచి నిర్వహించనున్న యూనిఫైడ్ కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో సుగుణ తెలిపారు. సర్వేపై గ్రామ సచివాలయాల సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలన్నారు.

21న పల్స్ పోలియో

దాచేపల్లిలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమం ఈనెల 21న నిర్వహించనున్నామని, విజయవంతం చేయాలని మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో అధికారులు కోరారు. దాచేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు షహీన్ సుల్తానా, మధుసూదన్‌రావు, నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంఈవో పినపాటి మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశాన్ని నిర్వహించారు. పోలియో చుక్కలపై విస్తృత ప్రచారం చేయాలని వైద్యులు ప్రసాదరావు, అర్చన, ఎంపీడీవో విష్ణుచిరంజీవి, ఎంఈవో శ్రీధర్ కోరారు.

బెల్లంకొండ, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని చండ్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి దీపిక కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు ఎంపీడీవో సునీత, డిప్యూటీ తహసీల్దారు అరుణ, ఎంఈవో రాజకుమారి పాల్గొన్నారు.

కారంపూడి, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తహసీల్దార్ వెంకటేశ్వరనాయక్ కోరారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న వైద్యాధికారులు, పాస్టర్ సుందరరావు తదితరులు

రెంటచింతలలో కేకు కోస్తున్న వైద్యులు

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు పీహెచ్‌సీలో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. స్థానిక ఏజీఎల్‌సీ పాస్టర్ రెవరెండ్ సుందరరావు క్రిస్మస్ సందేశం ఇచ్చారు. వైద్యులు సిరిచందన, మహమ్మద్ షాద్, జాఫిన్ తదితరులు కేక్ కట్ చేశారు. వైద్య సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు క్రిస్మస్ బహుమతులు అందజేశారు. వితంతువులకు చీరలు పంపిణీ చేశారు.

రెంటచింతల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. వైద్యులు కేక్ కట్ చేశారు. పీహెచ్‌సీ వైద్యులు కృష్ణారెడ్డి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, రమాదేవి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కల్యాణోత్సవం విజయవంతం చేయండి

అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: ఈనెల 20న పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద నిర్వహించే శ్రీనివాస కల్యాణ మహోత్సవం అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దేవాదాయశాఖ అధికారులు శ్రీనివాస కల్యాణంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో జరిగే కల్యాణానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీ శ్రీనివాస్, ఏసీ అమ్మవారి వెంకట శ్రీనివాస్, సత్తెనపల్లి ఇన్‌స్పెక్టర్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఏర్పాటుపై దిశానిర్దేశం.. శ్రీనివాస కల్యాణ నిర్వహణ కమిటీల ఏర్పాటుపై ఎమ్మెల్యే చర్చించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఫుడ్, వాటర్ కమిటీలను ఏర్పాటు చేయాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, కనిగిరి శ్రీనివాసరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ పరిశీలన.. శ్రీనివాస కల్యాణం నిర్వహించే ప్రాంతాన్ని ఎస్పీ బి.కృష్ణారావు, గురజాల డీఎస్పీ జగదీష్, పట్టణ సీఐ వెంకట్రావు మంగళవారం పరిశీలించారు. బందోబస్తు ఏర్పాటు చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని సీఐని ఆదేశించారు.

సమస్యలు వింటూ.. ప్రజలకు భరోసా కల్పిస్తూ

గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: సమస్యలను వింటూ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 'ప్రజల కోసం ప్రవీణ్' కార్యక్రమం చేపట్టారు. మంగళవారం అబ్బరాజుపాలెంలో ఆయన పర్యటించారు. అన్ని వీధులు తిరుగుతూ ప్రజల సమస్యలు విన్నారు. అర్జీలను స్వీకరించారు. సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ సమస్యలే ఎక్కువగా ఉన్నాయన్నారు. అమరావతి మేజర్ పరిధిలో చివరి భూములకు సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఎత్తిపోతల పథకం ఒట్టిపోయిందన్నారు. నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, ఏటుకూరి బ్రహ్మయ్య, ఏటుకూరి రత్నకుమార్, వడ్లమూడి అప్పారావు, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

చివరి భూములకు నీటి సమస్య

ప్రవాహం లేని తాడుట్ల మైనర్

ఆకురాజుపల్లి మేజర్ పరిధిలోని చివరి భూములకు నీరందడం లేదు. రైతులు సాగునీటి కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాత్రివేళ మేజర్‌పైకి వెళ్లి, కాలువలో అడ్డులు తొలగించుకుని వస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. ప్రస్తుతం కంది, మిరప పొలాలకు తడులు అందించాల్సి ఉంది. దీనికితోడు పత్తి దున్ని రెండో పంటగా మినుము, పెసర, కూరగాయ పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. కీలక తరుణంలో నీటి సమస్య లేకుండా చూడాలని అన్నదాతలు అధికారులను కోరుతున్నారు. దీనిపై సాగునీటి పారుదల ఇన్‌ఛార్జి డీఈ ఆదినారాయణ మాట్లాడుతూ మేజర్‌లో తూటాకు, నాచు, గుర్రపు డెక్క పెరిగి, నీరు కిందవరకు రావడం లేదని తెలిపారు. చివరి భూములకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. **- మాచవరం, న్యూస్‌టుడే**

కాలనీవాసుల కష్టాలు తీరేదెప్పుడో?

కాలనీలో తాత్కాలిక గృహం

మండలంలోని అడిగొప్పలలో శ్రీనివాసకాలనీ వాసుల గోడు వినేవారు లేరు. 30 ఏళ్ల కిందట పలువురికి స్థలాలు కేటాయించి, ప్రభుత్వం గృహాలు మంజూరు చేసింది. అక్కడక్కడ సీసీరోడ్లు, వీధి దీపాలు వేశారు. అనంతరం కాలనీ అభివృద్ధి గురించి మరిచిపోయారు. ప్రస్తుతం 100 కుటుంబాలకుపైగా జీవనం సాగిస్తున్నాయి. చాలామంది తాత్కాలిక గుడిసెల్లో నివసిస్తున్నారు. వర్షం కురిస్తే గుడిసెల్లోకి నీరు చేరుతోంది. రాత్రి వేళల్లో విషపురుగులు సంచరిస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. 30 ఏళ్ల కిందట నిర్మించిన ఇళ్లు కూడా శిథిలావస్థకు చేరాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి స్థలాలు ఇప్పించాలని, ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని వేడుకుంటున్నారు.
- అడిగొప్పల, దుర్గి, న్యూస్‌టుడే

ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయం

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు గ్రామాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి అన్నారు. ఏపీఆర్‌డీసీ ఆధ్వర్యంలో దత్తత గ్రామం బ్రహ్మానందపురం తండాలో నిర్వహించిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం మంగళవారంతో ముగిసింది. 50 మంది వలంటీర్లు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మహమ్మద్ బాషా మాట్లాడుతూ వలంటీర్లలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యత మరింత పెరిగాయన్నారు. ఏపీఆర్‌డీసీ ప్రిన్సిపల్ నయీంభాను, మాజీ సర్పంచి పాండునాయక్, ఏటీపీ విజయ్‌కుమార్, మల్లినాయక్, డిప్యూటీ వార్డెన్ సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

బాలోత్సవంలో ప్రతిభ

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: రెంటచింతల మండలంలో విజ్ఞాన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన విజ్ఞాన్ బాలోత్సవ క్రీడా పోటీల్లో మండలానికి చెందిన దుర్గా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 బాలికల షాట్‌పుట్ పోటీల్లో సాఫియా ప్రథమ స్థానం, అండర్-17 బాలుర విభాగంలో వెంకట శివసాయి ప్రథమ స్థానం పొందారు. 400 మీటర్ల పరుగు పందెంలో బాలుర విభాగంలో ప్రథమ స్థానం, వాలీబాల్‌లో ద్వితీయ స్థానం సాధించారు. అండర్-14 బాలుర లాంగ్ జంప్ పోటీలో కార్తికేయన్ రెడ్డి ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. మొత్తం 26 మంది విద్యార్థులు పతకాలు సాధించారు. వారిని ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునశాస్త్రి, సాగర్ సిమెంట్స్ ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మాచర్లలోని సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థి భూపేంద్ర కుమార్ ఎంపికయ్యాడు. ఈనెల 12 నుంచి 14 వరకు భీమవరంలో రాష్ట్ర స్థాయి పోటీలతోపాటు జాతీయ జట్టు ఎంపికలు జరిగాయి. జనవరిలో రాయపూర్‌లో జరిగే జాతీయ పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నాడు. మంగళవారం పాఠశాలలో విద్యార్థికి అభినందన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ సుజాత తదితరులు అభినందించారు.

ఖోఖోలో విద్యార్థుల సత్తా

కారంపూడి, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నకరికల్లులో బాలురు, బాలికల జట్ల ఎంపికలు జరిగాయి. ఇందులో విద్యార్థులు రవికుమార్, మనోహర్, శివమణి, కల్యాణి, గురవమ్మ ఎంపికయ్యారు. వారిని ప్రధానోపాధ్యాయుడు శౌరిబాబు తదితరులు అభినందించారు.

ఆపన్నులకు అండగా సీఎం సహాయనిధి

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యల్లో చిక్కుకున్న ఆపన్నులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో మంగళవారం 46 మందికి రూ.32.41 లక్షల విలువచేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. గత 18 నెలల్లో నియోజకవర్గంలో 555 మందికి రూ.5.05 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు కన్నా చెప్పారు. ముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర నూతన చెత్త సేకరణ వాహనాన్ని ప్రారంభించారు. భట్రాజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వెంకటేశ్వర రాజు, కూటమి నాయకులు శౌరయ్య, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శారదాదేవి, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. సంక్షేమ ఫలాల్ని ఇంటింటికీ తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కన్నా పార్టీ శ్రేణులకు సూచించారు. పట్టణంలోని 11వ వార్డులో పార్టీ శ్రేణులు, సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వార్డులో రూ.2.86 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.

'రాజీ పేరుతో కక్షిదారులకు బెదిరింపులు'

ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజీ పేరుతో కక్షిదారులను బెదిరించడం, న్యాయవాద వృత్తిని కించపర్చేలా మాట్లాడిన మేడికొండూరు కానిస్టేబుల్ మస్తాన్‌పై చర్యలు తీసుకోవాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ తీరును నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని నాలుగు కోర్టుల విధులను బహిష్కరించి ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా అధికారులు చూడాలని కోరారు.

యంత్రాల కోతలతో తేమ అధికం

ముప్పాళ్ల: యంత్రాలతో కోసిన ధాన్యంలో తేమ శాతం 25 నుంచి 27 వరకు ఉంటుందని గుర్తించామని ఏవో శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాదల గ్రామంలో మంగళవారం వరి పంటను కోస్తున్న రైతులతో ఆయన మాట్లాడారు. ధాన్యంలో తేమ శాతం 17 వచ్చేవరకు ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు. కనీస మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే లభిస్తుందన్నారు. ఏఈవో శేషుబాబు, వీఏఏ గోపి తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మాచర్ల (కారంపూడి): మాచర్ల డిపో పరిధిలో సమస్యలు, బస్సుల రాకపోకలపై బుధవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ వీరాస్వామి తెలిపారు. 9959225432 నంబరుకు ఫోన్ చేసి ప్రయాణికులు తమ సమస్యలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

దాచేపల్లి, న్యూస్‌టుడే: మండల ఎస్సైగా ఎస్.కె ఖాసిం వలి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై సౌందర్‌రాజన్ నరసరావుపేట టూటౌన్ ఎస్సైగా బదిలీ అయ్యారు.

మంచికల్లులో కొనసాగుతున్న పికెట్

రెంటచింతల, న్యూస్‌టుడే: సమస్యాత్మక గ్రామం మంచికల్లులో పోలీసుల పికెట్ కొనసాగుతోంది. సోమవారం రాత్రి ప్రత్యర్థుల దాడిలో గాయపడ్డ వైకాపా నేతలు వెన్నా శ్రీనివాసరెడ్డి, పొట్లపాటి శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి నరసరావుపేట ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, గుజ్జుల భార్గవ్‌రెడ్డి పరామర్శించారు. సీఐ శ్రీనివాసరావు మంచికల్లు సందర్శించారు. పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు వైకాపా వర్గీయులు కొందరు గ్రామం విడిచి వెళ్లిపోగా.. మంగళవారం సాయంత్రం డీఎస్పీ జగదీష్ నాయకులను పిలిపించారు.

స్వాతంత్ర్య సాధనలో కీలకపాత్ర

పెదకూరపాడు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారని జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. మంగళవారం 75త్యాళ్లూరు సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్థిక, సామాజిక సమానత్వం కోసం కమ్యూనిస్టులు ఉద్యమాలు చేశారన్నారు.

పది విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

పెదకూరపాడు: జీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్ వరప్రసాద్ జన్మదిన వేడుకలు మంగళవారం పెదకూరపాడులో నిర్వహించారు. తెదేపా నాయకులు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద కేకు కోశారు. తొలుత 75త్యాళ్లూరు బుడగజంగాల కాలనీలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో 10 విద్యార్థులకు విద్యాజ్యోతి మెటీరియల్ అందించారు.

మాచర్ల (కారంపూడి): రోటరీ క్లబ్ నేతృత్వంలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. మాచర్లలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు పార్థసారథి, కల్యాణ చక్రవర్తి రూ.40 వేల విలువ చేసే పుస్తకాలను పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

11 నెలలు.. 50 చోరీలు

విద్యుత్తు మోటార్ల అపహరణ

బెల్లంకొండ డొంక (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే

మోటారు తీసుకెళ్లడానికి పైపులు కట్ చేశారిలా..

అసలే అన్నదాతలు సాగు చేసిన పంటలకు గిట్టుబాటులేక కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు చోరులు తీవ్రంగా నష్టపరుస్తున్నారు. కాలువలపై ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్లు, ఫీజు బాక్సులు, తీగలను ఎత్తుకెళుతున్నారు. జూలకల్లు గ్రామానికి చెందిన రైతులు మిరప, కంది, పత్తి సాగు చేస్తున్నారు. వాటికి తడులు అందించేందుకు పందిటివారిపాలెం సమీపంలోని గుంటూరు బ్రాంచి కెనాల్‌పై మోటార్లు అమర్చారు. జూలకల్లు వంతెన నుంచి పందిటివారిపాలెం వంతెన దాకా సుమారు వంద మోటార్లు ఉన్నాయి. వాటితోపాటు ప్యానల్ బోర్డులు, తీగలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఏడాది 50 పైనే మోటార్లతోపాటు తీగలు, బాక్సులను దొంగలు ఎత్తుకెళ్లారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో మోటారు ఖరీదు సుమారు రూ.40 వేలు. గత వారం రైతు మాధవికి చెందిన పదికట్టల తీగను అపహరించారు. పొలాల్లోని ప్యానల్ బోర్డులు పదేపదే చోరీకి గురవుతున్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లోనే రైతు బీరవల్లి వెంకటరెడ్డికి చెందిన రెండు మోటార్లు, నాలుగు బాక్సులు ఎత్తుకెళ్లారు. చంద్రారెడ్డి, పిచ్చిరెడ్డిలకు చెందిన మోటార్లను చోరీ చేశారు. కొందరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీలపై పోలీసులు విచారణ చేసి నిందితులను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

'ఉపాధి పథకం రద్దు సరికాదు'

మాచర్ల (కారంపూడి): కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలన్న ఆలోచన సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ బాధ్యుడు రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మాచర్లలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ ద్వారా వచ్చిన నష్టాన్ని పథకం రద్దు ద్వారా పూడ్చుకునేందుకు ప్రయత్నిస్తోందన్నారు.

జూదరుల అరెస్టు

బెల్లంకొండ: జూదం ఆడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై పి.గోపి తెలిపారు. చండ్రాజుపాలెం గంగమ్మ గుడి వద్ద జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడి చేశామన్నారు. నిందితుల నుంచి రూ.4410 స్వాధీనం చేసుకున్నామన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లైన అయిన ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ, సత్తెనపల్లి రిజిష్టర్ నెం. 378/2001 తరుపున సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీ సూర్యదేవర శ్రీనివాసరావు, డోర్ నెం. 6-1-18, మెయిన్ రోడ్, ఏ.ఈ.యల్.సి కాంపౌండ్, అమరావతి పబ్లిక్ స్కూల్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా!

ది.16-12-2025న మక్కెన పద్మజ ఈనాడు డైలీ పేపర్ లో ఒక బహిరంగ ప్రకటన విడుదల చేసియున్నారు. అది అంతా అబద్ధాలతో కూడిన ఒక విష ప్రచారం. మక్కెన అచ్చయ్య 2015లో తన కుటుంబ సభ్యుల చేత సొసైటీ నుండి రాజీనామ చేయించి, నా క్లయింట్లైన సూర్యదేవర శ్రీనివాసరావు, మక్కపాటి చంద్రశేఖరరావు మరియు వారి కుటుంబాలకు చెందిన ఐదుగురిని సభ్యులుగా చేర్పించుకొనియున్నారు. అప్పటి సొసైటీలో మొత్తం 11 మంది సభ్యులలో ఏడుగురము వారి కుటుంబ సభ్యులే. మక్కపాటి చంద్రశేఖరరావు ప్రెసిడెంట్, సూర్యదేవర శ్రీనివాసరావు జాయింట్ సెక్రటరీగా ఉన్నారు. ఏ.ఈ.యల్.సి కాంపౌండ్లో మా సొసైటీకి ఉన్న లీజుడ్ స్థలములో ఎన్నో వ్యయప్రయాసాలు కూర్చి అమరావతి పబ్లిక్ స్కూల్ బిల్డింగ్ను నా క్లయింట్స్ నిర్మించేసినారు. దానిని కాజేసే దురుద్దేశంతో మక్కెన అచ్చయ్య, ఆయన కుటుంబ సభ్యులు వారి సంతకాలు ఫోర్జరీ చేసి సొసైటీ మినిట్స్‌ను ట్యాంపరింగ్ చేసినారు. దానికి శ్రీ వెలినేడి కోటేశ్వరరావు గారు సత్తెనపల్లి పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా 179/2017 నెంబరుతో ఎఫ్.ఐ.ఆర్ రిజిష్టర్ అయినది. W/P 37879/2022 లో గౌరవ శ్రీ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు మినిట్స్‌ను రిజిష్టర్ చేయమని జిల్లా రిజిష్ట్రార్ను ఆదేశించియున్నారు. కావున మా క్లయింట్ మినిట్స్ జిల్లా రిజిష్ట్రారు వారి వద్ద రిజిష్టర్ కాబడుతున్నాయి. జిల్లా రిజిష్టర్ అండదండలతో సెక్రటరీ & కరస్పాండెంట్ & ప్రెసిడెంట్ అని ప్రకటించుకున్నారనేది అసత్యప్రచారం. సదరు సొసైటీ క్రింద ఉన్న ప్రగతి జూనియర్ కాలేజి మరియు డిగ్రీ కాలేజీలను మక్కెన పద్మజ అనధికార వ్యక్తులకు అమ్ముకొని వారిద్వార వాటిని నడిపిస్తున్నట్లు తెలిసింది. కావున ఆ కాలేజీలో యిచ్చే సర్టిఫికెట్స్‌కు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయి. తల్లిదండ్రులు సదరు జాగ్రత్తగా ఉండాలి. మక్కెన అచ్చయ్య మరికొందరితో కలిసి సదరు స్కూలు మీద దాడిచేయగా సత్తెనపల్లి పట్టణ పోలీసు వారు హత్యాయత్నం కేసు క్రింద ఎఫ్.ఐ.ఆర్ నెం.102/2025ను నమోదుచేసి యున్నారు. మక్కెన అచ్చయ్య, కొఠారు శ్రీలతను ప్రోత్సహించి సదరు స్కూలులో ముప్పైఐదు లక్షల స్కూలు అమౌంట్‌ను దొంగతనంగా వాడుకున్నారు. దానికి పట్టణ పోలీసు స్టేషన్ వారు 131/2025 ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసియున్నారు. ఇలాంటి నేరపూరిత చర్యలు చేస్తూ నా క్లయింట్‌ని స్కూలు పరపతిని దెబ్బతీసే విధంగా ఇలాంటి ప్రకటనలు మరలా జారీ చేసినచో సదరు వ్యక్తులపై పరువు నష్టం దావాతో పాటు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడతాయి అని తెలియజేయుచున్నాము.

తేదీ : 16/12/25
స్థలం: సత్తెనపల్లి

ఇట్లు: యం.వి.చలపతిరావు
అడ్వకేట్, సత్తెనపల్లి. సెల్: 9849357834

(c) eenadu

ఏడు కిలోమీటర్లు.. నిర్మాణానికి ఇంకా ఎన్నేళ్లు?

పాలకొండ మండలంలోని సీఎస్పీ రహదారి నుంచి జంపరకోటకు వెళ్లే మార్గానికి ఏళ్లు గడుస్తున్నా మోక్షం కలగడంలేదు. మూడేళ్ల కిందట ఏడు కిలోమీటర్ల రోడ్డుకు రూ.3.50 కోట్లు మంజూరై పనులు కూడా ప్రారంభమయ్యాయి. కొద్ది రోజుల తరువాత నిలిపివేశారు. దీంతో రాళ్లు తేలి రాకపోకలకు అవస్థలు తప్పడం లేదు. నవగాం, పొట్లి, ఆర్‌బీఆర్ పేట, ఎం.సింగుపురం గ్రామస్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ర.భ.శాఖ జేఈ కిరణ్ వద్ద ప్రస్తావించగా.. మరో పది రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ

27 వరకు పరీక్ష ఫీజుకు అవకాశం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు(టీసీసీ) పరీక్షలకు హాజరయ్యేందుకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించేందుకు ఈనెల 27వ తేదీ వరకు అవకాశం ఉందని డీఈవో బ్రహ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, హ్యాండ్లూమ్స్, వీవింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలు రాసేందుకు ఏదైనా గుర్తింపు పొందిన సంస్థ నుంచి 7వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులని చెప్పారు. రూ.50 అపరాధ రుసుముతో జనవరి 3, రూ.75 అపరాధ రుసుముతో 10వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్‌కు రూ.100, హయ్యర్‌కు రూ.150, హ్యాండ్లూమ్స్, ఎంబ్రాయిడరీలలో లోయర్‌కు రూ.150, హయ్యర్‌కు రూ.200 ఫీజు చెల్లించాలన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గజపతి కుటుంబం దాతృత్వం అపూర్వం

వేదికపై గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆత్మీయ ఆలింగనం. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, గంటా శ్రీనివాస రావు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీవీ రాజు

ఈనాడు–విశాఖపట్నం: గజం భూమి కోసం కొట్టుకుంటున్న ఈ రోజుల్లో రూ.వేల కోట్లు విలువచేసే భూములను ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రజల కోసం అంకితం చేసిన గజపతి కుటుంబం దాతృత్వం అపూర్వమని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. 'జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ'పై మంగళవారం విశాఖ బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఎంవోయూ జరిగింది. భోగాపురం విమానాశ్రయానికి చేరువలో భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్ సంస్థకు చెందిన భూములను ఏవియేషన్ ప్రాజెక్టుకు ఉచితంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేశ్ మాట్లాడుతూ గొప్ప మనసుల దాతృత్వం.. ఉత్తరాంధ్రకు అదృష్టమన్నారు.

దివ్యాంగ బాలల గుర్తింపునకు శిబిరాలు

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు బుధవారం నుంచి 20వ తేదీ వరకు ఉపకరణాల గుర్తింపు, నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు దివ్యాంగ శాఖ ప్రతినిధి శంకరరావు మంగళవారం తెలిపారు. పార్వతీపురం డీవీఎం పాఠశాలలో పార్వతీపురం, సీతానగరం, బలిజిపేట, కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో చదువుతున్న ప్రత్యేక అవసరాల పిల్లలకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎవరికి ఎక్కడంటే..

- ★ 18న- సాలూరు మోడల్ ప్రైమరీ పాఠశాల(రామాకాలనీ)లో సాలూరు, మక్కువ, పాచిపెంట మండలాల దివ్యాంగ విద్యార్థులకు..
- ★ 19న- పార్వతీపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కురుపాం, జీఎల్‌పురం, జియ్యమ్మవలస విద్యార్థులకు..
- ★ 20న- పాలకొండ మండల రీసోర్సు భవనంలో పాలకొండ, వీరఘట్టం, భామిని, సీతంపేట చిన్నారులకు శిబిరాలుంటాయి.

★ రేషన్, సదరం, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం వెంట తీసుకెళ్లాలి.

★ అర్హత ఉన్నవారి అవసరాలను ప్రభుత్వం తీరుస్తుంది.

విద్యార్థులు.. విజ్ఞాన కాంతులు

మండల స్థాయి పోటీల్లో విద్యార్థులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 15 మండలాల్లో మంగళవారం మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు సందడిగా జరిగాయి. ప్రతిభ చూపిన విద్యార్థులను ఈనెల 19న జరగనున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక పోటీలకు ఎంపిక చేశారు. వీరంతా జిల్లా కేంద్రంలోని డీవీఎంఎం పాఠశాల వద్ద జరగనున్న పోటీల్లో పాల్గొంటారని జిల్లా సైన్సు అధికారి జి. లక్ష్మణరావు తెలిపారు.

ఈ అంశాలపై..

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు వ్యక్తిగతంగా పాల్గొంటారు. ఉపాధ్యాయుల ప్రాజెక్టులూ ప్రదర్శిస్తారు. భౌతిక, రసాయన శాస్త్రం, గణితం, ఎర్త్ అండ్ సైన్సు స్పేస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సు, ఇంజినీరింగ్, కంప్యూటర్, బయో సైన్సు అంశాలపై ప్రాజెక్టులను తయారు చేయాలి.

ఈనాడు, పార్వతీపురం మన్యం

అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధ, గురువారాల్లో జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. ప్రధాన రంగాల్లో వృద్ధి రేటు సాధిస్తూ.. పారదర్శక పాలన అందించాలని.. అందుబాటులోని వనరులతో అభివృద్ధి కొనసాగించాలని ప్రభుత్వం దిశానిర్దేశం చేయనుంది. సదస్సులో పాల్గొనేందుకు కలెక్టర్ ప్రభాకరరెడ్డి మంగళవారం బయలుదేరి వెళ్లారు. ప్రభుత్వ పథకాల అమలు, గత మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సిద్ధమయ్యారు.

ప్రగతి నివేదిక ముస్తాబు

● కలెక్టర్ల సదస్సుకు ప్రభాకరరెడ్డి

గిరిజన బాలబాలికలు ఆరోగ్యంగా ఉండేందుకు పాఠశాలల్లో చేపట్టిన ముస్తాబు కార్యక్రమం ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. గతంలో ప్రతి నెలా 2 వేల మంది అనారోగ్యానికి గురయ్యేవారు. ఈ కార్యక్రమం అమలుతో ఆ సంఖ్య 400కు తగ్గించారు. కురుపాం సహా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పచ్చకామెర్లతో విద్యార్థినులు మృతి చెందిన తర్వాత వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందించారు. దీన్ని గ్రామీణంలో 'పల్లె ముస్తాబు' పేరిట అమలుకు శ్రీకారం చుట్టారు.

విజయాలివీ..

- ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమంగా నిలిచింది.
- కలెక్టర్ శ్రీకారం చుట్టిన రెవెన్యూ క్లినిక్‌లు సత్ఫలితాలిస్తున్నాయి. గత తొమ్మిది వారాలకు ఆరు వారాల్లో అందిన అన్ని ఫిర్యాదులనూ పరిష్కరించారు.
- నాలుగు జలపాతాలు సహా తోటపల్లి జలాశయంలో పర్యాటక క్షేత్రాలను పునఃప్రారంభించారు. సందర్శకుల సంఖ్య అర లక్షకు చేరింది. గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారు.
- సుదూరంగా ఉన్న మహాలొద్ది జలపాతాన్ని పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ నిర్ణయించారు. దీనిపై లఘుచిత్రం రూపొందించి ముఖ్యమంత్రికి అందజేయాలని యోచిస్తున్నారు.
- దేశంలో ఆకాంక్షిత జిల్లాల్లో మన్యం 96వ ర్యాంకులో ఉండేది. మూడు నెలల్లో దీన్ని 3వ ర్యాంకుకు తీసుకొచ్చారు.
- అందుబాటులో ఉన్న వనరులతో జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లనున్నట్లు కలెక్టర్ 'ఈనాడు'కు తెలిపారు.

తేజోవతికి తెదేపా అరకు పార్లమెంటరీ పగ్గాలు?

పార్వతీపురం, పాలకొండ, న్యూస్‌టుడే : తెలుగుదేశం పార్టీ సంస్థాగత పదవుల నియామక ప్రక్రియ ప్రారంభమయ్యింది. ప్రధానంగా జిల్లా సారథులు, కార్యవర్గాన్ని నియమించేందుకు అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఐవీఆర్‌ఎస్ విధానంలో పార్టీలోని అన్ని స్థాయిల్లో ఉన్న శ్రేణుల నుంచి అభిప్రాయ సేకరణ జరుగుతోంది. అరకు పార్లమెంటరీ పరిధిలో ఉన్న పార్వతీపురం మన్యం, ఏఎస్‌ఆర్ జిల్లాలకు గతంలో మాదిరిగానే పార్టీ అధ్యక్షులుగా ఒకరినే నియమించే అవకాశం ఉంది. కార్యకర్తల నుంచి సేకరించిన అభిప్రాయ సేకరణలో మోజూరు తేజోవతి అధ్యక్ష రేసులో ముందున్నట్లు తెలుస్తోంది. చివరి నిమిషంలో ఏవైనా సమీకరణాలు తెరమీదకు వస్తే మారే వీలుంది. విజయనగరం జిల్లా తెర్లాం మండలానికి చెందిన ఈమె 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించారు. కూటమి పొత్తులో భాగంగా జనసేనకు అక్కడ సీటు కేటాయించారు. దీంతో జనసేన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమె సేవలను గుర్తించి ఎస్టీ సలహా కమిటీ సభ్యురాలిగా నియమించింది.

బీసీలకు ప్రధాన కార్యదర్శి పదవి?

రెండు జిల్లాలకు వేర్వేరుగా అధ్యక్షులను నియమించాలని పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా ఉన్న బీసీ సామాజిక వర్గ నేతలు పార్టీ అధిష్ఠానానికి విన్నవించినా.. పాత నిర్ణయానికే కట్టుబడి ఉన్నట్లు సమాచారం. ఆ వర్గానికి ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కురుపాం నియోజకవర్గం నుంచి దత్తి లక్ష్మణరావుకు అవకాశం దక్కే వీలుందని ప్రచారం జరుగుతోంది.

14.. 13.. 12 చలి పులి ఎముకలు కొరికేస్తోంది!

అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరిన చిన్నారులు

జిల్లాను గత అయిదారేళ్లలో ఎన్నడూ లేనంతగా చలి వణికిస్తోంది. వారం రోజులుగా ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గిపోతున్నాయి. జిల్లాలో కనిష్ఠ స్థాయి 12 డిగ్రీలకు పడిపోయింది. ఉదయం 9 గంటల వరకు మంచు ముసుగు వీడడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరింత వణుకు పుట్టిస్తోంది. రాత్రి నుంచి ఉదయం 10 గంటల వరకు దట్టంగా మంచు కురవడంతో జనం బయటకు వచ్చేందుకు, రాకపోకలకు భయపడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల రక్షణ సాధనాలు ధరించినా వణుకుతున్నారు. వృద్ధులు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, గుమ్మలక్ష్మీపురం, కురుపాం గ్రామీణం

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి. రోజుకు ఓపీ 8 వేల నుంచి 9 వేల మధ్య ఉంటోంది. ఇందులో శీతాకాలం ప్రభావంతో వస్తున్న రోగులు 3,500 మంది వరకు ఉంటున్నారు. ఆయాసం, జలుబు, జ్వరం, దగ్గు బాధితులు 2,800 మంది వరకు ఉన్నట్లు వైద్య వర్గాలు చెబుతున్నాయి. జిల్లా ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డులో గిరిజన ప్రాంతాలకు చెందిన చాలా మంది చిన్నారులు పై లక్షణాలతో చికిత్స పొందుతున్నారు.

జిల్లాలో ఉష్ణోగ్రతలు

తేదీ	కనిష్ఠ	గరిష్ఠ
10	14	28
11	13	27
12	12	29
13	12	27
14	13	27
15	12	27

ఈ జాగ్రత్తలు తప్పనిసరి

చల్లటి వాతావరణం వల్ల పిల్లలు, వృద్ధులు ఆయాసం, దగ్గు, జలుబు, జ్వరంతో వస్తున్నారు. పిల్లలకు వేడి నీరు తాగించడం, ద్రవాలు ఎక్కువగా ఇవ్వడం, వేడి ఆహారం తినిపించడం, వెచ్చదనం ఇచ్చే నూలు, ఉన్ని దుస్తులు వేయడం తప్పనిసరి. ఆయాసం, తీవ్ర జ్వరం కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

– గణేష్ చైతన్య, రవికుమార్, వైద్య నిపుణులు

(c) eenadu

హ్యాపీ.. హ్యాపీ.. క్రిస్మస్

రాజాం పురపాలిక పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు శాంటాక్లాజ్, దేవదూతలు.. తదితరుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాటలు, నాటికలు, నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ సిస్టర్ జూలియట్ క్రిస్మస్ విశిష్టతను వివరించారు. ఉప ప్రిన్సిపల్ జెసింతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రాజాం

ఆవైనా అమ్మేగా!!

దూడను వేరు చేసిన వైనం | నాయకుల చొరవతో ఆగిన అక్రమ రవాణా

పార్వతీపురంలో ఆవు వద్ద లేగదూడను వదిలి పెడుతున్న నాయకులు, స్థానికులు

నవమాసాలూ మోసిన కన్నతల్లి దూరమైతే ఆ వేదన భరించలేనిది.. అమ్మకూ దుఃఖం తన్నుకొస్తుంది.. కన్నీరు ఏరులై పారుతుంది.. మనుషులైతే ఇలా బోరుమని ఏడ్చేవారేమో.. కానీ ఈ పరిస్థితి ఓ పశువుకు ఎదురైంది.. దూడను కన్న కాసేపటికే అక్రమ రవాణాదారులు రెండింటినీ వేరు చేశారు. ఎందకని అడగలేని ఆ మూగజీవి చూస్తూనే ఉండిపోయింది. స్పందించిన కొందరు నాయకులు అడ్డుకోవడంతో దూడ చెంతకు చేరింది. ఈ ఘటన పార్వతీపురంలో జరిగింది.

పార్వతీపురంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ప్రతి వారం జరిగే సంతను కేంద్రంగా చేసుకుని కొందరు అక్రమంగా పశువులను తరలిస్తున్నారు. మంగళవారం ఓ వ్యక్తి సూలుతో ఉన్న ఆవును తీసుకొచ్చాడు. అక్రమార్కులు దానిని వ్యాన్ ఎక్కించారు. ఇంతలోనే దూడను ఈనింది. అయినప్పటికీ వదల్లేదు. రెండింటినీ వేరు చేసి పశువును తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. సమాచారం అందుకున్న జనసేన నాయకులు చేరుకుని సీఐ మురళీనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. రెండింటినీ జట్టు ఆశ్రమానికి అప్పగించారు. మరో అయిదింటిని అక్కడి నుంచి తరలించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలిక

అధికారులతో సమీక్షిస్తున్న జేసీ సేధు మాధవన్, చిత్రంలో కమిషనర్ నల్లనయ్య తదితరులు

ప్లాస్టిక్ నివారణకు విస్తృత తనిఖీలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో తగ్గించేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జేసీ సేధు మాధవన్ ఆదేశించారు. విజయనగరంలోని తన ఛాంబర్లో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడారు. మొదటిసారి పట్టుబడితే జరిమానా విధించాలని, రెండోసారి దొరికితే భారీగా వసూలు చేయాలన్నారు. అవసరమైతే వర్తక లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఎక్కడైనా ఇటువంటి వస్తువులు తయారు చేసే కంపెనీలుంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విజయనగరం నగరపాలిక, బొబ్బిలి, రాజాం పురపాలికలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు. కమిషనర్లు పి. నల్లనయ్య, ఎ. రామచంద్రరావు, ఎల్. రామలక్ష్మి, జనార్దనరావు, పర్యావరణ ఇంజినీరు సరిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలలను అభినందిస్తున్న అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో సత్తా చాటాలని డీఈవో బ్రహ్మాజీరావు కోరారు. మంగళవారం పార్వతీపురంలోని డీఈవో కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. భారతీయ విజ్ఞాన మండలి, రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఆప్‌కాస్ట్), సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ సంయుక్తంగా నవంబరు 26, 27వ తేదీల్లో ఆన్‌లైన్‌లో ఈ పోటీలు నిర్వహించాయి. 8, 9, 10వ తరగతులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ జరిగాయి. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులకు రూ.1,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,000 చొప్పున అందజేశారు. సత్తా చాటిన 12 మంది 27న తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారు. కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ అప్పన్న, అకాడమీ కో-ఆర్డినేటర్ సంతోష్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి లక్ష్మణరావు, ఎంఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

క్విజ్ విజేతలు

ప్రథమ స్థానం: ఎస్.లోకేశ్(జడ్పీ, ఎంఆర్‌నగరం), డి. పవన్ కల్యాణ్(జడ్పీ, మక్కువ), కె.సాయిశ రత్నకుమార్(జడ్పీ, రావివలస).

ద్వితీయ స్థానం: కె.ప్రసన్న(జడ్పీహెచ్‌ఎస్, రావివలస), ఎం.హిజ్బియా రాజు(జడ్పీ, ఎంఆర్ నగర్), పి. రోహిత్(జడ్పీ, కురుపాం).

పోస్టర్ ప్రజెంటేషన్

ఎనిమిదో తరగతిలో.. ఎం. లలిత(జడ్పీ, ఎంఆర్‌నగరం), ఎం. భారతమ్మ(జీటీడబ్ల్యూ హెచ్‌ఎస్, హద్దుబంగి). తొమ్మిదో తరగతిలో.. వి. కీర్తన(జడ్పీ హెచ్, ఎంఆర్ నగరం), టి. హారిక(జడ్పీ, మక్కువ) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. టీల్స్‌లో.. బి. లలిత(ఏపీఎంఎస్, బామిని), వి.సుజిత్(జడ్పీ, కురుపాం) ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు.

వెలుగులోకి రాని నిజాలెన్నో!!

● క్షేత్రస్థాయి నుంచి అధికారుల వరకు వసూళ్లే
● పర్యవేక్షణ లేక రుణాల సొమ్ము పక్కదారి

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

డీఆర్డీఏ- వెలుగు విభాగంలో క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లలో రుణాలు, రాయితీలు అందిస్తున్నారు. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, సామాజిక పెట్టుబడి ద్వారా మహిళలకు పెద్దమొత్తంలో లబ్ధి చేకూరుతోంది. అయితే అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కొంతమంది నిధులు పక్కదారి పడుతున్నాయి. కమీషన్లకు కక్కుర్తిపడి కొందరు దండుకుంటున్నారు. ఇంకొందరు రూ.లక్షల్లో దోచేస్తున్నారు. తాజాగా రేగిడి మండలం ఉనుకూరులో రూ.43.43 లక్షల మేర సొమ్ము కాజేయడం కలకలం రేపింది.

ఆడిట్‌లో గుర్తించినవి..

● కోమటిపల్లిలో స్త్రీనిధి, ఉన్నతి పథకాల ద్వారా మంజూరైన రూ.22.79 లక్షలు పక్కదారి పట్టాయి. వీవోఏ, సీసీ ఈ ఘటనలో బాధ్యులుగా ఉన్నారు. అప్పట్లో పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. నిందితుల నుంచి రూ.7 లక్షలు రావాలి. ఎప్పుడు వెళ్లిపోతారో తెలియని పరిస్థితి.

● తెర్లాం మండలంలో రూ.13.87 లక్షల మేర నొక్కేశారు. సభ్యుల పేరిట రుణం కింద విత్‌డ్రా చేశారు. ఆడిట్‌లో ఈ విషయం బయటపడింది. ఇంకా రూ.2.52 లక్షలు రికవరీ కావాలి.

● గతేడాది వేపాడ మండలంలో 8 మంది వీవోఏలు రూ.13.50 లక్షలు దోచేశారు. ఇందులో పైస్థాయి వరకు వాటాలు అందినట్లు తేలింది. ఏపీఎంను విధుల నుంచి సస్పెండ్ చేశారు. పది రోజుల్లోనే మళ్లీ తీసుకున్నారు.

పర్యవేక్షణేదీ.. వెలుగులో డీపీఎం నుంచి వీవోఏల వరకు ఉద్యోగులుంటారు. వీరంతా పథకాల అమలును చూస్తారు. సంఘాల కార్యకలాపాలు, రుణాల మంజూరు, వాయిదాల వసూళ్లు, పొదుపు నిల్వలు.. తదితర ప్రక్రియల్లో అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తారు. ఈక్రమంలో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ నాయకులు చెబితేనే రుణాలు ఇప్పిస్తున్నారని ఇటీవల ఫిర్యాదులు సైతం అందాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకే ఈ పరిస్థితి కనిపిస్తోంది.

కార్యాలయానికే పరిమితం..

అవకతవకలను అడ్డుకునేందుకు గతంలో సామాజిక ఆడిట్ విభాగాన్ని తీసుకొచ్చారు. ప్రత్యేకంగా లీగల్ సెల్‌ను సైతం ప్రారంభించారు. ఈ రెండూ జిల్లా కేంద్రానికే పరిమితం అవుతున్నాయి. ప్రస్తుతం పెద్దమొత్తంలో జీవనోపాధులు కల్పిస్తున్నారు. 150 రకాల యూనిట్లు మంజూరు చేస్తున్నారు. దీనికి గానూ రూ. కోట్లలో వెచ్చిస్తున్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కావాల్సి ఉంది.

వెనక్కి రప్పిస్తాం..

'తునివాడ ఘటనపై పోలీసులు, బ్యాంకర్లతో మాట్లాడాం. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ప్రతి రూపాయి వెనక్కి రప్పిస్తాం. క్షేత్రస్థాయి సిబ్బంది గానీ, మా ఉద్యోగులు గానీ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, వసూళ్లకు పాల్పడినా చర్యలు తప్పవు. సభ్యులంతా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి' అని **డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్** తెలిపారు.

నియామకం.. ఆనందదాయకం

కొత్త కానిస్టేబుళ్ల సందడి

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఏళ్ల తరబడి సాధన చేశారు. ఎట్టకేలకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని మురిసిపోయారు. నియామకపత్రాలు అందుకుని సందడి చేశారు. జీవితం కొత్తగా కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి ప్రభుత్వం మంగళవారం మంగళగిరిలో నియామకపత్రాలు ఇచ్చింది.

సంతోషంగా ఉంది..

గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ వచ్చింది. సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడంతో ఇబ్బంది పడ్డాం. దాదాపు ఏడాదిన్నర పాటు ఎదురు చూశాం. టీచర్ చదివిన నేను పోలీస్ శాఖలో చేరాలనే లక్ష్యంతో సాధన చేశా. తల్లిదండ్రుల సహకారంతో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. మా చిన్నాన్నతో కలిసి నియామకపత్రం అందుకున్నా. చాలా సంతోషంగా ఉంది.

– ఎం.వెంకటేష్, జొన్నాడ, డెంకాడ మండలం

భార్య, తల్లిదండ్రుల సహకారంతో..

భార్య, తల్లిదండ్రుల సహకారంతో ఉద్యోగాన్ని తెచ్చుకున్నాను. భార్య నర్సుగా, తండ్రి కష్టపడి కూలి పనులు చేస్తూ నన్ను చదివించారు. నేను వంటవాడిగా, పెయింటర్‌గా చేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యా. నాకు ఉద్యోగం రావడంతో కష్టాలన్నీ తీరాయని భావిస్తున్నాం. మా నాన్న అప్పలస్వామితో కలిసి నియామకపత్రం అందుకున్నా.

- వై.లక్ష్మణరావు, ఆరికతోట, రామభద్రపురం మండలం



అమరావతి: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో నిర్వహిస్తున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు.

రైల్వే భూసేకరణకు మార్కింగ్

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస- విజయనగరం మధ్య నాలుగో రైలు మార్గం నిర్మాణంలో భాగంగా పట్టణ పరిధిలో భూసేకరణ కోసం మంగళవారం సర్వేచేసి మార్కింగ్ వేశారు. సబ్బవరానికి వెళ్లే మార్గంలో రైల్వే పరిమితి ఎత్తు భాగాన్ని వంతెన అనుసంధాన రహదారి నుంచి పాత స్టేషన్ వరకు పరిశీలించారు. భూసేకరణలో వస్తున్న దుకాణాలు, ఇళ్ల గోడలపై రైల్వే సర్వేయర్ ఆధ్వర్యంలో ఎర్ర రంగుతో బాణం గుర్తులు వేసి 4ఎల్ అని రాశారు. కె.కోటపాడు మార్గంలో భూసేకరణ పరిధిలోకి వస్తున్న దుకాణదారుల్లో ఆందోళన వ్యక్తమైంది. పరిహారం నిర్ణయించడంతో పాటు భూసేకరణ పరిధిలోకి వచ్చే నిర్మాణాలు, వృక్షాలపై సర్వే చేసి గుర్తిస్తున్నట్లు తహసీల్దారు సునీత తెలిపారు.

సూచనలు చేస్తున్న మోహన్‌కుమార్

సీబీఎస్‌ఈ తరహాలో ఇంటర్ పరీక్షలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జిల్లాలో ఎటువంటి లోపాలకు తావివ్వకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు రిసోర్స్ పర్సన్ ఎన్. మోహన్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నగరంలో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. తొలిసారిగా సీబీఎస్‌ఈ తరహాలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మారిన సిలబస్, ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల విధానాన్ని వివరించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. డీవీఈవో శివ్వాల తవిటినాయుడు మాట్లాడుతూ జిల్లాలో 66 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

గొంతు కోసుకుని యువకుడి ఆత్మహత్య

ప్రేమ్‌కుమార్ (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు మందలించడంతో ఓ యువకుడు గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సీతంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అమ్మనరావు వివరాల మేరకు.. చాకలిగూడ గ్రామానికి చెందిన సవర ప్రేమ్‌కుమార్(23) తల్లిదండ్రులు అనారోగ్యంతో పదేళ్ల క్రితమే మృతిచెందారు. నాటి నుంచి సోదరుడు శాంతి కుమార్‌తో కలిసి తాతయ్య గోపాల్, నాన్నమ్మ ముక్కమ్మ వద్ద ఉంటున్నారు. శాంతికుమార్‌కు వివాహమై కుమారుడు ఉన్నాడు. వ్యవసాయ పనులకు బిడ్డకు జ్వరం రావడంతో మంగళవారం ప్రేమ్ అన్నయ్య, వదినలు ఆసుపత్రికి బయల్దేరారు. ప్రేమ్‌ను మారెను తాతయ్య పనికి పిలవగా నిరాకరించాడు. బాబాయి ఉన్నతికి తీసుకెళ్లమని కోరగా, వెళ్లననడంతో మందలించారు. దీంతో మనస్తాపం చెంది కత్తితో గొంతు కోసుకున్నాడు. పాలకొండ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. సోదరుడు శాంతికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతు

రాములు

పూసపాటిరేగ, విశాఖపట్నం(జగదాంబకూడలి), న్యూస్‌టుడే: చేపలవేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు గల్లంతైన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు.. పూసపాటిరేగ మండలం తిప్పలవలసకు చెందిన వాసుపల్లి రాములు(55), మరో ఏడుగురు కలిసి ఈనెల 12న బోటుపై వేటకు బయలుదేరారు. ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు రాములు కాలుజారి సముద్రంలో పడిపోయాడు. తోటి మత్స్యకారులు దిగి గాలించినా, ఆచూకీ లభించలేదు. మంగళవారం వారంతా విశాఖ చేపలరేవుకు చేరుకుని సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. రాములుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ: మహిళ దుర్మరణం

ఆదిలక్ష్మి (పాతచిత్రం)

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైన ఘటన చీపురుపల్లిలోని విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో రైల్వేస్టేషన్ దాటాక మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం పట్టణంలోని కూరాకులవీధికి చెందిన పి. ఆదిలక్ష్మి(25), రాజాం పట్టణానికి చెందిన యువకులు పి. జగదీశ్, ఆర్. రాగూర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై రాజాం వైపు వెళ్తున్నారు. ఆర్టీసీ బస్సును అధిగమించే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన ఆదిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. జగదీశ్ చేతికి గాయాలయ్యాయి. అతడ్ని చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో చేర్పించారు. సీఐ శంకరరావు, గుర్ల ఎస్సై నారాయణరావు క్షతగాత్రుడి నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృత్యువాత

రాంబాబు (పాతచిత్రం)

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: భవానీ మాల వేసి దుర్గమ్మకు మొక్కులు చెల్లించేందుకు విజయవాడ వెళ్లి తిరిగి వస్తుండగా ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, సన్నిహితుల వివరాల మేరకు.. పాలకొండ పట్టణం కుమ్మరివీధికి చెందిన డి. రాంబాబు(36) పట్టణంలోని మార్కెట్‌లో కళాసీగా పనిచేసేవారు. ఇటీవల భవానీ మాల వేసి తోటి భక్తులతో కలిసి ఈనెల 11న విజయవాడ వెళ్లారు. అనంతరం 13న ఇంటికి తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ప్రత్తిపాడులో ఇంధనం కోసం ఆపారు. కొద్దిసేపటికి రాంబాబు కనిపించలేదు. వెతికినా ఆచూకీ తెలియక మిగతావారు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 14న గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు అక్కడి పోలీసులు తెలిపారు. ఈయన మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది. భార్య, ఇద్దరు పిల్లలు బోరుమంటున్నారు.

మరుపల్లిలో బస్సును ఢీకొన్న లారీ: ఆరుగురికి గాయాలు

ఘటనా స్థలంలో రెండు వాహనాలు

గజపతినగరం: బస్సును లారీ ఢీకొన్న ఘటనలో బస్సు కండక్టర్ సహా నలుగురు గాయపడ్డారు. ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో విజయనగరం నుంచి సాలూరు వెళ్తున్న బస్సును మరుపల్లి వద్ద ప్రయాణికులను దించేందుకు డ్రైవర్ ఆపారు. అదే సమయంలో వెనుక నుంచి వస్తోన్న లారీ ఢీకొట్టడంతో బస్సు పొలాల్లోకి వెళ్లింది. ఈక్రమంలో ఆరుగురు గాయపడ్డారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపారు.

గంజాయి కేసులో నిందితుడికి జైలు, జరిమానా

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గంజాయి కేసులో ఓ నిందితుడికి జైలు శిక్ష, జరిమానా పడింది. జీఆర్పీ ఎస్సై బాలాజీరావు వివరాల ప్రకారం.. విజయనగరం రైల్వే స్టేషన్‌లో గతేడాది ఫిబ్రవరిలో జరిగిన దాడుల్లో భాగంగా దిల్లీకి చెందిన నీరజ్ సింగ్ నేగీ పట్టుబడ్డాడు. 17.5 కిలోల సరకును ఒడిశా నుంచి అక్రమంగా తరలిస్తుండగా రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఎస్సై వి. రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాజాగా కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయడంతో నేరం రుజువైంది. ఈమేరకు ఎనిమిదేళ్ల జైలు, రూ.75 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం. మీనాదేవి తీర్పు ఇచ్చారని బాలాజీరావు తెలిపారు.

30 మందిపై కేసు నమోదు

భోగాపురం, న్యూస్‌టుడే: తమ సమస్యను పరిష్కరించాలంటూ భోగాపురంలోని పోలీసుస్టేషన్ వద్ద ఆదివారం ధర్నా చేసి.. లోపలికి దూసుకెళ్లి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారని మండలంలోని ముంజేరు పంచాయతీ సిద్ధార్థ కాలనీకి చెందిన 30 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు మంగళవారం తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

EENADU e Classifieds

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు,స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆9121314141

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram. Contact: 9778527106.

JOBS

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్&గర్ల్స్ కావలెను: ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్ పార్క్, KGH ఎదుట, వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. ✆ 9849581868

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

అదనపు ధాన్యానికి నగదు చెల్లింపు

ఫిర్యాదును వెనక్కి తీసుకున్న రైతు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వసాది గ్రామానికి చెందిన రైతు వద్ద అదనంగా తీసుకున్న ధాన్యానికి నగదు చెల్లించేందుకు సంబంధిత మిల్లు యజమాని అంగీకరించారు. అదనంగా వసూలు చేస్తున్నారంటూ రాధాకృష్ణ ఆగ్రో రైస్ మిల్లు యాజమాన్యంపై రైతు భూమిరెడ్డి అప్పారావు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో 'అదనపు ధాన్యమైనా ఇవ్వు.. నగదైనా చెల్లించు' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తపై అధికారులు స్పందించారు. తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, సీఎస్‌డీటీ మూర్తి, ఏవో శ్యామ్‌కుమార్ భూమిరెడ్డితో మాట్లాడారు. తూకంలో తేడాలు సరిచేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గన్నీ బ్యాగుకు సరిపడా ధాన్యాన్ని తీసి వేసి, అదనంగా ఉన్న మరో 80 కిలోల పంటకు సంబంధించిన నగదు చెల్లించేందుకు అంగీకరించారు. దీంతో కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదును అన్నదాత వెనక్కి తీసుకున్నారు.

పరుగులో ఫైర్‌మెన్‌కు పతకాలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రంలో ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్న ఎస్. హరికృష్ణ రాష్ట్రస్థాయి 45వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈనెల 13, 14వ తేదీల్లో గుంటూరు జిల్లాలో జరిగిన టోర్నమెంటులో 45 ఏళ్ల విభాగంలో అయిదు కిలోమీటర్లు, 1,500, 400 మీటర్ల పరుగు, రిలే రన్‌లో నాలుగు స్వర్ణాలతో సత్తాచాటారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి మీట్‌కు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అగ్నిమాపక కేంద్రం అధికారి ఎం. సాంబమూర్తి, సిబ్బంది అభినందించారు.

సౌకర్యాలు లేక.. సేవలు అందక

ప్రారంభానికి నోచుకోని ప్రాంతీయాసుపత్రి | రోగులకు తప్పని అవస్థలు

న్యూస్‌టుడే, సాలూరు

సాలూరు పట్టణానికి ఏడేళ్ల కిందట వంద పడకల ఆసుపత్రి మంజూరైంది. భవనం పనులు పూర్తయినా బిల్లులు మంజూరు కాలేదు. దీంతో చివరిదశలో విద్యుత్తు, కిటికీలకు మెస్‌లు, తాగునీరు, ఆక్సిజన్ పైప్‌లైన్ ఏర్పాటు ప్రక్రియలు ముందుకు సాగలేదు. భవనం ప్రారంభం కాక వైద్య పరికరాలు, రోగుల మంచాలు, ఇతరత్రా సామగ్రి సరఫరా కాలేదు. సౌకర్యాలు లేక ప్రారంభానికి నోచుకోక పాత భవనంలో చాలీచాలని గదులు, వరండాలో మంచాలపై సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రక్రియకు సంబంధించి బిల్లులు సకాలంలో చెల్లించక రెండేళ్లపాటు పనులు నిలిచాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పాత బిల్లులు విడుదల చేసింది. గతేడాదిన్నరగా రూపాయి కూడా రాలేదు. బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నాయి.

ఇరుకుగదుల్లో..

వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు ఓపీ సేవలు అందించేందుకు సరిపడా గదులు లేవు. 20 ఏళ్ల కిందట నిర్మించిన 30 పడకల సామర్థ్యం గల భవనంలో 50 పడకలు వేశారు. అక్కడే 15 మంది వైద్యులు ఉంటున్నారు. పైకప్పు పెచ్చులూడి, చిన్నపాటి వర్షం కురిస్తే పాత భవనం కారిపోతోంది. అయినా అక్కడే ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

ఐటీడీఏ నిధులతో..

మన్యం జిల్లాలోని సాలూరు, కురుపాం, భద్రగిరిలో వంద, యాభై పడకల ఆసుపత్రి భవనాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కలెక్టర్ చొరవ చూపారు. హెచ్‌టీ లైన్, నియంత్రిక ఏర్పాటుకు ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించారు. ఆ ప్రక్రియ పూర్తయ్యేలోగా చిన్నపాటి సమస్యలు పరిష్కరించి భవనాలు ప్రారంభించాలనే డిమాండు వినిపిస్తోంది. చలిగాలుల కాలం పూర్తయి ఎండవేడి మొదలయ్యే సరికి మళ్లీ వ్యాధులు విజృంభించే ముప్పు పొంచి ఉంది. అప్పటిలోగా అందుబాటులోకి తీసుకు రావాలని రోగులు కోరుతున్నారు.

ప్రారంభానికి చర్యలు

'చిన్నచిన్న పనులు పూర్తి కావాల్సి ఉంది. ఏడాదిగా బిల్లులు చెల్లించలేదని గుత్తేదారు చివరి దశలో వదిలేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రారంభానికి చర్యలు తీసుకుంటాం' అని ఏపీఎంఎస్ఐడీసీ డీఈ నరేంద్రనాథ్ తెలిపారు.

ఎల్.కోటలో బాల్‌బ్యాడ్మింటన్ ఎంపికలు

ఎంపికైన బాలబాలికలతో నిర్వాహకులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని 17 పాఠశాలల నుంచి 154 మంది విద్యార్థులు అండర్-14, 17, 19 మూడు విభాగాల్లో పాల్గొన్నారు. మూడు విభాగాల నుంచి బాలబాలికలు 20 మంది చొప్పున మొత్తం 60 మందిని ఎంపిక చేశారు. బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి. లక్ష్మణరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, రాజేష్, ప్రిన్సిపల్ ప్రకాశరావు, క్రీడా సమన్వయకర్త పి. వెంకటరావు, ఎంఈవో కూర్మారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పీఏసీఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. కామేశ్వరరావు డిమాండు చేశారు. మంగళవారం వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న మధ్యంతర భృతి ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రాజకీయ వేధింపులు లేకుండా చూడాలన్నారు. ఈనెల 22న డీసీసీబీ కార్యాలయాలు, 29న విజయవాడలో ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఆర్. సత్యారావు, రామునాయుడు, డి. నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

(c) eenadu

అడిగి అడిగి అలిశారు.. వారే దారి చూసుకున్నారు!

ఊరికి రహదారి సౌకర్యం కల్పించమని ఏళ్లుగా పాలకులు, అధికారులను విన్నవించారు. ఎంతకీ స్పందన లేకపోవడంతో ఆ గిరిజనులే కదిలారు. శ్రమదానంతో దారికి ఇరువైపులా ఉన్న చెట్లు, రాళ్లు తొలగించారు. కురుపాం మండలం మామిడిమానుగూడ గ్రామం నుంచి పొళ్ళిరి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రహదారి పూర్తిగా పాడైంది. గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేకి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని గిరిజన సంఘం నాయకుడు బిడ్డిక వెంకటరావు, గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి నిర్లక్ష్యానికి నిరసనగా శ్రమదానంతో రహదారి బాగు చేసుకుంటున్నామన్నారు. ఇప్పటికైనా స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

మార్గానికి అడ్డుగా పెరిగిన కొమ్మలు, రాళ్లను తొలగిస్తున్న గిరిజనులు

తుప్పలను తొలగిస్తున్న తిత్తిరి గ్రామస్థులు

కురుపాం మండలం తిత్తిరి పంచాయతీలోని కుమ్మరిగూడ కూడలి నుంచి తిత్తిరి గ్రామం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా దట్టంగా పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగాయి. మలుపుల్లో ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామస్థులే శ్రమదానం చేశారు. దారి పొడవునా పనికిరాని మొక్కలను తొలగించారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

'చలి'చరా..?

గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి, పి.ఆమిటి, కొత్తగూడ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏడేళ్ల కిందట సౌకర్యార్థం పనిచేసే వేడి నీటి యంత్రాలు ఏర్పాటు చేశారు. తొలిరోజుల్లో కొంతమేర పని చేసినప్పటికీ.. సరైన నిర్వహణ లేకపోవడంతో రూ.లక్షల విలువ చేసే పరికరాలు దిష్టి బొమ్మలుగా మారాయి. విద్యార్థులు చన్నీళ్ల స్నానాలు చేయక తప్పడం లేదు. కొన్నిచోట్ల సోలార్ పలకలు శిథిలం అయ్యాయి. కుళాయిలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఏటీడబ్ల్యూవో రజని తెలిపారు. – న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

పక్కాగా ప్రజారోగ్య కార్యక్రమాలు

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజారోగ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు ఆదేశించారు. మంగళవారం ఆశా నోడల్ అధికారులతో సమీక్షించారు. ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరు, వైద్య సేవలపై చర్చించారు. మాత, శిశు నమోదు శాతం పెంచాలని, పరీక్షలు జరిపి హైరిస్కు గర్భిణులను గుర్తించాలని ఆదేశించారు. ఈనెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. డీఐవో విజయమోహన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, ఎన్‌సీడీ పీవో జగన్మోహనరావు, అధికారులు పాల్గొన్నారు.

మీమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? గంగాపురం పంచాయతీ కోరి గ్రామంలో కాలువలు పూడుకుపోయి వాడుకనీరు వెళ్లడం లేదు. - సోమయ్య, (గ్రామస్థుడు) ★ కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - పాపారావు, ఉప ఎంపీడీవో - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? కురుపాం మేజర్ పంచాయతీలోని ప్రధాన రక్షిత పథకం ఓవర్‌హెడ్ ట్యాంకు శుభ్రం చేయకపోవడంతో తాగునీరు రంగు మారి వస్తోంది. - రామరాజు, స్థానికుడు ★ పంచాయతీ సిబ్బందితో క్లోరినేషన్ చేయిస్తాం. - వేణుగోపాల్, ఈఈ - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మోటారు బాగు చేశారు

పార్వతీపురం గ్రామీణం: పెదమరికి పంచాయతీ కొత్త ఊరు తాగునీటి గొట్టపుబావి మోటారును బాగు చేశారు. ఇక్కడ సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు సర్పంచి గంగమ్మ, మండల బోరు మెకానిక్ శ్రీను, స్పందించి.. బాగు చేయించారు.

కల్వర్టుకు మరమ్మతులు

సీతానగరం: కాశాపేట 36వ రాష్ట్ర రహదారిపై మురుగు నీరు నిలిచిపోవడంతో వాహనదారుల ఇబ్బందులపై ఈనెల 15న 'ఈనాడు'లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం సిబ్బందితో కల్వర్టు మరమ్మతులు చేపట్టి, మురుగు దిగువకు పోయేలా ఏర్పాట్లు చేశారు.

మెనూ ప్రకారం భోజనం

భామిని: మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం సమయానికి అందించాలని ఎంపీడీవో వసంతకుమారి అన్నారు. ఈనెల 14న 'ఈరోజు మెనూ ఆకలి' శీర్షికన వచ్చిన కథనానికి స్పందించారు. భామిని అంబేడ్కర్ గురుకుల పాఠశాలను సందర్శించారు.

రూ.65 లక్షలతో గజ సంరక్షణ కేంద్రం

'న్యూస్‌టుడే'తో డీఎఫ్‌వో ప్రసూన

గుచ్చిమి ఏనుగుల సంరక్షణ కేంద్రంలో నిర్మిస్తున్న షెడ్లు

మన్యం జిల్లాలో ఏనుగుల తాత్కాలిక సంరక్షణ కేంద్రం పనులు వేగంగా జరుగుతున్నాయని జిల్లా అటవీశాఖ అధికారిణి జీపీ ప్రసూన తెలిపారు. ఆమె తన కార్యాలయంలో 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ప్రస్తుతం గుచ్చిమి అటవీ ప్రాంతం పరిధిలో సంరక్షణ కేంద్రం పనులు జరుగుతున్నాయి, దీనికి రూ.65 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే.. – న్యూస్‌టుడే, పార్వతీపురం

నెలాఖరులోగా పూర్తి

ఏనుగులు నివాసం ఉండేందుకు షెడ్లు, తాగునీటి ట్యాంక్‌లు, స్నానానికి చెరువు, ప్రహరీ, దానిపై విద్యుత్తు కంచె, సోలార్ వెలుగులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయి. డిసెంబరు నెలాఖరులోగా పనులు పూర్తయ్యేలా సిబ్బందిని అప్రమత్తం చేశాం.

జిల్లాలో.. తొమ్మిది

ప్రస్తుతం జిల్లాలో తొమ్మిది ఏనుగుల గుంపు ఉంది. పాలకొండ రేంజ్ పరిధిలోని నాలుగు ఏనుగులు నెలరోజులుగా ఒడిశాలో తిరుగుతున్నాయి.

ఈసారి వాటిని తిరిగి పంపే చర్యలు లేకపోవడం మంచి పరిణామం. వీటి నుంచి ప్రజలకు రక్షణ కల్పించే విధంగా 24 గంటలు సిబ్బంది పర్యవేక్షణ ఉంచాం. దీని కోసం ప్రత్యేక పర్యవేక్షణ రేంజర్ మణికంఠేశ్, 30 మంది ప్రత్యేక రక్షకులు ఉన్నారు. వీరు రోజంతా రెండు బృందాలుగా గజాల తీరును పరిశీలిస్తారు. ఆయా సెక్షన్ అధికారులు, అటవీశాఖ గార్డులు సహాయ, సహకారాలు అందించి విధంగా చర్యలు తీసుకున్నాం. ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

కురుపాంలో తిరుగుతున్న ఏనుగుల గుంపు

రూ.20 లక్షల పరిహారం

జిల్లాలో కరి సంచారంలో పంట నష్టపోయిన రైతులకు పరిహారం పంపిణీకి కూటమి ప్రభుత్వం రూ.20 లక్షలు విడుదల చేసింది. ఇందులో రూ.6 లక్షలు పంపిణీ పూర్తయింది. ఈ ఏడాదిలో మిగిలిన బాధితులకు ఇప్పటికే బ్యాంకు ఖాతాలు, తదితర వివరాలు సేకరిస్తున్నాం. సర్వే నివేదిక ప్రకారం పరిహారం ఉంటుంది. జిల్లాలో గజ సంచారంతో మృత్యువాత పడిన వారి కుటుంబాలకు పూర్తిగా పరిహారం అందించాం. వర్తాం గ్రామానికి చెందిన మృతుని పరిహారం సిద్ధంగా ఉంది. ఆయన వారసులు ఇంకా పూర్తి పత్రాలు అందించలేదు.

సాలూరులోని పెదకోమటిపేట రామాలయం, కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస మహోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. శ్రీదేవి భూదేవి సమేత వాసుదేవ పెరుమాళ్ ఉత్సవ విగ్రహాన్ని రామాలయంలో కొలువుదీర్చారు. – న్యూస్‌టుడే, సాలూరు

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

వీరఘట్టం: అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ సీఎం సహాయనిధి చెక్కులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రెల్లి వీధికి చెందిన జె.మాణిక్యానికి రూ.46,000, హుస్సేనుపురానికి చెందిన వి.శ్రీనివాసరావుకు రూ.51,310, పనసనందివాడకు చెందిన కె.విశాలాక్షికి రూ.99,069, ఎం.రాజపురానికి చెందిన వి.కిరణ్‌కుమార్‌కు రూ.1,58,516 విలువైన చెక్కులను అందజేశారు. ★ సీతంపేట, పాలకొండ, గ్రామీణం: కుడ్డపల్లి పంచాయతీ కొండపల్లి గ్రామ శ్మశానవాటిక ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జయకృష్ణ అధికారులను ఆదేశించారు.

కుష్ఠు పరిశీలనకు వైద్య బృందం రాక.. పార్వతీపురం, న్యూస్‌టుడే: మన్యం జిల్లాలో కుష్ఠు వ్యాధి కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లాలో వ్యాధి వ్యాప్తి, నివారణకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆరుగురు సభ్యుల బృందాన్ని జిల్లాకు పంపించింది. వీరు బుధవారం నుంచి శుక్రవారం వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తారు. అనుమానిత కేసులను పరీక్షించి, వ్యాధి నిర్ధారణకు చర్యలు చేపడతారు.

ఉత్సాహంగా పాల్గొని.. బహుమతులు గెలుచుకుని

పార్వతీపురం: క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

పార్వతీపురం పట్టణంలోని వేదాంత జూనియర్ కళాశాలలో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా 385 మంది పాల్గొన్నారు. తుంబలి ఈశ్వర సత్యప్రకాశ్ (ద్వితీయ సంవత్సరం), జి.ఉమేష్, బి.పూజ (మొదటి సంవత్సరం) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. కళాశాల యాజమాన్య ప్రతినిధులు పెంట అప్పారావు, ప్రిన్సిపల్ ఎస్ఎల్ నాయుడు, డీన్ రమణబాబు విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. సాలూరు పట్టణంలోని వేద సమాజం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బి.తేజస్విని(9వ తరగతి), పి.జోత్స్న(10వ తరగతి), పి.మోహిత(6వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు టి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రశంసాపత్రాలు అందించారు. పాలకొండ తమ్మినాయుడు పాఠశాలలో బి.సాయిసాధన (తొమ్మిదో తరగతి), సీహెచ్ హేమసాగర్‌నాయుడు (ఎనిమిదో తరగతి), ఎన్.నితీష్ (తొమ్మిదో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ కె.గణేశ్వరరావు వీరికి బహుమతులు అందించారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం, పాలకొండ, సాలూరు

విద్యార్థులతో వేదాంత కళాశాల ప్రతినిధులు అప్పారావు, ఎస్ఎల్ నాయుడు, డీన్ రమణబాబు

సాలూరు: బహుమతులు అందిస్తున్న హెచ్ఎం నాగేశ్వరరావు తదితరులు

పాలకొండ: విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు

వైద్యులతో మాట్లాడుతున్న జేసీ యశ్వంత్‌కుమార్

రోగులకు మెరుగైన వైద్యం అందాలి

జియ్యమ్మవలస, కురుపాం గ్రామీణం, గరుగుబిల్లి గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, పాలకొండ, గ్రామీణం: ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి సూచించారు. మంగళవారం జియ్యమ్మవలస పీహెచ్‌సీని పరిశీలించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో దస్త్రాలు, విద్యార్థుల సామర్థ్యాలు చూశారు. అల్లువాడలో ఆర్ఎస్‌కే వద్ద ధాన్యం కొనుగోలును పరిశీలించారు. కురుపాం మండలం మొండెంఖల్లు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, గరుగుబిల్లి మండలం సంతోషపురం, ఖడ్గవలస రైస్‌మిల్లు, గుమ్మలక్ష్మీపురం మండలం దుడ్డుఖల్లు పీహెచ్‌సీని జేసీ పరిశీలించారు. మండల స్థాయి అధికారులు ఉన్నారు.

ధాన్యం మిల్లు తనిఖీ

పాలకొండ, గ్రామీణం: పట్టణంలోని అన్నవరం కూడలిలో ఉన్న ఎస్ఎల్ఆర్ ధాన్యం మిల్లును సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్ మంగళవారం తనిఖీ చేశారు. రైతుల నుంచి అధికంగా ధాన్యం సేకరించొద్దని మిల్లర్లకు సూచించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవన్నారు.

శతశాతం ఫలితాలు సాధిద్దాం

పాలకొండ, న్యూస్‌టుడే: రానున్న ఇంటర్ పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని డీఐఈవో నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రిన్సిపల్ వి.హరగోపాల్ ఉన్నారు.

అక్రమంగా తరలిస్తే చర్యలు

పాలకొండ: అంపిలి నాగావళి నుంచి ఇసుక అక్రమ రవాణా గురించి ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రాంబాబు హెచ్చరించారు. తహసీల్దారు రాధాకృష్ణతో నదిని పరిశీలించారు.

పది మంది కార్యదర్శులకు నోటీసులు

పార్వతీపురం గ్రామీణం: జిల్లాలో వెనుకబడిన పది పంచాయతీల కార్యదర్శులకు నోటీసులు ఇచ్చామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కొండలరావు తెలిపారు. పారిశుద్ధ్యం, స్వమిత్ర అమలులో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. మంగళవారం తన కార్యాలయంలో డీడీవోలు, డీఎల్‌పీవోలు, ఉప ఎంపీడీవోలతో ప్రత్యేకంగా సమావేశమై, మాట్లాడారు.

పోస్టుమార్టంపై వివాదం

పాలకొండ, న్యూస్‌టుడే: సీతంపేట మండలం చాకలిగూడకు చెందిన ప్రేమ్‌కుమార్ పోస్టుమార్టం జాప్యంపై మంగళవారం పాలకొండ ప్రాంతీయాసుపత్రిలో వివాదం జరిగింది. సీతంపేట ప్రాంతానికి చెందిన వ్యక్తికి అక్కడి ప్రాంతీయాసుపత్రి వైద్యులే శవపంచనామా చేయాలి. కానీ మృతదేహాన్ని పాలకొండ తీసుకెళ్లారని, అక్కడ వైద్యులే పోస్టుమార్టం చేయాలంటూ సీతంపేట వైద్యులు రాలేదు. దీంతో జాప్యం కాగా మృతుని కుటుంబసభ్యులు, బంధువులు వైద్యులతో వాగ్వాదానికి దిగటంతో ఘర్షణ నెలకొంది. ఆపై పాలకొండలోనే పోస్టుమార్టం పూర్తి చేయించడంతో వివాదం సద్దుమణిగింది.

ఉచిత వైద్య శిబిరం

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరులోని నారాయణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. 300 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వైద్య పరీక్షలు చేశారు. ★ భామిని: బత్తిలి పీహెచ్‌సీ పరిధిలోని కోశమానుగూడ గిరిజన గ్రామంలో వైద్యాధికారి దామోదర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరిగింది.

సాలూరులో మహిళను పరీక్షిస్తున్న వైద్యురాలు

సమస్యలు పరిష్కరించడం లేదు?

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రతి సమావేశంలో సమస్యలు ప్రస్తావించడమే కానీ పరిష్కారం కావడం లేదని సర్పంచులు తిరుపతిరావు, సుందరమ్మ, వెంకునాయుడు, సరస్వతి అసంతృప్తి వ్యక్తం చేశారు. సీతంపేట ఉపాధి కార్యాలయంలో ఎంపీపీ ఆదినారాయణ అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఉపాధిహామీ వేతనదారులకు నెలల తరబడి వేతనాలు అందడం లేదని, ప్రథమ చికిత్స కిట్లు, ఇతర వస్తువులు అందుబాటులో ఉంచడం లేదన్నారు. మ్యుటేషన్ల సమస్యలు పరిష్కరించాలని, స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని, అంగన్‌వాడీల ద్వారా కందిపప్పు, నూనె వంటివి సక్రమంగా ఇవ్వడం లేదని, రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని పలువురు సభ దృష్టికి తెచ్చారు. సమావేశానికి రాని అధికారులకు మెమోలు ఇవ్వాలని ఎంపీపీ సూచించారు. ఎంపీడీవో బి.బి.మిశ్ర, డిప్యూటీ ఎంపీడీవో మోహనరావు, తహసీల్దార్ డి.శ్రీకన్య, ఎంఈవో ఎం.ఆనందరావు, ఏవో వాహిని తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే.. రేపటి శాస్త్రవేత్తలు

జీఎల్‌పురంలో ప్రదర్శనను పరిశీలిస్తున్న విప్ జగదీశ్వరి తదితరులు

కురుపాం బృందం, భామిని, బలిజిపేట, గ్రామీణం, సీతానగరం, పాచిపెంట, వీరఘట్టం, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సైన్సు ప్రయోగాలపై పట్టు సాధించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వ విప్ టి.జగదీశ్వరి అన్నారు. గుమ్మలక్ష్మీపురం జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను పరిశీలించారు. పాలకొండ డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి, ఎంఈవో కె.సోంబాబులు ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. గరుగుబిల్లిలో ఎంపీడీవో పైడితల్లి, ఎంఈవోలు జోగారావు, కొండలరావు, బలిజిపేట పాఠశాలలో ఎంఈవో సింహాచలం, అధ్యాపకులు జగన్, సురేష్, కొమరాడ హైస్కూల్‌లో ఎంపీడీవో రమేష్, ఎంఈవో నారాయణస్వామి, సీతానగరం, జియ్యమ్మవలస, భామిని, పాచిపెంట, వీరఘట్టంలో ఎంఈవోలు వెంకటరమణ, డి.గౌరునాయుడు, భాస్కరరావు, ఎంఈవో పి.సతీష్‌కుమార్, ఎంఈవో ఆర్.ఆనందరావు ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించారు. జియ్యమ్మవలసలోని పెదమేరంగిలో నైరా వ్యవసాయ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.

భర్త పనికి వెళ్లడం లేదని ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: భర్త పనికి వెళ్లకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందన్న బాధతో మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన పార్వతీపురం మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కోటవానివలసకు చెందిన జానకి భర్త ఒక రోజు పనికి వెళ్తే, రెండు రోజులు వెళ్లేవాడు కాదు. తెచ్చిన కూలి డబ్బులు ఇంటికి ఇవ్వకుండా మద్యం తాగేసేవాడు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె పురుగుల మందు తాగింది. కుటుంబీకులు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

అంగన్‌వాడీల్లోనూ ముస్తాబు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ 'ముస్తాబు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీడీ కనకదుర్గ వెల్లడించారు. మంగళవారం వివిధ కేంద్రాల్లో చిన్నారులు ముస్తాబు చేసుకునే విధానాన్ని పరిశీలించారు.

వినతి పత్రం అందజేత

పార్వతీపురం పురపాలక: పట్టణంలో తాగునీరు, డంపింగ్‌యార్డు, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు వి.దాలినాయుడు, ఎస్.సాయిశ్రీనివాస్, కిరణ్‌కుమార్ కమిషనరు కిషోర్‌కుమార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అఖిల భారత పింఛనుదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం కురుపాం విశ్రాంత భవనం వద్ద విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోషియేషన్ కురుపాం తాలూకా అధ్యక్షుడు టి.పాండురంగ తెలిపారు. ★ వీరఘట్టం గ్రామీణం: ఈ నెల 18న వండువ గ్రామ సాయిబాబా ధ్యాన మందిరం వద్ద ఉచిత నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్లు శంకర్ పౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.

బకాయిలు చెల్లించాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: గ్రీన్ అంబాసిడర్ల జీతాల బకాయిలు చెల్లించాలని సీపీఎం జిల్లా కన్వీనరు కొల్లి గంగునాయుడు అన్నారు. మంగళవారం మండల కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. సీతారాం, మహేష్, డి.సురేష్ ఉన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

కురుపాం గ్రామీణం: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ లీగల్ అధికారి శ్రీధర్ అన్నారు. కురుపాం పాఠశాలలో అవగాహన కల్పించారు. ఎంఈవోలు సత్యనారాయణ, రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ధాన్యం సేకరణ

సీతానగరం: అంటిపేట ఆర్ఎస్‌కేలో రైతుల నుంచి సేకరించిన ధాన్యం రెండు రోజులుగా ఉండిపోవడంతో అధికారులు స్పందించారు. జిల్లా వ్యవసాయాధికారిణి అన్నపూర్ణ పౌరసరఫరాల అధికారులతో మాట్లాడి వాహనాలను సమకూర్చారు. అన్ని చోట్ల ధాన్యం సకాలంలో సేకరించి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏవో అవినాష్ ఉన్నారు.

ఆలయంలో చోరీ

పార్వతీపురం గ్రామీణం: బందలుప్పి బాల నాగేశ్వరస్వామి ఆలయంలో చోరీ జరిగింది. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు మంగళవారం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 5న ఉదయం కోవెలకు అర్చకుడు వెళ్లేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఆలయంలోని రెండు చిన్న వెండి విగ్రహాలు, వెండి కంచం, చెంబు, కలశాలు, ఉద్ధరిణీలు, 10 కేజీల రెండు ఇత్తడి ఉత్సవ విగ్రహాలు ఇతర వస్తువులు పోయినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోషి తెలిపారు.

141 మందికి రక్త పరీక్షలు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పెదమరికి పంచాయతీ కొత్తఊరులో 141 మందికి రక్త పరీక్షలు నిర్వహించామని ఎంపీడీవో కె.సత్యం తెలిపారు. మంగళవారం నెల్లూరు నుంచి ఇటీవల గ్రామానికి వచ్చిన ఓ చిన్నారికి మలేరియా వచ్చిందని, అందుకే వైద్య శిబిరం నిర్వహించామని చెప్పారు. అనంతరం గ్రామంలో ప్రజలకు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

పర్యాటకంగా అభివృద్ధి చేయరూ

పార్వతీపురం గ్రామీణం: జిల్లాను పర్యాటక అభివృద్ధి కేంద్రంగా అనుమతించాలని రాష్ట్ర పర్యాటకశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్‌ను ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. మంగళవారం అమరావతిలో అజయ్‌ను కలిసి మాట్లాడారు. అడ్డాపుశీల, తోటపల్లి పురాతన ఆలయ పరిసరాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. వినతిపత్రాన్ని అందించామన్నారు.

అవినీతికి తావు లేకుండా పాలన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం విజిలెన్సు, మానిటరింగ్ కమిటీ డివిజన్ స్థాయి సమావేశం జరిగింది. ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్, డీఎస్పీ ఎం.రాంబాబు, ఎంపీపీ బి.భాను, ఎంపీడీవో రంగారావు తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్న వారు, పథకాల అమల్లో పారదర్శకత, విద్యార్థుల సంక్షేమం, వసతిగృహాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అవినీతికి తావులేకుండా ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు.

అయిదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలో పల్స్ పోలియో కార్యక్రమం శతశాతం విజయవంతం చేయాలని జిల్లా వ్యాధి నిరోధక విభాగం అధికారి విజయమోహన్ తెలిపారు. మంగళవారం పుర కౌన్సిల్ సమావేశ మందిరంలో మెప్మా ఆర్పీలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలతో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈనెల 21న జరిగే చుక్కల మందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. చుక్కల మందు వేసుకోని వారికి.. 22, 23వ తేదీల్లో ఇంటింటికీ వెళ్లి వేయాలని చెప్పారు. కమిషనరు కె.కిషోర్‌కుమార్, వైద్యులు పి.లావణ్య, గణేష్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఐవో, హాజరైన అధికారులు

చిన్నారులకు చర్మ వ్యాధులు

ఆశ్రమ పాఠశాలలో బాలుడిని పరీక్షిస్తున్న వైద్యులు

పార్వతీపురం, కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. అయినా సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు ఏదో ఒక అనారోగ్య సమస్య పలకరిస్తూనే ఉంది. పరిశుభ్రతపై అందరినీ అప్రమత్తం చేస్తుండగా, పలు పాఠశాలల్లో విద్యార్థులు చర్మ వ్యాధులతో బాధపడుతున్నారు. కొమరాడ మండలం చినకేర్జిల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో దాదాపు 70 మంది విద్యార్థులకు చర్మవ్యాధులు ఉన్నట్లు గుర్తించారు. మంగళవారం చర్మ వ్యాధుల నిపుణుడు సీతారామరాజు నేతృత్వంలో పీహెచ్‌సీ వైద్యురాలు శిరీష పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. చాలా మందికి 'ర్యాషెస్' ఉన్నట్లు గుర్తించి చికిత్స అందించారు.

మైనింగు రద్దు చేయాలని డిమాండు

క్వారీ పత్రాలు పరిశీలిస్తున్న వైశాలి

గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదగుడబ సమీప మైనింగు, రాతి క్వారీ, క్రషర్ వల్ల వాతావరణ కాలుష్యంతోపాటు సాగునీటి వనరులు ఆక్రమణలతో కనుమరుగవుతున్నాయని చినగుడబ, గదబవలస ప్రజలు ప్రభుత్వం, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. బ్లాస్టింగు, దుమ్మూధూళితో ఐదు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే నెల్లివానివలస చెరువు, గెడ్డలు, జంఝావతి కాలువ ఆక్రమణ వల్ల పంటల సాగుకు కష్టమవుతోందన్నారు. సబ్ కలెక్టరు వైశాలి మంగళవారం క్వారీ పరిసరాలు, ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలపై నీటిపారుదల, రెవెన్యూ, పొల్యూషన్ శాఖల నివేదికలను సమర్పించాలని ఆదేశించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, SALURU Branch, Parvathipuram Manyam District,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. MAHANTHI VAMSI KRISHNA** S/o Late Kanna Rao by keeping the below mentioned schedule property of **SMT. MAHANTHI BHAVANI** W/o Late Kanna Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Parvathipuram Manyam District, Saluru Sub-District, Saluru Municipal Area, Saluru Village, T S No.159-2, Ward No.23, Block No.`7, Southern side Kolakota Veedhi, RCC building bearing assessment No.1092003504, D. No.17-2-30, is measured and bounded by:

Measurements:
East to West :17 feet or 5.18 meters
North to South : 22 feet or 6.71 meters
Totaling 41.55 Sq. yards or 34.90 sq. meters together with RCC building with plinth area of 374 SFT is bounded by:

East	Municipal Canal
South	Joint wall between this property and property of Mahanthi Sanyasi Rao
West	Joint wall between this property and property of Amudala Prasad
North	CC Road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.16.12.2025
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

ఈనాడు ప్రకాశం
బుధవారం 17 డిసెంబరు 2025

పొలాన్నే నమ్ముకుని బతుకుతున్నాం. మా పక్కన భారీఎత్తున మట్టిని తవ్వేయడంతో పొలంలోకి వెళ్లడానికి కూడా దారి లేకుండా పోయింది. అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు. భూమిపై చేసిన అప్పు కూడా తీరలేదు. పిల్లాపాపలతో ఎలా బతికేది. మమ్మల్ని కాపాడేది ఎవరు.. మా బాధలు ఎవరికి పడతాయి.
- యరజర్లకు చెందిన ఓ మహిళా రైతు కన్నీటి వేదన

మా బతుకుల్లో మట్టి కొడుతున్నారు!

- పంట పొలాలు నాశనమవుతున్నాయని రైతుల కన్నీళ్లు
- పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఆగని అక్రమ తవ్వకాలు

టంగుటూరు మండలంలో మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తుండడంతో బాధితుల ఆవేదన అంతాఇంతా కాదు. ఇప్పటికే యరజర్ల గ్రామస్థులు జిల్లా స్థాయి అధికారులకు రెండు సార్లు ఫిర్యాదు చేసినా మట్టి మాఫియా ఆగడాలను ఏ మాత్రం అడ్డుకోలేకపోయింది. ప్రధానంగా రెవెన్యూ, పోలీసు, భూగర్భ గనులశాఖల అధికారులు సంయుక్తంగా కలిసి అడ్డుకుంటే వీటికి అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది. లంచాలు రుచిమరిగిన కొంత మంది అధికారులు అక్రమార్కులకు వంత పాడుతున్నారు.
- ఈనాడు, ఒంగోలు

యరజర్లలో నిబంధనలకు విరుద్ధంగా తవ్వేశారిలా..

చోద్యం చూస్తున్న యంత్రాంగం

టంగుటూరు మండలంలో కొండలను ఇప్పటికే గుల్ల చేశారు. తాజాగా కొండలను ఆనుకుని ఉన్న పట్టా భూములను కొనుగోలు చేసి మట్టి తవ్వకాలు మొదలుపెట్టారు. కందులూరు, సర్వారెడ్డిపాలెం, కొణిజేడులో అక్రమ తవ్వకాలు సాగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారం తవ్వేయడంతో పశువులు పడి చనిపోతున్నాయి. కొన్నిచోట్ల పట్టా భూములని చెప్పి ప్రభుత్వ భూముల్లోనూ బాహాటంగా తవ్వేస్తున్నారు. రెవెన్యూశాఖాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

రోడ్డెక్కిన గ్రామస్థులు

యరజర్లలో భారీఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతుండడంతో పంట పొలాల్లోకి రైతులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. మట్టి రవాణా వాహనాల రాకపోకలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పలు మార్లు ఫిర్యాదులు చేసినా చర్యల్లేకపోవడంతో తామేం చేసేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి అక్రమ తవ్వకాలు ఆగే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు.

ఇప్పటికే దాడులు చేశాం

యరజర్లలో మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులందడంతో ఇప్పటికే దాడులు చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నాం. అక్రమ తవ్వకాలపై జరిమానాలు విధించాం. మదన్, శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు తవ్వకాలు సాగిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు, రెవెన్యూ శాఖలను కోరతాం.
- రాజశేఖర్, భూగర్భ గనులశాఖ జిల్లా అధికారి

ఉగ్రకే ఛాన్స్!

తెదేపా జిల్లా అధ్యక్షుడిగా జాబితాలో మొదటి పేరు ఆయనదే

ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కనిగిరి: తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేరు తొలుత అనుకున్నట్లుగానే జాబితాలో ముందు వరుసలో నిలిచింది. పార్టీ అధిష్ఠానం జిల్లాలో ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి ఆయన అధ్యక్షుడిగా సమ్మతమేనా అని అడిగినట్లు సమాచారం. ఇప్పటికే ముగ్గురు సభ్యుల కమిటీ ఉగ్రతో పాటు మరికొందరి పేర్ల పరిశీలనలోకి తీసుకుంది. మంగళవారం పార్టీ అధిష్ఠానం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల ఎంపికకు సంబంధించి జాబితాను రూపొందించే ప్రక్రియ చేపట్టింది. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఉగ్ర నరసింహారెడ్డి పేరుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒంగోలుకు చెందిన కొఠారి నాగేశ్వరరావు పేరు ప్రతిపాదించింది. ఇది ప్రాథమిక జాబితా అయినందున మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉంది. నేడో, రేపో అధికారికంగా ప్రకటన విడుదల కానుంది.

అక్రమాలకు పట్టాలేశారు!

గత వైకాపా ప్రభుత్వంలో 'నవరత్నాలు-పేదలందరికీ ఇల్లు' కార్యక్రమంలో భాగంగా ఇంటి పట్టాల పంపిణీ నిమిత్తం ఒంగోలు నగరంలో సుమారు 20,800 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. వీరికి పట్టాలు అందించేందుకు తొలి విడతగా ఒంగోలు మండలం యరజర్ల గ్రామ సమీపంలోని కొండ ప్రాంతాన్ని గుర్తించారు. నిబంధనలను ఉల్లంఘించి కోట్లాది రూపాయల మేర నిధులు ఖర్చు చేశారు. కోర్టు ఉత్తర్వుల మేరకు పట్టాల పంపిణీ నిలిచిపోవడంతో 2023 చివర్లో ఒంగోలు నగర సమీపంలోని వెంగముక్కపాలెం, ఎన్.అగ్రహారం వద్ద స్థానిక రైతుల నుంచి భూములు సేకరించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు హడావుడిగా అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు.
-న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

సగం మంది అనర్హులే

భూ సేకరణ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా ఒంగోలు నగరానికి దూరంగా ఉన్న రెండు లేఅవుట్లలోనూ గత పాలకులు, రెవెన్యూశాఖాధికారులు మాత్రం లబ్ధిదారులకు పొజిషన్ చూపలేదు. అప్పట్లోనే లబ్ధిదారుల జాబితాలో సగం మంది అనర్హులు ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సదరు లేఅవుట్లలోని అనర్హుల ఏరివేతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు రెవెన్యూ, విద్యుత్తు, నగర పాలక సంస్థ ఉద్యోగులు వారి వద్ద ఉన్న వివరాల ఆధారంగా లబ్ధిదారుల ఇళ్లకెళ్లి వారి పూర్తి వివరాలు సేకరించారు. తద్వారా అనర్హులను గుర్తించారు.



- ఇళ్ల స్థలాల పంపిణీలో అవినీతి
- ఒంగోలులో 9,200 రద్దుకు నిర్ణయం

ఎన్.అగ్రహారం వద్ద ఇంటి పట్టాలిచ్చిన లేఅవుట్

ఆరంచెల విధానంతో గుట్టురట్టు

వైకాపా పాలనలో ఇంటి పట్టాలకు అర్హులైన వారి జాబితాను నగరపాలక సంస్థ అధికారులు తయారు చేశారు. దాని ఆధారంగానే 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు రెవెన్యూశాఖాధికారులు ఇంటి పట్టాలు ఇచ్చారు. విచారణలో భాగంగా జాబితాను తొలుత విద్యుత్తుశాఖకు అందజేశారు. నిబంధనల ప్రకారం ఎవరికైనా ఇల్లు ఉంటేనే వారి పేరు మీద మీటరు ఇస్తారు. అప్పటికే మీటరు ఉండి, కొందరు పట్టాలు తీసుకున్నట్లు గుర్తించారు. ఈ విభాగంలో 3 వేల మందిని అనర్హులుగా గుర్తించారు. ఆరంచెల విధానంలో భాగంగా ఇంటి పన్ను చెల్లింపు, కారు, ఆదాయ పన్ను, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా..? తదితర వివరాలపై విచారించి అనర్హులను తేల్చారు.

కొందరికి రెండేసి పట్టాలు

మరికొందరికి రెండు పట్టాలు ఉన్నట్లు తేల్చారు. అప్పట్లో లబ్ధిదారుడికి సెంటు చొప్పున పట్టా ఇచ్చారు. ఇంటింటి సర్వే ద్వారా అనర్హుల చేతిలో ఉన్న 9,200 పట్టాల రద్దుకు చర్యలు కోరుతూ కలెక్టర్ ద్వారా సీసీఎల్ఏకు సిఫార్సు చేశారు. దీంతో వాటి రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలొచ్చాయి. పట్టా ఇచ్చే సమయంలో లబ్ధిదారుని పేరు మీద వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేశారు. వాటిపై పూర్తి హక్కులను రద్దు చేసేందుకు రెవెన్యూశాఖాధికారులు రిజిస్ట్రేషన్‌శాఖ అధికారులతో చర్చిస్తున్నారు. సీసీఎల్ఏ ఆదేశాల మేరకు ఇంటి పట్టా రద్దు ప్రక్రియ ప్రారంభించినట్లు ఒంగోలు తహసీల్దారు పి.మధుసూదనరావు తెలిపారు.

అన్నదాతల చందాలు.. భవనానికి అందాలు..!

కనిగిరిలో రైతులే చందాలేసుకుని వ్యవసాయశాఖ కార్యాలయ భవనాన్ని బాగుచేసుకున్నారు. ఈ భవనం గత పదేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు సరికదా కనీసం గోడలకు రంగుల వేసిన దాఖలాల్లేవు. ఈ నేపథ్యంలో ఏడీఏ జైనులబ్దీన్ చొరవ చూపి ఒక రూపు తీసుకురావాలని నిర్ణయించారు. కనిగిరి మండల రైతులతో చర్చించడంతో వారు స్పందించి రూ.2.50 లక్షలు విరాళంగా అందజేశారు. వీటితో భవనానికి మరమ్మతులతోపాటు గోడలకు రంగులు వేయడమే కాకుండా ప్రహరీ సైతం నిర్మించారు. గోడలపై రైతులు చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలు, రాయితీలు, యంత్రాలు, ఏరువాక, పొలం పిలుస్తోంది. ఫుడ్ ప్రాసెసింగ్, నీటి భద్రత, డిమాండు ఆధారిత పంటలు, రైతే రాజు వంటి రైతులకు అవగాహన కల్పించే బొమ్మలను గీయించారు.
- న్యూస్‌టుడే, కనిగిరి

అన్వేషణ... ఆపై ఆక్రమణ

మార్కాపురం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడింది. త్వరలో మార్కాపురం జిల్లా కాబోతున్న నేపథ్యంలో ఇక్కడ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఈ నేపథ్యంలో కొందరు పనిగట్టుకుని ఖాళీ స్థలాల అన్వేషణలో పడ్డారు. మార్కాపురం పురపాలక సంఘం పరిధిలోని చెన్నారాయునిపల్లె సమీపంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్-2లోని సుమారు 150కుపైగా ఉన్న ఖాళీ స్థలాల్లో ఆక్రమణదారులు కట్టడాలు చేపట్టారు. తొలుత స్థలాలు చదును చేసి పునాదుల వరకు నిర్మిస్తున్నారు. ఒక్కొక్క ఇంటి స్థలాన్ని రూ. 2 లక్షల వరకు విక్రయిస్తారు. ఇలా ఇప్పటికే వందకు పైగా పునాదులు వేయగా, మరో 50 వరకు నిర్మాణాలకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తర్లుపాడు రోడ్డులోని అనుమతుల్లేని లేఅవుట్లు వేసి అమ్మకాలు ప్రారంభించారు. ఇటీవల ఇలాంటివి కొన్ని గుర్తించిన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల అధికారులు అక్రమ నిర్మాణాలను యంత్రాలతో కూల్చివేస్తుండడంతోపాటు ఆక్రమణదారులకు తాఖీదులిస్తున్నారు. అనుమతుల్లేని భూములు కొనుగోలు చేయరాదని తహసీల్దారు చిరంజీవి హెచ్చరించారు.
- న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్

ఖాళీ స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలు

45 ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జేసీ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. స్థానిక ప్రకాశం భవన్‌లో మంగళవారం మాట్లాడారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈ నెల 16వ తేదీ వరకు 212 మంది రైతుల నుంచి రూ.3.99 కోట్ల విలువైన 1779.6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు వివరించారు. ఇప్పటివరకు 211 మంది రైతులకు నగదు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు అందించామన్నారు. ధాన్యం విక్రయాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులున్నా వాటిని పరిష్కరించుకునేందుకు జిల్లా కార్యాలయంలో కంట్రోల్ రూం ఫోను నంబరు 8008901457ను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత మేరకు 24 గంటల్లోగా నాణ్యతకు తగిన మద్దతు ధరను రైతులు పొందవచ్చున్నారు.

సాగులో సైకిల్‌ను కలుపుకొన్నారు!

పంట చేలల్లోని కలుపు తీసేందుకు కూలీల ఖర్చులు తగ్గించుకునేందుకు వినూత్నంగా ఆలోచించారు కొత్తపట్నం మండలం రెడ్డిపాలెంకు చెందిన రైతు లక్ష్మీనారాయణ. 'సైకిల్ వీడర్' అనే సరికొత్త వ్యవసాయ పరికరాన్ని తయారు చేయించారు. పాత సామగ్రి దుకాణంలో రూ.300కు పాడైన సైకిల్‌ను కొనుగోలు చేశారు. వెల్డింగ్ దుకాణంలో వెనుక చక్రానికి ఇనుప బ్లేడును రూ.500తో ఏర్పాటు చేయించి ముందు చక్రం పూర్తిగా తొలగించారు. హ్యాండిల్ సాయంతో ముందుకు తోస్తూ పొలంలోని కలుపును సులభంగా తీస్తున్నారు. రెండెకరాల్లో వేసిన మిరప, బీర పంటల్లోని కలుపును దీని సాయంతోనే తీస్తున్నానని, గతంలో కూలీలకు రూ.10 వేల వరకు ఖర్చయ్యేదని, యంత్రం ద్వారా డబ్బు ఆదా అవుతోందని రైతు లక్ష్మీనారాయణ చెబుతున్నారు.
- ఈనాడు, ఒంగోలు

విద్యార్థులూ... ప్రధానితో మాట్లాడతారా..?

న్యూస్‌టుడే, సి.ఎస్.పురం

విద్యార్థులు ప్రధానమంత్రితో నేరుగా మాట్లాడే సువర్ణావకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోంది. పిల్లలకు పరీక్షలపై ఉన్న భయం, ఒత్తిడి తగ్గించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు జాతీయస్థాయిలో ఏటా పరీక్షపే చర్చ నిర్వహిస్తున్నారు. 9వ విడత 2026చ జనవరిలో జరగనుంది. దీనిని సంబంధించి పిల్లలు తమ ప్రశ్నలు, సందేహాలు, అనుభవాలు, పరీక్షల సంసిద్ధతకు సంబంధించిన అభిప్రాయాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో సమర్పించాలి. అన్ని తరగతులకు పరీక్షల సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో ఎలా సన్నద్ధమవ్వాలి?, పిల్లలు ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి? ఎలా అధిగమించాలి? విద్యార్థుల ఆకాంక్ష ఏమిటి? వాటిని చేరుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలు ఏమిటి?, ప్రశాంతంగా ఉండేందుకు ఏం చేయాలి? తదితర అంశాలపై కార్యక్రమం జరుగుతుంది. ప్రశ్న గరిష్ఠంగా 500 అక్షరాల్లో ఉండాలి.

నమోదు ఇలా..

innovateindia1.mygov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాలి. అనంతరం పార్టిసిపేట్ బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి/ టీచర్/ తల్లిదండ్రులు అనే ఆప్షన్ ఎంచుకోవాలి. చరవాణి సంఖ్య లేదా ఈ-మెయిల్ ద్వారా లాగిన్ అయి వివరాలు నమోదు చేయాలి. అక్కడున్న బహుళ ఐచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. అందులో కొందరిని విజేతలుగా ఎంపిక చేస్తారు. వారికి నేరుగా ప్రధానిగా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

చివరి తేదీ: జనవరి 11, 2026
అర్హులు: 6-12వ తరగతి విద్యార్థులు

మెప్మాలో అక్రమాలపై కొనసాగిన విచారణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెప్మా పరిధిలో స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరుకు సంబంధించి జరిగిన అక్రమాలపై జేసీ రోణంకి గోపాలకృష్ణ విచారణ మంగళవారం కూడా కొనసాగింది. స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన ఉద్యోగులను విచారించారు. 'మెప్మాలో రుణాల మంజూరులో అక్రమాలన్నీ గతంలో జరిగాయి. మేం కొత్తగా వచ్చాం.. మాకేమి తెలియదు' అని కొందరు ఉద్యోగులు దాటవేశారు. రుణాల మంజూరులో జరిగిన అక్రమాలపై ఆర్పీల పాత్ర ఉన్నట్లు ఇప్పటికే బాధిత మహిళలు ఫిర్యాదు చేశారు. దీంతో త్వరలోనే వారిని కూడా విచారించనున్నట్లు సమాచారం.



ఉడ్‌కాంప్లెక్స్ వద్ద నిర్మిస్తున్న కాలువ

సుందర ఒంగోలు మా గోల్!

ముఖాముఖి

'సుందర ఒంగోలు నగరం సాకారం చేయడమే మా లక్ష్యం. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశాం. తాజాగా మరో రూ.30 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయి.' అని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నగర అభివృద్ధిపై ఆయన మాటల్లోనే.
- న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

'న్యూస్‌టుడే'తో కమిషనర్ వెంకటేశ్వరరావు

కాలువలకు పెద్దపీట

నగరంలో మురుగునీటి సమస్య అన్నింటి కన్నా పెద్దది. మొదటి ఏడాదిలో సిమెంటు రహదారుల నిర్మాణం నిలిపివేసి కాలువల నిర్మాణం చేపట్టాం. మూడు పథకాల కింద పనులు జరుగుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో అత్యంత ప్రాధాన్యం గల ట్రంక్ రోడ్డులోని జీజీహెచ్ ఎదుట రూ.1.5 కోట్లతో కాలువ నిర్మాణమవుతోంది. వెంగముక్కపాలెంలో రూ.30 లక్షలతో, కొప్పోలు రోడ్డులో రూ.2 కోట్లతో, దక్షిణ బైపాస్ రోడ్డులోని పొగాకు బోర్డు ఆర్ఎం కార్యాలయం వెనుక రూ.30 లక్షలతో కాలువల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ఒడా నిధులతో మరిన్ని పనులు

ఒడా నిధులు రూ.4.70 కోట్లతో 16 పనులకు టెండర్లు పిలిచారు. సాధారణ నిధులు రూ.3.2 కోట్లతో రంగారాయుడు చెరువు ఎదుట, కోర్టు సెంటర్, కొత్తపట్నం బస్టాండు వద్ద రహదారుల విస్తరణ పనులు జరుగుతున్నాయి. రూ.1.20 కోట్లతో గాంధీనగర్‌లో రహదారులు, కాలువలు, రూ.60 లక్షలతో ప్యాచ్‌వర్క్‌లు, రూ.కోటితో కర్నూలు రోడ్డు వంతెన వద్ద సుందరీకరణ, కూడలి ప్రాంతాల అభివృద్ధికి రూ.కోటి, స్మార్ట్‌స్ట్రీట్ నిర్మాణానికి రూ.4.50 కోట్లు కేటాయించాం. మినరల్ ఫండ్ రూ.5.50 కోట్లతో పేర్నమిట్ట, పీర్లమాన్యంలో తాగునీటి పైపులైన్లు, రహదారులు, కాలువల నిర్మాణ పనులు జరగుతున్నాయి.

దాతల సహకారంతో కూడళ్ల అభివృద్ధి

దాతల సహకారంతో వివిధ కూడళ్లలో బొమ్మల ఏర్పాటు, ఫౌంటేన్లు, అందమైన పూలమొక్కలు, లైటింగ్ పనులు ఏర్పాటవుతున్నాయి. గుంటూరు రోడ్డులో క్రెడాయ్ సహకారంతో 'వెల్ కం టు ఒంగోలు' బోర్డు ఏర్పాటు కానుంది. ఏడాదిలోగా పనులు పూర్తవుతాయి.

రంగారాయుడు చెరువు వద్ద రహదారి విస్తరణ పనులు

అదిరిందమ్మా ఆశాశ్రీ

బిహార్‌లో ఈ నెల 13 నుంచి 16వ తేదీ వరకు జరిగిన అండర్-13 జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ఒంగోలు నగరానికి చెందిన దండు ప్రమోదలక్ష్మి, శ్రీనివాసరావుల కుమార్తె ఆశాశ్రీ సత్తా చాటింది. బాలికల విభాగంలో పాల్గొని కాంస్య పతకంతో మెరిసింది. బెంగళూరులోని ప్రకాష్ పదుకొనే అకాడమీలో శిక్షణ పొందుతున్న ఈమె గతంలో అండర్-13 బ్యాడ్మింటన్‌లో ఆలిండియా ర్యాంకు-1 కొనసాగింది. కొన్నాళ్లుగా ర్యాంకింగ్ టోర్నమెంట్లకు దూరంగా ఉండడంతో నంబరు-2 నుంచి తాజా ప్రదర్శనతో తిరిగి నంబర్-1 ర్యాంకును కైవసం చేసుకుంది.
- న్యూస్‌టుడే, ఒంగోలు క్రీడావిభాగం

ఉపాధికి ఊతం!

- వంద నుంచి 125కి పని దినాల పెంపు
- 4.08 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

ఉపాధిహామీ పథకం కూలీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంత మంది సభ్యులున్నా ప్రస్తుతం ఒక్కో కుటుంబానికి ఏడాదికి 100 రోజులు అమలు చేస్తుండగా, ఇక నుంచి పనిదినాల సంఖ్యను 125కు పెంచింది. జిల్లాలోని 4.08 లక్షల కుటుంబాల్లో 7.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. - న్యూస్‌టుడే, కలెక్టరేట్

అభివృద్ధి పనులకు దోహదం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి అధిక ప్రాధాన్యమివ్వడంతోపాటు 2024-25 సంవత్సరానికిగానూ నియోజకవర్గానికి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసింది. కూలీల వేతన బడ్జెట్‌లో 60:40 కింద 40 శాతం నిధులను మెటీరియల్ కాంపోనెంట్ నిధులు కేటాయించనున్నారు. వీటిని గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపయోగించే వెసులుబాటు ఉంది. జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం జలసంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, మినీ గోకులాలతోపాటు పశువులకు వసతిగృహాలు, మ్యాజిక్ డ్రెయిన్లు, పండ్ల తోటల పెంపకం పనులు జరుగుతున్నాయి. ఉపాధిహామీ పని దినాల పెంపు ద్వారా మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సమకూరనున్నాయి.

31వ వార్షికోత్సవం
Since 1994
(17-12-1994 — 17-12-2025)
ఆదర్శ కీళ్ళ మార్పిడి హాస్పిటల్
మీ నమ్మకం
మా 31 సం॥ పయనం
సుమారు పదివేలకు పైగా క్లిష్టమైన ఫ్రాక్చర్లకు విజయవంతంగా అధునాతన శస్త్ర చికిత్సలు అందించిన
డా॥ కె.సి. మాల్యాద్రి నాయుడు
M.S; (ORTH) D'ORTHO; D.N.B; (ORTH); FAGE
Chairman
Adarsha Medical Centre Pvt.Ltd.
సుందరయ్య భవన్ రోడ్ - ఒంగోలు, ఫోన్ : 08592 - 233652
To book an appointment 9736 111 999

స్టార్ హాస్పిటల్స్ వైద్యనిపుణులను
ఇప్పుడు స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, ఒంగోలులో సంప్రదించగలరు
STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad
డా. విశ్వక్‌సేన రెడ్డి పి
MBBS, MS, MCh (Neurosurgery), Fellow in Neuroendoscopy, Trained in Minimally Invasive Brain & Spine Surgery
సీనియర్ కన్సల్టెంట్ - న్యూరో & స్పైన్ సర్జన్
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- వెన్నెముక సమస్యలు
- డిజెనరేటివ్ డిస్క్ సమస్యలు
- హెర్నియేటెడ్ డిస్క్
- లంబార్ స్పైనల్ స్టెనోసిస్
- పార్శ్వగూని వంటి వెన్నెముక వైకల్యాలు
- వెన్నెముక ఇన్ఫెక్షన్లు
- స్పాండిలోలిస్థిసిస్‌తో సహా వెన్నెముక అస్థిరత
- వెన్నుపూస కుదింపు పగుళ్లు
- వెన్నెముక కణితులు
డా. శ్రీనివాస రెడ్డి జి
MBBS, MD (Internal Med - Manipal), DM (Hepatology - ILBS, New Delhi), Fellow in Liver ICU & Transplant - King's Hospital, UK
కన్సల్టెంట్ - హెపటాలజీ & లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్
మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- దీర్ఘకాలిక కాలేయ వ్యాధులు
- కాలేయ క్యాన్సర్
- ఫ్యాటీ లివర్ డిసీజ్
- హెపటైటిస్ A,B,C,E
- ఆల్కహాల్ సంబంధిత కాలేయ వ్యాధి
- ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు
- గాల్ బ్లాడర్ సంబంధిత వ్యాధులు
- లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్
18 డిసెంబర్, 2025
(ప్రతి నెల 3వ గురువారం అందుబాటులో కలరు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్
వేమూరి మెడికల్స్ వెనుక, సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
అపాయింట్‌మెంట్స్ కొరకు, కాల్ చేయండి:
9063 443 707 | 9849 133 956
స్టార్ హాస్పిటల్స్: నానక్‌రామ్‌గూడ । బంజారాహిల్స్

(c) eenadu

చెన్నకేశవునికి ధనుర్మాస శోభ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కొలువుదీరిన లక్ష్మీ చెన్నకేశవస్వామి మంగళవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నాలుగు యుగాల దేవుడిగా ప్రసిద్ధిగాంచిన స్వామికి ధనుర్మాస ప్రారంభం సందర్భంగా పంచామృత అభిషేకం, అర్చనలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఈవో జి.శ్రీనివాస రెడ్డి, ఆలయ అర్చకులు అప్పనాచార్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ ధనుర్మాసంలోనే సూర్యకిరణాలు నేరుగా స్వామివారి పాదాలు తాకుతాయి.

స్టాంపుల కొరత.. రిజిస్ట్రేషన్లకు అవస్థ

❖ భూముల క్రయ విక్రయాలకు అడ్డంకులు

భూముల క్రయ, విక్రయాలు జరగాలన్నా.. నోటరీ చేయాలన్నా.. పేర్ల మార్పు చేసుకోవాలన్నా.. నాన్ జ్యుడీషియల్ స్టాంపులు తప్పనిసరి. అయితే పశ్చిమ ప్రాంతంలో ఇవి అందుబాటులో లేకపోవడంతో జనం అవస్థలు పడుతున్నారు.

న్యూస్‌టుడే, మార్కాపురం

కానరాని రూ.50 నాన్ జ్యుడీషియల్ స్టాంపులు

పశ్చిమ ప్రాంతంలోని మార్కాపురం, పొదిలి, యర్రగొండపాలెం, కంభం, గిద్దలూరు, దర్శి, కనిగిరి ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. కొత్తగా మార్కాపురం జిల్లా ఏర్పాటవుతున్న నేపథ్యంలో భూముల క్రయ, విక్రయాలు జోరందుకున్నాయి. స్థిరాస్తి వ్యాపారం కూడా పెరగడంతో ఆదాయం సమకూరుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపుల అవసరం ఎక్కువగా ఉంది. ప్రస్తుతం మార్కాపురంలో రూ.వంద స్టాంపులకు డిమాండ్ ఉంది. అయిదు నెలల నుంచి రూ.వంద స్టాంపులు పూర్తిగా అయిపోయాయి. జిల్లా కేంద్రం నుంచి రాలేదని అధికారులు చెబుతున్నారు. గత నెల వరకు అందుబాటులో ఉన్న రూ.50 స్టాంపుల కొరత కూడా వేధిస్తోందని వెండర్లు చెబుతున్నారు. అందులోనూ యర్రగొండపాలెం, కంభం, పొదిలి, గిద్దలూరులో పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. మార్కాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏడాదికి రూ.50 స్టాంపులు 12 వేలు, రూ.100 స్టాంపులు 10 వేల వరకు వస్తున్నట్లు అధికారులు చెప్పారు. పశ్చిమంలో ఉన్న మిగిలిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో అవసరం మేరకు సరఫరా అవుతున్నాయని వారంటున్నారు.

ఏడాది నుంచి ఇబ్బందులు

మార్కాపురం, కంభం, పొదిలి, యర్రగొండపాలెం, గిద్దలూరు, దర్శి, కనిగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో రూ.10, రూ.20 స్టాంపులన్నవి కన్పించడం లేదు. ఏడాది నుంచి ఈ ఇబ్బంది ఉంది. ప్రభుత్వం తక్షణమే ప్రజల అవసరాల మేరకు సరఫరా చేయాలని పశ్చిమ ప్రాంతవాసులు కోరుతున్నారు.

రహదారి భద్రత ...అందరి బాధ్యత

జిల్లా కలెక్టర్ రాజాబాబుతో రహదారి భద్రత, కూడలిలో చెత్త తొలగింపుపై చర్చిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

మద్దిపాడు, న్యూస్‌టుడే: ప్రమాదాలను నివారించాలంటే రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. మద్దిపాడు మండలంలో నిత్యం రద్దీగా ఉండే పారిశ్రామిక కూడలిలో వాహన చోదకులకు రహదారి భద్రతా నియమాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకపోవడమేనని చెప్పారు. కార్లలో అయితే సీటు బెల్ట్, ద్విచక్ర వాహనచోదకులైతే శిరస్త్రాణం తప్పక ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. పారిశ్రామికవాడలోని మహిళా కూలీలు ఆర్టీసీ బస్సులు ఇక్కడ నిలపడం లేదని ఎస్పీకి ఫిర్యాదు చేయగా.. సంబంధిత అధికారులతో ఫోన్‌లో వెంటనే మాట్లాడారు. హెల్మెట్, సీటు బెల్టులు ధరించకుండా ప్రయాణిస్తున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదే సమయంలో బాపట్ల జిల్లా వైపు వెళుతున్న కలెక్టర్ రాజాబాబు అక్కడ కాసేపు ఆగి ఎస్పీతో బస్సుల నిలుపుదల గురించి, ఆ ప్రాంతంలో చెత్త తొలగింపు విషయమై చర్చించారు. సీసీ కెమెరాల ద్వారా చెత్త వేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎస్సై సూర్యకు సూచించారు. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుశాఖకు వెన్నెముక కానిస్టేబుళ్లు

నియామక పత్రాలు అందుకునేందుకు అమరావతికి బయలుదేరిన శిక్షణ కానిస్టేబుళ్లు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీసు శాఖకు కానిస్టేబుళ్లు వెన్నెముక వంటి వారని మహిళా పీఎస్ డీఎస్పీ వి.వి. రమణకుమార్ తెలిపారు. నూతనంగా ఎంపికైన స్టయిపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల(ఎస్‌సీటీపీసీ)కు నియామక పత్రాలు అందజేసే కార్యక్రమం అమరావతిలో మంగళవారం జరిగింది. దీనికి బయలుదేరిన కానిస్టేబుళ్లతో ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ డీఎస్పీ మాట్లాడారు.. భవిష్యత్తు పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని, సైబర్ నేరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లా నుంచి 88 మంది పురుష, 38 మంది మహిళా సివిల్ కానిస్టేబుళ్లు, 155 మంది ఏపీఎస్పీ కానిస్టేబుళ్లతో కూడిన బస్సులను డీఎస్పీలు రమణకుమార్, రాయపాటి శ్రీనివాసరావులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా పీఎస్ సీఐ ఎం.సుదాకర్, ఎస్‌టీఓ సీఐ వై.నాగరాజు, డీటీసీ ఇన్‌స్పెక్టర్ వై.పాండురంగారావు, ఆర్ఐ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతంలో కొండచిలువ కలకలం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి కొత్తూరులోని మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలోని ఇళ్ల వద్ద కొండచిలువ కలకలం సృష్టించింది. సోమవారం రాత్రి అటుగా వెళ్తున్న ఉపాధ్యాయుడు బాలవెంకటేశ్వర్లు గమనించి స్థానికులకు తెలపడంతో వారు అప్రమత్తమయ్యారు. అటవీశాఖ అధికారులు పట్టుకుని దూరంగా వదిలిపెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నేల సారం పెంపుపై అవగాహన

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: భూసార పరీక్ష ప్రాధాన్యాన్ని రైతులు గుర్తించాలని జిల్లా వనరుల కేంద్రం ఏవో తేజశ్రీ రాణి తెలిపారు. కొండపి మండలం కె.ఉప్పలపాడులో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. నేల సారం పెంపు, రబీ సీజన్‌లో వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలు తెలియజేశారు. అనంతరం... వెన్నూరు, కట్టుబడిపాలెం గ్రామాల్లో పర్యటించారు. శనగలో ఎండు తెగులు నివారణ చర్యలు తెలియజేశారు. ఏవో మాల్యాద్రి, సిబ్బంది పి.కుమార్, లింగారావు, రైతులు పాల్గొన్నారు.

అర్హులైన ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు



ఖైదీల సమస్యలు తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి రాజ్యలక్ష్మి

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జాతీయ న్యాయసేవాధికార సంస్థ నిర్దేశం మేరకు నెలవారీ తనిఖీలో భాగంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి ఛైర్మన్, ఇన్‌ఛార్జి జిల్లా జడ్జి, ఒకటో అదనపు జిల్లా జడ్జి టి.రాజ్యలక్ష్మి మంగళవారం జిల్లా జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలతో మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్క పౌరుడికి న్యాయం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జైలులోని అర్హులైన ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు. నిపుణులైన న్యాయవాదులతో అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం, బెయిల్, కేసులు విచారణ, అప్పీలు తదితర అంశాల్లో సహాయం అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఉపయోగించుకోవాలని సూచించారు. ఖైదీలకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. న్యాయవాదులు లేని ఖైదీలకు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్, జిల్లా జైలు పర్యవేక్షణాధికారి వరుణారెడ్డి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిళ్లు గొలకారం రవిశంకర్, పి.వి. రాఘవులు జైలర్ అప్పలనాయుడు, జైలు వైద్యాధికారి బ్రహ్మతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకూ వసతి గృహాలు!

యరజర్లలో స్థలాన్ని పరిశీలిస్తున్న డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పశు సంరక్షణ నిమిత్తం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు ఒక్కొక్కటి చొప్పున పశువుల వసతి గృహాలు మంజూరైనట్లు డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ తెలిపారు. ఒంగోలు నియోజకవర్గానికి మంజూరైన పశువుల వసతి గృహ నిర్మాణం నిమిత్తం యరజర్ల గ్రామంలో ప్రతిపాదిత ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిర్మాణ పనులు ప్రారంభం నిమిత్తం జిల్లాలోని అన్ని చోట్ల స్థలాలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఒక్కో దానికి ఉపాధిహామీ పథకం కింద రూ.10 లక్షలు చొప్పున నిధులు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఏడీ బసవ శంకరరావు, ఎంపీడీవో రాజశేఖర్, పశువైద్యాధికారి బాపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే రైతులకు యంత్ర పరికరాలు

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

టంగుటూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే రైతులకు వ్యక్తిగత యంత్ర పరికరాలు అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. త్వరలోనే ఇది సాకారమయ్యే అవకాశం ఉందన్నారు. టంగుటూరు మండలం అనంతవరం, వెలగపూడి గ్రామాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. రబీలో సాగు చేసిన ప్రతి పంటనూ ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని ఏడీఏ బి.రమేష్ తెలిపారు. ఆక్వా సాగుకు సముద్ర నీరు సమృద్ధిగా లభ్యమయ్యేలా పాలేరు వాగులో పూడిక తీయించాలని పలువురు కోరారు. ఏవో యుగంధర్‌రెడ్డి, సర్పంచి శివరామరాజు, ఉప సర్పంచి భాస్కర్, ప్రాథమిక సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యులు కోటపాటి వెంకటేశ్వర్లు, విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జీజీహెచ్ డైట్ కాంట్రాక్టు ఖరారు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా ప్రభుత్వ సమగ్ర వైద్యశాల డైట్ కాంట్రాక్టును మంగళవారం ఖరారు చేశారు. ఆరుగురు గుత్తేదార్లు కొటేషన్లు దాఖలు చేశారు. సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ సమక్షంలో పరిశీలించి ముగ్గురిని ఎంపిక చేశారు. ప్రభుత్వం ఒక్కో రోగికి రోజుకు రూ.80 చొప్పున చెల్లిస్తుంది. ముగ్గురు గుత్తేదార్లు రూ.72లకు సరఫరా చేసేందుకు కొటేషన్లు ఇవ్వడంతో డ్రా పద్ధతిలో ఒక్కొక్కరికి 8 నెలలు చొప్పున కేటాయించారు. రొటేషన్ విధానం అమలు జరుగుతుంది. ప్రస్తుత గుత్తేదారు గడువు జులైతో ముగిసింది. గడువు పొడిగింపుపైనే ఇప్పటి వరకు కొనసాగుతున్నారు. సుఖవాసి శ్రీనివాసరావు, అంజనా ఎంటర్‌ప్రైజెస్, కృష్ణ కన్‌స్ట్రక్షన్ సంస్థలు రొటేషన్ పద్ధతిలో రోగులకు ఆహారం సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు పాల్గొన్నారు.

సామర్థ్యాల మేరకే లక్ష్యం ఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కేపీ వెంకటసుబ్బయ్య

మద్దిపాడు, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆసక్తి, నైపుణ్యాలతో భవిష్యత్తు లక్ష్యాలను మలచుకోవాలని స్టేట్ ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ కేపీ వెంకటసుబ్బయ్య సూచించారు. కెరీయర్ ఫెస్ట్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కెరీర్ ఎంపికపై అవగాహన కల్పించారు. సామర్థ్యాల ఆధారంగా కెరీర్‌ను ఎంచుకుంటే లక్ష్యాలను చేరుకోవచ్చని వివరించారు. జీసీడీవో హేమలత మాట్లాడుతూ కెరీయర్ అడ్వైజ్ యాప్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళిక మీద వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి, ఉపాధ్యాయులు అమర్నాథ్, శ్యాంప్రసాద్, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

వేలం పాటల ఆదాయం రూ.5.75 లక్షలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రసిద్ధి పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి వేలం పాటల ద్వారా రూ.5,75,500 ఆదాయం సమకూరింది. దేవాదాయ ధర్మాదాయశాఖ కందుకూరు ఇన్‌స్పెక్టర్ జి.ఎ.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈవో ఎస్.నరసింహబాబు మంగళవారం ఈ ప్రక్రియ నిర్వహించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి ఒకటి నుంచి మార్చి 31 వరకు... కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాలు, ఫ్యాన్సీ వస్తువుల విక్రయం, వాహనాల పార్కింగ్, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు తదితరాలకు వేలం నిర్వహించారు.

వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

వసతిగృహ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ డీడీ లక్ష్మానాయక్

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: మండలంలోని నిడమానూరులో గల బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్ మంగళవారం రాత్రి తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. వంట గది, తాగునీటి వసతి, మరుగుదొడ్లు, స్టోర్‌రూం తదితర వాటిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందజేస్తున్నారా.. వైద్యసేవలు సకాలంలో అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడంతో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వార్డెన్ ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వేగంగా వెళ్తున్న ద్విచక్రవాహనం అదుపుతప్పి ముందు వెళుతున్న మినీ లారీని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన వై.పాలెం మండలంలోని మార్కాపురం రోడ్డులోని వెలగచెట్టు బస్‌స్టాప్ వద్ద మంగళవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. త్రిపురాంతకం మండలం గొల్లపల్లెకు చెందిన ఓంటేరు వెంకట నారాయణ (40) మరో ఇద్దరు స్నేహితులతో కలిసి మంగళవారం ఉదయం ద్విచక్ర వాహనంపై యర్రగొండపాలెం వచ్చారు. అక్కడ పని ముగించుకుని తిరిగి ద్విచక్ర వాహనంపై సొంతూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో వెలగచెట్టు బస్‌స్టాప్ సమీపంలో ముందు వెళుతున్న మినీ లారీని వారి వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన వెంకటనారాయణను గుంటూరు వైద్యశాలకు తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. మిగతా ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై చౌడయ్య తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరు యువకులు..

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరు యువకులు మృతి చెందారు. సింగరాయకొండ పరిధి శానంపూడి హైవే సర్వీసు రోడ్డులో ఆదివారం రాత్రి ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన మట్టు దొరై (25), చొక్రో గోపి అలియాస్ సునీల్ (20) చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సింగరాయకొండ పరిసరాల్లో 11 కేవీ పనుల కోసం వీరంతా వచ్చారు. ఇలా ఇద్దరు మృత్యువాత పడడంతో సహచరులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

బ్రేకర్ వాహనాల సీజ్

జప్తు చేసిన వాహనాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి-రామతీర్థం మధ్య ఒంగోలు-కర్నూలు రహదారి పక్కనే ఉన్న స్థలంలో రాళ్లను ముక్కలుగా కొడుతున్న ఆరు బ్రేకర్ వాహనాలను మంగళవారం సీజ్ చేసినట్లు జిల్లా గనుల శాఖ అధికారి రాజశేఖర్ తెలిపారు. తగిన అనుమతులు లేకుండా గ్రానైట్ రాళ్లను ముక్కలుగా కొట్టి కంకర మిల్లులకు తరలిస్తున్నట్లు అందిన ఫిర్యాదుపై స్పందించిన అధికారులు ఆ మేరకు దాడులు నిర్వహించారు. పట్టుబడిన ఆరు వాహనాలను సీజ్ చేసి ఏపీఎండీసీ భూములకు తరలించారు. రాయల్టీ ఇన్‌స్పెక్టర్లు అరవింద్, సురేష్, రాజానాయుడు పాల్గొన్నారు.

బెంగళూరులో కారు చోరీ...

వెల్లంపల్లిలో నిందితుల పట్టివేత

పోలీసులు స్వాధీనం చేసుకున్న థార్ వాహనం

టంగుటూరు, న్యూస్‌టుడే: కారు దొంగిలించి దర్జాగా హైవేపై తరలిస్తున్న యువకులను టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం చిన్న వాల్తేరుకు చెందిన సాలాడి జగదీష్, మరో ఇద్దరు యువకులు బెంగళూరులో ఓ కారు (మహేంద్ర థార్)ను మంగళవారం తెల్లవారుజామున దొంగిలించారు. ఎవరికీ అనుమానం రాకుండా నంబరు ప్లేటు మార్చి... పదహారో నంబరు జాతీయ రహదారిలో వస్తున్నారు. మరోవైపు వాహన యజమానులు అక్కడి పోలీసులను ఆశ్రయించారు. వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఉండడం... టంగుటూరు సమీపంలో ఉన్నట్లు చూపడంతో ఇక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిబ్బంది అప్రమత్తమై ఉదయం 11 గంటల సమయంలో టోల్‌ప్లాజా వద్ద మాటు వేశారు. నంబరు ప్లేటు మార్చడంతో తొలుత గుర్తించలేకపోయారు. టోల్‌గేట్ దాటి కొంత దూరం వెళ్లాక అదే చోరీకి గురైన వాహనంగా గుర్తించి హైవే పోలీసులు వెంబడించారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వాహనాన్ని స్వాధీనం చేసుకొని... సదరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. టంగుటూరు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

వేంకటేశా.. దర్శనభాగ్యం కల్పించవా..?

న్యూస్‌టుడే, మద్దిపాడు

శ్రీవారి ఆలయం వరకు వాహనాలు వెళ్లకుండా అడ్డంగా పెట్టిన గేటు

మద్దిపాడు మండలంలోని మల్లవరం డ్యాం వద్ద గల శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాల్లో ఒకటి. ఇక్కడికి వస్తున్న భక్తులకు మాత్రం స్వామివారిని దర్శించుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. గుండ్లకమ్మ జలాశయం పర్యాటకంతో పాటు ఆధ్యాత్మికంగా వైభవాన్ని సంతరించుకుంటున్న తరుణంలో భక్తులు, సందర్శకుల రద్దీ పెరుగుతుంది. జలాశయం వద్దకు వచ్చి వెంకన్నను దర్శించుకుని పచ్చని చెట్ల మధ్య సేదతీరాలనుకుని ఎంతో మంది ఇక్కడికి వస్తుంటారు. మల్లవరం గ్రామం మీదుగా జలాశయం వద్దకు రావడానికి ఆ దారంతా గోతులమయమైంది. ఆలయం వద్దకు చేరుకోవాలంటే నరకయాతన పడాల్సిందే. అలా కాకుండా గుండ్లాపల్లి జాతీయ రహదారి నుంచి రోడ్డు బాగానే ఉన్నా.. జలాశయం ప్రారంభంలోనే ఇనుప గేట్లను దారికి అడ్డంగా పెట్టడంతో వాహనాలను అక్కడే నిలుపుదల చేయాల్సి వస్తుంది. సదరు ప్రాంతం నుంచి కిలో మీటరు దూరం నడిస్తే గాని కలియుగదైవం దర్శనభాగ్యం లభించని పరిస్థితి. దీంతో చిన్నారులు, వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుండ్లకమ్మ జలాశయం గేట్ల మరమ్మతు పనులు మొదలైనప్పటి నుంచి.. ఆ రహదారిలో మూడు ప్రదేశాల్లో ఇదే పరిస్థితి ఉండడంతో స్వామివారిని దర్శించుకోవాలంటే ఆపసోపాలు పడాల్సిందేనని భక్తులు వాపోతున్నారు. మల్లవరం నుంచి ఆలయం వరకు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూరు చేసింది. త్వరితగతిన పనులు చేపడితే తప్ప భక్తుల ఇబ్బందులు తీరేలా లేవు. దీనిపై గుండ్లకమ్మ జలాశయం జేఈ రామాంజనేయులును వివరణ కోరగా.. 13 నంబరు గేటు మరమ్మతులు చేయాల్సి ఉందని, పూర్తయిన వెంటనే భక్తులకు ఇబ్బందులు లేకుండా అడ్డుగా పెట్టిన పాత గేట్లను తొలగించనున్నట్లు తెలిపారు.

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎర్రయ్య

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మార్కాపురానికి చెందిన కె.ఎర్రయ్య ఎంపికయ్యారు. మంగళవారం తన నియామకాన్ని రాష్ట్ర నాయకత్వం ఖరారు చేసిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని చెప్పారు. పట్టణంతో పాటు వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు, నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

యర్రగొండపాలెం పట్టణం: మండలంలోని గంగుపల్లెకు చెందిన ఓ వృద్ధుడు అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. వై.పాలెం ఎస్సై చౌడయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గంగుపల్లెకు చెందిన కేసనబోయిన పెదమల్లయ్య (76) ఈ నెల 14న ఉదయం ఇంటి నుంచి యర్రగొండపాలేనికి బయలుదేరి వెళ్లినట్లు ఆయన కుమార్తె పుల్లమ్మ తెలిపారు. ఆ తర్వాత ఆయన ఆచూకీ లేకపోవడంతో మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India

ఒంగోలు మెయిన్ బ్రాంచి
337-1-350, ట్రంక్‌రోడ్, ఒంగోలు, ఏపి-523001.
ఫోన్: 08592-233033, 233144.
Email: ubin0804002@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

తేది.05-12-2025

చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): 1. శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి (ఋణగ్రహీత), తండ్రి: హరి ప్రభాకర్, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. 2. శ్రీ లక్ష్మి చంద్రపాటి (సహ-పూచీదారు), భర్త: ప్రద్యుమ్న చంద్రపాటి, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. 3. శ్రీ పురాణం రఘునాథ్, తండ్రి: రామకృష్ణశాస్త్రి, 3-214, బ్రాహ్మణ బజార్, జె పంగులూరు, ప్రకాశం జిల్లా, ఏ.పి-523261, ఆంధ్రప్రదేశ్.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ చిరునామాదారు మా ఒంగోలు మెయిన్ బ్రాంచ్-04001 నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొందియున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలలో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను 28-10-2025న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. తేది.28-11-2025 నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము రూ.12,07,611/- (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము). బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ, మీలో నెం.1వ వారు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	28-10-2025 నాటికి NPA బకాయి మొత్తం	వర్తించని వడ్డీ 21.04.2025 నుండి 27.07.2025 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు & ఛార్జీలు	బకాయి మొత్తం
హెచ్ఎల్‌పిజియస్	రూ.11,68,428/-	రూ.20,743/-	18,439/-	0.00	రూ.12,07,611/-
మొత్తం బకాయి					రూ.12,07,611/-

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి గారు ది.30-11-2018న దస్తావేజులను సమర్పించి సెక్యూరిటీ వడ్డీని సృష్టించిఉన్నారు.

తనఖాపుంచబడిన ఆస్తి యొక్క వివరములు:
(రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.532/2019 తేది:18.01.2019)

1. ప్రకాశం జిల్లా – ఒంగోలు ఎస్.ఆర్.ఓ–ఒంగోలు మండలం – పెళ్ళూరు గ్రామ పంచాయితీ సర్వే నెం.256/1, సబ్–డివిజన్ 256/1డి లోని 0.73 1/4 సెంట్ల విస్తీర్ణంలో, మార్పిడి తర్వాత మిగిలిన 0.686 సెంట్లు లేదా 29884.00 చదరపు అడుగులు లేదా 415 గదులు 4 చదరపు అడుగులు లేదా 3320 4/9 చదరపు గజాలు లేదా 2275.80 చదరపు మీటర్ల ఖాళీ స్థలంనకు సరిహద్దులు : తూర్పు: గెట్టబోయిన నరసింహారావు స్థలం – 241 అడుగులు, దక్షిణం: గెట్టబోయిన శ్రీనివాసరావు స్థలం – 124 అడుగులు, పడమర: గెట్టబోయిన నరసింహారావు స్థలం – 241 అడుగులు, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు – 124.

2. పైన పేర్కొన్న స్థలంలో, స్టిల్ట్ మరియు జి+4 అంతస్తుల "జి.కె.ఆర్. గార్డెన్స్" భవనం యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న ఫ్లాట్ నెం.508, 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో (స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఉమ్మడి ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా), అన్ని అనుబంధ సౌకర్యాలతో ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది. దీనికి హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండ, దక్షిణం: సూన్యాకాశము, పడమర: ఉమ్మడి వరండ, ఉత్తరం: లిఫ్ట్ మరియు మెట్ల మార్గం.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం రూ.12,07,611/- (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము) మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్ట్యుయల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి 60 దినముల లోపల పైన సుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.
సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థలం : ఒంగోలు
తేది : 05-12-2025
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9701112824
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008535779

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE

HOUSE FOR SALE

ఒంగోలుటౌను లాయరుపేటలో నూతన నిర్మాణం జరుగుచున్న ఇండిపెండెంట్ ఇల్లులు-3 + 20 గదుల ఖాళీ స్థలాలు -3 అమ్మబడును. ✆ 96525 29369.

JOBS

Job Opportunities Offered by HERO VIRED Company Thro Microsoft Certification Q: Any Graduate (2019 to 2025) Off: Sai Divya academy at @ Guptas square Ongole. Cell: 9849650382, 9490687969.

Panini Granites Pvt. Ltd. – Vacancies A reputed Granite Export Unit invites applications from fresh graduates (any discipline) for the following departments: Marketing Quality, Raw Material Marking, • Accounts Interested candidates may send their CV to: contact@paninigranites.com Contact: 80085 11287

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్ /ముత్తూట్ /మణప్పురం స్టాఫ్, HDFC/ AXIS బ్యాంక్, క్లర్క్ లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968.

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి.
వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

మార్కాపురం
•మార్కాపురం •గిద్దలూరు •యర్రగొండపాలెం

ఘనంగా ధనుర్మాస పూజలు ప్రారంభం

ప్రత్యేక అలంకరణలో స్వామివారు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు మంగళవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక దగ్గులవారి వీధిలోని కోదండ రామాలయంలో తెల్లవారుజామునే వేడుకలు మొదలయ్యాయి. సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకాలు, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

త్రైత సిద్ధాంతంపై ప్రచారం: గిద్దలూరు పట్టణం: గిద్దలూరు మండలం నరవ గ్రామంలో త్రైత సిద్ధాంతంపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. దేవాలయాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత కమిటీ సభ్యులు శివకుమార్, శ్రీకాంత్, వెంకటేష్, పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెకుముకిలో విద్యార్థుల ప్రతిభ

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : జిల్లా చెకుముకి టెస్ట్‌లో ప్రతిభ చూపిన చిన్నారులను మంగళవారం సూర్యా విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో జేవీవీ నాయకులు సన్మానించారు. కె.లహరి, వి.మనస్విని, ఎస్.అభిషేక్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం అభినందనీయమని జేవీవీ రాష్ట్ర నాయకుడు పి.స్వరూపారెడ్డి అన్నారు. ఈ నెలలో కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీల్లోనూ సత్తా చాటాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ డివిజన్ నాయకుడు డి.వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ అధ్యక్షుడు మండ్లా శ్రీనివాసులు, సూర్యా విద్యానికేతన్ పాఠశాల అధినేత డి.జి.బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి: విజేతలకు బహుమతులు అందజేస్తున్న కరస్పాండెంట్ బ్రహ్మారెడ్డి

వై.పాలెం: బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

సత్తా చాటారు.. బహుమతి పట్టారు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ బహుమతి సీహెచ్.వెంకట మహేష్ (9వ తరగతి), ద్వితీయ బహుమతి పి.నాగచైతన్య (10వ తరగతి), తృతీయ బహుమతి జి.జగన్మోహన్‌రెడ్డి (8వ తరగతి) గెలుచుకున్నారు. వారికి పాఠశాల కరస్పాండెంట్ కె.బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◗ యర్రగొండపాలెం: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. స్థానిక కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం అంశాలపై పోటీలు నిర్వహించారు. చక్కటి ప్రతిభ కనబరచిన సీహెచ్ వెంకట జశ్వంత్ కుమార్ (ప్రథమ), బి.వెంకటేశ్వర్లు (ద్వితీయ), షైక్ యోజీషాన్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. 'ఈనాడు' యాజమాన్యం అందించిన బహుమతులను ప్రిన్సిపల్ ఎం.కృష్ణ, రెహమాన్, ఆదిలు, బాలు విజేతలకు అందించారు.

◗ మార్కాపురం పట్టణం: పట్టణంలోని శ్రీసాయి చైతన్య పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. వర్తమాన అంశాలపై తమ పరిజ్ఞానాన్ని చాటుకున్నారు. ఎస్.వెంకట మహాలక్ష్మి, జె.తులసి, వి.వేదశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు బహుమతులు అందజేసి అభినందించారు.

వివేకానంద విద్యాపీఠంలో..

పట్టణంలోని ఎన్‌ఎస్‌నగర్‌లో వివేకానంద విద్యాపీఠంలోనూ ఈ క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.శార్వి, కేయ, డి.రేవంత్‌కుమార్, బి.హర్షిత్ విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్ మల్లికార్జునరావు, ఇతర సిబ్బంది బహుమతులు అందజేశారు.

మార్కాపురం పట్టణం : విజేతలతో శ్రీసాయి చైతన్య పాఠశాల సిబ్బంది

మార్కాపురం పట్టణం : బహుమతులు సాధించిన వారితో వివేకానంద విద్యాపీఠం సిబ్బంది

నేడు పింఛనుదారులకు సన్మానం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి తాలూకా పింఛనర్ల కార్యాలయంలో బుధవారం 75 ఏళ్లు పైబడిన పింఛనర్లకు సన్మానం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎ.బాదుల్లా, మదార్‌వలీ తెలిపారు. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లోని పింఛనర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన వారు కోరారు.

పాస్టర్లకు దుస్తుల పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి ఫీల్డ్ పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సీటీబీసీ చర్చి ఆవరణలో పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విఘ్నేష్‌రెడ్డి, తెదేపా నాయకులు వి.అనిల్, యల్లమంద, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. ముందుగా పాస్టర్ జి.కిషోర్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీటీబీసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పావులు కదిపితే పతకమే!

☛ జాతీయ స్థాయిలో సత్తా

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

రాష్ట్రస్థాయి చదరంగం పోటీలో ప్రసాద్

ఆలోచనలన్నీ పావులు.. ఎత్తులన్నీ ఆయుధం.. ప్రత్యర్థి తేరుకునే అవకాశం ఇవ్వకుండానే చిత్తు చేస్తారు. ఆయనే నల్లగట్ల ప్రసాద్. ఇప్పటికి 13 సార్లు జాతీయ స్థాయిలో సత్తా చాటారు.

గిద్దలూరు మండలం నరవ బైనపల్లెలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నల్లగట్ల ప్రసాద్ ఈ ఏడాది నిర్వహించే సివిల్ సర్వీస్ ఉద్యోగుల జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గత నెల 19న విజయవాడలో నిర్వహించిన సివిల్ సర్వీస్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమస్థానంలో నిలిచారు. 2004 నుంచి ఇప్పటి వరకు సివిల్ సర్వీస్ ఉద్యోగుల జాతీయస్థాయి పోటీల్లో 13 సార్లు ఎంపికై ప్రతిభ చాటారు. హైదరాబాద్‌లో ఇంటర్ చదివే సమయంలో చదరంగంపై ఆసక్తితో సాధన మొదలు పెట్టారు.

ఓవైపు విధులు నిర్వహిస్తూ..

బైనపల్లె పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఓవైపు పాఠాలు బోధిస్తూ.. మరోవైపు చెస్‌లో రాణిస్తున్నారు. కొత్త కొత్త ప్రత్యర్థులతో సాధన చేస్తూ తన నైపుణ్యాన్ని మరింత పెంపొందించుకుంటున్నారు. గతంలో దిల్లీ, తమిళనాడు, రాంచీ తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. వేగంగా పావులు కదపడమే కాకుండా. ప్రత్యర్థి ఆలోచనలను పసిగట్టడం వల్లే విజయం సాధించగలమని ప్రసాద్ చెబుతున్నారు.

విలువలకు పట్టం కట్టిన వాజ్‌పేయీ

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర నేత రామచంద్రారెడ్డి, నాయకులు

కంభం, న్యూస్‌టుడే : దివంగత ప్రధాని వాజ్‌పేయీ విలువలకు పట్టం కట్టారని, అదే మార్గంలో భాజపా పయనిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక చౌక్ సెంటర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాలు దేశమంతటా జరుగుతున్నాయన్నారు. భాజపా ప్రభుత్వం దేశంలో జాతీయ రహదారులు, పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రతి ఒక్కరికీ ఆహార భద్రత కల్పిస్తున్నారని వివరించారు. స్వదేశీ వస్తువులనే వాడాలని కోరారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు, జిల్లాకు పరిశ్రమలు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ. నారాయణ, పార్టీ నాయకులు బాదం కిశోర్‌కుమార్, మనోహర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు తెదేపా నాయకుల క్షీరాభిషేకం

పొదిలి, న్యూస్‌టుడే: ప్రత్యేక జిల్లాతోనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమని తెదేపా నాయకులు అన్నారు. మంగళవారం గోగినేని వారిపాలెంలో తెదేపా ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక జిల్లాగా చేసినప్పుడే మరిన్ని నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు డి.అంజిరెడ్డి, నాయకులు గోపి, సోమయ్య, గీతా, అనిల్, యల్లమంద, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం

పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కోస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : క్రీస్తు మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం రాత్రి హల్లెలూయ ప్రార్థనా మందిరంలో గ్రాండ్ డివైన్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణ వంటి మార్గాల్లో క్రైస్తవ సోదరులు నడుచుకోవాలని సూచించారు. అనంతరం ఆయన క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో పాస్టర్లు జకరయ్య, పాల్ కిషోర్, మోజెస్, ఏసురత్నం, ఎఫ్రాయిము, సామేలు, జాషువా, బాలస్వామి, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

ఉపాధ్యాయునికి సభ్యత్వ నమోదు పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు

కంభం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రెహమాన్, మండల అధ్యక్షుడు చిట్టెం నాగరాజు, ప్రధాన కార్యదర్శి మండ్ల శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షుడు బాలగురువులు, సహాధ్యక్షుడు మస్తాన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పురుగు మందులు విక్రయిస్తే చర్యలు

తనిఖీలు నిర్వహిస్తున్న ఏడీఏ బాలాజీనాయక్

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేని నకిలీ పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు బాలాజీనాయక్ హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని పురుగుమందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణాలు సరైన అనుమతులు, లైసెన్సులు కలిగి ఉండాలని సూచించారు. నకిలీవి రైతులకు అమ్మినట్లు తేలితే లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. కోమటికుంటలోని విఘ్నేశ్వర ట్రేడర్స్‌లోని స్టాకులో వ్యత్యాసం ఉండడంతో రూ.30 వేల విలువగల స్టాకు విక్రయాలను నిలిపివేశారన్నారు. కార్యక్రమంలో ఏవో బుజ్జిబాయి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

సత్వరం విద్యుత్తు బకాయిల వసూలు

విద్యుత్తు ఉపకేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఈ వెంకటేశ్వర్లు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల విద్యుత్తు ఉప కేంద్రాన్ని ఎస్‌ఈ వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు. అనంతరం ఆయన దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో విద్యుత్తు బకాయిలు రూ. 34 లక్షలున్నాయని, వెంటనే వసూలు చేయాలని సూచించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్తు సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆయనతో పాటు పొదిలి ఏడీ హరిబాబు పాల్గొన్నారు.

అడుగేస్తే.. సర్రున జారాల్సిందే



జేసీ అగ్రహారంలోని ప్రధాన రహదారంతా మురుగు.. పాచితో నిండిపోయింది. దీంతో ఆ మార్గంలో వెళ్లేవారు జారిపడుతున్నారు. రోడ్డు పక్కనున్న మంచి నీటి బోరు వద్ద నుంచి వాడుక నీరంతా ఈ రోడ్డుపై చేరి నిలిచిపోతోంది. ఏడాది పొడవునా ఇదే పరిస్థితి ఉండటంతో దోమల బెడద ఎక్కువైందని, డ్రైనేజీ నిర్మిస్తే సమస్య పరిష్కారమవుతుందని స్థానికులంటున్నారు.
– బేస్తవారపేట, న్యూస్‌టుడే

సురక్షిత జలంతోనే ఆరోగ్య భద్రత

పరీక్షించిన ప్రాంతాల్లోని సురక్షిత జలమే సేవించాలని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నీటి పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సర్పంచి బోడెయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
కంభం, న్యూస్‌టుడే

ఏళ్లుగా పేరుకున్న పూడిక తొలగింపు

పొదిలి ఎస్‌ఏపీ సంపును అధికారులు ఎట్టకేలకు శుభ్రం చేయించారు. దర్శి నుంచి వచ్చే సాగర్‌నీటిని సంపులో నిల్వచేసి పొదిలి మండలవాసులకు సరఫరా చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా దీన్ని శుభ్రపరచకపోవడంతో వ్యర్థాలు, పూడిక పెరిగిపోయింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ఏఈలు నారాయణస్వామి, శంకర్‌నాయక్ గుత్తేదారులతో మాట్లాడి సంపును కడిగేందుకు చొరవచూపారు. రెండు రోజులుగా సుమారు 15 మంది కార్మికులు శ్రమించి శుభ్రం చేశారు. - పొదిలి, న్యూస్‌టుడే

అతివేగంతోనే ప్రమాదాలు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని స్థానిక ఎస్సై చౌడయ్య కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని తిరుమలగిరి కాలనీలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన క్యాంపులో ఆయన మాట్లాడుతూ మితి మీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీధర్‌నాయుడు, ఎన్‌సీసీ కోఆర్డినేటర్ రామకోటయ్య పాల్గొన్నారు.

మహేష్ సేవలు అభినందనీయం

పొదిలి: పొదిలి వివేకానంద డిగ్రీ కళాశాల అధ్యాపకులు జి.మహేష్ ఎ.కె. యూనివర్సిటీ నుంచి ఉత్తమ ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త అవార్డు అందుకోవడం అభినందనీయమని ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న జి.మహేష్‌ను మంగళవారం కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో సమాజానికి ఉపయోగపడేలా వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అధ్యాపకులు హేమంత్‌కుమార్, నరసింహారావు, బాషా పాల్గొన్నారు.

పంటల సాగుపై శాస్త్రవేత్తల సూచనలు

పెద్దదోర్నాల: నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడేల్లోని గిరిజన రైతులకు దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పంటల సాగుపై మంగళవారం అవగాహన కల్పించారు. సీడబ్ల్యూఎస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేవీకే సమన్వయకర్త జి.రమేష్, శాస్త్రవేత్తలు వెంకటేశ్వర్‌రెడ్డి, మానస బంధంబావి, నందిగూడెం, నల్లగుంట్లబోడు గూడేల్లోని చెంచు గిరిజనులు సాగు చేస్తున్న కంది, సజ్జ, జొన్న, మిరప, బత్తాయి, మొక్కజొన్న, బంతి పంటలను పరిశీలించారు.

వేతన బకాయిలు చెల్లించాలని ధర్నా

బేస్తవారపేట: పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బందికి అందాల్సిన పాత వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు అమృత రాజు డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం బేస్తవారపేటలోని స్థానిక సచివాలయం-1 వద్ద పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బందితో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందాల్సిన వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలని, లేని పక్షంలో పంచాయతీల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా పనులను నిలిపివేస్తామన్నారు. కార్యక్రమంలో మండల పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం-I వద్ద పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బంది ఆందోళన

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని బీసీ కాలనీలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడంలేదు. చీకట్లో ఇబ్బందులు పడుతున్నాం. -సుబ్రహ్మణ్యం, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించి ఇబ్బంది లేకుండా చేస్తాం. –రామసుబ్బయ్య, పీఎస్

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల మండలంలోని చినారికట్లలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఇవి వెంటపడి కరుస్తున్నాయి. – శ్రీనివాసులు, స్థానికుడు

✓: వాటిని పట్టించి అడవిలో వదిలేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీదేవి, ఈవోఆర్డీ

ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు నమోదు

యర్రగొండపాలెం పట్టణం: తనను కులం పేరుతో దూషించారని చర్లోతండాకు చెందిన లక్ష్మీనాయక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేశారు. ఎస్సై చౌడయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లక్ష్మీనాయక్ ఓ ప్రైవేటు కంపెనీలో డీలర్‌గా పనిచేస్తున్నారు. గత కొన్ని నెలలుగా తనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు నిలిచిపోవడంతో కంపెనీ కోఆర్డినేటర్ అద్దెపల్లె వెంకటేశ్వర్లుతో పాటు మరొకరిని కలిసి దీనిపై నిలదీశారు. దీంతో వెంకటేశ్వర్లు తనను కులం పేరుతో దూషించాడని బాధితుడు వై.పాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పంటల బీమాకు దరఖాస్తులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: పంటల బీమాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి శివగంగ ప్రసాద్ అన్నారు. నాగులవరంలో మంగళవారం పర్యటించారు. సాగు చేసిన పంటలకు ఈ నెలాఖరులోగా రైతులు బీమా చేయించుకోవాలని సూచించారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించం

మార్కాపురంలో బాలింతతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, న్యూస్‌టుడే: వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, అవసరమైతే పరికరాలు రప్పించి ఆధునిక వైద్యం అందించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం మార్కాపురం సర్వజన వైద్యశాలలోని వార్డులు, ఐసీయూ, ఆపరేషన్ థియేటర్, డయాలసిస్ యూనిట్‌ను తనిఖీ చేసి రోగులతో మాట్లాడారు. వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రామచంద్రరావు, వైద్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

◗ విద్యుత్తు పనుల్లో అధికారులు పురోగతి సాధించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో విద్యుత్తుశాఖ జిల్లా ఎస్‌ఈతో పాటు నియోజకవర్గంలోని విద్యుత్తుశాఖ అధికారులతో సమావేశంలో మాట్లాడారు. ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ నాగేశ్వరరావు, డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ సీయానాయక్ గుత్తేదారులు పాల్గొన్నారు.

◗ తర్లుపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మొత్తం 103 అర్జీలొచ్చాయని తహసీల్దార్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఎంపీడీవో అన్నమ్మతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వృత్తి విద్యకు ప్రాధాన్యం

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: నూతన జాతీయ విద్యా విధానంలో వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని మైనంపాడు డైట్ కళాశాల ప్రిన్సిపల్ సామా సుబ్బారావు తెలిపారు. మంగళవారం కళాశాలలో మార్కాపురం డివిజన్ పరిధిలో వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డైట్ ఆవరణలో కుండల తయారీ, డ్రోన్ పనిచేయు విధానాలపై అవగాహన కల్పించారు. రీసోర్స్ పర్సన్‌లు సర్దార్ పాపారాయుడు, సంగా మహేంద్ర, ఎం.శ్రీనివాసరావు, టి.వి.రామాంజనేయులు, ఛాత్రోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కుండల తయారీపై శిక్షణ ఇచ్చిన వారిని సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

నిర్లక్ష్యం కట్టలు తెగింది

☛ చెరువుల మరమ్మతుల మాటే మరిచారు!

న్యూస్‌టుడే, కంభం

సాగులో అత్యంత కీలకమైనవి చెరువులు, కుంటలు. వాటి ద్వారానే జిల్లాలో ఎక్కువగా భాగం పంటలు పండుతున్నాయి. అక్టోబర్ నెలలో వచ్చిన మొంథా తుపాను ప్రభావంతో పలు చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయి. జిల్లాలో 799 చెరువులు, కుంటలున్నాయి. అధిక వర్షాల ప్రభావంతో చాలా తటాకాలకు గండ్లు పడి దెబ్బతిన్నాయి. 543 చెరువుల కట్టలు తెగిపోవడం, దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. వాటి మరమ్మతుల కోసం రూ.117.92 కోట్లతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. నెలలు గడుస్తున్నా, ఇప్పటికీ నిధులు మంజూరు కాలేదు. నెల్లూరు జిల్లాలో ఇటీవల చెరువుల మరమ్మతులకు అక్కడి కలెక్టర్ నిధులు మంజూరు చేశారు. రాచర్ల, బేస్తవారపేట, కంభం, అర్ధవీడు, కొమరోలు, పెద్దారవీడు, దోర్నాల, యర్రగొండపాలెం, త్రిపురాంతకం, తర్లుపాడు, మార్కాపురం, తదితర మండలాల్లోని చాలా చెరువులు వరద తాకిడికి ఛిద్రమయ్యాయి.

గతంలో దెబ్బతిన్న నర్సిరెడ్డిపల్లి కతువ

కొట్టుకుపోయిన నక్కలగండి కాలువ కట్ట

వేల ఎకరాల సాగు ప్రశ్నార్థకం

దెబ్బతిన్న చెరువులు, కుంటల పరిధిలో వేల ఎకరాల భూములున్నాయి. వాటికి మరమ్మతులు చేయకపోతే తటాకాల కింద సాగు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉంది. ఇప్పుడు నిధులు మంజూరైతే మళ్లీ వర్షాలు ప్రారంభమయ్యే మే, జూన్ నాటికి వాటిని బాగు చేసే అవకాశం ఉంటుంది. గిద్దలూరు నియోజకవర్గంలోని గలిజేరుగుళ్ల, సోమిదేవుపల్లి, మోక్షగుండం, నర్సిరెడ్డిపల్లి, తురిమెళ్ల, అర్ధవీడు మండలాల్లోని పలు చెరువులు మరమ్మతులకు గురయ్యాయి. జేపీ చెరువు, పూసలపాడు చెరువుకట్ట తెగిపోయి కొన్నేళ్లు అవుతున్నా, ఇప్పటికీ వాటిని బాగు చేయలేదు. దాంతో వందల ఎకరాల భూమి సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి. కట్టలు తెగిన తటాకాల నుంచి జలం వృథాగా పోయింది. తాత్కాలికంగా పనులు చేసినా నిధులు కూడా రాలేదని నీటిసంఘాల సభ్యులు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో దెబ్బతిన్న చెరువుల మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు నీటిపారుదల శాఖ ఎస్‌ఈ వరలక్ష్మి తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే వాటిని బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

(c) eenadu

కనిగిరి

•కనిగిరి • దర్శి • కొండపి

క్విజ్‌లో సత్తా చాటారు

'ఈనాడు' ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా దర్శి వివేకానంద పాఠశాల, కనిగిరి మండలం కంచర్లవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. విషయ పరిజ్ఞానం, వర్తమాన అంశాలపై ఇచ్చిన ప్రశ్నావళికి 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు చక్కగా సమాధానాలిచ్చారు. దర్శిలో వి.మహీధర్, బి.సిరీష, ఎం.వైష్ణవి... ప్రతిభ చాటి వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ రామాంజనేయులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు రమేష్, మస్తాన్‌వలి, దయాకర్, రామారావు పాల్గొన్నారు.

❖ కంచర్లవారిపల్లి పాఠశాలలో బి.వెంగచైత్ర, పి. మమత, పి.హరికృష్ణాచారి... వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ విజయభాస్కర్‌రెడ్డి వీరికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు గురవయ్య, మణిరాజ్, హనుమంతరావు, రమణప్రసాద్, మోషే పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి

విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న కంచర్లవారిపల్లి ఉపాధ్యాయులు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో వివేకానంద పాఠశాల ప్రతినిధులు

భూముల ఆన్‌లైన్ నమోదుకు వినతి

దర్శి, న్యూస్‌టుడే: బండివెలిగండ్ల పంచాయతీ పరిధి జమ్ములగుంపుల రెవెన్యూలో దళితులు వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూములను ఆన్‌లైన్ చేయాలని దళిత సంఘ నాయకుడు ప్రేమ్‌కుమార్ డిమాండ్ చేశారు. సాగుదారులతో కలిసి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అంజిబాబు, దానియేలు, ఎర్రకోటయ్య పాల్గొన్నారు.

పది ప్రణాళిక అమలుపై ఆరా

జరుగుమల్లి, న్యూస్‌టుడే: చిర్రికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను ఎంఈవో ఎం.వి.రమణమూర్తి మంగళవారం తనిఖీ చేశారు. బడి పరిసరాలు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం తదితరాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వంద రోజుల ప్రణాళిక, మెనూ అమలు, సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. గ్రామ వార్డు సచివాలయ అధికారి పి.సుబ్బారావు, ప్రధానోపాధ్యాయిని అనూరాధ పాల్గొన్నారు.

జరగని విస్తరణ.. ట్రాఫిక్ విస్మరణ

❖ కనిగిరి, దర్శి పట్టణాల్లో సమస్య జటిలం

కనిగిరి, దర్శి పట్టణాల్లో జనాభా, వాహనాల విస్తృతి పెరుగుతున్నా... ఆ మేరకు రహదారుల విస్తరణ లేకపోవడం, పార్కింగ్ సదుపాయాలు కల్పించకపోవడంతో నిత్యం ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. దీనికితోడు ప్రధాన వాణిజ్య సముదాయాల్లోనూ సెల్లార్ పార్కింగ్ లేకపోవడం, రహదారుల ఆక్రమణల కారణంగా రోజురోజుకూ సమస్య జటిలమవుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ముఖ్య కూడళ్లలో గందరగోళం నెలకొంటోంది. – న్యూస్‌టుడే, కనిగిరి, దర్శి

రోడ్డుపైనే అడ్డదిడ్డంగా...

దర్శి పట్టణంలో 42 వేలకు పైగా జనాభా ఉంది. నిత్యం ఐదువేలకు పైగా వాహనాలు తిరుగుతుంటాయి. రహదారి ఆక్రమణలు, అడ్డదిడ్డంగా వాహనాలు నిలుపుతుండడంతో ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. గడియారస్తంభం కూడలి, పొదిలి రోడ్డులోని ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకుల వద్ద, కురిచేడు రోడ్డులోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కెనరా బ్యాంకు; అద్దంకి రోడ్డులోని బస్టాండ్ ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. అత్యంత ఇరుగ్గా ఉండే లంకోజనపల్లి రోడ్డులో రెండు బ్యాంకులు, ప్రైవేట్ కంపెనీలు ఉండడం... దారి ఆరంభంలో ఆక్రమణల కారణంగా ఇక్కడి పరిస్థితి గందరగోళంగా ఉంటుంది. గతంలో ఇక్కడ వన్‌వే ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రస్తుతం పోలీసు సిబ్బంది ఉన్నంత వరకు పరిస్థితి అదుపులో ఉంటున్నా... తరువాత యథాస్థితే నెలకొంటోంది. మున్సిపాలిటీ, పోలీసు, రవాణాశాఖ అధికారుల సమన్వయంతో పాటు... ప్రజల్లో అవగాహన పెంచడం, పార్కింగ్ సౌకర్యం కల్పించడం వంటి చర్యలతో సమస్య కొంత మేర తగ్గే అవకాశం ఉంది.

నిత్యం రద్దీగా ఉండే దర్శి-పొదిలి మార్గంలో అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు

ఇరుకుదారులతో ఇక్కట్లు

కనిగిరి పట్టణంలో యాభై వేలకు పైగా జనాభా ఉంది. ఇక్కడి రహదారులపై నిత్యం లారీలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇరుకు దారులు కావడంతో ప్రధాన కూడళ్ల వద్ద తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ప్రధానంగా పామూరు బస్టాండ్, గార్లపేట, అంబేడ్కర్ కూడలి, ఒంగోలు బస్టాండ్, బసవయ్య సెంటర్, కందుకూరు రోడ్డు ప్రాంతాల్లో చిక్కులు తప్పడం లేదు. ఆయా చోట్ల దుకాణదారులు, తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్డుపైకి వచ్చి కార్యకలాపాలు కొనసాగిస్తుండడంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. వైఎస్సార్ రోడ్డు, శీలంగొంది మార్గాలు పేరుకు వన్‌వే అయినా సరిగా అమలు కావడం లేదు. దీనికితోడు రాత్రివేళ లోడింగ్, అన్‌లోడింగ్ చేయాల్సిన భారీ వాహనాలు.. రద్దీ సమయాల్లో ఆ ప్రక్రియ చేపడుతుండడంతో మరింత గందరగోళం నెలకొంటోంది.

కనిగిరి బొడ్డు చావిడి కూడలిలో పరిస్థితి ఇది

ఇలా చేస్తే మేలు...

కాస్మోపాలిటన్ క్లబ్ రోడ్డు నుంచి శీలం గొంది వరకు లింక్ దారిలోకి ట్రాఫిక్‌ను మళ్లిస్తే కొంతమేర సమస్య తీరుతుంది. ప్రధాన మార్గాల్లో అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన హోర్డింగులు తొలగించి... రహదారులపైన వ్యాపారాలను నియంత్రిస్తే పరిస్థితి మెరుగు పడే అవకాశం ఉంది.

పారదర్శకంగా అర్హులందరికీ పథకాలు

కనిగిరి, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన కనిగిరి మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కారానికి మ్యాజిక్ డ్రైన్‌లు నిర్మించాలన్నారు. గృహ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టణ శివారులోని ప్రాంతాలకు త్వరలోనే ఇంటింటి కుళాయిలు అందించి తాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పాలూరివారిపల్లిలో ప్రైవేటు వ్యక్తుల చేతిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. 'గ్రామంలోని అయిదెకరాల పొలాన్ని కొందరు నాయకులు ఆక్రమించుకున్నారని, పట్టణంలోని 200 అంకణాల స్థలాన్ని సైతం కబ్జా చేశారని న్యాయం చేయాల'ని యడవల్లి సర్పంచి కాసుల గురవయ్య కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టడంపై జడ్పీటీసీ సభ్యుడు మడతల కస్తూరిరెడ్డి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. హౌసింగ్, ఉద్యాన, వ్యవసాయ, ఉపాధి హామీ, వైద్య, ఐసీడీఎస్ అధికారులు పలు సమస్యలు తెలియజేయగా... ముదుగా ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, పరిష్కారం కాని పక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏడీఏ జైనులబ్దీన్, తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి, ఎంపీడీవో షేక్ అబ్దుల్ ఖాదర్, సీడీపీవో సరోజిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఉద్యోగ మేళాలో 107 మందికి కొలువులు

దర్శి, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దర్శి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఉద్యోగ మేళాకు 165 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 107 మంది కొలువులు సాధించారు. మొత్తం 12 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. నైపుణ్యాభివృద్ధితో మంచి అవకాశాలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కవిత, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రభుదాస్, నైపుణ్య సంస్థ ప్రతినిధులు నగేష్, గోపి, రవితేజ, అధ్యాపకులు, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన వారితో నైపుణ్యాభివృద్ధి సంస్థ, కళాశాల ప్రతినిధులు

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారిణి కళావతి

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

పొన్నలూరు, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని డిప్యూటీ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారిణి కళావతి పేర్కొన్నారు. పొన్నలూరు మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు వచ్చిన అర్జీల పరిష్కారంపై సమీక్షించారు. అర్జీదారులతోనూ చరవాణిలో మాట్లాడి ఆరా తీశారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చెరుకూరు పంచాయతీ కార్యదర్శి మహేష్‌ను సత్కరించారు. ఇతర అంశాల పరంగా ప్రతిభ చాటిన వారిని అభినందించారు. తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో సుజాత, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవాల్లో భాగంగా కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బాలికలకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సూచన మేరకు స్వయం జ్యోతి మహిళా మండలి, స్వచ్ఛాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ పోటీలు ఏర్పాటు చేశారు. ఎస్‌వో సునీత, ఉపాధ్యాయులు, మండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

దుప్పట్లు అందుకున్న పిల్లలతో ఏడీ వరలక్ష్మి, ఏవో ప్రసాదరావు

తగిన వసతులతోనే విద్యా ప్రగతి

తాళ్లూరు: విద్యార్థులు ఉన్నతంగా రాణించేందుకు నాణ్యమైన విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం అవసరమని... ప్రభుత్వ వసతి గృహాల్లో ఆ మేరకు సౌకర్యాలు కల్పించాలని మార్కెటింగ్‌శాఖ సహాయ సంచాలకురాలు, వసతిగృహాల పరిశీలనాధికారి ఎం.వరలక్ష్మి పేర్కొన్నారు. తాళ్లూరులోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. పరిసరాలను పరిశీలించి శుభ్రత పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అక్కడున్న 51 మంది విద్యార్థులకు సొంత డబ్బులు వెచ్చించి దుప్పట్లు పంపిణీ చేశారు. ఏవో బి.ప్రసాదరావు, వసతిగృహ సంక్షేమాధికారి నరసింహారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

పామూరు, న్యూస్‌టుడే: వచ్చే విద్యాసంవత్సరానికి పామూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలంటూ ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది పలు ఉన్నత పాఠశాలలను సందర్శించి ప్రచారం చేపడుతున్నారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలు, గ్రూపులు, ల్యాబ్ వసతులను వివరించారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడి కళాశాలలోనే చేరాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రక్షిత జలంతోనే ఆరోగ్యం

వీసీపల్లి, న్యూస్‌టుడే: ప్రజారోగ్య పరిరక్షణలో రక్షిత జలాలదే కీలక పాత్ర అని ఈఈ ఎం.సురేష్‌బాబు పేర్కొన్నారు. జల సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం... వెంగళాయపల్లిలో బోరు బావుల నీటి నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలను పరీక్షించారు. ప్రతి పదిహేను రోజులకోసారి నీటి ట్యాంకులను శుభ్రపరుస్తామన్నారు. కాచి చల్లార్చిన నీటిని వినియోగించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో జీవీ కృష్ణారావు, జేఈ పవన్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు సహకరించండి

దర్శి, న్యూస్‌టుడే: డీజిల్, పెట్రోలు కోసం వచ్చే వాహనదారులకు శిరస్త్రాణం, సీట్ బెల్టు ధరించడంపై పెట్రోలు బంకు నిర్వాహకులు అవగాహన కల్పించాలని సీఐ రామారావు పేర్కొన్నారు. సర్కిల్ పరిధిలోని పెట్రోలు బంకుల యజమానులతో మంగళవారం మాట్లాడారు. ప్రత్యేకంగా ఓ వ్యక్తిని నియమించి మైక్ ద్వారా రహదారి నిబంధనలపై చైతన్యం కల్పించాలన్నారు. చలికాలం కావడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో మంచు కురుస్తున్నందున వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు... నిధానంగా ప్రయాణాలు సాగించాలని సూచించారు.

గ్రామాల్లో అవగాహన..

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై కె.కమలాకర్ పేర్కొన్నారు. మారెళ్ల, శంకరాపురం గ్రామాల్లో మంగళవారం రాత్రి పర్యటించారు. ప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపరాదన్నారు. శిరస్త్రాణ ధారణతో ప్రాణాలకు రక్షణ లభిస్తుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **కురిచేడు:** పడమర గంగవరంలో గత కొన్నాళ్లుగా దోమల బెడద బాగా పెరిగింది.
– వెంకటేశ్వర్లు

✓: నాలుగు రోజుల్లో దోమల నివారణ చర్యలు చేపడతాం.– **జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి**

?: **కొండపి గ్రామీణం:** కొండపిలో దోమల సమస్య పెరిగింది. ప్రభుత్వ వైద్యశాలలోనూ ఇదే సమస్య ఉండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారు.

✓: గ్రామంలో ఫాగింగ్ చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం.– **రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి**

?: **జరుగుమల్లి:** వావిలేటిపాడు ఎస్సీ కాలనీలోని కాలువలు పూడిపోయి... మురుగు సాగక దుర్వాసన వెదజల్లుతున్నాయి.– ఎల్లయ్య

✓: సర్పంచితో మాట్లాడి పారిశుద్ధ్య పనులు చేపడతాం.– **తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి**

?: **మర్రిపూడి:** జువ్విగుంట బీసీ కాలనీలో ఎక్కడికక్కడ మురుగు నిలిచి సమస్యగా మారింది.– బ్రహ్మయ్య

✓: పారిశుద్ధ్య పనులు చేపట్టి ఇబ్బంది లేకుండా చూస్తాం.
– **హరికృష్ణ, పంచాయతీ కార్యదర్శి**

పిల్లల స్నానం.. తలుపులకేదీ స్థానం?

దొనకొండ లోని బీసీ బాలుర వసతి గృహంలో 15 వరకు మరుగుదొడ్లు, స్నానాల గదులు ఉన్నా వాటికి తలుపులు, నీటి వసతిలేక వినియోగానికి దూరమయ్యాయి. దీంతో ఇక్కడ ఉంటున్న 70 మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. భవనానికి ప్రహరీ సైతం లేకపోవడంతో విష పురుగుల సంచారం పెరిగి ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై సంక్షేమాధికారి పుల్లారావు మాట్లాడుతూ... భవనం, మరుగుదొడ్లు, స్నానాల గదుల మరమ్మతులకు రూ.18 లక్షలు మంజూరయ్యాయని... ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు.
– న్యూస్‌టుడే, దొనకొండ

నిరుపయోగంగా మారిన స్నానాల గదులు

కల్వర్టు.. కలవర పడేట్టు

తాళ్లూరు - తూర్పుగంగవరం ఆర్‌అండ్‌బీ రహదారిలో కొత్తపాలెం సమీపంలోని కల్వర్టు పరిస్థితి ఇది. నిండా గోతులతో అధ్వానంగా తయారైంది. గతంలో ఇటుగా నిత్యం మురుగు ప్రవహిస్తూ తటాకాన్ని తలపించేది. తాళ్లూరు పంచాయతీ చొరవతో సమస్య పరిష్కారమైంది. మొంథా తుపానుతో కల్వర్టు మార్గం కోతకు గురై పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. సమస్యను ర.భ.శాఖ డీఈ గోపీకృష్ణ దృష్టికి తీసుకువెళ్లగా వీలైనంత త్వరలో మరమ్మతులు చేపడతామని తెలిపారు.
– న్యూస్‌టుడే, తాళ్లూరు

ఉత్సాహంగా గురువుల ఆటల పోటీలు

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆటల పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి రామిరెడ్డి పేర్కొన్నారు. కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి పోటీలు మంగళవారం ఉత్సాహంగా సాగాయి. క్రికెట్‌లో పూల్-ఎ నుంచి... వెలిగండ్లపై విజయంతో దొనకొండ జట్టు ఫైనల్స్‌కు చేరింది. కనిగిరి, పామూరు, వీసీపల్లి, వెలిగండ్ల, సీఎస్ పురం మండలాల ఎంఈవోలు యు.నారాయణరెడ్డి, వై.కరుణకుమారి, ఆర్.శ్రీనివాసులు, డి.ప్రసాద్, జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి చేరిన టంగుటూరు ఉపాధ్యాయినుల జట్టు

త్రోబాల్‌లో టంగుటూరు జట్టు సత్తా

టంగుటూరు, న్యూస్‌టుడే: ఒంగోలు డివిజన్‌స్థాయి త్రోబాల్ పోటీల్లో టంగుటూరు మండల మహిళా ఉపాధ్యాయుల జట్టు సత్తా చాటి జిల్లా స్థాయికి అర్హత సాధించింది. ఒంగోలులోని డీఆర్‌ఆర్ఎం ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో 12 మండలాల జట్లు తలపడగా... టంగుటూరు బృందం ఉత్తమ ప్రతిభ కనబరిచింది. ఎంఈవో ఆనందరావు, బాలాజీ, సమన్వయకర్త అరుణ జట్టు సభ్యులను అభినందించారు.

ఎన్టీఆర్, శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న గొట్టిపాటి లక్ష్మి, పాపారావు తదితరులు

ప్రజా నేత నారపుశెట్టి శ్రీరాములు

దర్శి, న్యూస్‌టుడే: ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేసిన గొప్ప వ్యక్తి నారపుశెట్టి శ్రీరాములు అని... ఆయన ఆశయాలను సమష్టిగా కొనసాగించాల్సిన అవసరం ఉందని తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా గడియారస్తంభం కూడలిలోని ఎన్టీఆర్, శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అప్పట్లో కాంగ్రెస్‌ను వ్యతిరేకించి ప్రజల పక్షాన పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. ముందుగా అద్దంకి రోడ్డులోని శ్రీరాములు స్మృతివనంలో అంజలి ఘటించారు. నారపుశెట్టి పాపారావు, డాక్టర్ లలిత్‌సాగర్, పిచ్చయ్య, సుబ్బారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా వంద రోజుల ప్రణాళిక అమలు

సి.ఎస్.పురం: పదో తరగతి విద్యార్థులకు సంబంధించి వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని ఎంఈవో రాజాల కొండారెడ్డి పేర్కొన్నారు. సి.నాగులవరం ఉన్నత పాఠశాల, నాగులవరం, చింతపూడి ప్రాథమిక పాఠశాలలను మంగళవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్‌తో పాటు స్లిప్ టెస్టులు నిర్వహించి ఆన్‌లైన్‌లో మార్కుల నమోదు చేయాలన్నారు. 1 నుంచి 5 తరగతుల విద్యార్థులకు వారి సామర్థ్యాల ఆధారంగా 75 రోజుల ఎఫ్ఎన్ఎల్ కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ అంశాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రధానమంత్రి 'పరీక్షాపే చర్చ' కార్యక్రమానికి సంబంధించి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల వివరాలు నమోదు చేయాలన్నారు. క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు బి.డేవిడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌జీజీవో నూతన కార్యవర్గం ఎన్నిక

సింగరాయకొండ గ్రామీణం: కందుకూరు తాలూకా ఎన్‌జీజీవో సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు కె.శరత్‌బాబు తెలిపారు. ఉమ్మడి కందుకూరు తాలూకా అధ్యక్షుడిగా జీవీవీ ప్రసాదరావు, సహాధ్యక్షులుగా డాక్టర్ పి.బి.కల్యాణ్‌కుమార్, ఎం.రమేష్, ఏవీ శ్యాంసుందర్, సయ్యద్ అబ్దుల్‌ముజాహిద్, జె.రామయ్య, జి.సుమతి ఎంపికయ్యారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా వి.చైతన్యబోస్, కార్యదర్శిగా ఎస్.సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులుగా మహమ్మద్ అల్తాఫ్, అహ్మద్, కిషోర్, ఫణీంద్ర, సూర్యప్రగతి; సంయుక్త కార్యదర్శిగా కె.విజయలక్ష్మి, కోశాధికారిగా పి.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యనిర్వాహక మండలి సభ్యుడిగా ఎల్.విష్ణువర్ధన్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పి.కిరణ్‌కుమార్, ఎస్ శివసత్యనారాయణ, పరిశీలకులుగా దీక్షిత్ వ్యవహరించారు. ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు. నెల్లూరు జిల్లా అధ్యక్షుడు ఆంజనేయవర్మ, కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

వృక్షాలకు నిప్పు... పర్యావరణానికి ముప్పు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంటి గంగ పరిసరాల్లో ఏళ్ల నాటి వృక్షాలు కనువిందు చేస్తూ... అక్కడకు వచ్చే భక్తులకు నీడను అందిస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా... కొందరు ఆకతాయిలు, మందుబాబుల చేష్టల కారణంగా ప్రస్తుతం వాటికి ముప్పు వాటిల్లుతోంది. సాయంత్రం వేళ వారంతా అక్కడకు చేరి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడంతో పాటు... చెట్ల మొదళ్లలోనే మంటలు వేస్తున్నారు. అవి పరిసరాల్లోని వ్యర్థాలకు అంటుకుని ఏళ్ల నాటి వృక్షాలకూ ముప్పు వాటిల్లుతోంది. మరి కొందరు కావాలనే తొర్రల్లో నిప్పు రాజేస్తున్నారు. అది కాలిపోయాక కొమ్మలు కొట్టి తరలిస్తున్నారు. కొద్ది రోజుల వ్యవధిలో రెండు చెట్లకు ఇలా నిప్పు పెట్టారు. దీంతో ఒకటి పూర్తిగా కాలిపోయింది. మరో చెట్టు కాలిపోతున్న పరిస్థితిని గమనించి... కొందరు స్థానికులు, దేవాలయ సిబ్బంది నీళ్లు చిమ్మి ఆర్పారు. పోలీసులు, సంబంధిత శాఖల అధికారులు ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించి... ఆకతాయిలు, కలప దొంగల ఆగడాలను అరికట్టాలని భక్తులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, తాళ్లూరు

నిప్పు పెట్టడంతో కాలిపోయిన చెట్టు మొదలు

❖ నాగంబొట్లపాలేనికి చెందిన దారం వెంకటరెడ్డి మూడున్నర దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో సుమారు 200 మర్రి, ఇతర మొక్కలు నాటి సంరక్షించారు. ప్రస్తుతం అవి భారీ వృక్షాలై అటుగా వెళ్లేవారికి చల్లని గాలి, నీడను అందిస్తున్నాయి. అటువంటి వాటిని ఇప్పుడు ధ్వంసం చేస్తున్నారు.

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

దర్శి, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపులో అందరూ భాగస్వాములు కావాలని వక్తలు పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో పొదిలి రోడ్డు నుంచి గడియారస్తంభం కూడలి వరకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సౌర విద్యుత్తు వినియోగం వైపు మళ్లాలని... ప్రభుత్వం కూడా రాయితీలిచ్చి ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు, డాక్టర్ లలిత్‌సాగర్, ఈఈ శ్రీనివాసులు, సీఐ రామారావు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎంపీడీవో కల్పన, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్, ఏఎంసీ ఛైర్‌పర్సన్ నాగవేణి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల విద్యా ప్రగతికి కృషి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: బోధనలో నూతన పద్ధతులు అవలంబించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో పెద్దిరాజు తెలిపారు. విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లంలో రాయడం, చదవడంతో పాటు... గణితంలో పట్టు సాధించేలా కృషి చేయాలన్నారు. చదువులో వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎంఈవో-2. ఎస్.రమణయ్య పాల్గొన్నారు.

సంపద కేంద్రాలను వినియోగించాలి

మర్రిపూడి, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ఎంపీడీవో నాగూర్‌వలి సూచించారు. రావెళ్ల వారిపాలెంలో పారిశుద్ధ్య పనులను మంగళవారం తనిఖీ చేశారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వచేసి సిబ్బందికి అందజేయాలని స్థానికులకు తెలియజేశారు. చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించి... పరిసరాలను శుభ్రం చేయించారు. కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకు సూచించారు.

(c) eenadu

విజేతలకు బహుమతులు అందజేసిన రవీంద్రభారతి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీరాజ్

విజేతలతో క్విస్ హైస్కూలు ప్రిన్సిపల్ కమలేశ్వరీదేవి, పీవో శ్రీనివాసరావు

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

వర్తమాన అంశాలపై పట్టు.. బహుమతి తెచ్చి పెట్టు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభాపాటవ పోటీల్లో భాగంగా మంగళవారం స్థానిక కర్నూలు రోడ్డులోని రవీంద్రభారతి ఉన్నత పాఠశాల, కర్నూలు రోడ్డులోని క్విస్ హైస్కూల్‌లో క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై నిర్వహించిన పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ● రవీంద్రభారతి పాఠశాలలో డి.ఎల్ తనూజ ప్రథమ, ఎస్.దినేష్‌కుమార్ ద్వితీయ, జె.లూమెన్ కుమార్ తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ టి.లక్ష్మీరాజ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ● క్విస్ పాఠశాలలో ఎ.మోక్షిత ప్రథమ, డి.తేజస్విని ద్వితీయ, కె.విక్రాంత్ తృతీయ స్థానాలు సాధించారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.కమలేశ్వరీదేవి, పీవో శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేతలను కరస్పాండెంట్ ఎన్.కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ గాయత్రీదేవిలు అభినందించారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఇంజినీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారంతోపాటు, నూతన సంఘానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామాంజనేయకుమార్, గౌరవాధ్యక్షుడు షేక్ యాసిన్ మొహరలీ, కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎం.వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ రాజాబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

ఉపాధి హామీ పథకం పేరుమార్పు సరికాదు

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును మార్చడం సరైన నిర్ణయం కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్ట సవరణ బిల్లుల ప్రతులను మంగళవారం దహనం చేసి నిరసన తెలిపారు. పని దినాల చట్ట సవరణ మానుకొని కుటుంబానికి 200ల రోజుల పని దినాలు, రూ.600ల కూలి వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈదర సుబ్బారావు, ఎన్.వి.నరసింహం, కె.అంజయ్య, కె.సింగయ్యలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ మినహాయించాలి

చీమకుర్తి, న్యూస్‌టుడే: ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న వారిని టెట్ నుంచి మినహాయించాలని ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి వేమా శేషు కోరారు. ఇటీవల కడపలో నిర్వహించిన ఆ సంఘం కౌన్సిల్ సమావేశంలో చీమకుర్తికి చెందిన శేషు జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయనను మంగళవారం పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీఏ బకాయిలు వెంటనే ప్రకటించాలన్నారు. 2003లో ఉద్యోగంలో చేరిన వారిని పాత పింఛను విధానంలోకి తీసుకు రావాలని కోరారు.

సొంత లాభం కొంత మానుకుని..

* స్వగ్రామం అభివృద్ధికి ఎన్నారైల తోడ్పాటు * చీర్వానుప్పలపాడులో సమకూరిన వసతులు

'సొంత లాభం కొంత మానుకు.. పొరుగువారికి తోడుపడవోయ్.. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అన్న మహాకవి గురజాడ హితోక్తులను వారు పుణికిపుచ్చుకున్నారు. ఖండాలు దాటి వెళ్లి ఉద్యోగాల్లో స్థిరపడినా.. తాము పుట్టి పెరిగిన సొంత ఊరును మర్చిపోలేదు. స్వగ్రామం అభివృద్ధికి ఖర్చు చేయాలనుకున్నారు. ఊరిలోని సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతుగా సాయం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆ ఎన్నారైలు చేస్తున్న కృషిని ఒకసారి తెలుసుకుందాం. -న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

నాగులుప్పలపాడు మండలం చీర్వానుప్పలపాడు గ్రామానికి చెందిన సీహెచ్.శ్రీనివాస్, జె.శ్రీనివాస్ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. జె.శ్రీనివాస్ ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరమ్ సంస్థను స్థాపించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సీహెచ్.శ్రీనివాసరావు ఆ సంస్థలో సభ్యుడు. వీరిద్దరూ కలిసి సొంతంగా, సంస్థ తరఫున నిధులు వెచ్చించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

చేపట్టిన పనులివీ..

గ్రామంలో శుద్ధజల కేంద్రం ఏర్పాటుకు రూ.3.5 లక్షలు కాగా అందులో తనవంతు సాయంగా 1.5 లక్షలను సీహెచ్.శ్రీనివాస రావు అందజేశారు. మిగిలిన నిధులు గ్రామంలోని మరో నలుగురు ఎన్నారైలు సమకూర్చారు. హిందూ శ్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేట్ల ఏర్పాటు, కర్మకాండలు చేసుకోవడానికి ప్రత్యేక గది తదితర వసతులను సుమారు రూ.12 లక్షలతో కల్పించారు. అందులో రూ.10 లక్షలను కూడా ఆయనే అందించగా మిగిలినవి ప్రకాశం జిల్లా గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరమ్ తరపున సమకూర్చారు. ప్రాథమిక పాఠశాలలో మెరక తోలి చదును చేసి రెండు వైపులా గేట్లు ఏర్పాటుకు సుమారు రూ.2 లక్షలు కాగా.. అందులో సీహెచ్.శ్రీనివాస్ రూ.లక్ష, మిగిలినవి సంస్థ తరఫున అందజేశారు. గ్రామంలోని పెద్ద చెరువు నుంచి గుండ్లకమ్మ నది ఒడ్డు వరకు సుమారు 1.5 కిమీ మేర రైతులు రాకపోకలు సాగించడానికి డొంక దారి ఉంది. గతంలో 750 మీటర్లు రహదారి నిర్మాణం చేపట్టారు. మిగిలిన దారిలో రాకపోకలు సాగించడానికి రైతు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆయన రూ.4.2 లక్షల సొంత నిధులతో రహదారిని చదును చేసి దారిపై క్వారీ డస్ట్ తోలించారు.

గ్రామంలో అభివృద్ధి చేసిన శ్మశానవాటిక

సీహెచ్.శ్రీనివాస్



జె.శ్రీనివాస్

విద్యార్థులకు ట్యూషన్ ఏర్పాటు చేసి..

ఎన్ఆర్ఐ ఫోరం తరపున గ్రామంలో 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఉచితంగా ట్యూషన్ ఏర్పాటు చేయించారు. సుమారు 25 మంది విద్యార్థులు దీనికి హాజరవుతున్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా ఎన్నారైలు తమ గ్రామానికి అందిస్తున్న తోడ్పాటు ఎందరికో స్ఫూర్తిదాయకం.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని సత్యనారాయణపురం, శ్రీరామ్ వైద్యశాల వెనుక, సాయి సరోజ్ మయూరి థియేటర్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు. ● చీమకుర్తి: మండలంలోని నిప్పట్ల పాడు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా బుధవారం పలు గ్రామాలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగనుందని డీఈఈ ఆర్.మోహన్‌రావు తెలిపారు. నిప్పట్లపాడు, బక్కిరెడ్డిపాలెం, దేవరపాలెం, ఓబచెత్తపాలెం గ్రామాలకు ఉదయం 7 నుంచి 10 గంటల సరఫరా నిలిచి పోతుందన్నారు. ● నాగులుప్పలపాడు: వినోదరాయునిపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో నూతన లైన్ ఏర్పాటు చేస్తున్న క్రమంలో విద్యుత్తు సరఫరాకు బుధవారం అంతరాయం కలుగనున్నట్లు ఏఈ సత్యనారాయణ తెలిపారు. దాసరివారిపాలెం, కనపర్తి, కుక్కలవారిపాలెం తదితర గ్రామాల్లో ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. నిడమానూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పోతవరం, కొత్తకోట, హనుమాపురం, తక్కెళ్లపాడు గ్రామాల్లో సుమారు 30 రోజుల పాటు విద్యుత్తు సరఫరాకు అప్పుడప్పుడు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

నేడు

పింఛనుదారుల దినోత్సవం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఏపీ ఎన్జీవో హోమ్‌లో బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు పెన్షనర్స్ డే నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్.రాంబాబు తెలిపారు. ఈ మేరకు విశ్రాంత ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

ఇది నగరంలోని బాలాజీరావు పేట వద్ద గల మురుగు కాలువ. గద్దల గుంట నుంచి వస్తూ బాలాజీరావుపేట మీదుగా పోతురాజు కాలువలో కలుస్తుంది. వ్యర్థాలు నిండిపోయి మురుగునీరు ముందుకు పారడం లేదు. గద్దలగుంట, బాలాజీరావుపేట ప్రాంతాల్లోని అంతర్గ కాలువల నుంచి వచ్చే మురుగునీరు ఈ కాలువ ద్వారానే బయటకు పోవాలి. వ్యర్థాలను తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దీనిపై నగర పాలక అధికారులను వివరణ కోరగా.. వెంటనే పరిశీలించి వ్యర్థాలు తొలగిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

అటు వెళ్తే.. ముక్కు మూసుకోవాల్సిందే!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఒంగోలు నగరంలోని రైల్వేస్టేషన్ ఎదుట గల హోటల్ వెనుక రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాల కుప్ప. ఎంతో కాలంగా అక్కడ చెత్తను తొలగించకపోవడంతో డంపింగ్ యార్డులా మారింది. దీని నుంచి తీవ్ర దుర్వాసన వస్తోందని అటుగా వెళ్లే వాహనచోదకులు, పాదచారులు వాపోతున్నారు. రాత్రి వేళ దోమలు విపరీతంగా పెరిగిపోయాయని చుట్టుపక్కల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దీనిని తొలగించాలని కోరుతున్నారు. దీనిపై శానిటరీ సూపర్‌వైజర్ పిచ్చయ్యను వివరణ కోరగా.. రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

గులాబీ ఇచ్చి... అభినందించి!

ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా ఒంగోలులో పోలీసులు మంగళవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించే వారికి విద్యార్థి వాలంటీర్లతో కలిసి గులాబీలు అందజేస్తూ వారిని అభినందించారు. అదే సమయంలో నిబంధనలు పాటించని వారికి అవగాహన కల్పించారు. సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. శిరస్త్రాణం ధరించి ద్విచక్ర వాహనం నడుపుతున్న మహిళకు వాలంటీర్లు గులాబీ అందజేస్తున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, ఒంగోలు

ధనుర్మాసం.. వేడుకల ఆరంభం

చీమకుర్తి, మండలంలోని పలు ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చీమకుర్తి హరిహర క్షేత్రంలో స్వామి వారికి తిరుప్పళాండు, తిరుపల్లెలుచి, తిరుప్పావై పారాయణం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, పాండురంగారావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మ వారిని చిత్రంలో చూడవచ్చు. -న్యూస్‌టుడే, చీమకుర్తి

రాష్ట్ర స్థాయి పోటీలకు సై

రాష్ట్రస్థాయి కౌశల్ ప్రతిభ పరీక్షకు క్విజ్ విభాగంలో సంతనూతలపాడు జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని ఎంపికైంది. పదో తరగతి చదువుతున్న చలువాది లక్ష్మీసాయి ప్రియాంక జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో రెండో స్థానంలో నిలిచింది. మంగళవారం ఒంగోలు పి.వి.ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్యక్రమంలో డీఈవో సి.వి.రేణుక చేతుల మీదగా ప్రశంసా పత్రం పొందింది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రమోద, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. -న్యూస్‌టుడే, సంతనూతలపాడు

మేమున్నాం.. మీకు తోడుగా

ఒంగోలు నగరం: 8008574067 (10 AM TO 1 PM)
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451 ఎస్.ఎన్.పాడు: 8008552692

?: శివప్రసాద్ కాలనీ నుంచి కొత్తడొంకకు వచ్చే దారి మూడోలైన్‌లో రెండు వీధి దీపాలు వెలగటం లేదు. –ఎస్.బాబూరావు
✓: బుధవారం సిబ్బందిని పంపించి వీధిహ లైట్లకు మరమ్మతులు చేయిస్తాం.– ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: గద్దలగుంట నుంచి సీతారాంపురం వెళ్లే మార్గంలో ఇళ్లలో చెత్త తీసుకెళ్లేవారు రావడం లేదు. –స్థానికులు
✓: పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేపట్టినందున పనులు జరగలేదు, బుధవారం నుంచి యథావిధిగా వస్తారు. – పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: సంతపేట రెడ్‌క్రాస్ బిల్డింగ్ రోడ్డులో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. ఒక ఇంటివారు వాటిని చేరదీసి బయట వదలివేస్తున్నారు. వాహనాల వెంటపడుతున్నాయి. – స్థానికుడు
✓: కుక్కల్ని పట్టించి సంతాన నిరోధక ఆపరేషన్లు చేయిస్తాం. ఆ ఇంటివారితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటాం. –పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: నగరంలోని సీతారామపురం నుంచి శ్రీగిరి మార్గంలో కాలువ నుంచి వ్యర్థాలను తీసి తొలగించకపోవటంతో సమస్యగా ఉంటుంది. – శ్యామ్, స్థానికుడు.
✓: వ్యర్థాలను తొలగించి సమస్య లేకుండా చేస్తాం. –పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజం

?: చీమకుర్తి ప్రధాన రహదారి నెహ్రూనగర్ మలుపులో బీసీ వసతి గృహం పాత భవనం ముందు కొద్ది రోజులుగా వీధి దీపం వెలగడం లేదు. –శీనయ్య, చీమకుర్తి
✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం. –వై.రామకృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్

-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, ఒంగోలు అంజయ్యరోడ్డు, చీమకుర్తి,

గ్రానైట్ భూముల పరిశీలన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలోని సర్వే నంబరు 584లో గల గ్రానైట్ భూములను ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న మంగళవారం పరిశీలించారు. ఈ సర్వే నంబరులో ఒక హెక్టారులో క్వారీ లీజు కోసం నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) ఇవ్వాలని స్థానిక రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోగా అది ప్రభుత్వ భూమి కాదని పట్టాభూమిగా నమోదై ఉందంటూ తన దరఖాస్తును తిరస్కరించారని దీనిపై తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ మలినేని కోటేశ్వరరావు అనే వ్యక్తి మీకోసంలో జిల్లా అధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ భూమికి సంబంధించి మణికంఠ మినరల్స్ వారికి క్వారీ లీజు మంజూరు చేసినట్లు రికార్డుల్లో నమోదు చేసి ఉన్నారని, అయితే ఇది చుక్కల భూమిగా ఉందని కోటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా అధికారుల సూచనల మేరకు ఆర్డీవో స్థానిక అధికారులతో కలిసి భూములను పరిశీలించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఆర్డీవో తెలిపారు.

భూముల దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

వైకాపా ప్రభుత్వం అప్పుల్లోకి నెట్టినా అభివృద్ధి ఆగదు

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులు, శంకుస్థాపనలకు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ మంగళవారం శ్రీకారం చుట్టారు. ఏడుగుండ్లపాడులో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచి శిల్పా సౌందర్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామైక్య సంఘానికి స్త్రీ నిధి కింద మంజూరైన రూ.28 లక్షల 50 వేల చెక్కును అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతనంగా వచ్చిన 5జీ స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఏడుగుండ్లపాడు నుంచి లింగంగుంటకు రూ.70 లక్షలతో నిర్మించిన బీటీ రహదారిని, వెంకటరాజుపాలెంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినప్పటికీ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బూరేపల్లి పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి సర్పంచి రావిపాటి అంజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సుజాత, గ్రామ తెదేపా అధ్యక్షుడు రామకృష్ణలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డీఈ కృష్ణమోహన్, నాయకులు జయంత్‌బాబు, అడకా స్వాములు, నాగేశ్వరావు, శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, మల్లవరం వేంకటేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ రాఘవ పాల్గొన్నారు.

ఏడుగుండ్లపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

డిమాండ్లు నెరవేర్చకుంటే ఆందోళన తప్పదు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ సహకార సంఘం ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ.. సహకార శాఖలోని ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమాను రూ.5 లక్షలకు తక్కువ కాకుండా అమలు చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతోపాటు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. లేని పక్షంలో ఈ నెల 22న పీడీసీసీ బ్యాంకు ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు సత్య శివశంకర్, ప్రధాన కార్యదర్శి జి.రామాంజనేయరెడ్డి, కోశాధికారి కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టిన సహకార ఉద్యోగులు

● **వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతితో రైతులకు నష్టం:** పేర్నమిట్ట(సంతనూతలపాడు): వ్యవసాయ ఉత్పత్తులను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడంతో దేశంలో చిన్న, సన్నకారు రైతులు పూర్తిగా దివాళా తీసే పరిస్థితి వస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బంకా సుబ్బారావు విమర్శించారు. మంగళవారం పేర్నమిట్ట పీర్లమాన్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండు చేశారు.

సైరన్ మోగింది.. భౌభౌల బెడద తీరింది

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పూర్వకాలం నుంచి పట్టణవాసులకు సుపరిచితమైన సైరన్ మోత మళ్లీ మొదలైంది. నిర్ణీత సమయాల్లో ప్రజలకు సమయాలు తెలియజేసేలా కొండమీద నీటిశుద్ధి కేంద్రం వద్ద సైరన్ అమర్చారు. అది మరమ్మతులకు గురై కొన్ని నెలలుగా పనిచేయడంలేదు. దీనిపై కొంతమంది వృద్ధులు సైరన్ పనిచేయించేలా చూడాలని కోరారు. 'ఈనాడు'లో ఇటీవల వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు మరమ్మతులు చేయించారు. అదే విధంగా వీధికుక్కల బెడదపై మంగళవారం 'వీధిలోకెళ్తే వెంటాడేస్తాయ్' అనే శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించిన శానిటరీ ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ షేక్ బాబ్జి కొప్పోలు రోడ్డు, పేర్నమిట్టలో కుక్కలను పట్టించి సంతాన నిరోధక కేంద్రానికి తరలించారు.

ఈనాడు కథనానికి స్పందన

స్తంభాలకు అల్లుకున్న తీగల తొలగింపు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: నాగులుప్పలపాడు సమీపంలో విద్యుత్తు స్తంభాలకు పిచ్చి మొక్కలు అల్లుకొన్నాయి. రెండు స్తంభాల పైనుంచి కరెంటు తీగలు వరకు ఎగబకాయి. ఈ విషయంపై 'ఈనాడు' మంగళవారం 'నిర్లక్ష్యం నిలువెత్తు పాకింది' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ సత్యనారాయణ స్పందించారు. తమ సిబ్బందితో పిచ్చిమొక్కలను తొలగింపజేయించారు.

పరిసరాల శుభ్రత తప్పనిసరి

మద్దిపాడు: మద్దిపాడు, సంతనూతలపాడు మండలాల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ లేమిపై 'ఈనాడు'లో సోమవారం 'ప్రతిజ్ఞ చేశారు...సంకల్పం మరిచారు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు మంగళవారం ఉదయం మద్దిపాడులో పారిశుద్ధ్య కార్మికుల పనితీరును పర్యవేక్షించారు. జాతీయ రహదారి సర్వీస్ రోడ్లపై చెత్తను తొలగింపజేయించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పన్నులను ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. సంపద కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్ పాల్గొన్నారు.

కుండల తయారీపై శిక్షణ ఇచ్చిన వారిని సత్కరిస్తున్న కళాశాల అధ్యాపకులు

వృత్తి విద్యకు ప్రాధాన్యం

మైనంపాడు(సంతనూతలపాడు), న్యూస్‌టుడే: నూతన జాతీయ విద్యా విధానంలో వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని మైనంపాడు డైట్ కళాశాల ప్రిన్సిపల్ సామా సుబ్బారావు తెలిపారు. మంగళవారం కళాశాలలో మార్కాపురం డివిజన్ పరిధిలో వృత్తి విద్యా ఉపాధ్యాయులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డైట్ ఆవరణలో కుండల తయారీ, డ్రోన్ పనిచేయ విధానాలపై అవగాహన కల్పించారు. రీసోర్స్ పర్సన్‌లు సర్దార్ పాపారాయుడు, సంగా మహేంద్ర, ఎం.శ్రీనివాసరావు, టి.వి.రామాంజనేయులు, ఛాత్రోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణే లక్ష్యం

సంతనూతలపాడు: బాల్య వివాహాల రహిత సమాజం కోసం కృషి చేయాలని ఐసీడీఎస్ జిల్లా లీగల్ కం ప్రొబేషన్ అధికారి బి.రత్నప్రసాద్, మేజర్ సోర్స్ జిల్లా డైరెక్టర్ రావి ప్రహసింత్‌లు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మేజర్ సోర్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గోడ పత్రాలను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో సురేష్‌బాబు, కో ఆర్డినేటర్లు ఎం.శ్రీనివాసరావు, వై.సుమన్ పాల్గొన్నారు.

పంటల బీమా నమోదు చేసుకోండి

నాగులుప్పలపాడు: మిరప సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చుని ఉద్యానశాఖ అధికారి సంధ్య తెలిపారు. మంగళవారం ముప్పాళ్లలో మిర్చి పంటను పరిశీలించారు. తామర నల్లి పురుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రైతులు పంటల బీమా నమోదు చేసుకోవాలన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
ఐ.పి నెం. 83/2022 In ఒ.యస్.నెం. 114/2018

వల్లంశెట్టి సుబ్బారావు ... డి.హెచ్.ఆర్
వర్సెస్
తెలగనేని వెంకట నరసింహరావు .. జె.డి. ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు దావా నందు డిక్రీ బాకీ వసూలు నిమిత్తమై జె.డి.ఆర్‌కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని వేలం వేయుట ద్వారా వసూలు కొరకు డి.హెచ్.ఆర్ పై నంబరు ఐ.పి దాఖలు చేయడమైనది. జె.డి.ఆర్‌కి చెందిన ఈ క్రింది ఐపి షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు తేది: 19-01-2026న ఉదయం 10:30ని॥లకు కోర్టు వారు నిర్ణయించియున్నారు. కనుక వేలం పాటలో పాల్గొన దలచినవారు పై కోర్టు వారి ఎదుట తేది 19-01-2026న ఉదయం 10:30 ని॥లకు హాజరై కోర్టు వారు నిర్ణయించిన నిబంధనలకు లోబడి వేలం పాటలో పాల్గొనగలరు. అని తెలియపరచటమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్‌రిజిస్ట్రరు, కనపర్తి గ్రామము, నాగులుప్పలపాడు మండలం సర్వేనెం. 272-1లో విస్తీర్ణం ఒక ఎకర తాంబై (1.90) సెంట్లుకు హద్దులు. **తూర్పు:** గొలకారావు శ్రీరామమూర్తి భూమి. **పడమర:** గోనుగుంట బ్రహ్మానందరావు భూమి. **దక్షిణం:** మసనం నాగేశ్వరరావు భూమి. **ఉత్తరం:** గోనుగుంట బ్రహ్మానందరావు భూమి.

D.H.R విలువ: Rs.5,00,000/-
అమీన విలువ: Rs. 8,00,000/-
మార్కెట్ విలువ: Rs.8,07,500/-
వేలం తేది: 19-01-2026
తదుపరి హియరింగు తేది: 27-01-2026

ఒంగోలు ఇట్లు/- కోలా శివప్రసాదు
తేది: 16-12-25 అడ్వకేట్స్, ఒంగోలు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
టౌన్ బ్రాంచి-08999, సియంఆర్ షాపింగ్ మాల్ ప్రక్కన, ఒంగోలు

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే" వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ బి. మధుకిరణ్ రెడ్డి, తండ్రి: రామచంద్రా రెడ్డి, డి.నెం: 37-1-405/53, భాగ్యనగర్ 4వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. అకౌంట్ నెం: 39735046157

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	రిజర్వు ధర	ధరావత్తు
AP39GL 3352	FORD FIGO 1.2 Petorl	2020 / Red	2,90,000/-	29,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 23-12-2025, మ॥ 12.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 23-12-2025 మ॥ 12.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.3,000/- లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును మరియు రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) ఆక్షన్‌కి మూడు రోజుల ముందుగా 20-12-2025, 21-12-2025, 22-12-2025 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు కారు తనిఖీకి అందుబాటులో ఉంటుంది. 5) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ నెం: +91 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు మిగిలిన వివరముల కొరకు మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం: 9398380205 ను సంప్రదించగలరు.

తేది: 16-12-2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, SBI, టౌన్ బ్రాంచ్

ఉద్యాన వనం.. ఇదేనా ఆహ్లాదం?

ఈ చిత్రంలో కనిపిస్తున్నది కొత్తపట్నం మండలం పల్లెపాలెం సముద్ర తీరం పక్కనున్న బీచ్ పార్కు. అందంగా ఆహ్లాదంగా ఉంటూ పర్యాటకులను ఆకట్టుకునేలా ఉండాల్సి పోయి.. అటువైపు ఎవరూ కన్నెత్తి కూడా చూసేందుకు భయపడేలా మారింది. నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు కాసేపు సేదదీరేందుకు చోటే లేకుండా పోతుంది. ఇక్కడ ఉద్యాన వనం ఏర్పాటు చేసినా దాని నిర్వహణ మరిచారు. ఫలితంగా వాటర్ ఫౌంటెన్, పిల్లలు ఆడుకునే వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. అసలు అవి నామరూపాల్లేకుండా పోయాయి. ప్రహరీ కూలిపోయింది. ఉద్యాన ఆవరణంతా ముళ్లకంపలు దట్టంగా పెరిగిపోయాయి. చెత్త ఎక్కడికక్కడే చేరిపోయి తీవ్ర దుర్వాసన వస్తోంది. పర్యాటకులు కాసేపు చూసేందుకు, పిల్లలు ఆడుకోవడానికి ఇక్కడ వీలులేకుండా పోయింది. ఆటవస్తువులు, కుర్చీలు లేవు. సందర్శకుల కోసం నిర్మించిన అతిథిగృహం కూడా పాడుబడి కనిపిస్తోంది. వారాంతాలు, సెలవు రోజుల్లో ఇక్కడికి బీచ్‌కు వచ్చే వారు పార్కు వైపు వెళ్లాలంటే హడలిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి పార్కును వినియోగంలోకి తేవాలని ఆ ప్రాంత ప్రజలు, పర్యాటకులు కోరుతున్నారు. -ఈనాడు, ఒంగోలు

(c) eenadu

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా బీద రవిచంద్ర!

ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పోస్టుల భర్తీకి కసరత్తు చేస్తోంది. వివిధ సామాజిక సమీకరణలు, పార్టీ కోసం చేసిన కృషిని పరిగణనలోకి తీసుకుని వీరిని ఎంపిక చేయనుంది. జిల్లా పరంగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పేరు బలంగా వినిపిస్తోంది. ప్రధాన కార్యదర్శిగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి పేరు పరిశీలనలో ఉంది. దాదాపుగా ఇదే పేర్లు ఖరారవుతాయని ప్రచారం జరుగుతున్నా.. అధికారికంగా తుది జాబితా వెల్లడికావాల్సి ఉంది.

అల్లూరు నుంచి..

బీద రవిచంద్ర అల్లూరు మండల పార్టీ అధ్యక్షుడిగా, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, అల్లూరు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్తగా, రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా, కార్యనిర్వాహక కార్యదర్శిగా పలు పదవుల్లో కొనసాగారు. పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేశారు. 2009 ఎన్నికల సందర్భంగా నిర్వహించిన చారిత్రక యువగర్జన బహిరంగసభ బీద అధ్యక్షతనే జరిగింది. ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడిగా 2012-21 మధ్య పని చేశారు. ఈయన సేవలను గుర్తించిన పార్టీ 2021లో జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించింది. 2024 ఎన్నికలకు ముందు జోన్-5 (ఉమ్మడి రాయలసీమ జిల్లాలు) కోఆర్డినేటర్‌గా ఉంటూ.. అభ్యర్థుల ఎంపిక, గెలుపునకు కృషి చేశారు. 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాసన మండలి సభ్యులుగా రెండో సారి అవకాశం కల్పించారు.

బంగారు గరుడుడిపై పెంచలస్వామి.. ధనుర్మాస ఆరంభం.. స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రసిద్ధ పెంచలకోన క్షేత్రంలో ఆదిలక్ష్మి, చెంచు లక్ష్మీ సమేత లక్ష్మీనరసింహస్వామి వార్లకు విశేష పూజలు నిర్వహించారు. రాత్రి బంగారు గరుడ సేవ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. – న్యూస్‌టుడే, రాపూరు

ఎరువుల యాజమాన్యం అధిక ఫలం ... 6

మొర వినరు.. కదలరు!

సర్వేశాఖ పనితీరుపై అర్జీదారుల అసంతృప్తి

ఈనాడు, నెల్లూరు: అవినీతికి ఆస్కారం లేకుండా.. నిర్ణీత కాల వ్యవధిలో పౌర సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వ సిబ్బందిలో జవాబుదారీతనం పెంచేందుకు.. ప్రభుత్వ శాఖలకు వచ్చిన అర్జీలపై సరిగా స్పందిస్తున్నారా? లేదా? అని ఎప్పటికప్పుడు తెలుసుకుంటోంది. ప్రధానంగా రెవెన్యూతో పాటు సర్వే సిబ్బందిపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో చక్కదిద్దేందుకు తొలుత దరఖాస్తుదారుల అభిప్రాయం తీసుకుంటోంది. ఈ క్రమంలో అదనపు మొత్తం అడుగుతున్నారని.. కొలతలకు ముందు నోటీసులు ఇవ్వడం లేదని తేలింది.

		అవును	కాదు
1	ఆన్‌లైన్‌లో పెట్టిన అర్జీకి సర్వేయరు మీకు నోటీసు ఇచ్చారా?	77.4	22.6
2	సర్వేయరు భూమి మీద సర్వే నిర్వహించారా?	71.2	28.8
3	సర్వే తర్వాత మీరు డబ్బులేమైనా ఇచ్చారా?	21.3	78.7
4	సర్వే తర్వాత మీకు ధ్రువీకరణ పత్రం అందిందా.?	66.1	33.9
5	డిజిటల్ అసిస్టెంట్ మీ దరఖాస్తు నమోదుకు సర్వేయర్ సంతకం కావాలని అడిగారా?	57	43

ప్రదక్షిణలు తప్పడంలే...

సాధారణంగా ప్రజలు సర్వే నంబరు సబ్ డివిజన్, హద్దులు, గట్లు, భూమి విస్తీర్ణంలో తేడాలు సరిచేయాలని సర్వేయర్ల చుట్టూ తిరుగుతుంటారు. ఆ ప్రక్రియ నిమిత్తం వార్డు, గ్రామ సచివాలయంలో రూ. 550 చలానా చెల్లిస్తే.. తర్వాత 15 రోజుల్లో ఆ పనిని పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్వేకు వెళ్లేటప్పుడు చలానా చెల్లించిన వారికి, అవతలి వ్యక్తులకు ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. నోటీసులు ఇవ్వడం లేదు. నెలల తరబడి అన్నదాతలు ప్రదక్షిణలు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి.

సర్వేయర్ల పనితీరులో జిల్లా స్థానం: 8

సంతృప్తి 67.3 శాతం

అసంతృప్తి 32.7 శాతం

లంచం తీసుకుంటున్న వారిలో...

జిల్లాలో నిర్వహించిన సర్వేలో అన్ని అంశాల్లో సౌత్ మోపూరు బాగుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఇక్కడ 93 మందితో మాట్లాడితే.. 99.33 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. చేసిన పనికి డబ్బు తీసుకుంటున్న ప్రాంతాల్లో సర్వేపల్లి నియోజకవర్గం 28.6 శాతంతో ముందుండగా.. తర్వాత స్థానంలో ఆత్మకూరు నిలిచింది. ఇక్కడ 20 శాతం మంది దీన్ని నిర్ధారించారు. ఫీల్డ్ సర్వేపై అడగ్గా.. ఉదయగిరిలో 38.7 శాతం, సర్వేపల్లిలో 28.6 శాతం, ఆత్మకూరులో 23.5 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేయడం గమనార్హం.

పండగల కానుక

చౌక దుకాణాల్లో జొన్నలు, గోధుమ పిండి

నూతన సంవత్సరం, సంక్రాంతి పండగ కానుకగా చౌక ధరల దుకాణాల్లో జొన్నలు, గోధుమ పిండి పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మార్కెట్‌లో గోధుమ పిండి కిలో రూ. 64 ఉండగా- చౌక దుకాణాల్లో రూ. 16కే ఇవ్వనున్నారు. కార్డుకు కిలో చొప్పున ప్యాకెట్ల రూపంలో ఇవ్వనున్నారు. కందిపప్పు పంపిణీకి కసరత్తు జరుగుతోంది. వీటితో పాటు ప్రస్తుతం అందిస్తున్న బియ్యంలో మూడు కిలోలు తగ్గించి.. వాటి స్థానంలో జొన్నలు ఇవ్వనున్నారు. ఒక కుటుంబం 25 కిలోల బియ్యం తీసుకుంటూ ఉంటే.. అందులో మూడు నుంచి అయిదు కిలోలు తగ్గించి.. వాటికి బదులు జొన్నలు ఇవ్వనున్నారు. జిల్లాలో 7,21,524 కార్డులు ఉండగా.. 7.21 లక్షల కుటుంబాలకు మేలు జరగనుంది. ఈ లెక్కన జిల్లాలో 721 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి, 2,163 మెట్రిక్ టన్నుల జొన్నలు అవసరమని అధికారులు గుర్తించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

రూ. 168 చెల్లిస్తే.. రూ. 42వేల బీమా

నెల్లూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రైతులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు.. వారికి అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని కింద రూ. 168 చెల్లిస్తే.. రూ. 42,000 బీమా లభిస్తుంది. తక్కువ ప్రీమియంతో.. వర్షాలు, తుపాన్లు, ఇతర ప్రకృతి వైపరీత్యాల వేళ.. రైతులు నష్టపోకుండా రక్షణగా నిలుస్తుంది.

క్లైములు వర్తించేది ఇలా..

జిల్లాలో వరి పంట ప్రధానం. ఈ రబీలో అయిదు లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా. తుపాను కారణంగా కురిసిన వర్షాలతో సీజన్ ప్రారంభంలోనే నారుమడులు దెబ్బతిన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బీమా ఉంటే.. ఎంతో భరోసాగా ఉంటుంది. ఈ-క్రాప్ పూర్తయిన పంటలకు రైతులు, కౌలు రైతులు బీమా ప్రీమియం చెల్లించవచ్చు. దిగుబడి ఆధారితం- సీసీఈఎస్ (పంట కోత ప్రయోగాలు), వాతావరణ ప్రమాణాల(వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, వేగం, తేమ తదితరాలు) ఆధారంగా నిర్ణయిస్తారు.

ఈ నెల 31వ తేదీలోపు...

రబీలో పీఎంఎఫ్‌బీవై కింద 2025-26కు నోటిఫై చేసిన వరి, మినుము, సెనగ, వేరుసెనగ, పెసర పంటలకు, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద మామిడికి బీమా చెల్లించుకోవచ్చు. ప్రస్తుతానికి వరికి ఎకరాకు రూ. 168 చెల్లిస్తే.. రూ. 42వేలు, మామిడి పంటకు ఎకరాకు రూ. 2,250 చెల్లిస్తే రూ. 45వేల బీమా వర్తిస్తుంది. ఈ నెల 31వ తేదీలోపు వరి, మామిడి పంటలు సాగు చేసే రైతులు ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి సత్యవాణి తెలిపారు.

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హక్కు మీకెక్కడిది?

సంగం, న్యూస్‌టుడే: 'చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలు వేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హక్కు మీకెక్కడిద'ని మత్స్యశాఖ జేడీ శాంతి మంగళవారం వాటి యజమానులను నిలదీశారు. ఈ అంశమై మంగళవారం ఆమె సంగం తహసీల్దారు కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. చేపల చెరువుల నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు. సంగం, బుచ్చిరెడ్డిపాళెం, ముత్తుకూరు మండలాల్లోని చేపల చెరువుల్లో కోళ్ల వ్యర్థాలను విచ్చలవిడిగా వినియోగిస్తున్నారని.. రాష్ట్ర స్థాయిలో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. సంగం మండలంలో 1400 ఎకరాల్లో చేపల చెరువులు ఉంటే.. వాటిలో అత్యధికంగా కోళ్ల వ్యర్థాలే వేస్తున్నట్లు తానే రెండుసార్లు తనిఖీల్లో గుర్తించానన్నారు. 41 కేసులు నమోదయ్యాయని చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగితే చెరువులను ధ్వంసం చేస్తామన్నారు.

ద్రోనుడితో స్నేహం..

కొత్త అవకాశాలకు మార్గం

వీఎస్‌యూలో సాంకేతికతపై వారం రోజుల సదస్సు

వెంకటాచలం, న్యూస్‌టుడే: వ్యవసాయం, రక్షణ, విపత్తుల నిర్వహణ, ఫొటోగ్రఫీ, వైద్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగింది. తద్వారా గిరాకీ ఏర్పడింది. ఈ సానుకూలతను అందిపుచ్చుకుని విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం డ్రోన్ సాంకేతికతపై శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇందుకు పీఎం ఉషా పథకం కింద ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. ఆన్‌లైన్‌లో మొత్తం 300 మందికి పైగా విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. 100 మందికి అవకాశం కల్పించారు. వీరిలో వీఎస్‌యూకు చెందిన వారు 25 మంది, వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు చెందిన వారు 75 మంది ఉన్నారు.

శిక్షణలో మెలకువలు నేర్చుకుంటున్న విద్యార్థులు

మెకానిజం.. ఆపరేటింగ్‌పై..

కర్నూలు ఐఐఐటీడీఎం(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్)కు చెందిన అయిదుగురు నిపుణుల బృందం విద్యార్థులకు వారం రోజులపాటు శిక్షణ ఇవ్వనుంది. డ్రోన్ ఆపరేటింగ్‌తో పాటు దాని మెకానిజంపైనా అవగాహన కల్పిస్తున్నారు. ఈ శిక్షణ కోసం వీఎస్‌యూలో ప్రత్యేక డ్రోన్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు.. ఆరు డ్రోన్లు సైతం కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంపై విద్యార్థినులే ఎక్కువ ఆసక్తి చూపడం విశేషం.

ప్రత్యేక కోర్సులు ఏర్పాటు

వీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రోన్ల ఆపరేటింగ్, మెకానిజంపై శిక్షణ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయి. రాష్ట్రంలోనే మొదటి సారిగా వచ్చే ఏడాది నుంచి కంప్యూటర్ సైన్స్ విభాగంలో కొత్తగా డ్రోన్ టెక్నాలజీ, ఐవోటీ(ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్) సంయుక్త భాగస్వామ్యంతో కొత్త పీజీ కోర్సులు ప్రవేశపెట్టనున్నాం. – ఆచార్య అందె ప్రసాద్, కార్యక్రమ సమన్వయకర్త

అందం.. మోసపు చందం

విజిలెన్సు తనిఖీల్లో నకిలీలు వెలుగులోకి

న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

ఫేస్ క్రీమ్ విక్రయాల్లో కొందరు వ్యాపారులు సరికొత్త మోసాలకు తెరలేపినట్లు ఇటీవలి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీల్లో తేటతెల్లమైంది. నకిలీలకు పేరొందిన కంపెనీల దొంగ స్టిక్కర్లు తగిలించడం.. ఎమ్మార్పీలు తొలగించి.. ఇష్టమొచ్చిన ధరలు అతికించడం.. కంపెనీ ధర రూ. 649 ఉంటే.. రూ. 1699 వేయడం తదితరాలు వెలుగులోకి వచ్చాయి. ఓ వ్యాపారి గత నాలుగేళ్లుగా ఈ తరహా విక్రయాలు సాగించి వినియోగదారులను బురిడీ కొట్టించినట్లు దర్యాప్తులో తేలడం విస్తుగొలిపింది. అదే సమయంలో వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్న మాట వైద్యులు, విజిలెన్స్ అధికారుల నుంచి వస్తోంది.

వయా దిల్లీ...

నకిలీ వస్తువులకు దిల్లీ చిరునామాగా మారింది. చిన్న సూది మొదలు కార్ల వరకు అచ్చం కంపెనీ మాదిరి ఉండే నకిలీలను తయారు చేసి విక్రయిస్తుంటారు. రోడ్లపైనా, ఫుట్‌పాత్‌లపైనా రూ. 10 నుంచి రూ. 100 వరకు దొరుకుతుంటాయి. ఈ తరహా వస్తువులనే అక్కడి నుంచి చౌకగా తెప్పించుకుని.. సొంత లేబుళ్లు, ధరలు వేసి.. మహిళలు, యువత, విద్యార్థినులకు అంటగడుతున్నారు.



వినియోగదారుడి ఫిర్యాదుతో..

ఈ మోసంపై విజిలెన్స్ అధికారులకు వినియోగదారుడి నుంచి ఫిర్యాదు అందింది. దాంతో పక్కా ప్రణాళికతో దాడులకు దిగారు. తొలుత ఓ కంపెనీ ఒరిజినల్ క్రీమ్‌ను తీసుకుని.. వ్యాపారి విక్రయించే దానితో సరిపోల్చారు. అసలు మోసం బయటపడింది. దాంతో స్టాక్ మొత్తాన్ని సీజ్ చేశారు.

- చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ.. అందం కోసం ముఖాలకు ఏది పడితే అది రాయకూడదు. వైద్యుడిని సంప్రదిస్తే మంచిది. లేదంటే చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం.. అందం వికటించే అవకాశం ఉంటుంది. వాణిజ్య ప్రకటనలు చూసి మోసపోవద్దని హెచ్చరించారు.
- విజిలెన్స్ సీఐ నరసింహారావు మాట్లాడుతూ.. తీసుకున్న వస్తువు అసలుదా? నకిలీదా అన్న స్వీయ పరిశీలన ఎంతో అవసరం. అదనంగా స్టిక్కర్ అతికించి ఉన్నారంటే.. దాని వెనుక ఏదో ఉంటుంది. తొలగించి చూస్తే అర్థమవుతుంది. నకిలీ అని గుర్తిస్తే విజిలెన్స్ ఎస్పీ 8008203301కు ఫిర్యాదు చేయండి.

బరి.. హోరాహోరీ బుచ్చిరెడ్డిపాళెంలోని డీఎల్ఎన్ఆర్ కళాశాలలో మంగళవారం రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఆరంభ మ్యాచ్‌లోనే క్రీడాకారులు హోరాహోరీ తలపడగా- వీక్షకులు కేరింతలు కొట్టారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవు

నిందితులతో రోడ్డుపై మార్చ్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నేరాలకు పాల్పడితే చర్యలు తప్పవని నెల్లూరుగ్రామీణ డీఎస్పీ జి.శ్రీనివాసరావు హెచ్చరించారు. గంజాయి, హత్య కేసులో నిందితులను మంగళవారం రాత్రి పోలీసులు నగరంలోని రోడ్డుపై నడిపించారు. గంజాయి విక్రయ కేసుల్లో సిరాజ్, జమీర్‌తో పాటు ఇద్దరు మహిళలను సంతపేట పోలీసులు, కల్లూరుపల్లిలో జరిగిన ఉద్యమకారుడు పెంచలయ్య హత్య కేసులో నిందితుడు అరవ పెంచలయ్యను నెల్లూరు గ్రామీణ పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి కేసులో ఇద్దరిని, హత్య కేసులో ఒకరిని గాంధీబొమ్మ నుంచి వీఆర్సీ సెంటరు వరకు రోడ్డుపై నడిపించారు. నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సంతపేట, నెల్లూరు గ్రామీణ ఇన్‌స్పెక్టర్లు వైవీ సోమయ్య, వేణు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిందితులను రోడ్డుపై నడిపిస్తున్న పోలీసులు

మరింత శుచిగా.. రుచిగా

అన్న క్యాంటీన్ల పర్యవేక్షణకు సలహా కమిటీలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: అన్న క్యాంటీన్లు పేదలు, కార్మికులు, చిరువ్యాపారుల పాలిట అక్షయ పాత్రగా మారాయి. రూ. 5కే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందిస్తూ ఆకలి తీరుస్తున్నాయి. ఈ క్యాంటీన్లు పునరుద్ధరించి ఏడాది పూర్తయిన సందర్భంగా.. ఆహార పదార్థాల రుచి, నాణ్యత మరింత మెరుగయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నిర్వహణను నిరంతర పర్యవేక్షించేందుకు సలహా కమిటీలను నియమించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

రోజూ 2,500 మంది..

జిల్లాలో నెల్లూరు నగరంతో పాటు కావలి, కందుకూరు పట్టణాల్లో అన్న క్యాంటీన్లు ఉండగా- రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం 2,500 మంది వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో నూతనంగా సలహా కమిటీల నియామకానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీలక్ష్మి తెలిపారు.

కమిటీ ఛైర్మన్‌గా..

పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్‌గా నగర, పురపాలికల్లో మేయర్/కార్పొరేటర్, అధ్యక్షులు/కౌన్సిలర్ వ్యవహరిస్తారు. సభ్యులుగా వార్డు సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా సంఘం ప్రతినిధి, నోడల్ అధికారి ఉంటారు. పురపాలక పాలకవర్గం లేకుంటే.. పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమిస్తారు.

- ఈ కమిటీలు ఆహారం నాణ్యత, పరిశుభ్రతను ఏ రోజుకారోజు తనిఖీ చేయడంతో పాటు వచ్చే ప్రజల నుంచి అభిప్రాయాలు, గుర్తించిన లోపాలను తెలుసుకుని ఉన్నతాధికారులకు నివేదిస్తారు. సీసీ ఫుటేజీలు పరిశీలిస్తారు.
- ఆ నివేదికలను కలెక్టర్ పరిశీలించి.. సమస్యలు ఉన్నట్లు తేలితే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారు.

(c) eenadu

తరగని నిల్వలు.. తీరని సమస్యలు

డంపింగ్ యార్డుల్లో ఇదీ పరిస్థితి

నగర, పురపాలికల్లోని డంపింగ్ యార్డుల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. చాలాచోట్ల నిల్వలు పేరుకుపోయాయి. కొన్నిచోట్ల స్థల సమస్య నెలకొంది. నగరంలో తడిపొడి చెత్త వేర్వేరుగా సేకరించడం లేదు. ఫలితంగా ఎరువుల తయారీకి ఆటంకం కలుగుతోంది.
- న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్), కందుకూరు పట్టణం, కావలి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం

రెండున్నా కొరతే..

కావలి పురపాలక సంఘానికి రెండు డంపింగ్ యార్డులు ఉన్నాయి. ఎప్పటి నుంచో మద్దూరుపాడు మార్గంలో ట్రంకురోడ్డు వద్ద ఏడు ఎకరాల్లో ఒకటి ఉంది. అది సరిపోకపోవడంతో మన్నంగిదిన్నె సమీపంలో మరొకటి సేకరించి మూడో యార్డు నెలకొల్పారు. పాత దానిలో నిత్యం తడిపొడి చెత్తను వేరు చేసి ఎరువుల విధానంలో సేంద్రియ ఎరువులు తయారు చేసి విక్రయిస్తున్నారు. కొత్తదానిలో వేల టన్నుల చెత్త పేరుకుపోతుండటంతో తమిళనాడుకు చెందిన ఓ గుత్తేదారు ఆధ్వర్యంలో ప్లాస్టిక్ మట్టి తయారు చేస్తున్నారు. పెరుగుతున్న పట్టణ జనాభా దృష్ట్యా పురపాలక అవసరాలకు కొత్తగా మరో చోట డంపింగ్ యార్డుకు నంగా భూమి సేకరించాల్సిన అవసరం ఉంది.

కందుకూరు పట్టణ డంపింగ్‌యార్డులో నిల్వ ఉన్న చెత్త

వేరు చేయడమే సమస్య

తరలించేందుకు స్థలాన్వేషణ

ఆత్మకూరు పురపాలకానికి వెంకట్రావుపల్లె సమీపంలో ఐదు ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఉంది. ఇక్కడి సమీపంలో మినీ స్టేడియం, ఏపీ బాలికల గురుకుల పాఠశాల ఉండటంతో తరలించాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు. పురపాలక శివారు ప్రాంతం నరసాపురం ప్రాంతంలో యార్డుకు ఐదు ఎకరాలు కేటాయించేందుకు రెవెన్యూ అధికారులు కసరత్తు చేస్తున్నారు.

గత వైకాపా ప్రభుత్వంలో కందుకూరు పట్టణం డంపింగ్‌యార్డులోని చెత్త గురించి కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26 వేల టన్నుల చెత్త తరలింపు పనులకు శ్రీకారం చుట్టింది. మరో 40 వేల టన్నుల వరకు చెత్త ఉంటుందని అంచనా. దీన్ని తొలగించేందుకు ఎట్టకేలకు చర్యలు చేపట్టలేదు. వర్షాకాలంలో చెత్త ట్రాక్టర్లు డంపింగ్ యార్డులోకి వెళ్లేందుకు వీలులేక రోడ్డు పైనే పోస్తుండటంతో పాటు భూములను సాగించే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గుంతల్లో పోస్తున్నారు

బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కాలేదు. కొట్టాలలో ఏర్పాటు చేసిన అత్యధిక ప్రభుత్వ నిర్మించకపోవడంతో గతంలో గ్రామస్థులు చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. ప్రస్తుతం బుచ్చి పురపాలక సంఘంలోని చెత్తను వద్దులోని భారీ గుంతల్లో పోస్తున్నారు.

నెల్లూరు నగరపాలక సంస్థలో ప్రతిరోజూ 320 టన్నుల చెత్త వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నెల్లూరు నగరం 14 ఏళ్ల కిందట నగరపాలకసంస్థగా మారినా ఇప్పటికీ చెత్త సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇంటింటి చెత్త సేకరణను అటకెక్కించారు. మరోవైపు తడి, పొడి చెత్త, హానికర వ్యర్థాలను వేర్వేరుగా సేకరించాల్సి ఉన్నా.. ఎక్కడా ఆ పరిస్థితి కన్పించడం లేదు.

ఎరువుల యాజమాన్యం అధిక ఫలం

లోకేష్‌బాబు, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం

న్యూస్‌టుడే, వరికుంటపాడు

వరిలో ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ లోకేష్‌బాబు సూచిస్తున్నారు. అధికారుల సూచనలతో వేస్తే పెట్టుబడులు తగ్గుతాయంటున్నారు. పొలానికి మించి వేస్తే నష్టాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఎకరానికి 48 కిలోల నత్రజని, 24 కేజీల భాస్వరం, 16 కేజీల పొటాష్ వేయాలని సూచిస్తున్నారు. నత్రజని యూరియా లేదా కాంప్లెక్స్ ఎరువుల రూపంలో వేయవచ్చని వివరిస్తున్నారు.

ముదురు నారు నాటితే..

నత్రజని మోతాదును 25 శాతం పెంచాలి. ● మూడు దఫాలుగా కాకుండా రెండుసార్లుగా వేయాలి. ● 2- 3 వంతు నాటుకు ముందు దమ్ములో, 1-3 వంతు అంకుర దశలో చల్లాలి. ● ముదురు నారు కారణంగా పిలకలు సకాలంలో వచ్చేందుకు బూస్టర్ డోస్‌గా ఎకరానికి 20- 25 కేజీల వరకు యూరియా, 15- 20 కేజీల వరకు పొటాష్ వేస్తే ఉపయోగం ఉంటుంది.

ఎలా వేయాలంటే..

ఎకరానికి నత్రజని మూడు సమ భాగాలుగా వేయాలి. ● నాట్లకు ముందు దమ్ములో ● దుబ్బు కట్టే దశలో ● అంకుర దశలో ● బురద పదునులో మాత్రమే వేయాలి. ఎరువులు వేసిన 36- 48 గంటల తర్వాత పలచగా నీరు పెట్టాలి.

ఏయే దశల్లో ఎలాగంటే..

50 కిలోల యూరియాకు 10 కిలోల వేప పిండి లేదా 250 కిలోల తేమ ఉన్న మట్టిని కలిపి రెండు రోజులు ముగ్గపెడితే నత్రజని వినియోగం మెరుగవుతుంది. ● భాస్వరం ఎకరానికి 24 కేజీలు వంతున దమ్ములో వేయాలి. ● పొటాష్ ఎకరానికి 16 కేజీలు వేయాలి. రేగడి నేలలు: మొత్తం పొటాష్‌ను ఆఖరి దమ్ములో ఒకే సారి వేయాలి. ● తేలిక భూములు: ఆఖరి దమ్ములో సగం, అంకుర దశలో సగం వేయాలి. ● కాంప్లెక్స్ ఎరువులు: దుబ్బు లేదా అంకుర దశలో వేయకూడదు. దమ్ములోనే వేయడం మంచిది.

సమస్య సమాధానం

సమస్య: జింక్ సల్ఫేట్ వాడిన తరువాత దుక్కి మందు ఎన్ని రోజులకు వేయాలి? -బాబు, అల్లూరు
సమాధానం: వారం రోజుల తరువాత వేసుకోవచ్చు.
సమస్య: ప్రైవేటు ఎరువుల దుకాణాల్లో యూరియా తీసుకుంటే వారికి కార్డు చూపించాలా? - చిట్టిబాబు, అల్లూరు
సమాధానం: చూపించి వేసుకోవచ్చు.
సమస్య: జిలకర మసూరి రకం నారు పోసి 45 రోజులైంది. నాట్లు వేస్తే సమస్యలు వస్తాయా? -హరి, అల్లూరు
సమాధానం: సమస్య ఏమీ ఉండదు. యూరియా ఎక్కువ మోతాదులో వేయొద్దు.
సమస్య: వరిలో ఆకుముడత నివారణకు ఏ మందు వాడాలి? - శ్రీనివాసులు, అల్లూరు
సమాధానం: క్లోరాంట్రానిలిప్రోల్ మందు పిచికారీ చేయాలి.
(రైతుల సందేహాలకు అల్లూరు మండల వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు సమాధానాలు ఇచ్చారు.) - న్యూస్‌టుడే, అల్లూరు

పందిరి చిక్కుడు సిరులు చూడు

అల్లూరు, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా పందిరి చిక్కుడు సాగు చేస్తే లాభాలు పొందొచ్చని మండలంలోని పెద్దిపాలెంకు చెందిన పోలయ్య. ఆయనకున్న పొలంలో అరెకరంలో పందిరి చిక్కుడు సాగుచేసి, రూ.50 వేలు ఆదాయం సాధించారు.

ఇలా సాగు..: ముందుగా మూడుసార్లు సేద్యం చేశారు. దుక్కిలో డీఏపీ చల్లారు. నాలుగడుగుల వ్యత్యాసంతో సాళ్లుగా చేసి నాటు రకం జాతి విత్తనాలు తెచ్చి నాటారు. మొక్క దశ వరకు నీరు పెట్టారు. పూత దశకు రాగానే సూక్ష్మ పోషకాలను అందించారు. పురుగులు ఆశించకుండా నిపుణుల సలహాలతో మందులు పిచికారీ చేశారు. ప్రారంభంలో 20 నుంచి 50 కేజీల వరకు కాయలు కోతకొచ్చాయి. మొత్తం 1.5 టన్నుల వరకు దిగుబడి వచ్చింది. బహిరంగ మార్కెట్లో కేజీ రూ.50 చొప్పున అమ్మకాలు చేయగా.. రాబడిగా రూ.75 వేలు వచ్చాయి. పెట్టుబడి రూ.25 వేలు పోను ఆదాయంగా రూ.50 వేలు మిగిలాయి. పూత, పిందె దశలో జాగ్రత్తగా ఉండాలని, పురుగు ఆశించిన మొదట్లోనే నివారణ చర్యలు తీసుకోవాలని పోలయ్య వివరించారు.

రైతేరాజు

రాజేశ్వరమ్మ.. సాగులో మెరిసెనమ్మ

వింజమూరు, న్యూస్‌టుడే: గ్రామంలోని నది మూలకు చెందిన మహిళా రైతు కొండా రాజేశ్వరమ్మ ఆకు కూరల సాగులో లాభాలు సాధిస్తున్నారు. ఒకటిన్నర ఎకరాలలో తోటకూర, పాలకూర, గోంగూరతోపాటు వంగ, బెండ, చిక్కుడు, బీర వంటి కూరగాయలు 20 సెంట్ల వంతున వేశారు. భర్త వెంకటేశ్వర్లు సాగులో చేదోడువాదోడుగా నిలుస్తున్నారు. సాగుకు ముందుగా పొలాన్ని బాగా దుక్కి చేసి 10 సెంట్లకు ఒక ట్రాక్టరు వంతున పశువుల ఎరువు వేసి సేద్యం చేయించారు. సంకర జాతి విత్తనాలు వేసిన నెల రోజుల్లో తోటకూర, గోంగూర కోతకు వచ్చింది. రోజుకు 200 కట్టలకు పైగా దిగుబడి వస్తోంది. ప్రస్తుతం కట్ట రూ. 5 వంతున మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇలా ఆరు నెలల వరకు తోటకూర వస్తోంది. ఆరు నెలలకు అన్ని ఖర్చులు పోను రూ. 30 వేలు మిగులుతున్నాయి. కూరగాయలు, ఆకుకూరలపై ఎరువులు, సేద్యం ఖర్చులు, కూలీల ఖర్చులు పోను ఆరు నెలల్లో రూ.60 వేల వరకు ఆదాయం వచ్చింది. రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయల సాగుతో ఆదాయం బాగానే ఉందని వివరించారు.

సహ్యాద్రి సిందూర దిగుబడి భళిరా!

హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

సహ్యాద్రి సిందూర బియ్యం

సాగులో ఉన్న వరి

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు కొత్త వరివంగడం లాభాల రుచిచూపిస్తోంది. కర్ణాటకలోని శివమొగ్గలోని కెళది శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఉన్న వారికి ప్రయోజనకరం. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తోంది. ప్రయోగాత్మకంగా ఎక్కువ మంది రైతులకు దీన్ని చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. జోళి, బిలియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుష్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ● సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ దీన్ని పండించవచ్చని చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉందని.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు బ్రాంచి, మెంట సుబ్బరాయుడు ఎన్‌క్లేవ్, బృందావనం, నెల్లూరు-524001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0861-2326564, +91 6304906637

ఇ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తి అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీత(లు) చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలోనున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై తేది.03.01.2026న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com నందు విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) కు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వుధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి. మిగిలిన వివరముల కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.co.in లేదా PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకొనగలరు.

అకౌంట్/ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా: ఋణగ్రహీత: 1) శ్రీమతి కంద్ర ప్రతిమ, భర్త: కంద్ర ప్రసన్న కుమార్ రెడ్డి, హెచ్.నెం.16-7-143, 2వ లైను, 3వ స్ట్రీట్, రామ్మూర్తి నగర్, నెల్లూరు, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్- 524003.

డిమాండ్‌నోటీసు 13(2) తేదీనాటికి బకాయిమొత్తం: 11-01-2019 తేదీనాటికి రూ.2,47,64,207/- (అక్షరాల రెండు కోట్ల నలభై ఏడు లక్షల అరవై నాలుగు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఉంటే వాటిని తీసివేయబడును.

ఆస్తి వివరములు:
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం సబ్-రిజిస్ట్రేషన్, బుచ్చిరెడ్డిపాలెం మండలం, పెనుబల్లి గ్రామపంచాయతీ, పెనుబల్లి గ్రామము, సర్వే నెం.308/A2 నందు య॥ 1.63 సెంట్లు లేదా 0.660 హెక్టార్స్ వ్యవసాయేతర భూమి మరియు అందులో నిర్మించిన ఆస్తి (గోడౌన్)కు సంబంధించిన యావదాస్తి ఈ దిగువ హద్దులలో: తూర్పు: రోడ్డు; దక్షిణం: తిక్కవరపు రమణారెడ్డి యొక్క స్థలము; పడమర: తిక్కవరపు రమణారెడ్డి యొక్క స్థలము; ఉత్తరం: ఇరిగేషన్ కెనాల్. పైన పేర్కొన్న హద్దుల మధ్యలోని స్థలము & గోడౌన్ అన్ని అనుషంగిక హక్కులతో సహా.
బ్యాంకుకు తెలిసి పైన పేర్కొన్న ఆస్తిపై ఉన్న ఇతర ఋణభారాల వివరాలు: తెలియదు.

రిజర్వుధర: రూ.2,18,50,000/- ధరావత్తు: రూ.21,85,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 03.01.2026, ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 04.30 గం॥లలోపు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

EMDని సమర్పించుటకు ఆఖరు తేది: 03.01.2026 మ॥ 04.00 గం॥లలోపు

ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం: 24.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు

1) ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ముందుగా, ఉద్దేశించిన బిడ్డర్లు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ - ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయాలి మరియు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారు బిడ్డర్ నమోదుకు చాలా ముందుగానే డిజి లాకర్ KYC ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా EKYC చేయాలి. బిడ్డర్లు PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration నందు వివరములు నమోదు చేసుకోవాలి. తదనంతరం, https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా E-వ్యాలెట్‌లో EMD ని జమచేయాలి. బిడ్డరు విక్రయ సంబంధిత ఎడ్యుకేషనల్ వీడియోలు కొరకు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను సందర్శించండి. విక్రయం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: https://www.centralbankofindia.co.in నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి మరియు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను దర్శించండి.
2) హెచ్1 బిడ్డరు తమ బిడ్ మొత్తము (EMD అమౌంట్‌ను మినహాయించుకొని) RTGS/NEFT/ నగదు బదిలీ పద్ధతుల ద్వారా ఖాతా సంఖ్య: 3434218221, ఖాతా పేరు: "బ్యాంక్ ఆక్షన్ కడప రీజియన్", బెనిఫీషియరీ యొక్క పేరు: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC Code: CBINO281220 (IFSC కోడ్ నందలి 5వ అక్షరము "జీరో") నందు జమచేయవలెను.
తదుపరి వివరములకు సంప్రదించండి: శ్రీ నగరదొన శ్రీనివాసులు, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.6304906637
SARFAESI చట్టం 2002 యొక్క నిబంధన 8(6) క్రింద తదుపరి వేలం నోటీసు కొరకు జారీచేసిన చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి యొక్క బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసికొనుటకు అమ్మకం చేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.
తేదీ.15-02-2021న జరిపిన మొదటి ఈ-వేలం విఫలమైనందున, తదుపరి జరగబోవు ఈ-వేలం నిమిత్తం 15 రోజుల ముందస్తు నోటీసును ఋణగ్రహీతలకు/హామీదారులకు/తాకట్టుదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

తేది: 16.12.2025, ప్రదేశము: నెల్లూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
सेन्ट्रल बैंक ऑफ़ इंडिया
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు బ్రాంచి, మెంట సుబ్బరాయుడు ఎన్‌క్లేవ్, బృందావనం, నెల్లూరు-524001, ఆంధ్రప్రదేశ్. ఫోన్: 0861-2326564, +91 6304906637

ఇ-వేలం అమ్మకం ప్రకటన అనుబంధం-IV A

[రూల్ 8(6) కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తి అమ్మకమునకు సంబంధించిన అమ్మకపు ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తి అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఋణగ్రహీత(లు) చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము వసూలు కొరకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెల్లూరు బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మక / భౌతికంగా స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా ఆధీనంలోనున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై తేది.03.01.2026న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్ PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com నందు విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) కు ఇందుమూలముగా సూచించటమైనది. రిజర్వుధర, ధరావత్తు మరియు స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి. మిగిలిన వివరముల కొరకు మరియు అమ్మకం నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ https://www.centralbankofindia.co.in లేదా PSB Alliance Pvt. Ltd. పోర్టల్ https://baanknet.com లోని లింక్ ద్వారా తెలుసుకొనగలరు.

అకౌంట్/ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు యొక్క పేరు మరియు చిరునామా:ఋణగ్రహీత/లు: 1) M/s.D.R పౌల్ట్రీ ఫామ్ తరఫున కుమారి దేవరకొండ ఝాన్సీ లక్ష్మీబాయ్, తాళ్ళూరు రోడ్డు, తాళ్ళూరు గ్రామము, బిట్రగుంట పోస్ట్, బోగోలు మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524142. 2) కుమారి దేవరకొండ ఝాన్సీ లక్ష్మీబాయ్, C/o. D.R పౌల్ట్రీ ఫామ్, తాళ్ళూరు రోడ్డు, బిట్రగుంట పోస్ట్, బోగోలు మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524142. హామీదారు/లు: 1) శ్రీమతి బిదనపూరి విజయలక్ష్మి, భర్త: శ్రీ బి.భాస్కరరావు, కొత్తూరు గ్రామము, బిట్రగుంట పోస్ట్, బోగోలు మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524142. 2) శ్రీ దేవరకొండ నాగరాజు, తండ్రి: శ్రీ డి.రామయ్య, కొత్తూరు గ్రామము, బిట్రగుంట పోస్ట్, బోగోలు మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524142.

డిమాండ్‌నోటీసు 13(2) తేదీనాటికి బకాయిమొత్తం: 06-11-2019 తేదీనాటికి రూ.1,58,81,046.76 (అక్షరాల ఒక కోటి యాభై ఎనిమిది లక్షల ఎనభై ఒక్క వేల నలభై ఆరు రూపాయలు మరియు డెబ్బై ఆరు పైసలు మాత్రమే) ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు, తదుపరి రికవరీలు ఏవైనా ఉంటే వాటిని తీసివేయబడును.

ఆస్తి వివరములు:
ఆస్తి-I:
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిష్ట్రేషన్, నెల్లూరు మునిసిపాలిటీ, నెల్లూరు బిట్-I, సి.ఎ.ఎస్. నెం.680/పి, 681/పి సమీపంలో 60 అంకణములు లేదా 401.340 చ॥మీ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్ నెం.31, 32 ఈ దిగువ హద్దులలో: తూర్పు: పెద్దిశెట్టి ఉషారాణికి అమ్మిన స్థలము - ఈ దిశలో కొలతలు 84'-9"; దక్షిణం: ప్లాట్ నెం.32 లో మిగిలిన స్థలము - ఈ దిశలో కొలతలు 50'-0"; పడమర: రోడ్డు - ఈ దిశలో కొలతలు 84'-9"; ఉత్తరం: పూండ్ల వెంకు రెడ్డి యొక్క స్థలము - ఈ దిశలో కొలతలు 52'-0". ఈ పై హద్దుల మధ్యలోని 60 అంకణములు లేదా 401.340 చ॥మీ॥ ఖాళీస్థలము అన్ని అనుషంగిక హక్కులతో సహా.

రిజర్వుధర: రూ.1,65,40,000/- ధరావత్తు: రూ.16,54,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఆస్తి-II:
ఈ క్రింది అయిటమ్స్‌లోని వ్యవసాయేతర భూమి మరియు పౌల్ట్రీ ఫామ్ భవనము
ఐటమ్ నెం.I: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిష్ట్రేషన్, బోగోలు మండలం, తాళ్ళూరు గ్రామ పంచాయతీ ఏరియా, తాళ్ళూరు గ్రామము నందు ఖాతా నెం.113, సర్వే నెం. 429-8 లోని య॥ 1.14 సెంట్ల డ్రై ల్యాండ్‌కు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: పందిళ్ళ రమణయ్య యొక్క స్థలము; దక్షిణం: తాళ్ళూరు రోడ్డు; పడమర: గోతల శ్రీనివాసులు యొక్క స్థలము; ఉత్తరం: పందిల్ల రమణయ్య యొక్క స్థలము.
ఐటమ్ నెం.II: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిష్ట్రేషన్, బోగోలు మండలం, తాళ్ళూరు గ్రామ పంచాయతీ ఏరియా, తాళ్ళూరు గ్రామము, సర్వే నెం. 429-12 లోని య॥ 0.67 సెంట్ల డ్రై ల్యాండ్‌కు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: పందిళ్ళ రమణయ్య యొక్క స్థలము; దక్షిణం: బిక్కం కృష్ణారెడ్డి యొక్క స్థలము; పడమర: పందిల్ల రమణయ్య యొక్క స్థలము; ఉత్తరం: పందిల్ల రమణయ్య యొక్క స్థలము.
ఐటమ్ నెం.III: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిష్ట్రేషన్ జిల్లా, కావలి సబ్-రిజిష్ట్రేషన్, బోగోలు మండలం, తాళ్ళూరు గ్రామ పంచాయతీ ఏరియా, తాళ్ళూరు గ్రామము, సర్వే నెం. 429-9 నందు య॥ 1.03 సెంట్లు లేదా 0.417 హెక్టార్స్ డ్రై ల్యాండ్‌కు సంబంధించిన యావదాస్తి. ఈ దిగువ హద్దులలో: తూర్పు: అప్లికెంట్ డి.ఝాన్సీ లక్ష్మీబాయ్ యొక్క స్థలము; దక్షిణం: బిక్కం కృష్ణారెడ్డి యొక్క స్థలము; పడమర: అప్లికెంట్ డి.ఝాన్సీ లక్ష్మీబాయ్ యొక్క స్థలము; ఉత్తరం: అప్లికెంట్ డి.ఝాన్సీ లక్ష్మీబాయ్ నుండి గొత్తల మల్లిఖార్జున కొనుగోలుచేసిన స్థలము.
ఈ పై సరిహద్దులతో గల పైన పేర్కొన్న పౌల్ట్రీ ఫారమ్ భవనం మరియు భూమి, దాని సమస్త ఈజ్‌మెంట్ హక్కులతో సహా.
బ్యాంకుకు తెలిసి పైన పేర్కొన్న ఆస్తిపై ఉన్న ఇతర ఋణభారాల వివరాలు: తెలియదు.

రిజర్వుధర: రూ.1,38,38,000/- ధరావత్తు: రూ.13,83,800/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం: 03.01.2026, ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 04.30 గం॥లలోపు (5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

EMDని సమర్పించుటకు ఆఖరు తేది: 03.01.2026 మ॥ 04.00 గం॥లలోపు

ఆస్తి తనిఖీ చేసుకొనుట కొరకు తేది & సమయం: 24.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల లోపు

1) ఇ-వేలం విక్రయంలో పాల్గొనడానికి ముందుగా, ఉద్దేశించిన బిడ్డర్లు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ - ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయాలి మరియు కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ తర్వాత కొనుగోలుదారు బిడ్డర్ నమోదుకు చాలా ముందుగానే డిజి లాకర్ KYC ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా EKYC చేయాలి. బిడ్డర్లు PSB Alliance pvt ltd portal: https://baanknet.com/eauction-psb/bidder-registration నందు వివరములు నమోదు చేసుకోవాలి. తదనంతరం, https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా E-వ్యాలెట్‌లో EMD ని జమచేయాలి. బిడ్డరు విక్రయ సంబంధిత ఎడ్యుకేషనల్ వీడియోలు కొరకు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను సందర్శించండి. విక్రయం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా బ్యాంక్ యొక్క వెబ్‌సైట్: https://www.centralbankofindia.co.in నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి మరియు PSB Alliance pvt ltd portal: https://baanknet.com ను దర్శించండి.
2) హెచ్1 బిడ్డరు తమ బిడ్ మొత్తము (EMD అమౌంట్‌ను మినహాయించుకొని) RTGS/NEFT/ నగదు బదిలీ పద్ధతుల ద్వారా ఖాతా సంఖ్య: 3434218221, ఖాతా పేరు: "బ్యాంక్ ఆక్షన్ కడప రీజియన్", బెనిఫీషియరీ యొక్క పేరు: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, IFSC Code: CBINO281220 (IFSC కోడ్ నందలి 5వ అక్షరము "జీరో") నందు జమచేయవలెను.
తదుపరి వివరములకు సంప్రదించండి: శ్రీ నగరదొన శ్రీనివాసులు, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.6304906637
SARFAESI చట్టం 2002 యొక్క నిబంధన 8(6) క్రింద తదుపరి వేలం నోటీసు కొరకు జారీచేసిన చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన.
ఇందుమూలముగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్స్ వారి యొక్క బకాయి మొత్తములను తిరిగి వసూలు చేసికొనుటకు అమ్మకం చేయగలరని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది.
తేదీ.12.05.2021 న జరిపిన మొదటి ఈ-వేలం విఫలమైనందున, తదుపరి జరగబోవు ఈ-వేలం నిమిత్తం 15 రోజుల ముందస్తు నోటీసును ఋణగ్రహీతలకు/హామీదారులకు/తాకట్టుదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

తేది: 16.12.2025, ప్రదేశము: నెల్లూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మాట్లాడుతున్న డీఆర్వో విజయకుమార్

మళ్లీ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గతంలో 21 ఏళ్ల క్రితం 2002లో చేపట్టిందని, ప్రస్తుతం మళ్లీ చేపట్టనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 కార్యక్రమాన్ని చేపట్టనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో 1200 మంది ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బూత్‌లెవెల్ అధికారులను నియమించి శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో భాజపా, బీఎస్పీ, సీపీఎం, కాంగ్రెస్, తెదేపా, వైకాపా ప్రతినిధులు రాజేష్, శ్రీనివాసులు, శ్రీరామ్, మాదాల వెంకటేశ్వర్లు, దయాకర్, సంజయ్‌కుమార్, సుధాకర్, రఘు, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయండి

భారత రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్‌కుమార్‌తో ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. మంగళవారం భారత రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్‌కుమార్‌ను దిల్లీలోని కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. జిల్లాలో లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడంలో భాగంగా కావలి యార్డు, వేదాయపాలెం, అల్లూరురోడ్డు, వెంకటాచలం, గూడూరు, మనుబోలు, తెట్టు- ఉలవపాడు, వెంకటేశ్వరపురంలో 11 లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ, ఆర్‌యూబీలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. నడికుడి- శ్రీకాళహస్తి కొత్త రైల్వేలైను పనులపై కూడా చర్చించారు. 235 కిలోమీటర్ల పొడవున బ్యాలెన్స్ లైన్ వేయాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో దాదాపు 700 ఎకరాల్లో ఉన్న బిట్రగుంట రైల్వే అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.

జంతువుల సంచారంపై శాస్త్రీయ అధ్యయనం

ఉదయగిరి: జిల్లాలో ఏయే జంతువులు ఎన్ని ఉన్నాయనే వివరాలను అధికారులు సేకరించారు. ఉదయగిరి అటవీ రేంజ్ పరిధిలో 45 వేల హెక్టార్లలో అడవి విస్తరించి ఉంది. ఇందులో జంతువుల సంచారం తెలుసుకోవడానికి ఈనెల 9 నుంచి సర్వే చేయాలని నిర్ణయించారు. ఆసమయంలో వర్షాలు కురవడంతో 9 నుంచి 16వ తేదీ వరకు చేశారు. ఇందులో మాంసాహార, శాకాహార జంతువుల వివరాలను నమోదు చేశారు. వాటి మలం, పాదముద్రలు, చెట్లపై గాట్లు, బురదలో దొర్లిన ముద్రలు సేకరించారు. వృక్ష సంపదను కూడా గుర్తించారు. వివరాలను బయో ల్యాబ్‌కు పంపి జంతువుల సమాచారాన్ని శాస్త్రీయంగా గుర్తిస్తామని ఉదయగిరి అటవీ శాఖ రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా తెలిపారు.

గంజాయి విక్రయాలపై పోలీసుల దాడులు

వివరాలు వెల్లడిస్తున్న సంతపేట ఇన్‌స్పెక్టర్ సోమయ్య

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: గంజాయి విక్రయాలపై సంతపేట పోలీసులు దాడి చేసి 20.95 కిలోల గంజాయిని, రూ.5,600 నగదును స్వాధీనం చేసుకుని.. నలుగురు నిందితులను అరెస్టు చేశారు. సంతపేట పోలీసు స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ వైవీ సోమయ్య నిందితుల వివరాలను వెల్లడించారు. నగరంలోని కపాడిపాలెం రాయపు వీధిలో షేక్ ముంతాజ్ కుటుంబం నివాసం ఉంటోంది. ఆమెకు సిరాజ్, జమీర్, పాషూర్ కుమారులు. వీరు ఒడిశా, విశాఖ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గంజాయిని నెల్లూరుకు తీసుకు వచ్చి.. చిన్న చిన్న పొట్లాలుగా చేసి నగరంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. వారిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నాయి. ముంతాజ్‌తో పాటు సిరాజ్, జమీర్, కోడలు సబా కలిసి గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ సిబ్బందితో కలిసి మంగళవారం ముంతాజ్ ఇంటిపై దాడి చేసి ఆమెతో పాటు ఇద్దరు కుమారులు, కోడలిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న పాషూర్ కోసం గాలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

11 కంపెనీలతో ఒప్పందాలు
కలెక్టర్ హిమాన్షు శుక్లా

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలోని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ.. తూర్పు ప్రాంతంతో సమానంగా పశ్చిమ సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి మూడు నెలలైన సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియపై దృష్టిసారించాం. ఆత్మకూరు, ఉదయగిరి మెట్ట ప్రాంతాల్లోనూ పరిశ్రమల స్థాపనకు పలువురు పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతున్నాం. ఇప్పటికే 11 పెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదిరాయి.

ఆరు కంపెనీల కోసం భూసేకరణ జరుగుతోంది. జలదంకి, దుత్తలూరులో కొన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు చర్యలు చేపట్టాం. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాజెక్టు కోసం ఆరువేల ఎకరాలు భూ సేకరణ చేయాల్సి ఉండగా.. 3,200 ఎకరాలు సిద్ధం చేశాం. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఇఫ్కో కిసాన్ సెజ్‌కు భూములు కేటాయిస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. రామాయపట్నం పోర్టు, ఇండోసోల్, బీపీసీఎల్ పరిశ్రమల ఏర్పాటుతో కావలి నియోజకవర్గం ఒక ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌గా అభివృద్ధి చెందనుంది. కోవూరు చక్కెర కర్మాగారాన్ని ఏపీఐఐసీకి అప్పగించి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తాం. నెల్లూరు నగరంలోనూ బ్యాంకింగ్, ఫైనాన్సింగ్ రంగాలను అభివృద్ధి చేస్తూ ఇక్కడే యువతకు ఐటీ తరహా ఉద్యోగాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఒక గ్రామం.. ఒకనెల.. నాలుగు పర్యటనలు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. పర్యాటకంగా అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం' అని తెలిపారు.

విరూపాక్షేశ్వర ఆలయ భూమి విక్రయించారని ధర్మకర్త సస్పెన్షన్

ముత్తుకూరు, న్యూస్‌టుడే: ఈపూరు పరిధిలోని విరూపాక్షేశ్వర ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, వైకాపా నాయకుడు విశ్వమోహన్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. వివరాల్లోకి వెళితే.. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త విశ్వమోహన్ రెడ్డి పంటపాళెంలో కోట్ల రూపాయల విలువ జేసే 7.21 ఎకరాల ఆలయ భూమి అక్రమంగా కృష్ణపట్నం పోర్టుకు విక్రయించారు. గ్రామస్థులు దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా అధికారులు రికార్డులు పరిశీలించి, ఆలయ భూమిని అనధికారికంగా విక్రయించారని తేల్చారు. తదుపరి విచారణ జరిగే వరకు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ధర్మకర్తను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తక్షణం అమలయ్యేలా చూడాలని గుంటూరు దేవాదాయ శాఖ డిప్యూటి కమిషనర్, జిల్లా అసిస్టెంట్ కమిషనర్‌ను ఆదేశించారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 12,638
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,01,104
వెండి గ్రాము :	రూ. 202.90

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	143
లేయర్	122
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	207

యువత సేవా కార్యక్రమాలు అభినందనీయం

విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న వీసీ

వెంకటాచలం, న్యూస్‌టుడే: సమాజంలో యువత పాత్ర కీలకమని, సామాజిక కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు సూచించారు. వీఎస్‌యూలో ఎన్ఎస్ఎస్ విభాగం, నోవా బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం వీసీ ప్రారంభించి మాట్లాడారు. రక్తం కృత్రిమంగా తయారు చేయలేమని, కేవలం మనుషుల దానంతోనే లభిస్తుందన్నారు. రక్తం ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుతుందన్నారు. మొత్తం 102 మంది విద్యార్థులు రక్తదానం చేయగా... వారిని వీసీ అభినందించి, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రిజిస్ట్రార్ సునీత, ప్రిన్సిపల్ విజయ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఉదయ్ శంకర్, వెంకటసుబ్బారెడ్డి, నాగభూషణరావు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

TO LET
COMMERCIAL
నెల్లూరు పద్మావతి సెంటర్ మెయిన్ రోడ్డులో 1st Floor, 1250 Sft.3 ఫేస్ స్ట్రాంగ్‌రూమ్ అన్ని వసతులతో బాడుగకు. ✆9492868519,9963050661

JOBS
HYD **యూనిటీ** హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

ఉద్యోగ అవకాశాలు
మా షాపు నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ చదివిన Male గుమస్తాలుగా కావలెను. వయస్సు: 20-30 సం॥రాలు. ఆకర్షణీయమైన జీతం కలదు.
వేంకట్రామా షాపీ
Near గణపతి టెంపుల్ మిద్దెపైన, నెల్లూరు. 94403 89999

WANTED
Senior Accountants
Need Good Experience in GST & IT Filing
Marketing Executives
Minimum 1-2Y Experience in Auto Mobile Field.
Interview Dates
17-12-2025, 18-12-2025
SREE SAI MAHADEV
Motor Cycle Spares
Plot No: 38, APIIC Industrial Park, Phase-2, Opp: FCI Godowns, Venkatachalam Mandal, Nellore District.
79971 12341
99493 91919

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు
80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

వింజమూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని శాసనసభ్యులు కాకర్ల సురేష్ భరోసా ఇచ్చారు. గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటిపై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని సూచించారు.

పెండింగ్ కేసులపై దృష్టి: డీఎస్పీ

ఉదయగిరి, : గ్రామంలోని సర్కిల్ కార్యాలయం, పోలీసు స్టేషన్‌ను మంగళవారం కావలి డీఎస్పీ శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని పోలీసు స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను తెలుసుకుని సీఐ వెంకట్రావు, ఎస్సై ఇంద్రసేనారెడ్డితో చర్చించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడంతోపాటు సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

కావలి

•కావలి • ఉదయగిరి • కందుకూరు

గోతులు పూడ్చివేత

స్పందనకు వందనం

సీతారామపురం, న్యూస్‌టుడే: గ్రామంలోని బస్టాండ్ నుంచి ఎల్లో ఆర్ కాలనీ, సీఎస్‌పురం వెళ్లే మార్గంలో గోతులను అధికారులు ఎట్టకేలకు పూడ్చారు. గోతులతో ప్రయాణికులు, వాహనదారులు అవస్థలు పడుతున్న విషయమై 'ఈనాడు'లో గత నెల 15న 'గుంత... వాహనదారులకు చింత' శీర్షికతో చిత్ర కథనం ప్రచురితమైంది. దీంతో అధికారులు స్పందించి పూడ్చించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా గ్రామంలోని చెరువు కట్ట వద్ద వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు అంధకారం నెలకొంటుంది. - **కోటయ్య, శాఖవరం**

సమాధానం: వీధిలైట్లు మరమ్మతులు చేయిస్తాం. - **వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శి, - వలేటివారిపాలెం, న్యూస్‌టుడే**

? స్థానిక గున్నయ్య డొంక వద్ద కాలువలో పూడిక పేరడంతో దుర్వాసన వస్తుండటంతో అసౌకర్యంగా ఉంది. - **భరత్‌గుప్తా, గుడ్లూరు**

✓ కాలువను బాగు చేయిస్తాం. - **నరేష్, పంచాయతీ కార్యదర్శి -గుడ్లూరు, న్యూస్‌టుడే**

? ఆర్టీసీ డిపోలో కరెంట్ పోతే ఇబ్బందిగా ఉంటుంది. - **ఎం. సాయికుమార్, గాయత్రీనగర్**

✓ జనరేటర్‌ను బాగు చేయించాం. విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు ఎదురైతే ఇబ్బందులు లేకుండా చూస్తాం. - **ఆదినారాయణ, ఆర్టీసీ డీఎం - కావలి, న్యూస్‌టుడే**

ప్రతిభలో మెరిసి.. బహుమతులు పట్టి

ముసునూరు ఉన్నత పాఠశాలలో బహుమతులతో విద్యార్థులు

బహుమతులిస్తున్న సిద్ధార్థ పాఠశాల ఉపాధ్యాయులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. వీటిలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రూపాయి మిద్దె కూడలిలో జయఉష ఉన్నత పాఠశాలలో కె.ప్రణీత్, షేక్ రీన, షేక్ హర్షద్ సోహన్ విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ సూర్యప్రకాశ్ రావు బహుమతులు అందజేశారు.

❖ ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో టి.జ్యోతి స్వరూప, ఎం.శివసాయి, పి. నిఖిల విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్ బహుమతులు అందజేశారు.

❖ **కందుకూరు పట్టణం:** పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో కె.లోకేశ్వరి, ఎం. నీరజ్, ఎస్.కె.సమ్రీన్ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల హెచ్‌ఎం టి.హరిబాబు, కరస్పాండెంట్ జి.రామారావు, ఉపాధ్యాయురాలు కె.శైలజ బహుమతులు అందజేశారు.

విజేతలతో జయఉష పాఠశాల నిర్వాహకులు

ప్రధాన కూడళ్లు... మృత్యు లోగిళ్లు

న్యూస్‌టుడే, దుత్తలూరు

జాతీయ రహదారి ఉదయగిరి నియోజకవర్గంలో 37 కిలోమీటర్ల మేరకు ఉంది. ఇది ఏర్పాటైనప్పటి నుంచి ఈమార్గంలో ప్రధాన కూడళ్లలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వరికుంటపాడు, జడదేవి, నర్రవాడ, దుత్తలూరు, నందిపాడు కూడళ్లలో అధికంగా జరుగుతున్నాయి.

రక్షణ చర్యలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు

నందిపాడు కూడలి

మితిమీరిన వేగంతో..

జాతీయ రహదారి కావడంతో వాహనదారులు వేగంతో నడుపుతున్నందున ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారు. దీనికితోడు ఆయా కూడళ్లలో వాహనదారులు నెమ్మదిగా వెళ్లేలా నియంత్రణ చర్యలు లేవు. కూడళ్లలో సిగ్నళ్లు.. హెచ్చరిక బోర్డులతో పాటు వేగ నియంత్రణ చర్యలు తీసుకోలేదు. గతంలో బ్లాక్ స్పాట్‌ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే కూడళ్లలోనూ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఆయా కూడళ్లను పరిశీలిస్తాం. ప్రమాదాల నియంత్రణకు ఆ ప్రాంతాల్లో చర్యలు తీసుకుంటాం.
- కొండయ్య చౌదరి, పీడీ, ఎన్‌హెచ్‌ఏఐ

ఇవిగో తార్కాణాలు

➡ నందిపాడు కూడలిలో సోమవారం కావలి నుంచి వైజయ్ వెళ్తున్న కారు వేగంగా డివైడర్‌పైకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

➡ గత నెలలో దుత్తలూరు కూడలిలో నందిపాడు నుంచి పామూరు వెళ్తున్న టిప్పర్ వంతెన కింద మలుపు వద్ద ద్విచక్ర వాహనాన్ని వెళుతున్న వ్యక్తిని ఢీకొనడంతో గాయాలయ్యాయి.

➡ ఈ ఏడాది జులై 7న కడప నుంచి దుత్తలూరు మీదుగా వెళుతున్న కారు అదుపుతప్పి పక్కనే నిలబడి ఉన్న వారిపై దూసుకెళ్లింది.. అక్కడ బస్సు కోసం వేచి ఉన్న నందిపాడుకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. ఇలా జాతీయరహదారిపై ఉన్న కూడళ్లలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. నియంత్రించడానికి అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

కోళ్ల పెంపకంతో జీవనోపాధి

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో మండలంలోని పొదుపు మహిళలకు మంగళవారం ఏపీఎం శారా స్రవంతి కోళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 100 యూనిట్లు మంజూరయ్యాయని, ఒక్కో యూనిట్‌లో 11 కోళ్లు ఉంటాయన్నారు. వీటితో సభ్యులు జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని సూచించారు.

నీటి పథకం.. నిరుపయోగం

గ్రామ పంచాయతీ పంద్రంగి ఎస్టీ కాలనీలో నీటి పథకం ట్యాంకు ఏడాదిగా నిరుపయోగంగా మారింది. ట్యాంకు పగిలిపోవడంతో నీరు నింపినా ఉండడం లేదు. దీంతో నీటికి అవస్థలు పడుతున్నామని గిరిజనులు వాపోతున్నారు.
- సీతారామపురం, న్యూస్‌టుడే

ఇలాగైతే వినియోగం ఎలా?

ఇవి గ్రామంలోని బస్ షెల్టర్ ముందు ఉన్న మట్టి, రాళ్లు. వీటితో షెల్టర్‌లోకి వెళ్లే మార్గం మూసుకుపోయింది. ఫలితంగా ఇది నిరుపయోగంగా మారింది. అధికారులు వీటిని తీయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- సీతారామపురం, న్యూస్‌టుడే**

పట్టణానికి నయా సొబగులు

పట్టణంలోని పామూరు రోడ్డులో సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. లైట్లు ఏర్పాటు చేయడంతో పట్టణానికి కొత్త సొబగులు వచ్చాయి. త్వరలో వీటిని అధికారికంగా ప్రారంభించనున్నారు.
- కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

ఆగని లీకులు.. ప్రజలకు కష్టాలు

ఇది కావలి పట్టణంలోని రైల్వేస్టేషన్ రాజావీధిలో రోడ్డుపై వృథాగా పోతున్న తాగునీరు. ఇలాగే ట్రంకు రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో, రూపాయి మిద్దె కూడలిలో తరచూ సమస్యలు నెలకొంటున్నాయి. పురపాలక కమిషనర్ శ్రావణ్ కుమార్ స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. **- కావలి, న్యూస్‌టుడే**

ఈ దారి సొగసు చూడతరమా!

మండలంలోని లెక్కలవారిపాలెం గ్రామం నుంచి వింజమూరు-ఆత్మకూరు రోడ్డు వెళ్లే లింకు రోడ్డు అధ్వానంగా మారింది. రైతులు పొలాలకు ఈ దారిలోనే వెళుతుంటారు. ఈ విషయమై పీఐయూ ఏఈ మవేక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదికలు పంపామని నిధులు మంజూరైతే బాగుచేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

మినీ స్టేడియం ఏర్పాటు చేస్తాం : ఎమ్మెల్యే

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని కప్పరాళ్లతిప్పలో ఎంపీడీవో కార్యాలయం వెనుక మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కప్పరాళ్లతిప్పలో యూత్ ఆర్గనైజేషన్ ఏర్పాటుచేసిన టీడీపీ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉలవపాళ్ల బ్రాంచి కాలువపై శిథిలావస్థలో ఉన్న అక్విడెక్టు, పులక కాలువల అభివృద్ధికి రూ.70 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో కావలి సీఐ పాపారావు, బోగోలు తహసీల్దారు శ్రీనివాసులు రెడ్డి, బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్, నాగులవరం సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

దగదర్తి: జాతీయ రహదారిపై దామవరం, ఉలవపాళ్ల క్రాస్ రోడ్ల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు ఎస్సై జంపాని కుమార్ తెలిపారు. ఈ రెండు చోట్ల డ్రమ్ములను ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించినట్లు పేర్కొన్నారు.

ఏఎంసీ ఛైర్మన్‌గా ఎస్సీ మహిళ: ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు ఏఎంసీ ఛైర్మన్‌గా మొదటిసారి ఎస్సీ మహిళకు అవకాశం కల్పించామని, త్వరలో ప్రకటన వస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.11.5 కోట్లు మంజూరయ్యాయన్నారు. పట్టణంలో నాలుగో తరగతి ఉద్యోగుల ప్లాట్ల విషయంలో రిజిస్ట్రేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. సీఎమ్మార్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, పి.గురునాథం, చదలవాడ కొండయ్య, ప్రసాద్, మధు పాల్గొన్నారు.

తాలూకా ఎన్జీవో కార్యవర్గం ఎంపిక

ఎంపికైన కార్యవర్గం సభ్యులు

కందుకూరు పట్టణం : తాలూకా ఎన్జీవో కార్యవర్గాన్ని మంగళవారం ఎంపిక చేసినట్లు పరిశీలకులు పీఎస్ దీక్షితులు తెలిపారు. తాలూకా బాధ్యులుగా జీవీవీ ప్రసాదరావు, సహాధ్యక్షులుగా పీబీ కల్యాణ్‌కుమార్, ఎం.రమేశ్, ఏవీ శ్యాంసుందర్, సయ్యద్ అబ్దుల్‌ముజాహిద్, జె.రామయ్య, మహిళా సహాధ్యక్షురాలిగా జి.సుమతి, కార్యదర్శిగా యస్.సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శిగా కె.విజయలక్ష్మి, కోశాధికారిగా పి.వెంకటేశ్వరరావు, సభ్యులుగా విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. ఎన్నికల అధికారిగా కిరణ్‌కుమార్, శివసత్యనారాయణ వ్యవహరించారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

కొండాపురం, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఐవోపీ మేనేజర్ శామ్యూల్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఆదినారాయణ అధ్యక్షతన పొదుపు మహిళలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వెలుగు అధికారి కాంతారావు, ఐటీపీ అధికారులు శ్రీనివాసులు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలకు తక్షణమే పరిష్కారం: సబ్‌కలెక్టరు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని భూసమస్యలను క్షేత్రస్థాయిలో విచారించి తక్షణం పరిష్కరించాలని అధికారులకు సబ్‌కలెక్టరు హిమవంశీ సూచించారు. మంగళవారం మండలంలోని శింగమనేనిపల్లెలో తహసీల్దారు నయీంఅహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక గ్రామం, ఒక నెల, నాలుగు సందర్శనల గ్రామసభకు హాజరై రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు. 13 అర్జీలు వచ్చినట్లు అధికారులు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.శంకరయ్య, ఆర్‌ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **గుడ్లూరు :** సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కందుకూరు సబ్‌కలెక్టరు హిమవంశీ అన్నారు. చెమిడిదిపాడు, స్వర్ణాజిపురం సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో 41 వినతి పత్రాలు వచ్చినట్లు తహసీల్దారు బాలకిశోర్ వివరించారు. కార్యక్రమంలో వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, స్థానిక తెదేపా నాయకులు నాగేశ్వరరావు, సి.మల్లికార్జున, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టరు హిమవంశీ

కొండాపురం: రెవెన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న సభలను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు సబ్‌కలెక్టరు హిమవంశీ కోరారు. మండలంలోని ఆదిమూర్తిపురంలో జరిగిన రెవెన్యూ సభలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు సురేష్‌బాబు, ఎంపీడీవో ఆదినారాయణ, ఎంఈవో ఆనందరావు, కాంతారావు, దమ్ము మాలకొండయ్య, నీటి సంఘం అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నైపుణ్యంతోనే ఉన్నతి

కావలి, న్యూస్‌టుడే: విద్యతో పాటు ఇతర రంగాల్లో పట్టు సాధిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపల్ చిలుమూరి శ్రీనివాసరావు ఉద్బోధించారు. నెల రోజులుగా పట్టణంలోని పీజీ కేంద్రంలో రొయ్యల సాగు తదితర వాటిపై జరుగుతున్న అవగాహన కార్యక్రమాలు మంగళవారం ముగిశాయి. సహాయ ప్రొఫెసర్ మీసాల సుశీల నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల్లోని కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - అల్లిమడుగు

బోగోలు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 06/2025 తేది : 15-12-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, బోగోలు మండలం, అల్లిమడుగు గ్రామ పంచాయతీకి చెందిన 8 మైనర్ ఇరిగేషన్ చెరువులలో సమృద్ధిగా నీరు ఉన్నందున చేపలు పట్టుకునే హక్కును **తేది : 30-06-2026** వరకు గల కాలపరిమితితో అనుభవించుకునే హక్కును బహిరంగ వేలం ద్వారా లీజునకు మంజూరు చేయుటకు **తేది : 22-12-2025 ఉదయం 11.00 గంటలకు** అల్లిమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయం (కడనూతల) నందు బహిరంగ వేలం నిర్వహించబడును. వేలంపాటలో పాల్గొనే వారు వారి ఇంటికి సంబంధించిన ఆస్తి విలువ ధ్రువీకరణ పత్రములను తమరి పంచాయతీ అభివృద్ధి అధికారి వద్ద నుంచి పొంది **తేది : 20-12-2025లోగా** పంచాయతీ అభివృద్ధి అధికారి, అల్లిమడుగు గ్రామపంచాయతీ వారికి సమర్పించవలెను. మిగతా వివరములకు గ్రామ పంచాయతీ కార్యాలయం పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	గుంటల పేరు	1435 ఫసలికి మద్దతు ధర	ధరావత్తు రుసుము	అనుమతించిన లీజు కాలము
1.	వెంగలాయగుంట	20000	5000	1435వ ఫసలికి వేలం నిర్వహించిన తేది నుండి తేది : 30-06-2026 వరకు
2.	నందిగుంట	15000	3750	
3.	సీతారామిరెడ్డిగుంట	5000	1250	
4.	తెల్లగుంట	15000	3750	
5.	ఈదలగుంట	7000	1750	
6.	పేరంగుంట	3000	750	
7.	కోయగుంట	2000	500	
8.	తాగేటి చెరువు	15000	3750	

గమనిక : వేలమును పూర్తిగా కానీ పాక్షికముగా కానీ వాయిదా వేయుటకు మరియు రద్దు పరచుటకు పంచాయతీ అభివృద్ధి అధికారి వారికి అధికారం కలదు. వేలంపాట నిర్వహించినందుకు పంచాయతీ రుసుము 500 రూపాయలు అదనముగా చెల్లించవలెను.

సం/- పంచాయతీ అభివృద్ధి అధికారి, అల్లిమడుగు గ్రామపంచాయతీ, SPSR నెల్లూరుజిల్లా. Cell: 83176 99593

యాజమాన్య పద్ధతులతో పశుపోషణ లాభదాయకం

వలేటివారిపాలెం: యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే పశుపోషణ లాభదాయకంగా ఉంటుందని ఏడీ చెన్నకేశవులు పేర్కొన్నారు. మంగళవారం అంకభూపాలపురంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ సహకారంతో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు వైద్యులు సుధాకరరావు పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, పశుపోషకులు పాల్గొన్నారు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉలవపాడు ఉపకేంద్రం పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని డీఈ యుగంధర్ తెలిపారు. ఆత్మకూరు ఫీడర్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నామన్నారు. దీంతో ఆత్మకూరు, మన్నేటికోట పరిసర గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని వివరించారు.

ఆసక్తికరంగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

కందుకూరు పట్టణం : పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆటల పోటీలు మంగళవారం ఆసక్తికరంగా జరిగాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. క్రికెట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. త్రోబాల్‌లో లింగసముద్రం మండల మహిళల జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమంలో ఉపవిద్యాశాఖాధికారి పి.నరసింహారావు, ఎంఈవోలు కె.సుబ్బారెడ్డి, ఎమ్.ఎన్.కె.శర్మ, పి.వి.రమణయ్య, మల్లికార్జున, మాల్యాద్రి, పీడీలు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను జయప్రదం చేయండి

వింజమూరు: పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో బ్రిజిత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంళవారం పల్స్ పోలియోపై జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 3956 మందికి ఆదివారం పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు మస్తాన్‌బాబు, ఎంపీడీవో కె.శ్రీనివాసులురెడ్డి, డీటీ ఓబయ్య పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

ఒంగోలు మెయిన్ బ్రాంచి
337-1-350, ట్రంక్‌రోడ్, ఒంగోలు, ఎపి-523001.
ఫోన్: 08592-233033, 233144.
Email: ubin0804002@unionbankofindia.bank

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 54/ 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము (SARFAESI ACT) డిమాండ్ నోటీసు

తేది.05-12-2025

చీఫ్ మేనేజర్, అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు వారి నుండి యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు): **1. శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి (ఋణగ్రహీత), తండ్రి:** హరి ప్రభాకర్, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. **2. శ్రీ లక్ష్మి చంద్రపాటి (సహ-పూచీదారు), భర్త:** ప్రద్యుమ్న చంద్రపాటి, డోర్ నెం.8-2-693/104/బి, రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, తెలంగాణ. **3. శ్రీ పురాణం రఘునాథ్, తండ్రి:** రామకృష్ణశాస్త్రి, 3-214, బ్రాహ్మణ బజార్, జె పంగులూరు, ప్రకాశం జిల్లా, ఎ.పి-523261, ఆంధ్రప్రదేశ్.

అయ్యా / అమ్మా,

విషయం : సెక్షన్ 13(2), సెక్షన్ 13(3)తో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద నోటీసు.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీలో నెం.1వ చిరునామాదారు మా **ఒంగోలు మెయిన్ బ్రాంచ్-04001** నుండి క్రింద తెలిపిన ఋణసౌకర్యమును పొందియున్నారు మరియు బకాయిలు/వాయిదాలు/వడ్డీలు చెల్లించుటలలో, ఖాతాలను సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనందున మీ ఖాతాను **28-10-2025**న నిరర్థక ఆస్తిగా(NPA) వర్గీకరించబడినది. **తేది.28-11-2025** నాటికి మీ ఋణ ఖాతాల బకాయి మొత్తము **రూ.12,07,611/- (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము).** బ్యాంకు వారు అనేకమార్లు విన్నపములు చేసినప్పటికీ, మీలో నెం.1వ వారు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు.

సౌకర్యము	28-10-2025 నాటికి NPA బకాయి మొత్తం	వర్తించని వడ్డీ 21.04.2025 నుండి 27.07.2025 వరకు	జరిమానా వడ్డీ (సాధారణ)	బ్యాంక్ చేసే ఖర్చులు & ఛార్జీలు	బకాయి మొత్తం
హెచ్‌ఎల్‌జియన్	రూ.11,68,428/-	రూ.20,743/-	18,439/-	0.00	రూ.12,07,611/-
మొత్తం బకాయి					రూ.12,07,611/-

బ్యాంక్‌కు చెల్లించవలసిన సొమ్ము లేదా బకాయిలను తిరిగి చెల్లించుటకు శ్రీ ప్రద్యుమ్న చంద్రపాటి గారు **ది.30-11-2018**న దస్తావేజులను సమర్పించి సెక్యూరిటీ వడ్డీని సృష్టించియున్నారు.

తనఖాపుంచబడిన ఆస్తి యొక్క వివరములు:
(రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.532/2019 తేది:18.01.2019)

1. ప్రకాశం జిల్లా - ఒంగోలు ఎస్.ఆర్.ఓ-ఒంగోలు మండలం - పెళ్ళూరు గ్రామ పంచాయితీ సర్వే నెం.256/1, సబ్-డివిజన్ 256/1డి లోని 0.73 1/4 సెంట్ల విస్తీర్ణంలో, మార్పిడి తర్వాత మిగిలిన 0.686 సెంట్లు లేదా 29884.00 చదరపు అడుగులు లేదా 415 గదులు 4 చదరపు అడుగులు లేదా 3320 4/9 చదరపు గజాలు లేదా 2275.80 చదరపు మీటర్ల ఖాళీ స్థలంనకు **సరిహద్దులు : తూర్పు:** గెట్టబోయిన నరసింహారావు స్థలం - 241 అడుగులు, **దక్షిణం:** గెట్టబోయిన శ్రీనివాసరావు స్థలం - 124 అడుగులు, **పడమర:** గెట్టబోయిన నరసింహారావు స్థలం - 241 అడుగులు, **ఉత్తరం:** 40 అడుగుల వెడల్పు గల పంచాయితీ రోడ్డు - 124.

2. పైన పేర్కొన్న స్థలంలో, స్టిల్ట్ మరియు జి+4 అంతస్తుల "జి.కె.ఆర్. గార్డెన్స్" భవనం యొక్క నాల్గవ అంతస్తులో ఉన్న ప్లాట్ నెం.508, 1200 చదరపు అడుగుల విస్తీర్ణంతో (స్టిల్ట్ ఫ్లోర్‌లోని ఉమ్మడి ప్రాంతం మరియు కార్ పార్కింగ్ ప్రాంతంతో సహా), అన్ని అనుబంధ సౌకర్యాలతో ఈ క్రింది సరిహద్దుల మధ్య ఉంది. దీనికి **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండ, **దక్షిణం:** సూన్యాకాశము, **పడమర:** ఉమ్మడి వరండ, **ఉత్తరం:** లిఫ్ట్ మరియు మెట్ల మార్గం.

కావున మీరు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం **రూ.12,07,611/- (అక్షరాల పన్నెండు లక్షల ఏడు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రము)** మీరు అమలు చేసిన లోన్ డాక్యుమెంట్‌ల నిబంధనలు మరియు షరతుల ప్రకారం కాంట్రాక్చువల్ రేటుతో తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు ఈ నోటీసు తేదీ నుండి **60 దినముల లోపల** పైన నుదహరించిన మొత్తము మరియు వడ్డీ కలిపి చెల్లించవలసినదిగా కోరటమైనది. లేనియెడల బ్యాంకువారు పైన పేర్కొనబడిన చట్టం ద్వారా పొందిన ఏదైనా లేదా అన్ని హక్కులను అమలు చేయడం ద్వారా పైన పేర్కొన్న ఆస్తులను వినియోగించరాదు.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్‌తో నిబంధనలలో ఏవిధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.

SARFAESI చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థలం : ఒంగోలు
తేది : 05-12-2025

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు మెయిన్ బ్రాంచి, ఒంగోలు.

మాటలతో సరిపెడుతున్నారని..

నేలపై బైఠాయించి మహిళా ఎంపీటీసీ సభ్యురాలి నిరసన

ఉదయగిరి, న్యూస్‌టుడే : అధికారులు మాటలతో సరిపెడుతున్నారే కానీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని బండగానిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు కాకు విజయమ్మ, ఆమె భర్త, జిల్లా సీపీఎం నాయకుడు వెంకటయ్యతో కలిసి మండల సర్వసభ్య సమావేశంలో నేలపై బైఠాయించి నిరసన తెలిపారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో మంగళవారం ఎంపీపీ మూలె పద్మజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండకింద పల్లెల్లోని 13 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఉదయగిరి- బండగానిపల్లి ఘాట్ రోడ్డు 3.2 కిలోమీటర్లు రెండు దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉందని కాకు విజయమ్మ తెలిపారు. దీనిపై ప్రతి సమావేశంలో మొరపెట్టుకుంటున్నా పట్టించుకొనే దిక్కులేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి, గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వినయ్‌రెడ్డి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎంపీటీసీ సభ్యురాలు విజయమ్మ

పొలం విషయంలో ఘర్షణ

కలిగిరి : మండలంలోని ఏపినాపిలో పొలం విషయంలో ఇరువర్గాల మధ్య మంగళవారం ఘర్షణ జరిగింది. గ్రామానికి చెందిన చిట్టేటి ఆదిశేషయ్య, పత్తిపాటి అన్నమ్మ మధ్య పొలం వివాదం కోర్టులో ఉంది. మంగళవారం ఆదిశేషయ్య కుటుంబ సభ్యులు సరుగుడు మొక్కలు నాటుతుండగా అన్నమ్మ కుటుంబ సభ్యులు వెళ్లి ప్రశ్నించగా ఘర్షణ జరిగింది. అన్నమ్మతో పాటు ఆమె కుమారుడు సుధీర్‌కు గాయాలయ్యాయి. వీరిద్దరూ కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరోవర్గంలో ఆదిశేషయ్య సోదరుడు నవీన్‌కు గాయాలవగా.. ఇరువర్గాల వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై రామచంద్రయ్య తెలిపారు.

సేంద్రియ ఎరువుతో మానవాళికి మేలు

కావలి, న్యూస్‌టుడే: సేంద్రియ ఎరువు మానవాళికి శ్రేయస్కరమని పురపాలక కమిషనర్ శ్రావణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పురపాలక పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో విండ్రో పద్ధతిలో చెత్త నుంచి తయారైన ఎరువుల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ సీఐ ఫిరోజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు విజిలెన్స్ అధికారుల దాడులు

కందుకూరు గ్రామీణం: అక్రమ విద్యుత్తు వాడకంపై మండలంలో విజిలెన్స్ అధికారులు 31 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించినట్లు ఒంగోలు పర్యవేక్షక ఇంజినీర్ కె.వెంకటేశ్వర్లు తెలిపారు. 2641 కనెక్షన్లు తనిఖీలు చేశారు. చౌర్యానికి పాల్పడుతున్న ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసి, రూ.24 వేలు, అధిక కేటగిరీలో వినియోగం చేస్తున్న నలుగురికి రూ.15 వేలు, అదనపు లోడు వాడుతున్న 22 మందికి రూ.3.33 లక్షల చొప్పున అపరాధ రుసుము విధించారు. తనిఖీలో ఈఈలు టి.హైమావతి, ఎ.వీరయ్య, డీఈఈలు టి.రాఘవేంద్రరావు, కె.వెంకటేశ్వర్లు, ఏఈలు, 71 మంది సిబ్బంది పాల్గొన్నారు.

'పోలీసు దర్పంతో స్థలం ఆక్రమణ'

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబం తమ స్థలాన్ని ఆక్రమించారని స్థానిక మహిళా నాయకురాలు పద్మావతి శ్రీదేవితోపాటు ఆమె కోడలు సాయి సుస్మిత ఆరోపించారు. మంగళవారం వారు పట్టణంలోని జర్నలిస్టు క్లబ్‌లో మాట్లాడారు.

జల జీవన్.. తీరని దాహం

దగదర్తి, న్యూస్‌టుడే

గ్రామీణ ప్రజల దాహార్తి తీర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జలజీవన్ మిషన్ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పనులు ప్రారంభించి మూడేళ్లయినా అసంపూర్తిగా ఉండడంతో ప్రజల దాహార్తి తీరడం లేదు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్న లక్ష్యం నెరవేరడం లేదు. వైకాపా పాలనలో మొదలైన పనులు ఇప్పటికీ అసంపూర్తిగా ఉండడంపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసంపూర్తి పనులు

మండలంలోని తడకలూరు, తురిమెర్ల గ్రామాల్లో జలజీవన్ పథకంలో రూ.51.30 లక్షలు మంజూరయ్యాయి. అందులో తడకలూరుకు రూ.30 లక్షలు, తురిమెర్లకు రూ.21.30 లక్షల చొప్పున విడుదలయ్యాయి. వీటితో గ్రామాల్లో బోర్లు,

చెట్ల మధ్యలో బోరు

మోటార్లు, పైప్‌లైన్లతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటుచేయాలి. ప్రతి కుటుంబానికి రోజుకు 55 లీటర్ల చొప్పున స్వచ్ఛమైన తాగునీరు అందించాలి. నీటి పరీక్షల కోసం గ్రామాల్లో ల్యాబ్‌లు ఏర్పాటుచేయాలి. ఈ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. బోర్లు ఏర్పాటు చేసినా కొన్నింటికి మోటార్లు, స్టార్టర్లు బిగించలేదు. పైప్ లైన్ల పనులు చేయలేదు. తురిమెర్లలో పూర్తికాగా.. పైప్ లైన్లు పగిలిపోయి నీరు వృథాగా పోతోంది. తడకలూరులో బోర్లు ముళ్ల చెట్ల మధ్య నిరుపయోగంగా ఉన్నాయి. ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయలేదు. గ్రామస్థులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

వేగవంతం చేస్తాం

మండలంలోని తురిమెర్ల, తడకలూరులో జలజీవన్ మిషన్ పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటాం. సంబంధిత అధికారులు, గుత్తేదారుతో మాట్లాడి పనులు చేయిస్తాం. తాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం. **- వెంకటేశ్వర్లు, ఎంపీడీవో**

దరఖాస్తుల స్వీకరణ

అల్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని ఇందుపూరులో రెవెన్యూ అధికారులు రైతుల నుంచి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మంగళవారం గ్రామంలో రెవెన్యూ సభ ఏర్పాటుచేశారు. ఇటీవల నిర్వహించిన రీసర్వేలో వచ్చిన తప్పులను గుర్తించి అంతర్జాలంలో నమోదు చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ రజనీకాంత్, ఏఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఉదయగిరి :** మండలంలోని కొండాయపాలెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్ కార్యక్రమంలో భాగంగా ఇన్‌ఛార్జి తహసీల్దారు షాజియా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో భూ సమస్యలపై రైతులు 11 అర్జీలు అందజేశారు. సీనియర్ సహాయకుడు శ్రీనివాసులు, ఆర్‌ఐ అబ్బాస్‌అలీ, వీఆర్వో పాల్గొన్నారు.

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

వృద్ధురాలికి ఆస్తి పత్రాల అందజేత

ఆత్మకూరు, న్యూస్‌టుడే: సీనియర్ సిటిజన్ చట్టం వయోవృద్ధులకు అండగా నిలుస్తుందని ఆత్మకూరు ఆర్డీవో పావని అన్నారు. మంగళవారం ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో గంగినేని వెంకటసుబ్బమ్మకు ఆస్తిపత్రాలు అందజేశారు. మర్రిపాడు మండలం తిక్కవరం గ్రామానికి చెందిన వెంకటసుబ్బమ్మ భర్త మృతిచెందారు. వారసులెవరూ లేరు. చెల్లెలి కుమారుడు అండగా ఉంటానని నమ్మించి, ఆమెకు తెలియకుండా ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయించుకొని తరువాత పట్టించుకోలేదు. ఆర్డీవోకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించిన ఆర్డీవో సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం ఆస్తుల రిజిస్ట్రేషన్ రద్దు చేసి తిరిగి హక్కు పత్రాలు అందజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధులు తమ ఆస్తులను ఎవరికైనా అప్పగించిన తరువాత వారి బాగోగులు చూడకుంటే ఈ చట్టం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు

సంగం, న్యూస్‌టుడే: సంగం సీఐగా శ్రీనివాసులురెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేసిన వేమారెడ్డి ఆకస్మికంగా బదిలీ కావడం, ఆయన స్థానంలో శ్రీనివాసులురెడ్డిని నియమించిన వెంటనే విధుల్లో చేరారు. సీఐ మాట్లాడుతూ సంగం సర్కిల్ పరిధిలోని సంగం, చేజర్ల, ఏఎస్‌పేట మండలాల్లో శాంతి భద్రతలపై దృష్టిసారిస్తామని, ప్రధానంగా నెల్లూరు ముంబయి జాతీయరహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : మర్రిపాడు మండలం అనంతపురంలో ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక విషపురుగులు ప్రాంగణంలోకి వస్తున్నాయి. విద్యార్థులకు రక్షణ కరువైంది. – **రవికుమర్, స్థానికుడు**

సమాధానం : ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. – **తిరుపతయ్య, ఎంఈవో.**

? సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామానికి ఆత్మకూరు నుంచి వెళ్లే మార్గం వర్షాలతో దెబ్బతింది. రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. – **సురేష్, వీర్లగుడిపాడు**

✓ పరిశీలించి ప్రతిపాదనలు చేస్తాం. – **మల్లికార్జున, పంచాయతీరాజ్ ఏఈ**

? విడవలూరు మండల పరిధిలోని పార్లపల్లిలో మురుగు కాలువలు పూడిక తీయక దుర్గంధం వస్తోంది. – **స్థానికులు**

✓ పరిశీలించి పూడిక తీయిస్తాం. – **తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

? కోవూరులోని పెళ్లకూరు కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. – **స్థానికులు**

✓ సమస్య పరిశీలించి సిబ్బందితో మెరుగుపరుస్తాం. – **శ్రీనివాసులు, ఈవోఆర్డీ**

? తోటపల్లిగూడూరు మండలం ముంగమూరు సమీపంలో కోడూరు రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. –**శ్రీనివాసులు**

✓ పారిశుద్ధ్య పనులు చేపడతాం. – **లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో**

? తోటపల్లిగూడూరు మండలం మండపం పంచాయతీ చంద్రశేఖరపురం రోడ్డు గతుకుల మయంగా మారింది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – **మస్తానయ్య**

✓ పరిశీలించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – **రమేష్, పంచాయతీరాజ్ ఏఈ**

? పొదలకూరు మండలం సూరాయపాలెం పరిధిలోని వనంతోపు రోడ్డు పక్కన ఉన్న చెత్తను తొలగించలేదు. – **మస్తాన్**

✓ సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తాం. – **నరసింహారావు, ఎంపీడీవో**

? పొదలకూరు మండలం మర్రిపల్లిలో శ్మశానాన్ని ఆక్రమించి సాగుచేస్తున్నారు. – **స్థానికుడు**

✓ సర్వే చేయించి ఆక్రమణలు తొలగిస్తాం. – **శివకృష్ణయ్య, తహసీల్దారు**

? అనంతసాగరం మండలం సోమశిలలోని సారాయి వీధిలో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. –**గ్రామస్థుడు**

✓ సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. –**తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి**

ప్రతిభ చాటి.. పోటీలో గెలిచి

పొదలకూరు, వెంకటాచలం, అనుమసముద్రంపేట, బుచ్చి, న్యూస్‌టుడే: వెంకటాచలం, పొదలకూరు, అనుమసముద్రంపేటలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల్లో జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలో బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

● ఏఎస్‌పేట మోడల్ పాఠశాలలో జరిగిన పోటీల్లో వై.మదన్ (ప్రథమ), దర్మల్ (ద్వితీయ), గౌతమ్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ శ్రీదీప, ఉపాధ్యాయులు పార్వతి, సుమన్, మౌలాలి, రమేశ్ బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

● పొదలకూరు మండలం విరువూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో సాయిదీపక్ (ప్రథమ), డి.పూజిత(ద్వితీయ), వై.పల్లవి(తృతీయ) స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణయ్య బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదలకూరులో ప్రతిభ చూపిన వారితో హెచ్ఎం రామకృష్ణయ్య

వెంకటాచలంలో విజేతలతో ప్రధానోపాధ్యాయురాలు లత

● వెంకటాచలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో విద్యార్థులు మహిదేవ్(ప్రథమ), యామిని(ద్వితీయ), లౌక్య (తృతీయ) స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు లత బహుమతులు అందజేశారు.

● బుచ్చిలోని రత్నం ప్రైవేట్ హైస్కూల్‌లో జరిగిన పోటీల్లో పి.రూపా(మొదటి), సంజన(ద్వితీయ), వైష్ణవి(తృతీయ) స్థానంలో నిలిచారు. వారికి బహుమతులను ప్రిన్సిపల్ వినితేజ, కరస్పాండెంట్ మల్లికార్జున, పీఈటీ మహేశ్ అందజేశారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో కరస్పాండెంట్, ప్రిన్సిపల్

అక్రమమని తేల్చినా భూములు స్వాధీనం చేసుకోరా..!

వైకాపా నాయకులు, సహకరించిన సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని రైతుల ఆవేదన

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ప్రభుత్వ భూములు ఆక్రమించకుండా చూడాల్సిన వారే సహకరించి సర్వేనంబర్లు మార్చి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. విషయం వెలుగులోకి రావడంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జాప్యం చేస్తుండడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరిగొండ పంచాయతీ పరిధిలో కాసుకు కక్కుర్తిపడి సర్వేయర్లు ఆక్రమణలకు పాల్పడినట్లు రీసర్వేలో బయటపడింది. రూ.10 కోట్ల విలువైన భూమి కబ్జాదారులకు అప్పగించి రైతులను ఆక్రమణదారులుగా చిత్రీకరించి వైనంపై నవంబర్ 9వ తేదీన 'కాసుల కక్కుర్తి, సర్వే నంబర్లు మార్చి' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సర్వే నిర్వహించారు. వరిగొండ పరిధిలో కృష్ణపట్నం కాలువ పోరంబోకు భూమి నాలుగెకరాలకు ఎల్‌పీ నంబర్లు మార్చినట్లు గుర్తించారు. రైతుల భూమిలో కాలువ భూమి చూపించి, స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించిన భూమి సక్రమమని నమోదు చేశారు. సుమారు రూ.10 కోట్ల విలువ గల భూమిని కొందరు ఆక్రమార్కులు ఆక్రమించారని తేలినా వారికి సహకరించారు. రీసర్వే చేసిన అధికారులు రైతుల భూముల్లో ఎలాంటి కాలువ పోరంబోకు భూమి లేదని తేల్చారు.

ప్రభుత్వ భూమి ఆక్రమించి వేసిన రోడ్డు

స్థిరాస్తి వ్యాపారులకు అండగా నిలిచి..

భూముల వివరాల నమోదులో అక్రమాలకు పాల్పడ్డ సర్వేయర్లు ఇక్కడ నుంచి బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లారు. లే అవుట్ల యజమానులు ఇచ్చిన తాయిలాలకు ఆశపడి ఎల్‌పీ నంబర్లు మార్చడంతో పాటు కబ్జాదారులకు మేలు చేసేలా వివరాలు నమోదు చేసిన సర్వేయర్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు విన్నవిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వారినే ఆక్రమణదారులుగా చిత్రీకరించడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత పాలనలో ఇష్టారాజ్యం..

వైకాపా నాయకులు ఆక్రమించారని తెలిసినా వారి జోలికి వెళ్లేందుకు అధికారులు వెనకడుగు వేస్తున్నారు. గత పాలనలో వారి కనుసన్నల్లో ఆక్రమణలు జరిగాయి. భారీగా నగదు లావాదేవీలు జరిగాయి..! కూటమి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అంతా భావించినా అలా జరగడం లేదు. వైకాపా నాయకులతో పాటు, స్థిరాస్తి వ్యాపారులు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడంతో అధికారులపై చర్యలు తీసుకోకుండా ఒత్తిడి చేస్తున్నారు. ఆక్రమణ తేల్చినా స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

● తహసీల్దారు సుధీర్ మాట్లాడుతూ సర్వేలో తప్పులున్నట్లు గుర్తించామని, రైతుల భూమిలో ప్రభుత్వ భూమి లేదని తేలిందన్నారు. పూర్తి నివేదిక కలెక్టర్‌కు పంపామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే చర్యలుంటాయని పేర్కొన్నారు.

భద్రతలో నూతన సాంకేతికత వినియోగం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: వరకవిపూడి సమీపంలోని ఎస్ఈఐఎల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థకు ఇంటర్నేషనల్ ఫైర్ అండ్ సెక్యూరిటీ విభాగంలో ప్రతిష్ఠాత్మక అవార్డు లభించిందని ఒక ప్రకటనలో తెలిపారు. న్యూదిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఐఎఫ్ఎస్ఈసీ ఎక్స్‌పో కాన్ఫరెన్స్ స్మార్ట్, అత్యాధునిక భద్రతా సాంకేతికత అమల్లో ఎక్స్‌లెన్స్ అవార్డు దక్కినట్లు సంస్థ మంగళవారం ప్రకటించిందన్నారు. సంస్థ సీఈవో జయమేజయ మహాపాత్ర మాట్లాడుతూ ప్లాంట్ భద్రతలో అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అమలు చేసినందుకు అవార్డు లభించిందని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా పరిశ్రమల ప్రతినిధులు హాజరైన ఈ కార్యక్రమంలో ఎస్ఈఐఎల్ బృందం అవార్డు స్వీకరించినట్లు వివరించారు.

అవార్డు అందుకున్న ఎస్ఈఐఎల్ ప్రతినిధులు

చదువుతోపాటు క్రీడల్లో సత్తాచాటాలి

విడవలూరు కోవూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాలెంలోని డీఎల్ఎన్ఆర్ కళాశాలలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలను ఆమె మంగళవారం ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమేనని గెలిచినా, ఓడినా ప్రయత్నాన్ని మాత్రం ఎప్పటికీ ఆపకూడదన్నారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. ఫైర్ పర్సన్ సుప్రజ, సీఐ శ్రీనివాసులురెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

క్రీడాజ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

రూ.3.5 కోట్లతో చెరువుల అభివృద్ధి

మనుబోలు,కలువాయి, న్యూస్‌టుడే: తుపానుకు దెబ్బతిన్న చెరువులను సుమారు రూ.3.5 కోట్లతో అభివృద్ధి చేస్తామని నీటిపారుదల శాఖ ఎస్ఈ దేశీనాయక్ పేర్కొన్నారు. మంగళవారం కండలేరు ఆయకట్టు పరిధిలోని తీరప్రాంత గ్రామాల్లోని చెరువులను ఆయన పరిశీలించారు. ● మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న చెరువుల కింద రూ.1.7 కోట్లతో 27 అభివృద్ధి పనులు మంజూరయ్యాయని ఇరిగేషన్ ఏఈ హరికృష్ణ తెలిపారు. కనుపూరుపల్లి, కుల్లూరు, తెలుగురాయపురం, తోపుగుంట, బాలాజీరావుపేట, చవటపల్లి, చీపినాపి, తిరుమలపాడు, చింతలాత్మకూరు, పల్లకొండ, వెరుబొట్లపల్లి తదితర గ్రామాల్లో చెరువుల పరిధిలో పనులు చేస్తారని పేర్కొన్నారు.

నిర్వాసితుల సమస్యలపై మంత్రికి వినతి

మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం అందజేస్తున్న సోమిరెడ్డి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నేలటూరు వాసులు, తెదేపా నాయకులు అమరావతిలో విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు జెన్‌కో సమస్యలు వివరించారు. నిర్వాసితులకు ఉద్యోగావకాశాలు, పంచాయతీ పరిధిలోని దేవరదిబ్బ గిరిజన కాలనీ తరలింపు, పునరావాస కాలనీల నిర్మాణం, నేలటూరు ఎస్సీ కాలనీ, ఆర్అండ్ఆర్ కాలనీకి భూసేకరణ, ఏళ్లుగా తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాలు చేస్తున్న వారిని పర్మినెంట్ చేయడం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

సొసైటీ స్థలం పరిశీలించిన డీఎల్పీవో

కొడవలూరు: బసవాయపాలెంలోని గుండాలమ్మపాలెం సొసైటీ స్థలంలో ఇటీవల కొందరు ఆలయం నిర్మించాలని విఫలయత్నం చేసిన విషయం విదితమే. దీనిపై కావలి డీసీవోకు రైతులు ఫిర్యాదు చేయగా ఆయన స్థలం గురించి విచారణ జరిపి నివేదిక సమర్పించాలని డీఎల్పీవో వెంకటరమణను కోరారు. మంగళవారం ఆయన పరిశీలించారు. గతంలో సొసైటీ భవనం ఉండేదని, పంచాయతీరాజ్ అధికారుల అనుమతితో తొలగించినట్లు రైతులు వివరించారు. నివేదికను సొసైటీ అధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు.

ప్రమాదాల మలుపు

పొదలకూరు నుంచి పులికల్లు మార్గంలోని మొగళ్లూరు గ్రామంలోని మలుపు వద్ద పిచ్చి మొక్కలు కమ్మేయడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో గమనించక ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి మలుపు వద్ద చెట్లను శుభ్రం చేయాలని విన్నవిస్తున్నారు. – **న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్**

నిర్లక్ష్యం.. నిరుపయోగం



తోటపల్లిగూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరికరాలు నిరుపయోగంగా మారాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెవెన్యూ అధికారులసమీక్ష, వాతావరణం అంచనా వేయడం కోసం ప్రభుత్వం ఇంటర్నెట్ తదితర అవసరాలకు కోసం పరికరాలు ఏర్పాటు చేశారు. అధికారులు పర్యవేక్షణ లోపించడంతో నిరుపయోగంగా మారాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. – **న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు**

ఇలాగైతే సాగునీరందేదెలా..

కోవూరు మండల పరిధిలో వేలాది ఎకరాలకు సాగునీరందించే వేగూరు కాలువలో గుర్రపు డెక్క పేరుకుపోయింది. కోవూరు నుంచి వచ్చే కాలువలో కొంత వరకు తీసి వదిలేశారు. నీటిపారుదల శాఖ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. సమీపంలోని సాగునీరందక రైతులు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కాలువ పూడిక తీయించాలని రైతులు విన్నవిస్తున్నారు.– **న్యూస్‌టుడే, కోవూరు**

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఆత్మకూరు, మనుబోలు న్యూస్‌టుడే: మహిమలూరు వాకాటి నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో మంగళవారం సైన్స్ ఫెయిర్ పోటీలు నిర్వహించారు. వీరంతా 20వ తేది జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ● మనుబోలు బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌ను ఎంఈవో నరేశ్‌కుమార్ పరిశీలించారు.

మనుబోలులో పరిశీలిస్తున్న ఎంఈవో

విద్యుత్తు తీగలు సరిచేయరూ

కోవూరు బిట్-1 పరిధిలోని విఘ్నేశ్వరపురం ప్రాంతంలో కొన్ని రోజులుగా విద్యుత్తు తీగ తెగిపడింది. స్తంభం సమీపంలోనే గిరిజన కుటుంబాలు నివాసముంటున్నాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డిస్కం అధికారులు స్పందించి వెంటనే తీగలు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.– **న్యూస్‌టుడే, కోవూరు**

చాముండేశ్వరి హుండీ కానుకలు రూ.4.65 లక్షలు

ఇందుకూరుపేట : ఇందుకూరుపేట మండలం గంగపట్నంలోని చాముండేశ్వరి అమ్మవారికి హుండీ ద్వారా రూ.4.65 లక్షలు ఆదాయం సమకూరింది. మంగళవారం ఆలయ ధర్మకర్తలు, భక్తుల సమక్షంలో జరిగిన లెక్కింపులో గొలగమూడి వీరాంజనేయ స్వామి ఆలయ ఈవో మాధవి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ భేష్

పొదలకూరు, సంగం, న్యూస్‌టుడే : పొదలకూరు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి సదరన్ సైన్సుఫేర్ నిర్వహించారు. ఇందులో మండలంలోని 11 పాఠశాలల నుంచి విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించారు. పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి కార్తీక్ బృందం తయారు చేసిన 'పంట రక్షణ వ్యవస్థ' ప్రయోగం, నావూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని శ్రీలత 'కోడిగుడ్డు తొక్కతో ఎరువులు, మాత్రలు' తయారు చేసిన ప్రయోగాలను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఎంఈవో శోభనాద్రి తెలిపారు. ● సంగం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు విద్యార్థులకు గణితం క్విజ్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. విద్యార్థులను వేర్వేరు జట్లుగా చేసి, చతుర్విధ ప్రక్రియలతో పాటు, వేగంగా సమాధానం చెప్పడం, పలువురు శాస్త్రజ్ఞుల పేర్లు చెప్పడం వంటి ప్రశ్నలతో నిర్వహించారు. 20 మార్కులు సాధించిన జట్టును విజేతగా ప్రకటించారు.

వైకాపా నాయకుడు దూషించారని ఫిర్యాదు

మనుబోలు, న్యూస్‌టుడే: అనుచిత వ్యాఖ్యలు చేసిన వైకాపా నాయకుడిపై చర్యలు తీసుకోవాలని కనుపూరు కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వద్దినేని మస్తాన్‌నాయుడు అన్నారు. స్థానిక వైకాపా నాయకుడు అనమాల ప్రభాకర్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని ఎస్సై రాకేశ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆయన వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

గంగపట్నం గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆర్డీవో అనూష

కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి బృందం, న్యూస్‌టుడే: గ్రామాల్లో భూసమస్యలు సత్వరం పరిష్కరిస్తామని ఆర్డీవో నాగ అనూష అన్నారు. గంగపట్నంలో మంగళవారం నిర్వహించిన 'వన్ మంత్- వన్ విలేజ్-ఫోర్ విజిట్స్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేవలం 16 సమస్యలే రావడంతో ఆర్డీవో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 5800 ఎకరాలున్న గ్రామంలో నెల క్రితం రీసర్వే పూర్తయిందన్నారు. రెవెన్యూ, తదితర సమస్యలపై సభకు విచ్చేసిన రైతులు, గ్రామస్థులను స్వయంగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ● చేజర్ల మండలం ఉలవపల్లిలో జరిగిన కార్యక్రమంలో 40 అర్జీలు వచ్చాయి. ఆర్ఐ సతీష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ●ఏఎస్‌పేట మండలం పొనుగోడులో వినతులు స్వీకరించారు. ● కోవూరు మండలం గంగవరంలో 15 వినతులు స్వీకరించారు. వాటిని త్వరలో పరిష్కరిస్తామన్నారు. తహసీల్దారు సుబ్బయ్య, ఎంపీడీవో శ్రీహరి పాల్గొన్నారు. ● విడవలూరు పరిధిలో నాలుగు వినతులు వచ్చాయని తహసీల్దారు చంద్రశేఖర్ తెలిపారు ● పొదలకూరు మండలం మర్రిపల్లిలో పలు వినతులు రాగా జిల్లా స్థాయి అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సి ఉందని మండల అధికారులు పేర్కొన్నారు. ● మనుబోలు మండలం వడ్లపూడిలో వినతులు స్వీకరించారు. ●వెంకటాచలం మండలంలోని నాగులవరంలో తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొని వివిధ సమస్యలపై మొత్తం 34 అర్జీలు స్వీకరించారు. ● తోటపల్లిగూడూరు మండలం కోడూరులో తహసీల్దారు సుధీర్ మాట్లాడుతూ నాలుగు సార్లు గ్రామంలో పర్యటించి సమస్యలు గుర్తించి శాశ్వతపరిష్కారం చూపుతారని పేర్కొన్నారు.

మర్రిపల్లిలో పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

జిల్లాలోనే కొనసాగుతామని ఏకగ్రీవ తీర్మానం

సైదాపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఐకాస నాయకులు

కలువాయి, సైదాపురం, న్యూస్‌టుడే: కలువాయిని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని మంగళవారం ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. కలువాయి మండలాన్ని ఆత్మకూరు డివిజన్‌లో, నెల్లూరు జిల్లాలో ఉంచాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ●నెల్లూరు ముద్దు.. తిరుపతి వద్దు అంటూ జడ్పీ ప్లస్ పాఠశాల విద్యార్థులు అన్నారు. కలువాయిలో ఐకాస సభ్యులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ● సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే ఉంచాలని కోరుతూ ఐకాసా ఆధ్వర్యంలో రిలేదీక్షలు ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దారుకు వినతి పత్రం అందించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహం వద్ద రిలేదీక్షలో పాల్గొన్నారు.

డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: చేజర్ల మండలం నడిగడ్డ అగ్రహారం దళితులు డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. గ్రామంలో గొర్రెలు మేపుకొనే విషయంలో ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం నెలకొంది.దీనిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం చేయడంలేదని మంగళవారం డీఎస్పీ కార్యాలయం ఎదుట బైఠాయించారు. దీనిపై డీఎస్పీ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ సంఘటనపై అప్పట్లోనే కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయం - బత్తులపల్లి

బహిరంగ వేలం తేది : 15-12-2025

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, బత్తులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల మజరా గ్రామమైన **భోగసముద్రం చెరువులో 1435** ఫసలికి సంబంధించి చేపలు చెరువు వేలం పాటను **తేది : 22-12-2025, మధ్యాహ్నం 2.30** గంటలకు భోగసముద్రం గ్రామము నందు గల జెండాచెట్టు వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతీ నియమ నిబంధనలు అనుసరించి ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలసిందిగా తెలియజేయడమైనది. వివరములకు కార్యాలయం పనివేళలో సంప్రదించగలరు.

సం/- **పంచాయతీ కార్యదర్శి**, బత్తులపల్లి గ్రామ పంచాయతీ, పొదలకూరు మండలం, సెల్ : 79813 20282

న్యూస్‌టుడే, కోవూరు, ఇందుకూరుపేట

ఇష్టానుసారం నిర్మాణం.. వాహనదారులకు నరకం

కనీస నిబంధనలు పాటించకుండా సూచికలు లేకుండా ఇష్టానుసారంగా వేగ నిరోధకాలు వేస్తున్నారు.. వీటి వల్ల వాహనాలు, ఒళ్లు రెండూ గుల్లవుతున్నాయని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. కొందరు చూసుకోకుండా వీటిపై వెళితే అదుపుతప్పి పడిపోతున్నారు. పలువురు గాయాలపాలై ఆసుపత్రుల్లో చేరుతున్నారు.. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు గ్రామాల్లో సిమెంట్ రహదారుల్లో ఎవరి ఇంటి ముందు వారు ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు. దీంతో వీటిపై ప్రయాణించేందుకు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోవూరు, బుచ్చి, నార్త్‌రాజుపాళెం, పడుగుపాడు, ఇనమడుగు, దామరమడుగు, రేబాల, వెంకటాచలం, కసుమూరు, మనుబోలు, కొత్తూరు, నరుకూరు, రాపూరు, సైదాపురం, కలువాయి, పొదలకూరులోని పలు గ్రామాల్లో ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారని అధికారులు పరిశీలించి తొలగించాలని పలువురు కోరుతున్నారు.

● వేగ నిరోధ కాల నిర్మాణానికి నిబంధనలకు ఇండియన్ రోడ్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) విధానాన్ని కచ్చితంగా పాటించాలి. వాహనాల బంపర్లకు తగలకుండా ఉండాలి. ●పది సెంటీ మీటర్ల ఎత్తు, 3.7 మీటర్ల పొడవు, 1.7 మీటర్ల రేడియస్(వ్యాసార్థంలో) నిర్మించాలి. ● వేగ నిరోధకానికి 40 మీటర్ల ముందుగానే సూచికలు పెట్టాలి. ● ఒకే రహదారిలో రెండింటిని వేయకూడదు. ఒక వేళ ఏర్పాటు చేయాల్సి వస్తే వాటి మధ్య దూరం 100 నుంచి 150 మీటర్లు ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

అధికారుల అనుమతి లేకుండా..

● పట్టణాలు, గ్రామాల్లో ఒక రోడ్డు ఉంటే అందులో పలుచోట్ల ఎటువంటి అనుమతులేకుండా వీటిని నిర్మిస్తున్నారు. ● జాతీయ రహదారులపై వీటిని నిర్మించకూడదు. ● ప్రధాన రహదారిలో చిన్న మార్గాలు కలిసే ప్రాంతం, జంక్షన్ల వద్ద ఏర్పాటు చేయాలి. ● విద్యా సంస్థలు, వైద్య కళాశాలలు, వంతెనలు, మలుపులు ఉన్న చోట నిర్మించాలి. ● నివాసాలు ఎక్కువగా ఉండే ప్రాంతాల వద్ద వీటిని వేయాలి.

కోవూరులో శ్రీనివాస థియేటర్ వీధిలో వేగ నిరోధకం

ఉత్తరక్రియలు

మా తండ్రి **డబ్బుగుంట గోపాలయ్య** గారు
తేది: 4-12-2025
గురువారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు
శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే. డబ్బుగుంట గోపాలయ్య గారు
కంటేపల్లి మాజీ సర్పంచ్,
వెంకటాచలం మండలం, నెల్లూరు జిల్లా.

కుమారులు
ఆచార్య డి.వి.శ్రవణ్‌కుమార్
డబ్బుగుంట రజనీకాంత్
మరియు
కుటుంబ సభ్యులు

Cell: 89191 78955, 98493 13466

పెద్దకర్మ: తేది: 18-12-2025 గురువారం ఉ: 10 గంటలకు డోర్ నెం.25-1-1176, గోమతి నగర్, 2వ వీధి, లేక్‌వ్యూ విహార్ అపార్ట్‌మెంట్ ప్రక్కన గల మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

స్వామివారికి నివేదన సమర్పిస్తున్న అర్చకులు

నరసింహస్వామికి మహా నివేదన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామికి ధనుర్మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి సహస్రనామార్చన, నివేదన, తిరుప్పావై పఠనంతో పాటు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శంకర్‌రెడ్డి, ఈవో గోపి పాల్గొన్నారు.

కనులపండువగా కాత్యాయని వ్రతం

నెల్లూరు(దర్గామిట్ట), న్యూస్‌టుడే: నెల్లూరు దర్గామిట్టలోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో మంగళవారం కాత్యాయని వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ మండపంలో పూజలు జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు వ్రత మహిమలు వివరించారు. ఆలయ ఈవో జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

పూజలు అందుకున్న అమ్మవారు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం
80085 50332
80085 74001

సమస్య: కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీ మసీదు ముందు వీధిలోని నాలుగు రోడ్ల కూడలిలోఉన్న స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. పది రోజులుగా వీధిలో చీకటి నెలకొంది. – శక్తి, స్థానికుడు

? మూలాపేట పెన్షన్ లైనులో ఎస్‌బీఐ2/3 స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. పది రోజుల క్రితం లైటును వేశారు. మళ్లా వెలగడం లేదు. –జిలానిబాషా, స్థానికుడు

? వేదాయపాలెం నిప్పో ఫ్యాక్టరీ గేటు ఎదురు స్తంభానికి దీపం వెలగడం లేదు. – రాము

✓ పరిశీలించి విద్యుద్దీపం వెలిగేలా చర్యలు చేపడతాం. – ముజాహిద్దీన్, డీఈ

? పీఎంఆర్‌నగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా తిరుగుతున్నాయి. ప్రజలు భయాందోళన చెందుతున్నారు. – లక్ష్మయ్య

? నగరంలోని ఎన్టీఆర్ నగర్ సద్భావనగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – వెంకటేశ్వర్లు

✓ కుక్కలను పట్టుకునేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? రామలింగాపురం ప్రాంతంలో మున్సిపల్ పారిశుద్ధ్య కాలువ చెత్తాచెదారాలతో పేరుకుపోతున్నాయి. – రాజు, స్థానికుడు

✓ చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ కవితారాణి, ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జాతీయస్థాయి అండర్-19 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం పినాకిని లైన్స్‌క్లబ్ కార్యాలయంలో రాయల్ లియో క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ మాట్లాడుతూ 39వ జాతీయ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఆగ్రాలో జరగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి లీలాధర్‌రెడ్డి, నిర్వాహక కార్యదర్శి విజయ్‌కుమార్, రాయల్ లియోక్లబ్ ప్రెసిడెంట్ మేఘన తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి సండే మార్కెట్ పునఃప్రారంభం

నెల్లూరు(వీఆర్సీనగర్): రోడ్డు మరమ్మతుల్లో భాగంగా 24 రోజులుగా సండే మార్కెట్‌ను మూసివేశామని తిరిగి ఈ నెల 21న పునఃప్రారంభిస్తున్నట్లు నెల్లూరు పట్టణ రోడ్డు మార్జిన్ వ్యాపారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ హనీఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

16,612 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: రబీ సీజన్‌లో సాగుకు సంబంధించి ఈనెల 31వ తేదీ వరకు 19వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ప్రస్తుతం 16,612 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నట్లు జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేదని, రైతులు ఎరువులను కొనుగోలు చేసే సమయంలో బస్తాపై ముద్రించిన ఎమ్మార్పీని పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, ఎక్కువ ధరలకు విక్రయించినా, మళ్లింపునకు పాల్పడినా చర్యలు తీసుకుంటామన్నారు.

నేరాలకు నిలయం.. ఏదీ పోలీసుల అభయం?

భగత్‌సింగ్ కాలనీలో ప్రారంభం కాని పోలీసు అవుట్‌పోస్టు

● నగరంలోని వెంకటేశ్వరపురం జనార్దన్‌రెడ్డి కాలనీ టిడ్కో గృహాల్లో నివాసం ఉంటున్న నిందితుడిని ఇటీవల నవాబుపేట పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై హత్య కేసుతో పాటు ఇతర కేసులు ఉండటంతో పీడీ యాక్ట్ నమోదు చేశారు.

● వెంకటేశ్వరపురం సెంటరులోనే ముగ్గురు మద్యం తాగి కింద పడిపోతే సాయం చేసేందుకు వచ్చిన వ్యక్తిపై కీచైన్‌తో దాడికి పాల్పడ్డారు. వీరంతా భగత్‌సింగ్ కాలనీలో నివాసం ఉంటున్నారు.

● ఈ రెండు ఘటనలే కాదు. నిత్యం ఎన్నో జరుగుతున్నాయి.

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

నగరంలోని వెంకటేశ్వరపురంలో ఇటీవల కాలంలో వివాదాలు, గొడవలు ఎక్కువగా జరుగుతున్నాయి. జనార్దన్‌రెడ్డి కాలనీ, భగత్‌సింగ్ కాలనీల్లో శాంతిభద్రతలు క్షీణించాయి. స్థానికంగా ఉండే కొందరు ఆకతాయిలు, యువకులు, మందుబాబులు నిత్యం గొడవలు చేస్తుంటారు. మద్యం మత్తులో హత్యాయత్నాలు జరిగాయి. హత్యలూ జరిగిన ఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలోనే స్థానికంగా ఓ అవుట్ పోస్టు ఉంటే శాంతిభద్రతలు కొంతవరకు అదుపులో ఉంటాయనేది పోలీసుల భావన. అందుకు నగరంలోని భగత్‌సింగ్ కాలనీలో రూ.8లక్షలు వెచ్చించి పోలీసు అవుట్ పోస్టు ఏర్పాటు చేశారు. నగరంలో తొలి పోలీసు అవుట్ పోస్టు ఇది.. నగరపాలక సంస్థకు చెందిన ఒక పంపు హౌస్ మాదిరి ఉంది. అందులో ఏర్పాటు చేశారు. హడావుడిగా నిర్మాణాలు చేపట్టారు. ఏడాది గడిచినా నేటికీ ప్రారంభం కాలేదు. ప్రారంభించేందుకు అధికారులకు సమయం లేకపోవడం గమనార్హం.

ప్రారంభానికి నోచుకోని అవుట్ పోస్టు

24 గంటలూ విధుల్లో..

ఇక్కడ 1+2 సిబ్బందిని ఏర్పాటు చేసేలా నిర్ణయించారు. 24 గంటలూ వీరు విధుల్లో ఉంటారు. ఎస్సైతో పాటు హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుళ్లు ఉండేలా నిర్ణయించారు. స్థానికంగా పోలీసుల నిఘా ఉంటే భయం ఉంటుందనే ఆలోచనతోనే ఏర్పాటు చేసి.. పోలీసు స్టేషన్ మాదిరి వాతావరణాన్ని కల్పించారు. అయితే ప్రారంభానికి నోచుకోలేదు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ప్రారంభిస్తే.. ఈ ప్రాంతంలో నేర ఘటనలు తగ్గి ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందని స్థానికులు తెలిపారు.

పరీక్షల భయం వీడండి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు హరిత

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలకు సిద్ధం కావాలని డాక్టర్ హరిత పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో విద్యానైపుణ్యాలు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెంపొందించుకోవడం, పరీక్ష నైపుణ్యాలపై అవగాహన సదస్సును నెల్లూరు పుర మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్ కన్వీనర్ కె.డోమినిక్‌రెడ్డి, అధ్యక్షులు రమేష్‌బాబు, ట్రెజరర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆమంచర్లలో గ్రామ సమస్యల పరిష్కార వేదిక నేడు

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్లలో బుధవారం గ్రామ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కృష్ణప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. భూ, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలపై అర్జీలు ఇవ్వాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాయితీపై వరి విత్తనాల పంపిణీ

నెల్లూరు(గ్రామీణం): నెల్లూరు రూరల్ మండలం వెల్లంటి, గొల్లకందుకూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎస్వీ నాగమోహన్ మాట్లాడుతూ.. రైతులు వరి నాట్లేటప్పుడు ముందుగా దుక్కిలో ఎకరానికి ఒక డీఏపీ కట్ట వేసుకోవాలని తెలిపారు. ఎకరానికి మూడు కట్ల యూరియాను వాడుకోవాలన్నారు. అనంతరం ఇటీవల నారుమడులు నష్టపోయిన రైతులకు రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విస్తరణ అధికారులు సురేష్, కరుణ్య తదితరులు పాల్గొన్నారు.

క్విజ్‌లో రాణించి.. బహుమతులు సాధించి

బహుమతులు అందుకుంటున్న విజయకృష్ణ స్కూల్ విద్యార్థులు.. బహుమతులు సాధించిన రోషిణి రత్నం స్కూల్ విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని పలు పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభా పాటవ పోటీలు' జరిగాయి. అందులో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. మూలాపేట విజయకృష్ణ స్కూల్‌లో జరిగిన పోటీల్లో బి.శివతేజ గణేష్ ప్రథమ, టి.చైత్ర ద్వితీయ, కె.కార్తికేయ తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల కరస్పాండెంట్ విజయనిర్మల, డైరెక్టర్లు వెంకటరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు.

● నగరంలోని రోషిణి రత్నం స్కూల్లో జరిగిన పోటీల్లో వై.నీహారిక ప్రథమ, వి.సుకృతారెడ్డి ద్వితీయ, విప్రథితరెడ్డి తృతీయ బహుమతులు సాధించారు. వీరికి ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.మణిమాల, ఉపాధ్యాయులు రాధిక, జిలానీబేగం, జరీనాతాజ్ బహుమతులు అందజేశారు.

వృథాగా స్తంభం.. రాకపోకలకు ఆటంకం

నెల్లూరు మినీ బైపాస్‌రోడ్డులోని సప్తగిరి కాలనీ సుబ్బరాజు లేఅవుట్‌లో విద్యుత్తు స్తంభం వృథాగా మారింది. సిమెంటు రోడ్డు నిర్మించే సమయంలో గుత్తేదారులు స్తంభాన్ని పక్కకు జరపకుండా అలాగే వేశారు. ఇటీవల నూతనంగా రోడ్డు పక్కన స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్తు తీగలను మార్చారు. అప్పటి నుంచి ఆ స్తంభం రోడ్డు మధ్యలో అడ్డుగా మారింది. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

రహదారి మురుగుమయం

నెల్లూరు నగరం వాహబ్‌పేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి మురుగు నీరు లీకవుతోంది. దీంతో రహదారంతా మురుగుమయంగా మారుతుండటంతో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు అసౌకర్యానికి గురవుతున్నారు. గత పది రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని వారు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

బాగుచేస్తే ఉపయోగంలోకి..

నెల్లూరు నగరం మూలాపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం దక్షిణ మార్గం వద్ద బోరు పూర్తిగా పక్కకు ఒరిగిపోయింది. కొన్నిరోజులుగా ఇలాగే ఉందని భక్తులు చెబుతున్నారు. వినియోగంలోకి తెస్తే ఉపయోగ పడుతుందని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (బారకాసు)

ఇక్కడ జరభద్రం

నగరంలోని రెండు రోడ్లు కలిసే చోట పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద నుంచి ఏకే నగర్‌కు వెళ్లే రోడ్డు భారీ ఎత్తున గంతలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య నెలరోజుల నుంచి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా రోడ్డుకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

కలుషితం.. కలవరం

గతంలో జల రవాణాకు ఉపయోగించిన బకింగ్‌హాం కాలువ నేడు కాలుష్యంగా మారింది. ఆక్రమణలతో కుచించుకుపోగా.. మురుగునీటిమయంగా చేశారు. చేపలు, రొయ్యల చెరువుల యజమానులు వృథా జలాలు అందులోకి వదులుతున్నారు. దాంతో కలుషితం అవుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. – ఈనాడు, నెల్లూరు

ఘనంగా ప్రీ క్రిస్మస్ సంబరాలు

సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు (ఏసీ నగర్), న్యూస్‌టుడే: క్రిస్మస్ పండగను పురస్కరించుకుని నగరంలోని వీఆర్‌సీ క్రీడామైదానంలో ప్రీ క్రిస్మస్ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పాటలతో సందడి చేశారు. భక్తుల నుద్దేశించి హోసన్నా మినిస్ట్రీస్ నిర్వాహకులు, పాస్టర్ జాన్ వెస్లీ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు బర్నబాస్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

టీబీ లక్షణాలు ఉంటే ఉచితంగా మందులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: నగరంలోని రెయిన్‌బో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కె ఖాదర్‌వలి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగుల్లో ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, బరువు తగ్గిపోవడం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే వారిని వెంటనే ప్రభుత్వ టీబీ ఆసుపత్రికి పంపాలని తెలిపారు. ఆరు నెలలపాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు.

డీడీవో ద్వారా ఫిర్యాదులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు, బోధనేతర సిబ్బంది వ్యక్తిగత, సర్వీసు నిబంధనల(రూల్స్)కు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు ఉంటే డీడీవో ద్వారా రాతపూర్వకగా తెలియజేయాలని డీఈవో ఆర్ బాలాజీ రావు ప్రకటనలతో తెలిపారు. పరిష్కరించని పక్షంలో డీఈవో, పాఠశాల ప్రాంతీయ సంయుక్త సంచాలకులకు రాతపూర్వకంగా తెలియ జేయాలని, నేరుగా కమిషనర్‌కు, విద్యాశాఖ మంత్రికి, గౌరవ న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదిస్తే వారిమీద సీసీఏ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పడి దీపాలతో విశేష పూజలు

నెల్లూరు(జడ్పీ),న్యూస్‌టుడే: అయ్యప్పస్వామికి పడి దీపాలతో విశేష పూజలు నిర్వహించారు. నెల్లూరులో వేదాయపాళెంలో వెలసిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా మండల పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ముందుగా స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

తెరపై ఈనాడు

పార్వీ సినిమాస్ (ఎం.I) షెడ్యూల్ : స్క్రీన్ 2.. అఖండ-2 (తెలుగు) పార్వీ సినిమాస్ (స్పైస్) స్క్రీన్ 2. ధురంధర్ (హిందీ), కిస్ కిస్కో ప్యార్ కరూన్ (హిందీ) స్క్రీన్ 3 మోగ్లీ (తెలుగు) స్క్రీన్.5 అఖండ-2 (తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్..1..అఖండ-2 (తెలుగు) స్క్రీన్..2..అఖండ-2 (తెలుగు) స్క్రీన్..3. మోగ్లీ (తెలుగు), కిస్ కిస్కో ప్యార్ కరూన్ (హిందీ) స్క్రీన్..4.. డ్రైవ్ (తెలుగు), ధురంధర్ (హిందీ)

అప్రమత్తతే ముఖ్యం

అధికారుల సూచనలు వింటున్న బాలికలు

నెల్లూరు (జడ్పీ): బాలికలు అప్రమత్తంగా ఉండాలని, వేధించే వారిపై వెంటనే సమాచారం ఇవ్వాలని మహిళా అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది విద్యార్థినులకు సూచించారు. మంగళవారం బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని నవాబుపేట బి.వి.ఎస్.స్కూలులో శిశు సంక్షేమశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకున్నవారికి, చేసిన వారికి, ప్రోత్సహించిన వారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు శాఖ నుంచి శ్రీహరిబాబు, రాంబాబు, సీపీవోలు సమత, రామారావు, ఎంఈవో తిరుపాలు, పి.విజయ, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణ అధికారిగా నాగార్జునరావు

నాగార్జునరావును సత్కరిస్తున్న ఏపీ హంస నాయకులు

నెల్లూరు (మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి జిల్లా ఫైలేరియా అధికారిగా ఉద్యోగోన్నతి పొందిన నాగార్జునరావును నగరంలోని హరనాథపురం వద్ద మంగళవారం ఏపీ హంస నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హంస జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు మాట్లాడుతూ హెల్త్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరి, వైద్య శాఖలో ఉత్తమ సేవలు అందించి.. ఫైలేరియా అధికారిగా ఉద్యోగోన్నతి పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో హంస జిల్లా కార్యదర్శి కమల్ కిరణ్, నాయకులు పుల్లారెడ్డి, మజార్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వణికిస్తున్న చలి..

తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

జిల్లాలో ఇలా..

తేదీ డిసెంబరు	కనిష్ఠం	గరిష్ఠం
10	21.2	29.6
11	21.0	30.1
12	20.8	30.6
13	19.6	30.0
14	20.8	29.6
15	21.0	29.4

జిల్లా ప్రజలు ఓ వైపు చలి గాలులతో ఉక్కిరిబిక్కిరి అవుతుండగా.. మరో వైపు పొగమంచు కమ్ముకుని అనారోగ్యం పాలవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ప్రభావం పడుతోంది. చల్లటి గాలులతో జ్వరం, జలుబు, దగ్గు, ఆయాసం తదితర వ్యాధులు ఎక్కువగా నమోదవుతున్నాయి. వృద్ధులు, ఆస్తమా ఉన్నవారు ఆయాసంతో ఇబ్బందులు పడుతూ ఆసుపత్రుల్లో కృత్రిమ ఆక్సిజన్ తీసుకుంటున్నారు. శీతల వాతావరణం కారణంగా ఎక్కువగా పిల్లలు శ్వాస సంబంధిత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ 200 మంది వరకు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులకు వస్తుంటే.. ఇందులో 40 నుంచి 60 మంది జలుబు, దగ్గు, ఊపిరి తీసుకునేందుకు ఇబ్బందిపడే వారు ఉంటున్నారు. సాయంత్రం 5 గంటల తరువాత చలి వణికిస్తోంది. పొగమంచు కూడా దట్టంగా పడుతోంది. ఉదయం ఎనిమిది గంటలకు కూడా మంచు తగ్గడం లేదు. పిల్లలు మాస్క్ వేసుకుని, స్వెట్టర్లు ధరించి పుస్తకాల సంచులు భుజానికెత్తుకుని ట్యూషన్లకు వెళుతున్నారు. చిరు వ్యాపారులు చలిలోనే ఇబ్బందులు పడుతున్నారు.

నెల్లూరు వాకర్స్‌రోడ్డులో కమ్ముకున్న మంచు

సేవా కార్యక్రమాలతో గుర్తింపు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉప ప్రిన్సిపల్ హజరత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి అంకిత భావంతో దేశ సేవలో పాల్గొనాలని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి చంద్రమోహన్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తడబ్బా ఏర్పాటు చేయాలి

నెల్లూరు (టౌన్), న్యూస్‌టుడే : నగరంలోని దర్గామిట్ట, ఏకే నగర్‌లో చర్చి సమీపంలో ఇనుప చెత్తడబ్బా శిథిలావస్థకు చేరింది. చెత్త వీధిలోకి వస్తూ స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు నూతన చెత్త డబ్బా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలిస్తున్న జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండ్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల్లూరు ఆర్టీసీ ప్రధాన, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రధాన బస్టాండ్ ప్రాంగణంలోకి మురుగునీరు చేరి అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించారు. పారిశుద్ధ్య సమస్యపై ఆర్టీసీ ఆర్ఎం షమీమ్, మున్సిపల్ ఇంజినీర్ శేషగిరిరావు, ఆర్టీసీ ఇంజినీరింగ్ అధికారి వెంకటేశ్వరరావును పిలిపించి అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అనుగుణంగా పరిశుభ్రతను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటనపై బాలాజీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. రామలింగాపురంలో పోలమ్మ(45) తన కుమార్తె, కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. మూడేళ్ల క్రితం ఆమెకు రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయమైంది. ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నా ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉంది. ఈ నెల 13న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు జిల్లా ప్రభుత్వాస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి కుమార్తె రాణి ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల వలయంలో యడ్లవారివీధి

న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

నెల్లూరు నగరంలోని యడ్లవారివీధిలో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ట్రంకురోడ్డు, కలెక్టరేట్‌కు నడుమ ఈ వీధి ఉంది. నగరంలోని ప్రధాన కార్యాలయాలకు చెంతనే ఉన్నా.. సమస్యలు అలాగే ఉన్నాయి. ఇటీవలకాలంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందినా.. ఇంకా వసతులు సమకూరాల్సి ఉంది. ప్రధాన సమస్య ఇరుకుగా ఉన్న వీధులే. మెయిన్‌రోడ్డు ప్రారంభంలోనే రోడ్డు అంతా బద్దలుగా పగిలిపోయి ఉంది. రోడ్డు మధ్యలో ఇసుక పోసినా.. అడిగేవారు లేకపోవడంతో అలాగే వదిలేశారు.

రాకపోకలకు ఇక్కట్లు

ఇక్కడ ఉన్న చిన్న చిన్న వీధుల్లోకి కార్లు, ఆటోలు వచ్చేస్తున్నాయి. దీంతో ఇతర వాహనాల ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. స్థానికంగా ఉన్న తాగునీటి బోరు మలుపు మార్గంలో ఉండి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. మరో బోరు మరమ్మతులకు గురయిందని స్థానికులు చెబుతున్నారు. అయినా పట్టించుకునేవారు లేరు. ప్రధాన వీధుల్లోనే చెత్తాచెదారాలు ఉదయం 11గంటలకు కూడా దర్శనమిస్తున్నాయి. పలుప్రాంతాల్లో వీధిలైట్లల్లో వెలుగులు తగ్గిపోయినా స్థానిక సచివాలయ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంటింటా చెత్తసేకరణకు నగరపాలక సిబ్బంది రావడం లేదని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. ప్రధానంగా స్థానికంగా ఉన్న కేవీఆర్ పాఠశాల చంటిరెడ్డి వారి వీధిని మొత్తం గతంలో మూసేశారని, ఆ రోడ్డును తిరిగి ప్రారంభించి, ప్రయాణికులకు రాకపోకలకు వీలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. ఇటీవల నిర్మాణాలు చేసిన స్థానిక దుకాణదారులు అక్కడి చెట్లను కొట్టివేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నగరపాలక అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

మలుపు మార్గంలో బోరు

CHANGE OF NAME
I, RAJANI RATHORE (Old Name) has changed my Name to RATHORE RAJNI PRAVEEN KUMAR (New Name) W/o Praveen Kumar Rathore Resident of 16-4-1839, 1st Floor, Rohininagar, Haranathapuram, Nellore, SPSR Nellore District, Andhra Pradesh-524003.

CHANGE OF SURNAME
I, TIPPIREDDY LAKSHMAMMA (Old Surname), Resident of Surayapalem Village,Podalakuru Mandal,SPSR Nellore District, A.P-524309. hereby declare that I have changed my surname as THIPPIREDDY LAKSHMAMMA (New Surname) W/o Late Ramireddy Henceforth, I will be known as THIPPIREDDY LAKSHMAMMA

CHANGE OF SURNAME
I, TIPPIREDDY PADMANABHA REDDY (Old Surname), Resident of D.No.16-2-393,Srinivasa Agraharam, Nellore City - 524001,SPSR Nellore District,A.P. hereby declare that I have changed my surname as THIPPIREDDY PADMANABHA REDDY (New Surname) S/o Late Ramireddy Henceforth, I will be known as THIPPIREDDY PADMANABHA REDDY

CHANGE OF SURNAME
I, TIPPIREDDY NEELIMA (Old Surname), Resident of D.No.16-2-393,Srinivasa Agraharam, Nellore City - 524001,SPSR Nellore District,A.P. hereby declare that I have changed my surname as THIPPIREDDY NEELIMA (New Surname) W/o Padmanabha Reddy Henceforth, I will be known as THIPPIREDDY NEELIMA

CHANGE OF SURNAME
I, TIPPIREDDY KOUSHIK REDDY (Old Surname), Resident of D.No.16-2-393,Srinivasa Agraharam, Nellore City - 524001,SPSR Nellore District,A.P. hereby declare that I have changed my surname as THIPPIREDDY KOUSHIK REDDY (New Surname) S/o Padmanabha Reddy Henceforth, I will be known as THIPPIREDDY KOUSHIK REDDY

CHANGE OF SURNAME
I, TIPPIREDDY KRUTHIKA (Old Surname), Resident of D.No.16-2-393,Srinivasa Agraharam, Nellore City - 524001,SPSR Nellore District,A.P. hereby declare that I have changed my surname as THIPPIREDDY KRUTHIKA REDDY (New Surname) D/o Padmanabha Reddy Henceforth, I will be known as THIPPIREDDY KRUTHIKA REDDY

(c) eenadu

ఈనాడు శ్రీ సత్యసాయి

బుధవారం డిసెంబరు 17, 2025



ఆలయాల వరుస కట్ట

అనంత నగరంలోని పాతూరు సమీపాన తాడిపత్రి మార్గంలో వెళుతుంటే పొడవైన భారీ చెరువు కట్ట కనిపిస్తుంది. ఇది సాధారణ కట్ట కాదు.. ఆధ్యాత్మికత, ఆహ్లాదాన్ని పంచే ప్రత్యేక ప్రాంతం. ఒకేచోట ఏకంగా 24 హిందూ దేవాలయాలు, ఒక దర్గా ఉండటం విశేషం. ప్రధానంగా వరసిద్ధి వినాయకుడు, శిర్డీ సాయిబాబా, అయ్యప్ప, ఆంజనేయుడు, నాగుల పెద్దమ్మ, రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మి తదితర దేవతామూర్తుల క్షేత్రాలు వరుసగా ఉంటాయి. ఈప్రాంతం నిత్యపూజలు, సంకీర్తనలు, భజనలు భక్తిభావంతో అలరారుతోంది. ఇక్కడి హజరత్ సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్‌షా ఖాద్రీ దర్గాకు ముస్లిం సోదరులు వస్తుంటారు. బుక్కరాయలు తవ్వించిన ఈ చెరువు జలకళతో ఉంటుంది. దీన్ని ముసలమ్మ కట్టగా కూడా పిలుస్తుంటారు. ఆలయాల వరుసతో ఆధ్యాత్మిక చింతన, కట్ట కింద జలసవ్వడులు ఆహ్లాదకర వాతావరణాన్ని పంచుతోంది. - **న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం**

ఖాద్రీశుడి హుండీ ఆదాయం రూ. 1.17 కోట్లు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ హుండీ కానుకలను మంగళవారం లెక్కించినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు ప్రక్రియ కొనసాగింది. 70 రోజుల్లో భక్తులు హుండీలో నగదు రూ.1.17కోట్లు, విదేశీ కరెన్సీ యూఎస్‌ఏ డాలర్లు 24, ఓమన్ రియాల్ 2, కెనడా డాలర్లు 10, శ్రీలంక రూపే 100తో పాటు 23 గ్రాముల బంగారం, 753 గ్రాముల వెండి సమర్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నరసింహరాజు, ఆలయ, బ్యాంకు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

చదివేద్దాం.. స్వయంగా

ఎస్కేయూ, న్యూస్‌టుడే: డిజిటల్ విప్లవంలో విద్యార్థులకు విజ్ఞానం అందించడానికి భారత ప్రభుత్వం 'స్వయం' యాప్ ద్వారా బోధన అందిస్తోంది. 9వ తరగతి నుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకూ తరగతి గదిలో నిర్వహించే అన్ని కోర్సులు అందుబాటులో ఉంటాయి. స్టడీ వెబ్స్ అట్ యాక్టీవ్ లర్న్ ఫర్‌ఇన్ యాస్పిన్స్ మైండ్స్‌కి సంక్షిప్త రూపమే 'స్వయం'.

ఏయే కోర్సులు ఉన్నాయంటే..

- ✦ ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) ✦ నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్‌హాన్స్ లెర్నింగ్
- ✦ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)

ప్లేస్టోర్ ద్వారా: మొబైల్‌లో ప్లేస్టోర్ ద్వారా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

ఎవరు బోధిస్తారు: ఐఐటీ, ఐఐఎం విద్యా సంస్థల్లోని ఆచార్యులు ఆన్‌లైన్‌లో బోధిస్తారు.

పరీక్షలు ఉంటాయా?: స్వల్పకాలిక కోర్సులు పూర్తి చేసిన వారికి ఆన్‌లైన్‌లోనే పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

సర్టిఫికెట్లు ఇస్తారా? : సర్టిఫికెట్లు అందజేస్తారు. వాటితో ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉంటుంది.

ఎవరు అర్హులు: బడికి వెళ్లలేని విద్యార్థుల నుంచి, ఇంజినీరింగ్, ఎంబీఏ, లా, పీజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు సైతం ఈయాప్ ద్వారా శిక్షణ పొందవచ్చు.

నాన్ టెక్నికల్ పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సులు

✦ కన్సార్టియం ఫర్ ఎడ్యుకేషనల్ కమ్యునికేషన్ (సీఈసీ) అండర్ గ్రాడ్యుయేషన్ ✦ నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) ✦ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ (ఎన్ఐఓఎస్) పాఠశాల విద్య కోర్సులు ఈ యాప్ ద్వారా అందిస్తున్నాయి. వీటితో పాటు పాఠశాలలకు వెళ్లలేని విద్యార్థులకు ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) ద్వారా బోధన, అభ్యసన నిర్వహిస్తారు. ✦ ఐఐఎంబీ మేనేజ్‌మెంట్ విద్యను, ఎన్ఐటీటీఆర్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తాయి.

అన్నీ ఉచితమే

ప్రతి విద్యార్థికి స్వయం యాప్ ఉపయోగపడుతుంది. ఇందులో కోర్సులన్నీ ఉచితంగా అందించడం విశేషం. ప్రత్యేక అర్హత ప్రమాణాలు, వయోపరిమితి కూడా లేదు. ఇందులో కోర్సులు అభ్యసించడానికి ఎలాంటి పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు.

సమావేశమైన సంఘాల సభ్యులు

ఆదర్శ సమాఖ్యలకు.. ఆర్థిక భరోసా

శ్రీసత్యసాయిలో 4
నిధులు: రూ.20 లక్షలు

నియోజకవర్గం	ఎంపికైన సమాఖ్యలు
పుట్టపర్తి	పుట్టపర్తి
ధర్మవరం	తాడిమర్రి
పెనుకొండ	సోమందేపల్లి
మడకశిర	అగళి

అనంతపురం (అశోక్ నగర్), న్యూస్‌టుడే: రోజుకొక్క రూపాయి పొదుపు చేస్తూ స్ఫూర్తిగా నిలిచిన మండల సమాఖ్యలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక దన్నుగా నిలిచింది. గ్రామాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడంలో మండల సమాఖ్యలే కీలకంగా ఉంటాయి. మంచి జరగాలనే ఉద్దేశంతో వాటికి ప్రత్యేకంగా నిధులను విడుదల చేస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించింది. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో ఆదర్శంగా ఉన్న మండల సమాఖ్యలను గుర్తించి వాటికి సెర్ప్ నివేదించిన ఒక్కో మండల సమాఖ్యకు (రాయదుర్గం మినహా) రూ.5 లక్షల చొప్పున విడుదల చేశారు.

ఆదాయంతో బలోపేతం - శైలజ, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు

మహిళా మండల సమాఖ్యలకు విడుదల చేసిన నిధులను ఆదాయం వచ్చే వాటికి మాత్రమే వినియోగించాలి. సమాఖ్యల్లోని సంఘాలకు అప్పు రూపంలోనూ ఇవ్వొచ్చు. వ్యాపారం, పంటలసాగు ఇతరత్రా వాటితో ఆదాయం సమకూర్చుకుంటే సమాఖ్యలు మరింత బలోపేతం అవుతాయి. సభ్యులు ఆర్థికంగా రాణిస్తారు.

64 గడుల యువరాజు

గ్రాండ్‌మాస్టర్ దిశగా నోబెల్ సాధన

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: నాన్న చెస్ బోర్డు కంటపడటంతో ఆసక్తి చిగురించి ఆటవైపుకు ఛాంపియన్‌గా అవతరించిన కొడుకు స్ఫూర్తి దాయక కథనం ఇది. అనంతపురం నగరానికి చెందిన సుందరరాజు, రెబక దంపతుల కుమారుడు స్టీఫెన్ నోబెల్. తండ్రి ఇంట్లో దాచిన చెస్ బోర్డు ఆరేళ్ల స్టీఫెన్ చూశాడు. ఎలా ఆడాలో చెప్పాలని మారాం చేశాడు. శిక్షకుడి అవతారమెత్తిన సుందరరాజు ఆటలో ఓనమాలు నేర్పించారు. నాలుగైదు రోజుల్లోనే నాన్నను ఓడించడంతో చెస్ అకాడమీలో చేర్పించారు. బాలుడి ఆటను గమనించిన శిక్షకులు ప్రోత్సహిస్తే అంతర్జాతీయ వేదికపై మెరుస్తాడని ఊహించారు. వారి ఊహలను నిజం చేస్తూ మంగోలియాలో ఈ ఏడాది అక్టోబరు 24 నుంచి నవంబరు 2 వరకు జరిగిన 19వ ఆసియా పాఠశాల అండర్-13 చదరంగం ఛాంపియన్‌షిప్‌లో రజత పతకంతో దేశ పతాకాన్ని రెపరెపలాడించాడు. భవిష్యత్తులో గ్రాండ్‌మాస్టర్ కావాలన్నదే లక్ష్యమంటున్న నోబెల్ ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు.

ఎత్తులకు వరించిన విజయాలు..

- ఈ ఏడాది అబుదాబి అంతర్జాతీయ టోర్నీలో అండర్-13 విభాగంలో స్వర్ణపతకం. మంగోలియాలో రజత పతకం. ఈ టోర్నీలో ఇద్దరు క్రీడాకారులు సమాన పాయింట్లు వచ్చినా, సాంకేతిక అంశాలతో స్టీఫెన్ రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది.
- కాకినాడ జిల్లా పెద్దాపురం, మదిలీపట్నంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాల్లో నిలిచాడు.

చేతులెలా వచ్చాయో..

కదిరి పట్టణం, కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ పసికందుకే మాటలొస్తే ఎముకలు కొరికే చలిలో రోడ్డు పక్కన నన్ను వదిలి వెళ్లడానికి చేతులెలా వచ్చాయని నిలదీస్తుందేమో. రోడ్డు పక్కన చిట్టి తల్లిని వదిలేసి వెళ్లిన ఘటన మంగళవారం కదిరి మండలం కాళసముద్రం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు.. ఇళ్లకు వెళుతున్న రైతులకు జాతీయ రహదారి 42 పక్కన పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన చిన్నారి శిశువు రోదన వినిపించింది. వారు పాపను గుర్తించి కదిరి గ్రామీణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సీఐ నిరంజన్‌రెడ్డి అక్కడికి చేరుకొని అంగన్‌వాడీ కార్యకర్తల సాయంతో కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నపిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ మదన్‌కుమార్ పాప ఆరోగ్య పరిస్థితిని పరీక్షించారు. ఆరోగ్యంగానే ఉందని, రెండు నుంచి మూడు రోజుల వయసు ఉండొచ్చని తెలిపారు. సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్ నిహారిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సీఐ వెల్లడించారు.

ఎందుకీ తడబాట..!

నార్పలలో హెచ్చెల్సీ కాలువ ప్రవహిస్తుంది. కాలువకు ఇరువైపులా పంటపొలాలు ఉన్నాయి. కాలువ 82 కి.మీ వద్ద వంతెన నిర్మించారు. 81 కి.మీ సమీపాన మామిడి, చీనీ తోటలున్న రైతులు వంతెన మీదుగా రాకపోకలు సాగించాలంటే రెండు కి.మీ అదనంగా వెళ్లాల్సివస్తుందని... కాలువ మధ్యలో ఇనుప కడ్డీలు, పాడైన రేకులతో వంతెనలా ఏర్పాట్లు చేసుకున్నారు. అది చాలా ప్రమాదకరంగా ఉన్నా నిత్యం అదే మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు. ఏమాత్రం తడబడినా ప్రాణాలకే ముప్పు వాటిల్లనుంది. అసలైన వంతెన వినియోగించుకుంటే శ్రేయస్కరం. - **ఈనాడు, అనంతపురం**

పాలరాతి బావులు పర్యాటక కాంతులు

రత్నగిరిలో పాలరాతిని పోలిన అందమైన బావి

హిందూపురం, రొళ్ల, న్యూస్‌టుడే:

వివరం : రాజ్యాలు అంతరించాయి..రాజులు కనుమరుగయ్యారు. వారు నిర్మించిన కోటలు, కట్టడాలు, చెక్కించిన శిల్పాలు, దేవాలయాలు, తవ్వించిన తటాకాలు, శాసనాలు చెక్కుచెదరకుండా.. మిగిలే ఉన్నాయి.

ఎక్కడ: శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం పరిధి రొళ్లమండలంలో ఉన్న రత్నగిరి. క్రీస్తుశకం 6వ శతాబ్దంలో అతి ఎత్తైన ఏకశిల కొండపై నళులు కోటను నిర్మించారు. ఆతర్వాత అనెగొంది నుంచి వచ్చిన తిప్పనాయకుని రాజ వంశస్థులు ఇందులో బావుల్ని తవ్వించి నిర్మించారు.

విశేషాలెన్నో..

రాజులు, రాణులు జలకాలాడేందుకు స్నానపు వాటికలున్నాయి. అరసరబావి, కృష్ణప్పరాజ, వేణుగోపాలస్వామి, దుర్గమ్మ, మూడ్ల గిరినాయకన, జైనర, కోనేరు, దేవదాసి బావి.. ఇలా ఎనిమిది నేటికీ చెక్కు చెదరక ఒకేచోట కనువిందు చేస్తున్నాయి. ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని ఆ రోజుల్లో పెద్దపెద్ద తెల్లరాళ్లతో బావిలోకి నాలుగు వైపులా దిగేలా రాతిమెట్లు, స్వాగతద్వారాల నిర్మాణాలు అద్భుతాన్ని తలపిస్తున్నాయి. స్తంభాలపై చెక్కిన కళాఖండాలు మదిని దోస్తున్నాయి. వీటిని కాపాడుకుంటే పర్యాటకరంగానికి ఊతమిచ్చినట్లే..

బావి లోపలి భాగంలో ఆకట్టుకునే ద్వారం

మెట్లు తీరు

రైతు చెంతకే వరి గడ్డి

ట్రాక్టర్ గ్రాసం
రూ.13 వేల నుంచి 16 వేల వరకు

పశువులకు కావలసిన గ్రాసాన్ని ఏడాదికి ఒకసారి కొనుగోలు చేసేందుకే రైతులు మొగ్గు చూపుతారు. ఇది ట్రాక్టర్ల యజమానులకు వరంగా మారింది. నంద్యాల జిల్లా కోవెలకుంట్ల, అవుకు మండలాల్లో వరిగడ్డిని ఎకరాల ప్రకారం కొందరు ట్రాక్టర్ల యజమానులు కొనుగోలు చేసి.. అక్కడే కట్టలు కట్టి వాహనాల్లో యాడికి, తాడిపత్రి మండలాలకు తరలించి విక్రయాలు సాగిస్తారు. దూరాభారం ఖర్చులు, కొంత లాభం తీసుకొని రైతులకు అందిస్తారు. అంతదూరం వెళ్లలేని రైతులు వీరి వద్ద కొనుగోలు చేస్తారు. ఎప్పుడూ ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ కొనుగోళ్లు ఈసారి డిసెంబరులోనే మొదలవడం గమనార్హం. - **న్యూస్‌టుడే, యాడికి**

విద్యార్థుల భవితకు ఆధార్!

నవీకరణకు ప్రత్యేక శిబిరాలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రతి భారత పౌరుడికి 'ఆధార్' ఎంతో కీలకం. విద్యాభ్యాసంతో మొదలుకుని సామాజిక పింఛను తీసుకునే వయోవృద్ధుడి వరకు ఈ కార్డు ప్రధాన భూమికి పోషిస్తోంది. ఎక్కడికెళ్లినా ఈ కార్డు ద్వారా చిరునామా తెలుసుకోవచ్చు. అందుకే నిర్దేశిత వయసులో విధిగా ఆధార్ కార్డును నవీకరించుకోవాలి. దీని ప్రాధాన్యం గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేక శిబిరాల నిర్వహణతో నవీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. 5-17ఏళ్ల మధ్య వయసు కల్గిన విద్యార్థుల కోసం శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందుకు ప్రత్యేక తేదీలతో షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించిందని 'ఆధార్' విభాగం జిల్లా సమన్వయకర్త నారపరెడ్డి పేర్కొన్నారు. పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. ప్రతి విద్యార్థి విధిగా ఆధార్‌ను నవీకరణ చేసుకోవాలని సూచించారు.

- **కేంద్రాలు ఎక్కడ:** గ్రామ, వార్డు సచివాలయాలు, మీ-సేవ, ఎంపిక చేసిన బ్యాంకులు, పోస్టాఫీసులు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు, ప్రభుత్వ గిరిజన గురుకులాలు.
- **శిబిరాల నిర్వహణ:** ఈనెల 16 నుంచి 20, 22 నుంచి 24వ తేదీ వరకు..

అంతా ఉచితంగానే..

ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఆధార్ నవీకరణ చేసుకోని 5-17 ఏళ్ల మధ్య వయసు కల్గిన విద్యార్థులు 1,15,746 మంది ఉన్నారు. గత నవంబరులో 24 వేల మందికిపైగా నవీకరణ చేసుకోగా.. ఇంకా 91,257 మంది మిగిలిపోయారు. వీరందరూ విధిగా సమీప ఆధార్ కేంద్రాలకు వెళ్లి వేలిముద్రలు (బయోమెట్రిక్), ఐరిస్ చేయించుకోవాల్సి ఉంది. ఐదేళ్లు పైబడిన ప్రతి పిల్లాడి ఆధార్ నవీకరణ తప్పనిసరి. ఎందుకంటే.. వేలిముద్రల్లో మార్పు ఉంటుంది.

- ప్రైవేటు మీ-సేవ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉచితంగానే చేస్తారు. ఆధార్ కార్డు తప్పనిసరి. వెంట తల్లిదండ్రులను తీసుకెళ్లాలి. వారు ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సి ఉంటుంది.

5-17 ఏళ్ల వయసుల వారి వివరాలు

విషయం	అనంత జిల్లా	శ్రీసత్యసాయి..
విద్యార్థులు	73,440	42,306
నవీకరించుకున్నవారు	12,922	11,567
చేయించుకోనివారు	60,518	30,739
ఆధార్ కేంద్రాలు	135	103

పేరు కళాకారులది.. పెత్తనం దళారులదే!

➤ నకిలీ పట్టాలతో విక్రయాలు ➤ కదిరిలో ఇదీ పరిస్థితి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి-హిందూపురం ప్రధాన రహదారిలో పట్టణానికి సమీపాన సర్వేనంబరు 1738లోని మద్దిమానులగుట్ట వద్ద దాదాపు రెండెకరాల భూమిని కేటాయించారు. 15 ఏళ్ల కిందట సుమారు వందమంది కళాకారులకు పట్టాలు మంజూరు చేశారు. మరికొంత మందికి పట్టాలు ఇచ్చేందుకు వీలుగా భూమిని కేటాయించారు. ఈక్రమంలో కళాకారుల కాలనీ పేరిట లేఅవుట్ వేశారు. కదిరికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటం... పట్టాలు ఇచ్చిన ప్రాంతం బండరాళ్లతో నిండి ఉండటంతో లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోలేకపోయారు. తరువాత బాహ్యవలయ రహదారి ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం.. ఆర్డీఓ, డీఎస్పీ కార్యాలయాల సొంత భవనాలను ప్రారంభించడంతో కొందరు దళారీలు కళాకారుల కాలనీపై కన్నేశారు. రెవెన్యూ సిబ్బంది సహకారంతో ఖాళీ భూమిలో పట్టాలు ఇప్పించడం, ఇళ్ల నిర్మించుకోలేని లబ్ధిదారులను గుర్తించి... వారి నుంచి కొనుగోలు చేసిన పట్టాలను మార్పిస్తామంటూ ఇతరులకు విక్రయించే ప్రక్రియ జోరందుకుంది. ఫలితంగా సదరు కాలనీలో ఐదుగురు కూడా కళాకారులు లేరు.

హిందూపురం రోడ్డులోని కళాకారుల పేరిట ఉన్న కాలనీ

తగిన చర్యలు తీసుకుంటాం

గతంలో సర్వేనంబరు 1738, 83లో కేటాయించిన పట్టాల ఆధారంగా లబ్ధిదారుల వివరాలను తెలుసుకుంటాం. ప్రభుత్వం నుంచి పట్టాలు అందుకున్న వారుకాకుండా ఇతరులు ఉన్నట్లయితే విచారణ జరుపుతాం. నకిలీ పట్టాలు సృష్టించినట్లు తేలినా, తప్పుడు అగ్రిమెంట్లు తయారు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాం. - **వీవీఎస్ శర్మ, ఆర్డీఓ, కదిరి**

నకిలీ పట్టాలు జోరు

కళాకారుల కాలనీ ప్రాంతంలో సెంటు స్థలం రూ.12 లక్షల వరకు ధర పలుకుతోంది. ప్రధాన రహదారులతో పాటు సమీపంలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో కాలనీలో స్థలం పొందేందుకు ఎక్కువ మంది ప్రయత్నిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న దళారులు ఒకే స్థలానికి రెండు, మూడు పట్టాలు సృష్టిస్తున్నారు. తమపేరిట పట్టాలు మార్పుచేయాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. మరికొందరు విక్రయ అగ్రిమెంట్లు సృష్టించుకుని తమ పేరిట పట్టా మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. సర్వేనంబరు 83లోనే ఇదే పరిస్థితి నెలకొంది. రెండు దశాబ్దాల కిందట దివ్యాంగుల కోసం కేటాయించిన స్థలంలో ఇతరుల పట్టాలను పొందారు. మరికొందరు ఒకటి కంటే ఎక్కువ పట్టాలను తమ వద్ద అంటిపెట్టుకుని పరస్పరం కేసులు పెట్టుకుంటున్నారు.

దుర్గం జీన్స్ అదుర్స్

దుస్తులు తయారు చేస్తున్న కార్మికులు

రాయదుర్గం, న్యూస్‌టుడే : ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాయదుర్గం అనగానే గుర్తొచ్చేది జీన్స్ పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా జీన్స్ ప్యాంట్ల తయారీతో వేల మంది ఉపాధి పొందుతున్నారు. జీన్స్‌ను అమితంగా ఇష్టపడే యువతను ఆకట్టుకునేందుకు నైపుణ్యం ఉన్న కార్మికులు వివిధ రకాల డిజైన్లతో ప్యాంట్లను తయారు చేస్తున్నారు. వీటికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటోంది.

సరికొత్త డిజైన్లతో..

దక్షిణ భారత దేశంలో విస్తృత మార్కెట్ సదుపాయం ఉన్న రాయదుర్గంలో కార్గో, ఫార్మల్, బ్యాగీ జీన్స్, టాన్ జీన్స్, రెగ్యులర్, కాటన్, లెనిన్, పెన్సిల్‌కట్, త్రీషాట్స్ తదితర రకాల దుస్తులను విపణిలోకి తీసుకొస్తున్నారు. ముంబయి వంటి మహానగరం నుంచి ఆన్‌లైన్‌లో లభ్యమయ్యే పలు డిజైన్లను సీజన్ బట్టి కుట్టడం ఇక్కడి ప్రత్యేకత. వీటిని రాయదుర్గం, బెంగళూరు, బళ్లారి తదితర నగరాల్లో వాషింగ్ చేయించి మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తారు.

స్థానికంగా.. చవకగా..

రానున్న సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని గార్మెంట్స్ దుస్తుల తయారీలో వ్యాపారులు, కార్మికులు బిజీగా ఉన్నారు. సరికొత్త డిజైన్లతో తయారైన దుస్తులు రాయదుర్గంలో రూ.400 నుంచి రూ.600 దాకా ఉండగా వివిధ పట్టణాల్లోని షోరూముల్లో రూ.600 నుంచి రూ.1200 మధ్య విక్రయిస్తున్నారు. గతం కంటే 30 శాతం వ్యాపారం వృద్ధి చెందిందని పెద్ద వ్యాపారులు చెబుతున్నారు.

జీన్స్ పరిశ్రమలు	: 2 వేలు
కార్మికుల సంఖ్య	: 20 వేలు
వాషింగ్ యూనిట్లు	: 04

వివిధ రంగుల్లో దుస్తులు

పురం పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా ఎంఎస్ రాజు?

ఈనాడు, అనంతపురం: హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా మడకశిర ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు పేరును పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా అధ్యక్ష పదవిని ఎస్సీలకు కేటాయించాలనే నిర్ణయానికి అధిష్ఠానం వచ్చింది. ఈ నేపథ్యంలో ఎంఎస్ రాజు పేరును ఖరారు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ప్రధాన కార్యదర్శిగా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన హనుమప్ప పేరు పరిశీలనలో ఉంది.

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ హెల్ప్‌డెస్క్‌లు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లభించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. ఆయన మంగళవారం కలెక్టరేట్ నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులతో సమీక్షా సమావేశం జరిపి పలు సూచనలు చేశారు. హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటుతో ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా సేవలు పొందుతారని, దీనివల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు.

(c) eenadu

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనుర్మాస సందర్భంగా నేటి (బుధవారం) నుంచి వేకువజామునే పూజా కార్యక్రమాలు మొదలవుతాయి. ఉదయం 5 నుంచి 7 గంటలు, 8 నుంచి 10 గంటల వరకు రెండు పర్యాయాలు అభిషేకాలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30, తిరిగి సాయంత్రం 5 నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం.

నేటి నుంచి సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: దేశంలో ప్రతిష్ఠాత్మకమైన సంతోష్‌ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వరుసగా రెండోసారి ఈ పోటీలకు అనంతపురం ఆతిథ్యం ఇచ్చింది. గ్రూప్-బీలో జరిగే లీగ్ పోటీలన్నీ ఆర్డీటీ క్రీడాగ్రామంలోని ఫుట్‌బాల్ మైదానంలో నిర్వహించడానికి ఏర్పాట్లు సిద్ధం చేశారు. సీనియర్ పురుషుల విభాగంలో గ్రూప్-బీలో ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్, తమిళనాడు, పుదుచ్చేరి జట్లు పాల్గొంటున్నాయి. ఈనెల 17 నుంచి 21 వరకు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ చరిత్రలో వరుసగా రెండోసారి సంతోష్‌ట్రోఫీ ఫుట్‌బాల్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం. ఈ పోటీల సజావుగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

తెగుళ్లు.. దిగులొద్దు!

● యాజమాన్య పద్ధతులు పాటించండి

'ఈనాడు' ఫోన్‌ఇన్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

సమస్యలను నమోదు చేస్తున్న శాస్త్రవేత్తలు శారద, త్రికమాధవి, రమణ, దినేష్, హెచ్‌ఓ రత్నకుమార్

ఫోన్ సమాధానం చెబుతున్న ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధానంగా దానిమ్మ, అరటి, మామిడి, టమాటా పంటలు సాగులో ఉన్నాయి. గత నవంబరు నుంచి మబ్బులు కమ్ముకోవడం, చలి తీవ్రత పెరిగింది. దీంతో ఉద్యాన పంటలకు తెగుళ్ల వ్యాప్తి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రైతులకు అండగా నిలిచేందుకు.. పంటలను ఆశించిన తెగుళ్ల నివారణ సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా చక్కటి స్పందన వచ్చింది. రైతులు తమ సమస్యలను ఉద్యాన శాస్త్రవేత్తల దృష్టికి తీసుకువచ్చారు. రేకులకుంట ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్తలు డాక్టర్ జి.శారద, డాక్టర్ వి.రమణ, డాక్టర్ దినేష్, కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ జి.త్రికమాధవి, అనంతపురం గ్రామీణ ఉద్యానాధికారి వై.రత్నకుమార్... రైతులకు సలహాలు, సూచనలు అందించారు. వాటిలో కొన్ని ఇలా..



దానిమ్మ..

? దానిమ్మ సాగు చేశాను. ఇటీవల కాలంలో ఆకులన్నీ రాలిపోతున్నాయి. కాయలకు మచ్చలు వచ్చాయి ఏమి చేయాలి? -మోహన్‌కృష్ణ (తలుపుల), పక్కీరప్ప (బుక్కరాయసముద్రం)

✓ భూమికి రెండు అడుగుల ఉండేలా కొమ్మలు కత్తిరించాలి. కొత్త చిగురు వస్తాయి. పశువుల ఎరువు, జిప్సం, సూపర్ పాస్పేట్.. ప్రతి చెట్టు పాదులో వేసుకుంటే పూత, కాయ వచ్చి దిగుబడులు పెరుగుతాయి.

? కొత్త చిగుర్లు వచ్చి.. ముదురు కునిపోతున్నాయి. కొనలు మాడిపోతున్నాయి? -నరసింహులు(కనగానపల్లి)

✓ దానిమ్మలో ఈ సమస్య ఉంది. వేపనూనె 10,000 పీపీఎం 2 ఎంఎల్ లీటరు నీటికి, రిజెంట్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

చీనీ..

? చీనీ మొక్కలు ఎండిపోతున్నాయి. కాయలపై నల్ల మంగు వచ్చింది. ఆకులన్నీ పసుపుగా మారి రాలిపోతున్నాయి? -హరిప్రసాద్, కొండన్న, శ్రీనివాసులు (బుక్కరాయసముద్రం), రామకృష్ణ(రాప్తాడు), లోకన్న(పెద్దవడుగూరు), రామిరెడ్డి(పామిడి), రామ్మోహన్‌నాయుడు (కూడేరు)

✓ వేరుకుళ్లు తెగులుతో మొక్కలు ఎండిపోతున్నాయి. ఒక టన్ను పశువుల ఎరువు, 100 కిలోలు వేపచెక్క, 2.50 కిలోల ట్రైకోడెర్మావిరిడి ఒక కిలో సుడోమోనాస్ చెట్ల పాదుల్లో వేసి నీరు పెట్టాలి. నల్లమంగు నివారణకు మెజిస్టర్ 2 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. నీటి తడులు ఎక్కువ ఇస్తే ఆకులన్నీ పసుపు రంగులోకి మారుతాయి. సూక్ష్మపోషక మందులు పిచికారీ చేస్తే ఆకులన్నీ పచ్చగా మారుతాయి.

మామిడి..

? మాడేళ్ల మామిడి చెట్టు ఎండిపోతున్నాయి ఎందుకిలా జరుగుతోంది? -ఆదెప్ప (ఆత్మకూరు)

✓ ప్రధానంగా ఎండిన కొమ్మలు కత్తిరించాలి. 2-3 అడుగుల ఎత్తు ఎండేలా చూసుకోవాలి. మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

? పదేకరాల్లో మామిడి పూత వచ్చింది. చెట్లలో బంకకారి పూత రాలుతోంది? -రామాంజనేయులు, అజయ్‌కుమార్(కంబదూరు), హనుమంతరెడ్డి(బ్రహ్మసముద్రం), నారాయణప్ప(ఆత్మకూరు), గోవిందప్ప(కళ్యాణదుర్గం)

✓ చలికాలంలో తేనె మంచుపురుగు మామిడి తోటలకు ఆశిస్తోంది. నివారణకు కార్బెండజిమ్ 0.5 ఎంఎల్ ఒక లీటరు నీటికి, బావిస్టిన్ ఒక గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాల్సి ఉంటుంది.

? మామిడి పూత రాలేదు ఎందుకని? -వెంకట్రామిరెడ్డి (ఆత్మకూరు), సత్యనారాయణ (బ్రహ్మసముద్రం), శ్రీనివాసులు (గార్లదిన్నె)

✓ 13-0-45 10 గ్రాములు, కార్బెండజిమ్ అర ఎంఎల్, బావిస్టిన్ ఒక గ్రాము చొప్పున ఒకేసారి పిచికారీ చేయాలి.

ఇతర పంటలు..

? అరటి సాగు చేశాను. ఆకుల పసుపుగా మారాయి మచ్చలు వచ్చాయి ఏమి చేయాలి? -శివయ్య, వేణుగోపాల్ (బుక్కరాయసముద్రం), నారాయణరెడ్డి(తాడిపత్రి), నారప్ప(బత్తలపల్లి), ఓబన్న(కూడేరు)

✓ టిల్ట్ ఒక ఎంఎల్, కెరోసిన్ ఆయిల్ 5 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

? నాలుగెకరాల్లో టమాటా సాగు చేశాను. పూత పట్టింది. మొక్కలు ఎండిపోతున్నాయి? -రామాంజనేయులు, చెర్లోపల్లి (రాప్తాడు), రోషన్న (పెద్దవడుగూరు)

✓ టమాటాలో వేరుకుళ్లు తెగులు ఆశిస్తే సాధారణంగా మొక్కలు ఎండిపోతాయి. అందుకు కాసైడ్ 2 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ అర గ్రాము చొప్పున పిచికారీ చేస్తే వేరుకుళ్లు తెగులు నివారించవచ్చు.

? ఇటీవల మబ్బులు రావడంతో కందిలో పూత రాలిపోతోంది? -శివ (బుక్కరాయసముద్రం), గంగాధర్ (బెళుగుప్ప)

✓ ప్లానోఫిక్స్ ఒక మిల్లీలీటరు 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేస్తే పూత నిలుస్తుంది.

? మిరప పంటకు తామర పురుగు ఆశించింది. నివారణ చర్యలు ఏవి? -రంగస్వామి, రామకృష్ణ(గుత్తి), శ్రీకాంత్(కళ్యాణదుర్గం)

✓ నివారణకు మోవెంటో 2 ఎంఎల్, ఆజాదిరాక్టిన్ 5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఫిప్రోనిల్ డ్రిప్ ద్వారా వదలాలి. ఈ రెండు ప్రక్రియలు ఒకేసారి జరగాలి. 5000 పీపీఎం, వేపనూనె పిచికారీ చేస్తే 80 శాతం మేరకు ఫలితం ఉంటుంది.

ఇన్‌ఛార్జి జేడీఏగా రవి నియామకం

ఇన్‌ఛార్జి జేడీఏ రవి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ ఈనెల 31న పదవీ విరమణ పొందనున్నారు. ఆమె స్థానంలో సహాయ సంచాలకులు ఎం.రవికి జేడీఏగా పూర్తిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం తాడిపత్రి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులుగా విధుల్లో కొనసాగుతున్నారు. ఇటీవల బదిలీల్లో భాగంగా అనంతపురం వ్యవసాయ సబ్ డివిజన్ నుంచి బదిలీపై తాడిపత్రికి వెళ్లారు. జనవరి ఒకటో తేదిన జేడీఏగా కొత్తగా బాధ్యతలు తీసుకోనున్నారు. కొత్త జేడీఏ వచ్చే వరకు రవినే ఇన్‌ఛార్జ్ జేడీఏగా కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇన్‌ఛార్జి జేడీఏగా రవిని నియమించడంతో జిల్లాలో వ్యవసాయశాఖ ఏడీఏలు, ఏవోలు, ఎరువులు, పురుగు మందులు, విత్తన డీలర్లతో హర్షం వ్యక్తం చేశారు.

సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా : ఎస్పీ

కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో దస్త్రాలు పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని కర్ణాటక సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎస్పీ జగదీష్ అన్నారు. మంగళవారం గ్రామీణ పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్పీ పోలీసు స్టేషన్‌లో పరిధిలో నమోదైన కేసులు, పరిష్కారమైనవి, ఇంకా ఎన్ని పరిష్కారం కావాల్సి ఉందని, కేసుల పరిష్కారంలో ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాదికి కేసుల సంఖ్య తగ్గిందన్నారు. కళ్యాణదుర్గం సబ్‌డివిజన్‌లో నేరనియంత్రణ బాగానే ఉందని, లోక్‌అదాలత్‌లో చాలా కేసులు రాజీ చేశామన్నారు. ప్రతి సబ్ డివిజన్‌లో సరిహద్దు గ్రామాల్లో గ్రామ పోలీసును ఏర్పాటు చేశామన్నారు. రాత్రివేళల్లో గస్తీలు నిర్వహించేలా చూస్తున్నామన్నారు. శాంతిభద్రతకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకొంటున్నామన్నారు. డీఎస్పీ రవిబాబు, సీఐలు గణేష్, నీలకంటేశ్వర, ఎస్ఐలు లోకేశ్, నాగమధు, ఎస్పీ సీసీ ఆంజనేయప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

యువజన ఆసియా పారా అథ్లెటిక్స్‌లో నరేష్‌కు రజతం

పతకం సాధించిన నరేష్‌ను సత్కరిస్తున్న ఆర్‌డీటీ తదితరులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: దుబాయ్‌లో జరిగిన యూత్ ఏషియన్ పారా అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎ.నరేష్ రజతం సాధించి జిల్లా కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేశారు. టీ44 విభాగం 400 మీ. పరుగులో ఈ దివ్యాంగుడికి రెండోస్థానం దక్కింది. ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాలలో మంగళవారం సన్మాన సభ ఏర్పాటు చేసి నరేష్ ప్రతిభను పొగిడారు. ఏపీ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయశాఖ ఛైర్మన్ జి.నారాయణస్వామి, ఇంటర్ బోర్డు ఆర్‌ఐవో ఎం.వెంకటరమణనాయక్, పారా స్పోర్ట్స్ జిల్లా సంఘం అధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి ఎన్.శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రామమోహన్, పీడీ ఎం.శ్రీనాథ్‌రెడ్డి నరేష్‌ను అభినందించి శాలువా కప్పి సన్మానం చేశారు.

హైరిస్కు కేసులపై నిత్యం అప్రమత్తం తప్పనిసరి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: హైరిస్కు కేసులకు సంబంధించి నిత్యం క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని డీఎంహెచ్‌వో ఈ.బి.దేవి పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మంగళవారం మాతా, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గర్భిణి సేవల ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో జరుగుతున్న పరీక్షలపై కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశం నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో సత్తా

గౌరీశంకర్‌ను అభినందిస్తున్న శ్వేత తదితరులు

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం గ్రామీణ మండలం గొట్లూరు సమీపంలోని స్లైన్ ఎడ్యుటెక్ పాఠశాల విద్యార్థి గౌరీశంకర్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీలో సత్తాచాటి రజత పతకం సాధించాడు. మంగళవారం ఆ పాఠశాల కరస్పాండెంట్ శ్వేత, ప్రిన్సిపల్ వెంకటేష్ మాట్లాడుతూ 14న వైజాగ్‌లో జరిగిన ఓపెన్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీలో వన్ మినిట్ రేస్ విభాగంలో రజత, 20 సెకండ్ల రేస్‌లో కాంస్య పతకాలు పొందాడని చెప్పారు. విద్యార్థిని కోచ్ భార్గవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఫెన్సింగ్ పోటీల్లో మెరిసిన జిల్లా ఆటగాళ్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: గుంటూరులో ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహించిన పాఠశాల క్రీడల అండర్-19 ఫెన్సింగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ ప్రదర్శించారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించి జిల్లాకు సగర్వంగా తిరిగొచ్చారు. స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు మణిపూర్‌లో జరగనున్న జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. బాలికల పాయిల్ విభాగంలో గీతిక, ఇప్పీ అంశంలో చేతన, శాబర్ అంశంలో లిఖితలు పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. బాలుర పాయిల్ విభాగంలో నవనీత్ బంగారు పతకం సాధించాడు. వీరు నలుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సాత్విక్ రజతం సాధించాడు. టీమ్ ఈవెంట్‌లో బాలుర విభాగంలో జిల్లా క్రీడాకారులు స్వర్ణ పతకాలు సాధించారు. బాలికల పాయిల్, ఇప్పీ విభాగాల్లో రజత పతకాలు చేజిక్కించుకున్నారు. పతకాలతో వచ్చిన క్రీడాకారులను పాఠశాల క్రీడల సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు మురళీకృష్ణ, శిక్షకుడు చంద్రశేఖర్ అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా పరిమళించి రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు.

జాతీయస్థాయి నృత్య పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి నృత్యపోటీలకు 13 విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమని డీఈవో ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి నృత్యపోటీలు ఇటీవల ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలో జరిగాయి. వికాస్ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు జానపద, వెస్ట్రన్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఆ విద్యార్థులను డీఈవో ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. వైష్ణవి, జ్ఞాన సంహిత, కార్తిక్, హేమసాయి, కుషశ్రీ, సల్మా అంజుమ్, సుహానా, షణ్ముఖప్రియ, ధనుశ్య, గ్రీష్మ, అబ్దుల్‌రెహ్మాన్, ప్రియాంక, హేమలత జాతీయస్థాయికి ఎంపికైన వారిలో ఉన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, K.LAXMIKALA (Old Name) W/o B.MARUTHI NAIDU, # 7-162-1, Lakshmi Narasaiah Colony, Housing Board, Anantapuramu-515002, A.P. Changed my Name K.LAXMIKALA (Old Name) to KONANKI LAKSHMI KALA (New Name) Hence forth I am being called As KONANKI LAKSHMI KALA for all purpose.

JOBS

గమనిక

8008709784

'ఉనికి కోసం వైకాపా పాట్లు'

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ప్రజాక్షేత్రంలో ఏ మాత్రం పట్టులేక కేవలం ఉనికి కోసమే వైకాపా నాయకులు అనేకపాట్లు పడుతున్నారని తెదేపా నాయకులు ఆరోపించారు. మెడికల్ కళాశాలల విషయంలో వైకాపా నాయకులు చేపట్టిన బైక్ ర్యాలీపై తెదేపా నాయకులు స్పందించారు. మంగళవారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో మీడియాతో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో ఏమి పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక లేనిపోనివి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అందరికీ వైద్యం అందించాన్నదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు. మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు పీపీపీ విధానంలో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు.

ఆత్మరక్షణ కళలపై శిక్షణ గడువులోగా పూర్తికి ఆదేశం

శిక్షకులతో మాట్లాడుతున్న శైలజ

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: ఎంపికైన పాఠశాలల్లో ఆత్మరక్షణ కళలకు సంబంధించి పూర్తికాల శిక్షణ గడువులోగా ఇవ్వాలని సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ ఆదేశించారు. గత ఏడాది కన్నా మెరుగైన ఫలితాలు సాధించిన వారికి తగిన బహుమతులు కూడా అందజేస్తామని ఆమె హామీ ఇచ్చారు. మంగళవారం సమగ్ర శిక్ష కార్యాలయంలో తైక్వాండో, జూడో, కరాటే శిక్షకులతో సమావేశమయ్యారు. మండలాల వారీగా శిక్షణపై ఆరా తీశారు. జిల్లావ్యాప్తంగా 349 పాఠశాలలు ఆత్మరక్షణ కళల శిక్షణకు ఎంపికయ్యాయి. ప్రతి పాఠశాలలో నిర్దేశించిన 20 తరగతులు నిర్వహించి ఆత్మరక్షణకు ఉపయోగపడే మెలకువలు నేర్పించాలని ఆదేశించారు. ఈ తరగతులకు సంబంధించి ప్రత్యేకంగా కలెక్టర్ ఆరా తీస్తున్నారని ఆమె హెచ్చరించారు. అసలు ఇప్పటి వరకు శిక్షణ ప్రారంభించని వారు జనవరి మాసాంతంలోగా 50 శాతం తరగతులు పూర్తి చేయాలన్నారు. అలా పూర్తి చేయని వారికి గౌరవ వేతనం కూడా చెల్లించకుండా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

● ఆత్మరక్షణ కళల్లో శిక్షణ ఇవ్వడానికి ఎంపికైన శిక్షకులు కొందరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక్కో పాఠశాలకు రూ. 10 వేలు మంజూరు కాగా.. కేవలం 3 నుంచి 4వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారని చాలామంది ఆరోపించారు. వారు చెల్లించే డబ్బు ఛార్జీలకు కూడా సరిపోవడం లేదన్నారు. గౌరవ వేతనం పూర్తిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులను జిల్లా ఫెన్సింగ్ సంఘం, ఆర్చరీ సంఘాల అధ్యక్షుడు మురళీకృష్ణ నేతృత్వంలో నిర్వహిస్తున్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలోని నిరుద్యోగ యువత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు చేసుకోవాలని జాబ్స్ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసి, 19-26 ఏళ్ల మధ్యనున్న యువత అర్హులు. డీఆర్‌డీఏ, డీడీయూ, జీకేవైల ఆధ్వర్యంలో 90 రోజుల పాటు శిక్షణ ఉంటుంది. ఈ సందర్భంగా ఉచిత వసతి, భోజన సదుపాయంతో పాటు యూనిఫారం అందజేస్తారు. అనంతపురంలోని నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణ ఇస్తారు. ఈ నెల 18వ తేదీలోపు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి.

ఎమ్మెల్యేపై దుష్ప్రచారం.. ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్‌ను ఉద్దేశిస్తూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నగరానికి చెందిన తెదేపా నాయకులు లక్ష్మీనరసింహ, గంగారామ్ మంగళవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం 'ఈనాడు' దినపత్రిక మెయిన్ ఎడిషన్‌లో 'ఎంపీ అయినా మాకు 10 శాతం ఇవ్వాల్సిందే' అనే శీర్షికతో కథనం ప్రచురణ అయింది. ఆ కథనాన్ని ఎమ్మెల్యే దగ్గుబాటికి ఆపాదిస్తూ, ఎమ్మెల్యే ఫొటోను జోడిస్తూ నూర్ మహమ్మద్ తన ముఖపుస్తకం ఖాతాలో పోస్ట్ చేశాడు. ఇది గమనించిన తెదేపా నాయకులు తమ ఎమ్మెల్యేకు సంబంధం లేని అంశాన్ని వక్రీకరిస్తూ, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగే లాగా పోస్టు ఉందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని సీఐను కోరారు.

ఏసీబీ పేరిట సొమ్ము కాజేసిన.. అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారుల పేరిట సబ్ రిజిస్ట్రార్‌ను మోసగించి సొమ్ము కాజేసిన కేసులో అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేసినట్లు నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద అరవింద తెలిపారు. ఎస్డీపీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ సబ్బితి శ్రీనివాస్‌కు గత నెల 12న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్‌చేసి ఏసీబీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మీపై కొన్ని అభియోగాలు ఉన్నాయని.. వాటిపై కేసు నమోదు చేస్తామని బెదిరించి సొమ్ము ఇవ్వాలని డిమాండు చేశారు. దీంతో ఆందోళనకు గురైన సబ్ రిజిస్ట్రార్ ఆ ముఠా సభ్యులు తెలిపిన నంబర్లకు పలు విడతల్లో రూ.2 లక్షలు బదిలీ చేశారు. తరువాత అనుమానం రావడంతో మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆదేశాల మేరకు నాలుగు బృందాలతో దర్యాప్తు చేపట్టి అనంతపురం జిల్లాకు చెందిన ముఠా ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించామని డీఎస్పీ తెలిపారు. నిందితులు కమీషన్ ఇచ్చే ప్రాతిపదికన ఇతరుల బ్యాంకు ఖాతాలను నగదు బదిలీకి వినియోగించినట్లు పేర్కొన్నారు.

నిందితులు వీరే.. ఈ కేసులో అనంతపురం జిల్లా కొట్టాలపల్లి గ్రామానికి చెందిన నూతేటి జయకృష్ణ (33), రాగలపాడు వాసి వడ్డె రామాంజనేయులు (64), ఉరవకొండలో స్థిరపడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన తల్లీ, కుమారులు వనిత రామాంజనేయులు(37), పి.తరుణ్ (20)లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి రూ.85 వేల నగదు, తొమ్మిది చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

పని తీరు మారకపోతే చర్యలు తప్పవు

విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న సీజీఎం

శెట్టూరు, న్యూస్‌టుడే : విద్యుత్తు సిబ్బంది పనితీరుపై ఏపీఎస్పీడీసీఎల్ సీజీఎం ఉమాపతి ఆగ్రహం వ్యక్తం చేశారు. పని తీరుపై వినియోగదారులు నేరుగా సీఎండీ కార్యాలయానికి ఫిర్యాదులు చేస్తున్నారని మండిపడ్డారు. శెట్టూరు మండలం ఐదుకల్లు, శెట్టూరు విద్యుత్తు సబ్‌స్టేషను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఐదుకల్లు గ్రామానికి చెందిన లింగప్ప విద్యుత్తు సమస్యలపై నేరుగా సీఎండీకి ఫిర్యాదు చేశారని, అందుకే తాను వచ్చినట్లు చెప్పారు. సిబ్బంది ఎందుకు సక్రమంగా పనిచేడం లేదని, జీతాలు తీసుకుంటూ ప్రజలకు సేవలు అందించకపోతే ఎలా? అని ప్రశ్నించారు. లైన్‌మెన్లు స్థానికంగా ఉండటం లేదని ప్రజలు చెబుతున్నారన్నారు. ఇకపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఏఈ పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈలు బాలచంద్ర, భరత్, లైన్‌ఇన్స్‌పెక్టర్లు వెంకటపతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

'పదిలో ఉత్తీర్ణత శాతం పెరగాలి'

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరగడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో ప్రసాద్‌బాబు ఆదేశించారు. డీఈవో మంగళవారం నగరంలోని నేతాజీ నగరపాలకోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షల కోసం నిర్వహిస్తున్న 100 రోజుల కార్యాచరణ, విద్యార్థుల అభ్యసనతీరును పర్యవేక్షించారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి మండలంలోని గన్నెవారిపల్లి కాలనీలో ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీనికి సంబంధించి గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కాలనీలో సాయి సరళ(29), సంజీవరాయుడు దంపతులు జీవనం సాగిస్తున్నారు. కొద్ది కాలంగా ఇరువురి మధ్య గొడవలు జరుగుతుండేవని, ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

హెలిప్యాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ నరసింగప్ప, ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణ తదితరులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను గుర్తించేందుకు చేపట్టనున్న టైమ్ డొమైన్ ఎలక్ట్రోమాగ్నెటిక్ సర్వేకు సంబంధించి హెలికాప్టర్ టేకాఫ్, రాత్రి పార్కింగ్‌కు అనువైన స్థలం కోసం కల్లుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానాన్ని ఎంపిక చేశారు. మంగళవారం ఈ క్రీడా మైదానాన్ని డీఎస్పీ నరసింగప్ప, ఆర్అండ్‌బీ డీఈ లక్ష్మీనారాయణ, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ నెలాఖరు నుంచి 2026 మే 31 వరకుఈ సర్వేను భారత ప్రభుత్వ గనుల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఔట్‌సోర్స్ ఏజెన్సీ ద్వారా హెలిబోర్న్ పలు ప్రాంతాల్లో సర్వే చేపట్టనున్నారు. కార్యక్రమంలో సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కక్కలపల్లి చెరువు.. నిండుకుండ

రుద్రంపేట, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ పరిధి కక్కలపల్ల, కాటిగాని కాలువ గ్రామాల చెరువులు కృష్ణ జిలాలతో నిండుగా నిండి తొణికిసలాడుతోంది. వర్షాధారంగా కాకుండా రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకొని హంద్రీనీవా నీటిని కాటిగాని కాలువ, కక్కలపల్లి చెరువులకు నీరు విడుదలకు ప్రత్యేకంగా కాలువ ఏర్పాటు చేయించి నీటిని విడుదల చేయించారు. పై రెండు గ్రామాల్లోని చెరువులు తూములు ద్వారా నీరు పొంగి పొర్లుతుండటంతో మహిళలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. చెరువుల్లో పుష్కలంగా నీరు నిలువ ఉండటంతో భూగర్భ జలాలు పెరిగి పంటల సాగుకు అనువుగా ఉండటంతో వ్యవసాయ, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి సాగిస్తున్న రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మొక్కజొన్న గడ్డి తిని గొర్రెల మృతి

కొత్తచెరువు: మండలంలోని మరకుంటపల్లిలో మొక్కజొన్న గడ్డి తిని 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయని పెంపకందారు చిన్న హనుమంతు వాపోయాడు. వారం రోజుల క్రితం ఆయన అప్పుచేసి 40 గొర్రెలు కొనుగోలు చేశాడు. మంగళవారం గొర్రెలను మేత కోసం వ్యవసాయ పొలాలకు తీసుకెళ్లాడు. కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరిగి పొలాల్లో మంచు కురుస్తుండడంతో మొక్కజొన్న గడ్డి, కంకులు తడిసి విషపూరితంగా మారాయి. పెంపకందారు ఆదమరిచిన సమయంలో ఇటీవల కోత పూర్తయిన మొక్కజొన్న పొలంలోకి గొర్రెలు మేతకు వెళ్లాయి. విషపూరితంగా మారిన మొక్కజొన్న గడ్డి, కంకులు తినడంతో ఒక్కొక్కటి కుప్పకూలి 12 చనిపోయాయని బాధితుడు కన్నీరు పెట్టుకున్నాడు. రూ.2లక్షలు నష్టం ఎలా పూడ్చుకోవాలో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

హిందూపురం

•హిందూపురం •పెనుకొండ •మడకశిర

చుక్కనీరు వస్తే ఒట్టు

ఎస్తండాలో ఉన్న నీటి ట్యాంకు నిరుపయోగంగా ఉంటూ అలంకార ప్రాయంగా మారింది. చుక్క నీరు రావడం లేదు. ప్రజలు దాహార్తిని తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా నీరు నింపి కుళాయిల ద్వారా సరఫరా చేయాలని తండా వాసులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అమరేశ్ మాట్లాడుతూ నీరు నింపి ప్రజలకు సరఫరా చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, గుడిబండ

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: ఉప్పార్లపల్లిలో వీధి దీపాలు వెలగడం లేదు. - శ్రీలత
సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. -నారాయణప్ప, సర్పంచి, గుణేమోరుబాగల్
సమస్య: దాసరపల్లి ఇందిరమ్మ కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. -హనుమంతరాయప్ప
సమాధానం: తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. - కలందర్‌బాషా, పంచాయతీ కార్యదర్శి, కలికెర
–న్యూస్‌టుడే, గుడిబండ
సమస్య: తమ్మడేపల్లి కురుబవీధిలో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. -కృష్ణప్ప
సమాధానం: రెండు రోజుల్లో కాలువలు శుభ్రం చేయిస్తాం. -గిరిజమ్మ, సర్పంచి, తమ్మడేపల్లి
సమస్య: హలుకూరు బీసీ కాలనీ ప్రధాన రోడ్డు పక్కన కుళాయి వద్ద మురుగు నిలిచి ఇబ్బందిగా ఉంది. -నాగరాజు
సమాధానం: కుళాయికి బిరడా ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. -హనుమక్క, సర్పంచి
–న్యూస్‌టుడే, అమరాపురం

సమస్యల పరిష్కారం

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ సమస్యలు మేమున్నాం మీకు తోడుగా, చిత్ర కథనాలతో 'ఈనాడు'లో ప్రచురితమయ్యాయి. ఇందుకు స్పందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు వాటిని పరిష్కరించారు. వి.అగ్రహారం భూతప్ప కాలనీలో సర్పంచి రామప్ప వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. మద్దనకుంట కురుబ వీధిలో మురుగు కాలువలను సర్పంచి గోవిందప్ప శుభ్రం చేయించారు. గౌడనకుంటలోని తమ్మడేపల్లి వీధిలో పగిలిన పైప్‌లైన్‌కు సర్పంచి గిరిజమ్మ మరమ్మతు చేయించారు. హలుకూరు కుళాయి వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను సర్పంచి హనుమక్క శుభ్రం చేయించారు. హనుమంతనపల్లి ఎస్సీ కాలనీలో వీధి దీపాలను సర్పంచి భాగ్యమ్మ ఏర్పాటు చేయించారు.

కొండూరులో ఆయుర్వేద వైద్య శిబిరం

లేపాక్షి: మండలంలోని కొండూరులో మంగళవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సాహితీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో మధుమేహం, రక్తపోటు, కీళ్లవాతం, మోకాళ్ల నొప్పులు, చర్మవ్యాధులు, ఆస్తమా, అలర్జీ, స్త్రీ సంబంధిత వ్యాధులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది జగన్నాథరెడ్డి, యోగా శిక్షకులు కృష్ణవేణి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

రొద్దం: మండలంలోని చెరుకూరు గంగమ్మ ఆలయం వద్ద కర్ణాటకకు తెస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్‌ను గుర్తించి జప్తు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరాంజనేయులు పేర్కొన్నారు. పెన్నానది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి ఇసుక తరలిస్తుండగా సీజ్‌చేసి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ఆరుగురి జూదరుల అరెస్టు..

సోమందేపల్లి: స్థానిక శివనగర్‌లో మంగళవారం సాయంత్రం జూదం ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు శిక్షణ ఎస్సై గోపాలకృష్ణ, ఎస్సై దేవానంద్ తెలిపారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు.. తమ సిబ్బందితో కలిసి దాడి చేసి జూదరులను పట్టుకొని రూ.1500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వారు చెప్పారు.

ఘర్షణ.. దంపతులిద్దరికి గాయాలు

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక ఒకటోవార్డుకు చెందిన భార్యాభర్తల మధ్య మంగళవారం ఘర్షణ జరిగింది. భర్త వెంకటరమణ భార్య రత్నమ్మను రాడ్‌తో కొట్టడంతో తీవ్రంగా గాయపడింది. విషయం వారి కుమారుడు నరేష్‌కు తెలియడంతో తండ్రిని అదే రాడ్‌తో కొట్టాడు. రమణకు బలమైన గాయాలయ్యాయి. ఇద్దరికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు అందించి మెరుగైన వైద్యం కోసం హిందూపురం పంపించారు.

చెరువు కాలువలు.. పట్టించుకోని అధికారులు

పట్టణ కాలనీల్లో అపరిశుభ్ర వాతావరణం

శ్రీకంఠాపురం చెరువు నుంచి పట్టణంలో ప్రవేశించే పెద్ద కాలువ

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మూడు దిక్కుల నుంచి పట్టణ శివారు ప్రాంతాల మీదుగా వెళ్లే చెరువు పెద్ద కాలువలు, ప్రాజెక్టు నుంచి వచ్చే సప్లయ్ చానల్స్‌కు భద్రత కల్పించడంలో అటు సంబంధిత అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు కొన్నేళ్లుగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ కారణంగా సమీప కాలనీల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారై అపరిశుభ్రత వాతావరణం నెలకొంది. దోమలు, పందుల బెడద తీవ్రమై దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు అనారోగ్యాలతో సతమతమవుతున్నారు. చెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి కాలువ స్వరూపాన్నే కోల్పోయి అటవీప్రాంతాలను తలిపిస్తున్నాయి. వ్యర్థాలు, చెత్తాచెదారం ఇతరత్రా వాటిని పడేయంతో పాటు ఇళ్లల్లో నుంచి వచ్చే మురుగు చేరి నిల్వ ఉంటున్నాయి. ఇలా సమస్యగా ఉన్నందున సిమెంటు గోడలు ఏర్పాటు చేసి భద్రత కల్పించి ప్రజాజీవనానికి సౌకర్యం కల్పించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ఏయే ప్రాంతాల్లో సమస్యగా ఉందంటే..

● సూగూరు చెరువు నుంచి వచ్చే కాలువ అపరిశుభ్రంగా ఉన్నందున పక్కన ఉన్న పళనీనగర్, ఇందిరానగర్, సీపీఐ కాలనీల నివాసితులకు ఇబ్బందిగా ఉంది.

● శ్రీకంఠాపురం, ఆర్టీసీ కాలనీ, పులమతి రోడ్డు, డీబీకాలనీ, కొత్తగా ఏర్పడిన కాలనీల సమీపంలో వెళ్లే కాలువ పూడుకుపోవడం, చెత్తపడేయడంతో ప్రజలు దుర్వాసనకు తట్టుకోలేకపోతున్నారు.

● పెన్నార్ కుముద్వతీ ప్రాజెక్టు నుంచి కొట్నూరుకు వచ్చే సప్లయ్‌చానల్‌లో మురుగునీరు, చెత్త, ముళ్లకంపలు పడేయడంతో ఇరువైపులా ఉన్న నింకంపల్లి, కట్టకాలువ, సాయినగర్, మేళాపురం, పరిగి రోడ్డు, అహ్మద్‌నగర్, మేళాపురం, సదాశివనగర్, శాంతి నగర్ ప్రాంతాల నివాసితులు అవస్థలు పడుతున్నారు.

● నేతాజీనగర్, రహమత్‌పూర్, ఆర్టీసీ కాలనీ, ధర్మపురం, మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న పెద్దకాలువలో అపరిశుభ్రత పేరుకుపోవడంతో కాలనీవాసులకు ప్రాణసంకటంగా మారింది.

అధికారుల దృష్టికి తీసుకెళ్తా

నీటిపారుదలశాఖ, పురపాలక శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి కాలువల అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకుంటాం. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిచే పట్టణ సమీపంలోని కాలువలను శుభ్రం చేయిస్తాం.

- రమేశ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్

తెదేపా కార్యాలయంలో అయ్యప్ప పడిపూజ

అయ్యప్ప పూజలో మంత్రి సవిత, కుటుంబ సభ్యులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని తెదేపా కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా పార్టీశ్రేణులతో కలసి భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. మంగళవారం రాత్రి నియోజకవర్గంలోని అయ్యప్పమాలధారులతో కలసి భజనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయం అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. ఆలయానికి స్వాగతతోరణం(ఆర్చ్) నిర్మిస్తామని, ఆలయ ఆవరణలో భోజనశాల నిర్మించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడమని హామీ ఇచ్చారు. అనంతరం అయ్యప్ప భక్తులందరికీ భిక్ష ఏర్పాటుచేశారు.

అలరించిన విష్ణు సహస్రనామ పఠనం

పారాయణం పఠిస్తున్న వివేకానంద యోగా మహిళా మండలి సభ్యులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలో వివిధ ఆలయాల్లో మంగళవారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో వెలసిన దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. రాత్రి స్థానిక ఎంఎఫ్ రోడ్డులోని లక్ష్మీహయగ్రీవ ఆలయంలో వివేకానంద యోగా మహిళా మండలి సభ్యులు విష్ణు సహస్రనామం పఠించారు. సంకీర్తనలు ఆలపించారు. హయగ్రీవ ఆలయ అధ్యక్షుడు దాసాసతీశ్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు, తెదేపా శ్రేణులు

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని జీప్సీ వసతి గృహంలో తెదేపా నాయకుడు, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి ఆయన విద్యార్థులు, తెదేపా శ్రేణులతో కలిసి కేకుకోసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని 36మంది విద్యార్థులకు దుప్పట్లు అందజేసి భోజనం సమకూర్చారు. వార్డన్ భీమానాయక్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వారమైనా తొలగని వ్యర్థాలు

పెనుకొండ పట్టణంలోని స్టేట్‌బ్యాంకు కూడలి నుంచి జీఐసీ కాలనీకి వెళ్లే ప్రధాన మార్గంలో సిమెంటు రోడ్డు పక్కన ఉన్న చెత్తకుండీ నిండిపోయింది. వారం రోజులు గడిచినా వ్యర్థాలు తొలగించకపోవడంతో కుండీ నిండిపోయి చెత్త రోడ్డుమీదికి చేరుతోంది. ఈ విషయాన్ని స్థానిక నగరపంచాయతీ కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా ఉదయాన్నే శుభ్రం చేయిస్తామన్నారు. –న్యూస్‌టుడే, పెనుకొండ

నిరుపయోగంగా ప్రభుత్వ పాఠశాల

మొరంపల్లి క్రాస్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం కొన్నేళ్లుగా వృథాగా ఉంది. పాఠశాల భవనం ఇలా వృథాగా ఉండటంతో సాయంత్ర సమయంలో అక్కడ కొంతమంది పోకిరిలు చేరి మద్యం తాగుతున్నారు. ఈ విషయంపై ఎంఈవో-1 హనుమంతరెడ్డిని వివరణ కోరగా మూతపడిన పాఠశాల భవనాన్ని పరిశీలించి ఏదైనా ప్రభుత్వ పనులకు వాడుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, చిలమత్తూరు

గుంతలతో చింతలు

ఇరిగేపల్లి నుంచి నందరాజనపల్లి, కర్ణాటక బార్డర్‌లోని కార్పెహళ్లి గ్రామానికి వెళ్లే రహదారిలో గుంతలు ఏర్పడి రోడ్డు అధ్వానంగా మారింది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్ణాటకలోని హొసళ్లి, బడవనహళ్లికి నిత్యం ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, అగళి

కంపచెట్లతో ప్రమాదం

రొళ్ల నుంచి కర్ణాటక ప్రాంతం రెంటవళలు గ్రామానికి వెళ్లే రొళ్ల చెరువు వెనకాల రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ప్రమాదకరంగా పెరిగాయి. అసలే మలుపులు.. వీటికితోడు కంపచెట్లు పెరిగి ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. ఇప్పటికే చిన్నచిన్న సంఘటనలు జరిగాయి. ఈ విషయంపై ఉప ఎంపీడీవో సుధాకర్‌ను వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కంపచెట్ల తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, రొళ్ల

ఆదర్శం.. ఆచరణీయం

ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్చిన ప్రధానోపాధ్యాయిని

సోమందేపల్లి, న్యూస్‌టుడే: ఎక్కువ మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను రూ.వేల ఫీజులు చెల్లించి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించడం చూస్తుంటాం. అయితే ఈ ఉపాధ్యాయురాలు ప్రభుత్వ పాఠశాలలో తన కుమారుడిని చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తూ అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. సోమందేపల్లి మండలం కొలింపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా స్వర్ణలత పని చేస్తున్నారు. గుడిబండ మండలం నుంచి ఈ ఏడాది ప్రారంభంలో బదిలీపై ఆమె ఇక్కడికి వచ్చారు. తన ఏడేళ్ల కుమారుడు సాత్విక్‌ను ఇదే పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించారామె. ప్రతిరోజు తనతో పాటు కుమారుడిని పాఠశాలకు తీసుకువస్తూ మొత్తం ఆరు మంది విద్యార్థులతో కలిపి సాత్విక్‌కు విద్యాబోధన చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

కుమారుడు సాత్విక్‌తో స్వర్ణలత

బాధిత కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ

పరిగి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెద్దరెడ్డిపల్లిలో మంగళవారం వివిధ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్ష బీమా యోజన కింద చెక్కులను పంపిణీ చేశారు. పెద్దరెడ్డిపల్లిలో హేమంత్‌పై మట్టి పెళ్లలు పడటంతో మృతి చెందాడు. అతని తరఫున తండ్రి శివలింగప్పకు రూ.2లక్షలు, కాలువపల్లికి చెందిన లోకేష్, కొడిగెనహళ్లికి చెందిన నాగభూషణం ప్రమాదంలో మృతి చెందడటంతో వారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం అవసరం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

అగళి: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగళి ఎస్సై శోభారాణి సూచించారు. మంగళవారం సాయంత్రం అగళి బస్టాండ్ వద్ద శాంతి భద్రతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో స్నేహపూర్వకంగా కలిసిమెలిసి ఉండాలని, గొడవలకు వెళ్తే జీవితాలు నాశనమవుతాయని, యువత మద్యానికి దూరంగా ఉండాలన్నారు. చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. అపరిచిత వ్యక్తులు ఓటీపీ అడిగితే చెప్పొద్దని, అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బషీర్, శ్రీరాములు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహ స్థల వివాదం పరిష్కారం

ఇరువర్గాలతో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

గుడిబండ, న్యూస్‌టుడే: చిగతుర్పిలో మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఉన్న స్థల వివాదాన్ని తెదేపా నాయకులు పరిష్కరించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, సింగిల్‌విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, బీసీసెల్ నాయకుడు లక్ష్మీనారాయణప్ప, మాజీ సర్పంచి శ్రీనాథ్, ఎస్సీ సెల్‌నాయకుడు శ్రీరామప్పలు మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరువర్గాలను సమావేశపరిచి సమస్యను పరిష్కరించారు. బస్టాండులో అందరికీ ఉపయోగపడేలా స్థలాన్ని వదిలి పాత మైరడా ప్లాన్ కమ్యూనిటీ భవనం వద్ద విగ్రహం ఏర్పాటు చేసుకునేందుకు తీర్మానించారు. వాల్మీకులకు రూ.10లక్షలతో సామూహిక భవనం మంజూరు చేయిస్తామని శ్రీనివాసమూర్తి హామీ ఇచ్చారు.

గణిత వారోత్సవాలు ప్రారంభం

గణిత కృత్యాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 22న జరిగే శ్రీనివాస్ రామానుజన్ జయంతి, జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు శ్రీలక్ష్మి అధ్యక్షతన కె.బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గణిత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు రాజశేఖరరెడ్డి మార్గదర్శకంలో 24మంది విద్యార్థులు సభ్యులుగా ఏర్పడి క్లబ్ ఏర్పాటు చేశారు. విషయ నిపుణులుగా గణిత, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు వ్యవహరిస్తారు. తొలి రోజు తయారు చేసిన కృత్యాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఏడు రోజులపాటు ప్రదర్శనలు ఉంటాయని, విద్యార్థుల సామర్థ్యం, ఆసక్తి పెంచాలన్నదే క్లబ్ లక్ష్యమని హెచ్ఎం అన్నారు.

సైనిక సంక్షేమ నిధికి విరాళాల సేకరణ

పెనుకొండ: సైనిక సంక్షేమ నిధి కోసం స్థానిక పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విరాళాలు సేకరించారు. మంగళవారం సేకరించిన మొత్తం రూ.8554ను ఎన్ఎస్ఎస్ అధికారి ప్రతాప్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జయప్పకు అందజేశారు. ప్రిన్సిపల్ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సేవకార్యక్రమంలో విద్యార్థులు భాగస్వామ్యమవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

గోరంట్ల నుంచి మంచి పౌరులు తయారుకావాలి

మాదిరి ప్రశ్నపత్రాల పుస్తకం పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ, హెచ్ఎం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల మండలం నుంచి మంచి పౌరులు తయారుకావాలన్న ఆశయంతో అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పదోతరగతి మాదిరి ప్రశ్నపత్రాల పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు మండల మాజీ అధ్యక్షురాలు విద్యాధరణి పేర్కొన్నారు. మండల యూటీఎఫ్ వారి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ సహకారంతో చేపట్టిన పంపిణీ కార్యక్రమాన్ని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రారంభించారు. హెచ్ఎం ఈశ్వర ప్రసాద్, పాఠశాల కమిటీ ఛైర్మన్ నరసింహులు, యూటీఎఫ్ నాయకులు కృష్ణప్రసాద్, మురళి, చాంద్‌బాషా పాల్గొన్నారు.

రాగిపిండి ప్యాకెట్ల కలకలం

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల రెండోవార్డు బాలుర ఉన్నత పాఠశాల వెనుక ప్రాంతంలో మంగళవారం అంగన్‌వాడీకి చెందిన రాగిపిండి ప్యాకెట్లు పడేయడం కలకలం రేగింది. విషయం తెలిసిన వెంటనే మండల సూపర్‌వైజర్ నాగరాణి అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. ఆ ప్యాకెట్లు ఓబుళదేవరచెరువుకు చెందిన తన సోదరి ఇంటి నుంచి తెచ్చామని చాలారోజులు వినియోగించకపోవడంతో పురుగులు పడ్డాయని షబానా అనే మహిళ రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దీంతో అంగన్‌వాడీ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరు ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వరంలో స్టడీ మెటీరియల్ అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, యూటీఎఫ్ ప్రతినిధులు అశ్వర్థ, సురేష్, క్షీరలింగేశ్వర, రమణ, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ

హిందూపురం గ్రామీణం: పారిశ్రామికవాడలోని సూర్యఫౌండేషన్ ఆధ్వర్యంలో తూముకుంట గ్రామంలో 50మంది రైతులకు మంగళవారం పోషక విలువలతో కూడిన కాయగూరలను ఉచితంగా పంపిణీ చేశారు. సర్పంచి రత్నమ్మ, పశుసంవర్ధక సహాయకుడు ఇమ్రాన్‌ఖాన్, సాంఘిక సహాయకుడు వలీసాబ్, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామీణ, అంతర్గత రహదారులకు మహర్దశ

రెండు విడతల్లో 105 నిర్మాణాలకు చర్యలు

గోరంట్లలో ఇటీవల వేసిన సీసీరోడ్డు

గోరంట్ల, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో ఒక అంగుళం సిమెంటు రోడ్డు నిర్మించిన దాఖలాల్లేవు. గుంతలు, గతుకులు, మట్టి రోడ్లపైనే ప్రజలు రాకపోకలు సాగించి చాలా ఇబ్బందులు పడ్డారు. ఈక్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గోరంట్ల మండలంలో 105 రహదారులకు మహర్దశ లభిస్తోంది. మంత్రి సవిత ప్రత్యేక చొరవతో మండల వ్యాప్తంగా రోడ్ల రూపురేఖలు మారిపోతున్నాయని మండల కూటమి నాయకులు ఆనందంగా చెబుతున్నారు.

● మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో అవసరమైన రహదారులను గుర్తించి సిమెంటు రోడ్లుగా మార్చడానికి మంత్రి చర్యలు చేపట్టారు. మొదటి విడతలో 61 పనులు మంజూరుకాగా అందులో చాలావరకు పూర్తికావచ్చాయి. రెండో విడతలో 44 పనులను విడతల వారీగా ప్రారంభిస్తున్నారు. గుమ్మయ్యగారిపల్లి, గోరంట్లలోని వినాయక నగర్‌లో స్వయంగా మంత్రి పనులు ప్రారంభించారు. ఈక్రమంలో పనులు వేగవంతంగా పూర్తిచేయడానికి మండల నాయకులు కృషి చేస్తున్నారు.

మండలం: గోరంట్ల
పంచాయతీలు: 20, గ్రామాలు: 112
జనాభా: 80వేలకు పైగా
మండలంలో చేపడుతున్న పనులు: 105
మంజూరైన నిధులు: 5.83 కోట్లు
మొదటి విడతలో పనులు : 61, నిధులు: రూ.3 కోట్లు
రెండో విడతలో : 44, నిధులు రూ.2.83 కోట్లు

మొదటి విడత పనులు సగం పూర్తికావచ్చాయి

మండలంలో చాలా రహదారులు బాగుపడుతున్నాయి. మండలంలో మొదటి విడతలో మంజూరైన పనులు చాలావరకు పూర్తికావచ్చాయి. ప్రస్తుతం రెండో విడతలో మంజూరైన అన్ని పనులను ప్రారంభిస్తున్నాం. నాయకులు సహకారంతో వీలైనంత తొందరగా పూర్తిచేయిడానికి చర్యలు చేపడతాం.

-వరప్రసాద్, మండల పీఆర్ ఏఈ, గోరంట్ల

మహిళల పొదుపు.. ఆర్థికాభివృద్ధికి మలుపు

హిందూపురం అర్బన్, చిలమత్తూరు, న్యూస్‌టుడే: కొన్నేళ్ల క్రితం కుటుంబ యజమానుల సంపాదనపై ఆధారపడిన మహిళలు ప్రస్తుతం ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. స్వయం సహాయక సంఘాల్లో చేరి పొదుపు నేర్చి, ఆపై మదుపు పెట్టి వివిధ రంగాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పెద్దగా చదువుకోకున్నా ఆర్థిక లావాదేవీలను సొంతంగా నిర్వహిస్తూ పిల్లలను చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరిపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

నెలకు రూ.50వేల ఆదాయం

ఈమె పేరు రాజమ్మ. 17 సంవత్సరాలుగా ఉదయ మహిళా సంఘం సభ్యురాలిగా ఉంటోంది. చిలమత్తూరులో వస్త్ర దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. మహిళా సంఘంలో పొదుపు చేస్తూనే రూ.10లక్షల వరకు రుణాలు తీసుకుని వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంది. దుకాణం నిర్వహణతో నెలకు రూ.50వేలకు పైగా ఆదాయం అందుకుంటోంది. గ్రామంలో సొంతిళ్లు నిర్మించుకోవడమే కాకుండా, పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తోంది. మహిళా సంఘంలో చేరడంతోనే ఆర్థికాభివృద్ధి సాధించినట్లు చెబుతున్నారు రాజమ్మ.

పాడి ఆవుల పెంపకంతో జీవనం

ఈమె పేరు రాధమ్మ. భర్త హనుమంతరెడ్డి బేల్దారీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. పదిహేనేళ్లుగా పార్వతి మహిళా సంఘం సభ్యురాలిగా ఉంటూ రూ.లక్షల్లో పొదుపు చేసింది. దీనికి తోడు బ్యాంకు, స్త్రీ నిధి, తదితర రుణాలు రూ.6లక్షల వరకు తీసుకుని మొదట్లో గొర్రెల పెంపకం చేపట్టింది. తద్వారా వచ్చిన ఆదాయంతో ఆవులను కొనుగోలు చేసి పాడి ఆవుల పెంపకం చేస్తూ జీవనం సాగిస్తోంది. ఇద్దరు పిల్లలను చదివిస్తోంది. సొంతింటి నిర్మాణం చేసుకుని కొంతమేర వ్యవసాయ పొలం కొనుగోలు చేసింది. ప్రస్తుతం నెలకు రూ.30వేలకు పైగా ఆదాయం వస్తుందని గర్వంగా చెబుతున్నారు రాధమ్మ.

IN THE COURT OF HON'BLE IV ADDL. DISTRCIT AND SESSION JUDGE AT MADHUGIRI
R.A. No.: 5019/2025
(Hearing Date: 02.02.2026)
BETWEEN: 1. Sri. VENKATASUBBIAH S/o Late Chinnavenkatappa Aged about 58 years, R/o Tirumani village, Nagalamadike Hobli, Pavagada Taluk, Tumakuru District. 2. SRI. VENUGOPAL S/o Late Chinnavenkatappa Aged about 48 years, R/o Shivayogi Nagara, Muddareddipalli, Hindupura, Ananthapura District. Andhra Pradesh. 3. SMT. KANTHAMMA W/o Late Venkataswamy Aged about 50 years, R/o Sapthagiri Layout, Thindlu, Bangaluru North Taluk, Bangalore-560064. Appellants
-VS-
SMT. SRIDEVI and ors . Respondents
SUMMONS TO RESPONDENTS NO. 1,2 & 4 UNDER ORDER V RULE 20 (A) OF CODE OF CIVIL PROCEDURE
1) SMT. SRIDEVI W/o Sri Srinivas D/o Late Sri. Chinnavenkatappa, Aged about 42 year, R/o No.14, Srinivasapura, Yalahanka, Bangalore North Taluk, Bangalore - 560 064. Plaintiff - 1 Respondent
2) SRI. VENUGOPAL S/o Late Sri Venkataswamy Aged about 35 years, R/o Saptagiri Layout, Tindlu, Bangalore North Taluk. 4th defendant-2nd Respondent
4) SMT. PUSHPAVATHI D/o Sri. Venkatasubbaiah Aged about 45 years, R/o Shivajinagar, Muddareddypalli, Hindupura, Andrapradesh. 6th defendant- 4th respondent
Whereas, the above named appellants have filed Regular Appeal Nos 5019/2025 against you, challenging judgment and decree dated 16-04-2025 passed by Hon'ble Senior Civil Judge and JMFC at Pavagada in O.S.No.53/2020. You are hereby noticed to appear before IV Addl. District and Sessions Judge at Madhugiri to answer to all material questions in respect of agricultural properties bearing Sy.no.138/3 measuring 9 acres 30 guntas (Item No.1); Sy.No.50/5 measuring 10 guntas (Item No.2); Sy.No.50/1 measuring 30 guntas (Item No.3); all three items of properties are situated at Tirumani Village, Nagalamadiki Taluk, Pavagada Taluk, Tumakuru District. (herein after referred as 'Suit Properties) either in person or in pleader duly instructed and able to answer all material questions relating to appeal on day of 02.02.2026 at 11:00 AM to answer the claim. If you fail to answer to claim, the above appeal will be heard and decided on Ex-parte.
Given under my hand and seal of Court this day 16th December of 2025.
By order of the Court
Chief Ministrial Officer, IVth Addl. District and Sessions Judge at Madhugiri
Advocate for appellants: MR. NAVEEN KUMAR.S.R. At #590/1403/121/1A, 8th Cross Bhagat Singh Road, 1st Main Atal Bihari Vajpayee Road, Singanayakanahalli Village and post, Yelahanaka Hobli, Bangalore North-560064
e-mail: nsrgadvocate45@gamil, Mob: 79756 43180

(c) eenadu

సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన

వ్యవసాయ సహకార బ్యాంకు ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ మంగళవారం స్థానిక కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవీ నరసింహులు మాట్లాడుతూ 'హెచ్ఆర్ పాలసీ అమలు, 2019-24 వేతన సవరణ, ఉద్యోగ విరమణ వయసు పెంపు, లాభనష్టాలతో సంబంధం లేకుండా జీతాలు చెల్లించాలని డిమాండు చేశారు. ధర్నాలో సంఘం సభ్యులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

ఖాద్రీశుని భక్తుల గిరి ప్రదక్షిణ

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరవాండ్లపల్లి స్తోత్రాది కొండ (కదిరి కొండ) చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేశారు. ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రం సందర్భంగా భక్తులు గిరి ప్రదక్షిణ చేయడం సంప్రదాయంగా వస్తోంది. మంగళవారం భక్తులు ఆలయంలో పూజలు జరిపి కాలినడకన కుమ్మరవాండ్లపల్లి చేరుకున్నారు. సుమారు 7 కిలోమీటర్లు కొండ చుట్టూ ప్రదక్షిణం చేశారు. అనంతరం స్తోత్రాది కొండలో వెలిసిన లక్ష్మీనరసింహస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కదిరి పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటక నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: రాళ్లపల్లి దిగువ వీధిలో తాగు నీటి ట్యాంకు నిండి నిరంతరం మురుగు కాలువల్లోకి చేరుతోంది. అవి పొంగి ఇళ్లలోకి మురుగు చేరుతోంది. **-సురేంద్ర, పార్వత్యమ్మ, గ్రామస్థులు**

పరిష్కారం: తాగునీటి వృథాను అరికడతాం. మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం.

సమస్య: ఆల్లుగుండులో తాగునీరు ట్యాంకు దగ్గర పాచి పట్టింది. నీరు పట్టుకోవడానికి ఇబ్బందిగా ఉంది. **-ఖాజాపీర్, గంగులప్ప, గ్రామస్థులు**

పరిష్కారం: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి ట్యాంకు వద్ద శుభ్రం చేయిస్తాం.

సమస్య: బొమ్మిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో రైల్వే వంతెన వద్ద రోడ్డు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **-రాజారెడ్డి, మహేంద్రరెడ్డి, ద్విచక్ర వాహనచోదకులు**

పరిష్కారం: రోడ్డుపై పడిన గుంతలను పూడ్చి వేయిస్తాం.

(పై ప్రశ్నలకు పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్ సమాధానాలు ఇచ్చారు)

– న్యూస్‌టుడే, నల్లమాడ

శుద్ధి జలం ఒట్టిదే..!

- 2020 నుంచి ప్లాంట్లు నిరుపయోగంగానే..
- పాఠశాలల్లో బిల్లులు మింగేసిన గుత్తేదారులు

నీటి సదుపాయం లేని చెన్నేకొత్తపల్లి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు

ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు శుద్ధి జలం అందించాలన్నది లక్ష్యం. నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో వీటిపై చిత్తశుద్ధి లేకపోవడంతో వాటర్‌ప్లాంట్లు నిరుపయోగంగా మారాయి. గుత్తేదారులు కమీషన్ల కోసం కంపెనీల నుంచి యంత్రాలను కొనుగోలు చేసి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు పంపిణీ చేసి చేతులు దులుపుకొన్నారు. దస్త్రాల్లో వివరాలు నమోదు చేసి బిల్లులు నొక్కేశారు. యంత్రాలు పంపిణీ చేసిన సంస్థ నుంచి సాంకేతిక నిపుణులు వచ్చి వాటిని ట్యాంకులకు అమర్చాలి. అలా చేయకుండా ఆ బాధ్యతలను ఉపాధ్యాయులకు అప్పగించగా, అవి పాడైతే ఎవరిని సంప్రదించాలో వారికి తెలియడం లేదు.

మూలకు చేరితే అంతే..

- ఆత్మకూరు మండలంలో 37 ప్రభుత్వ పాఠశాలలు, 2,570 మంది విద్యార్థులున్నారు. వేపచెర్ల ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు (2020) కింద ఆర్వో ప్లాంటును అందజేసింది. ఆ బడిలో భవనంపై ట్యాంకు లేకపోవడం గమనార్హం. డీకే తండా ప్రాథమిక పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పని చేయక, సత్యసాయి నీటినే తాగుతున్నారు. కేజీబీవీ, ఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మినహా ఇంక ఎక్కడా ప్లాంట్లు పనిచేయడం లేదు.
- చెన్నేకొత్తపల్లిలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పాడైంది. నేటికీ మరమ్మతులకు నోచుకోలేదు. ఈ మండలంలో 47 ప్రాథమిక, 7 ఉన్నత పాఠశాలలతో పాటు ఆదర్శ, కస్తూర్బా విద్యాలయాలు ఉన్నాయి. మొత్తం 3,560 మంది విద్యార్థులు చదువుతున్నారు. 28 పాఠశాలలకు రక్షిత మంచినీటి పరికరాలు అందించగా, ఆరు బడుల్లోనే పని చేస్తున్నాయి. తొమ్మిది పాఠశాల, 13 పాఠశాలల్లో ఇప్పటికీ అమర్చలేదు. రూ. లక్షలు వెచ్చించి కొన్న పరికరాలు మూలకు చేరాయి.
- రాప్తాడు మండలంలో 36 ప్రభుత్వ పాఠశాల్లో 2,920 మంది విద్యార్థులున్నారు. 33 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయగా, 28 పని చేస్తుండగా 5 పాడయ్యాయి. మరో 3 పాఠశాలలకు క్యాన్లలో నీటిని తెప్పిస్తున్నారు.
- కనగానపల్లి మండలంలో 61 పాఠశాలల్లో 2,300 మంది విద్యార్థులు ఉన్నారు. 18 శుద్ధి జల యంత్రాలు సరఫరా చేయగా పది మాత్రమే పని చేస్తున్నాయి. రామగిరి మండలంలో 49 ప్రభుత్వ పాఠశాలలకుగాను 23 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయగా, 8 మాత్రమే పని చేస్తున్నాయి. 26 పాఠశాలల్లో ఏర్పాటే చేయలేదు.

రాత్రివేళల్లో గస్తీ పెంచండి: ఎస్పీ

అమడగూరు: పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

అమడగూరు (ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: రాత్రివేళల్లో గస్తీ పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలని ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశించారు. ఆయన మంగళవారం ఓబుళదేవరచెరువు, అమడగూరు పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేశారు. పలు రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి తదితరాలపై ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని, ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. స్టేషన్ ప్రాంగణం, లాకప్ గదులు, కంప్యూటర్ రూమ్, వాహనాల పార్కింగ్ స్థలం, పట్టుబడిన ద్విచక్ర వాహనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట నల్లమాడ సీఐ నరేంద్రరెడ్డి, ఓడీసీ, అమడగూరు ఎస్సైలు మల్లికార్జునరెడ్డి, సుమతి తదితరులున్నారు.

నల్లమాడ, న్యూస్‌టుడే: నల్లమాడ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ అకస్మికంగా తనిఖీ చేశారు. శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించారు. మరోచోటుకు మార్చడానికి ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. వివిధ రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలను సీఐ నరేంద్రరెడ్డితో అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.

యల్లమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే సునీతమ్మ

మండలంలోని కునుకుంట్లలో వెలసిన యల్లమ్మ తల్లిని మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. అంతకుముందు ఆమెకు తెదేపా మండల నాయకులు తాడిమర్రిలో ఘన స్వాగతం పలికారు. అక్కడ ఆమె అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **-న్యూస్‌టుడే, తాడిమర్రి**

ఐటీ రంగంలో చంద్రబాబుకు సాటిలేరు

చరవాణులను అందజేస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఐటీ రంగంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాటి ఎవరూ లేరని ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి తెలిపారు. వారు మంగళవారం నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 451 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ఇక్కడ జరిగిన కార్యక్రమంలో 5జీ మొబైల్స్ పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్వాడీల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఐటీ మంత్రి నారా లోకేశ్ విద్యకు పెద్దపీట వేశారని, తల్లికి వందనం పథకం కింద ఇస్తున్న నగదును సద్వినియోగం చేసుకొని పిల్లలను బాగా చదివించాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, ఆర్డీఓ సువర్ణ, డీఎస్పీ విజయకుమార్, మార్కెట్ యార్డు ఛైర్మన్ పూల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ చరవాణులను మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు పంపిణీ చేశారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు పదోన్నతి పత్రాలు అందజేశారు. పట్టణ, గ్రామస్థాయిలో మహిళ, శిశు సంక్షేమ పథకాలు అర్హులకు చేరువయ్యేలా కార్యకర్తలు పనిచేయాలని కోరారు.

వైభవంగా షహమీరీ ఔలియా ఉరుసు

గ్రామోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతి హాజరత్ సయ్యద్ షహమీర్ ఖాద్రి తదితరులు

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల ఎగువపేటలో మంగళవారం హజరత్ షహమీరీ ఔలియా ఉరుసు ఘనంగా జరిగింది. ప్రత్యేక ప్రార్థనల అనంతరం సాయంత్రం ప్రధాన వీధుల గుండా పక్కీర్ల జల్సాలతో గంధాన్ని ఊరేగించారు. దర్గా పీఠాధిపతి హజరత్ సయ్యద్ షహమీర్ ఖాద్రి ఆధ్వర్యం వహించారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ రాత్రి ఉరుసులో పాల్గొన్నారు. ఆయనను పీఠాధిపతి సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాత్రి 10 గంటలకు పీఠాధిపతి రచించిన షుక్ర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. తలుపులతో పాటు కదిరి, కడప నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వారికి దర్గా కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

భక్తిశ్రద్ధలతో కాశిరెడ్డినాయన ఆరాధన

విశేషాలంకారంలో కాశిరెడ్డినాయన

బత్తలపల్లి న్యూస్‌టుడే: మండలంలోని మాల్యవంతం సమీప మిట్ట వద్ద వెలసిన కాశిరెడ్డినాయన ఆశ్రమంలో మంగళవారం 30వ ఆరాధనోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం ఆశ్రమంలోని గణపతి, లక్ష్మీనరసింహ, అన్నపూర్ణదేవి సమేత కాశిరెడ్డినాయన విగ్రహాలకు అభిషేకలు, అర్చనలు చేశారు. సాయంత్రం ఆలయ వీధుల్లో లక్ష్మీనరసింహస్వామిని ఊరేగించారు. 108 మంది మహిళా భక్తులు జ్యోతులతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. రాత్రి ప్రదర్శించిన పౌరాణిక నాటకం భక్తులను ఆకట్టుకుంది.

వృథా ఆహార పదార్థాలు వేయకుండా చర్యలు

న్యామద్దల (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామ సమీపంలో ఓ ప్రైవేట్ కంపెనీ పక్కన వృథా ఆహార పదార్థాలు పడేసిన వైనంపై 'వృథా ఆహార పదార్థాలతో ఇబ్బందులు' శీర్షికతో వచ్చిన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి వృథా ఆహార పదార్థాలు పడేసిన ప్రదేశాన్ని మంగళవారం పరిశీలించారు. కంపెనీ ద్వారం వద్ద ఉన్న సెక్యూరిటీకి సమస్యను వివరించి వృథా ఆహార పదార్థాలు వేయొద్దని సూచించానన్నారు.

వసతిగృహం విద్యార్థుల ప్రమాదంపై ఆరా

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలుర సమీకృత వసతిగృహాన్ని మంగళవారం సాయంత్రం పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ పరిశీలించారు. ఇటీవల వసతిగృహం విద్యార్థులు ద్విచక్ర వాహనంలో వెళుతూ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. దీనిపై వసతిగృహం సిబ్బంది, విద్యార్థులతో విచారించారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని, ఆయన ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలుంటాయని చెప్పారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు'

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల్లో పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పీపీపీ పద్ధతితో పేద, మధ్య తరగతి ప్రజలతో పాటు విద్యార్థులు నష్టపోతారన్నారు. దీన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తోందని, 18న అన్ని వైద్య కళాశాలల వద్ద ఆందోళనలు చేపడతామని తెలిపారు.

ఇంధన పొదుపుపై పోటీల్లో విజేతలు

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల నేపథ్యంలో పుట్టపర్తి, కదిరి విద్యుత్తు డివిజన్లలోని విద్యార్థులకు మంగళవారం క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యుత్తు ఎస్ఈ సంపత్‌కుమార్ పోటీలను పర్యవేక్షించారు. వక్తృత్వంలో బీడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థిని మైసా జన్నత్ విజేతగా నిలిచింది. క్విజ్‌లో వరుసగా సిద్ధరాంపురం, కదిరి, కోరేవాండ్లపల్లి పాఠశాలల విద్యార్థులు సి. వరుణ్, ఎ. షాఫైసల్, కె. సాయికీర్తన, ఎం. బిందు గెలిచారు. వారికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కృష్ణదేవ బహుమతులు అందజేశారు. -న్యూస్‌టుడే, పుట్టపర్తి, కదిరి

చెరువులు, వాగుల సంరక్షణకు చర్యలు

మాట్లాడుతున్న జేసీ మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలోని చెరువులు, వంకలు, వాగుల సంరక్షణలో భాగంగా ఆక్రమణల తొలగింపునకు నోటీసులు జారీ చేయాలని జేసీ ఆదేశించారు. ఆయన కలెక్టర్ కార్యాలయం నుంచి ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో వర్చువల్‌గా సమావేశమై పలు సూచనలు చేశారు. చెరువులు, వాగులపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలతో నీటి కొరత తలెత్తుతోందన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల సరిహద్దులను సమగ్ర సర్వేతో గుర్తించి మ్యాపింగ్ చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.

నంబులపూలకుంటలో జేసీ పర్యటన

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలో జేసీ మౌర్య భరద్వాజ పర్యటించారు. తొలుత సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు సేకరించనున్న వంకమద్ది పంచాయతీలో సర్వే నంబరు 52లోని భూములను పరిశీలించారు. అక్కడి నుంచి తహసీల్దారు కార్యాలయానికి చేరుకొని భూముల రీసర్వేపై ఆరా తీశారు. వీఆర్వో, సర్వేయర్లు, ఎన్‌టీపీసీ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. మండల రెవెన్యూ కార్యాలయ మరమ్మతులకు ప్రతిపాదనలు అందజేయాలని తహసీల్దారు దేవేంద్రనాయక్‌కు సూచించారు.

మండల సర్వేయర్‌కు పాముకాటు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండల సర్వేయర్ ప్రభంజన్‌రెడ్డి విధుల నిర్వహణలో భాగంగా ధనియాన్ చెరువు పంచాయతీలోని పొలం వద్ద సర్వే చేస్తుండగా పాము కాటుకు గురయ్యారు. ఆయనను వెంటనే రైతులు చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మదగజ వాహనంపై అయ్యప్ప దర్శనం

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.కొత్తపల్లి వద్దనున్న అయ్యప్ప ఆలయంలో మంగళవారం నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు స్వామి ఉత్సవ విగ్రహాన్ని మదగజ వాహనంపై ఉంచి ఎం.కొత్తపల్లి, వడ్డివారిపల్లి, ఓబుళదేవరచెరువు గ్రామ వీధుల్లో ఊరేగించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DHARMAVARAM
S.O.P. 3/2025

Between:
1. G.Chandrika W/o Late Bala Chakravarthy,
2. Bala Lakshmidevi W/o Narasimhudu, Both are R/o Obulanayanapalli (V), Dharmavaram Mandal. **...Petitioners**

And

Nill **... Respondents**

NOTICE TO RESPONDENTS

పై కేసులో వాదులు Succession Certificate కోసం కేసు వేసియున్నారు. ఈ కేసులో బాల చక్రవర్తి అను అతను Apollo Pharmacies Limited, Bangalore నందు Employee గా ఉంటూ మరణించాడు. ఆ బాల చక్రవర్తికి Apollo Pharmacies వారు **Rs.10,02,000/-** eligible amount family membersకు ఇచ్చుటకు వారు Succession Certificate కావాలని కోరినారు. కావున Petitioners పై కోర్టు నందు Petition వేసుకున్నారు. పై కేసు **30-12-2025**న వాయిదా ఉన్నది. కావున ఎవరైన అభ్యంతరం ఉన్నచో 30-12-2025న ఉ॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు హాజరు అయి మీ వాదనలు తెలుపుకొనవచ్చును.

SCHEDULE

Sl. No	Description	Amount
	Eligible Amount of Rs.10, 02,000/- which is held with the Apollo Pharmacies Limited stands in the name of deceased Bala Chakravarthy.	Rs. 10,02,000/-

(కోర్టు ఉత్తర్వులతో)

A.Krishna Mohan, M.A., LLB., Advocate, Dharmavaram.

క్రైం కార్నర్

కారు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ-పులివెందుల సరిహద్దు దొరిగల్లు ఘాట్ రోడ్డులో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ముదిగుబ్బకు చెందిన శ్రీకాంత్, గణేష్ అనే యువకులు ద్విచక్ర వాహనంలో లింగాల మండలంలోని ఎగువపల్లికి వెళుతుండగా, ఘాట్ రోడ్డులో ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. శ్రీకాంత్ కాలు విరగ్గా, గణేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు అంబులెన్స్ సిబ్బంది రవి, బాలఓబిలేసు తెలిపారు.

ఐచర్‌ను ఢీకొని బొలెరో చోదకుడికి...

బత్తలపల్లి, న్యూస్‌టుడే: నిలబడి ఉన్న ఐచర్ వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో దాని చోదకుడు తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మండలంలోని గంటాపురం సమీపంలోని జాతీయ రహదారిపైన ఎలాంటి సిగ్నల్స్ వేయకుండా ఐచర్ వాహనాన్ని నిలిపారు. దీన్ని గమనించని బొలెరో చోదకుడు వేగంగా వచ్చి ఢీకొన్నాడు. స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆర్డీటీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమశేఖర్ వెల్లడించారు.

మహిళ అదృశ్యంపై కేసు

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మహిళ అదృశ్యంపై బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు పెనుగొండ మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఐదు నెలల క్రితం ఆమె తన పుట్టింటికి వచ్చింది. తల్లిదండ్రులను చూసి మరుసటి రోజు వెళ్లిపోయింది. అప్పటి నుంచి కనిపించడం లేదు. ఆమె తల్లి మంగళవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు.

భర్త, అత్తామామల వేధింపులపై..

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని తారకరామాపురానికి చెందిన నందిని అనే వివాహిత మంగళవారం భర్త మంజునాథ్, అత్తామామలు అలివేళమ్మ, రామలింగయ్యపై రెండో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరేళ్ల క్రితం హిందూపురం మండలం బీరేపల్లికి చెందిన మంజునాథ్‌తో తనకు వివాహమైందని, మూడో నెల నుంచే వేధింపులు మొదలైనట్లు వాపోయారు. తన నగలు బ్యాంకులో తాకట్టు పెట్టారని, పుట్టింటి నుంచి నగదు, బంగారు తేవాలని భర్త, అత్తామామలు వేధిస్తూ కొడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రెడ్డెప్ప తెలిపారు.

బిందు సేద్య పరికరాల దగ్ధంపై ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: మండలంలోని కట్టకిందపల్లి వద్దనున్న వ్యవసాయ తోటలోని భవనంలో భద్రపరిచిన బిందు సేద్య పరికరాలు, పైపులకు గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి నిప్పు పెట్టడంతో దగ్ధమైనట్లు బాధిత రైతు నరసింహారెడ్డి వాపోయారు. ఈమేరకు ఆయన ధర్మవరం గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్సై నాగరాజు, పోలీసులు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

గాండ్లపెంట, న్యూస్‌టుడే: పీఎం పసల్ బీమా యోజన కింద మామిడి, వరి, వేరుసెనగ, టమాటా సాగు చేసిన రైతులు మీ-సేవ కేంద్రాల్లో బీమా కంతులు కట్టాలని ఏఓ షాదాబ్ సూచించారు. ఆయన మంగళవారం చామాచేను బైలు గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. వేరుసెనగ సాగుచేసే రైతులు కచ్చితంగా విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. 50 కిలోల బస్తా జిప్సం రూ. 195తో లభిస్తుందని చెప్పారు. వివిధ తెగుళ్లు, నివారణ పద్ధతుల గురించి వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని పీఆర్టీ కాలనీలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో అంజలి అనే మహిళకు చెందిన ఇంట్లో సామగ్రి దగ్ధమైంది. సమాచారం అందుకున్న తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, నాయకుడు పురుషోత్తం గౌడ్, మంత్రి సత్యకుమార్ కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు ఇంటిని పరిశీలించి బాధితురాలిని పరామర్శించారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అందజేసిన రూ.25వేలను ఆమెకు ఇచ్చారు. తహసీల్దారు సురేష్ బాబు, వీఆర్వో విశ్వనాథరెడ్డి తక్షణ సాయంగా 25 కిలోల బియ్యం, 2 కిలోల కందిపప్పు అందజేశారు.

కేబుల్ వైర్ల చోరీ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని ముక్తాపురం పంచాయతీ నల్లాయకుంటపల్లిలో సోమవారం రాత్రి కేబుల్ వైర్లు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కృష్ణాపురం గ్రామానికి చెందిన రోశప్ప, మురళికి చెందిన తోటలు నల్లాయకుంటపల్లి గ్రామ శివారులో ఉన్నాయి. అందులో ఉన్న 70 మీటర్ల కేబుల్ వైర్లతో పాటు అదే గ్రామానికి చెందిన బాలచంద్ర తోటలో 40 మీటర్లు, జొన్నలకొత్తపల్లికి చెందిన సోమశేఖర్, చిన్నప్ప తోటలో 100 మీటర్ల వైరు ఎత్తుకెళ్లారు. బాధితులు ముదిగుబ్బ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

సైనికుల సేవలు వెలకట్టలేనివి

మాట్లాడుతున్న ఎన్‌సీసీ ప్రతినిధి హవ్‌రామ్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: యుద్ధాల్లో భారత సైనికుల పాత్ర మరువలేనిదని, దేశానికి సేవచేసే భాగ్యం వస్తే యువత ముందుండాలని ఎన్‌సీసీ ప్రతినిధి హవ్‌రామ్ బలె కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ్ దివస్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 1971లో ఇండో-పాక్ యుద్ధంలో దేశం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని, సైనికుల త్యాగాలను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌సీసీ అధికారి పావని, అధ్యాపకులు గోపాల్‌నాయక్, సమీఉల్లా, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పంచాయతీగా చామాచేనుబైలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండలంలోని మల్లమీదపల్లి పంచాయతీని మల్లమీదపల్లి, చామాచేనుబైలు పంచాయతీలుగా ఏర్పాటు చేయడానికి తీర్మానం చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మంగళవారం మల్లమీదపల్లి గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచి కళావతి, మండల ఉపాధ్యక్షురాలు భారతి, పంచాయతీ కార్యదర్శి వసుంధర, కూటమి నాయకులు, గ్రామస్థులతో అభిప్రాయాలు సేకరించారు. మల్లమీదపల్లి పంచాయతీలోకి కుమ్మర వాండ్లపల్లి, కరణంవారిపల్లి, ఉప్పరవాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, మల్లమీదపల్లి హరిజనవాడ, దేవరచెరువుపల్లి, మల్లమీదపల్లి గ్రామాలను చేర్చారు. చామాచేనుబైలు పంచాయతీలో నల్లసానివారిపల్లి, పత్రవాండ్లపల్లి, చామాచేనుబైలు, హరిజనవాడలను కలిపేందుకు ఆమోదం తెలిపినట్లు అధికారులు వెల్లడించారు.

పంచాయతీ విభజనపై ప్రజాభిప్రాయ సేకరణ

తలుపుల, న్యూస్‌టుడే: గంజివారిపల్లి కేంద్రంగా కొత్త పంచాయతీ ఏర్పాటుపై మంగళవారం గంజివారిపల్లిలో జరిగిన గ్రామసభలో ప్రజాభిప్రాయాలు సేకరించినట్లు ఎంపీడీవో నసీమా తెలిపారు. ఉమ్మడి పంచాయతీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వేపమానిపేట పంచాయతీ కేంద్రానికి గంజివారిపల్లికి ఉన్న దూరం, గంజివారిపల్లి నుంచి వేపమానిపేటకు బస్సు సౌకర్యం ఉందా లేదా తదితర అంశాలపై కూలంకషంగా చర్చించి రూపొందించిన నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. సభలో ఎస్సై నరసింహుడు, మాజీ ఎంపీపీ మనోహర్‌రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యులు, కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
శ్రీకాకుళం

బుధవారం డిసెంబరు 17, 2025

రెల్లు పూల సోయగం..

మహేంద్రతనయ నదిలో రెల్లు గడ్డి పూలు ప్రత్యేక శోభ తీసుకొచ్చాయి. మందస మండలం కొత్తపల్లి, సోంపేట మండలం అనంతపురం, బి.శాసనం, ఉద్దాన మంచినీటి ప్రాజెక్టు పరిధిలో చూపరులను కట్టిపడేస్తున్నాయి. రైలు, రోడ్డు వంతెనల పక్కనే నదిలో ఈ పూలు కనువిందు చేస్తున్నాయి. - న్యూస్‌టుడే, సోంపేట

తాళం తీయరు.. దాహం తీర్చరు..!

పోలాకి మండలం కోడూరు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ఇది. ఏడాది కిందట మరమ్మతులకు గురైంది. ఎవరూ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. వేరే దారి లేక ఇంటి నుంచి సీసాలతో నీరు తెచ్చుకుంటున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంఈవో-1 శ్రీనివాసనాయక్ మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. - న్యూస్‌టుడే, పోలాకి

మోగింది నెలగంట..

జిల్లావ్యాప్తంగా ధనుర్మాసోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వైష్ణవాలయాలన్నీ ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయాయి. గోవింద నామస్మరణ మారుమోగింది. ఆలయాల్లో స్వామికి అర్చన, ఆరాధన, తిరుప్పావై పాశురం పారాయణం, నక్షత్ర హారతి, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, నెలగంట పూజలు నిర్వహించారు. నరసన్నపేట పట్టణంలో మేలుకొలుపుల్లో పాల్గొన్న భక్తులను చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఫిబ్రవరి 28లోగా జీవన ధ్రువపత్రాలు సమర్పించండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన పింఛనుదారులు జనవరి ఒకటో తేదీ నుంచి ఫిబ్రవరి 28లోగా జీవన ప్రమాణ పత్రాలు సమర్పించాలని శ్రీకాకుళం ఉపఖజానాధికారి రామారావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6,790 మంది పింఛనుదారులు ఉన్నారని, వారంతా ఖజానా కార్యాలయంలో, ఆన్‌లైన్, జీవన్ ప్రమాణ యాప్ ద్వారా పత్రాలను సమర్పించాలని చెప్పారు. అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా బయోమెట్రిక్ నమోదు చేయలేనివారు ఉప ఖజానా కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు..

అభ్యుదయ వేదిక.. చైతన్య దీపిక..!

మత్తుపదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీసుశాఖ చేపట్టిన 'అభ్యుదయ సైకిల్ యాత్ర' మంగళవారం జిల్లా కేంద్రానికి చేరుకుంది. రామలక్ష్మణ కూడలి వద్ద ఈ బృందానికి ఘన స్వాగతం లభించింది. విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు, పలువురు యాత్రలో భాగస్వాములయ్యారు. సూర్యమహల్ మీదుగా ఏడు రోడ్ల కూడలి వద్ద ఎన్టీఆర్ నగరపాలకోన్నత మైదానం వరకు ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలు అందరినీ అలరింపజేశాయి.

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

సైకిల్ యాత్రలో పాల్గొన్న డీఐజీ గోపీనాథ్ జెట్టి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు కూన రవి కుమార్, గొండు శంకర్ తదితరులు

ఎన్టీఆర్ నగరపాలకోన్నత పాఠశాల మైదానంలో సభకు హాజరైన జనం

కేవీకే అభివృద్ధికి రూ.74.50 లక్షలు

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలిలోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం(కేవీకే) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.74.50 లక్షలు మంజూరు చేసింది. ఇండోర్ స్టేడియం పైకప్పు మరమ్మతులు, షటిల్ కోర్టు పునరుద్ధరణకు సంబంధించి రూ.35.50 లక్షల విలువైన పనులకు శాప్ ఎండీ పరిపాలన అనుమతులిచ్చారు. ఉడెన్ ఫ్లోరింగ్ పునరుద్ధరణ, తదితరాలకు మరో రూ.39 లక్షలు కేటాయించారు. త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

ఉత్తమ ఫలితాలకు గట్టి సంకల్పం!

ఇంటర్ విద్యార్థులకు 50 రోజుల ప్రణాళిక

- న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

విద్యావ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇంటర్ విద్యార్థులపై శ్రద్ధ చూపుతోంది. ఉన్నత చదువులు, ప్రభుత్వ కొలువులకు ఇంటర్ మార్కులు అవసరాన్ని గుర్తించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సంకల్ప్-2026 పేరిట 50 రోజుల ప్రణాళికను రూపొందించింది.

జిల్లాలో ప్రైవేటు కళాశాల ఉత్తీర్ణత శాతంతో పోల్చుకుంటే ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, గురుకుల విద్యాలయాలు, కేజీబీవీలు కొంత మేర వెనుకబడి ఉన్నాయి. ప్రభుత్వ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడంతో పాటు అత్యధిక మార్కులు సాధించి ప్రతిభను పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

స్టడీ అవర్‌లో కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

- నవంబరు 24న ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది ఫిబ్రవరి 20 వరకు 50 పని దినాల్లో అమలు చేయనున్నారు.

ప్రణాళిక ఇలా..

- ఉదయం 9 నుంచి 12.40 గంటల వరకు కళాశాలల్లో యథావిధిగా తరగతులు జరుగుతున్నాయి. మధ్యాహ్నం 1.20 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చెప్పిన పాఠాలు పునశ్చరణ చేయించి వారం తప్పు పరీక్షలు, ప్రస్తుతం ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతున్నాయి.

జిల్లాలో వివరాలిలా..
ప్రభుత్వ విద్యా సంస్థలు: 93
ఇంటర్ విద్యార్థుల సంఖ్య: 17,352

- ఈ పరీక్షల్లో విద్యార్థుల మార్కుల ఆధారంగా ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజిస్తారు. ఏ కేటగిరీ విద్యార్థులు అత్యున్నత మార్కులు సాధించేలా, బీ వారు మరింత మెరుగయ్యేలా, సీ కేటగిరీ వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాసయ్యేలా తర్ఫీదునిస్తున్నారు.
- 'జిల్లాలో అన్ని ప్రభుత్వ కళాశాలల్లో సంకల్ప్ కార్యక్రమం అమలు చేస్తున్నాం. సబ్జెక్టుల వారీగా టీచర్లను ఏర్పాటు చేశాం. ఈ సారి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆర్.సురేష్‌కుమార్ తెలిపారు.

గుండె అదురుతోంది.. కొండ కరుగుతోంది..!

- సంగమేశ్వర కొండపై యథేచ్ఛగా తవ్వకాలు
- రాత్రి వేళ బాంబులతో పేలుస్తూ విధ్వంసం

- ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం, న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

జిల్లాలో అక్రమాలు పెచ్చుమీరుతున్నాయి. అక్రమార్కులు కొండల్ని పిండి చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. రాత్రి వేళ బాంబులతో పేలుస్తూ.. పొక్లెయిన్లు వినియోగిస్తూ ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్నారు. అనుమతులు, బిల్లుల్లేకుండా క్రషర్లకు కంకర రవాణా చేస్తూ రూ.లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఆమదాలవలస మండలంలో క్రమేణా కనుమరుగవుతున్న సంగమేశ్వర కొండే అందుకు నిదర్శనం. ఇక్కడ జరుగుతున్న తతంగం అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం గమనార్హం.

ఆమదాలవలస మండలం చిట్టివలస సమీపంలో సర్వే నంబరు 189లో 177 ఎకరాల్లో సంగమేశ్వర కొండ ఉంది. ఇక్కడ కొన్ని నెలలుగా కంకర అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. ఇప్పటికే సగం కొండ కనుమరుగైంది. మరోవైపు ఆలిండలం కాలనీ సమీపంలో ఎర్ర మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇప్పటికే నాలుగెకరాలకుపైగా కొండను నేలమట్టం చేసేయడంతో ఆ ప్రాంతం చెరువును తలపిస్తోంది.

చిట్టివలస సమీపంలోని సంగమేశ్వర కొండపై పొక్లెయిన్‌తో తవ్వకాలు

మరికొన్ని చోట్ల ఇలా..

పొందూరు మండలం ఇల్లయ్యగారిపేట వద్ద సర్వే నంబరు 198, 244లోని రెండు కొండల్ని కొల్లగొట్టేశారు. మెళియాపుట్టి మండలం దుర్భలాపురం, బాణర, రాజపురం లోని కొండముభుగాం, సైర, పలాస మండలం సున్నాడ, రాజగోపాలపురం, వజ్రపుకొత్తూరు మండలంలోని బెండికొండ, ఇచ్ఛాపురంలోని పీర్లకొండ, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాల్లోని కొండలపై ఇష్టానుసారం తవ్వకాలు జరుగుతున్నాయి.

అనుమతి లేదు.. అధికారులు అదరరు..

- కొండను తవ్వాలన్నా, బాంబులతో పేల్చాలన్నా గనులు, రెవెన్యూ, పోలీసుశాఖల అనుమతులు తప్పనిసరి. అవేమీ లేకుండానే చెలరేగిపోతున్నారు.
- లారీలు, ట్రాక్టర్లతో కొండ దిగువన ఉన్న క్రషర్‌కు తరలించి.. అక్కడి నుంచి సైజుల వారీగా వేరు చేస్తున్నారు. పరిమాణం, దూరాన్ని బట్టి లారీకి రూ.4 వేల నుంచి రూ.12 వేల వరకు ఆర్జిస్తున్నారు.
- కొండలపై అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని పత్రికల్లో వార్తలొస్తే అధికారులు నామమాత్రంగా పరిశీలనకు వెళ్లి హడావుడి చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు.
- ఇదే అదనుగా కొందరు అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై వాహనాలు వదిలేయడం, జరిమానాలు తగ్గించడం వంటివి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

చర్యలు తీసుకుంటాం..

అనుమతి లేకుండా కొండలపై కంకర తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే కొన్ని చోట్ల వాహనాలు సీజ్ చేశాం. ప్రకృతి వనరుల పర్యవేక్షణ బాధ్యత స్థానిక అధికారులదే. ప్రత్యేక బృందాన్ని నియమించి తనిఖీలు చేయిస్తాం.

- ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

రేపు పింఛను అదాలత్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాల్లో ఈ నెల 18న పింఛను, జీపీఎఫ్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఖజానాశాఖ డీడీ సీహెచ్ రవికుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో ఆరోజు ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. డీడీవోలు అంతా హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ పింఛనుదారులు, జీపీఎఫ్‌కు సంబంధించి సమస్యలుంటే తెలియజేయొచ్చన్నారు. అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నుంచి డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్, ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ తదితరులు హాజరుకానున్నట్లు స్పష్టం చేశారు.

నమస్తే అంటారు.. సమస్తం దోచేస్తారు..!

'నమస్తే సార్.. మీకు ఏ విధంగా సహాయ పడగలం' కస్టమర్ కేర్ నంబర్లను సంప్రదిస్తే వినిపించే మొదటి మాటలివి. అలా మర్యాదగా మాట్లాడుతూనే కొందరు మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్లు నకిలీ నంబర్లతో వినియోగదారులను మభ్యపెట్టి.. బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. జిల్లాలోనూ ఇటీవల ఈ తరహా మోసాలు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

గార మండలం కళింగపట్నానికి చెందిన ఓ వ్యక్తి ఇంట్లో ఫ్రిడ్జ్ పాడైందని గూగుల్‌లో సెర్చ్ చేసి ఓ నంబరుకు ఫోన్ చేశారు. అవతల వ్యక్తి ఆన్‌లైన్‌లో ఆధార్‌తో పాటు కొన్ని వివరాలు నమోదు చేయాలని చెప్పగా చేశారు. కాసేపటికే ఆయన బ్యాంకు ఖాతాలోని రూ.4.27 లక్షలు మాయమయ్యాయి. వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురానికి చెందిన ఓ సీమెన్‌కు సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది.

ఏం జరుగుతోందంటే..

గృహోపకరణాలు పాడైతే సిబ్బంది ఇంటికే వచ్చి బాగు చేస్తారని చాలా మంది ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసి.. అందులో వచ్చిన కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేస్తున్నారు. అది నకిలీ నంబరని తెలియక అవతలివారు అడిగిన వివరాలన్నీ చెప్పేస్తున్నారు. ఆధార్, కొనుగోలు చేసిన రసీదు, బ్యాంకు నంబర్లను తీసుకుంటున్నారు. ఆ తర్వాత ఓటీపీ అడిగి.. చెప్పిన మరుక్షణమే ఖాతాలను కొల్లగొట్టేస్తున్నారు.

ఇవీ పాటించండి..

- సెర్చ్ ఇంజిన్లు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే కస్టమర్ కేర్ నంబర్లకు సంప్రదించకూడదు. కొనుగోలు సమయంలో ఇచ్చిన వారంటీ కార్డు, బిల్లులపై ఉండే వాటిని సంప్రదించాలి.
- బ్యాంకు ఖాతా నంబర్లు, క్రెడిట్, డెబిట్ కార్డుల నంబర్లు ఎవరైనా అడుగుతున్నారంటే తప్పక ఆలోచించాలి. వెంటనే బ్యాంకు అధికారులను సంప్రదించాలి.
- కస్టమర్ కేర్‌ను సంప్రదించినప్పుడు వివరాల నమోదు, రిఫండ్ పేరుతో లింకులు పంపిస్తే వాటిపై ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దు.
- బాధితులు వీలైనంత త్వరగా ఫిర్యాదు చేస్తే ఆ మొత్తాన్ని ఇతర ఖాతాలకు మళ్లించకుండా అడ్డుకునేందుకు వీలవుతుందని సైబర్ క్రైం ఏఎస్పీ పి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

జిల్లాలో కస్టమర్ కేర్ మోసాలిలా..

	ఫిర్యాదులు	పోగొట్టుకున్న మొత్తాలు (రూ.లక్షల్లో)
ఆగస్టు	3	9.16
సెప్టెంబరు	5	7.84
అక్టోబరు	5	8.20
నవంబరు	3	4.90

మోసపోతే.. ఆలస్యం చేయకుండా 1930 టోల్‌ఫ్రీ నంబరుకు లేదా సమీప పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి.

తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మొదలవలస రమేశ్!

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మొదలవలస రమేశ్ పేరు దాదాపు ఖరారైంది. అధిష్ఠానం ఇంకా పేరును ప్రకటించలేదు. మంగళవారం రాత్రి జాబితా విడుదల అవుతుందని భావించినా కాలేదు. ఆమదాలవలస పట్టణానికి చెందిన ఆయన పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగుతున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. 1984-1987 మధ్య ఎన్టీఆర్ హయాంలో జిల్లా తెలుగు విద్యార్థి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. అనంతరం తెలుగు యువత అధ్యక్షుడిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పార్టీ కార్యాలయ ఇన్‌ఛార్జిగా పనిచేశారు. పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ పేరు తెచ్చుకున్నారు. సామాజిక వర్గం, అనుభవం కలిగిన వ్యక్తి కావడంతో ఇతని పేరును పరిశీలించింది. మరోపక్క ప్రధాన కార్యదర్శిగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పీరికట్ల విఠల్ పేరు పరిశీలనలో ఉందని సమాచారం.

కన్నోళ్లకు దూరమైనా.. ఆ కళ్లు చూస్తున్నాయ్..!

బాధిత కుటుంబ సభ్యులకు జీవన్‌దాన్ ధ్రువపత్రం అందజేస్తున్న ఆసుపత్రి సిబ్బంది

ఇరవై అయిదేళ్ల ఈ యువకుడి పేరు టొంపల సుమంత్. విజయనగరం జిల్లా గరివిడి మండలం కాపు శంభాం గ్రామం వాసి. ఓ ఫైనాన్స్ సంస్థలో రికవరీ ఏజెంట్. వ్యాన్ చోదకుడి నిర్లక్ష్యం అతని ఊపిరి తీసింది. ఈ నెల 13న రాజాం నుంచి చీపురుపల్లి వస్తుండగా రాజాం మండలం ఇప్పిలిపేట వద్ద ఓ వ్యాన్ ఆటోను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న సుమంత్ తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యానికి శ్రీకాకుళం గ్రామీణ మండలం రాగోలు వద్ద జెమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా సోమవారం జీవన్మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. జీవన్‌దాన్ బృందం కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించింది. కుమారుడు విగతజీవిగా మారాడనే బాధను దిగమింగుకుని అతని తల్లిదండ్రులు అవయవదానానికి ముందుకొచ్చారు. వారి అంగీకారంతో కాలేయం, మూత్రపిండాలు, కార్నియాలను వైద్యులు సేకరించారు. కాలేయం, మూత్రపిండాల్లో ఒకటి శ్రీకాకుళం, మరొకటి విశాఖపట్నంలోని ఆసుపత్రులకు, కార్నియాలను శ్రీకాకుళంలోని రెడ్‌క్రాస్ సంస్థకు మంగళవారం అందజేశారు. – న్యూస్‌టుడే, గరివిడి, శ్రీకాకుళం గ్రామీణం

ట్రిపుల్ ఐటీ ఘటనపై స్పందన

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినులపై వేధింపులకు పాల్పడుతుండటంతో వారంతా కలిసి మెయిల్ ద్వారా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై మంగళవారం ఈనాడులో 'శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ విద్యార్థినులకు వేధింపులు' శీర్షికతో ప్రచురితమైన వార్తపై రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ స్పందించారు. ఆమె బుధవారం క్యాంపస్‌ను సందర్శించనున్నట్లు శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డా. కె.వి.జి.డి.బాలాజీ తెలిపారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్, ఆర్జీయూకేటీ కులపతి డా కె.మధుమూర్తి సైతం క్యాంపస్‌కు వచ్చి విద్యార్థులతో మాట్లాడతారని వెల్లడించారు. విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. క్యాంపస్‌కు సంబంధం లేని వారితో కమిటీ వేయించి విచారిస్తే వాస్తవాలు బహిర్గతమవుతాయని విద్యావేత్తలు, విద్యార్థిసంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

కేళీలని తెలుసుగా.. కన్నీళ్లు తుడవరా..?

బీలలో రైతులకు పరిహారంపై ప్రతిష్టంభన

– న్యూస్‌టుడే, సోంపేట

విత్తన లోపం కారణంగా బీలలో సాగు చేసిన వరి పంటలో పెద్ద ఎత్తున కేళీలు రావడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. కంటి నిండుగా కనిపించిన పైర్లను కోతల తర్వాత చూస్తే పొంతన లేని పరిస్థితి నెలకొంది. ఎకరాకు 10 బస్తాల వరకు దిగుబడులపై ప్రభావం పడిందని అధికారులు, విత్తన సంస్థ ప్రతినిధులు గుర్తించారు. ఏం చేయాలో తోచక రైతులు లబోదిబోమంటున్నారు. పూర్తిస్థాయిలో పరిహారం అందించి.. ఆదుకోవాలని కోరుతున్నారు.

సోంపేట, కంచిలి, కవిటి మండలాల పరిధి బీల ప్రాంతం, ఇచ్ఛాపురం మండలం తంపర భూముల్లో ఈ ఏడాది శ్రీకాకుళం సన్నాల రకం వంగడాలు నాటారు. పంట గింజ దశకు వచ్చిన తర్వాత కేళీలు కనిపించడంతో రైతులు ఆందోళన చెందారు. అప్పుడు విత్తన సంచులు చూడగా పాత తేదీలు కనిపించడం, ఇతర ఇబ్బందుల్ని గుర్తించి అధికారులకు ఫిర్యాదు చేశారు. కొన్ని ఎరువులు వినియోగించాలని... పెద్దగా నష్టం ఉండదని శాస్త్రవేత్తలు చెప్పడంతో ఊరుకున్నారు. చివరికొచ్చేసరికి దిగుబడులు భారీగా తగ్గిపోవడంతో లబోదిబోమంటున్నారు.

సోంపేట బీలలో కేళీలతో శ్రీకాకుళం సన్నాలు

ఇదీ పరిస్థితి

- పలాసపురం, జింకిభద్ర, బెంకిలి, బారువ, కుత్తుమ, రుషికుద్ద, తదితర పంచాయతీల పరిధిలో సుమారు 2 వేల ఎకరాల్లో నష్టం జరిగింది.
- ఇటీవల విత్తన సంస్థ ప్రతినిధులతో కలిసి అధికారులు, శాస్త్రవేత్తలు పలాసపురంలో పొలాలను పరిశీలించారు. 140 ఎకరాల్లో నష్టం జరిగినట్లు గుర్తించి.. ఆ మేరకు పరిహారం ఇచ్చేందుకు విత్తన సంస్థ ప్రతినిధులు ముందుకొచ్చారు.
- ఎకరాకు రూ.3 వేలు చెల్లిస్తామని వారు చెప్పగా.. రూ.17,500 ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.
- మూడు సార్లు సమావేశమయ్యాక రూ.5 వేలు చెల్లించేందుకు అంగీకారం కుదిరింది. సోమవారం విత్తన సంస్థ ప్రతినిధులు వచ్చి రూ.3,500 మాత్రమే ఇస్తామని చెప్పడంతో రైతులు వారితో వాగ్వాదానికి దిగి.. పంపించేశారు.
- విత్తన సంస్థ తప్పిదం కారణంగా శ్రీకాకుళం సన్నాలు నాటి నష్టపోయిన రైతులందరికీ కనీసం రూ.10 వేలు చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బీన ఢిల్లీరావు కోరుతున్నారు.

(c) eenadu

సైకిల్ యాత్ర చేస్తున్న బృందంతో డీఐజీ గోపీనాథ్ జెట్టి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి ❖ ప్రసంగిస్తున్న సినీ నటుడు షకలక శంకర్

మత్తు జోలికి పోవొద్దు..!

అభ్యుదయం సైకిల్ యాత్రలో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: 'యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. వాటికి దూరంగా ఉండి మంచి భవిష్యత్తు సాధించాలి' అని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి అన్నారు. శ్రీకాకుళం నగరంలోకి మంగళవారం అభ్యుదయం సైకిల్ యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగరపాలకోన్నత మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ డ్రగ్స్ నిరోధానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్ఛాపురంలో ఈ నెల 29న గంజాయి, మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలను వివరించడానికి భారీ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎస్పీ మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్‌కు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా 1972, 112 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధానికి ప్రభుత్వం ఉక్కు సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల మద్దతు అవసరమని ఆకాంక్షించారు.

జ్ఞాపికల అందజేత: వివిధ స్టాళ్ల నిర్వాహకులు, సామాజిక మాధ్యమాల ప్రభావశీలురు, ఫ్లాష్‌మాబ్ సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడెట్లు, కళాకారులకు డీఐజీ జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఆబ్కారీ సూపరింటెండెంట్ సీహెచ్ తిరుపతిరావునాయుడు, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయిప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రాంగణంలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన చిత్రాల ప్రదర్శనను డీఐజీ ప్రారంభించారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు వివిధ కళాశాలల విద్యార్థులు, కళాకారుల బృందాలు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఫ్లాష్‌మాబ్, జానపద నృత్యాలు, తప్పెటగుళ్లు, లఘు రూపకాలు ఆలోచింపజేశాయి. విద్యార్థులతో 'మాదకద్రవ్యాలు వద్దు.. జీవితమే ముద్దు' అంటూ ప్రతిజ్ఞ చేయించారు. సినీ నటుడు షకలక శంకర్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని కోరారు. తన కొడుకు మత్తుపదార్థాలకు బానిస కావడంతో ఎదుర్కొన్న దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు జిల్లా పోలీసులు అందించిన సహకారాన్ని ఓ తల్లి వివరించారు.

కార్గో విమానాశ్రయం ఏర్పాటుతో నష్టం జరగనివ్వం

బేతాళపురంలో ప్రజల అభిప్రాయ పత్రాలను అందుకుంటున్న ఉన్నతాధికారులు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: కార్గో విమానాశ్రయం ఏర్పాటుతో ఎవరికీ నష్టం జరగనివ్వబోమని, ప్రజాభీష్టం మేరకు పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం తరపున భరోసా ఇస్తున్నామని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు వెంకటేశ్వరరావు, పలాస ఆర్డీవో వెంకటేశ్ పేర్కొన్నారు. మందస మండలం బేతాళపురంలో విమానాశ్రయం ప్రాంత రైతులతో మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. భూములు ఇచ్చేందుకు బాధిత రైతులు అంగీకరిస్తే ప్రభుత్వం నుంచి లాండ్ పూలింగ్ విధానం తీసుకొచ్చి ఎకరాకు 25 సెంట్లు భూమి తిరిగి ఇస్తామన్నారు. నివాసాలకు నష్టం జరగకుండా ప్రణాళికలు రూపొందించామని, తోటల్లోని చెట్లకు ప్రత్యేక ధర ప్రకటిస్తామని వివరించారు. కొందరు రైతులు స్పందిస్తూ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, అంగుళం కూడా ఇవ్వడానికి అంగీకరించబోమని తేల్చి చెప్పారు. బాధిత రైతులు అధికారులకు తీర్మానాన్ని అందజేశారు. మందస తహసీల్దారు ఎం.శ్రీకాంత్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	140	235	255

పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

నిరసన తెలుపుతున్న కార్మికులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. న్యాయం చేయాల్సిన ప్రభుత్వం కార్మిక సంఘాల నాయకులను వేధింపులకు గురి చేస్తోందని విమర్శించారు. సమస్యలు పరిష్కరించకుంటే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. అనంతరం కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకుడు ఎన్.బలరాం, సీఐటీయూ నాయకులు ఆర్.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉద్ధృతం

నినాదాలు చేస్తున్న ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని పీఏసీఎస్ ఉద్యోగులు మంగళవారం జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. జీవో 36 అమలు, పీఆర్సీ విడుదల లేదా 50 శాతం మధ్యంతర భృతి తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీపై రూ.2 లక్షల పరిమితి ఎత్తివేయాలని, 2019 అనంతరం చేరిన ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని కోరారు. ఆరోగ్య బీమా రూ.5 లక్షలు, రూ.20 లక్షల టర్మ్ పాలసీ అమలు చేయాలన్నారు. పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచకుంటే దశల వారీగా ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయమై ప్రకటన చేయకుంటే ఈ నెల 22న జిల్లా కేంద్ర కార్యాలయం వద్ద, 29న విజయవాడలో ధర్నా చేపడతామని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా సహకార అధికారి బి.మురళీకృష్ణకు అందజేశారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పి.తేజేశ్వరరావు, పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొబ్బిపల్లి రంగనాథ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లోలుగు మోహనరావు, బల్లెడ రామారావు, బొడ్డేపల్లి సన్యాసిరావు, కె.లక్ష్మీనారాయణ, వై.పాపినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్‌కు అభినందన

రాష్ట్ర కళింగ కోమట్ల కార్పొరేషన్ ఛైర్మన్ బోయిన గోవిందరాజులు విజయవాడలో మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో పెద్దఎత్తున స్థానిక తెదేపా నాయకులు, మహిళా నేతలు అక్కడికి తరలివెళ్లారు. ఛైర్మన్, డైరెక్టర్లకు రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత శుభాకాంక్షలు తెలిపారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీడిపూడి బ్రాంచ్, బుడితి పి సారవకోట మండలం, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ :8779209471.
mail ID:ubin0809471@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

దిగువ వారికి

1. ఋణగ్రహీత/లు: 1(ఎ). పొన్నాన మోహన్ రావు గోట్ ఫారం, సర్వే నెం.52-3సి, తలతారియ గ్రామం, లింగాలపాడు, జలుమూరు మండలం, శ్రీకాకుళం-532195, 1(బి).శ్రీ పొన్నాన మోహనరావు, తండ్రి: పొన్నాన శివరామ్, 7-19, పొన్నానపేట గ్రామం, కురుడు పోస్టు, కోటబొమ్మాళి మండలం, శ్రీకాకుళం-532195. 2) హామీదారు/లు/కో-అబ్లిగెంట్స్: 2(ఎ): శ్రీమతి తర్రా కామేశ్వరి, భర్త: అప్పన్న, 00. టి లింగాలపాడు, జలుమూరు, తలతారియ, శ్రీకాకుళం-532195, 2 (బి).శ్రీ దుంగా పాపారావు, తండ్రి: చిన్నఅప్పన్న, 1-5, దరివాడ, జలుమూరు, చల్లవానిపేట, శ్రీకాకుళం-532432.

సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(3) తో చదవబడు సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు

ఇక్కడ చిరునామాదారు నెంబరు 1 అయిన మీరు చీడిపూడి బ్రాంచ్ నుండి క్రింది క్రెడిట్ సౌకర్యాలను పొందారు మరియు బకాయిలు / ఇన్‌స్టాల్‌మెంట్/వడ్డీలు చెల్లించడంలో విఫలమయ్యారు/ అకౌంట్‌లను సంతృప్తికరంగా ఆపరేట్ చేయడంలో విఫలమయ్యారు మరియు అందుపల్ల, ఆదాయ గుర్తింపు మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనలకు సంబంధించి ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం, మీ ఖాతాలు తేది.20.11.2025 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడ్డాయి. తేది.20.11.2025 నాటికి రూ.37,67,371.59 పై (అక్షరాల ముప్ఫై ఏడు లక్షల అరవై ఏడు వేల మూడు వందల డెబ్బై ఒక రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) మీ ఖాతా/లలో బకాయి ఉంది.

పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి మీలో నెం.1 నుండి బ్యాంక్‌కి చెల్లించాల్సిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి :

ఋణ స్వభావం	ఎన్.పి.ఎ. తేదీ నాటికి అంటే తేది.20.11.2025 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	జరిమానా వడ్డీ	బ్యాంక్ చేసే ఖర్చులు/ ఛార్జీలు	మొత్తం బకాయి
RAO13	37,49,999.99 పై	17,371.60	0.00	0.00	37,67,371.59
మొత్తం బకాయి					37,67,371.59

బకాయి ఉన్న సొమ్ములు లేదా బ్యాంక్‌కు చెల్లించాల్సిన సొమ్మును తిరిగి చెల్లించేందుకు, శ్రీ పొన్నాన మోహన రావు, శ్రీమతి తర్రా కామేశ్వరి మరియు దుంగా పాపారావు గార్లు తేది.16.02.2023న డాక్యుమెంట్స్‌ను అమలు చేశారు మరియు దీని ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ను సృష్టించారు.

తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు దిగువ తెలుపబడినవి

1) శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, లింగాలపలస గ్రామం/పంచాయితీ సర్వే నెం.209/5ఎ, 209/7ఎ మరియు 209/7బి ప్లాటు నెం.1, 2లోని మొత్తం 264.33 చ॥గ॥లు. హద్దులు: ఉత్తరం : 20 అ॥ల రోడ్డు, దక్షిణం : కాలువ, తూర్పు : రోడ్డు, పడమర : దరఖాస్తుదారుల ప్లాటు.

2) శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, లింగాలవలస గ్రామం/పంచాయితీ సర్వే నెం.209/5ఎ, 209/7ఎ, ప్లాటు నెం.10,11,12,13,14 లోని మొత్తం 566.67 చ॥గ॥లు. హద్దులు: ఉత్తరం : 20 అ॥ల రోడ్డు, దక్షిణం : కాలువ, తూర్పు : పొన్నాన మోహనరావు గారి భూమి, పడమర : దుర్గా పాపారావు గారి భూమి.

3) శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, లింగాలవలస గ్రామం/పంచాయితీ సర్వే నెం.209/5ఎ, 209/7బి, ప్లాటు నెం.3లోని మొత్తం 118.83 చ॥గ॥లు. హద్దులు: ఉత్తరం : 20 అ॥ల రోడ్డు, దక్షిణం : కాలువ, తూర్పు : పొన్నాన మోహనరావు మరియు తెర్రా కామేశ్వరి గార్ల భూమి, పడమర : ప్లాటు నెం.4.

కావున, సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (2) ప్రకారం మీరు చెల్లించవలసిన మొత్తం రూ.37,67,371.59 పై (అక్షరాల ముప్ఫై ఏడు లక్షల అరవై ఏడు వేల మూడు వందల డెభై ఒక రూపాయల యాభై తొమ్మిది పైసలు మాత్రమే) లను నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా ఇందుమూలముగా కోరడమైనది. లేని పక్షంలో సెక్షన్ 13(13) ప్రకారం సెక్యూర్డు ఆస్తులను అమ్మకం/లీజు, బదిలీ చేయరాదు. చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది. సెక్షన్ 13 లో సబ్ సెక్షన్ (8) ప్రకారం మీరు గమనించవలసినది బకాయి సొమ్ము, వడ్డీ & ఖర్చులు మొ॥ పూర్తిగా చెల్లించి ఆస్తులు విడిపించుకోవచ్చును.

తేది : 02-12-2025
స్థలం : చీడిపూడి

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

75 రోజుల పాఠం.. ప్రాథమిక చదువుకు ఊతం!

సాధన ఇలా..

❖ కొందరు విద్యార్థులు అక్షరాలు, అంకెలు, పదాలపై పట్టు సాధించక పోవడంతో పై తరగతుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన నిపుణులు నూతన ప్రణాళికను ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేసేలా చర్యలు చేపట్టారు.

❖ ఆర్జేడీ, డీఈవో, డిప్యూటీ డీఈవో, ఎంఈవో, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు నిరంతరం పర్యవేక్షిస్తూ సమీక్షిస్తున్నారు.

❖ రోజూ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి 3.30 వరకు పిల్లలతో తెలుగు, గణితం, ఆంగ్లం సబ్జెక్టులపై సాధన చేయిస్తున్నారు.

❖ 10 నిమిషాలకు ఒక అంశం బోధించేలా చర్యలు తీసుకున్నారు.

❖ విద్యార్థుల స్థాయి ఏ రీతిలో ఉందో గ్రేడింగ్ చేసి వారికి ప్రత్యేక పద్ధతిలో బోధించేలా చర్యలు చేపట్టారు.

❖ పిల్లలు నాటికి ప్రత్యేకంగా రూపొందించిన చదవడం, రాయడం, గుర్తించడం, భాగాహారం, గుణకారం, కూడిక, తీసివేత చేయడం వచ్చేలా కార్యాచరణ రూపొందించారు.

న్యూస్‌టుడే, సోంపేట

ప్రాథమిక తరగతుల్లో విద్యార్థుల చదువు మెరుగుపడేలా విద్యా శాఖ 75 రోజుల ప్రణాళిక రూపొందించింది. అక్షరాలు, అంకెలు, పదాలు నూతన పద్ధతిలో బోధిస్తుండటంతో పిల్లలు ఆకర్షితులవుతున్నారు. ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పాఠ్యాంశాలపై అవగాహన పెంపొందుతోంది. ఆటపాటలు, బొమ్మలు, ఇతర పరికరాలతో చిన్నారులను తీర్చిదిద్దుతున్న ప్రక్రియ మంచి ఫలితాలు ఇస్తుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.

❖ ఈ నెల 8 నుంచి వచ్చే ఏడాది మార్చి 24 వరకు ప్రాథమిక పాఠశాలల్లో నూతన ప్రణాళిక అమలు చేసేలా చర్యలు చేపట్టారు.

భాష, అంకెలపై పట్టు సాధించేలా ప్రణాళిక

కంచిలి మండలం పురుషోత్తపురం పాఠశాలలో 3 బృందాలుగా పర్యవేక్షణ విద్యార్థులు

ఆట్లై రాయించడం వంటి ప్రక్రియలతో చిన్నారులు భాషపై పట్టు సాధించేలా కసరత్తు చేస్తున్నారు. అంకెల్ని గుర్తుంచుకునేలా ప్రత్యేక పద్ధతిలో బోధిస్తున్నారు.

❖ 1, 2 తరగతులు, మూడు నుంచి ఐదు వరకు రెండు విభాగాలుగా వేరు చేశారు.

❖ ప్రవాహం, పర్వతం, ఆకాశం పేర్లు పెట్టి సాధన చేయిస్తున్నారు. ప్రత్యేక పాఠ్యాంశాలతో కూడిన పుస్తకాలు, బోధనోపకరణాలు, ఇతర పరికరాలు సమకూర్చడంతో ఉపాధ్యాయులు ఆసక్తిగా బోధిస్తున్నారు.

పలికించడం.. రాయించడం

❖ తెలుగు, ఆంగ్లం భాషలపై పట్టు సాధించేలా బొమ్మలతో ప్రణాళికాబద్ధంగా సాధన చేయిస్తున్నారు.

❖ చిత్రాలు చూపడం, పిల్లలతో వాటిని పలికించడం, అక్షరాలు గుర్తించేలా చేస్తున్నారు. పదాలు చదవడం, బుట్టలో ఉన్న అక్షరాలను ఉపాధ్యాయులు చెప్పినట్లు తీయిస్తున్నారు.

❖ ఇసుకలో అక్షరాలు రాయించడం, చిత్రానికి పదాన్ని జత చేసి చదవడం.. చిత్రాన్ని చూసి ఏ అక్షరంతో మొదలవుతుందో చెప్పించడం, పాఠ్య పుస్తకంలో అక్షరాలను గుర్తించడం, నల్లబల్ల

భవిష్యత్తులో మంచి ఫలితాలు

ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక ప్రణాళిక అమలుతో భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయి. జిల్లాలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో బోధిస్తుండటంతో పిల్లలు చదువుపై శ్రద్ధ చూపుతున్నారు. మార్చిలో విద్యా సామర్థ్యాలు అంచనా వేసిన తర్వాత ఎలా తర్ఫీదు ఇవ్వాలో ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తాం. -ఎ.రవిబాబు, డీఈవో, శ్రీకాకుళం

జిల్లాలో 1 నుంచి 5 తరగతుల పాఠశాలలు: 2,250 విద్యార్థులు: 60,860 మంది

జనవరి 15 నాటికి పరిష్కరిస్తాం

బాధితులకు తపాలా ఎస్పీ, సూపరింటెండెంట్ హామీ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: తపాలా పొదుపు ఖాతాల్లోని సొమ్ము మాయమైన ఉదంతంపై విచారణ కొలిక్కివచ్చి, వచ్చేనెల 15 నాటికి బాధితులకు న్యాయం చేస్తామని పోస్టల్ సహాయ డైరెక్టర్ నవీన్ (విశాఖపట్నం), పోస్టల్ సూపరింటెండెంట్ (శ్రీకాకుళం) డి.హరిబాబు హామీ ఇచ్చారు. పొదుపుఖాతాల్లోని సొమ్ము పోయిన బాధితులు రెండు రోజులుగా ఇచ్ఛాపురం ఉప తపాలా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నారు. తొలిరోజు తపాలా కార్యాలయ సేవలన్నీ నిలిచిపోగా.. రెండోరోజైన మంగళవారం అధికారులు, పోలీసులు సూచనతో టెంటును ఒకవైపు తరలించి, అందులో ధర్నా కొనసాగించారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన కొనసాగిస్తామని వారు చెప్పడంతో, స్థానిక పోస్టల్ అధికారుల నుంచి సమాచారం అందుకున్న శ్రీకాకుళం పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు ఇక్కడికి చేరుకుని బాధితులకు నచ్చజెప్పినా ఫలితం లేకపోయింది. తపాలా ఏడీ నవీన్ చరవాణిలో బాధితులతో మాట్లాడి తమ దర్యాప్తు సాగుతుందని, కొలిక్కి తీసుకొచ్చి, వచ్చేనెల 15 లోగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సూపరింటెండెంట్ కూడా అదే మాట చెప్పడంతో తాము ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నామని, అధికారుల మాట నిలుపుకోకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని బాధితులు స్పష్టం చేశారు.

బాధితులతో మాట్లాడుతున్న తపాలా సూపరింటెండెంట్ హరిబాబు

ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య

శ్రీరాములు

తగరపువలస (విశాఖపట్నం), న్యూస్‌టుడే: ఓ ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆ వివరాలిలా.. లావేరు మండలం అదపాక గ్రామానికి చెందిన గొర్లె శ్రీరాములు (32) అయిదేళ్ల కిందట ఉద్యోగ రీత్యా తగరపువలస ప్రాంతానికి వచ్చి కుటుంబంతో రాయిపాలెంలో నివాసం ఉంటున్నారు. భీమిలి మండలం చిప్పాడలోని దివీస్ ఫార్మా కంపెనీలో ఈయన భార్య రమ్యశ్రీ కెమిస్ట్‌గా, ఈయన హెల్పర్‌గా పని చేస్తున్నారు. వీరికి ఏడేళ్లు, అయిదేళ్ల వయసు గల ఇద్దరు అబ్బాయిలున్నారు. ఈయన మద్యానికి బానిస కావడంతో భార్యతో తరచూ గొడవలు పడేవాడు. వీరిద్దరి తగాదాలు పలుమార్లు పోలీసు స్టేషన్ వరకు వెళ్లాయి. ఇటీవల భార్యతో గొడవ పడి రాయిపాలెం నుంచి 12 కిమీ దూరంలో తాను పని చేస్తున్న దివీస్ హాస్టల్‌కు వెళ్లిపోయాడు. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి హాస్టల్ గదిలోనే ఉంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే సోమవారం రాత్రి హాస్టల్ గదిలో నిద్రించిన ఆయన మంగళవారం ఉదయం విగతజీవిగా కనిపించడం మిస్టరీగా మారింది. జి+3 తరహాలో ఉన్న హాస్టల్ భవనంపైకి వెళ్లి అర్ధరాత్రి సమయంలో కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలే ఇందుకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. మృతదేహానికి భీమిలి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం జరిగిందని, ఎస్ఐ రాధాకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

దొంగ చేతిలో గాయపడిన వృద్ధురాలి మృతి

నిక్కు చెల్లమ్మ (పాత చిత్రం)

సారవకోట, న్యూస్‌టుడే: దొంగ చేతిలో గాయపడిన వృద్ధురాలు మృతి చెందిన ఘటన సారవకోట మండలంలో జరిగింది. ఎస్సై బి.అనిల్‌కుమార్ మంగళవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుడితి గ్రామంలోని పెద్దవీధిలో ఒంటరిగా నివసిస్తున్న నిక్కు చెల్లమ్మ (78) ఇంట్లోకి అక్టోబరు 27న అర్ధరాత్రి సమయంలో చీడిపూడి గ్రామానికి చెందిన యువకుడు రావాడ దేవీశ్రీప్రసాద్ ముఖానికి వస్త్రం కట్టుకొని ప్రవేశించాడు. జలుమూరు మండలం చిన్ననామాలపేటకు చెందిన తియ్యాల గోపి బయట కాపలాగా ఉన్నాడు. దేవీశ్రీప్రసాద్ ఆమె చెవి దుద్దులు, ఇతర బంగారు వస్తువులు లాక్కొని, ఇనుప చువ్వతో కంఠంపై గాయపరచి పారిపోయాడు. అప్పట్లో బాధితురాలి ఫిర్యాదు మేరకు నరసన్నపేట సీఐ ఎం.శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టారు. నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ప్రస్తుతం వీరు బెయిల్‌పై ఉన్నారు.

చికిత్స పొందుతూ..

గాయపడిన చెల్లమ్మను కుటుంబ సభ్యులు మొదట బుడితి సీహెచ్‌సీలో, అనంతరం నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి వైద్యసేవలందించారు. ఆరోగ్యం కుదుటపడటంతో ఇంటికి తెచ్చారు. అనంతరం అనారోగ్యానికి గురవడంతో మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. ఈనెల 7న నరసన్నపేట మండలం తామరాపల్లిలో ఉంటున్న కుమార్తె ఇంటికి తీసుకెళ్లారు. ఈనెల 15న మధ్యాహ్నం అక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. నిందితుడు ఇనుప చువ్వతో కంఠంపై పొడవటం వల్లే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

తల్లి మందలించిందని.. విద్యార్థిని బలవన్మరణం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం ఫరీదుపేట పంచాయతీ కొయిరాళ్ల సమీపంలోని వరం కాలనీలో నివాసం ఉంటున్న కోండ్రు మాధురి (15) సోమవారం రాత్రి బలవన్మరణానికి పాల్పడింది. పొన్నాడ గ్రామానికి చెందిన కోండ్రు విజయలక్ష్మి, అప్పలసూరి దంపతులు వరం కాలనీలో ఉంటున్నారు. 10వ తరగతి చదువుతున్న మాధురి చరవాణికి అలవాటు పడి అదే పనిగా మాట్లాడుతుండటంతో తల్లి విజయలక్ష్మి మందలించింది. మనస్తాపం చెందిన ఆమె సాయంత్రం తల్లి కూరగాయలు కొనుగోలు చేసేందుకు బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో పంకాకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇంటికి వచ్చిన తల్లి చూసి.. శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. లక్ష్మణరావు తెలిపారు.

వేడి నీరు పడి మహిళ మృత్యువాత

నాయిని నిర్మల

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం కేశవరాయునిపాలేనికి చెందిన నాయిని నిర్మల(40)పై వేడి నీరు పడటంతో గాయపడి మృతి చెందిన ఘటన కుటుంబంలో విషాదం నింపింది. జి.సిగడాం మండల కేంద్రం రెడ్డికవీధికి చెందిన నాయిని శివన్న, నిర్మల పెళ్లి చేసుకున్నారు. భర్త విశాఖలో తాపీమేస్త్రీగా పని చేస్తుండటంతో పుట్టింటిలో 3 నెలలుగా ఉంటోంది. నవంబరు 19న కర్రల పొయ్యి మీద మరుగుతున్న వేడినీరు పాత్ర ఎత్తిన సమయంలో ప్రమాదవశాత్తు కింద పడటంతో అందులోని నీరు తుళ్లి ముఖం, ఛాతీ భాగాలు తీవ్రంగా కాలిపోయాయి. కుటుంబ సభ్యులు శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి, అక్కడ నుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. తల్లి అసిరమ్మ ఫిర్యాదు మేరకు లావేరు పోలీసుస్టేషన్ ఏఎస్సై ఎం.రాజారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

[Classified advertisements: FINANCIAL SERVICES, JOBS, SECURITY GUARDS, గమనిక]

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

నిధుల దుర్వినియోగంపై విచారణ: కలెక్టరేట్(శ్రీకాకుళం): పశు సంవర్ధక శాఖలో ఎస్సీ ఉపప్రణాళిక నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ అధికారులకు ఐ.రాజారావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదులపై మంగళవారం జేడీ కార్యాలయంలో విచారణ జరిగింది. విజయనగరం జిల్లా బొబ్బిలిలో డీడీగా పని చేస్తున్న కె.రాజగోపాల్‌ను నిబంధనలకు విరుద్ధంగా సొంత జిల్లాకు ఇన్‌ఛార్జి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా నియమించడం జీవో 157 ఉల్లంఘించడమేనని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు విచారణ చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పంటల బీమా.. రైతుకు భరోసా!

న్యూస్‌టుడే, రణస్థలం

పంటకు బీమా ఉంటే ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడల కారణంగా దెబ్బతింటే రైతుకు పరిహారం అందుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రబీలో సాగు చేస్తున్న వివిధ పంటలకు బీమా చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అన్నదాతలు ప్రీమియం చెల్లించడానికి ఈ నెల 15తో గడువు ముగిసింది. వరి, జీడి, మామిడికి ఈ నెలాఖరు వరకు చెల్లించొచ్చు. మిగిలిన పంటలకూ అప్పటివరకు పొడిగించాలని కర్షకులు కోరుతున్నారు.

పంట	ప్రీమియం (రూ.ల్లో..)	పరిహారం
వరి	630	42,000
మామిడి	1,800	36,000
జీడిమామిడి	600	32,000

పంట కోత ప్రయోగం ఆధారంగా..

★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత బీమా పథకాలు అమలు చేస్తున్నాయి. జిల్లాలో వరి, వేరుశనగ, అపరాల పంటలకు ఫసల్ బీమా పథకాన్ని వర్తింపజేస్తున్నారు. పంట కోత ప్రయోగం ఆధారంగా పరిహారం అందజేస్తారు.

★ బ్యాంకుల నుంచి రుణాలు పొందిన రైతులు వారి అంగీకారంతో బ్యాంకులే ప్రీమియం చెల్లిస్తాయి. రుణం తీసుకున్న రైతులు, కౌలు రైతులు ప్రభుత్వం సూచించిన బీమా కంపెనీలకు ప్రీమియం చెల్లించొచ్చు. కర్షకులు ఆధార్ కార్డు భూహక్కు పుస్తకం, కౌలు రైతు కార్డు, బ్యాంకు పాసుపుస్తకం నకళ్లు అందజేసి సెల్‌ఫోన్ నంబరు తెలియజేయాలి.

రణస్థలం వద్ద సాగు చేస్తున్న వరి పైరు

★ గతేడాది రబీలో అన్ని పంటలకు 11,233 మంది (బ్యాంకు రుణాలు తీసుకున్న వారు), రుణాలు లేని వారు 644 మంది రైతులు 1,666 హెక్టార్లకు సంబంధించి బీమాకు ప్రీమియం చెల్లించారని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం, వాతావరణ ఆధారిత బీమా పథకాలను, వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఇతర ఉద్యాన పంటల రైతులు సద్వినియోగం చేసుకోవాలి. అపరాలు, ఉద్యాన పంటలకు ఈ నెల 15తో గడువు ముగిసినప్పటికీ ఈ నెలాఖరు వరకు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరతాం. ఈ పథకంపై రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించాం.
- త్రినాథస్వామి, జిల్లా వ్యవసాయాధికారి, శ్రీకాకుళం

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మెదడుకు మేత

విద్యార్థులు తమ విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు ప్రతిభా పోటీలు చక్కని అవకాశమని కాశీబుగ్గ మేధ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి. సోమేశ్వరరావు అన్నారు. పాఠశాల ఆవరణలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో జి.దస్విన్(7వ తరగతి), ఎస్.గీతిక(10వ తరగతి), బి.సుహాని(10వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలను కరస్పాండెంట్ బి. సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు బి.సుధాకర్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు బీమారావు, డి.శ్రీనివాసరావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

ప్రతిభకు పదును

విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టాలని, అప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని స్మార్ట్ స్కూల్ డైరెక్టర్ వీకే శాస్త్రి అన్నారు. స్కూల్ ఆవరణలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఎం.సాత్విక (7వ తరగతి), ఎస్.సమీత (8వ తరగతి), బి.యషిత(9వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు డైరెక్టర్ శాస్త్రి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కేవీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు సీహెచ్.సునీత, తిరుపతిరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

నీటి కుంట.. పండింది పంట

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఏటా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. సాగునీరందక వ్యవసాయం భారంగా మారుతోంది. ఆరుగాలం శ్రమించినా అన్నదాత కష్టాలు జయించలేకపోతున్నారు. పంట భూములు సైతం బీడు వారుతున్న తరుణంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గంగా ఈ ఏడాది జాతీయ ఉపాధి హామీ పథకం కింద పంట కుంటల (ఫారం పాండ్స్) తవ్వకాలు చేపట్టింది. దీంతో ఈ సారి వర్షాలు ఎలాంటి చింత లేకుండా సాగును లాభదాయకంగా మార్చుకున్నారు. ఉద్దాన, తీర ప్రాంతాల్లో మరికొందరు వరితోపాటు జీడిమామిడి, కొబ్బరి పంటలు, కూరగాయలు పండిస్తూ ముందుకు సాగుతున్నారు. అధిక దిగుబడులు సాధిస్తున్నారు.

చినవంక పరిధి పొలంలో తవ్విన నీటికుంట వద్ద పండిన వరి పంట

ఇదీ పరిస్థితి

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో సుమారు 62 వేల ఎకరాల విస్తీర్ణంలో వ్యవసాయం చేస్తున్నారు. ఇక్కడ అధిక శాతం భూములు వర్షాధారం మీదే ఆధారపడి ఉన్నాయి. శివారు ప్రాంత పంట భూములకైతే సకాలంలో సాగునీరు అందని దుస్థితి. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ఉపాధి పథకం ద్వారా కుంటకు రూ.50 వేలు చొప్పున వేతనాలు చెల్లించి తవ్వకాలు చేపట్టింది. వజ్రపుకొత్తూరు మండలంలో వంకధార శివారు చినవంక, గుల్లలపాడు, శారదాపురం, తాడివాడ, కిడిసింగి, వజ్రపుకొత్తూరు, పీఎంపురం గ్రామ పరిధిలోని పంట భూముల్లో అత్యధికంగా 62 కుంటలు ఏర్పాటు చేసి సాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు.

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఇలా..

మండలం	కుంటల లక్ష్యం	పూర్తయినవి
వజ్రపుకొత్తూరు	600	287
పలాస	260	126
మందస	620	343
కంచిలి	480	288
కవిటి	160	160
ఇచ్ఛాపురం	380	164
సోంపేట	380	207

చర్యలు తీసుకుంటున్నాం

ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట కుంటలు ఏర్పాటు లక్ష్యాలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్రస్థాయి సిబ్బందితో మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేసేలా ప్రక్రియ ప్రారంభించాం. వీటి వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. భూగర్భ జలాలు నిల్వలతో పంట బోరు బావులు నుంచి సైతం నీటి కొరతను అధిగమిస్తున్నారు. – శ్రీనివాసరావు, ఏపీడీ, పలాస డివిజన్

ఉపాధ్యాయులకు ఆటవిడుపు

నిత్యం బోధనతో కాలం గడిపే ఉపాధ్యాయులకు కాసేపు ఆటవిడుపు దొరికింది. ఇందుకు పలాస క్రీడా మైదానం వేదికైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయిలో త్రోబాల్ పోటీలు మంగళవారం నిర్వహించారు. వజ్రపుకొత్తూరు మండల జట్టు ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, పలాస జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎంఈవోలు సత్యం, రమణ, చిన్నారావు, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, హరిబాబు, కళ్యాణి పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? ఇచ్ఛాపురం పుర పరిధి ఏఎస్‌పేట చిన్న వీధి చివర మురుగు వెళ్లే మార్గం లేకపోవడంతో నీరు నిలిచిపోతోంది. – ఎం.రాజారావు, ఇచ్ఛాపురం ★ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? తెప్పనపుట్టుగలో తాగునీటి బావి వద్ద మురుగు తొలగించాలి. – సంతోష్, గ్రామస్థుడు ★ ప్రస్తుతం అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇక్కడి సమస్యను పరిష్కరిస్తాం. – కె.రామారావు, ఏవో, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

? పలాస మండలం తోటూరులో మూడు వీధి దీపాలు వెలగడం లేదు. – గ్రామస్థులు ★ పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం. – రాజకుమార్, పంచాయతీ కార్యదర్శి, తోటూరు – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

నీరు పట్టుకోలేకపోతున్నాం..

ఈదుపురంలో కుళాయి చుట్టూ వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. తాగునీరు సేకరించేటప్పుడు దుర్వాసన భరించలేకపోతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విజయను వివరణ కోరగా పారిశుద్ధ్య పనులు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సదుపాయాల్లేక.. ఇక్కడ ఉండలేక

పురుషోత్తపురం జగనన్న కాలనీలో ఇళ్ల వద్ద కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఇళ్ల నిర్మాణానికి తొందర పెట్టిన యంత్రాంగం ఆ తర్వాత ముఖం చాటేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, కాలువల నిర్మాణం విస్మరించారని వాపోతున్నారు. ప్రభుత్వ విప్ చొరవతో గ్రామీణ నీటి పథకం నుంచి నీరు అందిస్తున్నారని వివరించారు. సమస్యను ప్రభుత్వ విప్ డా.బెందాళం అశోక్ వద్ద ప్రస్తావించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పాడవుతున్నా.. పట్టించుకోరా?

లండారిపుట్టుగ పంచాయతీలో చెత్త సంపద తయారీ కేంద్రానికి వ్యర్థాలు తరలించేందుకు, పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వం అందించిన ట్రాక్టర్ ఓ చోట ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ నిరుపయోగంగా పడి ఉంది. దీన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పాడవుతోందని స్థానికులు మండిపడుతున్నారు. దీనిపై కార్యదర్శి జి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా కొత్తగా వచ్చానని, సర్పంచితో సంప్రదించి షెడ్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మద్యం దుకాణంతో అవస్థలు

ఇచ్ఛాపురం పట్టణం చిన్నగొర్రె వీధి ముఖద్వారంలో మద్యం దుకాణం వల్ల స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఆసుపత్రి, కంప్యూటర్ కేంద్రం, లాడ్జి, బ్యాంకు, మండల దుకాణాలున్నాయి. సమీపంలోనే లక్ష్మీ(సత్య)నారాయణ ఆలయం కూడా ఉంది. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో మందుబాబులతో వీధి నిండిపోతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని మహిళలు వాపోయారు. ఆరుబయటనే మద్యం తాగుతుండటంతో పిల్లలు కూడా భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ సీఐ పి.దుర్గాప్రసాద్‌ను వివరణ కోరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కంపు.. కంపు

పలాస మండలం సున్నాదలిని మధ్య వీధిలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన భరించలేకపోతున్నామని, దోమల బెడద అధికంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయాలని కోరుతున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి పద్మనాభం దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, శుభ్రం చేస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

శాస్త్రోక్తంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

జగన్నాథస్వామి సన్నిధిలో ధనుర్మాస పూజలు అందుకున్న వేణుగోపాలస్వామి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో ధనుర్మాసోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని అన్ని ప్రముఖ విష్ణు ఆలయాల్లోనూ ఈ ఉత్సవాలు మంగళవారం సుప్రభాత సేవతో ప్రారంభించారు. ధనుస్సు సంక్రమణ పుణ్యకాల సమయమైన మధ్యాహ్నం 12.50 గంటలకు ఇచ్ఛాపురంలోని జగన్నాథస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, పుణ్యాహవచనం, ఆలయ ఆస్థాన గంటకు పూజలు చేసి అనంతరం మండపంలో అలంకరించారు. ఈ ప్రాంతీయులు నెలగంట పర్వదినంగా భావిస్తారు. జగన్నాథస్వామి సన్నిధిలో భోగమండపంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని ఆస్థానపరిచారు. మకర సంక్రాంతి వరకు దేవేరులకు ఇక్కడే పూజాదికాలు నిర్వహిస్తారు. మంగళవారం నిత్యారాధన, అభిషేకాలు, మహాప్రసాద వితరణ జరిగాయి. ఆలయ మేనేజర్ బి.రామారావు పర్యవేక్షించారు. స్థానిక కోదండరామస్వామి దేవాలయంలో ధర్మకర్త శ్రీలక్ష్మి తొలిరోజు పూజల్లో పాల్గొన్నారు. గిలాయివీధి వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధర్మకర్త నారాయణమూర్తి దంపతులు, భక్తులతో ఆలయ ప్రదక్షిణ చేశారు.

ఆకట్టుకున్న గణిత విజ్ఞాన ప్రదర్శన

ప్రాజెక్టును వివరిస్తున్న విద్యార్థిని

రంగవల్లికలతో గణిత ప్రదర్శన

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న గణిత దినోత్సవంలో భాగంగా ఇచ్ఛాపురంలో నియోజకవర్గ స్థాయి గణిత విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. కాదా లక్ష్మీకాంతమ్మ పుర బాలికోన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఇచ్ఛాపురం, సోంపేట, కవిటి, కంచిలి మండలాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ శిబిరాన్ని ఎంఈవో అప్పారావు ప్రారంభించారు. బాలికలు రంగవల్లికల్లో అంకెలు, గుర్తులు, బీజగణితం, రేఖాగణితాలు వేశారు. సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ప్రతినిధులు జి.ఢిల్లేశ్వర్, జి.ప్రసాద్, బి. ఆదినారాయణ, ఇచ్ఛాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు సంతోష్‌కుమార్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. జూనియర్ విభాగంలో సోంపేట ఏపీఎంఎస్, కంచిలి మండలం ఎంఎస్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్, ఇచ్ఛాపురం మండలం బలరాంపురం ఎంపీయూపీ పాఠశాలల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. సీనియర్ విభాగంలో ఇచ్ఛాపురం మండలం కొలిగాం జడ్పీహెచ్‌ఎస్, ఎంఎస్‌పల్లి ఏపీఎంఎస్, మకరాంపురం జడ్పీహెచ్‌ఎస్ తొలిస్థానాల్లో నిలిచాయి. విజేతలకు పతకం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, నగదు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ చిన్నాజీ వర్మ, ప్రధానోపాధ్యాయులుశ్రీనివాస్, సూర్యారావు, సరోజినీదేవి, పాల్గొన్నారు. ఎంఈవోలు అప్పారావు, విశ్వనాథంలను గణిత ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

అంగన్‌వాడీలకు చరవాణుల పంపిణీ

కార్యకర్తలకు చరవాణులు అందిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

సోంపేట: సోంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ చరవాణులు పంపిణీ చేశారు. మంగళవారం రామయ్యపుట్టుగలో క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అందజేశారు. చిన్నారులు, బాలింతలకు మెరుగైన సేవలందించాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం చేయడంలో అంగన్‌వాడీలు ప్రధానపాత్ర పోషించాలన్నారు.

పై వంతెన పనులు త్వరగా ప్రారంభించాలి

కవిటి/గ్రామీణం: ఇచ్ఛాపురం, ఎం.తోటూరు రైల్వే గేటు వద్ద అండర్ పాస్, పై వంతెన నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించి, పూర్తి చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆదేశించారు. మంగళవారం రామయ్యపుట్టుగలోని క్యాంపు కార్యాలయంలో రైల్వే జోనల్ అధికారి చంద్రమోహన్ నాయక్, ఇచ్ఛాపురం తహసీల్దార్ వెంకటరావు, పుర కమిషనర్ ఎన్.రమేష్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ మంజూరైన పనిని త్వరగా పరిశీలించి, వాటి నివేదికలు ప్రభుత్వానికి అందించి పనులు ప్రారంభించేందుకు కృషి చేయాలని సూచించారు. జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస్ రౌళో, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవు, జయదేవ్, సంతోష్, జిలానీ పాల్గొన్నారు. భైరిపురం సర్పంచి పుల్లట రమాదేవి లండారిపుట్టుగలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి లోకనాథం ఇటీవల మృతి చెందగా ఆయా కుటుంబాలను ప్రభుత్వ విప్ అశోక్ పరామర్శించారు.

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

పూర్ణాటకంలో చిన్నారితో చేతులు శుభ్రం చేయిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐసీడీఎస్ పీవో రాజేశ్వరి సూచించారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు దుస్తులు ధరించడంతోపాటు తల దువ్వి, జడలు వేసి, ముఖానికి పౌడర్ రాసి ముస్తాబు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్త నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెలుగులు వచ్చాయ్

స్పందనకు వందనం

ఇచ్ఛాపురం పురపాలక సంఘం ఏఎస్‌పేట, బెల్లుపడ కాలనీల్లో వీధి దీపాలు మరమ్మతు చేసి, వెలిగేలా చేశారు. ఈ సమస్యలను స్థానికులు 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా పురాధికారులకు నివేదించగా, కమిషనర్ నల్లి రమేష్ స్పందించారు. పుర ఏఈ ఐ.కిశోర్ పర్యవేక్షణలో దీపాల సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

జాతీయస్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపిక

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఎన్‌సీఈఆర్టీ వారి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి కళా ఉత్సవ పోటీలకు కవిటి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన ఎం.అఖిల్, కె.వికాష్ ఇండిజినియన్ టాయ్స్ మేకింగ్ కొబ్బరి పీచు బొమ్మలతో మహారాష్ట్రలోని పుణె వేదికగా నిర్వహించే జాతీయ పోటీలకు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా వీరిని ఎంఈవోలు ధనంజయ మజ్జి, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం, ఎస్ఎంసీ ఛైర్మన్ మోహనరావు, శిక్షకులు యు.గిరిబాబు, శర్మ మంగళవారం అభినందించారు. ఉపాధ్యాయులు వాసుదేవరావు, ఆనంద్, అరుణ కుమారి, ప్రకాష్‌రావు, పద్మజ పాల్గొన్నారు.

తాగునీటి పథకం ఏర్పాటుకు వినతి

పలాస, న్యూస్‌టుడే: పెంటిభద్రలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని మాజీ కౌన్సిలర్ రాంబాబు గ్రామస్థులతో కలిసి పుర కమిషనర్ ఇ.శ్రీనివాసులకు విన్నవించారు. మంగళవారం కమిషనర్ వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ సిందూర జలసిరి పథకం ద్వారా గ్రామ సమీపం వరకు పైపులైన్లు వేసి వదిలేశారని, వాటిని అనుసంధానం చేసి ట్యాంకుల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. సోమేశ్వరరావు, డీఈఈ కనకరాజు, ఏఈ కిరణ్‌కుమార్, శ్రీకర్ పాల్గొన్నారు.

నాడు.. నేడు అవే పనులు

పాఠశాలల్లో నిలిచిన భవన నిర్మాణాలు

– న్యూస్‌టుడే, హరిపురం (మందస), పలాస గ్రామీణం,

పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గత వైకాపా ప్రభుత్వం 'నాడు-నేడు' కార్యక్రమం ద్వారా అదనపు భవనాల నిర్మాణం చేపట్టింది. రెండో విడతలో మంజూరైన భవనాల నిర్మాణాలు నిధులు సక్రమంగా విడుదల కాకపోవడంతో సగంలో నిలిచిపోయాయి. మూడేళ్లు గడిచినా పనుల్లో పురోగతి లేకపోవడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లో అవస్థలు పడుతున్నారు.

★ మందస మండలంలో 10 ఉన్నత పాఠశాలలతోపాటు 22 ప్రాథమిక పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా నిలిచాయి. గుడారిరాజమణిపురంలో ఐదు గదులతో నిర్మించాల్సిన భవనం గ్రౌండు ఫ్లోర్ పనులతో నిలిచిపోయింది. సొండిపూడిలో గ్రౌండు ఫ్లోర్ పూర్తి చేసి పై అంతస్తు స్తంభాలు వేసి ఆపేశారు.

జీఆర్ పురంలో శ్లాబు వేసి వదిలేసిన భవన నిర్మాణం

★ కొత్తపల్లి, హరిపురం, భైరిసాంగపురం, బేతాళపురం, బహాడపల్లి, సిరిపురం, కృష్ణాపురం తదితర ఉన్నత పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. 22 ప్రాథమిక పాఠశాలల్లోనూ పనులు అసంపూర్తిగా ఆగాయి. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. లొహరిబంద ఉన్నత పాఠశాలలో భవనాలు పూర్తయినా శుద్ధజల ప్లాంటు ఏర్పాటు నేటికీ జరగలేదు. విద్యార్థులు ఇళ్ల నుంచి సీసాలతో నీరు తెచ్చుకుంటున్నారు.

★ పలాస మండలం 84 పాఠశాలల్లో రెండో విడతలో 36 పాఠశాలలకు పనులు మంజూరవ్వగా అన్నీ అసంపూర్తిగా నిలిచాయి. గంగువాడ, పద్మనాభపురం, నర్సిపురం, శాసనాం మండల పరిషత్తు, బొడ్డపాడు, రెంటికోట జడ్పీ ఉన్నత పాఠశాలలు, వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు, బాతుపురం, పల్లిసారథి తదితర గ్రామాల్లోని పాఠశాలల నిర్మాణ పనులు సగంలో ఆగిపోయాయి.

★ నిధుల మంజూరులో నిర్లక్ష్యం నెలకొనడంతో భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా ఆగాయని, అనంతరం ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో ఈ పరిస్థితి నెలకొందని మందస ఎంఈవో ఎం.లక్ష్మణరావు తెలిపారు. నిధుల మంజూరుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుందని, నిధులు రాగానే పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు.

అర్హులందరికీ సాయం అందించండి

సోంపేట, న్యూస్‌టుడే: తుపాను కారణంగా పనులు లేక ఇబ్బందుల్లో ఉన్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ సరకులు కొందరికి మాత్రమే అందాయని, అర్హులందరికీ అందజేయాలని జింకిభద్ర దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. గ్రామంలో 300 చేనేత కుటుంబాలు ఉండగా 58 కుటుంబాలకే బియ్యం, నిత్యావసరాలు అందాయని పేర్కొన్నారు. ఈ విషయమై మంగళవారం తహసీల్దార్ బి.అప్పలస్వామికి చేనేత మహిళా సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

తుపాను సాయం అందించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత ప్రతినిధులు

విజేతలకు అభినందన

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

పాతటెక్కలి ఉన్నత పాఠశాలకు చెందిన బాలికలు ఇటీవల జరిగిన గ్రిగ్స్ వాలీబాల్ పోటీల్లో జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. వారిని, పీడీ గున్న సృజనను మంగళవారం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలతో అభినందించారు. విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. సిబ్బంది పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కంకర దారులతో తీరిన ఇబ్బందులు

సోంపేట, న్యూస్‌టుడే: తమ అభ్యర్థన మేరకు గొల్లగండి పంచాయతీలో ఏడు కంకర రహదారులు నిర్మించి ఇబ్బందులు తీర్చినందుకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జనసేన బాధ్యుడు దాసరి రాజులకు మత్స్యకార సహకార సొసైటీ అధ్యక్షుడు గండుపల్లి చినరాజారావుతోపాటు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు. గొల్లగండి, సీహెచ్. గొల్లగండి, రామయ్యపట్నం గ్రామాలకు సంబంధించి శ్మశానాలు, సముద్రతీరం, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు రహదారులు లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సమస్యను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్‌తో మాట్లాడి రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని చినరాజారావు తెలిపారు.

ఘనంగా అయ్యప్పస్వామి తిరువీధి

ధనుర్మాసాన్ని పురస్కరించుకుని అయ్యప్ప స్వామికి మాలధారులు అభిషేక కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. తేలుకుంచిలో గురుస్వామి ఆశి కృష్ణ ఆధ్వర్యంలో అభిషేక కార్యక్రమాలు, భజనలతో అయ్యప్పస్వామికి తిరువీధి నిర్వహించారు. భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అపూర్వ కలయిక

హరిపురం (మందస), న్యూస్‌టుడే: మందస మండలం గుడారిరాజమణిపురం ఉన్నత పాఠశాలలో 1974లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు మంగళవారం ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వారు అంతా కలిసి ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఒకరి విషయాలు ఒకరు పంచుకుని ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సామూహిక విందు భోజనం చేశారు.

ఇలా ఉంటే రోగం రాదా..!

ఇచ్ఛాపురం బెహరవీధి ప్రధాన మార్గంలో పాత కాలువతోనే నేటికీ కాలక్షేపం చేస్తున్నారు. రోడ్లు అయితే వేస్తున్నారు గానీ, మురుగును బయటకు పంపే కాలువల వ్యవస్థను మార్చడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నిలిచిపోవడంతో దుర్గంధం, దోమలతో అంటువ్యాధుల ప్రబలతున్నాయని ఆందోళన చెందుతున్నారు. సమస్యను పుర కమిషనర్ రమేష్ దృష్టికి తీసుకెళ్లగా కాలువ నిర్మాణానికి ప్రతిపాదిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రజలకు సులభతరం చేసేందుకు అందిస్తున్న సాంకేతిక పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. పాతపట్నం నియోజకవర్గంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలకు 477 5జీ చరవాణులను మంగళవారం ఆయన అందించారు.

చరవాణులు చూపిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, చిత్రంలో ఎమ్మెల్యే గోవిందరావు

ఆత్మవిశ్వాసమే ఆభరణం

టెక్కలిలోని ఆదర్శ హైస్కూల్‌లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఆత్మవిశ్వాసమే ఆభరణమని పాఠశాల కరస్పాండెంట్ నౌపడ సింహాచలం అన్నారు. ఎన్.నిఖిల్ వినాయక్ (10వ తరగతి), వి.నిశాంత్ (9వ తరగతి), డి.వర్షిత (8వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

బదిలీ ఉద్యోగులకు సత్కారం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: బదిలీపై వెళ్లిన ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతృత్వంలో మంగళవారం కోటబొమ్మాళిలో సత్కరించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో కిల్లారి నారాయణరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఎంపీడీవోగా ఉద్యోగోన్నతిపై (రాజాం) వెళ్లిన ఆనందరావు, జీఎస్‌డబ్ల్యూఎస్‌గా వచ్చిన లీలారాణి, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవోగా వ్యవహరిస్తున్న వెంకటేశ్‌ను సన్మానించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: నందిగాం మండలంలోని తురకలకోట- బడాగాం బీటీ రహదారి గుండా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నారు. వాహనాలపై పరదాలు కప్పక పోవడంతో రోడ్డుపై ప్రయాణిస్తున్న వారి కంట్లో ఇసుక రేణువులు పడుతున్నాయి. అధికారులు స్పందించాలి. - ప్రవీణ్, కాశీరాజకాశీపురం

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. - షేక్ మహ్మద్ అలీ, ఎస్‌ఐ, నందిగాం - న్యూస్‌టుడే, నందిగాం

తాగునీటి సరఫరాకు ట్యాంకరు

పాతపట్నం, న్యూస్‌టుడే: ప్రజలకు ఉచితంగా తాగునీటిని సరఫరా చేసేందుకు ట్యాంకర్‌ను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మంగళవారం ప్రారంభించారు. బామిడి కుశాలమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారుడు రాజు దీన్ని అందించారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల కార్యవర్గ ఎన్నిక

నరసన్నపేట, న్యూస్‌టుడే: ఎల్‌ఐసీ ఏజెంట్ల అసోసియేషన్ నరసన్నపేట బ్రాంచి కార్యవర్గ ఎన్నిక మంగళవారం జరిగింది. అధ్యక్షుడిగా పి.శ్యామలరావు, కోశాధికారిగా హెచ్.సత్యనారాయణ, కార్యదర్శిగా పిరియా చంద్రశేఖరరావు, నిర్వాహక కార్యదర్శిగా గొద్దు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా పంగ ముత్యాలు, జోగారావు, నీలంరాజు ఎన్నికయ్యారు.

మండల కేంద్రాలు.. సమస్యలకు నిలయాలు

- న్యూస్‌టుడే, సారవకోట, పోలాకి, జలుమూరు

పల్లెలు ప్రగతికి పట్టుగొమ్మలని సమావేశాల్లో పాలకులు ఉపన్యాసాలు ఇస్తారు. వాటి అభివృద్ధి గురించి మాత్రం పట్టించుకునే వారే లేకుండా పోతున్నారు. మండల కేంద్రాల్లో పరిస్థితి మరింత అధ్వానం. సమస్యలు తిష్ట వేయడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. వైకాపా హయాంలో ఐదేళ్ల ప్రగతి కానరాలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన పరిస్థితి మారింది. కూటమి ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సారవకోట మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో కదలని మురుగు

ఇదీ పరిస్థితి..

● సారవకోట ప్రధాన వీధుల్లో మురుగునీటి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వీటిపై కొందరు ఆక్రమ నిర్మాణాలు చేపట్టడం, దుకాణాల సముదాయాలు ఉండటంతో పారిశుద్ధ్య కార్మికులు కాలువల్లో ఉన్న చెత్త తొలగించలేకపోతున్నారు. దీంతో పలుచోట్ల మురుగు రోడ్లపైకి వస్తోంది. ప్రధాన వీధులతో పాటు రెల్లి, మేదర వీధుల్లో, అఫీషియల్, జగనన్న కాలనీల్లో సుమారు కి.మీ. పొడవునా కాలువల నిర్మాణాలు ప్రజలు కోరుతున్నారు. అంబేడ్కర్, న్యూ కాలనీలతో పాటు మేదర, రెల్లి వీధుల్లో రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలజీవన్ మిషన్ పథకం కోసం సీసీ రోడ్లను తవ్వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. మండల కేంద్రంలో సమస్యల పరిష్కారానికి రూ.2 కోట్లు వరకు అవసరమవుతుందని అధికారులు భావిస్తున్నారు. కేవలం, కూరాకుల వీధులకు మంచినీటి పథకం నుంచి నీరు సరఫరా కావడం లేదు. ● పోలాకిలో వీధి కాలువల వ్యవస్థ సరిగా లేక పలుచోట్ల మురుగు నీరు నిల్వ ఉంటోంది. దుర్వాసన, దోమల బెడదతో మండల కేంద్ర వాసులు ఇబ్బందులు తప్పడం లేదు. జగనన్న కాలనీ, బీసీ కాలనీ వెనక, వెలమపేట, పోలాకి- నరసన్నపేట వీధుల్లో రోడ్లు, కాలువలు నిర్మించాల్సి ఉంది.

● జలుమూరులో మురుగు కాలువ వ్యవస్థ సరిగా లేదు. కాలువల్లో చేరిన నీరు దిగువకు వెళ్లక పోవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు.

వివరాలు ఇలా..

మండల కేంద్రం	వీధులు	జనాభా	కుటుంబాలు
సారవకోట	12	4,200	916
పోలాకి	12	5,535	1,830
జలుమూరు	08	1,600	520

సమస్యలు పరిష్కరిస్తాం

మండల కేంద్రాల్లో సమస్యలు ఉన్న మాట వాస్తవమే. వాటిని ఉన్నతాధికారులకు నివేదించాం. అందుబాటులో ఉన్న నిధుల ఆధారంగా ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తాం. - చిన్నమ్మడు, ఎంపీడీవో, జలుమూరు - లక్ష్మి, చంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు సారవకోట, పోలాకి

ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

టెక్కలి సమీపంలోని అల్లాజెన్ పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తే విజయం తప్పనిసరిగా లభిస్తుందని ప్రిన్సిపల్ శోభామిశ్ర అన్నారు. టి.విజయాదిత్య (9వ తరగతి), ఆర్.పూర్ణిమ (7వ తరగతి), టి.అక్షర (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఎస్టీ కమిషన్ ఛైర్మన్ దృష్టికి గిరిజన సమస్యలు

సారవకోట, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి దృష్టికి గిరిజనుల సమస్యలను తీసుకెళ్లామని గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు చౌదరి లక్ష్మీనారాయణ మంగళవారం తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన్ను కలిసి వినతిపత్రం అందించామని పేర్కొన్నారు. నాయకులు గోపాలరావు, రామారావు పాల్గొన్నారు.

బొజ్జిరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న గిరిజన ఐక్యవేదిక నాయకులు

దారి మారదు.. ఇబ్బంది తీరదు

టెక్కలి పట్టణంలోని సర్వమంగళదేవి నుంచి గొల్లవీధికి వెళ్లే మార్గం అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా రహదారి గుంతల్లో పశువుల పేడ పేరుకుపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్డుతో పాటు కాలువలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమస్యపై మండల ఇంజినీరింగ్ అధికారి సీపాన లక్ష్మంనాయుడు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పరిశీలించి, తక్షణమే చర్యలు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

సమాజంపై అవగాహన అవసరం

విద్యార్థులకు సమాజంపై అవగాహన అవసరమని విక్టరీ స్కూల్ ప్రిన్సిపల్ బలగ శంకరనారాయణ అన్నారు. పాఠశాలలో మంగళవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు జరిగాయి. శుభశ్రీ (10వ తరగతి), బి.భరత్ (9వ తరగతి), భావన (8వ తరగతి) విద్యార్థులు మొదటి మూడు స్థానాలు సాధించారు. ప్రిన్సిపల్‌తో పాటు ఏవో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కృష్ణారావు, మమత, వివేక్ నందా గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

పదోతరగతి విద్యార్థుల కోసం ప్రశ్నపత్రాలు

సారవకోట, న్యూస్‌టుడే: మండలంలోని ఉన్నత పాఠశాలలకు యూటీఎఫ్ నాయకులు మంగళవారం ప్రశ్నపత్రాల బుక్‌లెట్లను ఉచితంగా అందజేశారు. మంగళవారం సారవకోటలోని కేజీబీవీలో ఎంఈవోలు వెంకటరమణ, భూలక్ష్మి వీటిని ఆవిష్కరించారు. యూటీఎఫ్ ముద్రించిన పుస్తకంలో 28 ప్రశ్నపత్రాలుంటాయని మండల శాఖ అధ్యక్షుడు శ్రీను, కార్యదర్శి గణేష్, గౌరవాధ్యక్షుడు రామచంద్రుడు తెలిపారు.

ప్రశ్నపత్రాల బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు, యూటీఎఫ్ నాయకులు

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

నరసన్నపేట, న్యూస్‌టుడే: కార్గిల్ విజయ్ దివస్ మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా జరిగింది. మాజీ సైనికోద్యోగుల సంఘం నరసన్నపేట శాఖ అధ్యక్షుడు డి.మురళి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. సంఘ ప్రతినిధులు పి.జానకీరామ్, ఆనందరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దారు సత్యనారాయణ హెచ్చరించారు. యారబాడులో గ్రామకంఠంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా చేపడుతున్న నిర్మాణాన్ని మంగళవారం తహసీల్దార్ అడ్డుకున్నారు. ఆర్ఐ సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు ప్రారంభం

పుష్పాలంకరణలో చీడిపూడి వెంకటేశ్వర స్వామి

సారవకోట, జలుమూరు, న్యూస్‌టుడే: సారవకోట మండలంలోని చీడిపూడి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్వామిని ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించారు. వచ్చేనెల 14వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని అర్చకుడు రామానుజాచార్యులు తెలిపారు. గొర్రిబంద గ్రామస్థులు తెల్లవారుజామున మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. పాటలు పాడుతూ, భజన చేశారు. ★ శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్ర పాలకుడిగా వెలసిన శ్రీమహావిష్ణువుకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాతసేవతో స్వామిని మేల్కొలిపారు. దేవాదాయశాఖ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మాంసం దుకాణం తొలగించండి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తపేట అభయాంజనేయస్వామి మందిరం ముందు ఉన్న మాంసం దుకాణాన్ని తొలగించాలని వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంత సంయోజక్ రావాడ రాజశేఖర్, జిల్లా ప్రముఖ్ వారణాసి సంతోషి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, ఇతర ప్రతినిధులు మంగళవారం ఆలయంలో పూజలు చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

ఆశయం ఘనం.. ఆచరణ శూన్యం

మూగజీవాల దాహార్తి తీర్చేందుకు ప్రతి పంచాయతీలో నీటి తొట్టెలు నిర్మించారు. ఒక్కో నిర్మాణానికి రూ.35 నుంచి రూ.40 వేలు వరకు ప్రభుత్వం ఖర్చు చేసింది. సుమారు 5 నెలలు దాటినా ఒకటి రెండు చోట్ల మినహా ఎక్కడా వాటిలో నీరు నింపిన దాఖలాలు లేవు. కొత్తూరు సమీపంలో పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. సంబంధిత సిబ్బంది స్పందించాలని కోరుతున్నారు. క్షేత్ర సహాయకులకు సూచనలు చేస్తామని ఏపీవో నారాయణరావు తెలిపారు. - న్యూస్‌టుడే, సారవకోట

కదలదు.. వదలదు..!

ఎల్ఎన్‌పేట మండల కేంద్రంలోని రోటరీనగర్‌లో కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధానంగా కుమ్మరి వీధిలో పరిస్థితి అధ్వానంగా ఉంది. ఎక్కడికక్కడ మురుగు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. దుర్వాసన, దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి జయమోహన్ దృష్టికి తీసుకెళ్లగా.. ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. - న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

ఏడాదిగా నిర్లక్ష్యపు ధారలు

పోలాకి మండలం పల్లిపేట గ్రామంలోని బీసీ కాలనీలో కుళాయిలు అలంకారప్రాయంగా మారాయి. ఏడాది కిందట వీటిని ఏర్పాటు చేశారు. నాటి నుంచి చుక్క నీరు వచ్చిన దాఖలాలు లేవు. దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సమీప ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ నరసింగరావు అన్నారు. - న్యూస్‌టుడే, పోలాకి

సారూ.. కొంచెం ఇటు చూడరూ

నందిగాం మండలం పెద్దతామరాపల్లి- గొల్లవూరు కచ్చా రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రికకు ఎటువంటి రక్షణ కంచె లేదు. తక్కువ ఎత్తులో ఉండటంతో పాటు చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. ఈ మార్గంలో పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తుంటారు. విద్యుత్తు శాఖ సిబ్బంది స్పందించి, రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, చర్యలు తీసుకుంటామని జేఈ నేతాజీ పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, నందిగాం

రహదారి విస్తరణకు ప్రణాళిక

టెక్కలి, న్యూస్‌టుడే: గోపీనాథపురం కూడలి నుంచి పాతజాతీయ రహదారిపై వివేకానంద చౌరస్తా వరకు రహదారిని విస్తరించాలని ఇటీవల రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఆ దిశగా అధికారులు ప్రణాళిక ప్రారంభించారు. మంగళవారం ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎంసీ ఛైర్మన్ బగాది శేషగిరిరావు సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి టెక్కలి- చెట్లతాండ్ర రహదారి వరకు గల మార్గాన్ని పరిశీలించారు. తహసీల్దార్ సత్యం పాల్గొన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో కృష్ణమూర్తి, నాయకులు

కష్టపడితే ఏదైనా సాధ్యం

కార్తీక్, ప్రవీణ్‌లను సన్మానిస్తున్న తెదేపా మండలాధ్యక్షుడు ఎం.మోహనరావు, గ్రామస్థులు

ఎల్ఎన్‌పేట: కష్టపడితే ఏదైనా సాధ్యమని తెదేపా మండలాధ్యక్షుడు మెండ మోహనరావు అన్నారు. మంగళవారం కరకవలస గ్రామంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ఆర్మీకి ఎంపికైన మెండ కార్తీక్, కొట్టు ప్రవీణ్‌లను ఆయన సన్మానించారు. రూ.5 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందించారు. గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

జలుమూరు: విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి గొలివి సుజాత అన్నారు. కరవంజ ఆదర్శ పాఠశాల వసతి గృహంలో విద్యార్థినులకు మంగళవారం ఆమె అవగాహన కల్పించారు. వార్డెన్ బి.కుమారి పాల్గొన్నారు.

క్వారీలో పేలుళ్లు.. వ్యవసాయ కూలీలకు గాయాలు

కొత్తూరు, న్యూస్‌టుడే: శోభనాపురంలోని క్వారీలో మంగళవారం జరిగిన పేలుళ్లలో ఇద్దరు వ్యవసాయ కూలీలకు గాయాలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. అదే గ్రామానికి చెందిన బైరి భానుమతి, రామలక్ష్మి క్వారీకి వంద మీటర్ల దూరంలో వ్యవసాయ పనులు చేస్తుండగా పేలుడు ధాటికి రాళ్లు పైన పడటంతో స్పృహ కోల్పోయారు. ఎస్ఐ కె.వెంకటేష్ ఘటనా స్థలానికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు. భానుమతిని సీతంపేట ఆసుపత్రికి తరలించారు.

కళింగవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణం

పాతపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా పాతపట్నానికి చెందిన శాసనపురి మధుబాబు విజయవాడ బీసీ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న శాసనపురి మధుబాబు

మెళియాపుట్టి జట్టు విజయం

టెక్కలి మహాత్మా జ్యోతిబాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం లీప్ టీచర్స్ టోర్నమెంట్ త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మెళియాపుట్టి మహిళా ఉపాధ్యాయినుల జట్టు విజేతగా నిలిచింది. ఎంఈవోలు డి.తులసీరావు, డి.చిన్నారావు, దేవేంద్రరావు, పద్మనాభం పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గణితంపై పట్టు.. భవితకు తొలిమెట్టు

- న్యూస్‌టుడే, జలుమూరు

జలుమూరు మండలం కరవంజ ఆదర్శ పాఠశాల విద్యార్థులు గణితంపై పట్టు సాధిస్తూ.. భవితకు బాటలు వేసుకుంటున్నారు. ఐదేళ్లుగా పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు గణితంలో ఎక్కువ మార్కులు సాధిస్తున్నారు. మౌలిక భావాలను సూత్రాల రూపంలో సులభతరంగా అర్థం చేసుకుంటున్నారు. ప్రతి రోజు సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత గంట సమయం అదనంగా కేటాయిస్తున్నారు. గణిత ఉపాధ్యాయుడు పి.వాసుదేవరావు పర్యవేక్షణలో ఒక ప్రశ్నకు వేర్వేరు పద్ధతుల్లో జవాబులు కనుక్కొని సూత్రాలు నమోదు చేస్తున్నారు. ఈనెల 22న జరిగే గణిత దినోత్సవానికి తాము తయారు చేసిన ప్రయోగాలు, చిత్ర పటాలను ప్రదర్శించేందుకు సిద్ధమవుతున్నారు.

గణిత ప్రయోగాల చిత్ర పటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

పట్టు సాధిస్తున్నారు ఇలా..

పదో తరగతిలో పిల్లలు సులభంగా మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టారు. రాష్ట్ర విద్యా పరిశోధన సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యార్థులను గ్రేడులుగా విభజించారు. ఏ, బీ గ్రేడుల వారిని షైనింగ్ స్టార్స్, సీ, డీ గ్రేడుల పిల్లలను రైజింగ్ స్టార్స్ పేరుతో బృందాలుగా చేశారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా వచ్చే ఏడాది మార్చి 15 వరకు ప్రతి రోజు నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నారు. చిత్రాలతో పాటు క్లిష్టమైన అంశాలపై పట్టు సాధించేలా కృషిచేస్తున్నారు. అంతర్జాలం ద్వారా వాటికి సంబంధించిన తరగతులు విద్యార్థులు వీక్షించేలా కృషి చేస్తున్నారు.

అభివృద్ధికి దాతల సహకారం

పాఠశాల అభివృద్ధితోపాటు గణితంలో పట్టు సాధించేందుకు దాతల సహకారం ఎంతో ఉంది. విశ్రాంత తహసీల్దారు తెలికిచర్ల రామకృష్ణారావు ప్రింటర్‌తో పాటు రూ.25 వేల విలువైన పుస్తకాలు అందించారు. యలమంచిలి గ్రామానికి చెందిన జుత్తు సింహాచలం రూ.20 వేల విలువైన పోటీ పరీక్షల పుస్తకాలు ఇచ్చారు.

ప్రత్యేక బోధనతో ప్రయోజనం

ప్రత్యేక బోధనతో పదో తరగతి విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతోంది. 8 మార్కుల ప్రశ్నలపై పట్టు సాధించేలా ప్రతి అంశాన్ని వివరిస్తున్నాం. అందరూ ఉత్తీర్ణత సాధించడానికి పిల్లలను నాలుగు గ్రేడులుగా విభజించి వెనకబడిన విద్యార్థులు మెరుగు పడేందుకు కృషిచేస్తున్నాం. అంతర్జాలం ద్వారా పాఠ్యాంశాలను వీక్షించడం వల్ల సులభంగా అర్థం చేసుకుంటున్నారు. - పి.వాసుదేవరావు, గణిత ఉపాధ్యాయుడు, ఆదర్శ పాఠశాల

నేడు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

హిరమండలం: మండల కేంద్రంలోని సత్యసాయి కల్యాణ మండపంలో బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘ మండలాధ్యక్షుడు కె.సింహాచలం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి హాజరయ్యేవారు జీవితకాల ధ్రువపత్రం, ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం, పాన్‌కార్డు, పే స్లిప్ తీసుకురావాలన్నారు.

పన్నుల వసూలే లక్ష్యం

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పన్నుల వసూలు లక్ష్యాన్ని చేరుకోవాలని టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

దబ్బగూడ విభజనకు అంగీకారం

హిరమండలం, న్యూస్‌టుడే: పెద్దగూడ పంచాయతీ నుంచి దబ్బగూడ గిరిజన గ్రామ విభజనకు పంచాయతీ పాలకవర్గం అంగీకారం తెలిపింది. సర్పంచి ఎస్.నందిని అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

గిరిజనేతర గ్రామాలను విలీనం చేయొద్దు

హిరమండలం: గిరిజనేతర గ్రామాలను తమ పంచాయతీలో విలీనం చేసేందుకు ప్రతిపాదనలు చేయొద్దని లోకొండ గిరిజన పంచాయతీ వార్డు సభ్యులు కోరారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో కాశీప్రసాదరావును కలిసి వినతి పత్రం అందజేశారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

జలుమూరు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించాలని ఎంపీడీవో బి.చిన్నమ్మడు ఆదేశించారు. జలుమూరు పీహెచ్‌సీని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. వైద్యాధికారిని సంధ్యారాణి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన తహసీల్దార్

కొత్తూరు, న్యూస్‌టుడే: కొత్తూరు తహసీల్దారుగా శ్యామ్‌కుమార్ మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే వారికి సత్వరం సేవలందేలా చూస్తామన్నారు.

పోలియో చుక్కలు వేయాలి

పోలాకి: ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో అయిదేళ్ల లోపు చిన్నారులకు చుక్కల వేయాలని పోలాకి పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనాథ్ అన్నారు. మంగళవారం మండల పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మెకానిక్‌ల సంఘం కార్యవర్గ ఎన్నిక

హిరమండలం, న్యూస్‌టుడే: మండలంలోని ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్ మెకానిక్‌ల సంఘ సమావేశం మంగళవారం హిరమండలంలో జరిగింది. ఈ సందర్భంగా శ్రీవిజయదుర్గ సంఘ తాత్కాలిక కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సభ్యులుగా ఎం.మురళి, టి.పాపారావు, వి.రాంబాబు, పి.రమణ, పి.శ్యామ్‌సుందర్, శ్రీరామ్, అచ్చయ్య, సింహాచలం, రేణుకరావు ఎన్నికయ్యారు.

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



శ్రీకాకుళం నగరం పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో మంగళవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బి.లేఖన (10వ తరగతి), వి.వెన్నెల సాయి (9వ తరగతి), కె.రేష్మ (7వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి తదితరులు బహుమతులు అందజేశారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

రాణించారు.. ఔరా అనిపించారు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కె.ఢిల్లీశ్వరి (10వ తరగతి), పి.జశ్వంత్ (10వ తరగతి), సీహెచ్.పద్మావతి (10వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే.ఏ.రాములు, ఉపాధ్యాయులు స్వామినాయుడు, గొంటి గిరిధర్, సూర్యనారాయణ, విష్ణుమూర్తి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు.

శరవేగంగా రోడ్డు నిర్మాణం

స్పందనకు వందనం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలోని తాపీ మేస్త్రీ కాలనీ ఏర్పడి సుమారు 30 ఏళ్లు పూర్తయినా.. రోడ్డు లేదు. రాళ్లు తేలిన దారిలోనే ప్రజలు రాకపోకలు చేసేవారు. ఆగస్టు 16న 'నేటికీ మట్టి రోడ్డే' శీర్షికతో ప్రచురించిన వార్తకు ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించడంతో సీసీ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

చదవలేం.. ఉండలేం..!

న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

● గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు, భవిష్యత్తును తీర్చిదిద్దే భాండాగారాలు. అయినప్పటికీ కనీస సౌకర్యాలు లేక వెలవెలబోతున్నాయి. పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు, నిరుద్యోగులు, పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు.

❐ శిథిలావస్థకు చేరిన గ్రంథాలయాలు

❐ ఇబ్బందులు పడుతున్న పాఠకులు, నిరుద్యోగులు

తాళం వేసి ఉన్న పొందూరు గ్రంథాలయం

● గ్రంథాలయాల భవనాలు శిథిలావస్థకు చేరాయి. సరిపడా పుస్తకాలు లేక పాఠకులకు ఆసక్తి తగ్గిపోతోంది. పోటీ పరీక్షల పుస్తకాల కొరత వెంటాడుతుండటంతో నిరుద్యోగులు సిద్ధం కాలేకపోతున్నారు.

● పొందూరు పట్టణంలో స్థానిక నెహ్రూ పార్కు ఆవరణలోని శాఖా గ్రంథాలయం భవనం శిథిలావస్థకు చేరుకుంది. లోపలకు వెళ్లేందుకు మార్గం ఇరుకుగా ఉండటంతో పాఠకులు వచ్చేందుకు సుముఖత చూపడం లేదు. మూడేళ్లుగా గ్రంథపాలకుడి పోస్టు ఖాళీగా ఉంది. జి.సిగడాం గ్రంథ పాలకుడు ఇక్కడ అదనపు విధులను నిర్వహిస్తుండటంతో తరచుగా రాలేకపోతున్నారు. దీంతో గ్రంథాలయానికి తాళం వేసి ఉంటోంది.

● ఆమదాలవలస పుర పరిధిలోని లక్ష్ముడుపేట వద్ద ఉన్న ప్రభుత్వ గ్రంథాలయం శ్లాబ్ పెచ్చులూడిపోతోంది.

● సరుబుజ్జిలి మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయంలో మరుగుదొడ్డి నిర్మించి, నీటి వసతి ఏర్పాటు చేయలేదు. గ్రంథాలయ పరిసరాల స్థలాలు కొందరు ఆక్రమించుకున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

● బూర్జ మండల శాఖా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో లేవు. ఫర్నీచర్ కొరత ఉంది. ప్రహరీ నిర్మాణం చేపట్టలేదు.

● గ్రంథాలయ సమస్యలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరు కాగానే భవనాలకు మరమ్మతులు చేసి, కొత్త పుస్తకాలు అందిస్తాం.' అని నాలుగు మండలాల గ్రంథపాలకులు **వెంకటేశ్, కోటేశ్వరరావు, ఎర్రమ్మ, సునీత** తెలిపారు.

బాధిత కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలం బుడ్డివలస గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం అందజేసింది. బుడ్డివలస గ్రామానికి చెందిన బూరాడ అప్పలనాయుడు మేలో పిడుగుపాటుతో మృతి చెందాడు. దీంతో కలెక్టర్ విచారించి, ప్రభుత్వానికి నివేదించడంతో పరిహారం బ్యాంకు ఖాతాకు జమ చేశారు.

తెరపై ఈనాడు

మారుతి: రాజు వెడ్స్ రాంబాయి
కిన్నెర : అమరకావ్యం
కీర్తన: అఖండ 2 **కీర్తిక:** డ్రైవ్
సన్‌మ్యాక్స్ : మోగ్లీ
ఎస్‌వీసీ(రామలక్ష్మణ): అఖండ 2
సూర్యమహల్: అఖండ 2
సరస్వతి : ఆంధ్ర కింగ్ తాలూకా

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జానకి లక్ష్మి అన్నారు. సరుబుజ్జిలి మండలం కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్యవివాహాలతో అనారోగ్య పరిస్థితులు తలెత్తుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే ధ్యేయం కృషి చేస్తున్నట్లు పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే కూన రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని అక్కివరం పంచాయతీ పరిధిలోని సిమెంటు రహదారులు, మురుగునీటి కాలువల నిర్మాణాలను మంగళవారం పరిశీలించారు. గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, ఇంటి పన్నులు కట్టి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలన్నారు. పార్టీ నాయకులు గురుగుబెల్లి నీలారావు, బుడుమూరు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలనకు వెళ్తున్న ఎమ్మెల్యే రవికుమార్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9502198883 8008552704

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే:
?: చింతాడ వారాంతపు సంతలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- శ్రీరాం, స్థానికుడు**
●: త్వరలో చర్యలు తీసుకుంటాం. **- టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాల వలస**
?: సప్తపురాలకు నేటికీ రహదారులు, విద్యుత్తు దీపాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. **- వాసు, స్థానికుడు**
●: రహదారులు త్వరలో నిర్మిస్తాం. **- జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస**

పునాదులు నిర్మించి ఏళ్లు..!

పొందూరు మండలం లైదాం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరోగ్య కేంద్రం నిర్మాణం చేపట్టగా పునాదుల దశలోనే నిలిచిపోయింది. దీంతో గ్రామస్థులు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు మండల కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరైతే భవనం పూర్తి చేస్తామన్నారు.

–పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే

వాహనాలకు మొక్కలు అడ్డు

ఆమదాలవలస మండలం దూసి రాగోలు రహదారిలో ఇరువైపులా పనికిరాని మొక్కలు పెరిగాయి. మలుపు వద్ద వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి మొక్కలు తొలగించాలని కోరుతున్నారు. తొలగిస్తామని ఆర్అండ్‌బీ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఎప్పుడు తీస్తారో..?

పొందూరు మండలం నరసాపురం అగ్రహారం గ్రామంలోకి వెళ్లే రహదారిపై వ్యర్థాలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు రాకపోవడంతో అవి కుళ్లి దుర్వాసన వస్తున్నాయని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడం లేదన్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కాలువలో మట్టి.. ప్రజలకు ఇక్కట్లు

ఎచ్చెర్ల మండలం జాతీయ రహదారి నుంచి కేశవరావుపేట గ్రామంలోకి వెళ్లే రహదారిలో ఇటీవల నిర్మించిన వీధి కాలువలో కొంతమంది మట్టి పోసేశారు. దీని వల్ల కాలువలో మురుగు నీరు నిలిచి పనికిరాని మొక్కలు పెరిగిపోతున్నాయని స్థానికులు తెలిపారు. సమస్య పంచాయతీ కార్యదర్శి మొదలవలస అనిల్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఇదేనా నిర్వహణ..?

పొందూరు మండలం బురిడికంచరాం గ్రామంలో ప్రధాన వీధిలో కాలువలు అధ్వానంగా ఉండటంతో మురుగునీరు రహదారిపైకి వచ్చేస్తోంది. రోజులు తరబడి నీరు నిలిచిపోవడంతో స్థానికుడు దుర్వాసన భరించలేకపోతున్నారు. దోమలు ఎక్కువవుతున్నాయన్నారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు

చట్టాలను తెలుసుకోండి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి చట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు అన్నారు. మండలంలోని డీమత్స్యలేశం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'స్నేహపూర్వక న్యాయ సహకారం' పేరుతో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాలబాలికల, మహిళా చట్టాలను వివరించి న్యాయసేవాధికార సంస్థద్వారా న్యాయసహాయం పొందే అవకాశాలను తెలియజేశారు. విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం, బాల్యవివాహాల చట్టాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

బ్యాంకర్స్ కాలనీలోని శివబాలాజీ ఆలయంలో నెల గంటకు పూజ చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం సాంస్కృతికం, గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం తిరుప్పావై పారాయణం ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల గంటకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనం వైభవంగా నిర్వహిస్తామని వివిధ ఆలయాల ప్రతినిధులు తెలిపారు. శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో వచ్చే నెల 14 వరకు ధనుర్మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు స్థానాచార్యులు తెలిపారు.

ఘనంగా చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి ఆరాధనోత్సవం

శ్రీకాకుళం నగరం కోదండ రామాలయ ప్రాంగణంలోని ఉపనిషన్మందిరంలో మంగళవారం కంచి కామకోటి 68వ పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి ఆరాధనోత్సవం నిర్వహించారు. ఉపనిషన్మందిరం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. డా.సనపల నారాయణమూర్తి, డా.కోమలరావు, రంగుడు ప్రసాదరావు, నరసింహమూర్తి, అరుణ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

ప్రమాదంలో నుజ్జయిన ద్విచక్రవాహనం

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం జాతీయ రహదారి బెజ్జిపురం కూడలి సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రణస్థలం గ్రామానికి చెందిన లావేటి నవీన్ తీవ్రంగా గాయపడ్డాడు. రణస్థలం నుంచి శ్రీకాకుళం వైపు ద్విచక్రవాహనంతో వెళ్తుండగా హైవే విశ్రాంతి భవనం సమీపంలోని విభాగినిని బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ద్విచక్రవాహనం నుజ్జవగా డివైడర్ మధ్యలో ఉన్న సిగ్నల్‌కు సంబంధించిన రెండు ఇనుప స్తంభాలు విరిగిపోయాయి. యువకుడి తలకు బలమైన గాయాలవడంతో 108 వాహనంలో శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు.

ముందస్తు క్రిస్మస్ ప్రార్థనలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం చిన్నబజారులోని తెలుగు బాప్టిస్టు చర్చిలో మంగళవారం నిరాశ్రయుల క్రిస్మస్ వేడుకలు, పేదలకు నిత్యావసర సరకులు, దుప్పట్ల పంపిణీ కొవ్వొత్తులతో ప్రార్థన నిర్వహించారు. రెవరెండ్ ఆర్.అశోక్‌కుమార్ వాక్యోపదేశం చేశారు. చర్చి సేవా సొసైటీ ప్రతినిధులు డీబీడీబీ కుమార్, పి.ఆల్బర్ట్, విజయానంద్, ఏవీ సాల్మన్‌రాజు, విశ్వాసులు పాల్గొన్నారు. ● పెద్దపాడులోని కల్వరి ప్రేయర్ టెంపుల్ పాస్టర్ చల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేకు కోసి పంపిణీ చేశారు. చల్లా విజయ్, కొర్నెలి, కె.సూర్యనారాయణ, ప్రిస్కిల్లా, ఆదినారాయణ, మాధవరావు తదితరులు పాల్గొన్నారు. ● పాత శ్రీకాకుళం హెచ్‌బీ కాలనీలోని సెయింట్ జాన్ లూథరిన్ చర్చిలో మంగళవారం స్ట్రీట్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ టి.రాజ్‌కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విశ్వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

హెచ్‌బీ కాలనీ సెయింట్ జాన్ లూథరన్ చర్చిలో కొవ్వొత్తులతో ప్రార్థన

పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న తెలుగు బాప్టిస్టు చర్చి విశ్వాసులు

హ్యాకథాన్‌లో శివాని విద్యార్థి ప్రతిభ

ప్రశంసాపత్రం, నగదు బహుమతి అందుకుంటున్న విద్యార్థి కొల్లి శరవణ్

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: విజయవాడలోని పీఎస్‌సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మైండ్ స్ప్రింట్ 2కే25 పేరిట జరిగిన జాతీయస్థాయి హ్యాకథాన్‌లో చిలకపాలెం శ్రీ శివాని ఇంజినీరింగ్ విద్యార్థి కొల్లి శరవణ్ పాల్గొని ప్రతిభ కనబరిచాడు. 'యాప్ వెంచర్' విభాగంలో ప్రశంసాపత్రంతోపాటు నగదు బహుమతి సాధించాడు.

21న అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగ కేంద్రాల్లో ఈ నెల 21 అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు విశాఖకు చెందిన బీకే రామేశ్వరి తెలిపారు. ఇల్లీసుపురంలోని కేంద్రంలో మంగళవారం కాలమానిని, ధ్యాన దినోత్సవం కరపత్రాన్ని ఆవిష్కరించారు.

బలగ రాజయోగం కేంద్రం నిర్వాహకురాలు బీకే జయలక్ష్మి కాలమానినిలు పంపిణీ చేశారు. బీకే శ్రీదేవి, సిద్ధా శ్రీనివాస్, భవాని, మానవ హక్కుల పరిరక్షణ సమితి తరఫున కొంక్యాన వేణుగోపాల్, రౌతు సూర్యనారాయణ, పలువురు బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరిస్తున్న బ్రహ్మకుమారీలు

పంచాయతీలకు ట్రాక్టరు తొట్టెలు అందజేత

రణస్థలం, న్యూస్‌టుడే: రణస్థలం మండలంలోని ఆరు పంచాయతీలకు ట్రాక్టర్లు అందజేయనున్నారు. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌లో భాగంగా పాతర్లపల్లి, బంటుపల్లి, కొచ్చెర్ల, తెప్పలవలస, సంచాం, కొండములగాం పంచాయతీలకు ట్రాక్టర్లను అందజేయనున్నట్లు ఎంపీడీవో ఈశ్వరరావు తెలిపారు. ఆరు నెలల కిందటే ఇంజిన్లు వచ్చి పంచాయతీల్లో ఉన్నాయి.

కంపు కొడుతోంది

జి.సిగడాం మండలం టంకాలదుగ్గివలస గ్రామంలో పెంటకుప్పలు నిల్వలతో దుర్వాసన భరించలేకపోతున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో వ్యాధులకు గురవుతున్నామని వాపోతున్నారు. ఎంపీడీవో రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లగా చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, జి.సిగడాం

కాలువలో మొక్కలు పెరిగాయి

పొందూరు మండలం నరసాపురం అగ్రహారంలో ప్రధాన మురుగు కాలువలో పనికిరాని మొక్కలు పెరిగాయి. దోమల బెడద ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

సైబర్ నేరాలపై అప్రమత్తత తప్పనిసరి

పొందూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు. పొందూరు మండలం వావిలిపల్లిపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.

గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా చూడాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మంచు, చలిగాలుల కారణంగా గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడకుండా పశువైద్యులు ముందస్తు చర్యలు చేపట్టాలని గొర్రెల, మేకల పెంపకందార్ల సహకార సంఘ అధ్యక్షుడు కె.తాతయ్య కోరారు. డిసెంబరు నుంచి ఏప్రిల్ వరకు గొర్రెలు, మేకలు వ్యాధుల బారినపడే అవకాశం ఉన్నందున వైద్యులు సకాలంలో వైద్యం అందించేలా చూడాలన్నారు. పశువైద్యశాలలో మందులు అందుబాటులో ఉంచాలని ఆ శాఖ జేడీని ఓ ప్రకటనలో కోరారు.

ప్రత్యామ్నాయ ఇంధన వనరుగా సౌర విద్యుత్తు

సౌర దీపాల స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఈపీడీసీఎల్ ఎస్ఈ కృష్ణమూర్తి, అధికారులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: బొగ్గు నిల్వలు తగ్గిపోతుండటంతో ప్రత్యామ్నాయంగా సౌర విద్యుదుత్పత్తిపై వినియోగదారులు దృష్టి పెట్టాలని ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి సూచించారు. శ్రీకాకుళం నగరంలోని సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సౌర ఉపకరణాల ప్రదర్శనను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వినియోగదారులు ఉత్పత్తి చేసుకున్న సౌర విద్యుత్తును వినియోగించుకోగా మిగిలిన యూనిట్లను సంస్థ కొనుగోలు చేస్తుందని తెలిపారు. కార్యనిర్వాహక ఇంజినీరు పైడి యోగీశ్వరరావు, ఈఈ సురేశ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

వెలుగులు వృథా



పొందూరు మండలం కొంచాడ గ్రామ పంచాయతీ పరిధిలో రైల్వే స్టేషన్ రోడ్డు, కొంచాడ గ్రామంలో వీధి దీపాలు రాత్రి, పగలూ తేడా లేకుండా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. అధికారులకు విషయం తెలియజేసినా.. చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి కార్యదర్శితో మాట్లాడి పగలు దీపాలు ఆపేలా చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కార్యాలయమా.. వ్యర్థాల నిలయమా..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగర ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నగరంలో వ్యర్థాలు సేకరించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే నగరపాలక సంస్థ అధికారులు తమ కార్యాలయ పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఆక్రమణలు తొలగించే సమయంలో తీసుకొచ్చే సామగ్రిని ఆవరణలో ఉంచి అస్తవ్యస్తం చేస్తున్నారు.

● కార్యాలయానికి చెందిన పాత దస్త్రాలు, పనిచేయని కంప్యూటర్ల విడిభాగాలు, కౌన్సిల్ సమావేశం భవనం, ఇంజినీరింగ్ విభాగం ఎదుట నింపేస్తూ డంపింగ్ యార్డులా మార్చేస్తున్నారు.

● పాత వస్తువులు కొనుగోలు చేసే వారికి నిబంధనల ప్రకారం.. అమ్మాల్సి ఉన్నా.. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో గుట్టలుగా మారిపోతున్నాయి. కార్యాలయానికి వచ్చే ప్రజలు, విధులు నిర్వహించే సిబ్బంది అవస్థలు పడుతున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

వరండాలో ఉన్న సామగ్రి

పెంట ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న భాజపా నాయకులు

దేశీయ వస్తువులు వినియోగించండి

మన దేశంలో తయారైన వస్తువులను ప్రోత్సహించాలని, విదేశీ వస్తువులపై మోజును తగ్గించుకోవాలని భాజపా మండల అధ్యక్షుడు పైల విష్ణుమూర్తి అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం పెంట, మెట్టవలస, సంతవురిటి, ఆనందపురం గ్రామాల పాఠశాలల విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. – న్యూస్‌టుడే,పొందూరు

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ప్రాంతీయ కార్యాలయం - శ్రీకాకుళం బ్రాంచ్: బలగ, శ్రీకాకుళం జిల్లా

బంగారు ఆభరణముల వేలము ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మా బ్యాంకు నందు ఈ దిగువ తెలుపబడిన వ్యక్తులు బంగారు నగలు తాకట్టుపెట్టి అప్పు తీసుకొనియున్నారు. అట్టి అప్పును వీరు ఎటువంటి నోటీసులు ఇచ్చినప్పటికీ సకాలములో చెల్లించనందున వారి ఆభరణములు తేది: 30-12-2025న మా బ్రాంచ్ ఆవరణలో మధ్యాహ్నం 2.00 గంటలకు వేలము వేయబడును.

వేలము నియమ నిబంధనలు :
1) వేలములో పాల్గొనదలచిన వారు రూ.10,000/-లు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలెను.
2) పోటీదార్లు డబ్బు మొత్తము వెంటనే చెల్లించి ఆభరణములు తీసుకోవలెను.
3) ఆభరణములు వేలము సమయంలో మాత్రమే తనిఖీ చేసుకోవలెను.
4) సరియైన విలువ రానిచో లేదా ఏ కారణం లేకుండా అయినా వేలము రద్దు చేయుటకు బ్రాంచ్ మేనేజర్స్ వారికి అధికారము కలదు.
5) మిగతా వివరములకు బ్రాంచ్ మేనేజర్స్ వారిని సంప్రదించగలరు.

S.No.	ఖాతా నెం.	అప్పుదారు పేరు చిరునామా	తాకట్టు పెట్టిన వస్తువులు	బంగారం గ్రాములలో గ్రా. మి.గ్రా.
1.	73225013376 (బలగ బ్రాంచ్)	పొన్నాడ గణేశ్వరరావు S/o సూర్యనారాయణ SC కాలనీ, అలికాం, శ్రీకాకుళం	చైన్-1, బ్రాస్‌లెట్-1, రింగ్స్-4	64.22

బలగ బ్రాంచ్ - శ్రీకాకుళం జిల్లా: 9491035473

ఇట్లు రీజనల్ మేనేజర్ APGB, శ్రీకాకుళం

(c) eenadu

60 పైగా తీర్మానాలకు ఆమోదం

• తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు అధ్యక్షతలో పాలకమండలి సభ్యులు మంగళవారం స్థానిక అన్నమయ్య భవనంలో సమావేశమై 60కి పైగా తీర్మానాలకు ఆమోదం తెలిపారు. ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వీరబ్రహ్మం పాల్గొన్నారు. • తితిదే ఆలయాలకు అవసరమైన ధ్వజ స్తంభాలు, రథాల తయారీకిగాను పలమనేరులో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలు పెంచడం. • దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై సమగ్ర విధానం. • తలకోనలోని శ్రీసిద్ధేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రెండోదశలో రూ.14.40 కోట్ల మంజూరు. • తితిదే ఇంజినీరింగ్ విభాగంలో ఇప్పటికే ఇచ్చిన ప్రకటన మేరకు 60 పోస్టుల భర్తీ. • శ్రీవారి పోటులో 18 పోటు సూపర్‌వైజర్ (పాచక) పోస్టుల సృష్టి. • తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్లకు వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని పేర్ల మార్పునకు కమిటీ ఏర్పాటు. • శ్రీవారి ఆలయంలో ప్రధాన సన్నిధి యాదవతోపాటు అదనంగా మరో సన్నిధి యాదవ పోస్టు సృష్టి, నిబంధనల మేరకు భర్తీకి ఆమోదం. - న్యూస్‌టుడే, తిరుమల

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. సోమవారం శ్రీవారిని 70,251 మంది దర్శించుకున్నారు. రూ.4.66 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుమలలో చలి తీవ్రత పెరిగింది. ఆలయం ఎదుట భక్తులు సేదతీరేందుకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నారు.

12 వేల టోకెన్ల జారీ.. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద భక్తులకు మంగళవారం 12 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం జరగనుంది. శ్రీవారి మెట్టు మార్గం భక్తులకు 2 వేల టోకెన్లు ఇచ్చారు.

ఆసక్తి ఉందా.. శిక్షణ మీకోసమే

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: యువత, మహిళల ఉపాధి, వ్యాపారాభివృద్ధికి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ అండగా నిలుస్తోంది. లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఎల్‌బీఐ)తో కలిసి గృహవిజ్ఞాన శాస్త్రం, సెరికల్చర్, మహిళా అధ్యయన విభాగాల సమన్వయంతో శిక్షణ కేంద్రాలను వర్సిటీలోని గోదావరి బ్లాక్‌లో సోమవారం ప్రారంభించారు. ఇక్కడి విద్యార్థినులు, సిబ్బందే కాకుండా ఆసక్తిగల బయటి ప్రాంత మహిళలు ఎవరైనా శిక్షణలో చేరి ఉపాధి బాటలు వేసుకోవచ్చు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు, మహిళలు

పుట్టగొడుగుల పెంపకం

పదో తరగతి, ఇంటర్ పూర్తిచేసిన మహిళలకు శని, ఆదివారాల్లో శిక్షణ ఉంటుంది. కాలపరిమితి మూడునెలలు. త్వరలోనే శిక్షణ ప్రారంభమవుతుంది.

సంప్రదించాల్సిన నం. : **94405 06558**

టైలరింగ్‌లో..

ప్రతిరోజూ సాయంత్రం 4-6 గంటల వరకు శిక్షణ ఇస్తారు. 50 వరకు కుట్లు, జిగ్‌జాగ్ మిషన్లను ఏర్పాటు చేశారు. శిక్షణ కాలం 3 నెలలు. విద్యార్థినులు నెలకు రూ.250, బోధనేతర సిబ్బంది రూ.500, బోధన సిబ్బంది రూ.750 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇతర ప్రాంత మహిళలు మూడు నెలలకు రూ.2 వేలు చెల్లించాల్సి ఉంటుంది.

సంప్రదించాల్సిన నం. : **90303 84165**

బేకరీ యూనిట్

ఇక్కడ ప్రత్యేక యూనిట్‌లో వారం నుంచి పది రోజుల్లోపు కేకులు, బ్రెడ్, పఫ్, బిస్కట్లు వంటి పది రకాల ఉత్పత్తుల్లో నైపుణ్యాల శిక్షణ ఇస్తారు. రూ.వెయ్యి ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైన యంత్ర పరికరాలన్నింటినీ అందుబాటులో ఉంచారు. శిక్షణ అనంతరం బేకరీ ఏర్పాటుకు సలహాలు, సూచనలు ఇస్తారు. శిక్షణ త్వరలోనే ప్రారంభంకానుంది.

సంప్రదించాల్సిన నం. : **94414 96040**

పరవళ్ల.. కుప్పం

కృష్ణా జలాలతో మొరవ పారుతున్న దళవాయి కొత్తపల్లె చెరువు

■ నిండు కుండల్లా మారిన వంద చెరువులు

■ జనవరి వరకు కృష్ణమ్మ ప్రవాహం

హంద్రీనీవా యజ్ఞం ఫలిస్తోంది. కుప్పం కరువును జయిస్తోంది. సీఎం చంద్రబాబు దార్శనికత [illegible] ముఖచిత్రాన్నే మార్చుతోంది. ఎలాంటి ప్రాజెక్టులు లేని చోట.. సాధారణ వర్షపాతం నమోదు కాకుంటే తాగు, సాగునీటికీ తిప్పలు తప్పని ప్రాంతం నేడు ఎక్కడ చూసినా నిండుకుండల్లో కనిపిస్తున్నాయి. సీఎం ప్రత్యేక చొరవతో ఈ ఏడాది హంద్రీ-నీవా పూర్తికావడంతో శ్రీశైలం నుంచి కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. దీంతో ఈ ఏడాది వరుణుడి కరుణ లేకపోయినా.. నియోజకవర్గంలోని చెరువులు జలకళ సంతరించుకుని అన్నదాతల్లో ఆనందం నింపుతున్నాయి. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

రెండు నియోజకవర్గాల్లో..

హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటివరకు వంద చెరువుల వరకు నింపినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రధాన చెరువులను నింపి వీటి ద్వారా కింద చెరువులకు విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

కరువు మాయం

2017లో వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర కరువు నెలకొంది. ఆ సమయంలో గడ్డిపోచ సైతం లభించకపోవడంతో పశుపోషణకు గుడుపల్లె ప్రాంత రైతులు బెంగళూరుకు వెళ్లి అక్కడ కొన్ని ప్రాంతాల్లో పచ్చిగడ్డిని సేకరించి సాయంత్రానికి రైళ్లలో గ్రామాలకు వచ్చేవారు. ప్రస్తుత మార్పుపై పాడిరైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరమసముద్రం చెరువుకు జలహారతి ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు (పాత చిత్రం)

అంకెల్లో..

- కుప్పం బ్రాంచి కెనాల్‌కు చేసిన ఖర్చు రూ.130.994 కోట్లు
- 110 చెరువులకు 0.61 టీఎంసీలు అవసరం కాగా చెరువుల విస్తరణతో ఇప్పటికే టీఎంసీ పైగా నీళ్లు చేరాయి.
- ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యం 6,300 ఎకరాలు

చెర్లోపల్లిలో అదనంగా నిల్వ

జనవరి వరకు కృష్ణా జలాలు ప్రవహిస్తాయి. అనంతపురం జిల్లాలోని చెర్లోపల్లె రిజర్వాయర్‌లో అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నీటిని నిల్వ చేస్తున్నాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని వంద చెరువులు నింపాం. మిగిలిన పది చెరువులను జనవరి నెలాఖరుకు నింపేలా లక్ష్యం పెట్టుకున్నాం. - గోవర్ధన, డీఈఈ

రష్యా భామలు.. మెచ్చిన అందాలు



ముక్కంటి ఆలయ శిల్పకళా సౌందర్యానికి రష్యా భామలు తన్మయత్వం చెందారు. మంగళవారం వారు వాయులింగేశ్వరున్ని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

దేశసేవకు యువ నావకత్వం

కోట, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా దేశసేవలోనూ మేముసైతం అంటున్నారు. విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలోని ఎన్‌సీసీ నావల్ యూనిట్ కేడెట్లు సామాజిక సేవలు అందిస్తూనే దేశభద్రత కోసం సైన్యంలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. గన్‌ఫైరింగ్, ట్రెక్కింగ్, స్క్యూబా డైవింగ్, సముద్రయానం, మందుగుండు సామగ్రి వినియోగంపై శిక్షణ పొందుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపన్నహస్తం అందిస్తూనే రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇక్కడి క్యాడెట్లు దిల్లీ, అమరావతిలో జరిగిన గణతంత్ర వేడుకల్లో బహుమతులు, పురస్కారాలు పొందుతున్నారు.

2021లో నావల్ యూనిట్ మొదలవగా ఎన్‌సీసీ అధికారి మల్లికార్జునరెడ్డి పర్యవేక్షణలో ఏటా 50 మంది చొప్పున ఇప్పటివరకు 300 మంది వరకు శిక్షణ తీసుకున్నారు.

దిల్లీ గణతంత్ర కవాతుకు



మూడేళ్ల నుంచి యూనిట్‌లో శిక్షణ పొందుతున్నా. పలు రాష్ట్రాల్లో జరిగిన శిక్షణ శిబిరాల్లో పాల్గొన్నా. ఈ ఏడాది దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల కవాతులో రాష్ట్రపతి, ప్రధానమంత్రి సమక్షంలో కవాతు చేశా. దేశసేవ చేయడమే లక్ష్యం. - ప్రణీత్

సైన్యంలో చేరతా

నాలుగేళ్లుగా శిక్షణ పొందుతున్నా. గతేడాది దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నా. శ్రీలంక దేశంతోపాటు సిమ్లాలో సంప్రదాయ, సాంస్కృతిక విషయాలపై పరిశోధనలు చేశా. దేశభద్రత కోసం సైన్యంలో చేరతా. - కీర్తన్‌పాల్

తిరుపతికి పనబాక.. చిత్తూరుకు షణ్ముగం?

ఈనాడు- తిరుపతి: తెదేపా పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం ఓ స్పష్టతకు వచ్చినట్లు సమాచారం. తిరుపతికి పనబాక లక్ష్మి, చిత్తూరుకు షణ్ముగం పేర్లు తుది పరిశీలనలో ఉన్నాయి. వీరి పేర్లే ఖరారయ్యే అవకాశం ఉంది.

పనబాక లక్ష్మి

షణ్ముగంరెడ్డి

సుదీర్ఘ రాజకీయ అనుభవం

ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పనబాక లక్ష్మి మూడుసార్లు నెల్లూరు నుంచి మరోసారి బాపట్ల నుంచి ఎంపీగా గెలుపొందారు. యూపీఏ హయాంలో కేంద్ర మంత్రిగా పనిచేశారు. 2019లో తెదేపాలో చేరిన ఆమె పార్టీ తరపున తిరుపతి నుంచి పోటీచేసి వైకాపా అభ్యర్థి బల్లి దుర్గాప్రసాదరావు చేతిలో ఓడిపోయారు. 2021 ఉప ఎన్నికలో బరిలోకి దిగినా విజయం సాధించలేకపోయారు. 2024 ఎన్నికల్లో లోక్‌సభ స్థానం భాజపాకు వెళ్లడంతో ఆమెను తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శిగా, గతేడాది తితిదే పాలకమండలి సభ్యురాలిగా నియమించారు. ప్రధాన కార్యదర్శిగా బిల్లు చెంచు రామయ్య/ గంగల కామేశ్వర్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. షణ్ముగంరెడ్డి (బీసీ వన్నెకుల క్షత్రియ) చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడిగా.. పుత్తూరుకు చెందిన తవణంపల్లె మండలం కొండ్రాజుకాలువ గ్రామానికి చెందిన సునీల్‌కుమార్ చౌదరి ప్రధాన కార్యదర్శి రేసులో ఉన్నారు.

అక్రమ ఖనిజం

■ సిలికా రవాణాలో రూ.266 కోట్ల దోపిడీ

■ భారీగా పడిపోయిన ప్రభుత్వ ఆదాయం

చిల్లకూరు, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో జరిగిన ఖనిజ దోపిడీపై చర్యలు కరవయ్యాయి. అక్రమాలపై కూటమి ప్రభుత్వం ఈ ఏడాది మొదట్లో సర్వే చేయించింది. 19 లక్షల టన్నులు తరలిపోయినట్లు లెక్క తేలగా రూ.266 కోట్లు ఖజానాకు నష్టం వాటిల్లినట్లు గుర్తించింది. తాఖీదులిచ్చి సరిపెట్టారేగానీ అక్రమార్కులపై నేటికీ చర్యల్లేవు. ప్రస్తుతం ఖనిజం నాణ్యత కొరవడి ప్రభుత్వ ఆదాయం గణనీయంగా తగ్గింది. ఇతర ప్రాంతాలకు తరలించే ఖనిజం తగ్గిపోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

ఖనిజాన్ని తవ్వుతున్న యంత్రం

ప్రత్యామ్నాయం చూసుకోవడంతో

ఇక్కడి గనుల్లోంచి వెలికితీసిన సిలికా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లోని గాజు పరిశ్రమలకు రవాణా అయ్యేది. వైకాపా హయాంలో లక్షల టన్నుల ఖనిజం అప్పటి పెద్దల కనుసన్నల్లో సరిహద్దులు దాటి వెళ్లిపోయింది. 2024లో సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే తవ్వకాలకు బ్రేక్ పడింది. కూటమి సర్కారు కొలువుదీరి ఎనిమిది నెలలు గడిచేదాకా తవ్వకాలకు అనుమతులు ఇవ్వకపోవడంతో పరిశ్రమల వారు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నారు. వ్యాపారులు, పరిశ్రమల వారికి గతంలో విక్రయించే ధరలో కొంతమొత్తాన్ని పెంచారు. ఇది కూడా ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపింది.

40 అడుగుల లోతువరకు

తీర ప్రాంతంలో ఖనిజ నిల్వలు దాదాపుగా కనుమరుగైపోయాయి. 30- 40 అడుగుల లోతు వరకు తవ్వడంతో గుంతల్లో నీరు చేరింది. మరోవైపు ఇక్కడి పొలాలు సాగుకు పనికిరాకపోవడంతో అన్నదాత కన్నీరు కారుస్తున్నారు.

తిరోగమనం దిశగా..

• దేశంలోనే అరుదుగా దొరికే సిలికా ఖనిజం చిల్లకూరు, కోట మండలాల్లో లభ్యమవుతోంది.

• ఇక్కడ దాదాపు ఆరువేల హెక్టార్లలో ఖనిజం నిక్షిప్తమై ఉంది. రెండు మండలాల నుంచి గతంలో నెలకు మూడు లక్షల టన్నుల మేర ఇతర రాష్ట్రాలకు రవాణా అయ్యేది. పరిశ్రమల డిమాండ్ లేకపోవడంతో 70 వేల టన్నులకు పరిమితమైంది. ఇతర రాష్ట్రాల నుంచి డిమాండు లేకుంది.

• గతంలో రాయల్టీ రూపేణా నెలకు రూ.9 కోట్ల వరకు జమయ్యేది. • ప్రస్తుతం రూ.3.50 కోట్లకు పరిమితమైంది.

నేతన్న నేస్తం.. లేదన్నా!

వెంకటగిరిలో మూతపడిన మగ్గం

పుత్తూరు, వెంకటగిరి, న్యూస్‌టుడే: చేనేత పరిశ్రమ నానాటికీ తిరోగమనం దిశగా పయనిస్తోంది. మార్కెటింగ్ సమస్యలతో కుదేలవుతున్న పరిశ్రమను తాజాగా మానవవనరుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ఇటీవలి వర్షాలతో కార్మికులు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయారు. ప్రభుత్వం అందించే సాయం కోసం వారు ఎదురుచూస్తున్నారు. • ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేనేత వృత్తిని నమ్ముకుని 15,475 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఎన్నికలకు ముందు నేతన్న నేస్తం కింద రూ.25వేలు ఇస్తామని ప్రకటించినా నేటికీ అమలుకాలేదు. • వర్షాల సమయంలో 50 కిలోల బియ్యం, కిలో చొప్పున కందిపప్పు, చక్కెర, లీటరు పామాయిల్, ఆలుగడ్డలు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. • 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామన్న ప్రకటన మేరకు సీఎం చంద్రబాబు జీవో అమలు చేయాలని చెప్పినా విద్యుత్తు శాఖ నుంచి స్పందన లేదు. • ప్రస్తుతం 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందుతోంది.

ఉమ్మడి జిల్లాలో చేనేత కుటుంబాల వివరాలిలా..

గుర్తింపు పొందినవి:	3320
మగ్గం కలిగినవి :	4250
ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడిన వారు:	15,475

ప్రభుత్వం ఆదుకోవాలి..

దివ్యాంగురాలైన కూతురుతో కలిసి జీవిస్తున్నా. మగ్గం పనికి వెళ్తేనే పూట గడుస్తోంది. వర్షం కారణంగా పనుల్లేక ఇబ్బందులు పడుతున్నాం. నేతన్న నేస్తం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి. - భద్రమ్మ, వెంకటగిరి

తుడా.. స్మార్ట్ విలేజ్‌లు

పెరుమాళ్లపల్లెలో తుడా, ఐసీఎల్ఈఐ బృందం అధ్యయనం

జిల్లాను శాస్త్రీయంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) జాతీయ, అంతర్జాతీయ స్థాయి అధ్యయన, నిపుణుల బృందాలను ఆహ్వానించి.. వారి ప్రణాళికలతో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఐసీఎల్ఈఐ-లోకల్ గవర్నమెంట్స్ ఫర్ సస్టెయినబిలిటీ అనే ప్రముఖ సంస్థను ఆహ్వానించింది.

• తుడా పరిధిలోని 20 చెరువుల అభివృద్ధి కోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని తుడా ఛైర్మన్ సి.దివాకర్‌రెడ్డి కోరడంతో ఆ సంస్థ డైరెక్టర్ సౌమ్య చతుర్వేద, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మణికుమార్‌లతో కూడిన బృందం పర్యటించింది. తొలివిడతలో అవిలాల, పేరూరు చెరువుల అభివృద్ధి ప్రణాళికలపై నివేదిక సమర్పించాలని నిర్ణయించారు. చెరువుల అభివృద్ధి అంశం నగరంలో వరదల నియంత్రణ, వాటర్‌షెడ్ అధ్యయనం, భూగర్భజలాలు, గాలి నాణ్యత, జీవవైవిధ్యం, పచ్చదనం, పర్యావరణం వంటి అంశాలకు ముడిపడి ఉండేలా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తామని ఐసీఎల్ఈఐ స్పష్టం చేసింది. అనంతరం తుడా ఛైర్మన్ దివాకర్‌రెడ్డి స్వగ్రామం తిరుపతి గ్రామీణంలోని పెరుమాళ్లపల్లెలో బృందం పర్యటించింది. ప్రయోగాత్మక పరిశీలన తరువాత మండలానికో గ్రామాన్ని క్లైమేట్ స్మార్ట్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తుడా ఛైర్మన్ సూచించినట్లు కార్యదర్శి శ్రీకాంత్‌బాబు తెలిపారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (వ్యవసాయం)

22 నుంచి కొత్త కానిస్టేబుళ్లకు శిక్షణ

చిత్తూరు (నేరవార్తలు) : తొమ్మిది నెలల శిక్షణకు కానిస్టేబుల్ అభ్యర్థులు ఈనెల 20న ధ్రువపత్రాలతో జిల్లా పోలీసు శిక్షణ కేంద్రానికి రావాలని ఎస్పీ తుషార్ డూడి సూచించారు. అసలు ధ్రువపత్రాలు, సర్వీసు బుక్, రూ.100 స్టాంప్ పేపర్‌పై అగ్రిమెంట్ బాండ్ తీసుకురావాలన్నారు. 22వ తేదీ నుంచి పురుషులకు పెదవేగి, మహిళలకు ఒంగోలులో శిక్షణ మొదలవుతుందన్నారు.

బడి రాత మార్చేశారు

గ్రామస్థుల సహకారం.. ఉపాధ్యాయుల చొరవ.. ప్రభుత్వ సమర్థ విధానాలు తోడైతే చాలు పల్లె బడులు బాగుపడతాయనడానికి నిదర్శనం చంద్రగిరి మండలం కొటాల జడ్పీ ఉన్నత పాఠశాల. తక్కువ పిల్లలు ఉన్నారంటూ గత ప్రభుత్వం హెచ్ఎం పోస్టు రద్దు చేసింది. నాడు-నేడు పథకం నిరాకరించింది. చివరకు రంగంపేటలో విలీనం చేద్దామని భావించింది. కూటమి ప్రభుత్వ పాలనలో మొదలైన మార్పుతో బడి ఇప్పుడు సందడిగా మారింది. పిల్లల సంఖ్య పెరగడంతో హెచ్ఎంతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుణ్ని ప్రభుత్వం నియమించింది.

వ్యాయామం చేస్తున్న కొటాల జడ్పీ విద్యార్థులు

ఫలించిన ఉపాధ్యాయుల కృషి

పంచాయతీ ఐదు కిలోమీటర్ల పరిధిలో ఆరు గ్రామాలున్నాయి. పాఠశాలలో ఒకప్పుడు 53 మంది ఉండగా ఇప్పుడు 92 మంది చదువుతున్నారు. ఉపాధ్యాయులు గ్రామాల్లో పర్యటించి పిల్లలు రాకపోవడానికి కారణాలు అన్వేషించారు. తొమ్మిది మంది ఉపాధ్యాయులు తమ సొంత నిధులు రూ.7 వేలు చొప్పున నెలనెలా వెచ్చిస్తూ పిల్లల రాకపోకలకు ఆటో సౌకర్యం కల్పించారు. దాతలు రూ.10 లక్షలకు పైగా సహాయం అందించారు. పదో తరగతిలో 18 మంది ఉండగా ఉపాధ్యాయులు దత్తత తీసుకుని చదివిస్తున్నారు. దీంతో రెండేళ్లుగా పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు.

- న్యూస్‌టుడే, చంద్రగిరి గ్రామీణ

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు

ఈనాడు క్లాసిఫైడ్స్

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

పదవీ విరమణ శుభాకాంక్షలు

జన్మదిన శుభాకాంక్షలు

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ఈ దారిలో ఇంతే.. బోర్డు మారదంతే..!

తిరుపతి - రేణిగుంట మార్గంలో శెట్టిపల్లి సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువ కారణంగా జాతీయ రహదారి కుంగిపోయింది. తరచూ మరమ్మతులు చేస్తున్నా ఏదో ఒక ప్రాంతంలో ఇలా కుంగిపోవడంతో కొన్నాళ్లు బోర్డులు పెట్టి.. తీరిగ్గా తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదం జరగకముందే అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని వాహన చోదకులు కోరుతున్నారు. - ఈనాడు, తిరుపతి

104 FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9154991499

మా వైద్య నిపుణులను సంప్రదించండి- అపోలో చెన్నై ఆర్థోపెడిక్ అండ్ స్పైన్ క్లినిక్ తిరుపతి వద్ద

Apollo HOSPITALS CHENNAI

అవస్థలు/ లక్షణాలు:

- భుజం నొప్పి
- వెన్నెముక, మోకీలు మరియు తుంటి కీళ్ళు
- ఆస్టియోఆర్థరైటిస్
- బిగుసుకుపోయిన మరియు మొద్దుబారిన భుజం
- స్పాండిలైటిస్
- రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎముకలు విరుగుట
- లిగమెంట్ సమస్యలు
- టెన్నిస్ ఎల్బో మరియు దీర్ఘకాలిక భుజం సమస్యలపై అభిప్రాయం పొందగోరినవారు
- మోకీలు మరియు తుంటి మార్పిడి

డా. విజయ్ కిషోర్ కొండ్రెడ్డి

DNB (Ortho), D.Ortho, MCh (Ortho), FIA (Germany), FIAS (Australia)

హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్థోపెడిక్స్

సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్

అపోలో హాస్పిటల్స్, చెన్నై

శనివారం 20 డిసెంబరు 2025 | సా. 4.00 గం. - రాత్రి 8.00 గం.లు

అపోలో క్లినిక్ 29 పాత తిరుచానూర్ రోడ్, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి-517501

అపాయింట్‌మెంట్ల కొరకు కాల్ చేయండి: 94911 39025,99854 22583

(c) eenadu

టైగర్‌ను చూస్తే దడ.. హంటర్ వస్తే హడల్

జాగిలం విన్యాసం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: జోనా.. టైగర్.. సిరి.. హంటర్.. షైనీ.. క్యాండీ.. ఈ పేర్లు చెబితే నేరస్థులు ఉలిక్కి పడతారు. ఇవి పోలీసుల పేర్లేమీ కాదు.. ఆ శాఖలో సేవలందించే జాగిలాలు. అత్యంత సమస్యాత్మక కేసుల్లో ఆధారాలను గుర్తించి ఇప్పటికే సత్తా చాటాయి. హత్యలు, దోపిడీలు, చోరీలకు పాల్పడిన నిందితులను చట్టానికి పట్టిచ్చాయి. ఎర్ర చందనం స్మగ్లర్లు.. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిని గుర్తించాయి. ఇక హనీ.. శింబు.. గిరి.. ఇందు.. హను.. సోనీ.. బ్యూటీ.. జాకీ.. ఇలా శిక్షణ పొందిన 17 జాగిలాలు తిరుపతికి వచ్చే ప్రముఖుల భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులతో పాటు సేవలందిస్తున్నాయి.

హంటర్
జర్మన్ షెపర్డ్ జాతి. వయసు తొమ్మిదేళ్లు. ఎర్ర చందనం స్మగ్లర్లు ఏ మార్గంలో వెళ్లారు. దుంగలు తీసుకెళ్లిన దారులేవి.. స్మగ్లర్లు వీరేననే సంకేతాలు ఇస్తోంది. **హంటర్** సహాయంతో ఇప్పటి వరకు పలు చోట్ల దాచిన ఎర్ర దుంగలను పోలీసులు గుర్తించారు. నిందితులు వాడిన ఆయుధాలు, దారులను పసిగట్టి చూపుతుంది.

షైనీ
బెల్జియం మెలినోయిస్ జాతికి చెందిన **షైనీ** అంటే బ్యాంకు అధికారులకు యాదే. ఏడేళ్ల వయసున్న జాగిలం నేర పరిశోధనలో కీలకంగా వ్యవహరిస్తోంది. ఇటీవల శ్రీకాళహస్తి బ్యాంకులో మేనేజరే అసలు నగలు స్థానంలో నకిలీ నగలు పెట్టిన కేసులో క్లూ ఇచ్చింది. దీంతో త్వరగా పోలీసులు కేసు ఛేదించారు. ప్రముఖుల పర్యటన సందర్భంగా విమానాశ్రయం నుంచి తిరుమల వరకు ప్రత్యేకంగా తనిఖీలకు సహకరిస్తోంది.

క్యాండీ
లాబ్రడార్ రిట్రీవర్ జాతికి చెందిన **క్యాండీ** పేలుడు పదార్థాలను ఇట్టే పసిగట్టేస్తోంది. ప్రముఖుల పర్యటనల్లో దీని తనిఖీ తప్పనిసరి.

సిరి
బెల్జియం మెలినోయిస్ జాతి. వయసు రెండేళ్లు.. గంజాయి, నేర పరిశోధనలో దిట్ట. ఇటీవల ఓ విద్యార్థి ఒడిశా నుంచి కేరళకు గంజాయి తరలిస్తుండగా.. కారు అడుగున అరలో దాచిన సరకు గుర్తించింది.

టైగర్
బెల్జియం మెలినోయిస్ జాతి. వయసు ఏడేళ్లు. దీని పేరు చెబితే పాత నేరస్థులకు దడ పుట్టాల్సిందే. చిత్తూరు మండలం మురకంబట్టులో మహిళ హత్య కేసును ఛేదించింది. ఘటనా స్థలంలో చెప్పుల వాసనను బట్టి అన్న టీషర్టు ధరించిన తమ్ముడు వదినను హతమార్చినట్లు కేసుకు క్లూ ఇచ్చింది. నాగలాపురం మండలం పులిగుండ్రం వద్ద బావకు తెలియకుండా బావమరిది కాజేసిన రూ.8 లక్షల నగదు కేసును ఛేదించింది.

జోనా
బెల్జియం మెలినోయిస్ జాతి. గంజాయి, హత్యలు, చోరీలను ఛేదిస్తోంది. తిరుపతి కొరమేను గుంట సమీపంలో ఓ తల్లి తన మూడో కుమార్తె అపహరణకు గురైనట్లు పోలీసుల వద్ద మొరపెట్టుకోగా.. చిన్నపాప వస్త్రాల ఆధారంగా తల్లే నిందితురాలు అని జోనా గుర్తించింది. ఆమె మొదట కాలువ గట్టుకు బహిర్భూమికి వెళ్లి తర్వాత గుంటలో బిడ్డను పడేసిన చోటుకు వచ్చి ఆగింది. పోలీసులు పరిశీలించగా చిన్నారి మృత దేహం లభ్యమైంది.

గవర్నర్‌కు ఘన స్వాగతం

రేణిగుంట, న్యూస్‌టుడే: గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు రేణిగుంట విమానాశ్రయంలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. రెండు రోజుల జిల్లా పర్యటన నిమిత్తం ఆయన మంగళవారం ఉదయం ఇక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

18న మెగా ఉద్యోగ మేళా

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: జిల్లాలోని పట్టణ ప్రాంత నిరుద్యోగుల కోసం మెప్మా ఆధ్వర్యంలో ఈ నెల 18న తిరుపతి ఎస్వీ ఆడిటోరియంలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు మెప్మా పీడీ ఎఫ్రాయిమ్ తెలిపారు. మేళాలో 18కి పైగా బహుళజాతి సంస్థలు పాల్గొంటాయని చెప్పారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వర్

పక్షుల పండుగ విజయవంతం చేద్దాం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఫ్లెమింగ్ ఫెస్టివల్ విజయవంతానికి ఏర్పాట్లు ప్రారంభించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో పండుగ నిర్వహణపై కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జాయింట్ కలెక్టర్, పర్యాటకశాఖ ఆర్డీ రమణ ప్రసాద్‌లతో సమీక్షించారు. పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల్లో జనవరి 10, 11 తేదీల్లో నిర్వహించే ఫెస్టివల్‌ను మరింత శాస్త్రబద్ధంగా, ప్రజాకర్షణగా చేపట్టాలని ఆదేశించారు.

ఇంద్ర బస్సులో ఛార్జీల తగ్గింపు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక డిపో నుంచి విజయవాడకు నడిచే ఇంద్ర ఆర్టీసీ బస్సులో 10 శాతం ఛార్జీ తగ్గించినట్లు డీఎం దినేష్ తెలిపారు. పాత ఛార్జీ రూ.1,280లు కాగా కొత్త ఛార్జీ రూ.1,165లుగా నిర్ణయించడమైందన్నారు. పుంగనూరు-విజయవాడ వయా మదనపల్లె, తిరుపతి మీదుగా నడుస్తోందన్నారు. ఈ ఛార్జీలు బుధవారం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు.

తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడుతో దాతలు

తితిదేకు రూ.60 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు దాతలు రూ.60 లక్షల విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఛైర్మన్ బీఆర్ నాయుడుకు బెంగళూరుకు చెందిన కె.ఎన్.నయన, వి.ప్రభా, ఎస్.రాజేష్, కె.ఎన్.సందీప్‌కుమార్, గుంటూరుకు చెందిన దేవరశెట్టి రితీష్, సత్యనారాయణ విరాళం డీడీలను అందజేశారు. దాతలను తితిదే ఛైర్మన్ అభినందించారు. తితిదే బోర్డు సభ్యుడు సదాశివరావు తదితరులు ఉన్నారు.

రాయితీ ధరకు ఉద్యాన నారు..!

లభించే నారు	ధర (పైసల్లో)
టమాటా	20
వంగ	50
కాకర	50
బీర	50

ఉచితంగా లభించేవి
లలిత రకం.. వంగ
పాలి రకం.. కాకర

అంటకట్టిన నార్ల ధర	
టమాటా	– రూ. 7
వంగ	– రూ. 9

మండల హెచ్‌వోలను సంప్రదిస్తే చాలు..!

శాంతిపురం, న్యూస్‌టుడే: కుప్పం మండలం పెద్ద బంగారునత్తం వద్ద ప్రభుత్వ నిర్వహణలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలో ఉద్యాన పంటల నారును రాయితీ ధరకు రైతులకు అందిస్తున్నారు. జిల్లాలో విత్తనపు నారు అవసరమైన రైతులు మండలాల్లోని ఉద్యాన అధికారులను సంప్రదించి.. ఆధార్, భూమి వివరాల నకళ్లను అందజేస్తే.. నిర్దేశిత గడువులోనే నారును తీసుకెళ్లవచ్చని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్‌ఛార్జి హెచ్‌వో డింపు ప్రియ తెలిపారు.

గ్రేడింగ్ చేస్తున్న మహిళలు

15 రోజులు ముందుగా చెప్పాలి..

కాకర, బీర, సొర (తీగజాతి రకం) నార్లు అవసరమైన రైతులు 15 రోజులు ముందుగా వివరాలు అందించాలి. టమాటా, వంగ నారు కావాల్సిన రైతులు 30 రోజులు ముందుగా అధికారులను సంప్రదించాలని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్‌ఛార్జి హెచ్‌వో డింపు ప్రియ పేర్కొంటున్నారు.

22న మామిడి రైతుల ‘చలో కలెక్టరేట్’

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: మామిడి రైతుల బకాయిలు చెల్లించాలని డిమాండు చేస్తూ ఈనెల 22న ‘చలో కలెక్టరేట్’ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా మామిడి రైతుల సంఘాధ్యక్షుడు మునీశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి బంగారు మురళి తెలిపారు. మంగళవారం చిత్తూరులో సంఘ సమావేశం నిర్వహించారు. గుజ్జు పరిశ్రమలు కిలోకు ఇవ్వాల్సిన నగదు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. నాయకులు సురేంద్రన్, హేమలత, మునిరత్నం నాయుడు, మోహన్‌రెడ్డి, సందీప్, ఉమాపతి, త్యాగరాజులురెడ్డి, చెంగల్రాయరెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

అలిపిరిలో ఆధ్యాత్మిక టౌన్‌షిప్

సామాన్య భక్తుడికి పెద్దపీట వేస్తూ తితిదే నిర్ణయం

ఈనాడు డిజిటల్, తిరుపతి: శ్రీవారి దర్శనానికి వచ్చే సామాన్య భక్తుడి కష్టాలకు ఇక కాలం చెల్లనుంది. తిరుపతిలో వసతి గదుల కోసం పడే పాట్లు ప్రైవేటు దోపిడీకి అడ్డుకట్ట వేసేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అలిపిరి వద్ద అత్యాధునిక హంగులతో ‘ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్’ నిర్మాణానికి శ్రీకారం చుట్టనుంది. ఇక్కడున్న శిల్ప కళాశాలను మరో చోటకు తరలించి అందుబాటులో ఉన్న 20 - 25 ఎకరాల విశాల ప్రాంగణంలో ఈ భారీ ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించింది.

అలిపిరిలోని శిల్ప కళాశాల

వసతి దొరక్క.. జేబులకు చిల్లు

శ్రీవారి దర్శనార్థం తిరుమలకు నిత్యం 70 వేల నుంచి లక్షమంది వరకు భక్తులు వస్తుంటారు. తగిన వసతి సదుపాయాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అనధికారిక ‘హోమ్‌స్టే’లు, ప్రైవేటు లాడ్జీలు నిలువునా దోచుకుంటున్నాయి.

సీఎం సూచనల మేరకు

తిరుమల కాంక్రీట్ జంగిల్‌గా మారడంతో సీఎం చంద్రబాబు సూచనల మేరకు అలిపిరిలో టౌన్‌షిప్ నిర్మించాలని నిర్ణయించాం. త్వరలో ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం. బడ్జెట్‌కు సంబంధించి అనుమతులు రాగానే నిర్మాణం మొదలవుతుంది. **- బీఆర్ నాయుడు, తితిదే ఛైర్మన్**

కొండపై పరిమితులు

తిరుమలలో భౌగోళికంగా స్థలం తక్కువగా ఉండటం, నీటి ఎద్దడి వంటి కారణాలతో అక్కడ కొత్తగా గదుల నిర్మాణం సాధ్యం కాదు. 7,500 వరకు గదులున్నా ఏమాత్రం చాలడం లేదు. దీంతో కొండపై వసతి దొరక్క భక్తులు రోడ్లపైన, షెడ్లలోనూ పడిగాపులు కాయాల్సి వస్తోంది. లాకర్లలో వస్తుసామగ్రి దాచిపెట్టి దర్శనాలకు వెళ్లేవారు వేలల్లో ఉంటున్నారు. మరోవైపు ప్రైవేటు వాహనాల రద్దీ వారాంతాల్లో పదివేల వరకు ఉంటోంది. కాలుష్యం, రద్దీ, పార్కింగ్ వంటి సమస్యల నేపథ్యంలో వీటిని నియంత్రించే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులు

వెయిట్ లిఫ్టింగ్‌లో పోటాపోటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: తిరుపతి ఐఐటీలో జరుగుతున్న 58వ ఇంటర్ ఐఐటీ క్రీడోత్సవాల్లో క్రీడాకారులు పోటాపోటీగా తలపడ్డారు. చదరంగంలో ఐఐటీ కాన్పూర్ 8 పాయింట్లతో ఆధిక్యంలో ఉండగా.. 7.5 పాయింట్లతో ఖరగ్‌పూర్ ద్వితీయస్థానంలో నిలిచింది. వెయిట్ లిఫ్టింగ్‌లో ఐఐటీ రూర్కీ, కాన్పూర్, బీహెచ్‌యూ వారణాసి, ముంబయి క్రీడాకారుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

అంకుర ఆలోచనలకు ఆహ్వానం

వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల రైతులు, ఆయా రంగాల అభివృద్ధికి ఉపయోగపడే వ్యవసాయ అంకురాలను ప్రోత్సహించేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ప్రయోజిత అగ్రి బిజినెస్ ఇంక్యుబేషన్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రానికి చెందిన ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం(అంగ్రూ), తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలోని పోషన్ ఇంక్యుబేటర్ 3 విభాగాల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తూ ప్రకటన విడుదల చేసింది. ఏపీకి చెందిన ఔత్సాహికులు 2026 జనవరి 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు www.angraurabitpt.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని అగ్రి అంకుర ఆవిష్కరణల కేంద్రం సీఈవో డా.కదిరి మోహన్ సూచించారు.
- న్యూస్‌టుడే, తిరుపతి(వ్యవసాయం)

సేవా టికెట్లు.. ఇక అరచేతిలో

కాణిపాకంలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

కాణిపాకం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాల్లో సేవలు సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలు ప్రారంభించింది. దీనిలో భాగంగా కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో సేవ, ఆర్జిత సేవ, దర్శనం, వసతి, ప్రసాదం టికెట్లు ఎక్కడి నుంచైనా పొందే సౌలభ్యం తీసుకొచ్చారు. నూతన వెబ్‌సైట్, వాట్సప్‌ను రూపొందించారు. వీటి ద్వారా అరచేతిలో టికెట్లు పొందే అవకాశం కల్పించారు. ఈ ఆలయానికి నిత్యం దేశ, విదేశాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. చాలా మంది ఆర్జిత, ఇతర సేవల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతారు. గతంలో నేరుగా వచ్చి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ఇకపై https://www.srikanipakadevasthanam.com, https://www.aptemples.ap.gov.in లేదా వాట్సప్ నంబరు 95523 00009లో పొందవచ్చు.

భక్తులకు ఆన్‌లైన్ సేవా టికెట్లు అందజేస్తున్న ఈవో కిశోర్, అధికారులు

ఇవీ వివరాలు..	రోజు దర్శనానికి వచ్చే భక్తులు	వారాంతాల్లో	ఏడాదిలో
	సుమారు 25 వేల మంది	45 వేలకు పైగా	సుమారు 3 కోట్లు

ప్రత్యేక కేంద్రాల ఏర్పాటు

స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తుల సౌలభ్యం కోసం ఆలయ అధికారులు పలు చోట్ల ఆన్‌లైన్ సేవా టికెట్ల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఆలయం వద్ద ప్రత్యేక విక్రయ కేంద్రం ఉంది. ఎప్పటికప్పుడు సిబ్బంది ఆన్‌లైన్‌లో సేవా టికెట్లు ఇస్తున్నారు. వీటికి విస్తృత ప్రచారం కల్పించేలా ఆలోచన చేస్తున్నారు. దీంతోపాటు కియోస్క్ యంత్రాలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఆన్‌లైన్ సేవలను భక్తులు వినియోగించుకోవాలని ఆలయ ఈవో పెంచల కిశోర్ తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని మంగళవారం ఉదయం వీఐపీ బ్రేక్‌లో ఎమ్మెల్యే పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జడ్పీ మాజీ ఛైర్మన్ గీర్వాణి, తెదేపా నాయకుడు చంద్రప్రకాష్, బెంగళూరు కమ్మ సంఘం నాయకులు, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి దర్శించుకున్నారు. వీరికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు.

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు
తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలము/ఫాస్ట్ ఫుడ్స్ మొ॥ వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి కలిగిన ఏజెన్సీల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.18-12-2025 నుండి తేది.26-12-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు తేది.27-12-2025 మ॥1.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.27-12-2025న మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, తిరుపతి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.
నెం.O2/122(91)/2025-DPTO(T), తేది:15-12-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, తిరుపతి.

నిరసన తెలుపుతున్న చింతామోహన్, కాంగ్రెస్ నేతలు

మైక్రోసాఫ్ట్ పెట్టుబడులు రాయలసీమకు తేవాలి

తిరుపతి(గాంధీరోడ్డు): మైక్రోసాఫ్ట్ పెట్టుబడులను రాయలసీమకు తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. మైక్రోసాఫ్ట్ పెట్టుబడులను తిరుపతి లేదా రాయలసీమకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం పాత నగరపాలిక కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నాయకులు యార్లపల్లి గోపిగౌడ్, రవి, తేజోవతి, సమీఉల్లా, రావణ్ పాల్గొన్నారు.

గంగ గట్టు.. గుట్టుగా కొల్లగొట్టి

అదును చూసి అక్రమార్కులు పేట్రేగిపోతున్నారు.. తెలుగు గంగకట్ట మట్టిని కూడా తరలిస్తున్నారు. తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లి సమీపంలోని తెలుగు గంగ కాలువ గట్టు మట్టిని గుట్టుచప్పుడు కాకుండా భారీ యంత్రాలతో రాత్రిపూట తవ్వేస్తున్నారు. సమీప గ్రామాల్లోని పరిశ్రమల అవసరాలకు తరలిస్తున్నారు. కాలువ కట్ట బలహీనపడి గండి పడక ముందే యంత్రాంగం మేల్కోవాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, తొట్టంబేడు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, చిత్తూరు జిల్లా - 517247
అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267
ఇ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) “ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే” మరియు “అక్కడ ఏమున్నదో అదే” పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.
ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ రామచంద్ర & కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ జి. క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)
హామీదారు/లు: శ్రీమతి జి. శ్రీదేవి, భర్త క్రిష్ణయ్య, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు-517247, చిత్తూరు జిల్లా.
డిమాండు నోటీసు తేది: తేది.28.02.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.02.2025 నాటికి రూ.1,04,23,297/- + తేది.28.02.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (ఏమైనా జమలు ఉన్నచో మినహాయించుకుని)
స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, పుంగనూరు ఉపజిల్లా, పుంగనూరు మండలం, కుమ్మరనాథం గ్రామ పంచాయతీ, బట్టందొడ్డి సర్వే (గ్రూపు, కొల్లవారిపల్లె గ్రామం దాఖలా, సర్వే నెం. 12-2, డ్రై ఎకరా 2.56 సెంట్లు. అందు నిర్మించిన ప్రధాన ఫ్యాక్టరీ భవనం1: తూర్పు నుండి పడమర 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 2: తూర్పు నుండి పడమర 18 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 3: తూర్పు నుండి పడమర 16 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, స్టోర్ రూమ్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 21 అ॥లు, వర్కర్స్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 43 అ॥లు, స్టాఫ్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 12 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు, ఆఫీస్ రూమ్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వరండా (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వేర్‌హౌస్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 129 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 92 అ॥లు
సరిహద్దులు: తూర్పు: గూడూరు భాస్కర్ గారి భూమి, పడమర: గూడూరు లక్ష్మన్న గారి భూమి, ఉత్తరం: పెంచుపల్లికి వెళ్లే రహదారి, దక్షిణం: సిద్దయ్య గారి తిప్పన్న, నాగప్ప, సుబ్బన్న తదితరుల భూమి.
సైడ్ డాక్యుమెంట్ నెం. 4835/2012, తేది: 30-10-2012 మరియు 4834/2012, తేది: 30-10-2012తో ఉన్న స్థిరాస్తి జి.క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప మరియు శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య గారికి చెందినది.
రిజర్వు ధర : రూ.2,30,79,000/- ధరావత్తు : రూ.23,07,900/- బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేది : 19-01-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.18-12-2025 నుండి 17-01-2026, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క “వాలెట్”లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరముల కొరకు 1) శ్రీ కె. పరమేశ్వర, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.: 98850 40800, 2. శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336
తేది : 08-12-2025, ప్రదేశం: పుంగనూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

భావితరాల కోసం పర్యావరణాన్ని రక్షించాలి

ఈనాడు-చెన్నై: భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని నెదర్లాండ్స్‌లోని అంతర్జాతీయ కోర్టు జడ్జి జస్టిస్ లియోనార్డో నెమర్ కాల్డీరా బ్రాంట్ తెలిపారు. అంతర్జాతీయ చట్టాల వెలుగులో పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలనే విషయమై మంగళవారం చెన్నై వీఐటీలో జరిగిన అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో ఆయన ప్రసంగించారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణ రక్షణకు ప్రత్యేకంగా అంతర్జాతీయ న్యాయస్థానం అవసరమని వివరించారు. వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సెల్వం, చెన్నై వీఐటీ ప్రొ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.త్యాగరాజన్ పాల్గొన్నారు.

జస్టిస్ లియోనార్డో నెమర్ కాల్డీరా బ్రాంట్‌ను సత్కరిస్తున్న వీఐటీ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సెల్వం, చిత్రంలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్.సురేష్‌కుమార్

మంటలు వ్యాపించి కారు దగ్ధం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నరసారెడ్డికండ్రిగ వెళ్లే దారిలో మంగళవారం నిలిపి ఉంచిన కారులో మంటలు వ్యాపించి దగ్ధమైంది. వివరాల్లోకి వెళ్తే. . నాయుడుపేట మండలం అరవపెరిమిడి వాసి హరిబాబు, మరో ముగ్గురు కలిసి కారులో నరసారెడ్డికండ్రిగ వెళ్లే దారి ఆనుకుని ఉన్న పాత సిమెంటు కంపెనీ వద్దకు వచ్చారు. అక్కడ కిందకు దిగి వేరే వారితో మాట్లాడుతుండగా కారులో మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బంది మంటల్ని అదుపులోకి తెచ్చారు. కారులో మంటలు వ్యాపించడానికి కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మంటల్ని అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

తిరుమలలో తిరుపతి వాసి ఆత్మహత్య

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని అటవీ ప్రాంతంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. తిరుమల టూటౌన్ పీఎస్ సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాల మేరకు.. తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని ఎనిమిది, తొమ్మిది టర్నింగ్ మధ్యలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుమారు 10 రోజుల క్రితం ఉరేసుకుని ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటనా స్థలంలో గుర్తించిన సెల్‌ఫోన్ ఆధారంగా మృతుడు కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు చెందిన సుమన్(39) గుర్తించారు. ప్రస్తుతం ఇతను తిరుపతి బజారు వీధిలో నివాసం ఉంటూ ఓ సెలూన్‌లో పనిచేస్తున్నాడు. వివాహమై భార్య దీపిక, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యతో వివాదాలున్నాయని మృతుడు నివాసం ఉంటున్న ఇంటి యజమాని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

EENADU e Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 93812 87629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
CHITTOOR, Ramnagar Colony, Main Road, Near RTC 1 Depot, 75x200 Total 15000sft East Face Vacant Site for SALE. 8500511987.
తిరుపతి మోగానిటీలో తక్కువ బడ్జెట్‌కే తూర్పుముఖం గల తుడా అప్రూవల్ ప్లాట్ తక్కువ ధరకు అందుబాటులో కలవు. ✆ 82470 75857, 94943 92069.

చంద్రగిరి-తిరుపతిలో అంతర్భాగంగా గ్రేటర్ తిరుపతిలో కలవబోతున్న చంద్రగిరి టౌన్‌లో ఒకవైపు కాలేజ్ మరొకవైపు అమ్మవారి టెంపుల్‌కి దగ్గరలో 100 అడుగుల రోడ్డుకు TUDA అప్రూవల్స్ లేఅవుట్ నందు వెంటనే హౌస్, అపార్ట్‌మెంట్ కట్టుకునే PLOTS అమ్మబడును. 9505502346.

TO LET
తిరుపతి - కె.టి.రోడ్ చెంజీప్లాజా నందు 1st ఫ్లోర్ నెం. 103Aలో 300Sft గల ప్లాట్ ఆఫీసులకు, గెస్ట్‌హౌస్‌లకు అద్దెకు ఇవ్వబడును. Con: 9344899899.

JOBS
Wanted Managers/ Marketing Executive M/F. Telecallers/ Supervisor for Reputed Company @ Tirupati. ✆ 8919866477, 9704292788.
HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.
WANTED Primary & Pre Primary Teachers all subjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీ మాతృశ్రీ హైస్కూల్, రైల్వేకాలనీ తిరుపతి. 9440729853.
తిరుపతిలో అగరబత్తి తయారుచేసే కంపెనీ నందు పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన ఆఫీస్ స్టాఫ్ మరియు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. 9000262278.

EENADU THE EASY WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

ఆలయం ఎదుట సహస్ర దీపాలంకార సేవ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట శ్రీవారి సహస్ర దీపాలంకరణ సేవను మంగళవారం నుంచి కొనసాగిస్తున్నారు. కొంతకాలంగా వర్షాలు, ఇతర ఇబ్బందులతో ఆలయం ముందు ఉన్న మండపంలో నిర్వహించాల్సిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సహస్ర దీపాలంకార సేవను వైభవోత్సవ మండపంలో నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని తిరుపతికి చెందిన భాజపా నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సహస్ర దీపాలంకరణ సేవను యథాస్థానంలో కొనసాగించేలా ఆదేశించారు.

కలెక్టర్‌కు చెక్కు అందిస్తున్న ట్రస్టు సభ్యులు

శ్రీలంకకు రూ.లక్ష విరాళం

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: తుపాను కారణంగా ముంపునకు గురైన శ్రీలంకకు తిరుపతి రోటరీ(క్లబ్) చారిటబుల్ ట్రస్టు సభ్యులు రూ.లక్ష విరాళం అందించారు. మంగళవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలెక్టరేట్‌లో కలిసి చెక్కును అందించారు.

నేడు విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: 75 ఏళ్లు పూర్తి చేసుకున్న విశ్రాంత ఉద్యోగులను బుధవారం స్థానిక అన్నమాచార్య కళామందిరంలో తితిదే విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించనున్నారు. దాదాపు 160 మందికి పైగా విశ్రాంత ఉద్యోగులు పాల్గొననున్నారు.

విజేతలతో రత్నం కిషోర్ పాఠశాల హెచ్‌ఎం పురుషోత్తమరెడ్డి

సాధనతో ఉన్నతంగా ఎదగాలి

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రతి అంశంలో సాధన అవసరమని, సమాజంలో జరుగుతున్న అంశాలను చదువుతోపాటు సంగ్రహించి ఉన్నతంగా ఎదగాలని రత్నం కిషోర్ హై స్కూల్ ప్రిన్సిపల్ బి.పురుషోత్తమ రెడ్డి, విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక శివజ్యోతి నగర్‌లోని రత్నం హైస్కూల్‌, జీవకోనలోని విశ్వం పాఠశాలల్లో 'ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో 7, 8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. రత్నం స్కూల్లో గెలుపొందిన విజేతలు ఎం.జ్ఞానిక(ప్రథమ), ఎ.జశ్వంత్ ధర్మేంద్రనాథ్(ద్వితీయ), ఎ.రిషిత(తృతీయ), విశ్వం పాఠశాలలో గెలుపొందిన పి.దీక్షిత(ప్రథమ), ఎస్.దేవేష్(ద్వితీయ), ఎన్.పర్ణిత(తృతీయ)కు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్లు

ఈ ఎత్తులకు చిత్తే

చద'రంగం'లో యువ తరంగాలు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: తిరుపతికి చెందిన యువత చదరంగంలో రాణిస్తోంది. ఇటీవల మన్యం జిల్లా పార్వతీపురం వేదికగా జరిగిన 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్‌గేమ్స్, అంతర జిల్లాల చెస్ ఛాంపియన్‌షిప్‌లో మెరిశారు. ప్రత్యర్థులను చెక్ మేట్ చేస్తూ పతకాలు సాధిస్తున్న యువ క్రీడాకారుల గురించి తెలుసుకుందామా?

అగ్రశ్రేణి ఆటగాడిగా

మంగళం ప్రాంతానికి చెందిన పి.శ్రీనివాసులు, కల్పన దంపతుల కుమారుడు స్వర్ణ నిహాల్. మేధాశక్తిని పెంపొందించుకోవడం కోసం చదరంగం సాధన ఆరంభించాడు. 2015 నుంచి ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు టోర్నీల్లో పాల్గొన్నాడు. 2243 ర్యాంకుతో జాతీయస్థాయిలో టాప్ రేటింగ్ ఆటగాడిగా టైటిల్ ఫిడే మాస్టర్‌గా కొనసాగుతున్నాడు.

ఆనంద్ స్ఫూర్తితో

ప్రపంచ ప్రఖ్యాత చదరంగం మాంత్రికుడు విశ్వనాథ్ ఆనంద్ స్ఫూర్తితో సాధన ప్రారంభించాడు. గౌరవ వెంకట్ రాష్ట్రస్థాయిలో పదిసార్లు, జాతీయస్థాయిలో రెండుసార్లు ప్రాతినిధ్యం వహించాడు. 1568 ర్యాంకింగ్ తోడు ఎరీనా ఫిడే మాస్టర్ టైటిల్ సొంతం చేసుకున్నాడు.

పదేళ్ల నుంచే సాధన

తండ్రి స్ఫూర్తితో పదేళ్ల నుంచి చదరంగం సాధన ప్రారంభించి 50కి పైగా రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నీల్లో సత్తాచాటాడు ఈ కుర్రాడు. మండలంలోని అవిలాలలోని వాణీనగర్‌కు చెందిన పి.ఆర్.ఆనందమోహన్, రెడ్డి చేతన దంపతుల కుమారుడు పి.రెడ్డి దేదీప్. 1460(ర్యాపిడ్), 1443(క్లాసిక్) ర్యాంకింగ్‌తో ప్రశంసలు అందుకుంటున్నాడు.

ర్యాంకింగ్ కోసం

2012 నుంచి సాధన చేస్తూ తన అద్భుత ప్రతిభతో ప్రత్యర్థులపై విజయాలు సాధిస్తున్నాడు. నాలుగుసార్లు రాష్ట్రస్థాయిలో, రెండుసార్లు జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి ప్రశంసలు అందుకున్నాడు. ప్రస్తుతం ర్యాంకింగ్‌పై దృష్టిసారించాడు.

జాతీయస్థాయిలో రాణింపు

తిరుపతి ఎమ్మార్‌పల్లికు చెందిన ఎస్.రమేష్‌బాబు, బి.వీనాకుమారి దంపతుల కుమారుడు ఎస్.పార్థసాయి. తన మేధాశక్తి, జ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడానికి 2019 నుంచి చదరంగం సాధన చేస్తున్నాడు. ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో ఐదుసార్లు, జాతీయస్థాయిలో మూడుసార్లు ప్రాతినిధ్యం వహించి 1493 ర్యాంకింగ్‌తో కొనసాగుతున్నాడు.

'ప్రజలే వైకాపాకు బుద్ధి చెబుతారు'

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: వైద్య కళాశాలలపై కుట్రలతో కోటి సంతకాలు చేస్తున్న వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారని ఏపీ నాయీబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుంటే ఓర్వలేని వైకాపా నేతలు అడుగడుగునా కుట్రలు చేస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. ప్రజలను పక్కదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నారని అన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాన్ని విస్తరింపజేయాలి

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలోనూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింపజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రకృతి వ్యవసాయ శాఖ డీపీఎం షణ్ముగం అన్నారు. జిల్లాలోని 20 మండలాల్లో పనిచేస్తున్న రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్ఎస్) కార్యకర్తలకు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మంగళవారం వెంకట్రామాపురంలో ప్రకృతి వ్యవసాయ విధానంతో సాగు చేస్తున్న హరికృష్ణ వ్యవసాయ క్షేత్రాలను డీపీఎం ఆధ్వర్యంలో సందర్శించారు. రైతు హరికృష్ణ సాగు చేస్తున్న విధానంపై వివరించారు. కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ప్రతినిధులు నీలమ్మ, మధు, ఆర్‌వైఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పొలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌వైఎస్ఎస్ కార్యకర్తలు

'ఫెయిల్యూర్ బాయ్స్'ను ఆదరించండి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: ప్రేమలో విఫలమైన యువకులు జీవితంలో విజయానికి దగ్గరైన సంఘటనలతో గురుదక్షిణామూర్తి పతాకంపై రూపొందించిన 'ఫెయిల్యూర్ బాయ్స్' చిత్రాన్ని ప్రజలు ఆదరించాలని చిత్ర బృందం విజ్ఞప్తి చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో చిత్ర యూనిట్ మాట్లాడారు. ఈనెల 19వ తేదీన చిత్రం విడుదలవుతుందన్నారు. హీరో అవితేజ్, కథానాయిక సుపూర్ణ మలకర్, నిర్మాత, దర్శకులు పాల్గొన్నారు.

బండరాళ్ల మధ్య సీసం పూత

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయం ఎదుట బండరాళ్ల మధ్య సీసం పూతను సిబ్బంది పోస్తున్నారు. బండరాళ్ల మధ్య సందుల్లో వేడిచేసిన సీసం ద్రావణాన్ని పోసి మూస్తున్నారు. మధ్యలో నీరు, ఇతర పదార్థాలు నిల్వ ఉండకుండా శుభ్రంగా ఉంటుందని తితిదే అధికారులు తెలిపారు.

నేటి నుంచి శ్రీవారి ఆలయంలో తిరుప్పావై

తిరుమల, న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని బుధవారం నుంచి తిరుమల శ్రీవారికి నిర్వహించే సుప్రభాత స్థానంలో తిరుప్పావై నివేదించనున్నారు. ఈ ధనుర్మాస ఘడియలు 2026 జనవరి 14వ తేదీన ముగియనున్నాయి. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. శ్రీవిల్లిపుత్తూరు చిలుకలను రోజూ స్వామికి అలంకరిస్తారు. విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలు నివేదిస్తారు.

ఈ పేరేమిటో చెప్మా?

తిరుపతి లీలామహల్ నుంచి మంగళంకు వెళ్లే మార్గంలో ఉన్న గోదాదేవి మాస్టర్‌ప్లాన్ రహదారిలో నేమ్‌బోర్డుకు ఉన్న అక్షరాలను గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. దీంతో పేరు స్పష్టంగా కనిపించడం లేదు. సంబంధిత అధికారులు పర్యవేక్షించి వాహన చోదకులకు కన్పించేలా నేమ్‌బోర్డు అక్షరాలు ఏర్పాటు చేయించాల్సి ఉంది. **-ఈనాడు, తిరుపతి**

ఆదమరిస్తే ప్రమాదమే

తిరుపతిలోని బాబు జగ్జీవన్‌రావు పార్కు రోడ్డులోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం సమీపంలో గుంత ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాల బారిన పడకుండా గుంత గుర్తించేలా స్థానికులు అట్టపెట్టెను సూచికగా ఏర్పాటు చేశారు. అధికారులు స్పందించి మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి(గాంధీరోడ్డు)**

నిరుపయోగంగా మరుగుదొడ్లు

పాకాలలో సరైన నిర్వహణ లేని కారణంగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. వారపు సంత ఆవరణలో ఉన్నా వినియోగించుకోలేనంత దారుణంగా ఉన్నాయి. స్థానిక స్టేట్ బ్యాంకు ఎదురుగా, పూలమార్కెట్ పక్కన ఉన్న మరుగుదొడ్లు సైతం ఇదే పరిస్థితిలో ఉన్నాయి. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. **-న్యూస్‌టుడే, పాకాల**

కదిలే వేగనిరోధకాలు

తిరుపతి నుంచి కరకంబాడికి వెళ్లే మార్గంలో మంగళం ఆర్టీవో కార్యాలయం కూడలి వద్ద పదుల సంఖ్యలో ఆవులు, దూడలు రహదారిపై సంచరిస్తున్నాయి. వీటి కారణంగా వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. యజమానులు ఇలా వదిలేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **-ఈనాడు, తిరుపతి**

నీటి నిల్వతో గుంతలమయం

మిట్టపాలెం నుంచి శ్రీనివాసమంగాపురానికి చేరుకునే రోడ్డు మార్గం గుంతలమయమైంది. శ్రీనివాసమంగాపురం దేవాలయ ప్రాంగణంలోని పుష్కరిణి నుంచి వస్తున్న మిగులు నీరు వంతెన వద్ద తారురోడ్డుపై మడుగుగా మారుతోంది. వాహనాల రాకపోకల తాకిడితో రోడ్డుపై గుంతలు ఏర్పడుతున్నాయి. తితిదే అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, చంద్రగిరి**

In The Court of the Principal Junior Civil Judge, Tirupati
OS No. 403/2023

Indian Bank, Main Branch, Tirupati ...Plaintiff

Vs

S.Shanaz Begum and anothers ...Defendants

SUMMONS TO DEFENDANT No's 1 to 3

D1) S.Shahnaz Begum w/o late S.K.Usman
D2) S.Shabjaan Basha S/o Late S.K.Usman
D3) Jakir Basha S/o Late S.K.Usman
All are residing at D.No.6-11-59, Chenna Reddy colony, Tirupati, Tirupati District.

Please take summons that the above suit filed by the plaintiff for recovery of loan amount against Defendant No's 1 to 3 and the matter is posted to 05.01.2026 for your appearance either in person or through your counsel at about 10.30 a.m. in the above court. In the event of your absence, the matter will be decided exparte.

Date of hearing 05.01.2026

K.RAMESH BABU
ADVOCATE, TIRUPATI

తిరుమలలో బారికేడ్ల తొలగింపు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని వివిధ కూడళ్లలో పోలీసుశాఖ ఏర్పాటు చేసిన బారికేడ్లతో వాహన చోదకులు ఇబ్బంది పడుతుండేవారు. ఈ విషయాన్ని గుర్తించిన తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణకు బారికేడ్లను తొలగించాలని సూచించారు. దీంతో తక్షణం స్పందించిన అదనపు ఎస్పీ హెచ్‌వీసీ, బాలాజీ బస్టాండ్, రాంభగీచా, నందనం వద్ద కూడళ్లలో అడ్డుగా వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో తిరిగి రావడానికి కి.మీ దూరం వెళ్లకుండా కూడళ్లలోనే వాహనాలను మలుపు తీసుకునే అవకాశం కల్పించి ఇబ్బందులు తప్పించారు.

సీకాం డిగ్రీ కళాశాలకు పురస్కారం

తిరుపతి(విద్య), న్యూస్‌టుడే: తిరుపతికి చెందిన సీకాం డిగ్రీ కళాశాల వెటరన్స్ ఇండియా ఆధ్వర్యంలో విజయ్ దివస్ సందర్భంగా దిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో దేశంలోని ప్రముఖ ఉన్నత విద్యాసంస్థలు పాల్గొన్నాయి. ఇందులో తిరుపతి నుంచి సీకాం డిగ్రీ కళాశాల డైరెక్టర్ టి.ప్రణీత్ స్వరూప్ పాల్గొన్నారు. ఆయన కేంద్ర రక్షణ శాఖ మంత్రి సంజయ్ సేథ్, ఇతర ప్రముఖుల నుంచి ప్రైడ్ ఆఫ్ నేషన్ గౌరవ పురస్కారాన్ని అందుకున్నారు.

ఎస్వీయూకు యంత్రం వితరణ

తిరుపతి(ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ వీసీ నరసింగరావు క్యాంపస్‌లో ఆరోగ్య సంరక్షణ కేంద్రం సేవల బలోపేతానికి తనవంతుగా మంగళవారం వర్సిటీ ఆరోగ్య కేంద్రానికి పోర్టబుల్ ఈసీజీ యంత్రాన్ని విరాళంగా అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్సకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

ధనుర్మాస స్వాగత సంకీర్తన

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: స్థానిక శ్రీరాములవారి ఆలయం మాడవీధుల్లో రాయలసీమ రంగస్థలి కళాకారులు, చిగోరా ఆధ్యాత్మిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ధనుర్మాస స్వాగత నగర సంకీర్తన నిర్వహించారు. కార్యక్రమంలో రంగస్థలి ఛైర్మన్ గోపినాథ్ రెడ్డి, చిగోరా నిర్వాహకులు హనుమంతరావు, సభ్యులు కె.ఎన్.రాజా, సుబ్రహ్మణ్యం రెడ్డి, తిరుపాలాచారి, నిర్మల, పద్మావతి, జయలక్ష్మి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ఈసారైనా పదిలమేనా?

ఫలితాలపై కార్యాచరణ అవసరం

పాకాల, న్యూస్‌టుడే: విద్యార్థికి పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకం. వీటిలో చూపే ప్రతిభ ఆధారంగానే భవిష్యత్తును ఎలా తీర్చిదిద్దుకోవాలో ప్రణాళికలు వేసుకుంటారు. అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. గత పరీక్షల్లో మండలంలోని 6 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 2024-25లో 355 మంది పరీక్షలు రాయగా 166 మంది పాసై 46.7 శాతం ఉత్తీర్ణతను మాత్రమే నమోదు చేశారు. పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యల్పంగా 28.9 శాతం, గాదంకిలో అత్యధికంగా 96 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు

కళాశాల విద్య పూర్తి చేస్తే మెరుగైన ఉపాధికి అవకాశం ఉంటుందని సర్కారు భావిస్తోంది. అయితే ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది.

మార్గదర్శకాలు అమలు చేస్తే..

ప్రభుత్వం ఈ ఏడాది పదోతరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించింది. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అన్ని పాఠశాలల్లోనూ అమలు చేయాలని నిర్దేశించింది. విద్యార్థులు ఇప్పటి వరకు జరిగిన పరీక్షల్లో పొందిన మార్కుల ఆధారంగా 4 గ్రేడులుగా విభజించి తదనుగుణంగా బోధన చేయాలని సూచించింది. ప్రతి విద్యార్థి పరీక్షల్లో ఉత్తీర్ణుడై

2024-25లో ఫలితాలిలా..

పాఠశాల	రాసింది	ఉత్తీర్ణులు
పాకాల	173	50
గాదంకి	27	26
దామలచెరువు	72	37
కె.వడ్డేపల్లి	14	7
మొగరాల	35	26
ఓసీపల్లి	34	20

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం

ఇంకా పరీక్షలకు మూడు నెలల సమయం ఉంది. మెరుగైన విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించేలా కృషి చేయడంతో పాటు వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రశ్నపత్రాలను రూపొందించాం. నిత్యం పరీక్షలు నిర్వహించి వారిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ సారి మెరుగైన ఫలితాలు సాధిస్తాం. **-బాబ్జీ, ఎంఈవో**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** రాముల వారి గుడి ప్రహరీ ఆనుకుని వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. నెలల తరబడి నిలిపి ఉంచడంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. వాహనాల వెంబడి చెత్త, వ్యర్థాలు చేరి అపరిశుభ్రత ఎక్కువైంది. **- నాగరాజు, అనంతవీధి**

సమాధానం: పోలీసుల సహకారంతో వాహనాలు తరలిస్తాం. **-ఖాన్, ప్రణాళికాధికారి, నగరపాలిక**

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** కపిల తీర్థం సమీపంలోని గ్రీన్ మెరిడియన్ హోటల్ వెనుక ప్రాంతంలో కుక్కలు వీధుల్లో రాకపోకలు సాగించేవారిని కరుస్తున్నాయి. **- సుమ, ఎన్జీవోస్ కాలనీ**

సమాధానం: పరిశీలించి శునకాల తరలింపునకు చర్యలు చేపడతాం. **-గుణశేఖర్, పశువైద్యాధికారి, నగరపాలిక**

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: **సమస్య:** దుర్గసముద్రం గ్రామం ముఖద్వారం వద్ద స్థానికులు వ్యర్థాలు వేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఇష్టం వచ్చినప్పుడు తొలగిస్తున్నారు. **- ముని, స్థానికుడు**

సమాధానం: సిబ్బందికి సూచనలు చేసి వెంటనే వ్యర్థాలు తొలగిస్తాం. **- మురళి, పంచాయతీ కార్యదర్శి**

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ ర్యాపిడో ఆటో డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లు అలిపిరి సీఐ రామ్‌కిషోర్ తెలిపారు. ఒక హాస్టల్ నుంచి మరో హాస్టల్‌కు లగేజీ మార్చేందుకు బాలిక(16) ర్యాపిడో ఆటోను బుక్ చేసుకుంది. లగేజీ మార్పు అనంతరం ఆటో డ్రైవర్ బాలిక ఫోన్ తీసుకుని మాయమాటలతో నమ్మించి.. తన నివాస గదికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడు సత్యసాయి జిల్లాకు చెందిన వి.సాయి కుమార్(26)ను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి-కరకంబాడి రోడ్డులోని ఎస్వీఎస్ మద్యం దుకాణంలో చోరీ జరిగినట్లు అలిపిరి సీఐ రామ్‌కిషోర్ తెలిపారు. సోమవారం రాత్రి యజమాని దుకాణం మూసేసి సిబ్బంది వెళ్లారు. మరుసటి రోజు ఉదయం వచ్చి దుకాణం తెరచి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. దుండగులు దుకాణం వెనుక వైపు గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడ్డారు. నగదు అల్మారాను పగలగొట్టి రూ.2.45 లక్షల నగదు అపహరించారు.

వాహనాలకు నిప్పు

నిందితుడికి కౌన్సెలింగ్

చంద్రగిరి, న్యూస్‌టుడే: తొండవాడ గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్న దంపతులపై కత్తితో దాడి చేయడంతో పాటు రెండు ద్విచక్ర వాహనాలకు నిప్పుపెట్టిన కేసులో నిందితుడిని మంగళవారం అదుపులోకి తీసుకున్నామని సీఐ సురేష్‌కుమార్ తెలిపారు. నిందితుడు పిచ్చినాయుడుపల్లి పంచాయతీ దళితవాడకు చెందిన గౌతమ్‌కుమార్‌ని విచారణానంతరం మందలించి పంపేశామని చెప్పారు.

క్రైం కార్నర్

25 మందికి జరిమానా

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన 25 మందికి రూ.1000 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై భక్తవత్సలం చెప్పారు. శిరస్త్రాణం ధరించకుండా పెట్రోల్ బంకుల వద్దకు వచ్చిన వాహన చోదకులకు అవగాహన కల్పించి వెనక్కి పంపినట్లు తెలిపారు.

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

స్వామివారికి హారతి ఇస్తున్న అర్చకులు

హరిహరసుతునికి విశేష పూజలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ధనుర్మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని అయ్యప్పస్వామికి విశేష పూజలు చేశారు. ఆలయంలోని అచ్యుతరాయ మండపంలో స్వామి వారిని కొలువుదీర్చారు. 18 మెట్లను అమర్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరిపారు. ధూప, దీప నివేదనలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ తనిఖీ అధికారి వెంకటస్వామి, అధికారులు పాల్గొన్నారు.

పురవీధుల్లో గొబ్బిదేవత ఊరేగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గొబ్బిదేవత (మనోన్మణి) అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారిని చప్పరంపై ఉంచి చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు. ఈ నెల మొత్తం అమ్మవారి ఊరేగింపు జరపడం సంప్రదాయంగా వస్తోంది. మేళతాళాల మధ్య ఊరేగింపు మహోత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది.

పురవీధుల్లో ఊరేగిన గొబ్బిదేవత

మంత్రి బాలవీరాంజనేయస్వామిని కలిసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాల వీరాంజనేయస్వామిని కలిశారు. పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహయాదవ్‌తో కలిసి విజయవాడలో మంగళవారం మంత్రిని కలిసి వాయులింగేశ్వరుడి తీర్థప్రసాదాలతో పాటు జ్ఞాపిక అందజేశారు. అభివృద్ధి పనులపై చర్చలు జరిపారు.

స్థలం సేకరించారు.. పట్టాలెప్పుడిస్తారు

ఇంటి స్థలాలకు సేకరించిన స్థలం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో పలువురు పేదలు ఇంటి పట్టాలకు ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇంటి స్థలాలను జనావాసాలకు దూరంగా రవాణా వసతి లేని అడవులు, కొండల్లో కేటాయించడంతో నాడు ఇచ్చిన పట్టాలు అలంకారప్రాయంగా మారాయి. మండలంలో ఇంటి స్థలాలకు భూసేకరణ చేసి నాలుగేళ్లు గడుస్తున్నా ఇంతవరకు మంజూరు చేయలేదు.

పట్టాలకు గండం

గత ప్రభుత్వ హయాంలో జగనన్నకాలనీల కింద వరదయ్యపాళెం పంచాయతీలో సుమారు 350 మంది లబ్ధిదారులకు ఇంటి స్థలాలను వడ్డిపాళెంలోని ఏరు పక్కనున్న బీడు భూములను సేకరించగా, దానిపై కొందరు కోర్టుకు వెళ్లడంతో పంపిణీ నిలిచిపోయింది. ఇందిరానగర్‌లో 60మంది గిరిజనులకు ఉబ్బలమడుగు సమీపంలో కొండ పక్కనే రవాణా వ్యవస్థలేని మారుమూల ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించారు. ముస్లింపాళెం పంచాయతీలో 50మంది లబ్ధిదారులకు సమీప సీఎల్ఎన్‌పల్లి పంచాయతీలో మారుమూల ప్రాంతంలో కేటాయించారు. అయితే వర్షాలకు మధ్యలో ప్రవహించే కాలువ ప్రవాహ ఉద్ధృతికి జలదిగ్బంధంలో చిక్కుకోవాల్సిన పరిస్థితి. మండల కేంద్రానికి కూతవేటు దూరంలోని ముస్లింపాళెం వాసులు కాలువ దాటుకుని వెళ్లడానికి నిరాకరించారు. ఇలా ఈ మూడు పంచాయతీల్లో 460 మంది ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్నారు.

వైకాపా హయాంలో ఇచ్చిన పట్టాలు అలంకారంగా మారాయని చూపుతున్న గిరిజనులు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

మండలంలో 460 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి బీఎన్‌కండ్రిగ మండలం తలారివెట్టు ఎస్సీలకు ప్రభుత్వం భూపంపిణీ కింద పరిహారం చెల్లించి 15 ఎకరాలు కేటాయించింది. సేకరించిన ఈ స్థలంలో ప్రతిఏటా ముంపునకు గురవుతున్నా బీజేఆర్ ఎస్టీకాలనీలోని 60 కుటుంబాలు, వరదయ్యపాళెం, ఇందిరానగర్, ముస్లింపాళెం పంచాయతీలకు చెందిన 400మంది లబ్ధిదారులకు ఇక్కడ పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. భూసేకరణ చేపట్టి నాలుగేళ్లు గడుస్తున్నా ఇంతవరకు పట్టాల పంపిణీ జరగలేదు. ఇటీవలే ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇదే విషయాన్ని జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లడంతో వారంలోగా ఇంటి పట్టాల పంపిణీ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించి రెండు నెలలు గడుస్తున్నా చర్యలు చేపట్టలేదు.

ఇసుక దందా.. ఆగని పంథా..!

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అక్రమార్కులు అదను చూసి ఇసుక దందా సాగిస్తున్నారు. పట్టణానికి సమీపంలోని వాటర్‌వర్క్స్ కాలనీ నుంచి చుక్కలనిడిగల్లు గ్రామానికి వెళ్లే మార్గంలో యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారు.

యంత్రాలతో ఇసుకను తోడేసిన ఆనవాళ్లు

రాత్రయితే చాలు..

చీకటి పడిందంటే ఇసుకాసురుల అక్రమాలు ప్రారంభం అవుతున్నాయి. యంత్రాలను తీసుకువచ్చి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తోడేస్తున్నారు. గ్రామస్థులు అడ్డుచెప్పినా ఖాతరు చేయడం లేదు. రోజూ వందకు పైగా ట్రాక్టర్లతో ఇసుకను తోడేస్తున్నారు.

అక్రమాలకు రాచబాట..

ప్రస్తుతం నదిలో ప్రవాహం కొనసాగుతోంది. దీంతో అవతలి వైపునకు వాహనాలను తీసుకెళ్లడం సాధ్యపడటం లేదు. దీంతో ముందు భాగంలోనే జేసీబీలు, ట్రాక్టర్లు వెళ్లేందుకు వీలుగా మట్టితో తాత్కాలిక దారిని వేసుకున్నారు. రాత్రయితే ఈ మార్గం గుండా యంత్రాలను నదిలోకి తీసుకెళ్తున్నారు.

అధికారులకు పట్టదా

పలు సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం చలనం లేదు. చర్యలు తీసుకుంటామని చెప్పినా క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య

జవాబు చెప్పి.. బహుమతి పొంది

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో పట్టణంలోని ఆర్‌బీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హసిని, లాస్య, మహాతలు.. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీగల వెంకటయ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

బి.ఎన్.కండ్రిగ, న్యూస్‌టుడే: మండలంలోని వెస్ట్ వరత్తూరు ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తికి చెందిన దర్శన్ జ్యూవెలరీ, మమత జ్యూవెలరీ వారు విద్యార్థులకు రూ.10 వేలు విలువ చేసే రాతపుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, ఇతర విద్యా సామగ్రి, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనిల్ జైన్ కుటుంబ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు సి. హేమంత్ కుమార్, ఉపాధ్యాయులు రవికుమార్, లక్ష్మి, సీఆర్పీ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

నాగలాపురం తెదేపా అధ్యక్షుడిగా ముజఫర్ రెహ్మాన్

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం గ్రామ తెదేపా అధ్యక్షుడిగా ముజఫర్ రెహ్మాన్, కార్యదర్శిగా బాలాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ పరిశీలకుడు విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికైన వారిని తెదేపా నేతలు వెంకటేష్, ఏలుమలై, నాగరాజు, దేవా, ధనపాల్ తెన్నరసు తదితరులు అభినందించారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలికల హక్కులు-సంరక్షణ అనే అంశంపై మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9, 10వ తరగతి విద్యార్థినులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొలి మూడుస్థానాల్లో ప్రతిభ చాటిన వారికి ఎంఈవో సరస్వతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సీడీపీవో దేవకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శిల్ప, జ్యోతి, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరాశక్తి ఆలయంలో పూజలు

సత్యవేడు: సత్యవేడులోని ఓం పరాశక్తి ఆలయాన్ని మంగళవారం తెదేపా ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆయన్ను ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో తెదేపా మండలాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి పరమశివం, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శివానందం పాల్గొన్నారు.

ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కేవీకేను సందర్శించిన శాస్త్రవేత్త

రేణిగుంట, న్యూస్‌టుడే: సాగు ఖర్చు తగ్గించి ఆదాయం పెరిగేలా వ్యవసాయం చేయాలని ఐసీఏఆర్ శాస్త్రవేత్త డాక్టర్ జేవీ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన కరకంబాడి పంచాయతీలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించారు. ఆయన వెంట కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, సుధాకర్, దివ్య, రాముకుమార్, అనూష, దివ్యసుధ ఉన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పట్టణ ప్రజలు

శ్మశానవాటికలో అక్రమ వసూళ్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: హిందూ శ్మశాన వాటికలో అక్రమ వసూళ్లను పెరిగిపోయాయని పలువురు పట్టణ ప్రజలు కమిషనర్ భవానీప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. అంత్యక్రియలు నిర్వహించాలంటే రూ.30 -35 వేల వసూలు చేస్తున్నారని వాపోయారు. అడిగినంత ఇవ్వకుంటే అంత్యక్రియలను అడ్డుకుంటున్నారని తెలిపారు. పురపాలిక తరఫున గ్యాస్ బర్నర్లతో దహనక్రియల మండపం ఏర్పాటు చేసినా అక్కడకు వెళ్లకుండా అక్రమార్కులు అనుమతి తీసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అక్రమాలను స్వయంగా పరిశీలిస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు బాధితులు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నాగలాపురం, న్యూస్‌టుడే: ? నాగలాపురం పాత యూకో బ్యాంకు ఎదురుగా వీధి దీపం మూడు నెలలుగా వెలగడం లేదు. - రమేష్, నాగలాపురం

సమాధానం: రెండు రోజుల్లో కొత్త వీధి దీపం వేయిస్తా.
- చిన్నదురైసామి, సర్పంచి, నాగలాపురం

తొలగిన మురుగు సమస్యలు

శ్రీకాళహస్తి: పట్టణంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై 'మేమున్నాం మీకు తోడుగా'లో ప్రచురించడంతో పురపాలిక కమిషనర్ భవానీప్రసాద్ ఆదేశాలతో సిబ్బంది పరిష్కరించారు. ● శ్రీరాంనగర్ కాలనీ, ప్రాజెక్టు వీధిలో మురుగు కాలువలో వ్యర్థాలను పారిశుద్ధ్య విభాగం అధికారి దామోదరం సిబ్బందితో తొలగించారు. ● కాలువ గట్లపై పిచ్చిమొక్కలను పారిశుద్ధ్య విభాగం అధికారి మాలిలాల్ సూచనలతో సిబ్బంది తొలగించారు.

బీమా.. భవితకు ధీమా

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు) : కుటుంబానికి బీమా ఉంటే భవితకు ధీమా ఉంటుందని గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు తెలిపారు. చుక్కల నిడిగల్లుకు చెందిన రాధ ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. ఆమె పేరుతో బ్యాంకులో ప్రమాద బీమా ఉండటంతో మంగళవారం కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల విలువైన చెక్కును పంపిణీ చేశారు.

రెల్లు.. సువర్ణముఖి పొదరిల్లు..

సువర్ణముఖి నదిలో ఇసుకను తవ్వేస్తుండటం, మట్టి నిల్వలు పెరిగిపోవడంతో నదిలో రెల్లు పొదలు పెరిగిపోతున్నాయి. శుకబ్రహ్మాశ్రమానికి వెనుక భాగంలో, చుక్కలనిడిగల్లు గ్రామానికి వెళ్లే మార్గంలో కనుచూపు మేర రెల్లుగడ్డితో పొదలు అలుముకున్నాయి. నదిలో నీరు లేని ప్రాంతంలో ఇవి దర్శనమిస్తున్నాయి.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శిరస్త్రాణ ధారణపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జరిమానాలొద్దు.. శిరస్త్రాణం కొనండి

రేణిగుంట, న్యూస్‌టుడే: శిరస్త్రాణం లేకుంటే జరిమానా తప్పదని రేణిగుంట పట్టణ సీఐ జయచంద్ర తెలిపారు. ఆయన మంగళవారం స్థానిక చెక్‌పోస్టు కూడలి సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద అవగాహన కల్పించారు. అక్కడ శిరస్త్రాణాల స్టాల్ ఏర్పాటు చేయించి.. వాహన చోదకులకు జరిమానాలు వేయకుండా ఆ డబ్బుతో హెల్మెట్‌ను కొనుగోలు చేయించారు. ఎస్సై ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఏర్పేడు:** ద్విచక్రవాహన దారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పలు పెట్రోల్ బంకుల వద్ద మంగళవారం ఆయన అవగాహన కల్పించారు. శిరస్త్రాణం లేనివారికి పెట్రోల్ పట్టకూడదని బంకుల్లో సూచించారు.

తిన్నామా.. ఇంటికెళ్లామా..?

● రాత్రివేళ వసతిగృహాల్లో కానరాని విద్యార్థులు
● దోమల బెడదతో తప్పని జాగారం

ఖాళీగా ఉన్న నాగలాపురం బాలుర వసతిగృహం

కోవనూరులో చదువుకుంటున్న విద్యార్థులు

నాగలాపురం, న్యూస్‌టుడే: సాంఘిక సంక్షేమ వసతిగృహాలు.. ఇంటిపట్టున వసతులు లేక అవస్థలు పడే విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా భోజనం, వసతులు కల్పించే కల్పతరువులు. సత్యవేడు నియోజకవర్గంలో మాత్రం వసతిగృహాల్లో విద్యార్థుల సంఖ్య అత్యంత పలుచగా ఉంది. ఇటీవల భవనాలకు సుమారు రూ.80 లక్షలతో మరమ్మతులు చేసినా విద్యార్థులు వసతిగృహాల్లో నిద్రించేందుకు ఆసక్తి చూపడం లేదు. వసతిగృహాల్లో విద్యార్థుల హాజరుశాతం సగానికి సైతం చేరుకోకపోగా.. హాజరైన విద్యార్థులతో సిబ్బంది చదివించి భోజనాలు అందిస్తున్నారు. దోమల బెడద అధికంగా ఉండటంతో విద్యార్థుల్లో ఎక్కువ మంది రాత్రి నిద్రకు ఇండ్లకు వెళ్లిపోతున్నారు. నియోజకవర్గంలోని వసతిగృహాలను 'న్యూస్‌టుడే' బృందం పరిశీలించగా.. వెల్లడైన వివరాలిలా.. ● నాగలాపురం పడమట ఎస్సీకాలనీలోని వసతిగృహంలో రాత్రి వేళల్లో విద్యార్థులు అసలు ఉండటం లేదు. 68 మంది విద్యార్థులున్న వసతిగృహంలో 15 మంది మాత్రం భోజనం చేసి తట్ట చేత పట్టుకుని ఇంటి కెళ్లిపోయారు. వాచ్‌మెన్ మాత్రం ఒంటరిగా ఉండిపోయారు. ● నారాయణవనంలో 59 మంది విద్యార్థులకు 22 మంది భోజనం చేసి ఇళ్లకెళ్లిపోయారు. భోజనశాల నిర్మాణ దశకే పరిమితమవగా.. నీటిశుద్ధీకరణ యంత్రం లేదు. పాలమంగళంలో 46 మందికి 24 మంది భోజనం చేసి పడుకున్నారు. ఇక్కడ కిటికీలకు మెస్‌లు సరిగా లేవు. ● కేవీబీపురం మండలం కోవనూరులో 72 మంది విద్యార్థులకు 39 మంది రాత్రి నిద్ర చేశారు. ఇక్కడ కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో నిత్యం నిద్రాభంగమేనని విద్యార్థులు వాపోతున్నారు.

వరదయ్యపాళెం మండలం సంతవేలూరులో భోజన హాజరు 89 మందికి 40కే పరిమితమైంది. ఇటీవల రూ.10 లక్షలతో గదులు బాగుచేసినా రక్షితనీరు అందుబాటులో లేదు. 25 మంది రాత్రి నిద్రకు ఇళ్లకు వెళ్లిపోగా.. మిగిలిన విద్యార్థులు దోమలతో సహవాసం చేశారు. పిచ్చాటూరు వసతిగృహంలో దోమల బెడద వెంటాడుతోంది.

● బీఎన్‌కండ్రిగ వసతిగృహంలోనూ దోమల బెడద తప్పడం లేదు. ఇక్కడ 60 మందికి 32 మంది రాత్రి నిద్ర చేయగా.. ఇటీవలే గదులకు మరమ్మతులు చేయటంతో పాటు దుప్పట్లు అందుబాటులో ఉన్నా విద్యార్థుల హాజరుశాతం సగానికే ఆగిపోయింది. ● సత్యవేడు మండలం దళవాయి అగ్రహారంలో 99 మంది విద్యార్థులకు 65 మంది భోజనం చేయగా.. అందులో సగం మంది ఇంటిబాట పట్టారు. మిగిలిన విద్యార్థులు దోమలతో అవస్థ పడ్డారు.

ఈ రొచ్చుదారిలో నడిచేదెలా?

వర్షాలకు పాలమంగళం ఉత్తరం పంచాయతీలోని కొత్త ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి అడుగడుగునా బురదమయమైంది. ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రజలకు ప్రత్యక్ష నరకం కన్పిస్తోంది. తమ కాలనీకి రహదారి వేయాలని రెండు దశాబ్దాలుగా విన్నవిస్తున్నా హామీలే తప్ప పట్టించుకున్నవారు కానరావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నారాయణవనం

పీహెచ్‌సీని తనిఖీ చేసిన బృందమ్మ

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని రకాల అవసరమైన మందులు నిరంతరం అందుబాటులో ఉండాలని, ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తల్లి బృందమ్మ సూచించారు. మంగళవారం ఆమె స్థానిక ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్, మందులు, వ్యాక్సిన్ నిల్వ గది, లేబర్‌రూమ్, రోగుల రిజిస్టర్, వైద్యసేవలపై వైద్యులను ఆరా తీశారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునిచంద్రశేఖర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు మహబుబ్‌బాషా, సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యరెడ్డి, మునస్వామినాయుడు, చిన్నారెడ్డి, కరకంబాడీ క్లస్టర్ ఇన్‌ఛార్జి బుజ్జినాయుడు, నాదమునిరెడ్డి పాల్గొన్నారు.

స్థలం మంజూరు చేయండి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జనసేన పార్టీ కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి చక్రధర్ కోరారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారిణి సునీతకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్, మధుకిషోర్, శ్రీనివాసులు, లోకనాథంరెడ్డి, సిసింద్రి, లోకేష్, బాలు, కేశవ పాల్గొన్నారు.



డీఏవో సునీతకు వినతిపత్రం ఇస్తున్న జనసేన నాయకులు

గుడిమల్లం ఆలయాభివృద్ధికి శ్రీకారం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలిసిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయాభివృద్ధికి పురావస్తుశాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్‌లో మహాకుంభాభిషేకం నిర్వహించనున్న నేపథ్యంలో పురావస్తుశాఖ ఉన్నతాధికారుల బృందం ఆలయాన్ని ఇటీవల పరిశీలించింది. వర్షాలకు ఆలయం ఉరుస్తుండటం, గోపురాలు శిథిలావస్థలకు చేరడం వంటి సమస్యలు గుర్తించారు. బాగుచేసేందుకు అనుమతివ్వడంతో మంగళవారం ఆలయ పైకప్పు పనులు ప్రారంభించారు. ఈ క్రమంలోని ప్రాంగణంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. పనులను ఛైర్మన్ గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి పరిశీలించారు.

ఆలయ పైకప్పు పనులు పరిశీలిస్తున్న ఛైర్మన్ గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి

దుస్థితికి చేరుకున్న రైల్వే కల్యాణ మండపం

కూల్చేది లేదు... మరమ్మతు చేయరు

అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా రైల్ కల్యాణ్

రేణిగుంట, న్యూస్‌టుడే: లక్షలు ఖర్చు చేసి నిర్మించిన ఆ రైల్వే కల్యాణ మండపం అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. రేణిగుంట రైల్వేగేటు సమీపంలో గతంలో సీఆర్ఎస్(క్యారేజీ రిపేరు షాపు) ఆధ్వర్యంలో 1980 దశకం చివర్లో రైల్వే కల్యాణ మండపాన్ని నిర్మించారు. దీంతో రైల్వే శాఖకు ఆదాయం వచ్చేది. తక్కువ ధరకే విశాలమైన మండపం అందుబాటులో ఉండడంతో ప్రజలు ఉపయోగించుకున్నారు. వంతెన నిర్మించడంతో ఈ ప్రాంతంలో సర్వీసు రోడ్డు వేశారు. అయితే ఈ రోడ్డు నిర్మాణంతో కల్యాణ మండపానికి ఎటువంటి ఇబ్బంది లేకున్నా రైల్వే శాఖ ఈ మండపాన్ని మూసేసింది.

కొరవడిన పోలీసుల నిఘా..

ప్రస్తుతం ఈ మండపం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో భయంకరంగా మారింది. మందుబాబులకు, ఆకతాయిలకు కేంద్రంగా మారింది. పగలు, రాత్రి అసాంఘిక కార్యక్రమాలకు నిలయమైంది. దీంతో ఈ ప్రాంతవాసులు ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దీనిని బాగు చేయాలని ఇప్పటికే పలుమార్లు రైల్వే యూనియన్ల నాయకులు సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా బుట్టదాఖలయ్యాయి.

చేతికర్రలు, దుప్పట్ల వితరణ

రేణిగుంట, న్యూస్‌టుడే: క్రిస్మస్ వేడుకలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఎస్వీయూ అడల్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ శ్యామ్మోహన్ డేవిడ్, రాస్ పొదుపు సంఘాల సంచాలకుడు నాగరాజు తెలిపారు. స్థానిక సెయింట్ లూథరన్ చర్చిలో మంగళవారం క్రిస్మస్ ముందస్తు వేడుకలను నిర్వహించారు. అనంతరం పేదలకు బియ్యం, చేతి కర్రలు, దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాస్టర్ టెన్నింగ్ విక్టర్, రాస్ సిబ్బంది నాగేశ్వర్‌నాయుడు, తేజ, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సీఐటీయూ సభలను విజయవంతం చేయండి

సత్యవేడు, న్యూస్‌టుడే: ఈ నెల 31న విశాఖలో జరిగే అఖిల భారత సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యుడు మునస్వామి అన్నారు. మంగళవారం సత్యవేడు మండలం మదనంబేడులో భవన నిర్మాణ కార్మికులతో కలసి మాట్లాడారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

ఏర్పేడు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని సమగ్ర శిక్షణ అధికారి సురేష్, ఏఎల్ఎస్‌ఓ మీనాక్షి తెలిపారు. మండలంలోని పాపానాయుడుపేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

కోర్టు నుంచి బయటకు వస్తున్న తెదేపా నేతలు

ఎన్నాళ్లీ ప్రదక్షిణలు

శ్రీకాళహస్తి: వైకాపా హయాంలో పెట్టిన అక్రమ కేసులతో ఇప్పటికీ న్యాయస్థానాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని గ్రంథాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రెడ్డివారి గురవారెడ్డి అన్నారు. మంగళవారం కోర్టు ఆవరణలో మాట్లాడారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెంచయ్యనాయుడు, కాసరం రమేష్, కృష్ణయాదవ్, సుజిత్, వినయ్, కృష్ణమనాయుడు, బాలాజీ, లక్ష్మణ్, బషీర్, రామకృష్ణ, సలీం, జగదీశ్వర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

ఈవో ఆకస్మిక తనిఖీలు

శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ ఈవో ఆలయ అతిథిగృహాలను మంగళవాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిపాలన భవనానికి ఎదురుగా ఉన్న మరుగుదొడ్లను తనిఖీ చేసి మరింత శుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. క్యూలైన్లను పరిశీలించారు. అమ్మవారి ఆలయంలో భక్తులకు సంతృప్తికర దర్శనం కల్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

అలరించిన ప్రదర్శనలు

నృత్యప్రదర్శనలో విద్యార్థులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో మంగళవారం వార్షికోత్సవం నిర్వహించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఐ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ ఆనంద్ గణేష్ పాల్గొన్నారు.

చరవాణులు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే సునీల్‌కుమార్

అంగన్‌వాడీలకు అండగా కూటమి ప్రభుత్వం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేశారని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో 5జీ టెక్నాలజీ మొబైళ్లను అంగన్‌వాడీ కార్యకర్తలకు మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కొండూరు వెంకటేశ్వర్లురాజు, పెంచలయ్య, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ధరించడం తప్పనిసరి

చిల్లకూరు: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం తప్పనిసరని ఎస్సై సురేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక పోలీసుస్టేషన్ సమీపాన జాతీయ రహదారిపై చోదకులకు మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లాలో పోలీసుశాఖ అమలు చేస్తున్న నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు.

బహుజన సమాజ్ పార్టీ సమావేశం

కోట, న్యూస్‌టుడే: కోటలో మంగళవారం బహుజన సమాజ్ పార్టీ సమావేశాన్ని నియోజకవర్గ ఇన్‌ఛార్జి మీజూరు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యాన నిర్వహించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపేందుకు యువకులు, బీసీ వర్గాలను గుర్తించి పార్టీలో చేర్చుకొని బలోపేతం చేస్తామన్నారు. అనంతరం భూ సమస్యలపై తహసీల్దారు జయజయరావుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. సుబ్బయ్య, భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

పురవీధుల్లో గొబ్బిదేవత ఊరేగింపు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని గొబ్బిదేవత (మనోన్మణి) అమ్మవారిని భక్తులు పెద్దఎత్తున దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం అమ్మవారిని చప్పరంపై ఉంచి చతుర్మాడ వీధుల్లో ఊరేగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

తడ, న్యూస్‌టుడే: సమస్య: తడకండ్రిగ పంచాయతీ పరిధిలోని సూళ్లూరు వీధిలో పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – స్థానికులు

సమాధానం: పరిశీలించి వెంటనే వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – తుమ్మ జయప్రద, సర్పంచి

బాలాయపల్లి, న్యూస్‌టుడే : సమస్య: బాలాయపల్లి పోలీసు స్టేషన్ వీధిలో కేబుళ్ల కోసం కాలువలు తవ్వి మట్టి సరిగా పూడ్చకపోవడం వల్ల రాకపోకలకు అసౌకర్యంగా ఉంది. – నాగరాజ్, గ్రామస్థుడు

సమాధానం: పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటాం. – రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో

మెలకువలతో గుర్తింపు పదిలం

◆ బ్యాడ్మింటన్‌లో రాణిస్తున్న విద్యార్థినులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పలువురు విద్యార్థినులు క్రీడల్లో మెలకువలు నేర్చుకొని ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తున్నారు. సరిపడా సౌకర్యాలు లేకున్నా అంతర్ విశ్వవిద్యాలయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్నారు. కళాశాల పీడీ డాక్టర్ పి.నారాయణరాజు విద్యార్థులకు క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం తోడవడంతో విద్యార్థినులు చదువుతో పాటు, క్రీడల్లో రాణిస్తున్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ(వీఎస్‌యూ) అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు వీఎస్‌యూ తరఫున పోటీలకు ఎంపికయ్యారు పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినులు.

ప్రభుత్వ కొలువే ధ్యేయంగా

పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన బి.నాగరాజు, అంకమ్మల కుమార్తె శ్రావణి కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఖోఖో, పరుగు పందెం, కబడ్డీ క్రీడల్లో రాణిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీఎస్‌యూ తరఫున అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి, బహుమతులు సాధించారు. సౌత్‌జోన్ విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు అర్హత పొందారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే ధ్యేయంగా చెబుతోంది.

వ్యాయామ ఉపాధ్యాయురాలు అవుతా

పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన బి.మునికుమార్, పర్వీన్‌ల.కుమార్తె మునిలక్ష్మి కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతోంది. వీఎస్‌యూ తరఫున అంతర్ కళాశాల బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించారు. సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయాల పోటీలకు ఎంపికయ్యారు. భవిష్యత్తులో వ్యాయామ ఉపాధ్యాయురాలు అవడమే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్‌ఎఫ్‌పీఈ నాయకులు

తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎన్‌ఎఫ్‌పీఈ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ డీఏ బకాయిలను, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చెప్పారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం

వాకాడు, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలోని ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు రెండు రోజులుగా గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం ఎన్ఎస్ఎస్ అధికారి గాది శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామంలో తిరుగుతూ పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై వివరిస్తూ శ్రమదానం చేశారు. సర్పంచి ఏసుగు పుష్ప, వ్యవసాయాధికారిణి దీప, తెదేపా నేతలు పాల్గొన్నారు.

ఏసీబీ దాడులపై విచారణ అధికారి నియామకం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2019 ఏడాదిలో ఇన్‌ఛార్జి జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా భానుమతి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉద్యోగులపై వచ్చిన ఆరోపణలను విచారణ అధికారిగా నెల్లూరు జిల్లా రిజిస్ట్రార్(ఎఫ్ఏసీ) బాలాజనేయులను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2019లో గూడూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. లెక్క చూపని రూ.1.34 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. గతంలో నియమించిన విచారణ అధికారి వెంకటరామిరెడ్డి 2024లో విచారణ అధికారిగా రాజీనామా చేయడంతో, ప్రస్తుతం జిల్లా రిజిస్ట్రార్(ఎఫ్ఏసీ) బాలాంజనేయులను విచారణ అధికారిగా నియమిస్తూ తాజాగా ఉత్తర్వుల్లో పేర్కొంది.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ఉపాధ్యాయులు

ఆలోచనలకు పదునుపెట్టి.. విజేతలుగా నిలిచి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు మంగళవారం జరిగాయి. 'కరెంట్ అఫైర్స్ - జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను టి.భానుప్రసాద్, వి.శశిధర్, ఎస్.కే కౌషిక్ సాధించారు. ప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయులు కల్యాణ, రాధాకుమారి, హైమావతి, పెంచలయ్య, అస్లాం పాల్గొన్నారు.

అంధుల జూడో పోటీలకు ఎంపిక

వెంకటగిరి, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో 19న నిర్వహించే అంధుల జూడో పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టును ఎంపిక చేసినట్లు రాష్ట్ర అంధుల క్రీడా సంఘం అధ్యక్షుడు నరసయ్య వెల్లడించారు. మంగళవారం వెంకటగిరిలో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జట్టు తరఫున 22 మందిని ఎంపిక చేసినట్లు వివరించారు. ఎంపికైన వారికి టీషర్ట్, ఇతర సామగ్రిని అందించి అభినందించారు.

ఎంపికైన వారికి టీషర్ట్ అందిస్తున్న నరసయ్య

భోజన నిర్వాహకురాలిని తొలగించాలంటూ నిరసన

పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: కలవలపూడి జడ్పీ పాఠశాలలోని భోజన నిర్వాహకురాలిని తొలగించాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాల వద్ద ఎస్ఎంసీ ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎంసీ ఛైర్మన్ ఆరోపించారు. విద్యార్థులకు పెట్టే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదన్నారు. ప్రధానోపాధ్యాయినిపై గ్రామస్థులు తీవ్రయిలో మండిపడ్డారు. స్పందించిన ప్రధానోపాధ్యాయిని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఎస్ఎంసీ తనూజారెడ్డి అధ్యక్షతన కలవలపూడి భోజన నిర్వాహకురాలిని కొనసాగించాలని ఎస్ఎంసీ సభ్యులు ఏకపక్షంగా ఆమోదం తెలపడం గమనార్హం. ప్రస్తుతం ఈ అంశం అధికార పార్టీలో ఇరు వర్గాల మధ్య వర్గ పోరుగా మారింది.

డీఎస్పీ పరిశీలన

పెళ్లకూరు, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డీఎస్పీ చెంచుబాబు పరిశీలించారు. శిరస్త్రాణం ధరించకుండా తిరిగే ద్విచక్ర వాహనదారులకు అపరాధం విధించాలని సూచించారు. సీఐ సంగమేశ్వరావు, ఎస్సై నాగరాజు ఉన్నారు.

వైభవంగా ధనుర్మాస పూజలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ధనుర్మాస ప్రారంభం కావడంతో మంగళవారం తిరుప్పావై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేపట్టారు.

ప్రత్యేకాలంకరణలో శ్రీ చెన్నకేశవ స్వామి

2 నుంచి గ్రామాల్లో భూముల రీసర్వే

కోట, న్యూస్‌టుడే: మండలంలోని 6 గ్రామాల్లో 2026 జనవరి 2 నుంచి 4వ విడత భూముల రీసర్వే చేస్తామని తహసీల్దారు జయజయరావు తెలిపారు. ఆయన మంగళవారం మాట్లాడుతూ రుద్రవరం, సిద్ధవరం, చెందోడు, గూడలి, పుచ్చలపల్లి, మద్దాలి గ్రామాల్లో ఆరు సర్వే బృందాలు పారదర్శకంగా సర్వే చేస్తారని చెప్పారు. ఉపతహసీల్దారు మల్లికార్జునరావు, సర్వేయర్ గోపిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పదో రోజుకు చేరిన రిలే దీక్షలు

రిలే దీక్ష చేస్తున్న ఐకాస నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా చేయాలని, లేకుంటే నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం 10వ రోజుకు చేరుకున్నాయి. దీక్షకు కేబుల్ ఆపరేటర్లు మద్దతు ఇచ్చి పాల్గొన్నారు. **కోట, న్యూస్‌టుడే:** కోట అడ్డరోడ్డు వద్ద కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ఉమ్మడి జేఏసీ ఆధ్వర్యాన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. జనార్దన్, జమ్మిప్రసాద్, హేమంత్‌కుమార్, మీజూరు మల్లికార్జునరావు, రామకృష్ణారావు, లీలామోహన్‌కృష్ణ, హేమంత్, పాలమల్లికార్జున, ఆవుల సుబ్బయ్య పాల్గొన్నారు.

గండం వీడినా.. తొలగని కష్టం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కాలువలు, వాగుల్లో నేటికీ వరదనీరు ప్రవస్తోంది. వాకాడు అటవీ ప్రాంతంలో ఉన్న పొలాలకు రైతులు గత వారం రోజులుగా వెళ్లలేని పరిస్థితి. రహదారి సౌకర్యం లేకపోవడంతో సుమారు 500 ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్న అన్నదాతలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గత 15 ఏళ్లుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రోడ్డు సౌకర్యం కల్పించాలని విన్నవిస్తున్నా స్పందన లేదు. – న్యూస్‌టుడే, వాకాడు

మూడు రోజులకే మమ

పట్టణంలో ప్రమాదాల్లో గాయపడిన వారికి మెరుగైన వైద్యం నిమిత్తం ఎక్స్‌రే యూనిట్ ఏర్పాటు చేశారు. దీన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రారంభించిన మూడు రోజులకే మూతవేశారు. దీంతో సేవల కోసం వచ్చే వారు మళ్లీ ప్రైవేటుకు పరుగులు తీస్తున్నారు. సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్‌ను వివరణ కోరగా గదిలో వసతులు లేకపోవడంతో మూసివేసినట్లు చెప్పారు.
– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

ఇళ్ల నుంచి సేకరించి.. అలా పడేసి

పట్టణంలోని సాయినగర్‌లో సాయిబాబా గుడి ముందు రెండో వీధిలో ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో వేస్తున్నారు. చెత్తను పారిశుద్ధ్య కార్మికులు సకాలంలో తొలగించక పోవడంతో పేరుకుపోయి దుర్వాసన వస్తోందని, దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. చెత్తను తొలగించాలని వారు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, సూళ్లూరుపేట గ్రామీణం

రహదారిపై బిలం.. పూడ్చడంలో జాప్యం

మండలంలోని ఆర్మేనుపాడు సమీపంలో ఓజిలి-గొల్లపల్లి రహదారిపై కల్వర్టుకు మధ్యలో భారీ రంధ్రం పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే మార్గంలో కల్వర్టుకు పడిన రంధ్రంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ర.భ శాఖ అధికారులు స్పందించి సరిచేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.
– న్యూస్‌టుడే, ఓజిలి

పొగబారుతున్న బాల్యం

పట్టణంలోని కేంద్రీయ విద్యాలయం ఎదురుగా చెత్త నిల్వలు కాల్చి వేయడంతో విద్యార్థులు పొగబారిన పడుతున్నారు. పాఠశాలలోని చెత్తను ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పడేస్తున్నారు. ఇక్కడ చెత్తను తొలగించక కాల్చి వేయడం వల్ల ఆ ప్రాంతమంతా పొగ కమ్మేస్తోంది. పుర అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, వెంకటగిరి

నష్టపరిహారం విషయమై అధికారుల సమావేశం

రైతులతో చర్చిస్తున్న ఆర్డీవో కిరణ్మయి, అధికారులు

సూళ్లూరుపేట గ్రామీణం: నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. రైతులతో చర్చించారు. రైతులు నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఆర్డీవో కిరణ్మయి, ఏడీఏ ప్రసాద్‌రావు, పీపీ ధనుంజయరెడ్డి, ఏవో కాంచనా, తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డి, సీఐ మురళీకృష్ణ, రైతులు పాల్గొన్నారు. నకిలీ విత్తనాల విషయంలో రైతుల ఫిర్యాదు మేరకు సోమవారం రాత్రి పూజిత ఆగ్రో యజమాని, అన్నపూర్ణ సీడ్స్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పూజిత ఆగ్రో దుకాణ యజమానిని అరెస్టు చేశారు.

కాళంగిలో ఇసుక తవ్వకాలు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నాదేండ్లవారికండ్రిగ గ్రామంలోని కాళంగి నదిలో యంత్రాలతో ఇసుక దోపిడీ చేస్తున్నారు. వరదలకు వచ్చి చేరిన కొద్దిపాటి ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తున్నారు. నదిలో లోతుగా తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై తహసీల్దార్ గోపీనాథ్‌రెడ్డిని వివరణ కోరగా నాదేండ్లవారికండ్రిగ రీచ్‌లో ఎలాంటి అనుమతులు లేవు యంత్రాలు దింపితే చర్యలు తీసుకుంటామన్నారు.

20న సైన్స్ విజ్ఞాన ప్రదర్శన

నాయుడుపేట, నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 20న జిల్లాస్థాయిలో సైన్స్ విజ్ఞాన ప్రదర్శన నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి బి.మునిరత్నం తెలిపారు. ప్రదర్శనలో జిల్లాలో ఉన్న ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శించనున్నట్లు ఆయన వివరించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్, డీఈవో, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నట్లు చెప్పారు.

చేపల పెంపకంపై శిక్షణ

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం రంగు చేపల పెంపకంపై వెలుగు సీసీలు, వీవోఏలు, పొదుపు సంఘాల సభ్యులకు మత్స్యశాఖ, జీసీఎఫ్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉప ఎంపీపీ గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో గోవర్ధన్, ఏపీఎం మునిరాజయ్య, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల తనిఖీ

డక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని దేవుని వెలంపల్లి, వెంకటేశ్వరపురం, పంటవారిపల్లి, కమ్మపల్లి, డి.వడ్డిపల్లి రేషన్ దుకాణాలను మంగళవారం తహసీల్దారు శ్రీనివాసులు తనిఖీ చేశారు. సరకుల నిల్వలు, పంపిణీ తీరు, దస్త్రాల నిర్వహణపై ఆరాతీసిన ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు.

'అధికారుల తీరు బాగోలేదు'

బాలాయపల్లి, న్యూస్‌టుడే: 'అధికారుల తీరు బాగోలేదు. మండల కేంద్రంలో కుళాయిలకు వారాలుగా కలుషిత నీరొస్తున్నా పట్టించుకోవడం లేదు. మండల సభకూ కొందరు హాజరుకాకపోయినా కలెక్టర్‌కు నివేదించరు ఇంకెందుకు మండల సభ' అని మండలాధ్యక్షుడు గూడూరు భాస్కర్‌రెడ్డి ఎంపీడీవోను నిలదీశారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల తీరుపై ఆయన మండిపడ్డారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు మురళీరెడ్డి, పార్వతి, ఎంపీడీవో నారాయణ, తహసీల్దారు విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎరువుల వాడకంలో జాగ్రత్తలు పాటించండి.. వాకాడు, న్యూస్‌టుడే: ప్రస్తుతం రబీ సీజన్‌లో వరి వేసిన రైతులు ఎరువుల వాడకంలో తగు జాగ్రత్తలు పాటించాలని నాయుడుపేట వ్యవసాయ శాఖ ఏడీ నాగార్జునసాగర్ సూచనలు ఇచ్చారు. మంగళవారం మండలంలోని కొండాపురం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువుల వాడకంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయధికారిణి దీప, తెదేపా నేతలు పాల్గొన్నారు.

మిద్దె తోటను మైమరపించేలా

ఇవి మొక్కలు, మిద్దె తోట అంతకన్నా కాదు. వేళ్లానుకున్న నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. పేదలకు వైద్యం అందించే తడలోని ఓబుల్‌రెడ్డి ఆసుపత్రి భవనం దుస్థితి. శ్లాబుపై రాలిన ఆకులు, గడ్డి గాదంతో పాటు పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. వాటిని తొలగించే దిక్కు లేకపోవడంతో వర్షం కురిసిన ఆరు నెలల వరకు శ్లాబు ఉరుస్తూనే ఉంటోంది.
– న్యూస్‌టుడే, తడ

దినదిన గండం నుంచి దినదినాభివృద్ధి దిశగా

✦ ఎంచుకున్న రంగాల్లో వనితల రాణింపు

డక్కిలి- బాలాయపల్లి, న్యూస్‌టుడే: పొదుపు సంఘాలతో మహిళలు స్వయం సమృద్ధి బాటపట్టారు. బ్యాంకులో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ, సమస్యలను చక్కబెట్టుకొని ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ దినదిన గండంగా గడవగా నేడు ఆర్థికంగా నిలదొక్కుకొని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు డక్కిలి, బాలాయపల్లి మండలాల్లోని కొందరు వనితలు. వారి వివరాలిలా..

పాడి పరిశ్రమలో పెంచలమ్మ

డక్కిలి మండలం మార్లగుంటకు చెందిన పారి పెంచలమ్మ 1999లో పొదుపు సంఘంలో సభ్యురాలిగా చేరారు. బ్యాంకు నుంచి లింకేజీ రుణాలు రూ.4.40 లక్షలు, ముద్రాలోను రూ.3 లక్షలు తీసుకున్నారు. ఈ మొత్తంతో గేదెలు కొని వాటికి షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. నెలకు ఖర్చులన్నీ పోను రూ.10 వేలు లాభాలు ఆర్జించారు. సంవత్సరానికి రూ.1.80 లక్షల ఆదాయం ఆర్జించారు.

నెరవేరిన సొంతింటి కల

డక్కిలి మండలం లింగసముద్రానికి చెందిన వరలక్ష్మి అత్తింటివారిని చూసి సంఘంలో చేరారు. నెలనెలా పొదుపు చేస్తూ బ్యాంకు ద్వారా రూ.3 లక్షలు రుణం తీసుకున్నారు. ఈ మొత్తంతో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించారు. ఖర్చులన్నీ పోనూ నెలకు రూ.10 వేలు ఆర్జిస్తున్నారు. తర్వాత గేదెలు ఏర్పాటు చేసుకొని వాటి నుంచి వచ్చిన అదనపు ఆదాయంతో సొంతింటి కల నెరవేర్చుకున్నారు.

నిమ్మళంగా సుమలత

బాలాయపల్లి మండలం మన్నూరుకు చెందిన సుమలత తమకున్న 2 ఎకరాల్లో సాగుకు పెట్టుబడి కూడా పెట్టలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంఘంలో చేరి రూ.2 లక్షల వరకు రుణం తీసుకున్నారు. ఈ మొత్తాన్ని నిమ్మ సాగు చేయడానికి వినియోగించారు. కాలానుగుణంగా దిగుబడులు సాధిస్తూ లాభాలు ఆర్జిస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తడ సమీపంలోని రామాపురానికి చెందిన నంద(19) తన స్నేహితుడు జలేందర్‌తో ద్విచక్ర వాహనంపై 6న చెన్నైకి బయలు దేరాడు. తిరువళ్లూరు జిల్లా ఆరంబాక్కంలో వ్యాన్ ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని చెన్నై స్టాన్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నంద సోమవారం రాత్రి మృతి చెందాడు. ఆరంబాక్కం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరంతో రైతు..

వి.పార్థసారధి (పాత చిత్రం)

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మూరు వాసి వాకాటి పార్థసారధి(48) అనే ఆదర్శ రైతు జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. వివరాల మేరకు జ్వరంగా ఉండటంతో స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. రక్త కణాలు తగ్గడంతో నెల్లూరులోని ఓ ఆసుపత్రికి రెండు రోజుల క్రితం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. ఈయన వ్యవసాయంలో మెలకువలు పాటించి సాగు చేసేవారు. మంచి దిగుబడులు సాధించి గుర్తింపు పొందారు.

అనారోగ్యంతో కోట ఎంపీపీ..

దాసరిఅంజమ్మ (పాతచిత్రం)

కోట: కోట ఎంపీపీ దాసరి అంజమ్మ(65) అనారోగ్యంతో తిరుపతిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎంపీడీవో దిలీప్‌కుమార్ తెలిపారు. ఆమె 2021లో ఊనుగుంటపాళెం నుంచి ఎంపీటీసీగా ఎన్నికై ఎస్సీ రిజర్వేషన్ కోటాలో ఎంపీపీగా పని చేశారు. గత కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేవారు. తిరుపతిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. పార్థివదేహాన్ని కొవడలూరు ధనంజయరెడ్డి, శ్యాంప్రసాద్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కోటారెడ్డి, తహసీల్దారు జయజయరావు, మండల పరిషత్ అధికారులు సందర్శించి నివాళులు అర్పించారు.

క్రైం కార్నర్

నలుగురిపై కేసు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: యాచవరం కాలనీలోని కె.మారుతి ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోపి తెలిపారు. బాధితురాలు తహసీల్దారు కార్యాలయంలో భూ సమస్య పరిష్కారానికి గతంలో వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం రెవెన్యూ సిబ్బంది భూ సర్వే చేస్తుండగా అదే కాలనీకి చెందిన పెంచలమ్మ మరో ముగ్గురు చేరుకొని మారుతీ దంపతులపై దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

(c) eenadu

వేదికపై గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆత్మీయ అభినందన. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ చైర్మన్ జీబీఎస్ రాజు

రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దు: స్పీకర్

ఈనాడు-విశాఖపట్నం, సాగర్‌నగర్-న్యూస్‌టుడే: 'జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ'పై మంగళవారం విశాఖ బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఎంవోయూ జరిగింది. భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్‌కు చెందిన భూముల్లో ఏవియేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేయబోతున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్ సమక్షంలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ చైర్మన్ జీబీఎస్ రాజు, మాన్సాస్ చైర్మన్ అశోక్ గజపతిరాజు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 'వెనుకబడిన ఉత్తరాంధ్ర అని ఒకప్పుడు సభల్లో మాట్లాడేవాళ్లం. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ఉత్తరాంధ్రగా అభివర్ణిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుంటే.. కొన్ని పార్టీలు అడ్డంకులు సృష్టించడం బాధాకరం. రాజకీయ పార్టీలు వేరైనా మంచి కార్యక్రమాన్ని అందరూ ప్రోత్సహించాలి' అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ 'కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారు. ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు ప్రణాళిక ఆయన దూరదృష్టిని తెలియజేస్తోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో లోకేశ్ కీలక పాత్ర పోషిస్తున్నారు' అని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ..గజం భూమి కోసం కొట్టుకుంటున్న ఈ రోజుల్లో రూ. కోట్లు విలువైన భూములను ప్రజల కోసం ఉచితంగా ఇవ్వడం అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యుల ఔదార్యానికి నిదర్శనం అని కొనియాడారు.

అరకు కాఫీకి ఫిదా..!

ఏడాది	విక్రయాలు (రూ.కోట్లలో)
2024-25	2.63
2025-26 (నవంబరు)	2.48

★ రోజుకు 10వేల మంది రుచి..
★ నగరంలో 15 అవుట్‌లెట్లు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అరకు కాఫీకి ప్రత్యేక బ్రాండ్ ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ దేశానికి వెళ్లినా ఈ కాఫీని ప్రస్తావిస్తుంటారు. ప్రపంచ వ్యాప్తంగా దీని రుచికి ఫిదా అవుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే వివిధ సదస్సుల్లోనూ ఈ స్టాల్ ఏర్పాటు చేసి విదేశీయులకు అరకు కాఫీ రుచి చూపిస్తున్నారు. ప్రారంభంలో విశాఖలో కంటే ఇతర ప్రాంతాల్లో ఆదరణ పొందింది. ఇప్పుడు జిల్లా వాసులు ఆ రుచిని ఆస్వాదిస్తున్నారు. నగరంలో అవుట్‌లెట్లు కూడా పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అవుట్‌లెట్లలో రోజుకు 10వేల మంది ఈ కాఫీ తాగుతున్నారని అంచనా.

ఈ ప్రత్యేకతతోనే గుర్తింపు: అరకు కాఫీ పంటను కొండ ప్రాంతాల్లో ఎలాంటి రసాయనాలు వాడకుండా సేంద్రియ విధానంలో పండిస్తున్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో ఉన్న మట్టి దీనికి అద్భుతమైన రుచిని తీసుకొచ్చింది. మిగతా ప్రాంతాల్లో వీటిని సాగు చేస్తే ఆ రుచి ఉండదు. ఆరోగ్యపరంగా కూడా మంచిదని జీసీసీ (గిరిజన సహకార సంస్థ) అధికారులు తెలిపారు.

కాఫీ బాక్సులు

★ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 96 అరకు కాఫీ అవుట్ లెట్లు ఉండగా, విశాఖలో 15 ఉన్నాయి. ఇందులో నాలుగు స్వయంగా గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. మిగిలిన 11 ఫ్రాంఛైజీలు. సిరిపురం, ఎయిర్‌పోర్టు, జీసీసీ ప్రధాన కార్యాలయం, ఉషోదయకూడలి వద్ద జీసీసీ అవుట్‌లెట్లు ఉన్నాయి.

గత ఆరు నెలల్లో విక్రయాలు (రూ.లక్షల్లో..)	
నవంబరు	29.26
అక్టోబరు	27.53
సెప్టెంబరు	32.66
ఆగస్టు	28.87
జులై	27.17
జూన్	26.47

విక్రయాలు ఇలా..: నివాసాల్లో అధికంగా ఫిల్టర్ కాఫీ వాడుతుండగా, అవుట్‌లెట్లు, దుకాణాల్లో ఇన్‌స్టంట్ కాఫీ వాడుతున్నారు. జీసీసీ ప్రధాన కార్యాలయం అవుట్‌లెట్‌లో ప్రతినెల రూ.10 లక్షల వరకు కాఫీ విక్రయాలు జరుగుతుండగా, ఉషోదయకూడలిలో రూ.3 లక్షలు, సిరిపురంలో రూ.4 లక్షలు, ఎయిర్‌పోర్టు అవుట్‌లెట్‌లో రూ.4 లక్షల విక్రయాలు జరుగుతున్నాయి.

రెండు రకాలు: అరకు కాఫీలో అరబికా పార్చ్‌మెంట్, అరబికా చెర్రీ అనే రెండు రకాలను రైతులు పండిస్తున్నారు. వాటిని కిలో రూ.450, రూ.270 చొప్పున జీసీసీ కొనుగోలు చేస్తోంది. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. ఇక్కడి నుంచి కర్ణాటక, తమిళనాడు, కేరళకు ఎగుమతి చేస్తున్నారు. కేజీ రూ.7 వందల వరకు ధర పలుకుతోందని జీసీసీ అధికారులు తెలిపారు.

వాల్మీకి రామాయణ తాళపత్రం తిలకిస్తారా

తెలుగు లిపి ఉన్న తాళపత్ర గ్రంథం

వాల్మీకి రామాయణ తాళపత్రం

★ ఏయూ వీఎస్ కృష్ణ గ్రంథాలయంలో లభ్యం
★ వందల ఏళ్లనాటి గ్రంథాలు సంరక్షణ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని డాక్టర్ వి.ఎస్.కృష్ణ గ్రంథాలయంలో పురాతన తాళపత్ర గ్రంథాలను భద్ర పరిచారు. ఏటా జరిగే జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో వాటిని ప్రదర్శనకు ఉంచుతున్నారు. వందల ఏళ్లనాటి గ్రంథాలు ఇప్పటికీ చెక్కు చెదరలేదు. వాటిని కర్పూర తైలం, నీలిమ తైలం, కొన్ని రసాయనాలు పూసి సంరక్షిస్తున్నారు. ప్రత్యేక వస్త్రాల్లో చుట్టి బీరువాలో భద్రపరిచారు. బీరువాకు చెద పట్టకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ గ్రంథాలయంలో 2002 తాళపత్ర గ్రంథాలు, 661 చేతిరాత గ్రంథాలు ఉన్నాయి. 1487 తాళపత్ర గ్రంథాలను డిజిటలీకరణ చేశారు. సంస్కృతం, తెలుగు, తమిళం, గ్రంథ, బెంగాలీ, ప్రాకృత, పాలీ లిపిలో ఇవి ఉన్నాయి. ఇందులో వాల్మీకి రామాయణం, శ్రీకృష్ణదేవరాయలు రచించిన ఆముక్తమాల్యద వంటి అపురూప గ్రంథాలు ఉన్నాయి. వీటిని చదవాలంటే కుంభాకార కటకం వినియోగించాల్సి ఉంటుంది. పరిశోధక విద్యార్థులు, చరిత్రకారులకు ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

పతకాల వేటలో పెద్దాయన..

73 ఏళ్ల వయసులో అథ్లెటిక్స్‌లో రాణింపు

మల్కాపురం, న్యూస్‌టుడే: వయసు ఆయన విషయంలో కేవలం ఓ సంఖ్య మాత్రమే. ఏడు పదులు దాటినా.. ఏమాత్రం ఆ ఛాయలు ఆయనలో కనిపించవు. బరిలో దిగితే.. పరుగు మొదలుపెడితే ప్రత్యర్థులు చిత్తు కావాల్సిందే. ఆయన సాధిస్తున్న పతకాలే దీనికి ఉదాహరణ. ఇది డెబ్బై మూడేళ్ల కనకరాజు విజయ గాథ. అలుపెరగక సాగుతున్న ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం.

పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ఆకుల కనకరాజు(73)కి చిన్నతనం నుంచే పరుగుపోటీలపై ఆసక్తి ఎక్కువగా ఉండేది. 18 ఏళ్ల వయసులోనే క్రీడా కోటాలో ఆర్మీలో ఉద్యోగాన్ని సాధించారు. క్రీడలపై ఉన్న ఆసక్తితో ఏడాదిలోనే ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చేశారు. అనంతరం మేల్ నర్సింగ్‌లో శిక్షణ పొంది నగరంలోని ఆరిలోవ కేంద్ర కారాగారంలో మెడికల్ విభాగంలో మేల్ నర్సింగ్‌గా విధులు నిర్వహించారు. 2015లో పదవీ విరమణ చేశారు. తర్వాత హిందుస్థాన్ షిప్‌యార్డు డిగ్రీ కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ప్రస్తుతం మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో పీడీ లేకపోవడంతో సామాజిక బాధ్యతగా విద్యార్థులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు.

పతకాల సాధన..

★ కనకరాజు రాష్ట్ర, జాతీయ స్థాయిలో బంగారు, రజత, కాంస్య పతకాలు 400 వరకు సాధించారు.

★గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో వివిధ కేటగిరీల్లో పాల్గొని బంగారం, వెండి, రజత పతకాలను సొంతం చేసుకున్నారు.

★ ఈ ఏడాది నవంబరులో నగర పరిధిలోని పోలీస్ బ్యారెక్స్‌లో నిర్వహించిన 100, 200, 400 మీటర్ల మాస్టర్ అథ్లెటిక్స్ పరుగు పోటీల్లో మూడు బంగారు పతకాలను సొంతం చేసుకొన్నారు.

★ ఈనెల 13, 14 తేదీల్లో బాపట్లలో జరిగిన మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో 200 మీటర్ల పరుగుపోటీల్లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

'సురక్ష' ఉంటే... పోలీసు ఉన్నట్టే..!

పీఎంపాలెం, న్యూస్‌టుడే: చేతిలో చరవాణి, అందులో ఓ యాప్ ఉంటే కొన్ని రకాల పోలీసు సేవలు లభిస్తాయని మీకు తెలుసా....ఏపీ ప్రభుత్వం ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేసేందుకు పోలీసు సిటిజన్ సర్వీస్ పేరుతో 'సురక్ష' అనే మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్ర పోలీసుశాఖ అభివృద్ధి చేసిన ఈ యాప్ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటోంది.

లభ్యమయ్యే సేవలు.. ఎఫ్ఐఆర్ డౌన్‌లోడ్, కేసు స్థితిని తెలుసుకోవడం, సాధారణ, సైబర్ మోసాలపై ఆన్‌లైన్‌లో ఫిర్యాదుల నమోదు, ఫిర్యాదుల స్థితిగతులు, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్లు.. వాటి దూరం, ఆపద సమయంలో పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం పంపించేందుకు 'ఎస్ఓఎస్' బటన్, ఈ-చలానా, గుర్తు తెలియని మృతదేహాల సమాచారం, అరెస్టు, రిమాండ్‌కు తరలించిన వ్యక్తుల వివరాలు, ఊరెళ్తున్న సమయంలో ఇళ్లకు ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరాల అమరిక.. తదితర సేవలు ఈ యాప్ ద్వారా లభ్యమవుతాయి.

డౌన్‌లోడ్ ఇలా..: గూగుల్ ప్లేస్టోర్ నుంచి 'సురక్ష' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆపై మొబైల్ నెంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పేరు, చిరునామా, పుట్టిన తేదీ తదితర వివరాలు నమోదు చేసిన తర్వాత యాప్ సేవలు అందుబాటులోకి వస్తాయి.

మహిళల చేతిలో మెరుగులద్దుకొని..

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన విక్రేతలతో డ్వాక్రా బజారు ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల మహిళలు ఉత్పత్తి చేసిన వస్తువులను ప్రదర్శనగా ఉంచారు. ఉత్తర్‌ప్రదేశ్ నుంచి తీసుకొచ్చిన ఇత్తడి అలంకరణ వస్తువులు ఇవి. సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. – ఈనాడు, విశాఖపట్నం

విద్యార్థులూ.. ప్రధాని మోదీతో మాట్లాడాలని ఉందా..!

'పరీక్షా పే చర్చ' ద్వారా అవకాశం
ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి

కొమ్మాది, గోపాలపట్నం, న్యూస్‌టుడే: మీరు ఆరు నుంచి పన్నెండో తరగతి వరకు చదివే విద్యార్థులా? పాఠాలు బోధించే ఉపాధ్యాయుల్లో ఒకరా..? ఆయా తరగతులు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో మీరున్నారా..? అయితే మీకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడే అవకాశం వచ్చింది. ఇక ఆలస్యం చేయకండి.. వెంటనే ప్రధానమంత్రి 'పరీక్షా పే చర్చ' యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ కుమార్ ప్రకటించారు.

★ వార్షిక పరీక్షల ముందు విద్యార్థుల్లో భయం, ఉపాధ్యాయుల్లో మానసిక ఒత్తిడి, తల్లిదండ్రుల్లో ఆందోళనను తగ్గించి మంచి వాతావరణంలో పరీక్షలను ఎదుర్కొనేలా ప్రధానమంత్రి మోదీ కొన్నేళ్లుగా 'పరీక్షా పే చర్చ' నిర్వహిస్తున్నారు. నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులతో సంభాషించి మార్గనిర్దేశం చేస్తున్నారు.

★ వివరాలు నమోదు చేసిన తరువాత తెరపై కనిపించే ఐదు మల్టిపుల్ ఛాయిస్ (బహుళైచ్ఛిక ప్రశ్నల)కు సమాధానాలు ఇవ్వాలి. అందులో పరీక్ష పే చర్చ గురించి ఒక ప్రశ్నను సంధించాలి. ప్రతిభ ఆధారంగా ప్రధాన మంత్రితో మాట్లాడే అవకాశం కల్పిస్తారు. ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు విద్యామంత్రిత్వ శాఖ ద్వారా 'పీపీసీ కిట్ల'ను బహుమతిగా అందజేస్తారు. టాప్-10 లెజెండరీ ఎగ్జామ్ వారియర్స్‌కు ప్రధానమంత్రి నివాసాన్ని సందర్శించే అవకాశం లభిస్తుంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసాపత్రాలు పంపుతారు.

వివరాల నమోదు ఇలా..

పరీక్షా పే చర్చ-2026 వెబ్ సైట్‌లో పార్టిసిపేట్ అనే బటన్‌పై క్లిక్ చేసి విద్యార్థి, టీచర్, తల్లిదండ్రుల్లో ఎవరైతే దరఖాస్తు చేసుకుంటున్నారో వారికి చెందిన ఆప్షన్ ఎంచుకోవాలి. వివరాలు నమోదు చేసుకోవాలి. 2026 జనవరి 11వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది.

అభయారణ్యంలో అద్భుత 'వీక్షణం'..!

అభయారణ్యంలో జంతువుల చిత్రాలు తీసేందుకు వినియోగించే కెమెరా ట్రాప్

పీఎంపాలెం, న్యూస్‌టుడే: చెట్టుకు కట్టిన ఈ పెట్టెలో ఓ కెమెరా ఉంది. దీన్ని 'కెమెరా ట్రాప్'గా పిలుస్తారు. అభయారణ్యంలో సంచరించే వన్యప్రాణుల జాడ గుర్తించేందుకు వీటిని వినియోగిస్తారు. బ్యాటరీ సాయంతో సెన్సార్ల ఆధారంగా ఇవి పని చేస్తాయి. అటవీప్రాంతంలో జంతువులు తాగునీటి కోసం వచ్చే ప్రదేశాలను గుర్తించి అక్కడికి దగ్గరగా ఉన్న చెట్లకు వీటిని అమర్చారు. పగలు, రాత్రి వేళల్లో అక్కడికి వచ్చే జంతువులు కెమెరా ముందుగా వెళ్తే ఆటోమేటిక్‌గా చిత్రాలు తీస్తాయి. మూడేళ్ల క్రితం నగరంలోని కంబాలకొండ అభయారణ్యంలో సంచరిస్తున్న జంతువులను అటవీ శాఖాధికారులు వీటి ద్వారానే గుర్తించారు.

నిర్విరామంగా అప్పన్న స్వామి దర్శనం

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్నస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో భక్తులకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నిర్విరామంగా దర్శనాలు లభించనున్నాయి. సాధారణ రోజుల్లో మధ్యాహ్నం 11.30 నుంచి 12.15 గంటల వరకు రాజభోగం నివేదన నిమిత్తం దర్శనాలు నిలిపివేస్తారు. కానీ, ధనుర్మాసంలో ఉదయం బాలభోగం సమయంలోనే రాజభోగం నివేదన చేస్తారు. ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు సర్వ దర్శనం లభిస్తుందని స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు.

విన్నపాలు ఆలకించె.. భరోసా ఇచ్చే!

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఉదయం నగర తెదేపా కార్యాలయం ఆవరణలో 78వ ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన్ను నగర పార్టీ నాయకులు కలిశారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. లోకేశ్‌ను కలిసిన వారిలో తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షులు గండిబాబ్జీ, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, కార్పొరేటర్లు ఉన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి లోకేశ్

KVB Karur Vysya Bank
Smart way to bank
స్థలం కావలెను
విశాఖపట్నం నగర పరిధిలో మెయిన్ రోడ్‌కు ఆనుకుని ఉన్న 50 సెంట్లు నుండి 1 ఎకరం వరకు ఖాళీ స్థలం కావలెను.
ఆసక్తి గల భూమి యజమానులు దయచేసి సంప్రదించగలరు
04324-269505 kvbod@kvbmail.com

'నాలుగో గురువారం'.. ప్రత్యేక ఏర్పాట్లు

సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు దర్శనాలు నిలిపివేత

అమ్మవారికి సమర్పించిన నైవేద్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి మార్గశిర మాసం నాలుగో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఆలయ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ★ గత మూడు వారాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, దర్శనాలు సాఫీగా జరిగేలా చర్యలు చేపడుతున్నారు. ప్రత్యేక దర్శనాలతో పాటు సాధారణ దర్శనాల క్యూలైన్ల సంఖ్యను పెంచుతున్నారు. ప్రస్తుతం నిత్యం అమ్మవారి దర్శనానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈ మేరకు ప్రసాదాలు కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నారు. ★ గురువారం సాయంత్రం అమ్మవారికి సహస్ర ఘటాభిషేకం నిర్వహించనున్న నేపథ్యంలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు దర్శనాలు నిలిపేస్తారు. ఉత్సవాల ముగింపు నేపథ్యంలో మెయిన్‌రోడ్డులోని జగన్నాథస్వామి ఆలయ ఆవరణలో దాదాపు 20 వేల మందికి అన్నదానం చేస్తామని ఈఓ కె.శోభారాణి తెలిపారు.



డైవింగ్ సపోర్టు నౌక.. జాతికి అంకితం

సింధియా, న్యూస్‌టుడే: సముద్ర నీటి అడుగున సామర్థ్యాలను పెంచే ఉద్దేశంతో అందుబాటులోకి తెచ్చిన తొలి డైవింగ్ సపోర్టు క్రాఫ్ట్ (డీఎస్‌సీ-ఏ20) నౌకను మంగళవారం కొచ్చిలో కంట్రోలర్ వార్‌షిప్ (ఉత్పత్తి) వైస్ అడ్మిరల్ సంజయ్‌సాధు జాతికి అంకితం చేశారు. ఈ నౌకను కోల్‌కతాలోని టిటాఘర్ రైల్‌సిస్టమ్ సంస్థ నిర్మించింది. ఈ తరహాలో మొత్తం అయిదు నౌకల నిర్మాణానికి 2021 ఫిబ్రవరి 12న రక్షణ శాఖకు, టీఆర్ఎస్ఎల్‌కు మధ్య ఎంవోయూ కుదిరిందని నేవీ వర్గాలు వెల్లడించాయి. సదరన్ నేవల్‌కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సమీర్‌సక్సేనా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నిర్మాణ సంస్థ ప్రతినిధులు, నేవీ అధికారులు పాల్గొన్నారు.

నౌక సందర్శకుల పుస్తకంలో సంతకం చేస్తున్న నేవీ అధికారి

ఛార్జింగ్ కేంద్రం భద్రతపై నీలినీడలు

ఛార్జింగ్ కేంద్రంలో డబుల్ డెక్కర్ బస్సులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ ఈపీడీసీఎల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ కేంద్రం భద్రత ప్రశ్నార్థకంగా మారింది. పర్యాటకశాఖ, జీవీఎంసీ స్మార్ట్ సిటీ విభాగాల ఆధ్వర్యంలో నడుస్తున్న మూడు ఎలక్ట్రికల్ డబుల్‌డెక్కర్ బస్సుల ఛార్జింగ్ కోసం అధికారులు సుమారు రూ.20లక్షల వ్యయంతో ఈ ఛార్జింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో రెండు యూనిట్లను అందుబాటులోకి తెచ్చారు.

★ ప్రభుత్వానికి ఆదాయం సమకూరేలా కార్లు, ఇతర ప్రైవేటు వాహనదారులూ డిజిటల్ విధానంలో డబ్బులు చెల్లించి ఛార్జింగ్ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నారు. అయితే నీడ లేకపోవడంతో ఛార్జింగ్ సమయంలో ఏ మాత్రం వర్షం పడినా కేంద్రంలోని యూనిట్లు దెబ్బతినే అవకాశం ఉందని ఏపీటీడీసీ రవాణా విభాగ సిబ్బంది చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

(c) eenadu

'పట్టాభి' చేతికి తెదేపా పగ్గాలు?!

విశాఖ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడి నియామకంపై అధిష్ఠానం దృష్టి

వెంకట పట్టాభిరామ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షునిగా చోడె వెంకటపట్టాభిరామ్ పేరు పరిశీలనలో ఉంది. ప్రధాన కార్యదర్శులుగా పిలకా శ్రీదేవి, లొడగల కృష్ణ, యరనాగుల జగదీశ్వరరావు పేర్లు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం లోక్‌సభ నియోజకవర్గం అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గండిబాబ్జీ కొనసాగుతున్నారు. గతంలో పార్టీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలోని అంశాలను అధిష్ఠానం పరిగణలోకి తీసుకుని నూతన నియామకాలపై దృష్టి సారించింది. పట్టాభిరామ్ ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా, తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) లోకల్ ఏరియా సలహా మండలి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

తొలి నుంచీ పార్టీలోనే..

పట్టాభిరామ్ తొలి నుంచీ తెదేపాలోనే కొనసాగుతున్నారు. కార్పొరేటర్‌గా, జీవీఎంసీలో తెదేపా ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. కోనసీమ జిల్లా కె.గంగవరం మండలం ఎండగండి గ్రామానికి చెందిన పట్టాభిరామ్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. 1983లో ఉద్యోగ అవకాశం కోసం విశాఖ వచ్చి, ఇక్కడే స్థిరపడ్డారు. ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహిస్తూనే పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. 2007 కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ వార్డు నుంచి కార్పొరేటర్‌గా విజయం సాధించారు. 2013 నుంచి 2018 వరకు విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారు.

'హాకీ జట్టు' ఎంపిక పోటీలు

పోటీలకు హాజరైన వివిధ కళాశాలల క్రీడాకారులు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఏయూ హాకీ జట్టు ఎంపికకు సంబంధించి మంగళవారం పోటీలు నిర్వహించారు. గోల్డెన్ జూబ్లీ మైదానంలో ఏర్పాటు చేసిన పోటీలకు ఏయూ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల క్రీడాకారులు హాజరయ్యారు. ప్రతిభ చూపిన వారి పేర్లతో త్వరలోనే మహిళ, పురుష జట్లను ప్రకటించనున్నారు. ఎంపికైన వారు త్వరలో దక్షిణ భారత, అఖిల భారత అంతర్ వర్సిటీ పోటీల్లో పాల్గొంటారు.

సమన్వయంతో ప్రణాళికలు అమలు

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విశాఖ నగరంలో భద్రత, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా చేసుకొని రూపొందించిన 'సెవెన్ డ్రీమ్స్' ప్రణాళికను విజయవంతం చేయాలని సీపీ శంఖబ్రతబాగ్చీ సూచించారు. మంగళవారం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వివిధ పరిశ్రమలు, సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సమావేశంలో సీపీ మాట్లాడారు. 'సెవెన్‌డ్రీమ్'లో భాగంగా ట్రాఫిక్ వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరించాలని, మహిళలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టాలని, బలహీన వర్గాలకు జీవనోపాధి కల్పించాలని, హోంగార్డుల సంక్షేమానికి కృషి చేయాలని, బీచ్ భద్రతపై సందర్శకులకు అవగాహన కల్పించాలన్నారు. అందరి సమన్వయంతో ప్రణాళికను పక్కాగా అమలు చేయాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాఖలీగల్, న్యూస్‌టుడే : జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవల సాధికార సంస్థలో 'లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్'గా పని చేసేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ ఛైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హతలు, ఇతర వివరాలకు సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ నెలాఖరులోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు బాసట

నేడు జాతీయ పింఛనుదారుల దినోత్సవం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారికి ప్రభుత్వం పలు విధాల సహాయపడుతోంది. విశ్రాంత ఉద్యోగి ఏ కారణంగానైనా మరణిస్తే భార్యకు కుటుంబ పింఛను, అనారోగ్యం పాలైతే వైద్య ఖర్చుల కోసం బీమా పరిహారం చెల్లిస్తోంది. వయసు పైబడిన వారికి నిబంధనల మేరకు పింఛను మొత్తాన్ని పెంచుతూ మరింత చేయూతనిస్తోంది. నేడు జాతీయ పింఛనుదారుల దినోత్సవం నేపథ్యంలో మరికొన్ని వివరాలు తెలుసుకుందాం.

« విశాఖ జిల్లాలో 18,017 మంది పింఛనుదారులున్నారు. వీరిలో సర్వీస్ పింఛనుదారులు 10,315 మంది, కుటుంబ (ఫ్యామిలీ) పింఛనుదారులు 7702 మంది ఉన్నారు. వీరికి అవసరమైన సేవలందించేందుకు జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో సీతమ్మధార, భీమునిపట్నంలలో రెండు ఉప ఖజానా కార్యాలయాలున్నాయి. వాటి ద్వారా పింఛనుదారులకు వివిధ రకాల సేవలందుతున్నాయి.

« సంబంధిత కార్యాలయాల ద్వారా ప్రతీ నెలా పింఛను, గ్రాట్యుటీ, కమ్యుటేషన్, డెత్ రిలీఫ్, పెన్షన్ ఎరియర్స్ అందుతాయి. పింఛనుదారులు జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28వ తేదీ లోపు జీవన ప్రమాణ్ పత్రాలు అందజేయాలి. అనారోగ్య కారణాల వల్ల ఎవరైనా మంచానికే పరిమితమైతే వారిళ్ల వద్దకు అధికారులు వెళ్లి సంబంధిత పత్రాలు స్వీకరిస్తారు. అలాంటి వారు సంబంధిత ఉప ఖజానా అధికారికి ముందస్తుగా సమాచారం అందించాల్సి ఉంటుంది. కలెక్టరేట్ వెనుక గల ఫించనుదారుల సంఘం కార్యాలయంలోనూ ఈ పత్రాలను అందజేయవచ్చు.

« వీరికి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్‌స్కీమ్) అందుబాటులో ఉంది. ఒక వేళ ఈహెచ్ఎస్‌ను వినియోగించుకోకుండా నేరుగా ఆసుపత్రులకు వెళ్లి వైద్యం పొందితే ఆయా వైద్య ఖర్చులను సైతం ప్రభుత్వం అందజేస్తుంది. రూ.50వేల లోపు బిల్లులకు స్థానికంగా మంజూరు చేస్తారు. వారు పనిచేసే కార్యాలయాల ద్వారా ఆయా బిల్లులను కేజీహెచ్‌కు పంపితే అక్కడ ఆమోదిస్తారు. రూ.50వేలు దాటిన బిల్లులను ఆయాశాఖల రాష్ట్ర కార్యాలయాలు మంజూరు చేస్తాయి.

అదాలత్‌లో సమస్యలకు పరిష్కారం

అకౌంటెంట్ జనరల్ (ఏజీ) కార్యాలయ అధికారులు ఈనెల 19వ తేదీన వుడా బాలల ప్రాంగణంలో పింఛను అదాలత్ నిర్వహిస్తారు. మ్యుటేషన్ జరగకపోయినా, పింఛను ఎరియర్స్ రాకపోవడం, డీఏలు కలవకపోవడం, పీఆర్‌సీ వ్యత్యాసాలు వంటి సమస్యలేవైనా ఉంటే పింఛను అదాలత్‌కు వచ్చి పరిష్కరించుకోవచ్చు. జీవన్ ప్రమాణ్ పత్రాల స్వీకరణకు సీతమ్మధార ఏటీఓ కార్యాలయంలో మూడు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం.

–కె.ఆనంద్‌కుమార్, సహాయ ఖజానాధికారి (ఏటీఓ)

మాల్దీవుల్లో ఏక్తా విన్యాసాలు

మాలే తీరాన ఐఎన్ఎస్ శారద నౌక వద్ద ఇరుదేశాల నేవీ అధికారులు

సింధియా, న్యూస్‌టుడే : మాల్దీవుల్లో మూడు రోజుల పాటు కొనసాగిన ఏక్తా విన్యాసాలు-25 కొనసాగుతున్నట్లు మంగళవారం నేవీ వర్గాలు తెలిపాయి. ఆ దేశ మాలే తీరానికి భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ శారద నౌక చేరుకోగా విన్యాసాలు ఈనెల 15న మొదలైనట్లు పేర్కొన్నాయి. ఈ విన్యాసాలు ఈనెల 17 వరకు నిర్వహిస్తున్నట్లు వెల్లడించాయి. విన్యాసాల నేపథ్యంలో భారత నౌకాదళ డిప్యూటీ చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ (డీసీఎన్ఎస్) వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి, మాల్దీవుల జాతీయ రక్షణ దళాల (ఎంఎన్‌డీఎఫ్) మేజర్ జనరల్ ఇబ్రహీం హిల్మీతో ప్రాంతీయ సముద్ర భద్రతపై అనుసరిస్తున్న విధానాలపై సంప్రదింపులు జరిపారు.

అప్పన్న ఆలయంలో మోగిన నెలగంట

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం సూచికగా సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో మంగళవారం నెలగంట మోగించారు. ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు నేతృత్వంలో మధ్యాహ్నం 1.01గంటలకు మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన రాజగోపురం పైఅంతస్తులో గంట మోగించారు. వచ్చే ఏడాది జనవరి 14న భోగి పండగ నాడు జరిగే గోదారంగనాథుల కల్యాణంతో ధనుర్మాసోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

రాజగోపురంలో గంట మోగిస్తున్న అర్చకులు, అధికారులు

బుల్లి జెల్లీ ఫిష్‌లు..భలే..!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరంలో మంగళవారం మత్స్యకారుల వలకు దొరికి ఒడ్డుకు చేరిన పరిమాణంలో ఉన్న బుల్లి జెల్లీ ఫిష్‌లు చిక్కాయి. గుండ్రటి ఆకారంలో ఉన్న ఈ జీవులు ఆకర్షణీయంగా కనిపించాయి. ఆహారం కోసం పైకి వచ్చిన సందర్భాల్లో వలలకు చిక్కుతాయని మత్స్యకారులు చెబుతున్నారు. వీటి వర్ణం పైనే నురగ మనుషులపై పడితే దద్దుర్లు వస్తాయని జాలర్లు తెలిపారు.

బెంగళూరులో కారు అపహరణ

టంగుటూరు సమీపంలో నిందితుల అరెస్టు

టంగుటూరు, న్యూస్‌టుడే: కారు దొంగిలించి దర్జాగా హైవేపై తరలిస్తున్న యువకులను ప్రకాశం జిల్లా టంగుటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలివి. విశాఖపట్నం చినవాల్తేరు సాలెడి జగదీష్, మరో ఇద్దరు యువకులు బెంగళూరులో ఓ కారు (మహేంద్ర థార్)ను మంగళవారం తెల్లవారుజామున దొంగిలించారు. ఎవరికీ అనుమానం రాకుండా నంబరు ప్లేటు మార్చి... పదహారో నంబరు జాతీయ రహదారిలో వస్తున్నారు. మరోవైపు వాహన యజమానులు అక్కడి పోలీసులను ఆశ్రయించారు. వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఉండడం.. టంగుటూరు సమీపంలో ఉన్నట్లు చూపడంతో ఇక్కడి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సిబ్బంది అప్రమత్తమై ఉదయం 11 గంటల సమయంలో టోల్‌ప్లాజా వద్ద నిఘా ఉంచారు. నంబరు ప్లేటు మార్చడంతో తొలుత గుర్తించలేకపోయారు. టోల్‌గేట్ దాటి కొంత దూరం వెళ్లాక అదే దొంగిలించిన వాహనంగా గుర్తించి హైవే పోలీసులు వెంబడించారు. మద్దిపాడు మండలం వెల్లంపల్లి వద్ద వాహనాన్ని స్వాధీనం చేసుకొని... సదరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. టంగుటూరు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు సహిత వేలం ప్రకటన

Roc.No:REV-5 TTD-47022(32)/74/2025-REV SEC-TTD, తేదీ: 11-12-2025

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, తితిదే, రుషికొండ, ఎండాడ, విశాఖపట్నం నందు గల తితిదే షాపు నెం:02 మరియు షాపు నెం:03లకు ప్రథమంగా ఒక (01) సంవత్సరకాల వ్యవధికి మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తితిదే వారి సంతృప్తి మరియు అభీష్టం మేరకు తదుపరి రెండు (02) సంవత్సరాల పొడిగింపు ప్రాతిపదికన లైసెన్సు మంజూరు చేయుటకుగాను తేది:26-12-2025, ఉ॥ 12-00 గం॥లకు టెండరు ఆహ్వానించడమైనది. తదుపరి వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం: 9866397593/0877 2264246. వివరాల కొరకు లాగాన్ అవ్వవలసిన వెబ్‌సైట్: http://www.tirumala.org.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:323), Dt: 16-12-2025 కార్యనిర్వహణాధికారి

నేడు 'భారత్, శ్రీలంక' మహిళా జట్లు రాక

అధికారులతో మాట్లాడుతున్న పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : ఈనెల 21, 23 తేదీల్లో పీఎం పాలెం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 'భారత్- శ్రీలంక' జట్ల టీ-20 క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మంగళవారం స్టేడియంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ మాట్లాడారు. టికెట్ కౌంటర్లు, స్టేడియం లోపల, బయట పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడికక్కడ సీసీ కెమెరాలతో నిఘా ఉంచాలన్నారు. బుధవారం ఇరు జట్ల క్రీడాకారిణులు నగరానికి చేరుకుంటారని, భారత జట్టు సభ్యులు నొవొటెల్‌లో, శ్రీలంక జట్టు సభ్యులు ఫోర్ పాయింట్స్ హోటల్లో బస చేస్తారన్నారు. సమావేశంలో ఏసీఏ సీఓఓ గిరీష్ డాంగ్రే, డీసీపీలు ప్రశాంతి, అయ్యప్పనాయుడు, స్టేడియం నిర్వాహకులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై విశాఖ జిల్లా, విజయనగరం జిల్లా అంతటా మార్ట్గేజ్ ఫైనాన్స్, స్థిరాస్తి ఎక్కడ ఏ సంస్థలో ఉన్నా Xeroxపై 2nd మార్ట్గేజ్ లోన్ ఇస్తాం. సిబిల్ అవసరం లేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 9396999669.

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు,స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R. గ్రూప్, వైజాగ్ ✆9121314141.

INDUSTRY

INDUSTRIAL SHED

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్ కలదు. సైజు 65x150, సంప్ర॥ 9494126429, 9848994957.

PEOPLE CARE

OLD AGE HOME

ఆధునిక వసతులతో AC మరియు నాన్ AC రూమ్స్ మరియు డాక్టర్ పర్యవేక్షణలో రిటైర్మెంట్ హోమ్, అక్కయ్యపాలెం, హైవే బస్టాప్ దగ్గర. 7794948777.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

MVV Flora – 3 BHK for Sale 2050 sq.ft | Sai Priya Layout 2 Car Parkings | Contact: 8309390836.

RAMNAGAR

FLAT FOR SALE SARADA TOWERS Flat no: 401, East facing 1290 Sft, 2 Car parking available. at FACOR LAYOUT, SIRIPURAM Near Sampath Vinayaka temple road ✆9652252524

SIRIPURAM

FLAT FOR SALE VIP TOWERS Flat no: 1305, West facing 2000 Sft, 2 Car parking available. at SIRIPURAM VIP ROAD VISAKHAPATNAM ✆9652252524

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar+ G+1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

ANAKAPALLI

Land for Sale 0.48 Acres Location: Near by DIET College, Opp: Petrol Bunk, ISKON Temple Road, Anakapalli and Site Visit. Serious Buyers only Cont: 7799491400.

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురం రోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

TO LET

SANKARAMATHAM

1250 Sft Flat Fully Funished Car Parking Nr: Sankara matam Rd, opp: Crown Bakery Veg only For Rent. Ph:7382941422.

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

JOBS

Walk-in Interviews: A Leading Real Estate Organisation Required the following Candidates: 1. Chief Managers (Mkt) M/F, Age: 35Y+, Degree, 2. Administrative Executive (F), Age: 30+, Degree, Time: 10AM- 7PM. Salary negotiable. Preferably Rtd./ Working Employees/ Insurance Agents/ HouseWives. ✆ 9347777899, 9848358118.

JOB VACANCIES (FOR Sr.CITIZENS)
CHIEF MANAGERS (Admn): 5 Posts- M/F
Required for a Two Decades Successfull Org. For its VIZAG ZONE Preferably Retd. Officers from state/ Central/ Pub Sectors
INCOME : 70,000/- PM
Sr. MANAGERS: 8 Posts- M/F
AGE: 50+ with 10 Years Job Experience Required
INCOME: 40,000/- PM
Interviews on: 17th & 18th DEC-25 @ Hr Cabin, Centreal Office
Con: M.B.N. SATYANARAYANA Doctors Colony, VSP
✆ 9573222999

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్ & గర్ల్స్ కావలెను: ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్ పార్క్, KGH ఎదుట, వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. ✆ 9849581868.

HYD యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

వాలెట్ పార్కింగ్ డ్రైవర్స్ కావలెను. జగదాంబ, RTC కాంప్లెక్స్ ఏరియాలకు. జీతము: 18,000/- & ఇతర సదుపాయాలు కలవు. డ్యూటీ 9 గం॥. ✆ 8309564664/ 9603216460.

బొటిక్‌లో పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీస్ టైలర్ కావలెను. P.M. పాలెం వారికి ప్రాధాన్యత. Contact: 8885156465.

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్సులు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

విశాఖపట్నంలో 27 సం॥ చరిత్ర కలిగిన ప్ర॥ రియల్‌ఎస్టేట్ సంస్థలో నెలకు లక్ష రూ॥ సంపాదించుకొనే అవకాశం * జనరల్ మేనేజర్ & రీజనల్ మేనేజర్‌గా ఫుల్‌టైం లేదా పార్ట్‌టైం పనిచేయుటకు వ॥ 25 నుండి 60 సం॥ల లోపు పురుషులు, మహిళలు కావాలి * టార్గెట్ లేదు * టైమ్‌బాండ్ లేదు * పెట్టుబడి, అనుభవం అవసరం లేదు * పట్టుదల, నేర్పు, ఓర్పు ఉంటే చాలు * కష్టపడకాదు ఇష్టపడి పనిచేయాలి. గృహిణులు, రిటైర్డ్ అయినవారికి ప్రాధాన్యత. ✆ 8919807419.

WALK IN INTERVIEW
ORA MOTORS PVT. LTD. 2- Wheeler
BM (M), TL (M),
Sales Executive (M)
Front Office (F)
EDP Manager (M)
Digital Manager (M)
Job Locations: Vizag City, Madhurawada, Gajuwaka,
Qly: 10th & Above Exp: Minimum 1 Year. Age Limit: 18 to 45 Years
Contact: 92810 43702

MARKETING/ SALES

Hyd based Tissue MFG Company required field, sales, Executives, fresher/ Experience, Bike must, Age 22-35, Resume 7997409992

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫాం-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

దివీస్ ఉద్యోగి ఆత్మహత్య!

శ్రీరాములు (పాతచిత్రం)

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: ఓ ప్రయివేటు కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడినట్లు భీమిలి సీఐ తిరుమలరావు తెలిపారు. ఆ వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం అదపాక గ్రామానికి చెందిన గొర్లె శ్రీరాములు (32) అనే వ్యక్తి అయిదేళ్ల కిందట ఉద్యోగ రీత్యా తగరపువలస ప్రాంతానికి వచ్చి కుటుంబంతో రాయిపాలెంలో నివాసం ఉంటున్నారు. భీమిలి మండలం చిప్పాడలోని దివీస్ ఫార్మా కంపెనీలో ఈయన భార్య రమ్యశ్రీ కెమిస్ట్‌గా, ఈయన హెల్పర్‌గా పని చేస్తున్నారు. వీరికి ఏడేళ్లు, అయిదేళ్ల వయసు గల ఇద్దరు అబ్బాయిలున్నారు. ఇతడు మద్యానికి బానిస కావడంతో భార్యతో తరచూ గొడవలు పడేవాడు. వీరిద్దరి తగాదాలు పలుమార్లు పోలీసుస్టేషన్ వరకూ వెళ్లాయి. ఇటీవల భార్యతో గొడవపడి రాయిపాలెం నుంచి 12 కిమీ దూరంలో తాను పనిచేస్తున్న దివీస్ హాస్టల్‌కి వెళ్లిపోయాడు. మరో ఇద్దరు స్నేహితులతో కలిసి హాస్టల్ గదిలోనే ఉంటున్నాడు. ఎప్పటి మాదిరిగానే సోమవారం రాత్రి హాస్టల్ గదిలో పడుకున్న ఆయన మంగళవారం ఉదయం శవమై కనిపించడం మిస్టరీగా మారింది. జీ+3 తరహాలో ఉన్న హాస్టల్ భవనంపైకి వెళ్లి అర్ధరాత్రి సమయంలో కిందికి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చునని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలే ఇందుకు కారణమై ఉండొచ్చునని భావిస్తున్నారు. మృతదేహానికి భీమిలి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం జరిగిందని, ఎస్ఐ రాధాకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

నేడు, రేపు 'వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం'

అక్కిరెడ్డిపాలెం (ఆటోనగర్), న్యూస్‌టుడే: ఆటోనగర్ ఎంఎస్‌ఎమ్ఈ కార్యాలయం ప్రాంగణంలో నేడు, రేపు (17, 18 తేదీల్లో) వెండర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (విక్రేతల అభివృద్ధి కార్యక్రమం) -2025 జరుగుతుందని ఎంఎస్‌ఎమ్ఈ ఏడీ కె.శివప్రసాద్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్‌ఎమ్ఈ, వాసీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సుమారు 20 ప్రభుత్వ రంగ, భారీ పరిశ్రమల, బ్యాంకులకు చెందిన స్టాల్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తారన్నారు. పారిశ్రామికవేత్తలు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బ్యాడ్మింటన్‌లో ప్రతిభ

రిత్విక్

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జాతీయస్థాయి సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల్లో నగరానికి చెందిన యువ క్రీడాకారుడు రిత్విక్ ప్రతిభ చూపి, కాంస్య పతకం గెలుపొందాడు. పోటీలు మంగళవారం బిహార్‌లో జరిగాయి.

మందేసి.. చిందేశారు..!

- వైకాపా ర్యాలీలో అభ్యంతరకర నృత్యాలు
- సామాజిక మాధ్యమాల్లో వైరల్

ర్యాలీలో నృత్యం చేస్తున్న కార్యకర్తలు, కళాకారులు

వన్‌టౌన్, కార్పొరేషన్, న్యూస్‌టుడే : వైకాపా ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన నిరసన ర్యాలీలో పలువురు కార్యకర్తలు మద్యం తాగి చిందులేయడంతో పాటు, కళాకారులతో అభ్యంతరకర నృత్యాలు చేయించారు. ప్రస్తుతం ఇవి చర్చనీయాంశమయ్యాయి. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్వహణకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ, ర్యాలీలు జరిగాయి. దక్షిణం నియోజకవర్గం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఆశీలు మెట్టలోని కార్యాలయం నుంచి, జీవీఎంసీ గాంధీ విగ్రహం మీదుగా మద్దిలపాలెంలోని నగర వైకాపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు వైకాపా కార్యకర్తలు, నాయకులు మద్యం తాగి అభ్యంతరకర నృత్యాలు చేశారు. ఆ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించడంతో పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి, వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు

వృక్ష సంపద నశిస్తే తీవ్ర పరిణామాలు

డాక్టర్ ఎస్.ఎస్.దాస్‌కు శ్రీతాళం మొక్కను అందిస్తున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: రానున్న శతాబ్దంలో పలు వృక్ష జాతులు అంతరించే ప్రమాదం ఉందని, కనుమల్లో సైతం వృక్ష సంపద క్షీణిస్తోందని బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎస్.దాస్ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం సమావేశ మందిరంలో మంగళవారం 'భూగోళం పచ్చని వారసత్వాన్ని పరిరక్షించడంలో వృక్ష జీవవైవిధ్య పాత్ర' అంశంపై జాతీయ సదస్సు ఏర్పాటు చేశారు. భారత ప్రభుత్వ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖ, బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పట్టణీకరణ పేరుతో వృక్షాలను తొలగిస్తుండటంతో దీర్ఘకాలంలో తీవ్ర పరిణామాలు తలెత్తుతాయన్నారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో మిద్దెతోటల పెంపకం పెరగడం శుభపరిణామమన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు మాట్లాడుతూ వర్సిటీలో 30కి పైగా అరుదైన వృక్ష జాతులను సంరక్షిస్తున్నామన్నారు. విభాగాధిపతి ఆచార్య డి.సంధ్య దీపిక పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ ఎస్.ఎస్.దాస్‌ను వీసీ సత్కరించి శ్రీతాళం మొక్కను బహూకరించారు.

వేటకు వెళ్లిన మత్స్యకారుడి గల్లంతు

వి.రాములు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : చేపలవేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతైన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు.. విజయనగరం జిల్లా పూసపాటిరేగకు చెందిన వాసుపల్లి రాములు(55), మరో ఏడుగురు కలిసి ఈనెల 12న బోటుపై వేటకు బయలుదేరారు. ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు రాములు కాలు జారి సముద్రంలో పడిపోయాడు. తోటి మత్స్యకారులు సముద్రంలోకి దిగి గాలించినా, రాములు ఆచూకీ లభించలేదు. మంగళవారం వారంతా విశాఖ చేపలరేవుకు చేరుకుని సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

వృద్ధురాలిని కట్టేసి.. బంగారం, వెండి చోరీ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధి ధారపాలెం బంగారుతల్లి లేఅవుట్‌లోని ఓ ఇంట్లో దొంగలు చొరబడి వృద్ధురాలిని కట్టేసి బంగారం, వెండి చోరీ చేసిన ఘటన చోటుచేసుకున్నది. ఆరిలోవ నేరవిభాగ ఎస్సై హరికృష్ణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బంగారుతల్లి లేఅవుట్ ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగిని పి.వసంత భర్త గతంలో చనిపోయారు. ప్రస్తుతం ఒంటరిగా నివాసం ఉంటున్నారు. కుమార్తె ఆరిలోవలో ఉంటున్నారు. దీన్ని గమనించిన దొంగలు సోమవారం తెల్లవారుజామున ఇంట్లోకి ప్రవేశించారు. వసంతను కట్టేసి బీరువాలో ఉన్న 8తులాల బంగారు ఆభరణాలు, 10తులాల వెండి ఆభరణాలు తీసుకున్నారు. ఇంతలో ఆమె కట్లను తెంచుకుని బయటకు వచ్చి బిగ్గరగా కేకలు వేయడంతో దొంగలు పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫిబ్రవరి 9 నుంచి గీతం దూరవిద్య పరీక్షలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీకి అనుబంధంగా ఉన్న సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ (సీడీవోఈ) ఆధ్వర్యంలో దూరవిద్య కోర్సులు అభ్యసిస్తున్న వారికి 2026 ఫిబ్రవరి 9వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్ వివరాలు వెల్లడించారు. ఆలస్య రుసుం లేకుండా జనవరి 5వ తేదీలోగా ఫీజు చెల్లించి పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు cdlgitam.edu వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

20న జడ్పీ స్థాయీ కమిటీ సమావేశాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ స్థాయీ కమిటీ సమావేశాలు ఈనెల 20న జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈఓ నారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోజు ఉదయం 10.30 గంటల నుంచి జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర అధ్యక్షతన జరిగే సమావేశాలకు అధికారులంతా హాజరవ్వాలని సూచించారు.

అమరావతి వెళ్లిన కలెక్టర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ మంగళవారం అమరావతి వెళ్లారు. 17, 18 తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. సదస్సు అనంతరం జిల్లా కలెక్టర్ 19న తిరిగి విశాఖ వస్తారు.

ఐదుగురు ఎస్సైల బదిలీ

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోవిధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఎస్సైలను విశాఖ రేంజ్‌కి బదిలీ చేస్తూ సీపీ శంఖబ్రతబాగ్చీ ఉత్తర్వులు విడుదల చేశారు. బదిలీ అయిన వారిలో త్రీటౌన్ క్రైం ఎస్సై సాల్మన్‌బేగ్, పీఎంపాలెం ట్రాఫిక్ ఎస్సై జి.ప్రసాద్, పోర్ట్ టౌన్ క్రైం ఎస్సై విజయ్‌కుమార్, టూటౌన్ క్రైం ఎస్సై సునీల్, భీమిలి సీటీఎఫ్ ఎస్సై భరత్ కుమార్ రాజు ఉన్నారు.

రాయితీ ధరలపై సరకుల విక్రయం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం టర్నర్‌చౌల్ట్రీ సమీప సూపర్‌బజార్ స్టోర్స్‌లో రాయితీ ధరలపై సరకులు విక్రయిస్తున్నట్లు ఎండీ శ్రీరామ్మూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రిస్మస్, సంక్రాంతి నేపథ్యంలో జనవరి 15 వరకు రూ.850 విలువ చేసే 15 రకాల సరకుల్ని రూ.499కే అందిస్తామన్నారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2:**మోగ్లీ**

18 నుంచి విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ సబ్‌స్టేషన్ నిర్వహణ పనుల్లో భాగంగా పరవాడ, వాడచీపురుపల్లి, వెంకటాపురం, పెదముషిడివాడ సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా రోజుల్లో మూడు రోజుల పాటు ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

వృద్ధాశ్రమంలో క్షవర సేవ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో స్థానిక సాయి హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం క్షవర సేవ జరిగింది. ట్రస్ట్ సభ్యులు బయ్యవరపు సురేశ్, చిన్నబాబు తదితరులు పాల్గొని 120మంది వృద్ధులు, నిరాశ్రయులకు క్షవరం చేశారు. ఆశ్రమ నిర్వాహకులు బొద్దీ ప్రకాశరావు ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం దుర్గానగర్ కాలనీ చర్చి సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. -జి.మహేష్, సబ్బవరం ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ, సబ్బవరం

?: సబ్బవరం పీహెచ్‌సీకి వెళ్లే మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -కె.సోమేశ్వరరావు, సబ్బవరం ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రహదారి నిర్మాణానికి కృషి చేస్తాం. -పి.పద్మజ, ఎంపీడీవో సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు త్రిబుల్‌ఎస్ కొబ్బరితోట ప్రాంతంలో కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నాం. -వెంకటరావు, కృష్ణానగర్ ✓: అన్ని కాలనీల్లో కాలువల పనులు జరుగుతున్నాయి. మీ ప్రాంత పరిస్థితిని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. -దిలీప్‌కుమార్, వర్క్స్ విభాగం ఈఈ.

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ-లంకెలపాలెం మార్గం గుంతలమయంగా మారి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. -రమేశ్, పరవాడ. ✓: రహదారి గుంతలను త్వరలో మరమ్మతులు చేయిస్తాం. -లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

సేవాబాటలో రాంకీ ఫౌండేషన్..
పాఠశాలలు, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, గ్రామాల్లో ఉపాధికి చేయూత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఫౌండేషన్ యాజమాన్యం సీఎస్ఆర్‌లో భాగంగా పరిసర గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తోంది. గ్రామాల్లో విద్య, వైద్యంతో పాటు పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. పరవాడ ప్రాంత అంగన్‌వాడీల్లో, బడుల్లో సౌకర్యాల కల్పనతో పాటు అచ్యుతాపురం సమీప కొండకర్ల ఆవలో పర్యాటకానికి, మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తోంది.

★ పరవాడ ప్రాంతంలో 17 అంగన్‌వాడీ కేంద్రాలకు, 7 పాఠశాలలకు రూ.6.50 లక్షలతో వంటపాత్రలు, ఆట వస్తువులు, గ్యాస్‌స్టవ్‌లు, తదితర సామగ్రి అందించింది. వాడచీపురుపల్లి పీహెచ్‌సీ ప్రాంగణంలో రోగుల ఆహ్లాదానికి రూ.3.50 లక్షలతో పార్కును తీర్చిదిద్ది బెంచీలు ఏర్పాటు చేసింది. రూ.3లక్షలు వెచ్చించి పరవాడ బాలికల వసతిగృహానికి రగ్గులు, తాడి

మత్స్యకారులకు అందించిన వాహనాలు

గ్రామంలో ఆలయాలకు సౌండ్ సిస్టమ్, ఇన్వర్టర్లు, మైక్, భజన సామగ్రి సమకూర్చింది. ప్రస్తుతం తానాం గురుకుల పాఠశాలలో రూ.19 లక్షలతో ల్యాబ్, పరవాడలో చేపలమార్కెట్ కోసం రూ.9లక్షలతో షెడ్‌ల నిర్మాణం చేపడుతోంది. ★ కొండకర్ల ఆవకు వచ్చే పర్యాటకులు బోటుషికారు చేయడానికి రూ.7లక్షలు వెచ్చించి 12 బోట్లు అందజేసింది. ప్రస్తుతం ఈ బోట్లపై పర్యాటకులు బోటుషికారు చేయడంతో పాటు చక్కటి ఆహ్లాదాన్ని, అనుభూతిని పొందుతున్నారు. ఇక్కడకు వచ్చే వారి దాహార్తి కోసం రూ.7లక్షలతో ఆర్వోప్లాంటు నిర్మించింది.

వాడచీపురుపల్లి పీహెచ్‌సీలో అభివృద్ధి చేసిన ఉద్యానవనం

కొండకర్ల మైదాన ప్రాంత మత్స్యకారులు గ్రామాల్లో తిరిగి చేపలు విక్రయించుకోవడానికి 31 ద్విచక్ర వాహనాలను 70 శాతం రాయితీపై అందించింది. వీటి కోసం రూ.15లక్షలు వెచ్చించింది. ఐస్ బాక్సులు సైతం సమకూర్చింది. గడచిన మూడేళ్ల కాలంలో రూ.3లక్షలు వెచ్చించి తూర్పు గోదావరి జిల్లా నుంచి లక్షలాది చేప పిల్లలను తీసుకొచ్చి ఆవ సమీప చెరువులో పెంచి అనంతరం ఆవలో వేస్తున్నారు. ఇవి పెద్దవి కాగానే మత్స్యకారులు ద్విచక్ర వాహనాలపై గ్రామాల్లో తిరిగి విక్రయించుకుంటూ ఆదాయం పొందుతూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. మున్ముందు గ్రామాల్లో మరిన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ పేర్కొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న గండి బాబ్జీ, మొల్లి ముత్యాలనాయుడు తదితరులు

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: 88వవార్డు పరిధి నరవలో ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గండి బాబ్జీ, వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు తదితరులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన సాలాపు సన్యాసమ్మ భర్త సాలాపు చిన్నారావుకు రూ.69,500, బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధ పడుతున్న గవర పైడిరాజుకు రూ.5900, ప్రమాదంలో గాయపడిన గొడ్డి అప్పలరాజుకు రూ.35వేలు సాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. స్థానిక నాయకులు గవర సత్తిబాబు, గంతకోరు శివకుమార్, గంతకోరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి పెద్ద చెరువుకు మహర్దశ

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత పెందుర్తి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు ఆహ్లాదం చేరువ చేయాలన్న సంకల్పంతో ఉద్యానవనాలు, చెరువుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల రూ.1.98 కోట్లతో బృందావన్ కాలనీలో క్రీడల థీమ్ పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే రూ.1.96 కోట్లతో పాత పెందుర్తి పెద్ద చెరువు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

చెరువు గట్టు పనులు జరుగుతున్న దృశ్యం

సుమారు 17 ఎకరాల ఆయకట్టు గల ఈ చెరువు చుట్టూ 1.7 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, రిటైనింగ్ వాల్ నిర్మించి అక్కడక్కడ పిల్లల ఆట వస్తువులు, పెద్దల కోసం బహిరంగ వ్యాయామ పరికరాలు, సిమెంటు బెంచీలు ఏర్పాటు చేస్తారు. మినీ క్రికెట్, గేమ్ జోన్‌లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు 96వ వార్డు ఏఈ శివరామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ పనులు సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మేయర్ పీలా శ్రీనివాసరావు తెలిపారు. పెందుర్తి పరిసర ప్రజలకు ఇదో చక్కటి ఆహ్లాద ప్రదేశంగా తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు.

నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన అక్షయ ఆశ్రయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం వేపగుంటలో నిరాశ్రయులకు రగ్గుల పంపిణీ చేపట్టారు. పెందుర్తి నుంచి ఎన్ఏడీ కూడలి వరకు వివిధ ప్రాంతాల్లో ఆరు బయట నిద్రిస్తున్న అనాథలకు 50రగ్గులు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు.

పంపిణీకి సిద్ధం చేసిన రగ్గులతో ట్రస్ట్ సభ్యులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట జడ్పీ పాఠశాలలో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ పొదుపు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలో విద్యుత్‌శాఖ ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు విద్యుత్ అధికారులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. డీఈ సీహెచ్.కోటీశ్వరరావు, ఏఈలు బి.రవి, కె.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతకు బహుమతి అందజేస్తున్న ఏపీఈపీడీసీఎల్ అధికారులు

అడ్డొచ్చాయని అడ్డంగా నరికేశారు...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ-భరణికం ప్రధాన రహదారిలో విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు చెట్లు అడ్డొచ్చాయని అడ్డంగా నరికేశారు. కొన్నేళ్ల క్రితం ఈ రహదారి వెంబడి వేసిన మొక్కలు ఏపుగా పెరిగాయి. ఏపీఈపీడీసీఎల్ అధికారులు సంబంధిత మార్గంలో కొత్తగా విద్యుత్తు లైన్లు వేస్తున్నారు. ఆయా పనులకు అడ్డంగా ఉన్నాయని ఇక్కడి చెట్లను నరికించేశారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతూ నీడనిచ్చే చెట్లు తొలగించడం సరికాదని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. అవసరమైతే కొమ్మలు తొలగించాలని, ఏకంగా చెట్లు నరకడమేమిటని ప్రశ్నిస్తున్నారు.

పార్కులో వ్యాయామశాల ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులతో కార్పొరేటర్ శానాపతి వసంత, తదితరులు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ ద్రోణంరాజునగర్ పార్కులో రూ.18లక్షలతో బహిరంగ వ్యాయామశాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ముఖ్య అతిథిగా పాల్గొని వ్యాయామశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3071 కేసులు..రూ.1.28 లక్షల వసూళ్లు

కె.వి.సతీశ్‌కుమార్, పెందుర్తి సీఐ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు, ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా బహిరంగ మద్యపానం, ధూమపానం, పబ్లిక్ న్యూసెన్స్‌కు సంబంధించి ఈ ఏడాది డిసెంబరు 15వ తేదీ వరకు 3,071 కేసులు నమోదు చేసినట్లు పెందుర్తి సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. వీటిలో బహిరంగ మద్యపానానికి సంబంధించి 2,126 కేసులు, పబ్లిక్ న్యూసెన్స్ కేసులు 198 నమోదు చేసినట్లు వివరించారు. బహిరంగ ధూమపానంపై 747 కేసులు నమోదు చేసి రూ.1,28,900 జరిమానా వసూలు చేసినట్లు తెలియజేశారు. ఇకపై మరిన్ని కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

చెత్త సేకరణ ప్రక్రియతో సత్ఫలితాలు

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇళ్లలోని చెత్తను క్లాప్ మిత్రలకు అందించి సహకరించాలని ఎంపీడీవో పి.పద్మజ అన్నారు. మంగళవారం ఆమె గ్రీన్ అంబాసిడర్లకు, క్లాప్‌మిత్రలకు చెత్త సేకరణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వ్యర్థాలను హానికరమైన, తడి, పొడి చెత్తగా విభజించి అందించాలని సూచించారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో పద్మజ, తదితరులు

మెదడుకు పదును పెట్టి.. బహుమతి చేత పట్టి..

క్విజ్ పోటీల్లో పాల్గొన్న ఎస్వీవీపీ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు హేమచంద్రరావు, ఉపాధ్యాయులు

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీలకు విశేష స్పందన

వేపగుంట, న్యూస్‌టుడే: ఆర్.ఆర్.వెంకటాపురం సమీప ఎస్వీవీపీ ఆంగ్ల మాధ్యమ, వేపగుంట జడ్పీ పాఠశాలల్లో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్‌పై క్విజ్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్వీవీపీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో జరిగిన పోటీల్లో ఎ.ఎం.ఎస్.గౌతం, వి.రోహిత్, ఎం.స్వాతిప్రియ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల కోఆర్డినేటర్ జీవీఎస్ భగవాన్, ప్రిన్సిపల్ బి.హేమచంద్రరావు, అధ్యాపకులు ఎ.శ్రీదేవి, కన్నబాబు బహుమతులు అందజేశారు. వేపగుంట జడ్పీ పాఠశాలలో జరిగిన పోటీల్లో జి.అఖిల్, ఎస్.రోహిత్, సీహెచ్.ఈక్షిత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, ఉపాధ్యాయులు బి.హెచ్.సింహాచలం నాయుడు, ఎస్.అప్పలనాయుడు, ఎం.అప్పలనాయుడు బహుమతులు అందజేశారు.

వేపగుంట జడ్పీ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బహుమతులు అందుకున్న విజేతలతో ప్రధానోపాధ్యాయిని కమలకుమారి, తదితరులు

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తే ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టవద్దని సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ అన్నారు. పరవాడలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలంతా ప్రతిఘటించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు కనీసం 200 పనిదినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సీఐటీయూ ప్రతినిధులు పోతినాయుడు, ముత్యాలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ మెట్టపాలెం ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 8వతరగతి విద్యార్థిని **బి.యశస్విని** ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు ఏపీ యోగాసన స్పోర్ట్స్ ఆధ్వర్యంలో అనంతపురంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈమె ఈనెల 29 నుంచి జనవరి 2వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో యశస్వినిని ప్రధానోపాధ్యాయుడు వెంకట సురేశ్ అభినందించారు.

'ఆహార భద్రతా మిషన్'పై రైతులకు అవగాహన

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వనరుల కేంద్రం ఏడీ హరికృష్ణ

పినగాడి (పెందుర్తి), న్యూస్‌టుడే: రాబోయే రోజుల్లో దేశంలో రాగులకు గిరాకీ పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు రాగి పంటను విస్తరించాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకుడు జి.హరికృష్ణ పేర్కొన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ పథకంలో భాగంగా మంగళవారం పెందుర్తి మండలం పినగాడి, పెదగాడి గ్రామాల్లో రాగి పంటపై అవగాహన సదస్సులు జరిగాయి. వ్యవసాయ శాఖ జిల్లా సహాయ సంచాలకులు మాణిక్యాంబ, మండల వ్యవసాయాధికారి చంద్రావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హరికృష్ణ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఇంద్రావతి అనే రకాన్ని అందించిందని, ఈ రకం 13 నుంచి 14 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందని పేర్కొన్నారు.

కాలనీల్లో శ్రమదానం

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ పరిసర ప్రాంతాల్లో జేడీ ఫౌండేషన్, విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు సంయుక్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి శ్రమదానం చేశారు. నరవ ఉమామహేశ్వర స్వయంభూ దేవాలయం పరిసర ప్రాంతాలు, సమీప కాలనీల్లో శ్రమదానం చేసి వ్యర్థాలు తొలగించారు. అనంతరం ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. నిర్వాహకులు ఆదిల్, ప్రదీప్‌వర్మ, వీరునాయుడు తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో చినముషిడివాడ ద్రోణంరాజునగర్‌లో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మంగళవారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఎన్ఎస్ఎస్ పీవో సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు పార్కు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ప్లాస్టిక్ వినియోగానికి వ్యతిరేకంగా ర్యాలీ చేపట్టారు.

సేకరించిన వ్యర్థాలతో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, జేడీ ఫౌండేషన్ సభ్యులు

బాల్య వివాహాలు అరికట్టడంలో సర్పంచులదే కీలకపాత్ర

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.సూర్యలక్ష్మి

సబ్బవరం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను అరికట్టడంలో సర్పంచులదే కీలకపాత్ర అని జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ సాధికారత అధికారిణి ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. సబ్బవరం ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం బాల్యవివాహాలను అరికట్టడంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సీడీపీవో వి.లలితకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.చిన్నికృష్ణ మాట్లాడుతూ ఈ సమస్య సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలన్నారు. వధూవరుల వయసు 18-21 సంవత్సరాలు దాటి ఉండాలన్నారు. దీనిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎంఈవో ఎం.రవీంద్రబాబు, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

డీఈవో ఆకస్మిక తనిఖీ

సబ్బవరం పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న డీఈవో అప్పారావునాయుడు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం అగ్రహారం ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖాధికారులకు సూచించారు.

కమనీయం.. నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో మంగళవారం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 'లీప్ టీచర్స్ టోర్నమెంటు' పోటీల్లో పెందుర్తి మండలానికి చెందిన ఉపాధ్యాయినులు సత్తా చాటారు. నగరంలోని కైలాసగిరి పోలీసు మైదానంలో జరిగిన విశాఖ డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో పెందుర్తి మండలం జట్టు.. విజేతలుగా నిలిచినట్లు పెందుర్తి ఎంఈవో, టోర్నీ ఇన్‌ఛార్జి టి.మధుమూర్తి తెలిపారు. క్రికెట్‌లో ములగాడ మండలం పురుషుల జట్టు విజయం సాధించినట్లు వివరించారు. విజేతలకు విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ చేతుల మీదుగా ట్రోఫీలు ప్రదానం చేశారు. ఈ జట్లు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటాయని మధుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు మైదానం ఆర్‌ఐలు రామకృష్ణ, అరవింద్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి టి.నాగేశ్వరరావు, పీడీలు శేషుబాబు, చినదేముళ్లు, సత్యకుమార్, భాస్కర్, రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న డీఈవో ప్రేమకుమార్, తదితరులు

అలరించిన సాంస్కృతిక వేడుక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సిటూ మహాసభలను పురస్కరించుకుని పెదగంట్యాడ అయ్యన్నపాలెంలో మంగళవారం రాత్రి సాంస్కృతిక వేడుక, ఉక్కు పోరాట ఎగ్జిబిషన్ నిర్వహించారు. కోలాటాలు, ఆటపాటలతో కళాకారులు సందడి చేశారు. సిటూ జాతీయ నాయకుడు రామారావు, జోన్ నాయకులు డి.వెంకటరావు, పాల అప్పలరెడ్డి, జి.శ్రీనివాసరావు, జి.పెంటారావు, సీహెచ్ రాముడు, కణితి అప్పలరాజు మాట్లాడారు. మహాసభలు విజయవంతం చేయాలని వీరు కోరారు.

కోలాటం బృందాన్ని అభినందిస్తున్న సీపీఎం, సిటూ నాయకులు

వైభవంగా నృసింహ హోమం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహగిరిపై నృసింహ హోమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు సుదర్శన మూర్తిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ కల్యాణ మండపంలోని యాగ మండపం ఎదుట అధిష్ఠింపచేశారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపి హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. భక్తులు హోమగుండం ప్రదక్షిణ చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

ఆండాళ్ అమ్మవారికి హారతిస్తున్న అర్చకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలోని పలు దేవాలయాల్లో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టారు. వేంకటాద్రిపై కొలువైన శ్రీనివాసుడి సన్నిధిలో మధ్యాహ్నం 12.50 గంటల నుంచి ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు గోపూజ, విష్వక్సేన ఆరాధన తదితర పూజలతో ఉత్సవాలు ప్రారంభించారు. ఆండాళ్ అమ్మవారికి హారతులిచ్చి తిరుప్పావై తొలి పాశురాన్ని విన్నపం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిరుప్పావై పాశుర పారాయణం చేశారు. బుధవారం వేకువజామున 4.30 గంటల నుంచి తిరుప్పావై సేవా కాలం జరుగుతుందని అర్చకులు తెలిపారు. ★ సుజాతనగర్‌లోని హరిహర క్షేత్రంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మధ్యాహ్నం 12.58 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు ముప్పిరాల అనంతాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీవారికి విశేష ఆరాధనలు చేపట్టారు. తిరుప్పావై తొలి పాశురాన్ని విన్నపం చేశారు.

సుజాతనగర్ హరిహర క్షేత్రంలో..

తిరుప్పావై సేవాకాలంలో పాల్గొన్న భక్తులు

వేపగుంట, న్యూస్‌టుడే: నాయుడుతోట రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈవో బండారు ప్రసాదు, అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ప్రారంభించారు. చింతలగ్రహారం కృష్ణాలయంలో ఆలయ ధర్మకర్త ఆళ్ల తాతారావు ఆధ్వర్యంలో; లక్ష్మీపురం పోర్టుకాలనీ కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలోనూ ఈ వేడుకలు నిర్వహించారు. ప్రతీ ఆలయంలో నెల రోజులపాటు ఈ వేడుకలు జరగనున్నాయి. ఉదయం 5 గంటల నుంచి ఆలయంలో సేవాకాలం, తిరుప్పావై ప్రవచనాలు జరుగుతాయని ఆలయ కమిటీలు తెలిపాయి.

పూజల్లో పాల్గొన్న ఈవో బండారు ప్రసాదు, భక్తులు

లక్ష్మీపురం పోర్టుకాలనీలో..

SRI AUROBINDO Ideal High School
Affiliated to CBSE -New Delhi No.130762
Opp. Police Quarters,Ukkunagaram, Visakhapatnam Steel Plant, Visakhapatnam-530031.
Ph: 0891-2518125, 288-6752, Mobile : 7702727888,, 9949454939
email: aurobindoidealhighschool@gmail.com website : sriaurobindoidealhighschool.in
Admission Notification
Admission applications are being issued from 15-12-2025 onwards for the academic year 2026-27 in the school office to the classes Balvatika to X std. Limited seats are available. Interested and eligible candidates can apply as per the rules & norms of CBSE, New Delhi to the undersigned on or before 20-01-2026.
Office Timings : 9:00AM to 5:00PM on all working days
PRINCIPAL

(c) eenadu

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గజేశ్- అఖండ-2
రామలక్ష్మి- అఖండ-2
తాతా- మోగ్లీ
సప్తగిరి- ఆంధ్రా కింగ్ తాలూకా

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

పెదవాల్తేరు: అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నేత గుడివాడ అమర్‌నాథ్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే విషయం అమర్‌నాథ్ విస్మరిస్తున్నారన్నారు. భూముల కేటాయింపు పారదర్శకంగా జరుగుతోందని, వైకాపా నాయకులు పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

భీమిలి

నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నర్సింగ్ కోర్సులు చేసిన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి టి.చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎస్.సి. నర్సింగ్, జి.ఎన్.ఎం. కోర్సులు పూర్తిచేసి 18 నుంచి 40ఏళ్ల ఎస్సీ, ఎస్టీ మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల వారికి ఆరు నెలల పాటు జర్మనీ భాషలో శిక్షణ ఇస్తారన్నారు. మధురవాడ పరదేశిపాలెంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహంలో శిక్షణతో పాటు వసతి కల్పిస్తారని చెప్పారు. ఎంపికైనవారికి నెలకు రూ.2.40 లక్షల నుంచి రూ.3.10 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. వివరాలకు 90301 08030 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

● నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పద్మనాభం, న్యూస్‌టుడే: రేవిడి విద్యుత్ సబ్‌స్టేషన్ కోరాడ ఫీడర్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జగన్నాథరావు తెలిపారు. నిర్వహణ పనుల కారణంగా వెంకటాపురం, మజ్జివలస, కోరాడ, అన్నంపేట, గెద్దపేట, బొత్తపేట, బుద్ధివలస, బీఆర్.తాళ్లవలస తదితర గ్రామాలకు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

● 20న మండల సర్వసభ్య సమావేశం

పద్మనాభం, న్యూస్‌టుడే: ఈ నెల 20వ తేదీన పద్మనాభం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

● పాఠశాలకు తాగునీటి సౌకర్యం

చిప్పాడ(తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలంలోని చిప్పాడ దివీస్ లేబొరేటరీస్ యాజమాన్యం చిననాగమయ్యపాలెం మత్స్యకార గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు తాగునీటి సౌకర్యం కల్పించింది. సీఎస్ఆర్ నిధులు రూ.70వేలతో ఏర్పాటు చేసిన సబ్‌మెర్సిబుల్ మోటారు, పైపులు, కొళాయిలను ఆ సంస్థ సీఎస్ఆర్ అధికారులు ఎ.శ్రీనివాస్, కె.నర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● నేడు మండల తెదేపా సమావేశం

పద్మనాభం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహం ఆవరణలో ఉదయం పది గంటలకు జరగనున్న ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల తెదేపా నాయకులు హాజరుకావాలని కోరారు.

● రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలికి చెందిన అంతర్జాతీయ వెటరన్ క్రీడాకారిణి కందుకూరి లావణ్య రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటి జనవరి 28న త్రివేండ్రంలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. నెల్లూరులో ఈనెల 10, 11 తేదీల్లో 44వ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు కందుకూరి లావణ్య హాజరై 60 ఏళ్లు పైబడిన మహిళల విభాగంలో 800 మీటర్లు, 200 మీటర్ల పరుగు పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాలు సాధించారు. అలాగే 300 మీటర్ల హర్డిల్స్, 400 మీటర్ల రిలేలో రజత పతకాలు కైవసం చేసుకున్నారు. 15 ఏళ్లుగా ఈమె వివిధ స్థాయిల్లో జరిగిన పోటీల్లో పాల్గొంటూ వరుసగా పతకాలు సాధిస్తున్నారు. గతంలో అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలు పొందారు. ఈ సందర్భంగా లావణ్యను స్థానిక క్రీడాకారులు అభినందించారు.

పోటీల్లో పసిడి పతకం అందుకున్న లావణ్య

● టెట్‌కు 92 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాకు సంబంధించి మంగళవారం 13 కేంద్రాలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1501 మంది అభ్యర్థులకు 1381మంది (92 శాతం) హాజరయ్యారని డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. తాను నాలుగు కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక కేంద్రాన్ని సందర్శించినట్లు చెప్పారు.

● అసిస్టెంట్ మెకానిక్ ఉద్యోగాలకు ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వాల్తేరు ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మెకానిక్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నామని డిపో మేనేజర్ కె.సుధాకరరావు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఐటీఐ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 20 లోపు దరఖాస్తు చేయాలన్నారు. ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన గ్యారేజీలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 99592 25590 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

కాలనీల్లో అంధకారం

కొమ్మాది, న్యూస్‌టుడే: వీధి దీపాల నిర్వహణ జీవీఎంసీ గాలికి వదిలేసింది. దీంతో పలు కాలనీల్లో అంధకారం అలుముకుంటోంది. జీవీఎంసీ జోన్-2 పరిధిలోని 5, 6, 7, 8 వార్డుల్లో వీధిదీపాలు ఎప్పుడు వెలుగుతాయో, ఆరిపోతాయో తెలియని పరిస్థితి. కొన్ని కాలనీల్లో ఉదయం వేళ వెలుగుతుండగా, మరి కొన్ని చోట్ల అసలు వెలగడం లేదు. ఇటీవల జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గ్రీవెన్స్ ఏర్పాటు చేయగా ఎక్కువగా వీధిదీపాల నిర్వహణ సక్రమంగా లేదని, కాలనీల్లో వెలుగులు ప్రసరింపజేయడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై ఆగ్రహించిన ఎమ్మెల్యే వెంటనే ఆయా కాలనీల్లో వీధిదీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అయినా అధికారుల్లో చలనం లేదు. కొమ్మాది కూడలి నుంచి [illegible] వెళ్లే మాస్టర్‌ప్లాన్ రహదారిలో సెంట్రల్ లైటింగ్ పడకేసింది. ఆ మార్గంలో ఆకతాయిలు రాత్రివేళ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొమ్మాది మాస్టర్‌ప్లాన్ దారిలో రాత్రివేళ వెలగని సెంట్రల్ లైటింగ్

ప్రతిభ చాటి..బహుమతులు గెలిచి..!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

మధురవాడ, న్యూస్‌టుడే: మిధిలాపురి వుడా కాలనీలోని సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలు, జనరల్ నాలెడ్జ్ తదితరాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోటీతత్వం ప్రదర్శించారు. ఎ.గీతిక(9వ తరగతి), పదో తరగతి విద్యార్థులు ఇ.సూర్యవరుణ్, జె దీక్షిక్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు కరెస్పాండెంట్, ప్రిన్సిపల్ ఎం.ఎన్.కుమారి, ఉపాధ్యాయిని పి.ఉదయశ్రీ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ ఎం.ఎన్.కుమారి తదితరులు

వైభవంగా నృసింహ హోమం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహగిరిపై నృసింహ హోమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు సుదర్శన మూర్తిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ కల్యాణ మండపంలోని యాగ మండపం ఎదుట అధిష్టింప చేశారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపి హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. భక్తులు హోమగుండం ప్రదక్షిణ చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ప్రత్యేక అలంకరణలో స్వామి, అమ్మవార్లు

కమనీయం.. నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాద్రి అప్పన్న స్వామి దేవాలయంలో మంగళవారం నిత్య కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని శోభాయమానంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు.

తోపుడు బండ్ల కార్మికుల నిరసన

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ అధికారులు తోపుడు బండ్లను తొలగించడం సరికాదని వర్తకులు మంగళవారం నిరసన తెలిపారు. జీవీఎంసీ జోన్-2 కార్యాలయం అంబేడ్కర్ విగ్రహం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. నాయకులు డి.అప్పలరాజు, పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన కార్మికులు తోపుడు బండ్లు పెట్టుకుని జీవిస్తుంటే ఆపరేషన్ లంగ్స్ పేరిట దుకాణాలను తొలగిస్తుండటం దారుణమన్నారు. తమ సమస్యను విన్నవించుకుందామని జోనల్ కార్యాలయానికి వస్తే ఏ అధికారి లేరని ఆవేదన చెందారు. వినతిపత్రాన్ని జోనల్ కార్యాలయంలో జెడ్సీ గది గోడకు అతికించారు. నాయకులు వై.ధనుర్జి, బి.కిషోర్, బి.సునీత, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న తోపుడు బండ్ల కార్మికులు

భీమిలి తీరంలో తాబేళ్ల కళేబరాలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి తీరంలో మృతి చెందిన తాబేళ్లు మంగళవారం ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. ఆ ప్రాంతంలో ఉదయం నడిచేవారు ఇలాంటి ఎనిమిది తాబేళ్లు, ఒక డాల్ఫిన్ చేపను గమనించి జీవీఎంసీ సిబ్బంది దృష్టికి తీసుకొచ్చారు. పారిశుద్ధ్య సిబ్బంది వాటిని తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

టిడ్కో లబ్ధిదారులకు 'ఈజీ హోమ్‌లోన్'..!

పీఎంపాలెం, న్యూస్‌టుడే: నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో నివాసాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. సిబిల్ స్కోర్ తక్కువగా ఉండటంతో గతంలో బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రాలేదు. దీంతో అర్హులకు ఆయా నివాసాలను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడంలో జాప్యం చోటు చేసుకుంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం, అధికారుల చొరవతో పలు ప్రైవేటు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు రుణాలిచ్చేందుకు ముందుకు వచ్చాయి.

★ జోన్-2 పరిధిలోని లబ్ధిదారులకు జిల్లాలో పలు చోట్ల టిడ్కో నివాసాలు గతంలో మంజూరయ్యాయి. మొత్తం 497 మంది టిడ్కో ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. వీరిలో 270 మందికి అగనంపూడి, పద్మనాభనగర్(పెందుర్తి), దబ్బంద, కొమ్మాది ప్రాంతాల్లో మంజూరు చేశారు. ప్రస్తుతం సంబంధిత ప్లాట్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టిడ్కో గృహాల లబ్ధిదారులు

★ **ప్రైవేటు బ్యాంకుల సుముఖత...:** సిబిల్ స్కోర్ తక్కువ, 50 ఏళ్ల వయస్సు పైబడి, మగ పిల్లలు లేని లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలివ్వడం లేదు. దీంతో ప్రభుత్వం, అధికారుల చొరవ మేరకు ఐఐఎఫ్ఎల్, వాస్తు, ఈజీ ఫైనాన్స్ సంస్థలు రుణాలు ఇచ్చేందుకు ఇప్పుడు ముందుకొచ్చాయి. 'ఈజీ హోమ్ లోన్' పథకంలో భాగంగా సిబిల్ స్కోర్‌ను ప్రామాణికంగా చూడకుండా ఫ్లాట్లను ఆస్తిగా పరిగణిస్తూ రుణాలు అందించనున్నారు. ఇటీవల టిడ్కో గృహాల లబ్ధిదారులకు పీఎంపాలెంలోని జీవీఎంసీ కల్యాణ మండపంలో బ్యాంకర్లు, ఫైనాన్స్ సంస్థల ఉద్యోగులు, జోన్-2 ఏపీడీ వై.శ్రీరామ్ తదితర అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసి రుణాల అందజేతపై అవగాహన కల్పించారు.

ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వివిధ మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో ఆనందపురం జట్టు విన్నర్స్ ట్రోఫీలను కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జీవీఎంసీ స్టేడియంలో రెండు రోజులపాటు పురుషులకు క్రికెట్ పోటీలు, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. పురుషులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఆనందపురం జట్టు విన్నర్స్‌గా, చినగదిలి జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. మహిళలకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో ఆనందపురం జట్టు విన్నర్స్‌గా, భీమిలి జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ముగింపోత్సవంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందించారు. ఇందులో విన్నర్స్‌గా నిలిచిన జట్లు త్వరలో జిల్లాస్థాయిలో జరగనున్న పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆర్జేడీ కె.విజయభాస్కర్, డీఈఓ ఎన్.ప్రేమకుమార్, కార్పొరేటర్ జి.చిన్నికుమారిలక్ష్మి, ఎంఈఓలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆనందపురం పురుషుల జట్టుకు ట్రోఫీ అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం

కొమ్మాది, న్యూస్‌టుడే: అన్నంరాజునగర్‌లోని శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 30న వైకుంఠ ద్వారదర్శనం, 2న గజలక్ష్మి అమ్మవారికి, 3న లక్ష్మీనారాయణులకు అభిషేకాలు చేస్తామన్నారు. భోగి రోజున శ్రీ గోదారంగనాథస్వామి కల్యాణం జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు అన్నంరాజు సత్యనారాయణమూర్తి, రమాదేవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

అలంకరణలో లక్ష్మీనారాయణులు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం ఉప దేవాలయం శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం సంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు శ్రీవారికి విశేష పూజలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారిని పట్టు పీతాంబరాలు, ఆభరణాలతో అలంకరించి వేదికపై ఆశీనులను చేశారు. తిరుప్పావై తొలి పాశురం విన్నవించారు.

ప్రత్యేక అలంకరణలో గోదాదేవి అమ్మవారు

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి వారి ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం చేపట్టారు. కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సాగర తిరుమల క్షేత్రంపై వెలసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రతీరోజు తిరుప్పావై సేవాకాలం అనంతరం గోదా అమ్మవారికి అష్టోత్తర సువర్ణ శతనామార్చన నిర్వహిస్తారు. విశేష ఆరాధనలు, పాశుర విన్నపం చేస్తారు. ఈ వేడుకల్లో భక్తులు పాల్గొనాలని దేవాలయ ప్రధాన అర్చకుడు జి.అప్పలాచార్యులు కోరారు.

శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి

మహాత్మా.. మన్నించు

ఆర్‌హెచ్ కాలనీలో గాంధీ విగ్రహం వద్ద కుప్పగా వేసిన చెత్త

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చే మహాత్మాగాంధీ ఆలోచనల నుంచి పుట్టిన స్వచ్ఛ భారత్ లక్ష్యం కనుమరుగవుతోంది. ఆరోవార్డు పరిధి ఆర్‌హెచ్‌కాలనీ నూకాలమ్మ ఆలయం ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రతి రోజు స్థానిక నివాసాల నుంచి ప్రజలు చెత్తను తీసుకు వచ్చి విగ్రహం పక్కన కుప్పలుగా వేస్తున్నారు. దీంతో ఈ ప్రదేశం మినీ డంపింగ్‌యార్డులా తయారైంది. దీనిపై వార్డు పారిశుద్ధ్య విభాగం అధికారులు దృష్టి సారించి బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నిరోధించాలని పలువురు కోరుతున్నారు.

గ్రామాల్లో ప్రత్యేక పూజలు

తగరపువలస, న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస గ్రామ దేవత శ్రీరాసపోలమ్మతల్లిని మంగళవారం ప్రత్యేకంగా అలంకరించారు. లిల్లీ పూలు, వివిధ రకాల బంతి పూలతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఇదే గ్రామంలోని అభయాంజనేయ స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు.

రాసపోలమ్మతల్లి... అభయాంజనేయస్వామి

ఇరుకైన రోడ్లు... వాహనదారుల ఇక్కట్లు

★ విస్తరించరు..ఆక్రమణలు తొలగించరు ★ రద్దీ సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస కూడలి నుంచి నియోజకవర్గ కేంద్రమైన భీమిలికి వెళ్లే రహదారిలో ట్రాఫిక్ రద్దీ పద్మవ్యూహాన్ని తలపిస్తోంది. ఉదయం ఏడు నుంచి పది గంటల మధ్య సాయంత్రం ఐదు నుంచి ఏడు గంటల వరకు ఈ మార్గంలో ప్రయాణం నరకప్రాయంగా ఉంటుంది. రోడ్డుపై విచ్చలవిడిగా ఉన్న ఆక్రమణలు తొలగించకపోవడం, ఎప్పట్నుంచో ప్రతిపాదనలు ఉన్నా విస్తరించకపోవడంతో ఈ సమస్య తలెత్తుతోందని పట్టణ వాసులు వాపోతున్నారు.

తగరపువలస రహదారిలో ఇలా...

రద్దీకి తగ్గట్టుగా రోడ్డు విస్తరణ ఏదీ!

20 ఏళ్ల కిందట విస్తరించిన తగరపువలస-భీమిలి రోడ్డు చాలా వరకూ ఆక్రమణలకు గురైంది. ఆపరేషన్ లంగ్స్ పేరిట హడావుడి చేసిన యంత్రాంగం ఈ రహదారిలో కాల్వలు, రోడ్డు ఆక్రమించి ముందుకు వచ్చినా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. భోగాపురం విమానాశ్రయానికి సమీప పట్టణమైన తగరపువలసలోని ప్రధాన రహదారులను 150 నుంచి 200 అడుగుల మేర విస్తరించాలని చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. కొద్ది నెలల కిందట ఈ రోడ్డును 60 అడుగుల మేర విస్తరించాలని నిర్ణయించినా ఆ ప్రతిపాదన కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడ చందానే మిగిలింది.

తాత్కాలిక చర్యలు శూన్యం:

నిత్యం పట్టణాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటైన ట్రాఫిక్ అంశాన్ని తాత్కాలికంగా పరిష్కరించేందుకు యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టడంలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. కూడలి నుంచి ఇటు విశాఖకు, అటు విజయనగరం, శ్రీకాకుళం, మరోవైపు భీమిలికి వెళ్లే మార్గాలను గతంలో 30 అడుగుల నుంచి 40 అడుగుల మేర విస్తరించినా ఇవన్నీ ఆక్రమణలకు గురయ్యాయి. రహదారి వెంబడి ఉన్నవారు వాణిజ్య కార్యకలాపాలు, దుకాణాల కోసం జీవీఎంసీ డ్రైన్లపై నిర్మాణాలు చేయడంతో పాటు ప్రధాన రోడ్లను సగానికి సగం ఆక్రమించారు. దీంతో రోడ్డు ఇరుకై ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

త్వరలోనే రోడ్ల విస్తరణ: తగరపువలస - భీమిలి రోడ్డును త్వరలోనే విస్తరించనున్నాం. దీనికి సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. విస్తరణలో తొలగించే కట్టడాలకు పరిహారం తదితర అంశాలపై స్థానికులతో పలు దఫాలు చర్చించాం. అనుమతులు రాగానే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించనున్నాం. – రామకృష్ణ (సహాయ పట్టణ ప్రణాళికాధికారి–జోన్–1)

రేవళ్లపాలెం రహదారికి ఎట్టకేలకు మోక్షం

అభివృద్ధి చేసిన రహదారి

కొమ్మాది, న్యూస్‌టుడే: రేవళ్లపాలెం మాస్టర్‌ప్లాన్ రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. గతంలో కొద్ది పాటి వర్షాలకే రహదారిపై గుంతలు పడి చెరువును తలపించేది. గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో ఆ రహదారి మరింత అధ్వానంగా మారింది. ఈ సమస్యపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం రావడంతో ఆ రహదారిపై ప్రత్యేక దృష్టిసారించింది. అసంపూర్తిగా నిలిచిపోయిన రహదారిని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇటీవల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రెండు రోజుల నుంచి శరవేగంగా పనులు చేస్తున్నారు. తారురోడ్డు వేస్తూ అందంగా తీర్చిదిద్దుతున్నారు.

బీఆర్టీఎస్ బాధితులపై అసత్య ప్రచారం తగదు

అడివివరం (సింహాచలం), న్యూస్‌టుడే: సింహాచలం బీఆర్టీఎస్ కారిడార్‌లోని అడివివరం గ్రామ బాధితులకు ఇటీవల ప్రభుత్వం ఉపశమనం కలిగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ అసత్య ప్రచారం చేయడం తగదని 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం నరసింహం ఆధ్వర్యంలో కూటమి నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అడివివరం గ్రామస్థులను ఆక్రమణదారులుగా ఆరోపించడాన్ని ఖండించారు. కమిటీ ద్వారా బాధితులను గుర్తించి జీవో జారీ చేస్తే మూర్తియాదవ్‌కు వచ్చిన అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బాధితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన, భాజపా నాయకులు పంచదార్ల శ్రీనివాస్, మజ్జి సూరిబాబు, రచ్చా ఆనంద్ శ్రీనివాస్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్పొరేటర్ పీవీ.నరసింహం, కూటమి నాయకులు

గీతం ఆసుపత్రికి రెండు పార్థివ దేహాలు అప్పగింత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: డాక్టర్ రామన్న ఛారిటబుల్ ట్రస్ట్ (కర్ణాటక) సమక్షంలో మంగళవారం ఆ రాష్ట్రానికి చెందిన నిర్మల పుండరిక రాయిబాగి(69), కలపు యల్లప్ప ఇంగడల్లి(83)ల పార్థివ దేహాలను గీతం ఆసుపత్రికి అప్పగించారు. ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ మహంతేష్ రామన్నవార్ మాట్లాడుతూ శరీరదానంపై అందరికీ అవగాహన అసరమన్నారు. 2010లో తన తండ్రి పార్థివ దేహాన్ని ఆసుపత్రికి అప్పగించామన్నారు. గీతం వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, శరీర నిర్మాణశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పద్మిని, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమణరావు తదితరులు శరీర దానానికి ముందుకొచ్చిన ఆయా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

నివాళులర్పిస్తున్న వైద్యులు, విద్యార్థులు

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరాలు

కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రీ కళాశాల విద్యార్థులు

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం యూనిట్-2 ఆధ్వర్యంలో సోమన్నపాలెం, యూనిట్-1 ఆధ్వర్యంలో పాత పరదేశిపాలెం గ్రామాల్లో పదిరోజులుగా నిర్వహించిన సేవా శిబిరాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా తలపెట్టిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు హాజరై మాట్లాడారు. ఈ శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. మాజీ సర్పంచులు బోర బంగారెడ్డి, దుంప నర్సింహమూర్తి, నారు ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక నోటీసు

నా క్లయింట్స్ అయిన 1. శ్రీ వాసిపల్లి సురేష్ కుమార్ రెడ్డి తండ్రి హరిశ్చంద్రారెడ్డి, శ్రీహరినగర్, పుచ్చకాయల సుబ్బారెడ్డి లేఅవుట్, నెల్లూరు-3 మరియు 2. నాగేశ్వరరెడ్డి బొమ్మవరం తండ్రి మునీశ్వరరెడ్డి, రాజంపేట, కడపజిల్లా అనువారలు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా: నా క్లయింట్స్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీమతి సంగరు శారదా భర్త ఎస్.గోపాలకృష్ణ D/o A.S. ప్రసాదరావు (లేట్), ప్లాటు నెం. 397, డిఫెన్స్ కాలనీ, సైనిక్‌పూరి పోస్ట్, సికింద్రాబాద్, తెలంగాణ అనువారి వద్ద నుండి తే 30–12–2024దిన స్థిరాస్తి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. అదే సమయములో సదరు సంగరు శారదా గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింట్స్‌కి స్వాధీనపరిచివున్నారు. మరియు సదరు సంగరు శారదా గారు నా క్లయింట్స్ పేరిట GPA చేసివున్నారు. కావున ఎవ్వరైనా క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు సంగరు శారదా గారి వద్ద నుండి కొనుగోలు చేసినచో వారికి ఎలాంటి హక్కులు సంక్రమించవు. నా క్లయింట్స్ మీద బద్ధగించవు. అట్లు ఎవ్వరైనా కొనుగోలు చేసినచో నా క్లయింట్స్ అట్టి వారి మీద సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామంలోని సర్వే నెం. 101/3రు (LPM 1554) విస్తీర్ణం యు.2–47 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: సోమి ఎస్టేట్స్ & హౌస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన భూమి, దక్షిణం: రాస్తా, పడమర: సోమి ఎస్టేట్స్ & హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులకు చెందిన భూమి, ఉత్తరం: సోమి రాజికి చెందిన భూమి. యీ హద్దులలోని యు.2–47 సెంట్లు లేక 0.999 హెక్టార్ల భూమి అన్ని సౌలభ్య హక్కులతో సహా.

జి.ఎస్.ఆర్. రవితేజరెడ్డి, B.Com., L.L.B., L.L.M.,
అడ్వకేట్, పిరమిడ్ దగ్గర, లెక్చరర్స్ కాలనీ, మాగుంట లేఅవుట్ ఉత్తరం,
నెల్లూరు–3. సెల్: 70134 55477

(c) eenadu

విశాఖ తూర్పు

23న వాణిజ్య దుకాణాల వేలం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-3 పరిధిలో ఖాళీగా ఉన్న వాణిజ్య దుకాణాలు, సామాజిక భవనాలకు ఈనెల 23న వేలంపాట నిర్వహిస్తున్నట్లు జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంవీపీకాలనీ వాణిజ్య సముదాయంలోని 10 నుంచి 16వరకు దుకాణాలు, డైమండ్‌పార్కు సమీప వాణిజ్య సముదాయంలోని 9వ దుకాణం, జగ్గారావు బ్రిడ్జి సమీప వాణిజ్య సముదాయంలోని 6వ దుకాణం, బి.టి.ఆర్.కాలనీ, రెల్లివీధిలోని సామాజిక భవనాలను మూడేళ్లపాటు లీజుకు ఇవ్వడానికి ఈ వేలంపాట జరుగుతుందన్నారు. ఆశీల్‌మెట్ట జోన్-3 కార్యాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, వివరాలకు కార్యాలయ పర్యవేక్షకులను సంప్రదించాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నేత గుడివాడ అమర్‌నాథ్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనే విషయం అమర్‌నాథ్ విస్మరిస్తున్నారన్నారు. భూముల కేటాయింపు పారదర్శకంగా జరుగుతోందని, వైకాపా నాయకులు పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే ప్రజలే తిప్పికొడతారని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: తెన్నేటిపార్కు నుంచి సీతకొండ మలుపు వరకు బీచ్‌రోడ్డులో కుక్కలు ఎక్కువగా ఉంటున్నాయి. ఉదయం నడకకు వచ్చేవారిని కరిచేస్తున్నాయి. – దయాసాగర్, నడకసంఘం ప్రతినిధి. ✓: కుక్కల నియంత్రణ చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ రాజారవికుమార్, పశు సంవర్థక అధికారి.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పదోవార్డు నేతాజీనగర్ నుంచి పాతడెయిరీఫారం కూడలికి వచ్చే ప్రధాన గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దోమలు, పందులకు ఆవాసంగా మారుతున్నాయి. – సువ్వాడ అప్పలనాయుడు, నేతాజీనగర్. ✓: తగిన చర్యలు తీసుకుని సమస్య లేకుండా చూస్తాం. – శివస్వామినాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: సీబీఐ డౌన్లో చెత్త పేరుకుపోయింది. దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయి. – రామ్‌కుమార్, స్థానికులు ✓: తక్షణమే సిబ్బందితో చెత్తను తొలగిస్తాం. –గోవింద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 15వ వార్డు పాతవెంకోజీపాలెం కాలువల్లో పూడిక తొలగించడంలేదు. దుర్వాసన తట్టుకోలేకపోతున్నాం. – రాంప్రసాద్, పాతవెంకోజీపాలెం ✓: వెంటనే కాలువల్లో పూడిక తీయిస్తాం.– కిషోర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు ధారపాలెంలో రాత్రుళ్లు కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. – రామారావు, ధారపాలెం. ✓: సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు

స్పందనకు వందనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పెదవాల్తేరు రాజీవ్‌నగర్, ఇందిరానగర్ మీదుగా వెళ్లే ప్రధాన గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదల కావడం లేదని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సహాయ వైద్యాధికారి స్పందించారు. జేసీబీతో గెడ్డలోని వ్యర్థాలు తొలగించి మురుగుపారుదల అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 22వ వార్డు న్యూరేసపువానిపాలెం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడంలేదని మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వర్క్ఇన్‌స్పెక్టర్ ఆశ స్పందించారు. తక్షణమే సిబ్బంది చేత వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

'పది'లో శతశాతం లక్ష్యంగా..!

✦ గురుకులాల్లో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
✦ నాలుగు గ్రూపులుగా విభజించి బోధన

ఆరిలోవ, న్యూస్‌టుడే: సంక్షేమ వసతిగృహాల్లో ఉంటూ పదో తరగతి చదువుతున్న విద్యార్థులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. వారి బాగోగులు చూడటం, చదివించడం, క్రమశిక్షణ, ఆరోగ్యం తదితర విషయాలన్నీ ప్రత్యేకంగా నియమించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (పీఈటీలు) చూస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు, నిపుణుల సూచనలు, సలహాల ప్రకారం విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని జిల్లా గురుకుల పాఠశాలల సమన్వయ అధికారిణి జి.గ్రేస్ తెలిపారు.

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులను బృందాలుగా చదివిస్తున్న ఉపాధ్యాయులు

సమయపాలన ఇలా..:

శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో 72 మంది విద్యార్థులు పదో తరగతి చదువుతున్నారు. వీరికి 24 గంటలూ ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటున్నారు. ఉదయం 5 గంటలకు నిద్ర లేచిన అనంతరం కాలకృత్యాలు, వ్యాయామం తర్వాత ధ్యాన తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం 6 నుంచి 8గంటల వరకు నిర్దేశిత పాఠ్యాంశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చదువుతున్నారు. 8 నుంచి 9 వరకు స్నానం, తర్వాత అల్పాహారం పూర్తి చేసి పాఠశాలకు వెళ్తున్నారు.

★ సాయంత్రం 3 నుంచి 5 వరకు రాయబోయే పరీక్షకు పునశ్చరణ జరుగుతోంది. 5 నుంచి 6 వరకు పరీక్ష పెడుతున్నారు. ఇందులో వచ్చిన మార్కులను 'లీప్ యాప్'లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఆయా మార్కుల ఆధారంగా విద్యార్థులను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా విభజించారు. సీ, డీ గ్రూపుల్లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నామని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సంపతిరావు లక్ష్మణరావు తెలిపారు. సిలబస్ పూర్తయిందని, ప్రస్తుతం పునశ్చరణ తరగతులు జరుగుతున్నాయన్నారు. డి గ్రూపు విద్యార్థులు సి, సి గ్రూప్ విద్యార్థులు బీ గ్రూపునకు చేరుకునేలా బోధిస్తున్నామన్నారు.

★ **అర్థమయ్యేలా బోధన:** గత ఏడాది శ్రీకృష్ణాపురం గురుకుల విద్యార్థులు 18 మంది ఫెయిలయ్యారు. నాడు విద్యార్థులు ఒకటి, రెండు సబ్జెక్టుల్లో తప్పారని ఈ ఏడాది అటువంటి తప్పిదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పి.మురళి తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాయాల్సి ఉందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు తెలుగు, ఆంగ్లంలలో బోధిస్తున్నామన్నారు. చివరిగా వారితోనే ఆంగ్లంలో పాఠాలు చెప్పిస్తున్నామని, తప్పుల్ని సరిదిద్ది మళ్లీ ఆ తప్పు రాకుండా అర్థమయ్యేలా చెబుతున్నామని తెలిపారు.

★ వెనుకబడిన విద్యార్థులను ఐదుగురి చొప్పున ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకుని చదివిస్తున్నారని, ఈ ప్రయోగం ఫలిస్తుందని ఆశిస్తున్నామని వైస్ ప్రిన్సిపల్ సంపతిరావు లక్ష్మణరావు తెలిపారు.

ఇంటర్ పరీక్షల్లో మార్పులపై అవగాహన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది ఫిబ్రవరి 23నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు 32పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రతినిధి బి.చాణిక్యుడు తెలిపారు. మంగళవారం ఏవీఎన్ కళాశాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు, గిరిజన, సాంఘిక సంక్షేమశాఖ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు ఇంటర్ పరీక్షల సంస్కరణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చాణిక్యుడు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో ఎన్‌సీఈఆర్టీ సిలబస్‌ను అమలు చేయడంతోపాటు ప్రశ్నపత్రాలను మార్చారన్నారు. 2026-27 విద్యాసంవత్సరంలో ద్వితీయ ఏడాది విద్యార్థులకు కూడా సిలబస్ మారుతుందన్నారు. కార్యక్రమంలో ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్, జిల్లా వృత్తివిద్య అధికారిణి పి.ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చాణిక్యుడు

యూజీడీ పనుల పరిశీలన

ఆరిలోవ, న్యూస్‌టుడే: శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 13వ వార్డు భగత్‌సింగ్‌నగర్‌లో చేపట్టిన భూగర్భ మురుగు వ్యవస్థ(యూజీడీ)పనులను పరిశీలించామని వార్డు తెదేపా అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు తెలిపారు. ఆరిలోవ ప్రాంతంలో జరుగుతున్న సిమెంటు రోడ్లు, కాలువలు నిర్మాణ పనులను పరిశీలించి ఫొటోలు తీసి ఎమ్మెల్యే కార్యాలయానికి పంపామన్నారు. కార్యక్రమంలో నాయకులు కె.సత్యనారాయణ, టి.బాలస్వామి, పి.నూకరాజు, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ నగర్‌లో పనులను పరిశీలిస్తున్న నాయకులు

అసిస్టెంట్ మెకానిక్ ఉద్యోగాలకు ఆహ్వానం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వాల్తేరు ఆర్టీసీ డిపోలో అసిస్టెంట్ మెకానిక్ ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతున్నామని డిపో మేనేజర్ కె.సుధాకరరావు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై ఐటీఐ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 20 లోపు దరఖాస్తు చేయాలన్నారు. ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన గ్యారేజీలో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు 99592 25590 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని కోరారు.

గెడ్డకు కొరవడిన రక్షణ

దర్పణం

ప్రధానగెడ్డకు లేని రక్షణగోడ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : పాతడెయిరీఫారం కూడలి పెట్రోలు బంకు వద్ద ప్రధానగెడ్డ అంచులు గతనెలలో కురిసిన వర్షాలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. పెట్రోలు బంకు నుంచి జూపార్కు, పెదవాల్తేరు వాహనాలు, ఇందిరానగర్, వెటర్నరీకాలనీలకు వచ్చే ప్రయాణికులు ఈ దారినే ఉపయోగిస్తుంటారు. రాత్రివేళల్లో విద్యుత్ వెలుగులు సరిగా లేకపోవడంతో పలువురు చోదకులు గెడ్డలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి గెడ్డకు రక్షణ గోడ నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నర్సింగ్ అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: నర్సింగ్ కోర్సులు చేసిన అభ్యర్థులకు జర్మనీలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి టి.చాముండేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎస్‌సి. నర్సింగ్, జి.ఎన్.ఎం. కోర్సులు పూర్తి చేసి 18 నుంచి 40ఏళ్ల వయస్సు గల మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల వారికి ఆరు నెలలపాటు జర్మనీ భాషలో శిక్షణ ఇస్తారన్నారు. మధురవాడ పరదేశిపాలెంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల వసతిగృహంలో శిక్షణతో పాటు వసతి కల్పిస్తారని చెప్పారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్న అభ్యర్థులకు జర్మనీలో నర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నెలకు రూ.2.40 లక్షల నుంచి రూ.3.10 లక్షల వరకు వేతనం ఉంటుందన్నారు. వివరాలకు 90301 08030 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రోలర్ స్కేటింగ్ విజేతలకు అభినందనలు

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: నగరంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో ఇసుకతోట ప్రాంతానికి చెందిన ఆకేలా మోహార, దేదీప్ పతకాలు సాధించారు. ఈ మేరకు మంగళవారం ఎస్‌ఆర్‌కేఆర్ సాయివిహార్ అపార్ట్‌మెంట్‌వాసులు ఆయా క్రీడాకారులను సత్కరించారు. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.జయరాం, కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి పండా పాల్గొన్నారు.

విజేతలతో ఎస్‌ఆర్‌కేఆర్ సాయివిహార్ అపార్టుమెంట్ వాసులు

103 అనధికార దుకాణాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, బడ్డీలను మంగళవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, అధికారులు తొలగించారు. రామాటాకీస్ ప్రాంతం, సత్యంకూడలి నుంచి సీతమ్మధార అల్లూరిసీతారామరాజు విగ్రహం వైపు వెళ్లే మార్గం, గురుద్వారా ప్రాంతాల్లోని సుమారు 103 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమంలో టీపీవో ప్రమీల, టీపీఎస్‌లు సాయిరాం, సూరిబాబు, సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రామాటాకీస్ వద్ద ఆక్రమణలను తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక సిబ్బంది

కూటమి ప్రభుత్వ పాలనలో పారదర్శకత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్-2025కు బలమైన మద్దతు ప్రకటిస్తున్నట్లు విశాఖ ఎంపీ శ్రీభరత్ తెలిపారు. మంగళవారం ఆయన పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఈ బిల్లు సమర్థమంతమైన పాలనకు, ఆధునిక, చురుకైన ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకమన్నారు. రాష్ట్రాల స్థాయిలో కూడా చట్టాలపై స్పష్టత, స్థిరత్వం అవసరమన్నారు. దీనికి ఆంధ్రప్రదేశ్‌ను ఉదాహరణగా ప్రస్తావించారు. గత రాష్ట్ర ప్రభుత్వంలో కొన్నిచట్టాలను ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, సరైన స్పష్టత లేకుండా రూపొందించడంతో ప్రజల్లో అయోమయం నెలకొందన్నారు. భూహక్కుల చట్టం సామాన్యులపై భారం మోపిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమస్యాత్మక చట్టాల సమీక్ష, విభేదాలను సృష్టించే నిబంధనలకు సవరణ, ప్రజాహితానికి విరుద్ధమైన చట్టాల రద్దు, పాలనలో పారదర్శకతపై దృష్టి పెట్టిందని పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో మాట్లాడుతున్న శ్రీభరత్

ఉత్సాహంగా ఉపాధ్యాయ క్రీడా పోటీలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: లీప్ టీచర్స్ టోర్నమెంట్ పేరుతో మంగళవారం విశాలాక్షినగర్ కైలాసగిరి ఏఆర్ క్రీడా మైదానంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. త్రోబాల్‌లో పెందుర్తి మండల ఉపాధ్యాయులు విజయం సాధించారని, క్రికెట్‌లో ములగాడ మండల ఉపాధ్యాయులు విజయం సాధించారని నిర్వాహకులు తెలిపారు. విజేతలకు డీఈఓ ప్రేమకుమార్ బహుమతులందించారు. డిప్యూటి డీఈఓ సోమేశ్వరరావు, ఏఆర్ ఆర్ఐ రామకృష్ణారావు, అరవింద్ కిషోర్, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి టి.నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు శేషుబాబు, చిన్నమ్మ, సత్యకుమార్, రమేష్‌నాయుడు, టోర్నమెంట్ ఇన్‌ఛార్జి మధుమూర్తి పాల్గొన్నారు.

విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులందిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాలి..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: అంతర వర్సిటీల హాకీ పోటీల్లో పాల్గొనే పురుషులు, మహిళల జట్ల ఎంపిక మంగళవారం ఏయూ వ్యాయామ విభాగ క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎంపికైన జట్లు జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటాయన్నారు. విభాగ సంచాలకులు విజయ్‌మోహన్ మాట్లాడుతూ జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొనే ఏయూ జట్లు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. పలు కళాశాలల క్రీడా సంచాలకులు వై.శ్రీనివాసరావు, లక్ష్మణ్‌రెడ్డి, దుర్గారావు, దిలీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్.విజయమోహన్, ఆచార్య ఎ.పల్లవితో క్రీడాకారులు

ఏయూ సమాచారం

'సింబయాసిస్' నరేష్‌కుమార్‌కు ఏయూ డాక్టరేట్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: సింబయాసిస్ టెక్నాలజీస్ సీఈఓ ఓరుగంటి నరేష్‌కుమార్‌కు ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ లభించింది. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు పర్యవేక్షణలో 'వర్క్‌ప్లేస్ డైనమిక్స్ అండ్ ఛాలెంజెస్ ఇన్ ద ఐటీ సెక్టార్ పోస్ట్ పాండమిక్ - ఏ కేస్ స్టడీ ఆన్ వర్క్‌ఫ్రమ్ హోమ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అంశంపై జరిపిన పరిశోధనకు ఈ డాక్టరేట్ లభించింది. మంగళవారం వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ తన కార్యాలయంలో నరేష్‌కుమార్‌కు డాక్టరేట్ ఉత్తర్వులు అందించి అభినందనలు తెలిపారు. ఆయన ఏయూలో బీఈ, ఎంబీఏ, ఎంఫిల్ డిగ్రీలను పూర్తి చేశారు.


వీసీ ఆచార్య రాజశేఖర్ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న నరేష్ కుమార్

వంగలికి తరలివెళ్తున్న ఐఐపీఈ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారత ఇంధనం, శక్తి (ఐఐపీఈ) సంస్థ సబ్బవరం మండలం వంగలి గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలిపోతోంది. అక్కడ 201.80 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.655.46కోట్లతో భవనాలు నిర్మించారు. వాటిని గత నెలలో ప్రారంభించారు. తరగతులు, వసతి గృహాలు జనవరి నెల నుంచి ప్రారంభమవుతాయి. రాష్ట్ర పునర్విభజన నేపథ్యంలో 2016లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం పైఅంతస్తులో ఐఐపీఈని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మద్దిలపాలెం ఏయూ గేటు సమీపంలో కొత్తగా భవనం నిర్మించి తరగతులు నిర్వహించారు. ఇంకా ఏయూతో రెండేళ్లపాటు అవగాహన ఉండడంతో 2027లో ఖాళీ చేయాల్సి ఉంది. వంగలిలో నూతన భవనాలు దాదాపు పూర్తి కావడంతో ఏయూలోని సామగ్రిని వ్యాన్లలో తరలిస్తున్నారు. భారీ వస్తువులను తరలించేందుకు క్రేన్‌లు ఉపయోగిస్తున్నారు.

వ్యాన్‌లోకి సామగ్రిని చేరుస్తున్న కార్మికులు

టెట్‌కు 92 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాకు సంబంధించి మంగళవారం 13 కేంద్రాలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1501 మంది అభ్యర్థులకు 1381మంది (92 శాతం) హాజరయ్యారని డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. తాను నాలుగు కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక కేంద్రాన్ని సందర్శించినట్లు చెప్పారు.

15వ వార్డులో కార్పొరేటర్ పర్యటన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య మంగళవారం కొత్త వెంకోజీపాలెం, ఎంఎంటీసీకాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులను బాగు చేయాలని, పార్కులను అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరారు. ఇన్‌ఛార్జి ఏఈ చందు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నోటీసులు అందజేత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: టెట్, బోధనేతర కార్యక్రమాలు, సింగిల్ టీచర్ల సెలవులు తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18న డీఈఓ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘం ప్రతినిధులు మంగళవారం డీఈఓకు ధర్నా నోటీసులు అందించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టీఆర్ అంబేద్కర్, కోశాధికారి కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : రెండు నెలల క్రితం పీఎంపాలెం స్టేడియంలో విధులు నిర్వహిస్తుండగా పిడుగుపాటుకు గురై ఒప్పంద వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రకాష్ మృతి చెందిన విషయం తెలిసిందే. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవడానికి వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం రూ.50వేలు సమకూర్చింది. మంగళవారం సాయంత్రం డీఈఓ కార్యాలయంలో డీఈఓ ప్రేమకుమార్ చేతులమీదుగా మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న డీఈఓ ప్రేమకుమార్

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మధ్యాహ్నభోజన పథకం నిర్వహణను అక్షయపాత్రకు ఇవ్వాలనే నిర్ణయంపై పథకం కార్మికులు మంగళవారం సాయంత్రం డీఈఓ కార్యాలయం ఎదురుగా నిరసనకు దిగారు. సీఐటీయూ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంగశ్రీ మాట్లాడుతూ ఆరేడు నెలలు బకాయిలు పెట్టి అన్యాయం చేశారని, ఇప్పుడు ఏకంగా వారి జీవన భృతిని దెబ్బతీసే ప్రతిపాదన చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. యూనియన్ ప్రతినిధులు సీతాభవాని, కె.సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న మధ్యాహ్న భోజన కార్మికులు ←

పూజల్లో సత్యసాయి సేవా సంస్థల సభ్యులు

వైభవంగా కాత్యాయని వ్రతం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఎంవీపీకాలనీ సత్యసాయి ప్రేమసదన్ మందిరంలో మంగళవారం సత్యసాయి సేవాసంస్థలు, జిల్లా సత్యసాయి మహిళా యూత్ ఆధ్వర్యంలో కాత్యాయని వ్రతం నిర్వహించారు. సమన్వయకర్త రాధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రుక్మిణీదేవి శ్రీకృష్ణుని భర్తగా పొందాలని ఈ వ్రతం ఆచరించిందని రాధ తెలిపారు. 2016 నుంచి మార్గశిరమాసంలో తాము నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సత్యసాయి సేవాసంస్థల ప్రతినిధులు సాయికుమారి, పి.ఆర్.ఎస్.నాయుడు, బి.సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ శిక్షణ శిబిరాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆల్వార్‌దాస్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాఠశాలల విద్యార్థులకు వారం రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారని ప్రధానోపాధ్యాయులు ముత్యాల నాయుడు, దేముడుబాబు తెలిపారు. ఆటలు ఆడించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.జగదీశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

విద్యార్థులతో జగదీశ్వరరావు తదితరులు

వైభవంగా నృసింహ హోమం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆవిర్భావ తార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సింహగిరిపై నృసింహ హోమం వైభవోపేతంగా నిర్వహించారు. అర్చకులు సుదర్శన మూర్తిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ కల్యాణ మండపంలోని యాగ మండపం ఎదుట అధిష్ఠింపచేశారు. విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం పూజలు జరిపి హోమగుండంలో అగ్నిప్రతిష్ఠాపన చేశారు. భక్తులు హోమగుండం ప్రదక్షిణ చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి యజ్ఞ ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఏబీఆర్ఎస్ఎం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహా సంఘ్ (ఎ.బి.ఆర్.ఎస్.ఎం.) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డాక్టర్ వీఎస్‌కృష్ణ ప్రభుత్వ డిగ్రీకళాశాల అధ్యాపకులు పోలా ఉమామహేశ్వరరావు, జి.అరుణ్‌కుమార్ నియమితులయ్యారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎ.బి.ఆర్.ఎస్.ఎం. జాతీయ కార్యదర్శి గుంత లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు వై.వి.రామిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు.

ఉమామహేశ్వరరావు

జి.అరుణ్ కుమార్

నాటకాలు సమాజానికి ప్రతిబింబం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: నాటకాలు సమాజానికి ప్రతిబింబమని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అన్నారు. రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో బహుభాషా జాతీయ నాటకోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాటకరంగాన్ని బతికించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు బి.హెచ్.పద్మప్రియ, పాండిచ్చేరి వర్సిటీ ఆచార్యులు డి.పవిత్ర, ఏయూ అతిథి అధ్యాపకులు డి.హేమ వేంకటేశ్వరిలకు విశిష్ట సేవా పురస్కారాలు అందజేశారు. అనంతరం హైదరాబాద్‌కు చెందిన కళాకారులు 'ఒకే ఒక్కసారి' నాటిక ప్రదర్శించి ఆకట్టుకున్నారు. నగరానికి చెందిన నాగలక్ష్మి బృందం కోలాటం నిర్వహించారు. కార్యక్రమంలో స్టార్ మేకర్ సత్యానంద్, నిర్వాహకులు డాక్టర్ వేమలి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న మాజీ మంత్రి దాడివీరభద్రరావు

ఒకే ఒక్కసారి నాటికలోని సన్నివేశం.

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

వృత్తి నైపుణ్యాలపై అవగాహన

మాట్లాడుతున్న ఉషా, లోరా

సీతంపేట, న్యూస్‌టుడే : రాజేంద్రనగర్ ప్రిజమ్ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐడబ్ల్యూఎన్ వైస్ ఛైర్మన్ ఉష, మరో ప్రతినిధి లోరా ముఖ్యఅతిథులుగా హాజరై పలు సూచనలు చేశారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి, ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డి.సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, మాధవధార : ?: జీవీఎంసీ 51వ వార్డు వుడాకాలనీలో చెత్త కుండీలన్నీ వ్యర్థాలతో నిండిపోయాయి. వాటిని సకాలంలో తరలించకపోవడంతో తీవ్ర దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. –పీవీఎన్. రాజు, స్థానికుడు ✓: సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. – వెంకటరమణ, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

న్యూస్‌టుడే, మురళీనగర్ : ?: మురళీనగర్ సెక్టార్-12 ప్రధాన రహదారిలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో అంధకారం నెలకొంటుంది. – రవీంద్ర ✓: పరిశీలించి, దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. –అర్చన, వీధి దీపాల ఏఈ.

స్పందనకు వందనం

సమస్యలు పరిష్కరించారు..!

గురుద్వారా, న్యూస్‌టుడే : సీతమ్మధార నారాయణ పాఠశాల ఎదురుగా ఉన్న విద్యుత్తు స్తంభం చుట్టూ చెట్ల కొమ్మలు పెరిగి, దీపం వెలుగులు రోడ్డుపై ప్రసరించడం లేదని ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు తమ సిబ్బందితో కొమ్మల్ని తొలగించి, సమస్య పరిష్కరించారు.

★ సీతమ్మధార ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో నిరుపయోగంగా ఉన్న చెత్త డబ్బాల్లో వ్యర్థాలు వేస్తున్నారన్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. అధికారులు స్పందించి... కొత్త డబ్బాలు ఏర్పాటు చేసి, వినియోగంలోకి తీసుకొచ్చారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గురుద్వారా, న్యూస్‌టుడే : విశాఖ నగరంలోని ఆశీలమెట్ట సెక్షన్ పరిధిలో హైటెన్షన్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్-1 ఈఈ పోలాకి శ్రీనివాసరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పీఅండ్‌టీకాలనీ, తహసీల్దార్ కార్యాలయం, ఏఎస్ఆర్‌నగర్, క్షత్రియ కల్యాణ మండపం, గాంధీనగర్ ప్రాంతాల్లో సరఫరా ఉండదన్నారు.

నూతన నియామకం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 44వ వార్డు తెదేపా అధ్యక్షునిగా గారపాటి సత్యనారాయణ (సతీష్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

సత్యనారాయణ

ఆలయంలో అన్నసమారాధన

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డులోని పుట్ట బంగారమ్మ ఆలయం వద్ద మంగళవారం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఎస్.ప్రసాదరావు, అధ్యక్షుడు పి.గోపి, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

టెట్‌కు 92 శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ జిల్లాకు సంబంధించి మంగళవారం 13 కేంద్రాలలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు 1501 మంది అభ్యర్థులకు 1381మంది (92 శాతం) హాజరయ్యారని డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. తాను నాలుగు కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక కేంద్రాన్ని సందర్శించినట్లు చెప్పారు.

23న బహిరంగ వేలం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ జోన్-3 పరిధిలోని వాణిజ్య సముదాయాలు, ఖాళీ దుకాణాలు, సామాజిక భవనాలకు ఈనెల 23న బహిరంగ వేలం వేయనున్నట్లు జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించే వేలం ప్రక్రియకు సంబంధించి పూర్తి వివరాల కోసం జోనల్ కార్యాలయం పర్యవేక్షకుడిని సంప్రదించాలన్నారు.

ధర్నా నోటీసులు అందజేత

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: టెట్, బోధనేతర కార్యక్రమాలు, సింగిల్ టీచర్ల సెలవులు తదితర సమస్యల పరిష్కారం కోసం 18న డీఈఓ కార్యాలయం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారు. సంఘం ప్రతినిధులు మంగళవారం డీఈఓకు నోటీసులు అందించారు.

ఎట్టకేలకు నిధులొచ్చాయ్..!

● రూ.1.85 కోట్లతో హిందూ శ్మశానవాటిక అభివృద్ధి

ఈనాడు కథనాలకు స్పందన

సోమవారం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, తదితరులు

జ్ఞానాపురం, న్యూస్‌టుడే : నగరంలోని కాన్వెంట్ కూడలి సమీప హిందూ శ్మశానవాటికలో కనీస మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై గత కొంత కాలంగా 'ఈనాడు'లో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి.

★ ఈ అంశంపై దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించి... మేయర్, జీవీఎంసీ కమిషనర్, జోన్-5 అధికారులతో చర్చించారు. స్పందించిన జీవీఎంసీ ఎట్టకేలకు రూ.1.85 కోట్లు మంజూరు చేసింది. ఆయా నిధులతో చేపట్టే పనులకు సోమవారం ఎమ్మెల్యే, మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు.

ఇవీ చేపట్టే పనులు..!

★ శ్మశానవాటిక చుట్టూ రక్షణ గోడ నిర్మాణం. ★ వర్షం నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా సీసీ కాలువల ఏర్పాటు.

★ మృతుల బంధువులకు మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సదుపాయం.★ వీటితో పాటు ఇతర పెండింగ్‌లో ఉన్న పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

నాణ్యతకు పెద్దపీట

ప్రజల అవసరం మేరకు జీవీఎంసీ విడుదల చేసిన నిధులతో త్వరలోనే పనులు చేపడతామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేసేలా అధికారులు రోజూ పర్యవేక్షిస్తారన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశాలు జారీ చేశారు.

జాతీయ సదస్సు ప్రారంభం

కంచరపాలెం, న్యూస్‌టుడే : అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అటల్‌వాణి పేరిట జాతీయ సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్‌టీఎల్ డైరెక్టర్ డాక్టర్ అబ్రహం వర్గీస్ ముఖ్యఅతిథిగా హాజరై సదస్సు ప్రారంభించారు. ఇంజినీరింగ్ రంగంలో వస్తున్న డిజిటల్ మార్పులు, రియల్‌టైం మోనటరింగ్, ప్రిడిక్టివ్ అనాలసిస్ తదితర అంశాలపై వక్తలు మాట్లాడారు. ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శశిభూషణ్, ఎన్ఎస్‌టీఎల్ అదనపు డైరెక్టర్ గణేశ్‌కుమార్, ఆచార్యుడు డాక్టర్ ఇ.నారాయణరావు, డాక్టర్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న అతిథులు

'ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదు'

ఉక్కునగరం(స్టీల్ సెక్టార్-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించేందుకు విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని వీఎస్ ఈయూ సంఘం ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు చీఫ్ లేబర్ కమిషనర్‌కు, పీఎంవోకు గత నెల 27 ఫిర్యాదు చేశారు. దీనిపై కార్మిక శాఖ అధికారులు స్పందించి ఉక్కు యాజమాన్యానికి మంగళవారం ఆదేశాలు జారీచేశారు. తక్షణమే ఉత్తర్వులు రద్దు చేయాలని, ఉత్పత్తితో ముడిపెట్టి ఇచ్చిన జీతాల బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆదేశిస్తూ ఉక్కు యాజమాన్యానికి ఉత్తర్వులు విడుదల చేసినట్టు ఆయన తెలిపారు.

నిరాశ్రయులకు చేయూత ఇవ్వాలి

'ఈనాడు' ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

అల్లిపురం, న్యూస్‌టుడే : సమాజంలో నిరాశ్రయులకు ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని కేఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అన్నారు. అల్లిపురం సమీప భీమనగర్‌లోని జీవీఎంసీ, ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలోని పురుషుల నిరాశ్రయుల వసతి గృహంలో మంగళవారం 'ఈనాడు, ఈటీవీ, కేఎన్ఆర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ నాగరాజు మాట్లాడుతూ.... ప్రస్తుత చలికాలంలో అభాగ్యుల ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని, వితరణ కార్యక్రమానికి 'ఈనాడు' చొరవ చూపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నాగరాజు

భక్తిశ్రద్ధలతో కనకమహాలక్ష్మికి పూజలు

నాదస్వర సంగీత సభలో సన్నాయి, డోలు విద్వాంసులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : మార్గశిర మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. తిథుల సమయంలో పంచామృతాభిషేకాలు జరిపారు. ఆలయ ఆవరణలో లక్ష్మీహోమం, శ్రీచక్రనవ వర్ణార్చన, ఇతర పూజాధికాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉషానాయుడు, ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు చేశారు. సాయంత్రం నాదస్వర సంగీత సభ జరిగింది. వివిధ ఆలయాల నుంచి వచ్చిన నాదస్వర, డోలు వాయిద్యకారులు భక్తి పాటలు ఆలపించారు. పి.దయాకర్, కె.జనార్ధనరావు, ఎ.సత్యం, బి.తత్వడు, ఎ.వీరభద్రరావు, పి.చిన్నారావు, ఎస్.రమేష్, సీహెచ్.సాయికుమార్, వి.ఆదినారాయణ సనాయి సహకారాలు అందించారు.

★ చివరి గురువారం పూజలకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అర్ధరాత్రి నిర్వహించే పూజా సమయం కుదించామని ఈఓ శోభారాణి తెలిపారు. విశేష పంచామృతాభిషేకం సేవా టికెట్ల జారీ తగ్గించామని, భక్తులు సహకరించాలని ఆమె కోరారు.

పోటీలో నిలిచే... ప్రతిభతో మెరిసే...!

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

పరీక్ష రాస్తున్న ప్రియాంక విద్యోదయ పాఠశాల విద్యార్థులు, విజేతలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

అల్లిపురం, న్యూస్‌టుడే : విద్యార్థులు నిత్యం పాఠ్యపుస్తకాలతో పాటు, పత్రికలు చదివితే జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందని ప్రియాంక విద్యోదయ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.భగీరథ అన్నారు. అల్లిపురం నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలోని పాఠశాల విద్యార్థులకు మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్‌పై నిర్వహించిన పోటీల్లో 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ చూపిన పి.సాయి మణికంఠ (ప్రథమ, 7వ తరగతి), డి.నిత్యశ్రీ (ద్వితీయ, 8వ తరగతి), పి.జె.అమర్(తృతీయ, 8వ తరగతి)కు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఏవోలు దేవి, ఉపాధ్యాయులు తార రామారావు, కోటేశ్వరరావు, పల్లవి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : నిత్యం దేశం, రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు, ఇతర రంగాల్లో వస్తున్న మార్పులు, అనేక కొత్త విషయాలు తెలియాలంటే... నిత్యం పత్రికలు చదవాలని వక్తలు సూచించారు. మంగళవారం రైల్వేన్యూకాలనీలోని హరగోపాల్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ చూపిన డి.సాయిహార్తిక్ (ప్రథమ, 9వ తరగతి), ఎల్.ఓంకార్(ద్వితీయ, 9వ తరగతి) కె.గౌతమ్‌కుమార్(తృతీయ, పదో తరగతి)కు ప్రిన్సిపల్ టి.శంకరరావు చేతుల మీదుగా బహుమతులు అందించారు.

పోటీలో పాల్గొన్న హరగోపాల్ పాఠశాల విద్యార్థులు, విజేతలతో ప్రిన్సిపల్ టి.శంకరరావు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

మాధవధార, న్యూస్‌టుడే : జీవీఎంసీ నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి వ్యవస్థల విభాగాల్లో పొరుగు సేవల పద్ధతిలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరారు. నీటి సరఫరా విభాగం జోన్-19, -20 పరిధిలోని కార్మికులు మంగళవారం స్థానిక ఏఈని కలిసి వినతిపత్రం అందించారు. సమస్యలు పరిష్కరించకపోతే, 22 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. కార్మికులు ఈశ్వరరావు, సన్యాసిఅప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

అల్లిపురం, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'విజన్ యూనిట్ యాక్షన్ ప్లాన్' కార్యాలయంలో (గ్రీవెన్స్) నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

★ అనంతరం 29వ వార్డుకు చెందిన జీవరత్నం (రూ.2 లక్షలు), 31వ వార్డుకు చెందిన విరోతి రాజేష్(రూ.47వేలు), 32వ వార్డుకు చెందిన వెంకట మోహన్‌రెడ్డి (రూ.1.26 లక్షలు)కి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. వార్డు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : డాబాగార్డెన్స్‌లోని ప్రేమ ఉన్నత పాఠశాల 73వ వార్షిక వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. విద్యాశాఖ అధికారులు బి.పైడపునాయుడు, బి.పుష్యరాగం ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి వెలిగించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విదార్థులు ప్రతిభ చూపి, బహుమతులు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రేమ పాఠశాల నిర్వాహకులు నరసింహమూర్తి, జగదీశ్వరరావు, మట్టపల్లి హనుమంతరావు, వి.మోహన్‌రావు, శివాజీ, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

పద్య సుమార్చనలో బాలల ప్రతిభ

యోగ్యతాపత్రాలతో బాలభాను విద్యార్థులు

మురళీనగర్, న్యూస్‌టుడే : శ్రీ కంచి కామకోటి శంకరమఠం చంద్రశేఖర సరస్వతి మహాస్వామి 32వ ఆరాధన ఉత్సవాన్ని మంగళవారం బీవీకే కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆంధ్ర మహాభారత భాగవత పద్య సుమార్చనలో మురళీనగర్ బాలభాను పాఠశాల విద్యార్థులు 85 మంది ఉత్సాహంగా పాల్గొన్నారని ప్రిన్సిపల్ శుభశ్రీ పేర్కొన్నారు. హాజరైన విద్యార్థులకు యోగ్యతాపత్రాలు, కంచి కామాక్షి అమ్మవారి ప్రతిమలు అందజేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మనోరమణి, ఉపాధ్యాయులు రమణారావు, ప్రవీణ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ జట్టుకు అభినందనలు

గాజువాక, న్యూస్‌టుడే : క్రీడల్లో రాణిస్తే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకూ పశ్చిమబెంగాల్‌లో నిర్వహించనున్న 51వ జాతీయ బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడా జట్టును మంగళవారం గాజువాకలో అభినందించారు. ఆంధ్రా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రభావతి, శ్రీకాంత్, జిల్లా నాయకులు కృష్ణ, కనకరాజు, గోవింద్, శివకుమార్, సీఈఓలు రాజేశ్, రమేష్‌బాబు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, కోచ్‌లు

మహిళ మృతిపై విచారణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే : నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మహిళ మృతి చెందిన ఘటనపై మంగళవారం కేజీహెచ్‌లో విచారణ జరిపారు. ప్రైవేటు ఆసుపత్రుల వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ కుమార్తె మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా విచారణ జరపాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ వాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జగదీశ్వరరావును ఆదేశించారు. ఆ మేరకు వారిద్దరి పర్యవేక్షణలో ఆరుగురు వైద్యులతో కూడిన బృందం విచారణ జరిపింది. విచారణ నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని వైద్యాధికారులు తెలిపారు.

103 అనధికార దుకాణాల తొలగింపు

రామాటాకీస్ వద్ద ఆక్రమణలు తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక సిబ్బంది

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, బడ్డీలను మంగళవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, అధికారులు తొలగించారు. రామాటాకీస్ ప్రాంతం, సత్యంకూడలి నుంచి సీతమ్మధార అల్లూరిసీతారామరాజు విగ్రహం వైపు వెళ్లే మార్గం, గురుద్వారా ప్రాంతాల్లోని సుమారు 103 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమంలో టీపీవో ప్రమీల, టీపీఎస్‌లు సాయిరాం, సూరిబాబు, సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు.. ప్రబలుతున్న వ్యాధులు..!

24వ వార్డు పరిధి గెడ్డలో ఇలా..

గురుద్వారా, న్యూస్‌టుడే : పారిశుద్ధ్య అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. గెడ్డలో పూడికలు తీయకపోవడంతో దోమలు వృద్ధి చెంది, వ్యాధులు ప్రబలుతున్నాయి. వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ అంతంతమాత్రంగా ఉండడంతో తరచూ జ్వరాలు వ్యాపిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..! ★జోన్-3 పరిధి 24వ వార్డు గాంధీనగర్, రేసపువానిపాలెం, పీఅండ్‌టీ కాలనీల్లో అపరిశుభ్ర వాతావరణంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

★ నిత్యం నిర్ణీయ సమయానికే పారిశుద్ధ్య విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు.

★ ఉదయం సుమారు ఐదు గంటలకు హాజరు వేసుకుంటున్న సిబ్బంది... ఆరు, ఏడు గంటల వరకు విధులకు హాజరుకావడం లేదు. కొన్నిచోట్ల ఎనిమిది, తొమ్మిది గంటల వరకు కార్మికుల జాడే కనిపించడం లేదు.

★ శుభ్రత పనుల పర్యవేక్షణకు సూపర్‌వైజర్, సచివాలయం కార్యదర్శి ఉన్నా.. క్షేత్రస్థాయిలో మార్పు రావడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యటనల సమయంలోనే పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్లు స్పందిస్తున్నారు. తమ సిబ్బందితో వీధుల్లో బ్లీచింగ్ చల్లించి, హడావుడి చేస్తున్నారే తప్ప... ఆ తర్వాత రోజుల్లో పట్టించుకోవడం లేదని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.

★ ప్రధాన రహదారుల శుభ్రతపై చూపించే శ్రద్ధ వీధుల్లో చేపట్టే శుభ్రత పనులపై చూపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఎక్కడికక్కడ వసూళ్లు

★ వార్డు స్థాయిలో పలువురు అధికారులు స్థానిక దుకాణదారుల నుంచి నెలవారీ వసూళ్లకు పాల్పడుతూ, శుభ్రత పనులను పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు.

★ వ్యాపారులు తమ దుకాణల ఎదుట చెత్త డబ్బాలు ఏర్పాటు చేయకపోయినా... అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి. . శుభ్రత చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

భూ అక్రమాలపై ఫిర్యాదు

సమావేశంలో పాల్గొన్న సొసైటీ సభ్యులు

అల్లిపురం, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ సెక్టార్-5లోని తపాలశాఖ ఉద్యోగుల భవన సొసైటీ భూముల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని సొసైటీ డైరెక్టర్ కె.లియోజీరావు ఆరోపించారు. మంగళవారం అల్లిపురం సమీప ప్రైవేటు హోటల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల కిందట తపాలశాఖ ఉద్యోగులకు సొసైటీ తరపున 26 ఎకరాలు కొనుగోలు చేసి ఎవరికి వారే భవనాలు నిర్మించుకోగా, ఇప్పుడు ఆయా భూముల్లోని 600 గజాల స్థలంలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ అంశంపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేశామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు టీఎస్ఎన్.మూర్తి, పీవీఎంజే.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

మురళీనగర్, న్యూస్‌టుడే : జీవీఎంసీ 49వ వార్డు పట్టాభిరెడ్డితోట దాసాంజనేయస్వామి ఆలయంలో కొలువైన్న మహలక్ష్మి అమ్మవారి సన్నిధిలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సాయంత్రం 5 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో గోదాదేవి పూజలు ప్రారంభించారు. స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తలు ఒమ్మి నారాయణరావు, ఎం.అచ్యుతరామరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మాధవధార, న్యూస్‌టుడే : మాధవధారలోని సింహాచలం దేవస్థానం ఉప ఆలయాలైన మాధవస్వామి, వేణుగోపాల స్వామి ఆలయాల్లో మంగళవారం మధ్యాహ్నం ధనుర్మాస పూజలు ప్రారంభమయ్యాయి. నెల రోజులు జరిగే ఉత్సవాల్లో భాగంగా స్వామికి నిత్యం పంచామృతాభిషేకం, కుంభాభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

అలంకరణలో మాధవస్వామి

★ జాతీయ రహదారి అప్పయ్యనగర్‌లోని శ్రీ భూసమేత విజయ వెంకటేశ్వర స్వామి ఆలయంలోనూ ఉత్సవాలు మొదలయ్యాయి.

కేజీహెచ్‌లో క్రిస్మస్ వేడుకలు

కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వాణి, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కింగ్‌జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో మంగళవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీ నర్సుల సంఘం కేజీహెచ్ యూనిట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భవానీ, వరలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఉద్యోగులకు నిర్వహించిన క్విజ్, పాటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వైద్యాధికారులు డాక్టర్ శ్రీహరి, డాక్టర్ బంగారయ్య, డాక్టర్ రాజేష్, డాక్టర్ కిరణ్, ఏడీ సుమతి, నర్సింగ్ సూపరింటెండెంట్లు పద్మావతి, ఏపీఎల్.కుమారి, అమ్మణ్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

వంగలికి తరలివెళ్తున్న 'ఐఐపీఈ'

వ్యాన్‌లో వస్తువులు వేస్తున్న కార్మికులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారత ఇంధనం, శక్తి (ఐఐపీఈ) సంస్థ సబ్బవరం మండలం వంగలి గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనానికి తరలిపోతోంది. అక్కడ 201.80 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. రూ.655.46కోట్లతో భవనాలు నిర్మించారు. వాటిని గత నెలలో ప్రారంభించారు. తరగతులు, వసతిగృహాలు జనవరి నెల నుంచి ప్రారంభమవుతాయి. రాష్ట్ర పునర్విభజన నేపథ్యంలో 2016లో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కార్యాలయం పైఅంతస్తులో ఐఐపీఈని ఏర్పాటు చేశారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మద్దిలపాలెం ఏయూ గేటు సమీపంలో కొత్తగా భవనం నిర్మించి తరగతులు నిర్వహించారు. ఇంకా ఏయూతో రెండేళ్లపాటు అవగాహన ఉండడంతో 2027లో ఖాళీ చేయాల్సి ఉంది. వంగలిలో నూతన భవనాలు దాదాపు పూర్తి కావడంతో ఏయూలోని సామగ్రిని వ్యాన్లలో తరలిస్తున్నారు. భారీ వస్తువులు తరలించేందుకు క్రేన్‌లు ఉపయోగిస్తున్నారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

అలరించిన సాంస్కృతిక వేడుక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సిటూ మహాసభలను పురస్కరించుకుని పెదగంట్యాడ అయ్యప్పనాలెంలో మంగళవారం రాత్రి సాంస్కృతిక వేడుక, ఉక్కు పోరాట ఎగ్జిబిషన్ నిర్వహించారు. కోలాటాలు, ఆటపాటలతో కళాకారులు సందడి చేశారు. సిటూ జాతీయ నాయకుడు రామారావు, జోన్ నాయకులు డి.వెంకటరావు, పాల అప్పలరెడ్డి, జి.శ్రీనివాసరావు, జె.పెంటారావు, సీహెచ్ రాముడు, కణితి అప్పలరాజు మాట్లాడారు. మహాసభలు విజయవంతం చేయాలని వీరు కోరారు.

కోలాట బృందాన్ని అభినందిస్తున్న సీపీఎం, సిటూ నాయకులు

వ్యాసరచనలో విద్యార్థుల ప్రతిభ

హైస్కూలురోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే: వారధి ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆంగ్ల వ్యాసరచన పోటీల్లో గాజువాక హైస్కూలు పదోతరగతి విద్యార్థులు దుర్గాశ్రీవల్లి, నికీషా, షేక్ నగీనాలు ప్రథమ బహుమతి సాధించారు. వీరిని మంగళవారం హెచ్‌ఎం విజయప్రశాంతి, ఉపాధ్యాయులు దీపసుందరి, విశ్వేశ్వరరావు, శ్యాంప్రసాద్‌లు ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

ప్రతిభ చూపిన బాలికలతో ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సమస్య: శ్రీలనగర్ రోడ్డునెంబర్-3 వాటర్ ట్యాంక్ ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగి దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. – సుబ్బారెడ్డి, శ్రీలనగర్ సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందికి తగిన ఆదేశాలిస్తాం. –కిరణ్ కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు అప్పలనరసింహనగర్‌లో కాలువల్లో మురుగు తీయడం లేదు. – సాంబయ్య, అప్పలనరసింహనగర్ ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. – రామకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 89వ వార్డు దుర్గానగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. – లక్ష్మీ, దుర్గానగర్, ✔: దీపాలకు మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధిదీపాల నిర్వాహకులు

జోన్-6 ఏపీడీ బాధ్యతల స్వీకరణ

గాజువాక, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-6 యూసీడీ విభాగం ఏపీడీగా **వైవీ సునీల్‌కుమార్** మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీడీలుగా కొనసాగిన గంగాధర్, దుర్గాప్రసాద్‌లు ఇతర జోన్లకు బదిలీకాగా యూసీడీ సీడీఓగా పని చేస్తున్న సునీల్‌కుమార్‌కు ఏపీడీ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ బీఆర్ఎస్ శేషాద్రి, యూసీడీ ఉన్నతాధికారులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

పింఛనుదారుల దినోత్సవానికి ఏర్పాట్లు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి సీడబ్ల్యుసీలో బుధవారం జాతీయ పింఛనుదారుల దినోత్సవం నిర్వహించనున్నామని స్థానిక వయోవృద్ధుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జి.బోసుబాబు, బి.భాస్కరరాజులు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు అందిస్తామని వివరించారు.

నారా లోకేశ్‌కి వీడ్కోలు

ఎన్ఏడీకూడలి(కాకానినగర్), న్యూస్‌టుడే : నగర పర్యటన ముగించుకొని.. రాష్ట్ర ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్ మంగళవారం తిరుగు ప్రయాణమయ్యారు. మధ్యాహ్నం 2 గంటలకు విమానాశ్రయం చేరుకున్న ఆయన ప్రత్యేక విమానంలో విజయవాడ బయల్దేరి వెళ్లారు. ఆయనకు నగర తెదేపా నాయకులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.

కోటి సంతకాల సేకరణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతమైందని వైకాపా గాజువాక ఇన్‌ఛార్జి తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. పెదగంట్యాడ వైకాపా కార్యాలయంలో మంగళవారం 75వ వార్డు కమిటీ అధ్యక్షుడు గొందేశి శ్రీనివాసరెడ్డి అత్యధిక సంతకాలు చేయించినందుకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మార్డుపూడి పరదేశి, బాపనయ్య, మహేశ్వరరెడ్డి, జీవీ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న అవగాహన సదస్సు

గాజువాక, న్యూస్‌టుడే: జిప్సా ఆధ్వర్యంలో గాజువాక క్లబ్‌లో ఈనెల 20న పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిప్సా గౌరవాధ్యక్షుడు పి.భాస్కరరావు మంగళవారం తెలిపారు. ఆరోజు ఉదయం ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు హాజరై పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇస్తారన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించడం సరికాదు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఉత్పత్తితో ముడిపెట్టి జీతాలు చెల్లించేందుకు విడుదల చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని వీఎస్ఈయూ సంఘ ప్రధాన కార్యదర్శి పాడి త్రినాథరావు చీఫ్ లేబర్ కమిషనర్‌కు, పీఎంవోకు గత నెల 27న ఫిర్యాదు చేశారు. దీనిపై కార్మిక శాఖ అధికారులు స్పందించి ఉక్కు యాజమాన్యానికి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. తక్షణమే ఉత్తర్వులు రద్దు చేయాలని, ఉత్పత్తితో ముడిపెట్టి ఇచ్చిన జీతాల బకాయిలు తక్షణమే చెల్లించాలని ఆదేశిస్తూ ఉక్కు యాజమాన్యానికి ఉత్తర్వులు విడుదల చేసినట్టు ఆయన తెలిపారు.

రహదారులపై ఆక్రమణలు తొలగింపు

మల్కాపురం, న్యూస్‌టుడే : మల్కాపురం పరిధిలో పలుచోట్ల రహదారుల ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌నగర్ రహదారిలో కొంత గందరగోళం చోటుచేసుకుంది. ఆక్రమణలు తొలగిస్తే అన్నింటినీ తొలగించేలా ఉండాలని సచివాలయ సిబ్బందిని కొందరు ప్రశ్నించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొలగింపులు కొనసాగుతున్నాయని వారు సమాధానమిచ్చారు.

ప్రకాశ్‌నగర్ రోడ్డులో తొలగిస్తున్న ఆక్రమణలు

జోనల్ కార్యాలయానికి 'పచ్చ'లహారం..!

కడియం నుంచి వచ్చిన మొక్కలు

గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ గాజువాక జోనల్ కార్యాలయంలో అడుగుపెట్టేవారికి ఎక్కడికక్కడ ఎండిపోయిన మొక్కలు, చెత్త కుప్పలు, అధ్వాన పరిస్థితులు ఉక్కిరిబిక్కిరి చేసేవి. విశాలమైన ప్రాంగణం ఉన్నా ఆశించిన పచ్చదనం ఉండేది కాదు. ఇప్పుడు కొత్తరూపు తీసుకురావడానికి జీవీఎంసీ ఉద్యానవిభాగం అధికారులు అడుగులు ముందుకేశారు. ఒకటికాదు, రెండుకాదు.. సుమారు 5వేల మొక్కలతో నిండు సొబగులు అద్దడానికి చర్యలు ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఎకరా స్థల విస్తీర్ణంలో చినగంట్యాడలో జోనల్ కార్యాలయం ఉంది. శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని పునరుద్ధరించడానికి ఇంజినీరింగ్ అధికారులు ఒకవైపు ప్రతిపాదనలు రూపొందించగా.. ఉద్యాన విభాగం అధికారులు ఇప్పుడు పచ్చల హారం దిద్దడానికి నడుం బిగించారు.

ఏమి చేస్తున్నారంటే..: జోనల్ కార్యాలయంలో పాత మొక్కలను పూర్తిగా తొలగించి నీడనిచ్చే, రంగుల పూలజాతుల మొక్కలు నాటడానికి శ్రీకారం చుట్టారు. జోనల్ కమిషనర్ శేషాద్రి, జీవీఎంసీ ఉద్యాన విభాగ అధికారి దామోదర్, గాజువాక జోన్ అధికారి పూజిత పర్యవేక్షిస్తున్నారు. ఆవరణ, వెనుక, రెండువైపుల ఖాళీ స్థలాల్లో కడియం నుంచి తెప్పించిన మొక్కలను నాటుతున్నారు.

ఆవరణలో నాటిన మొక్కలు

కదలని మురుగు... వదలని పూడిక

దర్పణం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : వినాయకనగర్ వుడాకాలనీని కలుపుకొని పెదగంట్యాడ, నడుపూరు మీదుగా వెళ్లే ప్రధాన మురుగుగెడ్డలు వ్యర్థాలతో జామయ్యాయి. రెండునెలల క్రితం జీవీఎంసీ ప్రజారోగ్య సిబ్బంది మొక్కుబడిగా పూడిక తీసినా పరిస్థితి మొదటికే రావడంతో 1.05 కిలోమీటర్ల పొడవైన గెడ్డ అధ్వానంగా తయారైంది. వుడాకాలనీ అయ్యప్పస్వామి గుడి గెడ్డ వంతెన కింద రెండువైపులా కొట్టుకువచ్చిన వ్యర్థాలు మేటలేశాయి. ఇటీవల వర్షాలకు ఎటూ కదలక వంతెన వద్ద నిలిచిపోవడంతో నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం పూడికతీతకు స్పెషల్‌డ్రైవ్ చేపట్టి మురుగు కష్టాలను తీర్చాలని వీరంతా కోరుతున్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో దుర్గాదేవిని మంగళవారం శాకంబరీ దేవిగా అలంకరించారు. భవానీ మాలధారులు అమ్మవారిని సుందరంగా పలు రకాల కూరగాయలతో అలంకరించి విశిష్ట పూజలు చేశారు. –న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం

విధి నిర్వహణలో అంకితభావం

ఆసుపత్రిలో సిబ్బందిని సత్కరిస్తున్న సూపరింటెండెంట్ గోపీకృష్ణ, తదితరులు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో పనిచేసిన సిబ్బందికి మంగళవారం సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఐసీటీసీ విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసిన జె.కళావతి మరో ఆసుపత్రికి బదిలీ అయ్యారు. పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసిన తోకాడ వరహాలమ్మ, చిక్కాల దేముడమ్మలు పదవీ విరమణ చేశారు. వీరు ముగ్గురిని సత్కరించి విధుల నిర్వహణలో వీరు అంకితభావం ప్రదర్శించారని కొనియాడారు. ఏవో రవిరాజు, ఆసుపత్రి కమిటీ సభ్యులు డొక్కా రమేష్, కె.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతానికి పిలుపు

గాజువాక, న్యూస్‌టుడే: నగరంలోని బీచ్‌రోడ్డులో అటల్‌మోదీ సుపరిపాలన బస్సు యాత్ర జరగనుందని.. దానిని విజయవంతం చేయాలని ఎంఎస్ఎంఈ డైరెక్టర్, భాజపా శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి విజయానందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గాజువాక పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 20న యాత్ర నగరానికి చేరుకుంటుందన్నారు. అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు సోంబాబు, కృష్ణంరాజు, శంకరరావు, శ్రీనివాస్, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న విజయానందరెడ్డి, చిత్రంలో నర్సింగరావు, జిల్లా సభ్యులు

ప్రతిభ చూపి.. బహుమతులు సాధించి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న గిరీశ్ విద్యానికేతన్ ప్రతినిధులు; క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో గాజువాక 76వ వార్డు గాంధీనగర్‌లోని గిరీశ్ విద్యానికేతన్‌లో మంగళవారం విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో కరెంట్ అఫైర్స్ కింద 18 మార్కులు, జనరల్ నాలెడ్జికి 7 మార్కులు ఇవ్వగా ఉత్సాహంగా బాలబాలికలు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన ఎ.కుసుమ, సాయిలక్ష్మీ అంజన, ఝాన్సీప్రియ సంజనలకు పాఠశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

భాస్కర్ విద్యానికేతన్‌లో..

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక 70వ వార్డు చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్‌లో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన మేఘనమీనాక్షి, అశ్రిత, సమన్వితలకు పాఠశాల డైరెక్టర్ పి.భాస్కరరావు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న భాస్కర్ విద్యానికేతన్ ప్రతినిధులు, క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఉక్కులో ప్రత్యేక ఆధార్ శిబిరం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కునగరంలోని నివాసుల సౌకర్యార్థం ఈనెల 17వ తేదీ నుంచి 24 వరకూ ప్రత్యేక ఆధార్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ సదుపాయం అందుబాటులో ఉండనుందన్నారు. మార్పులు, చేర్పులకు అవకాశం ఉంటుందన్నారు. వినియోగించుకోవాలని కోరారు.

మరమ్మతు పనుల పరిశీలన

మల్కాపురం, న్యూస్‌టుడే : మురుగుకాలువల్లో పూడికతీత సకాలంలో తొలగించకుండా.. నిర్లక్ష్యంగా వ్యవహరించే పారిశుద్ధ్య సిబ్బందిని ఉపేక్షించేది లేదని వార్డు కార్పొరేటర్ గల్లా చిన్నా అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు జైఆంధ్రాకాలనీ, కాకరలోవ పరిసరాల్లో వార్డు శానిటేషన్ అధికారి రమేష్, వర్క్ ఇన్‌స్పెక్టరు రమేష్ ఇతర సచివాలయ సిబ్బందితో కలిసి మంగళవారం మురుగుకాలువల నిర్వహణను పరిశీలించారు. అలాగే వార్డులో చేపడుతున్న సీసీరోడ్లు, కాలువల మరమ్మతు పనులను చూశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గుడాల కృష్ణ, స్థానికులు పాల్గొన్నారు.

పట్టు తప్పితే ప్రమాదమే..!

అధికలోడుతో వెళ్తున్న వాహనం

మల్కాపురం, న్యూస్‌టుడే : పరిమితికి మించి అధిక లోడ్‌తో.. ప్రధాన సేవా రహదారులపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు దూసుకెళ్తున్నాయి. వాహనం వెనుక భాగం తొట్టెలో మూడింతలు అధికంగా బస్తాలను వేసి రవాణా చేస్తున్నారు. ప్రమాదాలు జరగకముందే పట్టించుకోవాలి.

మొక్కలు తొలగించాలి

ఫోకస్

న్యూస్‌టుడే, సింధియా : జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం మార్కెట్ వద్ద ఉన్న గెడ్డ నిర్మాణం బీటలు వారుతోంది. అయిదేళ్ల కిందట చేపట్టిన గెడ్డ ఆధునికీకరణ పనుల్లో నాణ్యతాలోపం స్పష్టంగా కనిపిస్తోంది. గెడ్డ రక్షణ గోడలోంచి ఏపుగా మొక్కలు పెరుగుతున్నాయి. ఈ మొక్కలు పెరిగిన చోట నిర్మాణం బీటలు వారి ప్రమాదకరంగా మారుతుందని స్థానికులు చెబుతున్నారు. తక్షణం ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించాలని కోరుతున్నారు.

గజిబిజి విద్యుత్తు తీగలతో గుబులు

చినగంట్యాడ(గాజువాక), న్యూస్‌టుడే: గజిబిజి విద్యుత్తు తీగలు శ్రీనగర్‌వాసులకు చుక్కలు చూపిస్తున్నాయి. పలుచోట్ల స్తంభాలకు గంపగుత్తుగా తీగలు వేలాడుతున్నాయి. ఒకవైపు ప్రైవేటు కేబుల్ నెట్‌వర్క్ తీగలు, మరో వైపు సర్వీసు వైర్లు తరచూ విద్యుత్తు అంతరాయానికి కారణమవుతున్నాయని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఎస్ఆర్ఎన్ 21-4 స్తంభాన్ని తీగలు దట్టంగా అల్లుకున్నాయి. గట్టిగా గాలివీస్తే తీగల రాపిడికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయంటూ ఆందోళన చెందుతున్నారు.

ఆర్థిక సమస్యలు పరిష్కరించాలి

నూతన డైరెక్టర్ వినయ్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతున్న సిటూ బృందం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : ఉక్కు ఉద్యోగులు గత ఏడాది కాలంగా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించాలని ఉక్కు నూతన డైరెక్టర్(ఫైనాన్స్) వినయ్ కుమార్‌కు సిటూ బృందం కోరింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జె.అయోధ్యరామ్, యు.రామస్వామి, మధుసూదన్, రాజు, మహేష్ పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ జట్టుకు అభినందన

గాజువాక, న్యూస్‌టుడే : క్రీడల్లో రాణిస్తే బాలికలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 25 నుంచి 28 వరకూ పశ్చిమబెంగాల్‌లో నిర్వహించనున్న 51వ జాతీయ బాలికల కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడా జట్టును మంగళవారం గాజువాకలో అభినందించారు. ఆంధ్రా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ప్రభావతి, శ్రీకాంత్, జిల్లా నాయకులు కృష్ణ, కనకరాజు, గోవింద్, శివకుమార్, సీఈఓలు రాజేశ్, రమేష్ బాబు, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, శిక్షకులు

పొరుగుసేవల ఉద్యోగులకు న్యాయం చేయండి

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ మంచినీటి సరఫరా, యూజీడీ ఆప్కాస్ పొరుగుసేవల ఉద్యోగులకు గౌరవ కౌన్సిల్ తీర్మానాలు, ప్రభుత్వ జీవోలు వెంటనే అమలు చేసి జీతాలను పెంచాలని జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్, లేబర్ యూనియన్ నాయకులు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో నీటి సరఫరా ఏఈ సుమన్‌కు మర్రిపాలెంలో వినతిపత్రం అందజేశారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఈశ్వరరావు, సన్యాస అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఏఈ సుమన్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు వర్కర్స్, లేబర్ యూనియన్ నాయకులు

ఉక్కు ఉద్యోగులకు రివార్డు ప్రకటించాలని వినతి

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో బ్లాస్ట్ ఫర్నేస్‌ల ద్వారా అత్యధిక ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు రివార్డు ప్రకటించాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు మంగళవారం సీజీయం (వర్క్స్) ఇన్‌ఛార్జి ఆర్.మహంతిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్లాస్ట్ ఫర్నేస్‌లో మునుపెన్నడూ లేని విధంగా సోమవారం 21,012 టన్నులు, మంగళవారం 21,205 టన్నుల ఉత్పత్తితో రికార్డు సాధించారన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు, టి.ఎస్.ఎన్.రావు, డొక్కా నరసింగరావు, మురళీకృష్ణ, బాబా తదితరులు పాల్గొన్నారు.

సీజీయం(వర్క్స్) ఇన్‌ఛార్జి ఆర్.మహంతికి వినతి పత్రం అందిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : వాంబే కాలనీలోని గరుడాద్రి వైకుంఠ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఛైర్మన్ దొడ్డి రమణ ఆధ్వర్యంలో పురోహితులు లక్ష్మీ నరసింహస్వామి యాగం, సామూహిక అర్చనలు జరిపారు. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. ★ పెదగంట్యాడ హౌసింగ్‌బోర్డుకాలనీలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవంలో భాగంగా ఆండాళ్ అమ్మవారి తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు అద్దంకి రాఘవాచార్యుల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు సహాయ సహకారాలందజేశారు.

లక్ష్మీ నరసింహస్వామి యాగంలో పాల్గొన్న భక్తులు

కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన తరగతులు

పార్టీ శ్రేణులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

సింధియా, గోపాలపట్నం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ పటిష్టతపై అనుసరించాల్సిన విధానాలను పార్టీ కార్యాలయం మంగళగిరిలో ప్రత్యేక తరగతులను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కార్యకర్తలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పార్టీ చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో వివరించారు.

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

మల్కాపురం, న్యూస్‌టుడే: విద్యుత్తును పొదుపు చేయాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని మల్కాపురం విద్యుత్తు శాఖ ఏడీఈ అధికారిణి ఐ.మాధవి అన్నారు. జీవీఎంసీ 40వ వార్డు విద్యుత్తు ఉపకేంద్రం ఆధ్వర్యంలో 'జాతీయ ఇంధన పొదుపు' వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, మల్కాపురం విద్యుత్తు ఏఈ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు.

చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కోడింగ్‌లో విద్యార్థినుల ప్రతిభ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలోని ఇన్నోవేషన్ కేంద్రంలో రాష్ట్రస్థాయి కోడింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా గోపాలపట్నం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన మహాపాత్రో సుహేలి ప్రథమ స్థానంలో నిలిచింది. దీంతో ఆదిత్య సంస్థల అధినేత ఎన్.శేషారెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాల ప్రిన్సిపల్ ఎన్.హెచ్.సతీశ్‌కుమార్ విద్యార్థినులను అభినందించారు.

బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

SRI AUROBINDO Ideal High School

Affiliated to CBSE -New Delhi No.130762

Opp. Police Quarters,Ukkunagaram, Visakhapatnam Steel Plant, Visakhapatnam-530031.

Ph: 0891-2518125, 288-6752, Mobile : 7702727888,, 9949454939

email: aurobindoidealhighschool@gmail.com website : sriaurobindoidealhighschool.in

Admission Notification

Admission applications are being issued from 15-12-2025 onwards for the academic year 2026-27 in the school office to the classes Balvatika to X std. Limited seats are available. Interested and eligible candidates can apply as per the rules & norms of CBSE, New Delhi to the undersigned on or before 20-01-2026.

Office Timings : 9:00AM to 5:00PM on all working days

PRINCIPAL

చతుర్థ వర్థంతి



కీ.శే. శ్రీ దాసరి సత్యనారాయణ గారు

శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల వ్యవస్థాపకులు

మీ మహోన్నత వ్యక్తిత్వంతో అజరామరమైన కీర్తిశిఖరాలను అధిరోహించి.. మీ ఆదర్శమైన ఆశయ సాధనతో ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటగా నిలిచి.. మా అందరి శ్రేయస్సుకు, ఉన్నతాభివృద్ధికి నిరంతరం పరితపించిన మా ఆదర్శదైవం.. మానుండి భౌతికంగా దూరమైనా.. ఎల్లప్పుడు మా మధురస్మృతులలోనే ఉన్నారు. మీ పవిత్ర ఆత్మకు మా నివాళులు.

కుమారుడు: మురళీక్రిష్ణ కోడలు: డా॥ రేణు మనవళ్ళు: డా॥ బోధిత్ క్రిష్ణ, డా॥ భవిన్ విరాజ్

కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు

శ్రీ స్వామి వివేకానంద విద్యాసంస్థల సిబ్బంది మరియు విద్యార్థులు

శ్రీహరిపురం, జవహర్‌నగర్ రోడ్, వైజాగ్

పారదర్శక పాలన... ప్రగతి సాధన

కలెక్టర్ల సదస్సుకు రాంసుందర్‌రెడ్డి

ఈనాడు, విజయనగరం

అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధ, గురువారాల్లో జిల్లా కలెక్టర్ల సదస్సు జరగనుంది. ప్రధాన రంగాల్లో వృద్ధి రేటు సాధిస్తూ.. పారదర్శక పాలన అందించాలని.. అందుబాటులోని వనరులతో అభివృద్ధి కొనసాగించాలని ప్రభుత్వం దిశానిర్దేశం చేయనుంది. కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి మంగళవారం సదస్సుకు బయలుదేరి వెళ్లారు. 15 అంశాలు సహా పథకాల అమలు, కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన నివేదికలతో సిద్ధమయ్యారు.

రంగాలవారీగా జీవీఏ (రూ.కోట్లలో)

రంగం	2023-24	2025-26
వ్యవసాయ	9,640	13,324
పారిశ్రామిక	6,604	8,440
సేవలు	16,737	21,937

నిధులిస్తేనే.. ● పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో రూ.234.94 కోట్ల అంచనా వ్యయంతో 116 పనులు మంజూరయ్యాయి. 63 పూర్తయ్యాయి. 37 వరకు పురోగతిలో ఉన్నాయి. 18 ప్రాంతాల్లో ప్రారంభించాలి. ● రూ.604.14 కోట్లతో మంజూరైన 4,986 రహదారుల నిర్మాణ పనుల్లో 2,479 పూర్తయ్యాయి. ● ఈ ఆర్థిక సంవత్సరంలో 998.03 కి.మీ. పొడవున ఆర్‌అండ్‌బీ రహదారులపై గుంతలు పూడ్చాలని లక్ష్యం నిర్దేశించారు.

అనుమతి అవసరం ★ అటవీశాఖ కొర్రీలతో పీఎం జన్‌మన్ అమలుకు బ్రేక్ పడింది. దీనివల్ల ఏడు గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించడంలో జాప్యం జరుగుతోంది. 31 గిరిజన గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు.
★ రెల్లిలో గ్రేహౌండ్స్‌కు ప్రభుత్వం కేటాయించిన సుమారు 500 ఎకరాలను చదును చేసి అప్పగించాలని పోలీసు ఉన్నతాధికారులు కోరుతున్నారు. ★ జలవనరులు సహా ప్రధాన ప్రాజెక్టుల పనులు వేగవంతం కావాలంటే మిగులు భూసేకరణ ప్రక్రియ పూర్తి కావాలి.

సూపర్ సిక్స్‌లా సంక్షేమం

★ తల్లికి వందనం కింద 2,19,332 మందికి రూ.328.998 కోట్లు
★ స్త్రీ శక్తి పథకాన్ని(ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం) ఆగస్టు 15 నుంచి నవంబరు వరకు 51,91,764 మంది వినియోగించుకున్నారు. దీని కింద వారికి రూ.18.81 కోట్ల లబ్ధి కలిగింది.
★ ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకంలో 4.51 లక్షల మందికి సుమారు రూ.100 కోట్లు వెచ్చిస్తున్నారు
★ అన్నదాత సుఖీభవలో 2,27,700 మందికి ఇప్పటివరకు రూ.302.48 కోట్ల సాయం జమ.
★ 2,72,499 మందికి రూ.115.66 కోట్ల పింఛను నగదు పంపిణీ
★ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి గత ఆర్థిక సంవత్సరంలో 4,228 మందికి, ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు 4,998 మందికి ఉద్యోగావకాశాలు కల్పించారు.

ఉపాధి హామీ పనులు

పని	లక్ష్యం	మంజూరు	పూర్తి
ఫారంపాండ్లు	6,500	1,974	73
సోక్‌పిట్లు	12,681	13,124	3,565
గోశాలలు	1,900	1,260	439
కాంపోస్ట్‌పిట్లు	1,13,956	36,692	4,918
మ్యాజిక్ డ్రైన్లు	8	8	3
ఉద్యాన(ఎకరాల్లో)	1,500	1,235	1,022

నాలుగు ట్రాక్టర్ల పట్టివేత

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అలజంగి, పారాది గ్రామాల వద్ద వేగావతి నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు మంగళవారం పట్టుకున్నారు. 'మీరు నిద్రపొండి.. మేం నదిని తోడేస్తాం' శీర్షికతో ఈనెల 16న 'ఈనాడు'లో వెలువడిన కథనానికి స్పందించిన తహసీల్దార్ శ్రీను, ఆర్ఐ రాంకుమార్, వీఆర్వోలు కాపుకాసి పట్టుకున్నారు. ఒక్కో వాహనానికి రూ.5 వేలు చొప్పున రూ.20 వేలు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

ట్రక్కుటమారం

రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం
ధాన్యం దళారులకు చేరేలా పన్నాగం

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

'ఎస్.కోట మండలానికి చెందిన పలువురు వారం కిందటే ధాన్యాన్ని బస్తాల్లో నిల్వ చేశారు. ఆర్ఎస్‌కే సిబ్బంది పరిశీలించి, ట్రక్‌షీట్లు జనరేట్ చేసి అందించాలి. ఈ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో కల్లాలకే పంట పరిమితమైంది. ఈ క్రమంలో దళారులు రంగప్రవేశం చేసి, దోచుకుంటున్నారు.'

ఎస్.కోట: సంతగవిరమ్మపేటలో మిల్లుకు తీసుకెళ్లేందుకు సిద్ధం చేసిన ధాన్యం

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మందకొడిగా సాగుతోంది. మిల్లర్ల తీరు, అధికారుల పర్యవేక్షణ లోపం తదితర కారణాలతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. ట్రక్‌షీట్లు ఇవ్వడంలోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. గజపతినగరం, మెరకముడిదాం, చీపురుపల్లి, రాజాం తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

ట్రక్‌షీట్ అంటే..

రైతు సేవాకేంద్రాల్లో(ఆర్ఎస్‌కేలు) వీటిని జనరేట్ చేస్తారు. ఈ ప్రక్రియ నాలుగు దశల్లో జరుగుతుంది.

1. తొలుత వ్యవసాయ సహాయకులు షెడ్యూలింగ్(పంట వివరాలను ఆర్ఎస్‌కేలో నమోదు చేసి, రైతుకు కూపన్ ఇవ్వడం) అందజేస్తారు.
2. దీని ఆధారంగా సాంకేతిక సహాయకులు కల్లాల వద్దకు వెళ్లి ధాన్యంలో తేమశాతం, పొల్లు, గింజ పరిమాణం, రంగుమార్పిడి, రాళ్లు తదితర అంశాలను పరీక్షిస్తారు. నిబంధనల ప్రకారం ఉంటే గోనె సంచుల్లో నింపి తూకం వేస్తారు.
3. అనంతరం ట్రక్‌లోకి ఎక్కించి కేంద్రానికి రైతులు తీసుకెళ్లాలి. అక్కడ పేరు, పరిమాణం, ట్రక్ నంబరు తదితర వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశాక.. ట్రక్‌షీట్ జనరేట్ అవుతుంది.
4. దీనిని పట్టుకుని ట్యాగ్ అయిన మిల్లుకు వెళ్లాలి.

జిల్లాలో పరిస్థితి..
రైతు సేవా కేంద్రాలు: 511
ధాన్యం కొనుగోలు లక్ష్యం: 4 లక్షల మెట్రిక్ టన్నులు
ఇప్పటివరకు సేకరణ: 1,75,000 మెట్రిక్ టన్నులు
జనరేట్ అయిన ట్రక్‌షీట్లు: 1,52,535
మిల్లర్ల నుంచి వచ్చిన బీజీలు: రూ.200 కోట్లు

బీజీలే సమస్య..

● మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ(బీజీ)లు ఇచ్చేందుకు వెనకడుగు వేయడమే ప్రధాన అవరోధంగా నిలుస్తోంది. ● ప్రస్తుతం 1:2 నిష్పత్తిలో ధాన్యాన్ని మిల్లులకు ఇస్తున్నారు. గతంలో మాదిరి 1: 3, 1: 4 ఇవ్వాలని డిమాండు చేస్తున్నారు.
● సామర్థ్యం మేరకు ముందుగా 50 శాతం వరకే మిల్లులకు ట్యాగ్ అవుతుంది. రెండో విడతగా 75 శాతం, తర్వాత వంద శాతం పూర్తయ్యేలా చేస్తారు.
● రైతులకు వాహనాల సమస్య ఎదురవుతోంది. సొంత రవాణా అయితే నేరుగా ఆ నగదు ఖాతాలో పడేలా నమోదు చేస్తారు. ప్రైవేటు వాహనాన్ని పెట్టుకుంటే వారికి వెళుతోంది. ప్రతి ఆర్ఎస్‌కే పరిధిలో ట్రక్కులను లిస్ట్‌అవుట్ చేసి రిజిస్ట్రేషన్ చేసినా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవు.
● రోజుల తరబడి పంట కల్లాల్లోనే ఉండిపోవడంతో కొందరు మిల్లులకు వెళ్లి అదనపు కిలోల రూపేణా ధాన్యం అందిస్తున్నారు. మరికొందరు దళారులకు అమ్మేస్తున్నారు.
● తొలిసారి ఎలక్ట్రానిక్ బీజీలు అమలు చేయడంతో ఇబ్బంది ఏర్పడిందని, ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తేవాలని పౌరసరఫరాల సంస్థ జిల్లా ప్రబంధకురాలు బి.శాంతి చెప్పారు.

తెదేపా జిల్లా అధ్యక్ష బాధ్యతలు నాగార్జునకే?

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన కిమిడి నాగార్జునకు బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) అధ్యక్షుడిగా ఉన్నందున వేరొకరికి అవకాశం కల్పిస్తారని తొలుత చర్చ నడిచింది. పలువురు పేర్లు బయటకువచ్చినా.. అధిష్ఠానం నాగార్జున వైపే మొగ్గుచూపినట్లు భోగట్టా. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా విజయనగరానికి చెందిన ప్రసాదుల వరప్రసాద్ పేరు పరిశీలనలో ఉంది.

తేజోవతికి అరకు పగ్గాలు?

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలిగా మోజూరు తేజోవతి పేరును అధిష్ఠానం పరిశీలిస్తోంది. విజయనగరం జిల్లా తెర్లాం మండలానికి చెందిన ఈమె 2024 సార్వత్రిక ఎన్నికల్లో పాలకొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశించారు. కూటమి పొత్తులో భాగంగా జనసేనకు ఇక్కడ సీటు కేటాయించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్టీ సలహా కమిటీ సభ్యురాలిగా నియమించారు. తాజాగా అరకు పార్లమెంటుకు అధ్యక్షురాలిగా నియమించేందుకు ఆమె పేరును పార్టీ పరిశీలిస్తోంది.

గజపతి కుటుంబం దాతృత్వం అపూర్వం

ఈనాడు-విశాఖపట్నం: గజం భూమి కోసం కొట్టుకుంటున్న ఈ రోజుల్లో రూ.వేల కోట్లు విలువచేసే భూములను ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రజల కోసం అంకితం చేసిన గజపతి కుటుంబం దాతృత్వం అపూర్వమని మంత్రి లోకేశ్ ప్రశంసించారు. 'జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ'పై మంగళవారం విశాఖ బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో ఎంఓయూ జరిగింది. భోగాపురం విమానాశ్రయానికి చేరువలో భీమిలి మండలం అన్నవరం వద్ద మాన్సాస్ సంస్థకు చెందిన భూములను ఏవియేషన్ ప్రాజెక్టుకు ఉచితంగా ఇచ్చారు. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీవీ రాజు, మాన్సాస్ ఛైర్మన్ అశోక్ గజపతిరాజు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ గొప్ప మనసుల దాతృత్వం.. ఉత్తరాంధ్రకు అదృష్టమన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, శాసన సభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. 'వెనుకబడిన ఉత్తరాంధ్ర అని ఒకప్పుడు సభల్లో మాట్లాడేవారు. ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న ఉత్తరాంధ్రగా అభివర్ణిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం నిరంతరం శ్రమించి అభివృద్ధి చేస్తుంటే కొన్ని పార్టీలు అడ్డంకులు సృష్టించడం బాధాకరం. రాజకీయ పార్టీలు వేరైనా మంచి కార్యక్రమాన్ని అందరూ ప్రోత్సహించాలి. ఏవియేషన్ ఎడ్యుసిటీ కోసం విలువైన భూములు ఇచ్చిన ఘనత అశోక్ గజపతిరాజుదే' అని పేర్కొన్నారు.

వేదికపై గోవా గవర్నర్ అశోక్‌గజపతిరాజు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఆత్మీయ ఆలింగనం. చిత్రంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేశ్, ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, గంటా శ్రీనివాసరావు, జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఛైర్మన్ జీబీవీ రాజు

అభ్యర్థుల జాబితా విడుదల

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ పోస్టుల భర్తీలో భాగంగా ఎంపికైన వారి జాబితాను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు ప్రిన్సిపల్ సరోజినీదేవి తెలిపారు. అభ్యంతరాలుంటే 16, 17వ తేదీల్లో తెలియజేయాలని కోరారు. ఎంపికైన వారు 17 నుంచి 19వ తేదీ మధ్య తగిన ధ్రువపత్రాలతో హాజరు కావాలన్నారు.

కుమారుడు దూరమైనా.. ఆ కళ్లు చూస్తున్నాయ్..

టి.సుమంత్ (పాతచిత్రం)

ఇరవై అయిదేళ్ల ఈ యువకుడి పేరు టి.సుమంత్. గరివిడి మండలం కాపు శంభాం గ్రామం. ఓ ఫైనాన్స్ సంస్థలో రికవరీ ఏజెంట్. వ్యాన్ చోదకుడి నిర్లక్ష్యం యువకుడి ఊపిరి తీసింది. ఈ నెల 13న రాజాం నుంచి చీపురుపల్లి వస్తుండగా రాజాం మండలం ఇప్పిలిపేట వద్ద ఓ వ్యాన్ ఆటోను ఢీ కొనడంతో సుమంత్ తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాకుళంలో జెమ్స్ ఆసుపత్రికి తరలించగా సోమవారం బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు ధ్రువీకరించారు. చేతికందొచ్చిన కుమారుడు కళ్లముందు లేని బాధను దిగమింగుకుని అతని అవయవాలను తల్లిదండ్రులు దానం చేశారు. వారి అంగీకారంతో కాలేయం, మూత్రపిండాలు, కార్నియాలను వైద్యులు సేకరించారు. – న్యూస్‌టుడే, గరివిడి

(c) eenadu

హ్యాపీ.. హ్యాపీ.. క్రిస్మస్

రాజాం పురపాలిక పరిధిలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు శాంటాక్లాజ్, దేవదూతలు.. తదితరుల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాటలు, నాటికలు, నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపల్ సిస్టర్ జూలియట్ క్రిస్మస్ విశిష్టతను వివరించారు. ఉప ప్రిన్సిపల్ జెసింతా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రాజాం

ఆవైనా అమ్మేగా!!

దూడను వేరు చేసిన వైనం | **నాయకుల చొరవతో ఆగిన అక్రమ రవాణా**

నవమాసాలూ మోసిన కన్నతల్లి దూరమైతే ఆ వేదన భరించలేనిది. అమ్మకూ దుఃఖం తన్నుకొస్తుంది. కన్నీరు ఏరులై పారుతుంది. మనుషులైతే ఇలా జోరుమని ఏడ్చేవారేమో.. కానీ ఈ పరిస్థితి ఓ పశువుకు ఎదురైంది. దూడను కన్న కాసేపటికే అక్రమ రవాణాదారులు రెండింటినీ వేరు చేశారు. ఎందరినో ఆదరించిన ఆ మూగజీవి చూస్తూనే ఉండిపోయింది. స్పందించిన కొందరు నాయకులు అడ్డుకోవడంతో దూడ చెంతకు చేరింది. ఈ ఘటన పార్వతీపురంలో జరిగింది. పార్వతీపురంలోని మార్కెట్‌యార్డు సమీపంలో ప్రతి వారం జరిగే సంతను కేంద్రంగా చేసుకుని కొందరు అక్రమ పశువులను తరలిస్తున్నారు. మంగళవారం ఓ వ్యక్తి సూలుతో ఉన్న ఆవును తీసుకొచ్చారు. అక్కడ దానిని వ్యాన్ ఎక్కించారు. ఇంతలోనే దూడను ఈనింది. అయినప్పటికీ వదల్లేదు. రెండింటినీ వేరు చేసి పశువును తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. సమాచారం అందుకున్న జనసేన నాయకులు చేరుకుని సీఐ మురళీనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో వచ్చి అడ్డుకున్నారు. రెండింటినీ జట్టు ఆశ్రమానికి అప్పగించారు. మరో అయిదింటిని అక్కడి నుంచి తరలించారు.

పార్వతీపురంలో ఆవు వద్ద లేగదూడను వదిలిపెడుతున్న నాయకులు, స్థానికులు

– న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలిక

అధికారులతో సమీక్షిస్తున్న జేసీ సేతు మాధవన్, చిత్రంలో కమిషనర్ నల్లనయ్య తదితరులు

ప్లాస్టిక్ నివారణకు విస్తృత తనిఖీలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని జిల్లాలో పూర్తిస్థాయిలో తగ్గించేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని జేసీ సేతు మాధవన్ ఆదేశించారు. విజయనగరంలోని తన చాంబర్‌లో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడారు. మొదటిసారి పట్టుబడితే జరిమానా విధించాలని, రెండోసారి దొరికితే భారీగా జరిమానా వసూలు చేయాలన్నారు. అవసరమైతే వర్తక లైసెన్స్ రద్దు చేయాలన్నారు. ఎక్కడైనా ఇటువంటి వస్తువులు తయారు చేసే కంపెనీలుంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. విజయనగరం నగరపాలిక, బొబ్బిలి, రాజాం పురపాలికలు, నెల్లిమర్ల నగర పంచాయతీలో ప్రస్తుత పరిస్థితిని ఆరా తీశారు. కమిషనర్లు పి.నల్లనయ్య, ఎ.రామచంద్రరావు, ఎల్.రామలక్ష్మి, జనార్దనరావు, పర్యావరణ ఇంజినీరు సరిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో సత్తా చాటాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో సత్తా చాటాలని డీఈవో బ్రహ్మాజీరావు కోరారు. మంగళవారం పార్వతీపురంలోని డీవీఎంఎం పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. భారతీయ విజ్ఞాన మండలి, రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(ఆప్‌కాస్ట్), సైన్స్ సిటీ ఆఫ్ ఏపీ సంయుక్తంగా నవంబరు 26, 27వ తేదీల్లో ఆన్‌లైన్‌లో ఈ పోటీలు నిర్వహించాయి. 8, 9, 10వ తరగతులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ జరిగాయి. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్న విద్యార్థులకు రూ.1,500, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.1,000 చొప్పున అందజేశారు. సత్తా చాటిన 12 మంది 27న తిరుపతిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారు. కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ అప్పన్న, అకాడమీ కో-ఆర్డినేటర్ సంతోష్‌కుమార్, జిల్లా సైన్స్ అధికారి లక్ష్మణరావు, ఎంఈవో ప్రసాదరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన బాలలను అభినందిస్తున్న అధికారులు

క్విజ్ విజేతలు

ప్రథమ స్థానం: ఎన్.లోకేశ్(జడ్పీ, ఎంఆర్‌నగరం), డి.పవన్ కల్యాణ్(జడ్పీ, మక్కువ), కె.సాయిశరత్‌కుమార్(జడ్పీ, రావివలస)

ద్వితీయ స్థానం: కె.ప్రసన్న (జడ్పీ హెచ్‌ఎస్, రావివలస), ఎం.హిజ్కియా రాజు(జడ్పీ, ఎంఆర్ నగర్), పి.రోహిత్ (జడ్పీ, కురుపాం).

పోస్టర్ ప్రజెంటేషన్

ఎనిమిదో తరగతిలో.. ఎం.లిఖిత(జడ్పీ, ఎంఆర్‌నగరం), ఎస్.భారతమ్మ(జీటీడబ్ల్యూఏ హెచ్‌ఎస్, హడ్డుబంగి). **తొమ్మిదో తరగతిలో..** ఎ.కీర్తన(జడ్పీ హెచ్, ఎంఆర్ నగరం), టి.హారిక(జడ్పీ, మక్కువ) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

● **రీల్స్‌లో..** బి.లిఖిత(ఏపీఎంఎస్, భామిని), వి.సుజ్విన్(జడ్పీ, కురుపాం) ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు.

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

వెలుగులోకి రాని నిజాలెన్నో!!

- క్షేత్రస్థాయి నుంచి అధికారుల వరకు వసూళ్లే
- పర్యవేక్షణ లేక రుణాల సొమ్ము పక్కదారి

డీఆర్డీఏ- వెలుగు విభాగంలో క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి ఉద్యోగుల వరకు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లలో రుణాలు, రాయితీలు అందిస్తున్నారు. స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, సామాజిక పెట్టుబడి ద్వారా మహిళలకు పెద్దఎత్తున లబ్ధి చేకూరుతోంది. అయితే అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో తరచూ నిధులు పక్కదారి పడుతున్నాయి. కమీషన్లకు కక్కుర్తిపడి కొందరు దండుకుంటున్నారు. ఇంకొందరు రూ.లక్షల్లో దోచేస్తున్నారు. తాజాగా రేగిడి మండలం తునివాడలో రూ.43.43 లక్షల మేర సొమ్మును కాజేయడం కలకలం రేపింది.

ఆడిట్లలో గుర్తించినవి..

● కళ్లేపల్లిలో స్త్రీనిధి, ఉన్నతి ద్వారా మంజూరైన రూ.22.79 లక్షలు పక్కదారి పట్టాయి. వీవోఏ, సీసీ ఈ ఘటనలో బాధ్యులుగా ఉన్నారు. అప్పట్లో ఈ కేసు పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లింది. నిందితుల నుంచి రూ.7 లక్షలు రావాలి. ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి.

● తెర్లాం మండలంలో రూ.13.87 లక్షల మేర నొక్కేశారు. సభ్యుల పేరిట రుణం కింద విత్‌డ్రా చేశారు. ఆడిట్‌లో ఈ విషయం బయటపడింది. ఇంకా రూ.2.52 లక్షలు రికవరీ కావాలి

● గతేడాది వేపాడ మండలంలో 8 మంది వీవోఏలు రూ.13.50 లక్షలు దోచేశారు. ఇందులో పైస్థాయి వరకు వాటాలు అందినట్లు తేలింది. ఏపీఎంను విధుల నుంచి సస్పెండ్ చేశారు. పది రోజుల్లోనే మళ్లీ తీసుకున్నారు.

పర్యవేక్షణేదీ.. వెలుగులో డీపీఎం నుంచి వీవోఏ వరకు ఉద్యోగులుంటారు. వీరంతా పథకాల అమలును చూస్తారు. సంఘాల కార్యకలాపాలు, రుణాల మంజూరు, వాయిదాల వసూళ్లు, పొదుపు నిల్వలు.. తదితర ప్రక్రియల్లో అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తారు. ఈక్రమంలో కొందరు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ నాయకులు చెబితేనే రుణాలు ఇప్పిస్తున్నారని ఇటీవల ఫిర్యాదులు సైతం అందాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకే ఈ పరిస్థితి కనిపిస్తోంది.

కార్యాలయానికే పరిమితం..

అవకతవకలను అడ్డుకునేందుకు గతంలో సామాజిక ఆడిట్ విభాగాన్ని తీసుకొచ్చారు. ప్రత్యేకంగా లీగల్ సెల్‌ను సైతం ప్రారంభించారు. ఈ రెండూ జిల్లా కేంద్రానికే పరిమితం అవుతున్నాయి. ప్రస్తుతం పెద్దఎత్తున జీవనోపాధులు కల్పిస్తున్నారు. 150 రకాల యూనిట్లు మంజూరు చేస్తున్నారు. దీనికి గానూ రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. ఇప్పటికైనా అప్రమత్తం కావాల్సి ఉంది.

వెనక్కి రప్పిస్తాం..

'తునివాడ ఘటనపై పోలీసులు, బ్యాంకర్లతో మాట్లాడాం. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడు. ప్రతి రూపాయి వెనక్కి రప్పిస్తాం. క్షేత్రస్థాయి సిబ్బంది గానీ, మా ఉద్యోగులు గానీ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, వసూళ్లకు పాల్పడినా చర్యలు తప్పవు. సభ్యులంతా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకోవాలి' అని **డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్** తెలిపారు.

నియామకం.. ఆనందదాయకం

కొత్త కానిస్టేబుళ్ల సందడి

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఏళ్ల తరబడి సాధన చేశారు. ఎట్టకేలకు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని మురిసిపోయారు. నియామకపత్రాలు అందుకుని సందడి చేశారు. ఇటీవల కొత్తగా కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారికి ప్రభుత్వం మంగళవారం మంగళగిరిలో నియామకపత్రాలు ఇచ్చింది.

సంతోషంగా ఉంది..

గత ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ వచ్చింది. సకాలంలో పరీక్షలు నిర్వహించకపోవడంతో ఇబ్బంది పడ్డాం. దాదాపు ఏడాదిన్నర పాటు ఎదురు చూశాం. బీటెక్ చదివిన నేను పోలీస్ శాఖలో చేరాలనే లక్ష్యంతో సాధన చేశా. తల్లిదండ్రుల సహకారంతో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. మా చిన్నాన్నతో కలిసి నియామకపత్రం అందుకున్నా. చాలా సంతోషంగా ఉంది.

– ఎం.వెంకటేష్, జొన్నాడ, డెంకాడ మండలం

భార్య, తల్లిదండ్రుల సహకారంతో..

భార్య, తల్లిదండ్రుల సహకారంతో ఉద్యోగాన్ని తెచ్చుకున్నాను. భార్య నర్సుగా, తండ్రి కష్టపడి కూలి పనులు చేస్తూ నన్ను చదివించారు. నేను వంటవాడిగా, పెయింటర్‌గా చేస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యా. నాకు ఉద్యోగం రావడంతో కష్టాలన్నీ తీరాయని భావిస్తున్నాం. మా నాన్న అప్పలస్వామితో కలిసి నియామకపత్రం అందుకున్నా.

– వై.లక్ష్మణరావు, ఆరికతోట, రామభద్రపురం మండలం



అమరావతి: ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 3 నుంచి 5 వరకు గుంటూరులో నిర్వహిస్తున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలకు గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు.

రైల్వే భూసేకరణకు మార్కింగ్

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస- విజయనగరం మధ్య నాలుగో రైలు మార్గం నిర్మాణంలో భాగంగా పట్టణ పరిధిలో భూసేకరణ కోసం మంగళవారం సర్వేచేసి మార్కింగ్ వేశారు. సబ్బవరానికి వెళ్లే మార్గంలో రైల్వే పరిమిత ఎత్తు భూగర్భ వంతెన అనుసంధాన రహదారి నుంచి పాత స్టేషన్ వరకు పరిశీలించారు. భూసేకరణలోకి వస్తున్న దుకాణాలు, ఇళ్ల గోడలపై సర్వేయర్ ఆధ్వర్యంలో ఎర్ర రంగుతో బాణం గుర్తులు వేసి 4ఎల్ అని రాశారు. కె.కోటపాడు మార్గంలో భూసేకరణ పరిధిలోకి వస్తున్న దుకాణదారుల్లో ఆందోళన వ్యక్తమైంది. పరిహారం నిర్ణయించడానికి వీలుగా భూసేకరణ పరిధిలోకి వచ్చే నిర్మాణాలు, వృక్షాలపై సర్వే చేసి గుర్తిస్తున్నట్లు తహసీల్దారు సునీత తెలిపారు.

సూచనలు చేస్తున్న మోహన్‌కుమార్

సీబీఎస్‌సీ తరహాలో ఇంటర్ పరీక్షలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జిల్లాలో ఎటువంటి లోపాలకు తావివ్వకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు రిసోర్స్‌పర్సన్ ఎన్.మోహన్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నగరంలో జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. తొలిసారిగా సీబీఎస్‌సీ తరహాలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మారిన సిలబస్, ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల విధానాన్ని వివరించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. డీవీఈవో శివ్వాల తవిటినాయుడు మాట్లాడుతూ జిల్లాలో 66 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

గొంతు కోసుకుని యువకుడి ఆత్మహత్య

సీతంపేట, న్యూస్‌టుడే: కుటుంబ సభ్యులు మందలించడంతో ఓ యువకుడు గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సీతంపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై అమ్మనరావు వివరాల మేరకు. . చాకలిగూడ గ్రామానికి చెందిన సవర ప్రేమ్‌కుమార్(23) తల్లిదండ్రులు అనారోగ్యంతో పదేళ్ల క్రితమే మృతిచెందారు. నాటి నుంచి సోదరుడు శాంతి కుమార్‌తో కలిసి తాతయ్య గోపాల్, నాన్నమ్మ చుక్కమ్మ వద్ద ఉంటున్నారు. శాంతికుమార్‌కు వివాహమై కుమారుడు ఉన్నాడు. వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. బిడ్డకు జ్వరం కావడంతో మంగళవారం ప్రేమ్ అన్నయ్య, వదినలు ఆసుపత్రికి బయల్దేరారు. ప్రేమ్‌కుమార్‌ను తాతయ్య పనికి పిలవగా నిరాకరించాడు. బాబును ఆస్పత్రికి తీసుకువెళ్లమని కోరగా, వెళ్లనన్నాడు. దీంతో మందలించడంతో కత్తితో గొంతు కోసుకున్నాడు. పాలకొండ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. సోదరుడు శాంతికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రేమ్‌కుమార్ (పాతచిత్రం)

వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతు

పూసపాటిరేగ, విశాఖపట్నం(జగదాంబకూడలి), న్యూస్‌టుడే: చేపలవేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు గల్లంతైన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ వివరాలు.. పూసపాటిరేగ మండలం తిప్పలవలసకు చెందిన వాసుపల్లి రాములు(55), మరో ఏడుగురు కలిసి ఈనెల 12న బోటుపై వేటకు బయలుదేరారు. ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు రాములు కాలుజారి సముద్రంలో పడిపోయాడు. తోటి మత్స్యకారులు దిగి గాలించినా, ఆచూకీ లభించలేదు. మంగళవారం వారంతా విశాఖ చేపలరేవుకు చేరుకుని సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. రాములుకు భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

రాములు

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ: మహిళ దుర్మరణం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైన ఘటన చీపురుపల్లిలోని విజయనగరం- పాలకొండ ప్రధాన రహదారిలో రైల్వేస్టేషన్ దాటాక మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం పట్టణంలోని కూరాకులవీధికి చెందిన పి.ఆదిలక్ష్మి(25), రాజాం పట్టణానికి చెందిన యువకులు పి.జగదీశ్, ఆర్.ఠాగూర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై రాజాం వైపు వెళ్తున్నారు. ఆర్టీసీ బస్సును అధిగమించే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలైన ఆదిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందారు. జగదీశ్ చేతికి గాయాలయ్యాయి. అతడ్ని చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో చేర్పించారు. సీఐ శంకరరావు, గుర్ల ఎస్సై నారాయణరావు క్షతగాత్రుడి నుంచి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆదిలక్ష్మి (పాతచిత్రం)

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృత్యువాత

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: భవానీ మాల వేసి దుర్గమ్మకు మొక్కులు చెల్లించేందుకు విజయవాడ వెళ్లి తిరిగి వస్తుండగా ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో చోటుచేసుకొంది. కుటుంబ సభ్యులు, సన్నిహితుల వివరాల మేరకు.. పాలకొండ పట్టణం కుమ్మరివీధికి చెందిన డి.రాంబాబు(36) పట్టణంలోని మార్కెట్‌లో కళాసీగా పనిచేసేవారు. ఇటీవల భవానీ మాల వేసి తోటి భక్తులతో కలిసి ఈనెల 11న విజయవాడ వెళ్లారు. అనంతరం 13న ఇంటికి తిరిగి వస్తుండగా వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ప్రత్తిపాడులో ఇంధనం కోసం ఆపారు. కొద్దిసేపటికి రాంబాబు కనిపించలేదు. వెతికినా ఆచూకీ తెలియక మిగతావారు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 14న గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు అక్కడి పోలీసులు తెలిపారు. ఈయన మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది. భార్య, ఇద్దరు పిల్లలు బోరుమంటున్నారు.

రాంబాబు (పాతచిత్రం)

మరుపల్లిలో బస్సును ఢీకొన్న లారీ: ఆరుగురికి గాయాలు

గజపతినగరం: బస్సును లారీ ఢీకొన్న ఘటనలో బస్సు కండక్టర్ సహా నలుగురు గాయపడ్డారు. ద్విచక్రవాహనంపై వస్తున్న ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో విజయనగరం నుంచి సాలూరు వెళ్తున్న బస్సును మరుపల్లి వద్ద ప్రయాణికులను దించేందుకు డ్రైవర్ ఆపారు. అదే సమయంలో వెనుక నుంచి వస్తోన్న లారీ ఢీకొట్టడంతో బస్సు పొలాల్లోకి వెళ్లింది. ఈక్రమంలో ఆరుగురు గాయపడ్డారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు తెలిపారు.

ఘటనా స్థలంలో రెండు వాహనాలు

గంజాయి కేసులో నిందితుడికి జైలు, జరిమానా

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: గంజాయి కేసులో ఓ నిందితుడికి జైలు శిక్ష, జరిమానా పడింది. జీఆర్పీ ఎస్సై బాలాజీరావు వివరాల ప్రకారం.. విజయనగరం రైల్వే స్టేషన్‌లో గతేడాది ఫిబ్రవరిలో జరిగిన దాడుల్లో భాగంగా దిల్లీకి చెందిన నీరజ్ సింగ్ నేగీ పట్టుబడ్డాడు. 17.5 కిలోల సరకును ఒడిశా నుంచి అక్రమంగా తరలిస్తుండగా రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్పటి ఎస్సై వి.రవివర్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాజాగా కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేయడంతో నేరం రుజువైంది. ఈమేరకు ఎనిమిదేళ్ల జైలు, రూ.75 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.మీనాదేవి తీర్పు ఇచ్చారని బాలాజీరావు తెలిపారు.

30 మందిపై కేసు నమోదు

భోగాపురం, న్యూస్‌టుడే: తమ సమస్యను పరిష్కరించాలంటూ భోగాపురంలోని పోలీసుస్టేషన్ వద్ద ఆదివారం ధర్నా చేసి.. లోపలికి దూసుకెళ్లి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించారని మండలంలోని ముంజేరు పంచాయతీ సిద్ధార్థ కాలనీకి చెందిన 30 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు మంగళవారం తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

బ్యాంక్/ప్రైవేట్ తనఖాలో ఉన్న ఇళ్ల స్థలాలు, పొలాలు ఫ్యాక్టరీలు,స్థిరాస్తులపై అతి తక్కువ వడ్డీకి వెంటనే లోన్స్ కలవు. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ కలవు. * నో బ్రోకర్స్, నో సిబిల్ * M.S.R.గ్రూప్, వైజాగ్ ✆ 9121314141

PROFESSIONAL SERVICES

ASTROLOGY

శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

FLAT FOR SALE

2BHK Flat 2nd Floor at UDA Colony, Paul Nagar, 7th Lane, Near Muchalamma Gudi, Vizianagaram Contact: 9778527106.

JOBS

Restaurant Waiter Jobs కొరకు బాయ్స్&గర్ల్స్ కావలెను: ఇంటర్వ్యూ: హోటల్ విన్సర్ పార్క్, KGH ఎదుట, వైజాగ్. బాయ్స్‌కు వసతి భోజనం. ✆ 9849581868

HYD **యూనిటీ** హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా...

ఆర్మీ NAVY ఎయిర్‌ఫోర్స్ రైల్వే, SSC, బ్యాంకులలో ఉద్యోగావకాశాలు. అర్హత:10th-డిగ్రీ. Age:16-25. శిక్షణ 3నెలలు శిక్షణాకాలంలో హాస్టల్, 10th, ఇంటర్, డిగ్రీ డిస్టెన్స్ కోర్స్‌లు కలవు. *ముందుగా ఎటువంటి ఫీజులేదు * క్రిస్టియన్ డిఫెన్స్ అకాడమీ, వైజాగ్. 9121232326.

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి 8008597609

అదనపు ధాన్యానికి నగదు చెల్లింపు

ఫిర్యాదును వెనక్కి తీసుకున్న రైతు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వసాది గ్రామానికి చెందిన రైతు వద్ద అదనంగా తీసుకున్న ధాన్యానికి నగదు చెల్లించేందుకు సంబంధిత మిల్లు యజమాని అంగీకరించారు. అదనంగా వసూలు చేస్తున్నారంటూ రాధాకృష్ణ ఆగ్రో రైస్ మిల్లు యాజమాన్యంపై రైతు భూమిరెడ్డి అప్పారావు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో 'అదనపు ధాన్యమైనా ఇవ్వు.. నగదైనా చెల్లించు' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తపై అధికారులు స్పందించారు. తహసీల్దారు నీలకంఠేశ్వరరెడ్డి, సీఎస్‌డీటీ మూర్తి, ఏవో శ్యామ్‌కుమార్ భూమిరెడ్డితో మాట్లాడారు. తూకంలో తేడాలు సరిచేయడంతో పాటు ప్రభుత్వ నిబంధనల ప్రకారం గన్నీ బ్యాగుకు సరిపడా ధాన్యాన్ని తీసి వేసి, అదనంగా ఉన్న మరో 80 కిలోల పంటకు సంబంధించిన నగదు చెల్లించేందుకు అంగీకరించారు. దీంతో కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదును అన్నదాత వెనక్కి తీసుకున్నారు.

పరుగులో ఫైర్‌మెన్‌కు పతకాలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రంలో ఫైర్‌మెన్‌గా పనిచేస్తున్న ఎస్.హరికృష్ణ రాష్ట్రస్థాయి 45వ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈనెల 13, 14వ తేదీల్లో గుంటూరు జిల్లాలో జరిగిన టోర్నమెంటులో 45 ఏళ్ల విభాగంలో అయిదు కిలోమీటర్లు, 1,500, 400 మీటర్ల పరుగు, రిలే రన్‌లో నాలుగు స్వర్ణాలతో సత్తాచాటారు. త్వరలో మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయ స్థాయి మీట్‌కు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అగ్నిమాపక కేంద్రం అధికారి ఎం.సాంబమూర్తి, సిబ్బంది అభినందించారు.



న్యూస్‌టుడే, సాలూరు

సౌకర్యాలు లేక.. సేవలు అందక

ప్రారంభానికి నోచుకోని ప్రాంతీయాసుపత్రి

రోగులకు తప్పని అవస్థలు

సాలూరు పట్టణానికి ఏడేళ్ల కిందట వంద పడకల ఆసుపత్రి మంజూరైంది. భవనం పనులు పూర్తయినా బిల్లులు మంజూరు కాలేదు. దీంతో చివరిదశలో విద్యుత్తు, కిటికీలకు మెస్‌లు, తాగునీరు, ఆక్సిజన్ పైప్‌లైన్ ఏర్పాటు ప్రక్రియలు ముందుకు సాగలేదు. భవనం ప్రారంభం కాక వైద్య పరికరాలు, రోగుల మంచాలు, ఇతరత్రా సామగ్రి సరఫరా కాలేదు. సౌకర్యాలు లేక ప్రారంభానికి నోచుకోక పాత భవనంలో చాలీచాలని గదులు, వరండాలో మంచాలపై సేవలు పొందాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రక్రియకు సంబంధించి బిల్లులు సకాలంలో చెల్లించక రెండేళ్లపాటు పనులు నిలిచాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక పాత బిల్లులు విడుదల చేసింది. గతేడాదిన్నరగా రూపాయి కూడా రాలేదు. బిల్లులు సీఎఫ్ఎంఎస్‌లో ఏడాదిగా పెండింగ్‌లో ఉన్నాయి.

ఇరుకుగదుల్లో..

వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు ఓపీ సేవలు అందించేందుకు సరిపడా గదులు లేవు. 20 ఏళ్ల కిందట నిర్మించిన 30 పడకల సామర్థ్యం గల భవనంలో 50 పడకలు వేశారు. అక్కడే 15 మంది వైద్యులు ఉంటున్నారు. పైకప్పు పెచ్చులూడి, చిన్నపాటి వర్షం కురిస్తే పాత భవనం కారిపోతోంది. అయినా అక్కడే ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

ఐటీడీఏ నిధులతో..

మన్యం జిల్లాలోని సాలూరు, కురుపాం, భద్రగిరిలో వంద, యాభై పడకల ఆసుపత్రి భవనాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కలెక్టర్ చొరవ చూపారు. హెచ్‌టీ లైన్, నియంత్రిక ఏర్పాటుకు ఐటీడీఏ ద్వారా నిధులు కేటాయించారు. ఆ ప్రక్రియ పూర్తయ్యేలోగా చిన్నపాటి సమస్యలు పరిష్కరించి భవనాలు ప్రారంభించాలనే డిమాండు వినిపిస్తోంది. చలిగాలుల కాలం పూర్తయి ఎండవేడి మొదలయ్యే సరికి మళ్లీ వ్యాధులు విజృంభించే ముప్పు పొంచి ఉంది. అప్పటిలోగా అందుబాటులోకి తీసుకు రావాలని రోగులు కోరుతున్నారు.

ప్రారంభానికి చర్యలు

'చిన్నచిన్న పనులు పూర్తి కావాల్సి ఉంది. ఏడాదిగా బిల్లులు చెల్లించలేదని గుత్తేదారు చివరి దశలో వదిలేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రారంభానికి చర్యలు తీసుకుంటాం' అని ఏపీఎంఎస్ఐడీసీ డీఈ నరేంద్రనాథ్ తెలిపారు.

ఎల్.కోటలో బాల్‌బ్యాడ్మింటన్ ఎంపికలు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి బాల్‌బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. జిల్లాలోని 17 పాఠశాలల నుంచి 154 మంది విద్యార్థులు అండర్-14, 17, 19 విభాగాల్లో పాల్గొన్నారు. మూడు విభాగాల నుంచి బాలబాలికలు 20 మంది చొప్పున మొత్తం 60 మందిని ఎంపిక చేశారు. బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి.లక్ష్మణరావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, రాజేష్, ప్రిన్సిపల్ ప్రభాకర్‌రావు, క్రీడా సమన్వయకర్త పి.వెంకటరావు, ఎంఈవో కూర్మారావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపికైన బాలబాలికలతో నిర్వాహకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: పీఏసీఎస్‌లలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.కామేశ్వరరావు డిమాండు చేశారు. మంగళవారం వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న మధ్యంతర భృతి ఇవ్వాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, రాజకీయ వేధింపులు లేకుండా చూడాలన్నారు. ఈనెల 22న డీసీసీబీ కార్యాలయాలు, 29న విజయవాడలో ఆందోళనలు చేపడతామని చెప్పారు. ఆర్.సత్యారావు, రామునాయుడు, డి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

గజపతినగరంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రతిభలో మేటి.. బహుమతులు పట్టి

'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో మంగళవారం గజపతినగరం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, రాజాం పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గజపతినగరంలో ఎ.జాహ్నవి (9వ తరగతి), జి.లోచనశ్రీ (9వ తరగతి), ఎల్.దీక్ష (8వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు కె.ఇందిర రూన్నీ, ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ★ రాజాంలో తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎ.తారకేష్, ఎం.తరుణ్‌కుమార్, ఎం.దిలీప్ విజేతలుగా నిలిచారు. వీరికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బీవీ అచ్యుత్‌కుమార్, ఉపాధ్యాయులు వెంకటరమణ, దామోదర్, హరిబాబు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

– న్యూస్‌టుడే, గజపతినగరం, రాజాం

గజపతినగరం బాలికోన్నత పాఠశాలలో బహుమతులు ఇస్తున్న ఇన్‌ఛార్జి హెచ్ఎం ఇందిర, ఉపాధ్యాయులు

రాజాం పాఠశాలలో బహుమతుల ప్రదానంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు అచ్యుత్‌కుమార్, ఉపాధ్యాయులు

బాలల మెదడుకు పదును



బొబ్బిలి పట్టణంలోని సింహాలతోట కేజీబీవీ పాఠశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి చదువుతున్న కె.డింపిల్, పేర్ని దేవి, బి.గీత ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల ప్రత్యేకాధికారి పి.సన్యాసి, ఉపాధ్యాయులు కె.లక్ష్మి, కె.శైలజ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

వెంకన్న స్వామికి ప్రత్యేక పూజలు

బొబ్బిలి, గ్రామీణం, న్యూస్‌టుడే: ధనుర్మాసం ప్రారంభం కావడంతో పట్టణంలోని వేణుగోపాలస్వామి, గొర్లెసీతారాంపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. స్వామివారిని పట్టువస్త్రాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. నెలరోజులు కార్యక్రమాలు ఉంటాయని అర్చకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు.

గొర్లెసీతారాంపురంలో అలంకరణలో వెంకటేశ్వర స్వామి

సొంతింటికి చిక్కులు.. అద్దింట్లో అవస్థలు

చీపురుపల్లిలో డివిజన్ కార్యాలయాల పరిస్థితి ఇదీ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలో డివిజనల్ కార్యాలయాలు ఏర్పాటై ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాలు లేవు. దీంతో పాలన, సేవలకు ఇక్కట్లు తప్పడం లేదు. ఆర్డీవో, పోలీస్ సబ్‌డివిజన్, డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు కొన్నాళ్ల కిందట ఏర్పాటయ్యాయి. భవిష్యత్తులో మరిన్ని కార్యాలయాలు వచ్చే అవకాశం ఉంది. కానీ భవనాల కొరత వేధిస్తోంది.

దూరాభారం..

చీపురుపల్లి, రాజాం నియోజకవర్గాలను నాలుగున్నర ఏళ్ల కిందట రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. నేటికీ ఆర్డీవో కార్యాలయానికి సొంత భవనం లేదు. చీపురుపల్లి-గరివిడి మధ్య అగ్నిమాపక కేంద్రం వెనుక కొండ ప్రాంతంలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకం శిక్షణ కేంద్రంలో అప్పట్లో ఆర్డీవో కార్యాలయాన్ని తాత్కాలికంగా ప్రారంభించారు. నేటికీ అక్కడే కొనసాగుతోంది. దీనికి స్థల సమస్య వేధిస్తోంది. దూరాభారం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెతుకులాట తప్పడం లేదు. అందరికీ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

వెంకటేశ్వరనగర్‌లో అద్దె భవనంలో డీఎస్పీ కార్యాలయం

క్రైమ్ సమావేశాలకు ఇబ్బందే..

డీఎస్పీ కార్యాలయం వెంకటేశ్వరనగర్‌లోని అద్దె ఇంట్లో నడుస్తోంది. ఇరుకు గదుల్లో అరకొర సౌకర్యాల నడుమ విధులు నిర్వహిస్తున్నారు. క్రైమ్ సమావేశాలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పోలీస్ స్టేషన్‌కు ఆనుకుని ఉన్న సిబ్బంది క్వార్టర్స్ ఆవరణలోని ఖాళీ స్థలంలోనైనా నిర్మించాలని కోరుతున్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి (డీడీవో) కార్యాలయాన్ని కొద్ది రోజుల కిందట వంగపల్లిపేట గ్రామ సచివాలయ భవనంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ గత నెలలో వర్చువల్‌గా ప్రారంభించారు. డీడీవో పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ ఏపీడీ, ఇతర శాఖలు రానున్నాయి. సొంత భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలం గుర్తించాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇంతవరకూ కేటాయించలేదు.

స్థలాలు పరిశీలిస్తున్నాం..: ఆర్డీవో, డీడీవో, డీఎస్పీ కార్యాలయాల భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నాం. గుర్తింపునకు చీపురుపల్లి, గరివిడి తహసీల్దార్లకు ఆదేశించాం. అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నాం. - జీవీ సత్యవాణి, ఆర్డీవో, చీపురుపల్లి

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

వంగర, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని డీఎస్పీ రాఘవులు సిబ్బందికి సూచించారు. మంగళవారం వంగర పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పలు దస్త్రాలు పరిశీలించారు. ఎస్సై శంకర్, సిబ్బంది ఉన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ రాఘవులు

వాహనాల తనిఖీ

రాజాం, న్యూస్‌టుడే: రాజాంలో మంగళవారం పలు వాహనాలు తనిఖీలు చేసినట్లు సీఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. 35 వాహనాలకు రూ.9,920 అపరాధ రుసుం విధించారు. పాత చలానాలు రూ.1,00,140 కట్టించినట్లు చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఆరుగురు పట్టుబడ్డారన్నారు. చీపురుపల్లి సీఐ శంకరరావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎన్జీజీవో సభ్యులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఇటీవల ఎన్నికైన ఏపీఎన్జీజీవో నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే బేబీనాయనను మంగళవారం కోటలో కలిశారు. అధ్యక్ష కార్యదర్శులు బి. బలరాంనాయుడు, చుక్క శ్రీనివాసరావు, సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. సభ్యులు రామారావు, సత్యారావు, శంకరరావు, విక్రమ ధర్మ, ప్రసాద్, భానుమూర్తి పాల్గొన్నారు. ★ బొబ్బిలి పురపాలక ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని సిటు నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగ విరమణ పొందిన పారిశుద్ధ్య కార్మికుల వారసులకు ఉద్యోగం ఇవ్వడం లేదని, డబ్బులు ఇచ్చిన వారినే నియమిస్తున్నారని ఆరోపించారు.

తూకంలో తేడాలుంటే చర్యలు తప్పవు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ధాన్యం తూకంలో తేడాలుంటే చర్యలు తప్పవని తూ.కొ. శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ పీవీ రంగారెడ్డి హెచ్చరించారు. పిరిడి సమీపంలోని హన్‌మాన్ ధాన్యం మిల్లును మంగళవారం తనిఖీ చేశారు. బొబ్బిలి ఇన్‌స్పెక్టర్ కార్యాలయం పరిధి2025-26 ఏడాదికి ముద్రణా ద్వారా రూ. 6,14,890 లక్ష్యం కాగా నవంబరుకు రూ. 5,72,765 వసూలు చేశామన్నారు. అపరాధ రుసుం రూ. 11,95000కు రూ. 8,04,600, విజయనగరంలో ముద్రణా లక్ష్యం రూ. 13,07,730కు రూ. 12,42,204, అపరాధ రుసుం రూ. 11,03,500కు రూ. 12,74,100 వసూలు చేశామన్నారు.

తూనిక యంత్రం పరిశీలిస్తున్న రంగారెడ్డి

కొండలక్ష్మీపురం రైల్వే వంతెనపై సర్వే

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలం కొండలక్ష్మీపురం రైల్వే క్రాసింగ్(గేటు) వద్ద వంతెన నిర్మాణానికి మంగళవారం రైల్వే రెవెన్యూ అధికారులు మరోసారి సర్వే చేశారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ పరిధి ప్రధాన రైల్వే మార్గంలో గరివిడి-చీపురుపల్లి మధ్య కి.మీ 789/33 కొండలక్ష్మీపురం వద్ద ప్రస్తుతమున్న ఎంఎల్-448 లెవల్ క్రాసింగ్ (రైల్వేగేట్) స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేశారు. వంతెన నిర్మాణానికి తొలుత రైల్వే డిజైన్ ప్లాన్ ప్రకారం గ్రామంలోని 25 నివాస గృహాలు, శుద్ధజల కేంద్రం, సామాజిక భవనం, తదితర కట్టడాలు తొలగించాల్సి రావడంతో డిజైన్‌ను మార్చాలని స్థానికులు కోరారు. జాయింట్ కలెక్టరు ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయంగా మరో రెండు మార్గాల్లో ప్లాన్‌లు రూపొందించి ఖరారు చేసేందుకు రైల్వే ఇంజినీరింగ్ అధికారులు రెవెన్యూ యంత్రాంగంతో కలిసి మంగళవారం పరిశీలించారు. గ్రామంలో శ్మశానవాటిక, చెరువు ప్రాంతం నుంచి వంతెన ఏర్పాటుకు పరిశీలించారని, దీనిపై రైల్వే అధికారులదే తుది నిర్ణయమని ఆర్ఐ అచ్యుతరావు అన్నారు.

అడిగేదెవరు.. ఆపేదెవరు?

రాజాం పురపాలికలో ఆక్రమణలు

రాజాం పట్టణం, న్యూస్‌టుడే: రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న పట్టణం రాజాం. వ్యాపార, వాణిజ్య, విద్య, ఆరోగ్యం తదితరాల కోసం చుట్టు పక్కల గ్రామాల నుంచి వందలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. పట్టణంలో ఆక్రమణల కారణంగా రహదారులు ఇరుగ్గా మారి ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కాలువలు కప్పేసి దుకాణాలు నిర్మించుకోవడంతో వర్షమొస్తే నీరు, మురుగు రోడ్డెక్కుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కాలువపై ఏర్పాటు చేసిన దుకాణాలు

ఎక్కడెక్కడంటే..

సాధారణంగా రహదారికి ఆనుకొని బడ్డీ ఏర్పాటు చేయాలంటే కాలువకు అయిదు అడుగుల దూరం ఖాళీ స్థలం విడిచిపెట్టాలి. పాదచారులు నడిచేందుకు వీలుగా ఉండాలి. కానీ అంబేడ్కర్ కూడలి నుంచి బొబ్బిలి కూడలి వరకు రహదారికి ఇరువైపులా ఉన్న కాలువలపై దుకాణాలు వెలిశాయి. మాధవ బజార్‌లో కాలువపైనే మెట్లు, దుకాణాలున్నాయి. ట్రాఫిక్ ఉత్పన్నమవుతోంది. శ్రీనివాస టాకీస్, పాలకొండ వెళ్లే ప్రధాన రహదారిలోనూ ఇదే పరిస్థితి.

చర్యలు తీసుకుంటాం

టౌన్‌ప్లానింగ్ అధికారితో మాట్లాడి పరిశీలించి ఆక్రమణలుంటే తొలగిస్తాం. పలు దుకాణాలకు ఆదేశాలు జారీ చేశాం. నిబంధనల ప్రకారమే నిర్మాణాలు ఉండాలి.

– రామచంద్రరావు, కమిషనర్, రాజాం పురపాలక

అగ్నిప్రమాద బాధితులకు చేయూత

తెర్లాం, న్యూస్‌టుడే: మండలంలోని కె.సీతారాంపురంలో అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను ఎన్.బూర్జివలసకు చెందిన లక్ష్మి గణపతి ప్రైవేట్ లిమిటెడ్ రైస్‌మిల్లు యజమాని పైల గణపతి(గణేశ్) పరామర్శించారు. రూ.2 లక్షలు విలువైన సామగ్రితోపాటు నిత్యావసరాలు మంగళవారం అందజేశారు. ఒక్కో కుటుంబానికి మంచం, దుప్పటి, కుర్చీ, బకెట్లు, పరుపులు తదితర 18 రకాల సామగ్రి ఇచ్చారు. గ్రామంలోని మరి కొందరు నిరుపేదలకూ ఆర్థిక సాయం చేశారు. గొలుగువలసలో గడ్డివాములు దగ్ధమై నష్టపోయిన ముగ్గురు రైతులకు రూ.2,500 చొప్పున ఇచ్చారు. నాయకులు ఎన్.బాబ్జీరావు, సీహెచ్ సత్యనారాయణ, రామారావు, టి.సత్యం నాయుడు, బి.శ్రీనివాసరావు, ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

బాధితులకు సామగ్రి అందజేస్తున్న గణపతి, నాయకులు

నూతన కార్యవర్గం ఎన్నిక

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి డివిజన్ క్రిస్టియన్ హక్కుల రక్షణ సమితి కార్యవర్గం ఎన్నిక మంగళవారం నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా రెవరెండ్ ఎన్.డి.నాయుడు, సురేష్‌బాబు, అధ్యక్షుడిగా కె.కామేశ్వరావు, ఉపాధ్యక్షులుగా బొత్స శ్యామ్‌సన్, కార్యదర్శిగా డి.ఆర్.మోజేష్‌రాజు, సంయుక్త కార్యదర్శిగా బొత్స జాషువా, సమితి ఛైర్మన్‌గా ఆద్రోస్ కుమార్, కోశాధికారిగా మోజేష్, సలహాదారుగా ఆర్ఎస్ఆర్ స్వామి, సభ్యులు ఎంపికయ్యారు.

సమస్యల పరిష్కారానికి డీలర్ల వినతి

మెరకముడిదాం: ఎంఎల్ఎస్ గోదాముల్లో తమకు వచ్చే బియ్యం బస్తాల తూకంలో తేడాలు వస్తున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తహసీల్దారు సులోచన రాణి వారితో సమావేశమయ్యారు. చీపురుపల్లి, తెర్లాం ఎంఎల్ఎస్ గోదాముల నుంచి డీలర్లకు వచ్చే బియ్యం బస్తా 48 కిలోలే ఉన్నాయని తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని ప్రస్తుతానికి సరకులు లబ్ధిదారులకు అందజేయాలని తహసీల్దారు వారికి సూచించారు.

18న ఉచిత వైద్య శిబిరం

బాడంగి, న్యూస్‌టుడే: మల్లంపేటలోని ప్రాథమిక పాఠశాలలో అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 18న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచి, వి. పద్మావతి తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

బీమా సాయం అందజేత

బొబ్బిలి, న్యూస్‌టుడే: కమ్మవలస గ్రామ ఫీల్డు అసిస్టెంటు కోటిపల్లి అప్పారావు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ప్రభుత్వం తరపున వచ్చిన రూ.5 లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే బేబినాయన వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, మండలాధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం

సంతకవిటి, న్యూస్‌టుడే: ఎంపీపీ ఎస్.మంజు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఎన్.మాసా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. పీఎం ఆవాస్‌యోజన పథకానికి లబ్ధిదారుల గుర్తింపు సర్వే ఏకపక్షంగా చేస్తున్నారని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలో చాలా మంది రైతులకు ఈ క్రాప్ చేయలేదని, ధాన్యం అమ్మలేక పోతున్నారన్నారు. చర్యలు తీసుకుంటామని ఎంపీపీ తెలిపారు. రబీలో మొక్కజొన్న వేసిన రైతులకు యూరియా అందించాలని కోరారు. అనంతరం 2026-27 అంచనా బడ్జెట్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ. 44,63,338 కాగా, ఆదాయం రూ. 103.32 కోట్లు, మొత్తం రూ. 103.77 కోట్లు. వ్యయం రూ. 103.26 కోట్లు, ముగింపు నిల్వ రూ. 51,08,916గా తయారు చేశారు. అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యుడు

సమస్యను తవ్వారిలా.!

పట్టణంలో పైపులైను మరమ్మతుల కోసం వారం కిందట రైల్వే స్టేషన్ కూడలి, అన్న క్యాంటీన్ ఎదురుగా గుంతలు తవ్వారు. పనులు పూర్తయినా నేటికీ పూడ్చలేదు. నిత్యం రద్దీగా ఉండే మార్గం కావడంతో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. మళ్లీ లీకులు వస్తాయేమోనని ఉంచామని, పూడ్చుతామని కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. ★ బొబ్బిలి- పార్వతీపురం రాష్ట్ర రహదారిపై అగ్నిమాపక కార్యాలయం ఎదుట కల్వర్టుపై ఉన్న గుంత భయాందోళనకు గురి చేస్తోంది. నెల రోజులుగా ఇలానే ఉన్నా చర్యలు తీసుకోవడం లేదు. స్టాపర్ పెట్టి వదిలేశారు. చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ ఏఈ అప్పలరాజు తెలిపారు.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

గ్రామ సభల్లో వాగ్వాదాలు

రేగిడి, న్యూస్‌టుడే: లక్ష్మీపురం, అంబాడలో సర్పంచులు టి.వెంకటేశ్వరరావు, చుక్క వెంకట నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన గ్రామ సభల్లో వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. లక్ష్మీపురం పంచాయతీ అక్కన్నగ్రహారాన్ని పంచాయతీగా చేయాలని కొందరు, వద్దని మరికొందరు వారించడంతో వివాదం రాజుకుంది. వద్దని 208 మంది, కావాలని 109 మంది మద్దతు పలకడంతో మెజారిటీ ప్రకారం తీర్మానం చేసినట్లు కార్యదర్శి జగదంబ తెలిపారు. ఉపసర్పంచి తవిటినాయుడు, గౌరునాయుడు, చంద్రరావు ఉన్నారు. ★ అంబాడలో వెంకటాపురాన్ని పంచాయతీ చేయాలని తెదేపా, వద్దని వైకాపా వాగ్వాదానికి దిగడంతో తోపులాట జరిగింది. దీంతో కార్యదర్శి జె.శ్యామ్ సభ వాయిదా వేశారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

రామభద్రపురం, న్యూస్‌టుడే: ఆరికతోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఆర్.శ్రావణి, ఎం.రంజిత్‌కుమార్ ప్రథమస్థానంలో నిలిచారని పీడీ బొత్స రత్నకిశోర్ తెలిపారు. ప్రధానోపాధ్యాయిని కృష్ణవేణి, ఉపాధ్యాయులు అభినందించారు. ★ గంట్యాడ: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రికెట్ పోటీలకు గంట్యాడ జడ్పీ పాఠశాల విద్యార్థి కొర్రా పవన్ ఎంపికైనట్లు పీడీ పీవీఎన్ రాజు తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం కృష్ణవేణి

బేస్‌బాల్‌లో గరివిడి విద్యార్థుల ప్రతిభ

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి ఎస్‌డీఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎం.అజయ్, ఎస్.ప్రవళ్లిక మహారాష్ట్రలో జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బి.రవి తెలిపారు. 2026 జనవరిలో జరగనున్న పోటీల్లో ఆంధ్రా యూనివర్సిటీ జట్టు తరపున ఆడనున్నారు. ప్రిన్సిపల్ రామకృష్ణ, ఉప ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, పీడీ భానుమూర్తి వీరిని అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

రాజాం, న్యూస్‌టుడే: ఒకసారి వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులను పట్టణంలో నిషేధించాలని పురపాలిక కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు హోల్‌సేల్ వ్యాపారులకు సూచించారు. పలు దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే ట్రేడ్ లైసెన్సు రద్దు చేయడంతోపాటు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. 120 మైక్రాన్లకంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ సంచులు వాడకూడదన్నారు. వీటికి బదులు జ్యూట్ బ్యాగ్‌లు, వస్త్ర సంచులు వినియోగించేలా ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు.

మాట్లాడుతున్న కమిషనర్ రామచంద్రరావు

బాలికకు స్క్రబ్ టైఫస్ లక్షణాలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మకాలనీకి చెందిన బి.ద్రాక్షాయణి(7)కి స్క్రబ్ టైఫస్ లక్షణాలు ఉన్నట్లు వైద్యాధికారులు తెలిపారు. తండ్రి చంద్రశేఖర్‌తో కలిసి ఇటీవల శబరిమల వెళ్లి, తిరిగొచ్చిన తర్వాత నుంచి దగ్గు, జ్వరం, జలుబు వచ్చాయి. సోమవారం ఆసుపత్రిలో పరీక్షలు చేయగా లక్షణాలు బయటపడ్డాయి. బాలికకు ఎలాంటి ప్రాణాపాయం లేదని స్పష్టం చేశారు.

ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. పారాది ఉన్నత పాఠశాలలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఏజీఎస్ గణపతిరావు దంపతులను మంగళవారం ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడుతో కలిసి సన్మానించారు. కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. హెచ్ఎంలు నాగేశ్వరరావు, భాస్కరరావు, ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి బి.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

గజపతినగరం, న్యూస్‌టుడే: మండల సమాఖ్యలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని డీఆర్‌డీఏ ఏపీడీ సావిత్రి అన్నారు. మంగళవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో విడత విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా జీవనోపాధులు, ఆరోగ్యం, సంస్థల బలాలు, వాటి ఉపయోగాల గురించి చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజరు చిరంజీవి, ఏపీఎం పి.నారాయణరావు, వెలుగు శాఖ ప్రత్యేక అధికారి లక్ష్మినాయుడు తదితరులు పాల్గొన్నారు.

జలాశయం పరిశీలన

మెంటాడ, న్యూస్‌టుడే: గుర్లగెడ్డ అసంపూర్తి ప్రాజెక్టు దిగువ ప్రాంతం ఆక్రమణలకు గురవుతోందన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం రైతు సంఘాల నాయకులు, పలువురు ఆయకట్టు రైతులు ఆ జలాశయ ప్రాంతాన్ని పరిశీలించారు. అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరారు.

పునాదుల్లో ఇంకెన్నాళ్లు.!

మండల కేంద్రం దత్తిరాజేరులో ఎనిమిదేళ్ల క్రితం గ్రామ పంచాయతీ భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. దీనికోసం గత తెదేపా హయాంలో ఉపాధి హామీ పథకంలో రూ.33 లక్షలు మంజూరు చేశారు. గోడల వరకు పనులు జరిగిన తర్వాత నిలిచిపోయింది. నేటికీ పునః ప్రారంభించలేదు. ఎండావానలకు పునాదులు బీటలు వారుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కిశోర్ కుమార్ వద్ద ప్రస్తావించగా సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు. – దత్తిరాజేరు, న్యూస్‌టుడే

జనావాసాల్లో ప్రమాద హేతువులు

రాజాం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డులో వాసవీనగర్ ప్రధాన రహదారి పక్కన పురాతన బావి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. గతంలో వ్యవసాయానికి ఉపయోగించే ఈ బావి పరిసర ప్రాంతాల్లో కాలనీలు వెలిసి, వినియోగించడం లేదు. జనావాసాల మధ్య ఉండడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉంది. పైకప్పు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. పక్కనే ఉన్న విద్యుత్తు నియంత్రికకు సైతం రక్షణ లేదు. మురుగు నిలుస్తోంది. విషయం కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

గతుకుల దారి.. వెళ్లేదెలాగండి

నీలావతి మీదుగా కొటారుబిల్లి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. గోతులు ఏర్పడి రాళ్లు తేలిపోయాయి. విజయనగరానికి వెళ్లేందుకు ఇదే ప్రధాన దారి కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిళ్లు ప్రమాదాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై ప్రాజెక్టు జేఈ సల్మాన్ మాట్లాడుతూ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపామని, నిధులొస్తే పనులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

తుప్పలతో తప్పని తిప్పలు

బొండపల్లి మండలంలో రాచకిండాం, కొండకిండాం గ్రామాల రహదారుల్లో తుప్పలు, ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. దీంతో మలుపులు ఉన్న చోట్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని చోదకులు వాపోతున్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను ఎంపీడీవో గిరిబాల వద్ద ప్రస్తావించగా తుప్పలు తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. –న్యూస్‌టుడే, బొండపల్లి

నిర్మించారు.. వదిలేశారు.!

రామభద్రపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ల్యాబ్ కోసం భవనం నిర్మించారు. దీనికి రూ. 15.58 లక్షలు వెచ్చించారు. ఇది పూర్తయి ఆర్నెలలు అవుతున్నా నేటికీ ప్రారంభించలేదు. దీంతో విద్యార్థులు ప్రయోగాలు చేయాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనిపై హెచ్ఎం వి.గోపాల్‌నాయుడు మాట్లాడుతూ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, రామభద్రపురం

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మెరిశారు.. మురిశారు

శ్రీచైతన్య మహిళా జూనియర్ కళాశాలలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరంలోని తోటపాలెం శ్రీచైతన్య మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చారు. ప్రథమ సంవత్సరానికి చెందిన భువన సంతోషి, ఎస్.ఉషా, టి.అనుష్క తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానాచార్యుడు సి.హెచ్.రాంబాబు, ఉప ప్రధానాచార్యుడు ఎల్.శ్రీనివాసరావు, పరిపాలనాధికారి ఎం.శంకరరావు, ఇన్‌ఛార్జి పి.సురేష్, అధ్యాపకులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

★ న్యూసెంట్రల్ పాఠశాలలో 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించగా.. టి.మీనాక్షి(ఎనిమిదో తరగతి), పి.రోహిత్ కుమార్(తొమ్మిదో తరగతి), పి.సువర్ణ (తొమ్మిదో తరగతి) తొలిమూడు స్థానాల్లో నిలిచారు. ప్రధానాచార్యుడు రవితేజ, ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

శ్రీచైతన్య మహిళా జూనియర్ కళాశాలలో విజేతలకు బహుమతులిస్తున్న ప్రధానాచార్యుడు, ఏవో, అధ్యాపకులు

న్యూసెంట్రల్ పాఠశాలలో విజేతలతో ప్రధానాచార్యుడు, ఉపాధ్యాయులు

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

కంటోన్మెంట్, గ్రామీణం, ఉడాకాలనీ, జామి, ఎస్.కోట, ఎల్.కోట, నెల్లిమర్ల: విజయనగరంలోని ప్రముఖ భారతీయ తత్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రంలో కొలువైన అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ★ బాలాజీనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఛైర్మన్ [illegible] ఉత్సవ ప్రతులను ఆవిష్కరించారు. ★ రామనారాయణంలో గోదాదేవి చిత్రపటంతో ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. ★ [illegible]కాలనీలో కొలువుదీరిన వెంకన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ★ పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎస్.కోట, ఎల్.కోట, రామతీర్థంల్లో వేడుకలు నిర్వహించారు.

రామనారాయణంలో..

పుష్పగిరిలో..

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి లక్ష్మీకుమారి తదితరులు

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మీకుమారి సూచించారు. తన మావయ్య రామ్మోహన్‌రావు జయంతి సందర్భంగా మంగళవారం విజయనగరంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి కేంద్రంలో 90 మంది విద్యార్థులకు దుప్పట్లు అందించారు. ఆమె భర్త శ్రీనివాసకుమార్, సంక్షేమాధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

7 రోడ్లు.. రూ.9.28 కోట్లు!

• ఎస్.కోట నియోజకవర్గంలో గ్రామీణ రహదారులకు మహర్దశ

న్యూస్‌టుడే, కొత్తవలస

గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్లలో గ్రామీణ రహదారుల్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో గజానికో గుంత.. అడుగుకో మడుగు అన్న చందంగా తయారయ్యాయి. గ్రామస్థులు, చోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. తొలుత గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టింది. ఇప్పుడు రహదారుల పటిష్టానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు మంజూరు చేసింది.

జిల్లాలో 133.753 కి.మీ. పొడవున 67 రోడ్ల మెరుగుపర్చడానికి రూ.84.62 కోట్ల మంజూరుకు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషన్‌కుమార్ ఇటీవల ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో 16.71 కి.మీ. పొడవున ఏడు రోడ్లను రూ.9.28 కోట్లతో నిర్మించనున్నారు.

బలిఘట్టానికి సమీపంలో రాళ్లు తేలిన తారురోడ్డు

నిర్మిస్తే ప్రయోజనమే...

విజయనగరం-కొత్తవలస, విశాఖ-అరకు జాతీయ రహదారుల్ని కలుపుతూ ఎర్రవానిపాలెం, బలిఘట్టం మీదుగా నిమ్మలపాలెం కటింగ్‌లకి ఉన్న అనుసంధాన రోడ్డు పటిష్టపర్చడానికి నిధులు మంజూరవడం జిల్లా ప్రజలకు ప్రయోజనం. ఈ మార్గంలోనే ఎంఎస్ఎంఈ పార్కును ఏర్పాటు చేస్తున్నారు. వీటికి సమీపంలో రెండు కాలనీలున్నాయి. ప్రస్తుతం అనుసంధాన రోడ్డు రాళ్లు తేలి, పెద్ద గుంతలతో ప్రమాదాలకు కారణమవుతోంది. ఈ దారిలోనే ఓ అనాథ శరణాలయం ఉంది. పరిశ్రమలు నెలకొల్పేవారికి, కార్మికులకు ఈ మార్గం ఉపయోగకరం.

ఇవీ చేపట్టనున్న పనులు..

మండలం	పటిష్టపర్చనున్న రహదారులు	కి.మీ	రూ.(కోట్లలో)
వేపాడ	కొత్తవలస-వేపాడ-కడకొండ	4.926	2.75
	విశాఖ-అరకు రోడ్డు నుంచి కల్లెంపూడి	3.166	1.74
	కేజే పూడి-కోటయ్య గరువులు	2.391	1.32
ఎస్.కోట	విశాఖ-అరకు రోడ్డు నుంచి బీకేఆర్ పురం	2.001	1.10
కొత్తవలస	విజయనగరం-కొత్తవలస, విశాఖ-అరకు రోడ్డును కలుపుతూ ఎర్రవానిపాలెం, బలిఘట్టం మీదుగా నిమ్మలపాలేనికి	2.292	1.18
	విశాఖ-అరకు రోడ్డు నుంచి రాజానవానిపాలెం	1.322	0.92
	విశాఖ-అరకు రోడ్డు నుంచి మంగళపాలెం	0.612	0.27

ప్రజల కష్టాలు తీరుతాయి
నియోజకవర్గ పరిధిలో మంజూరైన ఏడు ప్రధాన రహదారులు ఎన్నో ఏళ్లుగా కనీసం మరమ్మతులకు నోచుకోలేదు. అయిదేళ్లలో ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ప్రజల కష్టాలు తీరనున్నాయి. త్వరితగతిన పూర్తయ్యేలా పనులు చేయిస్తాం. – కె.లలితకుమారి, ఎమ్మెల్యే, ఎస్.కోట

కాలనీవాసుల డిమాండ్లు పరిష్కరిస్తాం

భోగాపురం, న్యూస్‌టుడే: కాలనీలో కాలువ వివాదానికి కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలంటూ ముంజేరు పంచాయతీ సిద్ధార్థ కాలనీవాసులు తహసీల్దారు కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్ని డీఎస్పీ ఆర్.గోవిందరావు మంగళవారం సందర్శించారు. అక్కడ కూర్చున్న దళితులతో ఆయన మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని, వెంటనే శిబిరాన్ని తొలగించాలని సూచించారు. ఇప్పటికే నమోదైన కేసుపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సీఐ దుర్గాప్రసాద్, ఎస్సైలు పాపారావు, సూర్యకుమారి ఉన్నారు.

నిరసనకారులతో మాట్లాడుతున్న డీఎస్పీ గోవిందరావు

ఉద్యానాల పరిరక్షణ అందరి బాధ్యత

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: నగరంలో ఉద్యానాల పరిరక్షణలో ప్రజలు పాలుపంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య సూచించారు. మంగళవారం కార్యాలయ ఆవరణలో ఉద్యానాల పరిరక్షణ సిబ్బందితో మాట్లాడారు. [illegible]

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ నల్లనయ్య

ఇంధన పొదుపుపై విద్యార్థులకు పోటీలు

వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం పట్టణం: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో నగరంలోని విద్యుత్తు భవన్ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. 521 మంది బాలలు పాల్గొన్నారు. ఎస్ఈ లక్ష్మణరావు పాల్గొన్నారు. ఎస్.కోట, కొత్తవలస: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఎస్.కోటలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈపీడీసీఎల్ సెక్షను ఏఈ రామారావు ఆధ్వర్యంలో చేపట్టగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ★ దెందేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏఈ సూరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలకు 20న జిల్లా కేంద్రంలో నిర్వహించే కార్యక్రమంలో కలెక్టర్ బహుమతులు అందిస్తారని ఏఈ సూరిబాబు చెప్పారు.

మాట్లాడుతున్న మజ్జి శ్రీనివాసరావు

మంత్రి వ్యాఖ్యలు సరికావు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: పీపీపీ విధానం అమలు విషయంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు, పేదలకు చెందిన విద్య, వైద్యాన్ని విమానాశ్రయాలతో పోల్చడం సరికాదని వైకాపా జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ధర్మపురిలోని తన క్యాంప్ కార్యాలయంలో మాట్లాడారు. ఆసుపత్రులను ప్రైవేటు పరం చేస్తే పేదలకు వైద్య సదుపాయాలు దూరమవుతాయన్నారు.

అరుంధతీనగర్‌లో అవస్థలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని అరుంధతీనగర్ ప్రాంత వాసులను సమస్యలు వేధిస్తున్నాయి. ఏళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా పరిష్కారం కావడం లేదు. ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ★ కంటోన్మెంట్ రహదారి విస్తరణ పనులు మధ్యలో నిలిచిపోయాయి ★ డీఎస్పీ కార్యాలయానికి వెళ్లే వైకూడలి దారిలో గోతులున్నాయి ★ ఇక్కడ పైపులైనుకు లీకు ఏర్పడింది ★ రహదారి విస్తరణ పనులు పూర్తికాకపోవడంతో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా దర్శనమిస్తోంది ★ రోటరీ క్లబ్ స్థూపం వద్ద ప్రధాన కాలువలో వ్యర్థాలు తొలగించకపోవడంతో ఒక్కోసారి మురుగు రోడ్డెక్కుతోంది ★ అరుంధతీకాలనీ నుంచే కలెక్టరేట్, గంట్యాడ, పెద్దాసుపత్రికి వెళ్లాలి. అనధికార పార్కింగ్‌తో నిత్యం రద్దీ నెలకొంటోంది ★ ఖాళీస్థలాలు మినీ డంపింగ్ యార్డుల మాదిరిగా కనిపిస్తున్నాయి. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య, ఆర్‌అండ్‌బీ ఏఈ విక్రమ్ తెలిపారు.

కంటోన్మెంట్ రోటరీ క్లబ్ స్థూపం వద్ద కాలువ దుస్థితి

జనవరి 2న శిక్షణ శిబిరం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఎంఆర్ కళాశాల, సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జనవరి 2న 'ఫోరెన్సిక్ సైన్స్@ క్వాంటమ్ సెక్యూరిటీలో తాజా పురోగతులు' అనే అంశంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రధానాచార్యుడు ఎం.సాంబశివరావు తెలిపారు. మంగళవారం కళాశాలలో సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు.

ఎన్‌టీఏ కార్యవర్గంలో చోటు

సూరిబాబు

మురళీ

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: నోబుల్ టీచర్స్ అసోసియేషన్(ఎన్‌టీఏ) రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. రాష్ట్ర కార్యదర్శిగా చిప్పాడ సూరిబాబు, రాష్ట్ర అదనపు కార్యదర్శిగా ఎం.మురళీ నియమితులయ్యారు.

ఉన్నతంగా చదువుకోవాలి

నెల్లిమర్ల(డెంకాడ): ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నతంగా ఉండేలా చదువుకోవాలని డీఎస్పీ గోవిందరావు సూచించారు. మంగళవారం డెంకాడ పోలీసుస్టేషన్ పరిధిలోని పాఠశాల, రహదారులను పరిశీలించారు. పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తిస్తే చెప్పాలన్నారు. అనంతరం డెంకాడ-నాతవలస రోడ్డు పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై సన్యాసినాయుడు, సిబ్బంది ఉన్నారు.

ప్రతిఒక్కరూ రామాయణం చదవాలి

బాబామెట్ట: ప్రతిఒక్కరూ రామాయణాన్ని చదవాలని వాల్మీకి పరిశోధన కేంద్రం డైరెక్టర్ ఆచార్య లజపతిరాయ్ కోరారు. ఎంఆర్ సంస్కృత కళాశాలలో మంగళవారం జరిగిన సదస్సులో మాట్లాడారు.

లైంగిక వేధింపులకు గురిచేస్తే కఠిన శిక్షలు

విజయనగరం గ్రామీణం: బాలికలు, మహిళలను లైంగిక వేధింపులకు గురిచేస్తే కఠిన శిక్షలు తప్పవని రాకోడు పీహెచ్‌సీ వైద్యులు అఖిల, కార్తిక్ హెచ్చరించారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఎంపీపీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ

నెల్లిమర్ల: నెల్లిమర్లలో నిర్వహిస్తున్న విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయి వాలీబాల్, షెటిల్ బ్యాడ్మింటన్, పరుగు పోటీల్లో విజేతలుగా నిలిచారు. నగరంలోని ఎంఆర్ క్రీడామైదానంలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో వీరు ప్రతిభ కనబర్చారు. విజేతలు 11 మందికి బహుమతులిచ్చారు. క్రీడాకారులను ప్రిన్సిపల్ కె.రేఖ, అధ్యాపకులు అభినందించారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

మయూరి కూడలి: హామీ మేరకు కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య డిమాండు చేసింది. ఆర్టీసీ కూడలి వద్ద సమాఖ్య నాయకులు మంగళవారం ఆందోళన చేపట్టారు.

శిశుగృహం సందర్శన

అయ్యన్నపేట: విజయనగరంలోని బాలసదన్, శిశుగృహాలను ఐసీడీఎస్ పీడీ టి.విమలారాణి మంగళవారం సందర్శించారు. భోజనం, సౌకర్యాలు, మెనూ అమలు, సౌకర్యాలపై ఆరా తీశారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు.

నేడు పింఛనుదార్ల సమావేశం

విజయనగరం ఉడాకాలనీ: అఖిల భారత పింఛనర్ల దినోత్సవాన్ని బుధవారం నగరంలోని సంఘ భవనంలో నిర్వహించనున్నట్లు పట్టణ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యనారాయణ, త్రినాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే అదితి, జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు హాజరవుతారన్నారు.

ఉపాధి పథకం నిర్వీర్యం

ఎస్.కోట: పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి పథకం చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం చట్టంలో మార్పులు తీసుకొచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని వెంకునాయుడు బంద వద్ద ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. జిల్లా కార్యదర్శి అప్పారావు, కూలీలు పాల్గొన్నారు.

విద్యుత్తు ఆదా చేయాలి

నెల్లిమర్ల: వినియోగదారులంతా సక్రమంగా విద్యుత్తును ఆదా చేయాలని ఆ శాఖ ఈఈ భీమరాజు సూచించారు. మంగళవారం మొయిద కూడలిలో కళాకారులు యాదవల్లి సోదరులతో కళా జాత నిర్వహించారు. వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ వృథాను అరికట్టాలన్నారు. ఏఈ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ ధర్మం, సంస్కృతి గొప్పది

వేపాడ, న్యూస్‌టుడే: సోంపురంలో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. వీరాంజనేయ స్వామి ఆలయ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ నాయకులు కె.అప్పారావు మాట్లాడుతూ హిందూ ధర్మం, సంస్కృతి గొప్పదన్నారు. నాగభూషణం, సర్పంచి గంగరాజు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, SALURU Branch, Parvathipuram Manyam District**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. UPPADA BUCHI RAJU** S/o Uppada Somulu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Nellimarla Sub-District, Gurla Mandalam, Kella Gram panchayat and village accounts, Vinayaka Nagar layout covered by S. No.20-4 part, Plot No.77 measuring East to West 50 feet or 15.00 meters and North to South 72 feet or 21.60 meters totaling 400 Sq. yards or 324 Sq. meters of vacant site is bounded by:

East	30 feet width layout road
South	Plot no.76 site
West	Plot No.56 site
North	40 feet wide layout road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.16.12.2025
Mobile No. 9885166648
Mail: sreenivaskoduri@gmail.com

ఆటోలకు త్వరలో సీరియల్ నంబర్లు

అయ్యన్నపేట: జిల్లా కేంద్రంలో రవాణా వ్యవస్థను క్రమబద్ధీకరించేందుకు త్వరలో ఆటోలకు సీరియల్ నంబర్లను కేటాయిస్తామని ట్రాఫిక్ సీఐ సూరినాయుడు తెలిపారు. మంగళవారం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ వద్ద యూనియన్లు, స్టాండ్ల నాయకులతో మాట్లాడారు. చోదకులు నిబంధనలు పాటించాలని కోరారు. ప్రయాణికులతో గౌరవంగా మెలగాలని, ఎవరైనా వస్తువులు మరిచిపోతే విధిగా అప్పగించాలని సూచించారు. ఎస్సై ఎస్.భాస్కరరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ సూరినాయుడు

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

విజయనగరం బాబామెట్ట న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఒకటో పట్టణ ఏఎస్సై ఎ.త్రినాథ్ ట్రిపుల్‌జంప్‌లో స్వర్ణం, 100 మీటర్ల పరుగులో రజతం, షాట్‌పుట్‌లో కాంస్యం, విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ ఎం.శంకరరావు 5 కిలోమీటర్ల పరుగులో స్వర్ణం, 800 మీటర్ల పరుగులో రజతం, 100 మీటర్ల పరుగులో కాంస్య పతకాలు సాధించారు. ఫిబ్రవరిలో జరిగే జాతీయస్థాయి టోర్నమెంటుకు అర్హత సాధించారు.

అన్నదాతల ఇక్కట్లు తీర్చండి

వేపాడ: మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు కట్టకపోవడంతో ధాన్యం కొనుగోలు నిలిచిపోయి అన్నదాతలు అవస్థలు పడుతున్నారంటూ మండల సమావేశంలో సభ్యులంతా అధికారులను మంగళవారం నిలదీశారు. ఎంపీపీ సత్యవంతుడు అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపిక జాబితాలను పంచాయతీ కార్యాలయాల్లో వేలాడదీయాలని ఏఈ గంగాధర్‌ను ఆదేశించారు. జడ్పీటీసీ సభ్యుడు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు ఈశ్వరరావు, ముత్యాలమ్మ, చినరామునాయుడు, ఎంపీడీవో సూర్యనారాయణ, తహసీల్దారు రాములమ్మ పాల్గొన్నారు.

ఏఈని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SDK కేటరింగ్ D.No.8-18/10 Plot No.2 ప్రదీప్‌నగర్, విజయనగరం Cell:9885431448, 9052777301 ప్రొ: ఎస్. శ్రీను
గాయత్రి ఏజెన్సీస్ ప్రొ॥ చంద్రశేఖర్ PH.08922-227698, 9949460248

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
5th Anniversary
SDK కేటరింగ్
BEST SERVICE
D.No:8-18/1-10, SY No.53/6, Plot No.1, Pradeep Nagar, Vizianagaram - 535004. Email : siripurapu.srinu1989@gmail.com
98854 31448, 90527 77301

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SDK కేటరింగ్ D.No. 8-18/10, Plot No. 2, ప్రదీప్‌నగర్, విజయనగరం. సెల్: 98854 31448, 90527 77301 ప్రొ॥ S. శ్రీను
జాగరపు భాస్కరరావు కోరుకొండ, విజయనగరం మండలం సెల్: 99899 98741

SDK కేటరింగ్ D.No. 8-18/10, Plot No. 2, ప్రదీప్‌నగర్, విజయనగరం. సెల్: 9885431448, 9052777301
B. SANKAR, M.Sc., Director
SRI SAI SARASWATHI COACHING CENTRE - VIZIANAGARAM
Beside Abdul Kalam Statue, Old National School Building, Vuda Colony, Vizianagaram
76590 32186/75693 03075

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SDK కేటరింగ్ ప్రదీప్‌నగర్, విజయనగరం సెల్: 9885431448, 9052777301
ప్రొ॥ ఎస్.శ్రీను
స్కై చికెన్‌స్టాక్ పాయింట్ చికెన్ & ఎగ్స్ సెంటర్
ప్రొ॥ పతివాడ శ్రీనివాసరావు

5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
SDK కేటరింగ్ D.No. 8-18/10, Plot No. 2, ప్రదీప్‌నగర్, విజయనగరం. సెల్: 9885431448, 9052777301 ప్రొ॥ S. శ్రీను
లగుడు శివాజి Ex. సర్పంచ్, కోరుకొండ YSRCP నాయకులు, కోరుకొండ

(c) eenadu

ఎక్కడ: భీమవరం పట్టణ పరిధి ప్రకాశ్‌నగర్ కాలనీ

ఏర్పడింది: 2005

సమస్య: గత 20 ఏళ్లుగా 3,500 మందికి చుక్కనీరు అందని పరిస్థితి. గతంలో ప్రధాన పైపులైన్లు అమర్చారు. వాటికి ఇంటింటి కుళాయి కనెక్షన్లు బిగించక ట్యాంకరు నీరే దిక్కవుతోంది.

ఆ దారిలో వెళ్లే వారు ఈ డ్రమ్ములు చూస్తే అమ్మడానికి ఉంచారు అనుకుంటారు.. కానీ అక్కడి ప్రజలను అడిగితే తాగునీటి అవసరాలు తీర్చేవి అవేనంటారు.

కాలనీళ్ల బాధ

ట్యాంకరు వచ్చే వరకు ఇంట్లోనే ఒకరు ఉండి డ్రమ్ములు నింపుకొంటున్నారు. రెండు రోజులకు.. ఒక్కోసారి వారం తర్వాత ట్యాంకరు వస్తుంది. దీంతో పట్టణంలోని కుళాయిల దగ్గరకు డబ్బాలు పట్టుకుని వెళ్లాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు.

ఆవేదన: తమ తాగు నీటి ఇబ్బందులు తొలగించాలంటూ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులును మంగళవారం మహిళలు కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొన్నిరోజులుగా నీరు రావడం లేదని చెప్పగా, వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.

- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

త్వరగా టిడ్కో ఇళ్లు పూర్తి

సమీక్షిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: టిడ్కో ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లతో ఆమె మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి, రెండో దశల్లో 21,424 ఇళ్లు మంజూరు కాగా 8,832 పూర్తయ్యాయని చెప్పారు. మిగిలినవి ఏ దశలో ఉన్నాయో సమీక్షించారు. టిడ్కో ఈఈ నారాయణరావు, కమిషనర్లు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఉచిత గ్యాస్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: లబ్ధిదారుల ఇంటికే తీసుకెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేయాలని జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. సంబంధిత అధికారులు, గ్యాస్ డీలర్లతో ఆయన మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. సిలిండర్ల ధర కంటే అదనంగా వసూలు చేస్తే ఆ ఏజెన్సీ అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పౌర సరఫరాల సంస్థ జిల్లా అధికారిణి సరోజ, ఏఎస్‌వో రవిశంకర్, డీటీలు పాల్గొన్నారు.

తెదేపా జిల్లా అధ్యక్షుడిగా రామరాజు?

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడిగా మంతెన రామరాజు పేరు పరిశీలనలో ఉంది. చివరి నిమిషంలో ఏమైనా మార్పులు చేసుకుంటే తప్ప ఈయనే దాదాపు ఖరారు అవుతారు. ఎన్నికల సమయంలో జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆయనకు కూటమి ప్రభుత్వం ఏపీఐఐసీ ఛైర్మన్ పదవి ఇచ్చింది.

ధనుర్మాసోత్సవాలు ఆరంభం

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో అన్ని వైష్ణవ క్షేత్రాల్లో మంగళవారం నుంచి ధనుర్మాస వ్రత మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పాలకొల్లులోని అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామిని ఆభరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం తిరుప్పావై పారాయణం చేశారు.

వృద్ధులను బెదిరించి.. రూ.99 లక్షలు లాగేసి..

- డిజిటల్ అరెస్టును ఛేదించిన పోలీసులు
- రూ. 14.11 లక్షలు స్వాధీనం

6లో

చేసింది.. చేయాల్సింది.. చెప్పేందుకు..

- నేడు, రేపు అమరావతిలో కలెక్టర్ల సదస్సు
- నివేదికలతో ఉమ్మడి జిల్లా పాలనాధికారుల పయనం

ఈనాడు డిజిటల్, భీమవరం: ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి లక్ష్యాలు.. వాటి సాధనకు ప్రణాళికలు.. సాధించిన ప్రగతి, సాధించాల్సిన పురోగతి.. స్థానిక వనరుల వినియోగం.. ప్రజలకు అందుతున్న సేవలు.. యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి తీసుకున్న చర్యలు.. ప్రభుత్వ పథకాల అమలు తీరు వివరించేందుకు ఇరు జిల్లాల కలెక్టర్లు సన్నద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం బుధ, గురువారాల్లో అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సుకు ఉమ్మడి జిల్లా లక్ష్యాలను, అభివృద్ధి నివేదికలతో తరలి వెళ్లారు.

గత సమావేశ ప్రగతి.. దీర్ఘకాలిక సమస్యలను పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భీమవరంలో యనమదుర్రు కాలువపై వంతెనకు అప్రోచ్‌లు, బియ్యపుతిప్పలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణాలు, తణుకులో జాతీయ రహదారి 216ఏ పై ఉండ్రాజవరం కూడలి వద్ద నిర్మిస్తున్న పైవంతెన పనులతో ప్రజల కష్టాలపై వివరించారు. వీటిలో ఆక్వా రైతులకు రాయితీ నిమిత్తం రిజిస్ట్రేషన్లు చేస్తుండగా, ఉండ్రాజవరం కూడలి వద్ద సర్వీసు రోడ్ల నిర్మాణం చేపట్టారు.

ఏలూరు జిల్లాలో పోలవరం ప్రాజెక్టు, పునరావాసం, భూముల కేటాయింపు, ఎంఎస్ఎంఈ పార్కులు, కొల్లేరు సాధికారిక కమిటీ పర్యటన, జాతీయ రహదారుల అనుసంధాన, పనుల పురోగతి, పశ్చిమలో సోలార్, డ్రోన్ల వినియోగం, టెక్నాలజీ,

వీటిపై కసరత్తు.. మౌలిక వసతుల కల్పన, యాంత్రీకరణ అంశాలు, రైతులకు రుణాలు వంటి వివరాలను సేకరించారు. వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధిని లక్ష్యాలు నిర్దేశించుకుని, సాధించిన ప్రగతిని, ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారాన్ని కోరనున్నారు.

మూడునెలలకోసారి.. కూటమి అధికారంలోకి వచ్చాక కలెక్టర్లతో మూడు నెలలకోసారి సదస్సులు నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని దిశానిర్దేశం చేస్తుండటంతో ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తోంది. ప్రభుత్వ సేవల్లో నాణ్యత, అర్జీల పరిష్కారంతోపాటు ముందున్న సవాళ్లు - అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యలను సిద్ధం చేసుకుని తీసుకెళ్తున్నారు.

ప్రజలకు అందుతున్న పథకాలు, వాటిపై సంతృప్తి తీరు, ఎంఎస్ఎంఈలు, నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) చేపట్టిన పనులు, ఉద్యాన, కొత్త పంటలను ప్రోత్సహించడం, ఆక్వా ఉత్పత్తుల విక్రయాలు, ఎగుమతులపై నివేదిక తయారు చేశారు. విద్య, వృత్తిశిక్షణ మెరుగుదలకు, ఆరోగ్య సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యర్థాల తగ్గింపు, నీటి సంరక్షణ, పునరుత్పాదక, ఇంధన వనరుల ఉపయోగంపై ఆయా శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి స్పష్టమైన నివేదికలు రూపొందించి తీసుకెళ్తున్నారు.

తొలి అడుగు.. మనోహరం

ఈనాడు - ఏలూరు, న్యూస్‌టుడే, ఏలూరు కలెక్టరేట్ జిల్లాలో 22ఏ జాబితాలో చేర్చిన ప్రైవేటు పట్టా భూముల సమస్యల పరిష్కారానికి మంగళవారం తొలి అడుగు పడింది. అన్ని మండలాల నుంచి రెవెన్యూ యంత్రాంగాన్ని, బాధితులను కలెక్టరేట్‌కు పిలిపించి అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించారు. బాధితులతో ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, ధర్మరాజు స్వయంగా మాట్లాడారు. ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా కాని పని ఒక్క రోజులో ప్రజాప్రతినిధుల సమక్షంలో పూర్తికావడంతో బాధితుల కళ్ల నుంచి ఆనంద బాష్పాలొచ్చాయి. ఇకపై భూ సమస్యలపై ప్రతినెలా గ్రీవెన్స్ నిర్వహిస్తామని మంత్రి మనోహర్ వెల్లడించారు. నిషేధిత జాబితా నుంచి సర్వే నంబర్లు తొలగించారా లేదా అనేది బుధవారం నుంచి వెబ్‌సైట్‌లోకి వెళ్లి పరిశీలించుకోవచ్చని మంత్రి వెల్లడించారు. కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు తదితర అధికారులు 809 వినతులు స్వీకరించారు.

పరిష్కార పత్రం అందజేస్తున్న మంత్రి మనోహర్

నెల రోజుల నుంచి కసరత్తు.. సుమారు నెల రోజుల నుంచి యంత్రాంగం నిత్యం కలెక్టరేట్‌లో రికార్డులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంది. ఈ క్రతువులో భాగస్వాములైన అధికారులందరికీ జనవరి 26న ప్రశంసా పత్రాలు అందజేయాలని మంత్రి ఆదేశించారు. బుధ, గురువారాల్లో జరిగే కలెక్టర్ల సదస్సులో ఏలూరులో భూసమస్యల పరిష్కారానికి చేసిన కృషి తెలియజేసి మిగిలిన జిల్లాలు అనుసరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

పరిష్కారం అవుతుందనుకోలేదు

నా వయసు 91 ఏళ్లు. విశ్రాంత సైనికుడ్ని. నూజివీడు మండలం సీతారామపురంలో ప్రభుత్వం నాకు రెండున్నర ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించింది. అందులో 2 ఎకరాలు పేదల కాలనీ కోసం తీసుకున్నారు. మిగతా భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. సుదీర్ఘకాలం తర్వాత సమస్యకు పరిష్కారం లభించింది.

- యనమదల రామదాసు

వారసులకు ఇవ్వడానికి అవకాశం

నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లిలో 2.46 ఎకరాల భూమి వారసత్వ ఆస్తిగా నాకు లభించింది. ఆ భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. 2016 నుంచి పలుమార్లు దరఖాస్తు చేసినా ఫలితం లేకపోగా నా పెదనాన్న కుమారుడి పేరుతో ఆ భూమిని తహసీల్దారు కార్యాలయంలో మార్చేశారు. ఎట్టకేలకు నా వారసులకు భూమి అప్పగించే అవకాశం లభించింది.

- పర్వతనేని బేబీ సరోజ.

30 కుటుంబాల బాధ ఇది

ఏలూరు మండలం సత్రంపాడులో 30 కుటుంబాలకు చెందిన 3 వేల గజాల భూమిని 22ఏ జాబితాలో చేర్చారు. దాదాపు పదేళ్ల నుంచి తహసీల్దారు కార్యాలయానికి, కలెక్టరేట్‌కు తిరుగుతున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ వేదిక ద్వారా సమస్యకు పరిష్కారం దక్కుతుండటం ఆనందంగా ఉంది. - ఎ.సాయి ఆరుద్ర.

పేదోళ్ల భూమికి ఇనామ్ సంకెళ్లు

నిషిద్ధ జాబితాలోనే ఆస్తి

సింగోడియన్ దొర మత్స్యకారుల జీవనోపాధికి భూములు కేటాయించారు. అందులో మా పెద్దలకు ఎకరం సంక్రమించింది. గతంలో రిజిస్ట్రేషన్ అయింది. ప్రస్తుతం ఎలాంటి లావాదేవీలకు వీల్లేకుండా పోయింది. వారసులకు రాద్దామన్నా అవకాశం లేదు. - ఒడుగు సోమరాజు, వారతిప్ప

వారసత్వంగా మా తండ్రి చెన్నయ్య నుంచి వచ్చిన ఎకరం భూమిలో ఆక్వా సాగు చేస్తున్నా. నిషిద్ధ జాబితాలో ఉండటంతో బ్యాంకులో గాని, ఇతర చోట్ల కుదువ పెట్టేందుకు కుదరడం లేదు. బయట అధిక వడ్డీకి అప్పులు తేవాల్సి వస్తోంది. - కె.వి.దుర్గానాగరాజు

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం దొర ఇచ్చిన భూములను సాగు చేసుకుందామంటే బ్యాంకులు అప్పులివ్వడం లేదు.. వారసత్వంగా ఇద్దామంటే రిజిస్ట్రేషన్ కాదు. పోనీ అమ్ముకుని పిల్లల పెళ్లిలు చేద్దామంటే, దానికీ కుదరడం లేదు.. ఒకరు ఇద్దరు కాదు వందలాది మంది పడుతున్న ఆవేదన ఇదీ. పట్టాలున్నా నిషిద్ధ జాబితాలోకి చేరడంతో క్రయ విక్రయాలు జరగక ఇనాం భూముల రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

వారతిప్పలో భూములు

బ్రిటీష్ కాలంలో నరసాపురం సబ్ కలెక్టర్‌గా చేసిన సింగోడియన్‌దొర మత్స్యకారుల జీవనోపాధి కోసం భూములిచ్చి పట్టాలిచ్చారు. అవి సర్వీస్ ఇనామ్ భూములుగా నమోదు కావడంతో నిషిద్ధ జాబితాలోకి చేరి క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. దాంతో కొందరు అవసరాల నిమిత్తం పెద్దల సమక్షంలో కాగితాలు రాసుకుని తక్కువకు విక్రయించుకుంటున్నారు. సమస్యను పరిష్కరించాలని బాధిత రైతులు ఏళ్ల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

నాలుగు వేల ఎకరాలు.. జిల్లాలో పట్టాలుండీ నిషిద్ధ జాబితాలోకి చేరిన ఇనామ్ భూములు సుమారు 4 వేల ఎకరాలుండగా సమస్యను ఎదుర్కొంటున్న వారు వందలాది మంది ఉన్నారు. 70 ఏళ్లుగా తమ పేరుతో పట్టాలుండి, స్వాధీనంలో ఉన్న భూములు కూడా నిషేధిత జాబితాలోకి చేరడంతో ఆందోళనకు గురవుతున్నారు.

పెంటపాడు మండలంలో సుమారు వెయ్యి ఎకరాలు, నరసాపురం మండలం ఎల్‌బీచర్ల, మొగల్తూరు మండలం ముత్యాలపల్లిలోని మత్స్యకారులకు 1500 ఎకరాల సింగోడియన్ భూములను జీవనోపాధి నిమిత్తం ఇచ్చారు. ఇనామ్ భూముల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డీఆర్వో శివన్నారాయణరెడ్డి తెలిపారు.

దుబాయ్‌లో ఉద్యోగాలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఓమ్‌కాప్, వరల్డ్ పీపుల్ సొల్యూషన్స్ సంస్థల సహకారంతో లాజిస్టిక్స్, ఏవియేషన్‌లో జనరల్ హెల్పర్ ఉద్యోగాలు ఉన్నాయి.

అర్హతలు: 21 నుంచి 37 లోపు వయసు గల పురుషులు మాత్రమే అర్హులు. 10వ తరగతి విద్యార్హత. ఎంపికైన వారికి 8 గంటల పనివేళలు ఉంటాయి.

ముఖాముఖి ☛ వ్యక్తిగతంగా, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు. వేతనం నెలకు రూ. 24,450. ☛ వసతి, రవాణా, వైద్య, బీమా, వర్క్ వీసా, విమాన టిక్కెట్ ఉచితంగా అందిస్తారు. ☛ శారీరకంగా దృఢంగా ఉండాలి. అధిక బరువు ఉండకూడదు. పచ్చబొట్టులు కనిపించకూడదు. ఎల్ టు లెవెల్ ఆంగ్లం వచ్చి ఉండాలి. కఠిన పరిస్థితిలో పని చేయడానికి సిద్ధంగా ఉండాలి.

☛ దరఖాస్తు చేయడానికి ఈ నెల 18 ఆఖరు తేదీ. ఆసక్తి గల విద్యార్థులు స్కిల్ ఇంటర్నేషనల్ @ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్ మెయిల్ ఐడీకి రెజ్యూమ్ పంపించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. లోక్‌మాన్ తెలిపారు.

రూ.కోట్లు పొగలోకి.. దోమలు ఇళ్లలోకి..

ఫాగింగ్ యంత్రాల జాడేదీ

పరిశీలన

భీమవరం పట్టణం, ఆకివీడు, నరసాపురం, న్యూస్‌టుడే: చలిగాలుల తీవ్రతకు జనం వణుకుతున్నారు. మరో వైపు దోమ గజగజలాడిస్తోంది. పట్టణాల్లో పగలూ రాత్రి తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయి. దోమల నివారణకు ఏటా కోట్లాది రూపాయలను పట్టణాలు బడ్జెట్‌లో కేటాయించి ఖర్చులు చూపుతున్నా ప్రజలకు దోమకాటు తప్పడంలేదు, అనారోగ్యంతో ఆసుపత్రుల పాలై జేబు గుల్లవుతుంది.

భీమవరం పట్టణంలోని ఫాగింగ్ యంత్రం ఎప్పుడు ఎక్కడ ఫాగింగ్ చేస్తుందో తెలియదు. దీన్ని రూ.7 లక్షలతో కొనుగోలు చేశారు. దోమల నివారణకు ఉపయోగించే రసాయనాల ఖర్చు బాధ్యత పారిశుధ్య విభాగం అధికారులది. వాహనం పర్యవేక్షణ ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. దాంతో పర్యవేక్షణ కొరవడింది. ఎన్ని గంటలు పనిచేసిందో, ఏఏ ప్రాంతాల్లో ఫాగింగ్ చేసిందో తెలియదు.

భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు పట్టణాల్లో దోమల నివారణకు ఏటా రూ.1.30 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అయినా వీధిలో తిరిగే దోమ ఇంట్లోకి వచ్చి కుట్టేస్తోంది. అన్ని పట్టణాల్లో 75కు పైగా ఫాగింగ్ యంత్రాలు ఉన్నాయి. వాటిలో కేవలం 20 మాత్రమే పనిచేస్తున్నాయి. దోమల నివారణ పేరుతో పెట్రోలు, డీజిల్, మలాథియాన్ ఇతరత్రా ద్రావణాల నిధులు పక్కదోవ పట్టించడంతోనే ఎక్కడ తగ్గడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి.

భీమవరం పట్టణంలో ఆరు యంత్రాలుండగా వాటిలో 3 మాత్రమే వినియోగంలో ఉన్నాయి. అవి 39 వార్డుల్లో ఎప్పుడు ఉపయోగిస్తున్నారో స్థానికులకు తెలియదు.

ఆకివీడు నగర పంచాయతీలో 4 యంత్రాలు కొన్నేళ్లుగా మూలనే ఉన్నాయి. వాటి స్థానంలో కొత్తగా రెండు కొనుగోలు చేశారు. ఒక్కో దానికి రోజుకు రూ. 600 చొప్పున నెలకు రూ. 18 వేలు ఖర్చు లెక్కల్లో చూపారు. అయినా ఫాగింగ్ అంతంతమాత్రమేనని ప్రజలు చెబుతున్నారు.

నరసాపురంలో 4 యంత్రాలు ఉన్నాయి. వాటిలో రెండు మాత్రమే పనిచేస్తున్నాయి. వాటినే పట్టణమంతా ఉపయోగిస్తున్నారు.

చేయాల్సింది ఇదీ..

- ఫాగింగ్ చేశాక స్థానికులతో సంతకం చేయించుకోవాలి.
- డ్రైడే డ్రైడే అంటూ కేవలం బ్యానరుతో ఫొటోలకు పరిమితం కారాదు.
- ఫాగింగ్ అన్ని వార్డుల్లో చేయాలి. మలాథియాన్, ఆయిల్ బంతులు మురుగు ఉన్నచోట్ల వదలాలి. రసాయనాలు పిచికారీ చేయాలి.

ఏం జరుగుతుందో తెలుసుకుంటా

పట్టణాల్లో ఫాగింగ్, స్ప్రేయింగ్ గురించి తెలుసుకుంటా. శీతాకాలంలో దోమ ఉద్ధృతి నిర్మూలనపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నా. పట్టణాల వారీగా ఎన్ని పరికరాలు ఉన్నాయి, వినియోగంపై పరిశీలిస్తాను.

- సీహెచ్ నాగనరసింహారావు, పురపాలక రాజమహేంద్రవరం ప్రాంతీయ సంచాలకుడు

విశ్వకర్మ కిట్లు తీసుకెళ్లండి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం తపాలా శాఖ డివిజన్ పరిధిలో 'ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం' కిట్లు సుమారు 536 వచ్చినట్లు డివిజన్ తపాలా శాఖ సీనియర్ సూపరింటెండెంట్ కె.హరికృష్ణ ప్రసాద్ తెలిపారు. లబ్ధిదారులు సమీప కార్యాలయాలకు వెళ్లి కిట్లు తీసుకోవాలని, ఇప్పటికే సమాచారం ఇచ్చామని చెప్పారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు సుమారు 20 వేల మందికి ఇచ్చినట్లు వివరించారు.

16 నుంచి కెరీర్ ఫెస్ట్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కెరీర్ ఫెస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ పి.శ్యాంసుందర్ తెలిపారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థుల్లో స్వీయ అవగాహన, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళిక సామర్థ్యాలు పెంపొందించడానికి ఈ నెల 16 నుంచి 18 వరకు పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

MNR UNIVERSITY

MNR Nagar, Sangareddy (Dist.), Gr. Hyderabad, Telangana

Email: info@mnruniversity.edu.in Website: mnruniversity.edu.in

WANTED ADMISSION OFFICERS

For Immediate Appointment

Salary: Rs.30,000/- to 70,000/-

Based on Experience + Attractive Incentives

Eligibility: Graduates with minimum 5 years' experience in higher education admissions & outreach activities. Interested candidates can send their biodata to Email: hrassistant2@mnrindia.org

For Details Contact : 95151 51427

ఈ పుస్తకం.. ఆపాదమస్తకం..!

నూజివీడు, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతోపాటు వివిధ రంగాల్లో నైపుణ్యాలు పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా 4 కోట్లకు పైగానే పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచారు. పుస్తకాలే కాకుండా దిన, వార, పక్ష పత్రికలను నిక్షిప్తం చేశారు.

యాప్ ముఖ చిత్రం

ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో దీనిని రూపొందించారు. ఇందులో విషయ నిపుణుల వీడియోలను పొందుపరిచారు. పాఠశాల నుంచి కళాశాల వరకు ఇంజినీరింగ్, వైద్యం, న్యాయ విద్య, సంస్కృతం, సాహిత్యం.. ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో ఉంచారు.

తెరవాలిలా.. స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా తెరవవచ్చు. తొలుత గూగుల్ లోకి వెళ్లి https://club.ndl.iitkgp.ac.in లింక్‌పై క్లిక్ చేస్తే డిజిటల్ లైబ్రరీ తెరుచుకుంటుంది. మనకు ఏ అంశం కావాలో ఎంచుకుంటే దానిని చదువుకోవచ్చు. దీనికి సంబంధించిన వీడియోలను తిలకించవచ్చు. అవసరం అనుకుంటే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైపు చేస్తే ప్లే స్టోరు నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

క్షీరపురి.. ప్రగతి సిరి!

స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా వర్గోన్నతి

పాలకొల్లు పట్టణం, నరసాపురం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరిలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందుతున్న పాలకొల్లు పట్టణ ప్రగతి బాటలో మరో ముందడుగు పడింది. గ్రేడ్- 1 పురపాలక సంఘంగా ఉన్న ఈ పట్టణానికి 'స్పెషల్ గ్రేడ్'గా వర్గోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో మౌలిక వసతులు మరింత మెరగవుతాయని, అదనపు సిబ్బంది నియామకాలకు వెసులుబాటు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

కొత్త రూపు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లు పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యానవనాలను ఆధునికంగా తీర్చిదిద్దారు. ఓపెన్ ఆడిటోరియం, కళాక్షేత్రం అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. మండలంలోని మూడు పంచాయతీల విలీనం అంశం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉంది. ఈ ప్రక్రియ కొలిక్కి వస్తే పట్టణ విస్తీర్ణం పెరిగి కొత్త రూపు సంతరించుకొంటుంది.

ఇదీ స్వరూపం..
వార్డులు: 31
జనాభా : 1.09 లక్షలు (సుమారుగా)
వార్షిక ఆదాయం: 24.74 కోట్లు

అదనంగా అధికారులు.. వర్గోన్నతితో కమిషనర్‌తో పాటు వివిధ విభాగాల అధికారుల హోదా పెరగనుంది. కొత్తగా కార్యనిర్వాహక ఇంజినీరు, సహాయ సిటీప్లానర్ కొలువులు భర్తీ చేస్తారు. ఇతర విభాగాల అధికారులను పట్టణ స్థాయికి అనుగుణంగా నియమిస్తారు. పరిపాలన పరమైన సిబ్బంది సంఖ్య పెరగనుంది. దీంతో పాటు ఆర్థిక సంఘం నిధులు, ప్రత్యేక గ్రాంట్ల ద్వారా అదనంగా నిధులు, అభివృద్ధి పనులకు రుణాలు మంజూరు కానున్నాయి. వర్గోన్నతితో బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, అభివృద్ధి పనులకు సాంకేతిక పరమైన అనుమతులు సులభతరం అవుతాయని, అభివృద్ధి అవకాశాలు మెరుగుపడతాయని పురపాలక ఆర్డీ(రాజమహేంద్రవరం) సీహెచ్ నాగ నరసింహారావు తెలిపారు.



శ్రద్ధాంజలి

ప్రేమ, మమతానురాగాలను మాకు పంచి, మా అభివృద్ధికై సహకరించిన, మా ఇంటి అమృతమూర్తి శ్రీమతి కలిదిండి వరలక్ష్మి గారి అకాల మరణం మాకు తీరని లోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ కలిదిండి వరలక్ష్మి గారు

పెదపుల్లేరు, ఉండి మండలం

మరణం: 12-12-2025

భర్త: కలిదిండి గొల్లరాజు

మాజీ సర్పంచ్, పెదపుల్లేరు

కుమారులు: సీతారామరాజు, లక్ష్మణమూర్తిరాజు, భద్రకుమార్‌రాజు, గోపాలకృష్ణరాజు (చంటి)

కోడళ్ళు: వల్లీదేవి, ప్రసీదరాణి, కృష్ణవాణి, నళిని

మనుమలు: విజయకుమార్‌రాజు, అభినవ్‌వర్మ, కిరీటవర్మ, S.లక్ష్మీహనీషా

ప్రియాంక, సౌమ్య, రేవతి, అశోక్

కలిదిండి మహాలక్ష్మీ కీర్తన, మునిమనుమలు మరియు కుటుంబసభ్యులు

దశాహం: ది. 22-12-2025 సోమవారం పెదపుల్లేరు గ్రామంలో మా స్వగృహము నందు జరుపబడును.

(c) eenadu

ఆపద్బాంధవా.. ఆదుకోవా..

ఆలయంలో ఒప్పంద ఉద్యోగులు, కార్మికులకు అందని ఈఎస్ఐ కార్డులు

న్యూస్‌టుడే, ద్వారకాతిరుమల

'శ్రీవారి గోసంరక్షణశాలలో పనిచేస్తున్న గోకాపరి ఇటీవల షెడ్డు కడిగే క్రమంలో గిత్త పొడవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఈఎస్ఐ కార్డు లేకపోవడంతో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకున్నారు. ఈఎస్ఐ కోసం తన జీతంలో డబ్బులు కట్ చేస్తున్నా.. వర్తించకపోవడంతో నిరాశ చెందారు.'

ద్వారకా తిరుమల శ్రీవారి దేవస్థానంలో ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికుల దుస్థితికి ఈ ఘటన ప్రత్యక్ష తార్కాణం. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యం చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా వారికి ఉపయోగపడే ఈఎస్ఐ కార్డులను ఏడాదిన్నర కావస్తున్నా ఇవ్వలేదు. జీతాల నుంచి కొంత ఈఎస్ఐ కింద కట్ చేస్తున్నా.. ప్రయోజనం మాత్రం ఉండటం లేదు.

విజయవాడ చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ద్వారా గోశాలలో 42 మంది, గార్డెన్ విభాగంలో 40 మంది ఒప్పంద పద్ధతిలో పని చేస్తున్నారు. ఒప్పంద ఉద్యోగులు, కార్మికులు ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు వైద్యం పరంగా ఇబ్బంది పడకుండా గుత్తేదారు ద్వారా ఈఎస్ఐ కార్డులు ఇవ్వాల్సి ఉన్నా ఇప్పటి వరకు ఒక్కరికీ ఇవ్వలేదు.

పర్యవేక్షణ లోపం.. ఉద్యోగులు, కార్మికుల జీతాల కోసం గుత్తేదారు సంస్థకు చెల్లించే సొమ్ముతో పాటు సర్వీస్ ఛార్జీని దేవస్థానం అదనంగా చెల్లిస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న వారికి నిబంధనల ప్రకారం ఆ సంస్థ సర్వీస్, ప్రయోజనాలు కల్పిస్తుందో లేదో దేవస్థానం అధికారులు పర్యవేక్షించాలి. కానీ ఎవరూ వాటిని పట్టించుకోవడంలేదు.

చర్యలు తీసుకుంటాం..

'గుత్తేదారుతో మాట్లాడతాను. ఈఎస్ఐ కార్డులు ఇవ్వకపోతే వారిని బ్లాక్ లిస్ట్‌లో పెడతా.' అని ఈవో మూర్తి తెలిపారు. 'మా సంస్థలోని కార్మికులందరికీ ఈఎస్ఐ కడుతున్నాం. కొంతమంది ఆధార్ కార్డుల్లో లోపాల కారణంగా ఇబ్బంది ఉంది. వారికీ సరిచేయించుకోవాలని సూచించాం.' అని చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు ప్రసాదరెడ్డి తెలిపారు.

ఎంపికైన కానిస్టేబుళ్లు 19న హాజరు కావాలి: ఎస్పీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్‌సీటీ పోలీసు కానిస్టేబుల్ కొలువులకు ఎంపికైన వారు ఈ నెల 19న ఉదయం 10 గంటలకు ఏలూరులోని పోలీసు కల్యాణ మండపానికి హాజరు కావాలని ఏలూరు ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు వెళ్లేవారు ఈ నెల 20న ఏలూరులోని పోలీసు పరేడ్ మైదానానికి హాజరు కావాలన్నారు. శిక్షణ కేంద్రంలో రిపోర్టు చేయాల్సిన వారు ఈ నెల 21న విజయనగరం/అనంతపురం పీటీసీలకు చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

టీసీసీ పరీక్షలకు దరఖాస్తు గడువు 27

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 27 వరకు గడువు విధించారని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత రూ.50 అపరాధ రుసుముతో పరీక్షల రుసుమును జనవరి 3లోగా చెల్లించవచ్చన్నారు. అనంతరం రూ.75 అపరాధ రుసుముతో జనవరి 6లోగా చెల్లించవచ్చన్నారు. అభ్యర్థులు దరఖాస్తు నకలుతోపాటు ఏడో తరగతి ఉత్తీర్ణత ధ్రువపత్రాన్ని ఏలూరులోని తన కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

పురోహితుల క్రికెట్ పోటీలు అభినందనీయం

లోగో ఆవిష్కరించి మాట్లాడుతున్న ఉప సభాపతి రఘురామ

పెదఅమిరం (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో పురోహితుల క్రికెట్ పోటీలు 3వ సారి భీమవరంలో నిర్వహించడం అభినందనీయమని ఉప సభాపతి, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అన్నారు. పెద అమిరంలోని ఆయన కార్యాలయంలో క్రికెట్ పోటీల (పీసీఎల్-3) లోగోను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆర్గనైజర్లు బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యశర్మ, ప్రసాద్‌శర్మ, చందూరి కామేశ్వరరావుశర్మ మాట్లాడుతూ 21 నుంచి 28 వరకు భీమవరం డీఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి ఆట స్థలంలో పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఆంధ్రా, తెలంగాణతో పాటు తమిళనాడు నుంచి 20 జట్లు పాల్గొంటున్నాయని వివరించారు.

3.58 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు రూ.857 కోట్ల విలువైన 3.58 లక్షల టన్నుల పంట సేకరించి 24 గంటల్లోనే 52,600 మంది రైతులకు రూ.803 కోట్లు చెల్లించినట్లు పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు మండల స్థాయిలో బృందాలను నియమించామన్నారు. సమస్య ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకొచ్చేలా జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ కేంద్రాలకు వచ్చిన 398 ఫిర్యాదుల్ని పరిష్కరించామని తెలిపారు.

వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు

మంత్రి నాదెండ్ల

మాట్లాడుతున్న మనోహర్, చిత్రంలో కలెక్టర్, జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాన్ని మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించారు. అధ్యక్షత వహించిన మనోహర్ మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాల్వ, పట్టిసీమ, తాడిపూడి తదితర ఎత్తిపోతల పథకాల నుంచి సాగు, తాగు నీటి సరఫరాకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. డెల్టా సిస్టమ్ పరిధిలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు రబీ పంటకు సాగు నీరు, వేసవిలో తాగు నీరు సరఫరా నిమిత్తం 26 టీఎంసీల అవసరం ఉందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం 73.36 టీఎంసీల నీటిని సీలేరు కాంప్లెక్సు నుంచి సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు వివరించారు. కృష్ణా జిల్లాకు చెందిన నీటి పారుదల శాఖ అధికారులు మాట్లాడుతూ విజయవాడలో బుడమేరు పొంగి పొర్లడంతో జనజీవనం అస్తవ్యస్తం అయిందని, దీనికి కారణం ఒక టన్నెల్ మాత్రమే ఉండటం కారణమన్నారు. రెండో టన్నెల్ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జనవరి చివరి వారం నుంచి పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. ఆ సమయంలో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మొదటి టన్నెల్ నుంచి తాత్కాలికంగా కాలువ నిర్మించి నీటిని సరఫరా చేస్తామన్నారు. ఏలూరు జిల్లాకు తాగు నీటికి నిర్దేశించిన 800 క్యూసెక్కుల నీటికిగాను 400 మాత్రమే సరఫరా చేయడానికి వీలవుతుందని చెప్పారు. దీనిపై మంత్రి స్పందిస్తూ రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు రెండు ప్రధానమైనవన్నారు. నీటి కొరత లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఎమ్మెల్సీ గోపిమూర్తి, ఎమ్మెల్యేలు ధర్మరాజు, ప్రభాకర్, నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న తదితర అధికారులు పాల్గొన్నారు.

రైతేరాజు

నూతన ఒరవడి.. లాభాల దిగుబడి..!

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామానికి చెందిన రైతు దాసరి అప్పారావు ఏడాది పొడవునా ఆదాయం గడించాలనే తలంపుతో ముందడుగు వేశారు. చిన్నతనం నుంచే వ్యవసాయం అంటే అప్పారావుకు మక్కువ ఎక్కువ. తండ్రి ఇచ్చిన సుమారు 5 ఎకరాల్లో తొలి రోజుల్లో వరి, మొక్కజొన్న సాగు చేశారు. వాటిల్లో ఆశించినంత ఆదాయం రాకపోవడంతో కూరగాయల సాగు చేయాలని భావించారు. దీంతో రెండేళ్ల కిందట తన కున్న పొలంతోపాటు మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకుని పుచ్చపాదులు పెట్టి లాభాలు గడించారు. అనంతరం తన స్నేహితుల సూచనల మేరకు టమాటా సాగు చేయాలని అనుకున్నాడు. ఇందుకోసం రాయపూర్‌లోని నర్సరీల నుంచి ఒక్కో మొక్క రూ.12 చొప్పున కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకొచ్చారు. ఎకరాకు నాలుగు వేల మొక్కల చొప్పున 5 ఎకరాల్లో నాటారు.

స్టేకింగ్ పద్ధతిలో టమాటా సాగు

మొక్కలు సహజంగా ఎదిగేలా.. సాధారణంగా టమాటా మొక్కలను నేలపై సమదూరంలో నాటి సహజంగా ఎదగనిస్తారు. అయితే అప్పారావు అందుకు భిన్నంగా స్టేకింగ్ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ముందుగా టమాటా మొక్క మొదట్లో నిటారుగా ఓ కర్ర పాతి, దానికి మొక్క చివర తాళ్లతో కడతారు. దీంతో మొక్క ఏపుగా పెరిగే కొద్దీ నేలపై వాలకుండా నిలబడుతుంది. వంగ కాండానికి టమాటా మొక్కను అంటుగా కట్టి తీసుకొచ్చారు.

ఉత్తమ సస్యరక్షణతో.. టమాటా సాగులో అప్పారావు ఉత్తమ సస్య రక్షణ చర్యలు అవలంబిస్తున్నారు. పంట వేసే ముందు వ్యవసాయ క్షేత్రంలో పశువుల పెంట వేసి దున్ని, అనంతరం మల్చింగ్ షీటు వేసి మొక్కలు నాటారు. మొక్క మొదట్లో వర్మీకంపోస్టు, వేరుశెనగ చెక్క పిండి ఇతర పోషకాలు మిళితమైన కషాయాలను పోశారు. మిగతా రసాయనాలను డ్రిప్ ద్వారా తోటకు అందిస్తున్నారు.

ఎకరాకు 60 టన్నుల పైనే.. స్టేకింగ్ విధానం ద్వారా టమాటా సాగు చేస్తున్నా. దీని వల్ల కర్రలు నిలబెట్టడం, ఇతర పనులకు ఎకరాకు రూ.5లక్షలు వరకు ఖర్చవుతుంది. సాధారణ పద్ధతి కన్నా ఈ నూతన విధానంలో కాయ నాణ్యత, దిగుబడి చాలా బాగుంది. ఎకరాకు 60 నుంచి 70 టన్నులు వస్తుంది. మూడు రోజులకు 1.5 టన్నులు కోసి ట్రేలలో జంగారెడ్డిగూడెం మార్కెట్‌కు తరలించి విక్రయిస్తున్నా. ఖర్చులు పోనూ ఎకరాకు రూ.లక్షన్నర ఆదాయం వస్తోంది' అని రైతు అప్పారావు తెలిపారు.

వరి నాట్లు వేసే క్రమంలో జాగ్రత్త

మార్టేరు, న్యూస్‌టుడే: వరి పొలంలో నాట్లు వేసే క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పరిశోధనా సహ సంచాలకులు డాక్టర్ టి.శ్రీనివాస్ సూచించారు. ఈ అంశంపై రైతులకు ఆయన పలు సూచనలు చేశారు. పంట పొలాన్ని నాట్లు వేయడానికి 10 నుంచి 15 రోజుల ముందుగా దమ్ము చేయాలి. పొలంలో ఉపరితలం సమానంగా ఉండేటట్లు చూసుకోవాలి. ముందస్తుగా దమ్ము చేయడం వల్ల కలుపు మొక్కలను నివారించవచ్చు. 4నుంచి 6 ఆకులు కలిగిన (సుమారు 25-30 రోజుల) నారు ఉపయోగించాలి. ముదురు నారును నాటితే దిగుబడిపై ప్రభావం పడుతుంది. దాళ్వాలో చదరపు మీటరుకు 44 మూనలు ఉండేలా చూసుకోవాలి. భూసారం తక్కువగా ఉన్న భూముల్లో నాట్లు ఆలస్యమై ముదురు నారు నాటినప్పుడు మూనల సంఖ్య పెంచాలి. నాట్లు పైపైన వేయించాలి. దీని వల్ల పిలకలు ఎక్కువగా తొడిగి 20 శాతం మేర దిగుబడులు పెరిగినట్లు పరిశోధనలో తేలింది.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్తకృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

ప్రశ్న: మిరప పంటలో కాయకుళ్లు ఎలా నివారించాలి ?

సమాధానం: మిరపతోపాటు కోకో పంటలను కాయకుళ్లు తెగులు ఆశించి నష్టం కలిగిస్తుంది. తెగులు ఆశించిన పూత, పిందె, కొమ్మలను ఎప్పటికప్పుడు గుర్తించి నాశనం చేయాలి. ఆకుల మీద మచ్చలు కాయలకు వ్యాపించకుండా కాయకుళ్ల తెగులు నివారణకు మాంకోజెబ్+కార్బండిజిం 1.5 గ్రా./ లీటరు నీటిలో కలిపి 15 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలి.

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

భూసార పరీక్షలు కీలకం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా సాగులో చెరువుల భూసారాన్ని బట్టే వాటిలో పెంచే చేపలు, రొయ్యల దిగుబడి ఆధారపడి ఉంటుంది. సాగు ఆరంభంలోనే భూసార పరీక్షలు తప్పక చేయించి రొయ్యలు, చేపలు ఎదుగుదలకు అవసరమైన మూలకాలు ఉన్నట్లు నిర్ధారించిన అనంతరం సాగు చేపట్టాలని ఆ రంగ నిపుణుడు అడబాల గోపాలరావు సూచించారు.

మట్టి నమూనా సేకరణ ఇలా.. ఆక్వా చెరువులో నీటిని బయటకు తోడి నేల కనబడేలా ఆరబెట్టాలి. అనంతరం చెరువులోని వేర్వేరు ప్రాంతాల్లో పది నుంచి పదిహేను చోట్ల మట్టి నమూనాలు సేకరించాలి. వి ఆకారంలో లేదా ఇనుప పైపును నేలలో గుచ్చి నాలుగు నుంచి ఆరు అంగుళాల లోతు వరకూ మట్టి సేకరించాలి. అన్ని చోట్లా తీసిన మట్టిని ఒక సంచిపై లేదా పాత్రలో వేసి కలిపి చెత్త లేకుండా శుభ్రపరచాలి. ఆ మట్టిని ఎండబెట్టి చూర్ణం చేసి జల్లెడ పట్టాలి. ఆ మిశ్రమం నుంచి కొంత నమూనా తీసుకుని పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు తీసుకువెళ్లాలి.

ఉండాల్సిన మూలకాలు.. సాగుకు అనుకూలమైన మూలకాలు ఉండాలి. 100 గ్రాముల మట్టిలో 25నుంచి 50మిల్లీగ్రాముల ఎవైలబుల్ నైట్రోజన్, ఫాస్ఫరస్ 3నుండి 6మిల్లీగ్రాములు, పొటాషియం, ఆర్గానిక్ కార్బన్, జింక్ ఒక్కో రకం 1 నుంచి 2శాతం, సాగును బట్టి కాల్షియం, మెగ్నీషియం, ఎలక్ట్రికల్ కండక్టివిటీ, ఐరన్, ఉప్పుశాతం ఉండేలా చూడాలి. అమ్మోనియం 0.4నుంచి 1, నైట్రైట్ 0.2లోపు, హైడ్రోజన్ సల్ఫైడ్ 0.4 శాతం కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే భూసార పరీక్షలోనే ఈహెచ్‌పీ కూడా చేయించి లేదని నిర్ధారించుకున్న అనంతరం సాగు ప్రారంభించాలి.

పొగాకులో కొత్త వంగడం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జీలుగుమిల్లిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ (ఎన్ఐఆర్‌సీఏ- సీటీఆర్ఐ) కేంద్రం ద్వారా రూపకల్పన చేసిన ఎఫ్‌సీజే-11 రకం వర్జీనియా పొగాకు వంగడం నాణ్యతతో అధిక దిగుబడి ఇస్తోందని క్రాప్ డెవలప్‌మెంట్ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కేశంశెట్టి సరళ తెలిపారు. జీలుగుమిల్లి కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మాగంటి శేషుమాధవ్ తోడ్పాటుతో దీనిని రూపొందించామని, దీని సాగు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి తోటలు వేయిస్తున్నామని ఆమె తెలిపారు.

ఎన్నో ప్రయోజనాలు.. ఎఫ్‌సీజే-11 సీటీఆర్ఐ నవీన పేరుతో ఈ రకం పొగాకు వంగడాన్ని రూపొందించారు. సాధారణంగా సాగు చేసే ఇతర రకం వంగడాల కన్నా దీని ద్వారా రైతులు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చని, ఈ విత్తనం వర్షాలను తట్టుకుని నిలబడుతుందని రూపకర్త సరళ తెలిపారు. సాధారణ రకం హెక్టారుకు 3,300 కిలోల దిగుబడి ఇస్తే ఇది 3,800 కిలోల వరకు ఇస్తుందన్నారు. తక్కువ నత్రజనితో మెరుగైన పోషక వినియోగ సామర్థ్యంతో ఈ రకం మొక్క ఎదుగుతుందన్నారు. నల్లకాడ, ఆకుమచ్చ వంటి తెగుళ్లను తట్టుకుంటుందన్నారు. 26 నుంచి 28 ఆకుల వరకు మొక్క తల తుంచుకోవచ్చని ఆమె వివరించారు.

డ్వాక్రా మహిళల కన్నెర్ర

న్యాయం చేయాలని ఆందోళన

పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న డ్వాక్రా మహిళలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా సంఘాల సభ్యులకు సంబంధించి రూ.లక్షల్లో నగదు ఇద్దరు యానిమేటర్లు స్వాహా చేసిన ఘటన ఈ నెల 8న వెలుగు చూసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి మెప్మా, బ్యాంకు అధికారులు ప్రయత్నిస్తున్నా ఇద్దరు యానియేటర్లు అందుబాటులోకి రాలేదు. సమతానగర్ ప్రాంతానికి చెందిన ఒక యానిమేటర్ తన ఇంటికి వచ్చినట్లు తెలుసుకుని మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో పలు డ్వాక్రా సంఘాల మహిళలు వెళ్లి నగదు అవకతవకలపై ప్రశ్నించే యత్నం చేశారు. ఈ విషయాన్ని యానిమేటర్ కుటుంబ సభ్యులు పోలీసులకు తెలియజేశారు. ఏఎస్సై సత్యనారాయణ ఆమె ఇంటికి వెళ్లి ఆకివీడు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. డ్వాక్రా మహిళలు కూడా పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. తమకు న్యాయం చేయాలని జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. అక్కడికి చేరుకున్న సీఐ జగదీశ్వరరావు, ఎస్సై నాగరాజు మహిళలకు సర్దిచెప్పారు. 'బ్యాంకు అధికారుల విచారణ చివరి దశకు చేరుకుంది. ఎన్ని సంఘాలకు సంబంధించి ఎంత మేర నగదు స్వాహా చేశారో తేలనుంది. ఈ సమయంలో ఆందోళన చేపట్టడం తగదు' అని సీఐ సూచించారు. దీంతో మహిళలు ఆందోళన విరమించి మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇళ్లకు వెళ్లారు. రెండో యానిమేటర్ ఎక్కడ ఉన్నారనే విషయంపై స్పష్టత లేదని మెప్మా అధికారులు మోహన్, జయకృష్ణ తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని డిమాండు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సహకార ఉద్యోగులు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: దీర్ఘకాలంగా ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని సహకార ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఏపీ సహకార ఉద్యోగుల సంఘం - సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణశాస్త్రి, సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు రాజారామ్మోహన్‌రాయ్ మాట్లాడుతూ జీవో 36 అమలుతో పాటు వేతన సవరణ చేయాలన్నారు. డీసీసీబీలో 25 శాతం ఉద్యోగ నియామకాలు వెంటనే చేపట్టాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కంప్యూటరీకరణ పేరుతో చేస్తున్న ఒత్తిడి తగ్గించాలని, సహకార సంఘాలకు చెల్లించాల్సిన డివిడెండ్ చెల్లించాలని ఉద్యోగులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా సహకార అధికారి మురళీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. నాయకులు పెద్దిరాజు, నర్సింహరాజు, నందమూరి సుబ్బారావు, గంగరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

వృద్ధులను బెదిరించి.. రూ.99 లక్షలు లాగేసి..

- డిజిటల్ అరెస్టును ఛేదించిన పోలీసులు
- రూ. 14.11 లక్షలు స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగరాజు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణంలో వృద్ధ దంపతులను డిజిటల్ అరెస్టు పేరిట మోసగించిన సైబర్ నేరగాడ్ని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ ఎం.నాగరాజు వెల్లడించారు. స్థానిక గంధం అపార్టుమెంటులో ఉంటున్న వృద్ధ దంపతులకు మహారాష్ట్రకు చెందిన ప్రీతమ్ ధర్మేంద్రమౌర్య ఈ ఏడాది ఏప్రిల్ 22న ఫోన్ చేశాడు. మీ పిల్లలను తీవ్రమైన కేసుల్లో ఇరికిస్తామంటూ బెదిరించాడు. దాంతో భయపడిన వృద్ధ దంపతులు దఫదఫాలుగా రూ.99 లక్షలు అతను చెప్పిన బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. డిజిటల్ అరెస్టు అనే విషయాన్ని బాధిత కుటుంబ సభ్యులు ఆలస్యంగా గుర్తించి సెప్టెంబరు 10న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ అద్నాన్ నయిం అస్మి, డీఎస్పీ ఆర్.జి జయసూర్య సూచనలతో ఎస్సై కె.మోహనవంశీ, సిబ్బంది బృందాలుగా ఏర్పడ్డారు. బ్యాంకు ఖాతాల నుంచి నగదు డ్రా చేసిన విధానం, ఏఏ ఖాతాలకు వెళ్లాయో విచారించగా.. ముంబయికి చెందిన నిందితుడు సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్టు గుర్తించారు. పోలీసులు అక్కడికి వెళ్లి అతని పట్టుకుని డిజిటల్ అరెస్టు సమయంలో వినియోగించిన సిమ్‌లు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని సిమ్‌లను కాల్చేసినట్లు గుర్తించారు. దాదాపు 50కి పైగా సిమ్‌లను మారుస్తూ నగదును వివిధ ఖాతాలకు మళ్లించాడు. కొన్ని ఖాతాల్లోకి చేరిన రూ.14.11 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఇతర దేశాలకు చెందిన ముఠాతో నిందితుడికి ఉన్న సంబంధాలపై దర్యాప్తు చేస్తున్నారు.

76 మంది గైర్హాజరు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని ఒక పరీక్షా కేంద్రంలో మంగళవారం జరిగిన టెట్ పరీక్షకు 76 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. మొత్తం 734 మందికి 658 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఏపీ స్టేట్ రిసోర్స్ సెంటరుకు స్థలం పరిశీలన

మ్యాప్ పరిశీలిస్తున్న వెంకట కృష్ణ, వరప్రసాద్ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ స్టేట్ రిసోర్స్ సెంటరు (ఏపీఎస్ఆర్సీ) ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్‌లు పరిశీలించారు. నూజివీడు మండలంలోని నర్సుపేట భూములను ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, తహసీల్దారు భద్రులు చూపించారు. ఈ సెంటరు ఏర్పాటుకు 26.3 ఎకరాల భూమి అవసరం అవుతుందని చెప్పడంతో అధికారులు ఈ భూముల వివరాలను అందించారు. ఈ ప్రాంతం ఎయిర్‌పోర్టుకు దగ్గర ఉండటంతో పాటు, ఇతర అంశాలు చర్చకు వచ్చాయి.

హ్యాకథాన్ పోటీల్లో నిట్ విద్యార్థులకు మూడో స్థానం

మంత్రి రివాబా నుంచి చెక్కు అందుకుంటున్న విద్యార్థులు

ఏపీనిట్ (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఇస్రో ఆధ్వర్యంలో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన స్టార్ ఇండియా హ్యాకథాన్ పోటీల్లో ఏపీ నిట్ విద్యార్థుల బృందం అద్భుత ప్రతిభ కనబరిచి మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థులకు రూ.50 వేల చెక్కును బహుమతిగా అందజేశారు. 36 గంటలపాటు నిర్విరామంగా జరిగిన ఈ పోటీలకు దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీలు, పలు ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల నుంచి పలు బృందాలు హాజరయ్యాయి. ఫైనల్ పోటీలకు 55 బృందాలు అర్హత సాధించగా.. ఇందులో ఏపీ నిట్‌కు చెందిన దక్షిణ లోకోవర్స్ టీం ఒకటి. ఇందులో మొహ్మద్‌నవీద్, బి.సంజయ్, జేకే సంతోష్, అరవ శివ తేజ సత్యశ్రీ, శ్రీహరి సతీష్, నిఖితా రెడ్డి సభ్యులుగా ఉన్నారు. వీరు ఇస్రో శాస్త్రవేత్తలు ఇచ్చిన సమస్యకు పరిష్కారాన్ని లూనాబోట్- అటానమస్ నావిగేటింగ్ రోబోతో కంప్యూటర్‌లో సిమ్యులేషన్ చేయడంతో పాటు ప్రజంటేషన్ చేశారు. నగదు బహుమతిని గుజరాత్ మంత్రి రివాబా జడేజా చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి మెంటార్లుగా ఆచార్యులు కార్తిక్ శేషాద్రి, శ్రీఫణి కృష్ణ కర్రి, కార్తికేయ శర్మ వ్యవహరించారు. విద్యార్థులకు ఏపీనిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్, ప్రొఫెసర్ రమణారావు, రిజిస్ట్రార్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్‌లు వి.సందీప్, జి.రవి కిరణ్ శాస్త్రి, ఎన్.జయరామ్, వీరేష్‌కుమార్, హిమబిందు పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు అభినందనలు తెలిపారు.

క్రయ విక్రయ దారులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి

రిజిస్ట్రేషన్లపై అవగాహన అవసరం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. గునుపూడి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్లాట్‌బుకింగ్, దస్త్రాల రిజిస్ట్రేషన్‌తో పాటు కార్యాలయాల్లో అందే అన్ని సేవలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, 146, 157 చికెన్ విత్ స్కిన్ - 260 చికెన్ స్కిన్‌లెస్ - 270.

ఏసీబీ పేరిట సొమ్ము కాజేసిన.. అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల అరెస్టు

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఏసీబీ అధికారుల పేరిట సబ్ రిజిస్ట్రార్‌ను మోసగించి సొమ్ము కాజేసిన కేసులో అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేసినట్లు నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద అరవింద తెలిపారు. ఎస్డీపీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలు వెల్లడించారు. మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్ సబ్బితి శ్రీనివాస్‌కు గత నెల 12న గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఏసీబీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడుతున్నట్లు తెలిపారు. మీపై కొన్ని అభియోగాలు ఉన్నాయని.. వాటిపై కేసు నమోదు చేస్తామని బెదిరించి సొమ్ము ఇవ్వాలని డిమాండు చేశారు. దీంతో ఆందోళనకు గురైన సబ్ రిజిస్ట్రార్ ఆ ముఠా సభ్యులు తెలిపిన నంబర్లకు పలు విడతల్లో రూ.2 లక్షలు బదిలీ చేశారు. తరువాత అనుమానం రావడంతో మొగల్తూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్పీ అద్నాన్ నయిం అస్మి ఆదేశాల మేరకు నాలుగు బృందాలతో దర్యాప్తు చేపట్టి అనంతపురం జిల్లాకు చెందిన ముఠా ఈ నేరానికి పాల్పడినట్లు గుర్తించామని డీఎస్పీ తెలిపారు.

నిందితులు వీరే.. ఈ కేసులో అనంతపురం జిల్లా కొట్టాలపల్లి గ్రామానికి చెందిన నూతేటి జయకృష్ణ (33), రాగలపాడు వాసి వడ్డె రామాంజనేయులు (64), ఉరవకొండలో స్థిరపడిన కర్ణాటక రాష్ట్రానికి చెందిన తల్లీ, కుమారులు వనిత రామాంజనేయులు(37), పి.తరుణ్ (20)లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వీరి నుంచి రూ.85 వేల నగదు, తొమ్మిది చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
ఆదిత్య మోటార్స్, జంగారెడ్డిగూడెం బ్రాంచ్‌లో పనిచేయుటకు ★ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12000/- to 18000/-. Contact Cell: 85006 44978.
బంగారం బ్యాంకులో/ ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనుగోలు. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

REAL ESTATE
HOUSE FOR SALE
201 చ.గ.లలో గల రేకుల ఇల్లు అమ్మబడును. విజయవాడ. NRIs, ... వెళ్ళువారు సంప్రదించండి: 8919386329. No mediators.

JOBS
WANTED Accountant with Multimedia Knowledge Hiring Male Accountant with Tally & Multimedia Knowledge. B.Com./M.Com. for Saraswathi Vidyalai, Prathipadu, Pentapadu Mandal. Cont: 96036 45678.
HYD యూనిట్ ... ✆ 81215 41212.

గమనిక

నేడే సూచించిన కోడిగుడ్ల ధర
100 గుడ్ల ధర రూ. 6.75 ... 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

భీమవరం

● భీమవరం ● ఉండి

చకచకా.. వంతెన

20 లోపు రాకపోకల పునరుద్ధరణ

పిల్లర్ నిర్మాణం కోసం ఇనుము కట్టుబడి

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో రైల్వే పైవంతెన నిర్మాణాన్ని నిర్దేశిత గడువు లోపు పూర్తి చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. పనుల కోసం ఈ నెల 2వ తేదీ నుంచి 165 జాతీయ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు. ఈ నెల 20వ తేదీ లోపు ఆఖరి పిల్లర్ నిర్మాణానికి పునాదులేసి వాహనాల రాకపోకలు పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

రైల్వే, ఐపీఆర్‌సీఎల్ శాఖల పర్యవేక్షణలో ఉండిలో ఆఖరి పిల్లర్ పునాదుల నిర్మాణాన్ని సెప్టెంబరు 28న ప్రారంభించారు. బుధ, గురువారంలో కాంక్రీటు పోయనున్నారు. ఇది పూర్తయిన వెంటనే సగం వరకూ తవ్విన జాతీయ రహదారిని తిరిగి పూడ్చేసి అయిదు జిల్లాల మధ్య వాహనాల రాకపోకలకు అనుమతిస్తామని ఐపీఆర్‌సీఎల్ మేనేజర్ సత్యనారాయణ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సంక్రాంతి తర్వాతే గడ్డర్ల బిగింపు

సంక్రాంతి పండగకు ఉభయ గోదావరి, కృష్ణా, ఏలూరు తదితర జిల్లాలకు బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా మూడు పిల్లర్లపై ఇనుప గడ్డర్ల బిగింపు, శ్లాబ్ నిర్మాణ పనులు సంక్రాంతి తర్వాతే చేపట్టేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఈ లోపు ఛత్తీస్‌గఢ్‌లో తయారవుతున్న 45 మీటర్ల పొడవుండే భారీ ఇనుప గడ్డర్లు ఉండికి చేరుకోనున్నాయి. గుత్తేదారుడికి 2026 మార్చి నెలాఖరు వరకు గడువు ఉంది. ఆలోపు సాధ్యమైనంత వేగంగా పైవంతెన నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని ఐపీఆర్‌సీఎల్ మేనేజర్ సత్యనారాయణ వివరించారు.

క్విజ్‌లో సత్తా

'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలను భీమవరంలో సంస్కార్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. క్విజ్‌లో ప్రతిభ చాటిన ఎ.పూర్ణ మణికంఠ (8వ తరగతి), కె.శ్యామ్ సాయి (9వ తరగతి), ఎం.తేజశ్వర్ (7వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించారు. కరస్పాండెంట్ ఎన్.వి.కె.రాజేష్ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఎన్.నాగప్రశాంతి, ప్రిన్సిపల్ ఏ.ఎన్.వి సత్యవతి బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న డైరెక్టర్, ప్రిన్సిపల్

దాతలు ముందుకు.. అసౌకర్యాలు వెనక్కి

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: విద్య ప్రాధాన్యాన్ని గుర్తించిన దాతలు పాఠశాలల రూపురేఖలు మార్చడానికి తమ వంతు సాయం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న భవనాలు, వంటశాలలు, శౌచాలయాల నిర్మాణానికి నడుం కట్టారు. దీంతో సర్కారు బడులు కొత్త కళ సంతరించుకుంటున్నాయి.

దాతలు సమకూర్చిన బల్లలపై భోజనాలు చేస్తున్న పిల్లలు

✦ గొరగనమూడి ఆదర్శ పాఠశాల భవనాలను పూర్తిచేసేందుకు స్థానిక సర్పంచి గొట్టుముక్కల శివాజీరాజు, మరో దాత ముందుకు వచ్చి సుమారు రూ.15 లక్షల ఖర్చు చేస్తున్నారు.

✦ పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో భోజనశాల, పాఠశాల భవనాన్ని సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఆధునికీకరించారు. విద్యార్థులు భోజనాలు చేసేందుకు అనువుగా బల్లలు, కుర్చీలను దాతల సహకారంతో సమకూర్చారు.

ఎమ్మెల్యే చొరవతో... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం స్థానిక శాసనసభ్యుడు, ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చొరవతో పలు గ్రామాల్లో దాతలు ముందుకు వచ్చి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తి చేయిస్తున్నారు.

✪ శృంగవృక్షం ఉన్నత పాఠశాలలో సుమారు రూ.60 లక్షల వ్యయంతో ప్రవాస భారతీయ దంపతులు అదనపు తరగతి గదుల భవన నిర్మాణాన్ని పూర్తిచేశారు. ✪ పాలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో సుమారు రూ.60 లక్షల వ్యయంతో పాత పాఠశాల భవనం ఆధునికీకరణ, సైకిల్ షెడ్ల నిర్మాణం, ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, ఆట మైదానం అభివృద్ధి, క్రీడా కోర్టు నిర్మాణం వంటి పనులను పూర్తిచేశారు.

✪ గొల్లలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్, పూర్వ విద్యార్థుల సహకారంతో సుమారు రూ.50 లక్షల వ్యయంతో తరగతి గదుల ఆధునికీకరణ, భోజనశాల నిర్మాణం, ఆట మైదానం అభివృద్ధి తదితర పనులు చేశారు.

రైతుకు ఉత్తమ సేవా పురస్కారం

వీరవాసరం, న్యూస్‌టుడే: నవుడూరుకు చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు, రిషిత ప్రకృతి వ్యవసాయ శిక్షణ, వనరుల తయారీ కేంద్రం నిర్వాహకుడు చవ్వాకుల రవికుమార్‌కు రైతు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం చింతలపూడిలో జరిగిన కార్యక్రమంలో చౌదరి చరణ్‌సింగ్ పురస్కారాన్ని అందజేసి సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

ఉండి, న్యూస్‌టుడే : ? మంచినీటి చెరువు గట్టుపై పచ్చగడ్డి, పనికిరాని మొక్కలు పెరిగిపోతున్నాయి. వాటిని తొలగించి చెరువు గట్ల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి.

- సత్యనారాయణ, కలిసిపూడి

✔ చెరువు గట్టును పరిశుభ్రంగా ఉంచుతున్నాం. మరోసారి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- అప్పారావు, ఇన్‌ఛార్జి పంచాయతీ అభివృద్ధి అధికారి**

సమాజ సేవకు చక్కటి మార్గం

చినఅమిరం (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు చినఅమిరంలో నిర్వహించిన సేవాశిబిరం మంగళవారం ముగిసింది. సమాజ సేవకు ఎన్ఎస్ఎస్ ఒక చక్కటి మార్గమని మాజీ ఉప సర్పంచి బుద్దరాజు శ్రీనివాసరాజు, ఎన్ఎస్ఎస్ అధికారి కృష్ణచైతన్య అన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

ఈవోకు నగదు అందజేస్తున్న సూర్యనారాయణరాజు

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: కాళ్లకూరు వేంకటేశ్వరస్వామి ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి ఆత్రేయపురం మండలానికి చెందిన వేగేశ్న ఉదయభాస్కరరాజు జ్ఞాపకార్థం ఆయన మేనమామ కూనపరాజు సూర్యనారాయణరాజు రూ.లక్ష విరాళం మంగళవారం ఈవో ఎం.అరుణ్‌కుమార్‌కు అందజేశారు.

ఫిర్యాదుల పరిష్కారంపై శ్రద్ధ చూపాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సూచించారు. పీజీఆర్ఎస్ కాల్ ద్వారా వచ్చిన ప్రజాభిప్రాయంపై ఆయన అధికారులతో మంగళవారం గూగుల్‌మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసి పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారం చేయాలని సూచించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చెరుకుమిల్లి (ఆకివీడు), న్యూస్‌టుడే: ఏలూరుపాడు నుంచి వచ్చే ఇండస్ట్రియల్ లైన్ నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు చెరుకుమిల్లి గ్రామానికి విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

ధనుర్మాస శోభ

ఆకివీడు: అలంకరణలో మదనగోపాలస్వామి

ఉండి, ఆకివీడు, కాళ్ల, న్యూస్‌టుడే: ధనుర్మాసం సందర్భంగా ఆకివీడులోని రుక్మిణీ సత్యభామ సమేత మదన గోపాలస్వామికి అభిషేకాలు చేశారు. కాళ్ల సీసలి సాయిబాబా ఆలయంలో ట్రస్టు బోర్డు ఛైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మిసత్యవతీదేవి ఆవు, వృషభం, అశ్వంలకు పూజలు నిర్వహించారు. ఉండిలోని శ్రీరామక్షేత్రంలో, ఉప్పులూరులోని చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు జరిగాయి.

ఉండి శ్రీరామక్షేత్రంలో..

జూద శిబిరంపై దాడి

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని వివేకానంద కాలనీలో అతిథిగృహంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై సోమవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. రూ.4,420 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

తోట సీతారామలక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సభ్యులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: నూతన ఆలయాల పాలక మండలి సభ్యులు దేవస్థానాల అభివృద్ధికి కృషి చేయాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి సూచించారు. తాడేరు పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ఆమెను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. త్వరలో జరిగే ప్రమాణ స్వీకారానికి ఆమెను ఆహ్వానించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం, ఉభయ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి రాంబాబు, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, ఆలయ కమిటీ ఛైర్మన్ తిరుమల తులసీరామ్ పాల్గొన్నారు.

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

శృంగవృక్షం(పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం పంచాయతీ పరిధిలో రూ.35 లక్షల వ్యయంతో రహదారుల నిర్మాణానికి ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు, సొసైటీ ఛైర్మన్ కలిదిండి కృష్ణ, సర్పంచి జంగం సూరిబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ నిధులు రూ.30 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలతో పనులు చేపట్టినట్లు సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సత్యకృష్ణ, జక్కంశెట్టి అశోక్ పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, నాయకులు

శివాలయం పునర్నిర్మాణానికి రూ.కోటి

పాలకోడేరు, న్యూస్‌టుడే: విస్సాకోడేరులో పురాతన శివాలయం పునర్నిర్మాణం కోసం ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు సహకారంతో దేవాదాయ శాఖ రూ.కోటి మంజూరు చేసినట్లు సొసైటీ ఛైర్మన్ బాలాజీరాజు, తెదేపా అధ్యక్షుడు నడింపల్లి అప్పారావు తెలిపారు. పునర్నిర్మాణానికి సుమారు రూ.5 కోట్లు వ్యయమవుతుందని, స్థానికులు, దాతల నుంచి రూ.50 లక్షలు సమకూరినట్లు వివరించారు. నిధుల మంజూరుకు సహకరించిన ఉప సభాపతిని గ్రామస్థులు మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేసి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో కలిదిండి జోగిరాజు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ప్రతిమ అందజేస్తున్న నాయకులు

పారదర్శకంగా అంగన్‌వాడీ సేవలు... కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ప్రజలకు అంగన్‌వాడీ సేవలు పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలోని 261 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు, 5జీ-ఆధారిత స్మార్ట్ ఫోన్లు అందించారు.

గోపాలకృష్ణంరాజుకు మాతృ వియోగం

కలిదిండి వరలక్ష్మి (పాతచిత్రం)

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: పెదపుల్లేరు సహకార సంఘం ఛైర్మన్ కలిదిండి గోపాలకృష్ణంరాజు మాతృమూర్తి వరలక్ష్మి ఈ నెల 12న మృతి చెందారు. ఈమె భర్త గొల్లరాజు పెదపుల్లేరు సర్పంచిగా మూడు దశాబ్దాలు పనిచేసి గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారు. గోపాలకృష్ణంరాజు కుటుంబ సభ్యులను ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి రామకృష్ణంరాజు పరామర్శించి సంతాపం తెలిపారు.

పోలీసులకు సత్కారం

పెదఅమిరం (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టుల కేసులను ఛేదించిన ఆకివీడు సీఐ జగదీశ్వరరావు, భీమవరం సీఐలు కాళీచరణ్, నాగరాజులను ఉప సభాపతి రఘురామకృష్ణరాజు ఆయన కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. సైబర్ నేరాల వలలో ఎవరూ చిక్కుకోవద్దని, డిజిటల్ అరెస్టులు లేవని, అలాంటి ఫోన్ కాల్స్ వస్తే తక్షణమే 1930 టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

21 నుంచి చెకుముకి పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి కోరారు. ఇందుకు సంబంధించిన గోడపత్రాన్ని భీమవరంలో మంగళవారం ఆవిష్కరించారు.

ఖోఖో పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు భీమవరం కేజీఆర్ఎల్ కళాశాల విద్యార్థి సీహెచ్ రామ్‌అనీష్ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఐ.రామచంద్రమూర్తి తెలిపారు. లక్ష్మవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపికలు ఆదివారం జరిగాయని చెప్పారు.

తాగునీరు రాదు.. దాహం తీరదు

7 వార్డు నివేదిక

జనాభా : 2,800

ప్రధాన ప్రాంతాలు: రెడ్డివీధి, కాకర్ల వారివీధి, వాడలివారి వీధి, సుబ్రహ్మణ్య స్వామి గుడి వీధులు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు నగర పంచాయతీ 7వ వార్డు పరిధిలోని ప్రజలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. స్వచ్ఛమైన తాగునీరు అందని ద్రాక్షగా ఉంది. కుళాయిల ద్వారా పూర్తిస్థాయిలో శుద్ధ జలం సరఫరా కావడం లేదు. దీంతో అధిక శాతం కుటుంబాలు డబ్బానీళ్లను కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్నారు. రహదారులు, మురుగు, ముంపు, అల్ప విద్యుత్తు, దోమలు, వీధి కుక్కలు తదితర సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. వార్డులోని సమస్యలు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ కృష్ణమోహన్ చెప్పారు. ✦ ప్రధాన రహదారి నిర్మించాలి. ✦ వడివిలారివీధి, వేణుగోపాలస్వామి వీధిలో అల్పవిద్యుత్తు సమస్య పరిష్కరించాలి. ✦ గ్రామ చావిడి ప్రాంతంలో రెండు కల్వర్టులు నిర్మించాలి. ✦ శివాలయం పాఠశాల వద్ద ఒక కల్వర్టు అవసరం. ✦ కాకర్లవారివీధిలో డ్రెయినేజీ కట్టాలి. ✦ పారిశుద్ధ్య నిర్వహణ కంటితుడుపుగా ఉంటుంది. ✦ వీధి కుక్కల సంతతి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ✦ సీసీ రోడ్లకు మరమ్మతులు చేయాలి. డ్రెయినేజీల ఎత్తు పెంచాలి.

రెడ్డివీధిలో అధ్వానంగా డ్రెయినేజీ

నిండా పూడిక.. మురుగు కదలక

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలో కీలకమైన రాయలం డ్రెయిన్ సుమారు పదేళ్లుగా ప్రక్షాళనకు నోచుకోక అధ్వానంగా తయారైంది. ఎక్కడికక్కడ పూడికతో నిండి మురుగు సకాలంలో దిగువకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. దీంతో అధిక వర్షాలు, వరదల సమయంలో సమస్య తీవ్రమవుతోంది. ముంపు ముప్పుతో ఇప్పటికే దీని వెంబడి వందల ఎకరాల్లోని రైతులు సాగుకు దూరమయ్యారు. భీమవరం రెండో పట్టణంలో చాలా ప్రాంతాల్లోని ఆవాసాల నీరు నేరుగా దీనిలోకి చేరుతోంది. ప్రవాహవేగం లేక నిల్వ ఉన్న నీటి నుంచి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

ప్రతిపాదనలు పంపుతాం

ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్‌లో భాగంగా చాలా చోట్ల తూడు తొలగించాం. పూర్తిస్థాయిలో పూడిక తీస్తేనే సమస్య తీరుతుంది. దాని కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. నిధులొస్తే మేనెల నుంచి పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని డ్రెయినేజీ శాఖ డీఈ రుద్రనరసింహఅప్పన్న తెలిపారు.

అధ్వానంగా రాయలం డ్రెయిన్

● పేరు- రాయలం డ్రెయిన్ ● పొడవు - 13.7 కిలోమీటర్లు ● ఆయకట్టు- 3,780 ఎకరాలు

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలు మాకు పంచి ఇచ్చి, మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసిన మా ఇంటి దీపం, మా ఇంటి ఇలవేల్పు, దివికేగిన శ్రీమతి కూనపరాజు శకుంతల గారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ శ్రీమతి కూనపరాజు శకుంతల గారు
W/o కీ॥శే॥ కూనపరాజు వెంకట రాయపరాజు గారు
(మాజీ సర్పంచ్, పెదనింద్రకొలను)
జననం: 4-4-1934, నిర్యాణం: 4-11-2025

కుమారులు: కూనపరాజు శివరామకృష్ణ సోమరాజు కోడళ్ళు: విజయలక్ష్మి
కూనపరాజు కుమార సోమరాజు - శారద
కుమార్తెలు: ఇందుకూరి విజయలక్ష్మి అల్లుళ్ళు: కీ॥శే॥ సత్యనారాయణరాజు
ఇందుకూరి భారతి - కీ॥శే॥ సత్యప్రసాదరాజు
మంతెన అనురాధ - రామకుమార్‌రాజు
మరియు మనుమలు, మనుమరాండ్రు, కుటుంబ సభ్యులు

త్రయపక్షము (45వ రోజు): ది. 18-12-2025 గురువారం పెదనింద్రకొలను గ్రామంలో మా స్వగృహమందు జరుపబడును.

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

హ్యాకథాన్‌లో ప్రతిభ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025లో భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారని ప్రిన్సిపల్ కె.వి.మురళీకృష్ణరాజు తెలిపారు. హైదరాబాద్‌లోని వి.ఎన్.ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జరగ్గా రెండు విభాగాల్లో ప్రథమంలో నిలిచారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను కరస్పాండెంట్ సాగి రామకృష్ణనిశాంతవర్మ, డైరెక్టర్ ఎం.జగపతిరాజు అభినందించారు.

ఉండిలో 21న హిందూ సమ్మేళనం

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో ఈ నెల 21న జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని నిర్వహణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ద్వారంపూడి నారాయణరెడ్డి, నల్లా సత్యకృష్ణ కిరణ్ ప్రసాద్‌లు తెలిపారు. శ్రీరామక్షేత్ర ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో హిందూ సమ్మేళన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ఉండి, కలిసిపూడి, చెరుకువాడ, పెదపుల్లేరు, చినపుల్లేరు, వాండ్రం, ఎన్నార్పీఅగ్రహారం, మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రుల్లోని హిందువులంతా ఆదివారం ఉదయం 10-12 గంటల మధ్య ఉండి శ్రీరామక్షేత్ర ప్రాంగణంలో జరిగే సమ్మేళనానికి రావాలన్నారు. తద్వారా హిందువుల శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు. నిర్వహణ సమితి ఉపాధ్యక్షులు సన్నిధిరాజు చలపతిరావు, వేగేశ్న సింగరాజు, సహాయ కార్యదర్శులు మండా వెంకయ్య, ఏవీబీ సత్యానంద్, కోశాధికారి పరంశెట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ప్రతినిధులు

ఎప్పుడు కూలుతుందో మరి

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో వెలివర్రు మార్గంలో బొండాడ మేజర్ డ్రెయిన్‌పై ఇరుకు వంతెన శిథిలావస్థకు చేరింది. సుమారు 80 ఏళ్ల కిందట నిర్మించారు. ఉండి కూడలిలో ట్రాఫిక్ నిలిచిన సమయాల్లో జాతీయ రహదారిలో మహదేవపట్నం సత్రం, మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రు గ్రామాల మీదుగా వంతెనపై నుంచి ఉండి, కోలమూరు, గణపవరం చేరుకునేందుకు వాహనాలను మళ్లిస్తున్నారు. పాత కట్టడాన్ని తొలగించి కొత్తది నిర్మించాలని వాహనచోదకులు, ప్రజలు కోరుతున్నారు. ఈ అంశంపై ఆర్ అండ్‌బీ ఏఈ శ్రీహరిరాజు స్పందిస్తూ పరిశీలించి అవసరమైన ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

మా భూమి మాకే ఉండాలి

కాళ్ల (భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వ రికార్డుల ప్రకారం తమ భూమి తమకే ఉండేలా న్యాయం చేయాలని, లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని పలువురు రైతులు మంగళవారం అన్నారు. కాళ్లలో రీసర్వేలో తమ పొలాల విస్తీర్ణం తగ్గిందని, ఇది భూమి యాజమాన్య హక్కులను ప్రభావితం చేస్తోందని గ్రామానికి చెందిన తోట కృష్ణారావుతో పాటు పలువురు రైతులు విలేకరులతో మాట్లాడారు.

అయ్యా.. శుభ్రం చేయండయ్యా!

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం పైవంతెన దిగువన ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఉన్న డ్రెయినేజీ ఎంతోకాలంగా కొంతభాగం పూడిపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగాయి. మరో వైపు కొంత మురుగుతో నిండిపోవడంతో కదలని పరిస్థితి నెలకొంది. దీంతో దుర్వాసనతో పాటు దోమల ఉద్ధృతి ఎక్కువైందని నివాసితులు వాపోతున్నారు. కార్యాలయం ఎదుట డ్రెయినేజీ శిథిలావస్థకు చేరడంతో సిబ్బంది రెండు చెక్కలను ప్రమాద హెచ్చరికగా ఏర్పాటు చేశారు. పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె.సూర్యనారాయణరాజు స్పందించి పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యాలయం ఎదుట పూడిపోయిన కాలువ

నేటితరానికి ఆదర్శం మూర్తిరాజు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యాదాత, గాంధేయవాది చింతలపాటి మూర్తిరాజు నేటితరానికి ఆదర్శనీయుడని పురపాలక కమిషనర్ రామచంద్రారెడ్డి అన్నారు. ఏఎస్ఆర్ సేవాసమితి, విశ్వశాంతి వృద్ధుల సంక్షేమ కేంద్రం, మానవతా సంస్థ సంయుక్తంగా మూర్తిరాజు 106వ జయంతి సందర్భంగా అడ్డవంతెన కూడలిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లాలో పాఠశాలలు, ఉన్నత పాఠశాలలకు వందలాది ఎకరాలను విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు.

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూర్తిరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపల్ కె.సుజాత, కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ కార్యదర్శి పీబీ ప్రతాప్‌కుమార్ పాల్గొన్నారు. మూర్తిరాజు జీవితంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

దుంపగడప: నివాళులర్పిస్తున్న ప్రతాప్‌కుమార్, ప్రిన్సిపల్ సుజాత

విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

వీరవాసరం, న్యూస్‌టుడే: సహకార సంఘం ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు రాజారామ్మోహన్‌రాయ్ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం భీమవరం జిల్లా సహకార అధికారి కార్యాలయం వద్ద ధర్నా, ఆందోళన నిర్వహించారు. 2019 నూతన సవరణ జరగకుండా గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడాన్ని నాయకులు దుయ్యబట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణశాస్త్రి, పెద్దిరాజు, నరసింహరాజు పాల్గొన్నారు.

కీ॥శే॥ శ్రీమతి గోడి రూథా రత్నకుమారి గారు

(ICDS, Supervisor, Akividu)

మీ ప్రేమను రాగాలతో మా అందరి హృదయాలలో సుస్థిర స్థానము పొంది మీ మంచి మనస్సుకు దేవుని సన్నిధిలో మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మీ జ్ఞాపకాలు స్మరిస్తూ...

I.C.D.S. CDPO గారు & Staff
అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్
ఆకివీడు మండలం, ఆకివీడు

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

ఆత్మీయతానురాగాలతో మమ్ములను పెంచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన కీ॥శే॥ శ్రీ మన్నే కొండయ్య గారు మరణం మాకు ఎప్పటికీ తీరని లోటు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...



కీ॥శే॥ మన్నే కొండయ్య గారు
అండలూరు
జననం: 01-04-1938 మరణం: 07-12-2025

భార్య: మన్నే చిట్టెమ్మ (లేట్)
కుమారుడు: మన్నే శ్రీనివాస్ (చిన్న శ్రీను)
కోడలు: విజయలక్ష్మి మనుమరాలు: మన్నే అనీషా
కుమార్తె: నల్లూరి సుధారాణి అల్లుడు: శ్రీనివాస్
మనుమడు: నల్లూరి విజయభాస్కర్ - అన్నపూర్ణ
ముని మనుమరాలు: భవిష్య ముని మనుమడు: గగన్ మరియు కుటుంబ సభ్యులు

పెద్దకార్యం: ది. 17-12-2025 బుధవారం వీరవాసరం మండలం అండలూరు గ్రామంలో మా స్వగృహం నందు జరుపబడును.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

పెనుగొండ: అలంకరణలో కేశవస్వామి

పెనుగొండ, న్యూస్‌టుడే: కొఠాలపర్రులోని కేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ స్థానాచార్యులు ముడుంబై రామానుజాచార్యుడు తిరుప్పావై ప్రవచనం చేశారు.

నేత్రపర్వం.. సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం గుమ్మలూరు శివారు రావిగొప్పులో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి కల్యాణాన్ని మంగళవారం నేత్రపర్వంగా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త పెన్మెత్స నరసింహరాజు విరాళంతో భక్తులకు అన్న సమారాధన చేశారు.

క్షీరారామంలో శివ సహస్రనామార్చన

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయ అభిషేక మండపంలో మంగళవారం గణపతి పూజలు, శివ సహస్రనామార్చనలు నిర్వహించారు. సప్త సోమవార ప్రదక్షిణలు పూర్తి చేసిన భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

హనుమకు తమలపాకుల పూజలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి మొగల్తూరు రోడ్డులో ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సహస్ర నామార్చనలు, తమలపాకుల పూజలు నిర్వహించారు. అనంతరం స్వామిని తమలపాకులు, పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

ఆకట్టుకున్న కోలాట నృత్యం

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని నగరేశ్వర, మహిషాసుర మర్దని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో మంగళవారం రాత్రి శ్రీవాసవీ కోలాట బృందం అధ్యక్షురాలు నూలి అనుపమ ఆధ్వర్యంలో గజ్జె పూజ వేడుకను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కోలాట నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకుంది.

ఎరువులకు కొరత లేదు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఎరువులకు కొరత లేదని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ శాఖాధికారి అబ్దుల్‌రహీం సూచించారు. ప్రయివేటు వర్తకుల వద్ద ప్రస్తుతం ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సహకార సంఘాలకు కూడా త్వరలోనే రానున్నాయని పేర్కొన్నారు.

కానిస్టేబుళ్లుగా 36 మంది ఎంపిక

బస్సును ప్రారంభిస్తున్న ఆర్డీవో, డీఎస్పీ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులు మంగళవారం బస్సులో అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి బయలుదేరారు. నరసాపురం డిపో వద్ద ఈ బస్సును ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ శ్రీవేద అరవింద జెండా ఊపి ప్రారంభించారు. నరసాపురం, ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల పరిధిలో 36 మంది కొలువులకు ఎంపికైనట్లు డీఎస్పీ తెలిపారు. వీరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియామక పత్రాలు అందజేస్తారని పేర్కొన్నారు.

గట్లు దాటేసి.. కాలువలను కమ్మేసి!

ఆక్రమణలతో ప్రవాహానికి అవరోధాలు

ఆచంట, నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో ఆశించిన స్థాయిలో దిగుబడి లేక నిరాశలో ఉన్న అన్నదాతలు.. రబీ సీజన్లో అయినా లాభాలు కళ్లజూస్తామనే ఆశతో సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఏటా రబీలో శివారు భూములకు సాగు నీటి ఎద్దడి ఎదురవుతోంది. దీనిని అధిగమించేందుకు అధికారులు వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తారు. మరోపక్క దాదాపు అన్ని కాలువల వెంబడి ఆక్రమణలు పెరిగిపోయి, తూడు, గుర్రపుడెక్క పేరుకుపోయి ప్రవాహానికి అవరోధంగా మారడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు.

ఇదీ పరిస్థితి.. ఆచంట పరిసర ప్రాంతాల్లో రూ.55 లక్షలతో బ్యాంక్ కెనాల్, దాని పరిధిలో ఉప కాలువల్లో గతేడాది పూడిక తీశారు. ఆచంట, పాలకొల్లు నియోజకవర్గాల పరిధిలో మళ్లీ తూడు, గుర్రపుడెక్క, పొదలు పెరిగాయి. నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని ప్రధాన పంట కాలువ పరిధిలో ఏటా రబీలో 8,500 ఎకరాలకు సాగు నీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. జిన్నూరు పంట కాలువ, రామన్నపాలెం సరిపల్లి నాయుడు పంట కాలువ, సీతారామపురం నార్త్, రాజుగారి తోట పంట కాలువల్లో తూడు పెరిగింది. కొన్ని చోట్ల ప్రధాన కాలువ గట్లు ఆక్రమించి అరటి, కొబ్బరి చెట్లు పెంచడంతో ప్రవాహ సామర్థ్యం తగ్గిపోయింది.

బ్యాంక్ కెనాల్ గట్టు వెంబడి అరటి, కొబ్బరి చెట్లు

శివారు గ్రామాల్లో ఎద్దడి.. రబీ నారుమడులకు పెద్దగా నీటి అవసరం ఉండదు. కీలక సమయాల్లో మాత్రం ప్రధాన కాలువలకు ఏడెనిమిది వేల క్యూసెక్కుల జలాలు అవసరం. నాట్లు పడ్డాక నరసాపురం డివిజన్‌లో ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజవర్గాల శివారు గ్రామాల్లో ఏటా నీటి ఎద్దడి ఎదురవుతోంది. సాగు చివరి దశలో కొన్ని ప్రాంతాల్లో మురుగుకాలువల్లో నీటిని ఇంజిన్ల ద్వారా చేలకు మళ్లించాల్సిన పరిస్థితి ఉంది.

జనవరిలో సమావేశం.. రబీలో సాగు నీటి ఇబ్బందులకు సంబంధించి ఇరిగేషన్, సాగు నీటి సంఘాలు జనవరిలో సమావేశమై కాలువల ప్రక్షాళన, ఇతర పనులకు సంబంధించిన ప్రతిపాదనపై చర్చించనున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణ నిధులతో క్రనాచు, తూడు తొలగింపు పనులు చేయించేలా చర్యలు చేపడుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పెనుగొండ, న్యూస్‌టుడే: ? చెరుకువాడ తిలక్‌వీధిలో నాలుగు వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - ఎం.అప్పారావు, చెరుకువాడ

✔ మరమ్మతులు చేయిస్తాం. - టి.సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? నరసాపురం పట్టణ పరిధి గుబ్బల వారి వీధి ప్రాంతంలో వీధి దీపాలు సక్రమంగా వెలగటం లేదు. - యు. రామలక్ష్మి, నరసాపురం

✔ మరమ్మతులు చేయిస్తాం. - ఎం.అంజయ్య, పురపాలక కమిషనర్

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? పేరుపాలెం నార్త్ పరిధి ఏటి మొండిలో విద్యుత్తు స్తంభానికి పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. - ఏడుకొండలు, స్థానికుడు

✔ తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం పూలపల్లి పరిధి కొలా వారి వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. కుక్కల బెడద ఎక్కువగా ఉంది. - గోపాల్, స్థానికుడు

✔ మరమ్మతులు చేయిస్తాం. -పి.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి

వ్యర్థాల తొలగింపు

పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీమాత ఆలయ వీధిలో పారిశుద్ధ్య సమస్యపై ఈ నెల 16న ‘ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా’లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్యనారాయణమూర్తి స్పందించారు. సిబ్బందితో ఆ ప్రాంతంలో వ్యర్థాల తొలగింపు పనులు చేయించారు.

వర్తమాన అంశాలపై అవగాహన తప్పనిసరి

‘ఈనాడు’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు వర్తమాన అంశాలు, సామాజిక పరిస్థితులపై అవగాహన పెంచుకోవాలని అధ్యాపకులు సూచించారు. నరసాపురం పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ‘వర్తమాన అంశాలు- జనరల్ నాలెడ్జ్’లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎ. హేమలత (సీనియర్ సీఈసీ), జె. మేరీమాత (సీనియర్ సీఈసీ), ఎ. మనోహర్ (జూనియర్ ఎంపీసీ)లు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ డి. రాజు, అధ్యాపకులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

☛ పట్టణంలోని శ్రీ గౌతమి ఆంగ్ల మధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పదో తరగతి విద్యార్థులు ఎ. షణ్ముఖ్, ఎస్. ఆకాష్, షేక్ ఆష్రఫ్‌లు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు టి. లెనిన్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

పాలకొల్లులో.. పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు బీఆర్ ఎంపీపీ ఉన్నత పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. 47 మంది విద్యార్థులు పాల్గొనగా సీహెచ్ తేజశ్రీ నాగప్రవల్లిక (9వ తరగతి), టి. చంద్రశేఖర్ (8వ తరగతి), వి. వినయ్‌నాగసాయి (9వ తరగతి)లు తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం ఝాన్సీలక్ష్మీబాయి, ఉపాధ్యాయులు ఎం.సురేశ్, ఐపీసీ హెచ్ శ్రీనివాస్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

వల్లూరు జడ్పీ పాఠశాలలో.. ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట మండలం వల్లూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ‘ఈనాడు’ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చికిలే సూర్యతేజ (9వ తరగతి), చెలబోయిన వెంకట పూర్ణశ్రీ (10వ తరగతి), ఈతకోట సుష్మశ్రీ (9వ తరగతి)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు హెచ్ఎం ఆకన రామకృష్ణ, ఉపాధ్యాయులు పంపన శ్రీనివాసరావు, గుడాల వెంకట రామసుబ్బారావు, లంకె నాగలక్ష్మిలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నాయకర్

సీఎం సహాయనిధితో పేదలకు భరోసా

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు భరోసా లభిస్తుందని నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారుల ఇళ్లకు ఆయన మంగళవారం వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. పెదమైనవానిలంకలో పొన్నమండ సూరిబాబుకు రూ. 30,785, మైల వెంకటేశ్వర్లుకు రూ. 30,786, ఎల్బీ చర్లలో తిరుమలశెట్టి సత్యనారాయణకు రూ. 37,500 చొప్పున మంజూరైనట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు

మాట్లాడుతున్న డెబోరా మెస్సియానా

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యంతో సమాజానికి మేలు జరుగుతుందని, ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులతో పాటు అధిక ఆదాయం పొందవచ్చని ఉండిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఎన్. డెబోరా మెస్సియానా పేర్కొన్నారు. చిట్టవరంలో ఆమె మంగళవారం పర్యటించారు. మహిళలు, ఐసీఆర్పీ సిబ్బందికి కూరగాయలు, పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేంద్రియ సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.

21న హిందూ సమ్మేళనం

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో ఈ నెల 21న జరిగే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దామని నిర్వాహక సమితి అధ్యక్ష, కార్యదర్శులు ధారంపూడి నాగేంద్ర కుమార్, నల్ల సత్యకృష్ణ కిరణ్ ప్రసాద్‌లు తెలిపారు. శ్రీరామక్షేత్ర ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో హిందూ సమ్మేళన కరపత్రాలు విడుదల చేసి మాట్లాడారు. ఉండి, కలిసిపూడి, చెరుకువాడ, పెదపుల్లేరు, చినపుల్లేరు, వాండ్రం, ఎన్నార్పిఅగ్రహారం, మహదేవపట్నం, చిలుకూరు, వెలివర్రుల్లోని హిందువులంతా ఆదివారం ఉదయం 10-12 గంటల మధ్య ఉండి శ్రీరామక్షేత్ర ప్రాంగణంలో జరిగే సమ్మేళనానికి రావాలన్నారు. తద్వారా హిందువుల శక్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. హిందూ ధర్మాన్ని, ఆలయాలను కాపాడుకుందామని ప్రతిజ్ఞ చేశారు. నిర్వాహక సమితి ఉపాధ్యక్షులు సర్సిరాజు చలపతిరావు, వేగేశ్న సింగరాజు, సహాయ కార్యదర్శులు మండా చెన్నకేశవ, ఏపీబీ సత్యానంద్, కోశాధికారి పరంశెట్టి అంజనేయులు పాల్గొన్నారు.

21 నుంచి చెకుముకి పోటీలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి కోరారు. ఇందుకు సంబంధించిన గోడపత్రాన్ని భీమవరంలో మంగళవారం ఆవిష్కరించారు.

నమూనాలను పరిశీలిస్తున్న రామచంద్రరాజు ఎంఈవోలు

సాంకేతికతపై పట్టుసాధిస్తే ఉన్నతి

పెనుగొండ, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని పెనుగొండలోని ఎస్వీకేపీ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు పేర్కొన్నారు. ఎస్వీకేపీ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల నమూనాలను ఎంఈవోలు డి. శుభాకరరావు, పి. రామకృష్ణలతో కలిసి పరిశీలించారు. తొమ్మిది పాఠశాలలకు చెందిన విద్యార్థులు 50 ప్రాజెక్టులను ప్రదర్శించగా జిల్లా స్థాయికి తొమ్మిది ఎంపికైనట్లు ఎంఈవోలు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా కళాశాల అధ్యాపకులు కె.సత్యశ్రీనివాస్, కె.సోనీ కుమారి, ఎం. గణేశ్‌గుప్త, కె.రూత్, ఎం.కనకదుర్గ వ్యవహరించారు.

పోటీలతో సృజనకు పదును

మార్టేరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు, విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని ఎంఈవో లక్ష్మీ నారాయణ అన్నారు. మార్టేరులో ఎస్వీజీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టుల నమూనాలను ఆయన పరిశీలించారు.

నకిలీ పట్టాలు సృష్టించి వసూళ్లు: తెదేపా

ఆచంట, న్యూస్‌టుడే: కొడమంచిలి సర్పంచి గతంలో వైకాపా ప్రభుత్వ హయాంలో నకిలీ పట్టాలు సృష్టించి పేదలను నమ్మించి సొమ్ము వసూలు చేశారని తెదేపా గ్రామ అధ్యక్షుడు, మాజీ సర్పంచి చిలుకూరి శ్రీను ఆరోపించారు. దీనిపై మంగళవారం తహసీల్దారుకు ఫిర్యాదు చేసిన అనంతరం బాధితులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు స్థలాలు మంజూరు కాకుండానే నకిలీ పట్టాలు తయారు చేయించి దాదాపు 50 మంది నుంచి రూ.30 వేలు నుంచి రూ. 50 వేల వరకు దండుకున్నారన్నారు. ఈ అంశంపై ప్రస్తుత ఎమ్మెల్యే విచారణకు ఆదేశించగా వేధింపులకు గురి చేస్తున్నారంటూ సానుభూతి నాటకాలు ఆడుతున్నారన్నారు.

బారికేడ్లను ఢీకొట్టిన వాహనం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధి లాకుల కూడలి వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన ఇనుప బారికేడ్లను మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో బారికేడ్లు చెల్లాచెదురై రహదారిపై పడ్డాయి. కొద్ది సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది అక్కడికి వచ్చి బారికేడ్లను సరిచేశారు.

పోయిన నగదు, ఆభరణాల అప్పగింత

శంషాబాద్, న్యూస్‌టుడే: ఆచంటకు చెందిన మహేశ్ దుబాయ్‌కి వెళ్లాడు. తిరిగి వస్తుండగా నగలు, నగదు ఉన్న బ్యాగ్ శంషాబాద్ విమానాశ్రయంలో మాయమైంది. ఆర్జీఐఏ ఓపీ పోలీసులకు మహేశ్ ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా పోయిన బ్యాగ్‌ను పోలీసులు గుర్తించి బాధితుడికి అప్పగించారు.

యువ సేవకులు.. చైతన్య వారధులు!

గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు సమాజ పరిస్థితులపై అవగాహన, సమస్యలపై స్పందించే గుణం అవసరం. ఈ లక్షణాలు పెంపొందించేందుకు ఉద్దేశించినదే జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్). దీనిలో భాగంగా పలు విద్యాసంస్థలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి సేవలతో పాటు ప్రజల్లో చైతన్యం నింపేందుకు కృషి చేస్తున్నారు. స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చిట్టవరంలో వారం రోజుల పాటు సేవా శిబిరం నిర్వహించి స్వచ్ఛభారత్, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తీకరించారు.

సామాజిక పరిస్థితులపై అవగాహన

ఇంజినీరింగ్ చదువుతున్నా. ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు, ప్రజల స్థితిగతులపై అవగాహన వచ్చింది. గ్రామస్థులతో కలిసి పలు ప్రాంతాల్లో శ్రమదానంతో పారిశుద్ధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించడం సంతృప్తి నిచ్చాయి. - జె.సాత్విక

నాయకత్వ లక్షణాలకు దోహదం

వారం రోజుల పాటు గ్రామీణ ప్రజల మధ్య ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాం. బృందంగా పనిచేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను గుర్తించగలిగా. పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాం. ఇలాంటి శిబిరాలు నాయకత్వ లక్షణాలు పెంపొందేలా దోహదపడతాయి. - కదలి కృష్ణ

సైబర్ నేరాల కట్టడిపై..

సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్థులకు, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, యువత, మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, వాటిని సద్వినియోగం చేసుకొంటే కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాం. - ఎంఎల్ జగదీశ్వరి

స్ఫూర్తిదాయకంగా..

ప్రజాహిత కార్యక్రమాల్లో పాల్గొనేలా కళాశాల యాజమాన్యం అందించిన ప్రోత్సాహం మరువలేనిది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాం. సేవా దృక్పథం అలవరుచుకొనేందుకు ఈ శిబిరం దోహదపడింది. - జి.అవినాశ్

స్తంభం విరిగి.. తీగలు సాగి!

పోడూరు, న్యూస్‌టుడే: గుమ్మలూరు శివారు రావి గొప్పు వద్ద వరిచేలలో విద్యుత్తు స్తంభం విరిగిపోవడంతో తీగలు కిందకు వేలాడుతూ ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఇక్కడి స్తంభంపై కొబ్బరి చెట్టు పడిపోవడంతో విరిగిపోయింది.

అప్పటి నుంచి స్తంభాన్ని మార్చలేదు. ఈ సమస్యపై అనేక సార్లు ఆశాఖ సిబ్బందికి ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని కౌలు రైతు తులసీరావు ఆవేదన వ్యక్తం చేశారు. చేలో యంత్రాలతో దమ్ములు, కోతలు చేయాలంటే విద్యుత్తు సరఫరాను నిలుపుదల చేయించాల్సి వస్తోందని తెలిపారు. ఈ అంశంపై విద్యుత్తు ఏఈ సత్యనారాయణను సంప్రదించగా పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీవో

ఉత్సాహంగా ఉద్యోగుల క్రీడా పోటీలు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం వైఎన్ కళాశాల ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగుల క్రీడా పోటీలు సందడి వాతావరణంలో జరుగుతున్నాయి. మంగళవారం క్రీడా ప్రాంగణాన్ని మొగల్తూరు ఎంపీడీవో త్రిశూలపాణి సందర్శించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. 100 మీటర్ల పరుగులో మొగల్తూరు వసతిగృహం వార్డెన్ ఎ.ధారవేణి, ఐసీడీఎస్ కార్యాలయ ఉద్యోగిని ఎ.సజని వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో నిలిచారు. వాలీబాల్‌లో విద్యాశాఖ, పశుసంవర్ధకశాఖల బృందాలు విజయం సాధించాయి. క్రికెట్‌లో సర్వే, పంచాయతీరాజ్ శాఖలు విజయం సాధించినట్లు సమన్వయకర్త వై.సత్యనారాయణ తెలిపారు.

సహ చట్టం.. అమలులో నిర్లక్ష్యం!

గత అధికారుల పేర్లతో ఉన్న బోర్డు

సమాచార హక్కు చట్టంపై అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. నెగ్గిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ఈ చట్టానికి సంబంధించిన అధికారుల వివరాలతో ఉనన బోర్డును అంతా విస్మరిస్తున్నారు. సహాయ పౌర సమాచార అధికారిగా ఉండే పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు నెల రోజుల క్రితం ఉద్యోగ విరమణ పొందగా ఇప్పటికీ ఆయన పేరును మార్చలేదు. అప్పిలేట్ అధికారిగా ఆరు నెలల కిందట బదిలీ అయిన ఎంపీడీవో పద్మజ పేరును కొనసాగిస్తున్నారు. ఈ బోర్డు విషయంలో ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్టేరు

‘వందేభారత్’కు హాల్టు కోరుతూ వినతి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నరసాపురం-చెన్నై మధ్య నడుస్తున్న వందే భారత్‌రైలుకు పాలకొల్లులో హాల్టు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ పలువురు పట్టణ వాసులు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మకు మంగళవారం లేఖ ఇచ్చారు. వ్యాపార అవసరాల నిమిత్తం పాలకొల్లు, ఆచంట, కోనసీమ జిల్లాల వాసులు పాలకొల్లు స్టేషన్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.

ఉద్యమాలకు సిద్ధంకండి: సీఐటీయూ

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. సీఐటీయూ మహాసభల సందర్భంగా మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా ఉండటం సిగ్గుచేటన్నారు. జనవరి 4న విశాఖలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు హర్షవర్ధన్, ఎం.మధుశీల, శ్రీనివాస్, ముత్యాలరావు, వెంకటేశ్వరరావు, బ్రహ్మాజీ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

‘పంచాయతీ తీర్మానాల మేరకే నిధుల వ్యయం’

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం మల్లవరం పంచాయతీలో నిబంధనలకు అనుగుణంగానే నిధులు ఖర్చు చేసినట్లు సర్పంచి బాధ్యతల నుంచి ఇటీవల సస్పెన్షన్‌కు గురైన సంది సుజాత పేర్కొన్నారు. గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను సర్పంచిగా ఎన్నికైన నాటి నుంచి సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ, అభివృద్ధి పనులకు సంబంధించి పాలకవర్గం తీర్మానాలు, కార్యదర్శి అనుమతి మేరకే నిధులు ఖర్చు చేశామన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు వాస్తవమని అధికారులు భావిస్తే సంబంధిత తీర్మానాల్లో సంతకాలు చేసిన పంచాయతీ సభ్యులు, గ్రామ కార్యదర్శి కూడా బాధ్యులవుతారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి తనపై విధించిన సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని సుజాత కోరారు.

ఇలా వదిలేస్తే.. తప్పదు ముప్పు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదంలో పాలకొల్లు - ఆచంట రహదారిని ఆనుకుని సుమారు 70 ఏళ్ల క్రితం నిర్మించిన రెవెన్యూ కార్యాలయ భవనం కొన్నేళ్ల కిందటే శిథిలావస్థకు చేరింది. నాలుగేళ్ల కిందట ఈ కార్యాలయాన్ని గ్రామంలో అద్దె భవనంలోకి మార్చారు. కానీ శిథిల భవనాన్ని తొలగించకుండా వదిలేశారు. దీని వల్ల ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క అద్దె భవనంలో తగిన వసతులు లేక, అంతర్జాలం పనిచేయక వీఆర్వో, ఇతర సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. శిథిల భవనాన్ని తొలగించి నూతన కార్యాలయాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

మార్గం.. ఇక సుగమం

పోడూరు, న్యూస్‌టుడే: పాలకొల్లు- పెనుమదం మార్గంలో 725 మీటర్ల మేర సీసీ రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులకు రాష్ట్ర ప్రణాళిక నిధుల నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు రూ. 1.50 కోట్లు మంజూరు చేయించారు. పాలకొల్లు పట్టణంలో విజయచిత్ర థియేటర్ నుంచి బ్రాడీపేట బైపాస్ రోడ్డు వరకు 575 మీటర్లు, సబ్బేవారిపేట నుంచి అప్పన్నచెరువు సరిహద్దు వరకు 150 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనుల నిమిత్తం పాలకొల్లు - ఆచంట రహదారిలో ఆటోలు, లారీలు, బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను నిలుపుదల చేశారు. ద్విచక్రవాహనాలను మాత్రమే అనుమతిస్తున్నారు. మరో వారం రోజుల్లో పనులు పూర్తవుతాయని ఆర్అండ్‌బీ ఏఈ మూర్తి తెలిపారు. లారీలు, బస్సుల రవాణాకు మరో 20 రోజుల సమయం పడుతుందన్నారు.

పింఛను సర్టిఫికేట్ పోయినది

పెన్మెత్స సూర్యసత్యనారాయణరాజు S/o పెన్మెత్స రాజంరాజు అనునేను స్టేట్ గవర్నమెంట్‌లో డిప్యూటీ కార్యనిర్వాహక ఇంజినీర్ పదవి చేపట్టి పదవీ విరమణ చేసియున్నాను. నేను నా యొక్క పింఛనుకు సంబంధించిన పింఛను సర్టిఫికేట్ ID NO PO3042402 మరియు P.P.O 21-SGC-015302 గల పింఛను సర్టిఫికేట్ కలిగియున్నాను. ది. 05-10-2025 తేదీన పాలమూరు గ్రామం నుండి పెనుమంట్ర ఆటోలో వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. కావున దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పెన్మెత్స సూర్యసత్యనారాయణరాజు
S/o రాజంరాజు, D.No: 5-93
పాలమూరు గ్రామం, పెనుమంట్ర మండలం ప.గో.జిల్లా

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

ఫిబ్రవరి 14న ముస్లిం ధార్మిక సభ

బాజీని ఆహ్వానిస్తున్న నాయకులు

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణంలో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో నిర్వహించే ముస్లిం ధార్మిక సభకు ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాజ్జీని మంగళవారం ముస్లిం పెద్దలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన విడిది కార్యాలయంలో బాజ్జీని పెద్దలు కలిసి సత్కరించారు. ముందుగా రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ ఆధ్వర్యంలో మత పెద్దలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? జూబ్లీరోడ్డులో మురుగు బోదె నిండి భరించలేని దుర్వాసన వస్తోంది. **-అజయ్**
✔ చర్యలు చేపడతాం. **-సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? యాగర్లపల్లి వాటర్ ట్యాంకు రోడ్డు నిర్మాణం చేపట్టక స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. **-ఆత్మారామ్, స్థానికుడు**
✔ చర్యలు చేపడతాం. **-ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**

తలుపుల ఏర్పాటు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రిక పెట్టెకు తలుపులు లేక ప్రమాదకరంగా ఉండటంతో 'ఆదమరిస్తే.. అంతే..' శీర్షికన శుక్రవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తు ఏఈ మూర్తి స్పందించారు. నియంత్రిక పెట్టెకు తలుపులు ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన ఉద్యాన వర్సిటీ వీసీ

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్‌లను విజయవాడ, తాడేపల్లిగూడెంలోని వారి కార్యాలయాల్లో వెంకట్రామన్నగూడెం వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీ కట్టుపల్లి ధనుంజయరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వర్సిటీని సందర్శించాలని మంత్రిని ఆహ్వానించారు. ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి వీసీకి సూచించారు.

ప్రత్యేక తరగతుల పరిశీలన

ఇరగవరం, న్యూస్‌టుడే: గోటేరు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఇరగవరం ఎంఈవో-2 ఎ.శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. విద్యార్థులంతా మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఇరగవరం ఖ్యాతిని నిలబెట్టాలని కోరారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు భాను ప్రకాష్ పాల్గొన్నారు.

పాఠశాలకు రారు.. పట్టించుకోరు

గణపవరం, న్యూస్‌టుడే: అప్పన్నపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన ఏకోపాధ్యాయుడు తరచూ సెలవులు పెడుతుండటంతో విద్యాబోధన కోసం మండల కేంద్రం నుంచి సీఆర్పీలను పంపుతోంది. గత నెలలో పది రోజులకుపైగా ఉపాధ్యాయుడు సెలవులు పెట్టడంతో పిల్లలు చదువులో వెనకబడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. [illegible] రులను దూషించడంతో తల్లిదండ్రులు విద్యాకమిటీ ఛైర్మన్ ఆవాల శిరీష ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలకు వచ్చి నిరసన తెలిపారు. ఎంఈవో బాలయ్య వేరొకరిని బోధనకు పంపారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుడు పాఠశాలలో ఉండేలా చూడాలని నినాదాలు చేశారు. సమస్య సద్దుమణగకపోవడంతో ఎంఈవో వచ్చి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి హామీ ఇచ్చారు.

నీటిశుద్ధి భద్రమేనా!

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఇటీవల కాలంలో దాహానికి, వంటకు, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగిస్తున్నాం. కుళాయి నీటిని వాడటం చాలా అరుదనే చెప్పాలి. అందుకే నీళ్లమీద కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. దీంతో లెక్కకు మించి ప్లాంట్లు రక్షితనీరు పేరుతో వెలుస్తున్నాయి. నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేసి బోరునీటిని రసాయన పదార్థాలతో శుద్ధి చేస్తున్నారు. దీనికి మినరల్ వాటర్ అని పేరుపెట్టి జనాలకు అంటకడుతున్నారు. తనిఖీ చేయాల్సిన అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

పట్టణంలో ప్రైవేట్ నీటి శుద్ధి కేంద్రం

కాసుల వేట

పురపాలక సంఘం కుళాయిల ద్వారా సరఫరా చేసిన నీటిని వినియోగించేందుకు ప్రజలు ఆసక్తి చూపకపోవడంతో నీటి శుద్ధి కేంద్రాల వద్ద మంచి నీటికి డిమాండ్ పెరుగుతోంది. దీన్ని అదనుగా తీసుకుని 20 లీటర్ల డబ్బాను రూ.20 వసూలు చేస్తున్నారు. అదే శీతల జలం అయితే రూ.10 అదనం. కనీస నిర్వహణ బాధ్యతలు గాలికి వదిలేస్తున్నారు. ఈ క్రమంలో ఆ నీటిని వాడిన ప్రజలు క్రమేణా అనారోగ్యం బారిన పడుతున్నారు.

అనుమతులు లేకుండా..

తాడేపల్లిగూడెం పట్టణంలో దాదాపు అన్నివార్డుల్లో తాగునీటి శుద్ధి కేంద్రాలు ఉన్నాయి. వీటిలో చాలా వరకు అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినవే. పురపాలక సంఘం కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీరు దుర్వాసన, కలుషితంగా ఉండటంతో ప్రజలు తాగునీటి అవసరాలకు వినియోగించడమే మానేశారు. 70 శాతం మంది మంచినీటి శుద్ధి కేంద్రాల వద్ద డబ్బులు వెచ్చించి మరీ శుద్ధ జలాన్ని కొనుగోలు చేస్తున్నారు. కానీ ఈ కేంద్రాల్లో మంచినీటిని పూర్తి స్థాయిలో శుద్ధి చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నిర్వహణ అంతంత మాత్రమే

ప్రైవేటు నీటి శుద్ధి కేంద్రాల నిర్వహణ అంతంత మాత్రంగా ఉండటంతో నీరు సరైన క్రమంలో శుద్ధి కావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫిల్టర్ బెడ్‌లు, ఫిల్లర్ కాయిల్స్ తరచూ మార్చాల్సి ఉన్నా.. ధర అధికంగా ఉండటంతో నిర్వాహకులు ఆమేరకు చర్యలు తీసుకోవడం లేదు.

చర్యలు చేపడతాం

పట్టణంలో అనుమతులు లేని నీటి శుద్ధి కేంద్రాలపై చర్యలు చేపడతాం. నిబంధనలు పాటించని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటాం. **- ఏసుబాబు, పురపాలక కమిషనర్**

యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణం: ఎమ్మెల్యే

పనులు పరిశీలిస్తున్న శ్రీనివాస్, నాయకులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం- ప్రత్తిపాడు రహదారి పనులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లుగా కాగితాలకే పరిమితమైన ప్రత్తిపాడు వైజంక్షన్ నుంచి బాదంపూడి పెట్రోలు బంకు వరకు రహదారిని యుద్ధ ప్రాతిపదికన కూటమి ప్రభుత్వం నిర్మిస్తోందని తెలిపారు. కొన్నేళ్లుగా పట్టణ వాసులు బైపాస్ నుంచి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. అసెంబ్లీలో పరిస్థితిని వివరిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకోవాలి.. తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యాబుద్ధులతో పాటు దేశభక్తిని పెంపొందించేలా పెంచాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. పెంటపాడు మండలం అలంపురంలోని టీబీఆర్ సైనిక పాఠశాలలో నిర్వహించిన 54వ కార్గిల్ విజయ దివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీబీఆర్ సైనిక పాఠశాల ద్వారా భారత సైన్యంలో సేవలు అందించేందుకు ఎంపికైన విద్యార్థులను ఆయన ప్రశంసించి సత్కరించారు. ఈ సందర్భంగా సైన్యంలో వివిధ హోదాలు నిర్వహించిన విశ్రాంత సైనికులను, వారి భార్యలను సత్కరించారు. కార్యక్రమంలో టీబీఆర్ సైనిక పాఠశాల ఛైర్మన్ తనుబుద్ధి భోగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యయన సామగ్రి అందజేత

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక సుబ్బారావుపేటలోని భవిత కేంద్రంలో జిల్లా సహిత విద్యా సమన్వయకర్త టి.శ్రీనివాసరావు దివ్యాంగ విద్యార్థులకు టీచింగ్, లెర్నింగ్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల సామర్థ్యాలను బట్టి శిక్షణ ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె.బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటి.. బహుమతులు గెలిచి

కొండయ్యచెరువు, సంజీవ్ నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం కొండయ్యచెరువు సమీపంలోని శ్యామల జూనియర్ ప్రైవేటు కళాశాల విద్యార్థులకు మంగళవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పి.జ్యోతిరాజు, ఎమ్.బాల రామచంద్ర, ఎన్.మౌనిక దుర్గ నిలిచారు. వారికి కళాశాల ప్రిన్సిపల్ పి.మోహన్, అధ్యాపకులు బహుమతులు అందజేశారు.

'ఈనాడు' ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం సంజీవ్‌నగర్‌లోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎస్‌కే.ఆఫ్రిన్, ఆర్.అభిలాష్, ఎస్‌కే ఆయేషాకు ప్రధానోపాధ్యాయుడు పి.బ్రహ్మం, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక భాష్యం ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పి.దేవిశ్రీ ప్రసాద్, వి.సాయివర్షిత, వి.లికితశ్రీ గాయత్రీ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీమన్నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

తణుకు మండలం వేల్పూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో వి.గీతిక, ఏ.సుస్మిత, సి.హెచ్.పూర్ణ చంద్రిక ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు జి.రాధాకృష్ణ బహుమతులు అందజేశారు.

ముమ్మరంగా అభివృద్ధి పనులు

కల్వర్టు నిర్మాణం

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత తణుకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చొరవతో జిల్లా ఆసుపత్రి ఎదురుగా కల్వర్టు నిర్మాణానికి మున్సిపల్ సాధారణ నిధులతో రూ.17.50 లక్షలతో పనులు ప్రారంభించారు. ఏటా వర్షాకాలంలో మురుగు నీరు లాగకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఎమ్మెల్యే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇరగవరం మండలం పొడూరులో సైతం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.13 లక్షలతో సీసీ రోడ్డుకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరుడికి అభిషేకం

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి తాటికొల్వరస్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం అభిషేకాలు చేశారు. ఆలయ అర్చకుడు వీరేశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేసి స్వామిని అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సర్వమంగళ అమ్మవారికి విశేష పూజలు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: నవవారదర్శనం శ్రీచక్రార్చన పూజా కార్యక్రమం చిన్నవంతెన వద్ద ఉన్న శంకరమఠం అమ్మవారి ఆలయంలో సర్వమంగళ అమ్మవారికి అర్చకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

తాడేపల్లిగూడెం పట్టణంలో రోజూ వార్డుల్లో చెత్త సేకరణకు ఉపయోగించే వాహనాలు నిర్వహణలోపంతో తుప్పు పడుతున్నాయి. గతంలో వార్డుకు కనీసం రెండు వాహనాలను పురపాలక సిబ్బంది వాడేవారు. వీటిలో కొన్ని మరమ్మతులకు గురవ్వడంతో స్థానిక పశువుల ఆసుపత్రి ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఉంచారు. వాటిలో కొన్ని పూర్తిగా తుప్పుపట్టిపోయి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. మరికొన్నింటికి చిన్న రిపేర్లు చేస్తే మళ్లీ పనికొచ్చే స్థితిలో ఉన్నా అధికారులు మాత్రం అలసత్వం వహిస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబును సంప్రదించగా చిన్నపాటి రిపేర్లు వచ్చిన వాటికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తామని తెలిపారు. పెద్ద రిపేర్లు చేయాల్సినవి ఖాళీ స్థలంలో ఉంచుతున్నామన్నారు. జీవితకాలం దాటిపోయిన వాహనాల గురించి పైఅధికారులకు సమాచారం ఇచ్చి, వారి ఆదేశాల మేరకు వేలం వేస్తామని వివరించారు. **-న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్**

ప్రమాదాలకు నెలవుగా కూడలి

రేలంగిలోని మసీదు ప్రాంతంలో ప్రధాన రహదారి నుంచి కిందికి దిగే మార్గం బాగా పల్లంగా ఉంది. తిరిగి ఇదే మార్గం నుంచి ప్రధాన రహదారికి చేరే క్రమంలో మలుపు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో తరచూ అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. రహదారి కూడలిలో వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని వాహన చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

పొగతో ఉక్కిరి బిక్కిరి

తణుకు మండలం తేతలి గోశాల సమీపంలో జాతీయ రహదారిని ఆనుకొని వ్యర్థాలను డంపింగ్ చేసి నిప్పు పెడుతున్నారు. దీంతో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పొగ వ్యాప్తి చెందడంతో చోదకులకు ఎదుటి వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. కళ్లు మండి, శ్వాస ఆడక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తణుకు గ్రామీణం**

సర్వీసు రోడ్డు.. అవస్థలు చూడు

తణుకు పట్టణంలో తపైవంతెన సర్వీస్ రోడ్డు అధ్వానంగా మారింది. గుంతలు పడి రాళ్లు తేలాయి. ఆర్టీసీ డిపోకు వెళ్లే బస్సులు, రైల్వే గూడ్స్‌షెడ్‌కు సరకు రవాణా చేసే భారీ వాహనాలు నిత్యం అధిక సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. భారీ వాహనాలు గుంతల్లో పడి రాళ్లు లేచి తగలడంతో గాయాల పాలవుతున్నామని స్థానికులు, ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. రైల్వే గూడ్స్ షెడ్‌కు వెళ్లే వాహనాలు గుంతల్లో పడినప్పుడు ఒక్కోసారి సరకు రోడ్డు మీద పడుతోంది. దీంతో సరకు వృథా అవ్వడమేకాక ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సర్వీస్ రోడ్డుకు మరమ్మతులు నిర్వహించాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తణుకు గ్రామీణం**

తణుకులో ఇంటర్ కాలేజియెట్ బ్యాడ్మింటన్

సంజీరావుకు నివాళులర్పిస్తున్న క్రీడాకారులు, నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: ఇంటర్ కాలేజియేట్ బ్యాడ్మింటన్ (ఉమెన్) టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ టీమ్ ఎంపికలు స్థానిక ఎస్.కె.ఎస్.డి. మహిళా కళాశాలలోని చిట్టూరి సుబ్బారావు, సత్యఉషా రాణి బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ యు.సుందరీబాయి తెలిపారు. తొలుత ఇటీవల మృతి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రెల్లి సంజీవరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల వ్యవస్థాపక సెక్రెటరీ, కరస్పాండెంట్ చిట్టూరి ఉషారాణి మాట్లాడుతూ సంజీవరావు దాదాపు 15 బంగారు పతకాలు సాధించాడని, 3 సార్లు అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని మనదేశానికి పేరు తీసుకొచ్చారని తెలిపారు. పలు విభాగాల్లో రెండు రోజుల పాటు ఈ ఎంపికలు నిర్వహిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.సతీష్ బాబు, సెలక్షన్ కమిటీ సభ్యులు ఎన్.సత్యవతి, వీవీఎస్.సత్యనారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.హెచ్.హిమ బిందు, ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

వాలీబాల్ జట్టుకు క్రీడా దుస్తుల బహూకరణ

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం డీఆర్ గోయంకా డిగ్రీ కళాశాల వాలీబాల్ జట్టులోని 14 మంది క్రీడాకారులకు జనసేన నాయకుడు పైబోయిన వెంకట్రామయ్య మంగళవారం క్రీడా దుస్తులు అందించారు. పోటీల్లో బంగారు పతకాన్ని సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టీఎస్ఎన్ ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విత్తనశుద్ధి చేయాలి

ఇరగవరం, న్యూస్‌టుడే: రబీ పంటకు నారుమడి వేసే ముందు తప్పని సరిగా విత్తనశుద్ధి చేయాలని మండల వ్యవసాయాధికారి వై.రాఘవేంద్రరావు తెలిపారు. కేజీ విత్తనాలకు 2 గ్రాముల చొప్పున కార్బండిజమ్ మందును కలిపి ఒక రోజు నానబెట్టిన తర్వాత నారుమడిలో చల్లాలన్నారు. మండలంలో 14 వేల ఎకరాల్లో రబీ సాగు జరుగుతుందని, 700 ఎకరాల విస్తీర్ణంలో నారుమడులు అవసరం అవుతాయని చెప్పారు. ఎంటీయూ 1121, 1153, 1426, పీఆర్ 126 రకాలు సాగు చేయాలని సూచించారు.

స.హ.చట్టంపై అవగాహన

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా పంచాయతీ అధికారి కె.అనురాధ పేర్కొన్నారు. డీపీవో కార్యాలయంలో స.హ.చట్టంపై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవడం మీ హక్కు. చెప్పడం బాధ్యత అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సేవాతత్పరుడు మూర్తిరాజు

నినదిస్తున్న నాయకులు, ఉపాధ్యాయులు

తణుకు, న్యూస్‌టుడే: విద్యార్థులందరూ మహనీయుల అడుగు జాడల్లో నడవాలని దాట్ల సత్యనారాయణరాజు (జనతా డాక్టర్) పేర్కొన్నారు. మాజీ మంత్రి దివంగత చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద్ మూర్తి రాజు 106వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏకేటీపీ జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఆయన విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు టి.రామకృష్ణ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. భాజపా పట్టణ అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ మూర్తి రాజు సేవతత్పరుడని, నేటి యువతకు ఆదర్శప్రాయమన్నారు. కార్యక్రమంలో భాజపా పట్టణ ఉపాధ్యక్షుడు మణిదీప్, ఉపాధ్యాయులు కుమారి, మంగతాయారు, పుష్పాలత తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధంకండి: సీఐటీయూ

డీవోసీ పరిశ్రమ వద్ద నినదిస్తున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌పై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ పిలుపునిచ్చారు. సీఐటీయూ మహాసభల సందర్భంగా మంగళవారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా ఉండటం సిగ్గుచేటన్నారు. జనవరి 4న విశాఖలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు హర్షవర్ధన్, ఎం.మధుశీల, శ్రీనివాస్, ముత్యాలరావు, వెంకటేశ్వరరావు, బ్రహ్మాజీ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉద్యోగావకాశాలు

విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి బాల వీరాంజనేయస్వామి, ఉన్నతాధికారులు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెదతాడేపల్లిలోని అంబేడ్కర్ గురుకుల పీఎంశ్రీ పాఠశాల విద్యార్థులు లక్నోలో జంబోరి స్కౌట్‌లో సాధించిన విజయం రాష్ట్రానికి గర్వకారణం అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.రాజారావు స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు మంత్రి డోలాను సచివాలయంలో ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, స్కౌట్‌అండ్ గైడ్స్‌లో రాణిస్తే ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సులభంగా లభిస్తాయన్నారు. జాతీయ స్థాయిలో జంబోరిలో జరిగిన పోటీల్లో జిల్లా నుంచి పెదతాడేపల్లిలోని అంబేడ్కర్ గురుకుల పీఎంశ్రీ పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులు పాల్గొని 9 విభాగాల్లో బహుమతులు సాధించారన్నారు. ఈ విజయంతో మన రాష్ట్రానికి మూడో స్థానం లభించిందన్నారు. విజేతలు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులను మంత్రి అభినందించారు.

క్రీస్తు జననం ఓ అద్భుతం

క్రిస్మస్ కేకును కోస్తున్న స్టీఫెన్ పాల్, నిర్వాహకులు

తణుకు, న్యూస్‌టుడే: జాతీయ, తణుకు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక నూలీ గ్రౌండ్స్‌లో క్రిస్మస్ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ప్రసంగీకులు పి.జె.స్టీఫెన్ పాల్ ప్రసంగిస్తూ క్రీస్తు జననం, ఒక అద్భుతమని అన్నారు. నేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఛైర్మన్ బిషప్ మాథ్యు మీఫర్ మాట్లాడుతూ ప్రేమ, సంతోషం, సమాధానం, వెదజల్లడానికి క్రిస్మస్ పండుగ నిర్వహించామన్నారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కొత్తపల్లి జవహర్ పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేల మంది విశ్వాసులు, ఆయా సంఘాలు పాస్టర్లు వేల సంఖ్యలో పాల్గొని ప్రభును ఆరాధించారు. ఈ వేడుకలో 100 మీటర్ల పొడవు, 55 మీటర్ల వెడల్పుతో ఏర్పాటు చేసిన భారీ స్టార్ ఆకర్షణగా నిలిచింది. పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించారు. అనంతరం క్రిస్మస్ కేకును కోసి హ్యాపీ క్రిస్మస్, మేరీ క్రిస్మిస్ అంటూ సంబరాలు జరిపారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, ఆసియా బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందేందుకు ఈ పెద్ద స్టార్ క్రిస్మస్ వేడుకను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

గాంధీ భవనంలో బాలోత్సవం

నిడమర్రు, న్యూస్‌టుటే: నిడమర్రు మండలం పెదనింద్రకొలను గాంధీ భవనంలో మాజీమంత్రి సర్వోదయ నాయకుడు చింతలపాటి వర ప్రసాదమూర్తిరాజు 106 వ జయంతి సందర్భంగా మంగళవారం బాలోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన, క్విజ్, సాంస్కృతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు, మూర్తిరాజు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, జడ్పీటీసీ సభ్యుడు కోడే కాశీ, ఇందుకూరి ప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పాలూరి రామచంద్రరావు S/o సత్యనారాయణ D.No. 3-36/1, నేత్రాలమ్మ గుడి వీధిలో, దర్శిపర్రు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, AP. PIN: 534166 చెందిన దస్తావేజు నెంబరు 2162/1977 రుగా తాడేపల్లిగూడెం రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు ఇంటి నుండి తాడేపల్లిగూడెం తాలూకా ఆఫీసు సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్లచుండగా మార్గం మధ్యలో జారిపడిపోయినది. తిరిగి ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు పై అడ్రస్సుకు లేదా ఈ కింది సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్: 99494 08818

(c) eenadu

కాలజ్ఞాని చెంత.. కదలని బోటు



కాలజ్ఞాని బ్రహ్మంగారి మఠానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఆలయ సందర్శన తర్వాత కొందరు సమీపంలోని బ్రహ్మ సాగర్ అందాలను వీక్షిస్తూ ఆహ్లాదంగా గడిపేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గతంలో ఇక్కడ బోటింగ్ ఏర్పాటు చేశారు. కచ్చులూరు వద్ద బోటు ప్రమాదం చోటుచేసుకోవడంతో ఇక్కడ కూడా ఆపేశారు. అప్పటి నుంచి తిరిగి ప్రారంభించలేదు. దీంతో బోట్లు శిథిలావస్థకు చేరాయి. ఇక్కడికి వచ్చే సందర్శకులు బోటింగ్ లేకపోవడంతో ఈసురోమంటూ వెనుదిరుగుతున్నారు. - ఈనాడు, కడప

ఖో అంటే పాయింటే!

ఉమ్మడి కడప జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలు చింతకొమ్మదిన్నె మండలం కృష్ణాపురంలో మంగళవారం సందడిగా సాగాయి. సుమారు 450 మంది క్రీడాకారులు తరలివచ్చారు. ఎంపికల్లో హోరాహోరీ తలపడి తమ ప్రతిభ చూపారు. ఆటలో భాగంగా ప్రత్యర్థిని పట్టుకునేందుకు డైవ్ చేస్తున్న క్రీడాకారుడిని చిత్రంలో చూడొచ్చు. - న్యూస్‌టుడే, కడప క్రీడలు

పోలీసు శిక్షణకు సిద్ధం

జిల్లాకు 311 మంది కానిస్టేబుళ్ల కేటాయింపు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన కానిస్టేబుళ్ల శిక్షణకు కడప శివారులోని పోలీసు శిక్షణ కేంద్రం సిద్ధమైంది. ఎంపికైన కానిస్టేబుళ్లకు మంగళగిరిలో మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు నియామక పత్రాలు అందజేశారు. ఈ మేరకు కడప పోలీసు శిక్షణ కేంద్రానికి 311 మంది కానిస్టేబుళ్లను కేటాయించారు. వీరిలో 98 మంది మహిళా అభ్యర్థులు. వీరందరూ ఈ నెల 21న శిక్షణ నిమిత్తం కడప రానున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు. సుమారు తొమ్మిది నెలల పాటు శిక్షణ ఉంటుంది. అనంతరం పోస్టింగ్‌లు కేటాయిస్తారు.

రైతేరాజు 6లో

బూడిదలో పోసిన ప్రజాధనం

ఆర్టీపీపీకి వ్యయం.. ప్రైవేట్‌కు ఆదాయం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ తాప విద్యుదుత్పత్తి కేంద్రం(ఆర్టీపీపీ).. వెలుగులు నింపే ఈ ప్రాజెక్ట్‌లో నిర్వహణ లోపం శాపంగా మారింది. యాష్ పాండ్‌కు సంబంధించిన బూడిదను సక్రమంగా వినియోగించుకోలేకపోతోంది. ఫలితంగా యాజమాన్యానికి రూ.కోట్లలో ఆదాయానికి గండి పడుతోంది. అదే సమయంలో ప్రైవేట్ వ్యక్తులు జేబులు నింపుకొంటున్నారు.

ఇంతవరకు బాగానే ఉంది. నాణ్యత తక్కువగా ఉన్న బూడిద ప్రైవేట్ వ్యక్తులకు కాసులు కురిపిస్తోంది. అధికారుల లెక్కల ప్రకారం యాష్ పాండ్‌కు చేరే ఈ తరహా బూడిద 1.5 కోట్ల మెట్రిక్ టన్నులు. కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఉచితంగా రవాణా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఉచితంగా వదిలివేయకుండా టన్ను రూ.100 నుంచి రూ. 200 వరకు విక్రయించినా ఏటా రూ.150 కోట్ల నుంచి రూ. 300 కోట్ల వరకు ఆర్టీపీపీకి రాబడి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో ఇటీవల ఆర్టీపీపీని సందర్శించిన పబ్లిక్ అండర్‌టేకింగ్ కమిటీ కూడా ప్రస్తావించడం గమనార్హం.

ఏటా వదిలేస్తున్నది రూ. కోట్లు

రోజుకు 10,000 మెట్రిక్ టన్నులు

ఆర్టీపీపీకి ఒడిశాలోని తాల్చేర్, తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి నుంచి బొగ్గు రవాణా అవుతోంది. కొనుగోలు, రవాణాకు మెట్రిక్ టన్నుకు సుమారు రూ. 4,900 వరకు ఖర్చవుతోంది. ఆరు యూనిట్లలో విద్యుదుత్పత్తికి రోజుకు సుమారు 23,000 నుంచి 25,000 మెట్రిక్ టన్నుల బొగ్గు అవసరం. ఉత్పత్తి ప్రక్రియలో భాగంగా రోజుకు 10,000 మెట్రిక్ టన్నుల బూడిద ఉత్పత్తి అవుతోంది. సైలోకి వెళ్లే నాణ్యమైన బూడిదను పరిశ్రమలకు దాదాపు రూ. 440, ప్రైవేట్ వ్యక్తులకు సుమారు రూ. 540 విక్రయిస్తోంది.

రవాణాతో తప్పని కష్టాలు

ఆర్టీపీపీ యాష్ పాండ్ నుంచి రవాణా చేసే బూడిదతో పరిసర గ్రామాల ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బూడిదను పరిశ్రమ ఉచితంగా వదిలేయడంతో కొందరు ప్రైవేట్ వ్యక్తులు అధిక లోడుతో టిప్పర్లు, ఇతర వాహనాల్లో తరలించుకుపోతున్నారు. ఈ క్రమంలో నిబంధనలు పాటించడం లేదు. దీంతో బూడిద రోడ్లపై పడుతోంది. ఇది కాస్తా కాలుష్య సమస్యకు దారి తీస్తోంది. వాహనాలు అధిక వేగంతో ప్రయాణిస్తూ ప్రమాదాలకూ కారణమవుతున్నాయి. ఇప్పటికైనా ఏపీ జెన్‌కో యాజమాన్యం స్పందించి యాష్ పాండ్ బూడిదను స్వాధీనం చేసుకుంటే రాబడి పెరగడంతో పాటుగా ప్రజలకు అధిక లోడుతో వెళ్లే వాహనాలతో వెతలూ తప్పుతాయని పలువురు సూచిస్తున్నారు.

అనుమతులు అవసరం

ఆర్టీపీపీకి సంబంధించిన యాష్ పాండ్‌లోని 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల బూడిదను విక్రయించేందుకు మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరామెంట్ నుంచి అనుమతులు అవసరం అవుతాయి. అధిక లోడుతో బూడిదను రవాణా చేయకుండా వాహన చోదకులకు సూచనలు చేశాం. రవాణా శాఖ అధికారులు కూడా అధిక లోడు రవాణాపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- వాసుదేవరావు, సీఈ ఆర్టీపీపీ

విధేయతకు బాధ్యతల పట్టం

జమ్మలమడుగు గాంధీ కూడలిలో టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించుకుంటున్న తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా భూపేష్‌రెడ్డి!

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- జమ్మలమడుగు: తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడిగా చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి(భూపేష్‌రెడ్డి)ని నియమించే అవకాశాలున్నాయి. ఈ మేరకు అధికారిక ప్రకటన పార్టీ అధిష్ఠానం త్వరలోనే చేయనుంది. భూపేష్‌రెడ్డి పార్టీకి విధేయుడిగా ముద్ర వేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ మనసు చూరగొన్న వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు. పొత్తులో భాగంగా గత సాధారణ ఎన్నికల్లో జమ్మలమడుగు స్థానాన్ని భాజపాకు కేటాయించారు. తన బాబాయ్ అయిన ఆదినారాయణరెడ్డి భాజపా అభ్యర్థిగా బరిలోకి దిగగా విజయానికి భూపేష్ కృషిచేశారు. అదే ఎన్నికల్లో తెదేపా పార్లమెంట్ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. సౌమ్యుడు, వివాదరహితుడు, అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకోవడంతో పార్టీ అతనికి ప్రాధాన్యమిచ్చింది. భూపేష్‌కు పదవి విషయమై పార్టీ నుంచి సంకేతాలు అందడంతో జమ్మలమడుగులో మంగళవారం రాత్రి బాణసంచా కాల్చారు. జమ్మలమడుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్‌లోని గాంధీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. మిఠాయిలు పంచారు.

ఇదీ రాజకీయ ప్రస్థానం

- 2009 నుంచి 2013 వరకు కాంగ్రెస్ జిల్లా యూత్ ప్రెసిడెంట్.
- 2014లో వైకాపా తరఫున పోటీ చేసి మైలవరం జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపు.
- 2021 నవంబరు 26న మంగళగిరి కేంద్ర కార్యాలయంలో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సమక్షంలో చేరిక.
- అప్పట్నుంచి జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి.

సుజలం.. శతమానం

రాజోలి వద్ద కుందూ నదికి నీటిని మళ్లించే షట్టర్లు
రాజోలి గ్రామం వద్ద శిలాఫలకంపై 1902 →

రాజుపాళెం, న్యూస్‌టుడే: కుందూ నది ఆధారంగా చాపాడు కాలువ ఆంగ్లేయుల హయాంలో రాజోలి గ్రామం వద్ద ఏర్పాటైంది. 1902లో నిర్మితమైన ఈ కట్టడం ద్వారా రాజుపాళెం, ప్రొద్దుటూరు, చాపాడు మండలాల్లో దాదాపు 18,560 ఎకరాలకు సాగు నీరందుతోంది. రాజోలి గ్రామం వద్ద 124 ఏళ్ల క్రితం నిర్మితమైన ఈ కట్టడం నేటికీ పటిష్ఠంగా ఉంది. ఎక్కడా పగుళ్లు కూడా కానరాకపోవడం విశేషం.

అతివలు అల్లుకున్న జీవితాలు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆ ఊళ్లలో ఏ ఇంటి ఎదుట చూసినా రంగు రంగుల తీగలతో అల్లిన ఇనుప మంచాలు.. చాకచక్యంగా అల్లుతున్న మహిళలు కనిపిస్తారు. కుటీర పరిశ్రమలను తలపించేలా వందల మంది పొదుపు సంఘాల మహిళలు, యువతలు ఈ వృత్తినే ఆధారంగా చేసుకుని జీవితాలను తీర్చిదిద్దుకుంటున్నారు. సుస్థిర జీవనోపాధిగా మలచుకుని స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

అలా అడుగులు పడ్డాయి

అమృతానగర్‌కు చెందిన మస్కట్ బాషా అనే వ్యక్తి చెన్నమరాజుపల్లెలోని కొద్దిమంది మహిళలకు ప్లాస్టిక్ తీగలతో ఇనుప మంచాలకు సన్న వైరింగ్(ప్లాస్టిక్ తీగలు) అల్లికల్లో తొలుత మెలకువలు నేర్పారు. ఆ తర్వాత ప్రొద్దుటూరు మండలం చెన్నమరాజుపల్లె, నాగాయపల్లెతో పాటు పురపాలక పరిధిలోని చౌడేశ్వరినగర్‌లో పెద్ద సంఖ్యలో కుటుంబాలు ఈ దిశగా అడుగులేశాయి. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో అల్లిక ఓ కుటీర పరిశ్రమగా విస్తరించింది. స్వస్తిక్, ముద్దమందారం, సూర్య మార్క్, బాంబే డిజైన్ తదితర ఆకృతులతో అతివలు తమ నైపుణ్యం చాటుతున్నారు. దీంతో రాయలసీమతో పాటు నెల్లూరు, చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల నుంచి ఫర్నిచర్ దుకాణాల యజమానులు ఫ్రేమ్ చేసిన ఇనుప మంచాలు, అల్లికలకు వీరినే ఆశ్రయిస్తున్నారు.

నైపుణ్యమే పెట్టుబడి

ప్రస్తుతం చెన్నమరాజుపల్లెలో 160 కుటుంబాలు, నాగాయపల్లెలో 40 కుటుంబాలు, గోపవరం పంచాయతీలో వందల మంది పొదుపు మహిళలు, పెద్దలు అల్లికలతో ఉపాధి పొందుతున్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా ఖాళీ సమయంలో తమ నైపుణ్యంతో వినియోగదారులను ఆకట్టుకునేలా మంచాలను ముస్తాబు చేస్తున్నారు. పసిడిపురిలోని ఫర్నిచర్ దుకాణదారులు, వ్యాపారులకు వీటిని విక్రయిస్తున్నారు. ఇంటి వద్దనే ఉంటూ కుటుంబ అవసరాలకు తమవంతుగా సంపాదిస్తున్నారు.

అప్పుడే కాళ్లు దువ్వుతున్న కోళ్లు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పెద్ద పండగ సంక్రాంతి అంటే ముందుగా గుర్తుకొచ్చేది కోడి పందేలు. ఇందుకుగాను పలువురు వివిధ ప్రాంతాల నుంచి కోళ్లను తీసుకొచ్చి సిద్ధం చేస్తుంటారు. ఈ ఏడాది ఇప్పటి నుంచే కొందరు అందుకు సై అంటున్నారు. చెన్నై నుంచి పందెం కోళ్లను జమ్మలమడుగుకు దిగుమతి చేసుకుంటున్నారు. పింగళి రకానికి చెందిన తెల్లని పందెం కోడిని చెన్నై ప్రాంతంలో రూ.10 వేలకు కొనుగోలు చేసి తెచ్చినట్లు ఒకరు చెప్పడం ఇందుకు నిదర్శనం.

అరచేతిలో అనంత సమాచారం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యం పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా నాలుగు కోట్లకు పైగా పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో డిజిటల్ గ్రంథాలయాన్ని రూపొందించింది. ఇందులో విషయ నిపుణుల వీడియోలూ అందుబాటులో ఉంటాయి. పాఠశాల స్థాయి మొదలు కళాశాల వరకు.. ఇంజినీరింగ్, వైద్యం, న్యాయ విద్య, సంస్కృతం, సాహిత్యం ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో నిక్షిప్తం చేసి ఉంచారు.

ఇలా వినియోగించుకోవచ్చు

స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌లాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా వినియోగించుకోవచ్చు. అందుకుగాను తొలుత గూగుల్‌లోకి వెళ్లి ndl.iitkp.ac.in లింక్‌పై క్లిక్ చేయాలి. డిజిటల్ లైబ్రరీ తెరుచుకున్నాక మనకు ఏ అంశం కావాలో ఎంచుకుని చదువుకోవచ్చు. సంబంధిత వీడియోలూ వీక్షించొచ్చు. అవసరం అనుకుంటే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటూ ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా(ఎన్‌డీఎల్ఐ) అని టైప్ చేస్తే ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అయ్యగార్ల కోసం ఆగిన పంపిణీ

కార్యాలయాలకే పరిమితమైన 5జీ ఫోన్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న 5జీ మొబైల్ ఫోన్ల పంపిణీ జిల్లా వ్యాప్తంగా ఆగిపోయింది. జిల్లాకు మొత్తం 2,454 ఫోన్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. వీటిని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలకు అందించాల్సి ఉంది. ఈ నెల 11 నుంచే పంపిణీ చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయినా జిల్లాలో అమలు కాలేదు. ఎమ్మెల్యేలతో పంపిణీ చేయాలనే ఆలోచనలతో వీటిని కార్యాలయాలకే పరిమితం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కలెక్టర్ శ్రీధర్ చేతులమీదుగా మంగళవారం పది మందికి పంపిణీ చేయించి అధికారులు మమ అనిపించడం గమనార్హం. ఎమ్మెల్యేలు ఎప్పుడు సమయం కేటాయిస్తారో.. తమ చేతికి చరవాణులు ఎప్పుడు అందుతాయో అని అంగన్‌వాడీ కార్యకర్తలు వేచి చూడాల్సిన పరిస్థితి.

ప్రాజెక్టుల వారీగా మంజూరైన సెల్‌ఫోన్ల వివరాలు...

ప్రాజెక్ట్	సంఖ్య
బద్వేలు	187
చాపాడు	178
సీకేదిన్నె	227
జమ్మలమడుగు	150
కడప-I	291
కమలాపురం	174
ముద్దనూరు	171
మైదుకూరు	184
పోరుమామిళ్ల	176
ప్రొద్దుటూరు గ్రామీణ	141
ప్రొద్దుటూరు అర్బన్	241
పులివెందుల	223
వేంపల్లె	151

స్కాన్ చెయ్.. అక్రమానికి అడ్డుకట్ట వెయ్



జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: చౌక దుకాణాల్లో అక్రమాలను నివారించేందుకు, అవకతవకలు తావులేకుండా సరకులు అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే క్యూఆర్ కోడ్‌లతో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేసింది. ప్రస్తుతం ప్రతి చౌకదుకాణం వద్ద క్యూఆర్ కోడ్‌తో కూడిన బోర్డు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంది. ఇందులో డీలరు పేరు, దుకాణం సంఖ్య, ఊరు, ప్రాంతం, మండలం పేర్లు వంటి అంశాలను పొందుపరిచింది. ఆ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి చౌక దుకాణంలో ఏదైనా అక్రమాలు చోటుచేసుకున్నా, కార్డుదారులకు సక్రమంగా సరకులు ఇవ్వకున్నా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించింది.

- వెబ్‌సైట్‌కు అభిప్రాయాలు: ప్రభుత్వ చౌక దుకాణాల వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే పలు ప్రశ్నలు వస్తాయి. ఈ నెల సరకులు తీసుకున్నారా... నాణ్యతపై సంతృప్తిగా ఉన్నారా... డీలరు సరైన తూకంతో ఇస్తున్నారా.. మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తున్నారా... సరకుల ధర కంటే ఎక్కువ డబ్బులు తీసుకున్నారా.. అనే ప్రశ్నలు ఉంటాయి. అవును కాదు అనే సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పూర్తయ్యాక చరవాణికి వచ్చే ఓటీపీని నమోదు చేస్తే మన అభిప్రాయాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌కు చేరతాయి. ఇలా వచ్చే ఫిర్యాదుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటారు.

జిల్లాలోని చౌక దుకాణాలు: 1,239
మొత్తం రేషన్ కార్డులు: 5,86,586

కౌశలం చూపితే ఇంటి నుంచే ఉపాధి

గ్రామ, వార్డు సచివాలయాల్లో పరీక్షలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: నిరాశ నిస్పృహల్లో ఉన్న నిరుద్యోగ యువతకు కూటమి ప్రభుత్వం దారి చూపుతోంది. నైపుణ్యాలు పెంచి స్థానికంగానే ఉపాధి చూపేందుకు సిద్ధమైంది. అర్హతకు అనుగుణంగా ఉద్యోగం కల్పించడమే ధ్యేయంగా చర్యలు చేపట్టింది. 'కౌశలం' పేరిట ఇంట్లోనే ఉద్యోగం(వర్క్ ఫ్రం హోం) కల్పనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గ్రామ, పట్టణాల వారీగా సచివాలయ సిబ్బందితో సర్వే నిర్వహించింది. డిగ్రీ, పీజీ, బీటెక్, డిప్లొమా, ఐటీఐ తదితర విద్యార్హతలు కలిగిన వారి వివరాలు సేకరించింది.

జమ్మలమడుగులోని 15, 16వ వార్డు సచివాలయంలో పరీక్షకు హాజరైన అభ్యర్థి

- 77,347 మంది ఆసక్తి: జిల్లావ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 77,347 మంది నిరుద్యోగులు వర్క్ ఫ్రం హోం చేసేందుకు అంగీకారం తెలుపుతూ విద్యార్హత ధ్రువపత్రాలు అందజేశారు. సచివాలయ సిబ్బంది వారి ధ్రువపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వీరికి ప్రస్తుతం సచివాలయాల్లో ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల్లో పరీక్షలు పూర్తవ్వగా.. ప్రస్తుతం మూడో విడత ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు.
- పరీక్ష రాసేందుకు మరో అవకాశం: సర్వే పూర్తయిన అభ్యర్థులకు ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్‌లైన్ పరీక్షలకు హాజరవుతున్నారు. కొందరు స్థానికంగా లేకపోవడంతో గైర్హాజరవుతున్నారు. ఇలాంటి వారు వారికిచ్చిన లింక్ ఆధారంగా పరీక్ష తేదీని రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించారు. పరీక్ష ఉత్తీర్ణులైన వారికి ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఇవీ జిల్లా వివరాలు...	గ్రాడ్యుయేషన్	సర్వే చేసింది	ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు	ఆసక్తి చూపని వారు
	1,19,788	77,347	3,091	14,610

పురపాలక వ్యర్థం.. పరిశ్రమకు ఇంధనం

డంపింగ్ యార్డుల్లో కరుగుతున్న చెత్త కొండలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లోని చెత్త కొండలను కరిగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసినా.. వైకాపా ప్రభుత్వ హయాంలో వినియోగించలేకపోయారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన ఏడాదిన్నరలోనే రెండోసారి డంపింగ్ యార్డులలో చెత్తను తొలగిస్తోంది.

- పురపాలక సంఘాల్లో చెత్త నిల్వ కేంద్రాలు లేకుండా చేయడమే లక్ష్యంగా ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, బద్వేలు, రాయచోటి, రాజంపేటలను క్లస్టర్ కేంద్రాలుగా గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో చెత్త నిల్వ కేంద్రాలను(డంపింగ్ యార్డులు) పరిశుభ్ర ప్రాంతాలుగా మారుస్తోంది. చెత్తను బయోమ్యానూర్‌గా మార్చేందుకు రూ. 21.1 కోట్ల నిధులను ప్రజారోగ్య శాఖకు ప్రభుత్వం కేటాయించింది. ఎర్రగుంట్ల, కమలాపురం నగర పంచాయతీలు మైదుకూరు, బద్వేలు, రాయచోటి పురపాలక డంపింగ్ యార్డుల్లో గుట్టలుగా ఉన్న చెత్తను కరిగించడంతో సాధారణ ప్రాంతాలుగా మారినట్లు పబ్లిక్ హెల్త్ విభాగం డీఈ కావ్యారెడ్డి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

చెత్త తొలగించడంతో పొట్టిపాడు రోడ్డులో ఖాళీగా ప్రదేశం

చెత్తను బయోమ్యానూర్‌గా మారుస్తున్న యంత్రాలు

తొలగిన టన్నులు

ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో పొట్టిపాడు డంపింగ్ యార్డులో మూడేళ్ల కిందట 70,000 మెట్రిక్ టన్నుల చెత్త నిల్వ ఉంది. మొదటి దశలో ఈ చెత్తను బయోమ్యానూర్ విధానంలో ప్లాస్టిక్, భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్లకు ఉపయోగించే ఎరువులుగా వర్గీకరించారు. ప్లాస్టిక్ ఆరు వేల మెట్రిక్ టన్నులను దాల్మియా సిమెంట్ పరిశ్రమకు ఇంధనంగా వినియోగించేందుకు పంపారు. 1,700 మెట్రిక్ టన్నుల రాళ్లను లోతట్టు ప్రాంతాల చదునుకు ఉపయోగించారు. 51,000 మెట్రిక్ టన్నులను ఎరువుగా మార్చారు.

సంక్రాంతి కానుకగా గోధుమ పిండి

కమలాపురం, న్యూస్‌టుడే: అధికారంలోకి వచ్చాక ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకుగాను దశలవారీగా చర్యలు చేపడుతోంది. తాజాగా సంక్రాంతి కానుకగా చౌకధరల దుకాణాల్లో రాగులు, జొన్నలతో పాటు గోధుమ పిండి పంపిణీకి సన్నాహాలు చేస్తోంది. బియ్యం, పంచదారతో పాటు జొన్నలు, రాగులు కొన్ని నెలల పాటు పంపిణీ చేసింది. అప్పుడప్పుడు కందిపప్పు అందించింది. ఇప్పుడు తక్కువ ధరకు గోధుమ పిండి అందించేందుకు కసరత్తు చేస్తోంది. మార్కెట్‌లో ఈ పిండి కిలో రూ. 60 నుంచి రూ.65 వరకు ఉంది. చౌక ధరల దుకాణాల్లో కిలో రూ. 16కే ప్యాకెట్ల రూపంలో అందించనుంది.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : 99899 97626

వేరుసెనగలో చీడలు నివారిద్దామిలా..!

చిట్కా

కడప, న్యూస్‌టుడే: ఈ రబీలో సాగు చేసిన వేరుసెనగ పంట పూత దశ నుంచి ఊడలు దిగే దశలో ఉంది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఆకుముడత, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎదుగుదల, దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయి. సకాలంలో సస్య రక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన మంచి ఉత్పత్తి పొందవచ్చునని ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ వి.మాధురి, డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డిలు సూచించారు. ఈ పైరులో రెండు రకాల ఆకుముడత తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 30-40 రోజుల సమయంలో ముందుగా సోకే లీఫ్ గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో కనిపిస్తాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించినప్పుడు మచ్చలు పెద్దవై ఒక దానితో మరొకటి కలుసుకుని ఆకంతా వ్యాప్తి చెంది ఎండిపోయి రాలిపోతాయి. మచ్చలు గమనించిన వెంటనే నివారణకు కార్బండిజమ్+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ (ఫాలిక్యూర్) 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో మందులు మార్చు చేసి పిచికారీ చేయాలి. తుప్పు/ఎర్ర తెగులు లక్షణాలు ఉంటే ఒక మొక్క నుంచి మరో మొక్కకు విస్తరిస్తుంది. నివారణకు క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిని కలిపి పిచికారీ చేసుకోవాలి.


వేరుసెనగ పంటను ఆశించిన ఆకుముడత తెగులు

రైతేరాజు

రైతు ప్రశ్న - శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: ఈ సీజన్‌లో సాగు చేసిన శనగ పంటను మొదలు, వేరుకుళ్లు తెగుళ్లు ఆశించాయి. పొలంలో మొక్కలు సాంద్రత తగ్గిపోతోంది. నివారణకు ఏరకం మందులు పిచికారీ చేయాలో తెలియజేయండి?

- కె.వెంకట్రామిరెడ్డి, రైతు, జమ్మలమడుగు

సమాధానం: పంటలో ఉన్న మొక్కలు చీడల బారిన పడకుండా రైతులు దృష్టి సారించాలి. తెగుళ్లు సోకిన మొక్కల వేరు భాగం బాగా తడిచేలా కార్బండిజమ్ 2 గ్రాములు+మాంకోజెబ్ (సాఫ్) లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ మందు ద్రావణాన్ని లీటరు నీటికి కలిపి 7-10 రోజుల వ్యవధిలో మందులు మార్చు చేసి పిచికారీ చేసుకోవాలి. - డాక్టర్ వి.మాధురి, డాక్టర్ జి.ప్రభాకర రెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఊటుకూరు - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

మామిడి పూత.. దిగుబడిపై ఆశ!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వాతావరణంలో అనుకూల మార్పులొచ్చిన నేపథ్యంలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో అధిక వ్యత్యాసం ఉంటోంది. ఈ నేపథ్యంలో మామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించి, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందొచ్చునని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మానస తెలిపారు.

తెగుళ్లపై అప్రమత్తత : చెట్లలో పూ మొగ్గలు వచ్చే ముందు వేప నూనె 1,500 పీపీఎం 3 మి.లీ లేదా క్లోరిపైరిపాస్ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి బాగా తడిచేలా పిచికారీ చేయాలి. మొగ్గలు బాగా రావడానికి 13:0:45 పోషకం 10 గ్రాములు, జింక్ 1.5 గ్రాములు, బోరాన్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పూత మొగ్గ దశలో: పూత మొగ్గ దశలో మొగ్గలు తిని కింది వేలాడే పురుగులు ఆశిస్తే గంధకంతో పాటు (ఎసిఫేట్+ఇమిడాక్లోప్రిడ్) 2 గ్రాముల లీటరు నీటికి కలిపి స్ప్రే చేస్తే మంచి ఫలితం వస్తుంది. పూత పూర్తిగా విచ్చుకున్న దశలో ఎలాంటి మందులు చెట్లపై పిచికారీ చేయకూడదు.

సమృద్ధిగా నీరందించాలి : మామిడి తోటల్లో ముందస్తుగా ఎక్కడైనా పిందెలు వస్తుంటే రైతులు గమనించాలి. చెట్లకు నీటి తడులు ఇవ్వాలి. ఇలా చేస్తే పూత, పిందె రాలకం తగ్గుతుంది. పిందెలు మంచి పరిమాణం పెరిగి అధిక దిగుబడి వస్తుంది. పిందెలు ఏర్పడే దశ నుంచి 15 రోజుల వ్యవధిలో 3-4 సార్లు చెట్లకు నీరందించాలి. మామిడిలో ఒక పుష్పగుచ్ఛంలో కనీసం నాలుగు లేదా అయిదు కాయలు కూడా లేకుండా రాలిపోయినా అప్పుడే సమస్యగా గుర్తించి దానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలి.

పూత నిలవాలంటే: పూత నిలవాలంటే మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి డిసెంబరు, జనవరి నెలల్లో పిచికారీ చేసుకుంటే పూత బాగా వస్తుంది. తెల్ల పూత దశలో పురుగు మందులు పిచికారీ చేయరాదు. తొలకరి పూత సమయంలో హెక్టారుకు 6-8 చొప్పున తేనెటీగల పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే పరపరాగ సంపర్కం ప్రోత్సహించి పూత, పిందెల రాలకం తగ్గుతుంది.

విక్రయానికి సిద్ధం చేసిన కీరకాయలు

కీర దోస సాగు.. లాభాలు బాగు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పీటీఎం మండలం కందుకూరుకు చెందిన వెంకటేష్ తనకున్న 2 ఎకరాల పొలంలో అయిదు నెలల కిందట టమాటా సాగు చేశారు. దిగుబడులు వచ్చాక ధరలు పడిపోవడంతో నష్టాలు చవి చూశారు. టమాటలోనే అంతర పంటగా కీర సాగు చేసి లాభాలు గడిస్తున్నారు. టమాట సాగు చేసిన పొలంలో పరిచిన మల్చింగ్ అలాగే ఉంచి కీర విత్తనాలు విత్తారు. యాభై రోజులకు దిగుబడులు ప్రారంభమయ్యాయి. ఒక్కో కోతకు 50 నుంచి 60 బస్తాల దిగుబడులు రాగా బెంగళూరులోని మార్కెట్‌కు తరలించి ఒక్కో బస్తా రూ.600 చొప్పున విక్రయించారు. మూడు విడతలుగా దిగుబడులు విక్రయించగా రూ.లక్షకు పైగా ఆర్జించారు. సాగు ఖర్చులన్నీ పోను రూ.60 వేల ఆదాయం సమకూరిందని రైతు తెలిపారు. టమాటతో నష్టాలొచ్చినా కీర సాగుతో ఇబ్బందులు తప్పాయని వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వ సేవలు విస్తృతం చేయండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను విస్తృతం చేయాలని కలెక్టర్ శ్రీధర్ పేర్కొన్నారు. కడప కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ప్రభుత్వం మంజూరు చేసిన 5జీ మొబైల్‌ఫోన్లను మంగళవారం జేసీ అదితిసింగ్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోషణ్ ట్రాకర్, బాల సంజీవని పథకాలను సెల్‌ఫోన్‌లో అప్‌లోడ్ చేసి సమర్థంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ రమాదేవి, కడప అర్బన్ సీడీపీవో వాణి, సూపర్‌వైజర్ సరిత, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణులు అందిస్తున్న కలెక్టర్ శ్రీధర్

ఏసీబీ డీఎస్పీగా సీతారామరావు

స్పందనకు వందనం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప జిల్లా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీఎస్పీగా ఎట్టకేలకు సీతారామరావును ప్రభుత్వం నియమించింది. 2024 నవంబరు వరకు గిరిధర్ డీఎస్పీగా ఉన్నారు. ఆయన తిరుపతికి బదిలీ అయిన తరువాత ఎవరినీ నియమించలేదు. ఇటీవల 'ఈనాడు'లో ఏసీబీ పనితీరుపై వరుస కథనాలు ప్రచురితం కావడంతో ఉన్నత స్థాయి అధికారులు స్పందిస్తూ ఎట్టకేలకు డీఎస్పీని నియమించారు. ఈయన రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు.

హిందూ ధర్మాన్ని కాపాడుకుందాం

మాట్లాడుతున్న విరజానంద స్వామి

రాజుపాళెం, మైదుకూరు, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని అందరం ఆచరించి కాపాడుకుందామని బ్రహ్మంగారి మఠం తోటపల్లె అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి అన్నారు. మంగళవారం రాజుపాళెం మండలం అర్కటవేముల గ్రామంలోని శివాలయం వద్ద హిందూ సమ్మేళనం, మైదుకూరు పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. సమ్మేళనంలో స్వామి మాట్లాడుతూ ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుంచి వివరించాలన్నారు. ప్రతిహిందువులో ఆత్మవిశ్వాసం నింపడానికి జాతీయ భావాలను నిర్మిస్తూ హిందూ సమాజాన్ని జాగృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సహదేవరెడ్డి, నందకిశోర్, కోటా ఓబుళరెడ్డి, తులసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. * మైదుకూరు పట్టణంలోని మాధవరాయస్వామి ఆలయం నుంచి రాయలు కూడలి వరకు నగర సంకీర్తన నిర్వహించారు. శ్రీరామ జయజయరామా. . జయజయరామ అంటూ మహిళలు పెద్దఎత్తున నామస్మరణ చేశారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ దేశంలో పుట్టిన ప్రతిపౌరుడు హిందువేనని అన్నారు. హిందుత్వం అంటే దేవాలయంలో గడిపే సమయం కాదని, పాటించే జీవన విధానమని అన్నారు. ఆస్ట్రేలియాలో ఇద్దరు ఉన్మాదులు తుపాకీ పట్టుకుని అనేకమందిని పొట్టన పెట్టుకున్నారని, అలాంటి ఉన్మాద స్థితి పోవాలంటే మానవ సంబంధాలు మెరుగుపడాలన్నారు. సంస్కారం నేర్పిస్తే సంపదలో వెనుకబడినా పెద్దలను గౌరవించుకోవడం, కాపాడుకోవడంలో వెనకడుగు వేయరని తెలిపారు.

సమ్మేళనానికి హాజరైన ప్రజలు

ఐవీఆర్‌ఎస్ సర్వేలో విమర్శలకు తావియొద్దు

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తగా కరెంటు మీటరు ఏర్పాటుకు రూ.2,400 చొప్పున రుసుం చెల్లించిన వినియోగదారులకు అందజేయాల్సిన ప్యానెల్ బోర్డు, ఎంసీబీ, సర్వీసు వైరింగ్‌లను స్టోర్ డిపార్ట్‌మెంటు నుంచి సామగ్రి సత్వరంగా తీసుకుపోవాలని ఏఈలను ఎస్పీడీసీఎల్ టెక్నికల్ విభాగం డైరెక్టరు గురవయ్య ఆదేశించారు. మంగళవారం స్థానిక ఈఈ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక సమస్యలను అధిగమించి నియంత్రికలు దెబ్బతినకుండా వాటి పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. 33 కేవీ విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. ఐవీఆర్‌ఎస్ సర్వేలో చరవాణి ద్వారా వచ్చే సర్వీసులపై ఫిర్యాదు లేకుండా మెరుగైన నాణ్యతపరంగా కరెంటు సరఫరా ఇవ్వాలన్నారు. అంతకుముందుగా స్థానిక ఐడీఏ ఉప కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈఈ రమణారెడ్డి, డీఈలు, ఏఈలు, ఈఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిస్కం డైరెక్టరు గురవయ్య. చిత్రంలో విద్యుత్తు అధికారులు

20 స్వయం సహాయక బృందాల కుటుంబాలకు ఉద్యోగ మేళా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని స్వయం సహాయక బృందాల కుటుంబ సభ్యుల నిరుద్యోగ యువతకు ఈ నెల 20వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్న నేపథ్యంలో అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ స్పష్టం చేశారు. కడప కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఉద్యోగ మేళాకు సంబంధించిన గోడపత్రాలను మంగళవారం జేసీ అదితిసింగ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సీఎం నిర్దేశించిన విధంగా ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త లక్ష్యానికి అనుగుణంగా మెప్మా ఎస్‌హెచ్‌జీల కుటుంబ సభ్యులకు ఆసక్తి, నైపుణ్యం, అనుభవం ఆధారంగా రుణ ఆధారిత స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 20వ తేదీ కడప గాంధీనగర్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగే ఉద్యోగ మేళాకు 15 కంపెనీలు హాజరవుతున్న నేపథ్యంలో పదో తరగతి ఆపై విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ కిరణ్‌కుమార్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ హిదాయతుల్లా పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, చిత్రంలో జేసీ అదితిసింగ్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ హిదాయతుల్లా

కేంద్రీయ విద్యాలయం మంజూరుకు వినతి

పులివెందుల, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరుకు కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం దిల్లీలో ఉన్న కేంద్ర విద్యాశాఖ మంత్రిని కలిసి ప్రొద్దుటూరులో అన్నిరకాల వసతులు ఉన్నాయని, దీనిని రెండవ ముంబాయి అని కూడా పేరుందని తెలియజేశారు. అక్కడ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వంలో కొలువులను పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు.

పెళ్లి ఇష్టంలేక యువకుడి ఆత్మహత్య

రాజుపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లాల పొలాల్లో మంగళవారం నంద్యాల జిల్లా చాగలమర్రి మండలంలోని గొట్లూరు గ్రామానికి షేక్ పెద్దమీరావల్లి (24) అనే యువకుడు పెళ్లి ఇష్టం లేక పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. ఎస్ఐ వివరాల మేరకు. . పెద్దమీరావల్లికి నంద్యాల జిల్లాలోని ఓ ప్రాంతానికి చెందిన యువతితో పెళ్లి ఖాయం చేశారు. మెకానిక్ పనిచేస్తున్న ఇతను సోమవారం బ్యాంకులో పని ఉందని ఇంటి సభ్యులకు చెప్పి వెళ్లారు. పెళ్లి తేదీ దగ్గరపడేకొద్దీ మానసిక ఒత్తిడికి గురయ్యాడు. తనకు పెళ్లి ఇష్టం లేదని మనస్తాపానికి గురయ్యాడు వెల్లాల సమీపంలోని పొలాల్లోకి వెళ్లి మ్యాంగో జ్యూస్‌లో విషపు గుళికలు కలుపుకొని తాగి బలవన్మరణం చెందారని ఎస్ఐ చెప్పారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భూ వివాదం.. మహిళ ఆత్మహత్యాయత్నం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండలంలోని నరసన్నపల్లె గ్రామానికి చెందిన సంగాని నాగరత్నమ్మ మంగళవారం భూ వివాదంతో పొలం వద్ద విషద్రావణం సేవించారు. స్థానికులు, బంధువుల వివరాల మేరకు.. ఆ గ్రామంలోని ఓ వ్యక్తికి నాగరత్నమ్మ కుటుంబానికి భూ వివాదం ఉండగా నాగరత్నమ్మ పొలంలో నాటిన మొక్కజొన్న పంటపై సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రసాయన మందు చల్లగా పంట పూర్తిగా దెబ్బతింది. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం పొలం వద్ద నాగరత్నమ్మ విషద్రావణం సేవించగా వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారని తెలిపారు.

22న ప్రాంతీయ స్థాయి డాక్ అదాలత్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: తపాలా సేవలకు సంబంధించి ఈ నెల 22న ఉదయం 11 గంటలకు కర్నూలు రీజియన్‌లోని పోస్టు మాస్టర్ జనరల్ కార్యాలయంలో ప్రాంతీయ స్థాయి డాక్ అదాలత్ జరగనున్నట్లు కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. తపాలా సర్వీసులకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే ఎన్వలప్ కవర్ ద్వారా బి.నాగనాయక్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం, కర్నూలు అడ్రస్‌కు ఈ నెల 19వ తేదీ లోపు పంపాలన్నారు.

276 ఉన్నత పాఠశాలల్లో కెరీర్ కార్యక్రమాలు

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లా సమగ్ర శిక్ష మెంటల్ హెల్త్ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి కెరీర్ కార్యక్రమాలు, ప్రదర్శన, ఎగ్జిబిషన్‌లు జిల్లాలోని 276 ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్నట్లు జీసీడీవో రూత్‌ఆరోగ్యమేరీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసెంబరు 15 నుంచి 18వ తేదీ వరకూ జరగనున్నాయని తెలిపారు. ప్రతి పాఠశాల నుంచి అయిదు మోడల్స్‌ను ఎంపిక చేయాలని అందులో కెరీర్ మార్గానికి సంబంధించిన మూడు ప్రాజెక్టులు, ఒక చిత్రలేఖనం, పోస్టర్ తయారీ, ఒక వృత్తి దుస్తుల పోటీ అంశాన్ని ఎంపిక చేసి మండల స్థాయికి పంపించాల్సి ఉంటుందన్నారు. మండల స్థాయిలో ఎంపికైన అన్ని ప్రాజెక్టులను ఈ నెల 20వ తేదీ నాటికి జిల్లా స్థాయికి పంపించాలన్నారు. ప్రతి పాఠశాలకు రూ. 2 వేల చొప్పున నిధులు కూడా అందజేయనున్నట్లు తెలిపారు.

18న జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరులో బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న జిల్లా స్థాయి దూరపు పరుగు (క్రాస్ కంట్రీ) పోటీలు నిర్వహించనున్నామని ఫౌండేషన్ కార్యదర్శి అహమ్మద్ బాషా తెలిపారు. అండర్-16, 18, 20 బాలబాలికలకు, పురుషులు, మహిళలకు పరుగు పోటీలు ఉంటాయన్నారు. ప్రతిభ చూపినవారు ఈ నెల 24న కాకినాడ జిల్లా పెద్దాపురంలో జరిగే రాష్ట్రస్థాయి పరుగు పోటీల్లో తలపడాల్సి ఉందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

శ్రీవెంకటేశ్వర రియల్ ఎస్టేట్ బిల్డర్స్ నందు పనిచేయుటకు వీడియో ఎడిటర్స్, టెలికాలర్స్ కావలెను. శాలరీ 25K - 30K, ఎర్రముక్కపల్లి, R.S.రోడ్డు, కడప. © 9885523043, 9949790325.

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| © 7382114647.

JOBS

HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. © 81215 41212.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 350/- మాత్రమే

Contact : KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

కడప ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యల కేసులో 11 మంది అరెస్ట్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవిపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని కడప ఒకటో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టైన వారిని కడప డీఎస్పీ కార్యాలయంలో మంగళవారం కడప ఇన్‌ఛార్జి డీఎస్పీ రాజేంద్రప్రసాద్ మీడియా ఎదుట హాజరు పరిచారు. ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేపై సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టి. . ఇతరులకు ఫార్వార్డ్ చేసి ఎమ్మెల్యే పరువు ప్రతిష్ఠకు భంగం కలిగినట్లు పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశామన్నారు. ఈ మేరకు 11 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారిలో శ్రీనివాసరెడ్డి(కర్నూలు), షేక్ నూర్‌బాషా (ప్రొద్దుటూరు) పాలెం ప్రతాప్‌రెడ్డి (గాలివీడు) షేక్ నిజాముద్దీన్ (కడప) లక్కిరెడ్డి రామకృష్ణారెడ్డి(పెద్దముడియం), షేక్ మహమ్మద్ రియాజ్ (కడప) సయ్యద్ ఇమ్రాన్ బాషా (రాయచోటి) టి.పొట్టి వెంకటరమణ (రామాపురం), సయ్యద్ ఇస్మాయిల్ బాషా(కడప), షేక్ జబీవుల్లా (కడప), షేక్ ముదస్సర్‌లను అరెస్టు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. సీఐలు చిన్నపెద్దయ్య, ఓబులేసు, ఎస్సైలు అమర్‌నాథ్‌రెడ్డి, రాజరాజేశ్వరరెడ్డి, రవికుమార్ సిబ్బంది ఉన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌ఛార్జి డీఎస్పీ రాజేంద్రప్రసాద్, చిత్రంలో సీఐలు ఓబులేసు, చిన్నపెద్దయ్య

వైకాపా సామాజిక మాధ్యమ కార్యకర్త..

సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌లతో పాటు ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టిన బద్వేలుకు చెందిన బత్తల శ్రీనివాసులరెడ్డిపై మామిళ్లపల్లెకు చెందిన తిరుమలేష్ ఇచ్చిన ఫిర్యాదుతో గతంలో కేసు నమోదైంది. ఎన్నికల అనంతరం నిందితుడు కువైట్‌కు వెళ్లి తలదాచుకున్నాడు. అతని పాస్‌పోర్టు వివరాలతో లుక్‌అవుట్ నోటీస్ జారీ చేయడంతో హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో సోమవారం అదుపులోకి తీసుకుని చిన్నచౌకు ఠాణాకు తరలించామని ఇన్‌ఛార్జి డీఎస్పీ చెప్పారు. నిందితుడిని విచారించగా సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర పోస్టింగ్‌లు పెట్టినట్లు అంగీకరించాడన్నారు. ఈ మేరకు అతని నుంచి పాస్‌పోర్టు, చరవాణి జప్తు చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఉత్తరాఖండ్‌ను నిలువరించిన ఆంధ్రా బౌలర్లు

అర్ధ సెంచరీ చేసిన ఉత్తరాఖండ్ బ్యాట్స్‌మెన్ ఆదిత్య

కడప క్రీడలు, న్యూస్‌టుడే: వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో మంగళవారం కూచ్ బెహర్ ఎలైట్ విభాగంలో ఆంధ్ర-ఉత్తరాఖండ్ జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచిన ఉత్తరాఖండ్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఆంధ్ర బౌలర్ తోషిత్ యాదవ్ తొలి ఓవర్‌లోనే ఉత్తరాఖండ్ జట్టు కెప్టెన్ రక్షిత్ దళకోటిని అవుట్ చేసి ఆంధ్ర జట్టు శిబిరంలో ఉత్సాహాన్ని నింపారు. ఆ జట్టు 69.5 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసి 202 పరుగులకు ఆలౌట్ అయ్యింది. వికెట్ కీపర్ ఆదిత్య 57 పరుగులు (10-ఫోర్లు), లక్ష్య రాయ్‌చందాని 47 పరుగులు (ఫోర్లు-4) రాణించడంతో ఆ జట్టు 202 పరుగులు సాధించగలిగింది. ఆంధ్ర బౌలర్లు లోహిత్ చక్కగా బౌలింగ్ చేసి 32 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసుకోగా.. మరో బౌలర్ సిద్ధూ కార్తిక్‌రెడ్డి 66 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశారు. మరో బౌలర్ భార్గవ్ మహేష్ చక్కగా బౌలింగ్ చేసి 22 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీసుకున్నారు. బౌలర్లు రాణించడంతో ఉత్తరాఖండ్ జట్టు 202 పరుగులకే పరిమితం చేయగలిగారు. ఆపై ఆంధ్ర జట్టు బ్యాటింగ్ ప్రారంభించి తొలిరోజు ఆట ముగిసే సమయానికి ఏడు ఓవర్లలో వికెట్లేమి కోల్పోకుండా 42 పరుగులు చేసింది. మొత్తం మీద తొలిరోజు ఆంధ్ర జట్టు సమష్టిగా రాణించి చక్కటి ప్రదర్శన చేసింది. రెండో రోజు కూడా ఇదే ప్రదర్శన చేస్తే ఆంధ్ర జట్టుకు స్పష్టమైన ఆధిక్యం వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఖోఖో జట్ల ఎంపికలకు విశేష స్పందన

● 450 మంది క్రీడాకారుల హాజరు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సీకేదిన్నె మండలం కృష్ణాపురంలోని నారాయణ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన ఉమ్మడి కడప జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలకు విశేష స్పందన లభించింది. వైద్యుడు శివబాబు, నారాయణ పాఠశాల ఏజీఎం హరీష్ బసవరాజు ఎంపికలకు హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రెండు శాతం ఉన్న క్రీడల కోటాను మూడు శాతానికి పెంచిందన్నారు. క్రీడల కోటా పెంచడం ద్వారా క్రీడాకారులకు చాలా మేలు జరుగుతుందన్నారు. ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, నరేంద్రలు మాట్లాడుతూ... జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జిల్లా స్థాయి ఎంపికలు చేపట్టామన్నారు. 450 మంది ఎంపికలకు హాజరయ్యారని తెలిపారు. జూనియర్స్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19 నుంచి 21 వరకు ప్రకాశం జిల్లా జె.పంగులూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో సీనియర్స్ విభాగంలో జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో ఆడాల్సి ఉంటుందన్నారు. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారుకు కేఎన్‌ఆర్ ఎస్టేట్ సుధీర్, ఏఎన్ ఐక్యూ సంస్థ ప్రతినిధులతో పాటు వైవీయూ క్రీడా విభాగాధిపతి డాక్టర్ రామసుబ్బారెడ్డి క్రీడా దుస్తులను స్పాన్సర్ చేశారని నిర్వాహకులు తెలిపారు.

ఎంపికల్లో పోటీ పడుతున్న క్రీడాకారులు

విద్యుత్తు తీగల చౌర్యం.. సచివాలయానికి తాళం

● ప్రజా సేవలకు అంతరాయం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: జమ్మలమడుగు ప్రాంతంలో విద్యుత్తు తీగల చోరీలతో అటు రైతులు, ఇటు ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పంట పొలాల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల్లోని విద్యుత్తు తీగలనూ చోరీ చేస్తుండడంతో అధికారులు లబోదిబోమంటున్నారు. మోరగుడి గ్రామంలోని సచివాలయం-2కు పంట పొలాల మీదుగా కర్ర సహాయంతో తీగలను ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా చేశారు. చేతికందే ఎత్తులో ఉండటంతో గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి తీగలను దొంగలించేశారు. సోమవారం కార్యాలయానికి వెళ్లిన అధికారులు విద్యుత్తు సరఫరా లేకపోవడం గమనించి ఆరా తీయగా విద్యుత్తు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు కట్‌చేసి దొంగలించినట్లు గుర్తించారు. దీంతో ప్రజా సేవలకు అంతరాయం ఏర్పడింది. సోమవారం, మంగళవారం రెండు రోజులు సచివాలయ సిబ్బంది సచివాలయం-1లో విధులు నిర్వహించాల్సి వచ్చింది. ఈ విషయమై ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసాను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా విద్యుత్తు తీగలను దొంగలించిన విషయం వాస్తవమేనని, కొత్త విద్యుత్తు తీగలను అమర్చి సచివాలయానికి విద్యుత్తు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచికి తెలియజేశామని చెప్పారు.

జాతీయ హ్యాకతాన్ పోటీల్లో ప్రతిభ

వేంపల్లె, న్యూస్‌టుడే: జాతీయ హ్యాకతాన్ పోటీలలో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల విజయవాడలోని పీఎస్‌సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బ్రైనోవిజన్ సొల్యూషన్స్ ఇండియా సహకారంతో నిర్వహించిన జాతీయ స్థాయి మైండ్ స్ప్రింట్ 2కె25 హ్యాకతాన్‌లో ట్రిపుల్ ఐటీకి చెందిన అబ్దుల్ సమ్మద్, సుఫ్ఫియన్, సుహైల్, ముక్రమ్‌ఖాన్‌లు పాల్గొన్నారు. ఈ హ్యాకతన్‌లో వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ట్రిపుల్ ఐటీకి చెందిన నలుగురు ఉత్తమ ప్రతిభ కనబరిచి నిర్వాహకుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

గోదాములో అగ్నిప్రమాదం.. రూ.9 లక్షల ఆస్తి నష్టం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం పురపాలిక కార్యాలయం రోడ్డులోని పాత సామాన్ల నిల్వ గోదాములో (గుజిరీ) మంగళవారం విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. జన నివాసాల మధ్య గోదాము ఉండటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. పొగ సమీపంలోని ఇళ్లు, దుకాణాల్లోకి చేరింది. దీంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లారు. ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండటంతో జమ్మలమడుగు, మైదుకూరు నుంచి నాలుగు అగ్నిమాపక వాహనాలతో మంటలను అదుపు చేశారు. ప్లాస్టిక్ వస్తువులు రాజుకుని మళ్లీ మంటలు వ్యాపించే అవకాశం ఉందని అధికారులు పొక్లెయిన్‌తో ముందు భాగం గోడను ధ్వంసం చేశారు. పూర్తిగా మంటలు ఆర్పేందుకు 5 గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. ప్రమాదంలో దాదాపు రూ.9 లక్షల వరకు నష్టం జరిగి ఉంటుందని అధికారులు అంచనా వేశారు.

ప్రమాదంలో కాలిపోయిన వస్తువులు

గోపవరంలో సామాజిక తనిఖీ

రికార్డులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి

గోపవరం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఈ ఆర్థిక సంవత్సరంలో మండలంలో 7 గ్రామ పంచాయతీల్లో రూ.4.5 కోట్ల మేర జరిగిన ఉపాధి పనులపై డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు జయరామిరెడ్డి, ఏపీడీ రామలింగారెడ్డి, డీవీవో జుబేదా, రాష్ట్ర, జిల్లా రిసోర్స్‌పర్సన్లు నాగార్జున, చిన్నయ్య, బద్వేల్ ఏపీడీ మైథిలీ, ఎంపీడీవో సురేష్‌బాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

వైద్య కళాశాలలపై తప్పుడు ప్రచారం తగదు

మాట్లాడుతున్న బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్, పక్కన నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలలపై మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరులో ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో ఒక్క కళాశాల కూడా పూర్తి చేయలేకపోయారన్నారు. కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో పూర్తి చేస్తుంటే ప్రైవేటు పరం చేస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నృసింహ ఆలయాల్లో స్వాతి నక్షత్ర పూజలు

ప్రత్యేక అలంకరణలో స్వామి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక నరసింహపురంలోని శ్రీలక్ష్మీనృసింహాలయంలో మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడిలోని మూలవిరాట్ దేవతామూర్తులకు అభిషేకాలు అనంతరం శోభయమానంగా అలంకరించారు. ప్రొద్దుటూరుతో పాటు చుట్టుపక్కల భక్తులు దేవాలయాన్ని సందర్శించారు.

బి.కోడూరు: ఎర్రిఓబన్నబావి సమీపంలో కొండపై నల్లగొండు లక్ష్మీనరసింహస్వామి స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇక్కడ ప్రతినెల స్వాతి నక్షత్రం సందర్భంగా భక్తులు అన్నదానం ఏర్పాటు చేస్తారు.

గాంధీ పార్కులో సమస్యలపై ఏకరవు

అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యకు వినతిపత్రం అందిస్తున్న ఎంపీజే ప్రతినిధులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: పురపాలక గాంధీ పార్కులో సమస్యలు తొలగించాలని కోరుతూ మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) ప్రతినిధులు అసిస్టెంట్ కమిషనర్ కొండయ్యను కోరారు. ఈ మేరకు పురపాలక కార్యాలయంలో మంగళవారం ఆయనకు వినతి పత్రం అందించారు. కంచె లేకపోవడం వల్ల కుక్కలు ఎక్కువగా లోపలికి వస్తున్నాయని, ఆకతాయిలు అరుగు, ఆటవస్తువులు ధ్వంసం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇన్‌ఛార్జి అయూబ్‌ఖాన్, పట్టణాధ్యక్షుడు హుస్సేన్‌బాషా, కార్యదర్శి రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

తొలగని మురుగు..
కంటికి నిద్ర కరవు

• అధ్వాన పారిశుద్ధ్యంతో ప్రజల అవస్థలు
• సౌకర్యాలు పట్టించుకోని అధికారులు

–న్యూస్‌టుడే, రాజుపాళెం

దేశాభివృద్ధికి గ్రామాలు పట్టుకొమ్మలు. ప్రతి పల్లె పరిశుభ్రతగా ఉండాలని ఇందుకు స్వచ్ఛభారత్ దిశగా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపిస్తున్నా క్షేత్రస్థాయిలో అధికారులు పట్టించుకోకపోవడంతో దుర్వాసనతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా మారాయి. రాజుపాళెం మండలంలోని గ్రామాల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. మురుగు కాలువల్లో పూడికలు చేరి రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో లక్షలాది రూపాయలతో వేసిన సిమెంటు రోడ్లు సైతం పాచిపట్టాయి. చిన్నశెట్టిపల్లెలో ఊరి ముందు భాగం నుంచి ప్రాథమిక పాఠశాలకు వెళ్లే

రాజుపాళెం చిన్నశెట్టిపల్లెలో రోడ్డుపైనే వ్యర్థాలు

రహదారి నిరుపయోగంగా మారింది. ఈ మార్గంలో వాహన చోదకులు రాకపోకలు చేయాలన్నా వీలుకాని పరిస్థితుల్లో మురుగు పారుతోంది.

చెత్తాచెదారంతో ఆందోళన

రోడ్డు ప్రారంభంలోని చెత్తను తరలించకపోవడంతో ప్రజలు జబ్బుల భయంతో అల్లాడుతున్నారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ లక్షణాలతో కొన్ని చోట్ల ప్రజలు మృతిచెందిన సంఘటనలు వెలుగులోకి రావడంతో స్థానికులు బెంబేలు పడుతున్నారు. పల్లెల్లో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో వీధులు దోమలకు నిలయాలుగా మారాయి. దీంతో జనం వ్యాధులబారిన పడుతున్నారు. ఈ దుస్థితి ప్రధానంగా టంగుటూరు, తొండలదిన్నె, కొర్రపాడు, పొట్టిపాడు, చిన్నశెట్టిపల్లె, వెలవలి తదితర గ్రామాల్లో కనిపిస్తోంది. అధికారులు చొరవ తీసుకుని గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

పొట్టిపాడులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద నిలిచిన మురుగు..

ప్రజలకు వ్యాధుల భయం

పొట్టిపాడులో అంగన్‌వాడీ కేంద్రం సమీపంలో మురుగు నిల్వ చేరడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. పిల్లలను ఎలా ఆ మార్గంలో తీసుకురావాలా అని ప్రశ్నిస్తున్నారు. ఈ మార్గంలో దుర్వాసన భరించలేక చిన్నారులు అల్లాడుతున్నారు. దోమలతో పిల్లలకు వ్యాధులు వస్తే ఎలా అని వాపోతున్నారు. ఈ సమస్యలను డిప్యూటీ ఎంపీడీవో షాకీర్‌అలీఖాన్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా మురుగు లేకుండా పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు.

భగవద్గీత ప్రవచనాలు ప్రారంభం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో మద్భాగవత్ గీత ప్రవచన కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ప్రవచనకర్త రత్నమ్మ ప్రవచనాలు ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి తెలిపారు. అన్నమయ్య కళాపీఠం ప్రతినిధులు రమణయ్య, నాగశయనం, పురోహితులు పాల్గొన్నారు.

లింక్ డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్స్ అయిన మలికిరెడ్డి సరస్వతమ్మ మరియు మలికిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గార్ల వలన యావన్మందికీ తెలియజేయడం ఏమనగా, నా క్లయింట్స్ జిరాక్స్ కోసం వెలుతుండగా ప్రొద్దుటూరు A.P.H.B. కాలనీలోని శ్రీనివాసం రెసిడెన్సీలోని ప్లాట్ నెం.502, యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం.1361/2011 పోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు.

అడ్రస్సు: వి.సునీల్ కుమార్ రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు, 9885430399.

S.S.C. మార్క్సలిస్ట్ పోయినది

కడప జిల్లా, ప్రొద్దుటూరు (మం), కొత్తపల్లె గ్రామ పంచాయతీ, డి.నెం.10/280-96లో నివాసం ఉంటున్న కొవ్వూరి తన్విరెడ్డి, తండ్రి కె.విజయకుమార్‌రెడ్డి గారి S.S.C. మార్క్సలిస్టు నెం.2424|2016| రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద జిరాక్స్ కోసం వెళుతుండగా పోయినది. దొరికిన వారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.

సెల్: 9493195432

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దువ్వూరు మండలం గుడిపాడు శంకరాచార్య హైస్కూల్ కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి

ప్రొద్దుటూరు బ్రిలియంట్ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ నాగశ్రావణి, హెచ్‌ఎం మాబూచాన్

ప్రొద్దుటూరు విద్యావికాస్ పాఠశాలలో విజేతలతో కరస్పాండెంట్ రాజాయాదవ్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న

విజేతలతో ఖాజీపేటలోని విజేత ఇంగ్లిష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ పి.లక్ష్మీదేవి, ఉపాధ్యాయిని సుగుణ

క్విజ్ పోటీల్లో మెరిసిన విద్యార్థులు

దువ్వూరు, ప్రొద్దుటూరు విద్య, ఖాజీపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'ఈనాడు' దినపత్రికలో అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రచురితమైన అంతర్జాతీయ, జాతీయ సంఘటనలతోపాటు కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దువ్వూరు మండలం గుడిపాడు శంకరాచార్య హైస్కూల్ విద్యార్థులు జె.మనోజ్, ఎస్.జె.గీతిక, జె.సుశాంత్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. వీరికి కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి బి.వి ప్రతాప్ పాల్గొన్నారు. ● ప్రొద్దుటూరు పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు తేజశంకర్‌రెడ్డి (8వ తరగతి), జబీన్ తాజ్ (10వ తరగతి), సమీర్ (10వ తరగతి) వరుస విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ నాగశ్రావణి, హెచ్‌ఎం మాబూచాన్‌లు బహుమతులు అందించారు. ● ప్రొద్దుటూరు పట్టణంలోని విద్యావికాస్ పాఠశాల విద్యార్థులు రాహిలాసాధిక (9వ తరగతి), మాయిన్ (7వ తరగతి), ప్రణీత్ (7వ తరగతి) మొదటి, రెండు, మూడో స్థానాల్లో నిలిచారు. వీరికి కరస్పాండెంట్ రాజాయాదవ్, ప్రిన్సిపల్ లక్ష్మీప్రసన్న బహుమతులు అందించారు. ● ఖాజీపేట మండలంలోని విజేత ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎ.మంజుశ్రీ (9వ తరగతి), ఎన్.హరికృష్ణ (9వ తరగతి), ఎస్.శివేశ్వర్ (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు సర్టిఫికెట్లు బహుమతులను కరస్పాండెంట్ పి.లక్ష్మీదేవి, ఉపాధ్యాయిని సుగుణ అందజేశారు.

నివేశన పట్టాలివ్వాలని వినతి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అంత్యోదయ కార్డులతో పాటు నివేశన పట్టాలు ఇవ్వాలని దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనరు అఫ్జల్ చలపతిరావు, సభ్యులు తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందజేశారు. ● పట్టణంలోని ప్రైవేటు జూనియరు కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా ప్రాథమిక సౌకర్యాలు లేని అద్దె గదుల్లో తరగతులను నిర్వహిస్తున్నాయని రెవెన్యూ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు చంద్ర విమర్శించారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూళ్లతో దోపిడీకి పాల్పడుతున్నట్లు మండిపడ్డారు. ఈ మేరకు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దారును కోరారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు కోరుతూ ర్యాలీ

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి రవికుమార్ కోరారు. పట్టణం నుంచి రంగసముద్రం పార్కు వరకూ ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటోలపై ఫైనాన్సర్ల వేధింపులు అధికమవుతున్నాయని చెప్పారు. నాయకులు అబ్దుల్‌ఖాదర్, పీరయ్య, కేశవ, చంద్ర, బికారి, దిలీప్, గురప్ప పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలని డిమాండ్

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక చౌడూరు రెవెన్యూ పరిధిలో 60 ఎకరాల తోపు భూములను పారిశ్రామికవాడకు కేటాయించడంతో చాన్నాళ్లగా ఇక్కడే పంటలు సాగు చేస్తున్న రైతులు నష్టపోకుండా న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి తెలిపారు. ఉన్నఫళంగా ఖాళీ చేసి వెళ్లాలంటే బాధిత అన్నదాతలు ఉపాధికి గండిపడుతుందన్నారు. రెవెన్యూ కార్యాలయంలోని తహసీల్దారు గంగయ్యను కోరారు.

వేర్వేరు ప్రాంతాల్లో చోరీలు

కొండాపురం: తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడిన ఘటన తాళ్లప్రొద్దుటూరు గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై అనిల్‌కుమార్ వివరాల మేరకు.. స్థానిక పెద్దమ్మ ఆలయం సమీపంలో రేకులషెడ్‌లో నివాసం ఉండే అచ్చుమ్మ ఇంట్లో బీరువాలోని రూ.40 వేలు నగదు, సుమారు రూ.12 వేలు విలువ జేసే బంగారు ఉంగరాన్ని చోరీ చేశారు.

బద్వేలు: బద్వేలులోని మార్తోమనగర్‌లో మంగళవారం పట్టపగలు రూ.70 వేల విలువైన మూడు బంగారు ఉంగరాలు అపహరించారు. అయ్యప్ప మాల ధరించిన చెన్నయ్య తన ఇంటికి తాళం వేసి తిరిగి వచ్చే లోపు చోరీ జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

21న యూటీఎఫ్ భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక

ప్రసంగిస్తున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

మైదుకూరు: ఈనెల 21న మైదుకూరులోని డీసీఎల్ వేడుకల మందిరంలో నిర్వహించే యూటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం విజయవంతం చేయాలని వేదిక రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా తెలిపారు. మంగళవారం స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో వేదిక జిల్లా సహ అధ్యక్షుడు వై.రవికుమార్ అధ్యక్షతన ప్రాంతీయ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై తీసుకోవాల్సిన చర్యలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, నూతన కార్యవర్గం ఏర్పాటు వంటి అంశాలపై చర్చిస్తారని పేర్కొన్నారు.

ముగిసిన ఆరాధన మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ఈశ్వరీమహాదేవి ఆరాధన గురుపూజా మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మఠ పీఠాధిపతి వీరశివకుమారస్వామి ఆధ్వర్యంలో ఆలయంలో దివ్యమంగళ హారతి పలు పూజలను నిర్వహించారు.

ఉనికి కాపాడుకునేందుకే సంతకాల సేకరణ నాటకం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: వైకాపా తన ఉనికిని కాపాడుకునేందుకే సంతకాల సేకరణ నాటకం ఆడుతోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలవలి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం బద్వేలులోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి పాలన, కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు ఆమోదిస్తున్నారని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కృష్ణయ్య, పి.నాగేంద్ర, సిద్దయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం వద్దు.. పునరావాసం కల్పించండి

సమస్యను వివరిస్తున్న ముంపు బాధితులు

అట్లూరు, న్యూస్‌టుడే : సోమశిల ముంపు బాధితులకు ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ వసతులు కల్పించకుండా పరిహారం పేరుతో ఒక్కో కుటుంబానికి రూ.1000 ఇవ్వడం దారుణమని సోమశిల ముంపు బాధితులు రెవెన్యూ అధికారుల ఎదుట వాపోయారు. రెవెన్యూ అధికారులు ఇచ్చే పరిహారం పంపిణీని మంగళవారం ముంపు బాధితులు బహిష్కరించారు. మిగతా ప్రాజెక్టుల విధంగానే సోమశిల బాధితులకు పునరావాసం ప్యాకేజీ కల్పించాలని డిమాండ్ చేశారు. తహసీల్దారు శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

అమర వీరులకు నివాళి

ప్రొద్దుటూరు విద్య: విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులను స్మరించుకుంటూ ప్రొద్దుటూరులోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కరస్పాండెంట్ హరినారాయణ మాట్లాడుతూ అనేక మంది యుద్ధ వీరులు దేశం కోసం పోరాటం చేసి ప్రాణాలు విడిచారన్నారు. వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీశంకర్, ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై శిక్షణ

ప్రొద్దుటూరులో శిక్షణకు హాజరైన బూత్ వ్యాక్సినేటర్లు

ప్రొద్దుటూరు వైద్యం, ముద్దనూరు, మైదుకూరు, బి.కోడూరు: ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా పని చేయాలని వైద్యాధికారి నజీర్ బాషా అన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ఐఎంఏ హాలులో పల్స్ పోలియో బూత్ వ్యాక్సినేటర్లకు శిక్షణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందన్నారు. రెండు చుక్కలు పోలియో వ్యాధి రాకుండా కాపాడుతుందని తెలిపారు. హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి అక్కడి పిల్లలకు తప్పక వేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్‌ఎడ్యుకేషన్ అధికారులు వెంకటేశ్వర్లు, శోభారాణి, హెచ్‌ఈవో సుబ్బరాయుడు, సీవో సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ● ముద్దనూరులోని పీహెచ్‌సీలో డాక్టర్ కరిష్మా, డాక్టర్ శ్రీకాంత్, ఎంపీడీవో రాధాకృష్ణవేణి మాట్లాడారు. ● మైదుకూరులో పురపాలక సంఘం కమిషనర్ వై.రంగస్వామి ఆధ్వర్యంలో వాక్సినేటర్లకు డీడీఎంహెచ్‌వో మల్లేష్ శిక్షణ ఇచ్చారు. తహసీల్దారు రాజసింహనరేంద్ర, వైద్యులు జేవీ.శ్రీకాంత్, తేజ్‌దీప్ వర్మ, పి.శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ● బి.కోడూరు పీహెచ్‌సీలో మంగళవారం వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు పల్స్ పోలియో చుక్కలపై వైద్యాధికారి ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజరు పుష్పాంజలి, విజయలక్ష్మి, జాన్‌విలియం, ఎంపీడీవో భాస్కరరావు, ఎంఈవో రాజశేఖర్‌రెడ్డి, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సురేంద్రనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ రీజియన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సీఆర్ఎంటీలను రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం ఏపీటీఎఫ్ కాశినాయన మండల అధ్యక్షుడిగా చంద్ర, ప్రధాన కార్యదర్శిగా వెంకట్రామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్‌ఆచారి, సలహాదారుగా రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్, దేవరాజు, బ్రహ్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రభుత్వ స్థలంలో అనుమతి లేకుండా నిర్మించారని ఫిర్యాదు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు ఎన్‌జీవో కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ కోసం ఉంచిన ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఓ మత ఆలయం నిర్మించారని ఆర్ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు సుభాష్ మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏవో భారతి, పుర కమిషనర్ నరసింహారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం వారు పురపాలక కార్యాలయం ఎదుట నిరసనను చాటారు. ప్రభుత్వ స్థలాల్లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ, పురపాలక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

జమ్మలమడుగు: జమ్మలమడుగు పరిధిలోని నారాపుర వేంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తితిదే అధికారులు తెలిపారు. నవంబరు నుంచి డిసెంబరు 16వ తేదీ వరకు హుండీలో భక్తులు వేసిన కానుకలను మంగళవారం ఆలయం ఆవరణలో లెక్కించారు. ఆదాయం రూ.2,17,720 వచ్చినట్లు తితిదే అధికారులు తెలిపారు.

మార్కెట్ ఆదాయానికి గండి

సంప్రదింపులతో సరిపుచ్చుతున్న అధికారులు

–న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం

మార్కెట్ వేలంపాట లీజు అంశంలో తనకు అనుకూలంగా వ్యవహరిస్తూ మార్కెట్ ఆదాయానికి వైకాపా పాలక వర్గం గండికొడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో వేలం నిర్వహించగా రూ.1.62 కోట్లకు వ్యాపారుల సంఘం దక్కించుకుంది. ఏప్రిల్ నుంచి పురపాలక సిబ్బందే పన్ను వసూలు బాధ్యతను చేపట్టాల్సి వచ్చింది. దీని వలన ప్రభుత్వానికి రావాల్సిన 18 శాతం జీఎస్టీ కోల్పోయింది. పురపాలక సిబ్బంది పన్ను వసూలు బాధ్యతలను ప్రైవేటు వ్యక్తికి అప్పజెప్పడం వలన ఆదాయానికి గండిపడింది. కూరగాయల మార్కెట్‌ను వ్యాపారులు దక్కించుకునే క్రమంలో రూ.30 లక్షలు సంస్థకు జమ చేశారు. వేలంపాట లీజు అంశం కోర్టులో ఉండడం వలన పన్ను వసూలు బాధ్యత తమకు ఇవ్వనందున తాము చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుసార్లు మార్కెట్ వ్యాపారుల సంఘ నాయకులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. డిపాజిట్ నగదును చెల్లించే అంశాన్ని అజెండాలోకి అధికారులు తీసుకువచ్చినా నగదును ఇవ్వమని కోర్టులో దావా ఉందనే కారణాన్ని వైకాపా కౌన్సిలర్లు చెప్పి ఆమోదించలేదు. అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పాలకవర్గం మిగిలిన ఆరు మాసాల మార్కెట్ వేలంపాట లీజును అజెండాకు తీసుకువచ్చి ఆమోదం పొందారు. అధికారులు వేలంపాటను నిర్వహించలేదు. వ్యాపారులకు చెందిన నగదు తిరిగి వారికే చెల్లించాలని కోరుతూ కమిషనర్ రవిచంద్రారెడ్డి పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఓ లేఖను రాశారు.

తాత్కాలిక కూరగాయల మార్కెట్

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, బద్వేల్
I.P. No.4/2025

Vanganuru Ravi Kumar, S/o V.Ramanjaneyulu, aged about 38 years, Hindu, working as a Constable, residing at Door No.4-5-275, Chowdamma Street, Pulivendula Town and Mandal, Kadapa District. Aadhar Card No.5255 0358 3153. Cell No.6300477684. ...PETITIONER

Vs

1. Vanipenta Naveen, S/o V.Srinivasulu, Hindu, aged about 40 years, residing at Pedda Agraharam, Badvel Town and Mandal, Kadapa District. Cell No.8074232535.
2. Vanipenta Prasad, S/o V.Srinivasulu, Hindu, aged about 43 years, residing at Pedda Agraharam, Badvel Town and Mandal, Kadapa District.
3. Vanipenta Srinivasulu, S/o V.Venkateswarlu, Hindu, aged about 63 years, residing at Pedda Agraharam, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9966741940.
4. Kuraaku Venkata Ramana, S/o K.Venkatesh, Hindu, aged about 44 years, residing at Poolabaavi Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.8555848915.
5. Neeli Ravanamma, W/o S.Brahmaiah, Hindu, aged about 36 years, residing at Peddagopavaram Village, Badvel Mandal, Kadapa District. Cell No.8074195212.
6. Seeli Chandra, S/o Das, Christian, aged about 43 years, working as a Constable in Atlur Police Station, residing at Hosanna Mandiramu Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.6300291298.
7. Chirukuri Venkataratnamma, W/o C.Pedda Subbaiah, Hindu, aged about 50 years, residing at Rajugaari Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.8143256458.
8. Kothapalli Venkata Subbaiah, S/o K.Subbaramudu, Hindu, aged about 45 years, residing at Konapalli Village, Proddatur, Kadapa District. Cell No.9963785641.
9. Shaik Khadar Basha, S/o Karimulla, Muslim, aged about 43 years, residing at Sumitra Nagar, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9951025669.
10. Pilliboyina Venkata Subbaiah, S/o P.Subbanna, Hindu, aged about 53 years, residing at Poolabaavi Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.6305603983.
11. Goura Srinivasulu, S/o G.Gangaiah, Hindu, aged about 36 years, working as a Constable, III Town P.S, Proddatur, residing at Bhagat singh Colony, Proddatur, Kadapa District. Cell No.7013222414.
12. Naagarapu Narasimha, S/o N.Penchalaiah, aged about 48 years, residing at Poolabaavi Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.8374776835.
13. Ponna Siva Sankar Rao, S/o P.Subbarayudu, Hindu, aged about 48 years, residing at Kalamala Village, Yerraguntla Mandal, Kadapa District. Cell No.9182976742.
14. Moduboyina Lakshmi Narayana, W/o M.Narayana, Hindu, aged about 42 years, residing at Uppal, Hyderabad, Telangana State. Cell No.9985678166.
15. K.Sudhakar Reddy, S/o K.Chinnapa Reddy, Hindu, aged about 43 years, residing at Pathima School, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9100366926.
16. Pottelu Sreeramulu, S/o P.Sreeramulu, Hindu, aged about 70 years, Retired Teacher, residing at Apparaati Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9014964278.
17. Gantham Rajesh, S/o G.Narayana, Hindu, aged about 39 years, residing at Apparaati Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9959217513.
18. Chennu Vijaya Lakshmi, W/o Chennu Nagaraja, New Cloth Vijaya Store, Hindu, aged about 45 years, residing at Poolabaavi Veedhi, Badvel Town and Mandal, Kadapa District. Cell No.9505877195.

...RESPONDENTS

జనరల్ నోటీసు

పై పిటీషన్‌లో పిటీషనర్ తనను insolventగా declare చేయమని పై పిటీషను దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషనులో respondents అయిన మీకు గాని మరియు ఇతరులకు గాని ఏమైనా అభ్యంతరాలు ఉన్న యెడల 19.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు నందు మీరు గాని, మీ తరపున వకీలు గాని హాజరు అయ్యి ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

// By Order of the Court //
V.RAMA MOHAN, K.RAMA MOHAN
ADVOCATES, KADAPA.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన వై.యస్.ఆర్ కడప జిల్లా, మైదుకూరు టౌన్ & మునిసిపాలిటీ, డోర్. నెం. 10/255-25-5 లో నివాసముండే షేక్ బాష గారి భార్య షేక్ హసీనా గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయటం ఏమనగా, మా క్లయింట్ దిగువ షెడ్యూలు ఆస్తిని షేక్ ఆఫిషా గారి నుండి విక్రయ దస్తావేజు నెం. 1894/2022, SRO మైదుకూరు ద్వారా 15-06-2022వ తేదీన పొంది అనుభవించుకుంటున్నారు. అయితే సదరు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 3017/2021 తేదీ 31-08-2021 మైదుకూరు బస్టాండ్ సమీపమున పోయినది. సదరు లింక్ దస్తావేజు పైన గానీ, ఆస్తి పైన గానీ, ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు, క్లెయిములు, సెక్యూరిటీలు, హక్కులు వగైరాలున్నచో 7 రోజులలో వ్రాత పూర్వకముగా ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు. గడువు లోపల ఎటువంటి క్లెయిములు తెలియనిచో నిష్పన్న ఆస్తిగా భావించి మా క్లయింట్ సదరు ఆస్తిని తనఖా ఉంచి ఋణము పొందుదురు అని మరియు గడువు అనంతరం తెలియవచ్చు ఆక్షేపణలు వగైరాలు మా క్లయింట్ హక్కులను కాలరాయవు అని తెలియజేయుచున్నాను.

షెడ్యూలు

వై.యస్.ఆర్. డి., ప్రొద్దుటూరు ఆర్.డి., మైదుకూరు సబ్-డి, మైదుకూరు మున్సిపాలిటీ, యస్. మైదుకూరు గ్రామ పొలం, 10వ వార్డు, శాంతినగర్ ఏరియా సమీపమున డోర్ నెం.10/746 గా గల ఇంటికి సమీపమున గల బీడువు స్థలమునకు వివరము సర్కారు పుంజ సర్వే నెం. 157 పైకి య.0.12 సెంట్లు పైకి య.0.08 ఈ పైకి య.0.05 సెంట్లు లేక 0.020 హెక్టార్లు లేక 242 చ.గ.లు.

హద్దులు : తూర్పు: డోరు నెం. 10/746 గల షేక్ కమాల్ గారి ఇల్లు, **పడమర :** 20 లింకులు వెడల్పు గల రాకపోకల రస్తా, **ఉత్తరం:** రామతులసి గారి స్థలము, **దక్షిణం :** కేసీ కెనాల్ కాలువ రస్తా.

ఈ హద్దులకు లోనైన ఐదు సెంట్లు గల స్థలం అనగా తూర్పు-పడమర : 33.8 అడుగులు లేక 10.25 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 64.43 అడుగులు లేక 19.52 మీటర్లు అనగా 242 చదరపు గజములుగా గల స్థలం ఇందుకు చెందిన యావత్తు ఈజిమెంట్ హక్కులు.

ఇట్లు : ఆర్.వి.భాస్కర్‌రావు, అడ్వకేట్

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు

పూజల్లో పాల్గొన్న మహిళలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడప బిల్టప్ సమీపంలోని శ్రీవిజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహు కేతు పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. రాహుకాల పూజల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సేవలు భేష్

వేంపల్లె, న్యూస్‌టుడే: సామాజిక సేవలో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సేవలు భేష్ అని జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుధాకర్ అన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలోని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. గ్రామాలలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో పాల్గొన్న వాలంటీర్లు ఆయా గ్రామాల్లోని ప్రజల జీవన విధానం వారి స్థితిగతులు సమన్వయకర్త దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన్ను డైరెక్టర్ కుమారస్వామిగుప్తా, ఇతర అధికారులు సత్కరించారు.

ట్రిపుల్ ఐటీలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సుధాకర్‌కు మొక్కను బహూకరిస్తున్న డైరెక్టర్ కుమారస్వామిగుప్తా

పులివెందులలో నిలిచిన పనులు పూర్తి చేస్తాం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలో అర్ధాంతరంగా నిలిచిన పనులను పూర్తి చేస్తామని తెదేపా మాజీ ఎమ్మెల్సీ, తెదేపా పులివెందుల నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం నీటిపారుదల, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ అధికారులతో తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టు డైరెక్టర్ జోగిరెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. కేంద్ర పథకమైన పూర్వోదయం పథకం కింద పులివెందుల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నీటి ట్యాంకులు, వ్యవసాయానికి సంబంధించిన నీటి కాలువలు ఆధునికీకరించడం తదితర పనులకు సంబంధించి వాటికి ప్రతిపాదనలు తయారుచేయాలని వారు అధికారులకు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులు, తెదేపా నేతలు వెంకట్రామిరెడ్డి, పార్థసారథిరెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

శ్రామికులకు మరింత ఉపాధి

100 నుంచి 125 పని దినాల పెంపు

కమలాపురం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ఉపాధి శ్రామికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రస్తుతం అమలులో ఉన్న కుటుంబానికి ఏడాదికి 100 పని దినాలను 125కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది శ్రామికులకు వరం కానుంది. వలసల నివారణకు ఉద్దేశించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం(నరేగా) చట్టాన్ని కేంద్ర సర్కారు రద్దు చేస్తూ 'వికసిత్ భారత్ రోజ్‌గార్, అజీవికా హామీ మిషన్'గా మార్చింది. ఇంటి పట్టునే ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. రోజువారి కనీస వేతనాన్ని సవరించడంతో స్వల్పంగా పెరుగుదల ఉండనుంది.

కాలువలో పూడిక తీస్తున్న కూలీలు

మండలం పేరు	శ్రామిక కుటుంబాలు	పనులకు వెళ్లేవారు
కమలాపురం	5,025	8,727
వల్లూరు	1,938	7850
చెన్నూరు	1,660	6369
సీకేదిన్నె	4,356	6336
పెండ్లిమర్రి	6,298	11048
వీఎన్‌పల్లె	7,249	12,631

సంఖ్య పెరుగుతోంది : వంద రోజుల పని దినాల్ని 125 రోజులకు పెంచడంతో ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే శ్రామిక కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. అందరూ సద్వినియోగం చేసుకోవాలి. జీవనోపాధిని మెరుగు పరుచుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.

- ఆజాద్, ఉపాధి ఏపీడీ, కమలాపురం

కుటుంబాలకు వెన్నుదన్నుగా

పని దినాల పెంపుతో కమలాపురం, వల్లూరు, చెన్నూరు, సీకేదిన్నె, పెండ్లిమర్రి, వీఎన్‌పల్లె మండలాలకు చెందిన వేలాది కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. వ్యవసాయం, ఉద్యాన పంటలకు పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, కూలీలకు ఎంతో మేలు జరగనుంది. నియోజవర్గంలో పథకం కింద జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదల, పాడి పోషకులకు వెన్నుదన్నుగా గోకులాల నిర్మాణం, మ్యాజిక్ డ్రెయిన్లు, పండ్ల తోటల పెంపకం, ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వ భవనాలు, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. రోజుకు శ్రామికుల గరిష్ఠ వేతనం రూ. 307కాగా రూ. 280 పొందుతున్నారు.

ఆలంఖాన్‌పల్లిలో మురుగు సమస్య పరిష్కరించాలని ఆందోళన

రహదారిపై బైఠాయించిన సీపీఐ నాయకులు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: నగర పరిధిలోని ఆలంఖాన్‌పల్లెలో నెలకొన్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేపట్టకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై మంగళవారం వారు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు వాహనాలను పునరుద్ధరించారు. అనంతరం చంద్ర మాట్లాడుతూ.. దస్తగిరిపేట, సుబ్బన్న కాలనీల్లో ఏళ్ల తరబడి సమస్యలు జఠిలంగా మారుతూ స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు కోరారు.

సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలు కడపలోనే ఉంచాలని వినతి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడపలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డితో కలిసి సిద్దవటం మండల నాయకులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లాశ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందించారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన్ను కలిసి సమస్యను వివరించినట్లు వారు చెప్పారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు సమస్యను వివరిస్తున్న పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, సిద్దవటం నేతలు

తెదేపా జిల్లా అధ్యక్షుడి నియామకంపై హర్షం

సిద్దవటం : తెదేపా జిల్లా అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్‌బాబు నియామకంపై సిద్దవటం మండలంలోని భాకరాపేటలో మంగళవారం తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు బాణసంచా కాల్చారు. స్వీట్లు పంచారు. నాయకులు కిరణ్‌కుమార్, కడితం రామమోహన్‌నాయుడు, చలపాటి చంద్ర, సుధా మురళి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పరపల్లె పరిధి కడప-చెన్నై జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శంకరయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. నందలూరుకు చెందిన ఆయన ద్విచక్ర వాహనంపై కడప నుంచి నందలూరుకు బయలుదేరారు. ఉప్పరపల్లె గ్రామం వద్దకు రాగానే చెన్నై వెళ్తున్న ఓ కంటైనర్ వెనక నుంచి శంకరయ్యను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను 108లో కడప సర్వజన ఆసుపత్రికి తరలించారు.

ప్రతిభ కనబరిచారు.. బహుమతులు సాధించారు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం ఏపీహెచ్‌బీ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఎస్.ధీరజ్ (6వ తరగతి), వై.సతీష్‌కుమార్ (8వ తరగతి), పి.శివప్రియ (9వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ చంద్రమౌళిరెడ్డి, రాజారెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డిలు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విజేతలతో లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ రాజారెడ్డి, ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి

కడప విద్య: కడప నగరశివారు చింతకొమ్మదిన్నె మండలం బుగ్గలేటిపల్లెలోని విష్ణు విద్యామందిర్ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జి.దీక్షిత (8వ తరగతి), ఎన్.ఓబులకార్తిక్‌రెడ్డి (7వ తరగతి), జి.నాగప్రియ (7వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ గువ్వల శ్రీనివాసులురెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ గువ్వల పణిభూషణ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కీర్తి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

విష్ణువిద్యామందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ శ్రీనివాసులురెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ పణిభూషణ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కీర్తి

హీమోఫిలియాపై అవగాహన అవసరం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: హీమోఫిలియాపై అప్రమత్తత అవసరమని రిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున అన్నారు. కడప రిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం కడప ఛాప్టర్ ఆఫ్ హీమోఫిలియా సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో హీమోఫిలియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వైద్యుడు మల్లికార్జున అవగాహన కల్పించి వారిలో ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వైద్యులు సింధుజ, రాజేంద్రప్రసాద్, సంధ్యా, విష్ణువందన,సంపత్, ఫకృద్దీన్ పలువురు బాధితులు, వారి తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కర్రసాము పోటీలకు ఎంపిక

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ ఇందిరా, అధ్యాపకులు

ట్రోఫీతో గడ్డం సృజన్ కుమార్

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో 69వ రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అండర్-19 విభాగంలో సుమలత, గంగిరెడ్డి ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఇందిరా తెలిపారు. వీరు దిల్లీలో జనవరి 21 నుంచి జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, మాస్టర్ జయచంద్ర అభినందించారు.

అరవిందనగర్ (కడప) : కడప నగరం చెమ్ముమియాపేటకు చెందిన గడ్డం శ్రీనివాసులు కుమారుడు సృజన్‌కుమార్ జాతీయ స్థాయి కర్రసాము పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో సృజన్‌కుమార్ ఇటీవల గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపడంతో జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యంతో పాటు పలువురు సృజన్‌ను అభినందించారు.

శిరస్త్రాణం.. రక్షణ కవచం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: శిరస్త్రాణం వాహనదారులకు రక్షణ కవచంలా పని చేస్తుందని కడప ఒకటో పట్టణ సీఐ చిన్నపెద్దయ్య అన్నారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అంతా శిరస్త్రాణాలు ధరించి వాహనాలు నడుపుతూ నగరంలో మంగళవారం అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. ఇటీవల ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో శిరస్త్రాణం ధరించకనే పలువురు చోదకులు ప్రాణాల మీదకు తెచ్చుకున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తప్పక ధరిస్తే ప్రమాదాల నుంచి బయటపడొచ్చన్నారు.

శిరస్త్రాణం ధరించి వాహనాలు నడుపుతున్న ఒకటో పట్టణ పోలీసులు

వేంపల్లె: నిత్యం ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించే వాహనదారులు శిరస్త్రాణం ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని పట్టణ సీఐ నరసింహులు కోరారు. వేంపల్లెలో మంగళవారం ఆయన ఎస్‌ఐ, పోలీసులతో కలిసి శిరస్త్రాణాలు ధరించి పోలీసు స్టేషన్ వద్ద నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు.

పెండ్లిమర్రి: చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని సీఐ చల్లని దొర హెచ్చరించారు. నందిమండలంలో పోలీసు సిబ్బందితో వెళ్లి నాకా బందీ నిర్వహించారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వకుంటే పోరాటాలే శరణ్యం

కడప చిన్నచౌకు, బిల్టప్, న్యూస్‌టుడే: కడప నగరంలోని నిరుపేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు రవి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటి స్థలాల కోసం పలు మార్లు వినతి పత్రాలు ఇచ్చినా అధికారులు స్పందించలేదన్నారు. నగర జనాభా పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా పేదలకు నివాస స్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరపాలక అధికారులు పేదల నుంచి ఇళ్ల స్థలాల దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్సీపీ నాయకులు మగ్బూల్‌బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం కడప నగరపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఆర్సీపీ నాయకులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో మంగళవారం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం స్వాగత వేడుకలు నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, కరస్పాండెంట్ సుబ్బారెడ్డిలు విద్యార్థులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు పలు సినీ గీతాలకు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

సురక్షిత బ్యాంకింగ్ సేవలపై అవగాహన

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: సురక్షిత బ్యాంకింగ్ సేవలపై ఖాతాదారులు అవగాహన కలిగి ఉండాలని కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ అరుణజ్యోతి అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఏడురోడ్ల కూడలి వద్ద అవగాహన ర్యాలీ చేపట్టారు. కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ అరుణజ్యోతి మాట్లాడుతూ... డిజిటల్ బ్యాంకింగ్‌ను సురక్షితంగా వినియోగించడంతో పాటు మోసాల నివారణపై ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెనరాబ్యాంకు డివిజన్ మేనేజర్ రమేష్, ప్రాంతీయ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీలో బ్యాంకు రీజనల్ మేనేజర్ అరుణజ్యోతి, సిబ్బంది

అనాథ శవానికి అంత్యక్రియలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బంధుమిత్రులున్నా అనాథగా మృతి చెందిన వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం శ్రీకాశీ విశ్వనాథ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. సీకే దిన్నె మండలానికి చెందిన సుబ్బరాయుడు (75) అనారోగ్యంతో మృతి చెందగా.. అంత్యక్రియలు చేసేందుకు ఆయన సంబంధీకులు ముందుకు రాలేదు. సమాచారం తెలుసుకున్న శ్రీకాశీ విశ్వనాథ సేవా సమితి సభ్యులు రవి, మధు, రెడ్డిలక్ష్మణ్, రాఘవేంద్ర, శివకుమార్‌లు హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు.

హామీల అమలు కోరుతూ పోరుబాట

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఇచ్చిన హామీలు అమలుకు పోరుబాట పట్టనున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు అన్నారు. మండలంలోని పెన్నపేరూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ నెల 21న మైదుకూరులో జరగనున్న జిల్లా కౌన్సిల్ సమావేశం కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర కౌన్సిలర్ కృష్ణారెడ్డి, హెచ్ఎం శీలాకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్నపేరూరు(ఒంటిమిట్ట): విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం

యూటీఎఫ్ కమిటీల ఎన్నిక

చెన్నూరు, న్యూస్‌టడే: యుటీఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎంపికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిరాజా మంగళవారం తెలిపారు. మండల నూతన అధ్యక్షులుగా శివప్రసాద్, సహా అధ్యక్షులుగా బి. వేంకటేశ్వర్లు, ఫాతిమా సుల్తానా, ప్రధాన కార్యదర్శిగా కె.వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారిగా వసంత కుమార్‌ను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వల్లూరు: సర్వీసుల్లో ఉన్న ఉపాధ్యాయులు తప్పకుండా టెట్ పాసవ్వాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు, కార్యదర్శి అహ్మద్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వల్లూరులో యూటీఎఫ్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వేంపల్లె, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్‌లు అన్నారు. స్థానిక రాయచోటి బాహ్యవలయ రహదారిలోని ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఆవరణలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవాళి మనుగడకు మొక్కల పెంపకం చాలా అవసరమన్నారు. నాటిన చెట్లను విద్యార్థులు సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

పోస్టు కార్డు ఉద్యమం

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేసే ప్రక్రియను నిలిపివేయాలని సిద్దవటం మండలంలోని మాధవరం-1లో మంగళవారం విద్యార్థులు పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. పలువురు విద్యార్థులు రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. కడప జిల్లాలోనే కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు పోస్టు కార్డులు పంపుతున్నట్లు కూటమి నాయకులు తెలిపారు.

మధ్యంతర భృతికి డిమాండ్

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక నాయకులు

కడప సచివాలయం : ఏపీ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు మధ్యంతర భృతి కల్పించాలని ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కొండయ్య డిమాండ్ చేశారు. వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి మంగళవారం కడప కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 62 ఏళ్ల ఉద్యోగ వయసు పెంచాలని కోరారు. ఉద్యోగులకు రూ. 5 లక్షలు తక్కువ కాకుండా ఆరోగ్య బీమా కల్పించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులున్నారు.

మద్యం సీసాల స్వాధీనం

లింగాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మురారిచింతల, అంకేవానిపల్లె గ్రామాల్లో అనధికార మద్యం విక్రయాలు జరుపుతుండగా మంగళవారం దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీశ్వరరెడ్డి తెలిపారు. వారి వద్ద నుంచి 68 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొన్నామని చెప్పారు.

వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: బాల, బాలికలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సీఐ నరసింహరాజు కోరారు. ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, ఆరోగ్య, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ చిన్నారులకు పోక్సో చట్టం రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. వైద్యులు అరుణజ్యోతి, ఎల్.శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామికి ప్రాకారోత్సవం

పూజలందుకుంటున్న శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రాకారోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజుకావడంతో ఉదయం నుంచే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను పల్లకిలో కూర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన సీకేదిన్నెలో శివాలయం వద్ద ఈనెల 25వ తేదిన జరగనున్న హిందూ సమ్మేళనంను విజయవంతం చేయాలని శ్రీమాత నందగిరి స్వామిజీ, హిందూ నిర్వహణ సమితి అధ్యక్షుడు దుగ్గిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని మూలవంకలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సభ్యులు సుబ్బారెడ్డి, అమర్నాథరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, విజయ ప్రశాంత్‌రెడ్డి, జయదేవ్ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న స్వామి, సభ్యులు

పల్స్ పోలియో విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో ఉమామహేశ్వర్‌రావు, పక్కన అధికారులు

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ సూర్యారావు, అధ్యాపకులు, సంస్థ ప్రతినిధులు

బిల్టప్, కడప న్యూస్‌టుడే: డిసెంబర్ 21న ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ ఉమామహేశ్వరరావు, అదనపు కమిషనర్ రాకేష్‌చంద్రం, ఎంహెచ్‌వో రమేష్, సీహెచ్‌వో పుల్లయ్య పేర్కొన్నారు. నగరంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, రూట్ సూపర్‌వైజర్లు సంబంధిత సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నగర పరిధిలోని 110 బూతులలో డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

కడప విద్య: చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు సూర్యారావు అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో మంగళవారం రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తయారు చేసిన గోడపత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ ఆర్ సంస్థ అధ్యక్షుడు అబ్దుల్ షేక్ రాయల్ కరీముల్లా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి షకీలాబేగం, గోవింద్‌రెడ్డి, పాలకొండయ్య ట్రస్టు ఛైర్మన్ సుబ్బయ్య పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu